దుడుమ.. సొగసు కనుమా!

మన్యంలో వర్షాలు కాస్త తెరిపివ్వడంతో పర్యాటక ప్రాంతాల్లో సందడి నెలకొంది. శనివారం ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని దుడుమ జలపాతం వద్ద సందర్శకుల రద్దీ కనిపించింది. ఇక్కడి అందాలకు వారంతా ముగ్ధులయ్యారు. - ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

మలేరియా నివారణ చర్యలపై మాట్లాడరేం?

సిబ్బందిపై డీఎంహెచ్‌ఓ ఆగ్రహం

పాడేరు, న్యూస్‌టుడే: మారుమూల ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు వారాల్లో 20 మలేరియా కేసులు నమోదైనట్లు ఇన్‌ఛార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి విశ్వేశ్వరరావునాయుడు తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మలేరియా కేసులు నమోదైన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారా లేదా అని ప్రశ్నించారు. దీనికి వైద్య సిబ్బంది సమాధానం చెప్పకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాతా శిశు మరణాలకు తావులేకుండా చూడాలన్నారు. గర్భిణులను ప్రసవానికి వారం రోజుల ముందుగా సమీపంలోని ప్రసవ నిరీక్షణ గదులకు తరలించి సుఖ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో మందుల నిల్వలను పరిశీలించారు.

నెత్తిన బియ్యం.. నీటిలో ప్రయాణం

ప్రమాదకరంగా గెడ్డ దాటుతున్న గిరిజనులు

కుండపోత వర్షాలకు లక్ష్మీపురం పంచాయతీ తుమిడిపుట్టు గ్రామస్థులు నిత్యావసరాలు తెచ్చుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. ఈ గ్రామంలో 120 పీవీటీజీ కుటుంబాలు నివసిస్తున్నాయి. వర్షం కాస్త తగ్గుముఖం పట్టడంతో ప్రమాదకరంగా గెడ్డ దాటి అవతలి ఒడ్డుకు చేరుకుని రేషన్ బియ్యం తీసుకున్నారు. వర్షాకాలంలో తుమిడిపుట్టు, మెట్టగుడ, కోడాపుట్టు, కర్లపాదర్ తదితర గ్రామస్థులకు ఈ ఇబ్బందులు తప్పడం లేదు. పీఎం జన్‌మన్ పథకం కింద ఈ గ్రామాల్లో వంతెనలు నిర్మించి.. ఆదిమజాతి గిరిజనుల కష్టాలను తీర్చాలని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచి కొర్రా త్రినాథ్, గ్రామస్థులు కోరుతున్నారు. - ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రమాణాల్లేవ్.. సీట్లు పెంచలేం!

- పాడేరు వైద్య కళాశాలకు కేంద్ర బృందం స్పష్టీకరణ
- నాలుగు నెలల్లో సరిదిద్దుకోవాలని సూచన

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

పాడేరు వైద్య కళాశాల

మన్యానికి మణిహారంగా చెప్పుకొనే పాడేరు వైద్య కళాశాల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని యూజీఎంఈబీ (అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు) బృందం నిగ్గు తేల్చింది. ప్రస్తుతం 50 ఎంబీబీఎస్ సీట్లతో నడుస్తున్న ఈ కళాశాలలో మరో 50 సీట్లు పెంచాలని ప్రిన్సిపల్ పంపిన అభ్యర్థన మేరకు యూజీఎంఈబీ బృందం ఈ ఏడాది మేలో వైద్య కళాశాలను సందర్శించింది. ప్రమాణాలు సరిగా లేవని, మరో నాలుగు నెలల్లో వీటిని పెంచాలని తాజాగా సూచించింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి గతంలో ఉన్న 50 సీట్లకే అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

నిరాశే.. ఈ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 50 ఎంబీబీఎస్ సీట్లకు బోర్డు అనుమతిచ్చింది. సుమారు రూ. 500 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఈ కళాశాలలో 100 సీట్లకు తగ్గ మౌలిక సదుపాయాలు కల్పించారు. గత ఏడాది ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఒక విద్యా సంవత్సరం పూర్తిచేశారు. రెండో సంవత్సరంలో మరో 50 సీట్లు పెంచుతారని అంతా ఊహించినా.. నిరాశే ఎదురైంది.

50 సీట్లకే అనుమతి .. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 100కు పెంచాలని ఎన్ఎంసీకి విజ్ఞప్తి చేశాం. బృంద సభ్యులు పరిశీలించి అనుకున్న స్థాయిలో ఓపీ, ఇతర ప్రమాణాలు లేవని, 50 సీట్లకే రెన్యువల్ ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్ఎంసీ బృందం పేర్కొన్న మేరకు మరో 24 మంది వైద్యులను నియమించాల్సి ఉంది. ఏజెన్సీ కేంద్రంగా పని చేసేందుకు వైద్యులు ముందుకు రావడం లేదు. - డాక్టర్ హేమలత, ప్రిన్సిపల్, పాడేరు వైద్య కళాశాల, అల్లూరి జిల్లా

గుర్తించిన లోపాలివీ..

- కళాశాలలో అత్యంత కీలకమైన బోధన వైద్యులు సరిపడా లేరు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి సదుపాయం సరిగా లేదు.
- రోజూ అవుట్‌పేషెంట్ల సంఖ్య 800 వరకు నమోదు కావాల్సి ఉంది. బోధనాసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా ఉండి చికిత్స పొందేవారితో సుమారు 450 బెడ్స్ నిండాలి.
- పెథాలజీ విభాగం పరిశీలన ప్రమాణాలకు తగ్గట్లుగా, ఆశించిన స్థాయిలో లేకపోవడం.
- ప్రస్తుతం కళాశాల ఆదాయానికి సంబంధించి ఖర్చులు సరిగా లేకపోవడం.

పోశమ్మగండి ఖాళీ

పురుషోత్తపట్నం తరలిన స్థానికులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తుతుండటంతో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రానికి మూడు అడుగులకు పైగా నీటి మట్టం పెరిగింది. ఆర్‌అండ్‌బీ రహదారి వరకు నీరు చేరడంతో ఆలయానికి సమీపంలోని ఇళ్లు, దుకాణాలు ముంపునకు గురయ్యాయి. స్థానికులు ఇళ్లను ఖాళీ చేసి తట్టాబుట్ట సర్దుకుని శనివారం పురుషోత్తపట్నం నుంచి తరలివెళ్లారు. గండిపోశమ్మ అమ్మవారి దర్శనాలను ఆలయ అధికారులు నిలిపివేశారు. వరద మరింత పెరిగితే పోశమ్మగండి - నాగులాపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోనున్నాయి. పోలవరం ప్రాజెక్టు ఎగువ కాఫర్ డ్యాం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది.

నీట మునిగిన ఇళ్లు, దుకాణాలు

తల్లిదండ్రుల సమావేశానికి రూ.61 లక్షలు

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10న అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10న జిల్లాలోని 2,900 పాఠశాలల్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి రూ.61 లక్షలు విడుదల చేస్తామన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. తల్లికి వందనం ప్రోత్సాహకాన్ని మొదటి విడతలో 1,56,182 మంది విద్యార్థులకు సంబంధించి 1,52,053 మంది తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేనివారికి సరిచేసి ఈనెల 10న నగదు జమ చేస్తామని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

✦ అల్లూరి జిల్లా ఆకాంక్ష జిల్లా కావడంతో నీతి ఆయోగ్ రూ. 10 కోట్ల నిధులు విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆయా నిధులను విద్యాభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఐదు మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి.. వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ తదితర క్రీడల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. గతంలో మాదిరిగా సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. మన బడి- మన భవిష్యత్తు కింద భవనాలు లేని 436 పాఠశాలను గుర్తించి.. రూ.56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించామని వివరించారు.

క్వారీలో విచారణ చేస్తున్న తహసీల్దారు రామకృష్ణ

తెరపల్లి క్వారీలో నిబంధనలకు చెర

చింతపల్లి, న్యూస్‌టుడే: పెదబరడ పంచాయతీ తెరపల్లిలోని తెల్లరాయి క్వారీలో నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారంటూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టినట్లు తహసీల్దారు రామకృష్ణ తెలిపారు. శనివారం పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. లక్ష్మి ఎస్టీ మైనింగ్ లీజింగ్ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ లిమిటెడ్ పేరుతో తెరపల్లిలో రికార్డుల ప్రకారం 4.20 ఎకరాల లీజు ఒప్పందం ఉందన్నారు. 2022లో గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించగా ప్రస్తుతం క్వారీ ప్రాంతంలో సుమారు 20 ఎకరాల్లో తవ్వకాలు జరుగుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తహసీల్దారు తెలిపారు. అక్కడ కార్మికుల భద్రత, ఇతర ఆరోగ్య సంరక్షణ, సదుపాయాలేవీ కనిపించలేదని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘన జరుగుతోందన్నారు. రాళ్లు, ఇతర వ్యర్థాలన్నీ అక్కడ గిరిజన రైతుల భూముల్లో వేయడం వల్ల ఆ పొలాలన్నీ వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. అనుమతుల్లేకుండా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి వనరులు కలుషితం అవుతున్నాయన్నారు. ఈ క్వారీకి సంబంధించి 36 అంశాలతో కూడిన నివేదికను గనులశాఖ ఏడీతోపాటు జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు తహసీల్దారు వివరించారు.

జిల్లా పంచాయతీ అధికారిగా చంద్రశేఖర్

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ అధికారిగా కె.పి.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డీపీవో లోవరాజు శ్రీకాకుళం జిల్లా డ్వామా, గ్రామ సచివాలయ అధికారిగా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఏలూరు జిల్లాలో డీఎల్‌పీఓగా పనిచేస్తున్న కె.పి.చంద్రశేఖర్ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ అధికారులు, ఈఓపీఆర్‌డీలు, కార్యదర్శులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లోవరాజు

ఏడాదిలోనే ఐదేళ్ల అభివృద్ధి

ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, గంగవరం, న్యూస్‌టుడే: జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసి చూపిందని ఎమ్మెల్యే శిరీషాదేవి పేర్కొన్నారు. ఇంటింటికి చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇర్లపల్లిలో శనివారం మాట్లాడుతూ.. ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించేందుకు ఇంటింటికి పర్యటిస్తున్న తెదేపా శ్రేణులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆషాఢమాసం సందర్భంగా ఈనెల 10న సీతపల్లిలో గడిబాపనమ్మ తల్లి ఆలయం వద్ద జరగనున్న బోనాల మహోత్సవం బ్యానర్‌ను ఆవిష్కరించారు. గంగవరం మండలం చిన్నఅడ్డపల్లి, పెద్దఅడ్డపల్లి గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూరమేష్, జీసీసీ డైరెక్టర్ సునీత, నాయకులు బాపిరాజు, నిరంజనీదేవి, లక్ష్మణరావు, పెద్దిరాజు, శివాజీ, చెల్లన్నదొర, బాపన్నదొర పాల్గొన్నారు.

అడ్డపల్లిలో మహిళకు సుపరిపాలన కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

అన్ని రంగాల్లో ముందడుగే లక్ష్యం

రంపచోడవరం, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047కు రూపకల్పన జరిగిందని ఎమ్మెల్యే శిరీషాదేవి చెప్పారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సబ్ కలెక్టర్ కల్పశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోనూ మౌలిక వసతులు కల్పించడంతోపాటు వైద్య విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇందులో భాగంగా వైద్య కళాశాల, వృత్తివిద్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయం, ఉద్యాన, విద్యుత్తు, హౌసింగ్ తదితర శాఖల అధికారులు నివేదికలు రూపొందించి అందజేయాలని సబ్ కలెక్టర్ కల్పశ్రీ సూచించారు. జీసీసీ డైరెక్టర్ సునీత, పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు షరీఫ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు గాబ్రియేలు, రవికుమార్, ఏడీఏ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు పార్టీ సభ్యుడి లొంగుబాటు

ఎటపాక, న్యూస్‌టుడే: మావోయిస్టు పార్టీ సభ్యుడు మడకం హిడమ (18) ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో ఓఎస్‌డీ జగదీష్ ఎదుట శనివారం లొంగిపోయాడు. అనంతరం ఓఎస్‌డీ వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతల్నార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జబ్బగుట్ట గ్రామానికి చెందిన హిడమ 2022లో ప్రాంతీయ కమిటీలో దళ సభ్యుడిగా చేరాడు. గతేడాది నుంచి ప్లాటూన్ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. కుందేర్ అటవీ ప్రాంతంలో 2023లో జరిగిన ఎదురుకాల్పుల్లో పాల్గొన్నాడు. ఆ ఘటనలో ఆరుగురు భద్రతా సిబ్బంది, ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఏడాది రేఖపల్లి-కోమట్‌పల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు, ఇద్దరు భద్రతా దళ సభ్యులు మరణించారు. హిడమ పేరున రూ. లక్ష రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని హిడమకు అందేలా చర్యలు తీసుకుంటామని ఓఎస్‌డీ చెప్పారు. సీఐ కన్నపరాజు, సీఆర్‌పీఎఫ్ 141, 212 బెటాలియన్స్ అధికారులు, ఎస్సై అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

లొంగిపోయిన మావోయిస్టును సత్కరిస్తున్న పోలీసు అధికారులు

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

• Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
• 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

KRISHNAM VANDE JAGAD-GURUM



క్రిష్ణం వందే జగద్గురుం

Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.

క్రిష్ణ పరమాత్మ మాత్రమే పూజకు అర్హుడు మరియు ఏకైక గురువు. శత్రువు ఎవరైనా సరే నిర్భయంగా ఉండండి. జప ఆన్‌లైన్‌లో - క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి ఈ క్రింది మంత్రాన్ని ప్రాక్టీస్ చేయండి. ప్రహ్లాదుడిలా అజేయుడిలా మారండి, శత్రు వినాశాయ - దేవి ప్రత్యంగిర లేదా వారాహి ఆశీర్వాదాలు మరియు రక్షణ కూడా మీరు ఈ శ్రీ క్రిష్ణ నరసింహ మంత్రాన్ని జపించినపుడు వెంటనే లభిస్తాయి. జప సాధన సహాయం కోసం https://x.com/SriKrishnNrsimh ఆన్ లైన్‌లో సంప్రదించండి. మీరు ధర్మ లేదా భక్తి మార్గంలో ఉన్నట్లయితే తప్పక మీకు నేను సహాయం చేస్తాను.

7th July - ANURADHA NAKSHATRA - అనురాధ నక్షత్ర
ప్రేమమూర్తులైన గోమాత మరియు స్త్రీల రక్షణ కోసం ప్రేమ గెలుపు కోసం జపించండి
శుచి, అశుచి ఈ రెండు పట్టించుకోకుండా ఎప్పుడైనా మంత్రం జపించవచ్చు
(మాంసాహారం తినేవారు కూడా సందేహించకుండా జపించవచ్చు)
Sri Krishna Narasimha Japa Song 1
Krishn Krishn Krishnaa Krishnaa; Krishn Krishn Krishnaa Krishnaa; Krishna Om Krishna Namo Krishna Bhagavate Sree-Krishna-Vasudevaya Namah
క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా, క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా
క్రిష్ణ-ఓం క్రిష్ణ-నమో క్రిష్ణ-భగవతే శ్రీ-క్రిష్ణ-వాసుదేవాయ నమః
Sri Krishna Narasimha Japa Song 2
Krishna Bhakt Sreenivasa Rao Challa క్రిష్ణ భక్త శ్రీనివాస రావు చల్లా
srikrishnanarasimha@srikrishnanarasimha.org

ANIL NEERUKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
ANITS
UGC AUTONOMOUS | nirf | A+ NAAC | NBA
EAPCET CODE: ANIL
Affiliated to Andhra University | Approved by AICTE
www.anits.edu.in

UG PROGRAMMES OFFERED
CSE | CSE(AI&ML) | CSE(DATA SCIENCE) | IT
ECE | EEE | CIVIL | MECH | CHEMICAL | BBA
CSE (CYBER SECURITY) | BIOTECHNOLOGY | BMS

100% Placements
Dedicated linkage with Megha Engineering & Infrastructures Ltd for EEE, Mechanical, Civil, Chemical & ECE
meil

PG PROGRAMMES OFFERED
CONTROL SYSTEMS | CSE(DATA SCIENCE) | MACHINE DESIGN
VLSI & EMBEDDED SYSTEMS | FOOD PROCESSING TECHNOLOGY
CSE(AI&ML) | STRUCTURAL ENGINEERING
MBA (HOSPITAL ADMINISTRATION)

P Akileswar-CSE 48 LPA amazon
Sneha Kiran-CSE 44 LPA amazon
Deepshika-ECE 44 LPA amazon
Madhu Mita-CSE 38 LPA EQUINIX
Viswamohan-CSE 31.5 LPA amazon
Manikanta-CSE 31.3 LPA amazon
Priyanka-CSE 27 LPA Walmart

• 100% tuition fee waiver for students who secure EAPCET rank less than 1000
• 50% concession for students who secure EAPCET rank between 1000 – 2000
• AC bus service extended to Srikakulam & Anakapalli

For admissions contact: 871200 5999, 87120 08222
Near Three Temples, Sangivalasa, Bheemili Mandal, Visakhapatnam Dist, AP.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు కమ్మ కులస్థుల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ కులస్థుల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం జులై 6న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **91549 18858, 80080 01686** ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నెంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

ముడుపులు ఇచ్చుకో.. ఇష్టమొచ్చినట్టు కట్టుకో..!

జోన్-3 పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భవనం ప్లాన్‌లో మూడు అంతస్తులకు అనుమతి తీసుకుని అనధికారికంగా నాలుగో అంతస్తు నిర్మాణం.. 20 అడుగులు కూడా లేని రోడ్డులో నాలుగు, ఐదు అంతస్తుల భవనాల నిర్మాణం.. ఇలా జోన్-3 పరిధిలో జోరుగా అక్రమాల కట్టడాలు కొనసాగుతున్నాయి. అయినా పట్టణ ప్రణాళికా విభాగ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా శివాజీపాలెం, మద్దిలపాలెం, ఇసుకతోట, కేఆర్ఎం కాలనీ, చైతన్యనగర్, జయభేరి షోరూం రహదారి, చినవాల్తేరు, ఎంవీపీకాలనీల్లో ఇష్టారాజ్యంగా అంతస్తులు లేస్తున్నాయి.

జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి..: అనధికార నిర్మాణాలతో జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతుండగా, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ సిబ్బంది జేబులు నిండుతున్నాయి.

★ వాస్తవంగా జీవీఎంసీ నుంచి భవన నిర్మాణం ప్లాన్ (ఒక ఫ్లోర్)కు అనుమతులు తీసుకోవాలంటే రూ.40వేల వరకు ఫీజు చెల్లించాలి. నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించాలంటే కనీసం రూ.30 లక్షల నుంచి రూ 40 లక్షల వరకు టీడీఆర్ కొనుగోలు చేయాలి. ఇంత మొత్తం చెల్లించకుండా తప్పించుకోవడానికి కొందరు భవన యజమానులు అధికారులు, కింది స్థాయి సిబ్బందికి రూ.5లక్షల వరకు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటున్నారు.

★ ఫలితంగా అక్రమ కట్టడాలకు సక్రమ నిర్మాణాలుగా ధ్రువీకరణ వచ్చేస్తోంది.

శివాజీపాలెం డాక్టర్స్‌కాలనీలో అదనపు అంతస్తు నిర్మాణం

ఎక్కడెక్కడ జరుగుతున్నాయంటే..: శివాజీపాలెంలో శివాజీపార్కు ఎదురుగా ఉన్న రహదారిలో అనుమతులు పొందకుండా, ఎటువంటి ఫీజులు, టీడీఆర్‌లు కొనుగోలు చేయకుండా నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించారు. జయభేరి షోరూం పక్కన 60 అడుగుల రహదారిలో ఇటీవల ఓ భవనంపై నాలుగో అంతస్తు వెలసింది. దీనికి ఎటువంటి అనుమతులు లేవు. అదే విధంగా మద్దిలపాలెం నుంచి శివాలయానికి వెళ్లే మార్గంలో రహదారి కనీసం 10అడుగులు కూడా ఉండదు. ఇక్కడ ఏకంగా నాలుగు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు.

★ 20వ వార్డు ప్రశాంతినగర్ పార్కు సమీపంలో ఇటీవల అనధికారికంగా ఆరో అంతస్తు నిర్మించగా జీవీఎంసీ సిబ్బంది స్లాబుకు రంధ్రాలు పెట్టి విడిచిపెట్టారు. కొన్ని నెలల తరువాత యజమాని భవన నిర్మాణం పూర్తి చేసి రంగులు కూడా వేశాడు. పట్టణ ప్రణాళిక అధికారులకు తెలిసే ఇదంతా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వార్డుల్లో సచివాలయ కార్యదర్శులదే హవా..

వార్డుల్లో సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శుల హవా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా కార్యదర్శుల్లో కొందరు వైకాపా నేతలకు అనుకూలంగా పనిచేస్తుండటం గమనార్హం. శివాజీపాలెం, ఇసుకతోట, చినవాల్తేరు ప్రాంతాల్లో కార్లు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నారు. వాటిల్లో వైకాపా నాయకులవీ ఉన్నాయి. వాటిపై కార్యదర్శులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

★ దీనిపై జోన్-3 ఏసీపీ మధుసూదనరావు వివరణ కోరగా అక్రమ నిర్మాణాలను తొలగించడానికి వెళితే పలువురు ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సీలేరులో గిరుల సోయగం

లోయర్ సీలేరు ప్రాజెక్టులోని పర్యాటక ప్రాంతాల్లో ప్రకృతి రమణీయ దృశ్యాలు మదిని దోచేస్తున్నాయి. శనివారం ఉదయం వర్షం కురిసి తగ్గాక తర్వాత పోరెబే జలాశయం వద్ద సీలేరులో వచ్చిన గిరుల సోయగంతో పాటు నింగి, నీరు ఏకమైనట్లు కనిపించిన ప్రకృతి రమణీయ దృశ్యాలు అబ్బురపరిచాయి. – న్యూస్‌టుడే, మోతుగూడెం

పోరెబే జలాశయం వద్ద ప్రకృతి రమణీయ దృశ్యం

పాపికొండల విహారయాత్రకు మూడు బోట్లు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోచవరం పర్యాటక రేవు నుంచి శనివారం మూడు బోట్లలో 180 మంది పర్యాటకులు పాపికొండల సందర్శనకు వెళ్లారని కంట్రోల్ రూమ్ మేనేజర్ రాజేశ్ చెప్పారు. గోదావరిలో వరద ఉద్ధృతి దృష్టిలో ఉంచుకుని పర్యాటక బోట్ల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బోట్లను పోలీస్, రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేసిన తర్వాత అనుమతిస్తున్నారు.

పోచవరం రేవులో బోట్ల వద్ద పర్యాటకులు

సమ్మె విజయవంతం చేయండి

హుకుంపేట, న్యూస్‌టుడే: ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ కొండలరావు పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు, కాఫీ లైజన్ వర్కర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. శ్రీను, వాసు, బొంజుబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

బరకాల పంపిణీ

దేవీపట్నం, న్యూస్‌టుడే: పెంకుటిళ్లు శిథిల స్థితికి చేరి వర్షాలకు ఇబ్బంది పడుతున్న దేవారం ఎస్సీ కాలనీ వాసులకు ఎంపీటీసీ సభ్యుడు జగదీష్‌చంద్ర శనివారం బరకాలు పంపిణీ చేశారు. సర్పంచి రమాదేవి, ఆదివాసీ జేఏసీ ఉపాధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు.

శతశాతం రాయితీపై విత్తనాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అధిక దిగుబడి, పోషకాలున్న ఇంద్రావతి, వేసవి రాగి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం చింతపల్లిలో వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. రైతు సేవా కేంద్రాల ద్వారా శతశాతం రాయితీపై ఆదర్శ రైతులకు రాగి విత్తనాలు అందిస్తున్నామన్నారు. గత ఏడాది సాగు చేయకుండా ఉన్న పొలాల్లో ఈఏడాది తప్పనిసరిగా పంటలు వేయాలని పేర్కొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టండి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ప్రజాసమస్యలపై దృష్టి సారించాలని జనసేన మండల అధ్యక్షుడు ముంతాజ్ సాయికృష్ణ సూచించారు. వడ్డిగూడెంలో కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రమీలారాణి, అంజనరావు, పవన్ కల్యాణ్, సింహాద్రి, కామేశ్వర, రాజేశ్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి మృతికి సంతాపం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలం పూడి ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రౌతుల విష్ణు అనారోగ్యంతో మృతి చెందారు. గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన విష్ణు చింతపల్లిలో కుటుంబంతో నివాసముంటున్నారు. వారం రోజుల క్రితం అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం పరిస్థితి విషమించి మృతి చెందారు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

2200 పాఠశాలల్లో బేస్‌లైన్ పరీక్షలు

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా 2200 పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం డీఈవో బ్రహ్మాజీరావు పర్యవేక్షణలో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించినట్లు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకురాలు ఎల్.రజని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా వారిని ఎ, బి, సి, డిలుగా విభజించి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. సహాయ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకట్ సాహిత్, డీడీ పాడేరు మండలంలోని తలారిసింగి గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం బాలుర ఆశ్రమ, హుకుంపేట మండలం మఠంబొడ్డాపుట్టు జి.పి.ఎస్, దూరువీధి ఎంపీపీ పాఠశాలల్లో బేస్ లైన్ పరీక్షలను తనిఖీ చేశారు. ఎం.బొడ్డాపుట్టు

విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్, డీడీ రజని

పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పరీక్షల పత్రాల మూల్యాంకనం సక్రమంగా చేసి విద్యార్థుల స్థాయిలను గుర్తించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని ఐటీడీఏ పీవో సింహాచలం ఉపాధ్యాయులకు సూచించారు. బందపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడంతోపాటు అనారోగ్యానికి గురైన వారికి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ఎంతమంది పిల్లలు, గర్భిణులు, బాలింతలు వస్తున్నారని ఆరా తీశారు.

బందపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో సింహాచలం

ఏడాదిలో ఎన్నో కార్యక్రమాలు

పాడేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మినుములూరులో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పథకాలు వివరించారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ముందు పేర్కొన్న మేరకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛను పెంపు అమలు చేశామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. సర్పంచులు చిట్టమ్మ, పాండురంగస్వామి, వెంకటరాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

రేఖపల్లిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో ఎమ్మెల్యేగా ధనలక్ష్మి, ఎమ్మెల్సీగా అనంతబాబు ప్రజలకు ఏం చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి, తెలుగు యువత నాయకుడు నరేశ్ హితవు పలికారు. రేఖపల్లిలో శనివారం మాట్లాడుతూ.. జగన్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే శిరీషాదేవిని విమర్శించే నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదన్నారు. నరసింహరావు, ప్రకాశరావు, చంద్రశేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

ఐదేళ్లలో మీరేం చేశారు : తెదేపా

ఎటపాక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెదేపా మండల కమిటీ మండిపడింది. ఎటపాకలో సమావేశంలో నేతలు మాట్లాడారు. వైస్ ఎంపీపీ కుమారి, ఎంపీటీసీ సభ్యులు దేవి, కృష్ణకుమారి, సర్పంచులు రాజులు, శివకనకరాజు, నాయకులు రమేష్‌బాబు, మంగేశ్వరరావు పాల్గొన్నారు.

గంగవరం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే శిరీషాదేవిపై మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి విమర్శలు చేయడం దారుణమని తెదేపా నాయకులు పాము అర్జున్, రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు పేర్కొన్నారు. ఐదేళ్లుగా షాడో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనంతబాబు కనుసైగల్లో పనిచేసి ఇప్పుడిలా మాట్లాడటం తగదన్నారు. బుల్లియమ్మ, సత్యవేణి, భానుప్రకాశ్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పక్కాగా ఆక్రమణల తొలగింపు

పాడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను పక్కాగా తొలగించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లు, ఎంపీడీఓలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాల మేరకు వ్యవహరించాలని పేర్కొన్నారు. ఆక్రమణదారులకు ముందుగా ఫారం 1, ఫారం 7 నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిస్తామని ముందుకు వచ్చారని, ఆ మేరకు పనులు జరగడం లేదని పేర్కొన్నారు. డీఆర్ఓ పద్మలత పాల్గొన్నారు.

అధికారుల జాప్యం సరికాదు..: పాడేరుతోపాటు మండల కేంద్రాల్లో ఆక్రమణల తొలగింపు పనుల్లో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని, తక్షణమే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు. పాడేరు పట్టణంలోని పాత బస్టాండుకు వెళ్లే మార్గంలో శనివారం వర్షంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ అక్కడకు చేరుకుని మాట్లాడారు. సోమవారం సమావేశం నిర్వహించి రోడ్డు ఎంతమేర వెడల్పు చేయాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీంతో ఆందోళన విరమించారు. వైకాపా నాయకులు, ఏజెన్సీ ప్రాంత రోడ్డు అభివృద్ధి ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

తెరుచుకున్న పర్యాటక కేంద్రాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: వారం రోజులుగా కురిసిన వర్షాలతో చాపరాయి గెడ్డ ఉద్ధృతంగా ప్రవహించడంతో పర్యాటకుల సందర్శన నిలిపివేశారు. వర్షం తెరిపివ్వడంతో శనివారం దీన్ని పునఃప్రారంభించారు. పర్యాటకులు గెడ్డలో దిగకుండా.. గార్డెన్‌లో సేదతీరారు.

చాపరాయి జలవిహారిలో సందర్శకులు

పెంపుడు శునకాలకు టీకాలు నేడు

పాడేరు, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6న పెంపుడు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.జయరాజు, పశువైద్యాధికారి గణేశ్వరరావు శనివారం తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో ఉన్న పశువుల ఆసుపత్రులకు డోసులు పంపిణీ చేశామని తెలిపారు. యజమానులు ఆసుపత్రులకు తమ శునకాలు తీసుకొచ్చి టీకాలు వేయించాలని కోరారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

అడ్డతీగల, న్యూస్‌టుడే: కేసుల రాజీకి ముందుకొచ్చే కక్షిదారులు లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం పొందవచ్చని అడ్డతీగల మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, మొదటి శ్రేణి మేజిస్ట్రేట్ ఎం.మురళి గంగాధర్ రావు సూచించారు. అడ్డతీగల కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించి 33 కేసులు పరిష్కరించారు. చెల్లని చెక్కు బౌన్స్ కేసులు 2, నాటు సారా కేసులు 5, క్రిమినల్ కేసులు 25 పరిష్కరించినట్లు సిబ్బంది తెలిపారు.

అడ్డతీగలలో వాదనలు వింటున్న న్యాయమూర్తి గంగాధరరావు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్ విజయవంతమైంది. స్థానిక ప్రథమశ్రేణి న్యాయస్థానం ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రాము విచారణ నిర్వహించి 36 కేసులను పరిష్కరించారు. అరకులోయ సర్కిల్ పరిధిలో 17 ఐపీసీ కేసులతో పాటు ఇతర కేసులు పరిష్కరించారు. ఆయా కేసుల్లో కక్షిదారుల నుంచి రూ. 4.26 లక్షలను అపరాధ రుసుంగా వసూలు చేశారు. సీఐ హిమగిరి, ఎస్ఐలు గోపాలరావు, పాపినాయుడు, శ్రీనివాస్‌లతోపాటు న్యాయస్థానం సిబ్బంది చక్రపాణి, మల్లుదొర, మోహన్‌రావు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో బాలలతో పని చేయిస్తున్న 8 మంది యజమానులకు న్యాయమూర్తి ఎ.రాము జరిమానా విధించారని జిల్లా సహాయ కార్మికాధికారి సూర్యనారాయణ తెలిపారు. పాడేరు, అరకు, హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో పలు దుకాణాల్లో గతంలో తనిఖీలు నిర్వహించి 8 మంది బాల కార్మికులను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు.

అరకులోయలో కక్షిదారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రాము

వైభవంగా రథయాత్ర

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: మాచ్‌ఖండ్‌లో శనివారం జగన్నాథస్వామి నామస్మరణ మార్మోగింది. జగన్నాథస్వామి మారు రథయాత్ర కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఒనకఢిల్లీ, మాచ్‌ఖండ్, లమతపుట్టు, మాకవరం, వనుగుమ్మ, రంగబయలు, తలబిరడ, దోడిపుట్టు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి రథాన్ని లాగారు.

మాచ్‌ఖండ్‌లో రథాన్ని లాగుతున్న భక్తులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల, ఏనుగురాయి పంచాయతీ కొండపడ గ్రామాల్లో మారు రథయాత్రను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచి పాండురంగస్వామి పాల్గొన్నారు.

తెదేపా మండలాధ్యక్షుడిగా పూర్ణచంద్రరావు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా మండల అధ్యక్షుడిగా కిల్లో పూర్ణచంద్రరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి, నియోజకవర్గ పరిశీలకులు బుద్దా జగదీశ్ తెలిపారు. పాడేరులో నూతనంగా ఎన్నికైన 17 పంచాయతీల గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, పరిశీలకులతో శనివారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలుపై క్షేత్రస్థాయిలో వివరించాలని పిలుపునిచ్చారు. మండల పరిశీలకుడు దాసుబాబు, లోతుగెడ్డ సర్పంచి సునీల్, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, చల్లంగి లక్ష్మణరావు, అబ్బాయినాయుడు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూర్ణచంద్రరావును అభినందిస్తున్న ఆ పార్టీ నాయకులు

వ్యవసాయ, పర్యాటక రంగాల వృద్ధితో ఉపాధి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మన్యంలో వ్యవసాయ, పర్యాటక రంగాల్లో మౌలిక వసతులు సమకూర్చడం ద్వారా గిరిజన కుటుంబాలకు ఆర్థిక, ఉపాధి ఫలాలు అందించవచ్చని ఎమ్మెల్యే మత్స్యలింగం, ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ ఛైర్మన్ సియారి దొన్నుదొర అన్నారు. అరకులోయ మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్ (సీవీఏపీ)పై ప్రత్యేక అధికారి లోకేశ్వరరావు ఆధ్వర్యంలో ఆరు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై చర్చించారు. నియోజకవర్గంలో శీతలగిడ్డంగి, మినీ రిజర్వాయర్ల నిర్మాణం, రవాణా, రహదారులు, తాగునీరు తదితర అంశాలపై మాట్లాడారు. ఎంపీడీఓ లవరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మత్స్యలింగం, వేదికపై దొన్నుదొర

బురదలో కూరుకుపోయిన లారీ

సీలేరు, న్యూస్‌టుడే: ఆంధ్రా- ఒడిశా సరిహద్దులోని దుప్పిలవాడ పంచాయతీ పిల్లిగెడ్డ వంతెన అప్రోచ్ రహదారిలో బురదలో సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ శనివారం కూరుకుపోయింది. దీంతో ఇరువైపులా భారీగా రాకపోకలు నిలిచిపోయాయి. గత ఏడాది సెప్టెంబరు 8న సంభవించిన తుపానుకు పిల్లిగెడ్డ పాత వంతెన కొట్టుకుపోయింది. రాకపోకలు పునరుద్ధరించడానికి కొత్తగా నిర్మించిన వంతెనను వినియోగంలోకి తీసుకువచ్చారు. అప్రోచ్ రహదారి నిర్మించకుండా కేవలం మట్టి వేసి చేతులు దులుపుకొన్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్రోచ్ రహదారి నిర్మించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

మార్కెట్ కమిటీ సభ్యులుగా ప్రమాణం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, మండల అధ్యక్షుడు ఆచంట శ్రీను రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యులుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారిద్దరూ ఎమ్మెల్యే శిరీషాదేవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాణం స్వీకారంలో రామారావు, శ్రీను

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

కొయ్యూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం రావణాపల్లిలో నేతలతో కలిసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్‌మీటర్లు అమర్చే కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. అదానితో చేసుకున్న సోలార్ విద్యుత్తు ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐ.దేముడు, మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి.సతీష్, సీపీఐ నేతలు కనకరాజు, రాజు, నానాజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: సీపీఐని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. నల్లగొండ పంచాయతీ వై.ఎన్.పాకలు గ్రామంలో కొయ్యూరు మండల సీపీఐ సమితి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. యు.సూరిబాబు, ఐ.దేముడు, డి.సతీష్, వి.నానాజీ, ఐ.రాజు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రావణాపల్లిలో సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నేతల నిరసన

శ్యామాప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: విద్యావేత్త, రాజకీయ నేత, సామాజిక కార్యకర్తగా దేశానికి శ్యామాప్రసాద్ ముఖర్జీ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనితకుమారి అన్నారు. ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. దేశ చరిత్రలో శ్యామాప్రసాద్‌ముఖర్జీ పాత్రపై వ్యాసరచన పోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు అందించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ పీఓలు విజయలక్ష్మి, నాగబాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ పీఓలు

వర్షాకాలంలో అప్రమత్తం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: వర్షాకాలంలో ఆహార జాగ్రత్తలు పాటించాలని అరకులోయ ఎంపీడీఓ లవరాజు అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గన్నెల, అమలగుడ, ఆర్కేనగర్ గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం ఎంపీడీఓ పర్యటించారు. పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని పేర్కొన్నారు. గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	86	78
లైవ్	108	98
డ్రెస్‌డ్	157	166
స్కిన్‌లెస్	178	176

EENADU e Classifieds

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

HOUSE FOR SALE

PENDURTHI

పెందుర్తి- పోలీస్‌స్టేషన్ జోన్ E/F 133 చ॥గ॥ క్రొత్త ఇల్లులు సెల్లార్+ 2BHK & సాయిపురం (JCH) లేఅవుట్‌లో E/F 200, N/F 150 గ॥ స్థలంబు అమ్మకం. 9885357879, 9985449346.

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

JOBS

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

కొయ్యూరు, న్యూస్‌టుడే: ?: కాకరపాడు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో వంటగది, మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ. 11 లక్షలు మంజూరయ్యాయి. వంటగది నిర్మించి, ప్లాస్టింగ్ చేయలేదు. మరుగుదొడ్ల కోసం శ్లాబు వేశారు తప్పితే మిగిలిన పనులు పూర్తి చేయలేదు. – స్థానికులు, కాకరపాడు, ✔: నిధులు విడుదలైనంత వరకు పనులు చేయించాం. మిగతా నిధులు విడుదల కాగానే పూర్తి చేస్తాం. – కె.రాజు, హెచ్ఎం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే రహదారిలో వంతెన వద్ద సత్యసాయి తాగునీటి పథకం పైపులైను మరమ్మతు కోసం తవ్విన గోతిని అలాగే వదిలేశారు. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – సత్యనారాయణ, మారేడుమిల్లి, ✔: గోతిని పూడ్పించి ప్రమాదాలు జరగకుండా చూస్తాం. – శ్రీనివాసరావు, ఈవోఆర్డీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి నుంచి ఏలేశ్వరం వెళ్లే మార్గంలో బొర్నగూడెం వద్ద రహదారిపై ఇనుప రెయిలింగ్ దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. – దుర్గాప్రసాద్. రాజవొమ్మంగి, ✔: పరిశీలించి రెయిలింగ్ మరమ్మతుకు చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఆర్‌అండ్‌బీ ఏఈ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ?: డుంబ్రిగుడ సంతవలసలో గుంటసీమ రోడ్డుకు ఆనుకుని చేతిపంపు మరమ్మతుకు గురైంది. – గొల్లోరి రాందాస్, సంతవలస, ✔: చేతిపంపునకు నాలుగు రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. – గౌతమి, పంచాయతీ కార్యదర్శి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ?: స్థానిక జీసీసీ సూపర్‌బజారు నుంచి పెదగొట్టాలరేవు వీధికి వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. – ఇబ్రహీం, రంపచోడవరం, ✔: సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించాం. – వెంకటరమణ, పంచాయతీరాజ్ డీఈ

మెగా వేడుక.. చర్చా వేదిక!

✦ 10న విద్యాలయాల్లో తల్లిదండ్రుల సమావేశం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం, విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకోవడంతోపాటు క్రమశిక్షణగా మెలిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తరగతుల సమయంలో గురువులు పర్యవేక్షించినా.. మిగిలిన సమయంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళిక రూపొందించింది. ఇందులోభాగంగా ఈనెల 10న ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

» విద్యార్థుల తీరుతెన్నులు, వివిధ అంశాల్లో ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభిప్రాయాలు పంచుకుంటారు. విద్యార్థి ప్రవర్తన, చదువులో రాణింపు, క్రమశిక్షణ తదితర అంశాలపై చర్చిస్తారు. విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థుల మార్కులకు సంబంధించి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తయారుచేసి తల్లిదండ్రులకు అందిస్తారు. రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంపై వివరించి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన బుక్‌లెట్స్ పంపిణీ చేస్తారు.

చింతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

ప్రైవేటు సంస్థల్లోనూ..: గతంలో విద్యాశాఖకు సంబంధించిన కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకే పరిమితమయ్యేవి. ఈ సమావేశాన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అన్ని జూనియర్ కళాశాలలు, పాఠశాలలకు ఇది వర్తించనుంది.

జిల్లాలో వివరాలిలా..

గిరిజన సంక్షేమ ఆశ్రమ	
పాఠశాలలు	: 210
యూపీ	: 605
ఉన్నత	: 1715
గిరిజన గురుకులాలు	: 25
ప్రభుత్వ కళాశాలలు	: 25
విద్యార్థులు	: 1,15,152 మంది

బృంద చిత్రాలు.. విద్యాసంస్థల ప్రాంగణాల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బృంద చిత్రాలు తీసుకునేలా ఫొటోస్పాట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. డ్రీమ్ వాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులతో వారి లక్ష్యాలను దానిపై రాయిస్తారు. అమ్మ పేరిట మొక్కలు నాటేలా ప్రోత్సహిస్తారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి విజయగాథలు, పాఠశాల సాధించిన ప్రగతిని వేదికపై వెల్లడిస్తారు. తల్లిదండ్రులకు పలు రకాల పోటీలు నిర్వహిస్తారు.

ఏర్పాట్లు చేస్తున్నాం..

ఈనెల 10వ తేదీన గురువులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యార్థుల ప్రవర్తన, చదువు, క్రమశిక్షణ తదితర అంశాలపై చర్చిస్తాం. ఈ సమావేశానికి తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నాం. – పనసల ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి, చింతపల్లి

నెలరోజులకే నిలిచిన సంకేతాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: తూటంగి పంచాయతీ బల్లగెడ్డలో బీఎస్ఎన్ఎల్ సేవలు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. గత నెలలో ఇక్కడ బీఎస్ఎన్ఎల్ సేవలు ప్రారంభించారు. నెల రోజులకే సంకేతాలు నిలిచిపోయాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో కొండెక్కాల్సి వస్తోందని చెబుతున్నారు. అధికారులు స్పందించి సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరుతున్నారు.

చెట్టు కూలి నిలిచిన రాకపోకలు

మారేడుమిల్లి: పుల్లంగి పంచాయతీ గుంపెనగండి సమీపంలో పెద్ద మామిడిచెట్టు రహదారికి అడ్డంగా నేలకూలింది. గుంద్రాతి, గుంపెనగండి, పాములమామిడి, బూసిగండి తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని పుల్లంగి ఎంపీటీసీ సభ్యురాలు బున్నమ్మ కోరుతున్నారు.

గుంపెనగండి వద్ద కూలిన చెట్టు

సమస్యల పరిష్కారానికి చొరవ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ)పై శనివారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ.. సమాజంలో సమస్యల పరిష్కారానికి యువత చొరవ చూపాలన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ వీకేటి మహాలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెడ్డాడ పంచాయతీ చెరువుపాలెంలో చింతచెట్టు పడి ఇల్లు ధ్వంసమైన కత్తుల అమ్మన్న కుటుంబానికి జనసేన నాయకులు అండగా నిలిచారు. ప్రస్తుతం చిన్నపాకలో నివాసం ఉంటున్న వారికి జనసేన వీరమహిళ విశాలక్ష్మి తదితరులు శనివారం బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు అందజేశారు. రవిబాబు, చిన్నారెడ్డి, భాస్కరరెడ్డి, లావణ్య, వీరపురెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

ఎరువుల కొరత రాకుండా చర్యలు

ఎటపాక, న్యూస్‌టుడే: గోదావరికి వరద లొచ్చే ఆస్కారం ఉన్నందున ఎరువుల కొరత రాకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని జనసేన నాయకులు మారాసు గంగాధర్ కోరారు. వ్యవసాయాధికారి రమేష్‌ను శనివారం కలిసి ఈ మేరకు విన్నవించారు. వెంకట్, లోకేష్ ఏవోను కలిసిన వారిలో ఉన్నారు.

బదిలీలపై విచారణకు డిమాండు

కూనవరం, న్యూస్‌టుడే: గత నెల చివరి రోజున జరిగిన ఎస్జీటీల బదిలీల్లో అధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆదివాసీ మెడికల్ హెల్త్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జోగయ్య ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి బదిలీలపై విచారణ చేపట్టాలని డిమాండు చేశారు. కోతులగుట్టలో శనివారం ఆయన మాట్లాడుతూ.. బదిలీల్లో సీనియారిటీకి, వితంతువులకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఆమేరకు పట్టించుకోకుండా పైరవీలకు పెద్దపీట వేశారన్నారు. ఈ విషయమై పీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. శశిశర్, రామకృష్ణ, మహేశ్వర, నాగమణి, దివ్యభారతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆదివాసీలకు శాపంగా ఆనకట్ట నిర్మాణం

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ఆనకట్ట నిర్మాణం ఆదివాసీలకు శాపంగా మారిందని ప్రజా నాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు విమర్శించారు. కూనవరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ ఆనకట్ట వల్ల గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుర్గారావు, సుబ్బారావు, కన్నారావు, రాధాకృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మోడు.. ముప్పుంది చూడు!

గూడెంకొత్తవీధి ప్రధాన రహదారిలో పెట్రోల్ బంక్ సమీపంలో ఏపీ ఎఫ్‌డీసీ కాఫీతోటలో ఉన్న భారీ వృక్షం రోడ్డువైపు ఎండిన మోడుపై వాలింది. మోడుపై కొమ్మ ఆధారంగా ఇది ఉండిపోయింది. ప్రతిరోజూ వందలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో మోడు విరిగినా, కొమ్మ జారినా ప్రమాదం జరిగే ముప్పు ఉంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ ఏఈఈ జయరాజ్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా.. ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి

ప్రధాన రహదారిపై వాలిన భారీ వృక్షం

ఛత్రంమాటున చదువు!

ఆ గ్రామంలోని పాఠశాలకు మూడు భవనాలున్నాయి. వీటిలో రెండింటికి అసలు పైకప్పులే లేవు. మిగిలిన ఒక భవనం పైకప్పు రేకులు పాడయ్యాయి. చిన్నపాటి వాన కురిసినా కారిపోతోంది. అరకులోయ మండలంలోని గన్నెల పంచాయతీ సబక గిరిజన సంక్షేమ ప్రభుత్వ పాఠశాల పైకప్పు నుంచి ధారగా వర్షం కురుస్తుంటే.. గత్యంతరం లేని విద్యార్థులు గొడుగులు వేసుకుంటూ విద్యనభ్యసిస్తున్నారు.

గొడుగులు వేసుకొని చదువుకుంటున్న విద్యార్థులు

మిగిలిన రెండు భవనాల్లోనూ చిన్నపాటి ట్రైల్స్, గోడలు ఉన్నప్పటికీ పైకప్పు లేకపోవడంతో వినియోగించలేని పరిస్థితి నెలకొంది. – అరకులోయ, న్యూస్‌టుడే

రేకులు పోయిన భవనం

తాగునీటి సరఫరాకు అంతరాయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రతికూల వాతావరణంతో విద్యుత్తు సరఫరాలో తరచూ ఇబ్బందులు తలెత్తుతుండటంతో సత్యసాయి రక్షిత తాగునీటి పథకం నుంచి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. పది రోజులుగా గిరిజన గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కుట్రవాడ వద్ద ఏర్పాటు చేసిన నీటిశుద్ధి ప్లాంటులో పాములేరు వాగు నీటిని శుద్ధిచేసి మారేడుమిల్లి, రంపచోడవరం, వై. రామవరం, గంగవరం, అడ్డతీగల మండలాల పరిధిలోని సుమారు 125 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్తు సరఫరా తరచూ నిలిచిపోతోంది. ఫలితంగా నీటిశుద్ధి జరగక గ్రామాలకు తాగునీటి సరఫరా ఆగింది. వర్షాకాలంలో కొండవాగుల నీరు తాగేందుకు అనువుగా లేదని, చేతిపంపులు సక్రమంగా పనిచేయకపోవడంతో తాగునీటికి అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నిరుపయోగంగా సత్యసాయి మినీట్యాంకు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

అరకులోయ, న్యూస్‌టుడే: ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. సుంకరమెట్ట, పెద గంగుడి గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. పెదగంగుడి గ్రామంలో పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్థులు కోరగా.. నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు శివరామకృష్ణరాజు, తెదేపా నాయకులు బొరి లక్ష్మి, పాడి చందు, సంజీవరావు, రాజ్ కుమార్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సుంకరమెట్టలో పథకాలు వివరిస్తున్న ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు శివరామకృష్ణ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడ మండలంలోని గుంటగన్నెల, గుంటసీమ, తూటంగి, కొర్రా పంచాయతీ కేంద్రాల్లో తెదేపా సీనియర్ నాయకుడు ఆనంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, చిన గెన్ను, సీతారాం, బొంజుబాబు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై ఇంటింటి ప్రచారం

కూనవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచాలని తెదేపా మండల అధ్యక్షుడు ప్రభాకరరావు సూచించారు. పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులతో సమావేశమయ్యారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కన్యాకా పరమేశ్వరి, అప్పారావు, ప్రసాద్, వెంకన్న, సునీత, సత్యనారాయణ పాల్గొన్నారు.

కూనవరంలో సమావేశమైన తెదేపా నాయకులు

మన్యంలో భాజపా బలోపేతానికి కృషి

చింతపల్లి, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్‌ను శనివారం చింతపల్లి ప్రాంతానికి చెందిన భాజపా, అనుబంధ సంఘాల నాయకులు విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి మన్యంలో భాజపా బలోపేతానికి కృషి చేయాలని మాధవ్ పిలుపునిచ్చారు. కేంద్ర కాఫీబోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, భాజపా ఎస్టీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి లకే భాస్కరరావు, గూడెంకొత్తవీధి మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత్, నేతలు శివకుమార్ పాల్గొన్నారు.

మాధవ్‌కు అభినందనలు తెలుపుతున్న కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, నాయకులు

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించండి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఆశ్రమ విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మాంగదయ్య సూచించారు. మారేడుమిల్లి మండలం తాడేపల్లి, రంపచోడవరం మండలం బూసిగూడెం ఆశ్రమ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు బేస్‌లైన్ టెస్టులు నిర్వహించాలన్నారు.

తాడేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న డీడీ రుక్మాంగదయ్య

అటవీ వనాల అభివృద్ధికి ప్రాధాన్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అటవీ వనాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని రేంజ్ అధికారి ఎం. మురళీకృష్ణ అన్నారు. ముంచంగిపుట్టు రేంజ్ అధికారిగా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. తిరుపతిలో టాస్క్‌ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. రేంజ్ కార్యాలయానికి నూతన భవనాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఎఫ్ఎస్ఓలు నారాయణపడాల్, కార్తిక్, సుజనశ్రీ, ఎఫ్‌బీఓలు శ్రీను, రామారావు, అనూష తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో నర్సరీలు పరిశీలిస్తున్న మురళీకృష్ణ

డొంకరాయి జలవిద్యుత్కేంద్రంలో తనిఖీలు

జలవిద్యుత్కేంద్రం వద్ద సీఈ రాజారావు, అధికారులు

మోతుగూడెం: సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజారావు డొంకరాయి జలవిద్యుత్కేంద్రం, ప్రధాన ఆనకట్టను శనివారం సందర్శించారు. ఆనకట్ట వద్ద జరుగుతున్న గేట్ల గైడ్ రోలర్ల మరమ్మతు, ఐరన్ బకీల ఏర్పాటు, పెయింటింగ్ పనులను తనిఖీ చేశారు. జలవిద్యుత్కేంద్రంలో విద్యుదుత్పత్తి వివరాలు తెలుసుకున్న అనంతరం బోటుపై వెళ్లి ప్రధాన ఆనకట్టను పరిశీలించారు. అక్కడి నుంచి జెన్‌కో ఆసుపత్రికి చేరుకుని వైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను నిల్వ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. సీఈ వెంట సివిల్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ భాస్కర్‌రావు, ఏడీఈ శ్రీనివాసరావు, ఏఈ శివశంకర్‌రావు ఉన్నారు.

పరిసరాల శుభ్రతతో రోగాలకు దూరం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో రోగాలకు దూరంగా ఉండొచ్చని జిల్లా పంచాయతీ అధికారి కేపీ చంద్రశేఖర్ అన్నారు. సింగర్బ, కె.కోడాపల్లి గ్రామాల్లో శనివారం పర్యటించారు. సింగర్బలో సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వ్యర్థాల సేకరణపై పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామస్థులకు తడి, పొడి చెత్తను వేరు చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. చెత్త బుట్టలు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఉప ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి రవిశాస్త్రి పాల్గొన్నారు.

సింగర్బలో గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్

ఐదు కి.మీ.. ప్రత్యక్ష నరకం

రహదారిని పరిశీలిస్తున్న రామారావు

రాజవొమ్మంగి: బడదనాంపల్లి - బొర్రంపేట మార్గంలో ప్రయాణం ప్రత్యక్ష నరకంలా మారిందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామారావు పేర్కొన్నారు. ఈ రహదారిని గిరిజనులతో కలిసి శనివారం పరిశీలించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అల్లూరి, అనకాపల్లి జిల్లాలను అనుసంధానం చేసే ఈ రహదారిని అభివృద్ధి చేయకుండా వదిలేయడం సరికాదన్నారు. రాజవొమ్మంగి నుంచి నర్సీపట్నం, తుని, కోటనందూరు, కంఠారం, బాలారం తదితర గ్రామాలకు రోజూ వందలాది మంది ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మధ్యలో సుమారు ఐదు కి.మీ. దూరం రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి లక్కవరప్పాడు నుంచి రాజుపేట వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. రమణ, నాగరాజు, సుబ్బారావు, లక్ష్మి పాల్గొన్నారు.

బాలల్లో నైపుణ్యాల మెరుగుకు చర్యలు

అడ్డతీగల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల ప్రగతి, నైపుణ్యాలు తెలుసుకునేందుకు బేస్‌లైన్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని జడ్పీ పాఠశాల, ఆశ్రమ పాఠశాలలు, అనిగేరు, భీముడుపాకలు, పాపంపేట, వీరభద్రపురం, రాజానగరం పాఠశాలల్లో శనివారం పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. తెలుగు మాధ్యమంలో అక్షరాలు, పదాలు, వాక్యాలు, ఆంగ్లంలో పదాలు రాయడం, కథలు చదవడం, గణితంలో కూడికలు, తీసివేతలు వంటి వాటిపై పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల ప్రగతిని అంచనా వేయనున్నట్లు పేర్కొన్నారు. అడ్డతీగల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, మంగరాజు, సీఆర్పీలు రవికుమార్, రమణ పాల్గొన్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు శనివారం నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షను రాష్ట్ర తరల్ ఇన్‌ఛార్జి హరిబాబు పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. రాష్ట్ర తరల్ ఏఎంవో భాస్కర్, ఏఎస్‌వో సింహాచలం, హెచ్ఎం ఎం.మత్స్యరాజు, ఉపాధ్యాయులు నాగమణి, రామలక్ష్మి పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: జీనబాడు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో పరీక్షలను ఏటీడబ్ల్యూవో శ్రీనివాసరావు తనిఖీ చేశారు. మండలంలో 3 నుంచి 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు చిలకలగెడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైమన్ తెలిపారు.



చిలకలగెడ్డలో పరీక్షలు పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు సైమన్

అడ్డతీగల: పరీక్ష పత్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

ప్రకృతి సాగుతో మేలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో పంటల దిగుబడులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఏఎస్‌డీఎస్ సంస్థ క్లస్టర్ మేనేజర్ సాయిచైతన్య సూచించారు. రేఖపల్లిలోని సంస్థ కార్యాలయంలో శనివారం సేంద్రియ రైతులతో సమావేశమయ్యారు. నారుమళ్లలో మెలకువలు, చీడపీడల నివారణకు ద్రవ, ఘన బీజామృతం తయారీ విధానాలను వివరించారు. చింతూరు, వీఆర్‌పురం మండలాలకు చెందిన పది గ్రామాల రైతులకు చిన్న టిన్నులు, పెద్ద డ్రమ్ములు, పాత్రలు, స్టావ్‌లు అందజేశారు. మీనా, ముత్యాలరావు, రవి పాల్గొన్నారు.

గొమ్ముకొత్తగూడెంలో అవగాహన కల్పిస్తున్న రైతు సాధికార సంస్థ సభ్యులు

ఎటపాక, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో పెరటి మొక్కల పెంపకంపై రైతు సాధికార సంస్థ ప్రతినిధులు శనివారం అవగాహన కల్పించారు. కృష్ణవరం క్లస్టర్ పరిధిలోని గొమ్ముకొత్తగూడెం మహిళలు, రైతులకు రిసోర్స్ పర్సన్ వెంకట్ ప్రకృతి వ్యవసాయంలో మెలకువలను వివరించారు. పురుగుమందుల వినియోగంలోకి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. డ్వాక్రా సంఘాల మహిళలు, వీఓలు, వీఓఏ కుమారి పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా.కమల అన్నారు. లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. రోగులకు ఏ మందులు ఇస్తున్నారు.. ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉంది అని ఆరా తీశారు. మందుల నిల్వలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. వైద్యాధికారిణి మంజుభార్గవి పాల్గొన్నారు.

మందులు పరిశీలిస్తున్న కమల

హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులు రద్దు చేయాలి

హుకుంపేట, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం జారీచేసిన జీఓ నం.51ను రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వహించి జీవో పత్రాలు దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో హక్కులు, చట్టాలను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. సంఘ నాయకులు సోమన్న, కృష్ణారావు, లక్ష్మణరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. అనంతగిరి గిరిజన సంఘం కార్యాలయంలో గిరిజన సంఘం నాయకులు నాగులు మాట్లాడుతూ.. జీవో నం. 51ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో ప్రతులను దహనం చేశారు. చిన్న గంగులు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం: గన్నెల పంచాయతీ చీడివలస, జొండం పంచాయతీ కొత్తవలస, జన్నిప పంచాయతీ కంజరితోట గ్రామాల్లో గిరిజనసంఘం, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు జోసి, అప్పలస్వామి, దేవరాజు, సింహాద్రి పాల్గొన్నారు.

హుకుంపేటలో జీవో ప్రతులు దహనం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన చట్టాలను విస్మరించి ప్రధాని మోదీ అల్లూరి మన్యం ప్రాంతాన్ని అదానీ, అంబానీకి ధారాదత్తం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.లోకనాథం విమర్శించారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతగిరి మండలంలోని పెదకోట, జీనబాడు, గుజ్జెలి, చిట్టంపాడు ప్రాంతాల్లో ఏడు వేల ఎకరాల భూమిని సమీకరించి హైడ్రోప్రాజెక్టు కట్టబెట్టేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స, అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సీపీఎం నాయకులు సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
ఆదివారం జులై 6, 2025

నంద.. నంద.. జగన్నాథ

హరేకృష్ణ గోకుల క్షేత్రం ఆధ్వర్యంలో శనివారం గుంటూరు నగరంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర. ఎమ్మెల్యే గళ్లా మాధవి, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రహదారులను ఊడుస్తూ సేవలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

నారసింహుని ఆదాయం రూ.56.72 లక్షలు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి, దిగువ ఆలయానికి అన్నదానం విరాళాలు కలిపి మూడ్నెల్లకు రూ. 56.72 లక్షల ఆదాయం సమకూరింది. ఎగువ పానకాలస్వామి ఆలయానికి రూ.25.52 లక్షలు, దిగువ ఆలయానికి రూ.30.57 లక్షలు, అన్నదానానికి రూ.63,049 వచ్చాయి. శ్రీవారి ఆలయానికి రూ.87,409 హుండీ ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్ సునీల్‌కుమార్ తెలిపారు.

జిల్లావ్యాప్తంగా పరిష్కారమైన కేసులు: 10,726

బాధితులకు అందిన పరిహారం: రూ.50.96 కోట్లు

మృతిచెందిన వైద్యుడి కుటుంబానికి పరిహారం చెక్కు నమూనా అందజేస్తున్న జిల్లా జడ్జి సాయికల్యాణ్ చక్రవర్తితో అదనపు న్యాయమూర్తులు, బీమా అధికారులు

10,726 కేసుల పరిష్కారం

మెగా లోక్ అదాలత్‌లో రికార్డు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే

జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌కు భారీ స్పందన లభించింది. మూడు నెలల అనంతరం జరగడంతో కక్షిదారులు రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకున్నారు. న్యాయసేవాధికారసంస్థ శనివారం సాయంత్రం తెలిపిన వివరాల ప్రకారం.. తొలిసారిగా జిల్లాలో అత్యధిక స్థాయిలో 1,069 సివిల్ కేసులు, 9,580 క్రిమినల్ కేసులు, ఇతరాలు కలిపి పరిష్కరించినవి 10,726. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్‌చక్రవర్తి జిల్లా కోర్టులో లోక్‌అదాలత్‌లను ప్రారంభించారు. కక్షిదారులకు పూర్తిస్థాయిలో మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చిన్నచిన్న కేసులనూ రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే సమాజానికి కూడా మంచిదని హితవు పలికారు. లోక్‌అదాలత్‌లో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కూడా పాల్గొన్నారు. కేసుల విచారణ జరుగుతున్న తీరును పరిశీలించి, పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు వీఏఎల్ సత్యవతి, వై.నాగరాజ, సీహెచ్ వెంకట నాగశ్రీనివాసరావు, ఆర్.శరత్‌బాబు, కె.నీలిమ, షమ్మి పర్వీన్ సుల్తానా బేగం తమ కోర్టుల్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించారు. మిగిలిన న్యాయస్థానాల్లో ఉన్న న్యాయమూర్తులు వారి పరిధిలోని కేసులను పరిష్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ్‌చక్రవర్తి, లోక్ అదాలత్ కార్యదర్శి జియావుద్దీన్‌లు పర్యవేక్షించారు.

★ 2022లో ఓ ఉపాధ్యాయుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ. 1.10 కోట్ల పరిహారాన్ని బీమా సంస్థ చెల్లించేలా న్యాయమూర్తులు ఉత్తర్వులిచ్చారు.

★ రాష్ట్రస్థాయిలో కేసుల పరిష్కారంలో గుంటూరు జిల్లాకు రెండోస్థానం దక్కినట్టు తెలిసింది.

★ టాటా బీమా సంస్థ అత్యధికంగా 45 వాహన ప్రమాద కేసులను పరిష్కరించుకుని బాధితులకు రూ. 6 కోట్ల నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది.

★ నేషనల్, న్యూఇండియా బీమా కంపెనీలు కూడా అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించుకున్నాయి. ★ అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంతో కక్షిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

యువ వైద్యుడి మృతికి రూ.1.40 కోట్ల పరిహారం

పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన యువ వైద్యుడు కృష్ణంశెట్టి శ్రీధర్ మృతికి గుంటూరు జిల్లా న్యాయస్థానంలో రూ.1.40 కోట్ల నష్టపరిహారాన్ని చెల్లించేందుకు బీమా కంపెనీ అంగీకరించింది. శనివారం జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో ఈ కేసు విచారణకు వచ్చింది. పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన డాక్టర్ శ్రీధర్ ఆ ప్రాంతంలో భార్యతో కలిసి ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. గతేడాది నవంబర్ 16న పిడుగురాళ్లలో ఆయన్ని లారీ ఢీకొట్టడంతో మృతి చెందారు. ఈమేరకు ఆయన భార్య, పిల్లలు, తల్లి నష్టపరిహారం చెల్లించమని లారీకి చెందిన టాటా బీమా కంపెనీపై కేసు దాఖలు చేశారు. శనివారం బీమా కంపెనీ అధికారులతో జిల్లా జడ్జి బి.సాయికల్యాణచక్రవర్తి, అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ చర్చలు జరిపారు. రూ.1.40 కోట్లు చెల్లించేందుకు బీమా కంపెనీ అధికారులు అంగీకారం తెలపడంతో కేసు పరిష్కారమైంది.

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ (గుంటూరు)

కమీషన్ల మత్తులో నాణ్యత చిత్తు

జీఎంసీలో తీరిది

2.... 1... 1... 0.5... 2... 2... 0.5... 3... 3.... 1

ఈ అంకెలేంటి అనుకుంటున్నారా...!
వీటి వెనుక చాలా 'అర్థం' ఉంది

జీఎంసీ పరిధిలోని ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అధికారులకు.. ప్రజాప్రతినిధులకు చెల్లిస్తున్న కమీషన్ల శాతాలివి. కనిష్ఠంగా 13%.. గరిష్ఠంగా 16% మేర కమీషన్లు వెళ్తుంటే పనుల్లో నాణ్యత కనిపించేదెక్కడ?

నగరంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రహదారులు, కాలువలు, కల్వర్టుల నిర్మాణాలకు సంబంధించి రూ. 90 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉండగా.. రూ. 150 కోట్ల పనులు టెండర్ల దశలో ఉన్నాయి. గుత్తేదారులు కనీసం 5 నుంచి 10 శాతం మిగులు ఉండాలని చూస్తారు. ఇదిపోగా.. కమీషన్ల శాతాన్ని కూడా కలిపితే పనులు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. థర్డ్ పార్టీ క్వాలిటీ ఏజెన్సీలతో కూడా కుమ్మక్కై బిల్లులు మంజూరు చేయించుకుంటున్నారు. దీనిపై ప్రజాసంఘాల నుంచి తీవ్ర ఆరోపణలు రావడంతో ఇటీవల నాణ్యత పరిశీలన బాధ్యతలను సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలకు అప్పగించారు.

ఫాతిమానగర్‌లో నిర్మించిన సైడుకాలువ | ఆర్టీవో కార్యాలయం రోడ్డులో నిర్మాణంలోని డివైడర్

తీరు మారలేదు..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పనులను ఓ ముఖ్య ప్రజాప్రతినిధికి చెందిన గుత్తేదారులే పంచుకుని నాణ్యత లేకుండా చేశారు. ఇటీవల వర్షాలు, ఈదురుగాలులకు సంపత్‌నగర్‌లో డివైడర్‌పై ఉన్న వీధి దీపాల స్తంభాలు పడిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా పరిస్థితి మారలేదు. కొంతమంది అధికారులు స్వలాభాన్ని చూసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు. గతేడాది ఆగస్టు, డిసెంబరు నెలల్లో ప్రధాన రహదారుల ప్యాచ్‌వర్కులు, అంతర్గత రహదారుల మరమ్మతులను పైపైనే చేసి మమ అనిపించడంతో ఇప్పుడవి గోతులమయంగా మారాయి.

పనులు ఇలా...

■ జేకేసీ కాలేజీ రోడ్డు మహాలక్ష్మి బార్ నుంచి ఆర్టీవో కార్యాలయం వరకు చేపట్టిన డివైడర్ పనుల్లో నిబంధనల మేరకు 20ఎంఎం కాంక్రీట్ మిక్స్ చేయాలి. కానీ.. 10ఎంఎం వాడుతున్నారు. నాణ్యత పరీక్షల కోసం ఆర్టీవో కార్యాలయం వద్ద మాత్రం పక్కాగా చేశారు.

■ ఇటీవల ఫాతిమాపురం ప్రాంతంలో మురుగు కాలువలను వంకరటింకరగా నిర్మించారు. ఇందులో నీరు ముందుకు కదలని పరిస్థితి. స్థానికులు ఫిర్యాదు చేయడంతో అడుగు భాగంలో పేరుకుపోయిన పూడికను తొలగించారు.

■ గుంటూరువారితోట శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయం డ్రెయిన్ల అడుగు భాగంలో మురుగునీటిలోనే కాంక్రీట్ వేసి పనులు కానిచ్చేశారు. ఇది ఎంతకాలం ఉంటుందో చెప్పక్కర్లేదు.

నకిలీ విత్తనాల ఏరివేత

గుంటూరులో 13 బృందాలతో వ్యవసాయ శాఖ తనిఖీలు

రూ.4.72 కోట్ల విలువైన మిరప విత్తనాల విక్రయం నిలిపివేత

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: ఖరీఫ్ ప్రారంభమైన వేళ రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా వ్యవసాయ శాఖ అధికారులు టాస్క్‌ఫోర్స్ బృందాలతో తనిఖీలు చేపట్టారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఏడీ మోహనరావు

గుంటూరు నగరంతో పాటుగా రూరల్ మండలంలోనూ శనివారం ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. విత్తన దుకాణాలు, మాన్యుఫ్యాక్చరింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు, రిటైల్, హోల్‌సేల్ దుకాణాలపై 13 టాస్క్‌ఫోర్స్ బృందాలు తనిఖీలు చేశాయి. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మిరప, ఇతర పంటల విత్తనాల అమ్మకాలను నిలిపివేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు రూరల్ మండలం పరిధిలో పలు చోట్ల జరిగిన తనిఖీల్లో 704.84 కిలోల మిరప విత్తనాలను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తుండడాన్ని అధికారులు గుర్తించారు. వీటి విలువ రూ.4.72 కోట్లుగా తేల్చారు. ఇతర పంటలకు సంబంధించి 293.85 కిలోల విత్తనాల అమ్మకాలు నిలిపివేయగా వాటి విలువ రూ.5.64 లక్షలుగా గుర్తించారు. విత్తన చట్టానికి విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నందున అమ్మకాలను నిలిపి వేసినట్లు అధికారులు తెలిపారు. దుకాణదారులంతా చట్టానికి లోబడి విక్రయాలు చేయాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కూడా అనుమతులు పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పకుండా బిల్లు తీసుకోవాలని, ప్యాకెట్, ల్యాట్ నంబర్లను గమనించాలని సూచించారు. విత్తనాలు నాటి తిరిగి పంట ఇంటికొచ్చే వరకు రైతులు బిల్లులను భద్రంగా ఉంచుకోవాలన్నారు. సాగులో విత్తనం వలన ఏదైనా నష్టం జరిగితే అందుకు బిల్లులు ఉపయోగపడతాయని ఏడీఏ నాగేశ్వరరావు తెలిపారు. లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. తనిఖీల్లో సహాయ సంచాలకులు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్యకు జీఎంసీ నోటీసులు

స్థల వివాదం విషయమై హాజరు కావాలని సూచన

ఈనాడు, అమరావతి: గుంటూరు జిల్లా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్యకు గుంటూరు నగరపాలకసంస్థ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఓ స్థల వివాదం విషయమై ఈ నెల 8న తన కార్యాలయంలో హాజరు కావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు అందులో పేర్కొన్నారు. కిలారు రోశయ్య తమ స్థలాన్ని కబ్జా చేశారని, 2009లో తన భర్తను కారుతో ఢీకొట్టించారని గుంటూరు శారదాకాలనీకి చెందిన విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ రాజారావు భార్య గుమ్మడి భారతి పలుమార్లు పోలీసు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మిర్చియార్డు సమీపంలో 1980లో ఎకరం 23 సెంట్ల భూమిని కొనుగోలు చేశామని.. అందులో 2009 వరకు పత్తిసాగు చేశామని పేర్కొన్నారు. రోశయ్య ఆ పొలాన్ని తనకు విక్రయించాలంటూ ఇబ్బంది పెట్టడంతో పాటు.. ఒప్పుకోలేదని తన భర్తను కారుతో ఢీకొట్టించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా ఆ స్థలంలో అక్రమ కట్టడాలు చేస్తున్నారంటూ గుమ్మడి భారతి బంధువు ఉప్పలపాటి మునెయ్య మూడు రోజుల క్రితం కమిషనర్‌తో పాటు పట్టణ ప్రణాళిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పనులు నిలిపివేయించారు. వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు ఈ నెల 8న ఉదయం 11 గంటలకు గుంటూరు కార్పొరేషన్‌లోని తన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని.. గుమ్మడి భారతి, కిలారి రోశయ్యలకు కమిషనర్ పులి శ్రీనివాసులు తాఖీదులు పంపారు. 2019లో వైకాపా తరపున పొన్నూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన రోశయ్య ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు.

విలువైన భూములిస్తున్నాం..

మెరుగైన ప్యాకేజీ ఇవ్వండి

రాజధాని భూసమీకరణ గ్రామసభల్లో రైతులు

పొన్నెకల్లులో గ్రామసభ అడ్డగింత

అమరావతి, తాడికొండ, న్యూస్‌టుడే: రాజధాని అవసరాలకు చేపట్టిన రెండో విడత భూసమీకరణపై శనివారం గుంటూరు జిల్లా తాడికొండ మండలం గరికపాడు, నిడుముక్కలలో గ్రామసభలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయగా.. పొన్నెకల్లులో గ్రామసభను అడ్డుకున్నారు. గరికపాడు గ్రామసభలో రైతులు మాట్లాడుతూ.. సమీకరించే భూముల్లో ఏ సంస్థలు ఏ ప్రాంతాల్లో ఏర్పాటవుతాయో ముందుగా తెలియజేస్తే అయోమయం తొలగిపోతుందన్నారు. నిడుముక్కలలో రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామం గుంటూరుకు సమీపంలో ఉన్నందున భూముల విలువ ఎక్కువగా ఉందని, ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించిన ప్యాకేజీ కంటే మెరుగ్గా ఇవ్వాలని కోరారు. పొన్నెకల్లులో గ్రామసభను ప్రారంభించడానికి తహసీల్దారు మెహర్‌కుమార్ సిద్ధం కాగానే.. రైతులు కేకలు వేస్తూ అడ్డుకున్నారు. తమ భూములు విలువైనవని, భూసమీకరణకు ఇవ్వబోమంటూ నిరసన తెలిపారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసరావు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కొందరు రైతులు వినలేదు. గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో ఈ గ్రామసభను రద్దు చేస్తున్నట్టు ఆర్డీవో ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భూసమీకరణకు అభ్యంతరం తెలిపిన రైతులను తప్పుపట్టాల్సిన అవసరం లేదని, వారి మనోభావాలను గౌరవించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాజధాని విస్తరణ కారణంగానే ఈ ప్రాంతంలో భూముల విలువ పెరిగిందన్న విషయాన్ని గుర్తించి, రైతులు సహకరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. తాడికొండ మండలంలో రైల్వే ప్రాజెక్టు, విమానాశ్రయం, క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు వస్తున్నాయని.. అందుకే ల్యాండ్ బ్యాంక్ కోసం ప్రభుత్వం భూసమీకరణ చేస్తోందని పేర్కొన్నారు.

పొన్నెకల్లులో గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

భరోసా ఇవ్వండి - ఫణి, నిడుముక్కల

భవిష్యత్తులో ఎవరు అధికారంలోకొచ్చినా మాకు రక్షణ ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. భూములు ఇవ్వడానికి మేం సిద్ధమే. మాలో ఉన్న భయాందోళనను ప్రభుత్వం తొలగించాలి. అమరావతి రైతులు పడ్డ కష్టాలు చూశాం. వారికి అండగా మేం కూడా ఉద్యమాలు చేశాం.

భారం తగ్గించి.. బాధ్యతలు పంచి..!

ఈనాడు - అమరావతి

క్లస్టర్లుగా మారిన గ్రామ, వార్డు సచివాలయాలు

కేటగిరీ	జనాభా	ఉద్యోగులు
ఎ	3500 పైబడి	8
బి	2500-3500	7
సి	2500 లోపు	6

జనాభా ఎక్కువగా ఉన్నచోటేమో సిబ్బంది సరిపడా ఉండరు.. వీరు అధికంగా ఉన్నచోట జనసంఖ్య తక్కువగా ఉంటోంది. చాలాఏళ్ల పాటు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇదీ పరిస్థితి. కూటమి ప్రభుత్వం ఈ అవస్థలకు చెక్ పెట్టింది. సచివాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు అందులోని ఉద్యోగుల సేవలను సమర్థంగా వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో క్లస్టర్ల వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. తద్వారా రెండు సచివాలయాలను ఒక క్లస్టర్ పరిధిలోకి మారుస్తున్నారు. తద్వారా సిబ్బంది కొరతను అధిగమించడానికి అవకాశం ఏర్పడినట్లయింది.

ఉపయోగం ఇలా..

గ్రామ, వార్డు సచివాలయాలకు శాశ్వత భవనాల్లేకపోవడం సమస్యగా ఉంది. ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయడంలోనూ ఇబ్బందులుండేవి. గతంలో కొంతమంది ఉద్యోగులు సిఫార్సు లేఖలతో తమకు అనుకూలమైన సచివాలయాల్లో ఏళ్ల తరబడి తిష్ట వేశారు. దీంతో కొన్నిచోట్ల కొరత వేధించేది. బదిలీలూ ఉండేవికావు. డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం, వీఆర్వో తదితర సిబ్బంది పుష్కలంగా ఉన్నా.. ఇంజినీరింగ్, వెల్ఫేర్, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు స్థానాలు చాలాచోట్ల ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల ప్రజలకు సేవలు పూర్తిస్థాయిలో అందేవి కావు. క్లస్టర్ విధానం వల్ల ఈ ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉంది.

జిల్లాలో పరిస్థితి ఇలా..

గ్రామ సచివాలయాలు	: 232
వార్డు సచివాలయాలు	: 336
గుంటూరు కార్పొరేషన్‌లో వార్డు సచివాలయాలు	: 207
ఉండాల్సిన ఉద్యోగులు	: 6,111
ప్రస్తుతం ఉన్నవారు	: 5,082

మార్పులు ఎలాగంటే..

తాజా మార్పులతో జిల్లాలో 568 గ్రామ సచివాలయాలు 284 క్లస్టర్లుగా మారాయి. జీఎంసీలో 207 వార్డు సచివాలయాలను 104 క్లస్టర్లుగా మార్చారు. వీటి పరిధిలోని జనాభా ఆధారంగా మూడు గ్రేడ్లుగా విభజించారు. ఈ ప్రకారమే సిబ్బందిని కేటాయించారు. కేటగిరీ ప్రాతిపదికనే బదిలీలు చేశారు. అయినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు కుప్పలుతెప్పలుగా రావడంతో అధికారులు ఓ దశలో తలపట్టుకోవాల్సి వచ్చింది. చివరకు నిబంధనల ప్రకారమే సర్దుబాట్లు చేశారు.

ఎక్కువ ఉంటే వేరే విధులు

ఏఎన్ఎంలలో కొందరికి ఉద్యోగోన్నతి రావడంతో ఆ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇతర ఉద్యోగులను రేషనలైజేషన్ కింద సర్దుబాటు చేయగా.. మిగిలినవారికి వేరే బాధ్యతలు అప్పగించడంపై అధికారులు దృష్టి పెట్టారు. విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా కొందరి సేవలు వినియోగించుకునేందుకు కసరత్తు చేస్తున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి.

కౌలు చెల్లింపునకు సీఆర్డీఏ సమాయత్తం

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు 11వ సంవత్సరపు వార్షిక కౌలు చెల్లించటానికి సీఆర్డీఏ సిద్ధమవుతోంది. రైతులు భూములు ఇచ్చి 10 సంవత్సరాలు పూర్తి కావడంతో మరో 5 సంవత్సరాలు కౌలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆర్థిక శాఖ వద్ద ఏర్పడిన సాంకేతిక సమస్యను పరిష్కరించి కౌలు డబ్బులు చెల్లించటానికి సమాయత్తమవుతున్నట్లు సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ తెలిపారు. గతంలో సుమారు 29 వేల మందికి ప్రభుత్వం ఏటా వార్షిక కౌలు చెల్లిస్తూ వచ్చింది. వారసుల పేరు మీద బదలాయించిన భూములు, రక్త సంబంధీకులకు బహుమతిగా ఇచ్చినవి, అమ్మకాలు జరిగిన భూముల రైతుల పేర్లను తొలగించడం, బ్యాంకుల వివరాల్లో తప్పులు, గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలను పరిశీలించి జాబితాల తయారు చేస్తున్నారు.

WALK IN INTERVIEW
MARKETING VICE PRINCIPAL
❖ Degree Completed ❖ Min. 1 year Marketing experience
❖ Age: above 25 years ❖ Salary: upto ₹.20,000/-
❖ Having good communication skills
❖ Local candidates preferred.
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE
HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
LOCATION
3/11, BRODIPET, GUNTUR.
9248733357
PAVAN ADS

Dr.Anjireddy Charitable and Educational Trust
Dr.Anjireddy College of Pharmacy
Guntur Road, PIDUGURALLA-522413.
WALK-IN-INTERVIEW
for the following posts will be conducted at the College campus on 8th & 9th July 2025.
Urgently required the following vacancies at Dr.Anjireddy College of Pharmacy
❖ PRINCIPAL - M.Pharmacy with 10+ years of teaching
❖ VICE PRINCIPAL - 8+ years of teaching, MPT (Physiotherapy) with 5years teaching experience
❖ DRIVER - with heavy licence and 10 yrs experience
Interested and Qualified persons can contact the office at the above address with all certificates and testimonials.
91772 28448, 98663 00099

LALITHA GROUP OF HOSPITALS
HEARTY WELCOME
TO
Prof. Dr. U.Veeramma
MD., DM., Neurology.
Former HOD,
Dept. of General Medicine,
GGH, Guntur.
Joining as Senior faculty in Neurology Department
@ Lalitha Group of Hospitals, Guntur
By :
Directors, Faculty & Staff

భవిష్యత్తు బంగారుమయం చేద్దాం

పీ-4కు 12,700 నిరుపేద కుటుంబాల గుర్తింపు

మంగళగిరి, న్యూస్‌టుడే: విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఛైర్మన్‌గా వ్యవహరించే పీ-4 బంగారు కుటుంబాలు పథకం నిర్వహణ కమిటీ శనివారం మంగళగిరి, తాడేపల్లి నగర పాలక కార్యాలయంలో శనివారం ఉదయం సమావేశమైంది. కమిషనర్ అలీంబాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతోపాటు ఏపీ-ఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రవి కుమార్ వేమూరి పాల్గొన్నారు. వారం రోజుల్లో 1,000 మంది పీ-4కి మార్గదర్శకులుగా గుర్తించాలని సమావేశం సంకల్పించింది. ఇప్పటికే నగరంలో వివిధ వార్డు సచివాలయాల ద్వారా 12,700 నిరుపేద కుటుంబాలను గుర్తించారు. ఆయా కుటుంబాల్లో విద్య, ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వడం వంటి మూడు అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని వారిని సామాజికంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మార్గదర్శకులుగా ఎవరైనా ముందుకు రాదలచుకుంటే పీ-4 వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుందన్నారు. అట్టడుగు కుటుంబాలను గుర్తించి వారి భవిష్యత్తు బంగారుమయం చేసేందుకు సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలు చేయూత ఇచ్చే విధంగా ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కమిషనర్ అలీంబాష తెలిపారు. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అడిషినల్ కమిషనర్ శకుంతల, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులతో సమావేశమైన రవికుమార్ వేమూరి, అలీంబాషా

బడి పండగకు వేళాయె..!

● 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్-2.0
● 'గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు' సాధించేలా యత్నం

దుగ్గిరాల, న్యూస్‌టుడే

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ఈ నెల 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం2.0)కు సన్నాహాలు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గతేడాది ఈ సమావేశం విజయవంతం కావడంతో ఈసారి అంతకుమించిన ఉత్సాహంతో చేయాలని అధికారులు చెబుతున్నారు. టీచర్లకు, తల్లిదండ్రులకు మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడడానికి, కలిసి విద్యార్థుల అభ్యసనపై చర్చించడానికి ఇది దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈసారి నిర్వహించే కార్యక్రమం గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కేలా యత్నాలు చేస్తున్నారు. మెగా పీటీఎంకు ఒక సాక్ష్యంగా ఉండేలా ఎవరో ఒకరు పేరు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయాలి. సాక్ష్యంగా ఉండే వ్యక్తి మొదట్లో ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండాలని, ఆ వ్యక్తి ఉదయం 9 గంటల నుంచి స్కూలులో మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఉండి ఫోటోలు తీసి యాప్‌లో పొందుపరచాలని చెప్పారు. ఒక ఉద్యోగి ఉదయం నుంచి తన విధులు మానేసి వచ్చి స్కూలులో కూర్చుంటారా అనేదానిపై కొంత వ్యతిరేకత వ్యక్తం అయింది. దీంతో సవరణ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కాకుండా వేరే ఎవరో ఒక వ్యక్తి పేరు సాక్ష్యంగా రిజిస్ట్రేషన్ చేస్తే చాలని సమగ్ర శిక్ష పథక రాష్ట్ర సంచాలకుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆ వ్యక్తి కార్యక్రమం ఫోటోలు తీసి యాప్‌లో పొందుపరచాలి. ఈ సాక్ష్యం అనేది గిన్నిస్ బుక్ రికార్డు కోసమేనని తెలిపారు.

తెనాలిలో మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో ఎంపీటీఎం ఆకృతిలో విద్యార్థులు - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఆ రోజు ఏం చేయాలంటే

★ తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు తొలుత స్వాగతం పలకాలి. ★ ప్రతి విద్యార్థిని అతని తల్లిదండ్రులతో ఫోటో తీసుకోవాలి. ★ పిల్లలతోపాటు పెద్దలు కూడా తరగతి గదిలో కూర్చుని పిల్లల అభ్యసనా సామర్థ్యాలపై ఉపాధ్యాయులతో చర్చించాలి. ★ గతేడాది ఇచ్చిన హోలిస్టిక్ కార్డులు, హెల్త్ కార్డులపై చర్చించాలి. ★ తల్లుల కోసం ముగ్గులు లేదా నిమ్మకాయ-స్పూన్ లేదా మ్యూజికల్ ఛైర్స్, తండ్రుల కోసం తాడులాగే ఆట ఆడించాలి. ★ మధ్యాహ్నం 11.30 గంటల నుంచి ఒంటి గంట వరకూ స్కూలులో సమావేశం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేలా ప్రసంగాలు. ★ విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనాన్నే తల్లిదండ్రులకు వడ్డించాలి. ★ 'ఒక చెట్టు తల్లి పేరుతో' అనే కార్యక్రమం ఈ ఏడాది ఉంది. 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు తమ తల్లి పేరిట మొక్కలు నాటాలి.

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2021 Model ★ TATA Tippers - 4 No.s ★ Good Condition For Sale ✆ 99496 60655.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

రియల్ ఎస్టేట్ రంగంలో 18 సంవత్సరాల అనుభవం కలిగిన, మా కంపెనీ వేస్తున్న వెంచర్లోకి ఫైనాన్స్ షేర్ కాని భాగస్వామి కాని కావలెను. మంచి ఆదాయం. ✆: 62810 63695.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్ట్‌నర్స్ కావలెను. ✆ 7093632399.

FOR SALE

గుంటూరు, స్కూలికి సంబంధించిన క్రొత్త బెంచెస్, ఫర్నిచర్, ల్యాబ్, కంప్యూటర్స్, ప్రొజెక్టర్స్, టాటా బస్సులు 2016 & 2017 మోడల్, 37 సీటర్ అమ్మకానికి కలవు. 94948 05749.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంక్ లోన్‌తో బైఫెషియల్ ప్యానెల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

పాత బిల్డింగ్స్ పెంకుటిల్లు రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 95051 21245, 98850 16500.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.

EDUCATION

COACHING CENTRES

లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET - 2026. అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Guntur Home Tutions LKG to 10th Class (CBSE / ICSE / State) IIT - JEE / NEET (All Subjects) 83280 97237.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

అశ్విని హోమ్‌కేర్ సర్వీసెస్ చిన్నపిల్లలను చూసుకునుటకు అనుభవంగల కేర్ టేకర్లు, హౌస్ కీపర్స్, పేషంట్స్ కొరకు నర్సులు, ఆయాలు మీ ఇంటి వద్దనే పంపించబడును. గుంటూరు. 88533 83338.

OLD AGE HOME

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/ Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 7997653999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.)) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం, 4వ లైన్‌లో 3 BHK, నార్త్ ఫేసింగ్, 1300 S.Ft., కార్ పార్కింగుతో, 47 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 88868 35467.

ఏటిఅగ్రహారం నాలుగోలైను బోసుబొమ్మ వద్ద శ్రీ రాజరాజేశ్వరి టవర్స్ ఐదవ ఫ్లోర్‌లోని అపార్ట్‌మెంట్ ట్రిబుల్ బెడ్‌రూమ్, 1470 స్క్వేర్ ఫీట్లు అమ్మకానికి రెడీగా ఉన్నది ఫోన్ నెంబర్ 91609 28861.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

గుంటూరు, బ్రాడీపేట, 6/19 వ లైన్, హారిక ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ No. 502, 2 B/R, 1200 S.Ft., 100% వాస్తు, వెస్ట్ ఫేస్ అమ్మకానికి కలదు. 97033 22157.

GORANTLA

గుంటూరు, గోరంట్ల, హోసన్నామందిర్ ఎదురుగా హసిని ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్‌లో 2BHK - 910 SFT, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ నెం: 509, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Ph : 63058 92803.

LAKSHMI PURAM

గుంటూరు, లక్ష్మీపురం, 4 వ లైను సిటీ టవర్స్, ఫ్లాట్ నెంబర్: 504, నార్త్ - ఈస్ట్ ఫేస్, 2B/R ఫ్లాట్ అమ్మకానికి కలదు. 91776 90224.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు, సాయిబాబా గుడి వద్ద, స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య గల అపార్ట్‌మెంట్, 1St ఫ్లోర్, 3 BHK (1528 S.Ft.), ఈస్ట్‌ఫేస్, న్యూ కన్‌స్ట్రక్షన్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 94400 53007.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ 1, Barista ప్రక్కన రోడ్ రెడీ టు ఆక్యుపై న్యూ delux 2bhk, 1250 Sft తూర్పు/ఉత్తరం ఫ్లాట్ Rs.3999/ Sft అమ్మకం. 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్ 2, లోటస్ అపార్ట్‌మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, ఫ్లాట్ 3000 Sq. Ft. ఫ్లాట్ అమ్మకం కలదు. Sft: 5600/-. ఫుల్ ఫినిష్, రెడీటు ఆక్యుపై. 94402 60714.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేస్-1, కనకదుర్గగుడి దగ్గర, మైత్రిగ్రాండ్ అపార్ట్‌మెంట్, 3BHK, 1925 SFT, ఈస్ట్ & వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, రెడీ టు ఆక్యూపై. SFT కేవలం Rs 4,699/- ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE
గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ నందు
4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
రెడీ టు ఆక్యుపై
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
✆**81211 42332**

TENALI

తెనాలి, ఆలపాటి నగర్, బాబా గుడి దగ్గర, SSS పూర్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 302, 3 B/R, 1550 S.Ft., ఈస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. 98486 60841.

GENERAL

Guntur, Pattabhipuram 2nd Lane, East Facing 3BHK Full Finished Flat Ready to Occupy. ✆ 96666 18459, 79899 61410.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైను, teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్స్‌కు, అడ్వాన్స్ బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 98485 87654.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ మెయిన్‌రోడ్డుకి దగ్గరలో 2BHK Flat అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి Ph : 98488 42902.

గుంటూరు, నవభారత్‌నగర్ 4వ లైను, ఆనంద నిలయం అపార్ట్‌మెంట్ నందు F.No: 502, N/F, 2BHK - 870 SFT (47 చ॥గ॥ అన్‌డివైడ్ షేర్) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు Ph : 98491 43390.

VJA, గాయత్రి నగర్, నలంద స్కూల్ ఎదురుగా, వాహిని అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్, నార్త్/ ఈస్ట్ కార్నర్ 2 B/R ఫ్లాట్ (1400 S.Ft.) లిఫ్ట్, 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99895 30361.

సిద్ధార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్ & సెంట్రల్ ఏసి అమ్మబడును. Opp K.L.P. స్కూల్, ఫోన్ : 99089 25555.

చ॥అ॥2525రూ॥లకే 1190 చ॥అ॥ 2BHK, EF, 2nd ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. చేబ్రోలు హనుమయ్య కంపెనీ తురకపాలెం రోడ్ ప్రగతి నగర్, గుంటూరు. Ph : 95506 69293.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల, అమరావతి రోడ్డు 400 మీ॥ సాయి సౌధా అపార్ట్‌మెంట్ రోడ్డు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త ఇండిపెండెంట్ హౌస్ 2 BHK, 2 కార్ల పార్కింగ్ 215 చ॥గ॥ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్. 98495 10021.

ARUNDELPETA

D.NO.31-16-1392, 16/2, అరండల్‌పేట, గుంటూరు. 5 రోడ్ల జంక్షన్, ఉత్తరం ఫేసింగ్ 123 చ॥గ॥ (60x18.3), 40-45 వేలు అద్దె వచ్చు ఇళ్ళు అమ్మబడును. 98661 21632.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ॥ 25,000/-. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

90లక్షలకే 303 చ॥గ॥లో ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. చుట్టుగుంట VIP రోడ్, మణిహోటల్ ఎదురు 60 అడుగుల రోడ్డులో Ph : 95506 69293.

GORANTLA

2BHK-వెస్ట్ ఫేసింగ్ 1215 SFT, ఇండిపెండెంట్ హౌసెస్, టెకుతోట, NextZen స్కూల్ వెనుక, విజయదుర్గాకాలనీ, గోరంట్ల, గుంటూరులో అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర॥ Ph : 70934 30947.

GUJJANAGUNDLA

SVN Colony గుంటూరు 8వలైను D-64 ఉత్తర ఫేసింగ్ ఇండిపెండెంట్ హౌస్ (50x70) అమ్మకానికి కలదు. 93475 36222, 99893 00250.

LAKSHMI PURAM

గుంటూరు, పండరీపురం 6/2 D.No: 5-78-57లో 278 చ॥గ॥ నిర్మించిన 1850 SFT సౌత్ ఫేసింగ్ అన్ని సౌకర్యాలు కల్గిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Ph : 99599 53695.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు భాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర టీచర్స్ కాలనీ నందు 150 చ॥గ॥, 3 ఫ్లోర్స్, 30X45 కొ॥, నార్త్ ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ న్యూ హౌస్ అమ్మకానికి కలదు. ప్రైస్: 1.55 Cr. 62815 32106, 80742 05471.

TENALI

తెనాలి నాజరుపేట సంకా వారి కొట్ల వద్ద 130 చ॥గ॥లోని పడమర, ఉత్తరం రోడ్లు గల కార్నర్ పాత బిల్డింగ్ అమ్మబడును. (65 లక్షలు). ✆: 94417 85910, 98668 33391.

తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లో 350 గ॥లో తూర్పు ఫేస్ 3 అంతస్తుల బిల్డింగ్, సాలిపేటలో 68 గ॥లోని 2 అంతస్తుల బిల్డింగ్, మార్గ్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్-2 అమ్మబడును. ✆: 94927 09987.

EENADU Classifieds

తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్‌ప్లాంట్ రోడ్‌లో 147గ॥లో ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకానికి కలదు. ఉత్తరం ఫేస్ ✆ 91333 91224.

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

260 చ॥గ॥ల ప 30 F రోడ్, ద 25 F రోడ్ ఫేసింగ్‌లతో 7200 Sft 3F+P ల ఇల్లు అమ్మకానికి కలదు. నల్లపాడు Opp KV విద్యాలయమ్ సంప్ర॥ 94407 22987, 94945 62987.

గుంటూరు ATఅగ్రహారం 9 లైన్ 1 అడ్డరోడ్డు తూర్పు దక్షిణం ఫేస్‌లతో 66 1/2 గ॥లో 2 అంతస్తుల న్యూ హోమ్ అమ్ముటకు కలదు. (70 Lac) సంప్ర : 99895 92958.

గుంటూరు, చౌడవరం, RVR ఇంజినీరింగ్ కాలేజి ఎదురు, లలితపీఠం దగ్గర G+1 బిల్డింగ్ (ఒక్కొక ఫ్లోర్ 1000 చదరపు అడుగులు) అమ్మబడును. సెల్. 99484 42168.

గుంటూరు సంగడిగుంట దాసాంజనేయ స్వామి గుడి ఎదురు రోడ్డులో 100గ॥ స్థలంలోని ఇల్లు అమ్ముటకు కలదు. Ph : 96426 96996, 98490 12697.

65గజాల స్థలములో 3 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. నిడుబ్రోలు, విద్యానగర్ 1వ లైను డోర్‌నెం: 4-12-8. 93901 59780.

బాపట్ల పట్టణము మెయిన్‌రోడ్ మరియు నేషనల్ హైవే మధ్యగల రోడ్డు ప్రక్కన గల పటేల్ నగర్ 1వలైనులో బిజెపి ఆఫీస్ ప్రక్కన 5.5 సెంట్ల విస్తీర్ణములో గల 2 అంతస్తుల డాబా అమ్మకమునకు కలదు. ✆ 99498 43944, 94416 49539.

గుంటూరు బ్రాడీపేట 2/21లో 65గజాల G+1 ఇల్లు 45 లక్షలకే బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం ✆ 93810 60509/ 95153 85664.

LAND FOR SALE

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ల మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రామం, డాక్టర్ గారి పొలం సర్వే నెం. 243/A, 249/A, 250 లోని 4 ఎకరముల 96 సెంట్లు మెట్ట, మాగాణి పొలం అమ్మబడును. 85005 70760.

మెగా ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

★ **★రాజధాని అమరావతికి** 90 కి॥మీ॥ లోపు వినుకొండలో 1+2 బెనిఫిట్‌లో రిసార్ట్ డెవలప్‌మెంట్‌తో చ॥గ॥ రూ.800/- లోపు & ఎ॥ రూ.38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. ✆ 90146 52558.

చిలువూరు నుండి నంబూరు వెళ్లే రోడ్ ప్రక్కన, చిలువూరు గ్రామంలో 16సెంట్లు నిమ్మతోట ల్యాండ్ బోర్‌తో అమ్మబడును. ✆ 94407 05034.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్॥ 9951123379/ 9100235956.

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్టూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

PLOT FOR SALE

BAPATLA

బాపట్ల జమేదార్‌పేటలో రేకుల షెడ్డుతో పాటు ఖాళీ స్థలం అమ్మకం రెడ్డి హోటల్ ఎదురు రోడ్ ఉప్పర పాలెం రోడ్. ✆ 6302398091 / 9908007077.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. తక్కువ ధరకే. Ph: 9391032238.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల రైస్ మిల్ రోడ్డులో (to-3rd ఫేస్ RR రోడ్) ఉత్తరం ఫేసింగ్ 30X50 కొ॥గల, 167 గ॥ బ్యాంక్ కాలనీ, పయనీర్ విల్లాస్‌కి దగ్గరలో స్థలం అమ్మకమును కలదు. 83093 14773.

KORITEPADU

1170 చ. అ. గుంటూరు కొరిటెపాడులో 2BHK ₹55 లక్షలు, వెంటిలేషన్, లిఫ్ట్, స్కూల్స్ దగ్గర, కొత్తగా మెరుగుపరచబడింది. M: 8008150703.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు గురవయ్య పత్తిమిల్లు దగ్గర (కొలతలు 60x64) 432 చ॥గ॥ పడమర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం 99497 21457, 90594 66285.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221 చ॥గ॥, ఉత్తరం ఫేస్ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ఇల్లు / గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

NALLAPADU ROAD

ఇండ్ల స్థలం అమ్మకానికి – నల్లపాడు, గుంటూరు 465 గజాలు – ఫ్యామిలీ నివాసం / పెట్టుబడికి అనుకూలం. గుంటూరు -హైదరాబాద్ - అమరావతి హైవేకి కేవలం 1 కి.మీ శుభప్రదమైన ప్రాంతం – ధర చర్చించదగినది. ఫోన్: 9110374350, 9549547071.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1 లో రోడ్డుకి అతి దగ్గరలో స్కూల్స్, కాలేజిలకు, అపార్ట్‌మెంట్, హాస్టల్స్‌లకు పనికివచ్చు 3400 చ॥గ॥ స్థలం అమ్మబడును. 98492 69367.

TENALI

Tenali Gandhi Chowk Polt 229 Sq.yds, W/F Nr. Union Bank Opp: Indus Ind Bank on Rd. 2nd Bit Spot Regn. A.L.Narayana: ✆ 9948021374.

తెనాలి సిద్ధార్థ కాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్‌వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెంరోడ్ పెమ్మసాని పెట్రోల్‌బంక్ ఎదురు ASN మహిళా ఇంజినీరింగ్ కాలేజికి వెళ్ళే దారిలో 220గ॥ (33x58") తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలం (గ॥13500/-) అమ్మకం. ✆ 83416 66937.

తెనాలి మం, అంగలకుదురు గ్రామం, దీమ్మేలా బజారు నందు 154 చదరపు గజాల తూర్పు, పడమర, దక్షిణం బజారులు గల ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. 82475 62506, 93928 48129.

GENERAL

NH65 VJA to Hyd Commercial Plot 1331 Sq.yds, Facing: E/N/W/S, NH65 Facing, North: 180 Ft, Near Paritala (Amaravathi 8Kms.) 9849376783.

అమరావతి తుళ్ళూరులో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న 324 కాలనీలో, 780 చ॥గ॥ స్థలం అమ్మబడును. గజం: 40,000/-. సీరియస్ ఎన్‌క్వైరీస్ మాత్రమే. ✆ 70303 33368.

VJA - GNT హైవే కొలనుకొండ సాయిబాబా గుడి దగ్గర, 33 అ॥ రోడ్డు ఉన్న వెంచర్‌లో, తూర్పు ఫేస్ 200 చ॥గ॥ స్థలం కాంపౌండ్ వాల్, బోరు సౌకర్యంతో అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 77025 77653.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. చ॥గ॥ 8,000/- ✆ 98663 61149, 95504 98827.

సత్తెనపల్లి నర్సరావుపేటరోడ్ నందు పరివర్తన స్కూల్ వద్ద మెయిన్‌రోడ్ దగ్గరలో టౌన్ లిమిట్స్‌లో 17x63 కొలతలు 118 చ॥గ॥ ఖాళీస్థలము అమ్మబడును. Ph: 94405 76271.

గుంటూరు చుట్టుగుంట నుండి VIP రోడ్ చివరనందు గల లాల్‌పురంనందు తక్షణమే గృహ నిర్మాణమునకు అనుకూలముగా ప్లాట్లు అమ్మకానికి కలవు. NH5 నుండి 450 Mts. గజం: 11,500/- ✆ 85559 22234.

తెనాలి సుల్తానాబాద్, నన్నపనేని నగర్‌లో తూర్పు ఫేసింగ్, 40 అడుగుల రోడ్డు గల 267 చ॥గ॥ VGTM, UDA అప్రూవల్ గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 91679 79901.

గుంటూరు, చిలకలూరిపేట హైవే, చౌడవరం, SBI బిల్డింగ్ దగ్గర, మారుతి అపార్ట్‌మెంట్స్ ఎదురు లైనులోని తూర్పు ఫేసింగ్ గల 400 గజాల స్థలం అమ్మబడును. సెల్: 98856 11116.

ఒక గజం రూ. 7,700/- మాత్రమే. 30 అ॥ తారు రోడ్, బుడంపాడు, St. Marys కాలేజ్ ప్రక్కన, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. 95020 20265, 99666 65623.

వారాహి ఇన్‌ఫ్రా వారి CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో అద్భుతమైన డెవలప్‌మెంట్స్, బ్యాంకు లోన్ సౌకర్యంతో గుంటూరులో మరియు అమరావతి రోడ్‌లో కలవు. సంప్రదించండి 83411 52239. P. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. త్వరలో మరికొన్ని వెంచర్స్. ఏజెంట్స్‌కు స్వాగతం.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

గుంటూరు భాగ్యనగర్ '6' వ లైన్, మెయిన్ రోడ్డు ప్రక్కన పడమటి దిక్కున 288 గజాలు (40x64.6) రెండు స్థలాలు అమ్మకమునకు కలదు. 94926 92131.

చీరాల మండలం పేరాల బాలాజీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని విలువైన 4 1/2 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 80082 24578.

అమరావతి రోడ్, మల్లికార్జునపేట, 30 అ॥ల రోడ్, వెస్ట్ ఫేసింగ్ 25X45=125 చ.గ.ల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. గజం 44వేలు. ఫోన్: 90308 07472.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్ట్‌నర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 73864 14017/ 70936 32399.

పొన్నూరుకి 7 కి॥మీ॥ గాయవారి పాలెంలో 12L కి 6 సెంట్లు & 11 కి॥మీ దూరంలో మోదుకూరులో 4.35 సెంట్లులో ఉన్న పెంకుటిల్లుతో సహా 10 L కే! & కొత్త 7 పెద్దవరులో కూడా ✆ 8340816281.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్‌స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

నల్లపాడు, 200గ॥ @ ₹13,499/గజం నల్లపాడు, 150 గ॥ @ ₹10,999/గజం మయూరి ఫేజ్‌లో 200 గజాలు @ ₹ 9200/గజం 2BHK, 3BHK కొత్త ఫ్లాట్స్ - నో బ్రోకర్స్ - 93922 42109.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామములో గల 562 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలరూ॥ బ్రోకర్‌లు లేరు. వివరములకు సంప్ర॥ 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

గుంటూరు, సంతోష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, సాంబిరెడ్డి నగర్‌లో తూర్పు ఫేసింగ్ 150 గజాలు 30x45 కొలతలు గల స్థలం అమ్మకమునకు కలదు. 97032 19071, 91608 66668.

గుంటూరు, అరండల్‌పేట 9/5 లైన్‌లో డొంకరోడ్డు నుంచి 5th స్థలంలో షెడ్డు కూడా కలదు. 158 Sq Yards స్థలము అమ్మకం కలదు. సంప్ర॥ 94924 18653.

GMC లిమిట్స్ పొత్తూరు NH-16కి 1కి.మీ మరియు ORRకు 500 మీటర్స్ దగ్గర్లో 373 గజాల పడమర ఫేస్ ఇళ్ల స్థలం అమ్మకానికి కలదు. గజం రూ.15000/- మాత్రమే బ్యాంకు లోన్ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ చ॥గ॥ 13 వేలకే Hyd హైవేలో RRR దగ్గర నార్కెట్‌పల్లి వద్ద గేటెడ్ కమ్యూనిటీ. DTCP & RERA అప్రూవ్డ్. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సెక్యూరిటీ లాంటి హైక్లాస్ ఎమినిటీస్. బ్యాంక్ లోన్ సౌకర్యం. 9248123419.

గుంటూరు, గోరంట్ల, ఆదిత్రి ఎల్లోరాకి ముందు 200 గజాలు 5 ప్లాట్స్ సేల్, మార్కెట్ రేటు కంటే 10వేలు తక్కువ. Cont:- 95021 68948.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర ఫేసింగ్‌తో, 19 సెంట్ల స్థలము అమ్మకం, సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు, ఏటుకూరు హైవేకి 200 మీ॥ దూరంలో, బొంతపాడు X క్రాస్ రోడ్ దగ్గర, కమ్మ శేషయ్య గ్రౌండ్ వెళ్ళు రోడ్, విష్ణు ప్రియా క్లాంప్లెక్స్ ఎదురు, తూర్పు - ఉత్తరం కార్నర్ బిట్‌లో గల 2,400 చ॥గ॥ స్థలంలో 1000 అ" జిన్నింగ్ మిల్ గోడౌన్, 50 HP పవర్‌తో అమ్మబడును. 98485 69855.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, చాపరాలవారి వీధి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ప్రక్కన 106 చ॥గ॥ షాపు అమ్మబడును. నో బ్రోకర్స్ Ph : 96521 88329 & 93976 03076.

గుంటూరు బెస్ట్‌ప్రైస్ ఎదురు మంగళగిరి రోడ్ వైష్ణవి క్లాత్ మార్కెట్ షాపు నెం. 163 (21x11 కొలతలు) అమ్మకమునకు కలదు. ✆ 94401 20210.

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర, మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబర్ షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

గుంటూరు; రెడ్డిపాలెం, శాంతి అర్చ్ రోడ్డులో 700 చ॥గ॥ స్థలంలో బోర్ వాటర్; 3 ఫేస్ కరెంట్‌తో స్కూల్, కాలేజీ, హాస్టల్‌కు అనుకూలంగా భవన నిర్మాణము (లేదా) గోడౌను నిర్మాణం చేసి ఇవ్వగలము. వివరాలకు ✆ 99495 96999.

గుంటూరు మిర్చియార్డ్ 'Y' జంక్షన్ మెయిన్‌రోడ్‌ను అనుకొని 4200 చ.అ.ల గోడౌన్ ప్రెమిసెస్ + 2600 చ.అ.ల ఓపెన్ స్పేస్ + రెండు (ఆఫీసు & సెక్యూరిటీ) రూములు మొత్తంగా లీజు/రెంట్‌కు ఇవ్వబడును. మిర్చి ఎగుమతులు/ దిగుమతులు, స్టాక్ పాయింట్స్, గోడౌన్స్‌కు అనుకూలం. 89783 69494.

WANTED

GENERAL

తెనాలి చెంచుపేటలోని టీచర్స్ కాలనీ/ రైల్వే కాలనీ/ JMJ కాలేజీ దగ్గరలో/ ఉడా కాలనీలో రోడ్డు పోటు ఉన్న ప్లాటు కొనబడును. ✆: 85000 92034.

PROPERTY FOR SALE

GENERAL

గుంటూరు వారి తోట 1వ లైను గౌడియమటం గుడి వద్ద ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. cell: 9160946500.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE
హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ
(అశ్విని థియేటర్ సెంటర్)
అద్దెకు ఇవ్వబడును.
రెంట్ అనుకూలంగా ఉండును.
అమ్మకానికి ఇవ్వబడును.
రేటు అనుకూలంగా ఉండును.
హాస్పిటల్‌కు ఇవ్వబడును.
31 రూమ్స్ మరియు సువిశాలమైన హాల్.
కాంటాక్ట్:
9440820434 & 9492768117

TO LET

Bapatla District, chirala Venkata Sai Housing Colony beside MGH Colony Duplex House (3BHK) Available for Rent. Cont : 86395 09909, 94402 18547.

3 BHK ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు / రెసిడెన్షియల్‌గా అద్దెకు కలదు. కార్ పార్కింగ్ సౌకర్యం బండ్లమూడి కాంప్లెక్స్, అమరావతి రోడ్డు, గుంటూరు. 94902 17918, 86398 44228.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

గుంటూరు, జిన్నాటవరు గుంటూరు దగ్గర శీలంవారి వీధిలో G.F ఫ్యామిలి పోర్షన్ అద్దెకు కలదు. సంప్రదించగలరు. 87905 34711.

అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ SPగారి బంగ్లా ఎదురు 24గం॥ మంచినీరు అన్ని వసతులతో ఫ్యామిలీకు, బ్యాచిలర్స్‌కు రూ:4000/- నుండి రూ: 11,000/- వరకు అద్దెకు గలవు. 99591 25860.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, మెయిన్‌రోడ్డు, పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1500SFT గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు / ఆఫీసులకు / కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-2 ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌స్టేషన్ ఎదురు, (శ్రీ కన్వెన్షన్ దగ్గర) ఒక్కొక్కఫ్లోర్ 1500 చ॥గ॥ 5 ఫ్లోర్స్ బిల్డింగ్, ఆఫీస్, బ్యాంక్స్, గెస్ట్ రూమ్స్ అద్దెకు కలదు. 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ 6వలైన్‌లో 3200 (1800 + 1400) చ॥అ॥ల 2వ అంతస్తు కమర్షియల్ యూజ్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph : 96426 96996, 98490 12697.

గుంటూరు విజయవాడ రోడ్డులో మహేంద్ర కార్ షోరూమ్ వెనుక, ఒమెగా హాస్పిటల్ ప్రక్కన 12000 Sqft గోడౌను అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ Ph: 98480 20590.

20kv కరెంట్‌తో డొంక రోడ్డు, శ్రీనగర్, GNT లో 400 చ॥గ॥ గోడౌను & అరండల్‌పేట 6/3లో 200 చ॥గ॥ గోడౌను & 13/2 అరండల్‌పేటలో హాస్టల్స్/ ఆఫీసులకు G+1 బిల్డింగ్ విడిగా/మొత్తంగా పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ✆ 93980 61969.

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో G+3 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1825 చ॥అ॥ సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా / విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ మెట్రో షాపింగ్‌మాల్ ఎదురు పద్మజా పెట్రోల్ బంక్ ప్రక్కరోడ్డులో 2500 చ॥అ॥ల 20 అ॥ల ఎత్తు గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అశోక్‌నగర్, 1వ లైను, టిడిపి ఆఫీస్ దగ్గర, డా॥ కళ్యాణ్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్‌లో 1600 S.Ft. బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆: 98854 99979, 94926 01716 & 96525 56678.

గుంటూరు, అరండల్‌పేట 13/1వ లైన్, 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1912 SFT, పార్కింగ్ సౌకర్యముతో బ్యాంక్స్, ఆఫీస్, షాపులకు అద్దెకు ఇవ్వబడును. 92462 23998.

తెనాలి బోస్ రోడ్ శుభం గ్రాండ్ ఎదురు గ్రౌండ్ ఫ్లోర్ 2000 S.Ft., 1st ఫ్లోర్ 1000 S.Ft. (పాత SBH) ప్రస్తుత SBI - బోస్‌రోడ్ బ్రాంచ్ ప్రాంగణం అద్దెకు కలదు. 93473 07111.

గూడౌన్ : తెనాలి ఐతానగర్ SBI ప్రక్క ఈదర రామయ్య వీధిలో రోడ్‌ఫేస్ 2000చ॥అ॥ షెడ్, గూడౌన్, టైల్స్, ఫర్నీచర్, క్యాటరింగ్, డెకరేషన్స్‌కు అద్దెకు ✆ 97047 30699.

చీరాల ముంతావారి సెంటర్‌లోని అన్నా క్యాంటీన్ దగ్గర వున్న కాంప్లెక్స్ 3500 - 4000 feet బిల్డింగ్ అద్దెకు బ్యాంక్స్ కానీ కార్పొరేట్ ఆఫీస్స్ కానీ, బిజినెస్ ఆపరేషన్స్‌కి సూటబుల్‌గా ఉంటుంది టోటల్ బిల్డింగ్ కాంపౌండ్ ఏరియా 14 సెంట్లు కావలసిన వారు ✆ 98401 14428.

గుంటూరు, సిద్ధార్థనగర్ మెయిన్‌రోడ్డు అర్చి దగ్గర 2&3 ఫ్లోర్స్ (ప్రతి ఫ్లోర్ 6000 SFT) సౌత్ ఫేస్ కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. మీడియేటర్ 93462 65333.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్:
9492768117 & 9399924929

JOBS

Wanted Lady Tele Callers. Preferred Young & Energetic, Talktive Persons. Qualification: Inter & Degree. Contact: Worldwide Education Consultant. Lakshmipuram, Guntur. Cell: 90001 33866.

WANTED Home Tutor for 7th Class C.B.S.E at Guntur City. Contact : 98490 18323.

Wanted Male / Female Staff. Qul : BSc Chemistry work at Hall Marking Centre, Lalapet, Guntur. 98856 91529, 99082 53535.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasarao pet, Work timings from 9AM to 6.30 PM. 83310 29045.

Wanted Telecallers Male/ Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.

Wanted Office Asst. (Male) Qua: Any Degree with Computer Knowledge. Maxmuller Publication Guntur. 94941 61313.

Wanted B-Pharmacy/ D-Pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci registration mandatory. And wanted packing & delivery boys, Q: 10th. 63009 75241.

Amaravathi Roofings: Roofing Sheats Distributor looking for Sales executives for Palnadu District with 2 to 3 yrs. Experience, Any Degree/ Diploma. ✆ 95505 33666.

SIMS Group of Institutiona Require Hostel Wardens and Supervisors Male and Female, Qulification any Degree, Interested Candidates Call- Ph:- 76759 63955, 9133858238.

Wanted Accountant with Min 2 Years of Exp.in Tally, GST, TDS & IT Returns for SDCMS Pvt. Ltd., 99854 25111, 87905 15803.

Requires Junior Lecturer (Full time) to handle Classes and Study Hours. GCSS Jr. College, Guntur. Send Resume to Whatsapp : 77804 34600.

Vocational Teacher/ Trainer on Contract basis required for KV, Jaggadiguntapalem, Tenali. Q: B.Tech/ B.E. (ECE) with 1 Yr Exp. ✆: 94414 86931, 90484 83423.

Maths, Physics Teachers Required for 6th to 10th. Q: B.Ed, 2Years Exp. & Computer Faculty to walk in Tenali. ✆ 94926 89319, 92900 26405.

Wanted Primary, High School Telugu, English and Physics Teachers Contact Immediately. Perecherla Ph : 97017 59405, 99123 77669.

Wanted : for 5th to 9th Maths, Social Full Time, and Nursery, LKG Mother Teachers : Sri Pavan EM School, Near Chuttigunta, Guntur. Cell : 98480 53925.

Wanted Part-Time Tutor (Female) Work at AR Tuition Point, Vikas Nagar, 10th Line, near JKC College, Guntur. Ph: 98668 82281.

Wanted Teachers 6th & 7th Maths Geethanjali High School, Guntur. 98857 89700.

Wanted Teachers 1st to 5th all Subjects, 6th to 10th. Telugu, Hindi & Physics Siddhartha School, Venkata Krishnapuram. Ph: 99483 45126.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

ల్యాండ్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేయించుటకు ఏజెంట్లు కావలెను. LIC పోస్టల్ బ్యాంక్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ Govt. రిటైల్ ఎంప్లాయిస్ టీచర్ మంచి జీతం + కమిషన్. 62810 63695.

చీరాల BPCL పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. మంచి జీతం S.S. ఏజెన్సీస్, Opp: రైల్వే స్టేషన్, చీరాల. ✆: 94419 01059.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2 వీలర్ తప్పనిసరి. జీతం॥ 11,000. టైమింగ్స్: 9:30 AM - 8.30 PM. లేడీస్ స్టాఫ్. జీతం॥ 9500. టైమింగ్స్ : 9.30 AM - 7.30 PM. అర్హత॥ 10th కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 99120 25295.

గుంటూరు నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు సివిల్ సూపర్‌వైజర్ కావలెను. గుంటూరు స్థానికులకు మాత్రమే. స్వంత బైక్ కంపల్సరీ. 98667 50786.

Wanted Male/ Female Nurses నర్సులు కావలెను Male/ Female @ Sai Arogya Multi Speciality Hospital, Khajipalem. ✆ 84999 91259.

వినుకొండలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్, GNM, B.Sc నర్సింగ్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 99496 41630.

గుంటూరు, అమరావతిరోడ్డు, టెలికం నగర్‌లో మా ఇంట్లోనే ఉంటూ ఇంటిపని వంటపని చేయుటకు ఏ బాదరబందీలేని ఆడ పని మనిషి కావలెను. జీతం + వసతి, భోజనం కలదు. 97054 51537.

గుంటూరులోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ, Age: 21-45 సం॥, జీతం: 12 వేలు + ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER:
Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER:
3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: **9652966244**
Send CVs to mail:
epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రిసెప్షనిస్ట్లు కావలెను. తెనాలి రైల్వే స్టేషన్ వద్ద నూతనంగా ప్రారంభించిన లాడ్జింగ్ కొరకు సంప్ర॥ 91607 58741, 98667 32178.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ నందు అనుభవం ఉన్న వారు కావలెను. Freshers can also apply జీతం+incentives+TA & DA. 99663 84666, 81066 33166.

ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయీస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, ఆడిటర్స్, గృహిణులు కావలెను. వ.: 25 to 65 Yrs. Q: 10th+ ✆ 95539 97445.

గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ కార్పొరేట్ రెస్టారెంట్ నందు పని చేయుటకు కాఫీ మేకర్, స్టోన్ క్రష్ ఐస్ క్రీమ్ మాస్టర్, నాచురల్ జ్యూస్ చేయుటకు మాస్టర్, స్టీవార్డ్స్‌గా పనిచేయుటకు ఫిమేయిల్ - 5, మెయిల్ - 3, కావలెను ఉండుటకు, భోజనవసతి కలదు. 95732 68961.

గుంటూరు, కొరిటపాడులో నూతనంగా ప్రారంభిస్తున్న మా పీడియాట్రిక్ క్లినిక్ నందు రిసెప్షనిస్ట్ (F) కంప్యూటర్ ఆపరేటర్ (F) ఫార్మసిస్ట్ (F). Q : (B.ఫార్మా / D.ఫార్మా) కావలెను. 63011 15271.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

వరలక్ష్మి ఓల్డ్‌ఏజ్ హోమ్ SVN కాలనీ, గుంటూరు వృద్ధులకు మంచి వాతావరణం, రుచికరమైన భోజనం కలదు. & మా సంస్థలో పనిచేయుటకు వర్కర్స్ (M&F) / భార్యభర్తలు అయినా కావలెను. Ph : 96664 45772.

గుంటూరు, 11/2, అరండల్‌పేట, SR Images సంస్థలో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆: 84658 45211.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

కంప్యూటర్ డిజైనర్, ఐపీ కోఆర్డినేటర్, నర్సింగ్ స్టాఫ్, హెల్పర్స్, ల్యాబ్ టెక్నీషియన్ (నైట్ డ్యూటీ) కావలెను. ✆: 77999 77855.

గుంటూరు నగరంలో ప్రముఖ స్కూల్లో Classical Dance, Western Dance, Chess Masters & Primary Teachers కావలెను. ✆ 9447660603.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి APCRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం/ మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 95731 51860.

గుంటూరు, జెకెసి కాలేజ్ రోడ్డు, విజయపురి కాలనీ, కేబుల్ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. 92464 86068.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్ 8121603579.

గెస్ట్‌హౌస్, ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు వాచ్‌మెన్ జంట కావలెను. గుంటూరు అవుట్ కట్. ✆: 80991 78888, 93976 03138.

US వీసా కలిగిన వంట మనిషి కావలెను. 4 సం॥ల పాప కలిగిన ఫ్యామిలీ కొరకు ఆసక్తిగల వారు Whatsapp Call: 97041 92371.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

వ్యాన్ డ్రైవర్ కావలెను. తెనాలిలో స్కూల్ కొరకు అనుభవజ్ఞులైన వ్యాన్ డ్రైవర్ కావలెను. ✆: 99518 01828.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. వివరాలకు సంప్రదించండి Ph : 87902 33667.

తెనాలి సుల్తానాబాద్‌లోని ప్రముఖ అప్పడాల కంపెనీలో పనిచేయుటకు గుమస్తా (బాక్సులకు బెల్టు వేయవలెను) కావలెను. ఉదయం 8 to సా॥ 7 గం॥ జీతం: 12 వేలు. సంప్ర॥ 74160 61666.

పల్నాడు జిల్లా వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరటమైనది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ క్రింది మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపగలరు. అనుభవం మరియు అర్హతను బట్టి మంచి జీతం ఇవ్వబడును. ఖాళీలు॥ 1. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ & సోషల్ మీడియా స్పెషలిస్ట్, 2. కంప్యూటర్ ఆపరేటర్ (ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్), 3. వ్యక్తిగత సర్వర్. దరఖాస్తులు పంపవలసిన మొబైల్ నెంబర్॥ 9618322244 కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా మీ దరఖాస్తులు పంపవలసినదిగా కోరటమైనది.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 50సం॥పైబడి 10th పాస్ అయినవారు కావలెను. ✆ 81210 09396.

విజయవాడ ఇంట్లో వుంటూ వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడివయస్సు కలిగిన బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన ఆడ వంట మనిషి కావలెను. ✆ 91004 27894.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనిలో పనిచేయుటకు సూపర్ వైజర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 70753 38338.

ప్రముఖ హాల్‌మార్క్ సెంటర్ మంగళగిరి నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ చదివిన వారు కావలెను. Cont: 86887 61183.

ప్రముఖ బీడీ కంపెనీ, బీడీలు-మార్కెటింగ్ చేయుటకు అన్నిమండల కేంద్రాలలో మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం: 15000+5000 (పెట్రోల్ అలవెన్స్). ✆ 7013621199.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

FACULTY/ TEACHERS

Naveena High School, Guntur require qualified Teachers for Maths & Science, English & Social Combinations and Lady P.E.T. 93923 58368.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gvsprojectspvtltd.com ✆ 79950 50571.

పల్నాడు జిల్లా తాళ్లపల్లె గ్రామం మాచర్ల దగ్గరలో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. Exp. 3 సం॥ జీతం: 35,000/-. Contact: 8688010673.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణ పరిధిలోని 4వ వార్డు ప్రధాన రహదారిలోని మలుపు వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారి ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకోవాలి. - ఎ.మోహనరావు, సుబ్బారావు, స్థానికులు

✔ మరమ్మతులు చేయిస్తాం. - అపర్ణ, సహాయ ఇంజినీరు

? 25వ వార్డు ప్రధాన రహదారిలోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - షేక్ పర్వీన్, స్థానికురాలు

✔ వ్యర్థాలు తొలగిస్తాం. - శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి

★ 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని 20వ వార్డు శివారులో పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

స్పందనకు వందనం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం తెనాలి పట్టణ కొత్తపేట, నాజరుపేట ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ దుర్గారావు శనివారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాధి నిరోధక టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఈనెల 6న జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెనాలి పశువైద్యశాల సహాయ సంచాలకుడు జి.నరేంద్ర బాబు పేర్కొన్నారు. ఆయన శనివారం ఆసుపత్రిలో మాట్లాడుతూ.. యజమానులు పెంపుడు కుక్కలకు విధిగా రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ టీకా వేస్తున్నట్లు వివరించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ. (క్వింటా)



అత్యధికం:	1700
అత్యల్పం:	1000
సగటు:	1300

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

జాతీయ లోక్‌అదాలత్‌లో 800 కేసుల పరిష్కారం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి న్యాయస్థానాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యాయి. మొత్తం 669 కేసులు పరిష్కారం కాగా.. రూ. 5.27 కోట్ల పరిహారాలకు సంబంధించి అవార్డులు జారీ అయ్యాయి. 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు పర్యవేక్షణలో 5 బెంచ్‌లు ఏర్పాటు కాగా న్యాయమూర్తులు ఎం.ఇందిరా ప్రియదర్శిని, ఎం.శ్రీధర్, ఎ.పవన్‌కుమార్, వివేక్‌ఆనంద్, పి.రాజశేఖర్ కేసులను విచారించి తీర్పులు వెలువరించారు. సభ్యులు ప్రభావతి, ఖాదర్‌హుస్సేన్, శారద, వెంకయ్య, దయాకర్‌లతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు అన్నం పిన్నారావు, కార్యదర్శి హరిదాసు గౌరీశంకర్, న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు. మొత్తం పరిష్కారం అయిన కేసుల్లో 562 క్రిమినల్ కేసులు, 100 సివిల్ కేసులు, 7 ప్రిలిటిగేషన్ కేసులు ఉన్నాయి. ◆ తెనాలి న్యాయస్థానాల పరిధిలో విడాకులు కోరుతూ దంపతులు లోక్‌అదాలత్‌కు రాగా న్యాయమూర్తులు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, పిల్లల బాధ్యతలు గుర్తు చేశారు. ఈ క్రమంలో దంపతులిద్దరూ విడాకులు వద్దని కలిసి ఉండడానికి అంగీకరించారు.

లోక్‌అదాలత్ నిర్వహణలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి 31వ అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 131 కేసులను పరిష్కరించినట్లు పొన్నూరు మండల సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి వెల్లడించారు. సివిల్ 18, క్రిమినల్ 78, మనోవర్తి కేసు 1, చెక్ బౌన్స్ 7, ఎక్సైజ్ 27 కేసులు రాజీ మార్గం ద్వారా సులభతరంగా పరిష్కరించామని జడ్జి ప్రకటించారు. ఈ కేసుల పరిష్కారం ద్వారా రూ. 38,88,426 పరిహారం కక్షిదారులకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కేసులు విచారిస్తున్న మండల సేవాధికార సంస్థ ఛైర్పర్సన్ జి.రుక్మిణి

దూరం తగ్గింది.. భారం తప్పింది..

మామిళ్లపల్లిలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల

పొన్నూరు, న్యూస్‌టుడే

గతంలో చదువుకునేందుకు పక్క మండలంలోని పాఠశాలకు రాకపోకలు నిర్వహించే సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో 1959లో ప్రాథమికోన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. చుండూరు మండల పరిధిలోని మోదుకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో ప్రవేశం పొందుతున్నారు. మామిళ్లపల్లి గ్రామానికి పాఠశాల 3 కి.మీ. దూరంలో ఉంది.

నెలకు అదనపు వ్యయం

రోజూ రాకపోకలు నిర్వహించడానికి ప్రతి విద్యార్థి నెలకు ఆటోకు రూ. 500 చెల్లిస్తున్నామని చెబుతున్నారు. వీరిలో ఎక్కువ మంది తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేయమని తల్లిదండ్రులు గత వైకాపా పాలనలో అధికారులను కోరారు. గత పాలకులు వారి మాటలను పరిగణలోకి తీసుకోకుండా కాలయాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలగా మారుస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హైస్కూల్లో 8వ తరగతిలో 28 మంది, 9వ తరగతిలో 26 మంది, 10వ తరగతిలో 11 మంది ప్రవేశం పొందారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

మామిళ్లపల్లి హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులు

గతంలో ఇబ్బందులు

తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతి నెల ఆటోకు రూ. 500 చెల్లించాల్సి రావడంతో చాలా సమయాల్లో ఆర్థికపరమైన ఇబ్బందులు పడ్డాను. ఆటోలో ప్రయాణం చేసే సమయంలో చాలా భయంగా ఉండేది. ప్రస్తుతం మా గ్రామంలోనే హైస్కూల్‌ను ఏర్పాటు చేయడంతో సమస్యలు తప్పాయి. **- షేక్ సమీరా, 10వ తరగతి**

సైకిల్‌పై వెళ్లేవాడిని..

8వ తరగతి నుంచి ప్రతి రోజు పాఠశాలకు సైకిల్ పైనే రాకపోకలు నిర్వహించా. రహదారి గోతులమయంగా మారడంతో ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే సమయంలో సైకిల్ పాడై పోయింది. వర్షాకాలంలో రాకపోకలు నిర్వహించడానికి నానా ఇబ్బందులు పడ్డా. గ్రామంలో హైస్కూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. **- చంద్ర మహేష్, 9వ తరగతి**

అన్న క్యాంటీన్ పరిశీలన

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ మహాలక్ష్మీపతిరావు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వరసలో నిల్చున్న వృద్ధులు, దివ్యాంగులను గుర్తించి ముందుగా భోజనం పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ వల్లూరు మహా లక్ష్మీపతిరావు అన్న క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. ఆయన శనివారం మున్సిపల్ మార్కెట్ ఏరియాలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం మెరుగు పడాలని ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులకు సూచించారు. 13వ వార్డులో ఆమె శనివారం పర్యటించారు. సిమెంటు రోడ్లపై పోసిన పశువుల వ్యర్థాలు, మురుగు కాలువల్లో అపరిశుభ్రత చూసి ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆ వార్డులో గల సామాజిక భవనంలో చేపట్టాల్సిన నిర్మాణ పనులు గురించి కౌన్సిలర్ కుర్రా సుజాత ఆమెకు చూపించారు.

వ్యర్థాలు పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక, కౌన్సిలర్ సుజాత

'అభివృద్ధి పేరుతో దోచుకున్న వైకాపా నేతలు'

పొన్నూరు, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి పేరు చెప్పి ప్రజల సొమ్మును వైకాపా నేతలు దోచుకున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మండిపడ్డారు. శనివారం పట్టణ పరిధి 22వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించే ప్రక్రియలో అప్పటి వైకాపా పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పట్టణంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ. 5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. గత ప్రభుత్వంలో నిబంధనల మేర ఇసుక వాడకుండా బుసుక వాడడం వల్ల రహదారులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.రమేష్‌బాబు, తెదేపా నాయకులు తోటకూర నరేష్‌బాబు, వినోద్, ఇస్మాయిల్, అబీబ్, షూకూర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

శేకూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని శేకూరుపాలెంలో శనివారం రాత్రి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రామరాజు, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీవో ఊహారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం తెనాలి పట్టణంలోని 20, 21 వార్డుల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. నియోజకవర్గ పరిశీలకులు షేక్.కరిముల్లా, ఎం.హరిప్రసాద్, డి.యుగంధర్, టి.హరిప్రసాద్, ఖుద్దూస్, మహేష్, సురేంద్ర, రమ్య, రమాదేవి, అఖిల తదితరులు పాల్గొన్నారు

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

◆ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అమరావతి కాలనీ గృహ యజమానుల సంక్షేమం సంఘం, యునెస్కో క్లబ్ అమరావతి సీమ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ ఇందిరానగర్ కాలనీలోని మున్సిపల్ పాఠశాల్లో విద్యార్థులకు శనివారం పుస్తకాలు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు, సంధ్యారాణి, జయపాల్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ ఆర్టీసీ కార్మికుల నిరసన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలంటూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల నిరసన శనివారం రెండో రోజు కొనసాగించారు. నాయకులు పాల్గొన్నారు.

◆ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

నారాకోడూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు అన్నారు. కెనరా బ్యాంకు స్థాపించి 120 వసంతాలు పూర్తైన సందర్భంగా స్థానిక శాఖ సిబ్బంది పాఠశాలకు మొక్కలను అందజేశారు. వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి పాఠశాల మైదానం చుట్టూ నాటారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి సేవ.. అందరితో స్నేహం రోటరీ లక్ష్యాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సమాజానికి సేవ, అందరి నడుమ స్నేహం రోటరీ లక్ష్యాలని ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు ప్రణాళికతో సాగుతున్నాయని, పోలియో నివారణలో రోటరీ పాత్ర అమోఘమని క్లబ్‌ల భావి జిల్లా గవర్నర్ ఉదయ్‌సుధీర్ పిలాని, పూర్వ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్, సహాయ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పేర్కొన్నారు. తెనాలి గౌతమ్ గ్రాండ్‌లో శనివారం నిర్వహించిన రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం 2025-26 సంవత్సర నూతన కమిటీ ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా గుమ్మడి వెంకట నారాయణ, కోశాధికారిగా వెంపటి హరిప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇ.శ్రీనివాసరావు, డి.మురళీకృష్ణ, కె.మురళీకృష్ణ, డాక్టర్ జీవనలత, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో అతిథులు, ఆహ్వానితులు

పొన్నూరులో నేడు

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జీబీసీ రహదారిలోని ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రవి రాకేష్ శనివారం వెల్లడించారు. ఇటీవల రోటరీ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పొన్నూరు రోటరీ క్లబ్ 50వ అధ్యక్షుడిగా జి.ఎం.ఎస్.గుప్తా, కార్యదర్శిగా వై.వీరయ్య, ప్రమాణ స్వీకారం చేస్తారని అధ్యక్షుడు తెలిపారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

తెనాలి బ్రాంచ్ : బోస్ రోడ్, కొత్తపేట, తెనాలి-522201. గుంటూరు జిల్లా. ఫోన్ : 9505978872, 8939163554.

తెనాలి బ్రాంచ్ కొరకు ఆవరణ లీజుకు ఇచ్చుటకు టెండర్లను ఆహ్వానిస్తూ ప్రకటన

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఓ ప్రముఖ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ 2 బిడ్ సిస్టమ్‌లో (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) స్థల యజమానుల నుండి లీజు ప్రాతిపదికన (ఇంతకుముందే నిర్మించబడ్డ/ నిర్మాణములో ఉన్న ఆవరణ) తెనాలి లో సుమారుగా 1300 చ॥అ॥ల నుండి 1500 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యం గల పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకు శాఖ/ఆఫీస్‌ను నెలకొల్పుటకు 10 సంవత్సరాల కాలానికి లీజుకు ఇచ్చుటకు టెండర్లను ఆహ్వానిస్తున్నది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, తెనాలి బ్రాంచ్ నుండి టెండర్ ఫారములను పొందగలరు. బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ : 21-07-2025. టెండరు వివరములు మా వెబ్‌సైట్ www.iob.in/tenderlist.aspx నుండి పొందవచ్చును. బ్యాంకు వారికి ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఏ కారణము చూపకనే తిరస్కరించుటకు హక్కు కలదు.

సం/- ఛీఫ్ రీజనల్ మేనేజర్

రంగు మారిన నీరు.. తాగలేక బేజారు

పెదకాకాని, న్యూస్‌టుడే

నంబూరు గ్రామస్థులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బంది కుళాయిల ద్వారా ఫిల్టర్ చేయని సరఫరా చేస్తున్నారు. దీంతో ఇవి వాడుకుంటే ఎక్కడ రోగాల బారిన పడతామోనని ప్రజలు భయపడుతున్నారు. పదిహేను రోజులుగా గ్రామంలో ఇదే పరిస్థితి. గ్రామం నుంచి ప్రవహిస్తున్న గుంటూరు ఛానల్ నుంచి నీటిని స్థానిక చెరువులో నింపి ఫిల్టర్ చేసి కుళాయిల ద్వారా పంచాయతీ సరఫరా చేస్తోంది. ఏటా వేసవిలో గుంటూరు ఛానల్ నీటి సరఫరాను సీతానగర్ వద్ద నిలుపుదల చేస్తారు. ఆ సమయంలో నీటి పారుదల శాఖ అధికారులు గ్రామాల్లో చెరువులు నింపుకోవాలని ఆయా పంచాయతీలకు సమాచారం అందిస్తారు. ఈ ఏడాది పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువులో సగం మేర నీటి నిల్వ తగ్గింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫిల్టర్ బెడ్‌లు సైతం మరమ్మతులకు చేరాయి.

గ్రామ జనాభా :	18 వేలు
కుళాయిల సంఖ్య :	3,468

సరఫరా అవుతున్న కలుషిత నీరు

అధికారులు స్పందించాలి

పదిహేను రోజుల నుంచి గ్రామంలో పంచాయతీ అధికారులు రంగుమారిన కలుషిత నీరు సరఫరా చేస్తున్నారు. ఆ నీరు తాగితే ఆసుపత్రిలో చేరాల్సిందే. స్నానం చేసిన తర్వాత దురద వస్తోంది. ఈ నీటిని పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగుతారా? నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలి. **- బషీర్, గ్రామస్థుడు**

త్వరలో సమస్య పరిష్కరిస్తాం

నంబూరు గ్రామంలోని ఫిల్టర్ బెడ్‌లు మరమ్మతులకు చేరడంతో సమస్య వచ్చింది. దీంతో పాటు చెరువులో నీరు అడుగంటాయి. త్వరలో సమస్య పరిష్కరించి ఫిల్టర్ చేసిన నీరు సరఫరా చేస్తాం. **- సారిక, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ**

మహిళలు ఉన్నతంగా ఎదగాలి

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సీఎస్ఆర్(సంఘ సామాజిక బాధ్యత) విభాగం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లపై ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించి ప్రసంగించారు. మహిళలు సమాజంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారో అప్పుడే నిజమైన అభివృద్ధి సాధిస్తామన్నారు. కుట్టు మిషన్‌లో శిక్షణతో పాటు మరమ్మతులపై తర్ఫీదు ఇవ్వడం ద్వారా సమయం ఆదా అవుతోందన్నారు. సేవాభారతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ఎన్ చారి మాట్లాడుతూ.. ఏఎన్‌యూలోని సీఎస్ఆర్ సహాయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ తీసుకున్న 40 మంది మహిళలకు వీసీ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ బబిత, ప్రోగ్రాం అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మహిళలు, అధికారులు

భార్యపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వ్యక్తిగత కారణాలతో పట్టణంలోని ఓ కాలనీ నివాసముంటున్న భార్యభర్తలు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో భర్త కర్రతో కొట్టడంతో ఆమెకు తీవ్ర గాయమైంది. దీనిపై రెండో పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు.

వేధింపులపై కేసు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: భర్త తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని పట్టణానికి చెందిన మహిళ వన్‌టౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

22వ వర్ధంతి



మీ చైతన్యరూపం, చెరగని చిరునవ్వు, మాటలు మా మదిలో చిరస్మరణీయం. మీ ఆలోచనలు, ఆదర్శాలు నిత్యస్ఫూర్తిదాయకం. మీ ఆశీర్వాద బలమే మాకు "శ్రీరామరక్ష". మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: పద్మజ

కుమారుడు - కోడలు: సాయిభరత్ - బిందు

కుమార్తె - అల్లుడు: సుశీలచందన - అనిరుధ్

మనుమరాలు: సౌన్వి

శ్రీ కారంశెట్టి శ్రీనివాసరావు గారు

ప్రొ॥ కనకదుర్గ జ్యూయలర్స్, తెనాలి

జననం: 8-1-1963, మరణం: 6-7-2003

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి జీబీసీ రహదారిలోని ప్రైవేటు కల్యాణ మండపంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన వి.సూర్యతేజ (22) ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శనివారం జీబీసీ రహదారిలో ఆందోళన చేశారు. పొన్నూరు అర్బన్ సీఐ వీరానాయక్, పొన్నూరు గ్రామీణ సీఐ కోటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులు, కల్యాణ మండప నిర్వాహకులతో చర్చలు జరిపారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని కల్యాణ మండప నిర్వాహకులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సూర్యతేజ కుటుంబ సభ్యుల నిరసన

నాణ్యత పేరుతో ధర తగ్గించడం అన్యాయం

పెదకాకాని: పొగాకు నాణ్యత సరిగా లేదని ధర తగ్గించడంతో పాటు వచ్చిన బేళ్లను వెనక్కి పంపించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాశం రామారావు తెలిపారు. పెదకాకానిలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. తొలుత రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు పరిశీలించి ధర తక్కువగా వేస్తున్నారని మండిపడ్డారు. నన్నపనేని శివాజీ, రాజా రమేష్, నీలాంబరం పాల్గొన్నారు.

ఈనెల 17 నుంచి ఎంటెక్ పరీక్షలు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ రెండో సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. ఈనెల 17 నుంచి 23 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

స్మార్ట్ మీటర్ల రద్దుకు డిమాండ్

పెదకాకాని, న్యూస్‌టుడే : గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించాలనే నిర్ణయం ప్రభుత్వం విరమించుకోవాలని పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెదకాకానిలోని విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీతో జరిగిన విద్యుత్తు ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లతో వినియోగదారులపై అదనపు భారం పడుతుందని, వాటిని ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చినరావూరు విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద శనివారం నిరసన తెలిపారు. సింగారావు, కిరణ్‌బాబు, బాలస్వామి, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

బెదిరిస్తున్నాడని ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన భార్యభర్తలు మనస్పర్థల కారణంగా విడిగా ఉంటూ ఉండగా, వారి నడుమ పోలీస్ కేసులు కూడా నడుస్తున్నాయి. ఈ క్రమంలో భర్త తనను, కేసులో సాక్ష్యులను వాట్సప్ సందేశాలతో బెదిరిస్తున్నాడని భార్య వన్‌టౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, కృష్ణనగర్ కాపురస్తురాలు కానుకొలను వివేకానంద గారి భార్య కె.యల్.భారతి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటుకు చెందిన డాక్యుమెంట్ నెం. 11737/1985 యస్.ఆర్.ఓ. గుంటూరులో రిజిష్టరు కాబడిన దస్తావేజు తాలూకు ఆస్తి అనగా గుంటూరు డి॥, పెదకాకాని సబ్ డి॥, వెనిగండ్ల గ్రామ డి.నెం.101 నందలి ప్లాటు నెం. 19 స్థలమునకు చెందిన పై తెలిపిన దస్తావేజును తీసుకుని పెదకాకాని సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు పని నిమిత్తం ది.21-06-2025న వెళ్ళి పని ముగించుకుని మరల ఇంటికి వచ్చు క్రమంలో సదరు పై తెలిపిన దస్తావేజు గల కవరు పోయినది. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిననూ, విచారించిననూ దొరకలేదు. కావున సదరు దస్తావేజు గల కవరు ఎవర్కైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపినా నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

బి.వి. రామకృష్ణారావు, అడ్వకేటు

28-7-144, 2/2 , అశోక్‌నగర్, సెల్: 98495 46237

నాటికలు, నాటకాలతో ప్రజా చైతన్యం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నాటికలు, నాటకాలు ప్రజా చైతన్యాన్ని పెంపొందిస్తాయని, వీటిని క్రమం తప్పకుండా నిర్వహించుకోవడం అసాధారణమని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. రోటరీ కళా పరిషత్, ఈదర రామారావు ఛారిటబుల్ ట్రస్టు తెనాలి శాఖ నిర్వాహకులు సంయుక్తంగా శనివారం రాత్రి తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రారంభించిన 2025 సంవత్సర మూడు రోజుల రాష్ట్ర స్థాయి ద్వితీయ ఆహ్వాన నాటికల పోటీల ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సినీ మాటల రచయిత, కళల కాణాచి సంస్థ తెనాలి అధ్యక్షుడు బుర్రా సాయిమాధవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ.. కళలకు పుట్టినిల్లు తెనాలిలో జరుగుతున్న ఈ ప్రదర్శనలకు వెన్నుదన్నుగా నిలిచిన సేవా సంస్థలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరు కళాకారుల బృందం ప్రదర్శించిన 'సారీ... రాంగ్ నంబర్' నాటిక, హైదరాబాద్ కళాంజలి సమాజం వారు ఆడిన వీడేం.. మగాడండి బాబు నాటిక కళాకారులు, కళాభిమానులను కడుపుబ్బ నవ్వించింది. కార్యక్రమంలో పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు డి.ఎల్.కాంతారావు, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం కార్యనిర్వహణ అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, ఈదర వెంకట పూర్ణచంద్, ఈదర శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, వి.విజయ భాస్కర్, ఎ.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నాటికల పోటీల ప్రారంభోత్సవంలో మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ రాజకుమారి, సాయిమాధవ్, కాంతారావు తదితరులు

అంత్యక్రియలు

జాతస్యహి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మమృతస్యచ ।

తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితుమర్హసి । నత్వం శోచితుమర్హసి ॥



మరణం: 5-7-2025

శ్రీ బొబ్బా జగన్మోహనరావు గారు, ఐతానగర్, తెనాలి

శ్రీ బొబ్బా జగన్మోహనరావు గారు ది.5-07-2025 శనివారం సాయంత్రం పరమపదించినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

- కుటుంబసభ్యులు

అంతిమయాత్ర: ది.06-07-2025 ఆదివారం (ఈరోజు) ఉదయం 9గంటలకు తెనాలి ఐతానగర్‌లోని మాస్వగృహం నుండి బయలుదేరును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సహస్ర కాంతులు.. మురిసిన భక్తులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామికి శనివారం రాత్రి సహస్ర దీపాలంకరణ మహోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. నూతనంగా నిర్మించిన రాతి మండపంలో 1108 దీపాలను వెలిగించి శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి వారికి ఊయల సేవ నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ ఉత్సవాన్ని పర్యవేక్షించగా.. ఏపీ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ దంపతులు, రాతి మండపం నిర్మాణ దాత మాజేటి సూర్యవేణు గోపాలకృష్ణ శ్రేష్ఠి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

వారాహి అమ్మవారికి హోమం

హోమం చేస్తున్న భక్తులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: మందడంలోని షణ్ముఖ వారాహి పీఠంలో జరుగుతున్న గుప్త నవరాత్రి వేడుకలు శనివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

పేరేచర్లలో తిరునాళ్ల నేడు.. **మేడికొండూరు, న్యూస్‌టుడే:** ఏకాదశి పురస్కరించుకుని ఆదివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యంగా పేరేచర్ల శివారు సింగరయ్య(లక్ష్మీనరసింహ) తిరునాళ్ల మహోత్సవం జరగనుంది. ఉదయం ప్రత్యేక పూజలు కలవు. మధ్యాహ్నం భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. విద్యుత్తు ప్రభలను సిద్ధం చేస్తున్నారు.

మా బిడ్డల భవిష్యత్తు బాధ్యత మీదే..

గరికపాడు, నిడుముక్కల గ్రామసభల్లో రైతులు

అమరావతి, తాడికొండ, న్యూస్‌టుడే

ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో తమ బిడ్డల భవిష్యత్తు దృష్టిలో బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని అమరావతి భూసమీకరణ గ్రామసభల్లో రైతులు పేర్కొన్నారు. శనివారం తాడికొండ మండలం గరికపాడు, నిడుముక్కల గ్రామాల్లో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసరావు గ్రామసభలు నిర్వహించారు. పొన్నెకల్లులో రైతులు అభ్యంతరం తెలపడంతో తాత్కాలికంగా రద్దు చేశారు. నిడుముక్కల, గరికపాడు గ్రామసభల్లో మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన భూములు ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏమేం కోరుకుంటున్నారో గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. పిల్లల చదువులు, వారి వివాహాలు భూములపైనే ఆధారపడి ఉన్నాయని, ప్రభుత్వం వాటిని తీసుకుంటున్నందున ప్యాకేజీని పునరాలోచన చేయాలని సూచించారు. ప్రభుత్వం మారినా.. అన్యాయం జరగకుండా గట్టి చట్టాలు చేసి రక్షణ కల్పించాలని కోరారు. గ్రామసభల్లో తెదేపా నేతలు గుంటుపల్లి మధు, యడ్లపల్లి సాంబశివరావు, శివరామయ్య, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

నిడుముక్కలలో అభిప్రాయం తెలియజేస్తున్న రైతు

అభివృద్ధి కోసం భూమి అవసరం

– తెనాలి శ్రావణకుమార్, ఎమ్మెల్యే

అభివృద్ధి కోసమే ప్రభుత్వం భూసమీకరణ చేపట్టింది. రైతులకు అన్యాయం జరగకూడదని వారిని కూడా అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూసమీకరణకు మొగ్గు చూపించారు. గ్రామసభల్లో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం. వ్యవసాయ బోర్ల గురించి రైతులు ప్రస్తావించిన విషయంపై సీఎంతో చర్చిస్తా. రైతులకు ఆమోదయోగ్యమైన ప్రాంతాల్లో ప్లాట్లు ఇస్తాం.

ఉపాధి కల్పించాలి

– సీతారామయ్య, నిడుముక్కల

రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు తీసుకుంటే వ్యవసాయ ట్రాక్టర్లపై ఆధారపడిన మేం ఉపాధి కోల్పోతాం. మాకు పని చూపించాలి. భూసమీకరణ అన్నప్పట్నుంచే పనుల్లేకుండాపోయాయి. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మాకు ఉపాధి అవసరం. కూలీలకు ప్రభుత్వం ఇచ్చే రూ. 5 వేలు చాలదు. ఆ మొత్తాన్ని పెంచాలి.

అభిప్రాయాలు తెలుసుకున్నాం

– శ్రీనివాసరావు, ఆర్డీవో, గుంటూరు

భూసమీకరణపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికే గ్రామసభలు నిర్వహించాం. వారు చెప్పింది నమోదు చేసుకున్నాం. వాటిని ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్యాకేజీ వివరాలను అందరూ పరిశీలించాలి.

అదే ఆధారం.. లేదే అవకాశం

సచివాలయాల్లో పని చేయని ఆధార్ కేంద్రాలు ★ ప్రవేశాలకు విద్యార్థుల ఇక్కట్లు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

★ నంద్యాల జిల్లాకు చెందిన ఓ కుటుంబం 6 ఏళ్లుగా ప్రత్తిపాడులో నివాసం ఉంటోంది. ఆధార్‌లో మార్పులు చేయించుకోలేదు. ఇటీవల ఈ కుటుంబంలోని విద్యార్థిని ప్రత్తిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పది పూర్తి చేసింది. ఆ తర్వాత ఇంటర్‌లో చేరేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం. వీటి కోసం మీసేవాలో దరఖాస్తు చేసేందుకు వెళితే నంద్యాల జిల్లా అడ్రస్ ఉంది, మార్చుకుని రావాలన్నారు. ప్రత్తిపాడులో కేంద్రం లేకపోవడంతో సంబంధిత దరఖాస్తుపై ఎంపీడీవో సంతకం చేయించుకుని పెదనందిపాడులోని బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో ఏర్పాటు చేసిన కేంద్రానికి వెళ్లారు. అక్కడి వారు పరిశీలించి పత్తిపాడుకు సంతకం చేయించుకురావాలి సూచించారు. వారు చెప్పినట్లుగానే దరఖాస్తు చేసి రెండు వారాలవుతున్నా చిరునామా మారలేదు. దీంతో 'తల్లికి వందనం' సాయం అందుతుందా..? లేదా అని ఆ కుటుంబం ఆందోళన చెందుతోంది.

★ ప్రత్తిపాడుకు చెందిన 6 ఏళ్ల విద్యార్థికి చెందిన ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీకి సంబంధించి అక్షర దోషాలు ఉన్నాయి. వీటిని మార్చేందుకు ఆ విద్యార్థిని తీసుకుని తల్లిదండ్రులు ఆధార్ కేంద్రం చుట్టూ తిరుగుతున్నారు.

నడింపాలెం: చంటి బిడ్డ వివరాలు నమోదు చేయించుకుంటున్న తల్లి (పాత చిత్రం)

ప్రస్తుతం ఇంటి నుంచి అడుగు బయట పెడితే ప్రతి పనికి ఆధార్ నంబరు, అడ్రసు అడుగుతున్నారు. స్థానికతను నిర్ధారిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు, కళాశాలల్లో చేరేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం, మూడు, నాలుగు ఏళ్లలో వివాహమై పసిపిల్లలతో కలిసి కొత్త రేషన్‌కార్డులు పొందడానికి, చిరునామా మార్చాల్సి ఉంది. ఇంత కీలకమైన సమయంలో కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా కొందరు నెట్ కేంద్రాల నిర్వాహకులు ఆధార్‌లో మార్పులు చేస్తామని నమ్మించి ప్రతి సేవకు అధిక మొత్తంలో సొమ్ము వసూలు చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆధార్‌లో తప్పుల కారణంగా ప్రవేశాల సంఖ్య నమోదు కాలేదు. ప్రత్తిపాడు, గ్రామీణ గుంటూరు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో చాలా మంది విద్యార్థులు, ప్రజలు ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొంటున్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం..

ఈ సమస్యను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి ఆధార్ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఎక్కడెక్కడ కేంద్రాల అవసరం ఉందో తెలుసుకుని ఆ మేరకు సచివాలయాల్లో ఏర్పాటు చేయిస్తాం. ప్రవేశాలకు విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూస్తాం.

- మోహన్‌రెడ్డి, సమన్వయకర్త, జీఎస్‌డబ్ల్యూఎస్

అటవీ భూములు అన్యాక్రాంతం కానివ్వొద్దు

మేడికొండూరు: అటవీ, ఎసైన్డ్ భూముల వివరాలు కోరుతూ వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడికొండూరు తహసీల్దారు హరిబాబుకు శనివారం వినతిపత్రం అందించారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు నాగబాబు, కందుల సైదయ్య, కుమార్, గ్యాంగ్ లీడర్ పాల్గొన్నారు.

మహా మేళాను జయప్రదం చేయండి

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఈ నెల 7న ఒంగోలులో జరగనున్న మాదిగ మహా మేళాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ కోరారు. శనివారం దీనికి సంబంధించిన కరపత్రాలు మండలంలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు.

అందుబాటులోకి అంబులెన్సు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద 108 అంబులెన్సు వాహనం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. ఆ వాహనం లేకపోవడంతో వైద్యం కోసం వచ్చే ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు, కాకుమాను మండలాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 'ఆపద వేళ..ఆవేదనే..' శీర్షికన జూన్ 8న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని గుంటూరు తరలించేందుకు అంబులెన్సు రాకపోవడంతో ఆటోలో వెళ్లారని 'అంబులెన్సు లేక ఆటోను ఆశ్రయించి..' శీర్షికన జూన్ 26న ప్రచురితమైన కథనాలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి విజయలక్ష్మి స్పందించారు. దాదాపు నెల రోజులకు పైగా అందుబాటులో లేని అంబులెన్సును ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద సేవల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

సుపరిపాలన కూటమితోనే సాధ్యం

వట్టిచెరుకూరు, దుగ్గిరాల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. వింజనంపాడులో 'సుపరిపాలనపై తొలి అడుగు' కార్యక్రమాన్ని కూటమి నాయకులు శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తల్లికి వందనం, ఉచిత వంట గ్యాస్ సిలెండర్‌లు వంటి సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుపల్లి చింపిరయ్య, నార్నెబాబు, నార్నె సాంబశివరావు, పరిటాల హరిబాబు, ఉప్పుటూరి సాంబశివరావు, చిరుమామిళ్ల రంగారావులు పాల్గొన్నారు. దుగ్గిరాల మండలం మోరంపూడిలో తెదేపా మండలాధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, ఉన్నం ఝాన్సీ రాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వింజనంపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

దుగ్గిరాల మండలం మోరంపూడిలో శ్రీఅనిత ఆధ్వర్యంలో..

ఆవిష్కరణల్లో అగ్రస్థానమే లక్ష్యం కావాలి

చౌడవరం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేలా శిక్షణ ఇవ్వాలని కర్ణాటక- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సుప్రభా కే. ఆర్ పేర్కొన్నారు. గుంటూరు శివారు చౌడవరం ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో జేసీసీఈ ఎన్‌ఎస్టీపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ఐడియా, డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణలకు చెందిన పలు అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల ఉపాధ్యక్షుడు మురళీ మోహన్, డా. జగదీశ్, కార్యదర్శి, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, డైరెక్టర్లు డా. రవీంద్ర, డా. శ్రీనివాసరావు, ప్రధాన పరిశోధకులు డా. చంద్రశేఖరరావు అధ్యాపకులకు ధ్రువీకరణపత్రాలను అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కొల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంక్యుబేషన్ మేనేజరు డా. శోభ, సీఈవో హఫీజ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

చౌడవరం: అధ్యాపకులకు ధ్రువీకరణపత్రాలు అందిస్తున్న ఆచార్యులు

ఇవేం దారులు..?

గొరిజవోలుగుంటపాలెం వెళ్లే మార్గం

పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంటపాలెం- గొరిజవోలుగుంటపాలెం రహదారిలో గుంతలు పడి రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. వానొస్తే గుంతలలో నీరు నిలిచి వెళ్లేందుకు అయోమయంగా ఉందని మరి కొందరు వాపోతున్నారు.

★ తాడికొండ మండలం రావెల గ్రామ ప్రధాన రహదారి మధ్యన రోడ్డుపై పెద్ద గుంత పడింది. ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాడికొండ: రావెల ప్రధాన రహదారి ఇలా..

-న్యూస్‌టుడే, తాడికొండ, పెదనందిపాడు

సూచిక..తికమక

వరగాని -పొన్నూరు రహదారిలో వాహనదారుల సౌలభ్యం కోసం ఆర్‌అండ్‌బీ అధికారులు కట్రపాడు సమీపంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులో పాండ్రపాడు 5 కిలోమీటర్ల దూరం అని రాసి ఉంది. కానీ వాస్తవానికి సుమారు 12 కిలోమీటర్లు ఉంటుంది. దీంతో కొత్తగా ఇటు వచ్చేవారు గందరగోళానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సరిచేయించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెదనందిపాడు

నీరు నిలిచి.. నరకం కనిపించి

మండలంలోని లేమల్లెపాడు, ముట్లూరు గ్రామాల మధ్యన విస్తరించిన పంచాయతీరాజ్ రహదారిని ఇటీవల కొత్తగా తారురోడ్డు నిర్మించారు. ఇందులో రెండు గ్రామాల మధ్య చిగురుపాటి వారి చెరువు వద్ద రోడ్డుపై వర్షం నీరు కిందకు వెళ్లే మార్గం లేక పోవడంతో అక్కడే తిష్ట వేస్తోంది. దీంతో జనం రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై జేఈఈ వెంకటరత్నం మాట్లాడుతూ త్వరలో నీరు తొలగించే పనులు చేపడతామని వెల్లడించారు.

-న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు

ఆటోను ఢీకొన్న మినీ వ్యాన్

ఒకరు మృతి.. నలుగురుకి తీవ్ర గాయాలు

ఫ్లాష్.. ఫ్లాష్..

మేడికొండూరు, న్యూస్‌టుడే: అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న మినీ వ్యాన్ (టాటా ఏస్) ఆటోను ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలో శనివారం రాత్రి 11. 30 సమయంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పల్నాడు జిల్లా సాతులూరు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు (40), అతడి బంధువులు మొత్తం అయిదుగురు కలిసి ఓ కార్యక్రమం నిమిత్తం ఆటోలో ఫిరంగిపురం మండలం మేరికపూడి వచ్చారు. కాసేపటికి ఇంటికి బయలుదేరారు. గ్రామ శివారులో నరసరావుపేట నుంచి గుంటూరు వైపు వెళ్తున్న వ్యాన్ అతివేగంగా వస్తూ వారిని ఢీ కొట్టింది. ఆ ధాటికి ఆటో పల్టీ కొట్టడంతో అందులోని అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మరో ఆటోలో నరసరావుపేట ఆసుపత్రికి తరలించగా. . పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మిగిలినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మినీ వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ సతీమణి కన్నుమూత

మంగళగిరి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు సతీమణి మాదల శేషారత్నం (85) శనివారం విజయవాడలోని స్వగృహంలో మృతి చెందారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎస్ఎస్ బాటలు వేశారని, ఆయన భార్య మృతి బాధాకరమని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కారు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

తాడికొండ, న్యూస్‌టుడే: కారు ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన తాడికొండ మండలం నిడుముక్కల గ్రామ శివారులో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు..మోతడక గ్రామానికి చెందిన గుణదల అంజమ్మ ఆమె మనవరాలు గాయత్రితో కలిసి అనారోగ్య రీత్యా చికిత్స నిమిత్తం గుంటూరులో ఆసుపత్రికి బయలుదేరింది. గ్రామం నుంచి ఆటో అద్దెకు మాట్లాడుకుని వెళుతుండగా మార్గం మధ్యలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న అంజమ్మ, గాయత్రి, డ్రైవర్ బాలాజీ నాయక్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కారు అతివేగమే ప్రమాదానికి కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు.

ప్రమాదానికి గురైన ఆటో

క్లోరినేషన్ చేసిన తాగునీటినే సరఫరా చేయండి

గొట్టిపాడు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: క్లోరినేషన్ చేసిన నీటినే కుళాయిలకు సరఫరా చేయాలని జడ్పీ సీఈవో వి.జ్యోతి బసు అధికారులను ఆదేశించారు. గొట్టిపాడు గ్రామంలో శనివారం ఎంపీడీవో కె.శివపార్వతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినీల్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ రాంబాబుతో కలిసి గ్రామంలో పర్యటించారు. చెరువును, నీటి ట్యాంకు, వడపోత బావులను పరిశీలించారు. క్లోరినేషన్ చేస్తున్న తీరును తనిఖీ చేశారు. చెత్త నుంచి కంపోస్టు ఎరువు తయారు చేసి పంచాయతీకి ఆదాయాన్ని ఆర్జించాలని సూచించారు. సర్పంచి మరియరాణి, పంచాయతీ కార్యదర్శి కల్యాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గొట్టిపాడు: ఆపరేటర్, ఎంపీడీవోలతో మాట్లాడుతున్న జ్యోతిబసు

జొన్నలగడ్డ: చెత్త సేకరణపై ఆరా తీస్తున్న నాగసాయికుమార్, శ్రీనివాసరావు

అపరిశుభ్రతతో రోగాల ముప్పు

జొన్నలగడ్డ(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: చెత్తను తడి, పొడిగా వేరు చేసి క్లాప్ మిత్రలకు ఇవ్వాలని, ఇంట్లో నిల్వ చేస్తే రోగాలు వచ్చే ప్రమాదం ఉందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నాగసాయి కుమార్ సూచించారు. గ్రామీణ గుంటూరు మండలం జొన్నలగడ్డ గ్రామంలో శనివారం ఉదయం చెత్త సేకరణను పరిశీలించారు. క్లాప్ మిత్రలతో కలిసి ఇళ్లకు వెళ్లి స్థానిక మహిళలతో మాట్లాడారు. రోడ్ల వెంట పడేసిన వ్యర్థాలను తొలగించాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరావుకు సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతంగా ఎదగాలి

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సీఎస్‌ఆర్(సంఘ సామాజిక బాధ్యత) విభాగం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లపై ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించి ప్రసంగించారు. మహిళలు సమాజంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారో అప్పుడే నిజమైన అభివృద్ధి సాధిస్తామన్నారు. కుట్టు మిషన్‌లో శిక్షణతో పాటు మరమ్మతులపై తర్ఫీదు ఇవ్వడం ద్వారా సమయం ఆదా అవుతోందన్నారు. సేవాభారతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ఎన్ చారి మాట్లాడుతూ.. ఏఎన్‌యూలోని సీఎస్‌ఆర్ సహాయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ తీసుకున్న 40 మంది మహిళలకు వీసీ ధ్రువపత్రాలు అందజేశారు.

ఏళ్లుగా ఇంతే.. అన్నదాతలకు చింతే

మరమ్మతులకు నోచుకోని నక్కవాగు డ్రెయిన్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: వరద నీటి ఉద్ధృతికి నక్కవాగు కట్టలకు పడిన గండ్లు ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అన్నపర్రు సమీపంలో కట్టలకు ఇరువైపుల గండ్లు పడినా పట్టించుకున్నవారు లేరు. అధికారులను అడిగితే అదుగో ఇదుగో అని కాలం వెళ్లదీస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలలో పైరు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చేంతవరకు ఒడిదొడుకులు తప్పడం లేదని వాపోతున్నారు. గండ్లకు మరమ్మతులు చేయకపోతే నష్టాలు తప్పకపోగా.. కట్టల మీదుగా నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోతుంది. దీనికితోడు వాగులో కంపచెట్లు దట్టంగా మొలిచి ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయి. వాటిని కూడా తొలగించి నీరు సజావుగా ముందుకువెళ్లేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. తూర్పు వైపు వాగు మధ్యలో మట్టి దిబ్బ అడ్డుగా నిలిచి నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉంది.

నీటి ప్రవాహానికి అడ్డుగా కంప చెట్లు

అన్నపర్రు వద్ద పడిన గండి

మరమ్మతులు చేస్తాం...

వాగుల కట్టలకు పడిన గండ్ల మరమ్మతుల నిర్వహణకు రూ. కోటి నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపట్టి పూర్తి చేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

–మల్లికార్జునరావు, డ్రెయిన్స్ డీఈ, చీరాల

'విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం'

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళగిరి, తాడేపల్లిలోని విద్యుత్తు శాఖ కార్యాలయాల ఎదుట సీపీఐ శనివారం ఉదయం ఆందోళన నిర్వహించింది. మంగళగిరి డీఈఈ కార్యాలయం ఎదుట ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జంగాల అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్...అదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్ల పాటు రూ.కోట్లలో ప్రజలపై భారం పడుతుందన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాదిజాన్‌బాబు, నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ★ తాడేపల్లి పరిధిలోని నులకపేటలోని విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఏఈఈకి సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య, ముసునూరి సుహాస్, తుదిమిల్లి వెంకటయ్య తదితరులు స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

మంగళగిరిలో సీపీఐ నాయకుల నిరసన

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనాల అమలు, పంటలకు గిట్టుబాటు ధరలు, స్మార్ట్‌మీటర్లు వద్దని తదితర డిమాండ్లతో ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు కూడా పాల్గొనాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. దుగ్గిరాలలోని అన్ని బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వెళ్లి సమ్మె ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని వివరించారు. పలుచోట్ల అర్జీలు ఇచ్చారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, నడకుదుటి యోగేశ్వరరావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి తదితరులున్నారు.



ఎస్‌బీఐ సహాయ మేనేజర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

రూ.8 లక్షల విలువైన మద్యం పట్టివేత

యనమదల(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: యనమదల సమీపంలోని ఖాళీ స్థలంలో భారీగా మద్యం సీసాలు, బీరు సీసాలను ఎన్‌ఫోర్సుమెంటు, టాస్క్‌ఫోర్స్, ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్‌లు శుక్రవారం అర్ధరాత్రి దాడులు చేసి పట్టుకున్నారు. గొలుసు దుకాణం నిర్వహించేందుకు ఓ బంకు ఏర్పాటు చేసి మద్యం నిల్వ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు అందిన సమాచారం మేరకు ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. వివిధ రకాల బ్రాండ్‌లకు చెందిన 2,598 మద్యం సీసాలు, 246 బీరు సీసాలను స్వాధీనం చేసుకుని శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్ కుమార్ చెప్పారు. వీటి విలువ సుమారు రూ. 8 లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రత్తిపాడు మండలం రావిపాటివారిపాలెం గ్రామానికి చెందిన ప్రసాదరావును అదుపులోకి తీసుకుని కోర్టులో పరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండు విధించినట్లు సీఐ వెల్లడించారు.

కృష్ణా నదిలో యువకుడి గల్లంతు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ పైనుంచి కృష్ణా నదిలో దూకిన యువకుడు గల్లంతయ్యాడు. శనివారం గుర్తుతెలియని యువకుడు నదిలో దూకుతున్నాడని పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చింది. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గట్టు పైన ఉన్న ద్విచక్రవాహనం ఆధారంగా ఆరా తీస్తున్నామని, యువకుడిది గుంటూరు జిల్లా సత్తెనపల్లిగా అనుమానం ఉందని వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

శ్రీకృష్ణుడి లీలలకు దర్పణం.. భాగవతం

గుంటూరు సాంస్కృతికం: శ్రీకృష్ణుడి పూర్తి అవతార లీలలకు నిలువుటద్దం లాంటిది భాగవతమని మంచికంటి వెంకట సత్యవతి అన్నారు. బ్రాడీపేట ఓంకార క్షేత్రం ఆలయ ప్రాంగణంలో భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞ మహోత్సవం జరుగుతోంది. రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భాగవతంలోని అంశాలన్నీ కర్మజ్ఞాన వైరాగ్యాలను తెలుసుకునేందుకు చక్కగా ఉపకరిస్తాయన్నారు. శ్రీకృష్ణుడి మొత్తం అవతార లీలలు తెలుసుకునేందుకు భాగవత పఠన, శ్రవణాలు అనువుగా ఉంటాయన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లాది వెంకటకృష్ణమూర్తి పర్యవేక్షించారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 34, వంగ 24, బెండ 23, పచ్చిమిర్చి 34, కాకర 30, క్యారెట్ 41, క్యాబేజీ 21, బీర 20, దొండ 36, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 34, దోస 15, పొట్ల 18, చామదుంప 28, మునగ 10, గోంగూర 8, తోటకూర 15, చుక్కకూర 15, కొత్తిమీర 25, బీట్‌రూట్ 37, కీర 34, క్యాప్సికం 70, అల్లం 60, ఫ్రెంచి బీన్స్ 64, సొర 12, అరటి 7. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

★ సీతానగర్ ప్రధానరోడ్డు సైడుకాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటకంగా ఉందని స్థానికుడు మస్తాన్ రెడ్డి 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు.

★ సుగాలికాలనీ రెండోలైన్‌లో చెత్తకుప్పలు వదిలేయడం వల్ల వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు ఉదయ్‌కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

ఇలా కడుతున్నారు.. అలా చెత్త పోసేస్తున్నారు!

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

కాలువలపై మూతల్లేకుండానే నిర్మాణం

వర్షాల కారణంగా నగరంలో ముంపు సమస్య తలెత్తకుండా ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రధాన మురుగుకాలువల నిర్మాణాలు చేపట్టారు. నాలుగు అడుగుల వెడల్పు.. ఐదు అడుగుల ఎత్తుతో వీటిని నిర్మిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. వీటిపై స్లాబ్‌గానీ, ప్రీకాస్ట్ మూతలుగానీ ఏర్పాటు చేయకపోవడంతో కొత్త సమస్యలు వస్తున్నాయి. కొన్నిచోట్ల కాలువల నిర్మాణం పూర్తికాకుండానే వాటిల్లో స్థానికులు చెత్త, వ్యర్థాలను పెద్దఎత్తున పారబోస్తున్నారు. వీటిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగించకపోవడంతో ఇబ్బందులొస్తున్నాయి. మరికొన్నిచోట్ల రద్దీ ప్రాంతాల్లో ప్రధాన మురుగుకాలువలను ఆనుకుని రహదారులు ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ప్రధాన మురుగు కాలువలను ఓపెన్‌గా వదిలేయడం వల్ల వరదనీరు ప్రవాహ సమయంలో ఇళ్లున్నచోట, ప్రధాన రహదారుల అంచులున్న చోట ఎవరైనా వాటిల్లో పడిపోయే ప్రమాదం ఉంది. గతంలో ఇలాంటివి చోటుచేసుకున్నాయి. రెండేళ్ల క్రితం జీటీ రోడ్డుకు కూతవేటు దూరంలో ఓ బాలుడు కాలువలో పడి కొట్టుకుపోయాడు. వినోభానగర్ ప్రాంతాల్లో పలుమార్లు పిల్లలు ఓపెన్ డ్రెయిన్‌లో పడిన ఘటనలున్నాయి.

మూడువంతెనల వద్ద పైకప్పులేని మురుగుకాలువ

★ జీఎంసీ కార్యాలయం ఎదుట నుంచి పట్నంబజారు వెళ్లే రోడ్డులో ప్రధాన కల్వర్టు, సైడు కాలువల నిర్మాణం 400 మీటర్ల మేర చేపట్టారు. దీనిపైనా ఎలాంటి మూత లేదు. ప్రస్తుతం నిర్మాణ దశలోనే పెద్ద ఎత్తున పూడిక చేరింది. ★ డొంకరోడ్డు మూడువంతెనల వద్ద ప్రధాన డ్రెయిన్ నిర్మించారు. రహదారి పక్కనే ఇది ఉండడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఆక్రమణల సాకుతో...

రహదారుల పక్కన ఉన్న మురుగుకాలువలపై మూతలు వేస్తే ఆక్రమణలకు గురవుతాయన్న సాకుతో అధికారులు ఎక్కడికక్కడ అలాగే వదిలేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన చోట్ల ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో అక్కడ మాత్రం మూతలు వేస్తున్నారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

పట్నంబజారు ప్రధానరోడ్డులో నిర్మాణంలో ఉన్న కాలువలో భారీగా పేరుకుపోయిన చెత్త

యోగా సాధకుడు జె.శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి, కె.వి.ఎన్.చలపతిరావు, అబ్దుల్ కలాం

యోగా సాధకుడికి సత్కారం

పట్నంబజారు, న్యూస్‌టుడే: క్రమం తప్పకుండా యోగాసనాలు చేస్తే రోగాలు దరి చేరవని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి అన్నారు. బీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రానికి వెయ్యి రోజులపాటు సెలవు పెట్టకుండా వచ్చి సాధన చేసిన జె.శ్రీనివాస్‌ను శనివారం సన్మానించారు. క్రీడా కోచ్‌లు మనోహర్, గుంటూరు జిల్లా యోగా అసోసియేషన్ సెక్రటరీ కె.వి.ఎన్.చలపతిరావు, అబ్దుల్ కలాం, వినోద్, యం.శ్రీనివాసరావు, శారద తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు.

బాధితురాలికి భర్తకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

రైలుపేటకు చెందిన లక్ష్మీ కుసుమవాణి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయలు వెచ్చించాల్సి రావడంతో సాయం కోసం ఎమ్మెల్యే నసీర్‌ను సంప్రదించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేయించారు. ఆమె భర్త పూర్ణచంద్రరావుకు చెక్కును అందచేశారు.

ఆర్థిక సమస్యల పరిష్కారంలో సీఏలదే కీలకపాత్ర

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్థిక రంగంలో ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో సీఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్ఐఆర్‌సీ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో నేషనల్ కాన్ఫరెన్స్ జ్ఞానచక్ర రెండు రోజుల సదస్సు బండ్లమూడి గార్డెన్స్‌లో నిర్వహించారు. శనివారం సదస్సుకు ముఖ్యఅతిథిగా సుబ్బారావు హాజరయ్యారు. ఆయన సావనీర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి అధ్యక్షుడు చింతా రఘునందన్, నరేష్, కన్వీనర్ మృత్యుంజయరావు, సి.కా.సా. చైర్మన్ నాగబీర రాజశేఖర్, కమిటీ సభ్యులు షేక్ బాజీ, దేసు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో ఎస్ఐఆర్‌సీ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, చింతా రఘునందన్, నరేష్, మృత్యుంజయరావు

వీధి వ్యాపారుల వివరాల పునఃపరిశీలన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వెండర్ జోన్లను త్వరలో ఏర్పాటు చేయనున్నందున వీధి వ్యాపారుల వివరాలను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో వీధి వ్యాపారుల సర్వే, మిషన్ గ్రీన్ అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో ఎలాంటి తప్పుల్లేకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలో 5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వార్డు సచివాలయాలవారీగా మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలని చెప్పారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీ టి.వెంకటకృష్ణయ్య, పీవో రామారావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

విద్యుత్తు బస్సుల బాధ్యత ఆర్టీసీ ఉద్యోగులకే అప్పగించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా కాకుండా ఆర్టీసీ ఉద్యోగుల ద్వారా నిర్వహించాలని ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు సూచించారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం బస్టాండులో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టనున్న మహిళలకు ఉచిత రవాణా పథకం అమలుకు తక్షణమే ఆర్టీసీలో 10 వేల మంది సిబ్బందిని నియమించాలన్నారు. ప్రస్తుతం ఉన్న బస్సులతోపాటు, అదనంగా 3 వేల బస్సులు కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 12వ పీఆర్సీ కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.ఎస్.నారాయణ, ఎస్.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో దామోదరరావు, జిఎస్ నారాయణ, కృష్ణారావు

పాతపైపులైను పగిలె... జలం ఎగజిమ్మె

శంకర్‌విలాస్ వంతెన పనులతో పగిలిన పాత తాగునీటి పైపు

నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో నిండిపోయిన పిల్లర్ ఫౌండేషన్ గుంత

గుంటూరు నగరంలో శంకర్‌విలాస్ వంతెన పనులకు పాతకాలంనాటి తాగునీటి పైపులు కారణంగా ఆటంకం కలిగింది. మూడు రోజుల క్రితం అరండల్‌పేట వైపు వంతెన పిల్లర్ నిర్మాణానికి గుంత తవ్వకం పనులు ప్రారంభించారు. శనివారం ఉదయం 20 అడుగుల లోతు వరకు తవ్వినప్పుడు పాత పైపు పగిలి పెద్దఎత్తున నీరు ఎగజిమ్మింది. గుంత నీటితో నిండకుండా చూసేందుకు వెంటనే రెండు మోటార్లతో తోడించారు. ఈ కారణంగా రెండుగంటల పాటు వంతెన మీదుగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ట్రాఫిక్ సిబ్బంది బ్యారికేడ్లను అడ్డుపెట్టి వాహనాలను బ్రాడీపేట వైపు మళ్లించారు. నీటి లీకేజీ బాగా పెరగడంతో శనివారం సాయంత్రానికి గుంత నిండిపోయింది. పైపును రెండువైపులా డమ్మీ చేసి నీటిని అదుపు చేస్తామని ఈఈ కోటేశ్వరరావు తెలిపారు. **- ఈనాడు, గుంటూరు; న్యూస్‌టుడే, నగరంపాలెం**

అరండల్‌పేట వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్న సిబ్బంది

వ్యాపారుల అడ్డాగా కాలిబాటలు

జిన్నాటవర్ సెంటర్‌లోని కాలిబాటపై నిలిపిన ద్విచక్రవాహనం

నగర ప్రధాన రహదారుల్లోని కాలిబాటలు ఆక్రమణదారులకు అడ్డాగా మారాయి. జిన్నాటవర్ సెంటర్, పొన్నూరు రోడ్డు, బస్టాండు సెంటర్లలోని కాలిబాటలపై కొందరు తమ దుకాణాల్లోని సామగ్రి పెడుతున్నారు. ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇది కాలిబాటలపై నడిచివెళ్లేవారికి ఇబ్బందిగా ఉంటోంది. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్‌పాత్‌లు వల్ల ఉపయోగం లేకుండాపోతోంది. బస్టాండ్ సెంటర్లోని రైతుబజారు వద్ద కాలిబాటలపై కొంతమంది ఆకతాయిలు మద్యం సేవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మ్యాన్‌హోల్ పాడైపోయి రోడ్డు మధ్యలో గుంత

కాకానిరోడ్డు వాసవీనగర్ పెట్రోలుబంకు వద్ద మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. గుంటూరు, మంగళగిరి, విజయవాడకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం వేలాది బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్రవాహనాలు ప్రయాణిస్తుంటాయి. అంతటి రద్దీ రహదారి మధ్యలో పెద్ద గుంతపడటం అందులో మురుగునీరు చేరడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయని స్థానికులు తెలిపారు. రాత్రి వేళ అక్కడ గుంత ఉన్నట్టు తెలియకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

రోడ్డు నిర్మించారు... కాలువలు మరిచారు

క్యాబిన్‌రోడ్డులో కాలువలు లేక స్తంభించిన మురుగునీరు

పాతగుంటూరు వినోభనగర్ నుంచి క్యాబిన్ రోడ్డుకు వెళ్లే దారిలో సైడు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ఈ ప్రాంతంలో అధికారులు సిమెంటు రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి సైడు కాలువల్ని నిర్మించకుండా కాలయాపన చేస్తున్నారు. ఇళ్లల్లోని మురుగునీరు బయటకెళ్లేందుకు ఈ ప్రాంతవాసులు సొంత ఖర్చులతో చిన్నపాటి కాలువని తవ్వించారు. వ్యర్థపు నీరంతా అందులోకి చేరి స్తంభిస్తోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో దోమలు వృద్ధి చెందుతున్నాయని ఆ ప్రాంతవాసులు తెలిపారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

పట్నంబజారు : సమాజ అభ్యున్నతికి సేవా సంస్థలు ముందుకు రావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ ఆధ్వర్యంలో శనివారం దర్గాలోని కార్యాలయంలో పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగర కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను మిగిలిన సేవాసంస్థలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ అధ్యక్షురాలు ఆర్.పద్మజ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ఏటా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అవంతీస్ కుమార్ జైన్, నాగిరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా లక్షమల్లెల అర్చన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గురుపూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా స్థానిక విద్యానగర్ 3వ లైనులోని శ్రీసాయినాథ సన్నిధానంలో శనివారం సాయినాథుడికి కనుల పండువగా లక్షమల్లెల అర్చన నిర్వహించారు. విశేష అభిషేకాల అనంతరం మహిళాభక్తులు ప్రత్యేకంగా సాయినాథుడికి మల్లెపువ్వుల దండలతో వస్త్రాల్లాగా అలంకరించారు. అనంతరం లక్ష మల్లెల అర్చన చేశారు. సాయి నామ సప్తాహం రెండోరోజు కొనసాగింది.

శ్రీవారికి లక్ష తులసీదళార్చన నేడు

నెహ్రూనగర్: ఆదివారం ఉదయం 9 గంటలకు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నెహ్రూనగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో లక్ష తులసీ దళార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కె.సాయికృష్ణ, పసుపులేటి సాంబశివరావు శనివారం తెలిపారు.

మిషన్ గ్రీన్‌పై సమావేశం రేపు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం అందించడానికి మిషన్ గ్రీన్, వీధివ్యాపారులకు జోన్ల ఏర్పాటుపై స్టేక్ హోల్డర్స్ సమావేశం సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఉంటుందని కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

పక్కాగా పూడికతీత పనులు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన మురుగు కాలువల్లో పూడిక తీత పనులు పక్కాగా జరగాలని.. వాటిపై ఫొటోలతో నివేదిక ఇవ్వాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కౌన్సిల్ హాల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ వర్షాల సమయంలో మురుగుకాలువల్లో నీరు ముందుకు కదలక రోడ్లపైకి చేరితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. మేజర్ డ్రెయిన్‌లపై ఆక్రమణలు తొలగించుకోవాలని మూడు రోజుల గడువిచ్చి నోటీసులు అందజేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్టు మీటర్లను ఉపసంహరించుకోండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని, విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టి నిరసన తెలిపారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ల ధర రూ. 6 వేల నుంచి రూ. 12 వేల వరకు ఉంటే.. గత వైఎస్ జగన్ ప్రభుత్వం రూ. 36 వేలుగా నిర్ణయించిందన్నారు. ట్రూఅప్ ఛార్జీల వసూలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, నాయకులు మాల్యాద్రి, హనుమంతురావు, అంజిబాబు, అరుణ్‌కుమార్, శ్రీనివాసరావు, మరియదాసు, లక్ష్మి, వలి, చైతన్య, వెంకటేశ్వరరావు, జగన్నాథం, నాగరాజు, నారాయణ, రవీంద్ర, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

స్మార్టు మీటర్లు పగలకొడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాల్యాద్రి, రాధాకృష్ణమూర్తి, హనుమంతురావు, అరుణ్‌కుమార్

పురస్కారాల ప్రదానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూ మేనేజ్‌మెంట్ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రకటించిన ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. వారిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ టీడీ విమల తన భర్త ప్రొఫెసర్ చల్లా సత్యనారాయణమూర్తి పేరున స్మారక ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐసీఎస్ఐ అమరావతి ఛాప్టర్ ఛైర్మన్ ఎన్వీఎస్ నాగరాజు విద్యార్థులు, పురస్కార దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ డైరెక్టర్ కె.లలిత, అసోసియేట్ ప్రొఫెసర్ డి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

అమ్మవారి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

పట్నంబజారు, న్యూస్‌టుడే: వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీ వాసవీ హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ సొసైటీ నూతన అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాసరావు చెప్పారు. కాకానిరోడ్డులోని వాసవీ మార్కెట్ ముందు భాగంలోని అమ్మవారి దేవస్థానంలో శనివారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి పాటుపడతామన్నారు. సంఘ సభ్యులు సహాయ, సహకారాలతో సొసైటీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలిశెట్టి మురళీకృష్ణ, శింగంశెట్టి పిచ్చయ్య, చలువాది మురళీకృష్ణ, అద్దేపల్లి శ్రీనివాసరావు, ఎస్.జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆ ఉత్తర్వులను రద్దు చేయాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల (పీటీఎం) వివరాలను వీడియో తీయించి యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేసి.. సమావేశాల లక్ష్యాన్ని కాపాడాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాన్ని డాక్యుమెంటరీ కార్యక్రమంగా మార్చడం సరికాదన్నారు. బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగించడం సరికాదని తెలిపారు.

వాణిజ్యశాఖకు సొంత భవనం సమకూరేనా?

పట్నంబజారు, న్యూస్‌టుడే

వాణిజ్య పన్నులశాఖకు సొంత భవనం ఇంకా సమకూరలేదు. ఏటా జీఎస్టీ రూపేణా కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుస్తున్నా.. దాదాపు 30 ఏళ్ల నుంచి అద్దె భవనంలోనే నడుస్తోంది. 1999లో డొంకరోడ్డులోని కార్మిక శాఖకు చెందిన స్థలంలో సొంత భవంతి నిర్మించాలని అధికారులు రంగం సిద్ధం చేసినా.. కార్మికశాఖ ఉన్నతాధికారుల అభ్యంతరాలతో ఆ ప్రతిపాదన ఆగిపోయింది. చివరకు చుట్టుగుంట సెంటర్లోని వ్యవసాయ మార్కెటింగ్‌శాఖకు చెందిన స్థలంలో రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. ఈ భవంతిలో రెండు డివిజన్ కార్యాలయాలతోపాటు 7 సర్కిల్స్ కార్యాలయాలు, వ్యాపార సముదాయం ఉండేలా ఆకృతి రూపొందించారు. అయితే.. నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో నిధుల్లేవని సాకు చూపించి నిర్మాణ పనులు ఆపేశారు. మూడొంతులు పూర్తయిన నిర్మాణం ఇంతవరకు ముందుకు కదల్లేదు.

చుట్టుగుంట సెంటర్‌లో సగంలో నిలిచిన భవంతి నిర్మాణం

★ ప్రస్తుతం జిన్నాటవర్ సెంటర్లో కార్యాలయం నడుస్తోంది. నగర చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇక్కడికి రావాలన్నా.. ఇక్కడి నుంచి వెళ్లాలన్నా ట్రాఫిక్ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నగర శివార్లలో చుట్టుగుంట సెంటర్లో కొత్త భవనం అందుబాటులోకొస్తే ట్రాఫిక్ కష్టాలు తీరినట్లేనని ఉద్యోగులు భావించారు. ప్రస్తుతం జిన్నాటవర్ సెంటర్లో ఉన్న కార్యాలయానికి నెలకు రూ. 5 లక్షల చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. సొంత భవనం సమకూరితే అద్దె భారం తప్పుతుంది.

కానిస్టేబుళ్ల పెద్దమనసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ క్రాంతికుమార్ కుటుంబ సభ్యులకు సహచర 2012 బ్యాచ్ ఏఆర్ కానిస్టేబుళ్లు రూ. 1.35 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధిత చెక్కును శనివారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా అందించారు. కానిస్టేబుళ్ల పెద్దమనసును ఎస్పీ ప్రశంసించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలరెడ్డి, ఆర్ఐలు శివరామకృష్ణ, శ్రీహరిరెడ్డి, 2012 బ్యాచ్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, హరిబాబు, శేఖర్, జగదీష్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, కానిస్టేబుళ్లు

స్థలం అమ్మబడును

గుంటూరు, రైలు పేట 3 వంతెనలకు దగ్గర తలపకట్టి బిర్యానీ పాయింట్ దగ్గర తూర్పు ఫేసింగ్ 105 గజాల, అన్ని వ్యాపారములకు అనుకూలమైన ఖాళీస్థలము అమ్మకమునకు కలదు.

9440644248

Dwaraka Residency
FLAT FOR SALE
3BHK Full Finished Luxury Flats
Ready to Occupy No GST
99890 11821
98483 53278
Dwaraka Nagar, 4th Line, Nagaralu, Guntur.

KANNA SCHOOLS REQUIRE
★ Maths (Part Time/Full Time)
★ Computer Faculty
★ Mother Teachers
★ Care-takers/Study-hour Teachers
Candidates can send their Bio-Data through Whatsapp No. 9440644248
★ Railpet ★ Vallurivari Thota ★ R.T.C. Colony ★ Gunturuvari Thota ★ Old Guntur ★ Guntur.

यूनियन बैंक Union Bank of India
పలకలూరు రోడ్డు బ్రాంచి-22111
డి.నెం.122-56, పలకలూరు రోడ్డు, రత్నగిరి నగర్
గుంటూరు-522006, ఫోన్: 9321823013.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించవలసినదిగా నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు ది.21-07-2025, సోమవారం సాయంత్రం 4.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.21-07-2025 మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం (గ్రాముల్లో)
221116540001572	పమిడిముక్కల లక్ష్మీ పద్మ, కేరాఫ్ సాంబశివరావు, డి.నెం.121-4-1579, ఫ్లాట్ నెం.301, 0 లైను, సూర్య టవర్స్, రత్నగిరి నగర్, గుంటూరు.	82 గ్రాములు
221116540001412	మురుకొండ రజిని, భర్త: సరేంద్ర కుమార్, డి.నెం.1-3-37, పెదపలకలూరు, రైతుమిత్ర డైరి, పలకలూరు రోడ్డు, గుంటూరు-522005.	113 గ్రాములు
221116540001413		59 గ్రాములు

తేది: 05-07-2025, ప్రదేశం: పలకలూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలకలూరు రోడ్డు బ్రాంచి, గుంటూరు జిల్లా.

గుంటూరు పశ్చిమ

తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా నాట్స్ వేడుకలు

బాలకృష్ణకు స్వాగతం పలుకుతున్న మోహనకృష్ణ

పట్టాభిపురం: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నాట్స్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నాట్స్ మాజీ అధ్యక్షులు మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. నాట్స్ వేడుకల్లో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన ఎమ్మెల్యే బాలకృష్ణకు విమానాశ్రయంలో ఆయన స్వాగతం పలికారు. మోహనకృష్ణ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా వివిధ ప్రదర్శనలు, వంటకాలు, ఆటపాటలతో నాట్స్ వేడుకలు జరుగుతున్నాయన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

పట్టాభిపురం: ఆంధ్ర ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం గోరంట్ల రామాలయం వద్ద పీహెచ్ సెంటర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీఎంబీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ తెలిపారు. శిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ గుండె, లివర్, కిడ్నీ, ఊపిరితిత్తులు, జనరల్ సమస్యలపై వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు తేజస్విని, అన్వేష్‌కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని విస్మరించిన వైకాపా

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. 39వ డివిజన్ గుజ్జనగుండ్లలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అందినకాడికి దోచుకున్నారు. అందుకే ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నిమ్మల శేషయ్య, సింగంశెట్టి వీరయ్య, రావిపాటి సాయికృష్ణ, మల్లె ఈశ్వర్, షేక్ చినబాజి, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగని ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్ల దందా

జీజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యుల నిలువు దోపిడీ

అరండల్‌పేట, న్యూస్‌టుడే

గుంటూరు సర్వజనాసుపత్రిలో రోజురోజుకు ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్ల దందా పెరిగిపోతోంది. నిరుపేదలైన రోగులపై కనీసం కనికరం లేకుండా అయినకాడికి దోచుకుంటున్నారు. మహాప్రస్థానం అంబులెన్స్‌లున్నా..అవి అందుబాటులో లేవని మృతుల కుటుంబ సభ్యులను మభ్యపెట్టి అధిక మొత్తం వసూలు చేస్తున్నారు.

☛ శుక్రవారం గుంటూరులోని నెహ్రూనగర్‌కు చెందిన వ్యక్తి మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కేవలం 3 కిలోమీటర్ల దూరంలోని ఇంటికి తరలించేందుకు ప్రయివేటు అంబులెన్స్ వారు రూ.3 వేలు డిమాండ్ చేశారు. కట్టలేక ప్రత్యామ్నాయం చూసుకున్నారు.

☛ 20 రోజుల కిందట నగర శివారు ప్రాంతంలోని ఓ వ్యక్తి జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాన్ని వెంటనే తీసుకెళ్లాలని ఆసుపత్రి సిబ్బంది కుటుంబసభ్యులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రి ఆవరణలోకి వచ్చి తామే తరలిస్తామని [illegible] రూ.2 వేలు డిమాండ్ చేశారు. పేదలం..తగ్గించాలని కోరినా ససేమిరా అన్నారు. వేరే అంబులెన్స్‌లను ఇక్కడికి రానిచ్చేది లేదన్నారు. దీంతో వారు గత్యంతరం లేక అడిగినంత ఇచ్చుకోవాల్సి వచ్చింది.

అత్యవసర వైద్యసేవల విభాగం వద్ద అనుమతి లేకుండా ప్రయివేటు అంబులెన్స్‌లకు రిజిస్టర్ నిర్వహిస్తూ..

నిత్యం ఇదే తంతు.. జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఎవరైనా మృతి చెంది..మృతదేహాలను స్వస్థలాలకు తరలించాల్సి వస్తే ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు వాలిపోతారు. పేద అని చూడకుండా దోచేయడానికి చూస్తుంటారని కొందరు రోగుల సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారితో వాదించినా ఫలితం లేదంటున్నారు.

మహాప్రస్థానం వాహనాలున్నా.. జీజీహెచ్‌లో మహాప్రస్థానం అంబులెన్స్‌లు ఉన్నా వాటిని అందుబాటులో లేవని సాకుగా చూపి ప్రయివేటు డ్రైవర్లు పేదలను మోసం చేస్తున్నారు. జీజీహెచ్‌లోని పాత భవనం, మిలీనియం బ్లాక్‌లో ఏ వార్డులో రోగి మృతి చెందినా క్షణాల్లో వీరికి సమాచారం చేరుతుంది. ఆసుపత్రిలో పని చేసే సిబ్బందే వీరికి సహకరిస్తున్నారని సమాచారం. దీంతో వారు అక్కడికి వచ్చి మృతుని కుటుంబ సభ్యులను పట్టుకొని వదలరు. ఉన్నతాధికారులు ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్ల దందాపై ప్రత్యేక నిఘా పెట్టి నిలువరిస్తే తప్ప సమస్యకు పరిష్కారం లేదని రోగుల సహాయకులు పేర్కొంటున్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రోగుల సహాయకులు కోరుతున్నారు. కనీసం కిలోమీటరుకు ఇంత మొత్తం అని నిర్ణయించి..దీనిపై సెక్యూరిటీ సిబ్బంది అజమాయిషీ చేసేలా చర్యలు తీసుకుంటే దందా తగ్గుతుందని పలువురు అంటున్నారు.

కనులపండువగా లక్షమల్లెల అర్చన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గురుపూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా స్థానిక విద్యానగర్ 3వ లైనులోని శ్రీసాయినాథ సన్నిధానంలో శనివారం సాయినాథునికి కనుల పండువగా లక్షమల్లెల అర్చన నిర్వహించారు. విశేష అభిషేకాల అనంతరం మహిళాభక్తులు ప్రత్యేకంగా సాయినాథునికి మల్లె పువ్వుల దండలతో వస్త్రాల్లా అలంకరించారు. అనంతరం లక్ష మల్లెల అర్చన చేశారు. సాయినామ సప్తాహం రెండోరోజు కొనసాగింది. కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్యక్షుడు యడ్లపాటి ఆళ్లకుమార్, అధ్యక్షుడు పువ్వాడ శ్రీహరి మల్లెవృక్షయ్య పర్యవేక్షించారు. ఆదివారం ఏకాదశి సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకు సాయి సత్యవ్రతాలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

శ్రీకృష్ణుడి లీలలకు దర్పణం భాగవతం

మాట్లాడుతున్న ఎంవీ సత్యవతి

గుంటూరు సాంస్కృతికం: శ్రీకృష్ణుడి పూర్ణ అవతార లీలల నిలువుటద్దం భాగవత గ్రంథమని మంచికంటి వెంకట సత్యవతి అన్నారు. స్థానిక బ్రాడీపేట ఓంకార క్షేత్రం ఆలయ ప్రాంగణంలో భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞ మహోత్సవం జరుగుతోంది. రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భాగవతంలోని అంశాలన్నీ కర్మజ్ఞాన వైరాగ్యాలను తెలుసుకునేందుకు వీలుగా ఉపకరిస్తాయన్నారు. శ్రీకృష్ణుడి మొత్తం అవతార లీలలు తెలుసుకునేందుకు భాగవత పఠన, శ్రవణాలు అనువుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మల్లాది వెంకటసుబ్బమూర్తి, ఉపాధ్యక్షుడు మంటపాల వీరకుమార్, కార్యదర్శి ఎన్వీఎస్ నారాయణమూర్తి తదితరులు పర్యవేక్షించారు.

పురస్కారాల ప్రదానం

పురస్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూ మేనేజ్‌మెంట్ కళాశాల విద్యార్థులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రకటించిన ప్రథమ సంవత్సర ప్రథమ సెమిస్టర్ ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. వారిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ టీవీ విమల తన భర్త ప్రొఫెసర్ చల్లా సత్యనారాయణమూర్తి పేరున స్మారక ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్ఏ అమరావతి చాప్టర్ ఛైర్మన్ ఎస్సీఎస్ నాగరాజు విద్యార్థులు, పురస్కార దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ డైరెక్టర్ కె.లలిత, అసోసియేట్ ప్రొఫెసర్ డి కళ్యాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

20న అవగాహన సదస్సు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: భారత వైద్య సంఘం(ఐఎంఏ) రాష్ట్ర శాఖ, క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ సంయుక్తంగా ఈనెల 20వ తేదీన యాంటీబయోటిక్ నిరోధకతపై శాస్త్రీయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నందకిశోర్ తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరిగే ఈ సదస్సుకు వైద్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అధ్యాపకులకు వైద్య పరీక్షలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల అధ్యాపకులకు రమేష్ ఆసుపత్రి వారు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు భానుతేజ, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్య, వైస్ ప్రిన్సిపల్ షారూన్‌రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే పురోగతి

శిక్షణ పొందిన మహిళలతో గంగాధరరావు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: సమాజంలో లింగవివక్ష ఉండకూడదని, మహిళల అభివృద్ధితోనే దేశపురోగతి సాధ్యమని ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధరరావు అన్నారు. ఏఎన్‌యూ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం అధ్వర్యంలో గుంటూరులోని వావిలాల గోపాలకృష్ణయ్య సేవాభారతి సంస్థలో మహిళలకు కుట్టు మిషన్ మరమ్మతులపై ఒకరోజు శిక్షణ శిబిరం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ గంగాధరంరావు మాట్లాడుతూ కుట్టు శిక్షణతోపాటు మరమ్మతులు నేర్చుకోవడం ద్వారా సమయం, ఆదాయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో సేవాభారతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.ఎన్.చారి, సీఆర్ఎస్ డైరెక్టర్ డాక్టర్ బి.బబిత, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎం.వి.రమణ, సేవాభారతి జిల్లా కార్యదర్శి జాగు శ్రీనివాస్, శిక్షకుడు షేక్ కరిముల్లా, శ్యామల తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన 40 మంది మహిళలకు వీసీ ధ్రువపత్రాలు అందజేశారు.

మత్స్య సహకార సంఘాలు లాభాలు సాధించాలి

మాట్లాడుతున్న పెద్ది బాబు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మత్స్య సహకార సంఘాలను మరింత వృద్ధిలోకి తీసుకు రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య జనరల్ మేనేజర్ పెద్ది బాబు అన్నారు. కలెక్టరేట్‌లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా పెద్ది బాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మత్స్య సహకార సంఘాలకు రూ.7.62 లక్షలు మంజూరు చేసిందన్నారు. సంఘాలు చేపల అమ్మకం, చేప పిల్లల పెంపకం ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. సంఘాలను లాభాల బాటలోకి తీసుకు రావాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కన్నా భూశంకరరావు, ఏజీఎం గోవిందరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి.సైదా, సహకార సంస్థ అధికారి వేదాంతరెడ్డి మాట్లాడారు. సభలో మత్స్య అభివృద్ధి అధికారి భాగ్యలత, సహాయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, నిడుబ్రోలు మత్స్య అభివృద్ధి అధికారి జైనుల్లాఖాన్, సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదిక మీద శనివారం రాత్రి ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకుడు నూతలపాటి తిరుపతయ్య తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాట్యాచార్య వేదాంతం సత్యనారసింహశాస్త్రి శిష్యబృందం నృత్యాన్ని అభినయించారు. కార్యక్రమాన్ని ఏవీ బ్రహ్మాజీ పర్యవేక్షించారు.

పోస్టుమెన్ల ధర్నా

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : ఆదివారం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని పోస్టుమెన్లకు డివిజన్ పోస్టల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో వారు ఆందోళనకు దిగారు. గుంటూరు చంద్రమౌళి నగర్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు శనివారం రాత్రి పోస్టుమెన్లు ధర్నా నిర్వహించారు. కొత్తపేట పోస్టాఫీసు ఐడీసీ పరిధిలో సుమారు 60 మంది పోస్టుమెన్లు, ఉమెన్లు ఉన్నారు. ఐడీ నిబంధనల ప్రకారం ఆదివారం కూడా విధులు నిర్వహించాలన్న విషయాన్ని పోస్టల్ ఉన్నతాధికారులు తొలుత పోస్టుమెన్లకు సమాచారం ఇవ్వలేదు. అందునా మొహర్రం, తొలి ఏకాదశి రోజున విధులు నిర్వహించాలని శనివారం సాయంత్రం 7 గంటలకు పోస్టుమెన్లకు చెప్పడంతో వారు ఒక్కసారిగా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కొత్తపేట పోస్టాఫీసులో కనీస వసతులు, మరుగుదొడ్లు లేకపోవడంపైనా పోస్టుమెన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు జోక్యం చేసుకోవడంతో ఆదివారం సెలవు ప్రకటించారు. వచ్చే ఆదివారం ఐడీసీ నిబంధనల ప్రకారం ఎలా విధులు నిర్వహించాలన్న విషయమై యూనియన్ నాయకులు సమగ్ర సమాచారం తెలియజేయాల్సిందిగా కోరారు.

ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యం.. జనం సతమతం

పట్టాభిపురం, న్యూస్‌టుడే

శ్యామలనగర్ రైల్వేగేటు రహదారిలో ఇలా..

ట్రాఫిక్ రద్దీ సమయాల్లో పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తించక పోవడంతో గుంటూరు పశ్చిమలో వాహనాలు బారులు తీరి ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. శంకరవిలాస్ వంతెన పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పోలీసులు ఆపని చేయడం లేదని వాహనచోదకులు పేర్కొంటున్నారు. ఆపని తమది కాదన్నట్లుగా వ్యవహరించడంతో ఎవరికి వారు ఇష్టారాజ్యంగా వాహనాలు ఎక్కడంటే అక్కడ నిలిపేస్తున్నారు. కట్టుదిట్టంగా వ్యవహరించక పోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా ఆటోలు, కార్లను రద్దీ సమయాల్లోనూ ప్రధాన రహదారులపై నిలిపేసి కుటుంబ సభ్యులు, ప్రయాణికులు షాపింగ్‌కు వెళ్తే డ్రైవర్లు సెల్‌ఫోన్లలో వీడియోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. రహదారులపై వాహనాలు నిలిపేశామన్న స్పృహలో ఉండడం లేదు. అదేమని ప్రశ్నించిన వాహనచోదకులపై గొడవలకు దిగుతున్నారు. లక్ష్మీపురం ప్రధాన రహదారిలో బేకర్స్ ఫన్ వద్ద, గార్డెన్స్ సెంటర్‌లో సిగ్నల్స్, అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మరో వైపు శ్యామలనగర్ రైల్వే గేటు మరమ్మతులకు గురికావడంతో ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఇంత జరుగుతున్నా అటువైపు ట్రాఫిక్ పోలీసులు తొంగి చూడలేదు.

పాతపైపులైను పగిలె... జలం ఎగజిమ్మె

నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో నిండిపోయిన పిల్లర్ ఫౌండేషన్ గుంత

శంకర్‌విలాస్ వంతెన పనులతో పగిలిన పాత తాగునీటి పైపు

వంతెన నుంచి అరండల్‌పేట వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్న సిబ్బంది

గుంటూరు నగరంలో శంకర్‌విలాస్ వంతెన పనులకు పాతకాలంనాటి తాగునీటి పైపుల కారణంగా ఆటంకం కలిగింది. మూడు రోజుల క్రితం అరండల్‌పేట వైపు వంతెన పిల్లర్ నిర్మాణానికి గుంత తవ్వకం పనులు ప్రారంభించారు. శనివారం ఉదయం 20 అడుగుల లోతు వరకు తవ్వినప్పుడు పాత పైపు పగిలి పెద్దఎత్తున నీరు ఎగజిమ్మింది. గుంత నీటితో నిండకుండా చూసేందుకు వెంటనే రెండు మోటార్లతో తోడించారు. ఈ కారణంగా రెండుగంటల పాటు వంతెన మీదుగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ట్రాఫిక్ సిబ్బంది బ్యారికేడ్లను అడ్డుపెట్టి వాహనాలను బ్రాడీపేట వైపు మళ్లించారు. నీటి లీకేజీ బాగా పెరగడంతో శనివారం సాయంత్రానికి గుంత నిండిపోయింది. పైపును రెండువైపులా డమ్మీ చేసి నీటిని అదుపు చేస్తామని ఈఈ కోటేశ్వరరావు తెలిపారు.

- ఈనాడు, గుంటూరు, న్యూస్‌టుడే, నగరంపాలెం

8న మొక్కలు నాటుదాం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 8న నిర్వహించనున్న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు వి.శంకర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరు బంగ్లా రోడ్డులోని గ్రామీణ గుంటూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికి 270 ఎకరాల్లో ఉద్యాన పంటలు, 30 ఎకరాల్లో మునగ, 102 ఎకరాల్లో పశుగ్రాస పంటలకు సంబంధించి మొక్కలు నాటేందుకు ఆమోదం తీసుకున్నట్లు తెలిపారు. ఆయా పంట భూముల్లో ఏ మొక్కలు నాటాలో గుర్తించి గుంతలు తీయాలన్నారు. రైతులకు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీంద్రబాబు, జిల్లా పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీ సత్యనారాయణ, అటవీశాఖ రేంజ్ అధికారి పోతురాజు, జిల్లా నిఘా అధికారి హనుమంతరావు, ఏపీడీలు, మండలాల అదనపు పథకం అధికారులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందినట్లు నల్లపాడు ఠాణాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లాల్‌పురానికి చెందిన శ్రీకాంత్ (30) జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్డులో ప్రయాణిస్తున్నాడు. ఎదురుగా వాహనం రావడం గమనించి ఒక్కసారిగా ముందు బ్రేక్ వేశాడు. దీంతో ఆయన ముందుకు పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అధికంగా రక్తస్రావం కావడంతో అక్కడే మృతి చెందాడు. నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థలం అమ్మబడును
గుంటూరు, రైలు పేట 3 వంతెనలకు దగ్గర తలపకట్టి బిర్యానీ పాయింట్ దగ్గర తూర్పు ఫేసింగ్105 గజాల, అన్ని వ్యాపారములకు అనుకూలమైన ఖాళీస్థలము అమ్మకమునకు కలదు.
9440644248

Dwaraka Residency
FLAT FOR SALE
3BHK Full Finished Luxury Flats
Ready to Occupy No GST

99890 11821
98483 53278
Dwaraka Nagar, 4th Line, Nagaralu, Guntur.

KANNA SCHOOLS REQUIRE
★ Maths (Part Time/Full Time)
★ Computer Faculty
★ Mother Teachers
★ Care-takers/Study-hour Teachers
Candidates can send their Bio-Data through Whatsapp No. 9440644248
★ Railpet ★ Vallurivari Thota ★ R.T.C. Colony ★ Gunturuvari Thota ★ Old Guntur ★ Guntur.

ఆర్థిక సమస్యల పరిష్కారంలో సీఏలదే కీలకపాత్ర

సదస్సులో పాల్గొన్న ఎస్ఐఆర్‌సీ వైస్ ఛైర్మన్ సీఏ ముప్పాళ్ల సుబ్బారావు, చింతా రఘునందన్, నరేష్, మృత్యుంజయరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్థిక రంగంలో ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో సీఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్ఐఆర్‌సీ వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో నేషనల్ కాన్ఫరెన్స్ జ్ఞానచక్ర రెండు రోజుల సదస్సు బండ్లమూడి గార్డెన్స్‌లో నిర్వహించారు. శనివారం సదస్సుకు ముఖ్యఅతిథిగా సుబ్బారావు హాజరయ్యారు. ఆయన సావనీర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి అధ్యక్షుడు చింతా రఘునందన్, నరేష్, కన్నెగంటి మృత్యుంజయరావు, సి.కా.సా. ఛైర్మన్ నాగబీరు రాజశేఖర్, కమిటీ సభ్యులు షేక్ బాజీ, దేసు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్

లక్ష్మణ్‌కుమార్, రవికుమార్‌లను సత్కరిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

నగరంపాలెం: జిల్లా మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంఈఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా చెట్టిపోగు లక్ష్మణ్‌కుమార్ మాదిగ ఎన్నికయ్యారు. శనివారం రాజాగారితోటలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎంఈఎఫ్ జిల్లా అత్యవసర సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఆచార్య చిలుమూరు శ్రీనివాసరావు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి భిక్షాలు మాదిగ పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మన్నవ రవికుమార్, సహాయ కార్యదర్శిగా ఒంగోలు పిచ్చయ్య, కోశాధికారిగా శిఖా పాపారావు, కార్యనిర్వాహక కార్యదర్శులు బందెల రవికుమార్, తాళ్లూరి మోషే, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎర్రబాబు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఆవుల కమల్ రూ.1,00,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

వస్త్ర వ్యాపారుల కార్యవర్గం ప్రమాణస్వీకారం

పట్నంబజారు, న్యూస్‌టుడే: వస్త్రవ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీ వాసవీ హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ సొసైటీ నూతన అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాసరావు చెప్పారు. కాకానిరోడ్డులోని వాసవీ మార్కెట్ ముందు భాగంలోని అమ్మవారి దేవస్థానంలో శనివారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘ సభ్యుల సహాయ, సహకారాలతో సొసైటీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలిశెట్టి మురళీకృష్ణ, శింగంశెట్టి పిచ్చయ్య, చలువాది మురళీకృష్ణ, అద్దేపల్లి శ్రీనివాసరావు, ఎస్.జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక అమలుతో పంచాయతీల ప్రగతి

జ్యోతి వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు

జిల్లాపరిషత్తు(గుంటూరు): అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం ద్వారానే గ్రామ పంచాయతీలు ప్రగతిపథంలో నడుస్తాయని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి నూతన విధానం పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఈవో జ్యోతిబసు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికల అమలు చేసి పంచాయతీలను అన్నింటా ప్రథమంగా నిలపాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన డీపీఎం రవీంద్రబాబు, ఫిరంగిపురం డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు శిక్షణ నిర్వహించారు. సమావేశంలో డీపీవో బీవీఎన్ సాయికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, డ్వామా పీడీ శంకర్, ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న మినీ వ్యాన్

ఒకరు మృతి.. నలుగురికి తీవ్ర గాయాలు

ఫ్లాష్.. ఫ్లాష్

మేడికొండూరు, న్యూస్‌టుడే: అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న మినీ వ్యాన్ (టాటా ఏస్) ఆటోను ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలో శనివారం రాత్రి 11.30 సమయంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . పల్నాడు జిల్లా సాతులూరు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు (40), అతడి బంధువులు మొత్తం అయిదుగురు కలిసి ఓ కార్యక్రమం నిమిత్తం ఆటోలో ఫిరంగిపురం మండలం మేరికపూడి వచ్చారు. కాసేపటికి ఇంటికి బయలుదేరారు. గ్రామ శివారులో నరసరావుపేట నుంచి గుంటూరు వైపు వెళ్తున్న వ్యాన్ అతివేగంగా వస్తూ వారిని ఢీ కొట్టింది. ఆ ధాటికి ఆటో పల్టీ కొట్టడంతో అందులోని అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మరో ఆటోలో నరసరావుపేట ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మిగిలినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మినీ వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

Union Bank of India
పలకలూరు రోడ్డు బ్రాంచి-22111
డి.నెం.122-56, పలకలూరు రోడ్డు, రత్నగిరి నగర్
గుంటూరు-522006, ఫోన్: 9321823013.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించవలసినదిగా నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు ది.21-07-2025, సోమవారం సాయంత్రం 4.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.21-07-2025 మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
221116540001572	పమిడిముక్కల లక్ష్మీ పద్మ, కేరాఫ్ సాంబశివరావు, డి.నెం.121-4-1579, ఫ్లాట్ నెం.301, 0 లైను, సూర్య టవర్స్, రత్నగిరి నగర్, గుంటూరు.	82 గ్రాములు
221116540001412	మురుకొండ రజని, భర్త: నరేంద్ర కుమార్, డి.నెం.1-3-37, పెదపలకలూరు, రైతుమిత్ర డైరీ, పలకలూరు రోడ్డు, గుంటూరు-522005.	113 గ్రాములు
221116540001413		59 గ్రాములు

తేది: 05-07-2025, ప్రదేశం: పలకలూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,పలకలూరు రోడ్డు బ్రాంచి, గుంటూరు జిల్లా.

(c) eenadu

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్



✹ పునరుద్ధరించిన జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ) అధిపతిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ తన జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్ నిర్మించింది.) **జ:** అలోక్ జోషీ (RAW మాజీ అధిపతి)

✹ ఏ ప్రమాదకరమైన పురుగుమందును ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల నిషేధించడంపై భారత్

మాదిరి ప్రశ్నలు

వ్యతిరేకత వ్యక్తం చేసింది? (ఇటీవల జెనీవాలో జరిగిన బీఆర్ఎస్ (బాసెల్, రోట్టర్ డామ్, స్టాక్‌హోమ్) కన్వెన్షన్స్ సమావేశాల్లో ఈ పురుగు మందును నిషేధించాలని అనేక దేశాలు వాదించాయి.) **జ:** క్లోర్‌పైరిఫోస్

✹ కేర్ ఎడ్జ్ రేటింగ్స్ స్టేట్ ర్యాంకింగ్ 2025లో ఏ మూడు రాష్ట్రాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి? **జ:** మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక

మరింత సమాచారం

✹ అటవీ సంరక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా ఏ రాష్ట్రం ఏఐ ఆధారిత రియల్-టైమ్ ఫారెస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది? **జ:** మధ్యప్రదేశ్

✹ ఏ రోజు నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోవడానికి ఆధార్ ఆధారిత ఓటీపీని తప్పనిసరి చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది? **జ:** 2025, జులై 15

మాక్ కౌన్సెలింగ్ 2025

ఈఏపీసెట్

నీట్

జన స్థిరీకరణకు జాతీయ వ్యూహాలు!

భారతదేశంలో జనాభా విధానాలు

(జనాభా స్థిరీకరణలో ప్రణాళికలు-నీతిఆయోగ్ పాత్ర)

దేశ జనాభా పరిమాణం, కూర్పును ప్రభావితం చేయడానికి అమలుచేసే ప్రభుత్వ చర్యలే జాతీయ జనాభా విధానాలు. జనాభా సవాళ్లను పరిష్కరించడం, సంతానోత్పత్తి, మరణాలు, వలసలు మొదలైన అంశాలను నియంత్రిస్తూ స్థిరమైన అభివృద్ధిని సాధించడమే వీటి లక్ష్యం. ప్రస్తుతం భారత్‌లో అనేక ఆర్థిక, సామాజిక సమస్యలకు అత్యధిక జనాభానే మూల కారణంగా, అతిపెద్ద సమస్యగా మారింది. అయితే దేశ జనాభా అదుపు కోసం స్వాతంత్ర్యానికి ముందు నుంచే చర్యలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్థిరీకరణే ధ్యేయంగా రెండు జనాభా విధానాలు రూపొందాయి. జనాభాను అభిలషణీయ జాతీయ సంపదగా మార్చేందుకు జరిగిన ఈ ప్రయత్నాలు, వాటిలోని ముఖ్యాంశాలు, చేపట్టిన కార్యక్రమాలు, ఉద్దేశాలు గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. దీనికి సంబంధించి నీతిఆయోగ్ తీసుకుంటున్న చర్యలు, దేశంలో సంతానోత్పత్తి రేటులో మార్పుల ప్రభావాలను అర్థం చేసుకోవాలి.

ఆర్థికాభివృద్ధిలో జనాభా, మానవ వనరులకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. మానవులు ఉత్పత్తి చేయడంతోపాటు దాన్ని వినియోగించుకుంటారు. భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా విస్ఫోట దశలో ఉన్నాయి. అందుకే జనాభా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

జనాభా పెరుగుదల నియంత్రణ: జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, జనాభాను స్థిరీకరించడం, ఆరోగ్య సంరక్షణను పెంచడం, తల్లీ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం.

కుటుంబ నియంత్రణ: గర్భ నిరోధక పద్ధతులను ప్రోత్సహించడం, కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించడం.

సామాజిక, ఆర్థిక అభివృద్ధి: విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

భారతదేశ జనాభా విధానాల పరిణామం, పంచవర్ష ప్రణాళికలు: స్వాతంత్ర్యానికి ముందే భారతదేశంలో పెరుగుతున్న జనాభా సమస్యకు పరిష్కారాలను రూపొందించే ప్రయత్నాలు జరిగాయి.

రాధాకమల్ ముఖర్జీ కమిటీ (1940): 1921 తర్వాత వేగంగా పెరుగుతున్న జనాభాను అరికట్టడానికి, పరిష్కారాలను సూచించేందుకు 1940లో సామాజిక శాస్త్రవేత్త రాధాకమల్ ముఖర్జీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక కమిటీని నియమించింది. అది జనాభా పెరుగుదల రేటును తగ్గించడానికి స్వీయనియంత్రణ, చౌకైన, సురక్షితమైన జనన నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించాలని సిఫార్సు చేసింది.

◆ 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే జనాభా నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ విషయంలో ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ నిలిచింది. ఈ కార్యక్రమం కుటుంబ నియంత్రణ కోసం సహజ పరికరాల వాడకాన్ని నొక్కి చెప్పింది. ◆ 2వ ప్రణాళికలో విద్య, పరిశోధన దిశగా అభివృద్ధి జరిగింది. క్లినికల్ విధానాన్ని ప్రోత్సహించింది. ◆ 3వ ప్రణాళికలో 1965లో పురుషులు, స్త్రీలు ఇద్దరికీ స్టెరిలైజేషన్ (సంతానరహిత క్రియ) పద్ధతి ప్రవేశపెట్టారు. కుటుంబ నియంత్రణ విభాగం అనే స్వతంత్ర విభాగం ఏర్పాటైంది. ◆ 4వ ప్రణాళికలో అన్ని రకాల జనన నియంత్రణ (సంప్రదాయ + ఆధునిక) పద్ధతులను ప్రోత్సహించారు. ◆ 5వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని 1976, ఏప్రిల్ 1న ప్రకటించారు. ◆ 6, 7, 8వ ప్రణాళికల్లో దీర్ఘకాలిక జనాభా లక్ష్యాలను నిర్ణయించడం ద్వారా జనాభా నియంత్రణ ప్రయత్నాలు జరిగాయి. ◆ జనతా ప్రభుత్వ కాలంలో కుటుంబ నియంత్రణ శాఖను కుటుంబ సంక్షేమ శాఖగా మార్చారు. ◆ 9వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన ముసాయిదా ఆధారంగా 2000, ఫిబ్రవరిలో కొత్త జాతీయ జనాభా విధానం రూపొందింది. ◆ 10వ ప్రణాళికలో పేర్కొన్న విస్తృత అభివృద్ధి ఎజెండాలో భాగంగా అనేక కీలక జనాభా సంబంధిత లక్ష్యాలపై దృష్టి పెట్టింది. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, మాతా, శిశు ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడం మొదలైనవి. 2001-2011 మధ్య దశాబ్ది జనాభా పెరుగుదల రేటును 16.2%కు తగ్గించడం ఈ ప్రణాళిక లక్ష్యం. ◆ 11వ పంచవర్ష ప్రణాళిక జనాభా, ఆరోగ్యానికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాల్లో సామాజికవృద్ధిపై దృష్టి సారించింది. సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా మాతా శిశు మరణాల రేటును తగ్గించడం, పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరిచే ప్రయత్నం చేసింది. ◆ 12వ ప్రణాళిక జనాభా స్థిరీకరణ ప్రయత్నాలను విస్తృత సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యాల్లోకి అనుసంధానించడంపై దృష్టి పెట్టింది.

> జనాభా పెరుగుదలను నియంత్రించడం, ఆరోగ్య సంరక్షణ పరిస్థితులను మెరుగుపరచడం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడమే దేశంలో జనాభా విధానాల ప్రధాన లక్ష్యం.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

భారతదేశంలో జనాభా విధానాలు

మొదటి జనాభా విధానం: 1976, ఏప్రిల్ 1న ప్రవేశపెట్టారు. జనాభా, సంతానోత్పత్తిని నియంత్రించడం దీని లక్ష్యం. జనాభా పెరుగుదలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి సమగ్ర ప్రయత్నం.

ముఖ్యాంశాలు:

కుటుంబ నియంత్రణపై దృష్టి: జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, ముఖ్యంగా స్టెరిలైజేషన్‌పై దృష్టి పెట్టింది.

చట్టబద్ధ వివాహ వయసు పెంపు: బాలికల చట్టబద్ధమైన వివాహ వయసు 18 ఏళ్లకు, బాలుర వివాహ వయసు 21 ఏళ్లకు పెంచడం దీని లక్ష్యం.

స్త్రీ విద్యను ప్రోత్సహించడం: అన్ని రాష్ట్రాల్లో మహిళల విద్యాస్థాయి పెంపొందించే చర్యలు తీసుకున్నారు.

ద్రవ్య ప్రోత్సాహకాలు: స్టెరిలైజేషన్ చేయించుకున్న వ్యక్తులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం: రాష్ట్రాలకు కేంద్ర సహాయ పరిమాణాన్ని నిర్ణయించడంలో జనాభాను ఒక ప్రమాణంగా చేశారు.

ప్రచారాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రాచుర్యానికి వివిధ రకాల మాధ్యమాలను ఉపయోగించారు.

జనాభా విద్య: అధికారిక విద్యావ్యవస్థలో జనాభా విద్యను ప్రవేశపెట్టారు.

NITI Aayog

జాతీయ జనాభా విధానం-2000

ఇది కేంద్ర ప్రభుత్వ రెండో జనాభా విధానం. 2000, ఫిబ్రవరి 15న ప్రకటించారు. వివిధ సామాజిక జనాభా లక్ష్యాల ద్వారా 2045 నాటికి జనాభా పెరుగుదలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తాత్కాలిక లక్ష్యం: జనన నియంత్రణ పరికరాలను సులభంగా సరఫరా చేయడాన్ని ఇందులో చేర్చారు. అంతేకాకుండా ఆరోగ్య రక్షణ చట్టాన్ని అభివృద్ధి చేయడం, ఆరోగ్య కార్యక్రమాల నియామకాలను పొందుపరిచారు.

మధ్యకాలిక లక్ష్యం: 2010 నాటికి మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్)ను 2.1 భర్తీ స్థాయికి తగ్గించడం.

దీర్ఘకాలిక లక్ష్యం: 2045 నాటికి జనాభా స్థిరీకరణ లక్ష్యాన్ని సాధించడం.

జనాభా విధానం ముఖ్య లక్షణాలు: ★ పునరుత్పత్తి ఆరోగ్య సేవల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను సాధించడానికి స్వచ్ఛంద, సమాచారంతో కూడిన ఎంపికలను బలోపేతం చేయడం. ★ 14 ఏళ్ల వయసు వరకు పాఠశాల విద్య ఉచితంగా, నిర్బంధంగా అమలుచేయడం. బాలబాలికల డ్రాపౌట్ రేటును తగ్గించడం. ★ దేశంలో శిశుమరణాల రేటును ప్రతి 1000 సజీవ జననాలకు 30 కంటే తక్కువ చేయడం. ★ ప్రసూతి మరణాల రేటు (ఎం.ఎం.ఆర్.)ను లక్ష జననాలకు 100 కంటే తక్కువ చేయడం. ★ టీకా ద్వారా నివారించగలిగిన వ్యాధుల నుంచి పిల్లలందరికీ సార్వత్రిక రోగ నిరోధక శక్తి సాధించడం. ★ బాలికల్లో 20 సంవత్సరాలపైనే వివాహాన్ని ప్రోత్సహించాలని సూచించడం. ★ 80% సంస్థాగత ప్రసవాలు, 100% శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా ప్రసవాలు జరిగేలా చూడటం. ★ విస్తృతశ్రేణి ఎంపికల్లో సంతానోత్పత్తి నియంత్రణ, గర్భనిరోధకం కోసం సమాచారం/కౌన్సెలింగ్, సేవలను సార్వత్రికంగా అందుబాటులోకి తీసుకురావడం. ★ పునరుత్పత్తి, శిశు ఆరోగ్య సేవల్లో భారతీయ వైద్య వ్యవస్థ (ఆయూష్)ను సమగ్రపరచడం. ★ నియోజకవర్గాల పునర్విభజన మరో 25 ఏళ్ల (2026) వరకు 1971 సెన్సస్ ప్రాతిపదికన కొనసాగేలా చేయడం.

జనాభా నియంత్రణలో నీతిఆయోగ్ పాత్ర: భారతదేశంలో విధానపర మేధో సంస్థ అయిన నీతి ఆయోగ్ కుటుంబ నియంత్రణ, సంబంధిత సామాజిక నిర్ణయాధికారాలకు వ్యూహాలు, సిఫార్సులను అభివృద్ధి చేయడం ద్వారా జనాభా స్థిరీకరణ ప్రయత్నాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

రచయిత: వమరవల్లి రమణయ్య

ఈసారైనా ఆరోగ్య కార్డు అందేనా..!

❑ గత వైకాపా పాలనలో పంపిణీకి నోచని వైనం ❑ కాగితాలకే పరిమితమైన పరీక్షలు

పొన్నూరు, పెదకాకాని, న్యూస్‌టుడే

గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో విద్యార్థుల ఆరోగ్య వివరాలు నమోదు చేసే ఆరోగ్య కార్డులను పంపిణీ చేయలేదు. ఆరోగ్య కార్డులు అందచేస్తామని గత పాలకులు, ఉన్నతాధికారులు కాలయాపన చేశారే తప్ప ఒక్క కార్డు అందజేయలేదనే విమర్శలున్నాయి. జిల్లాలో గుంటూరు, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, ప్రత్తిపాడు తదితర నియోజకవర్గాల్లో 30 వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతిగృహాలు ఉన్నాయి.

◆ గత ఏడాది సుమారు 1500 మంది విద్యార్థులు ఆయా తరగతుల్లో చదువుతున్నట్లు వసతి గృహ అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది వసతి గృహాల్లో ప్రవేశాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్యుడు వసతి గృహానికి వెళ్లి ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించాలి. అనంతరం విద్యార్థి ఎత్తు, బరువు, ఆ విద్యార్థి ఏదైనా అనారోగ్యంతో బాధపడుతుంటే అందుకు కారణం, ఆసుపత్రికి పంపిన తేదీ, చికిత్సకు వాడిన మందులు తదితర వివరాలను విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన వైద్యుడు ఆరోగ్య కార్డులో నమోదు చేయాల్సి ఉంది.

నిబంధనలు ఉల్లంఘించి..

గత ఐదు సంవత్సరాల కాలంలో ఆరోగ్య కార్డులు పంపిణీ చేయకపోవడంతో తెల్ల కాగితాల పుస్తకంలో వివరాలు నమోదు చేశామని వసతి గృహ అధికారులు చెబుతున్నారు. గత వైకాపా పాలనలో వైద్య పరీక్షలు నిబంధనలు మేర జరగలేదనే విమర్శలు వచ్చాయి. విద్యార్థులు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు మందుల దుకాణానికి వెళ్లి దుకాణదారుడు ఇచ్చిన మందులను కొనుగోలు చేసి వాటిని వాడుకున్నామని విద్యార్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం స్పందించి ఆరోగ్య కార్డులు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

గత తెదేపా ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఆరోగ్య కార్డు (పాత చిత్రం)

◆ దీనిపై వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మయూరిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా బీసీ వసతి గృహంలో ప్రవేశాలు జరుగుతున్నాయని, పూర్తయిన తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆరోగ్య కార్డులు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

జ్ఞాపకాలు అలలై.. ఆనందం వెల్లువై..

తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్దవున్న కేఎల్ విశ్వవిద్యాలయం 2001-05 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక శనివారం నిర్వహించారు. రెండు దశాబ్దాల తరువాత విద్యార్థులంతా తమ స్నేహితులను కలుసుకోవడంతో భావోద్వేగానికి లోనయ్యారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సులు అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి తిరిగి అందరూ ఒకేచోట కలుసుకోవడంతో గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు యోగక్షేమాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ కేసీహెచ్ శ్రీకావ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, ఎఫ్ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తాడేపల్లి

పూర్వ విద్యార్థులతో రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ కేసీహెచ్ శ్రీకాంత్

ఉత్తమ పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ కేంద్రంగా గుంటూరు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : గుంటూరు డివిజన్ హెడ్ పోస్టాఫీస్ ప్రాంగణంలోని పోస్టాఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రానికి అవార్డు లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయవాడ రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీస్ పరిధిలో అత్యుత్తమ సేవలు, కార్యనిర్వహణ సమర్థత ప్రదర్శించినందుకు ఈ అవార్డుకు ఎంపికైంది. శనివారం విజయవాడలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో గుంటూరు విభాగానికి చెందిన పోస్టల్ ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు. విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్రపాటిల్, విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి శివహర్షలు పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్యకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్, పౌర సేవల కార్యనిర్వాహకుడు పి.కరిముల్లాఖాన్‌కు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ప్రదానం చేశారు.



విజయవాడ డీఆర్ఎం, పాసుపోర్టు అధికారి నుంచి అవార్డు అందుకున్న యలమందయ్య, కరీముల్లాఖాన్

న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం ఎస్పీ సతీష్‌కుమార్ జిల్లా కోర్టును సందర్శించారు. 5వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కోలారు లతను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించారు. లోక్ అదాలత్‌లో పోలీసుశాఖ తరపున ప్రవేశపెట్టే కేసుల పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లతో మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వీలైనన్ని కేసుల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీలు అరవింద్, భానోదయ, సీఐలు పాల్గొన్నారు.

న్యాయమూర్తి కోలారు లతకు మొక్క అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీలు అరవింద్, రమేష్, సీఐలు

వాణిజ్యపన్నుల శాఖలో బదిలీలు

పట్నంబజారు: వాణిజ్యపన్నులశాఖలో పలువురి అధికారులను బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు-2 జాయింట్ కమిషనర్ గీతా మాధురిని గుంటూరు-1 డివిజన్ జాయింట్ కమిషనర్‌గా; గుంటూరు-1 జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మిని కాకినాడకు బదిలీ చేశారు. చిత్తూరు జాయింట్ కమిషనర్ జాన్ సెవెన్ సన్ గుంటూరు-2 డివిజన్‌కు వస్తున్నారు. గుంటూరు-2 డివిజన్ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు గుంటూరు-1 డిప్యూటీ కమిషనర్‌గా, గుంటూరు-1 డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ గుంటూరు-2కు వెళ్తారు. నోడల్ (గుంటూరు-1, 2, నెల్లూరు) పరిధిలో మొత్తం 45 మంది డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న 10మంది జీఎస్టీలను నోడల్ (గుంటూరు-1, 2, నెల్లూరు) పరిధిలోకి బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

రూ.1.86 కోట్ల అంచనాలతో రైల్వే టెండర్లు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో భాగంగా పామూరు-అట్లూరిపాడు మధ్య ఫైనల్ లొకేషన్ సర్వే పునఃధ్రువీకరణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం 7 క్రాసింగ్, 5 హాల్ట్ స్టేషన్లతో సహా 132 కి.మీ. మార్గంలో పనులకు సంబంధించి సాంకేతికపరమైన వివరాలు, ఇతర సమాచారాన్ని సేకరించి అందించేందుకు మొత్తం రూ.1.86 కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన టెండర్లకు ఈనెల 7వ తేదీ నుంచి బిడ్లు దాఖలు చేయొచ్చు. 21వ తేదీ 15 గంటల వరకు టెండర్లను అనుమతిస్తారు.

వేతనాలు పెంచాలని డిమాండ్

విజయవాడ : రాజధాని అమరావతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇతర పట్టణాలతో సమానంగా వేతనాలు పెంచాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు రద్దు చేసిన పింఛన్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయమై శనివారం రాజధాని ప్రాంత పారిశుద్ధ్య కార్మికులు సామూహిక రాయబార కార్యక్రమం నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.21 వేలు ఇస్తున్నారని, అమరావతిలో రూ.12వేలు ఇవ్వడం సరికాదన్నారు. గతంలో రూ.5వేల పింఛను ఇచ్చేవారని నాటి వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొంత మందికి మాత్రమే ఈఎస్ఐ ఇస్తున్నారని.. అందరికీ అమలు చేయాలని కోరారు. రూ.42వేల కోట్లతో రాజధాని పనులకు టెండర్లు పిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. అంచనాల విలువను 100 శాతం పైగా పెంచారని, కానీ ఏడేళ్లుగా కార్మికులకు వేతనాలు పెంచలేదని వాపోయారు. రాజధాని రైతులు, పేదలు, కూలీలను త్యాగధనులని కీర్తించే పాలకులు.. కార్మికుల పట్ల చిన్న చూపు చూడడం తగదన్నారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి స్పందించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర సచివాలయం వద్ద ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం కార్మికులు సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.రవి, సీఐటీయూ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రాజధాని పారిశుద్ధ్య కార్మికుల నిరసన

స్లీపర్ తరగతికి డిమాండ్

గుంటూరు రైల్వే: నడికుడి-శ్రీకాళహస్తి నూతన మార్గంలో తొలిసారి ప్రయాణికుల రైలు నాందేడ్-తిరుపతి మధ్య వారానికి ఒకరోజు ఈనెల 4న ప్రారంభించారు. ఇందులో స్లీపర్ క్లాస్ బెర్తులు 95.18 శాతం భర్తీ అయ్యాయి. తిరుగు ప్రయాణంలో ఈ రైలు శనివారం తిరుపతిలో 14.20 గంటలకు ప్రారంభమైంది. అప్పటికే స్లీపర్ క్లాస్ బెర్తులు 97.50 శాతం భర్తీ కావడం గమనార్హం. ఏసీ తరగతి బెర్తులు కేవలం 10 శాతం మాత్రమే నిండాయి. మార్గమధ్యలో వీటిని కూడా అడిగిన ప్రయాణికులకు కేటాయించే సదుపాయం ఉంది. ఎట్టకేలకు మొదటి ప్రయాణికుల రైలు రాకపోకలు పూర్తయ్యాయి.

ఏఎన్‌యూలో ఎన్నికల వేడి

నూటాలో అధ్యక్ష పదవికి పోటాపోటీ

ఈనాడు, అమరావతి: ఏఎన్‌యూలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. నాగార్జున విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘానికి (నూటా) సంబంధించి 9 స్థానాలకు ఎన్నిక ప్రక్రియ చేపట్టగా.. ఇందులో ఐదు కీలకంగా ఉన్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో రెండు ప్యానెల్స్ పోటీ పడగా.. అప్పట్లో విద్యాలయ ఉన్నతాధికారికి చెందిన అనుకూలవర్గం అధ్యక్ష పదవితోపాటు అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈసారి పరిస్థితి వాడీవేడిగా ఉంది. ఇప్పటికే ఆరు స్థానాలు ఏకగ్రీవంకాగా.. మూడింట పోటీ నెలకొంది. అధ్యక్ష పదవి దక్కించుకునేందుకు కొంతమంది తీవ్రంగా పోటీపడుతున్నారు. అసలే ఇన్‌ఛార్జిల పాలనతో అతికష్టమ్మీద నెట్టుకొస్తున్న ఏఎన్‌యూలో ఇప్పుడు ఎన్నికలు మరింతగా కాక రేపాయి. ఇక్కడి పరిస్థితిపై ఉన్నత విద్యాశాఖ దృష్టి పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. రెగ్యులర్ వీసీ నియామకానికి తాజాగా సెర్చ్ కమిటీ ఏర్పాటైన క్రమంలో రెగ్యులర్ అధికారుల నియామకం జరిగే వరకు ఎన్నికలకు వేచి ఉండడం మేలన్న అభిప్రాయం వినిపిస్తోంది.

వాయిదా వెయ్యాలని లేఖ

ఎ.ఎన్.యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల సంఘం ఎన్నికను వాయిదా వేయాలని అధ్యక్ష, కార్యదర్శిగా పోటీ చేస్తున్న ఆచార్య సుమంత్, ఆచార్య జగదీష్ నాయక్‌లు ఎన్నికల అధికారి ఆచార్య మురళీమోహన్‌కు లేఖ రాశారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అధ్యాపకులు పరిపాలన పదవుల్లో ఉన్నారని వాళ్లు మిగిలిన వారిని ప్రభావితం చేసే అవకాశముందని లేఖలో పేర్కొన్నారు. ఈనెల 8 నుంచి పరీక్షలు ఉన్నాయని.. అధ్యాపకులు పరీక్షల విధుల్లో పాల్గొనే అవకాశం ఉందని.. ఇవి ముగిసే వరకు ఎన్నికలను వాయిదా వేయాలని లేఖలో కోరారు.

ఉచితంగా రేబిస్ నివారణ టీకాలు నేడు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: జులై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలు, పిల్లులకు రేబిస్ నివారాణ టీకాలు ఉచితంగా వేయనున్నట్టు పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.రత్నజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి కొత్తపేటలోని పశువైద్యశాలలో టీకా ఇంజెక్షన్లు ఇస్తారని పేర్కొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

ఈనాడు
అమరావతి
కృష్ణా
ఆదివారం జులై 6, 2025

ఆహ్లాద గిరుల్లో.. ఆరోగ్య సిరులు

ఒత్తిడి మాయం.. శారీరక వ్యాయామం

ఈనాడు, అమరావతి

'తెల్లవారుజామునే.. విజయవాడ, గుంటూరుల్లో వివిధ ప్రాంతాల నుంచి కొందరు ద్విచక్రవాహనాలు, కార్లలో ఇబ్రహీంపట్నం చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఉదయం 6.30 గంటలకు.. కేతనకొండ వద్దకు వెళ్లారు. వాహనాలన్నీ ఆపేసి.. తమ ప్రయాణం మొదలుపెట్టారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ నుంచి నడిచి.. కొండ ప్రాంతానికి చేరారు. అక్కడ 400 మీటర్ల ఎత్తయిన కొండపైకి ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లారు. తిరిగి మధ్యాహ్నానికి నగరబాట పట్టారు. వాహనాలను ఉంచినచోట నుంచి.. వెళ్లి, వచ్చే మొత్తం దూరం.. 11 కిలోమీటర్లు.'

నగరంలో ఒత్తిడిమయ జీవనం నుంచి దూరంగా వెళ్లేందుకు.. యువత నుంచి పెద్దవాళ్ల వరకూ అందరూ ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే.. నగరానికి సమీపంలోని కొండలు, అటవీ ప్రాంతాలను వెతుక్కుంటూ శని, ఆదివారాల్లో ఉదయాన్నే వెళ్లిపోతున్నారు. వారమంతా ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి ఉపశమనం లభించడమే కాక.. కావాల్సినంత శారీరక శ్రమ కూడా చేకూరుతోంది. ప్రకృతి ప్రేమికులైన కొందరు యువతతో ఏర్పాటైన విజయవాడ అడ్వంచర్స్ క్లబ్ (వీఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రకృతిలోకి ప్రయాణానికి విపరీత డిమాండ్ పెరిగింది.

విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు...

వారాంతాల్లో అడవుల్లోకి చేసే ఈ ట్రెక్కింగ్‌కు.. ఓ సినిమా టిక్కెట్ కంటే ఖర్చు తక్కువే. కానీ.. ప్రయోజనాలు అనేకం. ప్రధానంగా ఒత్తిడి నుంచి ఉపశమనం, అడవుల్లో పక్షుల కిలకిలరావాలు, చల్లని గాలుల మధ్య సెలయేళ్లను దాటుతూ.. ఎన్ని కిలోమీటర్లు నడిచినా అలసటే రాదని విజయవాడవాసి రాఘవ తెలిపారు. కళాశాల విద్యార్థుల నుంచి.. ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకూ వీఏసీ ట్రెక్కింగ్‌కు వెళుతున్నారు. కొందరు కుటుంబాలతో కలిసి చిన్నారులనూ తీసుకెళ్తున్నారు. వారిలో 10-60 ఏళ్లలోపు వారుంటున్నారు.

ఆదివారం ప్రత్యేకం

ఉల్లాస ప్రాంతాలకు...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు సమీప ఆహ్లాద ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. ప్రధానంగా కొండపల్లి, మూలపాడు అటవీ ప్రాంతం, కేతనకొండ వంటి ప్రదేశాలకే ఎక్కువగా వెళుతున్నారు. వీళ్లు ఓ వాట్సాప్ గ్రూప్ పెట్టుకుని.. ఎటెళ్లాలో ముందే అనుకుని వారాంతాల్లో ఉదయమే ఇబ్రహీంపట్నంలో కలుసుకుని సాగుతున్నారు. అడవిలోకి వెళ్లి జలపాతాల్లో సేదదీరుతున్నారు. నగరాల్లో కనుమరుగైన పక్షుల కిలకిలరావాలు, సీతాకోకచిలుకలు, స్వచ్ఛమైన గాలులతో..ఇట్టే ఒత్తిడి ఎగిరిపోతోందని చెబుతున్నారు.

అనుభవజ్ఞుల పర్యవేక్షణలో.. అనుభవజ్ఞులైన మౌంటనీరింగ్ శిక్షణ పొందిన వారి పర్యవేక్షణలోనే వీటిని నిర్వహిస్తున్నారు. అన్ని జాగ్రత్తలతో తీసుకెళ్తున్నారు. ట్రెక్కింగ్‌కు వచ్చే వారికి సరైన షూస్, దుస్తులు, వాటర్‌బాటిల్ ముఖ్యం. ఇంటి నుంచి బయలుదేరాక.. ఎలా వెళ్లాలి? ఎక్కడ ఆగాలి? వయసురీత్యా ఇబ్బందులను ముందే అంచనా వేసి ప్రణాళిక వేస్తున్నారు. అందరూ ఒక గ్రూపుగా.. ఒకరి వెనుక ఒకరు వెళతారు. శారీరకంగా పటిష్ఠంగా ఉన్న వాళ్లనే ట్రెక్కింగ్‌కు అనుమతిస్తారు. మిగిలిన వారికి నడకకే అవకాశం. ఫస్ట్‌ఎయిడ్ కిట్‌నూ వెంట తీసుకెళ్తారు.

Notifications Released
SBI PO } 541 VACANCIES Last Date : 14-7-25
IBPS-XV
PROBATIONARY OFFICERS 5208 VACANCIES Last Date: 21-7-2025
SPECIALIST OFFICERS 1007 VACANCIES Last Date: 21-7-2025
EXAMS : PRELIMS in AUG-2025, MAINS in OCT, NOV-2025
Batches on } 7-7-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

జిల్లాలో 67 వేల బంగారు కుటుంబాల గుర్తింపు

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో ఆగస్టు 15 నాటికి నిర్దేశించుకున్న పీ-4 కార్యక్రమ లక్ష్యాలు పూర్తి చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం పీ-4, స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై అధికారులు, వివిధ సంఘాలు, వర్గాల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 67 వేల బంగారు కుటుంబాలను గుర్తించినట్టు తెలిపారు. ధనికులను గుర్తించి వారిని మార్గదర్శకులుగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ, సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అందులోని సిబ్బంది ఆయా ప్రాంతాల్లో చదివి ఉన్నతస్థాయిలో ఉన్న వారిని మార్గదర్శకులుగా గుర్తించాలన్నారు. నియోజకవర్గానికి 5,000 బంగారు కుటుంబాల బాధ్యతలను కార్యదర్శులు తీసుకోవాలన్నారు. గుడ్లవల్లేరు, వాసవి, సిద్ధార్థ, ఎస్‌వీహెచ్ తదితర ఇంజినీరింగ్ కళాశాలల పూర్వ విద్యార్థుల్లో స్థితిమంతులు ఉన్న వారిని సంప్రదించి ఆయా కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అండగా ఉండేలా చూడాలన్నారు.

The art of Jewellery with a legacy of craftsmanship from the BRANDS OF GENERATIONS across India
A DAY LEFT
INDIA JEWELLERY FAIR
DIAMOND • PLATINUM • GOLD • SILVER JEWELLERY
6 JULY 2025
Timings : 10.30 am to 7.30 pm
A CONVENTION
Kasturi Gardens, Brindavan Colony, Labbipet, M.G. Road, VIJAYAWADA.
EXHIBITION & SALE
Organised by : ae ADITI expositions
Follow us on : Instagram facebook

Notifications Released
SSC CHSL } 3131 VACANCIES Last Date : 18-7-25
SSC MTS Last Date : 24-7-25
and All other Competitive Exams
Batches on } 17-7-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

బహుమతులు సాధించిన పురుషుల విభాగం ఎం.శ్రీనివాసరావు (ప్రథమ), ఎన్ఎస్ఎల్ శ్యామ్‌సుందర్(ద్వితీయ), మహిళల విభాగం ఎ.సరోజ (ప్రథమ), సి.హెచ్.శిరీష(ద్వితీయ)లతో డీఈవో

ఉత్సాహంగా చదరంగం పోటీలు

విజయవాడ ఎంజీ రోడ్డు పున్నమ్మ తోటలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' ఆధ్వర్యంలో విద్యా శాఖ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థిపై పైచేయి సాధించారు. అనంతరం విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు బహుమతులు అందించారు.
– న్యూస్‌టుడే, విజయవాడ సిటీ, విజయవాడ క్రీడలు

బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్ష నేడు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 16 ప్రభుత్వ, 236 ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న 13,800 నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కన్వీనర్, యాజమాన్య సీట్ల భర్తీకి విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనుంది. రాష్ట్రంలో 62, హైదరాబాద్‌లోని ఎల్.బి.నగర్, సరూర్‌నగర్‌లో రెండు పరీక్ష కేంద్రాలు పెట్టారు. 17,783 మంది దరఖాస్తు చేసుకోగా.. శనివారం సాయంత్రానికి 16,779 మంది హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రవేశ పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతుంది. అభ్యర్థులంతా ఆయా కేంద్రాలకు 12.30 గంటల్లోగా చేరాలి. ప్రవేశ పరీక్ష 'కీ' అదే రోజు రాత్రి విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించనున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి తెలిపారు. వారంలోగా ఫలితాలు విడుదల చేస్తామని ఆమె చెప్పారు.

అద్వీక లావాదేవీలు ఇవ్వండి

బ్యాంకులకు పోలీసుల లేఖలు

పటమట, న్యూస్‌టుడే: అద్వీక ట్రేడింగ్ కంపెనీ స్కాంపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. ఏజెంట్లు చెప్పిన వివరాల ద్వారా ఇప్పటివరకు అద్వీక కంపెనీలో ఎంతమంది పెట్టుబడి పెట్టారు... ఎంత మొత్తం పెట్టారనే వివరాలను పోలీసులు సేకరించారు. తాజాగా కంపెనీ ఖాతాలు, నగదు లావాదేవీలు అందించాలని పోలీసులు బ్యాంకులకు లేఖలు రాశారు. ఆ కంపెనీకి మొత్తం 5 బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలున్నాయి. కంపెనీ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు అంటే... సుమారు ఐదు సంవత్సరాల లావాదేవీల వివరాలు తీసుకొని ఏజెంట్లు చెప్పిన వివరాలతో పోల్చనున్నారు. ★ మరోవైపు విచారణలో ఆదిత్య భార్య సుజాత తమ వద్ద రూ.100 కూడా లేవని చెప్పారు. నాలుగు రోజుల కిందట ఓ బ్యాంకులో ఆమె పెట్టిన బంగారాన్ని సుమారు రూ.20 లక్షలు చెల్లించి విడిపించుకెళ్లారు. దాంతో ఆ నగదు ఎక్కడ నుంచి తెచ్చారనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

రిజిస్ట్రేషన్ చేసేదొకరు.. ఫ్లాట్ల వద్ద మరొకరు!

ఇంటి తాళాలు ఇవ్వరు.. ఆక్యుపెన్సీ చూపరు..★ చంద్రిక అయోధ్య అపార్ట్‌మెంట్ల బాధితుల గోడు

ఈనాడు, అమరావతి: గన్నవరం చంద్రిక అయోధ్య అపార్ట్‌మెంట్ల వ్యవహారంలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. కొందరు కొనుగోలుదారులు పూర్తిగా డబ్బులు చెల్లించినా.. ఇప్పటికీ రిజిస్ట్రేషన్లు చేయలేదని తెలుస్తోంది. వీళ్లకు రిజిస్ట్రేషన్లు చేసే అధికారం.. నిర్మాణ సంస్థ రాకీ అవెన్యూస్‌కే ఉంది. ఆ సంస్థతోనే కొనుగోలుదారులు ఒప్పందం చేసుకున్నారు. అందుకే.. ఇప్పుడు రాకీ అవెన్యూస్ యజమానే గుట్టుగా వచ్చి గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేసి వెళ్లిపోతున్నట్లు సమాచారం. కానీ.. రిజిస్ట్రేషన్ల తర్వాత కొనుగోలుదారులకు ఫ్లాట్ల పొజిషన్ చూపించకుండా మాయమవుతున్నట్లు తెలుస్తోంది. పొజిషన్ చూపించి, ఫ్లాట్ల తాళం అప్పగించి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ.. ఇవేవీ చేయడం లేదు. కొందరి వద్ద నుంచి సౌకర్యాలు, నిర్వహణ ఛార్జీలు అన్నీ రాకీ అవెన్యూస్ యజమానే వసూలు చేసి వెళ్లిపోయారు. వాళ్లంతా ఫ్లాట్ల వద్దకు వెళ్లేసరికి అక్కడ ఎలాంటి సంబంధం లేని.. గుర్రం నాని ఉంటున్నారు. దీంతో తాము మోసపోయామని.. కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు.

చంద్రిక అయోధ్య భవన సముదాయం

రూ.లక్షలు తీసుకొని వేధింపులు: రాకీ అవెన్యూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం.. తాము మొత్తం డబ్బులన్నీ చెల్లించేశామనీ, తమ ఫ్లాట్లు ఎక్కడని అడిగితే.. తనకు సంబంధం లేదని గుర్రం నాని అంటున్నారని వాపోతున్నారు. తానే ప్రస్తుతం నిర్వహణ చూస్తున్నాననీ, ఆరంభం నుంచి కలిపి నిర్వహణ కింద రూ.3 లక్షలు చెల్లించాలనీ, ఇంటీరియర్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ అన్నీ తానే చేయిస్తానని దానికి మరో రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. మేం అన్నీ కట్టేశామని చెబుతున్నా వినడం లేదనీ, కడితేనే ఫ్లాట్లు అప్పగిస్తాననీ, లేదంటే వెళ్లిపోవాలని అంటున్నారని బాధితులు వాపోతున్నారు. రాకీ అవెన్యూస్ సంస్థే బాధ్యత తీసుకుని.. ఆరంభంలో చేసుకున్న ఒప్పందాల ప్రకారం తమకు న్యాయం చేయాలని వీళ్లు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్కరూ రూ.40-60 లక్షలు చెల్లించారు. ఇవికాకుండా ఫేజ్-02లో ఒప్పందాలతో మరికొందరిని ముంచేశారు. వారిలో ఒక బాధితుడు తాను ఒప్పందం చేసుకుని డబ్బులు చెల్లించాననీ, వాటిని తిరిగి ఇవ్వకుండా ఇప్పుడు వేధిస్తున్నారని తాజాగా గన్నవరం పోలీసులకు ఒక బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

సాయి భాస్కర్ హాస్పిటల్స్ మరో మైలురాయి
దక్షిణ భారతదేశంలో రోబోటిక్ "జాయింట్ రీప్లేస్‌మెంట్" సెంటర్‌గా గుర్తింపు
AP's most experienced Joint Replacement Surgeon with World Class Robotic Technology
★ మోకాలు మార్పిడి
★ తుంటి మార్పిడి
★ రివిజన్ రీప్లేస్‌మెంట్
★ రోబోటిక్ మోకాలు మార్పిడి
★ ఆర్థోస్కోపి
★ ట్రామా & యాక్సిడెంట్
★ స్పైన్ సర్జరీ
A UNIT OF BMR HOSPITALS
డా॥ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి
M.S.(Ortho), DNB(Ortho), M.Ch(Ortho)
సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
సంప్రదించు వేళలు :
గుంటూరు : 9 AM to 3 PM
విజయవాడ : 5 PM to 8 PM
సాయి భాస్కర్ హాస్పిటల్స్
గుంటూరు: 6/2 అరండల్‌పేట, గుంటూరు-2. ✆: 0863-2241370, 2354189, సెల్: 9052345649
విజయవాడ: మెయిన్‌రోడ్, పుష్పా హోటల్ సెంటర్, సూర్యారావుపేట, ఫోన్స్: 0866-2433766, 2433767 సెల్: 9032031675
KALYANI ADS

Join Online / Classroom Coaching for
CAT '25/26
5* T.I.M.E. Vijayawada students into the IIMs in CAT 2023
*Results validated by VSMB and Associates on 25/10/2024 (includes Test Series and GWPI students)
☛ Batch starting on 7th July
✆ : 7013009677/0866-2488211
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
Lane behind Hotel DV. Manor, Vijayawada
Special Batch for Degree/Engg. Pass Outs

KRISHNAM VANDE JAGAD-GURUM
క్రిష్ణం వందే జగద్గురుం
Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
క్రిష్ణ పరమాత్మ మాత్రమే పూజకు అర్హుడు మరియు ఏకైక గురువు. శత్రువు ఎవరైనా సరే నిర్భయంగా ఉండండి. జప ఆన్‌లైన్‌లో - క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి ఈ క్రింది మంత్రాన్ని ప్రాక్టీస్ చేయండి. ప్రహ్లాదుడిలా అజేయుడిలా మారండి, శత్రు వినాశాయ - దేవి ప్రత్యంగిర లేదా వారాహి ఆశీర్వాదాలు మరియు రక్షణ కూడా మీరు ఈ శ్రీ క్రిష్ణ నరసింహ మంత్రాన్ని జపించినపుడు వెంటనే లభిస్తాయి. జప సాధన సహాయం కోసం https://x.com/SriKrishnNrsimh ఆన్ లైన్‌లో సంప్రదించండి. మీరు ధర్మ లేదా భక్తి మార్గంలో ఉన్నట్లయితే తప్పక మీకు నేను సహాయం చేస్తాను.
7th July - ANURADHA NAKSHATRA - అనురాధ నక్షత్ర
ప్రేమమూర్తులైన గోమాత మరియు స్త్రీల రక్షణ కోసం ప్రేమ గెలుపు కోసం జపించండి
శుచి, అశుచి ఈ రెండు పట్టించుకోకుండా ఎప్పుడైనా మంత్రం జపించవచ్చు
(మాంసాహారం తినేవారు కూడా సందేహించకుండా జపించవచ్చు)
Sri Krishna Narasimha Japa Song 1
Krishn Krishn Krishnaa Krishnaa; Krishn Krishn Krishnaa Krishnaa;
Krishna Om Krishna Namo Krishna Bhagavate
Sree-Krishna-Vasudevaya Namah
క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా, క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా
క్రిష్ణ-ఓం క్రిష్ణ-నమో క్రిష్ణ-భగవతే శ్రీ-క్రిష్ణ-వాసుదేవాయ నమః
Sri Krishna Narasimha Japa Song 2
Krishna Bhakt Sreenivasa Rao Challa క్రిష్ణ భక్త శ్రీనివాస రావు చల్లా
srikrishnanarasimha@srikrishnanarasimha.org

ఇరుపక్షాల అంగీకారంతో రాజీ ఉత్తమం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి గుత్తాల గోపి అన్నారు. మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరుపక్షాల అంగీకారంతో రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడంతో ఒకరు ఓడినట్లు, ఇంకొకరు గెలిచినట్లు కాకుండా ఇరుపక్షాలు విజయం సాధించినట్లేనన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా కోర్టుల్లో 44 బెంచ్‌లు ఏర్పాటు చేసి లోక్ అదాలత్ నిర్వహించామన్నారు. మచిలీపట్నంలో ఆరు బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య, పలువురు న్యాయమూర్తులు ప్రసంగించారు. అనంతరం ఇందులో కేసులు పరిష్కరించుకున్న వారికి అవార్డు పత్రాలు ఇచ్చారు.

10,385 కేసులు పరిష్కారం: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10,385 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య తెలిపారు. 9,232 క్రిమినల్ కేసులు, 237 సివిల్, 711 చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించామన్నారు. 93 మోటారు వాహన ప్రమాద కేసులు పరిష్కరించి రూ.67.04 కోట్లు పరిహారంగా అందించేందుకు బీమా సంస్థలు అంగీకరించినట్లు చెప్పారు. వీటితో పాటు 112 ప్రీలిటికేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు మచిలీపట్నంలో 1,629, విజయవాడ 3,818, గుడివాడ 1,013, అవనిగడ్డ 209, నందిగామ 248, నూజివీడు 918, కైకలూరు 881, గన్నవరం 152, తిరువూరు 655, జగ్గయ్యపేట 160, బంటుమిల్లి 189, మైలవరం 93, మొవ్వ 264, ఉయ్యూరులో 156 కేసులు చొప్పున పరిష్కారమయ్యాయన్నారు.

కేసు పరిష్కరించుకున్న వారికి పత్రం ఇస్తున్న జిల్లా జడ్జి గోపి, న్యాయమూర్తులు

బీమా అందజేత: బందరు మండలంలోని ఎస్ఎన్ గొల్లపాలేనికి చెందిన లుక్కా శ్రీనివాసరావు లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కాకినాడలో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అతనికి బీమా రావాల్సి ఉంది. దీంతో అతని భార్య చిన్నమ్మాయి న్యాయవాది పరసా మధుసూదనరావు ద్వారా కేసు దాఖలు చేశారు. ఈ కేసులో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చి రూ.16 లక్షలు బాధితురాలికి అందించారు. బీమా సంస్థ తరపున వి.కృష్ణపరమాత్మ న్యాయవాదిగా వ్యవహరించారు.

SIR C R REDDY COLLEGE OF ENGINEERING (Autonomous) - Eluru
ESTD: 1989
Approved by AICTE & Permanently affiliated to JNTUK, Kakinada
COLLEGE CODE: CRRE
100% PLACEMENTS for all eligible students
ACCREDITED WITH GRADE A NAAC
మీ బంగారు భవిష్యత్‌కు భరోసానిచ్చే సంస్థ
NATIONAL BOARD OF ACCREDITATION NBA ACCREDITED BY
CSE, IT ECE, MECH, EEE
36 YEARS OF ACADEMIC EXCELLENCE
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కాలేజ్ క్యాంపస్‌లో కలదు. కేవలం రూ. 60,000/-తో సంవత్సరమునకు హాస్టల్ & మెస్ సౌకర్యము కల్పించబడును. మరే ఇతర ఛార్జీలు ఉండవు.
EEE, MECH మరియు CIVIL బ్రాంచిలలోగల మేనేజ్‌మెంట్ సీట్స్‌లో 40%* స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా జిమ్ సౌకర్యం.
దూరప్రాంతాల వారికి బస్సు సౌకర్యం కలదు
COURSES OFFERED
EAPCET B.Tech
CODE BRANCH NAME
CSE Computer Science & Engineering
CAD CSE (Artificial Intelligence & Data Science)
CSM CSE (Artificial Intelligence & Machine Learning)
CSC CSE (Cyber Security)
INF Information Technology
ECE Electronics & Communication Engineering
EEE Electrical & Electronics Engineering
MEC Mechanical Engineering
CIV Civil Engineering
M.Tech / MBA
Master of Business Administration
M.Tech (CSE-CST, ECE-VLSI, EEE-PSA, Mech-MD)
సర్ సి.ఆర్.ఆర్. విద్యా సంస్థలు 1945లో స్థాపించబడి అత్యుత్తమ విద్యను అందిస్తున్నవి
www.sircrrengg.ac.in ✆ 9493830840, 8985384116, 8688049448, 8688841877



(c) eenadu

ఫెడరేషన్‌గా ఏర్పడి వ్యాపారం సాగిస్తే లాభాలు

కలెక్టరేట్(మచిలీపట్నం): సంపద వికేంద్రీకరణకు దోహదపడే సహకార వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్య శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సహకార పతాకాన్ని ఎగురవేసి, కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ సంపద సృష్టి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని మత్స్యకార సంఘాలు ఫెడరేషన్‌గా ఏర్పడి వ్యాపారం నిర్వహించాలనుకుంటే ఆప్కాబ్, ఎన్‌సీడీసీ రుణాలు పొందే సౌలభ్యం ఉంటుందన్నారు. ఆక్వా ఉత్పత్తులను రష్యా వంటి దేశాలకు ఎగుమతి చేసే దిశగా ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మత్స్యశాఖ సహాయ సంచాలకుడు నాగరాజు, డీసీవో చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షుడు నాగరమేష్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కృష్ణా జిల్లా

ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన

టెండర్ నోటిఫికేషన్ నెం. PDS.3/7/Stage-II Tenders/2025-27 తేది. -07-2025

2025-27 ఆర్థిక సంవత్సరమునకు జిల్లా పట్టణ ప్రాంతములో గల **గుడివాడ** మండలస్థాయి గోదాములు నుండి సకాలంలో సంబంధిత మండలములకు అనుసంధానము చేయబడిన చౌక ధరల దుకాణములకు, పాఠశాలలకు, హాస్టళ్లకు మరియు ప్రభుత్వము వారు నిర్ణయించిన మరి ఏ ఇతర స్థలములకు ప్రజా పంపిణీ పథకం మరియు ఇతర ప్రభుత్వ పథకముల క్రింద నిత్యావసర వస్తువుల రెండవ దశలో రవాణా చేయుటకు ఇ-టెండర్ ఏ.పి. ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా కోరుచున్నది. టెండరు ఫారము / నోటిఫికేషన్ వివరములు **www.apeprocurement.gov.in** ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనవలెను.
1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది: 08-07-2025 సమయం: ఉదయం 12.00 గం. నుండి.
2. బిడ్ దాఖలుచేయు ఆఖరి తేది:12-07-2025 సమయం: సాయంత్రం 06.00 గం. వరకు.
3. పూర్తి వివరముల కొరకు సెల్ నెం: 77020 03540 & 89634 79157లను సంప్రదించగలరు.

Sd/- శ్రీమతి **గీతాంజలి శర్మ, IAS,**
జిల్లా జాయింట్ కలెక్టర్ & E.O.E.D., ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కృష్ణా జిల్లా.

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా: డీ.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(రూల్ 8(3) (ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] 30-11-2022 [illegible]

[illegible]

షెడ్యూలు నెం.1: (డాక్యుమెంట్ నెం.3336/2013 ప్రకారం శ్రీమతి మునావర సుల్తానా, [illegible]

[illegible]

షెడ్యూలు నెం.2: (డాక్యుమెంట్ నెం.3760/2015 ప్రకారం శ్రీ మహమ్మద్ సాలిమ్ షిండే, [illegible]

[illegible]

ప్రదేశం : ఏలూరు
తేది : 01-07-2025

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మ్యాపింగ్ తప్పులు.. లబ్ధిదారులకు తిప్పలు!

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

☛ **బాపులపాడు** మండలం చిరివాడకు చెందిన సాధారణ మెకానిక్ గోగా వెంకటేశ్వరరావుకు ఇద్దరు పిల్లలు. భార్య చనిపోయింది. తల్లికి వందనం ఆయన బ్యాంకు ఖాతాలో పడాల్సి ఉంది. అర్హుడే అయినా నగదు జమకాలేదు. దీనిపై గ్రామ సచివాలయంలో వాకబు చేస్తే ఆదాయ పన్ను చెల్లించే జి.వెంకటేశ్వరరావు అనే మరో వ్యక్తిని మెకానిక్ కుటుంబంలోనే మ్యాపింగ్ చేసినట్లు తేలింది.

☛ **హనుమాన్ జంక్షన్**కు చెందిన కె.సుజాతకు తల్లికి వందనం ద్వారా రూ.26 వేలు నగదు పడాల్సి ఉండగా, ఆమె పేరు అనర్హుల జాబితాలో చేర్చారు. ఈ విషయమై ఆరా తీస్తే ఆమె భర్త ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదైంది. ఎప్పుడో ఏడేళ్ల కిందట వారు ఆదాయపన్ను రిటర్నులు దాఖలు చేశారు. ఆ తర్వాత ఎలాంటి రిటర్నులు సమర్పించలేదు. ఇదే విషయాన్ని నిర్ధారిస్తూ ఆడిట్ సంస్థ నుంచి ధ్రువపత్రం తెచ్చినా, దాన్ని అప్‌లోడ్ చేయడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి.

..వీరిద్దరే కాదు తల్లికి వందనం ద్వారా నగదు జమకాని ఎందరో ఈ తరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో తల్లులు అర్హులమైనా నగదు జమ కాలేదంటూ గ్రామ సచివాలయాల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో, తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా వినియోగించుకోలేని దుస్థితి నెలకొంది. కుటుంబాల మ్యాపింగ్‌లో తప్పులు, ఆదాయపన్ను, ఇతర అంశాలకు సంబంధించి ఆన్‌లైన్ నమోదులో సాంకేతిక లోపాలు, కొన్ని చోట్ల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆ ప్రక్రియ అవస్థలమయంగా మారింది.

ప్రహసనంగా తల్లికి వందనం విజ్ఞప్తుల పరిష్కారం



తమ కుటుంబంతో సంబంధంలేని వ్యక్తిని మ్యాపింగ్ చేశారని చూపుతున్న వెంకటేశ్వరరావు

వైకాపా తప్పిదాలే శాపం

పథకాల అమల్లో పారదర్శకత, కుటుంబ వివరాల కచ్చితత్వం కోసమంటూ వైకాపా హయాంలో ప్రతి కుటుంబాన్ని ఆన్‌లైన్ మ్యాపింగ్ చేశారు. దీంతో కుటుంబంలో ఏ ఒక్కరి ఆధార్ సంఖ్యను నమోదు చేసినా అందరి వివరాలు సమగ్ర సమాచారంతో కనిపిస్తాయి. కానీ వాలంటీర్ల ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించడంతో ఇష్టారీతిన వివరాలు నమోదు చేశారు. ఆయా కుటుంబాలతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను చేర్చడంతో చాలామంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ఆ వ్యక్తితో సంబంధం లేదని ఆధారాలు చూపినా, గ్రామ సచివాలయాలు, మండల స్థాయిలో వారిని తొలగించే(ఎడిట్ ఆప్షన్) వెసులుబాటు కల్పించకపోవడం ఇబ్బందిగా తయారైంది.

సిబ్బంది అందుబాటులో లేక..

మరోవైపు గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత, బదిలీల ప్రక్రియ, తల్లికి వందనం విజ్ఞప్తుల స్వీకరణకు విఘాతంగా మారింది. డిజిటల్ అసిస్టెంట్లు అర్జీలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా, చాలా సచివాలయాల్లో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంకోవైపు గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలు అనివార్యమవడంతో అనువైన ప్రాంతాల్లో పోస్టింగులకు ప్రయత్నిస్తూ, కౌన్సెలింగ్‌కు హాజరవుతూ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. ఉన్నతాధికార్లు సత్వరమే స్పందించి ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా
కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (6 జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

7న తపాలా సేవల నిలుపుదల

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకునే క్రమంలో మచిలీపట్నం ప్రధాన తపాలా శాఖ కార్యాలయం పరిధిలోని పోస్టాఫీసుల్లో సాఫ్ట్‌వేర్ నవీకరించడం జరుగుతుందని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 7న అన్ని కార్యాలయాల్లో సేవలు నిలుపుదల చేస్తున్నామన్నారు. 8న యథావిధిగా సేవలు అందిస్తామని చెప్పారు.

గృహ నిర్మాణాల పురోగతిపై అసహనం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో పేదల గృహ నిర్మాణ లక్ష్యాలను డిశంబరు నాటిని పూర్తి చేయాలని కలెక్టర్ బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో శనివారం గృహ నిర్మాణం, స్వచ్ఛ సర్వేక్షణ్, పీ-4 కార్యక్రమాలపై ఆయన సమీక్షించి మాట్లాడారు. గృహ నిర్మాణ విషయంలో వెనుకబాటులో ఉన్నామని చెబుతూ నామమాత్ర పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో 10,007 ఇళ్లు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికి కేవలం 3,603 పూర్తయ్యాయన్నారు. గత నెలలో నిర్వహించిన సమావేశంలో 2,558 నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోగా కేవలం 179 పూర్తి చేయడాన్ని ప్రశ్నించారు. నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయాలని, ముందస్తు బిల్లులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఫలితం కన్పించడం లేదన్నారు. కేంద్ర బృందం ఈ నెల 7న జిల్లాకు వచ్చే అవకాశం ఉందని, ఈలోపు గుర్తించిన 54 గ్రామాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. పీ-4లో ప్రతి ఎంపీడీవో సభ్యులుగా ఉన్నారని, గ్రామాల్లో ఆగస్టు 15 నాటికి మార్గదర్శులు-బంగారు కుటుంబాల విజయం ధరలో స్పష్టంగా విడదల చేయాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకట్రావు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీపీవో అరుణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ

బస్టాండ్లలో వసతుల కల్పనకు కృషి

మచిలీపట్నం కార్పొరేషన్: జిల్లా వ్యాప్తంగా అన్ని బస్టాండ్లలో ప్రయాణికులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ప్రజారవాణా శాఖాధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రయాణికులు సంతృప్తి చెందేలా ఆర్టీసీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. బంటుమిల్లి బస్టాండ్ అభివృద్ధికి నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ఆర్టీసీ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగానే ఉయ్యూరు, పామర్రు, నాగాయలంక, ఉంగుటూరు బస్టాండ్ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వివిధ దుకాణాలు, వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఇది మంచి అవకాశమని తెలిపారు. ఆయా వివరాలు ఏపీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్‌లో ఉన్నాయన్నారు. బందరు ఆర్టీసీ బస్టాండ్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ముఖద్వారంతో పాటు ఒకటి రెండు పనులు మినహా అన్ని పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నందున జిల్లాలోని డిపోల్లో ఉన్న బస్సులకు అవసరమైన పనులు చేపడతామన్నారు. మచిలీపట్నం డిపో మేనేజర్ టి.పెద్దిరాజు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర

కానూరు: ఊరేగుతున్న జగన్నాథుడు, సుభద్ర, బలభద్రుడు

మచిలీపట్నం: రథం లాగుతున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: బందరులోని చాలెర్వపేటలోని జగన్నాథ స్వామి మందిర నిర్వాహకుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వామి వారి రథయాత్రను శనివారం వైభవంగా నిర్వహించారు. బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర నగరంలోని వివిధ ప్రాంతాల్లో సాగింది. మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర యాత్రలో పాల్గొని రథాన్ని లాగారు.

కానూరులో భక్తజన సందోహం

కానూరు, న్యూస్‌టుడే: జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలు ఆసీనులైన రథయాత్ర శనివారం సాయంత్రం వైభవంగా సాగింది. యాత్రను కానూరు సాయి గీతా మందిరం వద్ద వీఆర్ సిద్ధార్థ విశ్వవిద్యాలయం ఉపకులపతి పరుచూరి వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ఇస్కాన్ మందిర అధ్యక్షుడు శ్రీమాన్‌చక్రధారిదాస్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా రథయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వక్షిదార దాస్ మాట్లాడుతూ యాత్రలో పండితుల నుంచి పామరుల వరకు సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. సంప్రదాయ నృత్యాలు, హరినామ కీర్తనలు, కోలాటాల నడుమ యాత్ర పంట కాలువ రోడ్డు, ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు, బందరురోడ్డు మీదుగా ఆటోనగర్ ఎదురుగా ఉన్న సాయిబాబా కల్యాణ మండపానికి చేరుకుంది.

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

కంకిపాడు, కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కొందరు వైకాపా నాయకుల అండతో గత ఆరేళ్లుగా కొనసాగిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాకు రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు శనివారం అడ్డుకట్ట వేశారు. కంకిపాడుకు చెందిన బవిరిశెట్టి శ్రీనివాసరావు అనే వ్యక్తికి చెందిన పిండిమర గిడ్డంగిలో నిల్వ ఉంచిన ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు వీఆర్వో రఘుప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించినట్లు ఉప తహసీల్దార్ ప్రదాన్ తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని వెల్లడించారు.

బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు, యజమాని శ్రీనివాసరావు (గళ్ల చొక్కా వ్యక్తి)

ఆరేళ్లుగా అరాచకం: కంకిపాడుకు చెందిన బవిరిశెట్టి శ్రీనివాసరావు స్థానికంగా పిండిమర నడుపుతున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి పది రోజుల పాటు రాత్రి 9 గంటల నుంచి డీలర్లు, ఇంటింటికీ రేషన్ సరఫరా చేసే వాహన యజమానుల వద్దకు వెళ్లి చౌక బియ్యాన్ని కిలో రూ.13 నుంచి రూ.15 వరకు కొనుగోలు చేస్తుంటారని తెలుస్తోంది. కొంత పరిమాణాన్ని పిండిగా తయారు చేసి కిరాణా, మిఠాయి దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. మిగత బియ్యాన్ని రైస్ మిల్లులు, దళారుల గిడ్డంగులకు తరలిస్తున్నారనే ఫిర్యాదులున్నాయి. వీటిని వైకాపా ప్రభుత్వ హయాంలో రాజకీయ ఒత్తిడులతో పట్టించుకోలేదు. ఎవరైనా అధికారులు తనిఖీకి వస్తే ఖాతాదారులు పిండి ఆడించుకోవడానికి తీసుకొచ్చిన బియ్యమని చెప్పడం, వారు చూసీచూడనట్లు తిరిగి వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల కిందట స్థానికులు కొందరు రేషన్ బియ్యం అక్రమ నిల్వపై సమాచారం అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిండిమరను తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రైతులు సమష్టిగా ముందడుగు వేస్తేనే ప్రయోజనాలు పొంది అభివృద్ధి సాధించగలుగుతారని రాష్ట్ర సహకార యూనియన్ ఎండీ అలీఅక్బర్ బాషా అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిడమానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ సత్యనారాయణరెడ్డి, సహకార అధికారి కిరణ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ థెరిస్సా, సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి కిషోర్, ఎన్టీఆర్ జిల్లా సహకార విద్యాధికారి రమేష్, కేడీసీసీ బ్యాంకు సూపర్ వైజర్ మరుద్వతి, గుణదల సహకార బ్యాంకు సీఈవో సీహెచ్.నరసింహారావు, రామరప్పాడు సీఈవో ఎం.జగదీష్ పాల్గొన్నారు.

వారధి తీరిది.. వేదన తీరనిది!

రక్షణ గోడలు విరిగిపోయి, పిల్లర్లు బీటలు వారి వంతెన శిథిలావస్థకు చేరింది.. గుడివాడ సమీపంలోని నందివాడ మండలం అనమనపూడి చంద్రయ్య కాలువపై వంతెన దుస్థితి ఇది. రక్షణ గోడ సగం విరిగిపోవడంతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది. రెండు పిల్లర్లు దెబ్బతినడంతో వంతెనపై వెళ్లాలంటే గ్రామస్థులు వణికిపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వంతెన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **- ఈనాడు, కృష్ణా**

అనమనపూడి వంతెన పిల్లర్లు శిథిలమై(వృత్తంలో)

రక్షణ గోడ విరిగిపోయి..

రూ.25వేలతో కారు డ్రైవర్ పరారీ

ఫోన్ పే చేస్తానని చెప్పి మోసం

చాగంటిపాడు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండల పరిధి చాగంటిపాడు గ్రామం వద్ద ఉన్న బంకులో ఓ కారు డ్రైవరు పెట్రోల్ కొట్టించుకొని.. అర్జెంటుగా రూ.25,000 నగదు కావాలి ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి ఇవ్వగానే పరారైన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితుడు విష్ణుబాట్ల వెంకటరమణ చెప్పిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పెట్రోల్ బంకులోకి కారు వచ్చింది. కారు డ్రైవర్ ట్యాంకు ఫుల్ చేయమని చెప్పాడు. 25 లీటర్లు ఫిల్ చేశాను. రూ.2740 బిల్లు అయ్యింది. తాము అర్జెంట్‌గా ఆసుపత్రికి వెళ్లాలని.. చేతిలో డబ్బులు లేవని రూ.25 వేలు ఇస్తే ఫోన్ పే చేస్తానని చెప్పాడు. రూ.25 వేలు ఇవ్వాలంటే రూ.500 కమీషన్ ఇవ్వాలని కోరాను. సరే ఇస్తామని అతను చెప్పడంతో రూ.25 వేలు తెచ్చి ఇచ్చాను. డబ్బులు లెక్క పెట్టుకుని ఫోన్ పే నంబరు చెప్పమని అడిగాడు. నంబరు చెప్పగా.. డబ్బులు పంపాను మేసేజ్ చూసుకోమని చెప్పి కారు స్పీడ్‌గా పోనిచ్చాడు. తీరా చూడగా డబ్బులు పడలేదు. మోసపోయానని గ్రహించి బైక్ వేసుకుని కారు వెంట పడగా ఆచూకి లభించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం 1951 యొక్క LXIII క్రింద చేర్చబడినది)
విజయవాడ బ్రాంచ్: [illegible] జవహర్ ఆటోనగర్, విజయవాడ-520007, ఫోన్: 0866-2463934, 9491285898. E-mail: vijayawada@apsfc.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI [illegible]

డిమాండ్ నోటీసు తేది : 19-10-2021 స్వాధీన తేది : 15-06-2022

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	ఎ) 524.07	బి) 65.51	రూ.50,000/-
[illegible]	[illegible]	ఎ) 50.73	బి) 6.34	రూ.20,000/-

[illegible] ఇ-వేలం తేది: 29-జూలై-2025 [illegible] https://www.bankauctions.in [illegible]

[illegible] NEFT/RTGS [illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 05-జూలై-2025

సం/- అధీకృత అధికారి

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గన్నవరం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. తెంపల్లికి చెందిన షేక్ యూసఫ్ బాషా(28) తాపీ పనులుచేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. పనులు ముగించుకుని వీరపనేనిగూడెం నుంచి ఇంటికి బయలుదేరాడు. స్థానిక ఇటుకబట్టీల సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం బాషా బైక్ ను బలంగా ఢీకొంది. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఆత్కూరు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

నగదు తిరిగివ్వకుండా వేధిస్తున్నారు

ఈనాడు, విజయవాడ: గన్నవరం పంచాయతీ పరిధిలో రాకీ అవెన్యూస్ సంస్థ నిర్మిస్తున్న గృహ సముదాయంలో ఫ్లాట్ కొనుగోలు నిమిత్తం చేసుకున్న అగ్రిమెంట్ నగదు తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నారని ఓ వ్యక్తి శనివారం పోలీసులను ఆశ్రయించాడు. రాకీ అవెన్యూస్ సంస్థకు చెందిన చంద్రికా అయోధ్యలో ఫ్లాట్ కొనుక్కునేందుకు రూ.8లక్షలు చెల్లించానని, ఏళ్లు గడుస్తున్నా నేటికీ నగదు తిరిగి చెల్లించడం లేదని, ఫ్లాట్ ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రిక అయోధ్య నిర్వహణ బాధ్యతలు చేపట్టిన గుర్రం నానిని పలుమార్లు అడిగినా స్పందన లేదన్నారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను కోరారు.

కల్తీ మద్యం తయారీ ముఠాలో ఇద్దరి అరెస్టు

రేపల్లె అర్బన్: కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాలో ఇద్దరిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్టు చేశారు. శనివారం బాపట్ల జిల్లా రేపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఈనెల 3న ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్‌శాఖ అధికారులు రేపల్లె మండలం మోళ్లగుంటలో వైకాపా సానుభూతిపరుడు మోపిదేవి సతీష్ ఇంటిని సోదా చేసేందుకు వెళ్లారు. అక్కడ కృష్ణా జిల్లా నాగాయలంక నివాసి విశ్వనాథపల్లి సూర్య ఉన్నాడు. పోలీసులను గమనించిన సతీష్ పారిపోగా సూర్యను అదుపులోకి తీసుకున్నారు. సతీష్ ఇంటిలో ఉన్న 21 ఖాళీ క్యాన్లు, 10 లీటర్ల ఇథనాల్, 180 మిల్లీ లీటర్ల 510 ఖాళీ డబ్బాలు సీజ్ చేశారు. కల్తీ మద్యం కేసులో ఈనెల 3న సూర్య, ఈనెల 5న మోపిదేవి సతీష్, కన్నా రామును అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. స్నేహితులైన సూర్య, సతీష్, రాము యానాం నుంచి మద్యం సీసాలు తీసుకొచ్చి స్థానికంగా అధికధరకు విక్రయించేవారు. ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సొంతంగా మద్యం తయారు చేయాలని యోచించారు. దీనికి యానాంకు చెందిన నూరుకుతి శ్రీనివాసరావు, హైదరాబాద్‌కు చెందిన రూతుల శ్రీనివాస్, చరణ్‌జిత్ సేత్‌తో కలిసి కల్తీ మద్యం తయారు చేసి రేపల్లె తదితర ప్రాంతాల్లో అయిదేళ్ల నుంచి విక్రయించేవారని తమ విచారణలో తేలిందన్నారు. కల్తీ మద్యం కేసులో మరో ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తాం.. మద్యం తయారీకి ఇథనాల్ ఎక్కడి నుంచి తెస్తున్నారు తదితర విషయాలపై దర్యాప్తు చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు.

నిందితులు, సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

జనరల్ నోటీసు

IN THE COURT OF THE XIth ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA, AT GUDIVADA
G.W.O.P.No. 33/ 2025

Between:
Polana Naga Siva Prasad, S/o Ram Mohana Rao, Hindu, a/a 39 years, RMP Doctor, R/o 14-74, Near Kaali Matha Temple, Korukollu Road, Kaikaluru.
...Petitioner
and
Parise Mutyala Rani @ Polana Mutyala Rani, W/o Polana Naga Siva Prasad, Hindu, aged about 38 years, Lock-Superintendent, Irrigation Department, Kaikalur **...Respondent**

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మరియు రెస్పాండెంట్‌కు పోలన యశ్వంత్ నందన్ అను కుమారుడు ఉన్నాడు. సదరు కుమారుడు మైనర్ అయి ఉన్నాడు. పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ Welfare of Minor and Respondent to hand over the custody of Minor Children నిమిత్తం పిటిషనర్, రెస్పాండెంట్‌పై G.W.O.P.ను దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తం ది.15-07-2025 నాటికి వాయిదా అయి ఉన్నది. కనుక పై నెంబరు G.W.O.P.లో ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

వాయిదా తేదీ: 15-07-2025
ఇట్లు: **పి.మురళీకృష్ణ,** MA, MBA, LLM
న్యాయవాది, మచిలీపట్నం
సెల్: 93929 12347

మచిలీపట్నం

• మచిలీపట్నం • పెడన

మాట్లాడుతున్న న్యాయమూర్తి భాస్కరరావు

లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రం బంటుమిల్లిలోని జూనియర్ సివిల్ కోర్టు నందు శనివారం జాతీయ లోక్‌అదాలత్ జరిగింది. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్, న్యాయమూర్తి ఎం.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రిమినల్ 51, సివిల్ 3, ఎన్‌ఐటీ 139 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయవాదులు యాళ్ళ శ్యాంబాబు, తమ్మన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీని సత్కరిస్తున్న జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్

కలెక్టర్‌కు సన్మానం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ఐఏఎస్‌గా పదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న కలెక్టర్ బాలాజీని జడ్పీ సమావేశ మందిరంలో శనివారం జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం సత్కరించింది. డీపీవో అరుణ, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

★ నగరంలోని ఈడేపల్లి, బలరామునిపేట, నిజాంపేట పరిసర ప్రాంతాల్లో అవుట్‌లెట్లు అధ్వానంగా మారాయి. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమవ్వడంతో పాటు పలువురు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ కమిషనర్ బాపిరాజుకు తెలిపారు. స్పందించిన ఆయన ఈడేపల్లిలో పలు చోట్ల అవుట్‌లెట్లు నిర్మించేలా చర్యలు తీసుకున్నారు.

★ బందరులోని పరాసుపేట నుంచి చిలకలపూడి వెళ్లే దారిలో ఎస్‌సీఎస్ కార్యాలయం సమీపంలో రోడ్డు పక్కన వేసిన చెత్త తొలగించడం లేదు. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై వారు స్పందించి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ఉపాధ్యాయులు బోధనకే పరిమితం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం డీఈవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కేపీ ఉమామహేశ్వరరావు, ఎండీ షౌకత్ హుస్సేన్, కనకారావులతో పాటు నాయకులు లెనిన్‌బాబు, రాజశ్రీధర్, ప్రసాదరావు, రవివరప్రసాద్ పాల్గొన్నారు.

అలంకారప్రాయం.. తీరని దాహం

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

వైకాపా హయాంలో తీసుకున్న లోపభూయిష్ఠ విధానాలు, అలసత్వ వైఖరితో విద్యార్థులు ఇప్పటికీ అవస్థలు పడుతూనే ఉన్నారు. నాడు- నేడు పథకంలో భాగంగా పాఠశాలల్లో కల్పించిన వసతులు అక్కరకు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా బడుల్లో విద్యార్థులకు శుద్ధ జలం అందిస్తామంటూ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు ప్రారంభించిన నాటి నుంచి ఏ ఒక్కటీ సక్రమంగా పని చేయలేదు. బందరు, పెడన నియోజకవర్గాల పరిధిలో అక్కడక్కడ మినహా అన్నీ నిరుపయోగంగా మారాయి.



లేడియాంప్తిల్ పాఠశాలలో పాడైన ఆర్వో ప్లాంట్

మరమ్మతులకు గురి

విద్యార్థుల సంఖ్య, తాగునీటి అవసరాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేశారు. కానీ అనేక పాఠశాలల్లోని ప్లాంట్‌లు ఉపయోగం లేకుండా తయారయ్యాయి. లేడియాంప్తిల్ స్కూల్‌లోని ప్లాంట్ పాడై మూలకు చేరింది. ఇదే ప్రాంగణంలోని జూనియర్ కళాశాలకు కేటాయించినది అదే పరిస్థితి. నగరంలోని రుస్తుంబాద, రైలుపేట, గిలకలదిండి ఇలా అనేక పాఠశాలల్లోనివి మరమ్మతులకు గురయ్యాయి. బందరు మండల పరిధిలోని చిన్నాపురం, సుల్తానగరం, అరిశేపల్లి, నెలకుర్రు, తుమ్మలపాలెం ఇలా మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్లాంట్‌లు నిరుపయోగంగా మారాయి. పెడన జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్లాంట్ తరచుగా మొరాయిస్తోంది. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి తాగునీటి సీసాలు తెచ్చుకుంటున్నారు.

ఫిల్టర్లు పాడవుతున్నాయి

సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఆ బాధ్యతలను ఓ గుత్తేదారు సంస్థకు అప్పగించింది. కానీ సంబంధిత సిబ్బంది పట్టించుకోక పోవడంతో కొన్ని చోట్ల ఉపాధ్యాయులే వాటికి మరమ్మతులు చేయిస్తూ వచ్చారు. ప్లాంట్‌లు ఏర్పాటు చేశారే తప్ప తరచుగా మరమ్మతులకు గురవుతున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన చెందారు. ప్లాంట్‌లకు బడుల్లోని బోరును అనుసంధానించి ఆ నీటిని శుద్ధి చేసి అందించేలా ఏర్పాట్లు చేశారు. అయితే ఫిల్టర్లు తరచుగా పాడవుతున్నాయి. నీరు లీకవడం, స్కానర్లు పని చేయక పోవడం ఇలా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

దీంతో ఆయా ఖర్చులు భరించలేక కొందరు ఉపాధ్యాయులు స్థానికంగా రక్షితనీటి పథకాల ద్వారా సరఫరా అయ్యే నీటిని విద్యార్థులకు అందించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో చూస్తే విద్యార్థులు అందరి ముందు నీటి సీసాలు కనిపిస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ఈ సమస్యపై అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. కూటమి సర్కారు చొరవ తీసుకుని వాటిని పరిష్కరిస్తుందన్న ఆశతో పలువురు ఎదురు చూస్తున్నారు.

మర్యాద పూర్వక కలయిక

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాకు నూతనంగా వచ్చిన పౌర సరఫరాల జిల్లా మేనేజరును రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కాగిత కొండ(జమ్మి), జిల్లా అధ్యక్షులు యనమల లలిత, వివిధ మండలాలకు చెందిన సంఘ నాయకులు డీఎంను ఘనంగా సత్కరించారు. డీలర్ల సమస్యలను ఆయనకు వివరించారు.

సచివాలయ ఉద్యోగులకు స్థానచలనం

పెడన, న్యూస్‌టుడే : పురపాలికలోని తొమ్మిది వార్డు సచివాలయాల ఉద్యోగులకు స్థానచలనం కల్పిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీటిలో 74 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వర్తిస్తుండగా 43 మంది పట్టణంలోని ఒక సచివాలయం నుంచి మరో దానికి స్థానచలనం పొందారు. కొందరికి బదిలీ ఉత్తర్వులు సంబంధిత శాఖల నుంచి ఇంకనూ అందాల్సి ఉన్నాయని కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఇప్పటికే తీసుకున్న వారు సోమవారం తమకు కేటాయించిన సచివాలయాల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

ప్రజలు కోరుకున్న విధంగానే పాలన

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రజలు కోరుకున్న విధంగానే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం స్థానిక 12వ డివిజన్‌లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అమృత్- 2 పథకం కింద రూ.65 కోట్లు నియోజకవర్గానికి మంజూరయ్యాయని, మెడికల్ కళాశాల ఏడురుగా మురుగు శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటి పథకాలకు రూ.12 కోట్లు మంజూరు కాగా వాటిని వినియోగించి మంచినీటి సమస్య తీరుస్తామన్నారు. జనకుదురుపేటలో దర్గాను సందర్శించారు. జవహర్ సెంటర్ వద్ద జెండాను ఎగురవేశారు.

12వ డివిజన్‌లో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

విద్యార్థులకు స్మార్ట్ క్లాసురూం ఉపయుక్తం

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూం ఉపకులపతి ఆచార్య రాంజీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. బ్యాంకు ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటైన క్లాసురూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ టీవీ ఇతర వసతులతో ఉన్న క్లాసురూం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఏపీ రీజనల్ హెడ్ సీహెచ్.పవన్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయానికి మూడు స్మార్ట్ టీవీలు అందజేశామన్నారు. రిజిస్ట్రార్ ఉష, కంప్యూటర్ సైన్స్ డీన్ సుందరకృష్ణ, హెచ్‌డీఎఫ్‌సీ జోనల్ హెడ్ మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రాంజీ, పవన్‌కుమార్ తదితరులు

గత ప్రభుత్వ పాపాలు.. ప్రజలకు శాపాలు

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రంలో సంక్షేమం కుంటుపడిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దుయ్యబట్టారు. చోడవరంలో శనివారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాపాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయన్నారు. వాలంటీర్లు నిర్వహించిన హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో అవకతవకలతో కొంతమంది పేదలు సంక్షేమ పథకాలను పొందలేక పోతున్నారని, కూటమి ప్రభుత్వం ఆ సర్వేను తిరిగి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుదన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని రాఘవులు, పూచా జ్వాలబాబు, పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు నమస్కరిస్తున్న పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

గూడూరు, న్యూస్‌టుడే : 'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో' భాగంగా పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కప్పలదొడ్డిలో పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మొహర్రం కార్యక్రమాన్ని నియోజకవర్గంలో 19 చోట్ల నిర్వహిస్తారని, ఒక్కో ప్రాంతానికి రూ.5 వేల చొప్పున ప్రభుత్వం మంజూరు చేయగా వాటిని చెక్కుల రూపంలో ఎమ్మెల్యే అందించారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3.05 లక్షల చెక్కును ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ బాధితుడు దూసనపూడి రాంబాబు బంధువులకు అందించారు. లక్ష్మీపురం పల్లెపాలెంలో ఆదివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం జరుగుతుందని తెదేపా మండల అధ్యక్షుడు ఒడుగు తులసీరావు తెలిపారు.

బకాయిలు విడుదల కాక మనుగడ ప్రశ్నార్థకం

కప్పలదొడ్డి(గూడూరు) : చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వివిధ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కార్మికులు నినదించారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని పలు గ్రామాల చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కార్మికులు శనివారం కప్పలదొడ్డిలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అరుణశ్రీ చేనేత సహకార సంఘ కార్యాలయం నుంచి ర్యాలీ చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

చేనేత సంఘాల ప్రతినిధులు, కార్మికుల ర్యాలీ

అండర్‌పాస్‌లు.. సమస్యల స్థావరాలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మచిలీపట్నం నగరంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో రహదారుల వెంబడి ఉన్న అండర్‌పాస్‌లు అధ్వానంగా మారాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బందరులోని మూడు స్తంభాల కూడలిలో ఉన్న అండర్‌పాస్ అస్తవ్యస్తంగా తయారైంది. ఒక రోజు వర్షం కురిస్తే చాలు అక్కడకు చేరిన నీరు దాదాపు నెల రోజులకుపైగా అలానే ఉంటోంది. దీని కారణంగా స్థానికులతో పాటు ఆ రోడ్డు వెంబడి రాకపోకలు సాగించే బందరు, గూడూరు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అవస్థలకు గురవుతున్నారు.

మూడు స్తంభాల కూడలి వద్ద అధ్వానంగా అండర్‌పాస్

కల్వర్టు దిమ్మెలు పగిలి ఇలా..

అధికారులకు చెప్పినా చర్యలు లేవు

ప్రస్తుతం ఆ ప్రాంతంలో గుంతలు పడి అధ్వానంగా తయారైంది. మురుగు తిష్ఠ వేసుకొని దోమలకు ఆవాసంగా మారింది. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యపై స్థానికులు పలుమార్లు అధికారులకు మొర పెట్టుకోవడంతో పాటు అర్జీలు కూడా అందించారు. నగరపాలక సంస్థ అధికారులు జాతీయ రహదారుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెబుతున్నారు. కానీ సంబంధించిన వారు ఎవరూ పట్టించుకోవడం లేదు. బందరు మండలంలోని సుల్తానగరం వెళ్లే దారిలో ఉన్న అండర్‌పాస్ వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో గ్రామస్థులు అక్కడ రిలేదీక్షలు చేపట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కొంతమేర రోడ్డుని అభివృద్ధి చేశారు. అయితే సమస్య మళ్లీ షరామామూలే అన్నట్లుగా తయారైంది. ఎస్ఎన్‌గొల్లపాలెం సమీపంలోని అండర్‌పాస్ వద్ద వర్షం కురిస్తే రోజుల తరబడి నీరు ఉంటోంది.

రోజుల తరబడి నీరు తిష్ఠ

అండర్‌పాస్‌ల వద్ద మురుగు పారేందుకు ఏర్పాటు చేసిన డ్రెయిన్లు కూడా పాడైపోయాయి. వీటిపై ఏర్పాటు చేసిన కల్వర్టుల దిమ్మెలు పగిలిపోయి ఉన్నాయి. కొన్నిచోట్ల పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వర్షపు నీరు, మురుగు దిగువకు పారే అవకాశం లేకుండా పోయింది. అండర్‌పాస్‌ల వద్ద రోజుల తరబడి నీరు తిష్ఠ వేసుకుపోవడానికి ఇవి పాడైపోవడమే ప్రధాన కారణం. ఆయా సమస్యలను అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వాటిని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని పలు దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ బొమ్మ శివాలయంలో మహిషాసురమర్ధని అమ్మవారికి లక్ష గాజుల అలంకారంలో భాగంగా మహిళలు ఊరేగింపుగా వచ్చి గాజులు సమర్పించారు గరుడ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బలరాముని పేట కోదండ రామాలయంలో అమ్మవారికి మగువలు ఆషాఢ సారె అందించారు.

బందరు శివాలయంలో గాజులు ఇస్తూ..

పెడనలో సీతమ్మకు అందిస్తూ..

పెడన, న్యూస్‌టుడే : స్థానిక పాత మార్కెట్ వీధిలోని కోదండ రామాలయంలో సీతమ్మ వారికి ఆర్యవైశ్య మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. అంతక ముందు వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి, ముత్యాలమ్మ అమ్మవార్లకు సారెలను అందజేశారు.

అవగాహన పొందండి.. ఆదర్శంగా ఉండండి

పెడన, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని 217 పోలింగ్ కేంద్రాల బీఎల్వోలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నుంచి శిక్షణ మొదలైంది. ఈ నెల 11 వరకు జరగనున్న శిక్షణలో రోజుకు 50 మంది వంతున పాల్గొంటున్నారు. ఇందులో ఎన్నికల సంఘం తీసుకొస్తున్న సంస్కరణలు, ఓటర్ల బదిలీ, మార్పు చేర్పులకు దరఖాస్తులు, సీ-విజిల్ యాప్, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్వోల పాత్ర, బీఎల్వో యాప్ తదితర అంశాలపై రిసోర్స్‌పర్సన్లు రావినూతల సత్యనారాయణ, ఏఎల్ రవికుమార్, కె.రంగనాథ్ శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్లు అనిల్ కుమార్, రాజ్యలక్ష్మి, ఆర్ఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలిరోజున గూడూరు మండల బీఎల్వోలు శిక్షణకు హాజరైనట్లు ఆర్ఐ చెప్పారు.

శిక్షణకు హాజరైన బీఎల్వోలతో అధికారులు

పెడనలో విజిలెన్స్ తనిఖీలు

పెడన, న్యూస్‌టుడే : పెడనలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇందులో ఇరువురు వ్యక్తుల వద్ద చౌక బియ్యాన్ని గుర్తించి సీజ్ చేశారు. పట్టుకున్న స్టాకును తదుపరి చర్యలకు పౌర సరఫరాల అధికారులకు అప్పగించామని విజిలెన్స్ ఎస్సై కృష్ణసాయి చెప్పారు. స్థానిక 17వ వార్డు ఉర్దూ పాఠశాల పక్కనున్న ఒక ఇంటిలో 200 కిలోలు, ఎన్టీఆర్ పార్కు పక్కగా 1050 కిలోల బియ్యం పట్టుబడినట్లు ఎస్సై తెలిపారు. నిందితులపై 6ఎ కింద కేసు నమోదు చేశామని పీడీఎస్ డీటీ మల్లికార్జునరావు పేర్కొన్నారు. వీఆర్వోలు మాలతీ సాయి దుర్గ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆందోళన చేస్తున్న నాయకులు, ఉద్యోగులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోరుతున్నారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా శనివారం కూడా మచిలీపట్నం డిపో ఎదుట ఆందోళన చేశారు. కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చే విద్యుత్తు బస్సులను ప్రైవేటు సంస్థలతో నిర్వహించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకుని ఆర్టీసీ ద్వారానే నిర్వహించాలన్నారు. సంఘ డిపో అధ్యక్షుడు జీఆర్‌కే మూర్తి, కార్యదర్శి జె.రాజేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎంఎస్‌రావు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

నట్టల నివారణకు మందు పంపిణీ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : గొర్రెలు, మేకల్లో వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధి నివారణకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధి మల్లేశ్వరంలో నట్టల నివారణ మందు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు పెపేటి వీరబాబు, కందుల వడ్డి కాసులు తదితరులు పాల్గొన్నారు. ఇందులో సుమారు 700 జీవాలకు నట్టల నివారణ మందు వేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయండి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ సమితి శనివారం స్థానిక రుస్తుంబాద శివాలయం గాంధీ బొమ్మ వద్ద నిరసన చేపట్టింది. మోదుమూడి రామారావు, లింగం ఫిలిప్, చైతన్య కుమార్, దేవభక్తుని నిర్మల, పొడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

వైకాపా కార్యాలయం వద్ద పోలీసుల కాపలా

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని జిల్లా కోర్టు సెంటర్‌లో వైకాపా నూతన కార్యాలయం వద్ద శనివారం పలువురు పోలీసులు కాపలా కాశారు. కార్యాలయానికి ఆ పార్టీ నాయకులు వస్తారన్న ప్రచారంతో బందోబస్తు నిర్వహించినట్లు సమాచారం. పోలీసులతో పాటు పట్టణ ప్రణాళికా విభాగ ఉద్యోగులు కూడా అక్కడకు ఉన్నారు. సాయంత్రం వరకు అక్కడకు ఎవరూ రాకపోవడంతో వెళ్లి పోయారు.

కానూరులో సామాజిక గ్రామసభ

ఒన్నార్ కానూరు(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : గ్రామ అవసరాలపై చర్చించేందుకు శనివారం ఒన్నార్ కానూరులో సామాజిక గ్రామ సభను నిర్వహించారు. ఇందులో తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి రక్షణ గోడ నిర్మాణం, ఉపాధి హామీ పనుల వివరాల గురించి చర్చించారు. పంచాయతీ కార్మికునికి నాలుగు నెలల జీతాన్ని చెక్కు రూపంలో అందించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము పాల్గొన్నారు.

నిషేధిత భూములపై అభ్యంతరాల స్వీకరణ

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని భాస్కరపురం, బ్రహ్మపురం, మాచవరం పరిధిలోని 22ఏ నిషేధిత భూములపై అభ్యంతరాలుంటే 10 రోజుల్లో మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని తహసీల్దార్ నాగభూషణం శనివారం విజ్ఞప్తి చేశారు. అభ్యంతరాలు రాకుంటే అందుబాటులో ఉన్న రికార్డు ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

నాడు అధ్వానం.. నేడు పరిశుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

మండల కేంద్రం బంటుమిల్లిలో క్రిస్టియన్ శ్మశానానికి వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకున్నాయి. ఈ నేపథ్యంలో 'దారి.. అధ్వానంగా మారి' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి బంటుమిల్లి సర్పంచి కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి డేగల ఝాన్సీ స్పందించారు. శనివారం జేసీబీతో వాటిని తొలగింపజేశారు. జనసేన నాయకుడు సుజ్ఞానం సతీష్, పెద్దిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బంటుమిల్లి

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

లక్ష్మీపురం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే : మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై పైడిబాబు హెచ్చరించారు. శనివారం లక్ష్మీపురంలోని రంగాబొమ్మ కూడలిలో పలువురు వాహన చోదకులను ఆయన పరీక్షించారు. ఇందులో ఎనిమిది మంది మద్యం తాగి వాహనాలు నడుతున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. వాహన చోదకులంతా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆయన సూచించారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులను పరీక్షిస్తున్న ఎస్సై పైడిబాబు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : నగర పరిధి చల్లపల్లి రోడ్డులో ఉన్న టైగర్ పంజా సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు గుర్తించి ఈ సమాచారాన్ని ఇనగుదురుపేట పోలీసులకు తెలిపారు. దీనిపై శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు మృతుని ఆచూకీ తెలిసిన వారు 94407 96414 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మానవాళికి మొక్కలే జీవనాధారం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మానవాళికి జీవనాధారం మొక్కలు అని స్థానిక కొమ్మారెడ్డి పాఠశాల డైరెక్టర్ కిశోర్ అన్నారు. శనివారం ఆ పాఠశాలలో ప్లాంటేషన్ డే నిర్వహించారు. పలువురు విద్యార్థులు వివిధ రకాల మొక్కలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మొక్కల విశిష్టతను తెలిపారు. శోభ, శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పలు వేషధారణలో విద్యార్థులు

ప్రధాన కాలువలో తూడు తొలగింపు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : బంటుమిల్లి ప్రధాన కాలువలో పేరుకున్న గుర్రపుడెక్క, తూడు తొలగింపునకు బంటుమిల్లి డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు చర్యలు తీసుకున్నారు. ఆయనే స్వయంగా రైతులతో కలిసి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని తొలగించారు. అన్నదాతలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు ఈ పని చేస్తున్నట్లు తెలిపారు.

దస్తావేజులు పోయినవి
చుండి సుదర్శన శివయ్య S/o కోటయ్య పేరుతో గల దస్తావేజు నెం: 489/1916రు ఒరిజినల్స్ తీసికొని జిరాక్స్ నిమిత్తం మచిలీపట్నం Z.P.సెంటర్ నుండి లక్ష్మీటాకీసు సెంటర్‌కు వెళ్ళుచుండగా పోయినవి. దొరికినవారు తెలుపగలరు
చుండి మురళీకృష్ణ
94403 77583

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
ADITYA DEGREE COLLEGE
Zilla Court Road, Near Rayapati Sriramulu Municipal Park
MACHILIPATNAM
Contact: 70932 36662, 70937 46662

(c) eenadu

ఫెడరేషన్‌గా ఏర్పడి వ్యాపారం సాగిస్తే లాభాలు

కలెక్టరేట్(మచిలీపట్నం): సంపద సృష్టికి దోహదపడే సహకార వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్య శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సహకార పతాకాన్ని ఎగురవేసి, కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ సంపద సృష్టి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని మత్స్యకార సంఘాలు ఫెడరేషన్‌గా ఏర్పడి వ్యాపారం నిర్వహించాలనుకుంటే ఆక్వాఫెడ్, ఎన్‌సీడీసీ రుణాలు పొందే సౌలభ్యం ఉంటుందన్నారు. ఆక్వా ఉత్పత్తులను రష్యా వంటి దేశాలకు ఎగుమతి చేసే దిశగా ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మత్స్యశాఖ సహాయ సంచాలకుడు నాగరాజు, డీసీవో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షుడు నాగరమేష్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో/రూ.ల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 లింగ్ ధర 124 లిఫ్ట్ స్కిన్ -180, లిఫ్ట్ స్కిన్‌లెస్ - 205. అమలాపురం, పశ్చిమగోదావరి & తూర్పుగోదావరి: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 లిఫ్ట్ స్కిన్ - 210 లిఫ్ట్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కృష్ణా జిల్లా

ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన

టెండర్ నోటిఫికేషన్ నెం. PDS.3/7/Stage-II Tenders/2025-27 తేది. -07-2025

2025-27 ఆర్థిక సంవత్సరమునకు జిల్లా పట్టణ ప్రాంతములో గల **గుడివాడ** మండలస్థాయి గోదాములు నుండి సకాలంలో సంబంధిత మండలములకు అనుసంధానము చేయబడిన చౌక ధరల దుకాణములకు, పాఠశాలలకు, హాస్టళ్లకు మరియు ప్రభుత్వము వారు నిర్ణయించిన మరి ఏ ఇతర స్థలములకు ప్రజా పంపిణీ పథకం మరియు ఇతర ప్రభుత్వ పథకముల క్రింద నిత్యావసర వస్తువులు రెండవ దశలో రవాణా చేయుటకు ఇ-టెండర్లు ఏ.పి. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కోరబడుచున్నవి. టెండరు ఫారము / నోటిఫికేషన్ వివరములు **www.apeprocurement.gov.in** ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది: 08-07-2025 సమయం: ఉదయం 12.00 గం. నుండి.
2. బిడ్ దాఖలుచేయు ఆఖరి తేది:12-07-2025 సమయం: సాయంత్రం 06.00 గం. వరకు.
3. పూర్తి వివరాలకు సెల్ నెం: 77020 03540 & 99634 79157లకు సంప్రదించగలరు.

Sd/- శ్రీమతి **గీతాంజలి శర్మ, IAS,**
జిల్లా జాయింట్ కలెక్టర్ & E.O.E.D., ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కృష్ణా జిల్లా.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

(రూల్ 8(3) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (**"శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది**) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. అలందార్ హుస్సేన్,** తండ్రి : మొహమ్మద్ దాదాపీర్, డి.నెం.3-267, ఇనుగుదూరుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001. **2. జైనాబ్ బేగం,** భర్త : అలందార హుస్సేన్, డి.నెం.3-267, ఇనుగుదూరుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001. **3. మొహమ్మద్ సాలీమ్ షింగేరి,** తండ్రి : మొహమ్మద్ ఫరూక్, డి.నెం.5-88-2, నూరుద్దీన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001. **4. మునావర సుల్తానా,** భర్త : మొహమ్మద్ సాలిమ్ షింగేరి, డి.నెం.5-88-2, నూరుద్దీన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001. **5.మొహమ్మద్ అసద్ అలీ,** తండ్రి : హైదర్ అలీ, డి.నెం.5/64-1, నూరుద్దీన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001. **(అగ్రిమెంట్ నెం. TDPLMTF1801300010)** వారు డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,62,23,567/-** (అక్షరాల ఒక కోటి అరవై రెండు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు మచిలీపట్నం వద్ద గౌరవనీయ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వారు ఆమోదించిన Crl.M.P.No. 96 of 2025 on.24.03.2025 లోని ఉత్తర్వుల ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14 అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని **తేది. 01-07-2025న భౌతికంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,62,23,567/-** (అక్షరాల ఒక కోటి అరవై రెండు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

శ్రీమతి మునావర సుల్తానా & మహమ్మద్ సాలిమ్ షింగేరి గార్లకు చెందిన స్థిరాస్తి షెడ్యూలు

షెడ్యూలు నెం.1: (డాక్యుమెంట్ నెం.3336/2013 ప్రకారం శ్రీమతి మునావర సుల్తాన, భర్త. మొహమ్మద్ సాలిమ్ షింగేరి గారి పేరున గల ఆస్తి): కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్-డిస్ట్రిక్ట్, మచిలీపట్నం టౌన్, ఇనుగుదూరు పేట, పంద్రాజగూడెం, మున్సిపల్ వార్డు నెం.3, మున్సిపల్ డి.నెం.3-320తో గల రెండు ఐటమ్‌లు హద్దులు :

ఐటమ్ నెం.1: 81.25 చ॥గ॥లు లేదా 67.92 చ॥మీ॥ల విస్తీర్ణం గలఖాళీ స్థలం కొలతలు మరియు **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం.02 ప్రకారం గల ఆస్తి - 25.9 అ॥లు, **దక్షిణం:** ఈ ఆస్తి ప్రహరీ గోడ మరియు ఆ తరువాత కొండదాసులు సంజీవరావు గారి ఇంటి స్థలం - 26.6 అ॥లు, **పడమర :** మున్సిపల్ రోడ్డు - 26.3 అ॥లు, **ఉత్తరం :** సయ్యద్ అబ్దుల్ రహీమ్ - 29.9 అ॥లు.,

ఐటమ్ నెం.2 : 145 చ॥గ॥లు లేదా 121.22 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం కొలతలు మరియు **హద్దులు : తూర్పు :** ఎమ్. రత్నరావు గారి ప్రహరీ గోడ - 26.0 అ॥లు, **దక్షిణం:** ఈ ఆస్తి ప్రహరీ గోడ మరియు ఆ తరువాత కొండదాసులు సంజీవరావు గారి ఇంటి స్థలం - 50.6 అ॥లు, **పడమర:** ఐటమ్ నెం.1 ప్రకారం గల ఆస్తి - 26.0 అ॥లు, **ఉత్తరం :** 2వ అమ్మకందారు యొక్క మిగిలిన స్థలం - 49.1 అ॥లు.,

ఐటమ్ నెం.లు 1 & 2ల మొత్తం 226.25 చ॥గ॥లు లేదా 189.14 చ॥మీ॥లు.,

ఐటమ్ నెం.2: (డాక్యుమెంట్ నెం.3760/2015 ప్రకారం శ్రీ మహమ్మద్ సాలిమ్ షింగేరి, తండ్రి. మొహమ్మద్ ఫరూక్ గారి పేరున గల ఆస్తి): కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్-డిస్ట్రిక్ట్, మచిలీపట్నం సబ్-డిస్ట్రిక్ట్, మచిలీపట్నం టౌన్, మాచవరం, ఆర్.ఎస్.నెం. 312, మున్సిపల్ వార్డు నెం.16, డి.నెం.16/447, ప్లాట్ నెం.79 లోని 227.13 చ॥గ॥లు లేదా 189.880 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం కొలతలు మరియు **హద్దులు : తూర్పు:** 33' వెడల్పు రోడ్డు - 36.10 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.80 స్థలం - 55.6 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.88 స్థలం - 36.10 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.78 స్థలం - 55.6 అ॥లు.,

ప్రదేశం : ఏలూరు
తేది : 01-07-2025

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మ్యాపింగ్ తప్పులు.. లబ్ధిదారులకు తిప్పలు!

ప్రహసనంగా తల్లికి వందనం విజ్ఞప్తుల పరిష్కారం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

☛ **బాపులపాడు** మండలం చిరివాడకు చెందిన సాధారణ మెకానిక్ గోగా వెంకటేశ్వరరావుకు ఇద్దరు పిల్లలు. భార్య చనిపోయింది. తల్లికి వందనం ఆయన బ్యాంకు ఖాతాలో పడాల్సి ఉంది. అర్హుడే అయినా నగదు జమకాలేదు. దీనిపై గ్రామ సచివాలయంలో వాకబు చేస్తే ఆదాయ పన్ను చెల్లించే జి.వెంకటేశ్వరరావు అనే మరో వ్యక్తిని మెకానిక్ కుటుంబంలోనే మ్యాపింగ్ చేసినట్లు తేలింది.

☛ **హనుమాన్ జంక్షన్‌**కు చెందిన కె.సుజాతకు తల్లికి వందనం ద్వారా రూ.26 వేలు నగదు పడాల్సి ఉండగా, ఆమె పేరు అనర్హుల జాబితాలో చేర్చారు. ఈ విషయమై ఆరా తీస్తే ఆమె భర్త ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదైంది. ఎప్పుడో ఏడేళ్ల కిందట వారు ఆదాయపన్ను రిటర్నులు దాఖలు చేశారు. ఆ తర్వాత ఎలాంటి రిటర్నులు సమర్పించలేదు. ఇదే విషయాన్ని నిర్ధారిస్తూ ఆడిట్ సంస్థ నుంచి ధ్రువపత్రం తెచ్చినా, దాన్ని అప్‌లోడ్ చేయడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి.

..వీరిద్దరే కాదు తల్లికి వందనం ద్వారా నగదు జమకాని ఎందరో ఈ తరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో తల్లులు అర్హులమైనా నగదు జమ కాలేదంటూ గ్రామ సచివాలయాల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో, తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా వినియోగించుకోలేని దుస్థితి నెలకొంది. కుటుంబాల మ్యాపింగ్‌లో తప్పులు, ఆదాయపన్ను, ఇతర అంశాలకు సంబంధించి ఆన్‌లైన్ నమోదులో సాంకేతిక లోపాలు, కొన్ని చోట్ల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆ ప్రక్రియ అవస్థలమయంగా మారింది.

తమ కుటుంబంతో సంబంధంలేని వ్యక్తిని మ్యాపింగ్ చేశారని చూపుతున్న వెంకటేశ్వరరావు

వైకాపా తప్పిదాలే శాపం

పథకాల అమల్లో పారదర్శకత, కుటుంబ వివరాల కచ్చితత్వం కోసమంటూ వైకాపా హయాంలో ప్రతి కుటుంబాన్ని ఆన్‌లైన్ మ్యాపింగ్ చేశారు. దీంతో కుటుంబంలో ఏ ఒక్కరి ఆధార్ సంఖ్యను నమోదు చేసినా అందరి వివరాలు సమగ్ర సమాచారంతో కనిపిస్తాయి. కానీ వాలంటీర్ల ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించడంతో ఇష్టారీతిన వివరాలు నమోదు చేశారు. ఆయా కుటుంబాలతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను చేర్చడంతో చాలామంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ఆ వ్యక్తితో సంబంధం లేదని ఆధారాలు చూపినా, గ్రామ సచివాలయాలు, మండల స్థాయిలో వారిని తొలగించే(ఎడిట్ ఆప్షన్) వెసులుబాటు కల్పించకపోవడం ఇబ్బందిగా తయారైంది.

సిబ్బంది అందుబాటులో లేక..

మరోవైపు గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత, బదిలీల ప్రక్రియ, తల్లికి వందనం విజ్ఞప్తుల స్వీకరణకు విఘాతంగా మారింది. డిజిటల్ అసిస్టెంట్లు అర్జీలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా, చాలా సచివాలయాల్లో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంకోవైపు గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలు అనివార్యమవడంతో అనువైన ప్రాంతాల్లో పోస్టింగులకు ప్రయత్నిస్తూ, కౌన్సెలింగ్‌కు హాజరవుతూ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. ఉన్నతాధికార్లు సత్వరమే స్పందించి ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా
కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు కమ్మ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (6 జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

మాస్టర్స్ ట్రైనర్స్, బీఎల్వోలకు శిక్షణ

గన్నవరం గ్రామీణం: ఎన్నికల నియమ నిబంధనలపై బూత్ లెవెల్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారి టి.శివరామప్రసాద్ సూచించారు. జడ్పీ బాలుర పాఠశాలలో ఎన్నికల విధి విధానాలపై ఈ నెల 16 వరకు జరుగనున్న నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు శనివారం ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారీలో బీఎల్వోల పాత్ర కీలకమని చెప్పారు. ఈ నెల 9 నుంచి జరగనున్న ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. తహసీల్దార్ వెంకటశివయ్య, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఉంగుటూరు డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, మాస్టర్ ట్రైనర్లు నవీన్, ఆనందరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పురోగతిపై అసహనం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో పేదల గృహ నిర్మాణ లక్ష్యాలను డిశంబరు నాటిని పూర్తి చేయాలని కలెక్టర్ బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో శనివారం గృహ నిర్మాణం, స్వచ్ఛ సర్వేక్షణ్, పీ-4 కార్యక్రమాలపై ఆయన సమీక్షించి మాట్లాడారు. గృహ నిర్మాణ విషయంలో వెనుకబాటులో ఉన్నామని చెబుతూ నామమాత్రపు పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో 10,007 ఇళ్లు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికి కేవలం 3,603 పూర్తయ్యాయన్నారు. గత నెలలో నిర్వహించిన సమావేశంలో 2,558 నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోగా కేవలం 179 పూర్తి చేయడాన్ని ప్రశ్నించారు. నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయాలని, ముందస్తు బిల్లులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఫలితం కన్పించడం లేదన్నారు. కేంద్ర బృందం ఈ నెల 7న జిల్లాకు వచ్చే అవకాశం ఉందని, ఈలోపు గుర్తించిన 54 గ్రామాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. పీ-4లో ప్రతి ఎంపీడీవో సభ్యులుగా ఉన్నారని, ఆగస్టు 15 నాటికి మార్గదర్శి-బంగారు కుటుంబాల విజయగాథలతో పుస్తకం విడుదల చేయాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకట్రావు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీపీవో అరుణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని, గాడి తప్పిన రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చంద్రబాబు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం రంగన్నగూడెం, సింగన్నగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యార్లగడ్డ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం చేసిన పనుల్ని వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచి కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యుడు పుసులూరి లక్ష్మీనారాయణ, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, దయాల రాజేశ్వరరావు, మొవ్వా వేణుగోపాల్, పలగాని వీరాంజనేయులు, కసుకుర్తి అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోడూరుపాడు గ్రామ పంచాయతీకి చెందిన ఆర్నేపల్లి సూరిబాబు, చందు సూర్యనారాయణ, వీర్ల బసవేశ్వరరావులను ఎమ్మెల్యే పరామర్శించారు.

రంగన్నగూడెంలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర

కానూరు: ఊరేగుతున్న జగన్నాథుడు, సుభద్ర, బలభద్రుడు

మచిలీపట్నం: రథం లాగుతున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : బందరులోని గొడుగుపేటలో జగన్నాథ స్వామి మందిర నిర్వాహకుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వామి వారి రథయాత్రను శనివారం వైభవంగా నిర్వహించారు. బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర నగరంలోని వివిధ ప్రాంతాల్లో సాగింది. మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర యాత్రలో పాల్గొని రథాన్ని లాగారు.

కానూరులో భక్తజన సందోహం

కానూరు : జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రులు ఆశీనులైన రథయాత్ర శనివారం సాయంత్రం వైభవంగా సాగింది. యాత్రను కానూరు సాయి గీతా మందిరం వద్ద వీఆర్ సిద్ధార్థ విశ్వవిద్యాలయం ఉపకులపతి పరుచూరి వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ఇస్కాన్ మందిర అధ్యక్షుడు శ్రీమాన్‌చక్రధారిదాస్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా రథయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చక్రధారి దాస్ మాట్లాడుతూ యాత్రలో పండితుల నుంచి పామరుల వరకు సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. సంప్రదాయ నృత్యాలు, హరినామ కీర్తనలు, కోలాటాల నడుమ యాత్ర పంట కాలువ రోడ్డు, ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు, బందరురోడ్డు మీదుగా ఆటోనగర్ ఎదురుగా ఉన్న సాయిబాబా కల్యాణ మండపానికి చేరుకుంది.

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

కంకిపాడు, కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కొందరు వైకాపా నాయకుల అండతో గత ఆరేళ్లుగా కొనసాగిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు శనివారం అడ్డుకట్ట వేశారు. కంకిపాడుకు చెందిన బవిరిశెట్టి శ్రీనివాసరావు అనే వ్యక్తికి చెందిన పిండిమర గిడ్డంగిలో నిల్వ ఉంచిన ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు వీఆర్వో రఘుప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించినట్లు ఉప తహసీల్దార్ ప్రదీప్ తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని వెల్లడించారు.

ఆరేళ్లుగా అరాచకం: కంకిపాడుకు చెందిన బవిరిశెట్టి శ్రీనివాసరావు స్థానికంగా పిండి మర నడుపుతున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి పది రోజుల పాటు రాత్రి 9 గంటల నుంచి డీలర్లు, ఇంటింటికీ రేషన్ సరఫరా చేసే వాహన యజమానుల వద్దకు వెళ్లి చౌక బియ్యాన్ని కిలో రూ.13 నుంచి రూ.15 వరకు కొనుగోలు చేస్తుంటారని తెలుస్తోంది. కొంత పరిమాణాన్ని పిండిగా తయారు చేసి కిరాణా, మెస్‌లు, దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. మిగతా బియ్యాన్ని రైస్ మిల్లులు, దళారుల గిడ్డంగులకు తరలిస్తున్నారనే ఫిర్యాదులున్నాయి. వీటిని వైకాపా ప్రభుత్వ హయాంలో రాజకీయ ఒత్తిడులతో పట్టించుకోలేదు. ఎవరైనా అధికారులు తనిఖీకి వస్తే ఖాతాదారులు పిండి ఆడించుకోవడానికి తీసుకొచ్చిన బియ్యమని చెప్పడం, వారు చూసీచూడనట్లు తిరిగి వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల కిందట స్థానికులు కొందరు రేషన్ బియ్యం అక్రమ నిల్వపై సమాచారం అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిండిమరను తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు, యజమాని శ్రీనివాసరావు (గళ్ల చొక్కా వ్యక్తి)

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రైతులు సమష్టిగా ముందడుగు వేసేనే ప్రయోజనాలు పొంది అభివృద్ధి సాధించగలుగుతారని రాష్ట్ర సహకార యూనియన్ ఎండీ అలీఅక్బర్ బాషా అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిడమానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ సత్యనారాయణరెడ్డి, సహకార అధికారి కిరణ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డెవిన్స్, సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి కిషోర్, ఎన్టీఆర్ జిల్లా సహకార విద్యాధికారి రమేష్, కేడీసీసీ బ్యాంకు సూపర్ వైజర్ మరుద్వతి, గుణదల సహకార బ్యాంకు సీఈవో సీహెచ్.నరసింహారావు, రామవరప్పాడు సీఈవో ఎం.జగదీష్ పాల్గొన్నారు.

వారధి తీరిది.. వేదన తీరనిది!

రక్షణ గోడలు విరిగిపోయి, పిల్లర్లు బీటలు వారి వంతెన శిథిలావస్థకు చేరింది.. గుడివాడ సమీపంలోని నందివాడ మండలం అనమనపూడి చంద్రయ్య కాలువపై వంతెన దుస్థితి ఇది. రక్షణ గోడ సగం విరిగిపోవడంతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది. రెండు పిల్లర్లు దెబ్బతినడంతో వంతెనపై వెళ్లాలంటే గ్రామస్థులు వణికిపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వంతెన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **- ఈనాడు, కృష్ణా**

అనమనపూడి వంతెన పిల్లర్లు శిథిలమై(వృత్తంలో)

రక్షణ గోడ విరిగిపోయి..

రూ.25వేలతో కారు డ్రైవర్ పరారీ

ఫోన్ పే చేస్తానని చెప్పి మోసం

చాగంటిపాడు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండల పరిధి చాగంటిపాడు గ్రామం వద్ద ఉన్న బంకులో ఓ కారు డ్రైవరు పెట్రోల్ కొట్టించుకొని.. అర్జెంటుగా రూ.25,000 నగదు కావాలి ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి ఇవ్వగానే పరారైన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితుడు విష్ణుబాట్ల వెంకటరమణ చెప్పిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పెట్రోల్ బంకులోకి కారు వచ్చింది. కారు డ్రైవర్ ట్యాంకు ఫుల్ చేయమని చెప్పాడు. 25 లీటర్లు ఫిల్ చేశాను. రూ.2740 బిల్లు అయ్యింది. తాము అర్జెంట్‌గా ఆసుపత్రికి వెళ్లాలని.. చేతిలో డబ్బులు లేవని రూ.25 వేలు ఇస్తే ఫోన్ పే చేస్తానని చెప్పాడు. రూ.25 వేలు ఇవ్వాలంటే రూ.500 కమీషన్ ఇవ్వాలని కోరాను. సరే ఇస్తామని అతను చెప్పడంతో రూ.25 వేలు తెచ్చి ఇచ్చాను. డబ్బులు లెక్క పెట్టుకుని ఫోన్ పే నంబరు చెప్పమని అడిగాడు. నంబరు చెప్పగా.. డబ్బులు పంపాను మేసేజ్ చూసుకోమని చెప్పి కారు స్పీడ్‌గా పోనిచ్చాడు. తీరా చూడగా డబ్బులు పడలేదు. మోసపోయానని గ్రహించి బైక్ వేసుకుని కారు వెంట పడగా ఆచూకి లభించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC)

(రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం 1951 యొక్క LXIII క్రింద చేర్చబడినది)
విజయవాడ బ్రాంచి :1వ అంతస్తు, ప్లాటు నెం.ఓహెచ్‌టి-2, యల్‌ఆర్-3, ఇండస్ట్రియల్ పార్క్, జవహర్ ఆటోనగర్, విజయవాడ-520007, ఫోన్: 0866-2463934, 9491285898, E-mail: vijayawada@apsfc.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం **2002** క్రింద విక్రయ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002** యొక్క రూల్ **9(1)**) సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద లభ్యమైన అధికారాలను వినియోగిస్తూ తనఖాదారుల యొక్క దిగువ వివరించిన సెక్యూర్డు చరస్థిరాస్తుల స్వాధీనతానుసారం ప్రజానీకానికి మరియు సంబంధిత ఋణగ్రహీత, హామీదారు, వారి వారసులు/ప్రతినిధులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ **(APSFC)** యొక్క అధీకృత అధికారి దిగువ చరస్థిరాస్తుల అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "అక్కడ ఏది ఉంటే అది" మరియు "ప్రశ్నించుటకు వీలులేని" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము **ది.30-06-2025** నాటికి **రూ.8,11,32,145/-** పై॥ (అక్షరాల ఎనిమిది కోట్ల పదకొండు లక్షల ముప్పైరెండు వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో **ఋణగ్రహీత/ హామీదారుల** నుండి రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, విజయవాడ బ్రాంచ్ వారిచే ఇ-వేలం ద్వారా చరస్థిరాస్తులు విక్రయించబడును.

డిమాండ్ నోటీసు తేది : **19-10-2021** స్వాధీనత తేది : **15-06-2022**

ఋణగ్రహీత/ హామీదారు యొక్క పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (రూ. లక్షలలో)	ధరావత్తు ధర (రూ. లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం
ఋణగ్రహీత : మెస్సర్స్ ఆర్ కె ఎంటర్‌ప్రైజెస్ (హోటల్ ఇందిర గ్రాండ్), ఆర్.యస్. నెం.163/1ఎ, 164, డి.నెం.లు : 14-117, 14-123 & 14-124, స్టేషన్ రోడ్డు, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా - 521301. (భాగస్వామ్య సంస్థ/ ఋణగ్రహీత) 1) పార్టనర్/హామీదారు : శ్రీ చలసాని ఇందిర రమణారావు, తండ్రి : శ్రీ వెంకట సత్యనారాయణ రావు, డి.నెం.14-127, స్టేషన్ రోడ్డు, గుడివాడ - 521301, కృష్ణా జిల్లా, 2) పార్టనర్/హామీదారు : శ్రీమతి చలసాని కళ్యాణి లీల, భర్త : చలసాని ఇందిర రమణారావు, డి.నెం.14-127, స్టేషన్ రోడ్డు, గుడివాడ - 521301, కృష్ణా జిల్లా.	ఎ) భూమి, భవనములు & యంత్రసామాగ్రి : భూమి : కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, స్టేషన్ రోడ్డు, డి.నెంలు: 14-117, 14-123 & 14-124, ఆర్.యస్.నెం.163/1ఎ, 164 లోని 1031.00 చ॥గ॥ల విస్తీర్ణం. భవనములు : స్టిల్ట్ (6176 చ॥అ॥) + గ్రౌండ్ + 3 పైన అంతస్తులు (ప్రతి ఫ్లోర్ 5430 చ॥అ॥లు), పెంట్ హౌస్, ఎసి షీట్ షెడ్లు (2 నెం.లు), ప్రహరీ గోడ, ఎలక్ట్రిఫికేషన్, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ మొ॥నవి. యంత్రసామాగ్రి : ఎయిర్ కండీషనర్స్, లిఫ్టులు (2), జనరేటర్, సోలార్ వాటర్ హీటర్, కిచెన్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ & ఫిక్చర్స్, క్రాకరీ & కట్లరీ, లెనిన్ మొ॥వి	ఎ) 524.07	ఎ) 65.51	రూ.50,000/-
	బి) యంత్రసామాగ్రి (Only): ఎయిర్ కండీషనర్స్, లిఫ్టులు (2), జనరేటర్, సోలార్ వాటర్ హీటర్, కిచెన్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ & ఫిక్చర్స్, క్రాకరీ & కట్లరీ, లెనిన్ మొ॥వి	బి) 50.73	బి) 6.34	రూ.20,000/-

టెండరు ఫారం ధరావత్తుతో సమర్పించుటకు ఆఖరు తేది : **05-ఆగష్టు-2025** న సా॥ **5.00** గం॥లకు
ఆస్తులు పరిశీలన కొరకు తేది మరియు సమయం : తేది. **29-జూలై-2025** నుండి
వేలము యొక్క తేది మరియు సమయం : ఈ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా 08-ఆగష్టు-2025న ఉదయం **11.00** గం॥ల నుండి మధ్యాహ్నం **02.00** గం॥ల వరకు, ప్రతి **5** ని॥ల కాలవ్యవధితో అపరిమితంగా పొడిగింపుతో జరుగును.
ఈ వేలం టెండర్ ఫారం, డిక్లరేషన్, జనరల్ నియమనిబంధనలు ఆన్‌లైన్ వేలం అమ్మకం కలిగిన ఈ వేలం బిడ్ డాక్యుమెంట్ వెబ్ పోర్టల్స్ : https://esfc.ap.gov.in and https://bankauctions.in ద్వారా లభించును. ఆసక్తి గల బిడ్డర్లు వారి బిడ్స్ సమర్పించుటకు మరియు ఈ-వేలం తో పాల్గొనుటకు ముందు మరిన్ని వివరములు, నియమనిబంధనలు వెబ్ పోర్టల్స్ ద్వారా తెలుసుకొనవచ్చును.
ప్రతి టెండరుదారు అమ్మకం యొక్క నియమనిబంధనలను అంగీకరించి బద్ధులై ఉంటారని భావించవలసివస్తుంది.
ధరావత్తు **NEFT/RTGS** ద్వారా ఈ క్రింది అకౌంట్‌లో చెల్లించవలెను. బెనిఫిషియరీ పేరు : **APSFC**, బ్యాంక్ పేరు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రింగ్ రోడ్ బ్రాంచి, విజయవాడ, కరెంట్ అకౌంట్ నెం.**013411011000573 (IFSC Code: UBIN0801348)**.
మరిన్ని వివరములకు/ సందేహాల నివృత్తికి ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం. **9491285898** నందు సంప్రదించగలరు.

ప్రదేశం : విజయవాడ
తేది : 05-జూలై-2025

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, విజయవాడ బ్రాంచ్.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గన్నవరం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. తెంపల్లికి చెందిన షేక్ యూసఫ్ బాషా(28) తాపీ పనులుచేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. పనులు ముగించుకుని వీరపనేనిగూడెం నుంచి ఇంటికి బయలుదేరాడు. స్థానిక ఇటుకబట్టీల సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం బాషా బైక్ ను బలంగా ఢీకొంది. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఆత్కూరు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

నగదు తిరిగివ్వకుండా వేధిస్తున్నారు

ఈనాడు, విజయవాడ: గన్నవరం పంచాయతీ పరిధిలో రాకీ అవెన్యూస్ సంస్థ నిర్మిస్తున్న గృహ సముదాయంలో ఫ్లాట్ కొనుగోలు నిమిత్తం చేసుకున్న అగ్రిమెంట్ నగదు తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నారని ఓ వ్యక్తి శనివారం పోలీసులను ఆశ్రయించాడు. రాకీ అవెన్యూస్ సంస్థకు చెందిన చంద్రికా అయోధ్యలో ఫ్లాట్ కొనుక్కునేందుకు రూ.8లక్షలు చెల్లించానని, ఏళ్లు గడుస్తున్నా నేటికీ నగదు తిరిగి చెల్లించడం లేదని, ఫ్లాట్ ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రిక అయోధ్య నిర్వహణ బాధ్యతలు చేపట్టిన గుర్రం నానిని పలుమార్లు అడిగినా స్పందన లేదన్నారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను కోరారు.

కల్తీ మద్యం తయారీ ముఠాలో ఇద్దరి అరెస్టు

రేపల్లె అర్బన్: కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాలో ఇద్దరిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్టు చేశారు. శనివారం బాపట్ల జిల్లా రేపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఈనెల 3న ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్‌శాఖ అధికారులు రేపల్లె మండలం మోళ్లగుంటలో వైకాపా సానుభూతిపరుడు మోపిదేవి సతీష్ ఇంటిని సోదా చేసేందుకు వెళ్లారు. అక్కడ కృష్ణా జిల్లా నాగాయలంక నివాసి విశ్వనాథపల్లి సూర్య ఉన్నాడు. పోలీసులను గమనించిన సతీష్ పారిపోగా సూర్యను అదుపులోకి తీసుకున్నారు. సతీష్ ఇంటిలో ఉన్న 21 ఖాళీ క్యాన్లు, 10 లీటర్ల ఇథనాల్, 180 మిల్లీ లీటర్ల 510 ఖాళీ డబ్బాలు సీజ్ చేశారు. కల్తీ మద్యం కేసులో ఈనెల 3న సూర్య, ఈనెల 5న మోపిదేవి సతీష్, కన్నా రామును అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. స్నేహితులైన సూర్య, సతీష్, రాము యానాం నుంచి మద్యం సీసాలు తీసుకొచ్చి స్థానికంగా అధికధరకు విక్రయించేవారు. ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సొంతంగా మద్యం తయారు చేయాలని యోచించారు. దీనికి యానాంకు చెందిన నూరుకుతి శ్రీనివాసరావు, హైదరాబాద్‌కు చెందిన రూతుల శ్రీనివాస్, చరణ్‌జిత్ సేత్‌తో కలిసి కల్తీ మద్యం తయారు చేసి రేపల్లె తదితర ప్రాంతాల్లో అయిదేళ్ల నుంచి విక్రయించేవారని తమ విచారణలో తేలిందన్నారు. కల్తీ మద్యం కేసులో మరో ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తాం..మద్యం తయారీకి ఇథనాల్ ఎక్కడి నుంచి తెస్తున్నారు తదితర విషయాలపై దర్యాప్తు చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు.

నిందితులు, సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

జనరల్ నోటీసు

IN THE COURT OF THE XIth ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA, AT GUDIVADA
G.W.O.P.No. 33/ 2025

Between:
Polana Naga Siva Prasad, S/o Ram Mohana Rao, Hindu, a/a 39 years, RMP Doctor, R/o 14-74, Near Kaali Matha Temple, Korukollu Road, Kaikaluru.
...Petitioner
and
Parise Mutyala Rani @ Polana Mutyala Rani, W/o Polana Naga Siva Prasad, Hindu, aged about 38 years, Lock-Superintendent, Irrigation Department, Kaikalur
...Respondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మరియు రెస్పాండెంట్‌కు పోలన యశ్వంత్ నందన్ అను కుమారుడు ఉన్నాడు. సదరు కుమారుడు మైనర్ అయి ఉన్నాడు. పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ Welfare of Minor and Respondent to hand over the custody of Minor Children నిమిత్తం పిటిషనర్, రెస్పాండెంట్‌పై G.W.O.P.ను దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తం ది.15-07-2025 నాటికి వాయిదా అయి ఉన్నది. కనుక పై నెంబరు G.W.O.P.లో ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

వాయిదా తేది: 15-07-2025
ఇట్లు: **పి.మురళీకృష్ణ,** MA, MBA, LLM
న్యాయవాది, మచిలీపట్నం
సెల్: 93929 12347

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

హుండీల ఆదాయం లెక్కింపు

ఉనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: ఉనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయంలోని హుండీల ఆదాయన్ని ఇన్‌స్పెక్టర్ ఎ.సుజన్‌కుమార్ పర్యవేక్షణలో శనివారం లెక్కించారు. 121 రోజులకు గాను రూ.6,87,615 వచ్చినట్లు ఆలయ ఈవో భవానీ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి నేత్రాలు దానం

సత్యనారాయణ (పాతచిత్రం)

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: కంకిపాడుకు చెందిన రేపల్లె సత్యనారాయణ(65)(డిపోస్వామి) శనివారం ఉదయం మృతిచెందారు. ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు గుంటూరు జిల్లా పెదకాకాని శంకర నేత్రాలయం వారికి తెలియజేయగా అక్కడి వైద్యులు వచ్చి మృతుడి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సీహెచ్.శంకర్‌రావు, కంకిపాడు క్లబ్ అధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ మృతదేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి నేత్రదాన ధ్రువపత్రం అందజేశారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఈ నెల 9న తలపెట్టిన కార్మిక సమ్మె విజయవంతానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కౌలు రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సీఐటీయూ జిల్లా నాయకుడు బి.నర్సింహా పిలుపునిచ్చారు. శనివారం కంకిపాడులోని మండేపూడి నాగభూషణరెడ్డి భవన్‌లో వివిధ ప్రజా సంఘాల నాయకులతో జరిగిన కార్యాచరణ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధివిధానాలతో సాధారణ కార్మికులు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.నరేష్, జి.కుమారి, సీహెచ్.శ్రీహరి, వి.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్త పిల్లల చదువుకు ఆర్థిక సాయం

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గొడవర్రు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త వెన్న ప్రకాష్ పిల్లల చదువులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, గొడవర్రు తెదేపా నాయకుడు కోనేరు రాజేష్‌లు రూ.30వేలు ఆర్థిక సాయం శనివారం అందించారు.

యాంటీ రేబిస్ టీకాలు నేడు

హనుమాన్‌జంక్షన్: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా బాపులపాడు మండలంలోని అన్ని పశువైద్యశాలల్లో పెంపుడు జంతువులకు ఆదివారం ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు ఏడీఏ ప్రమీలారాణి తెలిపారు.

కంకిపాడు: జూనోసిస్ దినాన్ని పురస్కరించుకుని కంకిపాడు మండలంలోని అన్ని యూనిట్, గ్రామీణ పశువైద్యశాలల్లో ఆదివారం ఉదయం నుంచి కుక్కలు, పిల్లులు, ఇతర పెంపుడు జంతువులకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారులు మాధవరావు, రవికుమార్, రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు.

10న 'తల్లికి వందనం' నగదు జమ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (2025-26)లో చదివే ఎస్సీ విద్యార్థులకు ఈ నెల 10న 'తల్లికి వందనం' నగదును ప్రభుత్వం అందించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఉయ్యూరు డివిజన్ సహాయ సంక్షేమాధికారి బి.మోహనరావు తెలిపారు. నగదు విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు.

ఇన్‌ఛార్జి ఏఈ బాధ్యతల స్వీకరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సీపీడీసీఎల్ హనుమాన్‌జంక్షన్ ఏఈగా అయినాల రుక్మిణీకల్యాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ దుర్గాప్రసాద్ ఈ ఏడాది ఏప్రిల్‌లో అవినీతి ఆరోపణలపై బదిలీ కావడంతో వీరవల్లి ఏఈ మురళీకృష్ణ అప్పట్నుంచి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా మచిలీపట్నం ఎంటర్‌ప్రైజెస్ నుంచి వచ్చిన రుక్మిణీకల్యాణి పూర్తి అదనపు బాధ్యతలతో హనుమాన్‌జంక్షన్ ఏఈగా నియమిస్తూ సీఎండీ పుల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

కృష్ణా జిల్లా, కేసరపల్లి గ్రామం, గన్నవరం (మం), [illegible] నివాసి గుంటక కల్యాణ్‌కుమార్, S/o [illegible] గారి A2702601 నెం. గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ [illegible] పోగొట్టుకున్నాను. [illegible]

81211 41711కు తెలియజేయండి.

కుట్టు శిక్షణ.. ఉపాధికి నిచ్చెన!

శిక్షణను సద్వినియోగం చేసుకున్న విద్యార్థినులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉయ్యూరు ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ఇంటర్ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులున్నారు. ఈ ఏడాది కళాశాల మహిళా సాధికారత విభాగం ద్వారా విద్యార్థినులకు కుట్టులో శిక్షణ ఇచ్చారు. మొదటి బృందంగా 40 మందికి మహిళా స్ఫూర్తి సంస్థ అధ్యక్షురాలు పి.భువనేశ్వరీదేవి సహకారంతో పరమేశ్వరీదేవి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు రోజూ రెండు గంటలు శిక్షణ ఇచ్చారు. దీన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ తెలిపారు.

ఇతరులకు సహాయపడొచ్చు



నేడు దుస్తులు కుట్టించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నది. ఇది గ్రామీణ ప్రాంతాల వారికి ఎంతో భారంగా మారింది. అలాంటి స్థితిలో తక్కువ ఖర్చుతో కుట్టేందుకు వీలుంటుంది. ఆ విధంగా కొంత సహాయపడొచ్చనే ఉద్దేశంతో నేర్చుకున్నా. - **రుక్సానాబేగం, డిగ్రీ విద్యార్థిని**

ఆర్థిక భరోసా



విద్యార్థినులకు చదువుతో పాటు ఒక చేతి వృత్తిలో నైపుణ్యం ఉంటే భవిష్యత్తులో ఉపయుక్తంగా ఉంటుంది. మహిళలకు కుట్టు, మగ్గం వంటివి ఎంతో ఖరీదైపోయాయి. ఈ కారణంగా వాటిని నేర్పించాలని యాజమాన్యం భావించి కుట్టు శిక్షణ ఇప్పించింది. **- శాంతి, కన్వీనర్, కళాశాల మహిళా సాధికారత విభాగం**

చేతిలో వృత్తి ఉంటే మంచిదని..

ఈ రోజుల్లో కొత్త దుస్తులు కుట్టించుకోవాలంటే ఖర్చుతో కూడినది. ఈ నేపథ్యంలో సొంతంగా కుట్టుకుంటే కొంత సొమ్ము ఆదా అవుతుంది. పైగా చేతిలో వృత్తి ఉంటే మంచిదని నేర్చుకున్నా. **- ఎ.షాహినా, డిగ్రీ విద్యార్థిని**

ప్రత్యామ్నాయ ఉపాధిగా..

ఓవైపు చదువుకుంటూనే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గంగా కుట్టు శిక్షణ పొందా. భవిష్యత్తులో ఉద్యోగం వచ్చినా కుట్టు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆసక్తిగా నేర్చుకున్నా. **- వై.దుర్గాభవాని, డిగ్రీ విద్యార్థిని**

43 సంవత్సరాలుగా... 81252 65651 0866 2471617, 2477470
• ఆటలు • పాటలు • రోబోటిక్స్ • డ్రోన్ తయారీ • 3డి ప్రింటింగ్
డాన్ బాస్కో స్కూల్
Affiliated to CBSE
గురునానక్ రోడ్, ఆటోనగర్ కాలని ఎదురుగా, విజయవాడ-7.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఢిల్లీ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ పరిమి పవన్ చంద్ అన్నారు. శనివారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరులోని పాఠశాలలో బ్యాడ్జీల ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పవన్ చంద్ హెడ్ బాయ్‌గా ఎన్నికైన ఆదం సూర్య ఆర్యన్, హెడ్ గర్ల్‌గా ఎన్నికైన ప్రిషా జైన్‌లకు బ్యాడ్జీలను ప్రదానం చేసి అభినందించారు. బ్రహ్మపుత్ర, కృష్ణ, గంగ, నర్మద హౌస్‌లకు ఎన్నికైన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ కడియాల ప్రవీణ్ కుమార్ బ్యాడ్జీలు ప్రదానం చేశారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ భువనేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ సంజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్లు పరిమి పవన్ చంద్, కడియాల ప్రవీణ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి శ్రీహరి ఆధ్వర్యంలో 156 కేసులు పరిష్కరించారు. తొమ్మిది సివిల్, వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 64 ఐపీసీ కేసులు, 6 చెక్ బౌన్స్ కేసులు, నాలుగు ఎస్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర సాధారణ కేసులు 73లను పరిష్కరించారు.

ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టులో కేసుల్ని పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీహరి

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కంకిపాడు మండల పరిధిలోని 61 కేసులు పరిష్కారమైనట్లు కంకిపాడు సీఐ మురళీకృష్ణ తెలిపారు. శనివారం విజయవాడలోని [illegible] కోర్టులో [illegible] న్యాయమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఆయా కేసులను పరిష్కరించారన్నారు. వాటిలో ఎక్కువగా కొట్లాట, కుటుంబ కలహాలు, భార్యాభర్తల వివాదం తదితరాలు ఉన్నాయన్నారు.

గన్నవరం (గ్రామీణం): గన్నవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో రూ.74,43,199 విలువైన ఎనిమిది సివిల్ కేసులు, రాజీపడతగిన 139 క్రిమినల్ కేసులు, ఐదు ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కారం అయినట్లు న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం

గన్నవరం గ్రామీణం : విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రెవ బ్రదర్ బాలశౌరి అన్నారు. గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకరోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ రెవ.బ్రదర్ బాలశౌరి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారు. పాఠశాల బాలుర విద్యార్థి నాయకుడు ఎ.నవీన్, బాలికల నాయకురాలు తనిష్క, కళాశాల బాలుర నాయకుడు ప్రణయ్ కుమార్, బాలికల నాయకురాలు డెన్నిశ్రీ, తరగతి వారీగా క్యాబినెట్ విద్యార్థులతో పూర్వ విద్యార్థి మండవ రుకేష్, ప్రిన్సిపల్ బ్రదర్ సంతోష్, ఇతర అతిథులతో కలిసి ప్రమాణం చేయించారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

కంకిపాడులో కరపత్రాల పంపిణీ

ఈడుపుగల్లులో..

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ

కడవకొల్లు(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్థిక లోటు ఉన్న రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. కడవకొల్లులో శనివారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, డ్రెయినేజీలు, వంతెనలు ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో చేపడుతున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాయకులు చేసిన అరాచకాలు, విధ్వంసాలు తట్టుకోలేక ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారనేది తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మంగినేని సుధారాణి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, కుప్పాల అంజిబాబు, వేమూరి శ్రీనివాసరావు, కొండా ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్రోన్‌ను రైతుకు ఎమ్మెల్యే బోడే అందజేశారు.

పెనమలూరు: పెనమలూరులోని మహిళా మండలి కట్ట ప్రాంతంలో శనివారం రాత్రి నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెదేపా పెనమలూరు క్లస్టర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌లు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ మహిళలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తోటకూర భాస్కర్, వనమాల ఆంజనేయులు, వెంకన్న, యలమంచిలి ప్రసాద్, చిగురుపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు, ఈడుపుగల్లులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, చలువాది రాజా, పులి శ్రీను, శ్యామ్, దేవినేని రాజా, ఇందిర, షేక్ షకార్, రత్నభూషణం, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

పోరంకిలో..

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని 5వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ సంతోషి సలోమి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

కానూరు, న్యూస్‌టుడే: కానూరులో జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో తెదేపా మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. దోనేపూడి రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పోరంకి(కానూరు),న్యూస్‌టుడే: పోరంకి ప్రభునగర్‌కాలనీలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెదేపా తాడిగడప అధ్యక్షుడు అనుమోలుప్రభాకరరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ముక్కామలచౌదరి, శరత్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

సాగునీరు విడుదల

గండిగుంట(ఉయ్యూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట గ్రామ శివారు ఆనందపురం వద్ద ప్రధాన కాలువైన పుల్లేరు నుంచి అంతర్గత కాలువలకు సాగునీటిని శనివారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు చివరి ప్రాంతాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవినేని రత్నభూషణ్, ఉయ్యూరు నీటి సంఘం అధ్యక్షుడు నాదెళ్ల యుగంధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్లలో సంతకాలు పెట్టిన వంశీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో అరెస్టు కాబడి, రిమాండ్ ఖైదీగా జైల్లో ఉండి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, న్యాయస్థానాల షరతుల మేరకు శనివారం వివిధ పోలీస్‌స్టేషన్‌లలో ఎస్‌హెచ్‌వోల ముందు హాజరయ్యారు. తొలుత వీరవల్లి, హనుమాన్‌జంక్షన్ పోలీస్‌స్టేషన్లకు వచ్చిన ఆయన ఎస్సైలు శ్రీనివాస్, సురేష్‌ల సమక్షంలో సంతకాలు చేశారు. అనంతరం గన్నవరం పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు. పలువురు నాయకులు ఆయన వెంట వచ్చారు.

వ్యక్తిపై దాడి: ఆరుగురిపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: వ్యక్తిపై కర్రలతో దాడి చేసిన ఆరుగురిపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పోరంకి సుగాలీకాలనీకి ఇస్లావత్ సాయికుమార్ శుక్రవారం రాత్రి 100 అడుగుల రహదారిలోని ఓ బార్‌లో మద్యం తాగేందుకు వెళ్లాడు. అక్కడ ఈడుపుగల్లుకు చెందిన ఇద్దరు యువకులు మద్యం కోసం క్యాషియర్ రత్నశేఖర్‌తో గొడవ పడుతుండటాన్ని గమనించి వారించాడు. దీంతో వారిద్దరూ సాయికుమార్‌పై దాడి చేశారు. అంతటితో ఆగకుండా పోరంకికి చెందిన తోటకూర బంటి, టింకు, మరో ఇద్దరిని పిలిపించారు. అనంతరం వారంతా సాయికుమార్‌పై కర్రలతో దాడి చేసి కొట్టడంతో బలమైన గాయాలయ్యాయి. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బంటి, టింకు మరో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

ఉయ్యూరు, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉయ్యూరు ఆర్టీసీ డిపో ఎదుట రెండో రోజు శనివారం ఉద్యోగులు ధర్నా చేశారు. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని నినాదాలు చేశారు. లేకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. టీవీఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా సరస్వతీదేవి

గన్నవరం గ్రామీణం, న్యూస్ టుడే: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీసరస్వతిదేవిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా శనివారం అలంకరించారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 300 మంది సువాసినుల చే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం శాకంబరి అలంకరణ ప్రత్యేక ప్రసాదం కదంబం ప్రసాదం వితరణ జరిగింది. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

యార్లగడ్డకు జర్నలిస్ట్ సంఘాల సన్మానం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును జర్నలిస్టులు శనివారం ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ గత శాసనసభ సమావేశాల్లో వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరటంతో పాటు వారి సమస్యలు ప్రస్తావించారు. ఈ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడంతో పాటు, మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం పట్ల జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో శనివారం రాత్రి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డకు వివిధ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు.

ప్రకటన

[illegible]

ఇట్లు, యలమంచిలి రామకృష్ణ, యలమంచిలి యశస్విని ఏద్పావతి న్యాయవాదులు. ప్లాట్ నెం. 10, [illegible] 94946 23679, 99594 54322. విజయవాడ, తేది. 05-07-2025

ప్రకటన

[illegible]

ఇట్లు, శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్. ఫ్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్ నెం. 0866-2438901. ది. 05-07-2025, విజయవాడ-2.

ప్రకటన

[illegible]

ఇట్లు, శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్. ఫ్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్. 0866-2438901. ది. 05-07-2025.

ప్రకటన

[illegible]

ఇట్లు, శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్. ఫ్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్. 0866-2438901. ది. 05-07-2025, విజయవాడ-2.

ప్రకటన

[illegible]

ఇట్లు, అక్కినేని వెంకట నారాయణ, న్యాయవాది. # 32-4-5, [illegible] విజయవాడ. 94410 22244

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు కృష్ణా జిల్లా, గన్నవరం పరిధిలో వాస్తవ్యులు అయిన శ్రీమతి సంగిశెట్టి వెంకటేశ్వరమ్మ, [illegible]

ఉ: పసుపులేటి పుల్లయ్య గారి భూమి, ద: బండి వెంకట నరసింహారాంబాబు గారి భూమి. వెరసి మొత్తం భూమి య॥ 1.84 సెంట్లు.

చింతా నాగ సుమంత్
సైకం రాజశేఖర్
న్యాయవాదులు
Plot No:102, B-Block, JP. Twins, రామాలయం స్ట్రీట్
రామవరప్పాడు, విజయవాడ - 521 108. సెల్: 88851 25110.

తొలి ఏకాదశి శుభాకాంక్షలు
ప్రశాంత వాతావరణం పోరంకి నారాయణపురం కాలనీ దగ్గర
1950 S.Ft.తో నిర్మించిన
3BHK ఫ్లాట్స్
గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి.
సంప్ర॥ 63023 95244

తొలి ఏకాదశి శుభాకాంక్షలతో..
నున్న దగ్గర, విజయవాడ వెస్ట్ బైపాస్ హైవే ఫేస్, వెదురుపావులూరులో CRDA అప్రూవ్డ్ లే అవుట్ PLOTS అమ్మకమునకు కలవు.
ఇళ్ళు కట్టుటకు తక్షణమే అనువైనది
93903 41499

తొలి ఏకాదశి శుభాకాంక్షలు
New Building for Sale.
3 Bedroom Flats, 3 Floors, Each Floor One Flat.
Cost : 2.30 Crore.
Krishnapuram Colony, Poranki to Nidamanuru Road, Poranki, Krishna Dt.
Mobile: 63023 95244

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే లక్ష్యంగా పీ4ను సీఎం చంద్రబాబు నాయుడు అమలులోకి తెచ్చారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రంలో పేదల అభివృద్ధికి ఈ కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నారన్నారు. బంగారు కుటుంబాలకు ప్రయోజనం చేకూరే ప్రాజెక్టుల రూపకల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. గుడివాడ ప్రత్యేక అధికారి డాక్టర్ నరసింహులు, ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎంపీడీవోలు బీవై విష్ణు ప్రసాద్, ఎండీ ఇమ్రాన్, మల్లీశ్వరి, గణాంకాల శాఖ అధికారులు ఆనంద్ కుమార్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

గుర్విందపల్లి(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: అన్నదాత శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండలంలోని గుర్విందపల్లి గ్రామంలో శనివారం పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శ్మశాన వాటికకు స్థలం కావాలని, లాకుల రోడ్డులో సిమెంటు రోడ్డు వేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. పొలంలో కూలీలు వరినాట్లు వేస్తుంటే వారితో కలిసి వరినాట్లు వేశారు. అనంతరం ట్రాక్టర్ ఎక్కి దమ్ము చేసి, కూలీలను, రైతులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కాలువలకు సక్రమంగా నీరు అందక రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో పట్టిసీమ ద్వారా నీరు కాలువలకు తెప్పించి రైతులు జులై మాసంలోనే వరినాట్లు వేసే విధంగా చర్యలు చేపట్టారని వివరించారు. తెదేపా నాయకులు బాపనయ్య, కళ్లం వంశీకృష్ణారెడ్డి, వల్లూరు సుదర్శనరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

కాజ: కరపత్రాలు చూపుతున్న ఎమ్మెల్యే వర్ల, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల, పార్టీ నాయకులు

కాజ (కూచిపూడి), న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ శనివారం పద్దారాయుడుతోట, కాజలలో పర్యటించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తెదేపా మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరావు, కార్యదర్శి తులసీదాస్, క్లస్టర్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్, జిల్లా తెదేపా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం చల్లపల్లిలో ప్రారంభించారు. మండల తెదేపా అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచి పైడిపాముల కృష్ణకుమారి, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచి ముమ్మనేని నాని, ఎంపీటీసీలు పైడిమామిడి సృష్టి, షేక్ సలీహార్, తెదేపా నేతలు రావి చిట్టి, కొడాలి మురళీ, మొర్ల శివ, వేముల హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా పాల్గొన్నారు.

ఘంటసాల, న్యూస్‌టుడే: అభివృద్ధి సంక్షేమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఘంటసాల, నందం బజార్లలో తెదేపా ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు.

తినాలని ఆశ.. కొనలేక నిరాశ!

రాయితీ కందిపప్పు కోసం కార్డుదారుల ఎదురుచూపు ☛ నాలుగు నెలలుగా అమలుకాని మంత్రి నాదెండ్ల ప్రకటన

మోపిదేవి, అవనిగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే

చౌక ధరల దుకాణాల నుంచి రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, కందిపప్పు రాయితీపై ఇస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నాలుగు నెలల కిందట బహిరంగ ప్రకటన చేశారు. దీంతో తక్కువ ధరకు ఈ సరకులు లభిస్తాయని లబ్ధిదారులు సంతోషపడ్డారు. కానీ మంత్రి ప్రకటన కార్యరూపం దాల్చకపోవడంతో వారు నిరాశ చెందుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరకు కందిపప్పు కొనుగోలు చేయాలంటే ఆర్థిక భారం పడుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా రాయితీ కందిపప్పు అందించాలని కోరుతున్నారు.

నెలకు రూ.58 లక్షల భారం

అవనిగడ్డ నియోజకవర్గంలో దాదాపు 82,391 కార్డులు ఉన్నాయి. వీటిలో అవనిగడ్డ మండలంలో 11702, కొడూరు 14103, నాగాయలంక 15,276, మోపిదేవి 11,661, చల్లపల్లి 16,331, ఘంటసాల మండలంలో 13,228 కార్డులు ఉన్నాయి. కార్డుకు కిలో చొప్పున నియోజకవర్గంలో మొత్తం కార్డులకు 83 టన్నులు కావాలి. చౌక దుకాణంలో కిలో రూ.70 ఉంటే.. బహిరంగ మార్కెట్‌లో దాదాపు రెట్టింపు ధర రూ.135-140 వరకు ఉంది. దీని ప్రకారం.. మొత్తం కార్డుదారులపై నెలకు సుమారు రూ.58 లక్షల భారం పడుతోంది. మంత్రి ప్రకటన అనంతరం ఇప్పటి వరకు కందిపప్పు ఎందుకు ఇవ్వడం లేదో, ఆగిపోవడానికి కారణాలు ఏమిటో అధికారులు చెప్పడం లేదు. మరోవక్క డీలర్లు కూడా డబ్బులు కట్టడం లేదు. పీడీఎస్ గోదాము నుంచి ఇండెంటు అడగలేదు. ఈ విషయాన్ని పీడీఎస్ గోదాము ఇన్‌ఛార్జి గంగాధర్ ప్రస్తావించగా తాను మూడు రోజుల కిందటే విధుల్లో చేరానని, ప్రభుత్వం ఇస్తే ఇండెంట్ అడుగుతారని, ఆ మేరకు కార్డుల సంఖ్య నిర్ధారించి ప్రతిపాదిస్తామని, పై అధికారుల ఆదేశాల కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.

చౌకధర దుకాణంలో సరకుల వివరాలు తెలిపే బోర్డు

బడ్జెట్ తలకిందులు: కార్డుదారుడు

మా కుటుంబానికి నెలకు మూడు కిలోల కందిపప్పు అవసరం. బయట మార్కెట్‌లో కొనడం కష్టంగా ఉంది. ఆరోగ్యానికి ముఖ్యమే అయినా ఉన్నంత బడ్జెట్‌లో ఏదోలా సర్దుబాటు చేసుకుంటున్నాం. అధికారులను అడిగితే సరఫరా లేదంటున్నారు. ఇప్పటికైనా రేషన్ దుకాణంలో రాయితీ కందిపప్పు పంపిణీ చేస్తే పేదలకు మేలు జరుగుతుంది.

- కె.రామాంజనేయులు, కోసూరుపాలెం

అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. రూ.61 లక్షలతో పామర్రులో నిర్మించే అన్న క్యాంటీన్‌ను త్వరగా పూర్తి చేసి పేదల ఆకలి తీర్చుతామని చెప్పారు. ఎన్టీఆర్ సొంత మండలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, పార్టీ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌చంద్ర, నాని, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీదాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత ధ్యాన శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు పిరమిడ్ స్పిరిచ్యువల్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ధ్యాన శిక్షణ నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు పరిశ నాంచారయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తపేటలోని రంగారెడ్డి భవనంలో రోజు సాయంత్రం 3 గంటల నుంచి 5 వరకు ఈ కార్యక్రమం 41 రోజులు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు ఉపయోగించుకోవాలని కోరారు.

శాకంబరిగా శ్రీకొండలమ్మతల్లి

వేమవరం(గుడ్లవల్లేరు): వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానంలో ఆదివారం అమ్మవారిని శాకంబరిదేవిగా అలంకరించనున్నట్లు ఈవో ఎ.కొండలరావు తెలిపారు. దాతల వితరణతో అమ్మవారిని, ఆలయ ఆవరణ, మండపాలను 11 టన్నుల కూరగాయలు, పండ్లతో అలంకరించే పనులు చేస్తున్నారు.

ఉచితంగా రేబిస్ టీకా పంపిణీ

గుడ్లవల్లేరు: స్థానిక డివిజన్ పశువైద్య కేంద్రం వద్ద కుక్కలు, పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా వేయనున్నామని, పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి హనుమంతరావు వెల్లడించారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక పశువైద్య శాలల్లో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.సాంబశివరావు తెలిపారు.

లోక్ అదాలత్‌కు చక్కని స్పందన

గుడివాడ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థవారి ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1013 కేసులు పరిష్కారమై కక్షిదారులకు రూ.4.14 కోట్ల మేర లబ్ధి చేకూరిందని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మూడు బెంచ్‌లు ఏర్పాటు చేసి సివిల్ కేసులు 15 పరిష్కరించి కక్షిదారులకు రూ.1,15,92,310 లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. అలాగే 997 క్రిమినల్ కేసులకు రూ.2,97,95,221, ఒక ఇతర కేసు ద్వారా కక్షిదారుకు రూ.27,622 లబ్ధి చేకూర్చామన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రీలు పాల్గొన్నారు. వివిధ శాఖల సిబ్బంది కృషి వల్లే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు.

గుడివాడ: రాజీపత్రాలు అందిస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం

అవనిగడ్డ: పార్టీషన్ దావా పరిష్కరించి అవార్డు ఉత్తర్వులు ఇస్తున్న ఏడీజే పాండురంగారెడ్డి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 209 కేసులు రాజీమార్గంలో పరిష్కరించినట్లు మండల న్యాయసేవా సంస్థ ఛైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి పి.పాండురంగారెడ్డి తెలిపారు. ఏడీజే, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్ కోర్టుకు సంబంధించిన కేసులు పరిష్కరించారు. వాటిలో సివిల్ 10, క్రిమినల్ 62, పీఎల్‌సీ 6, ఎస్‌టీసీ 131 కేసులు పరిష్కరించి కక్షిదారులకు రూ.56,79,461 లబ్ధి చేకూరింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత వోల్గా, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సనకా రఘురామ్‌ప్రసాద్, ఏజీపీ ఎన్.ఈశ్వర్‌రావు, ఏపీపీ సీహెచ్ ప్రసాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పామర్రులో న్యాయమూర్తి

మొవ్వ(కూచిపూడి): మొవ్వ న్యాయస్థానంలో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 269 కేసులు పరిష్కారం అయినట్లు న్యాయస్థాన వర్గాలు తెలిపాయి. మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా ఆధ్వర్యంలో న్యాయస్థాన పరిధిలోని కూచిపూడి, చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి పోలీస్‌స్టేషన్లకు సంబంధించిన కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్సైలు కేవన్ విశ్వనాథ్ (కూచిపూడి), ప్రతాపరెడ్డి (ఘంటసాల), వైవీఈ సత్యనారాయణ (మోపిదేవి), న్యాయవాదులు గొరిపర్తి శ్రీనివాసరావు, పోతుల వెంకటశివ శ్రీనివాస్, యార్లగడ్డ చిన్నారావు, ఎంఎల్‌సీసీ ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.

స్వామి సేవలో హైకోర్టు జడ్జి

జస్టిస్ శ్రీనివాసరెడ్డికి చిత్రపటం అందిస్తున్న డీసీ

మోపిదేవి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి మోపిదేవిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని శనివారం కుటుంబ సమేతంగా దర్శించారు. ఆలయ మర్యాదలతో అర్చకులు, వేదపండితులు, డీసీ పూర్ణకుంభ స్వాగతం పలికారు. జస్టిస్ శ్రీనివాసరెడ్డిని డీసీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలు పంపిణీ చేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రంపై ఫిర్యాదు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవరపల్లి శివారు పొట్టిదిబ్బలంకలో ఉన్న మినీ అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ అధ్వానంగా ఉందని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్కడి సమస్యలను వారు శనివారం విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్త నెలలో రెండు, మూడు రోజులు మాత్రమే అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్నారని, ఈ ఏడాది ఇంతవరకు పిల్లలు ఎవ్వరు చదువుకోవడానికి రాలేదని తెలిపారు. లంకలో మినీ అంగన్‌వాడీ కేంద్రంలో చేరడానికి మూడేళ్లు దాటిన నలుగురు పిల్లలున్నారని, వారి చేర్చుకోవడానికి అంగన్‌వాడీ సిబ్బంది మొగ్గు చూపడం లేదని, పై అధికారులు తనిఖీలకు కూడా వచ్చిన దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కేంద్రానికి తాళం వేసి ఉండడం, మధ్యాహ్నం 12.05 గంటలకు కార్యకర్త హడావుడిగా రావడం గమనార్హం. తాను ఉదయం 10.30 గంటల వచ్చి గర్భిణులకు ఫేషియల్ యాప్ చేయడానికి వెళ్లానని అంగన్‌వాడీ కార్యకర్త చెబుతున్నారు. సీడీపీవో భానుశ్రీని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

మరుగుదొడ్లకు తలుపుల ఏర్పాటు

పామర్రు గ్రామీణం: పామర్రు మండలం అడ్డాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1996-1997 పదో తరగతి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో బాలికల మరుగుదొడ్లకు డోర్లు ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు కాటూరి ఆనంద్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ కోడూరు పావని, తదితరుల సహకారంతో రూ.30 వేలతో ఎనిమిది మరుగుదొడ్లకు డోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కాగా ఆరు టాయిలెట్లకు పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలినవి రెండుమూడు రోజుల్లో పూర్తి కానున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహనరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మందుబాబులకు రూ.లక్ష జరిమానా

గుడివాడ: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా తనిఖీలు చేసి పది మందిని గుర్తించి వారి నుంచి రూ.లక్ష జరిమానా వసూలు చేసినట్లు గుడివాడ తాలూకా ఎస్ఐ చంటిబాబు పేర్కొన్నారు. రెండోసారి వీరే మళ్లీ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టు బడితే డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

నాగాయలంక: మండలంలోని ఏటిమొగలో జూద శిబిరంపై శనివారం నాగాయలంక ఎస్సై కె.రాజేష్ తమ సిబ్బందితో దాడి చేసి ఏడుగుర్ని పట్టుకున్నారు. వారి నుంచి రూ.3,350 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.బాలాజీ పేర్కొన్నారు. గుడివాడ యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారం కోరుతూ రెండో రోజు శనివారం ధర్నా నిర్వహించారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతించాలన్నారు. ప్రాంతీయ నాయకులు శ్రీవాణి, కొండలరావు, డిపో కార్యదర్శి కె.ఎస్.రావు, అధ్యక్షుడు రమణ, గ్యారేజ్ కార్యదర్శి ఎస్‌కె.హాజి బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వీవీ కుమార్, సీసీఎస్ ప్రతినిధి జె.ఎస్.ఎమ్.రావు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానికి డిపో ఎదుట రెండో రోజు ఈయూ కార్మికులు గేట్ ధర్నా నిర్వహించారు. డిపో అధ్యక్షుడు బిఎల్.ప్రసాద్, కార్యదర్శి ఎన్.మహేష్, బి.సురేష్, పిపి.రంగారావు, కమలశ్రీ, వెంకటలక్ష్మి, ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ధర్నా నిర్వహిస్తున్న సిబ్బంది

స్మార్టు మీటర్ల ఏర్పాటుపై అభ్యంతరం

నిరసన చేస్తున్న సీపీఐ నాయకులు

గుడివాడ: పేద, అల్పాదాయ వర్గాలకు ఆర్థిక భారం పెంచే స్మార్టు మీటర్ల ఏర్పాటును గుడివాడ పట్టణంలో నిలుపు చేయాలని సీపీఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గుడపాటి ప్రకాష్ బాబు పేర్కొన్నారు. స్థానిక పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి గుత్తికొండ రామారావు డిమాండ్ చేశారు. చల్లపల్లిలో నిర్వహించిన ఆందోళనలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి

తోట్లవల్లూరు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శివనాగేంద్రం పేర్కొన్నారు. శనివారం తోట్లవల్లూరు సెంటరులో సంఘ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం

చల్లపల్లి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చల్లపల్లి మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక చల్లపల్లిలో శనివారం జరిగింది. మండల శాఖ అధ్యక్షునిగా బి.వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా పి.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా ప్రసాదరావు, నాంచారయ్య, రాజ్యలక్ష్మి, కార్యదర్శులుగా ఇష్టహని, నవీన్, శ్రీనివాస్, రేణుప్రసాద్, రమాదేవి, జిల్లా కౌన్సిలర్లుగా రాధారాణి, సునీతారాణి, కృష్ణారావు, ఆడిట్ కన్వీనర్‌గా సాయికృష్ణ, సభ్యులుగా అనిల్, అమీన్, నాగలక్ష్మిలు ఎన్నికైనట్లు తెలిపారు.

పళ్లేల వితరణ

మోపిదేవి: మోపిదేవి జడ్పీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీలు పళ్లేల నిమిత్తం ఉపాధ్యాయిని వాణినాగకుమారి రూ.10 వేలు వితరణ చేశారు. మిగిలిన ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా స్పందించి 300 పళ్లేలు కొని పాఠశాల హెచ్ఎం పోలవరపు జయంతికి శనివారం అందించారు.

సత్యదేవునికి ఆషాఢ సారె

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక సత్యనారాయణస్వామి దేవస్థానానికి శనివారం అమ్మవారికి మహిళలు పెద్దఎత్తున ఆషాఢ సారె సమర్పించారు. పండ్లు, పూలు, మిఠాయిలు, పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తెచ్చి అమ్మవారికి అందజేశారు.

వీరాంజనేయస్వామికి వెండి నక్షత్ర హారతి వితరణ

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మండలం ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డులో వెలసిన వీరాంజనేయస్వామి ఆలయానికి విజయవాడకు చెందిన ఉప్పలపాటి ఉమాదేవి రూ.1,01,500 విలువైన 865 గ్రాముల వెండి నక్షత్ర హారతి వితరణగా అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రసాదరావు శనివారం తెలిపారు. ఆమెకు ఆలయం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మట్టా వెంకటేశ్వరరావు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జగన్నాథుని రథయాత్ర

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల అధినేత సునిల్ పట్నాయక్, నిర్మల పాణిగ్రాహి దంపతుల ఆధ్వర్యంలో శనివారం జగన్నాథుని ముగింపు రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్రల విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగించారు. ఉపాధ్యాయులతో పాటు, విశ్వహిందూ పరిషత్తు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాగాయలంక: రథాన్ని లాగుతున్న భక్తులు

కల్యాణ వెంకటేశ్వరస్వామికి పూజలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలో కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వేకనూరులోని సంతాన వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. అన్నప్రసాద ట్రస్ట్ నిర్వాహకులు అన్న సంతర్పణ చేశారు.

ఘనంగా లక్ష్మీనారాయణస్వామి పవిత్రోత్సవాలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక పురాతన లక్ష్మీనారాయణస్వామి వారి దేవాలయంలో స్వామి వారి పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పోతరాజు భాస్కర్‌రావు, ఈవో వాసు వారికి ఘనస్వాగతం పలకగా.. వేదపండితులు సత్కరించారు.

కోతుల బెడదపై దృష్టి పెట్టండి

మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్ కనకదుర్గ

ఘంటసాల, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. శనివారం ఘంటసాల ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. యండకుదురు సర్పంచి పట్టాభిరామారావు మాట్లాడుతూ యండకుదురులో కోతుల బెడద తీవ్రంగా ఉందని అటవీ అధికారులు వాటిని సుదూర ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎంపీటీసీ ఝాన్సీ లక్ష్మి, సర్పంచి విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే మంజూరు చేయాలన్నారు. తెలుగురావుపాలెం సర్పంచి ప్రసాదబాబు మాట్లాడుతూ తల్లికి వందనం, విద్యా దీవెన పథకాలు అర్హులకు వర్తింపజేయాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల మురళీకృష్ణ, ఎంపీడీవో డీ సుబ్బారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ వాటర్ సర్వీస్ ప్రారంభం

కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసరావు తదితరులు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని యలమర్రు గ్రామంలో రైతుల అగ్రికల్చర్ వాటర్ సర్వీస్‌ను శనివారం విద్యుత్తు శాఖ ఈఈ జీబీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పెదపారుపూడి మండలంలో 2025-26వ సంవత్సరంలో రైతులు 89 అగ్రికల్చర్ వాటర్ సర్వీసులకు ఫీజు కట్టగా 67 సర్వీసులు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన 22 సర్వీసులను ఈ నెలాఖరులోపు ఇస్తామన్నారు. డీఈఈ కిరణ్‌కుమార్, ఏఈ వరకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకోండి

పామర్రు: 18 సంవత్సరాలు నిండిన అందరిని ఓటరుగా నమోదు చేయాలని ఎన్నికల రిసోర్స్ పర్సన్ మృదుల అన్నారు. శనివారం స్థానిక కంచర్ల రామారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన వారి ఓట్లను జాబితా నుంచి.. సంబంధిత కుటుంబాల నుంచి అవసరమైన పత్రాలు తీసుకుని తొలగించాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తమ ఓట్లను నమోదు చేయించుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పామర్రు పెదపారుపూడి తహసీల్దార్లు రవికాంత్, శ్రీనునాయక్, ఎన్నికల డీటీ రజనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

టూటౌన్ సీఐ హనీష్ బాధ్యతల స్వీకరణ

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ టూటౌన్ సీఐగా జేఆర్‌కే హనీష్ శనివారం విధుల్లో చేశారు. గత ఏడాదిగా సీఐగా పనిచేస్తున్న చిన్ని నాగప్రసాద్‌ను ఏలూరు రేంజ్ వీఆర్‌కు తరలించారు. విజయవాడ కంట్రోల్ రూమ్‌లో సీఐగా పనిచేస్తున్న హనీష్ గుడివాడకు బదిలీపై వచ్చారు.

ఆక్రమణలు తొలగించాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిలో ఇరువైపులా, అవనిగడ్డ పరిధి పులిగడ్డ నుంచి ఆర్టీసీ బస్ డిపో వరకు ఆక్రమణలు చోటుచేసుకున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ భాజపా నాయకులు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్‌కు, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి వినతి పత్రాలు సమర్పించారు. భాజపా నాయకులు తుంగల వెంకటగిరి, భూపతి సుబ్రహ్మణ్యం, జీవీ నగరాయలు, బోగాది చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

AGRI BUSINESS

గుడివాడ రామనపూడిలో 20,000 బ్రాయిలర్ ఫౌల్ట్రీ ఫార్మ్ లీజుకు కలదు. ✆ 91777 59109.

AUTO

VEHICLES FOR SALE

2021 Model KIA Seltos HTK Plus Petrol Manual, White Color Excellent Condition for Sale. ✆ 92463 40700

2021 Model ★ TATA Tippers - 4 No.s ★ Good Condition For Sale ✆ 99496 60655.

మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న AL 3518, 12 టైర్స్ గల లారీలు రెండు అమ్మబడును. ✆ 81061 43295.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE

గుంటూరు, స్కూలుకి సంబంధించిన క్రొత్త బెంచెస్, ఫర్నిచర్, ల్యాబ్, కంప్యూటర్స్, ప్రొజెక్టర్స్, టాటా బస్‌లు 2016 & 2017 మోడల్, 37 సీటర్ అమ్మకానికి కలవు. 94948 05749.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where. ✆ 97043 64389, 92900 87673.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంకు లోన్‌తో బైఫెషియల్ ప్యానల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building Contracts on Turn Key basis for VMC / APCRDA approvals, Vasthu, Plans, elevations & structural Designs. ✆ 98851 12999.

20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ S.Ft. రేట్లుకు మీ ఆలోచనకు తగ్గట్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA. ✆ 95531 31548.

ARCHITECT & ENGINEERS

Civil supervisor కావలెను. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా poultry farms ఉన్న కంపెనీ కొరకు, 15k-20k , vinukonda దగ్గర పోస్టింగ్ ఇవ్వబడును. తరువాత వేరే sites కూడా వెళ్ళవలసి ఉంటుంది. ✆ 9177262347

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

101% వాటర్ ప్రూఫింగ్ సీనియర్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్, బాత్ రూమ్ (పగలకొట్టకుండా) 30 సం॥ అనుభవం. Hyd, వైజాగ్: 80967 22999/ విజయవాడ, గుంటూరు: 99124 71999. www.water-proofing.in

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి.రామకృష్ణ. ✆ 98482 42880.

TUITIONS

Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate ✆ 99634 96844.

TUITIONS
INTER: Maths, Phy, Chem. EAPCET Also
Only 3000/- PM
Time: 6 Pm To 9 Pm
Labbipet, VJA
✆ 90140 78430

Weekend Home Tuitions (Online & Offline) LKG to PG, NEET, IIT, JEE, EAMCET. Home Tuition కావాలన్నా (చెప్పాలన్నా) ✆ 63043 88766.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 days. 100% Guarantee for all Ages. Free Demo. Cont ✆ 98495 42456.

HOME TUITIONS

Vijayawada Home Tutions LKG - 10th (CBSE / ICSE / State) IIT / JEE / NEET (All Subjects) 70751 23677.

Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. ✆ 90109 99177.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech. CA-CPT, BIT-SAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

మీ ఇళ్ళు, బిల్డింగ్స్, కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995, 93904 35013.

HOME NEEDS

PEST CONTROL

Priyanka Pest ★25 Yrs. Exp. 5 Yrs. Warranty. Smell Less Bayer Chemicals (Pest & Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★ 25 Yrs. Exp., 5 Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

INDUSTRIAL SHED

Running Condition Detergent soap Unit for sale Contact : 9866077613

PROFESSIONAL SERVICES

ఉచిత న్యాయ సలహాలు- సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, కన్స్యూమర్. VJW. ✆ 93467 04003

ASTROLOGY

శ్రీకాళికా దేవి పీఠం, యంత్ర, మంత్ర, తంత్ర, గుప్త దోషములకు ఆరోగ్య, ఉద్యోగ, వివాహ సమస్యలకు పరిష్కారం చూపబడును. అమ్మవారి ఉపాసకులు. శ్రీకృష్ణమాచార్యులు. VJA ✆ 63026 94747.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్లు సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

సిల్వర్ అమరావతి వెంచర్స్‌లో (SAV) Plots మార్కెటింగ్ చేయుటకు కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను. (నున్న దగ్గర, వెదురుపావులూరు, విజయవాడ వెస్ట్ బైపాస్ హైవే ఫేసింగ్ CRDA అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్స్) ✆ 93903 41499.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

VIJ సిటీ; బందరు రోడ్డు APCRDA అప్రూవ్ లేఅవుట్ LP-RERA గేటెడ్ కమ్యూనిటీలో విల్లాస్; ఓపెన్ ప్లాట్స్: ఆఫర్ రేట్: కంకిపాడులో గ॥ 20 వేలు, ప్రొద్దుటూరు - గ॥ 16 వేలు; ఆకునూరు - గ॥ 13 వేలు. వుయ్యూరు - గ॥ 11 వేలు. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 78938 00789.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

నాణ్యమైన నిర్మాణ సామాగ్రిని ఉపయోగించి సరసమైన ఖర్చుతో మేము వ్యక్తిగత ఇళ్లను నిర్మిస్తాము. Cont : 9492118999.

బందరు రోడ్డు ఫేస్ కమర్షియల్ హౌస్ ఉయ్యూరు / మంటాడ 280 చ॥ గ॥ 75 లక్షలు ఆఫర్ 50 లక్షలు. ★ సత్యనారాయణపురం, లక్ష్మీనగర్ న్యూ 2 BHK ఫుల్లీ ఫర్నిచర్‌తో 68 లక్షలు. ✆ 92906 68557, 92460 30956.

గొల్లపూడి, సాయిపురంకాలనీలో 26 వేలు అద్దె వచ్చు 1500 చ॥అ॥ కమర్షియల్ స్పేస్ మరియు ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: వాసవి రియల్ ఎస్టేట్స్, ✆ 93970 43430.

మొగల్ రాజపురంలో, గురునానక్ కాలనీలో, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీలో, లయోల గార్డెన్స్‌లో, మాచవరం డౌన్‌లో, స్థలాలు + 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. సొంత ఇల్లు.com ✆ 92464 12213.

FLAT FOR SALE

KANURU

బెస్ట్ ప్రైస్: బందరు రోడ్డుకి దగ్గర కానూరు 100 Ft. రోడ్డులో సిద్ధార్థ కాలేజ్ బ్రిడ్జికి ప్రక్కన ఈస్ట్ ఫేస్ 3 BHK, 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 91826 60539.

2400 Sft, 3 BHK Dulexe Flats for Sale with all facilities near Ratnadeep Super Market, Kanuru, ✆ 89196 79256, 99898 55219.

కానూరు Shamrock ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర వర్ధిని రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. : 402, ఈస్ట్ ఫేస్, 3 BHK డీలక్స్ ఫ్లాట్ కబోర్డ్స్‌తో అమ్మబడును. ✆ 81218 85555.

కానూరు కెనడీ స్కూల్ దగ్గర్లో 3 BHK ఫ్లోర్‌వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్, కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

2&3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft నుండి 2114 Sft వరకు. అన్ని సౌకర్యాలతో కలవు. గౌరీశంకర్‌నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

TADIGADAPA

Poranki, Prabhu Nagar: Premium Individual, E/F, New 3 BHK (Total 2500 S.Ft. & Plinth 1850 S.Ft.) Flats Sale, All Facilities. UD 77 Yards. ✆ 89789 14242.

VJA తాడిగడప మునిసిపాలిటీ కానూరు నందు 2 BHK 1150 Sft. కారు పార్కింగ్‌తో రెడీటూ ఆక్యుపై. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ✆ 81435 55360, 98850 50576.

తాడిగడప, మనోజ్‌నగర్, సాయిబాబా గుడికి ఎదురుగా గల రాధాకృష్ణ రెసిడెన్సీనందు ఫ్లోర్‌కి ఒక్కటి చొప్పున New 3 BHK (2150 S.Ft.) ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 98483 31213.

CURRENCY NAGAR

కరెన్సీనగర్ 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్ వెస్ట్ 2 రోడ్లతో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నది. ✆ 98485 98331.

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

GANNAVARAM

2 & 3 Premium BHK Ready to Occupy Flats for Sale at Vijaya Meadows, Gannavaram Very near to HCL. ✆ 94945 30066.

అతి తక్కువ ధరకే గేటెడ్ కమ్యూనిటీలో Ready to Occupy 2 BHK ఫ్లాట్స్ పోరంకి, నిడమానూరు రోడ్డుకి దగ్గరలో ఫ్లాట్ అమ్మబడును. ✆ 91826 60539, 95778 99899.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

EENADU Classifieds

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

SATYANARAYANAPURAM

2BHK Flat in SN Puram, VJA For Sale, 24yrs old, Around 1350Sq.feet including Free Space. No car Parking. Ph: 8179800259

GENERAL

Independent 3 Bhk Flat with Attached Bath, Drawing Hall, Kitchen, Dining Hall with L-Shaped Big Balcony, Including All Amenities, Car Parking at "Akruti Appartments, Indiranaik Nagar, Ajitsingh Nagar Area" Vijayawada. Contact: 9535593572.

2BHK West Facing 1000 S.Ft., Commercial Flat for sale in Kavuri Towers, Kamayyathopu Center, VJA. ✆ 81422 45999.

భవానీపురం టెలిఫోన్ కాలనీ, బ్రహ్మానంద వీధి, M.S.N. Sunrise-2. న్యూ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ E/F, 3BHK ఫ్లాట్ 1753 S.Ft.తో ఫుల్లీ ఫర్నిష్డ్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

LAND OWNER'S SHARE
2 BHK, 3 BHK, Deluxe Flats
Ready to Occupy
Poranki to Nidamanuru Main Road East Facing Apartment
✆ 98481 45800 76708 81144

3BHK ఫ్లాట్స్ అమ్మకం. 3rd & 5th ఫ్లోర్స్ కలవు. ప్లింత్ : 1350 S.Ft., మొత్తం : 1795 S.Ft., ఫ్లాట్ నెం: 147, Trendset Meadows, మధురానగర్, VJA. ✆ 89777 88889, 89777 77797.

పోరంకి బందరు రోడ్డు VRR Vaibhavam గేటెడ్ కమ్యూనిటీనందు 4169 Sft 4 BHK + హోమ్ థియేటర్‌తో Duplex Flat అమ్మకమునకు కలదు. ✆ 96768 15555.

ఈడుపుగల్లులో 800చ॥అ॥ Un finished 2B/R Flats-2, మరియు 1400 S.Ft., 2B/R Finished Flat అమ్మకం మరియు అశోక్‌నగర్‌లో 144గ॥ స్థలం అమ్మకం. ✆ 96668 24804.

గుణదల ప్రశాంత్‌కాలనీ 2nd రోడ్ ఉలవచారు కంపెనీ వద్ద 1150 Sft. 2 BHK ఫ్లాట్ తూర్పు, ఉత్తరం ఫేస్, కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో 39 లక్షలకే అమ్మకం. ✆ 70137 23023 / 96427 20729.

VJA ఇబ్రహీంపట్నం MRO ఆఫీస్ ఎదురు రోడ్‌లో మూర్తిగారి హాస్పిటల్ దగ్గర గ్రూప్ హౌస్‌లో 2 BHK ఫ్లాట్ సెంటు స్థలం రిజిస్ట్రేషన్‌తో అమ్మకంనకు కలదు. ✆ 96403 37555.

2BHK 1200 Sft, Multiple Flats E/F, 100% Vastu, Ready to Occupy At Muralinagar and Singh Nagar. Ph: 7801040404

3 BHK Flat for Sale in Loyola Gardens Near Sentini Hospital & Loyola College Main Gate. Ph: 8184838980

2 BHK, N/F 850 S.Ft., Plinth 1050 Total, 50 Sqrd U/D Satyam Towers FS-2, No. Lift, No Car Parking, Maruthi Nagar, Eluru Road, VJA. ✆ 98851 12999.

FLATS for SALE
(2 Car Parking)
4 BHK 3150 Sft, floor wise 5 Flats in Bharathi Nagar
4 BHK 2850 Sft, 10 Flats in Kanuru
✆ 9989855219

New 3 BHK East Face, 1800 Sq. Ft., 2nd & 3rd Floors with full wood work ready to occupy in Marvel Heights, 2 Flats / Floor, Mahanadu Road, VJA. ✆ 94405 28023.

3B/R + Home Theatre E/F, 1540 S.Ft., with Car Park, Furnished, 12 Yrs Old, UDS 58 Yards @ Ramachandra Nagar, Vijayawada. ✆ 98495 68939.

2BHK, 900 S.Ft., East face Flat No: 302, Surya Mansion, with cupboards, Carparking, near park N Hotel, NTR Colony, VJA. UDS: 45 Yards. (55 Lk. Neg.) ✆ 94907 93423/ 98664 74637.

2BHK West Face 2nd Floor 1200 S.Ft., Lift Generator, Car Parking for Resale in Poranki, VJA. ✆ 94406 55141.

3 BHK (New) 1345 Sft C709 7th Floor, Siris Vertex Apt, Gated Community, One Car Parking for Sale. Behind Siris Compnay, VJA. ✆ 98481 11211.

3BHK లగ్జరీ ఫ్లాట్
కామయ్యతోపు సెంటర్ వద్ద బందరు రోడ్డుకి వాకబుల్ డిస్టెన్స్‌లో మొత్తం 2353 Sft తో ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3BHK ఫ్లాట్ 5th ఫ్లోర్‌లో అమ్మకం
✆ 99483 46699

Deluxe 3BHK Flats 1522 S.Ft. for sale, near SS Convention, Y.V.Rao Hospital Road, Labbipet, Vijayawada. Ready to Occupy. No GST. ✆ 98481 77277.

గృహప్రవేశమునకు సిద్ధంగా 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్‌లో నేషనల్ హైవేకి 100 మీ॥ దూరంలో ఎకరం స్థలం 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్‌నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45111.

గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రక్కన శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన భాను ఎంపైర్ నందు 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మబడును. వెంకట్. ✆ 98481 47485.

విజయవాడ మహానాడు రోడ్డు గణేష్‌నగర్ కాలనీ నందు సత్య రెసిడెన్సీలో 1st ఫ్లోర్ మరియు 5 ఫ్లోర్‌లో 2110 Sft. 3 BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 92480 77299.

FLAT FOR SALE
పెనమలూరు Z.P. హైస్కూల్ దగ్గర గల అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ ఈస్ట్ ఫేసింగ్ 2 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు
✆ 94908 77796 97054 91111

2350 S.Ft. గల న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ అన్ని సదుపాయాలతో అమ్మకానికి కలవు. ప్రియ పిల్లల హాస్పిటల్ దగ్గర, పంటకాలువ రోడ్, పటమట. ✆ 97017 98726, 93931 88388.

పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులో 2 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలదు. సంప్ర ✆ 92464 75466.

సింగ్‌నగర్, నందమూరినగర్‌లో శ్రీదుర్గ ఎన్‌క్లేవ్ నందు 2BHK G+2 ఫ్లాట్స్ టోటల్‌గా అమ్మబడును. ప్లాన్ & BPS కలదు రైల్వే : ✆ 83411 32777, 99898 92474.

కానూరు సూపర్ బజ్ రోడ్డునందు ఫ్లోర్‌కి ఒక 3 BHK కలిగి ఉన్న ఇండివిడ్యువల్ అపార్ట్‌మెంట్‌నందు గృహ ప్రవేశంనకు సిద్ధంగా ఉన్న లగ్జరీ ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 98488 50675.

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

COMMERCIAL SPACE FOR RENT
1500 Sq.ft 3rd Floor, Near Ayush Hospital, High Tension Line Road, Vijayawada
PH.9848120049

పోరంకి to నిడమానూరు రోడ్డులో North/ East కార్నర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. (Plinth 1300 S.Ft.). ✆ 91691 75959, 90102 46655.

2BHK 1275 S.Ft (పడమర ఫేస్) ఫుల్లీ ఫర్నిష్డ్ 5 వ ఫ్లోర్ బందరు రోడ్డుకు అతి దగ్గరలో పోరంకి నందు అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్) ✆ 81214 78167.

విజయవాడ అయ్యప్పనగర్ వీరసవర్కార్ రోడ్డులో SKR హైట్స్‌నందు వెస్ట్ ఫేస్ 1200 Sft గల 2 BHK ఫ్లాట్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో గృహప్రవేశమునకు కలదు. ✆ 98492 33345.

VJA, గాయత్రి నగర్, నలంద స్కూల్ ఎదురుగా, వాహిని అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్, నార్త్/ ఈస్ట్ కార్నర్ 2 B/R ఫ్లాట్ (1400 S.Ft.) లిఫ్ట్ 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99895 30361.

విజయవాడ, డాక్టర్స్ కాలనీ: New 3 BHK (1600 S.Ft) అమ్మకం. ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌తో గృహప్రవేశంనకు సిద్ధంగా కలవు. AVS రెడ్డి రోడ్డు: ✆ 94402 42092/ 92464 74817.

విజయవాడ, మహానాడు రోడ్డు రామచంద్రనగర్‌లో 1950 S.Ft. గల 3 BHK ఫ్లాట్ కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 99497 88497.

పాత చెక్‌పోస్ట్ సెంటర్‌నందు శ్రీదేవి టవర్ చైతన్య స్కూల్ ఎదురుగా త్రీ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ కలదు. 1435 Sft, 48 Yards స్థలం. ✆ 99599 72304.

VJA ఎనికేపాడు NH ఫేస్ SBI దగ్గర Jeep షోరూమ్ ప్రక్కన రిలయన్స్ కృష్ణ గ్రాండియర్ 4వ ఫ్లోర్ 3BHK (2376 చ॥అ॥) ఫ్లాట్ Ready to Occupy. ✆ 81422 24444.

విజయవాడ మాచవరం డౌన్, బుల్లెమ్మ స్ట్రీట్, పావని అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్, 2nd ఫ్లోరు F-2, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 83320 23055.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీసాయి హైట్స్ నందు 4th ఫ్లోర్, టాప్ ఫ్లోర్ W/F ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ టోటల్ ప్లింత్ 1,431 S.Ft. గృహప్రవేశానికి సిద్ధంగా కలదు. ✆ 98492 42413.

విజయవాడ, సీతారామపురం, ఏలూరు రోడ్డు Icon Public School ప్రక్కన సాయి కార్తీక్ హైట్స్ నందు Flat 104, 3 BHK కారు పార్కింగ్‌తో అమ్మబడును. Contact: 94411 95221.

కానూరు శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్, Opp. శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145 S.Ft. డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో, 2nd ఫ్లోర్ అమ్మకం. ✆ 98481 23235.

HOUSE FOR SALE

TADIGADAPA

150 చ॥గ॥ల్లో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు. ★ కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

RAMAVARAPPADU

విజయవాడ, రామవరప్పాడు, SLV Green Medows, No.136, Luxurious Villa (G+2), 220 చ॥గ॥ 3443 SFT ఈస్ట్ ఫేసింగ్ విల్లా అమ్మకానికి కలదు. 92915 82934.

VILLA for Sale a new Villa is for Sale in SLV Green Meadows Venture at Ramavarappadu near inner Ring Road Second Railway over Bridgr. ✆: 98667 54171

విజయవాడ ప్రసాదంపాడు కొమ్మా రాము స్ట్రీట్‌లో పడమర ఫేసింగ్‌తో 195చ॥గ॥ల్లో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: ✆ 93984 81243.

GENERAL

భారతీనగర్, రోడ్డు నెంబర్ 10లో Novotel హోటల్ దగ్గర, 288 చ॥గ॥లలో New G+3 బిల్డింగ్ (Each ఫ్లోర్-3 BHK-2000 Sft) మొత్తంగా అమ్మకం. ✆ 81426 68666.

205 గజాల స్థలం కలిగిన G+1 ఇండిపెండెంట్ హౌస్ సౌత్ ఫేస్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, భవానీపురంనందు అమ్మకం. ✆ 88975 63506.

డాబా ఇల్లు అమ్మబడును
విజయవాడ I టౌన్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీకి అతి దగ్గరలో, గొల్లపాలెం గట్టు వద్ద నార్త్ ఫేసింగ్ 195 గ॥ డాబా ఇల్లు అమ్మకమునకు కలదు.
✆ 99635 13055 96424 88688

విజయవాడ ముత్యాలంపాడు సాయిబాబా టెంపుల్ దగ్గర, వరుగు వారి వీధిలో 47 గజాలలో నార్త్ ఫేసింగ్ 2 Years న్యూ G+1 ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకంనకు కలదు. నో మీడియేటర్స్/ డైరెక్ట్ ✆ 99894 61342, 77027 73398.

VJA గురునానక్ కాలనీ వద్ద RR గార్డెన్స్‌లో 312 చ॥గ॥లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ G+2 బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 90327 93366.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

విజయవాడ పటమటలంక రామాలయం వీధిలో Dr. No. 63-2-31నందు సుమారు 260 చ॥గ॥లలో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మబడును. ✆ 94913 38124.

విజయవాడ, రాజరాజేశ్వరిపేట పోలీస్‌స్టేషన్ వెనుక ఉత్తరం ఫేస్ 44చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్ అతితక్కువ ధరకే అమ్మకమునకు కలదు సంప్ర: ✆ 99899 04998.

Poranki House 5000 sft 2F W/F 40ft road, 20ft road, near Priya pickles factory. Rs 2.3cr (neg). Ph: 9440229588.

Ind. House for Sale. CRDA Plan, Vijayawada Pedapulipaka G+1, N/F, Ind. House (3 Yrs Old) Immediate for Sale. Direct Parties. ✆ 92908 84244.

విజయవాడ వన్ టౌన్ సయ్యద్ గులాబ్ స్ట్రీట్ అమ్మ హాస్పిటల్ సందులో 150 గజాలు 3 అంతస్తుల బిల్డింగు అమ్మకమునకు కలదు. సెల్: 97054 02888, 90750 48770.

కేసరపల్లి దగ్గర CRDA గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ హౌసెస్ మరియు CRDA లే అవుట్ ఓపెన్ ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యముతో అమ్మకమునకు కలవు. సంప్ర : ✆ 99489 51999.

కానూరు మహదేవపురం కాలనీలో 138 గ॥ స్థలం, ఈస్ట్ ఫేస్, నిడమానూరులో 268 గ॥ స్థలంలో ఇల్లు సౌత్‌బజారు వుడా అప్రూవ్డ్ స్థలం అమ్మకం. ✆ 85005 46386.

లబ్బీపేటలో బిల్డింగ్ అమ్మకం
230 చ॥గ॥లలో 3ఫ్లోర్స్ ఇండిపెండెంట్ సౌత్ ఈస్ట్ కార్నర్ బిల్డింగ్ పైడయ్యవీధి, లబ్బీపేటలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి.
081-869-93388

మచిలీపట్టణం- ఇంగ్లీష్ పాలెంలో ఇండిపెండెంట్ House అమ్మకానికి కలదు. కావలసిన వారు ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు. నో మీడియేటర్స్, డైరెక్ట్ కస్టమర్స్ ఓన్లీ ✆ 9346741252.

బందర్ రోడ్‌కి దగ్గరలో ఈడుపుగల్లు UDA layout Gated Communityలో 190 గ॥ New G+2 with pent house అమ్మకానికి కలదు Ph: 9182376322

కంకిపాడు దగ్గర నెప్పల్లిలో D.No: 3-46 నందు 152 చ॥గ॥ల్లో R.C.C బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 86864 78287, 81435 21235.

200 గజాల బిల్డింగ్ ఈడుపుగల్లు, G+2 కానూరు & ప్లాట్లు గోశాల 180 గ., కానూరు 360, 650 గ., పోరంకి 1500 గ., భవానీపురం 700 గ., కరెన్సీనగర్ 700 గ. సేల్‌కు ✆ 83329 96699.

LAND FOR SALE

PENAMALURU

Bunder H/W, 2250 Sq.yds Commercial Plot Sale N/F, 97'x205' Nr.Madhiravamma Temple, Nidumolu, 10k for sq.yd (Neg). ✆ 9848228927

GENERAL

3 Acres of Land for Sale Situated at Kotturu, Mudunuru, Krishna, AP. Contact No: ✆ 75877 24186.

హైదరాబాద్- విజయవాడ NH-65, 128 KM వద్ద హైవే Facing కు, NH-365 BB ఖమ్మం న్యూ హైవే టర్నింగ్‌కి దగ్గరలో, సూర్యాపేట మున్సిపల్ లిమిట్స్‌కి సమీపమున గల 8.5 ఎకరాలు కమర్షియల్ ల్యాండ్ Sale. EV Hub ఏర్పాటుకు 33, 11 KV లైన్స్ సౌకర్యం కలిగి, కన్వెన్షన్, రిసార్ట్, రెస్టారెంట్, విల్లాలకు అనుకూలం. బ్యాంక్ 66' రోడ్, ప్రహరీ గోడ, 2100 Sft డూప్లెక్స్ గెస్ట్ హౌస్, సర్వెంట్ రూమ్స్ కలవు. 9849521666, 9700979666.

మెగా ★అవకడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

Land for Sale 6.5 Ac. Jujjuru Village NTR Dist., 500mt from ORR, 30ft Road Facing, 45 Lakhs per Acre, negotiable. Contact : ✆ 9652390826.

NH 65 గన్నవరం అవుటర్ రింగ్‌రోడ్ దగ్గర 60 సెంట్లు పొలము అమ్మకమునకు కలదు. ✆ 93460 43988.

పొలం అమ్మకము
కృష్ణాజిల్లా, పామర్రు మండలం పెదమద్దాలి గ్రామము నందు NH 165 మరియు NH 65దగ్గర్లో, అరబిందోస్కూల్ ఎదురురోడ్డులో 5 ఎకరాల మాగాణి పొలం అమ్మకము
9494648998

గుండిమెడ దగ్గర 3 ఎకరములు & పరిసర ప్రాంతాలలో పొలములు మరియు జగ్గయ్యపేట దగ్గర 17 ఎకరములు, లయోలా కాలేజ్ దగ్గర 267 గ॥లలో ఇల్లు అమ్మకమునకు కలవు. ✆ 98496 33982.

NTR జిల్లా నందిగామ మండలంలోని కొత్త బెల్లంకొండవారిపాలెం ఊరిలో 2.5 ఎకరాల పొలం అమ్మబడును. వివరాలకు Ph: 9000654713.

కమర్షియల్ స్థలం అమ్మకం. గన్నవరం నేషనల్ హైవే ఫేసింగ్ 20 సెంట్లు, 30 సెంట్లు, 40 సెంట్లు ఉత్తరం, దక్షిణం 2 రోడ్ల కార్నర్. రియల్ ఎస్టేట్ మీడియేటర్ : Y.శ్రీనివాస్, ✆ 80998 36999.

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్తూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

అమ్మకానికి 1 ఎకరము ఇళ్ల స్థలం, మామిడి తోట అప్పన పాలెం గ్రీన్ ఫీల్డ్ ఫ్లై ఓవర్‌కు 200 మీటర్లు కొత్తవలస నుండి అరకు NH 516B కు 5 కి.మీ., దూరంలో ఉన్నది. ✆ 89856 52909.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సరాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

7ఎ॥ పొలము అమ్మకం
గుంటూరు హైవే సిబార్ డెంటల్ హాస్పిటల్‌కు 5KM దూరంలో 7 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
✆ 69131 23123

కృష్ణాజిల్లా పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలో యలమర్రు రోడ్డులో 3ఎకరముల పొలము అమ్మబడును. ✆ 91772 95157.

PLOT FOR SALE

PENAMALURU

విజయవాడ బందరురోడ్డు పెనమలూరులో CRDA లే అవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 80962 27889.

బందరు రోడ్డు పోరంకి STBL వారి పద్మావతి గార్డెన్స్‌లో 33 అ॥ రోడ్డుతో 4 ప్లాట్లు అమ్మకమునకు కలవు. చ॥గ॥ 40,000/- రూ. సంప్ర ✆ 93462 22427.

కంకిపాడు బైపాస్ 1.5 km & ఎయిర్‌పోర్ట్ 10 km పునాదిపాడు సాయి చలపతి-2 లేఔట్ 240 గ॥ వెస్ట్ 40x54 కార్నర్ ప్లాట్ అమ్మకం. ✆ 79957 78744

GANNAVARAM

కేసరపల్లి జ్యూయలకౌంటీ & NRI ఓల్డేజ్ హోమ్స్ దగ్గర CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు 220, 230, 320చ॥గ॥లు & 3BHK Ind హౌస్ అ॥ కలవు. ✆ 86397 97570.

GOLLAPUDI

గొల్లపూడి A1 సెంటర్‌కు దగ్గరగా శ్రీ జగన్నాథ మందిర్ రోడ్, కరకట్ట దిగువ 166.66 గజాలు (30x50) E/F రిజిస్టర్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. గజం: 20,000/- ✆ 8919522403.

గొల్లపూడి శ్రీకర 200 గ॥, లక్ష్మీ 400 గ॥, SP-2లో 300 గ॥, సాయిపురం 200 గ॥, రవికల్పతరు 200 గ॥, సాయిబాల 200 గ॥, సాయిశంకర్ 200 గ॥. ప్లాట్లు అమ్మదలచిన కొనదలచిన ✆ 99080 75269.

GENERAL

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221 చ॥గ॥, ఉత్తరం ఫేస్ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ఇల్లు / గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

VJA - GNT హైవే కొలనుకొండ సాయిబాబా గుడి దగ్గర, 33 అ॥ రోడ్డు ఉన్న వెంచర్‌లో, తూర్పు ఫేస్, 200 చ॥గ॥ స్థలం కాంపౌండ్ వాల్, బోరు సౌకర్యంతో అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 77025 77653.

417 చ॥గ॥ స్థలం అమ్మకం. (40x94) నాగార్జుననగర్, యలమంచిలి హైట్స్ ప్రక్కన, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, ఉత్తరం ఫేస్ లేఅవుట్ స్థలం 417 గ॥ అమ్మకం. ✆ 92466 45899.

వణుకూరు RK వెంచర్‌లో తూర్పుఫేస్ 194 గజాలు రేటు 25 లక్షలు, నెప్పల్లిలో 250 గజాలు పడమర ఫేస్ అమ్మకము రేటు: 30 లక్షలు. ✆ 98857 54999, 73824 22777.

రామలింగేశ్వరనగర్, శివగంగా భవానీ రోడ్డులో, పడమర ఫేస్, 30 అ. రోడ్డుతో 169 చ.గ. స్థలం అమ్మబడును. మార్కెట్ వాల్యూ గ॥ 60,000/- గలది కేవలం 45,000/- మాత్రమే. ✆ 91778 57001.

VJA పైపులరోడ్‌కి దగ్గర్లో ఓపెన్ ప్లాట్స్ గ: 24 వేలు, నందిగామ - 8 వేలు & గుంటూరు లామ్ CRDA ప్లాట్స్ - 26 వేలు, 35 వేలు, లింగాపురం - 12 వేలు, 15 వేలు (బ్యాంక్ లోను) సైట్ కొరకు. ✆ 96182 82731.

రాజధాని అమరావతి తుళ్లూరు గ్రామంలో 250 చదరపు గజములు రాజధాని పూలింగ్‌లో ఉన్న కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 73968 40626.

విజయవాడ పోరంకి, కంచికచర్ల, అమరావతి ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు అమ్మదలచిన - కొనదలచిన సంప్రదించండి. మార్కెటింగ్ ఏజెంట్స్ M/F కావలెను. లక్షకు పైగా కమీషన్. ✆ 81429 75999.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

అర్జెంట్ కమర్షియల్ బిట్ సేల్: VJA కండ్రిక D-మార్ట్ వద్ద హైవే నుండి 2వ బిట్ W/F, 33 Ft. రోడ్‌తో లేఅవుట్ 266 చ.గ. (40x60) కార్పొరేషన్‌లో 3 బిట్లు. ✆ 83090 94588.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డుకి, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

విజయవాడ ఉడాకాలనీ To అంబాపురం జన్మభూమి రోడ్డు, వెస్ట్ బైపాస్‌కు దగ్గరగా, తూర్పుఫేస్, 127 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 85009 23432.

గ్రేటర్ విజయవాడ న్యూ RR పేట, పురుగుల ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా డెవలప్డ్ ఏరియాలో, అప్రూవ్డ్ లేఅవుట్‌తో 216 చ॥గ॥ (61x32) ఇంటి స్థలం (ప్లాటు) అమ్మకమునకు కలదు. ✆ 93939 90333.

గుంటూరుజిల్లా కాజా టోలుగేటు దగ్గరలో హైవే రోడ్డుకి 2వబిట్టు 300 చ॥గజాలు (41x65) గల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98662 30276, 99896 47681.

VJA, పెనమలూరు CRDA గృహ నిర్మాణానికి అనువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 94404 83810, 95531 29369.

విజయవాడకు చేరువలో పామర్రు దగ్గర 4.5 లక్షలకు, 100 చ॥గ॥ ★ నందిగామ హైవే ఆనుకొని గ॥ 8999 రూ॥. కొండపల్లి హైవే ఆనుకొని గ॥ 9999 రూ॥. Plots అమ్మకమునకు కలవు. ✆ 93982 13364.

స్థలం అమ్మకం
రామవరప్పాడు నుండి నున్న రోడ్‌లో 1st ఫ్లై ఓవర్ ప్రక్కన, బుడమేరు దగ్గరలో పడమర ఫేస్ 80 X 68 కొలతలతో 609 చ.గ.లు మరియు 68 X 84 కొలతలతో 613 చ.గ.లు 3 రోడ్ల ఫేసింగ్‌లో స్థలం అమ్మకమునకు కలదు.
✆ 9440666333 9948142499

విజయవాడ 9 కి.మీ.లో మెగా గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ ప్రాజెక్ట్‌లో ఇల్లు, గ్రూప్ హౌస్‌కు అనువైన 345 గజాలు సేల్. క్లి॥ టై॥, స్పా॥ రి॥. నో బ్రోకర్స్. 9966266070

రాజధాని ORR నుండి 10 కి.మీ దూరంలో మైలవరం దగ్గర 500 sq.yds విస్తీర్ణంలో మామిడి చెట్లు ఉన్న ప్లాట్లు కేవలం 10 లక్షలకు అమ్మబడును ప్లాట్లు అమ్మబడును. Contact: 9908075269

మచిలీపట్నం, commercial, corner plot 1001 గజ. (N107.3 ft/W84 ft). 80ft వలందపాలెం మెయిన్ రోడ్. 40ft north జువెల్లెరి పార్క్ రోడ్. కమర్షియల్ బిల్డింగ్స్‌కి బెస్ట్. పాత బిల్డింగ్ మంచి కలపతో. ✆ 9441130069.

కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు రోడ్డు గరుడాద్రి వెంచర్‌నందు East Face 33 Feet Road Phase-I 35x54 కొలతలు గల ప్లాట్లు అమ్మబడును. ✆ 63020 03231, 87129 26789.

పటమట బందరు రోడ్డుకి దగ్గరలో లేఅవుట్ E/F 300 గ॥ అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా E/F 160 గ॥ RR గార్డెన్స్‌లో N/E 270 గ॥లు అయ్యప్పనగర్‌లో E/F 300 గ॥ ✆ 94406 72474.

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. తక్కువ ధరకే. Ph: 9391032238.

తుమ్మలపాలెంలో, గుంటుపల్లికి & High Wayకి దగ్గరలో 326 చ॥గ॥ల తూర్పు ఫేసింగ్ Layout Plot అమ్మకం. లారీ ఓనర్స్ సొసైటీ స్థలంకు తూర్పు వైపు లేఅవుట్. డైరెక్ట్ ఓనర్ 9 AM to 8 PM. ✆ 89784 58577.

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

పోరంకి సీతాపురం కాలనీ ప్రక్కన ఉన్న సాయిసూర్యలో 250 గజాలు తూర్పు ప్లాట్ నెం: 7 అమ్మబడును. వెంకటాపురం కాలనీలో 400గజాలు పడమర ప్లాట్ అమ్మబడును. ✆ 94404 44464.

యనమలకుదురు గ్రామంలో వెంచర్ నందు ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 92464 65225.

బందరు రోడ్డు ఫేసింగ్ ఉత్తరం వైపు కంకిపాడు దగ్గరలో 388 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. ✆ 98483 43355.

మంగళగిరి క్రికెట్ స్టేడియం ఎదురు నిడమర్రు రోడ్ దగ్గర 120 గ. (30x36), కంచికచర్లలో CRDA లేఅవుట్ ప్లాట్స్ - 12 వేలు, నాన్ లేఅవుట్ ప్లాట్స్ - 6 వేలు అమ్మకం. ✆ 98669 14274.

సెంటు 74 వేలు. విజయవాడ 20 ని॥లో 25, 35 సెంట్ల ఫామ్ ల్యాండ్ ORR 1KM వ్యవసాయ క్షేత్రం. కృష్ణా ఐలాండ్ నందు పట్టాదారు పాస్‌బుక్‌తో. 9491435234. నో బ్రో.

గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కి ఎదురుగా HCL ప్రక్కన UDA Layout Plots. లోను సౌకర్యంతో అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 94401 20033.

విజయవాడ మహానాడు రోడ్డు ఫేసింగ్ 900 గ॥ ★ పోరంకి - నిడమానూరు రోడ్డు లేఅవుట్‌లో రోడ్డుకి 2,3 బిట్‌లు, 200 గ॥, 400 గ॥ ★ అశోక్‌నగర్ కరివేపాకు తోటలో 200 గ॥ అమ్మకం. ✆ 98497 25707.

పోరంకిలో 750 గ॥, 23 వేలు గ॥, ★ ఫన్ టైమ్స్ దగ్గర 300 గ॥ E/F, 300 గ॥ W/F ★ NRI హాస్పిటల్ దగ్గర 3000 గ॥, 14,000/- గ॥ ★ కొలనుకొండలో 2 B/R అపార్ట్‌మెంట్స్ ★ సింగ్‌నగర్‌లో 2 B/R, 14L ✆ 94919 57844.

విజయవాడ పరిసర ప్రాంతాలలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, ఖాళీ స్థలాలు, ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర॥ ★ డెవలప్‌మెంట్‌కు కన్‌స్ట్రక్షన్ చేయబడును. ✆ 63098 77122.

విజయవాడ మధురానగర్ లెక్చరర్స్ కాలనీ, 2వ లైన్‌లో, 2 రోడ్ల కార్నర్, 315 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 97045 55444, 98481 21658.

విజయవాడ, కొండపల్లి మున్సిపాలిటీ ఖిల్లా రోడ్ ప్రముఖ పర్యాటక కేంద్రం రాజధానికి 6 KM దూరం, వివిధ చెట్లు, ఇల్లు ఉన్న 410 చ॥గ॥ ప్లాటు, 33 అ॥ రోడ్ అమ్మకం. ✆ 98491 52902.

కృష్ణా జిల్లా పామర్రు మండలం, అడ్డాడ గ్రామం, ఐనంపూడి సాయిబాబా గుడి వద్ద, 150 గ॥జ మరియు 165 గ॥జ వెంచర్‌లో స్థలము అమ్మకం. ✆ 82475 99597.

మైలవరం లక్కిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజి దగ్గర E/F 123 గ॥ W/F 105 గ॥ నాన్ లేఅవుట్ Plots అమ్మకానికి కలవు. గజం: 5,000/-. ✆ 98661 49659.

COMMERCIAL SPACE FOR SALE

Vijayawada, Near Vijaya Talkies: Commercial C+G+2 Building in 300 Sq. Yards. Monthly Rental Income 2.50 Laks. ✆ 94949 59855 / 92472 34119.

SHOP FOR SALE

VJA, గాంధీనగర్, ఐలాపురం హోటల్ ఎదురు, మెయిన్ రోడ్డు ఫేస్ 920 చ॥అ॥, 150చ॥అ॥ షాపులు - 2, శైలజ థియేటర్ వైపు 200 చ॥అ॥ షాపులు- 2 అమ్మబడును. ✆ 86606 77987.

SHOPS FOR SALE
విజయవాడ, గొల్లపూడి ఉత్తరముఖ వేంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల ఫార్మా కాంప్లెక్స్‌లో గ్రౌండ్, 3వ మరియు 4వ అంతస్తులలో గల షాపులు అమ్మకమునకు కలవు. సంప్రదించండి.
Ph: 98481 10301

LEASE/ RENT

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

VJA, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో 60x40 ఏరియాలో 40x40 గల ఇండస్ట్రియల్ షెడ్డు అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92679 23927.

పోరంకి క్యాపిటల్ హాస్పిటల్ దగ్గరలో G+4 9200 S.Ft., Total బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో స్టడీ సెంటర్స్‌కు, ఇన్‌స్టిట్యూషన్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 93921 21613, 63045 72665.

PROPERTY FOR SALE

VJA, బందరు రోడ్డుకి దగ్గరలో లబ్బీపేట నందు మంచి రన్నింగ్‌లో ఉన్న హోటల్ అమ్మకమునకు కలదు. సంవత్సరమునకు 30 లక్షలు అద్దె వస్తుంది. ధనసాయి రియల్ ఎస్టేట్. ✆ 94401 73696.

TO LET

Single Room for Rent. Near Stella College, New P&T Colony-2, H.No. 102, 2nd Floor only for Employees. ✆ 98494 44707.

Three Bhk 1650 Sft House Second Floor Car Parking Near ZPH school Ramavarappadu Vijayawada. Ph: 9440988881.

Rent for 2 BHK Flat, 1200 Sft at FF2, Vijayalaxmi Tower-2, Kannuru, Nr. Autonagar Bus Terminal, Vijayawada. ✆ 99995 77316, 77804 96086.

New 3BHK DP Independent House for Rent (2000 S.Ft.) 2nd fl, Close to Eluru Rd. for Govt./ Corporate Officials. ✆ 94410 72460.

VJA, లబ్బీపేట, కళానికేతన్ వెనుక, ఆదర్శ రోడ్ సంగం అపార్ట్‌మెంట్‌నందు ఫ్లాట్ నెం. A5, 2 BHK లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్ సౌ॥లతో అద్దెకు కలదు. ✆ 78937 38999, 89789 45999.

విజయవాడ వెటర్నరీ కాలనీలో డూప్లెక్స్ ఇండిపెండెంట్ హౌస్ 3BHK, 3100 SFT, 3 కార్ల పార్కింగ్ అన్ని వసతులతో డాక్టర్స్/ హయ్యర్ ఆఫీషియల్స్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 77023 87956.

సూర్యారావుపేట ప్రకాశం రోడ్‌లో నందన స్కిన్‌కేర్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ 1st ఫ్లోర్‌లో 1 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీస్‌కి మాత్రమే అద్దెకు. ✆ 91609 12102.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

విజయవాడ టిక్కిల్ రోడ్డు అంబటి సిల్క్స్ సందులో ప్రశాంతి 1st ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. శాకాహారులకు మాత్రమే. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 0866-2472863.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony Beside Nirmala Convent, Plot No:1 Ground Floor 600 Sq.Ft. Semi Furnished Commercial Space for Rent. ✆ 70368 82222.

MORE CLASSIFIEDS ON PAGES 9

(c) eenadu

ఆరోగ్య.. ఆనందమయ జీవితానికి క్రీడలు దోహదం

సందడిగా 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' చదరంగం పోటీలు

విజయవాడ సిటీ, విజయవాడ క్రీడలు- న్యూస్‌టుడే

పోటీలో తలపడుతున్న ఉద్యోగులు

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. విజయవాడ ఎంజీ రోడ్డు పున్నమ్మ తోటలోని జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ - ఛాంపియన్' చదరంగం పోటీలను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతారని, ఫలితంగా తక్కువ వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఆరోగ్యకర, ఆనందమయ జీవితం గడపాలంటే రోజూ కొద్దిసేపు ఆటలు ఆడాలని సూచించారు. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగుల్లో క్రీడా నైపుణ్యాలు వెలికితీసేలా 'ఈనాడు-ఈటీవీ' పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. చెస్ ఆర్బిటర్ మందుల రాజీవ్, కార్యాలయం సూపరింటెండెంట్లు డి.సూరిబాబు, పి.నాగరాజు, జి.వి.రమణ, మినిస్ట్రీరియల్ స్టాఫ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు మెరుగు పడతాయి

చదరంగం అంటే ఇష్టం. ఖాళీ సమయాల్లో ఆడేవాడిని. ఉద్యోగరీత్యా పని ఒత్తిడి వల్ల ఇప్పుడు కుదరడం లేదు. క్రీడా పోటీలు ఉద్యోగులకు నిర్వహించడం వల్ల సాధన చేయాలనే తపన పెరుగుతుంది. క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఆరోగ్యకరంగా ఉంటాం. **- ఎం.శ్రీనివాసరావు, పురుషుల విభాగం విన్నర్**

క్రీడా స్ఫూర్తి నింపడం అభినందనీయం



ఉద్యోగ రీత్యా అందరం ఒత్తిడిలో ఉంటాం. అవసరమైతేనే మాట్లాడుకునే పరిస్థితి. అలాంటి పరిస్థితిలో ఉన్న ఉద్యోగులకు 'ఈనాడు-ఈటీవీ' పోటీలు నిర్వహించి క్రీడా స్ఫూర్తి నింపడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలతో ఉద్యోగ వర్గాలకు మేలు జరుగుతుంది. **- ఎ.సరోజ, మహిళల విభాగం విన్నర్**

ఏకాగ్రత పెరుగుతుంది

ఓ క్రీడని రోజూ సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. చదరంగం ఆడడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. చిన్నపాటి ఇబ్బందులను ఒత్తిడికి గురికాకుండా ఎలా ఎదుర్కోవాలనే ఆలోచనశక్తి మెరుగుపడుతుంది. మనసు కూడా ప్రశాంతంగా ఉంటుంది. **- ఎన్.ఎస్.ఎల్.శ్యామ్‌సుందర్, పురుషుల విభాగం రన్నర్**

ఆనందానికి అవధులు ఉండవు

పోటీలో విజేతగా నిలిస్తే ఆనందానికి అవధులు ఉండవు. చిన్నపాటి తప్పుల వల్ల ఓటమి ఎదురైనా కుంగిపోకుండా లోపాలు సరి చేసుకోవాలి. ఉద్యోగులందరం కలిసి పోటీల్లో పాల్గొనడం.. బహుమతులు సాధించడం చాలా సంతోషకరంగా ఉంది. **- సీహెచ్ శిరీష, మహిళల విభాగం రన్నర్**

సిద్ధం కండి.. సీటు పొందండి!

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు వేళాయె

కానూరు, పోరంకి, న్యూస్‌టుడే

ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ఈఏపీసెట్-2025లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. జులై 7 నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ-నమోదు, రుసుము చెల్లింపు ప్రక్రియకు జులై 16 వరకు గడువు ఇచ్చారు.

ముఖ్యమైన తేదీలు.. ✪ జులై 7 నుంచి 16 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ రుసుం (ఎస్సీ, ఎస్టీలకు రూ.600, ఇతర రూ.1200) ✪ 7 నుంచి 17వరకు ధ్రువపత్రాల పరిశీలన ✪ 13 నుంచి 18 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక ✪ 19న ఆప్షన్ల మార్పునకు అవకాశం ✪ 22న సీట్లు కేటాయింపు ✪ 23 నుంచి 26 వరకు సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ ✪ తరగతులు ప్రారంభం: ఆగస్టు 4 నుంచి

కొత్త బ్రాంచులు: ప్రస్తుతం ఉన్న సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్‌తో పాటు సీఎస్ఈలో కృత్రిమ మేధ, డేటా సైన్సు, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ బ్రాంచులు అందుబాటులోకి వచ్చాయి. ఎక్కువ కళాశాలలో గతం కన్నా సీఎస్ఈ సీట్లు పెరిగాయి.

మొత్తం కళాశాలలు: 32 సీట్లు: 19,150
జిల్లాలో ఈఏపీసెట్ రాసింది: 42,000
క్వాలిఫై అయిన వారు: 37,000
వీరే కాకుండా ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇతర జిల్లాల విద్యార్థులు విజయవాడ కళాశాలలకు దరఖాస్తు చేసుకుంటారు.

మూడు హెల్ప్‌లైన్ కేంద్రాలు : విజయవాడ నగరంలో ఈఏపీసెట్-2025 అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఆర్ఆర్‌సీవీఆర్ డిగ్రీ కళాశాల, ఆంధ్ర లయోలా కళాశాలలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక సమస్యలు, రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల పరిశీలనలో ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే విద్యార్థులు ఆయా కేంద్రాలకు వెళ్లి నివృత్తి చేసుకోవచ్చు.

అప్రమత్తత అవసరం : మొదట విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రాసెసింగ్ రుసుం చెల్లించి అన్ని ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. చరవాణి నంబరు, మెయిల్ ఐడీ ఇవ్వాలి. బ్రాంచులు, కళాశాలలు ఎంపిక చేసుకునే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. వీలైనన్ని ఎక్కువ కళాశాలలు ఎంపిక చేసుకోవాలి. వచ్చిన ర్యాంకుకు ఎక్కడ సీటు వస్తుందో, గతేడాది పరిస్థితులను కూడా విద్యార్థులు అంచనా వేసుకోవాలి.



-తూమాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్, విజయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల

చరిత్ర.. భావితరాలకు మార్గదర్శిగా ఉండాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : చరిత్ర భావితరాలకు మార్గదర్శిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ హైపవర్ కమిటీ ఛైర్మన్, జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో రచయిత జీవీ పూర్ణచందు రచించిన 'భువన విజయం- రాయలనాటి కథలు, గాథలు' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఒక హోటల్‌లో నిర్వహించారు. జస్టిస్ దుర్గాప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. రాయల చరిత్ర తరగని గని అని పేర్కొన్నారు. రాయలనాటి సామాజిక, సాంస్కృతికతో పాటు అనేక విషయాలు వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భువన విజయం.. చారిత్రక పరిశోధకులకు ఉపయుక్తమైన గ్రంథమని చెప్పారు. చరిత్రపై చక్కని అవగాహనతో రచయిత పరిశోధనాత్మకంగా రచన చేశారని కొనియాడారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు జాతిని భాషాపరంగా ఏకం చేయగలిగే శక్తి రాయల కాలంనాటికి మాత్రమే ఉందన్నారు. తెలుగు వారి చరిత్రలో స్వర్ణయుగం.. రాయల పాలనాకాలం అని గుర్తు చేశారు. పరిశోధక విద్యార్థులకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏపీ సృజనాత్మకత సమితి సీఈవో ఆర్.మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ పూర్ణచందు, గుత్తికొండ సుబ్బారావు, గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, పూర్ణచందు, మల్లికార్జునరావు తదితరులు

విద్యారంగ సమస్యలపై 10న మహా ధర్నా

విజయవాడ(గాంధీనగర్): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.భాస్కర్, ఎం.వినోద్‌కుమార్‌లు తెలిపారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో కార్యక్రమ గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాలల విలీన ప్రక్రియ వల్ల చాలా పాఠశాలలు మూతపడుతున్నాయని చెప్పారు. రూ.6400 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ నాయకులు కె.నాని, మానస, ప్రసన్న, సింధు పాల్గొన్నారు.

పటమట పోలీస్ స్టేషన్‌కు వంశీ

పటమట, న్యూస్‌టుడే: వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ శనివారం పటమట పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గన్నవరం తెదేపా కార్యాలయం దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో సంతకం చేసేందుకు పటమట స్టేషన్‌కు వచ్చారు. ఆయన వెంట న్యాయవాదులు, అనుచరులు ఉన్నారు.



సంతకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని

ఇన్నోవేషన్ హబ్‌లో ఉద్యోగాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)లో ఒప్పంద విధానంలో ఛార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ), కంపెనీ కార్యదర్శి (సీఎస్)గా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జేసీ ఎస్.ఇలక్కియా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.30 గంటల్లోగా కొటేషన్లను సీల్డ్ కవర్లలో పోస్టల్ ద్వారా లేదా నేరుగా గానీ విజయవాడ కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబరులో సమర్పించవచ్చని సూచించారు. అకౌంటింగ్ సిస్టమ్, టూల్స్ ప్రొఫిషయన్సీ, రెగ్యులేటరీ ఫైలింగ్, గవర్నెన్స్ పాలసీలు, స్టాట్యుటరీ డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై పరిజ్ఞానం ఆధారంగా ఎంపికలు ఉంటాయని వివరించారు.

చిట్టీల పేరుతో రూ.17 లక్షలు.. అప్పుల పేరిట రూ.కోటి టోకరా..?

జి.కొండూరు, న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో రూ.17 లక్షలు ప్రజల నుంచి వసూలు చేసి.. అప్పుల పేరిట రూ.కోటికి పైగా అప్పులు పెట్టిన మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన ఇందుర్తి సత్యనారాయణ పరారీలో ఉన్నట్లు సమాచారం. దీనిపై బాధితులు తెలిపిన వివరాల మేరకు సత్యనారాయణ పదేళ్ల కిందట తన భార్య చనిపోగా ముగ్గురు కుమారులతో కలిసి గంగినేని గ్రామానికి వచ్చి దర్జీగా జీవనం కొనసాగిస్తున్నాడు. తన ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. మరొకరు ఇతడితోనే కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో సత్యనారాయణ కొంత కాలంగా నమ్మకంగా ఉంటూ చిట్టీలు కట్టించుకుంటున్నాడు. ఇదే కాక ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద గ్రామంలో దాదాపు రూ.కోటికిపైగా అప్పులు పెట్టినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ గ్రామంలో పది రోజులుగా కనపడకపోవడం, ఫోన్ కలవకపోవడంతో స్థానికులు అప్రమత్తమై విచారించగా పరారయ్యారని తెలిసింది. హైదరాబాద్‌లో ఉన్న ఉన్న ఇద్దరి కుమారులకు ఫోన్ చేసి అడుగగా మాకేమి సంబంధం లేదనడంతో ఒక్కసారి బాధితులు ఏమి చేయాలో తెలియక జి.కొండూరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

సందేశంతో వల.. ఇంజినీర్ విలవిల!

దాడి చేసి రూ.3.11 లక్షలు లాగేసిన వైనం

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇన్‌స్టాలో పరిచయమైన మహిళ.. ఓ ఇంజినీరుకు చేదు అనుభవం మిగిల్చింది. కానూరులో కలుసుకొందాం రమ్మంటూ ఆమె పంపిన చరవాణి సందేశంతో అక్కడికి వెళ్లిన అతడిపై సదరు మహిళ మరో ముగ్గురితో కలిసి బెదిరించి రూ.3.11 లక్షలు లాగేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కృష్ణలంకకు చెందిన ఈ.రాజు అనే వ్యక్తి ఓ ప్రైవేటు సంస్థలో ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. అతడికి ఏడాది కిందట ఎనికేపాడుకు చెందిన కె.రాజేశ్వరి అలియాస్ అమ్ము అనే మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. కొంతకాలం నుంచి వారి మధ్య ఛాటింగ్ నడిచింది. గత నెల 24న రాజు సదరు మహిళకు చరవాణి సందేశం పంపగా.. తాను కానూరు బల్లెంవారి వీధిలో ఓ అపార్ట్‌మెంట్ సమీపంలో ఉన్నానని, కలుసుకోవడానికి అక్కడికి రావాలని రాజేశ్వరి తిరుగు సందేశం పంపింది. దీంతో అక్కడికి వెళ్లిన రాజు వద్దకు కారులో రాజేశ్వరి, మరో ముగ్గురు వ్యక్తులు వచ్చారు. వచ్చీరావడంతోనే ఛాటింగ్ ఎందుకు చేస్తున్నావంటూ దాడికి దిగారు. పోలీస్ కేసు పెడతామంటూ బెదిరించి, కర్రలతో దాడి చేశారు. రాజు చరవాణి, ద్విచక్ర వాహనం తాళాలు, రూ.6 వేల నగదు తీసుకొని, అతడి బ్యాంకు ఖాతాలోని సొమ్మును బదిలీ చేయించుకున్నారు. ఈ వ్యవహారంపై బాధితుడు శనివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన వద్ద రూ.3.11 లక్షలు లాగేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో రాజేశ్వరి, మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండో విడత ఐటీఐ ప్రవేశాలకు గడువు 15

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కనకారావు తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు 'ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్'లో దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోగా డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసి, 17వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. సందేహాల నివృత్తికి విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలని, 0866-2475575, 94906-39639, 77804-29468 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో తప్పులు రాకుండా చూసుకోవాలని, కౌన్సెలింగ్ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు.

పులిచింతల.. పట్టిసీమ నీరు పరుగులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీకి రెండు వైపుల నుంచి సాగునీటి ప్రవాహం ఉంది. శనివారం కృష్ణా నదిలో పులిచింతల ప్రాజెక్టు పవర్ హౌస్ నుంచి 5,000 క్యూసెక్కులు విడుదల చేశారు. పులిచింతల-ప్రకాశం బ్యారేజీల మధ్య నీటి ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు పట్టిసీమ నుంచి 8 పంపుల ద్వారా 2,382 క్యూసెక్కుల గోదావరి జలాలను విడుదల చేశారు. ఇవి బ్యారేజీకి చేరడానికి కొద్ది రోజుల సమయం పడుతుంది.

కాల్వలకు 7,389 క్యూసెక్కులు.. కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలకు 7,389 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 7,084, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 305 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 3,707, ఏలూరు 1,110, బందరు 1,259, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,008 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల పక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

లాభాలతో సేవలందిస్తున్న కేడీసీసీ బ్యాంకు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని డీసీసీబీలకు కేడీసీసీ బ్యాంకు ఆదర్శమని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సహకార జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రూ.11,500 కోట్లకుపైగా టర్నోవర్‌తో, రూ.76 కోట్ల లాభాలతో రైతులకు, ఇతర వృత్తిదారులకు సేవలు అందిస్తుందన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ బ్యాంకు ఈ స్థాయిలో ఉందంటే ఎంతో మంది మహనీయుల కృషి ఉందన్నారు. ఇటువంటి బ్యాంకులో సేవలు అందించే అవకాశం రావడం తన అదృష్టమన్నారు. ఆప్కాబ్ ఎండీ ఆర్.శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ రుణాల మంజూరులో జాప్యం జరగకుండా, ప్రయాణ వ్యయ ప్రయాసలు తగ్గిస్తూ వ్యవస్థలను సక్రమంగా నడిపించడంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తుందన్నారు. జిల్లాలో ఆరు డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ కేంద్రాలు ప్రారంభించడం ప్రశంసనీయమన్నారు. ఇతర జిల్లా సహకార బ్యాంకులు ఈ విధానాలను పాటించాలన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కె.భోజరంగరాజు, కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్‌మనోహర్ తదితరులు ప్రసంగించారు. జీఎంలు బీఎల్ చంద్రశేఖర్, ఎన్.రంగబాబు పాల్గొన్నారు.



సహకార జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న వీరాంజనేయులు, రఘురాం తదితరులు

EENADU Classifieds

COMMERCIAL

విజయవాడ గాంధీనగర్ సమీపము పూర్ణానందంపేట 1140 చ॥గ॥ల్లో 5,000 Sq. Ft. గల గోడౌన్ కార్పొరేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 21999, 93471 21999.

విజయవాడ ఏలూరు రోడ్డు, సీతారామపురం సిగ్నల్ దగ్గర, మెయిన్ రోడ్డులో 2550 SFT గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్, ఆఫీసులకు / హాస్పిటల్స్ / కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును సం॥ 99630 18466, 81798 90891

విజయవాడ 1టౌన్ IDBI Bank దగ్గర అమూల్ ఐస్ క్రీమ్ బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్ - 3 Shops, 1st ఫ్లోర్ 1350 S.Ft., కమర్షియల్స్, బ్యాంక్, C&F, ఆఫీసులకు, పెంట్ హౌస్ అద్దెకు కలదు. ✆ 98480 73818, 99664 59927.

విద్యాధరపురం సిమెంటు రోడ్ బస్‌స్టాప్ దగ్గర 2,300 Sft. గ్రౌండ్ ఫ్లోర్ షాప్, C&F గోడౌనుకు అద్దెకు కలదు. ✆ 98493 88944.

VJA కుమ్మరిపాలెం సెంటర్ దగ్గర యక్కల జ్యోతి హాస్పిటల్ (ఎదురు) 3 అంతస్తుల బిల్డింగ్‌లో 1700 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ షాపులు/ ఆఫీస్/ గోడౌనులకు అద్దెకు. ✆ 99485 95192.

గవర్నర్‌పేట సెంటర్
G+2 Floors Building with Cellar Parking Each Floor 2500 S.Ft., Ideal for Showroom/ Bank/Corporate Offices
Contact: 92464 99827

VJA ఏలూరు రోడ్ చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర హాస్టల్స్ / హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్ అటాచ్డ్ బాత్ రూమ్స్ కలిగిన 1వ & 2 వ ఫ్లోర్లు అద్దెకు కలవు. ✆ 94905 11849.

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

అద్దెకు: విజయవాడ, బీసెంట్ రోడ్డు, అన్నపూర్ణ - సినిమా హాల్ రోడ్డు క్రాస్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 1350 అడుగులు. Ph: 92485 83344. (కమర్షియల్)

తెనాలి బోస్ రోడ్ శుభం గ్రాండ్ ఎదురు గ్రౌండ్ ఫ్లోర్ 2000 S.Ft., 1st ఫ్లోర్ 1000 S.Ft. (పాత SBH) ప్రస్తుత SBI - బోస్‌రోడ్ బ్రాంచ్ ప్రాంగణం అద్దెకు కలదు. 93473 07111.

TO - LET
విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర NH ఫేసింగ్ 3000 SFT. ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ ఆఫీసునకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును.
✆ 98485 99111 99510 15333

సింగ్‌నగర్‌లో అంబాపురం వెళ్ళేరోడ్డు YSR కళ్యాణ మండపం ప్రక్కనందులో 200 చ॥గ॥ స్థలంలో వున్న ఇల్లు గోడౌన్‌కి అద్దెకు ఇవ్వబడును. ✆ 91107 05562, 70755 44929.

VJA- సిద్ధార్థనగర్ 4th లైన్‌లో Door No. 60-7-10 గల ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్ 1800 S.Ft., Ist ఫ్లోర్ 1800 S.Ft. ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89851 55249.

అద్దెకు
బెంజిసర్కిల్ వద్ద సర్వీస్‌రోడ్‌లో సమరం హాస్పిటల్ ప్రక్కన 2000 చ.అ. ప్లింత్ ఏరియాగల 2nd ఫ్లోర్ బిల్డింగ్ మరియు గాయత్రి నగర్ 1వ రోడ్‌లో 1015 చ.అ. ప్లింత్ ఏరియాగల గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్స్ అద్దెకు ఇవ్వబడును.
✆ 9948142499

NTR హెల్త్ యూనివర్సిటీ సర్వీస్ రోడ్డు ఫేస్, 284 చ॥గ॥లో 800 S.Ft., & కరెన్సీనగర్‌లో సర్వీస్ రోడ్డు ఫేస్ 800 S.Ft., షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ 99486 44644.

2700 చ॥అ॥ ఆఫీసుకు/ గోడౌన్‌కు అద్దెకు కలదు. రామచంద్ర ఫర్నిచర్ మాల్ వెనుక బైపాస్ రోడ్ తాడేపల్లి. ✆ 77999 33156.

బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఎదురు జమ్మిచెట్టు సెంటర్‌లో 700 S.Ft. గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ 1200 S.Ft. మొత్తంగా/ ఫ్లోర్ వైజ్ అద్దెకు కలదు. ✆ 99664 53453.

యలమలకుదురు మెయిన్ రోడ్డునందు ట్యూషన్స్‌కు, ఆఫీసులకు, గోడౌన్‌లకు అనువైన 900 చ॥అ॥ కమర్షియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 99593 66789, 99854 10994.

SECOND SALE

రన్నింగ్ కండీషన్‌లో గల శారీ రోలింగ్ మెషిన్ అమ్మకమునకు కలదు. Contact: ✆ 98482 79335.

JOBS

Wanted Experienced Technician For Fitness Equipment Showroom. Please Contact Pawan. ✆ 79813 88951/ 94403 56731.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

Wanted Teachers for VI to VIII - English VI to X - Maths, Hindi & Sanskrit. The Brilliants E.M. High School Gunadala, Veterinary Colony road No: 2, VJA. Interview dates: 07-07-25 to 12-07-25. Timings: 10 AM to 4 PM. Lady Teachers are Preferable. ✆ 90146 47313.

Wanted Immediately Kindergarten & Primary Teachers One Town School, Vijayawada. ✆ 77024 41807.

కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. విద్యార్హత లేకపోయినా పర్వాలేదు. వీక్లీ పేమెంట్స్ ✆ 97035 51122, 94929 40505.

విజయవాడ పటమట ఫన్‌టైమ్స్ క్లబ్ రోడ్డులోని Corn Club రెస్టారెంట్ నందు పనిచేయుటకు బిల్లింగ్ ఆపరేటర్ మరియు చెఫ్ (2 Pm to 10 Pm) కావలెను. ✆ 91001 92046.

WANTED
Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field. And also want
* Super Stockist
* Distributors and
* Marketing Executives
all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income.
Contact
Ayuna Health of Science
Head Office: Hyderabad
www.ayunaorganic.com
ayuna@bisampharma.com
✆ 8341559434.

ఎలిఫెంట్ రెస్టారెంట్‌లో హకీంపేట హైదరాబాద్ క్యాషియర్లు టిఫిన్ చైనీస్ తందూరి పికిల్ మాస్టార్లు హౌస్‌కీపింగ్ స్త్రీలు పురుషులు ఫ్రీ భోజనం వసతి. 8885906444.

విజయవాడ Balaji Study Metro Officeనందు Tele Calling చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/ పు అభ్యర్థులు కావలెను. ✆ 86864 25898.

ఆదిత్య విద్యా సంస్థలో పనిచేయుటకు టీచర్లు LKG, UKG 1-7 మ్యాథ్స్ టీచర్ 6-10 క్లాస్ తెలుగు, మ్యాథ్స్ PS స్టడీ అవర్ టీచర్లు, వార్డెన్లు కావలెను. ✆ 94408 83533.

VJA బెంజ్ సర్కిల్ దగ్గర జ్యోతి కన్వెన్షన్ వెనుక టిఫిన్ హోటల్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్/ గర్ల్స్ మరియు కిచెన్ హెల్పర్ కావలెను. సంప్ర ✆ 90004 95555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ కొరకు ఆసక్తి కలిగిన ఆడ, మగవారు కావలెను. సంప్రదించండి Ph No: 90300 53590 / 76759 75456.

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ల్యాండ్/ సైట్స్ డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్స్ వర్క్ కొరకు అనుభవం ఉన్నవారు కావలెను. సంప్ర: 89772 62683.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 80086 68888

Wanted Teachers, Primary Science, Social, English and Computer, High School Telugu, N.B.L. Jain School, Near Amma Hotel, Padi St., Vijayawada-1. ✆ 0866 - 2971116, 79890 05626.

Wonderful Opportunity for Electricians in Home Automation Office @ VJA. 0-5 Yrs Exp. Inter / ITI / Diploma / Any Degree. ✆ 96182 53599.

WANTED
B.Sc/GNM/Any Degree Pass or Fail
Receptionist cum Nurse
Fresh Candidates Preferred.
వైష్ణవి ఆర్థో & పెయిన్ క్లినిక్
రాజగోపాలరెడ్డి వీధి, సూర్యారావుపేట
✆ 90000 14496

Service Boys Wanted. Evening: 6 pm - 11 pm. Salary: 7,000/- + Food. Contact: Milap Hotel, I Town, Vijayawada. ✆ 83281 56668.

A Reputed School Location in Ibrahimpatnam is looking Qualified Teachers for Primary & High School, Contact ✆ 90303 12448, 98485 43456.

Wanted Lady Receptionist (B.Tech/ Diploma) and Marketing Staff For Coaching Centre. ✆ 98481 28173, 91828 31180.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. - వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 99590 21122/ 99590 31122.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

వంట మనిషి కావలెను
హైదరాబాద్‌లో వంట చేయుటకు అనుభవం గల ఆడ/మగ వంటవారు కావలెను. ఉచిత వసతి కలదు
✆ 92464 60786

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 9963878710.

క్లాస్ ఇన్‌చార్జెస్ (M), జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K, వ: 25-45, అనుభవం గల వారు కావలెను. గౌతమ్ డిగ్రీ కాలేజ్, మోడ్రన్ సూ. మార్కెట్ ఎదురు, బెంజ్ సర్కిల్. ✆ 88971 72345.

లేడీ టెలికాలర్స్ - 10 No.s & మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కావలెను. Q: 10th / ఇంటర్. Sal - 11K to 20K. + ఇన్సెంటివ్స్ UP to 50K (PM). ✆ 99669 88544.

లబ్బీపేటలోని ప్రముఖ కాలేజీలో పనిచెయ్యడానికి అనుభవజ్ఞులైన కౌన్సెలర్లు, క్లాస్ ఇంచార్జ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు హాస్టల్ వార్డెన్లు కావలెను. వయసు: 25-40. జీతం: 12K-15K. 91542 10069.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్ 8121603579.

US వీసా కలిగిన వంట మనిషి కావలెను. 4 సం॥ల పాప కలిగిన ఫ్యామిలీ కొరకు ఆసక్తిగలవారు Whatsapp Call: 97041 92371.

సివిల్ ఇంజినీర్ కావలెను
ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు సివిల్ ఇంజినీర్ కావలెను. అర్హత: B.Tech, 4 సం॥ అనుభవం. Job Location: గొల్లపూడి
✆ 90524 46340 80196 56689

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. వివరాలకు సంప్రదించండి Ph : 87902 33667.

టీచర్స్, ఫ్యాకల్టీ, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ స్టాఫ్ హోటల్ స్టాఫ్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. అమరావతి విజయవాడ గుంటూరు అర్హత: SSC ఆపైన. ✆ 7671978055

విజయవాడ ఇంట్లో వుంటూ వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడివయస్సు కలిగిన బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన ఆడ వంట మనిషి కావలెను. ✆ 91004 27894.

విజయవాడ ఆటోనగర్ ఇంజినీరింగ్ వర్క్‌షాప్‌లో పనిచేయుటకు Workers కావలెను. ITI, Diploma Apprenticeship వారికి సర్టిఫికేట్ ఇవ్వబడును. Contact: 77806 65357.

గృహిణులకు అవకాశం. ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు కావలెను. Qul: డిగ్రీ, వయస్సు: 27 to 45. టైమింగ్స్ : 9.20 AM to 1 PM ✆ 90009 71188, 99669 12367.

సత్యనారాయణపురంలోని ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ ఇంగ్లీష్ వ్రాయ గలిగిన, అనుభవం 1 సం: 12గం డ్యూటీ, ESI + PF కలదు. Ph: 9030951399.

ప్రముఖ బీడీ కంపెనీ, బీడీలు-మార్కెటింగ్ చేయుటకు అన్నిమండల కేంద్రాలలో మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం: 15000+5000 (పెట్రోల్ అలవెన్స్) ✆ 70136 21199.

రిలయన్స్ స్టోర్స్: విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం - ఏరియాలో పనిచేయుటకు అనుభవమున్న ఎలక్ట్రీషియన్స్ కావలెను. Q: I.T.I./ డిప్లొమా, ఎలక్ట్రికల్ మాత్రమే. ✆ 99495 51172, 98660 61501.

VJAలోని ప్రముఖ కంపెనీల్లో ఫోటో ప్రింటింగ్ మెషిన్ సర్వీస్ ఇంజినీర్స్ కావలెను. Qul: I.T.I./ పాలిటెక్నిక్/ ఎలక్ట్రానిక్స్ ఫ్రెషర్స్/ అనుభవం గల వారు. మంచి జీతం. ✆ 92466 64999.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా/ బిజినెస్ పార్టనర్‌గా పార్ట్/ ఫుల్ టైం వర్క్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను ✆ 62699 79999/ 90105 97707.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

పటమటలోని ప్రముఖ జిరాక్స్ షాపులో పార్ట్‌టైం / ఫుల్ టైం పనిచేయుటకు జిరాక్స్ ఆపరేటర్లు స్త్రీ/ పురుషులు కావలెను. NTR సర్కిల్, పటమట, విజయవాడ. ✆ 98480 75173.

హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ఇంట్లోకి వంట మనిషి/ పనిమనిషి కావలెను. వసతి కలదు. శ్రీ విజయ ఆర్థోపెడిక్ & మెటర్నిటీ సెంటర్, సూర్యారావుపేట, విజయవాడ. ✆ 94924 88312.

అకౌంట్స్ వర్కు చేయుటకు కంప్యూటర్ అవగాహన కలిగిన స్టాఫ్ కావలెను. Olf: డిగ్రీ పాస్. ఫ్రెషర్స్ కూడా సంప్రదించవచ్చు. విజయదుర్గ కిచెన్ వేర్, విజయవాడ-1. ✆ 97004 41851.

MARKETING/ SALES

Project Sales Field Job: Experience in Electrical, Lighting, Building Chemicals. Exp: 2-5 Years. Salary: Rs. 30K-40K-. WhatsApp: 99498 94449.

DRIVERS

డ్రైవర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు అలవెన్సులు మరియు PF, ESI ఇవ్వబడును. ✆ 93921 21613, 99669 37369.

విజయవాడ, పటమట ఏరియాలో పనిచేయుటకు కనీసం 5 సం॥లు అనుభవం గల 40 సం॥లు దాటిన
కారు డ్రైవర్ కావలెను
టైమింగ్స్ ఉ॥ 8 గం॥ to రా॥ 9 గం॥ (విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్ర:)
✆ 94911 23645

డ్రైవర్స్ కావలెను
FORTUNER 4x4 ఆటోమేటిక్ కారు నడుపుటలో కనీసం 5 సం॥ అనుభవం కలిగిన డ్రైవర్ & TATA ACE డ్రైవర్ కావలెను. (Call @ 9 AM to 6 PM)
K.P.R., భారతినగర్, VJA
✆ 98491 45398

ACCOUNTING

Accountant Wanted ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally, DATA Entryలో అనుభవం గల అకౌంటెంట్ కావలెను. NTR సర్కిల్ దగ్గర, పంటకాలువ రోడ్, VJA. ✆ 93903 41499.

అకౌంటెంట్ కావలెను. ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally, Data Entryలో కనీసం 2 సం॥ అనుభవం ఉన్న వారు కావలెను. అనుభవం బట్టి జీతం 20 వేలు నుండి 25 వేలు వరకు. ✆ 81421 43660.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gvsprojectspvtltd.com ✆ 79950 50571.

SECURITY GUARDS

హనుమాన్‌జంక్షన్ దగ్గర అరుగోలనులో పనిచేయుటకు 3 సం||లు అనుభవం గల సెక్యూరిటీ ఆఫీసర్ (45 సం||లోపు) కావలెను. జీతం: 25,000/- Ex ఆర్మీ, సివిలియన్ సంప్ర: 95737 01777.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
ఆదివారం జులై 6, 2025

చల్లని తల్లికి.. తియ్యని సారె

తాళ్లరేవు సారెను పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా దుర్గమ్మకు భక్తులు సారె సమర్పణ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. కోనసీమ జిల్లా తాళ్లరేవు నుంచి వచ్చిన మహిళా బృందం తెచ్చిన గ్రామీణ సంప్రదాయ సారె భక్తులను ఆకట్టుకుంది. రోలు,రోకలి, పొత్రం, చాట, కుండ అత్తుల్లో మిఠాయిలను తీసుకువచ్చారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వాటిని ఆసక్తిగా పరిశీలించారు. పూలు, పండ్లు, మిఠాయిలు, కుంకుమ, పసుపు, పట్టువస్త్రాలను మహిళలు మల్లికార్జున మహామండపంలో దుర్గమ్మ ఉత్సవమూర్తి ఎదుట అర్పించారు అందజేశారు. వారికి దేవస్థానం వేదపండితులు సామూహిక ఆశీర్వచనం చేశారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

బహుమతులు సాధించిన పురుషుల విభాగం ఎం.శ్రీనివాసరావు (ప్రథమ), ఎస్‌ఎస్‌ఎల్ శ్యామ్‌సుందర్(ద్వితీయ), మహిళల విభాగం ఎ.సరోజ (ప్రథమ), సీహెచ్ శిరీష(ద్వితీయ)లతో డీఈవో

విజయవాడ ఎంజీ రోడ్డు పున్నమ్మ తోట లోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ చాంపియన్' ఆధ్వర్యంలో విద్యా శాఖ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థిపై పైచేయి సాధించారు. అనంతరం విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు బహుమతులు అందించారు. – న్యూస్‌టుడే, విజయవాడ సిటీ, విజయవాడ క్రీడలు

Notifications Released
SSC CHSL 3131 VACANCIES Last Date : 18-7-25
SSC MTS Last Date : 24-7-25
and All other Competitive Exams
Batches on 17-7-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet,VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఒకే రోజు రూ.28.45 లక్షల జరిమానా

విజయవాడ నేరవార్తలు: నగరంలో ఇటీవల కళాశాల బస్సు డ్రైవర్ మద్యం తాగి వాహనం నడపడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో.. సీపీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. నగరంలో 1, 3, 5, 6 ట్రాఫిక్ స్టేషన్ల అధికారులు.. 280 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని 6, 7వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుల్లో ప్రవేశపెట్టారు. 9 మందికి రూ.15 వేల చొప్పున రూ.1.35 లక్షలు; 271 మందికి రూ.10 వేల చొప్పున రూ.27.1 లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తులు లెనిన్‌బాబు, ఆర్.వి.శర్మ తీర్పు చెప్పారు. ప్రతి రోజూ డ్రంక్‌అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు.

ఆహ్లాద గిరుల్లో.. ఆరోగ్య సిరులు

ఒత్తిడి మాయం.. శారీరక వ్యాయామం

ఈనాడు, అమరావతి

'తెల్లవారుజామునే.. విజయవాడ, గుంటూరుల్లోని వివిధ ప్రాంతాల నుంచి కొందరు ద్విచక్రవాహనాలు, కార్లలో ఇబ్రహీంపట్నం వైపుగా చేరుకున్నారు. అక్కడి నుంచి ఉదయం 6.30 గంటలకు.. కేతనకొండ వద్దకు వెళ్లారు. వాహనాలన్నీ ఆపేసి.. తమ ప్రయాణం మొదలుపెట్టారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ నుంచి నడిచి.. కొండ ప్రాంతానికి చేరారు. అక్కడ 400 మీటర్ల ఎత్తయిన కొండపైకి ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లారు. తిరిగి మధ్యాహ్నానికి నగరబాట పట్టారు. వాహనాలను ఉంచినచోట నుంచి.. వెళ్లి, వచ్చే మొత్తం దూరం.. 11 కిలోమీటర్లు.'

నగరంలో ఒత్తిడిమయ జీవనం నుంచి దూరంగా వెళ్లేందుకు.. యువత నుంచి పెద్దవాళ్ల వరకూ అందరూ ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే.. నగరానికి సమీపంలోని కొండలు, అటవీ ప్రాంతాలను వెతుక్కుంటూ శని, ఆదివారాల్లో ఉదయాన్నే వెళ్లిపోతున్నారు. వారమంతా ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి ఉపశమనం లభించడమే కాక.. కావాల్సినంత శారీరక శ్రమ కూడా చేకూరుతోంది. ప్రకృతి ప్రేమికులైన కొందరు యువతతో ఏర్పాటైన విజయవాడ అడ్వెంచర్స్ క్లబ్ (వీఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రకృతిలోకి ప్రయాణానికి విపరీత డిమాండ్ పెరిగింది.

Notifications Released
SBI PO 541 VACANCIES Last Date : 14-7-25
IBPS-XV
PROBATIONARY OFFICERS 5208 VACANCIES Last Date: 21-7-2025
SPECIALIST OFFICERS 1007 VACANCIES Last Date: 21-7-2025
Batches on 7-7-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet,VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు...

వారాంతాల్లో అడవుల్లోకి వెళ్లే ఈ ట్రెక్కింగ్‌కు.. ఓ సినిమా టికెట్ కంటే ఖర్చు తక్కువే. కానీ.. ప్రయోజనాలు అనేకం. ప్రధానంగా ఒత్తిడి నుంచి ఉపశమనం, అడవుల్లో పక్షుల కిలకిలారావాలు, చల్లని గాలుల మధ్య సెల్ఫీలు దిగుతూ.. ఎన్ని కిలోమీటర్లు నడిచినా అలసటే రాదని విజయవాడవాసి రాము తెలిపారు. కళాశాల విద్యార్థుల నుంచి.. ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు వీఏసీ ట్రెక్కింగ్‌కు వెళుతున్నారు. కొందరు కుటుంబాలతో కలిసి చిన్నారులనూ తీసుకెళ్తున్నారు. వారిలో 10-60 ఏళ్లలోపు వారుంటున్నారు.

ఉల్లాస ప్రాంతాలకు...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు సమీప ఆహ్లాద ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. ప్రధానంగా కొండపల్లి, మూలపాడు అటవీ ప్రాంతం, కేతనకొండ వంటి ప్రదేశాలకే ఎక్కువగా వెళుతున్నారు. వీళ్లు ఓ వాట్సప్ గ్రూప్ పెట్టుకున్నారు. ఏటి ళ్లలో ముందే అనుకుని వారాంతాల్లో ఉదయమే కలుసుకుని పోతున్నారు. అడవిలోకి వెళ్లి జలపాతాల్లో సేదదీరుతున్నారు. నగరాల్లో కనుమరుగైన పక్షుల కిలకిలారావాలు, సీతాకోకచిలుకలు, స్వచ్ఛమైన గాలులతో.. ఇట్టే ఒత్తిడి ఎగిరిపోతోందని చెబుతున్నారు.

అనుభవజ్ఞుల పర్యవేక్షణలో.. అనుభవజ్ఞులైన మౌంటనీరింగ్ శిక్షణ పొందిన వారి పర్యవేక్షణలోనే వీటిని నిర్వహిస్తున్నారు. అన్ని జాగ్రత్తలతో తీసుకెళ్తున్నారు. ట్రెక్కింగ్‌కు వచ్చే వారికి సరైన షూస్, దుస్తులు, వాటర్‌బాటిల్ ముఖ్యం. ఇంటి నుంచి బయలుదేరాక.. ఎలా వెళ్లాలి? ఎక్కడ ఆగాలి? వయసురీత్యా ఇబ్బందులను ముందే అంచనా వేసి ప్రణాళిక వేస్తున్నారు. అందరూ ఒక గ్రూపుగా.. ఒకరి వెనుక ఒకరు వెళతారు. శారీరకంగా పటిష్ఠంగా ఉన్న వాళ్లనే ట్రెక్కింగ్‌కు అనుమతిస్తారు. మిగిలిన వారికి నడకకే అవకాశం. ఫస్ట్‌ఎయిడ్ కిట్‌నూ వెంట తీసుకెళ్తారు.

రెడ్‌క్రాస్ భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన

ఎన్టీఆర్ కలెక్టరేట్: సీఎం చంద్రబాబు పిలుపుతో పేదరిక నిర్మూలనకు దాతలు ముందుకు వస్తున్నారనీ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కూడా భాగస్వామి కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా నూతన కార్యవర్గంతో శనివారం సమావేశమై పీ-4పై చర్చించారు. జిల్లాలో 65,000 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయనీ.. వీరిలో కొందరు పేదలను దత్తత తీసుకొని వారిని స్వయం పోషకులుగా తీర్చిదిద్దాలన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ ఛైర్మన్ వెలగా జోషి మాట్లాడుతూ.. కొన్ని కుటుంబాలను కేటాయిస్తే.. ఉన్నతులుగా తీర్చిదిద్దుతామన్నారు.

సాయి భాస్కర్ హాస్పిటల్స్ మరో మైలురాయి
దక్షిణ భారతదేశంలో రోబోటిక్ "జాయింట్ రీప్లేస్‌మెంట్" సెంటర్‌గా గుర్తింపు
AP's most experienced Joint Replacement Surgeon with World Class Robotic Technology

★ మోకాలు మార్పిడి
★ తుంటి మార్పిడి
★ రివిజన్ రీప్లేస్‌మెంట్
★ రోబోటిక్ మోకాలు మార్పిడి
★ ఆర్థోస్కోపీ
★ ట్రామా & యాక్సిడెంట్
★ స్పైన్ సర్జరీ
A UNIT OF BMR HOSPITALS
డా॥ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి
M.S.(Ortho), DNB(Ortho), M.Ch(Ortho)
సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
సంప్రదించు వేళలు:
గుంటూరు : 9 AM to 3 PM
విజయవాడ : 5 PM to 8 PM
సాయి భాస్కర్ హాస్పిటల్స్
గుంటూరు: 6/2 అరండల్‌పేట, గుంటూరు-2. ☎: 0863-2241370, 2354189, సెల్: 9052345649
విజయవాడ: మెయిన్‌రోడ్, పుష్పా హోటల్ సెంటర్, సూర్యారావుపేట, ఫోన్: 0866-2433766, 2433767 సెల్: 9032031675

3,818 కేసులు.. రూ.32.17 కోట్ల పరిహారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ న్యాయస్థానాల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు చక్కని స్పందన లభించింది. 3,818 కేసులను పరిష్కరించి బాధితులకు రూ.32.17 కోట్ల పరిహారం అందించారు. మొత్తం 13 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో బెంచ్‌లో న్యాయమూర్తి, న్యాయవాది, సామాజిక కార్యకర్త ఉంటూ కేసులను విచారించారు. 56 మోటారు యాక్సిడెంట్ కేసులు పరిష్కరించి, బాధితులకు రూ.3.60 కోట్ల పరిహారం అందించారు. 3,690 క్రిమినల్ కేసుల్లో రూ.22.56 కోట్లు, 56 సివిల్ కేసుల్లో రూ.6 కోట్లు, 16 ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించి రూ.20.11 లక్షల పరిహారం అందజేశారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.సత్యానంద్ మాట్లాడుతూ.. రాత్రి వరకు కొన్ని బెంచ్‌లు కొనసాగాయని, మరి కొన్ని కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ దిగ్విజయంగా నిర్వహించిన న్యాయమూర్తులు, సహకరించిన న్యాయవాదులు, పోలీసులు, బీమా కంపెనీలు, కక్షిదారులు, న్యాయస్థానాల సిబ్బందికి సత్యానంద్ అభినందనలు తెలిపారు.

రాజీపడిన దంపతులకు అవార్డు కాపీ అందిస్తున్న సత్యానంద్, న్యాయమూర్తి రామ్మోహన్

అద్విక లావాదేవీలు ఇవ్వండి

బ్యాంకులకు పోలీసుల లేఖలు

పటమట, న్యూస్‌టుడే: అద్విక ట్రేడింగ్ కంపెనీ స్కాంపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. ఏజెంట్లు చెప్పిన వివరాల ద్వారా ఇప్పటివరకు అద్విక కంపెనీలో ఎంతమంది పెట్టుబడి పెట్టారు... ఎంత మొత్తం పెట్టారనే వివరాలను పోలీసులు సేకరించారు. తాజాగా కంపెనీ ఖాతాలు, నగదు లావాదేవీలు అందించాలని పోలీసులు బ్యాంకులకు లేఖలు రాశారు. ఆ కంపెనీకి మొత్తం 5 బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలున్నాయి. కంపెనీ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు అంటే... సుమారు ఐదు సంవత్సరాల లావాదేవీల వివరాలు తీసుకొని ఏజెంట్లు చెప్పిన వివరాలతో పోల్చనున్నారు. ★ మరోవైపు విచారణలో ఆదిత్య భార్య సుజాత తమ వద్ద రూ.100 కూడా లేవని చెప్పారు. నాలుగు రోజుల కిందట ఓ బ్యాంకులో ఆమె పెట్టిన బంగారాన్ని సుమారు రూ.20 లక్షలు చెల్లించి విడిపించుకెళ్లారు. దాంతో ఆ నగదు ఎక్కడ నుంచి తెచ్చారనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.


The art of Jewellery with a legacy of craftsmanship from the BRANDS OF GENERATIONS across India
A DAY LEFT
INDIA JEWELLERY FAIR
DIAMOND • PLATINUM • GOLD • SILVER JEWELLERY
6 JULY 2025
Timings : 10.30 am to 7.30 pm
A CONVENTION
Kasturi Gardens, Brindavan Colony, Labbipet, M.G. Road, VIJAYAWADA.
EXHIBITION & SALE
Organised by ADITI expositions
Follow us on :

మినీ సూపర్‌మార్ట్‌ల పేరుతో మోసం

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడలో రోజుకొక మోసం వెలుగు చూస్తోంది. మినీ సూపర్‌మార్ట్ ఫ్రాంఛైజీ ఇప్పిస్తానని ఒక వ్యక్తి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన సంఘటన శనివారం భవానీపురంలో వెలుగుచూసింది. రాష్ట్రంలోని పెద్ద సూపర్‌మార్కెట్‌లకు తామే సరకులు పంపిస్తున్నామని, ప్రస్తుతం విజయవాడలో మినీ సూపర్ మార్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లుగా చెప్పి మోసానికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాపురోడ్డులో కేసరి సుబ్బారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడు మెడికల్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఈ ఏడాది మార్చిలో లీలా మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సీఈవోగా చెప్పి కాణిపాక అనిల్ పరిచయం అయ్యాడు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో 17 మినీ సూపర్ మార్ట్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ మాటలను నమ్మిన సుబ్బారెడ్డి భవానీపురం, వన్‌టౌన్, గాంధీనగర్, మైలవరం బ్రాంచుల కోసం రూ.51.85లక్షలు అనిల్ ఖాతాకు సుబ్బారెడ్డి బదిలీ చేశాడు. దుకాణాల ఏర్పాటుకు సుబ్బారెడ్డి రూ.5లక్షలు ఖర్చు చేశాడు. సరకు పంపాలని అనిల్‌ను కొన్ని రోజులుగా సుబ్బారెడ్డి కోరుతున్నా పంపటం లేదు. ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన సుబ్బారెడ్డి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Join Online / Classroom Coaching for
CAT '25/26
5* T.I.M.E. Vijayawada students into the IIMs in CAT 2023
*Results validated by VSMB and Associates on 25/10/2024 (includes Test Series and GWPI students)
☛ Batch starting on 7th July
✆ : 7013009677/0866-2488211
T.I.M.E.
Triumphant Institute of Management Education Pvt. Ltd.
Lane behind Hotel DV. Manor, Vijayawada
Special Batch for Degree/Engg. Pass Outs

కాసులు కొట్టేస్కో.. నచ్చినట్టు కట్టేస్కో!

అడ్డగోలుగా ప్లానింగ్ కార్యదర్శుల పనితీరు

న్యూస్‌టుడే, విజయవాడ నగరపాలక సంస్థ

విజయవాడ నగరంలోని కొందరు వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ (డబ్ల్యూపీఎస్)ల అవినీతి, అక్రమాలకు అంతు లేకుండా పోతోంది. ఇంటి ప్లాన్ల దరఖాస్తు దస్త్రాల వాస్తవికతపై రిమార్కులు నమోదు చేసి ప్రణాళికాధికారులకు వీరు పంపాలి. అయితే కాసులు కొడితేనే దస్త్రాన్ని తమ లాగిన్ నుంచి దాటిస్తున్నారు. లేకుంటే అడ్డగోలుగా రిమార్కులు రాసేసి భవన నిర్మాణదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.
★ నగరంలో 286 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిల్లో 140 మంది ప్లానింగ్ సెక్రటరీలున్నారు. వీరిలో 12 మందిని నగరపాలక సంస్థ ప్రణాళికాధికారులు కొద్ది కాలం కిందట ఇన్‌ఛార్జి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా నియమించి 64 డివిజన్లకు సర్దుబాటు చేశారు. ప్లానింగ్ సెక్రటరీలు, ఇన్‌ఛార్జి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు కుమ్మక్కయి అక్రమాలకు పాల్పడుతున్నారు. వీరు వైకాపా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులకు మధ్యవర్తులుగా తయారయ్యారు. ప్లాన్ల కోసం వచ్చే దరఖాస్తుల దస్త్రాలను అడ్డుపెట్టుకుని రూ.30వేల వరకు దండుకుంటున్నారు.

అవినీతికి అలవాటుపడి..

ప్రతి డివిజన్ పరిధిలో కనిష్ఠంగా 2-5 వరకు అక్రమ నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి కట్టడాలు చేపడుతున్నారు. వైకాపా కార్పొరేటర్లతో సన్నిహితంగా మెలుగుతూ వారు చెప్పిన వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు. వీరిపై విజిలెన్స్, ఏసీబీ అధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో ఏసీబీ అధికారులు ఆ మధ్య నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వారి తనిఖీల్లో ప్రణాళికాధికారులు, పలువురు ప్లానింగ్ సెక్రటరీల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికతో వారిపై శాఖాపరమైన చర్యలకు ఎంఏయూడీ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

వీరిదంతా అక్రమాల దారే..

☛ వార్డు ప్లానింగ్ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహించడం, నిబంధనలు ఉల్లంఘించి ప్లాన్ల మంజూరుకు ముందస్తు అనుమతులకు సిఫారసు చేయడం, అవినీతికి పాల్పడడం, తనఖాల్లో అక్రమాల కారణంగా వార్డు ప్లానింగ్ సెక్రటరీలు చుంచు నరసింహారావు, మాతంగి రాణి, మహ్మద్ అతియా ప్రవీణ్ తదితరులపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేశారు. ☛ సింగ్‌నగర్, కృష్ణలంక, పటమట, పాతబస్తీ, విద్యాధరపురం ప్రాంతాల్లోని పలు వార్డు సచివాలయాల పరిధిలోని కొందరు ప్లానింగ్ సెక్రటరీల అక్రమాలపై ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలు ఫిర్యాదులు అందాయి. ☛ భవానీపురం కోళ్లఫారం రోడ్డులోని చిన్న సందులోనూ, పాతబస్తీలోని పోలీసుస్టేషన్ సమీపంలోనూ, అక్కడి పులిపాటివారి వీధి, ఇతర ప్రాంతాల్లోని చిన్నపాటి సందుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా ప్లాన్లు మంజూరు చేయించడం ద్వారా స్థానిక ప్లానింగ్ కార్యదర్శులు అక్రమాలకు పాల్పడ్డట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి.

వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: సంజయ్ రత్నకుమార్, చీఫ్ సిటీ ప్లానర్

ప్లానింగ్ సెక్రటరీలు అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు. నా పేరు చెప్పి కొందరు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. వారిపై వస్తున్న ఆరోపణల విషయాన్ని కమిషనర్ దృష్టిలోనూ పెట్టాను. ప్లానింగ్ సెక్రటరీల బదిలీల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోంది. అది పూర్తయ్యాక మిగిలిన వారిని అంతర్గతంగా బదిలీ చేస్తాం.

KRISHNAM VANDE JAGAD-GURUM

క్రిష్ణం వందే జగద్గురుం
Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
https://x.com/SriKrishnNrsimh
7th July - ANURADHA NAKSHATRA - అనూరాధ నక్షత్రం
Sri Krishna Narasimha Japa Song 1
Sri Krishna Narasimha Japa Song 2
srikrishnanarasimha@srikrishnanarasimha.org

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
ADITYA DEGREE COLLEGES
• BENZ CIRCLE • SINGH NAGAR
VIJAYAWADA
Ph:9133716667, 7093646662, 7032227162

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
6 & 7 జులై 2025
సమ్మర్ & వెడ్డింగ్ ప్రత్యేకం

శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక, బందర్ రోడ్డు, విజయవాడ
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్ష నేడు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 16 ప్రభుత్వ, 236 ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న 13,800 నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కన్వీనర్, యాజమాన్య సీట్ల భర్తీకి విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనుంది. రాష్ట్రంలో 62, హైదరాబాద్‌లోని ఎల్.బి.నగర్, సరూర్‌నగర్‌లో రెండు పరీక్ష కేంద్రాలు పెట్టారు. 17,783 మంది దరఖాస్తు చేసుకోగా.. శనివారం సాయంత్రానికి 16,779 మంది హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రవేశ పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతుంది. అభ్యర్థులంతా ఆయా కేంద్రాలకు 12.30 గంటల్లోగా చేరాలి. ప్రవేశ పరీక్ష 'కీ' అదే రోజు రాత్రి విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించనున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. వారంలోగా ఫలితాలు విడుదల చేస్తామని ఆమె చెప్పారు.

రిజిస్ట్రేషన్ చేసేదొకరు.. ఫ్లాట్ల వద్ద మరొకరు!

ఇంటి తాళాలు ఇవ్వరు.. ఆక్యుపెన్సీ చూపరు..★ చంద్రిక అయోధ్య అపార్ట్‌మెంట్ల బాధితుల గోడు

ఈనాడు, అమరావతి: గన్నవరం చంద్రిక అయోధ్య అపార్ట్‌మెంట్ల వ్యవహారంలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. కొందరు కొనుగోలుదారులు పూర్తిగా డబ్బులు చెల్లించినా.. ఇప్పటికీ రిజిస్ట్రేషన్లు చేయలేదని తెలుస్తోంది. వీళ్లకు రిజిస్ట్రేషన్లు చేసే అధికారం.. నిర్మాణ సంస్థ రాకీ అవెన్యూస్‌కే ఉంది. ఆ సంస్థతోనే కొనుగోలుదారులు ఒప్పందం చేసుకున్నారు. అందుకే.. ఇప్పుడు రాకీ అవెన్యూస్ యజమానే గుట్టుగా వచ్చి గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేసి వెళ్లిపోతున్నట్లు సమాచారం. కానీ.. రిజిస్ట్రేషన్ల తర్వాత కొనుగోలుదారులకు ఫ్లాట్ల పొజిషన్ చూపించకుండా మాయమవుతున్నట్టు తెలుస్తోంది. పొజిషన్ చూపించి, ఫ్లాట్ల తాళం అప్పగించి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ.. ఇవేవీ చేయడం లేదు. కొందరి వద్ద నుంచి సౌకర్యాలు, నిర్వహణ ఛార్జీలు అన్నీ రాకీ అవెన్యూస్ యజమానే వసూలు చేసి వెళ్లిపోయారు. వాళ్లంతా ఫ్లాట్ల వద్దకు వెళ్లేసరికి అక్కడ ఎలాంటి సంబంధం లేని.. గుర్రం నాని ఉంటున్నారు. దీంతో తాము మోసపోయామని.. కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు.

చంద్రిక అయోధ్య భవన సముదాయం

రూ.లక్షలు తీసుకొని వేధింపులు: రాకీ అవెన్యూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం.. తాము మొత్తం డబ్బులన్నీ చెల్లించేశామనీ, తమ ఫ్లాట్లు ఎక్కడని అడిగితే.. తనకు సంబంధం లేదని గుర్రం నాని అంటున్నారని వాపోతున్నారు. తానే ప్రస్తుతం నిర్వహణ చూస్తున్నాననీ, ఆరంభం నుంచి కలిపి నిర్వహణ కింద రూ.3 లక్షలు చెల్లించాలనీ, ఇంటీరియర్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ అన్నీ తానే చేయిస్తానని దానికి మరో రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. మేం అన్నీ కట్టేశామని చెబుతున్నా వినడం లేదనీ, కడితేనే ఫ్లాట్లు అప్పగిస్తాననీ, లేదంటే వెళ్లిపోవాలని అంటున్నారని బాధితులు వాపోతున్నారు. రాకీ అవెన్యూస్ సంస్థే బాధ్యత తీసుకుని.. ఆరంభంలో చేసుకున్న ఒప్పందాల ప్రకారం తమకు న్యాయం చేయాలని వీళ్లు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్కరూ రూ.40-60 లక్షలు చెల్లించారు. ఇవికాకుండా ఫేజ్-02లో ఒప్పందాలతో మరి కొందరిని ముంచేశారు. వారిలో ఒక బాధితుడు తాను ఒప్పందం చేసుకుని డబ్బులు చెల్లించాననీ, వాటిని తిరిగి ఇవ్వకుండా ఇప్పుడు వేధిస్తున్నారని తాజాగా గన్నవరం పోలీసులకు ఒక బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

(c) eenadu

అక్షర కోవెలలో అపూర్వ విజయం

- ఫలించిన ఎస్సార్ పూర్వ విద్యార్థుల కృషి
- నిషేధిత భూమిగా ప్రకటించిన కలెక్టర్ లక్ష్మీశ

న్యూస్‌టుడే - మాచవరం, గాంధీనగర్

దశాబ్ద కాలం నుంచి ఎస్సార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థులు చేస్తున్న పోరాటం, శ్రమ ఫలించింది. బీఆర్టీఎస్ రోడ్డు పక్కనే ఉన్న కళాశాలకు చెందిన 6.67 ఎకరాల స్థలం కబ్జాకు గురవుతోందని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు.. పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించారు. కళాశాల స్థలంలో ఏళ్లుగా ధర్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ స్థలం కళాశాలకు చెందినదని అని బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కబ్జాదారులు బోర్డులను తొలగించి.. స్థలం తమదేనంటూ బీరాలు పలికారు. పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాల అధ్యాపక వర్గాలతోపాటు సిబ్బంది సమష్టిగా పోరాటం కొనసాగించారు. ఎట్టకేలకు వారి శ్రమకు తగిన ఫలితం లభించింది. కళాశాల స్థల కబ్జాదారులపై కలెక్టర్ కొరడా ఝుళిపించారు. సెక్షన్ 22(ఎ) ప్రకారం దానిని నిషేధిత భూమిగా కలెక్టర్ లక్ష్మీశ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి క్రయ విక్రయాలు జరగకుండా అడ్డుకున్నారు. దీంతో సుమారు రూ.300 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని అందరూ కలిసి కాపాడుకున్నారు.

మాట్లాడుతున్న శంకర్, పక్కన జానయ్య, కృష్ణకుమార్

గత పది సంవత్సరాలుగా అన్యాక్రాంతమవుతున్న నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 6.67 ఎకరాల భూమిని కలెక్టర్ నిషేధిత భూముల కింద ఉత్తర్వులు ఇచ్చారు. ఇది అక్షరాలా పూర్వ విద్యార్థులు సాధించిన విజయమని సీపీఐ నగర కార్యదర్శి, కళాశాల పూర్వ విద్యార్థి దోనేపూడి శంకర్ అన్నారు. శనివారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు లంక జానయ్య మాట్లాడుతూ.. ఎన్ని బెదిరింపులు వచ్చినా, ప్రలోభాలకు గురిచేసినా తమ పోరాటం ఆపలేదని చెప్పారు. పదేళ్ల శ్రమ ఫలించిందని వ్యాఖ్యానించారు. సహకరించిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిధులు చిగురుపాటి యుగంధర్, చెరుకూరి కృష్ణకుమార్, ఆళ్ల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

6.67 ఎకరాలకు రక్షణ

రెండు వేల మంది విద్యార్థులతో ధర్నా

కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతో మంది అధికారులు, రాజకీయ నాయకులు, అధ్యాపక వృత్తిలో స్థిరపడినవారందరిని సమీకరించి 2017లో పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేశాం. కబ్జా కోరల్లో చిక్కుకున్న కళాశాల స్థలంలో అప్పట్లోనే సుమారు రెండు వేల మంది విద్యార్థులతో ధర్నా చేశాం. ఇది కళాశాల స్థలమని నగర ప్రజలందరికీ తెలిసేలా పోరాటం ఆరంభించాం. అప్పటి నుంచి పోరాటాలు చేస్తూనే వచ్చాం. ఇప్పటికి మా శ్రమ ఫలించింది. - వెలగా జోషి, పూర్వ విద్యార్థి

కలెక్టర్‌కు కృతజ్ఞతలు

అక్రమార్కులపై దశాబ్ద కాలం నుంచి పోరాడుతూ.. పూర్వ విద్యార్థులు సాధించిన విజయం. ప్రభుత్వ కళాశాల స్థల భూములు గత 50 సంవత్సరాల నుంచి కబ్జాదారుల చెరలో ఉంది. ప్రస్తుత కలెక్టర్ ఆదేశాల మేరకు 22(ఎ) నిషేధిత భూముల పరిధిలోకి రావడం.. విద్యార్థి పోరాట విజయంగా భావిస్తున్నాను. కలెక్టర్ జి.లక్ష్మీశకు ధన్యవాదాలు. - దోనేపూడి శంకర్, పూర్వ విద్యార్థి

ఎన్నో బెదిరింపులు, ప్రలోభాలు..

పోరాటం చేస్తున్న మాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. ప్రలోభాలకు పాల్పడినా తలొగ్గలేదు. కళాశాల భూమి స్థలంలో అడుగుపెట్టకూడదని ఆక్రమణదారులు కోర్టు ఆర్డర్ తీసుకొచ్చినా.. పోరాటాన్ని సమష్టిగా కొనసాగించాం. నిషేధిత భూమి కింద కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. - లంకా జానయ్య, పూర్వ విద్యార్థి

ఇది సమష్టి విజయం

ఇది అందరి విజయం. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఎంతో మంది వామపక్ష మేధావులు, నాయకులను ప్రపంచానికి అందించిన కళాశాల స్థలం.. కబ్జాదారుల కోరల్లో చిక్కుకొని విలవిల్లాడింది. ఎంతో మంది సహకారంతో రాజకీయాలకతీతంగా సాగించిన పోరాటంలో విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది. - చిగురుపాటి యుగంధర్, పూర్వ విద్యార్థి

పెళ్లి సంబంధాలు కోసం చూస్తున్నారా
కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు కమ్మ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (6 జులై 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బెంజ్ సర్కిల్(విజయవాడ సిటీ): విజయవాడ ఎంజీ రోడ్డులోని శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శన, మగ్గాల ఉత్పత్తులు అందుబాటులో ఉంచామని తెలిపారు. వేలాది రకాల పట్టు, కాటన్ డిజైన్ దుస్తులు, డిజైనర్ చీరలు, బ్లౌజ్, కుర్తీలను నేత కార్మికుల నుంచి 50 శాతం వరకు తగ్గింపుతో విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో పేరున్న సిల్క్, బనారస్, పట్టు, సిఫాన్, చీరలు, బ్లాక్ ప్రింట్ చీరలు లభిస్తున్నాయన్నారు. ప్రదర్శన ఈ నెల 7వ తేదీ రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఉంటుందని, ప్రజలు సందర్శించాలని కోరారు. ప్రవేశం ఉచితం అని తెలిపారు.

'తెలుగు భాష ప్రాచీనతకు శాసనాలే ఆధారాలు' పుస్తకావిష్కరణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి రచించిన 'తెలుగు భాష ప్రాచీనతకు శాసనాలే ఆధారాలు' అనే పుస్తకాన్ని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయ అమెరికాలో నిర్వహిస్తున్న తానా సభలో శనివారం ఆవిష్కరించారు. ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్, రాజ్య సభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ ప్రతినిధి వాసిరెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివనాగిరెడ్డిని నిర్వాహకులు సత్కరించారు.

పుస్తకావిష్కరణలో డాక్టర్ నోరి దత్తాత్రేయ, లక్ష్మీప్రసాద్, శివనాగిరెడ్డి, మురళీమోహన్

10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల పదో తేదీన జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్) నిర్వహించనున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈ విషయమై నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించగా, ఈ ఏడాది ప్రైవేటు విద్యా సంస్థల్లోనూ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యమని చెప్పారు. 1,500 పాఠశాలల నుంచి 2 లక్షల మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరవుతారని వెల్లడించారు. ఈ ఏడాది జూనియర్ కళాశాలల్లోనూ నిర్వహించనున్నట్టు చెప్పారు. 186 జూనియర్ కళాశాలల్లో 78,162 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రులకు వారి పిల్లలే ఆహ్వానాలు అందిస్తారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులనూ ఆహ్వానిస్తారు. ఆయా పాఠశాలల్లో చదివి, ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని ఆహ్వానించి సత్కరిస్తారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తారు.

తల్లి పేరిట ఒక మొక్క

పాఠశాల ఆవరణ లేదా వారి ఇంటి వద్ద తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్‌గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీని కోసం లీప్ యాప్‌లో లాగిన్ అయి, వారి పేరు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బి.ప్రభాకర్, సమగ్ర శిక్ష అధికారి జి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ యూకో బ్యాంక్, జోనల్ కార్యాలయం, విజయవాడ

ఆవరణ కావలెను

ప్రస్తుతం ఉన్న శాఖను తరలించుటకు విజయవాడ, లబ్బీపేట ప్రాంతంలో ముఖ్యంగా గ్రౌండ్‌ఫ్లోర్ నందు 1000 - 1200 చ.అ. కార్పెట్ ఏరియా గల ఆవరణను బ్యాంక్ అద్దెకు తీసుకోదలచినది. వివరాలను యూకో బ్యాంక్, వెంకటేశ్వరపురం శాఖ నుండి పొందవచ్చును లేదా ucobank.com వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. నిర్ణీత నమూనాలో సీల్డు కవరు నందు దరఖాస్తు దాఖలుకు చివరి తేదీ: 19.07.2025. వివరాలకు సంప్రదించండి: 7702399257, 9849963636 లేదా 7097079529.
డిప్యూటీ జనరల్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం 1951 యొక్క LXIII క్రింద చేర్చబడినది)
విజయవాడ బ్రాంచి :1వ అంతస్తు, ప్లాటు నెం.ఓహెచ్‌టి-2, యల్ఆర్-3, ఇండస్ట్రియల్ పార్క్, జవహర్ ఆటోనగర్, విజయవాడ-520007, ఫోన్: 0866-2463934, 9491285898, E-mail: vijayawada@apsfc.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద విక్రయ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)) సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద లభ్యమైన అధికారాలను వినియోగిస్తూ తనఖాదారుల యొక్క దిగువ వివరించిన సెక్యూర్డు చరస్థిరాస్తుల స్వాధీనతానుసారం ప్రజానీకానికి మరియు సంబంధిత ఋణగ్రహీత, హామీదారు, వారి వారసులు/ప్రతినిధులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC) యొక్క అధీకృత అధికారి దిగువ చరస్థిరాస్తుల అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "అక్కడ ఏది ఉంటే అది" మరియు "ప్రశ్నించుటకు వీలులేని" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము ది.30-06-2025 నాటికి రూ.8,11,32,145/- పై॥ (అక్షరాల ఎనిమిది కోట్ల పదకొండు లక్షల ముప్పైరెండు వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఋణగ్రహీత/ హామీదారుల నుండి రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, విజయవాడ బ్రాంచ్ వారిచే ఇ-వేలం ద్వారా చరస్థిరాస్తులు విక్రయించబడును.

డిమాండ్ నోటీసు తేది : 19-10-2021 స్వాధీనత తేది : 15-06-2022

ఋణగ్రహీత/ హామీదారు యొక్క పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (రూ. లక్షలలో)	ధరావత్తు ధర (రూ. లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం
ఋణగ్రహీత : మెస్సర్స్ ఆర్ కె ఎంటర్‌ప్రైజెస్ (హోటల్ ఇందిర గ్రాండ్), ఆర్.యస్. నెం.163/1ఎ, 164, డి.నెం.లు : 14-117, 14-123 & 14-124, స్టేషన్ రోడ్డు, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా - 521301. (భాగస్వామ్య సంస్థ/ ఋణగ్రహీత) 1) పార్టనర్/హామీదారు : శ్రీ చలసాని ఇందిర రమణారావు, తండ్రి : శ్రీ వెంకట సత్యనారాయణ రావు, డి.నెం. 14-127, స్టేషన్ రోడ్డు, గుడివాడ - 521301, కృష్ణా జిల్లా. 2) పార్టనర్/హామీదారు : శ్రీమతి చలసాని కళ్యాణి లీల, భర్త : చలసాని ఇందిర రమణారావు, డి.నెం. 14-127, స్టేషన్ రోడ్డు, గుడివాడ - 521301, కృష్ణా జిల్లా.	ఎ) భూమి, భవనములు & యంత్రసామాగ్రి : భూమి : కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, స్టేషన్ రోడ్డు, డి.నెంలు: 14-117, 14-123 & 14-124, ఆర్.యస్.నెం. 163/1ఎ, 164 లోని 1031.00 చ॥గ॥ల విస్తీర్ణం. భవనములు : స్టిల్ట్ (6176 చ॥అ॥) + గ్రౌండ్ + 3 పైన అంతస్తులు (ప్రతి ఫ్లోర్ 5430 చ॥అ॥లు), పెంట్ హౌస్, ఎసి షీట్ షెడ్లు (2 నెం.లు), ప్రహరీ గోడ, ఎలక్ట్రిఫికేషన్, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ మొ॥నవి. యంత్రసామాగ్రి : ఎయిర్ కండీషనర్స్, లిఫ్ట్‌లు (2), జనరేటర్, సోలార్ వాటర్ హీటర్, కిచెన్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ & ఫిక్చర్స్, క్రాకరీ & కట్లరీ, లెనిన్ మొ॥వి	ఎ) 524.07	ఎ) 65.51	రూ.50,000/-
	బి) యంత్రసామాగ్రి (Only): ఎయిర్ కండీషనర్స్, లిఫ్ట్‌లు (2), జనరేటర్, సోలార్ వాటర్ హీటర్, కిచెన్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ & ఫిక్చర్స్, క్రాకరీ & కట్లరీ, లెనిన్ మొ॥వి	బి) 50.73	బి) 6.34	రూ.20,000/-

టెండరు ఫారం ధరావత్తుతో సమర్పించుటకు ఆఖరు తేది : 05-ఆగష్టు-2025 న సా॥ 5.00 గం॥లకు
ఆస్తులు పరిశీలన కొరకు తేది మరియు సమయం : తేది.29-జూలై-2025 నుండి
వేలము యొక్క తేది మరియు సమయం : ఈ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా 08-ఆగష్టు-2025న ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు, ప్రతి 5 ని॥ల కాలవ్యవధితో అపరిమితంగా పొడిగింపుతో జరుగును.
ఈ వేలం టెండర్ ఫారం, డిక్లరేషన్, జనరల్ నియమనిబంధనలు ఆన్‌లైన్ వేలం అమ్మకం కలిగిన ఈ వేలం బిడ్ డాక్యుమెంట్ వెబ్ పోర్టల్స్ : https://esfc.ap.gov.in and https://bankauctions.in ద్వారా లభించును. ఆసక్తి గల బిడ్డర్లు వారి బిడ్స్ సమర్పించుటకు మరియు ఈ-వేలం లో పాల్గొనుటకు ముందు మరిన్ని వివరములు, నియమనిబంధనలు వెబ్ పోర్టల్స్ ద్వారా తెలుసుకొనవచ్చును.
ప్రతి టెండరుదారు అమ్మకం యొక్క నియమనిబంధనలను అంగీకరించి బద్ధులై ఉంటారని భావించవలసివస్తుంది.
ధరావత్తు NEFT/RTGS ద్వారా ఈ క్రింది అకౌంట్‌లో చెల్లించవలెను. బెనిఫిషియరీ పేరు : APSFC, బ్యాంక్ పేరు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రింగ్ రోడ్ బ్రాంచ్, విజయవాడ, కరెంట్ అకౌంట్ నెం.013411011000573 (IFSC Code: UBIN0801348).
మరిన్ని వివరములకు/ సందేహాల నివృత్తికి ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం. 9491285898 నందు సంప్రదించగలరు.
ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి
తేది : 05-జూలై-2025 ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, విజయవాడ బ్రాంచ్.

కృష్ణా తీరం.. సంపద కేంద్రం

సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్. పక్కనే ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, శ్రీరాంరాజగోపాల్, కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నది తీరంలోని ఎన్టీఆర్ జిల్లాను సంపద కేంద్రంగా మార్చాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. జగ్గయ్యపేటలో వివిధ వనరులు అందుబాటులో ఉన్నాయి. రాజధానికి రైల్వే లైను అనుసంధానం జిల్లా నుంచి వెళుతోంది. మైలవరం నియోజకవర్గం సెమీ అగ్రి ఏరియాగా మారనుంది. కృష్ణా నది సహా పలు ప్రాంతాలను పర్యాటకపరంగా అభివృద్ధి చేయడానికి అనువైన అవకాశాలున్న నేపథ్యంలో దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. పశుసంవర్ధక, ఉద్యాన, పరిశ్రమల పరంగానూ పురోగతి సాధించాల్సి ఉందన్నారు. జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్‌పై నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. సమీక్షలో, అనంతరం మీడియాతోనూ మంత్రి మాట్లాడారు. 2047 సంవత్సరం నాటికి రూ.18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం కావాలన్నారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశం ఉన్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రకృతి వ్యవసాయం, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యంత్రీకరణ తదితరాలపై చర్చించారు.

యువతకు ఉపాధి అవకాశాలు

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమన్నారు. ఆటోనగర్‌లో ఆటో మొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు ముఖ్యమన్నారు. నగరంలో సేవా రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని వివరించారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ జి.లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఏడు నియోజకవర్గాల ప్రణాళికలను ప్రత్యేక అధికారులు వివరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్, కొలికపూడి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభి రామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జేసీ ఎస్.ఇలక్కియా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, సీపీవో వై.శ్రీలత, ప్రత్యేకాధికారులు జి.మహేశ్వరరావు, టి.వెంకట సతీష్, డి.చంద్రశేఖర్, విజయకుమారి, రవీంద్రరావు, ఎం.హనుమంతరావు, పి.బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

నగరంలో చెడ్డీగ్యాంగ్?

- విల్లాలో 209 గ్రాముల బంగారం చోరీ
- యజమానులు నిద్రపోతుండగానే ఘటన

ఈ కిటికీ అద్దాలు తీసి దొంగలు లోపలికి ప్రవేశించారు..

పోలీసు జాగిలంతో తనిఖీలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలోని విశాఖపట్నం రైల్వేట్రాక్ సమీప విల్లాల్లో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ చోరీ జరిగింది. బాత్‌రూం కిటికీ అద్దాలు తీసి లోనికి ప్రవేశించిన దొంగలు.. ఇంట్లో యజమానులు నిద్రపోతుండగానే 209 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20వేల నగదు చోరీ చేశారు. గుణదల, సీసీఎస్ పోలీసులను ఉరుకులు పెట్టించిన ఈ ఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి... గుణదల స్టార్ విల్లా-11లో ఉంటున్న వైట్ల సురేష్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా.. అలమారా తెరిచి ఉంది. నగల బాక్సులు నేలపై పడి ఉన్నాయి. అందులో బంగారం కనిపించలేదు. బాత్‌రూమ్‌లోని కిటికీ అద్దాలు తొలగించి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు వెంటనే వచ్చేశారు. నేరం జరిగిన తీరును బట్టి.. అంతర్ రాష్ట్ర ముఠా పని అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. కిటికీల నుంచి లోపలికి ప్రవేశించి గుట్టుచప్పుడు కాకుండా నేరాలు చేసేది చెడ్డీ గ్యాంగ్ మాత్రమే అని పోలీసులు అంటున్నారు. నేరం జరిగిన విల్లాకు సమీపంలోని మరో విల్లా కిటికీ ఇనుప మెష్ విరగకొట్టి ఉంది. అక్కడ నేరం చేసేందుకు ప్రయత్నించి ఉంటారని, కుదరక వెనక్కి వెళ్లిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

సీసీ కెమెరాలో నిక్షిప్తం...: పోలీసులు స్థానిక సీసీ కెమెరాలను పరిశీలించారు. ముగ్గురు ఆగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వచ్చినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో బయటకు వెళ్లిపోయినట్లు రికార్డు అయి ఉంది. ఈ తరహా నేరాలకు పాల్పడేది చెడ్డీ గ్యాంగ్ అని అనుమానిస్తున్నారు. నగరంలోకి వీరు ప్రవేశించి ఉండొచ్చని సీసీఎస్ పోలీసులు అంచనాకు వచ్చారు. ఒక ప్రాంతానికి వచ్చిన వీరు.. వరుస నేరాలు చేసుకుని వెళ్లిపోతారని అంటున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

సోలార్ ఫెన్సింగ్ ధ్వంసం ... : నేరం జరిగిన విల్లాల సముదాయంలో రక్షణ ఏర్పాట్లు లోపభూయిష్టంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. విల్లాల చుట్టూ రక్షణగా సోలార్ ఫెన్సింగ్ ఉంది. దాని వెనుక వైపు ఫెన్సింగ్ ధ్వంసం కాగా.. దాన్ని బాగు చేయించలేదు. మరో చోట గోడ పడిపోయింది. నిందితుల ఆచూకీ కనిపెట్టేందుకు వచ్చిన పోలీస్ జాగిలం కూడా ఈ ప్రాంతం గుండా బయటకు వెళ్లింది. అంటే నేరం చేసిన వారు ఇటువైపు నుంచే పారిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలో వేలిముద్రలు సేకరించారు. సెంట్రల్ ఏసీపీ దామోదర్, సీసీఎస్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. సురేష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో రూ.43 లక్షల పరిహారం

జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామకు చెందిన షేక్ అమీనాబేగంకు కోదాడకు చెందిన గల్ఫ్ సమరంతో వివాహమైంది. వీరికి అయిదేళ్ల కుమారుడు షేక్ హిమాన్షు ఉన్నాడు. రెండేళ్ల కిందట కుమారుడి జన్మదినం రోజున.. నందిగామ శివారు అనాసాగరం వద్ద హైవే బైపాస్ రోడ్డులో నడిచి వెళ్తున్న గల్ఫ్ సమరం(28)ను ఆటో ఢీకొట్టడంతో మృతిచెందాడు. దీనిపై నందిగామ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. దీనికి సంబంధించి నందిగామ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లా అదనపు న్యాయమూర్తి కోర్టు న్యాయాధికారి పి.శ్రీనివాసరావు సమక్షంలో అమీనాబేగంకు రూ.43 లక్షల నష్ట పరిహారం చెల్లించేలా హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో బీమా సంస్థ అంగీకరించింది. సదరు మహిళ రూ.45 లక్షలు కోరగా రూ.43 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాలు సమ్మతితో నష్టపరిహారం మంజూరు పత్రాలను అమీనాబేగంకు న్యాయమూర్తి అందజేశారు. దీంతో ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో న్యాయవాది కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అమీనాబేగంకు పరిహారం మంజూరు పత్రాలు ఇస్తున్న ఏడీజే శ్రీనివాసరావు

పలు మండలాల్లో తేలికపాటి వర్షాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్ : జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. కంచికచర్లలో 5 మి.మీ., వీరులపాడు 4.2, జి.కొండూరు 3.4, ఇబ్రహీంపట్నం 2.8, విజయవాడ గ్రామీణ 2.4, మైలవరం 2, విజయవాడ సెంట్రల్, పశ్చిమ 1.8, విజయవాడ ఉత్తరం 1.6, విజయవాడ తూర్పులో 1.4 మిల్లీ మీటర్ల మేర వర్షం పడింది.

భార్యను తీసుకెళ్లాడని అనుమానం.. కత్తితో దాడి

హేమంత్‌నాయక్

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడులో శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడేనికి చెందిన గుగులోతు హేమంత్‌నాయక్ అనే యువకుడిపై హత్యాయత్నం జరిగింది. అతనిపై ప్రత్యర్థులు కత్తులతో మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారు. సంఘటన జరిగిన సమయంలో సమీప ప్రజలు చేరడంతో అతను ప్రాణాలతో బయటపడి విజయవాడలోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌లో చికిత్సకు తీసుకుంటున్నాడు. తిరువూరు సీఐ కె.గిరిబాబు తెలిపిన వివరాల మేరకు భద్రాద్రి కొత్తగూడేనికి చెందిన గుగులోతు తెండూల్కర్ నాయక్ భార్యతో హేమంత్‌నాయక్ సన్నిహితంగా ఉంటున్నాడని గత ఆరు నెలలుగా ఇద్దరి మధ్య వివాదం జరుగుతోంది. కొత్తగూడెం పోలీసులు, పెద్దలు ఇరు కుటుంబాలకు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. తదుపరి తెండూల్కర్‌నాయక్ తన కుటుంబాన్ని విజయవాడకు తీసుకువచ్చి ఇక్కడే నివసిస్తుండగా శుక్రవారం తన భార్య కనిపించకపోవడంతో.. ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో వారికి హేమంత్‌నాయక్ కనిపించగా అతడే ఆమెను తీసుకెళ్లి ఉంటాడని అనుమానించి శుక్రవారం సాయంత్రం నుంచి వెంటాడుతున్నారు. అనంతరం విజయవాడ నుంచి కొత్తగూడేనికి కారులో వెళ్తున్న హేమంత్‌నాయక్‌ను.. తెండూల్కర్ కుటుంబ సభ్యులు మరో కారులో వెంటాడి చీమలపాడు వద్ద ఆపి కత్తులతో దాడికి దిగారు. వారి నుంచి తప్పించుకుని ఆస్పత్రిలో చేరిన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ.కొండూరు పోలీస్‌స్టేషన్‌లో దాడి చేసిన ఆరుగురిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. సంఘటనపై దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేస్తామని చెప్పారు.

గేమ్‌ఛేంజర్లుగా.. మ్యాజిక్ డ్రెయిన్లు

కలెక్టర్ లక్ష్మీశకు వివరిస్తున్న డ్వామా పీడీ రాము

సోమవరం (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: భూగర్భ జలాల పెంపు, మురుగు నీటి సమస్య పరిష్కారానికి పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్లు గేమ్ ఛేంజర్లుగా మారనున్నాయని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం మండలంలోని సోమవరంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్లను డ్వామా పీడీ ఎ.రాముతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాంక్రీట్ ఛానల్(సీసీ) డ్రెయిన్ల బదులు తక్కువ ఖర్చుతో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తే పారిశుద్ధ్యం మెరుగుపడి ప్రజలు ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. మీటరు పొడవు సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.4 వేలు ఖర్చవుతుందని, అదే మ్యాజిక్ డ్రెయిన్ అయితే రూ.వెయ్యితో నిర్మించవచ్చన్నారు. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తామని చెప్పారు. గ్రామంలో మిగిలిన సిమెంటు రహదారుల వెంట ఈ తరహా డ్రెయిన్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటారు. ఉపాధిహామీ పథకం ప్లాంటేషన్ జిల్లా మేనేజరు ఉషారాణి, ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు, ఉపాధిహామీ పథకం ఏపీడీ ఎన్.శ్రీనివాసరావు, ఏపీవో శరత్‌బాబు, ఈవోపీఆర్డీ నామేశ్వరరావు, తెదేపా నాయకులు ఉప్పుకొండూరు గురుప్రసాద్, మల్నీడి శ్యామ్‌ప్రసాద్, పల్లెకంటి ప్రభుదాసు, యోగానందం తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థులకు న్యాయం చేయండి

ఆందోళనకారులతో మాట్లాడుతున్న రామకృష్ణ

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన విద్యార్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ధర్నా చౌక్‌లో ఆందోళనలు చేస్తున్న వైద్య విద్యార్థులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆటలాడడం మానుకోవాలని కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదివి, ఏపీలో ఎన్ఎంసీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. వీరికి సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకపోతే పీజీ చేసేందుకు అవకాశం ఉండదన్నారు. ఇప్పటికే ఏడాది సమయం వృథా అయిందని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

లీగల్ నోటీసు

నా క్లయింట్ కె.వి.ఆర్. కన్‌స్ట్రక్షన్స్, విజయవాడ, తరపున మేనేజింగ్ పార్టనర్ కుందేరు రామప్రసాద్ గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము యావన్మందికి తెలియజేయునది. ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని ది. 09-01-2018న విజయవాడ వాస్తవ్యులు శ్రీ ఈడుపుగంటి బుచ్చిబాబు, శ్రీమతి ఈడుపుగంటి హేమలత మరియు శ్రీమతి కోనేరు పద్మజ అనువార్ల వద్ద క్రయ అగ్రిమెంటు పొంది ఉన్నారని సదరు అగ్రిమెంట్‌ను అనుసరించి, నా క్లైంట్ సంబంధిత అనుమతులు పొంది, అధిక ధనము వెచ్చించి ప్లాట్లుగా మార్పు చేసి (wide proceedings no: 1168/5375/LP/IPTM/IBHPTM/2018), అధిక క్రయ ప్రతిఫలమును పై వ్యక్తులకు జమచేసి ఉన్నారని, అయినప్పటికీ సదరు క్రయ అగ్రిమెంట్‌కు భిన్నముగా సంబంధిత ఒరిజినల్ దస్తావేజులు నా క్లయింట్‌కి తెలియకుండా ఇతరుల వద్ద తనఖా చేసి, నా క్లైంటు అనారోగ్య పరిస్థితులకు కారణం అయ్యి మరియు అనారోగ్య పరిస్థితులను ఆసరాగా చేసుకొని నా క్లైంట్ హక్కులకు భిన్నముగా చట్ట వ్యతిరేకంగా కొన్ని ప్లాట్లు అమ్మినట్టుగా నా క్లైంట్ దృష్టికి వచ్చినది. సదరు చర్యలు పై నా క్లయింట్ చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రయత్నంలో ఉన్నారని, కనుక సదరు షెడ్యూలు ఆస్తిపై ఉన్న అగ్రిమెంట్ కి వ్యతిరేకంగా ఎవరైనా క్రయ లావాదేవీలు జరిపిన, నా క్లైంట్ తీసుకునే సివిల్ లావాదేవీలకు మరియు క్రిమినల్ కంప్లైంట్‌లకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

షెడ్యూల్ ఆస్తి: ఎన్టీఆర్ జిల్లా (పూర్వం కృష్ణా జిల్లా)లోని, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో, ఇబ్రహీంపట్నం ఉప రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, సర్వే నెం. 212/2a, 212/2, 211/1a లలో, మొత్తం Ac. 10-23 సెం.ల వ్యవసాయ రహిత ఖాళీ భూమి (Easement హక్కులతో కూడిన), 49.513.2 చదరపు గజాలలో విస్తరించి, క్రింది సరిహద్దులతో ఉన్న భూమి: **తూర్పు:** పవిత్ర సంగమం రోడ్, **పడమర:** జోగి వెంకటేశ్వరరావు లేఅవుట్, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** బాలా మాస్టర్ లేఅవుట్

Sd/- G. SAI KRISHNA, Advocate,
D.No. 9-11-6, Savithru Peta, 15h Ward,
Tanuku Road, Tadepalligudem-534 102
Cell:98483 77977.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కొండపల్లి: 8008574656, మైలవరం: 80085 74705

? చెవుటూరు గ్రామం బాపూజీ కాలనీలో మురుగు కాలువల్లో పూడిక తీయక అధ్వానంగా తయారై దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నాం. కె.దినేష్, గ్రామస్థుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. తక్షణమే సిబ్బందిని పంపించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **-రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, జి.కొండూరు**

స్పందనకు వందనం

★ కొండపల్లికి నుంచి ఈలప్రోలుకు వెళ్లే దారిలో కంప చెట్లు దట్టంగా పెరిగి రహదారి కనిపించడం లేదని స్థానికులు తెలిపిన సమస్యపై పురపాలిక సిబ్బంది స్పందించారు. ఆ రహదారి మొత్తం ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించారు. **-న్యూస్‌టుడే, కొండపల్లి**

★ పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో 18 వార్డులో రహదారిపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును పురపాలిక కమిషనర్ మనోజ దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి పురపాలిక కార్మికులతో రహదారిపై చెత్త తొలగింపును తనిఖీ చేశారు.

★ పట్టణంలోని 5 వార్డులో చెత్త నిర్వహణపై స్థానికులు చేసిన ఫిర్యాదును కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి స్వీయ పర్యవేక్షణలో పురపాలిక కార్మికులతో తడి పొడి చెత్త సేకరణ చేయించారు.

★ పట్టణంలోని 14వ వార్డు యాదవ బజార్ డ్రెయినేజీలో తొలగించిన పూడిక మట్టి రహదారిపై అపరిశుభ్రంగా ఉందని స్థానికులు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి బుర్రి జగదీష్ స్పందించి పురపాలిక కార్మికులతో శుభ్రం చేయించారు.

★ పట్టణంలోని 3వ వార్డు బొమ్మల బజార్‌లో రహదారి పక్కన పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందిగా ఉందని స్థానికుల సమస్యను పారిశుద్ధ్య అధికారులకు తెలుపగా స్పందించారు. కార్మికులతో పిచ్చి మొక్కలు తొలగింపజేశారు.
-న్యూస్‌టుడే, తిరువూరు

★ స్థానిక పంచాయతీ 2 వార్డులోని సిమెంట్ రహదారి వెంట ఉన్న డ్రెయినేజీలో పెరిగిన పిచ్చికాడ వల్ల మురుగు పారుదల సక్రమంగా జరగడంలేదని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు తెలిపిన సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఎస్.రమారావు స్పందించారు. శనివారం పంచాయతీ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. **-న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

నట్టల నివారణ మందుల పంపిణీ

మొర్సుమిల్లి(మైలవరం), న్యూస్‌టుడే: మండలంలోని మొర్సుమిల్లిలో శనివారం పుల్లూరు పశువైద్యాధికారి సుమంతరెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. సీజనల్‌గా వ్యాపించే వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు మోతళ్ల వెంకట సుబ్బారావు, చిన నరసింహారావు, విష్ణువర్ధనరావు, చల్లా సుబ్బారావు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై దృష్టి సారించాలి

మైలవరం, న్యూస్‌టుడే: అన్ని మతాలకు సంబంధించిన ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రతపై నిర్వాహకులు దృష్టి సారించాలని సీఐ దాడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. భద్రతా అంశాలకు సంబంధించి ఆయా మత పెద్దలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో స్థానిక సీఎంఆర్ కన్వెన్షన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి చోటా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలన్నారు. పట్టణంలో గల దుకాణాల్లో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు కేవలం వారి దుకాణాలకే పరిమితం చేస్తున్నారని, రహదారి కన్పించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నేర పరిశోధనలో సీసీ కెమెరాల అవసరం ఎంతైనా ఉందని వివరించారు. కార్యక్రమంలో ఎస్సై కె.సుధాకర్, ఛాంబర్ అధ్యక్షుడు చలవాది మధు, లయన్స్ క్లబ్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

యోగా సాధనతో ఒత్తిడి దూరం

కొండపల్లి, న్యూస్‌టుడే: నిత్య యోగా సాధనతో ఒత్తిడి దూరమవుతుందని యోగా గురువు జనార్దన్ అన్నారు. విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శాంతి వన్ యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు.

రాజుల కోట.. ఏదీ రాచబాట..?

అభివృద్ధికి నోచని కొండపల్లి కోటకు వెళ్లే రహదారులు

కొండపల్లి, న్యూస్‌టుడే

అత్యంత చారిత్రాత్మక గుర్తింపు కలిగిన కొండపల్లి కోటకు ఇప్పటికీ సరైన మార్గం లేదు. 13వ శతాబ్దంలో ఏర్పడిన ఈ కోటలో అనేక రహస్యాలు నిక్షిప్తమై ఉన్నాయి. ఆయా పనులు జరుగుతున్న ప్రతిసారీ ఏదో కొత్త విషయం బాహ్య ప్రపంచానికి తెలుస్తూనే ఉంది. అయితే కోటకు చేరుకునేందుకు ప్రధానమైన రాళ్ల మెట్ల మార్గం దాదాపుగా కనిపించకుండా పోయింది. కొండపల్లి కోటను ఈ తరానికి తెలియజేయడానికి అనేక ఆధునిక కార్యక్రమాలు చేపట్టినా మార్గం విషయంలో మాత్రం అడుగు ముందుకు వేయలేదు.

కాలక్రమేణా మరుగున: ఈ కోటపైకి చేరేందుకు మూడు మార్గాలు ఉన్నా...

బిన్నీ కంపెనీ వేసిన ఘాట్ రోడ్డు

ఒక్క టీవీ టవర్ రోడ్డే అందరికీ ఉపయోగపడుతుంది. 13వ శతాబ్దం రాజుల పాలనలో ఏర్పాటు చేసిన రాళ్ల మెట్ల మార్గం, స్వాతంత్ర్యం అనంతరం సత్రెమ విగ్రహం నుంచి ఏర్పాటైన బిన్నీ కంపెనీ ఘాట్ రోడ్డులో పిచ్చిచెట్లు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి. రాళ్ల మెట్ల మార్గం మాత్రం దాదాపు శతాబ్దాల కాలం వరకూ ముగుగలో ఉంది. రాచరిక పాలనలో ఏర్పాటైన ఈ మార్గం నుంచే గుర్రాలు, ఏనుగులతో గ్రామస్థులు సైతం కోటకు చేరుకునేవారు. ఇవిలా ఉంటే అనంతరం ఏర్పడిన బిన్నీ కంపెనీ రోడ్డు 1985 వరకూ అందరికీ అందుబాటులో ఉంది. ఈ మార్గం నుంచి లారీలు, ఇతర వాహనాలు కోట వద్దకు వెళ్లేవి. బిన్నీ కంపెనీ తవ్వి తీసిన బెరల్ ఓర్‌ను లారీల్లో ఇక్కడి నుంచి ఓడ రేవులకు తరలించేవారు. కాల క్రమంలో ఇది పూర్తిగా కనిపించకుండాపోయింది.

ప్రత్యామ్నాయంగా టీవీ టవర్ రోడ్డు: కొండపల్లి కొండలపై టీవీ టవర్‌ను ఏర్పాటు చేసే క్రమంలో తారు రోడ్డు వేసేందుకు ఆయా శాఖలు అంచనాలు రూపొందించి ఆ రోడ్డును ఇబ్రహీంపట్నం బూడిద చెరువు మీదుగా ఏర్పాటు చేశారు. దీంతో దాదాపు 45 ఏళ్ల నుంచి ఆ తారురోడ్డు నుంచి అందరూ రాకపోకలు సాగిస్తూ కోటను సందర్శిస్తున్నారు.

ప్రతిపాదన వచ్చినా: 2004లో ఉడా ఛైర్మన్‌గా ఉన్న కొల్లి శారద మెట్ల మార్గం ఆధునికీకరించడం, రోప్ వే ఏర్పాటు చేయడం వంటి పనులను కొండపల్లిలో నిర్వహించాలని రూ.50లక్షలతో ప్రతిపాదనలు పంపారు. ఆ సమయంలో అధికారులు మారడంతో ప్రారంభమైన పనులు సైతం నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఎవరూ దీనిపై దృష్టి సారించలేదు.

కోటకు ఉన్న రాళ్ల మెట్ల మార్గం

ఇది ఎంతో అవశ్యకత: కొండపల్లి బొమ్మల కళా వైభవాన్ని, కోటకు చేరుకునే మెట్ల మార్గం, బిన్నీ కంపెనీ మార్గాలు అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇటీవల మెట్ల మార్గం నుంచి కోటకు చేరుకున్న కలెక్టర్ లక్ష్మీశ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రాధాన్య క్రమంలో పర్యాటక, పురావస్తు శాఖల అనుసంధానంతో దీనిపై ప్రణాళిక చేస్తామని ఆయన చెప్పారు.

అమ్మవార్లకు శాకంబరి అలంకరణ

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా మండలంలోని ఊటుకూరు కోదండ రామాలయంలో శనివారం దేవతామూర్తులకు శాకంబరి అలంకరణ చేశారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి మూలవిరాట్లకు మల్లెలతో అలంకరించారు. రాజ్యలక్ష్మి, గోదాదేవి అమ్మవార్లను వివిధ రకాల కూరగాయలతో అలంకరించిన గ్రామస్థులు దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు ప్రసాదం పంపిణీ చేశారు.

ఊటుకూరు రామాలయంలో గోదా.. రాజ్యలక్ష్మి మూలవిరాట్లు

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్థానిక కేడీసీసీ బ్యాంకు సమీపంలో రూ.3 లక్షల మండల పరిషత్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ ప్రారంభించారు. ఆ ప్రాంత వాసుల అభ్యర్థన మేరకు 100 మీటర్ల పొడవుతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి మండలి అరుణ, పీఆర్ ఏఈ సాంబశివరావు, నాయకులు వి.రాంబాబు, వి.సాంబశివరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రావూరి భరద్వాజ జయంతి

జి.కొండూరు, న్యూస్‌టుడే: జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి వేడుకలను గంగినేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సాహిత్యానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగరాజు, కె.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లిలోని శ్రీ విద్య దివ్యాంగుల సేవా సంస్థలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దండా శ్రావణిరెడ్డి, రఘునాధరెడ్డి, సురేష్, బుల్లిరాజు, సీహెచ్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

మురుగు ఇక్కట్లు తీరాయి

ఈనాడు కథనానికి స్పందన

స్థానిక దేవునిచెరువు ప్రధాన రహదారిపై నిలుస్తున్న మురుగు, వర్షపునీటి తొలగింపునకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. రహదారి నిర్మాణంలో నాయకుల బాధ్యతారాహిత్యంతో నీరు నిలుస్తున్న వైనంపై 'అటు ఇటు పల్లం.. ఇదెక్కడి విడ్డూరం' శీర్షికన శనివారం 'ఈనాడు' లో ప్రచురితమైన చిత్ర వార్తకు స్పందించారు. పల్లంగా మారిన మార్గంలో నీటిని మురుగు కాలువల్లోకి ప్రవహించేలా పూడిక తొలగించినట్లు కార్యదర్శి రఫి తెలిపారు. **-న్యూస్‌టుడే, మైలవరం**

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే: కాచవరం గ్రామంలో తెదేపా నాయకులు, కేతనకొండ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. అర్హత, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తున్నారన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లో ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నగదును పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవానీ, మహమ్మద్ ఇర్ఫాన్‌పాషా, పూర్వ సర్పంచి లేపాక్షిరావు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలతో ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు

వైభవంగా జగన్నాథ రథయాత్ర

గొల్లపూడి, న్యూస్‌టుడే: జగన్నాథ రథయాత్రను గొల్లపూడి గ్రామంలో శనివారం వైభవంగా నిర్వహించారు. జగన్నాథ మందిరం అధ్యక్షుడు దయానిధి ప్రభు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. రథంలో జగన్నాథుడు, బలభద్ర, సుభద్రల విగ్రహాలు కొలువుదీరాయి. అయ్యప్ప ఘాట్ వద్ద రథయాత్రను ప్రారంభించి స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామ తెదేపా నాయకులు బొమ్మసాని సుబ్బారావు, నర్రావాసులు అతిథులుగా పాల్గొన్నారు. హరేకృష్ణ భక్త బృందం వారితో సంకీర్తనలు, భజనలు, నాట్య ప్రదర్శనలు, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

సందడిగా భక్తుల కోలాటం..

అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి

సమ్మె కరపత్రాలు చూపుతున్న సిబ్బంది

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ అంగన్‌వాడీ హెల్పర్స్, వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సుప్రజ అన్నారు. కార్మిక లోకం ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధనకై కమ్యునిస్టు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు ఇబ్రహీంపట్నంలో శనివారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వేతన చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్, బుల్లెమ్మ, నిర్మల, ముంతాజ్, మణిమ్మ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానం.. అటు బండి తోలలేం

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఊటుకూరు ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. తారు రోడ్డు మట్టి రోడ్డుగా మారింది. గుంతలు ఏర్పడి వర్షం కురిసినప్పుడు నీరు నిలిచి అపరిశుభ్రంగా తయారవుతోంది. గుంతలకు మరమ్మతులు చేయించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి కల్లూరు వెళ్లే మార్గంలోని ఎస్‌బీఐ బ్యాంక్ వరకు ఇదే పరిస్థితి. నెమలి వెళ్లే రహదారి మలుపు వద్ద గుంతలో నీరు నిలిచి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతలు పూడ్చించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఊటుకూరు (గంపలగూడెం)**

వదిలేసినా పట్టించుకోరా..?

మురుగునీటి పారుదల సౌకర్యంలేని వాణిజ్య సముదాయం నుంచి వచ్చే వాడుక నీరంతా రోడ్డుపైకే చేరుతుండడంతో పుల్లూరు ప్రధాన రహదారి దుర్భరంగా మారుతోంది. చాలా కాలంగా సమీపంలో దుకాణాల నుంచి వచ్చే నీటిని ఏకంగా రహదారిపైకి వదిలేస్తున్నారు. బురదమయంగా మారిన మార్గం వల్ల ఇబ్బందులు పడుతున్న వైనాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా కనీస చర్యలు తీసుకోవడంలేదు. దీంతో వర్షాకాలంలో మరింత ఇబ్బందికరంగా మారుతోందని ప్రజలు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, మైలవరం

ఇది సీసీ రోడ్డులా ఉందా..?

కూనపరాజు పర్వ గ్రామంలోని గ్రంథాలయం కూడలిలో సీసీ రహదారి బురదకయ్యగా మారడంతో జనం ఇక్కట్లు పడుతున్నారు. ఈ రోడ్డు పల్లంగా ఉండడంతో కొద్దిపాటి వర్షం పడినా నీరంతా అక్కడికే చేరి పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ మరమ్మతులు చేసి రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

640 కేసుల పరిష్కారం

లోక్ అదాలత్‌లో జడ్జీలు సింధూర, సూర్యతేజ, పాల్గొన్న న్యాయవాదులు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 613 సివిల్, 27 క్రిమినల్ కేసులు పరిష్కారమైనట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి తెలిపారు. లోక్ అదాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జి ఎ.సింధూర, జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు జడ్జి కె.సూర్యతేజ పాల్గొని మొత్తం 640 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు టి.రామారావు, ఎస్.జనార్ధనరావు, ఆర్.శ్రీనివాసరావు ఎస్‌కే.సుభాని తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

మైలవరం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక న్యాయస్థానం పరిధిలోని 93 కేసులను పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఆయా కేసులను ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ఓ.అనూష ఆధ్వర్యంలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

గౌరవ వేతనం విడుదలకు వినతి

ఎ.కొండూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ కె.నాగలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. గత రెండేళ్లుగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం మంజూరు చేయడం చేయడంలేదని సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. జడ్పీటీసీ బి.గనియా, వైఎస్ ఎంపీపీ జి.శివారెడ్డి, ఎంఈవో కేశవరావు, ఏవో సాయిశ్రీ, పీఆర్ ఏఈ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి జరిమానా

తిరువూరు, న్యూస్‌టుడే: ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో అవకతవకలకు జరిగితే ఉద్యోగాలు ఊడిపోతాయని డ్వామా పీడీ ఎ.రాము హెచ్చరించారు. మండలంలో 2024 ఏప్రిల్-2025 మార్చి వరకు జరిగిన 1630 పనులపై రెండు రోజులు పాటు నిర్వహించిన సామాజిక తనిఖీల ప్రజావేదిక శనివారం రాత్రి ముగిసింది. మండల పరిధిలో జరిగిన సామాజిక తనిఖీల ద్వారా గుర్తించిన లోపాలపై సంబంధిత సిబ్బందికి రూ.8.25 లక్షలు రికవరీ, రూ.4.50 జరిమానా విధించినట్లు చెప్పారు. ఏపీడీ పార్థసారథి, ఎంపీడీవో రవిబాబు, ఏపీవో ఎస్.మాధవరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీపై అవగాహన ప్రదర్శన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీపై శనివారం అన్నేరావుపేట గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి బి.ప్రశాంతి తెదేపా నాయకులు బి.రమేష్, డి.వేణు, ఎన్.సత్తిబాబు, బి.గోపి, పాల్గొన్నారు.

తమ్ముడిని హతమార్చిన అన్నపై కేసు

తిరువూరు, న్యూస్‌టుడే: మద్యం తాగి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని హెచ్చరించినందుకు జరిగిన వివాదంలో అన్న చేతిలో తమ్ముడు హతమయ్యాడు. ఎస్సై కేవీజీవీ.సత్యనారాయణ శనివారం తెలిపిన వివరాలిలా..పట్టణానికి చెందిన చెన్నోజు సుబ్బాచారి(45) మద్యానికి బానిసై అనారోగ్యానికి గురికాగా ఇటీవల అతడి తల్లి శారద వైద్యం చేయించి మద్యం తాగవద్దని హితవు పలికారు. గత నెల 27న సుబ్బాచారి మళ్లీ తాగి ఇంటికి రావడంతో ఆమె పెద్ద కొడుకైన శ్రీనివాసాచారికి సమాచారం అందించగా అన్నాతమ్ముళ్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో అన్న శ్రీనివాసచారి క్రికెట్ బ్యాట్‌తో తమ్ముడు సుబ్బాచారి తలపై బలంగా మోదాడు. వెంటనే క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై సత్యనారాయణ హత్య కేసు నమోదు చేశారు. తిరువూరు సీఐ కె.గిరిబాబు దర్యాప్తు చేపట్టారు.

తెదేపా మండల..పట్టణ శాఖల అధ్యక్షుల నియామకం

పేర్లు ప్రకటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, గన్నె ప్రసాద్, సాంబశివరావు

గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, న్యూస్‌టుడే: తెదేపా మండల, పట్టణ శాఖల అధ్యక్షుల పేర్లను శనివారం రాత్రి విజయవాడలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, సంస్థాగత ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు గన్నె ప్రసాద్(అన్న), నవనీతం సాంబశివరావుతో కలిసి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రకటించారు. గంపలగూడెం మండలానికి మానికొండ రామకృష్ణ, విస్సన్నపేటకు రాయల సుబ్బారావు, తిరువూరు పట్టణానికి మల్లెల శ్రీనివాసరావు, తిరువూరు మండలానికి దుబ్బాక వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు తెలిపారు. అదేవిధంగా తిరువూరు పట్టణంలోని 20 వార్డులు, తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల పరిధిలోని 55 గ్రామాలకు ఎంపికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు మాట్లాడుతూ..రెండు నెలలపాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి సామాజిక న్యాయం అమలు చేస్తూ గ్రామ, మండల, పట్టణ శాఖలకు తెదేపా కొత్త కార్యవర్గాలను నియమించినట్లు తెలిపారు. ఎ.కొండూరు మండల శాఖ అధ్యక్షుడిని కూడా వారం రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. మండల, పట్టణ శాఖలకు నియమితులైన అధ్యక్షులు అందరూ గత కొన్నేళ్లుగా తెదేపా బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. పోటీ లేని చోట ఏకగ్రీవంగా, పోటీ ఉన్న చోట అత్యధికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే నియామకాలు జరిగాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేందుకు నూతన అధ్యక్షులు కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకులు ప్రసాద్ సూచించారు.

ఏళ్లుగా మభ్యపెడుతున్నారు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని వినగడప సమీప కట్లేరుపై వంతెన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ శనివారం సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో అక్కడి మళ్లింపు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రయాణికుల కష్టాలు పట్టించుకోవడం లేదని ఆయా నాయకులు విమర్శించారు. ఏడేళ్లుగా పాలకులు, అధికారులు కట్లేరుపై వంతెన నిర్మించకుండా ప్రజలను పలు రకాల జీవోలతో అనుమతులు వచ్చాయంటూ మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సమాచారం అందుకున్న ఎస్సై శ్రీను తన సిబ్బందితో వచ్చి రాస్తారోకో చేస్తున్న నాయకులను అక్కడి నుంచి పక్కకు పంపించారు. సీపీఎం గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల కార్యదర్శులు ఎం.వెంకటరెడ్డి, పి.ఆనందరావు, జిల్లా నాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, జి.సీతారామిరెడ్డి, జె.వెంకటేశ్వరరావు, ఎం.కుటుంబరావు, ఎం.గోపాలకృష్ణ, జనార్ధనాచారి పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

చెరువు కట్టకు మరమ్మతులు

మైలవరం: గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన మండలంలోని తూర్పు చెరువు కట్ట పటిష్ఠత, మరమ్మతుల పనులను శనివారం ప్రారంభించారు. భారీగా కోతకు గురవడంతో, అప్పట్లోనే తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం ఆ గ్రామ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో చెరువు మట్టిని కట్టకు తరలించి, వెడల్పు చేసే పనులు నిర్వహిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పురపాలిక ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళన

తిరువూరు, న్యూస్‌టుడే: పురపాలిక ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద సదరు ఉద్యోగులు ప్రభుత్వానికి దండాలు పెడుతూ ఆందోళన చేశారు. జీవో నంబరు 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, వయో పరిమితి 62ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించాలని నినాదాలు చేశారు. సీఐటీయూ, సంఘం నాయకులు బి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఎస్.బాజీ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రాష్ట్రంలో పారదర్శక పాలన

గొల్లపూడి: ప్రజలకు కరపత్రాలు పంచుతున్న మాజీ మంత్రి దేవినేని

జి.కొండూరు కట్టుబడిపాలెంలో..

విస్సన్నపేట: కొర్లమండలో..

గొల్లపూడి, న్యూస్‌టుడే: సూపర్-6 పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజల్లో సంతోషం నెలకొందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గొల్లపూడిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకమైన పాలన అందుతోందన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక తారకరామానగర్‌లో నాయకులు లితీష్, బాలకృష్ణ, బాబూరావు, షహనబేగం, ఆంజనేయులు, సుభాని పర్యటించి కరపత్రాలు అందజేశారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి 174వ బూత్‌లో పురపాలిక వైస్ ఛైర్మన్ శ్రీను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉమా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: కట్టుబడిపాలెంలో నియోజకవర్గ పరిశీలకుడు ధారానాయక్, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి జంపాల సీతారామయ్య కరపత్రాలు పంపిణీ చేశారు.

ఊటుకూరు(గంపలగూడెం), విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఊటుకూరు ఎస్సీ కాలనీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను తెలుగు రైతు జిల్లాధ్యక్షుడు సీహెచ్.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేశారు.

'స్మార్ట్ మీటర్లు వద్దు'

గంపలగూడెం, న్యూస్‌టుడే: స్మాట్ మీటర్లకు వ్యతిరేకంగా సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో శనివారం గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజకవర్గ, మండల కార్యదర్శులు ఎస్‌కే.నాగుల్‌మీరా, జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు.

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో సీపీఐ నాయకులు జిల్లా, పట్టణ, నాయకులు టి.కృష్ణయ్య, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎం.ఉదయ్, ఎస్‌కే.సుభాని ఆధ్వర్యంలో శనివారం చీరాల కూడలిలో ధర్నా చేశారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: సీపీఐ నాయకులు ఎం.డేవిడ్, ఎం.వెంకటేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో తహసీల్దారు కె.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే: సీపీఐ మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ధర్నా చేశారు. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

తిరువూరు చీరాల సెంటర్‌లో సీపీఐ నాయకుల ధర్నా

విజయవాడ తూర్పు

కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు నేడు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసిస్ దినం సందర్భంగా జీవ కారుణ్య సంస్థల సంయుక్త సహకారంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వీధి, పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, భవానీపురం ఐరన్ యార్డు జీవకారుణ్య ఆశ్రమ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టీకాలు వేస్తారని తెలిపారు.

ఓటర్ల జాబితా రూపకల్పనపై శిక్షణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారు చేయాలని ఎన్నికల అధికారులు బూత్ లెవల్ అధికారుల(బీఎల్‌ఓ)ను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో శనివారం బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సహాయ అధికారి ఎం.సుబ్బారావు మాట్లాడుతూ... బూత్‌లెవల్ అధికారులు ఫారం-6, 6ఎ, 7, 8 ఆధారంగా నూతన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం సంబంధిత ఫారాన్ని స్వీకరించాలని సూచించారు. మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను జాబితా ఆధారంగా పరిశీలించాలని, వాస్తవిక సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM 80085 74652

స్పందనకు వందనం

☛ రెండో డివిజన్ మాచవరం కార్మిక నగర్‌లో విద్యుత్ ఇనుప స్తంభం తుప్పుపట్టి ప్రమాదభరితంగా ఉందని స్థానిక నివాసి మురళి ఏఈ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లగా... ఆయన వెంటనే స్పందించారు. స్తంభానికి మరమ్మతులు చేయించి సిమెంటు కాంక్రీట్ వేశారు.

☛ మూడో డివిజన్ కామినేని నగర్‌లో బోరింగ్ పంపు పనిచేయడం లేదని స్థానిక నివాసి రామారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షితులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పరిశీలించి మరమ్మతులు చేయించారు.

☛ 13వ డివిజన్ ఎలక్ట్రిసిటీ కాలనీ 7వ రోడ్డులో 13-57/85 విద్యుత్ స్తంభానికున్న దీపం కొంత కాలంగా వెలగడం లేదని స్థానిక నివాసి రవి కిరణ్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అక్రమార్కులకు కొమ్ముకాస్తూ.. కమీషన్లు దండుకుంటూ..!

యూసీడీ విభాగం తీరుపై ఆరోపణలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ పరిధిలోని సామాజికాభివృద్ధి సంస్థ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) విభాగం పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో కొంతమంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఆర్గనైజర్లు, సోషల్ వర్కర్లు, రిసోర్స్‌పర్సన్లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కొందరు పాలక పక్ష కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ... బ్యాంకులకు సక్రమంగా కిస్తీలు చెల్లించని సంఘాలకు సైతం తిరిగి రూ.లక్షల్లో రుణాలు మంజూరు చేయిస్తున్నారు. అర్హత లేని సభ్యులతో ప్రజాప్రతినిధులు సంఘాలు ఏర్పాటు చేయిస్తే.. వాటికి రుణాలు ఇప్పించి కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సొంతానికి వాడుకుంటూ..

● నగరంలో 1,65,526 సభ్యులతో 15,875 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వివిధ కారణాల వల్ల కొన్ని సంఘాలకు రుణాలు మంజూరు చేయరు. అలాంటి సంఘాలను గుర్తించి.. వాటి పేరిట రూ.లక్షల్లో రుణాలు తీసుకుంటున్నారు. ఆ సొమ్ముతో సొంత వ్యాపారాలు సాగిస్తున్నారు.

● ఓ కార్పొరేటర్ బోగస్ సంఘాలు ఏర్పాటు చేయించి, రూ.కోట్లలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. ఆ సొమ్మును సొంత వ్యాపారాలకు వాడుకున్నారు. కిస్తీలు చెల్లించని కారణంగా, సంఘాల సభ్యులకు బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. ఆ సభ్యులు అతడిపై ఒత్తిడి తేవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

నగరపాలక సంస్థలోని యూసీడీ విభాగం

● కొందరు బోగస్ గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నా.. సకాలంలో కిస్తీలు చెల్లించడం వల్ల ఆ వ్యవహారాలు బయట పడడం లేదు. సంఘాల అనుభవం, రుణాల చెల్లింపుల ప్రామాణికంగా రూ.20 లక్షల వరకు బ్యాంకులు రుణం ఇస్తాయి.

ప్రైవేటు సంస్థల వస్తువులు కొని..

● డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తులు విక్రయించి ఆదాయం పొందేలా చూడడం, రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేయించి ఉపాధి చూపడం వంటి చర్యలు తీసుకోవాల్సిన యూసీడీ విభాగం.. అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. ● ప్రైవేటు వ్యక్తులు, సంస్థల వస్తువులు కొనుగోలు చేసి, స్వయం సహాయక సంఘాలు.. స్లమ్‌లెవల్ ఫెడరేషన్లు, పట్టణ సమాఖ్యల పేరుతో విక్రయిస్తూ దండుకుంటున్నారు. ● గతంలో జిల్లా సమాఖ్య సభ్యులు, యూసీడీ విభాగం అధికారులు కుమ్మక్కై ప్రైవేటు ఉత్పత్తులను జెనీ యాప్ పేరిట ఆన్‌లైన్‌లో విక్రయించి రూ.లక్షల్లో దండుకునేందుకు యత్నించిన సంగతి తెలిసిందే.

★ దీనిపై అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'బోగస్ గ్రూపులు, యూసీడీ అక్రమాలపై వాస్తవిక పరిశీలన చేస్తాం. బ్యాంక్ రుణాలపై ఆరోపణలు వస్తున్నందున వాస్తవాలను కమిషనర్ ముందుంచి ప్రక్షాళన చర్యలు చేపడతాం' అని వివరించారు.

43 సంవత్సరాలుగా... ✆ 81252 65651 0866 2471617, 2477470
○ ఆటలు ○ పాటలు ○ రోబోటిక్స్ ○ డ్రోన్ తయారీ ○ 3డి ప్రింటింగ్
డాన్ బాస్కో స్కూల్
Affiliated to CBSE
గురునానక్ రోడ్, ఆటోనగర్ కాలని ఎదురుగా, విజయవాడ-7.

సైకిళ్లు.. కుట్టుమిషన్ల వితరణ

పటమట, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం రూ.2 లక్షల విలువైన వస్తువులను లబ్ధిదారులకు అందజేశారు. ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లు, 13 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు, 25 మందికి బియ్యం బస్తాలను రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షుడు ఎస్.బాలగోపాల్, మాజీ అధ్యక్షురాలు శ్రీదేవి అందజేశారు. క్లబ్ నూతన కార్యవర్గ నియామకం గుణదలలోని రోటరీ క్లబ్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా బాలగోపాల్, కార్యదర్శిగా రాంగోపాలరావు, కోశాధికారిగా జి.భానుప్రకాశ్ నియమితులయ్యారు. నూతన కార్యవర్గంతో పీడీజీ ఎం.సి.దాసు ప్రమాణ స్వీకారం చేయించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. పేదలకు సేవ చేయడంలో క్లబ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ఎం.వి.సురేష్, సుదీప్తి తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

'అంతర్గత బదిలీల్లో అన్యాయం'

నిరసన తెలుపుతున్న వార్డు సచివాలయ కార్యదర్శులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అంతర్గత బదిలీల్లో సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలంటూ వార్డు సచివాలయ కార్యదర్శులు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో శనివారం నిరసన తెలిపారు. నగరంలోని 286 వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులను ప్రభుత్వం అంతర్గతంగా బదిలీ చేసింది. బదిలీల్లో తమకు అన్యాయం జరిగిందంటూ వారంతా నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీ చేసేందుకు అధికారులు ముందస్తుగా ఆప్షన్లు తీసుకున్నప్పటికీ, అందుకు భిన్నంగా వ్యవహరించారని ఆరోపించారు. ఉన్నతాధికారులను కలిసేందుకు యత్నించినా ఫలితం లేకపోయిందని, ద్వితీయ శ్రేణి అధికారులకు తమ గోడు వినిపించినా న్యాయం జరగలేదని వాపోయారు. అనారోగ్యం, ఇతర ఇబ్బందులతో బాధ పడుతున్న కార్యదర్శులను సైతం ఇష్టానుసారం బదిలీ చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలకు భిన్నంగా అధికారులు వ్యవహరించారని తెలిపారు. ఆందోళనకారుల్లో ఐదుగురిని కమిషనర్ ధ్యానచంద్ర తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. బదిలీల ప్రక్రియ ప్రభుత్వ పరిధిలో ఉందని, ఇక్కడ ఆందోళన చేయడం వల్ల ప్రయోజనం లేదని నచ్చజెప్పారు. అయినప్పటికీ ఆందోళన చేశారు. ఆపై కార్పొరేషన్ సిబ్బంది వారిని పంపించి వేశారు.

కోలాహలంగా సారె సమర్పణ

చిట్టినగర్: దుర్గమ్మకు ఆంజనేయవాగు ప్రాంతానికి చెందిన భక్తులు శనివారం సారె సమర్పించారు. పట్టుచీర, పండ్లు, పూలు, పసుపు, కుంకుమ, గాజులు మిఠాయిలతో సందడిగా అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. సారె సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

సీసీ కెమెరాలతో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ భవనాలు, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు అమర్చి పారిశుద్ధ్య పనులను సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గవర్నర్‌పేట, సూర్యారావుపేట, బీసెంట్ రోడ్డు, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. వాణిజ్య సముదాయాలు, కాంప్లెక్సులు, కల్యాణ మండపాలు, దుకాణాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య పనుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చూపితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ భవనాల పటిష్ఠతను గుర్తించేందుకు స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్లు పొందాలని అన్నారు. పాత భవనాల సామర్థ్య నివేదిక తయారు చేయించాలని సూచించారు. నగరపాలక సంస్థ ఆస్తుల నుంచి కచ్చితంగా అద్దెలు రాబట్టాలని ఆదేశించారు. అదనపు కమిషనర్లు అర్జునరావు, శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, బాబూశ్రీనివాస్ పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి

పటమట, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిని రూపుమాపేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో కలెక్టరేట్‌తో కలిసి ఎంపీ శివనాథ్ టీబీ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయినింగ్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ రోగులను తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉచిత చికిత్స అందిస్తోందని తెలిపారు. చికిత్స సమయంలో ఇబ్బందులు పడకుండా ఆరు నెలల పాటు రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అందరం కలిసి తరిమికొట్టాలని పేర్కొన్నారు. పీపీఎం కోఆర్డినేటర్ పి.లీలాకుమార్, టీబీ హెల్త్ విజిటర్ ఎం.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ శివనాథ్ తదితరులు

ముగిసిన మాగ్నలైట్-2025 పోటీలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోలా కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ మీట్ 'మాగ్నలైట్-2025' పోటీలు శనివారంతో ముగిశాయి. రెండు రోజులుగా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపళ్లు ప్రభుదాస్, అనిల్ కుమార్, బాలస్వామి విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులు ఎ.మాధురి, సీహెచ్ వరలక్ష్మి, బి.ఆర్.కుమార్, భాస్కర్ పర్యవేక్షించారు.

ధ్రువపత్రాలతో విజేతలు

స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికకు 2 నామినేషన్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ స్థాయీ సంఘం నూతన కమిటీకి ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. పాలకపక్షం ఎంపిక చేసిన సభ్యుల్లో ఇద్దరు కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, అంబటి విజయలక్ష్మి తమ నామినేషన్ పత్రాలను ప్రధాన కార్యాలయంలో ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్‌కు శనివారం అందజేశారు. స్థాయీ సంఘం నూతన కమిటీకి కొత్త సభ్యులుగా ఆరుగురు కార్పొరేటర్లను ప్రస్తుతం ఎన్నుకోవాల్సి ఉండగా, ఇప్పటికే నలుగురు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం మరో ఇద్దరు నామినేషన్లు వేశారు. అధికార పక్షం నుంచి ఇంకా ఎవరూ పోటీచేసే అవకాశం లేదు. విపక్షం నుంచి నామినేషన్లు దాఖలు చేసేందుకు సంఖ్యా బలం లేదు. ఫలితంగా నామినేషన్లు దాఖలు చేసిన ఆరుగురు అధికార పక్షం కార్పొరేటర్లు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు. ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు చేస్తున్న కార్పొరేటర్

వృథాగా జలాలు... దాహంతో శివారు

కరెన్సీనగర్ కృష్ణా ఎన్‌క్లేవ్ రోడ్డులో తాగునీటి పైపు లీకేజీతో నీరంతా వృథాగా పోతోంది. రోడ్డుపైన భారీగా ప్రవహిస్తోంది. ఉదయం 6 గంటల నుంచి గంటపాటు ధారాళంగా నీరు పోవడంతో శివారు ప్రాంతాలకు అందలేదు. సిబ్బంది లేకపోవడంతో నాగార్జుననగర్ వాటర్ ట్యాంకు నుంచి నీటిని సాయంత్రం కుళాయిలు వదల్లేదు. సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

తీగలకు కొమ్మలడ్డు... తొలగిస్తే మేలు

మూడో డివిజన్ గుణదల విష్ణునగర్‌లో విద్యుత్ తీగలకు చెట్లకొమ్మలు తగిలి ప్రమాదభరితంగా మారాయి. ఇదే వీధిలో బాలికల హాస్టల్ ఉంది. నిత్యం విద్యార్థినులు తిరుగుతున్న ప్రాంతం కావడంతో నిప్పు రవ్వలు పడతాయని భయపడుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

మలుపులో నీరు నిల్వ.. రాకపోకలకు ఇక్కట్లు

ఎనిమిదో డివిజన్ ఆచార్య రంగానగర్ నుంచి మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మలుపులో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. రాకపోకలకు అసౌకర్యం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. రహదారులపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ చెబుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు. -విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

దుర్వాసన భరించలేకపోతున్నాం

రాణిగారితోట 18వ డివిజన్ మేరీ మాత గుడి వీధిలో యూజీడీని సైడు డ్రెయిన్‌లో కలుపుతున్నారు. దీర్ఘకాలంగా ఇంటి యూజీడీ పైపులైను బ్లాక్ కావడంతో.. యజమాని మరమ్మతులు చేపట్టడానికి బదులుగా.. పైపులైను పగలగొట్టడంతో మురుగు డ్రెయిన్‌లో కలుస్తోంది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

శతకాలతో చెలరేగిన సిద్ధార్థ, రోహిత్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్ జోన్ సీనియర్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో శనివారం శతకాల మోత మోగింది. మూలపాడు డీవీఆర్ మైదానంలో 593 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో శనివారం తొలి ఇన్నింగ్ బ్యాటింగ్ కొనసాగించిన గుంటూరు జట్టు 145.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 742 పరుగులు వద్ద డిక్లేర్ చేసింది. సీహెచ్ సిద్ధార్థ (103) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ఎం.హర్షవర్ధన్ (5/154) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు ఆట నిలిపే సమయానికి 60 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 275 పరుగులు చేసింది. ఎం.హర్షవర్ధన్ (93) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ పి.ఆదిత్యరెడ్డి (3/23) మెరిశాడు. పశ్చిమ గోదావరి జట్టు తొలి ఇన్నింగ్‌లో 243 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి పాఠకులకు విదితమే. దాంతో గుంటూరు జట్టు మూడు, పశ్చిమ గోదావరి జట్టు ఒక పాయింట్ తమ ఖాతాల్లో జమ చేసుకున్నాయి. ★ సీపీ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో కృష్ణా జట్టు తొలి ఇన్నింగ్స్ 150 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో శనివారం బ్యాటింగ్ కొనసాగించి 89.5 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. టి.వరుణ్ సాత్విక్ (69) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ జీఎస్‌వీ సుమిత్ (4/89) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట నిలిపే సమయానికి 33 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 184 పరుగులతో నిలిచింది. గుత్తా రోహిత్ (103)రాణించాడు. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్‌లో 584 పరుగులు చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఫలితంగా ప్రకాశం జట్టు మూడు, కృష్ణా జట్టు ఒక పాయింటు తమ ఖాతాల్లో జమ చేసుకున్నాయి.

సీహెచ్ సిద్ధార్థ (103) గుత్తా రోహిత్ (103)

అభివృద్ధి.. సంక్షేమానికి చిరునామా ఆంధ్రప్రదేశ్

పటమట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మారిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం 12వ డివిజన్ రఘు గార్డెన్స్ ఏరియాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాది పాలనలోనే సూపర్-6 లోని దాదాపు అన్ని పథకాలను తమ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు యలమంచిలి రవీంద్ర, యార్లగడ్డ సుబ్బారావు, గంగిరెడ్ల వెంకట్రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె

సమస్యలతో సతమతం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : స్థానిక 19వ డివిజన్ సిద్ధార్థ మహిళా కళాశాల పక్క రోడ్డులోని ఎలక్ట్రిసిటీ కాలనీలో సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఎంజీ రోడ్డు నుంచి కాలనీకి వచ్చే ప్రధాన రహదారిని కొంతమేర ఆక్రమించి రెండు చెత్త కుండీలు పెట్టారు. అవి రాకపోకలకు అడ్డంగా మారాయి. ఆ ప్రాంతం అపరిశుభ్రంగా తయారైంది. రహదారి మార్జిన్‌లో కార్లు నిలుపుతున్నారు. రాత్రి మందుబాబులు వాటి వద్దకు చేరి మద్యం తాగుతున్నారు. అక్కడ అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, కొద్ది రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. రహదారి పక్కనే భవన నిర్మాణ సామగ్రి ఉంచడం వల్ల రాకపోకలకు అసౌకర్యం కలుగుతోందని వాపోతున్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిని కొంత మేర ఆక్రమించిన చెత్త కుండీలు

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా పెనమలూరు మండలం, పోరంకి డో.నెం. 13-28/1, రామాపురం కాలనీ రోడ్డు వాస్తవ్యులు శ్రీ బోయపాటి హనుమంతరావుగారి భార్య నాగలక్ష్మి గారి సంజాయిషీపొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు విజయవాడ, అశోక్‌నగర్ డోర్ నెం. 74-23-12/5సి, పటమట వాస్తవ్యురాలు చుండూరు అశోక్ కుమార్ గారి భార్య శివ జ్యోతి గారి వద్ద నుండి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకు ఏర్పాటు చేసికొని కొంత బయానా చెల్లించియున్నారు. అయితే సదరాస్తి ఆమె అత్త గారైన పోలవరపు విమల కుమారి గారు ది. 12-9-1989న డా.నెం. 2793/1989రు ద్వారా క్రయం పొంది సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచు ఏవిధమైన లిఖిత పూర్వకమైన ఏర్పాట్లు చేయకుండా ది. 24-06-2008న ఆమె మరియు వారి భర్తగారు చుండూరు కోటేశ్వరరావు గారు ది. 25-10-2010న మరణించియున్నారని. వారికి వారి కుమారుడైన చుండూరు అశోక్ కుమార్ గారు మాత్రమే ఏకైక వారసుడై సదరాస్తిని సర్వహక్కులను అనుభవించుచూ సదరు శివజ్యోతి గారికి ది. 27-6-2025న డా.నెం. 5250/2025రు ద్వారా దఖలుపరచి యున్నారని మరియు సదరాస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు 2793/1989 మరియు 1554/1980, 1561/1980లు గైరవీల్ అయినవని, మరియు సదరు విషయం పోలీస్ కంప్లయింటు చేయగా, సదరు ఒరిజినల్ దస్తావేజులు ట్రేస్ అవ్వనట్లుగా సర్టిఫికేట్ జారిచేసియున్నారని తెలియజేసి యున్నారు. కావున సదరాస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు గాని, క్లయిములు కాని, కోర్టు జప్తులు, పార్టిషన్ తగాదాలు వగైరా ఏవైనా వున్న యెడల తగిన ఆధారములతో వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా ఈ దిగువ చిరునామాకు ఈ ప్రకటన తేది లగాయతు 15 రోజులలో తెలియచేయగలరు. లేని యెడల సదరాస్తి నిర్వివాదమైన ఆస్తిగా యెంచి నా క్లయింటు తన పేర షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు చేయించుకొనెదరని, తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు మా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్‌రిజిష్టారు వారి యిలాకా వై.యస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి గ్రామ రీ.స.నెం. 403/1సి, 403/2బిరు దాఖలా ప్లాట్ నెం. 126 దాఖలా చ॥గ॥330.0లు లేక చ॥మీ॥ 279.92ల్లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** ఆటస్థలము; **దక్షిణం:** ఆటస్థలము; **పడమర:** అ. 30.0లు వెడల్పు గల రోడ్; **ఉత్తరం:** రావి జయప్రద గారి స్థలం.

ఇట్లు: **అక్కినేని వెంకట నారాయణ**, న్యాయవాది
#32-4-5, కోస్టల్ అపార్ట్‌మెంటు, కస్తూరిబాయిపేట, విజయవాడ. ✆ 94410 22244

ఎస్సీ-ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్నిక

అధ్యక్షుడిగా కన్నయ్య పేరు ప్రకటిస్తున్న వినాయకం, ప్రభావతి తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఏపీ ఎస్సీ-ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో నిర్వహించారు. ఎన్నికల అధికారిణిగా జి.ప్రభావతి వ్యవహరించారు. అధ్యక్షుడిగా కె.కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచాల సురేష్, ఆర్థిక కార్యదర్శిగా డి.సుందర, ఉపాధ్యక్షులుగా పి.అనిల్, రజనీ, కార్యదర్శిగా రామకృష్ణ ఎంపికయ్యారు. ఏపీ ఎస్సీ-ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వినాయకం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే మేలు

విద్యార్థులతో శశికాంత్, సీతారామయ్య

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యార్థులు నాయకత్వ గుణాలను పెంపొందించుకోవాలని మంగళగిరి ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ టి.శశికాంత్ అన్నారు. మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ మేడా సీతారామయ్యతో కలిసి ఆయన బ్యాడ్జిలు పెట్టారు.

20న జిల్లా టెన్నిస్ సంఘం సర్వసభ్య సమావేశం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని అధ్యక్షుడు డాక్టర్ ఎస్.జైదేవ్ తెలిపారు. ప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి

విద్యార్థి నాయకులుగా ఎంపికైన వారితో భూపాల్‌రెడ్డి, పద్మజ

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ, నిజాయతీ, నాయకత్వ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎన్‌సీసీ జేసీఓ-17(ఎ) బి.భూపాల్‌రెడ్డి అన్నారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో విద్యార్థి నాయకుల ఎన్నిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎన్నికైన నాయకులకు భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాదల పద్మజ బ్యాడ్జిలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అధ్వానంగా రోడ్డు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : స్థానిక 13వ డివిజన్ లక్ష్మి ఆసుపత్రి రహదారిని కొంత మేర అభివృద్ధి చేశారు. మిగతాది అసంపూర్తిగా వదిలేశారు. ఫలితంగా రాకపోకలకు అసౌకర్యం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు రహదారిపై వ్యర్థాలు నిల్వ ఉంచుతున్నారు. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువల్లో వ్యర్థాలు వేయడం వల్ల పూడుకుపోతోంది. వర్షం కురిసినప్పుడు నీరు కదలకపోవడంతో రహదారి ముంపునకు గురవుతోంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.18 లక్షలతో రహదారి అభివృద్ధి

స్పందనకు వందనం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : శిథిలావస్థకు చేరి... గోతులమయంగా మారిన రహదారిని అభివృద్ధి చేశారు. ఎనిమిదో డివిజన్ ఆచార్య రంగానగర్ పార్కు పక్కనున్న అంతర్గత రహదారిని ఏళ్ల కిందట నిర్మించారు. అది పాడైపోవడంతో రాకపోకలు కొనసాగించే ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిపై పలుమార్లు 'ఈనాడు' కథనాలు ప్రచురించింది. దానిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. రూ.18 లక్షలతో రహదారి అభివృద్ధి చేశారు. రహదారి బాగుపడి విశాలంగా మారడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

మైదానంలో పిచ్చి మొక్కల తొలగింపు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న పెనుగంచిప్రోలు శ్రీస్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానానికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. పిచ్చి మొక్కలతో నిండిన మైదానంలో ఆటలు ఆడుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ఈ నెల 10న పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఉన్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయుడు నక్కా బాబూరావు సొంత నిధులు వెచ్చించి మైదానంలోని పిచ్చి మొక్కల తొలగించడంతోపాటు చదును చేయించారు. దాతల నుంచి నిధులు సేకరించి క్రీడలకు అనువుగా మైదానాన్ని అభివృద్ధి చేస్తామని హెచ్ఎం బాబూరావు, పీడీ రమణ తెలిపారు.

లోక్‌అదాలత్‌లో 238 కేసుల పరిష్కారం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తులు 238 కేసులు పరిష్కరించారు. స్థానిక జిల్లా అదనపు న్యాయమూర్తి కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయమూర్తులు సత్య లక్ష్మీప్రసన్న, షేక్ రియాజ్‌లు.. ఇరువర్గాలు రాజీకి వచ్చిన కేసులను పరిష్కరించారు. మూడు బెంచ్‌లను ఏర్పాటు చేసి క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, మోటారు వాహనాల ప్రమాదాల కేసులను పరిష్కరించారు. మొత్తం 238 కేసులు పరిష్కరించి బాధితులకు రూ.2,61,25,750 పరిహారం అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకర్ ప్రారంభం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: షేర్‌మహమ్మద్‌పేట గ్రామానికి చెందిన వంకా ఏసుబాబు తల్లిదండ్రుల రాములు, లక్ష్మి జ్ఞాపకార్థం గ్రామానికి మంచినీటి ట్యాంకర్‌ను బహూకరించారు. శనివారం రాములు దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య పాల్గొని మంచినీటి ట్యాంకర్‌ను ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

★ స్థానిక జంగాల కాలనీలోని బండ స్థావరాల సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో మూడు, రజక బజారులో నాలుగు వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి సాయిరాం స్పందించారు. సిబ్బందిని పంపించి దీపాలు ఏర్పాటు చేయించారు.

★ స్థానిక బొబ్బెళ్లపాడు రోడ్డులో, ఎస్సీ కాలనీ అరుగు వద్ద, బండ స్థావరాలు, పడమట బజారు, ధర్మ చెరువు మురుగు కాల్వలు పూడుకుపోయాయని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, చందర్లపాడు

జాతీయ రహదారిపై ట్రాఫిక్ చిక్కులు!

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ రైతుపేటలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర్‌రావు, ముక్కపాటి వెంకటేశ్వరరావు విగ్రహాలు, లక్ష్మీప్రసన్న థియేటర్ సెంటర్లో దుకాణాల ముందు రోడ్డుపై కార్లు, ఇతర వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. సంబంధిత వ్యక్తులు తిరిగి వచ్చే వరకు రాకపోకలకు అవి అడ్డంకిగా మారుతున్నాయి. ఇదే ప్రాంతంలో విజయవాడ, జగ్గయ్యపేట వైపు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు, ఆటోల కోసం వేచి ఉంటారు. వారు నిలుచునేందుకు కూడా ఖాళీ ఉండటం లేదు. అయిదు దశాబ్దాలకు పైగా ఆ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ఆగి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రోడ్డుపై వాహనాలు నిలుపుదల చేయడం సమస్యగా మారింది. ఈ విషయాన్ని ట్రాఫిక్ పోలీసులు సైతం పట్టించుకోవట్లేదు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుపేటలో అడ్డదిడ్డంగా వాహనాలు

ఉన్నతీకరించారు.. నియామకాలు మరిచారు!

దొడ్డదేవరపాడు (వీరులపాడు), న్యూస్‌టుడే: దొడ్డదేవరపాడు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నెలకొంది. గతంలో ఇక్కడ 8వ తరగతి వరకు బోధించేవారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి వరకు ఉన్నతీకరణ చేశారు. గతేడాది వరకు 1 నుంచి 8వ తరగతుల విద్యార్థులు 50 మంది ఉండగా.. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ స్వర్గం శ్రీహరి, అధ్యాపకులు, గ్రామ పెద్దల కృషితో ప్రస్తుతం 116కి పెరిగారు. గతం కంటే 66 మంది పెరిగినప్పటికీ అందుకు తగ్గ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాంఘిక శాస్త్రం-1, భౌతిక శాస్త్రం-1, జీవశాస్త్రం-1, సెకండరీ గ్రేడ్ టీచర్స్-2 కొరత ఉంది.

డ్రెయిన్లు లేక.. మురుగు పారక..!

అంబారుపేట (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేట గ్రామంలో సిమెంటు రహదారుల వెంట డ్రెయిన్లు నిర్మించక మురుగు నిలుస్తోంది. సత్యమ్మతల్లి దేవాలయం ఎదురుగా ఉన్న డ్రెయిన్లో పూడిక తీయక పిచ్చి మొక్కలు పెరిగాయి. డీవీఆర్ కాలనీ, పాత ఎస్సీ కాలనీ, ముక్కపాటి కాలనీల్లో సిమెంటు డ్రెయిన్లు లేవు. అధికారులు స్పందించి మురుగు నీరు ప్రవహించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌ను వివరణ కోరగా సిమెంటు డ్రెయిన్లు నిర్మించడానికి నిధుల కొరత ఉందన్నారు. కార్మికులతో డ్రెయిన్లలో పూడిక తీయిస్తానని చెప్పారు.

సారెను ఊరేగింపుగా తీసుకొస్తున్న మహిళలు

వాసవీమాతకు ఆషాఢ సారె

వాసవీమాత మూలమూర్తి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శ్రీపురంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి మందిరంలో అమ్మవారికి శనివారం లలితా విష్ణువాసవీ జ్ఞానవాహిని మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. మేళతాళాలతో మహిళలు సామూహికంగా ఆషాఢ సారెను ఊరేగింపుగా మందిరానికి తీసుకువచ్చారు. వాసవీ క్లబ్ జిల్లా వైస్ గవర్నరు మారం రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ✦ అనాసాగరం శివారు కాదంబరిశ్యామక ఆశ్రమంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆశ్రమ మాతాజీ శ్రీదేవి, నిర్వాహకుడు సురేష్, భక్తులు పూర్ణాహుతి ద్రవ్యాలు సమర్పించారు.

తిరుపతమ్మ ఆలయానికి విరాళాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: గుంటూరు గ్రామీణ జొన్నగడ్డ గ్రామానికి చెందిన ఇమడాబత్తుని సురేష్‌బాబు, విజయలక్ష్మి దంపతులు పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయానికి శనివారం రూ.10 వేలు విరాళం అందజేశారు. హైదరాబాద్ నగరం నాగోల్‌కు చెందిన గమిడి ఆంజనేయప్రసాద్ చౌదరి కుటుంబ సభ్యులు రూ.10 వేలు విరాళం అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దాతలకు అమ్మవారి ప్రసాదం అందజేసినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు.

నిత్యాన్నదానానికి వితరణ

జగ్గయ్యపేట గ్రామీణం: వేదాద్రి కృష్ణానదీ తీరంలో కొలువైన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిత్యాన్నదానానికి దాతలు శనివారం విరాళం అందించారు. గుంటూరు జిల్లా జొన్నలగడ్డకు చెందిన ఇమడాబత్తుని సురేష్‌బాబు-విజయలక్ష్మి దంపతులు రూ.10,116 విరాళం అందించినట్లు ఆలయ ఈవో కానూరి సురేష్‌బాబు తెలిపారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

తక్కెళ్లపాడు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధి తక్కెళ్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సజ్జా అజయ్, యూనిట్ ఇన్‌ఛార్జి గుర్రం సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దాములూరి రామచంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

చందర్లపాడు, న్యూస్‌టుడే: వెలది కొత్తపాలెంలో తెదేపా నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్పీ ఎడమ కాల్వ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన పనులను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

వెలది కొత్తపాలెంలో..

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాల ఎన్నిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ, చందర్లపాడు మండలాల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి దాసరి రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. నందిగామ మండల శాఖ అధ్యక్షునిగా వై.శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా కొండానాయక్, చందర్లపాడు మండల శాఖ అధ్యక్షుడిగా గోపిశెట్టి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. నందిగామ ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వీరిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి.రాధిక, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఖాసీం వారిని అభినందించారు.

శ్రీహరి, కొండానాయక్

శ్రీనివాసరావు, నరసయ్య

ఉద్యోగ భద్రతపై ఆర్పీల హర్షం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మూడేళ్ల కాల పరిమితిని సడలించడంపై జగ్గయ్యపేటలో మెప్మా ఆర్పీలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో విధులు నిర్వర్తించే ఆర్పీలకు ఇది శుభవార్తని శ్రీరాంతాతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆర్పీలు, సంఘాల ప్రతినిధులకు మిఠాయిలు పంచారు. కూటమి ప్రభుత్వం తమ పట్ల సానుకూలంగా స్పందించడంపై ఆర్పీలు, సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాం చినబాబు, మైనేని రాధ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తదితరులు

స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఉచిత శిక్షణ

నందిగామ: స్థానిక సుజనా ఫౌండేషన్‌లో ఈ నెల 15 నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కో ఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ తెలిపారు. దిల్లీకి చెందిన లెరనెట్ సంస్థ సౌజన్యంతో ఇంటర్వ్యూ స్కిల్స్, డిజిటల్ లిటరసీ, కమ్యూనికేషన్ స్కిల్స్, మార్కెటింగ్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తారన్నారు. అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఉచిత అంబులెన్స్ సర్వీసు ప్రారంభం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో ఆర్యవైశ్య కుటుంబాలకు అనారోగ్య సమయంలో వైద్యశాలకు తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సర్వీసు ఏర్పాటు చేశారు. రైతుపేటకు చెందిన కొలవెన్ను మల్లికార్జునరావు, ధనలక్ష్మి కుమారుడు ఎన్ఆర్ఐ గంగాధర్ తన సొంత నిధులు రూ.4 లక్షలు వెచ్చించి అంబులెన్స్ కొనుగోలు చేసి అందించారు. గంగాధర్ స్నేహితుడు బోయపాటి మాధవ్‌కుమార్, లత వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉచిత అంబులెన్స్‌ను అందజేశారు. దీనిని ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడు ప్రారంభించారు. అంబులెన్స్ అవసరమైన వారు సెల్ నంబరు 9849048238ను సంప్రదించాలని కోరారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ ఖాలిక్, మారం అమరయ్య, యార్డు మాజీ వైస్ ఛైర్మన్ మహంకాళి కోటేశ్వరరావు, కందుకూరి మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభిస్తున్న సీఐ వైవీవీఎల్ నాయుడు

అటూ ఇటూ ముళ్లు.. గుండె జల్లు!

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ-జొన్నలగడ్డ ఆర్ అండ్‌బీ రహదారికి ఇరువైపులా కంప చెట్లు పెరిగిపోవడంతో అటుగా ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ కళ్లకు తగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లగిరి, మాగల్లు, కొండూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ గ్రామాల పరిధిలో సమస్య తీవ్రంగా ఉంది. నందిగామ నుంచి ఈ రహదారి మీదుగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిరకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి వెంట కంప చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

అధ్వానంగా మసీదు రోడ్డు

కొణతాలపల్లి (వీరులపాడు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొణతాలపల్లి పంచాయతీ కార్యాలయం నుంచి మసీదుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం పడితే బురదతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

నందిగామ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు మోకాళ్లపై నిల్చొని ఆందోళన చేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ.. ఈ నెల 12 లోగా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 13 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. జీవో నంబరు 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రయోజనాలు కల్పించాలని, ప్రమాద బీమా ఇవ్వాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికుల సంఘ అధ్యక్షుడు పరిమి రవి, కార్యదర్శి శ్రావణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్, కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట డిపో గేటు వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ కార్మికుల వరుసగా రెండో రోజు నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పదోన్నతులు, ఆర్టీసీలోని ఖాళీలను భర్తీ చేసి పనిభారం తగ్గించడం, సరిపడా కొత్త బస్సులు కొనుగోలు చేయడం, ఎలక్ట్రికల్ బస్సులు సంస్థ సొంతగా కొనుగోలు చేయడం, ప్రైవేటు ఆపరేటర్లకు లీజుకిచ్చే విధానం రద్దుచేయడం, డీఏ పెంపు, పీఆర్‌సీ బకాయిల చెల్లింపు, ఐఆర్ ప్రకటన, రిటైరైన వారికి ప్రయోజనాలు తదితర డిమాండ్లతో వీరి ఆందోళన సాగింది. నాయకులు కల్యాణం కృష్ణారావు, షేక్ హిమాం, చిలకా నాగేశ్వరరావు, ఆనంద్, సాంబశివరావు, జిలాని, శివగోపి తదితరులు పాల్గొన్నారు.

డిపో గేటు ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

సాగునీరు విడుదల

మోగులూరు (కంచికచర్ల): మోగులూరు ఎత్తిపోతల పథకం నుంచి శనివారం సాగు నీరు విడుదల చేశారు. మోగులూరు, మున్నలూరు, వేములపల్లి, ఎస్.అమరవరం, బత్తినపాడు, పెండ్యాల రెవెన్యూ పరిధిలోని రైతులకు ఈ సాగు నీరు ఉపయోగపడుతుందని ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ఏడుకొండలు తెలిపారు. రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్మార్టు మీటర్లను ఉపసంహరించాలి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్తు భారాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు శనివారం డిపో సెంటర్‌లోని ఆ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పట్టణ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ. .స్మార్ట్ మీటర్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

బత్తినపాడు(కంచికచర్ల): బత్తినపాడు ఎంపీపీ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి బాలాజీ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

జగ్గయ్యపేట గ్రామీణం: ముక్త్యాలకు చెందిన చింతకాయల రజినికి మంజూరైన రూ.80 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శనివారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు.

దస్తావేజులు పోయినవి

ఆనంగి పాపయ్య S/o. పాపయ్య బూదవాడ వారి బూదవాడ గ్రామంలోని R.S. No. 215లో 1 ఎకరం పొలమునకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు (No. 343/2009) 2-7-25న బూదవాడ నుండి జగ్గయ్యపేట వెళ్ళే దారి మధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు తెలుపగలరు.
ఆనంగి త్రివేణి, W/o. నరసింహారావు, బూదవాడ. 95535 71753

WANTED

నందిగామ - జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో ARKA SOLAR POWER రూఫ్ టాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన **మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్** కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. అర్హత: మినిమం డిగ్రీ
Cont: 63035 21185

మొక్కలు నాటిన అధికారులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరం హిందూ శ్మశానవాటికలో శనివారం ఉపాధిహామీ పథకం ద్వారా మొక్కలు నాటించారు. డ్వామా పీడీ ఎ.రాము, ఉపాధిహామీ జిల్లా ప్లాంటేషన్ మేనేజరు ఉషారాణి, ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు కొబ్బరి మొక్కలు నాటారు. శ్మశాన వాటికలో పండ్ల మొక్కలు నాటించి పచ్చదనంతో ఆహ్లాదంగా మార్చాలని సూచించారు. ఉపాధిహామీ పథకం ఏపీడీ ఎన్.శ్రీనివాసరావు, ఏపీవో ఎ.శరత్‌బాబు, సీనియర్ క్వాలిటీ కంట్రోలర్ సురేష్, క్లస్టర్ ప్లాంటేషన్ ఇన్‌ఛార్జి బాసాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలు చేయండి

కంచికచర్ల, న్యూస్‌టుడే: పింఛను ఆదాయం రూ.3 లక్షలు దాటిన వారు తప్పనిసరిగా గడువు తేదీ లోపు ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సానె రామ్మోహనరావు అన్నారు. స్థానిక పింఛనర్ల సేవా భవన్‌లో శనివారం విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలు చేసే విధానం, నిబంధనలను వివరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉప ఖజానా అధికారి ఎం.కృష్ణారావు, ఇన్‌కంటాక్స్ ఆడిటర్ నంద గోపాల్ విశ్రాంత ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు. విజయవాడ మాక్సీవిజన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సమావేశంలో ఎం.పోతురాజు, సీహెచ్ నాగేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, టి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

యువతిని మోసం చేసిన యువకుడి అరెస్టు

నందిగామ: ప్రేమించానని, వివాహం చేసుకుంటానని యువతిని నమ్మించి గర్భవతిని చేసి, అనంతరం మొహం చాటేసిన యువకుడిని నందిగామ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల జగదీష్.. చరవాణి సిమ్ కార్డులు విక్రయిస్తుంటాడు.. అతడికి నందిగామకు చెందిన ఓ యువతితో పరిచయం ఏర్పడింది. ప్రేమించానని, వివాహం చేసుకుంటానని సదరు యువతిని జగదీష్ నమ్మించి గర్భవతిని చేశాడు. అనంతరం మొహం చాటేయడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా.. రిమాండ్‌కు పంపుతూ న్యాయమూర్తి ఆదేశించినట్లు సీఐ వెల్లడించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

నందిగామ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 9న నిర్వహించే సమ్మెకు మద్దతుగా నందిగామ పురపాలక సంఘ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ మేనేజర్ దేవికి సీఐటీయూ ఆధ్వర్యంలో నోటీసులు ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ సంఘ అధ్యక్షుడు సలికేటి నరేష్, కార్యదర్శి సైదా, మాణిక్యం, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.సోమేశ్వరరావు ఆరోపించారు. జులై 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ కంచికచర్లలో శనివారం ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను కార్మికులపై బలవంతంగా రుద్దుతోందన్నారు. కేంద్ర విధానాలను ఖండిస్తూ చేపట్టనున్న సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.కమల పిలుపునిచ్చారు. జుజ్జూరులో శనివారం నిర్వహించిన సీఐటీయూ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

మున్సిపల్ మేనేజరు దేవికి సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని ఆందోళన

నందిగామ, న్యూస్‌టుడే: పెంచిన విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెనక్కి తీసుకోవాలని కోరుతూ నందిగామ విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం సబ్‌స్టేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,485 కోట్లు భారాన్ని వినియోగదారులపై మోపిందని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి అదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల వచ్చే 25 ఏళ్లలో రూ.1.10 లక్షల భారం ప్రజలపై పడుతుందన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ సహాయ కార్యదర్శి కట్టా చామంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్యాలయంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కోదాడ రోడ్ బ్రాంచ్ (05378), జగ్గయ్యపేట, ఎన్‌టీఆర్ జిల్లా-521175, ఇ-మెయిల్: sbi.05378@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎ.మురళీకృష్ణ (అధీకృత అధికారి), మొబైల్ నెం. : 81792 81999,
ఆస్తి తనిఖీ కొరకు : మొబైల్ నెం. : 94949 32179

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54) క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోదాడ రోడ్ బ్రాంచ్, జగ్గయ్యపేట అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ పరిటాల వెంకటేశ్వర్లు, తండ్రి : వెంకటస్వామి, డి.నెం.6-714, కాకాని నగర్, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175.

డిమాండ్ నోటీసు తేది : 19-04-2024, చెల్లించాల్సిన బకాయి: హౌసింగ్ లోన్ ఖాతా నెం.39641135861 కు బకాయి : తేది 04-07-2025 నాటికి రూ.25,77,210/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే) మరియు తేది.05-07-2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీచేసిన తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

జగ్గయ్యపేట యస్ఆర్ఓ నందలి తేది.14-06-2019 నాటి అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.2727/2019 ప్రకారం శ్రీ పరిటాల వెంకటేశ్వర్లు, తండ్రి : వెంకటస్వామి గారి పేరున గల ఆస్తి : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలం & గ్రామం, డాంగేనగర్, శివ గంగ కాలనీ రోడ్, ఆంజనేయస్వామి గుడి దగ్గర, డి.నెం.6-824, ప్లాటు నెం.6, ఆర్.యస్.నెం.155/1ఎ2 లోని 158.75 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి నిర్మించిన ఆర్‌సిసి భవనము యావదాస్తి. హద్దులు : తూర్పు : 20 లింకులు వెడల్పు రోడ్డు, దక్షిణం : ఎల్.మోహన్ గారి స్థలము, పడమర : 25 లింకులు వెడల్పు రోడ్డు, ఉత్తరం : మెట్టు శేఖర్ రావు గారు ఇతరులకు విక్రయించిన స్థలము.

ఎ) రిజర్వు ధర : రూ.19,45,800/- బి) ధరావత్తు : రూ.1,94,580/-సి) బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,000/-
ఇ-వేలం తేది : 08.08.2025, సమయం : మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు (అపరిమిత కాల పొడిగింపు 5 ని॥లు)

ఇ.ఎమ్.డి. మరియు కెవైసి డాక్యుమెంట్స్ సమర్పించుటకు ఆఖరి తేది & సమయం: 07-08-2025 సాయంత్రం గం॥ 4.00 ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.10-07-2025 నుండి తేది.07-08-2025 వరకు ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 లోపు ఏదైనా బ్యాంక్ పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన తేదిలలో.

ఈ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్,ఇ.ఎమ్.డి. వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ C1 India Pvt. Ltd, ఇ-వేలం పోర్టల్ : https://www.baankeauctions.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.91-120-4888888.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
(3) ఆసక్తి కలిగిన బిడ్డర్లు Login ID & Password సృష్టించడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ ఇఎండి అకౌంట్ నెం.37608343139, IFSC Code: SBIN0005378 కి జమచేయగలరు. ఈ-వేలం ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటికి సహాయం కావలసినచో, దయచేసి M/s C1 India Pvt. Ltd, సి-104, సెక్టార్-2, నోయిడా-20301 (ఉత్తరప్రదేశ్) సంప్రదించండి. హెల్ప్‌లైన్ నంబర్లు: +91-120-4888888, +91-90081 53492, శ్రీ ధరణికృష్ణ గారు, మొబైల్ నంబర్: 99481 82222, ఇమెయిల్: support@bankeauctions.com ఆస్తికి సంబంధించి ఎటువంటి సమాచారం కావలసినచో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోదాడ రోడ్ బ్రాంచ్, జగ్గయ్యపేట, ఇమెయిల్: sbi.05378@sbi.co.in కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు.
4) బిడ్డర్లు తమ బిడ్లు సమర్పించే ముందు మరియు ఈ-వేలంలో పాల్గొనే ముందు M/s C1 India Pvt., Ltd., యొక్క వెబ్ పోర్టల్ https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న వివరమైన నిబంధనలు మరియు షరతులను పూర్తిగా చదవాలని సూచించబడుతోంది.

తేది : 05.07.2025, ప్రదేశం : జగ్గయ్యపేట సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ పశ్చిమ

అన్నదాన పథకానికి విరాళం

దాత అవుల కమల్‌కు రశీదు అందజేస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన అవుల కమల్ రూ.1,00,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

నృత్యం చేస్తున్న కళాకారిణులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా విజయవాడకు చెందిన మనోజ్ఞకామేశ్వరి శిష్య బృందం శనివారం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులు కూచిపూడి నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. నృత్య కళాకారిణులను దేవస్థానం అధికారులు అభినందించారు. దేవస్థానం సిబ్బంది వారికి ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? టేనర్‌పేట అడ్డరోడ్డులో కుక్కల స్వైరవిహారం అధికంగా ఉంది. - **ప్రకాష్, స్థానికుడు** ✔ పరిశీలించి కుక్కలను పడతాం. - **సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి** ? సంతోషిమాత ఆలయం చిట్టినగర్ అడ్డరోడ్డులో మంచినీటి సరఫరా సరిపడా చేయడం లేదు. - **రాజీవ్‌శర్మ, స్థానికుడు** ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ** ? వాగుసెంటర్ బ్రహ్మంగారి మఠం మెట్ల మార్గంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. - **కల్యాణ్, స్థానికుడు** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి** ? గొల్లపాలెం గట్టు కొండప్రాంతంలో మెట్లమార్గం ధ్వంసం అయింది. - **ఛాందిని స్థానికురాలు** ✔ పరిశీలించి మరమ్మతులు నిర్వహిస్తాం. - **సురేఖ, సర్కిల్-I ఈఈ** ? కబేలా పెట్రోల్ బంక్ వద్ద గల పక్కకాలువలో పూడిక తీయక రోడ్డుపై మురుగు పొంగి పొర్లుతోంది. - **రహీమ్, స్థానికుడు** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **వెంకటేశ్వరరావు, స్థానిక శానిటరీ అధికారి**
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

స్పందనకు వందనం

● ఊర్మిళానగర్ పార్కురోడ్డులో కుక్కల స్వైర విహారం అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై శుక్రవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. ● కబేలా ప్రాంతంలో రెండు రోజులుగా మంచినీటి సరఫరా చేయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, అధికారులు స్పందించి నీటి సరఫరా చేశారు. ● కబేలా సాయిబాబా ఆలయం వెనుక వీధిలో రాత్రుల్లో మందుబాబులు హంగామా అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన భవానీపురం పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ● పాలఫ్యాక్టరీ సమీపంలో బస్టాప్ వద్ద పక్కకాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ● చిట్టినగర్ కేఎల్‌రావునగర్ రెండోలైన్‌లో మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎలివేటే కాలేదు..!

రూ.కోట్లు ఖర్చుచేసి రోడ్డు తగ్గించిన వైకాపా
అనవసర పిల్లర్లతో కనకదుర్గ భక్తుల అవస్థలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

కనకదుర్గానగర్‌లో నడిచేందుకు ఇక్కట్లు

కనకదుర్గానగర్‌లో ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణం కారణంగా వంద అడుగుల రోడ్డులో భక్తులు నడిచేందుకు అవస్థలు పడుతున్నారు. 2017లో కనకదుర్గానగర్ విస్తరణ నిమిత్తం రూ.100 కోట్లు ఖర్చుచేసి ఈప్రాంతంలో అప్పటి ప్రభుత్వం స్థలం సేకరించింది. ప్రకాశం బ్యారేజీ నుంచి నేరుగా మల్లేశ్వరాలయం మెట్ల వరకు వంద అడుగుల రోడ్డును ఏర్పాటుకు చర్యలుచేపట్టారు. ముఖ్యమంత్రి కాన్వాయికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రెండు దర్గాల మధ్య రోడ్డును కొంత వరకు మెరక చేశారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత దుర్గగుడి అభివృద్ధిని గాలికొదిలేసింది. పైగా వందఅడుగుల రోడ్డులో ఎటువంటి ప్రయోజనం లేని ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణాన్ని రూ.13కోట్లతో చేపట్టింది. అరకిలోమీటరు కూడా లేని ఎలివేటెడ్ క్యూలైన్ల కోసం 60 పిల్లర్లు ఏర్పాటు చేయడంతో వంద అడుగుల రోడ్డు 40 అడుగులకు కుచించుకుపోయింది. ఇక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో నడిచేందుకు సైతం వీలు లేకుండాపోయిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దేవాదాయ శాఖ మంత్రి విస్మయం..

దుర్గగుడి సమీపంలో జాతీయ రహదారిపై ఆరు వరుసల కనకదుర్గ పైవంతెన కోసం సింగిల్ పిల్లర్ వేస్తే కేవలం క్యూలైన్ల నిర్మాణం కోసం 60 పిల్లర్లు అవసరమా అని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇటీవల దుర్గమ్మ దర్శనానికి వచ్చినప్పుడు విస్మయం వ్యక్తం చేశారు. అరకిలోమీటరు దూరంలో ఇన్ని పిల్లర్లు వేయడంతో ఎలివేటెడ్ క్యూలైన్ల దిగువన ఉన్న విలువైన స్థలం వృథా అవుతుందన్న విషయం ఇంజినీర్లు గమనించలేదా అని ప్రశ్నించారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

కనకదుర్గానగర్‌లో ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణ పనులపై ఈఈ కోటేశ్వరరావును సంప్రదించగా గత ప్రభుత్వ హయాంలో ఎలివేటెడ్ క్యూలైన్ల నిర్మాణ ప్రతిపాదనలు వచ్చాయన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లలో వెళ్లేందుకు వీలుగా నిర్మాణ పనులు చేస్తున్నామని, క్యూలైన్ల నిర్మాణం పూర్తయితే భక్తులు నేరుగా వెళ్లేందుకు వీలుంటుందని వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

పాతరాజరాజేశ్వరీపేటలో తెదేపా నేతల ప్రచారం

విజయవాడ వన్‌టౌన్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా అన్నారు. 56వ డివిజన్ పాతరాజరాజేశ్వరీపేటలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధనేకుల వెంకటసుబ్బారావు, ధనేకుల వెంకటహరికృష్ణ, కప్పిరెడ్డి, సందక సురేష్, తిలక్ రామ్‌సింగ్, కిలాని శివ, బసవేశ్వరరావు, శేషారావు, తడిసం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

☛ కూటమి ప్రభుత్వ పాలనలోనే పేదల సంక్షేమం సాధ్యం అని మాజీ ఫ్లోర్ లీడర్ హరిబాబు అన్నారు. గుప్తా సెంటరులో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు శివకుమార్, రమేష్‌చౌదరి, నాగరాజు, విజయ్, నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికకు 2 నామినేషన్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ స్థాయీ సంఘం నూతన కమిటీకి ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరగనుండగా, పాలకపక్షం ఎంపిక చేసిన సభ్యుల్లో ఇద్దరు కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, అలంపూరు విజయలక్ష్మి తమ నామినేషన్ పత్రాలను ప్రధాన కార్యాలయంలో ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్‌కు శనివారం అందజేశారు. స్థాయీ సంఘం నూతన కమిటీకి కొత్త సభ్యులుగా ఆరుగురు కార్పొరేటర్లను ప్రస్తుతం ఎన్నుకోవాల్సి ఉండగా, ఇప్పటికే నలుగురు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం మరో ఇద్దరు నామినేషన్లు వేశారు. అధికార పక్షం నుంచి ఇంకా ఎవరూ పోటీపడే అవకాశం లేదు. **కుక్కలకు టీకాలు నేడు:** ప్రపంచ జూనోసిస్ దినం సందర్భంగా జీవ కారుణ్య సంస్థల సంయుక్త సహకారంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వీధి, పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, భవానీపురం ఐరన్ యార్డు జీవకారుణ్య ఆశ్రమ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టీకాలు వేస్తారని తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు నాశనం

మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ సీఐ గోపాలకృష్ణ, వేదికపై ఎస్సై భవానీ, ఈగల్ విభాగం ఎస్సై వీరాంజనేయులు

చిట్టినగర్: మాదక ద్రవ్యాల వినియోగం భవిష్యత్తును సర్వనాశనం చేస్తుందని, మత్తు పదార్థాలపై యువత చైతన్యవంతం కావాలని ఎక్సైజ్‌శాఖ భవానీపురం సీఐ టి.గోపాలకృష్ణ అన్నారు. భవానీపురం ఎక్సైజ్ విభాగం, ఈగల్ విభాగం, కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, రెడ్ రిబ్బన్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిసలు కావడం ద్వారా వ్యక్తిగత నష్టంతో పాటు సమాజానికి చేటు కలుగుతుందన్నారు. ఈగల్ విభాగం ఎస్సై వీరాంజనేయులు మాట్లాడుతూ గంజాయి, హెరాయిన్, గుట్కా, పొగాకు, సిగరెట్, ఇతర హానికర ద్రవ్యాలు తీసుకుంటే మెదడు మొద్దు బారి చురుకుదనం తగ్గుతుందన్నారు. ఎక్సైజ్ ఎస్సై భవానీ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్.రమేష్, కె.రామకృష్ణ, పవన్‌కుమార్, శాంతిబాబు, ఎన్.సాంబశివరావు, గౌతమిదేవి పాల్గొన్నారు.

ప్లాట్ల యజమానులకు సీపీఎం సంఘీభావం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఏకలవ్యనగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులో న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న ప్లాట్ల యజమానులకు సీపీఎం ఫ్లోరు లీడరు సత్యబాబు శనివారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా 30 ఏళ్లుగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయాలని బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. పేద వర్గాలు అధికంగా ఉన్న ప్లాట్ల యజమానులకు పశ్చిమ నగర సీపీఎం కమిటీ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు కూడా పేద వర్గాలను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆటో బయట కాలు.. తగిలితే ఆసుపత్రిపాలు

ఆటోలోంచి కాలు బయట పెట్టిన ప్రయాణికుడు, ఎదురుగా దిశ మార్చుకుని వస్తున్న ద్విచక్రవాహనదారు

ఎంతో అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాంటిది నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే. విజయవాడ ప్రకాశం బ్యారేజీపై ఆటో వెనుక సీటులో కూర్చున్న ప్రయాణికుడు మోకాలు బయటపెట్టి నిర్లక్ష్యంగా కూర్చున్నాడు. ఆటోడ్రైవర్ కూడా హెచ్చరించలేదు. ఎదురుగా వచ్చే ద్విచక్రవాహన చోదకుడు చూసి అప్రమత్తమై వాహనాన్ని పక్కకు తప్పించడంతో ప్రమాదం తప్పింది. లేదంటే కాలికి బండి తగిలినా ఇద్దరికీ ప్రమాదమే.
- ఈనాడు, అమరావతి

రోడ్డుపై మురుగు.. పట్టించుకోరూ.!

వించిపేట వార్డు సచివాలయం వద్ద మురుగు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాత బస్తీ వించిపేట వార్డు సచివాలయం ఆవరణలో యూజీడీ పనులు నిమిత్తం రోడ్డు తవ్వి పైపై పనులు చేసి వదిలేశారు. దాని నుంచి మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులు చూసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం మురుగుతో తీవ్ర దుర్వాసన వస్తోందని, శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

క్వాంటం కంప్యూటింగ్‌పై పట్టు సాధించాలి

శిక్షణ అనంతరం అధ్యాపకులతో ఆచార్యులు ఎస్ఎన్ రాజు, ప్రిన్సిపల్ శరవణకుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే: క్వాంటం కంప్యూటింగ్‌పై పట్టు సాధించినప్పుడే విజయాలు సొంతం చేసుకోవచ్చని నిట్(వరంగల్) కంప్యూటర్స్ విభాగం ఆచార్యులు ఎస్ఎన్.రాజు అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల, కాకినాడ జేఎన్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో 'క్వాంటం కంప్యూటింగ్ అల్గారిథం అప్లికేషన్స్' అంశంపై ఐదు రోజుల పాటు జరిగిన అధ్యాపకుల శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు దీనిపై మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్వాంటం కంప్యూటింగ్ క్రిప్టోగ్రఫీ, ఫైనాన్స్, ఇమేజ్, ప్రాసెసింగ్ తదితర అంశాలకు సంబంధించిన ఈ సాఫ్ట్‌వేర్ వినియోగంపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవడం వల్ల విద్యార్థులకు మెరుగైన బోధన చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, ఆచార్యులు నీరజ్‌కుమార్ మిశ్రా, శిల్ప, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపూర్ణిమ పూజలు

భవానీపురం ఆలయంలో గానామృతం

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం పున్నమి ఘాట్ సమీపంలో ఉన్న శ్రీ దాసాంజనేయ సహిత షిర్డీ సాయిబాబా, ఉమా రామలింగేశ్వరస్వామి మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి వారికి పంచామృతం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. వేంకటేశ్వరస్వామికి అభిషేకం చేశారు. గోపూజ, లక్ష్మీనారాయణ హోమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లలితా మహిళా బృందం చేపట్టిన గానామృతం ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు గురుజాడ బాలచంద్రశేఖరశర్మ, అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

8 నుంచి సాయిబాబా మందిరంలో..

భవానీపురం: భవానీపురంలోని సంకల్పసిద్ధి శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవాలను ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉపాధ్యక్షుడు మోటమర్రి సుబ్బారావు తెలిపారు. ఆలయంలో గురుపౌర్ణమి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తొలిరోజు క్షీరాభిషేకం, అఖండ జ్యోతి ప్రజ్వలన, సాయి నామ సంకీర్తన, హారతులు, పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలపాలని మాజీ మంత్రి జోగిరమేష్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని భవానీపురంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగిరమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో బటన్ నొక్కగానే డబ్బులు వచ్చేవన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే తెదేపా ఓటమి పాలవుతుందన్నారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ శాసనసభ్యుడు మల్లాది విష్ణు మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడు హామీల గురించి నిలదీయాలన్నారు. బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, షేక్.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా అసత్య ప్రచారాలు మానుకోవాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా పథకాలను అందిస్తుంటే వైకాపా నాయకులు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెదేపా సీనియర్ నాయకులు, న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటి తలుపు తట్టి పథకాల గురించి అడిగి తెలుసుకుని రాకపోతే వచ్చే విధంగా చూస్తున్నారని, వైకాపా నాయకుల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అక్రమార్కులకు కొమ్ముకాస్తూ.. కమీషన్లు దండుకుంటూ..!

యూసీడీ విభాగం తీరుపై ఆరోపణలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థలోని యూసీడీ విభాగం

నగరపాలక సంస్థ పరిధిలోని సామాజికాభివృద్ధి సంస్థ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) విభాగం పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో కొంతమంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఆర్గనైజర్లు, సోషల్ వర్కర్లు, రిసోర్స్ పర్సన్లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కొందరు పాలక పక్ష కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ... బ్యాంకులకు సక్రమంగా కిస్తీలు చెల్లించని సంఘాలకు సైతం తిరిగి రూ.లక్షల్లో రుణాలు మంజూరు చేయిస్తున్నారు. అర్హత లేని సభ్యులతో ప్రజాప్రతినిధులు సంఘాలు ఏర్పాటు చేయిస్తే.. వాటికి రుణాలు ఇప్పించి కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సొంతానికి వాడుకుంటూ..

● నగరంలో 1,65,526 సభ్యులతో 15,875 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వివిధ కారణాల వల్ల కొన్ని సంఘాలకు రుణాలు మంజూరు చేయరు. అలాంటి సంఘాలను గుర్తించి.. వాటి పేరిట రూ.లక్షల్లో రుణాలు తీసుకుంటున్నారు. ఆ సొమ్ముతో సొంత వ్యాపారాలు సాగిస్తున్నారు.

● ఓ కార్పొరేటర్ బోగస్ సంఘాలు ఏర్పాటు చేయించి, రూ.కోట్లలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. ఆ సొమ్మును సొంత వ్యాపారాలకు వాడుకున్నారు. కిస్తీలు చెల్లించని కారణంగా, సంఘాల సభ్యులకు బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. ఆ సభ్యులు అతడిపై ఒత్తిడి తేవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

● కొందరు బోగస్ గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నా.. సకాలంలో కిస్తీలు చెల్లించడం వల్ల ఆ వ్యవహారాలు బయట పడడం లేదు. సంఘాల అనుభవం, రుణాల చెల్లింపుల ప్రామాణికంగా రూ.20 లక్షల వరకు బ్యాంకులు రుణం ఇస్తాయి.

ప్రైవేటు సంస్థల వస్తువులు కొని..

● డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తులు విక్రయించి ఆదాయం పొందేలా చూడడడం, రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేయించి ఉపాధి చూపడం వంటి చర్యలు తీసుకోవాల్సిన యూసీడీ విభాగం.. అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. ● ప్రైవేటు వ్యక్తులు, సంస్థల వస్తువులు కొనుగోలు చేసి, స్వయం సహాయక సంఘాలు.. స్లమ్‌లెవల్ ఫెడరేషన్లు, పట్టణ సమాఖ్యల పేరుతో విక్రయిస్తూ దండుకుంటున్నారు. ● గతంలో జిల్లా సమాఖ్య సభ్యులు, యూసీడీ విభాగం అధికారులు కుమ్మక్కై ప్రైవేటు ఉత్పత్తులను జెనీ యాప్ పేరిట ఆన్‌లైన్‌లో విక్రయించి రూ.లక్షల్లో దండుకునేందుకు యత్నించిన సంగతి తెలిసిందే.

★ దీనిపై అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'బోగస్ గ్రూపులు, యూసీడీ అక్రమాలపై వాస్తవిక పరిశీలన చేస్తాం. బ్యాంక్ రుణాలపై ఆరోపణలు వస్తున్నందున వాస్తవాలను కమిషనర్ ముందుంచి ప్రక్షాళన చర్యలు చేపడతాం' అని వివరించారు.

కోలాహలంగా సారె సమర్పణ

కోలాటం ఆడుతున్న మహిళలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారికి ఆంజనేయవాగు ప్రాంతానికి చెందిన భక్తులు శనివారం ఆషాఢమాస సారె సమర్పించారు. పట్టుచీర, పండ్లు, పూలు, పసుపు, కుంకుమ, గాజులు మిఠాయిలు తీసుకుని మేళతాళాలతో, కోలాట నృత్యంతో సందడిగా ఇంద్రకీలాద్రి అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. సారె సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆదిలక్ష్మి, తెదేపా నాయకులు అడ్డూరి శంకర్, పేరాబత్తుల రమణ, బెవర జోగేశ్వరరావు, ఆర్.మాధవ్, రాజేశ్వరీ, పూజారి తమ్మిన రవీన, మంగ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి గాయాలు

భవానీపురం: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు గాయపడ్డారు. విద్యాధరపురం కబేళా ప్రాంతంలో శంకర్‌జీ(73) కుమారుడితో కలిసి నివాసం ఉంటున్నారు. ఈనెల 4న చర్చికి వెళ్తుండగా క్వారీ సెంటర్ వద్ద వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టింది. కాలికి గాయం కావడంతో సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుపై శనివారం భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యాధరపురంలో ఆర్.ఉషారాణి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. గత నెల 30న ఇంటి పక్కన ఉండే సుధాకర్, అతని కుటుంబసభ్యులు కులం పేరుతో దూషించారంటూ ఉషారాణి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'అంతర్గత బదిలీల్లో అన్యాయం'

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అంతర్గత బదిలీల్లో సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలంటూ వార్డు సచివాలయ కార్యదర్శులు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిరసన తెలిపారు. నగరంలోని 286 వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులను ప్రభుత్వం అంతర్గతంగా బదిలీ చేసింది. బదిలీల్లో తమకు అన్యాయం జరిగిందంటూ వారంతా నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ చేసేందుకు అధికారులు ముందస్తు ఆప్షన్లు తీసుకున్నప్పటికీ, అందుకు భిన్నంగా వ్యవహరించారని ఆరోపించారు. ఉన్నతాధికారులను కలిసేందుకు యత్నించినా ఫలితం లేకపోయిందని, ద్వితీయ శ్రేణి అధికారులకు తమ గోడు వినిపించినా న్యాయం జరగలేదని వాపోయారు. అనారోగ్యం, ఇతర ఇబ్బందులతో బాధ పడుతున్న కార్యదర్శులను సైతం ఇష్టానుసారం బదిలీ చేశారని పేర్కొన్నారు. ఆందోళనకారులు ఐదుగురిని కమిషనర్ ధ్యానచంద్ర తన కార్యాలయానికి పిలిచి మాట్లాడారు.

సీసీ కెమెరాలతో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ భవనాలు, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు అమర్చి పారిశుద్ధ్య పనులను సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గవర్నరుపేట, సూర్యారావుపేట, బీసెంట్ రోడ్డు, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. వాణిజ్య సముదాయాలు, కాంప్లెక్సులు, కల్యాణ మండపాలు, దుకాణాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య పనుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చూపితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ భవనాల పటిష్ఠతను గుర్తించేందుకు స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్లు పొందాలని అన్నారు. పాత భవనాల సామర్థ్య నివేదిక తనకు సమర్పించాలని సూచించారు. నగరపాలక సంస్థ ఆస్తుల నుంచి కచ్చితంగా అద్దెలు రాబట్టాలని ఆదేశించారు. అధికారులు ప్రభుదాస్, అర్జునరావు, శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, బాబూశ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనపై శిక్షణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారు చేయాలని ఎన్నికల అధికారులు బూత్ లెవల్ అధికారుల(బీఎల్‌ఓ)ను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో శనివారం బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సహాయ అధికారి ఎం.సుబ్బారావు మాట్లాడుతూ... బూత్‌లెవల్ అధికారులు ఫారం-6, 6ఎ, 7, 8 ఆధారంగా నూతన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం సంబంధిత ఫారాన్ని స్వీకరించాలని సూచించారు. మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను జాబితా ఆధారంగా పరిశీలించాలని, వాస్తవిక సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ

పనులు ప్రారంభిస్తున్న సత్యబాబు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: గొల్లపాలెం గట్టు కొండప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం రూ.20 లక్షల వ్యయంతో సామాజిక భవనం నిర్మాణం చేపట్టినట్లు సీపీఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్ జెండా చెట్టు వీధి కొండప్రాంతంలో నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాలు అధికంగా నివసించే గొల్లపాలెం గట్టు కొండప్రాంతంలో ఏ శుభకార్యం చేసుకోవాలన్నా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలుమార్లు కౌన్సిల్‌లో తీర్మానం చేసినా వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని, తన కృషి ఫలితంగా కూటమి ప్రభుత్వంలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాజు, దుర్గారావు, పైడియ్య, చిన్న, నూకాలమ్మ, రాజేశ్వరీ, సుజాత, శానిటరీ అధికారి రవిశంకర్, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు

భవానీపురం: భవానీపురం జాతీయరహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు చనిపోగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వన్‌టౌన్ కలరా ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న షేక్ అక్బర్(37) ఐదేళ్లుగా భార్య నుంచి విడిపోయి ఒంటరిగా జీవిస్తున్నాడు. పడవల రేవు వద్ద చికెన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఉదయం స్నేహితులైన సతీష్, దేవరాజ్‌లతో కలిసి అక్బర్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆలివ్ ట్రీ హోటల్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. అక్బర్ చనిపోయాడు. మిగిలిన ఇద్దరికి గాయాలయ్యాయి. మృతుడి బంధువు ఆరిఫ్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణా నదిలో ఒకరి గల్లంతు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ పైనుంచి కృష్ణా నదిలో దూకిన యువకుడు గల్లంతయ్యాడు. శనివారం గుర్తుతెలియని యువకుడు నదిలో దూకుతున్నాడని పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చింది. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గట్టుపైన ఉన్న ద్విచక్రవాహనం ఆధారంగా ఆరా తీస్తున్నామని, యువకుడిది గుంటూరు జిల్లా సత్తెనపల్లిగా అనుమానం ఉందని వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

విజయవాడ మధ్య

కుక్కలకు రేబిస్ టీకాలు నేడు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా జీవ కారుణ్య సంస్థల సంయుక్త సహకారంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వీధి, పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, భవానీపురం ఐరన్ యార్డు జీవకారుణ్య సంఘం ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టీకాలు వేస్తారని తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు ఎన్.పి.సి.ఐ. అనుసంధానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు.. తల్లికి వందనం పథకంలో ఉపకారవేతనం మంజూరుకు బ్యాంకు లేదా తపాలా ఖాతాలను ఎన్.పి.సి.ఐ.తో అనుసంధానం చేసుకోవాలని జిల్లా ఎస్సీ కులాల సంక్షేమాధికారి జి.మహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఖాతాలు లేకపోతే.. బ్యాంకు/పోస్టల్ వారిని సంప్రదించి నూతన ఖాతా తెరిచి, ఎన్.పి.సి.ఐ.తో అనుసంధానం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

63036 11232

? వాంబేకాలనీ 'హెచ్' బ్లాక్, వార్డు సచివాలయం వెనుక వీధిలో డ్రెయిన్ పూడిపోయింది. మురుగు ముందుకు పారడం లేదు. - సునీత, స్థానికురాలు

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - జె.శ్రీనివాసరావు, శానిటరీ అధికారి

? ఉడాకాలనీకి వెళ్లే రోడ్లలో గుంతలు ఏర్పడ్డాయి. వాటిని పూడ్చించాలి. - దుర్గారావు, స్థానికుడు

✔ పరిశీలించి గుంతలు పూడ్చివేస్తాం. - మాధవ, ఏఈ, సర్కిల్-2

- న్యూస్‌టుడే, పాయకాపురం

కేబుల్ తీగల తొలగింపు

స్పందనకు వందనం

సీతారాంపురం, న్యూస్‌టుడే: సూర్యారావుపేట సూర్యనారాయణ వీధిలోని విద్యుత్తు పోల్ నం: 23/93/12/86కు కేబుల్ తీగలు వేలాడుతున్నాయి. పాదచారుల కాళ్లకు తగిలి గాయాలపాలవుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా..' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గత నెల 30వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తుశాఖ అధికారులు.. పోల్‌కు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమార్కులకు కొమ్ముకాస్తూ.. కమీషన్లు దండుకుంటూ..!

యూసీడీ విభాగం తీరుపై ఆరోపణలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ పరిధిలోని సామాజికాభివృద్ధి సంస్థ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) విభాగం పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో కొంతమంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఆర్గనైజర్లు, సోషల్ వర్కర్లు, రిసోర్స్ పర్సన్లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కొందరు పాలక పక్ష కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్నారు... బ్యాంకులకు సక్రమంగా కిస్తీలు చెల్లించని సంఘాలకు సైతం తిరిగి రూ.లక్షల్లో రుణాలు మంజూరు చేయిస్తున్నారు. అర్హత లేని సభ్యులతో ప్రజాప్రతినిధులు సంఘాలు ఏర్పాటు చేయిస్తే.. వాటికి రుణాలు ఇప్పించి కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సొంతానికి వాడుకుంటూ..

● నగరంలో 1,65,526 సభ్యులతో 15,875 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వివిధ కారణాల వల్ల కొన్ని సంఘాలకు రుణాలు మంజూరు చేయరు. అలాంటి సంఘాలను గుర్తించి.. వాటి పేరిట రూ.లక్షల్లో రుణాలు తీసుకుంటున్నారు. ఆ సొమ్ముతో సొంత వ్యాపారాలు సాగిస్తున్నారు.

● ఓ కార్పొరేటర్ బోగస్ సంఘాలు ఏర్పాటు చేయించి, రూ.కోట్లలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. ఆ సొమ్మును సొంత వ్యాపారాలకు వాడుకున్నారు. కిస్తీలు చెల్లించని కారణంగా, సంఘాల సభ్యులకు బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. ఆ సభ్యులు అతడిపై ఒత్తిడి తేవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

● కొందరు బోగస్ గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నా.. సకాలంలో కిస్తీలు చెల్లించడం వల్ల ఆ వ్యవహారాలు బయట పడడం లేదు. సంఘాల అనుభవం, రుణాల చెల్లింపుల ప్రామాణికంగా రూ.20 లక్షల వరకు బ్యాంకులు రుణం ఇస్తాయి.

నగరపాలక సంస్థలోని యూసీడీ విభాగం

ప్రైవేటు సంస్థల వస్తువులు కొని..

● డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తులు విక్రయించి ఆదాయం పొందేలా చూడడం, రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేయించి ఉపాధి చూపడం వంటి చర్యలు తీసుకోవాల్సిన యూసీడీ విభాగం.. అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. ● ప్రైవేటు వ్యక్తులు, సంస్థల వస్తువులు కొనుగోలు చేసి, స్వయం సహాయక సంఘాలు.. స్త్రీనిధి ఫెడరేషన్లు, పట్టణ సమాఖ్యల పేరుతో విక్రయిస్తూ దండుకుంటున్నారు. ● గతంలో జిల్లా సమాఖ్య సభ్యులు, యూసీడీ విభాగం అధికారులు కుమ్మక్కై, ప్రైవేటు యూనిట్లను జెనీ యాప్ పేరిట ఆన్‌లైన్‌లో విక్రయించి రూ.లక్షల్లో దండుకున్నారన్న సంగతి తెలిసిందే.

★ దీనిపై అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'బోగస్ గ్రూపులు, యూసీడీ అక్రమాలపై వాస్తవిక పరిశీలన చేస్తాం. బ్యాంక్ రుణాలపై ఆరోపణలు వస్తున్నందున వాస్తవాలను కమిషనర్ ముందుంచి ప్రక్షాళన చర్యలు చేపడతాం' అని వివరించారు.

నేటి నుంచి శాకంబరి ఉత్సవాలు

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరం వెంకటస్వామి వీధిలోని కనకదుర్గ మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో తొలి ఏకాదశి సందర్భంగా ఈ నెల 6, 7, 8వ తేదీల్లో అమ్మవారు శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ధర్మకర్త కలగర బాపినీడు తెలిపారు. యాభై సంవత్సరాల చరిత్ర గల ఈ దేవస్థానంలో.. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు శ్రీలలితా సహస్ర నామ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. 150 మంది ముత్తైదువులకు పసుపు, కుంకుమ, గాజులు, తీర్థప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు విశేషంగా హాజరవ్వాలని ఆయన కోరారు.

అలంకరణలో అమ్మవారు

స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికకు 2 నామినేషన్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ స్థాయీ సంఘం నూతన కమిటీకి ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరగనుండగా, పాలకపక్షం ఎంపిక చేసిన సభ్యుల్లో ఇద్దరు కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, అలంపూరు విజయలక్ష్మి తమ నామినేషన్ పత్రాలను ప్రధాన కార్యాలయంలో ఎన్నికల అధికారి డి.చంద్రశేఖర్‌కు శనివారం అందజేశారు. స్థాయీ సంఘం నూతన కమిటీకి కొత్త సభ్యులుగా ఆరుగురు కార్పొరేటర్లను ప్రస్తుతం ఎన్నుకోవాల్సి ఉండగా, ఇప్పటికే నలుగురు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం మరో ఇద్దరు నామినేషన్లు వేశారు. అధికార పక్షం నుంచి ఇంకా ఎవరూ పోటీపడే అవకాశం లేదు. విపక్షాల నుంచి నామినేషన్లు దాఖలు చేసేందుకు సంఖ్యా బలం లేదు. ఫలితంగా నామినేషన్లు దాఖలు చేసిన ఆరుగురు అధికార పక్షం కార్పొరేటర్లు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు.

ఇగ్నైట్ సెల్ సందర్శన

ఎన్టీఆర్ కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర-2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీ లక్ష్యాలను చేరుకునేలా నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో నెలకొల్పిన ఇగ్నైట్ ప్రత్యేక సెల్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం రాజగోపాల్, కలెక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర ఛైర్మన్ కె.పట్టాభిరామ్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు శనివారం సందర్శించారు.

నేరుగా ప్రజల వద్దకే వెళ్తున్నాం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజల వద్దకు నేరుగా వెళుతున్నామని.. ప్రతి గడపకు వెళ్లి తొలి ఏడాది పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్నామని ఎమ్మెల్యే, విప్ బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం 23వ డివిజన్ సూర్యారావుపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామిలతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రజలకు నేరుగా తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. బాలస్వామి మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. ఈ ఏడాదిలో 23వ డివిజన్‌లో రూ.10 కోట్ల అభివృద్ధి పనులు చేశామని, డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోటి, చింతా దుర్గారావు, రాజేంద్ర, మేడసాని ప్రసాద్, రవి, రత్న, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలు వింటున్న విప్ బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనపై ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక 60వ డివిజన్ వాంబే కాలనీ 'ఎఫ్' బ్లాక్ బూత్ నంబర్ 56లో ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పారు. 60వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కంచి ధనశేఖర్, కంచేటి నాగరాజు, రామరాజు, మైనంపాటి సుబ్బలక్ష్మి, జనసేన నాయకులు కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు న్యాయవాదుల సారె సమర్పణ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : కనకదుర్గమ్మ దయ.. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, కక్షిదారులపై ఉండాలని కోరుతూ శనివారం బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో దుర్గమ్మకు పూజలు చేశారు. బీబీఏ మహిళా కార్యదర్శి అనురాధ నేతృత్వంలో మహిళా న్యాయవాదులు పూజాదికాల్లో పాల్గొన్నారు. చీరలు, గాజులు, పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించారని న్యాయవాది వేములు హజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. ఆయన పర్యవేక్షణలో బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. బీబీఏ ప్రాంగణంలో కోలాట నృత్యాలు చేశారు. సమాచారశాఖ కమిషనర్ రెహానాబేగం, స్టేట్ బార్ కౌన్సెల్ కార్యదర్శి పద్మలత, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు. అనంతరం సారె తీసుకుని భజంత్రీల నడుమ అమ్మవారికి సారె సమర్పించారు.

పూజలు చేస్తున్న మహిళా న్యాయవాదులు

10న గురుపౌర్ణమి మహోత్సవాలు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: ముత్యాలంపాడులోని శిర్డీ సాయి బాబా మందిరంలో ఈ నెల 10న గురుపౌర్ణమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి తెలిపారు. మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. గురు దత్తాత్రేయ స్వామి సన్నిధిలో నిర్వహించే ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆ రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఉత్సవాలు ప్రారంభమై గణపతి పూజ, పంచామృతాలతో కలశాభిషేకం, శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం జరుగుతాయని చెప్పారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సద్గురువులకు సత్కారం ఉంటుందన్నారు. కమిటీ అధ్యక్షుడు పి.లక్ష్మణరావు, కోశాధికారి ఎం.సత్యశ్రీహరి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే : అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం అల్లూరి సీతారామరాజు స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సహకాలు పంపిణీ చేశారు. 21 మంది విద్యార్థులకు రూ.90వేలు అందజేశారు. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. స్మారక గ్రంథాలయ కమిటీ సభ్యులు విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. నూరు శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాజు, పి.వి.సుబ్బరాజు, దాట్ల భాస్కరరాజు, డాక్టర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న గంగరాజు, ఎమ్మెల్యే బొండా ఉమా, కమిటీ సభ్యులు

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నందమూరి నగర్, తోటా వారి వీధి 8వ లైనులో మ్యాన్‌హోల్ మూత పైకి లేచి ప్రమాదకరంగా ఉంది. అటుగా రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, ద్విచక్ర వాహనాల చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాల టైర్లకు పంక్చర్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్‌హోల్‌పై మూత సరిచేసి రహదారికి సమాంతరంగా అమర్చాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

వద్దంటున్నా.. వింటేగా..?

కారల్‌మార్క్స్ రోడ్డులో పాత బస్టాండ్ వద్ద రోడ్డు అంచుల్లో వరుసగా వాహనాలు నిలుపుతున్నారు. వీటిని కట్టడి చేసేందుకు 2వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు ఇక్కడ 'నో పార్కింగ్' బోర్డు పెట్టారు. కానీ కొందరు యజమానులు మాత్రం అక్కడే తమ వాహనాలు నిలుపుతున్నారు. వద్దని చెబుతున్నా.. వీరు వినడం లేదని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

వంతెనకు రక్షణ కంచె

స్పందనకు వందనం

నగరంలోని లెనిన్‌కూడలిలో రైవస్ కాలువ పాత వంతెనపై విరిగి ముక్కలైన ఫెన్సింగ్‌కు అధికారులు మరమ్మతులు చేశారు. వంతెన పైనుంచి చెత్త వేయకుండా ఇనుప కంచె ఏర్పాటు చేయగా, అది తుప్పు పట్టిపోయింది. ఇనుప రాడ్లు విరిగి ముక్కలై పోయాయి. అటుగా వెళ్లే పాదచారులు కాలువలో పడిపోయే ప్రమాదం నెలకొంది. దీనిపై ఏప్రిల్ 22న 'ప్రాధాన్య వంతెన.. శిథిలం అంచున..' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి, విరిగిపోయిన రాడ్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, ఇనుప కంచె బిగించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

'వైద్య విద్యార్థులతో చెలగాటం తగదు'

విజయవాడ(గాంధీనగర్) : విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన విద్యార్థులతో ఏపీ మెడికల్ కౌన్సిల్ చెలగాటం ఆడడం మానుకోవాలని విద్యార్థిని మనోజ్ఞ కోరారు. శనివారం ఆమె ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదివి.. భారతదేశంలో ఎన్ఎంసీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి.. నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడాది ఇంటర్న్‌షిప్ చేశామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ జారీ చేసిన నోటీసు ప్రకారం తమను వైద్యులుగా గుర్తించకపోవడం అన్యాయమని వాపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ అర్బన్ నూతన కమిటీ ఎన్నికను శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. నగర కన్వీనర్‌గా వేల్పుల సురేష్, సెంట్రల్ ఇన్‌ఛార్జిగా బి.విజయ్, ఎంపీఎస్ నగర కన్వీనర్‌గా పరసా కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మందా పిచ్చయ్య మాదిగ మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ, ఉపకులాలకు అందిన నేపథ్యంలో పండగ వాతావరణంలో నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంఘం నాయకులు లింగాల నరసింహులు, నూకపోగు ఏసు, మామిడి రాంబాబు, ఇసుకపల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : విద్యుత్తు 11 కె.వి. ఫీడర్ లైన్ల మార్పిడి, మరమ్మతుల కారణంగా సూర్యారావుపేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు గోపాలరెడ్డిరోడ్డు సాయిరామ్ హోటల్ ప్రాంతం, నక్కల రోడ్డు ఆంధ్రా ఆసుపత్రి ప్రాంతం, ప్రభుత్వ అతిథిగృహం, డీజీపీ నివాసం, సీఎస్ఐ ఏరియా, ప్రకాశంరోడ్డు, డోర్నకల్‌రోడ్డు, నరసింహనాయుడు వీధి, కాళేశ్వరరావురోడ్డు, మాదిరెడ్డివారివీధి, విష్ణువర్ధనరావు వీధి, వెంకటరత్నం వీధి, గోవిందరాజులు నాయుడు వీధి, చిలుకు దుర్గయ్యవీధి, తాడేపల్లి వారి వీధి, పీసపాటి వారి వీధి, పొగాకు బ్యారెన్ వీధి, డాక్టర్ ఎన్.సుబ్బారావువీధి, దాసరి వారి వీధి, సూర్యనారాయణవీధి, వేమూరి వారి వీధి, జడగం వారి వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని ఈఈ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వేతనాలు పెంచాలని డిమాండ్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : రాజధాని అమరావతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇతర పట్టణాలతో సమానంగా వేతనాలు పెంచాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు రద్దు చేసిన పింఛన్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయమై శనివారం రాజధాని ప్రాంత పారిశుద్ధ్య కార్మికులు సామూహిక రాయబార కార్యక్రమం నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.21వేలు ఇస్తున్నారని, అమరావతిలో రూ.12వేలు ఇవ్వడం సరికాదన్నారు. గతంలో రూ.5వేల పింఛను ఇచ్చేవారని నాటి వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొంత మందికి మాత్రమే ఈఎస్ఐ ఇస్తున్నారని.. అందరికీ అమలు చేయాలని కోరారు. రూ.42వేల కోట్లతో రాజధాని పనులకు టెండర్లు పిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖామంత్రి స్పందించి న్యాయం చేయాలని పేర్కొనారు. అనంతరం కార్మికులు సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు వినతిపత్రం సమర్పించారు. పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.రవి, సీఐటీయూ నాయకులు లక్ష్మణరావు, సుఖవేణి, శేషయ్య, దుర్గ, బుజ్జి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రాజధాని పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రజలపై విద్యుత్తు భారం ఉపసంహరించుకోండి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : విద్యుత్తు సర్దుబాటు పేరుతో రాష్ట్ర ప్రజలపై మోపిన భారాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యుత్తు ఛార్జీల పెంపునకు నిరసనగా సీపీఐ నాయకులు శనివారం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. ఎన్నికల ముందు ఛార్జీలు పెంచమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు పెంచడం సరికాదన్నారు. ఏకంగా రూ.15,400 కోట్ల భారాన్ని మోపడం దారుణమని, దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. వైకాపా పాలనలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టాలని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ఆయనే బిగించమని చెప్పడం సిగ్గుచేటన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలంలో దాదాపు 8500 ఎకరాల భూములను ఇండోసోల్ ప్రాజెక్టుకు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రైతుల ఆవేదనను గుర్తించి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఒక్కో ఇంటిపై రూ.18వేల భారం పడుతుందని చెప్పారు. అనంతరం నమూనా స్మార్ట్ మీటర్లను దహనం చేసి, తమ నిరసన తెలియజేశారు. నాయకులు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు, బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడయ్య, పి.దుర్గాంబ, ఎ.రాము, కొట్టు రమణారావు, ఆంజనేయులు, పేరయ్య పాల్గొన్నారు.

నమూనా స్మార్ట్ మీటర్లను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు రామకృష్ణ తదితరులు

ఆటో రంగాన్ని కాపాడుకుందాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేసి ఆటో రంగాన్ని కాపాడుకుందామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. శనివారం లెనిన్‌కూడలిలోని ఒక హోటల్‌లో రైల్వేస్టేషన్ ఆటో కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఆయనతోపాటు సీఐటీయూ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం గాలికి వదిలేశాయని విమర్శించారు. బడా కంపెనీలను మద్దతుగా చట్టాలు మారుస్తున్నాయని ఆరోపించారు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం దక్కనీయకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. పాత చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీమా, సీఎన్‌జీ గ్యాస్ ధరలు, విడిభాగాలు, విద్యుత్తు ఛార్జీల పెంపుతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.హనుమంతరావు, ఎస్.కె.దుర్గావళి, డి.కోటయ్య, ఎ.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ భవనాలు, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు అమర్చి పారిశుద్ధ్య పనులను సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గవర్నరుపేట, సూర్యారావుపేట, బీసెంట్ రోడ్డు, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. వాణిజ్య సముదాయాలు, కాంప్లెక్సులు, కల్యాణ మండపాలు, దుకాణాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య పనుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చూపితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ భవనాల పటిష్ఠతను గుర్తించేందుకు స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్లు పొందాలని అన్నారు. పాత భవనాల సామర్థ్య నివేదిక తనకు సమర్పించాలని సూచించారు. నగరపాలక సంస్థ ఆస్తుల నుంచి కచ్చితంగా అద్దెలు రాబట్టాలని ఆదేశించారు. అధికారులు ప్రభుదాస్, అర్జునరావు, శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, బాబూశ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కార్మికులు

సమస్యలు పరిష్కరించాల్సిందే

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ధర్నాచౌక్‌లో వినూత్నంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దోనెపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వానికి రెండు, మూడు రోజుల గడువు ఇస్తామని.. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా 12వ తేదీ అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మెలోకి దిగుతారని హెచ్చరించారు. యూనియన్ నాయకులు జ్యోతిబసు, టి.తిరుపతమ్మ, బుజ్జమ్మ, చిన్న, వెంకట్రావు, స్వరూప, దుర్గాప్రసాద్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమిదే

పాయకాపురం: రాష్ట్రంలోని ప్రతి బిడ్డకు తల్లికి వందనం అమలు చేసిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. పాయకాపురం 63వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తన దృష్టికి వచ్చిన డ్రెయినేజీ, గుంతల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు లబ్బా వైకుంఠం, బత్తుల కొండ, పైడి శ్రీను, లబ్బా దుర్గా, పెద్ది శ్రీను పాల్గొన్నారు.

రాత పుస్తకాల వితరణ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: పది మందికి సేవ చేయడానికి మించింది మరోటి లేదని ఎస్ఆర్ బిల్డర్స్ లింగాల శంకర్ రాజు అన్నారు. శనివారం నందమూరి నగర్ పోస్ట్‌మాన్ వారి వీధిలో విశ్రాంతి పోస్ట్‌మాన్ ఆధ్వర్యంలో ఎం.కె.బేగ్, జీఎంసీ పాఠశాలల్లోని 2000 మంది విద్యార్థులకు ఆయన పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లలు దేవుడితో సమానం, వారికి పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. సునీల్ చౌదరి, సంకేత్ బాబు, అవినాష్ బాబు, అజయ్ బాబు, మోహన్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న శంకర్ రాజు తదితరులు

భారతీయ స్టేట్ బ్యాంక్
సత్యనారాయణపురంశాఖ (09001), విజయవాడ-II. ఫోన్: 79971 76667

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారుడు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరినను, నోటీసులు పంపినను ఋణము తీర్చనందువలన ది. 16-07-2025 బుధవారం మధ్యాహ్నం 4.00 గం॥లకు SBI సత్యనారాయణపురం శాఖ నందు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్పుటకు గాని, నిలుపుటకు గాని, రద్దు పరచుటకు గాని బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలవు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరని యెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్య తీసుకొనబడును.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	స్థూల బరువు నికర బరువు
1.	43349564235 43464300789	జంధ్యాల ఝాన్సీ, W/o. జంధ్యాల చంద్రశేఖర్, #23-16/1-14 దాక్షిణ్యం వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520 011	11..54 గ్రా 8.00 గ్రా 60.13 గ్రా 56.00 గ్రా

సం/- బ్రాంచి మేనేజర్

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

గుడివాడ రామనపూడిలో 20,000 బ్రాయిలర్ పౌల్ట్రీ ఫార్మ్ లీజుకు కలదు. ✆ 91777 59109.

AUTO

VEHICLES FOR SALE

2021 Model KIA Seltos HTK Plus Petrol Manual, White Color Excellent Condition for Sale. ✆ 92463 40700

2021 Model ★ TATA Tippers - 4 No.s ★ Good Condition For Sale ✆ 99496 60655.

మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న AL 3518, 12 టైర్స్ గల లారీలు రెండు అమ్మబడును. ✆ 81061 43295.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE

గుంటూరు, స్కూల్‌కి సంబంధించిన క్రొత్త బెంచెస్, ఫర్నిచర్, ల్యాబ్, కంప్యూటర్స్, ప్రొజెక్టర్స్, టాటా బస్‌లు 2016 & 2017 మోడల్, 37 సీటర్ అమ్మకానికి కలవు. 94948 05749.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where. ✆ 97043 64389, 92900 87673.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంకు లోన్‌తో బైఫెషియల్ ప్యానల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building Contracts on Turn Key basis for VMC / APCRDA approvals, Vasthu, Plans, elevations & structural Designs. ✆ 98851 12999.

20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ S.Ft. రేట్లుకు మీ ఆలోచనకు తగ్గట్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA. ✆ 95531 31548.

ARCHITECT & ENGINEERS

Civil supervisor కావలెను. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా poultry farms ఉన్న కంపెనీ కొరకు, 15k-20k , vinukonda దగ్గర పోస్టింగ్ ఇవ్వబడును. తరువాత వేరే sites కూడా వెళ్ళవలసి ఉంటుంది. ✆ 9177262347

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

101% వాటర్ ప్రూఫింగ్ సీనియర్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్, బాత్ రూమ్ (పగలకొట్టకుండా) 30 సం॥ అనుభవం. Hyd, వైజాగ్: 80967 22999/ విజయవాడ, గుంటూరు: 99124 71999. www.water-proofing.in

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి.రామకృష్ణ. ✆ 98482 42880.

TUITIONS

Mathematics for Inter, EAMCET, ECET, DIPLOMA & MECHANICAL Engineering Subjects for Diploma, B.Tech. K.S.Ravi. Opp: Kandhari Hotel Gate ✆ 99634 96844.

TUITIONS
INTER: Maths, Phy, Chem. EAPCET Also
Only 3000/- PM
Time: 6 Pm To 9 Pm
Labbipet, VJA
✆ 90140 78430

Weekend Home Tuitions (Online & Offline) LKG to PG, NEET, IIT, JEE, EAMCET. Home Tuition కావాలన్నా (చెప్పాలన్నా) ✆ 63043 88766.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 days. 100% Guarantee for all Ages. Free Demo. Cont ✆ 98495 42456.

HOME TUITIONS

Vijayawada Home Tutions LKG - 10th (CBSE / ICSE / State) IIT / JEE / NEET (All Subjects) 70751 23677.

Are u looking for the best Home Tuition for your Kids? LKG - 10th (CBSE / State Syllabus) 18 Years of Teaching Excellence. ✆ 90109 99177.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech. CA-CPT, BIT-SAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

మీ ఇళ్ళు, బిల్డింగ్స్, కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995, 93904 35013.

HOME NEEDS

PEST CONTROL

Priyanka Pest ★25 Yrs. Exp. 5 Yrs. Warranty. Smell Less Bayer Chemicals (Pest & Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★ 25 Yrs. Exp., 5 Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

INDUSTRIAL SHED

Running Condition Detergent soap Unit for sale Contact : 9866077613

PROFESSIONAL SERVICES

ఉచిత న్యాయ సలహాలు- సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, కన్స్యూమర్. VJW. ✆ 93467 04003

ASTROLOGY

శ్రీకాళికా దేవి పీఠం, యంత్ర, మంత్ర, తంత్ర, గుప్త దోషములకు ఆరోగ్య, ఉద్యోగ, వివాహ సమస్యలకు పరిష్కారం చూపబడును. అమ్మవారి ఉపాసకులు. శ్రీకృష్ణమాచార్యులు. VJA ✆ 63026 94747.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

సిల్వర్ అమరావతి వెంచర్స్‌లో (SAV) Plots మార్కెటింగ్ చేయుటకు కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను. (నున్న దగ్గర, వెదురుపావులూరు, విజయవాడ వెస్ట్ బైపాస్ హైవే ఫేసింగ్ CRDA అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్స్) ✆ 93903 41499.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినచో, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

VIJ సిటీ: బందరు రోడ్డు APCRDA అప్రూవ్ లేఅవుట్ LP-RERA గేటెడ్ కమ్యూనిటిలో విల్లాస్; ఓపెన్ ప్లాట్స్: ఆఫర్ రేట్: కంకిపాడులో గ॥ 20 వేలు, ప్రొద్దుటూరు - గ॥ 16 వేలు; ఆకునూరు - గ॥ 13 వేలు. వుయ్యూరు - గ॥ 11 వేలు. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 78938 00789.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

నాణ్యమైన నిర్మాణ సామాగ్రిని ఉపయోగించి సరసమైన ఖర్చుతో మేము వ్యక్తిగత ఇళ్లను నిర్మిస్తాము. Cont : 9492118999.

బందరు రోడ్డు ఫేస్ కమర్షియల్ హౌస్ ఉయ్యూరు / మంటాడ 280 చ॥ గ॥ 75 లక్షలు ఆఫర్ 50 లక్షలు. ★ సత్యనారాయణపురం, లక్ష్మీనగర్ న్యూ 2 BHK ఫుల్లీ ఫర్నిచర్‌తో 68 లక్షలు. ✆ 92906 68557, 92460 30956.

గొల్లపూడి, సాయిపురంకాలనీలో 26 వేలు అద్దె వచ్చు 1500 చ॥అ॥ కమర్షియల్ స్పేస్ మరియు ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: వాసవి రియల్ ఎస్టేట్స్, ✆ 93970 43430.

మొగల్ రాజపురంలో, గురునానక్ కాలనీలో, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీలో, లయోల గార్డెన్స్‌లో, మాచవరం డౌన్‌లో, స్థలాలు + 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. సొంత ఇల్లు.com ✆ 92464 12213.

FLAT FOR SALE

KANURU

బెస్ట్ ప్రైస్: బందరు రోడ్డుకి దగ్గర కానూరు 100 Ft. రోడ్డులో సిద్ధార్థ కాలేజి బ్రిడ్జికి ప్రక్కన ఈస్ట్ ఫేస్ 3 BHK, 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 91826 60539.

2400 Sft, 3 BHK Dulexe Flats for Sale with all facilities near Ratnadeep Super Market, Kanuru, ✆ 89196 79256, 99898 55219.

కానూరు Shamrock ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర వర్ధిని రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. : 402, ఈస్ట్ ఫేస్, 3 BHK డీలక్స్ ఫ్లాట్ కబోర్డ్స్‌తో అమ్మబడును. ✆ 81218 85555.

కానూరు కెనెడీ స్కూల్ దగ్గర్లో 3 BHK ఫ్లోర్‌వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Occupancyకి సిద్ధముగా E/F, W/F 3 BHK లగ్జరీ ఫ్లాట్. ★ కబోర్డ్స్ 1700 Sft, లిఫ్ట్, కార్ పార్కింగ్. 100% బ్యాంక్ లోన్‌తో కానూరు మురళీనగర్‌లో ✆ 81214 07585.

2&3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft నుండి 2114 Sft వరకు. అన్ని సౌకర్యాలతో కలవు. గౌరీశంకర్‌నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

TADIGADAPA

Poranki, Prabhu Nagar: Premium Individual, E/F, New 3 BHK (Total 2500 S.Ft. & Plinth 1850 S.Ft.) Flats Sale, All Facilities. UD 77 Yards. ✆ 89789 14242.

VJA తాడిగడప మునిసిపాలిటీ కానూరు నందు 2 BHK 1150 Sft. కారు పార్కింగ్‌తో రెడీటూ ఆక్యుపై. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ✆ 81435 55360, 98850 50576.

తాడిగడప, మనోజ్‌నగర్, సాయిబాబా గుడికి ఎదురుగా గల రాధాకృష్ణ రెసిడెన్సీనందు ఫ్లోర్‌కి ఒక్కటి చొప్పున New 3 BHK (2150 S.Ft.) ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 98483 31213.

CURRENCY NAGAR

కరెన్సీనగర్ 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్, వెస్ట్ 2 రోడ్లతో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నది. ✆ 98485 98331.

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

GANNAVARAM

2 & 3 Premium BHK Ready to Occupy Flats for Sale at Vijaya Meadows, Gannavaram Very near to HCL. ✆ 94945 30066.

అతి తక్కువ ధరకే గేటెడ్ కమ్యూనిటీలో Ready to Occupy 2 BHK ఫ్లాట్స్ పోరంకి, నిడమానూరు రోడ్డుకి దగ్గరలో ఫ్లాట్ అమ్మబడును. ✆ 91826 60539, 95778 99899.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222.

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో ELITE బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

SATYANARAYANAPURAM

2BHK Flat in SN Puram, VJA For Sale, 24yrs old, Around 1350Sq.feet including Free Space. No car Parking. Ph: 8179800259

GENERAL

Independent 3 Bhk Flat with Attached Bath, Drawing Hall, Kitchen, Dining Hall with L-Shaped Big Balcony, Including All Amenities, Car Parking at "Akruti Appartments, Indiranaik Nagar, Ajitsingh Nagar Area" Vijayawada. Contact: 9535593572.

2BHK West Facing 1000 S.Ft., Commercial Flat for sale in Kavuri Towers, Kamayyathopu Center, VJA. ✆ 81422 45999.

భవానీపురం టెలిఫోన్ కాలనీ, బ్రహ్మానంద వీధి, M.S.N. Sunrise-2. న్యూ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ E/F, 3BHK ఫ్లాట్ 1753 S.Ft.తో ఫుల్లీ ఫర్నిష్డ్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89774 77477/ 89778 99899.

LAND OWNER'S SHARE
2 BHK, 3 BHK, Deluxe Flats
Ready to Occupy
Poranki to Nidamanuru Main Road East Facing Apartment
✆ 98481 45800 76708 81144

3BHK ఫ్లాట్స్ అమ్మకం. 3rd & 5th ఫ్లోర్స్ కలవు. ప్లింత్ : 1350 S.Ft., మొత్తం : 1795 S.Ft., ఫ్లాట్ నెం: 147, Trendset Meadows, మధురానగర్, VJA. ✆ 89777 88889, 89777 77797.

పోరంకి బందరు రోడ్డు VRR Vaibhavam గేటెడ్ కమ్యూనిటీనందు 4169 Sft 4 BHK + హోమ్ థియేటర్‌తో Duplex Flat అమ్మకమునకు కలదు. ✆ 96768 15555.

ఈడుపుగల్లులో 800చ॥అ॥ Un finished 2B/R Flats-2, మరియు 1400 S.Ft., 2B/R Finished Flat అమ్మకం మరియు అశోక్‌నగర్‌లో 144గ॥ స్థలం అమ్మకం. ✆ 96668 24804.

గుణదల ప్రశాంత్‌కాలనీ 2nd రోడ్ ఉలవచారు కంపెనీ వద్ద 1150 Sft. 2 BHK ఫ్లాట్ తూర్పు, ఉత్తరం ఫేస్, కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో 39 లక్షలకే అమ్మకం. ✆ 70137 23023 / 96427 20729.

VJA ఇబ్రహీంపట్నం MRO ఆఫీస్ ఎదురు రోడ్‌లో మూర్తిగారి హాస్పిటల్ దగ్గర గ్రూప్ హౌస్‌లో 2 BHK ఫ్లాట్ సెంటు స్థలం రిజిస్ట్రేషన్‌తో అమ్మకంకు కలదు. ✆ 96403 37555.

2BHK 1200 Sft, Multiple Flats E/F, 100% Vastu, Ready to Occupy At Muralinagar and Singh Nagar. Ph: 7801040404

3 BHK Flat for Sale in Loyola Gardens Near Sentini Hospital & Loyola College Main Gate. Ph: 8184838980

2 BHK, N/F 850 S.Ft., Plinth 1050 Total, 50 Sqrd U/D Satyam Towers FS-2, No. Lift, No Car Parking, Maruthi Nagar, Eluru Road, VJA. ✆ 98851 12999.

FLATS for SALE
(2 Car Parking)
4BHK 3150 Sft, floor wise 5 Flats in Bharathi Nagar
4BHK 2850 Sft, 10 Flats in Kanuru
✆ 9989855219

New 3 BHK East Face, 1800 Sq. Ft., 2nd & 3rd Floors with full wood work ready to occupy in Marvel Heights, 2 Flats / Floor, Mahanadu Road, VJA. ✆ 94405 28023.

3B/R + Home Theatre E/F, 1540 S.Ft., with Car Park, Furnished, 12 Yrs Old, UDS 58 Yards @ Ramachandra Nagar, Vijayawada. ✆ 98495 68939.

2BHK, 900 S.Ft., East face Flat No: 302, Surya Mansion, with cupboards, Carparking, near park N Hotel, NTR Colony, VJA. UDS: 45 Yards. (55 Lk. Neg.) ✆ 94907 93423/ 98664 74637.

2BHK West Face 2nd Floor 1200 S.Ft., Lift Generator, Car Parking for Resale in Poranki, VJA. ✆ 94406 55141.

3 BHK (New) 1345 Sft C709 7th Floor, Siris Vertex Apt, Gated Community, One Car Parking for Sale. Behind Siris Compnay, VJA. ✆ 98481 11211.

3BHK లగ్జరీ ఫ్లాట్
కామయ్యతోపు సెంటర్ వద్ద బందరు రోడ్డుకి వాకబుల్ డిస్టెన్స్‌లో మొత్తం 2353 Sft తో ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3BHK ఫ్లాట్ 5th ఫ్లోర్‌లో అమ్మకం
✆ 99483 46699

Deluxe 3BHK Flats 1522 S.Ft. for sale, near SS Convention, Y.V.Rao Hospital Road, Labbipet, Vijayawada. Ready to Occupy. No GST. ✆ 98481 77277.

గృహప్రవేశమునకు సిద్ధంగా 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్‌లో నేషనల్ హైవేకి 100 మీ॥ దూరంలో ఎకరం స్థలం 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్‌నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45111.

గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రక్కన శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన భాను ఎంపైర్ నందు 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మబడును. వెంకట్. ✆ 98481 47485.

విజయవాడ మహానాడు రోడ్డు గణేష్‌నగర్ కాలనీ నందు సత్య రెసిడెన్సీలో 1st ఫ్లోర్ మరియు 5 ఫ్లోర్‌లో 2110 Sft. 3 BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 92480 77299.

FLAT FOR SALE
పెనమలూరు Z.P. హైస్కూల్ దగ్గర గల అపార్ట్‌మెంట్ 1St ఫ్లోర్ ఈస్ట్ ఫేసింగ్ 2 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు
✆ 94908 77796 97054 91111

2350 S.Ft. గల న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ అన్ని సదుపాయాలతో అమ్మకానికి కలవు. ప్రియ పిల్లల హాస్పిటల్ దగ్గర, పంటకాలువ రోడ్, పటమట. ✆ 97017 98726, 93931 88388.

పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులో 2 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలదు. సంప్ర ✆ 92464 75466.

సింగ్‌నగర్, నందమూరినగర్‌లో శ్రీదుర్గ ఎన్‌క్లేవ్ నందు 2BHK G+2 ఫ్లాట్స్ టోటల్‌గా అమ్మబడును. ప్లాన్ & BPS కలదు రైల్వే : ✆ 83411 32777, 99898 92474.

కానూరు సూపర్ బిజ్ రోడ్డునందు ఫ్లోర్‌కి ఒక 3 BHK కలిగి ఉన్న ఇండివిడ్యువల్ అపార్ట్‌మెంట్‌నందు గృహ ప్రవేశంనకు సిద్ధంగా ఉన్న లగ్జరీ ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 98488 50675.

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

COMMERCIAL SPACE FOR RENT
1500 Sq.ft 3rd Floor, Near Ayush Hospital, High Tension Line Road, Vijayawada
PH.9848120049

పోరంకి to నిడమానూరు రోడ్డులో North/ East కార్నర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. (Plinth 1300 S.Ft.). ✆ 91691 75959, 90102 46655.

2BHK 1275 S.Ft (పడమర ఫేస్) ఫుల్లీ ఫర్నిష్డ్ 5 వ ఫ్లోర్ బందరు రోడ్డుకు అతి దగ్గరలో పోరంకి నందు అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్) ✆ 81214 78167.

విజయవాడ అయ్యప్పనగర్ వీరసవర్కార్ రోడ్డులో SKR హైట్స్‌నందు వెస్ట్ ఫేస్ 1200 Sft గల 2 BHK ఫ్లాట్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో గృహప్రవేశమునకు కలదు. ✆ 98492 33345.

VJA, గాయత్రి నగర్, నలంద స్కూల్ ఎదురుగా, వాహిని అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్, నార్త్/ ఈస్ట్ కార్నర్ 2 B/R ఫ్లాట్ (1400 S.Ft.) లిఫ్ట్ 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99895 30361.

విజయవాడ, డాక్టర్స్ కాలనీ: New 3 BHK (1600 S.Ft) అమ్మకం. ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్‌తో గృహప్రవేశంనకు సిద్ధంగా కలవు. AVS రెడ్డి రోడ్డు: ✆ 94402 42092/ 92464 74817.

విజయవాడ, మహానాడు రోడ్డు, రామచంద్రనగర్‌లో 1950 S.Ft. గల 3 BHK ఫ్లాట్ కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 99497 88497.

పాత చెక్‌పోస్ట్ సెంటర్‌నందు శ్రీదేవి టవర్ చైతన్య స్కూల్ ఎదురుగా త్రీ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ కలదు. 1435 Sft, 48 Yards స్థలం. ✆ 99599 72304.

VJA ఎనికేపాడు NH ఫేస్ SBI దగ్గర Jeep షోరూమ్ ప్రక్కన రిలయన్స్ కృష్ణ గ్రాండియర్ 4వ ఫ్లోర్ 3BHK (2376 చ॥అ॥) ఫ్లాట్ Ready to Occupy. ✆ 81422 24444.

విజయవాడ మాచవరం డౌన్, బుల్లెమ్మ స్ట్రీట్, పావని అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్, 2nd ఫ్లోరు F-2, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 83320 23055.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీసాయి హైట్స్ నందు 4th ఫ్లోర్, టాప్ ఫ్లోర్ W/F ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్ టోటల్ ప్లింత్ 1,431 S.Ft. గృహప్రవేశానికి సిద్ధంగా కలదు. ✆ 98492 42413.

విజయవాడ, సీతారామపురం, ఏలూరు రోడ్డు Icon Public School ప్రక్కన సాయి కార్తీక్ హైట్స్ నందు Flat 104, 3 BHK కారు పార్కింగ్‌తో అమ్మబడును. Contact: 94411 95221.

కానూరు శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్, Opp. శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145 S.Ft. డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో, 2nd ఫ్లోర్ అమ్మకం. ✆ 98481 23235.

HOUSE FOR SALE

TADIGADAPA

150 చ॥గ॥ల్లో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు. ★ కబోర్డ్స్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 98851 22909.

RAMAVARAPPADU

విజయవాడ, రామవరప్పాడు, SLV Green Medows, No.136, Luxurious Villa (G+2), 220 చ॥గ॥ 3443 SFT ఈస్ట్ ఫేసింగ్ విల్లా అమ్మకానికి కలదు. 92915 82934.

VILLA for Sale a new Villa is for Sale in SLV Green Meadows Venture at Ramavarappadu near inner Ring Road Second Railway over Bridgr. ✆: 98667 54171

విజయవాడ ప్రసాదంపాడు కొమ్మా రాము స్ట్రీట్‌లో పడమర ఫేసింగ్‌తో 195చ॥గ॥ల్లో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: ✆ 93984 81243.

GENERAL

భారతీనగర్, రోడ్డు నెంబర్ 10లో Novotel హోటల్ దగ్గర, 288 చ॥గ॥లలో New G+3 బిల్డింగ్ (Each ఫ్లోర్-3 BHK-2000 Sft) మొత్తంగా అమ్మకం. ✆ 81426 68666.

205 గజాల స్థలం కలిగిన G+1 ఇండిపెండెంట్ హౌస్ సౌత్ ఫేస్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, భవానీపురంనందు అమ్మకం. ✆ 88975 63506.

డాబా ఇల్లు అమ్మబడును
విజయవాడ । టౌన్, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కాలేజికి అతి దగ్గరలో, గొల్లపాలెం గట్టు వద్ద నార్త్ ఫేసింగ్ 195 గ॥ డాబా ఇల్లు అమ్మకమునకు కలదు.
✆ 99635 13055 96424 88688

విజయవాడ ముత్యాలంపాడు సాయిబాబా టెంపుల్ దగ్గర, వరుగు వారి వీధిలో 47 గజాలలో నార్త్ ఫేసింగ్ 2 Years న్యూ G+1 ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకుండు కలదు. నో మీడియేటర్స్/ డైరెక్ట్ ✆ 99894 61342, 77027 73398.

VJA గురునానక్ కాలనీ వద్ద RR గార్డెన్స్‌లో 312 చ॥గ॥లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ G+2 బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 90327 93366.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

విజయవాడ పటమటలంక రామాలయం వీధిలో Dr. No. 63-2-31నందు సుమారు 260 చ॥గ॥లలో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మబడును. ✆ 94913 38124.

విజయవాడ, రాజరాజేశ్వరిపేట పోలీస్‌స్టేషన్ వెనుక ఉత్తరం ఫేస్ 44చ॥గ॥ల్లో G+1 బిల్డింగ్ అతితక్కువ ధరకే అమ్మకమునకు కలదు సంప్ర: ✆ 99899 04998.

Poranki House 5000 sft 2F W/F 40ft road, 20ft road, near Priya pickles factory. Rs 2.3cr (neg). Ph: 9440229588.

Ind. House for Sale. CRDA Plan, Vijayawada Pedapulipaka G+1, N/F, Ind. House (3 Yrs Old) Immediate for Sale. Direct Parties. ✆ 92908 84244.

విజయవాడ వన్ టౌన్ సయ్యద్ గులాబ్ స్ట్రీట్ అమ్మ హాస్పిటల్ సందులో 150 గజాలు 3 అంతస్తుల బిల్డింగు అమ్మకమునకు కలదు. సెల్: 97054 02888, 90750 48770.

కేసరపల్లి దగ్గర CRDA గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ హౌసెస్ మరియు CRDA లే అవుట్ ఓపెన్ ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యముతో అమ్మకమునకు కలవు. సంప్ర : ✆ 99489 51999.

కానూరు మహదేవపురం కాలనీలో 138 గ॥ స్థలం, ఈస్ట్ ఫేస్, నిడమానూరులో 268 గ॥ స్థలంలో ఇల్లు సౌత్‌బజారు వుడా అప్రూవ్ స్థలం అమ్మకం. ✆ 85005 46386.

లబ్బీపేటలో బిల్డింగ్ అమ్మకం
230 చ॥గ॥లలో 3ఫ్లోర్స్ ఇండిపెండెంట్ సౌత్ ఈస్ట్ కార్నర్ బిల్డింగ్ పైడయ్యవీధి, లబ్బీపేటలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి.
081-869-93388

మచిలీపట్టణం- ఇంగ్లీష్ పాలెంలో ఇండిపెండెంట్ House అమ్మకానికి కలదు. కావలసిన వారు ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు. నో మీడియేటర్స్, డైరెక్ట్ కస్టమర్స్ ఓన్లీ ✆ 9346741252.

బందర్ రోడ్‌కి దగ్గరలో ఈడుపుగల్లు UDA layout Gated Communityలో 190 గ॥ New G+2 with pent house అమ్మకానికి కలదు Ph: 9182376322

కంకిపాడు దగ్గర నెప్పల్లిలో D.No: 3-46 నందు 152 చ॥గ॥ల్లో R.C.C బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 86864 78287, 81435 21235.

200 గజాల బిల్డింగ్ ఈడుపుగల్లు, G+2 కానూరు & ప్లాట్లు గోశాల 180 గ., కానూరు 360, 650 గ., పోరంకి 1500 గ., భవానీపురం 700 గ., కరెన్సీనగర్ 700 గ. సేల్‌కు ✆ 83329 96699.

LAND FOR SALE

PENAMALURU

Bunder H/W, 2250 Sq.yds Commercial Plot Sale N/F, 97'x205' Nr.Madhiravamma Temple, Nidumolu, 10k for sq.yd (Neg). ✆ 9848228927

GENERAL

3 Acres of Land for Sale Situated at Kotturu, Mudunuru, Krishna, AP. Contact No: ✆ 75877 24186.

హైదరాబాద్- విజయవాడ NH-65, 128 KM వద్ద హైవే Facing కు, NH-365 BB ఖమ్మం న్యూ హైవే టర్నింగ్‌కి దగ్గరలో, సూర్యాపేట మున్సిపల్ లిమిట్స్‌కి సమీపమున గల 8.5 ఎకరాలు కమర్షియల్ ల్యాండ్ Sale. EV Hub ఏర్పాటుకు 33, 11 KV లైన్స్ సౌకర్యం కలిగి, కన్వెన్షన్, రిసార్ట్, రెస్టారెంట్, విల్లాలకు అనుకూలం. బ్యాంక్ 66' రోడ్, ప్రహరీ గోడ, 2100 Sft డూప్లెక్స్ గెస్ట్ హౌస్, సర్వెంట్ రూమ్స్ కలవు. 9849521666, 9700979666.

మెగా ★అవకాడో ★పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

Land for Sale 6.5 Ac. Jujjuru Village NTR Dist., 500mt from ORR, 30ft Road Facing, 45 Lakhs per Acre, negotiable. Contact : ✆ 9652390826.

NH 65 గన్నవరం అవుటర్ రింగ్‌రోడ్ దగ్గర 60 సెంట్లు పొలము అమ్మకమునకు కలదు. ✆ 93460 43988.

పొలం అమ్మకము
కృష్ణాజిల్లా, పామర్రు మండలం పెదమద్దాలి గ్రామము నందు NH 165 మరియు NH 65దగ్గర్లో, అరబిందోస్కూల్ ఎదురురోడ్డులో 5 ఎకరాల మాగాణి పొలం అమ్మకము
9494648998

గుండిమెడ దగ్గర 3 ఎకరములు & పరిసర ప్రాంతాలలో పొలములు మరియు జగ్గయ్యపేట దగ్గర 17 ఎకరములు, లయోలా కాలేజ్ దగ్గర 267 గ॥లలో ఇల్లు అమ్మకమునకు కలవు. ✆ 98496 33982.

NTR జిల్లా, నందిగామ మండలంలోని కొత్త బెల్లంకొండవారిపాలెం ఊరిలో 2.5 ఎకరాల పొలం అమ్మబడును. వివరాలకు Ph: 9000654713.

కమర్షియల్ స్థలం అమ్మకం. గన్నవరం నేషనల్ హైవే ఫేసింగ్ 20 సెంట్లు, 30 సెంట్లు, 40 సెంట్లు ఉత్తరం, దక్షిణం 2 రోడ్ల కార్నర్. రియల్ ఎస్టేట్ మీడియేటర్ : Y.శ్రీనివాస్, ✆ 80998 36999.

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్టూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

అమ్మకానికి 1 ఎకరము ఇళ్ళ స్థలం, మామిడి తోట అప్పన పాలెం గ్రీన్ ఫీల్డ్ పై ఓవర్‌కు 200 మీటర్లు కొత్తవలస నుండి అరకు NH 516B కు 5 కి.మీ., దూరంలో ఉన్నది. ✆ 89856 52909.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో పామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

7ఎ॥ పొలము అమ్మకం
గుంటూరు హైవే సిబార్ డెంటల్ హాస్పిటల్‌కు 5KM దూరంలో 7 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
✆ 69131 23123

కృష్ణాజిల్లా పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలో యలమర్రు రోడ్డులో 3ఎకరముల పొలము అమ్మబడును. ✆ 91772 95157.

PLOT FOR SALE

PENAMALURU

విజయవాడ బందరురోడ్డు పెనమలూరులో CRDA లే అవుట్ నందు ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ✆ 80962 27889.

బందరు రోడ్డు పోరంకి STBL వారి పద్మావతి గార్డెన్స్‌లో 33 అ॥ రోడ్డుతో 4 ప్లాట్లు అమ్మకమునకు కలవు. చ॥గ॥ 40,000/- రూ. సంప్ర ✆ 93462 22427.

కంకిపాడు బైపాస్ 1.5 km & ఎయిర్‌పోర్ట్ 10 km పునాదిపాడు సాయి చలపతి-2 లేఔట్ 240 గ॥ వెస్ట్ 40x54 కార్నర్ ప్లాట్ అమ్మకం. ✆ 79957 78744

GANNAVARAM

కేసరపల్లి జ్యూయలకౌంటీ & NRI ఓల్డేజ్ హోమ్స్ దగ్గర CRDA అప్రూవ్ ఓపెన్ ప్లాట్లు 220, 230, 320చ॥గ॥లు & 3BHK Ind హౌస్ అ॥ కలవు. ✆ 86397 97570.

GOLLAPUDI

గొల్లపూడి A1 సెంటర్‌కు దగ్గరగా శ్రీ జగన్నాథ మందిర్ రోడ్, కరకట్ట దిగువ 166.66 గజాలు (30x50) E/F రిజిస్టర్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. గజం: 20,000/- ✆ 8919522403.

గొల్లపూడి శ్రీకర 200 గ॥, లక్ష్మీ 400 గ॥, SP-2లో 300 గ॥, సాయిపురం 200 గ॥, రవికల్పతరు 200 గ॥, సాయిబాల 200 గ॥, సాయిశంకర్ 200 గ॥. ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన ✆ 99080 75269.

GENERAL

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221 చ॥గ॥, ఉత్తరం ఫేస్ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ఇల్లు / గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

VJA - GNT హైవే కొలనుకొండ సాయిబాబా గుడి దగ్గర, 33 అ॥ రోడ్డు ఉన్న వెంచర్‌లో, తూర్పు ఫేస్, 200 చ॥గ॥ స్థలం కాంపౌండ్ వాల్, బోరు సౌకర్యంతో అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 77025 77653.

417 చ॥గ॥ స్థలం అమ్మకం. (40x94) నాగార్జుననగర్, యలమంచిలి హైట్స్ ప్రక్కన, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, ఉత్తరం ఫేస్ లేఅవుట్ స్థలం 417 గ॥ అమ్మకం. ✆ 92466 45899.

వణుకూరు RK వెంచర్‌లో తూర్పుఫేస్ 194 గజాలు రేటు 25 లక్షలు, నెప్పల్లిలో 250 గజాలు పడమర ఫేస్ అమ్మకము రేటు: 30 లక్షలు. ✆ 98857 54999, 73824 22777.

రామలింగేశ్వరనగర్, శివగంగా భవానీ రోడ్డులో, పడమర ఫేస్, 30 అ. రోడ్డుతో 169 చ.గ. స్థలం అమ్మబడును. మార్కెట్ వాల్యూ గ॥ 60,000/- గలది కేవలం 45,000/- మాత్రమే. ✆ 91778 57001.

VJA సైపులోడ్‌కి దగ్గర్లో ఓపెన్ ప్లాట్స్ గ: 24 వేలు, నందిగామ - 8 వేలు & గుంటూరు లాం CRDA ప్లాట్స్ - 26 వేలు, 35 వేలు, లింగాపురం - 12 వేలు, 15 వేలు (బ్యాంక్ లోను) సైట్ కొరకు. ✆ 96182 82731.

రాజధాని అమరావతి తుళ్లూరు గ్రామంలో 250 చదరపు గజములు రాజధాని పూలింగ్‌లో ఉన్న కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 73968 40626.

విజయవాడ పోరంకి, కంచికచర్ల, అమరావతి ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు అమ్మదలచిన - కొనదలచిన సంప్రదించండి. మార్కెటింగ్ ఏజెంట్స్ M/F కావలెను. లక్షకు పైగా కమీషన్. ✆ 81429 75999.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

అర్జెంట్ కమర్షియల్ బిట్ సేల్: VJA కండ్రిక D-మార్ట్ వద్ద హైవే నుండి 2వ బిట్ W/F, 33 Ft. రోడ్‌తో లేఅవుట్ 266 చ.గ. (40x60) కార్పొరేషన్‌లో 3 బిట్లు. ✆ 83090 94588.

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డుకి, ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటీ న్యూ వెంచర్ నందు 183, 220, 350 చ॥గ॥ల CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 90322 12829.

విజయవాడ ఉడాకాలనీ To అంబాపురం జన్మభూమి రోడ్డు, వెస్ట్ బైపాస్‌కు దగ్గరగా, తూర్పుఫేస్, 127 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 85009 23432.

గ్రేటర్ విజయవాడ న్యూ RR పేట, పురుగుల ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా డెవలప్డ్ ఏరియాలో, అప్రూవ్డ్ లేఅవుట్‌లో 216 చ॥గ॥ (61x32) ఇంటి స్థలం (ప్లాటు) అమ్మకమునకు కలదు. ✆ 93939 90333.

గుంటూరుజిల్లా కాజా టోలుగేటు దగ్గరలో హైవే రోడ్డుకి 2వబిట్టు 300 చ॥గజాలు (41x65) గల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98662 30276, 99896 47681.

VJA, పెనమలూరు CRDA గృహ నిర్మాణానికి అనువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 94404 83810, 95531 29369.

విజయవాడకు చేరువలో పామర్రు దగ్గర 4.5 లక్షలకు, 100 చ॥గ॥ ★ నందిగామ హైవే ఆనుకొని గ॥ 8999 రూ॥. కొండపల్లి హైవే ఆనుకొని గ॥ 9999 రూ॥. Plots అమ్మకమునకు కలవు. ✆ 93982 13364.

స్థలం అమ్మకం
రామవరప్పాడు నుండి నున్న రోడ్‌లో 1st ఫ్లై ఓవర్ ప్రక్కన, బుడమేరు దగ్గరలో పడమర ఫేస్ 80 X 68 కొలతలతో 609 చ.గ.లు మరియు 68 X 84 కొలతలతో 613 చ.గ.లు 3 రోడ్ల ఫేసింగ్‌లో స్థలం అమ్మకమునకు కలదు.
✆ 9440666333 9948142499

విజయవాడ 9 కి.మీ.లో మెగా గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ ప్రాజెక్ట్‌లో ఇల్లు, గ్రూప్ హౌస్‌కు అనువైన 345 గజాలు సేల్. క్లి॥ టై॥, స్పా॥ రి॥. నో బ్రోకర్స్. 9966266070

రాజధాని ORR నుండి 10 కి.మీ దూరంలో మైలవరం దగ్గర 500 sq.yds విస్తీర్ణంలో మామిడి చెట్లు ఉన్న ప్లాట్లు కేవలం 10 లక్షలకు అమ్మబడును ప్లాట్లు అమ్మబడును. Contact: 9908075269

మచిలీపట్నం, commercial, corner plot 1001 గజ. (N107.3 ft/W84 ft). 80ft వలందపాలెం మెయిన్ రోడ్. 40ft north జవెల్లెరి పార్క్ రోడ్. కమర్షియల్ బిల్డింగ్స్‌కి బెస్ట్. పాత బిల్డింగ్ మంచి కలపతో. ✆ 9441130069.

కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు రోడ్డు గరుడాద్రి వెంచర్‌నందు East Face 33 Feet Road Phase-I 35x54 కొలతలు గల ప్లాట్లు అమ్మబడును. ✆ 63020 03231, 87129 26789.

పటమట బందరు రోడ్డుకి దగ్గరలో లేఅవుట్ E/F 300 గ॥ అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా E/F 160 గ॥ RR గార్డెన్స్‌లో N/E 270 గ॥లు అయ్యప్పనగర్‌లో E/F 300 గ॥ ✆ 94406 72474.

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. తక్కువ ధరకే. Ph: 9391032238.

తుమ్మలపాలెంలో, గుంటుపల్లికి & High Wayకి దగ్గరలో 326 చ॥గ॥ల తూర్పు ఫేసింగ్ Layout Plot అమ్మకం. లారీ ఓనర్స్ సొసైటీ స్థలంకు తూర్పు వైపు లేఅవుట్. డైరెక్ట్ ఓనర్ 9 AM to 8 PM. ✆ 89784 58577.

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

పోరంకి సీతాపురం కాలనీ ప్రక్కన ఉన్న సాయిసూర్యలో 250 గజాలు తూర్పు ప్లాట్ నెం: 7 అమ్మబడును. వెంకటాపురం కాలనీలో 400గజాలు పడమర ప్లాట్ అమ్మబడును. ✆ 94404 44464.

యనమలకుదురు గ్రామంలో వెంచర్ నందు ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 92464 65225.

బందరు రోడ్డు ఫేసింగ్ ఉత్తరం వైపు కంకిపాడు దగ్గరలో 388 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. ✆ 98483 43355.

మంగళగిరి క్రికెట్ స్టేడియం ఎదురు నిడమర్రు రోడ్ దగ్గర 120 గ. (30x36), కంచికచర్లలో CRDA లేఅవుట్ ప్లాట్స్ - 12 వేలు, నాన్ లేఅవుట్ ప్లాట్స్ - 6 వేలు అమ్మకం. ✆ 98669 14274.

సెంటు 74 వేలు. విజయవాడ 20 ని॥లో 25, 35 సెంట్ల ఫామ్ ల్యాండ్ ORR 1KM వ్యవసాయ క్షేత్రం. కృష్ణా ఐలాండ్ నందు పట్టాదారు పాస్‌బుక్‌తో. 9491435234. నో బ్రో.

గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కి ఎదురుగా HCL ప్రక్కన UDA Layout Plots. లోను సౌకర్యంతో అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 94401 20033.

విజయవాడ మహానాడు రోడ్డు ఫేసింగ్ 900 గ॥ ★ పోరంకి - నిడమానూరు రోడ్డు లేఅవుట్‌లో రోడ్డుకి 2,3 బిట్లు, 200 గ॥, 400 గ॥ ★ అశోక్‌నగర్ కరిచేపాకు తోటలో 200 గ॥ అమ్మకం. ✆ 98497 25707.

పోరంకిలో 750 గ॥, 23 వేలు గ॥, ★ ఫన్ టైమ్స్ దగ్గర 300 గ॥ E/F, 300 గ॥ W/F ★ NRI హాస్పిటల్ దగ్గర 3000 గ॥, 14,000/- గ॥ ★ కొలనుకొండలో 2 B/R అపార్ట్‌మెంట్స్ ★ సింగ్‌నగర్‌లో 2 B/R, 14L ✆ 94919 57844.

విజయవాడ పరిసర ప్రాంతాలలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, ఖాళీ స్థలాలు, ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర॥ ★ డెవలప్‌మెంట్‌కు కన్స్ట్రక్షన్ చేయబడును. ✆ 63098 77122.

విజయవాడ మధురానగర్ లెక్చరర్స్ కాలనీ, 2వ లైన్‌లో, 2 రోడ్ల కార్నర్, 315 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 97045 55444, 98481 21658.

విజయవాడ, కొండపల్లి మున్సిపాలిటీ ఖిల్లా రోడ్ ప్రముఖ పర్యాటక కేంద్రం రాజధానికి 6 KM దూరం, వివిధ చెట్లు, ఇల్లు ఉన్న 410 చ॥గ॥ ప్లాటు, 33 అ॥ రోడ్ అమ్మకం. ✆ 98491 52902.

కృష్ణా జిల్లా పామర్రు మండలం, అడ్డాడ గ్రామం, ఐనంపూడి సాయిబాబా గుడి వద్ద, 150 గజ మరియు 165 గజ వెంచర్‌లో స్థలము అమ్మకం. ✆ 82475 99597.

మైలవరం లక్కిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజి దగ్గర E/F 123 గ॥ W/F 105 గ॥ నాన్ లేఅవుట్ Plots అమ్మకానికి కలవు. గజం: 5,000/-. ✆ 98661 49659.

COMMERCIAL SPACE FOR SALE

Vijayawada, Near Vijaya Talkies: Commercial C+G+2 Building in 300 Sq. Yards. Monthly Rental Income 2.50 Laks. ✆ 94949 59855 / 92472 34119.

SHOP FOR SALE

VJA, గాంధీనగర్, ఐలాపురం హోటల్ ఎదురు, మెయిన్ రోడ్డు ఫేస్ 920 చ॥అ॥, 150చ॥అ॥ షాపులు - 2, శైలజ థియేటర్ వైపు 200 చ॥అ॥ షాపులు- 2 అమ్మబడును. ✆ 86606 77987.

SHOPS FOR SALE
విజయవాడ, గొల్లపూడి ఉత్తరముఖ వేంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల ఫార్మా కాంప్లెక్స్‌లో గ్రౌండ్, 3వ మరియు 4వ అంతస్తులలో గల షాపులు అమ్మకమునకు కలవు. సంప్రదించండి.
Ph: 98481 10301

LEASE/ RENT

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

VJA, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో 60x40 ఏరియాలో 40x40 గల ఇండస్ట్రియల్ షెడ్డు అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92679 23927.

పోరంకి క్యాపిటల్ హాస్పిటల్ దగ్గరలో G+4 9200 S.Ft., Total బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో స్టడీ సెంటర్స్‌కు, ఇన్‌స్టిట్యూషన్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 93921 21613, 63045 72665.

PROPERTY FOR SALE

VJA, బందరు రోడ్డుకి దగ్గరలో లబ్బీపేట నందు మంచి రన్నింగ్‌లో ఉన్న హోటల్ అమ్మకమునకు కలదు. సంవత్సరమునకు 30 లక్షలు అద్దె వస్తుంది. ధనసాయి రియల్ ఎస్టేట్. ✆ 94401 73696.

TO LET

Single Room for Rent. Near Stella College, New P&T Colony-2, H.No. 102, 2nd Floor only for Employees. ✆ 98494 44707.

Three Bhk 1650 Sft House Second Floor Car Parking Near ZPH school Ramavarappadu Vijayawada. Ph: 9440988881.

Rent for 2 BHK Flat, 1200 Sft at FF2, Vijayalaxmi Tower-2, Kannuru, Nr. Autonagar Bus Terminal, Vijayawada. ✆ 99995 77316, 77804 96086.

New 3BHK DP Independent House for Rent (2000 S.Ft.) 2nd fl, Close to Eluru Rd. for Govt./ Corporate Officials. ✆ 94410 72460.

VJA, లబ్బీపేట, కళానికేతన్ వెనుక, ఆదర్శ రోడ్ సంగం అపార్ట్‌మెంట్‌నందు ఫ్లాట్ నెం. A5, 2 BHK లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్ సౌ॥లతో అద్దెకు కలదు. ✆ 78937 38999, 89789 45999.

విజయవాడ వెటర్నరీ కాలనీలో డూప్లెక్స్ ఇండిపెండెంట్ హౌస్ 3BHK, 3100 SFT, 3 కార్ల పార్కింగ్ అన్ని వసతులతో డాక్టర్స్/ హయ్యర్ ఆఫీషియల్స్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 77023 87956.

సూర్యారావుపేట ప్రకాశం రోడ్‌లో నందన స్కిన్‌కేర్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ 1st ఫ్లోర్‌లో 1 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీస్‌కి మాత్రమే అద్దెకు. ✆ 91609 12102.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

విజయవాడ టిక్కిల్ రోడ్డు అంబటి సిల్క్స్ సందులో ప్రశాంతి 1st ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. శాకాహారులకు మాత్రమే. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 0866-2472863.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony Beside Nirmala Convent, Plot No:1 Ground Floor 600 Sq.Ft. Semi Furnished Commercial Space for Rent. ✆ 70368 82222.

MORE CLASSIFIEDS ON PAGES 9

(c) eenadu

ఆరోగ్య.. ఆనందమయ జీవితానికి క్రీడలు దోహదం

సందడిగా 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' చదరంగం పోటీలు

విజయవాడ సిటీ, విజయవాడ క్రీడలు- న్యూస్‌టుడే

పోటీలో తలపడుతున్న ఉద్యోగులు

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. విజయవాడ ఎంజీ రోడ్డు పున్నమ్మ తోటలోని జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ - ఛాంపియన్' చదరంగం పోటీలను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతారని, ఫలితంగా తక్కువ వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఆరోగ్యకర, ఆనందమయ జీవితం గడపాలంటే రోజూ కొద్దిసేపు ఆటలు ఆడాలని సూచించారు. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగుల్లో క్రీడా నైపుణ్యాలు వెలికితీసేలా 'ఈనాడు-ఈటీవీ' పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. చెస్ ఆర్బిటర్ మందుల రాజీవ్, కార్యాలయం సూపరింటెండెంట్లు డి.సూరిబాబు, పి.నాగరాజు, జి.వి.రమణ, మినిస్ట్రీరియల్ స్టాఫ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు మెరుగు పడతాయి

చదరంగం అంటే ఇష్టం. ఖాళీ సమయాల్లో ఆడేవాడిని. ఉద్యోగరీత్యా పని ఒత్తిడి వల్ల ఇప్పుడు కుదరడం లేదు. క్రీడా పోటీలు ఉద్యోగులకు నిర్వహించడం వల్ల సాధన చేయాలనే తపన పెరుగుతుంది. క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఆరోగ్యకరంగా ఉంటాం. - ఎం.శ్రీనివాసరావు, పురుషుల విభాగం విన్నర్

క్రీడా స్ఫూర్తి నింపడం అభినందనీయం

ఉద్యోగ రీత్యా అందరం ఒత్తిడిలో ఉంటాం. అవసరమైతేనే మాట్లాడుకునే పరిస్థితి. అలాంటి పరిస్థితిలో ఉన్న ఉద్యోగులకు 'ఈనాడు-ఈటీవీ' పోటీలు నిర్వహించి క్రీడా స్ఫూర్తి నింపడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలతో ఉద్యోగ వర్గాలకు మేలు జరుగుతుంది. - ఎ.సరోజ, మహిళల విభాగం విన్నర్

ఏకాగ్రత పెరుగుతుంది

ఓ క్రీడని రోజూ సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. చదరంగం ఆడడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. చిన్నపాటి ఇబ్బందులను ఒత్తిడికి గురికాకుండా ఎలా ఎదుర్కోవాలనే ఆలోచనశక్తి మెరుగుపడుతుంది. మనసు కూడా ప్రశాంతంగా ఉంటుంది. - ఎన్.ఎస్.ఎల్.శ్యామ్‌సుందర్, పురుషుల విభాగం రన్నర్

ఆనందానికి అవధులు ఉండవు

పోటీలో విజేతగా నిలిస్తే ఆనందానికి అవధులు ఉండవు. చిన్నపాటి తప్పుల వల్ల ఓటమి ఎదురైనా కుంగిపోకుండా లోపాలు సరి చేసుకోవాలి. ఉద్యోగులందరం కలిసి పోటీల్లో పాల్గొనడం.. బహుమతులు సాధించడం చాలా సంతోషకరంగా ఉంది. - సీహెచ్ శిరీష, మహిళల విభాగం రన్నర్

సిద్ధం కండి.. సీటు పొందండి!

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు వేళాయె



కానూరు, పోరంకి, న్యూస్‌టుడే

ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ఈఏపీసెట్-2025లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. జులై 7 నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ-నమోదు, రుసుము చెల్లింపు ప్రక్రియకు జులై 16 వరకు గడువు ఇచ్చారు.

ముఖ్యమైన తేదీలు.. ✪ జులై 7 నుంచి 16 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ రుసుము (ఎస్సీ, ఎస్టీలకు రూ.600, ఇతర రూ.1200) ✪ 7 నుంచి 17వరకు ధ్రువపత్రాల పరిశీలన ✪ 13 నుంచి 18 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక ✪ 19న ఆప్షన్ల మార్పునకు అవకాశం ✪ 22న సీట్లు కేటాయింపు ✪ 23 నుంచి 26 వరకు సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ ✪ తరగతులు ప్రారంభం: ఆగస్టు 4 నుంచి

కొత్త బ్రాంచులు: ప్రస్తుతం ఉన్న సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్‌తో పాటు సీఎస్ఈలో కృత్రిమ మేధ, డేటా సైన్సు, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ బ్రాంచులు అందుబాటులోకి వచ్చాయి. ఎక్కువ కళాశాలలలో గతం కన్నా సీఎస్ఈ సీట్లు పెరిగాయి.

మొత్తం కళాశాలలు: 32 సీట్లు: 19,150
జిల్లాలో ఈఏపీసెట్ రాసింది: 42,000
క్వాలిఫై అయిన వారు: 37,000
వీరే కాకుండా ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇతర జిల్లాల విద్యార్థులు విజయవాడ కళాశాలలకు దరఖాస్తు చేసుకుంటారు.

మూడు హెల్ప్‌లైన్ కేంద్రాలు : విజయవాడ నగరంలో ఈఏపీసెట్-2025 అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఆర్ఆర్‌సీవీఆర్ డిగ్రీ కళాశాల, ఆంధ్ర లయోలా కళాశాలలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక సమస్యలు, రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల పరిశీలనలో ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే విద్యార్థులు ఆయా కేంద్రాలకు వెళ్లి నివృత్తి చేసుకోవచ్చు.

అప్రమత్తత అవసరం : మొదట విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రాసెసింగ్ రుసుము చెల్లించి అన్ని ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. చరవాణి నంబరు, మెయిల్ ఐడీ ఇవ్వాలి. బ్రాంచులు, కళాశాలలు ఎంపిక చేసుకునే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. వీలైనన్ని ఎక్కువ కళాశాలలు ఎంపిక చేసుకోవాలి. వచ్చిన ర్యాంకుకు ఎక్కడ సీటు వస్తుందో, గతేడాది పరిస్థితులను కూడా విద్యార్థులు అంచనా వేసుకోవాలి.

-తూమాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్, విజయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల

సందేశంతో వల.. ఇంజినీర్ విలవిల!

దాడి చేసి రూ.3.11 లక్షలు లాగేసిన వైనం

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇన్‌స్టాలో పరిచయమైన మహిళ.. ఓ ఇంజినీరుకు చేదు అనుభవం మిగిల్చింది. కానూరులో కలుసుకొందాం రమ్మంటూ ఆమె పంపిన చరవాణి సందేశంతో అక్కడికి వెళ్లిన అతడిపై సదరు మహిళ మరో ముగ్గురితో కలిసి బెదిరించి రూ.3.11 లక్షలు లాగేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కృష్ణలంకకు చెందిన ఈ.రాజు అనే వ్యక్తి ఓ ప్రైవేటు సంస్థలో ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. అతడికి ఏడాది కిందట ఎనికేపాడుకు చెందిన కె.రాజేశ్వరి అలియాస్ అమ్ము అనే మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. కొంతకాలం నుంచి వారి మధ్య ఛాటింగ్ నడిచింది. గత నెల 24న రాజు సదరు మహిళకు చరవాణి సందేశం పంపగా.. తాను కానూరు బల్లెంవారి వీధిలో ఓ అపార్ట్‌మెంట్ సమీపంలో ఉన్నానని, కలుసుకోవడానికి అక్కడికి రావాలని రాజేశ్వరి తిరుగు సందేశం పంపింది. దీంతో అక్కడికి వెళ్లిన రాజు వద్దకు కారులో రాజేశ్వరి, మరో ముగ్గురు వ్యక్తులు వచ్చారు. వచ్చీరావడంతోనే ఛాటింగ్ ఎందుకు చేస్తున్నావంటూ దాడికి దిగారు. పోలీస్ కేసు పెడతామంటూ బెదిరించి, కర్రలతో దాడి చేశారు. రాజు చరవాణి, ద్విచక్ర వాహనం తాళాలు, రూ.6 వేల నగదు తీసుకొని, అతడి బ్యాంకు ఖాతాలోని సొమ్మును బదిలీ చేయించుకున్నారు. ఈ వ్యవహారంపై బాధితుడు శనివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన వద్ద రూ.3.11 లక్షలు లాగేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో రాజేశ్వరి, మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండో విడత ఐటీఐ ప్రవేశాలకు గడువు 15

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కనకారావు తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు 'ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్'లో దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోగా డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసి, 17వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. సందేహాల నివృత్తికి విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలని, 0866-2475575, 94906-39639, 77804-29468 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో తప్పులు రాకుండా చూసుకోవాలని, కౌన్సెలింగ్ సమయంలో ఒరిజనల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు.

పులిచింతల.. పట్టిసీమ నీరు పరుగులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీకి రెండు వైపుల నుంచి సాగునీటి ప్రవాహం ఉంది. శనివారం కృష్ణా నదిలో పులిచింతల ప్రాజెక్టు పవర్ హౌస్ నుంచి 5,000 క్యూసెక్కులు విడుదల చేశారు. పులిచింతల-ప్రకాశం బ్యారేజీల మధ్య నీటి ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు పట్టిసీమ నుంచి 8 పంపుల ద్వారా 2,382 క్యూసెక్కుల గోదావరి జలాలను విడుదల చేశారు. ఇవి బ్యారేజీకి చేరడానికి కొద్ది రోజుల సమయం పడుతుంది.

కాల్వలకు 7,389 క్యూసెక్కులు.. కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలకు 7,389 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 7,084, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 305 క్యూసెక్కులు ఇచ్చారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 3,707, ఏలూరు 1,110, బందరు 1,259, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,008 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల పక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

చరిత్ర.. భావితరాలకు మార్గదర్శిగా ఉండాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : చరిత్ర భావితరాలకు మార్గదర్శిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ హైపవర్ కమిటీ ఛైర్మన్, జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో రచయిత జీవీ పూర్ణచందు రచించిన 'భువన విజయం- రాయలనాటి కథలు, గాథలు' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఒక హోటల్‌లో నిర్వహించారు. జస్టిస్ దుర్గాప్రసారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. రాయల చరిత్ర తరగని గని అని పేర్కొన్నారు. రాయలనాటి సామాజిక, సాంస్కృతికతో పాటు అనేక విషయాలు వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భువన విజయం.. చారిత్రక పరిశోధకులకు ఉపయుక్తమైన గ్రంథమని చెప్పారు. చరిత్రపై చక్కని అవగాహనతో రచయిత పరిశోధనాత్మకంగా రచన చేశారని కొనియాడారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు జాతిని భాషాపరంగా ఏకం చేయగలిగే శక్తి రాయల కాలంనాటికి మాత్రమే ఉందన్నారు. తెలుగు వారి చరిత్రలో స్వర్ణయుగం.. రాయల పాలనాకాలం అని గుర్తు చేశారు. పరిశోధక విద్యార్థులకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏపీ సృజనాత్మకత సమితి సీఈవో ఆర్.మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ పూర్ణచందు, గుత్తికొండ సుబ్బారావు, గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, పూర్ణచందు, మల్లికార్జునరావు తదితరులు

విద్యారంగ సమస్యలపై 10న మహా ధర్నా

విజయవాడ(గాంధీనగర్): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.భాస్కర్, ఎం.వినోద్‌కుమార్‌లు తెలిపారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో కార్యక్రమ గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాలల విలీన ప్రక్రియ వల్ల చాలా పాఠశాలలు మూతపడుతున్నాయని చెప్పారు. రూ.6400 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ నాయకులు కె.నాని, మానస, ప్రసన్న, సింధు పాల్గొన్నారు.

లాభాలతో సేవలందిస్తున్న కేడీసీసీ బ్యాంకు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని డీసీసీబీలకు కేడీసీసీ బ్యాంకు ఆదర్శమని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సహకార జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రూ.11,500 కోట్లకుపైగా టర్నోవర్‌తో, రూ.76 కోట్ల లాభాలతో రైతులకు, ఇతర వృత్తిదారులకు సేవలు అందిస్తుందన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ బ్యాంకు ఈ స్థాయిలో ఉందంటే ఎంతో మంది మహనీయుల కృషి ఉందన్నారు. ఇటువంటి బ్యాంకులో సేవలు అందించే అవకాశం రావడం తన అదృష్టమన్నారు. ఆప్కాబ్ ఎండీ ఆర్.శ్రీనాధరెడ్డి మాట్లాడుతూ రుణాల మంజూరులో జాప్యం జరగకుండా, ప్రయాణ వ్యయ ప్రయాసలు తగ్గిస్తూ వ్యవస్థలను సక్రమంగా నడిపించడంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తుందన్నారు. జిల్లాలో ఆరు డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ కేంద్రాలు ప్రారంభించడం ప్రశంసనీయమన్నారు. ఇతర జిల్లా సహకార బ్యాంకులు ఈ విధానాలను పాటించాలన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కె.భోజరంగరాజు, కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్‌మనోహర్ తదితరులు ప్రసంగించారు. జీఎంలు బీఎల్ చంద్రశేఖర్, ఎన్.రంగబాబు పాల్గొన్నారు.

సహకార జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న వీరాంజనేయులు, రఘురాం తదితరులు

పటమట పోలీస్ స్టేషన్‌కు వంశీ

పటమట, న్యూస్‌టుడే: వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ శనివారం పటమట పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గన్నవరం తెదేపా కార్యాలయం దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో సంతకం చేసేందుకు పటమట స్టేషన్‌కు వచ్చారు. ఆయన వెంట న్యాయవాదులు, అనుచరులు ఉన్నారు.

సంతకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని

ఇన్నోవేషన్ హబ్‌లో ఉద్యోగాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)లో ఒప్పంద విధానంలో ఛార్టెర్డ్ అకౌంటెంట్ (సీఏ), కంపెనీ కార్యదర్శి (సీఎస్)గా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జేసీ ఎస్.ఇలక్కియా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.30 గంటల్లోగా కొటేషన్లను సీల్డ్ కవర్లలో పోస్టల్ ద్వారా లేదా నేరుగా గానీ విజయవాడ కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబరులో సమర్పించవచ్చని సూచించారు. అకౌంటింగ్ సిస్టమ్, టూల్స్ ప్రొఫిషయన్సీ, రెగ్యులేటరీ ఫైలింగ్, గవర్నెన్స్ పాలసీలు, స్టాట్యుటరీ డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై పరిజ్ఞానం ఆధారంగా ఎంపికలు ఉంటాయని వివరించారు.

చిట్టీల పేరుతో రూ.17 లక్షలు.. అప్పుల పేరిట రూ.కోటి టోకరా..?

జి.కొండూరు, న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో రూ.17 లక్షలు ప్రజల నుంచి వసూలు చేసి.. అప్పుల పేరిట రూ.కోటికి పైగా అప్పులు పెట్టిన మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన ఇందుర్తి సత్యనారాయణ పరారీలో ఉన్నట్లు సమాచారం. దీనిపై బాధితులు తెలిపిన వివరాల మేరకు సత్యనారాయణ పదేళ్ల కిందట తన భార్య చనిపోగా ముగ్గురు కుమారులతో కలిసి గంగినేని గ్రామానికి వచ్చి దర్జీగా జీవనం కొనసాగిస్తున్నాడు. తన ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. మరొకరు ఇతడితోనే కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో సత్యనారాయణ కొంత కాలంగా నమ్మకంగా ఉంటూ చిట్టీలు కట్టించుకుంటున్నాడు. ఇదే కాక ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద గ్రామంలో దాదాపు రూ.కోటికిపైగా అప్పులు పెట్టినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ గ్రామంలో పది రోజులుగా కనపడకపోవడం, ఫోన్ కలవకపోవడంతో స్థానికులు అప్రమత్తమై విచారించగా పరారయ్యారని తెలిసింది. హైదరాబాద్‌లో ఉన్న ఉన్న ఇద్దరి కుమారులకు ఫోన్ చేసి అడుగగా మాకేమి సంబంధం లేదనడంతో ఒక్కసారి బాధితులు ఏమి చేయాలో తెలియక జి.కొండూరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

EENADU e Classifieds

COMMERCIAL

విజయవాడ గాంధీనగర్ సమీపము పూర్ణానందంపేట 1140 చ॥గ॥ల్లో 5,000 Sq. Ft. గల గోడౌన్ కార్పొరేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 21999, 93471 21999.

విజయవాడ ఏలూరు రోడ్డు, సీతారామపురం సిగ్నల్ దగ్గర, మెయిన్ రోడ్డులో 2550 SFT గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్, ఆఫీసులకు / హాస్పిటల్స్ / కమర్షియల్ అవసరాలకు బాడుగకు ఇవ్వబడును సం॥ 99630 18466, 81798 90891

విజయవాడ 1టౌన్ IDBI Bank దగ్గర అమూల్ ఐస్ క్రీమ్ బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్ - 3 Shops, 1st ఫ్లోర్ 1350 S.Ft., కమర్షియల్స్, బ్యాంక్, C&F, ఆఫీసులకు, పెంట్ హౌస్ అద్దెకు కలదు. ✆ 98480 73818, 99664 59927.

విద్యాధరపురం సిమెంటు రోడ్ బస్‌స్టాప్ దగ్గర 2,300 Sft. గ్రౌండ్ ఫ్లోర్ షాప్, C&F గోడౌనుకు అద్దెకు కలదు. ✆ 98493 88944.

VJA కుమ్మరిపాలెం సెంటర్ దగ్గర యక్కల జ్యోతి హాస్పిటల్ (ఎదురు) 3 అంతస్తుల బిల్డింగ్‌లో 1700 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ షాపులు/ ఆఫీస్/ గోడౌనులకు అద్దెకు. ✆ 99485 95192.

గవర్నర్‌పేట సెంటర్ G+2 Floors Building with Cellar Parking Each Floor 2500 S.Ft., Ideal for Showroom/ Bank/Corporate Offices Contact: 92464 99827

VJA ఏలూరు రోడ్ చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర హాస్టల్స్ / హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్ అటాచ్డ్ బాత్ రూమ్స్ కలిగిన 1వ & 2 వ ఫ్లోర్లు అద్దెకు కలవు. ✆ 94905 11849.

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

అద్దెకు: విజయవాడ, బీసెంట్ రోడ్డు, అన్నపూర్ణ - సినిమా హాల్ రోడ్డు క్రాస్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 1350 అడుగులు. Ph: 92485 83344. (కమర్షియల్)

తెనాలి బోస్ రోడ్ శుభం గ్రాండ్ ఎదురు గ్రౌండ్ ఫ్లోర్ 2000 S.Ft., 1st ఫ్లోర్ 1000 S.Ft. (పాత SBH) ప్రస్తుత SBI - బోస్‌రోడ్ బ్రాంచ్ ప్రాంగణం అద్దెకు కలదు. 93473 07111.

TO - LET విజయవాడ బెంజిసర్కిల్ దగ్గర NH ఫేసింగ్ 3000 SFT. ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ ఆఫీసునకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98485 99111 99510 15333

సింగ్‌నగర్‌లో అంబాపురం వెళ్ళేరోడ్డు YSR కళ్యాణ మండపం ప్రక్కసందులో 200 చ॥గ॥ స్థలంలో వున్న ఇల్లు గోడౌన్‌కి అద్దెకు ఇవ్వబడును. ✆ 91107 05562, 70755 44929.

VJA- సిద్ధార్థనగర్ 4th లైన్‌లో Door No. 60-7-10 గల ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్ 1800 S.Ft., Ist ఫ్లోర్ 1800 S.Ft. ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89851 55249.

అద్దెకు బెంజిసర్కిల్ వద్ద సర్వీస్‌రోడ్‌లో సమరం హాస్పిటల్ ప్రక్కన 2000 చ.అ. ప్లింత్ ఏరియాగల 2nd ఫ్లోర్ బిల్డింగ్ మరియు గాయత్రి నగర్ 1వ రోడ్‌లో 1015 చ.అ. ప్లింత్ ఏరియాగల గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 9948142499

NTR హెల్త్ యూనివర్సిటీ సర్వీస్ రోడ్డు ఫేస్, 284 చ॥గ॥లో 800 S.Ft., & కరెన్సీనగర్‌లో సర్వీస్ రోడ్డు ఫేస్ 800 S.Ft., షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ 99486 44644.

2700 చ॥అ॥ ఆఫీసుకు/ గోడౌన్‌కు అద్దెకు కలదు. రామచంద్ర ఫర్నిచర్ మాల్ వెనుక బైపాస్ రోడ్ తాడేపల్లి. ✆ 77999 33156.

బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఎదురు జమ్మిచెట్టు సెంటర్‌లో 700 S.Ft. గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ 1200 S.Ft. మొత్తంగా/ ఫ్లోర్ వైజ్ అద్దెకు కలదు. ✆ 99664 53453.

యలమలకుదురు మెయిన్ రోడ్డునందు ట్యూషన్స్‌కు, ఆఫీసులకు, గోడౌన్‌లకు అనువైన 900 చ॥అ॥ కమర్షియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 99593 66789, 99854 10994.

SECOND SALE

రన్నింగ్ కండిషన్‌లో గల శారీ రోలింగ్ మెషిన్ అమ్మకమునకు కలదు. Contact: ✆ 98482 79335.

JOBS

Wanted Experienced Technician For Fitness Equipment Showroom. Please Contact Pawan. ✆ 79813 88951/ 94403 56731.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

Wanted Teachers for VI to VIII - English VI to X - Maths, Hindi & Sanskrit. The Brilliants E.M. High School Gunadala, Veterinary Colony road No: 2, VJA. Interview dates: 07-07-25 to 12-07-25. Timings: 10 AM to 4 PM. Lady Teachers are Preferable. ✆ 90146 47313.

Wanted Immediately Kindergarten & Primary Teachers One Town School, Vijayawada. ✆ 77024 41807.

కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. విద్యార్హత లేకపోయినా పర్వాలేదు. వీక్లీ పేమెంట్స్ ✆ 97035 51122, 94929 40505.

విజయవాడ పటమట ఫన్‌టైమ్స్ క్లబ్ రోడ్డులోని Corn Club రెస్టారెంట్ నందు పనిచేయుటకు బిల్లింగ్ ఆపరేటర్ మరియు చెఫ్ (2 Pm to 10 Pm) కావలెను. ✆ 91001 92046.

WANTED Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field. And also want * Super Stockist * Distributors and * Marketing Executives all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income. Contact Ayuna Health of Science Head Office: Hyderabad www.ayunaorganic.com ayuna@bisampharma.com ✆ 8341559434.

ఎలిఫెంట్ రెస్టారెంట్‌లో హకీంపేట హైదరాబాద్ క్యాషియర్లు టిఫిన్ చైనీస్ తందూరి టికిల్ మాస్టార్లు హౌస్‌కీపింగ్ స్త్రీలు పురుషులు ఫ్రీ భోజనం వసతి. 8885906444.

విజయవాడ Balaji Study Metro Officeనందు Tele Calling చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/ పు అభ్యర్థులు కావలెను. ✆ 86864 25898.

ఆదిత్య విద్యా సంస్థలో పనిచేయుటకు టీచర్లు LKG, UKG 1-7 మ్యాథ్స్ టీచర్ 6-10 క్లాస్ తెలుగు, మ్యాథ్స్ PS స్టడీ అవర్ టీచర్లు, వార్డెన్లు కావలెను. ✆ 94408 83533.

VJA బెంజ్ సర్కిల్ దగ్గర జ్యోతి కన్వెన్షన్ వెనుక టిఫిన్ హోటల్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్/ గర్ల్స్ మరియు కిచెన్ హెల్పర్ కావలెను. సంప్ర ✆ 90004 95555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ కొరకు ఆసక్తి కలిగిన ఆడ, మగవారు కావలెను. సంప్రదించండి Ph No: 90300 53590 / 76759 75456.

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ల్యాండ్/ సైట్స్ డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్స్ పర్క్ కొరకు అనుభవం ఉన్నవారు కావలెను. సంప్ర: 89772 62683.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 80086 68888

Wanted Teachers, Primary Science, Social, English and Computer, High School Telugu, N.B.L. Jain School, Near Amma Hotel, Padi St., Vijayawada-1. ✆ 0866 - 2971116, 79890 05626.

Wonderful Opportunity for Electricians in Home Automation Office @ VJA. 0-5 Yrs Exp. Inter / ITI / Diploma / Any Degree. ✆ 96182 53599.

WANTED B.Sc/GNM/Any Degree Pass or Fail Receptionist cum Nurse Fresh Candidates Preferred. వైష్ణవి ఆర్థో & పెయిన్ క్లినిక్ రాజగోపాలరెడ్డి వీధి, సూర్యారావుపేట ✆ 90000 14496

Service Boys Wanted. Evening: 6 pm - 11 pm, Salary: 7,000/- + Food. Contact: Milap Hotel, I Town, Vijayawada. ✆ 83281 56668.

A Reputed School Location in Ibrahimpatnam is looking Qualified Teachers for Primary & High School, Contact ✆ 90303 12448, 98485 43456.

Wanted Lady Receptionist (B.Tech/ Diploma) and Marketing Staff For Coaching Centre. ✆ 98481 28173, 91828 31180.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. - వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 99590 21122/ 99590 31122.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

వంట మనిషి కావలెను హైదరాబాద్‌లో వంట చేయుటకు అనుభవం గల ఆడ/మగ వంటవారు కావలెను. ఉచిత వసతి కలదు ✆ 92464 60786

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 9963878710.

క్లాస్ ఇన్‌చార్జెస్ (M), జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K, వ: 25-45, అనుభవం గల వారు కావలెను. గౌతమ్ డిగ్రీ కాలేజ్, మోడ్రన్ సూ. మార్కెట్ ఎదురు, బెంజ్ సర్కిల్. ✆ 88971 72345.

లేడీ టెలీకాలర్స్ - 10 No.s & మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1. ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కావలెను. Q: 10th / ఇంటర్. Sal - 11K to 20K + ఇన్సెంటివ్స్ UP to 50K (PM). ✆ 99669 83544.

లబ్బీపేటలోని ప్రముఖ కాలేజీలో పనిచెయ్యడానికి అనుభవజ్ఞులైన కౌన్సెలర్లు, క్లాస్ ఇంచార్జ్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియూ హాస్టల్ వార్డెన్లు కావలెను. వయసుః 25-40. జీతంః 12K-15K. 91542 10069.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్ 8121603579.

US వీసా కలిగిన వంట మనిషి కావలెను. 4 సం॥ల పాప కలిగిన ఫ్యామిలీ కొరకు ఆసక్తిగలవారు Whatsapp Call: 97041 92371.

సివిల్ ఇంజినీర్ కావలెను ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు సివిల్ ఇంజినీర్ కావలెను. అర్హత: B.Tech, 4 సం॥ అనుభవం. Job Location: గొల్లపూడి ✆ 90524 46340 80196 56689

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. వివరాలకు సంప్రదించండి Ph : 87902 33667.

టీచర్స్, ఫ్యాకల్టీ సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ స్టాఫ్ హోటల్ స్టాఫ్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. అమరావతి విజయవాడ గుంటూరు అర్హత: SSC ఆపైన. ✆ 7671978055

విజయవాడ ఇంట్లో వుంటూ వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడివయస్సు కలిగిన బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన ఆడ వంట మనిషి కావలెను. ✆ 91004 27894.

విజయవాడ ఆటోనగర్ ఇంజినీరింగ్ వర్క్‌షాప్‌లో పనిచేయుటకు Workers కావలెను. ITI, Diploma Apprenticeship వారికి సర్టిఫికేట్ ఇవ్వబడును. Contact: 77806 65357.

గృహిణులకు అవకాశం. ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు కావలెను. Qul: డిగ్రీ, వయస్సు: 27 to 45. టైమింగ్స్ : 9.20 AM to 1 PM ✆ 90009 71188, 99669 12367.

సత్యనారాయణపురంలోని ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ ఇంగ్లీష్ వ్రాయ గలిగిన, అనుభవం 1 సం: 12గం డ్యూటీ, ESI + PF కలదు. Ph: 9030951399.

ప్రముఖ బీడీ కంపెనీ, బీడీలు-మార్కెటింగ్ చేయుటకు అన్నిమండల కేంద్రాలలో మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం: 15000+5000 (పెట్రోల్ అలవెన్స్) ✆ 70136 21199.

రిలయన్స్ స్టోర్స్: విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం - ఏరియాలో పనిచేయుటకు అనుభవమున్న ఎలక్ట్రీషియన్స్ కావలెను. Q: I.T.I./ డిప్లొమా, ఎలక్ట్రికల్ మాత్రమే. ✆ 99495 51172, 98660 61501.

VJAలోని ప్రముఖ కంపెనీల్లో ఫోటో ప్రింటింగ్ మెషిన్ సర్వీస్ ఇంజినీర్స్ కావలెను. Qul: I.T.I./ పాలిటెక్నిక్/ ఎలక్ట్రానిక్స్ ఫ్రెషర్స్/ అనుభవం గల వారు. మంచి జీతం. ✆ 92466 64999.

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా/ బిజినెస్ పార్టనర్‌గా పార్ట్/ ఫుల్ టైం వర్క్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను ✆ 62699 79999/ 90105 97707.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

పటమటలోని ప్రముఖ జిరాక్స్ షాపులో పార్ట్‌టైం / ఫుల్ టైం పనిచేయుటకు జిరాక్స్ ఆపరేటర్లు స్త్రీ/ పురుషులు కావలెను. NTR సర్కిల్, పటమట, విజయవాడ. ✆ 98480 75173.

హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ఇంట్లోకి వంట మనిషి/ పనిమనిషి కావలెను. వసతి కలదు. శ్రీ విజయ ఆర్థోపెడిక్ & మెటర్నిటీ సెంటర్, సూర్యారావుపేట, విజయవాడ. ✆ 94924 88312.

అకౌంట్స్ వర్కు చేయుటకు కంప్యూటర్ అవగాహన కలిగిన స్టాఫ్ కావలెను. Qlf: డిగ్రీ పాస్. ఫ్రెషర్స్ కూడా సంప్రదించవచ్చు. విజయదుర్గ కిచెన్ వేర్, విజయవాడ-1. ✆ 97004 41851.

MARKETING/ SALES

Project Sales Field Job: Experience in Electrical, Lighting, Building Chemicals. Exp: 2-5 Years. Salary: Rs. 30K-40K-. WhatsApp: 99498 94449.

DRIVERS

డ్రైవర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు అలవెన్సులు మరియు PF, ESI ఇవ్వబడును. ✆ 93921 21613, 99669 37369.

విజయవాడ, పటమట ఏరియాలో పనిచేయుటకు కనీసం 5 సం॥లు అనుభవం గల 40 సం॥లు దాటిన **కారు డ్రైవర్ కావలెను** టైమింగ్స్ ఉ॥ 8 గం॥ to రా॥ 9 గం॥ (విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్ర:) ✆ 94911 23645

డ్రైవర్స్ కావలెను FORTUNER 4x4 ఆటోమేటిక్ కారు నడుపుటలో కనీసం 5 సం॥ అనుభవం కలిగిన డ్రైవర్ & TATA ACE డ్రైవర్ కావలెను. (Call @ 9 AM to 6 PM) K.P.R., భారతినగర్, VJA ✆ 98491 45398

ACCOUNTING

Accountant Wanted ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally, DATA Entryలో అనుభవం గల అకౌంటెంట్ కావలెను. NTR సర్కిల్ దగ్గర, పంటకాలువ రోడ్, VJA. ✆ 93903 41499.

అకౌంటెంట్ కావలెను. ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally, Data Entryలో కనీసం 2 సం॥ అనుభవం ఉన్న వారు కావలెను. అనుభవం బట్టి జీతం 20 వేలు నుండి 25 వేలు వరకు. ✆ 81421 43660.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gvsprojectspvtltd.com ✆ 79950 50571.

SECURITY GUARDS

హనుమాన్‌జంక్షన్ దగ్గర ఆరుగొలనులో పనిచేయుటకు 3 సం॥లు అనుభవం గల సెక్యూరిటీ ఆఫీసర్ (45 సం॥లోపు) కావలెను. జీతం: 25,000/- Ex ఆర్మీ, సివిలియన్ సంప్ర: 95737 01777.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ఇంటిపన్ను సొమ్ము.. వంటపట్టిందా?

రూ.17.79 లక్షలు తిరిగివ్వని సిబ్బంది

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పంచాయతీలో ఇంటి దొంగలు పడ్డారు. ఇంటి పన్నుల రూపేణా వసూలు చేసిన నగదు రూ.17.79 లక్షలను బొక్కేశారు. ముగ్గురు బిల్లు కలెక్టర్లు నగదు పక్కదారి పట్టించినట్లు కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం వీరు ముగ్గురూ బదిలీపై వేరే పంచాయతీల్లో పనిచేస్తున్నారు. బదిలీపై వెళ్లి ఏడాది అవుతున్నా వారి నుంచి పంచాయతీకి జమ చేయాల్సిన ఇంటి పన్నులు, అసెస్‌మెంట్ నగదును నేటికి జమ చేయకపోవడం గమనార్హం. పంచాయతీలో నగదు రూ. లక్షల్లో జమ కాకపోయినా అధికారులెవ్వరూ కనీసం నోరు మెదపడడం లేదు. దీంతో వైకాపా పాలనలో పంచాయతీ నిధులు పెద్ద ఎత్తున కొల్లగొట్టేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

గాడి తప్పిన చోడవరం పంచాయతీ కార్యాలయం

సొంత అవసరాలకు వాడుకున్నారా?: పంచాయతీ పరిధిలో 2019-20 లెక్కల ప్రకారం 5,283 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వీటి నుంచి రూ. 67.09 లక్షలు వసూలయ్యేది. భవన యజమానులకు పన్ను వసూలు నిమిత్తం డిమాండ్ నోటీస్ ఇచ్చి నగదు వసూలు చేసిన తర్వాత వారికి రసీదు అందజేస్తారు. ఇలా పన్ను చెల్లింపునకు ఇచ్చిన రసీదు నగదు ఎప్పటికపుడు పంచాయతీ బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. కానీ ఇక్కడ అలా చేయలేదు. ఇక్కడ పనిచేసిన బిల్లు కలెక్టర్లు వారా రమణబాబు రూ. 2,36,966, మామిడి వెంకట రమణ రూ. 7,88,596, కె.వి. సరోజ రూ. 7,54,027 పన్ను నగదు పంచాయతీకి జమ చేయలేదని అధికారిక వర్గాల పరిశీలనలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ముగ్గురు వేరే చోటికి బదిలీపై వెళ్లి ఎంచక్కా పని చేసుకుంటున్నారు. వీరి నుంచి పన్నుల నగదు వసూలు చేయాలని మండల స్థాయి అధికారికి అప్పటి కార్యదర్శి నారాయణరావు ఈ ఏడాది జనవరి 21న లేఖ రాసినా నేటికీ ఎలాంటి చర్యలు లేవు. పంచాయతీ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. పారిశుద్ధ్య సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వక ఇబ్బంది పడుతున్నారు. బిల్లు కలెక్టర్లు ముగ్గురు నుంచి రూ. 17.79 లక్షలు వసూలు చేస్తే పంచాయతీ పాలన గాడిలో పడుతుంది. ప్రస్తుతం పారిశుద్ధ్యం చేపట్టగా వచ్చే చెత్తను సేకరించేందుకు వినియోగించే ట్రాక్టర్ నడిచేందుకు డీజిల్ కొనలేని దుస్థితిలో పంచాయతీ ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపైనా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంటి పన్నుల నగదు జమచేయని విషయమై కార్యదర్శి శ్రీనివాస్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా తాను గత నెల 11న బాధ్యతలు చేపట్టానని, ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఉండే పాత కార్యదర్శి తనకు ఎలాంటి రికార్డులు అప్పగించలేదు, అసలు ఛార్జి ఇవ్వలేదని చెప్పారు. గతంలో ఇంటి పన్నుల నగదు వాడేసుకున్నారని సిబ్బంది చెబితే తనకు తెలిసిందన్నారు. అధికారికంగా తనకు ఛార్జి ఇవ్వకపోవడంతో ఎలాంటి చర్యలు చేపట్టలేదని కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు.

అనకాపల్లికి దారెటు.. బ్రదర్?

జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) సూచిక బోర్డుల నిర్వహణ గురించి సరిగా పట్టించుకోవడం లేదు. అనకాపల్లి జాతీయ రహదారి డైవర్షన్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డులు మార్గాన్ని చూపించకపోగా తికమక పెడుతున్నాయి. బోర్డులు సైతం విరిగిపోయి గందరగోళానికి గురిచేస్తున్నాయి. మలుపులో వాహనాలను నిలిపి అనకాపల్లికి దారెటు బ్రదర్ అంటూ ఇతర రాష్ట్రాలకు చెందిన వాహన చోదకులు వాకబు చేసుకుంటూ ముందుకు సాగే పరిస్థితి ఎదురవుతోంది. - నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

అయినవారే.. అయినా వారే..!

పసిప్రాయంపై గాయాలు చేస్తోంది పరిచితులే

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

» సబ్బవరంలో ముగ్గురు కుమార్తెలతో ఓ తల్లి భర్తతో వేరుపడింది. మరొకరితో సహజీవనం చేసేది. తండ్రి వరుసైన వ్యక్తి రెండో కుమార్తెను వేధిస్తూ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక అమ్మమ్మకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడికి కోర్టు 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది.

» రాంబిల్లిలో 11 ఏళ్ల బాలికపై మేనమామ వరసైన 25 ఏళ్ల యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఈ బాలిక మథనపడేది. ముభావంగా ఉన్న బాలికను ప్రశ్నిస్తే అసలు విషయం చెప్పింది.

» కశింకోటలో నాలుగేళ్ల బాలికపై ఇంటి సమీపంలో ఉన్న బంధువైన 14 ఏళ్ల బాలుడు లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. గమనించిన కుటుంబసభ్యులు బాలుడి వ్యవహారాన్ని బయటపెట్టారు.

పసిప్రాయాలపై చెరగని గాయాల ముద్ర వేస్తున్నవారిలో తెలిసినవారే ఎక్కువగా ఉంటున్నారు. జిల్లాలో నమోదైన పోక్సో కేసులను పరిశీలిస్తే నిందితుల్లో ఎక్కువమంది బాధిత బాలల కుటుంబాలకు పరిచయం ఉన్నవారే. తెలిసీ తెలియని వయసులో ఆప్యాయంగా పలకరిస్తూ దగ్గరకు చేరే చిన్నారులపై కొందరు ప్రబుద్ధులు అఘాయిత్యాలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది. చుట్టుపక్కలవారు, తెలిసినవారు చిన్నారుల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో తల్లిదండ్రులు ఓ కంట పరిశీలించాలి. మూడు నుంచి నాలుగేళ్ల చిన్నారులపైనా కొందరు లైంగిక వేధింపులకు పాల్పడడం ఆందోళన కలిగించే అంశం. పిల్లలు ఎవరికీ చెప్పులేరన్న ధైర్యం ఓ కారణమైతే మానవతా విలువలు కనుమరుగు అవుతుండటం మరో కారణంగా నిలుస్తోంది. పిల్లల బాగోగుల విషయంలో కొంతమంది తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా అఘాయిత్యాలు జరిగినప్పుడు బాధపడేకంటే పిల్లలపై పర్యవేక్షణ ముఖ్యమని నిపుణులు చెపుతున్నారు. ఏది మంచి, ఏది చెడు తెలిసేలా పిల్లల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకే గుడ్-బ్యాడ్‌టచ్ పేరుతో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

★ గతేడాది జిల్లాలో 44 పోక్సో కేసులు నమోదు కాగా, ఈ ఏడాది మే వరకు 21 కేసులు దాఖలయ్యాయి.

నిశిత పరిశీలన అవసరం: వికృత చేష్టలకు పాల్పడేవారి సంఖ్య పెరుగుతోంది. వారు ఉండే ప్రదేశాలు.. సెల్‌ఫోన్ల ప్రభావం వీరి చేష్టలకు మరింత అజ్యం పోస్తున్నాయి. ఇలాంటి వారికి చిన్న, పెద్ద మనవారు, పరాయివారు అనే భావన ఉండదు. ఇలాంటి వ్యక్తులకు సైకలాజికల్ ట్రీట్‌మెంట్‌ను అందించాలి. మద్యం, మత్తు పదార్థాలకు బానిసైన వారు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతుంటారు. చిన్నారుల పట్ల ప్రవర్తన ఎలా ఉంటుందో తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలి. - డాక్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్, సైకాలజిస్టు, జిల్లా ఆసుపత్రి

ముభావంగా ఉంటున్నారేమో గమనించండి: చిన్నారులపై పోక్సో కేసుల్లో తెలిసిన వారే ఎక్కువగా నిందితులుగా ఉన్నారు. బంధువులైనా సరే.. పిల్లలపట్ల వారు ఎలా ప్రవర్తిస్తున్నారో తల్లిదండ్రులు పరిశీలించాలి. పిల్లలు ముభావంగా ఉంటూ ఏమైనా చెప్పుకోలేనట్లు అనిపిస్తే వారితో లోతుగా మాట్లాడి విషయాన్ని తెలుసుకోవాలి. ఇలాంటి సమస్య ఏమైనా ఉంటే అనకాపల్లిలోని వన్‌స్టాప్ సెంటర్‌ను సంప్రదించొచ్చు. ఇక్కడ కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు ఏదైనా సమస్య ఉంటే వాటిని పరిష్కరించి వివరాలు గోప్యంగా ఉంచి నిందితులకు శిక్షపడేలా చేస్తాం. చిన్నారులపై అఘాయిత్యాలు అరికట్టేలా పోలీసులతోపాటు అన్నిశాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. - మంజులావాణి, వన్‌స్టాప్ సెంటర్ నిర్వాహకురాలు, అనకాపల్లి

డీసీఎంఎస్ స్థలంలో పార్కింగ్

పొక్లెయిన్‌తో చెత్త తొలగింపు

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) స్థలం ఎట్టకేలకు వినియోగంలోకి రానుంది. తాత్కాలికంగా పార్కింగ్ ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంస్థ బండిగాడి వీధి కూడలిలో ఎకరా భూమి స్థలం ఉంది. ఇక్కడ వాణిజ్య సముదాయం నిర్మించాలని రెండు దశాబ్దాల క్రితమే నిర్ణయించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీంతో డంపింగ్ యార్డుగా మారిపోయింది. దీని చుట్టూ కూరగాయలు, అరటిపండ్లు, కొబ్బరికాయల మార్కెట్లు ఉన్నాయి. వ్యాపారులంతా చెత్త, చెదారం తీసుకువచ్చి ఇక్కడే వేస్తున్నారు. దీనికి తోడు తుప్పలు పెరిగిపోయాయి. పందులు, పాములు, విషపురుగులకు నిలయంగా మారింది. సంస్థ ఛైర్మన్ కోట్ని బాలాజీ ఈ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆలోచించారు. వాణిజ్య సముదాయం నిర్మించే వరకు దీనిని పార్కింగ్‌కు ఉపయోగించాలని భావించి ఈ స్థలాన్ని శుభ్రం చేయిస్తున్నారు. అనకాపల్లిలో పార్కింగ్ స్థలం ఒక్కటీ లేదు. భారీ వాణిజ్య సముదాయాలు ఉన్నా సెల్లార్లు కూడా విడిచిపెట్టలేదు. దీంతో కార్లు, ద్విచక్ర వాహనాలు రహదారులపైనే విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. డీసీఎంఎస్ స్థలం అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

తెరపల్లి క్వారీలో నిబంధనలకు చెర

చింతపల్లి, న్యూస్‌టుడే: పెదబరడ పంచాయతీ తెరపల్లిలోని తెల్లరాయి క్వారీలో నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారంటూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టినట్లు తహసీల్దారు రామకృష్ణ తెలిపారు. శనివారం పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. లక్ష్మి ఎస్టీ మైనింగ్ లీజింగ్ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ లిమిటెడ్ పేరుతో తెరపల్లిలో రికార్డుల ప్రకారం 4.20 ఎకరాల లీజు ఒప్పందం ఉందన్నారు. 2022లో గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించగా ప్రస్తుతం క్వారీ ప్రాంతంలో సుమారు 20 ఎకరాల్లో తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించామమని తహసీల్దారు తెలిపారు. అక్కడ కార్మికుల భద్రత, ఇతర ఆరోగ్య సంరక్షణ, సదుపాయాలేవీ కనిపించలేదని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘన జరుగుతోందన్నారు. రాళ్లు, ఇతర వ్యర్థాలన్నీ అక్కడ గిరిజన రైతుల భూముల్లో వేయడం వల్ల ఆ పొలాలన్నీ వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయని పేర్కొన్నారు.

కూటమి పాలనలో పారదర్శకతకు పెద్దపీట

శిలాఫలకం ఆవిష్కరణలో హోంమంత్రి అనిత, నాయకులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పంచాయతీ నిధులు దోచేసి, సర్పంచులకు అధికారాలు లేకుండా చేశారని, బ్లీచింగ్ కొనుగోలు, పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి సైతం ఇబ్బందులు పడేవారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ధర్మవరం-అగ్రహారంలో శనివారం ఉదయం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా దుర్గాదేవిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామస్థులతో మాట్లాడారు. తొలి ఏడాది పాలనను వివరించడానికి, ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడానికి వచ్చానన్నారు. ధర్మవరంలో రోడ్లన్నీ నిర్మిస్తామని తెలిపారు. వైకాపా హయాంలో కనీసం ఒక్క రోడ్డు గానీ, కాలువ గానీ నిర్మించలేదన్నారు. కూటమి పాలన పారదర్శకతకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగు నిలిచినచోట రోడ్లు నిర్మించకుండా పొలాలకు వెళ్లే దారులకు నిర్మించారంటూ పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ డీఈఈ, ఏఈఈలను ఆదేశించారు. అంతకుముందు ప్రమాదంలో గాయపడిన కార్యకర్త పల్లా అప్పలరాజు, గుండె శస్త్రచికిత్స చేయించుకున్న నాయకులు కలిగెట్ల సూర్యనారాయణకు ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. సర్పంచి కలిగెట్ల రత్నం, తెదేపా మండల అధ్యక్షుడు అబద్ధం, వినోద్‌రాజు, శ్రీను పాల్గొన్నారు.

★ పూడిమడకలో చేపల వేటకు వెళ్లి కొమ్ము కోనాం చేపకు వేసిన వల కాళ్లకు చిక్కుకుని గల్లంతైన చోడిపల్లి ఎర్రయ్య కుటుంబాన్ని ఆదుకుని పాయకరావుపేట నియోజవర్గ మత్స్యకార నాయకులు గోసల తాతారావు, అప్పలరాజు, కారే దారరాజు మంత్రి అనితను కోరారు.

రాజీమార్గంతో కేసుల పరిష్కారం

సమావేశంలో మాట్లాడుతున్న 10వ అదనపు జిల్లా జడ్జి నరేష్

అనకాపల్లి పట్టణం, నూస్‌టుడే: లోక్ అదాలత్‌తో సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవచ్చని 10వ అదనపు జిల్లా జడ్జి నరేష్ అన్నారు. అనకాపల్లి కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1,450 కేసులను పరిష్కరించారు. ముందుగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలాన్ని, ధనాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీ మార్గంతో కేసులను పరిష్కరించుకోవాలని చెప్పారు. కక్షిదారుల ప్రయోజనార్థం సుప్రీంకోర్టు లోక్‌అదాలత్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు నాగేశ్వరరావు, రామకృష్ణ, ధర్మారావు, విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరశ్రీనివాసరావు పాల్గొన్నారు.

784 కేసుల పరిష్కారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 784 కేసులు పరిష్కారమయ్యాయి. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్‌ఖాన్ ప్రీలిటిగేషన్‌గా ఉన్న 30 సివిల్ వివాదాలను పరిష్కరించారు. సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీభరణి 754 క్రిమినల్ కేసుల్లో కక్షిదారుల పరస్పర అంగీకారంతో రాజీ కుదిర్చారు. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ తరహాలో విమ్స్ అభివృద్ధి

విశాఖపట్నం: విమ్స్ ఆసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలకే కాకుండా ఒడిశా రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. దివిస్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.48 కోట్లతో విమ్స్‌లో ఏర్పాటు చేసిన మూడు ఆర్వో ప్లాంట్లు, లిఫ్టు, తలసీమియా, సదరం వార్డులను ఎమ్మెల్యే రామకృష్ణబాబుతో కలిసి శనివారం ప్రారంభించారు.

తాండవలో చేపలవేట నిషేధం

గొలుగొండ, న్యూస్‌టుడే: తాండవ జలాశయంలో 62 రోజులపాటు చేపల వేట నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ అధికారిణి నాగమణి తెలిపారు. సాలికమల్లవరం, పొగచెట్లపాలెంలో మత్స్యకారులతో శనివారం సమావేశమయ్యారు. ఆగస్టు 31 వరకు చేపల సంతానోత్పత్తి సమయం కావడంతో వేటను నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎవరైనా చేపల వేటకు జలాశయంలోకి వెళ్తే జరిమానా విధించడంతోపాటు కఠిన చర్యలు తప్పవన్నారు.

పిల్లలతోనే తల్లిదండ్రులకు ఆహ్వానం

కలెక్టర్ విజయకృష్ణన్

మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 10న నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి శనివారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1955 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ సమావేశం జరుగుతుందన్నారు. 1.87 లక్షల మంది పాఠశాల, 25 వేల మంది కళాశాల విద్యార్థులు ఉన్నారన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ, గురుకుల, ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఈ సమావేశం తప్పనిసరిగా జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 134 జూనియర్ కళాశాలల నుంచి 24,781 మంది విద్యార్థులు తల్లిదండ్రులతో సహా హాజరు అవుతారన్నారు. పిల్లలే తల్లిదండ్రులకు ఆహ్వానాలు అందిస్తారన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాలు, విద్యార్థుల చదువు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అమ్మ పేరుతో మొక్క నాటడం ఈ ఏడాది థీమ్‌గా తీసుకున్నామన్నారు. సోమవారం యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, సీపీఓ రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి వినోద్ బాబు పాల్గొన్నారు.

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

• Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
• 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
7th July - ANURADHA NAKSHATRA - అనూరాధ నక్షత్ర
Sri Krishna Narasimha Japa Song 1
Krishn Krishn Krishnaa Krishnaa; Krishn Krishn Krishnaa Krishnaa; Krishna Om Krishna Namo Krishna Bhagavate Sree-Krishna-Vasudevaya Namah
Sri Krishna Narasimha Japa Song 2
srikrishnanarasimha@srikrishnanarasimha.org

ANIL NEERUKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
ANITS — PRAGNANAM BRAHMA
UGC AUTONOMOUS · nirf · A+ NAAC · NBA
EAPCET CODE: ANIL
Affiliated to Andhra University | Approved by AICTE www.anits.edu.in

UG PROGRAMMES OFFERED
CSE · CSE(AI&ML) · CSE(DATA SCIENCE) · IT · ECE · EEE · CIVIL · MECH · CHEMICAL · BBA · CSE (CYBER SECURITY) · BIOTECHNOLOGY · BMS

100% Placements
Dedicated linkage with Megha Engineering & Infrastructures Ltd for EEE, Mechanical, Civil, Chemical & ECE
meil

PG PROGRAMMES OFFERED
CONTROL SYSTEMS · CSE(DATA SCIENCE) · MACHINE DESIGN · VLSI & EMBEDDED SYSTEMS · FOOD PROCESSING TECHNOLOGY · CSE(AI&ML) · STRUCTURAL ENGINEERING · MBA (HOSPITAL ADMINISTRATION)

P Akileswar-CSE	Sneha Kiran-CSE	Deepshika-ECE	Madhu Mita-CSE	Viswamohan-CSE	Manikanta-CSE	Priyanka-CSE
48 LPA	44 LPA	44 LPA	38 LPA	31.5 LPA	31.3 LPA	27 LPA
amazon	amazon	amazon	EQUINIX	amazon	amazon	Walmart

• 100% tuition fee waiver for students who secure EAPCET rank less than 1000
• 50% concession for students who secure EAPCET rank between 1000 - 2000
• AC bus service extended to Srikakulam & Anakapalli
For admissions contact: 871200 5999, 87120 08222
Near Three Temples, Sangivalasa, Bheemili Mandal, Visakhapatnam Dist, AP.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

ముడుపులు ఇచ్చుకో.. ఇష్టమొచ్చినట్టు కట్టుకో..!

జోన్‌-3 పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భవన ప్లాన్‌లో మూడు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా నాలుగో అంతస్తు నిర్మాణం.. 20 అడుగులు కూడా లేని రోడ్లలో నాలుగు, ఐదు అంతస్తుల భవనాల నిర్మాణం.. ఇలా జోన్‌-3 పరిధిలో జోరుగా అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి. అయినా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా శివాజీపాలెం, మద్దిలపాలెం, ఇసుకతోట, కేఆర్‌ఎం కాలనీ, చైతన్యనగర్‌, జయభేరి షోరూం రహదారి, చినవాల్తేరు, ఎంవీపీకాలనీల్లో ఇష్టారాజ్యంగా అంతస్తులు లేస్తున్నాయి.

జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి..

అనధికార నిర్మాణాలతో జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతుండగా, పలువురు పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ సిబ్బంది జేబులు నిండుతున్నాయి.

★ వాస్తవంగా జీవీఎంసీ నుంచి భవన నిర్మాణ ప్లాన్‌ (ఒక ఫ్లోర్‌)కు అనుమతులు తీసుకోవాలంటే రూ.40వేల వరకు ఫీజు చెల్లించాలి. నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించాలంటే కనీసం రూ.30 లక్షల నుంచి రూ 40 లక్షల వరకు టీడీఆర్‌ కొనుగోలు చేయాలి. ఇంత మొత్తం చెల్లించకుండా తప్పించుకోవడానికి కొందరు భవన యజమానులు అధికారులకు, కింది స్థాయి సిబ్బందికి రూ.4లక్షల వరకు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటున్నారు.

★ ఫలితంగా ఆక్రమ కట్టడాలకు సక్రమ నిర్మాణ ధ్రువీకరణ వచ్చేస్తోంది.

శివాజీపాలెం డాక్టర్స్‌కాలనీలో ఐదంతస్తు నిర్మాణం

ఎక్కడెక్కడ జరుగుతున్నాయంటే..: శివాజీపాలెంలో శివాజీపార్కు ఎదురుగా ఉన్న రహదారిలో అనుమతులు పొందకుండా, ఎటువంటి ఫీజులు, టీడీఆర్‌లు కొనుగోలు చేయకుండానే నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించారు. జయభేరి షోరూం పక్కన 60 అడుగుల రహదారిలో ఇటీవల ఓ భవనంపై నాలుగో అంతస్తు వెలసింది. దీనికీ ఎటువంటి అనుమతులు లేవు. అదే విధంగా మద్దిలపాలెం నుంచి శివాజీపాలెం వెళ్లే మార్గంలో రహదారి కేవలం 10అడుగులు కూడా ఉండదు. అక్కడ ఏకంగా నాలుగు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు.

★ 20వ వార్డు ప్రశాంతినగర్‌ పార్కు సమీపంలో ఇటీవల అనధికారికంగా ఆరో అంతస్తు నిర్మిస్తున్నారు. జీవీఎంసీ సిబ్బంది స్లాబుకు రంధ్రాలు పెట్టి విడిచిపెట్టారు. కొన్ని నెలల తరువాత యజమాని భవన నిర్మాణం పూర్తి చేసి రంగులు కూడా వేశారు. పట్టణ ప్రణాళిక అధికారుల తీరుతో ఇలాంటి నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వార్డుల్లో సచివాలయ కార్యదర్శులదే హవా..

వార్డుల్లో సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శుల హవా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా కార్యదర్శుల్లో కొందరు వైకాపా నేతలకు అనుకూలంగా పనిచేస్తుండటం గమనార్హం. శివాజీపాలెం, ఇసుకతోట, చినవాల్తేరు ప్రాంతాల్లో కార్లు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నారు. వాటిల్లో వైకాపా నాయకులవీ ఉన్నాయి. వాటిపై కార్యదర్శులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

★ దీనిపై జోన్‌-3 ఏసీపీ మధుసూదనరావు వివరణ కోరగా ఆక్రమ నిర్మాణాలను తొలగించడానికి వెళితే పలువురు ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రూ. 5.35 కోట్లతో మెగా పార్కు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో కొత్తూరు పంచాయతీలో రూ.5.35 కోట్లతో భారీ మెగా పార్కు రాబోతుందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5.68 ఎకరాల్లో ఈ పార్కు రూపుదిద్దుకోబోతుందన్నారు. గతంలో ఎమ్మెల్యే, కలెక్టర్‌ విజయకృష్ణన్‌ పార్కు ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారన్నారు. విశాఖపట్నంలో గురువారం జరిగిన వీఎంఆర్‌డీఏ సమావేశంలో ఛైర్మన్‌ ప్రణవ్‌ గోపాల్‌ ఈ వివరాలను వెల్లడించారన్నారు. బాస్కెట్‌బాల్‌, టెన్నిస్‌, బ్యాడ్మింటన్‌, ఫుట్‌బాల్‌ తదితర కోర్టులు సైతం ఈ పార్కులో ఉంటాయన్నారు. పిల్లలతో పాటు పెద్దలకు సైతం ఆహ్లాదకరమైన పార్కు తయారు చేస్తారన్నారు. అనకాపల్లి ప్రజల జీవనశైలిని మార్చేవిధంగా ఈ పార్కు రూపొందుతుందన్నారు.

వేర్వేరు చోరీల్లో ఇద్దరు మహిళల అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో గతంలో జరిగిన రెండు చోరీలకు సంబంధించి ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి నుంచి సుమారు 20తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు నగర నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు శనివారం వెల్లడించారు. ఆ వివరాలిలా.. సుజాతనగరకు చెందిన మండపాటి రామచంద్ర కొత్తవలసలోని ఓ ఆసుపత్రిలో చిన్నపిల్లల డాక్టర్‌గా పని చేస్తుంటారు. ఆయన భార్య కూడా ఉద్యోగం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వేపగుంట సమీప వరలక్ష్మీనగర్‌కు చెందిన తనుబుద్ది సత్యవతి (46) అనే మహిళను వీరు ఇంటి పనికి కుదుర్చుకున్నారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలకు వెళ్లినప్పుడు ఆమె ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్‌ 25వ తేదీన రామచంద్ర దంపతులు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. తిరిగి మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఇంటికి రాగా బీరువాలోని లాకర్‌ తెరిచి ఉంది. అందులో దాచిన 17 తులాల బంగారు వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. ఆ సమయంలో సత్యవతి ఇంట్లో లేకపోవడంతో ఆమెపైనే అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ సొత్తు పెట్టుకుని ఆ మహిళను గుర్తించి అరెస్టు చేశారు. ఆమె నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ❖ విజయనగరం జిల్లా గుంకలాం గ్రామానికి చెందిన గొలుసు మోహిని పిల్లలతో పెందుర్తిలోని బంధువుల ఇంటికొచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా ఈ ఏడాది ఏప్రిల్‌ 10న పెందుర్తి కూడలిలో బస్సు ఎక్కారు. టికెట్‌ కొనుగోలు చేసేందుకు బ్యాగులోని పర్సు తీయడానికి ప్రయత్నించగా జిప్‌ తెరిచి ఉంది. అందులోని 3 తులాల బంగారు వస్తువులు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కె.కోటపాడు మండలం గొట్లాం గ్రామానికి చెందిన మేకల సంధ్య (27) నిందితురాలిగా గుర్తించి అరెస్టు చేశారు. ఆమె నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు కమ్మ కులస్థుల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత విశ్వసనీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ కులస్థుల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత తల్లిదండ్రులు నేడు (ఆదివారం జులై 6న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్‌ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80080 01686 ఫోన్‌ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్‌ లేదా యాప్‌ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్‌ నెంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

వైభవంగా జగన్నాథుడి తిరుగు రథయాత్ర

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఎస్‌బీజీఎస్‌ కాలనీ వైభవ వెంకటేశ్వరుడి దివ్యక్షేత్రం నుంచి జగన్నాథుడి తిరుగు రథయాత్ర శనివారం సాయంత్రం 5 గంటలకు వైభవంగా ప్రారంభమైంది. వైభవపు ఆలయ ప్రధాన అర్చకులు సంకర్ష శేషాచార్యులు, ఈవో బండారు ప్రసాద్‌, హరేకృష్ణ మూవ్‌మెంట్‌ విశాఖ అధ్యక్షుడు నిష్కించన భక్తదాస సారథ్యంలో ప్రారంభమైన యాత్ర ఆద్యంతం స్వామివారి నామస్మరణతో సాగింది. వర్మ కాంప్లెక్స్‌, ఆశీల్‌మెట్ట, మురళీనగర్‌ కాలనీ మీదుగా వీఎంఆర్‌డీఏ మ్యూజిక్‌ హాలు వద్ద ముగిసింది. దారి పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి నృత్యాలు, కీర్తనలు, భజనలు చేశారు. రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగుతున్న జగన్నాథుడు

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి

పాయకరావుపేట (గ్రామీణం): పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన ఉండాలని కర్మాగారాల శాఖ డిప్యూటీ చీఫ్‌ ఇన్‌స్పెక్టర్‌ పరమేశ్వరరావు తెలిపారు. రాజవరం డెక్కన్‌ పరిశ్రమలో శనివారం మాక్‌డ్రిల్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ నిర్వాహకులు భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్మికులకు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో అన్ని పరిశ్రమల్లో మాక్‌డ్రిల్‌ నిర్వహిస్తున్నామన్నారు. భద్రత పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలన్నారు. అగ్నిమాపక పరికరాలు పూర్తిస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కాలం చెల్లిన పైపులు, రియాక్టర్లను తక్షణం తొలగించాలని ఆదేశించారు. ప్రమాణాలు పాటించకుంటే సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న పరమేశ్వరరావు

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ పేర్కొన్నారు. రూ. 2.40 కోట్లతో పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్టు డివిజనల్‌ కార్యాలయం భవన నిర్మాణానికి మండలంలోని సమీపంలో శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్రకు సాగు, తాగునీరు కొరత తీరుతుందన్నారు. సకాలంలో నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు సొంత కార్యాలయం లేకపోవడంతో అద్దె భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం నిధులు సమకూర్చడంతో భవనం సాకారం అవుతోందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు లవుడు లోవరాజు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బొడ్డపు శ్రీను, ఈఈ రామకోటేశ్వరరావు, డీఈ భాస్కరరావు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌

చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 10న అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరగనుంది. చందనం చెక్కల అరగదీత ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. బేడా మండపంలోని సాన (రాళ్ల)లపై సిబ్బంది చందనం చెక్కలను అరగదీసి శ్రీగంధాన్ని సేకరించారు. ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్‌ గంధాన్ని తూకం వేసి ఆలయ భాండాగారంలో భద్రపరిచారు. ఆషాఢ పౌర్ణమి నాడు మూడు మణుగులు (సుమారు 125 కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పిస్తారు.

చందనం చెక్కలు అరగదీస్తున్న సిబ్బంది

సమన్వయంతో 'గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు'

అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌ హరేంధిరప్రసాద్‌, చిత్రంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, కమిషనర్‌ రామచంద్రమోహన్‌

ఎంపీ శ్రీభరత్‌, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : సింహాచలం నృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 9, 10 తేదీల్లో జరిగే గిరిప్రదక్షిణకు సమన్వయంతో ఏర్పాటు చేసి...కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ హరేంధిరప్రసాద్‌ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లను కలెక్టర్‌ వివరించారు. 9వ తేదీ నుంచి 10వ తేదీ సాయంత్రం వరకు కొండ దిగువన తొలిపావంచా వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు బందోబస్తు, ఏర్పాటు చేస్తామన్నారు. 5 నుంచి 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, 132 తాగునీటి పాయింట్లు, 500 మరుగుదొడ్లు, 5చోట్ల పబ్లిక్‌ అడ్రస్‌ సిస్టమ్స్‌, 32 వైద్య శిబిరాలు సిద్ధం చేస్తామన్నారు. 18 అంబులెన్స్‌లతో పాటు, అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. సుమారు 190 ఎల్‌ఈడీ దీపాలు బిగించి, అప్పుఘర్‌ వద్ద సముద్ర జలాల్లో 5 బోట్లు, 60 మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలకు వీలుగా 50 ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, భక్తుల విశ్రాంతికి 14 ప్రదేశాలను ఎంపిక చేశామన్నారు. 13 ప్రాంతాల్లో పార్కింగ్‌ సదుపాయం కల్పించామన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్‌, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణు కుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్‌, పంచకర్ల రమేష్‌బాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్‌ ప్రణవ్‌గోపాల్‌, డీసీసీబీ ఛైర్మన్‌ కోన తాతారావు, ఏపీ ఆయిల్స్‌ అండ్‌ సీడ్స్‌ కార్పొరేషన్‌ ఛైర్మన్‌ గండి బాబ్జీ పలు సూచనలు చేశారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు.

★ సింహాచలం ఆలయ ఈఓ త్రినాథరావు మాట్లాడుతూ... 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచా వద్ద స్వామి వారి ప్రచారరథాన్ని అనువంశిక ధర్మకర్త అశోక్‌గజపతిరాజు ప్రారంభిస్తారన్నారు. విశాఖ సీపీ సీపీ శంఖబ్రత బాగ్చీ, దేవాదాయశాఖ కమిషనర్‌ రామచంద్రమోహన్‌, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కమిషనర్‌ కేతన్‌గార్గ్‌, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనింట్లో నేస్తం.. టీకాతో భద్రం

నేడు ప్రపంచ జూనోసిస్‌ దినోత్సవం

అనకాపల్లి గ్రామీణం, ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఇంట్లో కుటుంబ సభ్యులతో సమానంగా పెంపుడు జంతువులను ప్రేమతో సాకేవారెందరో. ముఖ్యంగా ఇటీవల కాలంలో శునకాలు పెంచుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. సంరక్షణ వ్యయం ఎక్కువే అయినా లెక్క చేయకుండా కావాల్సిన వసతులు అన్నీ కల్పిస్తూ జంతు ప్రేమను చాటుకుంటున్నారు. ఇదే సమయంలో పెంపుడు జంతువుల నుంచి వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తలు వహించాలని వైద్యులు సూచిస్తున్నారు.

❖ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు సోకే వ్యాధులను జూనోసిస్‌ వ్యాధులుగా పిలుస్తారు. ఇవి 280కి పైగా ఉన్నట్లు గుర్తించారు. శాస్త్రవేత్త లూయీపాశ్చర్‌ 1885 జులై 6న పిచ్చికుక్క కాటుకు గురైన బాలుడికి వ్యాధి రాకుండా ముందస్తుగా టీకా వేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఏటా జులై 6వ తేదీ జూనోసిస్‌ డేగా నిర్వహిస్తూ పెంపుడు శునకాలకు రేబిస్‌ టీకాలు వేస్తున్నారు.

❖ ఈనాటికీ కుక్కకాటు వల్ల ఎంతో మంది రేబిస్‌ వ్యాధి బారిన పడి చనిపోతున్నారు. రేబిస్‌ ఉన్న కుక్కలు కరవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు, ఇతర జంతువులకు సంక్రమిస్తుంది. కుక్క కరిచిన ఏడో రోజు నుంచి నాలుగేళ్లలోపు ఎప్పుడైనా ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. జ్వరం తలనొప్పి, గొంతు నొప్పి, మింగలేకపోవడం, నీటిని చూస్తే భయపడడం, పిచ్చిగా ప్రవర్తించడం వీటి లక్షణం. ఈ వ్యాధి బారిన పడకుండా కుక్క కరిచిన వ్యక్తికి అయిదు డోసులు యాంటీ రేబిస్‌ టీకా తప్పనిసరిగా వేయించాలి.

❖ జిల్లాలో 10,500కు పైగా శునకాలు ఉన్నట్లు గుర్తించారు. ఆదివారం జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాల్లో యాంటీ రేబిస్‌ టీకాలు వేయనున్నారు. ఇందుకు 20,040 డోసులు సిద్ధం చేశారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్‌ వేస్తున్న పశువైద్యాధికారి గంగాధర్‌

పాటించాల్సిన జాగ్రత్తలివీ

పెంపుడు శునకాల నుంచి రేబిస్‌ వ్యాప్తి చెందకుండా ముందుగానే వాటికి టీకా వేయించాలి. పశువులు, ఇతర జంతువులను తాకిన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. అవి సంచరించే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచాలి. బాగా ఉడకబెట్టిన మాంసాన్ని తినాలి.

అప్రమత్తంగా ఉండాలి

శునకాల పెంపకందారులు తప్పనిసరిగా యాంటీ రేబిస్‌ టీకాలు వేయించాలి. జూనోసిస్‌ డే పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఉచితంగా టీకాలు వేస్తారు. ఈ టీకా వేయించడం వల్ల కుక్క కరిచినా రేబిస్‌ వ్యాధి రాకుండా రక్షణ పొందొచ్చు. కుక్కల లాలాజలం వల్ల కూడా ఈ వ్యాధి వస్తుంది. పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి. – బి.రామమోహనరావు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

8 నుంచి సీజీఆర్‌ఎఫ్‌ సదస్సులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ తూర్పు ప్రాంత విద్యుత్‌ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్‌) పరిధిలో విశాఖపట్నం, ఏలూరు, తూర్పుగోదావరి సర్కిళ్లలో ఈనెల 8వ తేదీ నుంచి విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్‌ఎఫ్‌) సదస్సులు నిర్వహిస్తున్నట్లు వేదిక ఛైర్‌పర్సన్‌, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 8న శ్రీకాకుళం సర్కిల్‌ టెక్కలి, 10న పాలకొండ డివిజన్‌ వీరఘట్టం, 17న విశాఖపట్నం జోన్‌-3 డివిజన్‌ పద్మనాభం, 24న రాజమహేంద్రవరం గ్రామీణ డివిజన్‌లో కడియం, 27న జంగారెడ్డిగూడెం డివిజన్‌ జీలుగుమిల్లి సెక్షన్‌ కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు సదస్సులు జరపనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్తు హెచ్చు, తగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసులో జాప్యం, పేరు మార్పిడి, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర విద్యుత్తు సంబంధిత సమస్యలపై ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో ఛైర్‌పర్సన్‌ బి.సత్యనారాయణ, సభ్యులు ఎన్‌.సుబ్బారావు, ఎన్‌.మురళీకృష్ణ పాల్గొంటారని తెలియజేశారు.

విలువ ఆధారిత ఉత్పత్తులతో లాభాలు

చెరకు తోటలను పరిశీలిస్తున్న రైతులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: చెరకు నుంచి బెల్లం తయారీతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులతో లాభాలు పొందొచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అఖిల భారత చెరకు సమన్వయ సంస్థ, గిరిజన ఉప ప్రణాళికా పథకం ద్వారా జిల్లాలో ఎంపిక చేసిన గిరిజన రైతులకు చెరకు సాగులో ఆచరించాల్సిన విధానాలపై గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఏడీఆర్‌ డాక్టర్‌ సీహెచ్‌.ముకుందరావు అధ్యక్షత వహించారు. చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ చెరకులో అధిక దిగుబడి ఇచ్చే నూతన రకాలు సాగు చేసుకోవాలన్నారు. చెరకు నుంచి బెల్లం తయారీ చేసుకోవాలన్నారు. బెల్లం దిమ్మలు రూపంలో కాకుండా కేజీ, అరకేజీ ముక్కలు, తేనె, పొడి రూపంలో తయారు చేసి విక్రయిస్తే అధిక ఆదాయం వస్తుందని వివరించారు. శాస్త్రవేత్తలు చంద్రశేఖర్‌, భవాని మాట్లాడారు.

దుబాయ్‌లో సత్తా చాటిన విశాఖ యువతి

దిశా పల్నాటి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దుబాయ్‌ వేదికగా గత నెల 23 నుంచి 29వ తేదీ వరకు జరిగిన అందం, ప్రతిభ (మిస్‌ అండ్‌ మిస్టర్‌ గ్రాండ్‌ సీ వరల్డ్‌-2025) పోటీల్లో భారత్‌ తరపున విశాఖ నగరానికి చెందిన యువతి దిశా పల్నాటి విజేతగా నిలిచారు. ఈ పోటీల్లో 19 దేశాల నుంచి 60 మంది పాల్గొన్నారు. ఈమె తన పాఠశాల విద్య నేవీ చిల్డ్రన్స్‌ స్కూల్లో పూర్తి చేసింది. ప్రస్తుతం మణిపాల్‌ యూనివర్సిటీలో బీటెక్‌ చదువుతోంది. ఈమె మిస్‌ టీన్స్‌ గ్రాండ్‌ సీ 2025, ఉత్తమ జాతీయ కాస్ట్యూమ్‌ అవార్డులు సైతం సొంతం చేసుకుంది. ఈమె అభిరుచులకు అనుగుణంగా తల్లి వాలెంటినా మిశ్రా అన్నివిధాలా శిక్షణ ఇచ్చి సహకరిస్తున్నారు.

PUBLIC NOTICE

Under instructions of our clients Sri Chada Satya Srinivas and Smt. Chada Lakshmi Bhaskari, children of Chada (late) Venkata Ramana Murthy and Smt. Chada Sita Ratnam we issue the following:

Our clients have filed O.S.No.133/2023, on the file of the Honourable Principal District Judge Court, Visakhapatnam against Smt. Kothari Srilakshmi, Nanabolu Siva Prasad, Vasa Subbarao, Nadipalli Akkayya, Nadipalli Mani, Challa Kannayya, and Challa Nagaraju of the below mentioned properties:

'A' SCHEDULE PROPERTY

Visakhapatnam District, presently Anakapalli District, Narsipatnam Sub- Registry, Peddaboddipalli Village, Plot No. 353, S.Nos. 60/1, 60/2, 61, 62/1, 62/2, 62/3, 63, 64/1, 65, 66/1A, 66/1B, 66/2, 110, 112, 113 measuring 400 square yards bounded by: **EAST** : Plot No. 354, **SOUTH:** 33 Feet Road, **WEST** : 60 Feet Road, **NORTH:** Plot No. 349

'B' SCHEDULE PROPERTY

Visakhapatnam District, presently Anakapalli District, Narsipatnam Sub-Registry, Peddaboddipalli Village, Plot No. 354, S.Nos. 60/1, 60/2, 61, 62/1, 62/2, 62/3, 63, 64/1, 65, 66/1A, 66/1B, 66/2, 110, 112, 113 measuring 400 square yards bounded by: **EAST** : Plot No. 355, **SOUTH:** 33 Feet Road, **WEST** : Plot No. 353, **NORTH:** Plot No. 350

This Notice is being published in this daily to bring the above said fact of pendency of the said suit to the public at large.

Our clients reliably came to know that above named defendants are trying to alienate the above schedule mentioned properties; if any purchases the same, they will be doing so at their cost, risk and responsibility and it will be subject to the result of O.S. No. 133 of 2023 now pending on the file of Principal District Judge's Court at Visakhapatnam.

M/s LANKA VENKATESWARLU & CO
Smt. LANKA VENKATA LAKSHMI, Advocates
17, Rajendra Nagar, Visakhapatnam - 530016
Cell No. 89779 42751

భూరి విరాళం.. ఆరోగ్యమే లక్ష్యం

క్యాన్సర్‌ ఆసుపత్రికి ఐసీఐసీఐ రూ.550 కోట్ల సి.ఎస్‌.ఆర్‌. నిధులు

అగనంపూడి, న్యూస్‌టుడే

ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారి నుంచి ప్రజల కాపాడటానికి ఐసీఐసీఐ బ్యాంకు అగనంపూడిలోని హోమీ బాబా క్యాన్సర్‌ ఆసుపత్రితో జతకట్టింది. అత్యాధునిక క్యాన్సర్‌ కేర్‌ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ ఆసుపత్రి, పరిశోధనా కేంద్రం (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ) కేంద్ర ప్రభుత్వ అణుధార్మిక సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఏర్పాటు కాగా ముంబయికి చెందిన టాటా స్మారక కేంద్రం (టీఎంసీ) నోడల్‌ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది.

టీఎంసీకి ఐసీఐసీఐ భారీ విరాళం: టాటా స్మారక కేంద్రానికి ఐసీఐసీఐ బ్యాంకు కార్పొరేట్‌ సోషల్‌ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్‌) కింద రూ. 550 కోట్లతో అగనంపూడి హోమీ బాబా క్యాన్సర్‌ ఆసుపత్రిలో అత్యాధునిక క్యాన్సర్‌ కేర్‌ యూనిట్‌ నిర్మించనున్నారు. ఈ మొత్తంతో శిశు, రక్త క్యాన్సర్ల చికిత్సకు సంబంధించిన విభాగాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

8 అంతస్తులు...215 పడకలు: ★ అగనంపూడి హోమీ బాబా క్యాన్సర్‌ ఆసుపత్రి ఆవరణలో తూర్పు వైపున అత్యాధునిక క్యాన్సర్‌ కేర్‌ యూనిట్‌ భవనం నిర్మాణానికి 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలం కేటాయించారు. ★ ఈ కొత్త భవనాన్ని 8 అంతస్తుల్లో నిర్మించి 215 పడకలు ఏర్పాటు చేయనున్నారు. ★ గత నెల 12న భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా వెనువెంటనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ★ 2027 నాటికి నూతన బ్లాక్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి.

అగనంపూడి హోమీ భాబా క్యాన్సర్‌ ఆసుపత్రి

అందుబాటులోకి వచ్చే సేవలివి..

★ హోమీబాబా క్యాన్సర్‌ ఆసుపత్రిలో గత మూడేళ్లుగా రోజూ 200 వరకూ పీడియాట్రిక్‌ కేసులు, 400 వరకూ హెమటోలింఫాయిడ్‌ క్యాన్సర్‌ కేసులు నమోదవుతున్నాయి. నూతన బ్లాక్‌ నిర్మాణం పూర్తయితే అదనంగా మరో 3వేల మందికి సేవలు అందించే వెసులుబాటు కలుగుతుంది. ★ పీడియాట్రిక్‌, హెమటోలింఫాయిడ్‌ క్యాన్సర్లకు సంబంధించి వ్యాధి నిర్ధరణ పరీక్షలు, మదింపు, చికిత్స, రక్త కేంద్రం, పోషకాహారం, పునరావాసం వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి. ★ ఇంటెన్సివ్‌ కీమోథెరపీ, బోన్‌ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌, అధునాతన రేడియో థెరపీ, సీఏఆర్‌ - టి. సెల్‌ థెరపీ లాంటి అధునాతన ఇమ్యునోథెరపీ సేవలు లభిస్తాయి. ★ మూడు లీనాక్‌(ఎల్‌.ఐ.ఎన్‌.ఎ.సి)లు, ఎమ్‌ఆర్‌ఐ, సీటీ- పెట్‌ స్కాన్లతో పాటు అత్యంత ఆధునిక మెడికల్‌ ఇమేజింగ్‌ డయాగ్నోస్టిక్స్‌ ఏర్పాటవుతాయి. ★ 14 బోన్‌ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌ గదులు, 14 ఐసీయూలు, 5 ఆపరేషన్‌ థియేటర్లు ఉంటాయి. ★ పరిశోధనల కోసం ప్రయోగశాలలు, శిక్షణ కోసం జాయింట్‌ డిస్కషన్‌ కేంద్రాలను నెలకొల్పుతారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎండాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పీఎం పాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఉప్పలవలస గ్రామానికి చెందిన నంబాల వెంకటరమణమూర్తి (45) భార్య, ముగ్గురు పిల్లలతో ఎన్‌ఏడీ దరి బుచ్చిరాజుపాలెం వద్ద నివాసముంటున్నారు. ఎలక్ట్రికల్‌ ఉద్యోగిగా పని చేసిన ఆయన కొన్నేళ్లుగా విధులకు దూరంగా ఉంటున్నారు. భార్య సుధారాణి రైల్వేలో టికెట్‌ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం ఆర్డీఓ కార్యాలయంలో పని ఉండటంతో శనివారం ఉదయం మద్రిపాలెం ప్రాంత వాసి విశ్రాంత ఆడిటర్‌ కె.వెంకట్రావు (76)ను తీసుకుని ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యాహ్నం ఎండాడ మహిళా పోలీసు స్టేషన్‌ ఎదురుగా శ్రీకాకుళం నుంచి నగరానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎడమ వైపు నుంచి దాటుతుండగా బస్సు ముందు భాగం తగిలి రోడ్డుపై పడ్డారు. డ్రైవింగ్‌ చేస్తున్న వెంకటరమణమూర్తి బస్సు ముందు చక్రాల కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట్రావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆర్టీసీ బస్సును స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ బేరి బలరాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్‌ ఎస్సై విజయకుమార్‌ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

భార్యాభర్తలుగా అద్దెకు దిగి.. వ్యభిచారం

పెందుర్తి, న్యూస్‌టుడే: భార్యాభర్తలుగా ఓ ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ జంటను శనివారం అరెస్టు చేసినట్లు పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్‌ తెలిపారు. ఆ వివరాలిలా.. పెందుర్తి ప్రాంతానికి చెందిన బీశెట్టి ధనలక్ష్మి(40), వివేక్‌(24) ఇద్దరూ భార్యాభర్తలమని చెప్పి సుజాతనగర్‌ సమీప రత్నగిరినగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అక్కడికి పలువురు యువతులను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నారు. దీనిపై అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పెందుర్తి పోలీసులు నగర టాస్క్‌ఫోర్స్‌ పోలీసులతో కలిసి శుక్రవారం రాత్రి సంబంధిత గృహంపై దాడి చేసి నిర్వాహకులు ధనలక్ష్మి, వివేక్‌తో పాటు ఒక విటుడిని అరెస్టు చేశారు. ఇద్దరు యువతులను సంరక్షణ గృహానికి తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

లారీని ఢీకొని గాయపడిన యువకుడి మృతి

కృష్ణ (పాతచిత్రం)

రాంబిల్లి, న్యూస్‌టుడే: లారీని ఢీకొని తీవ్రంగా గాయపడిన రాంబిల్లి శివారు కుండలదేవుని పాలెం గ్రామానికి చెందిన ఈరుగుల కృష్ణ (36) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని సీఐ సీహెచ్‌.నరసింగరావు చెప్పారు. రాంబిల్లి-వెంకటాపురం రహదారిలో జంగాలపాలెం వద్ద ఈ నెల ఒకటో తేదీ రాత్రి జరిగిన ప్రమాదంలో ఈ యువకుడు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అచ్యుతాపురం మండలం ఇరువాడ వెళ్లిన యువకుడు తిరుగు ప్రయాణంలో లారీని ఢీకొని గాయపడ్డాడని సీఐ చెప్పారు. ఇతనికి తల్లిదండ్రులు అప్పారావు, బంగారమ్మ, భార్య జ్యోతి, పదేళ్ల లోపు వయసున్న కుమారులు జస్వంత్‌, రితిక్‌ ఉన్నారు. భార్య, తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

చికెన్‌ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్‌	బ్యాగ్‌
ఫారం గేటు	86	78
లైవ్‌	108	98
డ్రెస్డ్‌	157	166
స్కిన్‌లెస్‌	178	176

(c) eenadu

లోక్ అదాలత్‌లో 1114 కేసుల పరిష్కారం

కేసులు పరిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి విజయ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి సబ్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1114 కేసులు పరిష్కరించామని సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ చెప్పారు. ఇరు వర్గాల వారు రాజీపడిన కేసులు పరిష్కరించామన్నారు. రాజీ పరిష్కారం నిమిత్తం రూ.1,66,67,280 కక్షిదారులకు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.స్పందన, జూనియర్ సివిల్ జడ్జి కె.రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.సత్యనారాయణ, డి.వెంకట్రావు, పీవీ రమణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

పరిశుభ్రత పాటించాలి

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఆరోగ్యంగా ఉండేందుకు విధిగా పరిశుభ్రత పాటించాలని డీపీఓ సందీప్ గ్రామస్థులకు సూచించారు. దిమిలిలో శనివారం ఆయన పర్యటించారు. వీధుల్లో మురుగును తొలగించాలని పంచాయతీ కార్యదర్శి అమ్మాజీని ఆదేశించారు. నీటి పథకం, సంపద కేంద్రాన్ని సందర్శించారు. ఈవోపీఆర్డీ బి.వి.ఎస్.రాజు ఉన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న డీపీఓ సందీప్

జనం గోడు పట్టదా!

చీడిక జలాశయం

నక్కపల్లి, న్యూస్‌టుడే: మినీ జలాశయం నిర్వహణకు దూరమైంది. సాగునీరందించే గేట్లు దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోంది. దీంతో ఖరీఫ్ సాగుపై నీలినీడలు అలముకున్నాయి. తెదేపా హయాంలో సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గిరిజన గ్రామమైన చీడిక ఎగువన కొండల నడుమ చీడిక జలాశయం నిర్మించారు. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 ఎకరాలకు సాగునీరందించేలా చర్యలు చేపట్టారు. తర్వాత కాలంలో ఒకట్రెండు సార్లు తెదేపా హయాంలోనే దీని నిర్వహణ చేపట్టారు. వైకాపా అయిదేళ్ల పాలనలో దీనిపై పూర్తిగా శీతకన్నేశారు. ఫలితంగా జలాశయం గట్టు మొత్తం చెట్లు, తుప్పలు మొలిచి రాకపోకలకు అవకాశం లేకుండా పోయింది. నీటి విడుదల కోసం ఏర్పాటు చేసిన తూములు చాలా వరకు దెబ్బతింది. గేటు తుప్పు పట్టి రంధ్రాలు పడింది. ఫలితంగా నీరు లీకై వృథాగా పోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రిజర్వాయర్‌లో నీరు చేరింది. ప్రస్తుత ఖరీఫ్‌కు ఇది ఉపయోగపడుతుందని భావించిన అన్నదాతలకు నిరాశే మిగులుతోంది. గేటుకు మరమ్మతులు చేసి, నీటి వృథాను అరికట్టకపోతే తిప్పలు తప్పవు. దీనికి తోడు గట్టుపై పెరిగిన తుప్పలు తొలగించాల్సి ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం అన్నదాతలంతా ఎదురు చూస్తున్నారు.

ప్రతిపాదనలు..: ప్రాజెక్టు గేటు దెబ్బతినడం గుర్తించాం. దీన్ని మరమ్మతు చేయడానికి మా వద్ద తగిన నిధులు లేవు. మండల పరిషత్‌కు రూ. 1.50 లక్షలతో ప్రతిపాదనలు అందించాం. నిధులు వస్తే తక్షణం పనులు చేసి సమస్య పరిష్కరిస్తాం. – శ్రీనివాసరావు, ఏఈ, జల వనరుల శాఖ

కాలు జారితే.. కాలువలోకే

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అన్నదాతలు పొలాలకు చేరాలంటే సాహసం చేయాల్సిందే. నడిచేందుకు కాలువలపై వంతెనలు లేకపోవడంతో ప్రమాదకర పరిస్థితుల్లో నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. తాండవ నుంచి వచ్చే జలసిరులు పంట భూములకు చేరేందుకు కాలువలే ప్రధాన ఆధారం. అరట్లకోట, శ్రీరాంపురం శివారు కొత్తూరు, సత్యవరం గ్రామాల్లో పంట భూముల్లో వ్యవసాయ పనులకు వెళ్లాలంటే కాలువలు దాటాల్సిందే. ఈ ప్రాంతాల్లో తమలపాకు, అరటి తదితర పంటలు పెద్దఎత్తున సాగు చేస్తుంటారు. దీనికోసం కాలువ దాటేందుకు వీలుగా తాటిచెట్లు, విద్యుత్తు స్తంభాలు అడ్డుగా వేస్తున్నారు. వీటిపైనే నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. అరటి గెలలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను తలపై పెట్టుకుని రోడ్డు వరకు మోసుకు వస్తుంటారు. వీటిని మార్కెట్ తరలించేందుకు కాలువ దాటి తీసుకురావాల్సి వస్తోంది. దీనికితోడు పొలాల్లో దుక్కులు దున్నేందుకు ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుండటం లేదు. వేసవిలో మినహా మిగతా సమయాల్లో కాలువల్లో నీరు నిండుగానే ఉంటుంది. నడిచేటప్పుడు కాలు జారితే కాలువలో కొట్టుకుపోవాల్సిందే! తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అన్నదాతలు, వ్యవసాయ కూలీలు వంతెనలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువలపై చిన్నపాటి కాలిబాట వంతెనలు నిర్మించాల్సి ఉంది.

అరట్లకోటలో పంట కాలువపై ప్రమాదభరితంగా రాకపోకలు

స్వయం ఉపాధికి బాసట

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మహిళలకు స్వయం ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధికి సహకారం అందిస్తోంది. అనకాపల్లి కోట్నివీధిలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణపై మెలకువలు నేర్పిస్తున్నారు. సెంటర్ ఇన్‌ఛార్జి అమరపల్లి జ్యోతి, శిక్షకురాలు ప్రేమలత ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నారు. గతంలో తెదేపా హయాంలో అనకాపల్లిలో మహిళలకు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 2019 నుంచి దీన్ని ఆపేశారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది మే 19 నుంచి శిక్షణ ప్రారంభించింది. కోట్నివీధి సచివాలయంలో రెండు బ్యాచ్‌లుగా 65 మంది మహిళలకు 90 రోజులపాటు శిక్షణ అందించి ఉచితంగా మిషన్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనివల్ల ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విడతల వారీగా ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ అందించేలా ఏర్పాట్లు చేశారు.

కుట్టు శిక్షణలో మహిళలకు మెలకువలు నేర్పిస్తున్న శిక్షకురాలు

అవకాశాన్ని వినియోగించుకుని..: ప్రైవేటుగా శిక్షణ తీసుకోవడమన్నది ఖర్చుతో కూడుకున్నది కావడంతో చాలా మంది నేర్చుకోలేక పోతారు. ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో చాలా ఉపయోగపడుతుంది. దీన్ని వినియోగించుకుని ఉపాధి పొందేలా కృషి చేస్తాం. – కోన దుర్గ, గాంధీనగరం

సమగ్రంగా శిక్షణ అందిస్తున్నారు: జకెటింగ్ చేయడం, గౌన్లు, జాకెట్లు, చొక్కాలు కుట్టడం అన్నీ సమగ్రంగా నేర్పిస్తున్నారు. రికార్డుల తయారీ చేయించడంతోపాటు మిషన్‌పై ఎలా కుట్టాలో నేర్పిస్తున్నారు. దీనివల్ల 90 రోజుల్లో పూర్తిస్థాయిలో కుట్టడం నేర్చుకునే అవకాశం కలిగింది. చాలా మంది మహిళలకు ఇది ఉపయోగపడుతుంది. – జయంతి, అనకాపల్లి

ఉపాధి కల్పించేలా అవకాశాలు..: కుట్టులో మెలకువలు నేర్పిస్తూ అందిస్తున్న శిక్షణ బాగుంది. చాలాకాలంగా కుట్టు నేర్చుకోవాలని అనుకున్నాను. ఇదివరకు నేర్పించలేదు. ఇప్పుడు శిక్షణ ఇచ్చి మాకు అవకాశం కల్పించారు. దీనివల్ల స్వయం ఉపాధి పొందే అవకాశం లభించింది. – మళ్ల యామిని, మళ్లవీధి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం, కశింకోట: ఎస్.రాయవరం రూరల్ ఫీడర్ పరిధిలోని ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం, బసవపాడు, సైతారుపేట, వాకపాడు గ్రామాలకు ఆదివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో ఆర్‌డీఎస్ఎస్ పనులకు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం అయిదు వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. నరసింగబిల్లి ఉపకేంద్రం పరిధిలో ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ తెలిపారు.

పాడిరైతుల సహకారంతోనే అభివృద్ధి

కశింకోట, న్యూస్‌టుడే: పాడిరైతుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపాలని తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి సూచించారు. బుచ్చియ్యపేట పాల ఉత్పత్తిదార్ల సహకార సంఘానికి శనివారం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిర్రి రామారావును ఆయన అభినందించారు.

నిర్మాణ పనులపై తహసీల్దారుకు వినతి

అచ్యుతాపురం: గ్రామస్థులు ఉమ్మడి అవసరాలకు ఉపయోగించే స్థలంలో జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని నునపర్తికి చెందిన రెడ్డి ఎరుకునాయుడు కోరారు. అచ్యుతాపురం తహసీల్దార్ సత్యనారాయణను శనివారం కలిసిన గ్రామస్థులు కోర్టు ఆదేశాల నేపథ్యంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

భారీ వాహనాలతో అవస్థలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలోని ఇరుకురోడ్లపై లారీలు నిలిచిపోతున్నాయి. వీధుల్లో చిన్న రోడ్లపై భారీ వాహనాలు రాలేవు. అయినా అత్యధిక లోడుతో ఉన్న ఇసుక సిమెంట్ లారీలు వీధుల్లో తిరుగుతూ మలుపుల్లో ముందుకు వెళ్లక.. వెనక్కి రాలేక జనాలను అవస్థకు గురిచేస్తున్నాయి. బాలికోన్నత పాఠశాల, తులసీనగర్, జలాల వీధి, పాత వీధి, దిమిలిరోడ్డులో తరచూ ఈ పరిస్థితి ఎదురవుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. ఉదయాన్నే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇరుకు రోడ్లపైకి లారీలు రాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని పురప్రజలు కోరుతున్నారు.

ఎంపీపీగా బొలిశెట్టి బాధ్యతల స్వీకరణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండల పరిషత్తు అధ్యక్షుడిగా బొలిశెట్టి గోవిందరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి రాజీనామా చేయడంతో తాత్కాలిక ఎంపీపీగా ఉప ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావును నియమిస్తూ జడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎంపీపీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, జడ్పీటీసీ సభ్యురాలు కాకర దేవి, ఉప ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు అభినందనలు తెలిపారు.

మండల స్థాయి అధికారులతో సమీక్ష

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఈనెల 10న పాఠశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తహసీల్దారు మహేశ్వరరావు తెలిపారు. పేటలో శనివారం మండలస్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంఈఓలు కె.ఎన్.గాంధీ, రమేష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో ఇద్దరి అరెస్టు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: భీమవరంలో గొలుసు దుకాణం నిర్వహిస్తున్న ఒకరిని, మద్యం సరఫరా చేస్తున్న మరొకరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జి. శ్రీనివాస్ శనివారం తెలిపారు. దార్లపూడికి చెందిన వ్యక్తి మద్యం సీసాలను భీమవరానికి చెందిన వ్యక్తికి ఇస్తుండగా సీఐ తన సిబ్బందితో కలిసి దాడి చేసి 45 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం ఎలమంచిలి కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు.

అధ్వానంగా కాలనీ రహదారులు

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక1, 2, నాగులాపల్లి జగనన్న కాలనీల్లో రహదారులు అధ్వానంగా మారాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచి తటాకాలను తలపిస్తున్నాయి. రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గోతులు పూడ్చి రోడ్ల మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రహరీ లేక.. ప్రమాదకరంగా

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేగుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విష పురుగుల బెడద ఉంది. విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. రోడ్డు పక్కనే పాఠశాల ఉండటంతో రాత్రి సమయాల్లో అ సాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బస్సులెళ్లిపోతాయి.. నీరే పోవడం లేదు!

అనకాపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ కొద్దిపాటి చినుకులకే చెరువులా మారుతోంది. బస్ స్టేషన్, డిపో, గ్యారేజీల్లో వాడుక నీటితోపాటు వర్షపు నీరు కూడా చేరి ప్రాంగణం అంతా జలాశయం అవుతోంది. వాడుక, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం మూసుకు పోవడంతో నీరంతా కదలడం లేదు. ఆర్టీసీ బస్ స్టేషన్ ఇన్‌గేటులో మార్గం పూర్తిగా నీటితో నిండి పోయింది. ఆ మార్గంలో ఉన్న కాలువ మూతలు శిథిలమై ప్రమాదకరంగా మారాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బస్ స్టేషన్ రహదారిలో కాలువలు శిథిలమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో కాలువల్లో నీరు బయటకు వెళ్లే మార్గం లేక ముంపు బారిన పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా కూడలి అంతా ముంపునకు గురవుతోంది. జీవీఎంసీ అధికారులు స్పందించి ఇక్కడి పరిస్థితి చక్కదిద్దాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు (అనకాపల్లి)

కల్వర్టు నిర్మించరూ!

నక్కపల్లి, న్యూస్‌టుడే: అమలాపురం ప్రధాన మార్గంలో కల్వర్టును నిర్మించాలని పలువురు నాయకులు అనకాపల్లిలో ఈఈ సాగర్‌ను శనివారం వినతిపత్రం అందించారు. దీనిపై ఈఈ మాట్లాడుతూ దీనిపై మంత్రి ఇప్పటికే మాట్లాడారని, గుత్తేదారుకు ఆదేశాలిచ్చామని ఈ వారంలో పనులు మొదలవుతాయని వెల్లడించారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 5/2021 IN OS 2/2019
జెట్టి నరసమ్మ .... DHR.
VS
గొంప దేముడు .... JDR.
వేలం ప్రకటన
పై నెంబరు అమలులో DHRకు చెల్లించవలసిన అమలు బాకీ చెల్లించకపోవుటచే JDR యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కోర్టు వారు తే 22-7-2025 దిన ఉదయం 10:30 నిమిషములు నుండి సాయంత్రం 5 గంటలలోపు పై కోర్టులో వేలం వేయబడును. కావున వేలంపాటలో పాల్గొనదలచినవారు, కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనవలెను.
షెడ్యూల్:- విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్. సబ్బవరం మండలం. రావలమ్మ పాలెం గ్రామం. H/O అంతకాపల్లి గ్రామం లో డోర్ నెంబర్ 2-393 గల ఆర్సీసీ స్లాబ్ ఇంటికి హద్దులు:- తూర్పు- గెడ్డ. దక్షిణం- రోడ్డు. పడమర- గొంప రమణ గారి ఇల్లు. ఉత్తరం- గొంప దేముడు జాగా.
Plinth area : 912.6 sft
DHR విలువ:- రూ 3,00,000/-
అమీన్ విలువ :-రూ 10,00,000/-
మార్కెట్ విలువ:-రూ 9,07,569/-
V.S.S.R.B.శ్రీనివాస్
DHR తరపు అడ్వకేట్,
అనకాపల్లి. CELL:- 9440332949

వయోవృద్ధులకు రాయితీలు కల్పించండి

అనకాపల్లిలో ర్యాలీ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సంఘం డిమాండ్ చేసింది. శనివారం గవరపాలెంలో మహాసభ జరిగింది. వృద్ధుల సమస్యలను పరిష్కారం కోరుతూ స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి కేంద్రంగా భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృద్ధులకు ప్రభుత్వం నుంచి అన్ని రాయితీలు కల్పించాలని కోరారు. సంఘానికి నూతన కార్యదర్శిగా ఎంపికైన కాండ్రేగుల దుర్గాప్రసాద్ అనాథ వృద్ధులను ఆశ్రమంలో చేర్పించే బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వృద్ధులకు గుర్తింపు కార్డులు అందజేశారు.

దిబ్బపాలెం సెజ్ కాలనీలో ఆటిజం శిక్షణ

అచ్యుతాపురం: దిబ్బపాలెం సెజ్ కాలనీలో ఆటిజం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. అవసరమైన స్థలాన్ని శనివారం అధికారులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు, సిబ్బందికి శిక్షణ అందిస్తామన్నారు. దివ్యాంగ చిన్నారుల కోసం హైడ్రో థెరపీ, ఈతకొలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నిపుణులు శ్రీరామ్ కమల్ మనోజ్, మహాలక్ష్మినాయుడు, నాయకులు బైలపూడి రాందాసు, రాజాన విజయ్‌కుమార్ పాల్గొన్నారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకార యువకుడు చోడపల్లి యర్రయ్య ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆచూకీ కోసం తీరరక్షణ దళం ఆధ్వర్యంలో అన్వేషణ కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సుపరిపాలన తెదేపాకే సాధ్యం

గొర్లెధర్మవరంలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న ప్రగడ, నాయకులు

ఎలమంచిలి, అచ్యుతాపురం, రాంబిల్లి, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: జగన్ సృష్టించిన ఆర్థిక విధ్వంసం తట్టుకుంటూ ప్రజలు కన్నీరు తుడవడానికి సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారని రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. గొర్లెధర్మవరంలో శనివారం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు శనివారం రాత్రి సోమలింగపాలెంలో తిరిగి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు కరణం రవికుమార్, కరెడ్ల మల్లిఖార్జునరావు, షేక్ నన్నాసాహెబ్, సేనాపతి రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు. రాంబిల్లి మండలం గోవిందపాలెం, కొత్తపట్నం, వాడనర్సాపురం గ్రామాల్లో గొంతెన హరీష్, అనకాపల్లి మండలం కూండ్రంలో సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.

విద్యార్థులపై ఒత్తిడి తేవొద్దు

కొత్తూరు (అనకాపల్లి): విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి తేవొద్దని సీనియర్ వైద్యుడు డీడీ నాయుడు కోరారు. అనకాపల్లి ఏఎంఏఎల్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాఠశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు గ్రంధి సత్య సురేష్, కొణతాల శివకుమార్, హెచ్‌ఎం కోరిబిల్లి లావణ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగన్నాథ పాహిమాం!



స్వామిని దర్శించుకుంటున్న పీలా, మళ్ల తదితరులు

అనకాపల్లి/ పట్టణం, కశింకోట, మునగపాక, న్యూస్‌టుడే: జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా స్వామిని కార్పొరేషన్ ఛైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర శనివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దాడి బుజ్జి, ఈవో మురళీ ఏర్పాట్లు చేశారు. కూచిపూడి నృత్యప్రదర్శనలో ప్రతిభ చూపిన కళాకారులను నూకాలమ్మ ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీలా నాగశ్రీను సత్కరించారు. మునగపాక, నాగులాపల్లిలో కృష్ణావతారంలో స్వామిని అలంకరించారు. కశింకోటలో బుద్ధావతారంలో స్వామి పూజలందుకున్నారు.

ఆలయ వార్షికోత్సవం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం అందలాపల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సమరసతా ఫౌండేషన్ సబ్ డివిజనల్ కన్వీనర్ బీవీ.రమణ, ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు హాజరయ్యారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కోలాటం బృందం ఆధ్వర్యంలో ప్రదర్శన ఆకట్టుకుంది..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవస్థాన కమిటీ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో మురళీకృష్ణ తెలిపారు. ఈనెల 6 నుంచి 12 వరకు జరగనున్న ఉత్సవాలకు సంబంధించి గోడ పత్రికను శనివారం విడుదల చేశారు.

స్మార్ట్‌మీటర్లు తొలగించాలని నిరసన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యుత్తు ట్రూఅప్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. అనకాపల్లిలో శనివారం ర్యాలీ నిర్వహించి కూడళ్లలో ధర్నాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేశ్వరి, ఫణీంద్ర, వియ్యపు రాజు, గొర్లె దేముడుబాబు, కోరిబిల్లి శంకరరావు, కాసుబాబు, పోతురాజు, సత్తిబాబు, సూరిబాబు పాల్గొన్నారు.

ధర్నాలో స్మార్ట్ మీటర్లను చూపిస్తున్న ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి, న్యూస్‌టుడే ?: అనకాపల్లి గాంధీనగరం ఉద్యాన కేంద్రంలో కనీస సౌకర్యాలు లేవు. – బొడ్డు ప్రసాద్, అనకాపల్లి, ✓: ఉద్యాన కేంద్రంలో అన్ని సదుపాయులు కల్పిస్తాం. – బీవీ రమణ, జోనల్ కమిషనర్

?: గవరపాలెం సంతోషిమాత కోవెల సమీపంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – బొడ్డేడ సన్యాసినాయుడు, అనకాపల్లి, ✓: కుక్కలను పట్టుకొని శస్త్రచికిత్సలు చేయిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే ?: విద్యుత్తునగర్‌లో చెత్తను తొలగించడం లేదు. – సుబ్బారావు, ✓: సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే, ?: తిమ్మరాజుపేటలో వీధి దీపాలు వెలగడంలేదు. – మహేశ్వరరావు, తిమ్మరాజుపేట, ✓: సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి

?: అచ్యుతాపురంలో చెత్త తొలగింపు పనులు సక్రమంగా నిర్వహించడంలేదు. – సత్యవతి, గృహిణి, ✓: చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: అరట్లకోటలోని ప్రధాన రహదారి గుంతలుగా మారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. – శ్రీను, గ్రామస్థుడు, ✓: రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తయింది. రోడ్డు పనులు చేపడతాం. – కె.వి.రామన్న, ఏఈ

ఎలమంచిలి, న్యూస్‌టుడే ?: ఎలమంచిలి సైతారుపేట రోడ్డులో కాలువలో మురుగంతా రోడ్డుపైకి చేరడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. – శెలంశెట్టి సూర్యప్రకాశరావు, ✓: ఆ ప్రాంతాన్ని పరిశీలించి మురుగు నీరురోడ్డుపైకి రాకుండా చూస్తాం. – పల్లా శ్రీనివాసరావు శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందన

గోతుల పూడ్చివేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొత్తూరు వంతెనపై గోతులను ఆర్అండ్‌బీ అధికారులు పూడ్చారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. కొత్తూరు, శారదానగర్ వద్ద వంతెనలపై రాకపోకలను మెరుగుపరిచినట్లు ఆర్అండ్‌బీ జేఈ ప్రభ తెలిపారు.

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే ?: పట్టణంలోని చిత్రమందిర్ కూడలిలో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. మధ్యాహ్నం సమయంలో ఆర్టీసీ బస్సులు రహదారికి అడ్డంగా నిలుపుతున్నారు. – రాంబాబు, పేటవాసి, ✓: ఆర్టీసీ బస్సులు రహదారిపై నిలపకుండా చర్యలు తీసుకుంటాం. – అప్పన్న, సీఐ

?: శ్రీరాంపురంలో పలుచోట్ల తాగునీటి కుళాయిలకు మూతలు లేకపోవడంతో నీరు వృథా అవుతోంది. – శ్రీను, గ్రామస్థుడు, ✓: తక్షణమే మూతలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికడతాం.– సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: పేటలోని పండరీపురంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలడం లేదు. – విష్ణు, ✓: అన్ని ప్రాంతాల్లోనూ సకాలంలో దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటాం. – ఎం.లవరాజు, ఈవో

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Creta 2022 Run 72000 Diesel * TATA Punch 2022 Run 7000 Petrol Owner Dirven for Sale. ✆ 9849113313, 8333859555.

BMW Xi 2017 Model One Lac KM Running Vehicle for Sale. Contact: 9849776932.

మహీంద్రా EV ఆటో జోర్ గ్రాండ్ DV+, 2024 మోడల్ కవర్ బాడీ వాణిజ్య ఉపయోగం కోసం, ఛార్జింగ్‌కు 90 KM సంప్రదించండి: 9182753156

DRIVING SCHOOLS

Leo Lady Driving School. How to learn 2&4 Wheeler in easy tips. Professional Lady Instructor. Pickup & Drop. ✆ 9866372668

BUSINESS SERVICES

Income Tax, GST, Government Dept TDS 24G, 24Q, 26Q, 27Q Return Filings Free Legal Advise. Cont: 9849767523.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

Vidhuras Softwares స్పెషల్ ఆఫర్: డిజిటల్ మార్కెటింగ్, వెబ్‌సైట్, యాప్ డిజైన్ యూట్యూబ్, సోషల్ మీడియా ప్రమోషన్లు, యాడ్స్ తయారీ ఒకే ప్యాకేజ్ @ ₹9949/- మాత్రమే. కాల్: 8977636483

BUSINESS OFFER

Akkayyapalem Highway Road Beside Padmasri Hospital Lease or Rent for Kitchen with Full Equipment and also Cloud Kitchen. Contact Ph: 9866664446.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

మంచి రన్నింగ్ కండిషన్‌లో మెయిన్ రోడ్డులో ఉన్న పెద్ద రైస్‌మిల్లు లీజుకి ఇవ్వడును. చమ్మచింత జంక్షన్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా. ✆ 9989601873.

షేర్‌మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించేవారు బేసిక్స్, ఫండమెంటల్ & టెక్నికల్ ఎనాలిసిస్ నేర్చుకొని లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్, డైలీ ట్రేడింగ్ ట్రైనింగ్‌కై సంప్ర॥ 9381224061.

ఇంటి నుండి సంపాదన Fully Automatic Saree Rolling Machine అమ్మబడును లేదా లీజుకు ఇవ్వబడును. ✆ 9505790561.

FOR SALE

SALE - FABRIC STORE
Fabric store in SIRIPURAM
Stock clearance in bulk
Avail Big Discount
Contact Nos.
Vijay Kumar: 9848192468
Indira: 9246622544

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

ఇళ్ళు, ఫ్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులకు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర స్పెషల్ కెమికల్ ఫార్ములాతో చేయించుకోగలరు. ✆ 9393900900.

శ్రీ సాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ అతి తక్కువ ధరలో గ్యారంటీతో మీ బాత్‌రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్ క్రాక్స్, స్లాబ్ లీక్స్. వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్. ✆ 9701107676, 9885898882.

BEAUTY & PERSONAL CARE

Sunitha's Aroma therapy Clinics Ladies & Gents with 2500 verities, Narvas, Bones Fitness. Contact: 9618866692.

EDUCATION

Paramedical Direct Admissions Best Job Guranteed Batchlor & Diploma Courses MPHW/ GNM, DMLT / B.Sc., MLT D. Anesthesia / Dialasis D.Cathlab, Phsyiotheraphy 30yrs. Old Campus 100% Placement 100% Theory & Practicals, Practicals in KGH DDR College Vizag Website : ddrgroupinstitutions.com Cont : 8919624744, 9885194049.

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class x (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

Engineering Tuitions : BE/ B.Tech / MCA/ Polytechnic / Inter / ICSE / CBSE (4th - 12th) Spoken English / Hindi MS Office, C, Java ✆ 9347046459.

JOB TRAINING

SAP Data Migration Real Time 100% Job Oriented Training, Elg: Any Degree & Career Gap Sal: 1L/M. Ph: 7013538233

SAP Data Migration/ Azure Cloud Real Time Training Graduation Career at IT/ Interview Preparation. ✆ 7569675154.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పర్సనల్ లోన్స్ చేయబడును. సంప్రదించండి: 78912 13456.

FOOD

Home Food Available for bachlours & Any People, Preferred by Good Oils & Materials, NAD Kotharoad, ✆8074229758.

కళింగ రెస్టారెంట్ వెజ్ మీల్స్ పార్శల్ రెడీ 9 AM రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్ దగ్గర, విశాఖపట్నం. సంప్రదించండిః 9491698286.

CATERING SERVICES

కనకమహాలక్ష్మి కేటరింగ్ (వైజాగ్) వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్రదించండి. కె.ఎస్.ప్రసాద్, మద్దిలపాలెం. ✆ 9346304680, 9247129764.

HEALTH & CARE

fully operated 1200 sq ft diagnostic and scan centre with lab usg x ray ecg echo.. ready for sale or lease in visakhapatnam. contact ph no 9182219698

మత్తు వ్యసనాలు నిద్రలేమి
అతి ఆలోచనలు
డిప్రెషన్ SEX కుటుంబ
సమస్యలకు పరిష్కారం
MIND POWER
జగదాంబ జం॥ లేపాక్షి పక్కన
888 55555 13

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బేబీకేర్, ఫిజియోథెరపి, A/C, Non A/C రూమ్స్, నర్సింహ రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్. ఇంటి వద్దనే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

GENERAL

PLOT FOR SALE
258.75 SQYDS COMMERCIAL PLOT
100 Feet Road Facing for Sale Beside MOURYA HOTEL, GOKUL THEATRE, ALLIPURAM, Vizag.
Per Sqyd 1.5 Lakhs
Total Cost: 3.88 Cr.
9640235660

Buy/ Sell, 2& 3 BHK Flats New/ Re-Sale Available in Greater Visakha Limits, Shine Consultant, Vizag. Cont: 7382140023.

Flats for Sale 2 BHK 1130 Sft North Facing at MVP Colony & Farm House for Sale. 1 Acers at Kothavalasa. ✆ 9849141220.

ఆ దేవునితో తప్ప ఎలాంటి డిస్ప్యూట్ వున్న ప్రోపర్టీస్ అయినా క్లియర్ చేసుకుంటాము, మరియు మధ్యలో ఆగిపోయిన లే అవుట్స్, కన్‌స్ట్రక్షన్ కొనబడును మీకు ఇష్టములేని ప్రోపర్టీని మాకు ఇచ్చేయ్యండి మీకు నచ్చిన ప్రోపర్టీని ఎక్స్చేంజ్ ద్వారా మేమే తీసుకొని
సైట్స్, ఫ్లాట్స్, ఇల్లు, లేండ్స్,
అర్జెంట్‌గా అమ్మాలన్నా, రీజనబుల్‌గా కొనాలన్నా
మా దగ్గర మాయా లేదు మోసం లేదు "ధర్మం" తప్ప
సంఘమిత్ర ఫాస్ట్ డీల్
సెల్ : 9392 300 300

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

70 లక్షలు, 100 చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2B/R, ఫస్ట్ ఫ్లోర్ 1B/R @ వేపగుంట BRTS కి 400 Mtrs, బ్యాంకు లోన్ కలదు. ✆ 7995145324

విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 9848169429, 9989798372.

FLAT FOR SALE

ANANDAPURAM

Luxury Flats for Sale 2 BHK at Anandapuram 1100 Sft North & South Facing very near to Highway. ✆ 9848798168, 7036775891.

AKKAYYAPALEM

1500 Sft. 3BHK New Flats E&W/F Lift & Car Park, Akkayyapalem, NGGO's Colony & 3BHK 1640 Sft. BS Layout, Seethammadhara. ✆ 9000506052.

NGGOS Colony 1435 Sft, 3 BHK with Wood Work, MVP 3 BHK 2000 Sft, Seetammadhara, 2 BHK 1100 Sft, Yendada, 1100 Sft, 2 BHK. ✆ 7674909589, 9618418049.

1300+ 100 Sft, 56 UDS, 3BHK, North, 4 years, Teakwood Doors, Cupboards, 80 Feet Road, Akkayyapalem. Cont: 9246672227.

Deluxe 2BHK Flat, N/F, Opp. to Daliraju Super Market, Akkayyapalem. 12 Yrs. Old. 4th Flr. 53 Lakhs. 9246638799, 9989297766.

New 3BHK Flats Ready to move @ Akkayyapalem. 1600 Sq.Ft. N/E Face, Each Flr. 1 Flat, Wood Work, No GST. Ph: 8332825878, 9989024538.

ANAKAPALLI

2 BHK 1000 Sft S/F Flat for sale. Opp. FCI Godown at Anakapalli. Cont: 7382689140.

1335 Sft. Commercial Space with Car Parking @ Ring Road, Near Railway Station, Anakapalle. 9885657999.

3BHK Deluxe Road Facing Flat with Car Parking, Lift, Generator @ Ring Road. Near Railway Station, Anakapalle. Work in Progress. 9885657999.

ATCHYUTAPURAM

Brand New Ready to move 3 BHK Flats for Sale in Atchuthapuram. Ph: 6281159714, 8985507567.

FLATS FOR SALE
2&3 BHK Flats, 1065sft and 1150 to 1485 sft
ABHIRAM
Iconic Towers, ATCHUTAPURAM
Gated Community
99597 39663

అచ్యుతాపురం BARC జం॥ ఎదురుగా విశాలమైన గేటెడ్ కమ్యూనిటీలో పార్క్స్, క్లబ్‌హౌస్, కార్ పార్క్స్ సరికొత్త 1,125 Sft, 2 BHK Flat వెంటనే గృహప్రవేశం చేసుకోవచ్చు @ 28 Lak. ✆ 6303916359.

BEACH ROAD

A 5520 sft fully furnished luxurious 4 B/R duplex flat with sea view, 4 & 5 floors, Total A/C (incl. Wash Rooms), Home theater, office, servant room, 3 cars parking at Kirlampudi Layout. Con: 9849688299.

FLATS FOR SALE

2000 Sft
3 BHK
at BEACH ROAD, Nr. VUDA PARK
Cont: 8008153335

Pre Booking Flat at Lawsonsbay Colony, East Facing and North Facing 4000 Sft and 2000 Sft 40 Ft Road. ✆ 8367413839.

Luxurious Sea Views Flats 3250 Sft North Facing and 1750 Sft South Facing available for Sale at Dasapalla Hills. ✆ 7207922116.

DWARAKANAGAR

3BHK, 1400 Sft. 4Years Old, West, UDS-45 Sq.Yds & Car Park, 1st Floor, Madhuranagar, near Pollocks School. Ph: 9652236857, 9030036857.

GAJUWAKA

2 BHK Ready to Occupy North/South Facing 1050 SFt. Lift, Generator, CC TV, Car Park at VUDA Phase-II, Gandhi nagar, Gajuwaka ✆ 8333871177.

Urgent Flat for sale. Gajuwaka under construction 1400 Sft, 10th Floor, Cost 65 Lak. Ph: 9000000202.

Gajuwaka LB Nagar Drivers Colony 2BR 970 Sft. East Face with Car Park 11 Years Old @ 33 Lks. ✆ 9849666274.

FLAT FOR SALE
2B/R, 1090 sft,
1st floor, Uds: 42 sq.yds,
VV Krisha Sky lights,
TUNGLAM, Near Railway Gate
GAJUWAKA
✆9959364548

JAGADAMBA

2BHK Flats for Sale, 830Sft E/F & Lift, 2Wheeler Parking, (2 Flats only) AVN College Road, Vizag. Ph: 6302861736, 7997001188

FLATS FOR SALE
New 2 BHK
N/F, S/F, 870 sft.
100% Vasthu, Car Parking, Lift, 24 hrs. Water, Near ZILLAPARISHAD, Bharati Hospital, Vizag. Contact:
✆ 98494 27319
98480 27042

FLAT FOR SALE
24లక్షలకే కొత్త 1BHK
GF, 2వాష్ రూమ్స్
సెల్లార్ బైక్ పార్కింగ్
400Sft, N/E/Facing,
వైజాగ్ రైల్వే స్టేషన్ కి దగ్గర
SVC సినిమా హాల్ పక్కనే
9393938358

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN
2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 7893036969

KURMANNAPALEM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1320sft & 1445sft
ABHIRAM
TOUCHSTONE TOWERS, KURMANNAPALEM
Gated Community
CONTACT
99597 39663

2 B/R, 1110 Sft, S/F Car Parking, Lift, Generator. Beside NH Nr. City Bus Stop, Vadlapudi, Kurmanapalem. Vizag. ✆ 8143125791, 9704404628.

1208 SFT, 2BHK Flat. East & North face, Group House, Fully furnished Resale @45L. Road no.7, Tirumala nagar, Vadlapudi. ✆ 9283677782

KAPULUPPADA

Commercial Flat Sale. Boyapalem 2BHK 1035 Sft. N/F 3rd Flr. UDS- 45 Sq.Yds. Present Rent 9,300/- from NRI College. ✆ 8008707374.

MADHURAWADA

Premium Ready to Occupy Flats for Sale 3BHK 1304 E/F & 1405 W/F @ Sai Priya Gardens, Madhurawada. ✆ 9848798168/ 9885509565.

Rera approved 2 BHK 1080 Sft South Facing VUDA Flats near P.M. Palem Last Bus Stop. ✆ 9949174550.

P.M. Palem, Gayatri Nagar Rd No 4, Brand New Deluxe Luxury Flat For Sale. 3BHK 2000 Sft. 1 Flat Per Floor. 1st & 2nd Floor Available. Gen, Lift, Car Parking, CCTV Facilities. Ph: 8977982709

FLATS FOR SALE
3BHK 2000 Sft FLATS
Ready to Occupy,
Very Nr. to Highway Road
@ MPR Residency, Srivalli Nagar
MADHURAWADA
Behind GVMC Zonal Office
(Cost 75 Lakhs)
PH: 8985079692

NEW FLATS FOR SALE
Mithilapuri VUDA Colony
ICICI Bank Opp. Road,
MADHURAWADA.
2&3 BHK 1100 Sft. to 1515 Sft.
East / North / South Facings.
NO GST. READY TO OCCUPY
✆ 9966045522
9493838983

FLAT FOR SALE
2 BHK, 1050 SFT,
EAST FACING,
READY TO OCCUPY
MADHURAWADA,
Adj. Saipriya– Near Highway
High-End Spec: KONE lift
LEGRAND, FINOLEX, Teakwood
✆ 96038 71416

2 B/R 975 Sft. 9 yrs. old N/F Flat for Sale with All Amenities Like Wood Work, Car Parking at Midhilapuri Colony, Madhurawada. ✆ 8008222628, 9849512628.

Flats for sale. Opp. Chandu Central Madhurawada 1140 Sft East Facing + 1065 Sft West Facing. ✆ 9948051578, 9290691231.

Ready to Occupy 2, 3BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem, Nr. 1st Bus Stop. No GST. 8106696666.

1585 Sft. 5 Yrs. Old, 4th Flr., S/F, UDS 63 Sq.Yds. Fully Furnished 3BHK Flat for Sale at Mithilapuri, Madhurawada, Nr. IT SEZ @ 72 Lakhs. 9246643439.

2BHK 1530 Sft. South Facing in MVV Highway Homes Madhurawada Vizag. Gym, Pool, Community Hall. Nr. to NH-5. Attractive Price. Great Investment Opportunity. Buyers only. ✆ 9121878999, 9848037435.

Ready to Occupy 3BHK premium flats East & West 1375, 1435 & 1690 Sft One Flat per size available SBI Colony, P.m. palem. Madhurawada. ✆ 9866595659.

P.M.Palem Flat For Sale. 3BHK 1500sft E/W Facing, Ready To Occupy. Near Sanketika Engg College. Car Parking, Gen, Lift Facility, CCTV. Ph: 7842189511

3BHK NF 1800 Sft, each floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 Sqyds. ✆ 7989172885, 9949912525.

FLATS FOR SALE
975 sft -Two bedroom flat - West facing
1300 sft - Three bedroom flat - North facing
Ready to occupy, No GST
Madhuvan Apartments, Bakkanapalem, Madhurawada, Visakhapatnam
Contact : 9493955455

FLATS FOR SALE
Ready to Occupy
3 BHK, 2 BHK
East & West Facing Flats
at P.M. PALEM.
is FOR SALE
✆ 9505079288
9866247391
VAIBHAV BUILDERS & CONTRACTORS

2B/R 950 Sft. ఫ్లాట్ ఫస్ట్ ఫ్లోర్ E/F కొత్త పెయింటింగ్, సీలింగ్, కబోర్డ్స్, 11 years Old కారు పార్కింగ్‌తో అమ్మబడును. మధురవాడ, దుర్గానగర్, చంద్రంపాలెం. ✆ 7842270111.

MVP COLONY

3 BHK 1480 Sft. & 3 BHK 1295 Sft Flat for sale MVP Colony, Sector-1. Ready to occupy. Contact: 9888859333.

MVP Sector-2 3BHK N/F Flat & Single Floor Commercial Shop Sale. RTC Complex, Opp. Sangavi Jewellers. ✆ 6281349556, 7659831898.

2 BHK 1355 Sft East Facing 1 Year Old Gated Community Gayatri Towers, Pedawaltair, MVP Colony. ✆ 9030309030.

3 BHK N/F 2000 Sft with Interiors 5th Floor, 1 Year Old, Near Satyasai School, MVP Colony. ✆ 9705623456.

1950sft 3BHK Luxury Flat @Sec-12 MVP Colony N/F 100% Vastu, 1Flat Per Floor, Last Flat Available on 3rd Flr, Under Construction, Spl Offer Free Modular Kitchen Hurry!. Ph: 9440115466

New 3 BHK Premium Flats for sale 1750 Sft. East Facing Ready to occupy. Lawsonsbay Colony. Ph: 9848119567, 9037899999.

For Sale North Facing 1150 Sft. Second Floor Double Bed Room Car Parking, MVP Colony. Contact: 9885511469, 8790770081.

3 BHK- 2700 Sft - 2.7 Crore - Full Wood Work - 2 Cars Parking - 100 Yds Undivided. ✆ 9849301758

FLATS for SALE
At EAST POINT COLONY
East facing- 2226 sft.- 3 BHK
North facing- 2650 sft.- 4 BHK
At Sector-11, MVP
North facing- 1750 sft.- 3 BHK
At SITAMMADHARA
North facing- 1816 sft.- 3BHK
BS LAYOUT, Near to Highway.
At SITAMMADHARA
NE LAYOUT
East facing- 2520 sft.- 3 BHK
SRIKAR SAI BUILDERS
Hanumantharao Vedula
Ph: 9966 279 000

MADDILAPALEM

2 BHK Flat with Genarator, Lift & with or without car park for Sale & 2 BHK Flat for To-let Maddilapalem. ✆ 8332993652.

3 BHK, 1580 Sft, 82 Lakhs, Fully Furnished, North Facing at Pithapuram Colony, Near Main Road, 7 Years Old. Cont: 7036209907.

New 3BHK Luxury Living 1300 sft South Facing Flats @ Sft 6800/- for Sale Nr. Krishna College, Maddilapalem. ✆ 7702892529.

1BHK, వెస్ట్ ఫేసింగ్, 2nd ఫ్లోర్, 6 కొలయిల జంక్షన్, శివాజీపాలెం, 7yrs ఓల్డ్, @18 లక్షలు Ph: 8328305699

Flat for sale 3 BHK E/F 1500 + 100 S.Ft. Car Parking Lift 2 nd floor UDS 60 Sq. & Dwaraka Nagar N/F 1425 S.Ft. 81259 85179/ 99853 61269.

MURALINAGAR

2BHK 975 Sft. for Sale. S/F Car Parking. Sri Varalakshmi Enclave-1, Madhavadhara, Opp. New Ram Sai Hotel. ✆ 6304798296.

3BHK Flat for sale in gated Community at Birla Jn., 1821 Sft E/F 1st Floor with Fully Cupboard & Amenities. Cont: 9849369609.

MARRIPALEM

2 BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community). Ph: 9177787779, 7995530458

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

2 BH, 927 Sft Flat With Car Park At Main Road Near Gopalapatnam Petrol Bunk, Engineer Owner, No Middleman. Ph: 9000214390, 50 L

3BHK Flat Sale. S/F 1400 SFt. F.No.302, 3rd Flr. Sai Krupa Brundavan, Car Prkg, Susarla Colony, Baji Jn., NAD, Vizag. Ph: 9959451291, 9676241463.

2 BHK Furnished Flat 1030 Sft. (U/D 57 Sq.yds) N/F, Lift, Car Parking, @ NAD Busstop for sale , Contact : 9966588307, 9492343124.

Vinayaka plaza1100 Sft, 2BHK car prkng & lift, south facing. Location: Karasa, near NAD.15yrs old, 45 Lks. Ph: 8985078615

26 లక్షలకే గోపాలపట్నం ఖజానా గోల్డ్‌షాప్ వెనుక పూర్తి రీ మోడల్ చేసిన 2 BHK ఫ్లాట్ 1000 Sft. N/F 2nd ఫ్లోర్‌లో కలదు. లోన్ ట్రాన్స్‌ఫర్ అగును. ✆ 8008994755.

RAMNAGAR

Sale/ Tolet 1700 Sft. 3BHK West Facing Flat in Ramnagar. More details Contact: 9000810055.

1550 Sft East facing 25 years old Kalyan Golden Apartment opp: Coastel battery, Sea facing, Collector office down @ 6500 Cont : 9966195222, 9885085219.

SIRIPURAM

2BHK, 870 Sft, UD-35 Sq.yds, 1st Floor, 20 years old, Strong Built, more spacious, no lift, Carpark, CBI down Chinawaltair. ✆ 9652236857, 9030036857.

SANKARAMATHAM

3BHK - 1865 Sq.Ft. Fully Furnished Flat, 4th Floor, East Facing with Car Parking at Santhipuram, Vizag is for Sale. Ph: 9866373240.

SEETHAMMADHARA

5 yrs old, 1975 sft, 3BHK, S/F, 4th flr, UDS: 70yrd, lux. interiors @ TPT colony, Nr Laddu Gopal, Flat buyers 2Cr. flexi rate. Ct: 7416529693

FLATS FOR SALE
3 BHK Flats, 2720 & 2790 sft
ABHIRAM ANAND
SEETHAMMADHARA
VISAKHAPATNAM
CONTACT
99597 39663

FLATS FOR SALE

1150 Sft.
New 2 BHK
North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 70930 52225

FLATS FOR SALE

1240 Sft.
New 2 BHK
East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 91007 58261

2 BHK 1050 Sft, S/F Flat in Seethammadhara, KRM Colony, Merridian Shire Appartment 1St Flr # 103 Flat for Sale. ✆ 9963086828.

2BHK 1060 Sft Flat for sale at MVV Palace, 1st Floor, B.S. Layout, Seethammadhara, Cont: 9866423237, 7893641748.

Seethammadhara prime are 1500 Sft, S/F 9 yrs old Uds 60 Sq.yds, Rate: 1.15 Cr & 1620 Sft E/F New Flat for sale. ✆ 9951217927.

Seethammadhara 1550 Sft E/F, 1825 Sft W/F, 2500 Sft, 2000 Sft E/F, Akkayyapalem 2 BHK 1100 Sft E/F, 1090 Sft E/F, 3 BHK 1350 Sft, 1440 Sft E/F, 1450 Sft W/F Buy/Sell. ✆ 8179222063, 8498838383.

FLAT FOR SALE
NORTH FACING
3 BHK, 1180 SFT
BESIDE PORT STADIUM,
GREEN PARK COLONY
BALAYYASASTRY LAYOUT.
9885044095

FLAT FOR SALE
4B/R, 1660 sft,
5th floor, Uds: 30 sq.yds,
Bhavani Apartments-3,
BS LAYOUT,
4th Town Police station Up,
SEETHAMMADHARA
✆9959364548

SUJATHANAGAR

New 2BHK N/F & E/F Ready to occupy New Flats for Sale at Sujathanagar. No Brokers please. Interested Cash Parties only. Cont.: 9246678015, 9177378015.

2BHK Flat- 1200sft+80sft Car Park East Face, GVMC Water, Sujatanagar. Ph: 9618318563, 9985061823

3 BHK 1400 Sft E/F Flat No: 202, Year of construction 2020 Gokulam Aprt at Sujathanagar with 2 Car Parking. ✆ 9100953604.

3 BHK 1500 Sft + 80 Sft Car Parking, E/W/F Flats VUDA Approved RERA Registered. LIC Colony, Sujathanagar. ✆ 9989077663, 9441935055.

2BHK, 3BHK Flats for Sale with Car Parking Nr. Mahathi School Jn., Purushothapuram. Work in Progress with Bank Loan Avail. ✆ 9052222246.

2BHK 1000 Sft. E/F, W/F, N/E/F 6 Flats in Sri Vishnu & Kamadenu Apartments, Nr. Jogulamba Bus Stop at Prasanthinagar. 9000200008.

New 2BHK Luxury Living 1100 sft West & East Facing Flats @ sft 3,000/- for sale Chinamushidiwada Nr. Jogulamba Bus Stop. ✆ 7702892529.

SIMHACHALAM

Simhachalam-3 B/R (Flat)- 1800 + 100 S.Ft.-Car parking-Shipyard Colony, Visakhapatnam. Cont. 9502099983 / 9441193555

గోశాల పద్మావతినగర్ పార్క్ ప్రక్కన 3BHK 1800 Sft. కామన్‌తో E/F లగ్జరీ ఫ్లాట్స్ కలవు. రేటు 85L. రెడీ టు ఆక్యుపే. ✆ 8331925515.

TAGARAPUVALASA

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

YENDADA

3 BHK Flat N/F, 2080 Sft, Only Third Floor is available. No GST, Each Floor Single Flat, Nr. Yendada Super Market. Ready to occupy. 9866662277.

North Facing 1350 Sft, 3 Bed Room Deluxe Flat with Car Parking @ Vivekananad Nagar, Yendada. 9652103694, 9848156621.

2 BHK SE/F 1075 Sft Flat No.402 Is For Sale At Mayfair Apartment, Yendada. Ph: 9494191958

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

FLATS FOR SALE

1750 Sft.
New 3 BHK
North Facing Flats For Sale
Near Soma Restaurant Behind Petrol Bunk,
Yendada, Visakhapatnam
Contact: 70930 52225

Yendada 2 B/R, N/S, 1100 Sft Ready, 3B/R, 1700 Sft, N/C, U/C MVP, Akkayyapalem, Seetammadhara also Flats Avail. ✆ 8125469243/ 8688926789.

Yendada 3BHK, 3rd Floor, 1535 Sft South Facing Flat for sale, 80 Sft Carparking Vivekananda Nagar, Fully Furnished, 52.89 Sq.yds UDS, 5 years old. ✆ 7207808080.

3 BHK Flat for Sale in Group House (961 Sft.) LIG (C) Sagarnagar 2nd Floor, No Car Parking 50 Ft. Road Bore & M.Water. ✆ 7989678884.

FLAT FOR SALE
Luxury gated community Ready to Move, furnished FLAT
3 BHK, 1540 sft, 10th floor, with Car Parking at YENDADA, Visakhapatnam.
✆ 83320 34383

2 BHK Flat For Sale - Yendada Vizag 1010 Sq.Ft. & Car Parking 9 Years old MVV Builders - Gitam College Road. ✆ 98662 43026.

GENERAL

New Flats for Sale: Seetampeta Rajendranagar 1000 SFT. & Madhurawada- 1400 SFt. with all amenities. ✆ 9462555999/ 9246618966.

Flat for sale 2 Bed, 1000 Sft, Cup Boards, 1st Floor, Sujatha Enclv, Srinagar, Nr RTC Complex. Ph: 7337332293

3 BHK 1650 Sft 3 Bath Rooms in Sriram Apts Visalakshinagar, Very Near to NH-16, 24 Hrs Water, Generator, Car Parking. No Brokers. 9441075304.

70 Lakhs 3 BHK Flat 1325 Sft, 5th Floor, West Facing, Car Parking, Lift, Pedda Waltair. Ph: 9849289146.

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

(1) SHC for sale at Rajula tallavalasa 200 Sq.Yds. east facing (2) Madhurawada 1250 Sft E/F only 43 Lakhs only (3) Dondaparthy main rd. 750 Sft 2nd floor flat for sale (4) Sujatha nagar teacher layout N/F 1100 Sft only 36 Lakhs only. Cont : 6304472873, 9014202661.

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆ 9397667799
8464912345

FLATS FOR SALE
2 BHK DELUX FLATS FOR SALE
Fully Furnished,
@ 69,76,89 Lakhs
Including GST, TDS and Registration at South Jail Road, Dabagardens, Vizag.
✆ 9885026216
9951545625

FLAT FOR SALE
2 BHK Flat, 980 Sft.
2nd Floor at VUDA Colony, Amaravathi Park, Near Jaggu Junction, GAJUWAKA
✆ 9948453999

2 BHK FLAT
@ 30 LAKHS
IN TAGARAPUVALASA
(Near 200 Mtrs from the Highway)

✆ 99 66 22 44 36
93 33 33 33 44

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

ఉడా కాలనీ, పెదగంట్యాడ, వినాయకనగర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ ఫ్లాట్ (GF-103), 2 BHK అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 87903 11770.

HOUSE FOR SALE

AKKAYYAPALEM

61 Sq.Yds Ground & First Floors at Nandagiri Nagar, Akkayyapalem, Nr. Chekkuduraya Building, Opp. West Road. ✆ 9963778272.

ANAKAPALLI

2 Floors Building (Godown Space 2340 Sft. for Sale) at Anakapalli Nr. Raogopalrao Kalashetram, Opp. Chaitanya College Jn. 8074381681.

ATCHYUTAPURAM

North- East Corner Building for Sale. Ready to Move. 121 Sq.Yds. (Cellar+ G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ✆ 9885824528.

BHEEMILI

భీమిలిలో Prime లోకేషన్‌లో 183చ॥గ॥ స్థలంలో ఇండివిడ్యువల్ ఇల్లు Saleకి కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి ✆ 9391717772.

DWARAKANAGAR

COMMERCIAL BUILDING FOR SALE
2400x5 Floors = 12,000 Sft.
COMMERCIAL BUILDING FOR SALE
at DWARKANAGAR
VISAKHAPATNAM
✆ 7893979791

GAJUWAKA

గాజువాక L.V. నగర్ ఏరియాలో 188 Sq.Yards లో G+2 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. (6 Portions House) ✆ 9966878687.

గాజువాక జగ్గు జంక్షన్ to Y జంక్షన్ 238 గజాలు 5 అంతస్తుల కమర్షియల్ N&E కార్నర్ బిల్డింగ్ అమ్మకం+ గంగవరం పోర్టు రోడ్ E&W 30 అ॥ రోడ్ 600 గజాలు సైటు అమ్మకము. Ph.: 8520935999, 9393127959.

315 చ॥గ॥ 4 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. E/W రోడ్డు, నెలకు అద్దె 50,000/- వస్తుంది. కన్యశ్రీకన్య థియేటర్ లైన్‌లో మలబార్ జ్యూయలర్ షాపు రోడ్, గాజువాక మెయిన్ రోడ్‌కి కుడివైపున 10 వ బిల్డింగ్, గాంధీనగర్. Cont.: 9704012866, 7760232232.

JAGADAMBA

వెంకటేశ్వర మెట్ట, డాబాగార్డెన్స్‌లో G+1 ఆరు పోర్షన్లతో 110 చదరపుగజాల పాత ఇల్లు అమ్మకానికి ఉంది. Contact: 9290824826.

KURMANNAPALEM

Vuda Plot 267 Sqyd S/F 40 ft rd 3 store building (cellar+G+2) Each 2200 sft with common area rental income: 40k Neg. No Mediators. ✆ 9030173369.

MADHURAWADA

200Sq.Yds. 4 Storied New Duplex House for Sale at Revenue Layout Madhurawada G/F. 1)1BHK & Ample Parking, 2)1st & 2nd Flrs Duplex with 4 Bed Rooms attached Bath Rooms & Dressing Rooms, Modular Kitchen, Dining & Living Rooms, 3)3rd Floor Home Theater & Bar with attached Toilet, 4)Ample Ventilation High Quality Construction with Vastu, 5)Lift, Municipal & Bore Water, Peaceful Residential area, 6)With Complete Wood Work & Furniture Ready to move in. Price 3.45 Crores. 9493273415, 9014673789.

Villa for Sale: 267 Yds Triplex Villa in Iconic Grand Nr. Sriram Properties, 300 Yds Plot N/E Madhurawada. ✆ 7799556337.

Pothinamallayyapalem Nr. 80 Feet Road Individual House 233 Sq.d (Midhilapuri Vuda Colony 300 Sq.d) House for sale. Contact: 8179369758.

217 Sq, E/F, 5500 Sft, Brand New 3 Floors Duplex House, Mithilapuri, 167 E/F Brand New 3 Floors House, P.M.Palem. ✆ 8309028771.

MVP COLONY

We have beautiful House Villa at Pedawaltair, Near Visakha Eye Hospital build 197 S.Y. Land Construction 2,900 Sq. Feet. North Facing with Interiors and Cupboards. Ph.: 8500337456.

N A D

289 Yds, G+2, INDP House, MIG-121, H.No.39-33-71/1, 7500 Sft North Facing Madhavadhara Vuda Colony, VSP-7. Ph: 9885079984.

PENDURTHI

Urgent sale: Ind House For Sale @Chinamusidivada, Pendurthi, 188Sq.yds, North facing, 9years Old Ph: 7075490627

Sale of proposed individual 3 BHK House in 167 Sq.Yds. Near Jogulamba Bus Stand. Chinamushidiwada & 2 BHK Flats sale. ✆ 9246671972.

పెందుర్తి దగ్గరలో మెయిన్ రోడ్‌కి 500 Mts. దూరంలో 150 చ॥గ॥లలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో సెల్లార్ + బిల్డింగ్ (డీలక్స్) అమ్మబడును. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి- పోలీస్‌స్టేషన్ డౌన్ E/F 133 చ॥గ॥ క్రొత్త ఇల్లులు సెల్లార్+ 2BHK & సాయిపురం (JCH) లేఅవుట్‌లో E/F 200, N/F 150 గ॥ స్థలంలు అమ్మకం. 9885357879, 9985449346.

Pendurthi జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ House) N/F, 140 Sq.Yd + 60 Sq.Yd garden, కార్ పార్కింగ్, 30 ft CC రోడ్, NH-16 road దగ్గరలో. . ✆ 9949347651, 8096589747.

SEETHAMMADHARA

Seethammadhara semi commercial 300 Sq.yds Corner Building use full clinic, Office & Residence purpose for sale pls Contact Direct Buyers only. ✆ 8309950167

320 Sq.Yds (49x60) 3floors 6600Sft W/F Comml/Res Indep House For Sale Behind Gurudwar Seethammadhara. Ph: 9177126294

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

SIMHACHALAM

New 3BHK Duplex House W/F. Ready to Occupy Rate @ 98,50,000/- at 1KM from Simhachalam towards Koneru. 9550234666; 8019141014.

సింహాచలం శ్రీనివాసనగర్ బంగారు తల్లి వృద్ధాశ్రమం OPP గణేష్ కోలనీ రోడ్డుకి Second Line లెఫ్ట్‌లో W/F 200 గజాలు (33x55) 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. Ph: 8464070403.

వేపగుంట- సింహాచలం మెయిన్ రోడ్ 200 Mts దూరంలో లేఅవుట్‌లో 150 గ॥ల్లో (30x45) E/S కార్నర్ 33F రోడ్‌తో కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. మరియు వేపగుంట పంచాయతీ లేఅవుట్‌లో 147 గ॥ల్లో (24x55) N/F 3BHK (S+G+2) ఫ్లోర్ వైజ్‌గా కట్టి ఇవ్వబడును. 9703859531; 8074528148.

Continued on Page No's 9 & 10

HOUSE FOR SALE

GENERAL

House for sale. 267 Sq.Yds. VUDA South East Corner, Seelanagar, Visakhapatnam. Cont: 9849656636.

పెందుర్తి గవర్నరం దగ్గర NH-16 హైవేకి ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ప్లాట్ 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 88774 56888.

హనుమంతవాక జంక్షన్ విశాలాక్షినగర్ రోడ్డు రామాలయం ఎదురుగా 88 చ॥గ॥ ఇండిపెండెంట్ ఇల్లు (4 Yrs. Old) అమ్మకం. డైరెక్ట్ పార్టీస్ ఓన్లీ. ✆ 9014074404.

New & Excellent Duplex house for sale. East, South 2 roads corner in 267 Sq. Yards at VZM. KVR Estates near Ramanarayanam (VZM-Gotlam) serious buyers only. Cont : 9849798010, 9010190173.

LAND FOR SALE

ANANDAPURAM

LAND for SALE
1km from ANANDAPURAM jn.
300 sq. yards
450 sq. yards
Highway facing
Good for Commercial | Residential on Anandapuram | Pendurthi Highway
Reasonable Price
Ph: 98661 22948

సింహాచలం దగ్గర హైవే 1KM లో 60 అడుగుల రోడ్డు 7 ACR, 10 ACR శొంఠ్యాం దగ్గర 4 ACR, గోరింట 2 ACR దాకమర్రి ఉడా సైట్స్ అర్జెంట్ సేల్ ✆ 9440070347.

ANAKAPALLI

అర్జెంట్ సేల్ అనకాపల్లి AMAL కాలేజీ నుండి రాజాం వెళ్లే రోడ్డులో కూండ్రం విలేజ్ దగ్గర 6 ఎకరాల స్థలం అమ్మకం. ✆ 9154529398, 6302153169.

ATCHYUTAPURAM

అచ్యుతాపురం దగ్గర యర్రవరంలో 3 ఎకరాలు రోడ్డు సౌకర్యం గల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 9849700523, 8500115858.

BHEEMILI

21 Cents with Fencing Gate E/N Main Road Majjipeta Village; 31 Cents Near Okay Layout Majjipeta, Revidi, Bheemili, VSP. 9603502734; 9701348764.

Bhimili to tagarapuvalsa, 20cents, agri land(square bit) near houses, apartments & airport road good price. Ph: 7013672307

CHODAVARAM

Two and One Acres Agriculture Land For Sale Near At Chodavaram Contact: 9885074852

PENDURTHI

పినగాడి జం॥ (అనకాపల్లి to ఆనందపురం వెళ్ళే రోడ్) NH-16 ఫేసింగ్‌లో 1 ఎకరా భూమి అమ్మకమునకు కలదు. Cont.: ✆ 9490132113.

YELAMANCHILI

7.80 ఎ. వ్యవసాయ భూమి యలమంచిలి నుండి అడ్డురోడ్డు వెళ్లే NH5 రోడ్ దారి గోకులపాడు దగ్గరలో గెడ్డపాలెంకు వెళ్లే (NH-5 నుండి 1KM) 30 Feet రోడ్డును ఆనుకొని, రెండు బోర్లతో అమ్మకానికి కలదు. మొత్తంగా లేదా విడిగా గానీ ఇవ్వగలము. ✆ 9177310510.

VZM ROAD

NH 516 E. Vizianagram to 5 KM towards Thatipudi * road facing 1000 & 1500 Sq.Yds Lands for sale. Contact : 9494310313. No Mediators.

GENERAL

Land for sale. 8 Acers and 40 Cents Keratam Village, Vizianagaram. Contact: 9849656636.

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

LAND FOR SALE
16 ACRES PLAIN LAND ABUTTING 100 FEET VSP - VIJAYANAGARAM MAIN ROAD FOR MULTI PURPOSES.
✆ 9347997276

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA Plots @ R. Tallavalasa Anandapuram and Tagarapuvalasa Highway Facing Bhogapuram Plots with Bank Loan. 9494794937.

Commercial Site for Sale. Boyapalem to Anandapuram Highway, E/F, (120x300) 3965 Sq.Yd. Direct Parties only. Con.: 8073033857.

Anandapuram CMR VUDA Layout 267 Square Yard South Facing 80 ft. Road Facing 100 Meters national Highway. ✆ 9885996444.

N/E 353 SqYds, East 300 Sq.Yds, West 541 Sq.Yds VUDA LP Bit with Mango Garden well developed area @Bakurapalem, Anandapuram Mandal, Neelakundilu to VZM Road. Ph: 9441522788, 9542824588.

555, 267 Sqyds VUDA Approved @ Kapuluppada IT Co. & IIM university Gambhiram & 2.60 Acer @ Peddipalem (Vi) Sale. Satya ✆ 9912512595.

ఆనందపురం గొట్టిపల్లిలో స్వాతి ప్రమోటర్స్ వారి లక్ష్మీ క్షీరజ టౌన్‌షిప్‌లో 200 చ.గ. E/F, ప్లాటు No.54/A అమ్మకానికి కలదు. ఫోన్: 9182754451

ఆనందపురం ప్రాంతానికి సమీపంలో గొట్టిపల్లి జాతీయ రహదారి పంచాయతీ లేఅవుట్ B.T. రోడ్డు కాంపౌండ్ వాల్ తదితర సౌకర్యాలతో 100 గజాలు 11 లక్షలు మాత్రమే. 9652635807.

సింహాచలం, మధురవాడ దగ్గరలో, రోడ్డు కనెక్టివిటీ, బ్యాంకులోన్ ఏరియా దబ్బంద VUDA ప్లాట్లు 130 నుంచి 1000 గ. రీజనబుల్ ప్రైస్‌లో ప్లాట్ కలవు. ✆ 7013672307

AUTONAGAR

733 Sq.Yds. (15Mx40M) Industrial Site for Sale in APIIC- IALA (Autonagar), Gajuwaka. Contact: 9348661899.

ANAKAPALLI

Buy 200 Sq.Yards Plot and get 2BHK House Free at Anakapalli, Kasimkota. VMRDA & RERA NH Facing. Ph.: 9381023201.

ATCHYUTAPURAM

240 Sq.Yds. East Facing Plot for sale in Veduruvada Nr. Atchutapuram 4 Road Jn. Land Mark Nr. Sai Priya Garden Layout. ✆ 9848014084.

అచ్యుతాపురానికి 6 kmలో BARC ఎదురుగా Neem Avenue గేటెడ్ కమ్యూనిటి కాలనీలో 165 sq.y (45 33) opp to 6 Villas. Rs. 12,500/S.Yd W/F. ✆ 9849172727

BEACH ROAD

భీమిలి బీచ్ రోడ్‌కి Sea Facing 2000 Square Yards Site East Facing అమ్మకానికి కలదు. Ph: 6305861329.

BHEEMILI

267 Sq.yds (40x60) VUDA Approval North East Corner Plot with 40ft Roads in Kalyans Hema Gardens @ Bheemili. Contact : 9848017428.

Excellent VUDA Approved 334 Sqyds N/F Ready to Construct Plot Near Bank Colony Bheemili is for Sale Contact : 9949566909.

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

భీమిలి దొరతోట రోడ్డు ముక్కామలలో 667 చ॥గ॥ E/F, నిడిగట్టువద్ద ఒక ఎకరం & సవరవిల్లి హైవేకి దగ్గర్లో ఒక ఎకరం & 50 సెంట్లు అమ్మకంనకు కలవు. 8688380054.

266 చ॥గ॥ ఉత్తరం ఫేసింగ్, ప్లాట్-11 ఖాళీ స్థలం అమ్మకం, ASR లేఅవుట్ భీమిలి దగ్గర. రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

BHOGAPURAM

Commercial Plots at Ranastalam @ 5500/- Per Sq.Yd., 60 Sq.Yds. 99 Thousand. Reg. & Remaining Balance in 6 Months. Cont.: 9100926640.

Approved Plots near Bhogapuram Airport, E/N/F Plots 226, 366, 390, 400, 450 Sq.Yards Adjacent to 60Ft. Highway Approach Road Special Offer Price on Spot Offer Price on Spot Bookings. @ 11,999/- Per. Sq.Yd. ✆ 9848117979.

Highway facing @ polipalli & Savaravalli Jn. All corner plots North/East facing 200,400,533 sq.yds with 90% bank loan. ✆ 8309646918.

Bhogapuram Highway Facing New & Resale Plots 167, 267 500 1100 Sq.Yads Very Near To Airport. Ph: 9866883434.

VMRDA Plots at Bhogapuram - 500 Mtrs. to Highway - Ready to Construct, with all amenities are for Sale. Ph: 9394143777.

1Lakh కట్టి 100 చ॥గ॥ (Red Sandal) మిగిలినవి సులభ వాయిదాల పద్ధతిలో (24నెలలు) భోగాపురం Airport దగ్గరలో ✆ 6302297538

200 Sq.yd (30x60) N/F (Corner Bit) Plot No.323 Side Community Open Space M/s Prakruti Avenues Icon Nest, Nr. Bhogapuram, VMRDA Approved. ✆ 94406 06672, 94915 51119.

Excellent ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ 15 లక్షలకే భోగాపురం జం॥ నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డుని ఆనుకొని ఇంటిస్థలం సొంతం చేసుకోండి. లోన్ సదుపాయం కలదు. ✆ 9866339227.

Rs.13999/- per Sq.Yard భోగాపురం హైవే ఫేసింగ్ లేవుట్ లో 200 చ॥గ॥ అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్. నో బ్రోకర్స్ ఫోన్ : 9603434344

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో నేషనల్ హైవేకు ఆనుకొని 1 ఎకరం 20 సెంట్లు హైవే ఫేసింగ్‌తో ఉన్న స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph.: 9440255187, 9121454874.

భోగాపురం భూమాత ఎమరాల్ సిటీ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 267, 260 734 చ॥గ॥ ప్లాట్స్ అమ్మకానికి కలవు. రోడ్లు ఉ॥ 45, ప॥ 40, ద॥ 45 డైరెక్ట్ ఓనర్. ✆ 9000456865, 9177253007.

GAJUWAKA

100 Sq.Yds, North Facing plot. 52000 per sq.yard. Negotiable. Pavanputra nagar, Sriharipuram. Contact: 9283677782.

గాజువాక అగనంపూడినందు పెట్రోల్‌బంకు వెనకాల ఉన్న 1354 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9848104628, 9951362878.

KOTHAVALASA

Kothavalasa to S.Kota Road Abiding Commercial Site for Sale. Total Extent 1016 Sq.Yds. 46x198 Land Conversion done. 7075386469.

Kothavalasa Gtd. Community 70 Acres VMRDA Plots & Villas. Swimming Pool, Club House 60 & 40 Ft. Rds. Per Sq.Yd. 6800/- 75% Bank Loan. 8499911449.

300 Sq.Yds, North Facing. 4 KM from NH-16. Kothavalasa Village, Bheemunipatnam (MD). PH: - 98499 77159

ఆఫర్.. ఆఫర్.. గజం ధర రూ॥ 6500/- మాత్రమే కొత్తవలస - అరకు రోడ్డు గోల్డ్‌స్టార్, జం॥కు దగ్గర్లో VUDA అప్రూవ్డ్‌తో బ్యాంక్‌లోన్ సౌకర్యంతో Ct: 8142619849.

119 చ॥గ॥లు కేవలం 5 ల॥ మాత్రమే. కొత్తవలస- L.కోట, తలారి వద్ద & 167 చ॥గ॥ 15 ల॥ కొత్తవలస-సంతపేట వద్ద రెండు లేఅవుట్‌లు స్పాట్ & తక్కువ EMI ద్వారా సం॥ 7075582555.

కొత్తవలస 155 గజాలు VMRDA అప్రూవ్, కార్నర్ బిట్టు 35x40, E/F, Rs.15K, Near 516B హైవే & సబ్బవరం- రాయిపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే. ✆ 9398879250.

కొత్తవలస జం॥ సంతపేట గరికపాటి ఎస్టేట్ Plot No: 58 E/F 250 చ.గ.లు స్పాట్ రిజిస్ట్రేషన్ 10 లక్షలు మాత్రమే Cont: ✆ 9848393328.

KURMANNAPALEM

Plot for Sale 300 Sq.Yards LRS Bit North Facing, Krishnanagar Road No 2 Kurmannapalem. 9290691231, 9948051578.

275 Sq.yd. N/E Corner Bit 30 Ft. Roads behind Cygnet Ramachandra, Kurmannapalem & 200 Sqy. E/F @ Dakamarri, Opp. Raghu Clg. ✆ 9676105783.

144 Sq.yds Duplex Villa 1.30cr., Tirumala Nagar & 96 Sq. yd MIG VUDA 58 Lakhs Rajvngar. ✆ 9848496317, 7801056074.

దువ్వాడ రైల్వేస్టేషన్‌కు 1KM మంగళపాలెం శ్రీవాసవినగర్ లేఅవుట్‌లో 300 గ॥లు N/F 300 గ॥లు S/F 30 Ft. రోడ్స్ అమ్మకంనకు కలవు. 8985436818.

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ నుండి 1 కి॥మీ॥ దూరంలోగల దేశపాత్రునిపాలెంలో మెయిన్‌రోడ్ నుండి రెండవ బిట్ 912 చ॥గ॥ స్థలం సేల్‌కి కలదు. Investment కొరకు సూపర్. ✆ 9573561010, 9963632244.

KAPULUPPADA

Kapuluppada Nr. 6 Lines Beach Close to IT SEZ 700, 1100 Sq.Yds., S.Yd. Rs. 15K. Nidigattu Harbour City Layout, Beside 500 & 534 S.Yds., S.Yd. Rs. 14K. ✆ 8822909999.

231 Sq.Yds S/F Corner Plot for sale at Kapuluppada Vuda Layout. Ph: 9494191958

Kapuluppada VUDA Layout Plots 167 267 444 534 1700 Sq.Yads Sale Details Ph: 9966311167.

LANKELAPALEM

133, 164 Sqyds East West Facing Plots for Sale in Seeramsettivani Palem. 4km to Lankelapalem Junction Rate 6500/- Sqyd. ✆ 8897317446.

MADHURAWADA

800 Sq N/F VUDA RTC Colony Main Road 267 Sq S/F 233 Sq. W/F Hiway Facing Commercial Opp : Vizag Convention : Ph: 9014858245.

270 Sq.Yds. West Facing Plot with clear Title. Ready for Reg. in Ozone Valley at Madhurawada. 9440183183, 8106555399.

P.M. Palem 300 Sq.d Commercial Building 80 Feet Road Facing (Madhurawada 600 Sq.d/ Midhilapuri 200 Sq.d) (Kommadi 311 Sq.d Nr. NH-5) Ph: 7993756689.

Yendada 300 sq. N/E Corner Opp : Sky Park. 534 Sq. Rushikonda Opp: Silver Oaks School. IT.Jn., 360 Sq. Cine Police Back PM Palem 2nd Bus Stop 167 S/E Corner. ✆ 9059488899.

200 SqYds Old House E/F, 590 SqYds, S/F, Open Plot, Madhurawada. 183 Sq.Yds. N/F, Mithilapuri Open Plot Sale. ✆ 9493540209.

Plots & Flats for sale Madhurawada, Anandhapuram, Sontyam, Bheemili, Thagarapuvalasa, Bhogapuram, NGCS Sasi ✆ 9618170406.

420 SqY. S/F, 210 S/F, Commercial Private Plot, 217 N/F, VUDA, Mithilapuri, 212 S/F D-Mart Rd., 311 N/F Plot Kommadi. ✆ 8309028771.

PLOT FOR SALE
MADHURAWADA
300 Sq.yds
45x60 (South Face)
40 Feet Road,
L.P.No.24/2003
Plot No.19
83091 39646

మధురవాడ అయోధ్యనగర్ దరి ఫారెస్ట్ లేఅవుట్‌లో 30 అడుగుల రోడ్, దక్షిణం ఫేసింగ్ 267 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. సెల్: 9989599964.

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

Vizag: Houses Sale in 78 Sq.Yards, 154 & 233 Sq.Yards Also 267 Sq.Yards Plot Sale at PM Palem. ✆ 80740 05775.

MVP COLONY

289 Sq.Yards 40x65 Feet Site Sector-2, MVP Colony, Opp. Park @ Sq.Yard Cost 1.20 Laks. Serious Buyers only. Cont: 7036209907.

MURALINAGAR

267 Sq. Yards 60x40 West Facing Muralinagar, Near Ramalayam. Very Near to 48A Bus Route. Direct Parties only. Cont.: 8978814362.

N A D

New 2 BHK 1080 Sft E/W Facing Classic Meodows (Stilt+G+4) Flats all amenities, Darnagar, Kothapalem, Gopalapatnam. ✆ 9848194252.

PENDURTHI

Pendurthy - Saripalli Road Opp. Water World. 150 Sq.Yards., West Facing. Phone: 9701755977, 9866298354

పెందుర్తి ఎక్స్‌ప్రెస్ హైవే నుండి కొత్తవలస వెళ్ళే ఫ్యూచర్ 80 ఫీట్ రోడ్ని ఆనుకుని 30 ఫీట్ BT రోడ్లు, డ్రైనేజ్, కాంపౌండ్ వాల్‌తో ఇంటి నిర్మాణానికి వీలుగా అభివృద్ధి పరిచిన 100 చ॥గ॥ 13 లక్షలు మాత్రమే. ✆ 7386337633.

పెందుర్తి జుత్తాడ మరియు రాజయ్యపేటలలో వుడా LRS కలిగిన స్థలములు మరియు నూతన గృహములు అమ్మకానికి కలవు. ✆ 9032038026, 8309303120.

పెందుర్తి ఆదిత్యనగర్‌లో 388 చ॥గ॥ ఉడా అప్రూవ్డ్ స్థలము VUDA App అమ్మకంనకు సంప్రదించండి: 9652936908.

పెందుర్తి నుండి ఆనందపురం వెళ్ళే రోడ్ 6 లైన్ ప్రక్కన అక్కిరెడ్డిపాలెంలో 4 రోడ్స్ కార్నర్ 1100 చ॥గ॥ ఉడా అప్రూవల్ స్థలం గ॥ 20 వేలు మాత్రమే. 9063091243; 9553489793.

వైజాగ్- పెందుర్తి జం॥కి 2 KM, అక్కిరెడ్డిపాలెం జం॥లో GPR లే అవుట్, వుడా LP బిట్, N/F, 33 Ft రోడ్, 30x50, 167 చ॥గ॥ స్థలం, గ॥ 18,500/- అమ్మకం. నో మీడియేటర్స్. ✆ 8074870322.

RUSHIKONDA

289 Sq.Yards North Facing Layout Plot Near Beach Road, Pedarushikonda. Direct Parties only. 75,000/- RR Properties. ✆ 9885744783.

267 Sq.Yds VUDA Plot North Facing 30 Feet Road in Krishna Co-op Society, Rushikonda. Ph: 8328663057

167 yards west facing plot at Tarakarama layout Rishikonda is for sale Con: 9849688299

SUJATHANAGAR

815 Sq.Yds at Sramasakthi Nagar, Chinamushidiwada & 1000 Sft,1150 Sft. Flat at Pendurhty for sale. ✆ 7780571153, 9440337298.

SIMHACHALAM

VUDA Plot 269 (39x62) Sq.Yards W/F, 50 Ft Road, Nr. Vasudeva Function Hall, 50 Mts to BRTS Rd., Nearby Reg. Office & Simhachalam Bus Stand. Ph: 9966633166.

214 గజాల (38.5x50) సౌత్ ఈస్ట్ కార్నర్ బిట్ సింహాచలం దరి SRపురం దగ్గర జనచైతన్య పంచాయతీ లేఔట్ ప్లాట్, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 9494043456

సింహాచలంకి 6KM దూరంలో 100 చ॥గ॥ వుడా లేఅవుట్‌లో ఇంటి స్థలము అమ్మకమునకు కలదు. చ॥గ॥ 14,500 మాత్రమే. సెల్: 8759199999.

Rs.16999/- Per Sq.Yard సింహాచలం RLY జోన్ దగ్గర, S.R.పురంలో 200 చ॥గ॥ VUDA అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్. నో బ్రోకర్స్. ✆ 7780354216

SHEELANAGAR

Urgent Sale VUDA Approved Plot @ STBL Township LN Gardens 143 Sq.Yds. East Facing. Nr. Vignan Institutes. ✆ 9182299459.

2 adjacent plots, each 260 Sq.Yd.
North Facing Vuda appd.
Gated & Deploped Adjacent Park @ Vyshnavi Gardens, Near SEZ, Praposed 100 feet Road Agnampudi to Sheelanagar
₹ 25,000 PER SQ.YD.
✆ 9949473560

TAGARAPUVALASA

270 Sq.Yds. (45x55) East Facing 33 Ft. Rd., VUDA LP No. at NRI Medical College Backside @ Tallavalasa. Per Sq.Yd. 16K. 9440644579, 9848112187.

YELAMANCHILI

కొత్త ఎర్రవరం, పాత హైవే దగ్గర, ఎలమంచిలి, దుర్గా దేవి గుడి రోడ్, 145 స్క్వేర్ యార్డ్స్, సౌత్ ఈస్ట్ ఫేసింగ్, ఓపెన్ ప్లాట్, కాంటాక్ట్ నెంబర్: 9000363788

YENDADA

Yendada Vuda Approved site 259 Yard (267+ 267= 534 Yard) (Rushikonda Nr. Beach Road, 289+ 289= 578 yard) Vuda Site for sale. Con: 7993756689.

PLOT FOR SALE
200 Sq.Yards for Sale (30 x 60), North Facing, Vetarnary Colony, Opp: M.R.O Office, Near Highway @ 92 K per Sq.Yds.
Cont: 9110342275, 9885085219

VZM ROAD

167 Sqyds. VUDA approved, backside of Raghu Engg. College, Opp Fortune Hills Layout, Dakamarry ✆ 8522814321.

అర్జెంట్ సేల్ రాయపూర్ హైవే చెల్లూరి జం॥ 360 గ॥ ఉడా N/F (ఉత్తర రోడ్‌పోటు) స్విమ్మింగ్ పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం మొ॥. గ॥ 1300/- . డైరెక్ట్ పార్టీ. 9059293999.

GENERAL

Yalamanchili 700 Sqyds. Plot with old House & Pendurthi 300 Sqyds, 150 Sqyds Plot in Prime Location for Sale Cont : 8332993652.

Site for sale. 500 Sq.Yds Gowdu Veedhi, Vizianagaram. Contact: 9849656636.

300 Sq.Yds. Site at Sy. No. 222 Lakshmi Narasimhanagar Layout, (Panchayati) Istakameswari Temple Rd., Sarika Vill., VZM. ✆ 9849636969.

Plot for sale. 724 Sq.Yards. Near Sachiwalayam Peddamushidiwada. Contact: 9290691231, 9948051578.

Prime Site 72 & 54 Cents at Dabbanda Near Simhachalam 18km from RTC Complex, Vizag. Contact: 8333859555, 9440320255.

VUDA Approved Layout Entrance Plot - 671, 294 Sqy, Corner Roads N 60/ W 30, SVL Nagar, Yerukunaidu Palem, Lankelapalem to Sabbavaram Road. ✆ 9441517323.

PLOTS FOR SALE
213, 222, 267 Sq.Yds
VMRDA / RERA Approved
E / W Facing Plots for Sale @
SUN CITY SABBAVARAM
✆ 741 666 0466, 741 666 0477

PLOT FOR SALE
1000 sq yards Approximately North Facing Main Road ANAKAPALLI
Ph: 9494986692

శొంఠ్యాం నీళ్ళకుండీలు జంక్షన్ 6 లైన్స్ రోడ్డు ప్రక్కన 2500 గజాలు కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9440080017.

LUXURY TOWN SHIP
LP No. 48/2022 VMRDA
పోలిపల్లి హైవే ఫేస్
Nr. తగరపువలస
గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్
(200 S.y - 40 L, 167 S.y - 33:40 L)
90% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
& Golden waves
LP No. 46/2021 VMRDA
Per Sqyd 12,500/- (Negotiable)
Nr. భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్
70% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
& ఆనందపురం
నీళ్ళ కుండీలు జం॥ (LP No. 72/2019)
9247457590

పినగాడి, గుల్లేపల్లి దగ్గర & సబ్బవరంలో 60 చ॥గ॥ ఇంటి స్థలాలు 4 లక్షల 20 వేలు మరియు 4 లక్షల 50 వేలకే కలవు. Ph: 8179735533.

వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఇండ్ల స్థలములు, ఇండ్లు, పొలములు, అమ్మాలన్నా / కొనాలన్న సం॥ శ్రీ శ్రీనివాస రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, VZM. Cell 9949039539, 9440316862.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

పెందుర్తి ప్రశాంతినగర్‌లో సాయిదివ్య ఉడా లేఅవుట్‌నందు N/F, 150 గ॥ - 2 బిట్లు, సాయివాహినిలో 200 గ॥ - 2 బిట్లు అమ్మకానికి కలవు. Ct: 9392994998.

సాగర్‌నగర్ 240 చ॥గ॥ కమర్షియల్ బిల్డింగ్, PM పాలెం 300 చ॥గ॥ N/E కార్నర్, ఆనందపురం హైవే ఫేసింగ్ 4000 చ॥గ॥ ఎండాడ 167 E/F పాలకొండ 25-50 ఎ॥ కలవు. 9247897294.

సులభ వాయిదాలలో సబ్బవరం దగ్గర ఇండ్ల స్థలాలు 60 చ॥గ॥ నుండి 200 చ॥గ॥ వరకు అమ్మకానికి కలవు. ✆ 8465960148.

వైజాగ్ to S. కోట అరకు రోడ్డు బొద్దాం దగ్గర VMRDA లేఅవుట్‌లో Plots కలవు. గజంకు 6,499/- NAD జం॥ నుండి 39 KM ప్రతి ప్లాట్‌పై 2 గ్రాముల గోల్డ్ ఉచితం. Ph.: 9553864010, 9885779747.

చినముషిడివాడలో వుడా L.P. ప్లాట్ 40 Feet రోడ్‌తో 2 రోడ్స్ కార్నర్ W/S/F 167 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. లోన్ సౌకర్యం. ✆ 8522967107.

నెల్లిమర్ల-రణస్థలం రోడ్డులో మధుపాడ వద్ద తారురోడ్డుని ఆనుకుని ఉన్న లేఅవుట్‌లో 200 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. 30 Ft. రోడ్స్ గజం-5000/- Ph: 9398286338.

తగరపువలస నేషనల్ హైవే నగరంపాలెంలో 135 చ॥గ॥ S/F VMRDA LRS అప్రూవుడ్ స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర॥ 9160222299.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

COMMERCIAL SPACE FOR SALE
4690 Sft. 3rd Floor with Car Parking of 100 sft. in Stilt Floor, with 130 sqyrds UD/US Share.
Dwarakanagar Main Road Visakhapatnam
Ph: 9290035755

Few Commercial Floors for Sale. New and Old Rental Properties available at Siripuram, Sampath Vinayaka Temple Road, and VIP Road. Contact: 9505376996.

Old House 300sq.yds, S/F, Commercial Construction Possible, 40ft road @anakapalli, Near. Ramachandra Theatre. Ph: 6300784653

3 Floor Semi Commercial Building with Rs. 45000 Rent / Month for Sale 2nd Bit 100ft Road Sri Ram nagar Gajuwaka Rate 2.5 Cr. ✆ 8897317446.

1102 Sqyds with 4500 Sft Shed 70HP Power Rs. 80000 Rent / Month for sale in D Block Autonagar, Gajuwaka. Rate 45000/- Sqyd. ✆ 8897317446.

COMMERCIAL PROPERTY FOR SALE
439 Sq. yards 3floors Independent building (Total 9400 Sft) for sale East facing at MVP COLONY
✆ 9848614423, 7732003366

కేవలం 55 లక్షలకే కమర్షియల్ ప్రాపర్టీ 25,000/- రెంట్ కలదు. మరిన్ని వివరాలకు సంప్రదించండి. ✆ 7013099505.

Vizag: 615 S.Ft. Comm/ Office Space Sale, Bathroom, 100 S.Ft. Car Parking 3rd Floor in Vasavi Plaza Opp: Chitralaya Inox: ✆ 94405 84266/ 94913 99689.

LEASE

GENERAL

Tolet/ Long Lease Commercial Space 4000 Sft. for Office/ Bank/ coaching Center. Entire 2nd Floor, Dabagardens Rd. Prakasaraopeta. 9000581678, 8096244442.

LAND FOR LEASE
1.5 Acres Land for lease at AGANAMPUDI, Rajivnagar Road, Opp: Suguna steels
✆ 9299707735

విజయనగరం జిల్లా దగ్గర, చీపురుపల్లిలో మంచి రన్నింగ్ కండీషన్లో ఉన్న సా మిల్లు ఒక ఎకరా స్థలంలో అన్ని సౌకర్యాలతో లీజుకు కలదు ✆ 9985914225.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

LEASE / RENT
2000 Sft. Ground Floor Building for Commercial use at MARRIPALEM VUDA LAYOUT, EPFO ROAD, VIZAG
✆ 9849693499

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, super-markets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

Parawada Main Road 1700 Sft. each Floor under Construction for Long Lease. Suitable for Banks/ Showrooms etc. 9849261662.

350 Sft Dr. Chamber, Vizag Doctors, Pravallika residency, Nr. Collector Office Bus Stop Visakhapatnam. Ph: 8885021501, 9502093791.

1800 Sft Ground floor perfect for Play School or Offices Prime location. Nr. S.F.S. School, Midhilapuri VUDA Colony, Madhurawada. Ph : 8886182266.

1200 Sft. Ground Floor & 1350 Sft. Ground Floor & 1500 Sft. 1st & 2nd Floors Office purpose & 7500 Sft. Ground Floor at Autonagar 'B' Block. Suitable for Godown, Manufacturing all Industry purpose for Lease/ Rent. Contact: 9704012866, 7760232232.

For Rent/ Long Lease Industrial Building in Autonagar East Facing on 100 Ft. Road G+1 Industrial Building. Suitable for Workshops, Godowns or Manufacturing Units. Contact: 8328562666.

1Acre Land for rent, any Small/ Large Industries, any Companies, bore available, 3 Sheds, 3 Phase current @ Pinagadi, 5KM from Vepagunta. ✆ 9398080750.

2.5 Acres Land for Lease/ Rent at Pulaparthi Highway Anakapalli Dist. Contact Sundari 9866865498.

LEASE / RENT
(1) Well equipped Multi Speciality Hospital 27,000 Sft. in prime area in CBM Compound (Five Floors), Vizag
(2) 4,500 Sft., 2nd Floor for Hospital established (IVF) Lata Hospital, Old Gajuwaka.
(3) Green City Villa - 106 Fully furnished, 6 Bed Rooms at Autonagar. Suitable for Guest House / Residential.
MARKETING SUPERVISOR REQUIRED
✆ 9440200224

WANTED

GENERAL

Wanted Site for Development with City Limits upto 1000 Sq.Yds. also undertake constructions in your own site as per you plan Raghavendra Builders. ✆ 9848119567, 9037899999.

Wanted Immediately Site/ Building for Corporate College, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or RTC Complex area. Ph: 9395111133.

WANTED SITE
Urgent Requirement for long lease Minimum 500 Sq. Yds to. (70×70 feet) with in GVMC City limits preferred areas :
1. Appugarh MVP to IT Sez 2. Paradesipalm to Gajuwaka.
3. Seethammadhara to Madhavadhara.
✆ 92901 05555

విశాఖపట్నం సిటీ పరిధిలో 100 చ॥గ॥ లేక 60 చ॥గ॥లు స్థలము కావలెను. సంప్రదించండి: 7075093400, 9182069643.

పెందుర్తి- పరిసర ప్రాంతాలలో జనచైతన్య-సాయివిజయ, సాయిప్రియ, GPR మొదలగు లేఅవుట్‌లలో వుడా/ పంచాయతీ స్థలములు అమ్మదలచినవారు సంప్రదించండి: 8247871797.

PROPERTY FOR SALE

GENERAL

5 Cents House Site For Sale with Clear Title in Narsipatnam. ✆ 8328354553

East Facing 2 adjacent 16 x 50ft & 64x50ft with shops Akkayyapalem Main Road 2Rd Corner Single / Combined Immediate Reg. direct buyers only. ✆ 9849801281

LEASE/ SALE

GENERAL

SALE/ LONG LEASE
382 Sq.yds with three floors Building, East facing - 7000 sft, Beach View, Sagara Durga Hospital Back Side.
Contact : 9493955455, 8985403479

LAND REQUIRED

GENERAL

LAND REQUIRED
Site Up to 330 Sq.Yds For Out Right Purchase Or For Development Yendada/ Madhurawada/ Sai Priya Layout/ PM Palem Or Mithilapuri Layout.
✆ 9090363659, 9803630363

TO LET

BEACH ROAD

Flat for Rent in Kirlampudi Layout 3 BHK 1650 Sft 5th Floor with Beach View @ Sneha Towers. ✆ 9866413333.

A 3BHK Flat in Beach Road, Vizag is available for Rent @Rs 30,000/P.M. for Bank / Company Executive's Residence Call: - 94402 24034 / 96422 10077 / 98484 98096

3BHK Furnished /Unfurnished Flat Available near RK Beach for Rent. Contact: 9848640500.

JAGADAMBA

1600 Sft. Commercial Space for Rent @ Dabagardens, Opp. Pioneer Shoes. Contact ✆ 7710846999.

KOMMADI

3 BHK for Rent North facing, 1450 Sft., Car Parking, Semi Furnished @Vasant Vihar, Kommadi, Gayatri Engg, College Road. ✆ 9701347893.

MADHURAWADA

Indp Building 3 floors 7500 Sft Total (or) Floor wise semifurnished for Hostels, Govt Office/ Multy @ PM Palem Cricket Stadm. ✆ 9989992051.

RUSHIKONDA

3200 Sft 3 BHK Flat for Rent @ Rushikonda Beach Road with 2 Car Parking, 3rd Floor, Sudhir Nivas, Maruthi Nagar. Ph: 8291989919.

4 BHK Independent House for Rent Near VUDA Row Villas @ Pedda Rushikonda. For Families Only. Ph: 9441032890

GENERAL

3BHK Flat with Full Furniture in LB Colony for Company Guest House/Residence. Cont: 8500615905

FOR RENT
2 BHK, 3 BHK, 4 BHK FLATS Fully Furnished with TV, Fridge, Washing Machine, AC and Modular Kitchen with all amenities for RENT for Guest House, Office, Companies etc.,
One km from Railway Station, Vizag.
9885026216, 6302043534

Newly Painted Flat Eswar Gudipaty Resi, Ready to Occupy, Vizag Beach Road, Nr. Girijan Corporation Arabica Coffee Shop, Approx 1850 Sft, Sea View 2 Car Parks. ✆ 7702423699.

2BHK Fourth Floor with Car Park Eswar Gudipaty Residency Ready to Occupy Vizag Beach Rd, Nr. Girijan Corporation Arabica Coffee. ✆ 7702423699

For Rental 5B 601 3 BHK Semi Furnished Flat per floor with 1690 sft northeast facing at Madhurawada, Visakhy Sankalp west winds gated community ready for occupancy. ✆ 96529 31313.

COMMERCIAL

AKKAYYAPALEM

To-Let 1st Floor- Office 700 Sft at Akkayyapalem Opp Gowri Kalyan Mandapam, 80 Feet Road. ✆ 8008538129.

2 Floors, 5000 Sft, Suitable for Corporate Off., Banks, Departmental Stores Opp. Sub-Reg. Office, Akkayyapalem. Cont: 9676363999.

AUTONAGAR

Commercial Space 17000 sft East face, Separate Water, Current, with a Separate Transformer, VDF Flooring, 3 Shutters Bays for Loading/Unloading, 7000 sft Parking @ Gajuwaka, Autonagar vizag. ✆ 9100480158

BHEEMILI

10 DBBR flats suitable for group housing / coaching center hostel etc., at Bhimili Anandavanam road point. Cont: 9493026234, 9515725367.

MADHURAWADA

Commercial Space - Rent G/F: 2800 Sft, 2/F 3000 Sft for any commercial usage, Nr. Carshed, Opp. Jaatara, NH-16, Madhurawada Jn. Ct: 9908483664, 9393923672.

1740 Sft commercial space for rent at 3rd floor, MJR Residency, HIG-34, HB Colony, PM Palem Main Road, Vsp. Ph:9177401993.

PENDURTHI

6000 Sft Comm Space Suitable for ware house & all commercial shouwrooms @ Opp. Laxmikanth Theatre, Pendurthy. ✆ 9346599693.

Continued on Page No 10

PRIME LAND FOR SALE @ VISAKHAPATNAM
8 ACRES LAND FOR SALE @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
Contact : 96662 94443
E-mail : csvppl@gmail.com

Comfort & Luxury living

DELUX FLATS FOR SALE
ALL 3 BHK, 1700 SFT
@VENKOJIPALEM VISAKHAPATNAM
10.5' feet hight slabs
Individual walls
100% Vaastu and ventilation
150mtrs to high way
North and East facing
RERA APPROVED
SVR MAJESTIC
✆ 9849369670, 9959971100

VMRDA APPROVED PLOTS AP RERA
LP No : 12/2025/1167/VMRDA/DPMS
For SALE
Vishnupuram PHASE 3
@ RAVADA
Close to BHOGAPURAM Airport, Visakhapatnam

Siri Infra
Bank Loan Facility ♦ Spot Registration
Ph: 98481 64666, 88973 47423

MVV GREEN FIELD
LIVE THE PRIME LIFE
READY TO MOVE NO GST
Premium Gated Community



YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
JUST RS. 5999/- SFT ONLY
✆ 95179 91799

MVV&GV SUNRISE NO GST READY TO OCCUPY

₹ 60,00,000/- onwards. 1595 sft
3 BHK FLATS 1595 to 2258 Sft. RTC Colony, MADHURAWADA
✆ 98489 16600

MVV GV THE GRAND 75+ TOP TIER AMENITIES

MEGA LUXURIOUS GATED COMMUNITY OF ANDHRA & TELANGANA
Resort Style - Lifestyle - Status Symbol
24 months NO Pre EMI
BOOK WITH JUST ₹ 1,00,000/-
✆ 98489 16600 / 99486 61600
NEAR CRICKET STADIUM, MADHURAWADA,

(c) eenadu

మార్గదర్శకాల అమలుకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

విశాఖపట్నం, న్యూస్‌టుడే : పంచాయతీ అభివృద్ధి సూచిక (పీఏఐ) అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ సీఈఓ నారాయణమూర్తి కోరారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో 'పీఏఐ'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పీఏఐలో పొందుపరిచిన 22 సూచికలు అమలు చేయాలన్నారు. డీపీఆర్‌సీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ... పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది జాతీయస్థాయి అవార్డులు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, డీపీఓ ఎంవీ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీపతి, డ్వామా ఏపీడీ పూర్ణిమాదేవి, ఉద్యానవన అధికారిణి బి.శ్యామల, ఎంపీడీఓలు, ఆయా మండలాల డిజిటల్ సహాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఎనస్తీషియాకు ప్రాధాన్యం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ చిత్రంలో ఐఎస్ఏ ప్రతినిధులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మత్తు వైద్యులు ప్రధాన భూమిక పోషిస్తారని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అన్నారు. పీఎంపాలెం వైజాగ్ కన్వెన్షన్‌లో రెండు రోజులు జరగనున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియా (ఐఎస్ఏ) దక్షిణ మండల రాష్ట్ర వార్షిక సదస్సును శనివారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా సదస్సు నిర్వహణ ఛైర్మన్ రాజశేఖర్ ముఖ్య అతిథితో పాటు ఐఎస్ఏ జాతీయ, వివిధ రాష్ట్రాలకు చెందిన కమిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. సీపీ మాట్లాడుతూ... వైద్య రంగంలో ఎనస్తీషియా ఎంతో ప్రాముఖ్యత కల్గిన విభాగమన్నారు. ఆధునిక ప్రపంచంలో వైద్య విధానాల్లో వస్తున్న నూతన పోకడలు, సాంకేతిక అంశాలపై వైద్యులతో పాటు పీజీ విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ఐఎస్ఏ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బాలవెంకట్, బాజువా మాట్లాడుతూ... ఆయా చికిత్సల సందర్భంలో రోగికి నొప్పి లేకుండా మత్తు ఇవ్వడంతో పాటు తిరిగి యథాస్థితికి తీసుకురావాలన్నారు. ఇందుకు సంబంధించిన అంశాలపై నిర్దిష్టంగా తెలుసుకోవడం వైద్యుల ప్రధాన కర్తవ్యమన్నారు. ఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు సదస్సు ప్రాధాన్యత, వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. పలువురు వైద్యులు తాము రూపొందించిన పత్రాలను నిపుణులకు వేదిక ద్వారా సమర్పించారు. యువ వైద్యులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం సీపీని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఏపీ, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారు 1,300 మంది మత్తు సంబంధిత ప్రముఖ వైద్యులు, నిపుణులు, పీజీ విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద వెంటిలేటర్స్, మత్తు యంత్రాల సామగ్రి విక్రయాలు, కొత్త యంత్రాల పనితీరును వైద్యులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐఎస్ఏ జాతీయ మాజీ అధ్యక్షులు ఠాగూర్, చక్రరావు, కామేశ్వరరావు, కుచేల్‌బాబు, భీమేశ్వరరావు, ఏపీ మాజీ అధ్యక్షులు మోహన్‌భాస్కర్, వేణుగోపాల్, బి.వి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ పూర్ణామార్కెట్, టౌన్‌కొత్త రోడ్డు, డాబాగార్డెన్స్, ఆర్టీసీ కాంప్లెక్స్, గురుద్వారా, మద్దిలపాలెం వరకు కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి జగన్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

క్రీడా రంగానికి కోదండరామయ్య సేవలు నిరుపమానం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్రీడా రంగానికి ప్రముఖ వాలీబాల్ కోచ్ శ్రీరామనేని కోదండరామయ్య అందించిన సేవలు నిరుపమానమని పలువురు వక్తలు కొనియాడారు. కోదండరామయ్య జ్ఞాపకార్థం ఆతని కుమారుడు శ్రీరామనేని శ్రీధర్, కుటుంబ సభ్యులు రూ.2.50 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని శనివారం అధికారికంగా ఏయూకు అప్పగించారు. దీనికి సంబంధించిన పత్రాలను వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావుకు అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను వీసీ సన్మానించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ కోదండరామయ్య ఔదార్యం, సహాయం చేసే గుణం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య ఎ.నరసింహారావు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య షారోన్ రాజు, కోదండరామయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో పత్రాలను చూపుతున్న రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, శ్రీరామనేని శ్రీధర్

బోట్ల పర్యవేక్షణపై శ్రద్ధ

ట్రాన్స్‌పాండర్ పరికరం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లో చేపల వేట సాగించే బోట్లకు అమర్చిన ట్రాన్స్‌పాండర్ పరికరాలను 'ఆన్'లో ఉంచాలని జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.లక్ష్మణరావు శనివారం ఓ ప్రకటనలో సూచించారు. చేపలరేవులోని 684 బోట్లకు 100 శాతం రాయితీతో ట్రాన్స్‌పాండర్లను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ఇవి వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరికరమని, నావికాదళ యాప్ ద్వారా బోట్ల వివరాలు తెలుసుకునే వీలుంటుందన్నారు. వీటి ద్వారా సముద్ర జలాల్లో ఉండే ఫిషింగ్ బోట్ల స్థితిగతులు తెలుసుకోవచ్చన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బోట్లకు అమర్చిన పరికరాలను ఆన్ చేసే ఉంచాలన్నారు.

మత్తు మందులు విక్రయిస్తున్న దుకాణంపై దాడి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నంలోని ఓ ప్రైవేట్ మెడికల్ షాప్‌లో మత్తు కలిగించే మాత్రలు వైద్యుల సిఫార్సు లేకుండా విక్రయిస్తున్నారు. శనివారం నగర టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పలుత కలిసి దుకాణాన్ని తనిఖీ చేశారు. డికాయ్ ఆపరేషన్ ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించుకున్నారు. మెడికల్ షాప్‌లో ఉన్న మందులు సీజ్ చేశారు. దుకాణదారుని లైసెన్స్ సస్పెండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుకాణంలో మందులు తనిఖీ చేస్తున్న అధికారులు

సమయం లేదు..'గిరి' చుట్టూ సమస్యలే!

★ గుణపాఠం నేర్వని అధికారులు
★ భక్తులకు ఏటా తప్పని అవస్థలు

ఈనాడు, విశాఖపట్నం

సింహాచలం అప్పన్నస్వామి గిరి ప్రదక్షిణకు ఎంతో విశిష్టత ఉంది. భక్తులు స్వామి నామస్మరణ చేస్తూ 32 కిలోమీటర్లు దీక్షతో నడుస్తారు. ఈ మహోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాది మంది తరలివస్తారు. ఈ ఏడాది జులై 9న ఈ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముంది. గతంలో ఎదురైన లోపాలు పునరావృతం కాకుండా పక్కాగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉత్సవానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉంది. ఇప్పటికీ పనులు వేగంగా జరగడం లేదనే విమర్శలొస్తున్నాయి. అధికారులు సమీక్షలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గతేడాది గిరి ప్రదక్షిణలో భక్తజన సందోహం

అర్ధరాత్రి దాటిన తర్వాతే అవస్థలు: గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు దారి పొడవునా వందలాది స్వచ్ఛంద సంస్థలు పలు రూపాల్లో సేవలు చేస్తాయి. తాగునీరు మొదలు, మజ్జిగ, మందులు, అల్పాహారం, భోజనాలు అందజేస్తుంటాయి. దీంతో అధికార యంత్రాంగం కొంత ఉదాసీనంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి దాటాక సౌకర్యాలు లేక నడిచే భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొన్ని చోట్ల తాగునీరు కూడా దొరకని పరిస్థితి. ఈ ఏడాది అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

వీధి దీపాలు, మరుగుదొడ్లు కీలకం..: గతేడాది 32 కిలోమీటర్ల మార్గంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో భక్తులు చీకట్లో నడవాల్సి వచ్చింది. కైలాసపురం కూడలి నుంచి ఎస్‌జీఓస్ కాలనీ బస్‌స్టాప్ వరకు ఒక్క వీధి దీపమైనా వెలగలేదు. అలాగే హనుమంతవాక, అప్సర హోటల్, అక్కయ్యపాలెం ఏరియాలో కొన్ని చోట్ల ఇదే స్థితి తలెత్తింది. ఇప్పటికీ ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయడం లేదు. ★ భక్తులు సీతమ్మధార, మాధవధార ప్రాంతాలకు చేరుకునే సరికి అర్ధరాత్రి 12గంటలవుతుంది. ఆ సమయంలో తాగునీరు, మరుగుదొడ్ల సమస్య ఎదురవుతోంది. గత ఏడాది సీఎంఎస్ క్వార్టర్స్, కైలాసపురం, బర్మాక్యాంపు వద్ద ఆయా సౌకర్యాల్లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీతమ్మధారలో రోడ్డు పక్కనున్న కార్యాలయాల్లోని మరుగుదొడ్లను వినియోగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఏడాది 500 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ హాజరయ్యే భక్తుల సంఖ్యకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నౌకాదళ భద్రతపై వార్షిక సమీక్ష

విశాఖపట్నం, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన భద్రత అంశాలపై రెండురోజుల పాటు కొనసాగిన వార్షిక సమీక్ష ముగిసిందని నేవీ వర్గాలు శనివారం తెలిపాయి. దక్షిణ నౌకాదళ కమాండ్ కొచ్చిలో జరిగిన సమీక్షలో దేశంలోని అన్ని నేవీ కమాండ్లతోపాటు అండమాన్ అండ్ నికోబార్ కమాండ్‌కు చెందిన ముఖ్యఅధికారులు భాగస్వామ్యం అయినట్టు పేర్కొన్నాయి. వార్షిక సమీక్షలో భద్రత విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించారు. దక్షిణ నేవీ కమాండ్ వైస్ అడ్మిరల్ వి.శ్రీనివాస్, జాతీయ భద్రత సంస్థ కమిటీ ఛైర్మన్ వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో పాల్గొన్న నేవీ కమాండ్ ముఖ్య అధికారులు

జీఎస్టీతో ఆర్థిక స్వచ్ఛత

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వస్తు సేవల పన్ను(జీఎస్టీ) విధానంతో దేశంలో ఆర్థిక స్వచ్ఛత ప్రారంభమైందని సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ టి.విశ్వేశ్వరరావు అన్నారు. జాతీయ జీఎస్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ద్వారకానగర్ గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో కామర్స్ విభాగం, అకౌంటింగ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. జీఎస్టీ సీనియర్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ డాక్టర్ కేవీ మోహన్‌రావు మాట్లాడుతూ... విదేశీ మార్కెట్లలోనూ జీఎస్టీ ప్రాధాన్యం పెరిగిందన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. అకౌంటింగ్ మైండ్స్ సంస్థ సంచాలకులు సూర్యప్రకాష్, కళాశాల సంచాలకులు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

EENADU Classifieds

TO LET

COMMERCIAL

SEETHAMMADHARA

Commercial Space 2 Floors Each 2000 Sft. for Rent/ Lease. Seethammadhara NRI Road, Opp. HDFC Bank for Office. Bank MNC. Ready to occupy. 9014171258, 9246622197.

Office Space to Rent 2500 Sft at Gurudwara, Near Highway. Contact: 9502142808, 6300889585.

YENDADA

ప్రీమియం ఆఫీస్/ షాప్ స్పేస్ అద్దెకు కలదు. ఎండాడ మెయిన్‌రోడ్, KP ICON, 2. 125 చదరపు అడుగులు, మొదటి అంతస్తు, కార్నర్ యూనిట్ (రెండు రోడ్లకు ఫేసింగ్), 2 ప్రైవేట్ టాయిలెట్లు, 2 డెడికేటెడ్ కార్ పార్కింగ్‌లు, అత్యద్భుత విజిబిలిటీ & ఫుట్‌పాల్ ఉన్న ప్రదేశం, ఆఫీసులు, షోరూమ్స్, రిటైల్‌కి పర్ఫెక్ట్ స్పేస్. సంప్రదించండి. ✆ 9592512432/ 9849115856.

GENERAL

TO-LET For Commercial space Office/ Clinics Purpose New 3BHK Semi Furnished Flat no. 401, M.V.V. Neeladri Building, Nr. Laya Medical Center, Z.P. Road, Nr. Collector Office Junction. Ph: 9985293023

FOR RENT

Address: Near: Vizag Collector Office, Official Colony, 3rd Line, 1st Building Stilt + 4 Floors, 2100 Sft EACH FLOOR
Suitable for: Commercial, Medical, Hospitals, Labs Surgical & Hotels
Contact: 97050 75802

WANTED

GENERAL

Require commercial property on lease with 15 to 50 rooms in Vizag for lodge business. call: 7064140007

SECOND SALE

Sell & Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty & Co., Nehru Bazar, Dwk. ✆ 0891-2798616, 2563759.

ICE Cream Frizer 2no's Milk Cooler 1no is one year old good cond Voltas Company is for sale. ✆ 9989992051.

వైజాగ్ సీతమ్మపేట దగ్గర బట్టలు షాప్‌కి సంబంధించిన ఉడ్ కబోర్డ్స్, క్యాష్ కౌంటర్స్, టేబుల్స్, పర్నిచర్ కబోర్డ్ అమ్మకానికి కలవు. ✆ 9441886570, 8919483306

హాస్టల్ బెడ్స్ Iron Cots (Double) 6x3 40 Nos. Wooden Cots 6x4(D) 20 Nos. ✆ 8639087452 /9392477156.

JOBS

Wanted Marketing Manager, 5 Year Experience in MS (ERW), Iron Coil Pipes, Best Pay & High Incentives Cont : 9666341234.

A Fast Growing Org. Reqd M/F (1) Chief Manager. (2) Office Incharge. Qlf: Retd/ Would be Retd /VRS in Any Dept. Package: 80,000 - 1,30,000. Note: Above Position & Package Decides in Interview On: 6, 7 July. ✆ 8790210099 / 9182552584.

Golden Opportunity for Retd. Employees, Teachers, House wifes, Students in Real Estate Marketing. Monthly Income 50K-2 Lakhs ✆ 9346770350

Wanted Sr. Accountant with proven expertise & strong financial acumen for reputed Shipping & real estate company, Vizag. Mail: raamanavv@gmail.com/ 9959535016.

ASTRIUM SOLAR SOLUTIONS (Solar panel installation company) Seethammadhara, Vizag Braches: Ongole, Tirupati, URGENT REQUIREMENT ❖SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives ❖TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives WhatsApp / Contact on 9381403737, 8019923737

Required 4 to 6 Yrs. Experience Civil Construction Project Manager, Billing Engineers & Site Engineers. Location: Parawada & Atchuthapuram. inarprojects@gmail.com

Teak Farm Supervisor for 100 Acres Land in Narsipatnam. Hindi speaking essential. Best salary & Perks. Contact: 8099999007.

Warden's (M/F) Qual: Any Degree & PET (M/F), Qual: B.P.Ed. (OR) D.P.Ed. Contact: 8008083353, 7799772299, 8331865609, Email: balajee.edu@gmail.com

Wanted Godown Boy and Accountant with Tally, Minimum Experience @ Dabagardens, Vizag. Ph: 9885721646

Ora Motors Pvt. Ltd., Requires for its 2&3 Wheelers Showroom, Sales Executives, Team Leaders in VSP-City, Gajuwaka, Pendurthi, Madhurawada. Contact: 9281043702.

Wanted Lady Teachers Subj: Computers, Social, Maths, Science Contact: M.S.M (E.M) School. Ph: 6305617721, 9391588015

Wanted Telecallers & Marketing Managers for Corporate Ltd. Company. Eligibility 26 Years & above. Priority will given to the people who worked on any respected Govt./ Private/ Central/ Retd. Insurance & I.T. Sector. Con: K.Uma Maheswari. Phone: 7680083117.

Wanted Interior Executives Qlf: Marketing with exp. interior & products services Yendada Vizag. ✆ 9848888810.

Wanted Civil Diploma holder having exposure to CAD and total station survey works. Krishi Engineers. Sarma: 9848139088.

Wanted Field Executives, Managers & Supervisors to Work in a Reputed Pickles Company. No Age limit (M/F), Ushodaya Jn., MVP. ✆ 9032781155.

Wanted Female Sales Executive for a Auto Mobile Show Room at Muralinagar NH5, Nr. D-Mart, Sal : 10K to 15K ✆ 9866234562.

Walk-in- Recruitment in an Estd. Org. (Visakhapatnam) Positions; *Chief Managers. Qlf.: M/F, Retd. in any Dept./ Sector. Yearly Package: 12 Lakhs. *P.R.O.'s: M/F any Degree (Age above 30) Yearly Package: 9 Lakhs. *Front Office Executive: Only Females. (Age above 30) Salary: 50,000/- P.M. One Year Exp. in any Business/ Dept. Interview Date: 6-7-2025. 6281152517, 8074402058.

Wanted Fresh/ Experienced Sales Engineers (B.Sc./ B.Tech./ Diploma) for Marketing Industrial Boilers, Water Treatment Plants & Chemicals of Thermax Make. E-mail Id: am.vizag@gmail.com Ph.: 7093457605.

Wanted Front Office Receptionist. Good Communication & Good Hand Writing. Experienced/ Freshers. Salary upto 10,000/- Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

We're from Arshiya Travels for Telecalling & Data entry. We need a Receptionist who has a Minimum Experience in MS-Office Tools can handle Computer very well. Ph.: 9985065062.

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Lecturer in Computer Science (Full / Part Time) 2)Lecturer in English (Full / Part Time) 3) Computer Operator (Exp.) Sree Kasyap Jr & Degree College, Day & Night Hospital Road Ramatalkies ✆ 7799855111.

Work @ Bech Road. Computer Operator (F) - Part Time ; Building Maintenance Supervisor. Send Bio Data to: afaiss@hotmail.com.

Wanted Sales Executives (3yrs Exp.) for Newly Opened in Vizag Attractive Salary & Growth Opportunities Offered Cont: Mr. Suresh ✆ 8074233155.

Sales Executive for Centrifugal Pumps / Valves industrial products with 2 to 3 yrs experience required for office located in Autonagar, Gajuwaka. Experience of commercial building sales is also ok. Apply to suresh@nuwayengg.com or whatsapp resume to ✆ 9948255665.

M/F with good communication skills, tuition teachers also can apply, work from home available with good package. ✆ 9966000915.

Wanted M/F Technicians & System Operators. Computer Knowledge & Two Wheeler must. Contact : Santhoshi ✆ 8500633373.

Reputed Diagnostics Lab Wanted Medical Marketing Representatives & Video Editors (After Effects Expert) ✆ 9063943550.

Wanted Managers, Telecallers, Accountants, Mechanics, Helpers to work in Royal Enfield, Anakapalli Store. 99897 63606, 90005 33778.

WANTED PA For Political office with Good letter drafting and Computer knowledge P JAGADISH Seethammadhara, Vizag ✆8639268687

WANTED IMMEDIATELY 1) CIVIL ENGINEERS - 21 2) MECHANICAL ENGINEERS - 18 3) ELECTRICAL ENGINEERS - 15 Eligibility: Diploma/B.E./B.tech/B.Sc. Address : SGIT, Dwarakanagar, Visakhapatnam-16 Send your Resumes to ssbihshr@gmail.com

SIP (P) Ltd. లో నూతన ప్రాజెక్ట్‌ల నందు పనిచేయుటకు *Sr. మేనేజర్స్ (M/F)-5, *చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్ (M/F)-10, *డిజిటల్ మార్కెటింగ్ స్టాఫ్ (F)-2. అర్హత: 30 సం॥లపైన, స్టేట్, సెంట్రల్ & ప్రైవేట్ (Retd./ VRS) బ్యాంక్, ఇన్సూరెన్స్ ఎడ్యుకేషన్ & IT సెక్టార్స్ నందు వర్క్ చేసినవార్కి ప్రాధాన్యత. జీతభత్యాలు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. సంప్రదించండి. 9293740408.

వైజాగ్‌లో ప్రముఖ సంస్థ కొరకు మేనేజర్స్ (M/F) కావలెను. రిటైర్డ్ /VRS /గృహిణులకు ప్రాధాన్యత. ఆదాయము 1 లక్ష వరకు. సంప్ర: 9441336199.

ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్ Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం. శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 7842125628.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

ప్రముఖ పేరు పొందిన కంపెనీలో పనిచేయుటకు Rtd, Housewives, Telecallers, M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్రదించండి : Lakshmi - 7330799416.

ఎలిఫెంట్ రెస్టారెంట్‌లో హకీంపేట హైదరాబాద్ క్యాషియర్లు టిఫిన్ చైనీస్ తందూరి పికిల్ మాస్టర్లు హౌస్‌కీపింగ్ స్త్రీలు పురుషులు ఫ్రీ భోజనం వసతి. 8885906444.

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో సెంట్రల్ & స్టేట్ వివిధ సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు జూనియర్ & రికార్డ్ అసిస్టెంట్స్, DEO's, బుకింగ్ & కమర్షియల్ క్లర్క్స్, గేట్ మెన్, ట్రాక్ మెన్, అటెండర్స్, అనౌన్సర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. Q : 10th. Inter, ITI ఆల్ ట్రేడ్స్, డిప్లొమా, B.Tech ఆల్ ఎనీ డిగ్రీ, PG, MBA, MCA - M/F జీ : 18K to 46K Age : 18 to 42 ✆ 9030022830.

ప్రముఖ కాఫీ షాపులో పనిచేయుటకు Staff (స్త్రీ /పు) కావలెను. సంప్ర : సంపత్ వినాయక టెంపుల్ ఎదురుగా, విశాఖపట్నం. ✆ 80748 77663, 79937 12165.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

WANTED Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field. And also want ⋆ Super Stockist ⋆ Distributors and ⋆ Marketing Executives all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income. Contact Ayuna Health of Science Head Office: Hyderabad www.ayunaorganic.com ayuna@bisampharma.com ✆ 8341559434.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రియల్ ఎస్టేట్‌లో 26 సం॥ అనుభవం గల భూమాత గ్రూపులో డిప్యూటీ డైరెక్టర్స్ -2, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ -2, ప్రాపర్టీ అడ్వైజర్స్ -5. VZM, వైజాగ్ బ్రాంచిల్లో కావలెను. LIC, చిట్స్, రిటైర్డ్ పర్సన్స్ - M/F. సం॥ 9912411477.

ప్రముఖ ఎలక్ట్రికల్/ హోమ్ అప్లయన్స్ షాపులో పనిచేయుటకు టెక్నీషియన్స్, మెకానిక్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9247267699.

ద్విచక్ర వాహన ఫైనాన్స్ సంస్థనందు అనకాపల్లి పరిసర ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. మంచి జీతం, ఇన్సెంటివ్. Cell: 91337 31415, 83090 14336.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

శివార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 8977731868.

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను (Age: 40 yrs.) & వైజాగ్ సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను & ఆఫీస్ స్టాఫ్ (Male) Age: 35, (కంప్యూటర్ నాలెడ్జ్) పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ TA ఇవ్వబడును. రాఘవ ఆటో ఫైనాన్షియర్స్, దొండపర్తి, వైజాగ్. ✆ 7680880513, 9100902198.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ త్వరలో విశాఖ సిటీ సెంటర్ మద్దిలపాలెంలో ప్రారంభించబోతున్న కార్పొరేట్ ఆఫీసులో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ సిబ్బంది కావలెను. టీమ్స్ వున్న సీనియర్స్ & రిటైర్డ్ ఎంప్లాయీస్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 9032002299.

డ్రైవర్ కావలెను. 3-5 సంవత్సరాల అనుభవం, స్థానిక నివాసితులకు ప్రాధాన్యత. ప్రాంతం: వేపలుప్పాడ. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించగలరు. ✆ 8977910199.

బ్యూటీ సెలూన్‌నందు పనిచేయుటకు 30 సం॥లలోపుగల మహిళలు కావలెను. అనుభవం అవసరం లేదు. వసతి సౌకర్యం కలదు. జీతం: 16,500 + PF, ESI. ✆ 9347168811.

TVS షోరూమ్ అనకాపల్లి నందు పనిచేయుటకు ఆటోమొబైల్ రంగంలో అనుభవంగల మేనేజర్స్, అకౌంటెంట్ కావలెను 20000/- - Inct. ఇవ్వబడును. ✆ 8341546429.

MVPలోగల ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెజ్ & నాన్‌వెజ్ మాస్టర్ (Veg & Non Veg) & Waiters (వెయిటర్స్) కావలెను. సెల్: 6301169467, 8247721345.

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

AP రియల్ ఎస్టేట్‌లో 26 సం॥ల అనుభవం కల్గిన భూమాత గ్రూపులో పనిచేయుటకు ఫుల్/ పార్ట్ టైమ్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. జీతం+ ఇన్సెంటివ్. ఫోన్. 7032871499.

సిరిపురంలో బెలూన్ షాపులో సేల్స్ చూసుకొనుటకు అమ్మాయి కావలెను. జీతం: 8,000/- నుండి 15,000/- వరకు. వసతి సదుపాయం కలదు. 9490925599, 9154708090.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీలో పనిచేయుటకు B.Tech./ Dip Civil Dip./ ITI ఎలక్ట్రికల్ 6 Months to 2 Yrs. అనుభవం గల Male క్యాండిడేట్స్ కావలెను. ✆ 8143119966.

LIC ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్ & బెనిఫిట్స్ పొందండి. అర్హత: 10th/ ఆపైన, స్త్రీ/ పు, ఫుల్/ పార్ట్‌టైమ్ సంప్ర॥ ✆ 9491478414.

సుజాతనగర్ అగనంపూడిలో రెడీగా ఉన్న అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్‌ను సేల్ చేయుటకు అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలి కాలర్ (F) కావలెను. ఫోన్ : 7780459699

Male Excutives కావలెను ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ వైజాగ్‌లో ఫీల్డ్ వర్క్/ ఆఫీస్ వర్క్ చేయుటకు జీతం: 10,000. సంప్ర: 9849189764.

★దత్తసాయిపీఠం పిఠాపురం ★ ★ ఏజ్ 35 టు 50 సం॥ల మధ్య హిందూక్యాంపులో ఉండి ప్రచారరథంతో పాటు సర్వదేవతా యంత్రములు ఆర్డర్స్ బుకింగ్ చేయగల టాలెంటెడ్ మార్కెటింగ్ మెంబర్స్. పికప్ సాలరీ 20,000/- శ్రీరాం, భోజనం, వాహనం, డైలీ ఇన్సెంటివ్. ✆ 96185 29687.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషెంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

వాచ్‌మెన్ కావలెను: MVP ఉషోదయ జం. లాసన్స్ బే కాలనీ, విజేత సూపర్ మార్కెట్ వెనుక, గెడ్డ ప్రక్కన గల శ్రీనిలయం అపార్ట్‌మెంట్ కోసం. ✆ 8885516379

డ్రైవర్స్- హెవీ వెహికల్/ బ్యాడ్జ్ కలవారు మారికవలసలో కోళ్ల ఫారం నుండి కోళ్ళు వ్యానులో (407) రాత్రి సమయంలో నడిపే డ్రైవర్స్ కావలెను. ✆ 9440611329, 9951853379.

బ్యాంక్, డాక్‌యార్డ్, ఫార్మా కంపెనీ, APEPDCL, సబ్ స్టేషన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీకి Q : 10th to Degree, ITI, Diploma, B.Tech, MBA ఆల్ బ్రాంచెస్ స్టాఫ్ కావలెను. జీ : 15K to 50K ✆ 8179805919.

వైజాగ్ నేవల్ డాక్‌యార్డ్‌కి హెల్పర్స్, ఫిట్టర్స్, ఫైర్‌మెన్, ట్రాఫిక్ గైడ్స్ (ఔట్ సోర్సింగ్ జాబ్స్) డేటా ఎంట్రీ స్టాఫ్, సూపర్‌వైజర్స్, డిప్లొమా, B.Tech స్టాఫ్ కావలెను. జీ : 10K to 40K ✆ 8179530248.

ప్రముఖ వెహికల్ ఫైనాన్స్ కంపెనీలో పని చేయుటకు అనుభవజ్ఞులైన బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ క్రింది ప్రాంతాల్లో కావలెను. ఏరియాలు : చోడవరం, కొత్తవలస, పెందుర్తి, విజయనగరం. టెలీకాలర్ / కంప్యూటర్ ఆపరేటర్ లోకల్ బ్రాంచ్‌లో పని చేయుటకు కావలెను. & టాటా యోధ క్రూక్యాబిన్ నడుపుటకు డ్రైవర్లు కావలెను. సం॥ 8977631919.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

WANTED PUBLIC RELATION OFFICER, NURSING FACULTY Qualification: Any Degree pass/fail With 2 wheelar, Fresher's also eligible BOLLINENI MEDSKILLS VSP. ✆7995013422

MARKETING/ SALES

Wanted PRO's / marketing staff for a reputed residential school in visakhapatnam. Contact - 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

Wanted Qualified Teachers for (VIII-X English, Physics, Biology Social Telugu, Hindi) & (LKG-Grade 5, Hindi, Eng, EVS) Little Garden School, Town kotha Road. ✆ 9848697336, 8341142217.

Wanted Teacher for English and 1st to 5th Teachers, Sri Raghavendra School, Srinagar, Gajuwaka. Ph: 7095646444.

Wanted Part Time & Full Time Social Teachers. Bhavisya English Medium School, Opp. Reading Room, Nr. Town Kotha Road. 9000658421.

Wanted Full Time /Part Time English, GK Faculty for Competitive Exams, 4th Lane, Dwarakanagar, VSP. ✆ 9059131444.

Wanted Lecturers Physics Chemistry Computer Science, Civics, Economics, Commerce, English. ✆ 9849216362, 7386487509.

Required Teacher 4th - 7th, Science (Part / Full Time) Salary upto 16K. Mother EM School, Townkotha Road. ✆ 7396382603, 9063628999.

Wanted Exp. Lady Teachers for LKG, UKG & 6th - 9th English, Social & Computers. Cont : Success 'n' Success School, Rly. New Colony, Ph : 9492641179.

Wanted Teachers High School- Social, Physics. Primary- Maths. Salary: 20,000/- & 1stnd. Mother Teacher. Salary Negotiable. Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

Daffodils School, Madhavadhara (NAD) Wanted Teachers for Kindergarten, primary English, Higher Hindi, Maths. ✆ 9553300078, 8096262345.

Wanted Experienced Hindi and Maths Teachers for Primary and Higher Classes. Arilova, ✆ 8639293542, 7075190927.

SIP abacus© success assured FOR AGES 6 TO 12 REQUIRES PART TIME TEACHERS 1. Should have passionate for teaching. 2. With good communications skills 3. Ready to work on weekends. 4. Minimum Degree qualification. MVP Colony, VIZAG 79976 42982 90142 82305

REQUIRED FACULTY B.Tech./ M.Tech. in Mechanical- EEE, CS, ECE & Civil Yalamarty COLLEGE OF POLYTECHNIC TARLUWADA, Visakha-52 Contact 9849116444 8498053326

WANTED HINDI TEACHER FOR 5th AND 6th CLASS MARVEL SCHOOL B.C. ROAD, NEW GAJUWAKA ✆9666555599

ACCOUNTING

Learn Accountant Job works (GST, TDS, TCS, ESI, EPF, ITR, Tally Prime, Accounts Finalisation, MsExcel) Institute For Accountants. ✆ 9292959527

WANTED ACCOUNTANT & ACCOUNTS ASSISTANT For Construction Firm at HB Colony, Visakhapatnam Whatsapp Resume to HK CHOUDARY 99496 91239

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to gvsvizag@gmail.com/ gvsactvizag@gmail.com

NAVSYS MARINE URGENT HIRING NAVSYS MARINE TECHNOLOGIES PVT LTD (HYD) QC Manager QC Inspector Welding Supervisor Fitter Supervisor Welders Fitters PH - 8712037455 MAIL - hr@navsysmarine.com

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. జగదాంబ ఏరియాలో పనిచేయుటకు. జీతము: 14,000/- & ఇతర సదుపాయాలు కలవు. ✆ 8179552684, 9966682926.

Male సెక్యూరిటీ గార్డులు కావలెను: గాజువాక & వైజాగ్ సిటీలో పనిచేయుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆6301773955.

TOURS AND TRAVELS

K.S.N. శర్మ టూర్స్. రామేశ్వరం యాత్ర స్పెషల్. శ్రీశైలం, తిరుపతి, అరుణాచలం (గిరి) మొదలగు 23 ప్రదేశములు. ఈ నెల 13 వ తేది రాత్రి బయలుదేరును. Con.: K. సత్యనారాయణ: 9440367464. P. సత్యనారాయణ: 9948715355.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

దంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థలాల పరిశీలన

రావికమతం, న్యూస్‌టుడే: మండల కేంద్రం రావికమతం గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డు కోసం స్థల పరిశీలన చేశారు. గతంలో డంపింగ్ యార్డుకు కేటాయించిన స్థలం వివాదంలో ఉండటంతో శ్మశాన వాటికలో తాత్కాలికంగా చెత్తను వేస్తున్నారు. దీనిపై వ్యతిరేకత రావడంతో శనివారం తహసీల్దారు ఎస్వీ అంబేద్కర్, ఈవోపీఆర్డీ సీతారామస్వామి పలు చోట్ల స్థలాలను పరిశీలించారు.

ప్రత్యేక బాలలకు మెరుగైన సేవలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సహిత విద్య ద్వారా దివ్యాంగ బాలలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. దిబ్బిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహిత విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు బి.అప్పలరాజు, ఏవీఎన్ మూర్తి, డి.వి.జె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకన్య **ఆడి1:** సోలో బాయ్, కన్నప్ప, **ఆడి2:** మార్గన్, కుబేర, **ఆడి3:** తమ్ముడు, **ఆడి4:** జురాసిక్ వరల్డ్, ఎఫ్1 ది మూవీ, **బంగార్రాజు:** మార్గన్, **రాజు:** కన్నప్ప,
చోడవరం **శ్రీసాయిలక్ష్మి:** తమ్ముడు, **సాయిలక్ష్మి:** కన్నప్ప, **పూర్ణ:** కుబేర

రైవాడ జలాశయంలో వేట నిషేధం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : రైవాడ జలాశయంలో ఆగస్టు 31 వరకు చేపలపై నిషేధం విధించినట్లు జిల్లా మత్స్యకారులకు సంబంధిత జిల్లా మత్స్యశాఖ అధికారిణి జి.విజయ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆయన ఆదేశాల మేరకు మత్స్యశాఖ సచివాలయ ఉద్యోగి రజాక్ శనివారం నోటీసులు అందజేశారు. చేపల వేట నిషేధ కాలంలో చేపల సంతానోత్పత్తి జరిగే కాలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆదేశాలను అతిక్రమించిన వారి లైసెన్సులు రద్దు చేసి, జరిమానా వసూలు చేస్తామన్నారు.

నిరంతరాయ విద్యుత్తుకు చురుగ్గా ఏర్పాట్లు

కొత్తకోట సమీపంలో అమరుస్తున్న తీగలు

రోలుగుంట, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రంలో సఫలీకృతమైన నిరంతర త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా పథకాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోనూ అమలు చేయడానికి ట్రాన్స్‌కో అధికారులు శ్రీకారం చుట్టిన పనులు వేగం పుంజుకున్నాయి. ఇందులో భాగంగానే నర్సీపట్నం సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఈ పథకాన్ని అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు స్తంభాలు, తీగలను ఏర్పాటు చేయడం, చెట్లకొమ్మల తొలగింపు తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

★ గ్రామీణ ప్రాంతాలకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా పథకాన్ని అమలు చేయడం ద్వారా గ్రామాల్లో చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రోలుగుంట, కొత్తకోట, చెట్టుపల్లి, అడ్డసరం తదితర ప్రాంతాల్లో స్తంభాలను వేస్తూ తీగలను అమరుస్తున్నారు. ఈ పథకాన్ని రూపకల్పన విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రాష్ట్రంలోనూ అమలులోకి తెచ్చారు.

★ ఈ విషయమై ట్రాన్స్‌కో జేఈ రమేష్ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఇప్పటికే పనులను పూర్తిచేసినట్లు తెలిపారు. వడ్డిప, బుచ్చెంపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా విజయవంతంగా నడుస్తోంది.

చెట్టుపల్లి వద్ద ఏర్పాట్లు చేస్తున్న స్తంభాలు

ప్రస్తుత వాతావరణం అనుకూలంగా లేనందువల్ల పనులు మందగించాయన్నారు. త్వరలో పనులు పూర్తిచేసి త్రీఫేజ్ విద్యుత్తును నిరంతం అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా ఈదురు గాలులు, వర్షాలకు చెట్ల కొమ్మలు విరిగిపడటం, సరఫరాకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

బడుల నిర్వహణకు ధోకా లేదిక..

నర్సీపట్నం, న్యూస్‌టుడే

సర్కారు బడుల నిర్వహణకు ఇకపై ఎలాంటి ధోకా లేదు. ప్రస్తుతం వీటికి నిధులు విడుదలయ్యాయి. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయించడంతో పాఠశాలల కనీస అవసరాలు తీరనున్నాయి. మరమ్మతులు, సుద్దముక్కలు, డస్టర్లు తదితర వాటికి ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ నిధుల విడుదల నిలిపివేశారు. దీంతో పాఠశాలల్లో ఏ చిన్న పనికైనా ప్రధానోపాధ్యాయులే సొంతంగా ఖర్చు చేయాల్సి వచ్చేది. విద్యా వ్యవస్థలో సంస్కరణల్లో భాగంగా కూటమి ప్రభుత్వం గత ఏడాది నుంచి నిధులు మంజూరు చేస్తోంది.

★ కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ పేరిట విద్యార్థుల సంఖ్య ఆధారంగా

రూ.1.73 కోట్లు విడుదల

ఈ నిధులు విడుదలయ్యాయి. 30 మంది విద్యార్థులు ఉంటే రూ.10 వేలు, 31 నుంచి వంద మంది ఉంటే రూ.25 వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.50 వేలు, 251 నుంచి 300 మంది ఉంటే రూ.75 వేలు, అంతకంటే ఎక్కువ మంది ఉంటే రూ.లక్ష చొప్పున గ్రాంటు మంజూరు చేస్తున్నారు.

★ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదలయ్యే ఈ నిధుల్లో ముందుగా సగం మంజూరు చేస్తారు. మిగతా నిధులు తర్వాత ఇస్తారు. జిల్లాలోని 1,439 పాఠశాలలకు తొలి విడతగా రూ.1,73,7,500 మంజూరయ్యాయి. ఇంతే మొత్తం మలి విడతలోనూ విడుదల చేస్తారు. పాఠశాలల ఖాతాకే నేరుగా జమయ్యే ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ జయప్రకాష్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ నెల 10న నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి మంజూరైన మొత్తంలో 20 శాతం ఖర్చు చేయవచ్చని పేర్కొన్నారు.

లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక అమలు: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో పురోభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ, సహకారం అందించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అధికారులకు సూచించారు. విజన్ కార్యాచరణ కమిటీ సమావేశం శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళిక అమలులో ఫలితాలను అంచనా వేసేందుకు తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ఆర్డీవో వి.వి.రమణ మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్‌ను మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖలు అందించే నివేదికలపై చర్చించేందుకు మూడు నెలలకోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఆర్డీవో రమణకు సూచనలు ఇస్తున్న అయ్యన్నపాత్రుడు

అ వీ ఇ వీ

వైకాపా కార్యకర్తపై కేసు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: సభాపతి అయ్యన్నపై నిరాధార ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వైకాపా కార్యకర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదర నాయుడు చెప్పారు. అక్రమ మద్యం తయారీదారులకు అండగా ఉంటూ వ్యాపారం చేయిస్తున్నారంటూ మాకవరపాలెంకు చెందిన వరహాల సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారంటూ గ్రామానికి చెందిన రుత్తల చైతన్య ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బుచ్చెయ్యపేట పీహెచ్‌సీని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఎం.హైమావతి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఓపీ సేవలపై ఆరా తీశారు. మందుల నిల్వలు, ల్యాబ్ టెస్టుల వివరాలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆసుపత్రి పనివేళల్లో వైద్యులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, వైద్యసేవలను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాజీపడే కేసులకు కోర్టు ఫీజు వాపసు

కార్యక్రమంలో తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి రత్నకుమార్, న్యాయాధికారులు

చోడవరం, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకుంటే వారి కోర్టు ఫీజు వాపసు చేస్తామని స్థానిక తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ తెలిపారు. స్థానిక కోర్టుల సముదాయంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కోర్టు ఆవరణలో నిర్వహించారు. తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి రత్నకుమార్ మాట్లాడుతూ కోర్టు ఫీజు వాపసు విషయమై కూలంకుషంగా వివరించారు. వేదిక పై సీనియర్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వి.గౌరీశంకరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.సూర్యకళ, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు ఉన్నారు.

రూ.1.25 కోట్ల పరిహారం చెల్లింపు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1,076 కేసులను రాజీ చేశారు. స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో నాలుగు కోర్టుల్లో కక్షిదారులు రాజీ పడిన 1076 కేసులలో 946 కేసులు పెట్టి కేసులు కాగా 130 కోర్టు కేసులుగా కోర్టు వర్గాలు తెలిపాయి. మోటారు వెహికల్ కేసులు 17 రాజీ పడగా వాటి ద్వారా రూ.1.25 కోట్లు పరిహారంగా అందజేయించారు. నాటు సారా కేసులలో రూ.2.70లక్షలకు రాజీ పడింది. ఎన్.ఐ ఎక్ట్ కేసులు రూ.4.80 లక్షలకు రాజీ చేశారు.

శాఖ మారినా రూపు మారలేదు

తాండవ రోడ్డులో రాకపోకలు సాగించేందుకు స్థానికులకు కష్టాలు తొలగలేదు. ఐదేళ్లుగా ఈ రహదారి అధ్వానంగా ఉంది. కొన్నిచోట్ల లోతట్టుగా ఉండటంతో నీరు నిలిచి రోడ్డు దెబ్బతింది. పది గ్రామాల ప్రజలు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. సమస్యను సభాపతి అయ్యన్నపాత్రుడు గుర్తించి జల వనరుల శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డు నిర్వహణ బాధ్యతలను రోడ్లు భవనాల శాఖకు మార్పించారు. ఈ శాఖ ద్వారా రోడ్డు అభివృద్ధికి రూ.2 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపారు. మూడు నెలలు అవుతున్నా నిధులు మంజూరు కాలేదు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నాతవరం

ఛిద్రంగా తాండవ రహదారి

రూ.లక్షలు వెచ్చించారు... మూలనపడేశారు

వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు ఖర్చుచేసి రైతు సేవా కేంద్రాలకు అందజేసిన కియోస్క్ యంత్రాలు దిష్టిబొమ్మల్లా మారాయి. గత ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయంతో ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరైంది. ఎక్కడా వీటిని వినియోగిస్తున్న దాఖలాలైతే కనిపించడం లేదు. చోడవరం వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో చోడవరం, చీడికాడ, బుచ్చెయ్యపేట, దేవరాపల్లి, కోటపాడు మండలాల్లో ఉన్న ప్రతి రైతు సేవా కేంద్రానికి ఒకొక్కటి చొప్పున మొత్తం 103 కియోస్క్ యంత్రాలను అందజేశారు. ప్రస్తుతం చరవాణుల ద్వారా ఇండెంట్లు పెడుతూ... వీటిని సంబంధిత అధికారులు పట్టించుకోకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. – న్యూస్‌టుడే, చోడవరం పట్టణం

చోడవరం రైతు సేవా కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న యంత్రం

వాహనదారుల కష్టాలు వర్ణనాతీతం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పీయన్‌పేట నుంచి జన్నవరం గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. కనీసం రాకపోకలు సాగించలేని పరిస్థితి. వర్షం పడితే కనీసం నడవలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చోడవరం రావాలంటే జన్నవరం, బెన్నవోలు, చాకిపల్లి, తిమ్మన్నపాలెం, రామజోగిపాలెం, కన్నంపాలెం తదితర గ్రామాల ప్రజలు ఈ మార్గం పైనే ఆధార పడతారు. పాలకులు, అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.

పీయన్‌పేట నుంచి జన్నవరం వెళ్లే రోడ్డు దుస్థితి

పాలనలో రాణించేందుకు శిక్షణ దోహదం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన, పాలనలో మెలకువలపై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని మండల పరిషత్తు కార్యాలయ ఏవో రమణబాబు చెప్పారు. ఇకపై మీరంతా పాలనలో ప్రత్యేకత చూపాలని మహిళా సర్పంచులకు సూచించారు. ఆరు మండలాలకు చెందిన మహిళా సర్పంచులకు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. శిక్షణ అనంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈవోఆర్డీ రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరానికి చెందిన సామాజిక కార్యకర్త యాగం గౌతమ్ నామవరం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తపాలా శాఖలో పనిచేస్తున్న తండ్రి వెంకటరమణ ఆకస్మిక మరణంతో ఆ ఉద్యోగం గౌతమ్‌కు ఇచ్చారు. ద్విచక్ర వాహనంపై గుల్లిపాడు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొంది. ప్రమాదంలో కాలు దెబ్బతినగా పోలీసులు తుని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

బీజామృతంతో విత్తనశుద్ధి శ్రేయస్కరం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : బీజామృతంతో శుద్ధిచేసిన వరి విత్తనాలను నారు వేస్తే రైతుకు ఎంతో మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) యూనిట్ ఇన్‌ఛార్జి పి.చెల్లయ్యమ్మ పేర్కొన్నారు. మండలంలోని తారువ, మారేపల్లి గ్రామాల్లోని రైతులకు బీజామృతం తయారీ విధానంపై రైతు సాధికార సంస్థ అవగాహనా కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయకుడు బాలు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా అన్ని పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకా వేస్తున్నట్లు ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకుడు చిట్టినాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్‌లో దీని వెల రూ.150 వరకు ఉంటుందన్నారు.

నర్సీపట్నం అర్బన్: నర్సీపట్నం పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు ఆదివారం ఉచితంగా టీకాలు వేయనున్నట్లు పశువైద్య సహాయ సంచాలకులు రాంబాబు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

మన్యంలో భాజపా బలోపేతానికి కృషి

చింతపల్లి, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్‌ను శనివారం చింతపల్లి ప్రాంతానికి చెందిన భాజపా, అనుబంధ సంఘాల నాయకులు విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి మన్యంలో భాజపా బలోపేతానికి కృషి చేయాలని మాధవ్ పిలుపునిచ్చారు.

రాష్ట్రాభివృద్ధే సీఎం ధ్యేయం

కరపత్రాన్ని అందించి సంక్షేమ పథకాల వివరిస్తున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. మంగళాపురం, విజయరామరాజుపేట, పి.భీమవరం, చిన్నప్పన్నపాలెం గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ, నాయకులు దొడ్డి కిషోర్, గోకివాడ కోటీశ్వరరావు, రామారావు, వెంకటప్పారావు, దేవర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా.హైమావతి శనివారం ఉదయం చోడవరంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మాడుగులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

మాడుగుల గ్రామీణం : విద్యార్థులు ఉన్నత విద్యకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని డిగ్రీ కళాలలో విద్యార్థులకు కళాశాల ఫీజు రీయంబర్స్‌మెంట్ చెక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. డిగ్రీ కళాశాల తాత్కాలిక భవనం కొరకు రూ.10 లక్షలు జిల్లా అభివృద్ధి నిధులు నుంచి కలెక్టర్ ద్వారా మంజూరు చేయించి చెక్కులను కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేశారు. ఎంపీ సీఎం రమేష్ నిధుల నుంచి రూ.కోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం కోసం కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం నియోజకవర్గ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. పూర్ టు రిచ్ కార్యక్రమంలో భాగంగా ఈ పీఫోర్ ద్వారా రాష్ట్రం పేదలు లేని సమాజం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

రుచికరంగా సన్న బియ్యంతో భోజనం

బాలలతో భోజనం చేస్తున్న ఎంఈవో 2 వరహాలబాబు

నాతవరం, న్యూస్‌టుడే: పాఠశాలలకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఎంఈవో 2 వరహాలబాబు చెప్పారు. నాతవరం జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. సన్నబియ్యంతో భోజనం రుచికరంగా ఉండటంతో విద్యార్థులు ఇష్టంగా తింటున్నారని పేర్కొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

చీడికాడ, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీఓ చంద్రశేఖర్‌రావు ప్రజలకు సూచించారు. చీడికాడ మండలంలోని ఐవీఆర్ఎస్ గ్రామాలైన ఎల్.బి.పట్నం, జైతవరం, బి.సింగవరంలో శనివారం ఆయన పర్యటించారు. పారిశుద్ధ్య పనులు, రక్షిత మంచి నీటి పథకాలు పరిశుభ్రత పరిశీలించారు. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ పనులను చూసి అవగాహన కల్పించారు.

స్మార్టు మీటర్లను బిగించవద్దు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్టు మీటర్లతో వినియోగదారులపై భారాన్ని మోపొద్దని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వడ్డాది సెక్షన్ కార్యాలయం వద్ద విద్యుత్తుశాఖ ఏఈ రాజుకు వినతిపత్రాన్ని అందించారు. కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడి ఇపుడు వాటిని సమర్థించడాన్ని సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రావాడ వరహాలు, సూరిబాబు, ముత్యాలు, ఎర్రినాయుడు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం విజయవంతం చేయాలి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి తెలిపారు. శనివారం మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, విద్యాశాఖ సిబ్బందితో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 10న మండలంలో అన్ని పాఠశాలల్లో నిర్వహించాలన్నారు. ఎంఈఓ సింహాచలం మాట్లాడుతూ మెగా పేరెంట్స్‌డేలో పాటించాల్సిన విషయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పిల్లలను ప్రవర్తన, బాగోగులు తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జోగారావు, తహసీల్దారు రామారావు, ఎంఈఓ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పుల కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి సూచించారు. వజ్రగడలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. జ్వరాలతో బాధపడుతున్న పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఎనిమిది మంది రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు వైద్యాధికారి శ్రీనివాసరావు చెప్పారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి

పేదలకు దూరమైన ప్రభుత్వ విద్య

దేవరాపల్లి: అనాలోచిత నిర్ణయాలతో నిరుపేదలకు ప్రభుత్వ విద్యను దూరం చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న విమర్శించారు. తరాల చరిత్ర కలిగిన దేవరాపల్లి మెయిన్ రోడ్డులో ప్రాథమిక పాఠశాలను నూతన విద్యా విధానం పేరుతో ఫౌండేషన్ పాఠశాలకు పరిమితం చేయడాన్ని తప్పు పట్టారు. కొంత మంది పిల్లలు సమారు కిలోమీటరు దూరంలో ఉన్న హరిజన కాలనీలోని పాఠశాలకు ఆటోలో వెళుతున్నారని తెలిపారు.

పింఛన్లు మంజూరు చేయాలని వినతి

చీడికాడ, న్యూస్‌టుడే: వితంతు పింఛన్లు మంజూరు చేయాలని, వాళ్లంతా ఏడాదిగా ఎదురుచూపులు చూస్తున్నారని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం చీడికాడ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ హేమసుందరావు, మండల ప్రత్యేకాధికారి మూర్తిని వారంతా కలిసి సమస్య వివరించారు.

శ్రీనివాసుడి అవతారంలో జగన్నాథుడు

శ్రీనివాసుడి అవతారంలో జగన్నాథుడు

చోడవరం, న్యూస్‌టుడే: జగన్నాథ రథయాత్ర మహోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీదేవి భూదేవి కేశవ స్వామి ఆలయంలో జగన్నాథుడిని వేంకటేశ్వర స్వామి రూపంలో శనివారం దర్శనమిచ్చారు. ఏకాదశి కావడంతో భక్తులు భారీగా తరలి వచ్చారు.

దేవరాపల్లి, కె.కోటపాడు : ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం పలు ఆలయాల్లో జరగనున్నాయి. దేవరాపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 5 గంటల నుంచే పంచామృతాభిషేకం ప్రారంభం అవుతుందని ఆలయ అర్చకులు నాగేశ్వరరావు తెలిపారు.

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం వాసవీ యూత్ ఆధ్వర్యంలో సరస్వతి పూజను నిర్వహిస్తున్నారు.

నర్సీపట్నం అర్బన్, : స్థానిక దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో శాకంబరి ఉత్సవాన్ని పురస్కరించుకుని దుర్గాదేవిని శనివారం కాయకూరలు, ఆకుకూరలతో అలకించారు. అమ్మవారి విగ్రహంతోపాటు ఉత్సవ విగ్రహాన్ని శాకంబరి అవతారంలో దర్శనం కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: చోద్యం కూడలిలో బస్ షెల్టర్ నిరుపయోగంగా ఉంది. స్థానికులు పాత సామగ్రి నిల్వచేసే గోదాముగా మార్చారు. ప్రయాణికులు రోడ్డుపై బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. – ఎం.రామునాయుడు, ప్రయాణికుడు, ✔: సమస్య సచివాలయం దృష్టికి వచ్చింది. పంచాయతీ పాలకవర్గంతో చర్చించి బస్‌షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకువస్తాం. – అప్పారావు, కార్యదర్శి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు లోపలకు ఇతర వాహనాలు వస్తున్నాయి. రాకపోకలు సాగించే క్రమంలో ఎక్కడ ప్రమాదానికి గురవుతామోనని ప్రయాణికులు భయపడుతున్నారు. – ఎం.నారాయణరాజు, కొత్తకోట, ✔: బస్టాండులోకి ఇతర వాహనాలు రాకుండా చర్యలు తీసుకుంటాం. – ధీరజ్, డిపో మేనేజర్, నర్సీపట్నం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మా గ్రామంలో చాలా వీధుల్లో సిమెంటు రోడ్లు ఉన్నా డ్రైనేజీలు లేవు. వర్షం పడితే వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. – గోవింద, వ్యాపారవేత్త, పెదనందిపల్లి, ✔: సుమారు 7 వీధులకు రోడ్లు వేయాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామానికి నిధులు ఇవ్వలేదు. జడ్పీటీసీ గ్రాంటు రూ. 10 లక్షలు వచ్చింది. దీంతో 700 మీటర్లు డ్రైన్లు నిర్మిస్తాం. – సన్నిబాబు, సర్పంచి, పెదనందిపల్లి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సయ్యపేట లక్ష్మీగార్డెన్‌లో కొన్నేళ్లుగా తాగునీటి సమస్యతోపాటు పక్కా డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదు. – చిరంజీవి, లక్ష్మీగార్డెన్ నివాసితుడు, ✔: నర్సయ్యపేట జనగన్న కాలనీలో జల్‌జీవన్ మిషన్ పథకంలో 20లీటర్ల నీటి పథకం నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. ఇక్కడ 25 కుటుంబాలు నివాసముంటున్నాయి. పక్కా డ్రైనేజీల కోసం జడ్పీటీసీ నిధుల నుంచి రూ.10లక్షలతో నిర్మాణానికి చొరవ తీసుకుంటాం. – గౌరీశంకరి, సర్పంచి, నర్సయ్యపేట

విద్యుత్తు వినియోగదారులపై భారం తగదు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు ప్రాజెక్టులకు సంబంధించి అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని సీపీఐ నాయకులు డిమాండు చేశారు. పెద్దబొడ్డేపల్లిలోని విద్యుత్తు ఈఈ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేశారు. జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరిట వినియోగదారులపై రూ.15,485 కోట్ల భారం మోపిందని విమర్శించారు.

చోడవరం పట్టణం : దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

పిలుపునిచ్చారు. శనివారం చోడవరంతో పాటు పలు గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించి నినాదాలు చేశారు.

దేవరాపల్లి : ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలంటూ సీపీఎం మండల కార్యదర్శి బి.టి.దొర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెకు సంబంధించిన గోడ పత్రికల్ని శనివారం విడుదల చేశారు.

రావికమతం : తమకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని గర్నికంలోని దళిత రైతులు శనివారం కోరారు. తమకు ఇచ్చిన 20ఎకరాలు ప్రభుత్వ భూమిని గతంలో డి.పట్టాలుగా ఇచ్చారు. సాగులో ఉన్న ఈ భూములను గత వైకాపా పాలనలో ప్రభుత్వ భూములుగా నమోదు చేశారని రైతులు వాపోయారు. తప్పులు సవరించాలని కోరారు.

నర్సీపట్నం అర్బన్: ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా 12వ పీఆర్సీ ప్రకటించాలని, పదోన్నతుల దస్త్రానికి ఆమోదముద్ర వేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా రవాణా విభాగం ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు శనివారం డిపో గేటు ఎదుట ధర్నా చేశారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ ప్రీమియర్స్-1- జూరాసిక్ వరల్డ్ (మార్నింగ్, ఫస్ట్ షో), కన్నప్ప (మ్యాట్నీ, సెకండ్ షో) ప్రీమియర్స్-2 - తమ్ముడు

నేటి మంత్రి పర్యటన రద్దు

పెందుర్తి, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెందుర్తి మండలం గుర్రంపాలెంలో జరగాల్సిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పర్యటన రద్దయినట్లు పెందుర్తి తెదేపా నియోజకవర్గ కార్యాలయం తెలిపింది. అనివార్య కారణాల వల్ల మంత్రి అచ్చెన్నాయుడు కార్యక్రమం వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని సంబంధిత ప్రతినిధులు వెల్లడించారు.

ఐద్వా నూతన కార్యవర్గం

దేశపాత్రునిపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో శనివారం స్థానిక ఐద్వా నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. అధ్యక్షురాలుగా ఎం.జ్యోతి, కార్యదర్శిగా రోషిణి, సభ్యులుగా శారద, భవాని, దేవి, రాణి, లక్ష్మి, సంతు, రమణమ్మ, వేణు, భారతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అక్టోబరు 13 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న ఐద్వా రాష్ట్ర మహాసభల విజయవంతానికి అందరూ సన్నద్ధం కావాలన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఐద్వా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీ అంబేడ్కర్ విగ్రహం సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -వి.సంతోష్, సబ్బవరం

✓: శ్రమదానంలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. -చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం

?: సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పాత సినిమాహాలు గెడ్డ వరకు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -వి.వెంకటరావు, సబ్బవరం

✓: వెంటనే పూడిక తీయించి వ్యర్థాలు తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట-పినగాడి రహదారికి 'మార్గం' సుగమం

తొలగిన ఎన్‌వోసీ అడ్డంకి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రోడ్డు విస్తరణ జరగకపోవడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైకాపా ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్యకు అప్పట్లో మోక్షం లభించలేదు. ఈ రహదారి రోడ్లు భవనాల శాఖ ఆధీనంలో ఉండడం, నిధుల సమస్య వెంటాడడంతో సంబంధిత అధికారులు ఇటీవల 'ఈ రోడ్డు విస్తరణ ఇప్పట్లో లేనట్లే'నని పెందుర్తి మండల సమావేశంలో ప్రకటించారు. దాంతో ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వేపగుంట-గోశాల రోడ్డు నాలుగు వరసలతో ఉండగా..దానికి ఎదురుగా ఉన్న అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిని కలిపే మార్గం విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు చొరవతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. రోడ్లు భవనాల శాఖ వద్ద నిధులు లేనందున ఆ విభాగం నుంచి 'అభ్యంతర సర్టిఫికెట్ (ఎన్.ఒ.సి.) ఇస్తే వీఎంఆర్డీఏ నిధులతో దీన్ని విస్తరించేందుకు అవకాశం ఉంది. ఈ మేరకు ఎమ్మెల్యే రాష్ట్ర స్థాయిలో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి అనుమతులు రప్పించారు. దాంతో ఈ అడ్డంకి తొలగిపోయి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) రావడంతో ఈ రోడ్డు సమస్య ఓ కొలిక్కి వచ్చినట్లయింది.

తక్షణమే అభివృద్ధి చేయాలి



నగరంలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లే ఈ రోడ్డును కూడా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. నగరం నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు, ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారికి వెళ్లే వాహనాలన్నీ ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నాయి. దాంతో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోడ్డు అభివృద్ధిపై కూటమి పాలకులు, అధికారులు దృష్టి సారించాలి. -భాస్కరరావు, వేపగుంట

60 అడుగులకు విస్తరిస్తాం..

ఈ రోడ్డును భవిష్యత్తు అవసరాల కోసం తొలి విడతగా 60 అడుగుల మేర విస్తరించేందుకు చర్యలు తీసుకుంటాం. వేపగుంట నుంచి చింతలగ్రహారం రైల్వే బ్రిడ్జి వరకు జీవీఎంసీ నిధులతో, అక్కడి నుంచి పినగాడి వరకు వీఎంఆర్డీఏ నిధులతో విస్తరిస్తాం. కొద్దిరోజుల్లో ఈ పనులు ప్రారంభించి ఈ ప్రాంత ప్రజల కల నెరవేరేలా కృషి చేస్తాం. -పంచకర్ల రమేశ్‌బాబు, ఎమ్మెల్యే

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం 'స్వర్ణాంధ్ర విజన్ -2047, పీ4 జీరో పావర్టీ' ప్రణాళికపై పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్, జీవీఎంసీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక పురోగతిపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, గృహనిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, జోన్-8, జోన్-6 కమిషనర్లు హేమవతి, శేషాద్రి, పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల ఎంపీడీవోలు గుండు అప్పలరాజు, పద్మజ, రమేశ్‌నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● **మందుబాబులకు జరిమానా**

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు న్యాయస్థానం భారీ జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ నరసింగరావు తెలిపారు. 40మందిని శనివారం రెండో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా అందరికీ కలిపి రూ.4లక్షలు జరిమానా విధించినట్లు వివరించారు.

● **వాహన తనిఖీలు**

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో పోలీసులు శనివారం రాత్రి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ నేతృత్వంలో ట్రాఫిక్ ఎస్‌ఐ నరసింగరావు, సిబ్బంది పెందుర్తి, వేపగుంట, సుజాతనగర్, తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా, ఇతర అసాంఘిక కార్యక్రమాలు, నేరాల నియంత్రణలో భాగంగా ఈ తనిఖీలు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

● **సేవలకు గుర్తింపు**

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్‌స్టేషన్ క్రైం ఏఎస్సై బి.వై.నాయుడు ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో శనివారం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రయివేటు హోటల్‌లో సత్కార సభ నిర్వహించారు. సీఐలు మల్లికార్జునరావు, బాలసూర్యారావు అతిథులుగా విచ్చేసి విధినిర్వహణలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం నాయుడు దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. పలువురు ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: వెలుగు పీడీ సచీదేవి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సత్కార సభ నిర్వహించారు. ఆమె అందించిన సేవలు మరువరానివని ఏపీడీ డైజీ తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోతల సత్యనారాయణ, వెంకట్, బండారు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

● **నేడు ఉచిత కంటి వైద్య శిబిరం**

సబ్బవరం న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో సబ్బవరం వెంకట సత్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వంగలిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ప్రతినిధులు కోరారు.

● **ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక**

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో శనివారం ఎన్‌సీసీలో చేరికల ప్రక్రియ జరిగింది. 13ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రక్రియలో 56మంది విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు తెలిపారు.

● **వేడుకగా వన మహోత్సవం**

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో శనివారం వన మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయిని కవిత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో బాలబాలికలు మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు వాటి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

ముగిసిన వారాహి నవరాత్రి వేడుకలు

సత్తివానిపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: సత్తివానిపాలెం సమీప ఎస్‌బీఐ కాలనీలో సీతారామాగార్డెన్స్ ప్రాంగణంలోని సీతారామాలయంలో జరుగుతున్న వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో తిరువీధి, పూర్ణాహుతి హోమం నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కండిపల్లి నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలశాలతో భక్తుల తిరువీధి

పూజలందుకున్న అమ్మవారు

బుద్ధావతారంలో జగన్నాథుడు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు బుద్ధావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు, అర్చకులు ఆరవెల్లి స్వామి ఆధ్వర్యంలో ఈ పూజల్లో నిర్వహించారు. రాత్రి ఏర్పాటు చేసిన కోలాటాలు, ప్రవచన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ఈ.భోనంగిలో గిరి ప్రదక్షిణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ ఆదివారం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. తొలి ఏకాదశి పురస్కరించుకుని ఈ గుడి నిర్మించాక తొలిసారి ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. సాయంత్రం 4.05 గంటలకు స్వామివారి పాదాల నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభం అవుతుందన్నారు. గౌతు లచ్చన్న నగర్ కాలనీ, పరవాడ సబ్‌స్టేషన్, మండల పరిషత్తు కాలనీ, ఈ.బోనంగి ఇండస్ట్రియల్ పార్కు, బీకే పైప్ కంపెనీ, ఫార్మాసిటీ కాలనీ మీదుగా తిరిగి స్వామివారి పాదాలకు చేరుకోవడంతో గిరి ప్రదక్షిణ ముగుస్తుందన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ



చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన నిర్వహించారు. ధూపదీప సేవలు చేపట్టి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మాండ నాయకుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సామూహిక కుంకుమార్చన

వరలక్ష్మీనగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: వరలక్ష్మీనగర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం మరిడిమాంబ అమ్మవారి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం ప్రత్యేక పూజలు, సాయంత్రం సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈ నెల 10వ తేదీన జరగనున్న గురు పౌర్ణమికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాగేశ్వరరావు తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి సాయినాథునికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ కోరారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు మధ్యాహ్న భోజన సమయంలో డిపోల వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి ఆదాయం సమకూర్చడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తక్షణమే బకాయిలు విడుదల చేసి, ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని కోరారు. ఈయూ నాయకులు ఎన్.వి.రామారావు, యు.ఎస్.నారాయణ, ఎం.ఎస్.రావు, చక్రపాణి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం సిటీడిపో వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

అత్యవసరానికీ అవస్థలేనా!

విద్యార్థులకు తప్పని మరుగు వెతలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో 5జడ్పీ హైస్కూళ్లు, 1 ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 1 గురుకులం, 1 కేజీబీవీ ఉన్నాయి. గురుకులం, కేజీబీవీలలో తగినన్ని మరుగుదొడ్లు ఉన్నా.. ఇతర బడుల్లో అవసరమైన మేరకు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 522 మంది విద్య అభ్యసిస్తున్నారు. ఇక్కడ 10 మరుగుదొడ్లు ఉండగా.. వాటిలో 3 పనిచేయడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి 25మందికి 1 మరుగుదొడ్డి అవసరం. ఈ లెక్కన 21 మరుగుదొడ్లు ఉండాల్సిన చోట 7 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మల్లునాయుడుపాలెం జడ్పీ హైస్కూల్లో.. 240మంది ఉన్నారు. ఇక్కడ 10 మరుగుదొడ్లు అవసరమైనా ఒక్కటి కూడా లేదు. గతంలో ఉన్న వాటిని నాడు-నేడు పనుల కోసమంటూ కూల్చేసి.. కొత్తవి పూర్తి చేయక మధ్యలోనే వదిలేశారు. దీంతో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడి మైదానం కూడా చినుకు పడితే బురదమయంగా మారిపోతుంది. అడుగేయలేని పరిస్థితి.

ఇక నంగినారపాడు జడ్పీ హైస్కూల్లో ఉన్న 339 మంది విద్యార్థులకు 14 మరుగుదొడ్లు అవసరమైనా ఇక్కడ 8 మాత్రమే ఉన్నాయి. వీటిలో కొన్నింటికి మరమ్మతులు చేయాల్సి ఉంది. కేజీబీవీ, ఆరిపాక, తవ్వవానిపాలెం జడ్పీ హైస్కూళ్లలో పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. వెంటనే అధికారులు స్పందించి సర్కారు బడుల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటికి నీటి సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

మల్లునాయుడుపాలెం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల వద్ద ఇలా..

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీ గురించి పూర్తిగా వివరిస్తామని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపుదల, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు నమూనా పోలింగ్ నిర్వహించినట్లు చినముషిడివాడ లక్ష్మీనగర్‌లోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని చైతన్య తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంబంధిత అంశాలు తెలుసుకున్నారు.

ఇంటింటికీ సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయని పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో అమలు చేయనున్న పథకాలు, అభివృద్ధి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పినగాడి గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న గండి బాబ్జీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితర నాయకులు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అంగటి నానాజీ, తమరాన బంగారునాయుడు, తమరాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధిలోని ఎండి సాహెబ్‌పేట, మదీనాబాగ్ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలోనూ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల నగేశ్, సింహాచలం, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ఉషాకుమారి కోరారు. శనివారం సబ్బవరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాలతో పాటు అంతకాపల్లి, ఆరిపాక, గుల్లేపల్లి పశు వైద్య కేంద్రాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తారని, పెంపుడు కుక్కల యజమానులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

బొగ్గు, బూడిద రవాణాలో నిబంధనలు పాటించాలి

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి మీదుగా లారీల ద్వారా బొగ్గు, బూడిద రవాణా చేస్తున్న ప్రతినిధులంతా నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు శనివారం ఓ ప్రకటనలో సూచించారు. సంబంధిత లారీలు అధిక లోడుతో టార్పాలిన్లు కట్టకుండా ప్రయాణించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల లంకెలపాలెంలో జరిగిన పెద్ద రోడ్డు ప్రమాదం తనను కలచివేసిందన్నారు. ఈ విషయంలో నిబంధనలు అమలు కాకుంటే ప్రజలతో కలిసి తాను పోరాటం చేయడానికైనా వెనుకాడబోనని ఎమ్మెల్యే హెచ్చరించారు.

టూరిజం స్పీడు బోట్ల పునరుద్ధరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ వద్ద సముద్రంలో విన్యసించే ఆరు పర్యాటక స్పీడు బోట్లను శనివారం ఏపీటీడీసీ అధికారులు పునరుద్ధరించారు. సాగరంలో కెరటాల ఉధృతి, బలమైన ఈదురుగాలులు వీయడం వంటి ప్రతికూల పరిణామాల నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి వీటిని నిలిపివేశారు. ప్రస్తుతం అనుకూల వాతావరణం ఉండటంతో పునరుద్ధరించామని అధికారులు పేర్కొన్నారు.

WANTED
HOME TUTOR
For 6th & 9th Student
should be the best in
MATHS & SCIENCE
Time:6.00AM to 7.00 AM
& 6.30 PM to 8.30 PM
Sal: 10,000 -18,000 P/M
Work Place : VEPAGUNTA
9553125215

CHANGE OF NAME
I, SIRISHA NARAM, D/o. N.SURYA NARAYANA, R/o. D. No.6-144/1, Plot no.117, Sri Sai Nagar, Opp. Gosala, Simhachalam, Visakhapatnam-530028, do hereby confirm that my name was entered in my Aadhar Card No. 5698 0177 4870 as KONDETI SIRISHA instead of SIRISHA NARAM, I may be called as new name SIRISHA NARAM hereafter

అగ్రిమెంట్‌పై ఒప్పంద సహాయ ఆచార్యుల అభ్యంతరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నతాధికారుల తీరుపై ఒప్పంద(కాంట్రాక్టు) సహాయ ఆచార్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అగ్రిమెంట్‌పై ఒప్పందం చేయాలని చెబుతున్నారని, ఇది తమ ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తుందని వాపోతున్నారు. ఏయూలో అన్ని విభాగాలకు సంబంధించి 99మంది ఒప్పంద సహాయ ఆచార్యులు గత 15, 20ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. తమను క్రమబద్ధీకరించాలని వీరు ఎప్పటి నుంచో కోరుతున్నారు. తాము పనిచేస్తున్న కాలానికి అనుభవం ప్రకారం పాయింట్లు కలుస్తాయని, ఏ ప్రభుత్వమైనా ముందుకు వచ్చి తమను క్రమబద్ధీకరిస్తే ఆ పాయింట్లు కలిసివస్తాయని ఆశిస్తున్నారు.

★ ఇటీవల వర్సిటీలో విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లతో వీసీ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఒప్పంద సహాయ ఆచార్యుల నుంచి అగ్రిమెంట్‌లపై సంతకాలు తీసుకోవాలని, లేదంటే విభాగాధిపతులే బాధ్యులవుతారని వీసీ అన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయా విభాగాధిపతులు అగ్రిమెంట్‌లపై సంతకాలు చేయాలని ఒప్పంద సహాయ ఆచార్యులపై ఒత్తిడి తెచ్చారు. ఇందులో ఉన్న నిబంధనలపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

★ **అగ్రిమెంట్‌లో ఏముందంటే...:** ఒప్పంద సహాయ ఆచార్యులను తొలగించేందుకు వర్సిటీ అధికారులకు పూర్తి అధికారాలు కట్టబెట్టినట్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులను కలవ కూడదు, ధర్నాలు, నిరసనలు తెలపరాదు వంటి నిబంధనలు అందులో పొందుపర్చినట్లు చెబుతున్నారు. అగ్రిమెంట్‌పై సంతకాలు చేసేది లేదని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్‌ను కలిసి స్పష్టం చేశామని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్ట్) అధ్యక్షులు డాక్టర్ కె.అర్జునుడు చెప్పారు. దీనిపై వీసీ స్పందిస్తూ విషయాన్ని ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళతానని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిసింది.

అప్పన్న ఆలయంలో చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 10న అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరగనుంది. ఈ మేరకు ఆలయంలో చందనం చెక్కల అరగదీత ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. ఆలయ బేడామండపంలోని సాన(రాళ్లు)లపై సిబ్బంది చందనం చెక్కలను అరగదీసి శ్రీగంధాన్ని సేకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఈ గంధాన్ని తూకం వేసి ఆలయ భాండాగారంలో భద్రపరిచారు. ఆషాఢ పౌర్ణమి నాడు సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన మూడు మణుగుల (సుమారు 125కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పిస్తారు.

రాత పుస్తకాల వితరణ

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: సుజాతనగర్‌కు చెందిన భగవాన్ సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాపయ్యరాజుపాలెం, గొల్లవిల్లివానిపాలెం, పురుషోత్తపురం, గిరిప్రసాద్‌నగర్ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 300మందికి రాత పుస్తకాలు, సామగ్రి అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహగిరిపై వైభవంగా శ్రీనృసింహ హోమం

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం సింహగిరిపై శ్రీనృసింహ హోమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు ఆలయ కల్యాణ మండపంలోని హోమగుండం ఎదుట సుదర్శన మూర్తిని అధిష్ఠింపజేశారు. యజ్ఞగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేసి వేదమంత్రాలు, శ్రీనృసింహ మూలమంత్ర సహితంగా హవనం నిర్వహించారు. హోమద్రవ్యాలు యజ్ఞగుండంలో సమర్పించి పూర్ణాహుతి జరిపించారు. పుణ్యాహవాచనం జలాల పూర్ణ కలశాన్ని అర్చక స్వామి శిరస్సున ధరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ బేడామండపం ప్రదక్షిణ పూర్వకంగా అంతరాలయంలో స్వామికి ప్రోక్షణ చేశారు. భక్తులు హోమపూజలో పాల్గొని యజ్ఞగుండం ప్రదక్షిణ చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ స్వామిని దర్శించుకుని యజ్ఞ ప్రసాదం స్వీకరించారు

పవిత్ర జలాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం గిరి ప్రదక్షిణకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం విచ్చేశారు. స్వామిని దర్శించుకున్న అనంతరం సింహగిరిపై క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. కొండ దిగువన జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈవో వేంద్ర త్రినాథరావు, ఏఈవో రమణమూర్తి, ఈఈలు రమణ, రాంబాబు, రామకృష్ణ, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌కు ఏర్పాట్ల గురించి వివరిస్తున్న అధికారులు

WANTED
Qualified, Dedicated and Experienced
❖ PET's - 2 No's : Ladies Preferred
❖ KG TEACHERS : 2 No's
❖ ENGLISH, MATHS, PHYSICS: 8th to 10th Class
❖ COMPUTERS TEACHERS : 2 No's
Walk in on 7th & 8th JULY Between: 8.00 AM to 6.00 PM
GURUS' SCHOOL
Behind MSR SHOPPING MALL, VEPAGUNTA, VSP.
Ph: 8464996622, 8463996622

వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు
వరల్డ్ బిర్యానీ డే సందర్భంగా బంపర్ ఆఫర్
ఫ్రై చికెన్‌తో పలావు బాసుమతి రైస్‌తో 100/-
కర్రీ చికెన్‌తో పలావు 80/-
అలేఖ్య పలావ్ పాయింట్
పెందుర్తి. Cell: 9866033296

(c) eenadu

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌తోనే సత్వర న్యాయం సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యయ ప్రయాసలు పడకుండా లోక్ అదాలత్‌లో సులభంగా న్యాయం పొందవచ్చన్నారు. అన్ని రకాల సివిల్ కేసులతో పాటు రాజీకాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తులు సత్యవాణి, శివప్రసాద్‌యాదవ్, పద్మ, రాజశేఖర్, హరిత రావూరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

10,089 కేసుల పరిష్కారం

ఉమ్మడి జిల్లాలోని వివిధ కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 10,089 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. ఇందులో కక్షిదారులకు రూ.10,61,38,222 లబ్ధి చేకూరింది. మోటారు వాహనాల ప్రమాద కేసులు 28 పరిష్కారం కాగా వీటితో కక్షిదారులకు రూ.1,57,55,000 లబ్ధి చేకూరింది. సివిల్ కేసులు 75 పరిష్కారమయ్యాయి. ఇందులో కక్షిదారులకు రూ.5,35,59,388 ప్రయోజనం చేకూరింది. ప్రీలిటిగేషన్ కేసులు 3,876 పరిష్కారం అయ్యాయి. ఇందులో రూ. 1,98,98,382 లబ్ధి జరిగింది. ఎన్ఐ యాక్టు కేసుల్లో 22 పరిష్కారం కాగా, ఇందులో రూ.31,50,000 లబ్ధి కక్షిదారులకు చేకూరనుంది.

స్పందించు.. సంధించు!

పాఠకులారా..! మీలో సామాజిక స్పృహ.. ఏదైనా మంచి చేయాలన్న తపన ఉందా? అన్యాయాలను నిగ్గదీసి ప్రశ్నిస్తారా? సమస్యలను మీ చేతుల మీదుగా పరిష్కారం చూపాలని ఆరాటపడుతున్నారా? ఏ వర్గానికైనా అత్యంత విలువైన సమాచారం చేరవేయాలని అనుకుంటున్నారా? మీ చుట్టుపక్కల ఆహ్లాదకర.. ఆసక్తిదాయక.. ఆదర్శప్రాయమైన అంశాలు నలుగురికి పంచాలని ఆశిస్తున్నారా? అయితే ఈ వేదిక మీ కోసమే.. మీ గొంతుకకు **ఈనాడు** తోడు అవుతుంది. ప్రజాశ్రేయస్సు పరమావధిగా మీరు రాసిన అక్షరాలు, తీసిన ఫొటోలకు పత్రికలో సముచిత స్థానం కల్పించేందుకు ముందుకొస్తున్నాం..

ఈనాడు మీ తోడు

ఇంకెందుకు ఆలస్యం.. తీసుకోండి కలం.. పట్టండి కెమెరా..
సమస్యలపై మీదైన శైలిలో ఎక్కుపెట్టండి..!

మీరు చేయాల్సినవి..

- ఏదేని అంశాన్ని పది వాక్యాలకు మించకుండా సూటిగా, స్పష్టంగా రాయడం.
- నాణ్యమైన ఫొటోలు తీసి పంపడం.
- వ్యక్తిగతమైనవి వద్దు.. సమాజశ్రేయస్సుకే ఈనాడు వేదిక అనేది మదిలో మెదలాలి.

★ మీరు పంపిన అంశాలను పరిశీలించి.. అర్హత ఉన్నవి ప్రచురిస్తాం.

పోస్టు చేయాల్సిన నంబరు **93901 60428**

రూ.15 కోట్ల సర్కారు స్థలం కబ్జా

● గుంతకల్లులో వైకాపా నేత దందా ● గత ప్రభుత్వంలో నకిలీ ఇళ్ల పట్టాల సృష్టి

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. వైకాపా నాయకుడు ఏర్పాటు చేసిన షెడ్లు, పక్కనే హెచ్చరిక బోర్డు (వృత్తంలో)

ఈనాడు, అనంతపురం: గత వైకాపా ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో చాలా వరకు ఆ పార్టీ నేతల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయాయి. తప్పుడు పత్రాలు, నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించి విలువైన స్థలాలను కాజేశారు. గుంతకల్లులోని హనుమాన్ సర్కిల్‌లో బళ్లారి, ఆలూరు, ఉరవకొండ రోడ్లు కలుస్తాయి. ఈ కూడలిలో వైకాపా నాయకుడు దేవేంద్రప్ప తనకు చెందిన స్థలంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకున్నాడు. బంకుకు ఆనుకుని సర్వే నంబరు 424-బీలో 23 సెంట్లు, 421-2లో 31 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది. 54 సెంట్ల విలువైన స్థలంపై కన్నేసిన ఆయన 2021లో కుటుంబ సభ్యుల పేరుతో ఐదు ఇంటి పట్టాలు సృష్టించాడు. ఇందుకు అప్పటి రెవెన్యూ అధికారి సహకరించారు. ఐదుగురు కుటుంబసభ్యుల పేర్లతో 7.5 సెంట్లకు పట్టాలు పొంది సుమారు 30 సెంట్లలో షెడ్లు నిర్మించాడు. షెడ్లలో 17 దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెకిచ్చాడు. ఒక్కోదానికి నెలకు రూ.25 వేలు అద్దె వసూలు చేస్తున్నాడు. ప్రస్తుతం కూడలిలో షాపింగ్ మాల్, అపార్ట్‌మెంట్లు ఉండటంతో సెంటు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు పలుకుతోంది. ఈలెక్కన ఆక్రమించిన ప్రభుత్వ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.15 కోట్లు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

నిగ్గు తేల్చినా..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంతకల్లు పురపాలిక మాజీ కౌన్సిలర్ కె.రామచంద్ర.. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి దేవేంద్రప్ప కబ్జాపర్వంపై ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్.. గుంతకల్లు తహసీల్దార్ రమాదేవిని నివేదిక కోరారు. సర్వే చేసిన అధికారులు దేవేంద్రప్ప అక్రమంగా 30 సెంట్లలో షెడ్లు నిర్మించినట్లు తేల్చారు. మిగిలిన స్థలాన్నీ కబ్జా చేసినట్లు గుర్తించారు. ఈమేరకు హెచ్చరిక బోర్డు సైతం ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ వ్యవహారంలోకి ఓ ప్రజా ప్రతినిధి ప్రవేశించడంతో అధికారులు మౌనం దాల్చారు. రెండోసారి సర్వే చేసి దేవేంద్రప్ప ఆక్రమించింది 12.75 సెంట్లే అని మరో నివేదిక రూపొందించారు. ప్రజాప్రతినిధిని కలిసిన ఆయన.. కబ్జా స్థలంలో వాటా ఇచ్చేలా ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. షెడ్లలో ప్రజాప్రతినిధి అనుచరులు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి.

● గుంతకల్లులో ప్రభుత్వ స్థలం కబ్జాపై జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను వివరణ కోరగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

రేపు పామిడిలో ప్రజావేదిక

జిల్లా సచివాలయం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 7న పామిడిలో నిర్వహిస్తామని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్జీలను స్వీకరిస్తామన్నారు. గతంలో అర్జీ ఇచ్చి ఉంటే తగిన రసీదు వెంట తీసుకుని రావాలి. సమస్య పరిష్కారమైతే ఫోన్‌కు మెసేజ్ వస్తుందన్నారు. 'మీ కోసం' పోర్టల్‌లోనూ అర్జీలు నమోదు చేసుకునే వెసులుబాటు ఉంది.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

ఏడాదిలో బీటీ ప్రాజెక్టుకు కృష్ణాజలాలు

బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: భైరవానితిప్ప ప్రాజెక్టు కాలువ పనులను ఏడాదిలోపు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను తీసుకువస్తామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి సమీపంలో కాలువ పనులను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి భూమిపూజ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ పనులను వేగంగా పూర్తి చేయించి ఏడాదిలో బీటీ ప్రాజెక్టుకు కృష్ణాజలాలను తీసుకువస్తామన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఇచ్చిన భరోసాతో పనులను పునఃప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సకాలంలో పూర్తి చేసి ప్రాజెక్టుకు కృష్ణాజలాలు తరలించి సస్యశ్యామలం చేస్తామన్నారు. నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరిందిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలకు ఇదే సమాధానం అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రసంగిస్తూ త్వరలోనే రైతులకు పరిహారం అందిస్తామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్ కుమార్, ఆర్డీవో వసంతబాబు, మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, తెదేపా సీనియర్ నాయకులు రామ్మోహన్‌చౌదరి, మల్లికార్జున, జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, పార్టీ కన్వీనర్లు శ్రీరాములు, ధనుంజయ, తిప్పేస్వామి, నాయకులు ధర్మతేజ, ఓబుళేసు, కురుగౌడ్, వన్నూరుస్వామి, నాగరాజు, మల్లి, బసవరాజు, శంకర్‌గౌడ్, మంజునాథగౌడ్, వెంకటేశులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ సందర్భంగా నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, చిత్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తదితరులు

భైరవానితిప్పకు జలసత్వాలు

ఈనాడు, అనంతపురం: గత వైకాపా ప్రభుత్వం అనంత సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసింది. ఐదేళ్లలో గంప మట్టి తీయలేదు. కూటమి ప్రభుత్వం రాగానే పెండింగ్ పనులపై దృష్టి సారించింది. తాజాగా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసే జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం పనులను పునఃప్రారంభించారు. గుమ్మఘట్ట మండలం భైరవానితిప్ప ప్రాజెక్టు కింద 12 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎగువన కర్ణాటక రాష్ట్రం వేదవతిపై నాలుగు చెక్‌డ్యాంలు నిర్మించడంతో ఈ ప్రాజెక్టుకు వరద తగ్గిపోతూ వచ్చింది. ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారడంతో జీడిపల్లి నుంచి కృష్ణా జలాలను తరలించాలని గత తెదేపా ప్రభుత్వం నిర్ణయించింది. 2018, అక్టోబరులో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గరుడాపురం వద్ద పనులకు శంకుస్థాపన చేసి రూ.968 కోట్లు కేటాయించారు. బెళుగుప్ప, కళ్యాణదుర్గం, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల పరిధిలో భూసేకరణకు రూ.120 కోట్లు కేటాయించారు. కాలువ పనులు వేగంగా చేపట్టారు. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోలేదు.

50 వేల ఎకరాలకు నీరు

జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పథకంలో 14 లిఫ్టుల ద్వారా 114 చెరువులకు నీరు అందించాలనేది లక్ష్యం. వీటిలో 78 పెద్ద చెరువులు, 36 చిన్న చెరువులు ఉన్నాయి. చెరువులు నింపడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అధికారులు చెబుతున్నారు.

19,980 డోసుల రేబిస్ టీకాల సరఫరా

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జునోసిస్ అనగా పశువుల నుంచి మనుషులకు వ్యాపించే రేబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, బర్డ్‌ఫ్లూ, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు. జులై 6న పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణకు కుక్కలకు ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందుకు జిల్లాకు 19,980 డోసులు యాంటీరేబిస్ టీకాలు పశు వైద్యశాలలకు సరఫరా చేశామని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ టి.వి.సుధాకర్ తెలిపారు.

చెక్‌డ్యాం.. చూడకుంటే ప్రమాదం

రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామంలో కింద ఉన్న రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా పెద్ద గుంత పడింది. వాహనాలన్నీ పక్కకు జరిగి వెళ్లాల్సిన పరిస్థితి. రాత్రి వేళల్లో ఈ గుంత కనిపించక చాలా వాహనాలు వేగంగా వచ్చి పడిపోతున్నాయి.

- ఈనాడు అనంతపురం

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

కదిరి గ్రామీణం: కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి సమీపంలోని స్తోత్రాది కొండ చుట్టూ శ్రీవారి భక్తులు శనివారం గిరి ప్రదక్షిణ చేశారు. నరసింహస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా జిల్లాతోపాటు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి సుమారు 2 వేల మందికిపైగా భక్తులు ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునిగిరి ప్రదక్షిణ చేపట్టారు.

జిల్లా ఆహార సలహా కమిటీ ఛైర్మన్‌గా కలెక్టర్

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా ఆహార సలహా కమిటీని (జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ) నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో ఛైర్మన్‌గా కలెక్టర్ వినోద్‌కుమార్, కో-ఛైర్మన్‌గా జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, ఉపాధ్యక్షుడిగా జేసీ శివనారాయణశర్మ, నాన్ అఫిషియో సభ్యులుగా పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుపాటిప్రసాద్, అస్మిత్‌రెడ్డి, పరిటాల సునీత, బండారు శ్రావణి, గుమ్మనూరు జయరాం, సురేంద్రబాబు, అనంత నగర మేయర్ వసీం, జడ్పీటీసీలు నలుగురు, ఎఫ్‌సీఐ డివిజనల్ ఆఫీసర్ విజయలక్ష్మి (కర్నూలు), ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రంగారెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలనాగిరెడ్డి, ఎండీయూ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి, మీడియా నుంచి ఇద్దరు సభ్యులుగా ఉంటారు. కమిటీ సభ్యులంతా నిత్యావసరాల ధరలు, తూకాల మోసం, చౌకధరల దుకాణాలను పర్యవేక్షిస్తూ ఆహార భద్రతా చట్టం అమలు, జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

40 మంది సచివాలయ ఉద్యోగులకు సమస్య ఉత్పన్నం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల గ్రామ, వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీ కౌన్సెలింగ్ విషయంలో పలువురు ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. బదిలీల్లో తమకు అన్యాయం జరిగిందని, సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా బదిలీ చేశారని పలు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఎస్పీ జగదీశ్ స్పష్టత ఇచ్చారు. అప్పట్లో కొన్ని పోస్టులను ఆయా జిల్లాల ఎస్పీలు భర్తీ చేస్తూ ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చారు. అలా ఉమ్మడి అనంతపురంలో జిల్లాలో అప్పటి ఎస్పీ 40 మంది ఎంఎస్‌కేలను నియమించి పోస్టింగులు ఇచ్చారన్నారు. అయితే ఆ ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్లలో నమోదు కాలేదన్నారు. దీనివల్ల సాంకేతికంగా సమస్య ఏర్పడింది. సర్వీసు ఆధారంగా తయారు చేసిన బదిలీల్లో వారు అనుకున్న స్థానాలు రాలేదన్నారు. బదిలీలకు ముందు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టరేట్ల నుంచి ఎంఎస్‌కేల సర్వీసు జాబితాలు తెప్పించుకుని చేశామన్నారు. బదిలీల్లో అవకతవకలు ఎలాంటి పరిస్థితుల్లో జరగలేదన్నారు. చాలా పారదర్శకంగా జరిగాయన్నారు. అభ్యంతరాలు లేవనెత్తిన సమస్యలు, ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయన్నారు. వారి నుంచి దరఖాస్తులు తీసుకుని పరిశీలిస్తామన్నారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
- Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
- Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
- Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
- Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
- The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
- Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992 PRINCIPAL

చీనీ రైతుకు గిట్టుబాటేదీ?

టన్ను గరిష్ఠ ధర రూ.19 వేలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని సంతలో చీనీ ధరలు పతనమయ్యాయి. సీజన్ ప్రారంభం నుంచి ధరలు తగ్గుతూనే ఉన్నాయి. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంతలో గైరంగాలు, సీజన్‌కాయలను రెండుగా విభజించి, ధరలు నిర్ణయించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా గైరంగాలకు మంచి ధరలు పలకాలి. అయితే సీజన్ కాయల ధరల ప్రభావం వీటిపై పడుతోంది. శనివారం సంతకు మొత్తం 887 టన్నులు చీనీకాయలు విక్రయించారు. టన్ను గైరంగాలు గరిష్ఠం రూ. 19 వేలు, మధ్యస్థం 15 వేలు, కనిష్ఠం రూ.9 వేలు ధరలు పలకగా, సీజన్‌కాయలు టన్ను గరిష్ఠం రూ.15 వేలు, మధ్యస్థం 10 వేలు, కనిష్ఠం రూ.4,200 చొప్పున ధరలు పలికాయని మార్కెట్ యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు.

కదిలాయి జగన్నాథ రథచక్రాలు

భక్తుల నడుమ సాగుతున్న రథయాత్ర

రథం లోపల ఉత్సవమూర్తులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: డప్పుల వాయిద్యాలు, మేళతాళాలు, మహిళల కోలాటాల మధ్య జగన్నాథుడి రథయాత్ర కనువిందుగా సాగింది. ప్రతి ఏటా పూరిలో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరుగుతుంది. ఆ రథయాత్ర ముగియగానే జగన్నాథుడి లీలలను ప్రజలకు చాటి చెప్పడానికి ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నిర్వహిస్తారు. శనివారం అనంతపురం నగరంలో ఈ రథయాత్ర నిర్వహించారు. కేఎస్ఆర్ జూనియర్ కళాశాల నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ఇస్కాన్ ప్రతినిధి సత్య గోపీనాథ్ రథయాత్రను ప్రారంభించారు. సప్తగిరి కూడలి, ఐరన్ వంతెన, బసవన్నకట్ట కూడలి, పాతూరు మార్కెట్, తిలక్‌రోడ్డు, శ్రీకంఠంకూడలి, ఎన్టీఆర్ కూడలి, ఆర్ట్స్ కళాశాల, గడియారస్తంభం మీదుగా లలిత కళాపరిషత్ వరకు కమనీయంగా సాగింది. శ్రీకృష్ణుడి ప్రతిరూపమైన జగన్నాథస్వామి, బలభద్ర, సుభద్ర విగ్రహాలు ఆకర్షణగా నిలిచాయి. రథంలో సత్యగోపీనాథ్ సినీ నటుడు సుమన్ కూర్చున్నారు. ఇస్కాన్ ఛైర్మన్ దామోదర గౌరంగదాస్, ఇస్కాన్ జీవితకాల సభ్యులు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు, సాంస్కృతిక బృందసభ్యులు పాల్గొన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ.. తాను ఇస్కాన్ భక్తుడనని, రథయాత్రలో పాల్గొనే అరుదైన అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. లలిత కళాపరిషత్‌లో స్వామి విగ్రహాలకు పూజలు చేసిన తర్వాత సత్యగోపీనాథ్ ప్రవచనాలు చేశారు. రెండు రోజులు నిర్వహించాల్సిన రథోత్సవాన్ని వివిధ కారణాలతో ఒకేరోజు ముగించారు.

'లింగ నిర్ధారణ చేస్తే జైలుకు పంపిస్తాం'

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఏ రూపంలోనైనా సరే ఆడ, మగ అన్న లింగ నిర్ధారణ చేస్తే నిర్దాక్షిణ్యంగా జైలుకు పంపిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం(పీసీపీఎన్‌డీటీ)పై జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఆధునిక సమాజంలో ఇప్పటికీ లింగ వివక్ష కనిపిస్తోందని కలెక్టర్ ఆవేదన వ్యక్త పరిచారు. వెనుకపడిన మండలాల్లో ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలు చేస్తున్నారన్న సమాచారం వస్తోంది. ఇలాంటి వాటిని ఏ దశలోనూ సహించేది లేదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో పీసీపీఎన్‌డీటీ చట్టం కూడా ఒకటన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు. వంటి అంశాల మాదిరే భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణను ప్రాథమిక దశలోనూ ఉక్కుపాదం మోపాలన్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

నేడు గూగూడులో పెద్దసరిగెత్తు

దుంగలను అగ్నిగుండంలో వేస్తున్న గ్రామస్థులు

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకుడు హుస్సేన్‌పీర్ ఆధ్వర్యంలో శనివారం పీర్లకు నిత్యపూజా నివేదన నిర్వహించారు. చిన్నసరిగెత్తు సందర్భంగా శుక్రవారం అర్ధ రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకూ కుళ్లాయిస్వామి మినహా మిగిలిన 20 పీర్లను గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు చక్కెర చదివింపులు, పొర్లు దండాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మొహర్రంలో ప్రధాన ఘట్టమైన పెద్ద సరిగెత్తు ఆదివారం నిర్వహించనున్నారు. ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు పెద్దఎత్తున కలప దుంగలు తీసుకొచ్చి గుండంలో వేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కుళ్లాయి స్వామితో పాటు పీర్లను గ్రామంలో ఊరేగిస్తారు. సోమవారం ఉదయాన్నే కుళ్లాయి స్వామి ప్రధాన పీరుతో అగ్నిగుండ ప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

కోలుకున్న కస్తూర్బా విద్యార్థినులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పాపిరెడ్డిపల్లి కస్తూర్బా విద్యాలయంలో శుక్రవారం అస్వస్థతకు గురైన విద్యార్థినులు కోలుకున్నారు. శనివారం ఇద్దరు ఇంటర్ విద్యార్థినులు మాత్రమే అస్వస్థతగా ఉండటంతో పీహెచ్‌సీ వైద్యాధికారులు ఆయషా, ఓంకార్ వైద్య చికిత్సలు అందించారు. గురువారం రాత్రి సరిగా ఉడకని అన్నం వడ్డించారని పలువురు విద్యార్థినులు కంటతడి పెడుతూ నాయకులు, విలేకరులకు వివరించారు. ఆహార తనిఖీ అధికారిణి తస్లీమా, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి ఫైరోజాబేగం ఆహారం, నీటిని పరీక్షల కోసం ల్యాబ్‌లకు తరలించారు. విద్యార్థినులు కోలుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. కోతుల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, సిబ్బంది కోరుతున్నారు.

స్థానికంగా పరిశ్రమలు.. ఉపాధి బాటలో మహిళలు

ఇంటివద్దే ఉంటూ కుటుంబానికి చేయూత

మడకశిర, పరిగి, న్యూస్‌టుడే: జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన పరిగి, మడకశిర నియోజకవర్గాల్లో ఉపాధి కోసం 50 వేల మందికి పైగా బెంగళూరు, తుమకూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. ఇందులో ప్రధానంగా బెంగళూరులో గార్మెంట్స్ పరిశ్రమలకు వెళుతూ వారి పిల్లలను గ్రామంలోనే పెద్దల వద్ద ఉంచేవారు. ఇలాంటి తరుణంలో స్థానికంగానే గార్మెంట్స్ పరిశ్రమలు రావడంతో వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తోంది. బెంగళూరు వెళ్లిన మహిళలు సైతం తిరిగి గ్రామాలకు వస్తున్నారు.

వైకాపా పాలనలో యాజమాన్యాలకు ఇబ్బందులు

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో పరిశ్రమల యాజమాన్యం పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పలువురు వైకాపా నేతలు కమీషన్లు, వారు చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలంటూ భయభ్రాంతులకు గురి చేయడంతో అప్పట్లో పలు గార్మెంట్స్ పరిశ్రమలు కొద్ది రోజులు మూతపడ్డాయి. మడకశిర పట్టణంలోని చీపులేటి వద్ద 2015లో రూ.12 కోట్లతో ఇండియన్ డిజైన్ సంస్థ గార్మెంట్ పరిశ్రమ స్థాపించేందుకు పనులు ప్రారంభించి 2019 నాటికి పూర్తి చేశారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఐదేళ్లు కమీషన్ల కోసం ప్రారంభానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఉన్న గార్మెంట్ యజమాన్యంతో సంప్రదింపులు జరిపి ప్రారంభించారు. దీంతోనే మడకశిరలో 3 వేల మందికి ఉపాధి లభిస్తోంది. పరిగి మండల కేంద్రంతో పాటు, కాలువపల్లి వద్ద ఇండియన్ డిజైన్ పరిశ్రమ, టెక్స్‌పోర్ట్ పరిశ్రమ రెండు గార్మెంట్ పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో 10 వేల మందికిపైగా మహిళలు పనిచేస్తున్నారు. స్థానికంగా ఉపాధి లభించడంతో ఇంటి వద్దనే ఉంటూ వచ్చే వేతనంతో పిల్లలను బాగా చదివించుకుని కుటుంబ పోషణ చేస్తున్నారు.

వలసలు తప్పాయి

గతంలో బెంగళూరులోని గార్మెంట్ పరిశ్రమకు వెళ్లే వాళ్లం. నెలకు రూ.12వేల వేతనం వచ్చేది. అద్దె రూ.5వేలు, ఇతరత్రా ఖర్చులు రూ.3వేలు పోను రూ.3వేలు మిగిలేది. కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉండేది. ప్రస్తుతం స్థానికంగా నెలకు రూ.10వేలు వేతనం అందుతోంది. ఇంటి వద్దే ఉండటంతో ఖర్చులు తక్కువయ్యాయి. ప్రతిరోజూ పిల్లలతో కలిసి ఉండటంతో సంతోషంగా ఉంది.

- ఈశ్వరమ్మ, నరసాపురం, పరిగి మండలం

రూ. 8వేల వేతనం

మాకు ముగ్గురు పిల్లలు ఉండటంతో నా భర్త సంపాదించే సొమ్ముతో కుటుంబ పోషణ కష్టంగా ఉండేది. గతంలో బెంగళూరుకు వెళ్లి నానా అవస్థలు పడ్డాం. గత ఏడాది నుంచి మడకశిరలో గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడంతో అక్కడికి వెళ్లి పనిచేస్తున్నాను. రూ.8వేల వేతనం వస్తోంది. నెలకు కేవలం రూ.500లు ఖర్చు వస్తోంది. మిగిలిన వేతనంతో పిల్లలను చదివించుకుంటూ పొదుపు చేసుకుంటున్నా.

- రాధమ్మ, ఆమిదాలగొంది, మడకశిర మండలం

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: వాణిజ్య పన్నుల శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా డివిజన్‌లో పలువురు ఉన్నతస్థాయి అధికారులు, డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆ శాఖ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఎ.బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ శేషాద్రి విశాఖపట్నం బదిలీ అయ్యారు. విశాఖలోని మరొక డివిజన్‌కు పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి జేసీ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ-2 డివిజన్ జేసీ ఇందుకూరి హేమ అనంతపురం డివిజన్ జేసీగా నియమితులయ్యారు.

● అనంతపురం డివిజన్ డిప్యూటీ కమిషనర్ మురళీమనోహర్ కర్నూలుకు బదిలీ అయ్యారు. ఇక్కడికి విజయనగరం డీసీ బాధ్యతవల్లిని నియమించారు. తాడిపత్రి సర్కిల్ డీసీ సురేంద రెడ్డి హిందూపురానికి, గుంతకల్లు సర్కిల్ డీసీ గోవిందర్ నెల్లూరుకు, అనంతపురం సర్కిల్ డీసీ సోనియాతారను తాడిపత్రికి బదిలీ చేశారు. అనంతపురం సర్కిల్-2 డీసీ వి.నరసింహులు మార్కాపురం బదిలీ అయ్యారు. కళ్యాణదుర్గం సర్కిల్‌కు మదనపల్లి నుంచి సుజాత, అనంతపురం సర్కిల్-1 డీసీ మౌనిక సంధ్యారాణి బదిలీ అయ్యారు. పుట్టపర్తి సర్కిల్‌కు చంద్రా నియమితులయ్యారు. గుంతకల్లు సర్కిల్‌కు ఎవరినీ నియమించలేదు. జిల్లావ్యాప్తంగా పలువురు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి.

ఏడు శనివారాల వ్రతం.. భక్తజనశోభితం

హౌసింగ్‌బోర్డులో ఉత్సవమూర్తులు

ఆర్ఎఫ్ రోడ్డులోని ఆలయంలో వ్రతం ఆచరిస్తున్న భక్తులు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో శనివారం ఏడు శనివారాల వ్రతం ప్రారంభమైంది. ఆషాఢమాసం మొదటి శనివారం ఈ వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీ. హౌసింగ్ బోర్డు, ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వేంకటేశ్వరాలయాలు, సత్యనారాయణస్వామి ఆలయం, వేణుగోపాల్‌నగర్‌లోని శిర్డీసాయిబాబా ఆలయాల్లో ఈ వ్రతం ప్రారంభమైంది.

రౌడీయిజానికే జగన్ ప్రాధాన్యం ఇచ్చారు

మంత్రి పయ్యావుల కేశవ్

విడపనకల్లు మండలం డొనేకల్లులో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఐదేళ్ల పాలనలో రైతులు, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడని జగన్ 'పరామర్శ' పర్యటనలను చూసి రైతులే నవ్వుకుంటున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం విడపనకల్లు మండలం డొనేకల్లులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో ఊళ్లు కొట్టుకుపోతే కనీసం బాధితులను ఓదార్చలేదన్నారు. ఇప్పుడు ఆయనను ఏ ఒక్క వర్గం కూడా నమ్మడం లేదన్నారు. రాష్ట్రంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించడానికే ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా పథకం విస్తరణ పనులను తక్కువ కాలంలో పూర్తిచేసిందన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తెదేపా మండల కన్వీనర్ చిన్న మారయ్య, మాజీ ఎంపీపీ ప్రతాపనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు హనుమంతు, నాయకులు రాయల్‌బాబు, వెంకటేశ్, గురుస్వామి, నారాయణస్వామి, ముక్కర జయరామిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ఎంపికైన క్రీడాకారిణులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: హాకీ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 15వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ మహిళల హాకీ పోటీలకు పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు శ్రీసత్యసాయి జిల్లా నుంచి నలుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. శనివారం హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు, జిల్లా జనరల్ సెక్రటరీ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 14 వరకు ఝార్ఖండ్ రాజధాని రాంచీలో 15వ జాతీయ స్థాయి మహిళల హాకీ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు మధురిమా బాయి, వైష్ణవి, వర్ష ఎంపికయ్యారన్నారు. వీరితోపాటు కేరళ హాకీ జట్టుకు తలారి హేమ ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిలను జిల్లా హాకీ అధ్యక్షుడు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రామచంద్రా, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్‌గౌడ్, శాప్ కోచ్ హుసేన్ అభినందించారు.

కలుషిత నీరు తాగి పలువురికి అస్వస్థత

● ఐదుగురికి ఆసుపత్రిలో చికిత్స ● గుంతకల్లు 11వ వార్డులో ఘటన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని తిలక్‌నగర్ 11వార్డులో శనివారం కలుషిత తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఐదుగురు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. తెల్లవారుజామున కుళాయిలకు తాగునీరు సరఫరా చేశారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో నీరు తాగడంతో గీత, దీపిక, భరత్‌కు వాంతులు రావడంతో గుంతకల్లులోని ప్రాంతీయ ఆసుపత్రిలో చేరారు. తరువాత అదే కాలనీలోని వనజ, స్వాతికి వాంతులు కావడంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరికొందరు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. కొన్ని రోజులుగా తాగునీరు రంగు మారి.. పురుగులు వస్తున్నాయని.. దీనిపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి స్వాతి, సిబ్బంది కాలనీవాసులకు అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ..

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులు మున్సిపల్ నీరు తాగులేదు. ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీటి తాగడంతో అస్వస్థతకు గురయ్యారన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నాయీమ్ అహ్మద్, అధికారులు ఉన్నారు. అంతకుముందు సీపీఐ, సీపీఎం నాయకులు బాధితులను పరామర్శించారు. కాలనీలో కలుషిత నీరు వస్తున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

● శనివారం రాత్రి డీఎంహెచ్‌వో ఈబీ దేవి ఆసుపత్రిని సందర్శించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. మున్సిపల్, ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీళ్లను ల్యాబ్ టెస్టింగ్‌కి పంపిస్తామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం: జేసీ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 'అహుడా పరిధిలో ఎక్కడైనా సరే అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం మోపుతాం. ఇప్పటికే రియల్టర్లు ఎవరైనా అనధికార లేఅవుట్లను వేసి ఉంటే సత్వరమే తొలగించాలి. లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం' అని జేసీ, అహుడా వైస్ ఛైర్మన్ శివనారాయణ శర్మ హెచ్చరించారు. శనివారం రెవెన్యూ భవన్‌లో పంచాయతీ కార్యదర్శి, ఈఓఆర్‌డీ, డీఎల్‌పీఓ.. వంటి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. లేఅవుట్ల నిబంధనలను ప్రభుత్వం సరళీకృతం చేసింది. అయినా సరే.. కొందరు రియల్టర్లు అక్రమ లేఅవుట్లను వేస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టడం, ప్రభుత్వ ఖజానాకు గండి కొడితే సహించేది లేదన్నారు. ఇలాంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపిస్తామన్నారు. కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే మంజూరు చేయాలి. ఆఫ్‌లైన్‌లో ఇచ్చే అనుమతులు చెల్లవన్నారు.

7న జిల్లా ఫుట్‌బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపిక

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 7న హిందూపురం ఎంజీఎం క్రీడా మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ సబ్‌జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక ఉంటుందని ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జేవీ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు. హాజరయ్యే వారు ఆధార్‌కార్డు, పుట్టినతేదీ ధ్రువపత్రం, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. 2012, జనవరి 1 తేదీ నుంచి 2013, డిసెంబరు 31లోపు జన్మించిన వారు అర్హులన్నారు.

ఏడీసీసీ బ్యాంకులో సహకార వారోత్సవాలు

అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బ్యాంకు అధ్యక్షుడు కేశవరెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార వారోత్సవాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, సహకార అర్బన్ బ్యాంకులో ఘనంగా జరిగాయి. ఏడీసీసీ బ్యాంకులో అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. డీసీఓ అరుణకుమారి, బ్యాంకు డీజీఎంలు విజయచంద్రా రెడ్డి, సుఖదేవబాబు, రాంప్రసాద్, పలువురు మేనేజర్లు హాజరై ప్రతిజ్ఞ చేశారు. సహకార రంగం బలోపేతం కావాలంటే పాలకవర్గాలు, అధికారులు అంకితభావంతో పనిచేయాలని కేశవరెడ్డి పిలుపునిచ్చారు. సహకార రంగంలో అనేక విజయాలు నమోదయ్యాయని వాటిని ఆదర్శంగా తీసుకుంటే బ్యాంకులు, సొసైటీలు లాభాల్లో నడుస్తాయన్నారు. అర్బన్ బ్యాంకులో అధ్యక్షుడు జేఎల్ మురళీధర్, ఉప ఛైర్మన్లు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు ఎస్.రమేశ్, కృష్ణకుమార్, భాస్కర్, అనిల్‌నాయుడు, సీఈఓ విజయభాస్కర్, పలువురు మేనేజర్లు పాల్గొన్నారు.

గురువందన పురస్కార ప్రదానోత్సవం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల పరిధిలోని కమ్మలవాండ్లపల్లి సమీపంలో ఉన్న భారతీయ ఇంజినీరింగ్ సైన్సు అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో 2025 గురువందన పురస్కారాల ప్రదానోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులను ఆహ్వానించి సత్కరించారు. రచయిత డాక్టర్ జయరామశెట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధ్యాపకులు, విద్యార్థుల మధ్య ఎలాంటి బంధం ఉండాలన్న విషయాన్ని చక్కగా వివరించారు. బోధనా రంగంలో విశేషంగా కృషిచేస్తున్న గోరంట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులను వైస్‌ఛాన్సలర్ అనూరాధ ధర్ సత్కరించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జయప్రకాష్, ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ నితిన్, డీన్ డాక్టర్ రాంగోపాల్ మోపూరి పాల్గొన్నారు.

హెచ్చెల్సీ కాలువల శుభ్రతకు శ్రీకారం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: హెచ్చెల్సీ కాలువల్లో చెత్తాచెదారం తొలగింపు ప్రక్రియకు యంత్రాంగం నడుం బిగించింది. ప్రధాన కాలువతోపాటు గుంతకల్లు ఉప కాలువ (జీబీసీ), మిడ్ పెన్నార్ జలాశయం (ఎమ్పీఆర్) దక్షిణ, ఉత్తర కాలువలు, తాడిపత్రి ఉప కాలువ (టీబీసీ), పులివెందుల ఉప కాలువ (పీబీసీ), పీఏబీఆర్ కుడి కాలువ.. వీటి పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలను శుభ్రం చేసేందుకు శ్రీకారం చుట్టారు. వీటన్నింటిలోనూ 181 పనులు చేసేందుకు రూ.14.89 కోట్లు అంచనా వ్యయంతో మొదలు పెట్టారు. నీరు పంపిణీ చేసే సమయానికి అన్ని రకాల కాలువలను శుభ్రం చేసేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నామని హెచ్చెల్సీ లోకలైజేషన్ ఈఈ పార్థసారథి తెలిపారు. పనుల బాధ్యతను సాగునీటి వినియోగ సంఘాలకు (డబ్ల్యూయూఏ) అప్పగించారు.

వ్యాపారిపై కేసు నమోదు

యాడికి, న్యూస్‌టుడే: మొక్కజొన్న పంట కొనుగోలు చేసి డబ్బులు చెల్లించని వ్యాపారి సంతోశ్‌కుమార్‌పై యాడికి పోలీస్‌స్టేషన్‌లో శనివారం రాత్రి కేసు నమోదైంది. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తుట్రాళ్లపల్లికి చెందిన సాయికల్యాణ్ రాయలచెరువులోని సుంకులమ్మ గుడి వద్ద విత్తనాల వ్యాపారం చేస్తున్నాడు. రైతులు పండించిన మొక్కజొన్న పంట కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాల్లో విక్రయించి డబ్బులు చెల్లించేవాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో పరమేశ్వర ట్రేడర్స్ ఆల్ పౌల్ట్రీ ఇంగ్రిడియన్స్, రా మెటీరియల్స్ సంస్థ ఉందంటూ యజమాని సంతోశ్‌కుమార్ ఇక్కడి ఏజెంట్ సాయికల్యాణ్‌తో సంప్రదించాడు. దీంతో పలుమార్లు మొక్కజొన్న ఎగుమతులు చేశాడు. ఇటీవల 14 లారీల మొక్కజొన్న తరలించగా.. దీనికి రూ.1.28 కోట్లలో కొంత మొత్తం ఇచ్చాడు. మిగిలిన రూ.60 లక్షలు ఇవ్వకుండా మోసం చేశాడు. దీంతో వ్యాపారిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

బహిరంగ ప్రకటన

తేది : 06.07.2025

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ : ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, భోగసముద్రం నుండి మా యొక్క అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్: పెట్నికోట సిమెంట్ వర్క్స్, పెట్నికోట వరకు సుమారు 13 కి.మీ. మేరకు 220 kv క్యాప్టివ్ టవర్ ట్రాన్స్‌మిషన్ లైను నిర్మించడం జరిగినది. అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ లైనును విద్యుచ్ఛక్తితో తేది: 07, జులై,2025 నుండి నింపడం జరుగుతుంది.

కావున సాధారణ ప్రజలు ట్రాన్స్‌మిషన్ లైను నుండి కనీసం 15 అడుగుల సురక్షితమైన దూరాన్ని పాటించాలి మరియు టవర్‌లు లేదా కండక్టర్లు ఎక్కడం లేదా దగ్గరకు వెళ్లడం వంటివి చేయకూడదని కోరడమైనది. ఎందుకంటే తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. అటువంటి ఏదైనా అనధికార కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని గమనించగలరు. అటువంటి కార్యకలాపాల వల్ల జరిగే ప్రమాదాలకు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించదు.

టవర్ లైను దిగువ తెలిపిన గ్రామాలగుండా వెళుతుంది.: భోగసముద్రం, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లి, పెట్నికోట, వర్తించే ఇతర పరిసర ప్రాంతాలు

మీ సహకారానికి ధన్యవాదాలు.

అల్ట్రాటెక్ సిమెంట్, ఎపిసిడబ్ల్యూ, భోగసముద్రం
అల్ట్రాటెక్ సిమెంట్, పికెసిడబ్ల్యూ పెట్నికోట

పాఠశాలల్లో ఐటీ బృందాల తనిఖీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖ రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలోని ఐటీ విభాగానికి చెందిన ఐదుగురు అధికారులు జిల్లాలోని పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. అనంతపురం గ్రామీణం, శింగనమల, రాయదుర్గం ప్రాంతాల్లోని పాఠశాలలు పరిశీలించారు. విద్యార్థుల ప్రవేశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు వివరాలు సేకరిస్తున్నారు. 5 రోజులపాటు వారు తనిఖీలు నిర్వహించనున్నారు.

ద్విచక్ర వాహనం, బొలెరో ఢీ: ఇద్దరి దుర్మరణం

ఓబులేశు

సదాశివ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: పీర్లను దర్శించుకునేందుకు వెళ్తుండగా బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన బత్తలపల్లి రింగ్‌రోడ్డుపై వేల్పుమడుగు క్రాస్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గంటాపురం గ్రామానికి చెందిన భూమే ఓబులేశు (35), బత్తలపల్లికి చెందిన కమతం సదాశివ (35) స్నేహితులు. బత్తలపల్లి పీర్లు వేల్పుమడుగు గ్రామానికి వెళ్లాయని తెలుసుకున్న వీరిద్దరూ దర్శనార్థం ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. వేల్పుమడుగు క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా అనంతపురం వైపు నుంచి వేగంగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు ఎగిరి రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఓబులేశు భార్య వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓబులేశుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సదాశివకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. వీరు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించేవారు. ఇద్దరి మృతితో కుటుంబసభ్యులు విలపించారు.

EENADU Classifieds

AGRI BUSINESS

ఒక్క అడుగు సేంద్రియ ఎరువుల వైపు
ప్రియమైన రైతు సోదరులారా...
తిరుమల తిరుపతి దేవస్థానం వ్యర్థ కూరగాయలు, ఆహార పదార్థాలతో 7 రకాల బ్యాక్టీరియాలతో డీ కంపోజ్ చేయబడిన (వర్మీ కంపోస్ట్ కన్నా నాణ్యమైన) మరియు Bio-Enrichment బ్యాక్టీరియాలతో తయారైన సేంద్రియ ఎరువులు అందుబాటు ధరలలో లభించును.
1 ఎకరానికి పంటను బట్టి మినిమం 25 నుంచి 60 బ్యాగులు వాడవలెను, రైతులకు సరైన ధరకు సరఫరా చేయుటకు 1 గ్రామానికి మినిమం 300 బ్యాగులు (40 కేజీ ప్రతిబ్యాగ్), ఆర్డర్ చేయగలరు.
మీ అన్నీ పంటలకూ వాడుక విధానం తెలియపర్చబడును.
మీ పంట నాణ్యతే మా ధ్యేయంగా, విషపూరిత రసాయనాల ఎరువుల నుండి రైతన్నలను కాపాడడానికి స్వామి వారి ఆశీర్వాదంతో
గ్రీన్ ఇండియా బ్రాండ్
Bright Waste Technologies తిరుమల వారి Wholesale లైసెన్స్ (O Form) తో కలిపి రైతులకు సరసమైన ధరకు అమ్మబడును.
డీలర్‌షిప్ మరియు డిస్ట్రిబ్యూటర్‌షిప్ వివరాలకు సంప్రదించండి.
79952 99950/51

BUSINESS SERVICES

ప్రాపర్టీ డాక్యుమెంట్లు, పోలీసు పంచనామా రిపోర్టులు, ఇతర భాషలలోని సర్టిఫికేట్లు ఇంగ్లీషు, తెలుగు భాషలలోకి Translate చేయబడును. Cont: SAHAI 85002 05756.

BUSINESS OFFER

N.L.M. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్. గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్లు, T.M.R. ప్రాజెక్ట్స్, N.H.C.S. నేషనల్ హార్టికల్చర్, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, P.M.&G.P., వి.ఎమ్.ఇ.జి.పి. ప్రాజెక్ట్స్, కన్‌స్ట్రక్షన్స్ సబ్సిడి. సంప్ర॥ 88865 99959, 98491 61889.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: 88855 45455

DISTANCE EDUCATION

Distance and Regular Open 10th, Inter, (NIOS) B.Ed, M.Ed, B.Ped, MBA, MCA, PG: MA., TE, Eng, Poli... All Seats Available. Cell : 9000898920, 9949391222.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు: జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. 83999 55545.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 88774 58888.

గుంతకల్లు లోని ట్రావెలర్స్ బంగ్లా వద్ద తూర్పు వాకిలి 21x27 Feets (567 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఇల్లు అమ్మబడును. Cell : 8309812169.

LAND FOR SALE

33 Cents (1600 Sq.yd)Land East Facing 3 Sides Roads in Fort Area Kurnool for Sale Or Development. Ph: 9347183582

PLOT FOR SALE

ముదిగుబ్బ మండలం రాళ్ల అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలము, ATP టౌన్ ఈనాడు ఆఫీసు దగ్గరలో ఉన్న 4 సెంట్ల స్థలం వెంటనే అమ్మబడును. Con: 9912733883.

ఏటీపీ To చెన్నై రోడ్, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు హైవే బిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 94402 85259.

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక, LP No: 149/90, ప్లాటు నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 94402 85259.

WANTED

అనంతపురంలో బళ్లారి రోడ్డులో ఉన్న అగ్రిగోల్డ్ లేఅవుట్‌లో ప్లాట్ కావలెను. సంప్రదించండి: 9052381137, 9945090220

TO LET

ATP 80 feet road సంగమేష్‌నగర్ 32x50 అడుగుల ఖాళీ స్థలం బాడుగకు కలదు. సంప్రదించండి: 9884443095

అనంతపురం To చెన్నై హైవేకు SK యూనివర్సిటీ రోడ్‌లోని అనంత టౌన్‌షిప్ నందు అన్ని వసతులు, వాస్తు కల్గిన క్లాస్ 21, డూప్లెక్స్ 3 BHK హౌస్ రెంట్‌కు ఆఫీసులకు ఇవ్వబడును. 94905 52605.

One Bedroom, Hall in Prasanti Nagar, Anantapur. for Rent 6K Cont: 7416727989.

COMMERCIAL

ATP టౌన్, NH.44, సుధీర్ లారీ కాటా వెనుక, D Mart Lane/ రిలయన్స్ డిజిటల్/ ట్రెండ్స్ ప్రక్కన ఉన్న రెస్టారెంట్/ 70 సెంట్ల ఖాళీ స్థలం బాడుగకు ఇవ్వబడును. Cell: 6305772976.

JOBS

ఆలమూరు రోడ్డులో ప్లాటింగులో గార్డెన్ పనికి మగ మనిషి కావలెను (పార్ట్/ఫుల్ టైం). ఫోన్: 7093037333

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. / వ. జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. 95420 47788, 82475 00792.

Mechanical Engineer: B.Tech in Mechanical Engineering with 2 to 3 years experience - 01 Post, Electrical Engineer: B.Tech in Electrical Engineering with 2 to 3 years Experience - 01 Post, Mechanical Supervisor: Diploma in Mechanical Engineering with 2 to 3 years Experience - 01 Post, ITI Fillers: ITI in Filler Grade with 3 to 5 years of Experience - 02 Posts, Boiler Operators: Boiler 2nd Class Certificate issued by A.P./T.G with 1 or 2 years of Experience - 01 Post. # (Sapthagir Camphor Pvt Ltd, ATP) Apply to accountsatp@sclgroup.in

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ అనంతపురము నందు పనిచేయుటకు ప్రిన్సిపాల్, H.M అన్ని సబ్జెక్టుల టీచర్లు కావలెను. అలాగే స్కూల్ బిల్డింగ్ కట్టించేవారు సంప్ర॥ 90000 88631, 94927 40139.

లేడీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్ కావలెను. మరియు వంట, పని మనుషులు కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 98851 84900.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రసిద్ధి గాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

అనంతపురం ప్రముఖ కంపెనీ నందు పనిచేయడానికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన కంప్యూటర్ సిస్టమ్‌పై పూర్తి అనుభవం కల్గిన స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 96760 25428.

MARKETING/ SALES

ATP టౌన్‌లోని కన్‌స్ట్రక్షన్స్ & ఇంటీరియర్స్ ఆఫీస్ నందు మార్కెటింగ్ చేయడానికి లేడీస్ ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + టూవీలర్ మస్ట్. వివరాలకు సంప్ర: 9666958268.

FACULTY/ TEACHERS

అనంతపురంలోని రఘు సైనిక్ స్కూల్‌లో ఇంగ్లీష్ హై స్కూల్ టీచర్ కావలెను. ధర్మవరంలో ట్యూషన్ నడుపుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ టీచర్స్ కావలెను. Cell: 94919 86783.

Wanted Teacher: To Teach Computer Faculty & Fluency in English Language for Academic Side. Well will Pay-Attractive Payment Cont: 79810 51091.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

రెండో రోజూ ఈయూ ధర్నా

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) ఆధ్వర్యంలో రెండోరోజు శనివారం ఆర్టీసీ గ్యారేజ్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈయూ రీజనల్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగప్ప మాట్లాడుతూ పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈయూ డిపో అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శులు విజయకుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాయదుర్గం: రెండోరోజు ఈయూ ఆధ్వర్యంలో కార్మికులు డిపో ఎదుట ధర్నా, గేట్ మీటింగ్ నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎస్.రామలింగ, నాయకులు ఎస్ఎస్.వలి, బి.భాష, శ్రీరాములు తిప్పారెడ్డి, అరుణ్, ఆది, సిద్ధ, రఫీక్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

'నవోదయం 2.0'తో సారా నిర్మూలన

బెళుగుప్ప, న్యూస్‌టుడే: సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. శనివారం ఎర్రితాత దేవాలయ ఆవరణలో నిర్వహించిన 'నవోదయం 2.0' కార్యక్రమంలో ఆయన నాటుసారా నిర్మూలనపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఆబ్కారీ అధికారి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్, సూపరింటెండెంట్ శ్రీరామ్, సీఐలు సోమశేఖర్, జయనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

సర్దుబాటు ఛార్జీలు తగ్గించండి

రాయదుర్గం, కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించడంతోపాటు 'స్మార్ట్ మీటర్ల' ఏర్పాటు ఉపసంహరించుకోవాలని విద్యుత్తు శాఖ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు శనివారం ధర్నా చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున, పట్టణ కార్యదర్శి రవీంద్రనాథ్, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి పాల్గొన్నారు.

● విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను తగ్గించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ డీఈఈ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఓంకార్, నాయకులు నాగరాజు, జునాయక్, ఈరన్న, రాంబాబు, సుమిత్ర, పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

సుందరీకరణ.. సుదూరమేనా?

నగరవనం పనులు అస్తవ్యస్తం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: కళ్యాణదుర్గం పట్టణంలోని రాయదుర్గం రోడ్డు ఆర్టీఓ ఆఫీసు సమీపంలో ఏడేళ్ల కిందట రూ.1.40 కోట్ల ప్రతిపాదనలతో 75 హెక్టార్లలో నగరవనం ఏర్పాటు పనులు ప్రారంభమైనా.. నేటికీ కార్యరూపం దాల్చలేదు. సరికదా.. పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. పలు కారణాల వల్ల పనులు ఏళ్లుగా ముందుకు సాగడం లేదు.

పనులు కుణ్ణంగా పరిశీలిస్తాం

నగరవనంలో ఇప్పటికే చాలావరకు పనులు పూర్తయ్యాయి. స్థానికంగా లభించే రాళ్లతోనే నిర్మాణాలు చేయాలని నిబంధనల్లో ఉంది. ఆ ప్రకారమే చేస్తున్నారు. నిధులు పక్కదారి పట్టినట్లు నా దృష్టికి రాలేదు. దీనిపై కుణ్ణంగా పరిశీలిస్తాం. **-విష్ణు, డీఎఫ్‌వో**

నీరుగారుతున్న ఆశయం

ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నగరవనం ముఖద్వారం వద్ద రాతి కట్టడాలు అసంపూర్తిగా మారాయి. వీటికి సంబంధించిన ప్రత్యేక రాళ్లు స్థానికంగా ఉండే వాటినే పేర్చి.. ఇతర అటవీ ప్రాంతం నుంచి తెచ్చినట్లు బిల్లులు చేసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల విజిలెన్స్ తనిఖీ బృందం నగరవనం పనులను పరిశీలించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో స్థానిక అధికారులు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. పనులు పూర్తవలంటే మరో ఆరు నెలలైనా పట్టనుంది.

నిలిచిపోయిన పనులు

రాజీయే రాజమార్గం

రాయదుర్గం పట్టణం: క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గాన్ని ఎంచుకుని కేసులు పరిష్కరించుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జడ్జి రమ్య పేర్కొన్నారు. శనివారం కోర్టులో ఏర్పాటు చేసిన జాతీయ లోక్అదాలత్‌లో పలు కేసులు రాజీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు.

ఇరువర్గాలను విచారిస్తున్న జడ్జి రమ్య

కళ్యాణదుర్గం: జాతీయ లోక్అదాలత్‌లో 599 కేసులు పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి కె.బాబు తెలిపారు.

ఉరవకొండ: లోక్అదాలత్‌లో సత్వర న్యాయానికి అవకాశం ఉంటుందని ఉరవకొండ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గాకల్యాణి శనివారం కక్షిదారులతో పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: మంత్రి పయ్యావుల

విడపనకల్లు(ఉరవకొండ), న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. విడపనకల్లు మండలం గడేకల్లులో రూ.2.8 కోట్లతో నిర్మించిన ఉప కేంద్రాన్ని శనివారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తీర్చడానికి మరో 4 ఉప కేంద్రాలు మంజూరు చేయిస్తామన్నారు. అలాగే రూ.3 కోట్లతో గడేకల్లు నుంచి విడపనకల్లు వరకు 8.8 కిలో మీటర్లు నిర్మించనున్న తారు రోడ్డు పనులు, రూ.6 లక్షలతో తాగునీటి సంపును మంత్రి ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని దశల వారీగా అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఈఈ రాజశేఖర్, డీఈఈ భాస్కర్, ఏఈలు సత్యం, ఆర్అండ్‌బీ ఏఈఈ నాగభూషణ, తెదేపా మండల కన్వీనర్ చిన్న మారయ్య, మాజీ ఎంపీపీ ప్రతాప్‌నాయుడు పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక పైపులైన్ ప్రారంభం: ఉరవకొండలో తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీనిని ఈనెల 7న మంత్రి పయ్యావుల ప్రారంభించనున్నారు.

గడేకల్లులో ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

నయవంచకుడు జగన్

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

కళ్యాణదుర్గం గ్రామీణం, బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను సర్వ నాశనం చేసిన నయవంచకుడు జగన్ అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఎద్దేవా చేశారు. శనివారం బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి వద్ద బీటీపీ కాలువ పనులకు భూమి పూజచేసి పునఃప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. వైకాపా హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీసిన దాఖలాల్లేవన్నారు. భూబాధితుల ఖాతాల్లో నగదు వేస్తామని మభ్యపెట్టే మాటలు చెప్పారే తప్పా చేసింది శూన్యమని విమర్శించారు. పదేపదే జగన్ రాయలసీమ పేరును స్వార్థ రాజకీయాలకు వాడుకొన్నాడని దుయ్యబట్టారు. 'నేషనల్ ట్రిబ్యూనల్' వంద కోట్ల రూపాయలు జరిమానా వేసేలా వ్యవహరించిన జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇద్దరు ద్రోహులని, సీమ భవిష్యత్తు నాశనం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు రూ.3,800 కోట్లు కేటాయించారన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు, మార్కెట్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, జడ్పీటీసీ సభ్యులు ప్రభావతమ్మ, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, వేదిపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సురేంద్రబాబు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

పాఠశాలలు మూతపడితే చర్యలు: సీఎస్ఈ

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడు రాలేదని ఏకోపాధ్యాయ బడులు మూత పడితే సంబంధిత సీఆర్‌పీలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(సీఎస్ఈ) రాష్ట్ర బృంద సభ్యులు కోటేశ్వరరావు, మల్లికార్జునరావు హెచ్చరించారు. శనివారం ఎంఆర్‌సీని తనిఖీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ మండలంలో ఏకోపాధ్యాయ బడులు ఎక్కువగా ఉన్నందున ఎవరైనా సెలవు తీసుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వెంకటరమేష్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

విద్యాశాఖ పరిశీలకులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పోస్టులు భర్తీ చేయండి: పేదలు చదువుకు దూరం కాకుండా వెంటనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఏపీ విద్యా పరిశీలకులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీదేవిలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ శనివారం ఉదయం విజ్ఞప్తి చేశారు. వెంటనే ఉపాధ్యాయులను నియమించకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

శౌచాలయాలు ఇలా.. స్వచ్ఛత ఎలా?

కళ్యాణదుర్గం ఆర్టీసీ ప్రాంగణంలోని శౌచాలయాల నిర్వహణ అధ్వానంగా మారింది. పరికరాలు, నీటి పైపులు విరిగిపోయాయి. ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ డీఎం రామచంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మూత్రశాలల పైపులు ఏర్పాటు చేసి నిత్యం శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం.

దారికి మరమ్మతు చేయరూ

కూడేరు మండలం కొర్రకోడులో జల్లిపల్లి వైపు వెళ్లే రోడ్డు అర కిలో మీటరుకు పైగా ఉన్న మట్టి దారి అస్తవ్యస్తంగా మారింది. గుంతలు పెద్దవిగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీళ్లు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు గుర్తించి పక్కా దారి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ).

మైదానం.. అనుకుంటే పొరపాటే!

ఈ దృశ్యాన్ని చూస్తే విశాలమైన పచ్చని మైదానం మాదిరిగా కనిపిస్తోంది కదూ...! కాని ఇది మైదానం కాదు.. విడపనకల్లు మండలం హంచనహాల్‌లోని పెద్ద నీటి కుంట. ఇటీవల కురిసిన వర్షాలకు ఇందులో గుర్రపు డెక్క పెరగడంతో పచ్చగా కనిపిస్తోంది.

- న్యూస్‌టుడే, విడపనకల్లు(ఉరవకొండ).

విద్యాబంధం బలోపేతం దిశగా...

పాఠశాలల్లో ఎంపీటీఎం-2.0కు సన్నాహాలు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో గతేడాది మాదిరిగానే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పాఠశాలల్లోని సమస్యలపై చర్చించి పరిష్కారం చూపేలా ఈనెల 10న 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(ఎంపీటీఎం-2.0)'కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా పలు ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ఈ సమావేశాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి. ఈ ఏడాది ఇంటర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఏం చర్చిస్తారంటే..?

తల్లికి వందనం, మనబడి మ్యాగజైన్ తోపాటు విద్యారంగ సమాచారంపై చర్చించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చెడు అలవాట్లతో జరిగే అనర్థాలు, సైబర్ నేరాలు, లింగ వివక్షత తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. రాయదుర్గం ఎంఈవో-2 వెంకటరమణ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంలను ఈనెల 10న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్న విద్యార్థులు, కేజీబీవీ సిబ్బంది

రాయదుర్గం నియోజకవర్గం	మండలాలు: 5	పాఠశాల సంఖ్య: 322	ఇంటర్ కళాశాలల సంఖ్య: 4	1-10 తరగతుల విద్యార్థుల సంఖ్య: 49382	కేజీబీవీల సంఖ్య: 5	మహాత్మ జ్యోతిబాఫులే బాలికల పాఠశాలలు: 2

గొర్రె పిల్లలు మృత్యువాత

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం కదరకుంటలో గొర్రెల కాపరి పెద్దన్న శనివారం 45 గొర్రె పిల్లలను పొలంలోని దొడ్డిలో వదలి జీవాలను మేతకు తీసుకెళ్లాడు. సాయంత్రం తిరిగొచ్చేసరికి గొర్రె పిల్లలు మృత్యువాత పడి ఉన్నాయి. దీనిపై అనుమానం ఉందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో రూ.3 లక్షలు నష్టం జరిగినట్లు ఆయన వాపోయారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: మొక్కలను పెంచి, వాటిని సంరక్షించడంతోనే భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, జైకిసాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. పట్టణంలోని రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం 330 వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసి విద్యార్థులతో నాటించాలని కోరారు.

నేడు పశువైద్యశాలలో టీకాలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో కుక్కలు, పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు స్థానిక ప్రాంతీయ పశువైద్యాధికారి డి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. రాయదుర్గంకు చెందిన వారు పెంపుడు జంతువులను తీసుకొచ్చి ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

రాయదుర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం 10వ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెదేపా పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ● పట్టణంలోని 6, 9 వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభివందనం కార్యక్రమంలో కాలవ మాట్లాడారు. నియోజకవర్గంలో 27 ఉన్నత పాఠశాలలు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో లేకేష్, లావణ్య, టంకశాల హనుమంతు, మహబూబ్‌బాషా, కృష్ణ, సుమలత, సంపత్‌కుమారి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ పురుషోత్తం, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, తెదేపా పట్టణాధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, లోకేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

తెదేపాలోకి వైకాపా నేతలు...

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం ములకలేడు వైకాపా సర్పంచి లక్ష్మీదేవి తోపాటు పలువురు శనివారం ప్రజావేదికలో తెదేపా తీర్థం పుచ్చుకొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు పునరుజ్జీవం పోసిందని, దీనికి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. సర్పంచి భర్త నాగరాజు, తిప్పేస్వామి, రాజు, బాబు, రంగయ్యపాల్యం మారుతి, విజయ్‌కుమార్, కవితమ్మ, రామక్క, గౌరమ్మలు పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన సర్పంచి తదితరులు

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లులో కొలువైన ఆంజనేయుడికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ● మురడిలో వెలసిన శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు పవన్ స్వామి, రామాంజినేయస్వామి పేర్కొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీసేవ

ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు.

మున్సిపల్ కార్యాలయం ఖాళీ చేయాలని తాఖీదులు

కళ్యాణదుర్గం: పట్టణంలో ప్రస్తుత మున్సిపల్ కార్యాలయాన్ని తక్షణం ఖాళీ చేయాలని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ శనివారం తాఖీదులు జారీ చేశారు. తక్షణం మున్సిపల్ కార్యాలయాన్ని ఎక్కడికి తరలించాలో అర్థంకాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వాల్మీకి విగ్రహ నిర్మాణానికి వినతి

ఉరవకొండ: ఉరవకొండ మండలం ఆమిద్యాలలో ఏర్పాటు చేయనున్న వాల్మీకి విగ్రహ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను ఆ గ్రామానికి చెందిన పలువురు శనివారం కోరారు. ● ఉరవకొండలో ఉప్పర సంఘం సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ సంఘం ప్రతినిధులు మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించారు.

'పొగాకు ఉత్పత్తులు నియంత్రిద్దాం'

కుందుర్పి, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులైన బీడి, సిగరేట్, గుట్కా, పాన్ మసాల తదితరాలకు యువకులు, ప్రజలు దూరంగా ఉంటూ నియంత్రించాలని పొగాకు నియంత్రణ సామాజిక వేత్త శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం తెనగల్లు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ యువకులతో కలిసి పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దస్తగిరి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీఓ బాధ్యతల స్వీకరణ

కుందుర్పి, న్యూస్‌టుడే: యాడికి మండలం నుంచి బదిలీపై వచ్చిన మురళీధర్ శనివారం కుందుర్పి మండల ఉపాధి హామీ ఏపీఓగా బాధ్యతలు స్వీరించారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల సరిగెత్తు

కణేకల్లు: జిల్లాలో రెండో గూగూడుగా ప్రసిద్ధి చెందిన ఎన్.హనుమాపురంలో లాలుస్వామి పీర్ల సరిగెత్తును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు భక్తులు చక్కెర చదివింపులు, తులాభారం సమర్పించారు.

డి.హీరేహాళ్: ఓబుళాపురం, నాగలాపురం, గొడశలపల్లి, కాదలూరు, దొడగట్ట, కల్యం, మురడి, మడెనహళ్లి, ఎం.హనుమాపురం తదితర గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పీర్లకు మొక్కులు చెల్లించారు.

కణేకల్లులో కొలువైన పీర్లు

బొమ్మనహాళ్: దర్గా హొన్నూరులో ప్రజలు సరిగెత్తును భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున పీర్లను పురవీధుల్లో ఊరేగించనున్నారు.

రాయదుర్గం గ్రామీణం: కదరంపల్లిలో వన్నూరుస్వామి పీర్ల దేవుళ్లకు ఆర్భీవంక గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి శ్రీధర్ శెట్టి శనివారం 1.300 కిలోల వెండి ఆభరణాలు వితరణ చేశారు. మొక్కజొన్నల వ్యాపారి, కన్యకాదేవి ట్రేడర్స్ యజమాని రాజేంద్రప్రసాద్ రూ.1.47 లక్షలు విలువైన వెండి వస్తువులు గ్రామ పెద్దలకు అందించారు.

కుందుర్పి: అపిలేపల్లి, తూముకుంట, తెనగల్లు, ఎనుములదొడ్డి, రుద్రంపల్లి తదితర గ్రామాల్లో పీర్లను ప్రతిష్ఠించారు. ఆదివారం తెల్లవారుజామున పీర్లను తరలిస్తామని పూజార్లు పేర్కొన్నారు.

వేతనాలు ఇవ్వాలని నిరసన

కళ్యాణదుర్గం గ్రామీణం: సత్యసాయి నీటి పథకంలో ఏళ్లుగా పని చేస్తున్నా జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నీటి పథకం ఎదుట నిరసన చేపట్టారు. నీటి పథకం కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వన్నూరప్ప, తిప్పేస్వామి, హనుమంతరాయుడు, ఎర్రిస్వామి, రామాంజనేయులు,వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

బొమ్మనహాళ్: పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని ఎంపీడీవో విజయ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం చంద్రగిరిలో పరిసరాల శుభ్రత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సిబ్బంది లేక.. ఇబ్బంది

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరతతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. ఠాణాలో 45 మంది పనిచేయాల్సి ఉండగా.. 20 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు కానిస్టేబుళ్లు, మరో ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు ఇతర పనుల మీద బయటే ఉంటారు. ఇటీవల ఆరుగురు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా. . ఇక్కడికి కేవలం ఇద్దరు మాత్రమే వచ్చారు. వారు నేటికీ విధుల్లో చేరకపోవడం గమనార్హం.

నిత్యం ట్రాఫిక్ సమస్యలు

పట్టణంలో సుమారు లక్ష జనాభాతోపాటు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. బళ్లారి రోడ్డు, కణేకల్లు రోడ్డు, మొలకాల్మూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. స్థానికంగా జరిగే వివాదాల పరిష్కారానికి క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సిబ్బంది ఉండటం లేదు. ఉన్నవారి నుంచే వివిధ కేసుల దర్యాప్తు నిమిత్తం ఇతర ప్రాంతాలకు పంపడం, కోర్టులు, సమన్లు, అదృశ్యాలు, రాత్రిపూట గస్తీ, లోక్అదాలత్‌లు నిర్వహణ తదితరాలకు కేటాయిస్తుండటంతో స్టేషన్‌లో ఉన్న వారిపై ఒత్తిడి పెరుగుతోంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమే. ప్రస్తుతం ఉన్న వారితోనే ప్రజల శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది కొరత విషయాన్ని ఇప్పటికే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

-జయనాయక్, యూపీఎస్ సీఐ.

పచ్చదనం పెంపొందిద్దాం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిద్దామని సీఐ యువరాజు పిలుపునిచ్చారు. శనివారం శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చెట్లు ప్రగతికి మెట్లని సూచించారు. కార్యక్రమంలో డీన్ తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కకు నీళ్లు పోస్తున్న సీఐ యువరాజ్, ప్రిన్సిపల్ కుమార్

పెద్దకర్మ

జన్మజన్మలకు మరుపురాని మహనీయురాలు మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం ఏర్పరచుకొన్న మీరు మా నుండి దూరమై దైవ సన్నిధికి చేరినారు మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ బుల్లే సుశీలమ్మ గారు

W/o కీ॥శే॥ బుల్లే ఉజ్జనప్ప గారు

Rtd., Jr. Accounts Officer APCPDCL, అనంతపురం

మరణం: 26-06-2025

కుమారుడు: బుల్లే రోహిణికుమార్ MBBS., MD Radiology., IMAX Diagnostics

కోడలు: బుల్లే తనుశ్రీ, MBBS., MD Radiology

కూతుళ్లు	- అల్లుళ్లు
మూడిండ్ల ఉజ్జినేశ్వరి	- మూడిండ్ల వీరాంజినేయులు
చక్కా రాజేశ్వరి	- చక్కా రాజశేఖర్
సోడా చంద్రకళ	- సోడా శ్రీధర్
గస్తి శ్రీదేవి	- గస్తి ఉదయభాస్కర్
కమ్మే సరోజ	- కమ్మే బాలసుబ్రమణ్యం

మనుమళ్లు: మనోజ్‌కుమార్, రాజేష్‌కుమార్, హర్షవర్ధన్, సుజిత్‌కుమార్, సాయిమంజునాథ్

మనుమరాళ్లు: రేవతి, హారిక, హరిప్రియ, హర్షిణి, సాయిదివ్య, దివ్యశ్రీ (లాలి)

గమనిక: వీరి పెద్దకర్మ కార్యక్రమం తేది: 6-7-2025 ఆదివారం మ॥ 12 గం॥లకు రాజహంస గెలాక్సీ హౌస్, బ్యాక్‌సైడ్ విల్లాస్, విల్లా నెం: 13ఎ, రుద్రంపేట బైపాస్ రోడ్, అనంతపురం నందు జరుగును. ఇదే సమాచారంగా భావించగలరు. సెల్: 8790214377, 9493830518

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం

కేసులు పరిష్కరిస్తున్న ఏడీజే సాధుబాబు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కరించారు. జిల్లా అదనపు జడ్జి సాధుబాబు, సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి సివిల్, క్రిమినల్, భరణం, ఎక్సైజ్ కేసుల్లో ఇరువర్గాల వారిని రాజీ చేశారు. రూ.1.39 కోట్లు బాధితులకు చెల్లించేందుకు తీర్పు ఇచ్చారు. లయన్స్ క్లబ్ నిర్వాహకులు కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో ఏజీపీ ఫక్రుబాషా, మహేశ్, ఓబులేశు, సతీశ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

అరటి పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు

బుక్కరాయసముద్రం: ఉద్యాన పంటలు సాగుచేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త త్రికల మాధవి తెలిపారు. శనివారం నార్పల మండలం గొల్లపల్లి, సిద్దరాచెర్ల గ్రామాల్లో రైతులకు చీని, అరటి సాగుపై అవగాహన కల్పించారు. అరటి తోటలు సాగుచేస్తున్న రైతులు నాటిన ప్రతి 25 రోజులకు ప్రతి మొక్కకు నత్రజని 50 గ్రాములు, పొటాష్ 50 గ్రాములు, భాస్వర లోపం ఉన్న మొక్కకు 60 గ్రాములు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త కిశోర్, రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: శింగనమల మండల తరిమెల ప్రధాన రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. మురుగులోనే వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. కాలువలు శుభ్రం చేయడం లేదు. - **ప్రతాప్**

సమాధానం: గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమస్యను తెలిపి కాలువలు శుభ్రం చేయిస్తాం. **- ఎంపీడీవో భాస్కర్**

సమస్య: శింగనమల మండలం సోదనపల్లిలో వీధి దీపాలు వేయడం లేదు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. **- రాగప్ప**

సమాధానం: త్వరలోనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **- ఎంపీడీవో భాస్కర్**

– న్యూస్‌టుడే, శింగనమల

సమస్య: గుంతకల్లు తిలక్‌నగర్, 10వ సచివాలయం ప్రాంతంలో పదిరోజులైనా కుళాయిలకు తాగునీరు రావడం లేదు.- **భీమ్‌రాజ్**

సమాధానం: ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెతో జాప్యం జరిగింది. రేపటి నుంచి కాలనీలకు తాగునీటిని సరఫరా చేస్తాం.

- సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

భక్తిశ్రద్ధలతో చిన్నసరిగెత్తు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కేశవాపురంలో మొహర్రం సందర్భంగా శనివారం చిన్నసరిగెత్తు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పీర్లను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. భక్తులు చక్కెర చదివించి మొక్కులు తీర్చుకున్నారు. చావిడి ముందు ఏర్పాటు చేసి అగ్ని గుండంలో కలప దుంగలు వేసి మండించారు. కొప్పలకొండ, కల్లూరు, పాతకల్లూరు, ముంటిమడుగు తదితర గ్రామాల్లో ఆదివారం పెద్దసరిగెత్తు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

నర్సరీ నిర్వహణపై ఆరా

పామిడి, న్యూస్‌టుడే: పామిడి అటవీ శాఖ బంగ్లాను డీఎఫ్‌వో విగ్నేశ్ అప్పవు శనివారం సందర్శించారు. బంగ్లా నర్సరీలో టేకు, మునగ, ఉసిరి, వెలగ, చింత, బొప్పాయి వంటి వివిధ రకాల 70 వేలు మొక్కలు పెంచుతున్నారు. వాటిని పరిశీలించారు. ప్రజలు ఆధార్‌కార్డు తీసుకొచ్చి మొక్కలు తీసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, పొలాల్లో నాటుకోవడానికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎఫ్‌ఎస్‌వో కరీముల్లా ఉన్నారు.

ఉపాధ్యాయుల కొరత.. బోధనకు ఆటంకం

పోర్టర్ లైన్, జగజ్జీవన్ ప్రాథమిక పాఠశాల

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ఉన్నత పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. నాలుగు ప్రభుత్వ పురపాలక, ఒకటి ఎస్‌జేపీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో కొందరు రాకపోవడంతో బోధనకు ఆటంకం కలుగుతుంది.

● ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు 840 మంది విద్యార్థులు ఉన్నారు. నాలుగు స్కూల్ అసిస్టెంట్లు తెలుగు పోస్టులకు గాను మూడు ఖాళీగా ఉన్నాయి. తెలుగుకు ఒక్కరే ఉపాధ్యాయులు ఉండటంతో అన్ని తరగతులకు బోధన కష్టంగా మారింది. గణితం, జీవశాస్త్రం, సోషియల్ ఒక్కొక్క పోస్టు ఖాళీగా ఉన్నాయి.

● రాజేంద్రప్రసాద్ పురపాలక ఉన్నత పాఠశాలలో 1,329 మంది విద్యార్థులు ఉన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ఇద్దరు బదిలీ అవడంతో ఇద్దరు వచ్చారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో గత మేలో అదనంగా నాలుగు తెలుగు పోస్టులు మంజూరు చేశారు. బదిలీల్లో ఎవరు రాలేదు. వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు నాలుగు ఖాళీగా ఉన్నాయి.

● సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాలలో 311 మంది విద్యార్థులు ఉన్నారు. హిందీ సబ్జెక్టు ఉపాధ్యాయులు ఇద్దరు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో ఎవరు రాలేదు. విద్యార్థుల సిలబస్‌కు ఇబ్బంది రాకూడదని బదిలీపై వెళ్లిన ఒక ఉపాధ్యాయుడితో డిప్యుటేషన్‌పై బోధన కొనసాగిస్తున్నామని హెచ్‌ఎం తెలిపారు.

● పట్టణంలో ఐదు ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చింది. పోర్టర్ లైన్ ఏరియాలో ఉండే జగజ్జీవన్ (జేజేఆర్) ప్రాథమిక పాఠశాలలోని 3, 4 ,5 తరగతులను మరో పాఠశాలలోకి చేర్పించారు. 1, 2 తరగతుల్లో పిల్లలు లేకపోవడంతో పాఠశాల మూతపడింది. పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

బలోపేతానికి చర్యలు

ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జేజేఆర్ పాఠశాలలో పిల్లలు లేకపోవడంతో డీఈవో దృష్టికి తీసుకెళ్లాం. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టుల కొరత సమస్యగా ఉంది. వచ్చే నెలలో పరిష్కారమవుతుంది.

మస్తాన్‌రావు, ఎంఈవో I, గుంతకల్లు

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న తహసీల్దారు షర్మిల, ఎంపీడీవో తేజోత్స్న తదితరులు

పామిడి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి హాజరైన అధికారులు తమ పరిధిలో జరుగుతున్న పనులపై వివరించారు. పలు గ్రామాల్లోని విద్యుత్తు, విద్య, తాగునీటి, వైద్యం తదితర సమస్యలపై చర్చించారు. రీసర్వేలో జరిగిన తప్పిదాలను తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దారు షర్మిల తెలిపారు. పంటలకు ప్రీమియం చెల్లిస్తేనే బీమా వర్తిస్తుందని ఏవో చెప్పారు. ఉపాధి పనుల తీరును పర్యవేక్షించాలని సూచించారు. ఎంపీడీవో తేజోత్స్న, మండల అధికారులు పాల్గొన్నారు.

కుళ్లాయిస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయిస్వామిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆంజనేయస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కుళ్లాయిస్వామికి చక్కెర చదివించారు. పెద్దసరిగెత్తు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులు, పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు రవికుమార్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలి

పెద్దవడుగూరులో పర్యటిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, అధికారులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరు పంచాయతీ అభివృద్ధికి అధికారులతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాటుపడాలని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దవడుగూరులో శనివారం ఆయన పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వెంటనే శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణకు సూచించారు. పంచాయతీకి వచ్చే ఆదాయ, వ్యయాలను ఎప్పటికప్పుడు తెలియజేసే రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అనంతరం ప్రధాన రహదారి వెంట పర్యటిస్తూ పలు దుకాణ యజమానులతో ముచ్చటించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు.

రైతు సేవా కేంద్రం అధ్వానం

గుత్తి మండలం తొండపాడులో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రం శిథిలమైంది. నిర్మించిన మూడేళ్లకే భవనం అధ్వానంగా తయారైంది. అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది. నాణ్యత లేకుండా భవనాలు ఎలా నిర్మిస్తారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఎలా అని చర్చించుకుంటున్నారు. ఊబిచెర్ల సచివాలయం, కొత్తపేటలో రైతు సేవా కేంద్రం శిథిలమయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు

తాడిపత్రి పట్టణంలోని మెయిన్ బజారులో ట్రాఫిక్ సమస్య నానాటికీ తీవ్రమవుతోంది. రహదారిపై పెద్ద వాహనం నిలిపితే గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. రెండు పెద్ద వాహనాలు ఎదురెదురుగా వెళ్లే పరిస్థితి లేదు. వాహనదారులు సైతం ఇరుకు దారిలో ఎడాపెడా వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తాడిపత్రి పట్టణ సీఐ సాయిప్రసాద్‌ను వివరణ కోరగా.. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

గూగూడు.. భక్తులకు పాట్లు

ప్రధాన రహదారిలో మురుగు

భక్తులు స్నానాలు చేసే ప్రదేశంలో ..

నార్పల, న్యూస్‌టుడే : కుళ్లాయిస్వామి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజూ గూగూడుకు వేల సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు గ్రామంలో పారిశుద్ధ్య పనులను గాలికొదిలేశారని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కోనేరు వద్ద ప్రధాన రహదారిపై మురుగు ప్రవహిస్తుండటంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తలనీలాలు సమర్పించి స్నానాలు చేసే కుళాయిల వద్ద సిమెంట్ ప్లాట్‌ఫాం లేకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది. మహిళలు ఆరుబయట స్నానాలు చేయాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. అన్నదాన సత్రం వద్ద మరీ దారుణంగా ఉంది. భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయక పోవడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసే లోపైనా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన

అధికారులతో వివరాలు సేకరిస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు రామాంజనేయులు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ కేంద్ర ప్రభుత్వ సిబ్బంది గార్లదిన్నెలో శనివారం పర్యటించారు. అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయం, ఆరోగ్య ఉపకేంద్రం, పబ్లిక్ మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాల, చెత్త నిల్వ కేంద్రాలను పరిశీలించారు. కమిటీ సభ్యులు రామాంజనేయులుతో పాటు మండల విద్యాధికారి తార చంద్రనాయక్, ఈవో ఆర్డీ దామోదరమ్మ, పంచాయతీ కార్యదర్శి ముత్యాలరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ సమన్వయకర్త అనురాధ పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సదుపాయాలు, ప్రజలకు అందజేస్తున్న సేవలపై ఆరా తీశారు. అంగన్‌వాడీలో చిన్నారులకు అందుతున్న సేవలపై చర్చించారు. చెత్త సంపద కేంద్రంలో ఎరువులు, శుభ్రతను పరిశీలించారు. విద్యాలయాల్లో సదుపాయాలపై విద్యాధికారితో చర్చించారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

రైతులకు పరికరాలు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త విజయ్‌శంకర్‌బాబు తెలిపారు. శనివారం పరిశోధనా కేంద్రంలో జాతీయ వాతావరణ అనుకూల వ్యవసాయ పథకం కింద షెడ్యూల్ కులాల రైతులకు సైకిల్ వీడర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ హాజరై మాట్లాడారు. రైతులు డ్రిప్, స్ప్రింకర్ల పద్ధతితో పాటు ట్రాక్టర్లు, డ్రోన్ స్ప్రేయర్లతో వ్యవసాయం చేస్తే మంచి దిగుబడి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నారాయణస్వామి, మాధవీలత, నటరాజు, సుధీర్, నజీరుద్దీన్, లక్ష్మి, కల్యాణి, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల జప్తు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలం సజ్జలదిన్నె సమీపంలోని పెన్నానదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను జప్తు చేసినట్లు గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఇసుక ప్రత్యేక స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్లను జప్తు చేశామన్నారు. అక్రమంగా ఇసుక తరలించినా, మట్కా, జూదం వంటివి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో మహిళకు తీవ్ర గాయాలు

ధర్మాపురం (గుత్తి గ్రామీణం), న్యూస్‌టుడే: గుత్తి మండలం ధర్మాపురానికి చెందిన లక్ష్మీదేవి శనివారం ఇంటిని శుభ్రం చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొన్నేళ్లుగా గ్రామంలోని విద్యుత్తు స్తంభాలు శిథిలమై ఇనుప చువ్వలు బయటికి వచ్చాయని మాజీ సర్పంచి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి విద్యుత్తు స్తంభాలు మార్చాలని కోరారు.

విద్యుత్తు ఛార్జీల పెంపుపై వామపక్షాల ధర్నా

విద్యుత్తు ఛార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాల పార్టీల నాయకులు శనివారం గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో రాస్తారోకో, నిరసనలు చేపట్టారు. వినియోగదారులపై పెనుభారం పడుతుందని, విద్యుత్తు స్మార్టు మీటర్ల ఏర్పాటు, అదానితో జరిగిన సోలార్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్తు సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. **- న్యూస్‌టుడే, బృందం**

పామిడిలో నిరసన తెలుపుతున్న నాయకులు

మొక్కలు సంరక్షించండి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకం కింద రోడ్డు పక్కన నాటిన మొక్కలు బతికించాలని సభ్యులు కోరారు. పెద్దవడుగూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. అధికారులు ఆయా శాఖల ప్రగతి పని తీరుపై వివరించారు. సభ్యులు తెలికి, బందార్లపల్లి, కండ్లగూడూరుకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మరమ్మతులు చేయాలని నాయకులు విన్నవించారు. ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని ఎంపీడీవో బారన్‌సాహెబ్ తెలిపారు. ఉప తహసీల్దారు వెంకటేశ్వరమ్మ, మండల విద్యాధికారి రాముడు, వైద్యురాలు సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరు ఆంజనేయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

గుంతకల్లు గ్రామీణం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని జి.కొట్టాల గ్రామంలో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో గుంతకల్లు ఇన్‌ఛార్జి నారాయణస్వామి, మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, జడ్పీటీసీ సభ్యుడు కదిరప్ప, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

యాడికి: యాడికిలోని రాఘవేంద్ర కాలనీలో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం కన్వీనర్ రుద్రమనాయుడు ఆధ్వర్యంలో సాగింది. ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. పలు చోట్ల రోడ్లపై పారుతున్న మురుగు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళను ఆదేశించారు. మాజీ ఎంపీపీ రంగయ్య, రుద్రమనాయుడు, చలమారెడ్డి, పరిమిచరణ్, శేఖర్, శ్రీహరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీల మేరకు పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ తలారి అరుణ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తున్నారన్నారు.

యాడికిలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

శింగనమలలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల: మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, దీంతో ప్రజలు వైకాపాను ఓడించి కూటమికి పట్టం కట్టారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

నేడు గూగూడులో పెద్దసరిగెత్తు

దుంగలను అగ్నిగుండంలో వేస్తున్న గ్రామస్థులు

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకుడు హుస్సేనప్ప ఆధ్వర్యంలో శనివారం పీర్లకు నిత్యపూజా నివేదన నిర్వహించారు. చిన్నసరిగెత్తు సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకూ కుళ్లాయిస్వామి మినహా మిగిలిన 20 పీర్లను గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు చక్కెర చదివింపులు, పొర్లు దండాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మొహర్రంలో ప్రధాన ఘట్టమైన పెద్ద సరిగెత్తు ఆదివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు పెద్దఎత్తున కలప దుంగలు తీసుకొచ్చి గుండంలో వేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కుళ్లాయి స్వామితో పాటు పీర్లను గ్రామంలో ఊరేగిస్తారు. సోమవారం ఉదయాన్నే కుళ్లాయి స్వామి ప్రధాన పీరుతో అగ్నిగుండ ప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ కేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

సొంతింటి కల సాకారం చేస్తాం..

అశోక్‌నగర్: పేదలు అందరికీ సొంతిళ్లు సాకారం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అన్ని స్థాయిల్లోని అధికారులు తమ వంతు భాగస్వామ్యం కావాలని గృహనిర్మాణ సంస్థ పీడీ శైలజ పేర్కొన్నారు. శనివారం గృహనిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోవు రోజుల్లో చేపట్టాల్సిన అంశాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో గృహనిర్మాణ సంస్థ జిల్లా కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో 75,569 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు.

జూదరుల అరెస్టు

అనంత నేరవార్తలు: నగరంలోని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత ఏసీబీ కార్యాలయం వద్ద జూద స్థావరంపై పోలీసులు దాడి చేసి పది మందిని అరెస్టు చేసి, రూ.90,760ల నగదు స్వాధీనం చేసుకున్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: మానవ మనుగడకు మొక్కలే ఆధారమని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీచైతన్య రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణంలో శనివారం క్లీన్‌ఇండియా.. గ్రీన్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఏజీఎం ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు.

'పాఠశాలలో సమావేశానికి సాక్షులు అవసరమా'

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి సాక్షులు అవసరమా? అని గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివయ్య, డెగావత్ రవీంద్ర విమర్శించారు. ఇతర శాఖకు చెందిన అధికారిని ఆహ్వానించి, వారితో వీడియోలు, ఫొటోలు తీయించడం ఎంతవరకూ సమంజసమన్నారు.

బయటి తిండి తింటే జబ్బులేనండి!

హోటల్‌లో గడువు ముగిసిన సోయాసాస్‌ను పరిశీలిస్తున్న అధికారిణి తస్లీమ్

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: హోటళ్లు ,రెస్టారెంట్లు, డాబాల్లో నిబంధన ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోంది. శుభ్రత లేని వంటగదులు, కలుషిత నీరు వాడకం, నాసిరకం పెరుగు, నాణ్యతలేని మిరియాల పొడి, గడువు ముగిసిన సోయాసాస్, నాసిరకం సరకుల వినియోగం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నారు. చికెన్, మటన్ బిర్యానీ తయారీలో ఉడకని, శీతల పెట్టెల్లో నిల్వ చేసిన మాంసాన్ని వండి వారుస్తున్నారు. నాణ్యత లోపాన్ని కప్పిపుచ్చు కోవడానికి మోతాదుకు మించి రంగులు వాడుతున్నారు. ఇలా వాడితే క్యాన్సర్ తదితర అనారోగ్యాలకు గురవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు కలిగిన రంగులు మాత్రమే వాడాలి. తాజాగా ఇటీవల నాసిరకం సరకులు వంటల్లో వినియోగిస్తున్న నిర్వాహకులపై జిల్లా సంయుక్త కలెక్టరు కోర్టులో ముగిసిన విచారణ, విధించిన అపరాధ రుసుము వివరాలు ఇలా..

కేసులు.. జేసీ కోర్టులో విచారణ

అనంతపురం నగరం, గుత్తి తదితర పట్టణాల్లో ఇటీవల జరిపిన ఆకస్మిక తనిఖీలో నాసిరకం పెరుగు, గడువు మీరిన సోయాసాస్ వాడకం, నాసిరకం మిరియాలపొడి వినియోగిస్తున్న నిర్వాహకులపై నాలుగు కేసులు నమోదు చేశాం. వంటల్లో నాసిరకం వినియోగిస్తున్న తీరు ప్రయోగశాల పరీక్షల్లో తేలింది. వారిపై నాలుగురోజుల క్రితం జిల్లా సంయుక్త కలెక్టరు కోర్టులో కేసు విచారణ ముగిసింది. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై అపరాధ రుసుం విధిస్తూ జిల్లా జాయింట్ కలెక్టరు శివనారాయణ శర్మ తీర్పు ఇచ్చారని ఫుడ్‌సేఫ్టీ అధికారిణి తస్లీమ్ తెలిపారు. వాటి వివరాలు ఇవీ... ● గుత్తి సమీపాన రాయల్ డాబాలో గడువు ముగిసిన సోయాసాస్‌ను వంటల్లో వినియోగించిన నిర్వాహకులపై రూ.10 వేలు అపరాధ రుసుం విధించారు. ● అనంతపురం నగరం జాతీయ రహదారిలో కెల్విన్ స్కేల్ ఐస్‌క్రీమ్ నాసిరకం రంగు వినియోగించిన తీరు ప్రయోగశాల పరీక్షలో తేలింది. నిర్వాహకులకు రూ.50 వేలు అపరాధ రుసుం విధించారు. ● అనంతపురం నగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో గుత్తేదారు నిర్వహిస్తున్న క్యాంటీన్లో నాసిరకం పెరుగు వినియోగిస్తున్న తీరు ప్రయోగశాల పరీక్షలో తేలింది. గుత్తేదారుకు రూ.10 వేలు అపరాధ రుసుం విధించారు. ● నాసిరకం మిరియాల పొడిని హోటళ్లకు సరఫరా చేసిన స్పార్స్ (ఎస్‌పీఏఆర్ఎస్‌హెచ్) ఫుడ్స్ నిర్వాహకులకు రూ.లక్ష అపరాధ రుసుం విధిస్తూ జిల్లా సంయుక్త కలెక్టరు ఆదేశాలు జారీ చేశారు.

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: వాణిజ్య పన్నులశాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా డివిజన్‌లో పలువురు ఉన్నతస్థాయి అధికారులు, డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆ శాఖ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఎ.బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ శేషాద్రి విశాఖపట్టణం బదిలీ అయ్యారు. విశాఖలోని మరొక డివిజన్‌కు పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి జేసీ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ-3వ డివిజన్ జేసీ ఇందుకూరి హేమ అనంతపురం డివిజన్ జేసీగా నియమితులయ్యారు. ● అనంతపురం డివిజన్ డిప్యూటీ కమిషనర్ మురళీమనోహర్ కర్నూలుకు బదిలీ అయ్యారు. ఇక్కడికి విజయనగరం డీసీ భాస్కరపల్లిని నియమించారు. తాడిపత్రి సర్కిల్ డీసీ సురేందర్‌రెడ్డి హిందూపురానికి, గుంతకల్లు సర్కిల్ డీసీ గోపీచంద్ నెల్లూరుకు, అనంతపురం సర్కిల్ డీసీ సోనియాతారను తాడిపత్రికి బదిలీ చేశారు. అనంతపురం సర్కిల్-2 డీసీ పి.నరసింహులు మార్కాపురం బదిలీ అయ్యారు. కళ్యాణదుర్గం సర్కిల్‌కు మదనపల్లి నుంచి సుజాత, అనంతపురం సర్కిల్-1 డీసీ మౌనిక నంద్యాలకు బదిలీ అయ్యారు. పుట్టపర్తి సర్కిల్‌కు చందూ నియమితులయ్యారు. గుంతకల్లు సర్కిల్‌కు ఎవరినీ నియమించలేదు. జిల్లావ్యాప్తంగా పలువురు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి.

EENADU Classifieds

AGRI BUSINESS

ఒక్క అడుగు సేంద్రియ ఎరువుల వైపు
ప్రియమైన రైతు సోదరులారా...
తిరుమల తిరుపతి దేవస్థానం వ్యర్థ కూరగాయలు, ఆహార పదార్థాలతో 7 రకాల బ్యాక్టీరియాలతో డీ కంపోజ్ చేయబడిన (పర్ణి కంపోస్ట్ కన్నా నాణ్యమైన) మరియు Bio-Enrichment బ్యాక్టీరియాలతో తయారైన సేంద్రియ ఎరువులు అందుబాటు ధరలలో లభించును.
1 ఎకరానికి పంటను బట్టి మినిమం 25 నుంచి 60 బ్యాగులు వాడవలెను, రైతులకు సరైన ధరకు సరఫరా చేయుటకు 1 గ్రామానికి మినిమం 300 బ్యాగులు (40 కేజీ ప్రతిబ్యాగ్), ఆర్డర్ చేయగలరు.
మీ అన్నీ పంటలకూ వాడుక విధానం తెలియపర్చబడును.
మీ పంట నాణ్యతే మా ధ్యేయంగా, విషపూరిత రసాయనాల ఎరువుల నుండి రైతన్నలను కాపాడడానికి స్వామి వారి ఆశీర్వాదంతో
గ్రీన్ ఇండియా బ్రాండ్
Bright Waste Technologies తిరుమల వారి Wholesale లైసెన్స్ (O Form) తో కలిపి రైతులకు సరసమైన ధరకు అమ్మబడును.
డీలర్‌షిప్ మరియు డిస్ట్రిబ్యూటర్‌షిప్ వివరాలకు సంప్రదించండి.
79952 99950/51

BUSINESS SERVICES

ప్రాపర్టీ డాక్యుమెంట్లు, పోలీసు పంచనామా రిపోర్టులు, ఇతర భాషలలోని సర్టిఫికెట్లు ఇంగ్లీషు, తెలుగు భాషలలోకి Translate చేయబడును. Cont: SAHAI 85002 05756.

BUSINESS OFFER

N.L.M. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్. గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్ళ, T.M.R. ప్రాజెక్ట్స్, N.H.C.S. నేషనల్ హార్టికల్చర్, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, P.M.&G.P., వి.ఎమ్.ఇ.జి.పి. ప్రాజెక్ట్స్, కన్‌స్ట్రక్షన్స్ సబ్సిడి. సంప్ర॥ 88865 99959, 98491 61889.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: 88855 45455

DISTANCE EDUCATION

Distance and Regular Open 10th, Inter, (NIOS) B.Ed, M.Ed, B.Ped, MBA, MCA, PG: MA.. TE, Eng, Poli... All Seats Available. Cell : 9000898920, 9949391222.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు. జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. 93999 55545.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 88774 58888.

గుంతకల్లు లోని ట్రావెలర్స్ బంగ్లా వద్ద తూర్పు వాకిలి 21x27 Feets (567 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఇల్లు అమ్మబడును. Cell : 8309812169.

LAND FOR SALE

33 Cents (1600 Sq.yd)Land East Facing 3 Sides Roads in Fort Area Kurnool for Sale Or Development. Ph: 9347183582

PLOT FOR SALE

ముదిగుబ్బ మండలం రాళ్ళ అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలము, ATP టౌన్ ఈనాడు ఆఫీసు దగ్గరలో ఉన్న 4 సెంట్ల స్థలం వెంటనే అమ్మబడును. Con: 9912733883.

ఏటీపీ To చెన్నై రోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేట్ బిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 94402 85259.

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక, LP No: 149/90, ప్లాటు నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 94402 85259.

WANTED

అనంతపురంలో బళ్లారి రోడ్డులో ఉన్న అగ్రిగోల్డ్ లేఅవుట్‌లో ప్లాట్ కావలెను. సంప్రదించండి: 9052381137, 9945090220

TO LET

ATP 80 feet road సంగమేష్‌నగర్ 32x50 అడుగుల ఖాళీ స్థలం బాడుగకు కలదు. సంప్రదించండి: 9884443095

అనంతపురం To చెన్నై హైవేకు SK యూనివర్సిటీ రోడ్‌లోని అనంత టౌన్‌షిప్ నందు అన్ని వసతులు, వాస్తూ కల్గిన క్లాస్ 21, డూప్లెక్స్ 3 BHK హౌస్ రెంట్‌కు ఆఫీసులకు ఇవ్వబడును. 94905 52605.

One Bedroom, Hall in Prasanti Nagar, Anantapur. for Rent 6K Cont: 7416727989.

COMMERCIAL

ATP టౌన్, NH.44, సుధీర్ లారీ కాటా వెనుక, D Mart Lane/ రిలయన్స్ డిజిటల్/ ట్రెండ్స్ ప్రక్కన ఉన్న రెస్టారెంట్/ 70 సెంట్ల ఖాళీ స్థలం బాడుగకు ఇవ్వబడును. Cell: 6305772976.

JOBS

ఆలమూరు రోడ్డులో ప్లాటింగులో గార్డెన్ పనికి మగ మనిషి కావలెను (పార్ట్/ఫుల్ టైం). ఫోన్: 7093037333

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. । వ. జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. 95420 47788, 82475 00792.

Mechanical Engineer: B.Tech in Mechanical Engineering with 2 to 3 years experience - 01 Post, Electrical Engineer: B.Tech in Electrical Engineering with 2 to 3 years Experience - 01 Post, Mechanical Supervisor: Diploma in Mechanical Engineering with 2 to 3 years Experience - 01 Post, ITI Fitters: ITI in Fitter Grade with 3 to 5 years of Experience - 02 Posts, Boiler Operators: Boiler 2nd Class Certificate issued by A.P./T.G with 1 or 2 years of Experience - 01 Post. # (Sapthagir Camphor Pvt Ltd, ATP) Apply to accountsatp@sclgroup.in

ప్రముఖ కార్పొరేట్ స్కూల్ అనంతపురము నందు పనిచేయుటకు ప్రిన్సిపాల్, H.M అన్ని సబ్జెక్టుల టీచర్లు కావలెను. అలాగే స్కూల్ బిల్డింగ్ కట్టించేవారు సంప్ర॥ 90000 88631, 94927 40139.

లేడీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్ కావలెను. మరియు వంట, పని మనుషులు కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 98851 84900.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రసిద్ధి గాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

అనంతపురం ప్రముఖ కంపెనీ నందు పనిచేయడానికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన కంప్యూటర్ సిస్టమ్‌పై పూర్తి అనుభవం కల్గిన స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 96760 25428.

MARKETING/ SALES

ATP టౌన్‌లోని కన్‌స్ట్రక్షన్స్ & ఇంటీరియర్స్ ఆఫీస్ నందు మార్కెటింగ్ చేయడానికి లేడీస్ ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + టూవీలర్ మస్ట్. వివరాలకు సంప్ర: 9666958268.

FACULTY/ TEACHERS

అనంతపురంలోని రఘు సైనిక్ స్కూల్‌లో ఇంగ్లీష్ హై స్కూల్ టీచర్ కావలెను. ధర్మవరంలో ట్యూషన్ నడుపుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ టీచర్స్ కావలెను. Cell: 94919 86783.

Wanted Teacher: To Teach Computer Faculty & Fluency in English Language for Academic Side. Well will Pay-Attractive Payment Cont: 79810 51091.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఏడు శనివారాల వ్రతం.. భక్తజనశోభితం

హౌసింగ్‌బోర్డులో ఉత్సవమూర్తులు

ఆర్ఎఫ్ రోడ్డులోని ఆలయంలో వ్రతం ఆచరిస్తున్న భక్తులు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో శనివారం ఏడు శనివారాల వ్రతం ప్రారంభమైంది. ఆషాఢమాసం మొదటి శనివారం ఈ వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీ. హౌసింగ్‌బోర్డు, ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వేంకటేశ్వరాలయం, సత్యనారాయణస్వామి ఆలయం, వేణుగోపాల్‌నగర్‌లోని శిర్డీసాయిబాబా ఆలయాల్లో ఈ వ్రతం ప్రారంభమైంది.

రాష్ట్రానికి చంద్రబాబు అవసరం చాలా ఉంది

సినీనటుడు సుమన్

విద్యార్థికి రూ.లక్ష 20 వేలు చెక్కు అందిస్తున్న నటుడు సుమన్, రమేశ్‌గౌడ్

అనంత నగరపాలక, కమలానగర్: తెలుగు రాష్ట్రానికి మంచి పరిపాలనాదక్షుడు, అనుభవం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కావడం చాలా ఆనందదాయకం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు లాంటి నాయకుడే అవసరం.. అని సినీ నటుడు సుమన్ వ్యాఖ్యానించారు. అనంతపురంలో శనివారం రమేశ్‌గౌడ్ ఇంటికి విచ్చేసి అక్కడ విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు అంటే నాకు అభిమానం. రాష్ట్రంలో చేయాల్సిన పని చాలా ఉన్నాయి. ఆయన వల్ల అమరావతి తొందరగా అభివృద్ధి చెందుతుంది. అనంతపురం జిల్లాకు పరిశ్రమలు వస్తే ఇంకా అభివృద్ధి చెందుతుంది. ఒకప్పుడు నేను తెదేపాలో ఉండే వాడిని.. అప్పట్లో నక్సలిజం భయంకరంగా ఉండేది. నేను చంద్రబాబు వద్దనే రాజకీయం నేర్చుకున్నా, ఆయన రాజకీయాల్లోకి మళ్లీ ఆహ్వానిస్తే వెళతా.. అయితే ప్రస్తుతం ఆ అవసరం లేదు. ఆంధ్రకు నంది అవార్డులు, తెలంగాణకు గద్దర్ అవార్డులు పెట్టి ఇచ్చి ఉంటే బాగుండేది.. అని అభిప్రాయపడ్డారు. అనంతరం నాలుగో రోడ్డులో పేద కుటుంబానికి చెందిన విద్యార్థి భాను ప్రకాష్ చదువు నిమిత్తం.. గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్రగౌడ్ ఆధ్వర్యంలో సుమన్, రమేశ్‌గౌడ్ చేతుల మీదుగా రూ.1.20 లక్షల చెక్కు అందించారు.

ఫెర్రర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఆర్డీటీ పరిరక్షణకు ఐక్య ఉద్యమం

అనంతపురం(శ్రీనివాసనగర్): ఉమ్మడి జిల్లా పేదల కోసం ఐదు దశాబ్దాలుగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్డీటీ సంస్థను కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాలు తప్పవని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. శనివారం జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

అనంతపురం(విద్యుత్తు): విద్యుత్తు లైన్ల మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఆదివారం ఉ. 9 నుంచి మ.12 వరకు అరవింద్‌నగర్, రహమత్‌నగర్, రాంనగర్, సప్తగిరి సర్కిల్, కమలానగర్, రామచంద్రానగర్, ఆదిమూర్తి నగర్ పరిధిలోని ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

కలుషిత నీరు తాగి పలువురికి అస్వస్థత

● ఐదుగురికి ఆసుపత్రిలో చికిత్స ● గుంతకల్లు 11వ వార్డులో ఘటన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని తిలక్‌నగర్ 11వార్డులో శనివారం కలుషిత నీరు తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఐదుగురు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున కుళాయిలకు తాగునీరు సరఫరా చేశారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో నీరు తాగడంతో గీత, దీపిక, భరత్‌కు వాంతులు రావడంతో గుంతకల్లులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. తరువాత అదే కాలనీలో వనజ, స్వాతికి వాంతులు కావడంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరికొందరు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. కొన్ని రోజులుగా తాగునీరు రంగు మారి.. పురుగులు వస్తున్నాయని.. దీనిపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి స్వాతి, సిబ్బంది కాలనీవాసులకు అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ..

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులు మున్సిపల్ నీరు తాగలేదు. ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీటిని తాగడంతో అస్వస్థతకు గురయ్యారన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నాయుమ్ అహ్మద్, అధికారులు ఉన్నారు. అంతకుముందు సీపీఐ, సీపీఎం నాయకులు బాధితులను పరామర్శించారు. కాలనీలో కలుషిత నీరు వస్తున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

● శనివారం రాత్రి డీఎంహెచ్‌వో ఈబీ దేవి ఆసుపత్రిని సందర్శించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. మున్సిపల్, ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీళ్లను ల్యాబ్ టెస్టింగ్‌కి పంపిస్తామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం: జేసీ

అనంతపురం (శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: 'అహుడా పరిధిలో ఎక్కడైనా సరే అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం మోపుతాం. ఇప్పటికే రియల్టర్లు ఎవరైనా అనధికార లేఅవుట్లు వేసి ఉంటే స్వచ్ఛందంగా తొలగించాలి. లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం' అని జేసీ, అహుడా వైస్ ఛైర్మన్ శివనారాయణ శర్మ హెచ్చరించారు. శనివారం రెవెన్యూ భవన్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డీ, డీఎల్‌పీఓ.. వంటి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. లేఅవుట్ల నిబంధనలను ప్రజలందరికీ తెలిసేలా చేయాలన్నారు. అయితే కొందరు రియల్టర్లు అక్రమ లేఅవుట్లు వేస్తున్నారు. ప్రజలు మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే మంజూరు చేయాలి. ఆఫ్‌లైన్‌లో ఇచ్చే అనుమతులు చెల్లవన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపునకు డిమాండ్

అనంత నగరపాలక: మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని అనేక సార్లు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం నగరపాలక కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం డిప్యూటీ కమిషనరు పావనికి వినతి పత్రం అందించారు. నగరపాలక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు నిబంధనలు పట్టించుకోవడం లేదన్నారు.

హెచ్చెల్సీ కాలువల శుభ్రతకు శ్రీకారం

శ్రీనివాస్‌నగర్: హెచ్చెల్సీ కాలువల్లో చెత్తాచెదారం తొలగింపు ప్రక్రియకు యంత్రాంగం నడుం బిగించింది. ప్రధాన కాలువతోపాటు గుంతకల్లు ఉప కాలువ (జీబీసీ), మిడ్ పెన్నార్ జలాశయం (ఎమ్పీఆర్) దక్షిణ, ఉత్తర కాలువలు, తాడిపత్రి ఉప కాలువ (టీబీసీ), పులివెందుల ఉప కాలువ (పీబీసీ), పీఏబీఆర్ కుడి కాలువ.. వీటి పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలను శుభ్రం చేసేందుకు శ్రీకారం చుట్టారు. వీటన్నింటిలోనూ 181 పనులు చేసేందుకు రూ.14.89 కోట్లు అంచనా వ్యయంతో మొదలు పెట్టారు. నీరు పంపిణీ చేసే సమయానికి అన్ని రకాల కాలువలను శుభ్రం చేసేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నామని హెచ్చెల్సీ లోకలైజేషన్ ఈఈ పార్థసారథి తెలిపారు. పనుల బాధ్యతను సాగునీటి వినియోగ సంఘాలకు (డబ్ల్యూయూఏ) అప్పగించారు.

ఏడీసీసీ బ్యాంకులో సహకార వారోత్సవాలు

అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బ్యాంకు అధ్యక్షుడు కేశవరెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార వారోత్సవాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, సహకార అర్బన్ బ్యాంకులో ఘనంగా జరిగాయి. ఏడీసీసీ బ్యాంకులో అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. డీసీఓ అరుణకుమారి, బ్యాంకు డీజీఎంలు విజయచంద్రారెడ్డి, సుఖదేవబాబు, రాంప్రసాద్, పలువురు మేనేజర్లు హాజరై ప్రతిజ్ఞ చేశారు. సహకార రంగం బలోపేతం కావాలంటే పాలకవర్గాలు, అధికారులు అంకితభావంతో పనిచేయాలని కేశవరెడ్డి పిలుపునిచ్చారు. సహకార రంగంలో అనేక విజయాలు నమోదయ్యాయని వాటిని ఆదర్శంగా తీసుకుంటే బ్యాంకులు, సొసైటీలు లాభాల్లో నడుస్తాయన్నారు. అర్బన్ బ్యాంకులో అధ్యక్షుడు జేఎల్ మురళీధర్, ఉప ఛైర్మన్లు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు ఎస్.రమేశ్, కృష్ణకుమార్, భాస్కర్, అనిల్‌నాయుడు, సీఈఓ విజయభాస్కర్, పలువురు మేనేజర్లు పాల్గొన్నారు.

రైల్వే అంతర్గత రహదారుల వంతెనల నిర్మాణం

రాంనగర్‌లో రైల్వే అంతర్గత రహదారి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తదితరులు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం నగరం రాంనగర్, మారుతినగర్, నాయక్‌నగర్లలో త్వరలోనే రైల్వే అంతర్గత రహదారుల వంతెనలు నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారుతినగర్ మొదటిక్రాస్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుంచి ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లారు. కరపత్రం ప్రజలకు అందించి, ప్రభుత్వ పథకాలను వివరించారు.

ఇంజినీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించాలి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. అనంతపురం, కలికిరి, పులివెందుల జేఎన్‌టీయూ కళాశాలల అధ్యాపకులతో వీసీ శనివారం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. నిజనిర్ధారణ కమిటీలు అఫిలియేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి, సంబంధించిన పత్రాలు విశ్వవిద్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.

బహిరంగ ప్రకటన

తేది : 06.07.2025

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ : ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, భోగసముద్రం నుండి మా యొక్క అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్: పెట్నికోట సిమెంట్ వర్క్స్, పెట్నికోట వరకు సుమారు 13 కి.మీ. మేరకు 220 kv క్యాప్టివ్ టవర్ ట్రాన్స్‌మిషన్ లైను నిర్మించడం జరిగినది. అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ లైనును విద్యుచ్ఛక్తితో తేది: 07, జులై,2025 నుండి నింపడం జరుగుతుంది.

కావున సాధారణ ప్రజలు ట్రాన్స్‌మిషన్ లైను నుండి కనీసం 15 అడుగుల సురక్షితమైన దూరాన్ని పాటించాలి మరియు టవర్‌లు లేదా కండక్టర్లు ఎక్కడం లేదా దగ్గరకు వెళ్ళడం వంటివి చేయకూడదని కోరడమైనది. ఎందుకంటే తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. అటువంటి ఏదైనా అనధికార కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని గమనించగలరు. అటువంటి కార్యకలాపాల వల్ల జరిగే ప్రమాదాలకు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించదు.

టవర్ లైను దిగువ తెలిపిన గ్రామాలగుండా వెళుతుంది.: భోగసముద్రం, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లి, పెట్నికోట, వర్తించే ఇతర పరిసర ప్రాంతాలు

మీ సహకారానికి ధన్యవాదాలు.

అల్ట్రాటెక్ సిమెంట్, ఏపీసీడబ్ల్యూ, భోగసముద్రం
అల్ట్రాటెక్ సిమెంట్, పీకేసీడబ్ల్యూ పెట్నికోట

పాఠశాలల్లో ఐటీ బృందాల తనిఖీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖ రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలోని ఐటీ విభాగానికి చెందిన ఐదుగురు అధికారులు జిల్లాలోని పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. అనంతపురం గ్రామీణం, శింగనమల, రాయదుర్గం ప్రాంతాల్లోని పాఠశాలలు పరిశీలించారు. విద్యార్థుల ప్రవేశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు వివరాలు సేకరిస్తున్నారు. 5 రోజులపాటు వారు తనిఖీలు నిర్వహించనున్నారు.

ద్విచక్ర వాహనం, బొలెరో ఢీ.. ఇద్దరి దుర్మరణం


ఓబులేశు

సదాశివ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: పీర్లను దర్శించుకునేందుకు వెళ్తుండగా బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన బత్తలపల్లి రింగ్‌రోడ్డుపై వేల్పుమడుగు క్రాస్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గంటాపురం గ్రామానికి చెందిన భూమే ఓబులేశు (35), బత్తలపల్లికి చెందిన కమతం సదాశివ (35) స్నేహితులు. బత్తలపల్లి పీర్లు వేల్పుమడుగు గ్రామానికి వెళ్లాయని తెలుసుకున్న వీరిద్దరూ దర్శనార్థం ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. వేల్పుమడుగు క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా అనంతపురం వైపు నుంచి వేగంగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు ఎగిరి రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఓబులేశు భార్య వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓబులేశుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సదాశివకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. వీరు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించేవారు. ఇద్దరి మృతితో కుటుంబసభ్యులు విలపించారు.

(c) eenadu

అనంతపురం

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద నిరసన తెలుపుతున్న నేతలు

అనంతపురం (ఆర్టీసీ): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద అధ్యక్ష, కార్యదర్శులు ఖాన్, సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. పదోన్నతి దస్త్రాలు వేగంగా కదిలే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సొంతంగా కొనుగోలు చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జోనల్ నాయకులు విశ్వనాథరెడ్డి, గోపాల్, ఓబుళరత్నం పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలి: సీపీఐ

పాతూరు విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం (విద్యుత్తు): పెరిగిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించడంతో పాటు, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం జిల్లావ్యాప్తంగా విద్యుత్తు కార్యాలయాల ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. పాతూరు విద్యుత్తు కార్యాలయం ఎదుట సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో, బళ్లారి రోడ్డు నుంచి సీపీఐ రూరల్ సమితి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి డీ-5 విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాప్తాడు: 6304766286
తపోవనం: 8008573010
ఆత్మకూరు: 9701452321,

సమస్య: అరవిందనగర్ రెండో క్రాస్‌లో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. చెత్తను తొలగించడం లేదు. **- ఉమాదేవి**

సమస్య: అరవిందనగర్ రెండో క్రాస్‌లో మురుగు కాలువ నిర్మాణం ఆగిపోయింది. దుర్వాసన వస్తోంది. **- జయరాజ్**

సమాధానం: కాలువలు శుభ్రం చేయించి మురుగు సక్రమంగా వెళ్లేలా చూస్తాం. ఆగిపోయిన కాలువ నిర్మాణాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఎంహెచ్ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.)

- న్యూస్‌టుడే, అరవిందనగర్ (అనంతపురం)

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), **న్యూస్‌టుడే : గంగా :** మార్గన్, **గౌరి, త్రివేణి :** కన్నప్ప, **ఎస్వీ సినిమా, నీలిమ :** తమ్ముడు, **గౌతమి :** జురాసిక్ వరల్డ్, **గాయత్రి :** 3బీహెచ్‌కే, **తరంగిణి :** సోలోబాయ్, **శాంతి :** కుబేర, **సుధా :** షో టైం.

ప్రభుత్వ భవనానికి భద్రత కరవు

● గొర్రెలు, మేకల అభివృద్ధి కేంద్రం ధ్వంసం

ధ్వంసమైన ర్యాంపు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయ సమీపంలో బుడ్డప్పనగర్ పరిసర ప్రాంతాల పరిధిలో ప్రభుత్వ భవనాలున్నాయి. ఆదివారం వస్తే చాలు ఆ ప్రాంతంలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయ ఆవరణలో గొర్రెలు, మేకలు అభివృద్ధి కేంద్రాన్ని నాబార్డు సహకారంతో ఆర్ఐడీఎఫ్ నిధులతో 2018లో రూ.76.82 లక్షలతో అప్పట్లో తెదేపా ప్రభుత్వ హయాంలో కొత్త భవనం నిర్మించారు. ఆవరణంలో జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయం, డివిజన్ పశుశాఖ కార్యాలయం, పశుగణాభివృద్ధి సంస్థ, సెమెన్ నిల్వ చేసే పాత భవనం ఉంది. వాటి మధ్యలో గొర్రెలు, మేకల అభివృద్ధి కేంద్రం ఉంది. కార్యాలయం ప్రహరీ దాటుకుని ఆవరణాల్లో విచ్చలవిడిగా ఆకతాయిలు తిరుగుతుంటారు. మద్యం తాగడం, క్రికెట్ బ్యాట్లు పట్టుకుని హల్‌చల్ చేస్తుంటారు. జిల్లాకు వచ్చే పశువులు, గొర్రెలకు సంబంధించిన మందులు, టీకాలు గొర్రెల భవనంలోనే నిల్వ చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ఆ భవన సమావేశ హాలులో జిల్లా సహకార సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారు. అంతేపూర్తి స్థాయిలో భవనం వినియోగించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. గొర్రెలకు, మేకలకు ప్రత్యేక విభాగం ఉంది. ఏడేళ్లవుతున్నా గొర్రెల విభాగం కొత్త భవనంలోకి చేరలేదు. ఇప్పటికీ జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలోనే కొనసాగుతోంది. అయితే ఆకతాయిలు భవనానికి ఉన్న పెద్ద కిటికీ అద్దాలు పగలగొట్టారు. ర్యాంపునకు పరిచిన టైల్స్‌ను ధ్వంసం చేశారు. భవనంలోని మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. లక్షలు వెచ్చించిన భవనాన్ని వినియోగంలోకి తేకుండా పశుసంవర్ధకశాఖ గాలికొదిలేసిందని జిల్లా గొర్రెలు, మేకలు సహకార సంఘం సభ్యులు వాపోతున్నారు. ఇప్పటికైనా భవనానికి భద్రత కల్పించి, గొర్రెలు, మేకల విభాగం కొత్త భవనంలోకి మార్చాలని సభ్యులు కోరుతున్నారు.

పగలగొట్టిన కిటికీ అద్దాలు

భక్తిమయం

ఏడు శనివారాల వ్రతం సందర్భంగా సత్యదేవాలయంలో ఉత్సవమూర్తులకు అందంగా అలంకరించారు. వేణుగోపాల్‌నగర్ శిర్డీ సాయి సన్నిధిలో మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతం పాల్గొన్నారు. - ఈనాడు, అనంతపురం

ఉత్తర్వులు సవరించండి

అనంతపురం విద్య: ఈనెల 10న నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం తీరుపై సాక్షిగా ఇతర ప్రభుత్వశాఖకు చెందిన అధికారిని ఆహ్వానించడానికి ఉత్తర్వులు సవరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏడీ శ్రీనివాస్‌కు యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

తొలి ఏకాదశి శుభాకాంక్షలు
జిల్లా రైతు సోదరులకు, వ్యవసాయ శాఖ అధికారులకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు.
తొలి ఏకాదశి నుండి వర్షాలు సమృద్ధిగా కురిసి రైతన్నల ఇంట సిరిని, సౌభాగ్య, ఆనందాలను పంచాలని కోరుకుంటూ...
ప్రొ॥ విజయభాస్కర్ రెడ్డి
విజయ ఆగ్రో సీడ్స్
గుత్తి రోడ్డు, అనంతపురము

తొలి ఏకాదశి శుభాకాంక్షలు
జిల్లా రైతు సోదరులకు, వ్యవసాయ శాఖ అధికారులకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు.
తొలి ఏకాదశి నుండి వర్షాలు సమృద్ధిగా కురిసి రైతన్నల ఇంట సిరిని, సౌభాగ్య, ఆనందాలను పంచాలని కోరుకుంటూ...
శ్రీ రామక్రిష్ణ ఆయిల్ మిల్స్
గుత్తి రోడ్డు, అనంతపురము

కార్మికుల సమస్యలను పరిష్కరించరేం?

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి కోరారు. శనివారం అనంతపురంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించారు. సీడీఎంఏ ఇచ్చిన కొన్ని హామీల మేరకు సమ్మె విరమించామన్నారు. ఆర్థికపర అంశాలు కావడంతో చొరవ చూపి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

'అనంతపురం చరిత్ర' టీజర్ విడుదల

కమలానగర్, న్యూస్‌టుడే : అనంతపురం సిటీ చరిత్రపై తీసిన లఘు చిత్ర టీజర్‌ను చిత్ర దర్శకుడు, నిర్మాత, విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్ఎస్. గిరిధర్ ప్రసాద్‌రాయ్, సామాజిక సేవ కర్త రవికాంత్ రమణ విడుదల చేశారు. 1791లో టిప్పుసుల్తాన్ తన సైన్యంతో దాడులు చేసినప్పుడు సామాన్య పౌరులు చేసిన సాహసాలు తెలిపే చిత్రమన్నారు. అప్పటి జీవన పరిస్థితులు, భౌగోళిక స్థితిగతులను ఆలోచన ధోరణులను, అనంతపురం నగర చరిత్రను నేటి తరానికి తెలపాలనే ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామన్నారు. నటులు రమేశ్, రషీద్‌బాషా, ఉమమహేశ్వర్, జగదీశ్, కృష్ణరామ్ పాల్గొన్నారు.



రథయాత్ర సందడి

నగరంలో జగన్నాథుడి రథయాత్ర కనుల పండువగా సాగింది. రథయాత్రను శ్రీమాన్ సత్య గోపినాథ్ దాస్ ప్రారంభించారు. ఈ యాత్రలో వెంకటేశ్వరస్వామి రూపంలో వేషధారణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

– ఈనాడు, అనంతపురం

రోడ్డుపై గుంత... స్థానికులకు చింత

నగరంలోని హౌసింగ్ బోర్డు ఎల్ఐజీ బస్టాపు సమీపాన 317వ ఇంటి ముందు రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ఏమరుపాటుగా నడిపితే చక్రం గుంతలో ఇరుక్కు పోయే ప్రమాదం ఉంది. ఇటీవల చిన్నారులు ఆడుకునే క్రమంలో ఓ బాలుడి కాలు ఇరుక్కుపోయి గాయాల పాలయ్యాడు. అధికారులు స్పందించి దీనిని పూడ్పించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- శారదానగర్, న్యూస్‌టుడే

(c) eenadu

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మొహ్రాన్ని పురస్కరించుకుని పీర్ల ఊరేగింపును జిల్లావ్యాప్తంగా శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పీర్ల చావిడి వద్ద ప్రత్యేక ఫాతేహా కార్యక్రమాన్ని చేపట్టారు. బి.కొత్తకోటతో పాటు గట్టు గ్రామంలో కొలువుదీరిన మౌలాలీ పెద్దపీరును ఊరేగించారు.

ధ్వజారోహణ క్రతువు చేపడుతున్న పండితులు

దేవతలారా రండి

వైభవంగా ధ్వజారోహణం

నందలూరు, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత సకల దేవతలను బ్రహ్మోత్సవానికి ఆహ్వానిస్తూ గరుడ చిహ్నంతో ఉండే ధ్వజ పటాన్ని ఎగరవేసి ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేద పండితులు వైభవంగా చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా మహా తేవంతుడైన సౌమ్యనాథస్వామి నిజ అలంకారంలో యాళి వాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తజనులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాలను ఈవో ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్, విజిలెన్స్ అధికారి శేషాచలం, ఎస్సై మల్లికార్జున రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

యాళి వాహనంపై ఊరేగుతున్న సౌమ్యనాథ స్వామి

తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చర్యలు

విద్యాసాగర్ నాయుడు, ఎస్పీ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో ఉగ్రవాదులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై కొందరు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. జాతీయ భద్రతకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేసినా, అవాస్తవాలు ప్రసారం చేసినా, ఇతరులకు పంపినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో గ్రూప్ అడ్మిన్‌లు ప్రతి సమాచారాన్ని తనిఖీ చేసుకోవాలని, తప్పుడు ప్రచారం సాగితే వారి పైనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయమైనందున అంతా సంయమనం పాటించాలని సూచించారు. రాయచోటి ఉదంతంపై కేంద్ర దర్యాప్తు బృందం విచారణ చేస్తోందని.. ఎటువంటి విషయాలు ఉన్నా అధికారికంగా జిల్లా పోలీసు అధికారులు తెలుపుతారని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆహా గువ్వలచెరువు కోవా

● ఊరంతా తీపి ఘుమఘుమలు ● పొరుగు రాష్ట్రాల్లోనూ గుర్తింపు

విక్రయానికి సిద్ధం చేసిన కోవా

రాయచోటి, రామాపురం, న్యూస్‌టుడే: పాల కోవా.. ఈ పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది రామాపురం మండలంలోని గువ్వలచెరువు. ఆ ఊళ్లోకి అడుగు పెడుతూనే తీపి వాసన ముక్కు పుటలను తాకుతుంది. ఆపై నోరూరుతుంది. మారుమూల ప్రాంతమైనా ఇక్కడ తయారు చేసే కోవా మాత్రం దేశాన్ని దాటి వెళ్తుంటుంది. ఇతరుల నోటిని తీపి చేస్తూ స్థానికంగా జీవించే వందల మంది బతుకుల్లో వెలుగులు నింపుతోంది.

● కుటీర పరిశ్రమలా తయారీ: రాయచోటి- కడప మార్గంలోని ఘాట్‌రోడ్డు దిగువనే గువ్వలచెరువు ఉంటుంది. ఇక్కడ యాభై ఏళ్ల కిందటి నుంచే కవ్వా తయారీ మొదలైంది. తొలినాళ్లలో ఒకరిద్దరు తయారు చేసి సైకిళ్లు, తోపుడు బండ్లపై సమీప ప్రాంతాల్లో విక్రయించేవారు. రుచి, నిల్వ సామర్థ్యం బాగుండడంతో వినియోగదారుల ఆదరణ పెరిగింది. అది కాస్తా ఇప్పుడు ఊరంతా కుటీర పరిశ్రమగా మారి తయారు చేసేంతగా ఎదిగింది. ఉదయం ఆరు గంటలకే పాలు సేకరించి.. 10 నుంచి 2 గంటల మధ్య తయారు చేస్తారు. ఆ సమయంలో కిలో మీటరు దూరం వరకు కమ్మని వాసన వస్తుంది. స్వచ్ఛమైన పాలు, తయారీలో మెలకువలతో కోవా వారం పది రోజుల పాటు నిల్వ ఉంటుంది.

తయారీలో నిమగ్నమైన గువ్వలచెరువు వాసులు

● రేయింబవళ్లు విక్రయాలు: గువ్వలచెరువు మీదుగా కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారి ఉంది. ఈ మార్గంలో రహదారికి రెండు వైపులా సుమారు వంద వరకు పాల కోవా దుకాణాలు వెలిశాయి. వీటిలో 24 గంటలూ విక్రయాలు కొనసాగుతుంటాయి. ఇటుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహన చోదకులు కొనుగోలు చేస్తుంటారు. మరికొందరు ఆటోలు, ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లి కడప, రాయచోటి, మదనపల్లి, పీలేరు, చిత్తూరు వంటి ప్రాంతాల్లో విక్రయిస్తూ జీవనోపాధి పొందుతుంటారు.

రోజూ విక్రయాలు: 600- 800 కిలోలు

- నిత్యం వినియోగించే పాలు: 4- 8 వేల లీటర్లు
- వాడే పదార్థాలు: చక్కెర, బెల్లం
- ఉపాధి పొందుతున్నది: వంద మందికి పైగా
- కొనుగోలుదారులు: రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు చెందిన వారు
- ఎక్కడెక్కడికి విక్రయాలు: కడప, రాయచోటి, మదనపల్లి, పీలేరు, చిత్తూరుతో పాటు గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు.

ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ నియామకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా మేనేజర్‌గా జగదీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న సంపత్‌కుమార్‌ను వైఎస్సార్ కడప జిల్లాకు బదిలీ చేసింది. ఈ మేరకు త్వరలో వారు బాధ్యతలు చేపట్టనున్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to JNTUA, Anantapur)
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa Dist., A.P - 516003, web: www.aitskadapa.ac.in
COUNSELING CODE : AITK
COURSES OFFERED
B.Tech.
- Civil Engineering
- Electrical and Electronics Engg.
- Mechanical Engineering
- Electronics and Communication Engg.
- Computer Science & Engineering
- Artificial Intelligence & Data Science
- CSE (Artificial Intelligence & Machine Learning)
Diploma
- Electrical and Electronics Engg.
- Electronics and Communication Engg.
- Computer Engineering
- M-Tech.
- MCA
- MBA
For Admissions Contact :
9603999591, 7386324079
You can avail free help desk at our campus for web options

ప్రతి తల్లి పేరుతో ఓ మొక్క నాటిద్దాం

మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్.. చిత్రంలో అధికారులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని.. అందులో భాగంగా ఈ నెల 10న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. రాయచోటిలోని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, పాఠశాల విద్యాశాఖ ప్రతినిధి జనార్దన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవితో కలిసి ఆయన మాట్లాడారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో గతేడాది విద్యార్థి ప్రగతి, ప్రస్తుతం ఉన్న స్థితిపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చిస్తారన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో మొక్క నాటేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమావేశం రోజున స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి భోజనం చేయాలని సూచించారు.

మరిచి పోయిన బ్యాగు.. తిరిగి పొందడం సులువు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పల్లెల నుంచి పట్టణాల వరకు సగటు పౌరుడి ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఆధారం. నిత్యం వేల సంఖ్యలో ఒకచోటు నుంచి మరోచోటికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో కొన్నిసార్లు కొందరు తమ సామగ్రిని మరిచిపోయి గమ్యస్థానం రాగానే దిగి పోతుంటారు. ఆ తర్వాత గుర్తించి హైరానా పడుతుంటారు. అందులో విలువైన వస్తువులు, పత్రాలు ఉంటే తిరిగి దొరకవేమోనని ఆందోళన చెందుతుంటారు. అయితే బస్సులో లగేజీ మరిచిపోతే తిరిగి పొందే సౌలభ్యం ఉంది. అదేమిటో ఓ సారి తెలుసుకుందాం...

మెలకువ

- ప్రతి టికెట్‌పై డ్రైవరు లేదా కండక్టర్‌కు సంబంధించిన గుర్తింపు సంఖ్య ఉంటుంది. కొన్నింటిపై కేవలం కండక్టర్ ఐడీ మాత్రమే ఉంటుంది.
- సామగ్రిని బస్సులో మరిచిపోయినట్లు గుర్తించిన వెంటనే టికెట్లపై ఉండే డ్రైవర్, కండక్టర్ల నంబర్లను నమోదు చేసుకోవాలి.
- తాను ప్రయాణించిన బస్సు ఏ డిపోనకు చెందిందో గుర్తించి అక్కడి అధికారులకు ఫోన్ చేయాలి.

(ఉదాహరణకు కడప డిపో బస్సు అయితే 08562244160 నంబరుకు ఫోన్ చేయాల్సి ఉంటుంది)

- తాను బస్సులో సామగ్రిని మరిచిపోయినట్లు తెలిపితే అవతలి సిబ్బంది టికెట్‌పై ఉండే కండక్టర్ లేదా డ్రైవర్ ఐడీ అడుగుతారు.
- సదరు వివరాలు చెప్పగానే కంప్యూటర్‌లో పరిశీలించి ఆ బస్సులోని కండక్టర్, డ్రైవర్‌ల ఫోన్ నంబరు చెబుతారు.
- ప్రయాణికుడు ఆయా నంబర్లకు ఫోన్ చేసి తాను సామగ్రిని బస్సులో మరిచిపోయిన విషయం చెప్పాల్సి ఉంటుంది. దీంతో వారు మనం వచ్చేంత వరకు భద్రంగా ఉంచుతారు. తద్వారా మనం తిరిగి పొందే అవకాశం ఉంది.

ఆరుగాలం శ్రమకు ఓ రక్షణ గొడుగు

పంటల బీమా సద్వినియోగంతో రైతులకు మేలు

చిన్నమండెం మండలంలో సాగులో ఉన్న వేరుసెనగ పంట

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తులతో వ్యవసాయం ఓ జూదంగా మారింది. రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసినా.. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లు వంటి వాటి రూపంలో ఎప్పుడు నష్ట వాటిల్లుతుందో తెలియని పరిస్థితి. ఈ కారణాలతో దిగుబడులు చేతికి అంది రావడం కష్టంగా మారింది. పెట్టుబడులూ దక్కక అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు రక్షణ కవచంలా నిలుస్తోంది పంటల బీమా పథకం. జిల్లాలో ఐదు పంటలకు బీమా అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

● ఇవిగో పథకాలు: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(దిగుబడి ఆధారంగా) కింద కంది, వరి పంటలకు, వాతావరణ ఆధారిత బీమా కింద వేరుసెనగ, టమాట, అరటి పంటలున్నాయి. ఈ పంటలపై బ్యాంకుల్లో రుణాలు తీసుకొన్న రైతులు ప్రత్యేకంగా బీమాకు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. లేని వారు సమీప కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

● ఈ నెల 15 వరకే గడువు: మొత్తం ఐదు పంటల్లో వరి పంటకు మాత్రమే ఆగస్టు 15 వరకు ప్రీమియం చెల్లించేందుకు గడువు ఉంది. మిగిలిన కంది, వేరుసెనగ, టమాట, అరటి పంటలకు మాత్రం ఈ నెల 15తో గడువు ముగియనుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

వనాన్ని వీడని దుంగల దొంగలు

● శేషాచలాన్ని దోచేస్తున్న స్మగ్లర్లు
● రూటు మార్చి చెట్లపై గొడ్డలి వేటు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎర్రచందనం.. అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో విస్తరించి ఉన్న శేషాచలం అడవులకే ప్రత్యేకం. ఈ విలువైన సహజ సంపద ఇంకా దొంగల పాలవుతూనే ఉంది. తమిళనాడుకు చెందిన కొందరు దుంగల దొంగలు కొల్లగొడుతూనే ఉన్నారు. అక్రమంగా తరలించుకుపోయి జేబులు నింపుకొంటున్నారు. పోలీసులు నిఘా పెట్టడంతో అక్రమార్కులు రూటు మార్చారు. అడవి దొంగలకు సకల సౌకర్యాలు కల్పిస్తూ శేషాచలాన్ని దోచుకుంటున్నారు.

ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

● హోటళ్లలో బసకు ఏర్పాట్లు: తమిళనాడుకు చెందిన కొందరు ఎర్రచందనం వృక్షాలను నరకడంలో ఆరితేరారు. దీంతో అక్రమార్కులు వీరినే వినియోగించుకుంటూ తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. గతంలో కూలీలు అడవులకు వెళ్లాలంటే ముందుగా సరిహద్దు గ్రామాలను ఎంపిక చేసుకునేవారు. అక్కడి నుంచి తమవెంట వంట, ఇతర సామగ్రి తీసుకెళ్లేవారు. స్మగ్లర్లు ఈ విధానానికి స్వస్తి పలికారు. గ్రామాల్లో కాకుండా అటవీ సమీపంలోని హోటళ్లలో కూలీలకు బస ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైనప్పుడు అడవుల్లోకి వెళ్లి వృక్షాలను నరికిస్తున్నారు. ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఎంచుకున్న రహస్య ప్రాంతాలకు చేరవేస్తున్నారు. ఇటీవల సుండుపల్లెలోని ఓ హోటల్ రాత్రి వేళల్లో కొందరు ఎర్రచందనం స్మగ్లర్లు వచ్చి బస చేశారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ రావడాన్ని పసిగట్టి నిమిషాల వ్యవధిలో అక్కడి నుంచి జారుకున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్న వీరబల్లి, సుండుపల్లె, సానిపాయి, పింఛా, రాయవరం, బహుదా నది తీర ప్రాంతాల నుంచి దుంగల దొంగలు అడవుల్లోకి ప్రవేశిస్తున్నారు.

● నామమాత్రంగానే దాడులు: అడవుల సంరక్షణ, ఎర్రచందనం పరిరక్షణ అటవీ శాఖ పరిధిలోని అంశం. ఎక్కడైనా దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటేనే అటవీ శాఖ అధికారులు కదులుతున్నారు. ఇతర సమయాల్లో పత్తా ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉనికిని చాటుకునేందుకు కొందరు కూలీలను అరెస్టు చేసి వారి నుంచి కొన్ని దుంగలను స్వాధీనం చేసుకుని చేతులు దులుపుకొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎర్రచందనం నరికివేత, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా నిఘా పెంచాలని, పటిష్ఠ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పెద్దకర్మ
"Stay Simple... Be Kind... Live Happy"

జననం : 25.06.1942
మరణం : 25.06.2025
డా॥ రాచంరెడ్డి గోపాల్‌రెడ్డి గారు, Retired DM&HO
సరళమైన జీవితం, పరోపకార దృక్పథం, సంతోషకరమైన జీవనం
కుటుంబ సభ్యులు Mobile : 9000426610
పెద్దకర్మ : 07.07.2025 సోమవారం MIG-I, హౌసింగ్ బోర్డు కాలనీ, ప్రొద్దుటూరులోని మా స్వగృహం నందు జరుపబడును.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the
following faculty positions in various departments
- Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
- Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
- Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
- Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
- The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
- Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992
PRINCIPAL

18,000 కేసుల పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే : ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ మొత్తం 18,000 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని తెలిపారు. పరిష్కారమైన కేసులకు సంబంధించి మొత్తం రూ.14,03,00,338 సంబంధిత కక్షిదారులకు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 24 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. లోక్ అదాలత్ ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేందుకు కృషి చేసినందుకు న్యాయవాదులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు సీనియర్ జడ్జి బాబా ఫకృద్దీన్ అభినందించారు.

అసభ్యకర పోస్టింగులపై ఫిర్యాదు

సుండుపల్లి, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజుపై ఓ వాట్సప్ గ్రూపులో అసభ్యకర పోస్టింగులు పెట్టారని అందిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. తిమ్మసముద్రానికి చెందిన స్థాయి అనే వ్యక్తితో కంచన రెడ్డిశేఖర్, యూసఫ్‌లు ఓ వాట్సప్ గ్రూపులో మనోభావాలు దెబ్బతినేలా పోస్టు చేశారని.. స్థానిక నాయకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

(c) eenadu

రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రజాపాలన ఎలా ఉంటుందో చేసి చూపుతామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని ముక్కావారిపల్లె, సీఎం బలిజపల్లె, యల్లాయపల్లె, పెద్దఓరంపాడు గ్రామాలకు వెళ్లే తారు రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.4.65 కోట్ల నిధులతో పనులు చేయిస్తున్నామన్నారు. బోటుమీదపల్లె, కాకర్లవారిపల్లె వద్ద రూ.65 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ.. పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వారి వెంట కూటమి నేతలు ఉన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, కుడా ఛైర్మన్, కూటమి నాయకులు

రైలు ఆలస్యం... ప్రయాణికుల అసహనం

ములకలచెరువు, న్యూస్‌టుడే : సికింద్రాబాద్ నుంచి తిరుపతికి నడిచే సెవెన్‌హిల్స్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం ఆలస్యంగా నడిచింది. ఈ రైలు సికింద్రాబాద్, గుంతకల్లు, కదిరి, ములకలచెరువు, మదనపల్లె, పీలేరు మీదుగా తిరుపతికి వెళ్తుంది. ఈ రైలు ములకలచెరువుకు తెల్లవారుజామున 2:49 గంటలకు రావాల్సి ఉండగా ఉదయం 8:27 గంటలకు వచ్చింది. సుమారు అయిదు గంటలకు పైగా ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో నడపాలని రైల్వే అధికారులను కోరారు.

పేదరికం లేని సమాజమే ధ్యేయం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: 2029 కల్లా పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా పి-4 కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం పేదరికం లేని సమాజం పి-4 కార్యక్రమంపై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... పి-4 కార్యక్రమంలో భాగంగా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగునఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకుని వారి అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంపై ఇప్పటికే అధికారులకు సిబ్బందికి తగిన ఆదేశాలు, సూచనలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

రాయచోటి, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా 5వ అదనపు కోర్టు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. రహదారి ప్రమాదాలు, భూతగాదాలు, క్రిమినల్ కేసులకు సంబంధించి 902 కేసులు సమష్కరించామని వివరించారు. పలు కేసులలో బాధితులకు పరిహారం చెల్లించామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.తేజశ్వని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కేసులు పరిష్కరిస్తున్న జిల్లా 5వ అదనపు కోర్టు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి

26 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగర శివార్లలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 26 నుంచి గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్, ఎంబ్రాయిడరీ-ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆరీఫ్ తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు ఉన్న మహిళలు శిక్షణకు అర్హులన్నారు. ట్రైనింగ్‌కు వచ్చే మహిళలకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలను 99856 06866, 94409 05478 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

7, 8 తేదీల్లో ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7, 8 తేదీల్లో బాలబాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్లు ఎంపిక చేయనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్ తెలిపారు. 7వ తేదీ సబ్‌జూనియర్స్ బాలురు, అలాగే 8వ తేదీ జూనియర్ బాలికలు, సబ్‌జూనియర్ బాలికల జట్లు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. క్రీడాకారులు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో రావాలన్నారు. వివరాలకు 80966 07782 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

▮ పట్టుబడిన నిందితులు

పెనగలూరు (రాజంపేట గ్రామీణ), న్యూస్‌టుడే: పెనగలూరు మండలం ఓబిలి పాఠశాల సమీపంలో ఉన్న ఓ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో 13 మందిని అరెస్ట్ చేసినట్లు మన్నూరు సీఐ బి.వి.రమణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. గత నెల 23వ తేదీ నందలూరు, చిట్వేలి ప్రాంతాలకు చెందిన కొందరు గుప్త నిధుల కోసం విగ్రహాన్ని తవ్వి తీశారు. నిధులు లభ్యం కాకపోవడంతో అనంతరం ధ్వంసం చేసి శిలలను చెరువులో పడేసి వెళ్లిపోయారు. స్థానికుల ఫిర్యాదుతో పెనగలూరు ఎస్.ఐ.రవిప్రకాష్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో కొండూరు క్రాస్ రోడ్డు వద్ద 13 మంది వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. తవ్వకాలకు ఉపయోగించిన ట్రాక్టర్, కారు, సమ్మెట, విగ్రహ శిలలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

పట్టుబడిన వ్యక్తులను చూపుతున్న పోలీసులు

District Co-Ordinator, APSWREIS, Annamayya District

టెండర్ ప్రకటన

RC.No. DCO-KDP/13/TENDERS/2025-26 Dated 05.07.2025

అన్నమయ్య జిల్లాలో ఉన్న 11 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి కోడిగుడ్లు అన్ని స్కూళ్లకు (పీలేరు, మదనపల్లి, బురకాయలకోట, బి.కొత్తకోట, వాల్మీకిపురం, రైల్వేకోడూరు, రామాపురం, ఆడపూరు, రాయచోటి, దేవపట్ల, లక్కిరెడ్డిపల్లి) కోడిగుడ్లు సరఫరా చేయుట కొరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడం అయినది. టెండర్ అప్లికేషన్ కొరకు District Coordinator, APSWREIS, Kadapa వారి పేరు మీద 1500/- రూపాయలు డీడీ రూపంలో SBI Treasury Branch, Kadapaలో చెల్లుబాటు అవునట్లుగా తీసుకొని తేదీ 07.07.2025 నుండి 12.07.2025 సాయంత్రం 05.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులన్నీ టెండర్ అప్లికేషన్ సీల్డ్ కవర్ తేదీ 14.07.2025 మధ్యాహ్నం 11.00 గంటలలోపు డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ వారి కార్యాలయం, కడప నందు ఉంచబడిన టెండర్ బాక్స్ నందు వెయ్యవలెను. టెండర్ నియమ నిబంధనలు టెండర్ ఫారం నందు తెలియజేయబడును. నిర్ణీత సమయం దాటిన తర్వాత వచ్చిన టెండర్ అప్లికేషన్స్ అనుమతించబడవు. సీల్డ్ టెండర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయం, రాయచోటి, అన్నమయ్య జిల్లా నందు కొనుగోలు కమిటీ సభ్యులు సంబంధిత పాఠశాల ప్రిన్సిపల్స్ మరియు టెండరుదారుల సమక్షంలో తేదీ 14.07.2025 శ్రీయుత జిల్లా జాయింట్ కలెక్టర్, రాయచోటి కార్యాలయం నందు మధ్యాహ్నం 02.00 గంటలకు తెరవబడి ఖరారు చేయబడును. ఇందుకు సంబంధించిన టెండర్లను మార్పుచేయుటకు గానీ, రద్దుచేయుటకు గానీ పూర్తి అధికారం శ్రీయుత జిల్లా జాయింట్ కలెక్టర్, రాయచోటి, అన్నమయ్య జిల్లా అధికారి గారు కలిగి ఉందురని తెలియజేయడమైనది. టెండర్ దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదు. ఇతర వివరముల కొరకు జిల్లా కో-ఆర్డినేటర్, జి-5/2, డి బ్లాక్, న్యూ కలెక్టరేట్ ఆఫీస్, కడప జిల్లా కార్యాలయం, కడప నందు సంప్రదించగలరు.

సం/- సంయుక్త కలెక్టర్ అన్నమయ్య జిల్లా వారి తరపున
జిల్లా సమన్వయ అధికారి
APSWREIS, అన్నమయ్య మరియు కడప జిల్లాలు

అత్యవసరానికి ఆపద

▮ తరచూ మొరాయిస్తున్న 108 వాహనాలు ▮ గత ప్రభుత్వ విధానాలతో తప్పని తిప్పలు

రాయచోటి ఆసుపత్రిలో 108 వాహనం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ఎక్కడ ఆపద వచ్చినా నేనున్నానని కుయ్..కుయ్ అంటూ వెళ్లే 108 వాహనాలతో అటు ప్రజలు, ఇటు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో పట్టణ పరిధిలో అయితే 15 నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకోవాలి. గత వైకాపా ప్రభుత్వ విధానాలు, నిర్వహణ చూస్తున్న సంస్థ అలసత్వం కారణంగా 108 వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది.

ఇదీ విషయం!

జిల్లా వ్యాప్తంగా 33 108 వాహనాలున్నాయి. వీటిల్లో 150 మంది వరకు పైలెట్లు, టెక్నీషియన్లు పని చేస్తున్నారు. సిబ్బంది కొరత వెంటాడుతోంది. ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు. సిబ్బంది ఉండేందుకు కొన్ని మండలాల్లో వసతులు లేకపోవడంతో వాహనాలలోనే ఉంటున్నామని పలువురు వాపోతున్నారు. గత వైకాపా ప్రభుత్వపాలనలో వీటి పరిస్థితి దారుణంగా తయారైంది. సాధారణంగా 5 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్లు తిరిగేలా అనుమతిస్తారు. జిల్లాలో ఉన్నవన్నీ పాత వాహనాలే 5 లక్షల కిలోమీటర్లకుపైగా తిరిగినవే ఎక్కువ. దీంతో ఇవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అత్యవసర సమయాల్లో మొరాయిస్తున్నాయి.

జిల్లా కేంద్రంలోనూ అదే పరిస్థితి

జిల్లా కేంద్రం రాయచోటిలో అంబులెన్స్ ఒకటే ఉంది. ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని ఈ మధ్యనే 23 కోట్లు వెచ్చించి వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. అయినప్పటికీ ఇక్కడ అవసరమైన వైద్య పరికరాలు లేకపోవడం, వైద్యులు సమయానికి అందుబాటులో ఉండకపోవడంతో చిన్న చిన్న కేసులు కూడా కడప, తిరుపతికి రెఫర్ చేస్తున్నారు. దీంతో అత్యవసరమైనప్పుడు 108లు సమయానికి సంఘటనా స్థలాలకు చేరుకోలేకపోతున్నాయి. డయాలసిసిస్ రోగులను కూడా 108లో తరలించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో కనీసం మూడు వాహనాల అవసరం ఉంది.

★ వీరబల్లి 108 వాహనం పరిస్థితి అధ్వానంగా ఉంది. చిన్నపాటి వానొచ్చినా వాహనం లోపలి భాగం మొత్తం తడిసిపోతుంది. రోగులు, పరికరాలు కూడా తడిసిపోతాయి. బ్యాటరీ సరిగాపని చేయకపోవడంతో స్టార్ట్ కావాలంటే తోయాల్సిన పరిస్థితి. డీజిల్ ట్యాంకు దెబ్బతిని ఉంటే ఇటీవలే మరమ్మతులు చేశారు.

★ సుండుపల్లిలో 108 వాహనానికి బ్యాటరీ దెబ్బతినడంతో అత్యవసర సమయాల్లో కూడా వాహనాన్ని తోస్తూ స్టార్ట్ చేయాల్సిన దుస్థితి. గాలివీడుకు చెందిన వాహనం సరైన కండీషన్‌లో లేకపోవడంతో ఇటీవల ప్రమాదానికి గురైంది.

సిబ్బందిపై పని భారం

సిబ్బంది ఎనిమిది గంటల పాటు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా 12 గంటలు పాటు పని చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. శ్లాబుల వారిగా జీతాలు అనే అంశాన్ని కొర్రిపెట్టిన గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను పట్టించుకోలేదు. విధుల్లో ఉన్న ఆఖరి గంటల్లో కేసులు వస్తే వాటికి వెళ్లి డ్యూటీ దిగే సరికి మరో 5 గంటలు పడుతోంది. 8 గంటల పని విధానం అమలు చేయాలని సిబ్బంది కోరుతున్నారు. అంతేగాక సిబ్బంది కొరత కారణంగా ఆరో రోజు లకొసారి వారాంతపు సెలవుపై నిర్ణయించడంతో సిబ్బంది ఒత్తిడికి లోనవుతున్నారు. గతంలో 4 రోజులకొక వీక్లీ ఆఫ్ ఉండేది.

ఉన్నతాధికారులకు నివేదించాం

జిల్లాలో 108 వాహనాల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రాధాన్య క్రమంలో వాహనాలకు మరమ్మతులు చేయిస్తున్నాం. అవసరమైన చోట్ల బ్యాకప్ వాహనాలు సమకూర్చుతాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

\- గయూబ్ అలీ, 108ల జిల్లా ఇన్‌ఛార్జి

చదువు మానేసి... జల్సాలకు అలవాటుపడి

▮ గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు యువకుల అరెస్టు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : యువత జల్సాలకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో ఒకరు బీటెక్, ఇద్దరు డిగ్రీ, మరొకరు ఇంటర్మీడియట్ మధ్యలోనే ఆపేసి గంజాయి విక్రయాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంటు, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో రెండు వేర్వేరు కేసుల్లో ఏడుగురిని అరెస్టు చేసి 2.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శనివారం కడప చిన్నచౌకులోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మీడియా ఎదుట హాజరుపరిచారు. ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్ వెల్లడించిన వివరాల మేరకు.. కడప శివారులోని ఊటుకూరు వద్ద గంజాయి విక్రయిస్తున్న అన్నమయ్య జిల్లాకు చెందిన కడియాల పవన్‌కుమార్ (బీటెక్ మధ్యలో ఆపేశారు), మోటుపల్లి సతీష్‌చంద్ర (డిగ్రీ మధ్యలో ఆపేశారు), కడపకు చెందిన నందిమండలం గణేష్ (ఇంటర్ మధ్యలో ఆపేశారు), వినోద్, యోగేష్ (డిగ్రీ మధ్యలో ఆపేశారు)ను అరెస్టు చేసి నుంచి 1.20 కిలోల గంజాయి, ఓ ద్విచక్రవాహనం, అయిదు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.

★ అప్సరా కూడలి వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది వెళ్లి దాడులు చేసి కడపకు చెందిన షేక్ వలీ, మునీకుమార్‌రెడ్డిని అరెస్టు చేసి వారి నుంచి 1.10 కిలోల గంజాయి, రెండు వాహనాలు, రెండు చరవాణులను జప్తు చేశామన్నారు. వీరందరికీ బద్వేలుకు చెందిన చిన్నం నాగేంద్ర గంజాయి సరఫరా చేసేవారు. వీరు గంజాయిని ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ.400 నుంచి రూ.500లకు విద్యార్థులు, యువతకు విక్రయించేవారన్నారు. చిన్నం నాగేంద్ర పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు సీఐ విశ్వనాథ్‌రెడ్డి, ఎన్‌ఫోర్సుమెంటు సీఐ నీలకంఠేశ్వరరెడ్డి, ఎస్సై నరసింహారావు, సిబ్బంది సుబ్రమణ్యం, రమణ, జయాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ద్విచక్రవాహనం, బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఆరుగురు తీవ్రంగా గాయపడిన ఘటన కురబలకోట మండలంలో శనివారం జరిగింది. పెద్దమండ్యం మండలం ముసలికుంటకు చెందిన రామాంజులు, మల్లిరెడ్డి, దట్టేనాయక్‌తాండాకు చెందిన కృష్ణానాయక్, ఇతని కుమారుడు బాలాజీనాయక్, బండ్రేవుకు చెందిన లక్ష్మన్నలు కురబలకోట మండలం అంగళ్లులో శనివారం ఉదయం జరిగే గొర్రెల సంతకు వచ్చారు. వీరు తీసుకొచ్చిన గొర్రెలను విక్రయించి దిగువతాండాకు చెందిన హరినాయక్ బొలెరో వాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో కురబలకోట రైల్వే గేటు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ సమయంలో బొలెరో వాహనం వేగం నియంత్రించే క్రమంలో ఓ పక్కకు ఒరిగింది. వాహనంలో డ్రైవర్ మినహా మిగిలిన వారందరికీ తీవ్రగాయాలయ్యాయి. ద్విచక్రవాహనంపై వచ్చిన గాలివీడు మండలం బలిజపల్లెకు చెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్‌కు కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలాజీ నాయక్, ప్రైవేటు ఉపాధ్యాయుడు మహేష్‌ల పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

26 ఎర్రచందనం దుంగల స్వాధీనం

రాయచోటి, సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి మండలం రాయవరంలోని శేషాచల అటవీ సమీపంలోని కావలిపల్లి వద్ద శనివారం తనిఖీలు నిర్వహించగా రూ.80 లక్షల విలువైన 26 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి తెలిపారు. స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం విలేకరులతో వివరాలు వెల్లడించారు. ఎర్ర చందనం దుంగలను అక్రమంగా దుంగలను డంప్ చేస్తుండగా వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పోలీసులపై కూలీలు ఎదురు తిరిగారన్నారు. వారిని నిలువరించగా పది మంది కూలీలు పారిపోగా తమిళనాడుకు చెందిన గోవిందన్(43) చిక్కడంతో అరెస్టు చేశామన్నారు. అతని నుంచి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, రెండు గొడ్డళ్లు, కీప్యాడ్ సెల్‌ఫోన్, కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గోవిందన్‌పై గతంలో వైఎస్సార్ కడప జిల్లాలోని దువ్వూరు, ఖాజీపేట, సుండుపల్లి పోలీసు స్టేషన్లలో ఎర్రచందనం కేసులు నమోదై ఉన్నాయని ఆయన వివరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను చాకచక్యంగా అడ్డుకుని దుంగలు స్వాధీనం చేసుకున్న రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, డీఎస్పీ కృష్ణమోహన్, గ్రామీణ సీఐ వరప్రసాద్, ఎస్సై శ్రీనివాసులును అభినందించారు.

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి, ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ వరప్రసాద్

బాధితుడి ఫిర్యాదుతో విచారణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైకాపా నేతలు మండల పరిధిలోని కుర్నూతల పంచాయతీ అగ్రహారంలో టపాసులు పేల్చిన ఘటనలో మండ్ల లోకేశ్ అనే వ్యక్తి కంటి చూపు కోల్పోయారు. దీంతో ఆయన జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు గత నెలలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తిరుపతి సీఐడీ ఎస్పీ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి శనివారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడితో పాటు గ్రామస్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సీఐ టీవీ కొండా రెడ్డి, ఎస్సై రవీంద్రబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రహారంలో ప్రజలను విచారిస్తున్న సీఐడీ ఎస్పీ శ్రీనివాసులు

అవమానించారు... ఆత్మహత్య చేసుకుంటా

▮ లేఖ రాసి అదృశ్యమైన విద్యార్థిని ▮ తిరుమలలో గుర్తింపు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : 'కళాశాలలో ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఫీజు కట్టాలని యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోంది. నేను చనిపోతున్నాను. నన్ను క్షమించండి నాన్న' అంటూ ఓ విద్యార్థిని లేఖ రాసి కన్పించకుండా పోయిన ఘటన మదనపల్లె మండలంలో శనివారం వెలుగు చూసింది. పెద్దతిప్పసముద్రం మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు మదనపల్లె మండల పరిధిలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె (22) మండల పరిధిలోని ఓ కళాశాలలో చదువుతోంది. ఫీజు చెల్లించాలని కళాశాల నుంచి ఫోను రావడంతో గత నెల 29న రూ.40 వేలు ఫీజు చెల్లించి, మిగిలినది త్వరలోనే చెల్లిస్తామని విద్యార్థిని తండ్రి తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 2న మిడ్ పరీక్షలు జరుగుతున్న సమయంలో కళాశాలలో అందరి ముందు విద్యార్థినిని ఫీజు చెల్లించలేదని అవమానించారు. దీంతో విద్యార్థిని ఇంటికి వచ్చి కళాశాలకు వెళ్లనని తండ్రికి చెప్పింది. ఈ నెల 4న ఉదయం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి అదృశ్యమైంది. తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసిన లేఖ ఇంట్లో ఉంది. దీంతో పలుచోట్ల గాలించినా ఆచూకీ లేకపోవడంతో శనివారం ఉదయం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేసి ఎస్ఐ గాయత్రి ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు. శనివారం రాత్రి తిరుమలలో విద్యార్థినిని పోలీసులు గుర్తించారు.

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని ఆందోళన

మదనపల్లె పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను తగ్గించాలని, విద్యుత్తు ఒప్పందాలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మదనపల్లె పట్టణం సీటీఎం రోడ్డు ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,485 కోట్లు ప్రజలపై భారం మోపిందని ఆరోపించారు. నివాసగృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంతో వచ్చే 25 ఏళ్లలో దాదాపు రూ.1.10లక్షల కోట్లు ప్రజలపై భారం పడుతుందని దీనిపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష చేయలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సాంబశివ, మురళి, తిరుమల, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె విద్యుత్తు శాఖ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N. Reddy, 9908259555.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

DISTANCE EDUCATION

Distance and Regular Open 10th, Inter, (NIOS) B.Ed, M.Ed, B.Ped, MBA, MCA, PG: MA., TE, Eng, Poli... All Seats Available. Cell : 9000898920, 9949391222.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత
గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పిడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటి హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/a2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M. NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామచంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, పెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచిన వారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE

2 BHK 1230 Sft 1st Floor Nr. Vinayaka Sagar, Laxmi Ranga Water Front, Flat 105 Karakambadi Road, Flat Sale. ✆ 6281944243.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

PLOT FOR SALE

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

TO LET

COMMERCIAL

కడప పాతబస్టాండు YMB ఎన్‌క్లేవ్, Big C పైన, 1st ఫ్లోర్, 3000 చ॥అ॥ గల బిల్డింగ్ (స్ట్రాంగ్ రూం) బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు బాడుగకు కలదు. Contact: 9701824212.

JOBS

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రాంతాల వారీగా M/F అభ్యర్థులు కావలెను. అనుభవమును బట్టి 25 వేల జీతం+మంత్లీ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 73968 87685.

కడప టౌన్‌లోని హరి ఆర్ట్స్ నందు పని చేయుటకు PS ఫోటోషాపు డిజైనర్స్ కావలెను. తెలుగు & ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం కల్గి ఉండవలెను. Cell : 9959112400.

ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతాలలో డోర్ టు డోర్ సర్వే చేయుటకు పురుషులు/స్త్రీలు కావలెను. ఆసక్తి గల వారు సం|| 9030057777.

FREE JOBS: తిరుపతిలోని మా సంస్థ కొరకు, కంప్యూటర్ ఆపరేటర్లు, HR Recruiters, Counsellors, Tele Callers, BDMలు కావలెను. జీ: 15-35 వేలు. # ✆ 99906 78818.

ENGINEERING

Faculty Requirement Physics, English, Mathematics (CSC, ECE, EEE). Acharya College of Engineering D.Agraharam, B.Matam (M). Cell : 83418 47444, 9052208001.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

భక్తిశ్రద్ధలతో మొహర్రం

వన్నూర్‌సాబ్ గుట్టలో కొలువైన పీర్లు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వన్నూర్‌సాబ్‌గుట్టలో పీర్లను పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు గ్రామాల్లో కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు.

రామసముద్రం: మండల పరిధిలోని గ్రామాల్లో మొహర్రం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై రమేష్‌బాబు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఎలాంటి గొడవలు లేకుండా సామరస్యంగా మొహర్రం చేసుకోవాలన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన

నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తమ సమస్యల పరిష్కారానికి స్థానిక బస్టాండు ఆవరణలో శనివారం ఆర్టీసీ యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బంది సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సులను సంస్థ ద్వారా కొనుగోలు చేసి, ఆర్టీసీ ఉద్యోగులతో నడిపించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

?: పీలేరు పట్టణం కోటపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన గేటు, క్రీడా మైదానం గేటు వద్ద చెత్త వేస్తున్నారు. సమస్య పరిష్కరించండి. - బాషా, స్థానికుడు

✓: పాఠశాల వద్ద చెత్త వేయడాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలకు అవగాహన కల్పించి చెత్త, వ్యర్థాలు ఇక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటాం. - లతీఫ్‌ఖాన్, ఇన్‌ఛార్జ్ ఈవో, పీలేరు

?: పీలేరు పట్టణం సాయిరాం వీధిలోని మురుగు కాలువల్లో చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయింది. మురుగు పారకుండా ఉండటంతో దోమలకు నిలయంగా మారింది. - సతీష్, స్థానికుడు

✓: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయించి కాలువలను శుభ్రం చేయిస్తాం. - నౌషాద్, పారిశుద్ధ్య అధికారి, పీలేరు

- న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరానికి ఓపెన్ స్కూల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం పాఠశాల సమన్వయకర్త అంజాద్ అలీ తెలిపారు. ఓపెన్ స్కూల్లో పదోతరగతికి 100, ఇంటర్‌కు 50 మంది విద్యార్థులకు ప్రవేశానికి అనుమతి వచ్చిందన్నారు. ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పడకలు వంద.. సమస్యలు అనేకం

• రోగులకు తప్పనితిప్పలు

పీలేరు, న్యూస్‌టుడే: సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంకా పాత పద్ధతులే అనుసరిస్తున్నారు. లిఫ్టు సౌకర్యం లేకపోవడంతో ఆసుపత్రులకు వచ్చే రోగులు, వృద్ధులు, దివ్యాంగులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో వంద పడకలున్న రాయచోటి, పీలేరులో ప్రభుత్వ వైద్యశాలలు గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు రెండు అంతస్తుల్లో భవనాలు నిర్మించారు. పీలేరులో పాత ఆసుపత్రిలో వార్డులు ఉన్న స్థలంలో కొత్త ప్లాన్ మేరకు భవనాలు నిర్మించారు. రాజంపేట, మదనపల్లె ఆసుపత్రుల మాత్రం గ్రౌండ్ ఫ్లోర్ పైన ఒక అంతస్తులో భవనాలున్నాయి.

● పీలేరు, రాయచోటి ఆసుపత్రులు మాత్రం దిగువ నుంచి పైఅంతస్తు వరకు 30 అడుగుల ఎత్తు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో శస్త్రచికిత్సలు చేసిన తర్వాత రోగులను సిబ్బంది స్ట్రెచర్‌లో సిబ్బంది వార్డులకు తీసుకుపోతున్నారు. శస్త్రచికిత్సల తర్వాత కుట్లు వేస్తున్నందున సిబ్బంది జాగ్రత్తగా తీసుకుపోవాల్సి ఉంది. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా బాధితులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు పీలేరు, రాయచోటి ఆసుపత్రుల్లో నిర్మాణాల సమయంలోనే లిఫ్టు ఏర్పాటుకు దిగువన స్థలం వదిలి ఇనుప తలుపులు ఏర్పాటు చేశారు. గత పాలనలో రూ.22 కోట్లతో నిర్మించిన పీలేరు ఆసుపత్రిని ఎన్నికల సమయంలో పాలకులు హడావిడిగా ప్రారంభించారు. అయితే ఆసుపత్రిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ఏడాది మే 1న పీలేరు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఆసుపత్రిలో లిఫ్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రికి మొదటి ప్రాధాన్యతగా లిఫ్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. దీంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. పీలేరు ఆసుపత్రికి రోజుకు 600 మంది వరకు రోగులు వచ్చి చికిత్సలు పొందుతున్నారు. శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మౌలిక వసతుల ఏర్పాటుకు ఎమ్మెల్యే ద్వారా ఉన్నతాధికారులకు నివేదిక వెళ్లిందని, సామగ్రి వచ్చిన తర్వాత పనులు చేస్తారని తెలిపారు.

లిఫ్టు కోసం ఏర్పాటు చేసిన గది

శస్త్రచికిత్స చేసిన వ్యక్తిని స్ట్రెచర్‌పై తీసుకెళ్తున్న సిబ్బంది

నారసింహుడికి అభిషేకం

గుర్రంకొండ: తరిగొండలో వెలిసిన లక్ష్మీనరసింహస్వామికి అంగరంగ వైభవంగా భక్తులు అభిషేకార్చన శనివారం నిర్వహించారు. స్వామి వారికి పట్టువస్త్రాలు, ప్రత్యేకాభరణాలతో అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వెండి వస్తువుల వితరణ

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లెలో వెలిసిన శ్రీరెడ్డెమ్మ దేవతకు హైదరాబాద్‌కు చెందిన దంపతులు నాగరోజ, నక్కాసతీష్‌లు శనివారం అమ్మవారికి 267 గ్రాముల వెండి వస్తువులు వితరణ చేశారు. దాతలను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ కోటమిట్టలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. రాతిగుంటపల్లెకు చెందిన ప్రజలు ఆలయంలో స్వామి పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

చింతపర్తి(వాల్మీకిపురం) : వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి అన్నారు. శనివారం మండలంలోని చింతపర్తి పంచాయతీ ఎర్రగుంట్లబావి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

ప్రజలు మెచ్చిన సుపరిపాలన

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ప్రజలు మెచ్చిన సుపరిపాలన తెదేపాతోనే సాధ్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గ్రామీణ మండలం సీటీఎం-1లో శనివారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛను ఒకేసారి రూ. 1000లు పెంచి రూ. 4వేలు లబ్ధిదారులకు అందజేస్తున్నారన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని తెదేపా నాయకులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని దాని ద్వారా ప్రజలకు మరిన్ని సేవలందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, నవీన్‌చౌదరి, శివ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడులకు పంపండి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పిల్లలను పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని జిల్లా ఛైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారి వెంకటరవికుమార్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లె, అన్నమయ్యకూడలి, బైపాస్‌రోడ్డు తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. భవన నిర్మాణ ప్రాంతాల్లో గుడారాలు వేసుకున్న కార్మికులను, సంచార ప్రజలను విచారించారు. దీనిపై పిల్లల తల్లిదండ్రులతో చర్చించారు. ఆరేళ్లలోపు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది సర్వేచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్మికశాఖాధికారి ఇర్ఫాన్‌హుసేన్, ఐసీడీఎస్ సీడీపీవో నాగవేణి, ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిల్లల తల్లిదండ్రులను విచారిస్తున్న అధికారులు

తెదేపా గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

రామసముద్రం, న్యూస్‌టుడే: తెదేపా నిర్వహిస్తున్న గ్రామకమిటీ ఎన్నికల్లో ఏకాభిప్రాయ సాధనకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఎన్నికల మండల పరిశీలకులు శ్రీనివాసులునాయుడు కోరారు. రామసముద్రం మండలంలో శనివారం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అరికెల గ్రామపంచాయతీ తెదేపా అధ్యక్షుడిగా హనుమంతరెడ్డి, ఊలపాడు వెంకటాచలపతిరెడ్డి, చొక్కాండ్లపల్లె రెడ్డెప్పరెడ్డి, రాగిమాకులపల్లె సుబ్రహ్మణ్యాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు తెలిపారు. మానేవారిపల్లె, మాలేనత్తం, మినికి, మూగవాడి గ్రామపంచాయతీల్లో వాయిదా వేసినట్లు వివరించారు. కేసీపల్లె ఎన్నికలో నాయకుల మధ్య వివాదం చోటుచేసుకుంది.

టీకాలతో వ్యాధుల నివారణ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పాడిపశువులకు వ్యాపించే వ్యాధిని టీకాతో నియంత్రించవచ్చని పీలేరు మండల పశువైద్యుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు మండలం దొడ్డిపల్లెలో పాడిపశువులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు న్యాయస్థానాల ప్రాంగణంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 71 కేసులు పరిష్కారమయ్యాయి. చిత్తూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.శంకరరావు, పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్. శ్రీనివాసులు కేసులను విచారించారు. కార్యక్రమంలో ఏపీపీ శారద, న్యాయవాదుల సంఘ అధ్యక్షులు బీసీ పురుషోత్తంరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం : రాజీమార్గంలో కేసులను కక్షిదారులు సత్వరం పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గురు అరవింద్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో జాతీయలోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 41 కేసులను జడ్జి గురు అరవింద్ ఆధ్వర్యంలో పరిష్కరించారు.

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 169 కేసులు పరిష్కారించినట్లు మదనపల్లె రెండోఅదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవా అధికార సంస్థ ఛైర్మన్ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పీలేరు లోక్‌అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి శంకరరావు

వాల్మీకిపురంలో కేసులు విచారిస్తున్న జడ్జి గురు అరవింద్

మామిడి రైతులకు ప్రభుత్వం అండ

మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

ములకలచెరువు, న్యూస్‌టుడే: మామిడి రైతులపై మాజీ సీఎం జగన్ కపట ప్రేమ కురిపిస్తున్నారని తెదేపా తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మామిడి రైతులను పట్టించుకోలేదన్నారు. రైతులకు రూ.4 రాయితీ ఇచ్చి ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

జీవాల పెంపకంపై అవగాహన

మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి గుణశేఖర్‌పిళ్లై

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : గొర్రెలు, మేకలు పెంపకంలో శాస్త్రీయమైన పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి గుణశేఖర్‌పిళ్లై అన్నారు. శనివారం మదనపల్లె పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకంపై డివిజన్‌లోని ఆ శాఖ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు సరఫరా చేస్తున్నామన్నారు. ఆదివారం పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు ఉచితంగా వేస్తామన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నీరజ, అధికారులు పాల్గొన్నారు.

త్వరలో ఆలయ పాలక మండళ్ల నియామకం

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని శ్రీరౌద్రాల అంకాలమ్మ, దొడ్డిపల్లె పంచాయతీ పింఛానది ఒడ్డున ఉన్న శ్రీచెన్నకేశవస్వామి ఆలయాలకు నూతన పాలక మండళ్లను త్వరలో నియమిస్తామని జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథం అన్నారు. శనివారం పీలేరు రౌద్రాల అంకాలమ్మ ఆలయంలో రెండు ఆలయాలకు పాలకమండళ్ల ఛైర్మన్ల నియామకానికి వచ్చిన దరఖాస్తులను దేవాదాయశాఖ అధికారులు విశ్వనాథం, శశికుమార్, రవీంద్రరాజు పరిశీలించారు. అభ్యర్థుల ఆధార్ కార్డులను తనిఖీ చేశారు.

కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె గ్రామీణమండలం స్థానిక సంస్థల ఎన్నికల కమిటీల ఏర్పాటుపై సీటీఎంలో తెదేపా నాయకులు సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ గురుమూర్తి స్థానిక నాయకులతో సమావేశమై చర్చించారు. పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరికి ఈ కమిటీల్లో అవకాశం కల్పించడానికి జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సురేశ్‌రాజు, నారాయణస్వామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, చల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

నీరిలా.. వీధిలో నడిచేదెలా?

రామసముద్రం మండలం అరికెల గ్రామపంచాయతీ దాసిరెడ్డిపల్లెలోని వీధిలో మోకాల్లోతు నీరు నిల్వ ఉంది. వీధికి ఇరువైపులా నిర్మించిన గృహాలు ఎత్తులో ఉండడంతో నీటి ప్రవాహానికి వీలు లేక ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ రాకపోకలు సాగించడానికి స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో గఫూర్ మాట్లాడుతూ సీసీరోడ్డు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. - న్యూస్‌టుడే, రామసముద్రం

పూడిన కాలువ... కదలని మురుగు

కొత్తిండ్లు పంచాయతీ చర్చివీధిలో మురుగు కాలువ పూడిపోయింది. కాలనీలో కొన్నేళ్ల కిందట నిర్మించిన కాలువల్లో గతంలో కురిసిన వర్షాలతో మట్టితో నిండిపోయి అధ్వానంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాల కోసం దారి ఇచ్చే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. మురుగు ప్రవహించడం లేదు. పూడికను తొలగించి మురుగు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని నిరసన

ములకలచెరువు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు తగ్గించి సర్దుబాటు పేరుతో భారాన్ని ప్రజలపై మోపరాదని సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప కోరారు. ములకలచెరువులో శనివారం సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన ఛార్జీలను ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్తు ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపారని ఆరోపించారు. అనంతరం ట్రాన్స్‌కో ఏడీ గోవింద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, మల్లికార్జున, రమణప్ప, ఎల్లప్ప, చౌడప్ప, అమరావతి, శంకరమ్మ, అంజనమ్మ పాల్గొన్నారు.

బి.కొత్తకోట : విద్యుత్తు ఛార్జీలు పెరుగుదలను నిరసిస్తూ బి.కొత్తకోట బస్టాండులో శనివారం సీపీఐ కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సర్దుబాబు ఖర్చుల పేరిట వినియోగదారులపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15,485 కోట్ల విద్యుత్తు ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయడం దారుణమన్నారు. నాయకులు బషీర్‌ఖాన్, అష్రఫ్‌అలీ, నారాయణస్వామి, మంజునాథ, రామచంద్ర, హబీబ్, హరి, భాస్కర్‌లు పాల్గొన్నారు.

ములకలచెరువులో ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బి.కొత్తకోట బస్టాండులో నిరసన తెలుపుతున్న సీపీఐ శ్రేణులు

నిందితులను అరెస్టు చేయండి

మదనపల్లె నేరవార్తలు: మదనపల్లె మండలంలో బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని నిరసన వ్యక్తం చేస్తే తమపైనే కేసులు పెట్టారని భారతీయ అంబేడ్కర్ సేన వ్యవస్థాపకుడు పీటీఎం శివప్రసాద్ ధ్వజమెత్తారు. పోలీసులు నిర్బంధించి దాడి చేయడంతో శనివారం ఆసుపత్రిలో చేరినట్లు ఆయన తెలిపారు.

కంభంవారిపల్లి : మదనపల్లె మండల పరిధిలో ఇటీవల బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య డిమాండు చేశారు. శనివారం మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ మల్లారపువాండ్లపల్లెకు సమీపంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : సమాజంలో యువత సేవాభావం అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి అన్నారు. స్థానిక ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్, నగరిమడుగు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 160 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

గ్రానైట్ బండ పడి ఒకరికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : గ్రానైట్ బండ మీదపడి బిహార్ వాసి తీవ్రంగా గాయపడిన ఘటన మదనపల్లె మండలంలో శనివారం జరిగింది. బిహార్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ వలసపల్లె సమీపంలో ఉండే ఓ గ్రానైట్ పరిశ్రమలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇతనిపై బండ పడింది. తీవ్రంగా గాయపడిన అతన్ని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కుక్కల దాడిలో జింకకు...

ములకలచెరువు, న్యూస్‌టుడే: కుక్కల దాడిలో జింక గాయపడిన ఘటన తంబళ్లపల్లెలో చోటు చేసుకుంది. తంబళ్లపల్లె మండలం బండ్రేవు సమీపంలో మేత కోసం రోడ్డుపైకి వచ్చిన జింకపై కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించిన స్థానికులు గాయపడిన జింకను కాపాడారు. అనంతరం అటవీశాఖ అధికారి, పశువైద్యులకు సమాచారం ఇచ్చాడు. శనివారం తెల్లవారుజామున ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామరాజు, పశువైద్యురాలు గాయపడిన జింకకు ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం పశుసంచార వాహనంలో మదనపల్లె పశువైద్యశాలకు తరలించారు.

వేర్వేరు ఘటనల్లో అయిదుగురిపై కేసు

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని దేవులపల్లె పంచాయతీ వడ్డెపల్లెకు చెందిన శ్రీనివాసులుపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ హరిబాబు శనివారం సాయంత్రం తెలిపారు. గ్రామంలోని రామాలయం వద్ద ఉన్న శ్రీనివాసులును అదే గ్రామానికి ముగ్గురు దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు.

నిమ్మనపల్లె : వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. నిమ్మనపల్లె మండలం పెద్ద దళితవాడకు చెందిన గోవిందు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దుకాణం పెట్టుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థి అంగడిలో చిల్లర దొంగతనం చేసినట్లు గుర్తించి తిరిగి ఇవ్వాలని కోరారు. దీంతో విద్యార్థి తల్లి, మరో వ్యక్తి గోవిందుపై దాడి చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

పాస్‌పోర్టు దారి పోయినది

లచ్చుమాన్ పెరుమాళ్ రెడ్డి మీనాకుమారి @ K.మీనాకుమారి, W/o Late K.ప్రదీప్‌కుమార్, D.No. 16/212, షాన్‌వాజ్ వీధి, మదనపల్లె మం॥ & టౌన్, అన్నమయ్య జిల్లా, నాకు సంబంధించిన Passport No : H3420689, తేదీ : 23.06.2025న బెంగుళూర్ రోడ్డు, భారతి జూనియర్ కాలేజ్ దగ్గర జిరాక్స్ కోసం వెళ్లుచుండగా దారి పోయింది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

కె.మీనాకుమారి
Cell No : 9985136259

ప్రభుత్వ భూమి స్వాధీనం

కురబలకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని కురబలకోట తహసీల్దార్ ధనుంజయలు హెచ్చరించారు. కురబలకోట మండలం తెట్టు గ్రామం చింతమాకులపల్లెచెరువులో అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అభివృద్ధికి నోచక... ఆకతాయిలకు అడ్డాగా

• ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుస్థితి

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు జూనియర్ కళాశాల ఆకతాయిలకు అడ్డాగా మారింది. ఈ కళాశాలను 25 ఏళ్ల కిందట నాలుగు ఎకరాల స్థలంలో నిర్మించారు. అయితే ఇప్పటికీ కళాశాల అభివృద్ధికి నోచుకోలేదు. ఇక్కడ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ కళాశాలలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు.

నిర్మాణ దశలో నిలిచిన మరుగుదొడ్ల పనులు

● ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం 200మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ కళాశాలకు ములకలచెరువు, పీటీఎం మండలాలు, శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఇక్కడికి వస్తారు. గత విద్యా సంవత్సర ఇంటర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. అయితే కళాశాలల్లో మౌలిక వసతులు లేక ఇక్కట్లు పడుతున్నారు. కళాశాలకు సక్రమంగా ప్రహరీ లేకపోవడంతో పాముల బెడద ఎక్కువైంది. విష కీటకాలకు నిలయంగామారింది. అలాగే ఆకతాయిలు రాత్రి వేళల్లో మద్యం తాగి సీసాలు అక్కడే పడివేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. నీటి ఎద్దడి ఉంది. పంచాయతీ నీరే దిక్కు. కళాశాలకు కేటాయించిన భూమి ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి కళాశాలకు ప్రహరీ, బోరు, ల్యాబ్స్ తరగతులు ఏర్పాటు చేసి కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రహరీ లేని జూనియర్ కళాశాల

ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు



జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కళాశాలకు ప్రహరీతో పాటు నీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. - ప్రభాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ములకలచెరువు

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత : డిగ్రీ, **వయస్సు :** 30 సంవత్సరాల లోపు.
అభిరుచి : వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు :
◆ తంబళ్లపల్లె ◆ కురబలకోట ◆ పీటీఎం గ్రామీణ

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు **6-7-2025** (ఆదివారం) తేదీ, ఉదయం **10.00 గం॥లకు** జరిగే ప్రాథమిక పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరు కాగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం
ఆలంఖాన్‌పల్లె, కడప, Cell: 9154991003.

జాతీయ లోక్ అదాలత్‌లో 223 కేసుల పరిష్కారం

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట న్యాయస్థానంలో రాజంపేట 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 6 సివిల్ కేసులు, 217 క్రిమినల్ కేసులు పరిష్కారం లభించింది. ఎంతోకాలంగా పరిష్కారం కాని సమస్యలు ఇరువర్గాల వారు పరిష్కరించుకున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి టి.కేశవ, జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతునాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ సమక్షంలో ఇరువర్గాల రాజీ

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

కూటమి పాలనతో మంచి రోజులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అందరికీ మంచి రోజులొచ్చాయని కుడా ఛైర్మన్, తెదేపా రైల్వేకోడూరు నియోజకవర్గ బాధ్యుడు ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. తెదేపా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళంపల్లె, బోటుమీదపల్లె, కాకర్లవారిపల్లె గ్రామాల్లో శనివారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెన్నరాయుడు, చలపతి, చంద్రమోహన్, సుబ్రహ్మణ్యం నాయుడు, రమేష్‌నాయుడు, ఈశ్వర్‌నాయుడు, శివయ్యనాయుడు, వాసుదేవరెడ్డి, అనిత పాల్గొన్నారు.

బోటుమీదపల్లెలో స్థానికులకు కరపత్రాలు అందిస్తున్న కుడా ఛైర్మన్ రూపానందరెడ్డి, తెదేపా నాయకులు

హక్కుల సాధనకు వ్యకాస పోరాటం

మహిళా సంఘాన్ని ఏర్పాటు చేస్తున్న వ్యకాస నాయకుడు పండుగోల మణి తదితరులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: హక్కుల సాధన కోసం పోరాటాలు తప్పవని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు పండుగోల మణి అన్నారు. మండల పరిధిలోని శెట్టిగుంట పంచాయతీ యానాది పల్లె అరుంధతీవాడలో శనివారం ఆయన ఆధ్వర్యంలో నూతన మహిళా కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా ఓగిలి శారద, ఉపాధ్యక్షురాలిగా నగిరిపాటి కీర్తితో పాటు మరో 15 మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య, దిగువ తరగతి ప్రజలపై భారాలను మోపేలా విద్యుత్తు ఛార్జీలు పెంచడం, గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర ధరలు నియంత్రించకపోవడంపై త్వరలోనే వ్యకాస ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటరమణ, జయరామయ్య, నాగమ్మ, సావిత్రమ్మ, పెంచలమ్మ పాల్గొన్నారు.

రాచగుడిపల్లెలో ప్రగతి వికాసమేదీ..?

గ్రామంలో అధ్వానంగా రహదారి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని రాచగుడిపల్లె పంచాయతీలో ప్రగతి జాడ కనిపించడం లేదు. కనీస వసతులు కల్పించకపోవడంతో గ్రామీణులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం రాచపల్లె-సీతాపురం ఎస్సీ కాలనీ వరకు 740 మీటర్ల సీసీ రోడ్డుకు అనుమతిచ్చింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా తట్టెడు మట్టి కూడా వేయలేదు. రాచపల్లె బస్టాండు నుంచి నందనగర్ వరకు 700 మీటర్ల సీసీ రహదారి నిర్మించాలని రూ.54.70 లక్షలకు ఆరేళ్ల కిందట పచ్చజెండా ఊపారు. నందనగర్ వరకు సీసీ రోడ్డు వేశారు. నిధులు లేకపోవడంతో మధ్యలోనే వదిలేశారు.

★ రాచగుడిపల్లెలో జగనన్న కాలనీలో మౌలిక వసతులు కరవయ్యాయి. దారులు అధ్వానంగా మారాయి. ప్రతి గడప నుంచి తడి, పొడి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువును తయారు చేయాలని ఘన వ్యర్థాల తయారీ కేంద్రాన్ని రూ.ఏడు లక్షలతో చేపట్టి 2019 నవంబరు 7న ప్రారంభించారు. ఇంతవరకు విద్యుత్తు సరఫరా చేయలేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదు.

★ పెన్నానది నుంచి రక్షిత జలాల సరఫరా కోసం పైపులైను వేశారు. అయిదేళ్లుగా రాచపల్లె, సీతాపురం, రాచగుడిపల్లె, నందననగర్, ఎస్టీ కాలనీల్లో ప్రజలకు గుక్కెడు నీరివ్వలేదు. గ్రామీణులకు ఎదురుచూపులే మిగిలాయి. నీటి నిల్వ కోసం నిర్మించిన ట్యాంకులు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

★ 'నాడు-నేడు' రెండో విడతలో రాచగుడిపల్లె మెయిన్, సీతాపురం పాఠశాలలను ఎంపిక చేశారు. ఇక్కడ పనులన్నీ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. తలుపులు, కిటికీలు కూడా అమర్చలేదు. రంగులు వేయలేదు. మరుగుదొడ్లు కూడా పూర్తవ్వలేదు. డిజిటల్ గ్రంథాలయం, పాలశీతలీకరణ భవనాల పనులను నిలిపివేశారు. బిల్లుల బెంగతో గుత్తేదారులు ముందుకు రావడం లేదు. సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

✧ ఆకట్టుకున్న పీర్ల ఊరేగింపు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మొహర్రం కార్యక్రమాల్లో భాగంగా చిన్నమండెంలో శనివారం పోలీసులు గంధం పీరుకు భాషికం సమర్పించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి గ్రామీణ సీఐ వరప్రసాద్, ఎస్సై సుధాకర్‌లు తలపై ఉంచుకుని పెద్ద మకాను వద్దకు వెళ్లారు. కమిటీ సభ్యులకు అందించగా అలంకరించారు. కడప పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా ఉస్సేనీ మకాన్‌ను సందర్శించారు. గంధం పీరుకు చదివింపులు చేశారు.

ఈడిగపల్లి, వీరబల్లి గ్రామాల పీర్ల ఊరేగింపు

గంధం పీరుకు చదివింపులు చేస్తున్న కడప పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ

వీరబల్లి: వీరబల్లి పంచాయతీలోని ఈడిగపల్లిలో శనివారం మొహర్రం సందర్భంగా చావిడి ఎదురుగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో భారీగా మొద్దులు వేసి కాల్చారు. మొక్కుబడిదారులు ఆరల్లా, బాదుల్లా పీర్లకు వెండి గొడుగులు, బంగారు గొడుగులు, భాషికాలు అందజేశారు. రాయచోటి గ్రామీణ సీఐ వరప్రసాద్, ఎస్సైలు నరసింహారెడ్డి, భక్తవత్సలంలు బందోబస్తు ఏర్పాటు చేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు మట్లి పెద్దూరులో మొహర్రం సందర్భంగా రాజానాయుడు, నాగార్జుననాయుడులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. వీరబల్లి, ఈడిగపల్లి గ్రామాల్లో సిరిగిరి కుళ్లాయరెడ్డి కుటుంబీకులు అన్నదానం చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

సుండుపల్లి: జి.కె.రాచపల్లి సమీపంలోని నాగారపమ్మ తిరునాల శనివారం ఘనంగా జరిగింది. అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు.

CHANGE OF NAME

I, BATHALA VIJAYA (Old name), W/o Battala Venkateswarlu, R/o Botimindapalli, Obulavaripally (ML), Annamayya Dist, A.P - 516108. I Changed my name to Battala Vijaya. Henceforth, I will be Known as **BATTALA VIJAYA** (New name).

CHANGE OF NAME

I, BATTALA VENKATESH (Old name), S/o Battala Venkataiah, R/o Botimedhapally, Obulavaripally (ML), Annamayya Dist, A.P - 516108. I Changed my name to Battala Venkateswarlu. Henceforth, I will be Known as **BATTALA VENKATESWARLU** (New name).

పాస్‌పోర్టు పోయినది

కోటగుంట సాయిక్రిష్ణ, తండ్రి రామాంజినేయులు, గ్రంధేవాండ్లపల్లి, సంఘంవాండ్లపల్లి గ్రామం, వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లాలో నివాసం ఉండే అను నా **T1144299** నెంబర్ గల పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా ఆచూకి తెలిసినచో **7288005307, 6302554332** నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

కాలం చెల్లిన బస్సులతో అవస్థలు

రాజంపేట, న్యూస్‌టుడే: కాలం చెల్లిన బస్సులతో ఏగలేకున్నామని.. ఏదైనా చిన్న సమస్య వచ్చినా దాన్ని గ్యారేజీ సిబ్బందిపై మోపి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సి.శేఖర్ తెలిపారు. స్థానిక డిపో గ్యారేజీ ఎదుట శనివారం దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్తు బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీ డ్రైవర్ల ద్వారానే నడిపించాలని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సి.శేఖర్

మాజీ ఎంపీపీ రాజారెడ్డి మృతి

ఎస్ఎన్‌కాలనీ (రాయచోటి), న్యూస్‌టుడే: రాయచోటి మాజీ ఎంపీపీ, తెదేపా నేత మడితాటి రాజారెడ్డి (80) శనివారం గుండెపోటుతో శనివారం ఇంట్లోనే మృతి చెందారు. మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు నేతలు కొనియాడి నివాళులర్పించారు. రాజారెడ్డి మృతదేహానికి తెదేపా నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబు, వైకాపా నేత సుగవాసి బాలసుబ్రహ్మణ్యం తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం మాసాపేట రెడ్డివారిపల్లిలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉగ్రవాద మూలాలను వెలికి తీయాలి

రాజంపేట, న్యూస్‌టుడే: రాయచోటిలో ఉగ్రవాద మూలాలను వెలికి తీయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు పోలీసులను కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాయచోటి ఘటనను నిశితంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. నాయకులు పి.ఆదినారాయణ, గిరీష్, రేణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పేదల కోసం త్వరలో అన్న క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చెప్పారు. కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డితో కలిసి శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. నాయకులు కట్టా బాలాజీ, చెన్నరాయుడు, డీసీఎంఎస్ అధ్యక్షుడు జయప్రకాష్, పఠాన్ మౌలా పాల్గొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత : డిగ్రీ, **వయస్సు :** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి : వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు :

◆ చిట్వేలి ◆ సంబేపల్లి ◆ పెనగలూరు ◆ రాయచోటి టౌన్ ◆ రైల్వేకోడూరు గ్రామీణ

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు **6-7-2025** (ఆదివారం) తేదీ, ఉదయం **10.00 గం॥లకు** జరిగే ప్రాథమిక పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరు కాగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్, C/o ఈనాడు కార్యాలయం ఆలంఖాన్‌పల్లె, కడప, Cell: 9154991003.

సార్వత్రిక సమ్మెకు మద్దతివ్వండి

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: జులై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలో మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయం వద్ద శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఏపీఎండీసీ సంస్థలో సమ్మె నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ముందస్తుగా వినతి పత్రం అందించామన్నారు. ఏపీఎండీసీలో పని చేస్తున్న ఒప్పంద, శిక్షణ కార్మికులతో పాటు, అన్ని సంఘాల నాయకులు, కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం తాళ్లపాకలోని సిద్ధేశ్వర, చెన్నకేశవ స్వామి ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. తితిదే అధికారుల ఆధ్వర్యంలో వేద పండితులు సిద్ధేశ్వర, చెన్నకేశవ స్వామి ఆలయాల్లో అంకురార్పణ, దీక్ష తిరుమంజనం కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వివరించారు.

పూజలు చేస్తున్న అర్చకులు

ఉపాధి హామీ పనుల తనిఖీ

రామాపురం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలని డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. మండలంలోని బండపల్లె పంచాయతీలో జరుగుతున్న పనులను శనివారం ఆయన తనిఖీ చేశారు. కూలీలు సమయ పాలన పాటించాలన్నారు. పనులు పారదర్శకంగా జరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీవో పెంచలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న పీడీ వెంకటరత్నం

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుదాం

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుదామని, ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక జీఎంసీ కల్యాణ మండపంలో శనివారం పార్టీ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్‌బాబు, రాజంపేట పురపాలక ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, నాయకులు రాజేంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రావణ మాసంలో గృహ ప్రవేశాలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: వివిధ దశలో ఆగిన పక్కా గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని రాయచోటి గృహ నిర్మాణ శాఖ డీఈ చంద్రశేఖరరెడ్డి కోరారు. మండలంలోని దేవగుడిపల్లె, కొత్తపల్లె పంచాయతీల్లో శనివారం ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారులతో ఏఈ మహేంద్రరెడ్డి కలిసి మాట్లాడారు. వెంటనే నిర్మాణ పనులు చేపట్టి శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖరనాయక్ పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఈ చంద్రశేఖరరెడ్డి

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సుండుపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని పిల్లల సంరక్షణ జిల్లా అధికారి రామలక్ష్మి అన్నారు. మండలంలోని కస్తూర్బా విద్యాలయం, ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల, మడితాడు జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. బాల్య వివాహం జరిపించిన వారు అందుకు సహకరించిన వారు శిక్షార్హులవుతారన్నారు. కార్యక్రమంలో రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ రవీంద్రనాథ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





(c) eenadu

ఈనాడు
బాపట్ల
ఆదివారం జులై 6, 2025

నీటి నిల్వలు అడుగంటి.. దాహం కేకలు మిన్నంటి

మురుకుండపాడు చెరువు ఇలా..

రక్షిత నీటి పథకాల చెరువుల్లో నీటి నిల్వలు అడుగంటాయి. తీర గ్రామాల్లో సరఫరా చేస్తున్న జలం పరిశుభ్రంగా ఉండటం లేదు. అదీ అరకొరగా అందుతోంది. కృష్ణా పశ్చిమ డెల్టాకు ఇటీవల నీరు విడుదల చేసినా మరమ్మతులతో కొమ్మమూరు కాలువ నుంచి అనుబంధ మేజరు కాలువలకు విడుదల కాలేదు. బాపట్ల మండలం నరసాయపాలెం, కంకటపాలెం, మురుకుండపాడు చెరువుల్లో నీటి మట్టాలు పడిపోయాయి. మురుకుండపాడులో నీటి సరఫరా నిలిచి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వానంగా పేరలి చెరువు

కర్లపాలెం మండలంలో తీర గ్రామం పేరలి రక్షిత నీటి పథకం చెరువు అధ్వానంగా ఉంది. ఫిల్టర్ బెడ్‌లు పని చేయక ప్రజలకు శుభ్రమైన నీరు అందడం లేదు. కేవలం గృహావసరాలకు వినియోగిస్తున్నారు. అన్ని చెరువులను తక్షణమే నింపి నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులపై ఉంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంబాబు మాట్లాడుతూ చెరువులన్నింటిని నింపేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, బాపట్ల**

ప్రణాళిక అమలుతో పంచాయతీల ప్రగతి

జ్యోతి వెలిగిస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు

గుంటూరు: అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం ద్వారానే గ్రామ పంచాయతీలు ప్రగతిపథంలో నడుస్తాయని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి నూతన విధానం పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఈవో జ్యోతిబసు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికల అమలు చేసి పంచాయతీలను అన్నింటా ప్రథమంగా నిలపాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన డీపీఎం రవీంద్రబాబు, ఫిరంగిపురం డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు శిక్షణ నిర్వహించారు. డీపీవో బీవీఎన్ సాయికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, డ్వామా పీడీ శంకర్, ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రీసర్వే చిక్కులు.. సంయుక్త ఎల్‌పీఎంలతో తిప్పలు

న్యూస్‌టుడే, చీరాల అర్బన్, వేటపాలెం

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీసర్వే రైతులకు శాపంగా మారింది. విస్తీర్ణంలో తేడాలు రావడంతో వాటిని సరిచేయాలని బాధిత రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సర్వేలో కొంత మందికి జాయింట్ ఎల్‌పీఎంలు (సంయుక్త ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ఇవ్వడం తలనొప్పిగా మారింది. వాటితో ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమవుతున్నారు.

✶ బల్లికురవ మండలంలో జాయింట్ ఎల్‌పీఎం నంబర్ల కారణంగా 44 మందికి తల్లికి వందనం పథకం నిలిచిపోయింది. వీరందరూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొంతమందికి సరిచేశారు.

పేరాలలో సర్వే చేస్తున్న సిబ్బంది

✶ చీరాల మండలంలో ఇదే సమస్యపై 80 మంది వినతిపత్రాలు సమర్పించారు. అధికారులు ఇప్పటి వరకు 72 మందికి సమస్యను పరిష్కరించారు.

✶ గతంలో డ్రోన్ల సాయంతో హద్దులు గుర్తించడంతో విస్తీర్ణాల్లో తేడాలు రావడంతో రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు వరకు ఒక భూమికి ఒక సర్వే నంబరు కేటాయించగా ఆ నంబరులో

జిల్లాలో వివరాలు ఇలా..

రెవెన్యూ డివిజన్	కేటాయించిన జాయింట్ ఎల్‌పీఎంలు	సరిచేయాలని అర్జీ ఇచ్చిన వారు	దరఖాస్తు చేయని వారు
చీరాల	3058	783	2275
బాపట్ల	1906	392	1514
రేపల్లె	105	35	70

భూ యజమానుల్లో ఆందోళన

భూములున్న వారిని అదే నంబరులో సబ్ డివిజన్ ద్వారా విభజించారు.

గత ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు భూమి ఉన్న చోట ఒక్కో ఎల్‌పీఎం నంబరు ఇచ్చింది. దీంతో విస్తీర్ణం, హద్దుల్లో తేడాలు ఉండటం, భాగ పంపిణీ కాకపోవడంతో ఇటువంటి వాటికి సంయుక్త ఎల్‌పీఎం నంబరు ఇచ్చింది. ఇందులో కొందరికి విస్తీర్ణానికి మించి భూమి ఉన్నట్లు చూపుతుండటంతో ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమయ్యే పరిస్థితి ఎదురైంది.

రూ.50 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి

గతంలో జరిగిన సర్వేలో జిల్లాలో 5,069మందికి జాయింట్ ఎల్‌పీఎంలు కేటాయించారు. వీటిలో దాదాపు 4 వేల వరకు సరిచేయడానికి అవకాశం ఉంది. అందుకు 1210 మంది దరఖాస్తు చేసుకున్నారు. సమస్య ఉన్న వారందరూ ప్రత్యేకంగా రూ.50 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. వీటిని తక్షణమే పరిష్కరిస్తామని చెబుతున్నారు.

గనుల శాఖ ఏడీగా రామచంద్రయ్య

బాపట్ల, న్యూస్‌టుడే: గనుల శాఖ జిల్లా సహాయ సంచాలకుడిగా రామచంద్రయ్య నియమితులయ్యారు. ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి బదిలీపై ఆయన బాపట్ల వచ్చారు. గనుల శాఖ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

రైతులు, మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చేయూత

పారిశుద్ధ్య కార్మికులకు భద్రత పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు ఆనందబాబు, నరేంద్రవర్మ, కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల: రైతులు, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ వెంకటమురళి అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పథకాల కింద లబ్ధిదారులకు రాయితీపై ఆటోలు, డ్రోన్లు, పరికరాలు, దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, వినికిడి పరికరాలు. పారిశుద్ధ్య కార్మికులకు బూట్లు, గ్లౌజులు పంపిణీ చేశారు. పొదుపు సంఘాల మహిళలకు రూ.53.42 కోట్ల రుణాల చెక్కు అందజేశారు. సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ వసతి గృహాలకు రూ.1.47 కోట్లతో కొన్న 544 సీసీ కెమెరాలు, రూ.1.75 కోట్లతో విద్యార్థులకు కుర్చీలు, గ్రీజర్లు, వాటర్ కూలర్లు, ఎయిర్ కూలర్లు, పారిశుద్ధ్య కార్మికులకు రూ.47లక్షలతో ఐదురకాల భద్రతా పరికరాలను వారు అందజేశారు. డిజిటల్ లక్ష్మీ కార్యక్రమం కింద 56 మంది మెప్మా సిబ్బందికి బయోమెట్రిక్ యంత్రాలు, 30 మందికి ట్యాబ్‌లు అందజేశారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, ఎస్సీ, బీసీ, ఎస్టీ జిల్లా సంక్షేమాధికారులు రాజాదెబోరా, శివశీల, ప్రకాశరావు, డీపీవో ప్రభాకర్, కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

పీఎం ఫసల్ బీమా యోజన అమలు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను జిల్లాలో అమలు చేస్తున్నట్లు డీఏవో రామకృష్ణ తెలిపారు. రైతులు, కౌలురైతులు ప్రీమియం చెల్లించి పథకంలో చేరాలని కోరారు. వరికి ఎకరాకు రూ.800 ఆగస్టు 15 లోగా, మిరపకు రూ.1800, మినుముకు రూ.400, కందికి రూ.400 జులై 31, పత్తికి రూ.1900 ప్రీమియం ఈ నెల 15లోగా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు బ్యాంకులో రుణం తీసుకుని బ్యాంకర్ల ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. రుణం పొందనివారు తాము సాగు చేస్తున్న పంట డిజిటల్ సాగు ధ్రువీకరణ పత్రాన్ని వీఏఏ ద్వారా పొందాలని కోరారు.

భూములిస్తాం.. భవిష్యత్తుకు భరోసా ఇవ్వండి

గరికపాడు, నిడుముక్కల గ్రామసభల్లో రైతులు

అమరావతి, తాడికొండ, న్యూస్‌టుడే: ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో తమ బిడ్డల భవిష్యత్తు చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని అదనపు భూసమీకరణ గ్రామసభల్లో రైతులు పేర్కొన్నారు. శనివారం తాడికొండ మండలం గరికపాడు, నిడుముక్కల గ్రామాల్లో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసరావు గ్రామసభలు నిర్వహించారు. పొన్నెకల్లులో రైతులు అడ్డుకోవడంతో తాత్కాలికంగా రద్దు చేశారు. నిడుముక్కల, గరికపాడు గ్రామసభల్లో మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన భూములు ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏమేం కోరుకుంటున్నారో గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. పిల్లల చదువులు, వారి వివాహాలకు భూములపైనే ఆధారపడి ఉన్నామని, ప్రభుత్వం వాటిని తీసుకుంటున్నందున ప్యాకేజీపై పునరాలోచన చేయాలని సూచించారు. ప్రభుత్వం మారినా. అన్యాయం జరగకుండా గట్టి చట్టాలు చేసి రక్షణ కల్పించాలని కోరారు. గ్రామసభల్లో తెదేపా నేతలు గుంటుపల్లి మధు, యడ్లపల్లి సాంబశివరావు, శివరామయ్య, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

నిడుముక్కలలో అభిప్రాయాలు తెలియజేస్తున్న రైతు

ఉపాధి కల్పించాలి

రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు తీసుకుంటే వ్యవసాయ ట్రాక్టర్లపై ఆధారపడిన మేం ఉపాధి కోల్పోతాం. మాకు పని చూపించాలి. భూసమీకరణ అన్నప్పట్నుంచే పనుల్లేకుండాపోయాయి. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మాకు ఉపాధి అవసరం. కూలీలకు ప్రభుత్వం ఇచ్చే రూ. 5 వేలు చాలదు. ఆ మొత్తాన్ని పెంచాలి. **- సీతారామయ్య, నిడుముక్కల**

అభివృద్ధి కోసమే..

అభివృద్ధి కోసమే ప్రభుత్వం భూసమీకరణ చేపట్టింది. రైతులకు అన్యాయం జరగకూడదని వారిని కూడా అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూసమీకరణకు మొగ్గు చూపించారు. గ్రామసభల్లో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను సీఎం దృష్టికి తీసుకెళ్తా. వ్యవసాయ బోర్ల గురించి రైతులు ప్రస్తావించిన విషయంపై సీఎంతో చర్చిస్తా. రైతులకు ఆమోదయోగ్యమైన ప్రాంతాల్లోనే ప్లాట్లు ఇస్తారు.
- తెనాలి శ్రావణకుమార్, ఎమ్మెల్యే

అభిప్రాయాలు తెలుసుకున్నాం

భూసమీకరణపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికే గ్రామసభలు నిర్వహించాం. వారు చెప్పింది నమోదు చేసుకున్నాం. వాటిని ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్యాకేజీ వివరాలను అందరూ పరిశీలించాలి.
- శ్రీనివాసరావు, ఆర్డీవో, గుంటూరు

Dr.Anjireddy Charitable and Educational Trust
Dr.Anjireddy College of Pharmacy
Guntur Road, PIDUGURALLA-522413.
WALK-IN-INTERVIEW
for the following posts will be conducted at the College campus on 8th & 9th July 2025.
Urgently required the following vacancies at Dr.Anjireddy College of Pharmacy
❖ PRINCIPAL - M.Pharmacy with 10+ years of teaching
❖ VICE PRINCIPAL - 8+ years of teaching, MPT (Physiotherapy) with 5years teaching experience
❖ DRIVER - with heavy licence and 10 yrs experience
Interested and Qualified persons can contact the office at the above address with all certificates and testimonials.
✆ 91772 28448, 98663 00099

LALITHA GROUP OF HOSPITALS
HEARTY WELCOME
TO
Prof. Dr. U.Veeramma
MD., DM., Neurology.
Former HOD,
Dept. of General Medicine,
GGH, Guntur.
Joining as Senior faculty in Neurology Department
@ Lalitha Group of Hospitals, Guntur
By :
Directors, Faculty & Staff

జీడీపీలో ఏటా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం

బాపట్ల: జిల్లా జీడీపీలో ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కలెక్టరేట్లో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌పై శనివారం సమీక్ష నిర్వహించారు. విజయవాడ నుంచి మంత్రి వర్చువల్‌గా మాట్లాడారు. పీ-4 అమలులో రాష్ట్రంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపినందుకు కలెక్టర్ వెంకటమురళి, యంత్రాంగాన్ని ప్రశంసించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా చేయూతనందించి పేదరికం నుంచి బయటకు తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ విజన్ బాపట్ల ప్రణాళికను అధికారులు అంకితభావంతో అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా 15 కుటుంబాలను పీ-4 కింద దత్తత తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పీ-4 కింద తాను వ్యక్తిగతంగా 15 ఎస్టీ కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య వర్చువల్‌గా మాట్లాడారు. సీపీవో షాలెం రాజు, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉపాధి ఖాతాకు నిధుల జమ

అద్దంకి: చిన్నకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ నిధుల బ్యాంక్ ఖాతాకు శనివారం రూ.15,74,283 జమయ్యాయి. 2019లో గ్రామంలో జరిగిన సిమెంటు రోడ్లకు అవసరమైన సామగ్రిని గ్రామానికి చెందిన తెదేపా సానుభూతిపరుడు మానం మురళీమోహన్‌దాసు సరఫరా చేశారు. ఆయనకు పంచాయతీ ఉపాధి హామీ నిధులు రూ.15,74,283 చెల్లించాలి. వైకాపా ప్రభుత్వం రాకతో అతనికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎలాంటి సంబంధంలేని మరో వ్యక్తికి చెల్లించారు. ఈ అంశంలో సర్పంచితో పాటు నాటి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెదేపా నాయకుడు అనేకసార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఈ నిధుల దస్త్రానికి కదలిక వచ్చింది. సామగ్రి సరఫరా చేసిన వ్యక్తికి నిధులు చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. అయినా చెల్లించకపోవడంతో ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. సర్పంచి చెక్ పవర్‌ను మూడు మాసాలు రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఫిబ్రవరి 11న ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శిపైనా చర్యలు తీసుకున్నారు. అకస్మాత్తుగా తెదేపా నాయకుడికి చెల్లించాల్సిన నిధులు రూ.15,74,283 పంచాయతీ ఉపాధి హామీ ఖాతాకు జమయ్యాయి. ఈ డబ్బులు ఎవరు చెల్లించారు అనే అంశం మాత్రం సోమవారం వెల్లడయ్యే అవకాశం ఉంది.

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి
SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE,
PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
Counselling Code SHEC
B.Tech :
✦ CSE (Computer Science & Engineering)
✦ CSE (Artificial intelligence)
✦ CSE (Artificial Intelligence & Data Science)
✦ CSE (Artificial intelligence & Machine learning)
✦ ECE (Electronics & Communication Engineering)
✦ IT (Information Technology)
MBA MCA
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్
ONGOLE
B.SC : ✦ Artificial Intelligence ✦ Data Science ✦ Quantum Technology ✦ Computer Science ✦ Biotechnology ✦ Microbiology ✦ Aquaculture ✦ Chemistry
B.C.A, I B.C.A (DATA SCIENCE) B.B.A I B.Com (Computers)
M.SC : ✦ Computers ✦ Chemistry ✦ Physics ✦ Mathematics
A/C & NON AC HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS
Gorantla Ravi Kumar, Chairman
Smt. Gorantla Kavitha, Secretary & Correspondent
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446

SIR C R REDDY COLLEGE OF ENGINEERING
(Autonomous) - Eluru
ESTD: 1989
Approved by AICTE & Permanently affiliated to JNTUK, Kakinada
COLLEGE CODE: CRRE
100% PLACEMENTS for all eligible students
ACCREDITED WITH GRADE A NAAC
మీ బంగారు భవిష్యత్‌కు భరోసానిచ్చే సంస్థ
NATIONAL BOARD OF ACCREDITATION ACCREDITED BY NBA — CSE, IT ECE, MECH, EEE
36 YEARS OF ACADEMIC EXCELLENCE
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కాలేజ్ క్యాంపస్‌లో కలదు.
కేవలం రూ. 60,000/-తో సంవత్సరమునకు హాస్టల్ & మెస్ సౌకర్యము కల్పించబడును.
మరే ఇతర ఛార్జీలు ఉండవు.
EEE, MECH మరియు CIVIL బ్రాంచిలలోగల మేనేజ్‌మెంట్ సీట్స్‌లో 40%* స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా జిమ్ సౌకర్యం.
దూరప్రాంతాల వారికి బస్సు సౌకర్యం కలదు
COURSES OFFERED
EAPCET B.Tech
CODE — BRANCH NAME
CSE — Computer Science & Engineering
CAD — CSE (Artificial Intelligence & Data Science)
CSM — CSE (Artificial Intelligence & Machine Learning)
CSC — CSE (Cyber Security)
INF — Information Technology
ECE — Electronics & Communication Engineering
EEE — Electrical & Electronics Engineering
MEC — Mechanical Engineering
CIV — Civil Engineering
M.Tech / MBA
Master of Business Administration
M.Tech (CSE-CST, ECE-VLSI, EEE-PSA, Mech-MD)
సర్ సి.ఆర్.ఆర్. విద్యా సంస్థలు 1945లో స్థాపించబడి అత్యుత్తమ విద్యను అందిస్తున్నవి
www.sircrrengg.ac.in ✆ 9493830840, 8985384116, 8688049448, 8688841877

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2021 Model ★ TATA Tippers - 4 No.s ★ Good Condition For Sale ✆ 99496 60655.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

రియల్ ఎస్టేట్ రంగంలో 18 సంవత్సరాల అనుభవం కలిగిన, మా కంపెనీ వేస్తున్న వెంచర్లోకి ఫైనాన్స్ షేర్ కాని భాగస్వామి కాని కావలెను. మంచి ఆదాయం. ✆: 62810 63695.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

FOR SALE

గుంటూరు, స్కూల్‌కి సంబంధించిన క్రొత్త బెంచెస్, ఫర్నిచర్, ల్యాబ్, కంప్యూటర్స్, ప్రొజెక్టర్స్, టాటా బస్‌లు 2016 & 2017 మోడల్, 37 సీటర్ అమ్మకానికి కలవు. 94948 05749.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంకు లోన్‌తో బైఫెషియల్ ప్యానల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

పాత బిల్డింగ్స్ పెంకుటిల్లు రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 95051 21245, 98850 16500.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.

EDUCATION

COACHING CENTRES

లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET - 2026. అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Guntur Home Tutions LKG to 10th Class (CBSE / ICSE / State) IIT - JEE / NEET (All Subjects) 83280 97237.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

అశ్విని హోమ్‌కేర్ సర్వీసెస్ చిన్నపిల్లలను చూసుకునుటకు అనుభవంగల కేర్ టేకర్లు, హౌస్ కీపర్స్, పేషంట్స్ కొరకు నర్సులు, ఆయాలు మీ ఇంటి వద్దకే పంపించబడును. గుంటూరు. 88533 83338.

OLD AGE HOME

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/ Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 7997653999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ప్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం, 4వ లైన్‌లో 3 BHK, నార్త్ ఫేసింగ్, 1300 S.Ft., కార్ పార్కింగుతో, 47 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 88868 35467.

ఏటిఅగ్రహారం నాలుగోలైను బోసుబొమ్మ వద్ద శ్రీ రాజరాజేశ్వరి టవర్స్ ఐదవ ఫ్లోర్‌లోని అపార్ట్మెంట్ ట్రిబుల్ బెడ్‌రూమ్, 1470 స్క్వేర్ ఫీట్లు అమ్మకానికి రెడీగా ఉన్నది ఫోన్ నెంబర్ 91609 28861.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

గుంటూరు, బ్రాడీపేట, 6/19 వ లైన్, హారిక ఎంక్లేవ్ అపార్ట్మెంట్, ఫ్లాట్ No. 502, 2 B/R, 1200 S.Ft., 100% వాస్తు, వెస్టు ఫేస్ అమ్మకానికి కలదు. 97033 22157.

GORANTLA

గుంటూరు, గోరంట్ల, హోసన్నామందిర్ ఎదురుగా హసిని ఇన్‌ఫ్రా అపార్ట్మెంట్‌లో 2BHK - 910 SFT, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ నెం: 509, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Ph : 63058 92803.

LAKSHMI PURAM

గుంటూరు, లక్ష్మీపురం, 4 వ లైను సిటీ టవర్స్, ఫ్లాట్ నెంబర్: 504, నార్త్ - ఈస్ట్ ఫేస్, 2B/R ఫ్లాట్ అమ్మకానికి కలదు. 91776 90224.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు, సాయిబాబా గుడి వద్ద, స్వచ్ఛమైన త్రాగునీరు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య గల అపార్ట్మెంట్, 1St ఫ్లోర్, 3 BHK (1528 S.Ft.), ఈస్ట్‌ఫేస్, న్యూ కన్స్ట్రక్షన్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 94400 53007.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ 1, Barista ప్రక్కన రోడ్ రెడీ టు ఆక్యుపై న్యూ delux 2bhk, 1250 Sft తూర్పు/ఉత్తరం ఫ్లాట్ Rs.3999/ Sft అమ్మకం. 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్ 2, లోటస్ అపార్ట్మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, ఫ్లాట్ 3000 Sq. Ft. ఫ్లాట్ అమ్మకం కలదు. Sft: 5600/-. ఫుల్ ఫినిష్డ్, రెడీటు ఆక్యుపై. 94402 60714.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేస్-1, కనకదుర్గగుడి దగ్గర, మైత్రిగ్రాండ్ అపార్ట్మెంట్, 3BHK, 1925 SFT, ఈస్ట్ & వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, రెడీ టు ఆక్యుపై, SFT కేవలం Rs 4,699/- ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE
గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ నందు
4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
రెడీ టు ఆక్యుపై
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
✆ **81211 42332**

TENALI

తెనాలి, ఆలపాటి నగర్, బాబా గుడి దగ్గర, SSS పూర్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 302, 3 B/R, 1550 S.Ft., ఈస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. 98486 60841.

GENERAL

Guntur, Pattabhipuram 2nd Lane, East Facing 3BHK Full Finished Flat Ready to Occupy. ✆ 96666 18459, 79899 61410.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైను, teja IRIS అపార్ట్మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్స్‌కు, అడ్వాన్స్ బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 98485 87654.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ మెయిన్‌రోడ్డుకి దగ్గరలో 2BHK Flat అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి Ph : 98488 42902.

గుంటూరు, నవభారత్‌నగర్ 4వ లైను, ఆనంద నిలయం అపార్ట్మెంట్ నందు F.No: 502, N/F, 2BHK - 870 SFT (47 చ॥గ॥ అన్‌డివైడ్ షేర్) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు Ph : 98491 43390.

VJA, గాయత్రి నగర్, నలంద స్కూల్ ఎదురుగా, వాహిని అపార్ట్మెంట్ 3rd ఫ్లోర్, నార్త్/ ఈస్ట్ కార్నర్ 2 B/R ఫ్లాట్ (1400 S.Ft.) లిఫ్ట్, 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99895 30361.

సిద్దార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్ & సెంట్రల్ ఏసి అమ్మబడును. Opp K.L.P. స్కూల్, ఫోన్ : 99089 25555.

చ॥అ॥2525రూ॥లకే 1190 చ॥అ॥ 2BHK, EF, 2nd ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. చేబ్రోలు హనుమయ్య కంపెనీ తురకపాలేం రోడ్ ప్రగతి నగర్, గుంటూరు. Ph : 95506 69293.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల, అమరావతి రోడ్డు 400 మీ॥ సాయి సౌధా అపార్ట్మెంట్ రోడ్డు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త ఇండిపెండెంట్ హౌస్ 2 BHK, 2 కార్ల పార్కింగ్ 215 చ॥గ॥ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్. 98495 10021.

ARUNDELPETA

D.NO.31-16-1392, 16/2, అరండల్‌పేట, గుంటూరు. 5 రోడ్డుల జంక్షన్, ఉత్తరం ఫేసింగ్ 123 చ॥గ॥ (60x18.3), 40-45 వేలు అద్దె వచ్చు ఇళ్ళు అమ్మబడును. 98661 21632.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూః 25,000/-. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

90లక్షలకే 303 చ॥గ॥లో ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. చుట్టుగుంట VIP రోడ్, మణిహోటల్ ఎదురు 60 అడుగుల రోడ్డులో Ph : 95506 69293.

GORANTLA

2BHK-వెస్ట్ ఫేసింగ్ 1215 SFT, ఇండిపెండెంట్ హౌసెస్, టెకుతోట, NextZen స్కూల్ వెనుక, విజయదుర్గాకాలనీ, గోరంట్ల, గుంటూరులో అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర॥ Ph : 70934 30947.

GUJJANAGUNDLA

SVN Colony గుంటూరు 8వలైను D-64 ఉత్తర ఫేసింగ్ ఇండిపెండెంట్ హౌస్ (50x70) అమ్మకానికి కలదు. 93475 36222, 99893 00250.

LAKSHMI PURAM

గుంటూరు, పండరీపురం 6/2 D.No: 5-78-57లో 278 చ॥గ॥ నిర్మించిన 1850 SFT సౌత్ ఫేసింగ్ అన్ని సౌకర్యాలు కల్గిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Ph : 99599 53695.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు భాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర టీచర్స్ కాలనీ నందు 150 చ॥గ॥, 3 ఫ్లోర్స్, 30X45 కొ॥, నార్త్ ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ న్యూ హౌస్ అమ్మకానికి కలదు. ప్రైస్: 1.55 Cr. 62815 32106, 80742 05471.

TENALI

తెనాలి నాజరుపేట సంకా వారి కొట్లు వద్ద 130 చ॥గ॥లోని పడమర, ఉత్తరం రోడ్లు గల కార్నర్ పాత బిల్డింగ్ అమ్మబడును. (65 లక్షలు). ✆: 94417 85910, 98668 33391.

తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లో 350 గ॥లో తూర్పు ఫేస్ 3 అంతస్తుల బిల్డింగ్, సాలిపేటలో 68 గ॥లోని 2 అంతస్తుల బిల్డింగ్, మార్గ్ అపార్ట్మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్-2 అమ్మబడును. ✆: 94927 09987.

EENADU Classifieds

తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్‌ప్లాంట్ రోడ్‌లో 147గ॥లో ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకానికి కలదు. ఉత్తరం ఫేస్ ✆ 91333 91224.

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

260 చ॥గ॥ల ప 30 F రోడ్, ద 25 F రోడ్ ఫేసింగ్‌లతో 7200 Sft 3F+P ల ఇల్లు అమ్మకానికి కలదు. నల్లపాడు Opp KV విద్యాలయమ్ సంప్ర॥ 94407 22987, 94945 62987.

గుంటూరు ATఅగ్రహారం 9 లైన్ 1 అడ్డరోడ్డు తూర్పు దక్షిణం ఫెస్‌లతో 66 1/2 గ॥లో 2 అంతస్తుల న్యూ హోమ్ అమ్ముటకు కలదు. (70 Lac) సంప్ర : 99895 92958.

గుంటూరు, చౌడవరం, RVR ఇంజినీరింగ్ కాలేజి ఎదురు, లలితపీఠం దగ్గర G+1 బిల్డింగ్ (ఒక్కొక ఫ్లోర్ 1000 చదరపు అడుగులు) అమ్మబడును. సెల్. 99484 42168.

గుంటూరు సంగడిగుంట దాసాంజనేయ స్వామి గుడి ఎదురు రోడ్డులో 100గ॥ స్థలంలోని ఇల్లు అమ్ముటకు కలదు. Ph : 96426 96996, 98490 12697.

65గజాల స్థలములో 3 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. నిడుబ్రోలు, విద్యానగర్ 1వ లైను డోర్‌నెం: 4-12-8. 93901 59780.

బాపట్ల పట్టణము మెయిన్‌రోడ్ మరియు నేషనల్ హైవే మధ్యగల రోడ్డు ప్రక్కన గల పటేల్ నగర్ 1వలైనులో బిజెపి ఆఫీస్ ప్రక్కన 5.5 సెంట్ల విస్తీర్ణములో గల 2 అంతస్తుల డాబా అమ్మకమునకు కలదు. ✆ 99498 43944, 94416 49539.

గుంటూరు బ్రాడీపేట 2/21లో 65గజాల G+1 ఇల్లు 45 లక్షలకే బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం ✆ 93810 60509/ 95153 85664.

LAND FOR SALE

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ళ మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రామం, డాక్టర్ గారి పొలం సర్వే నెం. 243/A, 249/A, 250 లోని 4 ఎకరముల 96 సెంట్లు మెట్ట, మాగాణి పొలం అమ్మబడును. 85005 70760.

మెగా ★అవకడో★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

★ ★రాజధాని అమరావతికి 90 కి॥మీ॥ లోపు వినుకొండలో 1+2 బెనిఫిట్‌లో రిసార్ట్ డెవలప్‌మెంట్‌తో చ॥గ॥ రూ.800/- లోపు & ఎ॥ రూ.38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. ✆ 90146 52558.

చిలువూరు నుండి నంబూరు వెళ్లే రోడ్ ప్రక్కన, చిలువూరు గ్రామంలో 16సెంట్లు నిమ్మతోట ల్యాండ్ బోర్‌తో అమ్మబడును. ✆ 94407 05034.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- పైబడి ఆదాయం పొందగలరు. ఫోన్ః 9951123379/ 9100235956.

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్టూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

PLOT FOR SALE

BAPATLA

బాపట్ల జమేదర్‌పేటలో రేకుల షెడ్డుతో పాటు ఖాళీ స్థలం అమ్మకం రెడ్డి హోటల్ ఎదురు రోడ్ ఉప్పర పాలెం రోడ్. ✆ 6302398091 / 9908007077.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. తక్కువ ధరకే. Ph: 9391032238.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల, రైస్ మిల్ రోడ్డులో (to-3rd ఫేస్ RR రోడ్) ఉత్తరం ఫేసింగ్ 30X50 కొ॥గల, 167 గ॥ బ్యాంక్ కాలనీ, పయనీర్ విల్లాస్‌కి దగ్గరలో స్థలం అమ్మకమును కలదు. 83093 14773.

KORITEPADU

1170 చ. అ. గుంటూరు కొరిటెపాడులో 2BHK ₹55 లక్షలు, వెంటిలేషన్, లిఫ్ట్, స్కూల్స్ దగ్గర, కొత్తగా మెరుగుపరచబడింది. M: 8008150703.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు గురవయ్య పత్తిమిల్లు దగ్గర (కొలతలు 60x64) 432 చ॥గ॥ పడమర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం 99497 21457, 90594 66285.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221 చ॥గ॥, ఉత్తరం ఫేస్ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ఇల్లు / గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

NALLAPADU ROAD

ఇండ్ల స్థలం అమ్మకానికి – నల్లపాడు, గుంటూరు 465 గజాలు – ఫ్యామిలీ నివాసం / పెట్టుబడికి అనుకూలం. గుంటూరు -హైదరాబాద్ - అమరావతి హైవేకి కేవలం 1 కి.మీ శుభప్రదమైన ప్రాంతం – ధర చర్చించదగినది. ఫోన్: 9110374350, 9549547071.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1 లో రోడ్డుకి అతి దగ్గరలో స్కూల్స్, కాలేజిలకు, అపార్ట్మెంట్, హాస్టల్స్‌లకు పనికివచ్చు 3400 చ॥గ॥ స్థలం అమ్మబడును. 98492 69367.

TENALI

Tenali Gandhi Chowk Polt 229 Sq.yds, W/F Nr. Union Bank Opp: Indus Ind Bank on Rd. 2nd Bit Spot Regn. A.L.Narayana: ✆ 9948021374.

తెనాలి సిద్దార్థ కాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్‌వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెంరోడ్ పెమ్మసాని పెట్రోల్‌బంక్ ఎదురు ASN మహిళా ఇంజినీరింగ్ కాలేజికి వేళ్ళే దారిలో 220గ॥ (33x58") తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలం (గ॥13500/-) అమ్మకం. ✆ 83416 66937.

తెనాలి మం, అంగలకుదురు గ్రామం, దీమ్మేలా బజారు నందు 154 చదరపు గజాల తూర్పు, పడమర, దక్షిణం బజారులు గల ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. 82475 62506, 93928 48129.

GENERAL

NH65 VJA to Hyd Commercial Plot 1331 Sq.yds, Facing: E/N/W/S, NH65 Facing, North: 180 Ft, Near Paritala (Amaravathi 8Kms.) 9849376783.

అమరావతి తుళ్ళూరులో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న 324 కాలనీలో, 780 చ॥గ॥ స్థలం అమ్మబడును. గజం: 40,000/-. సీరియస్ ఎంక్వైరీస్ మాత్రమే. ✆ 70303 33368.

VJA - GNT హైవే కొలనుకొండ సాయిబాబా గుడి దగ్గర, 33 అ॥ రోడ్డు ఉన్న వెంచర్‌లో, తూర్పు ఫేస్ 200 చ॥గ॥ స్థలం కాంపౌండ్ వాల్, బోరు సౌకర్యంతో అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 77025 77653.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్లు దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. చ॥గ॥ 8,000/- ✆ 98663 61149, 95504 98827.

సత్తెనపల్లి నర్సరావుపేటరోడ్ నందు పరివర్తన స్కూల్ వద్ద మెయిన్‌రోడ్ దగ్గరలో టౌన్ లిమిట్స్‌లో 17x63 కొలతలు 118 చ॥గ॥ ఖాళీస్థలము అమ్మబడును. Ph: 94405 76271.

గుంటూరు చుట్టుగుంట నుండి VIP రోడ్ చివరనందు గల లాల్‌పురంనందు తక్షణమే గృహ నిర్మాణమునకు అనుకూలముగా ప్లాట్లు అమ్మకానికి కలవు. NH5 నుండి 450 Mts. గజం: 11,500/- ✆ 85559 22234.

తెనాలి సుల్తానాబాద్, నన్నపనేని నగర్‌లో తూర్పు ఫేసింగ్, 40 అడుగుల రోడ్డు గల 267 చ॥గ॥ VGTM, UDA అప్రూవల్ గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 91679 79901.

గుంటూరు, చిలకలూరిపేట హైవే, చౌడవరం, SBI బిల్డింగ్ దగ్గర, మారుతి అపార్ట్మెంట్స్ ఎదురు లైనులోని తూర్పు ఫేసింగ్ గల 400 గజాల స్థలం అమ్మబడును. సెల్: 98856 11116.

ఒక గజం రూ. 7,700/- మాత్రమే. 30 అ॥ తారు రోడ్, బుడంపాడు, St. Marys కాలేజీ ప్రక్కన, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. 95020 20265, 99666 65623.

వారాహి ఇన్ఫ్రా వారి CRDA అప్రూవ్డ్ వెంచర్స్‌లో అద్భుతమైన డెవలప్మెంట్స్, బ్యాంకు లోన్ సౌకర్యంతో గుంటూరులో మరియు అమరావతి రోడ్‌లో కలవు. సంప్రదించండి 83411 52239. P. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. త్వరలో మరికొన్ని వెంచర్స్. ఏజెంట్స్‌కు స్వాగతం.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

గుంటూరు భాగ్యనగర్ '6' వ లైన్, మెయిన్ రోడ్డు ప్రక్కన పడమటి దిక్కున 288 గజాలు (40x64.6) రెండు స్థలాలు అమ్మకమునకు కలదు. 94926 92131.

చీరాల మండలం పేరాల బాలాజీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని విలువైన 4 1/2 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 80082 24578.

అమరావతి రోడ్, మల్లికార్జునపేట, 30 అ॥ల రోడ్, వెస్ట్ ఫేసింగ్ 25X45=125 చ.గ.ల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. గజం 44వేలు. ఫోన్: 90308 07472.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 73864 14017/ 70936 32399.

పొన్నూరుకి 7 కి॥మీ॥ గాయంవారి పాలెంలో 12L కి 6 సెంట్లు & 11 కి॥మీ దూరంలో మోదుకూరులో 4.35 సెంట్లులో ఉన్న పెంకుటిల్లుతో సహ 10 L కే! & కొత్త 7 పెద్దవరములో కూడా ✆ 8340816281.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

నల్లపాడు, 200గ॥ @ ₹13,499/గజం నల్లపాడు, 150 గ॥ @ ₹10,999/గజం మయూరి ఫేజ్‌2లో 200 గజాలు @ ₹ 9200/గజం 2BHK, 3BHK కొత్త ఫ్లాట్స్ - నో బ్రోకర్స్ - 93922 42109.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామములో గల 562 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలరూ॥ బ్రోకర్లు లేరు. వివరములకు సంప్ర॥ 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

గుంటూరు, సంతోష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, సాంబిరెడ్డి నగర్‌లో తూర్పు ఫేసింగ్ 150 గజాలు 30x45 కొలతలు గల స్థలం అమ్మకమునకు కలదు. 97032 19071, 91608 66668.

గుంటూరు, అరండల్‌పేట 9/5 లైన్‌లో డొంకరోడ్డు నుంచి 5th స్థలంలో షెడ్డు కూడా కలదు. 158 Sq Yards స్థలము అమ్మకం కలదు. సంప్ర॥ 94924 18653.

GMC లిమిట్స్ పొత్తూరు NH-16కి 1కి.మీ మరియు ORRకు 500 మీటర్స్ దగ్గర్లో 373 గజాల పడమర పేస్ ఇళ్ల స్థలం అమ్మకానికి కలదు. గజం రూ.15000/- మాత్రమే బ్యాంకు లోన్ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ చ॥గ॥ 13 వేలకే Hyd హైవేలో RRR దగ్గర నార్కెట్‌పల్లి వద్ద గేటెడ్ కమ్యూనిటీ. DTCP & RERA అప్రూవ్డ్. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సెక్యూరిటీ లాంటి హైక్లాస్ ఎమినిటీస్. బ్యాంక్ లోన్ సౌకర్యం. 9248123419.

గుంటూరు, గోరంట్ల, ఆదిత్రి ఎల్లోరాకి ముందు 200 గజాలు 5 ప్లాట్స్ సేల్, మార్కెట్ రేటు కంటే 10వేలు తక్కువ. Cont:- 95021 68948.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర ఫేసింగ్‌తో, 19 సెంట్ల స్థలము అమ్మకం, సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు, ఏటుకూరు హైవేకి 200 మీ॥ దూరంలో, బొంతపాడు X క్రాస్ రోడ్ దగ్గర, కమ్మ శేషయ్య గ్రౌండ్ వేళ్ళు రోడ్, విష్ణు ప్రియా క్లాంప్లెక్స్ ఎదురు, తూర్పు - ఉత్తరం కార్నర్ బిట్‌లో గల 2,400 చ॥గ॥ స్థలంలో 1000 అ" జిన్నింగ్ మిల్ గోడౌన్, 50 HP పవర్‌తో అమ్మబడును. 98485 69855.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, చాపరాలవారి వీధి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ప్రక్కన 106 చ॥గ॥ షాపు అమ్మబడును. నో బ్రోకర్స్ Ph : 96521 88329 & 93976 03076.

గుంటూరు బెస్ట్‌ప్రైస్ ఎదురు మంగళగిరి రోడ్ వైష్ణవి క్లాత్ మార్కెట్ షాపు నెం. 163 (21x11 కొలతలు) అమ్మకమునకు కలదు. ✆ 94401 20210.

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర, మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబర్ షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

గుంటూరు; రెడ్డిపాలెం, శాంతి అర్బ్స్ రోడ్డులో 700 చ॥గ॥ స్థలంలో బోర్ వాటర్, 3 ఫేస్ కరెంట్‌తో స్కూల్, కాలేజీ, హాస్టల్‌కు అనుకూలంగా భవన నిర్మాణము (లేదా) గోడౌను నిర్మాణం చేసి ఇవ్వగలము. వివరాలకు ✆ 99495 96999.

గుంటూరు మిర్చియార్డ్ 'Y' జంక్షన్ మెయిన్‌రోడ్‌ను అనుకొని 4200 చ.అ.ల గోడౌన్ ప్రెమిసెస్ + 2600 చ.అ.ల ఓపెన్ స్పేస్ + రెండు (ఆఫీసు & సెక్యూరిటీ) రూములు మొత్తంగా లీజు/రెంట్‌కు ఇవ్వబడును. మిర్చి ఎగుమతులు/ దిగుమతులు, స్టాక్ పాయింట్స్, గోడౌన్స్‌కు అనుకూలం. 89783 69494.

WANTED

GENERAL

తెనాలి చెంచుపేటలోని టీచర్స్ కాలనీ/ రైల్వే కాలనీ/ JMJ కాలేజీ దగ్గరలో/ ఉడా కాలనీలో రోడ్డు పోటు ఉన్న ప్లాటు కొనబడును. ✆: 85000 92034.

PROPERTY FOR SALE

GENERAL

గుంటూరు వారి తోట 1వ లైను గౌడియమఠం గుడి వద్ద ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. cell: 9160946500.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE
హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ
(అశ్విని థియేటర్ సెంటర్)
అద్దెకు ఇవ్వబడును.
రెంట్ అనుకూలంగా ఉండును.
అమ్మకానికి ఇవ్వబడును.
రేటు అనుకూలంగా ఉండును.
హాస్పిటల్‌కు ఇవ్వబడును.
31 రూమ్స్ మరియు సువిశాలమైన హాల్.
కాంటాక్ట్:
9440820434 & 9492768117

TO LET

Bapatla District, chirala Venkata Sai Housing Colony beside MGH Colony Duplex House (3BHK) Available for Rent. Cont : 86395 09909, 94402 18547.

3 BHK ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు / రెసిడెన్షియల్‌గా అద్దెకు కలదు. కార్ పార్కింగ్ సౌకర్యం బండ్లమూడి కాంప్లెక్స్, అమరావతి రోడ్డు, గుంటూరు. 94902 17918, 86398 44228.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూన్వర్శిటీ ఎదురు, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

గుంటూరు, జిన్నాటవరు గుంటూరు దగ్గర శీలంవారి వీధిలో G.F ఫ్యామిలి పోర్షన్ అద్దెకు కలదు. సంప్రదించగలరు. 87905 34711.

అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ SPగారి బంగ్లా ఎదురు 24గ॥ మంచినీరు అన్ని వసతులతో ఫ్యామిలీకు, బ్యాచిలర్స్‌కు రూ:4000/- నుండి రూ: 11,000/- వరకు అద్దెకు గలవు. 99591 25860.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, మెయిన్‌రోడ్డు, పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1500SFT గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు / ఆఫీసులకు / కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-2 ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌స్టేషన్ ఎదురు, (శ్రీ కన్వెన్షన్ దగ్గర) ఒక్కొక్కఫ్లోర్ 1500 చ॥గ॥ 5 ఫ్లోర్స్ బిల్డింగ్, ఆఫీస్, బ్యాంక్స్, గెస్ట్ రూమ్స్ అద్దెకు కలదు. 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ 6వలైన్‌లో 3200 (1800 + 1400) చ॥అ॥ల 2వ అంతస్తు కమర్షియల్ యూజేస్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph : 96426 96996, 98490 12697.

గుంటూరు విజయవాడ రోడ్డులో మహేంద్ర కార్ షోరూమ్ వెనుక, ఒమెగా హాస్పిటల్ ప్రక్కన 12000 Sqft గోడౌను అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ Ph: 98480 20590.

20kv కరెంట్‌తో డొంక రోడ్డు శ్రీనగర్, GNT లో 400 చ॥గ॥ గోడౌను & అరండల్‌పేట 6/3లో 200 చ॥గ॥ గోడౌను & 13/2 అరండల్‌పేటలో హాస్టల్స్/ ఆఫీసులకు G+1 బిల్డింగ్ విడిగా/మొత్తంగా పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ✆ 93980 61969.

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో G+3 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1825 చ॥అ॥ సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా / విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ మెట్రో షాపింగ్‌మాల్ ఎదురు పద్మజా పెట్రోల్ బంక్ ప్రక్కరోడ్డులో 2500 చ॥అ॥ల 20 అ॥ల ఎత్తు గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అశోక్‌నగర్, 1వ లైను, టిడిపి ఆఫీస్ దగ్గర, డా॥ కళ్యాణ్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్‌లో 1600 S.Ft. బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆: 98854 99979, 94926 01716 & 96525 56678.

గుంటూరు, అరండల్‌పేట 13/1వ లైన్, 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1912 SFT, పార్కింగ్ సౌకర్యముతో బ్యాంక్స్, ఆఫీస్, షాపులకు అద్దెకు ఇవ్వబడును. 92462 23998.

తెనాలి బోస్ రోడ్ శుభం గ్రాండ్ ఎదురు గ్రౌండ్ ఫ్లోర్ 2000 S.Ft., 1st ఫ్లోర్ 1000 S.Ft. (పాత SBH) ప్రస్తుత SBI - బోస్‌రోడ్ బ్రాంచ్ ప్రాంగణం అద్దెకు కలదు. 93473 07111.

గూడౌన్ : తెనాలి ఐతానగర్ SBI ప్రక్క ఈదర రామయ్య వీధిలో రోడ్‌ఫేస్ 2000చ॥అ॥ షెడ్, గూడౌన్, టైల్స్, ఫర్నీచర్, క్యాటరింగ్, డెకరేషన్స్‌కు అద్దెకు ✆ 97047 30699.

చీరాల ముంతావారి సెంటర్‌లోని అన్నా క్యాంటీన్ దగ్గర వున్న కాంప్లెక్స్ 3500 - 4000 feet బిల్డింగ్ అద్దెకు బ్యాంక్స్ కానీ కార్పొరేట్ ఆఫీస్స్ కానీ, బిజినెస్ ఆపరేషన్స్‌కి సూటబుల్‌గా ఉంటుంది టోటల్ బిల్డింగ్ కౌపౌండ్ ఏరియా 14 సెంట్లు కావలసిన వారు ✆ 98401 14428.

గుంటూరు, సిద్ధార్థనగర్ మెయిన్‌రోడ్డు ఆర్చి దగ్గర 2&3 ఫ్లోర్స్ (ప్రతి ఫ్లోర్ 6000 SFT) సౌత్ ఫేస్ కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. మీడియేటర్ 93462 65333.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్:
9492768117 & 9399924929

JOBS

Wanted Lady Tele Callers. Preferred Young & Energetic, Talktive Persons. Qualification: Inter & Degree. Contact: Worldwide Education Consultant. Lakshmipuram, Guntur. Cell: 90001 33866.

WANTED Home Tutor for 7th Class C.B.S.E at Guntur City. Contact : 98490 18323.

Wanted Male / Female Staff. Qul : BSc Chemistry work at Hall Marking Centre, Lalapet, Guntur. 98856 91529, 99082 53535.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasarao pet, Work timings from 9AM to 6.30 PM. 83310 29045.

Wanted Telecallers Male/ Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.

Wanted Office Asst. (Male) Qua: Any Degree with Computer Knowledge. Maxmuller Publication Guntur. 94941 61313.

Wanted B-Pharmacy/ D-Pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci registration mandatory. And wanted packing & delivery boys, Q: 10th. 63009 75241.

Amaravathi Roofings: Roofing Sheats Distributor looking for Sales executives for Palnadu District with 2 to 3 yrs. Experience, Any Degree/ Diploma. ✆ 95505 33666.

SIMS Group of Institutiona Require Hostel Wardens and Supervisors Male and Female, Qulification any Degree, Interested Candidates Call- Ph:- 76759 63955, 9133858238.

Wanted Accountant with Min 2 Years of Exp.in Tally, GST, TDS & IT Returns for SDCMS Pvt. Ltd., 99854 25111, 87905 15803.

Requires Junior Lecturer (Full time) to handle Classes and Study Hours. GCSS Jr. College, Guntur. Send Resume to Whatsapp : 77804 34600.

Vocational Teacher/ Trainer on Contract basis required for KV, Jaggadiguntapalem, Tenali. Q: B.Tech/ B.E. (ECE) with 1 Yr Exp. ✆: 94414 86931, 90484 83423.

Maths, Physics Teachers Required for 6th to 10th. Q: B.Ed, 2Years Exp. & Computer Faculty to walk in Tenali. ✆ 94926 89319, 92900 26405.

Wanted Primary, High School Telugu, English and Physics Teachers Contact Immediately. Perecherla Ph : 97017 59405, 99123 77669.

Wanted : for 5th to 9th Maths, Social Full Time, and Nursery, LKG Mother Teachers : Sri Pavan EM School, Near Chuttigunta, Guntur. Cell : 98480 53925.

Wanted Part-Time Tutor (Female) Work at AR Tuition Point, Vikas Nagar, 10th Line, near JKC College, Guntur. Ph: 98668 82281.

Wanted Teachers 6th & 7th Maths Geethanjali High School, Guntur. 98857 89700.

Wanted Teachers 1st to 5th all Subjects, 6th to 10th. Telugu, Hindi & Physics Siddhartha School, Venkata Krishnapuram. Ph: 99483 45126.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

ల్యాండ్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేయించుటకు ఏజెంట్లు కావలెను. LIC పోస్టల్ బ్యాంక్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ Govt. రిటైల్ ఎంప్లాయిస్ టీచర్ మంచి జీతం + కమిషన్. 62810 63695.

చీరాల BPCL పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. మంచి జీతం S.S. ఏజెన్సీస్, Opp: రైల్వే స్టేషన్, చీరాల. ✆: 94419 01059.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2 వీలర్ తప్పనిసరి. జీతంః 11,000. టైమింగ్స్: 9:30 AM - 8.30 PM. లేడీస్ స్టాఫ్. జీతంః 9500. టైమింగ్స్ : 9.30 AM - 7.30 PM. అర్హతః 10th కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 99120 25295.

గుంటూరు నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు సివిల్ సూపర్‌వైజర్ కావలెను. గుంటూరు స్థానికులకు మాత్రమే. స్వంత బైక్ కంపల్సరీ. 98667 50786.

Wanted Male/ Female Nurses నర్సులు కావలెను Male/ Female @ Sai Arogya Multi Speciality Hospital, Khajipalem. ✆ 84999 91259.

వినుకొండలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్, GNM, B.Sc నర్సింగ్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 99496 41630.

గుంటూరు, అమరావతిరోడ్డు, టెలికం నగర్‌లో మా ఇంట్లోనే ఉంటూ ఇంటిపని వంటపని చేయుటకు ఏ బాదరబందీలేని ఆడ పని మనిషి కావలెను. జీతం + వసతి, భోజనం కలదు. 97054 51537.

గుంటూరులోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ, Age: 21-45 సం॥, జీతం: 12 వేలు + ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: **9652966244**
Send CVs to mail:
epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రిసెప్షనిస్ట్‌లు కావలెను. తెనాలి రైల్వే స్టేషన్ వద్ద నూతనంగా ప్రారంభించిన లాడ్జింగ్ కొరకు సంప్ర॥ 91607 58741, 98667 32178.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ నందు అనుభవం ఉన్న వారు కావలెను. Freshers can also apply జీతం+incentives+TA & DA. 99663 84666, 81066 33166.

ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, ఆడిటర్స్, గృహిణులు కావలెను. వ.: 25 to 65 Yrs. Q: 10th+ ✆ 95539 97445.

గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ కార్పొరేట్ రెస్టారెంట్ నందు పని చేయుటకు కాఫీ మేకర్, స్టోన్ క్రష్ ఐస్ క్రీమ్ మాస్టర్, నాచురల్ జ్యూస్ చేయుటకు మాస్టర్, స్టీవార్డ్స్‌గా పనిచేయుటకు ఫిమేయిల్ - 5, మెయిల్ - 3, కావలెను ఉండుటకు, భోజనవసతి కలదు. 95732 68961.

గుంటూరు, కొరిటపాడులో నూతనంగా ప్రారంభిస్తున్న మా పీడియాట్రిక్ క్లినిక్ నందు రిసెప్షనిస్ట్ (F) కంప్యూటర్ ఆపరేటర్ (F) ఫార్మసిస్ట్ (F). Q : (B.ఫార్మా / D.ఫార్మా) కావలెను. 63011 15271.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

వరలక్ష్మి ఓల్డేజ్ హోమ్ SVN కాలనీ, గుంటూరు వృద్ధులకు మంచి వాతావరణం, రుచికరమైన భోజనం కలదు. & మా సంస్థలో పనిచేయుటకు వర్కర్స్ (M&F) / భార్యభర్తలు అయినా కావలెను. Ph : 96664 45772.

గుంటూరు, 11/2, అరండల్‌పేట, SR Images సంస్థలో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆: 84658 45211.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

కంప్యూటర్ డిజైనర్, ఐపీ కోఆర్డినేటర్, నర్సింగ్ స్టాఫ్, హెల్పర్స్, ల్యాబ్ టెక్నీషియన్ (నైట్ డ్యూటీ) కావలెను. ✆: 77999 77855.

గుంటూరు నగరంలో ప్రముఖ స్కూల్లో Classical Dance, Western Dance, Chess Masters & Primary Teachers కావలెను. ✆ 9447660603.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి APCRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం/ మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 95731 51860.

గుంటూరు, జెకెసి కాలేజ్ రోడ్డు, విజయపురి కాలనీ, కేబుల్ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. 92464 86068.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్ 8121603579.

గెస్ట్‌హౌస్, ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు వాచ్‌మెన్ జంట కావలెను. గుంటూరు అవుట్ కట్. ✆: 80991 78888, 93976 03138.

US వీసా కలిగిన వంట మనిషి కావలెను. 4 సం॥ల పాప కలిగిన ఫ్యామిలీ కొరకు ఆసక్తిగల వారు Whatsapp Call: 97041 92371.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

వ్యాన్ డ్రైవర్ కావలెను. తెనాలిలో స్కూల్ కొరకు అనుభవజ్ఞులైన వ్యాన్ డ్రైవర్ కావలెను. ✆: 99518 01828.

అర్జెంట్ రిక్వైర్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. వివరాలకు సంప్రదించండి Ph : 87902 33667.

తెనాలి సుల్తానాబాద్‌లోని ప్రముఖ అప్పడాల కంపెనీలో పనిచేయుటకు గుమస్తా (బాక్సులకు బెల్టు వేయవలెను) కావలెను. ఉదయం 8 to సా॥ 7 గం॥ జీతం: 12 వేలు. సంప్ర॥ 74160 61666.

పల్నాడు జిల్లా వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరటమైనది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ క్రింది మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపగలరు. అనుభవం మరియు అర్హతను బట్టి మంచి జీతం ఇవ్వబడును. ఖాళీలుః 1. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ & సోషల్ మీడియా స్పెషలిస్ట్, 2. కంప్యూటర్ ఆపరేటర్ (ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్), 3. వ్యక్తిగత సర్వర్. దరఖాస్తులు పంపవలసిన మొబైల్ నెంబర్ః 9618322244 కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా మీ దరఖాస్తులు పంపవలసినదిగా కోరటమైనది.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు 50సం॥పైబడి 10th పాస్ అయినవారు కావలెను. ✆ 81210 09396.

విజయవాడ ఇంట్లో వుంటూ వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడివయస్సు కలిగిన బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన ఆడ వంట మనిషి కావలెను. ✆ 91004 27894.

గుంటూరులోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనిలో పనిచేయుటకు సూపర్ వైజర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 70753 38338.

ప్రముఖ హాల్‌మార్క్ సెంటర్ మంగళగిరి నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ చదివిన వారు కావలెను. Cont: 86887 61183.

ప్రముఖ బీడీ కంపెనీ, బీడీలు-మార్కెటింగ్ చేయుటకు అన్నిమండల కేంద్రాలలో మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం: 15000+5000 (పెట్రోల్ అలవెన్స్). ✆ 7013621199.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

FACULTY/ TEACHERS

Naveena High School, Guntur require qualified Teachers for Maths & Science, English & Social Combinations and Lady P.E.T. 93923 58368.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gvsprojectspvtltd.com ✆ 79950 50571.

పల్నాడు జిల్లా తాళ్లపల్లె గ్రామం మాచర్ల దగ్గరలో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. Exp. 3 సం॥ జీతం: 35,000/-. Contact: 8688010673.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పట్టణంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో 12వ వార్డు పార్కు, రూ.40 లక్షలతో 25, 26 వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఛైర్‌పర్సన్ కట్టా మంగ, తెదేపా నాయకులు అనగాని శివప్రసాద్, గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, కమిషనర్ సాంబశివరావు, డీఈ మధుసూదనరావు, ఏఈ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రేపల్లె అర్బన్: విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రేపల్లె రైలుపేట, తాలూకా సెంటర్, రామకోటి పేట, రింగురోడ్డు, పెద మసీదు ఏరియాలో విద్యుత్తు సరఫరా ఉండదని డీఈ శ్యాం సుధాకరబాబు తెలిపారు.

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

నిబంధనలు పాటించాలి

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : ప్రభుత్వ నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని చందోలు ఎస్సై శివకుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని రెడ్డిపాలెం కూడలిలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. వాహనంలో ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

నిజాంపట్నం: ప్రజలు డెంగీ, మలేరియాలపై అప్రమత్తంగా ఉండాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నాగార్జున సూచించారు. శనివారం కూచినపూడి పంచాయతీలోని దున్నావారిపాలెంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన కారణంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? పోతుమర్రులో స్థానిక పంచాయతీ చెరువు కట్టపై గ్రామంలో సేకరించిన చెత్త వేస్తున్నారు. - **స్థానికుడు, పోతుమర్రు** ✔ వెంటనే పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. -**శేఖర్, ఈవీపీఆర్‌డీ** – వేమూరు, న్యూస్‌టుడే

? గుళ్లపల్లిలో హైస్కూల్‌కు వెళ్లే మార్గంలో మురుగు పొంగి రోడ్డుపైకి చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **అయ్యప్పకుమార, గుళ్లపల్లి** ✔ సిబ్బందిని పంపి పనులు చేయిస్తాం. రహదారిపై బ్లీచింగ్ చల్లిస్తాం. -**జి.మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, గుళ్లపల్లి** –గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే

? మండలంలోని అలకాపురం ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి రెండు నెలలైనా పూర్తి చేయలేదు. - **రామరాజు, అలకాపురం** ✔ గుత్తేదారుడితో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయిస్తాం.- **ఎలీషాబాబు, ఎంపీడీవో, పీవీపాలెం** -పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే

? రేపల్లె నుంచి చినఅరవపల్లి వెళ్లే రోడ్డ పక్కన కొందరు పాడైన పండ్లను గుట్టలుగా వేయడంతో దుర్వాసన వస్తోంది. - **సాంబశివరావు, రెండో వార్డు** ✔ వెంటనే వాటిని తొలగించేలా చర్యలు చేపడతాం. రోడ్డు వెంబడి ఎవరు వేస్తున్నారో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -**రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, రేపల్లె** –రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

పిచ్చిమొక్కల తొలగింపు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం పంచాయతీ తారకరామా నగర్ సమీపంలో విద్యుత్తు స్తంభంతో పాటు తీగలకు పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. దీనిపై స్థానికుల సమాచారం మేరకు 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు' ఈనెల 05న అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో విద్యుత్తు శాఖ ఏఈ బాషా స్పందించి స్తంభంతో పాటు తీగలకు అల్లుకున్న పిచ్చిమొక్కలు తొలగింపజేశారు.

తాగునీటి వృథాకు చెక్

ఈనాడు స్పందన

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: చెరుకుపల్లి ఎస్సీ కాలనీ చివర రోడ్డు పక్కనే ఉన్న కొళాయికి మూత లేక పోవడంతో నీరు వృథాగా పోతోంది. దీనిపై ఈ నెల 4న ఈనాడులో 'మేమున్నాం...మీతోడుగా' శీర్షికన ప్రచురితమైన [illegible] అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి విజయబాబు కొళాయికి నూతన మూత ఏర్పాటు చేయించారు.

ఉపాధ్యాయురాలి సేవలకు సత్కారం

నగరం: ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి పని చేయాలని ఎంఈవో గంటా వీరాంజనేయరావు అన్నారు. తాడివాకవారిపాలెం శివారు దాసరిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా దీర్ఘకాలం సేవలు అందించి ఇటీవల కాసానివారిపాలెం బదిలీ అయిన తారను గ్రామస్థులు శనివారం సన్మానించారు.

పేరుకే పట్టణం.. పల్లె కన్నా దారుణం

రేపల్లె శివారు కాలనీల్లో తీరని సమస్యలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

గూనివారిపాలెంలో తాగునీటి పైపులు

వర్షం కురిస్తే ఎన్టీఆర్ కాలనీలో రోడ్డు దుస్థితి

రేపల్లె పట్టణ శివారులోని పలు ప్రాంతాల్లో సరైన మౌలిక వసతులు లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేరుకు మాత్రం పట్టణమనే గాని పల్లెటూర్ల కంటే వసతులు అధ్వానంగా ఉన్నాయని వాపోతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

❖ రెండో వార్డు శివారు గూనివారిపాలెంలో ఏళ్లగా తాగునీటి సదుపాయం లేదు. ఆర్థిక స్తోమత ఉన్నవారు పంట కాలువ పక్కన బోర్లు ఏర్పాటు చేసుకుని 500 మీటర్ల పొడవు పైపులు వేసుకుని మోటార్లతో నీటి సదుపాయం ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరు శివారులో మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన చేతిపంపులను వినియోగించుకుంటున్నారు. 2016 అప్పటి తెదేపా సీసీ రోడ్ల సదుపాయం కల్పించింది. ఒకటి రెండు చోట్ల మాత్రమే మురుగు కాలువలున్నాయి. వైకాపా పాలనలో రూ.10 లక్షలతో వాటర్ పంప్ హౌస్ ఏర్పాటు చేయిస్తామన్నాని మోసం చేసిందని ఆగ్రహిస్తున్నారు. అదే వార్డులోని రజక కాలనీ తాగునీటి పథకం సమీపంలో ఉన్నా మంచినీటి సదుపాయం లేదు. చేతిపంపులతో కొందరు ప్రైవేటు వ్యాపారులు విక్రయించే నీటి డబ్బాలను ఇంకొందరు ఆశ్రయిస్తేనే గొంతు తడిసే పరిస్థితి నెలకొంది. రోడ్లు కూడా అభివృద్ధికి నోచుకోలేదు. నాటి జగనన్న నేడు ఎన్టీఆర్ కాలనీలో ప్రధాన అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి సదుపాయం కల్పించలేదు. భారీ వర్షం కురిస్తే రోడ్లు చిత్తడిగా మారి రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. వేసవి వచ్చిందంటే 1, 23, 24, 28 వార్డు శివారు ప్రాంతాలకు తాగునీరు అందదు. దీంతో ట్యాంకర్లతో సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి శివారు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

వసతులు కల్పిస్తాం

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే పలుచోట్ల సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేయిస్తున్నాం. పురపాలక సంఘానికి అమృత్ పథకం ద్వారా రూ.40 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో నీటి ట్యాంకులు, సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణం జరుగుతుంది. దీంతో పట్టణ శివారు ప్రాంతాల్లోనూ పూర్తిస్థాయిలో మెరుగైన సదుపాయాలు సమకూరుతాయి.
–శామ్యూల్, మున్సిపల్ ఏఈ, రేపల్లె

పీ-4తో పేద కుటుంబానికి అండ

మంత్రి అనగాని సమక్షంలో చెక్కు అందిస్తున్న కరీముల్లా

నగరం, న్యూస్‌టుడే: చినమట్లపూడికి చెందిన షేక్ కరీముల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువచ్చిన పీ-4 కార్యక్రమానికి స్పందించారు. గ్రామానికి చెందిన ఖాదర్ మొహిద్దీన్ కుటుంబాన్ని దత్తత తీసుకుని వారికి జీవనోపాధికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో రూ.లక్ష నగదు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడుతూ సీఎం పిలుపునకు స్పందించి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఉన్న సంపన్నులు ఆయా గ్రామాల్లో ఉన్న నిరుపేదలను గుర్తించి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన షేక్ కరీముల్లాను సత్కరించారు.

అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : లైసెన్సు కలిగిన డీలర్లు అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి సత్యానంద్ హెచ్చరించారు. చందోలు, ఖాజీపాలెం గ్రామాల్లోని విత్తనాలు విక్రయించే దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. డీలర్ల లైసెన్సు, ఇన్‌వాయిస్‌లు, విత్తనాల నిల్వలు రిజిష్టర్, విక్రయ బిల్లుల పుస్తకాలను తనిఖీ చేశారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులను అందించాలని చెప్పారు.

అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నాయకులు

చెరుకుపల్లి, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె అర్బన్, నిజాంపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు... ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని చెరుకుపల్లి, రేపల్లె, భట్టిప్రోలు, కొల్లూరు, నిజాంపట్నంలలో నిర్వహించారు. భట్టిప్రోలు మండలంలోని ఎస్సీ కాలనీ, కొల్లూరు మండలం దోనేపూడి, కోటిపల్లిలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడుపుతున్నారని తెలిపారు. వేమూరు మార్కెట్టు యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, సర్పంచి బొజ్జా రవి, తెదేపా నాయకులు ఆయన వెంట ఉన్నారు. చెరుకుపల్లిలో గోవాడ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ [illegible] ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని [illegible] బోర్డు డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తెదేపా మండలాధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు నిజాంపట్నంలో సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి అభివృద్ధిని వివరించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అరవపాలెంలో మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి కలుగుతోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 33వ వార్డు అరవకాలనీలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలను కలిసి సుపరిపాలన కరపత్రాలు అందజేశారు. వేగేశన మాట్లాడుతూ వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రిని మూడొందల పడకల జిల్లా ఆసుపత్రిగా ఉన్నతీకరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. [illegible] రూ.కోటిన్నరతో తరగతి గదుల భవనాన్ని పూర్తి చేశామన్నారు. పేదల [illegible] సీఎం సహాయ నిధి నుంచి రూ.2.54 కోట్ల సాయం చేశామని తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకుడు బొంతు శివసాంబిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెదేపా పట్టణాధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నేతలు వడ్లమూడి వెంకటేశ్వరరావు, మందపాటి ఆంథ్రేయ, కూచిపూడి శ్యాంసుందర్, రఘూన్సీ, ఐనంపూడి షాలెంరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో 593 కేసుల పరిష్కారం

కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం రేపల్లె కోర్టు హాల్లో సీనియర్ సివిల్ జడ్జి ఎస్ఏడీ వెన్నెల అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ 58, క్రిమినల్ 532, ప్రిలిటిగేషన్ 3 కేసులు పరిష్కరించారు. కక్షి దారులకు రూ.93 లక్షల పరిహారం లభించింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవిసాయిశ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గీతాభార్గవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటగిరిధర్, న్యాయవాదులు కృష్ణారామ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కలుపు మందు చల్లారంతే

ఖరీఫ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంట కాలువలకు నీరు విడుదల చేశారు. కానీ డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మొక్కలు తొలగించకుండా అవి చనిపోయేందుకు మందు పిచికారీ చేసి వదిలేశారు. రేపల్లె ప్రధాన మురుగు కాలువల్లో జంపని వద్ద ఇదే పరిస్థితి ఉంది. ఇలా వదిలేయడం వల్ల అధిక వర్షాలు కురిస్తే నీటి ప్రవాహానికి అడ్డుగా మారి నీరు పారేందుకు అవకాశం లేదు. ఈ డ్రెయినేజీ నుంచే సముద్రానికి నీరు చేరాలి. కానీ గుత్తేదారుడు నామమాత్రంగా మందు చల్లి చేతులు దులుపుకొన్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై డ్రెయినేజీ శాఖ ఏఈ నాయక్ మాట్లాడుతూ గుత్తేదారుడితో మాట్లాడి కలుపు మొక్కలు తొలగిస్తామని చెప్పారు. - **వేమూరు, న్యూస్‌టుడే**

భయం.. భయంగా వెళ్లాల్సిందే!

రేపల్లె రెండోవార్డు గూనివారిపాలెం శివారులో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది. పగలు రాత్రి అవి రోడ్డపైకి రావడంతో రాకపోకలు చేసేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. చదువుకునేందుకు పట్టణం వెళ్లే విద్యార్థులు ఎప్పుడు వాటి కాటుకు గురవుతారోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళ రాకపోకలు చేయడం కష్టంగా మారుతోందని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. –**రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే**

పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువకుడు ప్రమాదంలో మృతి

మణికంఠ (పాత చిత్రం)

నిజాంపట్నం, న్యూస్‌టుడే : త్వరలో పెళ్లి చేసి ఆ యువకుడిని పెళ్లి పీటలు ఎక్కించి ఓ ఇంటి వాడిని చేద్దామని తల్లిదండ్రులు భావించారు. కానీ విధి చిన్న చూపు చూసి రహదారి ప్రమాదంలో అతడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు.. ఆముదాలపల్లి గ్రామానికి చెందిన నర్రా మణికంఠ కృష్ణకుమార్(24) తన స్నేహితుడితో కలసి శుక్రవారం రాత్రి తెనాలి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తన స్నేహితుడిని బావాజీపాలెంలో దించి కృష్ణకుమార్ స్వగ్రామం వెళ్తుండగా బావాజీపాలెం ఊరు బయట మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది వచ్చి చూసి అప్పటికే అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి రాధాకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కందుల తిరుపతిరావు తెలిపారు. వివాహం చేద్దామని అనుకున్న సమయంలో ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

నగరానికి వెలుగులు

ఈనాడు కథనానికి స్పందన

నగరం: నగరం ప్రధాన రహదారిలో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగం లేదని ఈనాడులో ఈనెల 5న 'అంధకారంలో నగరం' ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ స్పందించారు. స్థానిక సచివాలయ సిబ్బందిని పిలిపించి కూడలిలోని అన్ని స్తంభాలకు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి వెలుగునివ్వాలని శనివారం ఆయన ఆదేశించారు. ఎంపీడీవో ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు యుద్ధప్రాతిపదికన ప్రధాన కూడలితో పాటు శ్రీకృష్ణ మందిరం వరకు పోయిన విద్యుత్తు దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

నిజాంపట్నం, న్యూస్‌టుడే : విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కూచినపూడి విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

శ్రీవారి శాంతి కల్యాణం

నగరం: జిల్లేపల్లి, నగరం గ్రామాల్లోని శ్రీ పద్మావతి సమేత శ్రీనివాసుల దేవాలయాల్లో శనివారం శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆయా దేవాలయ పురోహితులు వేద మంత్రాలతో కల్యాణం జరిపించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విజయాలు గర్వకారణం

పూర్వ విద్యార్థుల బృందం

బాపట్ల, న్యూస్‌టుడే: బీఈసీ పూర్వ విద్యార్థులు సాధించిన గొప్ప విజయాలతో గర్వకారణంగా నిలిచారని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 1996-2020 బ్యాచ్ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం దేశ, విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు కళాశాలలో సంతోషంగా కలియతిరిగారు. సభలో ఆయన మాట్లాడుతూ యువ ఇంజినీరింగ్ విద్యార్థులతో పూర్వ విద్యార్థులు తమ అనుభవాలు పంచుకోవాలన్నారు. కార్యదర్శులు మానం నాగేశ్వరరావు, కార్యదర్శి వి.బాలాజీ ప్రసాద్, బీఈసీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈవీఎస్ సాయిబాబు, బీఈఎస్ ఉపాధ్యక్షుడు పారేపల్లి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఆచార్యులు షేక్ నజీర్, నిరంజన్‌బాబు, పూర్వ విద్యార్థుల సంఘం నేతలు పాల్గొన్నారు.

వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీపీ హరిబాబు

బాపట్ల, న్యూస్‌టుడే: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ఎంపీపీ హరిబాబు అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు పక్కాగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పల్లెల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అభివృద్ధి పనులు వేగంగా చేయాలని చెప్పారు. ఎంపీడీవో బాబూరావు, అధికారులు పాల్గొన్నారు.

దండనాథ వారాహీదేవిగా బండ్లమ్మ

అలంకరణలో అమ్మవారు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : చందోలు బండ్లమ్మ అమ్మ దేవస్థానంలో ఆషాఢమాసం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీవారాహీ అమ్మ నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శనివారం 10వ రోజు పూర్ణాహుతి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని 'దండనాథ వారాహీదేవి'గా అలంకరించారు. ఆలయ ఈవో నరసింహమూర్తి మాట్లాడుతూ భూ మండలాన్ని పరిపాలించే మహారాజ్ఞిగా, అభయప్రదాయినిగా, కల్పవల్లిగా ధర్మదండం చేతబట్టి భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారని తెలిపారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ఊరేగింపుగా అమ్మవారికి సారె తీసుకెళ్తున్న భక్తులు

సంగుపాలెం కోడూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : మండలంలోని సంగుపాలెం కోడూరులోని దుర్గమ్మ ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు సారెతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన

పొన్నూరు: పొన్నూరు పట్టణ పరిధి జీబీసీ రహదారిలోని ప్రైవేటు కల్యాణ మండపంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన చెరుకుపల్లి మండలం నడింపల్లికి చెందిన వి.సూర్యతేజ (22) కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శనివారం జీబీసీ రహదారిలో ఆందోళన చేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని కల్యాణ మండప నిర్వాహకులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

అవీ ఇవీ

7 నుంచి మహిళా సర్పంచులకు శిక్షణ

చెరుకుపల్లి, అమృతలూరు, న్యూస్‌టుడే : చెరుకుపల్లి, అమృతలూరు మండలాల్లోని మహిళా సర్పంచులకు 7 నుంచి 9వరకు పాలనా వ్యవహారాలు, బాధ్యతలు, హక్కులపై మూడురోజుల పాటు శిక్షణ జరుగుతుందని ఎంపీడీవోలు షేక్ మహబూబ్ సుబానీ, శేషమాంబ తెలిపారు. రేపల్లె మండల పరిషత్తు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు.

రహదారి నిర్మాణానికి సహకరించండి

నిజాంపట్నం, న్యూస్‌టుడే : రహదారి నిర్మాణం పూర్తయితే దర్వేష్‌పాలెం గ్రామ ప్రజలకే ప్రయోజనమని దాని నిర్మాణానికి సహకరించాలని తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు ప్రజలకు వివరించారు. నగరం మండలం గట్టువారిపాలెం ఊరు బయట నుంచి దర్వేష్‌పాలెం మీదగా నిజాంపట్నం వరకు రహదారి నిర్మాణం చేయడంతో కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో శనివారం వారితో ప్రత్యేకంగా మాట్లాడి ఒప్పించారు.

తెదేపా మండల నూతన కార్యవర్గం

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు మండల తెదేపా అధ్యక్షుడిగా వలివేరుకు చెందిన తమ్మా శివారెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆనందబాబు మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి అనీల్, ఉపాధ్యక్షుడిగా మారిశెట్టి వెంకటరామయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోటా శ్రీనివాసరావు, పఠాన్‌బుడే, రామిరెడ్డి సాంబిరెడ్డి, కార్యదర్శులుగా గంటా నరేష్, మానికల బసవయ్య, రావి సునీత, కోశాధికారిగా తాడిశెట్టి మురళీకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జిగా కావూరు శ్రీనివాసరావును నియమించారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

నిజాంపట్నం, న్యూస్‌టుడే : మునిరేడు గ్రామ ప్రజలకు శాశ్వత నీటి పరిష్కారం కూటమి ప్రభుత్వంలో సాధ్యపడిందని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం మంచినీటి పైపులైను నిర్మాణానికి భూమి పూజ చేశారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆయన సోదరుడు శివప్రసాద్ సూచనతో గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. డబ్ల్యూఎల్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు తాను వ్యక్తిగత నిధులు కొంత జోడించి పైపులైను నిర్మాణానికి చొరవ చూపారు.

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట లలితకుమారి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ దావూరి వెంకటలలితకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ అధికారులు కలిసికట్టుగా పారిశుద్ధ్య నిర్వహణపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీడీవో ఎస్.వి.రమణ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

బస్సును ఢీకొట్టిన బైక్.. యువకుడికి తీవ్ర గాయాలు

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టిన ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలంలోని గుళ్లపల్లి శివాలయం సమీపంలో చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న ప్రైవేట్ పాఠశాల బస్సు నుంచి విద్యార్థులు దిగుతున్న సమయంలో గుళ్లపల్లికి చెందిన శివ తన బైక్‌పై పొన్నపల్లి వెళుతూ బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఘటనలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆటోలో గ్రామంలోని ప్రైవేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. చెరుకుపల్లి పోలీసులు ఘటనపై వివరాలు నమోదు చేశారు.

బడిలో రూ. 25 వేల విలువైన వస్తువుల చోరీ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఓల్డ్ టౌన్ నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రూ.25 వేల విలువైన స్టీల్ వాటర్ ట్యాప్‌లు అపహరణకు గురయ్యాయి. ఉపాధ్యాయుల తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం బడికి రాగా మరుగుదొడ్లు, వాష్ బేషన్లు తదితర చోట్ల ట్యాప్‌లు లేవని విద్యార్థులు తెలిపారు. వెంటనే పరిశీలించగా 21 ట్యాప్‌లు, వంట గదిలోని ఉప్పు బస్తా లేదని గుర్తించి మున్సిపల్ కమిషనర్ సాంబశివరావుకు, పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాల ముందు గేటుకు తాళం వేశామని వెనుక గోడ దూకి దొంగ లోనికి వచ్చి ఉంటారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.



ప్రథమ వర్ధంతి

భౌతికంగా మీరు మా నుండి దూరమై సంవత్సరకాలం గడిచినమా, మీ మధురస్మృతులు, జ్ఞాపకాలు మరువలేకున్నాం. మీరు లేరన్న నిజాన్ని నేటికీ జీర్ణించుకోలేకపోతున్నాం. భగవత్సన్నిధిలో ఉన్న మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

జననం: 01-01-1936 మరణం: 16-07-2024

కీ॥శే॥ సూర్యదేవర జనాబాయి గారు
(W/o సూర్యదేవర కుటుంబరావు (లేటు))

కుమార్తె - అల్లుడు
నర్రా రామసంపూర్ణమ్మ - నర్రా వెంకటేశ్వరరావు
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

సంవత్సరీకం | ది. 06-07-2025 (ఆదివారం)న నగరం మండలం పమిడిమర్రు గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును.

సప్తమ పుణ్యతిథి



కీ॥శే॥ చావలి ఏకామ్రశర్మ గారు

తిథి : ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి)
వారం : ఆదివారం
తేది : 06-07-2025

త్రిమూర్తి స్వరూపులైన మాష్టారు
బ్రహ్మలా జ్ఞానాన్ని మాలో పెంపొందించి,
విష్ణువులా మమ్మల్ని రక్షించి,
శివుడిలా అజ్ఞానాన్ని తొలగించి,
మంచి చెడులను విశదీకరించి, మానవతా విలువలు,
సుద్దుణాల్ని మాకు పంచి, మా ప్రతి అడుగులో
మాకు తోడుగా ఉండిన మీరు భౌతికంగా
దూరమై ఏడు వసంతాలయినా
మీ మధురజ్ఞాపకాలతో మా హృదయంలో
మీరు ఎల్లవేళలా జీవించే ఉంటారు.

ఇట్లు: మీ ప్రియ శిష్యులు

తోట రాధాకృష్ణనాయుడు (ఆస్ట్రేలియా)

బండారు శేషతల్పశాయి, న్యాయవాది
అత్యున్నత న్యాయస్థానం, ఢిల్లీ. 98184 13501

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నేతలు

పేదల సంక్షేమమే ధ్యేయం

మార్టూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నేతలు తొండేపు ఆదినారాయణ, అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. మార్టూరులో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలు అందజేశారు. నేతలు కాకోలు వెంకటేశ్వర్లు, కామినేని జనార్దన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నేడు

మార్టూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బైండ్ల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాటూరి వైద్య కళాశాల సౌజన్యంతో ఈనెల 6న స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధి మధు శనివారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు శిబిరం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మిక ప్రవచనం

చీరాల, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనం స్వర్ణగేటు వద్ద ఉన్న లయన్స్ భవనంలో జరుగుతుందని పీఠం అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటరావు, ప్రసాదరావు తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉచితంగా రేబిస్ టీకాలు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైకుంఠపురంలో ఉన్న పశువైద్యశాలలో ఉదయం 9 గంటల నుంచి పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధ టీకాలు వేస్తున్నట్లు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టరు సజ్జా చిట్టిబాబు తెలిపారు. యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ పెంపుడు జంతువులకు టీకాలు వేయించుకోవాలని ఏడీఏ రావెల శ్రీనివాసరావు తెలిపారు. రేబిస్ ప్రబలకుండా చేపట్టే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

మార్టూరు, బల్లికురవ: మార్టూరు విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫీడర్ల మరమ్మతుల్లో భాగంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు డీఈఈ ఎం.సురేంద్రబాబు శనివారం తెలిపారు. మార్టూరు మండలంలోని కోలలపూడి, తాటివారిపాలెం, బొల్లాపల్లి, యద్దనపూడి మండలం గన్నవరం, యనమదల, బల్లికురవ మండలం చవటమాదిగపల్లి గ్రామాల్లో విద్యుత్తు ఉండదని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

సంతమాగులూరు, న్యూస్‌టుడే: ? స్థానిక చెరువు బజారు వీధిలో రెండు చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. అధికారులు వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, వినియోగంలోకి తేవాలి. – స్థానికులు, ఏల్చూరు

✔ తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం.
– పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, ఏల్చూరు

చినగంజాం, న్యూస్‌టుడే: ? పల్లెపాలెంలోని శ్రీరామాలయం ఎదుట వీధి దీపం అయిదు రోజులుగా వెలగడం లేదు. రాత్రులు ఇబ్బందిగా ఉంది. సమస్యను పరిష్కరించండి. – పి.సుబ్బారావు, పల్లెపాలెం

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపం సమస్యను పరిష్కరిస్తా. – కె.నాగేంద్రబాబు, గ్రామ కార్యదర్శి, పల్లెపాలెం

పైపుల లీకులకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయం వీధిలో పైపుల లీకులతో తాగునీరు రోడ్డుపైకి చేరడంతో వాహన చోదకులు, పాదచారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'నెల రోజులుగా తాగునీరు వృథా!' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి బాలిగ సురేంద్ర స్పందించారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బందితో పైపులకు మరమ్మతులు చేయించారు.

సరకు తరలేనా.. బెంగ తీరేనా?

❖ ఆరు బయటే పొగాకు నిల్వలు
❖ కొనుగోలుకు రైతుల ఎదురుచూపులు

యద్దనపూడి, మార్టూరు, న్యూస్‌టుడే

సుబ్బారావు.. కొనుగోలు కేంద్రం నుంచి నీకేమైనా సందేశం వచ్చిందా.. లేదు సత్యం.. నీకు.. నాదీ నీ పరిస్థితే.. ఇదీ మార్టూరు, యద్దనపూడి, చినగంజాం మండలాల్లోని నల్లబర్లీ పొగాకు రైతుల దుస్థితి. ఈ మూడు మండలాల్లోని కర్షకులు పంట విక్రయానికి సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. సరకును తరలించేందుకు సంబంధిత కొనుగోల కేంద్రాల వివరాల సమాచారం కర్షకుల ఫోన్‌లకు రాకపోవడంతో ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు.

పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరులో రెండు, ఇంకొల్లులో ఒకటి చొప్పున మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేంద్రాలు ఏర్పాటుచేసింది. రైతులు తమ వద్ద ఉన్న పొగాకు నిల్వలను యాప్‌లో నివేదించిన వెంటనే సందేశం రాగానే, రైతులు తమ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తరలించి, అమ్ముకుంటున్నారు. యద్దనపూడి, మార్టూరు, చినగంజాం మండలాల రైతులు యాప్ ద్వారా సమాచారం ఇచ్చినా వీరికి సరకు కొనుగోలు చేసేందుకు ఎలాంటి సమాచారం రాకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. యద్దనపూడి- 1366, మార్టూరు- 613, చినగంజాం- 282 మంది సీఎం యాప్‌లో తమ వివరాలు పొందుపరిచారు. యద్దనపూడిలో 1.15 లక్షల క్వింటాళ్లు, మార్టూరులో 26 వేలు, చినగంజాంలో 23 వేల క్వింటాళ్ల పంట ఉత్పత్తులు ఉన్నాయి. వీటిని కొనుగోలుచేసి భద్రపరిచేందుకు అనువైన గోదాములు ఖాళీగా లేకపోవడమే కేంద్రాల ఏర్పాటులో జాప్యం నెలకొంటుందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిణి చినగంజాం, మార్టూరు ప్రాంతాల్లో కేంద్రాల ఏర్పాటుకు పర్యటించినా ఇప్పటికి ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు.

యద్దనపూడి: వింజనంపాడులో రైతుల ఇంటి వద్ద పట్టలు కప్పిన పొగాకు బేళ్లు

ఆందోళన కలిగిస్తున్న చినుకులు

రైతులు పంట ఉత్పత్తులను పొలాల్లో, ఇళ్ల వద్దనే ఆరు బయట నిల్వ చేశారు. వానజల్లులు కురవడంతో చేసేదిలేక టార్పాలిన్ పట్టలు కప్పి, తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కానీ నిత్యం చినుకులు పడటంతో ఆందోళన చెందుతున్నారు. తమ సరకును త్వరితగతిన కొనుగోలు చేస్తే కొంతమేర భారం తగ్గుతుందని ఆశిస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే కొనుగోల కేంద్రాల ద్వారా తమ సరకును సేకరించాలని మూడు మండలాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చీరాల మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధా

పర్చూరు: కేసులు పరిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, జూనియర్ సివిల్‌జడ్జి శాంతి

లోక్‌అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

చీరాల, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌తో కేసులు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇరువురి పరస్పర అంగీకారంతో కేసులకు అప్పీలు లేదని సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా పేర్కొన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా శనివారం కోర్టు సముదాయంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. మొత్తం 1649 కేసులు పరిష్కారమయ్యాయని కోర్టు ప్రతినిధి తెలిపారు. వీటిలో సివిల్ 15, క్రిమినల్ 1628, పీఎల్‌సీలు ఆరు ఉన్నాయన్నారు. ప్రిసైడింగ్ అధికారులుగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎంవీ వాహిని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని వ్యవహరించారు. సభ్యులు వి.పావని, ఎంవీ రామారావు, ఎం.తారక రామారావు, ఎస్‌కే మహబూబ్ సుభాని, ఆరోగ్యరావు, మహేష్ పాల్గొన్నారు.

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి కోర్టు భవనాల సముదాయం వద్ద సీనియర్ సివిల్‌జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి బి.అఖిల ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. మొత్తం 1875 కేసులు పరిష్కారం కాగా, ఇందులో 29 సివిల్, 384 క్రిమినల్, రెండు భరణం, 1460 పెట్టీ కేసులు ఉన్నాయి. న్యాయవాదులు ఎం.డీ.రఫీ, సత్యవతి, మార్తు శ్రీను, ప్రణుగ్రీవాలరితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి: కక్షిదారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

పర్చూరు, న్యూస్‌టుడే: స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రశాంతి, జూనియర్ సివిల్‌జడ్జి పి.శాంతిలు 392 కేసులు పరిష్కరించారు. వీటిలో సివిల్ కేసులు-17, క్రిమినల్-85, మనోవర్తి కేసు ఒకటి, పెట్టీ-287, ప్రిలిటికేషన్ -2 పరిష్కరించిన వాటిలో ఉన్నాయి. బెంచి సభ్యులుగా పి.జాన్‌బాబు, కె.సాల్మన్, సీహెచ్ శ్రీరమణి, కె.ధనలక్ష్మి వ్యవహరించారు.

ఉత్తమ మార్కులతో బంగారు పతకం కైవసం

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో 2020-24 సంవత్సరంలో కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ చదివిన ప్రేక్ష పర్ణాన విశ్వవిద్యాలయం స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం కాకినాడ జేఎన్‌టీయూలో జరిగిన 11వ స్నాతకోత్సవంలో విద్యార్థినికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బంగారు పతకంతో కూడిన ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శనివారం కళాశాలలో జరిగిన అభినందన సభలో పర్ణానను కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రధానాచార్యుడు డాక్టర్ కె.జగదీష్‌బాబు, ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఇంద్రనీల్ అభినందించారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పతకం అందుకుంటున్న పర్ణాన

సచివాలయాల్లో అధికారుల తనిఖీ

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘాలకు కేటాయించిన 'పురమిత్ర' యాప్‌ను అన్ని సచివాలయాలు సమర్థంగా నిర్వహించాలని కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. రెండో సచివాలయం వద్ద యాప్ తోపాటు స్థానికంగా వీధుల వెంబడి వ్యాపారం నిర్వహించే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తెలుసుకున్నారు. మేనేజరు శ్రీదేవి, ఆర్‌ఏ అర్జునరావు తదితరులు వేర్వేరు సచివాలయాలను తనిఖీ చేశారు.

సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోండి

మార్టూరు, న్యూస్‌టుడే: మండల వెలుగు కార్యాలయంలో సూర్యఘర్ పథకంపై శనివారం గ్రామసంఘాల అధ్యక్షులు, వీవోఏలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ పథకంలో అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీఎంలు శ్రీనివాసరెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

నాడు ఆహ్లాదకరం... నేడు దయనీయం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం అనమనమూరులో గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.5 లక్షలతో మినీ పార్కు నిర్మించారు. గ్రామంలోని అంకమ్మ తల్లి దేవాలయం ముందు ఏర్పాటు చేసిన ఈ పార్కును చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఉండేది. పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లతో గుడికి వచ్చే భక్తులు కొద్దిసేపు సేదతీరేందుకు ఎంతో ఉపయోగపడేది. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పార్కు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. దీంతో పూర్తిగా పాడైపోయింది. లోపల అంతా చిల్లచెట్లు పెరిగిపోయాయి. స్థానిక సర్పంచి కొద్దిరోజుల క్రితం చిల్లచెట్లను తొలగించారు. ఉపాధిహామీ శాఖ అధికారులు స్పందించి నిధులు అందిస్తే పార్కును అభివృద్ధి చేస్తానని సర్పంచి తెలిపారు.

అనమనమూరులో పాడైపోయిన పార్కు

పారిశుద్ధ్యం అధ్వానం.. జనం ఆగమాగం

కాలువలో నుంచి రోడ్డుపైకి వస్తున్న మురుగు

పట్టణంలోని విఠల్‌నగర్‌లో అధ్వాన పారిశుద్ధ్యంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి సచివాలయం వీధిలో రెండు చర్చిలు ఉన్నాయి. ఆదివారం అక్కడికి పెద్దసంఖ్యలో విశ్వాసులు వస్తుంటారు. రోజులు తరబడి మురుగునీరు రహదారిపై నిలవటంతో స్థానికులు, విశ్వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దండుబాట ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉంది. ... వలు పూడిక తీయించాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చీరాల

తీరిన చివరి మజిలీ కష్టాలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని అలవలపాడు హిందూ శ్మశాన వాటిక చిల్లచెట్లు, జమ్ముతో నిండి ఉండటంతో లోపలికి వెళ్లడానికి వీల్లేని పరిస్థితి ఉండేది. దీంతో అంత్యక్రియలకు ఇబ్బందులు పడేవారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యను మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు దృష్టికి గ్రామ తెదేపా నాయకులు కోమటి ప్రసాద్ తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రుద్రభూమి మరమ్మతులకు ఆదేశించారు. రూ.6 లక్షలతో 80 సెంట్ల విస్తీర్ణం గల శ్మశానవాటికలో చిల్లచెట్లు తొలగించి, నాలుగు అడుగుల మేర మట్టితోలి, చదునుచేశారు. రుద్రభూమి మరమ్మతులకు ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో చివరి మజిలి కష్టాలు తీరడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాగుచేసిన అనంతరం శ్మశానవాటిక

చోదకుడికి గాయాలు

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: ముందు వెళుతున్న వాహనాన్ని వెనుక నుంచి మరో వాహనం ఢీకొన్న సంఘటనలో చోదకుడు ఎస్.చంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. క్యాబిన్‌లో ఇరుక్కోగా పోలీసులు రక్షించి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన శనివారం వేకువజామున రెండు గంటల సమయంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. హైదరాబాద్ నుంచి చెన్నైకు మందుల లోడుతో వెళుతున్న బొలేరో చక్రాయపాలెం శివారు శాంతినగర్ రెస్టారెంట్ వద్దకు రాగానే ముందు వెళుతున్న వాహనం వేగాన్ని గమనించక ఢీకొట్టింది. దీంతో బొలేరో క్యాబిన్ ధ్వంసమైంది. అందులో చోదకుడు చంద్రం ఇరుక్కున్నాడు. పోలీసులు కాపాడి కిందకు దించారు.

ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ

పర్చూరు: స్థానిక ఎంపీయూపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన చిమటా వెంకటేశ్వర్లు శనివారం ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయిని పి.నాగమణి తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

కారంచేడు, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు ఎన్.వాసుబాబు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ వాసుబాబు మాట్లాడుతూ మండలంలో జరిగే ఉపాధిహామీ పనుల్లో క్షేత్ర సహాయకులు సక్రమంగా పనులు చేపట్టకపోవటంతో పాటు మస్తర్లు అధికంగా వేస్తున్నారని, దీనిపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు మాట్లాడారు. ఎంపీడీవో కె.నేతాజీ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

చీరాల, న్యూస్‌టుడే: మంచి ప్రణాళిక, కష్టపడటం ఒక్కటే ఉన్నత శిఖరాలకు చేరటానికి మార్గాలని వీఆర్ఎస్, వైఆర్ఎన్ కళాశాల అకడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం శనివారం కళాశాలలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ రాధాకుమారి, జనరల్ మేనేజర్ దానయ్య, డాక్టర్ సత్యనారాయణ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

నామ్ రోడ్డులో నిర్మాణానికి అడ్డుకట్ట

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని తహసీల్దార్ జి.శ్రీచరణ్ అన్నారు. నామ్ రహదారి వెంబడి రహదారి పోరంబోకు భూమిలో జరుగుతున్న నిర్మాణాన్ని ఆర్ఐ రామారావు, వీఆర్వో బాషాతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టిన కట్టడాలను చూశారు. తక్షణం ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని వీఆర్వోకు సూచించారు.

దాడి.. నలుగురిపై కేసు

చినగంజాం, న్యూస్‌టుడే: దివ్యాంగుడైన మామపై దాడి చేసిన కేసులో కోడలితో మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శీలం రమేశ్ అందించిన వివరాల ప్రకారం.. . పూలవారిపాలేనికి చెందిన బొప్పన సుబ్బారావు దివ్యాంగుడు. అతని కోడలు అశ్విని, ఆమె తల్లి తరపు బంధువులు అంకమ్మరాజు, శైలజ, భూలక్ష్మిలు గత నెల 5న ఇంట్లోనే సుబ్బారావుపై దాడి చేశారు. సోమవారం స్పందనలో అతను నలుగురిపై ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'రైతులను మోసం చేసిన బాబు'

పావులూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: మోసానికి ప్రతిరూపం చంద్రబాబు అని మాజీ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శనివారం పావులూరులో జరిగిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ నియోజకవర్గస్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఏడాది కూటమి పాలన, చంద్రబాబు హామీల అమలుపై నాగార్జున ప్రసగించారు. రైతులను, సామాన్య ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేళ్లు కట్టేటప్పుడు ప్రమాణాలు పాటించాలి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రైతులు తేమ శాతం 20 లోపు ఉండే విధంగా బేళ్లు కట్టుకోవాలని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి సూచించారు. పంగులూరులో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోళ్లను ఆయన శనివారం పరిశీలించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు పొగాకును గ్రేడింగ్ చేసుకొని, గ్రేడ్‌ల వారీగా చెక్కులు కట్టుకోవడం ద్వారా అధిక ధరకు అమ్ముకోవచ్చని సూచించారు. జనకవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో రావూరి లక్ష్మి పాల్గొన్నారు.

పొగాకును పరిశీలిస్తున్న సుబ్బారెడ్డి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పర్చూరు, యద్దనపూడి, మార్టూరు, కారంచేడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పర్చూరు మండలం ఎడారిపల్లె గ్రామంలో ఎస్సై జీవీ చౌదరి, కారంచేడు మండలం స్వర్ణలో ఎస్సై ఖాదర్‌బాషా, యద్దనపూడి మండలం చింతపల్లిపాడులో ఎస్సై రత్నకుమారి, మార్టూరు మండలం కోనంకిలో ఎస్సై సైదాలు పల్లె నిద్ర నిర్వహించారు.

శ్లాబ్ పనులు పరిశీలన

బల్లికురవ: గుంటుపల్లి సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విశ్వవిద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. శనివారం మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం చేపట్టారు. పనులను బాపట్ల జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగజ్యోతి, సమగ్ర ఇంజినీర్ రాజన్ పరిశీలించారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్ల పంపిణీ

చీరాల: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ఆర్‌పీఎం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు అందజేశారు. సంఘం అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు అడిగిన వెంటనే రూ.27 వేల విలువైన 300 ప్లేట్లను అందజేశామన్నారు.

ఆర్టీసీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి: ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ నేత కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం రెండోరోజు డిపో గ్యారేజి వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. శంకర్రావు, ఝూన్సీ పాల్గొన్నారు.

నేడు రామకూరు కొండపై తొలి ఏకాదశి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామకూరు కొండపై వేంచేసి ఉన్న బాలాత్రిపురసుందరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని తిరునాళ్లకు ఏర్పాట్లు చేశారు. ఉదయం గిరిప్రదక్షిణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈవో కె.సుబ్బారావు, అర్చక స్వామి వెంకటేష్ శర్మ తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 30 వేలు మంది భక్తులు పాల్గొంటారని అంచనాతో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గ్రామస్థులు, దాతల సహకారంతో మధ్యాహ్నం అన్నసంతర్పణ జరుగుతుందని చెప్పారు.

సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకిలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్, కేవీఎల్‌డీ.ప్రసాద్, ఖాదర్‌బాషా, నాగూర్‌వలి, మేకల రమణయ్య పాల్గొన్నారు.

వీధుల వెంబడి చెత్త వేయవద్దు

గోపాలపురం(అద్దంకి): గ్రామాల్లో పేరుకుంటున్న చెత్త అంశాన్ని స్థానిక సిబ్బంది తేలిగ్గా తీసుకోవద్దని ఉప ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. గోపాలపురం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శనివారం ఆయన పర్యటించారు. వీధుల్లో చెత్త వేయరాదని ప్రజలకు వివరించారు.

సమ్మె నోటీసు అందజేత

వేటపాలెం: కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 9న దేశవ్యాప్త సమ్మె జరగనుంది. దీనిలో తాము భాగస్వామ్యం కావాలని దేశాయిపేట, వేటపాలెం పంచాయతీ కార్మికులు నిర్ణయించుకున్నారు. ఈమేరకు ఆయా పంచాయతీ కార్యదర్శులకు శనివారం నోటీసులు అందజేశారు. ఎన్. బాబూరావు ఉన్నారు.

20 మందికి వైద్యపరీక్షలు

నాగులపాడు(అద్దంకి), న్యూస్‌టుడే:నాగులపాడులో 20 మంది స్థానికులకు హెచ్ఐవీ/ఎయిడ్స్, సిఫిలిస్ పరీక్షలు, హెపటైటిస్ బీ, సీ రక్తపరీక్షలు నిర్వహించారు. మేదరమెట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి హరికృష్ణ, రమేష్, ఓబుల్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా సహకార దినోత్సవం

పావులూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పావులూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘ కార్యాలయం ఆవరణలో పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు.

నిత్యావసరాల పంపిణీ

అద్దంకి: శింగరకొండ వృద్ధాశ్రమంలో జీవితబీమా ఉద్యోగులు శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఉద్యోగుల సంఘం ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా ఇది నిర్వహించారు. బధిరుల ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు, స్టేషనరీ అందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సింగరాయకొండ బ్రాంచ్, ప్రకాశం జిల్లా
ఫోన్: 98531 43606,
E-mail : Ubin080592@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI Act, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ–పూచీదారు(లు) :
1. శ్రీ కొట్టె జాలయ్య, తండ్రి: కొట్టె వీరరాఘవులు, హెచ్.నెం. 1–121, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101. 2. శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: తన్నీరు వెంకటేశ్వర్లు, శ్రీరామ్‌నగర కాలనీ, పద్దేపాలెం, సింగరాయకొండ గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101.
డియర్ సార్ / మేడమ్
తేది.24.06.2025న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సింగరాయకొండ బ్రాంచ్ / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. ఎన్.పి.ఏ. తేది. 21.04.2019
బకాయి మొత్తం తేది. 31.05.2025 నాటికి రూ. 8,50,941.00/- (అక్షరాల ఎనిమిది లక్షల యాభై వేల తొమ్మిది వందల నలభై ఒకటి రూపాయలు మాత్రమే).
తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం, కనుమల్ల గ్రామం, సర్వేనెం. 68/1 లో 411.4 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: టి. వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు: ఆత్తంటి నాగేంద్రరావు యొక్క స్థలం, పడమర: ఓవి రోడ్డు నుండి కనుమల్ల రోడ్డు కొంతవరకు మరియు గోపిరెడ్డి కృష్ణరెడ్డి యొక్క స్థలం కొంతవరకు, ఉత్తరం: 20 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: మట్ట వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల యొక్క స్థలం.

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ–పూచీదారు(లు) :
1. M/s. లవ్‌లీ ఫ్యాషన్, ప్రొప్రయిటర్: యస్‌కె. మస్తాన్ వలి, 12/1/48, వెంకటనారాయణ బజార్, కందుకూరు టౌన్ & మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. 2. శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్, మాచవరం గ్రామం, కందుకూరు మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. 3. శ్రీ బోడపాటి నవీన్‌బాబు, తండ్రి: బి. నరసింహారావు, హెచ్.నెం. E–A2, 200/2/6, జెడ్‌పి కాలనీ, ఒంగోలు–523001. 4. శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్, 1–74, చిరుకూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, పిన్ 523271.
డియర్ సార్ / మేడమ్
తేది. 27.06.2025న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సింగరాయకొండ బ్రాంచ్ / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. ఎన్.పి.ఏ. తేది. 31.01.2020
బకాయి మొత్తం తేది. 31.05.2025 నాటికి రూ. 16,60,461.00/- (అక్షరాల పదహారు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై ఒకటి రూపాయలు మాత్రమే).
తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి
ఐటమ్ నెం. 1: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ఫ్లాట్ నెం. 4, సర్వేనెం. 751 లో 242 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: తానికొండ లక్ష్మీనారాయణ ఫ్లాట్ నెం. 7, విస్తీర్ణం 36 అ॥లు, పడమర: 16 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, ఉత్తరం: షేక్ ఫాతిమా ఫ్లాట్ నెం 3, విస్తీర్ణం 60.6 అ॥లు, దక్షిణం: కాకుమాను తిరుపాలు స్థలం, విస్తీర్ణం 60.6 అ॥లు.
ఐటమ్ నెం. 2: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ఫ్లాట్ నెం. 39, సర్వేనెం. 746,748,749 లో 213 8/9 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 34 అ॥లు, పడమర: పత్తిపాటి రామారావు స్థలం, ఫ్లాట్ నెం. 36, విస్తీర్ణం 20.6 అ॥లు, ఉత్తరం: కుట్టుబోయిన సామ్రాజ్యం ఫ్లాట్ నెం.37, విస్తీర్ణం 70 అ॥లు, దక్షిణం: ఓరుగంటి వెంకటరావు యొక్క స్థలం, విస్తీర్ణం 70 అ॥లు.
ఐటమ్ నెం. 3: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఫ్లాట్ నెం. 31, సర్వేనెం. 632/2 లో 272 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 38 స్థలం, విస్తీర్ణం 36 అ॥లు, పడమర: 18 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, ఉత్తరం: వల్లపనేని సుబ్బరత్నమ్మ ఫ్లాట్ నెం. 30, విస్తీర్ణం 68 అ॥లు, దక్షిణం: ఫ్లాట్ నెం. 32, విస్తీర్ణం 68 అ॥లు.

మీరు లోను అసలు / వాయిదా / మరియు వడ్డీ లేదా ఆ రెండూ కట్టని కారణంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం లోను అకౌంట్ను ఎన్.పి.ఏ.గా వర్గీకరించడమైనది. పైన చెప్పబడిన మీలో నెంలు వారు ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సహ – పూచీదారు(లు) మా నుండి ఋణాలు పొంది ఉన్నారు. కావున సదరు ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న బకాయిలను నోటీసు తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సర్ఫేసి యాక్ట్ 2002లో సెక్షన్ 13(4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు. సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము & వడ్డీ & ఖర్చులు మొ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును సదరు తేదీ తదుపరి అట్టి అవకాశం ఉండదు.

తేది : 05.07.2025
ప్రదేశము : సింగరాయకొండ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్



● పునరుద్ధరించిన జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్‌ఎస్‌ఏబీ) అధిపతిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ తన జాతీయ భద్రతా బోర్డును పునర్ నిర్మించింది.)
జ: అలోక్ జోషి (RAW మాజీ అధిపతి)

మాదిరి ప్రశ్నలు

● ఏ ప్రమాదకరమైన పురుగుమందును ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల నిషేధించడంపై భారత్ వ్యతిరేకత వ్యక్తం చేసింది? (ఇటీవల జెనీవాలో జరిగిన బీఆర్‌ఎస్ (బాసెల్, రోటర్‌డామ్, స్టాక్‌హోమ్) కన్వెన్షన్స్ సమావేశాల్లో ఈ పురుగు మందును నిషేధించాలని అనేక దేశాలు వాదించాయి.)
జ: క్లోర్‌పైరిఫోస్

● కేర్ ఎడ్జ్ రేటింగ్స్ స్టేట్ ర్యాంకింగ్ 2025లో ఏ మూడు రాష్ట్రాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి?
జ: మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక

హరిత సమాచారం

● అటవీ సంరక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా ఏ రాష్ట్రం ఏఐ ఆధారిత రియల్-టైమ్ ఫారెస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది?
జ: మధ్యప్రదేశ్

● ఏ రోజు నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేందుకు ఆధార్ ఆధారిత ఓటీపీని తప్పనిసరి చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది?
జ: 2025, జులై 15

మాక్ కౌన్సెలింగ్ 2025
ఈఏపీసెట్
నీట్

జన స్థిరీకరణకు జాతీయ వ్యూహాలు!

భారతదేశంలో జనాభా విధానాలు
(జనాభా స్థిరీకరణలో ప్రణాళికలు-నీతిఆయోగ్ పాత్ర)

ఆర్థికాభివృద్ధిలో జనాభా, మానవ వనరులకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. మానవులు ఉత్పత్తి చేయడంతోపాటు దాన్ని వినియోగించుకుంటారు. భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా విస్ఫోట దశలో ఉన్నాయి. అందుకే జనాభా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

జనాభా పెరుగుదల నియంత్రణ: జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, జనాభాను స్థిరీకరించడం, ఆరోగ్య సంరక్షణను పెంచడం, తల్లీ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం.

కుటుంబ నియంత్రణ: గర్భ నిరోధక పద్ధతులను ప్రోత్సహించడం, కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించడం.

సామాజిక, ఆర్థిక అభివృద్ధి: విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

భారతదేశ జనాభా విధానాల పరిణామం, పంచవర్ష ప్రణాళికలు: స్వాతంత్ర్యానికి ముందే భారతదేశంలో పెరుగుతున్న జనాభా సమస్యకు పరిష్కారాలను రూపొందించే ప్రయత్నాలు జరిగాయి.

రాధాకమల్ ముఖర్జీ కమిటీ (1940): 1921 తర్వాత వేగంగా పెరుగుతున్న జనాభాను అరికట్టడానికి, పరిష్కారాలను సూచించేందుకు 1940లో సామాజిక శాస్త్రవేత్త రాధాకమల్ ముఖర్జీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక కమిటీని నియమించింది. అది జనాభా పెరుగుదల రేటును తగ్గించడానికి స్వీయనియంత్రణ, చౌకైన, సురక్షితమైన జనన నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించాలని సిఫార్సు చేసింది.

◆ 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే జనాభా నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ విషయంలో ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ నిలిచింది. ఈ కార్యక్రమం కుటుంబ నియంత్రణ కోసం సహజ పరికరాల వాడకాన్ని నొక్కి చెప్పింది. ◆ 2వ ప్రణాళికలో విద్య, పరిశోధన దిశగా అభివృద్ధి జరిగింది. క్లినికల్ విధానాన్ని ప్రోత్సహించింది. ◆ 3వ ప్రణాళికలో 1965లో పురుషులు, స్త్రీలు ఇద్దరికీ స్టెరిలైజేషన్ (సంతానరహిత క్రియ) పద్ధతి ప్రవేశపెట్టారు. కుటుంబ నియంత్రణ విభాగం అనే స్వతంత్ర విభాగం ఏర్పాటైంది. ◆ 4వ ప్రణాళికలో అన్ని రకాల జనన నియంత్రణ (సంప్రదాయ + ఆధునిక) పద్ధతులను ప్రోత్సహించారు. ◆ 5వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని 1976, ఏప్రిల్ 1న ప్రకటించారు. ◆ 6, 7, 8వ ప్రణాళికల్లో దీర్ఘకాలిక జనాభా లక్ష్యాలను నిర్ణయించడం ద్వారా జనాభా నియంత్రణ ప్రయత్నాలు జరిగాయి. ◆ జనతా ప్రభుత్వ కాలంలో కుటుంబ నియంత్రణ శాఖను కుటుంబ సంక్షేమ శాఖగా మార్చారు. ◆ 9వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన ముసాయిదా ఆధారంగా 2000, ఫిబ్రవరిలో కొత్త జాతీయ జనాభా విధానం రూపొందింది. ◆ 10వ ప్రణాళికలో పేర్కొన్న విస్తృత అభివృద్ధి ఎజెండాలో భాగంగా అనేక కీలక జనాభా సంబంధిత లక్ష్యాలపై దృష్టి పెట్టింది. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, మాతా, శిశు ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడం మొదలైనవి. 2001-2011 మధ్య దశాబ్ది జనాభా పెరుగుదల రేటును 16.2%కు తగ్గించడం ఈ ప్రణాళిక లక్ష్యం. ◆ 11వ పంచవర్ష ప్రణాళిక జనాభా, ఆరోగ్యానికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాల్లో సామాజికవృద్ధిపై దృష్టి సారించింది. సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా మాతా శిశు మరణాల రేటును తగ్గించడం, పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరిచే ప్రయత్నం చేసింది. ◆ 12వ ప్రణాళిక జనాభా స్థిరీకరణ ప్రయత్నాలను విస్తృత సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యాల్లోకి అనుసంధానించడంపై దృష్టి పెట్టింది.

“జనాభా పెరుగుదలను నియంత్రించడం, ఆరోగ్య సంరక్షణ పరిస్థితులను మెరుగుపరచడం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడమే దేశంలో జనాభా విధానాల ప్రధాన లక్ష్యం.”

దేశ జనాభా పరిమాణం, కూర్పును ప్రభావితం చేయడానికి అమలుచేసే ప్రభుత్వ చర్యలే జాతీయ జనాభా విధానాలు. జనాభా సవాళ్లను పరిష్కరించడం, సంతానోత్పత్తి, మరణాలు, వలసలు మొదలైన అంశాలను నియంత్రిస్తూ స్థిరమైన అభివృద్ధిని సాధించడమే వీటి లక్ష్యం. ప్రస్తుతం భారత్‌లో అనేక ఆర్థిక, సామాజిక సమస్యలకు అత్యధిక జనాభానే మూల కారణంగా, అతిపెద్ద సమస్యగా మారింది. అయితే దేశ జనాభా అదుపు కోసం స్వాతంత్ర్యానికి ముందు నుంచే చర్యలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్థిరీకరణే ధ్యేయంగా రెండు జనాభా విధానాలు రూపొందాయి. జనాభాను అభిలషణీయ జాతీయ సంపదగా మార్చేందుకు జరిగిన ఈ ప్రయత్నాలు, వాటిలోని ముఖ్యాంశాలు, చేపట్టిన కార్యక్రమాలు, ఉద్దేశాల గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. దీనికి సంబంధించి నీతిఆయోగ్ తీసుకుంటున్న చర్యలు, దేశంలో సంతానోత్పత్తి రేటులో మార్పుల ప్రభావాలను అర్థం చేసుకోవాలి.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

భారతదేశంలో జనాభా విధానాలు

మొదటి జనాభా విధానం: 1976, ఏప్రిల్ 1న ప్రవేశపెట్టారు. జనాభా, సంతానోత్పత్తిని నియంత్రించడం దీని లక్ష్యం. జనాభా పెరుగుదలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి సమగ్ర ప్రయత్నం.

ముఖ్యాంశాలు:

కుటుంబ నియంత్రణపై దృష్టి: జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, ముఖ్యంగా స్టెరిలైజేషన్‌పై దృష్టి పెట్టింది.

చట్టబద్ధ వివాహ వయసు పెంపు: బాలికల చట్టబద్ధమైన వివాహ వయసు 18 ఏళ్లకు, బాలుర వివాహ వయసు 21 ఏళ్లకు పెంచడం దీని లక్ష్యం.

స్త్రీ విద్యను ప్రోత్సహించడం: అన్ని రాష్ట్రాల్లో మహిళల విద్యాస్థాయి పెంపొందించే చర్యలు తీసుకున్నారు.

ద్రవ్య ప్రోత్సాహకాలు: స్టెరిలైజేషన్ చేయించుకున్న వ్యక్తులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం: రాష్ట్రాలకు కేంద్ర సహాయ పరిమాణాన్ని నిర్ణయించడంలో జనాభాను ఒక ప్రమాణంగా చేశారు.

ప్రచారాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రాచుర్యానికి వివిధ రకాల మాధ్యమాలను ఉపయోగించారు.

జనాభా విద్య: అధికారిక విద్యావ్యవస్థలో జనాభా విద్యను ప్రవేశపెట్టారు.

NITI Aayog

జాతీయ జనాభా విధానం-2000

ఇది కేంద్ర ప్రభుత్వ రెండో జనాభా విధానం. 2000, ఫిబ్రవరి 15న ప్రకటించారు. వివిధ సామాజిక జనాభా లక్ష్యాల ద్వారా 2045 నాటికి జనాభా పెరుగుదలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

తాత్కాలిక లక్ష్యం: జనన నియంత్రణ పరికరాలను సులభంగా సరఫరా చేయడాన్ని ఇందులో చేర్చారు. అంతేకాకుండా ఆరోగ్య రక్షణ చట్టాన్ని అభివృద్ధి చేయడం, ఆరోగ్య కార్యక్రమాల నియామకాలను పొందుపరిచారు.

మధ్యకాలిక లక్ష్యం: 2010 నాటికి మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్‌ఆర్‌)ను 2.1 భర్తీ స్థాయికి తగ్గించడం.

దీర్ఘకాలిక లక్ష్యం: 2045 నాటికి జనాభా స్థిరీకరణ లక్ష్యాన్ని సాధించడం.

జనాభా విధానం ముఖ్య లక్షణాలు: ★ పునరుత్పత్తి, ఆరోగ్య సేవల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను సాధించడంతో పాటు స్వచ్ఛంద, సమాచారంతో కూడిన ఎంపికలను బలోపేతం చేయడం. ★ 14 ఏళ్ల వయసు వరకు పాఠశాల విద్య ఉచితంగా, నిర్బంధంగా అమలుచేయడం. బాలబాలికల డ్రాపౌట్ రేటును తగ్గించడం. ★ దేశంలో శిశుమరణాల రేటును ప్రతి 1000 సజీవ జననాలకు 30 కంటే తక్కువగా చేయడం. ★ ప్రసూతి మరణాల రేటు (ఎం.ఎం.ఆర్.)ను లక్ష జననాలకు 100 కంటే తక్కువ చేయడం. ★ టీకా ద్వారా నివారించగలిగే వ్యాధుల నుంచి పిల్లలందరికీ సార్వత్రిక రోగ నిరోధక శక్తి సాధించడం. ★ బాలికల్లో 20 సంవత్సరాలపైనే వివాహాన్ని ప్రోత్సహించాలని సూచించడం. ★ 80% సంస్థాగత ప్రసవాలు, 100% శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా ప్రసవాలు జరిగేలా చూడటం. ★ విస్తృతశ్రేణి ఎంపికల్లో సంతానోత్పత్తి నియంత్రణ, గర్భనిరోధక కోసం సమాచారం/కౌన్సెలింగ్, సేవలను సార్వత్రికంగా అందుబాటులోకి తీసుకురావడం. ★ పునరుత్పత్తి, శిశు ఆరోగ్య సేవల్లో భారతీయ వైద్య వ్యవస్థ (ఆయుష్)ను సమగ్రపరచడం. ★ నియోజకవర్గాల పునర్విభజన మరో 25 ఏళ్ల (2026) వరకు 1971 సెన్సస్ ప్రాతిపదికన కొనసాగేలా చేయడం.

జనాభా నియంత్రణలో నీతిఆయోగ్ పాత్ర: భారతదేశంలో విధానాల మేధో సంస్థ అయిన నీతి ఆయోగ్ కుటుంబ నియంత్రణ, సంబంధిత సామాజిక నిర్ణయాధికారాలకు వ్యూహాలు, సిఫార్సులను అభివృద్ధి చేయడం ద్వారా జనాభా స్థిరీకరణ ప్రయత్నాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

రచయిత: పమరవల్లి రమణయ్య

ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

చీరాల: ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ నెరవేర్చనున్నట్లు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం చీరాల బస్టాండ్‌ను పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి, బస్సుల సమయపాలన, సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ప్రతి బస్టాండ్‌ను పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. చీరాల బస్టాండ్ నిర్వహణ బాగుందని కితాబునిచ్చారు. అక్కడక్కడ శ్లాబ్ దెబ్బతిందని, దీనికి త్వరలో మరమ్మతులు చేపడతామన్నారు. ఆర్టీసీ డీఎం జె.శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిమ్స్‌కు నేరుగా బస్సు ఏర్పాటు చేయండి.. సురేష్‌రెడ్డిని భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎయిమ్స్‌కు నేరుగా బస్సు ఏర్పాటు చేయాలని, కొన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. మువ్వల వెంకట రమణారావు, బి.హేమంత్‌కుమార్, అరవపల్లి కుమార్, భవానీ, చంద్ర, సర్విశెట్టి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

కువైట్‌లో ఉద్యోగ అవకాశాలు

బాపట్ల, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు కువైట్‌లో ఉద్యోగ అవకాశాల కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ సిరామిక్, ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ లేదా సీలింగ్ పనుల్లో ఐటీఐ, డిప్లొమో చేసి మూడేళ్ల పని అనుభవం ఉన్నవారు నైపుణ్యం వెబ్ పోర్టల్‌లో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ బయోడేటాను నైపుణ్యాభివృద్ధి సంస్థకు ఈమెయిల్ ద్వారా పంపించాలని పేర్కొన్నారు. ఈ నెల 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము, బాపట్ల కలెక్టరేట్, బాపట్ల
లెటర్ నెం. పి.డి.యస్./3/7/స్టేజి-2 /2025-27 తేది: 03-07-2025

స్టేజ్-2 టెండర్ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ బాపట్ల జిల్లాలోని నాలుగు మండల స్థాయి స్టాక్ పాయింట్ గోదాములు అయిన 1.అద్దంకి, 2.బాపట్ల, 3.మార్టూరు మరియు 4 పర్చూరు నుండి సదరు స్టాక్ పాయింట్లకు అనుసంధానము చేయబడిన మండలములలో గల చౌకదారుల దుకాణములకు, గ్రామ సచివాలయాలకు మరేదైనా నిర్ణయించబడు ప్రదేశాలకు ప్రజా పంపిణి వ్యవస్థ కింద నిత్యావసర సరుకులు, మధ్యాహ్నం భోజన పథకము బియ్యము మరియు కాలానుగుణంగా ప్రవేశపెట్టే మరే ఇతర ప్రభుత్వ పథకం కింద అయినా రెండవ దశ రవాణా చేయుటకు 2025-2027 సంవత్సరమునకు అనగా కొత్త కాంట్రాక్టర్ ఎన్నిక కాబడిన తేది నుండి 31-3-2027 వరకు ఆన్లైన్ టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరములు	తేదీ	సమయము
1	ఆన్లైన్ నందు అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకునే తేదీ సమయము	07-07-2025	ఉదయం 10.30 గం.ల నుండి
2	ఆన్లైన్ నందు అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకునే ఆఖరు (ముగింపు) తేది మరియు సమయం	16-07-2025	మధ్యాహ్నం 12.00 గం.ల వరకు
3	ఆన్లైన్ నందు అప్లికేషన్ సమర్పించుటకు ఆఖరు (ముగింపు) తేది మరియు సమయం	16-07-2025	మధ్యాహ్నం: 02.00 గం.ల వరకు
4	టెక్నికల్ (సాంకేతిక) బిడ్డును ఓపెనింగ్ తేది మరియు సమయం	17-07-2025	మధ్యాహ్నం: 02.30 గం.లకు
5	ఫైనాన్షియల్ (ఆర్థిక) బిడ్డును ఓపెనింగ్ తేదీ మరియు సమయం	18-07-2025	ఉదయం: 11.00 గం.లకు

పూర్తి వివరములు మరియు టెండర్ ఫారము పొందుటకు గాను https://apeprocurement.gov.in నందు వివరములను పొందగలరు.

ఎటువంటి కారణం తెలుపకుండా ఈ "ఈ" టెండర్లను పూర్తిగా గాని, పాక్షికముగా గాని రద్దు చేయుటకు తిరస్కరించుటకు మరియు కొత్తగా టెండర్లు పిలుచుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, బాపట్ల వారికి పూర్తి అధికారం కలదని తెలియజేయడమైనది.

కలెక్టర్ & సంయుక్త కలెక్టర్ (ఏ/సి),
బాపట్ల జిల్లా

10,726 కేసుల పరిష్కారం
మెగా లోక్‌అదాలత్‌లో రికార్డు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌కు భారీ స్పందన లభించింది. మూడు నెలల అనంతరం జరగడంతో కక్షిదారులు రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకున్నారు. న్యాయసేవాధికార సంస్థ శనివారం సాయంత్రం తెలిపిన వివరాల ప్రకారం.. తొలిసారిగా జిల్లాలో అత్యధిక స్థాయిలో 1,069 సివిల్, 9,580 క్రిమినల్ కేసులు పరిష్కరించడం గమనార్హం. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్ చక్రవర్తి జిల్లా కోర్టులో లోక్‌అదాలత్‌లను ప్రారంభించారు. కక్షిదారులకు పూర్తిస్థాయిలో మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చిన్నచిన్న కేసులనూ రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే సమాజానికి కూడా మంచిదని హితవు పలికారు. లోక్‌అదాలత్‌లో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కూడా పాల్గొన్నారు. కేసుల విచారణ జరుగుతున్న తీరును పరిశీలించి, పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు వీపీఎల్ సత్యవతి, వై.నాగరాజ, సీహెచ్ వెంకటనాగశ్రీనివాసరావు, ఆర్.శరత్‌బాబు, కె.నీలిమ, షమ్మి పర్వీన్ సుల్తానా బేగం తమ కోర్టుల్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించారు. మిగిలిన న్యాయస్థానాల్లో ఉన్న న్యాయమూర్తులు వారి పరిధిలోని కేసులను పరిష్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ్‌చక్రవర్తి, లోక్ అదాలత్ కార్యదర్శి జియావుద్దీన్‌లు పర్యవేక్షించారు.

కేసు పరిష్కరిస్తున్న జిల్లా ప్రధాన జడ్జి సాయికల్యాణ్ చక్రవర్తి

❖ 2022లో ఓ ఉపాధ్యాయుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ. 1.10 కోట్ల పరిహారాన్ని బీమా సంస్థ చెల్లించేలా న్యాయమూర్తులు ఉత్తర్వులిచ్చారు.
❖ రాష్ట్రస్థాయిలో కేసుల పరిష్కారంలో గుంటూరు జిల్లాకు రెండోస్థానం దక్కినట్టు తెలిసింది. ❖ టాటా బీమా సంస్థ అత్యధికంగా 45 వాహన ప్రమాద కేసులను పరిష్కరించుకుని బాధితులకు రూ. 6 కోట్ల నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ❖ నేషనల్, న్యూఇండియా బీమా కంపెనీలు కూడా అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించుకున్నాయి. ❖ అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంతో కక్షిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

చనిపోతున్నానంటూ.. వాయిస్ మెసేజ్
స్పందించి ప్రాణాలు కాపాడిన ఎస్సై

వేటపాలెం: చనిపోతున్నానంటూ పోలీసులకు వాయిస్ మెసేజ్ పెట్టిన మహిళను పోలీసులు కాపాడారు. ఈ ఘటన మండలంలోని చల్లారెడ్డిపాలెంలో శనివారం చోటు చేసుకుంది. కొణిజేటినగర్‌కి చెందిన పొట్లూరి నందిని భర్త గణపతి, ఇద్దరు పిల్లలతో జీవిస్తోంది. భర్త మద్యానికి బానిసై అప్పులు చేయడంతో పాటు వాటిని తీర్చమని నిత్యం ఆమెను చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. దీన్ని తట్టుకోలేక బాధితురాలు సమీపంలో ఉన్న కొత్త కాలువలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని ఆ విషయాన్ని వేటపాలెం ఎస్సై జనార్దన్ సెల్‌కి వాయిస్ మెసేజ్ పెట్టింది. వెంటనే స్పందించిన ఎస్సై ఆ నంబరుకు ఫోను చేసి ఆమెతో మాట్లాడారు. ఎక్కడ ఉన్నారని, ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని అడిగారు. చెప్పకపోవడంతో వెంటనే ఆ నంబరు జిల్లా పోలీసు విభాగంలో ఉన్న ఐటీకోర్ సిబ్బందికి పంపారు. తద్వారా సెల్‌ఫోను లొకేషన్ గుర్తించి సిబ్బందిని తీసుకొని ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలిని గుర్తించి ఆ ప్రయత్నాన్ని విరమింపజేసి మాట్లాడగా పై విషయాలు చెప్పి బోరున విలపించింది. సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదని వారించి భర్తతో మాట్లాడతానని హామీ ఇచ్చి, అక్కడి నుంచి ఆమెను తీసుకొచ్చారు.

స్లీపర్ తరగతికి డిమాండ్

గుంటూరు రైల్వే: నడికుడి-శ్రీకాళహస్తి నూతన మార్గంలో తొలిసారి ప్రయాణికుల రైలు నాందేడ్-తిరుపతి మధ్య వారానికి ఒకరోజు ఈనెల 4న ప్రారంభించారు. ఇందులో స్లీపర్ క్లాస్ బెర్తులు 95.18 శాతం భర్తీ అయ్యాయి. తిరుగు ప్రయాణంలో ఈ రైలు శనివారం తిరుపతిలో 14.20 గంటలకు ప్రారంభమైంది. అప్పటికే స్లీపర్ క్లాస్ బెర్తులు 97.50 శాతం భర్తీ కావడం గమనార్హం.

మోటార్ల దొంగలకు అరదండాలు

వేటపాలెం: పొలాల్లోని నీళ్ల మోటార్లను దొంగలించే ఇద్దర్ని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... రెండు రోజుల క్రితం తన పొలంలోని మోటారు చోరీకి గురైందని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలేనికి చెందిన నాగార్జున పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై జనార్దన్ ఘటనపై విచారణ చేయగా బచ్చులవారిపాలెం జగనన్న కాలనీలో ఉండే షేక్ నాసిర్ వాలి, స్థానిక మార్కెట్ సెంటర్ వద్ద నివసించే షేక్ సుభానీలు జల్సాలకు అలవాటు పడి రాత్రివేళ మోటార్లు తస్కరిస్తున్నట్లు గుర్తించారు. వీరిని అరెస్ట్ చేయడంతో పాటు రూ.1.10 లక్షలు విలువ చేసే అయిదు మోటార్లను స్వాధీనం చేసుకుని, నిందితులను న్యాయమూర్తి ముందు హాజరుపరిచినట్లు ఎస్సై చెప్పారు.

నిందితులు, స్వాధీనం చేసుకున్న మోటార్లతో పోలీసులు

ఫ్లోరోసిస్‌పై అప్రమత్తత అవసరం

అద్దంకి: ఫ్లోరోసిస్‌పై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని చెర్వుకొమ్ముపాలెం ప్రాథమిక పాఠశాలను జిల్లా అధికారుల బృందం శనివారం పరిశీలించింది. ఫ్లోరోసిస్‌తో ఎవరైనా బాధపడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి నమూనాలు సేకరించారు. పౌష్టికాహారం తీసుకోవటం ద్వారా ఫ్లోరోసిస్ వ్యాధి నుంచి చిన్నారులను దూరం చేయొచ్చన్నారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఫ్లోరోసిస్ కారణంగా చిన్నారుల స్థితిగతులు ఎలా ఉంటున్నాయో అడిగి తెలుసుకున్నారు. వైద్యులు చిట్టిబాబు, హరికృష్ణ, సిబ్బంది అంజిరెడ్డి, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో అధికారుల బృందం

కల్తీ మద్యం తయారీ.. ఇద్దరి అరెస్టు

రేపల్లె అర్బన్: కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాలో ఇద్దరిని ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్టు చేశారు. శనివారం రేపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఈనెల 3న ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్‌శాఖ అధికారులు రేపల్లె మండలం మోళ్లగుంటలో వైకాపా సానుభూతిపరుడు మోపిదేవి సతీష్ ఇంటిని సోదా చేసేందుకు వెళ్లారు. అక్కడ కృష్ణాజిల్లా నాగాయలంక నివాసి విశ్వనాథపల్లి సూర్య ఉన్నాడు. పోలీసులను గమనించి సతీష్ పారిపోగా సూర్యను అదుపులోకి తీసుకున్నారు. సతీష్ ఇంటిలో ఉన్న 21 ఖాళీ క్యాన్లు, 10 లీటర్ల ఇథనాల్, 180 మిల్లీ లీటర్ల 510 ఖాళీ డబ్బాలు సీజ్ చేశారు. కల్తీ మద్యం కేసులో ఈనెల 3న సూర్య, ఈనెల 5న మోపిదేవి సతీష్, కన్నా రామును అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. స్నేహితులైన సూర్య, సతీష్, రాము యానాం నుంచి మద్యం సీసాలు తెచ్చి స్థానికంగా అధికధరకు విక్రయించేవారు. ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సొంతంగా మద్యం తయారు చేయాలని యోచించారు. దీనికి యానాంకు చెందిన నూరుకుతి శ్రీనివాసరావు, హైదరాబాద్‌కు చెందిన రూతుల శ్రీనివాస్, చరణ్‌జిత్ సేత్‌తో కలిసి కల్తీ మద్యం తయారు చేసి పలు ప్రాంతాల్లో విక్రయించేవారని తేలిందన్నారు. కల్తీ మద్యం కేసులో మరో ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తామని, పలు విషయాలపై దర్యాప్తు చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జనార్దనరావు, ఎక్సైజ్ సీఐ దివాకర్, ఎస్సై రాజశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులతోపాటు సీజ్ చేసిన సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

మెరుగైన పనితీరుతో అభివృద్ధి

బాపట్ల: పంచాయతీల అభివృద్ధి సూచికలో 17 ప్రభుత్వ శాఖల పనితీరు కీలకపాత్ర పోషిస్తుందని డీపీవో ప్రభాకర్ అన్నారు. డీఆర్సీ సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి సూచికలపై శనివారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ, పచ్చదనం- స్వచ్ఛత, ఘన వ్యర్థాల నిర్వహణ, విద్య, వ్యవసాయం, పశుసంపద పరిరక్షణ, మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవల ద్వారా సుపరిపాలన అందించాలని తెలిపారు. ప్రతి శాఖ నుంచి సమాచార నివేదిక తెప్పించి ఆన్‌లైన్లో నమోదు చేయాలని చెప్పారు.

నిజాంపట్నం: పంచాయతీల్లో పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు తెలిపారు. నిజాంపట్నం పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణను శనివారం తనిఖీ చేశారు. వర్షాల కారణంగా అంటు రోగాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. నిజాంపట్నంలో తడి పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని సూచించారు. చెత్తసేకరణ రిక్షాలు, వాహనాలు మరమ్మతులకు గురైతే తక్షణం చేయించాలని కార్యదర్శి శ్రీనివాసరావును ఆదేశించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

మామిడి.. ఇక చకచకా..

మూడు షిఫ్ట్‌ల్లో సిబ్బందిని నియమించిన కలెక్టర్

గంగాధరనెల్లూరులో చురుగ్గా కాయల అన్ లోడింగ్

ఈనాడు- చిత్తూరు- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు మండలం గొల్లపల్లి, తూగుండ్రం మార్గంలోని జైన్ పరిశ్రమల వద్ద తోతాపురి అన్‌లోడింగ్‌కు వచ్చిన ట్రాక్టర్లను వేగంగా లోపలకు వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలోని మిగతా గుజ్జు కర్మాగారాలతో పోలిస్తే ఇక్కడ ఎక్కువ ధర ఇస్తున్నారు. దీంతో గంగాధరనెల్లూరు నియోజకవర్గంతోపాటు చిత్తూరు, పూతలపట్టు నుంచీ ఈ పరిశ్రమకు అత్యధికంగా తమ ఉత్పత్తులు తెస్తుండటంతో భారీగా ట్రాక్టర్లు బారులు తీరుతున్నాయి. ఈ క్రమంలోనే పలుకుబడి ఉన్న వ్యక్తులకే టోకెన్లు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. రాత్రిళ్లు ఇష్టారాజ్యంగా లోపలకు వాహనాలు తీసుకెళ్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవ తీసుకుని వీటికి చెక్ పెట్టారు. గతంలో రెవెన్యూ, ఉద్యాన శాఖ అధికారులు రెండు షిఫ్ట్‌ల్లో మాత్రమే విధులు నిర్వర్తిస్తుండగా ప్రస్తుతం మూడు బృందాలను నియమించారు. పర్యవేక్షించాలని డీటీ తులసీని ఆదేశించారు. ఇదే సమయంలో పరిశ్రమలో పనిచేసే సిబ్బందిని సైతం పెంచుకోవాలని సూచించడంతో ఛాంబర్లు ఖాళీ అయిన వెంటనే మామిడిని లోపలకు పంపిస్తున్నారు.

జీడీ నెల్లూరు: జైన్ పరిశ్రమ లోపల అన్‌లోడింగ్‌కు సిద్ధంగా ట్రాక్టర్లు

■ **రోజూ అదనంగా వంద ట్రాక్టర్లు..** కలెక్టర్ సుమిత్‌కుమార్ తీసుకున్న నిర్ణయంతో రోజూ అదనంగా 100 ట్రాక్టర్లు అన్ లోడింగ్ అవుతుండటంతో పరిశ్రమ ఎదుట క్యూ తగ్గుతూ వస్తోంది. నాలుగు రోజుల క్రితం వరకూ రోజూ రెండు కర్మాగారాల్లో 130 ట్రాక్టర్లు అన్‌లోడింగ్ చేస్తుండగా ప్రస్తుతం 230 వాహనాలు లోపలకు వెళ్తున్నాయి.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల పక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ఖాన్‌సాబ్ మిట్ట బిస్కెట్లు నోరూరేట్లు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: రుచికరమైన, నోరూరించే బిస్కెట్ల తయారీకి చౌడేపల్లె మండలం 29.ఏ.చింతామకులపల్లె పంచాయతీ ఖాన్‌సాబ్ మిట్ట గ్రామానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. తరతరాలుగా 90 కుటుంబాలు బిస్కెట్లు తయారీని కుటీర పరిశ్రమగా ఏర్పరచుకున్నాయి. ఇక్కడ ప్రతి ఇల్లు ఓ పరిశ్రమను తలపిస్తుంది. మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఇక్కడ బిస్కెట్లు తయారు చేస్తారు. ఇవీ ప్రత్యేకం.. సాల్ట్ బిస్కెట్లు, కొబ్బరి, స్వీటు, వెన్న, రాగి, శనగ గింజలు, డిల్‌పసంద్ తదితర బిస్కెట్లు ఇక్కడ తయారు చేస్తారు. ఎక్కువగా రాగి, శనగగింజల బిస్కెట్లను ఇష్టపడతారని తయారీ దారులు పేర్కొంటున్నారు. చిత్తూరు జిల్లానే కాకుండా కడప, రాయచోటి, మదనపల్లె, బెంగళూరు తదితర ప్రాంతాలకు బిస్కెట్లు సరఫరా చేస్తారు. మారుపల్లెకు సైతం ద్విచక్ర వాహనాలపై వెళ్లి విక్రయిస్తున్నారు.

ఆదివారం ప్రత్యేకం

చెట్టు కింద డెలివరీ బాయ్

చెట్టు కింద ప్లీడర్ గురించి మనకు తెలుసు. చెట్టు కింద డెలివరీ బాయ్ గురించి ఎప్పుడైనా విన్నారా? అవునండి.. వీరు చేస్తోంది దాదాపు అలాంటి పనే. సాధారణంగా ఆన్‌లైన్‌లో వస్తువులు కొంటే డెలివరీ సిబ్బంది ఇంటి వద్దకు తెచ్చి ఇస్తారు. కానీ కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల వద్ద మాత్రం కుప్పగా పోసి కొనుగోలుదారులనే తీసుకెళ్లమంటున్నారు. ఎందుకంటే వైద్య కళాశాలలో పనిచేసే సిబ్బంది, విద్యార్థులు, రోగులు, పరిసర ప్రాంతాల ప్రజలకు రోజూ 300 పార్సిళ్ల వరకు వస్తాయి. వీటిని ఆసుపత్రిలోకి వెళ్లి ఇవ్వడం ఇబ్బందిగా ఉండటంతో ఇలా అందిస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. **-ఈనాడు, చిత్తూరు**

మా మంచి మాస్టార్లు

ఊరికి, బడికి దూరంగా అడవిలో జీవిస్తున్న యానాదుల పిల్లలను బడి వైపు మళ్లించడానికి చౌడేపల్లె మండలం గోసులకురప్పల్లె ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, నాగరాజు కృషి చేస్తున్నారు. పేరుకే మండల కేంద్రానికి సమీపంలో యానాది కాలనీవాసులున్నా.. అన్నింటా వెనుకబాటే. 20 కుటుంబాలున్న ఈ కాలనీ నుంచి తొమ్మిది మంది చిన్నారులను పాఠశాలలో చేర్చుకున్నారు. బడి అంటేనే పారిపోతున్న వారికి తినుబండారాలు ఇచ్చి మచ్చిక చేసుకుని పాఠశాలకు తీసుకొస్తున్నారు. ఉదయం, సాయంత్రం మాస్టార్లు పిల్లలు ద్విచక్ర వాహనంపై బడికి తీసుకొచ్చి తిరిగి ఇంటి దగ్గర వదులుతున్నారు. నిజంగా ఈ మాస్టార్లది ఎంత మంచి మనసో కదూ! **-న్యూస్‌టుడే, చౌడేపల్లె**

ఉద్యోగి ఆలోచన.. పచ్చని వనమైంది

కార్యాలయ ఆవరణలో చెట్లు

వాసురెడ్డి, విశ్రాంత ఈఈ

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారు విధుల నిర్వహణకే పరిమితమవడం సాధారణ విషయం. దీనికి భిన్నంగా 2012 మే 24న చంద్రగిరిలో విద్యుత్తు సబ్ డివిజన్ నూతన కార్యాలయం ప్రారంభం రోజున అప్పటి ఏడీఈ ఎన్.వాసురెడ్డికి వచ్చిన ఓ ఆలోచన నేడు వన మహోత్సవానికి నాంది అయ్యింది. చంద్రగిరి సబ్‌డివిజన్ పరిధిలోని తొండవాడ, శానంబట్ల, పేరూరు, భీమవరం, గంగుడుపల్లి, పనపాకం విద్యుత్తు ఉప కేంద్రాల్లోని సిబ్బంది సైతం అధికారి ఆలోచనను ఏకీభవించారు. సిబ్బంది తమ వంతుగా చందాలు వేసుకుని రూ.2 లక్షలతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి సబ్‌డివిజన్ పరిధిలోని ఆరు ఉప కేంద్రాల్లో సుమారు వెయ్యి మొక్కలు ఒకేరోజు నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి అప్పటి మంత్రి గల్లా అరుణకుమారిని ఆహ్వానించి ఆమెతో ఓ మొక్క నాటించారు. చిత్తూరు నుంచి ఫలసాయం మొక్కలు తెచ్చి ఆయా ఉప కేంద్రాల్లోని సిబ్బందితో నాటించి.. సంరక్షణ బాధ్యత వారికే అప్పగించారు. నేడు వృక్షాలుగా మారి ఫలసాయం అందిస్తున్నాయి.

10న పాఠశాలల్లో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ నెల 10న మెగా పీటీఎం 2.0(తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. 'ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 2,54,310 మంది విద్యార్థులు, 1,13,911 మంది తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. మధ్యాహ్న భోజనం, విద్యార్థి మిత్ర కిట్లు, తరగతుల నిర్వహణ, హాజరు, పిల్లల నమోదు, అభ్యసన సామర్థ్యాలు తదితర అంశాలపై చర్చ ఉంటుంది. జిల్లాలో 492 పాఠశాలలు సర్దుబాటు చేశాం. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు చేపట్టడంతో మెరుగైన ఫలితాలు సాధ్యపడుతుంది. డీఎస్సీ పూర్తయ్యాక 1,500 మంది ఉపాధ్యాయుల నియామకంతో కొరత తీరనుంది. తల్లికి వందనం లబ్ధి అందని వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాం' అని పేర్కొన్నారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website: www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
• Professors - Associate Professors - Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML, MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
• Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
• Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
• Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
• The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
• Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877-2233699, Cell: 99634 66669, 94905 52992 PRINCIPAL

నల్లబజారుకు పేదల బియ్యం

◆ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యథేచ్ఛగా తరలింపు

◆ లేబుళ్లు సైతం మార్చకుండా రవాణా

నగరిలోని ఓ ప్రైవేటు గోదాంలో లేబుళ్లతో సహా పట్టుబడిన రేషన్ బియ్యం బస్తాలు (పాత చిత్రం)

పుత్తూరు, న్యూస్‌టుడే: ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడంటారు. పేదల బియ్యం పక్కదారి పట్టించేందుకు సహకరిస్తున్న ఇంటి దొంగ దొరికినా ఇతడిని ఆడిచ్చిన సూత్రధారుల వైపు కన్నెత్తి చూసేందుకు ఉమ్మడి జిల్లా యంత్రాంగం సాహసించడం లేదు. దీంతో తెల్ల బియ్యం నల్లబజారుకు నిరాటంకంగా తరలుతోంది. వైకాపా హయాంలో దర్జాగా అక్రమాలకు పాల్పడినవారే ఇప్పుడూ కొనసాగించడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యం అక్రమ రవాణా అరికట్టాలని శతవిధాలా ప్రయత్నం చేస్తుండగా లేబుళ్లతో సహా తరలించడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో నిత్యం నగరి, తడ, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి, పలమనేరు, కుప్పం, జీడీ నెల్లూరు నుంచి పది లారీలకు తగ్గకుండా బియ్యం తరలిపోతోంది. గతంలో.. చిత్తూరు జిల్లాలోని విజయపురం నుంచి తమిళనాడుకు, గుడిపాల, యాదమరి, నగరి నుంచి కర్ణాటకలోని చింతామణికి, తిరుపతి జిల్లాలో ఏర్పేడు, నాయుడుపేట, గూడూరు నుంచి కాకినాడ తదితర పోర్టులకు అక్రమంగా తరలించేవారు.

సూత్రధారులను విస్మరించి..

పుత్తూరు, పిచ్చాటూరు పౌరసరఫరాలశాఖ గోదాంలో గతేడాది సెప్టెంబరులో రూ.2 కోట్ల విలువైన రేషన్ బియ్యాన్ని గోదాం డీటీ విష్ణు అమ్మేయగా... అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు.. ఆపై పాత్రధారులు, సూత్రధారులవైపు కన్నెత్తిచూసేందుకు సాహసించ లేదు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో
రేషన్ కార్డులు: 10.5 లక్షలు
ఎంఎల్ఎస్ పాయింట్లు: 22

సీఎస్ డీటీలు ఎక్కడ..?

తహసీల్దార్ కార్యాలయాల్లో సీఎస్ డీటీలు లేకపోవడంతో ఆ శాఖలో ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితి. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జేసీలు తరచూ గోదాములు తనిఖీ చేసి అనుమానం ఉంటే స్టాక్ రిజిస్టర్, స్టాకు తనిఖీ చేస్తే అక్కడి సిబ్బందికి భయం ఉంటుంది. జేసీలు, పౌరసరఫరాల శాఖ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో నేరుగా గోదాముల నుంచే లోడ్‌లకు లోడ్‌లు అమ్మేస్తున్నారు.

బస్తాలపై లేబుళ్లతో సహా..

గత నెల 30న నగరిలో ప్రభుత్వ లేబుళ్లతో సహా 13 టన్నుల రేషన్ బియ్యం పట్టుబడటం సంచలనం రేపింది. గతంలో అక్రమార్కులు ఆయా మండలాల్లో కొందరు ఏజెంట్లను నియమించుకుని బియ్యం కొనుగోలు చేసి గోదాముకు చేర్చి ఆపై గోతాములు మార్చేసి రవాణా చేస్తుంటారు. నగరికి చెందిన అమృతరాజ్ నాడార్ లేబుళ్లతో సహా ఉన్న బియ్యం బస్తాలను తన గోదాంలో ఉంచడంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా శ్రీకాళహస్తి నుంచి నాయుడుపేటకు తరలిస్తున్న లేబుళ్ల బస్తాలను సైతం అధికారులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అక్రమార్కులపై పీడీ యాక్టు పెడితే కొంతమేర ఈ అక్రమ వ్యాపారం కట్టడి చేయొచ్చు.

తరచూ తనిఖీ చేయిస్తాం..

జిల్లాలోని రేషన్ బియ్యం గోదాముల్లో తరచూ తనిఖీలు చేయిస్తాం. లోటుపాట్లు ఉంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం. నగరిలో పట్టుబడిన బియ్యంపై ఇప్పటికే విచారణ కొనసాగుతోంది. అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లు తనిఖీ చేస్తాం.
– శంకరన్, డీఎస్వో, చిత్తూరు

ఎస్వీయూ ఉద్యోగులకు జీతాలెప్పుడో?

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీలో ఉద్యోగుల జీతభత్యాలు ఈ నెలలో ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నట్లు వర్సిటీ ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏడాదికాలంగా వర్సిటీ ఉద్యోగులకు రెండు, మూడు నెలలు తప్ప, మిగిలిన నెలల్లో ఏనాడు జీతాలు సరిగా అందలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్సిటీ పాలక పెద్దలు, ఆర్థిక శాఖ విభాగం ముఖ్య అధికారులు విశ్వవిద్యాలయంలోని శాశ్వత ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

◆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.238 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగినప్పటికీ, ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందుకోలేక అవస్థలు పడుతున్నామంటూ ఉద్యోగులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో ఇటీవల రూ.45 కోట్లు వచ్చాయి. ఇందులో రూ.18 కోట్ల మేర ప్రతి నెలా జీతాలకు అవసరం అవుతుంది. అయితే ఈ మాసంలో ఆర్థిక వనరులు పూర్తిగా మూసుకుపోవడంతో జీతాలు ఎప్పుడు వస్తాయో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉద్యోగులు సతమతమవుతున్నారు.

రేపటి నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: సోమవారం నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి విద్యార్థులు తమ ధ్రువపత్రాలను ఆన్‌లైన్ విధానంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. తిరుపతి ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల పాత ఎంబీఏ భవనంలో విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం ఈసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఇక్కడా మరో కౌన్సెలింగ్ హెల్ప్‌లైన్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈఏపీసెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులు అనుమానాల నివృత్తికి 94410 05225 చరవాణి నంబరులో ఆచార్య వివేకానందరెడ్డిని సంప్రదించవచ్చు.

నకిలీ టోకెన్ల కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడితో పోలీసులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఏబీసీ జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రైతులకు నకిలీ టోకెన్లు విక్రయించిన నిందితుడు, డీఎంపురం సచివాలయ ఉద్యానశాఖ ఉద్యోగి వెంకటేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ హనుమంతప్ప శనివారం తెలిపారు. రైతులకు నకిలీ టోకెన్లు తయారు చేసి రూ. వెయ్యి చొప్పున విక్రయించినట్లు ఫ్యాక్టరీ యాజమాన్యం గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టగా 31 నకిలీ టోకెన్లు వెలుగు చూశాయని చెప్పారు.

Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
7th July - ANURADHA NAKSHATRA - అనూరాధ నక్షత్ర
Sri Krishna Narasimha Japa Song 1 · Sri Krishna Narasimha Japa Song 2
Krishna Bhakt Sreenivasa Rao Challa
srikrishnanarasimha@srikrishnanarasimha.org

సర్వదర్శనానికి 14 గంటలు

తిరుమల: సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో, రూ.300 టికెట్ల భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,001 మంది దర్శించుకున్నారు. రూ.3.53 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ట్రేడింగ్‌లో లాభాల పేరిట బురిడీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి టెక్నికల్ ట్రైనర్ నుంచి సైబర్ నేరగాళ్లు రూ.34 లక్షలు కాజేశారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. స్థానిక తారకరామ నగర్‌కు చెందిన రామరాజు హైదరాబాద్‌లోని సీసీసీ డిజిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో టెక్నికల్ ట్రైనర్‌గా పని చేస్తున్నారు. అతను గతంలోనూ ట్రేడింగ్ చేస్తుండేవారు. ఏప్రిల్ 23వ తేదీన అతని చరవాణికి అమెరికన్ సెంచరీ ఇన్‌వెస్ట్‌మెంట్ పేరిట వాట్సప్ కాల్ వచ్చింది. అపరిచిత వ్యక్తి ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని చెబుతూ కొన్ని లింకులు పంపారు. వాటి ద్వారా ట్రేడింగ్ యాప్‌లో లాగిన్ అయ్యేలా చేశారు. రూ.34 లక్షలు నగదు పెట్టుబడులు పెట్టించి.. ఖాతా వాలెట్‌లో రూ.1.5 కోట్లు ఆదాయం ఉన్నట్లు చూపించారు. ఆ నగదు డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా ఇంకా రూ.28 లక్షలు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు చెప్పారు. మోసపోయినట్లు గుర్తించి 1930కి ఫిర్యాదు చేశారు. శనివారం బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పెంపుడు జంతువులున్నాయా.. అప్రమత్తం

నేడు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకా

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: పెంపుడు జంతువుల ఆరోగ్యం విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలి.. లేనిపక్షంలో మన ప్రాణాలకు ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.. వాటి నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన నిమిత్తం ఏటా జులై 6న 'ప్రపంచ జూనోసిస్ డే' నిర్వహిస్తారు.. ఈ క్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆదివారం ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయనుంది.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పశువైద్యశాలల్లో రేబిస్ వ్యాధి నిరోధక టీకా అందుబాటులో ఉంది. జిల్లాలోని 14 ఏరియా వెటర్నరీ ఆసుపత్రులు, 68 పశువైద్యశాలల్లో ఈ టీకా వేయనున్నారు. ఇందుకు అవసరమైన ముందస్తు చర్యలు ప్రభుత్వం చేపట్టింది.

సద్వినియోగం చేసుకోవాలి

పశువైద్య కేంద్రాల్లో టీకా అందుబాటులో ఉంది. చిత్తూరు దర్గా కూడలిలోని బహువిధ పశు వైద్యశాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు శునకాలకు రేబిస్ వ్యాధి టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. పెంపుడు జంతువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి.
– అబ్దుల్ ఆరిఫ్, ఇన్‌ఛార్జి జేడీ, జిల్లా పశుసంవర్ధక శాఖ

అపోలో వైద్య నిపుణులను సంప్రదించండి
Apollo HOSPITALS
ఆర్థో క్లినిక్/ మోకాలు & తుంటి కీలు రీప్లేస్‌మెంట్ క్లినిక్ @ చిత్తూరు & అరగొండ
తేది: శనివారం, 12 జూలై 2025 సమయం: ఉ.10.00 గం. నుండి మ.1.00 గం. వరకు
తేది: శనివారం, 12 జూలై 2025 సమయం: మ.3.00 గం. నుండి సా.6.00 గం. వరకు
అపోలో క్లినిక్ # 17-111, సుందరయ్యర్ స్ట్రీట్, చిత్తూరు - 517001.
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవణంపల్లె (మం), చిత్తూరు (జి)
డా. మదన్ మోహన్ రెడ్డి
MS (Ortho), FRCS (UK), MD (France)
మోకాలు & తుంటి కీలు సమస్యలు
రోబోటిక్ శస్త్రచికిత్స
91006 81066 / 98854 15915
ఖచ్చితత్వంతో కూడిన రోబోట్ శస్త్రచికిత్స నైపుణ్యం.
తక్కువ నొప్పి & త్వరగా కోలుకోవడం
మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
రూబారు సినిమా	మ॥ 2 - సా॥ 5
ఈ టూస్-10	సా॥ 5 - సా॥ 7
# హాష్‌ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

@Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

బతికున్నా.. రికార్డుల్లో చంపేశారు..!

ఐదేళ్లుగా ప్రదక్షిణ చేస్తున్నా కరవైన కనికరం ◆ పింఛను కోసం వృద్ధురాలి కన్నీటి వేదన

లక్ష్మమ్మ

బతికి ఉన్న వృద్ధురాలిని మృతి చెందిందని పింఛన్ల జాబితా నుంచి తొలగించారు.. తాను బతికే ఉన్నానని.. తనకు వస్తున్న పింఛను పునరుద్ధరించాలని వేడుకుంటూ ఐదేళ్లుగా కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా.. అధికారులు దయ చూపడం లేదని ఓ వృద్ధురాలు కన్నీటి పర్యంతమవుతోంది.

బంగారుపాళ్యం మండలం సంక్రాంతిపల్లె పంచాయతీ పట్రబండకు చెందిన లక్ష్మమ్మ(82) నిరుపేద. ఆమెకు ఇద్దరు కుమారుల్లో ఒకరు కొవిడ్‌తో మరణించగా.. మరో కుమారుడు పక్షవాతంతో చనిపోయారు. కోడలు కూలి పనులు చేస్తూ అత్తతో కలిసి జీవిస్తోంది. ఈమెకు గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధాప్య పింఛను వచ్చేది. గ్రామంలో లక్ష్మమ్మ పేరిట వృద్ధులు ఇద్దరు ఉన్నారు. మరో లక్ష్మమ్మ మరణించడంతో.. బతికున్న లక్ష్మమ్మ పేరును అధికారులు పింఛన్ల జాబితా నుంచి తొలగించడంతో సమస్య మొదలైంది. తాను బతికే ఉన్నానని, పింఛను పునరుద్ధరించండి మహాప్రభో అని గ్రామ సచివాలయం మొదలు కలెక్టరేట్ వరకు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదు. బతికున్న వ్యక్తిని చంపేసి రికార్డుల నుంచి తొలగించిన నాటి అధికారులు, సిబ్బంది తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎనిమిది పదుల వయసులో దస్త్రాలు చూపుతూ వృద్ధురాలు తిరుగుతున్నా కనీసం కనికరం లేకపోవడం గమనార్హం. దీనిపై స్థానిక ఎంపీడీవో మహేష్‌ను వివరణ కోరగా.. 'నేను కొత్తగా ఇక్కడికి వచ్చాను. వృద్ధురాలి నుంచి అర్జీ తీసుకొని.. పింఛను పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటా' అని తెలిపారు.
- న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

(c) eenadu

చెస్ ఆడుతున్న ఉద్యోగులు ▸ విజేతలు శేఖర్‌బాబు, శంకర్‌రెడ్డితో ఎస్ఈ సురేంద్ర నాయుడు తదితరులు

క్రీడలతో ఉద్యోగుల్లో మానసికోల్లాసం

- విద్యుత్తు శాఖ ఎస్ఈ సురేంద్రనాయుడు
- 'ఈనాడు- ఈటీవీ చాంపియన్' ఆధ్వర్యంలో చెస్ పోటీలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నిరంతరం ఉద్యోగులు తమ విధుల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారని, అటువంటి ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) పి.సురేంద్రనాయుడు నాయుడు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్ఈ కార్యాలయంలోని సమావేశం మందిరంలో 'ఈనాడు- ఈటీవీ చాంపియన్' ఆధ్వర్యంలో ఇంజినీర్లు, ఉద్యోగులకు చెస్ పోటీలు నిర్వహించారు. 'ఈనాడు' సంస్థ వార్తలకే పరిమితం కాకుండా ఎన్నో సామాజిక, చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అన్నారు. అనంతరం ఉద్యోగులకు నాలుగు రౌండ్లు చెస్ పోటీలు జరిగాయి. ప్రథమ స్థానాన్ని జి.శేఖర్‌బాబు(పర్సనల్ ఆఫీసర్), ద్వితీయ స్థానాన్ని కె.శంకర్‌రెడ్డి(ఏఈ/ఎల్ఎంఆర్) దక్కించుకున్నారు. విజేతలకు ఎస్ఈ సురేంద్రనాయుడు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ వాసవీలత, నగర ఈఈ చంద్రశేఖర్‌రావు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఈఈ జయప్రకాష్, తిరుపతి సర్కిల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి ఎల్.లీలారామ్, కార్యదర్శి కె.వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.

సత్వర, సమన్యాయం లోక్ అదాలత్‌తోనే సాధ్యం

కక్షిదారులకు అవార్డు చెక్కు ప్రదానం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, ఎనిమిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: కక్షిదారులకు సత్వర.. సమ న్యాయం లోక్‌అదాలత్ ద్వారానే సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పేర్కొన్నారు. స్థానిక హైరోడ్డులోని జిల్లా కోర్టు భవనాల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఆమె మాట్లాడారు. రాజీ మార్గమే రాజమార్గంగా భావించి కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌లో 5,098 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఇక్కడ కేసులు పరిష్కరించుకుంటే అప్పీలుకు అవకాశం ఉండదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి తెలిపారు. వేగవంతమైన, ఖర్చు లేని న్యాయసేవలు అందించాలనే లక్ష్యంతో అన్ని విభాగాల్లో కేసుల పరిష్కారం సాధించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎనిమిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి, న్యాయమూర్తులు పద్మజ, ఉమాదేవి, శిరీష, శిల్ప, న్యాయమూర్తులు, పీపీలు, ఏపీపీలు, న్యాయవాదులు, పోలీసు, బీమా సంస్థలు, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

విడాకులకొచ్చి ఒక్కటై..

అశోక్, పవిత్రను కలిపిన సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, న్యాయవాదులు

పుత్తూరు, న్యూస్‌టుడే: విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కిన ఓ జంటకు పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర కౌన్సెలింగ్ ఇచ్చి శనివారం పుత్తూరు సబ్‌కోర్టులో ఇరువురినీ కలిపారు. పుత్తూరు పట్టణం కల్యాణపురానికి చెందిన అశోక్‌కు తిరుపతికి చెందిన పవిత్రతో వివాహమైన కొన్నాళ్లకు ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్ద మనుషులతో పంచాయితీ నిర్వహించినా ఫలితం లేదు. విడాకులకు దరఖాస్తు చేసుకున్న వీరికి సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర కౌన్సెలింగ్ నిర్వహించి శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో పూలదండలు మార్పించారు.

'కలెక్టర్ చెప్పినా చేయలేదు'

నగరి: విజయపురం మండలం కోసలనగరం పీఏసీఎస్‌లో తనకు న్యాయం జరగడం లేదని కలియంబాకంకు చెందిన రైతు ఎస్.వేలు శనివారం వాపోయాడు. నగరి పీఏసీఎస్ వద్ద శనివారం ఆయన పర్సన్ ఇన్‌చార్జి కుమార్‌ను కలిసి తన సమస్య తెలిపారు. కోసలనగరం సహకార సంఘంలో రుణం పొంది తిరిగి చెల్లించాను, నాకు ఎన్ఓసీ ఇవ్వకుండా బ్యాంకు ఉద్యోగులు తిప్పుతున్నారు. తనకు కనీసం సమాధానం కూడా చెప్పడం లేదని, గతంలో కలెక్టర్‌ను కలిసి విన్నవించగా సర్టిఫికెట్ ఇవ్వాలని జిల్లా సీఈవోను ఆదేశించారన్నారు. ఆదేశాలు తీసుకొని సర్టిఫికెట్ ఇస్తామని సీఈవో మురగయ్య చెప్పారన్నారు. సొసైటీకి వెళ్లి అడిగితే సర్టిఫికెట్ ఇవ్వకుండా సాకులు చెబుతున్నారని తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 6న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 80080 02165 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

కనీస ధరకు మామిడి కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న చిరంజీవి చౌదరి

చిత్తూరు (కలెక్టరేట్ వ్యవసాయం): గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలు తోతాపురి మామిడిని కనీస ధరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో గుజ్జు పరిశ్రమల యజమానులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 'మామిడి రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మామిడి బోర్డును చిత్తూరులో ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపింది. యాజమాన్యాలు రూ.8 కోట్ల బకాయిలు విడుదల పరిశీలనలో ఉంది' అని తెలిపారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1.15 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేశామని, ఇంకా 1.70 లక్షల టన్నులు రావాల్సి ఉందన్నారు. జేసీ విద్యాధరి, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ ఎండీ శేఖర్, ఉద్యానశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కచ్చితంగా రూ.12 వేలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కచ్చితంగా తోతాపురి మామిడి టన్నుకు రూ.12 వేలు చెల్లిస్తుందని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడంపై జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసిందని సంఘ ప్రతినిధులు శనివారం తెలిపారు. సంఘ కన్వీనర్ ఆనందనాయుడు, జనార్దన్ విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 22న ప్రపంచ మామిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించాలని కమిటీ తీర్మానించిందని తెలిపారు. కమిటీ ప్రతినిధులు హరిబాబు చౌదరి, ఉమాపతినాయుడు, మునిరత్నంనాయుడు, మునిశ్యాంరెడ్డి, త్యాగరాజురెడ్డి, భారతి, చెంగల్‌రావు పాల్గొన్నారు.

సెప్టెంబరు 30లోగా డేటా సేకరించండి

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీలు వారీగా డేటా సేకరించి అందజేయాలని జడ్పీ సీఈవో రవి కుమార్‌నాయుడు ఎంపీడీవోలను ఆదేశించారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0పై జిల్లాలోని ఎంపీడీవోలకు శనివారం నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీపీవో సుధాకర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

లక్ష్మీదేవి (పాతచిత్రం)

సోమల: బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన సోమలలో శనివారం చోటుచేసుకుంది. ఎ.ఎస్సై పట్టెపు చెందిన రమణ, భార్య లక్ష్మీదేవి సరకులు కొనేందుకు శనివారం సోమలకు వచ్చారు. సోమల బస్టాండులో నిల్చొని ఉండగా తిరుపతి నుంచి పుంగనూరు మీదుగా చిక్‌బళ్లాపూర్‌కు వెళ్లే కర్ణాటక ఆర్టీసీ బస్సు లక్ష్మీదేవిని ఢీకొంది. గాయపడిన ఆమెను సదుం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

చిక్కుడు తోటలో గంజాయి సాగు

చిక్కుడు చెట్ల మధ్యలో ఉన్న గంజాయి మొక్కలు

రామకుప్పం, న్యూస్‌టుడే: సరిహద్దు కర్ణాటకలోని చిక్కుడు తోటలో గంజాయి మొక్కలు పెంచిన వ్యక్తిపై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేశారు. కర్ణాటకలోని బేతమంగళ సీఐ రంగశ్యామయ్య, క్యాసంబల్ల ఎస్సై సంఘమేషన్ కథనం మేరకు.. రామకుప్పం మండలం వెంకటాపురానికి చెందిన కోడెప్పకు కర్ణాటకలోని తొంగలకుప్ప రెవెన్యూ పరిధిలో ఉన్న కొంత భూమి ఉంది. ఇందులో చిక్కుడు చెట్లతో పాటు గంజాయి సాగు చేస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న కుప్పం గ్రామీణ సీఐ మల్లేశ్ యాదవ్, రామకుప్పం ఎస్సై వెంకటమోహన్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది తెలిపిన హద్దులు మేరకు పొలం కర్ణాటకకు చెందుతుందని రామకుప్పం పోలీసులు బేతమంగల పోలీసులకు సమాచారమిచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఎనిమిది గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కోడెప్ప పరారీలో ఉన్నట్లు సమాచారం.

మునిసిపల్ కార్యాలయము, పుత్తూరు. తేది: 05-07-2025.
పుత్తూరు పురపాలక సంఘము
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ / టెండర్ నోటీసు ఆర్.ఓ.సి.నెం.2129/ఇ1/2024
పుత్తూరు పురపాలక సంఘము నందు 15th Finance Commission Grants నుండి ఒక్క పనికి, పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి 10 పనులకు, మొత్తం 11 పనులకు గాను (షార్ట్ టెండరు నిట్ నెం.24/2025-26 to 28/2025-26 & టెండరు నిట్ నెం. 59/2024-25, 29/2025-26 to 33/2025-26) అర్హతలు కలిగినవారు నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్ట్ టెండర్లు / టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను. http://tender.apeprocurement.gov.in
సం/- కమిషనరు, పుత్తూరు పురపాలక సంఘం.

వరసిద్ధుడి సేవలో రాష్ట్ర ఆహారశుద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని రాష్ట్ర ఆహారశుద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి శనివారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు ఆయనకు రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఏఈవో రవీంద్రబాబు, ఇన్‌స్పెక్టర్ రవి ఉన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న చిరంజీవి చౌదరి, చిత్రంలో ఈవో పెంచల కిషోర్

14.కండ్రిగ పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

యాదమరి, న్యూస్‌టుడే: పంచాయతీ నిధులు రూ.4.47 లక్షలు దుర్వినియోగం చేయడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు యాదమరి మండలం 14.కండ్రిగ పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రకాష్ (గ్రేడ్-4)ను డీపీవో సుధాకర్‌రావు సస్పెండ్ చేశారు. పంచాయతీ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.4,47,325 దుర్వినియోగం చేసినట్లు తేలడంతో అతడిపై చర్యలు చేపట్టారు.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
VEHICLE FOR SALE : Vehicle No: AP-39-SD-4884. Make: EICHER 360, Model: 2023, Cont: Sundaram Finance Ltd., Tirupati. Tractor Branch, Cont. Numbers: 83329 59017, 85007 38018.

BUSINESS SERVICES
BUSINESS OFFER
Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE
PIZZA SHOP For SALE: Shop No.5 EBSR Complex Near Annamayya Circle, Opp: Raithu Bazar R.C. Road, Tirupati. ✆ 94943 80201.

BUILDING CONSTRUCTION
TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION
B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

FINANCIAL SERVICES
ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

PROFESSIONAL SERVICES
ASTROLOGY
ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE
GENERAL
గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE
GENERAL
FLATS FOR SALE
READY TO OCCUPY Near Hotel Guestline Annamaiah Marg, 1068 sft North 2 BHK ₹50 Lakhs 1680 sft East 3BHK ₹75 Lakhs with interior, GST, Car Parking, All amenities Including Bank Loan Available 62815 99722

2 BHK 1230 Sft 1st Floor Nr. Vinayaka Sagar, Laxmi Ranga Water Front, Flat 105 Karakambadi Road, Flat Sale. ✆ 6281944243.
New 3 BHK 1450 sft East/ West Flats SALE at Hathiramji Colony, Near Annamaiah Circle. ✆ 98852 75099.
తిరుపతి - డీమార్ట్ మంగళం రోడ్, ఇండియన్ బ్యాంక్ దగ్గర 2BHKఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్, ఇంటీరియల్+ కార్ పార్కింగ్, 4 సంగులు గల అపార్ట్‌మెంట్ (56 లక్షలు) అమ్మబడును. ✆ 81257 88788.
తిరుపతి, అవిలాల ధనలక్ష్మీ నగర్‌లో కలశం బిల్డింగ్ దగ్గర Sai Udayagiri అపార్ట్‌మెంట్‌లో 1998 Sq.ft East Facing 3BHK Flats అమ్మబడును. Ready to Occupy. ✆ 94938 59332.
శ్రీ సాయికృప ఎన్‌క్లేవ్, 3 BHK, తూర్పుముఖం, 1677 చదరపు అడుగులు, రెడ్డిభవనము దగ్గర తిరుపతి, 2 కార్లు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. ✆ 91821 51036.

HOUSE FOR SALE
GENERAL
విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.
తిరుపతి - లక్ష్మీపురం సర్కిల్ నందు గల హోం మేడ్ బిజినెస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Qua: 10th/ ఇంటర్ (Age 18 to 30) Cont: ✆ 73373 37328, 73306 36161.
తిరుపతి - తుమ్మలగుంటలో 17 అంకణముల (19 వెడల్పు x 32 పొడవు) చ||అ||ల ఉత్తర ద్వారం గల రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. ✆ 97056 88405, 91823 22151.
తిరుపతి, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీనివాసమంగాపురం నందు 45 అం||లు G+1 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. ✆ 98491 78263.

LAND FOR SALE
GENERAL
LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

PLOT FOR SALE
RAJENDRANAGAR
536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

GENERAL
తిరుపతి సూరప్పకశం వద్ద గల హరేకృష్ణ Layout నందు TUDA అప్రూవల్ గల Plots అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91777 05608.
తిరుపతి, రేణిగుంట రోడ్డులోని చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి మార్గ్ నందు 60 Feet రోడ్ to తిరుచానూరు హైవేరోడ్డుకు 72x72 ప్లాట్ East Face అమ్మబడును. Cont: ✆ 99497 79977.
తిరువణ్ణామలై గిరివలం పాత్, (అరుణాచలం) ప్లాట్ అమ్మకానికి కలదు. Size 20x66 నార్త్ ఫేస్. వివరాలకు. Ph: ✆ 86670 79120.
అతి తక్కువ ధరల్లో, 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి అమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు : ✆ 91145 61456.
నేషనల్ హైవేకి అనుకొని తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్ కలిగిన ప్లాట్లు అతి తక్కువ ధరకే ✆ 95027 74175/ 79959 92114.
తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు సెల్: 95154 83527.
తిరుచానూరు RK కళ్యాణమండపం వెనుక వైపు అకార్డ్ స్కూల్ దగ్గర తూర్పు ముఖం గల 30'x60'లతో ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 93936 01299.
తిరుపతి airport వెనుక కలనరీ, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువలో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రోవెల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.
శ్రీనివాసమంగాపురం, Near Approved Plot, East Facing, 30x60 Plot for Sale. Ph: ✆ 93911 11866.
తిరుపతి - తాటితోపు L.N. నగర్, తుడా అప్రూవ్ 40'x60' (60 అం||) or 20'x60' (33 అంకణములు) వెంటనే బిల్డింగ్ కట్టుకోవడానికి అనువైన ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 63051 72489, 94919 31250.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు జిల్లా గంగవరం మండలం మేలు మై, మబ్బు వారిపేట వద్ద సర్వే నెంబర్ 374/2B ★0.14 సెంట్స్ 373-B- 0.36 సెంట్స్ మొత్తం 50 సెంట్స్ అమ్మబడును. ✆ 94901 08871.

LEASE
GENERAL
నగరి రైల్వేస్టేషన్‌కు దగ్గరగా, నగరి తిరుత్తణి బైపాస్ రోడ్డును ఆనుకొని, రేణిగుంటకు 30 నిమిషాల దూరంలో, గిడ్డంగి, MFG, లాజిస్టిక్స్ & ఇండస్ట్రియల్ యూనిట్ల కోసం (తిరుపతి చెన్నైNH & చెన్నై బెంగళూరు)10.7 ఎకరాల భూమితో పాటు 2 లక్షల చ||అడుగులతో కలిగిన గిడ్డంగి లేదా వేర్‌హౌస్‌తో కూడిన ప్రైమ్ ఇండస్ట్రియల్ ప్రాపర్టీ నగరిలో, మొత్తంగా గాని బిట్ల వారీగా గాని లీజుకు ఇవ్వబడును. ✆ 9346503399/9490966593

LEASE/ RENT
GENERAL
SCIENTIFIC Ware Houses with FCI Specification of 13,500 sq.ft East 2 Ware Houses Totaling 27,000 sq.ft are Readily Available for Occupation for Rent at Adjacent National Highway near to the International Airport at Renigunta. PCR Warehousing Ltd., D.No: 3-147, Guravaraju Palli, Tirupati - Srikalahasti Road, Renigunta - 517520 Dist. Chittoor, Andhra Pradesh. ✆ 98490 46567 / 98499 82900, Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com.

WANTED
GENERAL
అలిపిరి & తిరుచానూరులకు దగ్గరలో 2 నుంచి 3 ఎకరాల స్థలం లీజు/ అద్దె ప్రాతిపదికన కావలెను. స్థల యజమానులు సంప్రదించగలరు. మల్లిఖార్జున రావు. ✆ 98493 23848.

TO LET
Independent House Villa for Rent at Sankar Naidu Colony Tiruchanoor Near Edify School Rent 10,000 P.M. ✆ 9440000421.
TO-LET: 2BHK Large Portion, Ground Floor North Facing with Bore & Municipal Water available for Rent at 4-35/A, 12th Cross, Sri Krishna Nagar, M.R. Palle, TPT. ✆ 81791 14563.
GODOWN for Rent 1200 Sqft Shed and 1200 Sqft Open Space Canara Bank Lane, LS Nagar, Tirupati. Contact: ✆ 98866 55942.
శ్రీనివాసం మరియు RTC బస్టాండ్ దగ్గర్లో అన్ని వసతులతో ఆఫీస్ / రెసిడెన్సీ / కమర్షియల్‌గా ఉపయోగపడు 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 94409 43399
తిరుపతి, కపిలతీర్థం రోడ్డులో, NGO's Colonyలో అన్ని వసతులు కలిగిన 2BHK Apt. బాడుగకు ఇవ్వబడును. ✆ 93479 85673, 98499 82730.
చిత్తూరు, D.I.Road, D.No: 9-201, పాత ప్రేమలా థియేటర్ ఎదురుగా మొదటి అంతస్తులో 1200 చ||అ||ల కమర్షియల్ స్థలం బాడుగకు కలదు. సంప్ర: ✆ 98499 04479.

JOBS
GKEY IT SOLUTIONS Pvt. Ltd. Wanted Exp. Tele callers (2) for Software Training & Placements, Qual: Any Degree. # 401, Vignesh Towers, Leelamahal Circle, Tirupati. ✆ 99638 30776 / 95335 34534.
ప్రముఖ మ్యాట్రిమోని ఆఫీస్‌కు ఏదైనా Job లో 2 సం||లు అనుభవం గల స్త్రీలు PRO & Telecallers కావలెను. Q: ఇంటర్, Sal: 20 (or) 25K, Age: 28+ తిరుపతి. ✆ 80193 05930.
బాలాజీ ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (Male) & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 14,000, Exp: 1 year. నియర్ రామానుజ సర్కిల్, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 97013 66663, 90005 05067.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

WANTED
Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field. And also want
★ Super Stockist
★ Distributors and
★ Marketing Executives
all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income.
Contact
Ayuna Health of Science
Head Office: Hyderabad
www.ayunaorganic.com
✉ ayuna@bisampharma.com
✆ 8341559434.

WANTED: Teachers LKG to 10th Class all Subjects Fluency in English is must Spot Appointment's, RTS Olympiad and IIT Foundation Schools, Mangalam, Tirupati. ✆ 78931 13557, Salary Negotiable.
PRIMARY MATHS, UP SCHOOL English, Male Warden Aayaas, Cleaner. MATRUSRI E.M. SCHOOL, Railway Colony, Tirupati. ✆ 73822 88751.
WANTED TUITION Teacher Lady Teacher with Degree, House Tuition for III Class, Time: 6 pm to 8.00 pm. Address: Sri Krishna Nagar, M.R.Palli. Sal: Negotiable. Cont: 98487 51666.
WANTED GRADUATE Trained Teachers for primary Mathematics and EVS, Computer & PET Faculty also Sudhaha Little Citizen's High School, R.C. Road, Tirupati. ✆ 93925 13633.
WANTED Experienced Car Driver. Salary: 18000/-+ Accommodation at Tirupati. ✆ 99490 93939.
Counsellors, Social worker, Doctor, Nurse, Driver, Coordinator. Qualified and Experienced, Interested Candidates to work Health Project in Chittoor & Tirupati in PASS - NGO. Salary is Negotiable. Contact: The Secretary PASS, # 190, New Balaji Colony, Tirupati. Ph: 0877 - 2240262, Cell: 98481 31901. Mail: passoffice@yahoo.com, website: www.passindia.org.
పాకాలలో త్రీవీలర్ ఆటోలకు డ్రైవర్లు కావలెను. జీతం: 14000/-, Contact No: 9640003789.
స్టాఫ్ నర్సులు (GNM, ANM & B.Sc. Nursing) వార్డుబాయ్స్ (10th/ Inter) ఆయాలు (F) OT టెక్నీషియన్లు, రిసెప్షనిస్టులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు కావలెను. M.S. హాస్పిటల్, తిరుపతి. ✆ 98492 84543.
తిరుపతి, MRపల్లి, ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.
పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 12,000 + కమీషన్ ఇవ్వబడును. శ్రీ లక్ష్మీ శ్రీనివాస పెట్రోల్ బంక్, శ్రీకాళహస్తి రోడ్డు. సంప్ర: 80747 37577.
Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 9705817817.
ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రాంతాల వారీగా M/F అభ్యర్థులు కావలెను. అనుభవమును బట్టి 25 వేల జీతం+మంత్లీ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 73968 87685.
తిరుపతిలోని ఒక లాడ్జిలో పనిచేయుటకు రూంబాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం + భోజనం + వసతి Call: 80195 18646, 90520 72006, 0877-2223333.
రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.
తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. Age: 30 to 45. ✆ 98485 86831.
FREE JOBS: తిరుపతిలోని మా సంస్థ కొరకు, కంప్యూటర్ ఆపరేటర్లు, HR Recruiters, Counsellors, Tele Callers, BDMలు కావలెను. జీ: 15-35 వేలు. # ✆ 99906 78818.
మోహన్ సాయి ఫైనాన్స్ నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల వారు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. వయస్సు: 20 సం|| పైబడిన వారు. Cont: ✆ 86399 12874, 99083 94931.
Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

MARKETING/ SALES
WANTED MEDICAL REPRESENTATIVES for TIRUPATI Hq. for a leading multinational company. EuroMedicare INTERNATIONAL Fresh Graduates with Good English Comunication skills may send resume to hreuromedicare@gmail.com or call 9848024034

TOURS AND TRAVELS
దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST
NTR వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు: మొలలు, హెర్నియా, అపెండిక్స్, విరిగిన ఎముకలు & నరాలు, వెన్నెముక ఆపరేషన్లు, ప్రసవాలు & గర్భసంచి ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ళు, మూత్ర సంబంధిత వ్యాధులు, అన్ని రకాల జ్వరాలు & అత్యవసర చికిత్సలు కలవు. M.S.హాస్పిటల్, తిరుపతి ✆ 98492 84543, 0877-2280779.

CHEST PHYSICIAN
S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.
సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్ చెస్ట్, అలర్జీ & గైనకాలజీ ★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి., 24 గంటల అత్యవసర కేసులు చూడబడును డా|| ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP డా|| బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2280567, 2229444, 9247779341
డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.
డా|| సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర|| సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.
Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.
రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్ 24 గం|| స్ట్రోక్ కేర్ సెంటర్ పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి. డా|| రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

CARDIOLOGY
వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్ డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2258183, 9490109100 ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా|| సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ) ✿ సంపూర్ణ గుండె చికిత్స ✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ ✿ పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్ ✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి ✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ✿ వెంటిలేటర్ సదుపాయం ✿ 24 గం|| ఐసియు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా|| ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ ✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్ ✿ పిల్లలు లేనివారికి చికిత్స ✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు 24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

GYNAECOLOGY
ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

HAIR CARE
సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST
Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.
ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్: Dr. కవిత, Dr. భారతి పిల్లల మానసిక వైద్యనిపుణులచే బుద్ధిమాంద్యం, ఆటిజం, ADHO, Speech Delay మరియు పిల్లల అన్ని మానసిక రుగ్మతులకు థెరపీలు మరియు చికిత్స లభించును. అబ్బన్నకాలనీ, తిరుపతి. Ph: 0877-2220541, 90307 94247.

NEURO
సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా|| యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి 0877-2250600 9246770603

RHEUMATOLOGY
డా|| దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర|| ✆ 77023 22499.

EENADU THE e WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనుచిత ప్రవర్తనతో నష్టం

చిత్తూరు(కొంగారెడ్డిపల్లి), న్యూస్‌టుడే: ఆర్టీసీ రెండో డిపోలో శనివారం ఉద్యోగుల ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా ఏపీపీటీడీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మురళీధర్ మాట్లాడుతూ రెండో డిపోలో సహాయ ట్రాఫిక్ మేనేజరు ఏళ్ల తర బడి ఒకేచోట విధులు నిర్వర్తిస్తూ తోటి ఉద్యోగులతో అమర్యాదగా, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కొందరికి ఆన్-ఆఫ్‌డ్యూటీలు ఇస్తున్నారని, షెడ్యూల్ మార్పులు, సెలవుల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకుని ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారని, ఫలితంగా నష్టం జరుగుతోందని వాపోయారు. డిపో కార్యదర్శి మణి, గ్యారేజీ కార్యదర్శి చక్రవర్తి పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి తవణంపల్లె మండలం ఎగువమారేడుపల్లెకు చెందిన బొజ్జనేని దనుంజయనాయుడు రూ.1,16,116 మొత్తాన్ని ఆలయ ఏఈవో రవీంద్రబాబుకు శనివారం రాత్రి అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, గుడిపాల: సమస్య: బీలాపల్లెలోని మినరల్ వాటర్ కేంద్రంలో మోటారు పనిచేయడం లేదు. -సురేష్, స్థానికుడు

సమాధానం: మోటారు మరమ్మతు చేయిస్తాం. -కృష్ణప్రసాద్, ఈవోపీఆర్డీ

న్యూస్‌టుడే, ఐరాల: సమస్య: పీఎస్ అగ్రహారం జెండామాను నుంచి దివిటివారిపల్లె రోడ్డు వరకు వీధిదీపాలు వెలగడం లేదు. -ప్రకాష్, గ్రామస్థుడు

సమాధానం: త్వరలో పరిష్కరిస్తాం. -మాధవి, కార్యదర్శి

ఉద్యోగ విరమణ పొందిన అధికారులతో ఎస్పీ మణికంఠ

సిబ్బంది సేవలు మరువలేనివి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: పోలీసు శాఖలో మీరు చేసిన సేవలు మరువలేనివని ఎస్పీ మణికంఠ తెలిపారు. పోలీసు అతిథిగృహంలో శనివారం ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, సిబ్బందిని సత్కరించారు. ఆయన మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ విజయశేఖర్, ఆర్ఎస్ఐ పాఠాలుద్దీన్, చిత్తూరు టూటౌన్ ఎస్సై గోవిందరాజులు, డీటీసీలో ఏఎస్సై దివాకర్, కల్లూరు ఏఎస్సై రాజారెడ్డి, పలమనేరు ఏఎస్సై గౌరీశంకర్, వెదురుకుప్పం ఏఎస్సై సుబ్రహ్మణ్యం, ఏఆర్ హెచ్‌సీ కుబేంద్రన్, పాకాల హోంగార్డు శ్రీనివాసులు, ఏఆర్ హోంగార్డు యేసయ్య, మదనపల్లె హోంగార్డు అలిమేలును వారి కుటుంబాలతో కలిసి ఘనంగా సత్కరించారు. హోంగార్డులు ఒకరోజు జీతం విరాళం ఇవ్వగా దాన్ని ముగ్గురు హోంగార్డులకు చెరో రూ.3.50 లక్షలు చొప్పున ఎస్పీ అందజేశారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, ఏఆర్ ఏఎస్పీ శివానందకిషోర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పీపీ, ఏపీపీల బాధ్యతల స్వీకరణ

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరులోని నూతన జిల్లా కోర్టు సముదాయంలో శనివారం ప్రధాన జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ)గా వి.ఆర్.రామకృష్ణ, ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా ఎం.బాలాజీ బాధ్యతలు స్వీకరించారు. వీరికి పలువురు న్యాయవాదులు, కూటమి నాయకులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. పీపీ రామకృష్ణ మాట్లాడుతూ తమ బాధ్యతలు నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తామన్నారు. కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శంకరనాయుడు, సీనియర్ న్యాయవాది సురేంద్రకుమార్, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు మహేశ్వర్, నెట్టికంటయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

పీపీ రామకృష్ణ, ఏపీపీ బాలాజీని సత్కరిస్తున్న న్యాయవాదులు, అభిమానులు

‘తక్కువకు కొనుగోలు చేస్తోంది వైకాపా నేత పరిశ్రమే’

చిత్తూరు(జిల్లా పంచాయతీ): మామిడి రైతులను అండగా కూటమి ప్రభుత్వం ఉందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా నేత ప్రకాష్‌రెడ్డికి చెందిన సీజీఆర్ ఫుడ్స్ టన్ను రూ.3కే కొనుగోలు చేస్తోందని, పల్ప్ వ్యాపారం చేసే టాప్, సన్నిధి పరిశ్రమలు తక్కువ ధరకు రైతుల నుంచి కొనుగోలు చేయించి వారికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. జగన్ పర్యటనల పేరుతో బయల్దేరి ఇందులో ప్రాణాలు బలి తీసుకుంటారో అని ప్రజలు భయపడుతున్నారన్నారు. సమావేశంలో మోహన్‌రాజ్, వెంకటేష్‌యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సురేంద్రకుమార్

జగన్ పర్యటన విజయవంతం చేయాలి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మామిడి రైతులను పరామర్శించేందుకు బంగారుపాళ్యానికి వస్తున్న మాజీ సీఎం జగన్ పర్యటన విజయవంతం చేయాలని మాజీ మంత్రి రామచంద్రారెడ్డి శనివారం నాయకుల సమీక్షలో కోరారు. బంగారుపాళ్యంలోని జడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు టన్ను సగటున రూ.20 వేలు పలికిందని, కర్ణాటక ప్రభుత్వం టన్నుకు రూ.16 వేలు ఇస్తున్నారని, జగన్ పర్యటనకు హెలిప్యాడ్ ఏర్పాటుకు ఎస్పీ, కలెక్టరు అనుమతి ఇవ్వలేదని, అందువల్ల ఆయన బెంగళూరుకు వచ్చి అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బంగారుపాళ్యం చేరుకుని రైతులతో మాట్లాడుతారని చెప్పారు. ఆరోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచి తులసీరామకృష్ణారెడ్డిని పరామర్శించారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీ రెడ్డెప్ప, మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్, లలితకుమారి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనరు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో పరిటాల సునీత

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. ప్రముఖులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు ఈవో అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

సమస్యలు చెప్పండి.. పరిష్కరిస్తాం

చిత్తూరు(జిల్లా పంచాయతీ): సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తామని బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీబాష అన్నారు. శనివారం స్థానిక బీసీ వసతిగృహంలోని విద్యార్థులతో పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సి.పి ఆక్వా కల్చర్ సంస్థ సామాజిక బాధ్యతగా వసతిగృహానికి రూ.12.80 లక్షలతో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించిందన్నారు. 2025-26లో జిల్లాలోని మరో బీసీ వసతిగృహ అభివృద్ధి సహకారం అందించేందుకు ఆ సంస్థ సుముఖత వ్యక్తం చేసిందని చెప్పారు. సంస్థ ప్రతినిధులు శాఖరన్ సంజాక్, గోపీనాథ్, మాధవరావు, అక్రమ్, బాలచంద్ర, రెడ్డిప్రసాద్, బీసీ సంక్షేమశాఖ అధికారులు వాసంతి, పర్హానాబేగం, కోటేశ్వరరావు, ఉమాదేవి, కరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

● ఈ నెల రెండో తేదీన చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లిలో ఓ ఉద్యోగి రోడ్డు పక్కన నిల్చొని చరవాణిలో మాట్లాడుతుండగా.. ద్విచక్ర వాహనంలో వచ్చిన ఇద్దరు యువకులు అతడి చరవాణి లాక్కుని పారిపోయారు. పోలీసులకు ఫిర్యాదు అందడంతో సీసీ కెమెరాలు పరిశీలించగా.. ఆ ప్రాంతంలో ఉన్న కెమెరాలు పనిచేయలేదని తేలింది.

● గత నెలలో స్థానిక ఎస్టేట్ వద్ద ఉన్న ఓ భోజనాల యజమాని బస్సు దిగి రోడ్డు దాటుతుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోని బంగారు గొలుసులను లాక్కుని వెళ్లారు. పోలీసులు కేసును చేదించడానికి ఆ మార్గంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఒక్కటి కూడా పనిచేయడం లేదని తేలింది.

కెమెరాలూ.. కునుకు తీస్తున్నాయ్..!

- డొల్లగా మారిన నిఘా
- రెచ్చిపోతున్న దొంగలు
- పట్టించుకోని పోలీసులు

న్యూస్‌టుడే, చిత్తూరు(నేరవార్తలు)

చిత్తూరు నగరంలో పోలీసు నిఘా వ్యవస్థ డొల్లగా మారింది.. అడుగడుగునా పోలీసు నిఘా ఉండేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా అందులో కొన్ని నిరుపయోగంగా మారాయి.. ఫలితంగా ప్రజల సొమ్ము చోరుల పాలవుతోంది.. పేరుకు మాత్రం జిల్లా కేంద్రం.. నిత్య పర్యవేక్షణ.. నిఘా అని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వట్లేదు.. ఫలితంగా ప్రజాధనం దొంగలపాలవుతోంది.

నగరంలో పోలీసు అధికారులు 299 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. నిరంతరం ఒక బృందం వీటిని పర్యవేక్షించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ 299 సీసీ కెమెరాల్లో 70కు పైగా పనిచేయడం లేదని అధికారులే చెబుతుండటం గమనార్హం. నిజానికి అంతకన్నా ఎక్కువ కెమెరాలే పని చేయడం లేదనే విషయం అందరికీ తెలిసిందే. వాటి కారణంగా దొంగలు నగరంలో హల్‌చల్ చేస్తున్నారు. చిత్తూరు నగరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులో ఉండటంతో వారు స్థానికంగా చోరీలు చేసి పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. నివాసాలు, ద్విచక్ర వాహనాలు, బంగారం గొలుసులు.. ఇలా దొంగతనాలు పెరిగాయి. ప్రస్తుతం చరవాణిలో మాట్లాడుతుంటే వాటినీ లాక్కుని వెళ్లిపోతున్నారు. దొంగల కదలికపై నిఘా పెట్టాలని ప్రయత్నిస్తే తీరా ఆయా ప్రాంతాల్లో ఉన్న కెమెరాలు పోలీసులను వెక్కిరిస్తున్నాయి.. కెమెరాలు పనిచేయకపోవడంతో పోలీసులు తల పట్టుకుంటున్నారు.

చిత్తూరు నగరంలో సీసీ కెమెరాలు

పనిచేయని కెమెరాలు..

నగరంలోని కొంగారెడ్డిపల్లి, ఎస్టేట్, కట్టమంచి, సంతపేట వద్ద కొన్ని కెమెరాలు పనిచేయడం లేదు. వాటి కారణంగా దొంగలు ఆ మార్గాల్లో వెళ్లినా తెలియడం లేదు. పోలీసులు వీటిని చేదించడానికి అన్ని కెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తున్నా ఫలితం లేదు. కెమెరాలు సక్రమంగా పనిచేస్తే పోలీసులకు దొంగలను పట్టుకోవడం సులభమైన పని. ఇప్పటికైనా అధికారులు పనిచేయని వాటికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

నిఘా పెంచుతున్నాం..

చోరీలు జరగకుండా నగరంలో నిఘా పెంచుతున్నాం. సీసీ కెమెరాల నిఘాతో పాటు పోలీసు నిఘా అడుగడుగునా ఉంది. కొన్ని ప్రాంతాల్లో కెమెరాలు పనిచేయకపోయినా అప్రమత్తంగా ఉన్నాం. ప్రజలు తమ ఇళ్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. వాటి ద్వారానే ఇటీవల మూడు కేసులు ఛేదించాం. -మహేశ్వర్, సీఐ, చిత్తూరు వన్‌టౌన్

‘ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం’

గంగాధరనెల్లూరు: ఇచ్చిన హామీలు నెరవేర్చక రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మోసం చేసిందని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి విమర్శించారు. ఆయన ఇంటింటికీ వంచన నిరసన కార్యక్రమాన్ని ఎస్ఎస్‌కొండలో పార్టీ నేతలతో కలిసి శనివారం నిర్వహించారు. నియోజకవర్గ బాధ్యురాలు కృపాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఉద్యోగోన్నతి

చిత్తూరు విద్య: ఉమ్మడి జిల్లా విద్యాశాఖ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న దిగువశ్రేణి సహాయకుల్లో ఇద్దరికి ఎగువ శ్రేణి సహాయకులుగా డీఈవో వరలక్ష్మి ఉద్యోగోన్నతి కల్పించారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెడ్డిశేఖర్‌ను అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయానికి, తిరుపతి ఎంఈవో కార్యాలయంలో పనిచేసే వసుమతిని తిరుపతిలోని పాఠ్యపుస్తకాల గోదాంలో నియమిస్తూ డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు.

‘ఆ ఉత్తర్వులు రద్దు చేయాలి’

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: మెగా తల్లిదండ్రుల సమావేశం ఈ నెల 10న జరగనున్నందని, ఆ సమావేశంలో విట్‌నెస్ అధికారిని ప్రధానోపాధ్యాయుడు నియమించి వారిచే ఫొటోలు, వీడియోలు తీసి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్షా ఎస్పీడీ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖరనాయుడు మణిగండన్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియలో ఇంత తతంగం అవసరమా అని వారు ప్రశ్నించారు.

చిత్తూరులో 1,472 కేసుల పరిష్కారం

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: స్థానిక హైరోడ్డులోని కోర్టు భవనాల సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అధ్యక్షతన శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1,472 కేసులు పరిష్కరించామని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి భారతి తెలిపారు. ఐదు బెంచ్‌ల ద్వారా ఈ అదాలత్ నిర్వహించామన్నారు. సివిల్ కేసులు 49, క్రిమినల్ కేసులు 1404,, పీఎల్‌పీ ద్వారా 19 కేసులు పరిష్కరించామ న్నారు. ఎనిమిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి, న్యాయమూర్తులు పద్మజ, ఉమాదేవి, శిరీషా, శిల్పా, న్యాయమూర్తులు, పీపీలు, ఏపీపీలు, న్యాయవాదులు, పోలీసు, బీమా సంస్థలు, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

పుత్తూరు: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 293 కేసులు పరిష్కారమయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 293 కేసులకు సంబంధించి రూ.2,44,28,593 రాజీ చేసినట్లు తెలియజేశారు. కక్షిదారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి, న్యాయవాదులు విజయకుమార్, లక్ష్మీపతి, బాలాజీ తదితరులు బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. **నగరి:** నగరి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 109 కేసులు పరిష్కారమై, రూ.17,21,285 లావాదేవీలు జరిగాయని కోర్టు సిబ్బంది తెలిపారు. పుత్తూరు జడ్జి సి.జానకి లోక్‌అదాలత్ పర్యవేక్షించారని వివరించారు.

పుత్తూరు: కక్షిదారులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి

చిత్తూరు: లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న ఎనిమిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి

సర్దుబాటు ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం గాంధీరోడ్డులోని ఈఈ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జనార్దన్, నగర కార్యదర్శి గోపీనాథ్, నాయకులు మణి, విజయగౌరి, దాసరి చంద్ర, విజయకుమార్, కుమారి, రమాదేవి, బాలాజీ, రమేష్, రఘు, నాగరాజు, లతారెడ్డి, కమల్ పాల్గొన్నారు. **పుత్తూరు:** సీపీఐ పట్టణ కార్యదర్శి మహేష్.. విద్యుత్తు కార్యాలయంలో టెక్నికల్ ఏఈ నాగప్రసాద్‌కు వినతి అందజేశారు. అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కృష్ణారెడ్డి, రమణ, రవి పాల్గొన్నారు. **నగరి:** సీపీఐ నియోకవర్గ కార్యదర్శి టి.కోదండయ్య .. విద్యుత్తు శాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి బండారు శివ, రైతు సంఘం కార్యదర్శి రామాంజునేయులు, లక్ష్మీదేవి, లలితమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ సీఈవోగా గుణశేఖర్.. యాదమరి: అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా స్థానిక డీసీసీడీ బ్యాంకులో శనివారం యాదమరి సహకార సంఘం సీఈవో గుణశేఖర్ ప్రశంసా పత్రం అందుకున్నారు. డీసీసీబీ అధ్యక్షుడు అమాస రాజశేఖర్‌రెడ్డి, డీసీవో లక్ష్మి, డీఎల్‌సీవో వనజ ఆయనకు అందజేశారు.

కూలిందో.. గోవిందా..

మండల కేంద్రంలోని పాత పశువైద్య భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. దీన్ని ఆనుకుని నూతన భవనం నిర్మించారు. ప్రస్తుతం ప్రతిరోజూ ఆసుపత్రికి తీసుకొచ్చే మూగజీవాలను ఈ పాత భవనం పక్కనే పశువులను కట్టేసి ఉంచుతున్నారు. ఆసుపత్రి వద్ద మూగజీవాలతో పాటు పాడిరైతులు అక్కడే వేచి ఉండటంతో ఈ భవనం కూలితే ప్రాణాలకు ముప్పు తప్పదు. నాడు ఎన్నో మూగజీవాలకు వైద్య సేవలందించి ప్రాణాలు కాపాడిన ఆ భవనం నేడు శిథిలావస్థకు చేరి మృత్యు భయాన్ని కలిగిస్తోంది. ఆ పాత భవనం నుంచి అప్పుడప్పుడు పాములు బయటకు వస్తున్నాయి. అవి నూతన భవనంలోకి పాములు వెళ్లిన ఘటనలు ఉన్నాయి.

- న్యూస్‌టుడే, పాలసముద్రం

అవీ.. ఇవీ.. అన్నీ..

స్వచ్ఛ సర్వేక్షణ్‌ను పరిశీలించిన కేంద్ర బృందం.. యాదమరి: స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో భాగంగా కేంద్ర బృందం శనివారం యాదమరిలో పర్యటించింది. అంగన్‌వాడీ కేంద్రంలో, పీహెచ్‌సీలో మరుగుదొడ్ల నిర్వహణ, ప్రార్థనా మందిరాల వద్ద పారిశుద్ధ్యంపై సర్వే చేశారు. బృంద సభ్యులు హేమంత్, రాజేష్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కంచర్ల రామయ్యకు నివాళి.. చిత్తూరు(జిల్లా పంచాయతీ): ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి రామయ్య తండ్రి చిత్రపటానికి ఎమ్మెల్యే జగన్మోహన్ నివాళి అర్పించారు. శనివారం నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన రామయ్య పెద్దకర్మకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆ కార్యక్రమానికి విచ్చేసిన నారా భువనేశ్వరిని కలిసి మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా కార్తికేయన్.. పుత్తూరు: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా పుత్తూరు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీకే కార్తికేయన్‌ను.. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నియమిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం.. వెదురుకుప్పం: దిగువ గెరిగదొన ఎస్సీకాలనీకి చెందిన హేమశేఖర్(33) కొద్దిరోజుల క్రితం తన భార్యతో గొడవ పడటంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో కలత చెంది అతడు క్రిమిసంహారక రసాయనాన్ని తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు పచ్చికాపల్లం పీహెచ్‌సీకి తరలించి, మెరుగైన చికిత్స కోసం 108లో తిరుపతి రుయాకు తరలించారు.

తల్లీబిడ్డ అదృశ్యం.. చిత్తూరు క్రైమ్, న్యూస్‌టుడే: పలమనేరుకు చెందిన ఓ వివాహిత(22) తన కుమార్తె(3)తో కలిసి గత నెల 28న చిత్తూరు నగరంలోని తన పుట్టింటికి వచ్చింది. ఈ నెల నాలుగో తేదీన ఇంటి నుంచి కుమార్తెతో కలిసి బయటకు వెళ్లి మళ్లీ రాలేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని టూటౌన్ పోలీసులు తెలిపారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య..

పుత్తూరు: తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం దళితవాడకు చెందిన శరత్(29) డిగ్రీ వరకు చదువుకున్నాడు. స్థానికంగా కొన్నాళ్లు ఓ ప్రైవేటు ఫార్మసీ దుకాణంలో పనిచేశాడు. కొన్నాళ్లుగా పుత్తూరులో ఉంటున్నాడు. శనివారం పుత్తూరు-వేపగుంట రైల్వే స్టేషన్ల మధ్య తిరుపతి నుంచి చెన్నై వెళ్లే మార్గంలో గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు రేణిగుంట రైల్వే పోలీసులకు సమాచారం వచ్చింది. వారు వచ్చి పరిశీలించి లభించిన ఆధారాల ప్రకారం శరత్‌ను గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా మారడంతో అతడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేణిగుంట రైల్వే ఎస్ఐ రవి తెలిపారు.

శరత్ (పాతచిత్రం)

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శన

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంకు సమీప అగ్రి డీఎన్ఎఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను శనివారం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి సందర్శించారు. పరిశ్రమలో తయారు చేసిన ఉత్పత్తులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి కోసం యువత ఉత్పత్తుల తయారీ పరిశ్రమలపై మొగ్గు చూపాలన్నారు. ఆయన వెంట ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి, ఏడీ కోటీశ్వరరావు, యూనిట్ యజమాని శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

పుత్తూరు: నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మికుల కడుపు కొట్టే చట్టాలు తెస్తున్నారని, వీటిని నిరసిస్తూ ఈ నెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని భవన నిర్మాణ రంగం యూనియన్ జిల్లా అధ్యక్షుడు మునిరాజ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ పిలుపు నిచ్చారు. శనివారం పుత్తూరులో గోడపత్రికలు విడుదల చేశారు. సీఐటీయూ నాయకులు విజయ్, దేవరెడ్డి, ధన, నందయ్య, మునికుమారి, విజయకుమారి, అంబిక, పద్మజ, రాఘవమ్మ పాల్గొన్నారు.

ఘనంగా దుర్యోధన, దుశ్శాసన వధ

కార్వేటినగరం: మహాభారత ఉత్సవాల్లో భాగంగా ధర్మరాజుల ఆలయంలో దుర్యోధన, దుశ్శాసన వధ ఘట్టాన్ని శనివారం నిర్వహించారు. కళాకారులు భీమ, దుర్యోధన యుద్ధ ఘట్టాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి ప్రజలు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. రాత్రి అమ్మవారిని అలంకరించి గ్రామవీధుల్లో ఊరేగించారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్, కార్యదర్శి గౌతంవర్మ, ఉపాధ్యక్షుడు రవిరెడ్డి, అదనపు కార్యదర్శి సాయిరాయల్, కోశాధికారి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామవీధుల్లో ఊరేగుతున్న ద్రౌపదీదేవి

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఐరాల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏర్పడి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ‘సుపరిపాలన తొలి అడుగు’ కార్యక్రమంలో భాగంగా కాణిపాకంలో నాయకులతో కలిసి శనివారం పర్యటించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 80 శాతం నెరవేర్చామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు సుచిత్ర, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు పాల్గొన్నారు. **వడమాలపేట:** వైకాపా పాలనలో ఏఒక్క ఏడాది కూడా రైతులకు గిట్టుబాటు ధర గురించి ప్రస్తావించ లేదని, నేడు కావాలనే మామిడి రైతుల కోసం శ్రమిస్తున్నామని బిల్డప్ ఇస్తున్నారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. తిరుమండ్యంలో ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకుంటోందని, గత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకులే సిండికేట్లుగా ఏర్పడి మామిడి రైతులను నిండా ముంచారన్నారు. అనంతరం తిరుమండ్యం-ఎనమలపాళ్యం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. **పెనుమూరు:** తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి హరిబాబు నాయుడు.. కత్తిరెడ్డిపల్లె పంచాయతీ గాగమ్మగారిపల్లెలో పర్యటించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల కరపత్రాలు పంచిపెట్టారు. మాజీ ఎంపీపీ షణ్ముగవర్మ, నాయకులు రాజేంద్ర, తులసి నాయుడు, నాగరాజు, ప్రతాప్, మహిళలు పాల్గొన్నారు. **గంగాధరనెల్లూరు:** జిల్లా తెదేపా కార్యదర్శి కృష్ణమనాయుడు.. వింజం, బాల గంగనపల్లె పంచాయతీల్లో నేతలతో కలిసి కరపత్రాలు అందజేశారు. స్వామిదాస్, దేవసుందరం, శ్రీధర్ యాదవ్, దేవరాజు, హరీష్‌యాదవ్, సగికుమార్, కోదండరెడ్డి పాల్గొన్నారు. **కార్వేటినగరం:** సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు చెంగల్రాయులుయాదవ్ అన్నారు. సురేంద్రనగరం, డీఎంపురం, కేఎంపురంలో సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ జనార్దన్‌రాజు, తెలుగు రైతు చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగేశ్వరరాజు, తెదేపా మండల కార్యదర్శి రాజేంద్రరెడ్డి, జిల్లా నాయకులు తిరుమలనాథ్, బీగాల రమేష్, రవికుమార్ పాల్గొన్నారు.

వడమాలపేట: రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్


ఐరాల: ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

సమస్యలుంటే తెలపండి ✦ పలమనేరు డీఎస్పీతో ఫోన్-ఇన్

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్టపర పరిష్కారానికి పలమనేరు డీఎస్పీతో 'ఈనాడు' 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ప్రజలు తమ సమస్యలను డీఎస్పీ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఇందుకు 94407 96732 నంబరుకు ఫోన్ చేయాల్సి ఉంటుంది.

అన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి తవణంపల్లె మండలం ఎగువమారేడుపల్లెకు చెందిన బొల్లినేని ధనుంజయనాయుడు రూ.1,16,116 మొత్తాన్ని ఆలయ ఏఈవో రవీంద్రబాబుకు శనివారం రాత్రి అందజేశారు.

హామీలు నెరవేర్చాలి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక మండల కేంద్రంలో మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: లక్ష్మీనగర్ కాలనీలో రోడ్లమీద చెత్త పేరుకుపోయింది. **- కుమార్**

సమాధానం: వీధిలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: చిన్నబొగ్గుపల్లిలో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించి బాగు చేయించాలి. **- బాలు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి బాగు చేయిస్తాం.
- శ్రీలక్ష్మి, కార్యదర్శి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని నల్లగుట్లపల్లె తండాలో సీసీ రోడ్డు కంకర తేలి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. **- వెంకటరమణ నాయక్**

సమాధానం: ఉపాధి పథకం ద్వారా రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. **- లీలామాధవి, ఎంపీడీవో**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పైబాట ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోరును తవ్వారు. బోరు తవ్వినప్పుడు వచ్చిన వ్యర్థాలు అలానే వదిలేశారు. **- రవి, స్థానికుడు**

సమాధానం: మట్టి వ్యర్థాలను తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

కంచర్ల రామయ్య చిత్రాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు అందిస్తున్న తెదేపా శ్రేణులు

కంచర్ల రామయ్య ఘన నివాళి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి రామయ్యకు తెదేపా శ్రేణులు ఘన నివాళులర్పించాయి. కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సంతాప సభ నిర్వహించారు. కుప్పం తెదేపా నాయకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు కంచర్ల రామయ్య చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరితో పాటు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ రాజశేఖర్, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జంతువులపై ప్రేమ.. కాకూడదు ప్రమాదం

✦ నేడు ప్రపంచ జునోసిస్ దినోత్సవం

పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న పశువైద్య సహాయ సంచాలకులు మనోహర్

పుంగనూరు, న్యూస్‌టుడే: సమాజంలో మనిషితో సంచరించే వివిధ జంతువుల కారణంగా శాస్త్రవేత్తలు గుర్తించిన వ్యాధులు, రుగ్మతల్లో రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరం. జంతువులను పెంచే వారితో పాటు ప్రయోగశాలల్లో, వ్యాధి నిర్ధారణ కేంద్రాల్లో పని చేసేవారు, పశువుల ఆస్పత్రి సిబ్బంది, చర్మం, తోళ్ల పరిశ్రమ కార్మికులు జునోటిక్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా వ్యవహరించాలి. సమాజంలో చాలా మందికి జంతువులపై అమితమైన ప్రేమ ఉంటోంది. ఇంట్లో కుటుంబసభ్యుల తరహాలోనే ప్రేమాభిమానాలు పెంచుకుంటారు. కానీ ఆ జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అవి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయి. ఆదివారం 'ప్రపంచ జునోసిస్ దినోత్సవం' సందర్భంగా స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు డా.మనోహర్ జంతు సంబంధిత వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ కుక్క కాటు బాధితుల సంఖ్య పెరుగుతోంది. చికెన్ సెంటర్లు, హోటళ్లు, కోళ్లఫారాలు విస్తరిస్తుండటంతో శునకాలు అధికమవుతున్నాయి. మున్సిపాలిటీల్లో విస్తరణ ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ ఆరు నెలల్లో సుమారు 280 మంది కుక్క కాటుకు గురయ్యారు.

ఉచితంగా రేబిస్ టీకాలు

ప్రపంచ జునోసిస్‌డే సందర్భంగా స్థానిక పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేస్తాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. శునకాలు పెంచేవారు సమయానికి టీకాలు వేయిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వాటిని బెదిరించడం, కొట్టడం, ఇబ్బంది పెట్టరాదు. దీంతో అవి మనుషులపై దాడి చేసే అవకాశముంది. వీధి కుక్కల విషయంలో మరీ జాగ్రత్తగా ఉండాలి.

- డా.మనోహర్, ఏడీ, పశువైద్యశాల, పుంగనూరు

పుస్తకాల పంపిణీ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ముంగరవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను దాత మోహన్‌రావు శనివారం పంపిణీ చేశారు. ఎంఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు విన్నారు.. పరిష్కరించారు..!

స్పందనకు వందనం

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని పలు సమస్యలు 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురితం కాగా కమిషనర్ మధుసూదనరెడ్డి స్పందించారు. క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని తీసుకెళ్లి సమస్యలను పరిష్కరింపచారు. ❖ రామసముద్రం రోడ్డులో మురుగునీటి కాలువలకు స్పెషల్ డ్రైవ్ కింద పూడికతీత, ఎత్తు పల్లాలు చదును వంటి పనులు చేపట్టారు. ❖ మంగళం కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయక ఇబ్బంది పడుతున్నారని వార్త ప్రచురితమైంది. ఐదు చోట్ల కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేశారు. ❖ హిదాయత్‌నగర్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ❖ మదనపల్లె రోడ్డులో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికుల వినతిపై వార్త ప్రచురితమైంది. కమిషనరు మధుసూదనరెడ్డి, డీఈఈ మహేష్‌లు ప్రత్యేక పర్యటనలు జరిపి పూర్తిస్థాయిలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు.

నీళ్లకుంటలో శుభ్రత పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలోని నీళ్లకుంట గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త రావడంతో అధికారులు ఆ మేరకు స్పందించారు.

బోరుకు మరమ్మతులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని శాంతినగర్‌లో తాగునీటి బోరు మరమ్మతుకు గురి కావడంతో 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన వార్త ప్రచురించడంతో కమిషనర్ శ్రీనివాసరావు స్పందించి ప్రత్యేక చొరవతో తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించారు.

పారిశుద్ధ్య చర్యలు..

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ప్యాలెస్ రోడ్డులో మురుగునీటి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన వార్త రావడంతో పురపాలిక అధికారులు చొరవ చూపి సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించారు.

ప్రహరీ కంచెకు...

కుప్పం పట్టణంలో ప్రహరీపై ఏర్పాటు చేసిన కంచె మరమ్మతులకు గురైంది. 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన వార్త ప్రచురించడంతో అధికారులు ప్రహరీ కంచెను బాగు చేయించారు.

సీఎం సారూ.. న్యాయం చేయండి

బీఎన్ ప్రసాద్

కుప్పం, న్యూస్‌టుడే: భూ వివాదాన్ని పరిష్కరించాలని శాంతిపురం మండలం కదిరిఓబనపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ బీఎన్ ప్రసాద్ సామాజిక మాధ్యమం వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబును విన్నవించారు. సెల్ఫీ వీడియోలో ఆయన పేర్కొన్న వివరాల మేరకు.. కడపల్లె పంచాయతీ శివపురం వద్ద సీఎం చంద్రబాబునాయుడి స్వగృహానికి ఎదురుగా.. ప్రసాద్ తండ్రి నారాయణప్పకు 1.20 ఎకరాల భూమి ఉంది. సదరు భూమిలో 15 సెంట్లను బంధువర్గం ఆక్రమించుకోవడంతో.. బాధితులు అధికారులను ఆశ్రయించారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు చూపించారు. ఈ నేపథ్యంలో.. శనివారం నారాయణప్ప పొలం వద్దకు వెళ్లగా.. బంధువులు దాడి చేశారు. తన కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా సైనికుడు సీఎంను కోరుతూ విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దాడి ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని రాళ్లబూదుగూరు పోలీసులు తెలిపారు.

మామిడి రైతులకు ప్రభుత్వ అండ

మహిళలకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మామిడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శనివారం మండలంలోని కరసనపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటించారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... మామిడి రైతులకు నష్టం కలగకుండా కిలోకు రూ.4 రాయితీ నేరుగా రైతు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మహిళలు గ్రామంలో మురుగు కాలువలు, తాగునీరు, విద్యుత్తు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి కుటుంబానికి మేలు

కల్లూరు, న్యూస్‌టుడే: తెదేపా ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని... సూపర్ సిక్స్ పథకాలను కూడా దాదాపు నెరవేర్చామని రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, మండల సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, మండల తెదేపా నాయకులు కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ స్పష్టం చేశారు. శనివారం పులిచెర్లల్లో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. **పుంగనూరు:** పట్టణంలో తెదేపా నాయకుడు సుహేల్‌బాషా 'సుపరిపాలన-తొలి అడుగు' కార్యక్రమాన్ని చేపట్టారు.

కాలం చెల్లిన బస్సులు.. ప్రయాణికులకు కష్టాలు

కుప్పం డిపో నుంచి గ్రామీణ ప్రాంతాలకు నడుస్తున్న కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులు తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుప్పం డిపో నుంచి కండీషన్‌లో ఉన్న బస్సులను వైకాపా ప్రభుత్వం ఇతర ప్రాంతాలకు తరలించింది. ఫలితంగా ఐదేళ్ల పాటు కుప్పం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు రాకపోకల విషయంలో నానా ఇబ్బందులు పడ్డారు. తెదేపా ప్రభుత్వంలోనైనా కొత్త బస్సులు తీసుకురావాలని గ్రామీణ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, గుడుపల్లె**

సూచిక తిరగబడింది..!

రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనచోదకులు మలుపుల్లో అప్రమత్తంగా వాహనాలు నడిపేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇవి కొన్నిచోట్ల కూలిపోవడం, తిరగబడిపోవడం, చెట్లు, ముళ్లపొదల్లో కనిపించకుండా పోతున్నాయి. వీటిని బాగు చేయాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పలమనేరు-చౌడేపల్లె మార్గంలో లెక్కలేనన్ని చోట్ల సూచిక బోర్డులు పడిపోవడం, తిరగబడిపోయాయి. దుస్థితిలో ఉన్న సూచికలను బాగు చేయాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

మురుగు నీటిలోనే వెళ్లాలా..?

ఈ చిత్రంలో కన్పిస్తున్న మురుగు ముత్తుకూరు పంచాయతీ బ్రాహ్మణపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలోనిది. కాలనీలో మురుగునీరు పారేందుకు కాలువలు లేకపోవడంతో మురుగు ఇలా రోడ్డుపైకి వస్తోంది. కాలువలు నిర్మించాలని కాలనీవాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు మురుగునీటిలోనే వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ఇలా ఆపేస్తే... ఎలా..?

పలమనేరు ఆర్టీసీ బస్టాండులో ప్రైవేటు కార్లను రోడ్డు పక్కన వరసగా ఆపేస్తున్నారు. బస్టాండులోకి బస్సులు వచ్చే మార్గంలో ఇలా కార్లను ఆపేస్తుండటంతో బస్సులు తిరగాలంటే ఇబ్బంది ఉంది. ఇక ప్రయాణికులు కూడా నడవటానికి ఏమాత్రం స్థలం లేకుండా పోయింది.

- న్యూస్‌టుడే, పలమనేరు

తాగునీటి నాణ్యత పరీక్షిస్తున్న హేమలత, పక్కన ఎంపీడీవో బాలాజీ

నీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముత్తుకూరులో తాగునీటి నాణ్యత పరీక్షలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమలత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... అన్ని గ్రామ పంచాయతీల్లో తాగునీటి పథకాల నీటిని తప్పకుండా పరీక్షించాలని చెప్పారు. ట్యాంకులపై మూతలు లేకుండా ఉండే వెంటనే ఏర్పాటు చేయించాలన్నారు. శివాడి, చలమంగళం, పెద్దపంజాణి, కరసనపల్లె, ముత్తుకూరు, కోగిలేరులో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేశారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 67 కేసులకు పరిష్కారం లభించింది. చిత్తూరు అదనపు సీనియర్ జడ్జి కె.రవి సమక్షంలో 67 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రప్ప, కార్యదర్శి ఉదయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

పలమనేరు: మాట్లాడుతున్న జడ్జి ఆదినారాయణ

కుప్పం పట్టణం: కేసులు విచారిస్తున్న చిత్తూరు అదనపు సీనియర్ జడ్జి కె.రవి

పలమనేరులో 203..

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 203 కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ తెలిపారు. శనివారం ఆయన కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జూనియర్ సివిల్ జడ్జి లిఖిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్ పాల్గొన్నారు.

పుంగనూరులో...

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 61 కేసులు పరిష్కారమయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి అరీఫా తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సుబేదారు వీధి, నాగప్పాళ్యం, కుమ్మరవీధిలోని దర్గాల్లో మొహర్రం సందర్భంగా శనివారం ప్రత్యేక అలంకరణలు, ప్రార్థనలు చేశారు. సుబేదారువీధిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి, అన్నదానం చేశారు.

సోమల: కందూరు, సోమల, పెద్దఉప్పరపల్లె, ఆవులపల్లె, నెల్లిమంద, మేటిమంద, వల్లిగట్ల తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం పీర్లను ప్రత్యేక అలంకరించారు. **కల్లూరు, న్యూస్‌టుడే:** అయ్యావాండ్లపల్లె పంచాయతీ జ్యోతినగర్‌లో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఇబ్బందులు రాకుండా చూడాలి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవకుండా క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో పలమనేరు డీఎస్పీ ప్రభాకర్‌తో పాటు వారి సిబ్బందితో సమీక్షించారు. **పలమనేరు, న్యూస్‌టుడే:** మెప్మా రీసోర్సు పర్సన్లకు మూడేళ్ల నిబంధన తొలగించడంపై ఆర్పీలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్పీలు ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని శనివారం సన్మానించారు. ఆర్పీలు మూడేళ్ల వరకే పని చేయాలని గత ప్రభుత్వం విధించిన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది.

బ్యాంకు ఖాతా అనుసంధానం చేసుకోవాలి

పలమనేరు, న్యూస్‌టుడే: తల్లికి వందనం పథకం పొందటానికి విద్యార్థులు తమ తల్లి బ్యాంకు ఖాతాను ఎన్‌పీసీఐకి అనుసంధానం చేసుకోవాలని పలమనేరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి హైమావతి తెలిపారు. శనివారం ఆ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. **పుంగనూరు గ్రామీణ:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చేరిన విద్యార్థులు తల్లికి వందనం లబ్ధిపొందేందుకు వెంటనే బ్యాంకు ఖాతాలు లేదా పోస్టల్ ఖాతాలు తెరవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సాధికారిత అధికారి జే.విక్రమ్ కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రమాదంతో సావాసం..!

✦ తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు ✦ పట్టించుకోని అధికారులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరా నిమిత్తం ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు తుప్పుపడుతూ.. ఓ వైపు ఒరిగిపోయి ప్రమాదరంగా మారాయి. వీటితో పాటు విద్యుత్తు తీగలు సైతం పరిమిత స్థాయి నుంచి కిందకు జారడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కుప్పం గ్రామీణ విద్యుత్తు సహకార సంస్థ(రెస్కో) పరిధిలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలతో పాటు వి.కోటకు చెందిన రెండు పంచాయతీలకు విద్యుత్తు సరఫరా అవుతోంది. అయితే ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు, తీగలు ప్రజలను భయపెడుతున్నాయి. తీగలు తగిలి పలువురు మృతి చెందినా అధికారులు నామమాత్రపు చర్యలు చేపడుతున్నారు.

విజయలక్ష్మి రోడ్డులో కింద భాగంలో తుప్పుపట్టిన విద్యుత్తు స్తంభం ✦ ఇళ్లపై తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు తీగలు

ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో..

కుప్పం ప్రాంతంలో ఇనుప విద్యుత్తు స్తంభాలు తుప్పు పట్టి కింద భాగంలో రంధ్రాలు ఏర్పడటంతో తాత్కాలికంగా మరమ్మతులు చేసి వాటి ద్వారా విద్యుత్తు సరఫరా చేపడుతున్నారు. వర్షాలు కురిసేటప్పుడు ఈదురు గాలులకు స్తంభాలు ఊగుతున్నాయి. ప్రధానంగా విజయలక్ష్మి రోడ్డు, రామచంద్రారోడ్డు, హెచ్‌పీ రోడ్డు, సోమేశ్వర దేవాలయం, మునస్వామిపురం, నేతాజీ రోడ్డు, నారాయణస్వామి వీధి, తదితర ప్రాంతాలలో స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ విషయమై రెస్కో ఎండీ సోమశేఖర్‌ను వివరణ కోరగా.. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, తీగలపై సర్వే చేపట్టి మరమ్మతులు చేస్తామన్నారు.

నీరనుకుని ఫార్మాలిన్ తాగి

బైరెడ్డిపల్లె: తాగునీరనుకుని పొరపాటున ఫార్మాలిన్ తాగి ఓ వ్యక్తి ఆస్పత్రి పాలైన ఘటన బైరెడ్డిపల్లె మండలం రామాపురంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాజారెడ్డి శుక్రవారం రాత్రి పట్టుపురుగుల పెంపకం షెడ్డులో నీటి బాటిల్, ఫార్మాలిన్ బాటిల్ ఒకేచోట ఉంచారు. ఈ క్రమంలోనే నీరనుకుని ఫార్మాలిన్ తాగడంతో కడుపులో మంట వచ్చింది. కుటుంబీకులు చికిత్స నిమిత్తం పలమనేరు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

భర్తపై వేడి నూనె పోసిన భార్య

పలమనేరు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల కారణంగా భర్తపై భార్య వేడి నూనె పోసిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు ఆలస్యంగా అందింది. వివరాల మేరకు.. పట్టణానికి చెందిన వెంకటేశులుపై అతని భార్య శిల్ప మే 16న కుటుంబ కలహాలతో వేడి నూనె పోశారు. గాయపడిన వెంకటేశులు చికిత్స కోసం వేలూరు సీఎంసీకి వెళ్లారు. ఆరోగ్యం కుదుట పడిన తర్వాత ఇప్పుడొచ్చి భార్యపై శనివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: పొలాల వద్ద జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి ఎస్సై ధనంజయరెడ్డి శనివారం తెలిపారు. అమ్మరాజుపల్లె పంచాయతీ ఒడ్డూరు సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.1620 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

తల్లీబిడ్డ అదృశ్యం

చిత్తూరు క్రైమ్: పలమనేరుకు చెందిన ఓ వివాహిత(22) తన కుమార్తె(3)తో కలిసి గత నెల 28న చిత్తూరు నగరంలోని తన పుట్టింటికి వచ్చింది. ఈ నెల నాలుగో తేదీన ఇంటి నుంచి కుమార్తెతో కలిసి బయటకు వెళ్లి మళ్లీ రాలేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని టూటౌన్ పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న బాలాజీ

సహకార రంగంలో అగ్రగామి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్‌బజార్ సహకార రంగంలో అగ్రగామిగా ఉందని సంస్థ అధ్యక్షులు ఆర్వీబాలాజీ అన్నారు. శనివారం 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని సూపర్ బజార్‌లో ఘనంగా నిర్వహించారు. సూపర్‌బజార్ సభ్యులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మహతి ఫౌండేషన్ సహకారంతో కుప్పం పీఈఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని నల్లగుట్లపల్లె తండా పంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఎంఈవో నటరాజరెడ్డి శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు.

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని వినతి

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని శనివారం స్థానిక విద్యుత్తుశాఖ డీఈ శ్రీనివాసమూర్తికి పట్టణ సీపీఐ కార్యదర్శి రామ్మూర్తి వినతిపత్రం అందించారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అనర్థం..!

శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామ సచివాలయం ప్రాంగణంలో నీటి తొట్టెలకు మూతలు ఏర్పాటు చేయలేదు. రైతు సేవా కేంద్రం, బీఎంసీ భవనం ఎదుట నీటి తొట్టెలను నిర్మించి.. మూతల ఏర్పాటును విస్మరించారు. కార్యాలయాలకు వచ్చే జనం ఆదమరిస్తే ప్రమాదం బారిన పడటం ఖాయమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

(c) eenadu

ముచ్చటగా ముగ్గురు!

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు అచ్చుతరామయ్య

అంబాజీపేట మండలం గంగలకుర్రు అంబేడ్కర్ నగర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 34 మంది చదువుకునేవారు. వైకాపా ప్రభుత్వ పాలనలో పాఠశాల విలీనం ప్రక్రియతో ఆరుగురు విద్యార్థులు మాత్రమే మిగిలారు. అందులో ముగ్గురు ఈ ఏడాది మోడల్ పాఠశాలకు వెళ్లిపోగా, మరో ముగ్గురు మాత్రం ఉన్నారు. ఒకరు ఒకటో తరగతి, ఇద్దరు రెండో తరగతి చదువుతున్నారు. వీరికి ఉపాధ్యాయుడు యాళ్ల అచ్చుతరామయ్య పాఠాలు బోధిస్తున్నారు. ఎంఈవో మోకా ప్రకాష్‌ను వివరణ కోరగా, స్థానిక గుంతమామిడిదొడ్డి పాఠశాలను మోడల్ స్కూలుగా చేయడంతో విద్యార్థులు అక్కడికి వెళ్తున్నారని చెప్పారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

తల్లిదండ్రుల సమావేశానికి ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మెగా తల్లిదండ్రుల కమిటీ సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో 2,150 పాఠశాలల్లో ఈనెల 10వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు సమావేశం ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 1.30 లక్షల మొక్కలు నాటనున్నట్లు చెప్పారు.

మధ్య డెల్టాకు 2,450 క్యూసెక్కుల నీరు విడుదల

ఆత్రేయపురం: జిల్లాలో మధ్య డెల్టాకు జలవనరుల శాఖ అధికారులు శనివారం 2,450 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశారు. బ్యాంక్ కెనాల్‌కు 950, అమలాపురం 850, గన్నవరం కాలువకు 520 క్యూసెక్కులు చొప్పున విడుదలయ్యాయి. మిగిలిన 130 క్యూసెక్కులు లాకులకు ఎగువన ఉన్న ఎత్తిపోతల పథకాలు, ఆత్రేయపురం ఛానళ్లకు కేటాయించారు.

రోజువారీ వేతనం పెంపు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ విభాగంలో రోజువారీ కూలీలుగా పనిచేసే వారికి వేతనాలు పెంచినట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నైపుణ్యం ఉన్నవారికి రోజుకు రూ.734 నుంచి రూ.764కు, సెమీ స్కిల్డ్ సిబ్బందికి రూ.518 నుంచి రూ.539, నైపుణ్యం లేనివారికి రూ.416 నుంచి రూ.433కు వేతనం పెంచినట్లు తెలిపారు. సమావేశంలో కార్మికశాఖ సహాయ కమిషనర్ నాగలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీరుగారుతున్న నీటిశుద్ధి

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అల్లవరం మండలం బోడసకుర్రు పంచాయతీలోని సీపీడబ్ల్యూఎస్ ప్రాజెక్టు నిర్వహణకు(2024-25) ప్రభుత్వం రూ.60 లక్షలతో టెండర్లు పిలిచింది. ఓ గుత్తేదారు 25 శాతం తక్కువకు టెండర్ దక్కించుకున్నారు. నిర్వహణ సక్రమంగా లేక ఈ ప్రాజెక్టు నుంచి నిత్యం రంగునీరు వస్తోందని ప్రజలు వాపోతున్నారు.

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు ప్రభుత్వ కుళాయిల ద్వారా బురద నీరు వస్తోందని ఇటీవల మహిళలు ఆందోళన చేశారు. ప్రైవేటు ప్లాంట్ల నుంచి నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లాలోని 22 మండలాల పరిధిలో 31 సీపీడబ్ల్యూఎస్ పథకాలు ఉన్నాయి. వీటి ద్వారా 385 పంచాయతీల్లోని ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. వీటి నిర్వహణ పనులకు టెండరు ధర కన్నా భారీ తక్కువకు గుత్తేదారులు టెండర్లు వేశారు. సాధారణంగా ఈ వ్యత్యాసం 5 శాతం వరకు తక్కువ ఉంటుంది. ఈ పనుల్లో మాత్రం ప్రతి ప్రాజెక్టుకు 20శాతం పైబడే తక్కువకు కోట్ చేసి దక్కించుకోవడం గమనార్హం.

ప్రజల గొంతులో గరళం..

పూర్తి స్థాయిలో శుద్ధి చేయకుండానే బిల్లులు తీసుకుని ప్రజల గొంతుల్లో గరళం నింపుతున్నారు. సీపీడబ్ల్యూఎస్ పథకాల ద్వారా పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నామని గుత్తేదారులు ఎం-బుక్‌లు సిద్ధం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో కనీస పరిశీలన చేయకుండానే సంతకాలు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. వర్షా కాలం ప్రారంభం కావడంతో అతిసారం, జ్వరాలు, మలేరియా, డెంగీ విజృంభిస్తున్నాయి. వీటి వ్యాప్తికి ప్రధాన కారణం కలుషితమైన నీటిని తాగడమే. ప్రభుత్వ కొళాయిల నుంచే రంగునీరు వస్తుంటే ఆరోగ్యంగా ఎలా ఉంటామని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితిలో కొందరు ప్రైవేటు ప్లాంట్ల నుంచి డబ్బాలను కొనుగోలు చేసుకుంటున్నారు.

అస్తవ్యస్తంగా సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ

బోడసకుర్రు ప్రాజెక్టులో ఫిల్టర్ బెడ్లు

జిల్లా వివరాలు

పంచాయతీలు:	385
సీపీడబ్ల్యూఎస్ పథకాలు:	31
పీడబ్ల్యూ పథకాలు:	410
ఓహెచ్ఆర్ ట్యాంకులు:	910

రక్షిత నీరు అందించేలా చర్యలు

సీపీడబ్ల్యూఎస్ ప్రాజెక్టుల నుంచి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. తక్కువకు టెండరు వేసిన వారి నుంచి ముందస్తు నగదు డిపాజిట్ తీసుకుని నిర్వహణ పనులు అప్పగించాం. కొన్ని చోట్ల వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రక్షిత నీరు అందేలా చర్యలు తీసుకుంటాం.

-కృష్ణారెడ్డి, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ నిధులు విడుదల

పామర్రు: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి, రెండో విడతల్లో ఎంపికైన 77 పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ గ్రాంటును విడుదల చేశారు. మొత్తం రూ.78.50 లక్షలు మంజూరు కాగా ఇందులో సగం అంటే రూ.39.25 లక్షలను ప్రస్తుతం విడుదల చేశారు. వీటిని ఆయా పాఠశాలల పీఎంశ్రీ బ్యాంకు ఖాతాలకు జమచేస్తూ సమగ్ర శిక్షా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విడుదల చేసిన నిధుల్లో పది శాతం స్వచ్ఛతా కార్యక్రమాలు, పరిశుభ్రత, నీటి సరఫరాకు ఖర్చు చేయాలన్నారు. ఈ నెల పదో తేదీన జరిగే మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఈ నిర్వహణ నిధుల నుంచి 20 శాతం వినియోగించుకోవచ్చని సూచించారు. మిగిలిన నిధులు గతంలోని నిబంధనలు పాటిస్తూ ఖర్చుచేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

జిల్లా	పాఠశాలలు	నిధులు (రూ.లక్షల్లో)
తూర్పుగోదావరి	20	10
కాకినాడ	31	16.25
కోనసీమ	26	13

HAMSAVAHINI VIDYALAYA
(Affiliated to CBSE)
A.D.B. Road, A.P.S.P. Post, KAKINADA - 5
TEACHERS (Female)
Graduates with fluency in English can attend
Walk-in Interview at 10 a.m. on any day by 09-07-2025
Salary ranges from
PRIMARY : Rs. 17,000/- to Rs. 20,000/- per month.
SECONDARY : Rs. 21,000/- to Rs. 25,000/- per month.
ఆయాలు (స్త్రీలు)
25 సం॥లు నుండి 40 సం॥లు మధ్య వయస్సుగల స్త్రీలు ది. 09-07-2025 వ తేదీలోపుగా ఏరోజునైనా ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును.
జీతం: నెలకు రూ. 14,000/- లు.

ఓ సినిమా తీసేద్దాం..!

ఆదివారం ప్రత్యేకం

న్యూస్‌టుడే, మామిడికుదురు, అంబాజీపేట

గోదారమ్మ అలలు.. నింగిని తాకే కొబ్బరి వృక్షాలు.. వంపులు తిరిగిన మార్గాలు.. నేల తల్లి పచ్చటిచీరను ధరించిందా అన్నట్లు పంటచేలు.. ఉరకలెత్తే కాలువలు.. దివ్యత్వాన్ని నింపుకొన్న ఆలయాలు.. స్వచ్ఛమైన మనసులు.. తీర్చిదిద్దినట్లు ఒద్దికగా ఉండే మండువా లోగిళ్లు.. మన కోనసీమకు ఏం తక్కువని.. ప్రకృతి పరిమళాలతో ఆకట్టుకునే సీమ ఇది. పర్యాటకానికైనా, సినిమాల చిత్రీకరణకైనా వాలాల్సిందే. అలనాడే కాదు నేటి ఔత్సాహిక దర్శకులు సైతం వెండి, డిజిటల్ తెరలపై ఇక్కడి అందాల ఆవిష్కరణకు పోటీపడుతున్నారు. ఇటీవల చిత్రాల్లో తరచూ కనిపించే కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తే..

అక్కడ అత్యధిక చిత్రాలు

ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల మధ్య నుంచి ప్రవహించే గోదావరి జలాల పరవళ్లు మనోహరం. చుట్టూ కొబ్బరి సహా ఫలవృక్షాలు ఉన్నాయి. ఏ మూలకు వెళ్లి చిత్రీకరించినా ప్రకృతి దృశ్యాలు కెమెరాలో చక్కగా బందీ అవుతుంటాయి. అక్కినేని నటించిన 'బుద్ధిమంతుడు' మొదలు రామ్‌చరణ్ నటించిన 'గేమ్‌ఛేంజర్' వరకు వందలాది చిత్రాల్లో అనేక దృశ్యాలు ఇక్కడివే.

నదీ..సాగరాల ఊసులు

అంతర్వేదిలో నీలాకాశమే ఛత్రంగా నదీ జలాలు సాగరంలో కలిసే దృశ్యం బాగుంటుంది. సూర్యోదయ, అస్తమయ సమయాల్లో కొంగొత్త సౌందర్యమే. ప్రముఖ దర్శకులు బాపు, రాఘవేంద్రరావు, వంశీ, రవిరాజా పినిశెట్టి ఇక్కడ ఎక్కువగా చిత్రీకరణకు ప్రాధాన్యమిచ్చేవారు. వెంకటేష్, రవితేజ, అల్లరి నరేష్ తదితరుల చిత్రాల్లో పలు సన్నివేశాలు ఇక్కడ తీసినవే. నవతరం దర్శకుల సినిమాలు తరచూ చిత్రీకరణ జరుగుతున్నాయి.

'ఎస్' అనాల్సిందే

ఎస్.యానాం బీచ్‌లో రిసార్ట్‌లు, అందమైన ప్రదేశాలు చిత్రీకరణకు అనుకూలంగా ఉండటంతో తరచూ వస్తున్నారు. సమీపంలోని కూనవరంలో మండువా లోగిళ్ల సంప్రదాయానికి నిదర్శనం. గ్రామీణ నేపథ్యం ఉన్న సినిమాల్లో చక్కగా కనిపిస్తుంటాయి. వరుసగా గుమ్మాలు, మధ్యలో వర్షం నీరు పడేలా మండువా, అందమైన పెరడు, ఇంటి ముంగిట్లో నగిషీలు చెక్కిన సింహద్వారాలు ఆకట్టుకుంటాయి.

కోరివారి అగ్రహారంలో కొబ్బరితోట మధ్య చిత్రీకరణ

రైతు రిసార్ట్‌లు.. వన్నెచిన్నెలు

అంబాజీపేట, రాజోలు, మలికిపురం, మామిడికుదురు మండలాల్లోని కొబ్బరి తోటల్లో రైతు రిసార్ట్‌లున్నాయి. మలికిపురం మండలం దిండిలో హరిత కోకోనట్ రిసార్ట్ ఉంది. చెంతనే వశిష్ఠ నదీ జలాల్లో గృహ పడవలున్నాయి. అందులో విహరిస్తూ ప్రకృతి అందాలను తనివితీరా చూడొచ్చు. వినూత్నంగా చిత్రీకరణ చేసేందుకు ఇక్కడ అవకాశాలున్నందున ఎక్కువ మంది దర్శకులు వస్తున్నారు.

గోగన్నమఠంలో వైనతేయ నది పక్కనే రిసార్ట్

అంబాజీపేట.. చిత్రాలకు బాట

కొబ్బరి పంటకు, చక్కని దృశ్యాలకు నిలయమైన అంబాజీపేటలో ఇటీవల 'కమిటీ కుర్రాళ్లు', 'హేయ్', 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' తదితర సినిమాల చిత్రీకరణలు జరిగాయి. ప్రభల తీర్థం జరిగే జగ్గన్నతోట స్థలి ఆకర్షణ. సంక్రాంతికి జరిగే ఈ ఉత్సవాలను చిత్రీకరించేందుకు, టీవీ సీరియళ్లకు, పలు డాక్యుమెంటరీలకు చాలామంది వస్తుంటారు. కొబ్బరి వ్యవసాయ పరిశోధన కేంద్రం పరిసరాలూ అనువుగా ఉంటాయి.

లొల్ల లాకుల్లో గోదావరి జలాల పరవళ్లు

ఇక బరువు సమస్య కాదు
సురక్షితమైన వెయిట్ లాస్ సర్జరీ ద్వారా ఊబకాయాన్ని దూరం చేసుకోండి
అధిక బరువు వలన గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, ఎముకల బలహీనత, నిద్రలేమి, క్యాన్సర్, సంతానలేమి & లివర్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువ
Dr. Nitin Rimmalapudi
Metabolic & Bariatric Surgeon
గోదావరి జిల్లాల్లో పూర్తి స్థాయి వెయిట్ లాస్ సర్జరీలు చేస్తున్న ఏకైక హాస్పిటల్
APEX HOSPITALS
METABOLIC & WEIGHT LOSS CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి Ph: 93922 92200

కొబ్బరి ధర ఆశాజనకం

న్యూస్‌టుడే, అంబాజీపేట

గంగలకుర్రులో ఓ రైతు కమతంలో కొబ్బరికాయలు

గత రెండు నెలలుగా కొబ్బరికాయల ధరలు ఆశాజనకంగా ఉండటంతో కోనసీమ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధరలు బాగుంటే దిగుబడులు దిగాలు పరిచేవి. దిగుబడులు బాగుంటే ధరలు నిరుత్సాహపరిచేవి. ప్రస్తుతం కోనసీమ కొబ్బరి మార్కెట్‌లో దిగుబడులు, ధరలు కూడా బాగుండటంతో తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో పోటీ పడుతోంది. ఈ ఏడాది ఆయా రాష్ట్రాల్లో కొబ్బరి పంటకు వ్యాపించిన తెగుళ్లు, పురుగులు, ఇతర కారణాలతో దిగుబడులు బాగా తగ్గిపోయాయి. గత ఏడాది కొబ్బరికాయ ధర రూ.10 ఉండగా, ఇప్పుడు రూ.20 నుంచి రూ.22 వరకు పలుకుతోంది. ఇది మరిన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని కొబ్బరి మార్కెట్ విశ్లేషకుడు పరసా సత్తిబాబు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రానున్న శ్రావణమాసం, వినాయకచవితి, దసరా, దీపావళి తదితర పండుగల నేపథ్యంలో ధరలు ఆశాజనకంగానే ఉంటాయంటున్నారు. కొబ్బరి కాయల దింపు, ఒలుపు, ఇతర కూలీల ఖర్చులు పెరిగిపోయాయని రైతులు అంటున్నారు.

గత అయిదేళ్లలో ఏటా ఎకరానికి కొబ్బరి కాయల దిగుబడి, ధరల వివరాలు..

సంవత్సరం	ఎకరాకు కాయల సంఖ్య	వెయ్యింటి ధర (రూ.ల్లో)
2021	8,000	6,500–7,500
2022	7,000	8,000–9,000
2023	5,500	9,000–10,000
2024	6,500	13,000–15,000
2025 (ఆరు నెలలకు)	1,000	19,000–22,000

లోక్‌అదాలత్‌లో జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి గోవర్ధన్

లోక్‌అదాలత్‌లో 277 కేసుల పరిష్కారం

విలువ రూ.5.73 కోట్లు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌లో రూ.5.73 కోట్లు విలువ చేసే 277 కేసులు పరిష్కరించినట్లు రెండో అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్ పి.గోవర్ధన్ తెలిపారు. శనివారం అమలాపురం కోర్టు ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి పి.రమణారెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎం.రహమతుల్లా, అదనపు సివిల్ జడ్జిలు కుమారి, ఎస్.శ్రీలేఖ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ దావాలు 17, మోటారు వాహనాల ప్రమాదాల కేసులు 25, బీఎస్ఎన్ఎల్ 28, బ్యాంకు కేసులు 7, కుటుంబ తగాదాలు, క్రిమినల్ కేసులు 200 పరిష్కరించారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు కళా వెంకట్రావు, వీఎస్‌బీవీ సత్యనారాయణ, హమీద్ భాషా, వెంపరాల భాస్కరశాస్త్రి, నందెపు చినవెంకటేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆక్వాలో వ్యాధుల తీవ్రత

వాతావరణ మార్పులతో ఉద్ధృతం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముమ్మిడివరంలో చెరువు నుంచి తీసిన రొయ్యలు

ఆక్వా సాగులో వ్యాధుల తీవ్రత రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. గత నెలలో సెగలు పుట్టించే ఎండలు.. తర్వాత భారీ వర్షాలు.. ప్రస్తుతం చల్లటి వాతావరణం.. ఇలా వచ్చే మార్పులతో చెరువుల్లో వైరస్ విజృంభిస్తోంది. ఈహెచ్‌పీ, విబ్రియో, తెల్లమచ్చ, వైట్‌గట్ వంటి వ్యాధులతో చెరువులు ఖాళీ అవుతున్నాయి.

వేల ఎకరాల్లో వ్యాప్తి

హేచరీలో నాణ్యమైన సీడ్ రాకపోవడంతో చెరువుల్లో వేసిన తర్వాత అవి వ్యాధుల బారిన పడుతున్నాయి. ప్రస్తుతం చెరువుల్లో రొయ్యలకు వైట్ ఫీసెస్ (తెల్లరెట్ట వ్యాధి), వైట్ గట్ (తెల్ల పేగు) వ్యాధి, విబ్రియో, ఈహెచ్‌పీ ఉద్ధృతి తీవ్రంగా ఉంది. ఈ వ్యాధులు సోకితే రొయ్యల విసర్జితాలు చెరువులో నీటి పైభాగానికి తేలి మేత తినవు. దీంతో ఎదుగుదల మందగించి చనిపోతున్నాయి. మందు వాడినా ఫలితంలేక ఏ కౌంట్‌లో ఉన్నా.. పట్టుబడి చేస్తున్నారు. ఇటీవల సుమారు అయిదు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు ఇలా ఖాళీ అయ్యాయి.

నిలకడ లేని ధరలతో..

ఏదైనా తెగులు సోకి పట్టుబడి పట్టిన రొయ్యలను అమ్ముకునే సమయానికి ధరలు పడిపోతున్నాయి. 100 కౌంట్ రొయ్యలు కిలోకు రూ.250 వరకు ధర పలికేవి. ప్రస్తుతం రూ.210-220కు పడిపోయింది. రొయ్యలు వ్యాధుల బారిన పడితే వాడే మందుల ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. జిల్లాలో 40వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఏటా 10 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు రాగా వాటి ద్వారా విదేశీ మారకద్రవ్యం వస్తోంది.

నివారణ ఒక్కటే మార్గం

విబ్రియో, వైట్‌స్పాట్ వైరస్ ఇతర చెరువులకు వ్యాప్తి చెందకుండా చూసుకోవడం ఒక్కటే మార్గం. వైరస్ సోకిన చెరువుల్లోని నీరు ఎట్టి పరిస్థితుల్లో ఇతర చెరువుల్లోకి చేరకుండా చూడాలి. పక్షుల రాకపోకలు నివారించాలి. వైట్‌గట్‌ను మందులు, నీటి యాజమాన్యం ద్వారా అరికట్టవచ్చు.

-పి.శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖాధికారి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ధ్యాన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ధ్యానంతో ఒత్తిడి లేని జీవనం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పని ఒత్తిడిని అధిగమించి ప్రశాంతతను సాధించేందుకు ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శనివారం విపశ్యన ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ ప్రక్రియను అన్ని వయసుల వారు అనుసరించవచ్చన్నారు. ఇది భారత పురాతన పద్ధతుల్లో ఒకటని అన్నారు. ప్రస్తుతం 8 వసతి గృహాల్లో ఈ కార్యక్రమం ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమం అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ANIL NEERUKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
ANITS
UGC AUTONOMOUS nirf A+ NAAC NBA
EAPCET CODE: ANIL
Affiliated to Andhra University | Approved by AICTE www.anits.edu.in
UG PROGRAMMES OFFERED
CSE | CSE(AI&ML) | CSE(DATA SCIENCE) | IT | ECE | EEE | CIVIL | MECH | CHEMICAL | BBA | CSE (CYBER SECURITY) | BIOTECHNOLOGY | BMS
100% Placements
Dedicated linkage with Megha Engineering & Infrastructures Ltd for EEE, Mechanical, Civil, Chemical & ECE
meil
PG PROGRAMMES OFFERED
CONTROL SYSTEMS | CSE(DATA SCIENCE) | MACHINE DESIGN | VLSI & EMBEDDED SYSTEMS | FOOD PROCESSING TECHNOLOGY | CSE(AI&ML) | STRUCTURAL ENGINEERING | MBA (HOSPITAL ADMINISTRATION)
P Akileswar-CSE 48 LPA amazon; Sneha Kiran-CSE 44 LPA amazon; Deepshika-ECE 44 LPA amazon; Madhu Mita-CSE 38 LPA EQUINIX; Viswamohan-CSE 31.5 LPA amazon; Manikanta-CSE 31.3 LPA amazon; Priyanka-CSE 27 LPA Walmart
• 100% tuition fee waiver for students who secure EAPCET rank less than 1000
• 50% concession for students who secure EAPCET rank between 1000 – 2000
• AC bus service extended to Srikakulam & Anakapalli
For admissions contact: 871200 5999, 87120 08222
Near Three Temples, Sangivalasa, Bheemili Mandal, Visakhapatnam Dist, AP.

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Clear Premium Water Distributors for East Godavari and Prakasham Districts. ✆ 8074997357, 6303251018, 9959026622.

BUSINESS OFFER

కొత్త కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేయబడిన యూట్యూబ్ ఛానెల్‌కు ప్రమోటర్/ ఇన్వెస్టర్/స్పాన్సర్ కావలెను. Contact: Cell: 9666 3999 44.

టైలరింగ్ వర్క్స్ ఇంటి పద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్ట్నర్స్ కావలెను. ✆ 7093632399.

మంచి రన్నింగ్ కండిషన్‌లో మెయిన్ రోడ్డులో ఉన్న పెద్ద రైస్‌మిల్లు లీజుకి ఇవ్వడును. చమ్మచింత జంక్షన్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా. ✆ 9989601873.

CCTV

SARAVANA SECURITY SYSTEMS SALES & SERVICE
C.C. TV, Bio Metric, Video Door Phone's Available
Houses, Shops, Shoping Malls, Offices, Godowns, Industries, Hatcheries
95816 52999

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకముల లోన్స్ చేయబడును. ★No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళ, స్థలాలు, పొలాలు, ఇతర ప్రాపర్టీలపై మరియు రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. ✆ 96663 99944.

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

గవర్నమెంట్ ఉద్యోగస్తులకు ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ ఎంప్లాయిస్‌కి 15000 శాలరీ బ్యాంక్‌లో క్రెడిట్ అయిన వాళ్లకు బ్యాంక్ లోన్స్ చేయబడును. స్నేహ అసోసియేట్స్, కాకినాడ. Cont: 99669 88333.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేసుకోబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్ళు/ అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact Cell Number: 99013 44969 (Whatsapp).

INDUSTRY

పెద్దాపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.13, 1070 చ॥గజాల్లో పెద్ద షెడ్, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Cont: 95027 43226, 98481 93766.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appల్ క్లాసులు J.శ్రీనివాస్- 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకి చేర్చి 323 చ॥గ॥లు, 800 చ॥గ॥ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

ROYAL PALMS
Luxury Villas AMALAPURAM
Simplex Villa Starting from 65 Lakhs
10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ
89784 81095
73306 87487

FLAT FOR SALE

KAKINADA CITY

KAKINADA, Sarpavaram, Near Subhaniketan School, 2 BHK Deluxe Flats for Sale. Loan Facility available, No GST, Ready to Occupy. ✆ 97010 01555.

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft. East facing with Car Parking. Flat for Sale. Ph : 9848102255, 9441782185.

Sale of four Flats of Royal Victoria Heights Apartments with D.No 10-3-9, Ramaraopeta, Kakinada. All on the same floor with 1200 Sq.ft. Two Bed Room Flats having East & West Facing. Cont: Mr. Andrews, ✆ 93932 13939.

★★★కాకినాడలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 45 లక్షలకే ★GGH దగ్గరలో (Kauda) గజము 11,500 ★ సామర్లకోటలో 12,900 ★ అన్నవరం దగ్గర గజము 3,800/- (EMI) కలదు. ✆97044 25384 ★

Kakinada, Gandhinagarలో 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

కాకినాడ - స్మార్ట్‌సిటీ SRMT మాల్ సమీపంలో బాపన్న దొర కాలనీ, గోశాల దగ్గర లగ్జరీ గేటెడ్ అపార్ట్‌మెంట్స్
కేవలం 45 లక్షలకే FLAT
2 BHK & 3 BHK FLATS
3 BHK LUXURY VILLAS
80% బ్యాంక్‌లోన్ ఫ్రీ సైట్ విజిట్‌కై
96031 94449

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

కాకినాడ, కొండయ్యపాలెంలో 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై 1st ఫ్లోర్ E/F మరియు కొండయ్యపాలెం, ప్రతాప్‌నగర్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 99121 22246.

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్‌మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నిచర్/ With out ఫర్నిచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

Kkd, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు బేకర్ ప్రక్కన, డో.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). Cont: 89853 22233, 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

★★★రాజమండ్రిలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలకే (Ready to Move) ★కాతేరులో 12,900/- ★ బొమ్మూరులో 15,999 ★దివాన్‌చెరువులో 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాదాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యుపై ✆ 91111 77556, 94991 19499.

రాజమండ్రి, గైట్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా BRIDGE COUNTYలో 3 BHK ఈస్ట్ ఫేసింగ్ Flat (1700 Sft.) అమ్మకమునకు కలదు. ✆ 99484 55575.

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

RJY, ప్రకాష్‌నగర్‌లో 3 BHK సౌత్/ నార్త్ 2 ఫ్లాట్స్. A.V.A.రోడ్‌లో నార్త్/ సౌత్/ ఈస్ట్ II ఫ్లోర్‌లో 3 BHK 3 ఫ్లాట్స్ & లక్ష్మీవారపుపేట కరూర్ వైశ్యా బ్యాంక్ పైన W/F 2 BHK 2 ఫ్లాట్స్ అమ్మకము. ✆ 88013 83838, 70320 87414.

RJY, హుకుంపేట, రామకృష్ణనగర్‌లో నూతన గ్రూప్ హౌస్ నందు నాలుగు 2BHK ఫ్లాట్స్ అమ్మకము. హౌసింగ్‌లోన్ మరియు 5,00,000 పర్సనల్ లోన్ ఇప్పించబడును. ✆ 90002 54511.

Rjy, కొంతమూరు, పప్పుల మిల్లు రోడ్‌లో Siri Enclave, 1st ఫ్లోర్ F1 ఫ్లాట్ 2 BHK ఈస్ట్ ఫేసింగ్ గలది అమ్మకం. ✆ 99088 41109, 98494 15852.

EENADU eClassifieds

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, హుకుంపేట, చైతన్య నగర్‌లో మసీదు దగ్గర West ఫేసింగ్ గల న్యూ 3 BHK Flats గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ✆ 98660 14747.

Rjy-కొంతమూరు, Opp: SBI ఆఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

2 BHK 1200 Sq.Ft. East Facing, USD: 40 Sq.Yrds. 2nd Floor, Car Parking. Vijayananda Krishna Apartment. Innespeta, RJY. ✆ 91604 39393, 85004 83310.

రాజమండ్రి, వేంకటేశ్వరనగర్‌లో హెరిటేజ్‌ఎలిగెంట్ అపార్ట్‌మెంట్‌లో 4th ఫ్లోర్, నార్త్ ఫేసింగ్, 3 BHK Flat 1570 Sft. అమ్మకమునకు కలదు. ✆ 94937 77306.

కాకినాడ, సినిమా రోడ్‌లో, నెల్లి అప్పన్న సెంటర్, GVR కాంప్లెక్స్‌లో 2nd ఫ్లోర్, 2 బెడ్ రూమ్, ఈస్ట్ ఫేసింగ్, ఫ్లాట్ 848 Sq. ft అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94901 23645.

HOUSE FOR SALE

KAKINADA CITY

NORTH Facing, 4 Floors Building 70 Sq.yds New Building, 6 Months Old, Near MSN Charities, (Jagannaick pur), Cont: 94946 57244.

అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్ల 20 గ॥ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్ల ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గ॥లు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకంనకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ॥గ॥ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

RAJAMAHENDRAVARAM CITY

112 చ॥గ॥లలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ॥గ॥ S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్యపేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి, గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ॥గ॥ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ.గ.ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్, రామస్వామిపేటలో E/F 183 చ.గ. స్థలాలు.. 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్ సెల్: 98480 73190.

రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ ఆనుకున్న వీధిలో రోడ్‌కు వెనుక బాగంలో 65 చ.గ.ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్‌హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

★ఫ్లాష్★ఫ్లాష్ ★ ★23 లక్షలకే రాజమండ్రిలో ★11x25 ★మూడు అంతస్తుల కమర్షియల్ ★పడమర బిల్డింగ్ ★★అమ్మకం. ✆ 98483 90482 ## 85019 84246.

RAJAMAHENDRAVARAM RURAL

RJY రూరల్, ధవళేశ్వరంలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న కొత్త ఇళ్ళు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Cont: 98491 95596.

GENERAL

కోరుకొండ గ్రామపంచాయతీ పరిధిలో పాత స్టేట్ బ్యాంక్ వీధి, బాలాజీ థియేటర్ ఎదుట D.No.7-213, సర్వే నెంబరు 229 గల 448 చ॥గ॥ల స్థలంతో కలిపి బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ ✆ 70934 75804.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

సామర్లకోట రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్ సమీపంలో 3 రోడ్ కార్నర్ 250 చ॥గ॥లో ఇల్లు + ఖాళా స్థలం అమ్మకంనకు కలదు. ✆ 9866991846.

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ॥గ॥లో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

బిల్డింగ్ అమ్మకం

రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగ్గరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు.నో బ్రోకర్స్.
98498 02981

ధవళేశ్వరం సాయి ప్రియాంక ఎవిన్యూస్‌లో పడమర ఫేసింగ్‌లోని 173.33 చ॥గ॥లోని ఇండిపెండెంట్ హౌస్ (ఫ్లాట్ నెం. 32) అమ్మకమునకు కలదు. సెల్: 89855 77564.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకవారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ॥గ॥) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

LAND FOR SALE

GENERAL

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్ల తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

గొల్లప్రోలు, తాటిపర్తి దగ్గర, సమీకృత వ్యవసాయంతో మూడెకరాల పొలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 94938 82515.

PLOT FOR SALE

RAJENDRANAGAR

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

KAKINADA CITY

Kakinada, Pallamrajunagar, 650 Sq.Yards, 2000 Sq.ft. built up area. Main Road East facing, Two side Road (Suitable for commercial and residential purposes) Plot for sale. Cont: 93486 20525/ 91606 24777.

EAST Facing 218 Sq.yds (30 Sq.yds Eesanya Cross), Repuru, Kovvada surrounding all Residential Houses, CC Road, Water, Power, Drainage & Facilities available. ✆ 94946 57244.

కాకినాడ, వార్ఫ్ రోడ్ నందు నార్త్ ఫేసింగ్ 253 గజాల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 94946 57244.

కాకినాడ, మాధవపట్నం మార్వెల్ స్కూల్ వెనుక అగ్రహారం లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ 133 చ॥గ॥లు నార్త్ ఈస్ట్ కార్నర్ 133 చ॥గ॥లు స్థలం అమ్మకమునకు కలవు. Cont: 98482 25910, 96031 30800.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కుడా అప్రూవ్డ్ లేఅవుట్, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి. 150 నుండి 180 చ॥గ॥లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధిలో) సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

KAKINADA RURAL

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, మాధవపట్నం, సర్పవరం జం, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో 436 గ॥ కలిగిన 2 ప్లాట్లు ప్రక్కప్రక్కన అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్, జెన్యూన్ పర్సన్స్ ఓన్లీ ✆ 99510 13607, 94405 32442.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్డ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ॥ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ॥ గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

PITAPURAM

పిఠాపురం మండలంలో 5 సెంట్లు, 10 సెంట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష రూపాయలు మాత్రమే. ✆ 83416 21789.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్స్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి మంగళవారపుపేట, గొల్లవీధి, రందివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి, మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి ఆనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో హోటల్ ప్లేస్, బస్సు కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, పార్క్ ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గజ॥ E/S కార్నర్, గుడ్ లుక్, సైట్, షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజీ, స్కూల్స్/ కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 88970 50728.

Rjy, AVA రోడ్, బాబానగర్‌లో (28'.5"x28'.5") 90 చ॥గ॥ W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ॥గ॥ W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి, కోలమూరు, వాడ్రేవునగర్‌లో E/F 36x60=240 చ॥గ॥ & కోలమూరు - రాయుడుపాకలు రోడ్‌లో సెకండ్ లెఫ్ట్ రోడ్‌లో ఇళ్ళ మధ్యన 66x66=484 చ॥గ॥ విడిగా/ మొత్తంగా అమ్మకము. Cont: 94914 44235.

రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి, మోరంపూడి ఫ్లైఓవర్‌కి 8 కిలోమీటర్ల దూరంలో ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్‌తో DTCP లేఅవుట్‌లో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. Cell: 96035 97358.

★ **రాజానగరం ADB** రోడ్‌కు చేర్చి కమర్షియల్ 650 గ॥. గజం: 3900/- మాత్రమే ఫెన్సింగ్ ఇవ్వబడిన సైట్ ★ దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో 100 గ॥ 5,50,000/- మాత్రమే. నో బ్రోకర్స్ ✆ 89776 17777.

స్థలాలు అమ్మకం
రాజమండ్రిలో కాతేరు to కొంతమూరు, HP గ్యాస్ గొడౌన్ దగ్గర, ద్వారక వీధిలో పడమర, ఉత్తరం రోడ్ 300 చ॥గ॥ తూర్పు, ఉత్తరం రోడ్‌లో 150 చ॥గ॥ చుట్టూ ప్రహారీ గోడతో అమ్మకం.
98869 03208
90521 71262

RAJANAGARAM

GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో వెస్ట్ ఫేసింగ్ 412 గజాలు ప్లాట్ (చదరపు గజం 7,500/-) అమ్మకమునకు కలదు. Cell: 83747 78597.

GENERAL

రాజమండ్రి J.N.రోడ్డులో సంగీత వెంకటరెడ్డి వీధిలో, డాను టెక్స్‌టైల్స్ తరువాత 45x90 సైజు ప్లాట్ 450 చ॥గ॥లు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, LRS అప్రూవ్. ✆ 98481 69562.

స్థలం అమ్మకము: మండపేట దర్మగుండం చెరువు వద్ద బాలాత్రిపుర సుందరి స్కూల్ వీధిలో 10 సెంట్లు స్థలం అమ్మబడును. Cont: సెల్: 98494 98433.

రాజమండ్రి దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రెన్స్ 20x7, E/W 40, S/N 53, 250 గజాలు స్థలం అమ్మకం. గజం: 18 K. ✆ 88974 05165.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ./ 465 చ. గ. పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీనగర్ 5వ వీధి రాజమండ్రి. క్లియర్ టైటిల్. ✆ 9441144475

రంగంపేట హైవేకి ఆనుకొని ప్లాటు నెం.49, DTCP లేఅవుట్‌లో 220 చ॥గజాలు E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 99896 58999, 97031 55666.

తాళ్లరేవు మండలం, జి.వేమవరం గ్రామం, వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన పుట్టా ఫెన్సింగ్ గల సుమారు 954 చ॥ గజాలు (20 సెంట్లు) అందుబాటు ధరలో అమ్మకానికి కలదు (యానాం రోడ్డు దగ్గర). ✆ 99121 75725.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

రాజమండ్రి రాజవోలు దగ్గరలో శ్రీమాన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ సైట్స్, ఇండిపెండెంట్ హౌస్‌లు, విల్లాస్ మరియు అపార్ట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి: JSR, 70139 92077.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

స్థలం అమ్మకంనకు కలదు
ఎయిర్‌పోర్టు రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ॥గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
Contact: **98482 62982**

Rjy, కొండగుంటూరు ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో రుడా లే అవుట్‌నందు 150-500 చ॥గ॥ తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలములు అమ్మకం. (80% బ్యాంక్ లోన్) Cont: 94944 34448.

రాజమండ్రి, ఎయిర్‌పోర్ట్ 4 బ్రిడ్జి, కంటిపూడి విల్లాస్ దగ్గరలో సౌజన్య లేఅవుట్‌లో ప్లాట్ నెం.24 కొలతలు 33x28, N/F 109 చ॥గ॥ల స్థలం అమ్మకం కలదు. సంప్ర: 97018 18786.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

నడకుదురు 1400 గజాలు KUADA Layout నందు గజం 13,900 మాత్రమే. 100 అ॥ రోడ్ దగ్గరలో అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్, ఆఫీస్ కట్టుకొనుటకు వీలుగా ఉంటుంది. Cell: 73965 03102.

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

స్థలం అమ్మకం
తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే.
Cont: **91775 57754**

LEASE/ RENT

GENERAL

Commercial Facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866.

PROPERTY FOR SALE

GENERAL

రాజమండ్రి, ఆటోనగర్ మొదటి వీధిలో 235 నంబర్ సైటు 500 చ॥గ॥లలో బిల్డింగ్ E/F బిల్డింగ్ 9 HP కరెంట్‌తో ఉన్నది అమ్మకము. Cont: 93478 76976.

TO LET

TOLET: 1st & 2nd Floor Sft. 2269, Opp. Chakradhar Hospital, V.L.Puram Junction, Rjy. Contact: 93953 58717, 99125 33332.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గరలో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగులకు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

RJY, A.V.A.రోడ్, Opp. వైట్‌హౌస్ రోడ్‌లో 100% వాస్తు, 3 BHK, 2 A.C's, బెడ్స్, సోఫా, T.V., ఫుల్ ఫర్నిచర్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అద్దెకు కలదు. Cont: 89194 84849.

కాకినాడ, ప్రతాప్‌నగర్, మెయిన్ రోడ్‌లో ఫుడ్ సిటీ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ అన్ని సదుపాయములతో అద్దెకు కలదు. (For Officials only) Cont: 99122 31838.

రాజమండ్రి, లాలాచెరువు బస్టాప్ దగ్గర దుర్గమ్మ గుడి మరియు రోయల్ ఓక్ మధ్య రోడ్డులో ఇండివిడ్యువల్ బిల్డింగ్ ఆఫీసెస్/ నివాసము కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89781 81568.

COMMERCIAL

TOLET
2200 sft.
Commercial Space
available in
1st & 2nd Floors
Nr. Bommuru Jn.,Rajahmundry
Call: **63040 00308**

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

@ Kakinada 10,600 Sft. G+3, Each Floor 2,650 Sft. Sonovision Line, L Roads Jn., Ramayya St., Suryaraopeta Adjacent to Main Road. Suitable for Snow Rooms, Offices with Car Parking & Lift. Cont: 94901 88815, 93902 19275.

హోటల్‌లో ఆనందనిలయం సెట్టింగ్ సరికాదు..!

ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

గండేపల్లి, న్యూస్‌టుడే: హిందువుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరస్వామి అని... మాంసాహారం వడ్డించే, విందులు చేసుకునే హోటళ్లలో స్వామివారి ఆలయ నమూనా సెట్టింగ్‌లు వేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి సమీపంలోని రాయుడు గారి మిలటరీ హోటల్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ హోటల్‌లో ఆనంద నిలయం సెట్ ఉండటంపై కొన్ని రోజులుగా భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. వ్యాపార సముదాయాల్లో స్వామి ఫొటో ఫ్రేమ్‌లు భక్తితో పెట్టుకోవడం తప్పు కాదని.. ద్వారపాలకులతో కూడిన ఆలయాన్ని తలపించే సెట్‌లు వేయడం సరికాదన్నారు. రెండు రాష్ట్రాల్లో ఏ హోటల్‌లోనూ ఇటువంటివి వేయొద్దన్నారు. ఈ రకమైన ధోరణిని కట్టడి చేయకుంటే రేపు విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం మల్లన్న, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ నమూనాలు పెట్టే అవకాశముందన్నారు. జగ్గంపేట శాసనసభ్యుడు, తితిదే పాలకమండలి సభ్యుడైన జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఈ మిలటరీ హోటల్ ఉందన్నారు. నెహ్రూ చేతులమీదుగానే ప్రారంభమైందని అంటున్నారని, ఆయనే చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. కలియుగ వేంకటేశ్వరుడు తమ కుల దైవం అని, ఆయన మీద భక్తితోనే ఏర్పాటు చేశామన్నారు.

రాయుడు మిలిటరీ హోటల్‌లో శ్రీవారి నమూనాను పరిశీలిస్తున్న సాధు పరిషత్ అధ్యక్షుడు

వెండి కవచాల వితరణ

కిర్లంపూడి: తామరాడలోని గోకాడ రాంబాబు, రూపలతాదేవి దంపతులు నిర్మించిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కాకినాడకు చెందిన దాతలు డా. పడాల ప్రసాద్, డా. రాజకుమారి రూ. 10లక్షల విలువచేసే వెండి కవచాలను శనివారం సమర్పించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అలంకరించారు. కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జగ్గంపేట జనసేనపార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తామరాడలో స్వామివారికి వెండి కవచాలు తెస్తున్న డా. పడాల ప్రసాద్ కటుంబసభ్యులు

Rjy, AVA రోడ్, బాబానగర్, 1వ వీధిలో వంశీకృష్ణ ఫ్లైట్స్‌నందు 22x59=1300 sft గల 2nd ఫ్లోర్ ఆఫీసులకు, గోడౌన్స్‌కు అద్దెకు కలదు. లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 92905 69863.

రాజమండ్రి మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

TO-LET
కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) గ్రౌండు ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు.
Cont: **88856 33989**

రాజమండ్రి, తిలక్‌రోడ్ SBI దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 Sft., 2nd ఫ్లోర్ 1700 sft.తో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనువైనది అద్దెకు కలదు. ✆ 99497 55669.

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గోడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

LEASE / RENT
కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయిబాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ॥లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును.
Cell: **99899 22633**

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంక్, ఆఫీస్, కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

మండపేట, మెయిన్‌రోడ్, నియర్ కలువపువ్వు సెంటర్, డోర్ నెం.3-1-26, 1400 sft కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Cont: 94417 77468.

JOBS

Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Wanted Electrical Engineers Qualified By B.Tech/ Diploma/ ITI Electrical Engineering. Exp: 0 - 10 Years. Place of Work: East & West Godavari Districts. Attractive Salary. ✆ 79950 50571 or Send Resume to hr@gvsprojectspvtltd.com

ASTRIUM SOLAR SOLUTIONS
(Solar panel installation company)
Seethammadhara, Vizag
Braches: Ongole, Tirupati,
URGENT REQUIREMENT
❖SALES EXECUTIVES- 10
Sal-15,000 to 20,000 + incentives
❖TELE CALLERS- 5
Computer knowledge must
Sal-10,000 to 12,000 + incentives
WhatsApp / Contact on
9381403737, 8019923737

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Technical Support Executive (Field) to Work at Amalapuram. Sal 18-25k Q: B Tech / MCA / B Sc(Comp) with Good Exposure to Software Applications. Two wheeler with Driving License is must. Mail your CV to jobs@itechbusinesssolutions.in Ph: 85558 22811.

LLM /Ph.D in Law MEd. (Slet /Net), Ph.D. in Education, MBA, Ph.D. in Management, Site Supervisor, Accountant. ✆ 8331888327, 9491606933.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60 K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

WANTED Qualified English Medium Teachers to teach 1st and 2nd Classes (State Govt. Syllabus). Contact: 97017 08874.

Cherukuri Group, Walk-in-Interview for Managers Exp. 2-4 Yrs, for Accountants Exp. 0-2 Yrs. Qua- B.Com/M.Com & MBA- for Marketing Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

FACULTY REQUIRED in Rajahmundry Qualified, Experienced Teachers for High School. Hindi, English Faculty. Contact Number: 98491 17286.

అభినయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి, టాటా సోలార్ నందు పనిచేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont: 94924 44555.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: **9652966244**
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లోని శ్రీ హసిత గ్యాస్ట్రో హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ ఫార్మసిస్టులు ★ ల్యాబ్ టెక్నీషియన్ ★రిసెప్షనిస్టులు ★ నర్సులు కావలెను. ✆ 92466 50446, 98855 50446.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. - జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్‌రోడ్, అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్ట్‌లు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకొంటూ, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకొనవచ్చును. జీతం + ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ 9848180136.

Managers కావలెను. ప్రముఖ Life Insurance నందు ఇంటి నుండి పనిచేయు సదావకాశము. Salary, Incentives, Promotions, Foreign Trips, 40 సం॥లు పైబడినవారు మాత్రమే. ✆ 98494 21277.

ప్రముఖ మిని ఇండస్ట్రి నందు మంచి అనుభవం గల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాప్, కోరల్‌డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్ కావలెను. ✆ 62814 11170, 92467 84150.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్: 81216 03579.

రాజమండ్రి రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా గల "సిరి గెస్ట్ హౌస్" (లాడ్జ్)లో గుమస్తాగా పనిచేయుటకు 40 సం॥ దాటిన వారు సమీప ఏరియాలో గల వారు కావలెను. సంప్ర: రత్నం ఎంటర్‌ప్రైజెస్, కోటిపల్లి బస్టాండ్, సోనోవిజన్ ప్రక్కన, రాజమండ్రి.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి డెంటల్ హాస్పిటల్ నందు పనిచేయుటకు Dental డాక్టర్ కావలెను. BDS/MDS చేసి 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి. ✆ 83330 23456.

ది. రాజమండ్రి మినీగూడ్స్ వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసు, ఆవరోడ్డు హుకుంపేట, రాజమండ్రి నందు పనిచేయుటకు 10th ఆపైన చదివిన గుమస్తాలు కావలెను. ✆ 94929 48735, 91772 73037.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల Male అభ్యర్థులు కావలెను. Cont: 73821 23711, 86394 41776.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీషు మాట్లాడటం వచ్చి ఉండాలి. ✆ 83330 23456.

కావలెను
మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (F) మరియు సైట్ సూపర్‌వైజర్స్(M) కావలెను.
Qul: డిగ్రీ, Exp: 2 yrs., 2 వీలర్ మస్ట్
OSTRICH
Axis బ్యాంక్ పైన, దానవాయిపేట
రాజమండ్రి, సెల్: **93462 16570**

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

హైదరాబాద్ Sweet Shopలో పని చేయుటకు మెయిన్ & అసిస్టెంట్ వంట మాస్టర్, బొబ్బట్లు మాస్టర్ కావలెను. మంచి జీతం. Cont: Ph No. 94185 67789.

కరీంనగర్ జిల్లా, వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు గుడ్ లుకింగ్ కలిగిన లేడీస్ వార్డెన్స్ కావలెను మరియు 10th పాసై చురుకుగా మాట్లాడగలిగే అబ్బాయిలు కావలెను. Contact: 94912 14581.

RECRUITMENT: **కొటక్** లైఫ్ కాకినాడ నందు రిక్రూట్‌మెంట్ ఆఫీసర్‌గా చేరాలనుకుంటున్నారా? 50 సం॥లు నిండిన హౌస్ వైఫ్స్, సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఆఫీసర్స్/ మేనేజర్స్‌కు మంచి అవకాశం. Cont: 98487 90024.

WANTED TEACHERS
A Well Established English Medium School Required.
HINDI & TELUGU
Part Time/ Full Time
Salary 15,000/- to 20,000/-
SARASWATHI VIDYANIKETHAN
Main Road, Korukonda Near Rajahmundry
Contact: **98491 85318**

కాకినాడలో జిమ్‌లో పని చేయుటకు Trainers (Male & Female) కావలెను. Time: 8 am to 8 pm. Cont: 90009 20408.

కాకినాడ, చీడిగలో గల హౌస్‌నందు ఇంటిపని చేయుటకు ఏ ఇబ్బందులు లేని ఆడమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Cont No: 92950 53333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYDలో. Ph: 6302532832, 8019117633.

సేల్స్‌మెన్/ సేల్స్‌ఉమెన్ కనీసం 1 సం॥ అనుభవం కల్గి వయస్సు 40 సం॥లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి

FACULTY/ TEACHERS

Wanted Experienced Teachers to teach Biology (Part time), Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

Qualified Teachers to teach in English & Social in Mid School and in High School. PET also required. Come for interview with certificates and for demo. Nethanja Residential High School, AVA Road, Rajahmundry. Ph: 97048 67184, 0883-2468120.

ACCOUNTING

కొవ్వూరు సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌నందు పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. టాలీ మరియు జిఎస్టీ రిటర్న్స్ ఫైలింగ్‌లో అనుభవం కలిగి ఉండాలి. సంప్ర: 98480 43143.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-35** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **కాకినాడ ఈనాడు కార్యాలయంలో (2వ అంతస్తు, పద్మజ కాంప్లెక్స్, భానుగుడి జంక్షన్, శ్రీనగర్, తల్లి, పిల్లల ఆసుపత్రి దగ్గర)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (06 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

- మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ప్రమాదమెరుగని బస్సు కావాలి

విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రామాణికం

ప్రైవేటు పాఠశాల బస్సును తనిఖీ చేస్తున్న అధికారులు

- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎం.వి.నగర్ కాలనీలో బడిబస్సు చక్రాల కింద పడి హరిప్రియ (4) రెండు రోజుల క్రితం ప్రాణాలు కోల్పోయింది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చి బస్సు దిగి ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించిన బాలికను డ్రైవర్ గమనించక పోవడంతో ఈ ఘటన జరిగింది.
- **2024 డిసెంబరు 27:** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం రాఘవపురానికి చెందిన హన్విక చౌదరి (3) కూడా బడిబస్సు చక్రాల కిందే ప్రాణాలు కోల్పోయింది. ఎల్‌కేజీ చదువుతున్న అన్నయ్య గీతాన్ష్‌ను బస్సు ఎక్కించడానికి తల్లితో కలిసి వెళ్లిన బాలిక ఇయర్ బడ్స్ తీసుకోవడానికి కిందకు వంగిన సమయంలో డ్రైవర్ గమనించక బస్సును ముందుకు నడపడంతో చక్రాల కిందపడి తల్లి కళ్లెదుటే విగతజీవిగా మారింది.
- **2024 మార్చి 23:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పాలచర్లలో బండి శ్రీవల్లి (4) అంగన్‌వాడీ కేంద్రం నుంచి మూత్ర విసర్జనకు బయటకు వచ్చి తిరిగి వెళుతుండగా బడిబస్సు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయింది.

పామర్రు, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే

బడిబస్సు చక్రాల కింద బంగారు బాల్యం చితికిపోతోంది. కొందరు మృతి చెందుతుంటే మరికొందరు దివ్యాంగులుగా మిగులుతున్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు బస్సులు తిప్పుతున్నా వాటి భద్రత, ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలొస్తున్నాయి.

ఇవీ నిబంధనలు..

బస్సు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తలుపుల వద్ద బస్సుకు రెండువైపులా, మధ్యలో వెనుక దృశ్యాలు కనిపించేలా అద్దాలు ఉండాలి. ప్రథమచికిత్స పెట్టె, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు విధిగా ఉండాలి. బస్సుల కాలపరిమితి 15 సంవత్సరాలు నిండకూడదు. డ్రైవర్‌కి 65 సంవత్సరాలు దాటకూడదు. ప్రతి బస్సుకు విధిగా అటెండర్ లేదా ఆయా, టీచరు, ప్రయాణించే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఒకరు విధిగా ఆ బస్సులో ప్రయాణించాలి.

మారిన సామర్థ్య పరీక్షలు తీరు

బడిబస్సు రోడ్డు మీద తిరగాలంటే రవాణా శాఖ ఫిట్‌నెస్ ధ్రువపత్రం జారీచేయాలి. గతంలో అధికారులు బస్సులను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే ఇచ్చేవారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రయివేటు సంస్థలకు అప్పగించారు. ఈ విధానాన్నే కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. కొంత సొమ్ము చెల్లించి ధ్రువపత్రాలు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులు 1 నుంచి 10 వరకు చదువుతున్నారు. ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్నవారు మరో 40 వేల మంది వరకూ ఉంటారు. వీరిని బడికి తీసుకెళ్లి, తిరిగి ఇంటికి తీసుకురావడానికి 3,975 బస్సులున్నాయి.

భద్రతపై దృష్టిపెట్టాం..

జిల్లాలో 98 శాతం బస్సులకు ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు జారీచేశాం. జులై ఒకటో తేదీ నుంచి తనిఖీలకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి 16 బడి బస్సులపై కేసులు నమోదుచేశాం. మొత్తం రూ.22,500 అపరాధ రుసుము వసూలుచేశాం. ఫిట్‌నెస్ లేని బస్సులు ఇప్పటికే 18 బస్సులు షెడ్లలోనే ఉన్నాయి.

- డి.శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి, కోనసీమ జిల్లా

తల్లిదండ్రుల సమావేశాల్లో..

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేస్తున్నాం. నిర్దేశిత సంఖ్యలోనే బస్సుల్లో విద్యార్థులను పంపాలని సూచిస్తూ విద్యా సంస్థల యాజమాన్యాలకు కూడా ఆదేశాలు జారీ చేస్తున్నాం.

- డా.షేక్ సలీంబాషా, డీఈవో

మనోహరం.. ఫలపుష్ప అలంకారం

వాడపల్లి (ఆత్రేయపురం): అభయ ప్రదాత వేంకటేశ్వరుడి కృపాకటాక్షాల కోసం ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనం వేలాదిగా కోనసీమ తిరుమల వాడపల్లికి తరలివచ్చారు. శ్రీవారు వివిధ రకాల ఫలాలు, పుష్పాలంకరణలో దివ్యమనోహరంగా దర్శనమిచ్చారు. వేకువజామున 3.30 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9.30 గంటల వరకు కొనసాగాయి. 55 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా. వివిధ రుసుముల ద్వారా రూ.66,31,676 ఆదాయం సమకూరింది. ఈవో సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరుడు, భక్తజనం

శ్రీవారి సేవలో జస్టిస్ జ్యోతిర్మయి

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.వెంకట జ్యోతిర్మయి ప్రతాప శనివారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం వసంత మండపంలో వేద పండితులు శేషవస్త్రం కప్పి వేదాశీర్వచనం చేశారు. ఈవో నల్లం సూర్యచక్రధరరావు ప్రసాదాలు, స్వామివారి జ్ఞాపిక అందజేశారు.

జస్టిస్ జ్యోతిర్మయి దంపతులకు వేంకటేశ్వరుని చిత్రపటం బహూకరిస్తున్న ఈవో

మిల్లులో ధాన్యానికి మొలకలు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం భీమనపల్లిలోని ఓ రైస్ మిల్లులో భారీ మొత్తంలో ధాన్యం తడిసి మొలకెత్తాయి. రబీ సీజ్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లు ఆవరణలో ఆరుబయట నిల్వచేసి బరకాలు వేశారు. శనివారం వాటిని పరిశీలించగా 200కు పైగా బస్తాల నుంచి మొలకలు రావడంతో మిల్లు యాజమాన్యం లబోదిబోమంటోంది. బరకాల నుంచి నీరు లోపలికి చేరడంతో మొలకలు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. **-న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం**

ధాన్యం బస్తాల నుంచి మొలకలు

మార్గదర్శకులను గుర్తించాలి: సుభాష్

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు ప్రతి గ్రామంలో మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలను వారికి దత్తత ఇవ్వాలని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అధికారులకు సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో పీ4 కార్యక్రమంపై రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 10శాతం ధనికులను మార్గదర్శకులుగా ఎంపికచేసి అట్టడుగు వర్గాల్లో 20 శాతం బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించేవిధంగా చర్యలు చేపడుతుందన్నారు. ఆర్డీవో డి.అఖిల మాట్లాడుతూ మంచి పనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వ ఆశయానికి తమవంతు పాటుపడాలని కోరారు. తహసీల్దారు మృత్యుంజయరావు, శ్రీరామ్‌ఠాగూర్, ఎంపీడీవోలు పద్మజ్యోతి, శ్రీనివాస్ రాంబాబు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

అంతర్వేదిలో అష్టోత్తరశత కలశాభిషేకం

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో శుక్రవారం అష్టోత్తరశత కలశాభిషేకం వైభవంగా జరిగింది. 108 కలశాల్లో జలాలు పోసి ప్రత్యేకంగా అలంకరించారు. తొలుత విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, 108 స్వామివారి నామాలతో సర్వదేవతలను ఆవాహనం చేశారు. ప్రథమ కలశాన్ని అర్చకస్వామి శిరస్సుపై ధరించి భక్తులతో గోవిందనామాలు స్మరిస్తూ ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం 108 కలశాల్లో ఉన్న జలాలు, పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్‌కు అష్టోత్తరశత కలశాభిషేకం నిర్వహించారు. ఆలయ ఏసీ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.



కలశ పూజ చేస్తున్న అర్చకులు

బాలబాలాజీ దర్శనం.. భక్తజన పావనం

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామివారి ఆలయం శనివారం భక్తజనంతో కళకళలాడింది. పవిత్ర వైనతేయ నదిలో పుణ్య స్నానాలు చేసిన అనేక మంది భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ప్రధాన ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వేదపఠనంతో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్లకు విశేషార్చనలు చేసి పలు రకాల పుష్పాలతో మనోహరంగా అలంకరించారు. నిత్యాన్నదాన సత్రంలో భక్తులు భోజనాలు చేశారు.

అప్పనపల్లిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

సిద్ధివినాయక.. బ్రహ్మాండనాయక

అయినవిల్లి, న్యూస్‌టుడే: ఆషాఢమాసం దశమి పర్వదినం సందర్భంగా శనివారం సిద్ధివినాయక స్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. పలువురు భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేశారు. నల్లచెరువు గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు అన్నదానం నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో సిద్ధివినాయక స్వామివారు

11 నుంచి గైనకాలజీ రాష్ట్రస్థాయి సదస్సు

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీసీవోజీ రాష్ట్రస్థాయి సదస్సు 2025 ఈనెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు డా.అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గీతాశ్రీ తెలిపారు. రామ్‌కోస భవనంలో శనివారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మూడు రోజుల సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1,000 మంది గైనకాలజీ వైద్యులు, పీజీలు వస్తారన్నారు. 11న కాకినాడలోని ఫాబిన్ కన్వెన్షన్ హాలులో ల్యాప్రోస్కోపి, హిస్టిరోస్కోపి, మూత్రాశయ సర్జరీలపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారన్నారు. 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. 'క్వాలిటీ హెల్త్ కేర్ ఈజ్ ఎవ్రీ ఉమెన్ రైట్' అనేది ఈ సదస్సు నినాదం అన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, కో-ఛైర్‌పర్సన్ డా.సత్యనారాయణ డా.రవికుమార్, డా.లక్ష్మీకిరణ్, డా.ఉషశ్రీ, డా.కరుణకుమారి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన వైద్యనిపుణులు

ద్రాక్షారామ హుండీ ఆదాయం రూ.28 లక్షలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీలను దాదాపు నాలుగు నెలల తరువాత శనివారం లెక్కించారు. ఈ ఏడాది మార్చి 5 నుంచి జులై 5 వరకు 122 రోజులకు గాను హుండీల ద్వారా రూ.26,90,853, అన్నదాన ట్రస్టు హుండీ ఆదాయం ద్వారా రూ.1,13,694లు వెరసి రూ.28,04,547 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏవీ దుర్గాభవాని తెలిపారు. బంగారం 05 గ్రాములు, వెండి 90గ్రాములు వచ్చిందన్నారు. లెక్కింపును కోనసీమ జిల్లా సహాయ కమిషనరు వి.సత్యనారాయణ పర్యవేక్షించారు.



భీమేశ్వరాలయంలో కానుకలు లెక్కిస్తున్న గ్రామస్థులు, సిబ్బంది

సమన్వయంతో వరద సహాయక చర్యలు చేపట్టాలి

మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: గోదావరి నదికి వరద నీరు పోటెత్తి లంక గ్రామాలు ముంపునకు గురయ్యే సమయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు సమర్థంగా చేపట్టాలని అమలాపురం ఆర్డీవో కె.మాధవి, కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు. మామిడికుదురు మండలంలో వరద తాకిడికి గురయ్యే 8 గ్రామాలకు సంబంధించి మాధవి, పి.గన్నవరంలో శ్రీకర్ ఆయా మండల పరిషత్తు కార్యాలయాల్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆవాసప్రాంతాలవారీ సమీక్షించారు. పునరావాస కేంద్రాలను గుర్తించి సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర రాకపోకలకు పడవలను సిద్ధంగా ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఒరిగిపోయే విద్యుత్తు స్తంభాలు, వాలిపోయే తీగలను సరిచేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏటిగట్లు, స్లూయిస్‌ల బలహీన ప్రదేశాల వద్ద రక్షణ చర్యలకు సిద్ధం కావాలన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, నిత్యావసరాల కొరత రాకుండా చూడాలన్నారు. వరద ప్రమాద హెచ్చరికల జారీకి అనుగుణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గోదావరి వరద తాకిడికి గురయ్యే ప్రాంతాలు, అక్కడ ఎలాంటి విధులు నిర్వహించాలనే అంశాలపై ఆర్డీవో శ్రీకర్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఆయా సమావేశాల్లో రాజోలు నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.కృష్ణమూర్తి, తహసీల్దారు పి.సునీల్‌కుమార్, ఉప తహసీల్దారు శరణ్య, ఆర్.ఐ. ఇబ్రహీం, డీఆర్‌డీఏ పీడీ, పి.గన్నవరం నియోజకవర్గ వరదల ప్రత్యేకాధికారి తిరువీధుల సాయినాథ్‌జయచంద్రగాంధీ, తహసీల్దార్ పి.శ్రీపల్లవి, డిప్యూటీ ఎంపీడీవో జి.ఉమామహేశ్వరరావు, సీఐ ఆర్.భీమరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మామిడికుదురులో వరద పరిస్థితులపై సమీక్షిస్తున్న ఆర్డీవో మాధవి

మత సామరస్యం.. పీరుకు ఫలహారం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మొహర్రంలో పదో రోజు శనివారం అల్లవరం నుంచి డప్పులతో ఊరేగిస్తూ నగరం, మామిడికుదురు గ్రామాలకు తీసుకొచ్చిన పీరుకు హిందూ భక్తులు భక్తిపూర్వకంగా ఫలహారాలు సమర్పించుకున్నారు. పలు కుటుంబాల వారు భక్తిప్రపత్తులతో ప్రణామాలు చేశారు. పీరు చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఏటా జరిగే ఈ ధార్మిక కార్యక్రమం హిందూ, ముస్లింల ఐక్యతకు, ఆత్మీయతలకు నిదర్శనంగా నిలుస్తోంది. శతాబ్ద కాలానికిపైగా మొహర్రంలో అల్లవరం నుంచి పీరును ఇలా ఊరేగిస్తూ తీసుకురావడం ఏటా ఆనవాయితీగా జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

మామిడికుదురులో అల్లవరం పీరుకు ఫలహారాలు అందజేస్తున్న హిందూ మహిళలు

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్: ట్రిపుల్‌ఐటీ తరగతులు ఈనెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో ప్రవేశాల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలున్న ప్రకారం రెండో విడత కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్‌ఐటీపై వివరాలు అందిస్తామని పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
2-26-1, 50 అడుగుల్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ.
☎ 7013880043, 8333057117

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది & సమయం: 12.08.2025, ఉ॥ 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ. 1,71,74,000/- ధరావత్తు సొమ్ము: రూ. 17,17,400/-

[illegible]

తేది: 05.07.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రైతుల అభ్యున్నతే డీసీసీబీ లక్ష్యం

గాంధీనగర్: రైతుల అభ్యున్నతి కోసం సహకార కేంద్ర బ్యాంకు నిరంతరం శ్రమిస్తుందని, అదే తమ లక్ష్యమని డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి (ఛైర్మన్) తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. నాగమల్లితోట జంక్షన్‌లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద శనివారం నిర్వహించిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత సహకార గీతాన్ని ఆలపించి, పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీసీసీబీ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్‌పీఏ ఉన్న బ్యాంకును అభివృద్ధిలోకి తీసుకొచ్చే బాధ్యత ఉద్యోగులు, రైతులపై ఉందన్నారు. సహకార కేంద్ర బ్యాంకులో విధులు నిర్వర్తించే ప్రతిఒక్కరూ.. ఖాతాదారులు బ్యాంకులో డిపాజిట్లు చేసేలా ప్రేరణ కలిగించాలన్నారు. డిపాజిట్లు పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. నాబార్డ్ డీజీఎం సోమనాయుడు, ఆప్కాబ్ ఏజీఎం బాపూజీ, డీసీవో ఎం.కుమార్, రామదాసు కోఆపరేటివ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ శ్రీనివాసు, డీజీఎం శ్రీధర్ చౌదరి, ఏజీఎం ఎస్.శ్రీనివాసు, కార్తీక్‌రెడ్డి, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ వద్ద సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పర్సన్ ఇన్‌ఛార్జి రామస్వామి

9 కిలోల గంజాయి స్వాధీనం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల పుష్కర్‌ఘాట్ వద్ద గంజాయి ముఠాను అదుపులోకి తీసుకుని వారి నుంచి 9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్ శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో నిఘా ఏర్పాటుచేసి నలుగురు యువకులను అరెస్టు చేసి 9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పట్టుబడ్డ నలుగురిలో ముగ్గురు పాతనేరస్థులేనన్నారు. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న మరో వ్యక్తికోసం గాలింపు చేపడుతున్నామన్నారు. ఐ.పోలవరం ఎస్సై రవీంద్రబాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రాథమిక దశలోనే దోమలను అరికట్టాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టేలా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆరోగ్య సహాయకులు శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర సూచించారు. జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా పరిసరాల శుభ్రత, ఫ్రైడే-డ్రైడే వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,500
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు

నెల్లూరు జిల్లా గుడ్లూరులో వెలుగులోకి

కందుకూరు పట్టణం గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరులో నకిలీ మద్యం తయారీ గుట్టును డిజిటల్ లావాదేవీలు రట్టు చేశాయి. ఈ వ్యవహారాన్ని ఛేదించడంలో నిందితులు ఫోన్‌పే ద్వారా జరిపిన లావాదేవీలే కీలకమయ్యాయి. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం గుడ్లూరులో నెల్లూరు ఎక్సైజ్ ఏసీ దయాసాగర్ వెల్లడించారు. ఇటీవల అమలాపురం, కాకినాడలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు నడుస్తున్నట్లు సమాచారం అందడంతో.. వారం రోజులుగా ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. ఆ క్రమంలోనే శుక్రవారం రేపల్లెలో సోదాలు చేశారు. ఓ వ్యక్తి నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధరించుకుని.. అదుపులోకి తీసుకున్నారు. అతని సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని పరిశీలించగా అందులో నెల్లూరులో ఉంటున్న ఆంజనేయవర్మతో ఫోన్‌పే లావాదేవీలు ఎక్కువగా జరిగినట్లు గుర్తించారు. రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎస్పీ మధుబాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అధికారి ఈశ్వరరావు, కందుకూరు సీఐ రేవతి, కావలి, బుచ్చి, నెల్లూరు రెండో పట్టణ ఎక్సైజ్ అధికారుల విచారణలో ఆంజనేయవర్మ నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టయింది.

ఉప ముఖ్యమంత్రిపై అసభ్యకర పోస్టు.. పోలీసులకు ఫిర్యాదు

పిఠాపురం: ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్, ఆయన తండ్రి కొణిదెల వెంకటరావును లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిఠాపురం పోలీసులకు శనివారం రాత్రి ఫిర్యాదు అందింది. పట్టణ ఎస్సై మణికుమార్‌కు కొణిదెల వెంకటరావు, అంజనాదేవి జనసేవాసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కరణం సూరిబాబు, బొజ్జ రాంప్రసాద్ ఫిర్యాదు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసి, అక్కడి బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడారన్నారు. దానిని వక్రీకరిస్తూ పవన్, ఆయన తండ్రిపైనా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేయిస్తామని ఎస్సై వారికి వివరించారు.

గోదావరికి ఎర్రనీరు

ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో గోదావరి ఎర్రరంగు పులుముకొంది. పరీవాహక ప్రాంతాలకు ఎర్రనీరు చేరుతోంది. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతుండటంతో లంక గ్రామాల్లోని ప్రజల్లో అలజడి మొదలైంది. గోదావరికి వరద వస్తే 79 గ్రామాలపై ప్రభావం చూపుతుంది.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

బొబ్బర్లంక వద్ద గోదావరి పరవళ్లు

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

కుప్పకూలిన వంతెన పరిశీలన

పడిపోయిన వంతెన వద్ద గోపాలస్వామి, శ్రీనివాస్‌చౌదరి

ఆలమూరు, న్యూస్‌టుడే: పినపళ్ల నుంచి మండపేట గొల్లపుంత వెళ్లే మార్గంలో గొద్ద కాలువపై ఉన్న వంతెన కుప్పకూలడంతో శనివారం సొసైటీ పంపిణీ సంఘం ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి, చింతలూరు సొసైటీ సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్‌చౌదరి పరిశీలించారు. ముఖ్యమైన పారుదల శాఖ అధికారి పోచారావుతో ఫోన్లో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పోచారావు తెలిపారని మెర్ల చెప్పారు.

'టీం నేను సైతం' సభ్యుల రక్తదానం

రక్తదానం చేస్తున్న సంస్థ సభ్యులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: టీం నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా సంఘ సభ్యులు, అభిమానులు శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం సంజీవని బ్లడ్ బ్యాంక్ సహకారంతో రావులపాలెంలోని తలసేమియా పిల్లలు 21 మందికి రక్తదానం చేశారు. సభ్యులను పలువురు అభినందించారు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: రాజోలు: 80085 74174
ఉ. 10 - మ. 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వెలిగిన వీధి దీపాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: బొబ్బర్లంక గ్రామంలో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి సరాలశెట్టి సుబ్బలక్ష్మి, కార్యదర్శి హనుమలు వద్ద ప్రస్తావించగా, స్పందించి వీధి దీపాలు వేయించారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పరిసరాలు శుభ్రం

అంబాజీపేట: ముక్కామలలో పారిశుద్ధ్యలోపాలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని సర్పంచి బండారు వెంకటలక్ష్మి వద్ద ప్రస్తావించగా, కార్మికులతో ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు.

వరదొస్తే.. కాజ్‌వేలు మునకే

• ముందస్తు రక్షణ చర్యలతో మేలు

న్యూస్‌టుడే – పి.గన్నవరం, మామిడికుదురు

గోదావరి పరీవాహక ప్రాంతాలకు వరద తాకిడి ముప్పు పొంచి ఉంది. ఏటిగట్లకు దిగువన గోదావరి నదీపాయలకు మధ్యలో ఉన్న లంక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే మార్గాల్లో లోతట్టు కాజ్‌వేల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురవకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కాజ్‌వేలకు రెండు వైపులా రెయిలింగ్ ఉండదు. వరద నీరు ముంచెత్తినపుడు ఇవి కనిపించవు. అవి ఎంత వెడల్పు ఉంటాయో అంచనా వేయకుండా దాన్ని దాటేందుకు ప్రయత్నిస్తే వరదలో కొట్టుకుపోతారు. కాజ్‌వేలకు రెండు వైపులా కనీసం కర్రలతో తాత్కాలిక రక్షణ చర్యలు చేపడితే.. ప్రవాహ వేగానికి కొట్టుకుపోకుండా వాటిని పట్టుకునే వీలుంటుంది. పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లిలంక, జి.పెదపూడి ఏటిగట్టుదిగువన, మానేపల్లిపల్లిపాలెం, మామిడికుదురు మండలం అప్పనపల్లి, అయినవిల్లి మండలం వెదురుబీడుం తదితర ప్రాంతాల్లో కాజ్‌వేలు ముంపు బారిన పడతాయి.

కనకాయలంక కాజ్‌వేపై ప్రమాదకరంగా వరద (పాత చిత్రం)

• నాలుగేళ్ల క్రితం కె.ఏనుగుపల్లిలంక కాజ్‌వేపై నడిచి వెళ్తూ స్థానికుడొకరు పట్టు తప్పి వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృత్యువాత పడ్డారు. మూడేళ్ల కిందట వరదల సమయంలో అప్పనపల్లి కాజ్‌వేపై అదుపుతప్పి ఇద్దరు యువకులు గోదావరిలో కొట్టుకుపోయి చనిపోయారు. మూడేళ్ల క్రితం మానేపల్లి పల్లిపాలెం వద్ద కాజ్‌వేపై జారిపడి ఒకవ్యక్తి కొట్టుకుపోయారు.

అప్పనపల్లిబాడవలో గత వరదలకు దెబ్బతిన్న రహదారి అంచు నేటికీ బాగుపడలేదు

రక్షణ చర్యలు చేపడతాం

నియోజకవర్గంలో లోతట్టు కాజ్‌వేలకు రెండు వైపులా రక్షణ చర్యలు తక్షణమే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం. ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం.

- గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్యే, పి.గన్నవరం

ఇసుక బస్తాలు, సర్వీ కర్రలు

బలహీనంగా ఉన్న ఏటిగట్లు, వాడబోది, బచ్చులబంద, కడలి, రాళ్లకాలువ స్లూయిస్‌ల వద్ద ఇసుక బస్తాలు, సర్వీ కర్రలు సిద్ధం చేస్తున్నాం. ఉన్నతాధికారులు ఇచ్చిన సూచనలతో రక్షణ చర్యలకు సిద్ధమవుతున్నాం.

- టీఎల్ఎన్ మూర్తి, ఏఈఈ, వశిష్ఠ ఉప డివిజన్, రాజోలు

లంకగ్రామాల ప్రజల్లో ఆందోళన

జిల్లాలో 45 వరకు లంక గ్రామాలున్నాయి. వరద నీరు ముంచెత్తితే ఏటిగట్టు దిగువన ఉన్న గ్రామాల్లో ఇళ్లు జల దిగ్బంధమవుతాయి. పి.గన్నవరం నుంచి గోగన్నమఠం వరకు 28 కిలోమీటర్ల మేర విస్తరించిన వైనతేయ కుడి ఏటిగట్టు, సఖినేటిపల్లి నుంచి పి.గన్నవరం వరకు 45 కిలోమీటర్ల మేర ఉన్న వశిష్ఠ ఎడమ ఏటిగట్టు ఆనుకుని బలహీనంగా ప్రదేశాల వద్ద అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. మానేపల్లి, పెదపట్నం, పాశర్లపూడిలంకలో ఏటిగట్టు విస్తరణ పనులు జరగకపోవడంతో ఏటా వరద సమయంలో ఆందోళనకు గురవుతున్నారు. పెదపట్నంలోని రత్నాపురం, అరుంధతీపేట, శ్రీరామపేట, సర్పాలరేవు వద్ద ఏటిగట్టు బలహీనంగా ఉంది. వైనతేయ ఏటిగట్టుపై కంకర రోడ్డు లేకపోవడంతో కొద్దిపాటి వర్షం వస్తే బురదమయం అవుతోంది. రాజోలు, పల్లిపాలెం వశిష్ఠ ఎడమ ఏటిగట్టుకు 1.90 కిలోమీటర్ల మేర బలోపేతం చేయాల్సి ఉంది. ఆదుర్రులోని వాడబోది, బచ్చులబంద, గోగన్నమఠంలోని కడలి అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు శిథిలస్థితికి చేరుకున్నాయి. పాశర్లపూడి ఏటిగట్టు దిగువన అప్పనపల్లి కాజ్‌వే ఆధునికీకరణ సాకారం కాకపోవడంతో వరద నీరు ముంచెత్తి రాకపోకలు నిలిచిపోతున్నాయి.

కల్వర్టు మధ్య రంధ్రం పూడ్చివేత

ఈనాడు కథనానికి స్పందన

మామిడికుదురు, న్యూస్‌టుడే: మొగలికుదురు-గెద్దాడ రహదారిలో పాత కల్వర్టు మధ్యలో పడిన రంధ్రం పూడ్చివేతకు ర.భ శాఖ ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలో కంకర వేసి పటిష్ఠంగా పూడ్చివేశారు. వాహన చోదకులు ఆందోళనతో రాకపోకలు సాగిస్తున్న పరిస్థితిపై 'ఈనాడు'లో ఈ నెల 1న 'కల్వర్టుకు రంధ్రం.. రక్షణ అవశ్యం' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. ఆధునికీకరణకు ప్రతిపాదనలు చేసి పంపామని ఏఈఈ సురేష్ తెలిపారు.

కష్టపడి చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

విద్యార్థికి కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు బాగాచదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నతంగా ఎదగాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం మోడేకుర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీసర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు అందజేశారు. కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, రెడ్డి శ్రీనివాస్, గుబ్బల మూర్తి, గనిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మెర్లపాలెం అరుంధతీయపేటలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను సర్పంచి మెర్ల రాము పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ, పాఠశాల కమిటీ ఛైర్మన్ దయామణి, ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏడాది పాలనలో అన్నింటా అభివృద్ధి

మామిడికుదురులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం, నాయకులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అందరి సహకారంతో తొలి ఏడాది సుపరిపాలనలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించామని, ఇచ్చిన పలు హామీలు అమలు చేశామని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. మామిడికుదురులోని అంబేడ్కర్ సామాజిక భవనంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాధించిన పురోభివృద్ధిపై కరపత్రాలను ఆవిష్కరించి, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందజేశారు. జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, మధ్య డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు భూపతిరాజు ఈశ్వరరాజువర్మ తదితరులు పాల్గొన్నారు.

నందంపూడిలో కూటమి నాయకులు

కొత్తపేట: మోడేకుర్రులో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు.

అంబాజీపేట: నందంపూడిలో మండల తెదేపా కార్యదర్శి గూడాల ఫణి, ఎంపీటీసీ సభ్యురాలు వడ్లమాని పద్మావతి, పితాని కేశవ తదితరులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు.

పవన్‌కల్యాణ్ ఆశయాలను అందిపుచ్చుకోవాలి

నాగబాబును సత్కరిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలను జనసైనికులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఊడుమూడికి చెందిన పెన్నమరెడ్డి నాగేశ్వరరావు(నాగబాబు) రాష్ట్ర అటవీశాఖ ఐటీ ప్రాజెక్టు ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సందర్భంగా శనివారం రాత్రి పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఆయనను ఎమ్మెల్యే సత్యనారాయణతోపాటు, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు సత్కరించారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, నగరం ఏఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, సంసాని పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు దాతల వితరణ

మలికిపురం: మలికిపురంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టుకు రామేశ్వరం గ్రామానికి చెందిన తొండేపు నాగేంద్రవరప్రసాద్, సత్యవాణి దంపతులు, వారి కుమార్తె సుప్రియ, కుమారుడు విజయ్ రూ.30 వేలు వితరణ చేశారు. ఈ మొత్తం డిపాజిట్ పత్రాన్ని శనివారం ఆలయంలో ప్రధాన అర్చకుడు కిడాంబి వెంకటకృష్ణమాచార్యులకు అందజేశారు.

అయినవిల్లి అన్నదాన ట్రస్ట్‌కు: అయినవిల్లి: సిద్ధివినాయకస్వామి ఆలయంలో అన్నదానట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన కొత్తపల్లి రవిశంకర్ రూ.58,000 విరాళాన్ని శనివారం ఆలయ అధికారులకు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకుడు వినాయకరావు బహూకరించారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముంగండలో శనివారం ఆరుగురు జూదరులను అరెస్టు చేసి, రూ.10,600 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు.

లోక్‌అదాలత్‌లో 131 కేసులు పరిష్కారం

లోక్‌అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 131 కేసులు, రూ.44.88 లక్షల ఆర్థిక లావాదేవీలు పరిష్కారమయ్యాయని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు పి.ప్రమీలారాణి, కె.హిమబిందు తెలిపారు. కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సివిల్ 7, క్రిమినల్ 73, పి.ఎల్.సి 51 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. మొదటి బెంచ్ సభ్యులుగా ప్రమీలారాణి, దివ్వి శ్రీనివాస్, రెండో బెంచ్ సభ్యులుగా హిమబిందు, వై.లక్ష్మీసుధ వ్యవహరించారు.

పోయినవి

నేను, సుంకర సూర్యచంద్రరావు, తండ్రి: సూర్యనారాయణ, డోర్ నెం. 8-120, చల్లపల్లి, ఉప్పలగుప్తం మండలం, Dr. B.R.A. కోనసీమ జిల్లా. నాకు కొత్తపేట మండలం, అవిడి గ్రామం నందు R.S.నెం. 305/1 నందు ఎక. 1.00 సెంట్ల భూమి కలదు. సదరు భూమి డాక్యుమెంట్స్ నెంబర్లు 955/1988, 1764/2015 ద్వారా SRO, కొత్తపేట నందు నమోదైన ది. 14-06-2025న మా ఇంటి నుండి గన్నవరం గ్రామంకు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినయెడల పై చిరునామా నందు అందజేయగలరు.

రహదారి నిర్మిస్తాం

అంబాజీపేట, న్యూస్‌టుడే: నందంపూడి నుంచి తొండవరం ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు పడుతున్న కష్టాలను గత నెల 30న 'ప్రయాణ ప్రయాస.. పాఠంపై ఎలా ధ్యాస' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్పందించారు. శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి నందంపూడిలో వేపచెట్టు కూడలి నుంచి గున్నేపల్లి-తొండవరం ప్రధాన రహదారి వరకు 1,350 మీటర్ల రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారి అధ్వానంగా ఉండడంతో వరదల సమయంలో పాట్లు పడుతున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యేకు మొరపెట్టుకోగా, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల పెద్దసుబ్బరాజు, మహిపాల తాతాజీ, వాసంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

డా.బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానంకు చెందిన భూములు సర్వే నెం.13/1B, 13/2, 13/1ఎ, 12/1, 13/1ఎలో గల 8-12 ఎకరాలు కౌలు హక్కునకు 2025-26 నుండి 2027-2028 సం॥రం వరకు అనగా 3 సం॥ రంకు సదరు ఆలయం వద్ద ది.16-07-2025 బుధవారం ఉదయం గం.10.00 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.

మానేపల్లి భాస్కరరావు, సింగిల్‌ట్రస్టీ,
శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానం, గోగన్నమఠం
మామిడికుదురు మండలం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

భూములు కౌలుహక్కు బహిరంగ వేలం ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, మోరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామలింగేశ్వరస్వామి వారి ఆలయమునకు చెందిన మోరి గ్రామములో యున్న రి.స.నెం.153/1, 151/1&134 లలో య.05.47 సెంట్లు చెరువులను 2025-26 వ సం.రం నుండి 2027-28వ సంవత్సరం వరకు అనగా 3 సం., రం ల కాలమునకు కౌలు హక్కు ఇచ్చు నిమిత్తము కౌలు హక్కునకు గాను ది.10.07.2025 తేది గురువారము మధ్యాహ్నం గం.03.00 లకు శ్రీ స్వామి వారి ఆలయం, మోరినందు దేవదాయ శాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలము పాట పెట్టబడును. ఆసక్తి గలవారు రూ25000/- ధరావతు చెల్లించి, ఆధార్ కార్డ్ జిరాక్స్ సమర్పించి, పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

మోరి, **ఛైర్మన్: జాన వీరభద్ర ప్రసాద్ (సునీల్)**
ది.04-07-2025. 9849119855

స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలి

మలికిపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగించే కార్యక్రమాన్ని విరమించుకోవాలని దిండిలో శనివారం జరిగిన సీపీఐ మండల నాలుగో మహాసభ తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్తు ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిపండు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. మండల కమిటీ కార్యదర్శిగా దేవ సురేశ్‌బాబు, సహాయ కార్యదర్శిగా మేడిచర్ల సత్యనారాయణ, మరో ఏడు గురు సభ్యులను ఎన్నుకున్నారు. దేవ రాజేంద్రప్రసాద్, నాగభూషణం, బత్తుల రవిప్రసాద్, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: వైకాపా ప్రభుత్వం విద్యుత్తు శాఖలో తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ల వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఐ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులకు అదనపు భారం పడుతోందని సఖినేటిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉపతహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. దేవ రాజేంద్రప్రసాద్, సత్తిబాబు, తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రంలో పంజాల నిర్వహణకు వక్ఫ్ నిధులు

మంజూరైన మొత్తాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దేవవరప్రసాద్

మామిడికుదురు, మలికిపురం, న్యూస్‌టుడే: మొహర్రంలో భాగంగా జిల్లాలోని 60 పంజాల నిర్వహణకు వక్ఫ్ బోర్డు నుంచి రూ.5 వేలు చొప్పున రూ.3 లక్షలు మంజూరు కావడంతో నగరంలో నిర్వాహకులకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శనివారం అందజేశారు. నగరంలో 36 పంజాలకు రూ.5 వేల చొప్పున మంజూరుకాగా విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నిర్వాహకులకు అందజేశారు. సఖినేటిపల్లి, కడలిలో పంజాలకు కూడా ఆర్థికసాయం మంజూరైంది. వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ముకరమ్‌హుస్సేన్, రజ్వీ, జాలెం సుబ్బారావు పాల్గొన్నారు.

మహిళా శిక్షణ, ఉపాధి కేంద్రం ప్రారంభం

రాజోలు: మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు మండల పరిషత్‌కు చెందిన భవనంలో ఏర్పాటు చేసిన జనహిత మహిళా శక్తి జ్యూట్ బ్యాగ్ శిక్షణ, ఉపాధి కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, పౌర సరఫరాల డైరెక్టర్ కడలి ఈశ్వరి, వీరమహిళ ఉలిశెట్టి అన్నపూర్ణ, సర్పంచి రేవు జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 60 ట్యాంకుల నిర్మాణం

సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ తాగునీటి పథకంలో నియోజకవర్గంలో 60 ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. శనివారం కాట్రేనిపాడులో తాగునీటి ట్యాంకు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు.

మానవత్వం చాటుకున్న సీఐ విద్యాసాగర్



క్షతగాత్రున్ని తీసుకెళ్తున్న సీఐ విద్యాసాగర్

ఆలమూరు, న్యూస్‌టుడే: రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ మరోమారు మానవత్వం చాటుకున్నారు. జొన్నాడ-రావులపాలెం గౌతమి వారధిపై శనివారం నాలుగు చక్రాల వాహనం ఢీకొన్న ఘటనలో పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం గ్రామానికి చెందిన తేతలి దుర్గాప్రసాద్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రావులపాలెం వెళ్తున్న విద్యాసాగర్ ప్రమాదాన్ని చూసి క్షతగాత్రుడిని తన జీపులో ఎక్కించుకుని రావులపాలెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. అతడి బంధువులకు సమాచారం అందించారు. గత నెలలోనూ గౌతమి వారధిపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేయబోయిన మహిళను సీఐ విద్యాసాగర్ రక్షించారు. వెంటనే స్పందించి బాధితులకు సాయం అందిస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

డ్వాక్రా యానిమేటర్ ఆత్మహత్యాయత్నం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గొంది గ్రామానికి చెందిన డ్వాక్రా వీఓఏ (యానిమేటర్) తాండాల ఆదిలక్ష్మి ఆత్మాహత్యాయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. అదే గ్రామానికి చెందిన డ్వాక్రా ఓబీ (గ్రామ సంఘ అధ్యక్షురాలు) వేధింపులతో మనస్తాపానికి గురై గత గురువారం నిద్రమాత్రలు మింగి ఆత్మాహత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను మలికిపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. ఆరు నెలల నుంచి డ్వాక్రాకు సంబంధించి గ్రామ సంఘ అధ్యక్షురాలు తనను దుర్భాషలాడుతోందని ఆదిలక్ష్మి ఆరోపించారు. దీనిపై ఏవిధమైన ఫిర్యాదు రాలేదని ఎస్సై దుర్గా శ్రీనివాస్ శనివారం తెలిపారు. డ్వాక్రా సంఘాల పొదుపు లావాదేవీల విషయంలో వారు గొడవ పడినట్లు తెలిసిందని, ఇద్దరినీ పిలిపించి మాట్లాడతామని ఏపీఎం అజేయ్ తెలిపారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

అంబాజీపేట: అంబాజీపేట ఎంపీడీవోగా ఎ.పి.ఎల్.నరసింహం శనివారం బాధ్యతలు చేపట్టారు.

పి.గన్నవరం: మండల డిప్యూటీ ఎంపీడీవో జి.ఉమామహేశ్వరరావును ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నియమించామని జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇక్కడి ఎంపీడీవో కె.వి.ప్రసాద్ గతనెల 30న ఉద్యోగ విరమణ చేశారు. రానున్న 15 రోజుల్లో కొత్త ఎంపీడీవో నియమితులవుతారని ఆయన తెలిపారు.

భూములు కౌలుకు బహిరంగ వేలం పాట ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, కె.పెదపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మేనకేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన భూమి, ఆర్.ఎస్.నెం. 101/1 టు 117/1, 101/1 టు 113/2, మరియు 176/6 లలో య.16-60 సెంట్లు మరియు శ్రీ కృష్ణారాయుడు స్వామివారి దేవస్థానం నకు చెందిన భూమి ఆర్.ఎస్.నెం. 97/1, 135/1, 137/7, 103/1, 103/2 లలో య.11-82 సెంట్లు ది.17-07-2025 గురువారం ఉదయం 10 గం.లు లగాయితు దేవస్థానం వద్ద 3 సంవత్సరములకు అనగా 2025-26 సం.రం. లగాయితు 2027-28 సం.రం. వరకు బహిరంగ వేలం పాటలు జరుపబడును. ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

కె.పెదపూడి, ది.05-07-2025. సం/- **కార్యనిర్వహణాధికారి**

లంకగ్రామాల్లో అప్రమత్తం

అయినవిల్లి: గౌతమి గోదావరికి వరద ప్రవాహం పెరుగుతుండటంతో లంకగ్రామాలైన అయినవిల్లిలంక, వీరవల్లిపాలెం, చింతనలంక, తొత్తరమూడి పెదలంక, కొండుకుదురులంక, పొట్టిలంక గ్రామాల రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విద్యాపతి తెలిపారు. శనివారం అయినవిల్లిలంక ఎదురుబిడెం కాజ్‌వేను పరిశీలించారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, సర్పంచి కుమ్మరి మాధవి, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి శైలజ, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రెయినేజీ శుభ్రం

ఆలమూరు: గుమ్మిలేరులోని డ్రెయినేజీలో పూడిక తీత పనులను తెదేపా నాయకుడు ఈదల శ్రీనివాస్ శనివారం దగ్గరుండి చేయించారు. కూటమి పాలన వచ్చాక కొత్త డ్రెయినేజీల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

రావులపాలెం పట్టణం, రాజోలు: రావులపాలెం బస్టాండ్, రాజోలు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు శనివారం ఎరుపు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. సంఘాధ్యక్షుడు ఎల్.ఎస్.రావు, కార్యదర్శి జె.పి.రావు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న 10 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రాజోలు డిపో అధ్యక్షుడు ఏవీఆర్ నాయుడు, ప్రచార కార్యదర్శి వైవీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

(c) eenadu

శాకంబరిదేవిగా జ్ఞాన సరస్వతి

అమలాపురం పట్టణం, న్యూస్టుడే: ఆషాఢ మాసం సందర్భంగా అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జ్ఞాన సరస్వతీదేవిని భక్తులు శనివారం శాకంబరిదేవిగా అలంకరించారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతి సిద్ధంగా పండే కూరగాయాలు, పండ్లతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసినట్లు అర్చకుడు తెలిపారు. ఈ కూరగాయలను భక్తులకు అందజేస్తామని చెప్పారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

నీట్ అర్హుల జాబితా విడుదల

యానాం: నీట్ యూజీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ విడుదల చేసింది. పుదుచ్చేరి, కారైకాల్, మాహే, యానాం కేంద్రాల్లో 5,150 మంది పరీక్ష రాయగా 2,639 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. పుదుచ్చేరికి చెందిన ప్రశాంత్ 99.99శాతం మార్కులతో టాపర్ అఖిలిండియా స్థాయిలో 127వ ర్యాంకు సాధించాడు. కటాఫ్ మార్కులు తగ్గించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తులు

యానాం: ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతీరావు పులె బీసీ బాలుర వసతిగృహంలో ఈ నెల 15 నుంచి ప్రవేశం కానుందని వసతిపాలనాధికారి ఆర్. మునిస్వామి తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆలయంలో టికెట్ కౌంటర్ ప్రారంభం

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

అమలాపురం పట్టణం: అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శనివారం ఆలయంలో ఎమ్మెల్యే టికెట్ కౌంటర్ను ప్రారంభించారు. జనసేన కౌన్సిలర్ గండి హారికకు తొలి టికెట్ అందజేశారు. వేంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా నాయకులు మెట్ల రమణబాబు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు యేడిద శ్రీను, ఆలయ ఈవో వెంకటేశ్వరరావు, జంగా అబ్బాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం

యానాం: శిరస్త్రాణం ధరించి ప్రయాణించే వారు క్షేమంగా గమ్యానికి చేరుతారని ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు అన్నారు. దరియాలతిప్పలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్బంకు వద్ద శనివారం రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల అంశంపై ప్రయాణికులు, వాహన చోదకులకు అవగాహన కల్పించారు. గత నెలలో పెట్రోల్ కొనుగోలు చేసిన కస్టమర్లకు సంస్థ ఇచ్చిన కూపన్లలో తొమ్మిది మంది లక్కీడ్రా విజేతలకు ఎస్సై బహుమతులు అందజేశారు. పెట్రోల్బంకు మేనేజరు శివ కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా అధికార ప్రతినిధిగా రామకృష్ణ

ముమ్మిడివరం: జిల్లా వైకాపా అధికార ప్రతినిధిగా కొమానపల్లికి చెందిన ఆ పార్టీ నాయకుడు కాశి రామకృష్ణ నియమితుల య్యారు. మాజీ సీఎం జగన్, జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు పొన్నాడ వెంకటసతీష్కుమార్, మాజీ మంత్రి విశ్వరూప్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కార్యదర్శుల నియామకం

ఉప్పలగుప్తం: మండలానికి చెందిన వైకాపా నాయకులకు ఆ పార్టీలో పదవులు దక్కాయి. చల్లపల్లికి చెందిన బడుగు మేరీకుమారిని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అదే గ్రామానికి చెందిన దంగేటి దొరబాబును, ఎస్. యానాం గ్రామానికి చెందిన పొగాకు శ్రీనులను జిల్లా కార్యదర్శులుగా నియమించారు. వారిని పలువురు నాయకులు అభినందించారు.

వేగేశ్న సేవలు ప్రశంసనీయం

యానాం: యానాం స్పెషల్ సబ్జైల్ ప్రిన్సిపల్ వార్డరుగా పదవీ విరమణ చేసిన వెంకటేశ్వరరాజును పుదుచ్చేరిలోని కాలాపేట కేంద్రకారాగారం వద్ద అధికారులు సత్కరించారు. అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.

ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం

ముమ్మిడివరం: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఐసీడీఎస్ సీడీపీఓ నిహారిక అన్నారు. కార్మిమెంట్ సిస్టర్స్ ఆఫ్ థెరిస్సా, పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ కరుణాకరరావు అధ్యక్షతన శనివారం కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారతపై మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో 40 మంది యువతీ యువకులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ధ్రువీకరణ పత్రాలు అందుకున్న యువత

పంట కాలువలో పడి వృద్ధుడి మృతి

ముమ్మిడివరం, న్యూస్టుడే: నగర పంచాయతీ పరిధిలోని కాశివారితూము ప్రాంతంలో పంటకాలువలో పడి ఓ వృద్ధుడు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . కాశివారితూము ప్రాంతానికి చెందిన చేనేత కార్మికుడు బొడ్డు సత్యనారాయణ (80) మృతదేహం శనివారం తెల్లవారు జాము పంట కాలువలో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన భార్య, కుమారుడు ఇది వరకే మృతి చెందారు. బంధువులు భోజనం అందిస్తుండగా ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్వాలాసాగర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

అమలాపురం గ్రామీణం, న్యూస్టుడే: కామనగరువు బైపాస్ రహదారిని దాటుతుండగా లారీ ఢీకొట్టిన ఘటనలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. అమలాపురం తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లికి చెందిన దొరయ్య ఆయన భార్య మాణిక్యాంబ అమలాపురంలో వైద్యం చేయించుకునేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కామనగరువు బైపాస్ రహదారి వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యాధుల కాలం.. వీధుల్లో అపరిశుభ్రం

టిడ్కో కాలనీల్లో పారిశుద్ధ్య పనులు గాలికి.. అధికారులకు పట్టని వైనం



టిడ్కో భవన సముదాయాల చుట్టూ మురుగు

న్యూస్టుడే, అల్లవరం

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే కొన్నిచోట్ల జనం విష జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి కారకాలు పెరిగేందుకు అవకాశం ఇవ్వవద్దని వైద్యులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. డ్రెయిన్లలో మురుగు నిలిచి దోమలు పెరుగుతున్నాయి.

ఇళ్ల పరిసరాల్లో ఎక్కడ చూసినా..

అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని పేదలకు అల్లవరం మండలం బోడసకుర్రు పంచాయతీ పరిధి దేవర్లంకలో టిడ్కో గృహ సముదాయం నిర్మించారు. ఇక్కడ 1634 ప్లాట్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. వసతుల లేమి కారణంగా కేవలం 600 నుంచి 750 కుటుంబాల వరకు మాత్రమే నివాసం ఉంటున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నివాసాల చుట్టూ మురుగు చేరి దుర్వాసన వస్తోంది. పగలూరాత్రీ దోమలు దాడి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. చెత్త, ఇతర వ్యర్థాలను సకాలంలో ఇక్కడి నుంచి తరలించడం లేదు. చెత్తను కుక్కలు చిందర వందర చేస్తున్నాయి.

చెత్త తొలగింపు బాధ్యత ఎవరిది..

టిడ్కో భవన సముదాయాలు బోడసకుర్రు పంచాయతీ పరిధిలో ఉన్నా, నిర్వహణ మాత్రం అమలాపురం పురపాలక సంఘం చూస్తోంది. ఇక్కడ నివసిస్తున్న వారికి తాగునీరు, ఇతర సౌకర్యాలు పురపాలక సంఘం అందజేస్తోంది. పారిశుద్ధ్య పనులను ఇటు పంచాయతీ, అటు పురపాలక సంఘం పట్టించుకోవడం లేదు. పురపాలక పారిశుద్ధ్య కార్మికులు రోజూ చెత్త తరలించాల్సి ఉన్నా, అలా చేయడం లేదు. దీంతో ఎక్కడికక్కడ చెత్త నిల్వలు దర్శనమిస్తున్నారు. ఇక్కడి ఇళ్ల నుంచి మురుగు బయటకు వెళ్లేందుకు డ్రెయినేజీ వ్యవస్థ లేదు. దీంతో ఆవాసాల ముందు మురుగు గుంతలు ఏర్పడుతున్నాయి. అక్కడే పిచ్చిమొక్కలు ఏపుగాపెరుగుతున్నాయి. ఆ ప్రాంతాలు దోమలకు ఆవాసాలుగా మారాయి. దోమలు కారణంగా జ్వరాలు విజృంభిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలన

బోడసకుర్రులో నిర్మించిన టిడ్కో గృహాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. అక్కడ పోగవుతున్న చెత్త, ఇతర వ్యర్థాలను తక్షణం తొలగించి పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపడతాం.

-నిర్మల్ కుమార్, అమలాపురం పురపాలిక కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: మున్సిపల్ సర్క్యులర్ బజార్ ఎదురుగా రోడ్డులో చెత్త పేరుకుపోయి అపరిశుభ్రంగా తయారైంది.

-కరుటపు నాగేశ్వరరావు, వ్యాపారి

సమస్య: అమలాపురం వడ్డిగూడెంలో చెత్త పేరుకుపోయింది. -త్రిమూర్తులు, స్థానికులు

సమస్య: భూపయ్య అగ్రహారం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఎదురుగా పిచ్చిమొక్కలు పెరిగి పోయాయి.

-బాబి, స్థానికుడు

సమస్య: కె.అగ్రహారం బ్యాంకువీధిలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయాయి.

-శ్రీను, వ్యాపారి

పరిష్కారం: వడ్డిగూడెంలో చెత్త సమస్య తెలుపగా వార్డు సచివాలయ కార్యదర్శులు స్పందించి సిబ్బందితో వాటిని తొలగించారు. కె.అగ్రహారంలో చెత్త, వసతిగృహం వద్ద పిచ్చిమొక్కలు, బజార్ ఎదురుగా చెత్త సమస్యలపై చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

లోక్ అదాలత్లో 154 కేసుల పరిష్కారం

ముమ్మిడివరం, న్యూస్టుడే: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో 154 కేసులు పరిష్కరించినట్లు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా తెలిపారు. వీటిలో ఈపీ కేసులు 5 (రూ. 6,6000), ఓస్ మనీ కేసులు 4 (రూ. 7,65,000), ఓఎస్ టైటిల్ కేసులు 3, ఎంసీ 3 (రూ. 10,00,000), డీవీసీ 1, ఎన్ఐ యాక్టు 7 (రూ. 16,50,000), ఐపీసీసీ 38 (రూ. 2,76,000), ఎక్సైజ్ 79 (రూ. 4,55,177), బ్యాంకు పీఎల్సీ 6 (రూ. 2,50,000), బీఎస్ఎన్ఎల్ 7 (రూ. 5,776) బెంచ్ కోర్టు ఒకటి కలిపి 154 కేసులు పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ఈ కేసుల్లో రూ. 50,62,453 అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏజీపీ కాశి సిద్ధార్థకుమార్, దోనిపాటి ఆంజనేయులు, గ్రంధి రామారావు, కేఆర్కే రాజు, బీర ప్రసాద్బాబు, గుత్తుల శ్రీనివాసరావు, ఎం. ఆలీహసన్, వెంకట్రావు, పి. నరేష్కుమార్, బ్యాంకు సిబ్బంది, కక్షిదారులు, పోలీసులు పాల్గొన్నారు.



కేసులను పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా

అమలాపురంలో..

అమలాపురం పట్టణం: అమలాపురం కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్అదాలత్ నిర్వహించారు. రూ. 5.73 కోట్లు విలువ చేసే 277 కేసులు పరిష్కరించారు.

ప్రమాదం కేసులో నష్టపరిహారం

మాది కాకినాడలోని జగన్నాథపురం. నేను వెల్డింగ్ వర్క్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నా. ఏడాది క్రితం పనిమీద నడుచుకుంటూ వెళ్తున్నా. వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో నా కాళ్లు విరిగిపోయింది. అప్పటి నుంచి పరిహారం కోసం పోరాడుతున్నా. అమలాపురంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్లో రూ. 17.50 లక్షలు ఇచ్చారు.

-కొప్పుల గణేష్

కుటుంబానికి ఆధారం

అయిదేళ్ల క్రితం లారీ ఢీకొని నా కాలు విరిగిపోయింది. మా కుటుంబానికి నేనే ఆధారం. అమలాపురంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్లో రూ. 10 లక్షల నష్ట పరిహారం ఇచ్చారు. మాకు భరోసా లభించింది. -వెంకటేశ్వరరావు

రక్తదానం చేస్తున్న యువత

వృద్ధాశ్రమంలో రక్తదాన శిబిరం

యానాం: గత నెలలో జరిగిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పుట్టినరోజును పురష్కరించుకుని మల్లాడి యూత్ స్థానిక వృద్ధాశ్రమంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 91 మంది యువకులు పాల్గొన్నారు. మల్లాడి కృష్ణారావు దాతలను అభినందిస్తూ మెమెంటోలు, ధ్రువపత్రాలు అందజేసి సత్కరించారు. మాజీ మున్సిపల్ వైస్ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్, తాళ్లరేవు జడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, లయన్స్క్లబ్ అధ్యక్షుడు ముదునూరి సహదేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి

యానాం: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని మేరా భారత్ యానాం, సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ ఎన్ఎస్ఎస్ విభాగాలు శనివారం నిర్వహించాయి. వేదా పబ్లిక్స్కూల్ ఛైర్మన్, భాజపా యానాంశాఖ మాజీ అధ్యక్షుడు గుత్తుల గోవింద జయరామారావు, మేరా భారత్ యానాం యువజనాధికారి త్రిరి గోపి, ఐటీఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ పాల్గొన్నారు.

భూమికౌలు హక్కునకు గాను బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ ధర్మదాయ శాఖ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, నడవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామివారి దేవస్థానములకు చెందిన ఈ క్రింది తెలిపిన పల్లం భూములు 3 సంవత్సరముల కౌలు హక్కునకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట నిర్వహించబడును. భూమి కౌలు హక్కునకు ఆసక్తి గలవారు ప్లాట్ ఒక్కటికి తగిన ధరావతులు చెల్లించి తగు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించి వేలంపాటలో పాల్గొనవచ్చును.

వ. నెం.	దేవాలయము పేరు	భూమి గల గ్రామం మరియు సర్వే నెం.	పాట పెట్టబడు భూమి	పాట ధరావతు రూ.లలో	పాట పెట్టబడు స్థలము మరియు సమయము
1	శ్రీ కోదండ రామ స్వామివారి దేవస్థానం, నడవపల్లి (గ్రా), కాట్రేనికోన (మం)	గెద్దనపల్లి గ్రామం Sy. No. 1/3, 8/2, 9/2, 13/1, 10, 11/9, 11/2, 17 5/1, 157/2, 243, 244/1	య. 21.51 సెంట్లు (16 ప్లాట్లు)	రూ. 5000/-	శ్రీ కోదండరామ స్వామివారి దేవస్థానం, నడవపల్లి ఆలయ ప్రాంగణం/ ది. 17-07-2025 గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు

నడవపల్లి, 05-07-2025. కార్యనిర్వహణాధికారి

భూమి కౌలు హక్కునకు గాను బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ - ధర్మదాయ శాఖ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, కుండలేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కుండలేశ్వర స్వామివారి దేవస్థానము & శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానముకు చెందిన ఈ క్రింది తెలిపిన భూములు 3 సంవత్సరముల కౌలు హక్కునకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలం పాట నిర్వహించబడును. భూమి కౌలు హక్కునకు ఆసక్తి గలవారు ప్లాట్ ఒక్కటికి తగిన ధరావతులు చెల్లించి తగు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించి వేలంపాటలో పాల్గొనవచ్చును.

వ. నెం.	దేవాలయము పేరు	భూమి గల గ్రామం మరియు సర్వే నెం. నెంబర్	పాట పెట్టబడు భూమి	పాట ధరావతు రూ. లలో	పాట పెట్టబడు స్థలం మరియు సమయము
1	శ్రీ కుండలేశ్వర స్వామివారి దేవస్థానం, కుండలేశ్వరం (గ్రా), కాట్రేనికోన (మం)	కుండలేశ్వరం Sy. NO.91, 134/13, 104/5, అయినాపురం Sy. No.508/7, 6/1	య. 13.65 సెంట్లు (9 ప్లాట్లు) పల్లం భూములు	రూ. 5000/- రూ. 1000/-	శ్రీ కుండలేశ్వర స్వామివారి దేవస్థానం కుండలేశ్వరం (గ్రా) ఆలయ ప్రాంగణం/ ది. 17-07-2025 గురువారం ఉదయం 10.00 గంటలకు
2	శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం కుండలేశ్వరం (గ్రా), కాట్రేనికోన (మం)	కుండలేశ్వరం Sy. No. 20, 23/1, 23/5, 136/3	య. 7-24 సెంట్లు (4 ప్లాట్లు) పల్లం భూములు	రూ. 5000/-	శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం కుండలేశ్వరం (గ్రా) ఆలయ ప్రాంగణం/ ది. 17-07-2025 గురువారం ఉదయం 11.00 గంటలకు

కుండలేశ్వరం, ది. 05-07-2025. కార్యనిర్వహణాధికారి

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే



చల్లపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం గ్రామీణం: ప్రజల సంక్షేమంతోపాటు గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పాలగుమ్మిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబా, నాయకులు మట్ట మహాలక్ష్మీ ప్రభాకరరావు, పొలమూరి ధర్మపాల్, దేవరపల్లి వీరేష్కుమార్, చంటిరాజు, మల్లుల పోలయ్య, మంద గెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే సుపరిపాలన

అల్లవరం: తెదేపాతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. శనివారం అల్లవరం మండలం ఓడలరేవులో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గడిచిన ఏడాది పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. కార్యక్రమంలో కొల్లు విష్ణుమూర్తి, దాట్ల గోపీరాజు, వెంకట్రాజు, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే గ్రామాల అభివృద్ధి

కాట్రేనికోన: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాట్రేనికోన, ఉప్పూడి, గెద్దనపల్లి, చెయ్యేరు, కందికుప్ప, గచ్చకాయలపోర, పల్లంకుర్రు తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. సుబ్బరాజు చెల్లి సురేష్, సుధీర్, రాంబాబు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం చల్లపల్లిలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు వనమహోత్సవం

వనమహోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో మాధవి

అమలాపురం పట్టణం, న్యూస్టుడే: జీవవైవిధ్యాన్ని కాపాడటానికి విద్యార్థులు వనమహోత్సవం నిర్వహించడం అభినందనీయమని ఆర్డీవో మాధవి కొనియాడారు. అమలాపురం మండలం కామనగరువు ఆదిత్య పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేలా విద్యార్థులను చైతన్యపరచాలన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మొక్కలు పంపిణీ చేశారు.

విపత్తుల నివారణకు ముందస్తు కార్యాచరణ

ముమ్మిడివరం: వర్షాకాలంలో వరదలు, తుపాన్లు వంటి విపత్తుల్లో నష్ట నివారణకు శాఖల వారీగా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అమలాపురం ఆర్డీఓ కె. మాధవి సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో విపత్తుల సన్నద్ధతపై మండల స్థాయి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. విపత్తులు సంభవిస్తే తక్షణమే స్పందించే విధంగా కార్యాచరణ ఉండాలన్నారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీక్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

అమలాపురం పట్టణం: అమలాపురం రోటరీక్లబ్ పేరు నిలిచిపోయేలా నూతన కార్యవర్గసభ్యులు పనిచేయాలని డాక్టర్ బసవా వరహాలు సూచించారు. అమలాపురం కె.అగ్రహారం రోటరీక్లబ్లో నూతన కార్యవర్గసభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఆర్డీఎస్ ప్రసాద్, కార్యదర్శిగా అకొండి పవన్, కోశాధికారిగా కూచిమంచి శశిధర్, 19 మంది కార్యవర్గసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యాళ్ల సతీష్, కౌన్సిలర్లు యేడిద శ్రీను, శ్రీదేవి, సత్యలక్ష్మి, నల్లా పవన్కుమార్ పాల్గొన్నారు.

లయన్స్క్లబ్ అధ్యక్షుడిగా గణపతి

అమలాపురం గ్రామీణం, న్యూస్టుడే: అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కొంకాపల్లికి చెందిన సూదా గణపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పూర్వ అధ్యక్షుడు రవణం వేణుగోపాలరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కొంకాపల్లిలోని లయన్స్క్లబ్ హాలులో డాక్టర్ బాదం బాలకృష్ణ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్ తదితరులు గణపతిని సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, అనిల్కుమార్, చిట్నీడి శ్రీనివాస్, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, వేలూరి సూర్యనారాయణ, డాక్టర్ పి.ఎస్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకార వేడుకల్లో ఎమ్మెల్సీలు సూర్యనారాయణ, ఇజ్రాయిల్

తడి, పొడి చెత్తను సేకరించాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్టుడే: గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని జిల్లా పంచాయతీ అధికారిణి శాంతలక్ష్మి సూచించారు. వన్నెచింతలపూడిలోని చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. చెత్త నుంచి ఎరువు తయారు చేసి సంపద సృష్టిస్తే గ్రామానికి ఆదాయం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి నక్కా రాజారత్ననాగవాణి, పంచాయతీ కార్యదర్శి జి. అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న డీపీవో శాంతలక్ష్మి

దేవదాయ - ధర్మదాయ శాఖ

టెండర్-కమ్-బహిరంగ వేలం పాట ప్రకటన

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గల దేవాలయము సంస్థలకు చెందిన వ్యవసాయ భూములను 3 సంవత్సరములు సేద్యమునకు అనగా 2025-2026 నుండి 2027-2028 వరకు 1 సంవత్సరము నగదు మక్తా అడ్వాన్స్గా చెల్లించు పద్ధతిన లీజునకు టెండర్-కమ్-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ఆధార్ లేదా ఏదైనా నివాస ధృవీకరణ పత్రంతోపాటు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవలెను.

క్ర.సం.	దేవాలయం పేరు మరియు గ్రామం	భూమి ఉన్న గ్రామం, సర్వేనెం.	విస్తీర్ణము	పల్లం/ మెరక	ధరావతులు	బహిరంగ వేలం పాటలు జరుగు తేదీ, ప్రదేశం
1.	శ్రీ కృష్ణేశ్వర & సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం అమలాపురం పట్టణం మరియు మండలం	గూడాల గ్రామం అల్లవరం మండలం 116/1	1.19	పల్లం	10,000	గూడాల గ్రామ పంచాయతీ వద్ద తేది: 21-07-2025 ఉదయం 11.00 గంటలకు
2	శ్రీ పట్టాభిరామ స్వామివారి దేవస్థానం గున్నేపల్లి అగ్రహారం గ్రామం, అమలాపురం మండలం.	గున్నేపల్లి అగ్రహారం గ్రామం అమలాపురం మండలం 11	3.66	మెరక కొబ్బరి తోట	50,000	సదరు దేవస్థానం వద్ద తేది 21-07-2025 మధ్యాహ్నం 3.00 గంటలకు

మరిన్ని వివరములకు ఈ దిగువ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి, సెల్: 96186 68840, 99591 99004

దేవదాయ - ధర్మదాయ శాఖ

టెండర్-కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గల దేవాలయము సంస్థలకు చెందిన వ్యవసాయ భూములు మరియు చెరువులకు 3 సంవత్సరములు సేద్యమునకు అనగా 2025-2026 నుండి 2027-2028 వరకు 1 సంవత్సరము నగదు మక్తా అడ్వాన్స్గా చెల్లించు పద్ధతిన లీజునకు టెండర్-కమ్-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ఆధార్ లేదా ఏదైనా నివాస ధృవీకరణ పత్రంతోపాటు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవలెను.

క్ర. సం.	దేవాలయము పేరు మరియు గ్రామం	భూమి ఉన్న గ్రామం, సర్వేనెం.	విస్తీర్ణము	పల్లం/ మెరక	ధరావతులు	బహిరంగ వేలం పాటలు జరుగు తేదీ, ప్రదేశం
1	శ్రీ చెన్నమల్లేశ్వర స్వామివారి దేవస్థానం అమలాపురం పట్టణం మరియు మండలం	అమలాపురం పట్టణం మరియు మండలం (నల్ల వంతెన వద్ద) 47/1	1.22	మెరక	5000	సదరు దేవస్థానం వద్ద తేదీ 18-07-2025 ఉదయం 11.00 గంటలకు
		అమలాపురం పట్టణం మరియు మండలం (కిమ్స్ వద్ద) 285/2	0.56	మెరక	5000	
		కామనగరువు గ్రామం అమలాపురం మండలం 1001/4	0.50	పల్లం	5000	
		కామనగరువు గ్రామం, అమలాపురం మండలం 1001/4	1.26	చెరువు	25,000	
		తాండవపల్లి గ్రామం అమలాపురం మండలం 170/1A, 1B, 1C	1.92	చేపల చెరువు	25,000	తాండవపల్లి గ్రామ పంచాయతీ వద్ద తేదీ 18-07-2025 మధ్యాహ్నం 3.00 గంటలకు
2	శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం అమలాపురం పట్టణం మరియు మండలం	అమలాపురం పట్టణం మరియు మండలం (నల్లవంతెన దిగువ) 39/2	2.09	పల్లం	10,000/-	సదరు దేవస్థానం వద్ద తేదీ 18-07-2025 మధ్యాహ్నం 12.30 గంటలకు

మరిన్ని వివరములకు ఈ దిగువ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి, సెల్: 96186 68840, 99591 99004

(c) eenadu

మండపేట

•మండపేట • రామచంద్రపురం

బాలికల వసతి గృహం తనిఖీ

బాలికలతో మాట్లాడుతున్న ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల పట్టణ స్టేట్‌బ్యాంక్‌పేటలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహం నందు పిల్లలకు భోజనం, వసతులు, సౌకర్యాలు, వార్డెన్ సరిగ్గా చూసుకుంటున్నారా లేదా అనే అంశాలను విద్యార్థుల నుంచి ఆరా తీశారు. ఈ సందర్భంగా బియ్యం, ఆహారం ఎలా ఉందో పరిశీలించారు. కాశాల, పాఠశాల బాలికల వసతి గృహం ఒకేచోట ఉండటంతో రెండు చోట్లా ఆమె తనిఖీ చేశారు.

గడువులోగా ప్రీమియం చెల్లించాలి

రాయవరం: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా బీమా ప్రీమియం వచ్చే ఆగస్టు 15లోగా చెల్లించాలని రాయవరం వ్యవసాయాధికారి కేవీఎన్ రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం చెల్లూరు, కుర్మాపురం గ్రామాల్లో సాగులో క్షేత్రస్థాయిలో రైతులు తీసుకుంటున్న సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఏవో మాట్లాడుతూ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు వాటాగా ఎకరాకు రూ.76 ప్రీమియం చొప్పున చెల్లిస్తే ప్రకృతి వైపరీత్యాల ప్రభావంలో బీమా ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉందన్నారు. బ్యాంకు రుణాలు తీసుకోని రైతులందరూ బీమా ప్రీమియం గ్రామంలో సీఎస్‌సీ కేంద్రాల్లో చెల్లించుకోవాలన్నారు. రైతులు మతుకుమిల్లి భాస్కరరావు, ముత్యాల చిన్నబ్బు, జి.పనసయ్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

ఉ. 10 - మ. 1

చెత్త, వ్యర్థాలు శుభ్రం..

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం రాజరాజేశ్వరి కాలనీ పాఠశాల ప్రహరీ వద్ద చెత్త పేరుకుని, దుర్వాసన వ్యాపిస్తోందని సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి డి.సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లాం. దీనిపై స్పందించిన కార్యదర్శి సిబ్బందితో వ్యర్థాలను తొలగింపజేశారు.

వీధిలైట్లు వెలిగాయి

స్పందనకు సంతోషం

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం లొల్ల రామారావుపేటలో వీధిలైట్లు వెలగక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సర్పంచి దృష్టికి తీసుకెళ్లాం. సమస్యపై సర్పంచి చాట్రాతి జానకి రాంబాబు స్పందించి పంచాయతీ సిబ్బందితో వీధిలైట్లు మరమ్మతు చేయించారు. సమస్య పరిష్కారంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఫ్యూజ్ బాక్స్ తొలగించారు..

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక వైఎస్ఆర్ ఉద్యానం గోడ సమీపంలో రోడ్డుపక్కన విద్యుత్తు స్తంభం ఫ్యూజు బాక్సు కిందకు ఏర్పాటు చేయడంతో ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ ముని దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది ఫ్యూజు బాక్సును తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.

మేం చేర్చాం.. మీరూ ముందుకు రండి

తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న ఉపాధ్యాయులు

రాయవరం, న్యూస్‌టుడే: వారంతా ఉన్నత విద్య అభ్యసించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ బోధన చేస్తున్న వారే. కార్పొరేట్ విద్యాసంస్థల్లో తమ పిల్లలను చదివించుకోగల స్తోమత ఉన్నా వారి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారు. మార్పు మన నుంచే రావాలని వారు అంటున్నారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ ఉత్తమ ఫలితాలు వచ్చేలా బోధన చేస్తూ అందరిలోనూ స్ఫూర్తిని నింపుతున్నారీ గురువులు.

కుమారుణ్ని తన పాఠశాలలోనే చదివిస్తూ..

కుమారునితో గోపాలకృష్ణ

కె.గంగవరం మండలం సత్యవాడకు చెందిన బళ్లెం గోపాలకృష్ణ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి 2008 డీఎస్సీలో ఎస్జీటీ కొలువు పొందారు. పదిహేను సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారు. ప్రస్తుతం స్వగ్రామంలోనే ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తమ పాఠశాలలోనే కుమారుడు హనిష్‌ను అయిదవ తరగతి చదివిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభకు కొదువలేదని, ప్రభుత్వ పాఠశాల్లో చదివి ఉన్నత స్థానాల్లో దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న పూర్వవిద్యార్థులే తనకి స్ఫూర్తి అని గోపాలకృష్ణ చెబుతున్నారు.

నమ్మకం కలిగించేందుకు..

చిన్నారులతో మట్టపర్తి రామకృష్ణ

చెల్లూరు ప్రధాన ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న మట్టపర్తి రామకృష్ణ బీకాం, బీఈడీ పూర్తి చేసుకుని 2008 డీఎస్సీలో ఎంపికై ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం కె.గంగవరం మండలం కూళ్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. ప్రజల్లో ప్రభుత్వ బడులపై నమ్మకం కలగాలనే మా చిన్నారులు వెంకట సాయివర్షిత్(అయిదవ తరగతి), ప్రశాంతి(ఒకటవ తరగతి) మేం బోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నామంటున్నారు.

ఒత్తిడి లేని అత్యుత్తమ బోధన..

కుమార్తెలతో ఉపాధ్యాయుడు మంచెం సూర్యనారాయణ

కె.గంగవరం మండలం దంగేరు గ్రామానికి చెందిన మంచెం సూర్యనారాయణ 2008 డీఎస్సీలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. దంగేరు సమీపంలో రాజుపైరు ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. భార్య దంగేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఒత్తిడి లేని అత్యుత్తమ బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే దొరుకుతుందని నమ్మి తమ చిన్నారులు హారిక(రెండవ తరగతి) సత్య కృష్ణ కార్తీక(నాల్గవ తరగతి)లకు తమ పాఠశాలలోనే చదువు నేర్పిస్తున్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

కాజులూరు, న్యూస్‌టుడే: ఈనెల తొమ్మిదో తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏపీ కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు కోరారు. శనివారం మండలంలోని కాజులూరు, శీల, శీలలంక, మంజేరు తదితర గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. బుడితి ప్రభాకర్‌రావు, ఎన్.ఇమ్మానియేలు, జల్లి నాగేశ్వరరావు, జల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మండపేట, న్యూస్‌టుడే: ఈనెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మండపేటలో ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుంగ సంజయ్, దూలి జయరాజు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానం, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ పాల్గొంటారన్నారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, భాజపా నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు తెదేపా పెద్దపీట

వేగాయమ్మపేటలో ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి సుభాష్

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాల కల్పనకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం మండలం వేగాయమ్మపేట గ్రామంలో ఉపాధిహామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ నిధులు రూ.23.94లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.20.80లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రూ.38 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులను ఆయన శనివారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటుగా మౌలిక వసతులను మెరుగుపరుస్తోందని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేస్తుందన్నారు. ఎంపీపీ అంబటి భవాని, సర్పంచి అంబటి తుకారాం, ఎంపీడీవో కె.పద్మజ్యోతి, మండల వ్యవసాయాధికారి మణిదీప్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైకాపా నూతన కార్యవర్గాల నియామకం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గంలో వైకాపా నూతన కార్యవర్గాల నియామకం చేపట్టారు. మండపేట పట్టణ అధ్యక్షుడిగా కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడిగా ద్వారపూడికి చెందిన అడబాల సూర్యనారాయణ(బాబ్జి), రాయవరం అధ్యక్షుడిగా వెలగల సత్యనారాయణ రెడ్డి, కపిలేశ్వరపురానికి గూటం సత్యనారాయణలను ఎంపిక చేశారు. మండపేట వైకాపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్లపట్టాభిరామయ్య చౌదరి, కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, కర్రి పాపారాయుడు తదితరులు పాల్గొని సభ్యులను అభినందించారు.

తొలి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి


అలంకరణలో స్వామివారు

మండపేట, న్యూస్‌టుడే: శ్రీమహావిష్ణువు యోగ నిద్రకు ఉపక్రమించే రోజు పురస్కరించుకుని తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నాలుగు మాసాలు పవిత్రంగా భావించి భక్తులు చాతుర్మాస దీక్షలు చేపడతారు. ఆదివారం తొలి ఏకాదశికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కామేశ్వరరావు తెలిపారు.

విద్య, వైద్యానికి సాయం అందిస్తా: మంత్రి సుభాష్

పామర్రు, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఆర్థిక లేమితో విద్య, వైద్యానికి దూరం కాకూడదని, అలాంటి అవసరాలున్నవారికి తాను అన్ని విధాలా సహాయ సహకారాలు అందచేస్తానని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని అద్దంపల్లి శివారు విలాసగంగవరంలో శనివారం ఆయన పర్యటిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన రుద్రాక్షుల వీరవెంకట సత్యనారాయణ పక్షవాతానికి గురై మంచానికే పరిమితం అయ్యాడని, పదోతరగతి ఉత్తీర్ణుడైన ఆయన కుమారుడు చదువు మానేసాడని గ్రామానికి చెందిన పెదకాపు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి రూ.12వేలు ఆర్థికసాయంగా అందజేశారు. కుమారుడు శశి వీరేంద్రను తాను చదివిస్తానని భరోసా ఇచ్చారు. శుక్రవారం కుందూరులో పర్యటించినపుడు బొడ్డు నారాయణరావు అనే దివ్యాంగుడు తనకు మూడు చక్రాల సైకిల్ కావాలని కోరాడు. స్పందించిన మంత్రి శనివారం గ్రామానికి చెందిన పెద్దల సమక్షంలో సైకిల్ అందేలా ఏర్పాట్లు చేశారు. ● రామచంద్రపురం మండలం వేగాయమ్మపేటలో మూడు కుటుంబాలకు రూ.55 వేలు ఆర్థిక సాయాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వేగాయమ్మపేటకు చెందిన పల్లి శ్రీను, రవ్వా పెద వెంకటరమణ ఇటీవల ప్రమాదవశాత్తు కాళ్లు విరగడంతో వారిలో ఒకరికి రూ.10వేలు, మరొకరికి రూ.15వేలు అందజేశారు. పిల్ల వెంకటలక్ష్మి కుమారుడు ఇటీవల మృతి చెందడంతో ఆమెకు రూ.20 వేలు, భర్త కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పినిపే ఉమకు రూ.10వేలు సాయాన్ని అందజేశారు.

అన్ని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

సబ్‌స్టేషన్‌లో సరఫరా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మండపేట, ద్వారపూడి: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా అర్తమూరు గ్రామానికి మండపేట విద్యుత్తుస్టేషన్ నుంచి 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అదనంగా సబ్‌స్టేషన్లతోపాటు, కొత్త నియంత్రికలు ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలో లోవోల్టేజి సమస్యలు ఉండవని తెలిపారు. జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు నల్లమిల్లి వీరెడ్డి, డీఈఈ సీహెచ్ శ్రీధర్, ఏఈ ఎం.ముని, ద్వారపూడి ఏఈ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం అర్తమూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పడాల సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తెదేపా నాయకులు దోచేస్తున్నారు: చిర్ల జగ్గిరెడ్డి

ద్రాక్షారామ: తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరి స్థాయిలో వారు దోచేస్తున్నారని జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలోని పేపకాయల బాబ్జీ కల్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ వైకాపా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిపారు. వైకాపా ఉభయ గోదావరి జిల్లాల సమన్వయకర్త జక్కంపూడి విజయలక్ష్మి, జడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ పాల్గొన్నారు.

కొలిక్కి రాని వ్యర్థాల తొలగింపు పనులు

మండపేట, న్యూస్‌టుడే: నెల రోజుల క్రితం మండపేట పట్టణంలోని 6వ వార్డులో బురుగుంట చెరువు వద్ద రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు పైకప్పు కూలిపోయి నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రూ.26లక్షలతో మరమ్మతు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పైభాగం మొత్తం కూలగొట్టి ఆ వ్యర్థాలను చిన్న ముక్కలుగా చేసి పైపులైను గొట్టం ద్వారా కిందకు వేస్తున్నారు. 10 రోజులకు పైగా పనిచేస్తున్నా కూలగొట్టే పనులు నేటికీ కొలిక్కి రాలేదు. తరువాత పైన డూమ్ తయారు చేయవలసి ఉంటుంది. ఇంకా ఎంత కాలం పడుతుందోనని ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. డీఈ కె.శ్రీనివాస్‌ను వివరణ కోరగా త్వరలో డూమ్ పనులు చేపట్టి జులై నెలాఖరు లోగా పూర్తి చేసి ఇస్తామన్నారు.

ట్యాంకు పైభాగంలో డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులు

పడుగులు నేసేదెలా..

మండపేట చేనేత కార్మికులు ఎక్కువగా ఉండే బురుగుంట చెరువు వద్ద గల అన్నపూర్ణమ్మ ఆలయం వద్ద చీరలు నేసే ముందు పడుగులు వేసుకుని సిద్ధం చేసుకుంటారు. ఇటీవల

వర్షాలకు ఆ ప్రాంతం మొత్తం బురదమయంగా మారడంతో స్థలం లేక చేనేతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కొంత మంది వ్యక్తులు భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై డీఈ కె.శ్రీనివాస్‌ను వివరణ కోరగా చేనేతల అంగీకారం మేరకు సిమెంటు రోడ్డు లేదా గ్రావెల్‌రోడ్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మండపేట

ఖాళీస్థలాలతో అవస్థలు

వర్షాకాలం వచ్చిందంటే రామచంద్రపురం పట్టణంలో ప్రైవేటు ఖాళీ స్థలాలు దుర్వాసనకు నెలవులుగా మారుతున్నాయి. వాటిల్లో చెత్త, పిచ్చిమొక్కలు పెరిగి బురదగా తయారవుతున్నాయి. అధ్వానంగా పరిసరాలు ఏర్పడి దోమలు పెరిగిపోతున్నాయి. రాజకోట వీధి లక్ష్మీగణపతి ఆలయం పక్క ఖాళీ స్థలం విషపురుగులకు నిలయంగా మారింది. స్థానికుల ఇళ్లలోకి పాములు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై న్యూస్‌టుడే కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజును వివరణ కోరగా యజమానులకు నోటీసులిచ్చి తగు చర్యలు చేపడతామని సమాధానమిచ్చారు. – న్యూస్‌టుడే, రామచంద్రపురం

రహదారిపై గొయ్యి పూడ్చండి

ద్రాక్షారామ నుంచి వెలంపాలెం వెళ్లే చంద్రావీధిలో మండాలమ్మ రావిచెట్టు వద్ద రోడ్డుపై ఉన్న గొయ్యి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ర.భ.శాఖ రహదారి, పంచాయతీ రహదారి రెండూ కలిసే చోట ర్యాంపు లేకపోవడంతో గొయ్యిలా ఉంది. చిన్నపాటి వర్షం వస్తే నీరు ఈ గోతిలో నిలిచిపోయి పాదచారులపై పడుతున్నాయి. ఈ రెండు రహదారులకు ర్యాంపు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా నిధులు వెసులుబాటును బట్టి ర్యాంపు నిర్మిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

సూపర్‌సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేస్తాం: వేగుళ్ల

రాయవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. రాయవరంలో శనివారం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదల వైద్య ఖర్చులకు కూటమి ఏడాది పాలనలో మండపేట నియోజకవర్గానికి రూ.2కోట్లు మంజూరు చేశారన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంధ్ర దేవి, తెదేపా నాయకులు వల్లూరి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు కోట వెంకటరమణ, జనసేన నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు(చిన్ని), నూలు సత్తిబాబు, చల్లా సత్యనారాయణ, దొంతంశెట్టి బాల కేదారీశ్వరుడు(బాబీ), ఇందుగుమిల్లి అరుణ్ పాల్గొన్నారు.

మండపేట: కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికి పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మందపల్లి దొరబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ద్వారపూడి: రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని వేగుళ్ల అన్నారు. శనివారం మండపేట మండలం అర్తమూరు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.18 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రహదారులను ప్రారంభించారు. నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల సుబ్బారెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, తాడి శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అర్తమూరులో మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

లోక్ అదాలత్‌లో 103 కేసుల పరిష్కారం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో 103 కేసులు పరిష్కారమయ్యాయని రామచంద్రపురం 13వ అదనపు జిల్లా, సెషన్ జడ్జి ఎం.హరినారాయణ తెలిపారు. శనివారం అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో సమావేశం నిర్వహించి కక్షిదారులకు అవగాహన కల్పించారు. రాజీ మార్గం ద్వారానే సత్వర పరిష్కారం దొరుకుతుందన్నారు. సివిల్ కేసులు 5, క్రిమినల్ కేసులు 75, పీఎల్‌సీ కేసులు 13 పరిష్కారమయ్యాయన్నారు. వీటి విలువ రూ.కోటి 25లక్షల 78 వేల 934గా పేర్కొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, లోక్ అదాలత్ సభ్యులు పలివెల సత్యనారాయణ, జుత్తుక నాగేశ్వరరావు, బొడ్డపాటి సురేష్‌కుమార్, నీలం సత్తిరాజు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కక్షిదారులతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎం.హరినారాయణ

ఓటు నమోదుకు సహకరించాలి

మండపేట: ఓటు నమోదుకు సహకరించాలని ఓటరు నమోదు అధికారి పి.కృష్ణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారుల జాతీయ శిక్షణా కార్యక్రమం షెడ్యూల్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ వంటి ప్రతిపాదనలపై చర్చించారు. తహసీల్దారు పి.తేజేశ్వరరావు, వివిధ పార్టీల ప్రతినిధులు ఉంగరాల రాంబాబు, వి.దుర్గాప్రసాద్, యరమాటి వెంకన్నబాబు, నామాల చంద్రరావు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

మొహర్రంలో పంజాల నిర్వహణకు వక్ఫ్ నిధులు

మామిడికుదురు, మలికిపురం: మొహర్రంలో భాగంగా జిల్లాలోని 60 పంజాల నిర్వహణకు వక్ఫ్ బోర్డు నుంచి రూ.5 వేలు చొప్పున రూ.3 లక్షలు మంజూరు కావడంతో నగరంలో నిర్వాహకులకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శనివారం అందజేశారు. నగరంలో 36 పంజాలకు రూ.5 వేల చొప్పున మంజూరుకాగా విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నిర్వాహకులకు అందజేశారు. సఖినేటిపల్లి, కడలిలో పంజాలకు కూడా ఆర్థికసాయం మంజూరైంది.

చెల్లూరు సచివాలయానికి కంప్యూటర్ వితరణ

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం చెల్లూరు-2 గ్రామ సచివాలయానికి దాతలు కంప్యూటర్‌ను శనివారం బహూకరించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మోరంపూడి రాజ్‌కుమార్, తెదేపా నాయకులు పసల విద్యాధర్, మామిడిశెట్టి రామకృష్ణ తదితరులు సచివాలయానికి కంప్యూటర్ అందజేయాలని స్థానిక సర్వరాయ చక్కెర కర్మాగారం యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. కర్మాగార ఎండీ కృష్ణమోహన్ వితరణతో రూ.50 వేల విలువైన కంప్యూటర్‌ను జీఎం చేతుల మీదుగా సచివాలయ కార్యదర్శి సతీష్, డిజిటల్ సహాయకుడు లక్ష్మణరావుకు అందజేశారు.

మానవత్వం చాటుకున్న సీఐ విద్యాసాగర్

ఆలమూరు, న్యూస్‌టుడే: రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ మరోమారు మానవత్వం చాటుకున్నారు. జొన్నాడ-రావులపాలెం గౌతమి వారధిపై శనివారం నాలుగు చక్రాల వాహనం ఢీకొన్న ఘటనలో పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం గ్రామానికి చెందిన తేతలి దుర్గాప్రసాద్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రావులపాలెం వెళ్తున్న విద్యాసాగర్ ప్రమాదాన్ని చూసి క్షతగాత్రుడిని తన జీప్‌లో ఎక్కించుకుని రావులపాలెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. అతడి బంధువులకు సమాచారం అందించారు. గత నెలలోనూ గౌతమి వారధిపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేయబోయిన మహిళను సీఐ విద్యాసాగర్ రక్షించారు. వెంటనే స్పందించి బాధితులకు సాయం అందిస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

రామచంద్రపురం: డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న రూ.6,400 కోట్లు వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు శనివారం వినతిపత్రం సమర్పించింది. జిల్లా కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చదువుకున్న విద్యార్థులకు సకాలంలో ఫీజులు అందక కోర్సు పూర్తి చేసుకున్న ధ్రువపత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అక్టోబరు నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన ఇస్తామని పత్రికల ద్వారా ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యాలు ఉత్తీర్ణత చెందిన ధ్రువపత్రాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్, సహాయ కార్యదర్శి సాయిరాం, రామచంద్రపురం పట్టణ అధ్యక్షుడు విజయ్, సుహాస్, మణిదీప్ పాల్గొన్నారు.

వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకన్నబాబు

ద్వారపూడి: మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబును డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడిగా నియమించారు. వెంకన్నబాబు వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆయన సతీమణి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు ఆయనను సత్కరించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు తుపాకుల ప్రసన్నకుమార్, కూసు దొరాజీ, అబ్బిరెడ్డి వీర్రాజు, బందెల సాయిరామ్, యడ్ల రవి, కామిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రికి తులాభారం

సుభాష్‌కు తులాభారం వేస్తున్న నాయకులు

పామర్రు, న్యూస్‌టుడే: తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గడమే కాకుండా రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపాదించిన కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కె.గంగవరం మండలం వట్రుపూడి గ్రామస్తులు శనివారం తులాభారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి కార్యకర్తలు, అభిమానులు స్థానిక గ్రామదేవత వెలగాలమ్మ ఆలయంలో ఆయన బరువుకు సమానమైన బెల్లం కుందులు వేసి తులాభారం పూర్తి చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దూడల నరేష్, దూడల సతీష్, పెదకాపు, బిరదా నూకరాజు, బి.గంగాధరరావు, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

(c) eenadu

నిద్దరోయిన నిఘా నేత్రం

కొలిక్కిరాని రహదారి ప్రమాద కేసులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కీలక ఆధారాలు కనిపెట్టడం పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. సరైన ప్రాంతాల్లో నిఘా నేత్రాలు లేకపోవడం, ఉన్న చోట విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే నెలలు గడిచినా ఛేదించలేని పరిస్థితి. ఏలూరు జిల్లా గుండుగొలను నుంచి కొవ్వూరు వరకు ఉన్న 16వ నంబరు జాతీయ రహదారిలో ప్రతి 2కి.మీ ఒకటి చొప్పున 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ సాంకేతికంగా సీసీ కెమెరాల వ్యవస్థ అభివృద్ధి చెందకపోవడంతో ప్రమాదాల్లో కీలక ఆధారాలను పోలీసులు సేకరించడంలో విఫలం అవుతున్నారు.



డైమండ్ జంక్షన్ సమీపంలో ఎత్తులో ఉన్న సీసీ కెమెరా

దాతల సహకారం..

రహదారి మొత్తంలో ఎంతో ముఖ్యమైన డైమండ్ జంక్షన్‌లో స్థానిక పరమేశు బయోటెక్ కర్మాగారం యాజమాన్యం రూ.2.80 లక్షలు ఖర్చు పెట్టి 18 కెమెరాలతో కంట్రోల్ రూమ్‌ను దేవరపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారని సీఐ నాగేశ్వర్ నాయక్, ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. యర్నగూడెంలోని వంతెన, బస్‌స్టాండ్ ప్రాంతాల్లో 3ఎఫ్ ఆయిల్ పామ్ కర్మాగారం యాజమాన్యం రూ.లక్షతో కెమెరాలు అమర్చారని తెలిపారు.

లోపాలు ఇవే..: ● జాతీయ రహదారిలో కెమెరాలు పగలు మాత్రమే పని చేస్తున్నాయి. రాత్రుళ్లు ఉపయోగపడటం లేదు. ● కెమెరాలు బాగా ఎత్తులో ఉండటంతో ప్రమాదానికి కారణమైన వాహనాల నంబర్లను గుర్తించలేకపోతున్నారు. ● ప్రధానంగా కెమెరాలు ఉన్న చోట విద్యుత్తు లోపం పోలీసులకు పెద్ద సమస్యగా మారింది. ● కంట్రోల్ రూమ్ వద్ద 24 గంటలు పర్యవేక్షణ ఉండటం లేదు. ● ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పీడ్ కెమెరాలు పని చేయడం లేదు. 'జాతీయ రహదారిలో సీసీ కెమెరాలు పరిశీలిస్తాం. ప్రతి కెమెరాను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం.' అని హైవే పీడీ రోహిత్‌కుమార్ అన్నారు.

● ఈ ఏడాది జనవరి 29న బుట్టాయగూడెం మండలం నాగులగూడెంకి చెందిన కట్టం సంకురు(34) భార్య ప్రమీలతో అత్తారింటి నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం వస్తుండగా దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. సంకురు మృతి చెందగా, ప్రమీల గాయపడ్డారు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులు నేటికీ కేసును ఛేదించలేదు.

● గోపాలపురం మండలం చిట్యాలకు చెందిన ముగ్గురు మహిళలు మే 15న ఆటోలో బంధువుల ఇంటికి వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా దేవరపల్లి మండలం యర్నగూడెం శివారు జాతీయ రహదారిలో ఆర్ కన్వెన్షన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ముగ్గురు మహిళలు, డ్రైవర్‌కు గాయాలవ్వడంతో రాజమహేంద్రవరం తరలించారు. అక్కడ సీసీ కెమెరాలు లేకపోవడంతో బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు ఇప్పటికీ వాహనాన్ని పట్టుకోలేకపోయారు.

పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తే చర్యలు : కలెక్టర్

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం): పరిమితికి మించి ఇసుకను అధికంగా వాహనాల్లో లోడ్ చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇసుక రవాణాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూడిక తీత జరిగే తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం రీచ్‌ల వద్ద వాహనాల్లో ఇసుకను అధికంగా లోడ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. నిబంధనలు పాటించని పూడిక తీత రీచ్ ఏజెన్సీల లైసెన్సును ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేస్తామన్నారు. ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల లోడింగ్, రహదారులపై పడిన ఇసుక తొలగింపు బాధ్యత సంబంధిత ఏజెన్సీలదేనని, దీనిపై పర్యవేక్షణ ఆయా మండల స్థాయి అధికారులకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలపై నిషేధం ఉందని పేర్కొన్నారు.

శ్రీ రాజ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వారిచే గుర్తింపు పొందిన సంస్థ)
గోకుల్ టి.వి.యస్. షోరూమ్ దగ్గర, ఆర్యాపురం, రాజమహేంద్రవరం ఫోన్ : 83319 86111 & 83319 86222
పంచాయతీ ఆఫీస్ ప్రక్కన, టెంపుల్ రోడ్, కోరుకొండ, ఫోన్ : 83319 86444 & 95333 83643
అర్హత : 10th పాస్ లేదా ఇంటర్ డిస్ కంటిన్యూ
కోర్సులు : ❖ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (MLT) ❖ కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్ (CSE) ❖ అకౌంట్స్ & టాక్సేషన్ (AT) ❖ నర్సింగ్ MPHW (F)
అడ్మిషన్లు జరుగుచున్నవి బస్ పాస్ సౌకర్యం కలదు.

గ్రామీణ ప్రాంతాల్లో అన్నక్యాంటీన్లు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకూ పట్టణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వీటికి ప్రజల నుంచి ఆదరణ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. వాస్తవానికి పట్టణాలకు పనుల నిమిత్తం వచ్చే కార్మికులు, కర్షకులకు తక్కువ ధరకే భోజనం అందించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర పురపాలికల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి. అయితే గత వైకాపా సర్కారు అన్న క్యాంటీన్లను మూయించి వేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మళ్లీ తెరిచారు. తాజాగా మరికొన్ని చోట్ల ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో రాజానగరం, అనపర్తి, కోలమూరు, గోపాలపురం, రంపచోడవరం, ఆచంట, ఉండి, కొత్తపేట, రాజోలు, పి గన్నవరం , జగ్గంపేట, తిమ్మాపురం ప్రాంతాలను ఎంపిక చేశారు. ప్రజారోగ్య విభాగం వీటి నిర్మాణ బాధ్యతలను స్వీకరించింది. ఒక్కొక్క క్యాంటీన్ నిర్మాణానికి రూ 62 లక్షలు కేటాయించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం అందుబాటులో ఉంటుంది. ఏదైనా కేవలం రూ 5కే లభిస్తుంది. ఆహార పంపిణీ, సరఫరా బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగిస్తారు. నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు.

పెరుగుతున్న వరద ఉద్ధృతి

ధవళేశ్వరం: ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో శనివారం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి పెరిగింది. కాటన్ బ్యారేజీకి 1,70,000 క్యూసెక్కుల జలాలు వచ్చి చేరుతున్నాయి. ధవళేశ్వరం ఆర్మ్ పరిధిలో 66 గేట్లు, ర్యాలీ 42 గేట్లు, మద్దూరు 20 గేట్లు, విజ్జేశ్వరం 19 గేట్లు 0.40 మీటర్ల మేర పైకెత్తి 1,80,000 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 4,200, 2450, 5800 క్యూసెక్కులు విడుదల చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద 10.80 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.

HAMSAVAHINI VIDYALAYA
(Affiliated to CBSE)
A.D.B. Road, A.P.S.P. Post, KAKINADA - 5
TEACHERS (Female)
Graduates with fluency in English can attend
Walk-in Interview at 10 a.m. on any day by 09-07-2025
Salary ranges from
PRIMARY : Rs. 17,000/- to Rs. 20,000/- per month.
SECONDARY : Rs. 21,000/- to Rs. 25,000/- per month.
ఆయాలు (స్త్రీలు)
25 సం॥లు నుండి 40 సం॥లు మధ్య వయస్సుగల స్త్రీలు ది. 09-07-2025 వ తేదీలోపుగా ఏరోజునైనా ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును.
జీతం: నెలకు రూ. 14,000/- లు.

8 నుంచి సీజీఆర్‌ఎఫ్ సదస్సులు

విశాఖపట్నం(గురుద్వారా), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) పరిధిలో విశాఖపట్నం, ఏలూరు, తూర్పుగోదావరి సర్కిళ్లలో ఈనెల 8వ తేదీ నుంచి విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) సదస్సులు నిర్వహిస్తున్నట్లు వేదిక ఛైర్‌పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 24న రాజమహేంద్రవరం గ్రామీణ డివిజన్‌లో కడియం, 27న జంగారెడ్డిగూడెం డివిజన్ జీలుగుమిల్లి సెక్షన్ కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు సదస్సులు జరపనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్తు హెచ్చు, తగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసులో జాప్యం, పేరు మార్పిడి, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర సమస్యలపై ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నెన్నో అందాలు.. సినిమాలకు ప్రాణాలు

కోరివారి అగ్రహారంలో చిత్రీకరిస్తున్న ఓ సన్నివేశం

న్యూస్‌టుడే, మామిడికుదురు, అంబాజీపేట

గోదారమ్మ అలలు.. నింగిని తాకే కొబ్బరి చెట్లు.. నేలతల్లి పచ్చటిచీరను ధరించిందా అన్నట్లు పంట చేలు.. తీర్చిదిద్దినట్లు ఒద్దికగా ఉండే మండువా లోగిళ్లు..ప్రకృతి పరిమళాలతో ఆకట్టుకునే సీమ మన కోనసీమ. పర్యాటకానికైనా, సినిమాల చిత్రీకరణకైనా ఇక్కడ వాలాల్సిందే. ఇటీవల చిత్రాల్లో తరచూ కనిపిస్తోన్న కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తే..

ఇక్కడ అత్యధిక చిత్రాలు

ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల మధ్య నుంచి ప్రవహించే గోదావరి జలాల పరవళ్లు మనోహరం. అక్కినేని నటించిన 'బుద్ధిమంతుడు' మొదలు రామ్‌చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' వరకు వందలాది చిత్రాల్లో అనేక దృశ్యాలు ఇక్కడివే.

నదీ..సాగరాల ఊసులు

అంతర్వేదిలో నీలాకాశమే ఛత్రంగా నదీ జలాలు సాగరంలో కలిసే దృశ్యం బాగుంటుంది. ప్రముఖ దర్శకులు బాపు, రాఘవేంద్రరావు, వంశీ, రవిరాజా పినిశెట్టి ఇక్కడ ఎక్కువగా చిత్రీకరణకు ప్రాధాన్యమిచ్చేవారు.

'ఎస్' అనాల్సిందే

ఆదివారం ప్రత్యేకం

ఎస్.యానాం బీచ్‌లో రిసార్ట్‌లు, అందమైన ప్రదేశాలు చిత్రీకరణకు అనుకూలంగా ఉండటంతో తరచూ ఇక్కడకొస్తున్నారు. కూనవరంలో మండువా లోగిళ్లు సంప్రదాయానికి నిదర్శనం.

లొల్ల లాకుల్లో గోదావరి జలాల పరవళ్లు

అంబాజీపేట.. ఆకర్షణకు బాట

కొబ్బరి పంటకు, చక్కని దృశ్యాలకు నిలయమైన అంబాజీపేటలో ఇటీవల 'కమిటీ కుర్రాళ్లు', 'హాయ్', 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' తదితర సినిమాల చిత్రీకరణలు జరిగాయి. ప్రభల తీర్థం జరిగే జగ్గన్నతోట స్థలి ఆకర్షణ.

రైతు రిసార్ట్‌లు.. వన్నె చిన్నెలు

అంబాజీపేట, రాజోలు, మలికిపురం, మామిడికుదురు మండలాల్లోని కొబ్బరి తోటల్లో రైతు రిసార్ట్‌లున్నాయి. మలికిపురం మండలం దిండిలో హరిత కోకోనట్ రిసార్ట్ ఉంది. చెంతనే వశిష్ఠ నదీ జలాల్లో గృహ పడవలున్నాయి. వినూత్నంగా చిత్రీకరణ చేసేందుకు ఇక్కడ అవకాశాలున్నాయి.

నిషేధిత భూముల నుంచి ఉపశమనం

అనపర్తి గ్రామీణం: ప్రైవేటు భూములపై గత వైకాపా ప్రభుత్వం విధించిన సెక్షన్ 22ఏ నిషేధం నుంచి కూటమి ప్రభుత్వం విముక్తి కల్పించింది. అనపర్తి మండలంలోని అనపర్తి, మహేంద్రవాడ, పొలమూరు, రామవరం, పెడపర్తి, పులగుర్త తదితర గ్రామాల్లోని 24.85 ఎకరాలను అప్పట్లో నిషేధిత భూముల జాబితాలో చేర్చారు. అనపర్తి మండలంలోని విలువైన భూములు, స్థలాలతో పాటు నివాస యోగ్యమైన ఇళ్లను సైతం ఈ జాబితాలో చేర్చడంతో దాదాపు 200 కుటుంబాల వారు తమ సొంత భూముల క్రయవిక్రయాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక దృష్టి సారించి గ్రామాల్లో రెవెన్యూ సభలు నిర్వహించి గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించింది. దీనిలో భాగంగా ఇటీవలే గ్రామకంఠం భూములను నిషేధిత జాబితాల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా ఇచ్చింది. అనపర్తి గ్రామంలో 52 మందికి సంబంధించి 8.14 ఎకరాలు, మహేంద్రవాడలో నలుగురికి సంబంధించి 0.21 ఎకరాలు, రామవరంలో 72 మందికి చెందిన 6.94 ఎకరాలు, పెడపర్తిలో 42 మందికి సంబంధించి 3.20 ఎకరాల భూమి, పులగుర్తలో 30 మందికి చెందిన 3.20 ఎకరాలపై రీసర్వే చేసి వాటిపై విధించిన సెక్షన్ 22ఏని తొలగించారు.



ఊరేగింపులో తలపై అమ్మవారి ఉత్సవమూర్తి, కలశాలతో మహిళలు

బోనాల సంబరం.. ప్రణమిల్లిన భక్త జనం..

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆషాఢ మాసం నేపథ్యంలో రాజమహేంద్రవరం మంగళవారపుపేట వద్ద ఉన్న శ్యామలాంబ ఆలయంలో బోనాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం పుష్కరఘాట్ నుంచి కలశాలతో మహిళలు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. గరగలతో కళాకారులు తలపై ఉత్సవమూర్తితో ఊరేగింపులో పాల్గొన్నారు. అర్చకులు గోదావరి జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ నిధులు విడుదల

పామర్రు: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి, రెండో విడతల్లో ఎంపికైన 77 పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ గ్రాంటును విడుదల చేశారు. మొత్తం రూ.78.50లక్షలు మంజూరు కాగా ఇందులో సగం అంటే రూ.39.25 లక్షలను ప్రస్తుతం విడుదల చేశారు.

జిల్లా	పాఠశాలలు	నిధులు (రూ.లక్షల్లో)
తూర్పుగోదావరి	20	10
కాకినాడ	31	16.25
కోనసీమ	26	13

వీటిని ఆయా పాఠశాలల పీఎంశ్రీ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తూ సమగ్ర శిక్షా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విడుదల చేసిన నిధుల్లో పది శాతం స్వచ్ఛతా కార్యక్రమాలు, పరిశుభ్రత, నీటి సరఫరాకు ఖర్చు చేయాలన్నారు. ఈ నెల పదోతేదీన జరిగే మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఈ నిర్వహణ నిధుల నుంచి 20 శాతం వినియోగించుకోవచ్చని సూచించారు. మిగిలిన నిధులు గతంలోని నిబంధనలు పాటిస్తూ ఖర్చు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

పీ4 బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

నిడదవోలు: పేదరికం లేని రాష్ట్రమే విజన్-2047 లక్ష్యమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయిలో పీ4 విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలకు చేయూత అందించడం, రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా జయించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే పీ4 అన్నారు. పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాలు, ప్రైవేటు సంస్థలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమం గురించి వివరించి వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. సమగ్ర ప్రణాళికతో నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. మండల ప్రత్యేకాధికారి ఎ.దుర్గేష్, తహసీల్దారు నాగరాజు నాయక్, ఎంపీడీవోలు జగన్నాథరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Clear Premium Water Distributors for East Godavari and Prakasham Districts. ✆ 8074997357, 6303251018, 9959026622.

BUSINESS OFFER

కొత్త కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేయబడిన యూట్యూబ్ ఛానెల్‌కు ప్రమోటర్/ ఇన్వెస్టర్స్/స్పాన్సర్ కావలెను. Contact: Cell: 9666 3999 44.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్ట్‌నర్స్ కావలెను. ✆ 7093632399.

మంచి రన్నింగ్ కండిషన్‌లో మెయిన్ రోడ్డులో ఉన్న పెద్ద రైస్‌మిల్లు లీజుకి ఇవ్వబడును. చమ్మచింత జంక్షన్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా. ✆ 9989601873.

CCTV

SARAVANA SECURITY SYSTEMS SALES & SERVICE C.C. TV, Bio Metric, Video Door Phone's Available Houses, Shops, Shoping Malls, Offices, Godowns, Industries, Hatcheries 95816 52999

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకముల లోన్స్ చేయబడును. ★No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రాపర్టీలపై మరియు రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. ✆ 96663 99944.

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

గవర్నమెంట్ ఉద్యోగస్తులకు ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ ఎంప్లాయీస్‌కి 15000 శాలరీ బ్యాంక్‌లో క్రెడిట్ అయిన వాళ్లకు బ్యాంక్ లోన్స్ చేయబడును. స్నేహ అసోసియేట్, కాకినాడ. Cont: 99669 88333.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేసుకోబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్ళు/ అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact Cell Number: 99013 44969 (Whatsapp).

INDUSTRY

పెద్దాపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.13, 1070 చ॥గజాల్లో పెద్ద షెడ్, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Cont: 95027 43226, 98481 93766.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు. J.శ్రీనివాస్- 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, చెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకి చేర్చి 323 చ॥గ॥లు, 800 చ॥గ॥ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

ROYAL PALMS Luxury Villas AMALAPURAM — Simplex & Duplex Villas Luxury Living — Simplex Villa Starting from 65 Lakhs — 10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ — ✆ 89784 81095, 73306 87487

FLAT FOR SALE

KAKINADA CITY

KAKINADA, Sarpavaram, Near Subhaniketan School, 2 BHK Deluxe Flats for Sale. Loan Facility available, No GST, Ready to Occupy. ✆ 97010 01555.

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft, East facing with Car Parking. Flat for Sale. Ph : 9848102255, 9441782185.

Sale of four Flats of Royal Victoria Heights Apartments with D.No 10-3-9, Ramaraopeta, Kakinada. All on the same floor with 1200 Sq.ft. Two Bed Room Flats having East & West Facing. Cont: Mr. Andrews, ✆ 83932 13939.

★★★కాకినాడలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 45 లక్షలకే ★GGH దగ్గరలో (Kauda) గజము 11,500 ★ సామర్లకోటలో 12,900 ★ అన్నవరం దగ్గర గజము 3,800/- (EMI) కలదు. ✆97044 25384 ★

Kakinada, Gandhinagarలో 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

కాకినాడ - స్మార్ట్‌సిటీ SRMT మాల్ సమీపంలో బాపన్న దొర కాలనీ, గోశాల దగ్గర లగ్జరీ గేటెడ్ అపార్ట్‌మెంట్స్ — కేవలం 45 లక్షలకే FLAT — 2 BHK & 3 BHK FLATS — 3 BHK LUXURY VILLAS — 80% బ్యాంక్‌లోన్ ఫ్రీ సైట్ విజిట్‌కై 96031 94449

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

కాకినాడ, కొండయ్యపాలెంలో 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై 1st ఫ్లోర్ E/F మరియు కొండయ్యపాలెం, ప్రతాప్‌నగర్‌లలో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 99121 22246.

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్‌మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నీచర్/ Without ఫర్నీచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

Kkd, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు బేకరీ ప్రక్కన, డో.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). Cont: 89853 22233, 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

★★★రాజమండ్రిలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలకే (Ready to Move) ★కవ్వూరులో 12,900/- - ★ బొమ్మూరులో 15,999 ★దివాన్‌చెరువు 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాదాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యుపై ✆ 91111 77556, 94991 19499.

రాజమండ్రి గైట్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా BRIDGE COUNTYలో 3 BHK ఈస్ట్ ఫేసింగ్ Flat (1700 Sft.) అమ్మకమునకు కలదు. ✆ 99484 55575.

రాజమండ్రి మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

RJY, ప్రకాష్‌నగర్‌లో 3 BHK సౌత్/ నార్త్ 2 ఫ్లాట్స్, A.V.A.రోడ్‌లో నార్త్/ సౌత్/ ఈస్ట్ II ఫ్లోర్‌లో 3 BHK 3 ఫ్లాట్స్ & లక్ష్మీవారపుపేట కరూర్ వైశ్యా బ్యాంక్ పైన W/F 2 BHK 2 ఫ్లాట్స్ అమ్మకము. ✆ 88013 83838, 70320 87414.

RJY, హుకుంపేట, రామకృష్ణనగర్‌లో నూతన గ్రూప్ హౌస్ నందు నాలుగు 2BHK ఫ్లాట్స్ అమ్మకము. హౌసింగ్‌లోన్ మరియు 5,00,000 పర్సనల్ లోన్ ఇప్పించబడును. ✆ 90002 54511.

Rjy, కొంతమూరు, పప్పుల మిల్లు రోడ్‌లో Siri Enclave, 1st ఫ్లోర్ F1 ఫ్లాట్ 2 BHK ఈస్ట్ ఫేసింగ్ గలది అమ్మకం. ✆ 99088 41109, 98494 15852.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, హుకుంపేట, చైతన్య నగర్‌లో మసీదు దగ్గర West ఫేసింగ్ గల న్యూ 3 BHK Flats గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ✆ 98660 14747.

Rjy-కొంతమూరు, Opp: SBI అఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

2 BHK 1200 Sq.Ft. East Facing, USD: 40 Sq.Yrds. 2nd Floor, Car Parking. Vijayananda Krishna Apartment, Innespeta, RJY. ✆ 91604 39393, 85004 83310.

రాజమండ్రి వేంకటేశ్వరనగర్‌లో హెరిటేజ్‌ఎలిగెంట్ అపార్ట్‌మెంట్‌లో 4th ఫ్లోర్, నార్త్ ఫేసింగ్, 3 BHK Flat 1570 Sft. అమ్మకమునకు కలదు. ✆ 94937 77306.

కాకినాడ, సినిమా రోడ్‌లో, నెల్లి అప్పన్న సెంటర్, GVR కాంప్లెక్స్‌లో 2nd ఫ్లోర్, 2 బెడ్ రూమ్, ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ 848 Sq. ft అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94901 23645.

HOUSE FOR SALE

KAKINADA CITY

NORTH Facing, 4 Floors Building 70 Sq.yds New Building, 6 Months Old, Near MSN Charities, (Jagannaickpur), Cont: 94946 57244.

అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్ల 20 గ॥ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్ల ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

KAKINADA RURAL

కాకినాడ బీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గ॥లు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకంనకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ॥గ॥ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

RAJAMAHENDRAVARAM CITY

112 చ॥గ॥లలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ॥గ॥ S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్యపేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ॥గ॥ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ.గ.ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్, రామస్వామిపేటలో E/F 183 చ.గ. స్థలాలు.. 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్ సెల్: 98480 73190.

రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ అనుకున్న వీధిలో రోడ్‌కు వెనుక భాగంలో 65 చ.గ.ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్‌హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

★ఫ్లాష్★ఫ్లాష్ ★ ★23 లక్షలకే రాజమండ్రిలో ★11x25 ★మూడు అంతస్తుల కమర్షియల్ ★పడమర బిల్డింగ్ ★★అమ్మకం. ✆ 98483 90482 ## 85019 84246.

RAJAMAHENDRAVARAM RURAL

RJY రూరల్, ధవళేశ్వరంలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న కొత్త ఇళ్ళు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Cont: 98491 95596.

GENERAL

కోరుకొండ గ్రామపంచాయతీ పరిధిలో పాత స్టేట్ బ్యాంక్ వీధి, బాలాజీ థియేటర్ ఎదుట D.No.7-213, సర్వే నెంబరు 229 గల 448 చ॥గ॥ల స్థలంతో కలిపి బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ ✆ 70934 75804.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

సామర్లకోట రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్ సమీపంలో 3 రోడ్ కార్నర్ 250 చ॥గ॥లో ఇల్లు + ఖాళా స్థలం అమ్మకంనకు కలదు. ✆ 9866991846.

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ॥గ॥లో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

బిల్డింగ్ అమ్మకం



రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు.నో బ్రోకర్స్. 98498 02981

ధవళేశ్వరం సాయి ప్రియాంక ఎవిన్యూస్‌లో పడమర ఫేసింగ్‌లోని 173.33 చ॥గ॥లోని ఇండిపెండెంట్ హౌస్ (ఫ్లాట్ నెం. 32) అమ్మకమునకు కలదు. సెల్: 89855 77564.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకవారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ॥గ॥) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

LAND FOR SALE

GENERAL

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్లు తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

గొల్లప్రోలు, తాటిపర్తి దగ్గర, సమీకృత వ్యవసాయంతో మూడెకరాల పొలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 94938 82515.

PLOT FOR SALE

RAJENDRANAGAR

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

KAKINADA CITY

Kakinada, Pallamrajunagar, 650 Sq.Yards, 2000 Sq.ft. built up area. Main Road East facing, Two side Road (Suitable for commercial and residential purposes) Plot for sale. Cont: 93486 20525/ 91606 24777.

EAST Facing 218 Sq.yds (30 Sq.yds Eesanya Cross), Repuru, Kovvada surrounding all Residential Houses, CC Road, Water, Power, Drainage & Facilities available. ✆ 94946 57244.

కాకినాడ, వార్ఫ్ రోడ్ నందు నార్త్ ఫేసింగ్ 253 గజాల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 94946 57244.

కాకినాడ, మాధవపట్నం మార్వెల్ స్కూల్ వెనుక అగ్రహారం లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ 133 చ॥గ॥లు నార్త్ ఈస్ట్ కార్నర్ 133 చ॥గ॥లు స్థలం అమ్మకమునకు కలవు. Cont: 98482 25910, 96031 30800.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కుడా అప్రూవ్ లేఅవుట్. తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి. 150 నుండి 180 చ॥గ॥లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధి)లో సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

KAKINADA RURAL

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, మాధవపట్నం, సర్పవరం జం, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో 436 గ॥ కలిగిన 2 ప్లాట్లు ప్రక్కప్రక్కన అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్, జెన్యూన్ పర్సన్స్ ఓన్లీ ✆ 99510 13607, 94405 32442.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్డ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ॥ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ॥ గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

PITAPURAM

పిఠాపురం మండలంలో 5 సెంట్లు, 10 సెంట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష రూపాయలు మాత్రమే. ✆ 83416 21789.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్స్‌తో రుడా అప్రూవ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి, మంగళవారపుపేట, గొల్లవీధి, రందివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి ఆనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో హోటల్ ఫెల్లన్, బస్సు కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, పార్క్ ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గ॥ E/S కార్నర్, గుడ్ లుక్, సైట్, షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజీ, స్కూల్స్‌కి/ కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 83979 50728.

Rjy, AVA రోడ్, బాటనగర్‌లో (28'.5"x28'.5") 90 చ॥గ॥ W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ॥గ॥ W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఔట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి కోలమూరు, వాడ్రేవునగర్‌లో E/F 36x60=240 చ॥గ॥ & కోలమూరు - రాయుడుపాకలు రోడ్‌లో సెకండ్ లెఫ్ట్ రోడ్‌లో ఇళ్ళ మధ్యన 66x66=484 చ॥గ॥ విడిగా/ మొత్తంగా అమ్మకము. Cont: 94914 44235.

రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి మోరంపూడి ఫ్లైఓవర్‌కి 8 కిలోమీటర్ల దూరంలో ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్‌తో DTCP లేఅవుట్‌లో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. Cell: 96035 97358.

★ రాజానగరం ADB రోడ్‌కు చేర్చి కమర్షియల్ 650 గ॥. గజం: 3900/- మాత్రమే ఫెన్సింగ్ ఇవ్వబడిన సైట్ ★ దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో 100 గ॥ 5,50,000/- మాత్రమే. నో బ్రోకర్స్ ✆ 89776 17777.

స్థలాలు అమ్మకం రాజమండ్రిలో కాతేరు to కొంతమూరు, HP గ్యాస్ గొడౌన్ దగ్గర, ద్వారక వీధిలో పడమర, ఉత్తరం రోడ్ 300 చ॥గ॥ తూర్పు, ఉత్తరం రోడ్‌లో 150 చ॥గ॥ చుట్టూ ప్రహరీ గోడతో అమ్మకం. 98869 03208, 90521 71262

RAJANAGARAM

GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవ్ లేఅవుట్‌లో వెస్ట్ ఫేసింగ్ 412 గజాలు ప్లాట్ (చదరపు గజం 7,500/-) అమ్మకమునకు కలదు. Cell: 83747 78597.

GENERAL

రాజమండ్రి J.N.రోడ్డులో సంగీత వెంకటరెడ్డి వీధిలో, భాను టెక్స్‌టైల్స్ తరువాత 45x90 సైజు ప్లాట్ 450 చ॥గ॥లు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, LRS అప్రూవ్డ్. ✆ 98481 69562.

స్థలం అమ్మకము: మండపేట ధర్మగుండం చెరువు వద్ద బాలాత్రిపుర సుందరి స్కూల్ వీధిలో 10 సెంట్లు స్థలం అమ్మబడును. Cont: సెల్: 98494 98433.

రాజమండ్రి దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రెన్స్ 20x7, E/W 40, S/N 53, 250 గజాలు స్థలం అమ్మకం. గజం: 18 K. ✆ 88974 05165.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ./ 465 చ. గ. పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీనగర్ 5వ వీధి రాజమండ్రి. క్లియర్ టైటిల్. ✆ 9441144475

రంగంపేట హైవేకి ఆనుకొని ప్లాటు నెం.49, DTCP లేఅవుట్‌లో 220 చ॥గజాలు E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 99896 58999, 97031 55666.

తాళ్లరేవు మండలం, జి.వేమవరం గ్రామం, వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన చుట్టూ ఫెన్సింగ్ గల సుమారు 954 చ॥ గజాలు (20 సెంట్లు) అందుబాటు ధరలో అమ్మకానికి కలదు (యానాం రోడ్డు దగ్గర). ✆ 99121 75725.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

రాజమండ్రి, రాజవోలు దగ్గరలో శ్రీమాన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ సైట్స్, ఇండిపెండెంట్ హౌస్‌లు, విల్లాస్ మరియు అపార్ట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి: JSR, 70139 92077.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్ట్‌నర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

స్థలం అమ్మకంనకు కలదు ఎయిర్‌పోర్టు రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ॥గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి Contact: 98482 62982

Rjy, కొండగుంటూరు ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో రుడా లే అవుట్‌నందు 150-500 చ॥గ॥ తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలములు అమ్మకం. (80% బ్యాంక్ లోన్) Cont: 94944 34448.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ 4 బ్రిడ్జ్, కంటిపూడి విల్లాస్ దగ్గరలో సౌజన్య లేఔట్స్‌లో ప్లాట్ నెం.24 కొలతలు 33x28, N/F 109 చ॥గ॥ల స్థలం అమ్మకం కలదు. సంప్ర: 97018 18786.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

నడకుదురు 1400 గజాలు KUADA Layout నందు గజం 13,900 మాత్రమే. 100 అ॥ రోడ్ దగ్గరలో అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్, ఆఫీస్ కట్టుకొనుటకు వీలుగా ఉంటుంది. Cell: 73965 03102.

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

స్థలం అమ్మకం తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ॥గ॥ ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే. Cont: 91775 57754

LEASE/ RENT

GENERAL

Commercial Facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866.

PROPERTY FOR SALE

GENERAL

రాజమండ్రి, ఆటోనగర్ మొదటి వీధిలో 235 నంబర్ సైటు 500 చ॥గ॥లలో బిల్డింగ్ E/F బిల్డింగ్ 9 HP కరెంట్‌తో ఉన్నది అమ్మకము. Cont: 93478 76976.

TO LET

TOLET: 1st & 2nd Floor Sft. 2269, Opp. Chakradhar Hospital, V.L.Puram Junction, Rjy. Contact: 93953 58717, 99125 33332.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గరలో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగినులు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

RJY, A.V.A.రోడ్, Opp. వైట్‌హౌస్ రోడ్‌లో 100% వాస్తు, 3 BHK, 2 A.C's, బెడ్స్, సోఫా, T.V., ఫుల్ ఫర్నిచర్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అద్దెకు కలదు. Cont: 89194 84849.

కాకినాడ, ప్రతాప్‌నగర్, మెయిన్ రోడ్‌లో ఫుడ్ సిటీ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ అన్ని సదుపాయములతో అద్దెకు కలదు. (For Officials only) Cont: 99122 31838.

రాజమండ్రి లాలాచెరువు బస్టాప్ దగ్గర దుర్గమ్మ గుడి మరియు రోయల్ ఓక్ మధ్య రోడ్డులో ఇండివిడ్యువల్ బిల్డింగ్ ఆఫీసెస్/ నివాసము కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89781 81568.

COMMERCIAL

TOLET 2200 sft. Commercial Space available in 1st & 2nd Floors Nr. Bommuru Jn., Rajahmundry Call: 63040 00308

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

@ Kakinada 10,600 Sft. G-3, Each Floor 2,650 Sft. Sonovision Line, L Roads Jn., Ramayya St., Suryaraopeta Adjacent to Main Road. Suitable for Show Rooms, Offices with Car Parking & Lift. Cont: 94901 88815, 93902 19275.

Rjy, AVA రోడ్, బాటానగర్, 1వ వీధిలో వంశీకృష్ణ ఫ్లాట్స్‌నందు 22x59=1300 sft గల 2nd ఫ్లోర్ ఆఫీసులకు, గోడౌన్స్‌కు అద్దెకు కలదు. లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 92905 69863.

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

TO-LET కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) గ్రౌండు ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు. Cont: 88856 33989

రాజమండ్రి, తిలక్‌రోడ్ SBI దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 Sft., 2nd ఫ్లోర్ 1700 sft.తో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనువైనది అద్దెకు కలదు. ✆ 99497 55669.

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గోడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

LEASE / RENT కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయి బాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ॥లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును. Cell: 99899 22633

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంకు, ఆఫీస్, కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

మండపేట, మెయిన్‌రోడ్, నియర్ కలువపువ్వు సెంటర్, డోర్ నెం.3-1-26, 1400 sft కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Cont: 94417 77468.

JOBS

Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Wanted Electrical Engineers Qualified By B.Tech/ Diploma/ ITI Electrical Engineering. Exp: 0 - 10 Years. Place of Work: East & West Godavari Districts. Attractive Salary. ✆ 79950 50571 or Send Resume to hr@gvsprojectspvtltd.com

ASTRIUM SOLAR SOLUTIONS (Solar panel installation company) Seethammadhara, Vizag Braches: Ongole, Tirupati, URGENT REQUIREMENT ❖SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives ❖TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives WhatsApp / Contact on 9381403737, 8019923737

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Technical Support Executive (Field) to Work at Amalapuram. Sal 18-25k Q: B Tech / MCA / B Sc(Comp) with Good Exposure to Software Applications. Two wheeler with Driving License is must. Mail your CV to jobs@itechbusinesssolutions.in Ph: 85558 22811.

LLM /Ph.D in Law MEd. (Slet /Net), Ph.D. in Education, MBA, Ph.D. in Management, Site Supervisor, Accountant. ✆ 8331888327, 9491606933.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60 K. Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

WANTED Qualified English Medium Teachers to teach 1st and 2nd Classes (State Govt. Syllabus). Contact: 97017 08874.

Cherukuri Group, Walk-in-Interview for Managers Exp. 2-4 Yrs, for Accountants Exp. 0-2 Yrs. Qua-B.Com/M.Com & MBA- for Marketing Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

FACULTY REQUIRED in Rajahmundry Qualified, Experienced Teachers for High School. Hindi, English Faculty. Contact Number: 98491 17286.

అభినయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి. టాటా సోలార్ నందు పనిచేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont: 94924 44555.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లోని శ్రీ హసిత గ్యాస్ట్రో హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ ఫార్మాసిస్టులు ★ ల్యాబ్ టెక్నీషియన్ ★రిసెప్షనిస్టులు ★ నర్సులు కావలెను. ✆ 92466 50446, 98855 50446.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. - జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడి కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్‌రోడ్, అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్ట్‌లు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకోవాలి, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకోనవచ్చును. జీతం + ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ 9848180136.

Managers కావలెను. ప్రముఖ Life Insurance నందు ఇంటి నుండి పనిచేయు సదావకాశము. Salary, Incentives, Promotions, Foreign Trips. 40 సం॥లు పైబడినవారు మాత్రమే. ✆ 98494 21277.

ప్రముఖ మిని ఇండస్ట్రీ నందు మంచి అనుభవం గల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాప్, కోరల్‌డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్ కావలెను. ✆ 62814 11170, 92467 84150.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్: 81216 03579.

రాజమండ్రి రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా గల "సిరి గెస్ట్ హౌస్" (లాడ్జ్)లో గుమస్తాగా పనిచేయుటకు 40 సం॥ దాటిన వారు సమీప ఏరియాలో గల వారు కావలెను. సంప్ర: రత్నం ఎంటర్‌ప్రైజెస్, కోటిపల్లి బస్టాండ్, సోనోవిజన్ ప్రక్కన, రాజమండ్రి.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి డెంటల్ హాస్పిటల్ నందు పనిచేయుటకు Dental డాక్టర్ కావలెను. BDS/MDS చేసి 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి. ✆ 83330 23456.

ది. రాజమండ్రి మినీగూడ్స్ వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసు, ఆవరోడ్డు, హుకుంపేట, రాజమండ్రి నందు పనిచేయుటకు 10th ఆపైన చదివిన గుమస్తాలు కావలెను. ✆ 94929 48735, 91772 73037.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల Male అభ్యర్థులు కావలెను. Cont: 73821 23711, 86394 41776.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీషు మాట్లాడటం వచ్చి ఉండాలి. ✆ 83330 23456.

కావలెను మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (F) మరియు సైట్ సూపర్‌వైజర్స్(M) కావలెను. Qul: డిగ్రీ, Exp: 2 yrs., 2 వీలర్ మస్ట్ OSTRICH Axis బ్యాంక్ పైన, దానవాయిపేట రాజమండ్రి, సెల్: 93462 16570

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

హైదరాబాద్ Sweet Shop లో పని చేయుటకు మెయిన్ & అసిస్టెంట్ వంట మాస్టర్, బొబ్బట్లు మాస్టర్ కావలెను. మంచి జీతం. Cont: Ph No. 94185 67789.

కరీంనగర్ జిల్లా, వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు గుడ్ లుకింగ్ కలిగిన లేడీస్ వార్డెన్స్ కావలెను మరియు 10th పాసై చురుకుగా మాట్లాడగలిగే అబ్బాయిలు కావలెను. Contact: 94912 14581.

RECRUITMENT: కొటక్ లైఫ్ కాకినాడ నందు రిక్రూట్‌మెంట్ ఆఫీసర్‌గా చేరాలనుకుంటున్నారా? 50 సం॥లు నిండిన హౌస్ వైఫ్స్, సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఆఫీసర్స్/ మేనేజర్స్‌కు మంచి అవకాశం. Cont: 98487 90024.

WANTED TEACHERS A Well Established English Medium School Required. HINDI & TELUGU Part Time/ Full Time Salary 15,000/- to 20,000/- SARASWATHI VIDYANIKETHAN Main Road, Korukonda Near Rajahmundry Contact: 98491 85318

కాకినాడలో జిమ్‌లో పని చేయుటకు Trainers (Male & Female) కావలెను. Time: 8 am to 8 pm. Cont: 90009 20408.

కాకినాడ, చీడిగలో గల హౌస్‌నందు ఇంటిపని చేయుటకు ఏ ఇబ్బందులు లేని ఆడమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Cont No: 92950 53333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYDలో. Ph: 6302532832, 8019117633.

సేల్స్‌మెన్/ సేల్స్‌ఉమెన్ కనీసం 1 సం॥ అనుభవం కల్గి వయస్సు 40 సం॥లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి.

FACULTY/ TEACHERS

Wanted Experienced Teachers to teach Biology (Part time), Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

Qualified Teachers to teach in English & Social in Mid School and in High School. PET also required. Come for interview with certificates and for demo. Nethanja Residential High School, AVA Road, Rajahmundry. Ph: 97048 67134, 0883-2468120.

ACCOUNTING

కొవ్వూరు సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌నందు పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. టాలీ మరియు జీఎస్టీ రిటర్న్స్ ఫైలింగ్‌లో అనుభవం కలిగి ఉండాలి. సంప్ర: 98480 43143.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, వీది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర ★ For the Information of Trade & Industry ★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-35 పై అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బు వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హోటల్‌లో ఆనందనిలయం సెట్టింగ్ సరికాదు..!

ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

గండేపల్లి, న్యూస్‌టుడే: హిందువుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరస్వామి అని... మాంసాహారం వడ్డించే, వినియోగం చేసుకునే హోటళ్లలో స్వామివారి ఆలయ నమూనా సెట్టింగులు వేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామిజీ శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి సమీపంలోని రాయుడు గారి మిలటరీ హోటల్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ హోటల్‌లో ఆనంద నిలయం సెట్ ఉండటంపై కొన్ని రోజులుగా భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. వ్యాపార సముదాయాల్లో స్వామి ఫొటో ప్రేమతో భక్తితో పెట్టుకోవడం తప్పు కాదు. ధూపదీపాలకు నోచుకోని ఆలయాలు ఉంటే ఇలాంటి సెట్లు వేయడం సరికాదన్నారు. రెండు రాష్ట్రాల్లో ఏ హోటళ్లలోనూ ఇటువంటివి ఉండొద్దన్నారు. ఈ రకమైన ధోరణి కట్టడి చేయకుంటే రేపు విలువైన కస కదుర్ల, శ్రీశైలం మల్లన్న, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ నమూనాలు పెట్టే అవకాశముందన్నారు. జగ్గంపేట శాసనసభ్యుడు, తితిదే పాలకమండలి సభ్యుడైన జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఈ మిలటరీ హోటల్ ఉందన్నారు. నెహ్రూ చేతులమీదుగా ప్రారంభమైంది అంటున్నారని, ఆయనే చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. కలియుగ వేంకటేశ్వరుడు తమ కుల దైవం అని, ఆయన మీద భక్తితోనే ఏర్పాటు చేశామన్నారు.

రాయుడు మిలిటరీ హోటల్‌లో శ్రీవారి నమూనాను పరిశీలిస్తున్న సాధు పరిషత్ అధ్యక్షుడు

వెండి కవచాల వితరణ

తామరాడలో స్వామివారికి వెండి కవచాలు తెస్తున్న డా. పడాల ప్రసాద్ కుటుంబసభ్యులు

కిర్లంపూడి: తామరాడలోని గోకాడ రాంబాబు, రూప దంపతులు నిర్మించిన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కాకినాడకు చెందిన దాతలు డా. పడాల ప్రసాద్, డా. రామకుమారి రూ. 10లక్షల విలువచేసే వెండి కవచాలను శనివారం సమర్పించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అలంకరించారు. కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జగ్గంపేట జనసేనపార్టీ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. కాకినాడ ఈనాడు కార్యాలయంలో (2వ అంతస్తు, పద్మజ కాంప్లెక్స్, భానుగుడి జంక్షన్, శ్రీనగర్, తల్లి, పిల్లల ఆసుపత్రి దగ్గర) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (06 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ప్రమాదమెరుగని బస్సు కావాలి

విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రామాణికం

● నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎం.వి.నగర్‌కాలనీలో బడిబస్సు చక్రాల కింద పడి హరిప్రియ (4) రెండు రోజుల క్రితం ప్రాణాలు కోల్పోయింది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చి బస్సు దిగి ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించిన బాలికను డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ఘటన జరిగింది.

● **2024 డిసెంబరు 27:** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం రాఘవపురానికి చెందిన హన్సిక చౌదరి (3) కూడా బడిబస్సు చక్రాల కిందే ప్రాణాలు కోల్పోయింది. ఎల్‌కేజీ చదువుతున్న అన్నయ్య గీతాన్ష్‌ను బస్సు ఎక్కించడానికి తల్లితో కలిసి వెళ్లిన బాలిక ఇయర్ బడ్స్ తీసుకోవడానికి కిందకు వంగిన సమయంలో డ్రైవర్ గమనించక బస్సును ముందుకు నడపడంతో చక్రాల కిందపడి తల్లి కళ్లెదుటే విగతజీవిగా మారింది.

● **2024 మార్చి 23:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పాలచర్లలో బండి శ్రీవల్లి (4) అంగన్‌వాడీ కేంద్రం నుంచి మూత్ర విసర్జనకు బయటకు వచ్చి తిరిగి వెళుతుండగా బడిబస్సు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయింది.

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే

బడిబస్సు చక్రాల కింద బంగారు బాల్యం చితికిపోతోంది. కొందరు మృతి చెందుతుంటే మరికొందరు దివ్యాంగులుగా మిగులుతున్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు బస్సులు తిప్పుతున్నా వాటి భద్రత, ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలొస్తున్నాయి.

ఇవీ నిబంధనలు..

బస్సు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తలుపుల వద్ద బస్సుకు రెండువైపులా, మధ్యలో వెనుక దృశ్యాలు కనిపించేలా అద్దాలు ఉండాలి. ప్రథమచికిత్స పెట్టె, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు విధిగా ఉండాలి. బస్సుల కాలపరిమితి 15 సంవత్సరాలు నిండకూడదు. డ్రైవర్‌కి 65 సంవత్సరాలు దాటకూడదు. ప్రతి బస్సుకు విధిగా అటెండర్ లేదా ఆయా, టీచరు, ప్రయాణించే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఒకరు విధిగా ఆ బస్సులో ప్రయాణించాలి.

మారిన సామర్థ్య పరీక్షల తీరు

బడిబస్సు రోడ్డు మీద తిరగాలంటే రవాణా శాఖ ఫిట్‌నెస్ ధ్రువపత్రం జారీచేయాలి. గతంలో అధికారులు బస్సులను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే ఇచ్చేవారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రయివేటు సంస్థలకు అప్పగించారు. ఈ విధానాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. కొంత సొమ్ము చెల్లించి ధ్రువపత్రాలు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

● ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులు 1 నుంచి 10 వరకు చదువుతున్నారు. ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్నవారు మరో 40 వేల మంది వరకు ఉంటారు. వీరిని బడికి తీసుకెళ్లి, తిరిగి ఇంటికి తీసుకురావడానికి 3,975 బస్సులున్నాయి.

ప్రైవేటు పాఠశాల బస్సును తనిఖీ చేస్తున్న అధికారి

భద్రతపై దృష్టిపెట్టాం..

జిల్లాలో 98 శాతం బస్సులకు ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు జారీచేశాం. జులై ఒకటో తేదీ నుంచి తనిఖీలకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి 16 బడి బస్సులపై కేసులు నమోదుచేశాం. మొత్తం రూ.22,500 అపరాధ రుసుము వసూలుచేశాం. ఫిట్‌నెస్ లేని బస్సులు ఇప్పటికే 18 బస్సులు షెడ్లలోనే ఉన్నాయి.

- డి.శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి, కోనసీమ జిల్లా

తల్లిదండ్రుల సమావేశాల్లో..

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేస్తున్నాం. నిర్దేశిత సంఖ్యలోనే బస్సుల్లో ఎక్కించి పంపాలని సూచిస్తూ విద్యా సంస్థల యాజమాన్యాలకు కూడా ఆదేశాలు జారీ చేస్తాం.

- డా.షేక్ సలీంబాషా, డీఈవో

12, 13 తేదీల్లో ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ ఎంపికలు

శ్యామలాసెంటర్: జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరం హుకుంపేటలోని జొన్నాడ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యాడ్మింటన్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-11, 13, 15, 17, 19 బాల, బాలికలతోపాటు మాస్టర్స్ కేటగిరీలో 35ప్లస్, 40, 45, 50, 55, 60, 65, 70, 75ప్లస్ విభాగాల్లో సింగిల్స్, డబుల్స్ ఎంపికలు నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేస్తామన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ.
☎ 7013880043, 8333057117

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. [illegible] వెంకట అమృత మార్కెటింగ్స్, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ కొప్పిరెడ్డి వీర రాఘవ వెంకట గణేశ బ్రహ్మానంద రామ కృష్ణ, తండ్రి: కె. బ్రహ్మాజీ రావు & పార్ట్‌నర్: శ్రీ పెదపాటి వెంకట గణేశ బ్రహ్మానంద చంద్ర శేఖర్, తండ్రి: సత్యనారాయణ మూర్తి వారు తేది 17.02.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,97,81,387.98/- (అక్షరాల ఒక కోటి తొంభై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 12.08.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 12.08.2025, ఉ॥ 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.08.2025, సా॥ 4:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

1) ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం & గ్రామ పంచాయితీ, యల్.పి.నెం. 23/84, సర్వే నెంలు. 71/1, 71/4 మరియు 71/7, ప్లాట్ నెం. **142** లోని **364** చ॥గ॥ విస్తీర్ణంలో రెసిడెన్షియల్ స్థలం. **తూర్పు:** ప్లాట్ నెం.143 స్థలం, **పడమర:** ప్లాట్ నెం.141 స్థలం, **ఉత్తరం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.135 స్థలం.

2) తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ పరిధి, డోర్ నెం. 73-18-18, యస్ నెం. 238/1 నందు మొత్తం విస్తీర్ణం 4358 చ॥గ॥ (పైన తెలిపిన ఐటమ్ 1 మరియు ఐటమ్ 2) లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు **90.971** చ॥గ॥ లేదా **76.75** చ॥మీ॥ వాటాతో "సాయి టవర్స్", 3వ అంతస్తులో ఉమ్మడి ఏరియాలు, బాల్కనీ మరియు మెట్లు కలుపుకొని 1482 చ॥అ॥ గల **ప్లాట్ నెం. సి-12. హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **పడమర:** సాయి టవర్స్ యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం. 11 & 12, **దక్షిణం:** సాయి టవర్స్ ఖాళీ స్థలం.

3) ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-రిజిస్ట్రార్ పరిధి, భీమునిపట్నం మండలం, చేపలుప్పాడ గ్రామం & పంచాయితీ, సర్వే నంబర్ 24/1, యల్.పి.నెం. 9/2013 ద్వారా ఉడా ఆమోదించిన "సింధునగర్" లేఅవుట్ లో **ప్లాట్ నెంబర్ 23** లోని **266.66** చ॥గ॥ లేదా **223.99** చ॥మీ॥ల స్థలం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.24, **పడమర:** ప్లాట్ నెం.22, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.36.

రిజర్వు ధర: రూ. 1,71,74,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 17,17,400/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765), మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7013880043, 8333057117.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 05.07.2025, ప్రదేశం: కాకినాడ   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం) : కక్షిదారులు వెంటనే లాభం పొందాలనే ఉద్దేశంతోనే కేసులను రాజీమార్గంలో పరిష్కారం చేస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల సారం రెండోసారి జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 85 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని.. వీటిలో 60,642 కేసుల రాజీ చేసుకోదగినవిగా ఉన్నాయని చెప్పారు. వీటిలో ప్రస్తుతం 11,415 కేసులను రాజీ చేసేందుకు బెంచ్‌కు రిఫర్ చేశామన్నారు. పీడీజే కోర్టులోని ఓ కేసులో కక్షిదారుని కుటుంబానికి రూ.1.15 కోట్లు, మరో కేసులో రూ.80 లక్షలు, ఇంకో కేసులో రూ.38.50 లక్షలను చెక్కుల రూపంలో అందజేశామని వివరించారు. మొత్తం 47 బెంచ్‌లలో 6,179 కేసులకు సంబంధించి రూ.18.67 కోట్లు పరిహారం అవార్డు చెల్లింపు చేయడానికి రాజీ మార్గంలో కేసులను పరిష్కరించామన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభనాద్రిశాస్త్రి, ఒకటో అదనపు సివిల్ జడ్జి పద్మ, రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్‌బాబు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్య, నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీరరాఘవేంద్ర, ఆయిదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరెడ్డి, ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి మౌనికరావు, ఏడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి బాబు, తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి మాధవి, పదో అదనపు జిల్లా జడ్జి సునంద, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే జానీబాష తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

దుర్గమ్మకు తాపేశ్వరం సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై అమ్మవారికి భక్తులు సారె సమర్పణ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తాపేశ్వరం నుంచి వచ్చిన మహిళా బృందం సమర్పించిన గ్రామీణ సంప్రదాయ సారె భక్తులను ఆకట్టుకుంది. రోలు,రోకలి, పొత్రం, చాట, కుండ ఆకృతుల్లో మిఠాయిలను తీసుకువచ్చారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వాటిని ఆసక్తిగా పరిశీలించారు. పూలు, పండ్లు, మిఠాయిలు, కుంకుమ, పసుపు, పట్టువస్త్రాలను మహిళలు మల్లికార్జున మహామండపంలో దుర్గమ్మ ఉత్సవమూర్తి ఎదుట అర్చకులకు అందజేశారు. వారికి దేవస్థానం వేదపండితులు సామూహిక ఆశీర్వచనం చేశారు.

మహిళలు సమర్పించిన గ్రామీణ సంప్రదాయ సారెను పరిశీలిస్తున్న ఆలయ ఈవో శీనానాయక్

ప్రజలకు మేలుచేసేలా 22ఏ ఎత్తివేత: నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: భూ హక్కుదారులను నియంత్రించేలా విధించిన 22ఏ సెక్షన్‌ను ఎత్తివేసి ప్రజలకు మేలు చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తూ ముందుకు వెళ్తోందని చెప్పారు. ప్రజల ఆస్తులను 22ఏ సెక్షన్ (నిషేధిత భూముల జాబితా)లో పెట్టి క్రయవిక్రయాలు జరగకుండా వైకాపా ప్రభుత్వం అడ్డుకోవడంతో భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఆస్తులపై హక్కులు ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటుచేయించి రీసర్వే ద్వారా అభ్యంతరాలు స్వీకరించి 22ఏ సెక్షన్ ఎత్తివేయించారని వివరించారు. దీని వల్ల అనపర్తి మండలంలో 200 మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. బాధితులు అధికారులను సంప్రదిస్తే మరో దఫా పరిశీలించి నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామన్నారు. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, రావాడ నాగు, ఎన్ఆర్‌కే ప్రసాద్‌రెడ్డి, గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

పకడ్బందీగా 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల ఎంపిక

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకం, పీ-4 సర్వే, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. వెబ్‌ల్యాండ్‌లో లేని భూమి.. ఇనాం, ఎఫ్‌వోఎఫ్ఆర్, అన్‌సెటిల్డ్ ఇలా ఏ కేటగిరిలో ఉందో తెలుసుకోవాలని సూచించారు. ఆ వివరాలను వ్యవసాయ శాఖకు పంపితే అర్హులకు పథకం వర్తింపజేస్తారన్నారు. అన్నదాత సుఖీభవకు గ్రీవెన్స్ మాడ్యూల్ యాక్టివేట్ అయిందని, ఆ వివరాలు తహసీల్దార్లంతా తప్పక పరిశీలించాలని పేర్కొన్నారు.



జూమ్ ద్వారా చర్చిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పీ-4 అమలుకు గ్రామస్థాయిలో కమిటీ

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పీ-4 కార్యక్రమం అమలుకు గ్రామస్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్పంచి, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి దీనిలో సభ్యులుగా ఉంటారన్నారు. ఇప్పటికే బంగారు కుటుంబాల గుర్తింపు పూర్తయిందని, ఆగస్టు 15లోగా దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల్లో అత్యంత అర్హులను మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుని వారి కోసం మార్గదర్శిలను ఎంపిక చేయాలని సూచించారు. ప్రతి మండలంలో కొన్ని సచివాలయాలను మున్సిపల్ కమిషనర్లకు, తహసీల్దార్లకు, ఎంపీడీవోలకు అప్పగిస్తామన్నారు. ● ఈ నెల 10న ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, రెసిడెన్షియల్ యాజమాన్యాల్లోని పాఠశాలల్లోనూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.

11 నుంచి గైనకాలజీ రాష్ట్రస్థాయి సదస్సు

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీసీవోజీ రాష్ట్రస్థాయి సదస్సు ఈనెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు డా.అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గీతాశ్రీ తెలిపారు. రామ్‌కోస భవనంలో శనివారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మూడు రోజుల సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1,000 మంది గైనకాలజీ వైద్యులు, పీజీలు వస్తారన్నారు. 11న కాకినాడలోని ఫాబిన్ కన్వెన్షన్ హాలులో ల్యాప్రోస్కోపి, హిస్టిరోస్కోపి, మూత్రాశయ సర్జరీలపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారన్నారు. 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. 'క్వాలిటీ హెల్త్ కేర్ ఈజ్ ఎవ్రీ ఉమెన్ రైట్' అనేది ఈ సదస్సు నినాదం అన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, కో-ఛైర్‌పర్సన్ డా.సత్యనారాయణ డా.రవికుమార్, డా.లక్ష్మీకిరణ్, డా.ఉషశ్రీ, డా.కరుణకుమారి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన వైద్యనిపుణులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం. 54) క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తిని **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం **(SARFAESI** చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించ బడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత: మెసర్స్ శ్రీ హర్ష రైస్ ట్రేడర్స్, యస్.నెం. 863/1, పాత ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, పద్మనాభ కాలనీ, పెద్దాపురం, కాకినాడ జిల్లా -533437. సెల్: 9573832924, 9866603530. ఈ చిరునామా వద్దకూడా: మెసర్స్ శ్రీ హర్ష రైస్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: **శ్రీ కొండిపూడి హర్షవర్ధన్** తండ్రి: శ్రీ కె.హరిబాబు, డో.నెం. 85-51-181/21, పుట్ట ప్రైమ్‌వీరా అపార్ట్‌మెంట్, జె.ఎన్.రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా -533106. సెల్: 9573832924, 9866603530. ఈ చిరునామా వద్దకూడా: **శ్రీ కొండిపూడి హర్షవర్ధన్** తండ్రి: శ్రీ కె.హరిబాబు, ప్రొప్రయిటర్: మెసర్స్ శ్రీ హర్ష రైస్ ట్రేడర్స్, హౌస్ నెం. 7-88, ఎస్సార్ బంక్ ఎదురుగా, ఎడిబి రోడ్, రంగంపేట, తూర్పు గోదావరి జిల్లా -533291. సెల్: 9573832924, 9866603530. హామీదారులు: (1) **శ్రీమతి కొండిపూడి పద్మలత,** భర్త: శ్రీ కె. హరిబాబు, హౌస్ నెం. 7-88, ఎస్సార్ బంక్ ఎదురుగా, ఎడిబి రోడ్, రంగంపేట, తూర్పు గోదావరి జిల్లా -533291. సెల్: 9573832924, 9866603530. ఈ చిరునామా వద్దకూడా: **శ్రీమతి కొండిపూడి పద్మలత,** భర్త: శ్రీ కె. హరిబాబు, డో.నెం. 1-5-7, కొండయ్యపేట, పెద్దాపురం, కాకినాడ జిల్లా -533437. సెల్: 9573832924, 9866603530. (2) **శ్రీ కొండిపూడి హర్షవర్ధన్** తండ్రి: శ్రీ కె.హరిబాబు, 85-51-181/21, పుట్ట ప్రైమ్‌వీరా అపార్ట్‌మెంట్, జె.ఎన్.రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా -533106. సెల్: 9573832924, 9866603530.

మొత్తం చెల్లించాల్సిన బకాయి: తేది. 25-02-2025 నాటికి **EB-MSME-CC-ABL** అకౌంట్ నెం. **42251769851**కి **Rs.1,94,64,523-00** (అక్షరాల ఒక కోటి తొంభైనాలుగు లక్షల అరవైనాలుగువేల ఐదువందల ఇరవైమూడు రూపాయలు మాత్రమే) + తేది **26.02.2025** నుండి భవిష్య వడ్డీ + కాస్ట్ + ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేదీనుండి **60** రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **27.02.2025న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.** మరియు తేది. 06-03-2025న ఈనాడు & ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో కూడా ప్రచురించడమైనది. (డిమాండ్ నోటీస్ జారీచేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును.). సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4) క్రింద మరియు ఆ చట్టంలోని వర్తించే ఇతర నిబంధనల క్రింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

బ్యాంక్ వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు:

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, రంగంపేట గ్రామం & పంచయతీలోని ఆర్.యస్.నెం. 274/1, #7-88, హర్ష కన్వెన్షన్, ఎ.డి.బి. రోడ్డులో ఉన్న ఆస్తికి సంబంధించిన పూర్తి భాగం, అన్ని సులభతర హక్కులు, నీటి వనరులు మొదలగువాటితో కూడి ఉంటుంది. ఇది ఎ.సి.షీట్ రూఫ్ వేసిన గ్రౌండ్ ఫ్లోర్ వాణిజ్య భవనం (ఫంక్షన్ హాల్). **విస్తీర్ణం: 2631.47** చ॥గ॥లు (0.75 ఎకరాలు) **హద్దులు: తూర్పు:** బొడ్డు వెంకటలక్ష్మి భూమి, **దక్షిణం:** ఎ.డి.బి. రోడ్డు, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు.

(a) రిజర్వు ధర: రూ. 3,32,00,000-00/- (b) ధరావత్తు: రూ. 32,20,000/- (c) బిడ్ పెంపుదల రూ. 25,000/-

ఈ-వేలం తేది. 07-08-2025 సమయం: ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥లు)

ఆస్థి తనిఖీ తేది మరియు సమయం : తేది 07-07-2025 నుండి తేది. 07-08-2025 వరకు. ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు.

ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు తేది. 07-07-2025 ఉదయం 10 గం॥ల నుండి

ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది. 07-08-2025 సాయంత్రం 4 గం॥ల లోపు.

ఈ-వేలం యొక్క నియమ నిబంధనలు:

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **భారతీయ స్టేట్ బ్యాంక్** యొక్క వెబ్ సైట్: **www.sbi.co.in / Web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s PSB Alliance & M/s Baanknet** ఇ-వేలం పోర్టర్: **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం: 91-8291220220, **Mail ID: support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు **అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఛీఫ్ మేనేజర్: 9378287965, ఇ-మెయిల్ ఐడి: sbi.16314@sbi.co.in** మరియు బ్యాంక్ వారి అప్రూవ్డ్ రీసాల్యూషన్ ఏజెంట్స్ **మెస్సర్స్ సూర్యాన్ అసోసియేట్స్, శ్రీ వెంకటపతిరాజు, శ్రీ వి. సురేష్, సెల్: 9393944595, 9701066300** వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

(4) ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తములను అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదుచేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను. మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

సెక్యూరిటీ ఇంటరెస్ట్: (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటనపై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 05.07.2025   సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: రాజమహేంద్రవరం   స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతుల అభ్యున్నతే డీసీసీబీ లక్ష్యం

గాంధీనగర్: రైతుల అభ్యున్నతి కోసం సహకార కేంద్ర బ్యాంకు నిరంతరం శ్రమిస్తుందని, అదే తమ లక్ష్యమని డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి (ఛైర్మన్) తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. నాగమల్లితోట జంక్షన్‌లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద శనివారం నిర్వహించిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత సహకార గీతాన్ని ఆలపించి, పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీసీసీబీ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్‌పీఏ ఉన్న బ్యాంకును అభివృద్ధిలోకి తీసుకొచ్చే బాధ్యత ఉద్యోగులు, రైతులపై ఉందన్నారు. సహకార కేంద్ర బ్యాంకులో విధులు నిర్వర్తించే ప్రతిఒక్కరూ.. ఖాతాదారులు బ్యాంకులో డిపాజిట్లు చేసేలా ప్రేరణ కలిగించాలన్నారు. డిపాజిట్లు పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. నాబార్డ్ డీజీఎం సోమనాయుడు, ఆప్కాబ్ ఏజీఎం బాపూజీ, డీసీవో ఎం.కుమార్, రామదాసు కోఆపరేటివ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ శ్రీనివాసు, డీజీఎం శ్రీధర్ చౌదరి, ఏజీఎం ఎస్.శ్రీనివాసు, కార్తీక్‌రెడ్డి, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ వద్ద సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పర్సన్ ఇన్‌ఛార్జి రామస్వామి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,500
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

గ్రామీణాభివృద్ధికి సహకార వ్యవస్థ కీలకం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి సహకార వ్యవస్థ కీలకమని జిల్లా సహకార అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకుని శనివారం సహకారశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి గోకవరం బస్టాండులోని ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వరకు ప్రదర్శన చేశారు. అనంతరం సహకార పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న రైతులు, మహిళా సంఘాలు, సూక్ష్మ తరహా పరిశ్రమలు సహకార సూత్రాల ఆధారంగా ఆర్థికంగా ఎదుగుతున్నాయన్నారు. దేశాభివృద్ధిలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి రంగాల్లో సహకార సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయన్నారు. ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ కోళ్ల అచ్యుతరామారావు మాట్లాడుతూ సహకార సంఘం లాభాపేక్ష కంటే సభ్యుల సంక్షేమం చూసే వ్యవస్థ అని అన్నారు. జిల్లా కోఆపరేటివ్ ఆడిట్ అధికారి జగన్నాథరెడ్డి, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సీఈవో సుధాకరరావు, జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సీఈవో ఎం.విజయప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల నుంచి ర్యాలీగా వస్తున్న సహకారశాఖ ఉద్యోగులు

92.7 FM Rajamahendravaram

ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

760 టన్నుల ఇసుక నిల్వలు స్వాధీనం

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువులోని బీజాపూర్ టౌన్‌షిప్‌లో రెండు వేర్వేరు చోట్ల నిల్వ ఉంచిన 760 టన్నుల ఇసుకను టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు వారు అక్కడ ఉండగానే ఆరు టన్నుల ఇసుక లోడుతో వచ్చిన లారీకి సంబంధించి బిల్లులలో సమయం తేడా ఉండటంతో స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్సై కె.ఆంజనేయులు మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక లారీని, నిల్వలను వీఆర్వో డి.రామజోగికి అప్పగించామని దాడిలో పాల్గొన్న మైనింగ్ శాఖ సాంకేతిక సిబ్బంది శైలజ, మనీషా తెలిపారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. కాగా వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అధికారుల వద్దకు వచ్చి 500 టన్నుల ఇసుక తనదేనని, తాను గృహ నిర్మాణాలు చేస్తున్నానని, అవసరమైన స్థలం లేకపోవడంతో ఇక్కడ నిల్వ చేయవలసి వచ్చిందని, బిల్లులు ఉన్నాయని వివరించారు. ఆ బిల్లులు తీసుకుని సోమవారం తమ కార్యాలయానికి రావాలని మైనింగ్ అధికారులు సూచించారు.

అక్రమంగా ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

మోసగించిన వారిపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం: వ్యక్తిని మోసగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన బొమ్మగాని బాలకృష్ణ స్థానికంగా ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని 2001 నుంచి నడుపుతున్నారు. తిరుగుడుమెట్ట, కోరుకొండ గ్రామాలకు చెందిన వీరంకి శ్రీరాములు, వంకాయల సతీశ్, మందపాక వినోద్‌కుమార్ కంపెనీలో డైరెక్టర్, సభ్యులుగా ఉన్నారు. 2024 సంవత్సరంలో బాలకృష్ణ రూ.27 లక్షల సొమ్మును వ్యాపారం నిమిత్తం శ్రీరాములుకు ఇవ్వగా.. అందులో రూ.13,11,000 మాత్రమే కంపెనీలో జమ చేశారు. మిగతా సొమ్మును ఇవ్వకుండా మోసగించడంతోపాటు ముగ్గురు కలిసి మరో ప్రైవేటు కంపెనీని ఏర్పాటు చేసుకున్నారు. సదరు రసీదులు, ధ్రువపత్రాలు తన కంపెనీకి చెందిన వాటితో పోలి ఉండటంతో ఈనెల 4న వారిని ప్రశ్నించగా. . చంపుతామని బాలకృష్ణను బెదిరించారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

(c) eenadu

రాజమహేంద్రవరం

ఎంసీసీ ప్రాంగణంలో ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం అర్బన్‌లోని తాడితోట వద్ద మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో ఈ నెల 7న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరిశ్చంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో రవళి స్పిన్నర్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని టెక్నికల్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. బీటెక్, పాలిటెక్నిక్, ఐటీఐ పూర్తి చేసి 19-35 ఏళ్లలోపు వయస్సున్న వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 953 322 1189 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్: టమాట 32, వంకాయలు నలుపు 34/గులాబీ 40/తెలుపు 38/దొమ్మేరు 46, బెండ 28, బీర పందిరి 38/34, దొండ 36, క్యారెట్ 34, బీట్‌రూట్ 34, గోరుచిక్కుళ్లు 40, దోస 15, అన బకాయ 13, చిక్కుళ్లు 56, పచ్చిమిర్చి 40.

సినిమాలు: కంబాలచెరువు(రాజమహేంద్రవరం): సూర్యప్యాలెస్, అనుశ్రీ, ఊర్వశి: జురాసిక్ వరల్డ్; రాజా, అప్సర, శివజ్యోతి, శ్యామలా, వీఎస్‌మహల్: తమ్ముడు; అశోక: కన్నప్ప; సూర్యా మినీ: 3బీహెచ్‌కే; స్వామి: కుబేర; రంభ: మార్గన్; మేనక: షోటైం.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ॥ 10 - మ॥ 1 83282 39927, 80089 02897

చూశారు.. స్పందించారు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: నగరంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతమైన గుండు వారి వీధిలో పలు చోట్ల రోడ్డుపై మ్యాన్‌హోల్స్ మధ్య ఖాళీలు ఉన్నాయి. ఇనుప గ్రిల్స్ దెబ్బతిన ఉండడంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై గత నెల 17న 'ఈనాడు'లో 'ఇరుక్కుంటే అంతే' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారుల స్పందించి మరమ్మతులు చేశారు.

శాకంబరిగా దర్శనమిచ్చిన సరస్వతీదేవి

రాజమహేంద్రవరం సాంస్కృతికం : ఆషాఢ మాసం సందర్భంగా రాజమహేంద్రవరం సరస్వతీఘాట్‌లోని శ్రీజ్ఞాన సరస్వతీ పీఠంలో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. శనివారం ఉదయం నుంచి భక్త మహిళలు వివిధ రకాల కాయగూరలతో అమ్మవారిని ముస్తాబు చేశారు.

నగరంలో నేడు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నల్లమంద సందులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారికి ఆదివారం తెల్లవారుజాము నుంచి తులసీ దళార్చన జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ● దేవీచౌక్‌లోని వేంకటేశ్వర మఠంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున అభిషేకం, అర్చన, స్వామివారి మూలవిరాట్‌కు విశేష అలంకరణ ఉంటాయని ఆలయ అర్చకుడు పవన్ కుమార్ ఆచార్యులు తెలిపారు. ● శ్రీనగర్ సన్నిధి నెలవారీ శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమం ఆదివారం సాయంత్రం గోదావరిగట్టున ఉన్న శ్రీత్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6గంటలకు మొదలయ్యే సభలో వేణుగానం, గాత్ర సంగీతం ఉంటాయని చెప్పారు.

ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకోవాలి

టి.నగర్: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల బదిలీల విషయంలో ముందస్తుగా అభిప్రాయ సేకరణ చేయాల్సి ఉందని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు సుబ్బారావు, ప్రసాద్ వర్మ, ఎం.ప్రకాష్ మాట్లాడారు.

పార్టీ బలోపేతానికి కృషి

వి.ఎల్.పురం: పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేద్దామని వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ ఎంపీ భరతరామ్ పిలుపునిచ్చారు. శనివారం వి.ఎల్.పురంలోని నగర వైకాపా కార్యాలయంలో పార్టీ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు, భరత్‌రామ్‌లు మాట్లాడుతూ ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ఐక్యంగా ముందుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ పరిశీలకుడు గురుమూర్తిరెడ్డి, బీసీ సంఘాల ఐకాస నాయకుడు నాగేశ్వరరావు, నాగేశ్వర్ తదితరులు మాట్లాడారు.

శిథిల నీడలో 'సంక్షేమం'

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

వానొస్తే లోపలకు నీళ్లు.. బీటలువారి చెమ్మగిల్లే గోడలు.. చెదపట్టి దెబ్బతిన్న తలుపు గుమ్మాలు, కిటికీలు.. ఇదీ జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయ భవనం పరిస్థితి. రాజమహేంద్రవరం నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని పాతభవనంలోనే కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఈ కార్యాలయంలో దస్త్రాలు, ఇతర స్టేషనరీ, కంప్యూటర్లు, ఫర్నీచర్‌కు కూడా రక్షణ లేని పరిస్థితి.. ఇటు విధుల నిర్వహణకు సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత వైకాపా ప్రభుత్వం జిల్లాల పునర్విభజన అనంతరం కొత్తగా ఏర్పడిన జిల్లాలో ప్రభుత్వ శాఖలకు కార్యాలయ కొత్త భవనాలు సమకూర్చలేదు. ప్రస్తుతం ఉన్న పాత భవనాల్లోనే కొన్ని జిల్లా కార్యాలయాలను సర్దుబాటు చేసింది. దీంతో ఇక్కడ సాంఘిక సంక్షేమ సహాయ అధికారి కార్యాలయ పాతభవనంలోనే ఎస్సీ సంక్షేమ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కానీ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులకు కూడా నిధులు విదల్చలేదు. అప్పటి నుంచి శిథిల భవనంలోనే కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే చాలు స్లాబు నుంచి నీళ్లు కార్యాలయంలోకి వస్తుండటంతో స్టేషనరీ, ఫర్నీచర్ తడిచి దెబ్బతింటున్నాయి. కార్యాలయం గోడలు బీటలువారి చెమ్మగిల్లుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు.

స్లాబు దెబ్బతిని వర్షం నీరు లీకవుతూ ఇలా..

దస్త్రాలు ఉన్నచోట చెమ్మగిల్లిన గోడ

భయపడుతూ విధులు

ప్రస్తుతం ఈ కార్యాలయంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారితోపాటు ఒక సూపరింటెండెంట్, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక ఆఫీస్ సబార్డినేటర్, డీపీఎంయూ, టైపిస్టు విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయ పనుల నిమిత్తం జిల్లాలోని ఆయా సాంఘిక సంక్షేమ వసతిగృహాల సంక్షేమాధికారులు, సిబ్బంది, వసతిగృహ విద్యార్థులతోపాటు వారితల్లిదండ్రులు ఇక్కడకు వస్తుంటారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ఈ కార్యాలయ భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఇటీవల ఇక్కడ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి ఎం.డి. షాయజుద్దీన్ మాట్లాడుతూ కార్యాలయ భవన మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందిస్తామన్నారు.

నగరంలోని ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు. సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రాంతాలు: టి.నగర్, ఇస్కాన్ గుడి ప్రాంతం, గోదావరిబండ్, జూపూడివారి వీధి, ఏనుగు గుమ్మాల వీధి, మాటూరివారి వీధి, టౌన్‌హాలు రోడ్డు, సూరాబత్తులవారి వీధి, సీవీ మార్కెట్ ప్రాంతం, రంభ థియేటర్ డౌన్, నిమ్మకాయల మార్కెట్, ముత్తంగివారి వీధి, మెయిన్‌రోడ్డు, మెరకవీధి, వంకాయలవారి వీధి, గీత భవనం ప్రాంతం **సమయం:** మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు **ప్రాంతాలు:** తుమ్మలావ, శేషయ్యమెట్ట, ఆర్యాపురం, కృష్ణనగర్, కొత్తరోడ్డు ప్రాంతం **సమయం:** ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు **ప్రాంతాలు:** వెంకటేశ్వర మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, శ్యామలానగర్, గాంధీపురం, పాత సోమాలమ్మగుడి రోడ్డు, రెహ్మత్‌నగర్, ఎంజీ మార్కెట్, గోరక్షణపేట.

సమగ్ర ప్రగతే లక్ష్యంగా సుపరిపాలన

యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం 6, 31 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. పుష్కరాల వేడుకే నగరాన్ని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తామన్నారు. గ్రీనరీ విస్తరణ, రోడ్లు, కాలువల విస్తరణకు చర్యలు చేపట్టామన్నారు. ప్రణాళికా బద్ధంగా పుష్కరాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, పార్టీ నాయకులు గన్ని కృష్ణ, యర్రా వేణుగోపాలరాయుడు, మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ● దివాన్‌చెరువు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా జరిగే స్వామి వివేకానంద 2వ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ ర్యాపిడ్ చదరంగ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఉపకార వేతనాల పంపిణీ

ఉపకార వేతనాలు అందుకున్నవారితో వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ సభ్యులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి వారి భవితకు బాటలు వేస్తున్న వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ సేవలు అమూల్యమని పలువురు విద్యావేత్తలు కొనియాడారు. శనివారం ఉదయం వై జంక్షన్‌లోని ఆనంద గార్డెన్స్‌లో క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించారు. కార్యక్రమానికి హాజరైన తోట సుబ్బారావు, వలమూరి శ్రీనివాస్, ఎ.వి.రమణ, తమనంపూడి రామిరెడ్డి తదితరులు క్లబ్ సేవలను ప్రశంసించారు. క్లబ్ వ్యవస్థాపకుడు పాలూరి గోపాలరావు పర్యవేక్షణలో అతిథుల చేతుల మీదుగా 30మంది ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు మొత్తం రూ.3,10,000 అందజేశారు. 80మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 వంతున రూ.40వేలు పింఛన్లు పంపిణీ చేశారు. అనసూరి శ్రీనివాస్, గుబ్బల గంగాభవాని, బోరి రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఏఈవోల సమస్యల పరిష్కారానికి కృషి

కార్యవర్గ సభ్యులతో వేణుమాధవరావు తదితరులు

వి.ఎల్.పురం : విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారుల(ఏఈవోల) సమస్యల పరిష్కారానికి ఏకతాటి సంఘం కృషి చేస్తుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవరావు అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని ధర్మంచర కమ్యూనిటీ హాలులో విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారుల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. వేణుమాధవరావు మాట్లాడుతూ విశ్రాంత ఏఈవోల వైద్య బిల్లులు, తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాపినాయుడు, అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శాంతకుమార్, సహాధ్యక్షుడిగా సంజీవరావు, ఉపాధ్యక్షులుగా సింహాచలం, సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఓంకారయ్య, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్, నాగసత్యశ్రీనివాస్, కోశాధికారిగా సాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ఫ్రాన్సిస్, సత్యనారాయణ ఎన్నికయ్యారు.

బాలసదనంలో ప్రత్యేక వైద్య శిబిరం

చిన్నారులతో డీఈఐసీ సిబ్బంది

రాజమహేంద్రవరం వైద్యం: రాజమహేంద్రవరంలోని బాలసదనంలో ఉన్న చిన్నారుల కోసం శనివారం ప్రత్యేకంగా జీజీహెచ్‌లోని డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్(డీఈఐసీ) ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. బాలసదనంలోని 19 మంది చిన్నారులకు పరీక్షలు చేశారు. 4డీ సమస్యలు ఉన్నట్లు గుర్తించిన చిన్నారులను తదుపరి చికిత్స కోసం జీజీహెచ్‌కు రిఫర్ చేసినట్లు ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి హరిచంద్ర తెలిపారు. కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు ఇంద్రజ, దంత వైద్యుడు విశ్వనాథ్, బాల సదనం సూపరింటెండెంట్ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

సుష్మంత్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నేతలు

కోనేరు మురళికి పలువురి పరామర్శ

టి.నగర్, న్యూస్‌టుడే: పుత్ర వియోగంతో బాధపడుతున్న తెదేపా నేత కోనేరు మురళిని శనివారం పలువురు పరామర్శించారు. మురళి కుమారుడు సుష్మంత్ వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్సీ రాజశేఖరం కోనేరు నివాసానికి చేరుకొని, వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయనతోపాటు మాజీ శాసన మండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్క నాటుదాం

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతి వ్యక్తి తన తల్లిపేరుతో మొక్క నాటాలని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడబాల రామకృష్ణారావు తన ఇంటి వద్ద తన తల్లి అడబాల నారాయణమ్మ పేరుతో శనివారం పనస మొక్క నాటారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు.. నలుగురి అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): నాటుసారా తయారీ, విక్రయాలు చేపడుతున్న వారిపై దాడులు చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. దాసరి నాగేశ్వరరావు (కోలమూరు), ఎనుగంటి వెంకటేశ్‌లతోపాటు గోనబోయిన వాసు (రాజానగరం మండలం), రేలంగి నాగమణి (భూపాలపట్నం)ని అరెస్టు చేసి రెండు ద్విచక్రవాహనాలు, నాటుసారా, బెల్లపు ఊట, బెల్లంతోపాటు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

ఉప విద్యుత్తు కేంద్రం వద్ద సీపీఐ నాయకుల ఆందోళన

దేవీచౌక్, న్యూస్‌టుడే: గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్ సమీపంలోని ఉప విద్యుత్తు కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ముందస్తు చర్యగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఆరోపించారు. మీటర్లకయ్యే ఖర్చు కూడా వినియోగదారులే భరించాలన్నారు. ఇది ప్రజలకు భారంగా మారుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే వారిని వెనక్కి పంపాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుండ్రపు రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, సప్పా రమణ, పి.లావణ్య, టి.నాగేశ్వరరావు, నల్లా రామారావు, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరరావు, పి.దేముడుబాబు, పి.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై చర్చించేలా సమావేశం ఉండాలి

శ్యామలాసెంటర్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో విట్నెస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్, ప్యాప్టో జిల్లా శాఖలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు డీఈఓ కార్యాలయ అధికారులకు వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పి.జయకర్, డేనియల్ బాబు మాట్లాడుతూ పీటీఎం సమావేశంలో విట్నెస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారితో వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని కోరారు. పీటీఎం కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై చర్చించే కార్యక్రమంగా మార్చాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సువర్ణరాజు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ కార్యవర్గ సభ్యులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ 2025-26 ఏడాదికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం జేఎన్‌రోడ్డులోని రోటరీ రివర్ సిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త లంకలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షుడిగా, అక్కల వీరదీపిక కార్యదర్శిగా, మంచిరాజు జితేంద్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. రోటరీ పూర్వపు జిల్లా గవర్నర్ విశ్వనాథం భాస్కరరామ్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 2024 - 25 ఏడాదిలో అధ్యక్షుడిగా వ్యవహరించిన నాళం నరసింహారావు నిర్వహణలో చేసిన సేవలు వివరించారు. రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఓఎన్జీసీలోని ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు డ్రైవర్లను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఓఎన్జీసీలో అగ్రిమెంట్ ఉల్లంఘనకు సంబంధిత కాంట్రాక్టర్లు పాల్పడుతున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు, ఓఎన్జీసీ ఇచ్చే ఫెయిర్ వేజ్ అమలు చేయకపోయినా ఎటువంటి చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ అధికారులకు తమ సమస్య విన్నవించిన కాంట్రాక్టు డ్రైవర్లను అక్రమంగా విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. కార్మికులకు న్యాయం చేయకుంటే స్థానిక ఓఎన్జీసీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు, నాయకులు ఎస్.ఎస్. మూర్తి, ఏఐటీయూసీ నాయకుడు కొండలరావు, ఐఎఫ్‌టీయూ నాయకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావం ప్రకటించిన మహిళా మండలి సభ్యులు

గోవధ నిషేధంపై హామీ ఇవ్వండి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గోవధ నిషేధం, హైందవ దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం తగిన హామీ ఇవ్వకుంటే 10నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని మాతృరూపిణి సేవా సంస్థ వ్యవస్థాపకుడు హరిబాబు హెచ్చరించారు. సీతంపేట మాతృరూపిణి మందిరంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని మహిళా మండలి సభ్యులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. సరస్వతీ పీఠం నిర్వాహకుడు తోట సుబ్బారావు, తెలంగాణకు చెందిన నందనవనం సురేంద్రనాథ్ దీక్షకు మద్దతు తెలిపారు.

వృద్ధురాలిని కాపాడిన గజ ఈతగాడు

భద్రాచలం పట్టణం: భద్రాచలం వద్ద గోదావరి నది వద్ద రాజమహేంద్రవరానికి చెందిన లక్ష్మి అనే వృద్ధురాలిని గజ ఈతగాడు ప్రసాదు కాపాడారు. శనివారం మధ్యాహ్నం గోదావరి నది ఒడ్డున సీడబ్ల్యూసీ బోటు సమీపంలో ఆమె అనుమానాస్పదంగా సంచరిస్తూ నదిలో దిగగా ప్రసాద్ గుర్తించి ఆమెను నదిలోకి వెళ్లకుండా నివారించాడు.

అవగాహన కల్పిస్తున్న సీఐ అబ్దుల్ నబీ

శిరస్త్రాణం తప్పనిసరి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ సీఐ ఎండీ అబ్దుల్ నబీ అన్నారు. శనివారం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే విద్యార్థులకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ప్రిన్సిపల్ తిరుపణ్యం.సంజీవరావు, ఎం.శివప్రసాద్ పాల్గొన్నారు.

NEET-700 | IIT | NIT | INTER 986/1000 | 10TH 594/600
AIIMS | M,Mu,K,D,, | W,T,S,C,,
CBSE, ICSE, INTER Tuitions For NEET, IIT
NEET, IIT (Main & Adv) LONG TERM Coaching
NEET, IIT Foundation for 6th to 10th Students
Dr. RLK VENKATESWARLU Ph.D (IITD) Ph.D (CSE)
Dr.RLK INSTITUTE RAJAHMUNDRY
8919433211 / 9490741799

స్థలాలు మరియు కొత్త 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
కోరుకొండ to జంబూపట్నం రోడ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో 496 చ॥గ॥ల 2 Plots (స్థలాలు) మరియు RJY కోరుకొండ రోడ్‌లో రాజా థియేటర్ దగ్గర Shell Petrol Bunk పక్కన కొత్తగా నిర్మించిన East & West 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
Contact
93481 84218

WANTED
01. RECEPTIONISTS - 02 NO'S (GOOD LOOKING LADIES,BELOW 25Y)
02. SPOKEN ENGLISH LADIES-03 NO'S (AGE BELOW 25 YEARS)
03. TELECALLERS - 10 NO'S (EXPERIENCED)
INTERVIEW ON 09 & 10, RESUME SEND TO MAIL ID krinstituteoflearning2025@gmail.com
KR Institute of learning
36-16-23, STADIUM ROAD, INNISPETA,RAJAHMUNDRY
WHATS APP TO: 82477 17876

WANTED
Wanted Teachers to Teach English & Hindi for I to VII Classes.
JMR (E.M) SCHOOL
Vankayalavari Veedhi, Rajahmundry
98660 31234
98668 47437

తేలిన నాణ్యత

పుష్కరాల రేవు వద్ద

క్వారీ మార్కెట్ కూడలి వద్ద

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో నగరంలోని పలు ప్రాంతాల్లో రూ.లక్షలు వెచ్చించి, చేయించిన అభివృద్ధి పనులు ప్రస్తుతం చాలా వరకు దెబ్బతిన్నాయి. ఉన్నాయి. దేవిచౌక్, పుష్కరాల రేవు, లాలాచెరువు రోడ్డు, క్వారీ మార్కెట్ తదితర ప్రాంతాల్లో రోడ్డు, నడక మార్గాలపై వేయించిన రాళ్లు కుంగిపోయాయి. వర్షం వస్తే నీరు గుంతల్లో నిలుస్తోంది.

మార్గం.. అధ్వానం

రాజమహేంద్రవరం నగర శివారులోని కాతేరు గామన్ వంతెన పక్క నుంచి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలకు వెళ్లే రహదారి ఇది. అసలే మట్టి రోడ్డు.. దానికి తోడు రోజూ ఈ మార్గంలో అధిక సంఖ్యలో ఇసుక లారీలు, టిప్పర్ల రాకపోకలు సాగించడంతో అధ్వానంగా మారింది. పలుచోట్ల గుంతలు పడి మరింత ఛిద్రమవుతోంది. ఇసుక లారీలు, టిప్పర్ల రాకపోకలతో దుమ్ము రేగుతోంది. ఈ రోడ్డు చాలాకాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో కళాశాలకు వెళ్లే విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో నాలుగేళ్ల అగ్రికల్చర్ బీఎస్సీ(ఆనర్స్) కోర్సు చదువుతున్న విద్యార్థులు 420 మంది వరకు ఉన్నారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరో 50 మంది ఉండగా వీరందరూ రోజూ కళాశాలకు వెళ్లేందుకు ఇదే మార్గం.
-న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలకు వెళ్లే మట్టి రోడ్డు ఇదే..

కళాశాల రోడ్డుపై దుమ్ము రేపుతూ వెళ్తున్న ఇసుక టిప్పర్

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
SUMMONS BY WAY OF PAPER PUBLICAITON
SA 20/2025
Between:
M/s Jain Agro Foods rep by its Authorised Signatory, D.No.27-3-30/2, Dkyes Tank Road, Visakhapatnam-530 001 ... APPLICANT
AND
Authorised Officer, Canara Bank, ARM Branch, D.No.28-14-1, 1st floor, Opp: Melody Theatre, suryabagh, Visakhapatnam-530 020 & another ... RESPONDENT
To
R2) M/s Rajahmundry Oils and Lubricants Company rep by its Prop: M.Uma Maheswara Rao, D.No.50-6-2, Neehru Nagar, Rajahmundry, East Godavari-533 103 ... Respondent No.2
An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal.
Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defense in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on 21-07-2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.
Given under my hand and the seal of this Tribunal on this 18th day of June 2025
Signature of the Officer
Authorised to issue summons

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

శాకంబరిగా భ్రమరాంబా దేవి

కడియం: కడియంలో భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలు శనివారంతో వైభవంగా ముగిశాయి. దీనిలో భాగంగా అమ్మవారిని శాకంబరి దేవిగా అరటిన్న కాయగూరలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అన్నలి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన విశిష్ట పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కడియంలో శాకంబరిగా దర్శనమిస్తున్న అమ్మవారు

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లలో)

దేవీచౌక్: టమాట 32, వంకాయలు నలుపు 34/గులాబీ 40/తెలుపు 38/దొమ్మేరు 46, బెండ 28, బీర పందిరి 38/34, దొండ 36, క్యారెట్ 34, బీట్‌రూట్ 34, గోరుచిక్కుళ్లు 40, దోస 15, బంగాళదుంప 13, చిక్కుళ్లు 56, పచ్చిమిర్చి 40.

తెరపై ఈనాడు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): సూర్యప్యాలెస్, అనుశ్రీ, ఊర్వశి: జురాసిక్ వరల్డ్; రాజా, అప్సర, శివజ్యోతి, శ్యామల, వీమార్క్స్: తమ్ముడు; అశోక: కన్నప్ప; సూర్యామినీ: 3బీహెచ్‌కే; స్వామి: కుబేర; రంభ: మార్గన్; మేనక: పోటెల్.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం గ్రామ దేవత ముత్యాలమ్మతల్లికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని, ఆలయాన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పూలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అలంకరణలో ముత్యాలమ్మ

వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం

పెదపూడి: పెదపూడిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా శనివారం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ దశమి, తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రజల సమస్యలపై దృష్టి

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సింగవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు అయిన రూ.3 లక్షల చెక్కును సంబంధిత ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మార్ని రాము, మేడిశెట్టి శివరాం, అడపా శ్రీనివాస్, పోలారావు, బద్దిరెడ్డి దొర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులతో జాగ్రత్త..!

• పశు వైద్యశాలలో ఉచితంగా రేబిస్ టీకాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పెంపుడు జంతువుల సంరక్షణలో అప్రమత్తత కొరవడితే ప్రాణాలకు ముప్పు తప్పదని పశుసంవర్ధక అధికారులు అంటున్నారు. జంతువులు, పక్షులకు సంబంధించి కొన్ని వ్యాధులు మనుషులకు సంక్రమించే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అవగాహన కల్పించడానికి ఏటా జులై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహిస్తారు. అభిమానంగా పెంచుకునే శునకాల నుంచి రేబిస్, పశువులు, గొర్రెలు, మేకలు తదితర జంతువుల నుంచి ఆంత్రాక్స్ వంటి వ్యాధులు మనుషులకు సోకుతాయి. వీటిని జూనోసిస్ డిసీజెస్ అంటారు. ఈ నేపథ్యంలో పశుసంవర్ధకశాఖ ప్రభుత్వ పశువైద్యశాలల వద్ద పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ టీకాలను వేయనుంది.

సద్వినియోగం చేసుకోవాలి..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పశువైద్యశాలల్లో రేబిస్ టీకాలు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలో 10 ఏరియా వెటర్నరీ ఆసుపత్రులు, 18 ఆర్ఎల్‌యూ, 50 పశువైద్యశాలల్లో ఈ టీకా వేయనున్నారు. జంతుప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలి. జూనోసిస్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం.

– వై.శ్రీనివాసరావు, సహాయ సంచాలకుడు, పశుసంవర్ధకశాఖ

దినోత్సవానికి సంబంధించిన గోడపత్రిక

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాజానగరం: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రుడా ఛైర్మన్, రాజానగరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని కొత్తతుంగపాడు, కానవరం, పలచర్లపేట గ్రామాల్లో ఇంటింటికి తిరిగారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. పార్టీ నాయకులు గంగిశెట్టి చంటిబాబు, వీరన్న, చిట్టిప్రోలు పద్దరాజు, బచ్చు ప్రసాద్, బుడ్డిగ అప్పారావు, రాంబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న బీవీఆర్ చౌదరి

జగన్ అరాచకం సృష్టిస్తున్నారు: నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం: రాష్ట్రంలో 2.0 పేరుతో అరాచకానికి జగన్ తెరతీశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. అనపర్తి మండలం రామవరంలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, కూటమి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లారు. ఏడాది పాలనలో విజయాలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. క్వాంటమ్ వ్యాలీ లాంటి ఆధునిక సాంకేతిక ప్రక్రియల ద్వారా రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు పాలన, జగన్ పాలనలో వ్యత్యాసాలను గమనించాలని కోరారు.

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి

పెదపూడిలో గ్రామసభ

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి పంచాయతీ వద్ద శనివారం గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ చెత్తను వీధుల శివారుల్లో వేయవద్దని, సంపద కేంద్రాలకు తడి, పొడిచెత్త వేరు చేసి అందించాలని కోరారు. తడి చెత్త నుంచి వర్మీకంపోస్టు తయారు చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నేతలు ఆదిమిల్లి అమ్మన్న చౌదరి, పుష్ప గంగాధర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు ప్రణాళిక సిద్ధం చేయాలి

గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాజానగరం, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలు చేపడుతున్న లేఅవుట్లలో అంతర్గత రహదారుల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. దానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. హౌసింగ్‌ను పురస్కరించుకుని ఆమె శనివారం రాజానగరం మండలంలోని వెలుగుబంద, కానవరం, పల్లకడియంలలో అధికారులతో కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసే క్రమంలో లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి క్షేత్ర స్థాయి అధికారులకు సూచనలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ నిధుల విడుదల కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ ఎస్.భాస్కరరెడ్డి, మండల మున్సిపల్ కమిషనర్ ఆర్వీ రామలింగేశ్వర్, తహసీల్దార్ జీవీఎల్ దేవి పాల్గొన్నారు.

పీ-4 వేగవంతం చేయాలి

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఈ నెల 10న అన్నిచోట్ల నిర్వహించాలని, కార్యాచరణ ప్రణాళికను పక్కాగా విద్యాశాఖ అందించాలని జిల్లా నీటిపారుదల ప్రాయ సంస్థ ఏపీడీ, ప్రత్యేక అధికారి బి.రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పీ-4, గృహనిర్మాణాలు, మెగా పేరెంట్స్ మీట్ తదితర అంశాలపై పలుశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 3,064 మంది పీ-4 లక్ష్యంగా ఆన్‌లైన్‌లో ఉన్నారన్నారు. రీసర్వేలో 78 మంది బంగారు కుటుంబాల్లో గుర్తించిన పథకాలు 22 మందికి మాత్రమే మార్గదర్శకులు ఉన్నారన్నారు. మండలస్థాయి అధికారులు దీనిపై దృష్టిసారించాలని తెలిపారు. గృహనిర్మాణాలకు అదనపు సాయం రూ.50వేలు తీసుకుని పనులు చేపట్టని వారిని గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీవో మద్దిపట్ల భారతి, తహసీల్దార్ అంకం శ్రీనివాసు, ఎంఈవో కె.స్వామినాయక్ పాల్గొన్నారు.

రైల్వే పైవంతెన రోడ్డు ఛిద్రం

బిక్కవోలు రైల్వే పైవంతెనపై ఉన్న తారురోడ్డు ఛిద్రమై ప్రమాదకరంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహన చోదకులు పడిపోయి క్షతగాత్రులవుతున్నారు. గత వైకాపా పాలనలో నిర్మించిన ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు సరిగా పాటించలేదని, భారీ వాహనాల రాకపోకలకు ఇలా మారింది ప్రయాణికులు అంటున్నారు. ఈ సమస్యను ర.భ.శాఖ ఏఈ అప్పారావు దృష్టికి తీసికెళ్లగా రోడ్డు వేసిన గుత్తేదారుతో మాట్లాడతానని, వర్షాలు తగ్గిన వెంటనే మరమ్మతు పనులు చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, బిక్కవోలు

చెత్త తొలగించండి సారూ!

మండల కేంద్రం కోరుకొండలో పారిశుద్ధ్యం అటకెక్కింది. గత 20 రోజులుగా పలు రహదారుల్లో చెత్త ఊడ్చకపోవడంతో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. గ్రామంలోని ప్రధాన రహదారిలో మాత్రమే పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. కొన్ని రోజులుగా సిమెంటు రహదారులను ఊడ్చడం లేదు. చుట్టు పక్కల నివాసం ఉంటున్న ప్రజలు దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో దోమలు విపరీతంగా పెరిగాయని ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్యంపై పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని కార్యదర్శి రమేష్ బాబు వివరణ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

అంగన్‌వాడీ కేంద్రం పూర్తి ఎప్పటికో?

హుకుంపేట డీ బ్లాక్ గుబేల్ పేటలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం పూర్తి కాక, అద్దె భవనంలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చిన్నారులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న భవనం స్లాబు స్థాయి వరకు మాత్రమే కట్టారు. దీనికి సంబంధించి గుమ్మాలు, బోర్డులు, ఇతర సామగ్రి అంగన్‌వాడీ అద్దె భవనంలో ఉంచడంతో గది ఇరుకుగా మారి చిన్నారులు అవస్థలు పడుతున్నారన్నారు. సమస్యపై సూపర్‌వైజర్ దుర్గ స్పందిస్తూ నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయాయన్నారు. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, ఉ. 10 - మ. 1, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

నీటి వృథాను అరికట్టాలి

సమస్య: రాజవోలు చర్చి పేట వద్ద వీధి కొళాయి నుంచి నీరు వృథాగా పోతోంది. దీంతో నీరు అందక ఇబ్బందులు ఉంటుంది. - స్థానికులు

సమాధానం: లీకేజి గుర్తించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి, రాజవోలు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

చెత్త తొలగించారు

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు ఏపీటీ కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామకార్యదర్శి కాశీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. ఆ ప్రాంతంలో చెత్త లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

20న చదరంగం పోటీలు

రాజానగరం: దివాన్‌చెరువులోని డిల్లీ పబ్లిక్ స్కూలులో ఈ నెల 20న రాష్ట్ర ఓపెన్ రాపిడ్ చదరంగం పోటీలు-2025 నిర్వహించనున్నారని రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆ పాఠశాలలో దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. టోర్నమెంట్ డైరెక్టర్, ఆర్గనైజర్ పి.హరిప్రసాద్ మాట్లాడుతూ శ్రీచెస్ 64 అకాడమీ వారి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి చెస్ అసోసియేషన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

వృద్ధురాలిని కాపాడిన గజ ఈతగాడు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలం వద్ద గోదావరి నది వద్ద రాజమహేంద్రవరానికి చెందిన లక్ష్మి అనే వృద్ధురాలిని గజ ఈతగాడు ప్రసాదు కాపాడారు. శనివారం మధ్యాహ్నం గోదావరి నది ఒడ్డున సీడబ్ల్యూసీ బోటు సమీపంలో ఆమె అనుమానాస్పదంగా సంచరిస్తూ నదిలో దిగగా ప్రసాద్ గుర్తించి ఆమెను నదిలోకి వెళ్లకుండా నివారించాడు. రెండు నెలల క్రితం తన కుమారుడు చనిపోయినట్లు, ఆవేదనతో ఇలా వచ్చినట్లు ఆమె వెల్లడించారు.

చికిత్సపొందుతూ మృతి

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: గోకవరం మండలం కృష్ణునిపాలేనికి చెందిన డి.అప్పారావు(39) కుటుంబ కలహాల నేపథ్యంలో గడ్డిమందు తాగారు. తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఈనెల 4న జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. గోకవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలిక అదృశ్యం కేసులో ఇద్దరి అరెస్టు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన బాలికకు మాయమాటలు చెప్పి తీసుకువెళ్లిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పెదపూడి ఎస్సై తులసీరామ్ చెప్పారు. గత నెల 29వ తేదీన బాలిక అదృశ్యమైందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆమె విజయవాడలో ఉన్నట్లు గుర్తించి తీసుకువచ్చారు. ఆమెను విజయవాడ తీసుకువెళ్లిన ప్రవీణ్, అతనికి సహకరించిన రామకృష్ణను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఆరుగురు జూదరులు..

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం కుతుకులూరులో జూదమాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు అనపర్తి ఎస్సై శ్రీనునాయక్ శనివారం రాత్రి తెలిపారు. ముందస్తు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా కుతుకులూరులో జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టుచేసి వారి నుంచి రూ.42,420 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

చేపల చెరువు కౌలు హక్కు టెండర్ కం బహిరంగ వేలం పాట ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, మురమండ గ్రామములో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామివారి దేవస్థానం యొక్క పూర్తి హక్కుభుక్తమైనటువంటి కడియం మండలం, మురమండ గ్రామములో R.S.No.158/1Q నందు గల ఎ.7.66 సెంట్లు చేపల చెరువును 2025-26 నుండి 2027-28 వరకు (3 సం॥ల మధ్య) (1-9-2025 నుండి 31-08-2028) అనుభవించే హక్కును గౌర్వ శ్రీ ఉపకమిషనర్, దే॥ధ॥శా, కాకినాడ వారి ఉత్తర్వులకు లోబడి ది.09-07-2025 బుధవారం ఉదయం 10.00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద ఆలయ ఉన్నతాధికారుల సమక్షమున బహిరంగ వేలంపాట నిర్వహించబడును. పాట దరావతు: 25,000/-, సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ 5,00,000/-. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. పూర్తి సమాచారం కొరకు ఆలయ కార్యాలయమునందు తెలుసుకొనగలరు.

మురమండ, ది.03-07-2025. సం/- కార్యనిర్వహణాధికారి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బిక్కవోలు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కాపవరంలో జలజీవన్ మిషన్‌లో భాగంగా రూ.40 లక్షలతో నిర్మించే రక్షితనీటి పథకానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. అనంతరం బిక్కవోలులో రూ.96 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పథకంలో నిర్మించే రక్షితనీటి పథకం, రూ.63 లక్షలతో నిర్మిచనున్న సీసీరోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. వంగావారివీధిలో రూ.39 లక్షలతో నిర్మించిన భూగర్భ కాలువ, సీసీరోడ్డును ప్రారంభించారు. ఊలపల్లిలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న రక్షితనీటి పథకం, ఆరికిరేవులలో రూ.70 లక్షలతో నిర్మించనున్న ఆరికిరేవుల-కొంకుదురు బీటీరోడ్డుకు భూమిపూజ చేశారు. రూ.45 లక్షల వ్యయంతో నిర్మించే రక్షిత మంచి నీటి పథకానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ, కూటమి నేతలు రావాడ నాగు, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, వాసు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాపవరంలో రక్షితనీటి పథకం శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

తవ్వి వదిలేశారని ఫిర్యాదు

బిక్కవోలు, న్యూస్‌టుడే: కాపవరం కాలనీలో తాగునీటి పైపుల ఏర్పాటుకు గొయ్యి తవ్వి నెల రోజులుగా వదిలేయడంతో అది ప్రమాదకరంగా మారిందని కాపవరం వెళ్లిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. పరిసరాల్లోని ఇళ్ల నుంచి చిన్నారులు బయట ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అందులో పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్‌ను పిలిచి వివరణ అడిగారు. గుత్తేదారుతో చెప్పి వెంటనే పని పూర్తి చేయించాలని ఆదేశించారు.

కాలువ పరిస్థితి..

సీఎం సహాయనిధి ఆపన్నుల పాలిట అభయహస్తం

కడియం, న్యూస్‌టుడే: ఆపన్నుల పాలిట అభయహస్తంలా ముఖ్యమంత్రి సహాయనిధి మారిందని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. కడియపుసావరంలో అనారోగ్యకారణాలతో వైద్యఖర్చులకు ఇబ్బందులు పడుతున్న నరమామిడి దుర్గ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని ఇటీవల ఆశ్రయించారు. ఆ మేరకు బాధిత మహిళకు రూ.లక్ష సీఎం సహాయ నిధి నుంచి చెక్కు మంజూరు కావడంతో కూటమి నాయకులు శనివారం బాధితురాలికి అందించారు. బొరుసు సుబ్రహ్మణ్యం, ఆకుల శ్రీధర్, చెక్కపల్లి మురళీ, వెంకటేశ్వరరావు, వీరబాబు, శ్రీను పాల్గొన్నారు.

కడియపుసావరంలో బాధిత మహిళకు చెక్కును అందిస్తున్న కూటమి నాయకులు

పారదర్శకతకు పెద్దపీట

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు అడ్డుకట్ట

బిక్కవోలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహార పంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వాటన్నింటినీ నిరోధించి లబ్ధిదారులకు సక్రమంగా అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జులై ఒకటో తేదీ నుంచి పోషణ్ ట్రాకర్ పేరుతో ముఖాధారిత హాజరు ద్వారా సరకులుపంపిణీకి ఏర్పాట్లు చేసింది. దీనివల్ల ఎలాంటి అవతవకలకు అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

ప్రాజెక్టు	లబ్ధిదారులు
రంగంపేట	10,766
రాజానగరం	22,806
కోరుకొండ	13,892
రాజమహేంద్రవరం	13,779

హాజరు నమోదుకు ప్రత్యేక యాప్..

ముఖాధిరిత హాజరు నమోదుకు కేంద్ర మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా లబ్ధిదారుల హాజరు తీసుకుని వివరాలు నమోదు చేసుకుంటారు. దీని ఆధారితంగానే సరకులు పంపిణీ చేస్తారు. రాజానగరం ప్రాజెక్టు పరిధిలో 311, కోరుకొండలో 288, రంగంపేట ప్రాజెక్టు పరిధిలో 265 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా వాటి పరిధిలోని లబ్ధిదారులకు ఉదయం, సాయంత్రం హాజరు తీసుకుంటారు.

రిజిస్ట్రేషన్ జరుగుతోంది..

ప్రస్తుతం యాప్‌లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ జరుగుతోంది. ముఖాధారిత హాజరు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అర్హులందరూ వివరాలు నమోదు చేయించుకోవాలి.

– సంధ్య, సీడీపీవో, కోరుకొండ ప్రాజెక్టు

ముఖ ఆధారిత హాజరు తీసుకుంటున్న కార్యకర్త

అంగన్‌వాడీ కేంద్రం తల్లి లాంటిది

బొమ్మూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉండే అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తల్లిలాంటిదని మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు లక్ష్మి అన్నారు. బొమ్మూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె శనివారం పరిశీలించారు. జులై నుంచి తల్లులు, గర్భిణులు, బాలింతలకు సరకులు ఇచ్చేటపుడు కచ్చితంగా ఫొటో తీసి యాప్‌లో పొందుపరచాలని సూచించారు. కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను తల్లులకు తెలియజేయాలన్నారు. ప్రతీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య పెరగాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వేడిగా ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు.

NEET-700 | IIT | NIT | INTER | 10TH
AIIMS | M,Mu,K,D, | W,T,S,C, | 986/1000 | 594/600
CBSE, ICSE, INTER Tuitions For NEET, IIT
NEET, IIT (Main & Adv) LONG TERM Coaching
NEET, IIT Foundation for 6th to 10th Students
Dr. RLK VENKATESWARLU Ph.D (IITD) Ph.D (CSE)
Dr.RLK INSTITUTE RAJAHMUNDRY
8919433211 / 9490741799

రజక ఆకాంక్ష సభను జయప్రదం చేయాలి

కోరుకొండ: రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగే రజక ఆకాంక్ష సభను రాజానగరం నియోజకవర్గంలోని రజకులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు మాతా సీతారాముడు కోరారు. ఈ సభలో సుమారు 3 వేల మంది రజకులు పాల్గొని తమ ఆకాంక్షను తెలియజేస్తారన్నారు.

స్థలాలు మరియు కొత్త 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
కోరుకొండ to జంబూపట్నం రోడ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో 496 చ॥గ॥ల 2 Plots (స్థలాలు) మరియు RJY కోరుకొండ రోడ్‌లో రాజా థియేటర్ దగ్గర Shell Petrol Bunk పక్కన కొత్తగా నిర్మించిన East & West 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
Contact
93481 84218

నీటి వృథాపై దృష్టి సారించండి

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం ఈలకొలనులోని వీధి కుళాయిల నిర్వహణపై నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. కుళాయి నీటిని నియంత్రించే హెడ్‌లు లేకపోవడంతో తాగునీరు వృథా అవుతోంది. స్థానికుల్లో కొందరు కుళాయి గొట్టానికి చెక్కముక్క అడ్డుగా పెట్టి నీటిని అదుపు చేస్తున్నారు.

తడి-పొడి చెత్తపై అవగాహన పెంచాలి

కడియం, న్యూస్‌టుడే: తడి-పొడి చెత్తపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి శాంతకుమారి సూచించారు. ఆమె కడియం మండలంలోని మాధవరాయుడుపాలెం, వేమగిరి, కడియపుసావరం గ్రామాల్లో శనివారం పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణపై స్థానికులతో మాట్లాడారు. తడి-పొడి చెత్తపై అవగాహన కల్పించారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మద్యం లోడుతో వెళుతున్న వాహనం బోల్తా

గోకవరం, న్యూస్‌టుడే: దుకాణాలకు మద్యం సరఫరా చేసేందుకు బయలుదేరిన వ్యాను కొత్తపల్లి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోవడంతో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అక్కడకు చేరుకున్న మద్యం వ్యాపారులు లోడును మరో వాహనంలో దుకాణాలకు తరలించారు.

కొత్తపల్లి వద్ద ఘటనా స్థలం

అన్నప్రాసన.. అక్షరాభ్యాసాలు

బిక్కవోలు: బలభద్రపురం మూడో సచివాలయం సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పండగ వాతావరణం నెలకొంది. కేంద్రానికి వచ్చే చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయించి కేంద్ర పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి నేతలు మండ బ్రహ్మారెడ్డి, మల్లిడి సుబ్బారెడ్డి, చొప్పా శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షుడు దత్తుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త ఆట వస్తువులను ప్రారంభించి వాటితో చిన్నారులను ఆడించారు.

చిన్నారులతో కూటమి నేతలు

(c) eenadu

కొవ్వూరు
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

కోటసత్తెమ్మ హుండీ ఆదాయం రూ.27.77 లక్షలు

నిడదవోలు : తిమ్మరాజుపాలెంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మ ఆలయ హుండీని శనివారం దేవాదాయశాఖ జిల్లా అధికారి ఇ.వి.సుబ్బారావు పర్యవేక్షణలో తెరిచి లెక్కించారు. 100 రోజులకుగాను రూ.27,77,655 ఆదాయం సమకూరింది. హుండీ ద్వారా రూ.26,08,512, అన్నదాన ట్రస్ట్ హుండీ ద్వారా రూ.1,69,143 వచ్చింది. 26 గ్రాముల బంగారం, 296 గ్రాముల వెండి వచ్చింది. సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు దేవులపల్లి రవిశంకర్ పాల్గొన్నారు.

ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు

CHANGE OF NAME
I, **BANDARU PRATHIMA** C/o.Bandaru Ugandhar Vijaya Bhaskara Rao, D.No.14-3-89, Challapalli vari Street, Near Thulasi Mahal, Jangareddigudem, W.G.Dt. I have changed my name from **GOLLAPALLI PRATHIMA** (Old name) to **BANDARU PRATHIMA** (New name) hence forth I am being called **BANDARU PRATHIMA** C/o.Bandaru Ugandhar Vijaya Bhaskara Rao, for all purposes.

హిందూ సమాజాన్ని సంఘటితం చేయాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, హిందూ ధర్మాన్ని రక్షించడం విశ్వహిందూ పరిషత్తు లక్ష్యమని మండలశాఖ అధ్యక్షుడు కందుల రవిశేఖర్ పేర్కొన్నారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. నల్లజర్ల, అనంతపల్లి, పోతవరం, దూబచర్ల, సింగరాజుపాలెం గ్రామాలకు నూతన అధ్యక్షులను నియమించారు. మాయలేడి తాతారావు, నందమూరి రామకృష్ణ, సవలం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం

ఉండ్రాజవరం : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో వి.రామారావు తెలిపారు. మండలంలోని తాడిపర్రు, ఉండ్రాజవరం, వెలగదుర్రు తదితర గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఇంటింట చెత్త సేకరణ, తాగునీటి ట్యాంకులను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు.

మ్యాజిక్ డ్రెయిన్లతో పారిశుద్ధ్య సమస్యకు చెక్

నిడదవోలు, న్యూస్‌టుడే: భూగర్భ జలాల పెంపు, పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గింపు లక్ష్యంగా మ్యాజిక్ డ్రెయిన్లను ఏర్పాటు చేసే అంశంపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శనివారం మ్యాజిక్ డ్రెయిన్ల ఏర్పాటు, తద్వారా కలిగే ప్రయోజనాలు, అకిరా మియావాకి విధానం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అకిరా మియావాకి విధానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు పారడానికి రహదారుల పక్కన ఇంతవరకు నిర్మిస్తున్న సాధారణ సిమెంట్ కాలువల స్థానంలో మ్యాజిక్ డ్రెయిన్లను ఏర్పాటు చేసి తద్వారా పారిశుద్ధ్యానికి చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తుందన్నారు. దీనివల్ల దుర్వాసన సమస్య తప్పడంతో పాటు, పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గుతుందన్నారు. పల్లెల్లో మురుగు కాలువల సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న మంత్రి దుర్గేష్

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం

ఉండ్రాజవరం : కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యపడుతుందని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి శ్రేణులతో కలిసి పాలంగిలో శనివారం పర్యటించి పథకాలను వివరించి, ప్రజా సమస్యలను తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. తొలుత శేషారావును సత్కరించారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, ఈడ్పుగంటి ఉదయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరవలి : మండలంలోని ముక్కామలలో శేషారావు కూటమి శ్రేణులతో కలిసి ముక్కామలలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు అతికాల వెంకటగరామకృష్ణమ్మ, వేండ్ర వెంకటరణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాలంగిలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న శేషారావు

రాష్ట్రంలో ఏడాది కాలంగా సంక్షేమ పాలన

నిడదవోలు: సమిశ్రగూడెం, కోరుమామిడిలో శ్రేణులతో కలిసి శేషారావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. తెదేపా మండల అధ్యక్షుడు వెలగన సూర్యారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి, నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ..

గోపాలపురం : రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు పేర్కొన్నారు. కరిచర్లగూడెంలో పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు పఠాన్ భాషా, బూత్ ఇన్‌ఛార్జి పటాన్ రహీం, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి

చాగల్లు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు, పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన చాగల్లు మండలంలోని దారవరం, మార్కొండపాడు, కొవ్వూరు మండలం సీతంపేటలో శనివారం పర్యటించారు. గ్రామస్థులకు కరపత్రాలను అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, కాకర్ల నారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విట్నెస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దుచేయాలి

శ్యామలాసెంటర్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం (పీటీఎం)లో విట్నెస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్, ప్యాప్టో జిల్లా శాఖలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు డీఈఓ కార్యాలయ అధికారులకు వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పి.జయకర్, డేనియల్ బాబు మాట్లాడుతూ పీటీఎం సమావేశంలో విట్నెస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారితో వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని కోరారు. సువర్ణరాజు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



(c) eenadu

లోక్ అదాలత్‌లో 213 కేసుల పరిష్కారం

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో 213 కేసులు పరిష్కరించినట్లు 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.అనురాధ తెలిపారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 4 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. 68 సివిల్, 72 క్రిమినల్, 73 ఎక్సైజ్ కేసులు పరిష్కరించారు. రూ.2.98 కోట్లు కక్షిదారులకు అందినట్లు ఆమె తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయి కృష్ణ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వ్రే నాగ మురళీకృష్ణ, ఉపాధ్యక్షురాలు ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి అనురాధ

నిడదవోలులో 755..

నిడదవోలు: నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. అదనపు సివిల్ జడ్జి ఆధ్వర్యంలో 123 కేసులు, బెంచి కోర్టులో 532 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో అదనపు సివిల్ జడ్జి ఖ్వాజా రెహమాన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రానికి పరికరాలు అందజేత

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపకరించే అగ్నిమాపక పరికరాలను అందించడం అభినందనీయమని కొవ్వూరు అగ్నిమాపక అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. అవంతి సంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్ సారథ్యంలో ఆయన కుమారుడు, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లూరి వెంకట సంజీవ్ చేతుల మీదుగా రూ.1.20 లక్షల విలువైన అగ్నిమాపక పరికరాలను కేంద్రానికి శనివారం అందించారు. కార్యక్రమంలో అవంతి ఫీడ్స్, అవంతి ఫౌండేషన్ సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిమాపక పరికరాలను అందిస్తున్న అల్లూరి వెంకట సంజీవ్, తదితరులు

సేవలతోనే గుర్తింపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: తాడిపర్రు రెండో నంబరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వై.కాశీవిశ్వనాథం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శనివారం వీడ్కోలు సభ ఏర్పాటు చేసి, సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందన్నారు. సర్పంచి కరుటూరి నరేంద్ర బాబు, పారిశుద్ధ్య మండల సమన్వయకర్త కత్తుల ప్రకాశ్, అగాపె అర్ఫన్ హోమ్ అధ్యక్షుడు మిరియాల రాము, ప్రధానోపాధ్యాయుడు కట్టా శ్రీనివాసు, తల్లిందండ్రులు కాశీవిశ్వనాథాన్ని సత్కరించారు.

'ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి వివరించాలి'

దేవరపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శ్రేణులకు సూచించారు. మండలంలోని యర్నగూడెం ఆర్ కన్వెన్షన్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ ఆధ్వర్యంలోని నియోజకవర్గ స్థాయిలో శనివారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు పెట్టి తెలియజేయాలన్నారు. రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ సూపర్-6 పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకుడు గురుమూర్తి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ గన్నమని జనార్దనరావు, ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ కె.వి.కె.దుర్గారావు, ఐనాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ

పాఠశాల, కళాశాల బస్సుల తనిఖీ

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాల బస్సుల నిర్వాహకులు తప్పక వాహన ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని, నిబంధనలు పాటించాలని ఎంవీఐ కె.వి.శివప్రసాద్ పేర్కొన్నారు. కొవ్వూరు, నిడదవోలు రోడ్డులో శనివారం తనిఖీలు నిర్వహించి, రికార్డులు సరిగాలేని, నిబంధనలు పాటించని బస్సులకు సంబంధించి 16 కేసులు నమోదు చేసి, రూ. 1,68,300 అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. బస్సుల్లో అటెండెంట్, అగ్నిమాపక యంత్రాలు, ఫైర్ అలారం వంటి కీలకమైన విషయాల్లో అజాగ్రత్త తగదన్నారు. లైసెన్సు లేకుండా బస్సు నడిపితే డ్రైవర్‌తో పాటు, నిర్వాహకులపైనా కేసులు నమోదు చేస్తామన్నారు. ఏఎంవీఐ వి.లక్ష్మీప్రవీణ, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న రవాణాశాఖ అధికారులు

సౌమ్య కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. కొవ్వూరు మండలం ధర్మవరంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన జొన్నకూటి సౌమ్య కుటుంబ సభ్యులను కూటమి నాయకులతో కలిసి ఆయన శనివారం పరామర్శించారు. రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించి, ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. విద్యుత్తు శాఖ నుంచి రూ.5 లక్షల నష్ట పరిహారం త్వరితగతిన అందించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

బాధిత కుటుంబ సభ్యులకు సాయం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, తదితరులు

గృహ నిర్మాణదారులకు అవగాహన కల్పించాలి

చాగల్లు, కొవ్వూరు పట్టణం : గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా కొవ్వూరులోని పేజ్-2 లేఅవుట్‌ను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అంతర్గత రహదారుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయంతో స్టేజి కన్వర్షన్ విధానంపై దృష్టి సారించాలన్నారు. డీఈఈ శేఖర్‌బాబు, తహసీల్దార్ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాల మెరుగుకు కృషి

చాగల్లు, కొవ్వూరు పట్టణం : మాదిగ సామాజిక వర్గం నివసిస్తున్న ప్రాంతాల్లో సౌకర్యాల మెరుగుకు కృషి చేయనున్నట్లు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. మాదిగ మేధావుల సంఘ సభ్యులు శనివారం కొవ్వూరు కార్యాలయంలో ఆయనను కలిసి సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, వసతి తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. కార్యక్రమంలో జి.బాపిరాజు, ఎం.విద్యార్థి, ఎం.పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన కల్వర్టు

రాకపోకలకు తొలగిన ఇక్కట్లు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే : ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం పూర్తయింది. ఇక్కడ గతంలో నిర్మించిన కల్వర్టు ఆరేళ్ల కిందట కూలిపోయింది. దీంతో తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్, 108 , 104 వాహనాలు, ఆటోలు, కార్లు తదితర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యేవి. ఎట్టకేలకు నిధులు మంజూరవడంతో పనులు పూర్తి చేశారు. రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు-పశివేదల రైల్వే స్టేషన్ మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించినట్లు రైల్వే ఎస్సై పి.అప్పారావు తెలిపారు. వయస్సు సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు నుంచి శనివారం జారిపడి తీవ్ర గాయాలతో మృతి చెందాడన్నారు. బిస్కెట్ రంగు చొక్కా, నలుపు పారగాన్ చెప్పులు ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని, వివరాలు తెలిసిన వారు 94906 17090 నంబరులో సంప్రదించాలన్నారు.

సోదరిని ఇబ్బందిపెడుతున్న వ్యక్తిపై కేసు

చాగల్లు, కొవ్వూరు పట్టణం : ఆస్తి పంపకం విషయంలో తన సోదరుడు పి.రాంబాబు ఇబ్బందిపెడుతున్నాని కొవ్వూరు క్రిస్టియన్ పేటకు చెందిన జె.రమాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై శనివారం కేసు నమోదు చేశామన్నారు.

జూదరుల అరెస్టు

పెరవలి: మండలంలోని ఖండవల్లిలో జూదం ఆడుతున్న ఐదుగురిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.6,020 స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆత్మీయులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయు శుభసందర్భంగా ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతపదవులు అధిరోహించాలని కోరుకుంటూ...
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు, ఛైర్మన్: గోపాలపురం AMC
దొనెల్లి గంగాధరరావు పద్మజ
గోపాలపురం నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జ్
ఉపసర్పంచ్: సంగాయిగూడెం పంచాయతీ, గాంధీనగరం

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు గోపాలపురం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మరియు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
పిచ్చికల గణపతి, సర్పంచ్, పోతినీడిపాలెం
నాయుడు నాగేశ్వరరావు W/o శ్రీనివాసరావు, సర్పంచ్, చాదరాశిగుంట
ఇమ్మణ్ణి బెనర్జీ, గ్రామ టీడీపీ అధ్యక్షులు, పోతినీడిపాలెం
నాయుడు సూర్యనారాయణ, గ్రామ టీడీపీ అధ్యక్షులు, చాదరాశిగుంట
మట్టా గంగరాజు, ఉపసర్పంచ్, పోతినీడిపాలెం
చిమ్మిరి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు, పోతినీడిపాలెం
యలమర్తి చక్రధరరావు, టీడీపీ సీనియర్ నాయకులు, పోతినీడిపాలెం
ఆలపాటి సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు, పోతినీడిపాలెం
కానూరి సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు, పోతినీడిపాలెం
ఇమ్మణ్ణి శ్రీరామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు, పోతినీడిపాలెం
యలమర్తి సత్యనారాయణ, గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షులు, పోతినీడిపాలెం
కాగిత సింహాచలం, సీనియర్ టీడీపీ నాయకులు, చాదరాశిగుంట
నాయుడు వెంకటేశ్వరరావు, Ex. ఉపసర్పంచ్, చాదరాశిగుంట
నాయుడు గంగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు, చాదరాశిగుంట
ఈడ సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు, చాదరాశిగుంట
నాయుడు సత్యనారాయణ, ఉపసర్పంచ్, చాదరాశిగుంట

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు, AMC ఛైర్మన్, గోపాలపురం

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు గోపాలపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభసందర్భముగా మా హృదయపూర్వక అభినందనలు.
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు, AMC ఛైర్మన్, గోపాలపురం
శ్రీ జమ్ముల సతీష్ గారు, Ex. MPP, నల్లజర్ల, అనంతపల్లి

కెంగం శ్రీనువాసురావు Ex. MPTC	బోయపాటి సుబ్బారావు	గన్నమని కృష్ణమోహనరావు	విప్పిలి శ్రీనువాసురావు పార్టీ ప్రెసిడెంట్
పిసిని శ్రీనువాసురావు వార్డు మెంబర్	రెడ్డి శ్రీనువాసురావు	కుమ్మర శ్రీనువాసురావు	పాలూరి శ్రీనివాసరావు BC అధ్యక్షులు
బైరెడ్డి శ్రీనువాసురావు	వాకముళ్ళ శ్రీనువాసురావు	విజ్జిరాతి శ్రీనువాసురావు	గెడ్డపు సూర్యనారాయణ Ex. సొసైటీ డైరెక్టర్
పైలా సాయి	తాడిమళ్ళ సతీష్	గురిమిల్లి గణపతి	పల్లి రంగారావు
మీసాల రమేష్	చింతా గణేష్	చెల్లూరి నాగరాజు	తాడ్రి పెద్దిరాజు
ముచ్చనక్క నాగు	తాడ్రి లక్ష్మణరావు	చింత ఏసు	దూళ్ళ వెంకన్న
ముళ్ళపూడి అదియ్య	అవిర్ని శ్రీధర్	దాసు రాజా	మైచర్ల అప్పారావు
చిట్లా సుధీర్	పోదిలాఫ రమణ	పాడ్రింకి సూరిబాబు	తాడ్రి మల్లేశ్వరరావు
తాతిన చైతన్య	యడ్రావుల రాంబాబు	మీసాల బుచ్చిరాజు	మీసాల రమేష్
మద్దిపాటి నరసింహారావు Ex. ఉప సర్పంచ్	గద్దె ప్రసాద్‌రావు	గురిమిల్లి శ్రీనివాసరావు	వలిరెడ్డి సతీష్
తాలారి కృష్ణ	అందేగుల వెంకట్రావు	బెవర కేశవ	గోలి చంటి
కనుమూరి ప్రసాద్	బేతపూడి రామకృష్ణ	కాకి వెంకటేశ్	కాశ్యణపు వాసు
మజ్జి రాము	శెట్టిపల్లి శివనాగరాజు BJP జిల్లా ప్రధాన కార్యదర్శి	గన్నమని దుర్గాప్రసాద్	విప్పిలి వీరరాఘవులు
సూర్నీడి కిషోర్‌కుమార్	వున్నమట్ల రమేష్	జడ్డు సూర్యనారాయణ	గగ్గల మీరా శ్రీనుబాబు
తలారి సౌజన్య	గోకరకొండ శ్రీను	నడికుర్తి నాగు	ఆలపాటి అఖిల్
తాడ్రి నాగరాజు	కంది ఈశ్వర్	కెల్లా గిరి ప్రసాద్	యడల చక్రవర్తి
యడల మురళీకృష్ణ	గెడ్డం శ్రీను	శ్రీబాసంశెట్టి కిషోర్	బైరెడ్డి రమేష్

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు
పాతూరి రమేష్ | ఉన్నమట్ల ఇస్సాకు | పాతూరి ఆదినారాయణ | పాతూరి విజయరాఘవ | కూచిపూడి సత్యనారాయణ | పాతూరి సత్యనారాయణ | ప్రత్తిపాటి గంగారావు | కాకర్ల రామారావు

ప్రమాణస్వీకార శుభాకాంక్షలు
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు
కూచిపూడి చక్రవర్తి | పిచ్చికల వెంకటేశ్వరరావు | ఆచంట రాము | వెలివెల సూర్యనాగతేజ | పాలడుగుల విష్ణురావు | పుప్పాల సురేష్ | నరమామిడి సత్తియ్య | నరమామిడి సుబ్బారావు | ఆచంట గోపీనాథ్ | ఆచంట రామకృష్ణ | ఆచంట వినీల్ కృష్ణ | గద్దె కృష్ణచైతన్య | మల్లి శ్రీను | గెడ్డం సతీష్ | కారింకి సురేంద్ర | బాలం రామకృష్ణ

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు
శ్రీ వెంకటసత్య రైస్ & ఫ్లోర్‌మిల్లు, ప్రొ: మద్దు సత్యనారాయణమూర్తి, నల్లజర్ల, సెల్: 85001 27759

ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆత్మీయ మిత్రులు, శ్రీ యద్దనపూడి బ్రహ్మరాజు గారు గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభసందర్భముగా మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు.
పసుమర్తి రతీష్, Ex. సర్పంచ్ | గన్నమనేని వెంకటేశ్వరరావు | మండ శ్రీనివాసరావు (M.S.) | పసుమర్తి ప్రభాకరరావు | గంటా కృష్ణారావు | పసుమర్తి వెంకట కృష్ణారావు | బూరా జగన్ | బూరా చిన్నపుల్లయ్య | అబ్బూరి ప్రసాదరావు | అబ్బూరి మోహన్ | పిచ్చికల శ్రీనివాస్ | అబ్బూరి నరేష్
వార్డు మెంబర్స్ గ్రామ పంచాయతీ, పోతవరం | TDP గ్రామ కమిటీ సభ్యులు, పోతవరం | సొసైటీ సంఘం సభ్యులు, పోతవరం | దేవస్థానం కమిటీ సభ్యులు, పోతవరం

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

కొమ్మలు పెరిగి అవస్థలు

పెరవలి మండలం అజ్జరం వద్ద నిడదవోలు-నరసాపురం రోడ్డుకు పక్కనున్న కాలువగట్టుపైనున్న చెట్ల కొమ్మలు రోడ్డు పైకి వస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుడప్పుడు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో మరీ ఇబ్బందిగా ఉంటోందని వాహనచోదకులు అంటున్నారు. రోడ్డు పైకి చేరిన కొమ్మల తొలగింపునకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై జలవనరులశాఖ ఏఈ బాలమురళీని వివరణ కోరగా చెట్ల కొమ్మల తొలగింపునకు చరలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

ఎస్సైగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం ఎస్సైగా డి.రవికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన శ్రీనివాసరావు సీఐడీకి బదిలీపై వెళ్లారు. రవికుమార్‌కు సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకోవాలి

టి.నగర్: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల బదిలీల విషయంలో ముందస్తుగా అభిప్రాయ సేకరణ చేయాల్సి ఉందని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు సుభాకర్, ప్రసాద్ వర్మ, ఎం ప్రకాష్ మాట్లాడారు. కౌన్సెలింగ్ ప్రక్రియ లేకుండా బదిలీలు జరిపారన్నారు.

వారాహి అమ్మవారికి కుంకుమ పూజలు

ఉండ్రాజవరం : నవరాత్రులు ముగింపు సందర్భంగా పాలంగిలో కొలువైన బాలాత్రిపుర సుందరీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో వారాహి అమ్మవారికి శనివారం కుంకుమ పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. తణుకు, ఉండ్రాజవరం పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

శాకంబరిగా అమ్మవారు

చాగల్లు, న్యూస్‌టుడే: ఆషాఢ శుద్ధ దశమి సందర్భంగా చాగల్లులోని పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామస్థులు సారె సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

వెంకన్నకు కూరగాయలతో అలంకరణ

పెరవలి : అన్నవరప్పాడులోని వెంకటేశ్వరస్వామిని శనివారం కూరగాయలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. వారికి అన్నసమారాధన నిర్వహించారు.

అన్నవరప్పాడులో ప్రత్యేక అలంకరణతో వెంకటేశ్వరస్వామి.

ఉద్యాన సాగుపై కన్ను.. అన్నదాతకు దన్ను

రైతుల భూముల్లో ఉచితంగా పండ్ల మొక్కలు నాటేందుకు నిర్ణయం ✦ ఈ నెల 8న సామూహికంగా కార్యాచరణ

న్యూస్‌టుడే, తాళ్లపూడి

గత ఏడాది ఆగస్టు 23న పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద రహదారుల నిర్మాణం, ఇతర పనులకు తీర్మానాలు చేయించి రికార్డు సృష్టించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఈనెల 8న చిన్న, సన్నకారు రైతుల భూముల్లో ఉచితంగా పండ్ల మొక్కలు నాటేందుకు నిర్ణయించింది. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందుకు ఉపాధి హామీ పథకంలో మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించారు. తద్వారా రైతులకు ఆదాయం సమకూర్చేలా కార్యాచరణ చేస్తున్నారు.

227.07 ఎకరాలకు అనుమతులు..

ఉపాధి హామీ పథకం కింద కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలోని రైతుల భూముల్లో వివిధ రకాల పండ్ల మొక్కలు ఉచితంగా నాటేందుకు అధికారులు కార్యాచరణ చేస్తున్నారు. మూడు నియోజకవర్గాల పరిధిలో 885 ఎకరాల్లో వీటిని నాటాలని లక్ష్యం నిర్దేశించి.. 358.18 ఎకరాలకు ప్రతిపాదనలు పంపారు. 227.07 ఎకరాల్లో నాటేందుకు అనుమతులు రావడంతో చర్యలు చేపడుతున్నారు. ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు కొబ్బరి, మామిడి, జీడిమామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్‌ఫ్రూట్, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్ తదితర మొక్కలు అందిస్తారు. దీర్ఘకాలిక పంటలతోనే అధిక ఆదాయం సమకూరుతుందని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. సొంత భూములున్న రైతులను ఆ దిశగా ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

మొక్కలను దించుతున్న కూలీలు

మూడు నియోజకవర్గాల పరిధిలో (విస్తీర్ణం ఎకరాల్లో)..

మండలం	లక్ష్యం	ప్రతిపాదన	అనుమతులు
ఉండ్రాజవరం	5	4.42	0
తాళ్లపూడి	35	18.48	18.48
పెరవలి	25	5	2
నిడదవోలు	10	3	3
నల్లజర్ల	300	109.33	83.33
కొవ్వూరు	10	6	5
గోపాలపురం	300	138.95	75
దేవరపల్లి	150	53	22.84
చాగల్లు	50	20	17.42

సొంతంగా మొక్కలు కొనుగోలు చేస్తే..

రైతులే సొంతంగా మొక్కలు కొనుగోలు చేసుకుంటే అందుకైన మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. దూరప్రాంతాల నుంచి వాటిని తీసుకొస్తే రవాణా ఛార్జీ కూడా చెల్లిస్తారు. లేకుంటే ఉపాధి హామీ పథకం ద్వారా సమకూరుస్తారు. గుంతలు తీసి, మొక్కలు నాటే వరకు పనులన్నీ ఉపాధి కూలీలే చేస్తారు. రెండేపాటు సంరక్షణ అంటే నీరందించడం, మందుల పిచికారీ తదితర పనులన్నీ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారానే జరుగుతాయి. ఇప్పటికే మండలాల వారీగా మంజూరైన చోట గుంతలు తీసే పనులను ప్రారంభించారు. పండ్ల మొక్కల నాటే కార్యక్రమాన్ని పండగలా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని డ్వామా ఏపీడీ రామ్ ప్రసాద్ తెలిపారు.

ప్రసన్న మృతి దురదృష్టకరం

చాగల్లు, న్యూస్‌టుడే: పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన ప్రమాదంలో చాగల్లుకు చెందిన ప్రసన్న మృతి చెందడం దురదృష్టకరమని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ అన్నారు. చాగల్లులోని ఆమె ఇంటికి శనివారం వెళ్లి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కోడూరి ప్రసాద్, వేగి చిన్న, పసలపూడి బోసు తదితరులున్నారు.

చిత్రపటం వద్ద జవహర్, నాయకుల నివాళి

ఏటిగట్టు దారిలో ప్లాస్టిక్ గుట్టలు

వేగేశ్వరపురం నుంచి ప్రక్కిలంక వరకు ఏటిగట్టు రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. అవి వాహనాల వేగానికి ఎగిరి రోడ్డుపై పడుతున్నాయి. వర్షాలకు తడిచి దుర్వాసన వెదజల్లుతున్నాయి. రహదారి అంచు వరకు చేరడంతో రాకపోకలు సాగించే వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ దుస్థితిని తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి వీరన్న దృష్టికి తీసుకెళ్లగా వ్యర్థాలు తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడిని మార్చాలంటూ నిరసన

నల్లజర్ల, న్యూస్‌టుడే : తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడిని మార్చాలని దేవరపల్లి మండలం కృష్ణంపాలేనికి చెందిన పార్టీ శ్రేణులు శనివారం రాత్రి నల్లజర్లలోని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడిగా కూచిపూడి శ్రీనివాస్‌ను నియమించాలని ఎన్నికల కమిటీ సభ్యులకు చెప్పామన్నారు. తెదేపా గ్రామశాఖ అధ్యక్షుల జాబితాలో కృష్ణంపాలెం గ్రామశాఖ అధ్యక్షుడిగా బిక్కిన నాగరాజు పేరు ఉండడంతో రాత్రి 11 గంటల సమయంలో నల్లజర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని, పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను నియమించాలని తెలిపారు.

ట్యాంకు శిథిలం.. ప్రమాద భయం

నల్లజర్ల మండలం పోతవరం బీసీ కాలనీలో రక్షిత నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరు. ట్యాంకు పిల్లర్లు సిమెంటు పెచ్చులు ఊడి, ఇనుప చువ్వలు బయటపడ్డాయి. ఇది జనావాసాల మధ్య ఉండడంతో ఏ క్షణాన కూలిపోతుందోనని పరిసరాల్లోని వారు భయపడిపోతున్నారు. 40 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంగల ఈ ట్యాంకును సుమారు 30 ఏళ్ల కిందట నిర్మించారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పోశమ్మను వివరణ కోరగా ట్యాంకును పరిశీలించి తొలగిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

మురుగు పారే దారేదీ..?

సమస్య : ఎస్సీ కాలనీలో మురుగు వెళ్లే మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

- స్థానికుడు, తాళ్లపూడి

సమాధానం: మురుగు నీరు వెళ్లే మార్గాన్ని బాగు జేయించి ఇబ్బందులు తొలగిస్తాం. **- వీరన్న, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

రోడ్డు బాగుజేయరూ..

సమస్య: వాదాలకుంట నుంచి బుచ్చియ్యపాలెం వెళ్లే అడ్డరోడ్డు గుంతలుపడి అధ్వానంగా ఉంది. వ్యవసాయదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాత్కాలిక మరమ్మతులైనా చేయించాలి. **- పి.వెంకటేష్, వాదాలకుంట**

సమాధానం: వాదాలకుంట నుంచి కొంత దూరం సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. మిగిలింది ఉపాధి కూలీలతో శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.

- వెంకాయమ్మ, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, గోపాలపురం

వంతెనపైకి చేరేదెలా..?

సమస్య: అజ్జరం కాలిబాట వంతెన వద్ద తుప్పలు పెరిగాయి. వంతెన పైకి చేరేచోట నీరు నిలిచిపోయి ఇబ్బందిగా ఉంటోంది. సమస్యపరిష్కరించాలి.

- సత్యనారాయణరెడ్డి, అజ్జరం

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- మల్లిఖార్జునరావు, కార్యదర్శి

– న్యూస్‌టుడే, పెరవలి

పిచ్చిమొక్కలు తొలగించారు..

స్పందనకు వందనం

నల్లజర్ల : ప్రకాశరావుపాలెం నుంచి ఆవపాడుకు వెళ్లే బీటీ రహదారిలో నంది బొమ్మ విగ్రహం వద్ద ఉన్న మలుపులో పిచ్చి మొక్కలు పెరగడం వల్ల ఎదురెదురుగా వచ్చే వాహనచోదకులు గమనించక ఢీకొని ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి కొత్తూరి జాన్‌విక్టర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందితో వాటిని తొలగించారు.

(c) eenadu

ఈనాడు ఏలూరు
ఆదివారం జులై 6, 2025

రాజీయే రాజమార్గం

జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజమార్గమని.. లోక్‌అదాలత్‌ల ద్వారా కేసులు సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి అన్నారు. ఏలూరు జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 35 బెంచ్‌లు ఏర్పాటు చేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. వాహన ప్రమాద బీమా కేసుల్లో రూ.85 లక్షలు లబ్ధిదారులకు పరిహారంగా చెల్లించామని ఆమె పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో మొత్తం 6,465 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. అందులో 6,324 వివిధ అపరిష్కృత, 141 ప్రీ లిటిగేషన్ కేసులున్నాయని ఆమె పేర్కొన్నారు. రెండు, అయిదు, ఏడు, ఎనిమిదో అదనపు న్యాయమూర్తులు ఇందిరా ప్రియదర్శిని, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, పోక్సో న్యాయమూర్తి వాణిశ్రీ, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి బుల్లి కృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

పెరుగుతున్న వరద

పోలవరం, న్యూస్‌టుడే: నదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరద వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం సాయంత్రానికి 28.11 మీటర్లకు నీటిమట్టం పెరిగింది. 48 గేట్ల నుంచి రెండు లక్షల క్యూసెక్కులు స్పిల్ ఛానల్ ద్వారా గోదావరిలోకి వెళ్లింది.

పట్టిసీమ నుంచి 2800 క్యూసెక్కులు.. పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని ఎనిమిది పంపుల నుంచి శనివారం 2800 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడి కాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేశ్ చెప్పారు. జల వనరుల శాఖాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పంపులను పెంచినట్లు డీఈ తెలిపారు.

నమ్మించి.. పత్రాలు సృష్టించి..!

- అనర్హులకు దివ్యాంగ పింఛన్లు
- జిల్లాలో 3,850 మంది గుర్తింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగ పింఛన్ల పంపిణీలో అనర్హుల గుర్తింపునకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సర్వే కొనసాగుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ విభాగం కింద పలువురు అనర్హులకు పెద్దపీట వేశారని, కొందరికి నేటికీ పింఛన్లు అందుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అనర్హుల ఏరివేతకు ఫిబ్రవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేపట్టారు. జిల్లాలోనూ సర్వే కొనసాగుతోంది.

డిసెంబరుకు పూర్తి.. జిల్లాలో దివ్యాంగుల విభాగం కింద పింఛన్లు పొందుతున్న వారిలో సుమారు 3,850 మంది అనర్హులుగా తేలినట్లు సమాచారం. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. అనర్హుల వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతూ నెలకు రూ.15 వేల పింఛను పొందుతున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో తొలుత సర్వే చేశారు. విజయవాడ, గుంటూరు నుంచి ప్రత్యేక వైద్య బృందాలు జిల్లాకు వచ్చి లబ్ధిదారుల ఇళ్లకెళ్లి సర్వే చేశారు. అప్పట్లో సుమారు 1,200 మందిని అనర్హులుగా గుర్తించారు. ప్రస్తుతం రూ.6 వేల పింఛన్లు పొందుతున్న వారిని ప్రాంతీయ ఆసుపత్రులకు రప్పించి స్థానిక వైద్యులతో పరీక్షలు చేస్తున్నారు. వారానికి మూడ్రోజులు పాటు ప్రక్రియ నిర్వహిస్తున్నారు. డిసెంబరు నెలాఖరు వరకు సర్వే కొనసాగనుందని డీఆర్‌డీఏ పీడీ విజయరాజు తెలిపారు.

సర్వేలో పాల్గొన్న అధికారులు, వైద్య బృందం

నకిలీ ధ్రువపత్రాలు పొంది.. వైకాపా సర్కారు హయాంలో వైకల్యం లేకపోయినా.. చాలామంది కొందరు నకిలీ ధ్రువపత్రాలు పొందారు. ఇందుకు కొందరు దళారులు, వైద్యులు ఒక్కో ధ్రువపత్రానికి రూ.20-30 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలున్నాయి. వినికిడి లోపం, మానసిక సమస్యలు, రెండు కాళ్లూ వైకల్య సమస్యలున్నట్లు ధ్రువపత్రాలు పొందారు. వీరిని వైద్య పరీక్షలకు పిలుస్తుంటే సింహభాగం రావడం లేదు. వచ్చిన వారిలో అత్యధికులు అనర్హులుగా తేలుతున్నారు. వైద్య పరీక్షలకు హాజరు కాని వారికి అధికారులు తాఖీదులు జారీ చేస్తున్నారు.

జిల్లా వివరాలిలా..

రూ.6 వేలు పింఛను పొందుతోంది	32,903
వైద్య పరీక్షలకు పిలిచింది	16,200
హాజరు కానిది	2,500
వైకల్య సమస్య ఉన్నది	10,120
అనర్హులు	3,850

కిలో పొగాకు రూ.325

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు కిలో కు రూ.325 వచ్చింది. జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రంలో శనివారం మేలు రకం పొగాకుకు ఈ ధర పలికింది. కాగా ఎన్ఎల్ఎస్‌లోని మిగిలిన జంగారెడ్డిగూడెం రెండో వేలం కేంద్రం, కొయ్యలగూడెం, దేవరపల్లి, గోపాలపురంల్లో జరిగిన వేలంలో రూ.324 ధర లభించింది. వారం రోజులుగా గ్రేడ్ 1 పొగాకు ధరల్లో పెరుగుదల మొదలైంది. రూ.290 వద్ద ప్రారంభమై క్రమంగా రూ.325 గరిష్ఠ ధరకు చేరింది.

భరించొద్దు.. భరతం పట్టు!

యువతులపై పెరుగుతున్న వేధింపులు ☛ ప్రాణాలు తీసుకుంటున్న సున్నిత మనస్కులు

☛ ఏలూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న కామవరపుకోట మండలానికి చెందిన బాలిక(18)ను అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తరచూ వేధించేవారు. ఇదేమిటని ప్రశ్నించిన ఆమె సోదరుడిపైనా దాడి చేశారు. ఆపై ఫోన్ చేసి మరీ బాలికను బెదిరించడంతో.. ఆమె ఆత్మహత్య చేసుకున్నారు.

☛ ఓ యువతిని నూజివీడు గ్రామీణ మండలానికి చెందిన యువకుడు వేధిస్తున్నాడని ఆమె తరపు బంధువులు పోలీసు స్టేషన్‌కు పిలిపించి మందలించారు. మనస్తాపానికి గురైన యువకుడు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో బాలికలు.. కళాశాలల్లో యువతులు.. పని ప్రదేశాల్లో అతివలపై వేధింపులు సాధారణమైంది. కొందరు అల్లరి మూకలు తిష్ఠ వేసి విద్యార్థినులపై అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. ప్రేమించాలంటూ వెంబడిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు సున్నిత మనస్కులు వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరోవైపు నేరానికి పాల్పడిన యువకుల జీవితాలూ కేసుల్లో ఇరుక్కుని నాశనమవుతున్నాయి.

అందుబాటులో శక్తి యాప్.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళలు, యువతులు, బాలికల రక్షణకు శక్తి యాప్ అందుబాటులోకి తెచ్చింది. శక్తి పోలీసు బృందాలు విస్తృత పెట్రోలింగ్ చేస్తున్నాయి. డ్రోన్లతో కళాశాలలు, రద్దీ ప్రదేశాలను పర్యవేక్షిస్తున్నాయి. ఆకతాయిలు ఇబ్బంది పెడితే వారికి సమాచారం ఇవ్వొచ్చు. డయల్ 112కు ఫోన్ చేస్తే పోలీసులు ఆకతాయిల భరతం పడతారు.

ఏలూరులో బాలికల రక్షణకు పెట్రోలింగ్ చేస్తున్న శక్తి బృందాలు(పాత చిత్రం)

జిల్లాలో సంవత్సరాల వారీగా యువతులు, మహిళలపై వేధింపుల కేసులిలా (ఇప్పటి వరకు)..

సంవత్సరం	యువతులు	మహిళలపై
2022	330	390
2023	290	311
2024	336	295
2025	195	149

కఠిన చర్యలు తప్పవు.. 'యువత చదువుపై దృష్టి పెట్టాలి. ఈవ్ టీజింగ్‌కు దూరంగా ఉండాలి. భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. స్పీడ్ ట్రైల్ రన్ విధానంలో కేసులు త్వరితం దర్యాప్తు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ తెలిపారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ఒంగోలు క్యాంపస్‌లోనూ బాలికలే అధికం

ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్‌లోనూ బాలికలే అధికంగా ఉన్నారు. రెండో రోజు ప్రవేశాలను రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. అధికారులు 555 మందికి కాల్ లెటర్లు పంపించారు. ఒంగోలు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య భాస్కర్ పటేల్, డీన్ అకడమిక్స్ రూపేశ్ కుమార్, ఏవో చంద్రశేఖర్‌లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రవేశాలకు 397 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 126 మంది, బాలికలు 271 మంది ఉండటం విశేషం.

భావిపౌరుల ఆరోగ్యానికి భరోసా

పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

బాలిక ఎత్తు కొలుస్తున్న వైద్యఆరోగ్య సిబ్బంది

కైకలూరు, న్యూస్‌టుడే: బావి భారత పౌరులైన విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం కేంద్రం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 18 ఏళ్లు ఉన్న విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది.

విద్యార్థులకు చేయాల్సిన వైద్య పరీక్షలపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ బృందం వారి పరిధిలోని పాఠశాలలకు వెళ్లి ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య వివరాలను సేకరిస్తారు. చిన్నపాటి సమస్యలు ఉంటే పీహెచ్‌సీ వైద్యుల వద్ద చికిత్స అందిస్తారు. అవసరం మేరకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన ఉచిత బస్సుల్లో ఏరియా, జిల్లా ఆసుపత్రులకు తరలించి సత్వరం వైద్య చికిత్స నిర్వహిస్తారు. ఇందులో ఎవరికైనా శస్త్ర చికిత్సలు అనివార్యమైతే నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ఉచితంగానే చేస్తారు.

ప్రతి విద్యార్థిని పరీక్షిస్తాం.. ప్రతి విద్యార్థికి డిసెంబరు నాటికి పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తాం. ప్రస్తుతం పాఠశాలల్లో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నాటికి పిల్లల ఎత్తు, బరువు పరీక్షలు చేస్తున్నాం. 10వ తేదీ నుంచి కంటి, రక్తహీనత, వినికిడి లోపం వంటి 44 రకాల పరీక్షలు నిర్వహిస్తాం. ముందస్తు చికిత్సతో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడటమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

- డాక్టర్ నరేంద్ర కృష్ణ, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త

జిల్లాలో ఇలా

ప్రభుత్వ పాఠశాలలు	1,840
విద్యార్థులు	1,54,800
పరీక్షలు చేసే వైద్య సిబ్బంది	1,249

పంచాయతీల పురోభివృద్ధికి కృషి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమగ్ర సమాచారాన్ని సకాలంలో అందజేసి పంచాయతీల పురోభివృద్ధికి కృషి చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సూచించారు. జడ్పీ సమావేశ మందిరంలో, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి కంప్యూటర్ ఆపరేటర్లకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పంచాయతీ స్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాధించిన పురోగతిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 2030 నాటికి లక్ష్యాలను వంద శాతం సాధించేలా చొరవ చూపాలని కోరారు.

స్థలం అమ్మకం

ఏలూరు, సత్రంపాడు, శ్రీనివాస నగర్, 534007లో అద్భుతమైన ఉత్తర ముఖం గల 400 గజాల స్థలం అమ్మకానికి కలదు.

అరుదైన అవకాశం!

H.No. 2-105 లో ఉన్న ఈ ప్రత్యేకమైన స్థలం దీర్ఘచతురస్రాకారంలో, ఉత్తర ముఖంగా ఉన్న **400 గజాల స్థలంలో 2 పడక గదుల ఇల్లుతో** పాటు ఇప్పుడు అమ్మకానికి ఉంది.

ఈ స్థలం యొక్క అసాధారణ కథ:

● **జ్ఞాన వారసత్వం:** పూర్వ కాలంలో ఈ స్థలంలో ఋషులు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ స్థలానికి ప్రశాంతమైన మరియు పవిత్రమైన aura ఉంది.

● **గొప్పవారికి పుట్టినిల్లు:** ఆశ్చర్యకరంగా, ఈ ఇంట్లోనే ముగ్గురు విశిష్ట ఆల్ ఇండియా సర్వీసెస్ (IAS, IPS, IRS) అధికారులు తమ బాల్యాన్ని, విద్యాభ్యాసాన్ని గడిపారు.

ఇది కేవలం ఒక స్థలం కాదు; ఇది విజయం, శాంతి మరియు శ్రేయస్సులకు పునాది. స్ఫూర్తినిచ్చే చరిత్రతో ఈ స్థలం నిండి ఉంది.

https://maps.app.goo.gl/KMZSLkq2ypjhPRvy9?g_st=aw

సంప్రదించండి: జె.అనసూయ, ✆ 6300819748

దారి కాస్తున్న మృత్యువు | ప్రేమ పెళ్లి వివాదం.. గ్రామ పెద్దలపై దాడి | శ్రీకాకుళం క్యాంపస్‌లో దొంగలు పడ్డారు | 8లో

కాసులిస్తే.. రాసిచ్చేయడమే!

పశ్చిమలో జోరుగా తప్పుడు రిజిస్ట్రేషన్లు

ఈనాడు - ఈటీవీ పరిశోధన

ఈనాడు డిజిటల్, భీమవరం, తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తప్పుడు రిజిస్ట్రేషన్లకు పశ్చిమ గోదావరి జిల్లా అడ్డాగా నిలుస్తోంది. కాసులిస్తే చాలు ప్రాంతాలతో సంబంధం లేకుండా, విచారణ చేయకుండా పని కానిచ్చేస్తున్నారు. ఇతరుల పేరు మీద దర్జాగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు కొందరు అధికారులు. అసలైన యజమానులకు విషయం తెలిసి పోలీసులు, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారు. తెలియకపోతే ఆ పత్రాలతోనే బ్యాంకుల్లో రూ.కోట్లలో రుణాలు తీసుకొని అదృశ్యమవుతున్నారు. కొందరు మరో అడుగు ముందుకేసి ఆస్తులను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో కొందరు లేఖర్లు, సబ్‌రిజిస్ట్రార్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం.

తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట లేఖర్లు

తాడేపల్లిగూడెం పట్టణం కడకట్లలో సర్వే నంబరు 208లోని సుమారు 300 చదరపు గజాల ప్రభుత్వ స్థలం గతంలో అన్యాక్రాంతమైంది. ఈ స్థలానికి సంబంధించి తప్పుడు పత్రాలు, వీలునామాలను సృష్టించి స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ మాజీ నేత సేల్ డీడ్‌పై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మున్సిపాలిటీ అనుమతులు పొందకుండా ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయం నిర్మించి అద్దెకు ఇచ్చారు. దీనిపై స్థానికులు కొంతమంది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడంతో అసలు విషయం బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు పురపాలక అధికారులు గతంలో భవనాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారే తప్ప ఇప్పటి వరకు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేకపోయారు. తప్పుడు రిజిస్ట్రేషన్ల మీద విచారణ కొనసాగుతోందని డీఆర్ శ్రీనివాసరావు తెలిపారు.

ఎలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.. కృష్ణా జిల్లా చిన్న గొల్లపాలెంలో మాకు సుమారు 32 ఎకరాల సాగు భూమి ఉంది. కొందరు మాకు తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి మొగల్తూరు, ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వేరొకరి పేరుమీద రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. అడంగల్, పాస్ పుస్తకాలు మా పేరు మీద ఉన్నప్పటికీ ఎలా జరుగుతున్నాయో అర్థంకావడం లేదు. దీనిపై ఫిర్యాదు చేశాం. **- ఏలూరి రంగబాబు**

మా ప్రమేయం లేకుండానే.. కలిదిండి మండలం పడమటిపాలెం పరిధిలో తొమ్మిది సెంట్ల స్థలాన్ని కొందరు మా ప్రమేయం లేకుండానే ఇతరుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసీల్దార్ దస్తావేజులు పరిశీలించి ఎండార్సుమెంటు ఇచ్చారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేయకపోవడంతో ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నా. **- కూరెళ్ల రాజకుమార్**

10న తల్లిదండ్రుల సమావేశాలు: కలెక్టర్

వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10న మెగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2,368 ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలల్లో వీటిని నిర్వహించాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాల్లో 35,920 మంది పాల్గొంటారన్నారు. తొలుత విద్యార్థులతో రూపొందించిన ఆహ్వాన పత్రాలతో అతిథులను ఆహ్వానిస్తారన్నారు. విద్యా సంస్థల్లో అమ్మ పేరుతో 1,64,170 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. విద్యా ప్రగతి, సామాజిక ప్రవర్తన తదితరాలపై చర్చిస్తారన్నారు. మానసిక ఆరోగ్యం, సైబర్ క్రైమ్‌పై అవగాహన, మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాలపై సెషన్లు ఉంటాయన్నారు. బడి బయట బాలలను పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

'మీ కోసం' రేపు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం 'మీ కోసం' నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. మండల, డివిజన్, పురపాలక కార్యాలయాల్లోనూ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు సమీప కార్యాలయాల్లో వినతులు అందజేయవచ్చని, ఇంటి నుంచే ఆన్‌లైన్ విధానంలో https://meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కురిసెను చిరుజల్లు.. విరిసెను వెదజల్లు

కలిదిండి, చాట్రాయి, న్యూస్‌టుడే: ఆక్వా రైతులను కలవరపెడుతున్న వాతావరణం వరి సాగుదారులను మురిపిస్తోంది. ఖరీఫ్ ప్రారంభంలో నీరు లేక పొలాలు బీటలు తీశాయి. కాస్త తడి ఉంటే విత్తనాలు వేద్దామని ఎదురు చూసి.. భంగ పడిన రైతులకు ఇకపై ఆ కష్టం తప్పింది. ప్రస్తుతం చిరుజల్లులు కురుస్తుండడంతో వెద సాగుపై ఆసక్తి చూపారు.

జిల్లాలో 2.20 లక్షల ఎకరాల్లో వరి పండిస్తుండగా, 30 వేల ఎకరాలు వెదజల్లు పద్ధతిలో సాగు చేస్తున్నారు. అత్యధికంగా చింతలపూడి, ముదినేపల్లి, మండవల్లి, పెదపాడు మండలాల్లో ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు.

కలుపు సమస్య.. సాగుకు ఎక్కువ మంది కూలీలతో పని ఉండదు. యాజమాన్య పద్ధతులను అనుసరించి పొలంలో విత్తనాలు చల్లితే చాలు. మొలకలు వచ్చి.. మొక్క తయారవుతుంది. సమయం ఆదా అవుతుంది. కలుపు సమస్య ఒక్కటే అధికంగా ఉంటుంది. దీనిని తొలి నుంచి అదుపు చేసుకోగలిగితే ఖర్చు గణనీయంగా తగ్గించుకోవచ్చు.

అనుకూల వాతావరణంలో వరి సాగు

ఖర్చు.. కొరత.. మామూలు పద్ధతిలో అయితే పొలంలో విత్తనాలు చల్లిన తర్వాత నారు తీయడం, నాట్లు వేయడం చాలా పెద్ద పని. దీనికి అధిక సంఖ్యలో కూలీలు అవసరం ఉంటుంది. దీంతో అదనపు ఖర్చులవుతున్నాయి. ఆ మేరకు పంట దిగుబడులు రాకపోవడం, మద్దతు ధర లభించక పోవడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు.

ఏలూరు జిల్లా : వెదజల్లు పద్ధతిలో సాగు ఇలా..(ఎకరాల్లో)

మొత్తం విస్తీర్ణం	2,22,348
వెదజల్లు	41,957

ఎకరాకు రూ.4 వేలు ఆదా.. ప్రస్తుత వాతావరణం వరి సాగుకు అనుకూలంగా ఉంది. వెదజల్లు పద్ధతిలో ఎకరాకు గరిష్ఠంగా రూ.4 వేలు ఆదా అవుతుంది. తొలి 30 రోజుల్లో కలుపు నివారణ చర్యలు జాగ్రత్తగా పాటిస్తే ఈ పద్ధతిలో సాగు లాభసాటిగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా తెలిపారు.

SIR C R REDDY COLLEGE OF ENGINEERING (Autonomous) - Eluru

ESTD: 1989

Approved by AICTE & Permanently affiliated to JNTUK, Kakinada

COLLEGE CODE: CRRE

100% PLACEMENTS for all eligible students

ACCREDITED WITH GRADE A NAAC

మీ బంగారు భవిష్యత్‌కు భరోసానిచ్చే సంస్థ

NATIONAL BOARD OF ACCREDITATION - NBA - ACCREDITED BY - CSE, IT ECE, MECH, EEE

36 YEARS OF ACADEMIC EXCELLENCE

విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కాలేజ్ క్యాంపస్‌లో కలదు. కేవలం రూ. 60,000/–తో సంవత్సరమునకు హాస్టల్ & మెస్ సౌకర్యము కల్పించబడును. మరే ఇతర ఛార్జీలు ఉండవు.

EEE, MECH మరియు CIVIL బ్రాంచిలలోగల మేనేజ్‌మెంట్ సీట్స్‌లో 40%* స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు

విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా జిమ్ సౌకర్యం. దూరప్రాంతాల వారికి బస్సు సౌకర్యం కలదు

COURSES OFFERED

EAPCET B.Tech

CODE	BRANCH NAME
CSE	Computer Science & Engineering
CAD	CSE (Artificial Intelligence & Data Science)
CSM	CSE (Artificial Intelligence & Machine Learning)
CSC	CSE (Cyber Security)
INF	Information Technology
ECE	Electronics & Communication Engineering
EEE	Electrical & Electronics Engineering
MEC	Mechanical Engineering
CIV	Civil Engineering

M.Tech / MBA

Master of Business Administration

M.Tech (CSE-CST, ECE-VLSI, EEE-PSA, Mech-MD)

సర్ సి.ఆర్.ఆర్. విద్యా సంస్థలు 1945లో స్థాపించబడి అత్యుత్తమ విద్యను అందిస్తున్నవి

www.sircrrengg.ac.in ✆ 9493830840, 8985384116, 8688049448, 8688841877

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

2002 మోడల్, రాజమండ్రి డాక్టర్ గారి Alto A/c మంచి రన్నింగ్ కండిషన్‌తో ఉన్న కారు అమ్మకం. ✆ 98492 12683, 0883-2426164.

మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న AL 3518, 12 టైర్స్ గల లారీలు రెండు అమ్మబడును. ✆ 81061 43295.

BUSINESS SERVICES

BUSINESS OFFER

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజినీరింగ్, వాస్తు మరియు ఇంజినీరింగ్ నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. సెల్: 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇన్‌స్టిట్యూట్, విజయవాడ. డా॥ టి.రామకృష్ణ. ✆ 98482 42880.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. 9901344969 (Whatsapp).

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం, 5 సం॥ల గ్యారంటీతో ★ వాసనలేని ★మరకలు పడని బేయర్ కెమికల్స్ తో ★చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ గుడి దగ్గర 40 గజాలలో గెస్ట్‌హౌస్, గుండుగొలను, ఏలూరు, వట్లూరు దగ్గర 170 గజాలలో బిల్డింగ్స్, సైట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 99089 14444.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెంగళాయపాలెం, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

RRR కన్‌స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

FLAT FOR SALE

ద్వారకాతిరుమల కొండపైన SSN గోల్డెన్‌సిటి నందు అతి తక్కువ రేటుకు 100 గజాలలో బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో ప్లాట్స్, బిల్డింగ్స్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99089 14444.

ఏలూరు- N.R. పేట, చైతన్య కాలేజ్‌కు ఎదురుగా సాయి వాసుదేవ అపార్ట్‌మెంట్‌లో 3BHK ఫ్లాట్ 1350 sft. కార్ పార్కింగ్ గలది అమ్మకము. సెల్: 94902 89999.

ఏలూరు- పడమర లాకులు దగ్గర సన్ సిటీ అపార్ట్‌మెంట్‌లో 2BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని వసతులు గలవి అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆ 98481 55444.

ఏలూరు- RR పేట ఎలైట్ క్యాసిల్ అపార్ట్‌మెంటులోని 4th ఫ్లోర్‌లో 3BHK ఫ్లాట్ అమ్మబడును. Contact: 94405 96051, 98858 12369.

ఏలూరు పెద్దరైల్వే స్టేషన్‌కు దగ్గరలో కోడేలు నందు శ్రీదుర్గా రెసిడెన్సీలో ఫ్లాట్ నెం: 104 డబుల్ బెడ్‌రూమ్, హాలు, వంటగది అమ్మబడును. ✆ 94417 51778.

2 BHK 1100 Sft W/F పెదఅమారం సర్రాజు అపార్ట్‌మెంట్స్ భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ రోడ్, కవర్డ్‌పోర్చ్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. Ct: 9849686770, 9299204202.

ఏలూరు ఆశ్రం హాస్పటల్ దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో మహీ మేన్షన్‌లో 2BHK, 1300SFT నిర్మాణములో ఉన్న అపార్ట్‌మెంట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 94401 88188, 95539 66666.

RJY, హుకుంపేట, రామకృష్ణనగర్‌లో నూతన గ్రూప్ హౌస్ నందు నాలుగు 2BHK ఫ్లాట్స్ అమ్మకం. హౌసింగ్‌లోన్ మరియు 5,00,000 పర్సనల్ లోన్ ఇప్పించబడును. ✆ 90002 54511.

టి.పి.గూడెం H.B. కాలనీ సాయి శ్రీనివాస రెసిడెన్సీ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 1000 SFT 2BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ Rs. 25 లక్షలకే అమ్మబడును. సంప్రదించండి. ✆ 77948 99666.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

ఏలూరు అశోక్‌నగర్ బ్రిడ్జ్ ఎదురుగా HDFC BANK పక్కన 73 గజాలు 2 అంతస్తుల కమర్షియల్ షాప్, ఇల్లు అమ్మకానికి కలదు. సత్రంపాడు నెహ్రూకాలనీలో 1100 గజాలు మొత్తం కానీ విడిగా కానీ కలదు. వివరాలకు ఓనర్: ✆ 77386 74312.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించుచున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేసివి అమ్మకం. ✆ 95535 11126.

పాలకొల్లు మం. బగ్గేశ్వరం సొసైటీ వద్దగల 5.5 సెంట్లు స్థలంలో రెండు అంతస్తుల భవనం 10+10 గదులతో అమ్మబడును. కాంటాక్ట్: 90102 33749.

వట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో న్యూ MIG 4, 240 గజములు ఉత్తర ఫేసులో ఉన్న ఇల్లు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆98719 90081 - LIG II 17 లో 110 గజముల అన్ని వసతులతో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 94901 74040.

ఏలూరు- పత్తేబాద సౌత్ ఇండియా దగ్గర మరకావారి వీధిలో 278 గ॥లు స్థలంలో ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: 94414 11080.

LAND FOR SALE

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

★ ★రాజధాని అమరావతికి 90 కి॥మీ॥లోపు వినుకొండలో 1+2 బెనిఫిట్‌లో రిసార్ట్ డెవలప్‌మెంట్‌తో చ॥గ॥ రూ.800/- లోపు & ఎ॥ రూ.38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. ✆ 92462 16550.

ఏలూరు కార్పొరేషన్ పరిధిలో శివనగర్‌లో SMR శ్రీనిలయం పక్కన 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ✆ 90598 41369, 94933 17174.

కొయ్యలగూడెం మం॥ రాజవరం గ్రామం రోడ్‌కు చేర్చి, పరిశ్రమలకు, కోళ్ళ ఫారమ్‌లకు అనువైన ఎ॥ 4.70 సెం॥ భూమి అమ్మకం (మరియు) ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో నిమ్మతోట, మామిడితోట ఎ॥ 11.50 సెం॥ అమ్మకము. Cont: 80743 23063, 82477 90926.

పొలం అమ్మకం

తూ॥గో॥ జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం నందు తారు రోడ్డుకు చేర్చి 5 ఎకరముల ఏకచెక్కగా, 1 ఎకరం 35 సెంట్లు వ్యవసాయ పొలం అమ్మకమునకు కలదు.
Cont: 94901 88815, 93902 19275

PLOT FOR SALE

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

ఏలూరు- కొత్త పేట దాసరివారి వీధిలో 158 చ॥గ॥ స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

జంగారెడ్డిగూడెం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర డా॥ వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వున్న లోటస్ లే అవుట్ నందు ప్లాట్లు, ఇల్లు అమ్మకము. ✆ 90304 07666.

ఏలూరు విద్యానగర్ సాయిబాబా గుడి దగ్గర తూర్పు, ఉత్తరం కార్నర్ బిట్టు 100 చ॥గ॥ స్థలము అమ్మకము. సెల్: 77027 73330.

జంగారెడ్డిగూడెంలో పామ్‌వుడ్స్ విల్లాస్ దగ్గరలో 4 సెంట్ల భూమి అమ్మకమునకు కలదు. ఈస్ట్ ఫేసింగ్ ల్యాండ్. సెల్: 96523 36669.

తాడేపల్లిగూడెం NIT దగ్గరలో పెట్రోల్ బంక్ ఎదురుగా మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 788 గ॥లు స్థలం అమ్మకం. డైరెక్ట్ పార్టీ Cont: 90000 04093.

ద్వారకాతిరుమల సత్తిగూడెం రోడ్‌లో యాదవ కళ్యాణ మండపం దగ్గరలో 217 గ॥లు (35x56) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98852 02326.

ఏలూరు- వట్లూరు ఎల్లారెడ్డి వెంచర్ LP 6/97లో ప్లాట్ నెం. 349 (36x55) 220 గ॥లు, వెంకటాపురం ఏలూరు బ్లాక్ II LP 83/86 ప్లాట్ నెం. 17, 257 గ॥లు, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 540 గ॥లు, పంపుల చెరువుకి వెనుక ఉత్తరం 167 గ॥లు అమ్మకము. ✆ 94404 02257.

తాడేపల్లిగూడెం యాగర్లపల్లి కరెంట్ ఆఫీసు దగ్గరలో 600 చ॥గ॥ మరియు 200 చ॥గ॥ తూర్పుఫేసింగ్ స్థలం అమ్మకం. సంప్ర: ✆ 99895 15392, 98498 49363.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

భీమవరం బ్యాంక్ కాలనీలో 10 సెంట్లు G.T.P కాలేజ్ దగ్గర 5 సెంట్లు స్థలములు 5 (మున్సిపల్ లే అవుట్ పర్మిషన్ గల) అమ్మకమునకు కలవు. ✆ 98494 57447.

తాడేపల్లిగూడెం దగ్గర పెదతాడేపల్లిలో తూర్పు, పడమర ఫేసింగ్‌లు కలిగిన 320 చ॥గ॥, రామన్నగూడెంలో 411 చ॥గ॥ స్థలములు అమ్మకం. సంప్ర: 79939 16039, 79974 00450.

తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ LIG 1-217 ఫ్లాట్ తూర్పు, దక్షిణ ఫేసింగ్ గలది. అమ్మకమునకు కలదు. Cont: 99667 92111.

అమరావతి రాజధానిలో 1000 గ॥|జ ఫ్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

LEASE/ RENT

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

TO LET

భీమవరం- ఉండి రోడ్‌లో టయోటా కార్ల షోరూమ్ దగ్గరలో ఇండ్లకు, షాపులకు, గోడౌన్లకు అనువైన బిల్డింగ్ అద్దెకు సంప్ర: ✆ 96762 00555.

భీమవరం అతి దగ్గర్లో పాలకోడేరు శ్రీరామ్‌నగర్‌లో 2 బెడ్‌రూమ్ హాలు, కిచెన్ అద్దెకు కలదు. సెల్: 98667 34566.

COMMERCIAL

TO-LET

ఏలూరు శంకర మఠం తోటస్ కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్ 2500 sft, 2nd ఫ్లోర్ 2500 sft, గ్రౌండ్ ఫ్లోర్ 1500 sft ఆఫీసులకు/ వ్యాపారములకు అద్దెకు ఇవ్వబడును.
Cont: 94412 15252

ఏలూరు కర్రల వంతెన వద్ద 1000 చ॥అ॥ షాపు, పవర్‌పేట బులుసు వారి వీధిలో తూర్పు, ఉత్తర రోడ్డు గల గోకుల్ భవన్‌లో కమర్షియల్ 1200 చ॥అ॥ 1st ఫ్లోర్ 3BHK రెసిడెన్సీ అద్దెకు కలవు. ✆ 98485 37295.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

JOBS

Wanted Electrical Engineers Qualified By B.Tech/ Diploma/ ITI Electrical Engineering. Exp: 0 - 10 Years. Place of Work: East & West Godavari Districts. Attractive Salary. ✆ 79950 50571 or Send Resume to hr@gvsprojectspvtltd.com

WANTED Qualified Teachers to teach 6th to 10th in E.M. for Social, Telugu, Hindi, English. Cont: Sri Vidyaniketan (EM) High School, Chinakapavaram, Cont: 96031 80118, 94410 09848.

Wanted experience & qualified teacher to teach all Subjects for all Classes. GNANA JYOTHI VIDYAMANDIR, Ameenapet, Eluru ✆ 94943 93746.

Wanted teachers of Physical Science, Maths for Classes 6th to 10th. Contact or Send resume through Whatsapp: 98853 47949. Vijaya E.M. School, Penumantra, W.G.Dt.

Cherukuri Group, Walk-in-Interview for Managers Exp. 2-4 Yrs, for Accountants Exp. 0-2 Yrs. Qua-B.Com/M.Com & MBA- for Marketing Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60 K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

అభినయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి. టాటా సోలార్ నందు పనిచేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont: 94924 44555.

ఏలూరులో GSR ఇంటర్‌నెట్ కాల్ సెంటర్‌లో వర్క్ చేయుటకు టెలికాలర్స్ లేడీ స్టాఫ్ కావలెను. సంప్రదించండి. సెల్: 90000 00085.

ఏలూరులో ప్రముఖ కంప్యూటర్ షాప్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం గల లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్. ✆ 89190 10820.

ఏలూరులో చేయుటకు CCTV టెక్నీషియన్ 1, HP & CANON ప్రింటర్స్ మెకానిక్ 1, ఫ్రెషర్స్ & అనుభవము కలిగిన వారు కావలెను. Global కంప్యూటర్స్ @ Eluru. ✆ 94401 81660.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

ఎవిఆర్ బజాజ్ త్రీ వీలర్ ఆటో షోరూం, భీమవరం, ఆకివీడు, చేబ్రోలు, నిడమర్రు, గణపవరం, కాళ్ళ, పాలకొల్లు, మార్టేరు, నల్లజెర్ల, తాడేపల్లి గూడెం, నిడదవోలు, అత్తిలి, నరసాపురం, మొగల్తూరు నందు పనిచేయుటకు ఇంటర్ చదివిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, టూ వీలర్ తప్పనిసరి, త్రీ వీలర్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Cont: 88866 31234, 97014 95202

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

పాలిటెక్నిక్/ ఇంజినీరింగ్ నందు మెకానికల్ చదివిన అభ్యర్థులు ఐ.టి.ఐ స్టూడెంట్స్‌కు క్లాసులు చెప్పుటకు కావలెను. శ్రీ రాఘవేంద్ర ఐ.టి.ఐ, ఉండి రోడ్డు, భీమవరం - 2. కాంటాక్ట్: 95503 66990.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ- జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

ప్రముఖ SML ISUZU జయలక్ష్మి మోటర్స్ ఏలూరు నందు సర్వీస్ ఎడ్వైజర్స్, మెకానిక్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. ✆ 94405 80868.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

DTP ఆపరేటర్ కావలెను. ఇంటర్/ డిగ్రీ జీతం: 10,000 to 12000. ఏలూరు, కొత్తపేట 12 పంపుల సెంటర్ వారికి ప్రాధాన్యత. సెల్: 75696 56849.

ప్రముఖ మిని ఇండస్ట్రి నందు మంచి అనుభవం గల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాప్, కోరల్‌డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్ కావలెను. ✆ 62814 11170, 92467 84150.

తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలలో పీడాల్ ఆయిల్స్‌ను మార్కెట్ చేయుటకు ఏదైనా ఇంజిన్ ఆయిల్స్ రంగంలో పనిచేసిన అనుభవం కలిగిన వారు కావలెను. మంచి జీతం, బేటా, పెట్రోల్ అలవెన్స్, ESI, PF, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, గ్రూప్ గ్రాట్యూటీ, ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ: 07-07-2025 ఉ॥ 10.00 నుండి సా॥ 4.00 వరకు. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, భాగ్యలక్ష్మిపేట, తాడేపల్లిగూడెం. సెల్: 80085 77055, 94401 56633.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

హైదరాబాద్ Sweet Shop లో పని చేయుటకు మెయిన్ & అసిస్టెంట్ వంట మాస్టర్, బొబ్బట్లు మాస్టర్ కావలెను. మంచి జీతం. Ph no. 9418567789

మిడిల్ స్కూల్ ఇంగ్లీష్ (3rd to 7th క్లాస్), PET లు, బ్లాక్ ఇంచార్జ్‌లు, టీచర్లు కావలెను. శ్రీశ్రీ స్కూల్, శ్రీరామ్ నగర్ 10 వ రోడ్, ఏలూరు. సెల్: 94412 34626, 08812- 244084.

తణుకులో 3200 Ryoby ఆఫ్‌సెట్ మిషన్ ఆపరేట్ చేయుటకు ఆపరేటర్ కావలెను. సెల్: 94414 80777.

కరీంనగర్ జిల్లా, వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

పాలకొల్లులో ప్రముఖ Showroom లో పనిచేయుటకు Managers , Sales Mans. M/F కావలెను. Timings 10AM to 10PM. ✆ 99634 62022.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

WANTED
Anantha Enterprises
Godrej Dealer
ITI or Degree /Technician Salary Rs. 12,000/- + Store Incharge Girls 10th or Inter - Salary Rs.8,000/- + Room Provided.
Places: Eluru, Vijayawada, Vishakapatnam
Cell: 93965 69579

IMMEDIATE HIRING- US-BASED COMPANY
Location: Tadepalligudem, West Godavari Dist., Andhra Pradesh.
Work Timings: US Shifts
Required Qualifications: Good Communication skills
Educational Background: MBA, M.Com, BBA, B.Com, B.Tech, Knowledge on Accounting, Marketing Skills,
Local Candidates Preferred
Interview Dates: 7th & 8th July
Venue: Venkateswara nagar, Sasi College Road, Tadepalligudem- 534 101
Contact:
SUMMER SOLUTIONS Pvt. Ltd.
89196 10998, 97049 39899

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

మిరప విత్తు కొనలేం.. నాటలేం

సంక్షోభంతో గణనీయంగా తగ్గిన సాగు

కుక్కునూరు, న్యూస్‌టుడే: రెండేళ్లుగా మిర్చి సంక్షోభంతో ఈ ఏడాది ఆ పంట సాగు గణనీయంగా తగ్గిపోయింది. సన్న, చిన్నకారు రైతులు మిర్చిసాగు అంటే భయపడిపోతున్నారు. గత రెండేళ్లుగా ధర గణనీయంగా పడిపోవటంతో, రైతులు పీకలలోతు అప్పుల్లో కూరుకుపోయారు. ఇప్పటికీ శీతల గిడ్డంగుల నిండా ఆ పంట నిల్వలు ఉండటంతో ఈ ఏడాది కూడా ధర ఉండదనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో రైతులు ఆ పంటసాగుకు విరామం ప్రకటిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మిరప విత్తనాలు కొనే రైతు కరవయ్యాడు.

భారీగా విత్తన ఉత్పత్తులు.. మిర్చి విత్తనాలకు ఎప్పుడూ విపరీతమైన గిరాకీ. కొన్ని రకాల విత్తనాలకైతే ఏప్రిల్ నెల నుంచే రైతులు ముందస్తు అడ్వాన్స్‌లు చెల్లించి, బుక్ చేసుకునేవారు. కిలో విత్తనం ధర రూ.లక్ష పలికే రకాలు కూడా ఉన్నాయి. గిరాకీ బట్టి కంపెనీలు కూడా ధర పెంచుతూ వెళ్లేవి. ఇక చిల్లర మార్కెట్లో వ్యాపారులు రైతులు నుంచి వచ్చే గిరాకీని బట్టి, కృత్రిమ కొరత సృష్టించి, నల్లబజారులో అమ్మిన దాఖలాలు ఉన్నాయి. అలా ఒక వెలుగు వెలిగిన మిరప విత్తనాన్ని నేడు కొనే రైతు కరవయ్యాడు. అయితే ఈ ఏడాది కూడా ఆయా కంపెనీలు పెద్దఎత్తున విత్తనాలు ఉత్పత్తి చేశాయి. వాటిని మార్కెట్లో ప్రవేశపెట్టినా, ఎక్కడా అమ్మకాలు జరగటం లేదు. జులై నెల వచ్చినా, 10శాతం అమ్మకాలు కూడా జరగటం లేదని వ్యాపారులు చెబుతున్నారు. పరిస్థితి బాగుంటే ఏప్రిల్, మే నెలల్లోనే వాటి అమ్మకాలు పూర్తయ్యేవి. ఈ ఏడాది జూన్ దాటినా ఎక్కడా నారుమళ్లు పోసిన దాఖలాలు లేవు. కార్పొరేట్ స్థాయిలో షేడ్‌నెట్ల కింద నారు పెంచే వ్యాపారులు కూడా ఇప్పటివరకూ ఒక కిలో విత్తనం కొనే వాతావరణం కనిపించటం లేదు.

ఆకట్టుకునేందుకు.. విత్తనం ప్యాకెట్టు కొని దానిపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దర ఖాస్తు నింపి లక్కీడ్రాలో పాల్గొనాలని విత్తన కంపెనీలు ప్రచారం చేస్తున్నాయి. ఆఫర్ల కోసం రూ.లక్షలు పెట్టుబడి పెట్టి ఎక్కడ మోసపోవాలా.. అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

కుదుటపడుతున్న బాలుర ఆరోగ్యం

పోలవరం, న్యూస్‌టుడే: మలేరియా బారిన పడిన చేగొండపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం కుదుటపడుతోందని ఎల్ఎన్డీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నిఖిల్ తెలిపారు. పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మరో ఇద్దరు బాలురు చికిత్స పొందుతున్నారని, వారిని డిశ్చార్జి చేయనున్నట్లు అక్కడి వైద్యులు తెలిపారని నిఖిల్ పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న వారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలను జిల్లా మలేరియా నియంత్రణ అధికారి ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. మిగిలిన విద్యార్థులకు మలేరియా సోకకుండా నియంత్రణ చర్యలు తీసుకున్నామని, గ్రామంలో శానిటేషన్ కార్యక్రమం చేపట్టి బ్లీచింగ్ చల్లించడంతో పాటు దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జవాబు పత్రాలు విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షలు రాసి.. మార్కుల పునఃగణన, పునఃపరిశీలనకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జవాబు పత్రాలు విడుదల చేసినట్లు డీఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. పాఠశాల లాగిన్‌లో పత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు జవాబు పత్రాలను ప్రింట్ తీసి విద్యార్థులకు ఇవ్వాలని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

బడుల్లో ప్రవేశాల పెంపునకు కృషి

అధికారులతో సమీక్షిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'నేను బడికి పోతా'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో మాధ్యమిక విద్యపై శనివారం జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. పాఠశాలల ప్రారంభ వారంలో హాజరు పరిస్థితి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌లు, తదితర విద్యా సామగ్రి పంపిణీ ప్రగతిపై సమీక్షించారు. కొన్ని మండలాల్లో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ ఆలస్యమైందని, ఆ ప్రక్రియను త్వరితం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యమైన, పరిశుభ్ర వాతావరణంపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల వివరాలు సమీక్షించి, తాత్కాలిక భర్తీకి చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

8 నుంచి సీజీఆర్ఎఫ్ సదస్సులు

విశాఖపట్నం(గురుద్వారా), న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విశాఖపట్నం, ఏలూరు, తూర్పుగోదావరి సర్కిళ్లలో ఈనెల 8 నుంచి విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) సదస్సులు నిర్వహిస్తున్నట్లు వేదిక ఛైర్‌పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ తెలిపారు. 27న జంగారెడ్డిగూడెం డివిజన్ జీలుగుమిల్లి సెక్షన్ కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సదస్సులు ఉంటాయన్నారు. వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్తు హెచ్చు, తగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసులో జాప్యం, పేరు మార్పిడి, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర సమస్యలపై ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం: ఉపాధ్యాయులకు వివిధ రకాల బాధ్యతలు అప్పగించి ఒత్తిడికి గురిచేయడం తగదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర పేర్కొన్నారు. ఈ నెల 10న నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాల్లో విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై చర్చించాలన్నారు. ఇందుకు భిన్నంగా రకరకాల కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆటల పోటీలు నిర్వహించాలని, వాటిని వీడియో తీసి అప్‌లోడ్ చేయాలంటూ రకరకాల బోధనేతర పనులు అప్పగించడం ఏంటని ప్రశ్నించారు. వీటి నిర్వహణకు విటినెస్ అధికారులను సైతం ఉపాధ్యాయులే నియమించుకొని రిజిస్టరు చేయాలంటూ సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుడు ఉత్తర్వులివ్వడం సహేతుకం కాదన్నారు. ఈ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు.

కువైట్‌లో ఉద్యోగావకాశాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యాన కువైట్‌లోని నిర్మాణ రంగంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ కార్యనిర్వాహక సంచాలకుడు మనోహర్ తెలిపారు. సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, సీలింగ్ వర్క్స్‌లో ఐటీఐ డిప్లొమో కలిగి, 3 నుంచి 5 ఏళ్ల అనుభవమున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికయ్యే వారికి నెలకు రూ.56-70 వేలు జీతం ఇస్తారన్నారు. వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయం, నివాసం తదితరాలను కంపెనీ ప్రతినిధులు చూసుకుంటారన్నారు. ఔత్సాహికులు https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 99888 53335 నంబరును సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అదానీ ఒప్పందం రద్దు చేయాలి: సీపీఐ

సభకు హాజరైన నాయకులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల ఉపసంహరణకు మరో ఉద్యమం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. చింతలపూడిలో శనివారం జరిగిన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల పరిహారాన్ని ఇవ్వకుండా ఉండేందుకే ప్రాజెక్టు ఎత్తు తగ్గించారన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. నాయకులు అక్కినేని వనజ, డేగా ప్రభాకర్, కృష్ణచైతన్య పాల్గొన్నారు.

పంట రుణాలు కేటాయించండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ వార్షిక రుణ ప్రణాళికలో కౌలు రైతుల పంట రుణాలకు రూ.2 వేలు కోట్లు కేటాయించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. అన్నేభవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా బ్యాంకర్లు విడుదల చేసిన వార్షిక వ్యవసాయ పంట రుణ ప్రణాళికలో రూ.8,396 కోట్లు పంట రుణాలుగా ఇస్తున్నట్లు ప్రకటించాయన్నారు. నూటికి 70 శాతం భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని మాత్రమే చెప్పారని, ఎక్కడా నిర్దిష్ట కేటాయింపులు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

(రూల్ 8(3) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము [illegible] ELRUBTF1610100001 [illegible] రూ.71,39,504/- [illegible] తొమ్మిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.25-05-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు మచిలీపట్నం వద్ద గౌరవనీయ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ వారు ఆమోదించిన Crl.M.P.No. 95 of 2025 on.24.03.2025 లోని ఉత్తర్వుల ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14 అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 01-07-2025**న భౌతికంగా స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ అస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.71,39,504/-** (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

శ్రీమతి బొప్పన ధనలక్ష్మి & శ్రీమతి బొప్పన రాణి గార్లకు చెందిన స్థిరాస్తి షెడ్యూలు

ఐటమ్ నెం.1: (డాక్యుమెంట్ నెం.1353/2012 ప్రకారం శ్రీమతి బొప్పన ధనలక్ష్మి, భర్త: బి. శివ కుమార్ గారి పేరున కలదు): కృష్ణాజిల్లా, కైకలూరు సబ్-డిస్ట్రిక్ట్, కైకలూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో ఆర్.ఎస్.నెం.325/4 లోని ఎ.1.60 సెంట్లు మొత్తంలో పడమర వైపు ఎ.0.80 సెంట్లు, దీనిలో 1263 చ॥గ॥లు విస్తీర్ణం, దీనిలో 580.5 చ॥గ॥లు విస్తీర్ణం, దీనిలో దక్షిణం వైపు 145.125 చ॥గ॥లు లేదా 121 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం డి.నెం.4-192 దగ్గర కలదు. కొలతలు మరియు హద్దులు: **తూర్పు :** యక్కలి నరసింహారావు మొ॥ వారి స్థలం - 23.75 అ॥లు, **దక్షిణం :** ఉలిసి సునీత గారి స్థలం - 55.00 అ॥లు, **పడమర :** 6.3 వెడల్పు గల ఉమ్మడి దారి స్థలం - 23.75 అ॥లు, **ఉత్తరం:** బొప్పన రాణి గారికి అమ్మిన ఆస్తి - 55.00 అ॥లు.,

ఐటమ్ నెం.2: (డాక్యుమెంట్ నెం.1355/2012 ప్రకారం శ్రీమతి బొప్పన రాణి, భర్త: బి. సాంబశివ రావు గారి పేరున కలదు): కృష్ణాజిల్లా, కైకలూరు సబ్-డిస్ట్రిక్ట్, కైకలూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో ఆర్.ఎస్.నెం.325/4 లోని ఎ.1.60 సెంట్లు మొత్తంలో పడమర వైపు ఎ.0.80 సెంట్లు, దీనిలో 1263 చ॥గ॥లు విస్తీర్ణం, దీనిలో 580.5 చ॥గ॥లు విస్తీర్ణం, దీని మధ్యలో 145.125 చ॥గ॥లు లేదా 121 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం డి.నెం.4-192 దగ్గర కలదు. కొలతలు మరియు హద్దులు: **తూర్పు :** యక్కలి నరసింహారావు మొ॥ వారి స్థలం - 23.75 అ॥లు, **దక్షిణం :** బొప్పన ధనలక్ష్మి గారికి అమ్మిన ఆస్తి - 55.00 అ॥లు, **పడమర :** 6.3 వెడల్పు గల ఉమ్మడి దారి స్థలం - 23.75 అ॥లు, **ఉత్తరం:** ఎ.ఎస్. త్రిమూర్తులు గారికి అమ్మిన ఆస్తి - 55.00 అ॥లు.,

ప్రదేశం : ఏలూరు
తేది : 01-07-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008 ఎపి, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను [illegible] "అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ [illegible] తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు [illegible]

ఇ-వేలం తేది & సమయం: 28.07.2025, మ॥ 02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 ని[illegible]) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.07.2025, సా॥ 4.00 గం.ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ [illegible] RTGS/NEFT ద్వారా తేది: 25.07.2025, సా॥ 4.00 గం.ల లోపు [illegible]

ఋణగ్రహీత / హామీదారుల & బ్రాంచ్ వివరాలు	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరాలు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
[illegible]	రూ. 87.50 లక్షలు	[illegible]	రూ. 36.25 లక్షలు	రూ. 3.63 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.07.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు. [illegible] www.canarabank.com [illegible] ఫోన్: 8331011695

[illegible]

తేది: 05.07.2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు



* పునరుద్ధరించిన జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ) అధిపతిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ తన జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్ నిర్మించింది.) జ: అలోక్ జోషీ (RAW మాజీ అధిపతి)
* ఏ ప్రమాదకరమైన పురుగుమందును ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల నిషేధించడంపై భారత్ వ్యతిరేకత వ్యక్తం చేసింది? (ఇటీవల జెనీవాలో జరిగిన బీఆర్ఎస్ (బాసెల్, రోటర్‌డామ్, స్టాక్‌హోమ్) కన్వెన్షన్స్ సమావేశాల్లో ఈ పురుగు మందును నిషేధించాలని అనేక దేశాలు వాదించాయి.) జ: క్లోర్‌పైరిఫోస్
* కేర్ ఎడ్జ్ రేటింగ్స్ స్టేట్ ర్యాంకింగ్ 2025లో ఏ మూడు రాష్ట్రాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి? జ: మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక
* అటవీ సంరక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా ఏ రాష్ట్రం ఏఐ ఆధారిత రియల్-టైమ్ ఫారెస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది? జ: మధ్యప్రదేశ్
* ఏ రోజు నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోవడానికి ఆధార్ ఆధారిత ఓటీపీని తప్పనిసరి చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది? జ: 2025, జులై 15

మరింత సమాచారం

మాక్ కౌన్సెలింగ్ 2025
ఈఏపీసెట్
నీట్

భారతదేశంలో జనాభా విధానాలు
(జనాభా స్థిరీకరణలో ప్రణాళికలు–నీతిఆయోగ్ పాత్ర)

జన స్థిరీకరణకు జాతీయ వ్యూహాలు!

దేశ జనాభా పరిమాణం, కూర్పును ప్రభావితం చేయడానికి అమలుచేసే ప్రభుత్వ చర్యలే జాతీయ జనాభా విధానాలు. జనాభా సవాళ్లను పరిష్కరించడం, సంతానోత్పత్తి, మరణాలు, వలసలు మొదలైన అంశాలను నియంత్రిస్తూ స్థిరమైన అభివృద్ధిని సాధించడమే వీటి లక్ష్యం. ప్రస్తుతం భారత్‌లో అనేక ఆర్థిక, సామాజిక సమస్యలకు అత్యధిక జనాభానే మూల కారణంగా, అతిపెద్ద సమస్యగా మారింది. అయితే దేశ జనాభా అదుపు కోసం స్వాతంత్ర్యానికి ముందు నుంచే చర్యలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్థిరీకరణే ధ్యేయంగా రెండు జనాభా విధానాలు రూపొందాయి. జనాభాను అభిలషణీయ జాతీయ సంపదగా మార్చేందుకు జరిగిన ఈ ప్రయత్నాలు, వాటిలోని ముఖ్యాంశాలు, చేపట్టిన కార్యక్రమాలు, ఉద్దేశాల గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. దీనికి సంబంధించి నీతిఆయోగ్ తీసుకుంటున్న చర్యలు, దేశంలో సంతానోత్పత్తి రేటులో మార్పుల ప్రభావాలను అర్థం చేసుకోవాలి.

ఆర్థికాభివృద్ధిలో జనాభా, మానవ వనరులకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. మానవులు ఉత్పత్తి చేయడంతోపాటు దాన్ని వినియోగించుకుంటారు. భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా విస్ఫోట దశలో ఉన్నాయి. అందుకే జనాభా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

జనాభా పెరుగుదల నియంత్రణ: జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, జనాభాను స్థిరీకరించడం, ఆరోగ్య సంరక్షణను పెంచడం, తల్లీ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం.

కుటుంబ నియంత్రణ: గర్భ నిరోధక పద్ధతులను ప్రోత్సహించడం, కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించడం.

సామాజిక, ఆర్థిక అభివృద్ధి: విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

భారతదేశ జనాభా విధానాల పరిణామం, పంచవర్ష ప్రణాళికలు: స్వాతంత్ర్యానికి ముందే భారతదేశంలో పెరుగుతున్న జనాభా సమస్యకు పరిష్కారాలను రూపొందించే ప్రయత్నాలు జరిగాయి.

రాధాకమల్ ముఖర్జీ కమిటీ (1940): 1921 తర్వాత వేగంగా పెరుగుతున్న జనాభాను అరికట్టడానికి, పరిష్కారాలను సూచించేందుకు 1940లో సామాజిక శాస్త్రవేత్త రాధాకమల్ ముఖర్జీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక కమిటీని నియమించింది. అది జనాభా పెరుగుదల రేటును తగ్గించడానికి స్వీయనియంత్రణ, చౌకైన, సురక్షితమైన జనన నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించాలని సిఫార్సు చేసింది.

◆ 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే జనాభా నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ విషయంలో ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ నిలిచింది. ఈ కార్యక్రమం కుటుంబ నియంత్రణ కోసం సహజ పరికరాల వాడకాన్ని నొక్కి చెప్పింది. ◆ 2వ ప్రణాళికలో విద్య, పరిశోధన దిశగా అభివృద్ధి జరిగింది. క్లినికల్ విధానాన్ని ప్రోత్సహించింది. ◆ 3వ ప్రణాళికలో 1965లో పురుషులు, స్త్రీలు ఇద్దరికీ స్టెరిలైజేషన్ (సంతానరహిత క్రియ) పద్ధతి ప్రవేశపెట్టారు. కుటుంబ నియంత్రణ విభాగం అనే స్వతంత్ర విభాగం ఏర్పాటైంది. ◆ 4వ ప్రణాళికలో అన్ని రకాల జనన నియంత్రణ (సంప్రదాయ + ఆధునిక) పద్ధతులను ప్రోత్సహించారు. ◆ 5వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని 1976, ఏప్రిల్ 1న ప్రకటించారు. ◆ 6, 7, 8వ ప్రణాళికల్లో దీర్ఘకాలిక జనాభా లక్ష్యాలను నిర్ణయించడం ద్వారా జనాభా నియంత్రణ ప్రయత్నాలు జరిగాయి. ◆ జనతా ప్రభుత్వ కాలంలో కుటుంబ నియంత్రణ శాఖను కుటుంబ సంక్షేమ శాఖగా మార్చారు. ◆ 9వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన ముసాయిదా ఆధారంగా 2000, ఫిబ్రవరిలో కొత్త జాతీయ జనాభా విధానం రూపొందింది. ◆ 10వ ప్రణాళికలో పేర్కొన్న విస్తృత అభివృద్ధి ఎజెండాలో భాగంగా అనేక కీలక జనాభా సంబంధిత లక్ష్యాలపై దృష్టి పెట్టింది. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, మాతా, శిశు ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడం మొదలైనవి. 2001-2011 మధ్య దశాబ్ది జనాభా పెరుగుదల రేటును 16.2%కు తగ్గించడం ఈ ప్రణాళిక లక్ష్యం. ◆ 11వ పంచవర్ష ప్రణాళిక జనాభా, ఆరోగ్యానికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాల్లో సామాజికవృద్ధిపై దృష్టి సారించింది. సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా మాతా శిశు మరణాల రేటును తగ్గించడం, పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరిచే ప్రయత్నం చేసింది. ◆ 12వ ప్రణాళిక జనాభా స్థిరీకరణ ప్రయత్నాలను విస్తృత సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యాల్లోకి అనుసంధానించడంపై దృష్టి పెట్టింది.

> **“జనాభా పెరుగుదలను నియంత్రించడం, ఆరోగ్య సంరక్షణ పరిస్థితులను మెరుగుపరచడం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడమే దేశంలో జనాభా విధానాల ప్రధాన లక్ష్యం.”**

భారతదేశంలో జనాభా విధానాలు

మొదటి జనాభా విధానం: 1976, ఏప్రిల్ 1న ప్రవేశపెట్టారు. జనాభా, సంతానోత్పత్తిని నియంత్రించడం దీని లక్ష్యం. జనాభా పెరుగుదలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి సమగ్ర ప్రయత్నం.

ముఖ్యాంశాలు:

కుటుంబ నియంత్రణపై దృష్టి: జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, ముఖ్యంగా స్టెరిలైజేషన్‌పై దృష్టి పెట్టింది.

చట్టబద్ధ వివాహ వయసు పెంపు: బాలికల చట్టబద్ధమైన వివాహ వయసు 18 ఏళ్లకు, బాలుర వివాహ వయసు 21 ఏళ్లకు పెంచడం దీని లక్ష్యం.

స్త్రీ విద్యను ప్రోత్సహించడం: అన్ని రాష్ట్రాల్లో మహిళల విద్యాస్థాయి పెంపొందించే చర్యలు తీసుకున్నారు.

ద్రవ్య ప్రోత్సాహకాలు: స్టెరిలైజేషన్ చేయించుకున్న వ్యక్తులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం: రాష్ట్రాలకు కేంద్ర సహాయ పరిమాణాన్ని నిర్ణయించడంలో జనాభాను ఒక ప్రమాణంగా చేశారు.

ప్రచారాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రాచుర్యానికి వివిధ రకాల మాధ్యమాలను ఉపయోగించారు.

జనాభా విద్య: అధికారిక విద్యావ్యవస్థలో జనాభా విద్యను ప్రవేశపెట్టారు.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

జాతీయ జనాభా విధానం-2000

ఇది కేంద్ర ప్రభుత్వ రెండో జనాభా విధానం. 2000, ఫిబ్రవరి 15న ప్రకటించారు. వివిధ సామాజిక జనాభా లక్ష్యాల ద్వారా 2045 నాటికి జనాభా పెరుగుదలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తాత్కాలిక లక్ష్యం: జనన నియంత్రణ పరికరాలను సులభంగా సరఫరా చేయడాన్ని ఇందులో చేర్చారు. అంతేకాకుండా ఆరోగ్య రక్షణ చట్టాన్ని అభివృద్ధి చేయడం, ఆరోగ్య కార్యక్రమాల నియామకాలను పొందుపరిచారు.

మధ్యకాలిక లక్ష్యం: 2010 నాటికి మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్)ను 2.1 భర్తీ స్థాయికి తగ్గించడం.

దీర్ఘకాలిక లక్ష్యం: 2045 నాటికి జనాభా స్థిరీకరణ లక్ష్యాన్ని సాధించడం.

జనాభా విధానం ముఖ్య లక్షణాలు: ★ పునరుత్పత్తి ఆరోగ్య సేవల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను సాధించడానికి స్వచ్ఛంద, సమాచారంతో కూడిన ఎంపికలను బలోపేతం చేయడం. ★ 14 ఏళ్ల వయసు వరకు పాఠశాల విద్య ఉచితంగా, నిర్బంధంగా అమలుచేయడం. బాలబాలికల డ్రాపౌట్ రేటును తగ్గించడం. ★ దేశంలో శిశుమరణాల రేటును ప్రతి 1000 సజీవ జననాలకు 30 కంటే తక్కువ చేయడం. ★ ప్రసూతి మరణాల రేటు (ఎం.ఎం.ఆర్.)ను లక్ష జననాలకు 100 కంటే తక్కువ చేయడం. ★ టీకా ద్వారా నివారించగలిగిన వ్యాధుల నుంచి పిల్లలందరికీ సార్వత్రిక రోగ నిరోధక శక్తి సాధించడం. ★ బాలికల్లో 20 సంవత్సరాలపైనే వివాహాన్ని ప్రోత్సహించాలని సూచించడం. ★ 80% సంస్థాగత ప్రసవాలు, 100% శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా ప్రసవాలు జరిగేలా చూడటం. ★ విస్తృతశ్రేణి ఎంపికల్లో సంతానోత్పత్తి నియంత్రణ, గర్భనిరోధకం కోసం సమాచారం/కౌన్సెలింగ్, సేవలను సార్వత్రికంగా అందుబాటులోకి తీసుకురావడం. ★ పునరుత్పత్తి, శిశు ఆరోగ్య సేవల్లో భారతీయ వైద్య వ్యవస్థ (ఆయూష్)ను సమగ్రపరచడం. ★ నియోజకవర్గాల పునర్విభజన మరో 25 ఏళ్ల (2026) వరకు 1971 సెన్సస్ ప్రాతిపదికన కొనసాగేలా చేయడం.

NITI Aayog

జనాభా నియంత్రణలో నీతిఆయోగ్ పాత్ర: భారతదేశంలో విధానపర మేధో సంస్థ అయిన నీతి ఆయోగ్ కుటుంబ నియంత్రణ, సంబంధిత సామాజిక నిర్ణయాధికారాలకు వ్యూహాలు, సిఫార్సులను అభివృద్ధి చేయడం ద్వారా జనాభా స్థిరీకరణ ప్రయత్నాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

రచయిత: వమరవల్లి రమణయ్య

కాలువలో పడి భవన నిర్మాణ కార్మికుడి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కాలువలో పడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఒకటో పట్టణం సాయినగర్‌కు చెందిన బలిరెడ్డి విజయసాయి(37) తల్లి, సోదరుడితో కలిసి నివాసముంటున్నారు. అవివాహితుడైన ఆయన సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 4 రాత్రి సినిమాకొచ్చి, వంగాయగూడెం కూడలిలోని పెట్రోల్ బంక్ సమీప కల్వర్టుపై కూర్చొని నిద్రలోకి జారుకున్నారు. ఈ క్రమంలో కింద ఉన్న కాలువలో పడి మృతి చెందారు. శనివారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఒకటో పట్టణ ఎస్సై నాగబాబు సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని వెలికితీసి మార్చురీకి తరలించారు. విజయసాయిపై 2014లో రౌడీషీట్ తెరిచారు. తొలుత ఈయనపై ఎవరైనా దాడి చేశారా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మద్యం మత్తులో పడిపోయి ఉంటారని, ఊపిరాడక చనిపోయారని భావిస్తున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో రైతు.. **పెదవేగి, న్యూస్‌టుడే:** సొంత తోటలో కూలీలతో కలిసి కోకో, కొబ్బరి మట్టలు నరుకుతుండగా.. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన విషాద ఘటన ఇది. పోలీసుల కథనం మేరకు.. గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేటకు చెందిన బలుసు రమణమూర్తి(58)కి స్థానికంగా 14 ఎకరాల్లో కోకో, కొబ్బరి తోటలున్నాయి. శనివారం ఉదయం తోటలో మట్టలు నరికేందుకు కూలీలను తీసుకెళ్లారు. కోకో చెట్టుపై వేలాడుతున్న కొబ్బరి మట్టను నరుకుతుండగా.. పక్కనున్న విద్యుత్తు తీగకు కత్తి తగిలింది. విద్యుదాఘాతానికి గురై రమణమూర్తి స్పృహ కోల్పోయారు. ఆయన్ను హుటాహుటిన ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వీఆర్వో వీర్రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శ్రీకాకుళం క్యాంపస్‌లో దొంగలు పడ్డారు

* ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ల్యాప్‌టాప్‌లు చోరీ
* వస్త్రాలు, పుస్తకాలు మాయం



చిందరవందరగా పడేసిన వస్త్రాలు, వస్తువులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీలోని శ్రీకాకుళం క్యాంపస్‌లోని విద్యార్థుల వసతి గృహాల్లో దొంగలు పడ్డారు. ల్యాప్‌టాప్‌లు, పుస్తకాలు ఎత్తుకెళ్లారు. శుక్ర, శనివారాల్లో క్యాంపస్‌కు వచ్చిన విద్యార్థులు లబోదిబోమంటున్నారు. శ్రీకాకుళం క్యాంపస్‌కు చెందిన ఇంజినీరింగ్ 3, 4 సంవత్సరాల విద్యార్థులు గత ఏడాది ఇక్కడే ఉన్నారు. నాలుగో సంవత్సరం విద్యార్థులు తమ లగేజీని తీసుకుని వెళ్లిపోయారు. మూడో సంవత్సరం విద్యార్థులు పలువురు తాము వచ్చే ఏడాది ఇక్కడే ఉంటామని తమ సామగ్రి వదిలి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ తరగతులను శ్రీకాకుళంలో నిర్వహించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు సెలవుల అనంతరం లగేజీ కోసం క్యాంపస్‌కు వచ్చారు. గదుల తాళాలు పగలు కొట్టడమే కాక సూట్‌కేసుల తాళాలను పగలు కొట్టి ఉండటంతో అవాక్కయ్యారు.

కలెక్టర్ దృష్టికి సమస్య.. ఉన్నతాధికారులకు తెలిపామని, విచారణ చేస్తున్నామని శ్రీకాకుళం ఏవో సతీశ్ పేర్కొన్నారు. నూజివీడు డైరెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లామన్నారు. సీసీ ఫుటేజీ పరిశీలిస్తే విషయాలు తెలుస్తాయని అనుకుంటున్నామన్నారు. 10 నుంచి 15 గదుల్లో ఈ చోరీ జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

అసంబద్ధ నిర్ణయాలతో గందరగోళం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యాశాఖ ఉన్నతాధికారులు తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలతో గందరగోళం నెలకొంటోందని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర అకడమిక్ కన్వీనరు జి.కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఇ.రామ్మోహనరావు పేర్కొన్నారు. గతంలో ఐచ్ఛిక సెలవు పాఠశాల మొత్తానికి ఇచ్చేవారని, ఆ విధానానికి స్వస్తి పలికి 50 శాతం ఉపాధ్యాయులు మాత్రమే సెలవు వాడుకోవాలని ఆదేశాలివ్వడం సరికాదన్నారు. ఫలితంగా కొన్ని మతాల ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులకు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పని చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని వారు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ప్రేమ పెళ్లి వివాదం.. గ్రామ పెద్దలపై దాడి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రేమజంట వివాహం చేసుకున్న నేపథ్యంలో ఒక వర్గం మరొక వర్గంపై దాడి చేశారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. కైకలూరు మండలం చటాకాయ గ్రామానికి చెందిన ఘంటసాల రోజాకుమార్ సమీప గ్రామమైన నత్తగుళ్లపాడుకు చెందిన నభిగారి లక్ష్మీప్రసన్న కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. రోజా కుమార్ కుటుంబం నెల్లూరులో ఉండటంతో శుక్రవారం అక్కడ ఒక గుడిలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పోలీసులను ఆశ్రయించారు.

సిని ఫక్కీలో.. ప్రేమ జంట శుక్రవారం రాత్రి సమయంలో ఏలూరు గ్రామీణ మండలం శ్రీపర్రు సమీపంలోకి రాగానే.. యువతి తరఫువారు కొందరు బయట వ్యక్తులతో కలిసి సినీ ఫక్కీలో చటాకాయ గ్రామ పెద్దల కారును అడ్డగించారు. యువకుడు, గ్రామ పెద్దలపై దాడికి పాల్పడి యువతిని వారి వెంట తీసుకెళ్లిపోయారు. ఈ దాడిలో గాయాలైన గ్రామ పెద్దలు ఘంటసాల చిన సుబ్బరాజు, ముంగర గంగాధరరావు, జల్లూరి శ్రీనివాసరావు, సైదు హేమ కిరీటిలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న చటాకాయ గ్రామస్థులు శనివారం ఉదయం ఆసుపత్రికి చేరుకుని దాడి చేసినవారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆందోళన నిర్వహించారు.

క్షతగాత్రులకు పరామర్శ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చటాకాయ గ్రామ పెద్దలను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, వడ్డీ సాధికారత రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు పరామర్శించారు. దారి కాచి సంబంధం లేని వ్యక్తులు దాడి చేయడం సరికాదని, దీనిపై ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు చేశానని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు.

బలవంతంతోనే పెళ్లి శనివారం ఇరు వర్గాలతో సీఐ రవికుమార్, ఎస్సై రాంబాబు స్థానిక స్టేషన్‌లో మాట్లాడారు. పెళ్లి చేసుకోవాలని రోజాకుమార్ బలవంతం చేసినట్లు యువతి పోలీసులకు చెప్పింది. తాను తల్లిదండ్రులతోనే ఉంటానని చెప్పారు. ఇరువురు ఎటువంటి కేసులు వద్దనడం గమనార్హం. అయితే గ్రామ పెద్దలపై దాడి చేసిన వారిపై ఏలూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు అందిందని, దీనిపై విచారణ చేపడతామని సీఐ తెలిపారు.

మోసగించిన వారిపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వ్యక్తిని మోసగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన బొమ్మగాని బాలకృష్ణ స్థానికంగా ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని 2001 నుంచి నడుపుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా తిరుగుడుమెట్ట, కోరుకొండ గ్రామాలకు చెందిన వీరంకి శ్రీరాములు, వంకాయల సతీశ్, మందపాక వినోద్‌కుమార్ కంపెనీలో డైరెక్టర్, సభ్యులుగా ఉన్నారు. 2024 సంవత్సరంలో బాలకృష్ణ రూ.27 లక్షల సొమ్మును వ్యాపారం నిమిత్తం శ్రీరాములుకు ఇవ్వగా.. అందులో రూ.13,11,000 మాత్రమే కంపెనీలో జమ చేశారు. మిగతా సొమ్మును ఇవ్వకుండా మోసగించడంతో పాటు ముగ్గురు కలిసి మరో ప్రైవేటు కంపెనీని ఏర్పాటు చేసుకున్నారు. సదరు రసీదులు, ధ్రువపత్రాలు తన కంపెనీకి చెందిన వాటితో పోలి ఉండటంతో ఈనెల 4న వారిని ప్రశ్నించగా.. చంపుతామని బాలకృష్ణను బెదిరించారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బంగారు వస్తువుల అపహరణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు వస్తువులను అపహరించారు. ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి పంచాయతీ శివారు ద్వారకానగర్‌లో ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గండపనేని లక్ష్మి ఇంట్లో ఒంటరిగా నివాసముంటారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కూరగాయల మార్కెట్‌కు వెళ్లారు. ఇదే అదనుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా లాకర్ తాళాలు తీసి అందులోని సుమారు 8 కాసులకు పైన బంగారు వస్తువులను చోరీ చేశారు. ఆమె తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళాలు పగులగొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

బతకాలని లేదని సోదరుడికి సందేశం

అదృశ్యమైన ఆర్ఎంపీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ ఆర్ఎంపీ అదృశ్యమయ్యారు.. తనకు బతకాలని లేదని, జీవితంపై విరక్తి చెందానని సోదరుడికి ఫోను చేసి స్విచ్ఛాఫ్ చేసేశారు. ఆయన ఏమయ్యాడోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కామవరపుకోట మండలం కల్లచెరువుకు చెందిన ఒకరు ఆర్ఎంపీగా పని చేస్తున్నారు. ఆయన వద్ద వైద్యం పొందిన ఓ మహిళ రెండేళ్ల క్రితం మృతి చెందారు. అప్పట్లో గ్రామస్థులు క్లినిక్‌పై దాడి చేసి మూయించారు. అక్కడి నుంచి ఆయన ఏలూరు వంగాయగూడెం వచ్చేశారు. ఇక్కడ కొన్నాళ్లుగా వైద్య సేవలందిస్తున్నారు. ఈ నెల 3న కల్లచెరువు వెళ్లి సోదరుడిని కలిసి కాసేపు గడిపారు. అదే రోజు రాత్రి సోదరుడికి ఫోను చేసి గ్రామంలో అవమానం జరిగిందని.. బతకాలని లేదని చెప్పి స్విచ్ఛాఫ్ చేసేశాడు. అప్పట్నుంచి ఆయన ఆచూకీ తెలియకుండా పోయింది. కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఒకటో పోలీసులు శనివారం అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డిసెంబరు నాటికి రక్షణ గోడ నిర్మాణం: కలెక్టర్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెదమైనవానిలంకలో సముద్ర తీరం వెంబడి రక్షణ గోడ నిర్మాణం డిసెంబరు నాటికి పూర్తవుతుందని కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. డెలాయిట్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.13.75 కోట్లతో చేపట్టిన రక్షణ గోడ నిర్మాణాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ పులిపాక, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి శనివారం ఆమె పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. అంతకు ముందు గ్రామంలో డిజిటల్ భవనంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను వారు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎం ఇంటర్న్‌షిప్ పథకం అమలుపై అనిరుధ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ తమ గ్రామాన్ని దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారన్నారు. గృహాలకు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా సౌర విద్యుత్తు ప్యానళ్లు అమర్చారని.. ఇళ్ల నిర్మాణం చేపట్టారని.. ఆమెకు తామంతా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి వ్యక్తిగత సహాయకుడు విష్ణుసింగ్, ఆర్డీవో దాసి రాజు, జలవనరుల శాఖ ఈఈ నాగార్జున, డెలాయిట్ సంస్థ సీనియర్ కన్సల్టెంట్ అభయ్ వర్మ, సర్పంచి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అలీ

మందుల దుకాణంలో తనిఖీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని మురళీకృష్ణ మెడికల్స్ దుకాణంలో డ్రగ్ ఇన్‌స్పెక్టరు షేక్ అబిద్ అలీ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేశారు. బుట్టాయగూడెంలో శుక్రవారం జరిగిన తనిఖీలు ఆధారంగా రాజమహేంద్రవరానికి చెందిన కె.గణేశ్ నుంచి అందిన సమాచారంతో తణుకు ఔషధ తనిఖీ అధికారి పి.మల్లికార్జునరావు, మరో ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో జరిపిన తనిఖీల్లో లైంగిక ఉత్తేజకాలు(వయాగ్రా మాత్రలు), గర్భస్రావానికి వినియోగించే మందులతో పాటు మత్తు కలిగించే ఏడు రకాల మందులను గుర్తించినట్లు డ్రగ్ఇన్‌స్పెక్టరు వివరించారు. ఆ మందులతో పాటు ఫైర్-100కు సంబంధించిన మూడు ఖాళీ పెట్టెలు సహా మొత్తం ఏడు రకాల మందులను దుకాణం యజమాని జి.శ్రీనివాసరావు నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. అనుమతి లేని మందులను విక్రయించడమే కాక అధిక ధరలను వసూలు చేస్తున్నట్లు దుకాణం యజమాని అంగీకరించాడని చెప్పారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేశామని డ్రగ్ ఇన్‌స్పెక్టరు తెలిపారు.

దారి కాస్తున్న మృత్యువు!

* రోడ్డు పక్కన భారీ వాహనాలు నిలిపివేత
* ఢీకొట్టి ఉసురు కోల్పోతున్న యువకులు

కలిదిండి, న్యూస్‌టుడే

● కోరుకొల్లు గ్రామానికి చెందిన 24 ఏళ్ల చేబత్తిన ఏకేశ్ ఏడాది కిందట గుర్వాయిపాలెం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న భారీ వాహనాన్ని ఢీకొట్టి.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబం నేటికీ కోలుకోలేదు.

● మండవల్లి మండలం కానుకొల్లుకు చెందిన ఆకేటి శ్రీహరి (29) వారం రోజుల కిందట పెయ్యేరు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టి దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన కన్నవాళ్లకు అంతులేని శోకం మిగిల్చింది.

● కైకలూరు మండలం వేమవరప్పాడుకు చెందిన 20 ఏళ్లలోపు ఉన్న సాయి, మహేశ్ ఒకే ద్విచక్రవాహనంపై వెళ్తూ రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టరును ఢీకొట్టి.. క్షణాల్లో ఆయువు వదిలేశారు. ఆ ఘటనతో ఊరు గొంతు మూగవోయింది.

● ఏలూరు జిల్లాలో ఏటా 600 నుంచి 700 వరకు రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిలో 60 శాతం సాధారణ స్థాయిలో ఉండగా, 40 శాతం ప్రమాదాలు తీవ్రంగా ఉంటున్నాయి. వీటిలోనే మరణాల సంఖ్య అధికంగా ఉంటుంది. ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టి మృత్యు ఒడికి చేరుతున్న ఘటనలు ఇటీవల జిల్లా వ్యాప్తంగా గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ మరణాల్లో యువకులే అధికంగా ఉండడం ఆందోళనకు గురిచేస్తోంది. రాత్రి వేళల్లో ఈ ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాల్లో క్షతగాత్రుల కంటే మరణాల సంఖ్యే గణనీయంగా ఉంటుంది.

జాగ్రత్తలు తీసుకోకుండా.. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలు రోడ్డుకు ఆనుకుని పక్కనే నిలిపివేస్తున్నారు. మరమ్మతులకు గురై తప్పనిసరి పరిస్థితుల్లో నిలిపే వాళ్లు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాసేపు విరామం తీసుకోవడానికి.. రాత్రి బస చేయడానికి అవసరమైన ఎలాంటి జాగ్రత్తలు, నిబంధనలు పాటించకుండా రోడ్డు పక్కన వాహనాలు వదిలేస్తున్నారు.

కోరుకొల్లు - కలిదిండి రోడ్డులో నిలిపిన లారీ

కోలుకోని కుటుంబాలు ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ఉసురు కోల్పోతే.. ఆ కుటుంబమంతా తల్లడిల్లిపోతుంది. ఇలాంటి దుర్ఘటనల్లో తమ కుమారుల్ని కోల్పోయిన కుటుంబాలు ఏళ్ల తరబడి కోలుకోవడం లేదు. ఆర్థికంగా.. మానసికంగా కుమిలిపోతున్నారు. ఫలితంగా ఆరోగ్యాలు క్షీణించి.. జీవచ్ఛవాల్లా జీవనం సాగిస్తున్నారు.

ప్రధాన మార్గాల్లో జాగ్రత్తలు ముదినేపల్లి - కలిదిండి - భీమవరం, ముదినేపల్లి - కైకలూరు - భీమవరం, కోరుకొల్లు - కైకలూరు, కలిదిండి - కైకలూరు వంటి ప్రధాన మార్గాల్లో భారీ వాహనాలు రోడ్డుపై నిలుపుదల చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. దీనిపై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అప్రమత్తం చేస్తాం. ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామని కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్ తెలిపారు.

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

లోక్ అదాలత్‌తో సమన్యాయం

వివరాలు పరిశీలిస్తున్న న్యాయమూర్తి ప్రియదర్శిని

భీమడోలు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా ఇరు పక్షాలకు సమన్యాయం జరుగుతుందని న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి అన్నారు. స్థానిక న్యాయస్థానం ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌తో సత్వర న్యాయ సేవలు పొందడంతో పాటు సమయం, నగదును ఆదా చేసుకోవచ్చన్నారు. 70 క్రిమినల్, 15 సివిల్ కేసులతో కలిపి మొత్తం 85 పరిష్కరించినట్లు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు గీతాంజలి, ఉపాధ్యక్షుడు వాసు, ప్రధాన కార్యదర్శి గోపి పాల్గొన్నారు.

పల్లెల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం: సీఈవో

దెందులూరు, న్యూస్‌టుడే: పల్లెల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సూచించారు. పోతునూరు, సోమవరప్పాడు గ్రామాలను ఎంపీడీవో శ్రీదేవితో కలిసి శనివారం ఆయన సందర్శించారు. ఇంటింటా చెత్త సేకరణ, పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. సీఈవో మాట్లాడుతూ.. ప్రతి ఇంటా సేకరించిన చెత్త, వ్యర్థాలను సంపద కేంద్రానికి తరలించాలన్నారు. పంచాయతీల్లో పూర్తిస్థాయి పారిశుద్ధ్య సిబ్బందిని నియమించుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయని.. తదనుగుణంగా గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త సేకరణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: ? సుంకరవారితోటలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. స్థానికులు, వాహనదారులపై తరచూ దాడులు చేస్తున్నాయి. - **అప్పారావు, స్థానికుడు**

✔ సమస్య నా దృష్టికి రాలేదు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం. - **చంద్రయ్య, అదనపు కమిషనర్**

? హనుమాన్ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. - **శ్రీనివాస్**

✔ సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. - **సాంబశివరావు, విద్యుత్తు ఏఈ**

పెదవేగి, న్యూస్‌టుడే: ? రాట్నాలకుంట- పెదవేగి మార్గంలో పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎక్కడా సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో... రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - **రవికుమార్**

✔ మలుపులు, కూడళ్ల వద్ద సూచికలు ఏర్పాటు చేయిస్తాం. ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. - **శ్రీకర్, ర.భ.శాఖ డీఈ**

ఉంగుటూరు, న్యూస్‌టుడే : ? నారాయణపురం 14వ వార్డులో డ్రెయినేజీలో తీసిన వ్యర్థాలు రోడ్డు పక్కన పడేశారు. పూడిక మళ్లీ మురుగు కాలువలోకి చేరుతోంది. - **బాలాజీ**

✔ సిబ్బందితో పూడిక తొలగిస్తాం. స్థానికులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - **విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

? చేబ్రోలు రైల్వే గేటు నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు వీధి దీపాలు వెలగడం లేదు. రాకపోకలు సాగించలేకున్నాం.- **ప్రసాద్**

✔ వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. చీకట్లు తొలగిస్తాం. - **శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

సర్కారు బడి.. సరికొత్త ఒరవడి!

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు 10న

కైకరం (ఉంగుటూరు), ఏలూరు ఆర్ఆర్ పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు అనేక సంస్కరణలు చేపడుతోంది. పిల్లల విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యుల్ని చేయాలని భావించింది. గతేడాది డిసెంబరు 7న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించింది. రెండో సంవత్సరమూ అదే ఒరవడి కొనసాగిస్తోంది. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో.. ఈ నెల 10న అన్ని విద్యాలయాల్లో పండగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దఫా ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోనూ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
ఉంగుటూరు	66	4,581
భీమడోలు	42	3,616
నిడమర్రు	40	2,399
గణపవరం	55	3,519
ఏలూరు	123	13,640
దెందులూరు	53	3,575
పెదవేగి	76	5,610
పెదపాడు	56	3,822

కళాశాల	విద్యార్థులు
నారాయణపురం	248
ఏలూరు	385
పెదపాడు	117
గణపవరం	156

కైకరం: తొలి సమావేశంలో ప్రతిజ్ఞ చేసిన తల్లిదండ్రులు

40,762 మంది విద్యార్థులు.. ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లోని 511 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. మొత్తం 40,762 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. 4 జూనియర్ కళాశాలల్లో 906 మంది చదువుతున్నారు. అన్ని విద్యా సంస్థల్లో సమావేశ నిర్వహణకు విద్యాశాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 17 కమిటీలు నియమించారు. విద్యార్థుల నడవడిక, తీరుతెన్నులు, వివిధ అంశాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభిప్రాయాలు పంచుకోనున్నారు.

ప్రవర్తన పైనా.. విద్యార్థి ప్రవర్తన, చదువులో రాణింపు, క్రమశిక్షణ తదితరాలపైనా చర్చించనున్నారు. విద్యార్థి మార్కులు, హాజరు, క్రీడలు, సాంస్కృతిక, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిస్తే ఆ వివరాలు తెలియజేయనున్నారు. ఆరోగ్యపరంగా ఎత్తు, బరువు, రక్త గ్రూపులున్న హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేయనున్నారు. తల్లులకు రంగవల్లులు, కుర్చీలాట, లెమన్ అండ్ స్పూన్, తండ్రులకు తాడులాగుడు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తారు. అమ్మ పేరిట మొక్కలు నాటించనున్నారు. విద్యార్థులతో తల్లులకు పాదాభివందనం చేయించనున్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న చంద్రశేఖర్

సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీవో వి.చంద్రశేఖర్ సూచించారు. మండలపర్రులో చెత్త సేకరణ ప్రక్రియను శనివారం తనిఖీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. చెత్తతో సంపద సృష్టిస్తే గ్రామాలను సొంతం అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం స్థానిక మహిళలకు వివిధాంశాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ బోధనకు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యరాలు పి.నిర్మలాకుమారి తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు, బోధనా అనుభవమున్న వారికి ప్రాధాన్యమిస్తామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాల పేరిట అడ్డగోలు సేకరణ

గత ప్రభుత్వంపై చింతమనేని విమర్శలు

పెదవేగి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో అడ్డగోలుగా భూములు సేకరించి, అందినకాడికి దండుకుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆరోపించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాతా రమ్య అధ్యక్షత వహించారు. చింతమనేని మాట్లాడుతూ.. పల్లె పండగలో భాగంగా రూ.13.60 కోట్లతో రహదారులను అభివృద్ధి చేశామన్నారు. రూ.20.46 కోట్లతో మినీ గోకులాల షెడ్ల నిర్మించామన్నారు. పింఛను లబ్ధిదారుల్లో అనర్హులను గుర్తించి, నివేదికను ఇవ్వాలని ఎంపీడీవో పి.శ్రీనివాస్‌కు సూచించారు. పెదవేగిలో విద్యుత్తు సౌకర్యం కల్పించకుండా రూ.5 లక్షలు డ్రా చేసిన తాతా సత్యనారాయణ, అప్పటి ఎంపీడీవోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జడ్పీ సీఈవోకు ఫోన్ చేసి కోరారు. 2019-24 మధ్య చేపట్టిన పనుల్లో అక్రమాలు, అవినీతిపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వేగివాడలోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించి సర్వే నిర్వహించాలని తహసీల్దారు భ్రమరాంబను కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఉర్దూ ఉపాధ్యాయుల నియామకానికి వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో ఆ భాష ఉపాధ్యాయులనే నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీల సౌకర్యార్థం నెలకొల్పిన బడిలో ఇతర మాధ్యమాల ఉపాధ్యాయులను నియమించడంతో.. విద్యార్థులు వెనుకబడే ప్రమాదముందన్నారు. ఇటీవల చేపట్టిన బదిలీల ప్రక్రియలో ఎంఏకేపే, తూర్పువీధి ఉర్దూ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను నియమించడం భావ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

నిడమర్రు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ పరిధిలోని వనరులను వినియోగించుకొని, చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు సత్యేంద్రనాథ్ అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పెదనింద్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన కుమారుడు పవన్ జ్ఞాపకార్థం హైదరాబాద్ బీడీఎల్ ఉద్యోగి నడింపల్లి శ్రీనివాసరాజు శనివారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థులు నిమ్మల పావని, నిమ్మల సత్య సాహితి, పిప్పర పవన్‌కు వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు నగదుతో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.

నేడు హోమియో వైద్య శిబిరం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దొండపాడులోని శ్రీనం దత్తనాథ క్షేత్రంలో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఉచిత బస్సు ప్రయాణానికి వినతి

అప్పలనాయుడికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల గంగాధరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వైద్య సేవలు, కుటుంబ అవసరాల నిమిత్తం తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తోందన్నారు. సాధారణ, సూపర్ లగ్జరీ బస్సుల్లో విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ఉచిత ప్రయాణం వెసులుబాటు ఇవ్వాలని కోరారు. అప్పలనాయుడు స్పందిస్తూ.. ఆర్టీసీ ఉన్నతాధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు

పెదవేగి, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు చాలడం లేదని పలువురు విద్యార్థినులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మరిన్ని శౌచాలయాల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని చింతమనేని హామీ ఇచ్చారు. పాఠశాల చుట్టూ సీసీ రోడ్డు నిర్మించాలని, అవసరమైన నిధులు కేటాయిస్తామని పంచాయతీరాజ్ ఏఈ మురళీకృష్ణకు సూచించారు. ఎంఈవోలు-1, 2 సబ్బితి నరసింహమూర్తి, రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథాన రాష్ట్రం: గన్ని

దివ్యాంగుడికి కరపత్రం ఇస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన పయనింపజేస్తున్నామని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. గుండుగొలనులో శనివారం 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు సిరిబత్తిన కొండబాబు ఆధ్వర్యాన ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అయిదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక, రాష్ట్రాన్ని పూర్వవైభవం వచ్చిందన్నారు. రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరు సినిమా

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జురాసిక్ వరల్డ్ రీబర్త్
బాలాజీ	హౌ టూ ట్రైన్ యువర్ డ్రాగన్
సత్యనారాయణ స్క్రీన్ 1	కన్నప్ప
సత్యనారాయణ స్క్రీన్ 2	మార్గన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	కుబేర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సితారే జమీన్ పర్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కుబేర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మార్గన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	కన్నప్ప
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

కంకర తేలిన వట్లూరు శివాలయం నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు

సిమెంటు రహదారి నిర్మాణంతో మారిందిలా..

మారింది వీధిరాత!

అధ్వాన రోడ్డుకు మహర్దశ

రహదారులు ఛిద్రం... రాకపోకలకు కష్టం

'ఈనాడు'లో మే 6న ప్రచురితమైన కథనం

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులకు మహర్దశ లభించింది. గత వైకాపా సర్కారు అయిదేళ్ల పాలనలో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. ఫలితంగా జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు పల్లె వీధులు అధ్వానంగా మారాయి. కంకర తేలి, నెర్రలిచ్చిన, బురదమయంగా మారిన మార్గాల్లోనే గ్రామీణులు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. పెదపాడు మండలం వట్లూరు ప్రధాన రహదారిలో శివాలయం నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు కంకర తేలి, కనీసం నడిచేందుకు వీల్లేకుండా పోయింది. స్థానికుల సమస్యపై 'రహదారులు ఛిద్రం...రాకపోకలకు కష్టం' శీర్షికన మే 6న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అంతకుముందు చిత్ర సమస్యలు వచ్చాయి.

రూ.66 లక్షలు మంజూరు.. ఆయా వరుస కథనాలకు అధికారులు స్పందించారు. సీసీ రోడ్డు పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపగా.. ప్రభుత్వం రూ.66 లక్షలు మంజూరు చేసింది. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన యంత్రాంగం.. త్వరితగతిన సీసీ రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కావడంతో.. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రూ.34 లక్షలతో వట్లూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మీదుగా వట్లూరు- భోగాపురం ర.భ.శాఖ రహదారి వరకు సీసీ రహదారి నిర్మించనున్నట్లు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మేకా శ్రీనివాస్ తెలిపారు.

కూటమి సర్కారుతో సుపరిపాలన

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలకు కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన అందగలదని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా శనివారం మూడో డివిజన్‌లో పర్యటించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా.. లేదా అని ఆరా తీశారు. తెదేపా నాయకులు శివప్రసాద్, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. దేశవ్యాప్తంగా ఈ నెల 9న నిర్వహించ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.లింగరాజు పిలుపునిచ్చారు. చేబ్రోలులో సమ్మె గోడపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక, కర్షకుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. పెద్దఎత్తున ప్రజలు సమ్మెలో పాల్గొనాలని ఆయన కోరారు. నాయకులు రమణారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానం ఉత్తర్వు అమలుకు విజ్ఞప్తి

దెందులూరు, న్యూస్‌టుడే: కొవ్వలి పెద్ద చెరువు గర్భంలో అక్రమంగా వ్యవసాయం చేస్తున్నారని, ఆయకట్టుకు నీరు వదిలేయడంతో నారుమడులు దెబ్బతింటున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరులో జిల్లా పంచాయతీ అధికారిణి అనూరాధను శనివారం కలిసి తమ గోడు విన్నవించుకున్నారు. పెద్ద చెరువులో సాగు నిషేధిస్తూ గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, అయినా ఆక్రమణదారులు నీటిని తూముల ద్వారా ఆయకట్టుకు వదిలేస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి న్యాయస్థానం ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని వారు కోరారు.

ఏకరూప దుస్తులతో బాలికలు, ట్రస్టు ప్రతినిధులు

విద్యార్థినుల ప్రగతికి తోడ్పాటు

కొప్పాక(పెదవేగి), న్యూస్‌టుడే: విద్యార్థినుల ప్రగతికి తోడ్పాటునందిస్తామని అమృతం యోగా హెల్త్ కేర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉప్పలపాటి అమృతవల్లి, అశోక్‌కుమార్ అన్నారు. కొప్పాక హైస్కూల్ టెన్త్ విద్యార్థినులకు శనివారం ఏకరూప దుస్తులు, రాత పుస్తకాలు వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయిని ఆర్.తేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి: ఫ్యాప్టో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఎంఏకేపే పాఠశాల ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పాఠశాలలో వివాదానికి కారకులైన వారికి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు జి.మోహన్, ఆదినారాయణ, బి.వెంకటేశ్వరరావు, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాయుపుత్రుడికి అభిషేకం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దొండపాడులోని శ్రీనం దత్తనాథ క్షేత్రంలో శనివారం కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. తమల పాకులు, గంగ సిందూరంతో అలంకరించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

నేటి నుంచి చతుర్మాస పూజలు..

భీమడోలు: గుండుగొలనులోని సీతారామస్వామి ఆలయంలో ఆదివారం నుంచి నవంబరు 15 వరకు చతుర్మాస పూజలు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తొలి రోజు స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు, తులసీ దళార్చన చేయనున్నట్లు వారు చెప్పారు.

కొత్త చట్టం రద్దయ్యే వరకు ఉద్యమం: ఐఎఫ్‌టీయూ

నినాదాలు చేస్తున్న సంఘ నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశంలో మోదీ సర్కారు ప్రవేశపెట్టిన నూతన మోటారు వాహన రవాణా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, అప్పటి వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు డిమాండ్ చేశారు. నగరంలో రైల్వే గూడ్స్‌షెడ్ ఆటో స్టాండ్ వర్కర్స్ యూనియన్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. అధ్యక్షుడు పప్పు మహేశ్‌బాబు అధ్యక్షత వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు మురళి, పూర్ణచంద్రరావు, శ్రీనివాస్, శివ, గంగాధర్, వెంకటేశ్, పెద్దిరాజు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రణాళికలు: సీవో

చెక్కులందుకున్న విద్యార్థులతో ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకొని, వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సెట్‌వెల్ సీవో ప్రభాకర్, సీఈవో ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమాధికారిణి నాగరాణి అన్నారు. నగరంలో శివ అనసూయ విద్యానిధి ఫౌండేషన్ ఛైర్మన్ మునగాల నాగవెంకట మురళీకృష్ణ, మునగాల సాయిసుమంత్ ఆధ్వర్యాన 21 మంది పేద ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు శనివారం ఆర్థికసాయం చేశారు. వారు మాట్లాడతూ.. 11 ఏళ్లలో 340 మంది విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునివ్వడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, గుప్తా, కృష్ణ, నిర్మల, రత్నాకరరావు, అజయ్‌బాబు, విజయలక్ష్మి, ప్రశాంత్, సునీత, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసుల కథనం మేరకు.. జాలిపూడికి చెందిన రవికి, గౌరీశ్యామలకు వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. కొన్నాళ్లుగా ఇద్దరి మధ్య గొడవలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం ఉపాధి హామీ పనికి వెళ్లొచ్చిన గౌరీశ్యామల ఇంట్లోనే ఉరేసుకున్నారు. కుటుంబసభ్యులు గమనించి, స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సాయంత్రం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

బాలిక అదృశ్యంపై కేసు.. **పెదవేగి, న్యూస్‌టుడే:** ఓ గ్రామంలో పదో తరగతి చదువుతున్న బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం విద్యార్థిని పత్యంలోకి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు పలు చోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. దాంతో బాలిక తల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మహిళా సాధికారతకు తోడ్పాటు

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: మహిళా సాధికారతకు ప్రతిఒక్కరూ తోడ్పాటునివ్వాలని కరస్పాండెంట్ మదర్ ఎర్నస్టీన్ ఫెర్నాండెజ్ అన్నారు. స్థానిక సెయింట్ థెరిసా కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థినుల సంఘ ఎన్నికలు నిర్వహించారు. చివరిగా సాంస్కృతిక ప్రదర్శనలతో యువతులు అలరించారు. ప్రధానాచార్యురాలు పి.మెర్సీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పిల్లలంతా పాఠశాలలోనే: ఎంఈవో

భీమడోలు: పిల్లలతో భోజనం చేస్తున్న శ్రీనివాసరావు

పెదవేగి, న్యూస్‌టుడే: అయిదు నుంచి పద్నాలుగేళ్లలోపు పిల్లలంతా బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖాధికారి-2 అరుణ్‌కుమార్ అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో 'బడికి పోదాం'పై శనివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. తహసీల్దారు భ్రమరాంబ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. అయిదేళ్లు నిండిన పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. జులై 15లోపు ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఎంఈవో-1 సబ్బితి నరసింహమూర్తి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శాంతకుమారి, మేరీబాయమ్మ పాల్గొన్నారు.

భీమడోలు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేయాలని ఎంఈవో-1 ఈదుపల్లి శ్రీనివాసరావు అన్నారు. పోలసానిపల్లి ప్రాథమిక పాఠశాల-1ను శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

దారిలా.. రాకపోకలెలా..

నిడమర్రు- పెదనింద్రకొలను ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. పడుతున్నారు. తోకలపల్లి, బైనేపల్లి, ఆముదాలపల్లి, పత్తేపురం, దేవరగోపవరం, పెదనింద్రకొలను గ్రామస్థులకు ప్రధాన మార్గం కావడంతో.. రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిడమర్రు సమీపాన తటాకాలు తలపించేలా భారీ గోతులు ఏర్పడటంతో.. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా రాత్రివేళ ప్రయాణమంటే హడలిపోతున్నారు. వర్షాలు తగ్గాక, అత్యవసర నిధులతో గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈ భాస్కరరావు తెలిపారు. - **న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

పాదులు తొలగక.. సమస్య తీరక

ఏలూరు నగరం దక్షిణపువీధి గాంధీ బొమ్మ కూడలిలో విద్యుత్తు స్తంభంపై పాదులు ఎగబాకాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. చిన్నపాటి గాలికి సరఫరా ఆగిపోతోంది. పాదుల కారణంగా అల్ప విద్యుత్తు సమస్య ఎదురవుతోంది. దీనికితోడు పిల్లలు, మూగజీవాలు అటువైపు వెళితే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా విద్యుత్తు అధికారులు స్పందించి స్తంభానికి అల్లుకుపోయిన పాదులు తొలగించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ఏలూరు వన్‌టౌన్**

రోడ్డుపై ఆవులు.. నిత్యం అవస్థలు

నిడమర్రు- బువ్వనపల్లి మార్గం ఆవులకు ఆవాసమైంది. ఈ రోడ్డులో ఆవులు, ఎద్దులు గుంపులుగా తిరుగుతున్నాయి. నడి దారిలోనే పవళిస్తూ.. వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. రాత్రివేళ ఆవులను గుర్తించక.. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపైకి మూగజీవాలు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశువుల యజమానులు ఎవరో తెలుసుకుని, వారికి నోటీసులిస్తామని పంచాయతీ కార్యదర్శి సంజీవరావు తెలిపారు. - **న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నిమ్మలగూడెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నూతన లైను ఏర్పాటు నిమిత్తం నిమ్మలగూడెంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ, వ్యవసాయ, కమర్షియల్ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ [illegible] ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

పోలవరం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. పోలవరం కార్యదర్శి వై.కొండలరావు లక్ష్మీపురం బదిలీ కావడంతో ఆ స్థానంలో గూటాల కార్యదర్శి టి.విజయకుమారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్తపట్టిసీమ కార్యదర్శి విజయలక్ష్మి కన్నాపురం బదిలీ కాగా.. తూర్పుగోదావరి జిల్లా మద్దిపాడు పంచాయతీ కార్యదర్శి కె.ప్రసాద్‌ను ఇక్కడ నియమించారు.

'మేమూ బడికి పోతాం'

చింతలపూడి పట్టణం, టీ.నరసాపురం, న్యూస్‌టుడే: బడికెళ్లే పిల్లలు బడిలో ఉండాలని తహసీల్దార్ సాయిబాబా అన్నారు. టీ.నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులతో 'మేమూ బడికిపోతాం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నుంచి 14 ఏళ్లలోపు చిన్నారులు బడిలో ఉండాలన్నారు. ఎంఈవోలు రామ్మూర్తి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలగూడెం: 'మేమూ బడికి పోతాం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో బాబూరావు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జ్యోతి, తహసీల్దార్ ఎం.శ్రీదేవి, ఎంఈవో-2 నరేంద్రరాయ్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకూ అవస్థలే!

రుద్రభూమిలో కనీస సౌకర్యాలు కరవు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి రుద్రభూమికి వెళ్లే దారి లేక గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామానికి గంగన్నగూడెం వెళ్లే రహదారిలో సుమారు 3.50 ఎకరాల విస్తీర్ణంలో శ్మశానవాటిక ఉంది. పట్టించుకున్న నాథుడు లేక ప్రస్తుతం ఆక్రమణల బారిన పడుతోంది. గ్రామంలోని వ్యర్థాలను పారబోస్తూ ఉండటంతో శ్మశానవాటికలో వెళ్లే దారి పూర్తిగా మూసుకుపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రుద్రభూమి మొత్తం కాలు మోపేందుకు వీలు లేకుండా తుప్పలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో అంత్యక్రియలకు వీలు కాకపోవడంతో చేసేది లేక కొయ్యలగూడెం లేదా పక్కనే ఉన్న పోతవరం, లేదా కొవ్వూరు గోదావరి ఒడ్డునున్న శ్మశానవాటికకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

నిలువ నీడ లేక.. శ్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేవు. దహన కార్యక్రమాలకు హాజరైన వారికి నిలువ నీడ లేదు. ఎండైనా, వానొచ్చినా నిలువు కాళ్లపై పడిగాపులు పడాల్సిందే. స్నానాదికాలకు నీటి సదుపాయం లేదు. అంతిమ యాత్రకు దారి లేదు. శ్మశానవాటికలో కనీస సదుపాయాలు కల్పనకు చొరవ చూపాలని దాతలు, అధికారులను కోరుతున్నారు. శ్మశానవాటిక పరిసరాల్లో చెత్త తరలించడానికి, కూలీలు ఏర్పాటుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రాజారావు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో తుప్పలు తొలగించి శుభ్రం చేయిస్తామన్నారు.

గవరవరం: శ్మశానవాటికలో పెరిగిన తుప్పలు

ఉప్పలమెట్ట.. అపరిశుభ్రతేనంట!

తుప్పలతో నిండిన అంతర్గత రహదారి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉప్పలమెట్టలో అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. వర్షాలకు పరిస్థితి మరింత దిగజారింది. పురపాలక పారిశుద్ధ్య విభాగం ఈ ప్రాంతం తమ పరిధిలోకి రాదన్నట్లుగా వ్యవహరిస్తోంది. పలు ప్రధాన, అంతర్గత వీధుల్లో మురుగు, చెత్తాచెదారం, తుప్పలు పెరిగి అధ్వాన స్థితిలో నెలకొన్నాయి.

వీధులన్నీ అంతే.. చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. మురుగు పారకపోవడంతో పలు వీధుల్లోని వారు చేతులతో ఎత్తి బయట పారబోస్తున్నారు. డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. అంతర్గత వీధులు తుప్పలతో నిండి నడిచేందుకు వీలుగా లేవు. ఇక పలు చోట్ల మంచి నీటి ట్యాప్‌లు మురుగు గుంతల్లో ఉన్నాయి. ఇంటింటి పారిశుద్ధ్య సేకరణ ఇక్కడ చాలా కాలంగా జరగడం లేదు. ఇక్కడ చెత్త సేకరణ చేయాల్సిన కార్మికుల్లో కొందరే విధులకు హాజరవుతున్నారు. గ్రేడ్‌-1 పురపాలక సంఘమైనా సచివాలయ కార్యదర్శులు, శానిటరీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పురపాలక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

మురుగులో మంచినీటి కుళాయి

రూ.300 ఖర్చు.. 'పురపాలక సిబ్బంది అసలు పట్టించుకోవడం లేదు. మా వీధిలో తుప్పలను కూలీకి రూ.300 ఇచ్చి తొలగించాం.' అని ఈ ప్రాంతానికి చెందిన నల్లమాటి సరోజిని తెలిపారు. పరిస్థితులు చక్కదిద్ది పారిశుద్ధ్యం మెరుగు పరుస్తామని పురపాలక కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం : 80085 74479
కొయ్యలగూడెం : 80085 74947
చింతలపూడి : 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? ఉప్పలమెట్ట ప్రాంతంలో మురుగు కాలువల్లో పూడిక తీయడంలేదు. - రాజేశ్
✔ పూడిక తీయిస్తాం. - కేవీ రమణ, కమిషనర్

అడ్డు తీసి.. ఇబ్బందులు తీర్చి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పంట కాలువ నీరు ఇళ్ల మధ్యలోకి చేరి స్థానికులు ఇబ్బందులు పడుతున్న వైనంపై 'అడ్డూ పోసి.. ఇబ్బంది పెట్టి' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం పొక్లెయిన్‌తో కాలువకు అడ్డుగా పోసిన మట్టిని తొలగించారు.

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో 'మార్పు ద్వారా విజేతలు- మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యం' అంశంపై డివిజన్ స్థాయి మహిళా సర్పంచుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. అనంతరం సర్పంచులకు ధ్రువపత్రాలు అందించారు. ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్, శ్రీలత, కె.శ్రీనివాసరెడ్డి, సీహెచ్.ఆశా అలేఖ్య, టి.ముత్తయ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచికి ధ్రువపత్రం ఇస్తున్న బాబ్జీ

ముఖ్యమంత్రి సహాయ నిధితో భరోసా: ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల వారికి ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా నిస్తున్నదని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. నియోజకవర్గంలో నలుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1.80 లక్షల విలువైన చెక్కులను బర్రింకలపాడులోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అందజేశారు. జనసేన మండలాధ్యక్షుడు పసుపులేటి రాము, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెక్కు ఇస్తున్న బాలరాజు

రాత పుస్తకాలు అందజేయాలని డిమాండ్

పోలవరం, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో మూడు, నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు వెంటనే ఇవ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.భూషణం డిమాండ్ చేశారు. మండలంలోని చేగొండపల్లి, ఐటుకులకోట ఆశ్రమ పాఠశాలలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే ఇచ్చి నోట్ పుస్తకాలు ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులపై ఆర్థికభారం పడుతుందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన యూనిఫామ్, బ్యాగుల్లో నాణ్యత లేదన్నారు. సరుకులు, కూరగాయలు పంపిణీ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకా

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పారిజాతగిరి వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారిని దర్శించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన విచ్చేశారు. ఆలయంలో ఏడు ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు. కొందరు మోకాళ్లపైనా, మరి కొందరు పొర్లు దండాలు పెడుతూ ప్రదక్షిణలు చేశారు. వేకువజాము నుంచే ప్రధాన అర్చకుడు రవికుమారాచార్యుల ఆధ్వర్యంలో విశేషార్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈవో కలగర శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పేదల జీవితాల్లో మార్పు వచ్చేలా పాలన: ఎమ్మెల్యే

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: పేదల జీవితాల్లో మార్పు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. తక్కెళ్లపాడు, సత్తాల, పి.కన్నాపురం, నారాయణపురం, బుట్టాయగూడెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. అంకా సత్యనారాయణ, పోలిన శ్రీను, ఏపూరి దాలయ్య, మట్టపర్తి రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: బోరగం

పోలవరం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ట్రైకార్ ఛైర్మన్ బోరగం శ్రీనివాసులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టిసీమలో శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెదేపా నాయకులు కుంచె దొరబాబు, ఈ.శ్రీనివాస్, బి.కృష్ణ, పి.శ్రీను, నల్లా రాంబాబు, రెడ్డి.మురళి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: డాంగేనగర్‌లో తెదేపా నాయకులు పర్యటించారు. పార్టీ సీనియర్ నాయకుడు పెనుమర్తి రామ్‌కుమార్, మద్దిపాటి నాగేశ్వరరావు, చేను ప్రసాద్, కోటగిరి ప్రమీల, చిట్టూరి బాపినీడు తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: తెదేపా నేత కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో తూర్పుయడవల్లిలో నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఘంటా గోపి, అడపా సత్యనారాయణ, భార్గవి, నాగరాజు, సుబ్బారావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న వెంకటరాజు

పట్టిసీమ: పథకాలు వివరిస్తున్న శ్రీనివాసులు

మద్ది హనుమకు అభిషేకాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాకర్ల భక్తులు దర్శనం 946 గ్రాముల వెండి శఠారిని ఈవోకు అందించారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,04,950 ఆదాయం సమకూరిందని ఈవో ఆర్వీ చందన తెలిపారు.

శ్రీకృష్ణ అలంకారంలో కనువిందు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం జగన్నాథస్వామి రథోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జగన్నాథస్వామి శనివారం శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇలా ప్రత్యేక అలంకారంలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించి తరించారు. దీంతో క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఆక్రమణల తొలగింపు

కామవరపుకోట, న్యూస్‌టుడే: స్థానిక వీరభద్రస్వామి ఆలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగిస్తున్నట్లు శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు. సిమెంటు రహదారికి ఇరువైపులా 4 అడుగుల మేర ఆక్రమణలో ఉన్న కట్టడాలను తొలగించామన్నారు. ఆక్రమణలో ఉన్న దేవస్థానానికి చెందిన స్థలాన్ని సైతం సొంతం చేసుకున్నామన్నారు. కాగా 30 ఏళ్లుగా ఉంటున్నామని.. ముందుగా సమాచారం ఇవ్వకుండా ఆక్రమణల తొలగింపు పేరుతో కట్టడాలను కూల్చడం అన్యాయం అని స్థానికులు వాపోతున్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం గణపతి కూడలి నుంచి కన్నాపురం వెళ్లే రహదారిలో డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు పనులు శనివారం కొనసాగాయి. ప్రధాన రహదారి వెంబడి డ్రెయిను నిర్వహణకు వీలుగా ఇరువైపులా ఏడడుగుల లోపు ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఇప్పటికే పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేయడంతో పాటు శుక్రవారం నుంచి తొలగింపు పనులను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికశాతం దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించారని కార్యదర్శి కె.సురేశ్ తెలిపారు.

కామవరపుకోట వీరభద్రస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో

కొంచెం చూడండి.. గుంత పూడ్చండి..!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వసంతవాడ-రుద్రంకోట గ్రామాల మధ్య మద్దిగట్ల సమీపంలోని మొండి కాలువ వంతెన అప్రోచ్ కోతకు గురైంది. అశ్వారావుపేట నుంచి మండలంలోని రుద్రంకోట మీదుగా గోదావరి అవతలనున్న అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం మండలాలకు ప్రజలు ఈ రహదారి మీదుగా రాకపోకలు కొనసాగిస్తుంటారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వరద ప్రవాహానికి గోడ కొట్టుకుపోయి పది అడుగుల మేర గుంత ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బీ డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ.. వెంటనే గుంతను పూడ్పించి, వంతెన గోడ కూడా నిర్మిస్తామన్నారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సూర్యవతి పోరాటాలు

టీ.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు మానుకొండ సూర్యవతి వర్ధంతి సందర్భంగా టీ.నరసాపురం ఎస్ఆర్ నగర్‌లో ఐద్వా మహిళలు శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా హైదరాబాద్ జిల్లా కార్యదర్శి శ్యామలారాణి, మండల కార్యదర్శి మడకం కుమారి మాట్లాడుతూ.. సూర్యవతి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. మహిళలను ప్రభావితం చేయడానికి సూర్యవతి ఎమ్మెల్సీగా పనిచేశారన్నారు. కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ బిర్యానీడే శుభాకాంక్షలు
జంగారెడ్డిగూడెం పురప్రజలకు, పరిసర ప్రాంత బిర్యానీ ప్రియులకు శుభాకాంక్షలు
MUBARAK కచ్చి ధమ్ బిర్యానీ
జంగారెడ్డిగూడెం మరియు కొయ్యలగూడెం
సింగిల్ కచ్చి ధమ్ బిర్యానీ (ఒకరికి) 160/-
మినీ బకెట్ ధమ్ బిర్యానీ 4గురు తినగలరు- 400/-
బిగ్ బకెట్ ధమ్ బిర్యానీ (7గురు తినగలరు)- 800/-
కాంటాక్ట్: 88862 22768 95151 09633

ఇరుపక్షాల అంగీకారంతో రాజీ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి కోర్టు ఆవరణలో జరిగిన మెగా జాతీయ లోక్ అదాలత్‌లో 264 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి మధుబాబు శనివారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. చింతలపూడి కోర్టు పరిధిలో ఉన్న కేసులను ఇరుపక్షాల అంగీకారంతో రాజీ చేశామన్నారు. రాజీ చేసుకోవడంతో విలువైన సమయం, నగదు ఆదా అవుతుందన్నారు. సివిల్, మనోవర్తి, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్ వంటి కేసులను రాజీ చేసి పలువురికి రూ 51.27లక్షల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎక్సైజ్ కేసులు.. చింతలపూడి కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 41 ఎక్సైజ్ కేసులు రాజీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శనివారం తెలిపారు. మద్యం సీసాలతో పట్టుబడిన 41 కేసుల్లో నిందితులకు న్యాయమూర్తి మధుబాబు రూ.2.40 లక్షల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని మద్యం కేసులు రాజీ చేసినట్లు ఆయన తెలిపారు.

కక్షిదారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

జంగారెడ్డిగూడెంలో 308 కేసుల పరిష్కారం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం కోర్టు సముదాయాల వద్ద శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 308 పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.కిశోర్‌కుమార్ తెలిపారు. పరిష్కారమైన కేసుల్లో ఐపీసీ 83, బీఎస్ఎన్ఎల్ 22, ఎంసీ 7, డీవీసీ 4, చెక్కు బౌన్స్ 29, ఎక్సైజ్ 62, బెంచీ కోర్టు 87, బీఎస్ఎన్ఎల్ 8, సివిల్ కేసులు 6 చొప్పున పరిష్కారమయ్యాయి. పలు కేసులలో బాధితులకు పరిహారం అందించారు.

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి కిశోర్‌కుమార్

చెల్లిపై అక్క దాడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చెల్లిపై అక్క, ఆమె కుటుంబ సభ్యులు దాడి చేసిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. లక్కవరం గ్రామానికి చెందిన మల్లి ప్రసన్న ఇంట్లో.. ఆమె పెద్ద కుమార్తె దేవర మల్లిక తన బంగారు వస్తువులు పెడితే మాయమవ్వడంపై స్థానిక పోలీస్ స్టేషన్లో మల్లిక మూడు నెలల కిందట ఫిర్యాదు చేయడంతో ఇరు కుటుంబాల మధ్య తగాదాలు నడుస్తున్నాయి. కాగా కొద్దిరోజుల కిందట ప్రసన్న విజయవాడలో ఉంటోన్న ఆఖరి కుమార్తె సౌజన్య ఇంటికి వెళ్లారు. ఈనెల 2న ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని చుట్టు పక్కల వారు సమాచారం ఇవ్వడంతో ప్రసన్న లక్కవరంలోని ఇంటికి వచ్చి చూడగా.. పలు గృహోపకరణాలు, సామగ్రి దొంగిలించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే శనివారం ప్రసన్న, ఆమె రెండో కుమార్తె రాజమ్మతో ఇంట్లో ఉండగా.. పెద్ద కుమార్తె మల్లిక, ఆమె కుటుంబసభ్యులు వచ్చి వాగ్వాదానికి దిగడంతో పాటు రాజమ్మపై దాడి చేయగా ఆమెకు రక్తగాయమైంది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రురాలిని లక్కవరం పీహెచ్‌సీ, అక్కడ నుంచి జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. దీనిపై బాధితురాలు రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ సుభాశ్ తెలిపారు.

మా ఖాతాదారులకు
వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు
యాజమాన్యం గ్రాండ్ కృష్ణ ఫ్యామిలీ రెస్టారెంట్
Home Delivery
SBI టౌన్ బ్రాంచ్ ప్రక్కన, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, 94941 72444

మొక్కల పెంపకం దినచర్యలో భాగం కావాలి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి-2 డి.సురేంద్రకుమార్ అన్నారు. పొగాకు బోర్డు స్వర్ణోత్సవాల్లో భాగంగా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి శివాలయం వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల ఆవశ్యకతను భవిష్యత్తు తరాలకు తెలియజెప్పడంతో పాటు వాటి పెంపకాన్ని దినచర్యగా మార్చుకోవాలన్నారు. అనంతరం రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. పొగాకు బోర్డు ఎస్జీవో వై.ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధికారులు

అధికారం కోసం హామీ పత్రాలతో మోసం: వైకాపా

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అధికారం కోసం ఎన్నికల్లో సూపర్-6 పథకాలు, సంతకాలు చేసిన హామీ పత్రాలు ఇచ్చి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆరోపించారు. కొయ్యలగూడెంలో శనివారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో, బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు కారుమూరి సునీల్‌కుమార్, నియోజకవర్గ కన్వీనరు విజయరాజు పాల్గొన్నారు.

కొట్లాట ఘటనలో 13 మంది అరెస్టు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట గుర్రాల చెర్వు సమీపంలో ఒక స్థలానికి సంబంధించి రెండు వర్గాల నడుమ శుక్రవారం జరిగిన కొట్లాట ఘటనపై కేసు నమోదు చేసి శనివారం 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తడికలపూడి ఎస్సై పి.చెన్నారావు తెలిపారు. కాగా ఘటనాస్థలంలోని సీసీ టీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించామన్నారు. అందులో మరికొంత మంది పరారీలో ఉన్నారన్నారు. వారిని సైతం అదుపులోకి తీసుకుంటామని ఎస్సై వివరించారు.

కార్మికులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్వీఎస్ నారాయణ అన్నారు. చింతలపూడి మండలం సీతానగరం గోద్రెజ్ ఆయిల్‌పామ్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలన్నారు.

పోలవరం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. పోలవరంలో సీఐటీయూ మండల కార్యదర్శి పీఎల్ఎస్ కుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గోడపత్రికలు ఆవిష్కరించారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు కోరారు. స్థానిక ధర్మన్న స్మారక భవనంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెపై చర్చించారు.

కరపత్రాల పంపిణీ.. జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి ఆరోపించారు. ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం జంగారెడ్డిగూడెం నవభారత్ కర్మాగారం వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మహిళతో అసభ్య ప్రవర్తనపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఓ మహిళ తన భర్తతో పాటు విశాఖపట్నంలో ఉంటున్నారు. కాగా కొద్ది రోజుల కిందట తన తల్లికి అనారోగ్యం కారణంగా చూసేందుకు ఆమె జంగారెడ్డిగూడెం వచ్చారు. అయితే గత నెల 20న తల్లిని.. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ఆ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించడంతో ప్రతిఘటించింది. దీంతో ఆమెకు గాయాలయ్యాయి. అదే సమయంలో అపరిచిత వ్యక్తి కత్తి తీయడంతో ఆమె కేకలు వేయడంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు. దీనిపై బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దాడులు చేసినట్లు సీఐ అశోక్ శనివారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని పోతునూరులో మద్యం విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆమెకు సారా సరఫరా చేసిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేశామన్నారు. పొనుకుమాడు గ్రామానికి చెందిన పాత నిందితుడు విశ్వేశ్వరరావును తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. టీ.నరసాపురం మండలం కృష్ణాపురానికి చెందిన భూక్యా లలిత అనే మహిళను అరెస్టు చేసి 4 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు.

బిర్యానీ డే శుభాకాంక్షలు
మాచే నూతనముగా 27/6/2025 ప్రారంభించిన Food House మా వద్ద అన్ని రకముల టిఫిన్స్, బిర్యానీ లభించును.
Food House
అశ్వారావుపేట రోడ్, మునసబుగారి వీధి, జంగారెడ్డిగూడెం
Cell: 70958 58958

यूनियन बैंक Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఏలూరు.
కె.కె.ఎస్. కాంప్లెక్స్, రామచంద్రరావు పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. ఫోన్ : 08812-230938

బ్యాంకునకు అద్దె భవనము కావలెను

సీతానగరం గ్రామం, చింతలపూడి మండలం నందు బ్యాంకునకు 1080 నుండి 1320 చ.అ.లు భవనము పార్కింగ్ సౌకర్యంతో ముఖ్యంగా గ్రౌండ్ ఫ్లోర్ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న / సిద్ధం చేస్తువున్న / ఖాళీ ప్రదేశం (బ్యాంకు కు కావలసిన విధంగా సిద్ధం చేయబోతున్న) వున్న వాణిజ్య ప్రాంగణం కావలెను. సెపరేట్ కరెంటు మీటర్ కలిగి ఉండవలెను. కనీసం లోడు 20 కె.వి. బ్యాంక్ వారు విశాట్ / సోలార్ ప్యానల్‌ను బిల్డింగ్ పైన ఏర్పాటు చేసుకొనుటకు అంగీకరించవలెను.

యజమానులు / అధీకృత ప్రతినిధులు తేది.06-07-2025 నుండి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఏలూరు, కె.కె.ఎస్ కాంప్లెక్స్, రామచంద్రరావుపేట, ఏలూరు, ఏలూరు జిల్లా వారి నుండి పనివేళల్లో టెక్నికల్, ఫ్రైస్ బిడ్ ఫార్మాట్‌ను పొందగలరు లేదా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ : www.unionbankofindia.com మరియు https://eprocure.gov.in నందు లభించును.

టెక్నికల్ బిడ్ (భవనము యొక్క స్కెచ్‌తో) మరియు ఫ్రైస్ బిడ్ విడివిడిగా సీల్డ్ కవర్‌లో సమర్పించవలెను. లేనిచో తిరస్కరించబడును. సదరు కవర్లను సమర్పించేందుకు కవర్లపై బిడ్ టైప్‌ను పేర్కొనుచు తేది.28-07-2025 (సోమవారం) మధ్యాహ్నం గం.04-00 లలోపు సమర్పించవలెను. టెక్నికల్ బిడ్స్‌లో నకలు తమదే అని నిరూపించుకోవలసినదిగా సంబంధిత భవనము/స్థలమునకు చెందిన దస్తావేజు, ప్లాను, పర్మిషన్, పన్ను రశీదు మొ॥ జిరాక్స్ కాపీలు టెక్నికల్ బిడ్‌తో పాటు జతపర్చవలెను. అన్నివిధముల సిద్ధముగా ఉన్న భవనమునకు ప్రాధాన్యత ఇవ్వబడును.

టెక్నికల్ బిడ్ తేది.28-07-2025 (సోమవారం) సాయంత్రం గం.04-30 లకు పైన తెలిపిన అడ్రస్ నందు యాజమానుల / అధీకృత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. కొట్టివేతలు ఉన్నచో ఫ్రైస్ బిడ్ తిరస్కరించే అధికారం బ్యాంకుకు కలదు. మధ్యవర్తిత్వం అంగీకరించబడదు. గవర్నమెంట్ లేదా ప్రభుత్వ సంస్థలకు లేదా భారత ప్రభుత్వ అధీకృత సంస్థలకు ప్రాముఖ్యత ఇవ్వబడును. బ్యాంకునకు ఏకారణం తెలుపకనే బిడ్ లేదా బిడ్స్‌ను తిరస్కరించు అధికారం కలదు.

సం/- రీజనల్ హెడ్, రీజనల్ ఆఫీస్, ఏలూరు

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

సన్న బియ్యం భోజనంపై విద్యార్థుల్లో ఆసక్తి

చిన్నారులతో కలసి భోజనం చేస్తున్న ఎంఈవో బ్రహ్మాచారి

చాట్రాయి, న్యూస్‌టుడే: సన్న బియ్యం అన్నంపై విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి పాఠశాలలోనే భోజనం చేస్తున్నారని ఎంఈవో వీఎస్వీ బ్రహ్మాచారి తెలిపారు. చిత్తపూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ అమలు తీరును పరిశీలించి వంటల తయారీలో పాటించాల్సిన సూచనలు చేశారు. పాఠశాలకు హాజరైన 85 మంది విద్యార్థులు భోజనం చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్యమ్మ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీఈ డే

చింతలవల్లిలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ముసునూరు, న్యూస్‌టుడే: మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయిస్తే అన్ని విధాల ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పల్లిపాము రాజకుమారి అన్నారు. శనివారం ముసునూరు మండలం చింతలవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీఈ(ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్)డేను ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	కైకలూరు	:73060 88555
ముసునూరు	:93983 81268	కలిదిండి	:90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు గీతా మందిరం రోడ్డులో డ్రెయినేజీ మురుగు తిష్ఠ వేసింది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - **కృష్ణమూర్తి, గ్రామస్థుడు**

✔ డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం.- **వై.ప్రసాద్ పంచాయతీ ఈవో**

గుక్కెడు నీటికి లేదు దిక్కు!

కొల్లేరు లంక గ్రామాల్లో తీవ్ర సమస్య

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాల్లో తాగునీటి ఎద్దడి విలయతాండవం చేస్తోంది. మంచినీటి కాలువల ద్వారా వచ్చే నీరు కొల్లేరు గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేదు. మే నెలలో ప్రభుత్వం నీటిని విడుదల చేసినా తక్కెళ్లపాడు వరకు మాత్రమే వచ్చాయి. కింద ఉన్న నుచ్చుమిల్లి, పులపర్రు, కాకతీయనగర్, దెయ్యంపాడు, చింతపాడు, కొవ్వాడలంక, మణుగునూరుకు వేసవిలో నీరు వెళ్లలేదు.

14 గ్రామాల్లో.. మండవల్లి మండలాల్లోని కొల్లేరు పరీవాహక ప్రాంతాలలో నివశిస్తున్న సుమారు 14 గ్రామాల్లోని ప్రజలు నేడు తీవ్ర తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా నదికి శివారున ఉండటంతో కాల్వల తాగు నీరు వచ్చే పరిస్థితి అంతంత మాత్రమే. దీంతో చాలా లంక గ్రామాల ప్రజలు తాగునీటి చెరువులను నింపుకోవడానికి కొల్లేరుపైనే ఆధారపడుతున్నారు. ప్రస్తుతం కొల్లేరులో నీరు లేదు. వచ్చేందుకు మరో 45 రోజులు పట్టే అవకాశం ఉంది. అన్ని రోజులు ఎలా నెట్టుకురావాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

తక్కెళ్లపాడు స్కీం చెరువు విస్తీర్ణం 7 ఎకరాలే కావడంతో పూర్తి స్థాయిలో నీరు పెట్టినా.. నెలన్నరలోనే ఖాళీ అవుతోంది. ప్రస్తుతం పథకంలో నీరున్నా

చెరువుల పరిస్థితి ఇలా.. నీటి విడుదల మాత్రం రెండు గ్రామాలకే చేస్తున్నారు. దీంతో మిలిగిన 10 లంక గ్రామాలు తీవ్ర తాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాయి. అలాగే పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాకలంక గ్రామాల్లో మంచినీటి చెరువుల్లో నీరు కనిష్ఠ స్థాయికి పడిపోయి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండిపోయిన కొల్లేరు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం..
కొన్ని గ్రామాల్లో మంచినీటి చెరువుల్లో నీరు అడుగంటి పోయింది. అయినా ఇబ్బంది లేదు. ఇప్పటికే పంచాయతీల్లో ఫిల్టర్ బెడ్డులను మరమ్మతులు చేయించాం. వర్షాలు పడుతున్నందున చెరువుల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తాం. - **నాగబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

వ్యర్థరహితం.. స్వచ్ఛభరితం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: వ్యర్థ రహిత పల్లెల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు తెలిపారు. ఆగిరిపల్లి మండలం అమ్మవారిగూడెంలో చెత్త, వ్యర్థాల సేకరణ ప్రక్రియ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణను ఆయన పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని సూచించారు. తాగునీటి ట్యాంకులు నిర్ణీత సమయంలో తప్పనిసరిగా క్లోరినేషన్, నీటి పరీక్షలు చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జాతీయ లోక్ అదాలత్‌లో ఐదు బెంచీల ఏర్పాటు

కేసులు పరిష్కరిస్తున్న 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి నాగ శైలజ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహణకు నూజివీడు కోర్టుల ప్రాంగణంలో ఐదు బెంచీలను ఏర్పాటు చేసినట్లు నూజివీడు 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగశైలజ తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.పెదఖాసిం, జూనియర్ సివిల్ జడ్జి ఎం.శివపార్వతి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఒ.అనూష, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రావణిలు 918 కేసులు పరిష్కారమవగా రూ.2,02,72,867 మొత్తాన్ని కక్షిదారులు లబ్ధి పొందారన్నారు.

రాజీ మార్గంతో ఇరువురికి విజయం

వివరాలు తెలుసుకుంటున్న సీనియర్ న్యాయమూర్తి లక్ష్మి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రతికారాలను వీడి రాజీ మార్గాన్ని అనుసరిస్తే ఎటువంటి సమస్యకైనా సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు వీవీఎస్ లక్ష్మి, ఎం.శివకిరణ్ అన్నారు. స్థానిక సివిల్ కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ.. ఇరు వర్గాల పరస్పర అంగీకారంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, దీంతో ఇరువురూ విజయం సాధించినట్లేనని తెలిపారు. 881 కేసులు పరిష్కారమవగా, రూ.1,19,82,243 నగదు కక్షిదారులు లబ్ధి పొందారని చెప్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడివాడ ఉదయ్‌శంకర్, న్యాయవాదులు పవన్‌కాంత్, శివప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా అమ్మవారిగూడెం అధ్యక్షుడిగా దుర్గారావు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అమ్మవారిగూడెం తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు జలసూత్రం దుర్గారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో తెదేపా గ్రామ కమిటీ ఎన్నికను శనివారం నిర్వహించారు. ఎన్నిక పరిశీలకుడిగా బత్తుల మాధవరావు వ్యవహరించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, చిట్నేని శివరామకృష్ణ, మడుపల్లి గోపాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు

దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి పిలుపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, సీఐటీయూ మండలాధ్యక్షురాలు ఎస్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండలాధ్యక్షురాలు కాండ్రు చెల్లెమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండవల్లిలో శనివారం సీఐటీయూ అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం అందించడంతో పాటు కార్మిక రక్షణ చట్టాలను అమలు చేయాలని సూచించారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఉమాదేవి, పి.లక్ష్మి, శివపార్వతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి: ఎంపీపీ

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రతీ మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరైతే సమస్యలపై ఎలా చర్చించేదంటూ ఎంపీపీ కొండా దుర్గాభవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ముసునూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం 10 గంటలకు జరగాల్సిన సమావేశం అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలస్యంగా రావడంతో 12 గంటలకు ప్రారంభించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ. గతంలో పలుమార్లు సమయానికి అధికారులు, ప్రజాప్రతినిధులందరూ హాజరుకావాలని హెచ్చరించినా పని తీరు మార్చుకోరా అని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలం కావడంతో ట్యాంకులను తరచూ శుభ్రం చేస్తూ గ్రామీణులకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి జ్వరాలు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటే, వాటిని ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంపీడీవో సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, మండల ఉపాధ్యక్షుడు కోటగిరి రాజనారాయణ, పాముల గంగాధరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొండా దుర్గాభవాని

యోగా రాష్ట్రస్థాయి విజేతలతో తహసీల్దారు, డిప్యూటీ ఎంపీడీవో

యోగాతో ఆరోగ్యం.. ఆనందం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యం, ఆనందం లభిస్తాయని తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటి జూన్ 21న విశాఖపట్నంలో నరేంద్ర మోదీతో కలిసి యోగాలో పాల్గొన్న విద్యార్థులను అభినందన కార్యక్రమాన్ని ఆగిరిపల్లి హోమియో వైద్యశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలు అందజేశారు. యోగా శిక్షకులు టీవీ కుమార్, బి.సాంబశివరావులను సత్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డి.రజిత, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఏదీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పగలనక రాత్రనక కష్టపడుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత లేకుండా పోయిందని ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం నూజివీడు ఆర్టీసీ డిపో గేట్ వద్ద తమ సంస్థ అధికారుల వైఖరిని నిరసించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ విలీనం తరువాత ఈహెచ్‌ఎస్ రూ.225 రికవరీ చేస్తున్నారే తప్ప ఉపయోగం లేదన్నారు. పెండింగ్ డీఏ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన ఉద్యోగులకు సంవత్సరాలు గడుస్తున్నా వారి కుటుంబానికి నగదు చెల్లించడం లేదన్నారు. 750 విద్యుత్తు బస్సులను ప్రైవేటు వ్యక్తుల పరం చేయకుండా ఆర్టీసీనే కొనుగోలు చేసి ఆర్టీసీ ఉద్యోగులతోనే నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ బాధ్యుడు రంగు శ్రీనివాసరావు, డిపో కార్యదర్శి విజయకుమార్, డిపో అధ్యక్షుడు ఎం.చిరంజీవి, ఆర్.శ్రీనివాసరావు, ఈవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిపో వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

గంట వ్యవధిలో రూ.2.50లక్షల ఎల్‌వోసీ అందజేత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పేదల మెరుగైన వైద్యం కోసం గంట వ్యవధిలో రూ.2.50 లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శనివారం నూజివీడు మండలంలోని పాత రావిచర్లకు చెందిన ఎం.ధర్మారావు కుటుంబ సభ్యులు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. వెంటనే స్పందించిన ఆయన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుని సంబంధిత ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

ఎల్‌వోసీ అందిస్తున్న మంత్రి పార్థసారథి

అసంపూర్తిగా.. నిరుపయోగంగా..

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండ శివారు సూరంపాలెంలో అరవై వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యమున్న రక్షిత మంచి నీటి పథకం నిరుపయోగంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో రూ.34 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో చేపట్టిన పనులు మధ్యలోనే ఆపేశారు. ఇంటింటా కుళాయి ఇవ్వకుండానే రహదారుల పక్కన కర్ర ముక్కలను పెట్టి వదిలేశారు. ఇదే విషయంపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ రఘును వివరణ కోరగా.. పథకానికి కొన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. పైపులు, ఇతర సామగ్రి అమర్చాలని, వీటికి రూ.లక్ష నిధులు అవసరమన్నారు. పంచాయతీలో నిధుల సమస్య కారణంగా పని చేయడం లేదని, పథకాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

రైతు సేవలకు దూరం

ముసునూరు, న్యూస్‌టుడే: అన్నదాతలకు మెరుగైన సేవలందిస్తామని గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వినియోగంలోకి తెచ్చిన కియోస్క్ యంత్రాలు మున్నాళ్ల ముచ్చటగానే మారాయి. రైతులకు రాయితీలపై ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు వీలుగా ఈ యంత్రాలను అప్పటి ఆర్బీకేల్లో ఏర్పాటు చేశారు. ఈ యంత్రం పని చేయాలంటే అంతర్జాలం సౌకర్యం ఉండాలి. కానీ గత ప్రభుత్వం యంత్రాలిచ్చి ఈ సదుపాయాన్ని విస్మరించింది. దీంతో సిబ్బంది తమ చరవాణుల నుంచే అంతర్జాలాన్ని ఉపయోగించుకుని నెట్టుకొస్తున్నారు. కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సిబ్బంది పరిష్కరించలేక వదిలేశారు. ముసునూరు మండలంలో 12 యంత్రాలను అందజేశారు. అప్పట్లో ఒక్కో కియోస్క్ యంత్రానికి రూ.75 వేలు వెచ్చించారు. వీటిని కొన్ని నెలలు పాటు మాత్రమే వినియోగించారు. క్రమంగా మూలకు చేరాయి. సరైన నిర్వహణ లేక, బ్యాటరీలు పనిచేయక, పలుచోట్ల విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం తదితర సమస్యలతో నిరుపయోగంగా మారాయి. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ఏవో చాముండేశ్వరిని వివరణ కోరగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిరుపయోగంగా ఇలా..

ప్రమాదభరితంగా విద్యుత్తు స్తంభాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నం.165 విస్తరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ప్రమాదభరితంగా మారాయి. నిర్ణీత దూరం లేకుండా అడ్డదిడ్డంగా ఏర్పాటు చేయడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. డ్రెయినేజీ, స్తంభాలు ఏర్పాటు చేసేవరకు ఎటువంటి కట్టడాలు ఉన్నా కొట్టేయాలి. దీనికి తగ్గ నష్ట పరిహారాన్ని భవన, స్థలాల యజమానుల ఖాతాల్లో వేశారు. అయితే పూర్తిస్థాయిలో వాటిని తొలగించలేదు. దీంతో ఎన్.హెచ్.లో విద్యుత్తు శాఖ విభాగం వారు ముడుపులు తీసుకుని స్తంభాలు మార్పు చేయడం, డ్రెయినేజీలు వరకు వేశారనే విమర్శలు ఉన్నాయి. బస్టాండు వద్ద డ్రెయినేజీ నిర్మాణానికి తవ్వుతుండగా విద్యుత్తు స్తంభం ఒక్కసారిగా వంగడంతో తవ్వకాన్ని నిలుపుదల చేశారు.

గ్యారేజీ పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ఏపీఎస్‌ఆర్టీసీ డిపోను ఆర్టీసీ స్టేట్ ఇంజినీరింగ్ డైరెక్టర్ టి.చంగల్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గ్యారేజీ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి బస్సుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. బస్సులను పరిశుభ్రంగా ఉంచడం, కండిషన్‌లో ఉండేలా చూడటం తదితరాలపై మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. త్వరలో ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు కానున్న నేపథ్యంలో బస్సులు ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు సర్వీసులు.. నూజివీడు డిపో నుంచి ఆషాఢం, శ్రావణ మాసాల సందర్భంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ జి.రాంబాబు తెలిపారు. అరుణాచలం, కొల్లేటికోట పెద్దింటమ్మ, భీమవరం మావుళ్లమ్మ, పెనుగొండ వాసవిమాత, కోట సత్తెమ్మతల్లి, పీఠాపురం, పెద్దాపురం, ద్రాక్షారామం ఆలయాలకు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వృద్ధుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదు అందింది. వడాలికి చెందిన మారగాని సరస్వతీరావు(67) తన భార్య చనిపోయిననాటి నుంచి కొడుకు సురేశ్‌బాబు ఇంటిలోనే ఉంటున్నారు. గత నెల 16న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించారు. ఉదయం లేచి చూసేసరికి సరస్వతీరావు కనిపించలేదు. అతని ఆచూకీ కోసం అంతా గాలించినా సమాచారం తెలియలేదు. దీనితో శనివారం ముదినేపల్లి పోలీసులకు కుమారుడు సురేశ్‌బాబు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

మండవల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెదేపా నాయకులు కూనపరెడ్డి కోటేశ్వరరావు, తలారి రాజేశ్ పేర్కొన్నారు. మండవల్లి, చావలిపాడు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న నాలుగేళ్లలో రాష్ట్ర భవిష్యత్తును మరింతగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు.

మంచి రోజులొచ్చాయి.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అందరికీ మంచి రోజులొచ్చాయని తెదేపా మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శనివారం పెదపాలపర్రు, కోడూరు, చినపాలపర్రులో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి కరపత్రాలు అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. మండల ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్, సర్పంచి గంటా రాకేశ్, మాజీ సర్పంచి రౌతు మాధవి, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో కలసికట్టుగా పని చేయాలి.. **చాట్రాయి, న్యూస్‌టుడే:** క్షేత్రస్థాయిలో తెదేపా కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా తెదేపా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి తెలిపారు. చాట్రాయిలో శుక్రవారం రాత్రి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడిగా దరావతు భాస్కరరావును ఎంపిక చేయగా కొసరాజు సుబ్బారావు(అబ్బులు), రావూరి వెంకటేశ్వరరావులతో కమిటీ ఏర్పాటు చేశారు. మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, బొట్టు లక్ష్మణరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పానుగళ్ల కోటేశ్వరరావు, బోరా నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదపాలపర్రులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

దారిలో బుసక.. కళ్లు మసక

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండిలోని ప్రధాన రహదారులు బుసకమయంగా మారాయి. ఏదైనా భారీ వాహనం వెళ్తుంటే దాని వెనక ప్రయాణించడం సాధ్యం కావట్లేదు. రోడ్డుపై దుమ్మంతా కళ్లల్లోనే ఉంటుంది. బుసక ట్రాక్టర్లకు పరదాలు కప్పకుండా నేరుగా రవాణా చేయడం, రోడ్ల పక్కన ఉన్న దుకాణాల ఎదురుగా బుసక ఎత్తుగా వేయడంతో ఆ రేణువులు రోడ్డుపై పోగుపడుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది వాహనాలు తిరుగుతుండటంతో ఆ దుమ్ము రోడ్డు పక్కన వ్యాపార కేంద్రాలు, వ్యాపారులు, నివాసాలను కమ్మేస్తోంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ స్పందిస్తూ.. చెత్త సేకరణ సమయంలో రోడ్డుపై దుమ్ము, ధూళిని శుభ్రం చేయిస్తామని తెలిపారు.

26 క్వింటాళ్ల బియ్యం సీజ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మొర్సపూడిలో రేషన్ దుకాణం నుంచి ట్రక్ ఆటోలో తరలిస్తున్న 26 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు పీడీఎస్ డీటీ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. వీఆర్వో, గ్రామస్థుల సహకారంతో ఈ దాడి నిర్వహించామన్నారు. పట్టుకున్న బియ్యాన్ని గోదాముకు తరలిస్తామన్నారు. రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న సోలా రాము, గొడవర్తి అచ్చియ్య అనే వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. డివిజన్ పరిధిలో ఏ గ్రామం నుంచైనా రేషన్ బియ్యం తరలిపోతుంటే సమాచారం అందించాలని కోరారు. ఈ విషయంలో కార్డుదారులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సమస్యలపై స్పందించండి.. కమిషనర్ సారూ!

వెంకట్రామిరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ప్రజలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని 14వ వార్డులో నెలకొన్న సమస్యలపై పురపాలక సంఘం కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆ వార్డు ప్రజలు శనివారం కమిషనర్ వెంకట్రామిరెడ్డికి వినతి పత్రం అందించారు. తెదేపా నాయకుడు కొడవటి భాస్కరరావు, కాలనీ నివాసి రావెల ప్రకాశరావు మాట్లాడుతూ.. తాము దశాబ్దకాలంగా బోర్వంచ రహదారిలోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నామని తెలిపారు. అక్కడ కనీసం రహదారిని నిర్మించలేదన్నారు. వీధి దీపాలు లేవని వాపోయారు. చెరువు సమీపంలో ఉండటంతో పాములు తదితరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తే ఆయన లేఖపై సంతకం చేసి.. ఈ రహదారి నిర్మించాలని సూచించారన్నారు. స్పందించిన కమిషనర్ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు నేడు

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండవల్లి ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు టీకాలు వేస్తున్నట్లు సహాయ సంచాలకుడు వరప్రసాద్ తెలిపారు. మనుషుల నుంచి పశువులకు, పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల నివారణకు ఈ టీకాలు ఎంతో అవసరమని వివరించారు. పెంపుడు కుక్కలన్నింటికి యాంటీ ర్యాబిస్ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. మండవల్లి కార్యాలయానికి ప్రభుత్వం 300 టీకాలను అందించినట్లు తెలిపారు. అనంతరం వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటున్నూ, ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామ కాపురస్తులు సింహాద్రి సీతారామయ్య గారి కుమారుడు సింహాద్రి రవికుమార్ గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

నా క్లయింటు ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామ కాపురస్తులు గొల్లనపల్లి (లేటు) వెంకటేశ్వరరావు గారి కుమారులు గొల్లనపల్లి సత్యన్నారాయణ, గొల్లనపల్లి భాస్కరరావు మరియు గొల్లనపల్లి నాగయ్య అనువారికి గల ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, నూజివీడు సబ్ రిజిస్ట్రారువారి యిలాకా, వట్టిగుడిపాడు గ్రామంలోని ఆర్.ఎస్.నెంబరు: 15/6లో య. 0.2750 ట్లున్నూ, ఆర్.ఎస్.నెంబరు: 15/6లో 0.1400 ట్లు, ఆర్.ఎస్.నెంబరు: 15/6లో య. 0.4100 ట్లున్నూ మరియు ఆర్.ఎస్.నెంబరు: 15/6లో య. 0.4150 ట్లున్నూ వెరశి ఏకప్రతిగా గల య. 1-24 సెంట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమిని కొనుగోలు చేయుటకు అగ్రిమెంటు కుదుర్చుకొనియున్నారు.

కావున సదరు విక్రయ ఆస్తికి సంబంధించి ఎవ్వరికైననూ ఏ విధమైన ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కానీ ఉన్న యెడల యీ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా నా క్లయింటుకు కానీ, నాకు గానీ స్వయంగా తెలియజేయగలరు. సదరు విధంగా ఏ విధమైన ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కానీ రాని యెడల సదరాస్తి నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా పరిగణించబడును. గడువు దాటి తరువాత వచ్చు ఆక్షేపణలు, అభ్యంతరములు పరిగణనలోనికి తీసుకొనబడవు. అట్టివి సదరాస్తిలో నా క్లయింటుకు గల హక్కులను భంగపర్చజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

నూజివీడు సం/- పల్లగాని రాంబాబు, న్యాయవాది
తేదీ: 05-07-2025 సెల్: 98481 53188

శోభాయమానంగా జగన్నాథుడి రథయాత్ర

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణ పురవీధులు శనివారం జగన్నాథుడి రథయాత్రతో శోభాయమానంగా వెలుగొందాయి. రాజీవ్ సర్కిల్ వద్ద జగన్నాథుడి రథానికి పూజాధికాలను మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ తదితరులు నిర్వహించారు. బస్టాండ్ రోడ్, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా డీఏఆర్ కళాశాల ప్రాంగణం వరకు ఈ రథయాత్ర భక్తి శ్రద్ధలతో సాగింది.

కమనీయం.. శోభనాచలుని కల్యాణం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారి కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో సాయి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

నేత్రపర్వంగా బాబా మందిర వార్షికోత్సవం.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** సింగన్నగూడెం బస్టాప్ ఎదురుగా ఉన్న సర్వకార్య సిద్ధి శిర్డీ సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి హారతి, విశేష ఫలామృతాభిషేకం, అలంకారం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసీల్దారు ప్రసాద్ స్వామివారిని దర్శించుకున్నారు.

తొలి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ఆదివారం తొలి ఏకాదశి వేడుకలకు మండలంలోని వైష్ణవ ఆలయాలు సిద్ధమయ్యాయి. ఆగిరిపల్లిలోని కోదండ రామాలయం, శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, నరసింగపాలెం రామాలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆషాఢ సారె సమర్పణ.. **కైకలూరు, న్యూస్‌టుడే:** కైకలూరు శ్యామలాంబ అమ్మవారికి ఆలయ క్షేత్రంలోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారికి ఆషాఢ మాసం పురస్కరించుకుని గ్రామానికి చెందిన ఉప్పలూరు రాజశేఖర్, ముత్తంరాజుశర్మ దంపతుల ఆధ్వర్యంలో శనివారం ఆషాఢ సారె సమర్పించారు.

జగన్మాతకు.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** బస్టాండ్ రోడ్డులోని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో మహిళలు 108 రకాల ప్రత్యేక వంటకాలతో, మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి విశేష పూజలు నిర్వహించారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	తమ్ముడు
సత్యనారాయణ మినీ	సోలో బాయ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	జురాసిక్ వరల్డ్ రీబర్త్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	కుబేర
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	కన్నప్ప
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తమ్ముడు
కైకలూరు: విజయలక్ష్మి జీ3	తమ్ముడు
మాగంటి సినిమాస్	మార్గన్
శ్రీవెంకటరమణ సినిమాస్	జురాసిక్ వరల్డ్ రీబర్త్
ముదినేపల్లి: పూర్ణిమ	తమ్ముడు

పబ్లిక్ ప్రకటన

లెటర్ తేదీ: 02-07-2025

ఇందుమూలముగా గ్రామ ప్రజలకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా, ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం, మర్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భక్త ఆంజనేయ స్వామివారి దేవస్థానంను హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి, చట్టం 30/87 నందలి సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుట మరియు సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ చేయుటకు గాను నిర్ణయించుట జరిగినది.

కావున ఇందు విషయమై మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ఇచ్చిన తేదీ నుండి పది రోజుల్లో లిఖిత పూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ ఆఫీసర్, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరువారికి అందజేయవలెను.

సం/- తనిఖీ అధికారి, గన్నవరం డివిజన్

(c) eenadu

అమ్మో ప్రమాదం.. అలా అప్రమత్తం

పరిశ్రమల్లో ప్రమాదంపై మాక్‌డ్రిల్‌తో అవగాహన

కాకినాడ బీచ్‌రోడ్డులో శనివారం అగ్నిమాపక శాఖ మాక్‌డ్రిల్ నిర్వహించింది. జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీ నారాయణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు ఆదేశాలతో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని యునైటెడ్ పోర్ట్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో చేపట్టారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే ఎలా ఎదుర్కోవాలో సాలిపేట అగ్నిమాపక సిబ్బంది, సీపోర్టు భద్రతా అధికారులు అవగాహన కల్పించారు. ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ డీఎస్ఎన్ మూర్తి, ఏజీఎం కాశి, సీపోర్ట్ నుంచి కరీం పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)**

నేరాలపై సాంకేతిక అస్త్రం

పరికరాల గదిని ప్రారంభిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

నేరాల కట్టడికి, ఆయా ఘటనల్లో నిందితులను పట్టుకోడానికి సాంకేతికత ఉపయోగపడుతుందని ఎస్పీ బిందుమాధవ్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వెబ్ ఎక్విప్‌మెంట్ గదిని ఎస్పీ శనివారం ప్రారంభించారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడానికి దీన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభం అనంతరం కార్యాలయ పరిసరాల్లో కొబ్బరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ ఎన్.శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ శ్రీరామకోటేశ్వరరావు, మహిళా పోలీసుస్టేషన్ సీఐ పెద్దిరెడ్డి రామచంద్రరావు, ఆర్ఐ ఏఆర్ అడ్మిన్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)**

బోగస్ పింఛన్ల గుట్టు రట్టు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

దివ్యాంగ పింఛన్లు తీసుకుంటున్న అనర్హుల గుట్టు రట్టవుతోంది. సమస్యలు లేకపోయినా ఉన్నట్లు, తక్కువగా ఉన్నా ఎక్కువ ఉన్నట్లు వైద్యుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందారు. వినికిడి లోపం, మానసిక సమస్యలు, ఒకటి కంటే రెండు, మూడు రకాల వైకల్య సమస్యలు ఉన్నట్లు సర్టిఫికెట్ పొంది వివిధ కేటగిరీల్లో సామాజిక భద్రతా పింఛన్లు పొందుతున్నారు. 6 కేటగిరీల్లో జిల్లాలో నెలకు రూ.6వేలు చొప్పున 34,996 మంది పింఛన్లు పొందుతున్నారు.

అప్పట్లో రూ.20 వేలకు ధ్రువపత్రం..

గత వైకాపా పాలనలో జిల్లాలో పెద్దఎత్తున అక్రమంగా వైకల్య సర్టిఫికెట్లు జారీ చేశారు. కొందరు దళారులు, వైద్యులు ఒక్కో ధ్రువపత్రానికి రూ.10వేల నుంచి రూ.20 వేలు వసూలు చేసి అనర్హులకు ఇచ్చారు. ఈ నేపథ్యంలో దివ్యాంగుల కేటగిరీల్లో పింఛను పొందుతున్న వ్యక్తుల సదరం రీ-అసెస్‌మెంట్ పరీక్షలకు కూటమి ప్రభుత్వం ఆదేశించింది. వైద్య, ఆరోగ్యశాఖ, సెర్ప్ అధికారుల సమన్వయంతో శిబిరాలు నిర్వహిస్తున్నారు.

శిబిరానికి 1,500 మంది గైర్హాజరు..

కాకినాడ జీజీహెచ్, తుని ప్రాంతీయ ఆసుపత్రి, ప్రత్తిపాడు, పెద్దాపురం సామాజిక ఆసుపత్రుల్లో సదరం రీ-అసెస్‌మెంట్ శిబిరాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. నోటీసులు ఇచ్చినా చాలామంది హాజరు కావట్లేదు. ఇప్పటివరకు 19,619 మందికి పరీక్షలు చేయగా 40 శాతం కన్నా తక్కువ వైకల్యం ఉన్నవారు 1,406 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిని అనర్హులుగా నిర్ధారించనున్నారు. వైకల్య పరీక్షలకు 1,500 మంది గైర్హాజరు అయ్యారు. నవంబరు వరకు శిబిరాలు జరుగుతాయి.

40 శాతం లోపు వైకల్యం గుర్తించినవారు

నియోజకవర్గం	అనర్హులు
తుని	410
పెద్దాపురం	356
పిఠాపురం	227
జగ్గంపేట	211
కాకినాడ గ్రామీణం	119
ప్రత్తిపాడు	74
కాకినాడ నగరం	10

విభాగాల వారీగా..

మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తారు. జిల్లాలో అలాంటి వారు 311 మంది ఉన్నారు. వీరిలోనూ అనర్హులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ● శారీరక వైకల్యం ఉన్న 19,068 మందికి 9,069, అంధులు 3,832 మందికి 3,717, వినికిడి లోపం ఉన్న 3,939 మందికి 3,379, పుట్టుకతో మానసిక వైకల్యం ఉన్న 4,798 మందికి 2,726, మానసిక రోగులు 1,049 మందికి 728 మందికి పరీక్షలు చేశారు.

కాకినాడ జీజీహెచ్‌లో సదరం పునఃపరీక్షలు

మళ్లీ నోటీసులు ఇస్తాం..

వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరు కాని పింఛనుదారులకు మళ్లీ నోటీసులిస్తాం. ఇవి అందుకున్నవారు విధిగా పరీక్షలకు రావాలి. శిబిరాల్లో వైద్యులు పరీక్షలు చేసి, వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. అనర్హులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. **- జె.వెంకటరావు, డీఆర్వో**

పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ నిధులు

పామర్రు: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి, రెండో విడతల్లో ఎంపికైన 77 పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహణ గ్రాంటును విడుదల చేశారు. మొత్తం రూ.78.50 లక్షలు మంజూరు కాగా ఇందులో సగం అంటే రూ.39.25 లక్షలను ప్రస్తుతం విడుదల చేశారు. వీటిని ఆయా పాఠశాలల పీఎంశ్రీ బ్యాంకు ఖాతాలకు జమచేస్తూ సమగ్ర శిక్షా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విడుదల చేసిన నిధుల్లో పది శాతం స్వచ్ఛతా కార్యక్రమాలు, పరిశుభ్రత, నీటి సరఫరా లాంటి వాటికి ఖర్చు చేయాలన్నారు. ఈ నెల పదోతేదీన జరిగే మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఈ నిర్వహణ నిధుల నుంచి 20 శాతం వినియోగించుకోవచ్చని సూచించారు. మిగిలిన నిధులు గతంలోని నిబంధనలు పాటిస్తూ ఖర్చుచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జిల్లా	పాఠశాలలు	నిధులు (రూ.లక్షల్లో)
తూర్పుగోదావరి	20	10
కాకినాడ	31	16.25
కోనసీమ	26	13

HAMSAVAHINI VIDYALAYA
(Affiliated to CBSE)
A.D.B. Road, A.P.S.P. Post, KAKINADA - 5
TEACHERS (Female)
Graduates with fluency in English can attend
Walk-in Interview at 10 a.m. on any day by 09-07-2025
Salary ranges from
PRIMARY : Rs. 17,000/- to Rs. 20,000/- per month.
SECONDARY : Rs. 21,000/- to Rs. 25,000/- per month.
ఆయాలు (స్త్రీలు)
25 సం॥లు నుండి 40 సం॥లు మధ్య వయస్సుగల స్త్రీలు ది. 09-07-2025వ తేదీలోపుగా ఏరోజునైనా ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును.
జీతం: నెలకు రూ. 14,000/-లు.

ఇక బరువు సమస్య కాదు
సురక్షితమైన వెయిట్ లాస్ సర్జరీ ద్వారా ఊబకాయాన్ని దూరం చేసుకోండి
అధిక బరువు వలన గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, ఎముకల బలహీనత, నిద్రలేమి, క్యాన్సర్, సంతానలేమి & లివర్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువ
Dr. Nitin Rimmalapudi
Metabolic & Bariatric Surgeon
గోదావరి జిల్లాల్లో పూర్తి స్థాయి వెయిట్ లాస్ సర్జరీలు చేస్తున్న ఏకైక హాస్పిటల్
APEX HOSPITALS
METABOLIC & WEIGHT LOSS CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి Ph: 93922 92200

ఓ సినిమా తీసేద్దాం..!

న్యూస్‌టుడే, మామిడికుదురు, అంబాజీపేట

గోదారమ్మ అలలు.. నింగిని తాకే కొబ్బరి వృక్షాలు.. వంపులు తిరిగిన మార్గాలు.. నేలతల్లి పచ్చటిచీరను ధరించిందా అన్నట్లు పంటచేలు.. ఉరకలెత్తే కాలువలు.. దివ్యత్వాన్ని నింపుకొన్న ఆలయాలు.. స్వచ్ఛమైన మనసులు.. తీర్చిదిద్దినట్లు ఒద్దికగా ఉండే మండువా లోగిళ్లు.. మన కోనసీమకు ఏం తక్కువని.. ప్రకృతి పరిమళాలతో ఆకట్టుకునే సీమ ఇది. పర్యాటకానికైనా, సినిమాల చిత్రీకరణకైనా వాలాల్సిందే. అలనాడే కాదు నేటి ఔత్సాహిక దర్శకులు సైతం వెండి, డిజిటల్ తెరలపై ఇక్కడి అందాల ఆవిష్కరణకు పోటీపడుతున్నారు. ఇటీవల చిత్రాల్లో తరచూ కనిపించే కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తే..

అక్కడ అత్యధిక చిత్రాలు

ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల మధ్య నుంచి ప్రవహించే గోదావరి జలాల పరవళ్లు మనోహరం. చుట్టూ కొబ్బరి సహా ఫలవృక్షాలు ఉన్నాయి. ఏ మూలకు వెళ్లి చిత్రీకరించినా ప్రకృతి దృశ్యాలు కెమెరాలో చక్కగా బందీ అవుతుంటాయి. అక్కినేని నటించిన 'బుద్ధిమంతుడు' మొదలు రామ్‌చరణ్ నటించిన 'గేమ్‌ఛేంజర్' వరకు వందలాది చిత్రాల్లో అనేక దృశ్యాలు ఇక్కడివే.

ఆదివారం ప్రత్యేకం

నదీ..సాగరాల ఊసులు

అంతర్వేదిలో నీలాకాశమే ఛత్రంగా నదీ జలాలు సాగరంలో కలిసే దృశ్యం బాగుంటుంది. సూర్యోదయ, అస్తమయ సమయాల్లో కొంగొత్త సౌందర్యమే. ప్రముఖ దర్శకులు బాపు, రాఘవేంద్రరావు, వంశీ, రవిరాజా పినిశెట్టి ఇక్కడ ఎక్కువగా చిత్రీకరణకు ప్రాధాన్యమిచ్చేవారు. వెంకటేష్, రవితేజ, అల్లరి నరేష్ తదితరుల చిత్రాల్లో పలు సన్నివేశాలు ఇక్కడ తీసినవే. నవతరం దర్శకుల సినిమాలు తరచూ చిత్రీకరణ జరుగుతున్నాయి.

గోగన్నమఠంలో వైనతేయ నది పక్కనే రిసార్ట్

'ఎస్' అనాల్సిందే

ఎస్.యానాం బీచ్‌లో రిసార్ట్‌లు, అందమైన ప్రదేశాలు చిత్రీకరణకు అనుకూలంగా ఉండటంతో తరచూ వస్తున్నారు. సమీపంలోని కూనవరంలో మండువా లోగిళ్లు సంప్రదాయానికి నిదర్శనం. గ్రామీణ నేపథ్యం ఉన్న సినిమాల్లో చక్కగా కనిపిస్తుంటాయి. వరుసగా గుమ్మాలు, మధ్యలో వర్షం నీరు పడేలా మండువా, అందమైన పెరడు, ఇంటి ముంగిట్లో నగిషీలు చెక్కిన సింహద్వారాలు ఆకట్టుకుంటాయి.

కోరివారి అగ్రహారంలో కొబ్బరితోట మధ్య చిత్రీకరణ

రైతు రిసార్ట్‌లు.. వన్నె చిన్నెలు

అంబాజీపేట, రాజోలు, మలికిపురం, మామిడికుదురు మండలాల్లోని కొబ్బరి తోటల్లో రైతు రిసార్ట్‌లున్నాయి. మలికిపురం మండలం దిండిలో హరిత కోకోనట్ రిసార్ట్ ఉంది. చెంతనే వశిష్ఠ నదీ జలాల్లో గృహ పడవలున్నాయి. అందులో విహరిస్తూ ప్రకృతి అందాలను తనివితీరా చూడొచ్చు. వినూత్నంగా చిత్రీకరణ చేసేందుకు ఇక్కడ అవకాశాలున్నందున ఎక్కువ మంది దర్శకులు వస్తున్నారు.

అంబాజీపేట.. చిత్రాలకు బాట

కొబ్బరి పంటకు, చక్కని దృశ్యాలకు నిలయమైన అంబాజీపేటలో ఇటీవల 'కమిటీ కుర్రాళ్లు', 'హాయ్', 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' తదితర సినిమాల చిత్రీకరణలు జరిగాయి. ప్రభల తీర్థం జరిగే జగ్గన్నతోట స్థలి ఆకర్షణ. సంక్రాంతికి జరిగే ఈ ఉత్సవాలను చిత్రీకరించేందుకు, టీవీ సీరియళ్లకు, పలు డాక్యుమెంటరీలకు చాలామంది వస్తుంటారు. కొబ్బరి వ్యవసాయ పరిశోధన కేంద్రం పరిసరాలూ అనువుగా ఉంటాయి.

లొల్ల లాకుల్లో గోదావరి జలాల పరవళ్లు

స్థలాలను కొట్టేశారు.. భవనాలను కూల్చేశారు

● బర్మా కాందిశీకుల భూముల్లో రాబందుల వ్యవహారం ● 'ఈనాడు' కథనంతో కేసుల నమోదుకు చర్యలు

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్: సర్పవరంలోని బర్మా కాందిశీకుల ఉపాధి కోసం ఇచ్చిన భూముల్లో వైకాపా మద్దతుతో రాబందులు వాలిపోయాయి. వారి జీవనోపాధికి నిర్మించిన పట్టు గూళ్ల భవనాలను నేలమట్టం చేసేశాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సైతం మిగతా స్థలంలో పాగా వేస్తున్నాయి. సర్పవరం కూడలి నుంచి సామర్లకోటకు వెళ్లే మార్గంలో రహదారిని ఆనుకుని ఉన్న రూ.కోట్ల స్థలాన్ని ఆక్రమిస్తున్నా అధికారులు చూడటంలేదు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమవడంతో కలెక్టర్ షాన్‌మోహన్ స్పందించారు. రెవెన్యూ యంత్రాంగాన్ని పంపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆ భూములతో సంబంధం ఉన్న మిగతా శాఖలూ శనివారం సర్వే చేశాయి. భవనాలను కూలదోసినవారిపై కేసుల నమోదుకు సిద్ధమవుతున్నారు.

అయిదు దశాబ్దాల క్రితం బర్మా కాందిశీకుల పారిశ్రామిక సహకార ఉత్పత్తి సంస్థకు నామమాత్రపు ధరతో సుమారు 6 ఎకరాలను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసింది. వాటిలో ఎస్సీ కార్పొరేషన్ స్థలం చూపించగా జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అప్పట్లోనే పట్టుగూళ్ల పెంపకం, దారాల తయారీ, సగ్గుబియ్యం ఇతర కుటీర పరిశ్రమలకు కొన్ని భవనాలు నిర్మించారు. తర్వాతి క్రమంలో మూతపడ్డాయి. ఆయా భూముల్లో కొంత భాగం చేతులు మారాయి. కాందిశీకులు కొనుగోలు చేసిన స్థలంలో పట్టు పరిశ్రమ కోసం భవనాలు నిర్మించారు. పరిహారం చెల్లించలేదు. ఆ భూమిని తమకు ఇప్పించాలని వారు కోర్టులో కేసు వేయగా విచారణ జరుగుతోంది. ఈలోగా కొంతమంది ఆ స్థలాన్ని గతంలోనే సొసైటీ నుంచి కొనేశామంటూ వచ్చి భవనాలను కూలగొడుతున్నారు. వాస్తవానికి ఆ భవనాలను పట్టుశాఖ తమకు స్థలం కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్‌కే అప్పగించాలి. అయినా ఇన్నాళ్లు మౌనం దాల్చాయి. ప్రస్తుతం ఎకరం మాత్రమే మిగిలిందని సొసైటీ ప్రతినిధి గాలి సాయి తెలిపారు.

సర్పవరంలోని బర్మా కాందిశీకుల భూముల్లో రీ సర్వే పరిశీలిస్తున్న రెవెన్యూ, పట్టుపరిశ్రమల, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

పోలీసు కేసు పెడతాం..

మా శాఖకు ఇచ్చిన భవనాలను, స్థలాన్ని ఎస్సీ కార్పొరేషన్‌కు అప్పగించడానికి 2019 నుంచి ప్రయత్నాలు చేస్తున్నాం. ఆ శాఖ నుంచి స్పందన రావడం లేదు. ఇప్పటికే మూడు భవనాలు కొందరు కూలగొట్టేశారు. పోలీసు కేసు పెట్టబోతున్నాం. **- పాల్‌రాజ్, ఇన్‌ఛార్జి పట్టుపరిశ్రమశాఖ అధికారి**

రీసర్వే చేయిస్తాం..

కాందిశీకుల సొసైటీకి చెందిన భూమి అన్యాక్రాంతమైందని 'ఈనాడు'లో వచ్చిన కథనానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రీ సర్వే చేశాం. ఆరు ఎకరాలు ఉందని సొసైటీ ప్రతినిధులంటున్నారు. దానిపై సర్వే చేస్తాం. స్థలంలో బోర్డు ఏర్పాటుచేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. **- ఎస్ఎల్ఎన్ కుమారి, తహసీల్దార్, కాకినాడ గ్రామీణం**

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన-1 కింద చేపట్టిన గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా గృహనిర్మాణ అధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఇంజినీర్లు, లేబర్ ఏజెన్సీల ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో లింటల్ స్థాయిలో ఉన్న అన్ని గృహాలకు స్లాబులు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 1,773 ఇళ్లకు ఈనెలలోనే స్లాబ్‌లు వేయించాలని ఆదేశించారు. మండలాల వారీగా లక్ష్యాలు పూర్తిచేయాలన్నారు. వచ్చే నెలలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం జరుగుతుందన్నారు. అదనపు సాయం విడుదల చేసిన ఎస్సీ, బీసీ, ఎస్టీ లబ్ధిదారులు త్వరగా గృహాలు నిర్మించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాస్, గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల మధ్య సమన్వయం అవసరం

సామర్లకోట గ్రామీణం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెదేపాను మరింత బలోపేతం చేయడానికి కాపు నాయకుల ఐక్యత, సమన్వయం అవసరమని ఎంపీ సానా సతీష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని కొప్పవరం కూడలి వద్ద ఉన్న ఎంపీ కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెదేపా నాయకుల సమావేశం శనివారం జరిగింది. తొలుత ఎంపీ ఆహ్వానం మేరకు కార్యాలయానికి విచ్చేసిన వంగవీటి మోహనరంగా తనయుడు రాధాను సత్కరించారు. అనంతరం ఉమ్మడి జిల్లా తెదేపా కాపు నాయకులతో సమావేశం నిర్వహించారు. పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు చినరాజప్ప, నెహ్రూ, సత్యప్రభ, ఎమ్మెల్సీ రాజశేఖరం, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు నవీన్, నాయకులు యేసుదాసు, రమణబాబు, పల్లంరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సతీష్‌బాబు కార్యాలయంలో రాధా, ఎమ్మెల్యేలు చినరాజప్ప, నెహ్రూ, సత్యప్రభ, ఎమ్మెల్సీ రాజశేఖరం, నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

10న తల్లిదండ్రుల సమావేశాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 10న జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ యాజమాన్య పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్-2.0ను సమర్థంగా నిర్వహించాలని ఆ శాఖ అధికారులను కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో విద్య, ప్రవర్తన, సామాజిక అవగాహన పరంగా విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. జిల్లాలోని 1,876 పాఠశాలల్లోని 2,78,932 మంది విద్యార్థులు, 141 జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిపై విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేశామన్నారు.

ANIL NEERUKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
PRAGNANAM BRAHMA ANITS
UGC AUTONOMOUS nirf A+ NAAC NBA
EAPCET CODE: ANIL
Affiliated to Andhra University | Approved by AICTE www.anits.edu.in
UG PROGRAMMES OFFERED
CSE | CSE(AI&ML) | CSE(DATA SCIENCE) | IT
ECE | EEE | CIVIL | MECH | CHEMICAL | BBA
CSE (CYBER SECURITY) | BIOTECHNOLOGY | BMS
100% Placements
Dedicated linkage with Megha Engineering & Infrastructures Ltd for EEE, Mechanical, Civil, Chemical & ECE
meil
PG PROGRAMMES OFFERED
CONTROL SYSTEMS | CSE(DATA SCIENCE) | MACHINE DESIGN
VLSI & EMBEDDED SYSTEMS | FOOD PROCESSING TECHNOLOGY
CSE(AI&ML) | STRUCTURAL ENGINEERING
MBA (HOSPITAL ADMINISTRATION)
P Akileswar-CSE 48 LPA amazon | Sneha Kiran-CSE 44 LPA amazon | Deepshika-ECE 44 LPA amazon | Madhu Mita-CSE 38 LPA EQUINIX | Viswamohan-CSE 31.5 LPA amazon | Manikanta-CSE 31.3 LPA amazon | Priyanka-CSE 27 LPA Walmart
• 100% tuition fee waiver for students who secure EAPCET rank less than 1000
• 50% concession for students who secure EAPCET rank between 1000 - 2000
• AC bus service extended to Srikakulam & Anakapalli
For admissions contact: 871200 5999, 87120 08222
Near Three Temples, Sangivalasa, Bheemili Mandal, Visakhapatnam Dist, AP.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Clear Premium Water Distributors for East Godavari and Prakasham Districts. ✆ 8074997357, 6303251018, 9959026622.

BUSINESS OFFER

కొత్త కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేయబడిన యూట్యూబ్ ఛానెల్‌కు ప్రమోటర్/ ఇన్వెస్టర్స్/స్పాన్సర్ కావలెను. Contact: Cell: 9666 3999 44.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్ట్‌నర్స్ కావలెను. ✆ 7093632399.

మంచి రన్నింగ్ కండిషన్‌లో మెయిన్ రోడ్డులో ఉన్న పెద్ద రైస్‌మిల్లు లీజుకి ఇవ్వబడును. చమ్మచింత జంక్షన్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా. ✆ 9989601873.

CCTV

SARAVANA SECURITY SYSTEMS SALES & SERVICE
C.C. TV, Bio Metric, Video Door Phone's Available
Houses, Shops, Shoping Malls, Offices, Godowns, Industries, Hatcheries
95816 52999

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

అన్నిరకముల లోన్స్ చేయబడును. ★No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రాపర్టీలపై మరియు రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పించబడును. ✆ 96663 99944.

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్థులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో సిరాస్తిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్గేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

గవర్నమెంట్ ఉద్యోగస్థులకు ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ ఎంప్లాయిస్‌కి 15000 శాలరీ బ్యాంక్‌లో క్రెడిట్ అయిన వాళ్ళకు బ్యాంక్ లోన్స్ చేయబడును. స్నేహ అసోసియేట్, కాకినాడ. Cont: 99669 88333.

పట్టా ఇళ్లకు, జగనన్న పట్టా ఇళ్లకు హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. టేకోవర్ చేయబడును. ITR లేకపోయినా లోన్ చేయించబడును. డాక్యుమెంట్స్ (కొనుగోళ్లు/ అమ్మకాలు) రిజిస్ట్రేషన్ చేయించబడును. ✆ 92488 36525.

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. Contact Cell Number: 99013 44969 (Whatsapp).

INDUSTRY

పెద్దాపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.13, 1070 చ||గజాల్లో పెద్ద షెడ్, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Cont: 95027 43226, 98481 93766.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ (ICAS, చెన్నై Regd.) వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం ★ రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో Ct: 1) గీతా విద్యాలయం, అమలాపురం ★ 9492813554. 2) సరస్వతీ ఘాట్, గోదావరి గట్టు రాజమండ్రి మరియు ICAS Appలో క్లాసులు J.శ్రీనివాస్- 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, పెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనసైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డుకు చేర్చి 323 చ||గ||లు, 800 చ||గ||ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

ROYAL PALMS Luxury Villas AMALAPURAM

Simplex Villa Starting from 65 Lakhs
10 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ
89784 81095
73306 87487

FLAT FOR SALE

KAKINADA CITY

KAKINADA, Sarpavaram, Near Subhaniketan School, 2 BHK Deluxe Flats for Sale. Loan Facility available, No GST, Ready to Occupy. ✆ 97010 01555.

Kakinada Gandhinagar, Red Cross St, D.No.8-14-25, Anusha Apartments, Flat No: S2, 3rd Flr, 1080 Sft, East facing with Car Parking. Flat for Sale. Ph : 9848102255, 9441782185.

Sale of four Flats of Royal Victoria Heights Apartments with D.No.10-3-9, Ramaraopeta, Kakinada. All on the same floor with 1200 Sq.ft. Two Bed Room Flats having East & West Facing. Cont: Mr. Andrews, ✆ 93932 13939.

★★★కాకినాడలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 45 లక్షలకే ★GGH దగ్గరలో (Kauda) గజము 11,500 ★ సామర్లకోటలో 12,900 ★ అన్నవరం దగ్గర గజము 3,800/- (EMI) కలదు. ✆97044 25384 ★

Kakinada, Gandhinagarలో 3 BHK Flat అమ్మకానికి కలదు. East Facing, Car Parking, Lift, No Brokers Please. Ph No: 99083 36990.

కాకినాడ - స్మార్ట్‌సిటీ SRMT మాల్ సమీపంలో బాపన్న దొర కాలనీ, గోశాల దగ్గర లగ్జరీ గేటెడ్ అపార్ట్‌మెంట్స్
కేవలం 45 లక్షలకే FLAT
2 BHK & 3 BHK FLATS
3 BHK LUXURY VILLAS
80% బ్యాంక్‌లోన్ ఫ్రీ సైట్ విజిట్‌కై
96031 94449

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft., ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

కాకినాడ, కొండయ్యపాలెంలో 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై 1st ఫ్లోర్ E/F మరియు కొండయ్యపాలెం, ప్రతాప్‌నగర్‌లలో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 99121 22246.

శశికాంత్ నగర్, కాకినాడ అపార్ట్‌మెంట్‌లో 3 Flats G-1, F1, S2 (1115 Sft) నార్త్-2, ఈస్ట్-1, With ఫర్నీచర్/ With out ఫర్నీచర్‌తో అమ్మకమునకు కలవు. ✆ 001-408835-6187, +14088356187, 7893305898.

Kkd, మధురానగర్, KSN Ave నందు న్యూ 3 BHK, E/F లగ్జరీ Flats, 1430 sft (RERA), 65L, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం. మోడల్ ఫ్లాట్ రెడీ. ✆ 99890 95505, 86886 50420.

కాకినాడ-రాజేంద్రనగర్, స్పెన్సర్స్ రోడ్‌లో అంజు బేకర్ ప్రక్కన, డి.నెం.69-3-4/A, తిరుమల శేషసాయి నిలయంలో 2 BHK/3BHK New Flats అమ్మకం. Cont: Dr.శేఖర్, 98484 17154, 78938 60416.

కాకినాడ, గంగరాజునగర్, రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). Cont: 89853 22233, 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

★★★రాజమండ్రిలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 43 లక్షలకే (Ready to Move) ★కొవ్వూరులో 12,800/- - ★ బొమ్మూరులో 15,999 ★దివాన్‌చెరువులో 150 గజాలు 8 లక్షలకే (EMI) ★97044 25384 ★

విజయ విహార్, న్యూ డీలక్స్ అపార్ట్‌మెంట్‌లో (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) 3 BHK, E/F ఫ్లాట్స్ అమ్మకము. ఓం బిల్డింగ్ రోడ్, గాదాలమ్మ నగర్, రాజమండ్రి. రెడీ టు ఆక్యుపై ✆ 91111 77556, 94991 19499.

రాజమండ్రి గైట్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా BRIDGE COUNTYలో 3 BHK ఈస్ట్ ఫేసింగ్ Flat (1700 Sft.) అమ్మకమునకు కలదు. ✆ 99484 55575.

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో నార్త్ ఫేసింగ్ 2 BHK Flat (1000 Sft.) 33 లక్షలకే అమ్మకం. Cont: 95500 65959, 98491 57699.

RJY, ప్రకాష్‌నగర్‌లో 3 BHK సౌత్/ నార్త్ 2 ఫ్లాట్స్, A.V.A.రోడ్‌లో నార్త్/ సౌత్/ ఈస్ట్ II ఫ్లోర్‌లో 3 BHK 3 ఫ్లాట్స్ & లక్ష్మీవారపుపేట కరూర్ వైశ్యా బ్యాంక్ పైన W/F 2 BHK 2 ఫ్లాట్స్ అమ్మకము. ✆ 88013 83838, 70320 87414.

RJY, హుకుంపేట, రామకృష్ణనగర్‌లో నూతన గ్రూప్ హౌస్ నందు నాలుగు 2BHK ఫ్లాట్స్ అమ్మకం. హౌసింగ్‌లోన్ మరియు 5,00,000 పర్సనల్ లోన్ ఇప్పించబడును. ✆ 90002 54511.

Rjy, కొంతమూరు, పప్పుల మిల్లు రోడ్‌లో Siri Enclave, 1st ఫ్లోర్ F1 ఫ్లాట్ 2 BHK ఈస్ట్ ఫేసింగ్ గలది అమ్మకం. ✆ 99088 41109, 98494 15852.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, హుకుంపేట, చైతన్య నగర్‌లో మసీదు దగ్గర West ఫేసింగ్ గల న్యూ 3 BHK Flats గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ✆ 98660 14747.

Rjy-కొంతమూరు, Opp: SBI ఆఫీషియల్ కాలనీలో, 2వ ఫ్లోర్ న్యూ ఫ్లాట్ W/F 850 sft అమ్మకమునకు కలదు. (Ready to Occupy) సంప్ర: 92466 57599.

GENERAL

950 sft, 2 BHK - Third floor, West facing with cupboards, Car parking & Lift at Prasad Mansion, Sasikanth Nagar, RTO Office Road, Kakinada. Contact: 89198 84317.

2 BHK 1200 Sq.Ft. East Facing, USD: 40 Sq.Yrds. 2nd Floor, Car Parking. Vijayananda Krishna Apartment, Innespeta, RJY. ✆ 91604 39393, 85004 83310.

రాజమండ్రి వేంకటేశ్వరనగర్‌లో హెరిటేజ్‌ఎలిగెంట్ అపార్ట్‌మెంట్‌లో 4th ఫ్లోర్, నార్త్ ఫేసింగ్, 3 BHK Flat 1570 Sft. అమ్మకమునకు కలదు. ✆ 94937 77306.

కాకినాడ, సినిమా రోడ్‌లో, నెల్లి అప్పన్న సెంటర్, GVR కాంప్లెక్స్‌లో 2nd ఫ్లోర్, 2 బెడ్ రూమ్, ఈస్ట్ ఫేసింగ్, ఫ్లాట్ 848 Sq. ft అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94901 23645.

HOUSE FOR SALE

KAKINADA CITY

NORTH Facing, 4 Floors Building 70 Sq.yds New Building, 6 Months Old, Near MSN Charities, (Jagannaickpur), Cont: 94946 57244.

అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్ల 20 గు||ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్ల ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ, గుడారి సత్రంలో నూతనంగా నిర్మించిన 2 BHK, 133 గజాలు, వెస్ట్ ఫేసింగ్ విత్ కార్ పార్కింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకమునకు కలదు. ధర 62 లక్షలు. సంప్ర : 7396458888.

PEDDAPURAM

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, తిక్కావారి వీధిలో 77 చ||గ||ల్లో రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలవు. Contact: 93475 31728.

RAJAMAHENDRAVARAM CITY

112 చ.గజాలలో G+1, N/F బిల్డింగ్ (21x53) & 300 చ||గ|| S/E స్థలం (45x60) అమ్మకము. మల్లయ్యపేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్). ✆ 94906 49789, 97002 08827.

రాజమండ్రి గోకవరం బస్టాండ్ దగ్గర, సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వెనుక, D.No: 21-7-1లో సౌత్ ఫేసింగ్ 150 చ||గ||ల్లో 4 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం. ✆ 94400 00214.

రాజమండ్రి JN రోడ్, వెంకటేశ్వరనగర్‌లో 190 చ.గ.ల్లో E/F బిల్డింగ్ మరియు ADB రోడ్, రామస్వామిపేటలో E/F 183 చ.గ. స్థలాలు... 2 అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్ సెల్: 98480 73190.

రాజమండ్రి స్టేడియం రోడ్, కోటక్ మహీంద్ర బ్యాంక్ ఆనుకున్న వీధిలో రోడ్‌కు వెనుక బాగంలో 65 చ.గ.ల్లో ఈస్ట్ ఫేసింగ్ రెండంతస్తులు & పెంట్‌హౌస్ గల బిల్డింగ్ అమ్మబడును. ✆ 98497 26896.

★ఫ్లాష్★ఫ్లాష్ ★ ★23 లక్షలకే రాజమండ్రిలో ★11x25 ★మూడు అంతస్తుల కమర్షియల్ ★పడమర బిల్డింగ్ ★★అమ్మకం. ✆ 98483 90482 ## 85019 84246.

RAJAMAHENDRAVARAM RURAL

RJY రూరల్, ధవళేశ్వరంలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న కొత్త ఇళ్ళు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Cont: 98491 95596.

GENERAL

కోరుకొండ గ్రామపంచాయతీ పరిధిలో పాత స్టేట్ బ్యాంక్ వీధి, బాలాజీ థియేటర్ ఎదుట D.No.7-213, సర్వే నెంబరు 229 గల 448 చ||గ||ల స్థలంతో కలిపి బిల్డింగ్ అమ్మబడును. సంప్ర|| ✆ 70934 75804.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

సామర్లకోట రైల్వేస్టేషన్, బస్ స్టాండ్ సమీపంలో 3 రోడ్ కార్నర్ 250 చ.గ.లలో ఇల్లు + ఖాళీ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 9866991846.

HOUSE FOR SALE. కాకినాడ వలసపాకల 335 చ||గ||లలో 1172 చదరపు అడుగుల RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్డ్ బిల్డింగ్, డోర్ నెం.1-73 అమ్మకమునకు కలదు. సంప్ర: 94 41 90 20 11.

కాకినాడ, రాజులతూరంగి, పంచాయితీ ఆఫీస్ దగ్గర 202 గజాల స్థలములో ఇల్లు అమ్మకమునకు కలదు. East Facing House with ground and First Floor. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 94401 77714.

బిల్డింగ్ అమ్మకం

రాజమండ్రి, కాతేరు రావుగారి బిల్డింగ్స్ దగ్గరలో 93 గజాలలో 2 అంతస్తుల నార్త్ ఫేసింగ్ గృహప్రవేశమునకు రెడీ అవుతున్న బిల్డింగు అమ్మకమునకు కలదు.నో బ్రోకర్స్.
98498 02981

ధవళేశ్వరం సాయి ప్రియాంక ఎవెన్యూలో పడమర ఫేసింగ్‌లోని 173.33 చ||గ||లోని ఇండిపెండెంట్ హౌస్ (ఫ్లాట్ నెం. 32) అమ్మకమునకు కలదు. సెల్: 89855 77564.

కాకినాడ, తిమ్మాపురం, పాత పోలీస్ స్టేషన్ వెనుక, లంకవారి వీధిలో వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ బిల్డింగ్ (142 చ||గ||) అమ్మకమునకు కలదు. ✆ 99518 43838.

LAND FOR SALE

GENERAL

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ|| గ|| విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, NH-16 తాళ్లూరు నుండి యల్లమిల్లి వెళ్ళు తారురోడ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి బోరు, కరెంట్‌తో అమ్మకం. ✆ 78424 28888.

గొల్లప్రోలు, తాటిపర్తి దగ్గర, సమీకృత వ్యవసాయంతో మూడెకరాల పొలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 94938 82515.

PLOT FOR SALE

RAJENDRANAGAR

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

KAKINADA CITY

Kakinada, Pallamrajunagar, 650 Sq.Yards, 2000 Sq.ft. built up area. Main Road East facing, Two side Road (Suitable for commercial and residential purposes) Plot for sale. Cont: 93486 20525/ 91606 24777.

EAST Facing 218 Sq.yds (30 Sq.yds Eesanya Cross), Repuru, Kovvada surrounding all Residential Houses, CC Road, Water, Power, Drainage & Facilities available. ✆ 94946 57244.

కాకినాడ, వార్ఫ్ రోడ్ నందు నార్త్ ఫేసింగ్ 253 గజాల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 94946 57244.

కాకినాడ, మాధవపట్నం మార్వెల్ స్కూల్ వెనుక అగ్రహారం లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ 133 చ||గ||లు నార్త్ ఈస్ట్ కార్నర్ 133 చ||గ||లు స్థలం అమ్మకమునకు కలవు. Cont: 98482 25910, 96031 30800.

కాకినాడ, సామర్లకోట 4 లైన్ హైవే ఆనుకొని సిటీకి అతి సమీపంలో కుడా అప్రూవ్డ్ లేఅవుట్. తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ సిద్ధముగా ఉన్నవి. 150 నుండి 180 చ||గ||లు మరియు కమర్షియల్ ప్లాట్స్ కలవు. అల్ డెవలప్‌మెంట్స్. Cont: 96767 17778.

కాకినాడ, జగన్నాథపురం, చిక్కాల వారి వీధి (దుర్గా ప్రసాద్ స్కూల్ వీధి)లో సౌత్ ఫేసింగ్ (44x95) 462 చ||గ|| స్థలము అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 93932 15599.

కాకినాడ, పల్లంరాజునగర్ రోడ్ నెం.2లో గల నార్త్ ఫేసింగ్ 170 గజాలు స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 82477 51876.

KAKINADA RURAL

కాకినాడ, తూరంగి, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో DTCP లేఅవుట్ 183 చ||గ|| ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (స్పాట్ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 91774 47722.

కాకినాడ, మాధవపట్నం, సర్పవరం జం, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో 436 గ|| కలిగిన 2 ప్లాట్లు ప్రక్కప్రక్కన అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్, జెన్యూన్ పర్సన్స్ ఓన్లీ ✆ 99510 13607, 94405 32442.

కాకినాడ, పెనుగుదురు బ్రిడ్జి దగ్గర ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ కుడా అప్రూవ్డ్ లేఅవుట్ స్థలాలు అమ్మబడును. Cont: 99484 45461, 96521 68439.

కాకినాడ, అచ్చంపేట - సామర్లకోట వెళ్లే రోడ్‌లో 60 అ||ల రోడ్‌కి చేర్చి (35x57) 221 చ|| గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. M.సత్యనారాయణ, 94913 86192.

PITAPURAM

పిఠాపురం మండలంలో 5 సెంట్లు, 10 సెంట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష రూపాయలు మాత్రమే. ✆ 83416 21789.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవానిచెరువు దగ్గర సిమెంట్ రోడ్డుతో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

రాజమండ్రి, మంగళవారపుపేట, గొల్లవీధి, రండివారి స్కూల్ ఎదుట (18x27 = 55) చ||గ||ల స్థలం అమ్మకమునకు కలదు. Contact: 92472 36464.

రాజమండ్రి మోరంపూడి దగ్గర గాదాలమ్మనగర్ 60 ft. రోడ్డుకి అనుకుని నార్త్ ఫేసింగ్ 325 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 94412 35359.

రాజమండ్రి పైమ్ ఏరియాలో హోటల్ షెల్టన్, బస్సు కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, పార్క్ ఈస్ట్ ఫేసింగ్‌లో 656 గజ|| E/S కార్నర్, గుడ్ లుక్, సైట్, షాప్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్, లాడ్జి, కాలేజీ, స్కూల్స్/ కమర్షియల్ పర్పస్ అమ్మబడును. ✆ 88970 50728.

Rjy, AVA రోడ్, బాటానగర్‌లో (28'.5"x28'.5") 90 చ||గ|| W/S ఫేసింగ్ హుకుంపేట, సావిత్రినగర్‌లో (40'x60') 266.66 చ||గ|| W/F స్థలాలు అమ్మబడును. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cell: 88859 07455.

రాజమండ్రి Town మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఅవుట్లలో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్, ✆ 94407 68182.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ||గ||ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 98483 14211.

రాజమండ్రి కోలమూరు, వాడ్రేవునగర్‌లో E/F 36x60=240 చ||గ|| & కోలమూరు - రాయుడుపాకలు రోడ్‌లో సెకండ్ లెఫ్ట్ రోడ్‌లో ఇళ్ళ మధ్యన 66x66=484 చ||గ|| విడిగా/ మొత్తంగా అమ్మకము. Cont: 94914 44235.

రాజమండ్రి బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ||గ|| RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి మోరంపూడి ఫ్లైఓవర్‌కి 8 కిలోమీటర్ల దూరంలో ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్‌తో DTCP లేఅవుట్‌లో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. Cell: 96035 97358.

★ రాజానగరం ADB రోడ్‌కు చేర్చి కమర్షియల్ 650 గ||. గజం: 3900/- మాత్రమే ఫెన్సింగ్ ఇవ్వబడిన సైట్ ★ దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో 100 గ|| 5,50,000/- మాత్రమే. నో బ్రోకర్స్ ✆ 89776 17777.

స్థలాలు అమ్మకం
రాజమండ్రిలో కాతేరు to కొంతమూరు, HP గ్యాస్ గొడౌన్ దగ్గర, ద్వారక వీధిలో పడమర, ఉత్తరం రోడ్ 300 చ||గ|| తూర్పు, ఉత్తరం రోడ్‌లో 150 చ||గ|| చుట్టూ ప్రహరీ గోడతో అమ్మకం.
98869 03208
90521 71262

RAJANAGARAM

GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో వెస్ట్ ఫేసింగ్ 412 గజాలు ప్లాట్ (చదరపు గజం 7,500/-) అమ్మకమునకు కలదు. Cell: 83747 78597.

GENERAL

రాజమండ్రి J.N.రోడ్డులో సంగీత వెంకటరెడ్డి వీధిలో, భాను టెక్స్‌టైల్స్ తరువాత 45x90 సైజు ప్లాట్ 450 చ||గ||లు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, LRS అప్రూవ్డ్. ✆ 98481 69562.

స్థలం అమ్మకము: మండపేట దర్మగుండం చెరువు వద్ద బాలాత్రిపుర సుందరి స్కూల్ వీధిలో 10 సెంట్లు స్థలం అమ్మబడును. Cont: సెల్: 98494 98433.

రాజమండ్రి దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రెన్స్ 20x7, E/W 40, S/N 53, 250 గజాలు స్థలం అమ్మకం. గజం: 18 K. ✆ 88974 05165.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 250 చ.గ./ 465 చ. గ. పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీనగర్ 5వ వీధి రాజమండ్రి. క్లియర్ టైటిల్. ✆ 9441144475

రంగంపేట హైవేకి ఆనుకొని ప్లాటు నెం.49, DTCP లేఅవుట్‌లో 220 చ||గజాలు E/F ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. Cont: 99896 58999, 97031 55666.

తాళ్లరేవు మండలం, జి.వేమవరం గ్రామం, వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన మట్టూ ఫెన్సింగ్ గల సుమారు 954 చ|| గజాలు (20 సెంట్లు) అందుబాటు ధరలో అమ్మకానికి కలదు (యానాం రోడ్డు దగ్గర). ✆ 99121 75725.

రాజమండ్రి బైపాస్ రోడ్ దగ్గర Opp: చేనేత వస్త్రాలయం ఈస్ట్‌ఫేస్ 120 గజముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 8885319409/ 9848630303.

సెంటు 3,00,000/- మాత్రమే. తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలం గండేపల్లి నందు Contact: Cell: 96767 69326, 95814 14222.

రాజమండ్రి రాజవోలు దగ్గరలో శ్రీమాన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ సైట్స్, ఇండిపెండెంట్ హౌస్‌లు, విల్లాస్ మరియు అపార్ట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి: JSR, 70139 92077.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్ట్‌నర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

స్థలం అమ్మకంనకు కలదు
ఎయిర్‌పోర్టు రోడ్డు, కోలమూరు గ్రామం నందు 1500 చ||గజాల స్థలము అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి
Contact: 98482 62982

Rjy, కొండగుంటూరు ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో రుడా లే అవుట్‌నందు 150-500 చ||గ|| తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన స్థలములు అమ్మకం. (80% బ్యాంక్ లోన్) Cont: 94944 34448.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ 4 బ్రిడ్జి, కంటిపూడి విల్లాస్ దగ్గరలో సౌజన్య లేఅవుట్‌లో ప్లాట్ నెం.24 కొలతలు 33x28, N/F 109 చ||గ||ల స్థలం అమ్మకం కలదు. సంప్ర: 97018 18786.

బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వెనుక 9,50,000/- లకే 105 గజాల స్థలము అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 85230 35939.

నడకుదురు 1400 గజాలు KUADA Layout నందు గజం 13,900 మాత్రమే. 100 అ|| రోడ్ దగ్గరలో అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్, ఆఫీస్ కట్టుకొనుటకు వీలుగా ఉంటుంది. Cell: 73965 03102.

అమరావతి రాజధానిలో 1000 గ||జ ప్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

స్థలం అమ్మకం
తని హైవేకి 300 మీటర్స్ దూరంలో 183 చ||గ|| ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. సెంటు కేవలం రూ.2,60,000/- మాత్రమే.
Cont: 91775 57754

LEASE/ RENT

GENERAL

Commercial Facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866.

PROPERTY FOR SALE

GENERAL

రాజమండ్రి ఆటోనగర్ మొదటి వీధిలో 235 నంబర్ సైటు 500 చ||గ||లలో బిల్డింగ్ E/F బిల్డింగ్ 9 HP కరెంట్‌తో ఉన్నది అమ్మకము. Cont: 93478 76976.

TO LET

TOLET: 1st & 2nd Floor Sft. 2269, Opp. Chakradhar Hospital, V.L.Puram Junction, Rjy. Contact: 93953 58717, 99125 33332.

RJY, లాలాచెరువు, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, హైవే దగ్గరలో 2 BHK మొదటి అంతస్తు అద్దెకు ఇవ్వబడును. మహిళా ఉద్యోగినులు & ఫ్యామిలీలకు మాత్రమే. ✆ 90144 15310, 80082 87062.

RJY, A.V.A.రోడ్, Opp. వైట్‌హౌస్ రోడ్‌లో 100% వాస్తు, 3 BHK, 2 A.C's, బెడ్స్, సోఫా, T.V., ఫుల్ ఫర్నిచర్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అద్దెకు కలదు. Cont: 89194 84849.

కాకినాడ, ప్రతాప్‌నగర్, మెయిన్ రోడ్‌లో ఫుడ్ సిటీ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ అన్ని సదుపాయములతో అద్దెకు కలదు. (For Officials only) Cont: 99122 31838.

రాజమండ్రి లాలాచెరువు బస్టాప్ దగ్గర దుర్గమ్మ గుడి మరియు రోయల్ ఓక్ మధ్య రోడ్డులో ఇండివిడ్యువల్ బిల్డింగ్ ఆఫీసెస్/ నివాసము కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89781 81568.

COMMERCIAL

TOLET
2200 sft. Commercial Space available in 1st & 2nd Floors
Nr. Bommuru Jn.,Rajahmundry
Call: 63040 00308

TO LET, Commercial Space G.F. 1400 Sq. ft., F.F. 1600 Sq. Ft., Rajendra Nagar, S.V.Ranga Rao Statue to Gaigolupadu Road, West facing. Cont: 98496 04200.

@ Kakinada 10,600 Sft. G-3, Each Floor 2,650 Sft. Sonovision Line, L Roads Jn., Ramayya St., Suryaraopeta Adjacent to Main Road. Suitable for Show Rooms, Offices with Car Parking & Lift. Cont: 94901 88815, 93902 19275.

Rjy, AVA రోడ్, బాటానగర్, 1వ వీధిలో వంశీకృష్ణ హైట్స్‌నందు 22x59=1300 sft గల 2nd ఫ్లోర్ ఆఫీసులకు, గోడౌన్స్‌కు అద్దెకు కలదు. లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 92905 69863.

రాజమండ్రి మోరంపూడి జంక్షన్ నుండి 2 Km దూరంలో 10,500 Sft. మూడు ఫ్లోర్ల కొత్త బిల్డింగ్ మొత్తంగా గాని ఫ్లోర్ వైజ్ గాని సాఫ్ట్‌వేర్, యానిమేషన్, బ్యాంకులకు, ఇన్సూరెన్స్, విద్య మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89779 24206, 89779 24209.

TO-LET
కాకినాడ APSP పిఠాపురం రోడ్డు కమెండెంటు ఆఫీసు ఎదురుగా G+2 కమర్షియల్ బిల్డింగ్‌లో 1) గ్రౌండు ఫ్లోర్‌లో 20x40, 800 sft. షాపు 2) 10x40 షాపు, పోర్షన్ మరియు 3) 2వ ఫ్లోర్ 2500 Sft. మొత్తం హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము అద్దెకు కలవు.
Cont: 88856 33989

రాజమండ్రి తిలక్‌రోడ్ SBI దగ్గరలో నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 Sft., 2nd ఫ్లోర్ 1700 sft.తో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనువైనది అద్దెకు కలదు. ✆ 99497 55669.

ఈదరపల్లి VPC థియేటర్ తరువాత, బస్ డిపో వెనుక మా స్థలంలో గోడౌన్ (షెడ్) సుమారు 15000 Sft. కట్టి అద్దెకి ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 91775 12333, 94408 45999.

LEASE / RENT
కాకినాడ - భానుగుడి, శంకర్ ప్లాజాలో గ్రౌండ్ ఫ్లోర్ 1200 Sft. షాపు హోటల్స్‌కు/ కమర్షియల్/ ఆఫీసులకు అనువుగా అద్దెకు కలదు. కాకినాడ - వాకలపూడి, సాయి బాబా మందిరం దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 450 గ||లో 2500 Sft. 4 BHK ఇండివిడ్యువల్ హౌస్ Fully ఫర్నిచర్, ఏసీ, టీవీ (2 కార్స్ పార్కింగ్)తో లీజుకు/ అద్దెకు ఇవ్వబడును.
Cell: 99899 22633

రాజానగరం మెయిన్‌రోడ్, గవర్నమెంటు హాస్పిటల్ ఎదురుగా బిల్డింగ్ తూర్పు ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ (1000 Sft.) గలది షాపు, బ్యాంకు, ఆఫీస్, కమర్షియల్‌గా అనువైనది అద్దెకు కలదు. ✆ 90324 51157, 83413 97636.

మండపేట, మెయిన్‌రోడ్, నియర్ కలువపువ్వు సెంటర్, డోర్ నెం.3-1-26, 1400 sft కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Cont: 94417 77468.

JOBS

Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Wanted Electrical Engineers Qualified By B.Tech/ Diploma/ ITI Electrical Engineering. Exp: 0 - 10 Years. Place of Work: East & West Godavari Districts. Attractive Salary. ✆ 79950 50571 or Send Resume to hr@gvsprojectspvtltd.com

ASTRIUM SOLAR SOLUTIONS (Solar panel installation company)
Seethammadhara, Vizag
Braches: Ongole, Tirupati,
URGENT REQUIREMENT
❖SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives
❖TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives
WhatsApp / Contact on 9381403737, 8019923737

WANTED TEACHERS to teach 1-5 Classes all subjects and 6-10 classes Hindi, NS, PS, Social. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. ✆ 91601 23546.

Wanted Technical Support Executive (Field) to Work at Amalapuram. Sal 18-25k Q: B Tech / MCA / B Sc(Comp) with Good Exposure to Software Applications. Two wheeler with Driving License is must. Mail your CV to jobs@itechbusinesssolutions.in Ph: 85558 22811.

LLM /Ph.D in Law MEd. (Slet /Net), Ph.D. in Education, MBA, Ph.D. in Management, Site Supervisor, Accountant. ✆ 8331888327, 9491606933.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60 K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

Wanted Teachers, PET, Social & Maths for High School. Contact: Marshall High School, Madhavapatnam. Cell: 91774 13203, 91824 07678.

WANTED Qualified English Medium Teachers to teach 1st and 2nd Classes (State Govt. Syllabus). Contact: 97017 08874.

Cherukuri Group, Walk-in-Interview for Managers Exp. 2-4 Yrs, for Accountants Exp. 0-2 Yrs. Qua-B.Com/M.Com & MBA- for Marketing Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

FACULTY REQUIRED in Rajahmundry Qualified, Experienced Teachers for High School. Hindi, English Faculty. Contact Number: 98491 17286.

అభినయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి టాటా సోలార్ నందు పనిచేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont: 94924 44555.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లోని శ్రీ హసిత గ్యాస్ట్రో హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ ఫార్మాసిస్టులు ★ ల్యాబ్ టెక్నీషియన్ ★రిసెప్షనిస్టులు ★ నర్సులు కావలెను. ✆ 92466 50446, 98855 50446.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. - జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడి కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

రాజమహేంద్రవరం శ్రీషిరిడి సాయిరామ్ మందిర్, తిలక్‌రోడ్, అర్చకులు కావలెను. Contact Cell: 98480 18499.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకొంటూ, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకొనవచ్చును. జీతం + ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

శ్రీ రవి శంకర్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ పోల్స్ ప్లాంట్), తేటగుంట గ్రామం, తుని మండలం నందు పని చేయుటకు GST తెలిసి అనుభవం గల క్యాషియర్ కం అకౌంటెంట్ కావలెను. సంప్ర|| 9848180136.

Managers కావలెను. ప్రముఖ Life Insurance నందు ఇంటి నుండి పనిచేయు సదావకాశము. Salary, Incentives, Promotions, Foreign Trips, 40 సం||లు పైబడినవారు మాత్రమే. ✆ 98494 21277.

ప్రముఖ మిని ఇండస్ట్రీ నందు మంచి అనుభవం గల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాప్, కోరల్‌డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్ కావలెను. ✆ 62814 11170, 92467 84150.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్: 81216 03579.

రాజమండ్రి రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా గల "సిరి గెస్ట్ హౌస్" (లాడ్జ్)లో గుమస్తాగా పనిచేయుటకు 40 సం|| దాటిన వారు సమీప ఏరియాలో గల వారు కావలెను. సంప్ర: రత్నం ఎంటర్‌ప్రైజెస్, కోటిపల్లి బస్టాండ్, సోనోవిజన్ ప్రక్కన, రాజమండ్రి.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి డెంటల్ హాస్పిటల్ నందు పనిచేయుటకు Dental డాక్టర్ కావలెను. BDS/MDS చేసి 5 సం||ల అనుభవం కలిగి ఉండాలి. ✆ 83330 23456.

ది. రాజమండ్రి మినీగూడ్స్ వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసు, ఆవరోడ్డు, హుకుంపేట, రాజమండ్రి నందు పనిచేయుటకు 10th ఆపైన చదివిన గుమస్తాలు కావలెను. ✆ 94929 48735, 91772 73037.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల Male అభ్యర్థులు కావలెను. Cont: 73821 23711, 86394 41776.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీషు మాట్లాడటం వచ్చి ఉండాలి. ✆ 83330 23456.

కావలెను
మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (F) మరియు సైట్ సూపర్‌వైజర్స్(M) కావలెను.
Qul: డిగ్రీ, Exp: 2 yrs., 2 వీలర్ మస్ట్
OSTRICH
Axis బ్యాంక్ పైన, దానవాయిపేట రాజమండ్రి, సెల్: 93462 16570

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

హైదరాబాద్ Sweet Shop లో పని చేయుటకు మెయిన్ & అసిస్టెంట్ వంట మాస్టర్, బొబ్బట్లు మాస్టర్ కావలెను. మంచి జీతం. Cont: Ph No. 94185 67789.

కరీంనగర్ జిల్లా, వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు గుడ్ లుకింగ్ కలిగిన లేడీస్ వార్డెన్స్ కావలెను మరియు 10th పాసై చురుకుగా మాట్లాడగలిగే అబ్బాయిలు కావలెను. Contact: 94912 14581.

RECRUITMENT: కొటక్ లైఫ్ కాకినాడ నందు రిక్రూట్‌మెంట్ ఆఫీసర్‌గా చేరాలనుకుంటున్నారా? 50 సం||లు నిండిన హౌస్ వైఫ్స్, సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఆఫీసర్స్/ మేనేజర్స్‌కు మంచి అవకాశం. Cont: 98487 90024.

WANTED TEACHERS
A Well Established English Medium School Required.
HINDI & TELUGU
Part Time/ Full Time
Salary 15,000/- to 20,000/-
SARASWATHI VIDYANIKETHAN
Main Road, Korukonda Near Rajahmundry
Contact: 98491 85318

కాకినాడలో జిమ్‌లో పని చేయుటకు Trainers (Male & Female) కావలెను. Time: 8 am to 8 pm. Cont: 90009 20408.

కాకినాడ, చీడిగలో గల హౌస్‌నందు ఇంటిపని చేయుటకు ఏ ఇబ్బందులు లేని ఆడమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Cont No: 92950 53333.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYDలో. Ph: 6302532832, 8019117633.

సేల్స్‌మెన్/ సేల్స్‌ఉమెన్ కనీసం 1 సం|| అనుభవం కల్గి వయస్సు 40 సం||లోపు ఉన్నవారు కావలెను. ది రేమాండ్ షాపు, కోటగుమ్మం, రాజమండ్రి

FACULTY/ TEACHERS

Wanted Experienced Teachers to teach Biology (Part time), Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

Qualified Teachers to teach in English & Social in Mid School and in High School. PET also required. Come for interview with certificates and for demo. Nethanja Residential High School, AVA Road, Rajahmundry. Ph: 97048 67184, 0883-2468120.

ACCOUNTING

కొవ్వూరు సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌నందు పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. టాలీ మరియు జీఎస్టీ రిటర్న్స్ ఫైలింగ్‌లో అనుభవం కలిగి ఉండాలి. సంప్ర: 98480 43143.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-35 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హోటల్‌లో ఆనందనిలయం సెట్టింగ్ సరికాదు..!

ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

గండేపల్లి, న్యూస్‌టుడే: హిందువుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరస్వామి అని... మాంసాహారం వడ్డించే, విందులు చేసుకునే హోటళ్లలో స్వామివారి ఆలయ నమూనా సెట్టింగ్‌లు వేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి సమీపంలోని రాయుడు గారి మిలటరీ హోటల్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ హోటల్‌లో ఆనంద నిలయం సెట్ ఉండటంపై కొన్ని రోజులుగా భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. వ్యాపార సముదాయాల్లో స్వామి ఫొటో ఫ్రేమ్‌లు భక్తితో పెట్టుకోవడం తప్పు కాదని.. ద్వారపాలకులతో కూడిన ఆలయాన్ని తలపించే సెట్‌లు వేయడం సరికాదన్నారు. రెండు రాష్ట్రాల్లో ఏ హోటల్‌లోనూ ఇటువంటివి వేయొద్దన్నారు. ఈ రకమైన ధోరణిని కట్టడి చేయకుంటే రేపు విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం మల్లన్న, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ నమూనాలు పెట్టే అవకాశముందన్నారు. జగ్గంపేట శాసనసభ్యుడు, తితిదే పాలకమండలి సభ్యుడైన జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఈ మిలటరీ హోటల్ ఉందన్నారు. నెహ్రూ చేతులమీదుగానే ప్రారంభమైందని అంటున్నారని, ఆయనే చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. కలియుగ వేంకటేశ్వరుడు తమ కుల దైవం అని, ఆయన మీద భక్తితోనే ఏర్పాటు చేశామన్నారు.

రాయుడు మిలిటరీ హోటల్‌లో శ్రీవారి నమూనాను పరిశీలిస్తున్న సాధు పరిషత్ అధ్యక్షుడు

వెండి కవచాల వితరణ

కిర్లంపూడి: తామరాడలోని గోకాడ రాంబాబు, రూపలతాదేవి దంపతులు నిర్మించిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కాకినాడకు చెందిన దాతలు డా. పడాల ప్రసాద్, డా. రాజకుమారి రూ. 10లక్షల విలువచేసే వెండి కవచాలను శనివారం సమర్పించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అలంకరించారు. కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జగ్గంపేట జనసేనపార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తామరాడలో స్వామివారికి వెండి కవచాలు తెస్తున్న డా. పడాల ప్రసాద్ కటుంబసభ్యులు

(c) eenadu

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల వధువరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధువరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. కాకినాడ ఈనాడు కార్యాలయంలో (2వ అంతస్తు, పద్మజ కాంప్లెక్స్, భానుగుడి జంక్షన్, శ్రీనగర్, తల్లి, పిల్లల ఆసుపత్రి దగ్గర) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (06 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధువరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ప్రమాదమెరుగని బస్సు కావాలి

విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రామాణికం

ప్రైవేటు పాఠశాల బస్సును తనిఖీ చేస్తున్న అధికారి

● నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎం.వి.నగర్ కాలనీలో బడిబస్సు చక్రాల కింద పడి హరిప్రియ (4) రెండు రోజుల క్రితం ప్రాణాలు కోల్పోయింది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చి బస్సు దిగి ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించిన బాలికను డ్రైవర్ గమనించక పోవడంతో ఈ ఘటన జరిగింది.

● 2024 డిసెంబరు 27: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం [illegible]కు చెందిన హర్షిక చౌదరి (3) కూడా బడిబస్సు చక్రాల కిందే ప్రాణాలు కోల్పోయింది. ఎల్‌కేజీ చదువుతున్న అన్నయ్య [illegible]ను బస్సు ఎక్కించడానికి తల్లితో కలిసి వెళ్లిన బాలిక [illegible] కిందకు వంగిన సమయంలో డ్రైవర్ గమనించక బస్సును ముందుకు నడపడంతో చక్రం కిందపడి తల్లి కళ్లెదుటే విగతజీవిగా మారింది.

● 2024 మార్చి 23: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం [illegible] శ్రీవల్లి (4) అంగన్‌వాడీ కేంద్రం నుంచి [illegible] బడిబస్సు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయింది.

సామర్లకోట, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: బడిబస్సు చక్రాల కింద బంగారు బాల్యం చిదిమిపోతోంది. కొందరు మృతి చెందుతుంటే మరికొందరు దివ్యాంగులుగా మిగులుతున్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు బస్సులు తిప్పుతున్నా వాటి భద్రత, ప్రమాణాలను పాటించడం లేదని విమర్శలొస్తున్నాయి.

ఇవీ నిబంధనలు..

బస్సు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తలుపుల వద్ద బస్సుకు రెండువైపులా, మధ్యలో వెనుక దృశ్యాలు కనిపించేలా అద్దాలు ఉండాలి. ప్రథమచికిత్స పెట్టె, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు విధిగా ఉండాలి. బస్సుల కాలపరిమితి 15 సంవత్సరాలు మించరాదు. డ్రైవర్ 65 సంవత్సరాలు దాటరాదు. ప్రతి బస్సుకు విధిగా అటెండర్ లేదా ఆయా, టీచర్, ప్రయాణించే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఒకరు విధిగా ఆ బస్సులో ప్రయాణించాలి.

మారిన సామర్థ్య పరీక్షల తీరు

బడిబస్సు రోడ్డు మీద తిరగాలంటే రవాణా శాఖ ఫిట్‌నెస్ ధ్రువపత్రం జారీచేయాలి. గతంలో అధికారులు బస్సులను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాత ఇచ్చేవారు. [illegible] సంస్థలకు అప్పగించారు. [illegible]

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులు 1 నుంచి 10 వరకు చదువుతున్నారు. ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్నవారు మరో 40 వేల మంది ఉంటారు. వీరిని బడికి తీసుకెళ్లి, తిరిగి ఇంటికి తీసుకురావడానికి 3,975 బస్సులున్నాయి.

భద్రతపై దృష్టిపెట్టాం..



జిల్లాలో 98 శాతం బస్సులకు ఫిట్‌నెస్ ధ్రువ పత్రాలు జారీచేశాం. జులై ఒకటో తేదీ నుంచి తనిఖీలకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి 16 బడి బస్సులపై కేసులు నమోదుచేశాం. మొత్తం రూ.22,500 అపరాధ రుసుము వసూలుచేశాం. ఫిట్‌నెస్ లేని బస్సులు ఇప్పటికే 18 [illegible]

- డి.శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా రవాణా అధికారి

తల్లిదండ్రుల సమావేశాల్లో..

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేస్తున్నాం. నిర్దేశిత సంఖ్యలోనే బస్సుల్లో విద్యార్థులను పంపాలని సూచిస్తూ విద్యా సంస్థల యాజమాన్యాలకు కూడా ఆదేశాలు జారీ చేస్తున్నాం.

- డా.షేక్ సలీంబాషా, డీఈవో

నాణ్యమైన పట్టు గూళ్ల దిగుబడితో లాభాలు

గొల్లప్రోలు: చిన్న జాగ్రత్తలతో నాణ్యమైన అధిక పట్టుగూళ్ల దిగుబడి సాధించవచ్చని సెంట్రల్ సిల్క్ బోర్డు సీనియర్ శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలో రైతులతో శనివారం ఆమె మాట్లాడారు. సామర్థ్యానికి మించి పురుగులు పెంచితే నాణ్యత, దిగుబడి తగ్గుతుందన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
శ్రీ గాబు శివ, తండ్రి : ఆర్జి బాబు, డి నెం.3-4/2, పోస్టాఫీసు వీధి, శంకవరం మండలం, కత్తిపూడి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533444.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, ఎ.వి. నగరం (0623) బ్రాంచ్ నుండి శ్రీ గాబు శివ, తండ్రి : ఆర్జి బాబు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం & లోన్ తేదీ	వడ్డీతో కలిపి మొత్తం బకాయి	వడ్డీ రేటు
హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 0623619010186	రూ. 8,78,000/- తేదీ: 03.01.2015	రూ. 7,23,521.56 తేదీ.27.06.2025 నాటికి	9.1% (ROI) +2% Penal Int.

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసుకు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 26.06.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 7,23,521.56 (అక్షరాల ఏడు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఒ, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామ పంచాయతీ, ఎస్.నెం. 52/1, అసెస్మెంట్ నెం. 1581, పాత డి.నెం. 3-4/1, క్రొత్త డి.నెం. 3-4/2 కలిగిన 238 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఇల్లు యావత్తు. హద్దులు: తూర్పు: దూది సూర్యారావు యొక్క స్థలం, పడమర: గౌతు పోలరావు యొక్క స్థలం, ఉత్తరం: ఆర్.టి.సి. బస్టాండ్ యొక్క గోడ, దక్షిణం: కాలువ.
టైటిల్ హోల్డర్: శ్రీ గాబు శివ, తండ్రి : ఆర్జి బాబు

తేది: 27.06.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

इंडियन बैंक Indian Bank

సూర్యారావుపేట శాఖ
12-5-8, రామసోమయాజులు వీధి
కాకినాడ-533001

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించిన, ఇండియన్‌బ్యాంక్ సూర్యారావుపేట శాఖ వారికి తనఖాగా ఛార్జ్ చేయబడిన స్థిరాస్తిని, ఇండియన్ బ్యాంక్, సూర్యారావుపేట శాఖ యొక్క అధీకృత అధికారి, భౌతికంగా / నిర్మాణాత్మకంగా (సింబాలిక్) స్వాధీనం చేసుకోవడం జరిగింది. అట్టి స్థిరాస్తిని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన ఇండియన్ బ్యాంక్, సూర్యారావుపేట శాఖ వారు తమ భాకీ అయిన రూ. 41,66,240/- (అక్షరాల నలభై ఒక లక్ష అరవై ఆరు వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే) 01.07.2025 నాటికి. శ్రీ మేడిశెట్టి చంద్రమౌళి, తండ్రి: యేసు బాబు, డి.నెం. 1-369, మాధవపట్నం గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుంచి వసూలు చేయు నిమిత్తం తేది 23.07.2025 న ఇ-వేలం మోడ్ ద్వారా "అక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై విక్రయించబడుతుంది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

స్థిరాస్తి వివరాలు

కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ, సామర్లకోట మండలం, మాధవపట్నం గ్రామం, గ్రామ పంచాయతి, కాకినాడ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, ప్లాట్ నెం. 8, ఎస్.నెం. 2/1ఎ, ఎస్.నెం. 3/1ఎ వద్ద 126 చ.గ.లు లేదా 105.35 చ.మీ.ల విస్తీర్ణంల నివాసగృహం, భూమి మార్పిడి చర్యలు నెం. బి/175/2015 కు హద్దులు: తూర్పు: 25 అడుగులు, ప్లాట్ నెం. 10,16, పడమర: 25'2" అడుగులు, రోడ్ ఉత్తరం: 46'6" అడుగులు, ప్లాట్ నెం.7, దక్షిణం: 43'9" అడుగులు, శ్రీమతి కిలాని జ్యోతి.

ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, రిజర్వు ధర : రూ. 14,50,000/-, EMD: రూ. 1,45,000/-, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం https://www.ebkray.in : తేదీ : 23.07.2025, ఇ-వేలం కోసం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIBSRPKKD13

QR CODE

Bank Website: www.indianbank.in
E-auction website
Document (Sale Notice Image)
Property Location
Video of property
Photos of Property

బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.ebkray.in) ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220 కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి support.ebkray@psballiance.com కు ఇమెయిల్ చేయండి.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: https://www.ebkray.in మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను సంప్రదించు నెం. 8291220220.
https://www.ebkray.in తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించద్దారు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 02.07.2025. Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్
సంప్రదించండి: 1. కె. శంకరరావు - 9705021291, 2. డి. రాజేష్ - 9908124506

ప్రజల హృదయాల్లో వంగవీటి చిరస్మరణీయులు

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: వంగవీటి మోహనరంగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచారని ఆయన తనయుడు రాధా పేర్కొన్నారు. జి.మేడపాడులో మోహనరంగా విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే చినరాజప్ప అధ్యక్షతన జరిగిన సభలో రాధా మాట్లాడుతూ రంగా పేదల పక్షాన పోరాడారన్నారు. ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తదితరులు మాట్లాడారు. [illegible] తదితరులు పాల్గొన్నారు.



జి.మేడపాడులో రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాధా, ఎంపీ సతీష్, ఎమ్మెల్యే చినరాజప్ప, ఎమ్మెల్సీ రాజశేఖరం, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

11 నుంచి గైనకాలజీ రాష్ట్రస్థాయి సదస్సు

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీఎస్‌వోజీ రాష్ట్రస్థాయి సదస్సు ఈనెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు డా.అనురాగమయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గీతాశ్రీ తెలిపారు. స్థానిక [illegible] భవనంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మూడు రోజుల సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1,000 మంది గైనకాలజీ వైద్యులు, పీజీలు వస్తారన్నారు. 11న కాకినాడలోని [illegible] హాలులో ల్యాప్రోస్కోపీ, హిస్టెరోస్కోపీ [illegible] శస్త్రచికిత్సలపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారన్నారు. 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో సైంటిఫిక్ సదస్సులు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. [illegible] కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, కో-ఛైర్‌పర్సన్ డా.సత్యనారాయణ [illegible] తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2,058 కేసుల పరిష్కారం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 2,058 కేసులు పరిష్కరించామని మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో మొత్తం 10 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. అందులో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఆనంది, పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శ్రీదేవి, [illegible], అయిదో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తులు డి.శ్రీదేవి, నిరూప బాంజ్ [illegible], ప్రత్యేక మొబైల్ జేఎఫ్‌సీఎం [illegible] ఎన్.ఉషా లక్ష్మీకుమారి, స్పెషల్ [illegible] ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ [illegible] ఎ.నాగమల్లేశ్వరి న్యాయమూర్తులుగా వ్యవహరించారు. [illegible] మజ్జిగను కక్షిదారులకు పంపిణీ చేశారు. సభ్యులుగా న్యాయవాదులు ఎం.ప్రవల్లిక, డి.శ్రీదేవి, వెంకటరెడ్డి బహదూర్ షా, డి.నరేంద్ర, కేవీఎన్ మూర్తి, పి.సతీష్‌కుమార్, బి.వి.రమణ, ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.రాజశేఖర్, వై.కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

కేసులు పరిష్కరిస్తున్న కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఆనంది తదితరులు

మెగా ఉద్యోగమేళాలో 729 మందికి ఉద్యోగావకాశాలు

జగ్గంపేట, న్యూస్‌టుడే: జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేట [illegible] నిర్వహించిన మెగా జాబ్‌మేళాకి అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో వికాస సంస్థ [illegible] నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 33 సంస్థలతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకి 1206 మంది అభ్యర్థులు హాజరవ్వగా 729 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ.. ఈ జాబ్‌మేళాలో ఉద్యోగాలు అందిపుచ్చుకున్న అభ్యర్థులు మీ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు ఉండవన్నారు. నవీన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాని ఉపయోగించుకుని ఉద్యోగావకాశాలు పొందాలన్నారు. వికాస సంస్థ పీడీ లచ్చారావు, ఎఎంసీ ఛైర్మన్ అడపా భరత్‌కుమార్, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

ఉప ముఖ్యమంత్రిపై అసభ్యకర పోస్టు.. పోలీసులకు ఫిర్యాదు

పిఠాపురం: ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్, ఆయన తండ్రి కొణిదెల వెంకటరావును లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని పిఠాపురం పోలీసులకు [illegible] ఫిర్యాదు అందింది. పట్టణ ఎస్సై [illegible]కు [illegible] జనసేన [illegible] కరణం సూరిబాబు, బొజ్జ రాంప్రసాద్ ఫిర్యాదు ఇచ్చారు. శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసి, అక్కడి బహిరంగ సభలో పవన్ మాట్లాడారన్నారు. దానిని వక్రీకరిస్తూ అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేయిస్తామని ఎస్సై వారికి వివరించారు.

బూత్‌స్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మేడా సురేశ్ సూచించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సురేశ్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయాలన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అన్నిస్థాయిల్లోనూ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏపీసీసీ ఉపాధ్యక్షుడు మట్టా శివప్రసాద్, ప్రధాన కార్యదర్శులు మల్లిపూడి రాంబాబు, నక్కా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాంధీరాజు, జిల్లా అధికార ప్రతినిధి మారోతి శివగణేశ్, ఉపాధ్యక్షుడు దవులూరి ధనకోటి, ఐఎన్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు ఏలేరు జలాలు విడుదల

ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగు శుభప్రదంగా సాగాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆకాంక్షించారు. ఏలేశ్వరంలోని ఏలేరు రిజర్వాయర్ నుంచి మెట్టలోని ఖరీఫ్ సాగుకు 800 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేసే కార్యక్రమాన్ని ఆమె శనివారం సాయంత్రం ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి పూజలు చేసి ప్రారంభించారు. ఏలేరు నుంచి పట్టణ శివారున ఉన్న తిమ్మరాజు చెరువుకి 200 క్యూసెక్కుల వంతున నీటి సరఫరాకు ఆమె శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంట చేతికొచ్చేంతవరకు అన్నదాతలకు ఇబ్బందుల్లేకుండా చూడాల్సి బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. రిజర్వాయర్‌కి 86.56 మీటర్ల స్థాయిలో 24.11 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 77.35 మీటర్ల స్థాయిలో 10.56 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి వివరించారు. పరిమితంగా ఉన్న జలాలను పొదుపు వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, నాయకులు పాల్గొన్నారు.

వెలుగులోకి నకిలీ మద్యం తయారీ

నెల్లూరు జిల్లా గుడ్లూరులో వివరాల వెల్లడి

కందుకూరు పట్టణం గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరులో నకిలీ మద్యం తయారీ గుట్టును డిజిటల్ లావాదేవీలు రట్టు చేశాయి. ఈ వ్యవహారాన్ని ఛేదించడంలో నిందితులు ఫోన్‌పే ద్వారా జరిపిన లావాదేవీలే కీలకమయ్యాయి. కేసుకు సంబంధించిన వివరాలను శనివారం గుడ్లూరులో నెల్లూరు ఎక్సైజ్ ఏసీ దయాసాగర్ వెల్లడించారు. ఇటీవల అమలాపురం, కాకినాడలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు నడుస్తున్నట్లు సమాచారం అందడంతో. . వారం రోజులుగా ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. ఆ క్రమంలోనే శుక్రవారం రేపల్లెలో సోదాలు చేశారు. ఓ వ్యక్తి నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధరించుకుని.. అదుపులోకి తీసుకున్నారు. అతని సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని పరిశీలించగా అందులో నెల్లూరులో ఉంటున్న ఆంజనేయవర్మతో ఫోన్‌పే లావాదేవీలు ఎక్కువగా జరిగినట్లు గుర్తించారు. రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎస్పీ మధుబాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అధికారి ఈశ్వరరావు, కందుకూరు సీఐ రేవతి, కావలి, బుచ్చి, నెల్లూరు రెండో పట్టణ ఎక్సైజ్ అధికారుల విచారణలో ఆంజనేయవర్మ నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టయింది.

इंडियन बैंक Indian Bank

ఇండియన్ బ్యాంక్, చిత్రాడ బ్రాంచి
డి.నెం.4-162, మొక్క తోట, 2వ స్ట్రీట్, చిత్రాడ, కాకినాడ జిల్లా-533406.

ఋణగ్రహీతకు అమ్మకము గురించి ముందస్తు నోటీసు

టు, 1) M/s. సాయి శ్రీ వైష్ణవి ఆయిల్స్, యజమాని: శ్రీమతి యర్రంశెట్టి అనూష, డి.నెం. 4-74/1, చిత్రాడ, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533450. 2) శ్రీమతి యర్రంశెట్టి అనూష, భర్త: మొగిలి రవిబాబు, డి.నెం.70-7-6/5/G1, G1, శ్రీ దుర్గ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థ నగర్, రోడ్డు నెం.4, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా-533001. చిరునామా-2: శ్రీమతి యర్రంశెట్టి అనూష, తండ్రి: యర్రంశెట్టి మునేశ్వరరావు, డి.నెం. 6-3-4, దంటువారి స్ట్రీట్, 2 టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, సూర్యారావుపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. 3) శ్రీమతి యర్రంశెట్టి అనంతలక్ష్మి, భర్త: యర్రంశెట్టి మునేశ్వరరావు, డి.నెం.70-7-6/5/G1, G1, శ్రీ దుర్గ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థ నగర్, రోడ్డు నెం.4, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా-533001. చిరునామా-2: శ్రీమతి యర్రంశెట్టి అనంతలక్ష్మి, భర్త: యర్రంశెట్టి మునేశ్వరరావు, డి.నెం.6-3-4, దంటువారి స్ట్రీట్, 2 టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, సూర్యారావుపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001.
డియర్ సర్ / మేడమ్,

విషయం: SARFAESI ACT, 2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద (రిడంప్షన్) విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు గురించి.

మీ అందరికీ తెలిసినట్లుగా, ఋణఖాతాలు
1. OCC – 7205844352 – Limit : Rs.9,50,000/-, Dt: 23.09.2022.
2. TL – 7301152157 – Limit : Rs.14,25,000/-, Dt: 23.09.2022.

లకు సంబంధించి మీరు చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.22,76,550/- (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) + 19.10.2024 తేదీ నుండి పేర్కొన్న వడ్డీ మరియు ఛార్జీలు బ్యాంకుకు చెల్లించవలసినదిగా ఇండియన్ బ్యాంక్, చిత్రాడ బ్రాంచ్ అధీకృత అధికారిచే మీకు ది.19-10-2024 తేదీన డిమాండ్ నోటీసును జారీచేసినారు.

పైన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, చట్ట ప్రకారము ఇండియన్ బ్యాంక్, చిత్రాడ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 04-01-2025 తేదీనాటి స్వాధీనత ప్రకటనలో వివరించబడిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు 08-01-2025 (ప్రచురణ తేదీ) తేదీన ఈనాడు (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (సండే ఎక్స్‌ప్రెస్) (ఇంగ్లీష్) దినపత్రికలలో స్వాధీనత ప్రకటనను ప్రచురించినారు.

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములను దిగువ పేర్కొనబడినవి

ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, సామర్లకోట యస్ఆర్ఓ, కాకినాడ రూరల్, తిమ్మాపురం గ్రామపంచాయతీ, తిమ్మాపురం గ్రామము, మారుతి నగర్ దగ్గర, యల్‌పి నెం.75/94, ఆర్.యస్.నెం.36/5 నందు 232 చ॥గ॥ లేదా 193.98 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.86 ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 55 అ॥ : ప్లాట్ నెం.85; పడమర: 55 అ॥ : ప్లాట్ నెం.87; ఉత్తరం: 38 అ॥ : 40 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: 38 అ॥ : ప్లాట్ నెం.80.

పై ఆస్తిని తేది.11-06-2025న అమ్మకానికి వేలం పాట పెట్టగా, కొనడానికి ఎవరూ రాని కారణంగా విఫలమైనది.

అందువల్ల, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు 19.10.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా, రూ.22,76,550/- (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) + 19.10.2024 తేదీ నుండి పేర్కొన్న వడ్డీ మరియు ఛార్జీలు మరియు ఖర్చులను పూర్తిగా చెల్లించి, బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందేందుకు మీకు చిట్టచివరి అవకాశం ఇవ్వడమైనది. లేనిపక్షంలో, క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడుతుంది. (ఎ) ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారి నుండి, లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా (సి) ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా, లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోవడానికి అర్హులు, ఇలా చేయకపోతే సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని రిడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది. ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లదు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 25.06.2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

కడసారి చూపునకు దూరం చేశారు

హత్యకు గురైన యువకుడు కిరణ్‌కార్తీక్ తల్లిదండ్రుల ఆవేదన

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: 'మా కొడుకును కడసారి చూసుకోకుండా చేశారు. మా వాడి హత్యకు కారకులు, అనుమానితుల పేర్లు పోలీసులకు ఇచ్చాం. ఇప్పటిదాకా వారు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు'.. అని ఈ నెల 24న సామర్లకోట పరిధిలో హత్యకు గురైన కిరణ్‌కార్తీక్ తల్లిదండ్రులు వీరవెంకటరమణ, స్వరూప ఆరోపించారు. శనివారం వారు మాట్లాడుతూ అమ్మాయిని ఏడిపించడం వల్లే తమ బిడ్డను చంపేశారనడం సరికాదన్నారు. ఆ అమ్మాయి 10 నంబర్ల నుంచి ఫోన్ చేస్తేనే కార్తీక్ తిరిగి ఫోన్ చేశాడన్నారు. విషయం తెలియగానే అమ్మాయిని అదుపుచేసుకోవాలని చెప్పినా వాళ్లు పట్టించుకోలేదన్నారు. పథకం ప్రకారమే కార్తీక్‌ను చంపేసి గొయ్యిలో పాతిపెట్టారన్నారు. పది రోజుల తరువాత నిందితులు లొంగిపోయారని చెబుతున్న పోలీసులు తమ వాదన వినలేదని బాధితులు వాపోతున్నారు. నిందితుల రెండు కుటుంబాలపై తమకు అనుమానం ఉందని, మరో ఇద్దరికీ ప్రమేయం ఉందని, వారందరిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. తమ బిడ్డను హింసించి చంపేసినవారికి శిక్షపడే వరకు న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ విషయమై సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ మాట్లాడుతూ సాంకేతికత ఆధారంగా కేసులో దర్యాప్తు వేగవంతం చేశామన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన పేర్లకు సంబంధించి ఇతర కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసులో మరికొందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ★ కిరణ్‌కార్తీక్‌ను హత్య చేసిన కేసులో నిందితులు అదే గ్రామానికి చెందిన కృష్ణప్రసాద్, వినోద్‌లను అరెస్టుచేసి శనివారం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు సీఐ కృష్ణభగవాన్ తెలిపారు. నిందితులు ఆధారాలు నాశనం చేసేందుకు ప్రయత్నించారన్నారు. తొలుత మిస్సింగ్ కేసు నమోదుకాగా వీఆర్వో నివేదిక ఆధారంగా కేసును మార్పు చేశామన్నారు. దర్యాప్తు కొనసాగుతుందని సీఐ తెలిపారు.

మాట్లాడుతున్న తల్లిదండ్రులు వీరవెంకట రమణ, స్వరూప

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	23,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

రైతుల అభ్యున్నతే డీసీసీబీ లక్ష్యం

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రామస్వామి

గాంధీనగర్: రైతుల అభ్యున్నతికి డీసీసీబీ నిరంతరం శ్రమిస్తుందని, అదే తమ లక్ష్యమని డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి (ఛైర్మన్) తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. నాగమల్లితోట జంక్షన్‌లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద శనివారం నిర్వహించిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత సహకార గీతాన్ని ఆలపించి, పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీసీసీబీ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్‌పీఏ ఉన్న బ్యాంకును అభివృద్ధిలోకి తీసుకొచ్చే బాధ్యత ఉద్యోగులు, రైతులపై ఉందన్నారు. సహకార కేంద్ర బ్యాంకులో విధులు నిర్వర్తించే ప్రతిఒక్కరూ.. ఖాతాదారులు బ్యాంకులో డిపాజిట్లు చేసేలా ప్రేరణ కలిగించాలన్నారు. డిపాజిట్లు పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. నాబార్డ్ డీజీఎం సోమనాయుడు, ఆప్కాబ్ ఏజీఎం బాపూజీ, డీసీవో ఎం.కుమార్, రామదాసు కోఆపరేటివ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ శ్రీనివాసు, డీజీఎం శ్రీధర్ చౌదరి, ఏజీఎం ఎస్.శ్రీనివాసు, కార్తీక్‌రెడ్డి, వి.రాజు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ.
☎ 7013880043, 8333057117

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ వారికి ఋణగ్రహీత(లు): M/s సాయి వెంకట అమృత మార్కెటింగ్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ కొప్పిరెడ్డి వీర రాఘవ వెంకట గణేశ బ్రహ్మానంద రామ కృష్ణ, తండ్రి : కె. బ్రహ్మాజీ రావు & పార్టనర్: శ్రీ పెదపాటి వెంకట గణేశ బ్రహ్మానంద చంద్ర శేఖర్, తండ్రి : సత్యనారాయణ మూర్తి వారు తేది 17.02.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,97,81,387.98/- (అక్షరాల ఒక కోటి తొంభై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 12.08.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 12.08.2025, ఉ॥ 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.08.2025, సా॥ 4:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

1) ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం & గ్రామ పంచాయితీ, యల్.పి.నెం. 23/84, సర్వే నెంలు. 71/1, 71/4 మరియు 71/7, ప్లాట్ నెం. 142 లోని 364 చ॥గ॥ విస్తీర్ణంలో రెసిడెన్షియల్ స్థలం. తూర్పు: ప్లాట్ నెం.143 స్థలం, పడమర: ప్లాట్ నెం.141 స్థలం, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.135 స్థలం.

2) తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ పరిధి, డోర్ నెం. 73-18-18, యస్ నెం. 238/1 నందు మొత్తం విస్తీర్ణం 4358 చ॥గ॥ (పైన తెలిపిన ఐటమ్ 1 మరియు ఐటమ్ 2) లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 90.971 చ॥గ॥ లేదా 76.75 చ॥మీ॥ వాటాతో "సాయి టవర్స్", 3వ అంతస్తులో ఉమ్మడి ఏరియాలు, బాల్కనీ మరియు మెట్లు కలుపుకొని 1482 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. సి-12. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, పడమర: సాయి టవర్స్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 11 & 12, దక్షిణం: సాయి టవర్స్ ఖాళీ స్థలం.

3) ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-రిజిస్ట్రార్ పరిధి, భీమునిపట్నం మండలం, చేపలుప్పాడ గ్రామం & పంచాయితీ, సర్వే నంబర్ 24/1, యల్.పి.నెం. 9/2013 ద్వారా ఉడా ఆమోదించిన "సింధునగర్" లేఅవుట్ లో ప్లాట్ నెంబర్ 23 లోని 266.66 చ॥గ॥ లేదా 223.99 చ॥మీ॥ల స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.24, పడమర: ప్లాట్ నెం.22, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.36.

రిజర్వు ధర: రూ. 1,71,74,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 17,17,400/-**

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765), మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7013880043, 8333057117.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 05.07.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

కాకినాడ

రైతుబజారులో నిన్నటి ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట - 22, 24, వంకాయలు - 36, 40, 45, బెండకాయలు - 36, పచ్చిమిర్చి - 52, 56, కాకరకాయ - 40, బీర - 44, క్యాబేజీ - 30, క్యారెట్ - 34, దొండకాయలు - 36, 42, బంగాళాదుంపలు - 20, 23, ఉల్లి - 23, 29, గోరుచిక్కుళ్లు - 38, దోసకాయలు - 14, చిక్కుళ్లు- 54, చేమదుంపలు - 40, బీట్‌రూట్ - 34, కీరదోస - 40, బీన్స్‌కాయలు - 90, అల్లం - 50, క్యాప్సికం - 76, బొబ్బర్లు - 40, చిలకడదుంపలు - 36, ఒకటి పొప్పున ఆనపకాయ - 12, 17, పొట్లకాయ - 16 20, అరటికాయ - 7, 9, మునగకాడ - 10, 12, మామిడికాయ - 10, 12, నిమ్మకాయలు(డజన్) - 24, 36, 48.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- తమ్ముడు, జురాసిక్ వరల్డ్ రీబర్త్, కన్నప్ప, కుబేర, మార్గాన్, సోలోబాయ్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- తమ్ముడు, కన్నప్ప, 3బిహెచ్‌కే, షోటైమ్, లక్ష్మీ- తమ్ముడు, సత్యగౌరి - జురాసిక్ వరల్డ్ రీబర్త్, తిరుమల - తమ్ముడు, సీఅండ్‌సీ 1- తమ్ముడు, సీఅండ్‌సీ 2- తమ్ముడు, శ్రీప్రియ - జురాసిక్ వరల్డ్ రీబర్త్, పద్మప్రియ- తమ్ముడు, సూర్య1(వాకలపూడి) - జురాసిక్ వరల్డ్ రీబర్త్, సూర్య 2 - తమ్ముడు.

ఆటలు.. కొలువుకు బాటలు

పీఈటీ అవ్వాలని..

మాది మారు మూల పల్లెటూరు. కాకినాడలోని వసతి గృహంలో ఉంటూ ఇక్కడ ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నా. గత ఏడాది అక్టోబరులో భోపాల్‌లో ఎల్ఎన్‌సీటీయూ యూనివర్సిటీలో జరిగిన రోప్ స్కిప్పింగ్‌లో జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం సాధించా. భీమవరంలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీమేట్‌లో బంగారు పతకం సాధించా. పీఈటీ అవ్వాలన్నదే లక్ష్యం. -ఎస్.చాందిని

పోలీసు అధికారిణి కావాలని..

బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నా. గతేడాది నవంబరులో విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన 7వ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించా. అక్కడి నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.ప్రమీలరాణి ప్రోత్సాహంతో ఖేలో ఇండియా బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించా. పోలీసు అధికారిణి కావాలనేది నా సంకల్పం. -సీహెచ్.లావణ్య

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్: ఆ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా తలొగ్గక ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తూ మన్ననలు పొందుతున్నారు. జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న వీరు ఫిజికల్ డైరెక్టర్ ఎల్‌టీ డాక్టర్ జి.ప్రమీలరాణి పర్యవేక్షణలో సాధన చేస్తూ విజయపథంలో సాగుతున్నారు.

రాష్ట్రస్థాయి విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ఆర్మీలో చేరుతా..

క్రీడలు, ఎన్‌సీసీ అంటే నాకు ఆసక్తి. రోప్ స్కిప్పింగ్‌లో కఠోరంగా శ్రమిస్తున్నా. గతేడాది నవంబరులో భీమవరంలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీమేట్ ఎంపికల్లో పాల్గొన్నా. రోప్ స్కిప్పింగ్ 2023-24 పోటీల్లో బంగారు పతకం సాధించా. భోపాల్‌లో జరిగిన ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీలో రజతం సాధించా. ఆర్మీలో కొలువు సాధించాలనేది నా కల. -జి.దేవి

క్రీడల్లో ప్రత్యేక శిక్షణ

కళాశాలలో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. విద్యార్థినులకు వారికి నచ్చిన ఆటల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సహిస్తున్నాం. ఇతర ప్రాంతాల్లో ఆడేందుకు అవసరమైన వసతులు కళాశాల యాజమాన్యం సమకూర్చుతోంది. ప్రిన్సిపల్ డా.వి. అనంతలక్ష్మి సహకారంతో విద్యార్థినుల భవిష్యత్తుకు చక్కటి మార్గం ఏర్పడాలనే లక్ష్యంగా అన్ని విధాలా కృషి చేస్తున్నాం.

-ఎల్‌టీ డాక్టర్ జి.ప్రమీలరాణి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

మాట్లాడుతున్న మత్స్య సాంకేతిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ అంజలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కాకినాడ మత్స్య సాంకేతిక సంస్థ (ఎస్ఐఎఫ్‌టీ) ప్రిన్సిపల్ డా. అంజలి సూచించారు. స్థానిక ఎస్ఐఎఫ్‌టీ కార్యాలయంలో శనివారం జిల్లా మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంజలి పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయన్నారు. రాయితీపై వలలు, తుపాను, చేపల సమాచారాన్ని తెలిపే పరికరాలు, ఇస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షుడు బలసాడి రంగారావు మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం సభ్యులు సహకరించాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు, ఏడీ కరుణాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

కాకినాడ నగరం: చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం వారు 27, 19 డివిజన్లలో పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిక్కాల మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేసిందన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకుని 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ పింఛన్ల పెంపు, రోడ్లకు గుంతల పూడ్చివేత, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం వంటి కార్యక్రమాలతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. గదుల సాయిబాబు, పలివెల రవి, పంతాడి రాజు, కోడూరి పెద్ద, చింతపల్లి తాతారావు, తుమ్మల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రాలు అందజేస్తున్న మాజీ మంత్రి చిక్కాల, ఎమ్మెల్యే కొండబాబు

సంయుక్త ఎల్‌పీఎంల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్లు, ఆర్‌ఐలతో సమీక్షిస్తున్న ఆర్డీవో మల్లిబాబు

కాకినాడ కలెక్టరేట్: డివిజన్‌లో భూముల రీ-సర్వే తర్వాత జారీ చేసిన సంయుక్త ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఆదేశించారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌లోని తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. గతంలో చేపట్టిన రీ-సర్వేలో సంయుక్త ఎల్‌పీఎంలతో ఇబ్బంది పడుతున్న రైతులు వాటి పరిష్కారానికి దరఖాస్తులు చేశారన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నీటి తీరువా వసూళ్ల లక్ష్యాలను నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. నిషిద్ధ జాబితాలోని భూములకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలన్నారు. ఇళ్ల స్థలాలు, భూ ఆక్రమణలు, కోర్టు కేసులపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి డీబీఏ చైనులు, ఉప తహసీల్దారు దొమ్మేటి కృష్ణ, డివిజనల్ ఈ-డిస్ట్రిక్ట్ మేనేజరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

కాకినాడ కలెక్టరేట్: ప్రతాప్‌నగర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం సోమవారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్. ఉదయ్‌భాస్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గాంధీనగర్, కమలాదేవి వీధి, విక్రమ్‌కుమార్ ఆసుపత్రి, చీడీలపోరు, లేడీసిక్లబ్, శాస్త్రి గారి ఆసుపత్రి, గొల్లపేట, ప్రతాప్‌నగర్, ఎస్. అచ్యుతాపురం రైల్వేగేటు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

శిరస్త్రాణం తప్పనిసరి

మసీదు సెంటర్: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని కాకినాడ ట్రాఫిక్ సీఐ ఎన్. రమేష్ సూచించారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో శనివారం ట్రాఫిక్ నిబంధనలు, శిరస్త్రాణం వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం జారీ చేసిన నంబరు ప్లేట్లను మాత్రమే వాడాలన్నారు. చరవాణిలో మాట్లాడుతూ బండి నడపకూడదన్నారు. మైనర్ డ్రైవింగ్, ఇద్దరికి మించి ప్రయాణించకూడదన్నారు. ఎంవీ బి.శంకర్ పాల్గొన్నారు.

నేత్రదానం

తాళ్లరేవు: స్థానిక సపోటాతోటకు చెందిన దాసరి సత్యవతి(58) శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులను సామాజిక కార్యకర్త వెంకటరమణ ఒప్పించగా.. కళ్ల కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ సిబ్బంది సేకరించారు.

నిప్పుతో ముప్పు.. కావాలి కనువిప్పు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రమాదాల సమయంలో అప్రమత్తతో వ్యవహరించాలని సహాయక జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు సూచించారు. కాకినాడ బీచ్ రోడ్డులో ఫిషింగ్ హార్బర్ సమీపంలోని మహతి స్టోరేజ్ టెర్మినల్ వద్ద శనివారం ఫైర్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీ నారాయణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు పర్యవేక్షణలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినప్పుడు ముప్పును ఎలా ఎదుర్కోవాలో వివరించి, సిబ్బందికి సూచనలు చేశారు. మహతి స్టోరేజ్ టెక్నికల్ అధికారులు టీవీ హరీష్‌కుమార్, సీహెచ్.చక్రపాణి, ఆర్.హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మహతి స్టోరేజ్ టెర్మినల్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

బుజ్జాయి.. బాగా చదువుకోవాలోయి..

కాకినాడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టులో పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఎర్లీ ఛైల్డ్‌హుడ్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) కార్యక్రమం నిర్వహించారు. రేచర్లపేట సెక్టార్ సూపర్‌వైజర్ గౌరీ ఆధ్వర్యంలో రామకృష్ణారావుపేట, కొండయ్యపాలెం, రేచర్లపేట తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదర్శ శీల ద్వారా మూడు నుంచి ఆరేళ్ల పిల్లల మెదడు అభివృద్ధి గురించి వారి తల్లులకు తెలియజేశారు. శారీరక, మానసిక, సాంఘిక, గణిత, భాష అభివృద్ధి గురించి వివరించారు. ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను అంగన్‌వాడీ సిబ్బంది తెలియజేశారు. వార్డు ఇన్‌ఛార్జులు సంజీవి, మొహిద్దీన్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

సాంకేతిక విద్యపై ప్రయోగాత్మక అవగాహన

గాంధీనగర్,: గూగుల్ క్లౌడ్ 2.0పై సర్టిఫైడ్ డిజిటల్ క్యాంపస్‌గా కైట్ అధికారిక గుర్తింపు పొందిందని కైట్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐశ్వర్య తెలిపారు. ఈ మేరకు బెంగళూరులోని గూగుల్ కార్యాలయంలో కైట్ విద్యాసంస్థలు శనివారం ఒప్పందం చేసుకున్నట్లు ఆమె చెప్పారు. దీంతో విద్యార్థులకు క్లౌడ్ ప్లాట్‌ఫాం, ఏఐ అండ్ ఎంఎల్ మాడ్యూల్స్, గూగుల్ వర్చువల్ ల్యాబ్స్ వంటి ఆధునిక టెక్నాలజీపై ప్రయోగాత్మక అవగాహన లభిస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గూగుల్ బృందంలోని రాహుల్, కిరణ్, ప్రియాంక, మల్లేశ్, కళాశాలల ప్రిన్సిపల్స్ రేవతి, రామకృష్ణ పాల్గొన్నారు.

బుద్ధుడి మార్గం అనుసరణీయం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బుద్ధుడి సిద్ధాంతాలు అనుసరణీయమని ప్రముఖ అంబేడ్కర్ భావజాల ప్రచారకుడు పిల్లి రామారావు పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేడ్కర్ భవన్‌లో శనివారం దళిత సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. అంబేడ్కర్ సైతం దీనికి ఆకర్షితులు అయ్యారని గుర్తుచేశారు. దీని వ్యాప్తికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 26న కాకినాడలో సాంఘిక నాటక ప్రదర్శనకు నిర్ణయించారు. అయితాబత్తుల రామేశ్వరరావు, .జి. కుమార్‌బాబు, మౌర్య, మూర్తి, పి.రామప్రసాద్, టి.నూకరాజు, కామరాజు, శేఖర్ పాల్గొన్నారు.

చదువుకు ఆర్థికసాయం

గాంధీనగర్: శ్రీయువసేన సహాయ నిధి ద్వారా దాత దత్తత తీసుకున్న చిన్నారి చదువుకు మూడో ఏడాది ఆర్థికసాయం అందజేసినట్లు శ్రీయువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్ తెలియజేశారు. శనివారం మెయిన్‌రోడ్డులోని బ్లడ్ బ్యాంకులో సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్థికసాయం చేశారు. విహారిక కృష్ణ అనే విద్యార్థినికి చదువు నిమిత్తం రూ.20వేలు ఉత్తమ్ ప్రకాష్ దంపతుల చేతులమీదుగా అందజేశారు. మొత్తంగా మూడేళ్ల కోసం రూ.55వేలు అందజేసినట్లు చెప్పారు. చామంతి చక్రి, శ్రీదేవి, రాకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భార్యతో గొడవ.. భర్త ఆత్మహత్య

మసీదుసెంటర్(కాకినాడ): పిఠాపురం మండలం విరవకు చెందిన సింగినీడి శ్రీధర్(39) జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతిచెందారు. శ్రీధర్‌కు భార్య, పిల్లలు ఉన్నారు. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పిల్లల పుస్తకాల విషయమై భార్యభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగేశారు. తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ప్రథమచికిత్స అనంతరం ఈనెల 4న జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనిపై పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కుటుంబ కలహాలతో మరొకరు..

గోకవరం మండలం కృష్ణునిపాలేనికి చెందిన డి.అప్పారావు(39) కుటుంబ కలహాల నేపథ్యంలో గడ్డిమందు తాగారు. తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఈనెల 4న జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. గోకవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

తాగునీరు వృథా

గోడారిగుంట సమీపంలోని లక్ష్మీనగర్ ప్రధాన రహదారిలో గుడివద్ద నగరపాలక సంస్థకు చెందిన వీధి కొళాయి ద్వారా కొన్ని రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. కొళాయికి మూత లేకపోవడంతో స్థానికులు కర్రముక్కకు వస్త్రాన్ని చుట్టి తాత్కాలికంగా అడ్డుకట్ట వేశారు. అయినా వృథాగా పోతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఎక్కడిదో చెత్త.. ఇక్కడ చింత

గొడారిగుంట-దుమ్ములపేట బైపాస్ రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి అధ్వానంగా కనిపిస్తోంది. చుట్టుపక్కల నుంచి చెత్త సేకరించి రహదారి పక్కన పడేస్తున్నారు. అటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కనే ఓ ప్రైవేటు పాఠశాల ఉండటంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పట్లేదు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ॥ 10 - మ॥ 1	
సాంబమూర్తినగర్	91548 46719
మసీదుసెంటర్	91541 18210
గాంధీనగర్	80085 74159
బాలాజీచెరువు	80085 74154
కాకినాడ నగరం	80085 74157

వృథాకు అడ్డుకట్ట

మసీదుసెంటర్: వెంకట్‌నగర్‌లోని ప్రధాన రహదారిపై పైపులైను పగిలిపోవడంతో మంచినీరు వృథాగా పోతోంది. ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మేమున్నాం.. మీకు తోడుగా వేదికగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. సమస్య పరిష్కరించారు.

స్పందనకు వందనం

కాలువ శుభ్రం

సాంబమూర్తినగర్: జయేంద్రనగర్‌లోని ఉద్యానం ఎదురుగా కాలువను కొన్ని రోజులుగా శుభ్రం చేయట్లేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. సమస్యను నగరపాలక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరించారు.

ఏదీ ఇనుప చట్రం..

సాంబమూర్తినగర్: కాకినాడ దుమ్ములపేట బైపాస్ రహదారిలో హోల్‌సేల్ దుకాణాల వద్ద మలుపులో మ్యాన్‌హోల్‌పై ఇనుపచట్రం లేక ప్రమాదకరంగా ఉంది. మలుపు తిరిగే క్రమంలో వాహన చోదకులు పడిపోతున్నారు. అధికారులు స్పందించి ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమాజ సేవకు చక్కని వేదిక

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న గోపీనాథ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: సమాజ సేవకు రోటరీ చక్కని వేదికని, సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోపీనాథ్ పేర్కొన్నారు. కల్పనాసెంటర్‌లోని రోటరీ హాల్లో గోల్డెన్ జూబ్లీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శిగా డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారిగా వి.ఉదయ చక్రవర్తితో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్.రావు బాధ్యతలు స్వీకరింపజేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ క్లబ్ చేపట్టిన శాశ్వత ప్రాజెక్టులు మరింత సమర్థంగా పనిచేసేలా అందరి సమన్వయంతో కృషి చేస్తానన్నారు. క్లబ్‌లో ఉన్న వైద్య మిత్రుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. క్లబ్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా డాక్టర్ ఎస్‌వీఎస్.రావు, అసిస్టెంట్ గవర్నర్‌గా అప్పసాని కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా ఎం.పవన్, వి.ఆనంద్, ఫౌండేషన్ ఛైర్మన్‌గా డాక్టర్ రామకృష్ణ తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నెలవారీ సమావేశం శనివారం జరిగింది. జిల్లా సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభం అధ్యక్షతన సంఘ భవనంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవట్లేదన్నారు. ఈహెచ్‌ఎస్ కార్డులకు అనుగుణంగా వైద్యం అందట్లేదన్నారు. కె.పద్మనాభం మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోగా పన్ను రిటర్న్స్ దాఖలు చేయాలన్నారు. సంఘం చేసే కార్యక్రమాలకు సభ్యులు చేయూత ఇవ్వాలన్నారు. ఈఎన్‌టీ వైద్యనిపుణుడు డా.రెడ్డి చెవి సంబంధిత వ్యాధులపై, కిరణ్ కంటి ఆసుపత్రి వారు హాజరై కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. సభ్యులకు వైద్య పరీక్షలు చేశారు. సంఘ కార్యదర్శి నూకరాజు, కోశాధికారి శేషగిరి, అసోసియేట్ అధ్యక్షుడు వెంకటరావు, సరోజిని, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సమన్వయ లోపం.. సామాన్యులకు శాపం

ఒంటిమామిడి జంక్షన్‌లో రహదారి చెంతన విద్యుత్తు నియంత్రిక

ఇంద్రపాలెం వంతెన నుంచి గాంధీనగర్ పార్కు మీదుగా గైగోలుపాడు వెళ్లే ప్రధాన రహదారిలో రోజూ వందలమంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కీలకమైన రహదారిలో ఒంటిమామిడి జంక్షన్ కూడలిలో వాణిజ్య సముదాయాల వద్ద విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. 1990లో గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లోని గృహాలకు కరెంట్ సరఫరాకు ఇనుప చట్రాలతో నియంత్రిక ఏర్పాటు చేశారు. కాలక్రమంలో ఈ ప్రాంతం రద్దీగా మారింది. దీన్ని ఖాళీ స్థలంలోకి మార్చాలని స్థానికులు విద్యుత్తు, పురపాలక అధికారులకు వినతులు ఇచ్చినా ప్రయోజనం లేదు. నియంత్రిక ఉన్నచోటే ఫ్లింత్‌బీమ్ ఏర్పాటుకు సిమెంటు ఇటుకలు తెచ్చి వదిలేశారు. నియంత్రికను వేరేచోటకు మార్చాలంటే కార్పొరేషన్ ద్వారా విద్యుత్తు శాఖకు ప్రతిపాదనలు పంపాలని చెబుతున్నారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారింది. వర్షాకాలం వచ్చేలోగా వేరే చోటకు మార్చాలని స్థానికులు వేడుకుంటున్నారు. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ రవిని న్యూస్‌టుడే సంప్రదించగా.. గతంలోనూ నియంత్రిక తరలింపునకు అంచనాలు ఇచ్చామని, నగరపాలక శాఖ నుంచి సమాధానం రాలేదన్నారు. దీన్ని తరలించడం మా పరిధిలోకి రాదన్నారు.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఏళ్లుగా ఇంతే.. పట్టించుకోరంతే..

కాకినాడ కుంభాభిషేకం రేవు వద్ద ఉన్న వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు(రెయిలింగ్) దెబ్బతిన్నాయి. నిత్యం వందలాది లారీలు, గూడ్స్ వ్యాన్లు, ఇతర వాహనాలు పోర్టు, ఇతర పరిశ్రమలకు రాకపోకలు సాగిస్తాయి. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా ప్రమాదాల బారిన పడే అవకాశముందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

రక్షణగోడలు లేని వంతెన

జై గురుదత్త
నేపాల్ రుద్రాక్షలు ఇవ్వబడును
1 నుండి 12 ముకాల్ వరకు రుద్రాక్షలు
అతితక్కువ ధరకే ఇవ్వబడును.
Cont: 97053 21166

WANTED
Wanted Faculty For High School
English & Biology.
Good at Subject and Communication Skills are Essential
USHODAYA SCHOOL
INDRAPALEM, KKD
Ph: 94921 41929

వేలం ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 145 of 2023 in O.S. 589 of 2019
Between:
మేడపాటి వీర రాఘువ రెడ్డి ...డిక్రీ హోల్డర్
మరియు
ఇనుకొండ నాగేశ్వరరావు ...జడ్జిమెంటు డెట్టరు
పై నెంబరు దావా అమలు గ్రంథములో డిక్రీ బాకీ పనులు నిమిత్తం జడ్జిమెంటు డెట్టరు తాలుకూ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని పైన ఉదహరించిన కోర్టు వారి సమక్షములో ది.21-07-2025వ తేదీన ఉదయం గం.10.30 నిముషాల లగాయాతు వేలం యస్తియారు షరతులకు లోబడి బహిరంగ వేలం వేయబడును వేలములో పాల్గొనదలిచినవారి యావత్తు సమాచారం కొరకు శ్రీ కోర్ట్ వారి ఆఫీసులో గాని డిక్రీ హోల్డర్ ఆఫీసులో గాని అడిగి తెలుసుకోనవచ్చును.
షెడ్యూల్ ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్ ఏరియా కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్, కచేరిపేట, ఓల్డ్ వార్డ్ నెం.3, న్యూ వార్డ్ నెం.4, టి.ఎస్.నెం.11, అసెస్మెంటు నెం.5392, డోర్ నెం.24-1-1/2, ఆర్.సి.సి (జి+2) బిల్డింగ్ మరియు ఖాళీస్థలం 480.77 చదరపు గజాలు లేదా 399.67 మీటర్స్ స్థలముకు హద్దులతో :
ఐటమ్ నెం.1: చదరపు గజాలు 480.77 లేదా 399.67 మీటర్స్ తూర్పు: 72 అడుగులు సన్నిగంటి వెంకటరావు మరియు సావిత్రి స్థలం మరియు ఇంటీ గోడ; పడమర: 56 అడుగులు, ఐటమ్ నెం.2; ఉత్తరం: 71 అడుగులు ద్వారంపూడి ఆనందరెడ్డి మరియు ఇతరులు, దక్షిణం: 63 అడుగులు కుక్కల సత్యం తాటియాకుల ఇల్లు;
ఐటమ్ నెం.2: చదరపు గజాలు 976 లేదా 81.10 మీటర్స్ తూర్పు: 56 అడుగులు ఐటమ్ నెం.1; పడమర: 65 అడుగులు, బస్టాండ్ రోడ్; ఉత్తరం: 31 అడుగులు ద్వారంపూడి ఆనందరెడ్డి మరియు ఇతరులు; దక్షిణం: 0 అడుగులు ఈ స్థలం త్రిబుజాకారం కాబట్టి నో బౌండరీ.
డిక్రీ హోల్డర్ విలువ : రూ. 20,00,000/-
అమీనా విలువ : రూ. 2,03,00,000/-
జడ్జిమెంటు డెట్టరు విలువ : ఇచ్చియుండలేదు
పండు శ్రీనివాసరావు, బి.ఏ., బి.యల్., అడ్వకేట్, డోర్.నెం.2-244/7, రెవిన్యూ కోలనీ, చీడిగ, కాకినాడ - 6, సెల్: 9581191796

WANTED TEACHERS
Experienced, Talented and passionate teacher's are required
PRE-PRIMARY & PRIMARY: LKG, UKG, Hindi, English, Maths
HIGH SCHOOL: English, Social, Telugu & Hindi
Non-Teaching: PET, Computer Operator with DTP & Photoshop
Salary Negotiable
Interviews from 6th to 12th, July. Timings: 9 am-4 pm
OXFORD EM SCHOOL
3 Lights Jn. Ramaraopeta, KAKINADA. Cell: 93931 31371 | Behind CTC Church, Rayudupalem KAKINADA. Cell: 86866 31317

(c) eenadu

నేడు లయన్స్ క్లబ్ సహకారంతో టీకాలు

సామర్లకోట: ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జూనోసిస్ డే నిర్వహిస్తున్నామని లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ చిత్తులూరి వీర్రాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి ఉదయం 10 గంటల నుంచి కుక్కలకు ఉచితంగా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. సామర్లకోట పరిసర ప్రాంతాలకు చెందిన కుక్కల పెంపకందారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రకృతి సాగు పనులు ప్రారంభం

తాళ్లరేవు: పి.మల్లవరం లోని కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని యువ శాస్త్రవేత్తలు రమ్య, హృదయ, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ సంగాడి ధనలక్ష్మి, రైతు దూళిపూడి వెంకటరమణ శనివారం పరిశీలించారు. మూర్తి, అజయ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

తాళ్లరేవు: పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పి.మల్లవరం మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్థులను కోరారు. సర్పంచి రామకృష్ణ, సామాజిక కార్యకర్త వెంకటరమణ, ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరాజు శనివారం ఇంటింటికీ వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు.

బీమాకు పేర్లు నమోదు చేసుకోవాలి

సామర్లకోట: రైతులు ప్రధాన మంత్రి పసల్ బీమా పొందేందుకు ఆగస్టు 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఏవో మురళీ సూచించారు.

డెంగీ నివారణకు చర్యలు

గొల్లప్రోలు, కరప: దోమలతో డెంగీ, మలేరియా వ్యాధి చెందుతున్నందున పరిసరాల పరిశుభ్రతతో వాటిని నివారించవచ్చని వైద్యారోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్‌బాషా అన్నారు. తాటిపర్తిలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ● కరప సబ్ యూనిట్ అధికారి నాగబాబు గురుకుల పాఠశాలలో అవగాహన కల్పించారు.

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

పిఠాపురం: ప్రజలపై మోపిన విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించాలని సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ కోరారు. శనివారం పిఠాపురం విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం ఏఈ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. నాయకులు శ్రీనివాసరావు, కేశవ్, గోవింద్, జగన్, ప్రసాద్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

తాళ్లరేవు: స్థానిక సహోటాతోటకు చెందిన దాసరి సత్యవతి(58) శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులను సామాజిక కార్యకర్త వెంకటరమణ ఒప్పించగా.. కళ్ల కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ సిబ్బంది సేకరించారు.

మిషన్ వాత్సల్యపై శిక్షణ

పెద్దాపురం: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేడ్కర్ సామాజిక భవనంలో మిషన్ వాత్సల్య పథకంపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఉషారాణి, పురపాలిక ఉపాధ్యక్షుడు సాయిప్రసాద్, కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నీటి తీరువా వసూలు వేగవంతం

గొల్లప్రోలు: నీటి తీరువా బకాయిలపై రైతులను చైతన్యపరిచి వసూలు వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి తహసీల్దార్ గోపాలకృష్ణ ఆదేశించారు. గొల్లప్రోలులోని సచివాలయాలను శనివారం తనిఖీ చేశారు.

పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణంలోని కొరమాండల్ ఇంటర్నేషనల్ లో శనివారం అమ్మోనియా లీకేజీపై మాక్ డ్రిల్ నిర్వహించారు. పరిశ్రమలశాఖ అధికారులు నారాయణరావు, రాంబాబు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు.

వరదల అప్రమత్తతపై అవగాహన

తాళ్లరేవు: కొత్తలంక, పిల్లంక, గోవలంక, ఆరటికాయలంక, గోపాలపురం, పొలంగ నదీ పరివాహక గ్రామాల్లో తహసీల్దార్ త్రినాధరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, ఆర్ఐ రామకృష్ణ శనివారం పర్యటించారు. లంక గ్రామాల్లో వరద ప్రభావిత సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ: 10 - మ: 1 పెద్దాపురం: 80085 74198 పిఠాపురం: 80085 65544

సమస్య: కరప సత్యవాడ ఎస్సీకాలనీలో మురుగు సీసీరోడ్డు పైకి వచ్చేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. - ప్రసాద్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నిర్మలాదేవికి తెలుపగా సిబ్బందితో చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: వ్రిళ్లాద పంచాయతీ కొత్తపట్నంలోని మురుగు కాలువల పూడికతో నిండిపోయాయి. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గొల్లప్రోలు ఎన్టీఆర్ కాలనీ ప్రాంతంలో వీధి కుళాయిలకు మూతలేక రక్షిత నీరు వృథాగాపోతోంది. - స్థానికులు

పరిష్కారం: నగర పంచాయతీ ఏఈ ప్రభాకరరావు సిబ్బందితో కుళాయిలకు మూతలు పెట్టించారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చెరువు కాలువలో గుర్రపుడెక్క తొలగించి అక్కడే వదిలేశారు. - సతీష్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కి చెప్పగా గుర్రపుడెక్క, చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

అదనపు గదులు.. చదువుకు సౌకర్యాలు

పిఠాపురం, న్యూస్‌టుడే: దాదాపు పది హేనేళ్లపాటు ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కళాశాల విద్యార్థులకు ఇరుకు గదుల్లోనే బోధన సాగింది. చాలీచాలని వసతులతో అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో విశాల తరగతి గదుల నిర్మాణం ఊపందుకుంది. ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధనకు అదనపు గదులు వస్తున్నాయి.

పిఠాపురానికి 2008లో డిగ్రీ కళాశాల మంజూరైంది. జూనియర్ కళాశాలలో 15 ఏళ్లపాటు ఒంటిపూట బోధన సాగింది. 2021లో డిగ్రీ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు తప్పితే పనులు పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం పనులు పూర్తి చేయగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. సీఎస్ఆర్ ఫండ్స్ రూ.1.50 కోట్లు కేటాయించారు. అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మిస్తారు. ఇప్పటికే రూ.కోటితో కంప్యూటర్ ల్యాబ్, ఫర్నిచర్ సమకూర్చారు. ఈ కళాశాలలో బీఎస్సీ జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్‌తోపాటు బీఏ ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్స్ గ్రూపుల్లో ఏటా 220 మందికి ప్రవేశాలు కల్పిస్తుంటారు. అదనపు గదులకు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఈ భవనం అందుబాటులోకి వస్తే తరగతి గదుల కొరత తొలగడంతోపాటు అదనంగా అదనపు కోర్సులు, అధ్యాపకులు వస్తారని ప్రిన్సిపల్ డాక్టర్ సుభాషిణి తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి భవన నిర్మాణ పనులు

పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను 1915లో మహారాజా నిర్మించారు. ఆ తరువాత అదనపు గదులు ఏర్పాటు చేశారు. అవి వాలక 2019 జులైలో నాబార్డు నిధులు రూ.1.20 కోట్లతో అదనపు తరగతి గదుల భవనానికి వైకాపా హయాంలో శంకుస్థాపన చేశారు. స్లాబు వరకు పనులు చేసి గుత్తేదారు వదిలేశారు. కళాశాలలో సీఈసీ, హెచ్ఈసీ, ఎంపీసీ, బైపీసీ ఆంగ్ల, తెలుగు మాధ్యమాలతోపాటు నాలుగు వృత్తివిద్యా కోర్సులు ఉన్నాయి. ఏటా 600 మంది చదువుతుంటారు. అసంపూర్తి భవనాల సమస్యపై ఉప ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కేశవరావు వివరించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు కళాశాల రుసుముల నుంచి రూ.35 లక్షలు కేటాయించారు. 20 రోజులుగా పనులు జరుగుతున్నాయి.

ఇంటర్ కళాశాలలో ఊపందుకున్న నిర్మాణం

అధ్యాపకులు కావాలి..

ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో సౌకర్యాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో అధ్యాపకుల నియామకంపైనా దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రెండుచోట్లా రెగ్యులర్ అధ్యాపకుల కొరత ఉంది. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో అదనపు కోర్సులు ఏర్పాటు చేయాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. సాంకేతిక, ఇతర కోర్సులు తేవాలని కోరుతున్నారు.

గొల్లప్రోలు శివారు రోడ్డుపై చెత్తను తగులబెట్టడంతో వెలువడుతున్న పొగ

రోడ్డుపై పొగ.. ప్రయాణికుల వెత

మన చైతన్యం.. జనసౌకర్యం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు శివారు రోడ్డు పక్కన చెత్తను తగులబెడుతుండటంతో పొగతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఈనాడు-ఈటీవీ రిపోర్టర్ కాకిలేటి శ్రీనివాస్ 'ఈనాడు'కు తెలిపారు. పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్‌కు తెలుపగా చెత్తను తగులబెట్టకుండా తొలగించే పనులు చేపడతామన్నారు.

పేరుకుపోయిన చెత్తతో ఇబ్బందులు

కొత్తపల్లి నుంచి కుతుకుడుమిల్లి వెళ్లే దారిలో చెత్త, రోడ్డు వెంట చెత్త పేరుకుపోయింది. సమీపంలోని చెత్తను ఇక్కడ వేయడంతో సమస్య ఏర్పడింది. దాంతో రాకపోకలు సాగించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను శ్రీనివాస్ అనే వ్యక్తి 'ఈనాడు' దృష్టికి తీసుకొచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యకృష్ణారెడ్డి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

కరపత్రాలు పంచుతున్న వర్మ, నాయకులు

శిలాఫలకం వద్ద చినరాజప్ప, రామస్వామి

కూటమి ప్రభుత్వ హామీలు అమలు

పిఠాపురం: కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ అన్నారు. శనివారం కందరాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ● తాళ్లరేవు: కూనవరపులో సతీష్, ప్రసాదరాజు మాజీ ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. బొడ్డువానిలంక, కోరింగలో చంటి, సత్యనారాయణ, లక్ష్మణరావు, రామలక్ష్మి శనివారం పాల్గొన్నారు. ● కరప: తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస బాబా వేములవాడలో గంగసత్యనారాయణతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ● కాజులూరు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. శనివారం కోలంక, నామవానిపాలెం, పల్లిపాలెం గ్రామాల్లో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ● సర్పవరం జంక్షన్: ఎమ్మెల్సీ రాజశేఖరం కొవ్వాడలో శనివారం మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తితో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ● పెద్దాపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. గోరింటలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, ఎంపీటీసీ సభ్యుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

పిఠాపురం: కోర్టుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు రాజీ కుదుర్చుకోవడం మేలని 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తెలిపారు. శనివారం పిఠాపురం కోర్టు ప్రాంగణంలో మూడు బెంచ్‌ల్లో జాతీయ లోక్ అదాలత్, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. 340 కేసులు రాగా 175 పరిష్కరించారు.

కేసు పరిష్కరిస్తున్న జడ్జి శ్రీహరి

మాట్లాడుతున్న జడ్జి చంద్రమౌళేశ్వరి

● పెద్దాపురం: పెద్దాపురం కోర్టు ఆవరణలో 429 కేసులు పరిష్కరించినట్లు లోక్ అదాలత్ ఛైర్మన్, ఏడవ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళేశ్వరి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి దీప దైవకృప, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవీరత్నకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, న్యాయవాదులు గణేష్, ప్రసాద్, వలీబాబా పాల్గొన్నారు.

జై గురుదత్త
నేపాల్ రుద్రాక్షలు ఇవ్వబడును
1 నుండి 12 ముకాల్ వరకు రుద్రాక్షలు
అతితక్కువ ధరకే ఇవ్వబడును.
Cont: 97053 21166

చెత్త పేరుకుపోయి ఇక్కట్లు

గొల్లప్రోలు ఈబీసీకాలనీ కూడలిలో రోడ్డుపై చెత్త పేరుకుపోయి సమీప ప్రాంతవాసులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాలు ప్రబలే పరిస్థితులు ఏర్పడ్డాయి. కూడలిలో రోడ్డు పక్కన చెత్త తొలగింపజేస్తామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

బస్టాండు ప్రాంతం.. చేయాలి శుభ్రం

పెద్దాపురం పట్టణం ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రారంభంలో(పురపాలిక వాణిజ్య సముదాయం వెనుక) చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉంది. ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులను పంపి శుభ్రం చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

ఆదమరిస్తే అపాయమే..

విరవాడలోని జిల్లా పరిషత్ పాఠశాల వెనుక, మల్లాం వెళ్లే రోడ్డు మార్గం ముందు ర.భ. శాఖ రహదారి ధ్వంసమైంది. వర్షం పడితే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రయాణికులు గుర్తించేలా కర్ర పెట్టి, ఎర్రటి వస్త్రం కట్టారు. ఏఈ లోవరాజు చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

ప్రమాదమని తెలిసినా పట్టదా..!

జాతీయ రహదారి 216 పోలేకుర్రు మీదుగా తాళ్లరేవు వెళ్తున్న తొట్టు ఆటోలో జనం కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. ఆటో సామర్థ్యానికి మించి జనాన్ని ఎక్కించుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

–న్యూస్‌టుడే, తాళ్లరేవు

WANTED
Wanted Faculty For High School
English & Biology.
Good at Subject and Communication Skills are Essential
USHODAYA SCHOOL
INDRAPALEM, KKD
Ph: 94921 41929

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ డీఈ

పిఠాపురం: పిఠాపురం పురపాలిక డీఈగా పోసుకు మాటి రాజు బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరం టిడ్కో డీఈగా పనిచేస్తూ ఆయన శనివారం ఇక్కడికి వచ్చారు. సిబ్బందితో సమావేశమై, పలు దస్త్రాలు పరిశీలించారు..

పట్టు పరిశ్రమశాఖ ఏఎస్‌వోగా సత్యనారాయణ

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కేంద్రం ఏఎస్‌వోగా సత్యనారాయణ నియమితులయ్యారు. చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రం ఎస్‌వోగా పని చేసిన మోసయ్య పదవీ విరమణ చేయడంతో సత్యనారాయణను నియమించారు. రంపచోడవరంలో బాధ్యతలు నిర్వహించిన ఆయన చేబ్రోలుకు బదిలీపై వచ్చారు. సత్యనారాయణను రైతులు, సిబ్బంది శనివారం కలిసి అభినందించారు

కార్మికుల తొలగింపు అన్యాయం

సామర్లకోట: రాక్ సిరామిక్స్ పరిశ్రమలో కార్మికులను తొలగించడం అన్యాయమని, విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు దారపురెడ్డి క్రాంతికుమార్, బాలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఏడీబీ రోడ్డులోని రాక్ సిరామిక్స్ పరిశ్రమ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయానికి తలుపులు

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం గంగనాపల్లి గ్రామంలోని వారాహి అమ్మవారి ఆలయంలో శనివారం సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.5 లక్షలతో ఏర్పాటు చేసిన స్టీల్ తలుపులు, గ్రిల్‌ను ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ ప్రారంభించారు. అనంతరం అర్చకుడు సాయి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

సమ్మెను జయప్రదం చేయాలి

కరప, న్యూస్‌టుడే: కౌలురైతుల సమస్యలపై ఈ నెల 9న దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ కోరారు. కొరిపల్లి, గొడ్డటిపాలెం, అరట్లకట్టలో శనివారం ఆయన కౌలు రైతులకు కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. సూర్యనారాయణ, వెంకటరమణ, విశ్వేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు. ● పెద్దాపురం: కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా చేసే కార్మికులందరూ జులై 9న సమ్మెలో పాల్గొనాలని తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శివచరణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. ● కాజులూరు: సమ్మెను విజయవంతం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం కార్యదర్శి రాజుబాబు కోరారు. కాజులూరు, శీల, శీలలంక, మంజేరుల్లో పర్యటించారు.

రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపిక

కరప: వేళంగి పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థి అయిన డి.హరీష్ ఇటీవల ఏలూరులో నిర్వహించిన టీఎస్సీ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ ఫైరింగ్ విభాగంలో కాకినాడ గ్రూప్ నుంచి పాల్గొన్నాడు. రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. హెచ్ఎం త్రిమూర్తులు, పీఎంసీ ఛైర్మన్ వెంకటలక్ష్మి, సర్పంచి నీలిమ, వీరయ్యచౌదరి, వెంకన్నరావు అభినందించారు.

WANTED TEACHERS
Experienced, Talented and passionate teacher's are required
PRE-PRIMARY & PRIMARY: LKG, UKG, Hindi, English, Maths
HIGH SCHOOL: English, Social, Telugu & Hindi
Non-Teaching: PET, Computer Operator with DTP & Photoshop
Salary Negotiable
Interviews from 6th to 12th, July. Timings: 9 am-4 pm
OXFORD EM SCHOOL
3 Lights Jn. Ramaraopeta, KAKINADA. Cell: 93931 31371 | Behind CTC Church, Rayudupalem KAKINADA. Cell: 86866 31317

వాగ్వాదం ప్రాణం తీసింది

మసీదుసెంటర్(కాకినాడ): పిఠాపురం మండలం విరవకు చెందిన సింగినీడి శ్రీధర్(39) జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతిచెందారు. పిల్లల పుస్తకాల విషయమై భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. మనస్తాపంతో శ్రీధర్ గడ్డిమందు తాగేశాడు. ఈ నెల 4న జీజీహెచ్‌లో చేర్చారు.

సరిహద్దు వివాదంపై ఫిర్యాదు

కరప: వేళంగిలో సరిహద్దు దారి వివాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీత తెలిపారు. ఇంటి వెనక ఖాళీ స్థలం దారికి సంబంధించి గొడవలో శ్రీమన్నారాయణ, శ్రీనివాస్ తనను దూషించారని విజయభారతి ఫిర్యాదు చేశారన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

పెదపూడి: రామేశ్వరానికి చెందిన బాలికకు మాయమాటలు చెప్పి తీసుకువెళ్లిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు పెదపూడి ఎస్సై తులసీరామ్ చెప్పారు. బాలిక విజయవాడలో ఉన్నట్లు గుర్తించి తీసుకువచ్చారు. ఆమెను విజయవాడ తీసుకువెళ్లిన ప్రవీణ్, అతనికి సహకరించిన రామకృష్ణను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

హుండీ పగులగొట్టిన దొంగ

కరప: నడకుదురులోని వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలో నగదు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీత శనివారం తెలిపారు. స్థానికుడు చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారన్నారు.

పోలీసుల అదుపులో హత్యాయత్నం ఘటన నిందితులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు బైపాస్ రోడ్డులో శుక్రవారం రాత్రి ఒక యువకుడిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గొల్లప్రోలుకు చెందిన అనిశెట్టి వంశీపై కత్తితో దాడి చేసిన స్థానికుడైన జ్యోతుల రాంబాబు(రాము), బి.ప్రత్తిపాడుకు చెందిన ఊటా దుర్గాఉమర్ అలీషా అనే ఇంద్రలను అరెస్టు చేశామన్నారు. ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి వంశీని పొడిచిన కత్తిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. గతేడాది డిసెంబరు 31న వంశీ, రాంబాబుల మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో తిరిగి ఈ ఘర్షణకు పాల్పడ్డారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కుంట పోలీసుస్టేషన్‌లో రాంబాబు, దుర్గా ఉమర్ అలీషాలపై గంజాయి రవాణా కేసు ఉన్నట్లు తెలిసిందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ప్రత్యేక పూజలు.. పరవశించే భక్తులు

పిఠాపురం: పిఠాపురంలోని శృంగేరి శంకరమఠం శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి. శనివారం అమ్మవారికి మహా పూర్ణాహుతి నిర్వహించారు. విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిపారు. ఆలయ నిర్వాహకుడు ఇంద్రగంటి వెంకట గోపాలకృష్ణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ● పెదపూడి: గొల్లలమామిడాడలో నిర్వహించిన గుప్తవారాహి అమ్మవారి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. సంపరలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా శనివారం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట పంచాయతీ రాయుడుపాలెంలోని ఆలయంలో వారాహి నవరాత్రులను పురస్కరించుకుని 9 రోజులుగా నిర్వహిస్తున్న హోమాలకు శనివారం ఉదయం ఈశ్వర్ గురూజీ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణాహుతి నిర్వహించారు. అమ్మవారి దీక్ష స్వీకరించిన భక్తులు విరమణ చేశారు.

పెదపూడిలో గ్రామసభ

పెదపూడి: పెదపూడిలో శనివారం గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ చెత్తను వీధుల శివారుల్లో వేయవద్దని, సంపద కేంద్రాలకు తడి, పొడిచెత్త వేరు చేసి అందించాలని కోరారు. నేతలు అమ్మన్నచౌదరి, గంగాధర చౌదరి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సత్యరామకృష్ణ

దేవస్థానం ఛైర్మన్‌గా పైడా

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఛైర్మన్‌గా పైడా సత్యరామకృష్ణను నియమించారు. ఈ మేరకు శనివారం కాకినాడలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణీంద్రకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.

పడకగదిలో బంగారం చోరీ

సర్పవరం జంక్షన్: కాకినాడ వైద్యనగర్ రోడ్డు నంబరు 4లో నివాసం ఉంటున్న సాగిరాజు రోజా కూతురుతో కలిసి శుక్రవారం ఇంటిలో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు రెండో పడకగది తలుపు తెరిచి బీరువాలో ఉంచిన 300 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించారు. వాటి విలువ రూ.6 లక్షలు ఉంటుందని అంచనా వేసి శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పెద్దిరాజు తెలిపారు.

రేబిస్ ప్రాణాంతకం.. అవుదాం అప్రమత్తం

న్యూస్‌టుడే, సామర్లకోట

కుక్కల నుంచి వచ్చే రేబిస్ ప్రాణాంతకమని, పెంపకందారులు జాగ్రత్తలు పాటిస్తే ఎంతో మేలని సామర్లకోట పశువుల ఆసుపత్రి ఏహెచ్ ఏడీ డాక్టర్ ప్రమీల పేర్కొన్నారు. జునోసిస్ డేను పురస్కరించుకుని ఆమె 'న్యూస్‌టుడే'తో ముఖాముఖి మాట్లాడారు.

● కుక్కల నుంచి పశువులు, మనుషులకు, మనుషుల నుంచి కుక్కలకు సక్రమించే వ్యాధిని జునోసిస్ అంటారు. కుక్కల నుంచి సక్రమించే పలు వ్యాధులు ప్రాణాంతకం కాదు. రేబిస్ మాత్రం అత్యంత ప్రమాదకరం. బయటివైనా.. ఇంట్లో పెంచేవైనా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలన్నారు.

ఏటా జులై 6న..

రేబిస్ సోకకుండా ఏటా జులై 6న జునోసిస్ డే నాడు వేడుకలతో పాటు టీకాలు వేస్తుంటారు. ప్రభుత్వం కుక్కలకు ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తుంది. సామర్లకోటలో ఏటా లయన్స్‌క్లబ్ సహకారంతో జునోసిస్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పట్టణం, మండల పరిధిలోని కుక్కలకు ఉచితంగా వ్యాక్సిన్ వేస్తుంటారు.

యజమానులూ.. జాగ్రత్త

కుక్కపిల్లలు పుట్టిన 90 రోజుల వయసులో టీకా వేయించాలి. ఆరు నెలల తర్వాత బూస్టర్ టీకా వేయించాలి. అప్పటి నుంచి అది బతికినంత కాలం ఏడాదికి ఒక సారి టీకా తప్పనిసరిగా వేయించాలి. పెంపుడు కుక్కలు వీధి కుక్కలతో కలవకుండా చూడాలి. ప్రతి ఏడాది వ్యాక్సిన్ వేయిస్తూ ఉండాలి.

- డాక్టర్ ప్రమీలా, ఏడీ(ఏహెచ్) సామర్లకోట

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు కాకినాడ జిల్లా, పిఠాపురం పట్టణ కాపురస్తురాలు బత్తుల (లేటు) నరసింహారావు గారి భార్య బత్తుల జయలక్ష్మి మాకు ఇచ్చిన సంజాయిషీపై యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

వెలుగుల (లేటు) పెద్దిరాజు మరియు (లేటు) జోగమ్మ గార్లకు కొండెవరం గ్రామ కాపురస్తులు (1) వెలుగుల సత్యనారాయణ, (2) వెలుగుల మురళీకృష్ణలు మరియు మా క్లయింటు సంతానమై యున్నారు. సదరు వెలుగుల (లేటు) పెద్దిరాజు గారి తాలూకు పూర్వార్జితపు ఆస్తులు అనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలాస్తులు కొండెవరం గ్రామములో కలవు. సదరు ఆస్థులు వెలుగుల (లేటు) పెద్దిరాజు గారి తదనంతరం మా క్లయింట్‌కు, (1) వెలుగల సత్యనారాయణ, (2) వెలుగుల మురళీకృష్ణ లకు ఉమ్మడిగా దఖలుపడిన పూర్వార్జితపు ఆస్తులు అయివున్నవి. ఆ రీత్యా ఈ దిగువ షెడ్యూలు దాఖలా పూర్వార్జితపు ఆస్థులలో మా క్లయింట్ 1/3వ వంతు అనిర్దిష్టపు వాటా ఆస్థికి హక్కుదారురాలైయున్నారు.

సదరు వెలుగల (లేటు) పెద్దిరాజు గారు ది. 04-04-2001వ తేదీన, సదరు పెద్దిరాజు గారి భార్య జోగమ్మ గారు ది.04-01-2011వ తేదీన ఇంటస్టేట్‌గా కాలం చేసియున్నారు.

ఇలా వుండగా (1) వెలుగుల సత్యనారాయణ, (2) వెలుగుల మురళీకృష్ణలు, వారి సోదరి అయిన మా క్లయింట్ యొక్క హక్కుకు భంగం కలిగిస్తూ సదరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పూర్వార్జితపు ఆస్తులకు దస్తావేజులు సృష్టించడానికి ప్రయత్నం చేయుచున్నారు. అలాగే సదరు మా క్లయింటుకు దిగువ షెడ్యూలు దాఖలా పూర్వార్జితపు ఆస్తులలో గల 1/3వ వంతు వాటా విషయము మధ్యపెట్టి, అమ్మివేయుటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా మా క్లయింట్‌కు తెలియవచ్చినది.

కావున సదరు షెడ్యూలు దాఖలా పూర్వార్జితపు ఆస్తులను మా క్లయింట్లకు తెలియకుండా ఎవరైనా కొనుగోలు చేసినచో, సదరు అమ్మకములు మా క్లయింటుపై బైండు చేయవని మరియు సదరు షెడ్యూలు ఆస్థులలో మా క్లయింటకు 1/3వ వంతు హక్కు కలదని గమనించవలెను. అట్లు మా క్లయింటుకు తెలియకుండా ఈ దిగువ షెడ్యూలు దాఖలా పూర్వార్జితపు ఆస్థులపై ఏ లావాదేవీలు జరిపిననూ మా క్లయింటుపై బైండు కావు మరియు చెల్లనేరవు.

షెడ్యూలు: 1వ ప్రతి: తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, కొండెవరం గ్రామ పంచాయితీ, కొండెవరం గ్రామం తాలూకు సర్వే నెం.13రు లో య 0.80ట్లు జిరాయితీ మెరక భూమికి హద్దులు:
తూర్పు: షేక్ భాషా గారి భూమి. **దక్షిణం:** గాది నాగేశ్వరరావు వగైరాల భూమి. **పడమర:** వాసంశెట్టి పెద్దబాబు వగైరాల భూమి. **ఉత్తరం:** రావుల శేషారావు గారి భూమి కొంత, జీసు సూకరాజు గారి భూమి కొంత.

సదరు హద్దుల మధ్యస్థమైన య.0.80ట్లు భూమికి సమస్త యీజిమెంటు హక్కులు, వగైరాలతో సహా.

2వ ప్రతి: తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, కొండెవరం గ్రామ పంచాయితీ, కొండెవరం గ్రామం తాలూకు సర్వే నెం.201రు లో య 1.06ట్లు జిరాయితీ మెరక భూమికి హద్దులు: **తూర్పు:** గాది నారాయణమూర్తి గారి భూమి. **దక్షిణం:** వెలుగుల సత్యనారాయణ గారి భూమి కొంత, వెలుగుల అప్పలరాజు వగైరాల భూమి. **పడమర:** కాలువ. **ఉత్తరం:** కాలువ.

సదరు హద్దుల మధ్యస్థమైన య.1.06ట్లు భూమికి సమస్త యీజిమెంటు హక్కులు, వగైరాలతో సహా.

3వ ప్రతి: పూర్వం తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, కొండెవరం గ్రామ పంచాయితీలో సర్వే నెం.231/3, డోర్.నెం.6-20రుగా గల సుమారు య.0.04ట్లు లో బంగాళా పెంకుటిల్లు అందలి ఖాళీ నివేశనస్థలమునకు హద్దులు: **తూర్పు:** కర్రి భాస్కరరావు గారి ఇల్లు. **దక్షిణం:** రోడ్డు. **పడమర:** వెగుగుల సూకరాజు గారి ఇల్లు. **ఉత్తరం:** కర్రి భాస్కరరావు గారి ఇల్లు.

సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

మేరుగు రాజారావు, సి.హెచ్. రమణి, మేరుగు జ్ఞాన శ్రీ చంద్రశరత్,
అడ్వకేట్స్, పిఠాపురం. సెల్: 94405 22671
ది.05-07-2025
పిఠాపురం

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

రైతులు కొత్తరకం వరి విత్తనాలపై దృష్టి సారించాలి

తునిగ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు కొత్త రకం వరి విత్తనాలపై దృష్టి సారించాలని వ్యవసాయాధికారి బి.అశోక్ అన్నారు. కొలిమేరులో కె.దివాణం అనే రైతుకు ఆర్‌జీఎల్ 7034 రకం వరి విత్తనాలు పంపిణీ చేసి నారుమడి వేయించారు. విస్తరణాధికారి కేవీ శివకుమారి, సలహాదారుడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లి పీహెచ్‌సీకి వైద్యాధికారిని నియమించాలి

జగ్గంపేట గ్రామీణం: కాట్రావులపల్లి పీహెచ్‌సీకి వైద్యాధికారిని నియమించాలని గ్రామ తెదేపా అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు డీఎంహెచ్‌వో నరసింహానాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా రెగ్యులర్ వైద్యులు లేకపోవడంతో ఆసుపత్రికి వెళ్లే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీజనల్‌గా వ్యాధుల కాలంతోపాటు రోజూ వందకుపైగా ఓపీ రావడంతో వైద్యుల అవసరం ఉందన్నారు.

చట్టాలపై అవగాహనతో మెలగాలి

తుని పట్టణం: విద్యార్థినులు, మహిళలు చట్టాలపై అవగాహనతో మెలగాలని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శక్తి యాప్, వివిధ నేరాల గురించి వివరించారు. ఆకతాయిల వేధింపులు, ఇతర అత్యవసర వేళల్లో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐ ఎం.గీతారామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాలు అందజేత

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని సీతారాంపురం పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారికి పూర్వ విద్యార్థులు రూ.10 వేలు విలువైన స్టీలు కంచాలు శనివారం అందించారు. దాతలు యన్నేటి రాజా, దంతులూరి వెంకట శివరామ కృష్ణరాజు సమకూర్చి వీటిని పిల్లలకు అందించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, నాయకులు శ్రీనివాసరావు, శ్రీరి శివ, దండెం నాగు, రాము, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కాలువలిలా.. సాగునీరు అందేదెలా..!

● నిర్లక్ష్య వైఖరి వీడాలని రైతుల వేడుకోలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: అదును దాటిన తర్వాత పనులు అక్కరకు రావు. పైగా నష్టాలు సంభవిస్తాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అతి పెద్ద సాగునీటి వనరు తిమ్మరాజు చెరువు ఆధారిత రైతులకు ఈ ఏడాది ఇక్కట్లు తప్పేలా లేవు. ఖరీఫ్ సాగుకు పనులు జోరందుకున్నా.. నారుమళ్ల పెంపకానికి నీరు అందించే కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. చెరువుకి అర టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లోని 5 వేల ఎకరాల ఆయకట్టుకి ఈ చెరువు నీరే శరణ్యం. ప్రధాన, అనుబంధ కాలువలు 10 కి.మీ. పొడవున ఉన్నాయి. కాలువల ప్రస్తుత దుస్థితి సంబంధిత అధికారుల అలసత్వ వైఖరికి అద్దం పడుతోంది. ఇటీవల కాలువల్లో పూడికతీత పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన చేశారు. కాని పనులు చేపట్టడంలో యంత్రాంగం తమకేమీ పట్టనట్టే వ్యవహరిస్తోందని రైతులు వాపోతున్నారు.

ఏలేశ్వరం- లింగంపర్తి వైపు కాలువ నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు

తుప్పలు, వ్యర్థాలతో తంటా

ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన చెరువుకి చెందిన కాలువ నిండా తుప్పలే. లింగంపర్తి, భద్రవరం, పేరవరం, సిరిపురం గ్రామాల మీదుగా వెళ్లే కాలువలు రూపురేఖలు కోల్పోయాయి. కాలువలను మూసేసి పిచ్చిమొక్కలు పెరిగాయి. సాగు ప్రారంభమైనా కాలువలను అభివృద్ధి చేయాలనే విషయాన్ని అధికారులు మరిచారు. చెరువు నుంచి ఆయకట్టుకి సరఫరా చేసే నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. రైతులకు తీవ్రమైన ఇబ్బందులు తప్పవు.

ముందుకు ప్రవహించని సాగునీరు

పట్టణంలో సాగు నీటి కాలువ ప్రధాన రహదారిని ఆనుకునే వెళ్తోంది. మూడు కి.మీ. పరిధిలో ఏలేశ్వరం మీదుగా ఉన్న ప్రధాన కాలువ నిండా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. రోడ్డు చెంతనే ఉన్న దుకాణాలు, వివిధ షాపులకు చెందిన వారు వాడి పారేసే ప్లాస్టిక్ సామగ్రిని కాలువల్లో పడేస్తున్నారు. కొందరు స్థానికులు ఇంట్లోని పనికిరాని వస్తువులను కాలువల్లోకి విసిరేస్తున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా కాలువల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు నిండి ఉన్నాయి. పట్టణవాసులను చైతన్యవంతులు చేసే కార్యక్రమాలను అధికారులు నిర్వహించాలని రైతులు సూచిస్తున్నారు.

దక్షిణామూర్తి

పూజల్లో స్వామి రామానంద, అరుణాచల మాధవి

ఆలయప్రాంగణంలో పసుపు దంచుతున్న మహిళలు

భక్తమానసం.. అరుణాచల వైభవం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రాచపల్లి శ్రీలలిత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం విశేష అర్చనలు జరిగాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ అనంతరం యాగశాల ప్రవేశం జరిగింది. యాగశాలలో ఆవాహన, పూజలు నిర్వహించారు. డా.టి.అరుణాచల కార్తికేయ శివాచార్య ఆధ్వర్యంలో రుత్వికులు పూజలు చేయించారు. స్వామి రామానంద, ప్రవచనకర్త అరుణాచల మాధవి పూజలను పర్యవేక్షించారు.

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా జరిగింది. ప్రతివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చీపై ఆశీనులను చేసి అర్చకులు పూజలు నిర్వహించారు.

అన్నవరం: స్వామివారి ప్రాకారసేవలో భక్తులు

తునిగ్రామీణం: శ్రీతలుపులమ్మ జన్మనక్షత్రం సందర్భంగా మూలవిరాట్‌నకు మేలుకొలుపు, నిత్యార్చన నిర్వహించారు.

జగ్గంపేట గ్రామీణం: రాజపూడిలో వనదుర్గ మహాపీఠంలో వారాహి ఉత్సవాలు నిర్వహించారు. 130 మంది ముత్తయిదువులకు వాయినాలు అందించామని మహేష్ గురువు తెలిపారు.

గ్రామాల్లో సీసీ రహదారులు

రౌతులపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా మండలంలోని దిగువశివాడ గ్రామంలో 'సుపరిపాలన - తొలి అడుగు' నిర్వహించారు. పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. గ్రామంలో వీధిదారులన్నీ సీసీ రహదారులుగా మార్చాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరగా.. రోడ్లు వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పంచాడ బుజ్జి, చిటికెల అడివిరాజులు, పైల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు: వాకపల్లిలో తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలు చేసే మేలు వివరించారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, వాకపల్లి, శరభవరం, టి.రాయవరం సర్పంచిలు రొంగల నాగేశ్వరరావు, అమరాది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఏలేశ్వరం మండలం మర్రివీడులో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి నేతృత్వంలో నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు.

శంఖవరం: కత్తిపూడిలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు, పార్టీ మండలాధ్యక్షుడు బద్ది రామారావు, పర్వత సురేష్ తదితరులు ఇంటింటికి వెళ్లి పథకాలు, అభివృద్ధిని వివరించారు.

వాకపల్లిలో కరపత్రాలు ఇస్తున్న సర్పంచిలు, తెదేపా నాయకులు

లోక్ అదాలత్‌కు విశేష స్పందన

తుని, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో 268 కేసులు పరిష్కారం అయ్యాయని పట్టణంలోని దివాణం వీధిలో ఉన్న కోర్టు సిబ్బంది తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణ కక్షిదారులతో చర్చించి, రాజీపడదగిన కేసులను పరిష్కరించారు. పరిష్కారమైన ఆయా కేసుల మొత్తం విలువ రూ.1.11 కోట్లుగా ఉందన్నారు. ● ప్రత్తిపాడు న్యాయస్థానంలో జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ ఎల్.గోపీనాథ్ 318 కేసులు పరిష్కరించారని కోర్టు వర్గాలు తెలిపాయి. వివరాలివీ.. పరిష్కారమైన కేసుల్లో సివిల్ 14, చెక్‌బౌన్స్ 3, కుటుంబవివాదాలకు సంబంధించి 10, ఐపీసీ 75, నేరం ఒప్పుదల 181 ఉన్నాయి. 17 ఎక్సైజ్ కేసులు పరిష్కరించడం ద్వారా రూ.82,890లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. 4 పీఎల్‌సీ కేసులు పరిష్కారం ద్వారా బ్యాంకులకు రూ.3.37 లక్షలు బకాయిలు జమఅయ్యాయని, బీఎస్‌ఎన్ఎల్ కేసులు 14 పరిష్కారం అవ్వగా రూ.11,294 ఆదాయం ఆశాఖకు వచ్చిందని కోర్టు వర్గాలు చెప్పాయి. ఏపీపీ పి.రవీంద్రబాబు, బెంచ్ సభ్యుడు బుగత శివన్నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి గోపీనాథ్

జగంపేట: జగ్గంపేట సర్కిల్ పరిధిలో మూడు పోలీస్‌స్టేషన్లకు సంబంధించి శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 305 కేసులు పరిష్కారమయ్యాయని సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. వివరాలివీ.. జగ్గంపేటకి సంబంధించి 107 ఐపీసీ కేసులు, 9 స్పెషల్ అండ్ లోకల్ లాస్ కేసులు, 6 ఇతర కేసులు పరిష్కారం అయ్యాయని, గండేపల్లికి సంబంధించి 113 ఐపీసీ కేసులు, 3 స్పెషల్ అండ్ లోకల్ లాస్‌కేసులు, కిర్లంపూడికి సంబంధించి 64 ఐపీసీ కేసులు, 3 స్పెషల్ అండ్ లోకల్ లాస్ కేసులు పరిష్కరం అయినట్లు తెలిపారు.

తుని: లోక్‌అదాలత్‌లో చర్చిస్తున్న న్యాయమూర్తి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

మురుగు తొలగించక ఇబ్బందులు

సమస్య: గ్రామం నుంచి అచ్చంపేట వెళ్లే రహదారిలో కాలువల్లో మురుగు తొలగించక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - శ్రీను, స్థానికుడు

సమాధానం: వెంటనే సిబ్బందితో మురుగు తొలగిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. -వీరబాబు, పంచాయతీ కార్యదర్శి, జి.కొత్తపల్లి

– న్యూస్‌టుడే, శంఖవరం

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జగంపేట: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం స్థానిక మర్రిమొక్కవీధిలోని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెదేపా టౌన్ ప్రెసిడెంట్ పాండ్రంకి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. నాయకులు అప్పలరాజు, కొండబాబు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గెద్దనాపల్లిలో...: కిర్లంపూడి: ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ప్రజల మనస్సు గెలుచుకుందని వీరవరం క్లస్టర్ ఇన్‌ఛార్జి వీరంరెడ్డి కాశిబాబు అన్నారు. గెద్దనాపల్లిలో తొలిఅడుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సోమవరం గ్రామంలో నాయకులు తొలిఅడుగు నిర్వహించారు. సూరిశెట్టి శివ, రవివర్మ పాల్గొన్నారు.

'కావుడా' మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు తెలపండి

ఏలేశ్వరం: కావుడా రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం.సత్యనారాయణ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఏలేశ్వరం, సమీప గ్రామాలను కలిపి 43.12 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ప్లాన్‌ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఈ ప్రతిపాదిత ప్లాన్ వివరాలను నగర పంచాయతీ, లింగంపర్తి, తిరుమాలి, సి.రాయవరం, రమణయ్యపేట గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారన్నారు.

కాపుల సంక్షేమానికి వంగవీటి రంగా కృషి

తొండంగి, న్యూస్‌టుడే: కాపుల సంక్షేమానికి వంగవీటి రంగా కృషి చేశారని వంగవీటి రాధా అన్నారు. ఆనూరులో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని శనివారం రాత్రి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధా, చిత్రంలో నవీన్, రాజా

ఆర్టీసీ కార్మికుల ఆందోళన

ఏలేశ్వరం: ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయిన తర్వాత నిలిచిన పదోన్నతులను వెంటనే కల్పించాలని ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేవీ రావు కోరారు. దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారం కోరుతూ యూనియన్ నిర్వహిస్తున్న ఆందోళన రెండో రోజూ శనివారం కొనసాగింది. డిపో ప్రధాన ద్వారం వద్ద ఫ్లకార్డులతో జరిగిన నిరసనలో యూబీఎం కుమార్, ఎల్ఎన్ రావు, తోట గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

తుని, ఏలేశ్వరం, ప్రత్తిపాడు: కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు పిలుపునిచ్చారు. షాదీఖానాలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసేలా అన్ని వర్గాలతో చర్చించాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు కె.జనార్ధన్, గంటిపల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ● కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని గొడుగు సత్యనారాయణ అన్నారు. గుర్రం వీరబాబు అధ్యక్షతన సన్నాహక సమావేశం, ప్రదర్శన నిర్వహించారు. ● ప్రత్తిపాడులో సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు గోడపత్రికను విడుదల చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

తొండంగి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పెరుమాళ్లపురం కెనరా బ్యాంకు బీఎం వీరభద్రరావు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 'వనం- మనం' నిర్వహించారు. హెచ్ఎం సత్యన్నారాయణ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వెంకటేశ్వర ఐటిఐ-జగ్గంపేట
గోకవరం రోడ్, సెల్: 92474 30301
27వ వార్షికోత్సవం కానుకగా మొదటి
50 మంది విద్యార్థులకు ప్రత్యేక రాయితీ కలదు.
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ట్రేడ్లందు అడ్మిషన్లు జరుగుచున్నవి

దాత సహకారంతో రూపుదిద్దుకోనున్న భోజనశాల

కిర్లంపూడి, న్యూస్‌టుడే: చిల్లంగి వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో భక్తుల కోసం రూ.30లక్షలతో భోజనశాల, వంటశాల నిర్మించేందుకు హైదరాబాద్‌లో వ్యాపారవేత్తగా స్థిరపడిన గ్రామానికి చెందిన దాత సంపర సుధాకర శ్రీవినాయకవర్మ ముందుకొచ్చారు. స్వామి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రూ.80వేలను దాత వర్మ వితరణ చేశారు. స్వామివారి ఆలయం ఆవరణలో భక్తులు భోజనాలు చేసేందుకు వీలుగా రూ.30లక్షలతో విశాలమైన భవనం నిర్మించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్థుల సమక్షంలో దాత శ్రీవినాయకవర్మ ప్రకటించారు.

చిల్లంగి ఆలయంలో దాతతో కమిటీ సభ్యులు

పర్యావరణ అనుమతులు లేకుంటే చర్యలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్.పైడిపాల క్వారీ ప్రాంతంలో శనివారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, గనులశాఖాధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ బంగార్రాజు బృందం తనిఖీలు చేపట్టారు. పర్యావరణ అనుమతులు లేని క్వారీని గుర్తించామని, తవ్వకాలు జరిపిన విస్తీర్ణం, గుర్తించిన లోపాలను ఉన్నతాధికారులకు నివేదించామని తనిఖీ బృందం తెలిపారు. దస్త్రాలు పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలుంటాయన్నారు. పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తనిఖీల్లో విజిలెన్స్, గనుల శాఖాధికారుల బృందం

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Innispeta Branch, Rajamahendravaram issue this Notice to General Public. My Client Intends to Sanction loan to Karri Ramachandra Reddy, S/o Buchireddy Jaggampeta Village and Mandal Previously E.G.Dt Currently Kakinada District on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

ACC roof Shed bearing Door No.12-273 in an area of 1403-6 Sq. yards = Ac.0-29 cents = 0-117 hectares on western side out of Ac.0-79 cents in full in sub divided RS No.308-5B1 out of Ac 5-12 cents in RS No.308-5 situated at Jaggampeta Village, within Jaggampeta Gram Panchayati Board, within Jaggampeta Mandal, within Sub Registrar of Jaggampeta, previously E.G.Dist., currently Kakinada District within the following boundaries: **EAST:** Land belongs to Karri Divya Sri; **SOUTH:** Land belongs to Koduri Venkata Rao; **WEST:** Land belongs to claimant; **NORTH:** Cart Passage way

Together with electrical service connection and all easement rights (As per Regd. Sale Deed dated 17-01-2025 (Vide Doct No. 1371/25))

K.S.Laxmi Narayana, B.Com., B.L., Advocate, D.No. 68-13-1, State Bank Colony, Rajahmundry, Lalacheruvu, Rajahmundry-533 105.
Dt. 4-7-2025. Cell:98480 33710.

మహారాజశ్రీ నెల్లూరు జిల్లా కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No: 21/2023
NOS No: 383/2017

మైపాటి సాయిబాబ -DHR
V/s
మైపాటి రాజేశ్వరి - JDR

మైపాటి రాజేశ్వరి W/o వప్పు సుమన్ శ్రీనివాస్, బాడ వీధి, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, తుని గ్రామము మరియు మండలము, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబర్ డిక్రీ హోల్డరు తనకు రావలసిన బాకీ రాబట్టుటకు మీ స్థిరాస్తిని వేలం వేయమని కోరుచూ E.P దాఖలు చేయగా మీకు under order 21 Rule 54 of CPC నోటీసు నిమిత్తం తేది. 23.07.2025కి పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. ఆ దినం ఉదయం గం 10-30 లకు మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్టుకి హాజరై మీకేమయిన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకునేది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించేదరు.

పి. సునీల్ కుమార్ BL, IRPM
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది
కోవూరు, నెల్లూరు జిల్లా.
ఫోన్ : 98853 20582

అవీ ఇవీ అన్నీ

విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులను శనివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోడి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా దువ్వాడ రాంబాబు, కార్యదర్శిగా దువ్వాడ సూరిబాబు తదితరులు ఎన్నికయ్యారు. వీరికి సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపి సత్కరించారు.

సురక్షితంగా విద్యార్థునుల అప్పగింత

తుని: గవరయ్య కోనేరు వద్ద ఉన్న ఓ వసతిగృహం విద్యార్థినులు ముగ్గురిని తిరిగి క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చామని సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. బాలికల వసతి గృహం నుంచి ఎవరితో చెప్పకుండా శనివారం బయటకు వచ్చేశారన్నారు. ఎన్‌హెచ్‌పై గస్తీ తిరుగుతుండగా వారు కంటపడటంతో వివరాలు తెలుసుకుని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు.

సాధించుకున్న హక్కులు అందరికీ తెలియజేయాలి

తుని: సుదీర్ఘ పోరాటంతో మందకృష్ణ మాదిగ ద్వారా సాధించుకున్న హక్కులు అందరికీ తెలియజేయాలని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల బాబూరావు అన్నారు. 7న ఎమ్మార్పీఎస్ దినోత్సవాన్ని ఊరూవాడా నిర్వహించి జెండా రెపరెపలాడించాలన్నారు.

రోడ్డు మ్యాప్‌పై అధికారుల పరిశీలన

గండేపల్లి: కాట్రావులపల్లి, సూరంపాలెం, యల్లమిల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు వేసేందుకు రోడ్డు మ్యాప్ వేస్తున్నట్లు ఏలేశ్వరం డిపో డీఎం సత్యనారాయణ అన్నారు. కాట్రావుపల్లి, సూరంపాలెం, యల్లమిల్లి గ్రామాలకు శుక్రవారం రోడ్డుమ్యాప్‌ను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో యల్లమిల్లి గ్రామస్థులు డీజీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సుంకవెల్లి వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతు కార్డులపై అవగాహన

జగంపేట: మర్రిమొక్క వీధిలోని రైతులకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ కౌలుకార్డులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రౌతులకు కౌలుకార్డులు పొందితే బ్యాంకు రుణాలు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

వైకాపా వారికి పథకాలు ఇవ్వొద్దనడం సరికాదు:రాజా

తునిగ్రామీణం: వైకాపా వారికి పథకాలు ఇవ్వొద్దని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అనడం సరికాదని వైకాపా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా అన్నారు. గెడ్డబీడు సాయివేదిక ఫంక్షన్ హాల్లో శనివారం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. యనమల ఈ విధంగా వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని, పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద కూడా వైకాపా వారికి ఏమీ చేయమని బోర్డులు పెట్టగలరా? అన్నారు. పార్టీ పరిశీలకుడు సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు ఎత్తిపోతల నుంచి నీరు ఇవ్వాలి

కిర్లంపూడి: పుష్కర ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించినా నియోజకవర్గంలోని గండేపల్లి, జగ్గంపేట మండలాలకు చెందిన 42 వేల ఎకరాలకు తాళ్లూరు లిఫ్ట్ ద్వారా సాగునీరు పారే విధానంపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మాజీసర్పంచి పాటంఅవెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు. కిర్లంపూడి మండలంలోని బూరుగుపూడిలో తాళ్లూరు ఎత్తిపోతల పథకం క్రింద ఆయకట్టు రైతులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటుచేశారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని రైల్వేస్టేషన్ ఒకటో నెంబరు ప్లాట్‌ఫామ్ నుంచి పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (45) మృతి చెందాడని జీఆర్పీ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఎరుపురంగు చొక్కా, నీలం, తెలుపు రంగుల షార్ట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

జగ్గంపేట గ్రామీణం: వెంగాయమ్మపురం శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న జూదశిబిరంపై దాడులు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.5050 నగదు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరుపరచడం జరుగుతుందన్నారు. అలాగే ఏడు కేసులకు సంబంధించి 24 మంది జూదరులను కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.37,100 నగదు కోర్టుకు అందజేసినట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదంలో దుకాణం దగ్ధం

తుని పట్టణం: వీరవరపు పేటలో విద్యుదాఘాతంతో పాన్‌షాపు శనివారం పూర్తిగా దగ్ధమైంది. దుకాణానికి నిప్పంటుకున్న వెంటనే స్థానికులు ఆర్పే ప్రయత్నం చేస్తూ, అగ్నిమాపకశాఖకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక అధికారి కె.రాముడు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు.

రూ.లక్ష తీసుకుని మోసం చేశారని ఫిర్యాదు

తుని, న్యూస్‌టుడే: తమ వద్ద నగదు తీసుకుని మోసం చేశారని పట్టణంలోని రామకృష్ణాకాలనీకి చెందిన ఎం.భాగ్యలక్ష్మీ ఫిర్యాదు చేశారని ఏఎస్సై రత్నం తెలిపారు. పక్కింట్లో నివాసం ఉండే కె.శివాజీ కుటుంబ సభ్యులకు గతేడాది జనవరిలో రూ.లక్ష నగదు ఇచ్చామని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారన్నారు. అయితే ఇప్పటి వరకూ ఇవ్వకపోవడంతో విశాఖలో ఉన్న శివాజీ కుటుంబసభ్యులను కలిసి అడగగా, తమపై దాడికి యత్నించారని భాగ్యలక్ష్మీ అన్నారన్నారు. దీనిపై ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పంచమి వర్ధంతి

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న
మీరు మా నుండి దూరమై
నేటికి 5 సంవత్సరాలు
గడిచిననూ మీ మధురస్మృతులు
మరువలేకున్నాము.
మీరు లేని లోటు మాకు తీరనిది.
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
బాధాతప్త హృదయాలతో...

శ్రీ కందుల కొండయ్య దొర గారు
జననం : 21-04-1963 స్వర్గప్రాప్తి : 06-07-2020

సత్యసాయి పాలీస్, శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్, శ్రీ సత్యసాయి టైర్స్
కందుల చిట్టిబాబు మరియు వారి కుటుంబసభ్యులు

(c) eenadu

విహారానికి విరామం

హంపీ పర్యటనకు సాగే పర్యాటకులకు తప్పనిసరిగా తుంగభద్ర నీట తెప్పలో విహరించడం ఓ మధురానుభూతి. నదికి ప్రస్తుతం 72 వేల క్యూసెక్కుల నీటిని నిర్విరామంగా విడుదల చేస్తుండటంతో తెప్పల విహారానికి విరామం ప్రకటించారు. వాటిని నడిపేవారు ప్రస్తుతం ఇదిగో ఇలా.. మరమ్మతులు చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.

\- న్యూస్‌టుడే, హంపీ

చిక్క 'చినుకులు'

చినుకుల సందడితో చిక్కమగళూరు శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు తడిచిముద్దయ్యింది. నిజానికి వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఈ పట్టణ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. మలెనాడు పాదప్రాంతంలోని ఈ సుందర జనవాటికను నిత్యం వానదేవుడు పలుకరిస్తూనే ఉన్నాడు - న్యూస్‌టుడే, చిక్కమగళూరు

అశ్లీల వీడియోల కలకలం

మంగళూరు, న్యూస్‌టుడే : ప్రైవేటు బస్సులపై రాళ్లు రువ్వి విధ్వంసానికి పాల్పడిన ఆరోపణలపై హిందూ జాగరణ వేదిక దక్షిణ కన్నడ జిల్లా సహ సంయోజకుడు సమిత్ రాజ్ ధరెగుడ్డెను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అతని నుంచి జప్తు చేసుకున్న చరవాణిలో 50కు పైగా అశ్లీల వీడియోలు ఉండగా, స్థానిక రాజకీయ నాయకుడికి సంబంధించిన వీడియో కూడా అందులో ఉందని గుర్తించారు. అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు విచారణ తీవ్రం చేశారు.

స్నేహానికే వంచన

మంగళూరు, న్యూస్‌టుడే : పాఠశాల స్థాయిలో స్నేహం.. కళాశాలకు చేరాక ప్రేమ.. ఆపై ఆమె(21)తో విలాసంగా గడిపి, ఒక బిడ్డకు తల్లి అయ్యేలా చేసిన శ్రీకృష్ణ జెరావు (21) అనే యువకుడిని పుత్తూరు రాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెను గర్భవతి చేసిన నిందితుడు.. అనంతరం ముఖం చాటేశాడు. గత వారమే ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చింది. నిందితుడు స్థానిక భాజపా నాయకుని కుమారుడు కావడంతో పోలీసులు అతన్ని అరెస్టు చేయడం లేదన్న ఆరోపణలు వచ్చాయి. స్నేహితుని ఇంట్లో తలదాచుకున్న నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

ఆవులపై పులి దాడి

మైసూరు, న్యూస్‌టుడే : నంజనగూడు తాలూకా మడువినహళ్లి గ్రామంలో నిజలింగప్ప అనే రైతుకు చెందిన ఆవుపై శనివారం పులి దాడి చేసి చంపింది. మహేశ్ అనే రైతుకు చెందిన మరో రెండు ఆవులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. బాధితుల ఫిర్యాదుతో అటవీశాఖ అధికారులు కార్తిక్, కిరణ్‌లు మడువినహళ్లికి వచ్చి స్థల పరిశీలన చేశారు. పులులు గ్రామంలోకి రాకుండా కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులకు వినతి పత్రాన్ని అందించారు.

జీవనశైలి మార్పుతో గుండె పదిలం

జీవన శైలి మార్పు..

ఎవరైనా గుండె సంబంధిత అనారోగ్యానికి గురవుతున్నారంటే అందుకు అనేక కారణాలుంటాయి. వీరు కరోనా టీకా తీసుకోవటం జాతీయ ప్రకృతి వైపరీత్య నియంత్రణ విధానాలు, కేంద్ర ప్రభుత్వం సూచనల ప్రకారం సంభవించింది. వీరితో పాటు లక్షలాది భారతీయులు వివిధ అనారోగ్య సమస్యలతో నేటికీ బాధపడుతున్నారు. ఇందుకు కరోనా సృష్టించిన సామాజిక, ఆర్థిక అవాంతరాలు కూడా కారణమే. ఈ నివేదిక చేపట్టిన సమీక్షలో 2019 నుంచి 2025 వరకు మధుమేహానికి గురైనవారు 13.9 శాతం నుంచి 20.5 శాతానికి, రక్తపోటు సమస్య ఉన్నవారు 14 శాతం నుంచి 17.6 శాతానికి, ఊబకాయానికి గురైనవారు 34.8 శాతం నుంచి 44.1 శాతానికి పెరిగారు. ఆర్థిక సమస్యతో ఒత్తిడికి గురై ధూమపానం అలవాటు చేసుకున్న వారు 45 శాతం నుంచి 60 శాతానికి పెరిగారు. ఈ కారణాలు క్రమంగా గుండె సమస్యకు దారి తీశాయే తప్ప కరోన టీకా ద్వారా నేరుగా ప్రభావానికి లోనుకాలేదు. అస్తవ్యస్తమైన జీవనశైలి ప్రత్యక్షంగా యువకుల ఆరోగ్య సమస్యలపై ప్రభావం చూపాయి. ఇందులో మధ్యతరగతి నుంచి ఉన్నత శ్రేణి వారు కూడా వారి స్థాయికి తగ్గ ఒత్తిడికి లోనై మరణాలను కొని తెచ్చుకున్నారు.

✦ టీకాతో వచ్చిన ముప్పేం లేదు.. ✦ 'జయదేవ' నిపుణుల అధ్యయనం

ఈనాడు, బెంగళూరు : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పదేపదే ఆరోపిస్తున్నట్లు మధ్య వయస్కులు, యువకుల ఆకస్మిక గుండెపోటుకు కరోనా టీకా దుష్ప్రభావం కారణం కాదని ప్రముఖ గుండె శస్త్ర చికిత్సల వైద్యాలయం జయదేవ గుండె వ్యాధుల విజ్ఞాన, పరిశోధన సంస్థ తేల్చి చెప్పింది. కన్నడనాట ఈ రెండేళ్లలో ఆకస్మికంగా మృతి చెందిన యువకుల వ్యవహారం ఓ వైపు ఆందోళన కలిగిస్తుండగా.. ఒక్క హాసన జిల్లాలోనే గత 40రోజుల్లో 21 మంది (అనధికారికంగా 29 మంది) గుండెపోటుతో మరణించటంతో ఆరోగ్యశాఖ ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మరణాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కర్ణాటక ప్రభుత్వం ఓ సమితిని ఏర్పాటు చేసింది. జయదేవ ఆస్పత్రి సంచాలకుడు డాక్టర్ కె.ఎస్.రవీంద్రనాథ్ నేతృత్వంలో ఏర్పాటైన సమితి ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక వివరాలతో కరోనా టీకా ప్రభావంపై విచారణ చేపట్టింది.

ప్రభావం చూపలేదు..

ఈ సమితి జయదేవ ఆస్పత్రిలో ఏప్రిల్, మే నెలల్లో చేరిన 251 మంది రోగుల ఆరోగ్యాన్ని అధ్యయనం చేసింది. వీరంతా 45 ఏళ్ల లోపు వయసున్న వారు. వీరిలో 19 మంది కరోనా తర్వాత దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నవారు. వీరిలో 249 మంది కనీసం ఓసారి టీకా తీసుకున్నారు. వీరిలో 47 శాతం బెంగళూరు వాసులు కాగా మిగిలిన వారు ఇతర జిల్లాలవారు. మరో 22 శాతం దేశంలోని ఇతర రాష్ట్రాల వారు. వీరి మరణాలన్నీ నేరుగా కరోనా టీకా కారణంగా సంభవించలేదని వారి ఆరోగ్య సమస్యలపై చేపట్టిన అధ్యయనం ద్వారా తేలింది. ఇందుకు కారణాలు కూడా జాతీయ, అంతర్జాతీయ వైద్య శాస్త్ర ప్రమాణాల ద్వారా సమీక్షించారు.

విధి నిర్వహణలో ఏఎస్సైకి హృదయాఘాతం

బెళగావి, న్యూస్‌టుడే : గోకాక తాలూకాలో నిర్వహిస్తున్న లక్ష్మీదేవి జాతరలో విధులు నిర్వహించేందుకు హుబ్బళ్లి ఏపీఎంసీ రాణా నుంచి వచ్చిన ఏఎస్సై మీరా నాయక్ (56) గుండెపోటుతో మరణించారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఛాతీ పట్టుకుని ఆయన కుప్పకూలిపోయారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించారు.

సిఫార్సులివిగో

గుండెపోటు మరణాలపై ఊహాగానాలు, అవైజ్ఞానిక అంచనాలు, దుష్ప్రచారాలు వెల్లువెత్తకుండా కేంద్ర, రాష్ట్రాలు స్పష్టమైన విధానాలు అనుసరించాలని ఈ నివేదిక సిఫార్సు చేసింది. ఇందులో గుండెపోటు మరణాలపై ప్రత్యేక గణాంకాలు నమోదు చేయటం, 15 ఏళ్ల నుంచే గుండె ఆరోగ్యంపై నిరంతర పరీక్షలు, పర్యవేక్షణ, జీవనశైలి, వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన, నిరంతర వ్యాయామం, ధూమపానం, తాగుడు వంటి దుర్వ్యసనాల నుంచి దూరంగా ఉండటం, ఆహారంలో చక్కెర, ఉప్పు ప్రమాణాలు తగ్గించటం, రాష్ట్ర ఆరోగ్యశాఖతో పాటు ఐసీఎంఆర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధులకు ఏకరూప చికిత్సలు, పర్యవేక్షణ విధానాలు అమలు చేయాలని ఈ సమితి సిఫార్సు చేసింది. ఈ నివేదికను సర్కారు ఇంకా ఆమోదించాల్సి ఉంది.

కరోనా నాటి వ్యాక్సిన్‌పై అనుమానాలు తొలగినట్లే..

పాఠశాలల నుంచే అవగాహన

మానసిక ఆరోగ్యం గుండెపై నేరుగా ప్రభావం చూపుతుంది. మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటే ప్రత్యక్షంగా గుండెను పరిరక్షించుకున్నట్లే. ఇటీవల సంభవించే యువకుల ఆకస్మిక మరణాలకు భయం, ఆందోళన, ఆర్థిక సమస్యలు కూడా కారణం. ఈ పరిస్థితి నుంచి యువతను బయటపడేయాలంటే పాఠశాలల నుంచే మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచాలి. క్రీడలు, వినోద అంశాలపై ఆసక్తి పెంచే కార్యక్రమాలు అవసరం

\- డాక్టర్ మనోజ్ శర్మ, మానసిక నిపుణులు, నిమ్హాన్స్

పోలీసుల ముందే గాల్లో కాల్పులు

బెళగావి, న్యూస్‌టుడే : చుట్టూ వేలాది భక్తులు.. ఓ వైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. అంత సందడిలో ఒక్కసారిగా కాల్పుల మోత. గోకాక్‌లో జరుగుతున్న లక్ష్మీదేవి జాతరలో ఎమ్మెల్యే రమేశ్ జార్ఖిహొళి (భాజపా) కుమారుడు సంతోశ్ జార్ఖిహొళి శుక్రవారం సాయంత్రం గాల్లోకి కాల్పులు జరిపి కలకలం రేపారు. పోలీసులు, ప్రజల ముందే తన అనుచరులతో కలిసి తుపాకీతో కాల్పులు జరిపి నినాదాలు చేసిన వీడియో వైరల్‌గా మారింది. గతంలో ఒక గ్రామ పంచాయతీ సభ్యుడు తన పుట్టిన రోజు సందర్భంలో ఇదే విధంగా కాల్పులు జరిపితే ఆయనపై కేసు నమోదు చేశారు. సంతోశ్ జార్ఖిహొళిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని నెటిజన్లు ప్రశ్నించారు. దీంతో గోకాక్ రాణా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హృదయ స్పందన ఇలా..

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఆరోగ్యం విషయంలో తీసుకునే శ్రద్ధతో ప్రాణాపాయం తప్పుతుందని సీనియరు నటి, మాజీ ఎమ్మెల్సీ తారా అనూరాధ పేర్కొన్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో కాక్స్‌టౌన్ గంగమ్మ ఆలయంలో భారతీనగర నివాసుల సంఘం ఏర్పాటు చేసిన కార్యశాలను ఆమె ప్రారంభించారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ ఇచ్చి ప్రాణాలు కాపాడే విధానాన్ని వైద్యులు డాక్టర్ మహేశ్, డాక్టర్ ప్రదీప్ బోధించారు. సంఘం ప్రతినిధి సురేంద్ర రవి, స్థానికులు, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు కార్యశాలలో పాల్గొన్నారు.

సీపీఆర్ విధానాన్ని వివరిస్తున్న వైద్యుడు

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

స్పందించు.. సంధించు!

పాఠకులారా..! మీలో సామాజిక స్పృహ.. ఏదైనా మంచి చేయాలన్న తపన ఉందా? అన్యాయాలను నిగ్గదీసి ప్రశ్నిస్తారా? సమస్యలను మీ చేతుల మీదుగా పరిష్కారం చూపాలని ఆరాటపడుతున్నారా? ఏ వర్గానికైనా అత్యంత విలువైన సమాచారం చేరవేయాలని అనుకుంటున్నారా? మీ చుట్టుపక్కల ఆహ్లాదకర.. ఆసక్తిదాయక.. ఆదర్శప్రాయమైన అంశాలు నలుగురికి పంచాలని ఆశిస్తున్నారా? అయితే ఈ వేదిక మీ కోసమే.. మీ గొంతుకకు **ఈనాడు** తోడు అవుతుంది. ప్రజాశ్రేయస్సు పరమావధిగా మీరు రాసిన అక్షరాలు, తీసిన ఫొటోలకు పత్రికలో సముచిత స్థానం కల్పించేందుకు ముందుకొస్తున్నాం..

ఇంకెందుకు ఆలస్యం.. తీసుకోండి కలం.. పట్టండి కెమెరా..
సమస్యలపై మీదైన శైలిలో ఎక్కుపెట్టండి..!

మీరు చేయాల్సినవి..

- ఏదేని అంశాన్ని పది వాక్యాలకు మించకుండా సూటిగా, స్పష్టంగా రాయడం.
- నాణ్యమైన ఫొటోలు తీసి పంపడం.
- వ్యక్తిగతమైనవి వద్దు.. సమాజశ్రేయస్సుకే ఈనాడు వేదిక అనేది మదిలో మెదలాలి.

★ మీరు పంపిన అంశాలను పరిశీలించి.. అర్హత ఉన్నవి ప్రచురిస్తాం.

పోస్టు చేయాల్సిన వాట్సప్ నంబరు: 93901 60428

పుస్తకాన్ని విడుదల చేసి ప్రదర్శిస్తున్న జస్టిస్ నాగమోహన దాస్, బరగూరు రామచంద్రప్ప, సిద్ధరామయ్య

కులమతాలే ప్రగతికి అడ్డుగోడలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : సమాజంలో కుల వ్యవస్థ సంకటంగా మారిందని, అది లేకపోతే ప్రగతి వేగవంతం అవుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. కువెంపు రచనలను పరిశీలిస్తే కుల, మతాలకు ఆయన ఎంత వ్యతిరేకత కనబరిచేవారో అర్థం చేసుకోవచ్చన్నారు. జన ప్రకాశన సంస్థ బెంగళూరులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆచార్య బరగూరు రామచంద్రప్ప రచించిన 'కువెంపు విచార క్రాంతి' పుస్తకాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎక్కువ మంది విద్యావంతులు అవుతున్నప్పటికీ, మూఢ నమ్మకాలు, కులం పేరిట అడ్డుగోడలు నిర్మించుకునే వారి సంఖ్య ఎక్కువ కావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులకు పరిమితులు ఉంటాయని తెలిపారు. తాను దేవాలయానికి వెళితే అర్చకులు నుదుట కుంకుమ పెడతారని, దాన్ని చెరిపితే ఒకరకంగా- ఉంచుకుంటే మరో రకంగా విపక్ష నేతలు వ్యాఖ్యానిస్తుంటారని గుర్తు చేశారు. తమ గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు వెళితే అక్కడి ఆలయానికి వెళ్లి పూజ చేయించుకోకపోతే అక్కడి ప్రజలు తప్పుగా అర్థం చేసుకుంటారని వ్యాఖ్యానించారు. గుడి, చర్చి, మసీదులను వదిలి రండి, పేదరికాన్ని వేర్ల సమేతంగా పెకిలించి వేద్దాం అని కువెంపు ఇచ్చిన నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. ద్విభాషా సూత్రానికి తాను కట్టుబడి ఉంటానని ఇదే సందర్భంలో పేర్కొన్నారు. ఆచార్య బరగూరు రామచంద్రప్ప, జస్టిస్ నాగమోహనదాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాత్రికేయులే సామాజిక వైద్యులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ప్రచార మాధ్యమాలు ప్రజల్లో ఆలోచనలను ప్రేరేపించే కథనాలను ఎక్కువగా ప్రసారం- ప్రచురణకు ఎంచుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ అరవిందకుమార్ పేర్కొన్నారు. పాత్రికేయులకు కేవలం పత్రికా ధర్మం మాత్రమే ఉంటుందని, నిష్పక్షపాతంగా కథనాలను అందించే వారికే ప్రాధాన్యం దక్కుతుందన్నారు. న్యాయవాదులు ప్రచురిస్తున్న ప్రచార మాధ్యమాల స్వాతంత్ర్యం, నిర్బంధం, సమతుల్యన చట్టం పేరిట భారతీయ విద్యా భవన్‌లో 'వకీలర వాహిని' ఇక్కడ నిర్వహించిన జస్టిస్ కేఆర్ గోపీ వల్లభ అయ్యంగార్ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యోదమంలో ప్రజా చైతన్యాన్ని కలిగించడంలో పత్రికలు కీలక పాత్రను పోషించాయని గుర్తు చేశారు. ప్రజాహితాన్ని కోరుకునే పత్రికలే ఎక్కువ కాలం మనగలుగుతున్నాయని పేర్కొన్నారు. పాత్రికేయులు ఎప్పుడూ సామాజిక వైద్యులుగా ఉండాలని హితవు పలికారు. జస్టిస్ గోపీ తుమకూరులో జన్మించి జస్టిస్ నిట్టూరు శ్రీనివాసరావు వద్ద జూనియర్ న్యాయవాదిగా సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన జీవితాంతం క్రమశిక్షణ, సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి అని కొనియాడారు. జస్టిస్ అయ్యంగార్ మనవరాలు, నిమ్హాన్స్ డైరెక్టర్ ప్రతిమా మూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్ ఉదయ్ హొళ్ల, వకీలర వాహిని సంపాదకుడు డాక్టర్ డీఎం హెగ్డే, పత్రిక ప్రతినిధులు అరవింద్ నెగలూరు, ఎస్ఎన్ ప్రశాంత్ చంద్ర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జస్టిస్ కేఆర్ గోపీ వల్లభ అయ్యంగార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ అరవిందకుమార్, ఇతర ప్రముఖులు

వన విలాసం

కరవు సీమగా పేరొందిన కలబురగి ప్రాంతాన్ని వనవాటికగా విస్తరించడమే లక్ష్యమని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. నగరంలో శనివారం అటవీ శాఖామంత్రి ఈశ్వర ఖండ్రే ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో బాలలకు మొక్కలు అందిస్తున్న ఖర్గేను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, కలబురగి

నాజూకు మెట్రోకు ఎర్రతివాచీ!

బెంగళూరు (కుమారస్వామిలేఔట్), న్యూస్‌టుడే : రాజధాని నగర ప్రయాణికులకు మరో తీపికబురు! ఆగస్టు 15లోగా పసుపుపచ్చ (ఎల్లో)మార్గంలో పైలెట్ రహిత మెట్రో రైలు సంచరించేలా చర్యలు తీసుకుంటామని బీఎంఆర్‌సీఎల్ ఎండీ మహేశ్వర్‌రావు ప్రకటించారు. ఈ మార్గంలో మెట్రో సంచారం ప్రారంభించాలని భాజపా కార్యకర్తలు లాల్‌బాగ్ నుంచి శాంతినగర బీఎంఆర్‌సీఎల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన క్రమంలో ఆయన స్పందించారు. కొత్త సేవల కోసం మూడు కోచ్‌లు సిద్ధంగా ఉన్నాయని, అవి నెలరోజుల పాటు ప్రయోగాత్మకంగా పరుగులు తీశాక.. ప్రయాణికుల రాకపోకలకు అనుమతిస్తామన్నారు. ఆర్వీ రోడ్డు- బొమ్మనహళ్లి మధ్య 19 కిలోమీటర్ల పొడవునా నూతన రైలు ప్రయాణం సాగిస్తుంది. దీని పరిధిలో 18 ప్రయాణ ప్రాంగణాలున్నాయి. ఐటీ, బీటీ కార్యాలయాలకు ఇది పెట్టింది పేరు. ఐటీ ఉద్యోగులకు కొత్త మెట్రో ఎంతో అనుకూలంగా మారనుంది. వాస్తవానికి 2021లోనే ఈ పట్టాలపై రైలు ముందుకు సాగాల్సి ఉన్నా.. వివిధ కారణాలతో వాయిదా పడుతూ ఇప్పటికి కొలిక్కి వచ్చింది.

పైలెట్ రహిత మెట్రో రైలు సంచారానికి సన్నద్ధం

'ధర్మస్థలలో పాపం చేశా'

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో పలువురిని హత్య చేసి, మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ఒక వ్యక్తి తన న్యాయవాది సహకారంతో దక్షిణ కన్నడ జిల్లాధికారికి లేఖను పంపించడం కలకలం రేపింది. తనను పాపభీతి వెన్నాడుతోందని, రక్షణ కల్పిస్తే అన్ని వివరాలు వెల్లడిస్తానని ఆ లేఖలో పేర్కొన్నారు. కోర్టు అనుమతి తీసుకుని అతనిపై ధర్మస్థల ఠాణాలో కేసు నమోదు చేశామని ఉన్నతాధికారులు తెలిపారు. అతన్ని అదుపునకు తీసుకుని విచారణ చేసిన అనంతరం ఇతర వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నేనంటే కాంగ్రెస్‌కు భయం: కుమార

మైసూరు, న్యూస్‌టుడే : కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ నేతలకు నేనంటే భయమని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి వ్యాఖ్యానించారు. తానంటే భయం కారణంగానే ఏ వ్యాఖ్య చేసినా ఉలిక్కిపడుతూ ఉంటారని ఆయన మైసూరులో శనివారం ఎద్దేవా చేశారు. స్థానిక విలేకరులతో కుమార మాట్లాడుతూ.. ప్రతి చిన్న విషయానికీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తన పేరును ప్రస్తావిస్తూ ఉంటారని విమర్శించారు. కర్ణాటక- తమిళనాడు మధ్య నలుగుతున్న మేకెదాటు తాగునీటి పథకం నేటికీ ఓ కొలిక్కి తేలేకపోతున్నదని.. దానికి మోక్షం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. తమిళనాడుతో సాకారాత్మక చర్చలకు నేటికీ సిద్ధ సర్కారు శ్రమించలేక పోవడం ఓ లోపమని దుయ్యబట్టారు.

ప్రధాని మెచ్చుకుంటారని ఎదురుచూశా..

మైసూరు: తనకు బుకర్ ప్రైజ్ వచ్చిన అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందిస్తారని భావించానని ప్రముఖ రచయిత్రి భాను ముష్తాక్ వ్యాఖ్యానించారు. చాముండి బెట్ట సానువుల్లోని సుత్తూరు మఠానికి ఆమె శనివారం వెళ్లి- మఠాధిపతి శివరాత్రి దేశికేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహిళా సాహిత్యం- దళిత సాహిత్యం అంటూ సాహిత్యాన్ని వేర్వేరుగా విభజించడం సరికాదన్నారు. సృజనాత్మక రచనలకు పాఠకాదరణ ఉంటుందని తెలిపారు. బిడ్డ పుట్టక ముందే కొందరు దుస్తులు కుట్టించినట్లు సాహిత్యాన్ని చదవకుండానే విమర్శలు చేస్తుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO
80 FEET HOUSING BOARD
COLONY ROAD,
Nr. CARSHED JUNCTION,
POTHINAMALLAYYAPALEM,
VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

చందనలక్ష్మి

బెళగావి జిల్లా గోకాక్ వీధులు పుష్కర కాలం తరువాత చందనరూపంలోకి మారిపోయాయి. పట్టణంలో వెలసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి 'బండారు జాతర' శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంగారు, చందన రంగులను తలపించే బండారు వెదజల్లుతూ, వీధులన్నింటా అమ్మవారి రథం ఊరేగిన సుందర దృశ్యం

\- న్యూస్‌టుడే, గోకాక్

సిగందూరు వంతెన 14న ప్రారంభం

శివమొగ్గ, న్యూస్‌టుడే : శరావతి నది వెనుకజలాలపై నిర్మించిన, కర్ణాటకలో అతి పెద్ద హ్యాంగింగ్ కేబుల్- వేలాడే తీగల వంతెనను ఈ నెల 14న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారు. శనివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఎంపీ బీవై రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఈ వంతెనకు 'సిగందూరు చౌడేశ్వరి వంతెన' అని నామకరణం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. వంతెన పనులన్నీ పూర్తికాగా, లోడ్ టెస్టింగ్ ప్రక్రియను కొనసాగించిన విషయాన్ని గుర్తుచేశారు.

శరావతి వెనుకజలాల్లో వేలాడే వంతెన

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

'ప్రాథమిక'ంగా ఆంగ్ల బోధన

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటకలోని 4,134 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో తరగతులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పాఠశాలల్లో కన్నడ మాధ్యమంతో పాటు ఆంగ్ల మాధ్యమంలో తరగతులు నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ 2025-26 విద్యా సంవత్సరం నుంచే ఆంగ్ల మాధ్యమ బోధన చేపడతామని ఆయన వెల్లడించారు.

11 నుంచి గురు పూర్ణిమ పూజలు

కార్యక్రమాల గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న స్వామిజీలు, ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: శ్రీశైలం మఠం ఆధ్వర్యంలో గురు పూర్ణిమ సందర్భంగా వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని రౌడికుంది సంస్థాన మఠం శివయోగి శివాచార్య స్వామి అన్నారు. సిరుగుప్పలోని పినాకి ఆశ్రమంలోని శ్రీశైలం మఠం శివశక్తి సాంస్కృతిక భవనంలో ఆయన శనివారం బసవభూషణ స్వామి తదితరులతో కలిసి విలేకరులకు వివరాలు తెలిపారు. ధార్మిక కార్యక్రమాలకు తెక్కెలకోట కంబాళి మఠాధిపతి వీరభద్ర శివాచార్య స్వామి అధ్యక్షత వహిస్తారన్నారు. 11 నుంచి 13 వరకు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రవచనాలు, 12 నుంచి 14 వరకు ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు ఇష్టలింగ పూజ, 13న బ్రహ్మీ ముహూర్తంలో జంగమ వటు సాధకులకు శివదీక్ష ఇస్తారన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే టి.ఎం.చంద్రశేఖరయ్య స్వామి, పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ, జడ్పీ మాజీ సభ్యుడు హెచ్‌కే మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన విద్యుదుత్పాదన

తాప కేంద్రాల్లో ఇదీ పరిస్థితి

రాయచూరు థర్మల్ కేంద్రం

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో స్థాపించిన తొలి, కర్ణాటకలో అతి పెద్ద శాఖోత్పన్న రాయచూరు తాప కేంద్రంలో యూనిట్లన్నీ స్తంభించాయి. ఈ ఏడాది వేసవి ఆరంభంలో ఏడు యూనిట్లలో కొన్ని రోజులు ఉత్పాదన నిలిపేశారు. ఎనిమిది మాత్రమే పనిచేశాయి. శనివారం అవీ పడకేశాయి. బంకర్‌లో సమస్యతో తొలి యూనిట్‌లో 2022 నుంచి నిర్వహణ పనులు కొనసాగుతున్నందున ఉత్పాదన శూన్యంగా నమోదవుతోంది. వార్షిక మరమ్మతులతో ఏడో యూనిట్‌లో ఉత్పత్తి జరగడం లేదు. బాయిలర్ ట్యూబ్‌లో రంధ్రం ఏర్పడటంతో ఎనిమిదో యూనిట్‌లో ఉత్పాదన ఆగిపోయింది. వర్షాలు కురుస్తున్నందున నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గృహ విద్యుత్తు వాడకం బాగా తగ్గింది. వేసవిలో నిత్యం 17వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగించగా, ప్రస్తుతం మూడో వంతు వాడకం కూడా లేదు. జల విద్యుత్తు స్థావరాల్లో ఉత్పాదన పుంజుకోవడం, సౌర, పవన విద్యుదుత్పాదన పెరగడం, కేంద్ర గ్రిడ్ నుంచి సరఫరా అవుతున్న విద్యుత్తు రాష్ట్ర అవసరాలు తీరుస్తోంది. ఈ నేపథ్యంలో అధిక వ్యయంతో కూడిన బొగ్గు ఆధారిత ఉత్పాదనకు విరామం ఇచ్చారు. ఎనిమిదో యూనిట్‌లో 250 మెగావాట్లు, మిగిలిన యూనిట్లలో 210 మెగావాట్ల చొప్పున లక్ష్యంగా ఉంది. జిందాల్లో 1460 మెగావాట్లు (మొత్తం నాలుగు యూనిట్లు), ఉడుపిలో 1200 మెగావాట్ల (రెండు యూనిట్లు) తాత్కాలికంగా మూతపడ్డాయి.

బళ్లారిలో ఉత్పాదన భేష్

బళ్లారి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో మొత్తం యూనిట్లు పనిచేయడం విశేషం. 1700 మెగావాట్లకుగాను 1152 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తవుతోంది. యరమరాస్ థర్మల్ కేంద్రం (వైటీపీఎస్, రాయచూరు)లోని రెండు యూనిట్లలో మొదటిది పడకేసింది. 1600 మెగావాట్ల సామర్థ్యానికి బదులుగా 509 మెగావాట్ల తయారీ జరుగుతోంది. ప్రతి రోజూ ఐదు కేంద్రాల ద్వారా 7680 మెగావాట్లకుగాను 1661 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోంది. మూడు కేంద్రాలు మరమ్మతులకు గురవడంతో 6019 మెగావాట్లను కర్ణాటక విద్యుత్తు నిగమ కోల్పోయింది.

జల కేంద్రాల్లో ప్రగతి

ఘట ప్రభ, మణిడ్యామ్‌లో తప్ప మిగిలిన అన్ని జలాశయాల్లో విద్యుదుత్పత్తి అవుతోంది. నాగజిహరి-356, శరావతి-291, ఆలమట్టి-204, కొడసల్లి-108, కాద్రా-101, సూపా-90, జోగ్-80, గేరుసుప్పా-46, వారాహి-42 తీస్తున్నారు. బాద్రా, ఎల్‌పీహెచ్‌లో 22 చొప్పున, మునీరాబాద్-19, శివసముద్రం-17, షింషా-11 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తవుతోంది. మొత్తం మీద 1,409 మెగావాట్ల ఉత్పాదన సాధ్యపడుతోంది.

మోదీ ఐదేళ్లు అధికారంలో ఉంటారా?

బళ్లారి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ఉంటారా? అని ప్రశ్నిస్తున్న మీడియా మిత్రులు ప్రధాని మోదీ ఐదేళ్లు అధికారంలో ఉంటారా? అని ఎందుకు అడగరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్ నిలదీశారు. బళ్లారి నగర పర్యటనలో భాగంగా ఆయన శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉందని, రాష్ట్రంలో తమది మెజార్టీ ప్రభుత్వమని గుర్తుచేశారు. సిద్ధరామయ్య పదవీ కాలంపై అనుమానాలు వ్యక్తం చేసేవారు, మొదట ఈ ప్రశ్నలను భాజపా నాయకులను అడిగి, తర్వాత మమ్మల్ని అడగాలన్నారు. నిధుల పంపిణీలో ఎమ్మెల్యేలకు అసంతృప్తి ఉండొచ్చని, ప్రజా ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. బి.ఆర్.పాటిల్ సీనియర్ కాబట్టే సీఎం, ఉప ముఖ్యమంత్రి ఆయనకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు. గత భాజపా హయాంతో పోలిస్తే తమ ప్రభుత్వంలోనే ఎక్కువ నిధులు వెచ్చించామని అన్నారు. గ్యారంటీ పథకాలకు ఏడాదికి రూ.60వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, అభివృద్ధి పనులు ఎక్కడా ఆగలేదన్నారు. నీటి పారుదల శాఖకు తమ ప్రభుత్వంలో నిదులు ఎక్కువగా కేటాయించినట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై భాజపా ఎమ్మెల్సీ రవికుమార్ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సంతోష్ లాడ్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: వివిధ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేక సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని కార్మిక శాఖ మంత్రి సంతోష్ ఎన్.లాడ్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, కార్మిశాఖ కలిసి స్థానిక వాల్మీకి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కార్మికులకు స్మార్ట్‌కార్డులు వితరణ చేసి మాట్లాడారు. దేశంలో సుమారు 90 శాతం, రాష్ట్రంలో దాదాపు 85 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అసంఘటిత ఈ-శ్రమ పోర్టల్‌లో సుమారు 1.53 కోట్ల కార్మికులు పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. వారందరికీ ప్రమాద పరిహారం కల్పించినట్లు తెలిపారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.లక్ష అందుతోందన్నారు. శాశ్వత, తాత్కాలిక వైకల్యం పొందిన వారికి ఆసుపత్రి ఖర్చులకు రూ.లక్ష వరకు ఇస్తున్నట్లు చెప్పారు. పెట్రోల్, డీజిల్ పన్నుల్లో ఒక శాతం కార్మికుల సామాజిక భద్రత బోర్డుకు ఇవ్వాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర మోటర్ ట్రాన్స్‌పోర్ట్, సంక్షేమ అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేసి 20 వర్గాలను గుర్తించి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ పథకం కింద ఒక లబ్ధిదారుడు ప్రమాదంతో మరణిస్తే రూ.5 లక్షల పరిహారం వస్తుందన్నారు. గిగ్ కార్మికుల బీమా పథకం ద్వారా ఇ-కామర్స్ విభాగంలో విధులు నిర్వహించే గిగ్ కార్మికులకు జీవిత బీమా పథకం మొత్తం రూ.4 లక్షలు అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆశా దీపం పథకాన్ని దేశంలోనే తొలిసారిగా బళ్లారి జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

దివ్యాంగ కార్మికుడిని ఎత్తుకున్న మంత్రి సంతోష్

● ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ దళిత, గిరిజన అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి, కార్మికుల భద్రత, సురక్షతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎంపీ తుకారామ్ మాట్లాడుతూ సీఎం, ఉపముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రంలోని పేదలకు వివిధ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ రాజశేఖర్ హిట్నాళ్, ఎమ్మెల్యేలు అన్నపూర్ణ, బీఎం నాగరాజు, మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు, మేయర్ ముల్లంగి నందీశ్, బుడా అధ్యక్షుడు జేఎస్ ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు గోపాలకృష్ణ, ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జడ్పీ సీఈఓ మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఎస్పీ శోభారాణి, కార్మిక శాఖాధికారులు రవికుమార్, అవినాశ్ నాయక్, సిద్ధప్ప ఖైనూరు తదితరులు కార్మికులకు స్మార్ట్ కార్డులు అందజేశారు.



స్మార్ట్ కార్డు అందజేస్తున్న మేయర్ ముల్లంగి నందీశ్

ప్రవేశ పరీక్షల్లో అమోఘ ప్రతిభ

సత్కారం అందుకున్న అమోఘతో ఉపాధ్యాయులు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతి పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశం పొందడానికి నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థి అమోఘ అద్భుత ప్రతిభ చూపాడు. సాధారణంగా విద్యార్థులు ఏదైనా ఒక వసతి పాఠశాలలో ప్రవేశానికి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధిస్తుంటారు. అందుకు భిన్నంగా మారుమూల గ్రామానికి చెందిన అమోఘ ఏకంగా అయిదు వసతి పాఠశాలల ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణుడై ఉపాధ్యాయులు, గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నాడు. కొప్పళ జిల్లా కారటగి తాలూకా తొండిహాళ గ్రామానికి చెందిన బి.అమోఘ నాయక్ సింగనాళలోని మహర్షి వాల్మీకి ప్రాథమిక పాఠశాలలో అయిదో తరగతి వరకు చదివాడు. ఆరో తరగతిలో ప్రవేశం కోసం మొరార్జీదేశాయ్, నవోదయ, ఏకలవ్య, సైనిక, ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షలు రాసి అన్నింటిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఈ సందర్భంగా వాల్మీకి పాఠశాలలో అమోఘను ఉపాధ్యాయులు సత్కరించి వీడ్కోలు పలికారు. అమోఘ 'మాస్టర్ పీస్' అని ప్రధానోపాధ్యాయుడు షణ్ముఖప్ప ప్రశంసించారు. ప్రస్తుతం అమోఘ కుకనూరులోని జవహర్‌లాల్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశం పొందాడు.

రూ.5కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం

భూమిపూజ చేసిన ఎమ్మెల్యే చంద్రప్ప

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: రైతుల కోసం మల్లాడిహళ్లి గ్రామం వద్ద వాగుపై రూ.5కోట్ల వ్యయంతో చెక్‌డ్యామ్ నిర్మించనున్నట్లు హొళల్కెర ఎమ్మెల్యే డా.ఎం.చంద్రప్ప తెలిపారు. ఆయన శనివారం చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. దీనవల్ల తాగు, సాగునీరు సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటికే తాలూకాలో పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు రేఖ, న్యాయవాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకే పెద్దపీట

సమావేశ మందిరం వెలుపల నిర్మలానందనాథ స్వామి, డాక్టర్ సుధాకర్, అశ్వత్థనారాయణ, ఎస్‌టీ సోమశేఖర్, సతీశ్‌రెడ్డి, అమెరికా ఒక్కలిగర సంఘం సభ్యులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఉద్యోగం, ఉపాధి కోసం సప్త సముద్రాలు దాటి వచ్చినా సంస్కృతి, సంప్రదాయాలను ఏనాడు వీడవద్దని ఒక్కలిగర సంఘం సభ్యులకు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి పిలుపునిచ్చారు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం స్యాన్‌హోసే నగరంలో 18వ విశ్వ ఒక్కలిగర మహాసమ్మేళనాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉందని, కన్నడిగులు అనుసరించే సంప్రదాయాలకు ప్రాధాన్యం మరువరాదని చెప్పారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఒక్కలిగ సముదాయం ప్రతినిధులను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను అభినందించారు. సోమవారం వరకు సమ్మేళనాలు కొనసాగుతాయని నిర్వాహక ప్రతినిధి ధనుంజయ తెలిపారు. మాజీ మంత్రులు డాక్టర్ కె.సుధాకర్, డాక్టర్ అశ్వత్థ నారాయణ, ఎస్‌టీ సోమశేఖర్, ఎమ్మెల్యేలు గుబ్బి శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ పుట్టణ్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్యాన్‌హోసే నగరంలో డొల్లుకుణిత, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో సభ్యులు సాంస్కృతిక జాతాను నిర్వహించారు.

కళాబృందాల ఊరేగింపులో కన్నడిగులు

వేదికపై నేతలు, సభ్యులతో నిర్మలానందనాథ స్వామి

బేవినాళ ఘటన బాధ్యులకు శిక్ష తప్పదు

ధ్వంసమైన కనకదాస విగ్రహం వద్ద మంత్రి శివరాజ్ తంగడగి

కారటగి, న్యూస్‌టుడే: కారటగి తాలూకా బేవినాళ గ్రామంలో భక్త కనకదాస విగ్రహం ధ్వంసం ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి అన్నారు. ఆయన శనివారం బేవినాళలో పర్యటించి కనకదాస విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం హాలు మత సముదాయ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కొంత సమాచారం సేకరించారన్నారు. అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్నారని, త్వరలోనే బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు లేవని, చరవాణుల ఆధారంగా నిందితుల గాలింపు కొనసాగుతోందన్నారు. హాలు మత సముదాయ నాయకులతో చర్చించి గ్రామంలో త్వరలో కనకదాస కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దారు ఎం.కుమార స్వామి, తాలూకా పంచాయతీ అధికారి లక్ష్మీదేవి, హాలు మత సముదాయ నాయకులు జనగండెప్ప పూజారి, హనుమంతప్ప శాలిగనూరు, కురుబ సముదాయ తాలూకా అధ్యక్షుడు ఉమేశ్ భంగి, లింగప్ప గౌరీపుర తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్‌లో సత్తా

పతకం, కప్‌తో విహాన్‌దేవ్

బళ్లారి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ న్యూ కుంగ్‌ఫూ కిక్ బాక్సింగ్ అకాడమీ, బెంగళూరు ఆధ్వర్యంలో జరిగిన కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్ పోటీల్లో ఐదేళ్ల చిన్నోడు గోనుగుంట్ల విహాన్‌దేవ్ గ్రీన్ బెల్ట్ సాధించాడు. దేశంలోనే అతి పిన్న వయస్కుడిగా ఈ ఘనత అందుకొని జాతీయ రికార్డ్ సృష్టించాడు. బళ్లారికి చెందిన గోనుగుంట్ల రాజేశ్, శ్వేతల కుమారుడు విహాన్ బాక్సింగ్‌పై ఆసక్తి చూపడంతో ఏడాది క్రితం బెంగళూరులో గురువు సనాయ్ వద్ద శిక్షణ ఇప్పించారు. రెండు రోజుల ముందు బెంగళూరులో జరిగిన పోటీలో విజేతగా నిలిచి గ్రీన్ బెల్ట్ సాధించాడు. ఈ సందర్భంగా బాలుడిని నగర ప్రముఖులు అభినందించారు.

పన్నాపుర క్యాంపు పాఠశాలకు చేయూత

కారటగి సమీప పన్నాపుర క్యాంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు కుర్చీలు, ఇతర పరికరాలు అందజేశారు. ఒకటి నుంచి మూడో తరగతి వరకున్న పాఠశాలలో విద్యార్థుల కోసం 20 కుర్చీలు, నలికలి మాదిరి మూడు రౌండ్ టేబుళ్లను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని తులసిరాణి, ఉపాధ్యాయుడు బసవనగౌడ తమ డబ్బుతో కొనుగోలు చేసి ఇచ్చారు.

\- న్యూస్‌టుడే, కారటగి

భోజనం చేస్తూ.. గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శుక్రవారం రాత్రి.. భోజనం చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురైన లారీ డ్రైవరు సగీర్ అహ్మద్ (45)ను చికిత్సకు తరలించేలోగా మరణించారు. గత కొద్ది రోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చిక్కమగళూరులో ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆలస్యంగా విమానం టేకాఫ్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి దిల్లీకి వెళ్లవలసిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ2414 ఈ నెల 4న ఆలస్యంగా టేకాఫ్ అయినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఆలస్యంగా వెలుగు చూసిన వివరాల ప్రకారం.. టేకాఫ్‌కు కొంత సమయం ముందుగా అందులోని ఓ పైలెట్ అనారోగ్యానికి గురై కాక్‌పిట్‌లో పడిపోయారు. ఆయనను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

అటవీ అధికారులపై వేటుకు సిఫార్సు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్ట సమీపంలో ఐదు పులల అసహజ మరణాలకు సంబంధించి డీసీఎఫ్ చక్రపాణి, మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేయాలని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే సిఫార్సు చేశారు. ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్న గార్డులకు వేతనం చెల్లించాలని మార్చిలోనే నిధులు విడుదల చేసినా, జూన్ మూడో వారం వరకు వాటిని చెల్లించకుండా చక్రపాణి తన ఖాతాలోనే ఉంచుకున్నారు. దీంతో జూన్ 23న సిబ్బంది ధర్నాకు దిగారు. ఆ సమయంలోనే నిందితులు విషాహారం పెట్టడం, పులిదాడిలో మరణించిన ఆవు శరీరంపై విషం వేశారు. వాటిని తినే పులులు మరణించాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని వారిని సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

అడ్డగోలు వాట్సప్ సందేశాలు

మంగళూరు, న్యూస్‌టుడే : అనుమతి లేకుండా వాట్సప్‌లో నిరసన సందేశాలు పంపిన ఆరోపణలపై సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) నేత అశ్రఫ్ తలపాడి, అతని మరో ఇద్దరు అనుచరులను మంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. గత మే 27న బంట్వాళ గ్రామీణ ఠాణా స్టేషన్ పరిధిలో కుర్యాల్ గ్రామంలో క్రికెట్ ఆడే సమయంలో అబ్దుల్ రెహమాన్ (32) అనే వ్యక్తిని, మరో ఘటనలో క్రికెట్ ఆడుతూ పాకిస్థాన్‌కు మద్దతుగా నినాదాలు చేశాడని అశ్రఫ్ (24) అనే యువకుడిని కొట్టి హత్య చేశారు. ఈ ఘటనలను ఖండిస్తూ ధర్నా, నిరసన ప్రదర్శన, సభలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని అబ్దుల్ రెహమాన్ కోరగా, పోలీసులు అందుకు నిరాకరించారు. వాట్సప్ ద్వారా బంట్వాళ గ్రామీణ ప్రాంతంలో సభలను నిర్వహిద్దామని తమ సభ్యులు, ముస్లిం యువకులకు సందేశాలు పంపిస్తున్న ఆరోపణలపై అతడిని, అతని అనుచరులను అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

సొరంగ ప్రయాణం కలిసొచ్చేనా?

నగర సంచార రద్దీ తీవ్రరూపం

రాజధాని నగర సంచార రద్దీ నియంత్రణకు ప్రతిపాదిత సొరంగ మార్గం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా పరిశీలిస్తే వాహన సంచార రద్దీలో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా.. అంతర్జాతీయ స్థాయిలో ఆరో స్థానాన్ని దక్కించుకుని దయనీయ పరిస్థితిని చాటుకోవడం పాలకులకు మింగుడుపడని అంశం. ఈ పరిస్థితిని కొంతలో కొంతైనా అదుపులోకి తీసుకురావడానికి అనేకానేక ప్రణాళికలు తెరపైకి వస్తున్నాయి. నగర సంచార రద్దీ సమస్య మరింత జటిలంగా మారుతోందని నగర పాలన నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ నగరాల సంచార రద్దీ సమస్యలపై లండన్‌కు చెందిన టామ్ టామ్ సంస్థ నిర్వహించిన ఓ అధ్యయనం.. బెంగళూరు సమస్య తీవ్రతను చాటుతోంది. ఐటీ, బీటీ నగరంగా విస్తరించిన ఉద్యాననగరికి చక్కని సంచార వ్యవస్థ సమకూర్చడమే లక్ష్యంగా తాజా ప్రభుత్వ పాలనలో సొరంగ మార్గాల నిర్మాణాంశం తెరపైకి వచ్చింది. నగర వ్యాప్తంగా 49 కిలోమీటర్ల సొరంగ మార్గం పూర్తి చేస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల ప్రకటించారు. నిజానికి ఇదంత మంచి పథకం కాదని సంచార రవాణా నిపుణుడు శ్రీధరన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజారవాణా వ్యవస్థ బలోపేతం చేయడమే నేటి సమస్యకు పరిష్కారమార్గమని సూచిస్తున్నారు. తొలిదశలో హెబ్బాళ్ నుంచి జేపీనగర వరకు 19 కిలోమీటర్ల సొరంగ మార్గ నిర్మాణానికి అంతర్జాతీయ స్థాయిలో టెండర్లను ఇప్పటికే ఆహ్వానించారు. కిలోమీటరు సొరంగ మార్గం నిర్మాణానికి రూ.490 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించారు.

చీకటిపడితే.. వలయ వర్తుల మార్గంలో రాకపోకలు చాలా కష్టం

సిటీ సెంట్రల్ విభాగం ట్రాఫిక్‌లో చిక్కుకుంటే ఇక అంతే సంగతులు

● ప్రస్తుత గణాంకాల ప్రకారం నగరంలో గంటకు 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించే వీలుండగా.. ఇదివరకు ఈ సంఖ్య 14 కిలోమీటర్ల స్థాయిలోనే ఆగిపోవడం గమనార్హం. వారాంతాల్లో పది కిలోమీటర్ల ప్రయాణానికి 46 నిమిషాలు తీసుకుంటుండగా.. సాయంత్రం ఇదే దూరం అధిగమించడానికి 54 నిమిషాలు వెచ్చించాల్సిందే. సాధారణ పరిస్థితుల్లో ఈ దూరాన్ని 24 నిమిషాల్లో చేరుకోవచ్చు. ప్రస్తుతం నగరంలో 1.39 కోట్ల వాహనాలు ఉన్నాయి. అందులో ద్విచక్రవాహనాల సంఖ్య 65 లక్షలకు పైగా ఉన్నాయి. రోజుకు రెండువేల వాహనాలు కొత్తగా వీధుల్లోకి వస్తున్నాయి. సంచార రద్దీ నియంత్రణకు సొరంగ మార్గమే పరిష్కారమన్న అభిప్రాయం పాలకుల్లో నెలకొంది. రెండేళ్ల నుంచి సొరంగ మార్గాన్ని పాలకులు ప్రస్తావిస్తున్నా నేటి వరకు కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

N.L.M. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్. గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్లు, T.M.R. ప్రాజెక్ట్స్, N.H.C.S. నేషనల్ హార్టికల్చర్, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, P.M.&G.P., వి.ఎమ్.ఇ.జి.పి. ప్రాజెక్ట్స్, కన్‌స్ట్రక్షన్స్ సబ్సిడీ. సంప్ర॥ 88865 99959, 98491 61889.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టి గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టి లోన్స్ : 7331161999

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు. జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. 93999 55545.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH 16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు పేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 88774 58888.

WANTED

అనంతపురంలో బళ్లారి రోడ్డులో ఉన్న అగ్రిగోల్డ్ లేఅవుట్‌లో ప్లాట్ కావలెను. సంప్రదించండి: 9052381137, 9945090220

JOBS

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. 95420 47788, 82475 00792.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

గంగాజలం తెస్తున్న క్యాంపు వాసులు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి అభిషేకం

సిరివార, (మాన్వి) : తాలూకాలోని కడదిన్ని క్యాంపులో శనివారం వారాహి నవరాత్రుల్లో భాగంగా ఆఖరి రోజు దశమిని పురస్కరించుకుని అమ్మవారికి గంగాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణార్థం, రైతుల సంక్షేమం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకం, 300 బిందెలతో గంగాజలంతో జలాభిషేకం నిర్వహించారు. పండితులు గాడేపల్లి సత్యనారాయణమూర్తి, సేవాసమితి సంచాలకులు రఘురామ్‌శర్మ ఆలయ అర్చకుల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కడదిన్ని క్యాంపు, చుట్టుపక్కల క్యాంపుల భక్తులు హాజరయ్యారు.

ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్వామీజీ, తదితరులు

లింగసుగూరు, (మాన్వి) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మనోభావాన్ని పెంపొందించుకోవాలని నవకల్‌మఠం అభినవ సోమనాథ్ శివాచార్య స్వామీజీ పేర్కొన్నారు. తాలూకాలోని దేవరబూపుర అమరేశ్వర గురు తోపిగట్ట మఠం గజదండ శివాచార్య పుణ్యస్మరణోత్సవంలో ఆయన మాట్లాడారు. మనుష్యు ప్రశాంతంగా ఉంచుకునేందుకు ధార్మిక కార్యక్రమాలు సహకరిస్తాయన్నారు. మఠాలు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మఠం పీఠాధిపతి అభినవ గజదండ శివాచార్య, జయ శాంతలింగ శివాచార్య, రాజా శ్రీనివాస్‌నాయక్, గజేంద్రనాయక్, గంగాధర్‌శాస్త్రి, మఠం భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

మాన్వి, న్యూస్‌టుడే : అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు అధికారులు, గుత్తేదారులకు సూచించారు. శనివారం ఆయన తాలూకాలోని చికల్‌పర్వి, యుడివాళ, ముస్టూరు, పట్టణంలోని వార్డులు, శివజ్యోతి కాలనీల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌తో కలిసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామదుర్గ-మాన్వి రహదారులు, బాలుర వసతి నిలయం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిధుల కొరతలేదన్నారు. ఇప్పుడు ప్రారంభించిన పనులకు రూ.20 కోట్ల వ్యయం చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు చూడాలన్నారు. పాలనలో వేగం పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, ప్రముఖులు శరణయ్యనాయక్, అమరేశప్ప, పురపాలక సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేసులంటే తప్ప కట్టలేదు

రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా మారిన వంతెన

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి-బెంగళూరు రహదారిలో హెచ్చెల్లీ కాలువపై ప్రమాదకరంగా మారిన వంతెనకు ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. దీనిపై ఈనాడు పలు మార్లు కథనాలు రాయడంతో పాటు స్థానిక సామాజిక కార్యకర్త ఆర్.వెంకటరెడ్డి నేతృత్వంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో అధికారులు దిగొచ్చారు. కూలిపోయిన వంతెన రక్షణ గోడను నిర్మించారు. ఆరు నెలల కింద ఓ లారీ అదుపుతప్పి వంతెన రక్షణ గోడను ఢీకొనడంతో కూలిపోయింది. ఓవైపు గోడ పడిపోవడం మరో వైపు ఇరుకుగా ఉండటంతో రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు గంటల పాటు సంచార రద్దీ

వంతెనకు సమకూరిన రక్షణగోడ

నెలకొని వాహనచోదకులకు అవస్థలు తప్పలేదు. అంబులెన్స్, అగ్నిమాపక, పోలీసు ఇతర అత్యవసర వాహనాలకు మరింత ఇబ్బందిగా మారింది. దీనిపై ప్రజా పనుల శాఖ, నగర పాలికె, తుంగభద్ర మండలి, జాతీయ రహదారి అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ ఆరు నెలలు గడిపేశారు. ఆఖరికి సామాజిక కార్యకర్త లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో పాటు వంతెన పైనుంచి వాహనాలు పడిపోయినా, ఎవరైనా చనిపోయినా తుంగభద్ర మండలి అధికారులపై కేసులు నమోదు చేస్తామని గట్టిగా హెచ్చరించారు. వెంటనే కదిలిన తుంగభద్ర మండలి అధికారులు వంతెన రక్షణ గోడను నిర్మించారు.

నిర్మాణంలో రక్షణ గోడ

వంతెన వెడల్పు చేయాలి

ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెన కావడంతో అప్పటి వాహనాలకు అనుకూలంగా నిర్మించారు. ప్రస్తుతం వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. వంతెన బలహీనపడింది. ఈ మార్గంలో బెంగళూరు, చిత్రదుర్గం, దావణగెరె, శివమొగ్గ, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, రాయదుర్గం తదితర ప్రాంతాలకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం సంచార రద్దీతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెన దారిని నాలుగు వరసలు ఉండేలా నిర్మిస్తే అనుకూలంగా ఉంటుంది. దీనిపై జాతీయ రహదారి, ప్రజాపనుల శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. **- ఆర్.వెంకటరెడ్డి, సామాజిక కార్యకర్త**

హాజరైన విద్యార్థులు

ఉన్నతికి వ్యక్తిత్వ వికాసం దోహదం

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రాథమిక దశలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, వ్యక్తిత్వ వికాసం నేర్పించినట్లయితే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఎస్‌జీటీ శిక్షణ సంస్థ కార్యదర్శి జి.నాగరాజ్ అన్నారు. బళ్లారిలోని ఎస్‌జీటీ పాఠశాల, శృంగేరి శారదాంబ మఠం కలిసి శనివారం సంగనకల్లు సమీపంలోని శృంగేరి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్యాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం గురురాజ్ ఆచార్ విద్యార్థులకు భగవద్గీతపై అవగాహన కల్పించి వారితో శ్లోకాలను పలికించారు. కార్యక్రమంలో శంకర మఠం అధ్యక్షుడు బి.కె.బి.ఎస్.మూర్తి, ముఖ్య ఉపాధ్యాయులు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధాల సమాహారమే సమాజం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: కుటుంబ, మానవీయ సంబంధాలతోనే ఉత్తమ జీవనం, సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మహదేవ తాతా కళా సంఘం అధ్యక్షుడు, కళాకారుడు పురుషోత్తమ హంద్యాళ్ అన్నారు. తాలూకాలోని కుడుదరహాళ్‌లో తాయమ్మదేవి ఆశ్రమంలోని ఎలెవాళు సిద్ధయ్యస్వామి బయలు రంగమందిరంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన నాటకహబ్బ-2005 కార్యక్రమాన్ని ఆయన ఇతర అతిథులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మనుషులకు అనుబంధాలు ఉండాలన్నారు. మంచి సందేశాలతో కూడిన నాటకాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళలు, కళాకారులను ప్రోత్సహించాలని హచ్చొళ్లి కృషి పత్తిన సహకారి సంఘం నిర్దేశకులు హెచ్.కె.సిద్ధయ్యస్వామి సూచించారు. గ్రామీణ యువతలో దాగిన కళ, సంస్కృతిని కాపాడటానికి మహాదేవ తాత కళా సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బృందం సంగీత కచేరి, ధాత్రి రంగకళ సంస్థ ప్రదర్శించిన 'సంబంధం' అనే నాటకం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో తాయమ్మదేవి పుణ్యాశ్రమం అధ్యక్షుడు డా.శివకుమార్ తాతా, స్థానిక ప్రముఖులు బి.వెంకటేశ్, కె.పి.ఖాసింసాబ్, బుషప్ప సాహుకార్, బీరలింగప్ప, అంబరీశ్, జ్ఞానారెడ్డి, పాలాక్షిగౌడ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంబంధాలు నాటకంలోని ఓ సన్నివేశం

బళ్లారి గ్రామీణ: బోయవీధి బొక్కణయ్య పీర్లకు ప్రత్యేక అలంకరణ

సిరుగుప్ప: అగసనూరులో ఏర్పాటు చేసిన అగ్నిగుండం

కంప్లి: పులి వేషధారణలో పిల్లలు

భక్తిశ్రద్ధలతో పీర్లకు పూజలు

కంప్లి, న్యూస్‌టుడే: హిందూ, ముస్లిం సోదరుల మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రంను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కంప్లి తాలూకాలోని బళ్లాపుర, జీరిగనూరు, కణవి, తిమ్మలాపుర, ఉప్పారహళ్లి, మావినహళ్లి గ్రామస్థులు పీర్లను ప్రతిష్ఠించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బళ్లాపురలో హొన్నూరు తాత, యమనప్ప తాత, సిట్టిన దేవరు తదితర పీర్లను ఉంచి అయిదు రోజులుగా పూజలు చేస్తున్నారు. పూలు, ఎర్ర చక్కెర, దుస్తులు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. వీధుల్లో డప్పులు వాయిస్తూ పీర్లను ఊరేగించగా, యువకులు, పిల్లలు పులి వేషాలు ధరించి నృత్యాలతో ఆకట్టుకున్నారు.

బళ్లారి గ్రామీణ: బళ్లారి నగరంలోని బోయ వీధిలో బొక్కణ్ణయ్య పీర్ల చావడిలో పీర్లను విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై చక్కెర చదివించి మొక్కులు తీర్చుకున్నారు. పుష్పాలు, గుర్రాలు, ఊయల, గొడుగులను సమర్పించారు. చావడి కమిటి సభ్యులు వినోద్ ఏర్పాట్లు చేశారు. మిల్లరుపేట పీర్ల చావడి, చిన్నమార్కెట్ వద్దగల పీర్లకు పూజలు జరిగాయి.

సిరుగుప్ప: సిరుగుప్ప తాలూకా అగసనూరులో పీర్లకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అంతకు ముందు చావిడి వద్దకు భక్తులు వివిధ రకాల జెండాలు చేతబట్టి డోళ్లు వాయిస్తుండగా, పిల్లలు, యువత, పెద్దలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా చేరుకున్నారు. లింగాయత కుటుంబానికి చెందిన శరబణ్ణ తాతా మసీదుకు వచ్చి అష్టదిక్కులకు ప్రార్థనలు చేశారు. పీరును ఎత్తుకొని వానలు, పంటలు, ధరలపై భవిష్యవాణి చెప్పారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో రాయచూరు జిల్లా లింగసూగరు తాలూకా ముదగల్ కాణికె (కానుక), సింధనూరు తాలూకా ఆయనూర్ సక్కరె (పంచదార), సిరుగుప్ప తాలూకా అగసనూరులో కొబ్బరికాయలతో భక్తులు మొక్కు తీర్చుకుంటే కష్టాలు తొలగి కోరుకున్న కార్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం.

మాదిరి లోక్‌సభ ఎన్నికలు

ఓటు వేసేందుకు వరుసలో నిలబడిన విద్యార్థులు

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు తాలూకా కోళూరు గాంధీతత్వ బాలికల వసతిగృహంలో శనివారం మాదిరి లోక్‌సభ ఎన్నికలు నిర్వహించి, విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జరిగే ఎన్నికల నిబంధనలు, ఓటు ప్రాధాన్యత, రహస్య ఓటింగ్ తదితర అంశాలను వివరించారు. అనంతరం ప్రధానిగా పదో తరగతి విద్యార్థి సంగీత, విద్యాశాఖ మంత్రిగా బి.కె.సింధు, ఆర్థిక మంత్రిగా సుచరిత, ఆరోగ్య మంత్రిగా ప్రేమ కాకదళ్లి, క్రీడా మంత్రిగా శంక్రమ్మ తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రధానాచార్యుడు విశ్వనాథ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రభుత్వమన్నారు. ఎన్నికల ముందు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కోరారు. మంచి అభ్యర్థిని గెలిపించుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు మల్లికార్జున, భరత్‌నాడ గౌడ, వసంత్‌కుమార్, హీనానాజ్, విశాలాక్షి, వీరేశ్ పునీత్, ఉమేశ్, శరణ బసవ తదితరులు పర్యవేక్షించారు.

రాష్ట్రంలో బీఎస్పీ బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న కృష్ణమూర్తి

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు ఎన్.కృష్ణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే మూడో పెద్ద పార్టీగా ఉన్న బీఎస్పీని కర్ణాటకలో పటిష్ఠం చేసేందుకు ప్రయత్నాలు చేపట్టామన్నారు. కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ప్రజారంజక పాలన అందివ్వడంలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు. హిందూ మంత్రాన్ని జపిస్తూ భాజపా, దళిత వాదంతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వందలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, నిరుద్యోగంతో యువత అల్లాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏలికలకు చీమకుట్టినంత నొప్పి కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభిప్రాయ భేదాలు మొదలయ్యాయని, సీఎం పదవి కోసం తెర వెనుక కసరత్తులు జరుగుతున్నాయని, ఈ పరిణామం ఎక్కడికి దారి తీస్తుందో తెలియదన్నారు. ఆయన వెంట బీఎస్పీ నాయకులు గంగాధర, కల్లప్ప తొరవి, మహాదేవదన్ని, రమేశ్, లక్ష్మణ తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ పింఛను తీరుపై నిరసన

కేంద్ర ప్రభుత్వ పింఛను తీరుపై విశ్రాంత ఉద్యోగులు శనివారం గంగావతిలో నిరసన తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేసి మాట్లాడారు. కేంద్రం ఎనిమిదో వేతన సంఘాన్ని నియమించిందన్నారు. లోక్‌సభలో ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక ప్రకటన చేస్తూ 1.4.2026 తర్వాత ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగుల పింఛను పెంచడం లేదని చెప్పారన్నారు. దీనివల్ల విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిజగుణప్ప, కార్యదర్శి రెహమత్, కోశాధికారి మల్లికార్జున, జంబణ్ణ ఐలి, ఖాదర్‌సాబ్ తదితరులున్నారు. **-న్యూస్‌టుడే, గంగావతి**

సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి, న్యూస్‌టుడే : అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పేర్కొన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ దినోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనులు సులభతరం కావాలనే ఉద్దేశంతో రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణభైరేగౌడ అనేక కొత్త యోజనలను ప్రవేశపెట్టారన్నారు. కొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారన్నారు. మంత్రి ఎన్.ఎస్.బోసురాజు మాట్లాడుతూ ఇతర అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుకంటే రెవెన్యూ శాఖ పనితీరు విభిన్నమన్నారు. అధికారులకు లాప్‌ట్యాపులు, లబ్ధిదారులకు హక్కుపత్రాలు, ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భీమరాయ, గ్రేడ్2 తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, నాయకులు తిమ్మారెడ్డి, బి.కె.అమరేశప్ప, గఫూర్, ఉప తహసీల్దార్లు, శిరస్తేదారులు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత సాధ్యం

విద్యార్థులు ఎంత బాగా చదువుకుంటే అంత మంచి భవిష్యత్తు లభిస్తుందని బళ్లారిలోని ఆర్‌బీకేవీ పాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, వెంకటగిరి క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాలకమండలి అధ్యక్షుడు బలుసు సూర్యనారాయణమూర్తి సూచించారు. ప్రభుత్వం ఈ ఏడాది విద్యార్థులకు సరఫరా చేసిన సమవస్త్రాలు, పాఠ్య, రాత పుస్తకాలను ఆయన శనివారం విద్యార్థులకు పంపిణీ చేసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని కోరారు. **-న్యూస్‌టుడే, సింధనూరు**

ప్రాధికారలో సిబ్బంది కొరత పట్టదా?

కొత్త పాలకవర్గాన్ని సత్కరిస్తున్న క్లబ్ కాకతీయ ప్రతినిధులు, తెలుగు పెద్దలు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు నగరాభివృద్ధి ప్రాధికార కార్యాలయంలో సిబ్బంది కొరత నెలకొందని, పనులు జరగడం లేదని, దీనిపై ఎమ్మెల్యే దృష్టికి తెచ్చామని సుడా కొత్త అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి అన్నారు. సుడా నూతన పాలక మండలిని శనివారం స్థానిక క్లబ్ కాకతీయ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా బాబూగౌడ మాట్లాడుతూ తాలూకా తెలుగు ప్రజలతో తమ కుటుంబానికి 30 ఏళ్లుగా చక్కని సంబంధాలు ఉన్నాయన్నారు. తాను చిన్నప్పుడు ఆంధ్రాలోనే చదివినట్లు చెప్పారు. సుడాలో రెండేళ్లుగా పాలక మండలి లేనందున అనేక పనులు ఆగిపోయాయన్నారు. ఇకపై వాటిని చురుగ్గా చేస్తామని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్లబ్ కాకతీయ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కమ్మ సమాజం సింధనూరులో ఏ కార్యం తలపెట్టినా పదిమంది మేలుకోరేలా ఉంటుందన్నారు. కల్యాణ మండపం, క్లబ్ కాకతీయ, బ్యాంకు, సైనిక్ విద్యా సంస్థ తదితరాలు ప్రజలందరికీ సేవలందిస్తున్నాయని గుర్తుచేశారు. అనంతరం సుడా పాలక మండలి సభ్యులు నరేంద్రనాథ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఖాజీ మల్లిక్, మమత మౌలప్పను సత్కరించారు.

గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ

చెళ్లకెర తాలూకా జోడిచిక్కేనహళ్లి గ్రామ శివారులో టెంట్లు వేసుకొని ఉంటున్న మహారాష్ట్రకు చెందిన సంచారి కుటుంబాలను శనివారం తాలూకా ఆరోగ్య శిక్షణాధికారి మూగప్ప, ఆరోగ్య సురక్షత అధికారి, ఆశ కార్యకర్తలు పలకరించారు. ఆ కుటుంబాల్లోని గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం అవసరమైన మందు బిల్లలు అందజేశారు. పురిటినొప్పులు వచ్చిన వెంటనే 108 అంబులెన్సుకు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాలని కోరారు. **- న్యూస్‌టుడే, చెళ్లకెర (చిత్రదుర్గం)**

మాతృభాషపై నిర్లక్ష్యం తగదు

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ద్విభాష విధానాన్ని తేవడాన్ని ఖండిస్తూ కరవే ప్రతినిధులు శనివారం బళ్లారి నగరంలో ధర్నా చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీసీ కార్యాలయం అధికారికి అందజేశారు. మాతృభాషను కాపాడుతూ ఆంగ్లం నేర్చుకోవాలని, కన్నడను నిర్లక్ష్యం చేస్తూ పరభాషలను విద్యార్థులపై రుద్దడం సరికాదన్నారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, సాహిత్యంపై మక్కువ పెంచాలన్నారు. ధర్నాలో కరవే జిల్లాధ్యక్షుడు రాజశేఖర్, సభ్యులు అంగడి శంక్రప్ప, శివకుమార్, తిప్పారెడ్డి, రాజు, ఆనందగౌడ, సోమశేఖర్, బసవరాజ, గెణెకెహాళ్ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, బళ్లారి**

తొలి ఏకాదశికి సర్వం సిద్ధం

పూజలకు సిద్ధమైన పాండురంగ ఆలయం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బళ్లారి నగర పరిధి కమింగు రోడ్డులోని రుక్మాబాయి, పాండురంగస్వామి ఆలయంలో తొలి ఏకాదశికి సర్వం సిద్ధం చేశామని ఆలయ ధర్మకర్త వెంకోబరావు తెలిపారు. ఆదివారం ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకం, తులసి అర్చన తదితర పూజలు జరుగుతాయన్నారు. పదివేలమంది భక్తులు స్వామిని దర్శించుకునేలా సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ఉదయం నుంచి అఖండ భజనలు, కీర్తనల ఆలాపన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సోమవారం సత్యనారాయణ పూజ, ద్వాదశి పారాయణం, భక్తులకు అన్నసంతర్పణ చేస్తామన్నారు. ధార్మిక కార్యక్రమాల్లో భక్తులు, నగరప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

వేతనాల చెల్లింపునకు వినతి

కంప్లి, న్యూస్‌టుడే: ఆరు నెలల వేతనాలు చెల్లించాలంటూ నరేగా ఉద్యోగులు కంప్లిలో తాలూకా పంచాయతీ అధికారి శ్రీకుమార్, నరేగా సహాయ నిర్దేశకుడు మల్లనగౌడకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం జిల్లా సంఘటనా కార్యదర్శి హెచ్.హనుమేశ్ మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పిల్లల చదువు, ఆరోగ్యం దృష్ట్యా వెంటనే జీతాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో 7వ తేదీ నుంచి విధులను బహిష్కరించి నిరవధిక ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్, సభ్యులు బి.సిద్ధేశ్వర్, తిప్పేశ్, పంపాపతి, శిల్ప, ఐశ్వర్య తదితరులున్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

5-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.01	1590.8
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	72,931	19,201
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	64,702	295
నీటి నిల్వ (టి.ఎం.సి)	76.514	11.714

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఉపాధ్యాయుడి అవతారమెత్తిన జడ్పీ సీఈఓ

కురుగోడు తాలూకా పర్యటనలో భాగంగా జడ్పీ సీఈఓ మహమ్మద్ హ్యారీష్ సుమైర్ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, కొద్దిసేపు ఉపాధ్యాయుడి అవతారమెత్తారు. విద్యార్థులను పలు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ప్రాథమిక దశలోనే పిల్లలకు చదువుతో గట్టి పునాది వేస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కల్యాణ కర్ణాటక అభివృద్ధి మండలి నిర్మించిన తరగతి గదులను పరిశీలించారు. ఇస్కాన్ నుంచి వచ్చిన మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. ఆయన వెంట టీపీ ఈవో నిర్మల, క్షేత్ర విద్యాశాఖాధికారి హెచ్.ఎం.సిద్ధలింగమూర్తి, ముఖ్యగురువు లక్ష్మీ, సీఆర్‌పీ అధ్యక్షుడు జడేశ్, ఉపాధ్యాయుడు రాజశేఖరయ్య ఉన్నారు. **- న్యూస్‌టుడే, కురుగోడు (బళ్లారి)**

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యశవంత్‌రాజ్ నాగిరెడ్డి, సురేష్‌బాబు, గోపాలకృష్ణ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: వ్యాపారులు కచ్చితంగా జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని, దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని బళ్లారి వాణిజ్య, పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు యశవంత్‌రాజ్ నాగిరెడ్డి అన్నారు. బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థ, చేతన్ బిజినెస్ స్కూల్ కలిసి శనివారం సంస్థ సభా భవనంలో జీఎస్టీపై ఏర్పాటు చేసిన అవగాహన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం పన్ను చెల్లింపు, వసూళ్లలోనూ జీఎస్టీ అమలు చేసిందన్నారు. నిరంతరం మార్పులు జరుగుతున్నందున వ్యాపారులు, వినియోగదారులు అవగాహన పెంచుకోవాలన్నారు. అధికారి గోపాలకృష్ణ జీఎస్టీ గురించి వివరించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ, దొడ్డనగౌడ, గౌరవ కార్యదర్శి సురేష్‌బాబు, మాజీ అధ్యక్షుడు మహారుద్రగౌడ, సహాయ కార్యదర్శి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

అన్ని ప్రాంతాలూ సమానమే

ఉప ముఖ్యమంత్రి డీకే స్పష్టత

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : తనకు కుణిగల్‌తో పాటు తుమకూరు జిల్లాలోని అన్ని తాలూకాలూ ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. అన్ని తాలూకాలకు తాగు, సాగు నీరు ఇచ్చేందుకు ఎత్తిన హొళె ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని చెప్పారు. హేమావతి లింక్ కెనాల్‌కు సంబంధించి జిల్లాకు చెందిన నేతలు, రైతులు ధర్నా చేయవలసిన అవసరం లేదన్నారు. భారతీయ విజ్ఞాన సంస్థ నిపుణులతో కలిసి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీటిని అందించేందుకు ఉన్న అన్ని మార్గాలపై చర్యలు తీసుకుంటున్నామని తనను కలుసుకున్న విలేకరులకు తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలకే పెద్దపీట

సమావేశ మందిరం వెలుపల నిర్మలానందనాథ స్వామి, డాక్టర్ సుధాకర్, అశ్వత్థనారాయణ, ఎస్టీ సోమశేఖర్, సతీశ్‌రెడ్డి, అమెరికా ఒక్కలిగర సంఘం సభ్యులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఉద్యోగం, ఉపాధి కోసం సప్త సముద్రాలు దాటి వచ్చినా సంస్కృతి, సంప్రదాయాలను ఏనాడు వీడవద్దని ఒక్కలిగర సంఘం సభ్యులకు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి పిలుపునిచ్చారు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం స్యాన్‌హోసే నగరంలో 18వ విశ్వ ఒక్కలిగర మహాసమ్మేళనాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉందని, కన్నడిగులు అనుసరించే సంప్రదాయాలకు ప్రాధాన్యం మరువరాదని చెప్పారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఒక్కలిగ సముదాయం ప్రతినిధులను ఒక్కతాటిపైకి తీసుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు. సోమవారం వరకు సమ్మేళనాలు కొనసాగుతాయని నిర్వాహక ప్రతినిధి ధనుంజయ తెలిపారు. మాజీ మంత్రులు డాక్టర్ కె.సుధాకర్, డాక్టర్ అశ్వత్థనారాయణ, ఎస్టీ సోమశేఖర్, ఎమ్మెల్యేలు గుబ్బి శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ పుట్టణ్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్యాన్‌హోసే నగరంలో డొల్లుకుణిత, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో సభ్యులు సాంస్కృతిక జాతాను నిర్వహించారు.

కళాబృందాల ఊరేగింపులో కన్నడిగులు

వేదికపై నేతలు, సభ్యులతో నిర్మలానందనాథ స్వామి

ఆర్‌ఎస్‌ఎస్‌పై మళ్లీ ప్రియాంక్ ఖర్గే ధ్వజం

కలబురగి, న్యూస్‌టుడే : కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధాన్ని విధిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పునరుద్ఘాటించారు. గత పదేళ్లలో ఆర్‌ఎస్‌ఎస్ చేసిన ఒక పది మంచి పనులు ఏమిటో చెప్పాలని ఆయన శనివారం కలబురగిలో నిలదీశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ చలవాది నారాయణ స్వామికి ఆర్‌ఎస్‌ఎస్, భాజపా సిద్ధాంతాలు ఏమీ తెలియకుండానే నన్ను విమర్శించడం శోచనీయమన్నారు. మహిళా సాధికారతకు, పౌర సమాజానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చేసిన మేలు ఏమిటో ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

N.L.M. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్ళ, T.M.R. ప్రాజెక్ట్స్, N.H.C.S. నేషనల్ హార్టికల్చర్, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, P.M.&G.P., వి.ఎమ్.ఇ.జి.పి. ప్రాజెక్ట్స్, కన్సల్టన్సీ సబ్సిడీ. సంప్ర: 88865 99959, 98491 61889.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, పెదకాకాని, నల్లపాడు, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మడబడును, జనవైకల్య ప్లాట్లు మా ప్రత్యేకత. 93999 55545.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేకి ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 88774 58888.

WANTED

అనంతపురంలో బళ్లారి రోడ్డులో ఉన్న అగ్రిగోల్డ్ లేఅవుట్‌లో ప్లాట్ కావలెను. సంప్రదించండి: 9052381137, 9945090220

JOBS

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. - వ. - జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. 95420 47788, 82475 00792.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు కనుక అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటన ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేసినదా డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అనైతిక చెల్లింపుల చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలకు జి.ఎస్.టి. 5% వర్తించబడును

అటవీ అధికారులపై వేటుకు సిఫార్సు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్ట సమీపంలో ఐదు పులల అసహజ మరణాలకు సంబంధించి డీసీఎఫ్ చక్రపాణి, మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేయాలని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే సిఫార్సు చేశారు. ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్న గార్డులకు వేతనం చెల్లించాలని మార్చిలోనే నిధులు విడుదల చేసినా, జూన్ మూడో వారం వరకు వాటిని చెల్లించకుండా చక్రపాణి తన ఖాతాలోనే ఉంచుకున్నారు. దీంతో జూన్ 23న సిబ్బంది ధర్నాకు దిగారు. ఆ సమయంలోనే నిందితులు విషాహారం పెట్టడం, పులిదాడిలో మరణించిన ఆవు శరీరంపై విషం వేశారు. వాటిని తినే పులులు మరణించాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని వారిని సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

'ప్రాథమిక'ంగా ఆంగ్ల బోధన

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటకలోని 4,134 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో తరగతులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పాఠశాలల్లో కన్నడ మాధ్యమంతో పాటు ఆంగ్ల మాధ్యమంలో తరగతులను నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ 2025-26 విద్యా సంవత్సరం నుంచే ఆంగ్ల మాధ్యమ బోధన చేపడతామని ఆయన వెల్లడించారు.

అడ్డగోలు వాట్సప్ సందేశాలు

మంగళూరు, న్యూస్‌టుడే : అనుమతి లేకుండా వాట్సప్‌లో నిరసన సందేశాలు పంపిన ఆరోపణలపై సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) నేత అశ్రఫ్ తలపాడి, అతని మరో ఇద్దరు అనుచరులను మంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. గత మే 27న బంట్వాళ గ్రామీణ ఠాణా స్టేషన్ పరిధిలో కుర్యాల్ గ్రామంలో క్రికెట్ ఆడే సమయంలో అబ్దుల్ రెహమాన్ (32) అనే వ్యక్తిని, మరో ఘటనలో క్రికెట్ ఆడుతూ పాకిస్థాన్‌కు మద్దతుగా నినాదాలు చేశాడని అశ్రఫ్ (24) అనే యువకుడిని కొట్టి హత్య చేశారు. ఈ ఘటనలను ఖండిస్తూ ధర్నా, నిరసన ప్రదర్శన, సభలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని అబ్దుల్ రెహమాన్ కోరగా, పోలీసులు అందుకు నిరాకరించారు. వాట్సప్ ద్వారా బంట్వాళ గ్రామీణ ప్రాంతంలో సభలను నిర్వహిద్దామని తమ సభ్యులు, ముస్లిం యువకులకు సందేశాలు పంపిస్తున్న ఆరోపణలపై అతడిని, అతని అనుచరులను అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

రాత్రంతా వరదనీటిలోనే..

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మండ్య, న్యూస్‌టుడే : బెంగళూరులో న్యాయ విద్యను అభ్యసిస్తున్న ఎలక్ట్రానిక్‌సిటీ నివాసి పవిత్ర (19) కావేరి నదిలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. శ్రీరంగపట్టణ తాలూకా హంగరహళ్లి వద్ద నదిలో దూకిన ఆమె సుమారు ఐదు కి.మీ. కొట్టుకుపోయింది. చివరి క్షణంలో ప్రాణాలు కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నంలో నది ఒడ్డున సగం మునిగిన చెట్టు కొమ్మ చేతికి చిక్కింది. గురువారం రాత్రంతా ఆ కొమ్మపైనే ఆమె గడిపింది. స్థానికులు ఆమెను గుర్తించి అరకెరె ఠాణా పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపకదళ సిబ్బంది సహకారంతో ఆమెను రక్షించారు. ఆత్మహత్యకు కారణాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.

గుండెపోటుతో జీపీ సభ్యుడి మృతి

హాసన, న్యూస్‌టుడే : ఆలూరు తాలూకా కల్లారి గ్రామానికి చెందిన సంతోశ్ కారగోడు (41) అనే గ్రామ పంచాయతీ సభ్యుడు గుండెపోటుతో మరణించారు. భోజనం చేసి ఆలస్యంగా నిద్రపోయిన ఆయన శుక్రవారం ఉదయం తిరిగి లేవలేదు. హాసనలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా, ఆయన అప్పటికే మరణించారని ధ్రువీకరించారు. గతంలో ఆయనకు ఒకసారి గుండెపోటు వచ్చిందని, ఔషధాలు వినియోగిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మరణంతో హాసన జిల్లాలో గత ఆరు వారాల్లో గుండెపోటుతో మరణించిన వారి సంఖ్య 40కు చేరుకుంది.

'కసాప'లో అక్రమాలపై విచారణకు ఆదేశం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : కన్నడ సాహిత్య పరిషత్తులో నిధుల దుర్వినియోగానికి సంబంధించి అధ్యక్షుడ మహేశ్ జోషిని విచారణ చేసేందుకు ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. బెంగళూరు నగర జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పి.శశిధర్‌ను విచారణ అధికారిగా ప్రభుత్వం నియమించింది. నిబంధనలు ఉల్లంఘించి వాహనాల కొనుగోలు, విక్రయం, మండ్యలో నిర్వహించిన అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనాల్లో నిధులను పక్కదారి పట్టించిన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. విచారణ పూర్తి చేసి 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం తన ఆదేశాల్లో పేర్కొంది.

శరణ్ పంప్‌వెల్‌పై కేసు

ఉడుపి, న్యూస్‌టుడే : కుంజాలులో మతాల మధ్య చిచ్చుపెట్టేలా రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై వీహెచ్‌పీ నాయకుడు శరణ్ పంప్‌వెల్‌పై ఉడుపి నగర ఠాణా పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకున్నారు.

రూ.13 వేల కోట్లు ఎక్కడ?

కలబురగి, న్యూస్‌టుడే : కల్యాణ కర్ణాటక అభివృద్ధికి రూ.13 వేల కోట్లు విడుదల చేశామని రాష్ట్ర ప్రభుత్వం అబద్ధం చెబుతోందని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి ఆరోపించారు. కలబురగి జిల్లా జనతాదళ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఎక్కడా జరగడం లేదని, కేవలం శంకుస్థాపన ఫలకాలు మాత్రమే కనిపిస్తున్నాయని ఆరోపించారు. నిధుల విడుదల, చేసిన ఖర్చు వివరాలతో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సొరంగ ప్రయాణం కలిసొచ్చేనా?

నగర సంచార రద్దీ తీవ్రరూపం

రాజధాని నగర సంచార రద్దీ నియంత్రణకు ప్రతిపాదిత సొరంగ మార్గం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా పరిశీలిస్తే వాహన సంచార రద్దీలో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా.. అంతర్జాతీయ స్థాయిలో ఆరో స్థానాన్ని దక్కించుకుని దయనీయ పరిస్థితిని చాటుకోవడం పాలకులకు మింగుడుపడని అంశం. ఈ పరిస్థితిని కొంతలో కొంతైనా అదుపులోకి తీసుకురావడానికి అనేకానేక ప్రణాళికలు తెరపైకి వస్తున్నాయి. నగర సంచార రద్దీ సమస్య మరింత జటిలంగా మారుతోందని నగర పాలన నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ నగరాల సంచార రద్దీ సమస్యలపై లండన్‌కు చెందిన టామ్ టామ్ సంస్థ నిర్వహించిన ఓ అధ్యయనం.. బెంగళూరు సమస్య తీవ్రతను చాటుతోంది. ఐటీ, బీటీ నగరంగా విస్తరించిన ఉద్యాననగరికి చక్కని సంచార వ్యవస్థ సమకూర్చడమే లక్ష్యంగా తాజా ప్రభుత్వ పాలనలో సొరంగ మార్గాల నిర్మాణాంశం తెరపైకి వచ్చింది. నగర వ్యాప్తంగా 49 కిలోమీటర్ల సొరంగ మార్గం పూర్తి చేస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల ప్రకటించారు. నిజానికి ఇదంత మంచి పథకం కాదని సంచార రవాణా నిపుణుడు శ్రీధరన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజారవాణా వ్యవస్థ బలోపేతం చేయడమే నేటి సమస్యకు పరిష్కారమార్గమని సూచిస్తున్నారు. తొలిదశలో హెబ్బాళ్ నుంచి జేసీనగర వరకు 19 కిలోమీటర్ల సొరంగ మార్గ నిర్మాణానికి అంతర్జాతీయ స్థాయిలో టెండర్లను ఇప్పటికే ఆహ్వానించారు. కిలోమీటరు సొరంగ మార్గం నిర్మాణానికి రూ. 490 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించారు.

చీకటిపడితే.. వలయ వర్తుల మార్గంలో రాకపోకలు చాలా కష్టం

సిటీ సెంట్రల్ విభాగం ట్రాఫిక్‌లో చిక్కుకుంటే ఇక అంతే సంగతులు

● ప్రస్తుత గణాంకాల ప్రకారం నగరంలో గంటకు 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించే వీలుందా.. ఇదివరకు ఈ సంఖ్య 14 కిలోమీటర్ల స్థాయిలో ఆగిపోవడం గమనార్హం. వారాంతాల్లో పది కిలోమీటర్ల ప్రయాణానికి 46 నిమిషాలు తీసుకుంటుండగా.. సాయంత్రం పది కిలోమీటర్ల దూరం అధిగమించడానికి 54 నిమిషాలు వెచ్చించాల్సిందే. సాధారణ పరిస్థితుల్లో ఈ దూరాన్ని 24 నిమిషాల్లో చేరుకోవచ్చు. ప్రస్తుతం నగరంలో 1.39 కోట్ల వాహనాలు ఉన్నాయి. అందులో ద్విచక్రవాహనాల సంఖ్య 65 లక్షలకు పైగా ఉన్నాయి. రోజుకు రెండువేల వాహనాలు కొత్తగా వీధుల్లోకి వస్తున్నాయి. సంచార రద్దీ నియంత్రణకు సొరంగ మార్గమే పరిష్కారమన్న అభిప్రాయం పాలకుల్లో నెలకొంది. రెండేళ్ల నుంచి సొరంగ మార్గాన్ని పాలకులు ప్రస్తావిస్తున్నా నేటి వరకు కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం.

'మెట్రో' విస్తరించాలంటూ ధర్నా

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో అధికారులు ఎల్లో లైన్‌లో రైలు సేవలు ఎందుకు ప్రారంభించలేదని ఎంపీ తేజస్వి సూర్య ప్రశ్నించారు. లాల్‌బాగ్ తూర్పు ద్వారం వద్ద పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల ప్రతినిధులతో కలిసి శనివారం ఆయన ధర్నాకు దిగారు. ఎల్లో లైన్ కోసం అనుమతులు, నిధులు ఇప్పించడంతో పాటు, భూసేకరణకు కూడా సహకరించినా, ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. బెంగళూరులో మెట్రోను పూర్తి చేయకుండా తుమకూరుకు రైలు నడుపుతామని చెప్పడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మౌలిక సదుపాయాలను కల్పించకుండానే సొరంగ మార్గం ఏర్పాటు, డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభిస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. భాజపా నేతల ధర్నా నేపథ్యంలో.. ఆగస్టు 15 నాటికి ఈ మార్గంలో రైలు ప్రారంభిస్తామని బీఎంఆర్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వరరావు వెల్లడించారు.

ఎల్లో మార్గంలో మెట్రో రైలు నడపాలని లాల్‌బాగ్ తూర్పు ద్వారం వద్ద ధర్నాలో తేజస్వి సూర్య, ఇతర భాజపా నేతలు, కార్యకర్తలు

వంటింట్లో సిలిండర్ పేలుడు

మైసూరు, న్యూస్‌టుడే : హుణసూరు తాలూకా వడ్డరగుడి గ్రామంలో శుక్రవారం రాత్రి ఒక నివాసంలో సిలిండర్ పేలింది. ఇంట్లో ఉన్న అత్తా కోడళ్లు ఈరమ్మ, శాంతల అనే వారు చిన్నపాటి గాయాలతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. కొత్తగా ఇంటిని నిర్మించేందుకు బ్యాంకు నుంచి తెచ్చుకున్న రూ.3 లక్షల నగదు, ఇంట్లో ఉన్న 60 గ్రాముల ఆభరణాలు, పీఠోపకరణాలతో సహా మంటల్లో చిక్కాయి. శాంతల ఆశా కార్యకర్తగా పని చేస్తోంది. వంటకు సిద్ధం చేస్తున్న సమయంలో సిలిండర్ పేలిపోయింది. అగ్నిమాపకదళ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. హుణసూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రాయచూరు 'థర్మల్'లో స్తంభించిన విద్యుదుత్పాదన

రాయచూరు శివార్లలోని థర్మల్ విద్యుత్తు కేంద్రం

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో స్థాపించిన తొలి, కర్ణాటకలో అతి పెద్ద శాఖోత్పన్న రాయచూరు తాప (థర్మల్) కేంద్రంలో యూనిట్లన్నీ స్తంభించాయి. ఈ ఏడాది వేసవి ఆరంభంలో కొన్ని రోజులు ఏడింటిలో ఉత్పాదన నిలిపివేశారు. ఎనిమిది మాత్రమే పనిచేశాయి. శనివారం మొత్తం పడకేశాయి. బంకర్‌లో సమస్య కారణంగా తొలి యూనిట్‌లో 2022 నుంచి నిర్వహణ పనులు కొనసాగుతున్నందున ఉత్పాదన శూన్యంగా నమోదవుతోంది. వార్షిక మరమ్మతుల కారణంగా ఏడో యూనిట్‌లో ఉత్పత్తి జరగడం లేదు. బాయిలర్ ట్యూబ్‌లో రంధ్రం ఏర్పడటంతో ఎనిమిదో యూనిట్‌లో ఉత్పాదన ఆగిపోయింది. వర్షాలు కురుస్తున్నందున నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గృహ విద్యుత్తు వినియోగం తగ్గింది. వేసవిలో నిత్యం 17 వేల మెగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ప్రస్తుతం మూడో వంతు వాడకం లేదు. జల విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పాదన పుంజుకోవడం, సౌర, పవన విద్యుదుత్పాదన పెరగడం, కేంద్ర గ్రిడ్ నుంచి సరఫరా అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర అవసరాలు తీరుతున్నాయి. అధిక వ్యయం అయ్యే బొగ్గు ఆధారిత ఉత్పాదనకు విరామం ఇచ్చారు. ఎనిమిదో యూనిట్‌లో 250 మెగావాట్లు, మిగిలిన యూనిట్లలో 210 మెగావాట్ల చొప్పున లక్ష్యంగా ఉంది. జిందాల్లో 1460 మెగావాట్లు (మొత్తం నాలుగు యూనిట్లు), ఉడుపిలో 1200 మెగావాట్లు (రెండు యూనిట్లు) తాత్కాలికంగా మూతపడ్డాయి.

● బళ్లారి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో మొత్తం యూనిట్లు పనిచేయడం విశేషం. 1700 మెగావాట్ల తయారీకి గానూ 1152 మెగావాట్ల ఉత్పత్తి అవుతోంది. యరమరాస్ థర్మల్ కేంద్రం (వైటీపీఎస్, రాయచూరు)లోని రెండు యూనిట్లలో మొదటిది పడకేసింది. 1600 మెగావాట్ల సామర్థ్యానికి బదులుగా 509 మెగావాట్ల తయారీ జరుగుతోంది. ప్రతి రోజు ఐదు కేంద్రాల ద్వారా 7680 మెగావాట్ల ఉత్పాదన కావాల్సి ఉండగా... 1661 మెగావాట్లు సాధ్యమవుతోంది. మూడు కేంద్రాలు మరమ్మతులకు గురవడంతో 6019 మెగావాట్లను కర్ణాటక విద్యుత్తు నిగమ కోల్పోయింది.

టాపర్లకు సత్కార దండ

టాపర్లను అభినందిస్తున్న ముఖ్యమంత్రి

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : తాజాగా ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ (ఐఐటీ) పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు పొందిన కర్ణాటక విద్యార్థులు శశాంక్, వేదాంత్ హెచ్ లక్డేలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బెంగళూరులో శుక్రవారం రాత్రి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఎక్కువ విద్యా విజయాలను సాధించి, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఆశీస్సులు అందజేశారు. పలువురు విద్యారంగ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పుత్రుడి వేధింపులతో దయా మరణానికి విన్నపం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తన కుమారుడు, కోడలు వేధింపులు తాళలేకపోతున్నానని తాను దయామరణాన్ని పొందేందుకు అవకాశం ఇవ్వాలని రామయ్య (70) అనే వృద్ధుడు తుమకూరు జిల్లాధికారి కార్యాలయానికి వచ్చారు. కుమారుడు రంగస్వామి, కోడలు గౌరమ్మ తన ఆస్తి, నగదు తీసుకుని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని ఆయన ఆక్రోశించారు. మూడు నెలల కిందట భార్య మరణించిన అనంతరం వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు. తనకు న్యాయం చేయాలని, లేదంటే దయామరణానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ జిల్లాధికారి కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు.

భోజనం చేస్తూ.. గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శుక్రవారం రాత్రి.. భోజనం చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురైన లారీ డ్రైవరు సగీర్ అహ్మద్ (45)ను చికిత్సకు తరలించేలోగా మరణించారు. గత కొద్ది రోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చిక్కమగళూరులో ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆలస్యంగా విమానం టేకాఫ్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి దిల్లీకి వెళ్లవలసిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ2414 ఈ నెల 4న ఆలస్యంగా టేకాఫ్ అయినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఆలస్యంగా వెలుగు చూసిన వివరాల ప్రకారం.. టేకాఫ్‌కు కొంత సమయం ముందుగా అందులోని ఓ పైలెట్ అనారోగ్యానికి గురై కాక్‌పిట్‌లో పడిపోయారు. ఆయనను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

కళాశాల పక్కనే పాడుపని

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : విద్యానగర ఠాణా పరిధి పారిజాత రెసిడెన్సీలో జరుగుతున్న పడుపు వృత్తిని సీసీబీ పోలీసులు ఛేదించారు. లాడ్జ్‌లో రహస్య గదిలో యువతులను దాచి ఉంచుతున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. స్నానాల గదిలోని రహస్య అర నుంచి యువతులు మరో గదిలోకి వెళ్లి దాక్కునేందుకు అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. పది మంది యువతులు, ఏడుగురు విటులను శుక్రవారం రాత్రి బంధించారు. లాడ్జ్‌కు సమీపంలోనే కళాశాల ఉంది. కళాశాల యువత లాడ్జ్‌కు వచ్చి వెళుతున్నట్లు సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	95
క్యారెట్-	105
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	55
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

మాధవికి 'నంజుండరావు పురస్కారం'

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ప్రముఖ సీనియరు కళాకారిణి మాధవి పారేఖ్‌కు బెంగళూరులోని ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో ఎంఎస్ నంజుండరావు జాతీయ పురస్కారాన్ని శనివారం ప్రదానం చేశారు. భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్, చిత్రకళా పరిషత్తు అధ్యక్షుడు బీఎల్ శంకర్‌తో పాటు సీనియరు కళాకారులు, పరిషత్తు ప్రతినిధులు పీఎస్ కుమార్, ఎస్ఎన్ అగర్వాల్ ఆమెను ఘనంగా సత్కరించారు. మాధవి గీచిన వందలాది చిత్రాలు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల జానపద శైలిని, వారి జీవన విధానాలను కళ్లముందుకు తీసుకువస్తాయని పాటిల్ ప్రశంసించారు.

మాధవి పారేఖ్‌ను సత్కరిస్తున్న శంకర్, ఎంబీ పాటిల్ తదితరులు

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

కార్మిక నేతలతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య, రామలింగారెడ్డి

శివాజీనగర, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు బకాయిలు ఉంచుకోలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. గత ప్రభుత్వం మిగిల్చిన బకాయిలు, జీత భత్యాలను తాము దశల వారీగా చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘాలతో భేటీ అయ్యారు. వారు అందించిన వినతి పత్రాన్ని తీసుకుని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సమ్మెకు వెళ్లవద్దని సీఎం సూచించారు.

కెనరాబ్యాంకు ఆధ్వర్యంలో వనమహోత్సవం

చిత్రదుర్గం : కెనరాబ్యాంకు 120వ సంస్థాపన దినోత్సవం సందర్భంగా కళాశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటుతున్నట్లు లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం ఇక్కడ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. 1906 జులై నెలలో మంగళూరులో ప్రారంభమైన కెనరా బ్యాంకు నేడు రూ. 25 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానాచార్యులు కరియప్ప, అధ్యాపకులు గంగాధర్, బసవరాజ్, బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్, మూకప్ప, కొట్రేశప్ప పాల్గొన్నారు.

మొక్కలను నాటుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర, తదితరులు

హో సూ రు క బు ర్లు

నవ దంపతులకు ప్రభుత్వ సాయం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు పట్టణ మధ్యలో భద్రగిరి కొండమీద వెలిసిన చంద్రచేడేశ్వరస్వామి ఆలయంలో ప్రభుత్వ ఆదేశం మేరకు పేద కుటుంబాలకు చెందిన వధూవరులకు వివాహం జరిపించారు. కుటుంబ నిర్వహణకు అవసరమైన వస్తువులను దేవదాయ శాఖ అధికారులు నవ దంపతులను అందజేశారు. పాత్రలు, పడకలు, వంట సామాన్లు, దుస్తులు అందజేశారు. దేవదాయశాఖ అధికారులు స్వామిదురై, శక్తి, అశి తదితరులు పాల్గొన్నారు.

నవ దంపతులకు సామగ్రి అందిస్తున్న ప్రముఖులు

భాజపా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని అలసనత్తం గ్రామంలో భాజపా జిల్లా అధ్యక్షుడు నారాయణ్ నేతృత్వంలో మొక్కలు పంపిణీ చేశారు. మాజీ అధ్యక్షుడు మునిరాజు, మహిళ విభాగం బాగలూరు శ్వేత, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల పంపిణీలో భాజపా నాయకులు

నాగుల విగ్రహాలకు శాంతి పూజలు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరుకు చెందిన విశ్రాంత అధికారి రాజశేఖర్ విశ్వశాంతి కోసం హోసూరు సమీపం దక్షిణ పినాకినీ నదీ తీరం బెళత్తూరు గ్రామంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవనాగుల విగ్రహాలను ప్రతిష్ఠించడానికి చర్యలు చేపట్టారు. ఆధ్యాత్మిక వేద పండితుల సలహాల మేరకు సుబ్రహ్మణ్య స్వామి సమేత నవనాగుల విగ్రహ ప్రతిష్ఠ ఈ నెల 30న నిర్వహించడానికి ముహూర్తం నిర్ణయించారు. శనివారం విగ్రహాలకు శాంతి పూజలు చేశారు. పూజల్లో దాత, విశ్రాంత అధికారి రాజశేఖర్ కుటుంబీకులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

నవనాగుల విగ్రహాలను పూజిస్తున్న రాజశేఖర్ కుటుంబ సభ్యులు

అనుమతి లేని కట్టడాల కూల్చివేత షురూ

ఏఈసీఎస్ లేఅవుట్‌లో పైఅంతస్తును కూల్చివేస్తున్న కార్మికులు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : అనుమతించిన ప్లాన్‌ను ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై పాలికె అధికారులు దృష్టి సారించారు. అలాంటి కట్టడాలను గుర్తించి కూల్చివేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తున్న కట్టడాల వల్ల పాలికె ఆదాయానికి గండిపడుతున్న విషయాన్ని గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పాలికె, రెవెన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన కట్టడాలను గుర్తించడం ప్రారంభించారు. నగరంలోని మారతహళ్లి-ఏఈసీఎస్ లేఅవుట్‌లో నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలను కూల్చడం ప్రారంభించారు. గట్టి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. ఆ ప్రాంతంలో బహుళ అంతస్తులపై నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన ఆరుకట్టడాలను గుర్తించి ఉన్నతాధికారులు సమక్షంలో కార్మికులు కూల్చివేయడం ప్రారంభించారు. వైట్‌ఫీల్డ్, కుందనహళ్లి, మారతహళ్లి, సర్జాపుర, మడివాళ, కోరమంగల, బీటీఎం లేఅవుట్, బెళ్లందూరు తదితర ప్రాంతాల్లో సర్వేలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండు, మూడు అంతస్తులకు పాలికె నుంచి అనుమతులు తీసుకుంటారు. నాలుగు, ఐదు అంతస్తులను నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తారు. అక్రమంగా నిర్మించిన రెండు అంతస్తుల్లో నివశించే కుటుంబ సభ్యులు వినియోగించే తాగునీరు, విద్యుత్తు వినియోగంతో పాటు వాహనాలు పార్కింగ్, బయట రహదారిలో వాహనాలు రాకపోకలు చెత్త సేకరణ తదితర అంశాలను పాలికె అధికారులు లెక్కించి నిర్మాణ అనుమతులు ఇచ్చే ముందు నిర్ణిత ఫీజు నిర్ణయించి వసూలు చేయాలి. అధిక ఫీజులు తప్పించుకునేందుకు భవన నిర్మాణ యజమానులు అధికారులు కన్నుకప్పి అదనపు అనుమతులు తీసుకోకుండా కట్టడాలను నిర్మిస్తున్నారు. అలాంటి కట్టడాలను గుర్తించి కూల్చివేస్తున్నామని పాలికె అధికారులు వెల్లడించారు.

అధికారుల పర్యవేక్షణలో కట్టడాన్ని తొలగిస్తున్న కార్మికులు

ఏకైక ఆశాకిరణం ఆమ్ ఆద్మీ పార్టీ

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : దేశంలో సామాన్యులకు ఏకైక ఆశాకిరణం ఆమ్‌ఆద్మీ పార్టీ ఒక్కటేనని దిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆతిషి సింగ్ పేర్కొన్నారు. గత పదేళ్లలో దిల్లీ, పంజాబ్‌లలో పారదర్శకమైన పాలనను అందించామన్నారు. ప్రభుత్వ పాలన తెలిసినప్పుడే ప్రజాదరణను పొందవచ్చని తెలిపారు. ఆప్ కర్ణాటక ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి ఆమె సత్కారాన్ని అందుకుని మాట్లాడారు. సామాన్యులు కూడా ముఖ్యమంత్రి కావచ్చనేందుకు తానే ఉదాహరణ అన్నారు. రాజకీయాల్లో మార్పు అత్యవసరమని, కర్ణాటకలో యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు, సీనియర్ నాయకులు పృథ్వీరెడ్డి, సంచిత్ సెహ్వాని, ప్రకాశ్ నెడుంగడి, జగదీశ్ సదం తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆతిషి, తదితరులను సత్కరిస్తున్న ఆప్ నేతలు

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య బీమా

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగర పరిశుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య బీమా పథకం అమలు చేస్తామని పాలికె పరిపాలనాధికారి తుషార్‌గిరినాథ్ తెలిపారు. శనివారం ఇక్కడ పాలికె కార్యాలయంలో పాలికె, బీఎంఆర్‌సీసీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. 18 వేల మంది కార్మికులు నగర శుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం ప్రధానమన్నారు. అందు కోసం ప్రత్యేక వైద్య బీమా పథకాన్ని సిద్ధం చేసి అమలు చేస్తామన్నారు. అందుకు బీఎంఆర్‌సీసీ అధికారులు అంగీకరించినట్లు చెప్పారు. పనిచేసే కార్మికుడు అనారోగ్యం పాలైతే నగరం అనారోగ్యం పాలవుతుందని తెలిపారు. కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

అధికారుల సమావేశంలో తుషార్‌గిరినాథ్, తదితరులు

'హేమావతి' పథకాన్ని పునఃపరిశీలించాలి

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు జిల్లా ప్రజల జీవనాడి అయిన హేమావతి నీటిని ఎక్స్‌ప్రెస్ లింక్ కెనాల్ మళ్లించడం సాంకేతిక లోపాలతో కూడుకొన్నందున.. మరోసారి పునఃపరిశీలించాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు కేంద్ర రైల్వే, జలశక్తి సహాయక మంత్రి వి. సోమణ్ణ తెలిపారు. తుమకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇతర తాలూకాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుణిగల్ ప్రాంతానికి కేటాయించిన 3.04 టీఎంటీల నీటిని తీసుకుపోవడానికి అభ్యంతరం లేదన్నారు. సాంకేతిక లోపాలతో పైప్‌లైన్ ద్వారా నీటిని తీసుకుపోరాదన్నారు. ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో సమస్యలను ప్రస్తావించామని మంత్రి వివరించారు. రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నందున నిపుణులతో సర్వే చేయించాలని సూచించామన్నారు. తానే స్వయంగా నిపుణులు, అధికారులతో కలిసి పరిశీలిస్తానని డీకే శివకుమార్ చెప్పారన్నారు. తుమకూరు నగరం విస్తరిస్తోందని, హేమావతి నీటి సమస్య ఉత్పన్నం కాకూడదన్నారు. తుమకూరు రూరల్, గుబ్బి, సి.ఎస్.పుర హోబళీలకు ఎంత నీటి అవసరం ఉందనే విషయంపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు సమస్య కాకుండా నిపుణుల కమిటీ నుంచి వాస్తవాలు తీసుకున్నట్లు మంత్రి సోమణ్ణ వివరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సోమణ్ణ

పథకాన్ని రద్దు చేయాలి : ఎమ్మెల్యేలు

హేమావతి ఎక్స్‌ప్రెస్ లింక్ కెనాల్ పథకాన్ని రద్దు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రూరల్ ఎమ్మెల్యే సురేశ్‌గౌడ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తుర్వేకెరె ఎమ్మెల్యే ఎం.టి.కృష్ణప్ప మాట్లాడుతూ లింక్ కెనాల్ జిల్లా ప్రజలకు మరణశాసనం అవుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు గోవిందరాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు హెబ్బాక రవి, దిలీప్‌కుమార్, రంగేగౌడ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను దోచేసిన ఆటో డ్రైవర్

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రైలు దిగి ఆటో ఎక్కిన ఇద్దరు ప్రయాణికులను డ్రైవర్ బెదిరించి రూ.2వేలు నగదు, చరవాణులను దోచుకుని పరారైన సంఘటన శనివారం తెల్లవారుజామున శేషాద్రిపురం పోలీసు ఠాణా పరిధిలో జరిగింది. ఈమేరకు ఉత్తరప్రదేశ్ నివాసి ఆసిఫ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలి

బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే : క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆసరే సేవా కమిటీ అధ్యక్షుడు ఆర్.జయరామిరెడ్డి సూచించారు. ఇక్కడ యశ్వంతపుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, సంచులను ఆయన అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల బోధనలు శ్రద్ధగా విని అవగతం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆనంద్, సునీల్, కుమార్, భరత్‌సింగ్, రాజు, నంజుండయ్య, నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రశాంతంగా పది-3 పరీక్షలు

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలో పదో తరగతి-3 పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు జులై 12 వరకు కొనసాగనున్నాయి. పట్టణంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, శారదా విద్య పీఠం పాఠశాలలో పరీక్షలు జరుగనున్నాయి. తాలూకా వ్యాప్తంగా 678 మంది విద్యార్థులు ప్రథమ భాష పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 162 మంది గైర్హాజరుతో 516 మంది మాత్రమే పరీక్షలు రాశారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, అవకతవకలు జరుగకుండా చర్యలు చేపట్టినట్లు బీఈవో రేణుకమ్మ తెలిపారు.

నలుగురు నిందితుల అరెస్టు

బెంగళూరు (బాణసవాడి) : స్నేహితుడిని నమ్మించి మోసగించారనే ఆరోపణపై నలుగురు నిందితులను చిక్కజాల పోలీసులు అరెస్టు చేశారు. జీవనగర నివాసి చందన్ శ్రీమంతుడు. గత మే ఒకటో తేదీ ఆతడిని మోసగించి నగదు వసూలు చేసేందుకు నిందితులు ప్రయత్నించారని తెలిపారు. ఆతడి మెడలో ఉన్న రూ.3 లక్షల విలువైన బంగారు గొలుసు తీసుకుని మోసగించారని పోలీసులు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

బెంగళూరు (న్యూతిప్పసంద్ర) : వేగంగా సంచరిస్తున్న కె.ఎస్.ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనాన్ని ఢీకొనటంతో నీలసంద్ర నివాసి మహ్మద్ అజర్ (25) అనే డోర్‌డెలివరీ బాయ్ మృతి చెందిన సంఘటన శనివారం ఉప్పారపేట పోలీసు ఠాణా పరిధిలో జరిగింది. తెల్లవారు జామున 4 గంటలకు పాత మైసూరు బ్యాంకు కూడలిలో ఆ సంఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు బోధన పరికరాలు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్ టుడే : యశ్వంతపుర సంత వీధిలోని ప్రభుత్వ మాదిరి ప్రాథమిక పాఠశాలలో 359 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ కావేరి సంస్థ బోధన పరికరాలను పంపిణీ చేసింది. క్లబ్ కావేరి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ జీఎస్ చౌదరి నేతృత్వంలో శారదా మోహన్, కృష్ణమూర్తి, సుధాకర్ శెట్టి, గురు గంగాధర్ తదితరులు విద్యార్థులకు బోధన పరికరాలు, సమవస్త్రాలు అందించారు. క్లబ్ ప్రతినిధులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

ప్రతినిధులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

దాస సాహిత్యాభిమానులను ఆకట్టుకున్న రశ్మీ, రక్షా

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీవ్యాసరాజమఠ సోసలే సుబ్రహ్మణ్య నగరశాఖలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం దాససాహిత్యాభిమానులను ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి నెలమంగలకు చెందిన ఆర్.ఆర్ సోదరీమణులు రశ్మీ, రక్షా హరిదాసుల పదాలను విశిష్ట రీతిలో ఆలపించి సభికుల ప్రశంసలందుకున్నారు. పక్కవాద్యాల్లో ఎం.ఎన్.సత్యనారాయణ, శ్రీనివాస్ అయనందరామయ్య సహకరించారు. కార్యక్రమంలో తితిదే సంచాలకుడు డాక్టర్ పి.భుజంగరావు, ఆలయం ముఖ్యుడు సోసలేప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులను చరవాణులకు దూరంగా ఉంచాలి'

తుమకూరు, న్యూస్‌టుడే : చరవాణుల వాడకంతో ఎంత ప్రయోజనం ఉందో.. అంత కంటే ప్రమాదం ఎక్కువ ఉందని, విద్యార్థులను వాటికి దూరంగా ఉంచాలని విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ రాజలక్ష్మి సూచించారు. తుమకూరు రైల్వేస్టేషన్ రోడ్డులోని విద్యానికేతన్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చరవాణులను అవసరమైనపుడే వినియోగించాలని, విద్యార్థులు చరవాణులు వాడేటపుడు తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు వస్తూ.. తమ పిల్లల చదువుకు సంబంధించిన విషయాలను ఉపాధ్యాయులతో మాట్లాడాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాజలక్ష్మి, ఉపాధ్యాయినులు

బనశంకరి ఆలయంలో అన్నదానం

ఆషాడమాసం నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి బనశంకరి ఆలయంలో అన్న ప్రసాదాన్ని అందించారు. ఆలయ ఆవరణలో ముప్పైవేల మంది భక్తులకు అన్నప్రసాదం ఏర్పాట్లు కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎం.వి.ప్రసాద్‌బాబు (కబడ్డీబాబు) తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

పేదల వసతి గృహాలు సిద్ధం

బెంగళూరు (యలహంక): యలహంక నియోజకవర్గంలోని కుక్కనహళ్లి గ్రామంలో ముఖ్యమంత్రి లక్ష బహుళ అంతస్తుల వసతి పథకం కింద నిర్మించిన గృహాలను ఆశాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, స్థానిక శాసనసభ్యుడు ఎస్.ఆర్.విశ్వనాథ్ తదితరులు కలిసి పరిశీలించారు. పేదల కోసం బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి తక్కువ ధరలకు అందిస్తున్నామని, పంపిణీ ప్రక్రియ త్వరలో ప్రారంభిస్తామని మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. నిర్మించిన నివాస భవనాలు పేద ప్రజలకు అనుకూలంగా ఉంటాయని మంత్రి తెలిపారు.

గృహాలను పరిశీలిస్తున్న మంత్రి జమీర్ తదితరులు

జావెలిన్‌త్రో పోటీలకు పటిష్ఠ భద్రత

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కంఠీరవ క్రీడాప్రాంగణంలో శనివారం ప్రారంభమైన ఎన్‌సీ క్లాసిక్ జావెలిన్‌త్రో పోటీల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా చర్యలను చేపట్టారు. ఇటీవల చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఈ ప్రతిష్ఠాత్మమైన పోటీలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. దేశ విదేశీ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ పోటీలను వీక్షించేందుకు వేల సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొంటున్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉన్నారు. రాత్రి ఏడు గంటలకు ఈ పోటీలు ప్రారంభం కానుండగా సాయంత్రం నుంచి క్రీడాభిమానులకు ప్రవేశం కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని ద్వారం నుంచి శాంతియుతంగా వెళ్లాలని సూచించారు. భద్రతా సిబ్బంది, పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ఈ పోటీలను వీక్షించేందుకు టికెట్లు అందుబాటులో ఉంచారు. టికెట్లను పొందిన వారు 3, 4 గేట్ల నుంచి లోపలికి పంపిస్తారు. 1ఏ, 4ఏ, ఏడు, 10ఏ గేట్ల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. పెంపుడు జంతువులకు క్రీడాప్రాంగణంలో ప్రవేశం లేదు. ధూమపానం, మద్యపానాలను నిషేధించినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

కంఠీరవ క్రీడాప్రాంగణం

సూచన ఫలకం

వెండి ఆభరణాల దుకాణం ప్రారంభం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : దక్షిణాదిన ప్రీమియం వెండి ఆభరణాల విభాగంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఓ సిల్వర్ జ్యువెలరీ మారతహళ్లిలో ఏర్పాటు చేసిన పదో స్టోర్‌ను సంస్థ సీఈవో సునీతతో కలిసి నటి కృతిశెట్టి ప్రారంభించారు. తాము 75 వేలకు పైగా డిజైన్లలో వెండి ఆభరణాలు, ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చామని సునీత వెల్లడించారు. హైదరాబాద్‌లో నాలుగేళ్ల క్రితం విక్రయాలను ప్రారంభించిన తాము 1.5 లక్షల మంది వినియోగారులకు సేవలు అందించామని ఆమె వివరించారు.

ఎల్లో మార్గంలో మెట్రో రైలు నడపాలి

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే : జయనగర ఆర్‌వీ రోడ్డు నుంచి బొమ్మనహళ్లి వరకు 19 కిలోమీటర్ల ఎల్లో మార్గంలో డ్రైవర్ రహిత మెట్రో రైలు నడపాలని కాంగ్రెస్ నేతలు శనివారం ఇక్కడ బీఎంఆర్‌సీఎల్ ఎండీ మహేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ నేటికీ రైలు నడపకపోవడం విచారకరమని తక్షణం రైలు నడిపి ఆప్రాంతంలో వాహన సంచార రద్దీ నియంత్రించాలని ప్రభుత్వ గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు నాగరాజు కోరారు. రైలు సంచారాన్ని వాయిదా వేయకూడదని విజ్ఞప్తి చేశారు. మాజీ మేయర్ మంజునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వర్‌రావుకు వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

రాజాజీనగరలో ఘనంగా కెంపేగౌడ జయంతి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : నగరవాసులు నాడప్రభు కెంపేగౌడ రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. శనివారం రాజాజీనగర విధానసభా క్షేత్రంలో కెంపేగౌడ జయంత్యుత్సవాలను సౌమ్యానాథస్వామీజీ, సురేష్‌కుమార్, కమిషనర్ గంగాధర, ఇన్‌స్పెక్టర్ చిక్కస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెంపేగౌడ ముందుచూపుతో అక్కిపేట నుంచి ఎద్దును వదిలి అది ఎంత దాక వెళుతుందో అంత వరకు బెంగళూరు నిర్మాణం చేపట్టారన్నారు. నగరంలో అనేక చెరువులు నిర్మించారన్నారు. స్వామీజీ మాట్లాడుతూ యువత, బాలలకు కెంపేగౌడ జీవిత చరిత్ర తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా డొళ్లుకుణిత, వీరగాసే, కంసాళె వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో మాజీ ఉప మేయర్ రంగణ్ణ, పాలికె మాజీ సభ్యుడు ఎం.మునిరాజు, ప్రముఖులు రాజణ్ణ, హెచ్.ఆర్.కృష్ణప్ప, హెచ్.విజయకుమార్, దీపానాగేష్, ప్రతిమ, మండల అధ్యక్షుడు సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో సురేష్‌కుమార్, స్వామీజీ తదితరులు

12న తెలుగు క్రైస్తవ సువార్తికుల సమావేశం

బెంగళూరు (యలహంక): కర్ణాటక తెలుగు క్రైస్తవ మినిస్ట్రీ ఫెడరేషన్ (కేటీసీఎంఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల12న అయ్యప్పగార్డన్-మోహన్‌కుమార్‌నగరలోని బెతల్ ప్రార్థనా మందిరంలో తెలుగు క్రైస్తవ సువార్తికులు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ ఎం. బెంజిమాన్ తెలిపారు. చర్చి 25వ వార్షికోత్సవాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా ప్రముఖ తెలుగు క్రైస్తవ సువార్తికుడు డాక్టర్ రెవరెండ్ జేడీ మోజెస్ హాజరవుతారన్నారు. బెంగళూరునగర, బెంగళూరు గ్రామీణ, రామనగర, కోలారు, చిక్కబళ్లాపుర, మండ్యమైసూరు, తుమకూరు జిల్లాల నుంచి తెలుగు క్రైస్తవ సువార్తికులు హాజరవుతారని ఆయన వివరించారు.

మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలని, దాని నుంచి బయటపడితే పక్షవాతం రాదని బెంగళూరు భౌతిక ఔషధ పునర్వసతి (పీఎంఆర్-హెచ్‌సీఏహెచ్) సంచాలకుడు డాక్టర్ దీపక్ ప్రసాద్ తెలిపారు. జీవనశైలి వల్ల 20 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగిన యువత పక్షపాతానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధిని నయం చేసే వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఉత్తమ ఆహార అలవాట్లు, జీవనశైలి, ఒత్తిళ్లకు దూరంగా ఉంటే ఆవ్యాధి నుంచి బయటపడవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. గృహ ఆరోగ్య రక్షణపై తాము ఎక్కువ శ్రద్ధ చూపుతున్నామని వెల్లడించారు. పండ్లు, కూరగాయలు చిరుధాన్యాల ఎక్కువగా వినియోగించాలని సూచించారు.

ఇండస్ట్రియల్ ఎస్టేటు
మదనపల్లె 517325, A.P
బిల్డింగు లీజుకు ఇవ్వబడును
వేర్ హౌస్/ మాల్ /
షాపింగ్ కాంప్లెక్సులకు
సరిపోవును.
అన్ని సదుపాయములు కలవు
వివరములకు
Contact:
92473 78547
90303 75282

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

శరావతి వెనుకజలాల్లో వేలాడే వంతెన

సిగందూరు వంతెన 14న ప్రారంభం

శివమొగ్గ, న్యూస్‌టుడే : శరావతి నది వెనుకజలాలపై నిర్మించిన, కర్ణాటకలో అతి పెద్ద హ్యాంగింగ్ కేబుల్- వేలాడే తీగల వంతెనను ఈ నెల 14న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారు. శనివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఎంపీ బీవై రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఈ వంతెనకు 'సిగందూరు చౌడేశ్వరి వంతెన' అని నామకరణం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. వంతెన పనులన్నీ పూర్తికాగా, లోడ్ టెస్టింగ్ ప్రక్రియను కొనసాగించిన విషయాన్ని గుర్తుచేశారు.

అటవీ శాఖలో ఉద్యోగాల భర్తీ

కలబురగి, న్యూస్‌టుడే : అటవీశాఖలో ఖాళీగా ఉన్న ఆరు వేల ఉద్యోగాలతో పాటు ఒప్పంద పద్ధతిలో సేవలు అందించేందుకు అవకాశం ఉన్న పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టామని అటవీ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే వెల్లడించారు. ఆయన శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల 341 పోస్టులను భర్తీ చేసి, 540 ఖాళీల భర్తీ ప్రక్రియను ప్రారంభించామని చెప్పారు. సిబ్బందికి ప్రతి నెలా 5వ తేదీ నాటికి వేతనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బెంగళూరు పరిధిలో 248 ఎకరాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 6,231 ఎకరాల అటవీ భూమిని ఇటీవల కాలంలో కబ్జాదారుల నుంచి జప్తు చేసుకున్నామని చెప్పారు. ఈ భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుందని వివరించారు.

భారత కీర్తిని రెపరెపలాడించిన వివేకానందుడు

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే : స్వామి వివేకానందుడి ఆదర్శాలు పాటించడమే ఆయనకు నిజమైన నివాళి అని భారత వికాస పరిషత్ ప్రాంత సంచాలకుడు స్వామిరావ్ దేశ్‌పాండే పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మక్తలపేట్‌లోని నవోదయ ఈటెక్నో పాఠశాలలో వివేకానంద వర్ధంతిని ఆచరించారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామిరావ్ మాట్లాడుతూ భారతీయ కీర్తి పతాకాన్ని ప్రపంచంలో ఎగురవేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ మహనీయుడి జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేసేందుకు పాఠశాలలో వర్ధంతి నిర్వహించడం అభినందనీయమన్నారు. రాఘవేంద్ర కాంత్ ప్రసంగిస్తూ రామకృష్ణ పరమహంస శిష్యుడైన వివేకానంద భారతీయ మూలాలైన వేదాలు, యోగాను విశ్వవ్యాప్తం చేసిన ఘనత దక్కించుకున్నారని తెలిపారు. ఆయన మధ్య భౌతికంగా లేకున్నా.. ఆయన బోధనలు శాశ్వతంగా నిలిచిపోయాన్నారు. కార్యక్రమంలో వికాస పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ ఫడ్నీస్, ప్రతినిధులు వినోద్‌సాగర్, రామారావ్ గణేకల్, వినోద్ కక్కేరి, జానకి పురోహిత్, పాఠశాల అధ్యక్షుడు ప్రవీణ్ మనవళ్లి, ఉమా, నరసింహమూర్తి కులకర్ణి పాల్గొన్నారు.

నిలిచిన విద్యుదుత్పాదన

తాప కేంద్రాల్లో ఇదీ పరిస్థితి

రాయచూరు శివార్లలోని థర్మల్ విద్యుత్తు కేంద్రం

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో స్థాపించిన తొలి, కర్ణాటకలో అతి పెద్ద శాఖోత్పన్న రాయచూరు తాప (థర్మల్) కేంద్రంలో యూనిట్లన్నీ స్తంభించాయి. ఈ ఏడాది వేసవి ఆరంభంలో కొన్ని రోజులు ఏడింటిలో ఉత్పాదన నిలిపివేశారు. ఎనిమిది మాత్రమే పనిచేశాయి. శనివారం మొత్తం పడకేశాయి. బంకర్‌లో సమస్య కారణంగా తొలి యూనిట్‌లో 2022 నుంచి నిర్వహణ పనులు కొనసాగుతున్నందున ఉత్పాదన శూన్యంగా నమోదవుతోంది. వార్షిక మరమ్మతుల కారణంగా ఏడో యూనిట్‌లో ఉత్పత్తి జరగడం లేదు. బాయిలర్ ట్యూబ్‌లో రంధ్రం ఏర్పడటంతో ఎనిమిదో యూనిట్‌లో ఉత్పాదన ఆగిపోయింది. వర్షాలు కురుస్తున్నందున నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గృహ విద్యుత్తు వినియోగం తగ్గింది. వేసవిలో నిత్యం 17 వేల మెగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ప్రస్తుతం మూడో వంతు వాడకం లేదు. జల విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పాదన పుంజుకోవడం, సౌర, పవన విద్యుదుత్పాదన పెరగడం, కేంద్ర గ్రిడ్ నుంచి సరఫరా అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర అవసరాలు తీరుతున్నాయి. అధిక వ్యయం అయ్యే బొగ్గు ఆధారిత ఉత్పాదనకు విరామం ఇచ్చారు. ఎనిమిదో యూనిట్‌లో 250 మెగావాట్లు, మిగిలిన యూనిట్లలో 210 మెగావాట్ల చొప్పున లక్ష్యంగా ఉంది. జిందాల్లో 1460 మెగావాట్లు (మొత్తం నాలుగు యూనిట్లు), ఉడుపిలో 1200 మెగావాట్లు(రెండు యూనిట్లు) తాత్కాలికంగా మూతపడ్డాయి.

● బళ్లారి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో మొత్తం యూనిట్లు పనిచేయడం విశేషం. 1700 మెగావాట్ల తయారీకి గానూ 1152 మెగావాట్ల ఉత్పత్తి అవుతోంది. యరమరాస్ థర్మల్ కేంద్రం (వైటీపీఎస్, రాయచూరు)లోని రెండు యూనిట్లలో మొదటిది పడకేసింది. 1600 మెగావాట్ల సామర్థ్యానికి బదులుగా 509 మెగావాట్ల తయారీ జరుగుతోంది. ప్రతి రోజు ఐదు కేంద్రాల ద్వారా 7680 మెగావాట్ల ఉత్పాదన కావాల్సి ఉండగా...1661 మెగావాట్లు సాధ్యమవుతోంది. మూడు కేంద్రాలు మరమ్మతులకు గురవడంతో 6019 మెగావాట్లను కర్ణాటక విద్యుత్తు నిగమ కోల్పోయింది.

జల కేంద్రాల్లో ప్రగతి

ఘటప్రభ, మణిడ్యామ్‌లో తప్ప మిగిలిన అన్ని జలవిద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి సాధిస్తున్నారు. నాగజిహరి-356, శరావతి-291, ఆలమట్టి-204, కొడసల్లి-108, కాద్రా-101, సూపా-90, జోగ్‌-80, గేరుసుప్పా-46, వారాహి-42 మెగావాట్ల విద్యుదుత్పాదన సాధ్యమవుతోంది. భద్ర, ఎల్‌పీహెచ్‌లో 22 చొప్పున, మునీరాబాద్-19, శివసముద్రం-17, షింషా-11 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తవుతోంది. ఇలా మొత్తం 1,409 మెగావాట్ల ఉత్పాదన సాధ్యపడుతోంది.

అన్ని ప్రాంతాలూ సమానమే

- ఉప ముఖ్యమంత్రి డీకే

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : తనకు కుణిగల్‌తో పాటు తుమకూరు జిల్లాలోని అన్ని తాలూకాలు సమానమేనని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. అన్ని తాలూకాలకు తాగు, సాగు నీరు ఇచ్చేందుకు ఎత్తినహొళె ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని చెప్పారు. హేమావతి లింక్ కెనాల్‌కు సంబంధించి జిల్లాకు చెందిన నేతలు, రైతులు ధర్నా చేయనవసరం లేదన్నారు. భారతీయ విజ్ఞాన సంస్థ నిపుణులతో కలిసి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీటిని అందించేందుకు ఉన్న అన్ని మార్గాలపై చర్చలు తీసుకుంటున్నామని తనను కలుసుకున్న విలేకరులకు తెలిపారు.

ఆర్‌ఎస్‌ఎస్‌పై మళ్లీ ప్రియాంక్ ఖర్గే ధ్వజం

కలబురగి, న్యూస్‌టుడే : కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధాన్ని విధిస్తామని పంచాయతి రాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పునరుద్ఘాటించారు. గత పదేళ్లలో ఆర్‌ఎస్‌ఎస్ చేసిన ఒక పది మంచి పనులు ఏమిటో చెప్పాలని ఆయన శనివారం కలబురగిలో నిలదీశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ చలవాది నారాయణ స్వామికి ఆర్‌ఎస్‌ఎస్, భాజపా సిద్ధాంతాలు ఏమీ తెలియకుండానే నన్ను విమర్శించడం శోచనీయమన్నారు. మహిళా సాధికారతకు, పౌర సమాజానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చేసిన మేలు ఏమిటో ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు.

విశ్వవిద్యాలయాన్ని వెంటాడుతున్న సమస్యలు

మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం

రాయచూరు, న్యూస్‌టుడే : ఏడు మాసాలకు పైగా ఖాళీగా ఉన్న ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం (రాయచూరు యూనివర్సిటీ)కి నూతన ఉప కులపతిని ఎట్టకేలకు నియమించారు. కువెంపు వర్సిటీ (శివమొగ్గ) కన్నడ విభాగం ఆచార్యుడు డాక్టర్ శివానంద కెలగినమనిను వీసీగా నియమిస్తూ గవర్నర్ గెహ్లోత్ శనివారం ఆదేశాలు వెలువరించారు. ఈ నెల 7న బాధ్యతలు చేపట్టే అవకాశముంది. నూతన వీసీని పాత సమస్యలు పలకరిస్తున్నాయి. అధ్యాపకుల కొరత ఉన్నందున పీజీ కోర్సుల్లో అన్ని సీట్లు భర్తీ కావడం లేదు. అతిథి అధ్యాపకులతో నెట్టుకొస్తున్నారు. శాశ్వత నియామకాలకు సర్కార్ అనుమతి ఇవ్వాలి. పొరుగు సేవల సిబ్బందిని తీసుకునే విషయంలో మధ్యవర్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని గత నెలలో బాధితులు ఆరోపించారు. రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడకు ఫిర్యాదు చేశారు. టెండర్ పద్ధతిలో నియమాల ప్రకారం నియమించుకుంటున్నట్లు అధికారులు వివరణ ఇచ్చారు. అయినా మచ్చ పోలేదు. శివానంద ఇది ఎలా పరిష్కరిస్తారో మరి. గత నెల ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇవి సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత ముందుంది. కొన్ని డిగ్రీ కళాశాలలు ఆదరణ అధ్యాపకులతో, కనీస వసతులు లేకనే నడిపిస్తున్నారని గత రిజిస్ట్రార్ శంకర్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. సమకూర్చుకొనేందుకు సమయం ఇచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత ఏమైందో ప్రకటన రాలేదు. కళాశాలలు ఆరంభమైనందున సౌకర్యాలు లేని విద్యాలయాల పేర్లను విడుదల చేయాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఇతర వర్సిటీలతో పోలిస్తే ఫలితాలు ఆలస్యంగా వెల్లడి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీన్ని సరిదిద్దాలని తల్లిదండ్రులు మనవి చేస్తున్నారు.

2021లో రాయచూరు వర్సిటీగా

శివానంద

కలబురగి వర్సిటీలో అవిభాజ్యమైన రాయచూరు, యాదగిరి జిల్లాలను విడదీసి 2021లో రాయచూరు వర్సిటీని అధికారికంగా స్థాపించారు. తొలి వీసీగా హరీష్ రామస్వామిని నవంబరు 8, 2024న నియమించారు. ఆయన పదవీ కాలం ముగియడంతో బాధ్య ఉప కులపతిగా సుయమీంద్ర కులకర్ణిని నవంబరు 9, 2024న నియామకం చేశారు. ఏడు మాసాలు బాధ్య పాలనలో కొనసాగింది. అక్టోబరు 17, 2024న ఆదికవి మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారు. బడ్జెట్‌లో రూ.వంద కోట్ల నిధులు కేటాయించాలని ఏటా వర్సిటీ ప్రభుత్వానికి పంపుతోంది. నాల్గో వంతు కూడా మంజూరు చేయలేదు. ఇటీవల రాయచూరు తాలూకాలోని యరగేరాకు విచ్చేసిన సీఎం ఎదుట ఎమ్మెల్యే దద్దల్ నిధుల కొరత విషయాన్ని ప్రస్తావించారు. కొత్త ఉప కులపతి శివానంద నిధుల కోసం కృషి చేయాల్సి ఉంది.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

మాన్వి, న్యూస్‌టుడే : అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు అధికారులు, గుత్తేదారులకు సూచించారు. శనివారం ఆయన తాలూకాలోని చికలపర్వి, యడివాళ, ముస్టూరు, పట్టణంలోని వార్డులు, శ్రీవజ్యోతి కాలనీల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌తో కలిసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామదుర్గ-మాన్వి పనులు, రహదారులు, బాలుర వసతి నిలయం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిధుల కొరత లేదన్నారు. ఇప్పుడు ప్రారంభించిన పనులకు రూ.20 కోట్ల వ్యయం చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పాలనలో వేగం పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, ప్రముఖులు రాజా వెంకటనాయక్, అమరేశప్ప, పురపాలక సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆనకట్టల్లో జల కళ

రాయచూరు, న్యూస్‌టుడే : వరద నీటి తాకిడికి కృష్ణమ్మ ఉరకలేస్తున్నందున ప్రధానమైన ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టలు జళకళను సంతరించుకున్నాయి. శనివారం సాయంత్రం ఆలమట్టిలో 87.992 టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఎగువ నుంచి 1,07, 083 క్యూసెక్కులు జలాశయంలో చేరుతుండగా.. దిగువకు లక్ష క్యూసెక్కులు చొప్పున వదులుతున్నారు. శుక్రవారంతో పోలిస్తే ఇన్‌ఫ్లో మెరుగుపడింది. అవుట్ ఫ్లో స్థిరంగా కొనసాగుతోంది. నారాయణపురలో ఉదయం 26.66 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. నిన్నటి మాదిరే ఆలమట్టి నుంచి వచ్చే, దిగువన జూరాలకు విడిచే నీటి క్యూసెక్కుల్లో మార్పు రాలేదు.

నేడు వైద్యుల దినోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరులో ఆదివారం వైద్యుల దినోత్సవాన్ని ఆచరిస్తామని కళాసంకుల సంస్థ అధ్యక్షురాలు రేఖా బడిగేరా ఒక ప్రకటనలో తెలిపారు. ఆశాపూరు రహదారికి దగ్గర్లోని రాయలపోర్ట్ సభా భవనంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సి.ఆర్.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆయన రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. తొమ్మిది మంది వైద్యులకు వైద్య రత్న పురస్కారాలను ప్రదానం చేస్తామని వివరించారు.

సంస్కృతి, సంప్రదాయాలకే పెద్దపీట

వేదికపై నేతలు, సభ్యులతో నిర్మలానందనాథ స్వామి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఉద్యోగం, ఉపాధి కోసం సప్త సముద్రాలు దాటి వచ్చినా సంస్కృతి, సంప్రదాయాలను ఏనాడు వీడవద్దని ఒక్కలిగర సంఘం సభ్యులకు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానంద నాథ స్వామి పిలుపునిచ్చారు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం స్యాన్‌హోసే నగరంలో 18వ విశ్వ ఒక్కలిగర మహాసమ్మేళనాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉందని, కన్నడిగులు అనుసరించే సంప్రదాయాలకు సాంకేతితకంగా ప్రాధాన్యం మరువరాదని చెప్పారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఒక్కలిగ సముదాయం ప్రతినిధులను ఒక్కతాటిపైకి తీసుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు. సోమవారం వరకు సమ్మేళనాలు కొనసాగుతాయని నిర్వాహక ప్రతినిధి ధనుంజయ తెలిపారు. మాజీ మంత్రులు డాక్టర్ కె.సుధాకర్, డాక్టర్ అశ్వత్థనారాయణ, ఎస్‌టీ సోమశేఖర్, ఎమ్మెల్యేలు గుబ్బి శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ పుట్టణ్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్యాన్‌హోసే నగరంలో డొల్లుకుణిత, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో సభ్యులు సాంస్కృతిక జాతాను నిర్వహించారు.

వంటింట్లో సిలిండర్ పేలుడు

మైసూరు, న్యూస్‌టుడే : హుణసూరు తాలూకా వడ్డరగుడి గ్రామంలో శుక్రవారం రాత్రి ఒక నివాసంలో సిలిండర్ పేలింది. ఇంట్లో ఉన్న అత్తా కోడళ్లు ఈరమ్మ, శాంతల అనే వారు చిన్నపాటి గాయాలతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. కొత్తగా ఇంటిని నిర్మించేందుకు బ్యాంకు నుంచి తెచ్చుకున్న రూ.3 లక్షల నగదు, ఇంట్లో ఉన్న 60 గ్రాముల ఆభరణాలు, పీఠోపకరణాలతో సహా మంటల్లో చిక్కాయి. శాంతల ఆశా కార్యకర్తగా పని చేస్తోంది. వంటకు సిద్ధం చేస్తున్న సమయంలో సిలిండర్ పేలిపోయింది. అగ్నిమాపకదళ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. హుణసూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శుక్రవారం రాత్రి.. భోజనం చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురైన లారీ డ్రైవరు సగీర్ అహ్మద్ (45)ను చికిత్సకు తరలించేలోగా మరణించారు. గత కొద్ది రోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చిక్కమగళూరులో ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

జీవనశైలి మారితే గుండె భద్రం

బెంగళూరు (మల్లేశ్వరం): హాసన, చిక్కమగళూరు, శివమొగ్గ, బీదర్ తదితర జిల్లాల్లో గుండెపోటుతో యువత నుంచి పెద్దల వరకు వరుసగా మరణిస్తున్న అంశంపై శాస్త్రీయ పరిశోధనకు వైద్య నిపుణులు తెరతీశారు. కొవిడ్ సమయంలో తీసుకున్న టీకాతోనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని సామాన్యులు భావించారు. మరణాలకు కారణాలను గుర్తించేందుకు జయదేవ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలో పది మంది వైద్యులు, నిపుణుల సమితిని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఏర్పాటు చేశారు. హాసనలో 41 రోజుల అవధిలో 29 మందికి పైగా మరణించారు. వారిలో ఐదుగురు పాతికేళ్ల లోపు వారున్నారు. మరణించిన వారితో పాటు, గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇళ్లకు వెళ్లిన 251 మంది రోగులతో ఈ సమితి ప్రతినిధులు మాట్లాడారు. జీవనశైలిలో మార్పులు, రక్తపోటు, వ్యాయామం లేకపోవడం, మానసిక ఒత్తిడి, మద్యం, పొగతాగే అలవాటు, జంక్‌ఫుడ్ తినడం, హృద్రోగ సమస్యలను గుర్తించలేకపోవడమే కారణమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్‌కు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.

7వ తేదీ ఆర్టీసీ ఫోన్ ఇన్

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రయాణికుల సమస్యలను ఆలకించేందుకు ఆర్టీసీ అధికారులు సోమవారం ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులు సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య చరవాణి సంఖ్య 6366423883కు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. సర్వజనులు, విద్యార్థులు ఇబ్బందులను తెలియజేసి పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ మధ్య కాలంలో ఫోన్ ఇన్ నిర్వహించలేదు. విద్యాలయాలు ప్రారంభమైన నేపథ్యంలో నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

బస్ పాస్ గడువు పొడగించాలని వినతి

రాయచూరు, న్యూస్‌టుడే : మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం విద్యార్థులకు బస్ పాస్ తీసుకునే అవధిని పొడిగించాలని ఏఐడీఎస్‌వో ప్రతినిధులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు హయ్యాళప్ప నేతృత్వంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. గత ఏడాది తీసుకున్న పాస్ అక్టోబర్ చివరి వరకు చెల్లుబాటు అవుతుండగా, పాస్‌లు ఇచ్చే ప్రక్రియను జూన్ నెలాఖరుకే నిలిపివేయడం సరికాదన్నారు. పాస్ లేనందున రూ.60 నుంచి రూ.100 వరకు చెల్లించి ప్రయాణం చేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పాత పాస్‌లను ఆగస్టు వరకు అనుమతించాలని కోరారు.

సీనియర్ పాత్రికేయుడి మృతి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లాలో సీనియర్ పాత్రికేయుడు **ఆర్.రాము** (51) అనారోగ్యంతో కన్నుమూశారు. నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ శనివారం ఊపిరి వదిలారు. ఆయన మృతి పట్ల జిల్లా విలేకర్ల సంఘం అధ్యక్షుడు ఆర్.గురునాథ్, ప్రధాన కార్యదర్శి హట్టి పాషా సంతాపం వ్యక్తం చేశారు.

సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి, న్యూస్‌టుడే : అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పేర్కొన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ దినోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనులు సులభతరం కావాలనే ఉద్దేశంతో రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణబైరేగౌడ అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారన్నారు. మంత్రి ఎన్.ఎస్.బోసురాజు మాట్లాడుతూ ఇతర అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుకంటే రెవెన్యూ శాఖ పనితీరు విభిన్నమన్నారు. అధికారులకు ల్యాప్‌ట్యాపులు, లబ్ధిదారులకు హక్కు పత్రాలు, ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భీమరాయ, గ్రేడ్2 తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, నాయకులు తిమ్మారెడ్డి, బి.కె.అమరేశప్ప, గపూర్, ఉప తహసీల్దార్లు, శిరస్తేదారులు, ఆర్ఐలు పాల్గొన్నారు.

కులమతాలే ప్రగతికి అడ్డుగోడలు

పుస్తకాన్ని విడుదల చేసి ప్రదర్శిస్తున్న జస్టిస్ నాగమోహన దాస్, బరగూరు రామచంద్రప్ప, సిద్ధరామయ్య

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : సమాజంలో కుల వ్యవస్థ సంకటంగా మారిందని, అది లేకపోతే ప్రగతి వేగవంతం అవుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. కువెంపు రచనలను పరిశీలిస్తే కుల, మతాలకు ఆయన ఎంత వ్యతిరేకత కనబరిచేవారో అర్థం చేసుకోవచ్చన్నారు. జన ప్రకాశన సంస్థ బెంగళూరులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆచార్య బరగూరు రామచంద్రప్ప రచించిన 'కువెంపు విచార క్రాంతి' పుస్తకాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎక్కువ మంది విద్యావంతులు అవుతున్నప్పటికీ, మూఢ నమ్మకాలు, కులం పేరిట అడ్డుగోడలు నిర్మించుకునే వారి సంఖ్య ఎక్కువ కావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులకు పరిమితులు ఉంటాయని తెలిపారు. తాను దేవాలయానికి వెళితే అర్చకులు నుదుట కుంకుమ పెడతారని, దాన్ని చెరిపితే ఒకరకంగా- ఉంచుకుంటే మరో రకంగా విపక్ష నేతలు వ్యాఖ్యానిస్తుంటారని గుర్తు చేశారు. తమ గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు వెళితే అక్కడి ఆలయానికి వెళ్లి పూజ చేయించుకోకపోతే అక్కడి ప్రజలు తప్పుగా అర్థం చేసుకుంటారని వ్యాఖ్యానించారు. గుడి, చర్చి, మసీదులను వదిలి రండి, పేదరికాన్ని వేర్ల సమేతంగా పెకిలించి వేద్దాం అని కువెంపు ఇచ్చిన నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. ఆచార్య బరగూరు రామచంద్రప్ప, జస్టిస్ నాగమోహన దాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి

లింగసుగూరు, (మాన్వి) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మనోభావాన్ని పెంపొందించుకోవాలని నవకల్‌మఠం అభినవ సోమనాథ్ శివాచార్య స్వామీజీ పేర్కొన్నారు. తాలూకాలోని దేవరబూపుర అమరేశ్వర గురు తోపిగట్ట మఠం గజదండ శివాచార్య పుణ్యస్మరణోత్సవంలో ఆయన మాట్లాడారు. మనుస్సు ప్రశాంతంగా ఉంచుకునేందుకు ధార్మిక కార్యక్రమాలు సహకరిస్తాయన్నారు. మఠాలు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మఠం పీఠాధిపతి అభినవ గజదండ శివాచార్య, జయశాంతలింగ శివాచార్య, రాజా శ్రీనివాసనాయక్, గజేంద్రనాయక్, గంగాధరశాస్త్రి, మఠం భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి అభిషేకం

గంగాజలం తెస్తున్న క్యాంపు వాసులు

సిరివార, (మాన్వి) : తాలూకాలోని కడదిన్ని క్యాంపులో శనివారం వారాహి నవరాత్రుల్లో భాగంగా ఆఖరి రోజు దశమిని పురస్కరించుకుని అమ్మవారికి గంగాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచామృతాభిషేకం, 300 బిందెలతో గంగాజలంతో జలాభిషేకం నిర్వహించారు. పండితులు గాడేపల్లి సత్యనారాయణ మూర్తి, సేవాసమితి సంచాలకులు రఘురామ్‌శర్మ ఆలయ అర్చకుల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కడదిన్ని క్యాంపు, చుట్టుపక్కల క్యాంపుల భక్తులు హాజరైయ్యారు.

అదృష్టాన్ని నమ్మకోవద్దు

మాన్వి: విద్యార్థులు అదృష్టాన్ని నమ్ముకోకుండా సామర్థ్యాన్ని నమ్ముకోవాలని ప్రముఖ సాహితీవేత్త మహంతేశ్ మస్కి సూచించారు. శనివారం స్థానిక నేతాజీ కళాశాలలో స్వాగత సమారంభంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో పుస్తక పఠణాశక్తి లోపిస్తోందన్నారు. చరవాణులు వచ్చిన తర్వాత విద్యార్థులకు పుస్తకాలపై మక్కువ తగ్గిందన్నారు. పుస్తకాలను అధికంగా చదవటం వలన జ్ఞానం, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. పీయూసీలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు, ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యదర్శి విజయలక్ష్మీ, కె.రాజా రవివర్మ, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులే సామాజిక వైద్యులు

జస్టిస్ కేఆర్ గోపి వల్లభ అయ్యంగార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ అరవిందకుమార్, ఇతర ప్రముఖులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ప్రచార మాధ్యమాలు ప్రజల్లో ఆలోచనలను ప్రేరేపించే కథనాలను ఎక్కువగా ప్రసారం-ప్రచురణకు ఎంచుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ అరవిందకుమార్ పేర్కొన్నారు. పాత్రికేయులకు కేవలం పత్రికా ధర్మం మాత్రమే ఉంటుందని, నిష్పక్షపాతంగా కథనాలను అందించే వారికే ప్రాధాన్యం దక్కుతుందన్నారు. న్యాయవాదులు ప్రచురిస్తున్న ప్రచార మాధ్యమాల స్వాతంత్ర్యం, నిర్బంధం, సమతుల్యన చట్టం పేరిట భారతీయ విద్యా భవన్‌లో 'వకీలర వాహిని' ఇక్కడ నిర్వహించిన జస్టిస్ కేఆర్ గోపీ వల్లభ అయ్యంగార్ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యోదమంలో ప్రజా చైతన్యాన్ని కలిగించడంలో పత్రికలు కీలక పాత్రను పోషించాయని గుర్తు చేశారు. ప్రజాహితాన్ని కోరుకునే పత్రికలే ఎక్కువ కాలం మనగలుగుతున్నాయని పేర్కొన్నారు. జస్టిస్ గోపీ తుమకూరులో జన్మించి జస్టిస్ నిట్టూరు శ్రీనివాసరావు వద్ద జూనియర్ న్యాయవాదిగా సేవలు అందించారని గుర్తు చేశారు. జస్టిస్ అయ్యంగార్ మనవరాలు, నిమ్హాన్స్ డైరెక్టర్ ప్రతిమా మూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్ ఉదయ్ హొళ్ల, వకీలర వాహిని సంపాదకుడు డాక్టర్ డీఎం హెగ్డే, పత్రిక ప్రతినిధులు అరవింద్ నెగలూరు, ఎస్ఎన్ ప్రశాంత్ చంద్ర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



(c) eenadu

అరగదిలో ఐదు తరగతులు

కర్నూలు నగరం వడ్డెగేరిలోని కేవీఆర్ గార్డెన్లో ఉన్న నగరపాలక ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఇది. గత వైకాపా ప్రభుత్వంలో నాడు- నేడు రెండో విడతలో నూతన భవనం నిర్మిస్తామని చెప్పి పాత భవనాన్ని కూల్చేశారు. నిధుల కొరతతో నూతన భవన పనులు పునాది దశలోనే ఆగిపోయాయి. దీంతో పక్కనే ఉన్న ఉన్నత పాఠశాల భవనంలోని ఓ గదిలో ప్రాథమిక పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఆ గదిలో సైతం సగభాగం సామగ్రితో నిండిపోయింది. మిగిలిన సగం గదిలోనే 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు చదువుకోవాల్సి వస్తోంది. ఇరుకైన స్థలంలో 80 విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు. దీంతో గందరగోళం నెలకొంటోంది. పాఠం సరిగా అర్థం కావడం లేదని పిల్లలు చెబుతున్నారు. మరోవైపు వెనకవైపు ఎత్తుగా పేర్చిన సామగ్రి కిందనే పిల్లలు కూర్చుంటున్నారు. ప్రమాదవశాత్తు అవి మీద పడితే పిల్లల ప్రాణాలకే ప్రమాదమని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– ఈనాడు, కర్నూలు

అవసరాలకు మించి ఎరువుల నిల్వలు

■ జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు 4.21 లక్షలు కాగా.. ఇప్పటి వరకు 1.15 లక్షల హెక్టార్లలో పత్తి, వేరుశనగ, కంది తదితర పంటలు సాగయ్యాయని జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై నెలకు సంబంధించి జిల్లాకు 25,080 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అన్నారు. ప్రస్తుతం అన్నిరకాల ఎరువులు గోదాముల్లో 2,982.662 మెట్రిక్ టన్నులు ఉండగా.. టోకు వ్యాపారుల వద్ద 8917.362, రిటైల్ వ్యాపారుల వద్ద 18,486.84, రైతు సేవా కేంద్రాల దగ్గర 1,492.685 టన్నులు కలిపి మొత్తం 31,829.549 టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నట్లు వివరించారు. జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. 9,511.725 టన్నుల నిల్వలు ఉన్నాయన్నారు.

డిజిటల్ అరెస్టులను నమ్మొద్దు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : డిజిటల్ అరెస్టు అంటూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, తక్షణమే ఆయా నంబర్లను బ్లాక్ చేసి సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. పోలీసుల వేషంలో వీడియో కాల్ చేసి బెదిరించి ఖాతాలో నగదు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తారన్నారు. ఆయా శాఖలు, అధికారులు ఫోన్లు చేయరన్నారు. వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, మొబైల్‌కు వచ్చే ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

విశ్వాసం విషమించొద్దు

■ పెంపుడు జంతువుల సంరక్షణలో జాగ్రత్తలు అవసరం ■ నేడు జునోసిస్ దినోత్సవం

ప్రేమ.. రక్షణ.. కాలక్షేపం.. హోదాకు చిహ్నం.. కారణాలు ఏమైనప్పటికీ చాలా మంది పెంపుడు జంతువులపై అమితమైన ఆసక్తి కనబరుస్తున్నారు.. నిద్రలేచింది మొదలు రాత్రి పడుకొనే వరకు వాటితోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు.. అవి కనబరిచే ఆత్మీయత.. విశ్వాసం జంతు ప్రేమికులకు ఎంతో ఉల్లాసాన్నిస్తుంటాయి.. క్రమంగా అవి కుటుంబంలో ఓ సభ్యుడిగా మారిపోతాయి.. ఈ బంధం వెనుక ప్రాణాలను హరించే అంటురోగాల ప్రమాదం పొంచి ఉంది. వాటి పరిశుభ్రత, సంరక్షణ.. ఆహారం. . టీకాలు తదితర అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు పశు సంవర్ధక శాఖ వైద్యులు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కాట్లు పడితే ఏం చేయాలి

కుక్క కాటు పడిన ప్రాంతాన్ని వెంటనే సబ్బుతో శుభ్రం చేయాలి.. గంటల వ్యవధిలోనే రేబిస్ టీకా వేయించుకోవాలి. మొదటిసారి, మూడు రోజులు, వారం, రెండు వారాలు, 28 రోజులు, 3 నెలలకు.. ఇలా క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవాలి. పెంపుడు కుక్కలు, పిల్లులకు ఏటా రేబిస్ టీకాలు వేయించాలి. యజమానులు సైతం క్రమం తప్పకుండా ఏటా టీకా వేయించుకోవాలి.

వాక్ సంస్థ సేవలు

శునకాలు తీవ్రంగా గాయపడినా, అనారోగ్యానికి గురైనా నగరంలోని వాక్ సంస్థ (99668 64428)కు సమాచారం అందిస్తే చాలు.. వారు అక్కడికి చేరుకుని సంరక్షణ కేంద్రానికి తరలిస్తారు. వైద్య పరీక్షలు చేయిస్తారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వదిలేస్తారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

❏ తరచూ డీ వార్మింగ్ మాత్రలు, టీకాలు తరచూ వేయాలి. రేబిస్ వ్యాక్సిన్ ముందస్తుగా వేయిస్తుండాలి.. దీని వల్ల అన్ని రకాల వ్యాధుల సంక్రమణను నియంత్రించొచ్చు.

❏ అన్నింటికీ మించి తరచూ స్నానం చేయించాలి. అతిగా దగ్గరకు తీసుకోవడంతో గజ్జి, తామర వంటి వ్యాధులొచ్చే అవకాశం ఉంది.

❏ సలైవా(నోటి నీరు) తాకకూడదు.. వాటి నుంచి రేబిస్ వ్యాధి సంక్రమిస్తుంది.

ఆదివారం ప్రత్యేకం

నేడు ఉచితంగా టీకాలు

❏ కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద బహుళార్ధ పశు వైద్యశాల ఉంది. ఇక్కడ జంతువులకు నిత్యం వైద్యం అందిస్తూ ఉంటారు. ప్రతిరోజూ సగటున వంద వరకు పెంపుడు జంతువుల ఓపీ ఉంది. ఇందులో 60 కుక్కలు, 40 పిల్లులను చికిత్స నిమిత్తం తీసుకొస్తుంటారు.

❏ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రాంతాల్లోని పశు వైద్యశాలలు, వెటర్నరీ డిస్పెన్సరీలలో పెంపుడు కుక్కలకు ఆదివారం యాంటీ రేబిస్ వ్యాధి టీకాలు వేయనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 36,610 డోసుల రేబిస్ టీకాలు సరఫరా అయ్యాయి. కర్నూలు జిల్లాకు 12,600, నంద్యాల జిల్లాకు 24,010 డోసుల ప్రకారం అన్ని మండలాలకు సరఫరా చేశారు.

పరిశుభ్రత పాటించాలి

– డా.వి. హేమంత్ కుమార్, ఉప సంచాలకులు, బహుళార్ధ పశు వైద్యశాల

జూనోటిక్ వ్యాధులపై అందరూ అవగాహన పెంచుకోవాలి. సరైన సమయంలో ఏలికపాముల మందు, టీకాలు వేయించాలి. వారానికోసారి వాటిని పరిశుభ్రంగా ఉంచాలి. పాలు, పెరుగన్నం, కొవ్వు శాతం లేకుండా ఉండే ఉడికించిన మాంసం, గుడ్డు ఆహారంగా పెట్టాలి. కర్నూలులోని బహుళార్ధ పశు వైద్యశాలలో పెంపుడు ఈ వైద్యాలయానికి 300 డోసుల టీకాలు సరఫరా అయ్యాయి.

వయస్సుకు తగ్గ ఆహారం

❏ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 42,500 వరకు వీధి, పెంపుడు కుక్కలు ఉన్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. శునకాలకు సంబంధించి పెమరియన్, జర్మన్ షెప్పర్డ్, పగ్, రాట్‌వీలర్, డాబర్‌మాన్ తదితరాలు పేరెన్నికగన్నాయి. ఇవి ఒక్కొక్కటి రూ.5 వేల మొదలుకుని వయస్సును బట్టి రూ.20 వేలు, రూ.30 వేల వరకు ధరలున్నాయి. ఇక పిల్లుల్లో పర్షియన్, హిమాలయన్ రకాలున్నాయి.

❏ మూడు నెలలలోపు పెంపుడు కుక్కలు, పిల్లులకు సెరిలాక్, మరిగించిన పాలు, పెరుగన్నం తినిపించాలి. 3 నెలల తర్వాత ఉడికించిన కోడిగుడ్డు, మాంసం వంటివి వయస్సుకు తగ్గట్టు పరిమితంగా ఇవ్వాలి. బయట మార్కెట్‌లో పప్పీ ఫీడ్స్, పెడిగ్రి వంటి పోషకాలు కలిగిన ఆహారం లభిస్తుంది. వీటికి ప్రతిరోజూ ఆహారంగా అందించేందుకుగాను కొందరు రూ.100 నుంచి రూ.300 వరకు ఖర్చు చేస్తున్నారు

సుంకేసుల.. నిండుకుండ

గూడూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి విడుదల చేసిన నీరు సుంకేశుల చేరింది. జలాశయం నిండు కుండలా మారింది. శనివారం నాటికి 72,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా 19 గేట్లు మీటరు ఎత్తు తెరిచి 74,423 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు జలాశయ ఇంజినీరు మహేంద్రరెడ్డి తెలిపారు. ప్రవాహం ఉద్ధృతంగా ఉండటంతో చూసేందుకు జనం వస్తున్నారు. జలాశయ అధికారులు, పోలీసులు కాపలా ఉన్నారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in

EAPCET / ECET / ICET / PGECET - SRET

FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)

Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
- Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
- Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
- Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
- Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
- The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
- Last date for submission of applications along with enclosures is 13.07.2025

Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992 PRINCIPAL

పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించం

● ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరభద్రగౌడ్ తొలగింపు
● వెల్లడించిన తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి వీరభద్రగౌడ్‌ను తొలగించినట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ప్రకటించారు. ఆయన శనివారం ఆలూరులో మాట్లాడారు. పార్టీకి నష్టం కలిగిస్తే అధిష్ఠానం ఎవరినీ ఉపేక్షించదని స్పష్టం చేశారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాలను వీరభద్రగౌడ్ సక్రమంగా చేపట్టలేదని పార్టీ అధిష్ఠానం భావించి ఆయన్ను పదవి నుంచి తొలగించిందని చెప్పారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ప్రజా రవాణా సంస్థ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు.. ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా ఉండి పార్టీని ముందుకు తీసుకెళతారని చెప్పారు. ఎంపీ నాగరాజు, నాగరాజు మాట్లాడుతూ ఆలూరులో ఎన్నో ఏళ్లుగా పార్టీ ఓడిపోతూ ఉండటం బాధాకరమని చెప్పారు. 2029లో తెదేపా జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యకర్తలు సంతోషంగా ఉన్నారా? లేదా? అని తెలుసుకుని వారందరికీ న్యాయం చేసే ఉద్దేశంతోనే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రామానాయుడుతోపాటు తమను నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా అధిష్టానం నియమించిందని చెప్పారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడారు. మరకట్టు గ్రామ సర్పంచి ఎల్లప్ప, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మీనాక్షి నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు రాంనాథ్ యాదవ్, జయరాం, నెట్టప్ప, రంగయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRIME RENTAL PROPERTY
FOR SALE in KURNOOL CITY

Location : D-Mart Complex, Kurnool City.
Rent : 6 Lakhs per month.
Property Details: Reputed Hospital running in the premises with a long-term lease.
Property Size : 20,000 sft
Condition : Newly Construction

Attractive Investment Opportunity!
- Stable income stream
- Long-term lease with a reputable tenant
- Prime location in Kurnool City

Contact for details: 98486 26062

విద్యార్థికి రవాణా భత్యం

కోసిగి: కామనదొడ్డి నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న కందుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా కూటమి సర్కారు చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బడులు పునః ప్రారంభం రోజే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కానుకలు అందజేసింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం కేటాయించడంతో పాటు పకడ్బందీగా అమలు చేస్తోంది. తల్లికి వందనం పథకం ద్వారా ఇటీవల ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13 వేల నగదు జమ చేసింది. వీటితో పాటు దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా రవాణా భత్యం ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది.

1,344 మంది ఎంపిక

కర్నూలు జిల్లాలోని 48 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 758 మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి బడికి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నంద్యాల జిల్లాలోని 25 పాఠశాలల్లో చదువుతున్న 586 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి రవాణా ఖర్చు భారం కాకూడదన్న ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి రూ.1,800 విద్యార్థి తల్లి ఖాతాలో జమ చేస్తారు. ఉమ్మడి జిల్లాకు చెందిన 1,344 మంది విద్యార్థులకు నెలకు రూ.8,06,400 రవాణా భత్యం చెల్లించనున్నారు.

అర్హులు వీరే..

▸▸ పాఠశాలకు నివాసం కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉన్న 1 నుంచి 5వ తరగతి పిల్లలు, 3 కి.మీ కంటే ఎక్కువ దూరంలో నివసిస్తున్న 6, 7, 8వ తరగతుల విద్యార్థులు రవాణా భత్యానికి అర్హులు. గతంలో కూడా ఏడాదికి ఒకసారి రవాణా ఛార్జీలు ఇచ్చేవారు. ఏడాదికి ఒకసారి ఇవ్వడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రావడంతో కూటమి ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి ఇవ్వాలని నిర్ణయించింది.

▸▸ పాఠశాలలు దూరంగా ఉన్నచోట పిల్లలు ఆటోల్లో బడులకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై దింపినా పెట్రోల్ ఖర్చు వస్తుంది. మరోవైపు ప్రమాదాల భయం వెంటాడుతోంది. ఈ సమస్యలకు పరిష్కారంగా.. విద్యార్థులు సురక్షితంగా పాఠశాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో మూడు నెలలకోసారి రవాణా భత్యం చెల్లించనున్నారు. దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ సూచనలు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

సత్వర న్యాయమే లోక్ అదాలత్ ధ్యేయం

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : కక్షిదారులకు సత్వర న్యాయం అందించే ధ్యేయంతోనే జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తూ కేసులు పరిష్కరిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి తెలిపారు. నగరంలోని న్యాయ సేవా సదన్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నేడు నష్ట పరిహారం అందడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ.. జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణ కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 22 బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో రైతులకు నష్ట పరిహారం అందిందన్నారు. మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరో అదనపు జిల్లా జడ్జి వాసు, అనిశా కోర్టు జడ్జి శ్రీవిద్య, నాలుగో అదనపు జిల్లా జడ్జి లీలావతి, సీబీఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి దివాకర్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరోజనమ్మ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, శాశ్వత లోక్‌అదాలత్ న్యాయమూర్తి వెంకట హరినాథ్, విశ్రాంత జడ్జి లక్ష్మీ నర్సింహారెడ్డి, డీఎస్పీ బాబూ ప్రసాద్, కోర్టు మానిటరింగ్ సీఐ రామానాయుడు, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పోలీసు, బ్యాంకు అధికారులు, బీమా సంస్థల ప్రతినిధులు, కక్షిదారులు పాల్గొన్నారు.

రైతుకు నష్ట పరిహారం చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి

12,558 కేసుల పరిష్కారం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 ప్రాంతాల్లోని కోర్టుల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాల ద్వారా 12,558 కేసులు పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు. కర్నూలు 4,735, ఆదోని 860, ఆళ్లగడ్డ 838, నంద్యాల 1,566, ఆలూరు 400, ఆత్మకూరు 583, బనగానపల్లి 438, డోన్ 748, కోవెలకుంట్ల 309, నందికొట్కూరు 553, పత్తికొండ 774, ఎమ్మిగనూరులో 754 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. శ్రీశైలం జలాశయం భూ సేకరణలో నష్టపోయిన 55 మంది రైతులకు రూ.34.83 లక్షల పరిహారం చెక్కులను న్యాయమూర్తులు అందజేశారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బలిజ/కాపు కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు బలిజ/కాపు కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బలిజ/కాపు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 6న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 80080 02165**

జాతీయ విద్యావిధానంలో వ్యవసాయ విద్యాబోధన

మహానందిఫారం, (మహానంది), న్యూస్‌టుడే: దేశంలోనే ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రప్రథమంగా జాతీయ విద్యావిధానంలో వ్యవసాయ విద్యాబోధన చేయిస్తున్నామని ఆంగ్రూ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి స్పష్టం చేశారు. మహానంది మండలం మహానందిఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో శనివారం జరిగే వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీప్‌టెక్ లేటెస్ట్ యాప్ ద్వారా డ్రోన్, మిషనరీ తోపాటు అన్ని రకాల టెక్నాలజీలను ఉపయోగించేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కొత్త టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు పంటల ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాల్లో శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాంతాన్ని బట్టి వినూత్న వంగడాలను సృష్టించి రైతన్నల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.

పల్లవి జంట.. పతకాల పంట

☛ నెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న విద్యార్థినులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : స్పోర్ట్స్ కోటా చోటు కల్పించడంతో కనుమరుగవుతున్న నెట్‌బాల్ క్రీడకు పూర్వ వైభవం వస్తోంది. ఈ ఆటలను నేర్చుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కర్నూలు నగరానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు ఈ క్రీడ పట్ల ఆసక్తితో నేర్చుకున్నారు. 2024- 25లో వివిధ ప్రాంతాల్లో జరిగిన అండర్-14, 17 రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు.

జట్టు విజయంలో కీలకం

● నగరానికి చెందిన చంద్రకళ, చంద్రశేఖర్ దంపతుల కుమార్తె పల్లవిరెడ్డి. ప్రస్తుతం కృష్ణగిరిలోని కేజీబీవీలో పదో తరగతి చదువుతోంది. నెట్‌బాల్ క్రీడపై మక్కువతో నేర్చుకుంది. శిక్షణ తీసుకుని నైపుణ్యం మెరుగుపరుచుకుంది. పోటీల్లో సెంటర్‌పాస్ పొజిషన్‌లో రాణిస్తోంది.

● 2023 అక్టోబరు 28న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి నెట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం అందుకుంది.

● 2024 నవంబరు 30న బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది.

● 2023 నవంబరు 19 నుంచి 21 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ పోటీల్లో వీరి జట్టు మూడోస్థానంలో నిలిచింది.

● 2024 డిసెంబరు 21 నుంచి 22 వరకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు.

● 2025 నవంబరు 2న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో సత్తాచాటారు.

● 2025 మే 24 నుంచి 30 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడింది. జాతీయస్థాయిలో పతకం సాధించడమే లక్ష్యంగా క్రీడలో మెలకువలు నేర్చుకుంటున్నట్లు పల్లవిరెడ్డి చెబుతోంది.

బరిలో మెరుపులు

● నగరంలోని మద్దూర్‌నగర్‌లో నివసిస్తున్న సుజాత, మద్దిలేటి దంపతుల కుమార్తె పల్లవి. వీరి స్వగ్రామం ఎరుకలచెరువు. జీవనోపాధి నిమిత్తం వీరి కుటుంబం కర్నూలులో స్థిరపడింది. పల్లవి కృష్ణగిరి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. నెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నారు. జట్టు విజయం కోసం కృషి చేస్తూ ప్రశంసలు అందుకుంటోంది.

● 2023 అక్టోబరు 28న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది.

● 2023 నవంబరు 19 నుంచి 21 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ పోటీల్లో వీరి జట్టు మూడోస్థానంలో నిలిచింది.

● 2024 నవంబరు 30న బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రజత పతకం అందుకుంది.

● 2024 డిసెంబరు 21 నుంచి 22 వరకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టును మొదటి స్థానంలో నిలపడంలో కీలకపాత్ర పోషించింది.

● 2025 నవంబరు 2న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టును రెండో స్థానంలో నిలిపింది. జాతీయస్థాయి జట్టులో స్థానం కోసం సాధన చేస్తున్నట్లు ఈమె చెబుతోంది.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయం సరికాదు

○ ఆందోళన చేపట్టిన సీపీఐ నాయకులు

పత్తికొండ గ్రామీణం: నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పత్తికొండ నాలుగు స్తంభాల కూడలి వద్ద శనివారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు రాజాసాహెబ్, రామాంజనేయులు, కారుమంచి, గురుదాసు, తిమ్మయ్య, కృష్ణయ్య, పెద్దఈరన్న, నెట్టేకంఠయ్య, రంగన్న పాల్గొన్నారు.

కర్నూలు-బళ్లారి రహదారిపై ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

సర్వజన వైద్యశాల అభివృద్ధే ధ్యేయం

● రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాల అభివృద్ధే తన ధ్యేయమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. జీజీహెచ్‌లో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైద్య కళాశాలలో వైరాలజీ (వీఆర్డీఎల్) లేబొరేటరీ నిర్మాణానికి శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న వైరాలజీ ల్యాబ్ భవనాన్ని మూడు నెలలో పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించామన్నారు. నిధుల కొరతతో

వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి టి.జి.భరత్. చిత్రంలో వైద్యకళాశాల ప్రిన్సిపల్, ఆసుపత్రి పర్యవేక్షకుడు

ఆగిపోయిన ఓపీ బ్లాక్‌ను పూర్తిచేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. పీపీపీ పద్ధతిలో సేవలు అందిస్తున్న సీటీ స్కానింగ్ విభాగానికి నెలకు రూ.30 లక్షలు చెల్లిస్తున్నామని, ఇకపై సొంతంగా స్కానింగ్ నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ మాట్లాడుతూ.. వైరాలజీ ల్యాబ్‌లో ఫ్లూ, డెంగీ, మలేరియా, కొవిడ్ ఇతర అన్ని ప్రమాదకర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, మైక్రోబయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని వైద్యుల ధ్రువీకరణ పత్రాల నవీకరణ, రీ-రిజిస్ట్రేషన్‌కు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్ యూనిట్ ఏర్పాటు చేసిందని మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన వైద్యులు ధ్రువపత్రాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే 500 సేవలతో వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలోని వైద్యులు తమ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్లు, రీ-రిజిస్ట్రేషన్లు ఇతర సేవల కోసం ఇంతకాలం విజయవాడకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ఆ సేవలను జిల్లాల్లో అందించే ఏర్పాట్లు చేశారని వివరించారు. మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ.. ప్రతి శని వారం, ఆదివారం జిల్లాస్థాయిలోనే రీ-రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ చేయించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గతంలో రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ఉన్న రిజిస్ట్రేషన్ రుసుమును ఇప్పుడు 75 ఏళ్ల లోపు ఉన్న వారికి రూ.8 వేలు, ఆపైబడిన వారికి రూ.6 వేలకు తగ్గించినట్లు వివరించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, వైద్యులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తుండగా వ్యక్తికి గుండెపోటు

● పీర్ల ఊరేగింపులో విషాదం
● ఆస్పత్రికి తరలించేలోగా మృతి

దూదేకొండ (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పీర్ల ఊరేగింపులో నృత్యం చేస్తూ ఓ వ్యక్తి గుండెపోటుకు గురయ్యారు. అతడిని ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషాద ఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామంలో పీర్ల ఊరేగింపు సందర్భంగా కోడెం రామాంజనేయులు (42) అనే వ్యక్తి అగ్నిగుండం వద్ద తోటి యువకులతో కలిసి నృత్యం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. ఇంటికి వెళ్లిన అతను ఛాతీలో నొప్పిగా ఉందంటూ కొందరు స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని ఆటోలో పత్తికొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కొద్ది నిమిషాల ముందు వరకు అందరితో కలిసి ఎంతో ఆనందంగా గడిపిన వ్యక్తి అనుకోకుండా మృతి చెందటంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అతనికి భార్య శివలక్ష్మి, పిల్లలు పరమేశ్, అంజి, మానస ఉన్నారు. ఇంటి పెద్ద మృతితో భార్య, పిల్లలు గుండెలవిసేలా రోదించారు. అతను గ్రామంలోని పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు.

రామాంజనేయులు (పాత చిత్రం)

నీటికుంటలో పడి వృద్ధురాలి మృతి

దేవనకొండ, న్యూస్‌టుడే: నీటి కుంటలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఈదులదేవరబండ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పి.కోటకొండకు చెందిన చెన్నమ్మ (80) అనే వృద్ధురాలు ఈదులదేవరబండలోని ఓ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న నీటికుంటలో పడి మృతి చెందింది. శనివారం మధ్యాహ్నం సమయంలో నీటికుంటలో మహిళ మృతదేహం కనపడటంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చెన్నమ్మ కడపునొప్పితో బాధపడుతూ ఉండేదని... భర్త, కుమార్తె మృతిచెందడంతో ఒంటరిగానే జీవిస్తోందని స్థానికులు చెబుతున్నారు. పి.కోటకొండ నుంచి మూడు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు సమాచారం. నెల్లిబండలోని మనవరాలి ఇంటికి కాలినడకన వెళ్తుండగా దారిలో నీటి కుంటలో తాగడానికి వెళ్లి పడి ఉండవచ్చని అంటున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మోసం కేసులో నిందితుడు..

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : బంగారు మోసం కేసులో నిందితుడైన నెల్లూరు జిల్లా కావలిలోని వెంగళరావునగర్‌కు చెందిన పోతురాజు శాంతిపవన్‌కుమార్ అలియాస్ వసంత్ (59) మృతి చెందారు. తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామంటూ విజయవాడకు చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ నుంచి రూ.7.32 కోట్లు తీసుకుని మోసగించడంతో పాటు ఆయన్ను బెదిరించి కర్నూలులో మరో రూ.50 వేలు తీసుకున్నారన్న ఆరోపణలపై నెల్లూరు జిల్లాకు చెందిన ఏడుగురిపై కర్నూలు మూడో పట్టణ పోలీసు స్టేషన్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన పి.రతన్‌కుమార్, తండ్రి పి.శాంతిపవన్‌కుమార్, శ్రీకాంత్, పి.జశ్వంతను ఈ ఏడాది జూన్ 30న కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. నిందితులను పంచలింగాల పరిధిలోని జిల్లా కారాగారానికి తరలించారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నట్లు శాంతిపవన్‌కుమార్ జడ్జికి చెప్పడంతో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. ఈనెల 4వ తేదీ నుంచి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఆయనకు వైద్యులు డయాలసిస్ చేశారు. పరిస్థితి విషమించడంతో శనివారం ఆయన మృతి చెందారు. ఈమేరకు కర్నూలు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసే వారని, పలు కేసులు నమోదవడంతో సర్వీసు నుంచి తొలగించినట్లు సమాచారం.

రహదారి ప్రమాదంలో..

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు టిప్పర్, ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రూపెటకు చెందిన వినోద్‌కుమార్(35) శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనంపై సొంత పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా బంధం స్వామి దర్గా సమీపంలో మలుపువద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయ డీపీఎంగా ఎ.మాధురి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎంగా ఎ.మాధురి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీపీఎంగా పనిచేసిన చంద్రశేఖర్ వ్యవసాయశాఖకు బదిలీ అయ్యారు. మళ్లీ రెండోసారి డీపీఎంగా చంద్రశేఖర్ వచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఆయనపై అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన స్థానంలో జిల్లా వ్యవసాయశాఖ డీఆర్సీలో ఏవోగా పనిచేస్తున్న మాధురిని నియమించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

గ్రేడ్ 5, 6 కార్యదర్శుల బదిలీలు పూర్తి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలోని గ్రామ సచివాలయాల గ్రేడ్-5, 6 విభాగాల్లో 269 మంది ఉద్యోగులకు బదిలీ నియామక ఉత్తర్వులు అందచేశామని డీపీవో భాస్కర్ తెలిపారు. గ్రేడ్-5లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 27 మంది, బదిలీలకు అభ్యర్థించిన 9 మంది, అంతర్ జిల్లా బదిలీ ఒకరికి చేశామన్నారు. గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్స్)లో ఐదేళ్లు పూర్తిచేసుకున్న 196 మంది, అభ్యర్థనలపై 11 మంది, అంతర్ జిల్లా బదిలీ 25 మందికి చేసినట్లు వెల్లడించారు.

☛ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకు ఏవోగా పదోన్నతిపై కౌతాళం మండలాని బదిలీ చేస్తూ జడ్పీ సీఈవో నాసరరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి హరిలీలకు ఏవోగా పదోన్నతి కల్పిస్తూ కోసిగి మండల పరిషత్‌కు బదిలీ చేశారు.

బహిరంగ ప్రకటన

తేది : 06.07.2025

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ : ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, భోగసముద్రం నుండి మా యొక్క అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్: పెట్నికోట సిమెంట్ వర్క్స్, పెట్నికోట వరకు సుమారు 13 కి.మీ. మేరకు 220 kv క్యాప్టివ్ టవర్ ట్రాన్స్‌మిషన్ లైను నిర్మించడం జరిగినది. అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ లైనును విద్యుచ్ఛక్తితో తేది: 07, జులై,2025 నుండి నింపడం జరుగుతుంది.

కావున సాధారణ ప్రజలు ట్రాన్స్‌మిషన్ లైను నుండి కనీసం 15 అడుగుల సురక్షితమైన దూరాన్ని పాటించాలి మరియు టవర్‌లు లేదా కండక్టర్లు ఎక్కడం లేదా దగ్గరకు వెళ్ళడం వంటివి చేయకూడదని కోరడమైనది. ఎందుకంటే తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. అటువంటి ఏదైనా అనధికార కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని గమనించగలరు. అటువంటి కార్యకలాపాల వల్ల జరిగే ప్రమాదాలకు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించదు.

టవర్ లైను దిగువ తెలిపిన గ్రామాలగుండా వెళుతుంది.: భోగసముద్రం, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లి, పెట్నికోట, వర్తించే ఇతర పరిసర ప్రాంతాలు

మీ సహకారానికి ధన్యవాదాలు.

అల్ట్రాటెక్ సిమెంట్, ఎపిసిడబ్ల్యు, భోగసముద్రం
అల్ట్రాటెక్ సిమెంట్, పికెసిడబ్ల్యు పెట్నికోట

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి పారిశ్రామిక ప్రాంతం, ముగల్సాన్ రోడ్, ఐరోలి, నవీముంబై- 400078. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్తేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్- 380006

స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్‌రూల్ (6) నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు బహిరంగ వేలం అమ్మకము ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జి చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి, శ్రీ యు.కృష్ణయ్య నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన బకాయి **02-11-2021 నాటికి రూ. 21,17,534/- (ఇరవై ఒకటి లక్షల పదిహేడు వేల ఐదువందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)**తో భవిష్య వడ్డీ మరియు ఖర్చులను రాబట్టుకోవడానికి **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదికన" 22-07-2025న** విక్రయించబడును. అవసరమైన వివరాల కొరకు జతచేయబడిన వేలం షెడ్యూల్‌ను గమనించగలరు.

తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రిజర్వు రూ. 24,89,000/- (ఇరవై నాలుగు లక్షల ఎనభై తొమ్మిదివేలు రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	ధరావతు రూ. 2,48,900/- (రెండు లక్షల నలభై ఎనిమిదివేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- (ఇరవై ఐదువేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో టెండరు/ బిడ్ దాఖలుకై చివరి తేదీ, సమయం మరియు వేదిక	21-07-2025 సా॥ 04-00 గం॥లలోపు యాక్సిస్ బ్యాంక్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003. శ్రీ నంద్యాల మల్లేశ్వర్‌రెడ్డి గారి చిరునామా.
బహిరంగ ఇ-వేలం కొరకు తేదీ, సమయం మరియు వేదిక	22-07-2025న ఉ॥ గం॥ 11-00 నుండి మ॥ గం॥ 12-00 మధ్య, వెబ్‌పోర్టల్ https:www.bankeauctions.com వద్ద ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ మొదలగు వాటిని కల్గిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్స్ పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లభించును.

స్థిరాస్తి షెడ్యూలు:

SRO, ఎమ్మిగనూర్ వద్ద తేది: 05-03-2015 నాటి డాక్యుమెంట్ నం. 1293/2015 ద్వారా శ్రీ యు.కృష్ణయ్య పేరిట గల కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం, ఎమ్మిగనూర్ గ్రామం, సర్వే నెం. 315b పైకి లో 1756 చ॥గజాల మొత్తంలో అవిభాజ్య భాగపు వాటా 49 చ॥గజాల విస్తీర్ణం, "శిల్పా హైట్" అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో కామన్ ఏరియాలతో సహా 1220 చ॥ అడుగుల విస్తీర్ణపు నం. 102 (ప్లాట్ 202 బ్రోచర్ ప్రకారం) గల ప్లాట్ యావత్తు. మరియు **సరిహద్దులు: అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు:** 40' వెడల్పు రోడ్, **పడమర:** యశోదమ్మ & ఇతరుల భూమి, **ఉత్తరం:** విశ్వనాథ్‌రెడ్డి & ఇతరుల ఇల్లు, **దక్షిణం:** ఖాజామొయినోద్దీన్ & ఇతరుల ఇల్లు, ప్లాట్‌కు **సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కారిడార్.

అమ్మకము యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ల వెబ్‌సైట్ అనగా **https://www.axisbank.com/auction-retail** మరియు బ్యాంకు ఆమోదిత సర్వీసు ఏర్పాటుదారుడు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauction.com** నందు ఇవ్వబడిన లింక్‌ను చూడగలరు.

బ్యాంకు ఆమోదిత సర్వీసు ఏర్పాటుదారుడు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా వేలంను ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఏదేని ఇతర సహాయం కొరకు ఆసక్తిగల బిడ్డర్లు శ్రీ నంద్యాల మల్లేశ్వర్‌రెడ్డి, యాక్సిస్ బ్యాంక్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003 **(మొబైల్ నెం. 9177576661, ఇ-మెయిల్ ఐడి: nandyala.malleswarareddy@axisbank.com)** కార్యాలయ పనివేళలలో ఉ॥ 9-30 గం॥ నుండి సా॥ 4-00 గం॥ వరకు సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్, 2002 యొక్క రూల్-8 సబ్‌రూల్-6 క్రింద రుణగ్రహీతలకు/ సహ-రుణగ్రహీత/ గ్యారంటర్‌కు 15 రోజుల నోటీసుగా ఈ నోటీసును పరిగణించబడుతుంది.

తేది: 02-07-2025
ప్రదేశం: కర్నూలు

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

14 మండలాల్లో వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు 14 మండలాల్లో వర్షం కురిసింది. కౌతాళం మండలంలో 38.2 మి.మీ, కోసిగి 34.2, ఎమ్మిగనూరు 27.8, నందవరం 17.8, సి.బెళగల్ 13.6, పెద్దకడుబూరు 12.2, కోడుమూరు 8.2, మంత్రాలయం 7.8, గూడూరు 4.2, కల్లూరు 1.8, గోనెగండ్ల 1.4, కర్నూలు అర్బన్ 1.0, కర్నూలు రూరల్, ఆదోనిలో అత్యల్పంగా 0.8 వర్షపాతం నమోదైంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

మా వద్ద అన్ని రకముల స్కూల్ డ్రస్సులు లభించును. స్వాతి శిల్క్ హౌస్, నెహ్రూ రోడ్డు, A.K.మార్కెట్ ఎదురుగా, KNL. సంప్ర॥ 98498 46562, 81218 62725.

FOR SALE

కర్నూలు చెన్నమ్మ సర్కిల్ నందు ఉన్న డయాగ్నోస్టిక్ సెంటర్‌ను అమ్మబడును. సంప్రదించవలసిన నెం॥ 88971 46111.

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

DISTANCE EDUCATION

Open 10th, Inter, DPPTTC, Online Degree, PG, MBA & MCA Courses. Cont: Sri Sai College of Distance Education, Knl. ✆ 79812 23882.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE

కర్నూలు, సుంకేసుల రోడ్ నందు గల గాంధీ టవర్స్ నందు 2 BHK 203 ఫ్లాట్ మరియు జనప్రియ అపార్ట్ మెంట్ నందు గల ఫ్లాట్ 507, 3 BHK ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 99514 71799.

కర్నూలు - వెంకటరమణ కాలనీ, క్లబ్ -9 ప్రక్కన విజయలక్ష్మి ఫార్చ్యూన్ ఫ్లాట్ నెం: 102, ఫస్ట్ ఫ్లోర్ 2 BHK, 1100 Sft., 07 Years Old W/F అమ్మబడును. సంప్ర: 95536 32756.

HOUSE FOR SALE

House for Sale G+2, West Face, Seshadri Nagar -3, Hero Show Room Line, Near Nandyal Checkpost, Kurnool. ✆ 92904 53533.

North-East Corner Newly Constructed Triplex Villa 3000 Sft. 5BHK House for Sale, Near Nandyal Checkpost. Cont: 94402 82771, 97037 41054.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

LAND FOR SALE

33 Cents (1600 Sq.yd) Land East Facing 3 Sides Roads in Fort Area Kurnool for Sale Or Development. Ph: 9347183582

పారుమంచాల గ్రామము, నందికొట్కూరు (మండలం) నందు 4.40 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. పొలములో 2 బోర్లు మరియు పెద్ద బావి కలదు. పొలము వరకు C.C.రోడ్డు కలదు. సంప్ర॥ 99483 23444.

నందికొట్కూరు మండ్లెం గ్రామంలో 18 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. సంప్ర॥ 79953 46786.

PLOT FOR SALE

250 Sq. Yards (West Facing) in Classic Kadambari Township, Ring Road (B.Tandrapadu) Surrounded by Duplex Houses of Rajivswagruha with Direct Approch to NH. Ready to Construct Plot for Sale. ✆ 94410 72460, 80741 34231.

Nandikotkur Main Road Ragamayuri Sarover Site lo Plot No: 999 East Face & Size 30X40, 40Feet Road. Ready to Constraction Price 12.50 Lakhs. ✆ 99852 54369, 91215 38396.

Open Plot for Sale in Maruthi Mega City, Nandyal Road, North -East Corner Size 72X45 Please Contact: 79953 46786.

ఆవ్యలోటస్ ఫార్మ్ నందు ప్రత్యేక తగ్గింపు ధరలో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. బింగిడొడ్డి, వెల్దుర్తి (మం), కర్నూలు. సంప్ర: 99120 55552.

కర్నూలు Venus కాలనీ (VR కాలనీ) Plot No: 19 సౌత్ ఫేస్, 2.75 సెంట్స్ & పెద్దపాడులో 3 ప్లాట్స్ - Each ప్లాట్ 30X40 సైజు అమ్మబడును. సంప్ర: 96114 55699.

COMMERCIAL SPACE FOR SALE

1600 Sqft. Partially Constructed Commercial Space Available @ Knl-Hyd Highway. Near Auto Nagar. ✆ 91217 06548.

SHOP FOR SALE

Sale of Shop No: 8, in Second Floor, Sasikanth Plaza, Commercial Complex, in Birla Compound & Beside Kurnool - Anantapur Road, Big Shop Size 22'-6"X 10'-0" North Facing . Contact: 96768 44847.

LEASE/ RENT

10000 Sft. Commercial Building Sale/ Lease Beside RR Hospital. Bhagya Nagar, Kurnool. ✆ 89199 89070.

TO LET

TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

Sharing Rooms Available. Contact: S.B.Begum, M.Sc., M.Ed., Vice Principal, Jagruti Institute, Maddur Nagar, KNL. ✆ 98480 76145.

COMMERCIAL

CAD Varma Complex, Bellary Road, KNL. Shops for Rent (W 72ft X L 57ft= 4100 Sft) For Rent B/F Banks, Showroom, Office etc., Cont: 93938 66399, 94404 57679.

JOBS

Car Driver (Preferably B.Com, Degree) - Min: 8 years Working Experience. Contact: 87909 76809, Nandyal. (9 AM to 5PM).

We are Hiring! Telecallers (Female) Marketing Executives & Accountant. Prior Experince in a Similar role in the Real Estate Industry is Preferred. Job Location: Kurnool. Contact us on: 77300 55888.

DOCTORS Requirement in Sai Ram Endocrynology & Diagnostic Centre, NR Peta, KNL. Opp: 7th Line, Vijaya Diagnostic. Cont: 86884 88271.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

అర్జున్ పవర్ సర్వీసెస్ నందు పనిచేయుటకు ఇంజిన్ & జనరేటర్ రిపేరు చేయుటకు అనుభవం కలిగిన ఉద్యోగులు & DCM డ్రైవర్ కూడా కావలెను. కర్నూలు. ✆ 99499 90277, 80997 66066.

Students Career Foundation సంస్థకు మీ ఇంటి నుండి మా కో-ఆర్డినేటర్‌గా పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు 10th-డిగ్రీ, పు/స్త్రీ కావలెను. ✆ 74164 32039.

వీల్ అలైన్ మెంట్ టెక్నీషన్, ట్యాలెంట్ & ఎక్స్పీరియన్స్ కలవారు కావలెను. Add: మణిటైర్స్, సంపత్ నగర్, కర్నూలు. Cont: 94901 97465, 94901 30514.

సాయికీర్తి డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు డెంటల్ హెల్పర్ కావలెను. (M/F) Add: గాంధీ నగర్, కర్నూలు. Cont: 98851 02384.

FACULTY/ TEACHERS

Wanted Experienced JEE/NEET faculty for Junior College and School. Cell: 95505 90900/ 92907 48955.

Wanted Experienced Teacher for Social Students Cont. Vijetha High School, Near Krishna Nagar, ITC, Kurnool. Cell No: 94921 98651.

Wanted BEd Teachers for Higher classes. English Maths Biology Manideep School weaker Sec Colony Kurnool @ 9390993888, 9390793888

WANTED Lady Teachers with English for Pre-primary Classes. Cont: Iris Florets School, Bhaskar Nagar, Kurnool. ✆ 80192 12212.

WANTED EM Teachers For Nursery to UKG, I to V English & VII to X PS, Sree Adithya School, Kallur. Cell: 94901 30596.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రెడియంట్ డెంటల్ క్లినిక్ అన్ని దంత సమస్యలకు ఉత్తమ చికిత్స ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ కలదు. NR., పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

DIABETES

డా॥ P.రాధారాణి, M.D., D.M. సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్, షుగర్ & థైరాయిడ్ హార్మోన్ సంబంధమైన సమస్యలు చూడబడును. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ & డయాబెటిక్ సెంటర్, N.R.పేట, కర్నూలు. ✆ 72076 86073.

ఎండోక్రైనాలజిస్ట్ డా॥ బి.శ్రీదివ్య రెడ్డి MD, DM., షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్, Add: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9 PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥ జి.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

డా॥ కె.చంద్రమౌళి రెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీయన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే

తిక్కారెడ్డిని నిలదీస్తున్న వీరభద్రగౌడ్ వర్గీయులు

ఆస్పరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ప్రజా రవాణా సంస్థ ఛైర్మన్ పి.నాగరాజు అన్నారు. కర్నూలు జిల్లా ఆస్పరిలోని ఓ ఫంక్షన్ హాలులో పార్టీ మండల కన్వీనర్ పరమారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమ నిర్వహణపై కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరభద్రగౌడ్‌ను ఎందుకు పిలవలేదని ఆయన వర్గీయులు సతీష్‌కుమార్, పెద్దసంజప్ప, తెదేపా మండల కార్యదర్శి శేషాద్రినాయుడు, యుగంధర్, వెంకటేష్ తదితరులు తిక్కారెడ్డితో వాగ్వాదానికి దిగారు. మీతో ప్రత్యేకంగా మాట్లాడుతానని ఆయన వారికి సర్ది చెప్పారు. అనంతరం తిక్కారెడ్డి మాట్లాడుతూ మన కుటుంబంలో ఏవైనా విభేదాలుంటే వాటిని సరిదిద్దేందుకు.. పార్టీ అధినేత ఆదేశాలమేరకు సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో తాగునీరు, సరైన రహదారులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి పూర్తి విషయాలు తెలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పటికీ నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా తెదేపా జెండా ఎగురవేయలేకపోయామని చెప్పారు.. అందరూ కలసికట్టుగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ వాల్మీకి ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

పత్తి క్వింటా గరిష్ఠం రూ.8,120

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంటల ధరలు వివరాలు ఇలా ఉన్నాయి. పత్తి క్వింటా కనిష్ఠంగా రూ. 6,350, గరిష్ఠంగా రూ. 8,120, మధ్యస్థ ధర రూ. 7,989 పలికింది. వేరుసెనగ రూ. 5,520-6,219-5,839లుగా ఉంది.

గట్టుదాటని పనులు

నియోజకవర్గం : ఆలూరు
జలాశయం నిర్మించే ప్రాంతం : నగరడోణ (చిప్పగిరి మండలం)
వ్యయం : రూ. 53. 82 కోట్లు
ఆయకట్టు విస్తీర్ణం : 4,200 ఎకరాలు
లబ్ధి పొందే మండలాలు : చిప్పగిరి, ఆలూరు, హలహర్వి

ఏడాది కిందట నిర్మించిన జలాశయం కట్ట

చిప్పగిరి, ఆలూరు, న్యూస్‌టుడే : చిప్పగిరి మండలం నగరడోణ వద్ద రూ. 53. 82 కోట్లతో నిర్మిస్తున్న జలాశయానికి గ్రహణం పట్టింది. వేలాది ఎకరాలకు సాగు నీరు అందించే ఉద్దేశంతో రెండేళ్ల క్రితం జలాశయం పనులు ప్రారంభించారు. 2023లో టెండర్లు పూర్తవగా కడపకు చెందిన గుత్తేదారు కంపెనీ పనులు చేపట్టింది. కట్ట పనులు 40శాతం పూర్తి చేసి రూ. 19 కోట్లకు బిల్లు పెట్టగా గత ప్రభుత్వం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. గుత్తేదారు పనులు ఆపేశారు. ఈ జలాశయం అందుబాటులోకి వస్తే నియోజకవర్గ పరిధిలోని చిప్పగిరి, హాలహర్వి, ఆలూరు మండలాలకు చివరి ఆయకట్టుకు సాగు నీరు.. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందుతుంది. నగరడోణ జలాశయం కోసం రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నా ప్రయోజనం లేకపోతోంది.

టెండర్లు పిలిచి.. పనులు ఆగి

వాస్తవానికి 2008లో నగరడోణ జలాశయ నిర్మాణానికి రూ. 11. 68 కోట్లతో టెండర్లు పిలిచారు. బెంగళూరుకు చెందిన సుభాష్ అండ్ ప్రాజెక్టుకు బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత పనులు ముందుకు సాగలేదు. అనంతరం 2023లో మరోసారి టెండర్లు పూర్తి చేసి రూ. 53 కోట్ల అంచనాతో మరో గుత్తేదారుకు పనులు అప్పగించారు. గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో గుత్తేదారుడు కొద్దిమేర పనులు చేసి వెనుదిరిగారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో అన్నదాతలు ఆశలు చిగురించాయి. వెంటనే నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని ఆలూరు ఉప కాలువ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

కంపచెట్లతో పెరిగిన నగరడోణ జలాశయం గట్టు

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ అభ్యుదయ విద్యాలయ ఫెడరేషన్ (ఆర్ఏవీఎఫ్)నాయకులు డిమాండు చేశారు. ఆదోని పట్టణంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, ఖాజా, నాయకులు రాజన్న, నాగేంద్ర, మోహన్, అల్లాబకాస్, అలెగ్జాండర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆలూరు టౌన్: ?: ఆలూరులోని ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా ఆశ్రమానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. - ప్రకాశ్, ఆలూరు
✔: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం.
- అరుణాదేవి, సర్పంచి, ఆలూరు

పొడిగింపులతోనే సరి..

ప్రజారోగ్య విభాగంలో వేధిస్తున్న కార్మికుల కొరత

పట్టణంలో వార్డులు: 42 | జనాభా: 2 లక్షలు
పట్టణ విస్తీర్ణం: 34-35 చ.కి.మీ.
రోజు పోగయ్యే చెత్త: 80-90 మెట్రిక్ టన్నులు

చెత్త తొలగిస్తున్న ప్రజారోగ్య కార్మికులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో కార్మికుల కొరత తీవ్రంగా ఉంది. 247 మంది శాశ్వత, పొరుగు సేవల కింద 185 మంది కార్మికులు ఉండాలి. కానీ 104 మంది శాశ్వత, 184 మంది పొరుగు సేవల కార్మికులు మాత్రమే పని చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 500 మందికి ఒక్క ప్రజారోగ్య కార్మికుండాలి. అయితే, జనాభా పెరుగుతున్నా... కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదు.

నాటి పాలకుల నిర్లక్ష్యంతో...

ప్రస్తుత అవసరాల దృష్ట్యా 111 మంది కార్మికులు కావాలని ఏపీ పురపాలక పరిపాలన విభాగాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. దీంతో పాటు క్లాప్ ఆటోలు తిరగడం లేదు. ఇంటింటి చెత్త సేకరణకు కార్మికుల భర్తీ తప్పనిసరిగా మారింది. సమస్యకు ప్రత్యామ్నాయంగా పూడికతీత పనుల కోసం తీసుకున్న వంద మంది కార్మికులను మూడు నెలల పాటు పొడిగిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. వీరికి ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సేవలు లేకుండా నెలకు రూ. 12 వేలు వేతనం ఇవ్వనున్నారు. గతంలో 13వ ఆర్థిక సంఘం కింద వచ్చిన నిధులు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులకు వెచ్చించుకోవాలని సూచించినా నాటి పాలకులు పట్టించుకోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.

భవిష్యత్తులో మరింత జటిలం

ఆదోని పట్టణంలో చుట్టు పక్కల వివిధ గ్రామాలను విలీనం చేయాలనే ప్రతిపాదన ఉంది. అదే జరిగితే... భవిష్యత్తులో పారిశుద్ధ్య కార్మికుల సేవలు పెరుగుతాయి. దీని వల్ల శివారు ప్రాంతాల్లో చెత్త తరలింపు మరింత ఆలస్యమవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులను భర్తీ చేస్తే సమస్య తీరుతుందని ప్రజలు అంటున్నారు.

గుంతలమయం.. గుండెల్లో భయం

ఆలూరు నుంచి కర్నూలు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఆదోని-కర్నూలు వెళ్లే కూడలి నుంచి పెద్దహోతూరు వరకు తారుచెదిరి వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో గోతులు కానరాక ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆలూరు

మురుగు పారదు.. రహదారి మెరుగుపడదు

ఆదోని మండలం అలసందగుత్తి గ్రామంలోని ప్రధాన రహదారిపై మడుగును తలపిస్తోంది. ఆ దారిలో మురుగు నిల్వఉండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామానికి రావాలంటే మురుగు దాటుకొని రావాల్సిన పరిస్థితి. ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని తొలగించాలని వాహనాదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

చినుకు పడితే వణుకే..

చిప్పగిరిలో పలు వీధుల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే కాలనీల్లో రహదారులు బురదమయంగా మారుతాయి. ఆ సమయంలో ప్రజలు బయటకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్లుగా రహదారులు నిర్మించాలని కోరుతున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వమైన సీసీ రహదారులు, మురుగు కాల్వలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

మాట్లాడుతున్న మౌర్య భరద్వాజ్

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ఇంటి స్థలం మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులు, అర్హులు ఎంతమంది అన్నదానిపై ఆరా తీశారు. స్థలాల మంజూరుకు అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో 4,530 దరఖాస్తులు అందినట్లు అధికారులు వివరించారు. ఆదోని, కోసిగి, కౌతాళం, గోనెగండ్ల మండలాల్లో నీటి సంఘాలపై తనిఖీలు నిర్వహించి ఆక్రమ కట్టడాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ ఎల్ఎల్‌సీ పరివాహక ప్రాంతాల్లో సమన్వయంగా వ్యవహరించాలని, ఇరిగేషన్ అధికారుల సహకారంతో అక్రమకట్టడాలను తొలగించి నివేదికలు సమర్పించాలని సూచించారు.

స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానిదే విజయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. శనివారం దేవేంద్రప్ప కార్యాలయంలో తేనీటి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మురళి, ద్వారకారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకులతో ఎంపీ నాగరాజు, దేవేంద్రప్ప

వీధి దీపాల ఏర్పాటు

చిప్పగిరి, న్యూస్‌టుడే : మండలంలోని కుంద నగుర్తిలో సర్పంచి పురుషోత్తం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది శనివారం విద్యుత్తు స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేశారు. 'మేమున్నాం-మీకు తోడుగా' శీర్షిక ద్వారా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సర్పంచి, పంచాయతీ కార్యదర్శి వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

పార్టీని బలోపేతం చేయాలి

మద్దికెర: శాఖ సమావేశాల ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నబీరసూల్, మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు, కోదండరాముడు, హనుమన్న పేర్కొన్నారు. మద్దికెర, అగ్రహారం గ్రామాల్లో శనివారం పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గం పార్టీని ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు.

అవగాహన ప్రతులతో ఉమాపతి, రవీంద్ర

సూర్యఘర్‌తో పల్లెలకు వెలుగులు

దేవనకొండ, న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారుల్లో సౌర విద్యుత్తు వైపు మార్పే దిశగా సూర్యఘర్‌తో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రాయితీపై ఇళ్లకు సౌర విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు 'ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన' పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని విద్యుత్తు ఏఈఈ ఉమాపతి పేర్కొన్నారు. ప్రతి ఇంటికి రాయితీపై సౌర విద్యుత్తు ఏర్పాటు చేయనున్నామన్నారు. వందశాతం సౌర విద్యుత్తు సాధించిన గ్రామానికి ప్రభుత్వం రూ.కోటి బహుమతి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఏఈఈ రవీంద్ర, ఎల్‌వి వెంకప్ప, సిబ్బంది సుంకన్న, రఘు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ చొరవ చూపాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ పత్తికొండ డిపో కార్యదర్శి ఐఎస్‌వీరెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు పత్తికొండ ఆర్టీసీ డిపో ఎదుట శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగుల పదోన్నతులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎంఎన్‌రెడ్డి, పవన్‌కుమార్, నాగేంద్ర, గంగన్న, బీఆర్‌శేఖర్, జయన్న పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

సమ్మె జయప్రదానికి పిలుపు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకుడు గోపాల్, సీపీఎం మండల కార్యదర్శి కె. వెంకటేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. పత్తికొండ సీపీఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దుచేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దస్తగిరి, రవిచంద్ర, ప్రభాకర్, మంజు, బ్రహ్మయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు గోపాల్

తాగునీటి ఇబ్బందులు తొలగించండి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. ఆదోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ దానమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా సభ్యులు సమస్యలపై గళం విప్పారు. నారాయణపురంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని... అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యుడు కారెప్ప ధ్వజమెత్తారు. తమ పంచాయతీలో నిధుల కొరత ఉందని.. నిధులు మంజూరు చేయాలని బైచిగేరి సర్పంచి మహాదేవ కోరారు. గోనబావిలో ఆరు నెలలుగా వ్యవసాయ అధికారులు విధులకు రావడం లేదని... వ్యవసాయ సమాచారం తెలిసేదెలా అంటూ గ్రామ సర్పంచి బాషా ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీడీవో విజయవీరశేఖర్ రావు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు కారెప్ప

గ్రామాభివృద్ధికి కృషి చేద్దాం

వెల్దుర్తి, న్యూస్‌టుడే : వైకాపా నాయకులు గ్రామాలలో కక్షలను ప్రేరేపించడం మానుకోవాలని తెదేపా నాయకులు సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఇరువురు వేర్వేరుగా పాత్రికేయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బలరాంగౌడ్, రమాకాంత్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ఐజయ్య, వీరభద్రుడు, రామకృష్ణఆచారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: కర్ణాటక మద్యాన్ని కారులో అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. పట్టణ శివారులో శనివారం కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాషిని, ఆదోని ఎక్సైజ్ సైదుల్, సిబ్బందితో కలిసి దాడులు చేశారు. వారి దగ్గరి నుంచి 14 బాక్సులను(1344 కర్ణాటక మద్యం టెట్రాప్యాకెట్లు), టాటా ఇండికా విస్టా కారును సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులైన జి.మల్లికార్జున, బోయ హరిశ్చంద్రలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మద్యం ఆదోనికి చెందిన బోయ నాగిరెడ్డిదిగా విచారణలో తేలడంతో అతనిపై కూడా కేసు నమోదు చేశారు.

లోక్ అదాలత్‌లో 400 కేసుల పరిష్కారం

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఆలూరు జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి హేమ 400 కేసులను పరిష్కరించినట్లు లోక్‌అదాలత్ సిబ్బంది తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం లభించిందన్నారు. ఏపీపీ కృష్ణకిషోర్, బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు ప్రవీణ్, షాకీర్, ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, న్యాయవాదులు రవి, లక్ష్మీకాంత్, విజయభాస్కర్, షెక్షావలి, వీరేష్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి హేమ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 111 కేసులను పరిష్కరించినట్లు జడ్జి జ్యోత్స్నాదేవి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఒక్కొక్కరికీ రూ. 10వేల జరిమానా విధించారు.

సంక్షిప్త సమాచారం

జొన్నగిరి(తుగ్గలి): జొన్నగిరి గ్రామ శివారు వాగులో జూదం ఆడుతున్న 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 5300 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఆదోని వైద్యం: పట్టణంలోని బంగారుబజార్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ రోగులకు దాతల సహకారంతో శనివారం ఉచితంగా నిత్యావసర సరకులను అందజేశారు. 30వ వార్డు కౌన్సిలరు నాగరత్నమ్మ సహకారంతో వైద్యాధికారి అనిల్‌సాగర్ చేతుల మీదుగా కిట్లను అందించారు.

ఆదోని పాతపట్టణం: పట్టణంలో అమరావతనగర్‌లో ఆదివారం ఎమ్మెల్యే డా. పార్థసారథి, పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరితో కలసి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో నిర్మించే సాముహిక శౌచాలయ నిర్మాణాలకు భూమి పూజ చేయనున్నారు. సాయంకాలం మొహర్రం కార్యక్రమాల్లో పాల్గొంటారు.

పత్తికొండ గ్రామీణం: పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల పోస్టులకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నయీమున్నీసా బేగం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీలోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8309916198 నంబరులో సంప్రదించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో సరిగెత్తు

పత్తికొండ గ్రామీణం: మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ఆదోని పాత పట్టణంలో కొలువుదీరిన పీర్లు

ఆదోని సాంస్కృతికం, మద్దికెర, ఆదోని పాతపట్టణం, చిప్పగిరి, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంలోని పలు గ్రామాల్లో శనివారం మొహర్రం సందడి నెలకొంది. ఆదివారం పీర్లను ఊరేగించేందుకు, అలాగే అగ్నిగుండ ప్రవేశానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తుల కొంగు బంగారం ఖాశింస్వామి

దేవనబండ(పత్తికొండ గ్రామీణం): దేవనబండలో వెలసిన ఖాశిం స్వామిని భక్తుల కొంగు బంగారంగా కొలుస్తారు. ఏటా మొహర్రంలో భాగంగా స్థానిక దర్గాలోని పీర్లచావిడిలో నిర్వాహకులు పీర్లను ఏర్పాటు చేస్తారు. మొహర్రంలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివస్తారు. వారం రోజుల పాటు అత్యంత నియమ నిష్ఠలతో భక్తులు కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొహర్రం సందర్భంగా పీర్లను బంగారు ఆభరణాలు, వెండి కిరీటాలు, రంగు రంగుల పాగాలతో అలంకరించారు. పీర్లచావిడిని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఆదివారం నిర్వహించే పెద్దసరిగెత్తు కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పత్తికొండ పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో పెద్దసరిగెత్తు నిర్వహణకు నిర్వాహకులు, గ్రామపెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు.

భౌమని భయపెడుతున్నాయ్

ఆలూరు, చిప్పగిరి, ఆస్పరి, హొళగుంద, న్యూస్‌టుడే: గ్రామ సింహాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా గుంపులుగా సంచరిస్తూ జనాలపై దాడి చేస్తున్నాయి. శునకాల ధాటికి రాత్రి వేళల్లో బయట తిరగాలంటేనే జనం భయపడుతున్నారు. చిన్నారులు తప్పించుకోలేక కుక్కకాటుకు గురవుతున్నారు.

ఓ వీధిలో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

అరుపులతో నిద్రలేని రాత్రులు

ఆలూరు నియోజకవర్గంలోనూ శునకాలు అధికమయ్యాయి. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రతి వీధిలో 5 నుంచి 10 వరకు తిరుగుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే మొత్తం ఒక చోట గుమిగూడుతున్నాయి. రాత్రి వేళల్లో మొత్తం ఒకచోట చేరి అరుస్తుండటంతో జనాలకు నిద్ర కరవవుతోంది.

- ఆలూరు, చిప్పగిరి, ఆస్పరి, హొళగుంద మండలాల్లో గత రెండు నెలల వ్యవధిలో 371 మంది కుక్కకాటుకు గురయ్యారు. ఒక్క ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మే నెలలో 117, జూన్‌లో 83 మంది కుక్కకాటుకు చికిత్స పొందారు. సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వాటిని పట్టుకుని వేరే ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

టీకా వేయించుకోవాలి

రోజూ ఒక్కరైనా కుక్కకాటుతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. కుక్క కరిచిన 24 గంటల వ్యవధిలోనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలి. కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ఆసుపత్రుల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉంది.

- వాహిద్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి, ఆలూరు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తగదు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదోనిలో శనివారం సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. స్థానిక విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు, పట్టణ, మండల కార్యదర్శులు టి.వీరేశ్, కల్లుబావి రాజు, జిల్లా సమితి సభ్యుడు సుదర్శన్ మాట్లాడుతూ... స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవడంతో పాటు వాలని, ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈకు వినతిపత్రం అందించారు.

హొళగుంద: పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలంటూ హొళగుంద విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఐ మండల కార్యదర్శి మారెప్ప ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య, సిపిఐ నాయకులు సలాం తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను తగ్గించాలంటూ శనివారం దేవనకొండ సమీపంలోని కర్నూలు- బళ్లారి రహదారిపై సీపీఐ జిల్లా నాయకులు మద్దిలేటిశెట్టి, నరసారావు రాస్తారోకో నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య డిమాండు చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు వద్ద సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. సోలార్ విద్యుత్తు ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్రయ్య, ఉరుకుందప్ప, శివన్న, లక్ష్మన్న, నల్లన్న, హనుమంతు, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరిలో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

బాలికల వసతిగృహ ఏర్పాటుకు చర్యలు: మంత్రి

కోసిగి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలసలు వెళ్లకుండా పూలే బాలికల గురుకుల వసతిగృహం ఏర్పాటు చేస్తామని మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం కోసిగి మండలం పరిధిలోని కోల్మాన్‌పేట గ్రామంలో మంత్రాలయం

మంత్రి టీజీ భరత్, రాఘవేంద్రరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నియోజకవర్గ తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కోల్మాన్‌పేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కోసిగిలో వసతిగృహం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరేష్ మంత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, అయ్యన్న, జ్ఞానేష్, తాయన్న, వీరేష్, కోసిగయ్య పాల్గొన్నారు.

'కార్మిక చట్టాలు రద్దు చేయాలి'

గూడూరు, న్యూస్‌టుడే: కార్మికులకు ఇబ్బందికరంగా మారిన చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి మోహన్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

శ్రీమఠంలో నేడు నిత్య పూజలకు విరామం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఏకాదశిని పురస్కరించుకుని ఆదివారం శ్రీమఠంలో నిత్య పూజలకు విరామం ఇవ్వడంతో భక్తులకు నిజ బృందావన దర్శన భాగ్యం ఉంటుందని మఠం అధికారులు తెలిపారు. సోమవారం నుంచి నిత్య పూజలు నిర్విఘ్నంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. మఠపీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు తన శిష్య బృందంతో కలిసి కర్ణాటక రాష్ట్రానికి ధార్మిక పర్యటనకు శనివారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు (గ్రామీణం)	కోసిగి
80085 73794	9550434095

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సోమప్ప నగర్ కాలనీలో రహదారిని పడిన గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులు చేపట్టండి. - శ్రీనివాసులు, కాలనీవాసి

✔: రహదారికి మరమ్మతులు చేయిస్తాం.-శరత్, ఏఈ

?: చంద్రయ్యకొట్టాల మాదారెడ్డి కాలనీలో కల్వర్టు శిథిలమైంది. దీనికి మరమ్మతులు పొందించండి. - రంగన్న, కాలనీవాసి

✔: కల్వర్టుకు మరమ్మతులు చేయిస్తాం. -శరత్, ఏఈ

?: ఎస్సీఎంటీ కాలనీలో ప్రధాన కాల్వలో పూడిక నిండిపోయింది. దుర్వాసన వస్తోంది. - శ్రీనివాసులు, కాలనీవాసి

✔: కాల్వలను శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. - శేఖర్, రాఘవేంద్ర కాలనీ

✔: విద్యుత్తు సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - శరత్, ఏఈ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద ఎక్కువైంది. ఉన్నతాధికారులు స్పందించి మురుగు కాల్వలు శుభ్రం చేయించాలి. -గ్రామస్థులు, మేకడోన

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాం. పంచాయతీలో నిధులను అనుసరించి చర్యలు చేపడతాం. -ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

చినుకుపడితే వణుకే..

■ వంకలను ఆక్రమించినా పట్టించుకోని అధికారులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చినుకుపడితే లోతట్టు ప్రాంతాల ప్రజలకు వణుకే. వంకలను యథేచ్ఛగా ఆక్రమించడంతో నీరు పారక లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. వంకలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే చేసి చర్యలు చేపట్టాల్సి ఉన్నా.. తూతూమంత్రంగా చేపట్టి వదిలేశారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' అందిస్తున్న పరిశీలన కథనం.

చేనేతపురిలో పెరుగుతున్న జనాభా

ఎమ్మిగనూరు పట్టణ శివారు పురాభివృద్ధి దిశగా సాగడంతో కాలనీలు వెలిశాయి. మంత్రాలయం, కోడుమూరు, పత్తికొండ, ఇతర ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, కార్మికుల సొంత ప్లాట్లు కొనుగోలు చేసుకొని ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్నిచోట్ల వంకలను చదును చేసి యజమానులు ప్లాట్లు వేసి అమ్మేశారు. వర్షం వస్తే వంకలో చేరాల్సిన నీరంతా రోడ్లు, లోతట్టు కాలనీల్లో చేరుతున్నాయి. వంకలను సర్వే చేయాల్సిన రెవెన్యూ సిబ్బంది అసలు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ అధికారులపై నెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు.



కాల్వగా మారి...

ఈ చిత్రంలోనిది సుశీలమ్మ కొండ వంక. సర్వే నంబర్ 459 నుంచి 469 వరకు ఉంది. వీటి వెడల్పు 80 అడుగుల పైగానే ఉండేది. ఇప్పుడు కాలువగా మారింది. పట్టా భూముల పేరు చెప్పి పైన ప్లాట్లుగా విభజించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు వంకలను అమ్మేశారు. వెంకటసాయి దేవాలయం వెనుక భాగంలో ఉన్న వంక పూర్తిగా కనుమరుగైంది.

కనుమరుగైనవి ఇలా..

★ ఆదోని రహదారి జీఎం పెట్రోల్ బంకు వెనుక ఉన్న వంకను ప్లాట్లు వేసి అమ్మకాలు చేశారు. కేవలం మూడు అడుగుల కాల్వ మాత్రమే పారేందుకు వదిలారు.

★ శివప్పనగర్ కాలనీ శివారు వంకను ఆక్రమించి స్థలాలను అమ్మేశారు.

★ ఎమ్మిగనూరు పట్టణంలో శిల్పా ఎస్టేట్ వెనుక 120 అడుగుల వెడల్పుతో ఉండే వంక పూర్తిగా కుంచించుకు పోయింది.

★ కృష్ణ ఏరియా ప్రాంతంలో వైకాపా అను చరుల పోద్బలంతో వంకలో ఆరు అడుగుల గోడలు నిర్మించారు.

★ కమిటీ రోడ్డులో 40 అడుగుల వెడల్పుతో ఉండే వంక ఆక్రమ కట్టడాలతో కనుమరుగైంది. దీంతో వర్షం నీరు వ్యవసాయ మార్కెట్ యార్డులో చేరడంతో రైతుల ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నారు.

★ రామలక్ష్మమ్మ కాలనీ సమీపంలో వైకాపా హయాంలో వంకలను ఆక్రమించి షెడ్లు వేశారు.

యూరియా సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే బీవీ

పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు వ్యవసాయం, నందవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మిగనూరులోని డీసీఎంఎస్ సొసైటీ, పీఏసీఎస్ సొసైటీ, రైతుసేవ కేంద్రాల ద్వారా మంత్రాలయం, నందవరం, గోనెగండ్ల మండలాల రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఇప్పటి వరకు దాదాపు 50 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో శివశంకర్ తెలిపారు. అనంతరం నందవరంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

నేతలు పుష్పవతి, కాశీంవలీ, ధర్మపురం గోపాల్, చిన్నరాముడు, సత్యరెడ్డి, ఆదిశేషు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చడమే లక్ష్యం

గుడిపాడు (గూడూరు), న్యూస్‌టుడే: హామీలన్నీ నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు నియోజకవర్గ పరిశీలకులు రామలింగారెడ్డి పేర్కొన్నారు. గుడిపాడులో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. గూడూరు పట్టణంలో కన్వీనర్ రామాంజనేయులు ప్రజలకు పథకాలు వివరించారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు, పక్కన ఎమ్మెల్యే

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్లు

బూదూరు గ్రామంలో కరపత్రాలు పంచుతున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని తెదేపా మంత్రాలయం నియోజకవర్గ బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం బూదూరు గ్రామంలో పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు రాఘవేంద్రరెడ్డి, సోదరుడు రమాకాంత్ రెడ్డి అన్నారు. మాధవరంలోని తెదేపా కార్యాలయంలో రూ.1,50,657 విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. చాపల నాగేశ్ తదితరులు ఉన్నారు.

★ గుండ్రేవుల(సి.బెళగల్), న్యూస్‌టుడే: పేదల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. గుండ్రేవుల గ్రామంలో పథకాలను ప్రజలకు వివరించారు.

గుంతల దారిలో వరినాట్లతో నిరసన

కోసిగి రహదారి గుంతల్లో వరినాట్లు వేస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు-కోసిగి రహదారి గుంతలు పడి అధ్వానంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎంఎల్) నాయకులు సత్యన్న ఆరోపించారు. గుంతలు పడిన దారిలో వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు శనివారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. శ్రావణమాసం సమీపిస్తున్న తరుణంలో ఉరుకుంద క్షేత్రానికి వెళ్లే భక్తులు ఇబ్బందులు పడతారని అన్నారు. కార్యక్రమంలో బాలరాజు, బాబు, ప్రసాద్, నరసన్న, రామాంజి, వివిధ గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే ఉత్సాహం

గూడూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను ఉత్సాహంగా నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేశ్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో ఎన్ఐఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో రెవెన్యూ అధికారులు, వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఉప తహసీల్దార్ ధనుంజయ, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సమస్యల పరిష్కారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఎమ్మిగనూరు కోర్టు న్యాయమూర్తి శ్రీవల్లి పేర్కొన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ త్వరగా కేసులు పరిష్కారమైతే తీర్పులు

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీవల్లి

వెల్లడించే అవకాశం ఉంటుందన్నారు. 96 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.

భాజపాకు సమాన పదవులు కేటాయించాలి

కౌతాళం, న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమిలో భాగంగా జిల్లాలో భాజపాకు సమాన పదవులు కేటాయించాలని శనివారం తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి, భాజపా జిల్లా అధ్యక్షుడు అభ్యర్థుతో రామకృష్ణ డిమాండ్‌తో కూడిన పత్రాన్ని అందజేశారు. ఎమ్మిగనూరులోని తిక్కారెడ్డి నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇందుకు తిక్కారెడ్డి సానుకూలంగా స్పందించి, డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్ర

తిక్కారెడ్డికి పత్రం అందజేస్తున్న రామకృష్ణ

బాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు.

ఇళ్ల పట్టాల విషయంలో న్యాయం చేయండి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ఇళ్ల పట్టాల విషయంలో తమకు న్యాయం చేయాలంటూ మండల కేంద్రానికి చెందిన కురువ కేరి నిర్వాసితులు, పార్వతి, నర్సమ్మ, లింగన్న అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. 15 ఏళ్ల క్రితం మండల కేంద్రంలోని సర్వే నంబరు 258లో అప్పటి తహసీల్దారు తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాగా కొందరు రాజకీయ నాయకులు తమ పట్టాలను రద్దు చేసి అర్హత లేని వారికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

సి.బెళగల్, న్యూస్‌టుడే: పురుగు మందులు, ఎరువుల అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని విజిలెన్సు అధికారులు హెచ్చరించారు. మండల కేంద్రమైన సి.బెళగల్‌లో శనివారం ఆక్మిక్ కూల తనిఖీ చేశారు. సీఐ పవన్‌కుమార్, విజిలెన్సు మండల అధికారి దిలీప్, ఏవో మల్లికార్జున్ కుమార్ పలు దుకాణాల్లో ఎరువులు, యూరియా నిల్వలను పరిశీలించారు. పలు దస్త్రాలను పరిశీలించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కనకవీడు(నందవరం), న్యూస్‌టుడే: 104 వాహన సేవల్లో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో 104 వైద్య సేవలు పరిశీలించారు. మండల వైద్యాధికారిణి శ్రీలేఖ విధుల్లో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. వివరణ ఇవ్వాలని హెచ్చరించారు. సకాలంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు.

కనకవీడు గ్రామంలో పర్యటించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి

తాగునీటి పైపు లీకేజీ అరికట్టి..

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల ముందు దెబ్బతిన్న తాగునీటి పైపులైను సమస్యను 'మేమున్నాం.. మీకుతోడుగా' ద్వారా 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీనిపై సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ స్పందించారు. తాగునీటి పైపులను మరమ్మతులు చేపట్టి లీకేజీ అరికట్టడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: 'అధికారుల నిర్లక్ష్యం.. భక్తులకు ఇబ్బందులు' అని గత నెల 30న 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. శ్రీమఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు స్పందించి గ్రామ సర్పంచి భీమయ్యకు తెలియజేశారు. సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

మంత్రాలయం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు మాధవరం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మాధవరం గ్రామానికి చెందిన ఆంజనేయులు భార్య బోయ లక్ష్మి(31) అనారోగ్యంతో బాధపడుతోంది. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని శుక్రవారం రాత్రి మృతి చెందిందని ఎస్సై తెలిపారు. మృతురాలి అన్న నాగలదిన్నె భీమరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నాడు సగం పనులు.. నేడు సమస్యలు

నాడు-నేడు కింద చేపట్టిన అదనపు తరగతి గదుల పనులు మొండి గోడలకే పరిమితమయ్యాయి. ఎమ్మిగనూరు పట్టణంలో తెలుగు మెయిన్ స్కూల్‌లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 220 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రస్తుతం రెండు గదులు ఉన్నాయి. నాడు-నేడు కింద 12 గదులు నిర్మిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలకు నాలుగు గదులు కేటాయించారు. కిటికీలు, తలుపుల పనులను సగంలో వదిలేశారు. నేలపై కూర్చొని విద్యార్థులు పాఠాలు వింటున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నిర్లక్ష్యంతో నీటి వృథా..



మండలంలోని మారందొడ్డి గ్రామంలో తాగునీటి సదుపాయం కోసం వీధుల్లో మినీ ట్యాంకులు ఏర్పాటుచేసి కుళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. సమీపంలో విద్యుత్తు మోటారు ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచారు. దీంతో ఇష్టానుసారంగా విద్యుత్తు మోటారు ఆన్‌చేసి నీరు పట్టుకొని బంద్ చేయకుండా అలాగే వదిలేస్తున్నారు. దీంతో మినీ ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతూ ట్యాంకు వద్ద పాచిపట్టింది. నీటి వృథాను అరికట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, మారందొడ్డి(సి.బెళగల్)

మట్టి కుప్పలు.. విద్యార్థులకు తిప్పలు

పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత ఏర్పడినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోసిగి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ కింద రెండు అదనపు గదులు నిర్మిస్తున్నారు. పాత భవనం కూల్చివేసి.. ఆ మట్టిని పాఠశాల ద్వారం సమీపంలో వేశారు. దీంతో వర్షం నీరు బయటకు వెళ్లే దారిలేక పాఠశాల ఆవరణలో నిలవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రధానోపాధ్యాయురాలు స్పందించి.. మట్టి కుప్ప వేసిన గుత్తేదారుడిపై చర్యలు తీసుకొని మట్టి కుప్పను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కోసిగి

నిర్వహణ లేక.. ముందుకు సాగక

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన నవజాత శిశువు, బాలింతను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఏర్పాటు చేసిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు మొరాయిస్తున్నాయి. ఆసుపత్రిలో నెలకు 200లకు పైగా ప్రసవాలు జరుగుతాయి. ఐదు వాహనాలు ఉన్నాయి. వాటి నిర్వహణ కొన్ని నెలలుగా మరిచారు. టైర్లు అరిగిపోయి తరచూ మొరాయిస్తుండటంతో గమ్యం చేరేందుకు తల్లీబిడ్డలు ఇబ్బంది పడుతున్నారు. మూడు నెలలుగా వాహన డ్రైవర్లకు వేతనాలు అందలేదు. వాహనాల నిర్వహణకు నిధులు విడుదల చేసి కండీషన్‌లో ఉంచాలని బాలింతలు, వారి కుటుంబసభ్యులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

గ్రామాల్లో పీర్ల ఊరేగింపు

మారందొడ్డిలో ఊరేగిస్తున్న భక్తులు

గూడూరు గ్రామీణం, గోనెగండ్ల, సి.బెళగల్, కౌతాళం, మంత్రాలయం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో మొహర్రం పురస్కరించుకొని పీర్ల చావిడి ఎదుట అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజామునే దస్తగిరయ్య పీరు సరికేసును గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. పీర్లకు భక్తులు ఫతేహాలు సమర్పించారు. ఊరేగింపులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సి.బెళగల్‌లో పెద్ద విమాంఖాసీం, చిన్న విమాంఖాసీం పీర్లచావిడ్లకు పలుగ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించారు. పీర్లను ఆదివారం నిమజ్జనం చేయనున్నారు. మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ శనివారం తెలిపారు. అనవసరంగా గొడవలకు పాల్పడి చర్యలు తప్పవన్నారు.

బూదూరు గ్రామంలో కొలువైన పీర్లు

సంక్షిప్త సమాచారం

కృష్ణదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వరస్వామిని శనివారం పురోహితుడు ఎర్రన్న ఆధ్వర్యంలో తమలపాకులు, పూలతో అలంకరించారు. భక్తులు కొండపై చేరుకొని స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: రచ్చుమర్రి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రమాదేవి పరిశీలించారు. చిన్న మరమ్మతులు ఉంటే చేయించాలని, విద్యుత్తు, ర్యాప్ సౌకర్యాలు, తాగునీటి వసతికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సి.బెళగల్ ,న్యూస్‌టుడే: మండలంలోని 9 గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై ఎస్ఆర్‌పీ వెంకటేశ్ నాయక్ బృందం నివేదికలు సిద్ధం చేసి గ్రామసభల్లో చదివి వినిపిస్తారు. మండలంలో 916 ఉపాధి పనులకు రూ.15కోట్లు వెచ్చించినట్లు ఏపీవో రామన్న తెలిపారు.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: మండలంలోని జూలకల్లు మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు నడపాలని భాజపా మండల అధ్యక్షుడు పోన్నకల్ వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ వేల్పుల గోపాల్, కోటియాదవ్‌లు కర్నూలు 2 డిపో మేనేజరుకు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రతి ఉద్యోగి బదిలీ కావాల్సిందేనని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు రఘుబాబు అన్నారు. శిల్పకాలనీలో బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కౌతాళం, న్యూస్‌టుడే: ఉరుకుంద శ్రీనరసింహ ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 8వ తేదీన ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆధ్వర్యంలో, ఆలయ డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు నేతృత్వంలో సమన్వయ సమావేశం జరుగుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తారాపురం(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: పెద్దకడబూరు మండలంలోని తారాపురం గ్రామంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేయనున్న తాగునీటి బోరు విషయంలో గ్రామానికి చెందిన కొందరు తెదేపా నాయకుల అత్యుత్సాహంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఎంపీ నిధులతో ఏర్పాటు చేసినందున గ్రామానికి సంబంధం లేదని తెదేపా నాయకులు అన్నారు. దీనిపై మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ స్పందిస్తూ.. ఇది ప్రభుత్వ బోరు అని గ్రామస్థులకు తాగునీరు సరఫరా చేస్తామన్నారు.

కార్మికులను విస్మరించిన సర్కారు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఏఐటీయూసీ నాయకులు తిమ్మగురుడు ఆరోపించారు. ఏఐటీయూసీ తాలుకా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. నూతన రోడ్డు రవాణా చట్టాన్ని రద్దు చేయాలన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను సహించేది లేదని సీపీఐ మండల కార్యదర్శి రాజు పేర్కొన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

'విద్యుత్తు ఛార్జీల భారం మోపడం సరికాదు'

నందవరంలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నందవరం, న్యూస్‌టుడే: ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారాన్ని మోపడం సరికాదని రైతు సంఘం నాయకులు సోమేశ్వర రెడ్డి అన్నారు. శనివారం నందవరం బస్టాండ్ సమీపంలో రోడ్డుపై ధర్నా చేశారు. ఛార్జీలు తగ్గించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు రమేష్, ఉరుకుందుగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ నాయకులు రంగన్న డిమాండు చేశారు. విద్యుత్తు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని విద్యుత్తు ఉప కేంద్రం వద్ద సీపీఐ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వీరేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు మోటార్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

బకాయిలు విడుదల చేయాలని ధర్నా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న డిమాండు చేశారు. విద్యార్థులు, ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. సోమన్న మాట్లాడుతూ.. ఫీజులు చెల్లించలేక చాలా మంది విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. నాయకులు విజేంద్ర, మునిస్వామి, విష్ణు, రవి, సురేష్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు గోవిందు డిమాండు చేశారు. కార్మికుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. నాయకులు మహమ్మద్ హుసేన్, అబ్దుల్ రెహ్మాన్, విజయభాస్కర్, బందేనవాజ్, ఖాజా, ఉస్మాన్, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సర్వశిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎస్ఎస్ఏ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రంగన్నగౌడ్ అన్నారు. కార్మికుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రంగన్నగౌడ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. నాయకులు రాముడు, జయరాముడు, నాగరాజు, శ్యామల పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు ట్రిపుల్ ఆనందం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబాల వారు.. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలు సాధించారు. పదోతరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొని ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి భళా అనిపించారు. డొనేషన్లు, ఫీజులు చెల్లించే భారం లేకుండా ఇంజినీరింగ్ విద్యలో అవకాశాలు సాధించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కళాశాలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో బనవాసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించిన విజయగాథపై 'ప్రత్యేక కథనం'..

అమ్మానాన్న కష్టాలను చూసి చదివా..

శ్రీవాణి, శంకరాపురం, బేతంచర్ల మండలం.

మాది పేద కుటుంబం. అమ్మానాన్నలు వెంకటరమణ, వెంకటసుబ్బమ్మలు బండిపై హోటల్ నడిపిస్తున్నారు. వారు పడుతున్న కష్టాలను చూసి.. ఐటీలో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివాను. పగలూరాత్రి కష్టపడి 583 మార్కులు సాధించా. ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉంది. కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలనే లక్ష్యంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేయాలని సంకల్పించా.

కూలీ పని చేస్తేనే పూట గడిచేది

– కీర్తన, కర్నూలు

మా అమ్మానాన్నలు బజారి, సరస్వతమ్మ కూలీ పనులు చేస్తున్నారు. ప్రతి రోజూ కూలీకి వెళ్లితేనే కుటుంబం గడిచేది. గురుకులాల్లో సీటు రావడంతో బాగా చదివించాలని ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాలని బాగా చదివి 573 మార్కులు సాధించా. భవిష్యత్తులో ప్రభుత్వ ఇంజినీరింగ్ అధికారిణి కావాలన్నది నా ఆశయం.

సీటు సాధించేందుకు చాలా కష్టపడ్డా

–సుమ్మయ తబస్సుమ్, గోనెగండ్ల

నాన్న మహమ్మద్, అమ్మ సాహెదాబి కూలీ పనికి వెళ్లితే వచ్చే సొమ్ముతో నన్ను చదివిస్తున్నారు. పదో తరగతిలో 573 మార్కులు సాధించా. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించేందుకు చాలా కష్టపడ్డా. భవిష్యత్తులో మంచి ఇంజినీరింగ్ కావాలన్నదే నా ఆశయం.

(c) eenadu

కర్నూలు
•కర్నూలు • పాణ్యం

పేదరికం లేని సమాజమే లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర-పీ4 తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని, మార్గదర్శి బంగారు కుటుంబాలకు లబ్ధిదారులను పక్కాగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. పాతనగరంలో విద్యుత్తు తీగల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, తహసీల్దారు రవిశంకర్, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తపాలా ఫ్రెండ్లీ సేవలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వినియోగదారులకు సేవలను మరింత సులభతరం చేయడం కోసం ఈనెల 7 నుంచి తపాలాశాఖలో 'ఫ్రెండ్లీ యాప్' సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు కర్నూలు డివిజన్ ప్రధాన పర్యవేక్షకులు జనార్దన్‌రెడ్డి శనివారం తెలిపారు. కంప్యూటర్లను అప్‌డేట్ చేయాల్సి ఉన్నందున డివిజన్‌లో ఉన్న 242 పోస్టాఫీసుల్లో సేవలు నిలిపేశామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, పాణ్యం : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే:

?: బీక్యాంపు సమీపంలోని మహాలక్ష్మినగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. ప్రజలపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. - లక్ష్మీదేవి, స్థానికురాలు

?: ముజఫర్‌నగర్‌లోని వీధుల్లో మురుగు కాల్వలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - వరకుమారి

✔: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. - నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు

మెగా పీటీఎం 2.0ను విజయవంతం చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈనెల 10వ తేదీన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 'పేరెంట్- టీచర్ మీటింగ్' (పీటీఎం) ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా మండలాల్లో డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థులు మాతృమూర్తుల పాదాలకు నమస్కరించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని ఆదేశించారు. ఖర్ గిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోండి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పెంచిన విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.జగన్నాథం ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సీపీఐ నాయకులు కల్లూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. తహసీల్దారు ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దంభోళం శ్రీనివాసరావు, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

చోరవిహారం.. బైకులు భద్రం

పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాల చోరీలు పెరిగిపోతున్నాయి. జల్సాలకు అలవాటు పడిన కొందరు బైక్‌ల దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఇళ్లు, దుకాణాల ముందు నిలిపిన ఖరీదైన బండ్లను అపహరించి.. తక్కువ మొత్తానికే వాటిని విక్రయిస్తున్నారు. ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేయడంతో బైక్ దొంగల వ్యవహారం బయటపడుతోంది.

◆ పెరిగిపోతున్న ద్విచక్ర వాహనాల అపహరణ
◆ ఇతర ప్రాంతాల్లో తక్కువ ధరకే విక్రయిస్తున్న దొంగలు

జాగ్రత్తలు తప్పనిసరి

దొంగ వస్తువులను కొనుగోలు చేయడం చట్ట ప్రకారం నేరం. వాహనాన్ని కొనుగోలు చేసే వ్యక్తులు రిజిస్ట్రేషన్, చాసిస్ నంబరు, బీమా తదితర పత్రాలను చూసి నిర్ధారించుకోవాలి. రవాణా శాఖ నుంచి నిరభ్యంతర పత్రం పొందిన తర్వాతే కొనుగోలు చేయాలి. రహదారి ప్రమాద కేసులు, ఇ-చలానాల వివరాలు తెలుసుకోవాలి. ఎన్‌ఓసీ నిర్ధారించుకోకుండా బైక్ కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడాల్సిందే. ఎలాంటి పత్రాల్లేకుండా అతి తక్కువ ధరకే వాహనం అమ్ముతున్నారంటే అది చోరీ చేసిందని అనుమానించాల్సిందే.

ఇక్కడ కొట్టేస్తూ.. ఎక్కడో అమ్మేస్తూ

మత్తు పదార్థాలు, విలాస జీవితానికి అలవాటు పడిన యువకులు బైకు దొంగతనాలు చేస్తున్నారు. వాటిని స్థానికంగా విక్రయిస్తే దొరికిపోతామన్న భయంతో ఇతర ప్రాంతాల్లో అమ్ముకుంటున్నారు. రూ.లక్ష విలువైన బైకును రూ.10 వేల నుంచి రూ.15 వేలకు సైతం అమ్మేస్తున్నారు.

● తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో దొంగలు జిల్లాకు వచ్చి ఖరీదైన బైకులను అపహరించుకుపోతున్నారు. జిల్లా దొంగలు ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్నారు.

గ్రామీణులకు అంటగడుతున్నారు

ప్రస్తుతం అధికశాతం బైకుల ధరలు రూ.లక్షపైనే ఉండటంతో గ్రామీణులు తక్కువ ధరకే వీటిని కొనుగోలు చేస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా అక్కడక్కడే తిరుగుతున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఇటీవల మండలాల్లోనూ వాహనాల తనిఖీ చేస్తుండటంతో దొంగ వాహనాలు పట్టుపడుతున్నాయి.

● గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడుకు చెందిన వెంకటేష్ రెండు నెలల వ్యవధిలోనే కర్నూలు, ఓర్వకల్లు, దేవనకొండ తదితర ప్రాంతాల్లో 30 మోటారు సైకిళ్లు అపహరించాడు. వాటిని మారుమూల గ్రామాల్లో అమ్మేశాడు. చివరికి పోలీసులకు పట్టుబడ్డాడు.

● డోన్‌కు చెందిన వినయ్.. కర్నూలులో బైకు దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. దేవనకొండ మండలం గుండ్లకొండకు చెందిన షరీఫ్ కర్నూలులో మకాం వేసి బైకు చోరీలకు పాల్పడుతుండగా పోలీసులు అరెస్టు చేసి 10 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

కళాశాల వసతిగృహంలో తనిఖీలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఇందిరాగాంధీనగర్‌లోని ఎస్సీ విద్యార్థుల కళాశాల వసతిగృహంలో అందిస్తున్న ఆహారంలో నాణ్యత లేదంటూ విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆహార భద్రతాధికారి రాజగోపాల్‌రావు ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ.. వసతిగృహంలో వంట తయారీకి వినియోగిస్తున్న 12 రకాల వస్తువుల నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం గుంటూరులోని రీజనల్ ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. వసతిగృహంలో మెనూ ప్రకారం ఆహారం వండటం లేదని, నమూనాల ఫలితాలు వచ్చాక చర్యలు చేపడతామని చెప్పారు. వార్డెన్ వెంకటరెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, శరత్‌కుమార్, పాల్గొన్నారు.

'అక్రమాలకు పాల్పడింది సొసైటీ సిబ్బందే'

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ది కర్నూలు అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సీఈవో, సిబ్బందే అక్రమాలకు పాల్పడ్డారని సొసైటీ మాజీ ఛైర్మన్ ఎ.బాలరాజు ఆరోపించారు. కలెక్టరేట్ సమీపంలోని మీడియా పాయింట్‌లో శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. సొసైటీలో రూ.2.42 కోట్ల నిధుల స్వాహాకు సంబంధించిన కుంభకోణంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. సొసైటీ ఛైర్మన్‌గా తనకు చెక్ పవర్ ఉన్నమాట వాస్తవమేనన్నారు. కానీ నిధులు సిబ్బందే నిధులు స్వాహా చేసి సభ్యులపై నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

పొలాల దారి.. బురదగా మారి

జి.సింగవరం గ్రామంలోని కేసీ నిర్వాసితుల కాలనీ మీదుగా పొలాలకు వెళ్లే మట్టిదారి వర్షాలకు బురదమయంగా మారింది. రైతులు, కూలీలు పొలాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ దారిలో వెళ్తే వాహనాల చక్రాలు బురదలో ఇరుక్కుపోతున్నాయి. నడిచి వెళ్లాలన్నా కష్టంగా ఉందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కనీసం గ్రావెల్ రహదారి నిర్మించాలని కోరుతున్నారు. - ఈనాడు, కర్నూలు

ప్రమాదాలకు మూతవేయండి

కర్నూలులోని కోల్స్ చర్చి వెనుక మూడురోడ్ల కూడలిలో ఉన్న మార్గబిలం ప్రమాదకరంగా మారింది. దీనిపై మూత ఏర్పాటు చేయలేదు. అటువైపు వెళ్లే ద్విచక్ర వాహనచోదకులు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాల బారినపడే ఆస్కారముంది. రాత్రి సమయాల్లో మార్గబిలం కనిపించక పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై మూత ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీఎస్టేట్

వృథార.. కట్టడి మరిచారా

కర్నూలు నుంచి సుంకేసుల వెళ్లే రహదారిలో జి.సింగవరం వద్ద తాగునీటి పైపులైను దెబ్బతింది. దీన్నుంచి నిత్యం పెద్దఎత్తున మంచినీరు వృథాగా పోతోంది. బుగ్గలా పైకి ఉబికి వస్తున్న నీటిని స్థానికులు బిందెల్లోకి తోడుకుని అవసరాలకు వాడుకుంటున్నారు. లీకేజీ వల్ల రోడ్డు దెబ్బతిని పెద్ద గుంత పడింది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. - ఈనాడు, కర్నూలు

ఆందోళన చేస్తున్న నాయకులు, కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ప్రజా రవాణా సంస్థ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కర్నూలు-1, 2 డిపో కార్మికులు, ఆర్ఎం కార్యాలయ సిబ్బంది ఎర్రబ్యాడ్జీలు ధరించి ధరించి గ్యారేజీల ముందు చేపట్టిన నిరసన కార్యక్రమం శనివారం రెండోరోజూ కొనసాగింది. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి పి.కృష్ణారెడ్డి, నాయకులు చంద్ర, ఆర్‌వీఎం రావు, జీవీ రెడ్డి, మహేశ్వరరావు, రామకృష్ణ, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొట్టాల వాసులకు పట్టాలిస్తాం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని అశోక్‌నగర్ పంప్‌హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టి.జి.భరత్ హామీ ఇచ్చారు. శనివారం ఆయన కాలనీని సందర్శించారు. గూడెంకొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై

గూడెం కొట్టాల వాసులతో మంత్రి టి.జి.భరత్, జేసీ డా.నవ్య

చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇక్కడ పర్యటించిన సమయంలో తమకు ప్రస్తుతం నివసిస్తున్న చోటే పట్టాలు ఇవ్వాలని స్థానికులు అడిగారన్నారు. స్పందించిన నారా లోకేశ్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వీరికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి తెలిపారు. త్వరలోనే 155 మందికి పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జేసీ డా.బి నవ్య, అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరు మండల పరిధిలోని తడకనపల్లె, నెరవాడ గ్రామాల్లో శనివారం ఆమె సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. మొహర్రం సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లోని దర్గాలను దర్శించుకుని ఫాతెహాలు నిర్వహించారు.

తడకనపల్లె గ్రామంలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

రాష్ట్రాభివృద్ధికి సీఎం కృషి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని 25వ వార్డులో తెదేపా నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్‌తో కలిసి శనివారం ఆయన పర్యటించారు. కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కె.బషీర్ అహ్మద్, కర్నూలు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు యాదవ్

సహకార వ్యవస్థను బలోపేతం చేద్దాం

సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సహకార సంఘాలు, కోఆపరేటర్ బ్యాంకు సిబ్బంది, ఉద్యమ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని కేడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయ ఆవరణలో శనివారం ఆయన సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్యాంకు మహిళా సిబ్బంది సహకార గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి.వెంకటకృష్ణ, నాబార్డు డీడీఎం ఎం.సుబ్బారెడ్డి, బ్యాంకు ఇన్‌ఛార్జి సీఈవో సునీల్‌కుమార్, డీజీఎం ఉమామహేశ్వరరెడ్డి, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పంచాయతీల ప్రగతి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : అధికారులు సమన్వయంతో సమష్టిగా కృషి చేసి గ్రామ పంచాయతీలను ప్రగతి బాట పట్టించాలని జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి కోరారు. జడ్పీలోని డీపీఆర్సీ శిక్షణ కేంద్రంలో శనివారం కర్నూలు జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపిక చేసిన పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. పంచాయతీల్లో చెత్తదిబ్బల తొలగింపు, పిల్లల ఆధార్ శిబిరాల నిర్వహణలో కొందరు ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఈవో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ధోరణి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీపీవో భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీల్లో సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తెస్తామన్నారు. డ్వామా పీడీ వెంకటరమణయ్య, గ్రామీణ నీటి సరఫరా విభాగం జిల్లా అధికారి బి.నాగేశ్వరరావు, డీపీఆర్సీ బాధ్యురాలు మంజులవాణి, శిక్షణ మేనేజర్ గిడ్డేశ్ మాట్లాడారు.

ప్రసంగిస్తున్న జడ్పీ సీఈవో నాసరరెడ్డి, చిత్రంలో డ్వామా పీడీ, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాగేశ్వరరావు

ప్రజలను మభ్యపెడుతున్నారు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారని వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలో శనివారం బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమంపై పాణ్యం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్సీ కల్పలత, వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ.. వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి చంద్రబాబు ప్రజలను మోసగిస్తున్న విధానాన్ని వివరించాలని చెప్పారు.

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గోకారి డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని సలాంఖాన్ భవనంలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. ఉపాధ్యాయులకు క్యాడర్ అప్డేట్ చేసి త్వరగా జీతాలు మంజూరు చేయాలని కోరారు. నాయకులు ముర్తుజావలి, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గోకారి

భక్తిశ్రద్ధలతో వారాహి హోమం

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢమాసం నవరాత్రుల పూజలు పూర్తయిన నేపథ్యంలో నగరంలోని లలితాపీఠంలో పీఠాధిపతి గురు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం వారాహి హోమం నిర్వహించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

☛ పార్కు రోడ్డులోని గోశాలలో ఏడు శనివారాల వ్రతం జరిగింది. గోశాల నిర్వాహకులు టీఎస్ విజయకుమార్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

వారాహి హోమంలో భక్తులు

సంక్షిప్త సమాచారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు గ్రామీణ మండలం బి.తాండ్రపాడులోని చెరువును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలతో సందర్శించనున్నట్లు అధికారులు తెలిపారు.

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు జానపద, సంగీత విభావరి నిర్వహించనున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య శనివారం తెలిపారు. రాయలసీమ, తెలంగాణాకు చెందిన గాయకులు గేయాలు, పాటలు ఆలపిస్తారని వెల్లడించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. సుందరయ్య కూడలి నుంచి బళ్లారి చౌరస్తా వరకు శనివారం ర్యాలీ నిర్వహించినట్లు సీఐటీయూ నగర నాయకులు సుధాకరప్ప, సాయిబాబా, రాముడు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఎన్నికల హామీని విస్మరిస్తూ సీఎం చంద్రబాబునాయుడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుచేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, పాతనగరం కార్యదర్శి రాజశేఖర్ విమర్శించారు. వారు శనివారం కర్నూలులో మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలంటూ ఈనెల 9న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. యార్డు కార్యదర్శి జయలక్ష్మికి శనివారం సమ్మె నోటీసు ఇచ్చినట్లు నాయకులు రాముడు, సాయిబాబా, వెంకటేశ్వర్లు తెలిపారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ప్రజలు వర్షాకాలంలో దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుడు డా.శంకర్‌శర్మ సూచించారు. గాయిత్రి ఎస్టేట్‌లోని శ్రీగురుదత్త క్లినిక్‌లో పేదలకు శనివారం దోమతెరలు, మస్కిటో కాయిల్స్‌ను అందజేశారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు పరిసరాలు భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నాయని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి, కర్నూలు ఫుడ్‌బ్యాంక్ ఛైర్మన్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బస్టాండు పరిసరాలను శనివారం వారు పరిశీలించారు.

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం క్వింటా కందుల గరిష్ఠ ధర రూ.6,489 పలికింది. వేరుశనగ కాయలు రూ.6,099, ఆముదాలు రూ.6,003, మొక్కజొన్నలు రూ.2,230, కొర్రలు రూ.2,700, మినుములు రూ.6,497తో వ్యాపారులు కొన్నారు.

ఆసుపత్రిలో అనారోగ్య కేంద్రం

● డైస్ సెంటర్‌ను చుట్టుముట్టిన మురుగు
● దుర్గంధంతో రోగుల ఇబ్బందులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలోని డైస్ కేంద్రంలో పలు సమస్యలు తిష్టవేశాయి. సర్వజన ఆస్పత్రిలోని చిన్న పిల్లల విభాగం వెనుక ప్రాంతంలో రూ.1.40 కోట్ల ఎన్‌హెచ్‌ఎం నిధులతో డైస్ కేంద్రాన్ని ఏడాది కిందట ఏర్పాటు చేశారు. శారీరక లోపాలతో జన్మించిన చిన్నారులకు వైద్య పరీక్షలు అందించేందుకు దీనిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కేంద్రం పరిసరాల్లో తీవ్ర పారిశుద్ధ్య లోపం నెలకొంది. చుట్టూ మురుగునీరు నిల్వ చేరడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

తల్లిదండ్రుల ఆందోళన

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలను చికిత్స నిమిత్తం డైస్ ఆస్పత్రికి తీసుకొస్తుంటారు. రోజూ 50 మంది పిల్లలకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తుంటారు.

★ చిన్నపిల్లలు, గైనిక్ విభాగాల వెనుకభాగంలో ఏర్పాటు చేసిన పైపులు బ్లాక్ అవడంతో వీటిని పగులగొట్టి మురుగును బయటకు వదిలారు. దీంతో ఆయా విభాగాల నుంచి వచ్చే మురుగునీరు మొత్తం డైస్ కేంద్రం ఎదురుగా నిలిచింది.

డైస్ కేంద్రం వైపు ప్రవహిస్తున్న మురుగు

★ చిన్నారులకు వైద్య సేవలు అందించే కేంద్రం ముందు మురుగు నిలవడంతో ఆ ప్రాంతమంతా భరింపరాని దుర్గంధం వ్యాపిస్తోంది. ఫలితంగా పిల్లలు రోగాల బారినపడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

డైస్ కేంద్రం చుట్టూ మురుగు నీరు పెద్దఎత్తున నిలిచిపోయినా ఆసుపత్రి అధికారులు ఏపీఎంఎస్ఐడీసీ దృష్టికి తీసుకెళ్లలేదు. కర్నూలు సర్వజన ఆస్పత్రిలోనూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. నిర్వహణ లోపంతో తరచూ సమస్యలు ఎదురవుతున్నాయి. వివిధ వార్డుల్లో పైపులు బ్లాకై మురుగునీరు పరిసరాలను ముంచెత్తుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. అధికారులు ఈ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు.

పెంపుడు జంతువులతో జాగ్రత్త

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంట్లో జంతువులను పెంచే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని కేఎంసీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రసన్నరాణి, డాక్టర్ నాగరాజు సూచించారు. నగరంలోని కేవీఆర్ మహిళా జూనియర్ కళాశాలలో జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జంతువులకు రోగం వచ్చిన వెంటనే సంబంధి వైద్యుల వద్ద పరీక్షలు చేయించాలన్నారు. పెంపుడు జంతువులకు విధిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లాలెప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాలపై అవగాహన

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ యూనివర్శిటీలో శనివారం రహదారి ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వీడియోలు ప్రదర్శిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

బహిరంగ ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రిటైల్ ఎస్సెట్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ సెల్) RASMECC కర్నూలు ఆంధ్రప్రదేశ్ వారు రుణగ్రహీత శ్రీ మహబూబ్ ఖాన్ నుండి లామినేటెడ్ రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం.6848/2010 SRO, కర్నూలు తనఖా లేదా ఇతరత్రా పద్ధతి పైన రుణం అందించాలని ఆశిస్తున్నారు. పైన తెలిపిన లావాదేవీలు పైన ఎవరికైనను ఏదైనా అభ్యంతరం, క్లెయిమ్, ఆసక్తి, వివాదం ఉన్నచో, అతను/ఆమె/వారు అందుకు సంబంధించిన డాక్యుమెంటరీ రుజువులతో అతను/ఆమె/వారు అభ్యంతరములు /క్లెయిమ్స్/వివాదం వివరాలతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 దినములు లోగా క్రింది సంతకందారుని సంప్రదించవలెను. అట్లుచేయనిచో క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిపైన మూడవ పార్టీ వారికి ఎలాంటి క్లెయిమ్స్/అభ్యంతరములు/వివాదములు లేవని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (రిటైల్ ఎస్సెట్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ సెల్) RASMECC కర్నూలు వారు భావించి సదరు లామినేటెడ్ రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం.6848/2010 SRO, కర్నూలు ఆధారంగా తనఖా లేదా ఇతరత్రా పూర్తి చేయుటకు ముందుకు సాగుతారు మరియు అటు తర్వాత ఎలాంటి క్లెయిమ్స్/అభ్యంతరములు/ వివాదములు పరిశీలించబడవు.

షెడ్యూలు ఆస్తి

1) సర్వే నెం./ప్లాట్ నెం./డోర్ నెం.ఇంటి నెం.40-802-B-1-202, ప్లాట్ నెం.202, రెండవ ఫ్లోర్, V.C.మంచాల రెసిడెన్సీ, నెహ్రూ నగర్, సర్వే నెం.77/2, కర్నూలు గ్రామం, కర్నూలు నగరపాలక సంస్థ, సబ్ రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ కర్నూలు పరిధిలో ఉన్నది.
2) కొలతలు 1105 చ॥అడుగులతో పాటు మొత్తం విస్తీర్ణం 888.88 చ॥గజాలలో అవిభాజ్యపు మరియు నిర్దిష్ట పరచని వాటా 45.466 చ॥గజాలు

ఫ్లాట్ నెం.202 సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** 6.6 కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై.
భూమి సరిహద్దులు: తూర్పు: ఎస్.శంకర్ రెడ్డి ఇల్లు, **పడమర:** పోస్టల్ కాలనీ, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** మాణిక్య రెడ్డి మరియు భూపతి రావు ఇల్లు

ఎస్.షకీల్ అహ్మద్, SBI ప్యానల్ అడ్వకేట్
ఇంటి నెం.62/24, అప్‌స్టెయిర్, ఫోర్ట్, పాత బస్టాండ్
కర్నూలు. ఫోన్: 97018 33324.

(c) eenadu

రైతునగరంలో కబ్జాకు గురైన భూమి

రూ.30 కోట్ల పొలం కాజేసే యత్నం

● రాష్ట్ర సచివాలయ ఉద్యోగి పాత్ర.. కేసు నమోదు
● రాజీ చేసుకోవాలంటూ ఒత్తిళ్లు?

ఈనాడు, కర్నూలు, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : నంద్యాల శివారులోని రైతునగరం ప్రాంతంలో ఓ వైద్యుడికి చెందిన రూ.30 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నించిన ఉదంతంలో రాష్ట్ర సచివాలయ సాధారణ పరిపాలన విభాగానికి చెందిన ఓ చిరుద్యోగి హస్తం ఉండటం కలకలం రేపుతోంది. వైద్యుడి ఫిర్యాదు ఆధారంగా నంద్యాల జిల్లా పోలీసులు కేసు నమోదు చేయడంతో కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై రాజీ చేసుకోవాలంటూ ఒత్తిళ్లు చేస్తున్నారు.

● నంద్యాల పట్టణానికి చెందిన మధుమణి నర్సింగ్ హోం అధినేత డాక్టర్ సి.మధుసూదన్‌రావు ఆయన సతీమణి సి.నాగమణిలకు రైతునగరం ప్రాంతంలోని సర్వే నంబర్లు 112/1ఎ, 112/1బి, 113/1, 113/2, 109/2, 110/3లలో 7.39 ఎకరాలున్నాయి. వారు భూములకు రిజిస్ట్రేషన్లు చేయించుకుని పట్టాదారు పాసుపుస్తకాలు పొందారు. ఆ భూములను తాకట్టుపెట్టి రుణాలు కూడా తీసుకున్నారు. వాటిని రైతులకు కౌలుకు ఇచ్చారు. 2008 సంవత్సరం నుంచి వారికి ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదు. 2022లో కత్తి శ్రావణిరెడ్డి అనే మహిళ ఆ భూముల్లో స్తంభాలు పాతడంతో డాక్టర్ మధుసూదన్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో దీనిపై కేసు కూడా నమోదు చేశారు. ఆ తర్వాత కాలంలో ఆ భూముల్లోకి ఎవరూ ప్రవేశించలేదు. శ్రావణిరెడ్డి తల్లి లక్ష్మీదేవి సర్వే నంబరు 110/3లో ఉన్న 2.61 ఎకరాల భూమికి శాశ్వత ఇన్‌జంక్షన్ ఇవ్వాలని కోరుతూ మూడో అదనపు జిల్లా జడ్జి న్యాయస్థానంలో సూట్ వేశారు. దానిపై న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆ భూములు వైద్యుడి ఆధీనంలోనే ఉన్నాయి.

స్తంభాలు పాతి.. కంచె వేసి

తాజాగా గతనెల 13న శ్రావణిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి మరో 20 మంది కలిసి వైద్యుడి ఆధీనంలోని భూమిలోకి ప్రవేశించి కొంత భాగానికి పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయించి గేట్లు ఏర్పాటు చేశారు. బోరు వేయించి, షెడ్డు నిర్మించారు. ఆ భూమిని కౌలుకు తీసుకుని సాగుచేస్తున్న రైతు కూడా పొలంలోకి వెళ్లలేని పరిస్థితి సృష్టించారు. గతనెల 15వ తేదీకి ఈ పనులు పూర్తిచేశారు. ఈ ఆక్రమణలపై గతనెల 13న తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని డాక్టర్ మధుసూదన్‌రావు తెలిపారు. దీంతో విషయం మొత్తాన్ని వివరిస్తూ లేఖరాసి పోలీసుస్టేషన్‌కు రిజిస్టర్ పోస్టు చేశారు. దీంతో గతనెల 17న పోలీసులు ఆయన్ను స్టేషన్‌కు పిలిపించి కేసు నమోదు చేశారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టగా వేణుగోపాల్ రెడ్డి అమరావతిలోని రాష్ట్ర సచివాలయం సాధారణ పరిపాలన విభాగంలో చిరుద్యోగి అని తేలింది. ఆ భూమితో ఆయనకు ఏమాత్రం సంబంధం కూడా లేదని వెల్లడైంది. చిట్టెపు అంకమ్మ అనే మహిళ తన పూర్వీకులకు చెందిన కొంత భూమిని 1956లో దానం చేశారని, ఆ భూమిలో 2.61 ఎకరాలు ప్రస్తుతం డాక్టర్ మధుసూదనరావు ఆధీనంలో ఉందని, ఆయన చేసిన కొనుగోలు చెల్లదని శ్రావణిరెడ్డి వాదిస్తున్నారు.

● 2008లో తాను భూమి కొనుగోలు చేసినప్పుడు రికార్డులన్నీ పరిశీలించానని, ఎలాంటి వివాదంలేదని డాక్టర్ మధుసూదనరావు చెబుతున్నారు.

మూలకు మూడు చక్రాలు

నంద్యాల ప్రాంతంలోని దివ్యాంగులకు 2021లో 150 బ్యాటరీ ట్రైసైకిళ్లు మంజూరయ్యాయి. 110 మందికి వీటిని పంపిణీ చేశారు. మిగిలినవి నెల రోజుల తర్వాత అందజేస్తామని చెప్పినా వివిధ కారణాలతో ఇవ్వలేదు. ప్రస్తుతం పొన్నాపురం కాలనీలోని జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఆ వాహనాలన్నీ ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. ఒక బ్యాటరీ ట్రైసైకిల్ విలువ రూ.35 వేలు. అధికారుల నిర్లక్ష్యంతో రూ.లక్షల విలువైన ప్రజాధనం వృథా అవుతోంది. ఇకనైనా వీటిని అర్హులకు పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

దస్త్రంలో లెక్క.. విధులకు మస్కా

● నీళ్లొచ్చే వేళ నిర్వహణ మరిచారు

కృష్ణా, తుంగభద్ర పరుగులు పెడుతోంది. 'నీటి' విడుదలకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆరు సాగునీటి ప్రాజెక్టులున్నాయి. వీటి పరిధిలో సుమారు ఐదు లక్షల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంటుంది. కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్తను తొలగించలేదు.. డిస్ట్రిబ్యూటరీ నిర్వహణ చేపట్టలేదు. లస్కర్లు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది.
– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఏం చేయాలి.. ఏం చేస్తున్నారు

● ప్రతి 1,200 ఎకరాలకు సాగునీటి సరఫరా లేదా 12 కి.మీ పొడవునా కాలువ నిర్వహణకు ఒక లస్కర్ తప్పనిసరిగా ఉండాలి. వీరంతా తమ పరిధిలో రెగ్యులేటర్ నియంత్రణను పర్యవేక్షిస్తూ ఉండాలి.

● ప్రధాన కాలువలు, గేట్ల నిర్వహణను లస్కర్లు చూసుకోవాల్సి ఉంది. గేట్లు ఎత్తి దించేందుకు వీలుగా గ్రీజింగ్ చేయాలి. షట్టర్లను పర్యవేక్షిస్తూ లోపాలుంటే ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలి. కాలువల లోపలి భాగాలలో, గట్లపై ముళ్ల పొదలు, కంప చెట్లు పెరగకుండా చూసుకోవాలి. ప్రధాన కాలువల్లో ఇసుక మేటలను ప్రాథమిక స్థాయిలోనే తొలగించాలి. కానీ రెండు జిల్లాల్లో ఏ ప్రాజెక్టుల పరిధిలోనూ లస్కర్లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదు.

కానరాని పర్యవేక్షణ

● బనకచర్ల నుంచి వచ్చే శ్రీశైలం వెనుక జలాలను నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాలోని సుమారు 1.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే కీలకమైన వ్యవస్థ ఇది. ఇంతటి ప్రాధాన్యమున్న ఆనకట్ట షట్టర్లు సరిగా పనిచేయడం లేదు. ఇక్కడ ఫాలింగ్ షట్టర్లు ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం ఒకసారి షట్టర్లు ఏర్పాటుచేస్తే ఐదేళ్ల వరకు వాటికి మరమ్మతులు అవసరం లేదు. ఫాలింగ్ షట్టర్లు గత మూడేళ్లుగా సరిగా పనిచేయడం లేదు. గ్రీజింగ్ అనేదే కానరావడం లేదు. లస్కర్లు సరిగా పనిచేయకపోవడం కొంతవరకు సమస్యకు కారణమైంది.

● తెలుగుగంగ సాగునీటి కాలువకు సంబంధించి రుద్రవరం మండలంలోని గండ్లేరు రిజర్వాయర్ వద్ద ఉన్న మూడు గేట్ల నిర్వహణ అటకెక్కింది. ఇక్కడ షట్టర్లకు గ్రీజ్ కూడా పూయకపోవడంతో మన్నికను కోల్పోతున్నాయి.

కాలువ	లస్కర్లు
కేసీ	150
హంద్రీనీవా	80
ఎల్లెల్సీ	150
ఎస్సార్బీసీ	100
తెలుగు గంగ	10

పని ఓచోట.. ఉండేది మరోచోట

- ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాలకు చెందిన కొందరు లస్కర్లను హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని పత్తికొండ, గుత్తి తదితర ప్రాంతాల్లో నియమించారు. వీరు ఉద్యోగాలకు వెళ్తున్నది అడపాదడపా మాత్రమే.
- రుద్రవరం మండలంలోని అహోబిలం తదితర ప్రాంతాల్లో తెలుగు గంగ ప్రాజెక్టు కింద పనిచేస్తున్న లస్కర్లు అడవిలో విధులు నిర్వహించడం అంతంతమాత్రమే.
- ఎస్సార్బీసీ ప్రాజెక్టు కింద సంజామల, నొస్సం మండలాల్లో లస్కర్లు విధుల్లో ఉన్నట్లు దస్త్రాల్లో మాత్రమే కనిపిస్తుంది.
- ఎల్లెల్సీ కింద ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు ప్రాంతాల్లో పనిచేస్తున్న కొందరు కర్నూలులో ఉంటూ చుట్టపుచూపుగా వచ్చి వెళ్తుంటారన్న ఆరోపణలున్నాయి. వారు ఇతర వ్యాపకాల్లో మునిగిపోయారు.
- కొందరు అధికారులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం నెల వేతనాలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి.రాజకుమారి శనివారం తెలిపారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు భాగస్వాములై విద్య, పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో పాల్గొనాలని కోరారు. జిల్లాలోని 1,336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేటు పాఠశాలలు కలిపి మొత్తం 1,959 విద్యాలయాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 27 కేజీబీవీలు, 20 మోడల్ స్కూళ్లతోపాటు గిరిజన, సాంఘిక, బీసీ వసతిగృహాల్లోని జూనియర్ కళాశాలలు, 66 ప్రైవేటు కళాశాలల్లోనూ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు. గతేడాది సాధించిన ఫలితాల ప్రగతి నివేదిక, ఆరోగ్యానికి సంబంధించిన వివరాలతోపాటు 'తల్లికి వందనం' ఎంతమేర జమైందన్న వివరాలను ప్రగతి నివేదికలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

PRIME RENTAL PROPERTY
FOR SALE in KURNOOL CITY
Location : D-Mart Complex, Kurnool City.
Rent : 6 Lakhs per month.
Property Details: Reputed Hospital running in the premises with a long-term lease.
Property Size : 20,000 sft
Condition : Newly Construction
Attractive Investment Opportunity!
- Stable income stream
- Long-term lease with a reputable tenant
- Prime location in Kurnool City
Contact for details: 98486 26062

మడుగు దాటితేనే అక్షరం

ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో ప్రధాన రహదారి మడుగుతో నిండింది. చిన్నపాటి వర్షం పడినా బురద నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక పాఠశాల సమీపంలో మడుగు ఉండటంతో బడికి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ కొంచెం అజాగ్రత్తగా వెళ్లినా జారి బురదలో పడే ప్రమాదముంది. అధికారులు బురద నీరు పారేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఓబులంపల్లె (ఆళ్లగడ్డ గ్రామీణం)

గరుడ వాహనంపై గోవిందుడు

ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం అహోబిలంలో ప్రహ్లాద వరదుడు గరుడ వాహనంపై శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా గరుడ వాహనంపై ఊరేగించారు. ఆ తర్వాత ఆలయ ముఖద్వార మండపంలో స్వామి, అమ్మవార్లను కొలువుంచి 108 కలశాలతో జ్యేష్ఠాభిషేకం జరిపారు. స్వామి వారి స్వర్ణకవచం తొలగించి స్వయం తిరుమేనికి (నిజ రూపానికి) పాలు, పెరుగు, చందనాలతో అభిషేకం చేశారు.
– న్యూస్‌టుడే, అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం)

అపూర్వ అక్షరధామ్ సమీపంలో
అయోధ్య నగర్
@నందికొట్కూరు రోడ్, కర్నూలు.
రూ.49.99 లక్షలు
(1) కేవలం రూ. 2 లక్షలు మాత్రమే చెల్లించండి ఇల్లు సొంతం చేసుకోండి. (2) బ్యాంకు లోన్ సౌకర్యం కలదు.
99669 86866 99632 54517

వైకాపా హయాంలో పనులు గాలికి

కరపత్రం అందజేస్తున్న ఎంపీ డా.బైరెడ్డి శబరి, పక్కనే మంత్రి ఫరూక్

కొత్తపల్లె (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే : గత ఐదేళ్ల వైకాపా పాలనలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణ పనులను గాలికి వదిలేశారని మంత్రి ఫరూక్, ఎంపీ డా.బైరెడ్డి శబరి, రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి నరసనాయుడులు విమర్శించారు. శనివారం నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామంలో మార్క్‌ఫెడ్ డైరెక్టరు తులసిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. గ్రామంలోని భూదేవీ సమేత లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేశారు. మంత్రి, ఎంపీ మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సర్పంచి నారాయణ, శివనాగిరెడ్డి, గుర్రప్ప పాల్గొన్నారు.

సత్వర న్యాయమే లోక్ అదాలత్ ధ్యేయం

రైతుకు నష్ట పరిహారం చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : కక్షిదారులకు సత్వర న్యాయం అందించే ధ్యేయంతోనే జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తూ కేసులు పరిష్కరిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి తెలిపారు. కర్నూలు నగరంలోని న్యాయ సేవా సదన్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నేడు నష్ట పరిహారం అందడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ.. జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణ కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 22 బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో రైతులకు నష్ట పరిహారం అందిందన్నారు. మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరో అదనపు జిల్లా జడ్జి వాసు, అనిశా కోర్టు జడ్జి శ్రీవిద్య, నాలుగో అదనపు జిల్లా జడ్జి లీలావతి, సీబీఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి దివాకర్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరోజనమ్మ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, శాశ్వత లోక్‌అదాలత్ న్యాయమూర్తి వెంకటహరినాథ్, విశ్రాంత జడ్జి లక్ష్మీనర్సింహారెడ్డి, కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్, కోర్టు మానిటరింగ్ సీఐ రామానాయుడు, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పోలీసు, బ్యాంకు అధికారులు, బీమా సంస్థల ప్రతినిధులు, కక్షిదారులు పాల్గొన్నారు.

12,558 కేసుల పరిష్కారం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 ప్రాంతాల్లోని కోర్టుల్లో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాల ద్వారా 12,558 కేసులు పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు. కర్నూలు 4,735, ఆదోని 860, ఆళ్లగడ్డ 838, నంద్యాల 1,566, ఆలూరు 400, ఆత్మకూరు 583, బనగానపల్లి 438, డోన్ 748, కోవెలకుంట్ల 309, నందికొట్కూరు 553, పత్తికొండ 774, ఎమ్మిగనూరులో 754 కేసులు పరిష్కరించినట్లు వివరించారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
• Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
• Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
• Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
• Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
• The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
• Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992 PRINCIPAL

అహోబిలం ఆలయ సిబ్బంది సస్పెన్షన్

అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే : అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయ సిబ్బందిని మఠం ప్రతినిధులు సస్పెండ్ చేశారు. ఎగువ అహోబిలంలో హుండీ చోరీ జరిగిందని 'ఈనాడు'లో ఈ నెల 3వ తేదీన వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన మఠం ప్రతినిధులు సమగ్ర విచారణ చేపట్టారు. సీసీ కెమెరాలో చోరీ దృశ్యాలు బయట పడటంతో నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు మఠం ప్రతినిధి సౌందర్‌రాజన్ తెలిపారు. ఘటనకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ప్రకటనల కొరకు 99899 97628

విద్యార్థికి రవాణా భత్యం

జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్లకు 80 మంది విద్యార్థులు మూడు కి.మీ దూరంలో ఉన్న కనకయ్య కొట్టాల జడ్పీ పాఠశాలలో చదువుతున్నారు. కొందరు నడుచుకుంటూ.. మరికొందరు సైకిళ్లపై వెళ్తుంటారు.
– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా కూటమి సర్కారు చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బడులు పునః ప్రారంభం రోజే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కానుకలు అందజేసింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం కేటాయించడంతో పాటు పకడ్బందీగా అమలు చేస్తోంది. తల్లికి వందనం పథకం ద్వారా ఇటీవల ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13 వేల నగదు జమ చేసింది. వీటితో పాటు దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా రవాణా భత్యం ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. – న్యూస్‌టుడే, కర్నూలు విద్య

1,344 మంది ఎంపిక

● కర్నూలు జిల్లాలోని 48 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 758 మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి బడికి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నంద్యాల జిల్లాలోని 25 పాఠశాలల్లో చదువుతున్న 586 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి రవాణా ఖర్చు భారం కాకూడదన్న ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి రూ.1,800 విద్యార్థి తల్లి ఖాతాలో జమ చేస్తారు. ఉమ్మడి జిల్లాకు చెందిన 1,344 మంది విద్యార్థులకు నెలకు రూ.8,06,400 రవాణా భత్యం చెల్లించనున్నారు.

అర్హులు వీరే..

- పాఠశాలకు నివాసం కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉన్న 1 నుంచి 5వ తరగతి పిల్లలు, 3 కి.మీ కంటే ఎక్కువ దూరంలో నివసిస్తున్న 6, 7, 8వ తరగతుల విద్యార్థులు రవాణా భత్యానికి అర్హులు. గతంలో కూడా ఏడాదికి ఒకేసారి రవాణా ఛార్జీలు ఇచ్చేవారు. ఏడాదికి ఒకసారి ఇవ్వడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రావడంతో కూటమి ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి ఇవ్వాలని నిర్ణయించింది.
- పాఠశాలలు దూరంగా ఉన్న చోట పిల్లలు ఆటోల్లో బడులకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై దింపినా పెట్రోల్ ఖర్చు వస్తుంది. మరో వైపు ప్రమాదాల భయం వెంటాడుతోంది. ఈ సమస్యలకు పరిష్కారంగా.. విద్యార్థులు సురక్షితంగా పాఠశాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో మూడు నెలలకోసారి రవాణా భత్యం చెల్లించనున్నారు. దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ సూచనలు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

చీరలు, డ్రెస్ మెటీరియల్స్, మరియు లేడీస్ వెస్టన్ వేర్ తూకంలో అమ్మకం, అతి తక్కువ ధరలలో
50% OFF ON SELECTED ITEMS
DC Since 1994
డ్రెస్ సర్కిల్ షాపింగ్ మాల్
ఆంధ్రప్రదేశ్ | కర్ణాటక
ఆషాఢం క్రేజీ శ్రావణం కేజీ సేల్
జూన్ 21 నుండి ప్రారంభం
KG ₹499 KG ₹789 KG ₹500 KG ₹799 KG ₹1409 KG ₹333
50% DISCOUNT KIDS & MEN'S ON SELECTED ITEMS
BUY 1 GET 1
EOSS
మరిన్ని ఆఫర్స్ కోసం విచ్చేయండి...

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బలిజ/కాపు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బలిజ/కాపు కుల అవివాహిత వధూవరుల కోసం ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బలిజ/కాపు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 6న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 80080 02165**

షెడ్డు కింద పాఠాలు.. పక్కనే ముళ్లకంపలు

డోన్ పట్టణం కొత్తపేటలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 1,789 మంది విద్యార్థినులు చదువుతున్నారు. సంఖ్యకు తగ్గట్టు గదులు లేక షెడ్లు, చెట్ల కింద తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. నాడు- నేడు కింద 2022లో పది అదనపు తరగతి గదులకు ఒక్కో గదికి రూ.12 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయగా పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. నిధుల లేమితో నిర్మాణాలు నిలిచిపోయి రెండేళ్లు కావస్తోంది. ఏడో తరగతికి చెందిన డి.సెక్షన్ విద్యార్థినులు షెడ్డులో కూర్చొని పాఠాలు వినాల్సిన దుస్థితి నెలకొంది. షెడ్డు పక్కనే పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు ఉండటంతో ఎక్కడ విషపురుగులు సంచరిస్తాయోనని బాలికలు భయాందోళన చెందుతున్నారు. మరో రెండు తరగతులు షెడ్లు, చెట్ల కింద నిర్వహిస్తున్నారు. నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, డోన్ పట్టణం**

జాతీయ విద్యావిధానంలో వ్యవసాయ విద్యాబోధన

మాట్లాడుతున్న ఆంగ్రౌ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి

మహానందిఫారం, (మహానంది), న్యూస్‌టుడే: దేశంలోనే ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రప్రథమంగా జాతీయ విద్యా విధానంలో వ్యవసాయ విద్యాబోధన చేయిస్తున్నామని ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి స్పష్టం చేశారు. మహానంది మండలం మహానందిఫారంలోని ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ కళాశాలలో శనివారం జరిగే వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీప్ టెక్ లేటెస్ట్ యాప్ ద్వారా డ్రోన్, మిషనరీతో పాటు అన్ని రకాల టెక్నాలజీలను ఉపయోగించేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కొత్త టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు పంటల ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాల్లో శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాంతాన్ని బట్టి వినూత్న వంగడాలను సృష్టించి రైతన్నల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.

ఉపాధి సిబ్బంది సస్పెన్షన్

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: గతనెలలో నిబంధనలు అతిక్రమించి మద్యం తాగిన ఉపాధి హామీ పథకానికి చెందిన ఆరుగురు సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో ప్రసాదరెడ్డి శనివారం చెప్పారు. ఉపాధి కార్యాలయానికి చెందిన టీఏ రంగస్వామి, ఈసీ చిన్నరంగయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు నరేష్, పెద్దయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు మాబు, నాగేశ్వరరెడ్డిలను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

సుపరిపాలనతో ప్రజల్లో సంతోషం

రాంపురం (ప్యాపిలి), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ పేర్కొన్నారు. 'సుపరిపాలనతో తొలి అడుగు' కార్యక్రమాన్ని మండలంలోని రాంపురం గ్రామంలో శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, రమేష్, మనోహర్, నాగిరెడ్డి, హేమాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్

పెయ్యదూడల అభివృద్ధికి కృషి చేయాలి

డోన్, న్యూస్‌టుడే: లింగనిర్ధారిత పశువీర్యం ద్వారా పెయ్యదూడల అభివృద్ధికి పాడి రైతులు కృషి చేయాలని పశుసంవర్ధకశాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డా.రాజశేఖర్, ఏడీ నాగరాజులు అన్నారు. లింగనిర్ధారిత పశువీర్యం ఒక డోసు రూ.150కే అందిస్తున్నామన్నారు. గతంలో ఒక డోసు ధర రూ.500 ఉండేదని, రైతులకు మేలు జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వీర్యాన్ని తక్కువ ధరకు అందేలా చేస్తుందన్నారు. ఈ లింగ నిర్ధారిత వీర్యాన్ని ఎక్కిస్తే 90 శాతం పెయ్యదూడలు పుట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. డోన్ మండలంలోని పశువైద్యశాలలకు మొత్తం 200 డోసుల వీర్యం అందుబాటులో ఉంటుందన్నారు.

లింగనిర్ధారిత వీర్యాన్ని సిద్ధం చేస్తున్న అధికారులు, సిబ్బంది

పల్లవి జంట.. పతకాల పంట

☛ నెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న విద్యార్థినులు

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : స్పోర్ట్స్ కోటా చోటు కల్పించడంతో కనుమరుగవుతున్న నెట్‌బాల్ క్రీడకు పూర్వ వైభవం వస్తోంది. ఈ ఆటను నేర్చుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కర్నూలు నగరానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు ఈ క్రీడ పట్ల ఆసక్తితో నేర్చుకున్నారు. 2024- 25లో వివిధ ప్రాంతాల్లో జరిగిన అండర్-14, 17 రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు.

జట్టు విజయంలో కీలకం

● నగరానికి చెందిన చంద్రకళ, చంద్రశేఖర్ దంపతుల కుమార్తె పల్లవిరెడ్డి. ప్రస్తుతం కృష్ణగిరిలోని కేజీబీవీలో పదో తరగతి చదువుతోంది. నెట్‌బాల్ క్రీడపై మక్కువతో నేర్చుకుంది. శిక్షణ తీసుకుని నైపుణ్యం మెరుగుపర్చుకుంది. పోటీల్లో సెంటర్‌పాస్ పొజిషన్‌లో రాణిస్తోంది.

● 2023 అక్టోబరు 28న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి నెట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం అందుకుంది.

● 2024 నవంబరు 30న బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది.

● 2023 నవంబరు 19 నుంచి 21 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ పోటీల్లో వీరి జట్టు మూడోస్థానంలో నిలిచింది.

● 2024 డిసెంబరు 21 నుంచి 22 వరకు కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు.

● 2025 నవంబరు 2న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో సత్తాచాటారు.

● 2025 మే 24 నుంచి 30 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడింది. జాతీయస్థాయిలో పతకం సాధించడమే లక్ష్యంగా క్రీడలో మెలకువలు నేర్చుకుంటున్నట్లు పల్లవిరెడ్డి చెబుతోంది.

బరిలో మెరుపులు

● నగరంలోని మద్దూర్‌నగర్‌లో నివసిస్తున్న సుజాత, మద్దిలేటి దంపతుల కుమార్తె పల్లవి. వీరి స్వగ్రామం ఎరుకలచెరువు. జీవనోపాధి నిమిత్తం వీరి కుటుంబం కర్నూలులో స్థిరపడింది. పల్లవి కృష్ణగిరి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. నెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నారు. జట్టు విజయం కోసం కృషి చేస్తూ ప్రశంసలు అందుకుంటోంది.

● 2023 అక్టోబరు 28న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది.

● 2023 నవంబరు 19 నుంచి 21 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ పోటీల్లో వీరి జట్టు మూడోస్థానంలో నిలిచింది.

● 2024 నవంబరు 30న బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రజత పతకం అందుకుంది.

● 2024 డిసెంబరు 21 నుంచి 22 వరకు కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టును మొదటి స్థానంలో నిలపడంలో కీలకపాత్ర పోషించింది.

● 2025 నవంబరు 2న కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టును రెండో స్థానంలో నిలిపింది. జాతీయస్థాయి జట్టులో స్థానం కోసం సాధన చేస్తున్నట్లు ఈమె చెబుతోంది.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

సంజామల, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పేరుసోములలో శనివారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కాలనీ అభివృద్ధికి రూ.20 లక్షలు నిధుల మంజూరుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బనగానపల్లి మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, తెదేపా నాయకులు మంచాల మద్దిలేటిరెడ్డి, బత్తుల ప్రతాప్‌రెడ్డి, బెలుం సురేష్ రెడ్డి, శీల్ల వెంకటేశ్వర్లు, వల్లపురెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

నృత్యం చేస్తుండగా వ్యక్తికి గుండెపోటు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పీర్ల ఊరేగింపులో నృత్యం చేస్తూ ఓ వ్యక్తి గుండెపోటుకు గురై మృతిచెందారు. ఈ ఘటన పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామంలో పీర్ల ఊరేగింపు సందర్భంగా కోడెం రామాంజనేయులు(42) అగ్నిగుండం వద్ద తోటి యువకులతో కలిసి నృత్యం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. ఇంటికి వెళ్లిన అతను ఛాతీలో నొప్పిగా ఉందంటూ కొందరు స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని ఆటోలో పత్తికొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కొద్ది నిమిషాల ముందు వరకు అందరితో కలిసి ఎంతో ఆనందంగా గడిపిన వ్యక్తి అనుకోకుండా మృతి చెందటంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇంటి పెద్ద మృతితో భార్య, పిల్లలు గుండెలవిసేలా రోదించారు.

ప్రభుత్వాసుపత్రికి రూ.12 లక్షల వైద్య పరికరాల వితరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రూ.12 లక్షల విలువ చేసే వైద్య పరికరాలు అందజేసింది. కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ జి.రాజకుమారి సమక్షంలో ఆసుపత్రి వైద్యాధికారులకు ఈ పరికరాలను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ ఈసీజీ యంత్రం, రెండు డెఫ్రిబిలేటర్స్, రెండు వైన్ ఫైండర్స్, ఒక సక్షన్ అప్పారేటస్ వంటి వైద్య పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మల్లీశ్వరి, యూనిట్ హెడ్ సాజేంద్రకుమార్, అంజన్ ప్రకాశ్, సురేశ్, గోపాల్‌రెడ్డి, చీఫ్ మెడకల్ అధికారి డా.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సమక్షంలో పరికరాలు అందజేస్తున్న అల్ట్రాటెక్ సంస్థ ప్రతినిధులు

గ్రేడ్ 5, 6 కార్యదర్శుల బదిలీలు పూర్తి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలోని గ్రామ సచివాలయాల గ్రేడ్-5, 6 విభాగాల్లో 269 మంది ఉద్యోగులకు బదిలీ నియామక ఉత్తర్వులు అందచేశామని డీపీవో భాస్కర్ తెలిపారు. గ్రేడ్-5లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 27 మంది, బదిలీలకు అభ్యర్థించిన 9 మంది, అంతర్ జిల్లా బదిలీ ఒకరికి చేశామన్నారు. గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్స్)లో ఐదేళ్లు పూర్తిచేసుకున్న 196 మంది, అభ్యర్థనలపై 11 మంది, అంతర్ జిల్లా బదిలీ 25 మందికి చేసినట్లు వెల్లడించారు.

☛ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకు ఏవోగా పదోన్నతిపై కౌతాళం మండలాని బదిలీ చేస్తూ జడ్పీ సీఈవో నాసరరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి హరిలీలకు ఏవోగా పదోన్నతి కల్పిస్తూ కోసిగి మండల పరిషత్‌కు బదిలీ చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న శేషఫణి యాదవ్

యాదవ వీరుల గొప్పతనాన్ని గుర్తించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: చైనాతో జరిగిన యుద్ధంలో అసమాన త్యాగాలు చేసిన యాదవ వీరుల గొప్పతనాన్ని గుర్తించాలని యాదవ మహాసభ రాయలసీమ కన్వీనర్ శేషఫణి యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ సైన్యంలో 'యాదవ్ అహిర్ రెజిమెంట్' చూపిన తెగువ త్యాగాల కారణంగా ఆనాడు చైనా సైన్యం వెనుకంజ వేసిందన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన రెజిమెంట్‌ను 2015లో భాజపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రెజిమెంట్‌ను మళ్లీ ఏర్పాటు చేయాలని కోరుతూ కలశ యాత్ర చేస్తున్నామన్నారు.

స్నేహితుడిపై కర్రతో దాడి.. మృతి

మిడుతూరు, న్యూస్‌టుడే : మిడుతూరుకు చెందిన ఇమాం సాహెబ్ అనే వ్యక్తి దాడి చేయడంతో అదే గ్రామానికి చెందిన చిన్న నాగన్న మృతి చెందాడు. ఎస్సై ఓబులేసు కథనం ప్రకారం.. చిన్న నాగన్న, ఇమాం సాహెబ్ స్నేహితులు. శుక్రవారం రాత్రి వరకు కలిసి మద్యం తాగారు. ఈక్రమంలో వారి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఇమాం సాహెబ్ శనివారం తెల్లవారుజామున బలమైన కర్రతో చిన్న నాగన్నపై దాడి చేయడంతో కన్ను, తలకు తీవ్ర గాయమైంది. బాధితుడిని కర్నూలు వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓబులేసు వెల్లడించారు.

రహదారి ప్రమాదంలో..

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు టిప్పర్, ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే తెలుగుపేటకు చెందిన వినోద్‌కుమార్(35) శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనంపై సొంత పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా భంభంస్వామి దర్గా సమీపంలోని మలుపువద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలున్నారు. బనగానపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

తేది : 06.07.2025

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ : ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, భోగసముద్రం నుండి మా యొక్క అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్: పెట్నికోట సిమెంట్ వర్క్స్, పెట్నికోట వరకు సుమారు 13 కి.మీ. మేరకు 220 kv క్యాప్టివ్ టవర్ ట్రాన్స్‌మిషన్ లైను నిర్మించడం జరిగినది. అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ లైనుకు విద్యుచ్ఛక్తితో తేది: 07, జులై,2025 నుండి నింపడం జరుగుతుంది.

కావున సాధారణ ప్రజలు ట్రాన్స్‌మిషన్ లైను నుండి కనీసం 15 అడుగుల సురక్షితమైన దూరాన్ని పాటించాలి మరియు టవర్‌లు లేదా కండక్టర్లు ఎక్కడం లేదా దగ్గరకు వెళ్లడం వంటివి చేయకూడదని కోరడమైనది. ఎందుకంటే తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. అటువంటి ఏదైనా అనధికార కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని గమనించగలరు. అటువంటి కార్యకలాపాల వల్ల జరిగే ప్రమాదాలకు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించదు.

టవర్ లైను దిగువ తెలిపిన గ్రామాలగుండా వెళుతుంది.: భోగసముద్రం, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లి, పెట్నికోట, వర్తించే ఇతర పరిసర ప్రాంతాలు

మీ సహకారానికి ధన్యవాదాలు.

అల్ట్రాటెక్ సిమెంట్, ఎపిసిడబ్ల్యూ, భోగసముద్రం
అల్ట్రాటెక్ సిమెంట్, పికెసిడబ్ల్యూ పెట్నికోట

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి పారిశ్రామిక ప్రాంతం, ముగల్యాన్ రోడ్, ఐరోలి, నవీముంబై- 400078. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్- 380006

స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్‌రూల్ (6) నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు బహిరంగ వేలం అమ్మకము ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జి చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి, శ్రీ యు.కృష్ణయ్య నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన బకాయి **02-11-2021 నాటికి రూ. 21,17,534/- (ఇరవై ఒకటి లక్షల పదిహేడు వేల ఐదువందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)**లతో భవిష్య వడ్డీ మరియు ఖర్చులను రాబట్టుకోవడానికి **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదికన" 22-07-2025న** విక్రయించబడును. అవసరమైన వివరాల కొరకు జతచేయబడిన వేలం షెడ్యూల్‌ను గమనించగలరు.

తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రిజర్వు రూ. 24,89,000/- (ఇరవై నాలుగు లక్షల ఎనభై తొమ్మిదివేలు రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	ధరావతు రూ. 2,48,900/- (రెండు లక్షల నలభై ఎనిమిదివేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- (ఇరవై ఐదువేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో టెండరు/ బిడ్ దాఖలుకై చివరి తేదీ, సమయం మరియు వేదిక	21-07-2025 సా|| 04-00 గం||లలోపు యాక్సిస్ బ్యాంక్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003. శ్రీ నంద్యాల మల్లేశ్వర్‌రెడ్డి గారి చిరునామా.
బహిరంగ ఇ-వేలం కొరకు తేదీ, సమయం మరియు వేదిక	22-07-2025న ఉ|| గం|| 11-00 నుండి మ|| గం|| 12-00 మధ్య, వెబ్‌పోర్టల్ https:www.bankeauctions.com వద్ద ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ మొదలగు వాటిని కల్గిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్స్ పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లభించును.

స్థిరాస్తి షెడ్యూలు:

SRO, ఎమ్మిగనూర్ వద్ద తేది. 05-03-2015 నాటి డాక్యుమెంట్ నం. 1293/2015 ద్వారా శ్రీ యు.కృష్ణయ్య పేరిట గల కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం, ఎమ్మిగనూర్ గ్రామం, సర్వే నెం. 315b పైకి లో 1756 చ||గజాల మొత్తంలో అవిభాజ్య భాగపు వాటా 49 చ||గజాల విస్తీర్ణం, "శిల్పా ప్రైడ్" అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో కామన్ ఏరియాలతో సహా 1220 చ|| అడుగుల విస్తీర్ణపు నం. 102 (ప్లాట్ 202 బ్రోచర్ ప్రకారం) గల ఫ్లాట్ యావత్తు. మరియు **సరిహద్దులు: అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు:** 40' వెడల్పు రోడ్, **పడమర:** యశోదమ్మ & ఇతరుల భూమి, **ఉత్తరం:** విశ్వనాథ్‌రెడ్డి & ఇతరుల ఇల్లు, **దక్షిణం:** ఖాజామొయినోద్దీన్ & ఇతరుల ఇల్లు, ఫ్లాట్‌కు **సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కారిడార్.

అమ్మకము యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌ల వెబ్‌సైట్ అనగా **https://www.axisbank.com/auction-retail** మరియు బ్యాంకు ఆమోదిత సర్వీసు ఏర్పాటుదారుడు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauction.com** నందు ఇవ్వబడిన లింక్‌ను చూడగలరు.

బ్యాంకు ఆమోదిత సర్వీసు ఏర్పాటుదారుడు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా వేలంను ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఏదేని ఇతర సహాయం కొరకు ఆసక్తిగల బిడ్డర్లు శ్రీ నంద్యాల మల్లేశ్వరరెడ్డి, యాక్సిస్ బ్యాంక్, D.No. 40-581, రెండవ అంతస్తు, ఎస్‌వి కాంప్లెక్స్, కర్నూలు- 518003 **(మొబైల్ నం. 9177576681, ఇ-మెయిల్ ఐడి: nandyala.malleswarareddy@axisbank.com)** కార్యాలయ పనివేళలలో ఉ|| 9-30 గం|| నుండి సా|| 4-00 గం|| వరకు సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్, 2002 యొక్క రూల్-8 సబ్‌రూల్-6 క్రింద రుణగ్రహీతలకు/ సహ-రుణగ్రహీత/ గ్యారంటర్‌కు 15 రోజుల నోటీసుగా ఈ నోటీసును పరిగణించబడుతుంది.

తేది: 02-07-2025
ప్రదేశం: కర్నూలు

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

మా వద్ద అన్ని రకముల స్కూల్ డ్రస్సులు లభించును. స్వాతి శిల్క్ హౌస్, నెహ్రూ రోడ్డు, A.K.మార్కెట్ ఎదురుగా, KNL. సంప్ర|| 98498 46562, 81218 62725.

FOR SALE

కర్నూలు చెన్నమ్మ సర్కిల్ నందు ఉన్న డయాగ్నోస్టిక్ సెంటర్‌ను అమ్మబడును. సంప్రదించవలసిన నెం: 88971 46111.

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

DISTANCE EDUCATION

Open 10th, Inter, DPPTTC, Online Degree, PG, MBA & MCA Courses. Cont: Sri Sai College of Distance Education, Knl. ✆ 79812 23882.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌తో బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, పెదగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE

కర్నూలు, సుంకేసుల రోడ్ నందు గల గాంధీ టవర్స్ నందు 2 BHK 203 ఫ్లాట్ మరియు జనప్రియ అపార్ట్‌మెంట్ నందు గల ఫ్లాట్ 507, 3 BHK ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 99514 71799.

కర్నూలు - వెంకటరమణ కాలనీ, క్లబ్ -9 ప్రక్కన విజయలక్ష్మి ఫార్చ్యూన్ ఫ్లాట్ నెం: 102, ఫస్ట్ ఫ్లోర్ 2 BHK, 1100 Sft., 07 Years Old W/F అమ్మబడును. సంప్ర: 95536 32756.

HOUSE FOR SALE

House for Sale G+2, West Face, Seshadri Nagar -3, Hero Show Room Line, Near Nandyal Checkpost, Kurnool. ✆ 92904 53533.

North-East Corner Newly Constructed Triplex Villa 3000 Sft. 5BHK House for Sale, Near Nandyal Checkpost. Cont: 94402 82771, 97037 41054.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58883.

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూప: 91600 38988, 88866 62148.

LAND FOR SALE

33 Cents (1600 Sq.yd) Land East Facing 3 Sides Roads in Fort Area Kurnool for Sale Or Development. Ph: 9347183582

పారుమంచాల గ్రామము, నందికొట్కూరు (మండలం) నందు 4.40 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. పొలములో 2 బోర్లు మరియు పెద్ద బావి కలదు. పొలము వరకు C.C.రోడ్డు కలదు. సంప్ర|| 99483 23444.

నందికొట్కూరు మండలం గ్రామంలో 18 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. సంప్ర|| 79953 46786.

PLOT FOR SALE

250 Sq. Yards (West Facing) in Classic Kadambari Township, Ring Road (B.Tandrapadu) Surrounded by Duplex Houses of Rajivswagruha with Direct Approch to NH, Ready to Construct Plot for Sale. ✆ 94410 72460, 80741 34231.

Nandikotkur Main Road Ragamayuri Sarover Site lo Plot No: 999 East Face & Size 30X40, 40Feet Road. Ready to Constraction Price 12.50 Lakhs. ✆ 99852 54369, 91215 38396.

Open Plot for Sale in Maruthi Mega City, Nandyal Road, North -East Corner Size 72X45 Please Contact: 79953 46786.

ఆవ్యాలోటస్ పార్క్ నందు ప్రత్యేక తగ్గింపు ధరలో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. బింగిదొడ్డి, వెల్దుర్తి (మం), కర్నూలు. సంప్ర: 99120 55552.

కర్నూలు Venus కాలనీ (VR కాలనీ) Plot No: 19 సౌత్ ఫేస్, 2.75 సెంట్స్ & పెద్దపాడులో 3 ప్లాట్స్ - Each ప్లాట్ 30X40 సైజు అమ్మబడును. సంప్ర: 96114 55699.

COMMERCIAL SPACE FOR SALE

1600 Sqft. Partially Constructed Commercial Space Available @ Knl-Hyd Highway. Near Auto Nagar. ✆ 91217 06548.

SHOP FOR SALE

Sale of Shop No: 8, in Second Floor, Sasikanth Plaza, Commercial Complex, in Birla Compound & Beside Kurnool - Anantapur Road, Big Shop Size 22'-6"X 10'-0" North Facing . Contact: 96768 44847.

LEASE/ RENT

10000 Sft. Commercial Building Sale/ Lease Beside RR Hospital. Bhagya Nagar, Kurnool. ✆ 89199 89070.

TO LET

TO-LET 3BHK with Full Interiors, Riverview Colony, Near Mourya Inn Circle, Kurnool. Cont: 94901 97337.

Sharing Rooms Available. Contact: S.B.Begum, M.Sc., M.Ed., Vice Principal, Jagruti Institute, Maddur Nagar, KNL. ✆ 98480 76145.

COMMERCIAL

CAD Varma Complex, Bellary Road, KNL. Shops for Rent (W 72ft X L 57ft- 4100 Sft) For Rent B/F Banks, Showroom, Office etc., Cont: 93938 66399, 94404 57679.

JOBS

Car Driver (Preferably B.Com, Degree) - Min: 8 years Working Experience. Contact: 87909 76809, Nandyal. (9 AM to 5PM).

We are Hiring! Telecallers (Female) Marketing Executives & Accountant. Prior Experince in a Similar role in the Real Estate Industry is Preferred. Job Location: Kurnool. Contact us on: 77300 55888.

DOCTORS Requirement in Sai Ram Endocrynology & Diagnostic Centre, NR Peta, KNL. Opp: 7th Line, Vijaya Diagnostic. Cont: 86884 88271.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: **9652966244**
Send CVs to mail: **epcrailwayprojects@gmail.com**
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

అర్జున్ పవర్ సర్వీసెస్ నందు పనిచేయుటకు ఇంజిన్ & జనరేటర్ రిపేరు చేయుటకు అనుభవం కలిగిన ఉద్యోగులు & DCM డ్రైవర్ కూడా కావలెను. కర్నూలు. ✆ 99499 90277, 80997 66066.

Students Career Foundation సంస్థకు మీ ఇంటి నుండి మా కో-ఆర్డినేటర్‌గా పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు 10th-డిగ్రీ, పు/స్త్రీ కావలెను. ✆ 74164 32039.

వీల్ అలైన్‌మెంట్ టెక్నీషియన్, ట్యాలెంట్ & ఎక్స్పీరియన్స్ కలవారు కావలెను. Add: మణిటైర్స్, సంపత్ నగర్, కర్నూలు. Cont: 94901 97465, 94901 30514.

సాయికీర్తి డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు డెంటల్ హెల్పర్ కావలెను. (M/F) Add: గాంధీ నగర్, కర్నూలు. Cont: 98851 02384.

FACULTY/ TEACHERS

Wanted Experienced JEE/NEET faculty for Junior College and School. Cell: 95505 90900/ 92907 48955.

Wanted Experienced Teacher for Social Students Cont. Vijetha High School, Near Krishna Nagar, ITC, Kurnool. Cell No: 94921 98651.

Wanted BEd Teachers for Higher classes. English Maths Biology Manideep School weaker Sec Colony Kurnool @ 9390993888, 9390793888

WANTED Lady Teachers with English for Pre-primary Classes. Cont: Iris Florets School, Bhaskar Nagar, Kurnool. ✆ 80192 12212.

WANTED EM Teachers For Nursery to UKG, I to V English & VII to X PS, Sree Adithya School, Kallur. Cell: 94901 30596.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: **99899 97628**

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రేడియంట్ డెంటల్ క్లినిక్ అన్ని దంత సమస్యలకు ఉత్తమ చికిత్స ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ కలదు. NR., పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

DIABETES

డా|| P.రాధారాణి, M.D., D.M. సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్, షుగర్ & థైరాయిడ్ హార్మోన్ సంబంధమైన సమస్యలు చూడబడును. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ & డయాబెటిక్ సెంటర్, N.R.పేట, కర్నూలు. ✆ 72076 36073.

ఎండోక్రైనాలజిస్ట్ డా|| బి.శ్రీదివ్య రెడ్డి MD, DM., షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్, Add: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా|| కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9 PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా|| జి.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

డా|| కె.చంద్రమౌళి రెడ్డి, Gen, Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో విజన్ ప్లాన్ యూనిట్ శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేసినప్పుడే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందన్నారు. అనంతరం కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగార్జునకు మంజూరైన రూ.1.91 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ మారుఫ్‌ఆసియ, ఆర్డీఓ నాగజ్యోతి, అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

మహానందిలో క్షుద్ర పూజల కలకలం

మహానంది: మహానంది పుణ్యక్షేత్రం పరిధిలోని పోలీస్‌స్టేషన్-గరుడనందీశ్వరాలయం మధ్యప్రాంతంలోని తాటిచెట్ల వద్ద శనివారం క్షుద్రపూజల ఆనవాళ్లు కనిపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ పూజలు జరిగిన ప్రాంతంలో ఒక మహిళ ధరించిన దుస్తులు, కుంకుమ, నిమ్మకాయలు, తమలపాకులు, ఇతర పూజా సామగ్రి కనిపించినట్లు చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది.
- రత్నమ్మ, స్థానికురాలు

?: పట్టణంలోని సలీంనగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. - రహీం, స్థానికుడు

?: పట్టణంలోని నీలి వీధిలో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది.
- సుధాకర్, స్థానికుడు

?: నంద్యాలలోని విశ్వనగర్‌లో దోమల బెడద అధికమైంది. - శేఖర్, స్థానికుడు

?: పట్టణంలోని నూనెపల్లెలో కాల్వలు సరిగ్గా శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికమైంది.
- తిరుపాల్, స్థానికుడు

✔: త్వరలోనే వీధికుక్కలను పట్టిస్తాం. సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. ఫాగింగ్ చేయిస్తాం.
- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ సూపర్‌వైజర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: ఇస్లాంపేటలోని బండలవీధిలో ఉన్న చిన్న బంకు వద్ద ఉన్న వీధి దీపం వెలగటం లేదు. రాత్రి వీధిలో చీకటిగా ఉండటంతో దొంగలతో భయం నెలకొంది. -రమిజా, స్థానికురాలు.

✔: కార్మికులకు సూచించి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

?: సాయిబాబానగర్‌లోని దేవాలయం సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో చెత్తాచెదారం, వ్యర్థాలు పూడిక పేరుకుపోయాయి. వర్షపు నీరు నిలవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - నారాయణ, స్థానికుడు.

✔: కార్మికులకు సూచించి వ్యర్థాలు తొలగిస్తాం.
- జీవన్ కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు.

నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

నందికొట్కూరు: నిరుపేదలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 మార్గదర్శి బంగారు కుటుంబం ద్వారా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. పట్టణంలోని అల్వాల సత్రంలో శనివారం పీ4 సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో పీ4 కింద 179 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. వారందరికీ మార్గదర్శకాలు తెలియజేస్తామన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రసాద రెడ్డి, డైరెక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి, ఆరు మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, నందికొట్కూరు పురపాలక కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

నీరు విడుదల చేయడంపై హర్షం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమకు కీలకమైన పోతిరెడ్డిపాడు గేట్ల నిర్వహణకు రూ.15 లక్షలు, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ గేట్ల మరమ్మతులకు రూ.12.5 లక్షలు వెచ్చించి మరమ్మతులు చేయడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి స్వాగతించారు. ఆలస్యంగానైన మరమ్మతులు చేసి పోతిరెడ్డిపాడు నుంచి ఆదివారం నీటిని విడుదల చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడంపై ఆయన శనివారం హర్షం వ్యక్తం చేశారు.

స్త్రీ నిధితో చెల్లింపు

☛ స్వయం సహాయక సంఘాలకు ఉపయుక్తంగా యాప్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే రుణాల చెల్లింపులో అక్రమాలు జరుగకుండా 'స్త్రీ నిధి' పేరుతో ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. దీంతో మహిళలు ఇంటి వద్దనే ఉండి రుణాలు చెల్లించవచ్చు.

స్వయం సహాయక సంఘాలు రుణాలు చెల్లింపు కోసం గతంలో పేటీఎం యంత్రాలను అందించారు. మండలాల్లోని ఒక్కొక్క క్లస్టర్‌కు ఒక్కో యంత్రాన్ని అందించారు. వీటిలోనే స్త్రీ నిధి యాప్ ఉంటుంది. ఈ యంత్రాలు పనిచేయడం లేదని చెబుతూ గతంలో పలువురి నుంచి నగదు వసూలు చేసి మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వం గుర్తించింది. దీంతో వాటి స్థానంలో కొత్త యాప్ తీసుకువచ్చింది. రుణాలను ఇప్పటి వరకు యానిమేటర్లు, గ్రామ నిర్వాహకుల తోనే చెల్లించాల్సి వచ్చింది. ఇక్కడే అవకతవకలు జరిగాయి.

నియోజకవర్గం	సంఘాలు	రుణం (రూ.కోట్లలో)
నంద్యాల	275	2.95
నందికొట్కూరు	585	4.12
శ్రీశైలం	467	3.67
పాణ్యం	95	0.81

యాప్ గురించి సంఘాలకు వివరిస్తున్న అధికారులు

ఇంటి నుంచే నేరుగా..

ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన యాప్‌తో నేరుగా బ్యాంకులకే చెల్లింపులు చేయవచ్చు. యాప్‌ను రుణ గ్రహీతల చరవాణిలో నిక్షిప్తం చేస్తారు. వారు బ్యాంకుకు నేరుగా డబ్బులు చెల్లించవచ్చు. తద్వారా మోసాలకు అవకాశం ఉండదు. ఈ యాప్‌పై ఇటీవల స్వయం సహాయక సంఘాల సభ్యులకు అధికారుల సమావేశాలు నిర్వహిస్తున్నారు. నగదు చెల్లించే విధానంపై డెమో ద్వారా మండలాలు, గ్రామాల వారీగా వివరిస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి

మిడుతూరు, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. మండలంలోని దేవనూరు గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. వచ్చే నాలుగేళ్లలో రాష్ట్రాన్ని తలెత్తుకునేలా చంద్రబాబు నిలబెడతారని వెల్లడించారు. గ్రామ సర్పంచి హరిత, సుంకిరెడ్డి, నవాదుల్లా, మౌలా, సీతా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం గ్రామీణం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండలంలోని గోరుకల్లు గ్రామాన్ని శనివారం సందర్శించి పెద్దస్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరించారు. నియోజకవర్గ పరిశీలకులు ఆదెన్న, మండల అధ్యక్షుడు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముష్టిపల్లె గ్రామంలో శనివారం ఆయన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

నంద్యాల పట్టణం: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాగా ముఖ్యమంత్రి పాలిస్తున్నారని జిల్లా తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లెల రాజశేఖర్, ఎన్ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. 9వ వార్డు గుడిపాటిగడ్డలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

గోరుకల్లులో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

దేవనూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

బండిఆత్మకూరు: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఉప సర్పంచి కంచర్ల లింగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈర్నపాడు, జీసీపాలెం గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. తెదేపా మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, అన్నం శివశంకర్‌రెడ్డి, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: పట్టణంలోని 65వ బూత్ స్థాయిలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో నందికొట్కూరు నియోజకవర్గం తెదేపా పరిశీలకుడు దేవెల్ల మురళి ఇంటింటికీ తిరిగి.. కరపత్రాలు అందజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఇంజినీరింగు విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం డిమాండు చేశారు. పాత బస్టాండులోని అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా శనివారం ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. కార్మిక విధానాలలో నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఒప్పంద, పొరుగుసేవల కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న సమ్మె చేపడుతున్నామని, కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు నాగన్న, రాజు, జోసఫ్, ప్రసాద్, జయన్న, రాంనాయక్, రఘువీర్ పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్మికులు

మాట్లాడుతున్న రామాంజనేయులు

పేద ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు స్పష్టం చేశారు. సీపీఐ మహాసభల సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వహించి సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయకపోతే ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, రమేష్‌బాబు, ప్రతాప్, అహ్మద్ హుసేన్, చాంద్‌బాష, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీడ లేకున్నా.. నిలువునా దోపిడీ

నంద్యాల రైల్వే స్టేషన్‌లోని పార్కింగ్‌లో ఛార్జిలు అధికంగా వసూలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నిలిపితే 4 గంటలకు రూ.6, కారుకు రూ.23 చెల్లించాలి. ద్విచక్ర వాహనానికి నెలకు రూ.149, కారుకు రూ.295 ఛార్జీలు ఉంటాయనే బోర్డు ఏర్పాటు చేశారు. కానీ, ఇందుకు విరుద్ధంగా రెండింతలు వసూలు చేస్తున్నారని, నీడ లేకపోవడంతో రోజుల తరబడి ఎండకు, వానకు ఉండి వాహనాలు పాడైపోతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్‌కు షెడ్డు ఏర్పాటు చేసి, అధిక ధరలు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రహదారి ఇలా.. ప్రయాణం ఎలా?

కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి నుంచి లక్ష్మీనగర్, ఏకలవ్యనగర్, అక్కిరాజుకాలనీ, రహ్మత్ నగర్‌కు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు కష్టమవుతుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోల టైర్లు పంచరవుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఇంటికి వెళ్లే మార్గమైనా, అయిదేళ్లు అధికారంలో ఉన్నా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

బిల్లులు చెల్లించక.. నిరుపయోగంగా బంగ్లా

పగిడ్యాల మండల పరిధిలోని సంకిరేణిపల్లె గ్రామ సచివాలయం 3వ నూతన భవనాన్ని గ్రామ శివారులో నిర్మించారు. రెండేళ్ల క్రితం నిర్మాణం పూర్తయినా.. ఇప్పటి వరకూ ప్రారంభించకుండా తాళం వేసి నిరుపయోగంగా వదిలేశారు. ప్రస్తుతం పాత పంచాయతీ భవనంలోనే సచివాలయ సిబ్బంది విధులు కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును వివరణ కోరగా గుత్తేదారుడికి రూ.4 లక్షల బిల్లులు అందకపోవడంతో తమకు అప్పగించలేదని తెలిపారు. బకాయిలు చెల్లించి భవనాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పగిడ్యాల

వైభవంగా స్వాతి వేడుకలు

నంద్యాల గాంధీ చౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం తెలుగుపేటలో ఉన్న మద్దిలేటి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునే స్వామివారికి పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించారు.

అమ్మవారు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనృసింహస్వామి

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం: నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సోమశివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, పేటీఎం కంపెనీలు మేళాలో పాల్గొంటున్నాయన్నారు. 18-32ఏళ్ల లోపు అభ్యర్థులు ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు.

నంద్యాల రైతునగరం: పెంచిన విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం పట్టణంలోని సంజీవనగర్ గేట్‌లో సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు.

ఆత్మకూరు: ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ సబ్జెక్టు బోధించానికి అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థికి ఎమ్మెస్సీ జువాలజీ సబ్జెక్టులో 55% మార్కులు ఉండాలన్నారు. నెట్, సెట్ పాసైన వారికి, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం కళాశాల కమిటీ ముందు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు ఆర్టీసీ డిపోలో రెండో రోజు ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల ధర్నా కొనసాగింది. శనివారం కొనసాగిన ధర్నాలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మజీద్ మాట్లాడుతూ..కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీ వారితో నడిపించాలని కోరారు.

పాణ్యం గ్రామీణం: మొహర్రం సందర్భంగా గోరుకల్లు గ్రామంలో నిర్వహించిన వృషభాల బలప్రదర్శన పోటీలు శనివారం హోరాహోరిగా సాగాయి. గోరుకల్లు పెద్దస్వామి దర్గా వద్ద నిర్వహిస్తున్న పోటీలను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. 10 జతల ఎద్దులు పాల్గొనగా కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన బీఎల్‌కే బుల్స్ శౌశాంక్ శ్రేయ వృషభాలు మొదటి స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

గాజులపల్లె, (మహానంది): మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఈనెల 9న జరిగే జియారత్ వేడుకలను పురస్కరించుకొని విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఏఈఈ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రంతోపాటు గ్రామంలోని పలు ప్రాంతాల్లో స్తంభాలు, నియంత్రికల పనితీరులను పరిశీలించామన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్ద సరిగెత్తు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని గాజులపల్లె, తమడపల్లె, బుక్కాపురం, తిమ్మాపురం తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో సరిగెత్తు నిర్వహించారు. శనివారం మొహర్రంను పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా భక్తులు పీర్లకు బాసింగాలు, దట్టీలు, వెండి గొడుగులు, సమర్పించారు. తమడపల్లె గ్రామంలో ప్రత్యేకంగా గంధం స్వామికి గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం, గోరుకల్లు, కొండజూటూరు తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద సరిగెత్తు నిర్వహించారు. పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు.

గాజులపల్లెలో పీర్ల ఊరేగింపులో భక్తులు

గడివేముల: మండలంలో భక్తులు పీర్లకు ఫాతెహాలు నిర్వహించారు. గడివేముల, కరిమద్దెల గ్రామాల్లో పీర్లను దర్శించుకుని పూజలు చేశారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని నంద్యాల మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానాల సముదాయంలో శనివారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమని, స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏసురత్నంతో కలిసి ఆయన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. నంద్యాల పరిధిలో మొత్తం 1523 కేసులు పరిష్కరించినట్లు వెల్లడించారు. లబ్ధిదారులకు రూ.3.7కోట్లు అందజేశారు. 2023లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైద్య విద్యార్థి పర్వేష్ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ సంస్థ న్యాయవాదుల ఆధ్వర్యంలో రూ.40 లక్షల చెక్కును న్యాయమూర్తి అమ్మన్నరాజు అందజేశారు. సిబ్బంది రామచంద్రారెడ్డి, ఉమాదేవీలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


జంబో చెక్కు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి అమ్మన్నరాజు

ఆత్మకూరు: ఆత్మకూరు కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 583 కేసులు పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి రాహుల్‌అంబేద్కర్ తెలిపారు. రెండు బెంచ్‌లలో కేసులు పరిష్కరించినట్లు, మొదటి బెంచ్‌లో నంద్యాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు.

రైతన్నల అభివృద్ధికి బాటలు వేయాలి

మహానందిఫారం, (మహానంది), న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రసాంకేతిక విద్య, విజ్ఞానాన్ని అందుకుంటూనే రైతన్నల అభివృద్ధికి పెనుబాటలు వేయాలని ఆంగ్రూ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి ఉద్బోధించారు. మహానందిఫారంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల దినోత్సవాన్ని శనివారం అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపకులపతి మాట్లాడుతూ.. విద్యార్థులు అధునాతన, ఆచరణ, వ్యవసాయ విధానాలను అభ్యసిస్తూనే శిక్షణ, బోధన, పరిశోధన, విస్తరణ, ఆచరణలతో మంచి ఫలితాలను సాధించాలన్నారు. అధ్యాపకులు రాసిన పుస్తకాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. డీన్‌ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, నంద్యాల ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ జాన్సన్, ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్.విజయభాస్కర్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి

మహానందీశుని సన్నిధిలో తెలంగాణ సివిల్ జడ్జి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రానికి శనివారం తెలంగాణ సివిల్ జడ్జి చందన దంపతులు దైవదర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. వారికి ఇన్‌ఛార్జి పర్యవేక్షకులు పి.సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు అభిషేకాలు, అర్చనల పూజలు నిర్వహించారు. అనంతరం అలంకార మండపంలో వారిని సత్కరించి ప్రసాదాలు అందజేయగా పండితులు ఆశీర్వదించారు.

ఆశీర్వాదం పొందుతున్న జడ్జి చందన దంపతులు

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని.. వాటిని సులువుగా తీసుకోవాలని నంది సంస్థల అధినేత సుజల పేర్కొన్నారు. నంది పైపుల బ్యాడ్మింటన్ అకాడమీలో శనివారం ఉమ్మడి జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ఆ సంస్థల అధినేత సుజల ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో జీవితం ఉల్లాసంగా, చురుకుగా ఉంటుందన్నారు. ఆదివారం అండర్ 11, 13, 15, 17, 19 వయసు బాలబాలికలకు సింగిల్స్, డబుల్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షటిల్ బ్యాడ్మింటన్ జిల్లా కార్యదర్శి వంశీధర్, సభ్యులు శేషిరెడ్డి, సంజీవరెడ్డి, శిక్షకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

పోలూరు, (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: సహకార వారోత్సవాల్లో భాగంగా చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పోలూరు సహకార పరపతి సంఘంలో ఆ సంఘం సీఈవో వీరభద్రుడు బహుమతులు అందజేశారు. సహకార సంఘం పరిధిలోని రైతులకు శనివారం పంట రుణాలు అందజేశారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు. నంద్యాల బ్యాంకు మేనేజరు హుసేన్‌భాష, సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి తిరుపాల్, రైతులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

సంతజూటూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: సహకార సంఘం సొసైటీ బ్యాంకులో తీసుకున్న రుణాలు రైతులు సకాలంలో చెల్లించి బ్యాంకు నుంచి మరింత మెరుగైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కేడీసీసీ బ్యాంకు మేనేజరు సుధారాణి అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సంతజూటూరు సహకార సంఘం ఆవరణలో సహకార జెండా ఎగురవేశారు. సొసైటీ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. బ్యాంకు సీఈవో గోపాల్, సిబ్బంది విజయ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణంలో మొక్క నాటుతున్న సుధారాణి

104 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 104 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా శనివారం తెలిపారు. ఇందులో ట్రాఫిక్ పోలీసులు 60 కేసులు నమోదు చేశారని.. న్యాయస్థానం ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.1.04లక్షల జరిమానా విధించినట్లు చెప్పారు. ఎవరైనా మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

నంద్యాల పాతపట్టణం: ఉపాధ్యాయులను మెగా పీటీఎంలో విట్నెస్ అధికారులను రిజిస్టర్ చేయాలని ఒత్తిడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ.శివయ్య పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో శనివారం సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విట్నెస్ అధికారిని నియమించవద్దని విజ్ఞప్తి చేశారు.

మహానందిలో తొలి ఏకాదశి వేడుకలు నేడు

మహానంది: మహానంది పుణ్యక్షేత్రంలో ఈ నెల 6న తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని వేడుకలను ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వేదపండితులు రవిశంకరఅవధాని తెలిపారు. అన్ని ఆలయాలను మూలికా ద్రవ్యాలతో శుభ్రం చేసి ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవలు, ప్రత్యేకాభిషేకాలు నిర్వహిస్తామన్నారు. ఉపవాస దీక్షల సందర్భంగా స్వామివార్లకు పండ్లు ఫలహారాలు మాత్రమే నివేదనగా సమర్పిస్తామని వివరించారు.

బొగద టన్నెల్ వద్ద వ్యక్తి మృతి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం నల్లమల అడవిలోని బొగద టన్నెల్ వద్ద సుమారు 65ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించారు. నంద్యాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ కథనం ప్రకారం.. మృతుడి వద్ద ఈనెల 3న నరసరావుపేట నుంచి నంద్యాలకు, 4న నంద్యాల నుంచి నరసరావుపేటకు కొనుగోలు చేసిన రైల్వే టికెట్లు లభ్యమయ్యాయని చెప్పారు. ఇతను ప్రకాశం జిల్లా నరసరావుపేట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అనుమానం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలిసినవారు నంద్యాల రైల్వే పోలీసులకు తెలుపాలని కోరారు.

సేకరించి.. స్వాహా

◆ యథేచ్ఛగా రేషన్ దందా

పోలీసులు పట్టుకున్న బియ్యం వ్యాను

నందికొట్కూరు, న్యూస్‌టుడే: రేషన్ అక్రమ తరలింపు, నిల్వలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా కొందరు వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధుల్లో పట్టుబడిన బియ్యం వాహనాలను పోలీసులు వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

గ్రామాల్లో తిరుగుతూ..

☛ నందికొట్కూరు పట్టణంలో కొత్త వ్యాపారస్థులు బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి సేకరించేందుకు కొంతమందిని ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ బియ్యాన్ని సేకరిస్తున్నారు. బస్తా అయిన తరువాత ఓ ఇంట్లో నిల్వ చేసుకుని తరలిస్తున్నారు. పట్టణంలోని హాజీనగర్, బైరెడ్డి రాజశేఖరరెడ్డినగర్, బైరెడ్డి శేషశయనారెడ్డినగర్, జగనన్న కాలనీల్లో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకుని తరలిస్తున్నారు. కొందరు డీలర్లు వినియోగదారుల వేలిముద్రలు వేయించుకుని నేరుగా వ్యాపారస్థులకు బస్తాలు విక్రయిస్తున్నారు.

☛ పట్టణంలో నిల్వ ఉన్న గోదాం నుంచి రోజూ ఓ ట్రాలీ ఆటోలో 340సీ జాతీయ రహదారి మీదుగా బియ్యం తరలిస్తున్నారు. మండల కేంద్రాల్లో రాత్రి వేళల్లో కర్నూలుకు తరలిస్తున్నారు. వెలుగోడు, ఆత్మకూరు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం దందా వల్ల సేకరించిన వాటిని నందికొట్కూరు, మిడుతూరు మీదుగా కర్నూలుకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

చిన్నమల్కాపురంలో కొలువుదీరిన పీర్లు

భక్తిశ్రద్ధలతో మొహర్రం

చిన్నమల్కాపురం (డోన్), న్యూస్‌టుడే: డోన్ పట్టణం, మండల వ్యాపంగా గ్రామాల్లో కొలువుదీరిన పీర్లను భక్తులు దర్శించుకుని ప్రార్థనలు చేశారు. యువకులు అగ్నిగుండాల చుట్టూ నృత్యాలు చేస్తూ చిందులు వేశారు. ఆయా గ్రామాల్లో పీర్ల స్వాములకు ఊరేగింపు నిర్వహించారు.

బలపాలపల్లె(బేతంచెర్ల),న్యూస్‌టుడే: మండలంలోని బలపాలపల్లె గ్రామంలో మొహర్రం సందర్భంగా హిమాం హుస్సేన్, హిమాం హుస్సేన్ పీర్లు పెద్ద సరిగెత్తును శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి శిక్షణ అవసరం

మహిళకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

డోన్, న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు శిక్షణ అవసరం అని, ప్రస్తుతం ఆధునిక కాలంలో వివిధ రకాల ఫ్యాషన్ దుస్తులపై ఆసక్తి చూపుతున్నారని ఇందుకోసం కుట్టులో ప్రావీణ్యాన్ని సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మీప్రియ, సీడీపీవో శంషాద్‌బేగం పేర్కొన్నారు. శనివారం డోన్ పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె ఆధ్వర్యంలో మహిళలకు కుట్టులో నెలరోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడిన అనంతరం శిక్షణార్థులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు.

సమ్మెను జయప్రదం చేయండి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈనెల 9న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కరీంబాషా, జిల్లా నాయకుడు సుధాకర్ కోరారు. కొండారెడ్డి స్మారక గ్రంథాలయం దగ్గర సమ్మెకు సంబంధించిన కరపత్రాలు శనివారం విడుదల చేశారు. మండల కార్యదర్శి వెంకటేష్, కృష్ణారెడ్డి, కిరణ్, దిబ్బరాజు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. అవస్థల చదువులు

బడికి ప్రహరీ కరవు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో దాదాపు 650 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏడేళ్ల క్రితం రూ.40 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ నిర్మాణం ప్రారంభమైంది. దాదాపు 80 శాతం పనులు పూర్తి కావచ్చినా నిధులు మంజూరు కాకపోవడంతో పాఠశాల ముందుభాగంలో అసంపూర్తిగా వదిలేశారు. రహదారి పక్కనే పాఠశాల ఉండడం, ప్రహరీ సమీపంలోనే బాలికల వసతి గృహం ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో కంప చెట్ల మధ్యనే వెళ్లాల్సి వస్తోంది. పాఠశాల ఆవరణ ఎగుడుదిగుడుగా ఉండటంతో విద్యార్థులు ఆడుకునే వీలులేని పరిస్థితి.

పరిశీలన

విద్యారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈ నేపథ్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సక్రమంగా లేక బాలలు అవస్థలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పథకం పేరిట పనులు చేపట్టినా పూర్తి చేయక పోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. కొన్ని చోట్ల తరగతి గదులు, తాగునీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కనీస వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అత్యవసరమైతే బయటికే..

అవుకు, న్యూస్‌టుడే: పాఠశాలల విద్యార్థుల సౌకర్యం కోసం చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. నాడు-నేడులో భాగంగా అవుకు ఎంపీపీ పాఠశాల(బీసీ)లో మరుగుదొడ్లు, తాగునీటి కుళాయిల ఏర్పాటు పనులను ప్రారంభించారు. రెండేళ్లు గడిచినా నిర్మాణాలు పూర్తి కాలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండేళ్లు ఉన్నా పూర్తయ్యే అవకాశం లేదని స్థానికులు చెబుతున్నారు. ఐదు తరగతులు కలిగిన పాఠశాలలో 60 విద్యార్థులు ఉన్నారు. అత్యవసరమైతే బయటికి వెళ్లాల్సిందే. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆరు అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీ ఉన్నట్లు సీడీపీవో శంషాద్‌బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీహెచ్ మల్కాపురం, ఊటకొండ, జక్కసానికుంట్ల, బేతంచెర్ల, తిరునాంపల్లి, సిమెంట్‌నగర్‌లో ఖాళీలు ఉన్నాయని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన మహిళలు ఈ నెల 10వ తేదీ లోగా సీడీపీవో కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

చాగలమర్రి: ?: గొడిగనూరు గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. ప్రధాన రహదారిపై నిత్యం మురుగు పారుతోంది. - బాబు, గొడిగనూరు.

✔: గ్రామంలో పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు చేపడతాం. - తాహీర్‌హుసేన్, ఈవోపీఆర్డీ.

బేతంచెర్ల: ?: సెయింట్ ఆన్స్ పాఠశాలకు వెళ్లే దారిలో ఎస్వీఆర్ హోటల్ పక్కన కాల్వ వ్యర్థాలు నిండి మురుగు ప్రవహించడం లేదు. - రాజేష్, బేతంచెర్ల.

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - మధు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

కోవెలకుంట్ల: ?: పట్టణంలోని కానాల చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి ఎదురుగా కాల్వలు లేక రహదారిపై మురుగు నిలుస్తోంది. - తిరుపాలు.

✔: పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో.

?: పట్టణంలోని చిదానంద పాఠశాలకు వెళ్లేదారిలో మురుగు వ్యవస్థ దెబ్బతింది. - ప్రభాకర్.

✔: మురుగు కాల్వ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: నందివర్గంలో ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో వీధిలైట్లు వెలగడం లేదు. - రవికుమార్, నందివర్గం.

✔: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఎంపీడీవో.

సిబ్బంది బదిలీ.. వైద్యశాలకు తాళం

దొర్నిపాడులోని ప్రభుత్వ యునాని వైద్యశాల పది రోజులుగా మూతపడింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి, సిబ్బంది ఇటీవల బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఆసుపత్రికి తాళం పడింది. ఈ క్రమంలోనే వైద్యం కోసం రోగులు ప్రతి రోజూ ఆసుపత్రికి వచ్చి వెనుదిరుగుతున్నారు. చికిత్స కోసం పట్టణాలకు వెళ్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దొర్నిపాడు

వానరాల బెడద.. ప్రజల ఆందోళన

ఆళ్లగడ్డలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. కొందరిపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. సమస్య తీవ్రంగా ఉన్నా పరిష్కరించేందుకు పురపాలిక అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వానరాలను పట్టుకుని దూరప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

మరమ్మతులకు నోచుకోని జనరేటర్



పట్టణంలోని తపాలాశాఖ కార్యాలయంలో విద్యుత్తు సౌకర్యం లేని సమయంలో జనరేటర్ ద్వారా విద్యుత్తు వెలుగులు ఇచ్చేందుకు వీలుగా జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. కానీ అది మరమ్మతుకు గురవడంతో పట్టించుకునే దిక్కే లేకుండా పోయింది. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడమే లేదు. ఉన్నతాధికారులు తపాలాశాఖ కార్యాలయాన్ని సందర్శిస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయం. – న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

భవనం శిథిలం.. నిత్యం భయం

హరివరంలో ఎంపీపీ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రంలో 15 మంది చిన్నారులు ఉన్నారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకొంది. 1997లో నిర్మించిన భవనం గోడలు బీటలు వారాయి. వర్షం వస్తే పైకప్పు నుంచి గోడల వెంట వర్షం నీరు కారుతోంది. ఏ సమయంలోనైనా భవనం నేల కూలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు నూతన భవనాన్ని ఏర్పాటు చేయటానికి చొరవ తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హరివరం (ఉయ్యాలవాడ)

కొనసాగిన ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల ఆర్టీసీ డిపో ఎదురుగా సంస్థ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించాలన్నారు. యూనియన్ నాయకులు నాగేశ్వర్, గిరి, శ్రీను పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

రుద్రవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన వివాహిత ఫిర్యాదు మేరకు ఆమె భర్త ఇతర బంధువులపై వరకట్న వేధింపులు, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రఫి తెలిపారు. అదనపు కట్నం తేవాలని వేధించడంతో భార్య ఫిర్యాదు మేరకు భర్త సైపుద్దీన్, అత్తామామలతోపాటు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేసును పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

లోక్ అదాలత్ విజయవంతం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ న్యాయస్థానంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్.శైలజ, భాస్కర్ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తంగా 839 కేసులను పరిష్కరించారు. బాధితులకు పరిహారంగా రూ.61,16,539 ఇప్పించారు. కేసుల పరిష్కారంలో సహకారం అందించిన న్యాయవాదులు, పోలీసులకు, బ్యాంకు అధికారులకు కోర్టు వర్గాలు అబినందనలు తెలిపాయి. కార్యక్రమంలో ఏపీపీ శివప్రసాదరావు, బెంచ్ సభ్యులు డీసీ విజయ్, బార్ అధ్యక్షుడు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: కేసుల రాజీతోనే ప్రశాంత జీవనం సాగించవచ్చని సీనియర్ సివిల్ జడ్జి టి.మల్లీశ్వరి అన్నారు. శనివారం స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. మొత్తం 735 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. మెగా లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఎలాంటి సమస్యలు లేకుండా జీవించవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అనిల్‌కుమార్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన లోక్‌అదాలత్ కార్యక్రమంలో 404 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ప్రతిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ మంచి అవకాశమని తెలిపారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 309 కేసులు పరిష్కారమయ్యాయి. ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టి.భాస్కర్ ఇన్‌ఛార్జి జడ్జిగా వ్యవహరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఓబులేసు, రమేష్, శేఖర్, రాజశేఖర్, తిరుపతయ్య, నరసింహులు పాల్గొన్నారు.

కేసీ కాల్వ పూడికతీత పనుల ప్రారంభం

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో కేసీ పంట కాల్వ పూడిక తీత పనులు ఆరంబించారు. కేసీ ఛానల్ అధ్యక్షుడు చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో జేసీబీతో పూడికను తొలగించారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

బుగ్గానిపల్లె, బి.తండా, సిమెంట్‌నగర్ (బేతంచెర్ల), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం బుగ్గానిపల్లె, బుగ్గానిపల్లెతండా, సిమెంట్‌నగర్ గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ బేతంచెర్ల మండలానికి ఇప్పటికే వివిధ అభివృద్ధి పనుల కింద రూ.200 కోట్లు మంజూరైందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, రాఘవరెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, ఉన్నం చంద్రశేఖర్, తిరుమలేష్ చౌదరి, రాముడు, వాసు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీలో ఎమ్మెల్యే కోట్ల

రోగులకు మెరుగైన సేవలు అందించండి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రిని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవల గురించి, డాక్టర్లు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు స్థానికంగా ఉండి సేవలు అందించాలని సూచించారు. అనంతరం వార్డుల్లో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.

అసెంబ్లీకి రారుకానీ.. జీతం తీసుకుంటారు

చిలకలూరు(రుద్రవరం), న్యూస్‌టుడే: వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారుకానీ జీతాలు మాత్రం తీసుకుంటారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం ఆమె చిలకలూరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రామంలో నిర్మించిన సీసీ రహదారులు, గోకులం షెడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు లింగం రంగనాయకులు, యర్రం ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌యాదవ్, రామనాథ్‌రెడ్డి, చంద్ర, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం సదా సిద్ధమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకునేందుకు కార్యచరణతో ముందుకెళ్తోందన్నారు.

చంద్రన్నతోనే సుపరిపాలన సాధ్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శనివారం సిమెంట్‌నగర్, బి.తండా, బుగ్గానిపల్లె గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటికి తెదేపా కార్యక్రమం జరిగింది. గ్రామ నాయకులు సతీష్, శ్రీధర్ తదితరులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెదేపా నాయకులు ఉన్నం ఎల్లనాగయ్య, భీమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని సంతపేట కాలనీలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు అందించిన పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు.

మహిళలకు కరపత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

జంతు సాంక్రమిక వ్యాధులపై అవగాహన

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ ఓరియంటల్ బాలికోన్నత పాఠశాలలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతు సాంక్రమిక వ్యాధులపై ఏడీ వరప్రసాదు ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ పెంపుడు జంతువులైన కుక్కలు, పిల్లి తదితరాలు మనుషులకు కరిస్తే వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. జులై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు టీకాలు వేస్తామన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఏడీ వరప్రసాదు

రహదారి నిబంధనలు తప్పనిసరి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యార్థులు రహదారి నిబంధనలను పాటించాలని సీఐ యుగంధర్ అన్నారు. శనివారం ప్రజ్ఞ కళాశాలలో రహదారి నిబంధనలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వాహనాల్లో ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లు వాహనాలు నడప కూడదన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో జరిగే ప్రమాదాలు బాధితుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తాయన్నారు

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణంలో చిన్నారి హరిప్రియ మృతికి కారణమైన పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఓబులేసు డిమాండ్ చేశారు. శనివారం పలు విద్యార్థి సంఘాల వారు ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్, డీవీవైఏ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కల్యాణ్, జిల్లా కన్వీనర్ సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

చెంచుగూడెం(చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలందరి సహకారంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చని వైద్యాధికారిణి తన్జీమాసుల్తానా తెలిపారు. డి.వనిపెంట చెంచుగూడెం గ్రామంలో జాతీయ డెంగీ మాసోత్సవ అవగాహన ర్యాలీని శనివారం చేపట్టారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం నామమాత్రంగానే ముగిసింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శకుంతలమ్మ, తహసీల్దార్ సుభద్ర, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుండుపాపల (దొర్నిపాడు), న్యూస్‌టుడే: గుండుపాపల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రేవనూర్ వైద్యాధికారి డా.మహబూబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 52 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు పెంచి ప్రజలపై ప్రభుత్వం భారం మోపిందని సీపీఐ మండల కార్యదర్శి మహేష్, జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్ ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా శనివారం స్థానిక కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు నిరసన చేపట్టారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సీపీఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మహేష్, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, పట్టణ కార్యదర్శిగా పిక్కిలి వెంకటేష్‌తో పాటు మరో 16 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ నాయకులు శనివారం తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: పెంపుడు జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీ నాగరాజు అన్నారు. జులై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం కుక్కలకు ఉచిత రేబిస్‌వ్యాధి టీకాలను వేశారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ భార్య లక్ష్మీలావణ్య శనివారం దర్శించుకున్నారు. ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: కాలం చెల్లిన బస్సుల బ్రేక్‌డౌన్‌కు గ్యారేజీ సిబ్బందిని బాధ్యులను చేయడం దారుణమని ఈయూ రీజినల్ కమిటీ సభ్యుడు రమణారెడ్డి, డిపో అధ్యక్షుడు సీతారామిరెడ్డిలు డిమాండు చేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్టీసీ డిపో గేటు వద్ద ధర్నా నిర్వహించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కలువటాల గ్రామంలో శనివారం ఉదయం చోరీ జరిగినట్లు సీఐ రమేష్‌బాబు చెప్పారు. గ్రామానికి చెందిన రామ్మోహన్ కుటుంబం పని నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లారు. వచ్చి చూడగా తలుపులు తెరచి ఉండటంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందరవందగా పడిఉన్నట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్యాపిలి, న్యూస్‌టుడే: ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జరిగింది. అధ్యక్షుడిగా ఎన్.రంగన్న, ప్రధాన కార్యదర్శి మహేంద్ర, ఉపాధ్యక్షులుగా ఓబులేసు, శివ, మోహన్, ఆదినారాయణ, జాయింట్ సెక్రటరీలుగా గద్దెల బాలరంగన్న, బాలకృష్ణ, నాగార్జున, ట్రెజరర్‌గా తిమ్మనాగేంద్ర, మండల గౌరవాధ్యక్షులుగా ఆర్‌సీ మద్దిలేటి ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు స్థానికంగానే నివాసముండాలి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పరిధిలో గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మండల పరిధిలోనే నివాసాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఎస్‌యూఐ రాయలసీమ ఇన్‌ఛార్జి ధోనీరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌లు డిమాండు చేశారు. ఈ మేరకు వారు శనివారం స్థానిక ఉప విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బందికి, ఎంఈవో ప్రభాకర్‌లకు ఎస్ఎస్‌యూఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.

సౌర విద్యుత్తుతో ప్రయోజనం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు వినియోగం వైపు మొగ్గుచూపాలని ఏపీఎస్పీడీసీఎల్ నంద్యాల డివిజన్ డీఈ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన డీఈ కార్యాలయంలో విద్యుత్తు అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ సౌర విద్యుత్తు ప్యానెల్ ఏర్పాటు చేసుకునే వారికి రాయితీ ఇస్తున్నామన్నారు. భవిష్యత్తు అంతా సౌర విద్యుత్తుదే అన్నారు.

సమాజానికి మార్గదర్శకుడు ఉపాధ్యాయుడు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: సమాజానికి మార్గదర్శకుడు ఉపాధ్యాయుడని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షుడు నరసింహులు తదితరులు పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు బి.మాణిక్యంశెట్టి ఇటీవల ఆయన పదవీవిరమణ పొందారు. ఈ నేపథ్యంలో యూటీఎఫ్, ఎస్టీయూ, జేవీవీ, పలు ప్రజా సంఘాల నాయకులు శనివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో సన్మానసభను నిర్వహించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యంశెట్టి దంపతులను సన్మానిస్తున్న సంఘాల నాయకులు

ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంచార చికిత్స వాహనం ద్వారా పల్లెల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి ఆదేశించారు. శనివారం కొలుములపల్లె, ముద్దవరం గ్రామాల్లో చంద్రన్న సంచార వాహనాన్ని, ఆయా గ్రామాల్లో ఉన్న విలేజీ హెల్త్ క్లినిక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చంద్రన్న సంచార వాహనం గ్రామానికి వస్తుందా లేదా, మందులు, రక్త పరీక్షలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి

ఆదరించండి.. అప్రమత్తంగా ఉండండి

మా ప్రాణాలను కాపాడింది - జసీం, ఆళ్లగడ్డ

నా వద్ద ఆరు నెలల జర్మన్ షెపర్డ్ జాతి శునకం ఉంది. గతంలోనూ నా వద్ద పెంపుడు కుక్కలు ఉండేవి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకా వేయిస్తాను. కుక్కకు ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు, అది ఉండే చోటును పరిశుభ్రంగా ఉంచుతున్నాను. కుక్క కోసం నెలకు రూ.4 నుంచి రూ.5వేల ఖర్చు చేస్తున్నాను. దాన్ని పెంచడంతో ఉన్న ఆనందం డబ్బుతో వెలకట్టలేనిది. ఇంతకు ముందు రాక్‌వెల్ కుక్క ఉండేది. అది ఒకసారి మా దుకాణంలోకి పాము రాగా దానితో కొట్లాడి దాన్ని చంపింది. వారం రోజుల తర్వాత నా కుక్క సైతం పాము విషం తీవ్రతకు మృతిచెందింది. ఇది ఒక రకంగా మా ప్రాణాలను కాపాడింది. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

నేడు జునోసిస్ దినోత్సవం

మనిషి జీవనయానంలో పెంపుడు జంతువులు భాగమవుతున్నాయి. వాటి విశ్వాసం, జంతువులతో మనిషి ఏర్పరచుకొనే ఆత్మీయత మనసును ఉత్సాహాన్నిస్తాయి. ఈ బంధంలో అప్రమత్తత కొరవడితే వ్యాధుల ముప్పుతప్పదు. జంతువుల నుంచి మనుషులకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ఆదివారం జునోసిస్ దినోత్సవం సందర్భంగా సంక్రమిక వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలి.

రేబిస్ టీకాలు వేస్తాం

- డా.వరప్రసాదు, ఇన్‌ఛార్జి డిప్యూటీ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, ఆళ్లగడ్డ

జునోసిస్ డే సందర్భంగా కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ ఇస్తున్నాం. పశువైద్య కేంద్రాల్లో రేబిస్, ఆంత్రాక్స్‌కు టీకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ జంతు సంక్రమణ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. పూర్తిగా వండిన మాంసాహారాన్నే తినాలి. పశువుల వ్యర్థాలను దూరం చేసే సమయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలి.

ఇంట్లో పిల్లల్లా పెంచుకుంటున్నాం

- కన్నబాబు, కొండపేట, డోన్

కుక్కలపై ప్రేమతో జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఆడ శునకాన్ని రెండు నెలల వయస్సు ఉన్నప్పుడు రూ.8వేలకు కొనుగోలు చేసి తీసుకువచ్చాను. పశువైద్యుల సూచనల మేరకు పోషకాహారం అందిస్తున్నాం. ఏడాది తర్వాత దానికి మూడు పిల్లలు పుట్టాయి. మా స్నేహితులకు ఉచితంగా రెండింటిని ఇచ్చాం. ఒకదాన్ని మేమే పెంచుకుంటున్నాం. నాతో పాటు ఇంటిల్లిపాదికి ఆ రెండు మా ఇంటి సభ్యుల్లా కలిసిపోయాయి. నెలకు రెండింటికి రూ.2 వేల చొప్పున ఖర్చు పెడుతూ సంరక్షిస్తున్నాం. వాటికి నిర్దేశానుసారం వ్యాక్సిన్లు వేయిస్తుంటాను. – న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

(c) eenadu

ఈనాడు ఒడిశా
ఆదివారం జులై 6, 2025

నేడు సున్నాభెషా

పురుషోత్తముని తేజోమయరూపం

గోపాలపూర్, న్యూస్‌టుడే: హరిశయన ఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం(6న) శ్రీక్షేత్ర ఆవరణలో పురుషోత్తముడి ఆలయం వెలుపల నందిఘోష్ రథంపై 'సున్నాభెషా' (స్వర్ణాభరణధారణ) వేడుక నిర్వహించనున్నారు. జగన్నాథ, బలభద్ర, సుభద్రలకు స్వామి రత్న భాండాగారంలోని వజ్రవైడూర్య, పసిడి, గోమేధిక, పుష్యరాగాలతో అలంకరించనున్నారు.

విస్తృత ఏర్పాట్లు: సున్నాభెషా వేడుక ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై రాత్రి 10.30 వరకు జరగనుంది. దీనికి ముందుగా మూడు రథాలపై ముగ్గురుమూర్తుల సన్నిధిలో ఇతర సేవలు నిర్వహిస్తారు. మహా ఏకాదశిని పురస్కరించుకొని పెద్దసంఖ్యలో భక్తులిక్కడ వ్రతాలు చేస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు చేసింది.

రాజ్‌భవన్‌లో వనమహోత్సవం

మొక్క నాటి నీరు పోస్తున్న గవర్నరు హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, భూతాపం నియంత్రణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని, దీన్ని బాధ్యతగా తీసుకోవాలని గవర్నరు కంభంపాటి హరిబాబు కోరారు. శనివారం భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో వన మహోత్సవం జరిగింది. కార్యక్రమంలో గవర్నరు దంపతులు పాల్గొని రాజ్‌భవన్‌లోని శ్యామానంద పార్కులో మొక్కలు నాటారు. అమ్మ పేరిట ఒక చెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలని హరిబాబు పిలుపునిచ్చారు.

- మార్మోగిన పురుషోత్తమ కీర్తనలు
- నేత్రపర్వంగా పాహండి, చెరాపహరా
- లక్షలాదిమంది భక్తుల మధ్య బహుడా యాత్ర

శ్రీక్షేత్రానికి పురుషోత్తముడు

జగన్నాథుని నందిఘోష్ రథం శిఖరాన ధ్వజస్థాపన

గోపాలపూర్, న్యూస్‌టుడే: జయదేవుని కీర్తనల మధ్య పూరీ దివ్యధామంలో జగన్నాథుని బహుడా (తిరుగు) యాత్ర శనివారం లక్షలాదిమంది భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా జరిగింది. వాన జల్లులతో చల్లని వాతావరణంలో లక్షలాది మంది భక్తులతో బొడొదండో కిటకిటలాడింది.

సుదర్శనుని పాహండి

రథాలు కదలడానికి ముందు కళాకారుల ఒడిస్సీ నృత్యం

నిర్ణీత వేళలకంటే ముందుగా

తెల్లవారుజాము 4 గంటలకు గుండిచా ఆలయం తలుపులు తెరిచిన సేవాయత్‌లు జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనల (చతుర్ధామూర్తులు) సన్నిధిలో మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాలవల్లభ సేవలు 6 గంటలకల్లా ముగించారు. అనంతరం దారు విగ్రహాలకు చారమాలలతో అలంకరణ సేవ 9 గంటలకల్లా పూర్తి చేశారు. 9.30 నుంచి పాహండి ప్రారంభం కాగా చతుర్ధామూర్తులు, మదనమోహన, రామకృష్ణ, శ్రీదేవి, భూదేవిలను నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాల్లో ఆసీనం చేయించారు. జగన్నాథుని పాహండి సమయంలో గంటనాదం, హరిబోల్ ధ్వనులు ప్రతిధ్వనించాయి. నిర్ణీత వేళకు ముందుగా 12.30 సరికల్లా ఈ వేడుక ముగిసింది.

నల్లనయ్య పాహండి

తల్లి సుభద్ర వేడుక

తొలుత కదిలిన తాళధ్వజ

అనంతరం రథాలకు అశ్వాలు, సారథులు అమర్చి తాళ్లు కట్టారు. నిర్ణీత వ్యవధికి గంట ముందుగా 3 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథాన్ని ఆనవాయితీ ప్రకారం ముందుగా దక్షిణాభిముఖంగా శ్రీక్షేత్రం వైపునకు భక్తులు లాగారు. 3.30 గంటలకు దేవీ సుభద్ర దర్పదళన్ రథం కదిలింది. చివరిగా జగన్నాథుని నందిఘోష్ రథం 4.05 గంటలకు నిజమందిరం వైపునకు బయలుదేరింది. ఉదయం నుంచి పూరీలో ఆగాగి జల్లులు పడ్డాయి. రథాలు లాగుతున్న సమయంలోనూ కొనసాగింది.

యాత్రలో పాల్గొన్న భక్తులపై నీళ్లు చిమ్ముతూ...

బొడొదండోలో బలభద్రుని రథాన్ని లాగుతున్న భక్తజనం

ఆనవాయితీ ప్రకారం సేవ

జగన్నాథుని ప్రథమ సేవకుడు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ 1.30 గంటలకు పల్లకీలో గుండిచా సన్నిధికి చేరుకుని బంగారు చీపురుతో రథాలపై ఊడ్చి కస్తూరి కల్లాపి చల్లి మంగళ హారతిచ్చారు. భక్తులకు అభివాదం తెలిపారు.

బలభద్రుని పాహండి

మదనమోహనుని పాహండి

నందిఘోష్ రథంపై గజపతి చెరాపహరా

మంత్రులు, అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ

గుండిచా సన్నిధిలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి, మంత్రులు పృథ్వీరాజ్, బిభూతి, ఎంపీ సంబిత్

మజ్జిగ పంపిణీ చేస్తున్న డీజీపీ ఖురానియా

గోపాలపూర్, న్యూస్‌టుడే: జగన్నాథుని బహుడా యాత్ర సమయంలో శనివారం సుమారు ఎనిమిది లక్షల మందికిపైగా భక్తులు పూరీ చేరుకున్నారని పాలనాధికారి చంచల్ రణ విలేకర్లకు చెప్పారు. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, మంత్రులు పృథ్వీరాజ్ హరిచందన్, బిభూతి భూషణ్ జెన, పూరీ ఎంపీ సంబిత్‌పాత్ర్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. గతానుభవాలు దృష్టిలో పెట్టుకున్న పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు చేసింది. డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా, శాంతిభద్రతల డీజీ సౌమ్యేంద్ర ప్రియదర్శి, ఎస్పీ పినాక మిశ్ర బలగాలకు దిశా నిర్దేశం చేశారు. పూరీ పోలీసు యంత్రాంగం భక్తులకు ఉచితంగా మజ్జిగ, నిమ్మరసం పంపిణీ చేసింది. ఇతర సేవా సంస్థలు అల్పాహారం, అన్నం, డల్మా తదితర వంటకాలు వడ్డన చేశాయి. వివిధ సేవాసంస్థల కార్యకర్తలు, ఎన్నెస్సెస్, ఎన్‌సీసీ, రెడ్‌క్రాస్ వలంటీర్లు వృద్ధులు, దివ్యాంగులు, తల్లులకు అండగా నిలిచారు.

సైకత శుభాకాంక్షలు

జగన్నాథుని బహుడా యాత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రముఖ శిల్పి సుదర్శన్ పట్నాయక్ పూరీ తీరంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి రూపంతో సైకత శిల్పం తీర్చిదిద్దారు. –న్యూస్‌టుడే, గోపాలపూర్



తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు

గ్రామానికి చేరుకున్న కార్మికుల మృతదేహాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాలో ఓ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో నవరంగపూర్ జిల్లా జోరిగావ్‌కు చెందిన ఇద్దరు కార్మికులు మృతిచెందిన విషయం తెలిసిందే. శనివారం అంబులెన్స్‌లో మృతదేహాలు గ్రామానికి చేరుకున్నాయి. గ్రామస్థులు ఇద్దరి అంత్యక్రియలు ఒకేచోట నిర్వహించారు. జోరిగావ్ సమితి బిషా పంచాయతీ కొదభట్టా గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్ (22), చైతు బొత్ర(23)లతోపాటు మరో నలుగురు యువకులు నెల రోజుల కిందట ఉపాధి కోసం వెళ్లి ఆ పరిశ్రమలో చేరారు. ప్రమాద సమాచారం తెలుసుకొని కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లారు. వారి రక్త నమూనాలు తీసుకొని అధికారులు తిరిగి వారిని స్వస్థలానికి పంపేశారు. అనంతరం మృతుల్లో రమేష్, చైతు ఉన్నట్టు గుర్తించి మృతదేహాలను అంబులెన్స్‌లో పంపించి, వారి అంత్యక్రియల కోసం రూ.లక్ష పంపించినట్టు రమేష్ తండ్రి కృష్ణ తెలిపారు. యుక్త వయస్సుకొచ్చిన కొడుకులు అండగా ఉంటారనుకొంటే మృత్యువు కాటేసి తమను అనాథలను చేసిందని ఆయన రోదిస్తున్న తీరు స్థానికులను కంట తడి పెట్టించింది.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

తొమ్మిదికి చేరిన తెలంగాణ ప్రమాద మృతులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలోని ఓ పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంలో మృతిచెందిన ఒడిశా కార్మికుల సంఖ్య తొమ్మిదికి చేరింది. డీఎన్‌ఏ పరీక్షల ఆధారంగా మరో వ్యక్తిని గుర్తించినట్లు ఒడిశా పరివార్ డైరెక్టరేట్ ఓఎస్‌డీ ప్రీతిష్ పండా తెలిపారు. మృతుడు కటక్ జిల్లా సుకరపొడకు చెందిన పూర్ణచంద్ర సాహుగా గుర్తించారు. చనిపోయిన తొమ్మిది మందిలో ముగ్గురు గంజాం జిల్లాకు చెందిన వారు కాగా, కటక్, నవరంగపూర్ నుంచి ఇద్దరు చొప్పున, జాజ్‌పూర్, బాలేశ్వర్ జిల్లాల నుంచి మరో ఇద్దరు ఉన్నారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారాన్ని ఒడిశా ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే.

భాజపా రాష్ట్ర సారథి ఎవరు?

భువనేశ్వర్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో భాజపా రాష్ట్ర సారథి ఎవరన్నదిప్పుడు చర్చనీయాంశమైంది. రేసులో నలుగురున్నారు. కేంద్ర నాయకత్వ నిర్ణయం శిరోధార్యమని నేతలంతా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పదవి ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది.



ఆశలు పెంచుకున్న సామల్

ప్రస్తుత అధ్యక్షుడు మన్మోహన్ సామల్ రెండోసారి పదవి అందుకోవాలన్న ఆశాభావంతో ఉన్నారు. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తాను ఓటమి పాలైనా పార్టీని విజయతీరానికి చేర్చారు. తొలిసారిగా రాష్ట్రంలో కమలదళం అధికారపీఠం సొంతం చేసుకుంది. ఇటీవల సంస్థాగత ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక రెండుసార్లు వాయిదా పడింది. రేసులో సీనియర్ నేతలు గోలక్ మహాపాత్ర్, సమీర్ మహంతి, బిశ్వేశ్వర టుడు ఉన్నారు. మయూర్‌భంజ్ జిల్లాకు చెందిన టుడు ఇదివరకు కేంద్ర మంత్రిగా విధులు నిర్వహించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయడానికి ఆయన ఉత్సాహం చూపినా కేంద్ర నాయకత్వం అవకాశమివ్వలేదు. గతంలో పార్టీ సారధిగా పనిచేసిన సమీర్ మహంతి రెండోసారి అవకాశం కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దీర్ఘకాలంగా అంకిత భావంతో సేవలు చేస్తున్న గోలక్ మహాపాత్ర్ భాజపా ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

సోమవారం నామినేషన్లు

కేంద్ర నాయకత్వం నిర్ణయం అందరికీ శిరోధార్యమని పార్టీ నేతలు చెబుతున్నారు. సోమవారం (7న) నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఒకరికి మించి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తే మంగళవారం(8న) బ్యాలట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఆ పరిస్థితి ఉండదని, కేంద్ర నాయకత్వం సూచనల మేరకు ఒక్కరే బరిలో దిగుతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

టాటా స్టీల్‌కు రూ.1,902 కోట్ల డిమాండ్ నోటీసు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: టాటా ఉక్కు పరిశ్రమ (స్టీల్)కు గనులశాఖ రూ.1,902 కోట్లకు డిమాండ్ నోటీసు జారీ చేసింది. జాజ్‌పూర్ జిల్లా సుకిందా సమితిలో 2023-24 ఏడాదిలో నిబంధనలు పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది. జాజ్‌పూర్ గనులశాఖ ఉప సంచాలకుని పేరుతో శ్రీముఖం జారీ అయినట్లు టాటా స్టీల్ వర్గాలు తెలిపాయి. భారత గనుల బ్యూరో నిర్దేశించిన గనుల అభివృద్ధి, ఉత్పత్తి ఒప్పందం నియమాలను పరిశ్రమ ఉల్లంఘించినట్లు అందులో పేర్కొంది. 2023 జులై 23 నుంచి 2024 జులై 22 మధ్య గనుల కొరత చూపినట్లు నోటీసులో వెల్లడించింది. డిమాండ్ నోట్‌తో తాము ఏకీభవించట్లేదని, ఇందులో సరైన, ఆధారిత కారణం చూపలేదని పరిశ్రమవర్గాలు తెలిపాయి. దీనిపై పరిశ్రమ న్యాయబద్ధంగా పోరాడనుందని వెల్లడించాయి. అత్యధిక క్రోమైట్ నిల్వలు ఉన్న సుకిందా సమితి గనుల ప్రాంతం నుంచి టాటా ఉక్కు పరిశ్రమకు ముడి పదార్థం సరఫరా అవుతోంది.

జాతీయ విద్యా విధానం లక్ష్యాల సాధనలో ముందడుగు వేయాలి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఉదయం జిల్లాకు చేరుకున్నారు. మంత్రికి భాజపా నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కంట బౌసినీ అమ్మవారిని దర్శించుకొని పర్యటన ప్రారంభించారు. పర్యటనలో భాగంగా సునాబెడ వద్ద ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించారు. అక్కడ విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.479.92 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలను సాధించడంలో ముందడుగు వేయాలన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఇంఛార్జి) ఎన్‌కే పండా ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మేంద్ర వెంట రాష్ట్ర మంత్రులు సూర్యవంశీ సూరజ్, నిత్యానంద గోండొ, కొరాపుట్, కొట్పాడ్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చో, రూపబొత్రా, కలెక్టర్ కీర్తీవాసన్, అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సునాబెడలో మంత్రితో పురాధ్యక్షుడు రాజేంద్ర

దమన్‌జోడీలో ధర్మేంద్ర ప్రధాన్‌కు స్వాగతం పలుకుతున్న భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు

పూడిక తీయరు సాగునీరివ్వరు

బంగి ప్రాజెక్టు కాలువలకు మరమ్మతులు చేయక నెరవేరని లక్ష్యం

– న్యూస్‌టుడే, గుణుపురం

రాయగడ జిల్లా గుణుపురం డివిజనులో సాగునీటి ప్రాజెక్టులున్నా వాటి నిర్వహణ లోపం కారణంగా భూములకు సాగునీరు అందడం లేదు. ఏటా కాలువలు, ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తే భూములకు సాగు నీరు లక్ష్యాన్ని చేరుకునేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. బంగి గ్రామం వద్ద నిర్మించిన ప్రాజెక్టు వద్ద నీరు వృథాగా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో తుప్పలు, పనికిరాని మొక్కలు పెరిగాయని, వీటిని తొలగించాలని కోరుతున్నారు.

ప్రాజెక్టు నుంచి వృథాగా పోతున్న నీరు

ప్రాజెక్టు: బంగి
లక్ష్యం: 2,023 హెక్టార్ల భూమికి సాగు నీరు
ఖరీఫ్‌లో: 500 హెక్టార్లు
పంచాయతీలు: తమింగి గ్రామంలో నీలకంఠేశ్వర, రాజవిక్రాంపురంలో మాతకురాణి, కుజింద్రిలో శ్రీనివాస, ఉక్కుంబ, టికరపడాలో తరాతరిణి
లబ్ధి పొందే రైతులు: 1,375 మంది

తుప్పలతో నిండి..

బంగి ప్రాజెక్టు ద్వారా గెడ్డ నీటికి అడ్డు కట్ట వేసి కాలువల ద్వారా సాగు భూములకు నీరు వెళ్లేలా దానిని నిర్మించారు. గెడ్డలో నీరు ఎక్కువగా వస్తున్నా ప్రాజెక్టు ఎత్తు పెంచకపోవడంతో పొలాలకు నీరందడం లేదు. ప్రాజెక్టు వద్ద మట్టి పేరుకుపోవడం, ప్రధాన కాలువలకు ఇరు వైపులా చెట్లు, తుప్పలు పెరిగిపోవడంతో నీరు వృథాగాపోతోంది. పిల్ల కాలువల్లో పూర్తిగా తుప్పలు పెరిగిపోయి భూములకు సాగు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. గతేడాది రైతులు స్వయంగా కాలువల్లో తుప్పలు తొలగించడంతో కొంత మేర భూములకు నీరు చేరింది. ఈ ఏడాదైనా వాటికి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

కాలువలో పేరుకుపోయిన పనికిరాని మొక్కలు

నిధులు వస్తేనే మరమ్మతులు..

ఇప్పటికే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే బంగి ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం.

– దీపికా మల్లిక్, మైనర్ ఇరిగేషన్ శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజినీరు

సజావుగా ముగిసిన బహుడా

బొడొదండలో భక్తుల మధ్య మూడు రథాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: అవాంఛనీయ ఘటనలు జరగకుండా శనివారం పూరీలో జగన్నాథుని బహుడా యాత్ర జరిగింది. మూడు రథాలు రాత్రి శ్రీక్షేత్రం వద్దకు చేరుకున్నాయి. బలభద్రుని తాళధ్వజ 6.30 గంటలకు, సుభద్ర దర్పదళన్ 7 గంటలకు చేరుకున్నాయి. చివరిగా బయలుదేరిన జగన్నాథుని నందిఘోష్ రథం మవుసిమా ఆలయం వద్ద ఆగింది. ఆనవాయితీ ప్రకారం ఇక్కడ స్వామికి పిన్ని(మవుసిమా) పాకశాలలో తయారైన 'పొడొపిఠా' (జున్నుతో చేసిన పిండి వంటకం) సేవాయత్‌లు నైవేద్యంగా అర్పించారు. అనంతరం బయలుదేరిన రథం రాజప్రసాదం వద్ద ఆగింది. ఇక్కడ గజపతి దివ్యసింగ్‌దేవ్ 'హరిహరభేట్' వేడుక చేపట్టారు. పురుషోత్తముడు ఆలయానికి వస్తున్నట్లు మహాలక్ష్మికి సమాచారం తెలిపిన నేపథ్యంలో, పల్లకిలో వెలుపలకు వచ్చిన తల్లికి అద్దంలో స్వామి ప్రతిబింబాన్ని గజపతి చూపించారు. ఈ వేడుక తర్వాత నందిఘోష్ రథం శ్రీక్షేత్రం వద్దకు రాత్రి 9.35 గంటలకు చేరుకుంది. రథాలు కార్డన్‌లో నిలిచిన తర్వాత ముగ్గురుమూర్తుల ఇతర సేవలు రథాలపై జరిగాయి.

సిగ్గు సిగ్గు... ఇదో జాతీయ రహదారి

అధ్వానంగా ఎన్‌హెచ్‌-326

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ మీదుగా సాగుతున్న విజయవాడ-రాంచీ కారిడార్ (ఎన్‌హెచ్‌-326) రహదారి నరకానికి నకలుగా మారుతోంది. రాయగడ పట్టణంలోని స్థానిక సాయి ఇంటర్నేషనల్ కూడలి వద్ద భారీ గోతులతో పాడైన రహదారి చోదకులకు వణుకు పుట్టిస్తోంది. ముఖ్యంగా వర్షాలు పడితే ఈ గోతుల్లో నీరు నిలిచిపోయి పైకి తేలిన రాళ్లతో ఈ మార్గంలో ప్రయాణించాలంటే హడలెత్తే పరిస్థితి నెలకొంది. ఈ కూడలి నుంచి బారిజొల్ల రహదారిలో నిత్యం వందలాది లారీలు, ఇతర భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తాత్కాలిక బైపాస్ రహదారిని కలుపుతూ ఉన్న దీని పరిస్థితి అతుకులబొంత మాదిరి తయారైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాలు, కారు, ఆటో తదితర వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు.

రహదారిపై భారీ గుంతలు

(c) eenadu

ప్రపంచ పోలీసు క్రీడల్లో రాష్ట్రానికి పతకాలు

పసిడి పతకంతో అశోక్‌దండసేన

పసిడి పతకంతో సబిత టొప్పొ

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బర్మింగ్‌హాంలో జరుగుతున్న ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు-2025 పోటీల్లో రాష్ట్ర పోలీసులు సత్తాచాటుతున్నారు. శుక్రవారం పురుషుల విభాగంలో జరిగిన 5 వేల మీటర్ల పరుగు పందెంలో అశోక్ దండసేన మొదటిస్థానంలో నిలిచి పసిడి పతకం గెలుచుకున్నారు. మహిళా విభాగంలో 100 మీటర్ల పరుగు, 400 మీటర్ల హర్డిల్స్‌లో సబిత టొప్పొ పసిడి, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. వీరిద్దరు ఒడిశా రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెటిక్స్ హెచ్‌పీసీ కేంద్రానికి చెందినవారు.

15 కిలోల గంజాయి స్వాధీనం: కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయంలో 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై ఎస్.కె. షరీఫ్ శనివారం పేర్కొన్నారు. ఒడిశాకు చెందిన ఇద్దరు బాలురు గంజాయిని తీసుకొని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ద్వారా సోలాపూర్ వెళ్లేందుకు ప్లాట్‌ఫాంపై రాగా పోలీసులు తనిఖీ చేసి వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వారిని విశాఖపట్నం బాలల సంరక్షణ కేంద్రానికి తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

లక్ష్మీపూర్ కళాశాలలో + 3 సైన్స్ డిగ్రీ విభాగం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: విద్యార్థుల సౌకర్యార్థం లక్ష్మీపూర్ కళాశాలలో +3 సైన్స్ డిగ్రీ విభాగం త్వరలోనే ప్రారంభిస్తామని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ అన్నారు. లక్ష్మీపూర్ కళాశాలలో శనివారం ఉదయం మంత్రి సందర్శించారు. మంత్రి సూర్యవంశీ సూరజ్ చేరుకోగానే అధ్యాపకులు, విద్యార్థులు, భాజపా నేతలు కైలాష్ కుల్‌సెక, కార్యకర్తలు స్వాగతం పలికారు. అధ్యాపకుల నియామకం, క్రీడామైదానం ఏర్పాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

కళాశాల సమస్యలు మంత్రి సూర్యవంశీకి వివరిస్తున్న కైలాష్

రోటరీ క్లబ్ అధ్యక్షునిగా ఆనంద్

తరుణ్ నుంచి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతున్న వెంకట్ ఆనంద్. చిత్రంలో అతిథులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర రోటరీ క్లబ్ కొత్త అధ్యక్షుడిగా ఈ.వెంకట్ ఆనంద్ ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ధర్మనగర్‌లోని శుభమ్ సెలెబ్రేషన్స్‌లో శుక్రవారం రాత్రి రోటరీ క్లబ్ 71వ ఇన్‌స్టలేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో ముఖ్యఅతిథిగా క్లబ్ పీడీజీ శామ్ పతిబండ్ల, ప్రత్యేక అతిథిగా పీడీజీ దేబాశిష్ మిశ్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ 2025-2026 సంవత్సరానికి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. పీడీజీ శామ్ కొత్త కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ ఆనంద్, కార్యదర్శిగా తంగుడు రాహుల్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం క్లబ్ సంచిక 'చిలికా'ను అతిథులు, క్లబ్ ప్రతినిధులు విడుదల చేశారు. భవిష్యత్తులో సమాజానికి దోహదపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధ్యక్షుడు వెంకట్ ఆనంద్ చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్‌తరుణ్, కేవీజీ రవికుమార్, మాజీ గవర్నర్లు, వివిధ రోటరీ క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ కుటుంబానికి ప్రెస్ యూనియన్ ఆసరా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: నెలరోజుల కిందట మృతిచెందిన పాత్రికేయుడు రాజీవ్‌పండా కుటుంబానికి ప్రెస్ యూనియన్ ఆసరాగా నిలిచింది. బాధిత కుటుంబానికి యూనియన్ తరఫున పింఛను అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో శనివారం వారికి రూ.11 వేలు అందజేశారు. నెలకు రూ.వెయ్యి చొప్పున ప్రతి 11 నెలలకు అందజేస్తామని యూనియన్ కార్యదర్శి శివాజీదాస్ తెలిపారు.

రాజీవ్ తల్లిదండ్రులకు నగదు అందజేస్తున్న యూనియన్ సభ్యులు

గుణుపురంలో మారు రథయాత్రలో మైదానంలో కిక్కిరిసిపోయిన జనం

సిమిలిగుడలో చేరా పహరా చేస్తున్న ఎమ్మెల్యే కడం

తిరుగుపయనమైన రథాలు

పర్లాఖెముండిలో జగన్నాథ స్వామిని రథంపైకి తీసుకెళ్తున్న సేవాయత్‌లు

శబరి శ్రీక్షేత్రం మారు రథయాత్రలో ప్రత్యేక అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్రమంత్రులు సూర్యవంశీ, నిత్యానంద గొండ్, కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చో

న్యూస్‌టుడే బృందం: బహుడయాత్ర సందర్భంగా శనివారం దేవతామూర్తులు తిరుగుయాత్రకు ప్రయాణమయ్యారు. పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని దేవతామూర్తులను దర్శించుకున్నారు. యాత్ర మైదానం మొత్తం ప్రజలతో నిండి పోయింది. మారు రథయాత్రలో కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్, రాష్ట్ర మంత్రులు సూర్యవంశీ, నిత్యానంద గొండ్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

బ్రహ్మపురలోని నెహ్రూనగర్‌లో బుల్లి రథాలతో చిన్నారులు

ఖరగ్‌పూర్ రథయాత్ర

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

చంద్రపూర్ సమితిలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీ మరింత బలపడుతోందని ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్ అన్నారు. శుక్రవారం గమాంగ్ చంద్రపూర్ సమితిలో పర్యటించారు. వర్షం పడుతున్నా సమితిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టిలో పెట్టారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రథాలు లాగిన ప్రముఖులు

పూరీలో శనివారం జరిగిన బహుడా యాత్రలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, ఇతర మంత్రులు, డీజీపీ ఖురానియా, ఇతర అధికారులు, ప్రముఖులు రథాలు లాగారు. -న్యూస్‌టుడే, గోపాలపూర్

విద్యార్థులకు ఎమ్మెల్యే బోధన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఏవోబీ బందుగాం సమితిలో శనివారం ఉదయం ఎమ్మెల్యే పవిత్ర శాంత బందుగాంలో హైస్కూల్‌ను పర్యటించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. అక్కడ ఆశ్రమ పాఠశాలలో ఉండే విద్యార్థులతో మాట్లాడారు. వారికి బోధనలు అందించి, ఉపాధ్యాయులతో చర్చించారు. అక్కడ నుంచి జాగుగుడలో ప్రాథమిక పాఠశాల సందర్శించారు. పాఠశాల భవనం, ఇతర సమస్యలను పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవిత్ర

పాట్నాగఢ్ వేడుకలో సింగ్‌దేవ్

జగన్నాథుని రథం వద్ద భక్తులతో సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బొలంగీర్ జిల్లాలోని పాట్నాగఢ్‌లో శనివారం బహుడా యాత్ర ఘనంగా జరిగింది. ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్ పాల్గొని చెరాపహరా చేసి జగన్నాథుని సన్నిధిలో ప్రార్థించారు. పాట్నాగఢ్ నియోజకవర్గానికి సింగ్‌దేవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

స్వప్నేశ్వరాలయానికి ఏఎస్ఐ గుర్తింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా బాణపూర్ సమితి పుంజియామ గ్రామంలోని స్వప్నేశ్వర (ముక్కంటి) ఆలయానికి పురావస్తుశాఖ (ఏఎస్ఐ) గుర్తించింది. ఈ మందిరం సంరక్షణ బాధ్యతలు చేపట్టినట్లు న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వివరించారు. 6వ శతాబ్దం నాటి ప్రాచీన స్వప్నేశ్వరాలయం సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని 1977-78 నాటి సాంస్కృతిక శాఖ మంత్రి బిశ్వభూషణ్ హరిచందన్ కేంద్రానికి విన్నవించినట్లు పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఎట్టకేలకు ఏఎస్ఐ ఈ నెల 2న గుర్తింపునిచ్చినందుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డిలకు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి, మంత్రి పృథ్వీరాజ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

రైఫిల్ షూటింగ్ పోటీలకు కషిక ప్రధాన్

బ్రహ్మపుర క్రీడలు,న్యూస్‌టుడే: చైనాలో జరగనున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ రైఫిల్, పిస్తోల్ పోటీలు-2025కు రాష్ట్ర షూటర్ కషిక ప్రధాన్ ఎంపికయ్యారు. ఒడిశా ఆదిత్య బిర్లా గగన్‌నారంగ్ షూటింగ్ హెచ్‌పీసీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కషిక భారత జట్టులో స్థానం పొందడం పట్ల క్రీడాశాఖ హర్షం వ్యక్తం చేసింది.

ఎనిమిది అడుగుల కొండచిలువ పట్టివేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లాలో కలకలం సృష్టించిన ఎనిమిది అడుగుల పొడవున్న కొండచిలువను అటవీ అధికారులు స్వాధీనం చేసుకు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

అటవీ అధికారులు పట్టుకున్న కొండచిలువ

యువకుడిపై చాకుతో దాడి

చికిత్స పొందుతున్న హిమాంశు శేఖర్ దాస్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా పట్టణంలోని బస్టాండు ప్రాంతంలో శుక్రవారం ఓ యువకుడిపై చాకుతో దాడి జరిగింది. బాధితుడు బాబనపూర్ గ్రామానికి చెందిన హిమాంశు శేఖర్ దాస్‌గా పోలీసులు గుర్తించారు. ఎవరు? ఎందుకు? చాకుతో దాడి చేశారన్నది ఇంకా తెలియలేదు. శరీరంలోని వివిధ చోట్ల గాయాలైన దాస్‌కు అస్కాలోని ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు.

● గంజాం జిల్లాలోని గంజాం సమితిలో పాళంగ పంచాయతీలోని నిముఖల గ్రామంలో శుక్రవారం సాయంత్రం విద్యుత్తు స్తంభంపై పనులు చేస్తున్న విద్యుత్తు సరఫరా సంస్థ ఉద్యోగి పి.రామచంద్ర దొర ప్రమాదవశాత్తూ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను చికిత్సకు ఖండదేవుళిలోని ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యుడు ధ్రువీకరించారు.

ఆక్రమణల తొలగింపు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో బాలుర పాఠశాల సమీపంలో ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న మాంసాహార దుకాణాలను శనివారం పురపాలక తొలగించింది. సబ్ కలెక్టర్ సస్యరెడ్డి నేతృత్వంలో జేసీబీ సహాయంతో దుకాణాలను తొలగించారు.

డీఆర్ఎం ఆకస్మిక తనిఖీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డీఆర్ఎం కె.ఆర్.చౌదరి శుక్రవారం ఖరగ్‌పూర్, పంచుకురా పర్యాటక ప్రాంతం దిఘా రైల్వేస్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసినట్లు డీఆర్ఎం కార్యాలయం ప్రకటించింది. ప్రముఖ పర్యాటక కేంద్రం దిఘా కోచ్ రెస్టారెంట్ పరిశీలించారు.

హైకోర్టును ఆశ్రయించిన అనిల్‌దాస్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ వామపక్ష నాయకుడు అనిల్‌దాస్‌పై బేబీకోలే అనే మహిళ తన అనుచరులతో దాడిచేసిన ఘటన జరిగి నాలుగు రోజులైందని, ఫిర్యాదు చేసినా పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదని అనిల్‌దాస్ చెప్పారు. దీంతో తాను హైకోర్టును ఆశ్రయించినట్లు శనివారం తెలిపారు. బేబీకోలేను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా కానిస్టేబుల్ దుర్మరణం

ప్రమాదంలో మృతిచెందిన లావణ్య (ఫైల్‌ఫోటో)

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; రాయగడ జిల్లా చందిలి పోలీసు స్టేషన్‌లో మునిఖల్ కూడలి వద్ద ట్రాలర్‌లారీ స్కూటీపైనుంచి దూసుకుపోయిన ఘటనలో కానిస్టేబుల్ లావణ్య గంట(26) శనివారం మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. కెదపడ గ్రామానికి చెందిన లావణ్య గంట చందిలి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. శనివారం రాయగడలో జరిగే బగుడ జాతరలో విధులు నిర్వర్తించేందుకు ఇంటి నుంచి ఆమె బయలు దేరారు. మునిఖల్ కూడలి వద్ద ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్‌ని ఢీకొని పడిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ట్రాలర్ స్కూటీని ఢీకొని ఆమెపైనుంచి దూసుకుపోయింది. దాంతో లావణ్య ఘటనా స్థలంలో మృతి చెందింది. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు కాంతరావు కద్రక (40), సుబ్బారావు (26)లకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరు రాయగడ జిల్లా బిసంకటక్ సమితి బెజి పంచాయతీ మునిగాం గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కానిస్టేబుల్ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ర్యాలీలో పలు వర్గాలకు చెందినవారు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ఇతర సంఘాలు జులై 9న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇది విజయవంతం చేయమని స్థానిక ఇందా నుంచి గిరి మైదానం వరకు పలు వర్గాలకు చెందిన వారు ర్యాలీ శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. వేతనాలు పెంచాలని, అన్నదాతలను ఆదుకోవాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వందరోజులు పనికి ఆహార పథకం 200 రోజులకు పెంచాలని ఇలా 17 డిమాండ్లతో వీరి ర్యాలీ సాగింది.

రెండు నెలలుగా అందని పింఛన్లు

నవరంగపూర్, న్యూస్‌టుడే: చందహండి సమితిలో చందహండి, దొడిపాణి, పాట్ఖలియా పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు రెండు నెలలుగా వృద్ధాప్య పింఛన్లు అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ, సమితి కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, తమకు పింఛను ఇప్పించాలని కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' బీడీవో మనోజ్‌కుమార్ మెహెర్‌ను అడగ్గా, సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేషన్ కార్డులను చూపిస్తున్న లబ్ధిదారులు

పాముకాటుతో వృద్ధుడి మృతి

జగబంధు నాయక్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పాము కాటు వేయడంతో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన బాలేశ్వర్ జిల్లాలో చోటు చేసుకుంది. సోరో పోలీసులు తెలిపిన వివరాల మేరకు సొబిర పంచాయతీ చాలిస్మద గ్రామానికి చెందిన జగబంధునాయక్(65) తన పొలం చూసేందుకు వెళుతుండగా పాము కాటేసింది. దీనిని గమనించిన స్థానికులు జగబంధును ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటళ్లపై దాడులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ పురపాలక పరిధిలో శనివారం ఆహార భద్రతాశాఖ తరఫున నలుగురు సభ్యులతో కూడిన బృందం వివిధ హోటళ్లపై దాడులు నిర్వహించారు. వంట గదిలో అపరిశుభ్రత వాతావరణం ఉన్న హోటళ్లకు రూ.5 వేలు చొప్పున 7 హోటళ్లకు జరిమానా విధించారు.

హోటల్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

సామగ్రి కొనుగోళ్లలో అవినీతి: బిజద

సమావేశంలో దోపిడీకి సంబంధించిన పట్టికను చూపిస్తున్న బిజద నేతలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో సంక్షేమ శాఖ ఆశ్రమ విద్యాలయాల సామగ్రి కొనుగోలులో రూ.4 కోట్లు అవినీతి చేసిందని బిజద నేతలు ఆరోపిస్తున్నారు. స్థానిక కల్యాణ మండపంలో శనివారం మాజీ ఎంపీ ప్రదీప్‌మాఝి నేతృత్వంలో విలేకర్ల సమావేశం జరిగింది. జిల్లాలో పాఠశాల విద్యార్థులకు దుస్తులు, దోమతెరలు, ఇతరత్రా సామగ్రి కొనుగోలుకు రాష్ట్రప్రభుత్వం రూ.13.37 కోట్లు నిధులు మంజూరు చేయగా దాదాపు రూ.4 కోట్లు దోపిడీ చేశారని, దీనిపై దర్యాప్తు చేయాలని మాజీ ఎమ్మెల్యే సదాశివ ప్రధాన్ డిమాండ్ చేశారు. సమావేశంలో బిజద నేతలు సరోజ్‌పాత్ర్, లల్లూ త్రిపాఠి, ప్రమోద్‌రథ్, భీమ హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు అందరూ సహకరించాలని పిలుపు

గుణుపురం, న్యూస్‌టుడే: జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రూరల్ లేబర్ అసోసియేషన్ సలహాదారులు తిరుపతి గమాంగ్ పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ. 26 వేలు జీతం, సామాజిక భద్రత కల్పించడం, విద్యుత్తు ప్రైవేటీకరణ రద్దు చేయడం ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు.

కార్మిక నాయకులతో మాట్లాడుతున్న తిరుపతి గమాంగ్

మొక్కలు నాటి.. సంరక్షించండి

బ్రహ్మపుర నగరం, సిమిలిగుడ, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అంతా విరివిగా మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని వన మహోత్సవ్లో భాగంగా పలువురు కోరారు. ఇందులో భాగంగా రాష్ట్రం మొత్తం శనివారం పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. శ్రీహరినగర్ శ్రీ మహిళా సంఘం సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో బిజద జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర చ్యవుపట్నాయక్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అంజలి స్వయిన్, బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, మాజీ ఎంపీ చంద్రశేఖర సాహు, మాజీ ఎమ్మెల్యే బిక్రంకుమార్ పండా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుభాష్ మహరణా. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

పర్లాఖెముండి పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

నాల్కో గనుల ప్రాంతంలో మొక్కలు నాటుతూ...

తాటిమట్టల గిడుగులకు ప్రత్యేకం

రాయగడ జిల్లా గుణుపురంలో రథ యాత్ర చివరిరోజు తాటి మట్టలతో తయారు చేసిన గిడుగులు ప్రత్యేకం. వ్యవసాయ పనులకు సౌకర్యంగా ఉంటుందని యాత్రకి వచ్చిన వారు వీటిని కొంటారు.

- న్యూస్‌టుడే, గుణుపురం

భూమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక అస్కా రోడ్డు మొదటి గేటు సమీపాన ఓం నగర్‌లో జయ సీతారామ్ యోగ కేంద్రం కొత్త భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ జరిగింది. దీనికి నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేసిన బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పూజల్లో పాల్గొన్నారు. అస్కా రోడ్డు మొదటి గేటు ప్రాంతంలో కొత్తగా హనుమాన్ మందిరం నిర్మాణానికీ ఆయన పూజలు చేశారు. అనంతరం ఈ ప్రాంతంలో తాత్కాలిక బస్టాండు ఏర్పాటు కోసం స్థలాన్ని ఎమ్మెల్యే అనిల్ పరిశీలించి, అధికారులతో దీనిపై మాట్లాడారు.

భూమిపూజలో అనిల్ కుమార్ తదితరులు

యాదవ్ మాఝి 75వ జయంతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి యాదవ మాఝి 75వ జయంతి కార్యక్రమం శనివారం నవరంగపూర్ జిల్లా చందహండిలో జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమారులు మాజీ ఎంపీ రమేష్‌చంద్ర మాఝి, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌చంద్ర మాఝి నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజద నేతలు పాల్గొన్నారు.

యాదవ్ మాఝి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువ మోర్చా సభ్యులు

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 30 Lakhs N. S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్ జనరేటర్, 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవే అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

JOBS

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్ కావలెను. Qlf: 10th, డిగ్రీ హిందీ మాట్లాడాలి. జీ॥ 14 వేలు+ రూమ్+ PF+ ESI. గరివిడి, విజయనగరం జిల్లా, Ct: RSR, 77029-59468, 0891-3570630.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

లీకవుతున్నా పట్టించుకోరా..!

ఆమదాలవలసలో 2007లో అప్పటి ప్రభుత్వం వంశధార కుడి కాలువకు శ్రీకాకుళం రోడ్డు సమీపంలో తాండ్రాసిమెట్ట వద్ద రైల్వేట్రాక్ అడ్డంగా ఉందని రూ.16.77 కోట్లతో 2.2 కిలోమీటర్ల పొడవుతో వయోడక్టు నిర్మించింది. మూడు మండలాల్లోని 22,137 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరందించే లక్ష్యంతో దీన్ని నిర్మించారు. అప్పటి నుంచి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పంతులుపేట వంపులో రబ్బర్ బేరింగులు పక్కకు జరగడంతో పాటు నీరు లీకవ్వడంతో పిల్లర్లకు నాచుపట్టి పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వంశధార ఈఈ సీతారాంనాయుడిని సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

నేడు తోటపల్లి జలాలు విడుదల

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే తోటపల్లి జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్‌కు ఆదివారం సాగు నీరు విడుదల చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు మంత్రి జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందని తోటపల్లి ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఉల్లిభద్ర వద్దనున్న కుడి ప్రధాన కాలువ నుంచి నీరు విడుదల చేయనున్నారు.

గంగరేగువలసలో అధికారుల పరిశీలన

కొమరాడ, న్యూస్‌టుడే: మండలంలోని గంగరేగువలసలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడానికి కారణాలు తెలుసుకునేందుకు తహసీల్దారు సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. బృంద సభ్యులు శనివారం గ్రామంలో పర్యటించారు. రబ్బరు డ్యాం సమీపంలోని పురుగు మందుల తయారీ పరిశ్రమ కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నట్లు కొందరు ఫిర్యాదు చేయగా వెళ్లి తనిఖీలు చేపట్టారు. అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. సమీప రైతుల నుంచి వివరాలు సేకరించారు. కాలుష్య నియంత్రణ, వైద్యశాఖ అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తహసీల్దారు చెప్పారు.

రైతులతో చర్చిస్తున్న తహసీల్దారు సత్యనారాయణ

ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

● అయిదుగురికి తీవ్ర గాయాలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలోని పిప్పలగూడ ఘాట్ రహదారిలో శనివారం సాయంత్రం ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అయిదుగురికి తీవ్రంగా గాయపడగా.. మిగతా పదిమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. గుమ్మలక్ష్మీపురం మండలం కొండుకుప్ప, మూలిగూడకు చెందిన 15 మంది రాయగడలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రకు బయలుదేరారు. పిప్పలగూడ ఘాట్ రోడ్డుకు చేరుకున్న తర్వాత ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న సుమతి, స్నేహ, జయంతి, స్రవంతి, శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో 10 మంది స్వల్పంగా గాయపడగా 108లో కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు.

క్షతగాత్రుడికి చికిత్స అందిస్తున్న సిబ్బంది

● టెక్కలి సమీపంలో ఆది ఆంధ్రా వీధి వద్ద జాతీయ రహదారికి పైవంతెన నిర్మించాలని రెండు దశాబ్దాలుగా స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ గ్రానైట్ లారీల రాకపోకలతో తీవ్ర అంతరాయం కలుగుతోంది.

● కోటబొమ్మాళి: ఎత్తురాళ్లపాడు వద్ద గత నెల 9న చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒడిశాకు చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు.

● నరసన్నపేట: తామరాపల్లి నుంచి జాతీయ రహదారి విస్తరించి ఉంది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పైవంతెన నిర్మించాలని అధికారులు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.

● నరసన్నపేట నుంచి ఇచ్ఛాపురం మధ్య 17 ప్రాంతాల్లో పైవంతెనలు, పీయూపీలు నిర్మించాలని రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు.

– న్యూస్‌టుడే-నరసన్నపేట

ఆవేదన కనరు.. విస్తరించరు!

జాతీయ రహదారిపై ప్రమాద ఘంటికలు

నరసన్నపేట-ఇచ్ఛాపురం మధ్య 16వ నంబరు జాతీయ రహదారి 6 వరుసల విస్తరణ ప్రతిపాదనలకే పరిమితమైంది. ఏళ్లుగా ప్రజల నుంచి డిమాండ్ వస్తున్నా కేంద్రం నుంచి స్పందన లేదు. 110 కి.మీ. పరిధిలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కీలక కూడళ్లలో పై వంతెనలు, అండర్ పాసేజ్‌లు నిర్మించాలని జిల్లాకు చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్రానికి విన్నవిస్తూనే ఉన్నారు. అయినా ఫలితం లేకపోయింది.

తామరాపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిని దాటుతున్న వేతనదారులు

జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా నిర్మించేందుకు నరసన్నపేట-ఇచ్ఛాపురం (110 కి.మీ.) వరకు రూ.444 కోట్లు, నరసన్నపేట-రణస్థలం (54 కి.మీ.) విస్తరణకు రూ.1,685 కోట్లు, రణస్థలం నుంచి ఆనందపురం వరకు (47 కి.మీ.) రూ.1,239 కోట్లు మూడు ప్యాకేజీలుగా అప్పట్లో మంజూరు చేశారు. అనంతరం రద్దీ దృష్ట్యా 2018లో ఆనందపురం నుంచి నరసన్నపేట వరకు ఆరు వరుసలుగా నిర్మించి మిగిలింది నాలుగు వరుసలకే పరిమితం చేశారు.

తరచూ ప్రమాదాలు..

ఇచ్ఛాపురం-నరసన్నపేట మధ్య 4 వరుసలతో నిర్మాణం పూర్తయినా ఆరు వరుసల విస్తరణ జరగకపోవడంతో పలు గ్రామాల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారి విస్తరణకు అవసరమైన ట్రాఫిక్ లేకపోవడంతో విస్తరణ చేపట్టడం లేదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టం చేసింది. రణస్థలం వద్ద పైవంతెన నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. గతంలో బైపాస్ నిర్మాణానికి భూసేకరణలో ఇబ్బందుల కారణంగా ఏడేళ్ల పాటు జాప్యం జరిగింది. విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురం వరకు పూర్తిస్థాయిలో పనులు జరిగితే ప్రయాణం మరింత సులభమవుతుంది.

పైవంతెనల ప్రతిపాదిత ప్రాంతాలు

నరసన్నపేట-ఇచ్ఛాపురం మధ్య 17 ప్రాంతాల్లో పైవంతెనల నిర్మాణానికి ప్రతిపాదించారు.

పీయూపీలు: తామరాపల్లి, జడూరు కూడలి, గట్లపాడు, బూరగాం, పద్మతుల, మఖరాంపురం

అండర్‌పాస్‌లు: శ్రీజగన్నాధపురం, లొట్టిగాం, కొత్తఅగ్రహారం, మామిడిపల్లి, సున్నాదేవి, కొబ్బరిఊరు, నీలావతి, మాకన్నపల్లి, బల్లిపుట్టుగ, ఈదుపురం

సీయూపీలు: పాకివలస, ఆది ఆంధ్ర వీధి, సుభద్రాపురం తదితర గ్రామాల వద్ద నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.

కేంద్రమంత్రి దృష్టి పెట్టారు..

నరసన్నపేట నుంచి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని 6 వరుసలుగా విస్తరించాలి. ప్రమాదాల నివారణకు పలు గ్రామాల వద్ద పైవంతెనలు నిర్మించాలి. దీనిపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.

- బగ్గు రమణమూర్తి, ఎమ్మెల్యే నరసన్నపేట

చెత్త నుంచి సంపద కేంద్రాలకు జవసత్వాలు..!

◗ నిర్వహణ మహిళా సంఘాల అప్పగించేందుకు యోచన

– న్యూస్‌టుడే, పొందూరు, లావేరు

వైకాపా ప్రభుత్వం చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను పట్టించుకోకపోవడంతో నిష్ప్రయోజనంగా మారాయి. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకోసం పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లాలో రెండు పంచాయతీలను ఎంపిక చేసి వీటి నిర్వహణను ప్రయోగాత్మకంగా అమలు చేయనుంది. వీటిని మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా సత్ఫలితాలు సాధించేందుకు సంకల్పించింది. జిల్లా అధికారులు ఇప్పటికే రాగోలు, లావేరు పంచాయతీల్లోని సంపద సృష్టి కేంద్రాలను ఎంపిక చేసి వివరాలను ప్రభుత్వానికి పంపించారు.

ఎంపిక చేసిన లావేరు చెత్తనుంచి సంపద సృష్టి కేంద్రం

- జిల్లాలో మండలాలు: 30
- పంచాయతీలు: 912
- చెత్తనుంచి సంపద కేంద్రాలు: 680
- నిర్మాణంలో ఉన్నవి: 232
- క్లాప్‌మిత్రలు: 2,200మంది

◆ వ్యర్థాల నుంచి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో గత తెదేపా ప్రభుత్వం 2014-19 మధ్య కాలంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. పంచాయతీల్లో పెద్ద ఎత్తున నిర్మించి షెడ్లు, క్లాప్ మిత్రలను నియమించింది. అనంతరం వైకాపా ప్రభుత్వం ఈ వ్యవస్థను నిర్లక్ష్యం చేసింది. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ కేంద్రాలపై దృష్టిపెట్టింది. 'సంపద సృష్టి కేంద్రాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు మహిళా సంఘాలకు అప్పగించనున్నారు. ఈ సంఘాల సభ్యులు క్లాప్‌మిత్రలను సమన్వయం చేసుకుంటూ వ్యర్థాల తరలింపు సక్రమంగా సాగేలా పర్యవేక్షిస్తారు. కేంద్రాల నిర్వహణ, ఆదాయం సృష్టిపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విధానం సత్ఫలితాలు అందిస్తే మిగతా కేంద్రాల నిర్వహణ కూడా మహిళా సంఘాలకే అప్పగించనున్నారని జిల్లా పంచాయతీ అధికారిణి భారతీసౌజన్య తెలిపారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో వికసిత్ భారత్- స్వర్ణాంధ్ర2047 కార్యక్రమం అమలు పటిష్ఠంగా చేపట్టాలని ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.ధర్మచంద్రారెడ్డి సూచించారు. శనివారం కురుపాంలో 5 మండలాల అధికారులతో సమావేశమయ్యారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సర్వేలు చేపట్టాలన్నారు. ఐసీడీఎస్ పీడీ దుర్గ, ఈఈ ఎ.మణిరాజ్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ధర్మచంద్రారెడ్డి

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు వెళ్తోందని తెదేపా మండల కన్వీనర్ కె.కొండయ్య అన్నారు. శనివారం కురుపాంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. నాయకులు కె.రంజిత్‌కుమార్, శ్రీను, రామకృష్ణ, త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కూటమి నాయకులు

విద్యుత్తు ఒప్పందాల రద్దుకు డిమాండు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.మన్మథరావు డిమాండు చేశారు. శనివారం పార్వతీపురం విద్యుత్తు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అదానీ, సెకి సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్తు ఒప్పందాలు రద్దు చేసుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో పేదలపై భారం పడుతుందన్నారు. నాయకులు జీవన్న, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతుల గుర్తింపులో జాప్యంపై అసంతృప్తి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో అన్నదాత సుఖీభవ, కౌలు రైతుల గుర్తింపు సర్వేలు వేగంగా చేపట్టాలని తహసీల్దారు ఎం.సురేష్ ఆదేశించారు. శనివారం ఏడీఏ వెంకటేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల గుర్తింపు 60 శాతానికి పైగా పూర్తయిందని ఏవో అశోక్ తెలిపారు. కౌలు రైతుల గుర్తింపులో జాప్యం జరుగుతోందని, వీఆర్వోలు ఏం చేస్తున్నారని తహసీల్దారు ప్రశ్నించారు.

ఆక్రమణకు దారి తీశారు..!

చెరువు గర్భంలో రోడ్ల నిర్మాణం

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే రణస్థలం, లావేరు

రణస్థలం మండలం జేఆర్‌పురం పంచాయతీ సీతంవలస, గరికిపాలెం గ్రామాల పరిధిలో నాగచారం, ఎర్రచెరువులను ఆక్రమించి అడ్డంగా రహదారులు నిర్మించేశారు. ఏకంగా చెరువు గర్భాల మధ్య నుంచే ఆక్రమణ జరిగినా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడలేదు. సీతంవలస గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 63లో నాగచారం చెరువు 12.20 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనికి ఆనుకుని రైతుల వ్యవసాయ భూములున్నాయి. పొలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు మధ్య నుంచి సుమారు కిలోమీటరు మేర గ్రావెల్ రహదారిని నిర్మించారు. గరికిపాలెం పరిధిలో సర్వే నంబరు 16లో 6.78 ఎకరాల్లో ఎర్రచెరువు ఉంది. దీనికి సైతం దేవాలయం పేరిట జాతీయ రహదారి నుంచి పొలాల వరకు 800 మీటర్ల వరకు రోడ్డేశారు. 12 అడుగుల వెడల్పుతో వేశారు.

గరికిపాలెం ఎర్రచెరువులో నిర్మించిన రోడ్డు

ధర పెరుగుతుందని ఆశ చూపి..

సీతంవలస గ్రామానికి చెందిన ఓ వైకాపా నేత తన భూములకు ధరలు పెంచుకునే పనిలో భాగంగా ఈ పన్నాగం పన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఉండటంతో అడిగేవారే ఉండరని ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. చెరువు మధ్యలో రోడ్డు వేస్తే భూముల ధరలు పెరుగుతాయని సమీప ప్రాంత రైతులు అభ్యంతరం తెలపకుండా ఉండేలా జాగ్రత్తపడ్డారు. నేత భూముల వరకు గ్రావెల్‌తో రోడ్డు నిర్మించేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎకరా రూ.5 కోట్ల పైనే ధర పలుకుతోంది. 'చెరువుల్లో రహదారి నిర్మాణాలకు వీల్లేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు రుజువైతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం' అని రణస్థలం తహసీల్దారు ఎస్.కిరణ్ తెలిపారు.

అనుమతుల్లేవు..

ఎక్కడైనా ప్రభుత్వ స్థలంలో రహదారి నిర్మించాలంటే ప్రభుత్వ విధి విధానాలు పాటించాలి. అధికారుల అనుమతులు తీసుకోవాలి. స్థానిక అధికారుల సమక్షంలో జరగాలి. కానీ సీతంవలస నాగచారం చెరువులో వేసిన రహదారి అసలు అధికారులకే తెలియకపోవడం గమనార్హం. జిరాయితీ భూములకు ఏ మాత్రం భంగం కలగకుండా ప్రభుత్వ చెరువులో అడిగేవారేలేరని దర్జాగా రోడ్డు నిర్మించేశారు.

నాగచారం చెరువులో వేసిన గ్రావెల్ రహదారి

అర్హుల గుర్తింపునకు సర్వే

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో పీ4 కార్యక్రమంలో భాగంగా అర్హులను గుర్తించాలని ఎంపీడీవో రమేష్ సూచించారు. శనివారం గృహ నిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సహాయకులతో పీ4 సమావేశం నిర్వహించారు. గుర్తింపు విధానంపై సిబ్బందికి సూచనలు చేశారు. అధికారులు చంద్రమౌళి, చిరంజీవి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మనుగడకు కార్యకర్తలే ప్రధానం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం, పార్టీ మనుగడకు కార్యకర్తల సేవలే ముఖ్యమని ఎమ్మెల్యే బి.విజయచంద్ర పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం గురించి సమీక్షించారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న అర్హులను కార్యకర్తలు గుర్తించాలన్నారు. పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే

ఆదమరిస్తే ఆసుపత్రికే..

ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధి మూడో వార్డు ఏఎస్‌పేట కాలనీలో కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. పలకలు ధ్వంసం కావడంతో విరిగిన ముక్కలు కాళ్లకు తగిలి పిల్లలు, వృద్ధులు గాయపడుతున్నారు. పరిశీలించి అవసరం మేరకు ప్రతిపాదనలు రూపొందిస్తామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

తాగునీటి వృథా పట్టదా..?

కంచిలి పంచాయతీ పరిధి చిన్నపాత్రపడలో రక్షిత నీటి పథకం కుళాయిలు పాడవడంతో నీరు వృథాగా పోతోంది. గ్రామస్థులు పుల్లలు అడ్డు పెట్టినా ధార ఎక్కువగా వచ్చినప్పుడు సమస్య పునరావృతమవుతోంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఇ.రాంబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా వారం రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి

ముందుకు కదలని మురుగు

మందస మండలం మకరజోల ప్రధాన వీధిలో కాలువలు సిమెంటు పలకలు లేని చోట్ల పొదలతో మూసుకుపోయి మురుగునీరు కదలడం లేదు. దుర్వాసన వ్యాపిస్తుండటంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

గుంతతో చింత

కంచిలి మండలం మఖరాంపురం ప్రధాన రహదారి సీసీ రోడ్డుకు అనుసంధానించే ప్రదేశంలో గుంత ఏర్పడింది. వర్షం పడినప్పుడు అందులో నీరు చేరుతోంది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ విక్రమ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పొదలతో భయం భయం

ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధి మూడో వార్డులోని పుర ప్రాథమిక పాఠశాల ఆవరణలో పనికి రాని మొక్కలు గుబురుగా పెరిగిపోయాయి. రక్షణ గోడ లేకపోవడంతో పశువుల సంచారం ఎక్కువగా ఉంటోంది. పొదల నుంచి విష కీటకాలు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ తెలిపారు.

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వెద పద్ధతికే మొగ్గు..!

రిట్టపాడు వద్ద వెదసాగుకు సిద్ధం చేసిన పంట పొలం

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వర్షాధార పంట భూములు.. ప్రతికూల వాతావరణం కారణంగా ఖరీఫ్‌లో వరి సాగు వెద పద్ధతిలో చేపట్టడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడుల సాధిస్తుండటమే దీనికి కారణం. అధికారులు, శాస్త్రవేత్తల సూచనలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ ముందుకు సాగుతున్నారు.

నీటి వినియోగం తక్కువ

అన్నదాతల్లో పెరిగిన ఆసక్తి

వజ్రపుకొత్తూరు, పలాస, మందస ప్రాంతాల్లో అత్యధికంగా సంప్రదాయ విధానంలో వరి సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో నారు మడులు మొదలుకొని దుక్కులు, దమ్ములు, నాట్ల వరకు అధికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి పంట చేతికి అందుతుందా అనే నమ్మకం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారు. వెద విధానంలో దుక్కుల అనంతరం పొలంలో విత్తనాలు జల్లుతూ సాగుకు ఉపక్రమిస్తున్నారు. కూలీ ఖర్చులు, ఇతర పెట్టుబడులు ఆదా కావడం.. నీటి వినియోగం తగ్గుతుండటంతో మక్కువ చూపుతున్నారు. ఈక్రమంలో గతం కంటే వెద సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది.

శివారు భూముల్లో పెరిగిన సాగు

❖ పలాస నియోజకవర్గ పరిధిలో సుమారు 36 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో కిడిసింగి, శారదాపురం, తాడివాడ, గుల్లలపాడు, చినవంక, చినదోకులపాడు, పల్లిసారధి, రిట్టపాడు, నగరంపల్లి, పెదబడాం, బెండి, సీతాపురం, కొండవూరు తదితర శివారు గ్రామాల పరిధిలో 3 వేల ఎకరాల్లో పండిస్తున్నారు. ఇవన్నీ పూర్తిగా వర్షాధారమైనవి. వంశధార నీరు చేరితేనే పండుతాయి. ❖ ఈ ప్రాంతంలో ఇప్పటికీ చెరువులు, కాలువలు, గెడ్డల్లో నీటి జాడ కనిపించడం లేదు. సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఎకరానికి రూ.25 వేలకు పైగా ఖర్చయ్యే అవకాశం ఉంది. తొలకరి వర్షాలు కురవడం, విత్తనాలు చేతిలో ఉండటంతో వెద పద్ధతిలో సాగుకు రైతులు సమాయత్తమయ్యారు.

మంచి దిగుబడులకు అవకాశం

వెద విధానంలో సాగుతో మంచి దిగుబడులు సాధించొచ్చు. 20 రోజులు ముందుగానే పంట కోతకు వస్తుంది. చివరలో వచ్చే తుపానుల బెడద అధిగమించే వీలుంటుంది. సుమారు రూ.12 వేల వరకు ఖర్చులు తగ్గుతాయి. కలుపు మొక్కల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నేలలో తేమ లేకుండా కలుపు మందులు వాడకూడదు. 70 శాతం మేర వెద పద్ధతిలో సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

– బమ్మిడి ధనుంజయ్, వ్యవసాయాధికారి, వజ్రపుకొత్తూరు

నలుగురి అరెస్టు..45 కిలోల గంజాయి స్వాధీనం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం బ్రహ్మపుర నుంచి ఔరంగాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న నలుగురిని ఈగల్ బృందం, ఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.22.93 లక్షల విలువైన 45.860 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్‌స్పెక్టర్లు సాయిఈశ్వర్‌గౌడ్, సరస్వత్ ఈ కేసు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌కు చెందిన బాలి అతిష్ పవార్(24), అదే ప్రాంతానికి చెందిన రోహిత్ గోదాజీ చవాన్(35), ఆయన భార్య రజనీ రోహిత్ చవాన్(28), పద్మా అశోక్ పింపాలే(44) ఈ నెల 3వ తేదీన గంజాయిని తీసుకుని బరంపూర్ స్టేషన్ నుంచి రైలులో బయలుదేరి 4వ తేదీన సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు. తిరిగి ఔరంగాబాద్‌కు వెళ్లేందుకు దేవగిరి ఎక్స్‌ప్రెస్ కోసం వెయిటింగ్ హాల్‌లో ఉండగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో వీరి వద్ద ఉన్న బ్యాగుల్లో గంజాయి ఉండడాన్ని గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి శనివారం రిమాండుకు తరలించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితుల వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావేద్

ఈనాడు పల్నాడు
ఆదివారం జులై 6, 2025

నేడు వినుకొండపై అఖండ జ్యోతి

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద కొండపై ఆదివారం అఖండ జ్యోతి వెలిగించనున్నారు. వేకువజామున 4 గంటల నుంచి భక్తులను స్వామి దర్శనానికి అనుమతిస్తారు. ఇందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. - న్యూస్‌టుడే, వినుకొండ

పర్యవేక్షణ కొరవడి.. ప్రగతి మందకొడి

పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం చేసే గృహ నిర్మాణ సంస్థలో కీలక పోస్టులు చాలా రోజులుగా ఖాళీగా ఉండటంతో ఆ ప్రభావం ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై పడుతోంది. లక్ష్యాన్ని అందుకునేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. పీడీల నుంచి ఏఈల వరకు చాలా పోస్టులు ఖాళీనే. సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టేందుకు వారాంతపు లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. ఒకే అధికారి మూడు, నాలుగు బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తున్నందున వాటిపై దృష్టి పెట్టలేకపోతున్నారు.

గృహ నిర్మాణ సంస్థలో కీలక పోస్టులు ఖాళీ

అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గృహ నిర్మాణ సంస్థ పల్నాడు జిల్లా ప్రాజెక్టు అధికారి పోస్టు మూడు నెలలుగా ఖాళీగా ఉంది. ఇక్కడ పని చేసిన పీడీ పదోన్నతిపై వెళ్లారు. వెంటనే మరో అధికారికి బాధ్యతలు అప్పగించగా.. ఆయన స్వచ్ఛందంగా తప్పుకొన్నారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ డీఈ రవీంద్ర ఇన్‌ఛార్జి పీడీగా వ్యవహరిస్తున్నారు. ఆయన పీడీతో పాటు ఎస్సీ కార్పొరేషన్ డీఈ, ఈఈ, రాష్ట్ర కార్యాలయ పీఏ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు.

✦ సత్తెనపల్లి రెగ్యులర్ డీఈ శ్రీనివాసరెడ్డి ఇక్కడి బాధ్యతలతో పాటు పెదకూరపాడు డీఈగా, సత్తెనపల్లి ఈఈగా, జిల్లా హెడ్‌క్వార్టర్స్ డీఈగా సేవలందిస్తున్నారు.

✦ రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాలకు ఈఈ పోస్టులు ఉండగా.. సత్తెనపల్లి, గురజాల కొలువులు ఖాళీగా ఉన్నాయి.

✦ జిల్లాలోని 28 మండలాలకు 28 మంది రెగ్యులర్ ఏఈలు పనిచేయాల్సి ఉండగా ముగ్గురే ఉన్నారు. మిగిలిన మండలాలకు సంబంధించి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించి వారితో పనులు చేయిస్తున్నారు.

✦ గృహ నిర్మాణ సంస్థ జిల్లా కార్యాలయం నరసరావుపేటలో ఉన్నా ముఖ్యమైన పనులు అన్నింటికి గుంటూరు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడి కార్యాలయంలో పర్యవేక్షకులు, సిబ్బంది లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

✦ జిల్లాలోని మొత్తం పోస్టుల్లో ప్రస్తుతం 25 శాతం మంది పనిచేస్తున్నారు. 75 శాతం ఖాళీల ప్రభావం పక్కా గృహ నిర్మాణాలపై కనిపిస్తోంది.

లక్ష్యానికి దూరంగా.. జిల్లాలో ఈ నెలాఖరుకు 11,241 పక్కా గృహాలు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ఇప్పటివరకు 6,405 పూర్తయ్యాయి. వారానికి 200 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యం ఉండగా.. 19 నుంచి 20 పూర్తవుతున్నాయి. పనులు పూర్తయ్యేలా పర్యవేక్షించాల్సిన అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటం ఇందుకు కారణం. సామూహిక గృహ ప్రవేశాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు చేరుకుంటామని గృహ నిర్మాణ సంస్థ అధికారులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కొత్త రేషన్ కార్డుల యోగం!

దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగవంతం

నరసరావుపేట, న్యూస్‌టుడే

కొత్త రేషన్ కార్డుల జారీకి కూటమి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో నూతన రేషన్ కార్డు పంపిణీ చేయనున్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగవంతం చేశారు. అర్హుల ఈకేవైసీ తీసుకుని కార్డుల ముద్రణకు ఆమోదం తెలియజేస్తున్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ఉద్యోగులు ఆన్‌లైన్ దరఖాస్తుల విచారణను త్వరగతిన పూర్తి చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో సాధ్యమైనన్ని ఎక్కువ అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా జిల్లాలో వేలాది కుటుంబాలు వారు లబ్ధి పొందనున్నారు. పాత కార్డుల్లో వేలాది మంది చేరనున్నారు.

దరఖాస్తుదారు నుంచి ఈకేవైసీ తీసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది

✦ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డు సేవలకు 64,784 దరఖాస్తులను మే 7 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు స్వీకరించారు.

సేవ	దరఖాస్తులు
కొత్త కార్డుల జారీ కోసం	7,031
నూతన సభ్యుల చేరికకు	46,650
కార్డుల విభజనకు	6,448
సభ్యుల తొలగింపునకు	2,039
చిరునామా మార్పునకు	2,035
తప్పుల దిద్దుబాటుకు	575
కార్డుల సరెండర్	6

వీటిలో సింహభాగం అర్జీల విచారణ ప్రక్రియను పూర్తి చేశారు.

✦ రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగనుందని, ఇప్పటివరకు అందిన వాటిని విచారించి అర్హులకు కొత్త కార్డులు పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

కేసుల పరిష్కారంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ్ చక్రవర్తి

లోక్‌అదాలత్‌లో 10,726 కేసుల పరిష్కారం

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌కు భారీ స్పందన లభించింది. మూడు నెలల అనంతరం జరుగుతుండటంతో కక్షిదారులు రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకున్నారు. న్యాయసేవాధికార సంస్థ శనివారం సాయంత్రం తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో అత్యధిక స్థాయిలో 1,069 సివిల్, 9,580 క్రిమినల్ కేసులు పరిష్కరించడం గమనార్హం. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్ చక్రవర్తి జిల్లా కోర్టులో లోక్‌అదాలత్‌ను ప్రారంభించారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు పీవీఎల్ సత్యవతి, వై.నాగరాజు, సీహెచ్ వెంకటనాగశ్రీనివాసరావు, ఆర్.శరత్‌బాబు, కె.నీలిమ, షమ్మి పర్వీన్ సుల్తానా బేగం తమ కోర్టుల్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించారు. మిగిలిన న్యాయస్థానాల న్యాయమూర్తులు వారి పరిధిలోని కేసులను పరిష్కరించారు.

స్లీపర్ తరగతికి డిమాండ్

గుంటూరు రైల్వే: నడికుడి- శ్రీకాళహస్తి మార్గంలో నాందేడ్- తిరుపతి మధ్య తొలిసారిగా ప్రయాణికుల రైళ్లు పరుగులు పెట్టింది. శుక్రవారం తిరుపతికి.. శనివారం నాందేడ్‌కు నడిచిన రైల్లో స్లీపర్ క్లాస్ బెర్తులు 95 శాతానికి పైగా.. ఏసీ తరగతి బెర్తులు 10 శాతం నిండాయి.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని 300 పడకలకు పెంచడంతో పాటు వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆసుపత్రిలో రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు వారు శనివారం శంకుస్థాపన చేశారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వైద్య మంత్రి సత్యకుమార్, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ఆసుపత్రి అభివృద్ధికి రూ.10 కోట్లు తెచ్చామన్నారు. వీటితో ఆసుపత్రి చుట్టూ ప్రహరీ, షెడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పురపాలక కమిషనర్ శ్రీహరి, ఆసుపత్రి పర్యవేక్షకుడు శ్రీనివాసరావు, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల భూమి పూజలో పాల్గొన్న పుల్లారావు, శ్రీకృష్ణదేవరాయలు

అన్నదాతా సుఖీభవ!

త్వరలో తొలి విడత సాయం విడుదల

వినుకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మరో కీలక హామీ అమలుకు కార్యాచరణ సిద్ధం చేసింది. కేంద్రం నుంచి పీఎం కిసాన్ యోజన కింద రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.14 వేలు కలిపి.. ఒక్కో రైతుకు రూ.20 వేల వంతున ఇస్తామని ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరనుంది. ఈ సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నారు. ఈకేవైసీ పూర్తి కాని వారి జాబితాలను రైతు సేవా కేంద్రాలకు పంపి బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. జిల్లాలో ఇంకా 3,642 మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. ఇందులో వేలిముద్రలు పడనివారు కొందరైతే, ఇక్కడ పొలాలుండి ఎక్కడో నివాసమున్నవారు మరికొందరున్నారు. వారి చిరునామా కోసం సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. తొలి విడత రూ.7 వేల వంతున జమ చేయనున్నారు. వారం, పది రోజుల్లో నగదు విడుదల చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. వినుకొండ సబ్‌డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న 840 మంది ఈకేవైసీలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని సహాయ వ్యవసాయ సంచాలకుడు రవికుమార్ తెలిపారు.

ఆర్ఎస్‌కేలో ఈకేవైసీ నమోదు

అర్హులైన రైతులు:	2,39,110
ఈకేవైసీ పూర్తయిన వారు:	2,35,468
చేయించుకోవాల్సిన వారు :	3,642

పీ-4కు 63,912 కుటుంబాల గుర్తింపు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా పేదరిక నిర్మూలనకు పీ-4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో సంపన్న వర్గాల వారి సహకారంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉపాధి కల్పనకు పథకాలను అమలు చేయనుంది. దీనికి సంబంధించి జిల్లాలో సర్వే చేపట్టి పేదరికంతో బాధ పడుతున్న 63,912 కుటుంబాల్ని గుర్తించారు. ఆయా కుటుంబాల్ని పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు దత్తత తీసుకుని అభివృద్ధి చేసేలా కార్యాచరణ అమలుచేస్తారు. తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటపడి బంగారు కుటుంబాలుగా మారాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆగస్టు 15వ తేదీ నుంచి పీ-4 విధానం అమలు చేయనున్నారు.

నియోజక వరాల వారీగా గుర్తించిన పేద కుటుంబాలు ఇలా.. నరసరావుపేట 8111, చిలకలూరిపేట 9818, వినుకొండ 9850, సత్తెనపల్లి 8085, గురజాల 8439, మాచర్ల 10394, పెదకూరపాడు 9214.

Dr.Anjireddy Charitable and Educational Trust
Dr.Anjireddy College of Pharmacy
Guntur Road, PIDUGURALLA-522413.
WALK-IN-INTERVIEW
for the following posts will be conducted at the College campus on 8th & 9th July 2025.
Urgently required the following vacancies at Dr.Anjireddy College of Pharmacy
❖ PRINCIPAL - M.Pharmacy with 10+ years of teaching
❖ VICE PRINCIPAL - 8+ years of teaching, MPT (Physiotherapy) with 5years teaching experience
❖ DRIVER - with heavy licence and 10 yrs experience
Interested and Qualified persons can contact the office at the above address with all certificates and testimonials.
✆ 91772 28448, 98663 00099



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

నిషేధిత భూముల సమస్యలు పరిష్కరించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో 22ఎ జాబితాలో ఉన్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 22ఎ జాబితాలో ఉన్న భూములు ఎవరివి, వారికి ఎలా సంక్రమించాయన్నది ఆరా తీయాలన్నారు. భూములకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలన్నారు. మూడు డివిజన్ల పరిధిలో నిషేధిత జాబితాల్లో ఉన్న భూముల వివరాలను కలెక్టర్ సేకరించారు. ఆధారాలు చూపిన భూములను రైతులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జేసీ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి, ఆర్డీవోలు మధులత, రమణాకాంత్ రెడ్డి, మురళీకృష్ణ, కలెక్టరేట్ రెవెన్యూ ఏవో నాగిరెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సహకారంతోనే సత్వర సామాజికాభివృద్ధి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: సహకారంతోనే సత్వర సామాజికాభివృద్ధి అనే సిద్ధాంతంతో సహకార సంఘాలు పని చేస్తున్నాయని జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా జిల్లా సహకార కార్యాలయంలో శనివారం ఆయన పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిబ్బంది మరింత నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆన్‌లైన్ విధానంలో సంఘాలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె.తిరుపతయ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సహకార సూత్రాల ఆవశ్యకతను వివరించారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి స్వర్ణ చినరామిరెడ్డి, సూపరింటెండెంట్ కార్తిక్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

LALITHA GROUP OF HOSPITALS
HEARTY WELCOME
TO
Prof. Dr. U.Veeramma
MD., DM., Neurology.
Former HOD,
Dept. of General Medicine,
GGH, Guntur.
Joining as Senior faculty in Neurology Department
@ Lalitha Group of Hospitals, Guntur
By :
Directors, Faculty & Staff

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి
SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE,
PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
Counselling Code SHEC
B.Tech :
✦ CSE (Computer Science & Engineering)
✦ CSE (Artificial intelligence)
✦ CSE (Artificial Intelligence & Data Science)
✦ CSE (Artificial intelligence & Machine learning)
✦ ECE (Electronics & Communication Engineering)
✦ IT (Information Technology)
MBA MCA
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్
ONGOLE
B.SC : ✦ Artificial Intelligence ✦ Data Science ✦ Quantum Technology ✦ Computer Science ✦ Biotechnology ✦ Microbiology ✦ Aquaculture ✦ Chemistry
B.C.A, I B.C.A (DATA SCIENCE)
B.B.A I B.Com (Computers)
M.SC : ✦ Computers ✦ Chemistry ✦ Physics ✦ Mathematics
A/C & NON AC HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS
Gorantla Ravi Kumar, Chairman
Smt. Gorantla Kavitha, Secretary & Correspondent
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446
KALYANI ADS

SIR C R REDDY COLLEGE OF ENGINEERING (Autonomous) - Eluru
ESTD: 1989
Approved by AICTE & Permanently affiliated to JNTUK, Kakinada
COLLEGE CODE: CRRE
100% PLACEMENTS for all eligible students
ACCREDITED WITH GRADE A NAAC
మీ బంగారు భవిష్యత్‌కు భరోసానిచ్చే సంస్థ
NATIONAL BOARD OF ACCREDITATION - ACCREDITED BY - CSE, IT ECE, MECH, EEE
36 YEARS OF ACADEMIC EXCELLENCE
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కాలేజ్ క్యాంపస్‌లో కలదు. కేవలం రూ. 60,000/-తో సంవత్సరమునకు హాస్టల్ & మెస్ సౌకర్యము కల్పించబడును. మరే ఇతర ఛార్జీలు ఉండవు.
EEE, MECH మరియు CIVIL బ్రాంచిలలోగల మేనేజ్‌మెంట్ సీట్స్‌లో 40%* స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు
విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా జిమ్ సౌకర్యం. దూరప్రాంతాల వారికి బస్సు సౌకర్యం కలదు
COURSES OFFERED
EAPCET B.Tech
CODE / BRANCH NAME
CSE Computer Science & Engineering
CAD CSE (Artificial Intelligence & Data Science)
CSM CSE (Artificial Intelligence & Machine Learning)
CSC CSE (Cyber Security)
INF Information Technology
ECE Electronics & Communication Engineering
EEE Electrical & Electronics Engineering
MEC Mechanical Engineering
CIV Civil Engineering
M.Tech / MBA
Master of Business Administration
M.Tech (CSE-CST, ECE-VLSI, EEE-PSA, Mech-MD)
సర్ సి.ఆర్.ఆర్. విద్యా సంస్థలు 1945లో స్థాపించబడి అత్యుత్తమ విద్యను అందిస్తున్నవి
www.sircrrengg.ac.in ✆ 9493830840, 8985384116, 8688049448, 8688841877

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2021 Model ★ TATA Tippers - 4 No.s ★ Good Condition For Sale ✆ 99496 60655.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

రియల్ ఎస్టేట్ రంగంలో 18 సంవత్సరాల అనుభవం కలిగిన, మా కంపెనీ వేస్తున్న వెంచర్లోకి ఫైనాన్స్ షేర్ కాని భాగస్వామి కాని కావలెను. మంచి ఆదాయం. ✆: 62810 63695.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

FOR SALE

గుంటూరు, స్కూలుకి సంబంధించిన క్రొత్త బెంచెస్, ఫర్నిచర్, ల్యాబ్, కంప్యూటర్స్, ప్రొజెక్టర్స్, టాటా బస్‌లు 2016 & 2017 మోడల్, 37 సీటర్ అమ్మకానికి కలవు. 94948 05749.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంకు లోన్‌తో బైఫేషియల్ ప్యానెల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

పాత బిల్డింగ్స్ పెంకుటిల్లు రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 95051 21245, 98850 16500.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2; 6-1/2; 7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.

EDUCATION

COACHING CENTRES

లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET - 2026. అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

HOME TUITIONS

Guntur Home Tutions LKG to 10th Class (CBSE / ICSE / State) IIT - JEE / NEET (All Subjects) 83280 97237.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801, 73865 51911.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 77021 27789.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

అశ్విని హోమ్‌కేర్ సర్వీసెస్ చిన్నపిల్లలను చూసుకునుటకు అనుభవంగల కేర్ టేకర్లు, హౌస్ కీపర్స్, పేషంట్స్ కొరకు నర్సులు, ఆయాలు మీ ఇంటి వద్దకే పంపించబడును. గుంటూరు. 88533 83338.

OLD AGE HOME

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/ Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 7997653999.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ-గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీనందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.)) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

A.T.AGRAHARAM

గుంటూరు, AT అగ్రహారం, 4వ లైన్‌లో 3 BHK, నార్త్ ఫేసింగ్, 1300 S.Ft., కార్ పార్కింగుతో, 47 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 88868 35467.

ఏటిఅగ్రహారం నాలుగోలైను బోసుబొమ్మ వద్ద శ్రీ రాజరాజేశ్వరి టవర్స్ ఐదవ ఫ్లోర్‌లోని అపార్ట్మెంట్ త్రిబుల్ బెడ్‌రూమ్, 1470 స్క్వేర్ ఫీట్లు అమ్మకానికి రెడీగా ఉన్నది ఫోన్ నెంబర్ 91609 28861.

BRODIPET

Flat for Sale in Brodiepet Flat No 9, 2nd Floor, Rohini Apartments, 2/3 Brodiepet, Guntur - 522004 Car Parking available. Interested parties can contact Mr. Sai Prasad, at 9849136668 for details.

గుంటూరు, బ్రాడీపేట, 6/19 వ లైన్, హారిక ఎంక్లేవ్ అపార్ట్మెంట్, ఫ్లాట్ No. 502, 2 B/R, 1200 S.Ft., 100% వాస్తు, వెస్టు ఫేస్ అమ్మకానికి కలదు. 97033 22157.

GORANTLA

గుంటూరు, గోరంట్ల, హోసన్నామందిర్ ఎదురుగా హాసిని ఇన్‌ఫ్రా అపార్ట్మెంట్‌లో 2BHK - 910 SFT, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ నెం: 509, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. Ph : 63058 92803.

LAKSHMI PURAM

గుంటూరు, లక్ష్మీపురం, 4 వ లైను సిటీ టవర్స్, ఫ్లాట్ నెంబర్: 504, నార్త్ - ఈస్ట్ ఫేస్, 2B/R ఫ్లాట్ అమ్మకానికి కలదు. 91776 90224.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు, సాయిబాబా గుడి వద్ద, స్వచ్ఛమైన త్రాగునీరు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య గల అపార్ట్మెంట్, 1St ఫ్లోర్, 3 BHK (1528 S.Ft.), ఈస్ట్‌ఫేస్, న్యూ కన్స్ట్రక్షన్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 94400 53007.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫేజ్ 1, Barista ప్రక్కన రోడ్ రెడీ టు ఆక్యుపై న్యూ delux 2bhk, 1250 Sft తూర్పు/ఉత్తరం ఫ్లాట్ Rs.3999/ Sft అమ్మకం. 93937 89444.

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్ 2, లోటస్ అపార్ట్మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, ఫ్లాట్ 3000 Sq. Ft. ఫ్లాట్ అమ్మకం కలదు. Sft: 5600/-. ఫుల్ ఫినిష్డ్ రెడీటు ఆక్యుపై. 94402 60714.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేజ్-1, కనకదుర్గగుడి దగ్గర, మైత్రిగ్రాండ్ అపార్ట్మెంట్, 3BHK, 1925 SFT, ఈస్ట్ & వెస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, రెడీ టు ఆక్యుపై, SFT కేవలం Rs 4,699/- ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 99898 56467.

PATTABHIPURAM

FLATS FOR SALE
గుంటూరు సిటీ, పట్టాభిపురంలో 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ నందు
4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
రెడీ టు ఆక్యుపై
బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
✆ 81211 42332

TENALI

తెనాలి, ఆలపాటి నగర్, బాబా గుడి దగ్గర, SSS పూర్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 302, 3 B/R, 1550 S.Ft., ఈస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. 98486 60841.

GENERAL

Guntur, Pattabhipuram 2nd Lane, East Facing 3BHK Full Finished Flat Ready to Occupy. ✆ 96666 18459, 79899 61410.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వలైను, teja IRIS అపార్ట్మెంట్‌లో 1675 SFT, 3 BHK, East & West ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్స్‌కు, అడ్వాన్స్ బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 98485 87654.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ మెయిన్‌రోడ్డుకి దగ్గరలో 2BHK Flat అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి Ph : 98488 42902.

గుంటూరు, నవభారత్‌నగర్ 4వ లైను, ఆనంద నిలయం అపార్ట్మెంట్ నందు F.No: 502, N/F, 2BHK - 870 SFT (47 చ॥గ॥ అన్‌డివైడ్ షేర్) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు Ph : 98491 43390.

VJA, గాయత్రి నగర్, నలంద స్కూల్ ఎదురుగా, వాహిని అపార్ట్మెంట్ 3rd ఫ్లోర్, నార్త్/ ఈస్ట్ కార్నర్ 2 B/R ఫ్లాట్ (1400 S.Ft.) లిఫ్ట్, 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99895 30361.

సిద్దార్థనగర్‌లో శ్రావణ్ ఎన్‌క్లేవ్ నందు 3BHK, 2050 SFT, E/F, ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్ & సెంట్రల్ ఏసి అమ్మబడును. Opp K.L.P. స్కూల్, ఫోన్ : 99089 25555.

చ॥అ॥2525రూ॥లకే 1190 చ॥అ॥ 2BHK, EF, 2nd ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకం. చేబ్రోలు హనుమయ్య కంపెనీ తురకపాలెం రోడ్ ప్రగతి నగర్, గుంటూరు. Ph : 95506 69293.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల, అమరావతి రోడ్డు 400 మీ॥ సాయి సౌధా అపార్ట్మెంట్ రోడ్డు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త ఇండిపెండెంట్ హౌస్ 2 BHK, 2 కార్ల పార్కింగ్ 215 చ॥గ॥ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్. 98495 10021.

ARUNDELPETA

D.NO.31-16-1392, 16/2, అరండల్‌పేట, గుంటూరు. 5 రోడ్డుల జంక్షన్, ఉత్తరం ఫేసింగ్ 123 చ॥గ॥ (60x18.3), 40-45 వేలు అద్దె వచ్చు ఇళ్ళు అమ్మబడును. 98661 21632.

BRODIPET

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ॥ 25,000/-. 63018 95461, 89787 51714.

CHUTTUGUNTA

90లక్షలకే 303 చ॥గ॥లో ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. చుట్టుగుంట VIP రోడ్, మణిహోటల్ ఎదురు 60 అడుగుల రోడ్డులో Ph : 95506 69293.

GORANTLA

2BHK-వెస్ట్ ఫేసింగ్ 1215 SFT, ఇండిపెండెంట్ హౌసెస్, టెకుతోట, NextZen స్కూల్ వెనుక, విజయదుర్గాకాలనీ, గోరంట్ల, గుంటూరులో అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర॥ Ph : 70934 30947.

GUJJANAGUNDLA

SVN Colony గుంటూరు 8వలైను D-64 ఉత్తర ఫేసింగ్ ఇండిపెండెంట్ హౌస్ (50x70) అమ్మకానికి కలదు. 93475 36222, 99893 00250.

LAKSHMI PURAM

గుంటూరు, పండరీపురం 6/2 D.No: 5-78-57లో 278 చ॥గ॥ నిర్మించిన 1850 SFT సౌత్ ఫేసింగ్ అన్ని సౌకర్యాలు కల్గిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Ph : 99599 53695.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు భాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర టీచర్స్ కాలనీ నందు 150 చ॥గ॥, 3 ఫ్లోర్స్, 30X45 కొ॥, నార్త్ ఈస్ట్ కార్నర్, కార్ పార్కింగ్ న్యూ హౌస్ అమ్మకానికి కలదు. ప్రైస్: 1.55 Cr. 62815 32106, 80742 05471.

TENALI

తెనాలి నాజరుపేట సంకా వారి కొట్ల వద్ద 130 చ॥గ॥లోని పడమర, ఉత్తరం రోడ్లు గల కార్నర్ పాత బిల్డింగ్ అమ్మబడును. (65 లక్షలు). ✆: 94417 85910, 98668 33391.

తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లో 350 గ॥లో తూర్పు ఫేస్ 3 అంతస్తుల బిల్డింగ్, సాలిపేటలో 68 గ॥లోని 2 అంతస్తుల బిల్డింగ్, మార్గ్ అపార్ట్మెంట్‌లో 2 BHK ఫ్లాట్స్-2 అమ్మబడును. ✆: 94927 09987.

EENADU eClassifieds

తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్‌ప్లాంట్ రోడ్‌లో 147గ॥లో ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకానికి కలదు. ఉత్తరం ఫేస్ ✆ 91333 91224.

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

260 చ॥గ॥ల ప 30 F రోడ్, ద 25 F రోడ్ ఫేసింగ్‌లతో 7200 Sft 3F+P ల ఇల్లు అమ్మకానికి కలదు. నల్లపాడు Opp KV విద్యాలయమ్ సంప్ర॥ 94407 22987, 94945 62987.

గుంటూరు ATఅగ్రహారం 9 లైన్ 1 అడ్డరోడ్డు తూర్పు దక్షిణం ఫేసెలతో 66 1/2 గ॥లో 2 అంతస్తుల న్యూ హోమ్ అమ్మటకు కలదు. (70 Lac) సంప్ర : 99895 92958.

గుంటూరు, చౌడవరం, RVR ఇంజినీరింగ్ కాలెజి ఎదురు, లలితపీఠం దగ్గర G+1 బిల్డింగ్ (ఒక్కొక ఫ్లోర్ 1000 చదరపు అడుగులు) అమ్మబడును. సెల్. 99484 42168.

గుంటూరు సంగడిగుంట దాసాంజనేయ స్వామి గుడి ఎదురు రోడ్డులో 100గ॥ స్థలంలోని ఇల్లు అమ్మటకు కలదు. Ph : 96426 96996, 98490 12697.

65గజాల స్థలములో 3 గదుల తూర్పు ఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. నిడుబ్రోలు, విద్యానగర్ 1వ లైను డోర్‌నెం: 4-12-8. 93901 59780.

బాపట్ల పట్టణము మెయిన్‌రోడ్ మరియు నేషనల్ హైవే మధ్యగల రోడ్డు ప్రక్కన గల పటేల్ నగర్ 1వలైనులో బిజెపి ఆఫీస్ ప్రక్కన 5.5 సెంట్ల విస్తీర్ణములో గల 2 అంతస్థుల డాబా అమ్మకమునకు కలదు. ✆ 99498 43944, 94416 49539.

గుంటూరు బ్రాడీపేట 2/21లో 65గజాల G+1 ఇల్లు 45 లక్షలకే బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం ✆ 93810 60509/ 95153 85664.

LAND FOR SALE

CHILAKALURIPETA

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో మూడు ఎకరాల పొలం ఒకే బిట్ మరియు ఇళ్ల మధ్యలో నాలుగు సెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ Cont : 94945 40768.

GENERAL

ఫిరంగిపురం (మం), బేతపూడి గ్రామం, డాక్టర్ గారి పొలం సర్వే నెం. 243/A, 249/A, 250 లోని 4 ఎకరముల 96 సెంట్లు మెట్ట, మాగాణి పొలం అమ్మబడును. 85005 70760.

మెగా ★అవకడో★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్: 9133574455.

★ ★రాజధాని అమరావతికి 90 కి॥మీ॥ లోపు వినుకొండలో 1+2 బెనిఫిట్‌లో రిసార్ట్ డెవలప్‌మెంట్‌తో చ॥గ॥ రూ.800/- లోపు & ఎ॥ రూ.38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. ✆ 90146 52558.

చిలువూరు నుండి నంబూరు వెళ్లే రోడ్ ప్రక్కన, చిలువూరు గ్రామంలో 16సెంట్లు నిమ్మతోట ల్యాండ్ బోర్‌తో అమ్మబడును. ✆ 94407 05034.

అతి తక్కువ బడ్జెట్ అవకాడో ఫామ్ ల్యాండ్ కేవలం 11 సెంట్లు 4,99,999/- లకే, 5వ సంవత్సరం నుండి 60 సంవత్సారాల వరకు 2,50,000/- షైబడి ఆదాయం పొందగలరు. ఫోన్: 9951123379/ 9100235956.

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్టూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

PLOT FOR SALE

BAPATLA

బాపట్ల జమేదర్‌పేటలో రేకుల షెడ్డుతో పాటు ఖాళీ స్థలం అమ్మకం రెడ్డి హోటల్ ఎదురు రోడ్ ఉప్పర పాలెం రోడ్. ✆ 6302398091 / 9908007077.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. తక్కువ ధరకే. Ph: 9391032238.

GUJJANAGUNDLA

గుంటూరు, గుజ్జనగుండ్ల, రైస్ మిల్ రోడ్డులో (to-3rd ఫేస్ RR రోడ్) ఉత్తరం ఫేసింగ్ 30X50 కొ॥గల, 167 గ॥ బ్యాంక్ కాలనీ, పయనీర్ విల్లాస్‌కి దగ్గరలో స్థలం అమ్మకమును కలదు. 83093 14773.

KORITEPADU

1170 చ. అ. గుంటూరు కొరిటెపాడులో 2BHK ₹55 లక్షలు, వెంటిలేషన్, లిఫ్ట్, స్కూల్స్ దగ్గర, కొత్తగా మెరుగుపరచబడింది. M: 8008150703.

LALAPETA

సంగడిగుంట పైపులరోడ్డు గురవయ్య పత్తిమిల్లు దగ్గర (కొలతలు 60x64) 432 చ॥గ॥ పడమర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం 99497 21457, 90594 66285.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221 చ॥గ॥, ఉత్తరం ఫేస్ ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ఇల్లు / గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

NALLAPADU ROAD

ఇండ్ల స్థలం అమ్మకానికి – నల్లపాడు, గుంటూరు 465 గజాలు – ఫ్యామిలీ నివాసం / పెట్టుబడికి అనుకూలం. గుంటూరు -హైదరాబాద్ - అమరావతి హైవేకి కేవలం 1 కి.మీ శుభప్రదమైన ప్రాంతం – ధర చర్చించదగినది. ఫోన్: 9110374350, 9549547071.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1 లో రోడ్డుకి అతి దగ్గరలో స్కూల్స్, కాలేజిలకు, అపార్ట్మెంట్, హాస్టల్స్‌లకు పనికివచ్చు 3400 చ॥గ॥ స్థలం అమ్మబడును. 98492 69367.

TENALI

Tenali Gandhi Chowk Polt 229 Sq.yds, W/F Nr. Union Bank Opp: Indus Ind Bank on Rd. 2nd Bit Spot Regn. A.L.Narayana: ✆ 9948021374.

తెనాలి సిద్ధార్థ కాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్‌వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 9849143309, 7780598846.

తెనాలి బుర్రిపాలెంరోడ్ పెమ్మసాని పెట్రోల్‌బంక్ ఎదురు ASN మహిళా ఇంజినీరింగ్ కాలేజికి వెళ్ళే దారిలో 220గ॥ (33x58") తూర్పు, ఉత్తరం కార్నర్ స్థలం (గ॥13500/-) అమ్మకం. ✆ 83416 66937.

తెనాలి మం, అంగలకుదురు గ్రామం, దీమ్మేలా బజారు నందు 154 చదరపు గజాల తూర్పు, పడమర, దక్షిణం బజారులు గల ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. 82475 62506, 93928 48129.

GENERAL

NH65 VJA to Hyd Commercial Plot 1331 Sq.yds, Facing: E/N/W/S, NH65 Facing, North: 180 Ft, Near Paritala (Amaravathi 8Kms.) 9849376783.

అమరావతి తుళ్ళూరులో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న 324 కాలనీలో, 780 చ॥గ॥ స్థలం అమ్మబడును. గజం: 40,000/-. సీరియస్ ఎన్‌క్వైరీస్ మాత్రమే. ✆ 70303 33368.

VJA - GNT హైవే కొలనుకొండ సాయిబాబా గుడి దగ్గర, 33 అ॥ రోడ్డు ఉన్న వెంచర్‌లో, తూర్పు ఫేస్ 200 చ॥గ॥ స్థలం కాంపౌండ్ వాల్, బోరు సౌకర్యంతో అమ్మబడును. (నో బ్రోకర్స్). ✆ 77025 77653.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలో మీటర్లు దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. చ॥గ॥ 8,000/- ✆ 98663 61149, 95504 98827.

సత్తెనపల్లి నర్సరావుపేటరోడ్ నందు పరివర్తన స్కూల్ వద్ద మెయిన్‌రోడ్ దగ్గరలో టౌన్ లిమిట్స్‌లో 17x63 కొలతలు 118 చ॥గ॥ ఖాళీస్థలము అమ్మబడును. Ph: 94405 76271.

గుంటూరు చుట్టుగుంట నుండి VIP రోడ్ చివరనందు గల లాల్‌పురంనందు తక్షణమే గృహ నిర్మాణమునకు అనుకూలముగా ప్లాట్లు అమ్మకానికి కలవు. NH5 నుండి 450 Mts. గజం: 11,500/- ✆ 85559 22234.

తెనాలి సుల్తానాబాద్, నన్నపనేని నగర్‌లో తూర్పు ఫేసింగ్, 40 అడుగుల రోడ్డు గల 267 చ॥గ॥ VGTM, UDA అప్రూవల్ గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 91679 79901.

గుంటూరు, చిలకలూరిపేట హైవే, చౌడవరం, SBI బిల్డింగ్ దగ్గర, మారుతి అపార్ట్మెంట్స్ ఎదురు లైనులోని తూర్పు ఫేసింగ్ గల 400 గజాల స్థలం అమ్మబడును. సెల్: 98856 11116.

ఒక గజం రూ. 7,700/- మాత్రమే. 30 అ॥ తారు రోడ్, బుడంపాడు, St. Marys కాలేజీ ప్రక్కన, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. 95020 20265, 99666 65623.

వారాహి ఇన్ఫ్రా వారి CRDA అప్రూవ్డ్ వెంచర్స్‌లో అద్భుతమైన డెవలప్మెంట్స్, బ్యాంకు లోన్ సౌకర్యంతో గుంటూరులో మరియు అమరావతి రోడ్‌లో కలవు. సంప్రదించండి 83411 52239. P. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. త్వరలో మరికొన్ని వెంచర్స్. ఏజెంట్స్‌కు స్వాగతం.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

గుంటూరు భాగ్యనగర్ '6' వ లైన్, మెయిన్ రోడ్డు ప్రక్కన పడమటి దిక్కున 288 గజాలు (40x64.6) రెండు స్థలాలు అమ్మకమునకు కలదు. 94926 92131.

చీరాల మండలం పేరాల బాలాజీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని విలువైన 4 1/2 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 80082 24578.

అమరావతి రోడ్, మల్లికార్జునపేట, 30 అ॥ల రోడ్, వెస్ట్ ఫేసింగ్ 25X45=125 చ.గ.ల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. గజం 44వేలు. ఫోన్: 90308 07472.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 73864 14017/ 70936 32399.

పొన్నూరుకి 7 కి.మీ॥ గాయంవారి పాలెంలో 12L కి 6 సెంట్లు & 11 కి.మీ దూరంలో మోదుకూరులో 4.35 సెంట్లులో ఉన్న పెంకుటిల్లుతో సహా 10 L కే! & కొత్త 7 పెద్దవరలులో కూడా ✆ 8340816281.

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్‌కి దగ్గరలో (వేజెండ్ల) నారాకోడూరు- మంగళగిరి హైవేని ఆనుకొని హౌస్ కన్స్ట్రక్షన్ జరుపుకుంటున్న వెంచర్‌లో ఇల్లు స్థలాలు కలవు. ✆ 7989318850.

నల్లపాడు, 200గ॥ @ ₹13,499/గజం నల్లపాడు, 150 గ॥ @ ₹10,999/గజం మయూరి ఫేజ్2లో 200 గజాలు @ ₹ 9200/గజం 2BHK, 3BHK కొత్త ఫ్లాట్స్ - నో బ్రోకర్స్ - 93922 42109.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామములో గల 562 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలరూ॥ బ్రోకర్‌లు లేరు. వివరములకు సంప్ర॥ 97042 53140, 81060 82594.

ఇండస్ట్రియల్ హబ్ దొనకొండలో 200 చ.గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించి కొనేవారికి 100 చ.గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 8317528192.

గుంటూరు, సంతోష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, సాంబిరెడ్డి నగర్‌లో తూర్పు ఫేసింగ్ 150 గజాలు 30x45 కొలతలు గల స్థలం అమ్మకమునకు కలదు. 97032 19071, 91608 66668.

గుంటూరు, అరండల్‌పేట 9/5 లైన్‌లో డొంకరోడ్డు నుంచి 5th స్థలంలో షెడ్డు కూడా కలదు. 158 Sq Yards స్థలము అమ్మకం కలదు. సంప్ర॥ 94924 18653.

GMC లిమిట్స్ పొత్తూరు NH-16కి 1కి.మీ మరియు ORRకు 500 మీటర్స్ దగ్గర్లో 373 గజాల పడమర ఫేస్ ఇళ్ల స్థలం అమ్మకానికి కలదు. గజం రూ.15000/- మాత్రమే బ్యాంకు లోన్ 82475 79837.

ఓపెన్ ప్లాట్స్ చ॥గ॥ 13 వేలకే Hyd హైవేలో RRR దగ్గర నర్కెట్‌పల్లి వద్ద గేటెడ్ కమ్యూనిటీ. DTCP & RERA అప్రూవ్డ్. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సెక్యూరిటీ లాంటి హైక్లాస్ ఎమినిటీస్. బ్యాంక్ లోన్ సౌకర్యం. 9248123419.

గుంటూరు, గోరంట్ల, ఆదిత్రి ఎల్లోరాకి ముందు 200 గజాలు 5 ప్లాట్స్ సేల్, మార్కెట్ రేటు కంటే 10వేలు తక్కువ. Cont:- 95021 68948.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర ఫేసింగ్‌తో, 19 సెంట్ల స్థలము అమ్మకం, సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

గుంటూరు, ఏటుకూరు హైవేకి 200 మీ॥ దూరంలో, బొంతపాడు X క్రాస్ రోడ్ దగ్గర, కమ్మ శేషయ్య గ్రౌండ్ వేళ్ళు రోడ్, విష్ణు ప్రియా కాంప్లెక్స్ ఎదురు, తూర్పు - ఉత్తరం కార్నర్ బిట్‌లో గల 2,400 చ॥గ॥ స్థలంలో 1000 అ" జిన్నింగ్ మిల్ గోడౌన్, 50 HP పవర్‌తో అమ్మబడును. 98485 69855.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు, పట్నంబజార్, చాపరాలవారి వీధి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ప్రక్కన 106 చ॥గ॥ షాపు అమ్మబడును. నో బ్రోకర్స్ Ph : 96521 88329 & 93976 03076.

గుంటూరు బెస్ట్‌ప్రైస్ ఎదురు మంగళగిరి రోడ్ వైష్ణవి క్లాత్ మార్కెట్ షాపు నెం. 163 (21x11 కొలతలు) అమ్మకమునకు కలదు. ✆ 94401 20210.

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర, మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబర్ షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

గుంటూరు; రెడ్డిపాలెం, శాంతి ఆర్ప్ రోడ్డులో 700 చ॥గ॥ స్థలంలో బోర్ వాటర్; 3 ఫేస్ కరెంట్‌తో స్కూల్, కాలేజీ, హాస్టల్‌కు అనుకూలంగా భవన నిర్మాణము (లేదా) గోడౌను నిర్మాణం చేసి ఇవ్వగలము. వివరాలకు ✆ 99495 96999.

గుంటూరు మిర్చియార్డ్ 'Y' జంక్షన్ మెయిన్‌రోడ్‌ను అనుకొని 4200 చ.అ.ల గోడౌన్ ప్రెమిసెస్ + 2600 చ.అ.ల ఓపెన్ స్పేస్ + రెండు (ఆఫీసు & సెక్యూరిటీ) రూములు మొత్తంగా లీజు/రెంట్‌కు ఇవ్వబడును. మిర్చి ఎగుమతులు/ దిగుమతులు, స్టాక్ పాయింట్స్, గోడౌన్స్‌కు అనుకూలం. 89783 69494.

WANTED

GENERAL

తెనాలి చెంచుపేటలోని టీచర్స్ కాలనీ/ రైల్వే కాలనీ/ JMJ కాలేజీ దగ్గరలో/ ఉడా కాలనీలో రోడ్డు పోటు ఉన్న ప్లాటు కొనబడును. ✆: 85000 92034.

PROPERTY FOR SALE

GENERAL

గుంటూరు వారి తోట 1వ లైను గౌడియమఠం గుడి వద్ద ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించగలరు. cell: 9160946500.

LEASE/ SALE

GENERAL

LEASE/SALE
హోటల్ శిల్పా, పిడుగురాళ్ళ
(అశ్విని థియేటర్ సెంటర్)
అద్దెకు ఇవ్వబడును.
రెంట్ అనుకూలంగా ఉండును.
అమ్మకానికి ఇవ్వబడును.
రేటు అనుకూలంగా ఉండును.
హాస్పిటల్‌కు ఇవ్వబడును.
31 రూమ్స్ మరియు సువిశాలమైన హాల్.
కాంటాక్ట్:
9440820434
& 9492768117

TO LET

Bapatla District, chirala Venkata Sai Housing Colony beside MGH Colony Duplex House (3BHK) Available for Rent. Cont : 86395 09909, 94402 18547.

3 BHK ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు / రెసిడెన్షియల్‌గా అద్దెకు కలదు. కార్ పార్కింగ్ సౌకర్యం బండ్లమూడి కాంప్లెక్స్, అమరావతి రోడ్డు, గుంటూరు. 94902 17918, 86398 44228.

గుంటూరు- విజయవాడ హైవే, నాగార్జున యూనివర్శిటీ ఎదురు, IJM రెయిన్ ట్రీ పార్క్‌లో తూర్పు ఫేసింగ్ C-52, 3BHK డ్యూప్లెక్స్ విల్లా అద్దెకు కలదు. Ph : 83319 34548 & 79970 81125.

గుంటూరు, జిన్నాటవరు గుంటూరు దగ్గర శీలంవారి వీధిలో G.F ఫ్యామిలి పోర్షన్ అద్దెకు కలదు. సంప్రదించగలరు. 87905 34711.

అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ SPగారి బంగ్లా ఎదురు 24గం॥ మంచినీరు అన్ని వసతులతో ఫ్యామిలీకు, బ్యాచిలర్స్‌కు రూ:4000/- నుండి రూ: 11,000/- వరకు అద్దెకు గలవు. 99591 25860.

COMMERCIAL

గుంటూరు, పట్నంబజార్, మెయిన్‌రోడ్డు, పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1500SFT గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు / ఆఫీసులకు / కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. Ph : 98486 14420.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-2 ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌స్టేషన్ ఎదురు, (శ్రీ కన్వెన్షన్ దగ్గర) ఒక్కొక్కఫ్లోర్ 1500 చ॥గ॥ 5 ఫ్లోర్స్ బిల్డింగ్, ఆఫీస్, బ్యాంక్స్ గెస్ట్ రూమ్స్ అద్దెకు కలదు. 97039 75169.

గుంటూరు చంద్రమౌళినగర్ 6వలైన్‌లో 3200 (1800 + 1400) చ॥అ॥ల 2వ అంతస్తు కమర్షియల్ యూజేన్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph : 96426 96996, 98490 12697.

గుంటూరు విజయవాడ రోడ్డులో మహేంద్ర కార్ షోరూమ్ వెనుక, ఒమెగా హాస్పిటల్ ప్రక్కన 12000 Sqft గోడౌను అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ Ph: 98480 20590.

20kv కరెంట్‌తో డొంక రోడ్డు, శ్రీనగర్, GNT లో 400 చ॥గ॥ గోడౌను & అరండల్‌పేట 6/3లో 200 చ॥గ॥ గోడౌను & 13/2 అరండల్‌పేటలో హాస్టల్స్/ ఆఫీసులకు G+1 బిల్డింగ్ విడిగా/మొత్తంగా పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ✆ 93980 61969.

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో G+3 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1825 చ॥అ॥ సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా / విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గుంటూరు, మంగళగిరిరోడ్ మెట్రో షాపింగ్‌మాల్ ఎదురు పద్మజ పెట్రోల్ బంక్ ప్రక్కరోడ్డులో 2500 చ॥అ॥ల 20 అ॥ల ఎత్తు గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 83098 15782, 90597 89024.

గుంటూరు, అశోక్‌నగర్, 1వ లైను, టిడిపి ఆఫీస్ దగ్గర, డా॥ కళ్యాణ్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్‌లో 1600 S.Ft. బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆: 98854 99979, 94926 01716 & 96525 56678.

గుంటూరు, అరండల్‌పేట 13/1వ లైన్, 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1912 SFT, పార్కింగ్ సౌకర్యముతో బ్యాంక్స్, ఆఫీస్, షాపులకు అద్దెకు ఇవ్వబడును. 92462 23998.

తెనాలి బోస్ రోడ్ శుభం గ్రాండ్ ఎదురు గ్రౌండ్ ఫ్లోర్ 2000 S.Ft., 1st ఫ్లోర్ 1000 S.Ft. (పాత SBH) ప్రస్తుత SBI - బోస్‌రోడ్ బ్రాంచ్ ప్రాంగణం అద్దెకు కలదు. 93473 07111.

గూడౌన్ : తెనాలి ఐతానగర్ SBI ప్రక్క ఈదర రామయ్య వీధిలో రోడ్‌ఫేస్ 2000చ॥అ॥ షెడ్, గూడౌన్, టైల్స్, ఫర్నీచర్, క్యాటరింగ్, డెకరేషన్స్‌కు అద్దెకు ✆ 97047 30699.

చీరాల ముంతావారి సెంటర్‌లోని అన్నా క్యాంటీన్ దగ్గర వున్న కాంప్లెక్స్ 3500 - 4000 feet బిల్డింగ్ అద్దెకు బ్యాంక్స్ కానీ కార్పొరేట్ ఆఫీస్స్ కానీ, బిజినెస్ ఆపరేషన్స్‌కి సూటబుల్‌గా ఉంటుంది టోటల్ బిల్డింగ్ కాంపౌండ్ ఏరియా 14 సెంట్లు కావలసిన వారు ✆ 98401 14428.

గుంటూరు, సిద్ధార్థనగర్ మెయిన్‌రోడ్డు ఆర్చి దగ్గర 2&3 ఫ్లోర్స్ (ప్రతి ఫ్లోర్ 6000 SFT) సౌత్ ఫేస్ కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. మీడియేటర్ 93462 65333.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద అమరావతి రోడ్డు మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్:
9492768117
& 9399924929

JOBS

Wanted Lady Tele Callers. Preferred Young & Energetic, Talktive Persons. Qualification: Inter & Degree. Contact: Worldwide Education Consultant. Lakshmipuram, Guntur. Cell: 90001 33866.

WANTED Home Tutor for 7th Class C.B.S.E at Guntur City. Contact : 98490 18323.

Wanted Male / Female Staff. Qul : BSc Chemistry work at Hall Marking Centre, Lalapet, Guntur. 98856 91529, 99082 53535.

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasarao pet, Work timings from 9AM to 6.30 PM. 83310 29045.

Wanted Telecallers Male/ Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.

Wanted Office Asst. (Male) Qua: Any Degree with Computer Knowledge. Maxmuller Publication Guntur. 94941 61313.

Wanted B-Pharmacy/ D-Pharmacy candidates to work in a pharmacy in Guntur city. Pci registration mandatory. And wanted packing & delivery boys, Q: 10th. 63009 75241.

Amaravathi Roofings: Roofing Sheats Distributor looking for Sales executives for Palnadu District with 2 to 3 yrs. Experience, Any Degree/ Diploma. ✆ 95505 33666.

SIMS Group of Institutiona Require Hostel Wardens and Supervisors Male and Female, Qulification any Degree, Interested Candidates Call- Ph:- 76759 63955, 9133858238.

Wanted Accountant with Min 2 Years of Exp.in Tally, GST, TDS & IT Returns for SDCMS Pvt. Ltd., 99854 25111, 87905 15803.

Requires Junior Lecturer (Full time) to handle Classes and Study Hours. GCSS Jr. College, Guntur. Send Resume to Whatsapp : 77804 34600.

Vocational Teacher/ Trainer on Contract basis required for KV, Jaggadiguntapalem, Tenali. Q: B.Tech/ B.E. (ECE) with 1 Yr Exp. ✆: 94414 86931, 90484 83423.

Maths, Physics Teachers Required for 6th to 10th. Q: B.Ed, 2Years Exp. & Computer Faculty to walk in Tenali. ✆ 94926 89319, 92900 26405.

Wanted Primary, High School Telugu, English and Physics Teachers Contact Immediately. Perecherla Ph : 97017 59405, 99123 77669.

Wanted : for 5th to 9th Maths, Social Full Time, and Nursery, LKG Mother Teachers : Sri Pavan EM School, Near Chuttigunta, Guntur. Cell : 98480 53925.

Wanted Part-Time Tutor (Female) Work at AR Tuition Point, Vikas Nagar, 10th Line, near JKC College, Guntur. Ph: 98668 82281.

Wanted Teachers 6th & 7th Maths Geethanjali High School, Guntur. 98857 89700.

Wanted Teachers 1st to 5th all Subjects, 6th to 10th. Telugu, Hindi & Physics Siddhartha School, Venkata Krishnapuram. Ph: 99483 45126.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888.

ల్యాండ్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేయించుటకు ఏజెంట్లు కావలెను. LIC పోస్టల్ బ్యాంక్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ Govt. రిటైల్ ఎంప్లాయిస్ టీచర్ మంచి జీతం + కమిషన్. 62810 63695.

చీరాల BPCL పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. మంచి జీతం S.S. ఏజెన్సీస్, Opp: రైల్వే స్టేషన్, చీరాల. ✆: 94419 01059.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2 వీలర్ తప్పనిసరి. జీతం: 11,000. టైమింగ్స్: 9:30 AM - 8.30 PM. లేడీస్ స్టాఫ్. జీతం: 9500. టైమింగ్స్ : 9.30 AM - 7.30 PM. అర్హత: 10th కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 99120 25295.

గుంటూరు నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు సివిల్ సూపర్‌వైజర్ కావలెను. గుంటూరు స్థానికులకు మాత్రమే. స్వంత బైక్ కంపల్సరీ. 98667 50786.

Wanted Male/ Female Nurses నర్సులు కావలెను Male/ Female @ Sai Arogya Multi Speciality Hospital, Khajipalem. ✆ 84999 91259.

వినుకొండలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మసిస్ట్ GNM, B.Sc నర్సింగ్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 99496 41630.

గుంటూరు, అమరావతిరోడ్డు, టెలికం నగర్‌లో మా ఇంట్లోనే ఉంటూ ఇంటిపని వంటపని చేయుటకు ఏ బాదరబందీలేని ఆడ పని మనిషి కావలెను. జీతం + వసతి, భోజనం కలదు. 97054 51537.

గుంటూరులోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ, Age: 21-45 సం॥, జీతం: 12 వేలు + ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER:
Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER:
3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail:
epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రిసెప్షనిస్ట్‌లు కావలెను. తెనాలి రైల్వే స్టేషన్ వద్ద నూతనంగా ప్రారంభించిన లాడ్జింగ్ కొరకు సంప్ర॥ 91607 58741, 98667 32178.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లుకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

గుంటూరు జిల్లాలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ నందు అనుభవం ఉన్న వారు కావలెను. Freshers can also apply జీతం+incentives+TA & DA. 99663 84666, 81066 33166.

ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, ఆడిటర్స్, గృహిణులు కావలెను. వ.: 25 to 65 Yrs. Q: 10th+ ✆ 95539 97445.

గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ కార్పొరేట్ రెస్టారెంట్ నందు పని చేయుటకు కాఫీ మేకర్, స్టోన్ క్రష్ ఐస్ క్రీమ్ మాస్టర్, నాచురల్ జ్యూస్ చేయుటకు మాస్టర్, స్టీవార్డ్స్‌గా పనిచేయుటకు ఫిమేయిల్ - 5, మెయిల్ - 3, కావలెను ఉండుటకు, భోజనవసతి కలదు. 95732 68961.

గుంటూరు, కొరిటపాడులో నూతనంగా ప్రారంభిస్తున్న మా పీడియాట్రిక్ క్లినిక్ నందు రిసెప్షనిస్ట్ (F) కంప్యూటర్ ఆపరేటర్ (F) ఫార్మసిస్ట్ (F). Q : (B.ఫార్మా / D.ఫార్మా) కావలెను. 63011 15271.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

వరలక్ష్మి ఓల్డేజ్ హోమ్ SVN కాలనీ, గుంటూరు వృద్ధులకు మంచి వాతావరణం, రుచికరమైన భోజనం కలదు. & మా సంస్థలో పనిచేయుటకు వర్కర్స్ (M&F) / భార్యభర్తలు అయినా కావలెను. Ph : 96664 45772.

గుంటూరు, 11/2, అరండల్‌పేట, SR Images సంస్థలో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆: 84658 45211.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

కంప్యూటర్ డిజైనర్, ఐపీ కోఆర్డినేటర్, నర్సింగ్ స్టాఫ్, హెల్పర్స్, ల్యాబ్ టెక్నీషియన్ (నైట్ డ్యూటీ) కావలెను. ✆: 77999 77855.

గుంటూరు నగరంలో ప్రముఖ స్కూల్లో Classical Dance, Western Dance, Chess Masters & Primary Teachers కావలెను. ✆ 9447660603.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారి APCRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం/ మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 95731 51860.

గుంటూరు, జెకెసి కాలేజ్ రోడ్డు, విజయపురి కాలనీ, కేబుల్ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. 92464 86068.

నాదర్గుల్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవం కల వంటవాళ్ళు జంట కావలెను జీతం మరియు వసతి కల్పించబడును. కాంటాక్ట్ 8121603579.

గెస్ట్‌హౌస్, ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు వాచ్‌మెన్ జంట కావలెను. గుంటూరు అవుట్ కట్. ✆: 80991 78888, 93976 03138.

US వీసా కలిగిన వంట మనిషి కావలెను. 4 సం॥ల పాప కలిగిన ఫ్యామిలీ కొరకు ఆసక్తిగల వారు Whatsapp Call: 97041 92371.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

వ్యాన్ డ్రైవర్ కావలెను. తెనాలిలో స్కూల్ కొరకు అనుభవజ్ఞులైన వ్యాన్ డ్రైవర్ కావలెను. ✆: 99518 01828.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. వివరాలకు సంప్రదించండి Ph : 87902 33667.

తెనాలి సుల్తానాబాద్‌లోని ప్రముఖ అప్పడాల కంపెనీలో పనిచేయుటకు గుమస్తా (బాక్సులకు బెల్టు వేయవలెను) కావలెను. ఉదయం 8 to సా॥ 7 గం॥ జీతం: 12 వేలు. సంప్ర॥ 74160 61666.

పల్నాడు జిల్లా వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ క్రింది మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపగలరు. అనుభవం మరియు అర్హతను బట్టి మంచి జీతం ఇవ్వబడును. ఖాళీలు: 1. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ & సోషల్ మీడియా స్పెషలిస్ట్, 2. కంప్యూటర్ ఆపరేటర్ (ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్), 3. వ్యక్తిగత సర్వర్. దరఖాస్తులు పంపవలసిన మొబైల్ నెంబర్: 9618322244 కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా మీ దరఖాస్తులు పంపవలసినదిగా కోరుతున్నది.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు 50సం॥పైబడి 10th పాస్ అయినవారు కావలెను. ✆ 81210 09396.

విజయవాడ ఇంట్లో వుంటూ వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడివయస్సు కలిగిన బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన ఆడ వంట మనిషి కావలెను. ✆ 91004 27894.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు సూపర్ వైజర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 70753 38338.

ప్రముఖ హాల్‌మార్క్ సెంటర్ మంగళగిరి నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ చదివిన వారు కావలెను. Cont: 86887 61183.

ప్రముఖ బీడీ కంపెనీ, బీడీలు-మార్కెటింగ్ చేయుటకు అన్నిమండల కేంద్రాలలో మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం: 15000+5000 (పెట్రోల్ అలవెన్స్). ✆ 7013621199.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

FACULTY/ TEACHERS

Naveena High School, Guntur require qualified Teachers for Maths & Science, English & Social Combinations and Lady P.E.T. 93923 58368.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gvsprojectspvtltd.com ✆ 79950 50571.

పల్నాడు జిల్లా తాళ్లపల్లె గ్రామం మాచర్ల దగ్గరలో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. Exp. 3 సం॥ జీతం: 35,000/-. Contact: 8688010673.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

నరసరావుపేట

•నరసరావుపేట •వినుకొండ •చిలకలూరిపేట

450 మందితో బందోబస్తు: అదనపు ఎస్పీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: తొలి ఏకాదశి తిరునాళ్ల సందర్భంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అదనపు ఎస్పీ సంతోష్ అన్నారు. పోలీసులకు వసతి ఏర్పాటు చేసిన చోట ఆ కన్వెన్షన్ వద్ద ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్లలో పటిష్ఠ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. 450 మంది విధుల్లో ఉంటారని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. తనతో పాటు డీఎస్పీ, 22 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు విధులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో సీఐలు శోభన్ బాబు, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని బరంపేటలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రిళ్లు వీధుల్లోకి రాలేకపోతున్నాం. పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు హడలిపోతున్నారు. - **శ్రీనివాసరావు**
✔ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **సురేష్, వార్డు కార్యదర్శి - న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

? పట్టణంలో కేబీ రోడ్డు నుంచి మార్కెట్ వైపు వెళ్లే మార్గంలో గడియార స్తంభం వద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **శ్రీనివాసరావు**
✔ ఆ ప్రాంతంలో గుంతలు పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. - **అన్వర్, పురపాలక సంఘం ఏఈ - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


కమిటీ నేతలకు విరాళం అందిస్తున్న దాత

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పులుపుల వారి వీధిలో శ్రీవీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీనృసింహ స్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. పట్టణానికి చెందిన బంగారు నగల వ్యాపారి దద్దాల వెంకటేశ్వరరావు, పుష్పలత దంపతులు రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీకి శనివారం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ నేతలు వనమా కృష్ణ, వనమా సాంబశివరావు, కోపూరి శివశ్రీనుబాబు, గజవల్లి మురళి విష్ణువర్ధన్‌రావు తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలపై అవగాహన

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని వి.రెడ్డిపాలెం ఆదర్శ పాఠశాలలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లీగల్ సెల్ ప్రొటెక్షన్ అధికారిణి జె.ప్రశాంతి బాల్య వివాహాలతో అనర్థాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ రవినాయక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది విజయలక్ష్మి, తేజ తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిల వసూళ్లు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్తు అధికారులు మొండి బకాయిల వసూళ్ల కార్యక్రమం శనివారం నిర్వహించారు. బకాయిదారుల నుంచి రూ.5లక్షలు వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. నరసరావుపేట గ్రామీణ ఏడీఈ భవనం వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈ గాంధీబాబు పాల్గొన్నారు.

సాగర్ కాలువలకు కొత్త రూపు

ఈపూరు, న్యూస్‌టుడే

ముళ్లపొదలతో నిండిన పెరుమాళ్లపల్లి మేజరు కాలువ కట్ట

కంప తొలగింపు తరువాత ఇలా..

అధ్వానంగా ఉన్న పంట కాల్వలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ఏళ్లుగా నిర్వహణ చేపట్టకపోవడంతో కంప చెట్లు, పూడికతో నిండిన సాగర్ కాలువలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వినుకొండ షిఫ్ట్ డివిజన్ పరిధిలోని మేజరు, మైనరు కాలువల మరమ్మతులు పూర్తయితే 95వేల ఎకరాలకు లబ్ధి చేకూరనుంది.

చివరి భూములకు నీరు.. వినుకొండ షిఫ్ట్ డివిజన్‌లో తొమ్మిది మేజరు, వాటి పరిధిలోని మైనరు కాలువలు ఏళ్లుగా నిర్వహణలేక అధ్వాన స్థితికి చేరాయి. కాలువల్లో భారీగా పూడికచేరి దిగువ భూములకు నీళ్లు అందేవి కాదు. కంపచెట్లు దట్టంగా పెరిగి, కట్టలు కోతకు గురై బలహీనంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సాగర్ కాలువల మరమ్మతులపై దృష్టి పెట్టింది. మేజరు, మైనరు కాల్వల్లో పూడిక తీత, చెట్లు తొలగించి, బలహీనంగా ఉన్న కట్టలను బలపరచాలని నిర్ణయించింది. ఈమేరకు ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు వేయించింది. తొలుత ఎస్‌ఎంటీఎం పథకం కింద 34 పనులకు రూ.1.75కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచింది. గత జనవరిలో పనులు చేపట్టి పూర్తి చేశారు. ఇపుడు ఓఅండ్‌ఎం కింద 45పనులకు రూ.2.24కోట్లు మంజూరు చేసింది. వాటిలో సగం పనులను ఇప్పటికే మొదలు పెట్టారు. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తయితే చివరి భూములకు సజావుగా సాగునీరు చేరుతుంది.

నాణ్యతలో రాజీ లేదు.. తమ పరిధిలో అదే పనులు మంజూరయ్యాయని పెరుమాళ్లపల్లి, అంగలూరు తదితర మేజరు కాల్వలపై ఇప్పటికే కంప తొలగింపు పనులు చివరి దశకు చేరుకున్నాయని వినుకొండ డీసీ అధ్యక్షుడు గడిపూడి వేణుగోపాలరావు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపడుతున్నామన్నారు.

సాగునీటి ఎద్దడి తీరుతుంది.. కాలువల్లో పూడికతీత, కంప తొలగింపు, కట్టలు బలపరచడం వంటి పనులు వేగంగా సాగుతున్నట్లు వినుకొండ ఎన్నెస్పీ షిఫ్ట్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి విడుదలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఇవి పూర్తయితే రైతులకు సాగునీటి ఎద్దడి తీరుతుందన్నారు.

బర్లీ పొగాకు రైతులు సూచనలు పాటించాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోళ్లు చేస్తున్న నేపథ్యంలో రైతులు నాణ్యత ప్రమాణాలకు లోబడి తమ పొగాకు చెక్కులను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మార్క్‌ఫెడ్ అధికారులు సూచించినట్లు ఏవో సీహెచ్.సరిత శనివారం తెలిపారు. ఏ రెలుపునకు ఆ రెలుపు విడివిడిగా బేళ్లు కట్టుకోవాలన్నారు. పై రెలుపు, కింది రెలుపు అను కలిపి తీసుకు రావద్దని, నాణ్యత ఆధారంగా ధర నిర్ణయిస్తారన్నారు. పొగాకు గ్రేడ్ ఆధారంగా హెచ్‌డీఎం (ఆర్) కిలో రూ.120, హెచ్‌డీఎం (ఎం) కిలో రూ.90, హెచ్‌డీఎం (ఎక్స్) కిలో రూ.60గా ధర నిర్ణయించామన్నారు. రైతులు మంచి పట్టలతో బేళ్లు కట్టుకుని తీసుకురావాలన్నారు.

తెదేపాకు కార్యకర్తలే బలం: కొమ్మాలపాటి


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు

వినుకొండ, ఈపూరు, వినుకొండ రూరల్, శావల్యాపురం, న్యూస్‌టుడే: ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగానే తెదేపా సంస్థాగతంగా బలంగా ఉందని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో తెదేపా సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాలను గ్రామం నుంచి జిల్లా వరకు అన్ని శాఖలు అమలు చేయాలని సూచించారు. పార్టీ కోసం పని చేసిన సీనియర్లను గౌరవించడం యువతరం బాధ్యతగా భావించాలని కోరారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి పార్టీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని దానిని నిలబెట్టుకోవాలని కోరారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పార్టీ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఈపూరు, వినుకొండ, శావల్యాపురం మండల కమిటీల ఎన్నిక నిర్వహించారు. శావల్యాపురం అధ్యక్ష స్థానానికి పోటీ నెలకొనడంతో సోమవారానికి వాయిదా వేశారు. ఈపూరు మండల అధ్యక్షుడిగా రావెళ్ల మురళి (ఈపూరు), బీసీ సెల్ అధ్యక్షుడిగా పాలగాని రామాంజనేయులు (ఇనుమెళ్ల) ఎస్సీ సెల్‌కు నంబూరి మోషే (ఊడిజర్ల) ఎస్టీ సెల్ వడితె గోపినాయక్, మైనార్టీ సెల్‌కు షేక్ సుభాని, తెలుగు మహిళ అధ్యక్షురాలిగా నర్రా రాజేశ్వరి, తెలుగు రైతు కమిటీ అధ్యక్షుడిగా గంటా ఆంజనేయులు, తెలుగు యువత కమిటీ అధ్యక్షుడిగా బచ్చనబోయిన బ్రహ్మం, ఐటీడీపీ మండల కన్వీనర్‌గా కొమ్మినేని శ్రీహరి (చిన కొండాయపాలెం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వినుకొండ మండల తెదేపా అధ్యక్షుడిగా కర్నాటి వెంకటరెడ్డి (నాగులవరం), కార్యదర్శిగా చల్లా ప్రసాద్ (అందుగులపాడు), తెలుగు యువత అధ్యక్షుడిగా ఆత్మూరి మల్లికార్జునరావు (నడిగడ్డ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శావల్యాపురం తెలుగు యువత అధ్యక్షుడిగా గోనుగుంట్ల ధనుంజయ (పొట్లూరు), బీసీ సెల్ బత్తుల రాములయ్య (శ్యామలకుంట), మైనార్టీ సెల్ దూదేకుల ప్రభుహుస్సేన్ (శావల్యాపురం), ఎస్సీ సెల్ యాకోబు (కారుమంచి), ఎస్టీ సెల్ ఇండ్ల ప్రసాద్ (కారుమంచి), తెలుగు మహిళ అధ్యక్షురాలిగా పాసగాని వెంకాయమ్మ (మంగ్గప్రపాలెం) నియమితులయ్యారు.

చంద్రబాబు నాయకత్వానికి అండగా నిలుద్దాం

గొట్టిపాడులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, నాదెండ్ల, న్యూస్‌టుడే: అయిదేళ్ల వైకాపా పాలనలో దోపిడీ తప్ప పాలకులు ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. మండలంలో గొట్టిపాడు, దండమూడి, మిట్టపాలెం, ఈవూరివారిపాలెం, నాగభైరవారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వానికి అండగా నిలిస్తేనే రాష్ట్రానికి, భావి తరాలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. దండమూడి గ్రామస్థుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం, వాగుల్లో పూడిక తీతతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి రూ.7కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. త్వరలో దండమూడి - ఈవూరివారిపాలెం మధ్య రోడ్డు నిర్మిస్తామన్నారు. నాదెండ్ల మండలం ముప్పరాజు పాలెంలో డీఎల్‌డీపీ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం

వినుకొండ, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారని అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయం, చిలకలూరిపేట ఎంపీడీవో కార్యాలయంలో బంగారు కుటుంబం ఎంపిక మార్గదర్శుల పాత్ర, ప్రభుత్వ విధి విధానాలపై ఆయా నియోజకవర్గ అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో 9848, 9800 పేద కుటుంబాలను ఇప్పటి వరకు గుర్తించారని వారిని ఆర్థికంగా పైకి తెచ్చేందుకు 15 నాటికి మార్గదర్శులను(దాతలు) గుర్తించాలని సూచించారు. వినుకొండలో మార్గదర్శులుగా శివశక్తిలీల అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి, డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లిక

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రైవేటు వైద్యశాలలు, స్కానింగ్ కేంద్రాల్లో గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినచర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రవి హెచ్చరించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ భ్రూణ హత్యలకు పాల్పడితే చట్టప్రకారం జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా రెండు వైద్యశాలల నమోదుకు సంబంధించిన దరఖాస్తులను ఆమోదించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాల గైనకాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ గిరిరాజు, ఆశా కార్యకర్తల సంఘం నేత శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF XIII ADDITIONAL DISTRICT JUDGE, NARASARAOPET
IA 687/2023 In OS 17/2022
Thota Rama Krishna and another ... Petitioners/Defendants
Sivaji Veeramma and another ... Respondents/Plaintiffs
To (R1): Sivaji Veeramma, W/o Late Srinivasa Rao, R/o, D.No: 23-582, Vellaturu Road, Opp: RTC Depot, Vinukonda.
(R2): Sivaji Hanumanthu, S/o Late Srinivasa Rao, R/o, D.No: 23-582, Vellaturu Road, Opp: RTC Depot, Vinukonda.
పై నెంబరు దావాలో ప్రతివాదులు ... Exparte Decree ని [illegible] సదరు ఆర్డర్ ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ IA 687/2023 ను 24.7.2025 వాయిదా అయి ఉన్నదని సదరు 24.7.2025న మీరు శ్రీ కోర్టు వారి ఎదుట ఉ 10.30 గం॥ హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలసినది. మీరు అట్లు హాజరుకాని యెడల మీ పరోక్ష నందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదా తేది: 24/7/2025
నరసరావుపేట ఎస్.లక్ష్మీనారాయణ, అడ్వకేట్,
తేది: 5/7/2025 నరసరావుపేట.

IN THE COURT OF XIII ADDITIONAL DISTRICT JUDGE, NARASARAOPET
IA 688/2023 In IA 334/2022 In OS 17/2022
Thota Rama Krishna and another ... Petitioners/Defendants
Sivaji Veeramma and another ... Respondents/Plaintiffs
To (R1): Sivaji Veeramma, W/o Late Srinivasa Rao, R/o, 23-582, Vellaturu Road, Opp: RTC Depot, Vinukonda.
(R2): Sivaji Hanumanthu, S/o Late Srinivasa Rao, R/o, 23-582, Vellaturu Road, Opp: RTC Depot, Vinukonda.
పై నెంబరు దావాలో ఐ.ఏ. 334/22 ... Exparte Order ని [illegible] పబ్లికేషన్ ద్వారా తెలియచేయుటకు ఆర్డర్ వేసిఉన్నారు. సదరు ఆర్డర్ ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ IA 688/2023 ను 24.7.2025 వాయిదా అయి ఉన్నదని సదరు 24.7.2025న మీరు శ్రీ కోర్టు వారి ఎదుట ఉ 10.30 గం॥ హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలసినది. మీరు అట్లు హాజరుకాని యెడల మీ పరోక్ష నందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదా తేది: 24/7/2025
నరసరావుపేట ఎస్.లక్ష్మీనారాయణ, అడ్వకేట్,
తేది: 5/7/2025 నరసరావుపేట.

పట్టుతప్పితే భవిత అంధకారం

శావల్యాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రం శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు శానంపూడి, బొందిలిపాలెం, కనమర్లపూడి తదితర గ్రామాల నుంచి విద్యార్థులు విద్యాభ్యాసానికి వస్తున్నారు. వారు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేక కిక్కిరిసిన ఆటోల్లో రాకపోకలు సాగిస్తున్నారు. దీని వల్ల విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి సరైన రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఈ వంతెనపై ప్రయాణం సురక్షితమేనా?

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలో నరగాయపాలెం నుండి వెంకుపాలెం వరకు ఇటీవల తారురోడ్డు నిర్మించారు. ఈ మార్గంలో జాలలపాలెం సమీపంలో పెరుమాళ్లపల్లి మేజరు కాలువపై ఉన్న వంతెనపై రక్షణ గోడలు లేక ప్రమాదభరితంగా ఉంది. రాత్రివేళ కొత్తవారు వస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి కాలువపై గోడను ఏర్పాటు చేయాలని ఈ మార్గంలో తిరిగే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు. దీనిపై ఎన్నెస్పీ డీఈ శ్రీదేవిని సంప్రదించగా కాలువల మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు బంగారు పతకాలు

అజీజ్

ఉషశ్రీ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్‌లో పలు విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు జేఎన్‌టీయూ కాకినాడ విశ్వవిద్యాలయం 11వ స్నాతకోత్సవంలో బంగారు పతకాలు అందుకున్నారు. నరసరావుపేట ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఉషశ్రీ (ఆటోమొబైల్), ఎంఏరెడ్డి స్మారక ఇంజినీరింగ్ అటానమస్ కళాశాల విద్యార్థి ఎస్.అజీజ్ (సైబర్ సెక్యూరిటీ) గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ నాగమల్లేశ్వరరావు, డాక్టర్ సీహెచ్ మల్లికార్జున్ తెలిపారు. ఆటోమొబైల్ విభాగంలో వరసగా ఆరోసారి ఈశ్వర్ కళాశాలకు బంగారు పతకం లభించడంతో ఛైర్మన్ షేక్ మీరావలి విద్యార్థినికి రూ.10వేల నగదు అందించి అభినందించారు. కళాశాల కార్యదర్శి కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ పాల్గొన్నారు. ఎంఏరెడ్డి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యదర్శి అట్లూరి శాంతి, విభాగాధిపతులు అజీజ్‌ను అభినందించారు.

మౌలిక వసతుల పరిశీలన

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపురంలోని తిరుమల ఆగ్రో అండ్ కాటన్ మిల్లును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎంతొ ప్రసాద్ శనివారం సందర్శించారు. కంపెనీ అనుమతులు పునరుద్ధరణకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాల నివారణకు వినియోగించే భద్రత పరమైన మౌలిక వసతులు పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి సీఎస్ డీటీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో...
I.A.No.683/2022 in O.S. No. 96/2018
గోళ్ళమూడి రత్నకుమారి ...పిటీషనర్/ వాది
Vs
మంచాల రామకృష్ణ & ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
Notice to Respondents No. 11 and 13:
R11: Guntupalli Venkata Lakshmi Ram Mohan Rao, S/o. Mallikharjuna Rao, Hindu, aged about 56 Years, R/o. Door NO. 25-277, High School Road, Chilakaluripet Town & Mandal, Palnadu District.
R13: Guntupalli Panduranga Sai, S/o. Venkata Lakshmi Rammohan Rao, Aged About 20 Years, Student, R/o. Door No. 25-277, High School Road, Chilakaluripet Town & Mandal, Palnadu District.
పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన గుంటుపల్లి రాధాకుమారి ది. 20-3-2020వ తేదీన చనిపోయినందున ఆమెకు వారసులుగా మిమ్ములను చేర్చమని ఐ.ఎ. 683/2022 నెంబరు పిటీషన్ దాఖలు చేయగా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను పై కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు ది. 18-7-2025వ తేదీన ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములను తెలియజేయవలసినదిగా, లేని యెడల పై నెంబరు ఐ.ఎ. 683/2022లో మీపై పరోక్షకముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది: 18-07-2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి, పిటీషనర్ తరుపు
అడ్వకేట్, నరసరావుపేట. సెల్: 95734 23304.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో...
I.A. No.684/2022 in O.S. No. 96/2018
గోళ్ళమూడి రత్నకుమారి ...పిటీషనర్/వాది
Vs
మంచాల రామకృష్ణ & ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
Notice to Respondents No.11 and 13:
R11: Guntupalli Venkata Lakshmi Ram Mohan Rao, S/o. Mallikharjuna Rao, Hindu, Aged About 56 Years, R/o. Door No. 25-277, High School Road, Chilakaluripet Town & Mandal, Palnadu District.
R13: Guntupalli Panduranga Sai, S/o. Venkata Lakshmi Rammohan Rao, Aged About 20 Years, Student, R/o. Door No. 25-277, High School Road, Chilakaluripet Town & Mandal, Palnadu District.
పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన గుంటుపల్లి రాధాకుమారి ది. 20-3-2020వ తేదీన చనిపోయినందున ఆమెకు వారసులుగా మిమ్ములను చేర్చమని ఐ.ఎ. 684/2022 నెంబరు పిటీషన్ దాఖలు చేయగా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను పై కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు ది. 18-7-2025వ తేదీన ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములను తెలియజేయవలసినదిగా, లేని యెడల పై నెంబరు ఐ.ఎ. 684/2022లో మీపై పరోక్షకముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది: 18-07-2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి, పిటీషనర్ తరుపు
అడ్వకేట్, నరసరావుపేట. సెల్: 95734 23304

స్వచ్ఛతపై కేంద్ర బృందం పరిశీలన

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: దేశంలో ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని దిల్లీకి చెందిన కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు కోటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్- 2025లో భాగంగా మండలంలోని వెంకుపాలెంలో పారిశుద్ధ్య నిర్వహణను కేంద్ర బృందం అకాడమీ మేనేజ్‌మెంట్ స్టడీ (ఏఎంఎస్) సభ్యులు శనివారం పరిశీలించారు. నరగాయపాలెం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఎస్ కన్సల్టెంట్ రమేష్, ఈవోపీఆర్డీ సుందర రెడ్డి, ఎంసీవో ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులకు డిమాండ్

వినుకొండ: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు డిపో గేటు వద్ద శనివారం ధర్నా చేశారు. సంఘం డిపో కమిటీ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన పీఆర్సీ కమిటీ సభ్యులను నియమించాలని కోరారు. డిపో అధ్యక్షుడు విన్సెంట్, పాపయ్య, రాంబాబు పాల్గొన్నారు.

స్నేహబంధానికి 50 ఏళ్లు

కమలారామ్ దంపతులను సన్మానిస్తున్న మిత్రులు

వినుకొండ: పది, ఇంటర్ (1973-75) కలిసి చదువుకున్న వారంతా 50 సంవత్సరాల తర్వాత ఒక చోట చేరారు. పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. మిత్రుల రాకతో ఎరువులు, పురుగు మందుల వ్యాపారుల సంఘం భవనం సందడిగా మారింది. జనవిజ్ఞాన వేదిక స్థానిక అధ్యక్షుడు కమలారామ్ చొరవ తీసుకుని మిత్రులను ఒక చోట చేర్చారు. మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ అంజిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

స్తంభాన్ని మార్చారు

ఈనాడు కథనాలకు స్పందన

వినుకొండ రూరల్: జాలలపాలెం గ్రామ చెరువు సమీపంలో రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉన్నా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో తొలగించలేదు. దీనిపై జూన్ 29న 'సమన్వయం కొరవడి.. సమస్యగా నిలబడి' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన విద్యుత్తు శాఖాధికారులు స్తంభాన్ని పక్కకు మార్చారు.

రహదారికి మరమ్మతులు

నరసరావుపేట వ్యవసాయం: గత ఏడాది సెప్టెంబరులో తుపాను ప్రభావంతో రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి వద్ద ఏడు మంగళం వాగు ఉద్ధృతికి అప్రోచ్ రోడ్డు కోతకు గురైంది. నెలల తరబడి మరమ్మతులు చేయకపోవటంతో 20 గ్రామాల ప్రజల ఇబ్బందులపై 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించింది. స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు రూ.7లక్షల వ్యయంతో మరమ్మతులు నిర్వహించి తారు వేశారు.

రాజీయే రాజమార్గం

జాతీయ లోక్‌అదాలత్‌లో 852 కేసుల పరిష్కారం

నరసరావుపేట: కక్షిదారుల సమస్యలు వింటున్న 13వ అదనపు జిల్లా న్యాయాధికారి సత్యశ్రీ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: రాజీయే రాజమార్గమని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 13వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ అన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 852 కేసులు పరిష్కారం కాగా రూ.5,49,30,445 మేర కక్షిదారులకు లబ్ధి చేకూరింది. ఆరు బెంచ్‌లు ఏర్పాటు చేసి సివిల్, క్రిమినల్, ప్రీలిటిగేషన్ తదితర కేసులు పరిష్కరించారు. న్యాయాధికారులు కె.మధుస్వామి, ఎన్.లావణ్య, ఆర్.ఆశీర్వాదంపాల్, ఎ.సలోమి, ఎం.గాయత్రి, అదాలత్ సభ్యులు, పోలీసు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

వినుకొండలో 366..

వినుకొండ: జాతీయ లోక్ అదాలత్‌లో 366 కేసులు పరిష్కరించి రూ.76 లక్షలు బాధితులకు అందించారు. కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదాలత్‌కు కక్షిదారులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి, మండల లోక్ అదాలత్ ఛైర్మన్ ఎం.మహతి కేసులను విచారించి పరిష్కరించారు.

ఎంపీ సహకారంతో డొంకరోడ్ల నిర్మాణం

వేల్పూరు(శావల్యాపురం): ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకొని డొంక రోడ్లకు మోక్షం కలిగింది. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లో పొలాలకు రోడ్లు నిర్మిస్తున్నారు. శావల్యాపురం మండలం వేల్పూరులో ఏకంగా 5 రోడ్లలో మట్టి పోయించి రోలర్‌తో చదును చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు వీలుగా వేల్పూరు నుంచి వెల్లల చెరువు రోడ్డు, అచ్చయ్యపాలెం, దేవునిమాన్యం రోడ్డు, మెట్ట పొలాల రోడ్డు, బొల్లా అయ్యన్న కుంట రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు పారా హైమావతి, తెదేపా నేత బొల్లా పేరయ్య తెలిపారు. పొలం పనులు ప్రారంభం అయ్యేలోపు అన్ని రోడ్లు పూర్తి చేసి రైతులకు అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు.

పంచామృతాభిషేకానికి ఏర్పాట్లు

శిర్డీసాయి ఆలయంలో కలశాలు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో బోసుబొమ్మ సెంటర్లోని శిర్డీసాయి మందిరంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని గర్భగుడిని శాలువాలతో శనివారం అలంకరించారు. 151 కలశాలలో పంచామృతం తెచ్చి మూలవిరాట్ వద్ద ఉంచారు. ఆదివారం స్వామికి అభిషేకం నిర్వహిస్తామని ఆలయ పూజారి శ్రీనివాసశాస్త్రి తెలిపారు.

లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం.. కొండమెట్ల వద్ద వేంచేసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం మహాలక్ష్మి, లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహించారు. శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తొలి ఏకాదశి సందర్భంగా మూడ్రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తొలి రోజు కల్యాణ క్రతువు పూర్తి చేసినట్లు కార్యక్రమ నిర్వాహకుడు మాల్యాద్రి తెలిపారు.

ఊరించి.. ఉసూరుమనిపించారు

అధ్వాన రోడ్లతో అవస్థలు

అటవీ ప్రాంతంలో గుంతలతో నిండిన మట్టి రోడ్డు

తారు లేచి కంకర తేలిన రహదారి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలో కొప్పుకొండ నుండి తండాకు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు అధ్వానంగా తయారై రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో కొప్పుకొండ, వినుకొండ వెళ్లడానికి అగచాట్లు తప్పడం లేదని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత వరకు ఉన్న తారు రోడ్డు కంకర తేలి కాలినడకన సైతం వెళ్లలేని దుస్థితి నెలకొంది. మిగిలినదంతా మట్టి రోడ్డు కావడంతో గుంతలు పడి వర్షం నీరు నిలుస్తోంది. ఈ మార్గంలో కిలోమీటరు దూరం ఉన్న అటవీ ప్రాంతం మీదుగా వెళ్లాల్సి రావడం, రెండు వైపులా చెట్లు ఉన్నందున రాత్రి వేళ భయమేస్తుందని వాపోతున్నారు. గతంలో వైకాపా నాయకులు ఆయా రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తామని ఊరించి, ఆ ఊసే మరిచారని, ఒక్క రూపాయి నిధులిచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొప్పుకొండ పంచాయతీలో ఉన్న తండాను అయిదేళ్ల క్రితం ప్రత్యేక పంచాయతీగా మార్చారని, తాను తెదేపా మద్దతుదారుగా ఉన్నందునే నాటి పాలకులు చిన్నచూపు చూశారని, కనీసం గుంతల రోడ్లకు మట్టి కూడా తోలలేదని సర్పంచి భుక్యా బికినీబాయి ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను వైద్యశాలకు తరలించాలంటే చెప్పుకోలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పందించాలని కోరారు. ఈ విషయమై పీఆర్ (పీఐయు) ఏఈ శ్రీనివాసరావును సంప్రదించగా ఆ మార్గంలో కిలోమీటరు దూరం అటవీభూమి ఉందని దానికి ప్రభుత్వం రూ.13 లక్షలు చెల్లించాల్సి ఉందని ఆ ప్రక్రియ పూర్తయితే రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కాపులను బీసీ జాబితాలో చేర్చాలి



ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న నాయకులు శౌరయ్య, బాజి

నకరికల్లు: మండలంలోని కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లోని కాపులు 2013 వరకు బీసీ జాబితాలో ఉన్నారని, వారిని తిరిగి అదే జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబును తెదేపా నాయకులు శౌరయ్య, బాజి కోరారు. వారిద్దరూ శనివారం మంగళగిరిలోని తెదేపా ప్రధాన కార్యాలయంలో సీఎంను కలిశారు. ఎన్నికల సమయంలోనూ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించనున్నట్లు వారు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో పాత శ్రీరామ్ చిట్స్ కార్యాలయం ఎదురుగా రోడ్డు పక్కనే చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. ఆ మార్గంలోని ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - స్థానికులు.

✔ రోడ్డుపై వేసిన చెత్త, వ్యర్థాలను తొలగింపజేస్తాం. ఇకపై చెత్త సేకరణ వచ్చే సిబ్బందికి వ్యర్థాలిచ్చేలా ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తాం. - విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి

పేద విద్యార్థికి చేయూత

అచ్చంపేట: తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ సమీపంలోని తండాకు చెందిన వైద్య విద్యార్థి అరవింద్‌నాయక్‌కు శనివారం స్నేహహస్తాలు స్వచ్ఛంద సంస్థ రూ.40 వేలు చెక్కును అచ్చంపేట సీఐ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థికి గత నాలుగేళ్ల నుంచి వసతి గృహం ఫీజు రూ.40 వేలు చొప్పున అందజేస్తున్నామని స్నేహహస్తాలు ప్రతినిధి కరిముల్లాబాషా పేర్కొన్నారు.

అమ్మలేం. నిల్వ ఉంచలేం

కంది రైతుకు కష్టాలెన్నో?

వీరాపురం గ్రామానికి చెందిన ఓ కౌలు రైతు సుమారు 90 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. ఎకరానికి సరాసరి 6.5 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. మార్క్‌ఫెడ్ ద్వారా 75 క్వింటాళ్లు విక్రయించారు. మరో 300 క్వింటాళ్లు బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.6200 చొప్పున విక్రయించారు. బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉండటంతో మరో వంద క్వింటాళ్లు ఇంట్లో నిల్వ ఉన్నాయి. జూలకల్లు గ్రామానికి చెందిన మరో రైతు 13 ఎకరాల్లో కంది సాగు చేశారు. 125 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. 50 క్వింటాళ్లు మార్క్‌ఫెడ్ ద్వారా విక్రయించారు. ఇంకా ఇంటిలో 75 క్వింటాళ్లు కందులు ఉన్నాయి. వాటికి కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన కంది పంటను అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు నిలుపుదల చేయడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరో నెలరోజులు ఇంట్లోనే కందులు నిల్వ ఉంచితే పురుగు వ్యాప్తి చెంది పుచ్చిపోతాయని ఆందోళన చెందుతున్నారు. గడచిన రెండేళ్ల కంది సాగు తక్కువగా ఉంది. బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.9 వేల నుంచి రూ.10 వేల దాకా కొనుగోలు చేశారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. మంచి దిగుబడి వచ్చింది. ఫలితంగా మార్కెట్లో ధర పడిపోయింది. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.7,550తో గతనెల దాకా కొనుగోలు చేశారు. బహిరంగ మార్కెట్‌లో రూ.6,200 మించి కొనడం లేదు.

ఓ ఇంట్లో నిల్వ ఉన్న కందుల బస్తాలు

పల్నాడులో సాగు ఎక్కువ

గతేడది పల్నాడు ప్రాంతంలో కంది సాగును ఎక్కువగా చేశారు. మాచర్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో 34,082.5 ఎకరాలు, పిడుగురాళ్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో 18,545 ఎకరాల్లో పంట వేశారు. ఎకరానికి 8 నుంచి 10 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా కందులు రూ.6,200తో కొనుగోలు చేస్తున్నారు. ఆ ధర గిట్టుబాటు కావడం లేదని రైతన్న చెబుతున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి, ఆదుకోవాలని కోరుతున్నారు.

పురుగు వస్తుందేమో..

కంది పంటను ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెల్లో నూర్పిడి చేశారు. అప్పటి నుంచి ఇళ్లలోనే నిల్వ ఉంచారు. ఇంకా ఎక్కువ రోజులు ఉంచితే పురుగు వ్యాప్తి చెందుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పురుగు పడితే ధర మరింత పడిపోతుందని, నష్టపోవాల్సి వస్తుందని అన్నదాతలు వాపోతున్నారు.

బీఎల్వోలకు శిక్షణ

గురజాల, న్యూస్‌టుడే: బీఎల్వోలు నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆర్డీవో మురళీకృష్ణ కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఓటు నమోదు విషయంలో అప్రమత్తంగా ఉంటూ వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. దాచేపల్లి, మాచవరం మండలాల తహసీల్దార్లు, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పెదకూరపాడు, న్యూస్‌టుడే: బెల్లంకొండ, అచ్చంపేట మండలాల బూత్ లెవెల్ అధికారులకు శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి ఉమాదేవి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

8న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి డిపో నుంచి ఈనెల 8వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు అరుణాచలానికి బయలుదేరి వెళ్తున్నట్లు డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. 9న శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూసుకుని అదేరోజు రాత్రి అరుణాచలం చేరి, దర్శనం అనంతరం 10వ తేదీ కంచికి చేరుకుంటారన్నారు. కంచిలో దర్శనం అనంతరం రాత్రికి బయలుదేరి 11వ తేదీ ఉదయం సత్తెనపల్లికి బస్సు చేరుతుందన్నారు. రానుపోను టిక్కెట్ ధర ఒక్కొక్కరికి రూ.2,500గా నిర్ణయించామన్నారు. టికెట్ బుకింగ్‌తోపాటు మరిన్ని వివరాలకు చరవాణి నంబర్లు 99592 25429, 73828 97583, 73828 96966లో సంప్రదించాలని డీఎం కోరారు.

రాజీ మార్గమే ఉత్తమం

జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ జడ్జి విజయకుమార్‌రెడ్డి

పిడుగురాళ్లలో..

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చిన్నచిన్న వివాదాల కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం ఉత్తమమని మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయకుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నాలుగు కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఉభయుల అంగీకారంపై రాజీపడదగిన కేసులను పరిష్కారమయ్యాయి. ప్రధాన సివిల్ జడ్జి తాషిద్ హుస్సేన్, ఒకటో అదనపు సివిల్ జడ్జి ప్రియదర్శిని, రెండో అదనపు సివిల్ జడ్జి సుజిత్‌కుమార్ కేసులు పరిష్కరించారు.

227 కేసుల పరిష్కారం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 227 కేసులు న్యాయమూర్తి ప్రవల్లిక పరిష్కరించినట్లు పోలీసులు తెలిపారు. రూ.1,23,47,047 కక్షిదారులకు ఇప్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, లోక్‌అదాలత్ మెంబర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల (కారంపూడి): మాచర్ల మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయస్థానాల ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహించి 247 కేసులను జడ్జి శ్రీనివాసకళ్యాణ్ పరిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, స్వచ్ఛంద సంస్థ సభ్యుడు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ వైద్యుడి మృతికి రూ.1.40 కోట్లు పరిహారం

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన యువ వైద్యుడు కృష్ణతేజ్ శ్రీధర్ మృతికి గుంటూరు జిల్లా న్యాయస్థానంలో రూ.1.40 కోట్ల నష్టపరిహారాన్ని చెల్లించేందుకు బీమా కంపెనీ అంగీకరించింది. శనివారం జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో ఈ కేసు విచారణకు వచ్చింది. పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన డాక్టర్ శ్రీధర్ ఆ ప్రాంతంలో భార్యతో కలిసి ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. గతేడాది నవంబర్ 16న పిడుగురాళ్లలో ఆయనను లారీ ఢీకొట్టడంతో మృతి చెందారు. ఈమేరకు ఆయన భార్య, పిల్లలు, తల్లి నష్టపరిహారం చెల్లించాలని లారీకి చెందిన టాటా బీమా కంపెనీపై కేసు దాఖలు చేశారు. టాటా కంపెనీ బీమా కంపెనీ అధికారులతో జిల్లా జడ్జి బి.సాయికల్యాణ చక్రవర్తి, అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ చర్చలు జరిపారు. రూ.1.40 కోట్లు చెల్లించేందుకు బీమా కంపెనీ అధికారులు అంగీకారం తెలపడంతో కేసు పరిష్కారమైంది. మరో కేసులో ఓ అధ్యాపకుడు మృతికి బీమా కంపెనీ రూ.1.10 కోట్లు చెల్లించేందుకు అంగీకరించింది.

కూటమి ప్రభుత్వంతో నవశకం

సత్తెనపల్లి: కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

మిట్టపాలెంలో తెదేపా యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

మిట్టపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో నూతన శకం ప్రారంభమైందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన అచ్చంపేట మండలం మిట్టపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలు అందజేశారు. వివరాలు యాప్‌లో నమోదు చేశారు. ఏడాదిలో రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆళ్ల ర్వారం, నేతలు వెంకటేశ్వర్లు, సాయిబాబు, కోటేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సరోజ తదితరులు పాల్గొన్నారు. ★ మండలంలోని అంబడిపూడిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెదేపా ఎస్సీ నాయకుడు దిబ్బయ్య కుమారుడు ప్రతాప్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సత్తెనపల్లి: సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. పట్టణంలోని 20వ వార్డులో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పురపాలక సంఘం సరఫరా చేస్తున్న తాగునీరు రంగుమారి వస్తున్నాయని మహిళలు చెప్పడంతో వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో 80 శాతం మేర ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు.

సీఎం సహాయనిధి.. ఆపన్నులకు పెన్నిధి: ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నులకు పెన్నిధిగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కన్నా అన్నారు. నియోజకవర్గంలోని 32 మందికి మంజూరైన రూ.31.01 లక్షల చెక్కులను శనివారం పట్టణంలోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో పంపిణీ చేశారు.

మాచర్లలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల (కారంపూడి): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మాచర్లలోని 18, 19, 20 వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, కేశవరెడ్డి, పుల్లయ్య, దుర్గారావు, నరసింహారావు, మల్లికార్జునరావు, సిద్దయ్య, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. శనివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, బీటీసీ కోఆర్డినేటర్లు, మండల, పట్టణ పార్టీ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, నియోజకవర్గ పరిశీలకులు కె.రాజశేఖరరెడ్డి, యరపతినేని నిఖిల్, బాబావలి, వినోద్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చెన్నారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం

కన్నెగండ్ల(పెదకూరపాడు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య అన్నారు. శనివారం కన్నెగండ్ల, లగడపాడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంచుతూ ఇంటింటికీ తిరిగారు. నేతలు గోపాలరావు, అప్పారావు, బాబు, చంద్రం, వెంకట్రావు, అజిముల్లా తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

మాచర్ల (కారంపూడి): స్వర్ణాంధ్రప్రదేశ్-2047 స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్లలోని కేసీపీ అతిథి గృహంలో అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళికపై నియోజకవర్గ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. పరిశ్రమల పాత్రపై పరాశక్తి, చక్రా, కేసీపీ సిబ్బందితో చర్చించారు. పీ4 విధానంలో నియోజకవర్గ వ్యాప్తంగా 13,285 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు అధికారులు వివరించారు. .

ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెస్తాం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి స్టేడియాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరసింహారెడ్డి, కమిషనర్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

సుందరయ్యకాలనీలో సమస్యలన్నీ పరిష్కరిస్తా

పిడుగురాళ్ల: సుందరయ్యకాలనీలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. శనివారం రాత్రి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీలో రోడ్లు, మురుగు కాల్వలు, తాగునీటి సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన రోడ్డు మరమ్మతులకు రూ.15 లక్షలు కేటాయించారు.

ప్రైవేటు పాఠశాల డైరెక్టర్ అదృశ్యంపై కేసు

సత్తెనపల్లి: పట్టణంలోని భవిష్య పాఠశాల డైరెక్టర్ ఇమడాబత్తిని శ్రీధర్ అదృశ్యంపై ఆయన భార్య ఉమాకల్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం 7 గంటల సమయంలో స్థానిక శరభయ్య గుప్తా పాఠశాల సమీపంలోని శిర్డీ సాయిబాబా ఆలయానికి వెళుతున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలు దేరాడని, ఆ తర్వాత కనిపించకుండా పోయినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది.

వేంకటేశ్వరస్వామికి వెండి కిరీటం బహూకరణ

గురజాల గ్రామీణ: జంగమహేశ్వరపురంలోని పల్నాటి యాదాద్రి నరసింహ స్వామి ఆలయంలోని వేంకటేశ్వర స్వామికి గురజాలకు చెందిన గుండా రవితేజ, కనిగిరి సాంబశివరావు, జూలకంటి మణికుమార్‌రెడ్డి 5 కిలోల వెండితో తయారు చేసిన కిరీటాన్ని సమర్పించారు. తొలుత అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పూజలు, యాగం నిర్వహించారు. స్వామికి కిరీటం ఏర్పాటు చేశారు.

వెండి కిరీటం అందిస్తున్న భక్తులు

చదువుతో మెరుగైన సమాజం

గురజాల, న్యూస్‌టుడే: చదువుతో మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఫేర్‌వెల్, గ్రాడ్యుయేషన్ డేలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధి లభించే కోర్సుల పట్ల విద్యార్థులు ఆకర్షితులవుతున్నారన్నారు. ఆ దిశగా కళాశాల యాజమాన్యం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కాంతారావు, తెదేపా నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీను, బొల్లయ్య, కళాశాల డైరెక్టర్లు సుబ్బారావు, చిన్నబ్బాయి, పుల్లయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీల భారంపై నిరసన

అచ్చంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు పెంచూ ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతోందని సీపీఐ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. మండల సీపీఐ కార్యదర్శి మస్తాన్, ఏడుకొండలు, శ్రీనివాసరావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

★ క్రోసూరులో సీపీఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్తు ఉపకేంద్రం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. నాయకులు దాసు, తిరుపతిరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు, సర్‌ఛార్జీల పేరుతో ప్రజలపై పెను భారం మోపిందని, స్మార్ట్ మీటర్లతో గృహస్థుల మెడకు ఉరితాళ్లు బిగిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అరసం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్ అన్నారు. పెంచిన ఛార్జీలు తగ్గించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో పెదకూరపాడు విద్యుత్ ఉపకేంద్రాన్ని ముట్టడించారు. అధికారులకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. నాయకులు శ్రీనివాసరావు, నేతలు నాగుల్‌మీరా, పానయ్య, సుధాకర్, ఏసోబు, సుధాకర్, వీరరాఘవయ్య పాల్గొన్నారు.

దాచేపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. స్మార్ట్ మీటర్లు వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు రమణా రెడ్డి, వెంకటరావు, సర్వయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా: యువకుడి మృతి

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండలంలోని అంబడిపూడిలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘనటలో యువకుడు కొమ్మువరపు ప్రతాప్(22) మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతాప్ ట్రాక్టర్ నడుపుతుండగా.. గుంతలో పడి అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టరు కిందపడి అతడు మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇద్దరికి గాయాలు

రెంటచింతల: రెంటచింతల ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. ఆంజనేయస్వామి కాలనీకి చెందిన రాజశేఖర్, నరసింహారావు ద్విచక్రవాహనంపై పాలువాయిజంక్షన్ నుంచి రెంటచింతలకు వస్తుండగా.. ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో యువకులు గాయపడగా.. మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు.

నిందితుడి అరెస్టు

అమరావతి: ఓ కేసు విచారణ నిమిత్తం గత నెల 30న మునగోడు వెళ్లిన కానిస్టేబుల్ రత్నబాబును కారుతో ఢీకొట్టేందుకు ప్రయత్నించిన నిందితుడు కొలికొండ వెంకట్రావును పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను సీఐ అచ్చయ్య శనివారం తెలియజేశారు. కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టేందుకు ప్రయత్నించగా త్రుటిలో తప్పించుకున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు వివరించారు.

ఫౌండేషన్ పాఠశాలలు ఎప్పుడో?

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు దూరంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్ని శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా నాడు..నేడు రెండోవిడతలో గత ప్రభుత్వం ఎంపిక చేసింది. జిల్లా వ్యాప్తంగా 11 కేంద్రాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా, అందులో సగానికి పైబడి సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోనే ఉన్నాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ.13.50 లక్షలు మంజూరు చేశారు. 2022లోనే పనులు ప్రారంభించినా పూర్తి కాలేదు. తల్లి దండ్రులు, ఉద్యోగుల సంయుక్త కమిటీల పర్యవేక్షణలో నిర్మాణాలు జరుగుతున్నాయి. అచ్చంపేట మండలం గ్రంథశిరి-1, అచ్చంపేట-1, బెల్లంకొండ-3, సత్తెనపల్లి మండలం నందిగామ, రాజుపాలెం మండలం వీరమ్మకాలనీ, ముప్పాళ్ల-4లో ప్రభుత్వ స్థలాల్లో భవన నిర్మాణాలు చేపట్టారు. అవన్నీ తుది దశలో పనులు ఆగిపోయాయి. అన్నిచోట్లా కిటికీలు, తలుపులు అమర్చాల్సి ఉంది. రంగులు వేయాలి. భవనాల నిర్మాణాల్ని త్వరలోనే పూర్తి చేస్తామని ఐసీడీఎస్ అధికారులు చెప్పారు.

ముప్పాళ్లలో అసంపూర్తిగా భవనం

12, 13న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలు నిర్మూలించడానికి, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. ఈనెల 12, 13 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రైతుసంఘం కార్యదర్శి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలమారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏడుకొండలు మాట్లాడారు.

ఊపిరి.. ఉక్కిరిబిక్కిరి

❑ రహదారుల పక్కనే ఇటుకల బట్టీలు
❑ పొగతో స్థానికులు, వాహనదారుల అవస్థ

నకరికల్లు, న్యూస్‌టుడే

నకరికల్లు మండలం గుండ్లపల్లి, చేజర్లలో ఇటుకల బట్టీ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. జనావాసాలు, కాలువ గట్లు, రోడ్లకు ఆనుకుని బట్టీలు నిర్వహిస్తూ ప్రజా ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు. ఇటుకలు కాల్చినప్పుడు వెలువడే పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గుండ్లపల్లితో పాటు మండలంలోని చేజర్లలో పదుల సంఖ్యలో అనధికారిక బట్టీలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందినవి అరుదుగా ఉండటం గమనార్హం. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేక మార్కెట్‌లో ఇటుకలకు భారీ గిరాకీ ఉండటంతో రాత్రింబవళ్లు తేడా లేకుండా బట్టీలు కాలుస్తున్నారు. విపరీతమైన పొగ వెలువడి పర్యావరణం దెబ్బతింటోంది.

◆ ఇటుకల తయారీలో వినియోగించే బొగ్గు, ఊక మట్టిని బట్టీల మధ్య భారీగా నిల్వ ఉంచుతున్నారు. ఇటుకలు కాల్చే సమయంలో గాలికి బూడిద రహదారుల్లో రాకపోకలు సాగించే వారి కళ్లలో పడి ప్రమాదాలకు కారణమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, పొలాల్లో తవ్విన మట్టిని అక్రమంగా తీసుకొస్తున్నారు. రహదారులు, నివాసాలకు దూరంగా వీటిని నిర్వహించాలనే నిబంధన పాటించడం లేదు. గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మిన్నకుంటున్నారు తప్ప సమస్య పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పొగలో వెళుతున్న వాహనదారులు

'సదరం' సర్వర్ సతాయింపు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సర్వర్ సతాయించడంతో సదరం వైద్య శిబిరాల స్లాట్‌ల బుకింగ్‌కు దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వచ్చే మూడు నెలల్లో సదరం శిబిరాల్లో వైద్య ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు స్లాట్ల బుకింగ్ ప్రక్రియ శనివారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఒక్కో సచివాలయం, మీ-సేవ కేంద్రానికి 30 నుంచి 40 మంది వెళ్తే ఒకటి, రెండు స్లాట్లు బుకింగ్ అయ్యాయి. మిగిలినవారు సాయంత్రం 6 గంటల వరకు వేచిచూసినా సర్వర్ పనిచేయ లేదు. సమస్య లేకుండా చూడాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
క్రోసూరు బ్రాంచి, NTR సెంటర్, మెయిన్ రోడ్డు, క్రోసూరు-522410, పల్నాడు జిల్లా, ఎ.పి. ఫోన్: 6281003914 email: bm0703@apgb.bank

Lr.No.7999/RONRT/SARFAESI/2025-26/20 Date: 05.07.2025

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)కు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం: 05-06-2025 తేదీనాటికి రూ.8,97,269.79/- (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి తనఖాగా వుంచిన దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రోసూరు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనత తీసుకోబడినది. సదరు స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయిమొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, క్రోసూరు బ్రాంచ్ వారిచే ఇ-వేలం ద్వారా ది.06-08-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు సొమ్మును ది.05-08-2025, సా॥ 5.00 గం॥ లలోపు డిపాజిట్ చేయవలెను. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు ధరావత్తు సొమ్ములను దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు) యొక్క పేరు: 1) శ్రీ తుడుము పకీరయ్య (మరణించినారు), తండ్రి: జోగయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. మరణించిన ఋణగ్రహీత తరపున చట్టబద్ధవారసులు: 1(ఎ). శ్రీమతి తుడుము జ్యోతి, భర్త: లేటు తుడుము పకీరయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. 1(బి). లేటు తుడుము పకీరయ్య యొక్క తండ్రి: శ్రీ తుడుము జోగయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. 1(సి). లేటు తుడుము పకీరయ్య యొక్క తల్లి: శ్రీమతి తుడుము గురుపాదమ్మ, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. హామీదారు/లు, సహ-పూచీదారులు: 2) శ్రీ నెల్లూరి వెంకటరావు, తండ్రి: లక్ష్మయ్య, R/o. డి.నెం. 2-102, రైస్‌మిల్ దగ్గర, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. తనఖాదారు/లు: 1) శ్రీ తుడుము పకీరయ్య (మరణించినారు), తండ్రి: జోగయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. మరణించిన ఋణగ్రహీత తరపున చట్టబద్ధవారసులు: 1(ఎ). శ్రీమతి తుడుము జ్యోతి, భర్త: లేటు తుడుము పకీరయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. 1(బి). లేటు తుడుము పకీరయ్య యొక్క తండ్రి: శ్రీ తుడుము జోగయ్య, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. 1(సి). లేటు తుడుము పకీరయ్య యొక్క తల్లి: శ్రీమతి తుడుము గురుపాదమ్మ, R/o. MPUP స్కూల్ దగ్గర, ఆర్‌సియమ్ చర్చి రోడ్డు, పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా.

ఇ-వేలం తేది మరియు సమయం : 06-08-2025, ఉ॥ 11-00 గం॥ల నుండి

ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, క్రోసూరు బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 77031100000469, IFSC CODE: UBIN0CG7703 కు RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.05-08-2025, సా॥ 5.00 గం॥లలోపు చెల్లించవలెను.

ఆస్తి యొక్క వివరములు
ఆస్తి వివరములు: ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము. లొకేషన్: పెదపాలెం గ్రామము, అచ్చంపేట మండలం, పల్నాడు జిల్లా. సర్వే నెం.: డి.నెం.115/1, డోర్ నెం.5-17, అసెస్‌మెంట్ నెం.817. విస్తీర్ణము: 96.8 చ॥గ॥. యజమాని పేరు: శ్రీ తుడుము పకీరయ్య. హద్దులు: తూర్పు: బజారు-17'00"; దక్షిణం: తుడుము ప్రవీణ్‌కుమార్‌కు చెందిన ఇల్లు-51'06"; పడమర: తుడుము బాబురావు కు చెందిన ఇల్లు-17'00"; ఉత్తరం: తుడుము మరియదాసుకు చెందిన ఇల్లు-51'06".

రిజర్వుధర: రూ.11,10,000/-, ధరావత్తు: రూ.1,11,000/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.10,000/-

బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం వెబ్‌సైట్: https://bankauctions.in మరియు https://apgb.bank/auctions ను సందర్శించాలని సూచించడమైనది. అధీకృత అధికారికి తెలిసినంత మేరకు ఈ ఆస్తిపై ఏవిధమైన బకాయిలు లేవు. పూర్తి మరియు సరియైన సమాచారం కొరకు అధీకృత అధికారిని సంప్రదించగలరు. వేలము వేయు స్థిరాస్తిని 02-08-2025 తేదీన తనిఖీ చేసుకోవచ్చును. మరింత సమాచారం కొరకు మొబైల్ నెం. 9100910460, మెయిల్ ఐడి: bm0703@apgb.bank ను సంప్రదించవచ్చు.

ప్రదేశం: క్రోసూరు; తేది: 05-07-2025 సం/- ఛీఫ్ మేనేజర్ కమ్ అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(c) eenadu

ఈనాడు ప్రతిభ
♦ https://pratibha.eenadu.net ♦ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్



✸ పునరుద్ధరించిన జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ) అధిపతిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ తన జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్ నిర్మించింది.) **జ:** అలోక్ జోషీ (RAW మాజీ అధిపతి)

✸ ఏ ప్రమాదకరమైన పురుగుమందును ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల నిషేధించడంపై భారత్

మాదిరి ప్రశ్నలు

వ్యతిరేకత వ్యక్తం చేసింది? (ఇటీవల జెనీవాలో జరిగిన బీఆర్ఎస్ (బాసెల్, రోట్టర్ డామ్, స్టాక్‌హోమ్) కన్వెన్షన్ల సమావేశాల్లో ఈ పురుగు మందును నిషేధించాలని అనేక దేశాలు వాదించాయి.) **జ:** క్లోర్‌పైరిఫోస్

✸ కేర్ ఎడ్జ్ రేటింగ్స్ స్టేట్ ర్యాంకింగ్ 2025లో ఏ మూడు రాష్ట్రాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో

మరింత సమాచారం

నిలిచాయి? **జ:** మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక

✸ అటవీ సంరక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా ఏ రాష్ట్రం ఏఐ ఆధారిత రియల్-టైమ్ ఫారెస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది? **జ:** మధ్యప్రదేశ్

✸ ఏ రోజు నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోవడానికి ఆధార్ ఆధారిత ఓటీపీని తప్పనిసరి చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది? **జ:** 2025, జులై 15

మాక్ కౌన్సెలింగ్ 2025 ఈఏపీసెట్ నీట్

జన స్థిరీకరణకు జాతీయ వ్యూహాలు!

దేశ జనాభా పరిమాణం, కూర్పును ప్రభావితం చేయడానికి అమలుచేసే ప్రభుత్వ చర్యలే జాతీయ జనాభా విధానాలు. జనాభా సవాళ్లను పరిష్కరించడం, సంతానోత్పత్తి, మరణాలు, వలసలు మొదలైన అంశాలను నియంత్రిస్తూ స్థిరమైన అభివృద్ధిని సాధించడమే వీటి లక్ష్యం. ప్రస్తుతం భారత్‌లో అనేక ఆర్థిక, సామాజిక సమస్యలకు అత్యధిక జనాభానే మూల కారణంగా, అతిపెద్ద సమస్యగా మారింది. అయితే దేశ జనాభా అదుపు కోసం స్వాతంత్ర్యానికి ముందు నుంచే చర్యలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్థిరీకరణే ధ్యేయంగా రెండు జనాభా విధానాలు రూపొందాయి. జనాభాను అభిలషణీయ జాతీయ సంపదగా మార్చేందుకు జరిగిన ఈ ప్రయత్నాలు, వాటిలోని ముఖ్యాంశాలు, చేపట్టిన కార్యక్రమాలు, ఉద్దేశాల గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. దీనికి సంబంధించి నీతిఆయోగ్ తీసుకుంటున్న చర్యలు, దేశంలో సంతానోత్పత్తి రేటులో మార్పుల ప్రభావాలను అర్థం చేసుకోవాలి.

భారతదేశంలో జనాభా విధానాలు
(జనాభా స్థిరీకరణలో ప్రణాళికలు-నీతిఆయోగ్ పాత్ర)

ఆర్థికాభివృద్ధిలో జనాభా, మానవ వనరులకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. మానవులు ఉత్పత్తి చేయడంతోపాటు దాన్ని వినియోగించుకుంటారు. భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా విస్ఫోట దశలో ఉన్నాయి. అందుకే జనాభా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

జనాభా పెరుగుదల నియంత్రణ: జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, జనాభాను స్థిరీకరించడం, ఆరోగ్య సంరక్షణను పెంచడం, తల్లీ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం.

కుటుంబ నియంత్రణ: గర్భ నిరోధక పద్ధతులను ప్రోత్సహించడం, కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించడం.

సామాజిక, ఆర్థిక అభివృద్ధి: విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

భారతదేశ జనాభా విధానాల పరిణామం, పంచవర్ష ప్రణాళికలు: స్వాతంత్ర్యానికి ముందే భారతదేశంలో పెరుగుతున్న జనాభా సమస్యకు పరిష్కారాలను రూపొందించే ప్రయత్నాలు జరిగాయి.

రాధాకమల్ ముఖర్జీ కమిటీ (1940): 1921 తర్వాత వేగంగా పెరుగుతున్న జనాభాను అరికట్టడానికి, పరిష్కారాలను సూచించేందుకు 1940లో సామాజిక శాస్త్రవేత్త రాధాకమల్ ముఖర్జీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక కమిటీని నియమించింది. అది జనాభా పెరుగుదల రేటును తగ్గించడానికి స్వీయనియంత్రణ, చౌకైన, సురక్షితమైన జనన నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించాలని సిఫార్సు చేసింది.

◆ 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే జనాభా నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ విషయంలో ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ నిలిచింది. ఈ కార్యక్రమం కుటుంబ నియంత్రణ కోసం సహజ పరికరాల వాడకాన్ని నొక్కి చెప్పింది. ◆ 2వ ప్రణాళికలో విద్య, పరిశోధన దిశగా అభివృద్ధి జరిగింది. క్లినికల్ విధానాన్ని ప్రోత్సహించింది. ◆ 3వ ప్రణాళికలో 1965లో పురుషులు, స్త్రీలు ఇద్దరికీ స్టెరిలైజేషన్ (సంతానరహిత క్రియ) పద్ధతి ప్రవేశపెట్టారు. కుటుంబ నియంత్రణ విభాగం అనే స్వతంత్ర విభాగం ఏర్పాటైంది. ◆ 4వ ప్రణాళికలో అన్ని రకాల జనన నియంత్రణ (సంప్రదాయ + ఆధునిక) పద్ధతులను ప్రోత్సహించారు. ◆ 5వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని 1976, ఏప్రిల్ 1న ప్రకటించారు. ◆ 6, 7, 8వ ప్రణాళికల్లో దీర్ఘకాలిక జనాభా లక్ష్యాలను నిర్ణయించడం ద్వారా జనాభా నియంత్రణ ప్రయత్నాలు జరిగాయి. ◆ జనతా ప్రభుత్వ కాలంలో కుటుంబ నియంత్రణ శాఖను కుటుంబ సంక్షేమ శాఖగా మార్చారు. ◆ 9వ ప్రణాళికలో జాతీయ జనాభా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన ముసాయిదా ఆధారంగా 2000, ఫిబ్రవరిలో కొత్త జాతీయ జనాభా విధానం రూపొందింది. ◆ 10వ ప్రణాళికలో పేర్కొన్న విస్తృత అభివృద్ధి ఎజెండాలో భాగంగా అనేక కీలక జనాభా సంబంధిత లక్ష్యాలపై దృష్టి పెట్టింది. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం, మాతా, శిశు ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడం మొదలైనవి. 2001-2011 మధ్య దశాబ్ది జనాభా పెరుగుదల రేటును 16.2%కు తగ్గించడం ఈ ప్రణాళిక లక్ష్యం. ◆ 11వ పంచవర్ష ప్రణాళిక జనాభా, ఆరోగ్యానికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాల్లో సామాజికవృద్ధిపై దృష్టి సారించింది. సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా మాతా శిశు మరణాల రేటును తగ్గించడం, పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరిచే ప్రయత్నం చేసింది. ◆ 12వ ప్రణాళిక జనాభా స్థిరీకరణ ప్రయత్నాలను విస్తృత సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యాల్లోకి అనుసంధానించడంపై దృష్టి పెట్టింది.

> **“జనాభా పెరుగుదలను నియంత్రించడం, ఆరోగ్య సంరక్షణ పరిస్థితులను మెరుగుపరచడం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడమే దేశంలో జనాభా విధానాల ప్రధాన లక్ష్యం.”**

భారతదేశంలో జనాభా విధానాలు

మొదటి జనాభా విధానం: 1976, ఏప్రిల్ 1న ప్రవేశపెట్టారు. జనాభా, సంతానోత్పత్తిని నియంత్రించడం దీని లక్ష్యం. జనాభా పెరుగుదలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి సమగ్ర ప్రయత్నం.

ముఖ్యాంశాలు:

కుటుంబ నియంత్రణపై దృష్టి: జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, ముఖ్యంగా స్టెరిలైజేషన్‌పై దృష్టి పెట్టింది.

చట్టబద్ధ వివాహ వయసు పెంపు: బాలికల చట్టబద్ధమైన వివాహ వయసు 18 ఏళ్లకు, బాలుర వివాహ వయసు 21 ఏళ్లకు పెంచడం దీని లక్ష్యం.

స్త్రీ విద్యను ప్రోత్సహించడం: అన్ని రాష్ట్రాల్లో మహిళల విద్యాస్థాయి పెంపొందించే చర్యలు తీసుకున్నారు.

ద్రవ్య ప్రోత్సాహకాలు: స్టెరిలైజేషన్ చేయించుకున్న వ్యక్తులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం: రాష్ట్రాలకు కేంద్ర సహాయ పరిమాణాన్ని నిర్ణయించడంలో జనాభాను ఒక ప్రమాణంగా చేశారు.

ప్రచారాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రాచుర్యానికి వివిధ రకాల మాధ్యమాలను ఉపయోగించారు.

జనాభా విద్య: అధికారిక విద్యావ్యవస్థలో జనాభా విద్యను ప్రవేశపెట్టారు.

జాతీయ జనాభా విధానం-2000

ఇది కేంద్ర ప్రభుత్వ రెండో జనాభా విధానం. 2000, ఫిబ్రవరి 15న ప్రకటించారు. వివిధ సామాజిక జనాభా లక్ష్యాల ద్వారా 2045 నాటికి జనాభా పెరుగుదలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తాత్కాలిక లక్ష్యం: జనన నియంత్రణ పరికరాలను సులభంగా సరఫరా చేయడాన్ని ఇందులో చేర్చారు. అంతేకాకుండా ఆరోగ్య రక్షణ చట్టాన్ని అభివృద్ధి చేయడం, ఆరోగ్య కార్యక్రమాల నియామకాలను పొందుపరిచారు.

మధ్యకాలిక లక్ష్యం: 2010 నాటికి మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్)ను 2.1 భర్తీ స్థాయికి తగ్గించడం.

దీర్ఘకాలిక లక్ష్యం: 2045 నాటికి జనాభా స్థిరీకరణ లక్ష్యాన్ని సాధించడం.

జనాభా విధానం ముఖ్య లక్షణాలు: ★ పునరుత్పత్తి ఆరోగ్య సేవల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను సాధించడానికి స్వచ్ఛంద, సమాచారంతో కూడిన ఎంపికలను బలోపేతం చేయడం. ★ 14 ఏళ్ల వయసు వరకు పాఠశాల విద్య ఉచితంగా, నిర్బంధంగా అమలుచేయడం. బాలబాలికల డ్రాపౌట్ రేటును తగ్గించడం. ★ దేశంలో శిశుమరణాల రేటును ప్రతి 1000 సజీవ జననాలకు 30 కంటే తక్కువ చేయడం. ★ ప్రసూతి మరణాల రేటు (ఎం.ఎం.ఆర్.)ను లక్ష జననాలకు 100 కంటే తక్కువ చేయడం. ★ టీకా ద్వారా నివారించగలిగిన వ్యాధుల నుంచి పిల్లలందరికీ సార్వత్రిక రోగ నిరోధక శక్తి సాధించడం. ★ బాలికల్లో 20 సంవత్సరాలపైనే వివాహాన్ని ప్రోత్సహించాలని సూచించడం. ★ 80% సంస్థాగత ప్రసవాలు, 100% శిక్షణ పొందిన వ్యక్తుల ద్వారా ప్రసవాలు జరిగేలా చూడటం. ★ విస్తృతశ్రేణి ఎంపికల్లో సంతానోత్పత్తి నియంత్రణ, గర్భనిరోధకం కోసం సమాచారం/కౌన్సెలింగ్, సేవలను సార్వత్రికంగా అందుబాటులోకి తీసుకురావడం. ★ పునరుత్పత్తి, శిశు ఆరోగ్య సేవల్లో భారతీయ వైద్య వ్యవస్థ (ఆయుష్)ను సమగ్రపరచడం. ★ నియోజకవర్గాల పునర్విభజన మరో 25 ఏళ్ల (2026) వరకు 1971 సెన్సస్ ప్రాతిపదికన కొనసాగేలా చేయడం.

జనాభా నియంత్రణలో నీతిఆయోగ్ పాత్ర: భారతదేశంలో విధానపర మేధో సంస్థ అయిన నీతి ఆయోగ్ కుటుంబ నియంత్రణ, సంబంధిత సామాజిక నిర్ణయాధికారాలకు వ్యూహాలు, సిఫార్సులను అభివృద్ధి చేయడం ద్వారా జనాభా స్థిరీకరణ ప్రయత్నాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

రచయిత: వమరవల్లి రమణయ్య

అనురాగం.. కారాదు ప్రమాదం

నరసరావుపేట వ్యవసాయం, గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పెంపుడు జంతువులంటే చాలా మందికి ప్రాణం. వాటిని కన్న పిల్లలతో సమానంగా కంటికి రెప్పలా చూసుకుంటారు. అవి కూడా యజమాని పట్ల విశ్వాసంతో ఉంటాయి. జంతువులు, పక్షుల పెంపకంలో కొన్ని జాగ్రత్తలు అవసరమని పశువైద్యులు సూచిస్తున్నారు. వాటి నుంచి మనుష్యులకు కొన్ని వ్యాధులు సంక్రమిస్తుండటమే దీనికి కారణం. మనుష్యుల నుంచి జంతువులకు, జంతువుల నుంచి మనుష్యులకు బ్యాక్టీరియా లేదా పరాన్నజీవుల ద్వారా వివిధ వ్యాధులు వ్యాప్తి చెందడాన్ని జునోసిస్ అంటారు. ప్రాణాంతక వ్యాధులు ఎక్కువగా జంతువులు, పక్షుల నుంచి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో వీటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధకశాఖ అధికారులు తెలిపారు.

సంక్రమించే వ్యాధులు ఇలా..: పల్నాడు జిల్లాలో పెంపుడు కుక్కలు, పిల్లులు, వీధికుక్కలు సుమారు 16 వేల వరకు ఉన్నాయి. పెంపుడు పక్షులు, జంతువుల నుంచి మనుష్యులకు సుమారు 250 రకాల వ్యాధులు సంక్రమిస్తాయి. వీటిలో క్షయ, మెదడువాపు వ్యాధి, బర్డ్‌ఫ్లూ, స్వైన్‌ఫ్లూ, ఎబోలా, రేబిస్, ఆంత్రాక్స్, బ్రుసెల్లోసిస్ వంటివి ప్రధానమైనవి. ఆయా వ్యాధుల బారిన పడి మరణించే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. దీంతో మన చుట్టూ తిరిగే కుక్కలు, పిల్లులు ఇతర జంతువులకు తప్పకుండా యాంటీరేబిస్ టీకాలు వేయించాలని వైద్యులు సూచిస్తున్నారు.

పెంపుడు కుక్కకు యాంటీరేబిస్ టీకా వేయిస్తున్న యజమాని

పెద్ద ఎత్తున పంపిణీ: పెంపుడు జంతువుల నుంచి వ్యాధులు సంక్రమించకుండా వాటికి యాంటీరేబిస్ టీకాలు వేస్తారు. వాటిలో ఉండే వైరస్ మనుష్యుల్లోకి రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా వివరిస్తారు. ఇందుకోసమే ప్రత్యేకంగా ఏటా జులై 6న జునోసిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అన్ని పశుసంవర్ధక శాఖ వైద్యశాలల్లో పెద్ద ఎత్తున టీకాల పంపిణీ చేపట్టనున్నారు.

టీకా తప్పనిసరి..: జులై 6న జునోసిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు యాంటీరేబిస్ టీకాలు వేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 18వేల యాంటీరేబిస్ టీకాలు అందుబాటులో ఉంచాం. మన ఇంట్లో తిరిగే కుక్క కరిచినా రేబిస్ వచ్చే ప్రమాదం ఉంది. దీని నివారణకు పెంపుడు జంతువులు ఉన్న వాళ్లు తప్పకుండా టీకాలు వేయించాలి. అప్పుడే జంతువుల నుంచి మనుష్యులకు వ్యాధులు సంక్రమించవు.

– డాక్టర్ రామారావు, పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

రామలింగేశ్వరుడి దర్శనానికి వేళాయె

వినుకొండ, న్యూస్‌టుడే

తెల్లవారుజాము నుంచే పూజలు

తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద కొండపై అఖండ జ్యోతి వెలిగించేందుకు సర్వం సిద్ధం చేశారు. సుమారు 500 కిలోల ఆవు నెయ్యి ఇందుకు వినియోగిస్తారు. తమిళనాడులోని అరుణాచలం తరహాలో 2022 నుంచి తొలి ఏకాదశి పర్వదినాన వినుకొండపై జ్యోతి ప్రజ్వలన నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు పండితుల మంత్రాల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో పాల్గొనాలని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు.

కొండపైన ఆలయం వద్ద క్యూలైన్ల ఏర్పాటు

ఉచిత ప్రసాదం: కొండపై రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేకువజామున 4గంటల నుంచి భక్తులను అనుమతిస్తారు. ఇందుకు అవసరమైన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సుమారు 30-40వేల మంది భక్తులు వస్తారని దేవాదాయశాఖ అధికారులు అంచనా వేసి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉచితంగా ప్రసాదం అందజేయనున్నారు. కొండపైన సమాచారం తెలియజేసే సైన్‌బోర్డులతో పాటు మైకులు తాగునీరు, సంచార మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కొండపై, ఘాట్ రోడ్డులో విద్యుత్తు దీపాలు అమర్చారు.

వీధులకు అలంకరణ

పట్టణంలో వీధి లైట్ల స్తంభాలను అలంకరించి సెంట్రల్ డివైడర్‌కు రంగులు వేశారు. కొండకు వెళ్లే వెల్లటూరు మార్గంలో రహదారికి ఇరువైపులా శుభ్రం చేశారు. కొండపైన, దారిలో విద్యుత్తు బల్బుల తోరణాలు కట్టారు. ఎన్నెస్పీ కాలనీలో ప్రభలు, జూనియర్ కళాశాల మైదానంలో భజనలు, కోలాటాలు, నాటకాల ప్రదర్శనలకు అనుమతించారు. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని దేవాదాయశాఖ కార్యనిర్వాహక అధికారి సుధాకరరెడ్డి, పండగ ఇన్‌ఛార్జి హనుమంతరావు తెలిపారు.

ప్రైవేటు వాహనాల నిలిపివేత

వినుకొండ రూరల్: కొండపైకి ప్రైవేటు వాహనాలకు అనుమతులు లేవని ప్రతి ఒక్కరు ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్లాలని పట్టణ సీఐ శోభన్‌బాబు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఘాట్ రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు, కొండపై రద్దీ, పార్కింగ్ సమస్యలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణ, ఇతర గ్రామాల నుంచి ద్విచక్ర, ప్రైవేటు వాహనాల ద్వారా కొండ వద్దకు వచ్చిన వారు అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలను నిలపాలని సూచించారు. భక్తులకు సరిపడా బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సైతం బస్సులోనే వెళ్తారని పేర్కొన్నారు. నడిచి వెళ్లే వారికి ఎలాంటి ఆటంకాలు ఉండవని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పొగాకు రైతుకు నష్టం కలగనీయం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు పండించిన రైతులు నష్టపోకుండా పండుటాకును కూడా కొనుగోలు చేసేలా చూస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వారు శనివారం పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. పొగాకు నాణ్యతను బట్టి కిలో రూ.12, రూ.9 చొప్పున కొనుగోలు చేస్తున్నారని, పండుటాకును కొనకుండా తిరస్కరిస్తున్నారని దీంతో తీవ్రంగా నష్టపోతామని రైతులు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన వారు అక్కడ నుంచి వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, కమిషనర్ ఢిల్లీరావుతో మాట్లాడారు. పండుటాకు క్వింటాలు రూ.5వేలకు కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

నరసరావుపేట సెంట్రల్: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి అన్నారు. మండలంలో కోటప్పకొండలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందించే అన్ని పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. స్త్రీ ఉన్నతి బ్యాంక్ లింకేజ్ గురించి వివరించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి బ్యాంకులను సంప్రదించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ జరగనున్న నేపథ్యంలో గ్రామ, మండల సమాఖ్యలు ఆడిట్ పుస్తకాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ రాజా ప్రతాప్, డీపీఎంలు చిన్న శ్రీనివాస్, హెచ్ఆర్‌డీపీఎం రాంబాబు, శ్రీనివాసులు, నరసింహారావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 214.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

పంచాయతీల పురోగతిపై శిక్షణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 28 మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ పురోగతి సూచిక 2.0పై స్థానిక కలెక్టరేట్‌లో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు డీపీవో నాగేశ్వర్‌నాయక్ తెలిపారు. బాపట్ల ఈటీసీ నుంచి వచ్చిన రామకృష్ణ, నాగానంద్, డివిజన్ స్థాయి సమన్వయకర్త ఎస్.కె.అహ్మద్‌బీ పంచాయతీల పురోగతిపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీల్లో చేపట్టే వివిధ రకాల పనులను నూతన విధానంలో ఏ విధంగా చేపట్టాలో శిక్షణలో వివరించినట్లు డీపీవో తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

హాలియా, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన నల్గొండ జిల్లా హాలియా మండలం కొత్తపల్లి వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సాయిప్రశాంత్ కథనం ప్రకారం... తిరుమలగిరిసాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన పాశం లక్ష్మీకాంత్‌రెడ్డి ఇంట్లో అన్నప్రాసన కార్యక్రమానికి ఆయన స్నేహితుడు గురజాలకు చెందిన మోరం నాగేశ్వరరావు, భార్య లక్ష్మీపార్వతి, కుమారుడు అభిరామ్(2) వచ్చారు. కార్యక్రమం పూర్తి కాగానే ద్విచక్ర వాహనంపై ముగ్గురు బయలుదేరారు. మార్గమధ్యలో కొత్తపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై కారు ఢీకొట్టింది. దీంతో ముగ్గురు రోడ్డుపై పడి తీవ్రగాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. పోలీసులు చేరుకుని 108 వాహనంలో నాగార్జునసాగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ముగ్గురి పరిస్థితి విషమం

కల్యాణ వేంకటేశ్వరుడికి హైకోర్టు న్యాయమూర్తి పూజలు

హోమంలో పాల్గొన్న జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో బొప్పూడి కొండపై వేంచేసియున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి తిరునాళ్ల పురస్కరించుకుని శనివారం నిర్వహించిన శ్రీలక్ష్మీవేంకటేశ్వర సుదర్శన మహాయజ్ఞ హోమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా వారికి ఆలయ ఈవో, అర్చకులు స్వాగతం పలికారు. హోమం అనంతరం వారు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు న్యాయమూర్తి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (A Government of India Undertaking) Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008 ఎపి, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 28.07.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 28.07.2025, మ॥ 02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.07.2025, సా॥ 4.00 గం॥ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలానాలోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 25.07.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
సాతులూరు బ్రాంచ్ M/s శ్రీ సుజిత ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రయిటర్: శ్రీరాములు కొనన	రూ. 41.73 లక్షలు	ఆస్తి నెం.1: నాదెండ్ల మండలం, సంకురాత్రిపాడు, వార్డు నెం. 4, సంకురాత్రిపాడు గ్రామం, డోర్ నెం. 398, డోర్ నెం. 3-66/ఎ నందు 144 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ & గోడలు లేకుండా ఓపెన్ హాల్ 1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాసపు భవనం శ్రీ కొనన శ్రీరాములు గారికి చెందినది హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.00 లక్షలు	రూ. 2.10 లక్షలు

2. నాదెండ్ల మండలం, సంకురాత్రిపాడు, వార్డు నెం. 4, సంకురాత్రిపాడు గ్రామం, డోర్ నెం. 398, డోర్ నెం. 3-66/ఎ నందు 147 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ & గోడలు లేకుండా ఓపెన్ హాల్ 1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాసపు భవనం శ్రీ కొనన శ్రీరాములు గారికి చెందినది. హద్దులు డీడ్ ప్రకారం.

ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.07.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com / support.ebkray@procure247.com

తేది: 05.07.2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మలేరియాకు ముకుతాడు

గంబూషియా చేపలు విడిచిపెడుతున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో మలేరియా, డెంగీ జ్వరాలు విజృంభించకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ, మలేరియా నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో దోమల నియంత్రణ యంత్రాంగం కదిలింది. ప్రస్తుతం చెరువులు, గుంతల్లో దోమ లార్వా నియంత్రణకు డీఎంహెచ్‌వో భాస్కరరావు ఆధ్వర్యంలో గంబూషియా చేపలను విడుదల చేశారు.

178 చెరువుల్లో చేప పిల్లలు

మలేరియా నివారణకు జిల్లాలో ఇప్పటికే 915 గ్రామాల్లో ద్రావణం పిచికారీ చేశారు. ప్రస్తుతం రెండో విడత జరుగుతోంది. వసతి గృహాలు, ఇళ్లలోనూ కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం జిల్లాలోని 178 చెరువుల్లో గంబూషియా చేపలను వదులుతున్నారు. లార్వా దశలోనే దోమలను నియంత్రించవచ్చని డీఎంహెచ్‌వో తెలిపారు. జిల్లా ఆరోగ్య ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు, ఏఎంవో సూర్యనారాయణ, కన్సల్టెంట్ రామచంద్ర, పర్యవేక్షకులు జయగౌడ్, సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

33 వేల బంగారు కుటుంబాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజాన్ని రూపొందించేందుకు ప్రభుత్వం పీ-4 కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఎంపీడీవోలు, పురపాలికల కమిషనర్లు, జిల్లా అధికారులతో శనివారం దూరదృశ్యశ్రవణ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 2.60 లక్షల మంది పేదలు ఉన్నారని, వారిలో 42 వేల మంది నిరుపేదలను గుర్తించామన్నారు. 33 వేల బంగారు కుటుంబాలు ఎంపిక చేశామన్నారు. వారికి సంబంధించిన సర్వే పూర్తి చేసి అవసరాలను 'మార్గదర్శి' సహకారంతో తీర్చాలన్నారు. జేసీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. సర్వే తూతూమంత్రంగా సాగితే చర్యలు తప్పవన్నారు. జేసీ శోభిక, సబ్‌కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో హేమలత, ఎస్‌డీసీ ధర్మచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

1,787 పాఠశాలల్లో సమావేశం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఈనెల 10న జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 1,787 విద్యాసంస్థల్లో సమావేశాలు ఉంటాయన్నారు. పచ్చదనంపై ఆసక్తి ఉన్న పిల్లలను గుర్తించి మొక్కలు అందజేయాలన్నారు. తల్లిదండ్రుల సమావేశం పర్యవేక్షణకు ప్రభుత్వోద్యోగులను నియమించారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం తెలిపాయి. గతేడాది ఉపాధ్యాయులే విజయవంతంగా నిర్వహించారని ఏపీటీఎఫ్ నాయకుడు బాలకృష్ణ అన్నారు. విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లగా స్పందించారు. ఉద్యోగి పర్యవేక్షించరని, కార్యక్రమంలో ఫొటోలు, వీడియోలు తీసి డాక్యుమెంట్ తయారు చేస్తారని చెప్పారు.

1.80 లక్షల ఎకరాలకు నీరు

పార్వతీపురం: పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే తోటపల్లి జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్‌కు ఆదివారం జలాలు విడుదల చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు మంత్రి జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందని తోటపల్లి ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఉల్లిభద్ర వద్దనున్న కుడి ప్రధాన కాలువ నుంచి నీరు విడుదల చేయనున్నారు.

అమ్మా.. నువ్వు క్షేమమా!

ఆదివారం ప్రత్యేకం

కుటుంబ బాధ్యతలతో ఒత్తిడికి గురవుతున్న వనితలు

● విజయనగరానికి చెందిన 45 ఏళ్ల రాజేశ్వరికి ముగ్గురు పిల్లలు. భర్త ప్రైవేటు ఉద్యోగి. ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆమెలో క్యాన్సర్ లక్షణాలు బయటపడ్డాయి. ఎప్పుడు జ్వరం వచ్చినా.. అలసటగా అనిపించినా దగ్గర్లో ఔషధ దుకాణానికి వెళ్లి మందులు తెచ్చుకునేవారు. ఆసుపత్రికి వెళ్దామని కుటుంబ సభ్యులన్నా ఇంట్లో పనులెవరు చేస్తారనేవారు.

● విజయనగరం జిల్లా కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో 40 ఏళ్ల మహిళ జూనియర్ అసిస్టెంటుగా పనిచేసేవారు. విధి నిర్వహణలో కళ్లు తిరిగి పడిపోతే సహోద్యోగులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రక్తపోటు, మధుమేహం తీవ్రంగా ఉన్నాయని, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వైద్యులు తెలిపారు. కుటుంబ బాధ్యతలతో ఆసుపత్రికి వెళ్లే సమయం ఎక్కడుందని ఆమె వాపోయారు.

విజయనగరం జిల్లా కేంద్రంలోని మహారాజా సర్వజన ఆసుపత్రికి వచ్చే ఓపీతోపాటు ప్రధాన ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదవుతున్న ఓపీని పరిశీలిస్తే రోజుకు 250 నుంచి 270 వరకు మహిళలు క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం, మానసిక ఒత్తిడి, ఎముకల సంబంధిత వ్యాధులతో వైద్యుల్ని సంప్రదిస్తున్నారు. 40 ఏళ్ల తర్వాత హార్మోన్ల మార్పుల ప్రభావంతో సమస్యలు ఎక్కువవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు.

న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

ఇంట్లో ఏ కష్టం వచ్చినా అందరికీ ధైర్యం చెప్పేది అమ్మ. అన్నీ సమకూర్చే ఆమె మంచం పడితే ఆ ఇంట్లో వెలుగులుండవు. ప్రస్తుతం అలాంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. చాలామంది మహిళలు ఇటు ఇంటిని చక్కదిద్దుతూ.. అటు ఉద్యోగ బాధ్యతలు మోస్తూ తెలియకుండానే ఒత్తిడికి గురవుతున్నారు. అనారోగ్యం వచ్చినా సమయానికి చికిత్స చేయించుకోక వ్యాధుల బారిన పడుతున్నారు. అందుకే అతివల ఆరోగ్యం విషయంలో కుటుంబీకులు శ్రద్ధ చూపాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ఒత్తిడి-మానసిక రుగ్మత

బాధ్యతలు, హార్మోన్ల మార్పులతో వనితలు ఎక్కువ ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అది రోగాలకు దారి తీస్తోంది. వీటిని తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్య కేసులు 58 ఉండగా.. అందులో 20 మంది మహిళలే.

◆ తాజా కూరగాయలు, ఆకుకూరలతో పాటు డ్రైఫ్రూట్స్, పండ్లు తీసుకోవాలి. ◆ తక్కువ కొవ్వుతో కూడిన ఆహారం తినాలి. ◆ ప్రతిరోజూ వ్యాయామం/కనీసం నడక అవసరం ◆ అధిక నీరు తాగాలి ◆ ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

- జి.మురళీకృష్ణ, జనరల్ ఫిజీషియన్

ఉమ్మడి జిల్లాలో అనారోగ్యం కారణంగా ఆసుపత్రులను ఆశ్రయించిన మహిళల సంఖ్య(2022 ఏప్రిల్ నుంచి నేటి వరకు) పరిశీలిస్తే..

అంశం	కేసుల సంఖ్య
రక్తపోటు	53,718
మధుమేహం	24,659
రొమ్ము క్యాన్సర్	1,802
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్	1,785
మానసిక ఒత్తిడి-రుగ్మత	2,140
మూత్ర నాళాల ఇన్‌ఫెక్షన్	3,170
గర్భధారణ సమస్యలు	629

ఎరువు కోసం యాతన

యూరియా కోసం రైతు ఇక్కట్లు ఇవి. సాలూరు మండలం శివరాంపురంలో శనివారం తెల్లవారుజామునుంచే వర్షంలో గొడుగులు వేసుకుని మరీ నిరీక్షించారు. మండల పరిధిలో గ్రామాలకు సమీపంలోని వ్యవసాయ కేంద్రాల వద్ద ఎరువులు లభించడం లేదు. శివరాంపురం పీఏసీఎస్‌కు యూరియా వచ్చిందని తెలుసుకున్న అన్నదాత ఇలా క్యూ కట్టారు. ఒక్క రోజే 667 బస్తాలు పంపిణీ చేసినట్లు సిబ్బంది చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

వైభవంగా మారు రథయాత్ర

యాత్రలో కోలాటం చేస్తున్న మహిళలు, దేవతామూర్తుల ఊరేగింపు (అంతరచిత్రం)

జై జగన్నాథ్ నినాదంతో వీరఘట్టం ప్రధాన రహదారి శనివారం మార్మోగింది. గుండిచా మందిరం నుంచి ప్రధాన ఆలయం వరకు జగన్నాథ మారు రథయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు కోలాట నృత్యంతో అలరించారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

లోక్ అదాలత్‌లో 1,882 కేసుల పరిష్కారం

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,882 కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. విజయనగరంలో 641, పార్వతీపురంలో 119, బొబ్బిలిలో 69, సాలూరులో 229, శృంగవరపుకోటలో 47, గజపతినగరంలో 348, చీపురుపల్లిలో 73, కొత్తవలసలో 342, కురుపాంలో 14 కేసులు రాజీ అయ్యాయని తెలిపారు. ఎక్కువగా బీమా సంబంధించినవి పరిష్కారమయ్యాయన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు బి.అప్పలస్వామి, ఎన్.పద్మావతి, కె.నాగమణి, న్యాయసేవా సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బెలగాం, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదికని జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి ఎస్.దామోదరరావు పేర్కొన్నారు. జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ప్రీ లిటిగేషన్ కేసులో ఆస్తి వివాదంలో తల్లిపై కుమార్తె వేయగా.. తల్లిద్వారా ఆమెకు 6 ఎకరాల భూమి ఇప్పించినట్లు న్యాయమూర్తి తెలిపారు. అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేటు సౌమ్యజోస్ఫిన్, అదనపు పీపీ కె.చంద్రకుమార్, బార్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు, కక్షిదారులు పాల్గొన్నారు.

కచ్చితమైన సమాచారంతో నేరాల నియంత్రణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: నేర నియంత్రణలో స్పెషల్ బ్రాంచి సేవలు కీలకమని, క్షేత్రస్థాయిలో కచ్చితమైన సమాచారం వచ్చేలా వనరులు అభివృద్ధి చేసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. శనివారం వారితో సమావేశమయ్యారు. సమాచార సేకరణలో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎస్బీ సీఐలు రంగనాథం, రమేష్, ఎస్సైలు దినకర్, రాజు, శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

విజయనగరం క్రీడా విభాగం, గ్రామీణం, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కజకిస్థాన్‌లో నాలుగు రోజులుగా జరుగుతున్న ఆసియన్ యూత్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో విజయనగరం మండలం కోరుకొండ గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవాని సత్తా చాటింది. స్నాచ్ 69 కిలోలు, క్లీన్-జర్క్ 90 కిలోల విభాగాల్లో బంగారు పతకాలు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు నీలంశెట్టి లక్ష్మి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెల్లాన లక్ష్మి, చల్లా రాము తదితరులు క్రీడాకారిణిని అభినందించారు. భవాని తండ్రి రెడ్డి ఆదినారాయణ తాపీ మేస్త్రి. ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు కాగా.. ఇళ్లు విక్రయించి మొదటి అమ్మాయికి పెళ్లి చేశారు. ఆయన వెనుకడుగు వేయకుండా రెండో కుమార్తె భవానిని పట్టుదలతో వెయిట్ లిఫ్టింగ్‌లో తర్ఫీదు ఇప్పించారు. కష్టానికి ఫలితం దక్కిందని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సాధించిన పతకాలతో భవాని

5 గంటలపాటు అవస్థ

● లారీ బోల్తాపడి నిలిచిన వాహనాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని పారాది వద్ద శనివారం తెల్లవారుజామున రామభద్రపురం వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో పక్కకు ఒరిగి, బోల్తా పడింది. దీన్ని తప్పించబోయిన మరో భారీ వాహనం రహదారి పక్కన కూరుకుపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోయాయి. అయిదు గంటల పాటు చోదకులు నరకయాతన పడ్డారు. కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటు విశాఖ వైపు వెళ్తున్న లారీ, బస్సులు, ఇటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వెళ్లే భారీ వాహనాలు నిలిచిపోయాయి. సీఐ సతీష్‌కుమార్ రెండు క్రేన్లు తెప్పించి అతి కష్టం మీద లారీలను బయటకు తీయించారు. శుక్రవారం ఉదయం కూడా బొగ్గు లారీ పారాది సమీపంలో బోల్తాపడింది.

మెట్టవలస వద్ద బారులుతీరిన వాహనాలు

నైపుణ్యం పెంపుతో స్వయం ఉపాధి

గరివిడి, న్యూస్‌టుడే: మహిళా రైతులు నైపుణ్యాలను పెంచుకుని స్వయం ఆధారిత జీవనోపాధులతో ఆర్థికాభివృద్ధి బాటలు వేసుకోవాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్)కి చెందిన జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (నార్మ్) డైరెక్టర్ గోపాల్‌లాల్ అన్నారు. జిల్లాలో ఎస్సీ మహిళా రైతుల ఆర్థికాభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకంపై ఐసీఏఆర్, తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పశువైద్య కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించాయి. శనివారం ముగింపు కార్యక్రమంలో గోపాల్‌లాల్ మాట్లాడారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. చిన్నజీవాల పెంపకం యూనిట్లను లాభసాటిగా మలచుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళా రైతు స్వయం ఉపాధి పొందేందుకు రెండు మగగొర్రె పిల్లలు చొప్పున పంపిణీ చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను, శిక్షణ ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ శిరీష, పశుసంవర్ధక శాఖ ఏడీ సుబ్రమణ్యం, ఎల్ఎఫ్‌సీ విభాగాధిపతి డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నార్మ్ డైరెక్టర్ గోపాల్‌లాల్

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

మెంటాడలోని ఓ దుకాణంలో పకోడి చేస్తున్న మంత్రి సంధ్యారాణి

మెంటాడ, న్యూస్‌టుడే: గడిచిన అయిదేళ్లలో జరగని అభివృద్ధిని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే చేసి చూపిందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. శనివారం మెంటాడలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రగతి వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాలూరు నియోజకవర్గంలో వంద రోజుల్లో వంద రహదారులు నిర్మించినట్లు పేర్కొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రచార కార్యదర్శులు జి.అన్నవరం, జి.ముసలినాయుడు, రవిశంకర్, గౌరీశంకర్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

ఇంటింట ప్రచారంలో మంత్రి కొండపల్లి

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం పాలకొండ మండలం తుమరాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు జమచేయనున్నట్లు తెలిపారు. కొత్త పింఛన్లు, గత తెదేపా హయాంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం బకాయిల విడుదలకు సీఎం నిర్ణయించారన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, డీసీసీబీ అధ్యక్షుడు సూర్యనారాయణ, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు పాల్గొన్నారు. ● గత ప్రభుత్వ హయాంలో కాలనీ ఇళ్లు ఇచ్చారని, హైటెన్షన్ విద్యుత్తు తీగలు కారణంగా నిర్మాణాలు చేపట్టడం కుదరలేదని, తీగలు మార్చేందుకు డబ్బులు అడుగుతున్నారని లబ్ధిదారులు మంత్రికి విన్నవించారు. స్పందించిన కొండపల్లి ట్రాన్స్‌కో ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	98	166	176

WANTED FACULTY

BALAJEE POLYTECHNIC

Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

• Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
• 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

జాగ్రత్తగా ఉంటే.. జూలీతో జాలీనే..

న్యూస్‌టుడే- గరివిడి

మనిషి జీవితంలో పెంపుడు జంతువులు భాగమవుతున్నాయి. ఒకప్పుడు ఇంటి కాపలాకు పరిమితమైన కుక్కల పెంపకం ప్రస్తుతం స్టేటస్ సింబల్‌గా మారింది. కుందేళ్లు, పిల్లులు వంటివీ కూడా పలువురు పెంచుతున్నారు. అభిరుచి మంచిదైనా.. అప్రమత్తత అవసరమని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారు. జంతువుల నుంచి మనుషులకు.. మనుషుల నుంచి జంతువులకు సోకే వాటిని జూనోటిక్ వ్యాధులంటారు. నేడు **ప్రపంచ జూనోసిస్ దినోత్సవం** సందర్భంగా ఆ జాగ్రత్తలపై 'న్యూస్‌టుడే' కథనం.

జంతువులు, పశుపక్ష్యాదుల ద్వారా మనుషులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధులు సుమారు 280 వరకు గుర్తించారు. వీటిలో ప్రధానంగా రేబిస్, మెదడువాపు, రింగ్ వార్మ్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, ఎబోలా, నిఫా, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, లెప్టోస్పైరోసిస్, సాల్మోనెల్లోసిస్, లిస్టీరియోసిస్, క్షయ, అమీబియాసిస్, గజ్జి, తామర, హైడాటిడోసిస్ వంటివి ఉన్నాయి. వీటిలో అత్యంత ప్రమాదకరమైనది రేబిస్. వీధి కుక్కల నుంచి ఇది వేగంగా వ్యాప్తి చెంది ప్రాణాంతకంగా మారుతుంది.

శునకానికి టీకా వేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వైవీ రమణ

ఉచితంగా రేబిస్ టీకాలు..

జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాల్లో ఆదివారం రేబిస్ టీకాలు ఉచితంగా వేసేందుకు ఏర్పాట్లు చేశాం. పెంపకందారులంతా వినియోగించుకోవాలి. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. జూనోటిక్ వ్యాధులపై పోషకులకు అవగాహన కల్పిస్తున్నాం.

– వైవీ రమణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

జిల్లాలో ఇలా.. పెంపుడు శునకాలు: సుమారు 1.90 లక్షలు ● ఆవులు: 3,77,960 ● గేదెలు: 97,845 ● గొర్రెలు: 4,48,154 ● మేకలు: 1,56,511 ● వీటి నుంచి రక్షణకు 20 వేల టీకాలను సిద్ధం చేశారు. దినోత్సవం సందర్భంగా నేడు 119 కేంద్రాల్లో టీకాలు వేయనున్నారు.

శుభ్రతే.. భద్రత

● పెంపుడు జంతువుల నివాస స్థలాలను రోజూ డెటాల్, ఫినాయిల్ ద్రావణంతో శుభ్రం చేయాలి. ● శుభ్రమైన పాత్రల్లో వాటికి నీరు, ఆహారం అందించాలి. ● జంతువుల శరీరంపై గాయాలైన ప్రదేశాలను నేరుగా తాకకూడదు. ● రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాటికి స్నానం చేయించాలి. వాటికి సపర్యలు చేసిన వ్యక్తులు వెంటనే చేతులు శుభ్రం చేసుకుని స్నానం చేయాలి. ● షెడ్‌లలో ఉంచితే ప్రత్యేక కేజ్‌లను ఏర్పాటు చేయాలి. ● పెంపుడు జంతువులకు ఎలాంటి అనారోగ్య సమస్య తలెత్తినా.. వైద్యులను సంప్రదించాలి.

ఫ్లోరైడ్ నివారణ అందరి బాధ్యత

రాజాం, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ నివారణ కోసం గ్రామీణ నీటి సరఫరా, ఆరోగ్యశాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని ఆ విభాగం జిల్లా అధికారిణి అరుణజ్యోతి అన్నారు. రాజాం ఆదర్శనగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నీటిలోని ఫ్లోరైడ్ శాతాన్ని లెక్కించి, మోతాదుకు మించి ఉంటే తక్షణమే నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అనుమానితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశించారు. బ్లాక్ సాల్ట్ అధికంగా ఉండే జంక్ ఫుడ్స్, చిప్స్, పానీపూరి వంటివి పిల్లలు, యువత ఎక్కువ తీసుకుంటే దీని బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వైద్యాధికారి డా. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మిగుల సీట్ల భర్తీకి 7న కౌన్సెలింగ్

వేపాడ, న్యూస్‌టుడే: విజయనగరం, మన్యం జిల్లాల్లోని 13 అంబేడ్కర్ గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీకి ఈ నెల 7న నెల్లిమర్లలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సమన్వయకర్త ఎస్.రూపావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయిదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం సీట్ల భర్తీకి సంబంధించి విద్యార్థినులకు ఉదయం 9 గంటలకు, విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటి గంటకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందినవారు మాత్రమే హాజరుకావాలని కోరారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు.. నూజివీడు రూరల్: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీల ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామన్నారు. కొత్త విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎవర్నీ నమ్మొద్దు.. సమస్యలో ఇరుక్కున్నా!

● లేఖరాసి యువకుడి ఆత్మహత్య

రాజాం, న్యూస్‌టుడే: 'అమ్మా, నాన్నా, తాతయ్యా బాధపడకండి. ఎవరినీ నమ్మొద్దు. పవన్ (మృతుడి సోదరుడు).. నీవే వీరిని జాగ్రత్తగా చూసుకోవాలి. నేను ఒక సమస్యలో ఇరుక్కున్నా'. ఇదీ ఆత్మహత్యకు పాల్పడే ముందు లేఖలో ఓ యువకుడి వేదన. ఇంజినీరింగ్ చదివాడు. మంచి ఉద్యోగం సాధించడానికి ప్రయత్నిస్తున్నాడు. అంతవరకూ కుటుంబానికి ఆసరాగా నిలవడానికి ఒక ప్రైవేటు ఆర్థిక సంస్థలో చేరాడు. ఏమైందో తెలియదు. శనివారం ప్రాణం తీసుకున్నాడు. రాజాం పట్టణంలో యువకుడి ఆత్మహత్య స్థానికంగా కలకలం రేపింది. ఎస్సై వై.రవికిరణ్ చెప్పిన వివరాల ప్రకారం.. వంగర మండలం కొప్పరకు చెందిన బూరి శ్రీనివాసరావు (29) పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికంగా ఒక ఆర్థిక సంస్థలో పక్షం రోజులుగా సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూ.. తెలగా వీధిలోని అద్దె గదిలో స్నేహితుడితో కలిసి ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం స్నేహితుడు సొంతూరు వెళ్లాడు. మూడు నెలలుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న యువకుడు ఈనెల 4న ఉదయం తండ్రి నారాయణరావుకు ఫోను చేసి మళ్లీ నొప్పి తిరగబెట్టిందని చెప్పాడు. మందులు వాడితే తగ్గిపోతుందని ఆయన ధైర్యం చెప్పారు. ఇంతలోనే అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యువకుడు రాసినట్లు భావిస్తున్న లేఖను స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసరావు మృతితో కన్నవారు కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడు కడుపు నొప్పితో బాధపడుతున్నాడని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు.

శ్రీనివాసరావు (పాత చిత్రం)

ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

అయిదుగురికి తీవ్ర గాయాలు

కురుపాం గ్రామీణం, పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశాలోని పిప్పలగూడ ఘాట్ రహదారిలో శనివారం సాయంత్రం ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అయిదుగురు తీవ్రంగా గాయపడగా.. మిగతా పదిమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. గుమ్మలక్ష్మీపురం మండలం కొందుకుప్ప, మూలిగూడకు చెందిన 15 మంది రాయగడలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రకు బయలుదేరారు. పిప్పలగూడ ఘాట్ రోడ్డుకు చేరుకున్న తర్వాత ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న సుమతి, స్నేహ, జయంతి, స్రవంతి, శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో 10 మంది స్వల్పంగా గాయపడగా 108లో కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు.

తీవ్రంగా గాయపడిన స్నేహ, సుమతి

3 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని అయ్యన్నపేట సమీపంలో వాకింగ్ ట్రాక్ వద్ద శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 3 కిలోల గంజాయి, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం రాత్రి వెల్లడించారు. నగరంలోని ఎల్‌బీజీ నగర్‌కు చెందిన ఎం.కృష్ణవర్ధన్ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించి, జల్సా చేయాలనుకున్నాడు. ఒడిశా రాష్ట్రం రాయగడలో 3 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. అయ్యన్నపేట సమీపంలో వాకింగ్ ట్రాక్ వద్ద తిరుగుతుండగా.. అజ్ఞాత వ్యక్తుల నుంచి సమాచారం అందింది. రెవెన్యూ అధికారులతో పాటు ఆ ప్రాంతానికి చేరుకొని అదుపులోకి తీసుకున్నాం. విచారించగా.. నేరం అంగీకరించాడు. ఇతడిపై గతంలో పలు కేసులు ఉన్నాయని సీఐ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హౌస్‌కీపింగ్ సర్వీస్ మీ ఇంటి వద్దకు వచ్చి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హాల్, సోఫాసెట్, డస్ట్, గ్లాస్, వాటర్ ట్యాంక్ etc.,) Cell: 8520804641, 9959138591.

BUILDING CONSTRUCTION

మీ స్థలంలో విల్లా / ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. Cont : మహదేవ్ కన్‌స్ట్రక్షన్స్, VZM. Ph : 9440191106.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

HEALTH & CARE

మత్తు వ్యసనాలు నిద్రలేమి అతి ఆలోచనలు డిప్రెషన్ SEX కుటుంబ సమస్యలకు పరిష్కారం MIND POWER విజయనగరం గంటస్తంభం పక్కన 888 55555 13

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్. మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు. Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician. R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనక వైపు,VZM. FOR APPOINTMENT : 63054 71147

HOME NEEDS

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

VZM Town 2 BHK 900 Sft. Flat for sale with Carparking. Srinivasanagar, 100 ft. Ring Road. very closed to SUN School Zone. Cont: 7893100799.

3 BHK Flat N/F, 1580sft అమ్మకమునకు కలదు. @ హనుమంతవాక హైవే ప్రక్కన విశాఖపట్నం క్లియర్ టైటిల్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 9705940444.

3 BHK- 2700 Sft - 2.7 Crore - Full Wood Work - 2 Cars Parking - 100 Yds Undivided. ✆ 9849301758

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

తాళ్లవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagarలో Group Houseలో Flat అమ్మకొనకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించవలసిన నెం.6281087150.

VZM జిల్లా సింగపూర్ సిటీలో, కామేశ్వరి ప్లాజానందు థర్డ్‌ఫ్లోర్, ఫ్లాట్ నెం.402, 1100 Sq.ft. సౌత్‌ఫేసింగ్‌లో ఫ్లాట్ అమ్మకొనకు కలదు. Car పార్కింగ్‌తో ✆ 7013473619.

VZM జిల్లా రైల్వే స్టేషన్ ఎదురుగా గల వసంత విహార్‌లో V.V.ఆర్కేడ్ నందు, ఈస్ట్ ఫేసింగ్, 1100 Sq.ft. ఫస్ట్‌ఫ్లోర్, Flat No.201 అమ్మకొనకు కలదు. కార్ పార్కింగ్ కలదు. సెం॥ 7013473619, 7993302878.

HOUSE FOR SALE

2BHK Individual House for Sale at KVR Estates, Sarika 200 Sq.yards ready to occupy. Cont: 9346295125.

విజయనగరం రింగ్ రోడ్ ముంతాజ్ హోటల్ వెనుక 2వ లైన్‌లో 260 Sq.Yలో 2 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 8008286565.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

New & Excellent Duplex house for sale. East, South 2 roads corner in 267 Sq. Yards at VZM. KVR Estates near Ramanarayanam (VZM-Gotlam) serious buyers only. Cont : 9849798010, 9010190173.

LAND FOR SALE

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

భూమి అమ్మకం. ఆనందపురం జంక్షన్ నుండి 1 కిమీ॥ దూరంలో సైట్లు 300 చ॥గ॥లు, 450 చ॥గ॥లు హైవే ఫేసింగ్ రెసిడెన్షియల్ / కమర్షియల్ ఆనందపురం నుండి పెందుర్తి హైవే తక్కువ ధరలో... 98661 22948

PLOT FOR SALE

Commercial Plots at Ranastalam @ 5500/- Per Sq.Yd., 60 Sq.Yds. 99 Thousand. Reg. & Remaining Balance in 6 Months. Cont.: 9100926640.

విజయనగరం ఫూల్‌బాగ్ సాయినగర్ కాలనీలో 100 Sqy (15x60) మరియు YSR నగర్ వద్ద సప్తగిరి కాలనీలో 66 Sqy. (18x33) ఇళ్ల స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 8919058186.

VZM, జమ్మునారాయణపురం, విశాఖ బ్యాంకు కాలనీలో ఉడా 300 చ॥గ॥ (45x60) N/F 40 అ॥ రోడ్డు కలిగిన స్థలం అమ్మకం. ✆ 9959975015, 7287873699.

ఆఫర్.. ఆఫర్.. చెల్లూరు హైవేకి అతి దగ్గరలో VMRDA లే అవుట్ నందు Open Plot అమ్మకానికి కలవు. C.C. రోడ్లు మొ॥ సదుపాయాలతో స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోను. ✆ 8142619849.

300 Sq.Yds. Site at Sy. No. 222 Lakshmi Narasimhanagar Layout, (Panchayati) Istakameswari Temple Rd., Sarika Vill., VZM. ✆ 9849636969.

800 Sq.Yds. (400+400) (E/S/W 33 Ft Roads) 300 Mts to Ramnarayan Temple & Bhasyam School, 1 KM to New Green Field Raipur Highway. Ph: 9966633166.

Kothavalasa to S.Kota Road Abiding Commercial Site for Sale. Total Extent 1016 Sq.Yds. 46x198 Land Conversion done. 7075386469.

Well Developed VMRDA, RERA Approved Gated Villa Plots near Bhongapuram Airport, Ayinada Junction, Kothavalasa. Direct Company Sale. 7995199520.

300 Sq.Yds, North Facing. 4 KM from NH-16. Kothavalasa Village, Bheemunipatnam (MD). PH: - 98499 77159

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554.

232 Sq.yds Open plot for sale at Maruthingar phasa II, KL Puram, Vizayanagarm Dist., Contact No: 8978383310

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

VZM టౌన్ పాల్‌నగర్ 6th లైన్‌లో 300 చ॥గ॥ నార్త్ ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీ. ✆ 8341628249.

విజయనగరం, రామవరం రోడ్, కలక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

అర్జెంట్ సేల్ రాయపూర్ హైవే చెల్లూరి జం॥ 360 గ॥ ఉడా N/F (ఉత్తర రోడ్‌పోటు) స్విమ్మింగ్ పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం మొ॥. గ॥ 1300/-. డైరెక్ట్ పార్టీ. 9059293999.

విజయనగరం గంట్యాడ మండలం లక్కీ డాం గ్రామంలో VMRDA లేఔట్ అన్ని డెవలప్‌మెంట్లు పూర్తి చేసి ఉన్నాము రాయపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేకి చెల్లూరు గొట్లాం రింగ్ రోడ్డుకి మధ్యలో గల లక్కీ డాం జంక్షన్ కమర్షియల్‌గా అన్ని సదుపాయాలతో ఉంటుంది. రాయపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే కారణంగా విజయనగరానికి మెయిన్ ఎంట్రీ అవుతుంది. అందువల్ల ఇక్కడ ఇన్వెస్ట్‌మెంట్ త్వరగా రెట్టింపు అవుతుంది. ఏ మార్కెటింగ్ పర్సన్ లేకుండా డైరెక్ట్ సేల్‌తో లేఅవుట్ క్లోజింగ్ ఆఫర్‌తో తక్కువ ధరతో అవకాశాన్ని కల్పిస్తున్నాం. ఫోన్ : 9347205511

బొబ్బిలి, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా దాత్రి లే-అవుట్‌లో 30x65=217 గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9948171530, 7093138203.

విజయనగరం అద్దెపల్లి వారి వీధిలో 840 గజాలు (53x142) స్థలం అమ్మకమునకు కలదు & 1250 Sft 1st floor శివాలయం వీధిలో ఆఫీసులకు అద్దెకు కలదు. సెం: 9908304888.

LEASE

విజయనగరం జిల్లా దగ్గర, చీపురుపల్లిలో మంచి రన్నింగ్ కండీషన్లో ఉన్న సా మిల్లు, ఒక ఎకరా స్థలంలో అన్ని సౌకర్యాలతో లీజుకు కలదు. ✆ 9985914225.

TO LET

2BHK with Car Parking in between Sun School and Fort City School for rent. Mobile: 9441837846 or 7013056499.

JOBS

Wanted Business Associate Leaders TATA AIA Life Insurance Company Age: 27 Y above Qly: 10th / Inter / Degree Walk in Interview ✆ 9441813850.

విజయనగరం రింగ్ రోడ్‌లో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Female) కావలెను అర్హత : డిగ్రీ & కంప్యూటర్ అనుభవం కలవారికి ప్రాధాన్యత. సెం: 9492933336.

విజయనగరంలో గల ప్రముఖ స్పా నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్లు (Male) కావలెను. Qly: Degree / MBA. (Freshers also apply) Con: 9291221394, 9666363631.

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో సెంట్రల్ & స్టేట్ వివిధ సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు జూనియర్ & సీనియర్ అసిస్టెంట్స్, DEO's, బుకింగ్ & కమర్షియల్ క్లర్క్స్, గేట్ మెన్, ట్రాక్ మెన్, అటెండర్స్, అనౌన్సర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. Q : 10th, Inter, ITI ఆల్ ట్రేడ్స్, డిప్లొమా, B.Tech ఆల్ ఎనీ డిగ్రీ PG, MBA, MCA - M/F జీ : 18K to 46K Age : 18 to 42 ✆ 9030022830.

ASTRIUM SOLAR SOLUTIONS (Solar panel installation company) Seethammadhara, Vizag Braches: Ongole, Tirupati, URGENT REQUIREMENT ❖SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives ❖TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives WhatsApp / Contact on 9381403737, 8019923737

Required 4 to 6 Yrs. Experience Civil Construction Project Manager. Billing Engineers & Site Engineers. Location: Parawada & Atchuthapuram. inarprojects@gmail.com

Wanted Fresh/ Experienced Sales Engineers (B.Sc./ B.Tech./ Diploma) for Marketing Industrial Boilers, Water Treatment Plants & Chemicals of Thermax Make. E-mail Id: am.vizag@gmail.com Ph.: 7093457605.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రియల్ ఎస్టేట్‌లో 26 సం॥ అనుభవం గల భూమాత గ్రూపులో డిప్యూటీ డైరెక్టర్స్ -2, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ -2, ప్రాపర్టీ అడ్వైజర్స్ -5, VZM, వైజాగ్ బ్రాంచిల్లో కావలెను. LIC, చిట్స్, రిటైర్డ్ పర్సన్స్ - M/F. సెం॥ 9912411477.

Ephraim Enterprises పార్వతీపురంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీంలీడర్స్, జిల్లా మేనేజర్స్‌గా కావలెను. జీతం 21వేలు నుండి 45వేలు లోపు. Cell: 9704107303, 9182830888, 9959166316.

ప్రముఖ సెల్ షోరూమ్‌లో సేల్స్ చేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. వయస్సు: 18-35 సం॥, విద్య: 10+, జీతం: 10 వేలు, రూమ్ & భోజన వసతి సదుపాయం కలదు. & కమీషన్. ఆడ పనిమనుషులు కావలెను. వయస్సు: 18+, జీతం: 10,000/- ✆ 9848380275/ 8074447933.

విశాఖలో కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు మేల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, సైట్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ✆ 7665993999.

బ్యాంక్, డాక్‌యార్డ్, ఫార్మా కంపెనీ, APEPDCL, సబ్ స్టేషన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీకి Q : 10th to Degree, ITI, Diploma, B.Tech, MBA ఆల్ బ్రాంచెస్ స్టాఫ్ కావలెను. జీ : 15K to 50K ✆ 8179806919.

వైజాగ్ నేవల్ డాక్‌యార్డ్‌కి హెల్పర్స్, ఫిట్టర్స్, ఫైర్‌మెన్, ట్రాఫిక్ గైడ్స్ (ఔట్ సోర్సింగ్ జాబ్స్) డేటా ఎంట్రీ స్టాఫ్, సూపర్‌వైజర్స్, డిప్లొమా, B.Tech స్టాఫ్ కావలెను. జీ : 10K to 40K ✆ 8179530249.

ప్రసిద్ధి గాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

MARKETING/ SALES

Wanted PRO's / marketing staff for a reputed residential school in visakhapatnam. Contact - 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు వర్కు చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9331446385.

WANTED Teachers of TELUGU, ENGLISH & SOCIAL Studies with high school Teaching Experience are Required to work at SSS School (Garividi). Salary Negotiable as per the candidate's Experience. Send Resume to ✆ 9063666325

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to gvsvizag@gmail.com/ gvsactvizag@gmail.com

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ విజయనగరం టౌన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు - 11 మంది కావలెను. జీతం: 15000/-, PF & ESI. సంప్ర: 99893 70717.

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్ కావలెను. Qlf: 10th, డిగ్రీ, హిందీ మాట్లాడాలి. జీ॥ 14 వేలు+ రూమ్+ PF+ ESI. గరివిడి, విజయనగరం జిల్లా. Ct: RSR, 77029-59468, 0891-3570630.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

కదిలిన యంత్రాంగం

ఈనాడు ఫోన్ ఇన్ స్పందన

పార్వతీపురం, పాలకొండ, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లో సమస్యలపై శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్ జరిగింది. పలువురు సమస్యలు తెలియజేయగా శనివారం కొన్నింటిని పరిష్కరించినట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

దోమల నివారణ.. మక్కువ మండలం వెంకటభైరిపురంలో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు నిలిచిపోయింది. దోమలు పెరిగాయని ఉమామహేశ్వరరావు తెలియజేయగా అధికారులు శుభ్రత పనులు చేశారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు.

గుత్తేదారుకు నోటీసులు.. సీతానగరం పీహెచ్‌సీ భవనం శిథిలమైందని ఫిర్యాదు రాగా సదరు నిర్మాణ గుత్తేదారుకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో ర.భ.శాఖ అధికారులు అందజేశారు.

రూ.10 లక్షలతో ప్రతిపాదనలు.. మక్కువ మండలం కోన గ్రామంలో కాలువలు లేకపోవడంతో మురుగు ఇళ్లలోకి చేరుతోందని ఫిర్యాదు వచ్చింది. గ్రామంలో కాలువల నిర్మాణానికి రూ.10 లక్షలతో ప్రతిపాదనలు చేసినట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు.

ఆక్రమణల తొలగింపు.. పాలకొండ పట్టణ పరిధిలో తోటపల్లి కాలువ ఆక్రమణకు గురైందని, అధ్వానంగా ఉందని కృష్ణారావు చెప్పారు. దీనికి తోడు ఈనాడులో 'వడమ విలవిల' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో డీఈఈ గనిరాజు ఆధ్వర్యంలో శనివారం పూడిక తొలగించారు. కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టగా తొలగించారు.

జల్‌జీవన్ పనులు వేగవంతం

★ వీరఘట్టం మండలం నడిమికెల్లలో జల్‌జీవన్ పనులు వేగవంతం చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. 2,280 మీటర్ల పైపులు వేయాల్సి ఉండగా 1,220 మీటర్ల వరకు వేశామన్నారు. ★ మక్కువ- అజ్జాడ రహదారిపై గోతుల పూడ్చివేతకు రూ.50 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేస్తామని అధికారులు తెలిపారు. ★ పాలకొండ మండలంలోని తంపటాపల్లిలో శుభ్రత పనులు చేపట్టారు.

శుభ్రం.. పార్వతీపురం గ్రామీణం: ఎమ్మార్‌నగరం పశువుల ఆసుపత్రి ఆవరణ పనికిరాని మొక్కలతో అధ్వానంగా ఉండేది. జూన్ 21న ఈనాడులో వార్త ప్రచురితమైంది. వైద్యాధికారి చక్రధర్ స్పందించారు. పరిసరాలు శుభ్రం చేయించారు.

ప్రభుత్వ నిర్ణయంతో పేదలకు మేలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర, చిత్రంలో అధికారులు

పార్వతీపురం, గ్రామీణం, పురపాలిక, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి అధికారులతో సమావేశమయ్యారు. ధనిక, పేద తారతమ్యం లేకుండా 2047 నాటికి అందరూ ఆర్థికంగా స్థిరపడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుధారాణి పాల్గొన్నారు.

కమిషనరు వ్యవహారశైలిపై చర్చ.. పురపాలక కమిషనరు సీహెచ్ వెంకటేశ్వర్లు వ్యవహారశైలి ఇబ్బందికరంగా ఉందని నాయకులు, కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగులకు గౌరవం ఇవ్వడం లేదని తెలియజేశారు. వాటిపై ఆధారాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తర్వాత కమిషనరు, డీఈ, పలువురు అధికారులతో విడివిడిగా విజయచంద్ర చర్చించారు.

ఒప్పందాల రద్దుకు డిమాండు

కలెక్టరేట్ ప్రాంగణం: విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.మన్మథరావు డిమాండు చేశారు. పార్వతీపురం విద్యుత్తు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అదానీ, సెకీ సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్తు ఒప్పందాలు రద్దు చేసుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం పడుతుందన్నారు.

సమ్మె నోటీసు అందజేత

బలిజిపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ఈనెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని మధ్యాహ్న భోజన నిర్వాహకులు తెలిపారు. శనివారం ఎంఈవో సింహాచలానికి సమ్మె నోటీసు అందజేశారు. మెనూ ఛార్జీలు పెంచాలని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండు చేశారు. సభ్యులు మజ్జమ్మ, నక్షత్ర, నారాయణమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

కమిషనర్‌తో ఉద్యోగుల చర్చలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అద్దె బస్సుల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కార్మికశాఖ కమిషనర్ సువర్ణతో ఆర్టీసీ అధికారులు, బస్సు యజమానులు, సంఘ నాయకులు చర్చించారు. చోదకుల డిమాండ్లపై 10 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని యజమానులు హామీ ఇచ్చారు. వారి నిర్ణయాన్ని వెల్లడించిన తర్వాతే తదుపరి కార్యాచరణ సిద్ధమవుతామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులసీరామ్ తెలిపారు. డీఎం దుర్గ, యాజమాన్య ప్రతినిధి రవీంద్ర, సంఘ నాయకులు కేవీ.చారి, మన్మథరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రసవాలే లక్ష్యం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో సురక్షిత ప్రసవాలే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు సూచించారు. శనివారం ఆ కార్యాలయంలో అధికారులతో సమావేశమై మాత, శిశు ఆరోగ్య సేవలపై సమీక్షించారు. గర్భిణులకు హెచ్‌బీ, మధుమేహం, రక్తపోటు, క్షయ, తదితర పరీక్షలు చేయాలన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా, రక్తహీనత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అధికారులు జగన్మోహనరావు, రఘు, వినోద్‌కుమార్, కౌశిక్, ఉషారాణి, లీలారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

మన్ను తింటున్నా.. మిన్నకుంటారేం?

● కనుమరుగవుతున్న సాగునీటి వనరులు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే

పట్టణంలో ఆక్రమణలకు అంతే లేకుండా పోతోంది. భూముల ధర ఎక్కువ ఉండడంతో కాలువలు, చెరువులు తదితర ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సైతం ఏమీ తెలియనట్లు ఉండటంతో ఈ దందాకు అడ్డే లేకుండా పోతోంది.

నక్కలపేట వద్ద తోటపల్లి కాలువలో ఆక్రమణ

ఆక్రమణలు ఇవీ..

● తోటపల్లి శివారు కాలువ గట్టుపై ప్రాంతీయాసుపత్రి రహదారి నుంచి వడమ గ్రామం వరకు పలువురు ఆక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీని పక్కనున్న జిరాయితీ భూములకు చెందిన వారు ఎక్కువగా ఆక్రమించుకుంటున్నారు. గతంలో అధికారులు గుర్తించినా చర్యలు తీసుకోలేదు. నక్కలపేట వద్ద కాలువలోనే నిర్మాణాలు చేపట్టారు. తాజాగా గ్రావెల్‌తో చదును చేసేశారు.

పట్టణ శివారున పోతులగెడ్డపై కాపు వీధుల నుంచి అన్నవరం కూడలి వరకు ఆక్రమించుకోవడంతో గెడ్డ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. గారమ్మ కాలనీ పరిధిలో ఏకంగా కాలువ గర్భంలోనే నిర్మాణాలు చేపడుతున్నారు.

● ప్రధాన రహదారిలో ఏలాంకూడలి నుంచి బల్లంకి కూడలి వరకు ఇరువైపులా ప్రధాన కాలువలు, పట్టణ నడిబొడ్డున పీతలవాని బందను వరద లేదు. గతంలో ఎకరా ఉండే ఈ బంద ప్రస్తుతం 10 సెంట్లు కూడా లేదు. దీని సమీపంలోని మరో బందను చెరబట్టారు. దీనికి రికార్డుల్లో ఉన్నాయని చెప్పుకోవడమే మిగిలింది. కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో పొజిషన్ ధ్రువపత్రాలు పొంది రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

● ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలోని వరద కాలువపై ఏళ్లుగా భవనాలు కడుతున్నారు. కొన్ని రోజులకు ఇది పది అడుగులు కూడా మిగిలేలా కనిపించడం లేదు.

● వెంకటరాయుడు కోనేరు గట్టుపై మూడువైపులా భవనాలు కట్టారు. ● తమ్మినాయుడు విద్యాసంస్థల వద్ద, వెంకంపేట, నాగావళి కూడలి వద్ద డీసీఎంఎస్ స్థలాలు ఆక్రమణదారుల చెరలో వెళ్లిపోయినట్లు పలువురు చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.. ఇటీవలే విధుల్లో చేరా. ప్రభుత్వ ఆస్తులు ఎక్కడ కబ్జాకు గురయ్యాయో పరిశీలిస్తాం. ఆక్రమణలపై దృష్టి సారించి, చర్యలు తీసుకుంటాం. - రాధాకృష్ణ, తహసీల్దార్

సాయం చేద్దాం.. పేదరికాన్ని పారదోలుదాం

కార్యక్రమం గురించి వివరిస్తున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పది కుటుంబాలకు మార్గదర్శినవుతానని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరులో స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ-4పై నియోజకవర్గంలోని అధికారులు, పార్టీ నేతలతో సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు ప్రతి ఒక్కరూ తోచినంత సాయం చేయాలని, పేదరికాన్ని పారదోలేందుకు కృషి చేయాలని కోరారు. మండలంలోని రెండు తొప్పుస్ 10 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్వామా పీడీ రామచంద్రరావు మాట్లాడారు. పనసవలసలో గుర్తించిన 3 కుటుంబాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏఎంసీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు పరమేశు, వేణు, చిట్టి తదితరులు పాల్గొన్నారు. ★ జియ్యమ్మవలస: పీ-4పై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలని ఎంపీడీవో కె.ధర్మారావు సూచించారు. వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులతో సమావేశమై పేద కుటుంబాలను గుర్తించాలని సూచించారు. ఈనెల 10న ఉపాధ్యాయుల సమావేశం, 8న మొక్కలు నాటే కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ★ పార్వతీపురం గ్రామీణం: మండలంలో పీ4 కార్యక్రమంలో భాగంగా అర్హులను గుర్తించాలని ఎంపీడీవో రమేష్ సూచించారు. శనివారం గృహ నిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సహాయకులతో సమావేశం నిర్వహించారు.

పాలకొండను అభివృద్ధి చేద్దాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయకృష్ణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్ శాఖల వారీగా చర్చించారు. అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.మన్మథరావు, ఎంపీపీ బి.భాను, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు అనిల్, కౌన్సిలర్ గంగునాయుడు పాల్గొన్నారు.

రోడ్లు వేయాలని అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న విప్ జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రజలు తెలియజేసే సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శనివారం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలు అందించారు. జియ్యమ్మవలస మండలం పెద మేరంగి పంచాయతీ పెద్దవలసలో 33 మందికి భూమి పట్టాలు ఇప్పించాలని కోరారు. పలు గ్రామాల్లో రహదారులు, తాగు నీటి సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. ఏఎంసీ అధ్యక్షురాలు కళావతి, ఎంపీపీ బి.సురేష్, నాయకులు భారతమ్మ, వెంకటనాయుడు, గోపాలం, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 75 కేసుల పరిష్కారం

అదాలత్ నిర్వహిస్తున్న న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు హరిప్రియ

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న 62 కేసులు పరిష్కారమయ్యాయి. మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు హరిప్రియ కేసులను పరిష్కరించారు. మరో 342 కేసుల్లో జరిమానా విధించారు. ● కురుపాం గ్రామీణం: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా కురుపాం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 14 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి సౌమ్యజోష్ఫిన్ తెలిపారు. న్యాయవాది ఎం.స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

కౌలురైతుల గుర్తింపులో జాప్యంపై అసంతృప్తి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో అన్నదాత సుఖీభవ, కౌలు రైతుల గుర్తింపు సర్వేలు వేగంగా చేపట్టాలని తహసీల్దారు సురేష్ ఆదేశించారు. శనివారం ఏడీఏ వెంకటేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల గుర్తింపు 60 శాతానికి పైగా పూర్తయిందని ఏవో అశోక్ తెలిపారు. కౌలు రైతుల గుర్తింపులో జాప్యం జరుగుతోందని, వీఆర్వోలు ఏం చేస్తున్నారని తహసీల్దారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

పసుపు, పైనాపిల్‌తో లాభాలు

రైతులకు విత్తనాలు అందిస్తున్న శాస్త్రవేత్తలు, సంఘం ప్రతినిధులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పసుపు, పైనాపిల్ పంటలతో అధిక లాభాలు పొందవచ్చని నాబార్డు డీడీఎం దినేష్‌రెడ్డి అన్నారు. శనివారం ముంగివానివలసలో దీక్ష మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అజీమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ సహకారంతో రైతులకు పసుపు, పైనాపిల్ విత్తనాలు, చిరుధాన్యాలు అందించారు. శాస్త్రవేత్తలు డా.పాత్రో, డా.ధృవ, శ్రీనివాస్, దీక్ష సీఈవో శాంతి, భీమారావు, వెంకటరావు, రాము పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణా అడ్డగింత

పాలకొండ, న్యూస్‌టుడే: వీరఘట్టం నుంచి ఒడిశాకు అక్రమంగా తరలిస్తున్న 2,200 కిలోల రేషన్ బియ్యం పాలకొండ పట్టణంలో విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. విలువ రూ.1,00,100 ఉంటుందని, వారిపై కేసు నమోదు చేశామని శ్రీకాకుళం విజిలెన్స్ ఎస్సై రామారావు చెప్పారు. లక్ష్మీనారాయణ, కన్నబాబు, శ్రీను ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.నారాయణరావు సూచించారు. శనివారం సేకుపాడు, దండుసూర, రంగుపురంలో సైబర్ నేరాలు, రహదారి భద్రత, మాదక ద్రవ్యాలు, మద్యంతో కలిగే అనర్థాల గురించి వివరించారు. శిక్షణ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రథం లాగుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర, స్థానికులు

జియ్యమ్మవలసలో దేవదేవుళ్లు

బలిజిపేటలో రథయాత్రకు వచ్చిన భక్తులు

జై జగన్నాథ్.. జైజై జగన్నాథ్

న్యూస్‌టుడే, బృందం: మారు రథయాత్ర సందర్భంగా జై జగన్నాథ్.. జైజై జగన్నాథ్ అంటూ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర విగ్రహాలను ఊరేగించారు. గ్రామాల్లో గుండిచా మందిరాల్లోని విగ్రహాలకు పూజించి ఉత్సవాలు ప్రారంభించారు. పార్వతీపురంలో ఎమ్మెల్యే విజయచంద్ర రథం లాగారు. బలిజిపేట, జియ్యమ్మవలస మండలంలోని చినమేరంగి, పార్వతీపురం మండలంలోని ఎమ్మార్‌నగరం, భామిని మండలంలోని బత్తిలిలో రథయాత్ర జరిగింది. ★ సాలూరు పట్టణంలోని కోటవీధి జగన్నాథ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘ మహిళలు 2 వేల మందికి ప్రసాద వితరణ చేశారు.

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో శుక్రవారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో..రూపాయిల్లో..) **టమాటా:** 36, **వంకాయలు:** 40, **బెండ:** 32, **బీర:** 42, **చిక్కుడు:** 36, **పచ్చిమిర్చి:** 64, **కాకర:** 34, **క్యారెట్:** 40, **బీట్‌రూట్:** 40, **ఉల్లి:** 23, **బంగాళదుంపలు:** 20, **అల్లం:** 70, **వెల్లుల్లి:** 85, **క్యాప్సికమ్:** 80, **అరటి కాయ:** 5, **ఆనప కాయ:** 12.– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

తెరపై ఈనాడు

పార్వతీపురం: శ్రీ వీరభద్ర సినిమా: కన్నప్ప, మార్గన్ ★ **టీబీఆర్:** తమ్ముడు, కుబేర ● **పాలకొండ: రామకళామందిర్-** కన్నప్ప ★ వెంకటగౌరి (స్క్రీన్1) - తమ్ముడు, (స్క్రీన్2) - కుబేర ● **సాలూరు:** **శ్రీరామ-** తమ్ముడు, **లక్ష్మి-** కుబేర, **శ్రీలక్ష్మి-** కన్నప్ప –న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పాలకొండ, సాలూరు

సీఆర్టీలుగా గిరిజనులనే నియమించాలి

పార్వతీపురం: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సీఆర్టీలుగా గిరిజనులనే నియమించాలని ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు అమర్‌నాథ్ కోరారు. ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవను కలిసి వినతిపత్రం అందజేశారు.

మధ్యాహ్న భోజనాలు తనిఖీ

సీతంపేట: విద్యార్థుల కోసం తయారు చేసే ఆహార పదార్థాలు రుచికరంగా ఉండాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. ముత్యాలు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శస్త్ర చికిత్సతో కణితి తొలగింపు

సీతంపేట: సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో శనివారం గర్భాశయ శస్త్ర చికిత్స చేసి మహిళ గర్భం నుంచి 2 కిలోల కణితి తొలగించినట్లు పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. వంగర మండలం పెద్దరాజులగుమ్మడకు చెందిన మహిళకు ప్రసూతి వైద్య నిపుణురాలు ఎ.ఉష, జనరల్ సర్జన్ ఎ.జయకృష్ణ, మత్తు వైద్యుడు జోయల్‌రత్నాకర్ చికిత్స చేశారు.

డిప్యూటీ ఎంపీడీవోగా హరిప్రసాద్

జియ్యమ్మవలస: మండల డిప్యూటీ ఎంపీడీవోగా సీహెచ్.హరిప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం జడ్పీ కార్యాలయం నుంచి ఉద్యోగోన్నతిపై వచ్చారు.

శాకంబరిగా అన్నపూర్ణ

పాలకొండ గ్రామీణం: ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా పాలకొండ కాశీ అన్నపూర్ణ ఆలయంలో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. పలు రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించి భక్తులు పూజలు చేశారు.

ప్రతిపక్షంపై కేసులు సరికాదు: బొత్స

వేదికపై ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ సత్యనారాయణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతున్నా, ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైకాపా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అధ్యక్షతన శనివారం పార్వతీపురంలో నిర్వహించారు. బొత్స మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇబ్బందులపై ప్రతిపక్షం మాట్లాడితే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు నిలదీయాలన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు మోసపోయారని ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ కె.కన్నబాబు అన్నారు. రాష్ట్రంలో లక్షల మందికి తల్లికి వందనం రాలేదన్నారు. ఎంపీ తనూజా రాణి, ఎమ్మెల్సీ పి.విక్రాంత్, మాజీ ఎంపీ మాధవి, మాజీ ఉప ముఖ్యమంత్రులు రాజన్నదొర, పుష్పశ్రీవాణి, మాజీ ఎమ్మెల్యేలు కళావతి, జోగారావు, నాయకులు, పాల్గొన్నారు.

'అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపా'

సమావేశమైన సాలూరు తెదేపా నాయకులు

సాలూరు గ్రామీణం, కురుపాం గ్రామీణం, గరుగుబిల్లి, సీతంపేట, న్యూస్‌టుడే: సాలూరు మండలంలో అభివృద్ధి పనులను వైకాపా నాయకులు అడ్డుకుంటున్నారని తెదేపా మండలాధ్యక్షుడు పరమేశు ఆరోపించారు. పెదపదం, శివరాంపురం, పారన్నవలస సర్పంచులు కోర్టుకు వెళ్లడంతో కొన్ని పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. నాయకులు త్రినాథ, శ్యామ్, భాస్కరరావు, వెంకటరమణ, తవుడు పాల్గొన్నారు. ★ కురుపాంలో తెదేపా మండల కన్వీనర్ కె.కొండయ్య, సీతంపేట మండలం పులిపుట్టిలో మండలాధ్యక్షుడు తోటముఖలింగం, గిరిజన సలహా మండలి సభ్యుడు మాలయ్య, సర్పంచి ఎస్.బాజన్న, గరుగుబిల్లిలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి వీరేష్‌చంద్రదేవ్, మండల కన్వీనరు మధుసూదనరావు, నాయకులు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి పథకాల గురించి వివరించారు.

ఆశావహ జిల్లాగా గుర్తింపు పొందిన పార్వతీపురం మన్యంకు నీతి ఆయోగ్ సంస్థ అదనపు పథక సంచాలకుడు డాక్టర్ మహేంద్రకుమార్ శనివారం వచ్చారు. కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతి వివరాలు తెలియజేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలి

కొమరాడ, న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి సూచించారు. శనివారం కొమరాడ, కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీల్లో తనిఖీలు చేపట్టారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మందులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గర్భిణుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. రక్తహీనత కేసులు రాకుండా చూడాలన్నారు.

తప్పిన పెను ముప్పు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రామాకాలనీలో శనివారం విద్యుత్తు తీగలపై చెట్టు కూలడంతో రెండు స్తంభాలు నేలకొరిగాయి. సరఫరా ఉన్నప్పటికీ ఆ సమయంలో బయట ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సరఫరా నిలిపేశారు. ఏఈ నాగేశ్వరరావు, ఎల్ఐ గోపి, కౌన్సిలర్ లక్ష్మోజీ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. గాలి, వాన లేకపోయినా చెట్టు కూలిందని, పక్కనే కూలిపోయేలా ఉన్న మరో రెండు తుమ్మ చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాహనాల సామర్థ్యాలను పరీక్షించండి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: వివిధ పాఠశాలలకు విద్యార్థులను తరలించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ కోరారు. ఆటోలు, బస్సుల సామర్థ్యాలను పరీక్షించాలని ఏఎస్పీ అంకితా సురానకు వినతి ఇచ్చారు. చోదకులు మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాల్లో చిన్నారులను తరలించడం సరికాదన్నారు. చరణ్, వికాస్, సుమన్ తదితరులు ఉన్నారు.

ఏఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గ్రామాల్లో పక్కాగా సర్వేలు

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ధర్మచంద్రారెడ్డి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో వికసిత్ భారత్- స్వర్ణాంధ్ర2047 కార్యక్రమం అమలు పటిష్ఠంగా చేపట్టాలని ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.ధర్మచంద్రారెడ్డి సూచించారు. శనివారం కురుపాంలో 5 మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేలా అన్ని రకాల సర్వేలు చేపట్టాలన్నారు. ఐసీడీఎస్ పీడీ దుర్గ, ఈఈ ఎ.మణిరాజ్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇంజినీరింగు శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ కారకాలపై పరిశీలన

కొమరాడ, న్యూస్‌టుడే: మండలంలోని గంగరేగువలసలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడానికి కారణాలు తెలుసుకునేందుకు తహసీల్దారు సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. బృంద సభ్యులు గ్రామంలో పర్యటించారు. పురుగు మందుల తయారీ పరిశ్రమ కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో వెళ్లి తనిఖీలు చేపట్టారు. రైతుల నుంచి వివరాలు సేకరించారు. కాలుష్య నియంత్రణ, వైద్యశాఖ అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తహసీల్దారు చెప్పారు.

రైతులతో చర్చిస్తున్న తహసీల్దారు సత్యనారాయణ

టీవీలు పనిచేయక కష్టాలు

ల్యాప్‌టాప్‌లో తిలకిస్తున్న అధికారులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: అన్ని మండలాల అధికారులతో శనివారం కలెక్టర్ పీ4 కార్యక్రమంపై దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో కార్యాలయంలో 2 టీవీలు ఉన్నా పని చేయకపోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, తహసీల్దారు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ల్యాప్‌టాప్‌లో కష్టాలు పడుతూ తిలకించారు. టీవీలు బాగు చేయాలని సంబంధిత అధికారులకు చెబుతామని ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు.

Biryani Ka Adda
వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు
మా ప్రియమైన కస్టమర్లందరికీ "వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు"
రుచికి, శుచికి, శుభ్రతకు, మారుపేరు మా "అప్నాదర్బార్"
APNA DARBAR
సయ్యద్ ఇబ్రహీం హుస్సేన్ (సునీల్)
సెల్: 9701787555

(c) eenadu

ఒంగోలు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో బాలికలే అధికం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలోని ఒంగోలు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో బాలికలు అధికంగా ఉన్నారు. రెండో రోజు ప్రవేశాలను రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. మొత్తం 555 మందికి కాల్ లెటర్లు పంపగా, ప్రవేశాలకు 397 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 126 మంది, బాలికలు 271 మంది ఉండడం విశేషం. కార్యక్రమాన్ని ఒంగోలు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య భాస్కర్ పటేల్, డీన్ అకడమిక్స్ రూపేశ్ కుమార్, ఏవో చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. శనివారంతో ప్రవేశాల ప్రక్రియ ముగిసిందని, ఖాళీల మేరకు రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్‌ఐటీపై అవగాహన కల్పిస్తామని వివరించారు.

ప్రవేశాలకు వచ్చిన విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న ట్రిపుల్‌ఐటీ ఉద్యోగులు

హమ్మయ్య... మార్కుల జాబితాలొచ్చాయి

ఈనాడు కథనానికి స్పందన

ఈనాడు, ఒంగోలు: డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదలై రెండేళ్లయినా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అధికారులు విద్యార్థులకు మార్కుల జాబితాలు ఇవ్వకపోవడంపై 'ఈనాడు'లో శుక్రవారం 'మార్పులేవీ.. మార్కులేవీ' శీర్షికన ప్రచురితమైన కథనంపై విశ్వవిద్యాలయం అధికారులు స్పందించారు. కళాశాలల వారీగా మార్కుల జాబితాల పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. సెమిస్టర్ల వారీగా ఫలితాలకు సంబంధించిన మార్కుల జాబితాలు ముద్రించామని, అన్ని కళాశాలలకు పంపిణీ పూర్తి చేస్తామని ఉపకులపతి ఆచార్య డీవీఆర్ మూర్తి తెలిపారు.

డిగ్రీ మార్కుల జాబితా

ప్రజల మేలు కోరి... సేవలపై తనిఖీల గురి!

▸ నెలవారీ సోదాలకు జిల్లా అధికార యంత్రాంగం శ్రీకారం

పెట్రోలు బంకుల్లో నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా... క్షేత్రస్థాయిలో కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరకులు అందుతున్నాయా.. నీటిశుద్ధి కేంద్రాలు ప్రమాణాలు పాటిస్తున్నాయా..? అనే దానిపై జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించింది. ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులు విస్తృత తనిఖీలు చేస్తూ లోటుపాట్లు ఉంటే వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు

జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, పౌరసరఫరాలు, ఆర్‌డబ్ల్యూఎస్, తూనికలు, కొలతలు, అగ్నిమాపక, పురపాలక తదితర శాఖల అధికార యంత్రాంగం ప్రతి నెల విస్తృత తనిఖీలు చేపడుతోంది. జిల్లావ్యాప్తంగా గత మూడు నెలలుగా చేపడుతున్న తనిఖీల్లో ఆయా శాఖల జిల్లా అధికారులతోపాటు జేసీ, సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు నేరుగా పాల్గొంటున్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, అల్పాహార, భోజనశాలలు, పెట్రోలు బంకులు, సినిమా థియేటర్లు, చౌక ధరల దుకాణాలు, గ్యాస్ సరఫరా సంస్థలు, నీటిశుద్ధి కేంద్రాలు. బాణసంచా గోదాంలు, రైలు మిల్లులు, ఎంఎల్ఎస్ పాయింట్లు ఇలా అన్ని చోట్లా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్కడ అమలవుతున్న నిబంధనలు, పాటిస్తున్న ప్రమాణాలు, లోటుపాట్లపై వివరాలు నమోదు చేస్తున్నారు. కేవలం తనిఖీలు చేసి వదిలేయడం కాకుండా ప్రజలకు ఎలాంటి సేవలందించాలి. ..వాస్తవానికి ఎలాంటి పరిస్థితులు అక్కడ ఉన్నాయనేది అంశాల వారీగా నమోదు చేస్తున్నారు. నిబంధనలు పాటించనివారికి ఏయే అంశాల్లో లోపాలున్నాయో గుర్తించి తాఖీదులు జారీ చేస్తున్నారు. నెలవారీగా తనిఖీలుండడంతో చౌక ధరల దుకాణాల్లో ఏరోజుకారోజు వివరాలు నమోదు చేస్తున్నారు. తనిఖీలతో ఆయా సంస్థల నిర్వాహకులు దస్త్రాలు సక్రమంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాల విషయంలో అప్రమత్తంగా ఉండటంతో ప్రజలకు సేవలు మెరుగు పడుతున్నాయని వివిధ శాఖల అధికారులు చెబుతున్నారు.

ఒంగోలు నగరంలోని ఓ పెట్రోలు బంకులో తనిఖీలు నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ, అధికారులు

జిల్లాలో చేపట్టిన తనిఖీలిలా

	ఏప్రిల్	మే	జూన్
చౌక ధరల దుకాణాలు	23	84	88
పెట్రోల్ బంకులు	30	48	47
గ్యాస్ సంస్థలు	23	31	31
ఆర్వో ప్లాంట్లు	15	27	27
సినిమా హాళ్లు	09	00	09
బాణసంచా షాప్స్	06	04	05

లోపాలు చక్కదిద్దుతాం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి వారం ప్రజా సమస్యలు తెలుసుకునే క్రమంలో నెలలో చివరి వారం ధరలు ఎలా ఉన్నాయన్నది ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఆయా సంస్థలు ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తున్నాయా.. లేదా అనేది తనిఖీలతో గుర్తిస్తున్నాం. తనిఖీలతో బెదిరించి వదిలేయడం కాకుండా సేవల్లో లోపాలను వారి ముందే నమోదు చేస్తున్నాం. దీంతో జిల్లా అంతటా అప్రమత్తం కావడంతో ప్రజలకు సేవలు మెరుగవుతున్నాయి. ప్రజలకు అందుతున్న సేవల్లో లోపాలున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేస్తే ప్రత్యేక దృష్టిసారించి వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తాం.
– రోణంకి గోపాలకృష్ణ, ఇన్‌ఛార్జి కలెక్టర్

సదరం... దివ్యాంగులకు వరం!

▸ ధ్రువపత్రాల జారీకి నాలుగు కేంద్రాలు
▸ వారంలో రెండు రోజులు కేటాయింపు

న్యూస్‌టుడే, తాళ్లూరు

సదరం ధ్రువపత్రాల కోసం ఎదురు చూస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు ధ్రువపత్రాలను జారీ చేసేందుకు అవకాశం కల్పించింది. గతంలో ఆ ప్రక్రియ నిరంతరం కొనసాగగా, గత వైకాపా ప్రభుత్వం ఆ విధానాన్ని నిలిపేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంలో ధ్రువపత్రాల జారీకి ఒక్కసారే అవకాశం కల్పించగా, అందరూ సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో దివ్యాంగుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం మూడు నెలలపాటు ధ్రువపత్రాల జారీకి వీలు కల్పించింది. ప్రతి సోమ, మంగళవారాల్లో మాత్రమే వైద్యపరీక్షలు నిర్వహించి ధ్రువపత్రాలను జారీ చేయనున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచే దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. ఈనెల 7వ తేదీ నుంచి ఆసుపత్రుల్లో దరఖాస్తుదారులకు పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలు, మీసేవా కేంద్రాల్లో స్లాట్లను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

సోమ, మంగళవారాల్లో..

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రతి మంగళవారం ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించి 30 మంది, కంటి సంబంధిత 15 మంది, వినికిడికి 30 మంది, మానసిక సంబంధిత 20 మందికి చొప్పున స్లాట్లు కేటాయించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి సోమవారం చీమకుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 30 మందికి చొప్పున ఆర్థోపెడిక్ విభాగంలో స్లాట్ల నమోదుకు అవకాశం కల్పించారు. గిద్దలూరు, యర్రగొండపాలెం ప్రాంతీయాసుపత్రుల్లో ప్రతి మంగళవారం 30 మందికి చొప్పున ఆర్థోపెడిక్ విభాగంలో స్లాట్లు కేటాయించారు. ఇందుకోసం వైద్యశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసనాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సూరిబాబు తెలిపారు.

1,971 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శనివారం 1,971 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలో 5,204 బేళ్లు రాగా 922, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలో 5,034 బేళ్లు రాగా 1,049 బేళ్లు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.150 చొప్పున పలికింది.

జాతీయ లోక్‌అదాలత్‌లో 7,389 కేసులు పరిష్కారం

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 7,389 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో బెంచ్‌లు ఏర్పాటు చేశారు. బెంచ్‌లలో సివిల్ వివాదాలు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, చెల్లని చెక్కు కేసులు, కుటుంబ సంబంధిత వివాదాలు, రోడ్డు ప్రమాద పరిహారం కేసులు, బ్యాంకుల రుణ సంబంధిత వివాదాలు, భరణం కేసులు, భూసేకరణ పరిహారం చెల్లింపు తదితర కేసులున్నాయి. వీటిలో అత్యధికంగా అద్దంకిలో 1,768, చీరాలలో 1,653, ఒంగోలులో 923, మార్కాపురంలో 851, పొదిలిలో 806, పర్చూరులో 392, దర్శిలో 354, కందుకూరులో 338, గిద్దలూరులో 254, కనిగిరిలో 50 కేసులున్నాయి. పరిష్కారమైన కేసుల్లో రూ.8 కోట్లు పరిహారం చెల్లించే విధంగా ఒప్పందాలు జరిగాయి.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి.

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఇన్‌ఛార్జి కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి మెప్మా పరిధిలోని ఆర్పీలకు 164 ట్యాబ్‌లు, డిజీ లక్ష్మిలకు వంద బయోమెట్రిక్ పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆలోచనలకు అనుగుణంగా ఆర్పీలు పనిచేయాలని సూచించారు. సీఎస్‌సీ కేంద్రాల తరహాలో సేవలందిస్తూ మరింత ఆదాయం పొందేందుకే డిజీ లక్ష్మిలకు బయోమెట్రిక్ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, మెప్మా మధ్య కుదిరిన ఒప్పందం మేరకు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని మహిళలకు ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాల నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చికిత్స అవసరమైన వారికి ఫీజులో 20 శాతం రాయితీ ఉంటుందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీహరి, ఆస్టర్ రమేష్ వైద్యశాల సీఈవో అల్లూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ, ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్, అధికారులు

నచ్చింది ఏరుకుని.. మెచ్చింది కోరుకుని!

▸ పశ్చిమ ప్రకాశంలో 550 పోస్టుల కొరత
▸ ఉపాధ్యాయ బదిలీల అనంతరం పరిస్థితి

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతో మారుమూల గ్రామాల్లో ఉపాధ్యాయుల పోస్టుల కొరత నెలకొంది. పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల, అర్థవీడు, కురిచేడు, దొనకొండ, త్రిపురాంతకం మండలాల్లో 550 ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోగా, కొత్తగా 70 పాఠశాలలు ఏకోపాధ్యాయుల జాబితాలో చేరాయి. విద్యాశాఖ ఇచ్చిన మార్గదర్శకాలతో ఖాళీలన్నీ ప్రదర్శించడంతో రాకపోకలకు అనుకూలమైన ప్రాంతాలు, విద్యార్థులు ఎక్కువ మంది ఉన్న పాఠశాలలను ఉపాధ్యాయులు ఏరి కోరుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మరోపక్క అయిదు రకాల పాఠశాలల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 350 మంది ఎస్జీటీలు ఉద్యోగోన్నతులు పొందారు. కొత్తగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించి నలుగురు ఎస్జీటీలు, హెచ్ఎం తప్పనిసరిగా ఉండేలా పోస్టులు కేటాయించడంతో ప్రాథమిక పాఠశాలల్లో కొరత నెలకొంది. త్వరలో డీఎస్సీ ద్వారా 106 ఎస్జీటీ పోస్టులు భర్తీ కానున్నా, మరో 450 మంది ఉపాధ్యాయులు అవసరమవుతారు. జిల్లాలో 36 ఏకోపాధ్యాయ ప్రభుత్వ బడులు ఉండగా, బదిలీల అనంతరం వీటి సంఖ్య 106కు చేరింది. ఇవికాక ఎయిడెడ్ కింద మరో 32 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. వీటిలో కొన్నిచోట్ల తగినంత మంది పిల్లలు ఉన్నా సరిపడా బోధకులేరు. ఒంగోలు నగరంలోని హెచ్‌సీఎం ఎయిడెడ్ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయులున్నారు. ఒంగోలు సెయింట్ జేవియర్, పెళ్లూరు, పెద్దకొత్తపల్లి, అమ్మనబ్రోలు ఇలా కొన్ని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో సమస్య నెలకొంది. ఎయిడెడ్ పాఠశాలల్లో అదనంగా ఉన్నవారిని సర్దుబాటు చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

ఒంగోలు హెచ్‌సీఎం ఎయిడెడ్ ఏకోపాధ్యాయ పాఠశాల

పండగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశాలు

ఒంగోలు కలెక్టరేట్, నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 10న మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. పండగ వాతావరణంలో జరిగేలా ప్రధానాచార్యులు, ఎంఈవోలు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ● తల్లిదండ్రుల సమావేశాలను స్ఫూర్తిమంతంగా, విద్యార్థుల భవితకు మార్గదర్శకంగా నిలిచేలా నిర్వహించాలని ఆర్‌ఐవో ఎ.సైమన్ విక్టర్ పేర్కొన్నారు. ఏకేవీకే కళాశాలలో శనివారం ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన హోలిస్టిక్ ప్రోగ్రెస్, హెల్త్ కార్డుల నమోదు తెలియజేయాలన్నారు. సమావేశంలో డీఐఈవో ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు

ముప్పా సురేష్ భార్యకు నోటీసులు

ముండ్లమూరు, ఒంగోలు నేరవిభాగం: నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో కీలక నిందితుడు ముప్పా సురేష్ భార్య ముప్పా అనితకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇటీవల నిందితులు సురేష్ మేనమామ సాంబశివరావు, వినోద్‌కుమార్, నాగరాజులను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. సురేష్ ఇంట్లోనే హత్యకు ప్రణాళిక రచించామని, ఆ సమయంలో అనిత కూడా అక్కడే ఉన్నారని తెలిపారు. దీంతో విచారణకు హాజరు కావాలని ఆమెకు నోటీసులు జారీ చేశారు.

(c) eenadu

పరిహారం.. అందనంత దూరం!

• 'అసైన్డ్' విషయంలో చిక్కుముడి • గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

రహదారి పనులు అడ్డుకుని నిరసన తెలుపుతున్న సి.ఎస్.పురం రైతులు (పాత చిత్రం)

న్యూస్‌టుడే – సి.ఎస్.పురం

బెంగళూరు - కడప - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి 544జి నిర్మాణం కోసం భూములు తీసుకుని పరిహారం ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు చురుగ్గా సాగుతుండడం... పరిహారానికి సంబంధించి అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో ఇటీవల సి.ఎస్.పురం, మర్రిపూడి మండలంలోని దుగ్గిరెడ్డిపాలెంలో పనులు అడ్డుకుని నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలని విన్నవించారు.

అన్ని చోట్లా సమస్య

జిల్లాలోని సి.ఎస్.పురం, కనిగిరి, వెలిగండ్ల, మర్రిపూడి, పొదిలి, తాళ్లూరు, చీమకుర్తి మండలాల పరిధిలో ఆరు వరుసలుగా గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు చేపడుతున్నారు. ఇందుకోసం ఆయా మండలాల్లోని రైతుల నుంచి వందల ఎకరాలు సేకరించారు. సాధారణ పొలాలకు సంబంధించి సమస్య లేకపోయినా... అసైన్‌మెంట్ భూముల విషయంలో చిక్కుముడి నెలకొంది. సి.ఎస్.పురం మండలంలోని ఏ.కొత్తపల్లి, ఉప్పలపాడు, దర్శిగుమ్మళ్లపల్లి, సి.ఎస్.పురం, ముండ్లపాడు, మునుసూరు తదితర రెవెన్యూ గ్రామాలు; కనిగిరి, మర్రిపూడి మండలాల్లోని కొందరికి పట్టేదార్ పాస్‌బుక్కులు ఉన్నాయి. వాటిని ప్రభుత్వ భూములుగా పేర్కొంటూ... సున్నా అవార్డు పాస్ చేసి, ఏడబ్ల్యూ (ఆక్రమణదారులు) అని నోటీసులు ఇవ్వడంతో సదరు రైతుల్లో ఆందోళన నెలకొంది.

సీసీఎల్ఏకు నివేదిక

ఏళ్లుగా ఆయా భూముల్లో పంటలు సాగు చేస్తున్నాము... ఆన్‌లైన్‌లో, 1-బి దస్త్రాలు, అడంగల్‌లో సైతం తమ పేర్లు నమోదై ఉన్నాయని రైతులు చెబుతున్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు, పంట నష్టపరిహారం అందుతున్నా... పరిహారం విషయానికి వచ్చేసరికి అనర్హులుగా చూపడం ఏంటన్నది వారి వాదన. ఈ విషయమై కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహసీల్దార్లను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేక పోయిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమస్యను కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా... ఈ విషయమై సీసీఎల్ఏకు కలెక్టర్ నివేదిక పంపారని, అక్కడి నుంచి వచ్చే ఉత్తర్వుల మేరకు పరిహారం చెల్లిస్తారని తెలిపారు. దస్త్రాలు సక్రమంగా ఉన్న వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే వ్యవసాయ రంగం పరిరక్షణ

మాట్లాడుతున్న అఖిల భారత కిసాన్ మహా సభ ఉపాధ్యక్షుడు, ఎంపీ అమ్రారామ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఐక్య ఉద్యమాలే ఏకైక మార్గమని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు, రాజస్థాన్ ఎంపీ అమ్రారామ్ పేర్కొన్నారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని బృందావనం కల్యాణ మండపంలో 'కార్పొరేటీకరణ-వ్యవసాయ రంగంపై ప్రభావం' అంశంపై శనివారం నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రధాని మోదీ వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ చట్టాలను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చారని ఆరోపించారు. రైల్వే, ఓడరేవులు, విమానాశ్రయాలు, పరిశ్రమలతో పాటు... స్మార్ట్ మీటర్ల పేరిట విద్యుత్తును సైతం ప్రైవేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతు సమస్యలపై పార్లమెంట్‌లో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య మాట్లాడుతూ... అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకోవాలనుకుంటున్న వ్యవసాయ ఒప్పందం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. సదస్సులో సంఘం నాయకులు కె.ప్రకాశ్‌రెడ్డి, పమిడి వెంకటరావు, చుండూరి రంగారావు, జె.జయంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య

సహకార బ్యాంకుల్లో డిజిటల్ సేవలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రైతులు, ఖాతాదారులకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు సహకార బ్యాంకుల్లో డిజిటల్ సేవలు ప్రారంభిస్తున్నట్లు పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పేర్కొన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా ఒంగోలులోని కేంద్ర కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ-ఆఫీస్ విధానాన్ని శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. పాత రికార్డులను కంప్యూటరీకరిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల సేవల్లో వేగం పెరగుతుందన్నారు. బ్యాంకు సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

750 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ నెల 8న జిల్లాలో 750 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటనున్నట్లు డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ తెలిపారు. సంబంధిత అధికారులతో డ్వామా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు 344 ఎకరాల్లో గుంతల తవ్వకం పూర్తయ్యిందని... మిగిలిన విస్తీర్ణంలోనూ ఆదివారంలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన పండ్ల మొక్కలు సిద్ధం చేసినట్లు తెలిపారు. పెరటి తోటల పెంపకం ద్వారా ఆదాయంతో పాటు... పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని వివరించారు. ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ... పండ్ల తోటల రైతులకు 90 శాతం; ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ షణ్ముఖకుమార్ అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 570 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 110, రిటైల్ లైవ్ - 132, చికెన్ విత్ స్కిన్ - 191, చికెన్ స్కిన్‌లెస్- 218

నాటికలతో ప్రజా చైతన్యం

తెనాలి: నాటికలు, నాటకాలు ప్రజా చైతన్యాన్ని పెంపొందిస్తాయని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. రోటరీ కళా పరిషత్, ఈదర రామారావు ఛారిటబుల్ ట్రస్టు తెనాలి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ద్వితీయ ఆహ్వాన నాటికల పోటీలు... తెనాలిలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరు కళాకారులు ప్రదర్శించిన 'సారీ... రాంగ్ నంబర్, హైదరాబాద్ కళాంజలి సమాజం వారి 'వీడేం.. మగాడండి బాబు' నాటికలు కళాభిమానులను అలరించాయి. సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కర్నూలు రోడ్డు బ్రాంచ్ (12919), ఒంగోలు, ప్రకాశం జిల్లా

చర / స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

ఇఎమ్‌డి (ధరావత్తు) ఆన్‌లైన్ దస్తావేజుల సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 07-08-2025, ఉ॥11.00 గం.ల వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లోని చట్టం 54) క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చర/స్థిర అస్తులు, "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు. ఆసక్తి గల కొనుగోలు దారులు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb లో తెలిపిన సదరు ఆస్తులు ఇ-వేలం నియమ, నిబంధనలను అనుసరించవలెను. ఆసక్తి గల కొనుగోలుదారులు సంబంధిత అధికృత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని బ్యాంకు పని దినములలో పరీక్షించుకోవచ్చు.

ఋణగ్రహీత నివాస చిరునామా: శ్రీ రాపర్ల చిన్న బాబు, తండ్రి : ఎలీషా, ఇ.నెం.46-132-505, ఎన్‌టిఆర్ కాలనీ, వార్డు నెం.41, పేర్నమిట్ట గ్రామం, ఎస్.ఎన్.పాడు మండలం, ప్రకాశం జిల్లా - 523225.

ఆస్తి యజమాని పేరు : శ్రీ రాపర్ల చిన్న బాబు, తండ్రి : ఎలీషా

బకాయి మొత్తం: తేది. 22-01-2025 నాటికి రూ.39,57,129/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల నూట ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే), ప్రస్తుతం అనగా తేది.05.07.2025 నాటికి ముగింపు బ్యాలెన్స్ రూ.41,50,198/- + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పేర్నమిట్ట గ్రామం, సర్వే నెం.494/1, డోర్ నెం.46-132-505, ఎన్‌టిఆర్ కాలనీ, వార్డు నెం.41, పేర్నమిట్ట గ్రామం, ఎస్.ఎన్.పాడు మండలం వద్ద 160.00 చ॥గ॥లు లేదా 133.82 చ॥మీ॥లు లేదా 20 గడీలు లేదా 1440 చ॥అ॥ల స్థల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.1035060574తో గల ఆర్‌సిసి రూఫ్‌డ్ క్రింది అంతస్తు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5316/2016, తేది.08.07.2016 ప్రకారం శ్రీ రాపర్ల చిన్నబాబు, తండ్రి : ఎలీషా గారికి చెందినది. **హద్దులు: తూర్పు** : గొడుగు భూషణం (ఈ వైపు 30 అ॥లు), **దక్షిణం :** మారెడ్డి ఆదినారాయణ రెడ్డి (ఈ వైపు 48 అ॥లు), **పడమర:** రోడ్డు (ఈ వైపు 30 అ॥లు), **ఉత్తరం :** అమ్మకందారుల ఆస్తి (ఈ వైపు 48 అ॥లు).

రిజర్వు ధర: రూ.30,84,000/- ధరావత్తు: రూ.3,08,400/-

బిడ్డు పెంపుదల మొత్తం రూ: 10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 07-08-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గ॥ల వరకు

అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధికృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించదెరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఖరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.

హెచ్చు ఆఫర్‌ను అంగీకరించుటకు బ్యాంక్ వారు కట్టుబడి ఉండరు మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నది.

బిడ్డర్లు అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఇ-వేలం పోర్టల్ https://baanknet.com/eauction-psb మరియు రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ ఫోన్ నెం.: +91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి మరియు ఈ ఆస్తికి చెందిన విచారణకు బ్రాంచ్ మేనేజర్: శ్రీ కె. హేమక్షర్ ఫోన్ నెం.9440347807, ఇ-మెయిల్ ఐడి : sbi.12919@sbi.co.in (లేదా) మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం : 9948364150 వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

తేది : 05-07-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

12, 13న బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 12, 13 తేదీల్లో ఒంగోలు మంగమూరు రోడ్డులోని లార్డ్ కృష్ణ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. లక్ష్మణ్‌రెడ్డి, పి.విజయ్‌కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి మురళీకృష్ణ తెలిపారు. అండర్-11, 13, 15, 17, 19 విభాగాల్లో బాలబాలికలతో పాటు సీనియర్ మహిళలు, పురుషుల జట్లు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఆధార్, వయసు ధ్రువీకరణ పత్రంతో ఈ నెల పదో తేదీ సాయంత్రం ఆరు గంటల్లోగా ఫోన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల రోజున భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. పూర్తి వివరాలకు 93982 60109 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

మరో 75 ఎన్‌ఎస్ఎస్ యూనిట్ల మంజూరు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్ఎస్) రీజినల్ డైరెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్... ఏకేయూ వీసీ ఆచార్య డీవీఆర్ మూర్తిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎన్‌ఎస్ఎస్ కార్యకలపాలు, నిధుల కేటాయింపు, దత్తత తీసుకున్న గ్రామాలు, వాలంటీర్లు చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. వర్సిటీ పరిధిలో మరో 75 యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌ఎస్ఎస్ అధికారి ఎం.హర్షప్రీతమ్‌దేవ్ పాల్గొన్నారు. జిల్లాలోని యూనిట్ల పనితీరును ఆయన పరిశీలించనున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు వద్ద శనివారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. సోమరాజుపల్లి పరిధి నర్రావానిపాలేనికి చెందిన ఊకా వెంకటేశ్వర్లు (48)... సింగరాయకొండ నుంచి స్వగ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే మార్గంలో ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు... వెనుకగా ఆయనను ఢీకొట్టి వెళ్లిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆయన సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

• **ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని... :** కొత్తపట్నం, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌ను ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన సంఘటన ఈతముక్కలలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టంగుటూరు మండలం వాసెగిరిపాడుకు చెందిన డి.నారాయణ (40)... రొయ్యల కొనుగోలు కోసం ఈతముక్కల వచ్చారు. తిరిగి వెళ్లే క్రమంలో గ్రామ శివారులోని డంపింగ్ యార్డు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుకగా ఢీకొట్టారు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి... అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కొత్తపట్నం ఎస్సై సుధాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

• **గుర్తుతెలియని వ్యక్తి మృతి :** ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి (40) మృతి చెందారు. కిమ్స్ ఆసుపత్రి సమీపంలోని వంతెన దిగువన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. తాలూకా ఎస్సై ఫణిభూషణ్ అక్కడకు చేరుకుని పరిశీలించారు. మృతుడు ఎవరన్న వివరాలు తెలియరాలేదు. తెలిసినవారు 91211 04779 నంబరుకు తెలియజేయాలని కోరారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

यूनियन बैंक Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సింగరాయకొండ బ్రాంచ్, ప్రకాశం జిల్లా
ఫోన్: 98531 43606, E-mail : Ubin080592@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI Act, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) :
1. శ్రీ కొట్టె జాలయ్య, తండ్రి: కొట్టె వీరరాఘవులు, హెచ్.నెం. 1-121, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101. **2.** శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: తన్నీరు వెంకటేశ్వర్లు, శ్రీరామ్‌నగర కాలనీ, పడ్డేపాలెం, సింగరాయకొండ గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101.
డియర్ సార్ / మేడమ్

తేది.24.06.2025న సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం **సింగరాయకొండ బ్రాంచ్** / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. **ఎన్.పి.ఏ. తేది. 21.04.2019**
బకాయి మొత్తం **తేది. 31.05.2025 నాటికి రూ. 8,50,941.00/- (అక్షరాల ఎనిమిది లక్షల యాభై వేల తొమ్మిది వందల నలభై ఒకటి రూపాయలు మాత్రమే).**

తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి

ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం, కనుమల్ల గ్రామం, సర్వేనెం. 68/1 లో 411.4 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: టి. వెంకటేశ్వర్లు గారికి చెందినది. **హద్దులు : తూర్పు:** ఆత్మంటి నాగేంద్రరావు యొక్క స్థలం, **పడమర:** ఓవి రోడ్డు నుండి కనుమల్ల రోడ్డు కొంతవరకు మరియు గోపిరెడ్డి కృష్ణరెడ్డి యొక్క స్థలం కొంతవరకు, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** మట్ట వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల యొక్క స్థలం.

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) :
1. M/s. లవ్‌లీ ఫ్యాషన్, ప్రొప్రయిటర్: యస్‌కె. మస్తాన్ వలి, 12/1/48, వెంకటనారాయణ బజార్, కందుకూరు టౌన్ & మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. **2.** శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్, మాచవరం గ్రామం, కందుకూరు మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. **3.** శ్రీ బోడపాటి నవీన్‌బాబు, తండ్రి: బి. నరసింహారావు, హెచ్.నెం. E-A2, 200/2/6, జెడ్‌పి కాలనీ, ఒంగోలు-523001. **4.** శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్, 1-74, చిరుకూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, పిన్ 523271.
డియర్ సార్ / మేడమ్

తేది. 27.06.2025న సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం **సింగరాయకొండ బ్రాంచ్** / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. **ఎన్.పి.ఏ. తేది. 31.01.2020**
బకాయి మొత్తం **తేది. 31.05.2025 నాటికి రూ. 16,60,461.00/- (అక్షరాల పదహారు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై ఒకటి రూపాయలు మాత్రమే).**

తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి

ఐటమ్ నెం. 1: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ప్లాట్ నెం. 4, సర్వేనెం. 751 లో 242 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: తానికొండ లక్ష్మీనారాయణ ప్లాట్ నెం. 7, విస్తీర్ణం 36 అ॥ల, **పడమర:** 16 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, **ఉత్తరం:** షేక్ ఫాతిమా ప్లాట్ నెం 3, విస్తీర్ణం 60.6 అ॥లు, **దక్షిణం:** కాకుమాను తిరుపాలు స్థలం, విస్తీర్ణం 60.6 అ॥లు.
ఐటమ్ నెం. 2: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ప్లాట్ నెం. 39, సర్వేనెం. 746,748,749 లో 213 8/9 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 34 అ॥లు, **పడమర:** వత్తిపాటి రామారావు స్థలం, ప్లాట్ నెం. 36, విస్తీర్ణం 20.6 అ॥లు, **ఉత్తరం:** కుట్టుబోయిన సామ్రాజ్యం ప్లాట్ నెం.37, విస్తీర్ణం 70 అ॥లు, **దక్షిణం:** ఓరుగంటి వెంకటరావు యొక్క స్థలం, విస్తీర్ణం 70 అ॥లు.
ఐటమ్ నెం. 3: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్లాట్ నెం. 31, సర్వేనెం. 632/2 లో 272 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి **శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్ గారికి చెందినది.**
హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 38 స్థలం, విస్తీర్ణం 36 అ॥లు, **పడమర:** 18 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, **ఉత్తరం:** వల్లపనేని సుబ్బరత్నమ్మ ప్లాట్ నెం. 30, విస్తీర్ణం 68 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 32, విస్తీర్ణం 68 అ॥లు.

మీరు లోను అసలు / వాయిదా / మరియు వడ్డీ లేదా ఆ రెండూ కట్టని కారణంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం లోను అకౌంట్ను ఎన్.పి.ఏ.గా వర్గీకరించడమైనది. పైన చెప్పబడిన మీలో నెంలు వారు ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సహ - పూచీదారు(లు) మా నుండి ఋణాలు పొంది ఉన్నారు. కావున సదరు ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న బకాయిలను నోటీసు తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సర్ఫేసి యాక్ట్ 2002లో సెక్షన్ 13(4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు. సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము & వడ్డీ & ఖర్చులు మొ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును సదరు తేదీ తదుపరి అట్టి అవకాశం ఉండదు.

తేది : 05.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : సింగరాయకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధికారినంటూ బెదిరించి నగదు వసూళ్లు

◆ కనిగిరిలో వెలుగు చూసిన ఘటన

కనిగిరి, న్యూస్‌టుడే: ఫుడ్ ఇన్‌స్పెక్టర్, కార్మిక శాఖ అధికారినంటూ ఫోన్ చేసి కనిగిరి పట్టణంలోని పలువురు వ్యాపారుల నుంచి ఓ ఆగంతుకుడు నగదు కాజేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని తీగలగొంది లోని రెండు హోటళ్లకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పేరిట ఓ ఆగంతుకుడు రెండు రోజుల క్రితం ఫోన్ చేశాడు. మీకు లైసెన్స్ లేదంటూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేశాడు. ఫోన్ పే ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు చొప్పున తీసుకున్నాడు. ఇదే రీతిలో కార్మిశాఖ అధికారినంటూ శ్రీనివాస థియేటర్ రోడ్డులోని ఫ్యాన్సీ దుకాణ యజమానిని ఫోన్‌లో బెదిరించి రూ. 10 వేలు వసూలు చేశాడు. మరికొందరికీ ఇలానే ఫోన్ చేసి కొద్ది రోజుల వ్యవధిలో రూ.లక్ష మేర కాజేశాడు. బాధితులెవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశం కావడంతో విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. కనిగిరి సహాయ కార్మిక శాఖ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రామలింగారెడ్డి దృష్టికి బాధితులు విషయం తీసుకెళ్లారు. చరవాణి నంబరు 89198 73750కు ఫోన్‌పే చేసినట్లు తెలిపారు. కాగా... అశోక్ పేరు గల అధికారి ఎవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న AL 3518, 12 టైర్స్ గల లారీలు రెండు అమ్మబడును. ✆ 81061 43295.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Clear Premium Water Distributors for East Godavari and Prakasham Districts. ✆ 8074997357, 6303251018, 9959026622.

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

రియల్ ఎస్టేట్ రంగంలో 18 సంవత్సరాల అనుభవం కలిగిన, మా కంపెనీ వేస్తున్న వెంచర్లోకి ఫైనాన్స్ షేర్ కాని భాగస్వామి కాని కావలెను. మంచి ఆదాయం. ✆: 62810 63695.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

SOLAR PRODUCTS

PM సూర్య ఘర్ ద్వారా 3.3 KW సోలార్ సిస్టం 2,10,000/-కి 78,000/- రూ. సబ్సిడీతో + ఉచిత రిజిస్ట్రేషన్లు + 90% బ్యాంకు లోన్‌తో బైఫేషియల్ ప్యానల్స్, 30 Years వారంటీతో. ✆ 98667 28063.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్ క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills... Durga Prasad. 98495 69111.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

OLD AGE HOME

మంగళగిరి వృద్ధాశ్రమంలో, వృద్ధుల/Patient సేవకు అనుభవం గల కేర్‌టేకర్లు కావలెను. ✆ 79976 53999

REAL ESTATE

FARM LANDS (ఎర్రచందనం, మహాగని మొక్కలు) గది కేవలం: 20,000/- మాత్రమే. ఒంగోలు బస్టాండు నుండి కేవలం 10 కిలోమీటర్లు మరియు NH-16కి 3కిలో మీటర్లు దూరం మాత్రమే. 21 గదులు, 31 గదులు Farm Land ప్లాట్లు కలవు. 89770 20021, 96590 20999.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

RRR కన్స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

A.P. రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో గజం 5000/-, కాజాలో గజం 10,000/-, అమరావతిలో గజం 7000/-, మంగళగిరిలో గజం 12000/- 96035 30555.

గుంటూరు సిటీ గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పరావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

అతి తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్, ఇల్లు, అపార్ట్‌మెంట్స్ అన్ని సదుపాయాలతో (రోడ్లు, కరెంట్, వాటర్, ప్లాంటేషన్స్) వెంటనే సంప్రదించగలరు. 80950 87431.

వినుకొండ పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో బైపాస్కు ఇండ్లకు దగ్గర్లో 9 అగిరి వుడ్ మొక్కలతో 11 సెంట్లు 8.5 లక్షలు 8. 1/2 సం॥లో 50-50 షేర్ లేదు 50 లక్షలు cont :- 90320 63116.

గుంటూరు సిటీలో జనచైతన్య ఉడా అప్రూవల్ ప్లాట్స్ & అదర్ ఉడా అప్రూవల్ ప్లాట్స్ గుంటూరు సిటీ లిమిట్స్‌లో అమ్మదలసిన/ కొనదలసిన ప్లాట్స్ ✆: 99121 98906/ 85001 53383.

FLAT FOR SALE

Ready to Occupy, Fully Furnished 2800 Square Feet. Duplex flat for sale at Gupthas Royale (Gauted Community) 2 Car Parkings, 5 Ac's and 3 BEDS, Dining Table etc.. Back side of Ratna Mahal Theatre/ Hotel Sarovar, Ongole. Cell: 9849119754.

3BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మమునకు కలవు. East & West ఫేసింగ్ ఒంగోలు, మంగమూరు మెయిన్‌రోడ్ ఆనుకొని ఆంజనేయస్వామి గుడి (మర్రిచెట్టు) ప్రక్కన. 93462 95333, 76748 50657.

ఒంగోలు టౌన్ రాజీవ్‌నగర్ మెయిన్ రోడ్ వినాయక ట్విన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మమునకు కలదు. Contact: 96422 98995.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవే ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మమునకు కలదు. ✆ 88774 58888.

ఒంగోలు, రామన్నపేటలో పడమర ఫేసింగ్ G+1 బిల్డింగ్ కొనదలచినవారు. సంప్రదించగలరు. జయవిష్ణు కన్స్ట్రక్షన్స్. Cell: 98660 26220, 94934 00834.

ఒంగోలు, నిర్మల్‌నగర్ నారాయణ పబ్లిక్ స్కూలు దగ్గర 31.5 గదులు ఉత్తర ముఖము, 49 అడుగులు పడమర వెడల్పు, 46 అడుగులు ఇల్లు అమ్మబడును. Ph: 99490 54556.

మార్కాపురం పట్టణం పాండురంగస్వామి గుడి వీధి, నెహ్రూబజార్‌లో 90 గజాలలో 3 అంతస్తుల భవనం అమ్మబడును. వివరాలకు ✆ 95423 84192.

LAND FOR SALE

వాణిజ్య భూమి విక్రయానికి చెన్నై హైవేపై, మార్టూరు (ప్రకాశం జిల్లా) నుండి 4 Km దూరంలో 3 ఎకరాలు అమ్మకం. ధర: రూ. 1.5 కోట్లకు ఎకరం. ✆ 98848 84210.

PLOT FOR SALE

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

NH65 VJA to Hyd Commercial Plot 1331 Sq.yds, Facing: E/N/W/S, NH65 Facing, North: 180 Ft, Near Paritala (Amaravathi 8Kms.) 9849376783.

ఒంగోలు, త్రోవగుంట పద్మ డ్రీమ్ వ్యాలి వెంచర్‌లో DTCP అప్రూవల్ పడమర ఫేసింగ్ ప్లాట్ నెం. 52 (33 గదుల ప్లాట్) అమ్మకమునకు కలదు. Cell: 91602 80208.

కనిగిరి ఉపాధ్యాయకాలనీ డిగ్రీ కాలేజ్ దగ్గర పామూరు రోడ్‌లో దక్షిణం ఫేస్ 25 అంకణాలు 34x53 కొలతలతో ప్లాట్ నెం: 30 అమ్మకం. ✆ 99893 39777.

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

ఒంగోలు అన్నవరప్పాడు గ్రామంలో FCI వెనుక ఎడమవైపున (33 గదులు) 265 చ॥గ॥ల స్థలం అమ్మకం. ✆ 80082 24578.

విశాఖలో/ అనకాపల్లిలో NRI పామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 73864 14017/ 70936 32399.

గుంటూరుజిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న కొండవీడు ఇస్కాన్ టెంపుల్‌కు దగ్గరలో సంక్రాంతి పాడుకు బైపాస్‌కు దగ్గరలో గజం 4200/- Cont : 90320 63116.

LEASE

పొలం కౌలుకి ఇవ్వబడును. ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం మండలం, కుంటకి దగ్గర రోడ్డు ప్రక్కన బోర్ వసతి గల పొలము కౌలుకి ఇవ్వబడును. సంప్ర॥ Ph : 70139 51592.

AGRICULTURE LANDS

ఒంగోలుకు దగ్గరలోని వల్లూరు గ్రామంలోగల 3 ఎకరముల అగ్రికల్చరల్ భూమి అమ్మమునకు కలదు. సంప్రదించండి. ✆ 8309252410.

TO LET

ఒంగోలు, కొండయ్య బంకలైన్, యూనివర్సల్ బ్యాగ్ షాపు ఎదురు 2nd ఫ్లోర్, డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. (లిఫ్ట్ సౌకర్యం కలదు.) బ్రాహ్మణులు/ వైశ్యులు. 91823 47505.

JOBS

Wanted Male/ Female Nurses నర్సులు కావలెను Male/ Female @ Sai Arogya Multi Speciality Hospital, Khajipalem. ✆ 84999 91259.

Cherukuri Group, Walk-in-Interview for Marketing Executive Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888

ల్యాండ్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేయుంచుటకు ఏజెంట్లు కావలెను. LIC పోస్టల్ బ్యాంక్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ Govt. రిటైల్ ఎంప్లాయ్ బీమర్ మంచి జీతం - కమిషన్. 62810 63695.

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ ఒంగోలు బీగలసెల్ చీరాల మరియు ఒంగోలులలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్ కలెక్షన్ అసిస్టెంట్స్ కావలెను. ✆ 8466999364/ 8096699212.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ వారి ఆధ్వర్యంలో సింగరాయకొండలో నడపబడుచున్న మదర్‌ల్యాండ్ సొసైటీ సమస్త నందు పని చేయుటకు క్రింది అభ్యర్థులు కావలెను. 1. ప్రాజెక్ట్ మేనేజర్ -01, Q: సోషల్ వర్క్ / సోషియాలజీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. 2. అవుట్ రిచ్ వర్కర్ Q: డిగ్రీ, HIV ఎయిడ్స్ ప్రాజెక్ట్‌లో పనిచేసిన వారికి, మహిళలకు కమ్యూనిటీ మెంబర్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. చివరి తేదీ: 15-7-2025. Email: motherlandsociety04@gmail.com 89198 23130.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ వంట పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

పల్నాడు జిల్లా వినుకొండ లోని ప్రముఖ VIP కార్యాలయంలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ క్రింది మొబైల్ నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపగలరు. అనుభవం మరియు అర్హతను బట్టి మంచి జీతం ఇవ్వబడును. ఖాళీలు: (1) పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ & సోషల్ మీడియా స్పెషలిస్ట్ (2) కంప్యూటర్ ఆపరేటర్ (ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్) (3) వ్యక్తిగత సర్వర్‌దరఖాస్తులను పంపవలసిన మొబైల్ నెంబర్: 96183 22244. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా మీ దరఖాస్తులు పంపవలసినదిగా కోరుతున్నాము.

ఒంగోలు పాల కేంద్రం దగ్గర ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు మా ఫ్యాక్టరీలో అకౌంట్స్ & కంప్యూటర్ ఎంట్రీస్ & స్టాక్ మెయింటెనెన్స్‌కు TALLYలో 3 Years అనుభవం కలిగిన Male పర్సన్ కావలెను. జీతం 15,000/-PM సంప్రదించగలరు. ✆: 94405 63954.

విజయవాడ ఇంట్లో వంటా వంట చేయుటకు ఏ బాదరబందీ లేని పూర్తి ఆరోగ్యంగా వుండి నడిపించగల బ్రాహ్మణ లేదా వైశ్య కులమునకు చెందిన వంట మనిషి కావలెను. ✆ 91004 27694.

ప్రముఖ ఆర్థో హాస్పిటల్, ఒంగోలు నందు ICUలో నైట్‌డ్యూటీ చేయుటకు 5సం॥ల అనుభవం & సర్టిఫికెట్ ఉన్న స్టాఫ్ కావలెను. డ్యూటీ సమయం రాత్రి 8 గం॥ల నుండి ఉ॥ 8 గం॥ల వరకు. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ 98491 61123.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD ✆. Ph: 6302532832, 8019117633.

మాల్స్, ప్రైవేట్ సంస్థలు & షాపులలో పనిచేయుటకు స్త్రీ, పురుషులు (విద్యా అర్హతను బట్టి) ఉద్యోగ అవకాశములు కల్పించబడును. విజేత జాబ్ కన్సల్టెన్సీ అకాడమి, రైలుపేట, ఒంగోలు. ✆ 98853 15403.

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Vijayawada/ Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to hr@gsprojectspvtltd.com ✆ 79950 50571.

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయపూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనలు చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు వసూలు చేసే ప్రకటనకర్తల బ్లాక్- లిస్టులో ఉంచే ము లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

సమస్యల పరిష్కారానికి తొలి అడుగు

గిద్దలూరు పట్టణం, పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతోందని ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం గిద్దలూరు పురపాలకలో శనివారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గిద్దలూరు నుంచి పాములపల్లెకు వెళ్లే రహదారి అభివృద్ధికి రూ.1.80కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. నల్లబండవీధిలో రూ.39లక్షలతో చేపట్టిన సిమెంట్ రహదారి పనులను ప్రారంభించారు. ● పెద్దదోర్నాలలో శనివారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకుడు బ్రహ్మం చౌదరి, నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మాచర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన కాలేజీ బాలికల వసతి గృహాన్ని తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు శనివారం ప్రారంభించారు.

పెద్దదోర్నాలలో కరపత్రాలు పంచుతున్న తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు బ్రహ్మం చౌదరి, నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్‌బాబు తదితరులు

రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

రాచర్ల, కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. జేపీ చెరువు సమీపం నల్లమల్ల అటవీ ప్రాంతంలో కొలువైన స్వామివారిని శనివారం ఎంపీ, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అభివృద్ధి పనులపై డీఎఫ్‌వో నిషాకుమారి, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడారు. అభివృద్ధి పనులు ఆగిపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. అటవీ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ● కొనకనమిట్ల మండలంలోని వెలిగండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి స్వామిని దర్శనం చేసుకున్నారు.

ఆలయ అభివృద్ధి పనులను ఎంపీకి వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు తగ్గించాల్సిందే

బేస్తవారపేట, యర్రగొండపాలెం పట్టణం, మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పెంచిన విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలను తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నియోజకవర్గ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కే.వి రమణ, దాకా పుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ భారతీబాయికి వినతి పత్రాన్ని అందజేశారు. ● సీపీఎం నాయకులు స్మార్ట్‌మీటర్లు ఉపసంహరించుకోవాలంటూ యర్రగొండపాలెం ఏఈ కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఏఈ అల్లూరయ్యకు వినతి పత్రం అందజేశారు. ● మార్కాపురం ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రవీంద్రారెడ్డికి అందజేశారు.

పరిపాలన అధికారి రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

డిపోలలోని అసౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీలను శనివారం ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. బస్టాండ్‌లో మరుగుదొడ్లు, ప్రయాణికుల అసౌకర్యాలను పరిశీలించి డిపోలో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయడం లేదని ఆయన సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. రీజియన్‌లోని అన్ని డిపోల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డీఎం శంకరరావుకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. గ్యారేజిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ శాలువాతో సన్మానించి అభినందించారు.

పొదిలి ఆర్టీసీ గ్యారేజిని సందర్శించిన నెల్లూరు జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ప్లాస్టిక్ మేట.. విషపు ఊట

● నిషేధంపై పటిష్ఠ చర్యలు శూన్యం ● తూతూమంత్రంగా తనిఖీలు

సప్తపు ఛానల్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడి కావడంతో అవి ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. కాలువలు, కుంటలు, నదులు ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువుల వినియోగంపై నిషేధం విధించిన అమలులో జాప్యం నెలకొంటుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు ఎక్కువగా వినియోగంలో ఉన్నాయి. చిల్లర కొట్టు మొదలు పెద్ద సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరైంది. పాలిథిన్ సామగ్రి లేకుండా మనిషి జీవించలేరన్న స్థాయికి పరిస్థితి చేరుకుంది.

రెండు సంవత్సరాలుగా ఇంతే..

మార్కాపురం పట్టణంలో రోజుకు 200 కిలోల వరకు ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు అంచనా. రెండు సంవత్సరాలుగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ వినియోగం ఎక్కువైంది. కాలువలు, రోడ్లపై పేరుకుపోతున్నాయి. రాజ్యలక్ష్మి కాలనీ ఆనుకొని ఉన్న కొచ్చెర్ల కోట కాలువల వ్యర్థాలు పేరుకుపోయి నీరు పారేందుకు అవకాశం లేకుండా పోయింది. పట్టణంలోని సప్తపు ఛానల్‌లో సైతం గతంలో వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించక పోవడం అవి కూరుకుపోయాయి. దీని వల్ల వర్షం కురిస్తే గుండ్లకమ్మ ద్వారా చెరువుకు వచ్చే నీటికి సైతం ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

ప్రత్యేక దృష్టి పెడితేనే..

2022వ సంవత్సరంలో 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ నేటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. అక్టోబర్ 2వ తేదీ నాటికి ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని ఇటీవల సీఎం ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంపై తగు చర్యలు తీసుకొని కట్టడి చేయాలని, ప్రత్యామ్నాయం చూపాలని పుర ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం

ప్లాస్టిక్ నిషేధానికి 6 బృందాలను ఏర్పాటు చేశాం. శానిటరీ సెక్రటరీలతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించే షాపులను తనిఖీ చేసి తగు అవగాహన కల్పిస్తున్నారు. సుమారు 500 కేజీల ప్లాస్టిక్‌ను సీజ్ చేసి రూ. 2500 జరిమానాను విధించాం. ప్రజారోగ్యానికి పుర ప్రజలు సహకరించాలని కోరుతున్నాం.
– డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

చలో ఒంగోలు విజయవంతానికి పిలుపు

కంభం, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 7న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సభకు సంబంధించిన చలో ఒంగోలు కార్యక్రమ కరపత్రాలను ఆ సంఘం నాయకులు శనివారం మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఆవిష్కరించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని నాయకులు ఎన్. జయరాజు కోరారు. కార్యక్రమంలో భాస్కర్, శ్రీకాంత్, ప్రసన్నకుమార్, ప్రకాశ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రెండో రోజు కొనసాగిన ధర్నా

పొదిలి, మార్కాపురం: ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా రెండోరోజుకు చేరింది. శనివారం కార్మికులు డిపో గేటు వద్ద ప్లకార్డులతో నినాదాలు చేశారు. ● మార్కాపురం ఆర్టీసీ డిపో ఎదుట సమస్యలను పరిష్కరించాలని పీటీడీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

పీర్ల ఊరేగింపు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మొహర్రం సందర్భంగా పట్టణంలోని 10వ వార్డులో శనివారం యువకులు పీర్లను ఎత్తుకొని డప్పులతో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

రాయితీలు సద్వినియోగం చేసుకోండి

పొదిలిగ్రామీణం: ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని అన్నవరం గ్రామంలో ఆహారం, పోషకాహార పథకంలో భాగంగా రైతులకు కందుల మినికిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ఖరీఫ్ 2025 పంటల బీమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కె. బాలాజీనాయక్, ఏవో డి.శ్రీనివాసులు రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ● మార్కాపురం గ్రామీణం: అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వరాహ సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత పండ్ల మొక్కల పంపిణీని రైతులు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే కందుల తెలిపారు. శనివారం మండలంలోని రాయవరంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీలో ఆయన పాల్గొన్నారు.

రాయవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ఈఈగా బాధ్యతల స్వీకరణ

శ్రీనివాసరావుకు పూలమొక్కను అందజేస్తున్న జేఈ షబ్బీర్

మార్కాపురం: మార్కాపురం రహదారి- భవనముల శాఖ కార్య నిర్వాహక ఇంజినీరుగా టి.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో డీఈగా పని చేస్తూ పదోన్నతిపై మార్కాపురం ఈఈగా వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈఈని కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది కలిసి శాలువలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. డీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

మార్కాపురం, గిద్దలూరు పట్టణం, కంభం: దేశవ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన చేపట్టనున్న సమ్మెను కార్మిక లోకం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం మార్కాపురం పట్టణంలోని పారిశ్రామికవాడలోకి ఒంగోలు నుంచి ప్రచార జాత వాహనం వచ్చింది. ● గిద్దలూరు పురపాలకంలో శనివారం సీటు ఆధ్వర్యంలో నిర్వహించిన జీపు జాత ప్రచార కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు ● సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు శనివారం కంభం పట్టణంలో ప్రచారం నిర్వహించారు.

గిద్దలూరు: జీపు జాత కార్యక్రమంలో పాల్గొన్న సీటు నాయకులు, కార్మికులు

కట్టీ ప్రయోజనమేమీ?

ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటి ట్యాంకులు పొదిలిలోని జగనన్నకాలనీలోవి. సమీపంలోని బోరు పైపులైను నుంచి వీటిలో నీటిని నింపి చుట్టూ కుళాయిలు ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చేందుకు వీటిని నిర్మించారు. వీటిని నిర్మించిన తరువాత ఒక్కసారి కూడా నీరు రాలేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు కట్టి బిల్లులు చేసుకున్నారే తప్ప మరెందుకూ ఉపయోగపడటం లేదని వాపోయారు. ఇళ్లు నిర్మించుకునే వారు ట్యాంకర్లతో నీటి తెచ్చుకొని వీటి పోసి ఉపయోగించుకుంటున్నారు. ఇక్కడ ఉంటున్నవారు తాగునీటిని బయట ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. – న్యూస్‌టుడే, పొదిలి.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే; హోప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పీ.వి పురంలోని నిర్మలా బాలకీర్తి నిలయంలో బేస్తవారపేట, కొమరోలు మండలాలకు చెందిన 40 మంది మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శనివారం శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భూపతిరెడ్డి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే లాభాలను మహిళా రైతులకు వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, భారతి, జయశ్రీ, మహిళా రైతులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు సూచనలు చేస్తున్న నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భూపతిరెడ్డి

రాజీ మార్గంతో 1,913 కేసులు పరిష్కారం

మార్కాపురం, గిద్దలూరు పట్టణం, పొదిలి, త్రిపురాంతకం, పుల్లలచెరువు, న్యూస్‌టుడే: కక్షిదారులు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ఉత్తమమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం.శుభావాణి, సీనియర్ సివిల్ జడ్జి బి. దేవేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.కిషోర్‌కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. బాలాజీల పర్యవేక్షణలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 851 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు.● గిద్దలూరు కోర్టు భవనాల సముదాయంలో శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎ.ఓంకార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 254 కేసులు రాజీమార్గంలో పరిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.శేష శైనారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. ● పొదిలి జూనియర్ సివిల్ జడ్జికోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అధాలత్‌లో 808 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి వి.శ్రీప్రత్యూష చెప్పారు. ముందుగా న్యాయవిజ్ఞాన సదస్సులో చట్టాలపై అవగాహన కల్పించారు. ఐపీసీ కేసులు 262, ఎన్.ఐ.యాక్ట్ ఏడు, మెయింటెన్స్ మూడు, గృహహింస ఒకటి, సివిల్ కేసులు ఆరు, ఈపీ ఒకటి, ఎస్‌టీసీ 526 కేసులు రాజీమార్గం ద్వార పరిష్కరించినట్లు చెప్పారు. కక్షిదారులకు రూ.19.90 లక్షలు పరిహారం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి ఎ.ఓంకార్

కుటుంబ కలహాలతో బలవన్మరణం

మార్కాపురం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మార్కాపురంలో చోటు చేసుకుంది. పట్టణం పొట్టి చెన్నయ్య బజారుకు చెందిన నూతలపాటి చెన్నకేశవులు (35) మద్యానికి బానిసై డబ్బుల కోసం భార్య, కుటుంబ సభ్యులతో నిత్యం గొడవపడుతుండే వాడు. శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం పట్టణ ఎస్సై ఎం. సైదుబాబు సిబ్బందితో అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మనస్తాపంతో యువకుడు..

గడ్డి మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దారవీడు మండలం ఎస్.కొత్తపల్లికి చెందిన వెన్నం రాంబాబు (22) కుటుంబం... మార్కాపురం పట్టణం జవహర్‌నగర్ కాలనీలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో కాపలాదారుగా పని చేస్తూ అక్కడే నివాసముంటోంది. ఐటీఐ పూర్తి చేసిన రాంబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపానికి గురై ఈ నెల 3న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యులు మార్కాపురంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు.

రైల్వేస్టేషన్‌లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

కంభం, న్యూస్‌టుడే : స్థానిక రైల్వేస్టేషన్‌లో ఎక్సైజ్, మార్కాపురం ఏఈఎస్‌టీఎఫ్, ఆర్పీఎఫ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఒక సంచిలో 4.7 లీటర్ల గోవా మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి తెలిపారు. నిందితుడు పరారీ అయినట్లు చెప్పారు. ● గిద్దలూరు పట్టణం: గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో శనివారం ఉదయం ఎక్సైజ్ శాఖ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గుర్తుతెలియని ఓ వ్యక్తి తన వద్ద ఉన్న బ్యాగ్‌ను అక్కడే పడవేసి వెళ్లిపోయాడు. దీంతో ఎక్సైజ్ పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా గోవా రాష్ట్రంకు చెందిన 7 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

యూరియా కొరతతో రైతుల అవస్థలు

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రస్తుత ఖరీఫ్ కాలంలో సాగు చేపట్టిన సజ్జ, మొక్కజొన్న పంటలకు యూరియా కొరత ఏర్పడటంతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. కొమరోలు మండలంలో సజ్జ, నువ్వులు, మొక్కజొన్న సాగు చేపట్టారు. 50 టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 20 టన్నుల నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో రైతులు గిద్దలూరు, పోరుమామిళ్ల పట్టణాల నుంచి యూరియాను తెచ్చుకుంటున్నారు. కొమరోలులోని ప్రైవేటు ఎరువుల దుకాణాలకు 15 టన్నులు రావడంతో రైతులు శనివారం ఆ దుకాణం వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఏవో రాజశ్రీ యూరియా నిల్వలను పరిశీలించారు.

ప్రభువు నందు నిద్రించిన మృతులు ధన్యులు, ప్రకటన: 14:13

ఆదరణస్తుతి కూడిక

ఉన్నత వ్యక్తిత్వం మహోన్నత దృక్పథం మూర్తీభవించిన మానవత్వం అందరినీ తన వారిగా భావించే మనస్తత్వం అయినటువంటి కీ॥శే॥ సగినాల శాయిలు గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ సగినాల శాయిలు గారు
Ex Army, రాచర్ల
జననం: 16-1-1951 మరణం: 25-6-2025

భార్య: సగినాల రాయలమ్మ, సర్పంచ్, రాచర్ల
కుమారులు, కోడళ్ళు, మనుమలు, మనుమరాండ్రు

గమనిక: ఆదరణ కూడిక 7-7-2025 సోమవారం ఉదయం 11 గంటలకు రాచర్ల పట్టణంలోని మా స్వగృహం నందు జరుపబడును.

ఉపాధి పనుల అక్రమాలపై రగడ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని మండల పరిషత్తు అధ్యక్షులు బండి. లక్ష్మీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల సమీక్షలో పలువురు ప్రజాప్రతినిధులు పలు విషయాలపై అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం అమలులో అవినీతి జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ సభ్యులు పేర్కొనడంతో కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కొత్త జాబ్‌కార్డులు మంజూరు చేయటంలేదని సభ్యులు ఆరోపించడంతో. ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని ఎంపీడీవో శ్రీనివాసులు సమాధానమిచ్చారు. అంగన్‌వాడీ సిబ్బంది సక్రమంగా పని చేయడం లేదని సభ్యులు పేర్కొన్నారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని, కనీసం తమకు సమాచారం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పశుసంవర్ధకశాఖఅధికారి భాస్కర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి, ఉద్యానవనశాఖఅధికారి రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు తమ శాఖలో చేపట్టిన పనులను సభ్యులకు వివరించారు.

మాట్లాడుతున్న ఎంపీపీ బి.లక్ష్మీదేవి

అధికారుల అలసత్వం.. రైతులకు శాపం

పొలంలో అడ్డంగా పాతిన స్తంభాలు

అర్ధవీడు, న్యూస్‌టుడే: ఆర్‌డీఎస్ఎస్ విద్యుత్తు పనులు రైతులకు ఆటంకంగా మారాయి. మండల వ్యాప్తంగా ఈ పనులు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. అధికారుల అలసత్వంతో గుత్తేదారులు ఇష్టారీతిన పనులు చేపట్టడంతో రైతులకు, వాహనదారులకు శాపంగా మారాయి. రహదారుల వెంట, పంట పొలాల్లో స్తంభాలు అడ్డదిడ్డంగా పాతడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల మొహిద్దీన్‌పురం జంపలేరు నుంచి కల్పేశ్వరస్వామి దేవాలయం వరకు రహదారి అంచున స్తంభాలు పాతడంతో వాహనచోదకులు రాకపోకల సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా నాగులవరం లోని పట్టా భూముల్లో రైతులకు సమాచారం లేకుండా అడ్డదిడ్డంగా స్తంభాలు పాతారు. గట్ల వెంట పాతకుండా మధ్య పొలాల్లో వాటిని పాతడంతో తొలగించాలని విద్యుత్తుశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఏడాదిగా స్పందన లేదు. గత వైకాపా నాయకుల కనుసన్నల్లో గుత్తేదారులు పనులు చేస్తున్నరంటూ రైతులు వాపోతున్నారు.

❑ నాపేరు వేంకటేశ్వరరెడ్డి మాది నాగులవరం. నా పట్టా భూమిలో గత ఏడాది ఏడు స్తంభాలు పొలం మధ్యలో పాతారు. విద్యుత్తు ఉన్నతాధికారులకు గత మే నెల నుంచి ఫిర్యాదు చేస్తూనే ఉన్నా..ఎవరూ పట్టించుకోలేదు. కనీసం గట్ల వెంట పాతకుండా పొలంలోనే పాతడంతో సేద్యం చేసుకోడానికి ఇబ్బందిగా మారింది.



దీవేపల్లి రైతులపై కేసు నమోదు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మండలంలోని దీవేపల్లికి చెందిన పలువురు రైతులపై కేసు నమోదు చేసినట్లు త్రిపురాంతకం సీఐ అస్సాన్ తెలిపారు. శనివారం సీఐ మాట్లాడుతూ కొంత మంది రైతు గ్రామ సమీపంలోని ఓ భూమిలో పశువుల పాకలు వేసుకున్నారని, ఆ భూమిని గుంటూరు జిల్లాకు చెందిన శివకుమార్ కొనుగోలు చేశారని, భూమి చుట్టూ ఆయన కంచె వేసుకునేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారని తెలిపారు. అది ప్రభుత్వ భూమని, వాగని పేర్కొన్నారని దీంతో శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇరువర్గాలను పిలిచి విచారించి పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. వాగును అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్న శివకుమార్‌కు పోలీసులు, అధికారులు వత్తాసు పలుకుతున్నారని, తమ అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ పురుగుమందు డబ్బాలతో భూమి వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది.

నేడు కుక్కలకు ఉచిత టీకాలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఆదివారం మండలంలోని ప్రతి గ్రామాలలో కుక్కలకు ఉచిత రేబిస్(ఏఆర్‌వీ) టీకాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు పశుసంవర్ధకశాఖ అధికారి భాస్కర్ రెడ్డి అన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ రావిక్రింది లక్ష్మీనరసింహారావుగారు
శివమణికంఠ గ్రూప్స్ అధినేత
రావిక్రింది సత్యవతి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్, దోర్నాల

పవిత్రమైన తొలిఏకాదశపు ఉషోదయమున పుట్టిన రోజు జరుపుకుంటున్న మా శ్రేయోభిలాషి శ్రీ రావిక్రింది లక్ష్మీనరసింహారావు గారికి జన్మదిన శుభాకాంక్షలు...ఈ పవిత్ర దినమున శ్రీ మహావిష్ణువు మిమ్మల్నిచల్లగా చూడాలని ఆశిస్తూ....

మేనేజ్‌మెంట్ & స్టాఫ్
శివమణికంఠ భారత్ గ్యాస్ మరియు
శివమణికంఠ భారత్ పెట్రోలియమ్, దోర్నాల
శ్రీ హనుమ భారత్ పెట్రోలియమ్, మార్కాపురం

(c) eenadu

మాట్లాడుతున్న కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ

దర్శిలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శివశంకరరెడ్డి

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

మహాన్నదానానికి చేయూత

పామూరు, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి సందర్భంగా పామూరులోని శ్రీ సాయి ఆలయంలో ఈ నెల 10న నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి.. కేసీపీ సిమెంట్స్ అధినేత వి.ఎల్.ఇందిరాదత్ రూ.2 లక్షలు అందజేశారు. చెన్నైలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ పబ్బతి వెంకటసుబ్బయ్యకు ఆ మేరకు చెక్కు ఇచ్చారు. వేడుకలకు ఏటా సంస్థ తరఫున సాయం అంద జేస్తున్నారని ఆలయ ప్రతినిధులు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న ఇందిరాదత్

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

కనిగిరి, న్యూస్‌టుడే: రాజీమార్గమే రాజ మార్గమని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ పేర్కొన్నారు. శనివారం ఈ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీ పడితే ఇరు వర్గాలు విజయం సాధించినట్లే నన్నారు. న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 760 కేసులు పరిష్కా రమైనట్లు జడ్జి తెలిపారు. ఇందులో క్రిమినల్ 224, సివిల్ 29, భరణం 2, ఎస్టీసీ 504, పీఎల్‌సీ 1 కేసులు ఉన్నట్లు తెలిపారు.

సింగరాయకొండలో కక్షిదారులకు సూచనలిస్తున్న న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

• దర్శి: కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని దర్శి కోర్టు సీని యర్ సివిల్ జడ్జి ఎస్.శివశంకరరెడ్డి సూచించారు. ఈ కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులకు సంవత్సరాల తరబడి పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని వివరించారు. పోలీసులు, న్యాయమూర్తులు కక్షిదారులను ఒప్పించి అధికంగా కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయా లన్నారు. జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీసీత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, న్యాయవా దులు పాల్గొన్నారు. మొత్తం 354 కేసులు పరిష్కార మైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. వీటి విలువ రూ. 9,13,945 ఉంటుందన్నారు.

• సింగరాయకొండ గ్రామీణం: కక్షిదారులు రాజీ మార్గంపై దృష్టి సారించాలని న్యాయమూర్తి వెంకటే శ్వరరావు సూచించారు. సింగరాయకొండలోని జూని యర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద లోక్ అదాలత్ నిర్వ హించి 250 కేసులను పరిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడారు. వివాదాలతో ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగనవసరం లేదని, లోక్ అదాలత్‌ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు నరసింహారావు, వెంకటేశ్వర్లు, హరికోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో ఎక్సైజ్‌కు సంబంధించి 22 కేసులు పరిష్కారమైనట్లు సీఐ శివ కుమారి తెలిపారు. నిందితులకు రూ.1,25,670 అప రాధ రుసుము విధించారని చెప్పారు. సింగరాయ కొండ మండలంలో ఒకే కుటుంబానికి చెందిన 13 కేసులు రాజీ అయినట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.

గొలుసుకట్టు.. ఎప్పటికి ఆటకట్టు?

• ఊరూరా మద్యం అక్రమ అమ్మకాలు

న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం, కొండపి గ్రామీణం

‘మా గ్రామంలోని కాలనీల్లో మద్యం గొలుసు దుకాణాలు ఇష్టారీతిన వెలిశాయి. రాత్రి, పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా అమ్ముతున్నారు’ అని టంగుటూరు మండలం పొందూరుకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి వద్ద వాపోయారు. ఈ నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆ గ్రామానికి వెళ్లిన మంత్రికి స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయనడా నికి పొందూరు ఘటనే ఉదాహరణ. కొండపి నియోజకవర్గంలో ఏ ఊరెళ్లినా మద్యం వ్యాపారం మూడు బీర్లు...ఆరు క్వార్టర్ల చందంగా నడుస్తోంది. గొలుసు దుకాణాల్లో సాగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి ఎక్సైజ్, పోలీసు అధికారుల అండతో అడ్డూ అదుపూ లేకుండా పోతుందని స్థానికులు చెబుతున్నారు.

రెండు సర్కిళ్లలో 300లకు పైనే..

కొండపి నియోజకవర్గంలోని సింగరాయకొండ, కొండపి సర్కిళ్ల పరిధిలో 22 మద్యం దుకాణాలకు అనుమతులు ఉండగా.. ఆరు మండలాల్లో సుమారు 300లకు పైగా గొలుసు దుకాణాలు గ్రామాల్లో వెలిశాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం ఏరులై పారుతున్నా ఆబ్కారీ శాఖ అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి. గొలుసు దుకాణాలు నిర్వహించేలా ఎక్సైజ్ అధికారులే ప్రోత్సహిస్తున్నారని ఊళ్లపాలెం, పాకల, బింగినపల్లి, శానంపూడి, పొందూరు, ఎం.నిడమానూరు, చౌటపాలెం తదితర గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. ఆ దుకాణాల్లో అమ్మకాలను బట్టి నెలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ఆబ్కారీ అధికారులకు మామూళ్లు అందుతున్నట్లు విశ్వసనీయవర్గాలు బహిరంగంగా చెబుతున్నాయి. గొలుసు దుకాణాలపై గ్రామాలకు చెందిన ప్రజలు, మహిళలు ఆబ్కారీ అధికారులకు సమాచారం అందించినా.. లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు ఇవ్వాలంటూ ఓ ఎక్సైజ్ సీఐ చెప్పడంతో పొన్నలూరు మండలం చౌట పాలెంకు చెందిన వ్యక్తి నివ్వెరపోయారు. ఎక్సైజ్ అధికారులు కార్యాలయాలకే పరిమితమై మామూళ్ల మత్తులో తూలుతున్నా రని, నామ మాత్రపు తనిఖీలు చేసి అమాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జాతర్లలో బహిరంగంగానే విక్రయాలు

సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం, పాకల గ్రామాల్లో గత నెలలో వారం రోజులపాటు గ్రామ దేవత జాతర నిర్వహిం చగా.. మద్యం ఏరులై పారింది. నడిరోడ్డుపైనే అధిక ధరలకు ఇష్టానుసారంగా విక్రయించినా ఎవరూ పట్టించుకోలేదు. టంగు టూరు, సింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి మండలాల్లోని పలు గ్రామాలకు రాత్రి వేళల్లో మహిళలు ప్రయాణించాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఊళ్లపాలెంలో ఇటీవల బహి రంగంగా రోడ్డు పక్కనే మద్యం విక్రయిస్తుండగా పోలీసులు సీసాలను ధ్వంసం చేశారు. నిందితుడు పరారయ్యాడు. గొలుసు దుకాణాలు, సిబ్బంది పనితీరుపై ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెం డెంట్ ఆయేషా బేగంను వివరణ కోరగా.. ప్రత్యేక సిబ్బందితో నిఘా పెట్టి నిర్వాహకులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. గొలుసు దుకాణాల నిర్వాహకులకు సహకరిస్తే ఎక్సైజ్ సిబ్బం దిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇటీవల టంగుటూరు మండలం పొందూరులో మద్యం గొలుసు దుకాణాలపై మంత్రి స్వామికి ఫిర్యాదు చేస్తున్న వృద్ధురాలు

కుళాయిలకు ట్యాపుల ఏర్పాటు

ఈనాడు మీ తోడు

తాళ్లూరు: తాళ్లూరు పంచాయతీ పరిధి లోని 8, 9, 10, 11 వార్డుల్లో శుక్రవారం ‘ఈనాడు’ ఆధ్వర్యంలో ఎంపీడీవో, పంచా యతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది కలిసి నిర్వహించిన ‘ఉదయపు నడక’ కార్యక్రమంలో భాగంగా 22 సమస్యలు వెలుగులోకి వచ్చాయి. అందులో తొమ్మిది సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపారు. శనివారం మరో ఆరు సమస్యలను పరిష్కరించారు. ఎంపీడీవో దారా హనుమంత రావు, కార్యదర్శి ఐవీ.రమణా రెడ్డి సూచనలతో పంచాయతీ సిబ్బంది ఆయా వార్డుల్లోని యానాదుల, ఎస్సీ కాలనీలు, ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న ట్యాంకులకు పాడైపోయిన కుళాయిలకు మరమ్మతులు చేశారు. కొత్తగా ట్యాపులు బిగించారు. తాళ్లూరు పంచా యతీ తెదేపా నాయకుడు ఐ. శ్రీనివాసరెడ్డి ట్యాపులు, ఇతర సామగ్రిని సమకూర్చారు.

పైపులకు మరమ్మతులు చేసి ట్యాప్ బిగిస్తున్న పంచాయతీ సిబ్బంది

237 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో శనివారం 237 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణా ధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. ఒంగోలు రీజనల్ మేనేజర్ శీలం రామారావు ప్రక్రియను పరిశీలిం చారు. అనంతరం రైతులతో మాట్లా డారు. నో బిడ్‌లు తగ్గించి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కొను గోలు దారులకు సూచించారు. శని వారం బోర్డు పరిధిలోని కట్టవారి పాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు కేంద్రానికి 872 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 635 బేళ్లను కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని తిరస్కరిం చారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160 పలికి నట్లు నిర్వహణాధికారి తెలిపారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

పామూరు, సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పెండింగ్ కేసు లపై పోలీసు అధికారులు దృష్టిసారించి సత్వరమే పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. పామూరు, సి.ఎస్.పురం పోలీస్‌స్టేషన్లను శనివారం తనిఖీ చేశారు. ప్రజా భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పిం చాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కనిగిరి డీఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్, స్పెషల్ బ్రాంచి సీఐ రాఘవేంద్ర, పామూరు సీఐ ఎం.భీమానా యక్, సిబ్బంది పాల్గొన్నారు. • టంగుటూరు: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎస్పీ దామోదర్ ఆదేశించారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. పట్టుబ డిన ద్విచక్ర వాహనాలను బాధితులకు పంపిణీ చేయాల న్నారు. సీఐలు హజరత్తయ్య, పాండురంగారావు, రాఘ వేంద్ర, ఎస్సై నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

• పొన్నలూరు: పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్పీ దామోదర్ సూచించారు. పొన్నలూరు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సీఐ సోమశేఖర్‌ను స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులు అడిగి తెలుసుకున్నారు. ఎస్సై అనుక్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

పామూరు పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

• కనిగిరి, వెలిగండ్ల: కనిగిరి, వెలిగండ్ల పోలీస్ స్టేష న్లను ఎస్పీ దామోదర్ పరిశీలించారు. సైబర్ నేరాలపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తత చేయాలన్నారు. మొహర్రం ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలి పారు. డీఎస్పీతోపాటు సీఐ షేక్ ఖాజావలి, ఎస్సైలు టి. శ్రీరామ్, కృష్ణపావని తదితరులు పాల్గొన్నారు.

• కొండపి గ్రామీణం: ఫిర్యాదుదారులతో బాధ్యతగా మాట్లాడాలని ఎస్పీ దామోదర్ సూచించారు. కొండపి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎస్‌బీ ఎస్సై రాఘవేంద్ర, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

క్యాన్సర్ నిర్ధారణపై ఉచిత వైద్య శిబిరం

కనిగిరి, న్యూస్‌టుడే: జననీ ఛారిటబుల్ ట్రస్ట్, చెన్నైకు చెందిన హెచ్‌సీజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పి టల్, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక అమరావతి మైదానంలో కాన్సర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. సుమారు 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో తొమ్మిది మందిని అనుమాని తులుగా గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేశారు. నలుగురిని మెరుగైన వైద్య చికి త్సల కోసం చెన్నై ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఒంగోలులోని క్యాన్సర్ సెంటర్‌లో ఉచిత వైద్యం చేయనున్నట్లు తెలిపారు. కనిగిరి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోగుల వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలిస్తున్న డాక్టర్ దీప్తి

ఆర్టీసీ సర్వీసులు పునరుద్ధరించాలని వినతి

తాళ్లూరు: తాళ్లూరు మండలం బొద్దికూరపాడు మీదుగా వివిధ పట్టణా లకు వెళ్లే ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరింప జేయాలని పలువురు ప్రయాణికులు, స్థానిక నాయకులు నెల్లూరు ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ సన్నపు రెడ్డి సురేష్‌రెడ్డి, పొదిలి డిపో మేనేజరు శంకరరావులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఆ గ్రామ సర్పంచి ఎం.శ్యాంసన్, ఎంపీటీసీ సభ్యుడు కె.బాలకోటయ్య, తెదేపా నాయకులు పి.రమణారెడ్డి, వీరనాగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్.అంజిరెడ్డి తదితరులు శనివారం పొదిలి వెళ్లి వారిని కలిసి విన్నవించారు. దర్శి నుంచి రాజంపల్లి, బొద్దికూరపాడు, తూర్పుగంగ వరం మీదుగా ఒంగోలుకు తిరిగిన బస్సును, పొదిలి డిపో నుంచి రాజంపల్లి, బొద్దికూరపాడు, తూర్పుగంగవరం, తాళ్లూరు, ముండ్లమూరు, అద్దంకి, రేణం గివరం మీదుగా విజయవాడకు వెళ్లే బస్సులను వెంటనే నడపాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: పీసీపల్లి మండలం వెంగళాయపల్లిలో నివాస గృహాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్తు పరివర్తకం ఉంది. అప్పుడప్పుడు నిప్పురవ్వలు ఎగసిపడుతున్నాయి. –వెంకటేశ్వర్లు, స్థానికుడు
✓: విద్యుత్తు అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటాం. –సౌజన్య, పంచాయతీ కార్యదర్శి

?: దొనకొండ మండలం పుల్లాయపల్లికి మూడు నెలల నుంచి సాగర్ నీరు సరఫరా కావడం లేదు. ఎన్నిసార్లు అడిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. –కోటయ్య, స్థానికుడు
✓: పది రోజుల్లో సాగర్‌నీరు అందేలా చర్యలు తీసుకుంటాం. –కిరణ్‌కుమార్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

?: కురిచేడు మండలం బోధనంపాడులోని వీరాంజనేయ స్వామి ఆలయం, రామాలయం వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. –నాగరాజు, స్థానికుడు
✓: రెండు రోజుల్లో పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలోని అన్ని వీధుల్లో ఉన్న కాలువల్లో ఉన్న మురుగును తొలగిస్తాం. – వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి

?: తాళ్లూరు మండలం విఠలాపురం పంచాయతీ రమణాల వారిపాలెంలో కుక్కల బెడద ఉంది. –కొండా, గ్రామస్థుడు
✓: వెంటనే ఆ గ్రామంలో పరిశీలించి తగు చర్యలు చేపడతాం. –దారా హనుమంతరావు, ఎంపీడీవో

?: మద్దిపూడి మండలం కెల్లంపల్లి బీసీ కాలనీలో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. –వెంకటరావు, స్థానికుడు
✓: పంచాయతీ కార్యదర్శికి సూచనలిచ్చి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. –నాగూర్‌వలి, ఈవోఆర్డీ

-న్యూస్‌టుడే, పీసీపల్లి, దొనకొండ, కురిచేడు, తాళ్లూరు, మద్దిపూడి

పైపులైన్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలం కేంద్రంమైన ముండ్లమూరు సమీపంలో అద్దంకి-దర్శి ప్రధాన రహదారి పక్కనే దర్శి ఎన్ ఏపీ పైపులైన్ లీకు కావడంతో తాగునీరు వృథాగా పోతుంది. ఈ సమస్యను స్థానికులు ‘ఈనాడు మేమున్నాం.. మీకుతోడుగా’కు తెలియజేశారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి శనివారం పైపులైన్‌కు మర మ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు

పామూరు: చౌక దుకాణాల డీలర్లు కార్డుదారులకు ప్రతి నెలా సజావుగా నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని విజి లెన్స్ ఉప కలెక్టర్ ఎ.కుమార్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాలను శనివారం తనిఖీచేశారు. సమయపాలన పాటించి నిత్యావసరాలు ఇవ్వాలని చెప్పారు. డీలర్లు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయ కపోయినా, అక్రమాలకు పాల్పడినా చర్యలు తీసు కుంటామని హెచ్చరిం చారు. బియ్యం నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. వీఆర్వోలు మనోజ్, శ్రీను పాల్గొన్నారు.

బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్స్ ఉప కలెక్టర్ కుమార్

అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట

వెలిగండ్ల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు సంక్షేమా నికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనర సింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్ర మైన వెలిగండ్లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్య క్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నెర వేరుస్తున్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, తెదేపా నాయకులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

• కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిల బెట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక అమరావతి మైదానంలో మెప్మా రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు, బయో మెట్రిక్ యంత్రాలు అందజేశారు. మెప్మా పీడీ పొట్లూరి శ్రీహరి, సీవో రమణమ్మ పాల్గొన్నారు.

• దర్శి: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే పాపారావు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో ఇంటింటింటా పర్యటించారు. ప్రజలు ఛీదరించుకున్నా వైకాపా నాయకులకు బుద్ధి రాలేదని మండిపడ్డారు. నాయ కులు వెంకటేశ్వర్లు, వాసు, సుబ్బారెడ్డి, తిరుపతిరావు పాల్గొన్నారు. • ముండ్లమూరు: బడుగు బలహీనవ ర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, డీసీ అధ్యక్షుడు కంచుమాటి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మాజీ ఎంపీపీ కోడిగ మస్తాన్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

• సి.ఎస్.పురం: కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని మండల తెదేపా అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటే శ్వర్లు సూచించారు. ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం నాయకుల సమావేశం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీని వాసులు, సర్పంచి ఎస్.పద్మావతి, నాయకులు ఎన్‌సీ మాలకొండయ్య, బి.రమేష్, పి.రవికుమార్ తదిత రులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని కందులూరు వద్ద శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘట నలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. కందులూరులోని ప్రాథమిక పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా పనిచేస్తున్న రామారావు విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఒంగోలు వెళ్తున్నారు. అదే గ్రామానికి చెందిన స్వాములు ఒంగోలు వైపు నుంచి ద్విచక్రవాహనంపై వస్తూ అదుపు తప్పి ఢీకొన్నాడు. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావ డంతో 108 అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతకూచిపూడిపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి అదృశ్యంపై శనివారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెండురోజుల క్రితం ఆడు కుంటానని బయటకు వెళ్లిన బాలుడు తిరిగి రాలేదని, అతడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పామూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు సేవలు అందించడంలో ఏపీటీఎఫ్ ముందంజలో ఉంటుందని ఆ శాఖ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ తెలిపారు. స్థానిక 5వ వార్డు ప్రాథమిక పాఠశాలలో ఆ సంఘ పామూరు మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతి చెల్లించా లని, బకాయిలు ఉన్న మూడు డీఏలు ప్రకటించాలని, ఉపాధ్యాయులు, పింఛనుదారుల ఆర్థిక బకా యిలన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకుడు సయ్యద్ ఖాదర్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ పామూరు మండల శాఖ నూతన అధ్యక్షుడిగా మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజా మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కమిటీ సభ్యులుగా టి. సత్యనారాయణ, ముప్పూరి మాల్యాద్రి, పి.బాలాంజనేయులు, మచ్చ ప్రసాద్, గంధం ప్రసాద్, జి.వినోద్, ఎం.ఓంకారం, టి.అరు ణకుమారి, ఏ.సంజీవరాణి, జి. నారాయణమ్మ ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాయబ్‌రసూల్

ఎండా.. వానా.. తప్పని నిరీక్షణ!

• బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు

న్యూస్‌టుడే, తాళ్లూరు, దొనకొండ

దర్శి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం బస్సుషెల్టర్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల పక్కనుండే దుకాణాల వద్ద గంటలతరబడి వేచి ఉండాల్సి వస్తోంది. దీంతోపాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయక పోవడంతో ఇక్కట్లు తప్పడం లేదు.

దొనకొండలో రైల్వే స్టేషన్ ఉన్నా..

దొనకొండలో రైల్వేస్టేషన్ ఉండడంతో ఆ మండ లంతోపాటు, దర్శి, పొదిలి మండలాల్లోని పలు ప్రాంతాలనుంచి అనేక మంది రాకపోకలు సాగిస్తుం టారు. వాహనాల కోసం వేచి ఉండేందుకు బస్‌షె ల్టరు లేనందున రైల్వేస్టేషన్ వద్ద నున్న డివైడర్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఇక్కడి పాఠశాల, కళాశాలలకు చెందిన విద్యా ర్థులు ఇళ్లకు వెళ్లే సందర్భంలోనూ ఇబ్బందులు తప్పడం లేదు.

కొన్ని చోట్ల నిరుపయోగంగా..

తాళ్లూరు మండలం నుంచి నిత్యం ఒంగోలు, విజయవాడతోపాటు అద్దంకి పట్టణాలకు రాకపోకలు సాగిస్తారు. తాళ్లూరులో మండల కార్యా లయాల ప్రాంతంలో బస్‌షెల్టర్ నిర్మించడంతో నిరు పయోగంగా మారింది. వాహనాల కోసం ప్రజలు రహదారులపైనే వేచి ఉండాల్సి వస్తుంది. ఇక్కడ కనీసం మరుగుదొడ్లు కూడా లేవు. దర్శి మండలం రాజంపల్లి, చందలూరుల్లో బస్ షెల్టర్లు లేవు. కురిచే డులోనూ ప్రయాణికులు రహదారులపై వేచి ఉండాల్సి వస్తోంది. ముండ్లమూరులో గ్రామ శివా రున చాలా దూరంగా దశాబ్దాల కాలం క్రితం నిర్మిం చిన మినీ బస్‌స్టేషన్ నిరుపయోగమైంది. దీంతో బస్సుల కోసం ప్రజలు, విద్యార్థులు రహదారులపైనే వేచి ఉండాల్సి వస్తుంది. ఆర్టీసీ అధికారులను వివరణ కోరగా పరిశీలించి బస్ షెల్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

దొనకొండ రైల్వేస్టేషన్ వద్ద డివైడర్‌పై కూర్చున్న ప్రయాణికులు

వైభవంగా వెంకన్న కల్యాణం

ముండ్లమూరు: మండలంలోని పెదఉల్లగల్లులో లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవంలో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు నరసింహ మూర్తి స్వామివారిని వివిధ పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంతో పాటు ముండ్లమూరు, పసుపుగల్లు, రెడ్డినగర్, లక్ష్మీనగర్, పులిపాడు, బసవా పురం, కెల్లంపల్లి, పలుకురాళ్లతండా, దర్శి, పల్నాడు జిల్లా ముప్పారాజుపాలెం గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి వేడుకను తిలకించారు. కల్యాణ ఘట్టాన్ని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య వైభవంగా నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త వెంకట్రావు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

వేడుక నిర్వహిస్తున్న వేదపండితులు, తిలకిస్తున్న భక్తులు

సంపద కేంద్రాలను వినియోగించుకోండి

మద్దిపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రా లను వినియోగంలోకి తీసుకురావాలని డీపీవో వెంకటనాయుడు సూచిం చారు. శనివారం మండంలోని తంగెళ్లలోని సంపద తయారీ కేంద్రాన్ని, బస్టాండు పరిసరాలను తనిఖీ చేశారు. పలు గృహాలకు వెళ్లి రోజూ చెత్తను తీసుకొని సిబ్బంది వెళుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ పరిసరాలు, వీధుల్లో కాలువల శుభ్రతపై పారిశుద్ధ్య సిబ్బంది, కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో నాగూర్‌వలికి పలు సూచనలు చేశారు. ఇకపై ఐవీఆర్ ఎస్ ద్వారా పరిసరాల శుభ్రత, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణపై చరవాణి ద్వారా కనుక్కోవటం జరుగుతుందని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం ప్రార్థనలు

హనుమంతుని పాడు, న్యూస్‌టుడే: మండలంలో మొహర్రం ప్రత్యేక కార్యక్రమాలు మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. హన మంతునిపాడు, హాజీ పురం, రామాయపల్లి, సీతారంపురం, వాలిచెర్ల, నందనవనం గ్రామాల్లో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శని వారం రాత్రి పీర్ల చావిళ్లవద్దకు భారీగా చేరుకున్న భక్తులు పొంగళ్లు సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పీర్లు ఎత్తుకొని నిప్పుల గుండాల్లో నడి చారు. గ్రామస్థులంతా ఐక్యంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.

పీర్లకు పొంగళ్లు సమర్పిస్తున్న భక్తులు

• తాళ్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మొహర్రం ప్రార్థ నలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తూర్పుగంగవరం, బొద్దికూరపాడు, గంగపాలెం, రామభద్రాపురం, రమణాలవారిపాలెం, రజానగరం, తదితర గ్రామాల్లోని పీర్ల చావిడివద్ద సందడి నెలకొంది.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

ఎడ్ల పందేల నిర్వహణ సంతోషదాయకం

ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

కొత్తపట్నం: మండల పరిధి అల్లూరు గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్ర స్థాయి పోలురాధా ఎడ్ల బల ప్రదర్శన పోటీల శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హాజరై, పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒంగోలు గిత్తలు అంటే అందరికీ తెలిసిన విషయమేననీ, రైతులు సంబరంగా ఎద్దుల పందేలు ఆనవాయితీగా చేసుకుంటారన్నారు. గతంలో ఒకసారి కొత్తపట్నంలో ఇలాంటి పోటీలు జరిగాయని, మొదటిసారిగా అల్లూరులో నిర్వహించటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలు రెండు రోజు పాటు నిర్వహిస్తారన్నారు. పోటీలకు పక్క జిల్లా నుంచి 20 జట్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో దాసరి పోలయ్య, శ్రీనివాస రెడ్డి, సుబ్బారావు, కొండయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు గ్రామీణం: ఒంగోలులోని నెహ్రూ నగర్, బిలాల్ నగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణ అధ్వానంగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేశారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, నగరపార్టీ అధ్యక్షుడు బండారు మదన్, కార్పొరేటర్ అంబటి ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం

చీమకుర్తి, న్యూస్‌టుడే: సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలం చంద్రపాడులో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరిప్రసాదు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. ❖ కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నంలో డీడీ కాలనీ, మైనారిటీ కాలనీలో టీవీ శ్రీరామూర్తి, రాంబాబు, శశికాంత్ భూషణ్, ఈశ్వర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ❖ చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలో 18వ పోలింగు కేంద్రం పరిధిలో ప్రచారం నిర్వహించారు. స్థానిక యూనిట్ బాధ్యులు యడ్లపల్లి రామబ్రహ్మం, పట్టణపార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, క్లస్టర్ బాధ్యులు కాట్రగడ్డ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్న తెదేపా నాయకులు

చంద్రపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఆ ప్రాంతాల్లో ఒంగోలు నగర పరిధిలోని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్, నగరపాలక సంస్థ కార్యాలయం, శివాలయం, సీవీఎన్ రీడింగ్ రూమ్, గాంధీరోడ్డు, ఏనుగుచెట్టు, మాతా శిశు వైద్యశాల, కోర్టు సెంటర్, ఆర్పీ రోడ్డు, ట్రాఫిక్ పోలీసుస్టేషన్ తదితరాలున్నాయి. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండు రంగారావు తెలిపారు.

కాగితాల్లోనే కుంట.. నీటికి తంటా

❖ లక్ష్యానికి దూరంగా నిర్మాణాలు

వినోదరాయుని పాలెంలో తవ్వుతున్న నీటి కుంట

న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు:

భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రైతుల పొలాల్లో నీటి కుంటల (సేద్యపు కుంటలు) తవ్వకాలకు చర్యలు చేపట్టింది. ఈ యేడాది జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కలిపి 9500 నీటి కుంటలు వర్షాకాలం లోపు నిర్మించాలని లక్ష్యం విధించి, 8928 కుంటలకు అనుమతులు ఇచ్చింది. అయితే వీటి నిర్మాణంలో అధికారులు విఫలమయ్యారు. ఇప్పటి వరకు జిల్లా మొత్తం మీద 1579 గుంటలు మాత్రమే పూర్తి చేశారు.

660కి కేవలం 95 మాత్రమే పూర్తి

సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాలలో 660 నీటి గుంటలకు గాను కేవలం 95 గుంటలు మాత్రమే పూర్తి చేయగలిగారు. కొన్ని ప్రాంతాల్లో అయితే అసలు ప్రారంభానికే నోచుకోలేదు. ఒంగోలు, కొత్తపట్టణం , సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు ,నాగులుప్పలపాడు మండలాల్లో మొత్తం 117 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 564 నీటి కుంటలను కాకుండా మరికొన్ని అదనంగా చేసి మొత్తం 660 కుంటలను మంజూరు చేశారు. వీటిలో 169 కుంటల పనులు వివిధ దశలలో ఉన్నాయి.. కొన్ని పనులు ప్రారంభానికి నోచుకోలేదు.

పంటలకు ఉపయోగం

మెట్ట ప్రాంతాల్లో వీటిని తవ్వితే పంటలు పండించేందుకు ప్రయోజనకరంగా ఉంటుంది. నీటి కొరత ఉండదు. తమ పొలాల్లో 60 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పు, 6 అడుగుల లోతు వరకు నిర్మిస్తే పని చేసిన ఉపాధి హామీ కూలీల వేతనాలు, సామగ్రి బిల్లులను మొత్తం కలిపి రూ 2. 50 లక్షలను సర్కారు అందిస్తుంది. వీటి వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్లు వేసుకునేవారికి సులువుగా నీరు అంది రైతులు పంటలు పండించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం నీటి గుంటల ప్రతిపాదనలతో రైతులు సంతోషం వ్యక్తం చేయగా, అధికారుల తీరుతో ఆ సంతోషం ఆవిరవుతోంది. కనీసం నిర్దేశించిన లక్ష్యంలో సగం ఇంకా మొదలుకాకపోవడం గమనార్హం. అధికారులు మాత్రం గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు ఉపాధి హామీ ఏపీవోలు తెలిపారు.

మండలం	గ్రామ పంచాయతీలు	మంజూరైన నీటి కుంటలు	100 శాతం పూర్తయినవి
ఒంగోలు	14	41	01
కొత్తపట్టణం	15	14	01
మద్దిపాడు	22	49	10
నాగులుప్పలపాడు	24	85	19
సంతనూతలపాడు	18	158	13
చీమకుర్తి	24	313	51

8లోపు ఎన్‌పీసీఐ పోర్టల్‌లో బ్యాంకు ఖాతాకు అనుసంధానం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కానీ విద్యార్థులు పోస్టల్ విభాగంలో ఖాతాను తెరిచి ఎన్‌పీసీఐ పోర్టల్‌లో ఈ నెల 8వ తేదీలోపు అనుసంధానం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్. లక్ష్మానాయక్ తెలిపారు. ఆధార్ అనుసంధానం అయితేనే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. భవిష్యత్తు అవసరాలకు కూడా ఉపయోగపడు తుందన్నారు. తల్లికి వందనం పథకం రెండో విడతలో భాగంగా 1వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించిన నిధులు తల్లి ఖాతాకు జమచేయనున్నట్లు వివరించారు. బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసిన కాపీని స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో అందజేయాలని పేర్కొన్నారు.

నేడు జునోసిస్ దినోత్సవం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సంతపేటలోని బహుళార్థ పశు వైద్యశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కుక్కల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.రవి తెలిపారు.

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

SAOP No: 3/25

Between: వల్లూరి వెంకట శేష మాధవరావు - పిటీషనరు

V/s

1. ది. కరస్పాండెంట్, సెయింట్ జేవియర్స్ హైస్కూల్, ఒంగోలు
2. అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్, (అకౌంట్స్) రీజనల్ ఆఫీసు, గుంటూరు
3. ది. అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, [illegible] -రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

[illegible] కోర్టుకు ఆక్షేపణలు ఉన్నవారు హాజరు అయి స్వయంగాగానీ, వకీలు ద్వారాగాని అభ్యంతరములు ఏమైనా ఉన్న యెడల తెలియజేయగలరు.

షెడ్యూలు:- 2,51,556/- రూ॥ క్లయిం బెనిఫిట్ అండర్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ ఆఫ్ లేట్ వల్లూరి సుధాకరరావు.

ఇట్లు సం/- పి.వి.ఆర్. రాఘవరావు, B.Com, BL న్యాయవాది, ఒంగోలు. పిటీషనరు తరపు న్యాయవాది.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ బంకా చిరంజీవి

మద్దిపాడు, న్యూస్‌టుడే: వానా కాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని శనివారం జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి బంకా చిరంజీవి అన్నారు. శనివారం ఉదయం గం 08-00లకు మద్దిపాడు గ్రామ పంచాయతీలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, ఇన్‌ఛార్జి కార్యదర్శి ఆశాలతతో వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చెత్త సంపద కేంద్రానికి తక్షణమే మరమ్మతులు నిర్వహించి వాడుకలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

కేఎన్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిని విడుదల చేయాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్‌ను వెంటనే విడుదల చేయాలని కేఎన్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జార్జి డిమాండ్ చేశారు. ప్రభాకర్ విడుదల కోరుతూ ఈ నెల 19న ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను స్థానిక కలెక్టరేట్ ఎదుట శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చుండూరి రంగారావు, ప్రజా సంఘాల నాయకులు టి.వెంకటస్వామి, భీమవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పశువుల తాగునీటి సమస్య పరిష్కరించండి

అధికారి రవికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్రెలు, పశువులకు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.రవికి వినతిపత్రం అందజేశారు. యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. తక్షణమే స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటి తొట్టెలలో నీరు నింపి మూగ జీవాల దాహార్తిని తీర్చాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కె.పెద్దబ్బాయి, కార్యదర్శి టి.తిరుపతిరావు, నాయకులు కె.బాలకృష్ణ, బి.రామరాజు, పి.వెంకటరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

సదరం పత్రాలకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ ప్రారంభం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సదరం (వికలాంగుల పింఛను) ధ్రువపత్రాల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ శనివారం నుంచి ప్రారంభమైంది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పరీక్షలు చేయించుకొనే వికలాంగులకు అన్ని సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆయా సచివాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకొనేలా రూపొందించింది.

❖ కాళ్లు, చేతులు పనిచేయకపోవడం, శారీరక అంగవైకల్యం, దృష్టిలోపం, చెవుడు, మేధస్సు అభివృద్ధి లేకుండా ఉండటం, ఇలాంటి వారికి సదరన్ పత్రాలనిస్తారు. అర్హులు సద్వినియోగం చేసుకొనేలా చర్యలు తీసుకుంది.

పేటీఎం అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఈనెల 10న ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం (పేటీఎం)లో సాక్ష్యంగా ఒక అధికారిని నియమించాలని సమగ్రశిక్ష ఎస్పీడీ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్‌హై, వీరాంజనేయులు డిమాండ్ చేశారు. విట్నెస్ అధికారిని హెచ్‌ఎం నియమించుకొని వారిచేత వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని ఉత్తర్వులివ్వడం సరికాదన్నారు.

వంతెనకింద గుంత

రోడ్డు మరమ్మతుల అనంతరం..

గుంత పూడ్చారు.. చింత తీర్చారు

ఒంగోలు- కర్నూలు రోడ్డులోని వంతెన కింద మలుపులో భారీ గుంత ఏర్పడటంతో ఒంగోలు నుంచి చీమకుర్తి, మార్కాపురంవైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై 'ఈనాడు'లో 'దారంతా గుంత.. ప్రమాదాల చింత..!' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి శనివారం వెంటనే స్పందించిన అధికారులు మట్టి, కంకరవేసి గుంతను పూడ్చేసి వాహనదారులకు ఇబ్బందిలేకుండా చేశారు. -ఈనాడు, ఒంగోలు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న రమేష్, చిత్రంలో డిపో కార్యదర్శి మాధవరావు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయూస్ యూనియన్ జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ అన్నారు. శనివారం ఒంగోలు ఆర్టీసీ డిపోలో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వద్దనున్న ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల పత్రాలను వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పి.వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు వాకాడు సుబ్బారావు, పైనీడు శ్రీనివాసులు, డిపో ఛైర్మన్ నాగరాజు, డిపో కార్యదర్శి జి.మాధవరావు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు కాలువ ఆక్రమణల తొలగింపుపై త్వరలో నిర్ణయం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని పోతురాజు కాలువ ఆధునికీకరణ, ఆక్రమణలు తొలగింపు, కట్టలపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరుతూ లేఖ రాశారు. దానిపై స్పందించిన మంత్రి సమాధానం పంపారని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు ద్వారా అర్జీదారునికి దానిపై లిఖితపూర్వకంగా సమాధానం పంపారు. పోతురాజు కాలువపై ఆక్రమణలు తొలగింపునకు నగరపాలక సంస్థ, రెవెన్యూ, జలవనరులశాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరువైపులా రోడ్డు నిర్మాణం అంశంపై డీపీఆర్ తయారు చేసి కౌన్సిల్ ఆమోదం అనంతరం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P No. 89/2021

O.S. 90/2010

మానం సురేష్‌బాబు - DHR

V/s

గాడిపర్తి హనుమంతరావు - JDR

వేలం ప్రకటన

JDRకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని శ్రీ కోర్టువారిచే జప్తు చేయబడి దర్మిలా తేది 22.7.2025న ఉ॥ 10.30ల నుంచి సాయంత్రం 5 గం॥ల లోపు వేలం ద్వారా (సేల్) అమ్మకం చేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున ఆసక్తి యున్న ఎవరైనా వేలం పాటలో పాల్గొని శ్రీ కోర్టు వారి నిబంధనల మేరకు షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయవచ్చును.

షెడ్యూలు ఆస్థి: ప్రకాశం జిల్లా - చీమకుర్తి సబ్‌రిజిస్ట్రేషను - చీమకుర్తి మండలం - ఇలపావులూరు గ్రామం సర్వే నెం. 94/3 - య. 4.50 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:** మందలపు వెంకటేశ్వర్లు భూమి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** గాడిపర్తి పెదసుబ్బయ్య భూమి, **ఉత్తరం:** నిడమానూరి సీతారామయ్య భూమి.

మార్కెటు విలువ రూ. **9,90,000/-**

వారెంటు మొత్తం రూ. **4,66,619/-** as on 17.06.2025

డి.హెచ్.ఆర్ విలువ రూ. **10,00,000/-**

అమీన విలువ: రూ. **27,00,000/-**

వేలం తేది: **22.7.2025** తదుపరి విచారణ తేది: **29.07.2025**

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులచే

ఒంగోలు
తేది:5.07.2025

ఇట్లు ఆళ్ళ హరిబాబు,
డి.హెచ్.ఆర్ అడ్వకేటు,
ఒంగోలు. ఫోన్: 9848510650.

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వేతో భూముల సమస్యలు పరిష్కారం కానున్నాయని చీమకుర్తి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య పేర్కొన్నారు. మండలంలోని రీసర్వేకు పైలెట్ గ్రామంగా ఎంపికైన దేవరపాలెంలో శనివారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామానికి 13వ నోటిఫికేషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రకటించినట్లు తహసీల్దారుచెప్పారు. రీ సర్వే చేపట్టడం ద్వారా అర్హులైన వారికి ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. రీసర్వే ఉపతహసీల్దారు .అరుణ, సర్వేయర్ మోజెస్, ఆర్ఐ మౌనిక, చంద్రశేఖర్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సమస్యలపై 10న చలో విజయవాడ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్ తెలిపారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వద్ద శనివారం చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా విద్యార్థులు, నిరుద్యోగులు, యువజన సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు ఎం.సునీల్, సతీష్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, హనుమంతరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తొలగని మురుగు... దోమలతో పరుగు

మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామపంచాయతీలోని స్థానిక బీసి కాలనీలో మురుగు కాలువల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. మురుగునీరు పోయే మార్గం లేక పూడికలు ఏర్పడి మార్గానికి అవరోధంగా మారాయి. రోజుల కొద్దీ మురుగు నీరు అక్కడే నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి రాత్రివేళ స్థానికులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.

- న్యూస్‌టుడే,మద్దిపాడు

ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు తరలిరండి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ జరిగిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ పురిటిగడ్డ ఈదుమూడిలో ఈ నెల 7వ తేదీన జరిగే విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ కోరారు. సభ నిర్వహణపై శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ❖ ఒంగోలు కర్నూలు రోడ్డు, నేరవిభాగం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. శనివారం నగరంలో అంబేద్కర్ భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. దీన్లో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు హెచ్‌సీఎం కళాశాల దగ్గర నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ, ముప్పవరపు గోపి, మాధవ, బాలరాజు, రవి, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే:

?: అంజయ్యరోడ్డులోని బృందావన్‌నగర్ కాలనీ 1వ లైన్‌లో మురుగు నిలిచి సమస్యగా ఉంది. కాలువలు శుభ్రం చేయించి మురుగు పారే విధంగా చర్యలు తీసుకోవాలి.- **నాగార్జున, స్థానికుడు.**

?: నగరంలోని సంతపేట నాటుబాబురావు పార్క్ వద్ద లీకేజీ కారణంగా మ్యాన్ హోల్ నుంచి నీరు పైకి ఉబుకుతూ వృథాగా పోతోంది. ఇక్కడ నీరు వదిలినప్పుడల్లా రోడ్డులో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చూడాలి.

- **రామారావు, స్థానికుడు**

✓: సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించి మురుగు సమస్య లేకుండా చేస్తాం. అలాగే నీటి వృథాగా సంబంధిత సిబ్బందిని ఆదేశిస్తాం.- **షేక్. బాజ్జి, శానిటరీ ఇన్‌ఛార్జ్ సూపర్‌వైజర్.**

కార్మిక చట్టాల్లో మార్పులు సరికాదు

నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఈనెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు కోరారు. శనివారం స్థానిక మస్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రానికి వత్తాసు పలుకుతూ ఆంధ్రప్రదేశ్‌లో పనిగంటలు పెంచుతామని, కార్మిక చట్టాలు సవరిస్తామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, సామ్రాజ్యం పాల్గొన్నారు.

కంకర దారి... ప్రమాదంగా మారి!

పాతరాస్తా దారిలో అధ్వానంగా తారు రోడ్డు

న్యూస్‌టుడే, చీమకుర్తి: చీమకుర్తి నుంచి మద్దిపాడు మండలం కొష్టాలు వద్ద జాతీయ రహదారిని కలిపే చినరాస్తా (పాతరాస్తా) రహదారిలో వాహన దారులు ఇక్కట్ల పాలవుతున్నారు. ప్రధానంగా చీమకుర్తి నుంచి యర్రగుడిపాడు డొంక వరకు రోడ్డంతా తారులేచి కంకర తేలి, గుంతలు పడటంతో రాక పోకలు సాగించే వారు నానా పాట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహన దారులు సర్కస్‌ఫీట్లు చేయాల్సి వస్తోంది. ఈ రోడ్డులో పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చుకొనేందుకు రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. మూడు మండలాలను అనుసంధానం చేస్తూ జాతీయరహదారిని కలుపుతున్న ఎంతో ప్రాధాన్యం గల ఈరోడ్డును రెండు వరుసల రహదారిగా విస్తరించాలని మేనెలలో జరిగిన సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహానాడులోను తీర్మానం చేశారు. కానీ నేటికీ ఎలాంటి పురోగతి కనిపించడంలేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చీమకుర్తి నుంచి యర్రగుడిపాడు డొంక వరకు ఈ రహదారిలో మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

శుభాకాంక్షలు



శ్రీ నిడమానూరి శ్రీను గారు

M.Tech., (CSE)., Ph.D, (CSE).,
Assistant Professor, Department of CSE
QIS College of Engg. & Technology, Ongole.

గత 14 సంవత్సరములుగా క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగము నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ భారత్ యూనివర్శిటీ, చెన్నై నుండి డాక్టరేట్ డిగ్రీ అందుకున్న శ్రీ నిడమానూరి శ్రీను గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

భార్య : నిడమానూరి సుజాత

కుమార్తెలు : నిడమానూరి లక్ష్మి నందన, నిడమానూరి వీక్ష శ్రీ

తల్లిదండ్రులు : నిడమానూరి సుబ్బారావు రాములు

మరియు స్నేహితులు

బాధితులకు చెక్కు అందజేస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్. చిత్రంలో ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్, ఇతర న్యాయమూర్తులు

రాజీ మార్గమే అత్యుత్తమం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: కేసుల పరిష్కారానికి రాజీ మార్గం అత్యుత్తమమని, అందుకు సరైన వేదిక లోక్ అదాలత్ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఉద్ఘాటించారు. జిల్లా కోర్టు ఆవరణలో శనివారం ఆయన జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాత కేసులు పరిష్కారమవుతుంటే.. కొత్తవి రావడం సహజమన్నారు. పాత కోర్టుల మరమ్మతులకు రూ.3కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యఅతిథి ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంతో పోలీసులు, న్యాయవ్యవస్థ మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొంటుందన్నారు. నగర కమిషనర్ నందన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వాణి, బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రసంగించారు.

● ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 5,359 కేసులు పరిష్కారమయ్యాయి. తద్వారా రూ.3,85,45,373 పరిహారం లబ్ధిదారులకు అందింది. స్థానిక జిల్లా కోర్టు ఆవరణంలో ఆరు బెంచీలు ఏర్పాటు చేయగా.. న్యాయమూర్తులు ఎల్.జోసెఫ్‌పతి, ఎస్.శ్రీనివాస్, జె.స్వాతి, ఎల్.శారదారెడ్డి, షేక్ అబ్దుల్ రెహమాన్, ఎస్‌కె.నిషాద్‌నాజ్ ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించారు.

నేడు మంత్రులు లోకేశ్, ఫరూక్ రాక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరు నగర పర్యటన ఖరారైంది. ఆదివారం రాత్రి 9.40 గంటలకు నగరంలోని అనిల్ గార్డెన్స్‌కు చేరుకుని బస చేస్తారు. సోమవారం ఉదయం 9గంటలకు నగరంలోని వీఆర్ హైస్కూల్‌ను ఆయన ప్రారంభిస్తారు. 10.40 గంటలకు అనిల్‌గార్డెన్ చేరుకుని పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.20 గంటలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు నెల్లూరు బారాషహీద్ దర్గాను సందర్శించి రొట్టెల పండగలో పాల్గొంటారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదివారం రాత్రి 7గంటలకు నెల్లూరు ర.భ అతిథి గృహానికి చేరుకుంటారు. సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మంత్రి లోకేశ్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వరాలన్నీ.. సరాలై

రొట్టెల పండగకు స్వరం సిద్ధం

ఆధ్యాత్మికం.. ఆనందం

మధుర జ్ఞాపకం.. స్వీయ చిత్రం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: దేశ, విదేశాల నుంచి భక్తులు ముందే తరలివస్తుండగా- నెల్లూరు బారాషహీద్ దర్గా అద్వితీయ ఆధ్యాత్మిక వాతావరణంతో అలలారుతోంది. ఇక స్వర్ణాల చెరువులో సరికొత్త సందడి మొదలైంది. జిల్లా యంత్రాంగం భక్తుల కోసం సకల ఏర్పాట్లను పూర్తి చేయగా.. ఆదివారం నుంచి రొట్టెల పండగ ప్రారంభం కానుంది. భద్రతా చర్యల్లో భాగంగా దర్గాను ఏడు జోన్లుగా విభజించిన అధికారులు.. పారిశుద్ధ్యానికి పెద్దపీట వేశారు. మూడు వంతుల్లో అయిదు వేల మందిని ఇందు కోసం నియమించారు. క్లోరినేషన్‌తో పాటు పురుషులు, మహిళలకు వేర్వేరుగా జల్లు స్నానం ఏర్పాట్లు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు సిద్ధం చేశారు. దర్గా ఆవరణలో మహిళలకు 60, పురుషులకు 60 స్వచ్ఛ మరుగుదొడ్లతో పాటు పార్కింగ్ ప్రదేశాల్లో సంచార మూత్రశాలలు పెట్టారు. 26 మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేసి.. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. దర్గా ప్రాంగణం, 24 పార్కింగ్ ప్రదేశాల్లో 70 సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ, వంతుకు 15 మంది చొప్పున.. మూడు వంతుల్లో 45 మంది గజ ఈతగాళ్లను నియమించారు. విద్యుత్తు, మత్స్య, వైద్య, అగ్నిమాపక శాఖలు భక్తులకు సేవలందించేందుకు సమాయత్తమయ్యాయి.

కిక్కిరిసిన స్వర్ణాల చెరువు



షహీద్‌లను దర్శించుకుంటున్న భక్తులు

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in

EAPCET / ECET / ICET / PGECET - SRET

FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)

Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
- Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
- Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
- Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
- Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
- The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
- Last date for submission of applications along with enclosures is 13.07.2025

Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992 PRINCIPAL

మామిడి.. కన్నీరే దిగుబడి

నష్టాలతో తోటల తొలగింపు

● కందుకూరు నియోజకవర్గం లోని ఉలవపాడు, గుడ్లూరు మండలాలతో పాటు కందుకూరు మండలంలోని పాలూరు-దొండపాడు గ్రామాల్లో మామిడి సాగు అధికం. పాలూరు పంచాయతీ పరిధిలో గతంలో 150 ఎకరాల్లో తోటలు ఉండేవి. కొన్నేళ్లుగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో దాదాపు 120 ఎకరాల్లో తొలగించేశారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

ఉలవపాడు మామిడికి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. ఈ ప్రాంతంలో పండే బంగినపల్లి రకం రుచికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఆ క్రమంలోనే సీజన్ వచ్చిదంటే.. ఉలవపాడు, గుడ్లూరు, కందుకూరు ప్రాంతాల్లో సందడి వాతావరణం కనిపిస్తుంది. కానీ, ఇదంతా గతమన్న రీతిలో పరిస్థితులు తయారయ్యాయి. పండు ఈగ ఉద్ధృతితో దిగుబడులు భారీగా తగ్గిపోగా.. సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం తదితరాలతో రైతులు తీవ్ర నష్టాలపాలవుతున్నారు. ఫలితంగా గత రెండేళ్లలో సుమారు 500 ఎకరాల వరకు తోటలు తొలగించినట్లు సమాచారం.

పాలూరులో నరికేసిన మామిడి తోట

నానాటికి దిగదుడుపు

కందుకూరు డివిజన్‌లో 14వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతుండగా.. గతంలో సుమారు 50వేల టన్నుల దిగుబడి వచ్చేదని అంచనా. ఎకరాకు సరాసరి దిగుబడి 4 టన్నులుగా ఉండేది. 2023 నుంచి ప్రతికూల వాతావరణం, తెగుళ్ల ప్రభావం, పండు ఈగ, టెంకె పురుగు ఉద్ధృతి పెరిగి.. దిగుబడి సగానికి పడిపోయింది. కొన్నిచోట్ల టన్ను మాత్రమే వస్తోంది. కాయ చూడటానికి నాణ్యంగా కనిపించినా.. పండు ఈగ ప్రభావంతో.. లోపల పురుగు ఉండటంతో కొనుగోలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మే నెలలో కాయ కొంత మెరుగ్గా ఉన్నా.. ఇటీవల తరచూ కురుస్తున్న వర్షాలతో పురుగు సమస్య అధికమైంది. పంటను కాపాడుకునేందుకు ఒక్కో రైతు 4, 5 సార్లు పురుగు మందులు పిచికారీ చేశారు. సేద్యం ఖర్చులు పెరిగాయి. ఈ ఏడాది మొదట్లో టన్ను నాణ్యతను బట్టి రూ.50వేల నుంచి రూ. 60వేలు ఉండగా.. చివర్లో అదికాస్త రూ. 30వేలకు పడిపోయింది. ఉలవపాడు మండలం వీరేపల్లిలోని మామిడి మార్కెట్ సైతం రైతులకు ఉపయోగపడటం లేదు. ప్రాసెసింగ్ యూనిట్లు కూడా లేవు. దాంతో ప్రతికూలతల మధ్య తోటలు సాగు చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ఇక కౌలు రైతుల సంగతి మరింత దారుణంగా ఉంటోంది. దాంతో గుడ్లూరు, పాజర్ల, చినలాటరపి, పోట్లూరు, వీరేపల్లి, బద్దిపూడి, రాజుపాలెం, కందుకూరు ప్రాంతాల్లో తోటలను తొలగిస్తున్నారు.

ప్రాథమిక దశలో జాగ్రత్తలు అవసరం

ఏటా డిసెంబరు ఆఖరు, జనవరి నెలల్లో తోటలు పూత, పిందె దశలో ఉంటాయి. ఆ సమయంలోనే పండు ఈగ, టెంకె పురుగు వ్యాపిస్తుంది. అప్పుడే రైతులు జాగ్రత్తలు పాటించాలి. పిందె దశలో ఫ్రూట్ కవర్లు కట్టడం వంటి చర్యలు చేపట్టాలి. ఒక్కో కవర్ రూ. 2 ఉంటుంది. కేవీకే ద్వారానూ రైతులకు అందజేస్తాం. కవర్ల వినియోగంతో తెగుళ్లు, పురుగు ప్రభావం ఉండదు. నాణ్యమైన దిగుబడి పొందొచ్చు.

– విశాల్, ఉలవపాడు ఉద్యానశాఖ అధికారి



నడి రోడ్డులో నగుబాటు

ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం.. విద్యుత్తు శాఖ అధికారుల ఉదాసీనత.. ఆ శాఖల మధ్య సమన్వయ లోపంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అందుకు నిదర్శనం.. నెల్లూరులోని రవాణాశాఖ కార్యాలయం రోడ్డు మధ్యలోని ఈ స్తంభం. తారు రోడ్డు వేసే సమయంలో కనీసం పక్కకు జరపాలన్న ఆలోచన చేయలేదు. అలాగే ఉంచి.. వేసేశారు.

– ఈనాడు– నెల్లూరు

నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు

గుడ్లూరులో వెలుగులోకి

కందుకూరుపట్టణం గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరులో నకిలీ మద్యం తయారీ గుట్టును డిజిటల్ లావాదేవీలు రట్టు చేశాయి. ఈ వ్యవహారాన్ని ఛేదించడంలో నిందితులు ఫోన్‌పే ద్వారా జరిపిన లావాదేవీలే కీలకమయ్యాయి.

స్వాధీనం చేసుకున్న స్పిరిట్, తయారీ సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

అలా తీగలాగితే..

ఇటీవల అమలాపురం, కాకినాడలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు నడుస్తున్నట్లు సమాచారం అందడంతో.. వారం రోజులుగా ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. ఆ క్రమంలోనే శుక్రవారం రేపల్లెలో సోదాలు చేశారు. ఓ వ్యక్తి నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధారించుకుని.. అదుపులోకి తీసుకున్నారు. అతడి సెల్‌ఫోన్ సైతం స్వాధీనం చేసుకుని.. పరిశీలించారు. అందులో నెల్లూరులో ఉంటున్న ఆంజనేయ వర్మతో ఫోన్‌పే లావాదేవీలు విరివిగా జరిగినట్లు గుర్తించారు. రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎస్పీ మధుబాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అధికారి ఈశ్వరరావు, కందుకూరు సీఐ రేవతి, కావలి, బుచ్చి, నెల్లూరు రెండో పట్టణ ఎక్సైజ్ అధికారులు విచారించగా.. ఆంజనేయవర్మ నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టయింది.

గుట్టుచప్పుడు కాకుండా...

గుడ్లూరు గ్రంథాలయం ఎదురు వీధిలోని ఓ పాఠశాల పక్కన ఆంజనేయవర్మ కుటుంబం నివాసం ఉంటోంది. హైదరాబాద్, విజయవాడ నుంచి స్పిరిట్ కొనుగోలు చేసిన అతడు.. నకిలీ మద్యం తయారు చేస్తున్నాడు. దాన్ని ప్లాస్టిక్ సీసాల్లో 180 ఎం.ఎల్. చొప్పున నింపుతున్నాడు. వాటికి మూతలు, సీల్ వేయడానికి ప్రత్యేకంగా యంత్రాన్ని సమకూర్చుకున్నాడు. ఖాళీ మద్యం సీసాలు నిల్వ చేయడానికి గుడ్లూరు శివాలయం ఎస్టీ కాలనీలో ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. అక్కడి వారికీ మద్యం సీసాలు అనే సంగతి తెలియకుండా.. నిల్వ చేస్తున్నారు. కొనుగోలు చేసిన స్పిరిట్‌ను ఆరుబయటే నిల్వ ఉంచారు. తయారీ సమయంలో డబ్బాల మూత తీసి ఇరవై లీటర్ల క్యాన్లకు నింపి మద్యం తయారు చేస్తున్నారు. దాన్ని నెల్లూరు, కావలి, కందుకూరు ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. నెల్లూరులో ప్రస్తుతం జరుగుతున్న రొట్టెల పండగ సందర్భంగా ఎక్కువ మొత్తంలో మద్యం విక్రయించవచ్చని భావించి.. ఆ మేరకు రెండు డ్రమ్ముల్లో సుమారు 400 లీటర్ల స్పిరిట్‌ను నిల్వ ఉంచారు. సుమారు రెండు వేల ఖాళీ మద్యం సీసాలను కొనుగోలు చేసి రంగం సిద్ధం చేశారు. ఈ లోగా అధికారులు గుట్టు రట్టు చేశారు. స్వాధీనం చేసుకున్న స్పిరిట్, మద్యం తయారీ సామగ్రిని కందుకూరు ఎక్సైజ్ సీఐ కార్యాలయానికి తరలిస్తున్నామని ఏసీ దయాసాగర్ తెలిపారు.

దోచుకున్నా.. దొరలే!

గృహ నిర్మాణశాఖలో ఇష్టారాజ్యం ● విచారణ పూర్తికాకుండానే.. మళ్లీ పోస్టింగ్‌లు

'పేదల ఇళ్ల పేరుతో రూ. కోట్లు సంపాదించుకున్నాం. ఒక వేళ అధికారులు తప్పులు గుర్తించినా పర్వాలేదు. సస్పెండ్ అవుతాం. మళ్లీ పోస్టింగ్ తెచ్చుకుంటాం. అవసరమైతే సంపాదించిన మొత్తంలో కాస్త ఖర్చు పెడితే చాలు. దర్జాగా అదే పోస్టింగ్‌లోకి మళ్లీ రావొచ్చు.'

– గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన కొందరు అధికారులు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు చెప్పిన మాటలివి.

ఈనాడు, నెల్లూరు

ప్రస్తుతం అక్షరం పొల్లుపోకుండా అదే జరుగుతోంది. గృహ నిర్మాణశాఖలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తిన్నదంతా కక్కించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు చెప్పిన నాయకులు.. ప్రస్తుతం గతంలో వైకాపా నాయకులతో అంటకాగడంతో పాటు రూ. కోట్ల విలువైన ఇసుక, ఇనుము, సిమెంట్‌ను కాజేసిన కొందరు అధికారులకు వంతపాడుతున్నారు. పెండింగ్ విచారణ పేరుతో.. వారికి మళ్లీ పోస్టింగ్‌లు ఇస్తుండగా.. వారు తిరిగి అక్రమాలకు పాల్పడుతున్నారు.

నిర్మాణ సామగ్రి పక్కదారి..

జిల్లాలో మొత్తం 84,560 ఇళ్లు మంజూరు కాగా.. 25,343 పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో కొన్ని పాత ఇళ్లతో పాటు లబ్ధిదారులే సొంతంగా కట్టుకున్నవి 18వేల వరకు ఉండగా.. సుమారు 6వేలు ఆప్షన్‌లో పూర్తి చేశారు. అత్యధికం నాసిరకంగా ఉండటంతో లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు. దీనికి ప్రధాన కారణం.. ప్రభుత్వం ఇచ్చే 90 బస్తాల సిమెంట్, 342.90 కిలోల ఇనుము, 20 టన్నుల ఇసుకను కాజేసి.. 35 బస్తాల సిమెంట్, అరకొరగా ఇనుము వినియోగించడమే. దీనిపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించినా ఆశించిన పురోగతి కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో సంగంలో పనిచేసే సమయంలో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించి ఏఈ కరీముల్లాను సస్పెండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామపురంలో విధులు కేటాయించగా.. అక్కడా సిమెంట్ అమ్ముకుంటూ పట్టుబడ్డారు. నెల్లూరు ఏఈగా పనిచేస్తున్న మధుసూదన్‌రావుపై ఆరోపణలు రాగా.. విచారణ చేసిన అధికారులు రూ. 34 లక్షల విలువైన ఇనుము, సిమెంట్‌కు లెక్కలు లేవని తేల్చి సస్పెండ్ చేశారు. తాజాగా కొండ్లపూడి, భగత్‌సింగ్ కాలనీల్లో రూ. 39 లక్షల విలువైన సిమెంట్, స్టీలు తేడాలు ఉన్నట్లు గుర్తించారు. దీనికి అప్పటి మధుసూదనరావును బాధ్యుడిగా గుర్తించి.. ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. అక్కడి నుంచి తిరిగి సమాధానం వచ్చేలోపు తిరిగి సదరు ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

కొండ్లపూడి జగనన్న కాలనీలో స్టాక్ గోదాం ఇదే

● దీనిపై గృహ నిర్మాణశాఖ పీడీ వేణుగోపాల్ వివరణ కోరగా.. కొండ్లపూడి, భగత్‌సింగ్ కాలనీల్లోని గోదాముల్లో సిమెంట్, స్టీలు ఆన్‌లైన్ లెక్కలకు, క్షేత్రస్థాయిలోని వాటికి తేడాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఉన్నతాధికారులకు నివేదించామని, అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ

బీసీ వసతి గృహాల్లో ఎఫ్ఆర్ఎస్ తప్పనిసరి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : జిల్లాలో బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంక్షేమ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖఅధికారిణి పి. వెంకటలక్ష్మమ్మ పేర్కొన్నారు. శనివారం సోదన్ నగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో సంక్షేమ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

రొట్టెల పండగకు 1700 మందితో బందోబస్తు

దర్గా వద్ద ఎస్పీ, అదనపు ఎస్పీకి సూచనలు ఇస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎస్పీ జి.కృష్ణకాంత్ ముందస్తు చర్యలు తీసుకున్నారు. జిల్లాతో పాటు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన 1700 మంది సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. వారిలో ఎస్పీ, అదనపు ఎస్పీ, పది మంది డీఎస్పీలు, 50 మంది సీఐలు, 131 మంది ఎస్సైలు, 267 మంది ఏఎస్సైలు, హెచ్‌సీలు, 710 మంది కానిస్టేబుళ్లు, 96 మంది మహిళా కానిస్టేబుళ్లు, 288మంది హోంగార్డులు, 49 మంది మహిళా హోంగార్డులు, 63 మంది ఏఆర్ సిబ్బందితో పాటు అయిదు స్పెషల్ పార్టీలు అందుబాటులో ఉండనున్నాయి.

ఐజీ పరిశీలన.. ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం ఎస్పీ జి.కృష్ణకాంత్‌తో కలిసి పరిశీలించారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనంతరం పోలీసు కవాతు మైదానంలో బందోబస్తు విధులకు హాజరైన సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఘాట్ వద్ద రొట్టెలు పట్టుకునే సమయంలో భక్తులను అప్రమత్తం చేస్తూ ఉండాలన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, డీఎస్పీలు ఉన్నారు.

ప్రణాళికలతోనే గ్రామాల అభ్యున్నతి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లాలో పల్లెలు సమగ్రాభివృద్ధి చెందాలంటే మీరిచ్చే ప్రణాళికలే ప్రధానమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. పంచాయతీల పురోగతిపై జడ్పీ సమావేశమందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని మండల, గ్రామస్థాయి సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. జడ్పీ సీఈవో మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్ష్యాలతో కార్యాచరణ రూపొందించిందని చెప్పారు. ఆ ప్రకారం గ్రామాల్లో ప్రగతిపనులు సాగాలన్నారు. అందుకోసం ప్రణాళికల్ని సిద్ధం చేయాలని తెలిపారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఎంపీడీవోలు, ఏవోలు, రిసోర్స్‌పర్సన్లు, పాలనాధికారులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం.. నిందితుడూ మైనరే

కొండాపురం, న్యూస్‌టుడే: ఓ బాలుడు.. బెదిరించి అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చిన ఘటన కొండాపురం మండలంలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఓ గ్రామానికి చెందిన బాలుడు కొంత కాలం క్రితం అదే గ్రామానికి చెందిన బాలిక బహిర్భూమికి వెళ్లడం గమనించి అనుసరించాడు. అక్కడే బెదిరించి అత్యాచారం చేశాడు. ఇటీవల బాలిక ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చేరారు. కడుపు నొప్పిరావడంతో అధ్యాపకులు ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో వారు ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. వైద్యులు ఆమెను నెలల గర్భిణిగా నిర్ధారించారు. బాధితురాలు విషయం తెలియజేయడంతో కుటుంబసభ్యులు శుక్రవారం కొండాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో కేసు నమోదు కాగా.. కావలి డీఎస్పీ శ్రీధర్, కలిగిరి సీఐ వెంకటనారాయణ శనివారం గ్రామంలో విచారణ చేపట్టారు.

తొమ్మిదేళ్ల బాలికపై..

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: బాలికపై ఓ వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరుగ్రామీణ మండలంలోని ఓ ప్రాంతంలో దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి మూడో తరగతి చదివే బాలిక ఉంది. అదే ప్రాంతంలో శీనయ్య అనే వ్యక్తి ఓ గదిని అద్దెకు తీసుకుని మినరల్ వాటర్ సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల రెండో తేదీ బాలిక ఇంటి వద్ద ఆడుకుంటుండగా.. శీనయ్య చిన్నారిని మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచార యత్నం చేశాడు. ఇంట్లో చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులతో కలిసి వెళ్తుండగా ఆయన్ని చూసి భయపడింది. అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బాలికను అడగ్గా అసలు విషయం చెప్పింది. వారు శనివారం నెల్లూరుగ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేలో భద్రత కట్టుదిట్టం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రొట్టెల పండగకు రైల్వే శాఖ భద్రత కట్టుదిట్టం చేసినట్లు రైల్వే సీఐ ఎ.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు రైల్వే డీఎస్పీ జి.మురళీధర్ పర్యవేక్షణలో 105 మంది సిబ్బందితో నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్, నెల్లూరు సౌత్, వేదాయపాళెం, వెంకటాచలం రైల్వే స్టేషన్లలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రంగనాయకుల పేట రైల్వే బ్రిడ్జి, ఆత్మకూరు బస్టాండు రైల్వే బ్రిడ్జి, నక్కలోళ్ల సెంటర్, సౌత్ రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా గస్తీని ఏర్పాటు చేశామన్నారు.

జంతు ప్రేమికులూ.. జాగ్రత్త!

నేడు ప్రపంచ జూనోసిస్ డే

ఉరుకులు పరుగుల జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడం, మానసిక ప్రశాంతత, కాలక్షేపం కోసం జంతువులను పెంచేవారి సంఖ్య జిల్లాలో పెరుగుతోంది. జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులను జూనోటిక్ అంటారు. పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), సంగం

జిల్లాలో 2018 లెక్కల ప్రకారం ఆవులు 57,343, గేదెలు 6,27,930, గొర్రెలు 10,20,764, మేకలు 3,64,197, గుర్రాలు 36, గాడిదలు 44, ఒంటెలు 32, పందులు 3,226, వీధి, పెంపుడు కుక్కలు 30,669, కుందేళ్లు 542, బాతులు 18,850, పౌల్ట్రీ కోళ్లు 15,88,106 ఉన్నాయి. కుక్కలు, పిల్లుల నుంచి ప్రాణాంతకమైన జూనోటిక్ వ్యాధైన రేబిస్ సోకుతుంది. జూనోసిస్ డే సందర్భంగా జిల్లాలోని పశువైద్యశాలలు, ప్రాంతీయ వెటర్నరీ ఆసుపత్రులలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను ఆదివారం ఉచితంగా వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

రేబిస్‌తో అప్రమత్తంగా ఉండాలి

పిచ్చికుక్క ద్వారా వ్యాప్తి చెందే అతి భయంకరమైన, ప్రాణాంతక వ్యాధి రేబిస్.. కుక్క ఉమ్ముతో ఉండి కరవడం, శరీరంపై పుండు ఉండి దానిపై పిచ్చి కుక్క నాకినా, చొంగపడినా ఈ జబ్బు వస్తుంది. పిచ్చికుక్క కరిచి గాట్లు పడ్డ ప్రదేశాన్ని సబ్బునీళ్లతో శుభ్రంగా కడిగి, వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు ఏటా తప్పనిసరిగా వేయించుకోవాలి.

అవగాహన అవసరం

పందుల ద్వారా మెదడువాపు, పశువుల ద్వారా బ్రూసెల్లోసిస్, జంతువుల నుంచి దొమ్మవ్యాధి(ఆంత్రాక్స్), క్షయవ్యాధి(టీబీ), లెప్టోస్పైరోసిస్ తదితర వ్యాధులు మనుషులకు వ్యాపిస్తాయి. విదేశాల నుంచి వలస వచ్చే పక్షుల ద్వారా కోళ్లకు వ్యాపించే వ్యాధి బర్డ్‌ఫ్లూ.. ఇది కోళ్ల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. గుడ్లు, మాంసం బాగా ఉడికించి ఉపయోగించడం ద్వారా బర్డ్‌ఫ్లూని రాకుండా చూసుకోవచ్చు. పశువుల ద్వారా వచ్చే జూనోటిక్ వ్యాధులు, వాటి లక్షణాలపై పశుపోషకులకు కచ్చితంగా అవగాహన ఉండాలి.. తద్వారా వ్యాధులు సోకకుండా రైతులు అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టవచ్చు. అవగాహన పెంపొందించుకోవడంతోపాటు ఎప్పటికప్పుడు పశువులు, పెంపుడు జంతువులకు టీకాలు క్రమం తప్పకుండా వేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

50వేల యాంటీ రేబిస్ టీకాలు సిద్ధం

రమేష్‌నాయక్, పశుసంవర్ధకశాఖ జేడీ.. జూనోసిస్ డే సందర్భంగా జిల్లావ్యాప్తంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తాం. జిల్లాలోని పశు, ప్రాంతీయ పశువైద్యశాలలు, వెటర్నరీ పాలిక్లినిక్‌ల వద్ద 50వేల యాంటీ రేబిస్ టీకాలు ఉంచాం. యజమానులు పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి. జూనోసిస్ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.

సం॥ బాధితులు			
2022-12,691	2023-16,991	2024- 24,095	2025 (జూన్ వరకు) 15,453

గోడలు కూల్చిన ఇంటి వద్ద కూర్చున్న ఖాజాబి

వైకాపా నాయకులే కూల్చేశారు

పొదలకూరు, న్యూస్‌టుడే: తాను ఇంట్లో లేని సమయంలో రేకుల ఇంటి గోడలను వైకాపా నాయకులు పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని దౌర్జన్యంగా కూల్చేశారని తాటిపర్తి గ్రామానికి చెందిన ఖాజాబి వాపోయింది. శనివారం బాధితురాలు మాట్లాడుతూ.. ఈనెల 1న బంధువుల ఇంటికెళ్లగా వైకాపా నాయకుడు పరమేశ్వర్‌రెడ్డి అతని కుమారుడు మరికొందరు కలిసి గోడలు కూల్చేసి ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురుగా చేశారని తెలిపారు. భర్త మరణించడంతో ఒంటరిగా జీవనం సాగిస్తున్న నాపై ఇంత దారుణానికి పాల్పడటంతో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. పొదలకూరు ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ ఖాజాబి ఇంటిని కూల్చిన ఘటనలో ఈనెల మూడున కేసు నమోదు చేశామన్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని తెలిపారు.

ఆత్మకూరు వైద్యశాల అభివృద్ధికి రూ. 19కోట్లు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు జిల్లా వైద్యశాల అభివృద్ధికి రూ.19 కోట్లు మంజూరయ్యాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని 22వ వార్డు పరిధిలో వీవర్స్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 87 వేల గృహాలున్నాయని, తెదేపా నాయకులు, కమిటీలు ఇంటింటికి వెళ్లి కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. 18335 కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనంలో భాగంగా 27104 మంది పిల్లలకు సంబంధించి రూ. 35.26 కోట్లు.. 13 వేల తల్లుల ఖాతాలో నగదు జమైందని చెప్పారు. అన్నదాతా సుఖీభవ కింద 34,731 రైతులు ఇప్పటి వరకు రిజిస్టర్ అయినట్లు వివరించారు. పురపాలక పరిధిలో రూ. 56 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేయనున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ సిబ్బందికి గ్యాస్ స్టౌలు పంపిణీ చేశారు. సాయంత్రం ఏఎస్‌పేట మండలం కుప్పూరుపాడులో పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కరపత్రం ఇస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

కలలు తీరకుండానే.. కన్నీరు మిగిల్చి

విడవలూరు, న్యూస్‌టుడే: కన్నవారి కలలు తీర్చకుండానే.. చిన్న వయసులో ఆ బాలుడు నయం కాని కండరాల వ్యాధితో కడతేరి కన్నీరు మిగిల్చిన ఉదంతమిది. స్థానికులు, బాధిత కుటుంబీకుల కథనం మేరకు. . విడవలూరు మండలం అలగానిపాడుకు చెందిన చల్లా హరికృష్ణ, పద్మావతి దంపతులకు ఇద్దరు సంతానం. ఏకైక కుమారుడు **లక్ష్మీనరసింహ(12)** ఏడో తరగతి చదువుతున్నారు. బాలుడిపై విధి చిన్నచూపు చూసింది. ఆరో తరగతి వరకు బాగానే ఉండగా, ఒక్కసారిగా కండరాల వ్యాధి సోకడంతో రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. తల్లిదండ్రులు ఎలాగైనా కాపాడుకోవాలని చెన్నై, తిరుపతి, నెల్లూరు వంటి నగరాల్లో స్థోమతకు మించి లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స చేయించినా నయం కాకపోవడంతో కుంగిపోయారు. మూడు నెలల నుంచి మంచానికే పరిమితమై, శుక్రవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందారు. తల్లిదండ్రులు రోదిస్తుండగా వారిని ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిల్లా భూగర్భ గనులశాఖ అధికారిగా శ్రీనివాసరావు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారిగా కె.శ్రీనివాసరావును నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు ఏడీగా పని చేస్తున్న ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

తపస్సు మానుపై అర్జున వేషధారి

ఉత్సాహంగా తపస్సుమాను

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నెల్లూరు మూలాపేటలో కొలువుదీరిన ద్రౌపదీ సమేత కృష్ణ, ధర్మరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి తపస్సుమాను కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. మహాభారతంలో పాశుపతాస్త్రం కోసం పరమశివుని ఆశీస్సులు పొందేందుకు అర్జునుడు తపస్సు చేశాడు. ఇందుకు సంబంధించిన సన్నివేశాలను విగ్రహాల రూపంలో ఓ వైపున ధర్మరాజు గుడి, మరో పక్క శివాలయం నుంచి వేర్వేరుగా ఊరేగింపులు మైదానం వద్దకు చేరుకున్నాయి. అనంతరం అర్జున వేషధారి తపస్సు మాను ఎక్కి అక్కడి నుంచి భక్తులకు నిమ్మకాలు విసిరేసే కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి, అమ్మవార్లను నగరంలో ఊరేగించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
MSME బ్రాంచ్-21228, ఆర్‌వీఎస్ రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరుజిల్లా
అధీకృత అధికారి:కె.అమర్, మొబైల్ నెం.99498 65463, బ్రాంచ్ ఈ-మెయిల్ ఐడీ: sbi.21228@sbi.co.in

స్వాధీనం చేసుకున్న వాహనాల (బస్సులు) యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

మా ఋణగ్రహీత క్రింద పేర్కొన్న వాహనాల (బస్సుల) యొక్క ఇ-వేలం కోసం ఇ-కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి "అది ఉన్న చోటనే ఉంది". ఈ వాహనాల (బస్సుల)కు బ్యాంక్ నిధులు సమకూర్చింది మరియు ఋణగ్రహీతలు వాయిదాలు చెల్లించడంలో విఫలం కావడంతో, బ్యాంక్ బస్సులను స్వాధీనం చేసుకుంది మరియు దానిని తేది.23-07-2025న ఆన్‌లైన్‌లో వేలం వేస్తున్నారు.

ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	వాహనం వివరాలు	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల	ఈ-వేలం తేది & సమయం
శ్రీమతి కొండపాకు హరిప్రియ, డోర్ నెం.26-2-126, 1వ వీధి, చంద్రమౌళి నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. లోన్ ఖాతా నెం.: 41325217896	EICHER BUS AP 39 UJ 7520 / 2022 & EICHER BUS AP 39 UJ 5237/2022	రూ.48,60,000/- + 18% GST ధరావత్తు: రూ.4,86,000/-	తేది.23.07.2025 మ. 12.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు

నియమ నిబంధనలు : 1) వాహనము రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 15% శాతాన్ని వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన 75% మొత్తాన్ని విక్రయ తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. 3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. 4) గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాన్ని గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును. 5) వాహనాల పార్కింగ్ యార్డ్ అద్దెను గెలుపొందిన బిడ్డరు తప్పనిసరిగా చెల్లించవలెను. 6) ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి మూడు రోజుల ముందుగా పైన తెలిపిన బ్రౌజర్‌లో https://baanknet.com నందు లేదా యూఆర్‌ఎల్ https://ebkray.in/baankenet.com/eauction-psb/x-login నందు ఎవరికి వారే రిజిస్ట్రేషన్ లేదా నమోదు చేసుకొనవలెను. 7) ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్‌లోని "Buyer / Guide for Login & Registration" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొని చూడవలసినదిగా సూచించడమైనది. 8) అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన URL https://ekray.in లేదా baanknet.com నందు వేలం తేదిని పరిశీలించి, యస్‌బిఐ బ్యాంకు ఎంచుకుని, నియమ నిబంధనలు అనుమతించి పాల్గొనవలెను. 9) తదుపరి వివరముల కొరకు 1) కుంచి అమర్, చీఫ్ మేనేజర్ (SBI MSME బ్రాంచ్, లక్ష్మీపురం) మొబైల్ నెం.99498 65463, 2) బి.వేణు అమిత్ కుమార్, డిప్యూటీ మేనేజర్, మొబైల్ నెం.98858 33550, 3) పి.రవీంద్ర రెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం.99482 26336.

తేది: 05.07.2025, ప్రదేశం: MSME బ్రాంచ్, నెల్లూరు — సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 9,332
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 74,656
వెండి గ్రాము :	రూ. 114.10

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	123
లేయర్	112
బ్రాయిలర్స్	224
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	246
లేయర్ మాంసం	190

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

COACHING CENTRES

Sharma Coaching Center – IIT Maths Crack IIT with the Best. Ph. 9381532328

I to X, ఇంటర్, EAMCET, JEE Mains, IIT & NEET లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీచరణ్ IIT & NEET అకాడమీ. సంప్ర : ✆ 99635 18004

A Well Known Coaching Center at B.V. Nagar Require Teachers for Hindi-1, Study Hour-1, Contact: 99599 22164, 99858 41390

HOME TUITIONS

Maths / English Home Tuitions చెప్పబడును. 6-10th CBSE / State Syllabus with Strong Foundation / Concept Clarity / Exam Success. Ph:9676992145

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

HEALTH & CARE

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

OLD AGE HOME

Lotus Retirement Home : ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన ఆహారం & వినోద కార్యక్రమాలతో స్థాపించబడిన సంస్థ. నెల్లూరు ✆ 89859 65614

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

నెల్లూరులోని అన్ని లేఅవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి.నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు & ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్ర॥ ✆ 97048 87789, 94409 34689

అతి తక్కువ ధరలలో ఇండ్లు, స్థలాలు, వెంచర్లకు, ఫామ్ హౌస్‌లకు అనువైన పొలములు అమ్మబడును. స్థిరాస్తులపై రుణ సౌకర్యం కలదు. సంప్ర. ✆ 98664 35396, 96037 90079

RRR కన్స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

నెల్లూరుకు అతి దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కేవలం 6 లక్షల నుంచి 10 లక్షల వరకు కలవు. సంప్రదించండి. ✆ 99630 01803

FLAT FOR SALE

Flat No 307, Rohitha Paradise, B Block, Opp: KIMS Hospital, 1700Sft, 1Car Parking, 34.624 S/y. Cont: 9440055664

2BHK, 925 Sft., Varshitha Heights, first floor, flat no. 104, Near Satyamji layout, Beside sachivalayam, kakupalli, Nellore. ✆ 94929 47704, K Venkatarao.

FLATS FOR SALE — నెల్లూరు B.V. నగర్ SANGHAMITRA HOMES నందు 2BHK FLATS FOR SALE READY TO OCCUPY. 94933 09777 92472 56585

FLATS FOR SALE — నెల్లూరు B.V. నగర్ DRK JEWEL ROCKS నందు 3 BHK/ 2BHK FLATS FOR SALE READY TO OCCUPY. 90300 44271 98660 17066

FLATS FOR SALE — నెల్లూరు, పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లోని సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మించిన Pride Avenue అపార్ట్‌మెంట్ Ready to Occupation 3 BHK, 2 BHK Flats Salesకు కలవు. Ph: 94402 76429, 93982 29337

నెల్లూరు సిటీ, పెద్దచెరుకూరులోని సిరి గార్డెన్స్‌లో జానకీరామ టవర్స్‌లోని సెకండ్ ఫ్లోర్‌లో డబుల్ బెడ్‌రూమ్ 950 చ.అ., కారు పార్కింగ్‌తో సహా ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98499 32309

ఫ్లాట్ ఫర్ సేల్. నెల్లూరు హరనాథపురం నందు 2 బెడ్‌రూమ్ with fully furnished 1315 s.ft. డబల్ కార్ పార్కింగ్‌తో అమ్మబడును. Contact: 95811 85566

నెల్లూరు సిటీ ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్‌లో 1560 s.ft. గల 3 BHK Flat 40 లక్షలకే అమ్మకానికి కలదు. కొనదలచిన వారు వివరాలకు సంప్రదించండి. ✆ 94415 82575

★ పెద్ద చెరుకూరు (అల్లీపురం) సిరిగార్డెన్‌లోని గణేష్ సాగర్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK East & West ఫేస్ ఫ్లాట్స్ (1300 Sft) అమ్మబడును. మర్రి శీనయ్య. ✆ 97019 04999, 96184 84822

నెల్లూరు, మారుతి షోరూమ్ ఎదురుగా గల Old Spinning Mill Layout (Sardar Vallabhaipatel Nagar) లో తూర్పు Plot No. 134, అంకణములు 40 అమ్మకమునకు ✆ 79898 70805

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

నెల్లూరు కల్లూరుపల్లి AP హౌసింగ్ బోర్డు కాలనీ నందు 16.66 అంకణాల స్థలంలో 733.60 sq.ft. గ్రౌండ్ ఫ్లోర్ + 733.60 sq.ft (1st ఫ్లోర్) అమ్మకమునకు కలదు. Rs. 45,00,000/- సంప్రదించండి. ✆ 93665 71279, 91500 38374

నెల్లూరు, పడారుపల్లి మారుతి లేఅవుట్ లో 22 అ॥లో 25 అ॥ కట్టుబడి గల డూప్లెక్స్ ఇండిపెండెంట్ ఇల్లు, 3 బెడ్‌రూమ్‌లు, వెస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్ అమ్మబడును. ధర : 90 లక్షలు ✆ 94401 82350

నెల్లూరు లేక్యూ కాలనీ 13వ వీధి నందు 18 అంకణాలు & 30 అంకణాలు స్థలంలో పాత ఇల్లు (తూర్పు ఫేసింగ్)తో సహా అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 94402 36236, 70369 58958

4వ మైలు సెంటర్, భారత్ పెట్రోల్ బంక్ వీధి, అశోక్‌నగర్‌లో 17 అం॥ల స్థలంలో 32 అం॥ల కట్టుబడి కల్గి, తూర్పు వీధి పోటు, 30 అడుగుల రోడ్డు ఇల్లు & ఇంటి ముందు షాపుతో సహా అమ్మబడును. ధర : 60 లక్షలు, 6 cc కెమెరాలు + ఏ/సి ఫ్రీ ✆ 94911 33167

తక్కువ బడ్జెట్‌లో — నెల్లూరు సిటీలో మెయిన్ రోడ్డు ఆనుకొని కొత్త అపార్ట్‌మెంట్స్. ఇల్లు కొనలేని వారికి కూడా పూర్తి బ్యాంక్ లోన్ సౌకర్యం 81868 80088

LAND FOR SALE

LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

LAND FOR SALE — నెల్లూరు జిల్లా, రాపూరు మండలం సిద్ధవరం గ్రామము నందు 4.5 ఎకరముల ల్యాండ్ అమ్మకమునకు కలదు 90008 69241 77803 25546

PLOT FOR SALE

చీరాల, NH- 167-A దగ్గర, రామాపురం బీచ్ దగ్గర, 15 సెంట్స్ నుండి 1/2 ఎకర్ ప్లాట్స్ అమ్మకం. రిసార్ట్స్ & బీచ్ విల్లాస్‌కు అనుకూలం. ✆ 9246187205, 9912345533.

కోవూరులోని పాటూరు రోడ్ లో గల DTCP లేఅవుట్ నందు 23 అం. ప్లాట్లు అన్ని వసతులతో అమ్మకానికి కలవు. Ph: 9380544418

33.5 అంకణముల స్థలం ధనలక్ష్మీపురం సహజా లేఅవుట్‌లో అమ్మబడును. సెల్: 9010403364

బృందావనం తిక్కన టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర 34 అంకణముల నార్త్ ఫేసింగ్ ప్లాటు ప్రైమ్ లొకేషన్‌లో అమ్మకమునకు కలదు. నెల్లూరు Contact Mob: 97032 53298

అం॥ 30 వేల నుండి 4 లక్షల వరకు ద్వారకమయి, కాకుపల్లి, ఎన్టీఆర్ నగర్ హైవే, పద్మావతి, అల్లీపురంలలో ప్లాట్స్ బ్యాంకు లోనుతో అమ్మబడును. సంప్ర : 77020 23359

మైపాడు రోడ్డు, సత్యనారాయణపురం దగ్గర 6 1/2 అం॥ల కమర్షియల్ స్థలం అమ్మబడును. Contact: 99088 79397

LEASE

300 Ankanams Open Space Available for Lease Narukur Main Road, Gudipallipadu. Ph : 9949403665

TO LET

TOLET : Ground Floor Shop for Rent Opp.Venkataramana Hotel, Pogathota Rent: 20,000/- First Floor House for Rent 7,000/- Ph: 9397688899

Flat for Rent : 2 BHK Flat 4th Floor, Srujana Residency, Ramamurthy Nagar. Contact No.8333935979

నెల్లూరు, శాంతినగర్, చర్చి వెనుక సందులో 2 బెడ్ రూమ్ ఇల్లు, 2nd ఫ్లోర్‌లో అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. అద్దె : 10,000 ✆ 94412 09841

FOR SALE / TOLET — Commercial Complex for SALE (18 Ankanams) at AZAD CENTRE CIRCLE, Chinna Bazar Road, Santhapet, Nellore. BROKERS EXCUSE GENUINE BUYERS ONLY. S.S. BASHA 90032 04695 90422 80671

COMMERCIAL

TO-LET 5000 Sft, G+2 Commercial Building Fathekhanpeta, Main Road, Nellore. Contact : 9849048316, 9299990603.

TOLET: 2 BHK Independent House for Office / Godown, FCI Colony, Nawabpeta 1 KM National Highway Ph: 99494 03665

TOLET @ మాగుంట లేఅవుట్ — నెల్లూరు సిటీ మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో Ready to Occupy 3,4,5 అంతస్తులు 10,000 SFT (ఫర్నిచర్‌తో సహా) బాడుగకు కలదు. Schoolsకి అనుకూలం. సంప్ర: ✆ 99497 22999

బృందావనం వాసన్ ఐకేర్ ఎదురుగా, AB డెంటల్ మిద్దెపైన 2500 s.ft. బిల్డింగ్ ఆఫీసులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు మరియు 300 s.ft. షాపు అద్దెకు కలదు. ✆ 89852 72827

అయ్యప్పగుడి, రైల్వే బ్రిడ్జి దగ్గర్లో 33 అం॥ ఖాళీ స్థలంలో ప్రహరీగోడ, 3 ఫేజ్ కరెంట్, నీటి వసతితో అన్ని సౌకర్యాలతో రేకుల ఇల్లు, గోడౌన్స్, స్టాక్ యార్డ్‌లకు అద్దెకు కలదు. ✆ 94409 43399

గోడౌన్ బాడుగకు — నెల్లూరు సిటీ కృష్ణపట్నం రోడ్డు హరనాథపురం ఆఖరున మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VRL గోడౌన్స్‌కు ఆనుకొని 15,000 SFT గోడౌన్స్‌కు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: ✆ 99497 22999

JOBS

Wanted Fresher / Exp Business Development Manager / Counsellor in Nellore. Attractive Salary. Contact : 8333872869

Wanted Abacus Teacher. Contact Cell No.99899 05976

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో పని చేయుటకు కావలెను. గౌతమి ఎలక్ట్రానిక్స్, ఆటోనగర్, నెల్లూరు. ✆ 63002 33491, 81426 84284

మా షోరూంలో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్, సేల్స్‌బాయ్స్ కావలెను. మంచి జీతము, ఆకర్షణీయ కమీషన్ ఇవ్వబడును. శ్రీ దక్షిణామూర్తి టెక్స్‌టైల్స్, మినీబైపాస్ రోడ్, నెల్లూరు. సంప్ర ✆ 94411 32023

R.K. GRAND Guest Innలో (అపోలో హాస్పిటల్ ఎదురు, నెల్లూరు) రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ ✆ 81432 19219

లోటస్ హాస్పిటల్ నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్లు, సీనియర్ నర్సింగ్ స్టాఫ్ మరియు డ్రైవరు కావలెను. పొగతోట, నెల్లూరు. Contact : 9121282909

శ్రీరామ్ ఫార్మ ఎక్విప్‌మెంట్స్ సంస్థ (Lovol) షోరూం నందు, నెల్లూరు, మిర్యాలగూడ, సూర్యాపేట బ్రాంచ్‌లలో పనిచేయుటకు 1-2 సం// అనుభవం గల అకౌంటెంట్లు కావలెను. మంచి జీతము. ✆ 96403 06306

శ్రీ బాలాజీ సర్వీసెస్ నెల్లూరు నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: ✆ 92814 44699, 92814 44701.

ప్రముఖ కంపెనీ తరపున పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 22-30 సం॥లోపు. విద్యార్హత 10th/ ఏదైన డిగ్రీ. ✆ 79890 48868

కావలెను. ఇంటి వద్దనే ఉంటూ ఇంటిపని, వంటపని (వెజిటేరియన్), సెక్యూరిటీ గార్డ్‌గా ఉండే భార్య, భర్తలు కావలెను. వసతి మరియు ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 72072 16528, 72072 16530

Wanted Lectures for Degree College. Subjects : Computer Science, Accounts, Reasoning, Arithmetic. Salary 25000 to 35000 thousand. Contact No. 79934 99360

BPCL పెట్రోల్ బంకు నందు పని చేయుటకు మేనేజరు, పంప్ బాయిస్ లేడీస్ / జెంట్స్ మరియు ఎయిర్ బాయ్ కావలెను. మినిబైపాస్ రోడ్, నెల్లూరు. Cont: 94408 96879

అడ్మిషన్ డిపార్టుమెంట్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్, టెలికాలింగ్‌లో అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : B.Tech, డిగ్రీ, MBA, జీతం 10-12k+ Inc. (టార్గెట్ లేదు) ✆ 79934 71557

ఓపి/ రిసెప్షన్‌కు లేడీస్ మరియు జెంట్స్ కావలెను. అర్హత : ఇంటర్, డిగ్రీ (9 AM to 8.30 PM) కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్ర : 94919 22489

నెల్లూరు, పొదలకూరు రోడ్డులోని శ్రీ లక్ష్మీ HP గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్, గోడౌన్ ఇన్‌ఛార్జి మరియు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర : 90877 66789

మెడికల్ డిస్ట్రిబ్యూషన్ షాపులో సేల్స్‌మెన్ కావలెను. 4 నుండి 5 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి కావాలి. ఫుల్‌టైమ్ / పార్ట్‌టైమ్. Cont: ✆ 93467 77932.

FREE JOBS: తిరుపతిలోని మా సంస్థ కొరకు, కంప్యూటర్ ఆపరేటర్లు, HR Recruiters, Counsellors, Tele Callers, BDMలు కావలెను. జీ: 15-35 వేలు. # ✆ 99906 78818.

లేడీ టెలికాలర్స్ కావలెను. ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ నందు జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ. జీతం + ఇన్సెంటివ్స్ ✆ 91772 34987

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు నరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WANTED MEDICAL REPRESENTATIVES — Locations: Vijayawada, Nellore, Hyderabad. Min. 2+ Years of Exp. in Ortho/ Neuro/ GP Segments. Send CV to office.hodgkin@gmail.com HODGKIN LIFE SCIENCES ✆ 87122 54253

ACCOUNTING

Wanted Tally Accountant (Male) 4 Years experience with computer knowledge. Sri Durga Hotel, Nellore. Send Resume to WhatsApp No: 7981540612

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

పెట్రోల్ బంకు పనుల అడ్డగింత

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు సంబంధించి శనివారం నిర్మాణ పనులు ప్రారంభించగా.. పలువురు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నూతనంగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి తద్వారా వచ్చే ఆదాయం రెవెన్యూశాఖ ఉద్యోగుల సంక్షేమానికి వినియోగించేలా గతంలో నిర్ణయించారు. ఈమేరకు గత వైకాపా ప్రభుత్వంలోనే అనుమతులు మంజూరు చేశారు. తాజాగా శనివారం ఉదయాన్నే పోలీసుల సహకారంతో జేసీబీ యంత్రంతో గోతులు తీస్తుండటాన్ని గమనించిన కందుకూరు అభివృద్ధి మండలి ప్రతినిధులు అడ్డుకున్నారు. విషయాన్ని ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా పనులు నిలుపుదల చేయించారు. అనంతరం స్థలం చుట్టూ ఎర్ర రిబ్బన్ కట్టడంతో పట్టణంలో చర్చనీయాంశమైంది.

నీటి వృథాకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

జలదంకి: జలదంకి అరుంధతివాడలోని గ్రామ రక్షిత నీటి పథకం పైపును అధికారులు శనివారం బాగుచేయించారు. కొన్ని నెలలుగా పైపు పగిలి వృథాగా నీరు వాగులోకి పోతుండేది. ఈనాడులో ఈ నెల 1న 'వృథా నీటికి అడ్డే లేదా!' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. ఎట్టకేలకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి వెంకట కృష్ణ పైపులైనుకు మరమ్మతులు చేయించి వృథాకు అడ్డుకట్ట వేయించారు. స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: పట్టణంలోని పోతురాజుమిట్ట నుంచి డంపింగ్ యార్డుకు వెళ్లే దారిలో ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేక రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంటోంది. – మనోజ్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. –కె.అనూష, మున్సిపల్ కమిషనర్

? వలేటివారిపాలెం మండలం కొండారెడ్డిపాళెములోని ప్రధాన రహదారిలో పలు వీధి దీపాలు వెలగడం లేదు. – కోటయ్య, స్థానికుడు

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

? మా గ్రామంలోని కూడళ్లలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లో నడవాలంటే అవస్థలు పడుతున్నాం.–కె.వేణు గోపాల్, తిమ్మసముద్రం

✓ మరమ్మతులు చేసి వెలిగేలా చూస్తాం.
– ఎం.బ్రహ్మయ్య, ఎంపీడీవో, జలదంకి

? తిమ్మసముద్రంలోని పలు చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. – కె.వేణు గోపాల్

✓ వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
– ఎం.బ్రహ్మయ్య, ఎంపీడీవో, జలదంకి

? మిట్టపాలెం బ్రాహ్మణ బజారులో విద్యుత్తు తీగలకు చిల్లచెట్లు తగులుతుండటంతో సరఫరా నిలుస్తోంది. - విజయకృష్ణ

✓ చెట్లను సిబ్బందితో తొలగింపజేస్తాం.
– మధుబాబు, ఏఈ –న్యూస్‌టుడే, గుడ్లూరు

? రేషన్ కార్డులో కుటుంబ సభ్యులకు వేరుగా కొత్త కార్డు కోసం దరఖాస్తు చేస్తుంటే, సచివాలయాల్లో వీలుపడదంటున్నారు.
– బట్రకాగొల్లు వెంకటేశ్వర్లు, కావలి పురపాలకం

✓ ప్రస్తుతం చిరునామా మార్పు, ఇతర సవరణలకు మాత్రమే అవకాశం ఉంది. – జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, –న్యూస్‌టుడే, కావలి

ముగిసిన ఎల్లమ్మతల్లి ఉత్సవాలు

ఊరేగుతున్న అమ్మవారు

దుత్తలూరు, న్యూస్‌టుడే: నర్రవాడలోని పులివర్తివారి ఎల్లమ్మతల్లి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. **కావలి:** పట్టణంలోని కొత్తబజారులో కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శనివారం భక్తులు భారీగా హాజరయ్యారు. అన్నసంతర్పణ చేశారు. ఆర్యవైశ్య కావలి కమిటీ అధ్యక్షుడు తటవర్తి రమేష్, ఆలయ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, వేణుగోపాల్, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సంఘం నూతన కమిటీ

కావలి, న్యూస్‌టుడే: సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా పసుపులేటి పెంచలయ్య, అధ్యక్షురాలిగా జయంతికుమారిలతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

చెత్త.. సంపద అయ్యేదెన్నడు?

గ్రామాల్లో తగలబెడుతున్న వైనం
పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే, కలిగిరి, ఉదయగిరి

పల్లెలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంతోపాటు పంచాయతీలకు ఆదాయ మార్గాన్ని చూపేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పేరుతో పరిసరాల పరిశుభ్రతపై కార్యక్రమాలు చేపడుతోంది. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో లక్ష్యం నీరుగారుతోంది.

ఉదయగిరి నియోజకవర్గంలో 143 పంచాయతీలు ఉన్నాయి. ఎక్కడా పూర్తిస్థాయిలో సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి రాలేదు. ఉదయగిరి మేజరు పంచాయతీలో 4 వేల వరకు నివాసాలుండగా సుమారు 17 వేల మంది జనాభా ఉన్నారు. నిత్యం టన్ను వరకు చెత్త ఉత్పత్తి అవుతుంది. కానీ తయారీ కేంద్రం అందుబాటులో లేదు. గతంలో తాటాకులతో ఒక షెడ్డును ఏర్పాటుచేసి వర్మీకంపోస్టు

కలిగిరిలో నిరుపయోగంగా సంపద తయారీ కేంద్రం

తయారు చేశారు. కొన్ని రోజులకే అది మూతపడి శిథిలమై పోయింది. కలిగిరి పంచాయతీలో ట్రాక్టర్లలో వ్యర్థాలను సంపద కేంద్రాలకు తరలిస్తున్నా.. కుప్పలుగా వేసి నిప్పు పెడుతున్నారు. నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి ఉంది.

కానరాని స్వచ్ఛత

వీధులతోపాటు ఇళ్లల్లోని వ్యర్థాలను హరిత రాయబారులు క్రమం తప్పకుండా సేకరించాలని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో జరగడం లేదు. దీంతో చెత్త సేకరణ జరుగుతుందా.. రిక్షాలు ఇంటి దగ్గరకు వస్తున్నాయా అనే సమాచారాన్ని ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం వివరాలు సేకరిస్తోంది. దీంతో అధికారులు అడపదడప పరిశీలన చేస్తున్నారే తప్ప.. ఎంత సంపద సృష్టి జరుగుతుంది, ఎక్కడా కేంద్రాలు వినియోగంలో రావాల్సి ఉంది అనే వాటిపై దృష్టి సారించడం లేదు. గ్రామాల్లో ఎక్కడా స్వచ్ఛత కనబడడం లేదు. చాలా చోట్ల సంపద కేంద్రాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మాత్రం వారికి చూపేందుకు అన్నట్లుగా ఒకటి, అర తొట్టెల్లో వర్మీకంపోస్టు మాత్రం ఉంచుతున్నారు. వాటిని తయారు చేసి క్రయవిక్రయాలు చేస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారే తప్పించి ఎక్కడా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రత్యేక దృష్టి : ప్రత్యూష, ఎంపీడీవో, కలిగిరి

సంపద తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాం. కలిగిరిలోని వ్యర్థాల నిల్వను క్లస్టర్ కేంద్రంగా రూపొందుతున్న కావలికి తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అక్కడ రీసైక్లింగ్ జరుగుతుంది. చెత్తకు నిప్పు పెట్టకుండా ఆదేశాలు ఇస్తాం.

నియోజకవర్గంలో ఇలా..

పంచాయతీలు: 143 చెత్త సంపద కేంద్రాలు: 108 వర్మీకంపోస్టు తయారీ జరుగు తున్నవి: 15 అమ్మకాలు చేసి, ఆదాయం జమచేసే పంచాయతీలు: 5

ఆలయానికి బియ్యం వితరణ

బియ్యాన్ని నిర్వాహకులకు అందజేస్తున్న నాయకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలోని సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వెయ్యి కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. శనివారం ఆలయానికి తరలించి తెదేపా నాయకుల సమక్షంలో నిర్వాహకులకు అప్పగించారు. తెదేపా మండల కన్వీనరు బయ్యన్న, నాయకులు రియాజ్, బి.నరసింహులు, రాజా తదితరులు పాల్గొన్నారు. **బిట్రగుంట:** బోగోలు రాజావీధిలోని సాయిబాబా మందిరంలో ట్రస్టు వ్యవస్థాపకురాలు అమర బచ్చు వర్ధంతి సందర్భంగా అమర ఛారిటబుల్ ట్రస్టు నిర్వహకులు డాక్టర్ ఆనందసాగర్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. **గుడ్లూరు:** స్థానిక నీలకంఠేశ్వరాలయం నిర్మాణానికి గుడ్లూరుకు చెందిన మక్కెన కోటయ్య భార్య రమణమ్మ కుటుంబసభ్యులు రూ.50,116 విరాళం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

దెబ్బతిన్న రోడ్డు

బోగోలు యాదవపాలెంలోని రైల్వేగేటు వైపునకు వెళ్లే రోడ్డు కుడివైపు మురుగునీటి కాలువ గోడ కూలింది. దీంతో రోడ్డు కూడా దెబ్బతింది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు, మలుపు తిప్పే సమయంలో కార్లు వంటి వాహనాల చక్రాలు కాలువలోకి దిగి ప్రమాదానికి గురవుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జహీర్ దృష్టికి తీసుకువెళ్లగా సర్పంచితో మాట్లాడి మరమ్మతులు చేయిస్తామని వెల్లడించారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

పొంచి ఉన్న ప్రమాదం

వింజమూరు దేవత మహల్ కూడలి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం భవనం పైకి ఒరిగి ప్రమాదకరంగా మారింది. కొద్దిపాటి గాలులు వీచినా స్తంభం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఆ విషయమై డిస్కం ఏఈని నాగూర్‌వలి మాట్లాడుతూ పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, వింజమూరు

తొమ్మిదేళ్లుగా.. అసంపూర్తిగా!

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం కలిగిరిలో తొమ్మిదేళ్ల క్రితం భవిత కేంద్రాన్ని నిర్మించేందుకు నాటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి రూ.16లక్షలు మంజూరు చేసింది. నిర్మాణం ప్రారంభించిన గుత్తేదారుకు బిల్లులు అందలేదంటూ పనులు నిలిపివేశారు. అప్పటి నుంచి అసంపూర్తిగా దర్శనమిస్తోంది. భవిత కేంద్రాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాలలో అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కలిగిరి

గుంతల్లో ప్రయాణం.. ప్రాణ సంకటం

తిమ్మారెడ్డిపల్లె- వింజమూరు (వయా చాకలికొండ) రోడ్డు తారు లేచి కంకర బయటపడి అడుగులోతున గోతులతో దర్శనమిస్తోంది. ఇటుగా రాకపోకలు చేసే బొగ్యంవారిపల్లె, తిమ్మారెడ్డిపల్లె, టి.కొండారెడ్డిపల్లె, దక్కనూరు గ్రామాలకు చెందినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే నీరు నిలుస్తోంది. నాబార్డు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో టెండర్లు పిలిచి పనులు చేయిస్తామని ఆర్ అండ్ బీ ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. –న్యూస్‌టుడే, వరికుంటపాడు

తెరచుకోని ప్రభుత్వ కార్యాలయం

మండలంలోని ఉపాధిహామీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది తీరు తీసికట్టుగా మారుతోంది. విధుల పట్ల నిర్లక్ష్యం చూపుతుండడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పదిన్నర గంటలకు కార్యాలయం తెరవాల్సి ఉన్నా ఏ రోజు కూడా నిర్దేశిత సమయానికి తీసింది లేదు. శనివారం 12 గంటలకు వరకు తలుపు తెరుచుకోలేదు. నిత్యం ఇలాగే జరుగుతున్నా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకున్న దాఖలా లేవు. ఈ విషయమై ఉపాధిహామీ క్లస్టర్ ఏపీడీ మృదుల మాట్లాడుతూ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

మాలకొండ క్షేత్రంలో భక్తుల రద్దీ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన మాలకొండలోని జ్వాలా లక్ష్మీనృసింహస్వామి దర్శనానికి శనివారం పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తజనం తరలి వచ్చారు. ఎమ్మెల్యే తుమాటి మాధవరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒక్క రోజు వివిధ రూపాల్లో రూ.10,24,526 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఉప కమిషనరు చంద్రశేఖర్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ముసునూరులో ఓ యువకుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నారు. కావలి గ్రామీణ స్టేషన్ ఎస్సై బాజీబాబు వివరాల మేరకు కొండాపురం మండలం బోయిలవారిపాలెనికి చెందిన లింగాబత్తిన రవితేజ(22) ఓ ట్రాక్టర్ షోరూంలో మెకానిక్ సహాయకుడిగా పనిచేస్తున్నారు. స్థానికంగానే ఓ గదిలో ఉంటున్నారు. రోజూ మాదిరిగా వచ్చి షోరూమ్ తాళాలు తీసుకోపోవడంతో తోటి ఉద్యోగులు ఆతని గదికి వెళ్లి చూశారు. ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండటాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృతి చెందారు. దుత్తలూరు మండలం కొత్తపేటకు చెందిన తాళ్లూరి కృపానందం(22) అలియాస్ చిన్ని శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళుతూ వరికుంటపాడు సమీపంలోకి వచ్చే సరికి ప్రమాదవశాత్తు బోల్తా పడ్డారు. ఉదయగిరి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా.. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆ మేరకు ఉదయగిరిలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

బాణసంచా పేలి ఒకరికి గాయాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: బాణసంచా పేలడంతో ఓ యువకుడి చేతికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి పట్టణంలో జరిగింది. వివరాల మేరకు సినిమాహాల్ వీధికి చెందిన ఫైరోజ్ అనే యువకుడు పెద్దపీరు ఊరేగింపులో భాగంగా బాణసంచా కాలుస్తుండగా చేతిలో పేలింది. వేళ్లకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించారు.

ఆటో ఢీకొనడంతో..

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బొంతవారిపాలేనికి చెందిన నాగేంద్ర ద్విచక్రవాహనంపై పోకూరు వెళుతున్నారు. బడేవారిపాలెం సమీపంలోకి వచ్చే సమయంలో వెనుక వస్తున్న ఆటో ఢీకొట్టిందన్నారు. ప్రమాదంలో చోదకుడికి తలకు గాయాలయ్యాయి. బంధువులు క్షతగాత్రుడ్ని కందుకూరుకు తరలించారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఆందోళన చేస్తున్న నాయకులు

కావలి, న్యూస్‌టుడే: కార్మిక సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి పి.బుజ్జయ్య డిమాండ్ చేశారు. శనివారం కావలి డిపో వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాట్యుటీ, తదితర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నిలిచిన పదోన్నతులను తిరిగి కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ఎం.మాల్యాద్రి, కోశాధికారి వెంకటేశ్వర్లు, సత్యానందం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భూ పంపిణీకి చర్యలు: ఎమ్మెల్యే


రైతులకు సాగుపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తి మండలంలోని నిరుపేద రైతులకు రెండు వేల ఎకరాల ప్రభుత్వ భూములను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కావలి ఎమ్మెల్యే డి.వి.కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలుపోడు, తురిమెర్ల, శ్రీరామపురాల్లో పర్యటించారు. వెలుపోడులోని 238 మంది రైతులకు సాగుపత్రాలు పంపిణీ చేశారు. తురిమెర్లలో రూ.15 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. అనంతరం శ్రీరామపురంలో సిమెంటు రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాయకులు రవికుమార్ చౌదరి, హరికిషోర్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు

కొండాపురం,వింజమూరు, న్యూస్‌టుడే: ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. శనివారం సానంపాడు పంచాయతీలోని తూర్పుపాలెంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమానికి హాజరయ్యారు. నాయకులు మామిళ్లపల్లి వెంకటరమణయ్య, పల్లపోలు శ్రీను, బాదం జనార్దన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వింజమూరులో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచి ఎన్.సుజన, నాయకులు నరసారెడ్డి, నాగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేశ్

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి అంజయ్య

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తులు జె. అంజయ్య, ఎస్. భారతీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 96 కేసులు పరిష్కారమయ్యాయి. వాటిలో ఫస్ట్ క్లాస్ కోర్టుకు సంబంధించి 92, సెకండ్ క్లాస్ కోర్టుకు సంబంధించి 2, బ్యాంకు ప్రాపర్టీకి సంబంధించి 2 కేసులు పరిష్కారమయ్యాయి. **కావలి:** పట్టణంలోని సబ్‌కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్‌జడ్జి గీతావాణి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 199కేసులు పరిష్కరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ఇషర్, ప్రత్యేక న్యాయమూర్తి పరకురాం పాల్గొన్నారు.

కావలిలో మాట్లాడుతున్న న్యాయమూర్తి

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

దుత్తలూరు, న్యూస్‌టుడే: లక్ష్మీపురం, కమ్మవారిపాలెంలలో శనివారం తెల్లవారుజామున జరిగిన పీర్ల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పీర్లచావిడి వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
సీతారామపురం: చావిడుల్లో మొహర్రం సందర్భంగా పీర్లవద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీతారామపురం, తురకపాళెం, నారాయణప్పపేట, ఎగువపాళెం, అయ్యవారిపల్లిలోని చావిడుల్లో పీర్లవద్ద భక్తులు మొక్కులు చెల్లించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం: నెల్లూరు
2వ అంతస్తు, జికె ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు-524003.
ఫోన్: 0861-2308053. ఈ-మెయిల్: pbod.ronellore@unionbankofindia.bank
లీజు పద్ధతిపై ప్రాంగణం కావలెను
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అటువంటి, SPSR నెల్లూరు జిల్లా-524223 సంబంధించిన 1400 చ.అ.లు ± 10% కార్పెట్ ఏరియా (అనగా 1260 చ.అ.లు నుండి 1540 చ.అ.లు వరకు) కలిగిన ఒక వాణిజ్య ఆవరణ లీజుపై కావలెను. (గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండి, వెంటనే చేరుటకు అన్నివిధాల సిద్ధంగా ఉన్న ఆవరణకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తికలిగిన భూస్వాములు / భవన యజమానులు మా బ్యాంకు వెబ్ సైట్ www.unionbankofindia.co.in ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ www.eprocure.gov.in తేదీ: 06-07-2025 నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొనగలరు. బ్రోకర్లు / మధ్యవర్తుల నుండి వచ్చిన ఆఫర్లు పరిశీలించబడవు. నిర్దేశిత నమూనాలో బిడ్డు సమర్పించుటకు చివరి తేదీ: 28-07-2025 సాయంత్రం 4.00 వరకు. స్వీకరించబడిన ఏదేని లేదా అన్ని బిడ్లు ఎటువంటి కారణం తెలుపకుండా తిరస్కరించుటకు బ్యాంకు వారు పూర్తి హక్కులు కలిగియున్నారు.
సం/- రీజనల్ హెడ్

Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సింగరాయకొండ బ్రాంచ్, ప్రకాశం జిల్లా
ఫోన్: 98531 43606,
E-mail : Ubin080592@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI Act, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహా-పూచీదారు(లు) :
1. శ్రీ కొట్టే జాలయ్య, తండ్రి: కొట్టె వీరరాఘవులు, హెచ్.నెం. 1-121, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101. **2. శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: తన్నీరు వెంకటేశ్వర్లు,** శ్రీరామ్‌నగర కాలనీ, పడ్డేపాలెం, సింగరాయకొండ గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా., పిన్ – 523101.
డియర్ సార్ / మేడమ్
తేది.24.06.2025న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం **సింగరాయకొండ బ్రాంచ్** / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. **ఎన్.పి.ఏ. తేది. 21.04.2019**
బకాయి మొత్తం **తేది. 31.05.2025 నాటికి రూ. 8,50,941.00/- (అక్షరాల ఎనిమిది లక్షల యాభై వేల తొమ్మిది వందల నలభై ఒకటి రూపాయలు మాత్రమే).**
తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం, కనుమల్ల గ్రామం, సర్వేనెం. 68/1 లో 411.4 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి **శ్రీ తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి: టి. వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు:** ఆత్తంటి నాగేంద్రరావు యొక్క స్థలం, **పడమర:** ఓవి రోడ్డు నుండి కనుమల్ల రోడ్డు కొంతవరకు మరియు గోపిరెడ్డి కృష్ణరెడ్డి యొక్క స్థలం కొంతవరకు, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** మట్ట వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల యొక్క స్థలం.

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహా-పూచీదారు(లు) :
1. M/s. లవ్‌లీ ఫ్యాషన్, ప్రొప్రయిటర్: యస్‌కె. మస్తాన్ వలి, 12/1/48, వెంకటనారాయణ బజార్, కందుకూరు టౌన్ & మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. **2. శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్,** మాచవరం గ్రామం, కందుకూరు మండలం, SPSR నెల్లూరు. పిన్ 523105. **3. శ్రీ బోడపాటి నవీన్‌బాబు, తండ్రి: బి. నరసింహారావు,** హెచ్.నెం. E-A2, 200/2/6, జెడ్‌పి కాలనీ, ఒంగోలు-523001. **4. శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్,** 1-74, చిరుకూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, పిన్ 523271.
డియర్ సార్ / మేడమ్
తేది. 27.06.2025న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం **సింగరాయకొండ బ్రాంచ్** / నేను, అధీకృత అధికారి వారు మీ లోను ఖాతాలకు సంబంధించిన బకాయిలను తిరిగి చెల్లించమని చివరిసారిగా మీరు బ్యాంకు వారికి తెలియపరచిన చిరునామాకు నోటీసు పంపడం జరిగినది కానీ సదరు నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి అందువలన సదరు డిమాండ్ నోటీసు ఈ వార్తా పత్రికలో ప్రచురించడమైనది. **ఎన్.పి.ఏ. తేది. 31.01.2020**
బకాయి మొత్తం **తేది. 31.05.2025 నాటికి రూ. 16,60,461.00/- (అక్షరాల పదహారు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై ఒకటి రూపాయలు మాత్రమే).**
తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి
ఐటమ్ నెం. 1: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ప్లాట్ నెం. 4, సర్వేనెం. 751 లో 242 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: తానికొండ లక్ష్మీనారాయణ ప్లాట్ నెం. 7, విస్తీర్ణం 36 అ॥ల, **పడమర:** 16 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, **ఉత్తరం:** షేక్ ఫాతిమా ప్లాట్ నెం 3, విస్తీర్ణం 60.6 అ॥లు, **దక్షిణం:** కాకుమాను తిరుపాలు స్థలం, విస్తీర్ణం 60.6 అ॥లు.
ఐటమ్ నెం. 2: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహదేవపురం గ్రామం, ప్లాట్ నెం. 39, సర్వేనెం. 746,748,749 లో 213 8/9 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి శ్రీ షేక్ మస్తాన్ వలి, తండ్రి: యస్‌కె. మహమ్మద్ సాహెబ్ గారికి చెందినది.
హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 34 అ॥లు, **పడమర:** వత్తిపాటి రామారావు స్థలం, ప్లాట్ నెం. 36, విస్తీర్ణం 20.6 అ॥లు, **ఉత్తరం:** కుట్టుబోయిన సామ్రాజ్యం ప్లాట్ నెం.37, విస్తీర్ణం 70 అ॥లు, **దక్షిణం:** ఓరుగంటి వెంకటరావు యొక్క స్థలం, విస్తీర్ణం 70 అ॥లు.
ఐటమ్ నెం. 3: SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్లాట్ నెం. 31, సర్వేనెం. 632/2 లో 272 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మరియు యావత్తు ఆస్తి **శ్రీ షేక్ అజీన్‌బాబు, తండ్రి: యస్‌కె. మీరా సాహెబ్ గారికి చెందినది.**
హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 38 స్థలం, విస్తీర్ణం 36 అ॥లు, **పడమర:** 18 అ॥ల వెడల్పు బజార్, విస్తీర్ణం 36 అ॥లు, **ఉత్తరం:** వల్లపనేని సుబ్బరత్నమ్మ ప్లాట్ నెం. 30, విస్తీర్ణం 68 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 32, విస్తీర్ణం 68 అ॥లు.

మీరు లోను అసలు / వాయిదా / మరియు వడ్డీ లేదా ఆ రెండూ కట్టని కారణంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం లోను అకౌంట్ను ఎన్.పి.ఏ.గా వర్గీకరించడమైనది. పైన చెప్పబడిన మీలో నెంలు వారు ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సహా - పూచీదారు(లు) మా నుండి ఋణాలు పొంది ఉన్నారు. కావున సదరు ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న బకాయిలను నోటీసు తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సర్ఫేసి యాక్ట్ 2002లో సెక్షన్ 13(4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు. సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము & వడ్డీ & ఖర్చులు మొ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును సదరు తేదీ తదుపరి అట్టి అవకాశం ఉండదు.

తేది : 05.07.2025
ప్రదేశము : సింగరాయకొండ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సరకుల లెక్క.. ఇక పక్కా

అంగన్‌వాడీల్లో ముఖ హాజరు
పారదర్శకంగా పోషకాహారం పంపిణీ

న్యూస్‌టుడే, కందుకూరు, గుడ్లూరు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ఇచ్చే పోషకాహారం పంపిణీ పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో అవకతవకలు జరుగుతున్నాయంటూ అనేక ఆరోపణలుండేవి. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల ఒకటో తేదీ నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేకంగా ముఖ ఆధారిత గుర్తింపునకు సంబంధించి పోషణ్ ట్రాకర్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాయి. ఈ విధానంతో జిల్లాలో లబ్ధిదారులకు సరకులు, ఆహారం పంపిణీ చేస్తున్నారు.

పక్కదారి పట్టకుండా

జిల్లాలో 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 2934 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. కందుకూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో చిన్నారులు 7036, బాలింతలు 1026, గర్భిణులు 1116 మంది ఉన్నారు. వీరికి పోషకాహారంతో పాటు చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యనందిస్తున్నారు. గతంలో తీసుకొచ్చిన యాప్‌లు లోపాలమయంగా ఉండడంతో కేంద్రాల్లో సరకులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వచ్చేంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక సరకులు లబ్ధిదారులకు సక్రమంగా అందించేందుకు బాల సంజీవని 2.0 యాప్ తీసుకొచ్చారు. ఇప్పటికే అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ యాప్‌లపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో నిత్యం ఉదయం, సాయంత్రం ముఖ హాజరు తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది.

నియంత్రణ సులభం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ యాప్‌ల్లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారు. దీంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎంతమందికి ఏ పోషకాహారం ఎంత ఇచ్చింది వెంటనే తెలిసిపోతుంది. దీంతో పర్యవేక్షణ సులభంగా ఉంటుంది. మధ్యాహ్న భోజనం అందించే సమయంలో ఫొటో తీసి పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేస్తున్నారు.

వరకొండపాడు అంగన్‌వాడీ కేంద్రంలో ముఖహాజరు నమోదు చేస్తున్న కార్యకర్త

సక్రమంగా అందుతుంది
– కామేశ్వరి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలసంజీవని యాప్ 2.0, పోషణ్ ట్రాకర్ యాప్‌ల ద్వారా ముఖ ఆధారిత హాజరు తీసుకుంటున్నాం. వివరాలు రోజూ నమోదు చేస్తున్నాం. ఈ విధానంతో పోషకాహారం అందించడం వల్ల ఎలాంటి అవకతవకలు జరగవు. గతంలో కొందరు ఎక్కడో ఉండి ఇక్కడ ఆహారపదార్థాలు తీసుకునేవారు, ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదు. కచ్చితంగా లబ్ధిదారులకు అందుతుంది.

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

భక్తిశ్రద్ధలతో మొహర్రం

అనుమసముద్రంపేట, అనంతసాగరం, చేజర్ల, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: అనుమసముద్రం పంచాయతీ గండువారిపల్లిలో మొహర్రం సందర్భంగా పలు కార్యక్రమాలు శనివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పీర్లచావిడి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతసాగరం మండల పరిధిలోని సోమశిల, ముస్తాపురం, ఉప్పలపాడు, అనంతసాగరం, పాతదేవరాయపల్లి తదితర గ్రామాల్లో పీర్లను వీధుల్లో యువకులు ఊరేగించారు. చేజర్ల, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల పరిధిలో పీర్ల ఊరేగింపు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ముస్లిం సోదరులు బంధు మిత్రులతో సొంత గ్రామాలకు చేరారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: రొట్టెల పండగ సందర్భంగా వెంకటాచలం మండల పరిధిలోని కసుమూరు దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు దర్గా ఈవో షరీఫ్ తెలిపారు. దర్గా కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం మెరుగు కార్యక్రమాలు, నిరంతరం తాగునీటి సరఫరా చేయనున్నట్లు చెప్పారు. తాత్కాలిక మరుగుదొడ్లు అందుబాటులో ఉంచామన్నారు. దర్గా ప్రాంగణంలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. అయిదు రోజుల పాటు పర్యవేక్షణకు ముగ్గురు సిబ్బందిని నియమించారని, దర్గా సిబ్బంది, ముజావర్లు, అధికారులు, స్థానికుల సహకారంతో ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు.

ఏ కష్టమొచ్చినా అండగా ఉంటాం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వీరంపల్లి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చొరవతో చవటపాలెం పరిధిలో రూ.300 కోట్లతో ఎన్‌సీఈఆర్‌టీ మంజూరైందన్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి రూ.6.50, పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.6.50 కోట్లు మంజూరు చేయించామన్నారు. నాయుడుపల్లికి చెందిన వృద్ధులు అదృశ్య ఘటనపై ఆరా తీశారు. కుటుంబసభ్యులనుపరామర్శించారు. ఎస్పీ కృష్ణకాంత్‌తో చరవాణిలో మాట్లాడి గాలింపు చర్యలు చేపట్టి వృద్ధుల ఆచూకీ కనిపెట్టాలని కోరారు. ❖ గురివిందపూడికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు మన్నెమాల సుధీర్‌రెడ్డి పాటు శ్రీహరిరెడ్డి పలువురు తెదేపాలో చేరారు. సోమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సైదాపురం మండల సర్వసభ్య సమావేశం 7న

సైదాపురం, న్యూస్‌టుడే : సైదాపురం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 7న నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు. ప్రధాన సమస్యలతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి మండలస్థాయి అధికారులతోపాటు ఎంపీటీసీసభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొనాలని కోరారు.

తరలివస్తున్న భక్తులు.. వసతుల్లేక అవస్థలు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే

ప్రతి ఏటా ఏఎస్‌పేట దర్గాకు వచ్చే భక్తులకు అవస్థలు తప్పడం లేదు. నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఏఎస్‌పేట, కసుమూరు దర్గాలకు వెళుతుంటారు. ఆదివారం నుంచి పదో తేదీ వరకు రొట్టెల పండగ జరగనుంది. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, దిల్లీ తదితర దూర ప్రాంతాల నుంచి వచ్చేవారంతా ఏఎస్‌పేటకు వస్తుంటారు. భక్తులు పెరుగుతున్నా వారికి తగ్గట్లు వసతులు కల్పించడం లేదు. వేలాది మంది భక్తులు వస్తున్నా ప్రతి ఏటా అవస్థలు తప్పడం లేదు.

ఏఎస్‌పేట దర్గా వద్ద సేదతీరుతున్న భక్తులు

ఇరుకు రహదారులతో సతమతం..

ఏఎస్‌పేట దర్గా మార్గం ఇరుకుగా ఉంది. విస్తరణ పేరుతో గత ప్రభుత్వంలో చేపట్టిన సైడు కాలువల నిర్మాణం, ఇతర పనులు పూర్తి చేయకుండానే వదిలేశారు. నగారఖానా నుంచి ఆనకట్ట వరకు రోడ్డు ఇరుకుగా ఉంది. ఒక వాహనం వెళితే మరో వాహనం వెనక్కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇష్టారీతిన రోడ్లపై వాహనాలు నిలిపి ఉంచడంతో ట్రాఫిక్‌కు తరచూ అంతరాయం కలుగుతోంది. పోలీసులు వాహనాలతో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని యాత్రికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

పార్కింగ్ దోపిడీ...

దర్గా సందర్శనకు వచ్చే భక్తులు ఎక్కువగా ప్రత్యేక వాహనాల్లో కుటుంబ సమేతంగా వస్తుంటారు. వాటికి పార్కింగ్ సదుపాయం లేదు. ఏటా వాహనాల రుసుం పేరుతో పంచాయతీ వేలం నిర్వహిస్తోంది. గ్రామంలోకి వచ్చిన ప్రతి వాహనానికి ఎంట్రీ రుసుము వసూలు చేస్తున్నారే తప్ప పార్కింగ్ సౌకర్యం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ స్థలాల్లో తమ వాహనాలు నిలపాలంటే అధికంగా నగదు చెల్లించాల్సి వస్తోంది.

ఆదాయం వస్తున్నా సౌకర్యాలేవీ..

ఏఎస్‌పేట దర్గాకు ఏడాదికి కోటి రూపాయలకు పైగా ఆదాయం కానుకల ద్వారా వస్తోంది. తలనీలాలు, అద్దెగదుల ద్వారా మరింత సమకూరుతోంది. రెండేళ్లుగా వక్ఫ్ బోర్డు నిర్వహణలో కొనసాగుతోంది. అధికారులు ప్రకటనలకు పరిమితం కాకుండా వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

అద్దె గదుల ధరలతో హడల్

యాత్రికులకు దర్గాకు సంబంధించిన సత్రాలు, గదులు లేవు. ఎక్కువ మంది ప్రైవేట్ అద్దె గదులను ఆశ్రయిస్తుంటారు. అద్దె గదుల నిర్వాహకులు భారీగా అద్దెలు పెంచారు. సాధారణ రోజుల్లో రూ.400 ఉండగా రొట్టెల పండగ సందర్భంగా వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు.

❖ ఏఎస్‌పేట దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తాగునీరు, నిరంతర అన్నదానం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

కోనలో బంగారు గరుడసేవ

రాపూరు : పెంచలకోనలో శనివారం పలు వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామికి బంగారు గరుడసేవ వేడుకగా నిర్వహించారు. అభిషేకం, చందనాలంకారం శాంతి హోమంతో పాటు కల్యాణం వైభవంగా జరిగింది. పలువురు భక్తులు కానుకలు సమర్పించారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఎన్నికల జాబితా నిర్వహణపై బీఎల్వోలకు శిక్షణ

విడవలూరు, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే: భారత ఎన్నికల సంఘం- ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు బీఎల్వోలకు ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్ బీఎల్వోలకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల డీటీ కేవీ సురేష్‌బాబు, ఏఎల్ఎంటీ శ్రీనివాసులు, ఎన్నికల సీనియర్ సహాయకులు యు.రమణయ్య పాల్గొన్నారు. ముత్తుకూరు, తోటపల్లిగూడూరులో జరిగిన కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

చేజర్ల, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల అధ్యక్షులు సిరాజుద్దీన్ వివరించారు. పీ-4 ద్వారా పేదలను గుర్తిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొలపనాయుడుపల్లిలో శనివారం పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామ పర్యటనల్లో తెదేపా కార్యకర్తలు గుర్తించిన సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బాబు, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గుండ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను శనివారం సన్మానించారు. సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ఇక్కడ పనిచేసిన హెచ్‌ఎం పోతులూరయ్య పాఠశాల ఆవరణలో 400 మొక్కలు నాటారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వనంగా పాఠశాల విరాజిల్లుతుందని తెలిపారు.

ప్రమాదాలు జరగకుండా అప్రమత్తం

ఆనకట్ట వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సంగం, న్యూస్‌టుడే: సంగం ఆనకట్ట వద్ద రొట్టెల పండగకు వచ్చే యాత్రికుల సందడి ఎక్కువగా ఉంటుంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు, వివిధ జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి సేదతీరుతుంటారు. పెన్నానదిలో స్నానాలు చేసేందుకు వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు గతంలో జరిగాయి. ఈ క్రమంలో శనివారం జలవనరుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆనకట్ట, బ్యారేజీ వద్ద హెచ్చరికలు తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడంతోపాటు ముళ్ల కంపలు అడ్డుగా పెట్టారు. ఏఈలు వినయ్ కుమార్, మల్లికార్జున హాజరయ్యారు.

అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ధ్యేయం

విడవలూరులో కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

విడవలూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ధ్యేయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణచైతన్య అన్నారు. విడవలూరులోని ఎస్సీ కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో రూ.300 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని వివరించారు. కార్యక్రమంలో ఈసీడీసీ ఛైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, నాయకులు చెముకుల శ్రీనివాసులు, కామేశ్వరమ్మ, శివకుమార్, వాసు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం : సోమశిల జలాశయంలో శనివారం నాటికి 77.988కి 30.290 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 300.771 అడుగుల మేర నీటి మట్టం నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి 211 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుతోంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 30, పవర్ టన్నల్ ద్వారా 2,570 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలోని దక్షిణ కాలువకు 850, ఉత్తర కాలువకు 425 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 145 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

బట్టేపాడులో బోరు ఏర్పాటు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండల పరిధిలోని బట్టేపాడులో జడ్పీ నిధులతో బోరువేసి నీటి సమస్యను పరిష్కరించినట్లు తెదేపా నాయకులు శశిధర్ రెడ్డి తెలిపారు. సర్పంచి చెరుకూరు చిన్న చెంచయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ పిలుపునిచ్చారు. తోటపల్లి పంచాయతీ పరిధిలోని యువతతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వాణీభవాని, నాయకులు శ్రీహరి, మనోహర్, తోటరాముడు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయం

రాపూరు-వెలుగోను రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల ప్రభుత్వ నిధులతో మరమ్మతులు చేసినా పరిస్థితి మారలేదు. నామమాత్రంగా పనులు చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. జాతీయ రహదారి ఏర్పాటు చేసినా బస్సులు, ఆటోలు ఈ మార్గంలోనే(పాత రోడ్డు మార్గంలోనే) రాకపోకలు సాగిస్తున్నాయి. రాపూరు నుంచి మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ర.భ శాఖ అధికారులు స్పందించి కనీసం మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాపూరు, మనుబోలు**

ఆసుపత్రి వద్ద చెత్తమయం

వెంకటాచలం మండలం ఇస్కపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే చెత్త పేరుకుపోయింది. గ్రామంలోని పలువురు ఇక్కడ చెత్త పోస్తుండటంతో దుర్వాసన వస్తోంది. ఆసుపత్రి ప్రహరీ ఆనుకొని, వెంకటాచలం-ముత్తుకూరు ప్రధాన రహదరి పక్కనే ఇలా ఉండటంతో రోగులు, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. అధికారులు స్పందించి ఆసుపత్రి పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వెంకటాచలం**

వంగవీటి రంగా ఆశయాలు సాధిస్తాం

వంగవీటి మోహనరంగా చిత్రపటం వద్ద అభిమానులు

సంగం, న్యూస్‌టుడే: వంగవీటి మోహన రంగా జయంతి వేడుక దువ్వూరులో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. వంగవీటి మోహన రంగా యూత్ ఆధ్వర్యంలో కేకు కత్తిరించి మిఠాయిలు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చి, రంగా ఆశయాలు సాధిస్తామంటూ నినాదాలు చేశారు.

నిర్మించారు.. వదిలేశారు

గత వైకాపా ప్రభుత్వంలో పలు భవనాలు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. సైదాపురం మండలం కలిచేడు ప్రధాన రహదారి వద్ద ఉన్న సచివాలయ భవనం నిర్మించినా నేటికీ వినియోగంలోకి రాలేదు. ప్రస్తుతం సచివాలయ సేవలన్నీ దేవరవేమూరు రోడ్డు పాయింట్ వద్ద గల రైతు సేవా కేంద్రంలో కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. **-న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు**

సిమెంట్ దారి.. రూపు మారి

ఈ రోడ్డును చూస్తే సాధారణంగా ఎవరైనా ఎర్రమట్టి బాటగా భావిస్తారు. కోలగట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద . గతంలో రోడ్డులేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు నిర్మించారు. దాని మార్జిన్‌లో తోలిన గ్రావెల్ కారణంగా ఇలా రహదారి రూపుమారింది. **- న్యూస్‌టుడే, సంగం**

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : రాపూరులోని సిద్ధలయ్య దేవాలయం వెనుక చెరువులోకి వెళ్లే దారిలో కంపచెట్లు కమ్మేశాయి. రైతులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. **- రైతులు**

సమాధానం: చెరువు చుట్టూ ఆక్రమణలున్నాయి. ఉపాధిహామీ పనుల్లో వాటిని తొలగిస్తాం. **- లక్ష్మీనరసింహం, తహసీల్దార్**

? పొదలకూరు మండలం లింగంపల్లి తోపులో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని తొలగించాలి. **- వెంకటరత్నం, స్థానికుడు**

✓ ఉన్నతాధికారులకు నివేదించాం. అమోదం లభిస్తే తొలగిస్తాం. **- శోభనాద్రి, ఎంఈవో2**

? బుచ్చి నగర పంచాయతీలోని కనిసిరిపాళెం మూడో వీధిలో మురుగు కాలువ శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- రోహిత్**

✓ చర్యలు తీసుకుంటాం. **- బాలకృష్ణ, కమిషనర్**

? కొడవలూరు మండలం మీనమ్మగుంటలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. **- రమేశ్**

✓ సమస్య పరిష్కరిస్తాం. **- సుబ్బారావు, ఎంపీడీవో**

? పొదలకూరు రూరల్ పరిధిలోని డేగపూడి గ్రామంలో మలుపు వద్ద చెత్త పేరుకుపోవడంతో పాటు దుర్వాసన వస్తోంది. రాకపోకలు సాగించలేకున్నాం. **- కృష్ణ, స్థానికుడు**

✓ శుభ్రం చేయిస్తాం. **- రత్నయ్య, ఈవో**

? అనంతసాగరం మండలం పడమటి కంభంపాడులోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక ఇళ్లలో నుంచి మురుగు నీరు రోడ్డుపై వస్తోంది. **- ప్రసాద్, స్థానికుడు**

✓ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మాణాలు చేపడతాం. **- పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి**

? సంగంలోని తిరమనతిప్ప బీసీ కాలనీ వద్ద చౌడమ్మమాను సమీపంలో భవన వ్యర్థాలు గుట్టగా పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. **- స్థానికుడు**

✓ పరిశీలించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం **- నరసయ్య, పంచాయతీ కార్యదర్శి**

? రాపూరు పడమర అగ్రత్తకట్ట వీధి రోడ్డు గుంతలమయంగా మారింది. వాహనదారులు అవస్థలు పడుతున్నారు. **- స్థానికులు**

? రాపూరు పంచాయతీ పరిధిలోని అగర్తకట్ట వీధిలో మురుగు కాలువలు లేక ఇళ్లలోని నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. **- స్థానికులు**

✓ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే సమస్యలు పరిష్కరిస్తాం **- భవాని, ఎంపీడీవో**

డాక్టరేట్ సాధించి.. తల్లి కోరిక నెరవేర్చి

ఉపకులపతి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న నరసింహామూర్తి

సంగం, న్యూస్‌టుడే: మర్రిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఎస్.నరసింహామూర్తి తన తల్లి కోరిక మేరకు డాక్టరేట్ సాధించడం ప్రశంసనీయం. ఆయన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఇప్పటికే తెలుగు, గణితం, ఆంగ్లం, విద్య, సైకాలజీ, సోషియాలజీలో ఎంఏ పూర్తి చేయడంతో పాటు, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై ఎంఫిల్ పూర్తి చేశారు. ఏడేళ్ల క్రితం తల్లి మహాలక్ష్మమ్మ చదువులో పెద్దగా పరిగణించే పీహెచ్‌డీ చేయాలని కుమారుడికి సూచించారు. అప్పటి నుంచి నరసింహామూర్తి 'ప్రాణం నిలిపే ఆరోగ్య విద్య- అవయవదానం-నెల్లూరు జిల్లా స్థితిగతులు' అనే అంశంపై ఎస్వీయూలోని ఆచార్య స్టాన్లీ జయకుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేసి, సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో ఉపకులపతి ఆచార్య అప్పారావు, పరీక్షల విభాగాధిపతి రాజమాణిక్యం డాక్టరేట్ ప్రదానం చేశారు. జిజిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు, ఉపాధ్యాయులు శనివారం ఆయన్ను అభినందించారు.

నట్టల నివారణ మందు పంపిణీ

కలువాయి, న్యూస్‌టుడే: తెల్ల పశువుల్లో వేసే ఫైలేరియాసిస్ వ్యాక్సిన్ కలువాయి, చేజర్ల మండలాలకు 600 డోసులు వచ్చాయని పశుసంవర్ధక శాఖ డీడీ నాగమణి తెలిపారు. మండలంలో జరుగుతున్న కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్నీ గ్రామాల్లో గొర్రెలు, మేకల్లో జూలై 10వరకు నట్టల నివారణ మందును పంపిణీ చేస్తారన్నారు. పంశుసంవర్ధక శాఖ ఏడీ గురు జయంతి, చింతలాత్మకూరు వైద్యులు కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపా మండల కమిటీలో పలువురికి చోటు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: తెదేపా మండల కమిటీలో పలువురికి చోటు లభించింది. శనివారం మండలంలోని గంగపట్నంలో నిర్వహించిన సమావేశంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా మారుబోయిన జనార్దన్ గౌడ్, 10, 11వ క్లస్టర్ అధ్యక్షులుగా పెనుబల్లి కృష్ణచైతన్య, తన్నీరు మధు ఎంపికయ్యారు. వీరికి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

9న శిక్షణ తరగతులు

రాపూరు, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఈ నెల 9న శిక్షణ తరగతులు ఉంటాయని ఎంపీడీవో భవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10న మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. రెండు కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితోపాటు ప్రజా ప్రతినిధులంతా హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

విద్యుత్తు నియంత్రికల చోరీపై కేసు

పొదలకూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కనుపర్తి, ఆల్తుర్తి, మర్రిపల్లి గ్రామాల్లోని రైతుల పొలాల్లో ఉన్న విద్యుత్తు నియంత్రికలను ఇటీవల దొంగలు అపహరించారని ఎస్సై హనీఫ్ తెలిపారు. డిస్కం అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అన్నదాతా సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరి

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేయనున్న 'అన్నదాతా సుఖీభవ' పథకానికి సంబంధించి అర్హుల జాబితా సిద్ధమైంది. సర్వేపల్లి నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో ఈకేవైసీ నమోదు చేసుకున్న 28237 మంది రైతులను గుర్తించి వారి జాబితాను ఆయా రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. ఏవో ప్రతాప్ మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ కారణాలతో ఎవరైనా నమోదు చేసుకోనివారు ఉంటే త్వరితిగతిన రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని ఏవో ప్రతాప్ సూచించారు.

❑ పొదలకూరు ఏడీఏ శివనాయక్ మాట్లాడుతూ.. అర్హులైన రైతుల నుంచి వేలి ముద్రలు తీసుకోమని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రైతులు తమ పొలం ఉన్న ప్రాంతంలోనే వేలిముద్ర వేయాలన్న నిబంధన లేదని, వారు నివసించే ప్రాంత పరిధిలోని రైతుసేవా కేంద్రానికి ఆధార్ కార్డు తీసుకెళ్లి నమోదు చేయించుకోవచ్చని, ఇంకా గడువు ఉందని పేర్కొన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ఈకేవైసీ చేసిన వారి వివరాలు

మండలం	రైతులు
పొదలకూరు	8495
వెంకటాచలం	5834
మనుబోలు	5982
ముత్తుకూరు	3906
టీపీ గూడూరు	4020

దోమతెరలు వినియోగించాలి

పొదలకూరు, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే : పొదలకూరు కో-లొకేటెడ్ ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది శనివారం డెంగీ మాసోత్సాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు కిరణ్ రిషిత మాట్లాడుతూ డెంగీ, చికెన్‌గన్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు వంటివి ప్రమాదకర వ్యాధులన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. ముత్తుకూరు, తోటపల్లిగూడూరులో జరిగిన కార్యక్రమాల్లో వైద్యాధికారులు పాల్గొన్నారు. మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీరు వారానికి మించి నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

మృతుల కుటుంబీకులకు ఆర్థిక సాయం

ఆత్మకూరు : ఆత్మకూరు పురపాలక పరిధిలో మృతి చెందిన వారి కుటుంబీకులకు కంచి పరమేశ్వరరెడ్డి రూ.80 వేలు ఆర్థికసాయం అందజేశారు. శనివారం శ్రీసాంబశివ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగదు అందజేశారు. నరసింహారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉక్కపోత

చాగణం అంగన్‌వాడీ కేంద్రంలో వరండాలో నిద్రిస్తున్న చిన్నారులు

న్యూస్‌టుడే, సైదాపురం, మనుబోలు

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేవారంతా పేదలే...! గర్భిణులు, బాలింతలతో పాటు ఆరేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వెంకటగిరి నియోజకవర్గం పరిధిలోని సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల్లో కనీస వసతుల్లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని మారుమూల మండలాల పరిధిలోని గ్రామాల్లో జిల్లా అధికారులు కనీసం పరిశీలిస్తున్న దాఖలాలు లేవు. దీంతో ఇక్కడి సమస్యలు ఎలా తెలుస్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు.

నియోజకవర్గం	వెంకటగిరి
ప్రాజెక్టు	రాపూరు
మండలాలు	సైదాపురం, రాపూరు, కలువాయి
అంగన్‌వాడీ కేంద్రాలు	238

తనిఖీ చేయని అధికారులు...

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఉక్కపోత తప్పడం లేదు. విద్యుత్తు సౌకర్యం లేకపోవడం, కొన్ని కేంద్రాల్లో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూడు మండలాల్లో దాదాపు 69 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. శాశ్వత భవనాలు నిర్మిస్తే మెరుగ్గా అందించే అవకాశముంది. ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

❖ రాపూరు సీడీపీవో సునంద మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, చిన్నారులకు అనేక రకాల సేవల్ని అందిస్తున్నామన్నారు. కొన్ని కేంద్రాలకు భవనాలు లేకపోవడంతో అద్దెభవనాల్లో నిర్వహిస్తున్నామని, కాలం చెల్లిన భవనాలవల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

ప్రమాదకరంగా రహదారి..

కోతకు గురైన రోడ్డు మార్గంలో వెళుతున్న ఆటో

అనంతసాగరం, న్యూస్‌టుడే: రేవూరు గ్రామంలో విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలోని ప్రధాన రహదారిలో నిత్యం నీరు ప్రవహించడంతో రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారికి ఇటీవల మరమ్మతులు నిర్వహించిన ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ఉత్తర కాలువకు నీరు విడుదల చేసే సమయంలో ఈ సమస్య తలెత్తుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. స్థానికంగా పొలాల్లో నీరు పొంగి రోడ్డుపైకి వస్తున్నాయి. దీంతో రోడ్డు కోతకు గురై ఓ పక్క పెద్ద గోతి ఏర్పడటంతో ప్రమాద సూచికగా కంప ఏర్పాటు చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమణారావు మాట్లాడుతూ ఉత్తర కాలువకు నీరు విడుదల చేసినప్పుడు పొలాల నుంచి నీరు పొంగడంతో సమస్య వస్తోందని, ఆర్‌అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు అయిన **కల్లుట్ల సుబ్బరత్నారెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా** గారి సూచన మేరకు తెలియజేయడం ఏమనగా నా క్లయింటు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన పడారుపల్లి గ్రామంలోని సర్వే నెం. 85/8రు లేఅవుట్‌లో ప్లాటు నెం. 39, ఏలూరు సునీత ద్వారా కొనుగోలు చేసుకొని హక్కుదారులు అయి ఉన్నారు. తేది: 25-6-2025న సదరు ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్టరు లింక్ డాక్యుమెంటు నెం. 1765/1989 బుచ్చిరెడ్డిపాళెం నా క్లయింటు ఇంటివద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెం సెంటర్‌కు జెరాక్స్ కొరకు తీసుకొని ఆటోలో పోవుచుండగా పోయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలుపవలసింది.

కాకుటూరు రమేష్‌రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేటు, అరవిందనగర్, నెల్లూరు
సెల్: 94402 77437

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనపై తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి 33వ డివిజన్ వెంగళరావు నగర్ నుంచి శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని స్థానిక ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరణం మంజుల, నాయకులు హజరత్‌నాయుడు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుడికి గరుడ సేవ

గరుడ వాహనంపై ఊరేగుతున్న రంగనాథస్వామి

నెల్లూరు(జడ్పీ): తల్పగిరి రంగనాథుడు గరుడుడిపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శనివారం నగరంలోని రంగనాథస్వామి దేవస్థానంలో శ్రీ పెరియాళ్వార్ వర్ష తిరు నక్షత్రం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. పెరియాళ్వార్లకు గజ వాహనంపై సేవ ఉత్సవం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: శివగిరికాలనీలో తాగునీరు సరిగా రావడం లేదు. రెండు మూడు రోజులుగా ఇబ్బందులు పడుతున్నాం. - లలిత

సమాధానం: పరిశీలించి తాగునీరు సరఫరా చేస్తాం. - రామమోహనరావు, ఎస్ఈ.

? ఇరుగాళమ్మ సంఘం రాజీవ్‌గృహకల్పలో పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్ల మధ్య గుంపులుగా తిరుగుతున్నాయి. - నీలిమ

✓ పందులను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

తాగునీటి కేంద్రాల తనిఖీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గా రొట్టెల పండగను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ వైవో నందన్ సూచించారు. దర్గాలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి శనివారం పర్యవేక్షించారు. దర్గా ఆవరణంలోని షామియానాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, ఉచిత వైద్య శిబిరాలు, ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి కేంద్రాలను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, పార్కింగ్, బారికేడ్ల నిర్మాణం, జోన్ల వారీగా హెల్ప్‌డెస్కులు, స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలను పరిశీలించారు. రొట్టెల పండగకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ రామమోహనరావు, ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పన్ను రివిజన్ సర్వేకు ప్రాధాన్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో పూర్తి చేయాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. శనివారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు వార్డు అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్‌ను నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలపై ఇంటింటా ప్రచారం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ అన్నారు. గ్రామీణ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 35వ డివిజన్‌లో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలపై శనివారం అవగాహన కల్పించారు.

పంచాయితీలకు చిరునామా!

•ఓ పోలీసు స్టేషన్‌పై ఫిర్యాదులు
•సీఎంవో నుంచి ఫోను

● ఓ స్థలానికి సంబంధించి ట్రిబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందని బాధితుడు ఫిర్యాదు చేయగా, స్టేషన్‌లో పంచాయితీ జరిగింది. ఈ ఘటనలో ఓ హెడ్ కానిస్టేబుల్ చక్రం తిప్పారు. ఫిర్యాదు చేసిన వారి నుంచి అంకణానికి రూ.5వేలు, ఎదుట వారి వద్ద నుంచి అంకణానికి రూ.10వేలు కమీషను కావాలని డిమాండ్ చేశారు. అందుకు వారు అంగీకరించకపోవడంతో ముప్పతిప్పలు పెట్టారు.

● వేదాయపాలెం సెంటరులోని ఓ స్థలం విషయం కూడా స్టేషన్‌కు వెళ్లింది. ఆ స్థలం తమదంటూ రెండు వర్గాలు ఫిర్యాదు చేసుకున్నాయి. కేసును కోర్టులో తేల్చుకోవాలని చెప్పాల్సింది పోయి ఇరువర్గాల నుంచి కమీషన్ కోసం పంచాయితీ పెట్టారు. ఇందులో ఒక వర్గం బంధువు సీసీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కావడంతో చర్చకు దారి తీసింది.

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

స్టేషన్ బెయిల్ నుంచి.. సివిల్ పంచాయితీల వరకు ఆ స్టేషన్ వేదికైంది.. ప్రతి పనికి కమీషన్ ఇవ్వాల్సిందే. లేదంటే బాధితులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. స్టేషన్‌లోని ఓ హెడ్ కానిస్టేబుల్ బహిరంగంగా వసూళ్లకు పాల్పడుతుండగా అందుకు ఉన్నతాధికారి వత్తాసు పలకడం నగర పోలీసుల్లో చర్చకు దారి తీస్తోంది. స్టేషన్‌కు వెళ్లాలంటేనే సామాన్య ప్రజలు హడలిపోతున్నారు. రాజకీయ నాయకులు సైతం ఆ స్టేషనా..? అంటూ వెనకడుగేస్తున్నారు. నగర పరిధిలోనే ఉన్నా.. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

– జి.కృష్ణకాంత్, ఎస్పీ

పరిశీలించి చర్యలు తీసుకుంటాం. పోలీసు స్టేషన్లలో సివిల్ పంచాయితీలు నిర్వహించకూడదు. ఎక్కడ జరిగిందో విచారిస్తాం. బాధితులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

నిబంధనలకు విరుద్ధంగా..

స్టేషన్ పరిధి ఎక్కువ కావడంతో ఆదాయ వనరులు అధికంగా ఉంటున్నాయి. నిత్యం స్థలాలకు సంబంధించి సివిల్ పంచాయితీలు జరుగుతున్నాయి. స్టేషన్‌హౌస్ అధికారి ప్రమేయంతోనే ఇవి జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. స్థలం ట్రిబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి గత నెల యోగా దినోత్సవం రోజున ఓ వ్యక్తిని పోలీసులు స్టేషన్‌లో కూర్చోబెట్టారు. అతని సెల్‌ఫోన్ లాక్కొని నిర్బంధించారు. పోలీసుల డిమాండ్లను అంగీకరించకపోవడంతో ఓ హెడ్ కానిస్టేబుల్ ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న నగర, గ్రామీణ నియోజకవర్గ నాయకులు వైజాగ్ నుంచి పోలీసులకు ఫోన్లు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన వ్యక్తిని పోలీసుస్టేషన్‌లో కూర్చోబెట్టుకున్నారని ప్రశ్నించడంతో వెంటనే పోలీసులు అతనిని వదిలిపెట్టారు. ఈ కేసు విషయంపైనే సీఎం కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. దీన్నిబట్టి ఆ స్టేషన్ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ముసఫీర్‌ఖాన్ భక్తులకా.. గుత్తేదారుడికా..!

ముసఫీర్‌ఖానాలో టెంకాయలు, హుండీలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గాలో భక్తుల కోసం సౌకర్యాల కల్పనకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ గతంలో సొంత నిధులు రూ.30లక్షలతో ముసాఫిర్‌ఖానాను నిర్మించారు. భక్తులు సేద తీరేందుకు ఉపయోగపడాల్సిన ముసాఫిర్‌ఖానాను గుత్తేదారు ఆక్రమించేశాడు. గదిలో మంత్రించిన టెంకాయలు, హుండీలను పెట్టేశాడు. స్టోర్ రూముగా వాడుకుంటుండగా.. భక్తులు అవస్థలు పడుతున్నారు. దర్గా ఆవరణంలో గుత్తేదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి ముసఫీర్ ఖానాను స్వాధీనం చేసుకుని భక్తులకు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆశాలత

ప్రిన్సిపల్‌కు పుష్పగుచ్ఛాలిస్తున్న సిబ్బంది

నెల్లూరు (జీజీహెచ్), న్యూస్‌టుడే: ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా బీఎస్ ఆశాలత శనివారం బాధ్యతలు చేపట్టారు. ఏపీఎస్ ప్రిన్సిపల్ వసుంధర నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. తిరుపతి పద్మావతమ్మ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆశాలత ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆమెకు స్వాగతం పలికారు. కళాశాల అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానని పేర్కొన్నారు.

భక్తులకు వసతుల కల్పన

దర్గా ఆవరణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. శనివారం దర్గా ఆవరణంలో ఏర్పాట్లను ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ వైవో నందన్‌తో కలిసి పరిశీలించారు. దర్గా ఆవరణంలోని పోలీసు కంట్రోల్ రూము, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులంతా సంతృప్తిగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సింధుప్రియ, ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

లోకేశ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

అధికారులు, తెదేపా నాయకులతో చర్చిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి మంత్రి నారా లోకేశ్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి నారాయణ, కుమార్తె షరిణితో కలిసి శనివారం పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంత్రి సమావేశం అవుతున్న నేపథ్యంలో పాఠశాల సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేసీ కార్తీక్, నగర కమిషనర్ నందన్, నగర డీఎస్పీ సింధుప్రియ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్రావ్, ఎంఈవో తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చొరవతోనే పరిశ్రమలు

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట): సీఎం చంద్రబాబు నాయుడి సమర్థత వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. సుపరిపాలనకు ఏడాది, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని గుర్రాల మడుగు సెంటర్లో ఆయన ఇంటింటా పర్యటించారు. స్థానిక ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.

వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు సిద్ధం

రుణమేళాలో పాల్గొన్న ఛైర్మన్, అధికారులు

న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్): నిత్యం రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిద్ధంగా ఉందని ఆ బ్యాంకు ఛైర్మన్ ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా సహకార బ్యాంకులో రుణమేళా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్మన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పంటల పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద వడ్డీలకు రుణాలు తెచ్చుకునేవారని.. వారి కష్టాలను తెలుసుకున్న కొంత మంది మహనీయులు దేశంలో మొట్టమొదటి సారిగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించేందుకు సహకార సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సహకార అధికారి గుర్రప్ప, జిల్లా నాబార్డు డెవలప్‌మెంట్ మేనేజర్ బాబు, సహకార బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా రజిని

నెల్లూరు (విద్య): జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వల్లెపు రజినీని నియమించారు. జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మజ యాదవ్ శనివారం బీవీనగర్‌లోని సంఘ కార్యాలయంలో రజినీకి నియామక పత్రాన్ని అందించారు.

కరేడు భూములు కాపాడాలి

నెల్లూరు (విద్య): కందుకూరు నియోజకవర్గంలో ఉన్న కరేడు భూములను కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కరేడు భూములను కాపాడుతామంటూ మాట ఇచ్చి.. ఇప్పుడు ఇండోసోల్ కంపెనీకి ధారాదత్తం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సహాయ కార్యదర్శి మాలకొండయ్య, నగర కార్యదర్శి అరిగెల సాయి, సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డుగా పొట్టేపాలెం రోడ్డు

నెల్లూరు- పొట్టేపాలెం రోడ్డు డంపింగ్‌యార్డుగా మారిపోయింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా వ్యర్థాలు పేరుకుపోయాయి. నగరంలోని చెత్తను, భవన శిథిలాలను తీసుకొచ్చి గుట్టలుగా పోస్తున్నారు. వ్యర్థాలకు కొందరు నిప్పుపెడుతుండటంతో విషవాయువులు వెలువడుతున్నాయి. రోడ్డు వెంబడి రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జొన్నవాడ, నరసింహకొండ పుణ్యక్షేత్రాలకు భక్తులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఇలా ఉంటే మురుగు పారేదెలా!

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అరవింద్ నగర్ ప్రాంతంలోని మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. దీంతో ఈ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువైంది. ఇక్కడ అధికశాతం పేద మధ్య తరగతి వారే ఉంటున్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని చెత్తను తొలగించి దోమల వ్యాప్తిని అరికట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(బృందావనం)

27న విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సదస్సు

పీఆర్, గ్రామీణాభివృద్ధి ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వివిధ స్థాయిల ఉద్యోగులంతా ఏకతాటిపైకి వచ్చారు. ఇటీవల ఓ ప్రత్యేక బృందంగా ఏర్పడి అధ్యక్షుడిగా ఎన్నుకున్న శ్రీనాథ్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులో సమావేశమయ్యారు. సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈనెల 27న గుంటూరులో రాష్ట్రస్థాయిలో విశ్రాంత ఉద్యోగులంతా ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కమిషనర్ వైవో నందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ నేపథ్యంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దర్గాలో ప్రత్యేక విధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. నగరంలోని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

రూ.1.2కోట్ల అపరాధ రుసుం వసూలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో ఆస్తి పన్ను ఎగవేతదారులు, అనధికార నిర్మాణాలు, అనుమతులను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల యజమానుల నుంచి జాతీయ లోక్‌అదాలత్ ద్వారా రెవెన్యూ విభాగానికి రూ.62.99 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగానికి రూ.58 లక్షలు వసూలైనట్లు కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌కు 264 మందికి గాను 110 మంది హాజరై నగరపాలకసంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పన్నుల వసూలు కేంద్రంలో 68 కేసుల్లో పార్ట్‌పేమెంట్ కింద చెల్లించగా.. 42 మంది సమయం కోరారన్నారు.

అఖిల గాండ్ల రాష్ట్ర అధ్యక్షుడిగా సుబ్బారావు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): అఖిల గాండ్ల తెలికుల, దేవ తిలకుల రాష్ట్ర అధ్యక్షునిగా నెల్లూరుకు చెందిన ప్రముఖ హోటల్స్ అధినేత గ్రోసు సుబ్బారావు ఎన్నికయ్యారు. రాష్ట్రీయ తెలి సాహుమహజన సంఘం వివిధ రాష్ట్రాలలో శాఖలు ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు ఆయన్ని నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది.

సంక్షిప్త సమాచారం

ఎఫ్‌పీవోలకు శిక్షణ

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలోని ఎఫ్‌పీవో సంస్థలు చట్టప్రకారం రిజిస్టర్ చేసుకోవాలని డీసీవో జి.గురప్ప తెలిపారు. శనివారం డీఆర్‌డీఏ సమావేశమందిరంలో ఎఫ్‌పీవోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాబార్డు డీడీఎం డాక్టర్ బాబు, ఏపీఎంఐపీ పీడీ బి.శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందక అవస్థలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): గ్రంథాలయ సంస్థ రెండు నెలలుగా పింఛన్లు, బకాయిలు చెల్లించలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారెడ్డి, పెంచలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడారు.

ఉపాధ్యాయుడికి డాక్టరేట్

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : సర్వేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వి.ఉదయభాస్కర రాజుకు శ్రీ వేంకటేశ్వర వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈయన సోషియాలజీ విభాగంలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

జాషువ గ్రంథాలయానికి విరాళం

నెల్లూరు (విద్య): ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలో నిలిచిన జాషువ గ్రంథాలయ భవన నిర్మాణానికి లక్ష రూపాయలు విశ్రాంత మెడికల్ అధికారి ఏవీ సుబ్బారావు శనివారం ఆ గ్రంథాలయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కే ఖాసింకు అందించారు.

మంత్రి పర్యటన అడ్డుకుంటాం

నెల్లూరు (విద్య): యువగళం పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జిల్లాకు వస్తున్న మంత్రి నారా లోకేశ్ పర్యటనను ఏఐఎస్ఎఫ్, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ అన్నారు. శనివారం ఆ సంఘ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

మహిళ ఆత్మహత్య

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: భగత్‌సింగ్ కాలనీలోని జగనన్న కాలనీకి చెందిన మహిళ(26) భర్తతో విడిపోయి ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమెతో సన్నిహితంగా ఉండే సాయికిరణ్ గత నెలలో ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆమె మనస్తాపానికి గురైంది. శనివారం ఇంట్లోని ఫ్యానుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులో వివాహిత అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. నగరంలో ఓ కుటుంబం నివాసం ఉంటోంది. ఆయన భార్య తరచూ ఫోనులో మాట్లాడుతూ ఉండటంతో దంపతుల మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. ఈ నెల రెండోతేదీన దంపతులు, తమ బంధువుతో కలిసి ఊరెళ్లేందుకు ఆర్టీసీ బస్టాండుకు వచ్చారు. అక్కడ నుంచి వివాహిత అదృశ్యమైంది. శనివారం చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు ఆభరణాలు మాయం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: వెంగళరావు నగర్‌లో విశ్రాంత రైల్వే ఉద్యోగులు వెంకటేశ్వర్లు, కొండమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. చిన్న కుమారుడు ప్రసన్నకుమార్‌కు వివాహం నిశ్చయమైంది. ఆయన గత నెల 29న బీరువాలోని తన బంగారు బ్రాస్‌లెట్, రెండు గొలుసుల కోసం చూడగా అవి కనిపించలేదు. ఆభరణాల మాయంపై శుక్రవారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల పనిమానేసిన పని మనిషిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విస్తరిస్తున్న ప్రాంతం.. వసతుల కల్పనలో నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

హరనాథపురం వద్ద ఖాళీ స్థలంలో పాచిపట్టిన మురుగునీరు

నెల్లూరు హరనాథపురం విస్తరణ ప్రాంతం సమస్యలకు నిలయంగా మారింది. భారీ భవంతులు, అపార్టుమెంట్ల నిర్మాణాలు జరుగుతూ విస్తరిస్తోంది. ఎక్కువ భాగం సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసినా క్రాస్ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అపోలో సెంటర్ నుంచి జాతీయ రహదారికి వెళ్లే రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులకు నరకం చూపుతోంది. ఇక్కడ ఎల్ఐసీ కాలనీ, నాగసాయి నగర్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు అందంగా నిర్మించారు. క్రాస్‌రోడ్లు కనీసం చదును కూడా చేయకుండా వదిలేయడంతో దారుణంగా ఉన్నాయి. వీటిపై రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఆపసోపాలు పడుతున్నారు. వర్షం వస్తే రహదారంతా బురదమయంగా తయారవుతోందని వారు వాపోయారు. ప్రధాన వీధులను సిమెంట్ రోడ్లుగా మార్చినా కాలువలు సక్రమంగా నిర్మించలేదు. ఉన్న కాలువలు చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. కరెంట్ స్తంభాలున్నా లైట్లు అమర్చకపోవడంతో చీకట్లోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఖాళీ స్థలాలు.. దోమల కేంద్రాలు

ఖాళీ స్థలాల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల సమస్య తీవ్రంగా ఉంది. స్థలాలు కొనుగోలు చేసి యజమానులు ఎక్కడో ఉంటుండటంతో ఆ స్థలాల్లో మురుగునీరు చేరి దోమలకు నిలయంగా మారుతున్నాయి. చెత్త సేకరణ సిబ్బంది నిత్యం రాకపోవడంతో ఇళ్లలోనే ఉంచుకోవాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. విస్తరిస్తున్న ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

అపహరించి దాడి చేశారని ఫిర్యాదు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: జనసేన నాయకులు శ్రీపతి రామ్‌పై గతంలో వినీత్ అనే యువకుడు సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టాడు. దీనిపై శ్రీపతి రామ్ అన్న కుమారుడు సాయిరామ్ తన బాబాయ్‌పై ఎందుకు పోస్టు పెట్టావని వినీత్‌ను ప్రశ్నించాడు. ఈ క్రమంలో వైకాపా యువజన విభాగ నాయకుడు వంశీ, కమల్ ఇద్దరు బుల్లెట్‌పై వచ్చి సాయిరామ్‌ను అపహరించారు. అనంతరం ఓ ఖాళీ స్థలానికి తీసుకెళ్లి అక్కడ పాతపాటి ప్రభాకర్, హరీష్, ఈశ్వర్ కలిసి సాయిరామ్‌పై హాకీ కర్రలతో దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న శ్రీపతి రామ్ సంఘటనా స్థలానికి చేరుకునేలోపు నిందితులు పరారయ్యారు. ఈ మేరకు బాధితులు నెల్లూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు.



(c) eenadu

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

అనంతపురం (మూడోరోడ్డు) న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌తోనే సత్వర న్యాయం సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణంలో శనివారం లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యయ ప్రయాసలు పడకుండా లోక్‌అదాలత్‌లో సులభంగా న్యాయం పొందవచ్చన్నారు. అన్ని రకాల సివిల్ కేసులతో పాటు రాజీకాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తులు సత్యవాణి, శివప్రసాద్‌యాదవ్, పద్మ, రాజశేఖర్, హరిత రావూరి, సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

10,089 కేసుల పరిష్కారం

ఉమ్మడి జిల్లాలోని వివిధ కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 10,089 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. ఇందులో కక్షిదారులకు రూ.10,61,38,222 లబ్ధి చేకూరింది. మోటారు వాహనాల ప్రమాద కేసులు 28 పరిష్కారం కాగా వీటితో కక్షిదారులకు రూ.1,57,55,000 లబ్ధి చేకూరింది. సివిల్ కేసులు 75 పరిష్కారమయ్యాయి. ఇందులో కక్షిదారులకు రూ.5,35,59,388 ప్రయోజనం చేకూరింది. ప్రీలిటిగేషన్ కేసులు 3,876 పరిష్కారం అయ్యాయి. ఇందులో రూ.1,98,98,382 లబ్ధి జరిగింది. ఎన్ఐ యాక్టు కేసుల్లో 22 పరిష్కారం కాగా, ఇందులో రూ.31,50,000 లబ్ధి కక్షిదారులకు చేకూరింది.

జనసంద్రం నడుమ జగన్నాథ రథయాత్ర

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని హరేకృష్ణ మూవ్‌మెంట్, బెంగళూరు ఇస్కాన్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, అశేషభక్తజన సందోహం నడుమ జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా పురం వీధుల్లో సాగింది. రథయాత్ర ముందు 'పురం' నృత్యాలయాల చిన్నారులు శ్రీకృష్ణ నృత్యప్రదర్శన, మహిళలు కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వాల్మీకి కల్యాణమండపంలో బెంగళూరు ఇస్కాన్ నుంచి వచ్చిన అకించన ప్రభు శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత గురించి వివరించారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు భక్తవృందదాస్, నిర్వాహకుడు గోవిందచరణ్‌దాస్, ఆధ్యాత్మిక సంఘాల నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

వద్దన్నా వినరే.. మతలబు చేశారే!

● జీటీఎస్ పాత పనులకు టెండర్ల ఖరారు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో ఇంటింటా సేకరించే చెత్తను సమీప మున్సిపల్ స్థలాల్లో వేసి.. తడి, పొడి గా వేరు చేసి, వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు నివాసిత ప్రాంతాల సమీపంలో చెత్త నిల్వకు గార్బేజ్ ట్రాన్సిట్ సర్వీస్ స్టేషన్లు (జీటీఎస్) నిర్మించాలని ఆదేశాలు ఇచ్చింది. ఒక్కో కేంద్రం నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.కోటి వాడుకోవాలని ఆదేశించింది. ఇందులోభాగంగా రాష్ట్రంలో పలుచోట్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. తమ ప్రాంతంలో నిర్మిస్తున్న వాటిని స్థానికులు అడ్డుకొన్నారు. ఒక్క పులివెందులలో మాత్రమే నిర్మాణం పూర్తి చేశారు. మిగిలిన చోట్ల అరకొర పనులు జరిగినా.. స్థానికుల అభ్యంతరాలతో ఆగిపోయాయి. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు వృథా అయ్యాయి.

మూడు చోట్ల వృథా..

హిందూపురంలో మూడు జీటీఎస్‌ల నిర్మాణం ప్రారంభించారు. అభ్యంతరాలు రావడంతో ఓ కాలనీ నుంచి మరో కాలనీకిమార్పు చేసినా ఎక్కడా పనులు చేయలేకపోయారు. అప్పట్లో నిర్మాణాలు ప్రారంభించడం, కొంతమేర పనులు చేసి వదిలేయడంతో ప్రజాధనం వృథాగా మారింది.

ఈ నిర్మాణం చుట్టూ ప్రహరీ నిర్మిస్తారంట

మళ్లీ తెరపైకి..

కూటమి సర్కారు రాగానే గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను రద్దు చేస్తూ ఆయా మున్సిపల్ పాలక వర్గాలు నిర్ణయం తీసుకొన్నాయి. వాటికి కేటాయించిన నిధులను ఇతర పనులకు ఉపయోగించుకోవాలని నిర్ణయించాయి. మళ్లీ ఏమి జరిగిందో.. జీటీఎస్ కేంద్రాల నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాల చుట్టూ ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలవడం గమనార్హం. ఈమేరకు గుత్తేదారులను ఖరారు చేశారు. మూడు ప్రాంతాల్లో నిర్మాణాలకు దాదాపు రూ.50 లక్షలు కేటాయించారు.

పరిశీలించి చర్యలు తీసుకొంటాం

-మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. నిధులు వృథా కాకుండా చూస్తాను. ఇంజినీరింగ్ విభాగం అధికారులు, పాలక వర్గంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామ సమీపంలోని స్తోత్రాద్రి కొండ చుట్టూ శ్రీవారి భక్తులు శనివారం గిరి ప్రదక్షిణ చేశారు. నరసింహస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా కదిరి పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి సుమారు 2 వేల మందికిపైగా భక్తులు ఉదయం ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని, కాలినడకన కదిరి కొండ వద్దకు చేరుకున్నారు. అనంతరం గిరి ప్రదక్షిణ చేపట్టారు. తర్వాత స్తోత్రాద్రి కొండలో వెలిసిన నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద కుమ్మరవాండ్ల పల్లె గ్రామస్థులు భక్తులకు ఫలహారం, తీర్థ ప్రసాదాలు అందించారు. కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ భక్తులతో కలిసి కదిరి కొండ వరకు పాద యాత్ర చేశారు.
-న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

స్పందించు.. సంధించు!

పాఠకులారా..! మీలో సామాజిక స్పృహ.. ఏదైనా మంచి చేయాలన్న తపన ఉందా? అన్యాయాలను నిగ్గదీసి ప్రశ్నిస్తారా? సమస్యలను మీ చేతుల మీదుగా పరిష్కారం చూపాలని ఆరాటపడుతున్నారా? ఏ వర్గానికైనా అత్యంత విలువైన సమాచారం చేరవేయాలని అనుకుంటున్నారా? మీ చుట్టుపక్కల ఆహ్లాదకర.. ఆసక్తిదాయక.. ఆదర్శప్రాయమైన అంశాలు నలుగురికి పంచాలని ఆశిస్తున్నారా? అయితే ఈ వేదిక మీ కోసమే.. మీ గొంతుకకు **ఈనాడు** తోడు అవుతుంది. ప్రజాశ్రేయస్సు పరమావధిగా మీరు రాసిన అక్షరాలు, తీసిన ఫొటోలకు పత్రికలో సముచిత స్థానం కల్పించేందుకు ముందుకొస్తున్నాం..

ఈనాడు మీ తోడు

ఇంకెందుకు ఆలస్యం.. తీసుకోండి కలం.. పట్టండి కెమెరా..
సమస్యలపై మీదైన శైలిలో ఎక్కుపెట్టండి..!

మీరు చేయాల్సినవి..

- ఏదేని అంశాన్ని పది వాక్యాలకు మించకుండా సూటిగా, స్పష్టంగా రాయడం.
- నాణ్యమైన ఫొటోలు తీసి పంపడం.
- వ్యక్తిగతమైనవి వద్దు.. సమాజశ్రేయస్సుకే ఈనాడు వేదిక అనేది మదిలో మెదలాలి.

★ మీరు పంపిన అంశాలను పరిశీలించి.. అర్హత ఉన్నవి ప్రచురిస్తాం.

పోస్టు చేయాల్సిన నంబరు **93901 60428**

ఘనంగా ఆషాఢ ఏకాదశి వేడుకలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గోవా, మహారాష్ట్ర భక్తులు ఆషాఢ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రెండు రాష్ట్రాల భక్తులు సాంప్రదాయ దుస్తులతో ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. సాయంత్రం వేదపఠనానంతరం ఆర్య అంబేకర్ మరాఠీ, కొంకణీ భక్తి సాంప్రదాయాలను మిళితం చేసి సాయి విఠల్ మహిమలను కీర్తిస్తూ నిర్వహించిన భక్తిగీతాల సంగీత కచేరి అలరించింది. అనంతరం బాలవికాస్ విద్యార్థులు ప్రదర్శించిన 'ఏకం సత్ విప్ర: బహుధ వదంతి' సాంస్కృతిక కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. మంగళహారతి అనంతరం భక్తులు సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

సాంస్కృతిక కార్యక్రమంలో ఓ సన్నివేశం

డ్రాప్‌ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పిల్లలను బడిలో చేర్పించి డ్రాప్‌ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ టీఎస్‌చేతన్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో పీ4, తల్లికి వందనం, మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ కమిటీ) కార్యక్రమాలపై కలెక్టర్ ఎస్పీతో కలిసి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమాన్ని ఈ నెల 10న నిర్వహించనుంది. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి హాజరు కావాలి. ఉపాధ్యాయులు పాల్గొంటారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తల్లిదండ్రులకు వివరంగా తెలియజేస్తాం. తల్లులకు రంగోలీ, టగ్‌ఆఫ్ వార్ పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. పూర్వవిద్యార్థులు, పాఠశాలలకు సాయం చేసిన దాతలను కూడా ఆహ్వానిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో ఆ రోజు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కొత్తచెరువు మండల కేంద్రంలోని పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా 1వ తరగతిలో 20,789 మంది, ఆరో తరగతిలో 24 వేల మంది విద్యార్థులు నమోదు అయ్యారని తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా సామాజిక ప్రజాస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. తల్లికి వందనం ఫిర్యాదులను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పీటీఎం కార్యక్రమానికి అన్ని మండలాల్లో పోలీసు శాఖ సహకారంతో భద్రతా ఏర్పాట్లు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్‌చేతన్, ఎస్పీ రత్న

శుద్ధజలం.. ఆరోగ్య జీవనం

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ట్యాంకులు శుభ్రం

"వానాకాలం నేపథ్యంలో తాగునీటి ట్యాంకుల్లోకి వర్షపు నీరు చేరడం, చాలా రోజులుగా వాటిని శుభ్రం చేయకపోవడం వంటి కారణాలతో ప్రజలకు సురక్షిత నీరు లభించడం లేదు. నెలల తరబడి శుభ్రతకు నోచుకోక పోవడంతో రంగు మారడం, దుర్వాసనతో కూడిన కలుషిత నీరు సరఫరా కాకుండా **'ఈనాడు-ఈటీవీ'** ప్రత్యేక చొరవ తీసుకుంది. శనివారం అధికార యంత్రాంగంతో కలిసి తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లి శుద్ధజలం సరఫరాకు కృషి చేసింది."

ట్యాంకు లోపల శుభ్రం చేస్తున్న కార్మికులు

ముదిగుబ్బలోని కదిరి రోడ్డులో ఉన్న ట్యాంకును కొన్ని రోజులుగా శుభ్రం చేయలేదు. దుమ్ము, ధూళి పడటంతో అడుగు భాగంలో నీరు రంగుమారింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, సర్పంచి లక్ష్మీదేవి కార్మికులతో ట్యాంకు శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి స్వచ్ఛమైన నీటితో ట్యాంకును నింపారు. ఫలితంగా ప్రజలకు సురక్షిత నీరు సరఫరా అవుతోంది.
- న్యూస్‌టుడే, ముదిగుబ్బ

మండలం: ముదిగుబ్బ
పంచాయతీ: ముదిగుబ్బ
నివాస గృహాలు: 500
జనాభా: 2,000
ట్యాంకు సామర్థ్యం: 60,000 లీటర్లు

బత్తలపల్లి మండలం మాల్యవంతం పంచాయతీ పరిధిలోని అనంతసాగరంలో ఎంపీడీవో నరసింహనాయుడు, ఈవోఆర్డీ క్రిష్టప్ప ట్యాంకును శుభ్రం చేయించారు. పరసరాల్లో బ్లీచింగ్ చల్లించారు. ప్రతి పదిహేను రోజులకోసారి ట్యాంక్‌ను శుభ్రం చేయాలని, లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్, సర్పంచి దేవి, రాము, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, చిన్నలక్ష్మన్న, ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బత్తలపల్లి

ట్యాంకు వెలుపల శుభ్రం చేస్తున్న సిబ్బంది

బత్తలపల్లి
మాల్యవంతం
260
1,200
25,000 లీటర్లు

కొత్తచెరువులోని విష్ణయ్య సత్రం పక్కనున్న తాగునీటి ట్యాంకును ఈవో శ్రీనివాసరెడ్డి కార్మికులతో శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు. ట్యాంకుపైన పేరుకున్న చెట్టు ఆకులను తొలగించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షకుడు రామాంజనేయులు, వాటర్‌మెన్‌లు లింగమయ్య, కిష్టతోపాటు కార్మికులు కుళాయిల దగ్గర బ్లీచింగ్ చల్లి శుభ్రం చేశారు. ఈ ట్యాంకు నుంచి బుక్కపట్నం రోడ్డు, పెద్దమసీదు, బసవన్న కట్ట, గ్రంథాలయం, నల్లమ్మ గుడి వీధిలోని నివాసాలకు తాగు నీరు సరఫరా అవుతుందని ఈవో తెలిపారు.
- న్యూస్‌టుడే, కొత్తచెరువు

కొత్తచెరువు
4వేలు
18వేలు
40 వేల లీటర్లు

ట్యాంకు లోపల బ్లీచింగ్ చల్లుతున్న కార్మికుడు

చీనీ రైతుకు గిట్టుబాటేదీ?

● టన్ను గరిష్ఠ ధర రూ.19 వేలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని సంతలో చీనీ ధరలు పతనమయ్యాయి. సీజన్ ప్రారంభం నుంచి ధరలు తగ్గుతూనే ఉన్నాయి. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంతలో గైరంగాలు, సీజన్‌కాయలను రెండుగా విభజించి, ధరలు నిర్ణయించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా గైరంగాలకు మంచి ధరలు పలకాలి. అయితే సీజన్ కాయల ధరల ప్రభావం వీటిపై పడుతోంది. శనివారం సంతకు మొత్తం 887 టన్నులు చీనీకాయలు విక్రయించారు. టన్ను గైరంగాలు గరిష్ఠం రూ.19 వేలు, మధ్యస్థం 15 వేలు, కనిష్ఠం రూ.9 వేలు ధరలు పలకగా, సీజన్‌కాయలు టన్ను గరిష్ఠం రూ.15 వేలు, మధ్యస్థం 10 వేలు, కనిష్ఠం రూ.4,200 చొప్పున ధరలు పలికాయని మార్కెట్ యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507,
website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
• Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
• Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
• Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
• Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
• The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
• Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877-2233699, Cell : 99634 66669, 94905 52992
PRINCIPAL

సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి ఎస్పీ రత్న ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులపై సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో గొడవలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. మొహర్రం నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

ఏడాదిలో బీటీ ప్రాజెక్టుకు కృష్ణాజలాలు

బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: భైరవానితిప్ప ప్రాజెక్టు కాలువ పనులను ఏడాదిలోపు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను తీసుకువస్తామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి సమీపంలో కాలువ పనులను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి భూమిపూజ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ పనులను వేగంగా పూర్తి చేయించి ఏడాదిలో బీటీ ప్రాజెక్టుకు కృష్ణాజలాలను తీసుకువస్తామన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఇచ్చిన భరోసాతో పనులను పునఃప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సకాలంలో పూర్తి చేసి ప్రాజెక్టుకు కృష్ణాజలాలు తరలించి సస్యశ్యామలం చేస్తామన్నారు. నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరందిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలకు ఇదే సమాధానం అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రసంగిస్తూ త్వరలోనే రైతులకు పరిహారం అందిస్తామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ సీఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీవో వసంతబాబు, మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, తెదేపా సీనియర్ నాయకులు రామ్మోహన్‌చౌదరి, మల్లికార్జున, జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, పార్టీ కన్వీనర్లు శ్రీరాములు, ధనుంజయ, తిప్పేస్వామి, నాయకులు ధర్మతేజ, ఓబులేసు, కురుగొడ్, వన్నూరుస్వామి, నాగరాజు, మల్లి, బసవరాజు, శంకర్‌గౌడ్, మంజునాథగౌడ్, వెంకటేశులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, చిత్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తదితరులు

చంద్రబాబు నాయకత్వంతో మైనార్టీలకు న్యాయం

కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: చంద్రబాబు నాయకత్వంతో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని శనివారం కదిరిలోని వలీసాబ్‌రోడ్డులో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. ఛైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, తహసీల్దార్ మురళీకృష్ణ, కమిషనర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేడు గూగూడులో పెద్దసరిగెత్తు

దుంగలను అగ్నిగుండంలో వేస్తున్న గ్రామస్థులు

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకుడు హుస్సేనప్ప ఆధ్వర్యంలో శనివారం పీర్లకు నిత్యపూజా నివేదన నిర్వహించారు. చిన్నసరిగెత్తు సందర్భంగా శుక్రవారం అర్ధ రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకూ కుళ్లాయిస్వామి మినహా మిగిలిన 20 పీర్లను గ్రామంలో ఊరేగించారు. ఈ సంద ర్భంగా భక్తులు పీర్లకు చక్కెర చదివింపులు, పొర్లు దండాలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. మొహర్రంలో ప్రధాన ఘట్టమైన పెద్ద సరిగెత్తు ఆదివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు పెద్దఎత్తున కలప దుంగలు తీసుకొచ్చి గుండంలో వేస్తు న్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కుళ్లాయి స్వామితో పాటు పీర్లను గ్రామంలో ఊరేగి స్తారు. సోమవారం ఉదయాన్నే కుళ్లాయి స్వామి ప్రధాన పీరుతో అగ్నిగుండ ప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు బారి కేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

కోలుకున్న కస్తూర్బా విద్యార్థినులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పాపిరెడ్డిపల్లి కస్తూర్బా విద్యాలయంలో శుక్ర వారం అస్వస్థతకు గురైన విద్యార్థినులు కోలుకున్నారు. శనివారం ఇద్దరు ఇంటర్ విద్యార్థినులు మాత్రమే అస్వస్థతగా ఉండటంతో పీహెచ్‌సీ వైద్యాధికారులు ఆయేషా, ఓంకార్ వైద్య చికిత్సలు అందించారు. గురువారం రాత్రి సరిగా ఉడకని అన్నం వడ్డించారని పలువురు విద్యార్థినులు కంటతడి పెడుతూ నాయకులు, విలేకరులకు వివరించారు. ఆహార తనిఖీ అధికారిణి తస్లీమా, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి ఫైరోజాబేగం ఆహారం, నీటిని పరీక్షల కోసం ల్యాబ్‌లకు తరలిం చారు. విద్యార్థినులు కోలుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. కోతుల బెడద నివార ణకు తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, సిబ్బంది కోరుతున్నారు.

స్థానికంగా పరిశ్రమలు.. ఉపాధి బాటలో మహిళలు

ఇంటివద్దే ఉంటూ కుటుంబానికి చేయూత

మడకశిర, పరిగి, న్యూస్‌టుడే: జిల్లాలోనే మారుమూల ప్రాంతాలైన పరిగి, మడకశిర నియోజకవర్గాల్లో ఉపాధి కోసం 50 వేల మందికి పైగా బెంగళూరు, తుమకూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. ఇందులో ప్రధానంగా బెంగళూరులో గార్మెంట్స్ పరిశ్రమలకు వెళుతూ వారి పిల్లలను గ్రామంలోనే పెద్దల వద్ద ఉంచేవారు. ఇలాంటి తరుణంలో స్థానికంగానే గార్మెంట్స్ పరిశ్రమలు రావడంతో వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తోంది. బెంగళూరు వెళ్లిన మహిళలు సైతం తిరిగి గ్రామాలకు వస్తున్నారు.

వైకాపా పాలనలో యాజమాన్యాలకు ఇబ్బందులు

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో పరిశ్రమల యాజమాన్యం పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పలువురు వైకాపా నేతలు కమీషన్లు, వారు చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలంటూ భయభ్రాంతులకు గురి చేయడంతో అప్పట్లో పలు గార్మెంట్స్ పరిశ్రమలు కొద్ది రోజులు మూతపడ్డాయి. మడకశిర పట్టణంలోని చీపులేటి వద్ద 2015లో రూ.12 కోట్లతో ఇండియన్ డిజైన్ సంస్థ గార్మెంట్ పరిశ్రమ స్థాపించేందుకు పనులు ప్రారంభించి 2019 నాటికి పూర్తి చేశారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఐదేళ్ల కమీషన్ల కోసం ప్రారంభానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఉన్న గార్మెంట్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి ప్రారంభించారు. దీంతోనే మడకశిరలో 3 వేల మందికి ఉపాధి లభిస్తోంది. పరిగి మండల కేంద్రంతో పాటు, కాలువపల్లి వద్ద ఇండియన్ డిజైన్ పరిశ్రమ, టెక్స్‌పోర్టు పరిశ్రమ రెండు గార్మెంట్ పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో 10 వేల మందికిపైగా మహిళలు పనిచేస్తున్నారు. స్థానికంగా ఉపాధి లభించడంతో ఇంటి వద్దనే ఉంటూ వచ్చే వేతనంతో పిల్లలను బాగా చదివించుకుని కుటుంబ పోషణ చేస్తున్నారు.

వలసలు తప్పాయి

గతంలో బెంగళూరులోని గార్మెంట్ పరిశ్రమకు వెళ్లే వాళ్లం. నెలకు రూ.12వేల వేతనం వచ్చేది. అద్దె రూ.5వేలు, ఇతరత్రా ఖర్చులు రూ.3వేలు పోను రూ.3వేలు మిగిలేది. కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉండేది. ప్రస్తుతం స్థానికంగా నెలకు రూ.10వేలు వేతనం అందుతోంది. ఇంటి వద్దే ఉండటంతో ఖర్చులు తక్కువయ్యాయి. ప్రతిరోజూ పిల్లతో కలసి ఉండటంతో సంతోషంగా ఉంది.

- ఈశ్వరమ్మ, నరసాపురం, పరిగి మండలం

రూ. 8వేల వేతనం

మాకు ముగ్గురు పిల్లలు ఉండటంతో నా భర్త సంపాదించే సొమ్ముతో కుటుంబ పోషణ కష్టంగా ఉండేది. గతంలో బెంగళూరుకు వెళ్లి నానా అవస్థలు పడ్డాం. గత ఏడాది నుంచి మడకశిరలో గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడంతో అక్కడికి వెళ్లి పనిచేస్తున్నాం. రూ.8వేల వేతనం వస్తోంది. నెలకు కేవలం రూ.500లు ఖర్చు వస్తోంది. మిగిలిన వేతనంతో పిల్లలను చదివించుకుంటూ పొదుపు చేసుకుంటున్నాం.

- రాధమ్మ, ఆమిదాలగొంది, మడకశిర మండలం

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: వాణిజ్య పన్నులశాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా డివిజన్‌లో పలువురు ఉన్నతస్థాయి అధికారులు, డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆ శాఖ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఎ.బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డివిజన్ సంయుక్త కమిషనర్ శేషాద్రి విశాఖపట్టణం బదిలీ అయ్యారు. విశాఖలోని మరొక డివిజన్‌కు పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి జేసీ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ-3వ డివిజన్ జేసీ ఇందుకూరి హేమ అనంతపురం డివిజన్ జేసీగా నియమితులయ్యారు.

● అనంతపురం డివిజన్ డిప్యూటీ కమిషనర్ మురళీమనోహర్ కర్నూలుకు బదిలీ అయ్యారు. ఇక్కడికి విజయనగరం డీసీ భాస్కరవల్లిని నియమించారు. తాడిపత్రి సర్కిల్ డీసీ సురేంద్రరెడ్డి హిందూపురానికి, గుంతకల్లు సర్కిల్ డీసీ గోపీచంద్ నెల్లూరుకు, అనంతపురం సర్కిల్ డీసీ సోనియాతారను తాడిపత్రికి బదిలీ చేశారు. అనంతపురం సర్కిల్-2 డీసీ పి.నరసింహులు మార్కాపురం బదిలీ అయ్యారు. కళ్యాణదుర్గం సర్కిల్‌కు మదనపల్లి నుంచి సుజాత, అనంతపురం సర్కిల్-1 డీసీ మౌనిక నంద్యాలకు బదిలీ అయ్యారు. పుట్టపర్తి సర్కిల్‌కు చందూ నియమితులయ్యారు. గుంతకల్లు సర్కిల్‌కు ఎవరినీ నియమించలేదు. జిల్లావ్యాప్తంగా పలువురు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి.

EENADU Classifieds

AGRI BUSINESS

ఒక్క అడుగు సేంద్రియ ఎరువుల వైపు
ప్రియమైన రైతు సోదరులారా...
తిరుమల తిరుపతి దేవస్థానం వ్యర్థ కూరగాయలు, ఆహార పదార్థాలతో 7 రకాల బ్యాక్టీరియాలతో డీ కంపోజ్ చేయబడిన (వర్మీ కంపోస్ట్ కన్నా నాణ్యమైన) మరియు Bio-Enrichment బ్యాక్టీరియాలతో నయాగైన సేంద్రియ ఎరువులు అందుబాటు ధరలలో లభించును.
1 ఎకరానికి పంటను బట్టి మినిమం 25 నుంచి 60 బ్యాగులు వాడవలెను, రైతులకు సరైన ధరకు సరఫరా చేయుటకు 1 గ్రామానికి మినిమం 300 బ్యాగులు (40 కేజీ ప్రతిబ్యాగ్), ఆర్డర్ చేయగలరు.
మీ అన్నీ పంటలకూ వాడుక విధానం తెలియపర్చబడును.
మీ పంట నాణ్యతే మా ధ్యేయంగా, విషపూరిత రసాయనాల ఎరువుల నుండి రైతన్నలను కాపాడడానికి స్వామి వారి ఆశీర్వాదంతో
గ్రీన్ ఇండియా బ్రాండ్
Bright Waste Technologies తిరుమల వారి Wholesale లైసెన్స్ (O Form) తో కలిపి రైతులకు సరసమైన ధరకు అమ్మబడును.
డీలర్‌షిప్ మరియు డిస్ట్రిబ్యూటర్‌షిప్ వివరాలకు సంప్రదించండి.
79952 99950/51

BUSINESS SERVICES

ప్రాపర్టీ డాక్యుమెంట్లు, పోలీసు పంచనామా రిపోర్టులు, ఇతర భాషలలోని సర్టిఫికెట్లు ఇంగ్లీషు, తెలుగు భాషలలోకి Translate చేయబడును. Cont: SAHAI 85002 05756.

BUSINESS OFFER

N.L.M. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్. గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్లు, T.M.R. ప్రాజెక్ట్స్, N.H.C.S. నేషనల్ హార్టికల్చర్, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, P.M.&G.P., వి.ఎమ్.ఇ.జి.పి. ప్రాజెక్ట్స్, కన్‌స్ట్రక్షన్స్ సబ్సిడి. సంప్ర॥ 88865 99959, 98491 61889.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: 88855 45455

DISTANCE EDUCATION

Distance and Regular Open 10th, Inter, (NIOS) B.Ed, M.Ed, B.Ped, MBA, MCA, PG: MA.. TE, Eng, Poli... All Seats Available. Cell : 9000898920, 9949391222.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు: జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. 93999 55545.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 88774 58888.

గుంతకల్లు లోని ట్రావలర్స్ బంగ్లా వద్ద తూర్పు వాకిలి 21x27 Feets (567 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఇల్లు అమ్మబడును. Cell : 8309812169.

LAND FOR SALE

33 Cents (1600 Sq.yd)Land East Facing 3 Sides Roads in Fort Area Kurnool for Sale Or Development. Ph: 9347183582

PLOT FOR SALE

ముదిగుబ్బ మండలం రాళ్ల అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలము, ATP టౌన్ ఈనాడు ఆఫీసు దగ్గరలో ఉన్న 4 సెంట్ల స్థలం వెంటనే అమ్మబడును. Con: 9912733883.

ఏటీపీ To చెన్నై రోడ్, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు హైవే బిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 94402 85259.

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక, LP No: 149/90, ప్లాటు నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 94402 85259.

WANTED

అనంతపురంలో బళ్లారి రోడ్డులో ఉన్న అగ్రిగోల్డ్ లేఅవుట్‌లో ప్లాట్ కావలెను. సంప్రదించండి: 9052381137, 9945090220

TO LET

ATP 80 feet road సంగమేష్‌నగర్ 32x50 అడుగుల ఖాళీ స్థలం బాడుగకు కలదు. సంప్రదించండి: 9884443095

అనంతపురం To చెన్నై హైవేకు SK యూనివర్సిటీ రోడ్‌లోని అనంత టౌన్‌షిప్ నందు అన్ని వసతులు, వాస్తు కల్గిన క్లాస్ 21, డూప్లెక్స్ 3 BHK హౌస్ రెంట్‌కు ఆఫీసులకు ఇవ్వబడును. 94905 52605.

One Bedroom, Hall in Prasanti Nagar, Anantapur. for Rent 6K Cont: 7416727989.

COMMERCIAL

ATP టౌన్, NH.44, సుధీర్ లారీ కాటా వెనుక, D Mart Lane/ రిలయన్స్ డిజిటల్/ ట్రెండ్స్ ప్రక్కన ఉన్న రెస్టారెంట్/ 70 సెంట్ల ఖాళీ స్థలం బాడుగకు ఇవ్వబడును. Cell: 6305772976.

JOBS

ఆలమూరు రోడ్డులో ప్లాటింగులో గార్డెన్ పనికి మగ మనిషి కావలెను (పార్ట్/ఫుల్ టైం). ఫోన్: 7093037333

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. । వ. జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. 95420 47788, 82475 00792.

Mechanical Engineer: B.Tech in Mechanical Engineering with 2 to 3 years experience - 01 Post, Electrical Engineer: B.Tech in Electrical Engineering with 2 to 3 years Experience - 01 Post, Mechanical Supervisor: Diploma in Mechanical Engineering with 2 to 3 years Experience - 01 Post, ITI Fitters: ITI in Fitter Grade with 3 to 5 years of Experience - 02 Posts, Boiler Operators: Boiler 2nd Class Certificate issued by A.P./T.G with 1 or 2 years of Experience - 01 Post. # (Sapthagir Camphor Pvt Ltd, ATP) Apply to accountsatp@sclgroup.in

ప్రముఖ కార్పోరేట్ స్కూల్ అనంతపురము నందు పనిచేయుటకు ప్రిన్సిపాల్, H.M అన్ని సబ్జెక్టుల టీచర్లు కావలెను. అలాగే స్కూల్ బిల్డింగ్ కట్టించేవారు సంప్ర: 90000 88631, 94927 40139.

లేడీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్ కావలెను. మరియు వంట, పని మనుషులు కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 98851 84900.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: SSC, ఇంటర్. Age: 25 సం॥పైన జీతం+ఇన్సెంటివ్స్. సెల్: 99639 44419.

ప్రసిద్ధి గాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

అనంతపురం ప్రముఖ కంపెనీ నందు పనిచేయడానికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన కంప్యూటర్ సిస్టమ్‌పై పూర్తి అనుభవం కల్గిన స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 96760 25428.

MARKETING/ SALES

ATP టౌన్‌లోని కన్‌స్ట్రక్షన్స్ & ఇంటీరియర్స్ ఆఫీస్ నందు మార్కెటింగ్ చేయడానికి లేడీస్ ఫీల్డ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + టూవీలర్ మస్ట్. వివరాలకు సంప్ర: 9666958268.

FACULTY/ TEACHERS

అనంతపురంలోని రఘు సైనిక్ స్కూల్‌లో ఇంగ్లీష్ హై స్కూల్ టీచర్ కావలెను. ధర్మవరంలో ట్యూషన్ నడుపుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ టీచర్స్ కావలెను. Cell: 94919 86783.

Wanted Teacher: To Teach Computer Faculty & Fluency in English Language for Academic Side. Well will Pay-Attractive Payment Cont: 79810 51091.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
: వివరాలకు :
8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఏడు శనివారాల వ్రతం.. భక్తజనశోభితం

హౌసింగ్‌బోర్డులో ఉత్సవమూర్తులు

ఆర్ఎఫ్ రోడ్డులోని ఆలయంలో వ్రతం ఆచరిస్తున్న భక్తులు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో శనివారం ఏడు శనివారాల వ్రతం ప్రారంభమైంది. ఆషాఢమాసం మొదటి శనివారం పురస్కరించుకుని భక్తులు వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీ. హౌసింగ్ బోర్డు, ఆర్ఎఫ్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరాలయాలు, సత్యనారాయణస్వామి ఆలయం, వేణుగోపాల్‌నగర్‌లోని శ్రీదేవి సాయిబాబా ఆలయాల్లో ఈ వ్రతం ప్రారంభమైంది.

రౌడీయిజానికే జగన్ ప్రాధాన్యం ఇచ్చారు

మంత్రి పయ్యావుల కేశవ్

విడపనకల్లు మండలం డొనేకల్లులో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఐదేళ్ల పాలనలో రైతులు, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడని జగన్ 'పరామర్శ' పర్యటనలను చూసి రైతులే నవ్వుకుంటున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం విడపనకల్లు మండలం డొనేకల్లులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో ఊళ్లు కొట్టుకుపోతే కనీసం బాధితులను ఓదార్చలేదన్నారు. ఇప్పుడు ఆయనను ఏ ఒక్క వర్గం కూడా నమ్మడం లేదన్నారు. రాష్ట్రంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించడంలోనే ఆయన ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా పథకం విస్తరణ పనులను తక్కువ కాలంలో పూర్తిచేసిందన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తెదేపా మండల కన్వీనర్ చిన్న మారయ్య, మాజీ ఎంపీపీ ప్రతాపనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు హనుమంతు, నాయకులు రాయల్‌బాబు, వెంకటేష్, గురుస్వామి, నారాయణస్వామి, ముక్కుర జయరామిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ఎంపికైన క్రీడాకారిణులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: హాకీ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 15వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ మహిళల హాకీ పోటీలకు పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు శ్రీసత్యసాయి జిల్లా నుంచి నలుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. శనివారం హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు, జిల్లా జనరల్ సెక్రటరీ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 14 వరకు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో 15వ జాతీయ స్థాయి మహిళల హాకీ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు మధుమిత బాయి, వైష్ణవి, వర్ష ఎంపికయ్యారన్నారు. వీరితోపాటు కేరళ హాకీ జట్టుకు తలారి హేమ ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిలను జిల్లా హాకీ అధ్యక్షుడు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రామచంద్రా, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్‌గౌడ్, శాప్ కోచ్ హుసేన్ అభినందించారు.

కలుషిత నీరు తాగి పలువురికి అస్వస్థత

● ఐదుగురికి ఆసుపత్రిలో చికిత్స ● గుంతకల్లు 11వ వార్డులో ఘటన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని తిలక్‌నగర్ 11వార్డులో శనివారం కలుషిత నీరు తాగిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఐదుగురు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున కుళాయిలకు తాగునీరు సరఫరా చేశారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో నీరు తాగడంతో గీత, దీపిక, భరత్ వాంతులు రావడంతో గుంతకల్లులోని ప్రాంతీయ ఆసుపత్రిలో చేరారు. తరువాత అదే కాలనీలో వనజ, స్వాతికి వాంతులు కావడంతో ఆసుపత్రిలో చేరగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరికొందరు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. కొన్ని రోజులుగా తాగునీరు రంగు మారి, పురుగులు వస్తున్నాయని.. దీనిపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి స్వాతి, సిబ్బంది కాలనీవాసులకు అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ..

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులు మున్సిపల్ నీరు తాగారని, ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీటి తాగడంతో అస్వస్థతకు గురయ్యారన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నాయుడు, అధికారులు ఉన్నారు. అంతకుముందు సీపీఐ, సీపీఎం నాయకులు బాధితులను పరామర్శించారు. కాలనీలో కలుషిత నీరు వస్తున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

● శనివారం రాత్రి డీఎంహెచ్‌వో ఈబీ దేవి ఆసుపత్రిని సందర్శించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. మున్సిపల్, ప్రైవేటుగా కొనుగోలు చేసిన నీళ్లను ల్యాబ్ టెస్టింగ్‌కి పంపిస్తామని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం: జేసీ

అనంతపురం (శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: 'అహుడా పరిధిలో ఎక్కడైనా సరే అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం మోపుతాం. ఇప్పటికే రియల్టర్లు ఎవరైనా అనధికార లేఅవుట్లను వేసి ఉంటే సత్వరమే తొలగించాలి. లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం' అని జేసీ, అహుడా వైస్ ఛైర్మన్ శివనారాయణ శర్మ హెచ్చరించారు. శనివారం రెవెన్యూ భవన్‌లో పంచాయతీ కార్యదర్శి, ఈఓఆర్డీ, డీఎల్‌పీఓ వంటి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. లేఅవుట్ల నిబంధనలను ప్రభుత్వం సరళీకృతం చేసింది. అయినా సరే.. కొందరు రియల్టర్లు అక్రమ లేఅవుట్లు వేస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టడం, ప్రభుత్వ ఖజానాకు గండి కొడితే సహించేది లేదు. ఇలాంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపిస్తామన్నారు. కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే మంజూరు చేయాలి. ఆఫ్‌లైన్‌లో ఇచ్చే అనుమతులు చెల్లవన్నారు.

7వ జిల్లా ఫుట్‌బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపిక

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 7న హిందూపురం ఎంజీఎం క్రీడా మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ సబ్‌జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక ఉంటుందని ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బేబీ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు. హాజరయ్యే వారు ఆధార్‌కార్డు, పుట్టినతేదీ ధ్రువపత్రం, 3 పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. 2012, జనవరి 1 తేదీ నుంచి 2013, డిసెంబరు 31లోపు జన్మించిన వారు అర్హులన్నారు.

ఏడీసీసీ బ్యాంకులో సహకార వారోత్సవాలు

అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బ్యాంకు అధ్యక్షుడు కేశవరెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార వారోత్సవాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, సహకార అర్బన్ బ్యాంకులో ఘనంగా జరిగాయి. ఏడీసీసీ బ్యాంకులో అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. డీసీఓ అరుణకుమారి, బ్యాంకు డీజీఎంలు విజయచంద్రారెడ్డి, సుఖదేవబాబు, రాంప్రసాద్, పలువురు మేనేజర్లు హాజరై ప్రతిజ్ఞ చేశారు. సహకార రంగం బలోపేతం కావాలంటే పాలకవర్గాలు, అధికారులు అంకితభావంతో పనిచేయాలని కేశవరెడ్డి పిలుపునిచ్చారు. సహకార రంగంలో అనేక విజయాలు నమోదయ్యాయని వాటిని ఆదర్శంగా తీసుకుంటే బ్యాంకులు, సొసైటీలు లాభాల్లో నడుస్తాయన్నారు. అర్బన్ బ్యాంకులో అధ్యక్షుడు జేఎల్ మురళీధర్, ఉప ఛైర్మన్లు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు ఎస్.రమేశ్, కృష్ణకుమార్, భాస్కర్, అనిల్‌నాయుడు, సీఈఓ విజయభాస్కర్, పలువురు మేనేజర్లు పాల్గొన్నారు.

గురువందన పురస్కార ప్రదానోత్సవం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల పరిధిలోని కమ్మలవాండ్లపల్లి సమీపంలో ఉన్న భారతీయ ఇంజినీరింగ్ సైన్సు అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో 2025 గురువందన పురస్కారాల ప్రదానోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులను ఆహ్వానించి సత్కరించారు. రచయిత డాక్టర్ జయరామశెట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధ్యాపకులు, విద్యార్థుల మధ్య ఎలాంటి బంధం ఉండాలన్న విషయాన్ని చక్కగా వివరించారు. బోధనా రంగంలో విశేషంగా కృషిచేస్తున్న గోరంట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులను వైస్‌ఛాన్స్‌లర్ అనూరాధ థర్ సత్కరించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జయప్రకాష్, ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ నితిన్, డీన్ డాక్టర్ రాంగోపాల్ మోపూరి పాల్గొన్నారు.

హెచ్చెల్సీ కాలువల శుభ్రతకు శ్రీకారం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: హెచ్చెల్సీ కాలువల్లో చెత్తాచెదారం తొలగింపు ప్రక్రియకు యంత్రాంగం నడుం బిగించింది. ప్రధాన కాలువతోపాటు గుంతకల్లు ఉప కాలువ (జీబీసీ), మిడ్ పెన్నార్ జలాశయం (ఎమ్పీఆర్) దక్షిణ, ఉత్తర కాలువలు, తాడిపత్రి ఉప కాలువ (టీబీసీ), పులివెందుల ఉప కాలువ (పీబీసీ), పీఏబీఆర్ కుడి కాలువ.. వీటి పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలను శుభ్రం చేసేందుకు శ్రీకారం చుట్టారు. వీటన్నింటిలోనూ 181 పనులు చేసేందుకు రూ.14.89 కోట్లు అంచనా వ్యయంతో మొదలు పెట్టారు. నీరు పంపిణీ చేసే సమయానికి అన్ని రకాల కాలువలను శుభ్రం చేసేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నామని హెచ్చెల్సీ లోకలైజేషన్ ఈఈ పార్థసారథి తెలిపారు. పనుల బాధ్యతను సాగునీటి వినియోగ సంఘాలకు (డబ్ల్యూయూఏ) అప్పగించారు.

వ్యాపారిపై కేసు నమోదు

యాడికి, న్యూస్‌టుడే: మొక్కజొన్న పంట కొనుగోలు చేసి డబ్బులు చెల్లించని వ్యాపారి సంతోశ్‌కుమార్‌పై యాడికి పోలీస్‌స్టేషన్‌లో శనివారం రాత్రి కేసు నమోదైంది. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తుట్రాళ్లపల్లికి చెందిన సాయికల్యాణ్ రాయలచెరువులోని సుంకులమ్మ గుడి వద్ద విత్తనాల వ్యాపారం చేస్తున్నాడు. రైతులు పండించిన మొక్కజొన్న పంట కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాల్లో విక్రయించి డబ్బులు చెల్లించేవాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో పరమేశ్వర ట్రేడర్స్ ఆల్ ఫౌల్ట్రీ ఇంగ్రిడియన్స్, రా మెటీరియల్స్ సంస్థ ఉందంటూ యజమాని సంతోశ్‌కుమార్ ఇక్కడి ఏజెంట్ సాయికల్యాణ్‌తో సంప్రదించాడు. దీంతో పలుమార్లు మొక్కజొన్న ఎగుమతులు చేశాడు. ఇటీవల 14 లారీల మొక్కజొన్న తరలించగా.. దీనికి రూ.1.28 కోట్లలో కొంత మొత్తం ఇచ్చాడు. మిగిలిన రూ.60 లక్షలు ఇవ్వకుండా మోసం చేశాడు. దీంతో వ్యాపారిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

బహిరంగ ప్రకటన

తేది : 06.07.2025

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ : ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, భోగసముద్రం నుండి మా యొక్క అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్: పెట్నికోట సిమెంట్ వర్క్స్, పెట్నికోట వరకు సుమారు 13 కి.మీ. మేరకు 220 kv క్యాప్టివ్ టవర్ ట్రాన్స్‌మిషన్ లైను నిర్మించడం జరిగినది. అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ లైనును విద్యుచ్ఛక్తితో తేది: 07, జులై,2025 నుండి నింపడం జరుగుతుంది.

కావున సాధారణ ప్రజలు ట్రాన్స్‌మిషన్ లైను నుండి కనీసం 15 అడుగుల సురక్షితమైన దూరాన్ని పాటించాలి మరియు టవర్‌లు లేదా కండక్టర్లు ఎక్కడం లేదా దగ్గరకు వెళ్ళడం వంటివి చేయకూడదని కోరడమైనది. ఎందుకంటే తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. అటువంటి ఏదైనా అనధికార కార్యకలాపాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని గమనించగలరు. అటువంటి కార్యకలాపాల వల్ల జరిగే ప్రమాదాలకు అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించదు.

టవర్ లైను దిగువ తెలిపిన గ్రామాలగుండా వెళుతుంది.: భోగసముద్రం, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లి, పెట్నికోట, వర్తించే ఇతర పరిసర ప్రాంతాలు

మీ సహకారానికి ధన్యవాదాలు.

అల్ట్రాటెక్ సిమెంట్, ఎపిసిడబ్ల్యూ, భోగసముద్రం
అల్ట్రాటెక్ సిమెంట్, పికెసిడబ్ల్యూ పెట్నికోట

పాఠశాలల్లో ఐటీ బృందాల తనిఖీ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖ రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలోని ఐటీ విభాగానికి చెందిన ఐదుగురు అధికారులు జిల్లాలోని పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. అనంతపురం గ్రామీణం, శింగనమల, రాయదుర్గం ప్రాంతాల్లోని పాఠశాలలు పరిశీలించారు. విద్యార్థుల ప్రవేశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు వివరాలు సేకరిస్తున్నారు. 5 రోజులపాటు వారు తనిఖీలు నిర్వహించనున్నారు.

ద్విచక్ర వాహనం, బొలెరో ఢీ: ఇద్దరి దుర్మరణం

ఓబులేశు

సదాశివ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: పీర్లను దర్శించుకునేందుకు వెళ్తుండగా బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన బత్తలపల్లి రింగ్‌రోడ్డుపై వేల్పుమడుగు క్రాస్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గంటాపురం గ్రామానికి చెందిన భూమే ఓబులేశు (35), బత్తలపల్లికి చెందిన కమతం సదాశివ (35) స్నేహితులు. బత్తలపల్లి పీర్లు వేల్పుమడుగు గ్రామానికి వెళ్లాయని తెలుసుకున్న వీరిద్దరూ దర్శనార్థం ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. వేల్పుమడుగు క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా అనంతపురం వైపు నుంచి వేగంగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు ఎగిరి రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఓబులేశు భార్య వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓబులేశుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సదాశివకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. వీరు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించేవారు. ఇద్దరి మృతితో కుటుంబసభ్యులు విలపించారు.

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

చావిడిలో వెలసిన పీర్లు

కొలువుదీరిన పీర్లు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బోయపేట, గడ్డమీద, మెయిన్‌బజార్, రహమత్‌పూర్‌లో తదితర ప్రాంతాల్లో శనివారం చావిడిలో నిలిపిన పీర్లకు చక్కెర చదివింపులు చేశారు. అగ్నిగుండంను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణం

కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

హిందూపురం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో ఉన్న రుక్మిణీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు మద్దనజయరాములు, అధ్యక్షుడు పల్లాలక్ష్మీకుమార్, కోశాధికారి రామాంజినేయులు, ధర్మకర్త చింతాగోపాలకీష్ణ, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పీ-4 అమలుపై శ్రద్ధ వహించాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పరిస్థితులకు అనుగుణంగా పీ-4 ఆచరణాత్మక అమలుపై అధికారులు శ్రద్ధ వహించాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో విజన్-2047 లక్ష్యంతో వికసిత భారతదేశంగా అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వం, అదేవిధంగా ఆరోగ్యంగా, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. అందులో భాగంగా నియోజకవర్గస్థాయి విజన్ యాక్షన్‌ప్లాన్ ద్వారా లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. పీ-4 ద్వారా నియోజకవర్గంలో అట్టడుగున ఉన్న 7,264 కుటుంబాలను ఆదుకోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, డీఎస్పీ నరసింగప్ప, ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అగళి: పేదరికంలేని సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పీ-4పై మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిరుపేద కుటుంబాలలో ఉన్న 20శాతం మందిని గుర్తించి వారిని ఆర్థికంగా ఎదగడానికి మార్గదర్శకులను గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హంద్రీనీవా వంతెన అనుసంధాన రహదారి దుస్థితి

అస్తవ్యస్తం.. రహదారుల అనుసంధానం

హంద్రీనీవా వంతెనలకు వెళ్లే మార్గాలకు మోక్షమెప్పుడో

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువలపై నిర్మించిన వంతెనలకు రెండు వైపులా అనుసంధానంగా ఉన్న మట్టి రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. 14 ఏళ్ల కిందట ప్రభుత్వం మట్టి తోలి చేతులు దులుపుకొంది. అప్పటి నుంచి పట్టించుకోకపోవడంతో కోతలకు గురై అధ్వానంగా మారింది. ఈ గుంతల దారుల్లో 200 వందలకు పైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దాదాపు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

57వ ప్యాకేజీలో ఛిద్రమైన రోడ్లు

✦ మడకశిర మండలం కదిరేపల్లి వద్ద వంతెనకు ఇరువైపుల మట్టి రోడ్డు ఎగుడుదిగుడుగా ఉంది. ఏడాదిలోపే 30 ప్రమాదాలు జరిగాయి. 25 మంది ఆసుపత్రుల పాలయ్యారు. పాపసానిపల్లిలో వర్షం వస్తే గుంతల్లో నీరు నిలిచి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు పట్టించుకుని కనీసం మట్టిని తోలిన దాఖలాలు లేవు. మడకశిర మండలం కేతేపల్లి సమీపంలో హంద్రీనీవా కాలువపై నిర్మించిన వంతెనకు రక్షణ గోడ ఏర్పాటు చేయలేదు. వాహనదారులు అదుపు తప్పి కాలువలో పడే ప్రమాదముంది.

✦ గుడిబండ మండలం కూగీర్నపాళ్యం హంద్రీనీవా కాలువపై కనీసం వంతెన కూడా లేదు. ఇక్కడ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. 40 మీటర్ల రహదారిలో దాదాపు 200 గుంతలున్నాయి. ఈ కాలువ దగ్గర ఇద్దరు మృత్యువాతపడ్డారు. రాళ్లపల్లి వద్ద అనుసంధాన రహదారి దారుణంగా మారింది. కోతకు గురై పెద్దపెద్ద కంకరరాళ్లు తేలాయి. ఇక్కడ 50కిపైగా ప్రమాదాలు జరిగాయి.

త్వరలో పనులు చేపడతాం

57వ ప్యాకేజీలో హంద్రీనీవా కాలువకు ఎడమ, కుడి వైపుల ఉన్న రహదారుల్లో గుంతలు పూడ్చేందుకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపడతాం.

- బి.వెంకటేశ్వర్లు శెట్టి, హెచ్‌ఎన్ఎస్ డీఈఈ, అనంతపురం

మచ్చుకు కొన్ని ఘటనలు..

✦ అమరాపురం మండలం ఆలదపల్లి వద్ద వంతెన అనుసంధాన రహదారిలో విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో పని చేసే ఉద్యోగి రాత్రి వేళ వస్తూ వాహనం అదుపు తప్పి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చిట్నడుకు వంతెన వద్ద గౌడనకుంటకు చెందిన యువకుడు ప్రమాదానికి గురై మరణించాడు.

✦ పరిగి మండలం మోదా సమీపంలో హిందూపురం నుంచి మధుగిరి వెళ్లే రహదారిలో హంద్రీనీవా కాలువపై వంతెన శిథిలావస్థలో ఉంది. పనులు నాసిరకంగా చేపట్టడంతో స్లాబ్ మొత్తం దెబ్బతింది.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో ఉన్న బసవతారకరామారావు ఉద్యానవనం పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- రవిప్రకాశ్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తా. **- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
సమస్య: పట్టణంలోని భాస్కరపంతులవీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. **-శ్రీనివాసులు**
సమాధానం: పరిశీలించి వెలిగేలా చూస్తాం. **-తిప్పన్న, మున్సిపల్ విద్యుత్తు సూపర్‌వైజర్.**
–న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

సమస్య: ముతుకూరు ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **- సిద్ధగంగప్ప**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- అమరీశ్, కార్యదర్శి, ముతుకూరు**
సమస్య: ఫళారం గొల్లహట్టిలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. **- ఉమేశ్**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం. **- ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, దేవరహట్టి**
సమస్య: రొద్దం కన్యకాపరమేశ్వరీ ఆయలం వద్ద పైపులు పగిలి నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- రాము**
సమాధానం: పరిశీలించి మరమ్మతులకు చర్యలు చేపడతాం. **- గోవిందప్ప, ఈవోపీఆర్డీ**
సమస్య: రాగిమేకలపల్లిలోని బీసీ కాలనీలో ట్యాంకు వద్ద అపరిశుభ్రంగా ఉంది. **- అనిల్**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- జ్యోతి, పంచాయతీ కార్యదర్శి, రొద్దం**
- న్యూస్‌టుడే, గుడిబండ, రొద్దం

ఖాళీ స్థలాల్లో కంపచెట్లు..

టీచర్స్‌కాలనీలో ఇలా..

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని శివారు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు, టీచర్స్‌కాలనీ, ప్రశాంతనగర్ ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. ఇక్కడ ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్థులు ఎక్కువగా నివసిస్తున్నారు. కాలనీల్లో అక్కడక్కడ ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఉండటం నివాసముంటున్న వారికి ఇబ్బందికరంగా మారాయి. ఆ స్థలాల్లో కంపచెట్లు, గృహాల్లో ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు ఇక్కడవ తెచ్చి వేస్తున్నారు. ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. రాత్రి సమయాల్లో దోమలు విపరీతంగా ఉండటమే కాక విష పురుగులు ఆవాసాలుగా మారాయి.

మున్సిపాలిటీ : హిందూపురం
కాలనీలు: హౌసింగ్‌బోర్డు, టీచర్స్‌కాలనీ, ప్రశాంతనగర్
జనాభా: 3456
నివాస గృహాలు: 1500

నోటీసులు ఇస్తాం..

- మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోకుండా ఉన్న యజమానులపై చర్యలు తీసుకుంటాం. వారికి ముందస్తుగా నోటీసులు ఇస్తాం. శుభ్రం చేసుకోవాలని ఆదేశాలు ఇస్తాం. చేసుకోకపోతే జరిమానా విధిస్తాం.

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

అగళి: అగళిలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరణ చేసి, వాసవిమాతను తమలపాకులతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అమరాపురం: దోమలతో అనేక రోగాలు ప్రబలుతున్నాయని హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భార్గవ తెలిపారు. శనివారం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వసతిగృహం అధికారి వెంకటరాముడు, హెల్త్ సూపర్‌వైజర్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంపై కక్షిదారులకు అవగాహన కల్పించాలి

హిందూపురంలో కక్షిదారులకు ప్రతిని అందిస్తున్న ఏడీజే, న్యాయమూర్తులు

హిందూపురం, న్యూస్‌టుడే: కేసు రాజీ చేసుకుంటే కలిగే ప్రయోజనాలపై కక్షిదారులకు న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ సూచించారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో ఏడీజే, సీనియర్ సివిల్ జడ్జి డి.వెంకటేశ్వర్లునాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రజనిప్రియ 128 కేసులు పరిష్కరించారు. నాలుగు మరణం కేసులు పరిష్కరించి బాధితులకు రూ.19 లక్షలు అందించారు. 5 చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించి రూ.28.80 లక్షలు బాధితులకు అందజేశారు. అక్రమ మద్యం దారుల నుంచి ప్రభుత్వానికి రూ.3.58లక్షలు జరిమానా రుసుం జమ చేయించారు. ఏపీపీలు ఇందాద్, నగేష్, ఏజీపీ శ్రీనివాసరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు సుదర్శన్, సంతోషిమారుతి, రవిచంద్ర, రమేష్, మురళి, కళావతి, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మడకశిర: రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలనే వారికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అని జడ్జి అశోక్ కుమార్ తెలిపారు. శనివారం మడకశిర కోర్టులో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 226 కేసులు పరిష్కారమయ్యాయి. రూ.8.40 లక్షలు సెటిల్ చేశారు. సీఐలు నగేశ్‌బాబు, రాజ్‌కుమార్, న్యాయవాదులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ: క్షణికావేశంలో జరిగిన సంఘటనల్లో పెట్టుకున్న కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా విలువైన సమయం, నగదు ఆదాచేసుకోవచ్చని మండలన్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ టి.వాసుదేవన్ పేర్కొన్నారు. శనివారం పెనుకొండ కోర్టులో 264 కేసులు పరిష్కరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బుజ్జప్ప, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కె.రాకేశ్, సిబ్బంది, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్య.. పరిష్కారం

హిందూపురం అర్బన్: పట్టణంలోని వివిధ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 'ఈనాడు'లో జులై 3న గుంతల తవ్వారు-పూడ్చడం మరిచారు శీర్షికన చిత్రవార్త ప్రచురితం కావడంతో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పందించి శనివారం మున్సిపల్ సిబ్బందిని పంపి కసలపేటలో ఉన్న నీటి గుంతను మట్టితో పూడ్చించారు.

నేడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్

గోరంట్ల: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గోరంట్ల పశువైద్యశాలలో ఆదివారం ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ) వేస్తున్నట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. మండలంలోని కుక్కల పెంపకం దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

గెస్ట్ టీచర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కొడిగెనహళ్లి (పరిగి): కొడిగెనహళ్లి గురుకుల ఎక్స్‌లెన్స్ పాఠశాలలో గెస్ట్ టీచర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మత్స్యరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న పీజీటీ గణితం, స్టాఫ్ నర్సు పోస్టుల నియామకానికి అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 7వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

సోమందేపల్లి: మాగేచెరువులో కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి సవిత

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరమే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్నారని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాగేచెరువులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మండల నాయకులు, అధికారులతో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా..? ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సర్పంచి నరసింహులు,నాయకులు వెంకటరమణ, ఆంజనేయులు, వెంకటేశులు, తిమ్మయ్య, చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు. మూడు నియోజకవర్గాల్లోనూ తెదేపా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ..

మడకశిర గ్రామీణం: కూటమి అభివృద్ధి, సంక్షేమపై కరపత్రం పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

మడకశిర గ్రామీణం: ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని చిపులేటి, వడ్రపాళ్యం గ్రామాలలో శనివారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, కన్వీనర్లు, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా తమ స్వార్థం కోసం అల్లర్లు సృష్టిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గ్రామీణ మండల సీఐ జనార్దన్ సూచించారు. మండలంలోని గోపిందేవరపల్లిలో శనివారం డీఎస్పీ మహేష్ ఆదేశాలతో పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని జల్లెడపట్టారు. ద్విచక్ర వాహనాల రికార్డులను పరిశీలించారు. గ్రామస్థులతో సమావేశమై రహదారి భద్రత, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

గోపిందేవరపల్లిలో గ్రామస్థులకు సూచనలిస్తున్న సీఐ జనార్దన్

ద్విచక్ర వాహనం చోరీ

హిందూపురం: అంబేడ్కర్ కూడలి సమీపంలో ఓ దుకాణం ఎదుట ఆపిన విశ్రాంత ఏఎస్‌ఐ రామలింగప్పకు చెందిన పోలీస్ స్టిక్కర్ ఉన్న హోండాషైన్ ద్విచక్రవాహనం శనివారం మధ్యాహ్నం చోరీకి గురైంది. గుర్తు తెలియని వ్యక్తి ముఖానికి మాస్కు వేసుకొని వచ్చి ద్విచక్రవాహనం తాళం తీసి వెంటనే అక్కడి నుంచి వెళ్లినట్లు సీసీ కెమెరాలో నమోదైంది.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

పరిగి: యర్రగుంట మాజీ సర్పంచి వెంకటరమణప్ప కుమార్తె పార్వతమ్మ (30) అదృశ్యంపై శనివారం సాయంత్రం కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. మెట్టినిల్లయిన హిందూపురం మండలం బేవనహళ్లి నుంచి పుట్టింటికి వెళ్లేందుకు శనివారం ఆమె పరిగికి వచ్చింది. పరిగిలో శనివారం సాయంత్రం తండ్రిని పలుకరించిన పార్వతమ్మ యర్రగుంటకు వెళ్లకుండా ఆటోలో అదృశ్యమైందన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న సిగరెట్ల పట్టివేత

గోరంట్ల, న్యూస్‌టుడే: అనంతపురంలో కొనుగోలు చేసి ఎలాంటి బిల్లులు లేకుండా బెంగళూరుకు తరలిస్తున్న 16 రకాల సిగరెట్లను శుక్రవారం విజిలెన్స్, కమర్షియల్, రెవెన్యూ అధికారుల బృందం గోరంట్ల మండలంలోని పాలసముద్రం సమీపంలో పట్టుకున్నారు. వీటి విలువ రూ.18.04లక్షలుగా అధికారులు పేర్కొన్నారు. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కేఏ01-ఎంఎన్-8670 నంబరు ఇన్నోవాలో సిగరెట్లు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అనంతపురంలోని ధన్వీక ఎంటర్‌ప్రైజెస్ నుంచి కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనంతో పాటు సిగరెట్లను జప్తు చేసినట్లు వివరించారు. వాహన డ్రైవర్ మహమ్మద్ ఇంతియాజ్‌సేర్, థామస్, బెంగళూరు శివాజినగర్‌కు చెందిన స్టాకు యజమాని నాసిర్‌అహమ్మద్‌లపై కేసునమోదు చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో అధికారులు ప్రసాద్, సీఐ జమాల్‌బాషా, డీసీటీవో సురేష్‌కుమార్, డీసీ(సీటీ) ఎం.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏడీఈ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును నిలిపివేసి వినియోగదారులకు భారం తగ్గించాలన్నారు. పార్టీ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు మారుతిరెడ్డి, జబీవుల్లా, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

పెనుకొండ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఉద్యోగులు స్థానిక డిపో గేటులో ధర్నా నిర్వహించారు. 6 ఏళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులను కేటాయించాలని, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న 10వేల మంది సిబ్బంది కొరతను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగార్జునరెడ్డి, రీజనల్ నాయకులు పెద్దన్న, అంజినాయక్, డిపో కార్యదర్శి వెంకటేశులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

మడకశిర గ్రామీణం: కల్లుమర్రి గ్రామ సమీపంలో శనివారం జూద కేంద్రంపై దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ నగేశ్‌బాబు తెలిపారు. జూదమాడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించి రూ.90,250 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

నీటికుంటలో గుర్తుతెలియని శవం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల పరిధిలోని మల్లెల గ్రామ సమీపంలోని చిన్నకుంటలో ఓ వ్యక్తి శవం శనివారం సాయంత్రం తేలియాడుతూ కనిపించింది. విషయం తెలియగానే సీఐ శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు, మూడు రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే వాసన వస్తుండడం, చీకటి పడడం కారణంగా ఆదివారం ఉదయం శవాన్ని బయటకు తీస్తారని పోలీసులు పేర్కొన్నారు. వృద్ధుడి శవంగా భావిస్తున్నారు.

అనుమతి లేకుండా చెట్లపై గొడ్డలి వేటు



నేలకొరిగిన చింత చెట్టు

రొళ్ల, న్యూస్‌టుడే: జీఎన్ పాళ్యం గ్రామానికి చెందిన దాసప్ప అనే రైతు తన పొలంలో పెంచిన చింత చెట్లను శనివారం ఎలాంటి అనుమతులు లేకుండా నరికివేశారు. 12ఏళ్ల క్రితం 13 చింత మొక్కలు నాటి పెంచాడు. అవి కాతకు వచ్చి మంచి పంట దిగుబడి ఇస్తున్నాయి. రైతు వాటిని తొలగించాలనుకుని గత ఏప్రిల్ 5వ తేదీన 5 చెట్లను నరికి తొలగించాడు. విషయాన్ని రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకుని 8 చెట్లను నరకకుండా అడ్డుకున్నారు. రెండు నెలలైనా ఆరైతుపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మిగిలిన చెట్లను శనివారం నరికి నేలకూల్చాడు. ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఆ రైతుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

మడకశిర గ్రామీణం: గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగించేలా అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ నగేశ్‌బాబు హెచ్చరించారు. మండలంలోని జి.గొల్లహట్టి, పీఎస్ తండా గ్రామాలలో శనివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఇళ్లు, షాపులు తనిఖీ చేశారు. గ్రామస్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

పరిగిలో ముళ్ల కంపలకు నిలయంగా శ్మశాన వాటిక

ఆఖరి మజిలీకి అవస్థలే

అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటికలు

పరిగి, న్యూస్‌టుడే: పుట్టిన ప్రతి జీవి ఎన్ని ఏళ్లు జీవించినా ఆఖరి మజిలీ మాత్రం శ్మశానమే. ప్రభుత్వ పాలకులు, అధికారులు ఉదాసీన వైఖరి కారణంగా పరిగి మండలంలోని వివిధ గ్రామాల్లో శ్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. శవాన్ని పూడ్చేందుకు అనువైన స్థలం లేక మృతుడి కుటుంబ సభ్యులు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని గొరవనహళ్లి, మోదా, కొడిగెనహళ్లి, ధనాపురం, శిరేకోళం, పరిగి తదితర గ్రామాల్లో ఉన్న శ్మశాన వాటికలు ముళ్లకంపలతో నిండి పోయి శవాలను పూడ్చేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ధనాపురం గ్రామంలో ఎవరైనా మృతి చెందితే శవాన్ని పూడ్చేందుకు అనువైన శ్మశాన వాటిక లేదు. ధనాపురం నుంచి ఎస్.బీరేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. పరిగిలో వందల ఏళ్లుగా ఉన్న పురాతన శ్మశాన వాటిక ముళ్లకంపలు ఆక్రమించుకుని ఉన్నాయి. అంత్యక్రియలు నిర్వహించేందుకు శవాలను తరలించాలంటే దుంపరగండిలో ప్రవహిస్తున్న మోకాలు నీటిపై శవాలను మోసుకెళ్లాల్సి ఉంది. శ్మశాన వాటికను అభివృద్ధి చేయిస్తామని ఎన్నికల సమయంలో నాయకులు హామీలు గుప్పిస్తున్నారే కాని ఆచరణలో సాధ్యం కావడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. గొరవనహళ్లిలో శవాలను స్థానిక చెరువు ఒడ్డున పూడ్చుతున్నారు. చెరువు నిండితే అనువైన స్థలం లేక రోడ్డు పక్కనే పూడ్చాల్సిన పరిస్థితి. యర్రగుంట పంచాయతీ పరిధిలోని తిరుమల దేవరపల్లిలో శ్మశానానికి కేటాయించిన భూమిని గ్రామానికి చెందిన కొందరు రైతులు ఆక్రమించుకున్నారు. దీనిపై గ్రామస్థులు మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లడంతో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి శ్మశాన వాటిక స్థలానికి సంబంధించి హద్దులు చూపించారు.

కొన్ని గ్రామాల్లో స్థలాలను సమకూర్చాం

- తహసీల్దార్, హసీనాసుల్తానా, పరిగి

మండలంలో ఎక్కడైతే శ్మశాన వాటికలు అవసరమో రెవెన్యూ సిబ్బందితో సర్వే చేయించి, శ్మశాన వాటికలను సమకూర్చాం. తిరుమలదేవరపల్లిలో ఆక్రమణలకు గురైన వాటికకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి స్థలాన్ని అప్పగించాం. ధనాపురంలో రహదారి పక్కన శవాలను పూడ్చుతున్న నేపథ్యంలో ఒక ఎకరా ప్రభుత్వ పోరంబోకు భూమిని శ్మశాన వాటికకు అప్పగించాం. పరిగిలో ఉన్న పురాతన శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తాను.

కష్టపడి పనిచేసే వారికే పదవులు

లేపాక్షి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కల్గిన పార్టీ అని, పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి, క్రియాశీలకంగా సభ్యత్వం ఉన్న వారికే పదవులు ఇవ్వడం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, మండల పరిశీలకులు పాండురంగప్పలు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌జే హెచ్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మండల కార్యకర్తల సమావేశం కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కమిటీలో పదవులు ఆశిస్తున్న వారి పేర్లను సేకరించారు. వీటిని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మాజీ కన్వీనర్ జయప్ప, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, సీనియర్ నాయకులు ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, మారుతీప్రసాద్, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో మాట్లాడుతున్న పార్టీ సమన్వయకర్త శ్రీనివాసరావు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా నా కక్షిదారురాలు D.S.Saraswathamma W/o D.N.Srinivasulu, దుద్దెబండ గ్రామ వాస్తవ్యులు, ప్రస్తుత నివాసం భువనేశ్వర్ నగర్, 9th Cross, దొడ్డబళ్ళాపూర్, Bangalore Rural Dist., Karnataka State వాది పరముగా ఇవ్వబడిన బహిరంగ నోటీస్ ఏమనగా మా కక్షిదారురాలు దిగువ తెలుపబడిన సర్వే నం. మరియు ఇతర ఆస్తులపై D.K.Nagabhusanam మరియు తదితరులపై O.S.No.113/2018 Prl. Civil Judge (Junior Division) Penukonda వారి కోర్టులో భాగపరిష్కారము కొరకు దావా వేయడమైనది. సదరి దావా పెండింగ్‌లో ఉన్నది. అయితే సదరి దావాలో ఆరవ ప్రతివాది అయిన D.L.Srinivas S/o D.Lakshmi Narasappa, D.No.169, Chaitanya Nagar, 4th Cross, Doddaballpuram అనువారలను క్రింద కనిన Schedule లో భూమిని అమ్ముటకు ప్రయత్నించుచున్నాడని దావాలో పెండింగు ఉన్నందున పైన కనపరచిన కేసు పై కనిన కోర్టునందు విచారణకు ఉన్నందున ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నారని తెలియవచ్చినది.. కావున సదరు వ్యక్తితో Schedule లో కనపరచిన భూమిని ఎవరైననూ క్రయ, విక్రయములు జరుపరాదనియూ, అట్లు జరిపినను మా కక్షిదారురాలు తీసుకొనుబోవు Civil, Criminal చర్యలకు బాధ్యులు అగుదురని తెలియచేయడమైనది.

Schedule

Puttaparthy R.D.(Previously Hindupur R.D.), Penukonda Sub R.D., దుద్దెబండ గ్రామ పొలములోగల భూమి వివరం.

G.D., Sy. No. 458 ఇందులో **తూర్పున:** వెంకటరెడ్డి పొలము, **పడమర:** రోడ్డు, **దక్షిణమున:** ఆదిలక్ష్మమ్మ పొలము, **ఉత్తరం:** రోడ్డు ఈ హద్దులు గల పొలములో Ac: 23.13 పైకి Ac: 7-71 Full.

D.Visweswara Rao, C.Narendra Reddy
Advocates, Penukonda

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ఒట్టి చేతులను చూపుతున్న చిన్నారులు

పాఠశాలల్లో నో బ్యాగ్ డే

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల అధ్యాపక సిబ్బంది మాట్లాడుతూ ప్రతి శనివారం విద్యార్థులకు వినోదాత్మక, క్రియాత్మక విద్యను నూతన పద్ధతుల ద్వారా నేర్పిస్తామన్నారు. ప్రతి విద్యార్థికి చదువుపై ఆసక్తి కలిగేలా విప్లవాత్మక మార్పులను అందించేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందని అధ్యాపకులు తెలిపారు.

విద్యుత్తు సౌకర్యం లేక వృథాగా..

గాండ్లపెంట మండల పరిధిలోని కటారుపల్లి పంచాయతీ గజ్జలవాండ్లపల్లిలో విద్యుత్తు సౌకర్యం లేక బోరు వృథాగా ఉంది. దీంతో తాగునీటి సమస్య నెలకొన్నట్లు గ్రామస్థులు వాపోయారు. బోరుకు విద్యుత్తు సౌకర్యం కల్పించి నీరందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని గ్రానీస అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ కార్యదర్శికి తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, గాండ్లపెంట**

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: కదిరిలోని మారుతీనగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. సమస్య పరిష్కరించాలి. **- ఇర్ఫాన్**

సమాధానం: కుక్కల బెడదను ఇప్పటికే చాలా వరకు తగ్గించాం. మిగిలిన ప్రాంతాల్లోనూ తగిన చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం. **- కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్**

సమస్య: ఆలయ వీధి గంగమ్మగుడి ప్రాంతంలో విద్యుత్తు స్తంభాలకు తీగలు వేలాడుతున్నాయి. సరిచేయాలి. **- రమేష్, కదిరి**

సమాధానం: పరిశీలించి తీగలు వేలాడుతుంటే సరిచేస్తాం. **- చెన్నకృష్ణ, విద్యుత్తు ఏఈ**

- న్యూస్‌టుడే, కదిరి

సమస్య: కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో కొన్ని కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **- శ్రీనివాసులు, స్థానికుడు.**

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం **- అరుణ్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: కుర్లపల్లి తండాలో తాగునీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రంగా ఉంది **- నారాయణస్వామి నాయక్, స్థానికుడు**

సమాధానం: ట్యాంకు చుట్టూ శుభ్రం చేయిస్తాం. **- అశోక్, పంచాయతీ కార్యదర్శి**

- న్యూస్‌టుడే, కనగానపల్లి

అద్దె భవనంలో గ్రంథాలయం

■ కనీస వసతులు లేని వైనం
■ పాఠకుల్లో సన్నగిల్లుతున్న ఆసక్తి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఒకప్పుడు పుస్తకాలు, వందల సంఖ్యలో పాఠకులతో కళకళలాడిన గ్రంథాలయాలు నేడు వెలవెలబోతున్నాయి. లక్షకుపైగా జనాభా కలిగిన కదిరి పట్టణ గ్రంథాలయం నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. ఏడాదికోసారి భవనాన్ని మారుస్తుండటంతో పాఠకుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. అరకొర వసతులు ఉన్న అద్దె భవనాల్లో పుస్తకాలను అమర్చేందుకు సరైన సదుపాయం లేకపోవడం, పాఠకులు కూర్చొనేందుకు చోటు లేకపోవడంతో సంఖ్య తగ్గిపోతోంది. కనీస సౌకర్యాలతో సొంత భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పాఠకులు కోరుతున్నారు.

స్థలం కేటాయించాలని వినతులు

కదిరి గ్రంథాలయానికి పట్టణంలో స్థలం కేటాయించాలని పాఠకుల నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో తహసీల్దారు, ఆర్డీవోతో పాటు కదిరివాసులు కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా అధికారులు స్థలాన్ని కేటాయించాలని కోరినా సరైన సమాచారం ఇవ్వనందున ఇప్పటి వరకు ఆదిశగా అడుగులు పడలేదు. కదిరి శాఖ గ్రంథాలయానికి 5 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ మే 20న కదిరి ఆర్డీవోకు లేఖ రాసినా ఇప్పటి వరకూ స్థలం కేటాయింపు కార్యరూపం దాల్చలేదు.

కదిరిలోని గ్రంథాలయం

త్వరలోనే స్థలం కేటాయిస్తాం

- మురళీకృష్ణ, తహసీల్దారు, కదిరి

కదిరి శాఖ గ్రంథాలయానికి 5 సెంట్ల స్థలం కేటాయించాలని గ్రంథాలయ జిల్లా కార్యదర్శి నుంచి వినతిపత్రం అందింది. ఆర్డీవో ఆదేశాల మేరకు త్వరలోనే అనువైన ప్రదేశంలో స్థలాన్ని కేటాయిస్తాం. ఈ విషయాన్ని సంబంధిత గ్రంథాలయ అధికారులకు తెలియజేస్తాం.

లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం

కదిరి పట్టణం: కదిరి న్యాయస్థానాల ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 675 కేసులు పరిష్కారమయ్యాయి. కక్షిదారులు రాజీకి అనువైన కేసులను పరిష్కరించుకున్నారు. కేసుల పరిష్కారం కోసం రెండు బెంచ్‌లుగా ఏర్పడ్డారు. మొదటి బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, రెండో బెంచ్‌లో జూనియర్ సివిల్‌జడ్జి లోక్‌నాథం, న్యాయవాదులు లోకేశ్వర్‌రెడ్డి, దశరథనాయక్, వెంకటేశ్, సిరాజుద్దీన్ సభ్యులుగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌడప్ప, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కదిరి పట్టణం: మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి జయలక్ష్మి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

ధర్మవరం, న్యూస్‌టుడే: రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ సరైన వేదిక అని ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 265 కేసులు పరిష్కరించారు. కేసులను సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నందిని, సెకండ్ క్లాస్ జడ్జి మురళీ విచారించి, రాజీ పడిన కేసులను ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కరీం, డీఎల్ఎన్ మూర్తి, కోశాధికారి అబ్దుల్, న్యాయవాదులు పాల్గొన్నారు.

వివాహిత అపహరణకు యత్నం

కనగానపల్లి, న్యూస్‌టుడే: ఓ వివాహితను అపహరించే యత్నం చేయడంతో ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం నుంచి దూకేసింది. తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కనగానపల్లి మండలంలోని ఓ గ్రామంలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహిత తన పిల్లలను చదివించుకుంటూ ధర్మవరంలో నివాసం ఉంటోంది. అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి తన భర్తకు వ్యవసాయ పనుల్లో సహాయం చేసి తిరిగి సాయంత్రానికి ధర్మవరానికి వెళ్లేది. మొహర్రం ఈనెల 3న స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్లేందుకు బస్సు, ఆటోల సౌకర్యం లేక తెలిసిన వ్యక్తి ప్రభాకర్ సాయం తీసుకొని అతని ద్విచక్ర వాహనంలో వెళ్లేందుకు సిద్ధమైంది. అతడు ఆమెను ఎక్కించుకొని వెళ్తూ ధర్మవరం రోడ్డు రాగానే దారి మళ్లించాడు. దీంతో ఆమెకు అనుమానం వచ్చి వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం నుంచి దూకేసింది. దీంతో తీవ్రగాయాలతో స్పృహ కోల్పోయింది. నిందితుడు పారిపోయాడు. ఆమెను గమనించిన స్థానికులు అనంతపురంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా.. శనివారం స్పృహ వచ్చి.. జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించింది. నిందితుడిని విచారిస్తున్నట్లు వారు తెలిపారు.

ఓబుళ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఓబుళ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏటా తొలి ఏకాదశి పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ప్రధాన కూడళ్లలో విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసిన వివిధ దేవతామూర్తుల ప్రతిమలు చూడముచ్చటగా ఉన్నాయి. ప్రధాన వీధుల గుండా ఆలయం వరకు రంగురంగుల విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు.

స్వామివారి మూలవిరాట్టు

విధులకు డుమ్మా కొడితే చర్యలు

నంబులపూలకుంట(గాండ్లపెంట), న్యూస్‌టుడే: సచివాలయ అధికారులు విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవని ఎంపీడీవో పార్థసారధి హెచ్చరించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రాము అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధికారులు పాల్గొని వారి శాఖల ప్రగతిని వివరించారు. పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

భవిత పాఠశాల ప్రారంభం

గాండ్లపెంట: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక అవసరాల పిల్లల భవిత పాఠశాలను విద్యాధికారులు కృష్ణానాయక్, శ్రీనివాసులు ప్రారంభించారు. భవిత పాఠశాలను ఉన్నత పాఠశాలలోని నూతన గదిలోకి చేర్చారు. పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు భారతి, దేవానంద రెడ్డి, రమేష్, లక్ష్మి, రాజేశ్వరి, వాణిశ్రీ, ముంతాజ్ పాల్గొన్నారు.

రహదారిపై ఆరబోత.. ప్రమాదాలకు ఆస్కారం

ముదిగుబ్బ నుంచి కదిరికి వెళ్లే మార్గంలో 42వ జాతీయ రహదారిపై పంట దిగుబడులను ఆరబోస్తుండటంతో ప్రమాదాలకు ఆస్కారంగా మారుతున్నాయి. స్థానిక ఎన్నెస్పీ కొట్టాల దగ్గర జాతీయ రహదారిపై టార్పాలిన్ పట్ట వేసి వేప కాయలు ఆరబోశారు. రాత్రివేళ వేగంగా వచ్చే వాహనదారులు దాన్ని గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శనివారం ముదిగుబ్బలోని వాసవీ కల్యాణ మండపంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మహాశ్‌చౌదరి, పార్టీ శ్రేణులు శివకుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు కార్యదర్శి రమేశ్‌బాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్, నాయకులు బాబి, నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కంచాలు వితరణ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలుర క్రీడా మైదానంలో గత రెండు నెలలుగా శిక్షణ తీసుకుంటున్న హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు శ్రీ సాయిబాబా సేవాసమితి సభ్యులు రోజూ సాయంత్రం పౌష్టికాహారం అందజేస్తున్నారు. శనివారం పట్టణానికి చెందిన నాగరాజు అనే ఉపాధ్యాయుడు తన వంతు రూ.10,000 విలువ చేసే స్టీల్ ప్లేట్లను క్రీడాకారులకు పంపిణీ చేశారు. దాతను వారు శాలువాతో సన్మానించారు.

విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే లక్ష్య సాధన

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి, అర్థశాస్త్ర విభాగాల్లో కెరియర్ గైడెన్స్‌పై విజ్ఞాన డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉన్నత లక్ష్యం వైపు నడవాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. పోటీ ప్రపంచంలో ఏ రంగమైనా యువత చక్కగా ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు చిట్టెమ్మ, గోపాల్‌నాయక్, త్రివేణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

పుట్టపర్తి(కొట్లపల్లి), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తర్వాత ప్రాథమిక పాఠశాల, సచివాలయాన్ని తనిఖీ చేశారు.

మహారాష్ట్ర, గోవా భక్తుల దిండి పర్తియాత్ర

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి, పండరీనాథుని సంకీర్తనలతో పుట్టపర్తి నగర సంకీర్తన నిర్వహించారు. ఏటా ఆషాఢ ఏకాదశి పర్వదినాన్ని సత్యసాయి సన్నిధిలో జరుపుకోవడానికి మహారాష్ట్ర, గోవా భక్తులు పర్తియాత్రతో పుట్టపర్తికి వస్తున్నారు. ధర్మవరం రైల్వేస్టేషన్ నుంచి సత్యసాయి, పండరీనాథుని పల్లకీలు ఊరేగింపుగా మహిళలు కలశాలతో భక్తిగేయాలను ఆలపిస్తూ 'దిండి' పర్తి పాదయాత్రతో వేల మంది భక్తులు శనివారం పుట్టపర్తి చేరుకున్నారు. భక్త బృందంకు డప్పు వాయిద్యాలు, మేళాలతో స్వాగతం పలికారు. ప్రశాంతి నిలయంలోని గణేష్ ఆలయం వద్ద ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే.రత్నాకర్, జాతీయ సత్యసాయి సంస్థల అధ్యక్షుడు నిమీష్‌పాండే, సాయి పల్లకీకి కొబ్బరికాయ కొట్టి, స్వాగతించారు. భక్తులు నగర సంకీర్తనను తిలకించి, పరవశించిపోయారు. ధర్మవరం నుంచి పుట్టపర్తి వరకు 50 కిలోమీటర్లు రెండు రోజులపాటు సాగిన పర్తియాత్ర ముగిసింది.

పల్లకీ మోస్తున్న ఆర్‌జే రత్నాకర్ తదితరులు

సత్యసాయి, పండరీనాథుడి వేషధారణలో భక్తులు

పురాతన ఆలయాల పునరుద్ధరణకు చర్యలు

పుట్టపర్తి : పుట్టపర్తిలోని ఆంజనేయస్వామి, శివాలయాలను దాతల సహకారంతో పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప పేర్కొన్నారు. శనివారం ఆలయాలను ఆయన అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. తర్వాత ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఆలయాలను బెంగళూరుకు చెందిన దాత విజయ్‌కుమార్‌రెడ్డి సహకారంతో దాదాపు రూ.4 కోట్లు వ్యయంతో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. డీఈ ప్రసాద్, ఈవో ఈశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు కత్తి రాజారెడ్డి, కోటా సత్యనారాయణ, అర్చకులు శివస్వామి పాల్గొన్నారు.

బాలికల రక్షణపై అవగాహన

రామగిరి: బంగారం లాంటి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని బాలికలు ముందుకు వెళ్లాలని రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం రామగిరి మండలం నసనకోట బాలికల గురుకుల పాఠశాలలో బాలికల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ అమీనాబేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల మండలంలో కొన్ని బాధాకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయని, బాలికలపై జరుగుతున్న అకృత్యాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

జాతీయ రహదారులపై డీజిల్, పెట్రోల్ విక్రయిస్తే చర్యలు

జాతీయ రహదారిపై అక్రమంగా డీజిల్, పెట్రోల్ విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బంకుల్లో మినహా ఇతర ఇంధన విక్రయాలు నిషేధించారని, చట్టవిరుద్ధంగా ఎవరైనా విక్రయిస్తే వారిపై బైండోవర్ చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ ఎజెండాను నిర్దాక్షిణ్యంగా అమలు చేస్తున్నారని ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షుడు చలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపడుతున్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో సమ్మె కరపత్రాలను పలు సంఘాల నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి రవికుమార్, రమణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధర్మవరం, న్యూస్‌టుడే: బత్తలపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఓబిలేసు, సదాశివ కుటుంబ సభ్యులను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్, భాజపా నాయకులు పరామర్శించారు. ఓబిలేసు, సదాశివ మృతదేహాలకు నివాళి అర్పించారు. విజయవాడ కృష్ణానదిలో మునిగి మృతి చెందిన ఓబుళనాయనిపల్లికి చెందిన విద్యార్థి అభిరామ్ మృతదేహం శనివారం గ్రామానికి తీసుకువచ్చారు. హరీష్, భాజపా నాయకులు గ్రామానికి చేరుకొని అభిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అక్రమ కనెక్షన్.. అపరిశుభ్రతకు నిలయం

కొత్తచెరువు మండలం పోతులకుంట పంచాయతీలోని మరకుంటపల్లిలో ప్రధాన పైపులైనుకు నేరుగా కనెక్షన్ తీసుకున్నారు. దీంతో నీరు వృథా అవుతూ అపరిశుభ్రతకు కారణమవుతోంది. ఈ ప్రదేశం దోమలకు ఆవాసంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. గ్రామ ప్రవేశంలోనే దేవాలయం ఎదురుగా సత్యసాయి నీటి సరఫరా అందించే వ్యవస్థతోపాటు గతంలో గ్రానీస ఆధ్వర్యంలో నిర్మించిన తాగునీటి తొట్టి ఉంది. గత వైకాపా పాలనలో కొందరు స్థానికులు ప్రధాన ట్యాంకుకు నీటి సరఫరా జరిగే పైపు నుంచి నేరుగా కనెక్షన్ తీసుకున్నారు. తాగునీటి తొట్టి దగ్గర డ్రిప్ పైపుల ఏర్పాటుతో ఇళ్ల దగ్గరకు అనేక కనెక్షన్లు తీసుకున్నారు. పైపుల లీకేజీతో తొట్టి నిండి వృథా నీరంతా పరిసరాల్లో నిల్వ చేరి బురదగా మారుతుంది. ఇప్పటి వరకూ పంచాయతీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. సమస్యను ఎంపీడీవో నటరాజ్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, ప్రధాన పైపులైను నుంచి అక్రమ కనెక్షన్ తొలగిస్తామన్నారు. నీటి వృథాను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, కొత్తచెరువు

శుభ్రత పనుల్లో సిబ్బంది

ప్రజలకు సురక్షిత నీరు

తలుపుల మేజర్ పంచాయతీ నంగివాండ్లపల్లిలో పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడు, సిబ్బంది తాగునీటి ట్యాంకును శుభ్రం చేశారు. లోపలి భాగంలో పాచిని తొలగించారు. బ్లీచింగ్ పౌడరుతో క్లోరినేషన్ చేశారు. సురక్షిత నీరు సరఫరా కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, తలుపుల

గుంత తవ్వారు.. వదిలేశారు

పుట్టపర్తి పట్టణంలోని గోకులం ఇండోర్ స్టేడియం వెనుక భాగంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ పైపులైన్ ఛాంబర్ కోసం రహదారిలో పుడా సిబ్బంది పెద్ద గుంత తవ్వారు. దాన్ని పూడ్చకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం గుంత చుట్టూ సూచికలు పెట్టలేదు. అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని ఏఈ స్వాతి తెలిపారు. **- న్యూస్‌టుడే, పుట్టపర్తి**

ప్రజారోగ్యానికి పొగ

కదిరి - రాయచోటి ప్రధాన రహదారిలో కుమ్మరవాండ్లపల్లి సంపద కేంద్రం నుంచి విఠలరాయుని చెరువు వరకు వ్యర్థాలను పారబోస్తున్నారు. వాటికి ఆకతాయిలు నిప్పు పెడుతుండటంతో పెద్ద ఎత్తున పొగ అలుముకుంటోంది. ఆ దారిలో వెళ్లే వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కుమ్మరవాండ్లపల్లి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లగా వ్యర్థాలకు నిప్పు పెడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం**

ప్రధాన డిమాండ్లు పరిష్కరించండి

కదిరి, న్యూస్‌టుడే: ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సత్యసాయి జిల్లా రీజియన్ అధ్యక్షుడు జీవైపీరావు డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం ముందుంచిన ప్రధాన సమస్యలను తీర్చాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై శనివారం ఆర్టీసీ గ్యారేజీ ముందు సమావేశం ఏర్పాటు చేశారు. యూనియన్ నాయకులు ఎర్రబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో దివాకర్, ఆర్.ఎస్.రెడ్డి, శంకరప్ప, ఎంకే రెడ్డి, సురేందర్, అక్బర్, ఆర్ఎంరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు ధర్నా నిర్వహించారు. ఈయూ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్లకు లీజుకు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలన్నారు. ధర్నాలో డిపో కార్యదర్శి ముస్తఫా, రీజినల్ జాయింట్ సెక్రటరీ బి.నరసింహులు, డిపో అధ్యక్షుడు తిరుమలేశ్, టీఎస్ మూర్తి, సుధాకర్ పాల్గొన్నారు.

కదిరి: నిరసన తెలుపుతున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

యువతి అదృశ్యం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలోని ఓ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల యువతి అదృశ్యమైనట్లు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన యువతి సాయంత్రం వరకూ తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

మహిళతో అసభ్య ప్రవర్తన.. కేసు నమోదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కుటాగుళ్లకు చెందిన మల్లికార్జున ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతడిపై కేసు నమోదు చేశారు.

అనుమానితుల ఇళ్లల్లో సోదాలు

తాడిమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రశాంత జీవనాన్ని అలవాటు చేసుకోవాలని, గొడవలకు దిగి ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని ఎస్సై కృష్ణవేణి హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని చిల్లకొండాయపల్లి గ్రామంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. గ్రామంలో అనుమానితుల ఇళ్లు, గడ్డివాముదొడ్లు, పొలాల్లో తనిఖీలు చేపట్టారు. గ్రామ ప్రధాన కూడలిలో ఎస్సై మాట్లాడుతూ మొహర్రం ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్తు ఛార్జీల పెంపును నిరసిస్తూ సీపీఐ ధర్నా

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్తు ఛార్జీలను వ్యతిరేకిస్తూ సీపీఐ నాయకులు శనివారం ముదిగుబ్బలోని విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఛార్జీలు పెంచుతూ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం దారుణమన్నారు. విద్యుత్తు శాఖాధికారులు ఎవరూ లేకపోవడంతో కార్యాలయం గోడకు వినతిపత్రాన్ని అతికించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిప్పయ్య, రామకృష్ణ, అదెప్ప, చిన్నప్ప, మధు, కొండయ్య, గణేష్, నరసింహ పాల్గొన్నారు.

తనకల్లు: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఓబుళదేవరచెరువు: వ్యవసాయ బావులకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, విద్యుత్తు ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆర్ఐ శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పూల శ్రీనివాసులు, రవికుమార్, దేవేంద్ర, సుధాకర్, రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: విద్యుత్తు ఛార్జీల పెంపునకు నిరసనగా సీపీఐ నాయకులు స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద నిరసన చేపట్టారు. పెంచిన ఛార్జీలు తక్షణం తగ్గించడంతో పాటు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు కదిరప్ప, రెడ్డప్ప, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపతహసీల్దార్ రవితేజను సత్కరిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

డీటీకి ఆత్మీయ వీడ్కోలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ఉప తహసీల్దార్ రవితేజ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం తహసీల్దార్ మురళీకృష్ణ, ఉప తహసీల్దార్లు ఈశ్వర్, రవి, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పూలమాలలతో సన్మానించారు.

(c) eenadu

వంశధారలో ఇసుకాసురుల రాజ్యం..!

- రేవుల్లో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు
- చోద్యం చూస్తున్న యంత్రాంగం

న్యూస్‌టుడే, కొత్తూరు, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట

వసప వద్ద పొక్లెయిన్లతో నదిలో ఇసుక తవ్వకాలు

వంశధార నదిలో ఇసుకాసురులు బరితెగిస్తున్నారు. ఇష్టానుసారం తవ్వకాలతో నదీ తీర గ్రామాల్లోని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. రేవులను దక్కించుకున్న గుత్తేదారులు ఒకవైపు, దొరికిన దగ్గర దొరికినట్లుగా మరికొందరు ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తున్నారు. అధికారుల అండతో నిబంధనలు విస్మరిస్తున్నారు. పాలక, ప్రతిపక్ష నాయకులు చోద్యం చూస్తున్నారే తప్ప ప్రశ్నించేవారే లేరు. కొత్తూరు, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట మండలాల్లోనూ ఇదే దందా సాగుతోంది..

పేరొకటి.. రేవొకటి..

రాష్ట్ర సరిహద్దులోని కొత్తూరు మండలంలోని బలద, అంగూరు గ్రామాల వద్ద ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ రేవుల పేరుతో ఆకులతంపర, వసప వద్ద యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. వసప వద్ద నదిలోకి రహదారి నిర్మించి తవ్విన ఇసుకను ప్రధాన పీహెచ్ రహదారిలోకి నిల్వ చేస్తున్నారు. దీనికి ఆవతలి వైపు మాతల ఎత్తిపోతల పథకం ఉండటం గమనార్హం. మనుషులతో తవ్వి ట్రాక్టర్లతో ఇసుకను స్టాక్ పాయింట్‌కు చేర్చాలి. అక్కడ నుంచి లారీలకు లోడు చేయాలి. ఇలా జరగకపోవడంతో నదీ గమనంలో మార్పు వచ్చే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా పట్టించుకునేవారు కరవయ్యారు.

అనుమతి లేకపోయినా ఒడిశాకు తరలింపు..

పాతపట్నం నియోజకవర్గంలో వంశధార నది పరిధిలో రెండు చోట్ల మాత్రమే తవ్వకాలకు అనుమతులున్నాయి. కొత్తూరు మండలంలోని నివగాం, బంకి, కడుము, కుంటిభద్ర, హిరమండలంలోని గొట్టాబ్యారేజీకి సమీపంలో ఇష్టారాజ్యంగా యంత్రాలతో తవ్వేస్తున్నారు. భగీరథపురం, పిండ్రువాడ, అక్కరాపల్లి, రెల్లివలస, సుభలాం, పాతహిరమండలం, గులుమూరు, కొండరాగోలు, ఎల్‌ఎన్‌పేట మండలంలోని దబ్బపాడు, బసవరాజుపేట గ్రామాల వద్ద దందా కొనసాగుతోంది. ఇక్కడి నుంచి ఒడిశాకు ఇసుక వెళ్లకూడదనే నిబంధన ఉన్నా పెద్దసంఖ్యలో ట్రాక్టర్లతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొత్తూరు మండలం పొన్నుటూరు వద్ద నదీ గర్భంలోకి ఏకంగా రహదారిని నిర్మించి ఇసుక తరలిస్తున్నారు. కొందరు దళారులు దేవుడి పేరుతో ట్రాక్టర్ల యజమానుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

కొత్తూరు, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట మండలాల్లో ఇసుక తవ్వకాలపై నిఘా వేస్తాం. ఒడిశాకు ఇసుక రవాణా చేయకూడదు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ర్యాంపుల్లో నిబంధనలకు లోబడి తవ్వకాలు చేయాలి. విస్మరించిన వారిని విచారించి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం.

– కె.బాలకృష్ణ, హనుమంతురావు, ఈశ్వరమ్మ, తహసీల్దార్లు కొత్తూరు, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట

జగన్నాథుడికి జేజేలు..

శ్రీకాకుళం: ఇల్లీసుపురం వద్ద భక్తజనం

- భక్తిశ్రద్ధలతో మారు రథయాత్ర

6లో

నేడు తోటపల్లి నీరు విడుదల

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే తోటపల్లి జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఆదివారం నీరు విడుదల చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందని తోటపల్లి ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఉల్లిభద్ర వద్దనున్న కుడి ప్రధాన కాలువ నుంచి నీరు విడుదల చేయనున్నారు.

గుక్కెడు నీటికి..

గట్టూ పుట్టా దాటాల్సిందే

ఆ గిరిజన గ్రామస్థుల దాహం తీరాలంటే బహుదూరం ప్రయాణించాల్సిందే. గుక్కెడు నీటి కోసం గట్టూ పుట్టా దాటాల్సిందే. మెళియాపుట్టి మండలం పెద్దకేదారి ప్రజల పరిస్థితి ఇది. ఇక్కడ 27 కుటుంబాలు, సుమారు 100 మంది ఉంటున్నారు. స్థానికంగా ఉన్న బోర్ల నుంచి అరకొరగా నీరు వస్తుండటంతో గ్రామానికి సుదూరంలో ఉన్న బావే శరణ్యం. రహదారులు సైతం అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నారు. చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో నరసింహప్రసాద్ పండా పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, మెళియాపుట్టి

వెనకబడిన కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చిత్రంలో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వెనకబడిన కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం పీ-4పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన 20 శాతం కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 75,566 కుటుంబాలకు 181 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు దాతలు ముందుకు వచ్చారని చెప్పారు. మిగిలిన వాటి కోసం ఎన్‌ఆర్‌ఐల వివరాలు సేకరించి, వారితో మాట్లాడాలని అధికారులకు సూచించారు. మండల, సచివాలయ ఉద్యోగులకు లక్ష్యాలను నిర్దేశించి మెంటార్లను గుర్తించాలని చెప్పారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ సర్వేలో 30 శాతం తప్పులున్నాయని, గృహ సర్వేలో తనే లేనని చెప్పారు. గత వైకాపా పాలనలో వాలంటీర్ల ద్వారా సర్వే చేయించారని, దీంతో వారు ఇష్టారాజ్యంగా చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం పథకం లబ్ధి అందుతోందని చెప్పారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నియోజకవర్గాలవారీగా చేపట్టిన సర్వేను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవోలు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల బియ్యం.. తినేదెలా అన్నం..?

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ధర్మలక్ష్మీపురం పాఠశాలలో వీటిలో పురుగులు కనిపిస్తుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రెండు రోజులుగా కొందరు విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయడం లేదు. ఈ విషయాన్ని హెచ్‌ఎం వెంకటరావు ఎంఈవోకు తెలియజేశారు. ఇదే పరిస్థితి పాతూరు, మొదిలికొత్తూరు పాఠశాలల్లోనూ ఉన్నట్లు తెలిసింది. డీఈవో కార్యాలయానికి, సీఎస్ డీటీకి సమస్యను వివరించామని ఎంఈవో- 2 భూలక్ష్మి పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

వాత్సల్యం పెంచుకోండి.. వ్యాధుల్ని కాదు..

నేడు ప్రపంచ జునోసిస్ దినోత్సవం

- శ్రీకాకుళం నగరం పీఎన్‌కాలనీకి చెందిన ఓ విశ్రాంత రెవెన్యూ ఉద్యోగికి కుక్కలు, పిల్లుల పెంపకం, సంరక్షణ అంటే మక్కువ. వారింట్లో అవన్నీ కలిపి 15 వరకు ఉండేవి. కాకపోతే నిర్ణీత సమయంలో వాటికి టీకాలు వేయించడంలో ఏమరుపాటుగా ఉండేవారు. అదే ఆయన పాలిట శాపంగా మారింది. వ్యాధుల బారిన పడి చివరి రోజుల్లో చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది.

- టెక్కలికి చెందిన ఓ వ్యాపారి ఇంట్లోని కుక్క విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో దాని కాలికి ఎలర్జీ వచ్చింది. దాన్ని గమనించకుండానే ఆయన రెండో కుమారుడు ఆ కుక్కతో నిత్యం ఆడుకునేవాడు. కొన్నాళ్లకు ఆ అబ్బాయికి సైతం కాలిపై ఎలర్జీ రావడంతో వైద్యుడిని సంప్రదించారు. కుక్కకు వచ్చిన ఎలర్జీని నిర్లక్ష్యం చేయడంతోనే ఇలా జరిగిందని చెప్పారు.

న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, పలాస

..**మ**నుషులు, జంతువుల మధ్య ఒకసారి అనుబంధం ఏర్పడితే అది చాలా కాలం కొనసాగుతుంది. మూగజీవాలు కనబరిచే ఆత్మీయత, విశ్వాసం ఎంతో ఉల్లాసాన్నిస్తుంటాయి. అందుకే చాలా ఇళ్లలో వాటిని కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుంటారు. ఆహారం తినిపించడం, పక్కనే పడుకోబెట్టుకోవడం వంటివి చేస్తుంటారు. ఇటీవల పెంపుడు జంతువులకు పుట్టిన రోజు వేడుకలు సైతం జరుపుతున్నారంటే ఎంతలా అనుబంధం పెనవేసుకుందో అర్థం చేసుకోవచ్చు. ఈ బంధం వెనక ప్రాణాలను హరించే అంటురోగాల ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని గ్రహించక ఎంతో మంది లేనిపోని వ్యాధులబారిన పడి ఇబ్బందులు పడుతున్నారు.

నిర్లక్ష్యంతో కలిగే నష్టాలివీ..

- పెంపుడు జంతువులను అతిగా దగ్గరకు తీసుకోవడంతో గజ్జి, తామర వంటి చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.
- కుక్కల్లో రోగనిరోధక శక్తి పెరిగినప్పుడు వాటిలోని రేబిస్ వైరస్ మెదడుకు చేరి, సమీపంలోని వారిని కరిచేందుకు ప్రయత్నిస్తుంటాయి. క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయిస్తే వైరస్ తీవ్రత తగ్గిపోతుంది.
- పెంపుడు జంతువు సలైవా(నోటి నీరు) ద్వారానే రేబిస్ వ్యాధి సంక్రమిస్తుంది. పొరపాటున కూడా దాన్ని తాకకూడదు. అది సోకితే ప్రాణాలకే ముప్పు వాటిల్లొచ్చు.
- పశు, పెంపుడు జంతువుల వైద్యులు గ్లౌజులు వేసుకోకుండా చికిత్స చేయడం, తర్వాత అవే చేతులతో మరో దానికి చికిత్స చేయడంతో బ్రూసిల్లోసిస్ అనే వ్యాధి సోకుతుంది. దీని ఫలితంగా పెంపుడు జంతువులతో దగ్గరగా ఉండేవారికి పిల్లలు పుట్టే అవకాశాలు బాగా తగ్గిపోతాయి. కొన్నిసార్లు మెదడు వాపు, గాలికుంటు, క్షయ, ఆంత్రాక్స్, గ్లాండర్స్ వ్యాధులు ప్రబలుతుంటాయి.

క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలి..

పెంపుడు జంతువులను పెంచేవారు వాటికి తరచూ డీవార్మింగ్ మాత్రలు వేస్తుండాలి. ముందస్తుగానే రేబిస్ వ్యాక్సిన్ వేయిస్తే అన్నిరకాల వ్యాధుల సంక్రమణను నియంత్రించవచ్చు. పుట్టాక 40 రోజులు, తర్వాత 90 రోజులకు, అనంతరం ఏడాదికోసారి తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయిస్తుండాలి. అన్నింటికీ మించి రోజూ స్నానం చేయించడం, మంచి ఆహారం పెట్టడంతో పాటు ఇతర జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. వ్యాక్సిన్ వేయించిన జంతువులు కరిచినా, వాటి ఉమ్మి మనిషి చర్మం మీద పడినా ఎలాంటి ఇబ్బంది ఉండదు. – **కంచరాన రాజగోపాలరావు, సంయుక్త సంచాలకుడు, పశుసంవర్ధక శాఖ, శ్రీకాకుళం**

- జిల్లాలో 35 వేల వరకు పెంపుడు శునకాలు ఉన్నాయని అంచనా.
- 50 గ్రామీణ, 90 పశువైద్య కేంద్రాల్లో వ్యాక్సిన్ ఉచితంగా వేస్తారు.
- శ్రీకాకుళంలోని అంబేడ్కర్ కూడలి సమీపంలోని జిల్లా పశు ఆసుపత్రిలోనూ వ్యాక్సిన్ వేస్తారు.
- టీకాలు అన్ని పశువైద్య కేంద్రాల్లోనూ వేస్తారు.

అవగాహనకో రోజు

జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జునోటిక్ వ్యాధులు అంటారు. వాటి నివారణతో పాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఏటా జునోసిస్ దినోత్సవం నిర్వహిస్తుంటారు. జిల్లాలో పెంపుడు జంతువులకు ఏడాది పొడవునా వైద్యసేవలు అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

(c) eenadu

ఇచ్ఛాపురం: మారు రథయాత్రలో భక్త జనం

నేత్రపర్వంగా రథోత్సవం

పూజలందుకుంటున్న జగన్నాథుడు

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా శనివారం మారు రథయాత్ర మనోహరంగా సాగింది. శ్రీకాకుళం నగరం, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం తదితర ప్రాంతాల్లోని దేవాలయాలు, గుండిచా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం జగన్నాథస్వామి, బలభద్రుడు, సుభద్రాదేవిలను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్తు కాంతులు, కళాకారుల నృత్యాల మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం/గ్రామీణం

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

• Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
• 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

వార్డెన్ లేరు.. ఎప్పుడొస్తారో తెలీదు..!

ఈ చిత్రంలో కనిపిస్తుంది గార మండలం కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహం. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులవుతున్నా ఇప్పటికీ తాళాలు వేసే ఉంది. అందుకు కారణం వార్డెన్ లేకపోవడమే. గతంలో ఇక్కడ పని చేసిన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో ఇన్‌ఛార్జి వార్డెన్‌ను నియమించి గడిచిన విద్యాసంవత్సరం పూర్తి చేశారు. ప్రస్తుతానికి ఎవరూ లేకపోవడంతో ఇంత వరకు వసతి గృహం తెరుచుకోలేదు. ఇక్కడ 4 నుంచి 10వ తరగతి వరకు 32 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది 4వ తరగతి ప్రవేశాలు జరగలేదు. 5 నుంచి 10వ తరగతి వరకు ఉన్నవారిని పైతరగతికి ప్రమోట్ చేయలేదు. ప్రస్తుతానికి వాచ్‌మెన్, వంట మనిషి మాత్రమే ఉంటున్నారు. వార్డెన్‌ను నియమించకపోతే తమ పిల్లల చదువు పరిస్థితి ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై నరసన్నపేట ఏబీసీడబ్ల్యూవో బాలముకుందం మాట్లాడుతూ వార్డెన్ నియామకానికి చర్యలు చేపట్టామని, త్వరలో అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, గార

పిల్లల కోసం అరపూట కేటాయించండి

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ నెల 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం అరపూట సమయం కేటాయించాలన్నారు. విద్యార్థుల తల్లుల పేరిట ఒక మొక్కను నాటాలన్నారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు, ఆర్‌వోలు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను సమీక్షించాలన్నారు. సమావేశంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారం అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు.

ఆప్కో చేనేత వస్త్రాలపై ప్రత్యేక రాయితీ

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ఆప్కో చేనేత వస్త్రాలపై ఆషాఢ మాసం అమ్మకాల్లో భాగంగా ప్రత్యేక రాయితీలు అందిస్తున్నట్లు డివిజనల్ వాణిజ్య అధికారి అనుపమ దాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30 శాతం, ఎంపిక చేసిన వాటిపై మాత్రం 50 నుంచి 70 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వివరించారు. అన్ని ఆప్కో విక్రయశాలల్లో ధర్మవరం, మాధవరం, వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి, మంగళగిరి, చీరలతో పాటు బెడ్‌షీట్లు, తువాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ వాణిజ్య సంస్థల ద్వారా కూడా కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు.

14 నుంచి చిన్నారులకు పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇస్కాన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వివిధాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఆనందమయ పంక్షన్ హాల్‌లో ఈ నెల 14 నుంచి 19 వరకు జరిగే వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, పురాణేతిహాసాలు, నైతిక విలువలు వంటి అంశాలపై తెలుగులో మాట్లాడటం, చిన్ని వేషధారణ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి కలిగినవారు ఈ నెల 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 77997 47511, 85006 21024, 94927 64710 నంబర్లను సంప్రదించాలని కోరారు.

చికెన్ ధరలు			
రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	110	175	195

మూలపేట - భోగాపురం రోడ్డు నిర్మాణంతో అభివృద్ధి

అధికారులతో చర్చిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: మూలపేట పోర్టు నుంచి భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానిస్తూ చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ ఈ నెల 26 నాటికి సిద్ధం కానుందని మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. నాలుగు వరుసల రహదారి, మూలపేట వద్ద పారిశ్రామికవాడల్లో ఏర్పాటు కానున్న మూడు కంపెనీలకు భూసేకరణ, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తయితే సముద్ర తీరం వెంబడి పర్యాటకాభివృద్ధితో పాటు పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మూలపేట పోర్టు సమీపంలో ఆమోదించిన ఎగ్రిటెక్ సంస్థ పాలీ ఐబీసీ, పాలీ ప్రొపలీన్ తయారీ పరిశ్రమను నెలకొల్పనున్నట్లు వివరించారు. 1250 ఎకరాల విస్తీర్ణంలో రూ.83,500 కోట్ల పెట్టుబడి రానుందన్నారు. భూసేకరణ చేపట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శవయాత్రలు చేస్తే ఊరుకునేది లేదు: అచ్చెన్న

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఓదార్పు యాత్ర పేరుతో శవయాత్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులు గత ఐదేళ్లలో ప్రతిపక్ష నేతలు, ప్రజలను బయటకు రానీయకుండా గృహనిర్బంధాలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి హక్కు ఉంటుందని, అందరికీ ఉంది. దాన్ని గత ప్రభుత్వం కాలరాసింది. కూటమి ప్రభుత్వం అలాంటిది చేయదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేస్తుంది. అసలు ఓదార్పు యాత్ర దేని కోసం చేస్తున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల్లో పట్టుబడినవారు, బెట్టింగులకు పాల్పడిన వారి కోసమా? వైకాపా నేతలు అవగాహన ఉండే మాట్లాడుతున్నారా..? ఇచ్చిన హామీలను అధికశాతం అమలు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజాదరణను చూసి ఓర్వలేకపోతున్నారు' అని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్పాన్సర్ చేయబడిన ప్రభుత్వ సంస్థ)
AMH-శ్రీకాకుళం, సరస్వతీ థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ్ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం జిల్లా

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), శ్రీకాకుళం బ్రాంచ్ అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60 రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత / హామీదారులు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని తేది.03.07.2025 న క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారులు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మొత్తాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), శ్రీకాకుళం బ్రాంచ్ వారి ఛార్జ్‌కి లోబడి ఉంటుందని ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారులకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

1 ఋణగ్రహీతలు: 1) శ్రీమతి కోల పద్మావతి, భర్త: శ్రీనివాసరావు (ఋణగ్రహీత/తనఖాదారు), డోర్ నెం.2-442, బొమ్మాడ వీధి, శ్రీకాకుళం-532401. మరొక చిరునామా: ఫ్లాట్ నెం.G-5, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.C19, AP TIDCO అపార్ట్‌మెంట్స్, Y S R జగనన్న నగర్, శ్రీ సాయి డెంటల్ కాలేజ్ దగ్గర, పాత్రునివలస-532401. 2) శ్రీ కోల శ్రీనివాసరావు, తండ్రి: రామారావు (సహ-ఋణగ్రహీత) డోర్ నెం.2-442, బొమ్మాడ వీధి, శ్రీకాకుళం-532401 మరొక చిరునామా: ఫ్లాట్ నెం.G-5, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.C19, AP TIDCO అపార్ట్‌మెంట్స్, Y S R జగనన్న నగర్, శ్రీ సాయి డెంటల్ కాలేజ్ దగ్గర, పాత్రునివలస-532401. (A/c No.73151583383)
డిమాండ్ నోటీసు తేది: 28.04.2025 స్వాధీనం తీసుకున్న తేది: 03.07.2025
బకాయి సొమ్ము: రూ.5,05,490/- (అక్షరాల ఐదు లక్షల ఐదు వేల నాలుగు వందల తొంభై రూపాయలు మాత్రమే) మరియు తేది.29.04.2025 నుండి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥వి.
షెడ్యూల్ ఆస్తి వివరములు: శ్రీమతి కోల పద్మావతి, భర్త: శ్రీనివాస రావు గారు తనఖా ఉంచబడిన స్థిరాస్తి: షెడ్యూల్-1: శ్రీకాకుళం జిల్లా రిజిస్ట్రేషన్, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రేషన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, బలగ రూరల్ రెవెన్యూ గ్రామం, సర్వే నెం ల్లు 166-1 నుండి 3, 166-5 నుండి 8, 166-17 నుండి 26, 167-5, 167-6, 168-1 నుండి 14, 169-1 నుండి 20, 170-1 నుండి 20 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 25.81 సెంట్లులోని భూమి. సి19 బ్లాక్ హద్దులు: తూర్పు: ఓపెన్ ప్లేస్ b/w సి19 & ఎ13, దక్షిణం: రోడ్డు, పడమర: ఓపెన్ ప్లేస్ b/w సి19 & సి18, ఉత్తరం: ఓపెన్ ప్లేస్.
షెడ్యూల్-2: బలగ రూరల్, పాత్రునివలస గ్రామం దగ్గర వద్ద గల PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.168-1 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.57 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న 22 చ॥గ॥లు భూమి నందు విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు యొక్క ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి-5, బ్లాక్ నెం. సి-19 నందు ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-5 యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ ప్లేస్ b/w సి19 & ఎ13, దక్షిణం: జి-6, పడమర: కారిడార్ & జి-4, ఉత్తరం: ఓపెన్‌ప్లేస్.

2 ఋణగ్రహీతలు: 1) శ్రీ దర్భముల్లా సుధ, తండ్రి: గోపాల కృష్ణ (ఋణగ్రహీత/తనఖాదారు), డోర్ నెం.9-17-4/1, సారంగడోల వీధి, శ్రీకాకుళం-532001. మరొక చిరునామా: ఫ్లాట్ నెం.G-3, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.C19, AP TIDCO అపార్ట్‌మెంట్స్, Y S R జగనన్న నగర్, శ్రీ సాయి డెంటల్ కాలేజ్ దగ్గర, పాత్రునివలస-532401. 2) శ్రీమతి దర్భముల్లా లలిత కామేశ్వరి, భర్త: సుధ (సహ-ఋణగ్రహీత) డోర్ నెం.9-17-4/1, సారంగ డోల వీధి, శ్రీకాకుళం-532001 మరొక చిరునామా: ఫ్లాట్ నెం.G-3, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.C19, AP TIDCO అపార్ట్‌మెంట్స్, Y S R జగనన్న నగర్, శ్రీ సాయి డెంటల్ కాలేజ్ దగ్గర, పాత్రునివలస-532401. (A/c No.73151582947)
డిమాండ్ నోటీసు తేది: 28.04.2025 స్వాధీనం తీసుకున్న తేది: 03.07.2025
బకాయి సొమ్ము: రూ.4,97,344/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.29.04.2025 నుండి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥వి.
షెడ్యూల్ ఆస్తి వివరములు: శ్రీ దర్భముల్లా సుధ, తండ్రి: గోపాల కృష్ణ గారు తనఖా ఉంచబడిన స్థిరాస్తి: షెడ్యూల్-1: శ్రీకాకుళం జిల్లా రిజిస్ట్రేషన్, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రేషన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, బలగ రూరల్ రెవెన్యూ గ్రామం, సర్వే నెం ల్లు 166-1 నుండి 3, 166-5 నుండి 8, 166-17 నుండి 26, 167-5, 167-6, 168-1 నుండి 14, 169-1 నుండి 20, 170-1 నుండి 20 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 25.81 సెంట్లులోని భూమి. సి19 బ్లాక్ హద్దులు: తూర్పు: ఓపెన్ ప్లేస్ b/w సి19 & ఎ13, దక్షిణం: రోడ్డు, పడమర: ఓపెన్ ప్లేస్ b/w సి19 & సి18, ఉత్తరం: ఓపెన్ ప్లేస్.
షెడ్యూల్-2: బలగ రూరల్, పాత్రునివలస గ్రామం దగ్గర వద్ద గల PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.168-1 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.57 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న 22 చ॥గ॥లు భూమి నందు విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు యొక్క ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.జి-3, బ్లాక్ నెం. సి-19 నందు ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-3 యొక్క హద్దులు: తూర్పు: కారిడార్ & జి-6, దక్షిణం: మెట్లు & జి2, పడమర: ఓపెన్ ప్లేస్ b/w సి19 & సి18, ఉత్తరం: జి4.

తేది: 03.07.2025, ప్రదేశం: శ్రీకాకుళం సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, AMH-శ్రీకాకుళం

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్పాన్సర్ చేయబడిన ప్రభుత్వ సంస్థ)
AMH-శ్రీకాకుళం, సరస్వతీ థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ్ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం జిల్లా

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1) యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), HB కాలనీ బ్రాంచ్, శ్రీకాకుళం వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (2002 యొక్క యాక్ట్ నెం.54) రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు / తనఖాదారు / చట్టరీత్యా వారసులు: 1) శ్రీమతి కిల్లాడ పార్వతి, భర్త: సూరయ్య లేటు (ఋణగ్రహీత / తనఖాదారు), ఫ్లాట్ నెం.415, మూడవ అంతస్తు / బ్లాక్-I, N.H.16 రోడ్డు పక్కన, పాత్రునివలస గ్రామం & పంచాయతీ, శ్రీకాకుళం (మం), శ్రీకాకుళం (జిల్లా). మరొక చిరునామా: ఇంటి నెం.606, SWR స్కూల్ క్వార్టర్స్, గురుగుబిల్లి, గురుగుబిల్లి (మండలం), విజయనగరం (జిల్లా)-535463. 2) శ్రీ కిల్లాడ రాజు, తండ్రి: సూరయ్య లేటు (సహ-ఋణగ్రహీత/చట్టరీత్యా వారసులు), ఫ్లాట్ నెం.415, మూడవ అంతస్తు / బ్లాక్-I, N.H.16 రోడ్డు పక్కన, పాత్రునివలస గ్రామం & పంచాయతీ, శ్రీకాకుళం (M.D.), శ్రీకాకుళం (జిల్లా). 3) శ్రీ కిల్లాడ సింహాచలం, తండ్రి: సూరయ్య లేటు (చట్టరీత్యా వారసులు), దాడితల్లి గుడి దగ్గర, బేకరీ షాప్ వెనుక, గొల్లపల్లి, బొబ్బిలి. (HL - A/c No. 73186069263) వారి చెల్లించవలసిన బకాయి రూ.13,58,914/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ తేది.01.04.2025 న డిమాండ్ నోటీసును (పేపర్ ప్రచురణ తేది.01.05.2025) జారీ చేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.03.07.2025 న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను రూ.13,58,914/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.04.2025 నుండి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥వి. మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు + భవిష్య వడ్డీ మరియు ఖర్చులతో సహా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

షెడ్యూల్ ఆస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు శ్రీకాకుళం మండలం, పాత్రునివలస రెవెన్యూ గ్రామం మరియు పంచాయితీ వద్ద సర్వే నెంలు. 158/12A మరియు 175/1A1, 158/8, 158/9 మరియు 158/13 భాగం, తహసీల్దార్ శ్రీకాకుళం వారిచే SR No.133/2021/B, తేది. 16-03-2021 కొర్రీలేషన్ సర్టిఫికేట్ ప్రకారం మొత్తం విస్తీర్ణం 11858 చ॥గ॥లు లేదా 9914.80 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 53.33 చ॥గ॥లు లేదా 44.60 చ॥మీ॥లు స్థలం నందు ఉడా చే ఆమోదం పొందిన ప్లాన్ (ఆర్.సి నెం.18630/2011/Plg/L9, తేది.21.05.2012) "హై-టెక్ ప్యారడైజ్" నందు నిర్మించబడిన మూడవ అంతస్తులోని (ప్లాన్ ప్రకారం నాల్గవ అంతస్తు) ప్లింత్ ఏరియా 870 చ॥అ॥లుతో బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.415 తో కలదు. మొత్తం స్థలం హద్దులు: తూర్పు: పి. శ్రీలక్ష్మి, బి. బలరాం & ఇతరులకు చెందిన భూమి, దక్షిణం: రోడ్డు, పడమర: కె. రాంబాబు, పి. వైకుంఠం & ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: ఆర్. మునలయ్య, పి. వైకుంఠం & ఇతరులకు చెందిన భూమి. మూడవ అంతస్తులోని (ప్లాన్ ప్రకారం నాల్గవ అంతస్తు) బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.415 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై తరువాత ఫ్లాట్ నెం.416, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై తరువాత ఫ్లాట్ నెం.414.

తేది: 03.07.2025
స్థలం: శ్రీకాకుళం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, AMH-శ్రీకాకుళం

జాతీయ లోక్ అదాలత్‌లో 2,780 కేసుల రాజీ

లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 2,780 కేసులు రాజీ జరిగాయి. వాటిల్లో 150 సివిల్ కేసులకు కక్షిదారులు రూ.4.08 కోట్లు, 2,582 క్రిమినల్ కేసుల్లో రూ.1.72 కోట్ల పరిహారం రాజీ మార్గంలో అందుకున్నారు. మధ్యవర్తిత్వంతో 48 ప్రీ లిటిగేషన్ కేసులకు రూ.14.60 లక్షలు అందించారు. అదాలత్‌లో మనోవర్తి వివాదాలకు సంబంధించిన రెండు కేసులు పరిష్కరించగా.. వారు న్యాయమూర్తులు సమక్షంలో తిరిగి ఒకటయ్యారు. వారికి సంబంధిత పత్రాలను న్యాయమూర్తులు అందజేశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, 1వ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కర రావు, 1వ అదనపు జూ.సివిల్ జడ్జి మొహిద్దూన్ జమ్రత్ బేగం, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మణిపాటి శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు గేదెల ఇందిరాప్రసాద్, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జిల్లావాసి దుర్మరణం

విశాఖపట్నం(పీఎంపాలెం), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై విశాఖ జిల్లా ఎండాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బూర్జ మండలం ఉప్పినవలస గ్రామానికి చెందిన నంబాల వెంకటరమణమూర్తి (45) భార్య, ముగ్గురు పిల్లలతో ఎన్ఏడీ దరి బుచ్చిరాజుపాలెం వద్ద నివాసముంటున్నారు. ఎలక్ట్రికల్ ఉద్యోగిగా పని చేసిన ఆయన కొన్నేళ్లుగా విధులకు దూరంగా ఉంటున్నారు. భార్య సుధారాణి రైల్వేలో టికెట్ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. మద్రిపాలెం ప్రాంత వాసి విశ్రాంత ఆడిటర్ కె.వెంకట్రావు (76)తో పాటు ద్విచక్ర వాహనంపై శనివారం శ్రీకాకుళం నుంచి ఇంటికి వెళ్తుండగా ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ ఎదురుగా ఓ ఆర్టీసీ బస్సు ముందు భాగం తగిలి రోడ్డుపై పడ్డారు. డ్రైవింగ్ చేస్తున్న వెంకటరమణ మూర్తి బస్సు ముందు చక్రాల కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట్రావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆర్టీసీ బస్సును స్టేషన్‌కు తరలించి డ్రైవర్ బేరి బలరాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్ ఎస్సై విజయకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉరేసుకుని ఆత్మహత్య

మోహనరావు (పాత చిత్రం)

మందస, న్యూస్‌టుడే: మందస మండలం పొత్తంగికి చెందిన కాశీ మోహనరావు (34) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనేందుకు మోహనరావు కుటుంబ సభ్యులు వెళ్లారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న ఆయన ఇంటి పైకప్పు గొళ్లెనికి తాడుతో ఉరేసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చేసరికి విగతజీవిగా కనిపించారు. ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడో కారణాలు తెలియరాలేదు. మృతుడికి భార్య జయలక్ష్మి, పదేళ్లలోపు ఇద్దరు కుమార్తెలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందస పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES
ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

HOME NEEDS
INTERIOR DECORATORS
మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

PROFESSIONAL SERVICES
ASTROLOGY
ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE
రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE
FLAT FOR SALE
3 BHK Flat N/F, 1580sft అమ్మకమునకు కలదు. @ హనుమంతవాక హైవే ప్రక్కన విశాఖపట్నం క్లీయర్ టైటిల్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 9705940444.

1 BHK, 2 BHK Deluxe Flats is for sale Hitech Paradise, Patrunivalasa, near Dental College, Srikakulam. Contact : 9573992444.

3 BHK- 2700 Sft - 2.7 Crore - Full Wood Work - 2 Cars Parking - 100 Yds Undivided. ✆ 9849301758

1 BHK Flat for sale near Dental College Srikakulam 480 Sft. 12L. Phone No: 9133218556.

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 Sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagarలో Group Houseలో Flat అమ్మకంనకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించవలసిన నెం.6281087150.

లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు
శ్రీకాకుళం పట్టణంలో దీపామహల్ వెనుక బ్యాంకర్స్ కాలనీలో శ్రీ శివ బాలాజీ టెంపుల్ దగ్గర 1750+100sft కార్ పార్కింగ్, ఉత్తర ఫేసింగ్ 5వ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్స్ అమ్మబడును. 100% వాస్తు, లోన్ సౌకర్యం కలదు.
అరసవిల్లి రోడ్డులో కేశవరెడ్డి స్కూల్ ఎదురుగా, తెలుగు ముసలయ్య లే-అవుట్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 5వ ఫ్లోర్ 1470+100sft కార్ పార్కింగ్ తూర్పు ఫేసింగ్, READY TO OCCUPY.
Cont. : 89859 77777 9908487777

HOUSE FOR SALE
విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

Sale of Bldg. having area of 3075.00 Sft. on Plot no.6, 438.00 Sq.Yds. L.P No. 124/1982, Saibula Thota, Near Saraswati Theatre, Srikakulam. Contact Mobile-9908418262, 9703844905, 9701890866.

శ్రీకాకుళం మున్సబ్ పేట హైవే దగ్గర రెవెన్యూ ఎంప్లాయిస్ లేఅవుట్‌లో SUDA అప్రూవల్ 40 ఫీట్ రోడ్స్, 30x50లో నిర్మించిన 2ఫ్లోర్స్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకమునకు కలదు. Ph: 9492764750.

LAND FOR SALE
9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

భూమి అమ్మకం
ఆనందపురం జంక్షన్ నుండి 1 కిమీ॥ దూరంలో సైట్లు
300 చ॥గ॥లు, 450 చ॥గ॥లు
హైవే ఫేసింగ్
రెసిడెన్షియల్ / కమర్షియల్
ఆనందపురం నుండి పెందుర్తి హైవే
తక్కువ ధరలో...
98661 22948

శ్రీకాకుళం పొన్నాడ గ్రామంలో నార్త్ ఫేసింగ్ గల 15 సెంట్లు జిరాయితీ భూమి. 30 అడుగుల రోడ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: 9398967515, 9989094040.

PLOT FOR SALE
Commercial Plots at Ranastalam @ 5500/- Per Sq.Yd., 60 Sq.Yds. 99 Thousand. Reg. & Remaining Balance in 6 Months. Cont.: 9100926640.

శ్రీకాకుళం తోటపాలెంలో 30x50 (166.6 Sqy) మరియు చిలకపాలెం వద్ద కేశవదాసుపురం బస్టాండ్ వద్ద 484 Sqy. టేకు చెట్లతో Plots అమ్మకానికి కలవు. ✆ 8919058186.

Kothavalasa to S.Kota Road Abiding Commercial Site for Sale. Total Extent 1016 Sq.Yds. 46x198 Land Conversion done. 7075386469.

Well Developed VMRDA, RERA Approved Gated Villa Plots near Bhongapuram Airport, Ayinada Junction, Kothavalasa. Direct Company Sale. 7995199520.

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

రణస్థలంకు అతి దగ్గరలో NH 16 ఆనుకొని VMRDA AP RERA అప్రూవల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 8466068384

శ్రీకాకుళం జిల్లా రణస్థలం దగ్గర 60 గజాల ఇంటి స్థలం 1,70,000 మాత్రమే. ఈ ఆఫర్ ఓన్లీ స్పాట్ రిజిస్ట్రేషన్ మాత్రమే. Ph: 9346348999.

SHOP FOR SALE
శ్రీకాకుళం పాత బస్టాండ్ వద్ద మంచి రన్నింగ్‌లో ఉన్న లేడీస్ కార్నర్ షాప్ ఫుల్ స్టాక్, ఫుడ్ వర్క్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర : 6302782344.

LEASE
విజయనగరం జిల్లా దగ్గర, చీపురుపల్లిలో మంచి రన్నింగ్ కండీషన్లో ఉన్న సా మిల్లు, ఒక ఎకరా స్థలంలో అన్ని సౌకర్యాలతో లీజుకు కలదు. ✆ 9985914225.

TO LET
ఇచ్ఛాపురం పట్టణం సరిహద్దుల్లో భారత్ పెట్రోల్ బంక్ వెనుకవైపు ప్రశాంత వాతావరణంలో గల రెండు ఇండ్లు (మేడపైన) అద్దెకు ఇవ్వబడును. సంప్రదించగలరు. Mob:9032601499.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పే, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS
వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో సెంట్రల్ & స్టేట్ వివిధ సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు జూనియర్ & రికార్డ్ అసిస్టెంట్స్, DEO's, బుకింగ్ & కమర్షియల్ క్లర్క్స్, గేట్ మెన్, ట్రాక్ మెన్, అటెండర్స్, అనౌన్సర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. Q : 10th, Inter, ITI ఆల్ ట్రేడ్స్, డిప్లొమా, B.Tech ఆల్, ఎనీ డిగ్రీ, PG, MBA, MCA - M/F జీ : 18K to 46K Age : 18 to 42 ✆ 9030022830.

ASTRIUM SOLAR SOLUTIONS
(Solar panel installation company)
Seethammadhara, Vizag
Braches: Ongole, Tirupati,
URGENT REQUIREMENT
❖ SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives
❖ TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives
WhatsApp / Contact on 9381403737, 8019923737

Required 4 to 6 Yrs. Experience Civil Construction Project Manager, Billing Engineers & Site Engineers. Location: Parawada & Atchuthapuram. inarprojects@gmail.com

Warden's (M/F) Qual: Any Degree & PET (M/F), Qual: B.P.Ed. (OR) D.P.Ed. Contact: 8008083353, 7799772299, 8331865609, Email: balajee.edu@gmail.com

Wanted Fresh/ Experienced Sales Engineers (B.Sc./ B.Tech./ Diploma) for Marketing Industrial Boilers, Water Treatment Plants & Chemicals of Thermax Make. E-mail Id: am.vizag@gmail.com Ph.: 7093457605.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

WANTED IMMEDIATELY
1) CIVIL ENGINEERS - 21
2) MECHANICAL ENGINEERS - 18
3) ELECTRICAL ENGINEERS - 15
Eligibility: Diploma/B.E./B.tech/B.Sc.
Address : SGIT, Dwarakanagar, Visakhapatnam-16
Send your Resumes to ssbihshr@gmail.com

ప్రముఖ సెల్ షోరూమ్‌లో సేల్స్ చేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. వయస్సు: 18-35 సం॥, విద్య: 10+, జీతం: 10 వేలు, రూమ్ & భోజన వసతి సదుపాయం కలదు. & కమీషన్. ఆడ పనిమనుషులు కావలెను. వయస్సు: 18+, జీతం: 10,000/- ✆ 9848380275/ 8074447933.

జియో పే నందు ఏజెంట్స్‌గా పనిచేయుటకు శ్రీకాకుళం జిల్లాలో అన్ని మండలాలకు సిబ్బంది కావలెను. మార్కెటింగ్ అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 8466958781.

విశాఖలో కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు మేల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, సైట్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ✆ 7665993999.

బ్యాంక్, డాక్‌యార్డ్, ఫార్మా కంపెనీ, APEPDCL సబ్ స్టేషన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీకి Q : 10th to Degree, ITI, Diploma, B.Tech, MBA ఆల్ బ్రాంచెస్ స్టాఫ్ కావలెను. జీ : 15K to 60K ✆ 8179805919.

వైజాగ్ నేవల్ డాక్‌యార్డ్‌కి హెల్పర్స్, ఫిట్టర్స్, ఫైర్‌మెన్, ట్రాఫిక్ గైడ్స్ (ఔట్ సోర్సింగ్ జాబ్స్) డేటా ఎంట్రీ స్టాఫ్, సూపర్‌వైజర్స్, డిప్లొమా, B.Tech స్టాఫ్ కావలెను. జీ : 10K to 40K ✆ 8179530249.

మీ మండలంలో మీ చుట్టూ ఉన్న గ్రామాల్లో మార్కెటింగ్ చేస్తూ నెలకు 20 వేలు దాకా సంపాదించుకొనే అవకాశం మార్కెటింగ్ చేయుట ద్వారా పొందవచ్చును. అర్హత పదవ తరగతి ఆపైన 22 సం॥ దాటి బైక్ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 7732057408.

కరీంనగర్ జిల్లా వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

జిల్లాలోని ప్రతి మండలంకు ఒక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. మీ చుట్టూ ఉన్న గ్రామాల్లో వర్క్ చేస్తూ నెలకు 20-50 వేలు సంపాదించుకోవచ్చు. అర్హత : 10th, టూవీలర్ + అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర : 8008921119.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

MARKETING/ SALES
Wanted PRO'S / marketing staff for a reputed Residential school in Visakhapatnam. Contact - 9441225296, 7569534430, 9493887644.

Wanted Marketing Executives for a Pvt Ltd Company. Contact: 7337341057, 7702971926.

ENGINEERING
We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to gvsvizag@gmail.com/ gvsactvizag@gmail.com

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్ కావలెను. Qlf: 10th, డిగ్రీ, హిందీ మాట్లాడాలి. జీ: 14 వేలు+ రూమ్+ PF+ ESI. గరివిడి, విజయనగరం జిల్లా. Ct: RSR, 77029-59468, 0891-3570630.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

పలాసలో పోటెత్తిన భక్తులు

కవిటిలో...

కనులపండువగా మారు రథయాత్ర

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో శనివారం జగన్నాథుడి మారు రథయాత్ర కనులపండవగా జరిగింది. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం, సోంపేట, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం/గ్రామీణం, పలాస

కొల్లూరులో...

ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

బారువలో...

లక్ష సంతకాల సేకరణ

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: తీర, ఉద్దాన ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడంతో వందలాది వన్యప్రాణులు, పక్షి జాతులు నాశనమై పర్యావరణానికి ముప్పు వాటిల్లనుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు అజయ్‌శర్మ పేర్కొన్నారు. ఒంకులూరులో కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు వాసు అధ్యక్షతన రైతులతో శనివారం లక్ష సంతకాల సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు గుర్తించిన మెట్టూరు, బేతాళపురం, రాంపురం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నెలకొల్పడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది జీవనోపాధిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతపు భూసేకరణకు పాల్పడితే ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం లక్ష సంతకాల సేకరణను ప్రారంభించారు. పోరాట, ప్రజా సంఘాలు నాయకులు అప్పారావు, ధర్మారావు, మోహనరావు, మాధవరావు, కుసుమ, వీరాస్వామి, దానేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న పోరాట కమిటీ నాయకులు

భద్రత కల్పించాలి

ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.దామోదరరావు అన్నారు. పలాస ఆర్టీసీ డిపో వద్ద ఎర్ర బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన ధర్నా చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. పలాస డిపో సెక్రటరీ ఏడీ కుమార్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

పంటల బీమా.. రైతుకు ధీమా

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పిస్తోంది. ఖరీఫ్ సీజన్-2025కు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), వాతావరణ పంటల బీమా (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) పథకాలను ప్రవేశపెట్టింది. రైతులు గడువులోపు ఈ బీమాలు తీసుకుని పంట నష్టపోయినప్పుడు ఆర్థిక సాయం పొందొచ్చు. గ్రామాన్ని బీమా యూనిట్‌గా పరిగణిస్తారు.

నమోదు ఇలా...

ఈ పథకం కింద దిగుబడి ఆధారంగా వరి పంటలను ఖరీఫ్ కాలానికి గుర్తించారు. నేషనల్ క్రాప్ ఇన్సూ్యరెన్స్ పోర్టల్‌లో ఖరీఫ్ నుంచి నమోదు చేసుకోవచ్చు. జూన్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతులకు బీమాకు ప్రీమియం సొమ్మును బ్యాంకు సిబ్బందే రుణం నుంచి జమ చేస్తారు. బీమా వద్దనుకున్న రైతులు ఒక దరఖాస్తు ఫారంలో బ్యాంకు వారికి చివరి తేదీకి వారం ముందే సమర్పించాలి.

ఇచ్ఛాపురం నియోజకవర్గ వివరాలు

మండలం	వ్యవసాయ భూమి (హెక్టార్లల్లో)	రైతులు
కవిటి	1,132	7,094
ఇచ్ఛాపురం	3,127	6,608
కంచిలి	3,486	8,629
సోంపేట	3,555	8,132

పడిపోయిన వరి చేలను నిలబెడుతున్న రైతులు (పాత చిత్రం)

కావాల్సిన పత్రాలు

రైతులు ఆధార్‌కార్డు, భూమి పాస్ పుస్తకం, కౌలు రైతులైతే సీసీఆర్‌సీ పత్రం, రైతు డిక్లరేషన్ లేని పక్షంలో పంట వేసినట్లు ధ్రువీకరణ పత్రం(రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది జారీ చేస్తారు), ఈ- పంట నమోదు పత్రం, మొబైల్ నంబరు, సేవింగ్ బ్యాంక్ ఖాతా మొదటి పేజీ అవసరం. వరి పంటకు బీమా హెక్టారుకు రూ. 1,05,000.. ఇందులో రైతులు కట్టాల్సిన ప్రీమియం సొమ్ము హెక్టారుకు రూ. 420, ఎకరానికైతే రూ. 168.

అవగాహన కల్పిస్తున్నాం

పంటల బీమాకు సంబంధించి గ్రామాల్లో వ్యవసాయాధికారులు, వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాన్ని యూనిటుగా పరిగణించి బీమా చెల్లింపులు జరుగుతాయి. పంట నష్టపోయిన ప్రతి రైతుకు బీమా వర్తిస్తుంది.

– టి.భవానీ శంకరరావు, ఏడీ, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం	9440437129
పలాస	8008574279
కవిటి గ్రామీణం	8309638875
పలాస గ్రామీణం	7386408926
కంచిలి గ్రామీణం	9704568738

సమస్య: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో బస్టాండ్ ఆవరణలోని సులబ్ కాంప్లెక్స్‌లో అధిక ధరలు వసూలు చేస్తున్నారు. – **డీఎన్.నారాయణ, సొండిపూడి, మందస మండలం** **సమాధానం:** పరిశీలించి అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం. – **ఉదయ్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్, పలాస** – న్యూస్‌టుడే, పలాస

వంశధార జలాలు అందివ్వాలి

హరిపురం: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వంశధార జలాలు ఇచ్ఛాపురం వరకు అందివ్వాలని, అందుకు కార్యాచరణ చర్యలు చేపట్టాలని వంశధార సాధన కమిటీ సభ్యులు డిమాండు చేశారు. మందస మండలం వెంకటవరదరాజపురం, గోవిందపురం గ్రామాల్లోని రైతులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. వంశధార జలాలు అందేవరకు పోరాటాలు చేద్దామని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎం.మన్మథరావు, ఎం.వెంకటరావు సభ్యులు హేమారావు, పాపారావు పాల్గొన్నారు.

శుద్ధజలం కరవు

మందస మండలం బహడపల్లిలోని శుద్ధజల కేంద్రం ఇది. సాంకేతికంగా పాడై చాలా కాలమైనా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెదేపా హయాంలో ఉద్దాన గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఇవి చాలా వరకు పాడయ్యాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ ప్రసన్న తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మురుగు పారక.. నడిచే దారి లేక

ఇచ్ఛాపురం మండలం బాలకృష్ణాపురంలో ఎక్కడ పడితే అక్కడ ఇళ్ల మధ్య మురుగు నిల్వ ఉంటోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీటి నిలిచిపోయింది. దీంతో స్థానికులు ఇబ్బందులు తప్పడం లేదు. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కె.రామారావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

చిన్నారుల చెంత ప్రమాదం

కవిటి మండలం నెలవంకలో జిల్లా, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ప్రాంగణంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రమాదకరంగా ఉంది. ట్యాంకు పిల్లర్లు అడుగు భాగంలో పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం చిన్నారులుండే ప్రాంగణం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కోతకు గురై.. ప్రమాదకరంగా మారి

వజ్రపుకొత్తూరు మండలంలోని ఒంకులూరు రాకాసి గెడ్డ వంతెన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. దీంతో దారి మధ్యలో పొడవునా కాలువలా మారి ప్రమాదకరంగా ఉంది. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం తప్పదన్నట్లు మారింది. వంతెన పనులు జరుగుతున్న చోట కూడా రహదారి బురదతో అధ్వానంగా తయారైంది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ డీఈఈ రవిబాబు తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పనికిరాని మొక్కలు తొలగించరూ..

ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరులో ప్రధాన వీధుల మధ్య ఇళ్లకు ఆనుకుంటూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. రాత్రి వేళల్లో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ కృష్ణ వద్ద ప్రస్తావించగా పనికిరాని మొక్కలు తొలగించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సుపరిపాలన అందిద్దాం

ఇచ్ఛాపురం పట్టణంలో కరపత్రాలు అందజేస్తున్న కూటమి నాయకులు

మొగిలిపాడులో కరపత్రాలు అందజేస్తున్న టీపీసీ ఛైర్మన్ బాబూరావు

పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, మందస, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరించుకుని సుపరిపాలన అందిద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. శనివారం సోంపేట మండలం ఇసకలపాలెం, కవిటి మండలం యలమంచిపుట్టుగ, మందస మండలం సువర్ణాపురం, నారాయణపురం, హంసరాలి పంచాయతీల గ్రామాలతోపాటు పలాస, ఇచ్ఛాపురం పురపాలికల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. జనసేన బాధ్యుడు దాసరి రాజు, గాలి కృష్ణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టరు దుర్యోధనరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం

సోంపేట, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు సూచించారు. శనివారం సోంపేట కోర్టుల ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్, న్యాయవిజ్ఞాన సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ వాటి ప్రాధాన్యం గురించి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, జూనియర్ సివిల్‌జడ్జి కె.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రెండు బెంచ్‌ల ద్వారా లోక్‌అదాలత్ కేసులను విచారణ చేపట్టారు. ఇందులో 139 కేసులు పరిష్కారమయ్యాయి. అడ్వకేట్ సభ్యులుగా విజయ్‌కుమార్, జోగారావు వ్యవహరించారు. న్యాయవిజ్ఞాన సదస్సులో బార్ అధ్యక్షుడు జి.ఎస్.ఎస్.శైలేంద్ర పాల్గొన్నారు. ❖ లోక్‌అదాలత్‌లో రాజీ అయితే ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో పలు కేసులను రాజీ చేశారు. ఏపీపీ రమేష్ పాల్గొన్నారు. ❖ పెండింగ్ కేసులు పరిష్కారానికి లోక్‌అదాలత్ మంచి మార్గమని ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ పేర్కొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. 139 కేసులు పరిష్కారమయ్యాయి. ఎస్‌టీసీ కేసులు ద్వారా రూ. 11,350, మనోవర్తి కేసులో రూ. 5.20లక్షలు అపరాధ రుసుంగా విధించారు. సీఐ చిన్నమనాయుడు, ఎస్సైలు శ్రీనివాసరావు, ముకుందరావు, అడ్వకేట్ సభ్యులు భారతీదివ్య, న్యాయవాదులు నాగరాజు, రమణయ్యరెడ్డి, రాంబాబు, వేణు, భగవాన్, రంగారావు, కామేష్ పాల్గొన్నారు.

సోంపేటలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

ఇచ్ఛాపురంలో...

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఛార్జీలు తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపుతుందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉండేటప్పుడు స్మార్ట్ మీటర్లపై తెదేపా వ్యతిరేకించి అధికారంలోకి వచ్చాక అమలు చేస్తుండటం సరికాదన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరావు, వాసు, కృష్ణ, జయరాం పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

రైతు సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తుందని తహసీల్దార్ ఎన్.వెంకటరావు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ పోర్టల్‌పై వీఏఏలు, వీఆర్వోలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూమి వివరాలు, ఆధారంగా సీసీఆర్‌సీ కార్డుల జారీపై గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. దీని ద్వారా భూమి సాగు చేస్తున్న రైతులకు పూర్తి హక్కులను కల్పిస్తూ, అవరమైన పత్రాలు సిద్ధం చేయటంపై స్పష్టత కల్పించారు. మండల వ్యవసాయాధికారి అజయ్‌కుమార్, భార్గవి పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ఏవో రాణి అన్నారు. కల్యాణి పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న వరుణ్ జన్మదినం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి జన్మదినానికి వృథాగా డబ్బులు ఖర్చు చేయకుండా సామాజిక కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.– న్యూస్‌టుడే, కవిటి

అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అశోక్

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట అగ్నిమాపకకేంద్రం భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ శనివారం శంకుస్థాపన చేశారు. అగ్నిమాపక, విపత్తుల శాఖ సిబ్బంది ఆరు దశాబ్దాలుగా రేకుల షెడ్డులో విధులు నిర్వహించగా ఇన్నాళ్లకు అన్ని వసతులతో పక్కా భవనం సమకూరడం ఆనందంగా ఉందని అశోక్ తెలిపారు. భవన నిర్మాణానికి రూ.1.25 కోట్లు మంజూరయ్యాయని, తర్వగా పూర్తి చేసి అప్పగించేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక అధికారి మోహన్‌రావు, ఏడీఎఫ్‌వో కె.శ్రీనుబాబు, అగ్నిమాపకాధికారులు సూర్యారావు, ప్రశాంత్ కుమార్, ఎక్సైజ్ సీఐ జి.వి.రమణ, డీఈఈ టి.కోదండరావు, ఏఈఈ జి.తరుణ్ జనసేన బాధ్యుడు దాసరి రాజు, నాయకులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

వజ్రపుకొత్తూరు: లహరిబంద చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి దుర్గారావు, వంశీకృష్ణ కోరారు. గుల్లలపాడు రెవెన్యూలోని లహరిబంద చెరువు ఆక్రమణ ప్రదేశాలను శనివారం స్థానిక రైతులతో కలిసి పార్టీ నాయకులు పరిశీలించారు.

నాలుగు వాహనాలు స్వాధీనం.. సోంపేట: బెంకిలిలో శనివారం సోంపేట పోలీసులు నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో ఆధారాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై లోవరాజు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

రహదారులకు మోక్షం..

కంచిలి గ్రామీణం: మండలంలోని పలు రహదారులకు మోక్షం కలిగింది. ఎంఎస్ పల్లి ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి రంగమటియా వయా దాళేశ్వరం వెళ్లే దారిని రూ.2.5 కోట్లతో బీటీ రోడ్డుగా నిర్మించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు పంచాయతీరాజ్ శాఖ జేఈ ప్రవీణ్ శనివారం తెలిపారు. దీంతోపాటు మకరాంపురం ఆర్‌అండ్‌బీ మార్గం నుంచి జన్నిపుట్టుగ వయా కొరికానపుట్టుగ వెళ్లే దారిని రూ.2.17 కోట్లతో బీటీ రోడ్డుగా నిర్మించడానికి అనుమతులొచ్చాయని ఆయన పేర్కొన్నారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

పలాస, న్యూస్‌టుడే: మాంసం విక్రయించే దుకాణదారులంతా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ ఎన్.రామారావు కోరారు. పురపాలక కార్యాలయంలో మాంసం దుకాణదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. డీపీవో రవికుమార్, శానిటేషన్ ఇన్‌ఛార్జులు ఉదయ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆర్థికంగా ఆదుకున్నారు..

వజ్రపుకొత్తూరు గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో కుడికాలు పోగొట్టుకొని ఉపాధి కోల్పోయిన పూడిజగన్నాథపురానికి చెందిన దుమ్మ ఏకాంబరానికి స్థానిక హ్యాండ్స్ టుగెదర్ ట్రస్ట్ సభ్యులు రూ. 25,700 అందించారు. ❖ తిప్పనపుట్టుగకు చెందిన మజ్జి పురుషోత్తం కుమారుడు హైడ్రోసేఫెలిస్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండటంతో కుసుంపురానికి చెందిన మాతృమూర్తి యువజన సేవా సంఘం సభ్యులు రూ.7 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

15 కిలోల గంజాయి స్వాధీనం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయంలో 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై ఎస్.కె.షరీఫ్ శనివారం పేర్కొన్నారు. ఒడిశాకు చెందిన ఇద్దరు బాలురు గంజాయిని తీసుకొని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ద్వారా సోలాపూర్ వెళ్లేందుకు ప్లాట్‌ఫాంపై రాగా పోలీసులు అనుమానంతో తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు.

అవీ..ఇవీ..అన్నీ

అనంతరం వారిని విశాఖపట్నం బాలల సంరక్షణ కేంద్రానికి తరలించామని ఎస్సై పేర్కొన్నారు. .

సమావేశాన్ని విజయవంతం చేయండి

కవిటి గ్రామీణం: కవిటి అగ్నికుల క్షత్రియ భవనంలో ఆదివారం జరగబోయే వైకాపా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం విడుదల చేసిన పత్రికలో కోరారు.

పాడిరైతులకు అండ

వజ్రపుకొత్తూరు గ్రామీణం, కవిటి గ్రామీణం: పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు అన్నారు. గోవిందపురం పశువైద్య కేంద్రంలో శనివారం రాయితీపై వచ్చిన పశుదాణాను రైతులకు అందించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన చూసి వైకాపా శ్రేణుల్లో గుబులు మొదలైందని తెదేపా మండలాధ్యక్షుడు కృష్ణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడారు.

జూదరుల అరెస్టు

కాశీబుగ్గ: కంబిరిగాం సమీప తోటల్లో జూదమాడుతున్న ఐదుగురిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. వారి నుంచి రూ.7,600 నగదు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

మౌలిక వసతులు శూన్యం..

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

కంచిలి మండలం అంపురం పంచాయతీలో పలు సమస్యలు తాండవిస్తున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇందిరమ్మ కాలనీలో సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం 42 ఇల్లు మంజూరవ్వగా సౌకర్యాలు లేకపోవడంతో ఇప్పటివరకు ఆరుగురు లబ్ధిదారులే గృహాలు నిర్మించుకున్నారు. ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉండే ఈ గృహాలకు విద్యుత్తు స్తంభాలు, మురుగు కాలువలు, రహదారులు, జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఏర్పాటుచేసిన కుళాయి కనెక్షన్లు ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు.

❖ సచివాలయం, రైతుసేవా కేంద్రం, ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు పునాది దశలోనే మిగిలిపోయాయి. దీంతో ఇరుకు గదుల్లోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయం, పాల సేకరణ కేంద్రం పనులు మొదలు పెట్టలేదు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి కుళాయి ద్వారా నీరు సక్రమంగా అందడంలేదు. పంచాయతీ పరిధిలోని పద్మతుల, ఎన్‌ఎం పురం, కొత్తఅంపురం అనుబంధ గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి పనులు పూర్తికాలేదు. గత ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీలో 57 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 29 మంది లబ్ధిదారులే పనులు పూర్తిచేసుకున్నారు. మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ కాలనీలోనూ మౌలిక వసతులు అంతంతమాత్రమే. ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు సరైన నిర్వహణ లేకపోవడంతో అధిక వర్షాల సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు.

అంపురంలో మౌలిక వసతులు లేని ఇందిరమ్మ కాలనీ

❖ పంచాయతీలో ఇందిరమ్మ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. నిలిచిన అభివృద్ధి పనులు పూర్తిచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తాం. – వై.రాజేష్, పంచాయతీ కార్యదర్శి

పంచాయతీ: అంపురం అనుబంధ గ్రామాలు: 4 గృహాలు: 768 జనాభా: 2,700

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలంలో దేవుపురం కూడలి నుంచి పాలవలసపేట మీదుగా తురకలకోట కూడలి వరకు మట్టి రహదారి అధ్వానంగా మారింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించాలి. - **చిన్నారావు, దేవుపురం**

★ ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే బీటీ రహదారి నిర్మించి, ఇబ్బందులు తీరుస్తాం.

- **మోహన్, ఏఈ, పీఐయూ శాఖ, నందిగాం**

– న్యూస్‌టుడే, నందిగాం

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఐతం విద్యార్థులకు సేల్స్ ఫోర్స్ గ్లోబల్ సర్టిఫికెట్

టెక్కలి, న్యూస్‌టుడే: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎంసీఏ విద్యార్థులకు సేల్స్ ఫోర్స్ గ్లోబల్ సర్టిఫికెట్ లభించినట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. 61 మంది విద్యార్థులు సంస్థ రిసోర్స్‌పర్సన్ ఆర్.శివప్రసాద్ శిక్షణతో ప్రతిభ చూపినట్లు చెప్పారు. ప్రిన్సిపల్ ఎ.ఎస్.శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్ అభినందించారు.

విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ప్రజల చెంతకు అభివృద్ధి ఫలాలు

కత్తిరివానిపేటలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

బూరగాంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో..

ఏడాది కూటమి పాలనలో అభివృద్ధి ఫలాలు ప్రజల చెంతకు చేరాయని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని పలుచోట్ల నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని చెప్పారు. – న్యూస్‌టుడే బృందం

నియోజకవర్గ సమస్యలపై చర్చ

పాతపట్నం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన పి.వి.ఎన్.మాధవ్‌ను పాతపట్నం నియోజకవర్గం నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఆయన్ను సత్కరించి, నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు దుక్క శ్రీకాంత్‌రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవ్‌ను సత్కరిస్తున్న పాతపట్నం భాజపా నాయకులు

స్త్రీనిధి.. ఇక ఉండదు పక్కదారి

– జలుమూరు, న్యూస్‌టుడే

యాప్‌తో అక్రమాలకు చెక్

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కూటమి ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టకుండా ప్రత్యేక యాప్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది. సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలు అందించేవి. గతంలో ఇందుకు సంబంధించిన నగదును మహిళలు నేరుగా వీవోఏ పేరున ఉన్న ఖాతాలో జమ చేసేవారు. సభ్యులు నగదు చెల్లించినట్లు సమాచారం అందిస్తే సీఎఫ్ రసీదు అందించేవారు. మండలంలోని అన్ని సంఘాల సభ్యులు చెల్లించిన సొమ్ము సెర్ప్ ఖాతాకు జమ చేసేవారు. దీనంతటికీ కొంత సమయం పట్టేది. అనంతరం ఏ సంఘం నుంచి ఎంత రికవరీ చేశారో సంబంధిత అధికారులు అంతర్జాలంలో పొందుపరిచేవారు. ఈ క్రమంలో పలు చోట్ల నిధులు పక్కదారి పట్టేవి.

కొండపోలవలసలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం హేమసుందరరావు

నియోజకవర్గం వివరాలు

మండలం	పంచాయతీలు	సంఘాలు	సభ్యులు	రుణాల లక్ష్యం (రూ.కోట్లలో)
జలుమూరు	40	49	22,513	7
నరసన్నపేట	34	47	21,750	12
సారవకోట	35	41	14,025	5
పోలాకి	31	45	19,763	9

చరవాణిలో వివరాలు

అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం యాప్‌ను తీసుకొస్తుంది. సభ్యులు ఎంత రుణం తీసుకున్నారు, చెల్లింపులు, బకాయిలు వంటి పూర్తి వివరాలు చరవాణి ద్వారా తెలుసుకోవచ్చు. నరసన్నపేట నియోజకవర్గానికి సంబంధించి ఈ ఏడాది స్త్రీనిధి రుణాల లక్ష్యాలను ప్రభుత్వం ఇప్పటికే నిర్దేశించింది. వచ్చే మార్చి చివరి నాటికి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించింది.

నగదు రహిత లావాదేవీలకు చర్యలు

నగదు రహిత లావాదేవీలే లక్ష్యంగా ప్రభుత్వం స్త్రీనిధి యాప్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తుంది. దీంతో ఎటువంటి అక్రమాలకు తావు ఉండదు.

- **వాక సత్యనారాయణ, ఏజీఎం, స్త్రీనిధి, శ్రీకాకుళం**

మెట్టూరులో కలమట పర్యటన

కొత్తూరు మండలంలోని మెట్టూరు గ్రామంలో శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు కలమట వెంకటరమణ శనివారం పర్యటించారు. మెట్టూరు ఉపసర్పంచి మజ్జాడ చక్రపాణి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం స్థానిక తెదేపా కార్యకర్తలతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు బర్రి గోవిందరావు, గేదెల ధర్మారావు, సోమేశ్వరరావు, బర్రి రాజశేఖర్, కుంచాల దాస్ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

వంతెన.. నిర్వహణ ఇంతేనా..?

ఆంధ్రా- ఒడిశా ప్రధాన రహదారిలో మెళియాపుట్టి మహేంద్రతనయ వంతెనపై పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. నిర్వహణ లోపంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈ సాగర్ చెప్పారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఆలయం ఎదుట అధ్వానం

నరసన్నపేటలో పాతబస్టాండ్ శివాలయం ఎదుట వ్యర్థాలు పేరుకుపోవడంతో గుడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పందులు వాటిని చిందర వందర చేస్తుండటంతో దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సి వస్తుందని, పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను తరలించకుండా రోజుల తరబడి వదిలేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. సమస్యను పంచాయతీ ఈవో దృష్టికి వద్ద ప్రస్తావించగా.. పారిశుద్ధ్య చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

మురుగు మధ్యే జీవనం

ఎల్ఎన్‌పేటలోని రోటరీనగర్ పాఠశాలకు ఎదురుగా ఉన్న వారు మురుగుతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో రోడ్డుపై నిల్వ ఉంటోంది. దీంతో వేరే దారి లేక దాని మీద నుంచే రాకపోకలు చేస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు రోగాల పాలవుతున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

వెలగని వీధి దీపం

సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురంలో పెద్ద, ఆంజనేయ వీధుల్లో పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళ రాకపోకలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. కొండ ప్రాంతం కావడంతో తరచూ ఎలుగు బంట్లు గ్రామంలోకి వస్తున్నాయని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దీపాలకు మరమ్మతులు చేయించి ఇబ్బందులు తీరుస్తామన్నారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

కమ్మేసినా.. కనువిప్పు కలగదా

కోటబొమ్మాళి- నరసన్నపేట మార్గంలో కొత్తపేట, జర్జంగి మధ్య విద్యుత్తు స్తంభాలు, తీగలకు పనికిరాని మొక్కలు దట్టంగా అల్లుకున్నాయి. ఇది మరికొంత కాలం ఇలాగే కొనసాగితే పరిస్థితి లేదని ఆ మార్గంలో రాకపోకలు చేసే వారు చెబుతున్నారు. వర్షాకాలం కావడంతో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని, వాటిని తొలగించాలని కోరుతున్నారు. సమస్యను తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఏఈ కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందికి తెలియజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వంశధార ఎడమ కాలువకు గండి

హిరమండలం, న్యూస్‌టుడే: వంశధార ఎడమ ప్రధాన కాలువకు అంబావల్లి, రెల్లివలస గ్రామాల సమీపంలో గండి పడింది. దీంతో కాలువలోని నీరు వెద పొలాలు, నారు మడుల్లోకి వెళ్లింది. దాదాపు వంద ఎకరాల్లో నీరు చేరిందని రైతులు చెబుతున్నారు. అంబావల్లి నీటి సంఘం అధ్యక్షుడు చెట్టు శ్రీనివాసరావు, సభ్యుల సమాచారం మేరకు నరసన్నపేట వంశధార డివిజన్ కార్యాలయం ఇన్‌ఛార్జి ఈఈ సీతారామనాయుడు, డీఈఈ సరస్వతి, ఏఈఈలు గండి పడిన ప్రాంతానికి హుటాహుటిన చేరుకున్నారు. ముందుగా ఎడమ కాలువ గేట్లు మూసేసి ప్రవాహం నిలిపేశారు. పొక్లెయిన్‌తో గండి పడిన ప్రాంతాన్ని పూడ్చారు. పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గండి పూడ్చివేత పనులు చేయిస్తున్న ఇంజినీర్లు, అంబావల్లి నీటి సంఘం సభ్యులు

ఆధార్ లేక.. బడికి రాలేక

హిరమండలం, న్యూస్‌టుడే: లోకొండ పంచాయతీ పరిధిలోని ఓ క్వారీ వద్ద నివాసముంటున్న కుటుంబాలకు చెందిన ఐదుగురు పిల్లలను ఉపాధ్యాయుడు ఎ.సురేష్ గుర్తించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. తాము పార్వతీపురం మన్యం జిల్లా, ఒడిశా సరిహద్దు గ్రామానికి చెందిన వారిమని, పిల్లలకు ఆధార్ కార్డులు లేక పోవడంతో పాఠశాలకు పంపించడం లేదని తెలియజేశారు. ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో జూన్ 20 నుంచి దినేష్, మహేంద్రా, హైమావతి, ప్రదీప్, పరిమళ పాఠశాలకు వస్తున్నారు. దీనిపై ఎంఈవో కె.రాంబాబు శనివారం మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులతో మాట్లాడి, పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

క్వారీ వద్ద నివసిస్తున్న కుటుంబాలకు చెందిన పిల్లలతో ఉపాధ్యాయుడు సురేష్

వైద్య శిబిరానికి స్పందన

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం శ్రీకాకుళం సాయి డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రిన్సిపల్ పి.లత ప్రారంభించారు. దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యురాలు ప్రత్యూష, అధ్యాపకులు పాల్గొన్నారు.

నల్లనయ్యకు నీరాజనం

ఎల్ఎన్‌పేట: కల్కి అవతారంలో స్వామి వారు

తొమ్మిది రోజుల పాటు వైభవంగా జరిగిన జగన్నాథుని రథయాత్ర మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా మారు రథయాత్ర ఘనంగా నిర్వహించారు. గుండిచా మందిరం నుంచి ఆలయానికి రథంపై ఊరేగిస్తూ బలభద్ర, సుభద్ర సమేత నల్లనయ్యను తీసుకెళ్లారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. – న్యూస్‌టుడే బృందం

జలుమూరు: రథయాత్రలో హారతిస్తున్న అర్చకుడు

రాజీయే రాజమార్గం

టెక్కలిలో సీనియర్ సివిల్ జడ్జి నిర్మల నేతృత్వంలో..

కొత్తూరులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి రాణి

కొత్తూరు, నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాజీయే కేసుల పరిష్కారానికి రాజమార్గమని కొత్తూరు కోర్టు జడ్జి కందికట్ల రాణి పేర్కొన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 240 కేసులు రాజీ చేసినట్లు సిబ్బంది తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పారావు, సుధాకర్ పాల్గొన్నారు. ★ నరసన్నపేటలో జడ్జి వాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, 155 కేసులు పరిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ కొండలరావు ఉన్నారు. ★ టెక్కలిలో 66 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మళ నేతృత్వంలో లోక్ అదాలత్ జరిగింది. ★ కోటబొమ్మాళిలో 152, పాతపట్నంలో 169 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది పేర్కొన్నారు. ఆయా చోట్ల జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు లబినేని శ్రీనివాసులు ఉన్నారు.

నరసన్నపేటలో జడ్జి వాణి ఆధ్వర్యంలో..

కోటబొమ్మాళి: రాజీ కేసులు పరిశీలిస్తున్న జడ్జి రోషిణి

నిధుల దుర్వినియోగంపై విచారణ

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పనులకు హాజరుకాని వారి పేర్లు నమోదు చేసి క్షేత్ర సహాయకుడు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఫిర్యాదులు అందడంతో ఏపీడీ లోకేశ్ శనివారం ఉర్లాంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుడితో పాటు ఫిర్యాదుదారులు, వేతనదారులతో విడివిడిగా మాట్లాడారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఏపీవో యుగంధర్, సర్పంచి పోలాకి నరసింహమూర్తి పాల్గొన్నారు.

పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

నరసన్నపేట, న్యూస్‌టుడే: పేదరికం లేని రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక ర.భ.శాఖ అతిథి గృహంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. బగ్గు అర్చన, ఎన్.పద్మావతి, ఎంపీడీవోలు వెంకటేశ్వరప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు.

8న విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక

టెక్కలి, న్యూస్‌టుడే: ఈ నెల 8న విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి.శంకరరావు తెలిపారు. స్థానిక ఎస్ కన్వెన్షన్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందన్నారు.

పాఠశాలల పరిశీలన

సారవకోట, న్యూస్‌టుడే: ఈనెల 10న జరగనున్న మెగా తల్లిదండ్రుల సమావేశం విజయవంతం చేయాలని ఎంఈవో వెంకటరమణ సూచించారు. సవరబొంతు గిరిజన బాలికల ఆశ్రమ, సారవకోట ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలను శనివారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

ఉపాధ్యాయులకు సన్మానం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: బోరుభద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై ప్రధానోపాధ్యాయుడు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, బాడాన రాజు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, పి.తిరుపతిరావు వెళ్తున్నారు. ఈమేరకు శనివారం వారిని సన్మానించారు. ప్రస్తుత హెచ్ఎం ఎస్.రవికుమార్ పాల్గొన్నారు.

నందిగాంలో 'పొలం పిలుస్తోంది'

నందిగాం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ జగన్మోహన్‌రావు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయ- 1 పరిధిలో వ్యవసాయాధికారి శ్రీకాంత్ వర్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

గోవిందా.. హరి గోవిందా

కోటబొమ్మాళి మండలం గుంజిలోవ గ్రామంలోని వైభవ వెంకటేశ్వరుడిని శనివారం ఫలాలతో అలంకరించారు. పరిసర ప్రాంతాల భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పురోహితులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

10న పాతపట్నంలో వైకాపా విస్తృతస్థాయి సమావేశం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నంలో ఈ నెల 10వ తేదీన నియోజకవర్గ స్థాయి వైకాపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు గుర్తు చేసే విధంగా ఈ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాతపట్నంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న వైకాపా నాయకులు

చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

– న్యూస్‌టుడే, పాతపట్నం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించేందుకు అవసరమైన పరీక్షలు, మందులు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న బడులకు ఆరోగ్య సిబ్బంది వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. గత పది రోజుల నుంచి జరుగుతున్న ఈ పరిశీలన కార్యక్రమం ఈ నెల 8వ తేదీతో పూర్తవుతుంది. ఇందుకు సంబంధించిన వివరాలను నెల 10వ తేదీన జరిగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో వెల్లడించనున్నారు. అవసరమైన వారికి పరీక్షలు, మందులు ఇచ్చేందుకు చర్యలు చేపడతారు.

పాతపట్నం: విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

సమస్యల గుర్తింపు

చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో వారి యొక్క సమస్యలను గుర్తించి, ఆయా వివరాలను ఆరోగ్య కార్డుల్లో నమోదు చేస్తారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విధానం అరకొరగా అమలు జరిగేది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. వైద్య సిబ్బంది చిన్నారుల బరువు, ఎత్తు, రక్తహీనత, అలసటతో పాటు ఇతర సమస్యలపై తగిన సూచనలు చేస్తారు. కేజీబీవీలతో పాటు ఇతర బాలికల పాఠశాలల్లో అమ్మాయిల సమస్యలను గుర్తిస్తున్నారు. వైద్యుల సూచనలు మేరకు అవసరమైన మందులు అందిస్తున్నారు. స్థానికంగా కొన్ని వైద్య సేవలు అందుబాటులో లేకుంటే జిల్లా కేంద్రంలో గల డైస్ కేంద్రానికి పంపిస్తారు.

వివరాలు తెలియజేసే కార్డులు

పాతపట్నం నియోజకవర్గం వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పాతపట్నం	85	5,690
కొత్తూరు	89	6,500
ఎల్.ఎన్.పేట	46	2,760
హిరమండలం	52	2,955
మెళియాపుట్టి	108	5,347

ప్రతి పాఠశాలలో పరీక్షలు: విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సంబంధిత కార్డులో వివరాలు నమోదుచేసి, అవసరమైన సూచనలు చేస్తున్నాం.

- **డి.శివ, వైద్యులు, గంగువాడ పీహెచ్‌సీ**

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నరసన్నపేటలో ధర్నా చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అధికారంలోకి రాక ముందు కూటమి నాయకులు విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. నేడు పేదలపై విద్యుత్తు భారం వేస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు మధుసూదనరావు, భాస్కరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

నరసన్నపేటలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

హిరమండలం, న్యూస్‌టుడే: నిర్వాసితుల కాలనీలో సమస్యలు పరిష్కరించాలని పెద్దసంకిలికి చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కోరాయి. శనివారం జగన్నాథపురంలో ఎమ్మెల్యే గోవిందరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పెద్దసంకిలి గ్రామానికి చెందిన వంశధార నిర్వాసితులు కొంతమంది మాట్లాడుతూ.. జిరాయితీ భూములు కొనుగోలు చేసి కాలనీ ఏర్పాటు చేసుకున్నామని, గృహాలు మంజూరు చేయాలని కోరారు. సీసీ రహదారులు, కాలువలు నిర్మించాలన్నారు. విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో కర్రల సాయంతో తీగలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కొంతమందికి తల్లికి వందనం సొమ్ము జమ కాలేదని వాపోయారు.

TO-LET Commercial

టెక్కలి to నౌపడ RS రోడ్‌లో గోపినాథపురం మెయిన్‌రోడ్, విశ్వజ్యోతి జూనియర్ కాలేజ్ ఎదురుగా 44 x 22 సైజ్ గల గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లు గల బిల్డింగ్ (బ్యాంక్‌లకు, ఆఫీస్‌లకు, షాపులకు మొ॥ కమర్షియల్‌కు అనుకూలం) అద్దెకు కలదు.

సంప్ర॥ 98669 65762

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

వైభవంగా మారు రథయాత్ర

బూర్జలో జగన్నాథుడి మారు యాత్రలో భక్తజనం

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో పలుచోట్ల గుండిచా మందిరంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన వేడుకలు శనివారం మారు రథయాత్రతో ముగిశాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ జై జగన్నాథ్ అని నినాదాలు చేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం, బూర్జ, లావేరు

తెరపై ఈనాడు

● కిన్నెర : 3బీహెచ్‌కే ● కీర్తన: జురాసిక్ వరల్డ్ రీబర్త్(మ్యాట్నీ, సెకండ్ షో), సోలో బోయ్(మార్నింగ్ షో, ఫస్ట్ షో) ● కీర్తిక : షో టైం ● మారుతి : మార్గాన్ ● ఎస్‌వీసీ (రామ లక్ష్మణ): కుబేరా ● సన్‌మూక్స్: తమ్ముడు ● సూర్యమహల్: కన్నప్ప ● సరస్వతి: జురాసిక్ వరల్డ్ రీబర్త్ - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

విట్‌నెస్ అధికారి అవసరమా?

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మెగా పేరెంట్ టీచర్ మీటింగ్(పీటీఎం)లో విట్‌నెస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి శనివారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. ఈ నెల 10న జరిగే సమావేశంలో విద్యార్థులు పాఠశాలలోని మౌలిక వసతుల గురించి మాట్లాడేందుకు 17 రకాల కమిటీలు, ఇంత తతంగం అవసరమా అని ప్రశ్నించారు. చిత్రాలకు ప్రాధాన్యమిస్తూ పీటీఎంను డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం తగదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తంగి మురళీమోహనరావు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

సీఎన్‌జీతో పర్యావరణానికి మేలు

సీఎన్‌జీ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కంప్రెస్ట్ న్యాచురల్ గ్యాస్(సీఎన్‌జీ) వినియోగంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరం 80 అడుగుల రహదారిలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎన్‌జీ బ్లాక్‌ను శనివారం ప్రారంభించారు. సీఎన్‌జీ గ్యాస్ కిలో రూ.91కే లభిస్తుందని, గ్యాస్ ఫిల్లింగ్‌కు ముందు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే సుపరిపాలన

రణస్థలం: మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎంపీ కలిశెట్టి, నాయకులు

శ్రీకాకుళం గ్రామీణం: వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

రణస్థలం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం రణస్థలం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రాజధాని నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులతో అనేక రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లంక శ్యామ్, సర్పంచులు సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి భానోజీ, కూటమి నాయకులు, ● ఇచ్చిన హామీల్లో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం గ్రామీణ మండలంలోని కిష్టప్పపేట, మామిడివలస, మునసబుపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు.

పోషక వనం.. ఆరోగ్యకరం!

అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో కూరగాయల పంటలు

న్యూస్‌టుడే, జి.సిగడాం, పొందూరు

ఎచ్చెర్ల కేంద్రంలో సాగవుతున్న పంటలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యంపై దృష్టి సాధిస్తున్నా ఐసీడీఎస్ అధికారులు మరో అడుగు ముందుకు వేసి కేంద్రాల వద్ద పోషక వనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. తొలివిడతలో సొంత భవనాలున్న కేంద్రాలను ఎంపిక చేసి వనాలను పెంచుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో తాజాగా కూరగాయాల పెంపకం ప్రారంభించారు. రక్తహీనత, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు పోషక వనాలు ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు.

ఎచ్చెర్ల, రణస్థలం ఐసీడీఎస్‌ల పరిధిలో..

నియోజకవర్గంలో ఎచ్చెర్ల, రణస్థలం ఐసీడీఎస్‌ల పరిధిలో 210 అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవనాల్లో నడుస్తున్నాయి. తొలి దశలో గతేడాది డిసెంబరులో కిచెన్ గార్డెన్ల పేరుతో పోషణ్ వాటిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్టు పరిధిలో జి.సిగడాంలో గొబ్బూరు, ఎచ్చెర్లలో ఎచ్చెర్ల, ఎం.రుప్పపేట, లావేరులో లావేరు-3, గోవిందపురం, బొంతుపేట, రణస్థలంలో 14 కేంద్రాలకు ఎంపిక చేసి అక్కడే ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయాలు పెంచుతున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గం వివరాలు

మండలం	కేంద్రాలు	ఎంపికైనవి
జి.సిగడాం	73	1
ఎచ్చెర్ల	106	2
లావేరు	108	3
రణస్థలం	126	14

నిర్వహణకు రూ.10 వేలు

ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక వనాలకు రూ.10 వేలు అందిస్తున్నారు. ఈ నగదుతో విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు ఇతర ఖర్చులతో ఆకు కూరలు, కూరగాయాలు పండాల్సి ఉంది. మునగ, కరివేపాకు, మెంతి, పాలకూర, తోటకూర వంటి పంటలను పండిస్తూ పిల్లలకు చక్కటి పౌష్టికాహారం అందిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

పోషక వనాల ఏర్పాటుతో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నాం. కేంద్రాల పరిధిలో కూరగాయలు పెంచి, పోషక విలువలపై అవగాహన కల్పిస్తున్నాం. – పాపినాయుడు, రూపలత, ఐసీడీఎస్ సీడీపీవోలు ఎచ్చెర్ల, రణస్థలం

చట్టాలు, పథకాలపై సమగ్ర అవగాహన ఉండాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు చట్టాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సంస్థల విధులు, నిధులు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా సూచించారు. శ్రీకాకుళం నగరంలోని పంచాయతీరాజ్ వనరుల కేంద్రంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు 'మార్పు ద్వారా విజేతలు - మహిళా సాధికారతతో స్వపరిపాలన సాధ్యం' అనే అంశంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో డి.సత్యనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.గోపీబాల తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా

పనికిరాని మొక్కలు తొలగించరూ

సరుబుజ్జిలి మండలంలోని బప్పడాం వద్ద వంశధార కుడి ప్రధాన కాలువ గట్టుపై పనికిరాని మొక్కలు పేరుకు పోయాయి. దీంతో విషసర్పాల భయం ఎక్కువగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మొక్కలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని వంశధార జేఈ వెంకటరమణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

అసంపూర్తిగా వదిలేశారు

పొందూరు మండలం గోకర్ణపల్లి పంచాయతీ బీసీ కాలనీలో గత తెదేపా హయాంలో సీసీ రోడ్డు సగం నిర్మించి వదిలేశారు. మిగతా ప్రాంతం వర్షాకాలంలో బురదమయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో మన్మథరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి మిగతా రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు/గ్రామీణం

కల్వర్టు శిథిలం..

సరుబుజ్జిలి మండలంలోని అలికాం-బత్తిలి రహదారిలో అమృతలింగానగరం వద్ద కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ రెండు పక్కల రక్షణ గోడలు పాడైపోయి పనికిరాని మొక్కలు పేరుకుపోయాయి. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ జేఈ అంజనేయనాయుడు వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

దుర్వాసన వ్యాపిస్తోంది..

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస పంచాయతీ గోవిందపురం వద్ద సీసీ రోడ్డు నిర్మించి కాలువ లను విస్మరించారు. దీంతో వర్షం పడితే నీరు నిల్వ ఉండిపోతోంది. దీంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని నివాసితులు, ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రాంతమంతా పల్లం కావడంతో నీరు చేరి దుర్వాసన వ్యాపిస్తోందని ఆందోళన చెందుతున్నారు. పరిశీలించి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఆ దారిలో వెళ్లలేం

శ్రీకాకుళం గ్రామీణ మండలం శిలగాం సింగువలస నుంచి లంకాం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కారణంగా వాటిలో నీరు చేరడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీటి కారణంగా పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ మహంతిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా వెంటనే మరమ్మతులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలోని జగన్నాథపురం రహదారిలో కొత్తకోట సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో నిర్మించిన గోదాంను శనివారం ప్రారంభించారు. అనంతరం పశువైద్యశాల వద్ద రైతులకు ప్రభుత్వం అందజేసిన పశువుల దాణా పంపిణీ చేశారు. డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర ఏపీటీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, జడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తెదేపా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వజ్జ బాబూరావు అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా మండల కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. మండలాధ్యక్షుడిగా అంబళ్ల రాంబాబును సభ్యులు ఎన్నుకున్నారు.

ఆత్మీయ వీడ్కోలు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని లక్కుపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వేరే చోటకు వెళ్లిన ఉపాధ్యాయులు జి.వి రాజేశ్వరరావు, యు.ఉషారాణిలను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ కె.దీప, ప్రధానోపాధ్యాయుడు జె.కాశీవిశ్వేరరావు, తెదేపా నాయకుడు ఎస్.రామకృష్ణ, పాఠశాల ఛైర్మన్ ఎం.గోవిందరావు, సహోపాధ్యాయిని వెంకటలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు బొడ్డేపల్లి రమేష్‌కుమార్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు వైకాపా కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

రూ.49 లక్షలతో సాగునీటి కాలువలకు మరమ్మతులు

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలంలోని అదపాక, బుడుమూరు పెద్దగెడ్డకు సమీపంలో ఉన్న చెరువులకు వెళ్లే సాగునీటి కాలువలకు మరమ్మతులు పనులు చేపడుతున్నారు. జలవనరులుశాఖ ఆధ్వర్యంలో డీఎంఎఫ్ నిధులు రూ.49 లక్షలను పది పనులకు కేటాయించారు. ప్రస్తుతం ఆరు చోట్ల ఈ పనులు జరుగుతున్నట్లు జలవనరులశాఖ ఏఈఈ కె.దాలయ్య తెలిపారు.

చౌకబారు విమర్శలు మానుకోవాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని తెదేపా జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మొదవలస రమేష్ హితవు పలికారు. పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం రోడ్డులో ఉన్న గూడ్స్ షెడ్డును కోటబొమ్మాళికి తరలిస్తారని లేనిపోని మాటలు మాట్లాడి, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న వైకాపా నాయకుల కుట్రను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

సకాలంలో ఎరువులు అందించండి

జి.సిగడాం, న్యూస్‌టుడే: రైతులకు ఖరీఫ్ కాలానికి సంబంధించిన ఎరువులు, సాగునీరు సకాలంలో అందించాలని సర్పంచులు సాకేటి నాగరాజు, బుడారి లక్ష్మణరావు, వడిశ మహేశ్, విక్రం కోటి తదితరులు అధికారులను కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైస్ ఎంపీపీ టి.వెంకటరావు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

శ్రీ కోటదుర్గ ITI
ఉమెన్స్ కాలేజ్ రోడ్, శ్రీకాకుళం
✷ ఎలక్ట్రికల్ ✷ ఫిట్టర్
✷ డీజిల్ మెకానిక్ ✷ వెల్డర్
అడ్మిషన్లు జరుగుచున్నవి
సెలవు రోజుల్లో కూడా ITI తెరవబడును.
✆80748 46891, 73373 58699

వరల్డ్ బిర్యాని డే శుభాకాంక్షలు
Enjoy with JMR Food
టేస్టింగ్ సాల్ట్ రహిత మరియు కృత్రిమ రంగులు రహిత సురక్షితమైన ఆహార పదార్థాల తయారీ.
ఈ రోజు స్పెషల్ బిర్యానిలు
★మటన్ కీమా బిర్యాని ★మటన్ ఫ్రై బిర్యాని ★ రాజుగారి కోడి పులావ్
★చికెన్ తందూరి రోస్ట్ బిర్యాని ★చికెన్ 65 బిర్యాని ★పన్నీర్ బిర్యాని ★మష్రూమ్ బిర్యాని
★ సౌత్ ఇండియన్ వెజ్ మీల్స్ ★ ఇండియన్ ★ చైనీస్ ★ తందూరి ★ డిసెర్ట్స్
JMR RESTAURANT
టూ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా, శ్రీకాకుళం
✆ 83318 23334

పశువుల పట్టివేత

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని పైడిభీమవరం వద్ద లారీలో తరలిస్తున్న 15 పశువులను పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. శనివారం పైడిభీమవరం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పొందూరు: లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జి జ్యోత్స్న

లోక్‌అదాలత్‌తో న్యాయం

పొందూరు, పొందూరు గ్రామీణం, ఆమదాలవలస పట్టణం: లోక్‌అదాలత్‌తో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని పొందూరు, ఆమదాలవలస జూనియర్ కోర్టు సివిల్ జడ్జిలు బి.జ్యోత్స్న, జడ్జి బి.రమ్య అన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. పొందూరులో 303 ఆమదాలవలసలో 310 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.

ఆమదాలవలస: జడ్జి రమ్య సమక్షంలో లబ్ధిదారులకు నగదు అందిస్తున్న న్యాయవాది

శక్తి యాప్‌పై అవగాహన

సరుబుజ్జిలి: సామాజిక నేరాలు, స్వీయ రక్షణ, మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శక్తి యాప్ టీం పోలీసులు లక్ష్మణరావు, మోహనరావు, జనార్దనరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పైడి పద్మావతి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులకు నిరంతరం పోరాటం

పొందూరు: కార్మికుల హక్కులు కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం తప్పదని జిల్లా అధ్యక్షులు సీహెచ్.అమ్మన్నాయుడు అన్నారు. పొందూరులో సీఐటీయూ మండల సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న నిర్వహిస్తున్న అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వసతి గృహం పరిశీలన

గార(బందరువానిపేట): గార మండలం బందరువానిపేటలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని నరసన్నపేట క్లస్టర్ ఏబీసీడబ్ల్యూవో బాలముకుంద పరిశీలించారు. విద్యార్థుల హాజరు, పరిసరాలు, ఆహార పదార్థాల నాణ్యత, అందజేస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం: శ్రీకాకుళం నగరం బలగలోని బాలత్రిపుర కాలభైరవాలయంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు శనివారం మహాపూర్ణాహుతి పూజలతో ముగిశాయి. పీఠం వ్యవస్థాపకుడు గణేష్ స్వామి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో పరిసర కాలనీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

పక్కాగా సామాజిక తనిఖీలు

లావేరు: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2024-2025లో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు పక్కాగా నిర్వహిస్తున్నామని ఎస్‌ఆర్‌పీ బి.సూర్యనారాయణ తెలిపారు. లావేరు మండలం పెద్దలింగాలవలసలో రూ.69.87 లక్షలతో చేపట్టిన చెరువు, సీసీ రహదారులు తదితర పనులకు సంబంధించి తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

వృద్ధుడి నేత్రదానం

శ్రీకాకుళం నగరం: శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కాలనీకి చెందిన పడాల నారాయణరావు (84) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు, శ్రీకాంత్, శ్రీదేవి విషయాన్ని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు సమాచారం తెలియజేశారు. మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం సిబ్బంది వచ్చి నారాయణరావు కంటి నుంచి కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.ఎన్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి పంపారు. ఆయన మృతికి రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు, జగన్మోహనరావు సంతాపం తెలిపారు.

వాసుదేవాచారి...సినారె గజల్ గానలహరి

శ్రీకాకుళం సాంస్కృతికం: రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా బాపూజీకళా మందిరంలో ప్రసిద్ధ గజల్ గాయకుడు మంతెన వాసుదేవాచారి సినారె గజల్ గానలహరి జరిగింది. సుమారు గంటన్నరపాటు పలు గజళ్లను ఆలపించారు. ఈ సందర్భంగా ఆయనను సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పన్నాల నరసింహమూర్తి, రామచంద్రదేవ్ సత్కరించారు. అనంతరం పేద కళాకారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

రహదారులు లేక అవస్థ..!

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో 4, 5వ వార్డుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. అక్కివలస, పంతులుపేట, సొట్టవానిపేట, కాలనీ, పెద్దవీధి, ఎస్సీ కాలనీ, గేదెలవానిపేట తదితర ప్రాంతాల్లో నేటికీ కనీస సౌకర్యాలైన రహదారులు, తాగునీరు, కాలువలు, విద్యుత్తు దీపాలు లేక స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. సొట్టవానిపేట కాలనీలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల కోసం లేఅవుట్‌ను ఏర్పాటు చేసింది. సుమారు 30 ఏళ్లు కావొస్తున్నా కాలనీ అభివృద్ధి చెందలేదు.

అధ్వానం.. పారిశుద్ధ్యం..

విష సర్పాలకు ఆవాసాలుగా కాలనీలు

కొన్ని వీధులు నేటికీ మట్టి దారులు కావడంతో చిన్న పాటి వర్షానికి విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గుంతల్లో వర్షపు నీరు చేరడంతో బురదలో జారిపడుతున్నామని వాపోతున్నారు. వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండి, అపారిశుద్ధ్య పరిస్థితులు నెలకొంటున్నాయి. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో ప్రధాన కాలువలు అనుసంధానం కాకపోవడంతో ఊరు నుంచి వచ్చిన మురుగునీరు వీధుల్లో నిలిచిపోతుంది. దీంతో దోమల బెడదతో పాటు విష జ్వరాలు బారిన పడుతున్నారు.

వార్డులు: 4, 5
ఇళ్లు : 3,400
జనాభా: 6,000

దీపాలు వెలగవు.. రాత్రి సమయంలో చీకట్లోనే ఇంటికి చేరుతున్నారు. రహదారి చుట్టూ తోటలు, చెట్లు ఉండటంతో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. కొన్ని సార్లు శునకాల గుంపులు, విష సర్పాలు సంచరిస్తున్నాయని వాపోతున్నారు.

సొట్టవానిపేట కాలనీకి ప్రధాన రహదారిలో గుంతలు చూపుతున్న కాలనీవాసులు

సమస్యలు పరిష్కరిస్తాం..

అన్ని వార్డుల్లో కాలువలతో సీసీ రహదారులు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచాం. త్వరలో పనులు ప్రారంభించి తాగునీరు, విద్యుత్తు దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ చేపడతాం. - జాన్సన్ ఇన్‌ఛార్జి పుర కమిషనర్, ఆమదాలవలస

ఖజానాశాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా తవిటన్న

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా ఖజానాశాఖ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా అంకడాల తవిటన్న, కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నికయ్యారు. శ్రీకాకుళం నగరంలో శనివారం కార్యవర్గ ఎన్నిక జరిగింది. అందులో సంఘ ఉపాధ్యక్షుడిగా భీష్మాచార్యులు, కోశాధికారిగా ఆర్.ఎస్.పట్నాయక్‌లను ఎన్నుకున్నారు.

తానా సభల్లో నృత్య ప్రదర్శన..

శ్రీకాకుళం సాంస్కృతికం: ఉత్తర అమెరికాలో జరుగుతున్న తానా మహాసభల్లో జిల్లాకు చెందిన ప్రసిద్ధ నర్తకి స్వాతి సోమనాథ్ బృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను ప్రవాసాంధ్రులు అభినందించి.. సత్కరించినట్లు ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

కళాశాల భవనంలో అగ్ని ప్రమాదం

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం బొందిలీపురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల భవనంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో ప్యానల్ బోర్డు పూర్తిగా కాలి పోయింది. దాని నుంచే కళాశాలతో పాటు వసతి గృహ భవనానికి విద్యుత్తు సరఫరా అవుతోంది. ఐదు అంతస్తుల భవనంలో కింది భాగాన ఇలా జరగడంతో సిబ్బంది పరుగులు తీశారు. స్థానికులు ఇసుక తీసుకొచ్చి మంటలు చెలరేగకుండా నిరోధించారు. అగ్నిమాపక వాహనంతో వచ్చిన సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి వెనుదిరిగారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-(64217)
డోర్ నెం.14-3-15, సంపత్ విహార్ అపార్ట్‌మెంట్, క్రింది అంతస్తు, 80వ రోడ్, శ్రీకాకుళం-532001, ఇ-మెయిల్:sbi.64217@sbi.co.in

ముందస్తు (30 రోజులు) అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనల ప్రకారం జారీ చేయబడిన అమ్మకపు నోటీసు.

దిగువ వారికి,
1) శ్రీ అండవరపు సత్యనారాయణ, తండ్రి: రమణమూర్తి (లేటు), 2) శ్రీమతి అండవరపు రోహిణి, భర్త: ఎ.సత్యనారాయణ, డి.నెం.11-6-25/1, చంపాగల్లి వీధి, శ్రీకాకుళం-532 001. మరియు: డి.నెం.8-8-29, ఫ్లాట్.నెం.జి-3, గ్రౌండ్ ఫ్లోర్, కమలా నివాస్, చౌక్ వార్డు, శ్రీకాకుళం జిల్లా-533001.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్‌లోన్ సెంటర్, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి తేదీ.04.09.2024 న డిమాండ్ నోటీసును జారీచేసినారు. తేదీ.04.09.2024 నాటికి హౌసింగ్ లోన్ ఖాతా నెం.38560320384 బకాయి రూ.26,31,080/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల ఎనభై రూపాయలు మాత్రమే) మరియు SBI సురక్షా లోన్ నెం. 38702721763 బకాయి రూ.1,22,858/- (అక్షరాలా ఒక లక్ష ఇరవై రెండు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తేదీ.05.09.2024 నుండి వర్తింపు భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలు, మొదలైనవి (డిమాండ్ నోటీసు తేదీ నుండి మీరు ఏమైనా చెల్లింపులు చేసి ఉంటే అవి మినహాయించి), సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరడమైనది.

మీరు మొత్తం ఋణాలను 60 రోజుల నిర్ణీత వ్యవధిలో తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేదీ.04-11-2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును (తేదీ.10.11.2024న వార్తా పత్రికలలో (ఇంగ్లీషు - ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు తెలుగు - ఈనాడు) రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై డిమాండ్ చేసిన నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును. ప్రస్తుత బకాయిలు తేదీ.28.06.2025 నాటికి హౌసింగ్ లోన్ ఖాతా నెం.38560320384కు రూ.28,40,675.00 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై వేల ఆరు వందల డెబ్బై ఐదు మాత్రమే), SBI సురక్షా లోన్ నెం.38702721763కు రూ.1,32,578.00 (రూపాయలు ఒక లక్ష ముప్పై రెండు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) మరియు 29.06.2025 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ మరియు తదనంతరం ఖర్చులతో సహా.

బ్యాంకుకు తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం ఎస్ఆర్ఓ నందు తేదీ.24.07.2019న రిజిస్టర్ కాబడిన రిజిస్టర్ అమ్మకపు దస్తావేజు నెం.5388/2019, శ్రీ అండవరపు సత్యనారాయణ, తండ్రి: రమణ మూర్తి (లేటు) గారికి పేరున గలదు).

షెడ్యూల్-ఎ: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రీ, శ్రీకాకుళం టౌన్, చౌక్ వార్డు, టి.ఎస్.నెం.223లోని డి.నెం.8-8-29 తూర్పు వైపు హవల్దార్ గల్లీ అలాయాస్ కమలా నివాస్ రోడ్, ఆర్ఎస్ నెం.182/197, 900 చ॥అ॥ విస్తీర్ణంలోని (అన్ని కామన్ ఏరియాలతో భూమి విస్తీర్ణం 84.65 చ॥గ॥ (705.40 చ॥మీ॥)లలో ని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా 38 చ॥గ॥ల టూ వీలర్ పార్కింగ్‌తో) కమలా నివాస్ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫినిష్ట్ ఆర్‌సిసి ఫ్లాట్ నెం.జి-3నకు హద్దులు: తూర్పు: బాటం గోవిందరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం: అగ్రపు వెంకటన్న మరియు రామ్మూర్తి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: కమలా నివాస్ "ఎ" బ్లాక్ బిల్డింగ్ మరియు చర్చి బిల్డింగ్, పడమర: కమలా నివాస్ రోడ్డు.

షెడ్యూల్-బి: శ్రీకాకుళం మునిసిపాలిటీ, చౌక్ వార్డు, టి.ఎస్.నెం.223లోని తూర్పు వైపు హవల్దార్ గల్లీ అలాయాస్ కమలా నివాస్ రోడ్, ఆర్ఎస్ నెం.182/197, బిల్టప్ ఏరియా 900 చ॥అ॥ల (కామన్ ఏరియాతో కలుపుకుని) విస్తీర్ణంలోని 843.65 చ॥గ॥ (705.40 చ॥మీ॥ల) లోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా 38 చ॥గ॥ల టూ వీలర్ పార్కింగ్‌తో) కమలా నివాస్ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.జి-3నకు హద్దులు: తూర్పు: తంగుడు కామేశ్వరరావు గారి ఫ్లాట్ నెం.జి-1, దక్షిణం: కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.జి-4, ఉత్తరం: కామన్ కారిడార్, పడమర: బోయిన వీర వెంకట సత్యనారాయణ గారి ఫ్లాట్ నెం.జి-5.

తేది : 28.06.2025
ప్రదేశం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

పీఎంకే కొత్త కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు

ప్రకటించిన రామదాస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: దిండివనం సమీపం తైలాపురం తోటలో పీఎంకే వ్యవస్థాపకుడు, అధ్యక్షుడైన రామదాస్ నేతృత్వంలో పీఎంకే నిర్వాహకుల అత్యవసర సమావేశం శనివారం జరిగింది. ఇందులో పార్టీ గౌరవాధ్యక్షుడు జీకే మణి సహా అనేక మంది నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న కార్యనిర్వాహక కమిటీని రామదాస్ రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ మేరకు కమిటీలో జీకే మణి, మురళీ శంకర్, కరూర్ భాస్కర్, అరుళ్, పరంధామన్, శివప్రకాశం, ధీరన్, పుత అరుళ్‌మొళి తదితరులు ఉన్నారు. సమావేశం అనంతరం జీకే మణి విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీలో తనలాగే సభ్యులు, నిర్వాహకులు, కార్యకర్తలు గందరగోళంలో ఉన్నారని తెలిపారు. పార్టీకి పూర్వ వైభవం రావాలంటే రామదాసు, అన్బుమణి కలిసి చర్చలు జరపాలన్నదే అందరి అభిప్రాయమని పేర్కొన్నారు.

గిరిజనుల ఆర్థికవృద్ధికి ఈశా తోడ్పాటు

గిరిజనులతో సంభాషిస్తున్న కేంద్ర మంత్రి జుయెల్ ఓరం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు ఈశా యోగా కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయెల్ ఓరం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజన మహిళలను ఈశా పన్ను చెల్లింపుదారుల స్థాయికి ఎదిగేలా చేసిందని తెలిపారు. ఈశా మార్గదర్శకత్వాన 2018లో తానిక్కండి గిరిజన గ్రామానికి చెందిన మహిళలు ఒక్కొక్కరు కేవలం రూ.200 పెట్టుబడితో 'సెల్లమారి యమ్మన్ స్వయం సహాయక బృందం' స్థాపించారని అన్నారు. ఈ బృందం ద్వారా ఆదియోగి ప్రాంగణంలో చిన్న దుకాణం ప్రారంభించారని అది ఇప్పుడ రూ.కోటి కంటే ఎక్కువ టర్నోవర్‌తో ఎదిగిందని తెలిపారు. ఆ మహిళలు గర్వంగా పన్నులు చెల్లిస్తూ దేశాభివృద్ధి తోడ్పడుతున్నారని చెప్పారు. ఈశా సమీపంలోని గిరిజన గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఈశా యోగా కేంద్రంలో సూర్యగుండం, లింగభైరవి, ధ్యానలింగం, ఆది యోగి ప్రాంగణాల్లో దర్శనం చేసుకున్నారు. ఈశా హోమ్ స్కూల్, సద్గురు గురుకులం-ఈశా సంస్కృతి పాఠశాలలను కూడా సందర్శించారు.

మడ అడవుల సృష్టిలో రికార్డు

◆ ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: మడ అడవుల సృష్టిలో తమ ప్రభుత్వం రికార్డు సాధించిందని ముఖ్యమంత్రి స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... హరిత తమిళనాడు మిషన్ ద్వారా గత మూడేళ్లలో మాత్రం 16లక్షల మడ మొక్కలను నాటి 707 హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని తిరిగి పొందామన్నారు. ఒక్క తిరువారూర్ జిల్లాలోనే 1,350 హెక్టార్ల మేరకు కొత్తగా అడవులను సృష్టించి తమ ద్రావిడ మోడల్ ప్రభుత్వం రికార్డు సాధించిందని తెలిపారు.

ఖాదర్ మొహిదీన్‌కు 'తగైసాల్ తమిళర్' పురస్కారం

చెన్నై: ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జాతీయ అధ్యక్షుడు కెం.ఎం.ఖాదర్ మొహిదీన్‌కు 'తగైసాల్ తమిళర్' పురస్కారాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... సామాజిక మతసామరస్యం కోసం తనను అంకితం చేసుకుని సేవలందిస్తున్న తాత్వికవేత్త, వందలాది మంది పట్టభద్రులను తయారు చేసిన ప్రొఫెసర్ ఖాదర్ మొహిదీన్‌కు ఈ ఏడాది పురస్కారం ప్రకటించడం ద్వారా ద్రావిడ మోడల్ ప్రభుత్వం హర్షిస్తుందని తెలిపారు.

పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు బీసీ, ఎంబీసీ, మైనారిటీల సంక్షేమశాఖ కార్యదర్శి కలైఅరసి, ఎంబీసీ, డీనోటిఫైడ్ సంక్షేమశాఖ కమిషనరు సంపత్, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సీఈవో మహేశ్వరి, టీఎన్‌పీఎస్సీ ఎగ్జామ్ కంట్రోలర్ జాన్ లూయిస్, భౌగోళిక, గనులశాఖ సంచాలకులు శరవణవేల్‌రాజ్, ఆహార సరఫరా, వినియోగదారుల భద్రతశాఖ సంచాలకులు మోహన్, చెన్నై నదుల పునరుద్ధరణ ట్రస్టు కార్యదర్శి రాజేంద్రన్ రత్ను, ధర్మపురి కలెక్టరు కేథరిన్ శరణ్య తదితరులు బదిలీ అయ్యారు.

రాజకీయ ప్రత్యామ్నాయశక్తి!

ఆ దిశగా ఎదగాలని విజయ్ వ్యూహాత్మక అడుగులు

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికల విషయమై తమిళగ వెట్రి కళగం(టీవీకే)అధ్యక్షుడు విజయ్ స్పష్టమైన సంకేతాలు పంపారు. తన నాయకత్వంలోనే కూటమి ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనన్న విషయాన్ని ప్రకటించారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా నిరూపించుకోవడానికి విజయ్ ప్రయత్నిస్తున్నారని, ఆ దిశగానే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

అన్నాడీఎంకేకు ఎదురుదెబ్బ..

టీవీకేను కూటమిలోకి ఆహ్వానించడానికి అన్నాడీఎంకే-భాజపా తీవ్రంగా ప్రయత్నించాయి. డీఎంకే, భాజపాతో ఎన్నటికీ పొత్తు ఉండదని కుండ బద్దలు కొట్టడంతో అన్నాడీఎంకే-భాజపా కూటమి నేతల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అన్నాడీఎంకే గురించి విజయ్ ప్రస్తావించకున్నా ఆయన నాయకత్వంలోనే కూటమి ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనేనని ప్రత్యేక తీర్మానాలు చేయడం ద్వారా అన్నాడీఎంకేకూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న విజయ్‌ను ఎలాగైనా తమ కూటమిలోకి ఆహ్వానించి వచ్చే ఎన్నికల్లో అధికార పీఠాన్ని దక్కించుకోవాలనుకున్న ఈపీఎస్ కలలు కల్లలయ్యాయి.

ప్రజామద్దతు కూడగట్టుకునేలా..

డీఎంకే, అన్నాడీఎంకేలకు బలమైన పోటీ ఇవ్వాలంటే టీవీకేను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తించిన విజయ్ 2 కోట్ల మంది సభ్యత్వ నమోదు లక్ష్యంతో 2024 మార్చిలో యాప్ ద్వారా సభ్యత్వ నమోదును ప్రారంభించారు. దానిని మరింత విస్తరించేలా ఇంటికి కనీసం ఒకరిని టీవీకే సభ్యునిగా చేర్చాలనే లక్ష్యాన్ని పార్టీ శ్రేణులకు నిర్దేశించారు. ఎన్నికల్లోపు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలిసి తన పార్టీకి మద్దతు కూడగట్టేందుకు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగానే సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు. అలాగే రాష్ట్రంలో 10వేల గ్రామాల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేసేలా ప్రత్యేక సభలను నిర్వహించాలని శ్రేణులకు నిర్దేశించారు.

మూడో ఫ్రంట్..

డీఎంకే, అన్నాడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా మూడో ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన విజయ్ మాటల్లో స్పష్టమవుతోంది. కార్యవర్గ సమావేశంలో ప్రత్యేక తీర్మానాల ద్వారా భాజపా, అన్నాడీఎంకేలకు తలుపులు మూసివేసిన ఆయన, పీఎంకే, ఎన్టీకే, డీఎండీకేవంటి పార్టీలకు తలుపులు తెరిచారు. అధికారంలో భాగస్వామ్యం అనే తాయిలాన్ని ఇప్పటికే ప్రకటించడంతో తన నాయకత్వాన్ని అంగీకరించి డీఎంకే కూటమిలోని పలు పార్టీలు కూడా ముందుకు రావచ్చని ఆశిస్తున్నారు. బలమైన మూడో ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వచ్చే ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలను దీటుగా ఎదుర్కొని అధికార పీఠాన్ని అధిరోహించవచ్చని భావిస్తున్నారు.

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లపై గురి..

కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా గళం విప్పడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను రాబట్టాలని విజయ్ ప్రయత్నిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయకపోవడం, కొత్త ప్రాజెక్టులు ప్రకటించకపోవడం, నీట్‌కు మినహాయింపు కల్పించకపోవడం, త్రిభాషా విధానం తదితర అంశాలతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వంపై తమిళులు ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల్లో ఒకటైన అన్నాడీఎంకే జయలలిత మరణానంతరం భాజపా పంచన చేరడంతో రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించే కేంద్ర విధానాలు, వైఖరిపై ఆ పార్టీ మౌనం పాటిస్తోంది. వాస్తవానికి డీఎంకే బలంగా గళం విప్పి భాజపా వ్యతిరేక ఓట్లను తనవైపు తిప్పుకోవడంలో ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఇదే అస్త్రాన్ని విజయ్ చేతిలోకి తీసుకున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. అదే సమయంలో డీఎంకేపైనా ఆయన విమర్శలు గుప్పించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక ఓట్లనూ పొందడానికి ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు.

పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పొర్కొడి తదితరులు ◆ ఆర్మ్‌స్ట్రాంగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పొర్కొడి, కమలా గవాయ్

రాష్ట్రంలో కొత్త రాజకీయపార్టీ ఆవిర్భావం

◆ తమిళ్ మానిల బహుజన్ సమాజ్ పార్టీగా నామకరణం
◆ జెండా ఆవిష్కరించిన దివంగత ఆర్మ్‌స్ట్రాంగ్ సతీమణి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తమిళనాడులో మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు దివంగత అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ భార్య పొర్కొడి శనివారం తమిళ్ మానిల బహుజన్ సమాజ్ పార్టీని ప్రారంభించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్మ్‌స్ట్రాంగ్ గతేడాది జులై 5న తేదీ చెన్నైలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆయన మొదటి వర్ధంతిని 'నినైవేందల్ సంగమం'గా శనివారం ఆవడి సమీపం పోత్తూర్ గ్రామంలోని ఆయన సమాధి వద్ద జరిపారు. దక్షిణ భారత బుద్ధిస్ట్ హక్ అధ్యక్షుడు, ఆర్మ్‌స్ట్రాంగ్ సతీమణి అయిన పొర్కొడి నేతృత్వంలో జరిగిన శాంతియుత ర్యాలీ పోత్తూర్ గ్రామంలోని వల్లలార్ ఆలయం నుంచి ఆర్మ్‌స్ట్రాంగ్ సమాధి వరకు కొనసాగింది. ర్యాలీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ గవాయ్ తల్లి కమలా గవాయ్, బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొల్పిన ఆర్మ్‌స్ట్రాంగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పొర్కొడి తమిళ్ మానిల బహుజన్ సమాజ్ పార్టీని ప్రారంభించి పతాకం ఎగురవేశారు. అనంతరం 'నినైవేందల్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. తర్వాత భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్, పీఎంకే నేత అన్బుమణి రామదాస్, పురట్చి భారతం ఎమ్మెల్యే జగన్‌మూర్తి, బీఎస్పీకి చెందిన మైకేల్ దాస్, బహుజన్ ప్రేమ్, వెంకట్, బాక్సర్ తిరు, పలువురు ఆర్మ్‌స్ట్రాంగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

15 నుంచి ఉంగళుడన్ స్టాలిన్ ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: 'ఉంగళుడన్ స్టాలిన్' పథకాన్ని 15వ తేదీ ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సేవలు, పథకాలను వారున్న ప్రాంతానికి వెళ్లి అందించేలా 'ఉంగళుడన్ స్టాలిన్' పథకాన్ని అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ గతంలో ప్రకటించారు. ఆ మేరకు కడలూర్ జిల్లా చిదంబరంలో 15వ తేదీ ప్రారంభించనున్న ఈ పథకం కింద నవంబరు వరకు అన్ని జిల్లాల్లో శిబిరాలు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో 3,768, గ్రామీణ ప్రాంతాల్లో 6,232 శిబిరాలను నిర్వహించనున్నారు. ఈ శిబిరాలకు విచ్చేసే ప్రజలకు ఆరోగ్య పరీక్షలూ నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో సమర్పించే దరఖాస్తులపై 45 రోజుల్లో తగిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ శిబిరాల్లో సుమారు లక్ష మంది వాలంటీర్లు పాల్గొననున్నారు.

చెన్నై బెసెంట్ నగర్‌లోని ఎలియట్స్ బీచ్‌ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు వేసేందుకు చేప ఆకారంలో ఇనుముతో తయారు చేసిన చెత్త బుట్టలను ఏర్పాటు చేసింది.

హైకోర్టును ఆశ్రయించిన నటులు శ్రీకాంత్, కృష్ణ

ప్యారిస్, న్యూస్‌టుడే: నటులు శ్రీకాంత్, కృష్ణలు బెయిల్ కోసం మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మత్తుపదార్థాలను ఉపయోగించిన కేసులో శ్రీకాంత్, కృష్ణలను చెన్నై నుంగంబాక్కం పోలీసులు అరెస్టు చేశారు. పుళల్ జైల్లో ఉన్న వారు బెయిల్‌కు ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కొట్టేసింది. ఈ నేపథ్యంలో మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ నిర్మల్‌కుమార్ ముందు 7న విచారణకు రానుంది.

ప్రజలను కాపాడుదాం..

◆ 7 నుంచి ఈపీఎస్ రాష్ట్రవ్యాప్త పర్యటన ◆ లోగో, ప్రత్యేక గీతం విడుదల


ప్రచారగీతాన్ని విడుదల చేస్తున్న ఈపీఎస్ తదితరులు

జయలలిత విగ్రహానికి నివాళి అర్పిస్తూ..

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామి 7 నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటన ప్రారంభించనున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా, అన్నాడీఎంకే కూటమి బలోపేతంలో భాగంగా పర్యటనకు శ్రీకారం చుట్టారు. సోమవారం కోయంబత్తూరు మేట్టుపాళెయం నుంచి ప్రారంభం కానుంది. ప్రత్యేక బస్సు సిద్ధమైంది. ఈపీఎస్ పలుచోట్ల కాలినడకన వెళ్లి ప్రజలను కలవనున్నట్లు సమాచారం. 234 నియోజకవర్గాల్లోనూ పర్యటన కొనసాగనుంది. కొన్నిచోట్ల పార్టీ నిర్వాహకుల ఇళ్లలో రాత్రిళ్లు బస చేసేందుకు ఈపీఎస్ నిర్ణయించారు.

టీవీకే జెండా పాట ఆరంభంలా..

'మక్కలై కాప్పోం- తమిళగత్తై మీట్పోమ్'(ప్రజలను కాపాడుదాం- తమిళనాడును రక్షిద్దాం) పేరిట ప్రారంభించనున్న ప్రచార పర్యటనకు సంబంధించిన గీతం, లోగోను ఈపీఎస్ శనివారం ప్రారంభించారు. ఈ గీతం ప్రారంభంలో వచ్చే సంగీతం, టీవీకే జెండా పాట ఆరంభం కూడా ఒకేలా ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆయనే నిర్ణయించుకోవాలి..

లోగో విడుదల అనంతరం ఎడప్పాడి పళనిసామి విలేకర్లతో మాట్లాడుతూ..తాను నిరంతం ప్రజలతోనే ప్రయాణిస్తున్నానని తెలిపారు. డీఎంకేను గద్దె దింపాలనుకునే పార్టీలన్నీ తమతో కలవొచ్చని తెలిపారు. డీఎంకే ఇచ్చిన ఎన్నికల హామీల అమలును పర్యటనలో ప్రజలకు వివరిస్తానని చెప్పారు. అన్నాడీఎంకే కూటమికి విజయ్ వస్తారా అనే ప్రశ్నకు బదులిస్తూ ఆ విషయం ఆయనే నిర్ణయించాలన్నారు.

అన్ని శాఖల్లో కమీషన్, కలెక్షన్లు..

డీఎంకే పాలనలో కమీషన్, కలెక్షన్ లేని శాఖల్లేవని ఎడప్పాడి పళనిసామి శనివారం విడుదల చేసిన ప్రకటనలోతెలిపారు. ఎంజీఆర్, జయలలిత బాటలో తమిళనాడును నడిపించాలన్నదే తన లక్ష్యమన్నారు. పర్యటన వ్యక్తిగతానికి కాదని, రాష్ట్రంలో మార్పుకోసం చేపట్టినదని పేర్కొన్నారు. అధికార పార్టీ ఆగడాలు, నిరంకుశత్వం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే సిపాయిగా తాను ఉంటానని తెలిపారు.

జడ్ ప్లస్ భద్రత..

ప్యారిస్: ఈపీఎస్ పర్యటనకు జడ్ ప్లస్ భద్రత ఇవ్వనున్నారు. 12 మంది కమాండోలు, 52 మంది పోలీసులు షిఫ్టుల్లో పని చేస్తారు. ఆయనకు బాంబు బెదిరింపులు వస్తున్నందున జడ్‌ప్లస్ భద్రత కల్పించినట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ తెలిపింది. ఇప్పటి వరకు ఆయనకు వై ప్లస్ భద్రత కల్పిస్తున్నారు.

తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ మహాకుంభాభిషేకానికి సర్వం సిద్ధం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ మహా కుంభాభిషేకం 7న జరగనుంది. భక్తుల కోసం మూడు ప్రాంతాల్లో బస్టాండ్లు సిద్ధం చేశారు. బస్టాండ్లలో ఎల్ఈడీ తెరల ద్వారా మహా కుంభాభిషేకం వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, ఇతర వసతులు కల్పిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారని, మహాకుంభాభిషేకం ముగిసిన తర్వాత భక్తులను స్వామి దర్శనానికి అనుమతిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. 6వేల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని, 25 ఆరోగ్య బృందాలు సిద్ధంగా ఉన్నాయని, 25 ప్రాంతాల్లో అగ్నిమాపక వాహనాలను నిలిపారని పేర్కొన్నారు. తిరుచ్చెందూర్ తీరంలో బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. కుంభాభిషేక ఏర్పాట్ల పర్యవేక్షణకు ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో పూజలు నిర్వహిస్తున్నారు.

యాగశాల పూజలు నిర్వహిస్తున్న రుత్వికులు

గోపుర కలశాన్ని తీసుకెళుతున్న దృశ్యం

ఆలయ ప్రవేశద్వారం ఎదుట అలంకరణ

తీరాన బారికేడ్ల ఏర్పాటు

పుదుచ్చేరి కొత్త బస్టాండ్ నిర్మాణంలో అవినీతి

మాజీ సీఎం నారాయణస్వామి

బస్టాండ్‌లో పరిశీలిస్తున్న నారాయణస్వామి, వైద్యలింగం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి కొత్తబస్టాండ్ నిర్మాణంలో పాలకులు అవినీతికి పాల్పడ్డారని మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆరోపించారు. మరైమలై అడిగల్ రోడ్డులో రాజీవ్‌గాంధీ బస్టాండ్ ఉండేది. సదుపాయాలు లేకపోవడంతో కూల్చివేసి స్మార్ట్‌సిటీ పథకం కింద రూ.29.50 కోట్లతో కొత్తది నిర్మించారు. మే 2న లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్ ప్రారంభించారు. దుకాణాలు ఇంకా ఆరంభించలేదు. అప్పుడే బస్టాండ్‌లోని స్తంభాల్లో పగుళ్లు రావడంతో ప్రయాణికులు దిగ్భ్రాంతి చెందారు. కొత్త బస్టాండ్‌ను నారాయణస్వామి, కాంగ్రెస్ ఎంపీ వైద్యలింగం శనివారం పరిశీలించారు. అక్కడి సమస్యలపై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నారాయణస్వామి విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో బస్టాండ్ నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయించామని, ఇప్పటి పాలకులు రూ.31 కోట్లతో నిర్మించారన్నారు. సరైన ప్రణాళికతో నిర్మించకపోవడంతో బస్సులు తిరిగి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. కనీస వసతులు కూడా లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఎంపీ వైద్యలింగం మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ పథకం, కొత్తస్టాండ్‌లో అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని కాంగ్రెస్ తరఫున వినతిపత్రం అందించనున్నామని తెలిపారు. చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.

గుమ్మిడిపూండి, అత్తిపట్టు మధ్య రెండు ట్రాక్‌లు

రూ.365 కోట్లకు అనుమతి

గుమ్మిడిపూండి రైల్వేస్టేషన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: గుమ్మిడిపూండి మార్గంలో గుమ్మిడిపూండి-అత్తిపట్టు మధ్య రూ.365.42 కోట్లతో 3, 4వ ట్రాక్‌ల నిర్మాణానికి రైల్వేబోర్డు అనుమతించింది. తద్వారా శివారు రైళ్ల ఆలస్యం తగ్గడంతో పాటు సేవలు మెరుగయ్యే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. చెన్నై నుంచి చెంగల్పట్టు, అరక్కోణం మార్గాల్లో శివారు రైళ్లను నడపడానికి ప్రత్యేక ట్రాక్‌లున్నాయి. చెంగల్పట్టు వరకు మూడు, అరక్కోణం వరకు నాలుగు ట్రాక్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎక్స్‌ప్రెస్, శివారు రైళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగడంలేదు. చెన్నై-గుమ్మిడిపూండి మార్గంలో రెండు ట్రాక్‌లు మాత్రమే ఉన్నాయి. ఈ మార్గాల్లోనే ఎక్స్‌ప్రెస్, శివారు, గూడ్స్ రైళ్లు నడుపుతున్నారు. ఇవి వెళుతున్న సమయంలో శివారు రైళ్లను పక్కన ఆపుతుండటంతో 45 నిమిషాల వరకు ఆసల్యంగా నడుస్తున్నాయి. మార్గంలో అదనపు ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా పెరగడం తదితర వివరాలు సేకరించి అదనంగా 3, 4వ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని రైల్వేబోర్డుకు దక్షిణ రైల్వే సిఫారసు చేసింది. దక్షిణ రైల్వే అధికారులు మాట్లాడుతూ.. సెంట్రల్ నుంచి అత్తిపట్టు వరకు నాలుగు ట్రాక్‌లున్నాయని, బయటి రాష్ట్రాల నుంచి చెన్నైకి వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లు, శివారు రైళ్లు కొన్ని సమయాలలో ఆలస్యంగా వస్తున్నాయని చెప్పారు. కొత్త ట్రాక్ నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

చెన్నైలో దేవదాయశాఖ పనులు

ఈ ఏడాది చివరికి పూర్తి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నైలో దేవదాయ శాఖ తరఫున చేపడుతున్న అభివృద్ధి పనులు ఈ ఏడాది ఆఖరులో పూర్తవుతాయని దేవదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు తెలిపారు. పనులను శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. ఎగ్మూర్ శ్రీనివాస పెరుమాళ్ ఆలయం కల్యాణ మండప నిర్మాణం, విల్లివాక్కం అగస్తీశ్వర ఆలయం తరఫున నిర్మించనున్న కమ్యూనిటీ హాలు స్థలాన్ని పరిశీలించారు. ఎగ్మూర్‌లో అన్నదాన పథకాన్ని ప్రారంభించారు. కొళత్తూర్‌లో సీనియర్ సిటిజన్లకు వసతిగృహం నిర్మాణం, పూంబుహార్ నగర్‌లోని కపాలీశ్వర ఆర్ట్స్, సైన్స్ కళాశాలకు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తమిళ భగవానుడు మురుగన్‌కు డీఎంకే ప్రభుత్వంలో కల్పించిన సేవలు ఏ పాలనలోనూ చేయలేదని మంత్రి పేర్కొన్నారు. మురుగన్ ఆలయాలకు ద్రావిడ మోడల్ ప్రభుత్వంలో తగిన వసతులు కల్పించామని వివరించారు. ఈనెల 14న తిరుప్పరగుండ్రంలో మహా కుంభాభిషేకం నిర్వహించనున్నామని తెలిపారు.

అన్నదానం చేస్తున్న మంత్రి శేఖర్‌బాబు

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO
80 FEET HOUSING BOARD
COLONY ROAD,
Nr. CARSHED JUNCTION,
POTHINAMALLAYYAPALEM,
VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

(c) eenadu

పాల బిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

చెల్లియమ్మన్‌కు క్షీరాభిషేకం

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం ఆరణి సుబ్రహ్మణ్యనగర్‌లో ఉన్న చెల్లియమ్మన్ ఆలయంలో శనివారం అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత ఆలయం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల బిందెలతో ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి అభిషేకాలు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

పర్యాటకశాఖ ఒకరోజు ఆధ్యాత్మిక యాత్ర

వడపళని, న్యూస్‌టుడే: తమిళ ఆడి మాసాన్ని పురస్కరించుకుని తమిళనాడు పర్యాటకాభివృద్ధి సంస్థ (టీటీడీసీ) రాష్ట్రంలోని ప్రముఖ అమ్మవారి ఆలయాల సందర్శనకు ఒకరోజు యాత్రను ఏర్పాటు చేసింది. ఈ యాత్ర జులై 18 నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉంటుందని టీటీడీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్యాకేజీ ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఉంటుందని, 8 నుంచి 10 ఆలయాలు సందర్శించేందుకు రూ.800 నుంచి రూ.1000, మదురై, తిరుచ్చి, తంజావూరులో త్వరగా దర్శనాలు చేసుకునేందుకు రూ.1100 నుంచి రూ.1400 చెల్లించాలని తెలిపింది. యాత్రలో పాల్గొనేవారికి మధ్యాహ్న భోజనం, అన్ని ఆలయాల ప్రసాదాలు, త్వరగా ప్రత్యేక దర్శనాలు చేయిస్తారని వివరించింది. www.ttdconline.com. ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు 1800 4253 1111, 044 - 2533 3333, 044 - 2533 3444 నెంబర్లను సంప్రదించాలని పేర్కొంది.

ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన



రైతులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లో ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన శిబిరం శనివారం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పేద రైతులు 25 మందికి ఆర్థికసాయం అందజేశారు.

నిజాయతీ చాటుకున్న శుభ్రతా కార్మికురాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: జారవిడుచుకున్న బంగారు నగలను అప్పగించిన మహిళకు నగల యజమాని బంగారు ఉంగరాన్ని బహూకరించారు. చెన్నై తాంబరానికి చెందిన రామకృష్ణన్, మీనాక్షి దంపతులు గత నెల 27న అయ్యప్పాక్కంలో జరిగిన బంధువుల వివాహంలో పాల్గొని తిరిగి ఇంటికి బయలుదేరారు. అప్పుడు బంగారు నగల బాక్సు అక్కడే వదిలేశారు. ఈ నేపథ్యంలో కల్యాణ మండపాన్ని శుభ్రం చేస్తున్న జయమణికి నగల బాక్సు దొరికింది. ఆమె దానిని కల్యాణ మండపం మేనేజరుకి అప్పగించింది. అనంతరం ఆయన తిరుముల్లైవాయల్ పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో పోలీసులు మండపంలో ఉన్న సీసీ కెమెరాల సాయంతో దర్యాప్తు చేసి యజమానికి అప్పగించారు. నిజాయతీ చాటుకున్న జయమణిని పోలీసులు అభినందించిన నేపథ్యంలో నగల యజమాని 4 గ్రాముల బంగారు ఉంగరాన్ని బహూకరించారు.

కొత్త విద్యుత్తు కనెక్షన్లపై ఛార్జీల భారం

సవరించిన టారిఫ్‌తో పెరగనున్న ఖర్చు

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో విద్యుత్తు టారిఫ్‌లో సవరణలు చేస్తూ, పెంచిన ఛార్జీలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త విద్యుత్తు కనెక్షన్లకు కూడా భారం కానుంది. కొత్త రేటుతో గృహాలకిచ్చే కొత్త కనెక్షన్‌కు కనీసం రూ.3వేల మేరకు ఖర్చు కానుంది. కొత్త టారిఫ్ అమల్లోకి రాకముందు వరకు అంటే సోమవారం వరకు భూగర్భ కేబుళ్ల ద్వారా సరఫరా ఉన్న కోర్ సిటీలో 4కే డబ్ల్యూ కనెక్షన్‌కు రూ.27,300 ఖర్చయ్యేది. కొత్త రేట్లు జులై 1నుంచి అమల్లోకి రావడంతో కాషన్ డిపాజిట్, సెక్యూరిటీ డిపాజిట్, అభివృద్ధి ఛార్జీలు ఇంటి ఇతర ఛార్జీలతో 3.16 శాతం వరకు పెరిగింది. దీంతో మొత్తం రూ.30,175 వరకు ఖర్చు కూడా పెరిగింది. 2022కి ముందయితే అదే భూగర్భ కేబుల్ ద్వారా కనెక్షనకు రూ.16వేలుగా ఉంది. ఏటా తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్) పది లక్షల వరకు కొత్తగా సేవలందిస్తోంది. వీటిలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు కూడా ఉన్నాయి.

భూగర్భ కేబుళ్ల ఏర్పాటు పనులు జరుగుతున్న దృశ్యం

2022లో రెట్టింపు

ఎనిమిదేళ్ల అనంతరం 2022లో టారిఫ్‌లో సవరణలు జరిగినప్పుడు ఇతర ఛార్జీలు దాదాపు రెట్టింపు అయ్యాయి. అప్పటినుంచి ద్రవ్యోల్బణ రేటు మేరకు టారిఫ్ సవరించగా, ఇతర ఛార్జీలు ఏటా పెంచుతున్నారు. 2023లో 2.18 శాతం, 2024లో 4.8 శాతం వరకు ఛార్జీలు పెరిగాయి. గృహాలలోని సింగిల్ ఫేజ్ కనెక్షన్లు సహా ఇతర వినియోగదారులకు కూడా పెంపు వర్తిస్తోంది. సమస్యలున్న, సమస్యలు లేని మీటర్లను మార్చడం, తాత్కాలికంగా కనెక్షన్ తొలగించడం, తిరిగి ఇవ్వడం వల్ల కూడా ఖర్చు ఎక్కువగానే అవుతోంది. కన్స్యూమర్ యాక్టివిస్ట్ టి.శఠగోపన్ దీనిపై మాట్లాడుతూ.. కొత్తగా గృహ నిర్మాణదారులపై ఛార్జీల పెంపు భారం పడనుందని, నిర్మాణదారులు ఖర్చును భరించాల్సి ఉంటుందన్నారు.

నగర పరిధిలో 4కేడబ్ల్యూ త్రీఫేజ్ కొత్త సర్వీసు కనెక్షనుకు అయ్యే ఖర్చుల వివరాలు (రూ.లలో)

పవర్ డైనమిక్స్ కంపోనెంట్స్	2022కి ముందు	2022-23	2025 జులై 1నుంచి
మీటర్ కాషన్ డిపాజిట్ (ఎంసీడీ)	2,700	2,000	2,215
సెక్యూరిటీ డిపాజిట్	2,400	3,600	3,980
డెవలప్‌మెంట్ ఛార్జీలు	10,000	20,000	22,100
సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు (ఎస్సీ)	750	1,500	1,660
రిజిస్ట్రేషన్ - ప్రాసెసింగ్ ఛార్జీలు	100	200	220
మొత్తం	15,950	27,300	30,175

నిర్మాణదారులకు ఇబ్బందులు

కొనుగోలుదారులతో ఒప్పందాలు కుదుర్చుకున్న బిల్డర్లు కొత్త ఛార్జీలతో ఇబ్బంది పడనున్నారు. ఎందుకంటే వీరు సర్వీస్ కనెక్షను పొందడానికి ఎక్కువగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అలాంటి పెంపుదలను అదుపులో ఉంచేందుకు టీఎన్‌పీడీసీఎల్‌కు పోటీ అవసరం. టారిఫ్, ఇతరత్రాల పెంపుతో టీఎన్‌పీడీసీఎల్‌కి దాదాపు రూ.5వేల కోట్ల ఆదాయం వస్తుందని విద్యుత్తు బోర్డు విశ్రాంత అధికారి నీలకంఠ పిళ్లై పేర్కొన్నారు. ప్రభుత్వం రాయితీ కింద రూ.580 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించినా వినియగదారుల నుంచి రూ.4వేల కోట్లు ఆదాయం వస్తుందన్నారు.

పరికరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతాప్

బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి ప్రభుత్వాస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభోత్సవం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభించారు. అనంతరం పరికరాలను పరిశీలించారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు అంబిక, ప్రధాన వైద్యాధికారిణి కల్పన, మున్సిపాలిటీ ఛైర్పర్సన్ పరిమళం తదితరులు పాల్గొన్నారు.

7న కోవైలో అన్నాడీఎంకే ఎన్నికల ప్రచారం

ప్రారంభించనున్న ఈపీఎస్

ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ వేలుమణి

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా మేట్టుపాళ్యం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఈనెల 7న తేదీ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. తర్వాత గౌండంపాళయం నియోజకవర్గంలో, 8వ తేదీ కోయంబత్తూరు జిల్లాలోని కోయంబత్తూరు ఉత్తర, దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రచారం చేయనున్నారు. ఈ సందర్భంగా పార్టీ కోయంబత్తూరు మెట్రోపాలిటన్ జిల్లా తరఫున ప్రజలలో ప్రచార వాహనాలను సిద్ధం చేశారు. వీటిని మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి ఆర్ఎస్ పురంలోని తన కార్యాలయం ఎదుట శనివారం జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎడప్పాడి పళనిసామి కోయంబత్తూరు జిల్లాలో 'ప్రజలను రక్షిద్దాం, తమిళనాడును కాపాడుదాం' అనే నినాదంతో రెండు రోజుల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్షలాది మంది కార్యకర్తలు, నిర్వాహకులు, ప్రజలు, కూటమి పార్టీల నేతలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

రితన్య మృతికి న్యాయం జరగకుంటే ఆందోళన తప్పదు

అవినాశి వ్యాపారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ జిల్లా అవినాశిలో వరకట్న వేధింపుల కారణంగా నవవధువు రితన్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఆమె మరణానికి న్యాయం చేయాలని సామాజిక కార్యకర్తలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అవినాశిలోని హోటళ్ల యజమానులు, ఇతర వ్యాపారులు, వాణిజ్య సంస్థల తరఫున సంతాప సభ శనివారం నిర్వహించారు. రితన్య భర్త, అత్తమామలకు బెయిల్ రాకూడదని, కేసుని త్వరగా పూర్తి చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో తగిన న్యాయం జరుగకుంటే నిరాహారదీక్ష చేపట్టి బంద్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

15, 16 తేదీల్లో మైలాడుదురైలో సీఎం పర్యటన

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈనెల 15, 16 తేదీల్లో మైలాడుదురై జిల్లాలో పర్యటించనున్నారు. ఇందుకుగాను ఏర్పాట్లను మంత్రి కేఎన్ నెహ్రూ శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ఈనెల 15వ తేదీ సాయంత్రం మైలాడుదురై చేరుకొని రాత్రి తిరువెణ్‌కాడులో బస చేస్తారు. మరుసటి రోజు మన్నంపందల్ ఏవీసీ కళాశాల మైదానంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ సాయం అందజేస్తారు. తరువాత మణక్కుడిలో నిర్మించిన బస్టాండ్‌తో పాటు అనేక పథకాల కింద ముగించిన అభివృద్ధి పనులను వీసీ ద్వారా ప్రారంభిస్తారు. అంతేకాకుండా మైలాడుదురై, సీర్గాళి ప్రాంతాల్లో కొత్తగా ప్రతిష్ఠించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి నిలువెత్తు విగ్రహాలను ఆవిష్కరిస్తారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యక్రమం జరుగనున్న ఏవీసీ కళాశాల మైదానంలో చేపడుతున్న పనులను మంత్రులు కేఎన్ నెహ్రూ, కోవి చెళియన్, జిల్లా కలెక్టరు హెచ్‌ఎస్ శ్రీకాంత్, అధికారులతో కలిసి పరిశీలించారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కేఎన్ నెహ్రూ

ఘనంగా 'తెలుగు తరుణి' వార్షికోత్సవం

టీనగర్, న్యూస్‌టుడే: తెలుగు తరుణి సంస్థ పదో వార్షికోత్సవం శనివారం చెన్నై నగరంలో ఘనంగా జరిగింది. సంస్థ అధ్యక్షురాలు కాసల రమణి నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ గాయిని ఎస్పీ శైలజ పాల్గొన్నారు. ఆమెను సంస్థ నిర్వాహకులు కాసల రమణి తదితరులు 'శ్రీకాంత్' పేరిట ఏర్పాటు చేసిన పురస్కారంతో సత్కరించారు. ప్రముఖ వైద్యురాలు ఉషా అయ్యగారి, ఆల్ ఇండియా రేడియో విశ్రాంత కార్యక్రమ నిర్వాహకులు జి. లలిత, రచయిత్రి లింగమనేని సుజాత తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ శైలజ మాట్లాడుతూ.. మహిళలు కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలరన్నారు. ఆ దిశగా తెలుగు తరుణి నిర్వాహకులతో సభ్యులంతా కలిసి అనేక సేవలందిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. మహిళల ఎదుగుదలకు అనేక సూచనలు చేశారు. వారిని ఉత్సాహపరిచే విధంగా అంత్యాక్షరి నిర్వహించారు. అనంతరం సంస్థ తరఫున చెన్నై నగరంలోని వివిధ తెలుగు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ముందుగా సంస్థ సభ్యురాలు పద్మలత వీణ కచేరి, నృత్య కళాకారులు అపర్ణ సుదీష్ నృత్య కార్యక్రమం, తెలుగు తరుణి సభ్యుల సంగీత కచేరీ ఆకట్టుకున్నాయి.

లలిత, ఎస్పీ శైలజను జ్ఞాపికలతో సత్కరించిన నిర్వాహకులు

జలపాతంలో నీటి ఉద్ధృతి

హొగినేకల్‌కు పెరిగిన నీటిరాక

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల్లోని కావేరి నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు హొగినేకల్ జలపాతాలకు నీటిరాక పెరిగింది. శుక్రవారం సెకనుకు 43వేల ఘనపుటడుగుల నీరు చేరుతున్న నేపథ్యంలో శనివారం 50వేల ఘనపుటడుగులకు పెరిగింది. ప్రధాన జలపాతం, సినీఫాల్స్, ఐందరువి తదితర జలపాతాలలో నీరు ఉద్ధృతి నెలకొంది. నీటిరాక పెరగడంతో భద్రత దృష్ట్యా కావేరి నదిలో ప్రజలు స్నానం చేయడానికి, దుస్తులు ఉతకడానికి అధికారులు నిషేధం విధించారు. శనివారం 11వ రోజుగా దోనెల సేవలు నిలిచిపోయాయి.

టీవీకే ఒంటరి పోటీతో డీఎంకేకి నష్టం లేదు

ఎంపీ కనిమొళి

టీనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం ఒంటరిగా బరిలోకి దిగుతుందని అధ్యక్షుడు విజయ్ ప్రకటించారు. ఈ క్రమంలో తిరునెల్వేలి జిల్లా చేరన్‌మాదేవి ప్రాంతంలో శనివారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ.. టీవీకే ఒంటరి పోటీ వలన డీఎంకేకి ఏమాత్రం నష్టం ఉండబోదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌పై విశ్వాసంతో అనేకమంది డీఎంకేలో చేరుతున్నట్లు తెలిపారు. డీఎంకే సభ్యుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ డీఎంకే ఘన విజయం సాధిస్తుందన్నారు. టీవీకే ఒంటరి పోటీ వల్ల అన్నాడీఎంకేకి సవాలుగా ఉంటుందని, డీఎంకేకు కాదన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఆవుడయప్పన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు, కార్యకర్తలు అనేక మంది పాల్గొన్నారు.

కారును వెంబడిస్తున్న ఏనుగు

బన్నారియమ్మన్ ఆలయ సమీపంలో ఏనుగు బీభత్సం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ బన్నారియమ్మన్ ఆలయం సమీపంలో సత్తి-మైసూర్ రహదారి ఉంది. ఈ మార్గంలో ఇటీవల వన్యప్రాణుల సంచారం అధికమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఆలయ సమీపంలోని రహదారిలో ఓ వ్యక్తి కారులో వెళ్తుండగా హఠాత్తుగా అడవి నుంచి బయటికి వచ్చిన ఏనుగు రోడ్డు మధ్యలో నిలబడింది. కారు హారన్ కొట్టడంతో తరుముకుంది. భయాందోళన చెందిన డ్రైవర్ కారును వేగంగా వెనక్కి నడిపారు. దీంతో వెనుదిరిగిన ఏనుగు కాసేపటికి అడవిలోకి వెళ్లింది. ఈ దృశ్యం సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారాయి.

భక్తులు మరిచిపోయిన ఆభరణాల అప్పగింత

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం వచ్చిన భక్తులు గదిలో మరిచిపోయిన రూ.12 లక్షల విలువైన బంగారు ఆభరణాలను తితిదే అధికారులు తిరిగి అప్పగించారు. శ్రీపద్మావతి విచారణ కేంద్రం సూపరింటెండెంట్లు భాస్కర్‌నాయుడు, కుమారస్వామి వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం మదురైకు చెందిన శివ కుటుంబసభ్యులతో కలిసి శ్రీపద్మావతి విచారణ కేంద్రం పరిధిలోని వకుళమాత నిలయం అతిథిగృహం రూమ్ నం.5లో బస చేశారు. దర్శనానంతరం గదిని ఖాళీ చేశారు. దీంతో వసతి గృహం సిబ్బంది గదిని శుభ్రం చేయడానికి వెళ్లగా అక్కడ 128 గ్రాముల బంగారు గొలుసు, కడియం ఉండడం గమనించారు. వెంటనే మేనేజర్ తుకారాం సోమా, సూపర్‌వైజర్ వెంకటమునికి సమాచారం అందించారు. వారు ఆభరణాలను శ్రీపద్మావతి విచారణ కేంద్రం సూపరింటెండెంట్లకు అప్పగించగా వారు భక్తుడికి సమాచారం అందించారు. భక్తుడు వచ్చిన అనంతరం వివరాలు తెలుసుకుని శనివారం అప్పగించారు.

భక్తుడికి ఆభరణాలు అందిస్తున్న పద్మావతి విచారణ కేంద్రం సూపరింటెండెంట్లు భాస్కర్‌నాయుడు, కుమారస్వామి తదితరులు

ఉపకులపతుల నియామక వ్యవహారం

కేంద్ర ప్రభుత్వ సమాధానం కోరిన సుప్రీంకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఉప కులపతుల నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ సమాధానం కోరుతూ సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తమిళనాడులోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులను నియమించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కల్పించే చట్టాన్ని రద్దు చేయాలని భాజపాకి చెందిన న్యాయవాది వెంకటాచలపతి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మే 21న హైకోర్టు సెలవుల సమయంలో జస్టిస్ స్వామినాథన్, జస్టిస్ లక్ష్మీనారాయణ ధర్మాసనం విచారణ జరిపి ఉపకులపతులను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం కల్పించే చట్టానికి స్టే విధించారు. అనంతరం హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. దీనిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ నరసింహన్, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం విచారించింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు రాజ్‌భవన్, యూజీసీ, హైకోర్టు కేసులో పిటిషనరు అయిన వెంకటాచలపతి నాలుగు వారాల్లోగా సమాధానమివ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా మద్రాసు హైకోర్టు విధించిన మధ్యంతర స్టేని ఎత్తివేసే వ్యవహారమై తదుపరి విచారణ సమయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

EENADU Classifieds

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

HOUSE FOR SALE

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

JOBS

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail:
epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తమిళ భాషా సేవకుడు సేతురామన్‌కు సీఎం నివాళి

సేతురామన్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: తమిళ భాషా సేవకుడు, పన్నాట్టు తమిళురవు మండ్రం వ్యవస్థాపకుడు సేతురామన్ (91) మరణించిన నేపథ్యంలో ఆయన భౌతికకాయానికి ముఖ్యమంత్రి స్టాలిన్ నివాళులర్పించారు. వయోధిక ఆరోగ్య సమస్యలతో సేతురామన్ శుక్రవారం చెన్నై నగరంలో కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసంలో ఉంచిన భౌతికకాయానికి శనివారం ముఖ్యమంత్రి స్టాలిన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబీకులను పరామర్శించారు. వెంట ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి తన సంతాప సందేశంలో... సేతురామన్ మరణవార్త దుఃఖానికి గురి చేసిందన్నారు. నేటి మురసొలిలో 'ఓరణియిల్ తమిళ్‌నాడు' గురించి కవిత రాసిన ఆయన ఇప్పుడు లేరనే విషయాన్ని మనసు అంగీకరించడం లేదని తెలిపారు. తన జీవితాన్ని తమిళానికే అంకితం చేసుకున్న ఆయన 'కలైమామణి, 'తిరువళ్లువర్' వంటి పలు పురస్కారాలకు వన్నె తీసుకొచ్చారని పేర్కొన్నారు. లక్షకుపైగా కవితలు, వందకుపైగా కవితల పుస్తకాలు రాసి తమిళ ప్రపంచానికి అందించిన ఆయన కీర్తిని తమిళ భాష ఉన్నంత వరకు నిలిచి ఉంటుందన్నారు. ఆయన మృతితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, బంధువులు, తమిళ భాషా సేవకులు తదితరులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సేతురామన్‌ను గౌరవించేలా పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు.

సీపీఎం సంతాపం

పంచెన్నై: సేతురామన్ మృతికి సీపీఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి షణ్ముగం సంతాపం ప్రకటించారు. ఆయన తన ప్రకటనలో... కవితలు, కావ్యాలు, వ్యాసాలు అంటూ సేతురామన్ తన జీవితాంతం రచనలు చేశారన్నారు. పన్నాట్టు తమిళురవు మండ్రం అనే సంస్థను స్థాపించి ప్రపంచ తమిళుల అనుబంధాన్ని బలోపేతం చేశారని తెలిపారు. తమిళ భాషాభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆయన మృతితో బాధపడుతున్న కుటుంబీకులు, బంధువులు, తమిళ భాషావేత్తలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

కేహెచ్ గ్రూపు ఛైర్మన్ మృతికి..

చెన్నై: కేహెచ్ గ్రూపు ఛైర్మన్, దక్షిణభారత తోళ్ల శుద్ధి, ఏజెంట్ల మహాసభ పోషకుడు జనాబ్ హాజి మలాక్ ముహమదు హాషిమ్ సాహిబ్ మృతికి ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. ఆయన తన ప్రకటనలో... రాణిపేటలో తోళ్ల శుద్ధి పరిశ్రమరంగ ప్రముఖుడిగా పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించి, ముస్లింల గౌరవమన్ననలు మహమదు హాషిమ్ సాహిబ్ పొందారన్నారు. ఆయన్ను కోల్పోయి బాధపడుతున్న కుటుంబ సభ్యులు, మేల్‌విషారం ప్రాంతవాసులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

అన్నా అరివాలయంలో శనివారం 'ఉడన్‌పిరప్పే వా' పేరిట శాసనసభ నియోజకవర్గాల వారీగా డీఎంకే నిర్వాహకులతో పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ ఒకరి తర్వాత ఒకరితో మాట్లాడి వారికి పుస్తకాలను అందజేశారు.

- న్యూస్‌టుడే, చెన్నై

నేడు చెన్నైలో మినీ మారథాన్

టీనగర్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార దినాన్ని పురస్కరించుకుని ఆదివారం చెన్నై నగరంలో మినీ మారథాన్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర సహకార శాఖ ప్రకటించింది. ఐలండ్ గ్రౌండ్స్‌లో ఉదయం 5.30 గంటలకు మారథాన్‌ను శాఖ మంత్రి పెరియకరుప్పన్ ప్రారంభించనున్నారు. 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపు వారు సుమారు 2వేల మంది పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మారథాన్ ఐలండ్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమై అన్నా స్క్వేర్, వివేకానంద హౌస్ మీదుగా సాగి తిరిగి ఐలండ్ గ్రౌండ్స్‌కు చేరుకుంటుంది. కార్యక్రమంలో మంత్రులు శేఖర్‌బాబు, సుబ్రమణియన్ తదితరులు పాల్గొననున్నారు.

క్యారమ్స్ శిక్షణ కేంద్రం ప్రారంభం

క్యారమ్స్ ఆడుతున్న ఉదయనిధి

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే యువజన విభాగం ఫౌండేషన్ తరఫున ఆర్కేనగర్ నియోజకవర్గంలోని చెరియన్ నగర్‌లో ఏర్పాటు చేసిన క్యారమ్స్ శిక్షణ కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. చెన్నైకు చెందిన ఆటోడ్రైవర్ మెహబూబ్ బాషా కుమార్తె కాశిమా క్యారమ్స్ ఆటలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు విజయాలు అందుకున్నారు. గత నవంబరులో అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన 6వ ప్రపంచ పోటీల్లో పాల్గొనేందుకు ఈ యువతికి ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర ఛాంపియన్స్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ పోటీల్లో ఆమెతో పాటు మరో ఇద్దరు పలు పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. వారికి ఉప ముఖ్యమంత్రి నగదు పారితోషికం అందించగా న్యూ వాషర్‌మెన్‌పేట్‌లో విద్యార్థుల కోసం క్యారమ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాశిమా అభ్యర్థించారు. ఆ మేరకు చెరియన్ నగర్‌లో డీఎంకే యువజన విభాగ ఫౌండేషన్ తరఫున ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు.

కళాశాలల్లో బీసీ కోటా సీట్లను ఎందుకు భర్తీ చేయట్లేదు? : అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో వెనుకబడిన తరగతులు విద్యార్థులకు కేటాయించిన సీట్లను ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయట్లేదని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ప్రశ్నించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తమిళనాడులోని అత్యధిక ఆర్ట్స్, సైన్సు కళాశాలల్లో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కేటాయించిన సీట్లలో ఎక్కువ శాతం ఇంకా భర్తీ చేయలేదని తెలిపారు. వాటిని భర్తీ చేయరాదని కళాశాల విద్యా డైరెక్టర్ నోటిమాట ఆదేశాలు జారీ చేసినట్లు వార్తలు వచ్చాయని తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కేటాయించిన సీట్లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిని భర్తీ చేయటాన్ని ప్రభుత్వమే అడ్డుకోవడం ఎలాంటి సామాజిక న్యాయమో తెలియడం లేదన్నారు. తద్వారా ప్రైవేటు కళాశాల్లో విద్యార్థుల చేరిక పెంచేందుకు ప్రభుత్వం యత్నిస్తుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఈ చర్యలు సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా తెలిపారు. కావున అన్ని కళాశాల్లో అన్ని విభాగాల్లో ఉండే ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

(c) eenadu

హౌస్ మేట్స్ ఆగస్టు 1న విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: రాజవేల్ దర్శకత్వంలో దర్శన్, ఆర్ష బైజు, కాళీ వెంకట్, వినోదిని, దీనా తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'హౌస్ మేట్స్'. నటుడు శివకార్తికేయన్‌కు చెందిన ఎస్కే ప్రొడక్షన్స్, ప్లేస్మిత్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని ఎస్కే ప్రొడక్షన్స్ సమర్పిస్తోంది. చిత్రం ఆగస్టు 1న విడుదల కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

25న మారీచన్...

చెన్నై: సుధీశ్ శంకర్ దర్శకత్వంలో వడివేలు, ఫహద్ ఫాజిల్ కలిసి నటించిన చిత్రం 'మారీచన్'. ఇందులో కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాసి క్రియేటివ్ డైరెక్టరుగా కృష్ణమూర్తి పనిచేశారు. ట్రావెలింగ్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రానికి యువన్ శంకర్‌రాజా సంగీతం అందించారు. సూపర్‌గుడ్ ఫిలిమ్స్ తరఫున ఆర్బీ చౌదరి ఈ చిత్రాన్ని నిర్మించారు. 'మామన్నన్' చిత్రం తర్వాత వడివేలు, ఫహద్ ఫాజిల్ కలిసి నటిస్తున్న చిత్రం కావడంతో చిత్రంపై సినీ అభిమానుల్లో ఆసక్తి అంచనాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో చిత్రాన్ని ఈ నెల 25న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

18న జన్మ నట్చత్తిరం...

చెన్నై: మణివర్మన్ దర్శకత్వంలో తమన్ అక్షన్, మాల్వి మల్హోత్ర, మైత్రేయ, రక్ష చెరిన్, శివమ్, అరుణ్ కార్తి, కాళీ వెంకట్, మునీశ్ కాంత్, వేల రామమూర్తి, తల్లైవాసల్ విజయ్, సంతాన భారతి, బాయ్స్ రాజన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'జన్మ నట్చత్తిరం'. థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని రోమియో పిక్చర్స్ తరఫున రాహుల్ విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రాన్ని ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

ఓహో ఎన్‌దన్ బేబీ నా కలల చిత్రం

రుద్ర

చెన్నై: రోమియో పిక్చర్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మించి సమర్పిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఓహో ఎన్‌దన్ బేబీ'. కృష్ణకుమార్ రామ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ద్వారా విష్ణు విశాల్ తమ్ముడు రుద్ర కథానాయకుడిగా తెరకు పరిచయమవుతున్నారు. ఈ నెల 11న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో పలు విషయాలను రుద్ర పంచుకున్నారు. సినిమానే తన తొలి మిత్రుడన్నారు. సహాయ దర్శకుడిగా పనిచేసిన తర్వాతే నటుడిగా మారాలనే నిర్ణయంతో సినీ ప్రస్థానాన్ని ప్రారంభించానని తెలిపారు. ఈ చిత్రం తనకు చాలా కీలకమన్నారు. ఇది తన కలల చిత్రమని తెలిపారు. తన అన్న నుంచి పలు విషయాలను నేర్చుకున్నానని పేర్కొన్నారు.

కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కరుప్పణ్ణస్వామి ఆలయంలో

కుంభాభిషేక వేడుకలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా మేలప్పాలయంలోని శ్రీఎల్లై అరుసు కరుప్పణ్ణస్వామి, శ్రీ ముచ్చిలియమ్మన్, శ్రీ కన్నిమార్ ఆలయంలో కుంభాభిషేక వేడుకలు జరుగుతున్నాయి. శుక్రవారం భక్తులు పుణ్య జలాల కలశాలను, మల్లారి ఆటలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. ఈనెల 7న తేదీ కుంభాభిషేకం జరుగనుంది. ఈ సందర్భంగా శుక్రవారం వేకువజామున మహాలక్ష్మీ హోమం నిర్వహించారు. అనంతరం పులియూర్ శ్రీ కాళియమ్మన్ కోయిల్ నుంచి భక్తులు పుణ్యజల కలశాలను, మల్లారి ఆటలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. సాయంత్రం వాస్తుశాంతి జరిగింది. కార్యక్రమంలో తల్లైవాడు పులియూర్ పెరుంగుడి కులకుడిప్పాట్టు కులస్థులు, మేలప్పాలయం ధార్మిక బృందం పాల్గొంది. శనివారం శాంతిరక్ష హోమం, మొదటి కాల యాగపూజ నిర్వహించారు.

శ్రీవారి సర్వదర్శనానికి 14 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో, రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,001 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.53 కోట్లు హుండీ కానుకలు లభించాయి. ● **దర్శించుకున్న నటి సోనియా సింగ్..:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి సుప్రభాత సేవలో సినీనటి సోనియా సింగ్ దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

అజిత్‌కుమార్ కేసులో నిఖితను కాపాడే సార్ ఎవరు?

అర్జున్ సంపత్

ప్యారిస్, న్యూస్‌టుడే: అజిత్‌కుమార్ మృతి కేసులో నిఖితను కాపాడే సార్ ఎవరని హిందూ మక్కల్ కట్చి అధ్యక్షుడు అర్జున్‌సంపత్ ప్రశ్నించారు. శనివారం ఆయన తేనిలో విలేకరులతో మాట్లాడారు. మడప్పురంలో జరిగిన మురుగన్ భక్తుల మహానాడు తమిళనాడు రాజకీయాల్లో మలుపు తీసుకొచ్చిందని తెలిపారు. మహానాడు జరిగిన ప్రాంతంలో మనితనేయ మక్కల్ కట్చి అధ్యక్షుడు జవహరుల్లా ముస్లిం మున్నేత్ర మహానాడు జరగనున్నట్లు ప్రకటించారన్నారు. ఇది దురుద్దేశంతో చేసే కార్యక్రమం అన్నారు. ఈ మహానాడుకు ప్రభుత్వం నిషేధం విధించాలని కోరారు. తిరుప్పువనం ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ పోలీసుల దాడిలో మృతి చెందారని, దానికి బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలన్నారు. సాత్తాన్‌కుళంలో జయరాజ్, బెన్నిక్స్ పోలీసుల దర్యాప్తులో మృతి చెందినప్పుడు అందరూ గొంతు చించుకుని అరిచారని గుర్తు చేశారు. అజిత్‌కుమార్ మృతి విషయంలో సంకోచిస్తున్నారని తెలిపారు. ఆయన హిందూ మతానికి చెందిన వ్యక్తి కావడంతో అలా వ్యవహరిస్తున్నారన్నారు. అజిత్‌కుమార్ మృతి కేసులో నిఖితను కాపాడే ఆ సార్ ఎవరో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆ పార్టీ తీర్మానం ఆమోదించిందన్నారు. ఇది వారి ఇష్టమని, భాజపా కూటమిలో చేరటం, చేరకపోవడం కూడా ఆదే కోవలోకి వస్తుందన్నారు. ఏడీఎంకే దేవి ద్రుత్ దేవాళ్ళాయం వినాయక చవితికి గణేశుడి కన్నా తక్కువ విగ్రహాలను ఏర్పాటు చేయాలని తెలిపారు, ఇది ఖండించదగ్గదన్నారు.

బాధిత కుటుంబీకులకు ఓపీఎస్ పరామర్శ

ప్యారిస్, న్యూస్‌టుడే: కాపలాదారుడు అజిత్‌కుమార్ కుటుంబీకులను మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్‌సెల్వం పరామర్శించారు. తిరుప్పునంలోని అజిత్‌కుమార్ ఇంటికి శనివారం వెళ్లి నివాళులు అర్పించారు. అజిత్‌కుమార్ తల్లి మాలతి, తమ్ముడు నవీన్‌లను పరామర్శించారు.

అజిత్‌కుమార్ కుటుంబీకులతో ఓపీఎస్

ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అజిత్‌కుమార్ హత్య ఘటనలో ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ విమర్శించారు. తిరుచ్చి విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని సరైన చర్యలు చేపట్టారన్నారు. డీఎంకే, భాజపాలను బహిరంగంగా విమర్శించే విజయ్ అన్నాడీఎంకే గురించి ఎందుకు మాట్లాడటం లేదని తిరుమావళవన్ ప్రశ్నించారు. టీవీకే విధాన శత్రువుల జాబితాలో అన్నాడీఎంకే ఉందా లేదా అన్నారు. పరందూరు ప్రజలకు విజయ్ పోరాటంతో న్యాయం దక్కుతుంటే వీసీకే స్వాగతిస్తుందని పేర్కొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న తిరుమావళవన్

మహిళ అభ్యున్నతిని ఓర్వలేరు

అజిత్‌కుమార్ మృతి కేసులో దోషిని కాదు: నిఖిత

ప్యారిస్, న్యూస్‌టుడే: అజిత్‌కుమార్ మృతి వ్యవహారంలో తాను స్పందించకుండా ఉన్నందుకు దోషి అని అర్థం కాదని నిఖిత తెలిపారు. ఆమె విడుదల చేసిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అందులో.. ఓ మహిళ పలు కోర్సులు చదివి, డాక్టరేట్ పూర్తి చేసి, కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేసి, సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకోవడం అతిపెద్ద సవాల్ అన్నారు. మహిళ అభ్యున్నతిని సమాజంలో చాలామంది ఒప్పుకోలేరని, ఆదే పరిస్థితి తనకు ఎదురైందన్నారు. అజిత్‌కుమార్ మృతి తీవ్ర ఆవేదన కలిగించిందని, ఘటనరోజు ఫిర్యాదు చేశాక తాము ఇంటికొచ్చామన్నారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదన్నారు. తన తండ్రి ముఖ్య పదవిలో ఉండి విరమణ చెందారని 2011లో ఉద్యోగం పేరుతో నగదు మోసానికి పాల్పడినట్లు పలువురు ఫిర్యాదు చేశారన్నారు. పదవీ విరమణ తర్వాత ఓ అధికారికి ఎలాంటి గౌరవం లభిస్తుందో ఈ సమాజంలో తెలిసిన విషయమే అన్నారు. దిండుక్కల్ కళాశాలలో పని చేసే తాను ఒక్కరోజు మాత్రమే కళాశాలకు వెళ్లినట్లు, ఆ తర్వాత సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. తన తల్లి కిందపడి గాయమై మాట్లాడలేని స్థాయిలో ఉండటంతో ఆమెకు తోడుగా ఉన్నట్లు తెలిపారు. తనకు ఏ అధికారులూ తెలియరని చెప్పారు. అజిత్‌కుమార్ తల్లికి తాను ఎన్నోసార్లు క్షమాపణలు చెప్పానన్నారు.

దాత అందజేసిన ఇత్తడి బక్కెట్లతో ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తదితరులు

అమ్మవారికి 20 ఇత్తడి బక్కెట్ల కానుక

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారికి శనివారం కుంభకోణంకు చెందిన దామోధరం అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి 20 ఇత్తడి బక్కెట్లను కానుకగా అంజేశారు. ఆలయంలో ఇత్తడి బక్కెట్లను ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌కు దాత అందజేయగా.. వీటి ఖరీదు రూ.60 వేలు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.

విజయ్ రాజకీయ పాఠాలు నేర్చుకుంటున్నారు

మంత్రి కోవి చెళియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విజయ్ ఇంకా రాజకీయ పాఠాలు నేర్చుకుంటున్నారని ఉన్నతవిద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ అన్నారు. తంజావూర్ కార్పొరేషన్ పరిధిలోని 10వ వార్డు ప్రాంతంలో 'ఓరణియిల్ తమిళనాడు' కార్యక్రమాన్ని మంత్రి శనివారం పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి డీఎంకే విజయాలు వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఇటీవల రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ఎన్నికల్లో పోటీ చేయకుండా, పార్లమెంట్, స్థానిక ఎన్నికలను దాటవేస్తూ నేరుగా ముఖ్యమంత్రి కుర్చీని లక్ష్యంగా చేసుకుంటున్న నాయకుడు.. స్టాలిన్ పరందూర్ సమస్యపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఆయన గతంలో పరందూర్ వెళ్లినప్పుడు క్యారవ్యాన్‌లోనే ఉండిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు.

పోలీసు వ్యవస్థ అస్తవ్యస్తం: ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో పోలీసు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. కాపలాదారుడు అజిత్‌కుమార్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టిన వీడియో తీసిన శక్తీశ్వరన్ తనకు భద్రత కావాలని డీజీపీకి విన్నవించారన్నారు. పోలీసులు రౌడీలతో కలిసి పని చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల ఓ లైంగిక కేసులో మద్రాసు హైకోర్టు ఆరోపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి అని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

చెన్నై పట్టినపాక్కం అవర్‌లేడీ నర్క్కరుణై అన్నై చర్చి నుంచి శాంథోం చర్చి వరకు శనివారం రథోత్సవం సాగింది. క్రైసవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వన్యమృగాల బారినుంచి జీవాలను కాపాడండి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వన్యమృగాలు, వీధి కుక్కల బారినుంచి గొర్రెలు, మేకల ప్రాణాలు కాపాడటానికి చర్యలు తీసుకోవాలని కరూర్ జిల్లా వాసులు అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలోని కరవు పీడిత ప్రాంతాలైన కె.పరమత్తి, కడవు పంచాయతీ యూనియన్‌లలో పశువుల పెంపకం ప్రధాన వృత్తి. ముఖ్యంగా కె.పరమత్తి పంచాయతి యూనియన్ పరిధిలోని గ్రామాల్లో వేలాది మంది మేకల పెంపకంతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి దొడ్లలో ఉంచిన గొర్రెలు, మేకలపై తోడేళ్లు, నక్కలు, వన్యమృగాలు, వీధి కుక్కలు దాడిచేసి తింటున్నాయి. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలో జీవాలను రక్షించాలని తమిళనాడు రైతు రక్షణ సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

వన్యమృగాల దాడిలో మృతిచెందిన గొర్రెలు

పోక్సో కేసులో దోషికి 20ఏళ్ల జైలు శిక్ష

ప్యారిస్, న్యూస్‌టుడే: పోక్సో కేసులో దోషికి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. చెన్నై పుళియంతోప్పులో ఉంటున్న ఏడేళ్ల బాలికపై 2022లో 60 ఏళ్ల వయసున్న వ్యక్తి లైంగిక వేధింపులకి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎంకేబీ నగర్ ఆల్ ఉమెన్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ పోక్సో కోర్టులో ఉంది. ఈ నేపథ్యంలో విచారణ శుక్రవారం ముగిసింది. నేరం రుజువు కావడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంట్లో నగల చోరీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇంటి తాళాలు పగులకొట్టి నగలు చోరీ చేసిన ఘటన తంజావూర్‌లో చోటుచేసకుంది. పోలీసుల కథనం మేరకు.. తంజావూర్ వైద్యకళాశాల రోడ్డుకు చెందిన జయకుమార్(49) హోటల్ నడుపుతున్నాడు. ఇతని భార్య సుకన్య. శుక్రవారం జయకుమార్ హోటల్‌కి వెళ్లిపోయాడు. సుకన్య ఇంటికి తాళాలు వేసి బయటికెళ్లింది. సాయంత్రం జయకుమార్ ఇంటి కొచ్చి చూడగా తాళాలు పగులగొట్టి కనిపించాయి. బీరువాలో ఉన్న 50 సవర్ల నగలు ఎత్తుకెళ్లిపోయినట్లు గుర్తించాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

రాయచోటి, సుండుపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం రాయవరంలోని శేషాచల అటవీ సమీపంలోని కావలిపల్లి వద్ద శనివారం తనిఖీలు నిర్వహించగా రూ.80 లక్షల విలువైన 26 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి తెలిపారు. స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం విలేకరులతో వివరాలు వెల్లడించారు. ఎర్ర చందనం దుంగలు నరికి అక్రమంగా దుంగలను డంప్ చేస్తుండగా వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పోలీసులపై కూలీలు ఎదురు తిరిగారన్నారు. వారిని నిలువరించగా పది మంది కూలీలు పారిపోగా తమిళనాడుకు చెందిన గోవిందన్(43) చిక్కడంతో అరెస్టు చేశామన్నారు. అతని నుంచి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, రెండు గొడ్డళ్లు, కీప్యాడ్ సెల్‌ఫోన్, కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గోవిందన్‌పై గతంలో వైఎస్సార్ కడప జిల్లాలోని దువ్వూరు, ఖాజీపేట, సుండుపల్లి పోలీసు స్టేషన్లలో ఎర్రచందనం కేసులు నమోదై ఉన్నాయని ఆయన వివరించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను చాకచక్యంగా అడ్డుకుని దుంగలు స్వాధీనం చేసుకున్న రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, డీఎస్పీ కృష్ణమోహన్, గ్రామీణ సీఐ వరప్రసాద్, ఎస్సై శ్రీనివాసులును అభినందించారు.

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, నిందితులను చూపుతున్న పోలీసులు

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు.. దంపతుల మృతి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: పెరంబలూర్ జిల్లా వేపంతట్టై తాలూకా పెరియవడక్కరై గ్రామానికి చెందిన బాలాజీ(38), భార్య చిత్ర(32) కలిసి శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వేపంతట్టైకు బయల్దేరారు. వెణ్‌పావూర్ అటవీ మార్గంలో మారియమ్మన్ ఆలయం వద్ద వెళ్తుండగా పెరంబలూర్ నుంచి కళ్లకురిచ్చి వైపు వెళుతున్న ప్రభుత్వ బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో బైక్ పైనుంచి కిందపడిన దంపతులు తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం మేరకు కై.కళత్తూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి బస్సు డ్రైవర్ అరుంపావూర్‌కు చెందిన చిన్నతంబి (33)ని అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని కూలీ...

మణికంఠన్ (పాతచిత్రం)

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం సెంజియగరం గ్రామానికి చెందిన మణికంఠన్ (28) రైతు కూలీ. ఈయన తన బంధువు సంతోష్‌తో కలిసి శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఊత్తుకోటకు చేరుకున్నాడు. ఇంట్లోకి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసి తిరుగు పయనమయ్యారు. కోట ప్రాంతంలో వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మణికంఠన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన సంతోష్‌ను స్థానికులు చెన్నై జీహెచ్‌కు తరలించారు. పోలీసులు మణికంఠన్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు...

విల్లివాక్కం: వ్యాను డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఊటీలోని బంధువుల శుభకార్యంలో పాల్గొన్న 22 మంది శుక్రవారం రాత్రి వ్యానులో తిరుగు పయనమయ్యారు. నీలగిరి జిల్లా బర్లియార్ సమీపంలోని కురుంబాడి ప్రాంతంలో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో వ్యానులో ఉన్న సామినాథన్ (44) అనే వ్యక్తి తలకు తీవ్రగాయమైంది. దీంతో అతన్ని కున్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. గాయపడిన 14 మందిని మేట్టుపాలయం ప్రభుత్వ ఆస్పత్రిలో, మరో 8 మందిని కున్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

తమిళగ వాళ్వురిమై కట్చి జిల్లా కార్యదర్శి హత్య

మణిమారన్ (పాతచిత్రం)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తమిళగ వాళ్వురిమై కట్చి కారైక్కల్ జిల్లా కార్యదర్శిగా మణిమారన్ వ్యవహరిస్తున్నారు. ఈయన శనివారం ఉదయం మైలాడుదురైలో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొని మైలాడుదురై సమీపంలోని సెంబనార్ కోవిల్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద కారులో వెళుతుండగా అడ్డగించిన దుండగులు కారు అద్దాలు పగులగొట్టారు. భయాందోళనకు గురైన మణిమారన్ కారు దిగి పరుగులు తీశారు. వెంబడించిన దుండగులు మారణాయుధాలతో దాడిచేసి హతమార్చారు. సమాచారం మేరకు సెంబనార్ కోవిల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. పీఎంకే కారైక్కాల్ జిల్లా కార్యదర్శిగా ఉన్న దైవశిఖామణి 2022లో హత్యకు గురైయ్యారని, ఈ కేసులో మొదటి నిందితుడిగా మణిమారన్ ఉన్నారని, ఆ కక్షలతో మణిమారన్ హత్యకు గురై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. నిందితులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ స్టాలిన్ నేతృత్వంలో ఐదు ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

క్రైం కార్నర్

వివాహిత ఆత్మహత్య

ప్యారిస్, న్యూస్‌టుడే: వివాహిత ఆత్మహత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కన్నియాకుమరి జిల్లా కరుంగల్ వద్ద ఉన్న తిక్కణంగోడు తూర్పు దారావిళై ప్రాంతానికి చెందిన రాబిన్‌సన్ కుమార్తె జెమలా(26) బీఎస్సీ నర్సింగ్ చదివింది. ఆమె, నితిన్‌రాజ్(26) అనే ఇంజినీర్ ప్రేమించుకున్నారు. వేర్వేరు సామాజిక వర్గాలకు చెందినవారు కావడంతో వివాహానికి తల్లిదండ్రులు వ్యతిరేకత తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాల అంగీకారంతో గత జనవరిలో వివాహం జరిగింది. నితిన్‌రాజ్ సరిగా ఉద్యోగానికి వెళ్లకుండా ఉండటంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. శుక్రవారం జెమలా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లిదండ్రులకు నితిన్‌రాజ్ బంధువులు ఫోన్ చేశారు. సమాచారం అందిన పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. జెమలా తల్లి పుష్పలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివాహ సమయంలో రూ.7 లక్షల నగదు, 50 సవర్ల నగలు, ఇంటికి అవసరమైన వస్తువులు ఇచ్చినట్లు, పెళ్లయిన 2 నెలల నుంచి రూ.5 లక్షలు వరకట్నం అడిగారన్నారు. ఎలాగైనా నగదు తీసుకురావాలని అత్తింటివారు వేధించారన్నారు. తాను బంగారు గొలుసు తాకట్టు పెట్టి రూ.5 లక్షలు ఇచ్చినట్లు, ఇకపై గొడవ ఉండకూడదని సమాధానపరిచినట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్ రమ్మీలో డబ్బులు పోగొట్టుకుని యువకుడు...

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ రమ్మీలో నగదు కోల్పోయిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుచ్చిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... తిరుచ్చి కాట్టుచోళన్ నగర్‌కు చెందిన కిషోర్ కుమార్ (32)కు భార్య, ఓ కుమార్తె ఉన్నారు. కిషోర్‌కుమార్ స్థానికంగా ఓ ఎలక్ట్రికల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్ రమ్మీకి బానిసైన అతను రూ.లక్షల నగదు పోగొట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురై శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మత్తుపదార్థాల కేసులో మరొకరి అరెస్టు

బయాస్ షమెట్

ప్యారిస్: మత్తుపదార్థాల కేసులో పోలీసులు మరొకరిని అరెస్టు చేశారు. చెన్నై నుంగంబాక్కం పోలీసులు గత నెల 18న నుంగంబాక్కం వాతావరణ పరిశోధన కేంద్రం వద్ద కొకైన్‌తో ఉన్న ప్రదీప్‌కుమార్‌ని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసులో సంబంధం ఉన్న పశ్చిమాఫ్రికాకు చెందిన జాన్, శ్రీకాంత్, ప్రసాద్, కృష్ణ మొదలైన వారిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో పరారీలో ఉన్న బయాస్ షమెట్‌ని శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం అతన్ని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

నగదు మోసానికి పాల్పడిన అన్నాడీఎంకే నేత...

అరెస్టయిన బాలమురుగన్

విల్లివాక్కం: స్థలం ఇప్పిస్తానని నమ్మించి నాయ్యావాది నుంచి రూ.96 లక్షలు తీసుకొని మోసానికి పాల్పడిన అన్నాడీఎంకే నేత బాలమురుగన్‌ని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కరూర్ జిల్లా వాంగల్‌కు చెందిన బాలమురుగన్(52) ప్రస్తుతం అన్నాడీఎంకే కరూర్ జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారి అయిన ఈయన కరూర్‌కు చెందిన న్యాయవాది రఘునాథన్‌కు స్థలం ఇప్పిస్తానని రూ.96 లక్షలు తీసుకున్నాడు. రోజులు గడచినా స్థలం తీసివ్వకపోవడంతో రఘునాథన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జిల్లా నేర విభాగ పోలీసులు శనివారం ఉదయం బాలమురుగన్‌ని అరెస్టు చేసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న అన్నాడీఎంకే మాజీమంత్రి ఎంఆర్ విజయభాస్కర్ ఎస్పీ కార్యాలయానికి వెళ్లి బాలమురుగన్‌ని సంప్రదించారు.

చోరీ కేసులో మహిళ...

విల్లివాక్కం: అద్దెకున్న ఇంటి యజమాని ఇంట్లో నగలు, నగదు చోరీకి పాల్పడిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఈరోడ్ శాస్త్రినగర్ సమీపంలో సద్దైయంపాలయంకు చెందిన ప్రభుత్వ బస్సు డ్రైవర్ జయకుమార్(55) భార్య రేవతి రెడీమేడ్ సంస్థలో టైలర్‌గా పని చేస్తున్నారు. జయకుమార్ గ్రౌండ్‌ఫ్లోర్ ఇంటిని అద్దెకిచ్చారు. ఆయన మొదటి అంతస్తులో భార్య, కుమార్తెతో ఉంటున్నారు. ఇంటి తాళం ముగ్గురి వద్ద ప్రత్యేకంగా ఉంది. ఈ నేపథ్యంలో జయకుమార్ వద్ద ఉన్న తాళం కొద్దిరోజులకు ముందు కనిపించలేదు. ఈనెల 2న జయకుమార్, రేవతి ఉద్యోగానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికొచ్చిన రేవతి బీరువా తెరచి చూడగా వస్తువులు చిందరవందరగా ఉండడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. బీరువాలోని 15 సవర్ల నగలు, రూ.7,500 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈరోడ్ సౌత్ పోలీసులు ఇంట్లో అద్దెకుంటున్న మణిమేగలైను(28) అరెస్టు చేసి 15 సవర్ల నగలు స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.

గుట్కా తరలిస్తున్న ముగ్గురు...

అజారుద్దీన్, అప్పు, అజిత్‌కుమార్

ప్యారిస్: గుట్కా తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై ఆదంబాక్కం పోలీసులు శుక్రవారం అంబేడ్కర్ రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు అటుగా వచ్చిన ఆటో ఆపి తనిఖీ చేశారు. అందులో పొగాకు ఉత్పత్తులు ఉన్నట్లు గుర్తించారు. ఆటోలో ఉన్న అజారుద్దీన్, అప్పు, అజిత్‌కుమార్‌లను అరెస్టు చేశారు. ఆటో సహా 94 కిలోల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.

ఉళుందూర్‌పేట ఆసుపత్రిలో ఇరువర్గాల ఘర్షణ

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కళ్లకురిచ్చి జిల్లా ఉళుందూర్‌పేట సమీపంలోని ఉ.సెల్లూర్ గ్రామానికి చెందిన మోహన్ కుటుంబానికి, ఏళుమలై అనే వ్యక్తి కుటుంబానికి 6 నెలల క్రితం పొలంలో పశువుల మేత విషయమై గొడవ జరిగింది. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం ఏళుమలై కుటుంబానికి చెందిన శేఖర్ మోహన్‌ను మోహన్ కుటుంబీకులు అసభ్య పదజాలంతో దూషించినట్లు తెలుస్తోంది. దీంతో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. ఒకరిపై ఒకరు దుడ్డుకర్రలతో దాడి జరుపుకున్నారు. ఘటనలో గాయపడిన ఇరువర్గాలకు చెందిన వారిని ఉళుందూర్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ కూడా ఘర్షణ చోటుచేసుకుని దాడులకు పాల్పడ్డారు. దీంతో ఆసుపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం మేరకు ఉళుందూర్‌పేట పోలీసులు ఆసుపత్రికి చేరుకొని ఇరు వర్గాలతో చర్చించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు తిరుపతి

ఆదివారం జులై 6, 2025

రథంపై ఊరేగుతున్న జగన్నాథుడు

రథాన్ని లాగుతున్న భక్తులు

వైభవంగా జగన్నాథ రథయాత్ర

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పురవీధుల్లో జగన్నాథ రథయాత్రను ఇస్కాన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ, బలరామ, సుభద్రా దేవిలను ప్రత్యేకంగా అలంకరించారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలు, హరేరామ.. హరేకృష్ణా భజనలు, కోలాటాల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ఇరకందీవి.. రైతుకు భారంగా..

తడ మండలం ఇరకం దీవిలో వ్యవసాయం రైతులకు భారంగా మారుతోంది. నాట్లు వేయడం మొదలు కోత కోసి పంట అమ్ముకునే వరకు అడుగడుగునా అదనపు రవాణా భారం వారిని వేధిస్తోంది. మార్చిలో కోత కోసిన బీపీటీ రకం ధాన్యాన్ని నిల్వ చేశారు. ఇప్పుడు ధర కొంచెం పెరగడంతో విక్రయించే పనిలో పడ్డారు. సాధారణంగా రైతులు ధాన్యం విక్రయించారంటే పొలం నుంచి రహదారిపైకి చేర్చేందుకు ట్రాక్టరు బాడుగ బస్తాకు రూ.20 దాకా ఖర్చవుతుంది ఇరకం దీవి రైతులకైతే నాలుగు రెట్లు అదనమవుతుంది. ఇంటి నుంచి ధాన్యం బస్తాలను రేవుకు తరలించేందుకు ట్రాక్టరు బాడుగ బస్తాకు రూ.20, ట్రాక్టరుకు ఎక్కించి తిరిగి పడవలోకి చేర్చేందుకు కూలీలకు రూ.30, దీవి నుంచి భీములవారిపాళెం రేవుకు పడవ అద్దె రూ.20.. ఇలా మొత్తం రూ.80-90 దాకా వ్యయం చేయాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, తడ**

ఆదివారం ప్రత్యేకం

ఖాన్‌సాబ్ మిట్ట బిస్కెట్లు.. నోరూరేట్లు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: రుచికరమైన, నోరూరించే బిస్కెట్ల తయారీకి చౌడేపల్లె మండలం 29.ఏ.చింతామకులపల్లె పంచాయతీ ఖాన్‌సాబ్ మిట్ట గ్రామానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. తరతరాలుగా 90 కుటుంబాలు బిస్కెట్ల తయారీని కుటీర పరిశ్రమగా ఏర్పరచుకున్నాయి. ఇక్కడ ప్రతి ఇల్లు ఓ పరిశ్రమను తలపిస్తుంది. మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఇక్కడ బిస్కెట్లు తయారు చేస్తారు. ఇవీ ప్రత్యేకం.. సాల్ట్ బిస్కెట్లు, కొబ్బరి, స్వీటు, వెన్న, రాగి, శనగ గింజలు, దిల్‌పాసంద్ తదితర బిస్కెట్లు ఇక్కడ తయారు చేస్తారు. ఎక్కువగా రాగి, శనగగింజల బిస్కెట్లను ఇష్టపడతారని తయారీదారులు పేర్కొంటున్నారు. చిత్తూరు జిల్లాకే కాకుండా కడప, రాయచోటి, మదనపల్లె, బెంగళూరు తదితర ప్రాంతాలకు బిస్కెట్లు సరఫరా చేస్తారు. మారుమూలకు సైతం ద్విచక్ర వాహనాలపై వెళ్లి విక్రయిస్తున్నారు.

చెట్టు కింద డెలివరీ బాయ్

చెట్టు కింద ప్లీడర్ గురించి మనకు తెలుసు. చెట్టు కింద డెలివరీ బాయ్ గురించి ఎప్పుడైనా విన్నారా? అవునండి.. వీరు చేస్తోంది దాదాపు అలాంటి పనే. సాధారణంగా ఆన్‌లైన్‌లో వస్తువులు కొంటే డెలివరీ సిబ్బంది ఇంటి వద్దకు తెచ్చి ఇస్తారు. కానీ కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల వద్ద మాత్రం కుప్పగా పోసి కొనుగోలుదారులనే తీసుకెళ్లమంటున్నారు. ఎందుకంటే వైద్య కళాశాలలో పనిచేసే సిబ్బంది, విద్యార్థులు, రోగులు, పరిసర ప్రాంతాల ప్రజలకు రోజూ 300 పార్శిళ్ల వరకు వస్తాయి. వీటిని ఆసుపత్రిలోకి వెళ్లి ఇవ్వడం ఇబ్బందిగా ఉండటంతో ఇలా అందిస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. **- ఈనాడు, చిత్తూరు**

మా మంచి మాస్టార్లు

ఊరికి, బడికి దూరంగా అడవిలో జీవిస్తున్న యానాదుల పిల్లలను బడివైపు మళ్లించడానికి చౌడేపల్లె మండలం గోసులకుర ప్పల్లె ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, నాగరాజు కృషి చేస్తున్నారు. పేరుకే మండల కేంద్రానికి సమీపంలో యానాది కాలనీవాసులున్నా.. అన్నింటా వెనుకబాటే. 20 కుటుంబాలున్న ఈ కాలనీ నుంచి తొమ్మిది మంది చిన్నారులను పాఠశాలలో చేర్చుకున్నారు. బడి అంటేనే పారిపోతున్న వారికి తినుబండారాలు ఇచ్చి మచ్చిక చేసుకుని పాఠశాలకు తీసుకొస్తున్నారు. ఉదయం, సాయంత్రం మాస్టార్లు పిల్లలు ద్విచక్ర వాహనంపై బడికి తీసుకొచ్చి తిరిగి ఇంటి దగ్గర వదులుతున్నారు. నిజంగా ఈ మాస్టార్లది ఎంత మంచి మనసో కదూ! **- న్యూస్‌టుడే, చౌడేపల్లె**

ఉద్యోగి ఆలోచన.. పచ్చని వనమైంది

కార్యాలయ ఆవరణలో చెట్టు

వాసురెడ్డి, విశ్రాంత ఏడీఈ

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారు విధుల నిర్వహణకే పరిమితమవడం సాధారణ విషయం. దీనికి భిన్నంగా 2012 మే 24న చంద్రగిరిలో విద్యుత్తు సబ్ డివిజన్ నూతన కార్యాలయం ప్రారంభం రోజున అప్పటి ఏడీఈ ఎస్.వాసురెడ్డికి వచ్చిన ఓ ఆలోచన నేడు వన మహోత్సవానికి నాంది అయ్యింది. చంద్రగిరి సబ్‌డివిజన్ పరిధిలోని తొండవాడ, శానంబట్ల, పేరూరు, భీమవరం, గంగుడుపల్లి, పనపాకం విద్యుత్తు ఉప కేంద్రాల్లోని సిబ్బంది సైతం అధికారి ఆలోచనను ఏకీభవించారు. సిబ్బంది తమ వంతుగా చందాలు వేసుకుని రూ.2 లక్షలతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి సబ్‌డివిజన్ పరిధిలోని ఆరు ఉప కేంద్రాల్లో సుమారు వెయ్యి మొక్కలు ఒకేరోజు నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి అప్పటి మంత్రి గల్లా అరుణకుమారిని ఆహ్వానించి ఆమెతో ఓ మొక్క నాటించారు. చిత్తూరు నుంచి ఫలసాయం మొక్కలు తెచ్చి ఆయా ఉప కేంద్రాల్లోని సిబ్బందితో నాటించి.. సంరక్షణ బాధ్యత వారికే అప్పగించారు. నేడు వృక్షాలుగా మారి ఫలసాయం అందిస్తున్నాయి.

10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశాలు


హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు చూపుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేసిన తర్వాత తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

● **ఇసుక తవ్వకాలు నిషేధం:** వర్షాలు దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15 వరకు స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలపై నిషేధం విధించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరా కేవలం అధీకృత సరఫరా పాయింట్ల నుంచి మాత్రమే సరఫరా జరుగుతుందన్నారు.

SREE RAMA ENGINEERING COLLEGE (SRET)
(AUTONOMOUS)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
ACCREDITED BY NAAC WITH GRADE 'A' & NBA (CSE & ECE)
Rami Reddy Nagar, Karakambadi Road, Mangalam (P) TIRUPATI-517507, website : www.sreerama.ac.in | email: info@sreerama.ac.in
EAPCET / ECET / ICET / PGECET - SRET
FACULTY REQUIREMENT (FACULTY SELECTIONS)
Applications are invited from the eligible and interested candidates for the following faculty positions in various departments
• Professors - Associate Professors- Assistant Professors in Civil, EEE, ME, ECE, CSE, AI & DS, AI & ML,MBA, MCA, English, Mathematics, Physics & Chemistry.
• Trainers for Verbal, aptitude skills, technical skills and Program Skills.
• Non Teaching positions: Administrative officer, Physical Director, Lab Technicians, DTP operators with essential computer skills.
• Qualification, experience and pay scale as per AICTE / UGC Norms.
• The filled in application along with Proofs of educational qualifications and experience may please be sent to jobs@sreerama.ac.in
• Last date for submission of applications along with enclosures is 13.07.2025
Ph: 0877- 2233699, Cell : 99634 66669, 94905 52992
PRINCIPAL

సర్వదర్శనానికి 14 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు 14 గంటలో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,001 మంది దర్శించుకోగా రూ.3.53 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ప్రమాదంతో పట్టుబడిన ఎర్ర దుంగల కారు

నాయుడుపేట పట్టణం: ఓ ప్రమాదం ఎర్రచందనం అక్రమ రవాణా గుట్టును రట్టు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాయుడుపేట అగ్నిమాపక కార్యాలయం ఎదురుగా శనివారం దూసుకెళ్తున్న ఓ కారు స్కూటీని ఢీకొట్టింది. స్కూటీని నడుపుతున్న శ్రీనివాసులు అనే వ్యక్తి గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తులు పారిపోయారు. ఆరా తీయగా.. వెంకటగిరి సమీప ప్రాంతాల నుంచి తప్పుడు నంబరు ప్లేటుతో కారులో 46 ఎర్రచందనం దుంగలతో చెన్నై వెళ్లేందుకు ఇద్దరు వ్యక్తులు బయల్దేరారు. అగ్నిమాపక కార్యాలయం వద్ద ప్రమాదం జరగడంతో వారు పారిపోయారు. స్థానికులు గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. అటవీశాఖ అధికారులు ఎర్రచందనం దుంగలను లెక్కించి వెంకటగిరి తరలించారు. వీటిని మూడో గ్రేడ్ ఎర్రచందనం దుంగలుగా అంచనాకొచ్చారు. కారు సురేష్ అనే వ్యక్తి పేరిట ఉన్నట్లు నిర్ధారించారు.

రేపటి నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: సోమవారం నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి విద్యార్థులు తమ ధ్రువపత్రాలను ఆన్‌లైన్ విధానంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. తిరుపతి ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల పాత ఎంబీఏ భవనంలో విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం ఈసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఇక్కడా మరో కౌన్సెలింగ్ హెల్ప్‌లైన్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈఏపీసెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులు అనుమానాల నివృత్తికి 94410 05225 చరవాణి నంబరులో ఆచార్య వివేకానందరెడ్డిని సంప్రదించవచ్చు.

నల్లబజారుకు పేదల బియ్యం

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యథేచ్ఛగా తరలింపు

● లేబుళ్లు సైతం మార్చకుండా రవాణా

పుత్తూరు, న్యూస్‌టుడే: ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడంటారు. పేదల బియ్యం పక్కదారి పట్టించేందుకు సహకరిస్తున్న ఇంటి దొంగ దొరికినా ఇతడిని ఆడిచ్చిన సూత్రధారుల వైపు కన్నెత్తి చూసేందుకు ఉమ్మడి జిల్లా యంత్రాంగం సాహసించడం లేదు. దీంతో తెల్ల బియ్యం నల్లబజారుకు నిరాటంకంగా తరలుతోంది. వైకాపా హయాంలో దర్జాగా అక్రమాలకు పాల్పడినవారే ఇప్పుడూ కొనసాగించడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యం అక్రమ రవాణా అరికట్టాలని శతవిధాలా ప్రయత్నం చేస్తుండగా లేబుళ్లతో సహా తరలించడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో నిత్యం నగరి, తడ, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి, పలమనేరు, కుప్పం, జీడీ నెల్లూరు నుంచి పది లారీలకు తగ్గకుండా బియ్యం తరలిపోతోంది. గతంలో.. చిత్తూరు జిల్లాలోని విజయపురం నుంచి తమిళనాడుకు, గుడిపాల, యాదమరి, నగరి నుంచి కర్ణాటకలోని చింతామణికి, తిరుపతి జిల్లాలో ఏర్పేడు, నాయుడుపేట, గూడూరు నుంచి కాకినాడ తదితర పోర్టులకు అక్రమంగా తరలించేవారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో	
రేషన్ కార్డులు:	10.5 లక్షలు
ఎంఎల్ఎస్ పాయింట్లు:	22

బస్తాలపై లేబుళ్లతో సహా..

గత నెల 30న నగరిలో ప్రభుత్వ లేబుళ్లతో సహా 13 టన్నుల రేషన్ బియ్యం పట్టుబడటం సంచలనం రేపింది. గతంలో అక్రమార్కులు ఆయా మండలాల్లో కొందరు ఏజెంట్లను నియమించుకుని బియ్యం కొనుగోలు చేసి గోదాముకు చేర్చి ఆపై గోతాములు మార్చేసి రవాణా చేస్తుంటారు. నగరికి చెందిన అమృతరాజ్ నాడార్ లేబుళ్లతో సహా ఉన్న బియ్యం బస్తాలను తన గోదాంలో ఉంచడంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా శ్రీకాళహస్తి నుంచి నాయుడుపేటకు తరలిస్తున్న లేబుళ్ల బస్తాలను సైతం అధికారులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అక్రమార్కులపై పీడీ యాక్టు పెడితే కొంతమేర ఈ అక్రమ వ్యాపారం కట్టడి చేయొచ్చు.

నగరిలోని ఓ ప్రైవేటు గోదాంలో లేబుళ్లతో సహా పట్టుబడిన రేషన్ బియ్యం బస్తాలు (పాత చిత్రం)

సీఎస్ డీటీలు ఎక్కడ..?

తహసీల్దార్ కార్యాలయాల్లో సీఎస్ డీటీలు లేకపోవడంతో ఆ శాఖలో ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితి. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జేసీలు తరచూ గోదాములు తనిఖీ చేసి అనుమానం ఉంటే స్టాక్ రిజిస్టర్, స్టాకు తనిఖీ చేస్తే అక్కడి సిబ్బందికి భయం ఉంటుంది. జేసీలు, పౌరసరఫరాల శాఖ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో నేరుగా గోదాముల నుంచే లోడ్‌లకు లోడ్‌లు అమ్మేస్తున్నారు.

తరచూ తనిఖీ చేయిస్తాం..

జిల్లాలోని రేషన్ బియ్యం గోదాముల్లో తరచూ తనిఖీలు చేయిస్తాం. లోటుపాట్లు ఉంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం. నగరిలో పట్టుబడిన బియ్యంపై ఇప్పటికే విచారణ కొనసాగుతోంది. అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లు తనిఖీ చేస్తాం.
- శంకరన్, డీఎస్వో, చిత్తూరు

సూత్రధారులను విస్మరించి..

పుత్తూరు, పిచ్చాటూరు పౌరసరఫరాలశాఖ గోదాంలో గతేడాది సెప్టెంబరులో రూ.2 కోట్ల విలువైన రేషన్ బియ్యాన్ని గోదాం డీటీ విష్ణు అమ్మేయగా... అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు.. ఆపై పాత్రధారులు, సూత్రధారులవైపు కన్నెత్తిచూసేందుకు సాహసించ లేదు.

KRISHNAM VANDE JAGAD-GURUM
Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
క్రిష్ణ పరమాత్మ మాత్రమే పూజకు అర్హుడు మరియు ఏకైక గురువు. శత్రువు ఎవరైనా సరే నిర్భయంగా ఉండండి. జప ఆన్‌లైన్‌లో - క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి ఈ క్రింది మంత్రాన్ని ప్రాక్టీస్ చేయండి. ప్రహ్లాదుడిలా అజేయుడిలా మారండి, శత్రు వినాశాయ - దేవి ప్రత్యంగిర లేదా వారాహి ఆశీర్వాదాలు మరియు రక్షణ కూడా మీరు ఈ శ్రీ క్రిష్ణ నరసింహ మంత్రాన్ని జపించినపుడు వెంటనే లభిస్తాయి. జప సాధన సహాయం కోసం https://x.com/SriKrishnNrsimh ఆన్ లైన్‌లో సంప్రదించండి. మీరు ధర్మ లేదా భక్తి మార్గంలో ఉన్నట్లయితే తప్పక మీకు నేను సహాయం చేస్తాను.
7th July - ANURADHA NAKSHATRA - అనురాధ నక్షత్ర
ప్రేమమూర్తులైన గోమాత మరియు స్త్రీల రక్షణ కోసం ప్రేమ గెలుపు కోసం జపించండి
శుచి, అశుచి ఈ రెండు పట్టించుకోకుండా ఎప్పుడైనా మంత్రం జపించవచ్చు
(మాంసాహారం తినేవారు కూడా సందేహించకుండా జపించవచ్చు)
Sri Krishna Narasimha Japa Song 1
Krishn Krishn Krishnaa Krishnaa; Krishn Krishn Krishnaa Krishnaa; Krishna Om Krishna Namo Krishna Bhagavate Sree-Krishna-Vasudevaya Namah
క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా, క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా
క్రిష్ణ-ఓం క్రిష్ణ-నమో క్రిష్ణ-భగవతే శ్రీ-క్రిష్ణ-వాసుదేవాయ నమః
Sri Krishna Narasimha Japa Song 2
Krishna Bhakt Sreenivasa Rao Challa క్రిష్ణ భక్త శ్రీనివాస రావు చల్లా
srikrishnanarasimha@srikrishnanarasimha.org

Fond Memories

V. GOURI PRASAD
(14.05.1973 – 06.07.2024)
S/o Annapurna & Balakrishna
B/o V. Gouri & V. Gouri Sankar
Pradhan Sahayak Engineer, Coast Guard.
Former Dist. Convenor,
BJP Ex-Service Cell Ernakulam.
Vacuum remains, absence is felt, pain lingers as life goes on.
Chithra, Supreeth & Supraba

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్ర కుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల పక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ఎస్వీయూ ఉద్యోగులకు జీతాలెప్పుడో?

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీలో ఉద్యోగుల జీతభత్యాలు ఈ నెలలో ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నట్లు వర్సిటీ ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏడాది కాలంగా వర్సిటీ ఉద్యోగులకు రెండు, మూడు నెలలు తప్ప, మిగిలిన నెలల్లో ఏనాడు జీతాలు సరిగా అందలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్సిటీ పాలక పెద్దలు, ఆర్థిక శాఖ విభాగం ముఖ్య అధికారులు విశ్వవిద్యాలయంలోని శాశ్వత ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

● రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.238 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగినప్పటికీ, ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందుకోలేక అవస్థలు పడుతున్నామంటూ ఉద్యోగులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో ఇటీవల రూ.45 కోట్లు వచ్చాయి. ఇందులో రూ.18 కోట్ల మేర ప్రతి నెలా జీతాలకు అవసరం అవుతుంది. అయితే ఈ మాసంలో ఆర్థిక వనరులు పూర్తిగా మూసుకుపోవడంతో జీతాలు ఎప్పుడు వస్తాయో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉద్యోగులు సతమతమవుతున్నారు.

గాలివీధిలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం

భక్తిశ్రద్ధలతో మొహర్రం

మొహర్రంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుపతి గాలి వీధిలో శనివారం అర్ధరాత్రి అగ్నిగుండం వెలిగించారు. పీర్ల వద్ద ముస్లింలు, హిందువులు ప్రార్థనలు చేశారు. ఇక్కడే పాటల కచేరీ ఏర్పాటు చేశారు. బండ్లవీధి పీర్లచావిడి వద్ద భక్తులు విశేషంగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం అగ్నిగుండం ప్రవేశం అనంతరం పీర్లతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు. **-ఈనాడు, తిరుపతి**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ట్రేడింగ్‌లో లాభాల పేరిట బురిడీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి టెక్నికల్ ట్రైనర్ నుంచి సైబర్ నేరగాళ్లు రూ.34 లక్షలు కాజేశారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవింద వివరాల మేరకు.. స్థానిక తారకరామ నగర్‌కు చెందిన రామరాజు హైదరాబాద్‌లోని సీసీసీ డిజిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో టెక్నికల్ ట్రైనర్‌గా పని చేస్తున్నారు. అతను గతంలోనూ ట్రేడింగ్ చేస్తుండేవారు. ఏప్రిల్ 23వ తేదీన అతని చరవాణికి అమెరికన్ సెంచరీ ఇన్‌వెస్ట్‌మెంట్ పేరిట వాట్సప్ కాల్ వచ్చింది. అపరిచిత వ్యక్తి ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని చెబుతూ కొన్ని లింకులు పంపారు. వాటి ద్వారా ట్రేడింగ్ యాప్‌లో లాగిన్ అయ్యేలా చేశారు. రూ.34 లక్షలు నగదు పెట్టుబడులు పెట్టించి.. ఖాతా వాలెట్‌లో రూ.1.5 కోట్లు ఆదాయం ఉన్నట్లు చూపించారు. ఆ నగదు డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా ఇంకా రూ.28 లక్షలు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు చెప్పారు. మోసపోయినట్లు గుర్తించి 1930కి ఫిర్యాదు చేశారు. శనివారం బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఈ టాప్-20	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact: 8008555167, 9000180635

అపోలో వైద్య నిపుణులను సంప్రదించండి
Apollo HOSPITALS
ఆర్థో క్లినిక్/ మోకాలు & తుంటి కీలు రీప్లేస్‌మెంట్ క్లినిక్ @ చిత్తూరు & అరగొండ
తేది: శనివారం, 12 జులై 2025 సమయం: ఉ.10.00 గం. నుండి మ.1.00 గం. వరకు
అపోలో క్లినిక్ # 17-111, సుందరయ్యార్ స్ట్రీట్, చిత్తూరు - 517001.
తేది: శనివారం, 12 జులై 2025 సమయం: మ.3.00 గం. నుండి సా.6.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవణంపల్లి (మం), చిత్తూరు (జి)

డా. మదన్ మోహన్ రెడ్డి
MS (Ortho), FRCS (UK), MD (France)
జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపి & రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు
చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్
మీకు ఈ దిగువ లక్షణాలు/పరిస్థితులు ఉన్నట్లయితే, మా వైద్యనిపుణుని సంప్రదించండి:
• మోకాలు & తుంటి కీలు సమస్యలు
• మోకాలు & తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలో సలహాలు కోరువారు
ఆర్థోస్కోపి, మొత్తం తుంటి మార్పిడి మరియు వెన్నుముక శస్త్ర చికిత్సలకు ఆరోగ్యశ్రీ స్కీమ్ కలదు.
చిత్తూరు & అరగొండ అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 98854 15915

ఖచితత్వంతో కూడిన రోబోట్ శస్త్రచికిత్సా నైపుణ్యం.
తక్కువ నొప్పి & త్వరగా కోలుకోవడం
దిగువ తెలిపిన వాటికి రోబోటిక్ శస్త్రచికిత్సలు
హృదయసంబంధమైనవి, మోకాలి మార్పిడి /వెన్నుముక సంబంధమైనవి, పెద్దప్రేగు సంబంధమైనవి, తల & మెడ, మూత్రపిండ సంబంధమైనవి, జీర్ణాశయ సంబంధమైనవి, గైనకాలజీ, పీడియాట్రిక్, ఆంకాలజీ
15000+ రోబోటిక్ శస్త్రచికిత్సలు చేయబడినవి
మరిన్ని వివరాలకు సంప్రదించండి : 72999 42572

(c) eenadu

చెస్ ఆడుతున్న ఉద్యోగులు ▸ విజేతలు శేఖర్‌బాబు, శంకర్‌రెడ్డితో ఎస్‌ఈ సురేంద్ర నాయుడు తదితరులు

క్రీడలతో ఉద్యోగుల్లో మానసికోల్లాసం

- విద్యుత్తు శాఖ ఎస్‌ఈ సురేంద్రనాయుడు
- 'ఈనాడు- ఈటీవీ చాంపియన్' ఆధ్వర్యంలో చెస్ పోటీలు

ఈనాడు ఛాంపియన్స్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నిరంతరం ఉద్యోగులు తమ విధుల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారని, అటువంటి ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్‌ఈ) పి.సురేంద్రనాయుడు నాయుడు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్‌ఈ కార్యాలయంలోని సమావేశం మందిరంలో 'ఈనాడు- ఈటీవీ చాంపియన్' ఆధ్వర్యంలో ఇంజినీర్లు, ఉద్యోగులకు చెస్ పోటీలు నిర్వహించారు. 'ఈనాడు' సంస్థ వార్తలకే పరిమితం కాకుండా ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అన్నారు. అనంతరం ఉద్యోగులకు నాలుగు రౌండ్లు చెస్ పోటీలు జరిగాయి. ప్రథమ స్థానాన్ని జి.శేఖర్‌బాబు(పర్సనల్ ఆఫీసర్), ద్వితీయ స్థానాన్ని కె.శంకర్‌రెడ్డి(ఏఈ/ఎల్ఎంఆర్) దక్కించుకున్నారు. విజేతలకు ఎస్‌ఈ సురేంద్రనాయుడు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ వాసవీలత, నగర ఈఈ చంద్రశేఖర్‌రావు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఈఈ జయప్రకాశ్, తిరుపతి సర్కిల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి ఎల్.లీలారామ్, కార్యదర్శి కె.వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: రానున్న జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు తరఫున జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ మేరకు తుది జాబితాను ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.డేనియల్ ప్రదీప్ ప్రకటించారు. ఇందులో రేణిగుంటకు చెందిన ఆదిత్య, తిరుపతికి చెందిన హేమకేష్ ఎంపికయ్యారు. వీరు విశాఖపట్నం వేదికగా త్వరలో జరగనున్న జాతీయ జూనియర్ శిక్షణ శిబిరానికి హాజరుకానున్నారు.

ఆదిత్య ▸ హేమకేష్

రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

తిరుపతి(క్రీడలు): రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్‌ను తిరుపతిలో గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ ఆవిష్కరించారు. కడప జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, షేక్ యూనస్ బాషా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కడప వేదికగా ఈ నెల 13వ తేదీ జరగనున్న ఓపెన్ బాడీ బిల్డింగ్ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఆలోచనలు ఆచరణలోకి తెద్దాం

ఏర్పేడు: ఆలోచన అంశాలను త్వరితగతిన ఆచరణలోకి తీసుకొచ్చేలా శ్రీకారం చుట్టాలని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ తెలిపారు. తిరుపతి ఐఐటీ వేదికగా మూడు రోజుల పాటు నిర్వహించిన నిర్మాణ సామగ్రి, నిర్మాణాల అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పలు దేశాల నుంచి విద్య, పరిశ్రమల, ప్రభుత్వ, పరిశోధన సంస్థల నుంచి 550 మందికి పైగా ప్రతినిధులు సినర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ సమావేశానికి హాజరుకావడం అభినందనీయమన్నారు. వాతావరణంలో మార్పులు, వనరుల కొరత, డిజిటల్ పరివర్తన నిర్మాణాల రూపకల్పనలో మెటీరియల్ ఆవిష్కరణలను గురించి పలు అంశాలను చర్చించారని తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, జులై 6న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
80080 02165
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సత్వర న్యాయం లోక్ అదాలత్‌తోనే సాధ్యం

చిత్తూరు (న్యాయవిభాగం): కక్షిదారులకు సత్వర.. సమ న్యాయం లోక్‌అదాలత్ ద్వారానే సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పేర్కొన్నారు. స్థానిక హైరోడ్డులోని జిల్లా కోర్టు భవనాల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఆమె మాట్లాడారు. ఇక్కడ కేసులు పరిష్కరించుకుంటే అప్పీలుకు అవకాశం ఉండదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి తెలిపారు. వేగవంతమైన, ఖర్చు లేని న్యాయసేవలు అందించాలన్నదే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌లో 5,098 కేసులు పరిష్కారమయ్యాయి.

విడాకులకొచ్చి ఒక్కటై..

అశోక్, పవిత్రను కలిపిన సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, న్యాయవాదులు

పుత్తూరు: విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కిన ఓ జంటకు పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర కౌన్సెలింగ్ ఇచ్చి శనివారం పుత్తూరు సబ్‌కోర్టులో ఇరువురినీ కలిపారు. పుత్తూరు పట్టణం కల్యాణపురానికి చెందిన అశోక్‌కు తిరుపతికి చెందిన పవిత్రతో వివాహమైన కొన్నాళ్లకు ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్ద మనుషులతో పంచాయితీ నిర్వహించినా ఫలితం లేదు. విడాకులకు దరఖాస్తు చేసుకున్న వీరికి సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర కౌన్సెలింగ్ నిర్వహించి శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో పూలదండలు మార్పించారు.

Heritage FINLEASE హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

ప్లాట్ నెం.83, సర్వే నెం.43 నుండి 46 & 48, ద్వారకా సమ్మిట్, కావూరి హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033, ఇండియా.

1) శ్రీ ప్రవీణ్ డి పూజార్ తండ్రి స్వర్గీయ దత్తాత్రేయ బాలకృష్ణ పూజార్, ఇంటి నెం.9-109/27, లక్ష్మీనగర్ కాలనీ, తిరుచానూర్, తిరుపతి-517503
2) శ్రీ ప్రవీణ్ డి పూజార్ తండ్రి స్వర్గీయ దత్తాత్రేయ బాలకృష్ణ పూజార్, (శ్రీమతి పి డి ప్రేమావతి భర్త స్వర్గీయ దత్తాత్రేయ బాలకృష్ణ పూజార్ యొక్క న్యాయవారసులు)
3) శ్రీమతి పూజార్ రత్న కుమారి భర్త శ్రీ ప్రవీణ్ డి పూజార్ (గ్యారంటర్), ఇంటి నెం.9-109/27, లక్ష్మీనగర్ కాలనీ, తిరుచానూర్, తిరుపతి-517503.

ఆర్యా, విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8(6) క్రింద నోటీసు.

దిగువ షెడ్యూలులో విపులీకరించబడిన, కంపెనీకి చార్జిచేయబడిన/ తనఖా పెట్టబడిన హామీగల ఆస్తులు ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత ఏదేని తేదీన బహిరంగ ఇ-వేలం ద్వారా విక్రయించబడును, ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులను వేలం వేయాలని బ్యాంక్ నిర్ణయించినప్పుడు మీకు ప్రత్యేక బహిరంగ ఇ-వేలం సేల్ నోటీసు పంపబడును. కావున మొత్తం బకాయిలను చెల్లించి సదరు ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మీకు మరోసారి విజ్ఞప్తి చేయడమైనది.

హామీగల ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీత/ గ్యారంటర్‌కు విజ్ఞప్తి, అవి ఈ విధంగా ఉన్నవి "హామీగల ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్‌ను ఆహ్వానించడం లేదా బహిరంగ వేలం కొరకు సదరు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏదేని సమయాన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అయిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు అతని బకాయి సొమ్మును సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించిన పక్షంలో
1) హామీగల ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడరాదు మరియు
2) ఈ సబ్‌సెక్షన్ క్రింద అట్టి మొత్తం చెల్లింపులోగా సదరు ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదేని చర్య తీసుకోబడిన పక్షంలో, సదరు హామీగల ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు సదరు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎట్టి తదుపరి చర్య తీసుకోబడరాదు.

షెడ్యూలు (ఆస్తి వివరాలు): సేల్ డీడ్ నెం.3772/2000, తేది: 10-11-2000 ప్రకారం తుడా తాత్కాలిక ఆమోదిత నెం.ఎల్.పి నెం.5/జిఐ/2000, తేది: 21-07-2000, చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామ పంచాయతీ, సర్వే నెం.140/5, దామినీడు గ్రామ ఖాతాల పట్టా నెం.104, తిరుచానూర్ గ్రూప్ నెం.22, దామినీడు నెం.11, 9వ వార్డులోగల నివాస భవనం. లేఔట్ ప్లాట్ నెం.19సి లో 1440 చ.అడుగులు లేదా 160 చ.గజాల మొత్తం విస్తీర్ణం. **సరిహద్దులు:** తూర్పు: 40 అ.వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.19బి, ఉత్తరం: శ్రీ జి.ఎం పీరన్ ప్లాట్ నెం.18డి, దక్షిణం: శ్రీ ఎస్ శ్రీనివాసులు ప్లాట్ నెం.19డి.

తేది: 27-06-2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

RASMECCC & SARC, రేణిగుంట రోడ్, తిరుపతి-517501

Under Rule 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, RASMECCC & SARC, తిరుపతి వారి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను [illegible] తేది.21.04.2025 [illegible] రూ.68,53,422.00 [illegible]

రుణగ్రహీత: శ్రీ గూడూరు వెంకటేశు, తండ్రి: శ్రీ [illegible]
[illegible]
ఖాతా నెం.: 41323753339, 40653570128
[illegible]
తేది: 30.06.2025 సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్
ప్రదేశం: తిరుపతి

పుస్తకావిష్కరణలో సాహితీవేత్తలు

కవితా సంకలనం పుస్తకావిష్కరణ

తిరుపతి (బైరాగిపట్టెడ): జిల్లాలోని 34 మండలాల కవులు, రచయితలు, సాహితీవేత్తల కలాల నుంచి జాలువారిన కవితా కుసుమాలను పుస్తక రూపంలో ముద్రించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న జిల్లా వ్యాప్తంగా కవితలు ఆహ్వానించారు. స్పందించిన కవులలో 37 కవితలతో జిల్లా కవితా సంకలనం పుస్తకం తీసుకువచ్చారు. దీన్ని శనివారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. రచయితలు తోట వెంకటేశ్వర్లు, మన్నవ గంగాధర ప్రసాద్, సాకం నాగరాజ, ఆముదాల మురళి, మౌని, పి.సి.వెంకటేశ్వర్లు, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తుడికి ఆభరణాలు అందిస్తున్న సూపరింటెండెంట్లు భాస్కర్‌నాయుడు, కుమారస్వామి

భక్తులు మరిచిపోయిన ఆభరణాల అప్పగింత

తిరుమల: శ్రీవారి భక్తులు గదిలో మరిచిపోయిన రూ.12 లక్షల విలువైన బంగారు ఆభరణాలను [illegible]

చికెన్ ధరలు	
వెన్‌కాబ్ (కిలో రూ.లలో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

VEHICLE FOR SALE. Vehicle No: AP-39-SD-4884. Make: EICHER 360, Model: 2023, Cont: Sundaram Finance Ltd., Tirupati. Tractor Branch, Cont. Numbers: 83329 59017, 85007 38018.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE

PIZZA SHOP For SALE: Shop No.5 EBSR Complex Near Annamayya Circle, Opp: Raithu Bazar R.C. Road, Tirupati. ✆ 94943 80201.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగుళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టి గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టి లోన్స్ : 7331161999

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. * అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE

GENERAL

FLATS FOR SALE
READY TO OCCUPY
Near Hotel Guestline
Annamaiah Marg,
1068 sft North 2 BHK
₹50 Lakhs
1680 sft East 3BHK
₹75 Lakhs
with interior, GST, Car Parking, All amenities Including
Bank Loan Available
62815 99722

2 BHK 1230 Sft 1st Floor Nr. Vinayaka Sagar, Laxmi Ranga Water Front, Flat 105 Karakambadi Road, Flat Sale. ✆ 6281944243.

3 BHK 1450 sft East/ West Flats SALE at Hathiramji Colony, Near Annamaiah Circle. ✆ 98852 75099.

తిరుపతి - [illegible] 2BHK [illegible] Ready to Occupy. ✆ 81257 88788.

శ్రీ సాయిఇల్లు ఎన్‌క్లేవ్, 3 BHK, తూర్పుముఖం, 1677 చదరపు అడుగులు, రెడ్డిభవనము దగ్గర తిరుపతి, 2 కార్లు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. ✆ 91821 51036.

HOUSE FOR SALE

GENERAL

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

తిరుపతి - లక్ష్మీపురం సర్కిల్ నందు గల హోం మేడ్ బిజినెస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Qua: 10th/ ఇంటర్ (Age 18 to 30) Cont: ✆ 73373 37328, 73306 36161.

తిరుపతి - తుమ్మలగుంటలో 17 అంకణములు (19 వెడల్పు x 32 పొడవు) చ॥అ॥ల ఉత్తర ద్వారం గల రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. ✆ 97056 88405, 91823 22151.

తిరుపతి, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీనివాసమంగాపురం నందు 45 అం॥లు G+1 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. ✆ 98491 78263.

LAND FOR SALE

GENERAL

LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి పది కిలో మీటర్లు, చెన్నై రోడ్. ✆ 94441 74822, 98400 37133

PLOT FOR SALE

RAJENDRANAGAR

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

GENERAL

తిరుపతి సూరప్పకశం వద్ద గల హరేకృష్ణ Layout నందు TUDA అప్రూవల్ గల Plots అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91777 05608.

తిరుపతి, రేణిగుంట రోడ్డులోని చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి మార్గ్ నందు 60 Feet రోడ్ to తిరుచానూరు హైవేరోడ్డుకు 72x72 ప్లాట్ East Face అమ్మబడును. Cont: ✆ 99497 79977.

తిరువణ్ణామలై గిరివలం పాత్, (అరుణాచలం) ప్లాట్ అమ్మకానికి కలదు. Size 20x66 నార్త్ ఫేస్. వివరాలకు. Ph: ✆ 86670 79120.

అతి తక్కువ ధరల్లో, 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి అమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు : ✆ 91145 61456.

నేషనల్ హైవేకి అనుకొని తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్ కలిగిన ప్లాట్లు అతి తక్కువ ధరకే ✆ 95027 74175/ 79959 92114.

తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు సెల్: 95154 83527.

తిరుచానూరు RK కళ్యాణమండపం వెనుక వైపు అకార్డ్ స్కూల్ దగ్గర తూర్పు ముఖం గల 30'x60'లతో ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 93936 01299.

తిరుపతి airport వెనుక కలసరి, డెక్కన్ యూనివర్సిటీ, TCL కి అతి చేరువులో కురకాల్వ నందు తుడ ఫైనల్ అప్రోవెల్ ప్లాట్ అంకనం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

శ్రీనివాసమంగాపురం, Near Approved Plot, East Facing, 30x60 Plot for Sale. Ph: ✆ 93911 11866.

తిరుపతి - తాటితోపు L.N. నగర్, తుడ అప్రూవ్డ్ 40'x60' (60 అం॥) or 20'x60' (33 అంకణములు) వెంటనే బిల్డింగ్ కట్టుకోవడానికి అనువైన ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 63051 72489, 94919 31250.

చిత్తూరు జిల్లా గంగవరం మండలం [illegible] 373-B 0.36 సెంట్స్ మొత్తం 50 సెంట్స్ అమ్మబడును. ✆ 98490 08371.

LEASE

GENERAL

నగరి రైల్వేస్టేషన్ దగ్గర, నగరి [illegible] నగరిలో, మొత్తంగా గాని బిట్ల వారీగా గాని లీజుకు ఇవ్వబడును. ✆ 9346503399/9490966593

LEASE/ RENT

GENERAL

SCIENTIFIC Ware Houses with FCI Specification of 13,500 sq.ft East 2 Ware Houses Totaling 27,000 sq.ft are Readily Available for Occupation for Rent at Adjacent National Highway near to the International Airport at Renigunta. PCR Warehousing Ltd., D.No: 3-147, Guravaraju Palli, Tirupati - Srikalahasti Road, Renigunta - 517520 Dist. Chittoor, Andhra Pradesh. ✆ 98490 46567 / 98499 82900, Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com.

WANTED

GENERAL

అలిపిరి & తిరుచానూరులకు దగ్గరలో 2 నుంచి 3 ఎకరాల స్థలం లీజు/ అద్దె ప్రాతిపదికన కావలెను. స్థల యజమానులు సంప్రదించగలరు. మల్లిఖార్జున రావు. ✆ 98493 23848.

TO LET

Independent House Villa for Rent at Sankar Naidu Colony Tiruchanoor Near Edify School Rent 10,000 P.M. ✆ 9440000421.

TO-LET: 2BHK Large Portion, Ground Floor North Facing with Bore & Municipal Water available for Rent at 4-35/A, 12th Cross, Sri Krishna Nagar, M.R. Palle, TPT. ✆ 81791 14563.

GODOWN for Rent 1200 Sqft Shed and 1200 Sqft Open Space Canara Bank Lane, LS Nagar, Tirupati. Contact: ✆ 98866 55942.

శ్రీనివాసం మరియు RTC బస్టాండ్ దగ్గర్లో అన్ని వసతులతో ఆఫీస్ / రెసిడెన్సీ / కమర్షియల్‌గా ఉపయోగపడు 2 BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 94409 43399

తిరుపతి, కపిలతీర్థం రోడ్డులో, NGO's Colonyలో అన్ని వసతులు కలిగిన 2BHK Apt. బాడుగకు ఇవ్వబడును. ✆ 93479 85673, 98499 82730.

చిత్తూరు, D.I.Road, D.No: 9-201, పాత ప్రేమలా థియేటర్ ఎదురుగా మొదటి అంతస్తులో 1200 చ॥అ॥ల కమర్షియల్ స్థలం బాడుగకు కలదు. సంప్ర: ✆ 98499 04479.

JOBS

GKEY IT SOLUTIONS Pvt. Ltd. Wanted Exp. Tele callers (2) for Software Training & Placements, Qual: Any Degree. # 401, Vignesh Towers, Leelamahal Circle, Tirupati. ✆ 99638 30776 / 95335 34534.

ప్రముఖ మ్యాట్రిమోని ఆఫీస్‌కు ఏదైనా Job లో 2 సం॥లు అనుభవం గల స్త్రీలు PRO & Telecallers కావలెను. Q: ఇంటర్, Sal: 20 (or) 25K, Age: 28+ తిరుపతి. ✆ 80193 05930.

బాలాజీ ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (Male) & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 14,000, Exp: 1 year. నియర్ రామానుజ సర్కిల్, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 97013 66663, 90005 05067.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

WANTED
Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field.
And also want
* Super Stockist
* Distributors and
* Marketing Executives
all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income.
Contact
Ayuna Health of Science
Head Office: Hyderabad
www.ayunaorganic.com
ayuna@bisampharma.com
✆ 8341559434.

WANTED: Teachers LKG to 10th Class all Subjects Fluency in English is must Spot Appointment's, RTS Olympiad and IIT Foundation Schools, Mangalam, Tirupati. ✆ 78931 13557, Salary Negotiable.

PRIMARY MATHS, UP SCHOOL English, Male Warden Aayaas, Cleaner. MATRUSRI E.M. SCHOOL, Railway Colony, Tirupati. ✆ 73822 88751.

WANTED TUITION Teacher Lady Teacher with Degree, House Tuition for III Class, Time: 6 pm to 8.00 pm. Address: Sri Krishna Nagar, M.R.Palli. Sal: Negotiable. Cont: 98487 51666.

WANTED GRADUATE Trained Teachers for primary Mathematics and EVS, Computer & PET Faculty also Sudhaha Little Citizen's High School, R.C. Road, Tirupati. ✆ 93925 13633.

WANTED Experienced Car Driver. Salary: 18000/-+ Accommodation at Tirupati. ✆ 99490 93939.

Counsellors, Social worker, Doctor, Nurse, Driver, Coordinator. Qualified and Experienced, Interested Candidates to work Health Project in Chittoor & Tirupati in PASS - NGO. Salary is Negotiable. Contact: The Secretary PASS, # 190, New Balaji Colony, Tirupati. Ph: 0877 - 2240262, Cell: 98481 31901. Mail: passoffice@yahoo.com, website: www.passindia.org.

పాకాలలో త్రీవీలర్ ఆటోలకు డ్రైవర్లు కావలెను. జీతం: 14000/-, Contact No: 9640003789.

స్టాఫ్ నర్సులు (GNM, ANM & B.Sc. Nursing) వార్డుబాయ్స్ (10th/ Inter) ఆయాలు (F) OT టెక్నీషియన్లు, రిసెప్షనిస్టులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు కావలెను. M.S. హాస్పిటల్, తిరుపతి. ✆ 98492 84543.

తిరుపతి, MRపల్లి ధనలక్ష్మీనగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 12,000 + కమీషన్ ఇవ్వబడును. శ్రీ లక్ష్మీ శ్రీనివాస పెట్రోల్ బంక్, శ్రీకాళహస్తి రోడ్డు. సంప్ర: 80747 37577.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 9705817817.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రాంతాల వారీగా M/F అభ్యర్థులు కావలెను. అనుభవమును బట్టి 25 వేల జీతం+మంత్లీ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 73968 87685.

తిరుపతిలోని ఒక లాడ్జిలో పనిచేయుటకు రూంబాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం + భోజనం + వసతి Call: 80195 18646, 90520 72006, 0877-2223333.

రామకృష్ణ ఓల్డేజి హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. Age: 30 to 45. ✆ 98485 86831.

FREE JOBS: తిరుపతిలోని మా సంస్థ కొరకు, కంప్యూటర్ ఆపరేటర్లు, HR Recruiters, Counsellors, Tele Callers, BDMలు కావలెను. జీ: 15-35 వేలు. # ✆ 99906 78818.

మోహన్ సాయి ఫైనాన్స్ నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల వారు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. వయస్సు: 20 సం॥ పైబడిన వారు. Cont: ✆ 86399 12874, 99083 94931.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

MARKETING/ SALES

WANTED
MEDICAL REPRESENTATIVES
for TIRUPATI Hq.
for a leading multinational company.
EuroMedicare INTERNATIONAL
Fresh Graduates with Good English Comunication skills may send resume to hreuromedicare@gmail.com
or call 9848024034

TOURS AND TRAVELS

దసరా సెలవుల్లో రాజస్థాన్ రైలు యాత్ర : జైపూర్, 2 ద్వారకలు, మౌంట్ అబు, ఉదయ్‌పూర్ 23-9-25, తేది : 10 రోజులు, టిక్కెట్ 20,000/- K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి,
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

NTR వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు: మొలలు, హెర్నియా, అపెండిక్స్, విరిగిన ఎముకలు & నరాలు, వెన్నెముక ఆపరేషన్లు, ప్రసవాలు & గర్భసంచి ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ళు, మూత్ర సంబంధిత వ్యాధులు, అన్ని రకాల జ్వరాలు & అత్యవసర చికిత్సలు కలవు. M.S.హాస్పిటల్, తిరుపతి ✆ 98492 84543, 0877-2280779.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎస్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్: Dr. కవిత, Dr. భారతి పిల్లల మానసిక వైద్యనిపుణులచే బుద్ధిమాంద్యం, ఆటిజం, ADHD, Speech Delay మరియు పిల్లల అన్ని మానసిక రుగ్మతులకు థెరపీలు మరియు చికిత్స లభించును. అబ్బన్నకాలనీ, తిరుపతి. Ph: 0877-2220541, 90307 94247.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి
•తిరుపతి •చంద్రగిరి

ముగిసిన ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరు మదింపు

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీలో అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరు మదింపు ప్రక్రియకు సంబంధించి జరిగిన సామర్థ్య పరీక్షల అంశం శనివారంతో ముగిసింది. ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన ఈ ప్రక్రియ ఐదు రోజుల పాటు రాత్రింబవళ్లు కొనసాగింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం వర్సిటీలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరు, విద్యాబోధన సామర్థ్యం తదితర అంశాలపై గత నెలలో దరఖాస్తులు స్వీకరించారు. 48 విభాగాల్లో 241 మందిని వీడియో రికార్డింగ్ ద్వారా వారి విద్యాబోధన అంశాలను రికార్డు చేసినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. సామర్థ్య మదింపు పూర్తి చేసుకున్న వారిలో ఎంత మందిని కొనసాగిస్తారు? అందులో ఇంటికి వెళ్లే వారెవరనే అంశంపై వర్సిటీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

అమ్మవారికి 20 ఇత్తడి బక్కెట్ల కానుక

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారికి శనివారం కుంభకోణంకు చెందిన దామోదరం అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి 20 ఇత్తడి బక్కెట్లను కానుకగా అందజేశారు. ఆలయంలో ఇత్తడి బక్కెట్లను ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌కు దాత అందజేయగా.. వీటి ఖరీదు రూ.60 వేలు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.

దాత అందజేసిన ఇత్తడి బక్కెట్లతో ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తదితరులు

జాతీయ లోక్‌అదాలత్ విజయవంతం

తిరుపతి(లీగల్): తిరుపతి కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైనట్లు తిరుపతి మూడో అదనపు జిల్లా సెషన్సు జడ్జి-కమ్-మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎం.గురునాథ్ తెలిపారు. కేసుల సత్వర పరిష్కారం కోసం 9 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుపతిలో జరిగిన లోక్‌అదాలత్‌లో 2352 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కక్షిదారుల మధ్య రూ.21,06,98,814 పైకంని రాజీ కుదిర్చినట్లు తెలిపారు. లోక్‌అదాలత్ ప్రిసైడింగ్ అధికారులుగా అదనపు జిల్లా సెషన్సు జడ్జిలు జి.రామగోపాల్, జి.అర్చన, సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి డి.విజయసారథిరాజు, జూనియర్ డివిజన్ సివిల్ జడ్జిలు బి.వాణిశ్రీ, సీకేవీ సత్యకాంత్ కుమార్, పి.కోటేశ్వరరావు, ఎం.సంధ్యారాణి, శ్రీకాంత్‌లు వ్యవహరించారు.

కేసులు పరిష్కరిస్తున్న అదనపు జిల్లా సెషన్సు న్యాయమూర్తి రామగోపాల్. చిత్రంలో మూడో అదనపు జిల్లా సెషన్సు జడ్జి గురునాథ్ తదితరులు

75 కేసుల పరిష్కారం

పాకాల, న్యూస్‌టుడే: స్థానిక న్యాయస్థానం ఆవరణలో న్యాయమూర్తి పి.పూర్ణిమాదేవి అధ్యక్షతన శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. సివిల్, క్రిమినల్, బ్యాంకు తదితర 75 కేసుల్లో రూ.1,24,79,075 సంబంధించిన వివాదాలు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్ సభ్యులు చంద్రమోహన్, న్యాయవాదులు గురుస్వామినాయుడు, టీసీరెడ్డెప్పనాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి, గౌరీశంకరరాజు, మధుసూదన్‌రెడ్డి, సునీల్, పోకల వీవీ సుదర్శనప్రసాద్, సెల్వమ్ పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి, పాల్గొన్న న్యాయవాదులు

ఏమీ మారలేదు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు రూ.లక్షలు ఖర్చుచేసి తీర్చిదిద్దిన పార్కు పాలకుల ఆలనాపాలనా లేక నిరుపయోగంగా మారిపోయింది. ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు మోడుగా, బీడుభూమిగా మారిపోయింది. ఇదే విషయంపై పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా అధికారులు మాత్రం పట్టించుకోలేదు. పార్కు పరిస్థితి ఏమాత్రం మారలేదు. రూ.లక్షల ప్రజాధనం మట్టిలోపోసిన చందంగా మారింది.

నిరుపయోగంగానే ఉద్యానవనం

పార్కు గేటుకు తాళం వేసిన దృశ్యం

ఇదీ సంగతి

చంద్రగిరి నియోజకవర్గం మంగళం పరిధి తిరుమలనగర్ పంచాయతీలోని శేషాచల హిల్‌వ్యూ లేఔట్(తుడా క్వార్టర్స్) పరిధి, చుట్టుపక్కల కాలనీల్లో సుమారు ఐదువేలకు పైగా కుటుంబాలు నివాసాలు ఉంటున్నాయి. వీరి కోసం హెచ్‌ఐజీలో సుమారు రూ.30 లక్షల తుడా నిధుల వ్యయంతో అర ఎకరా భూమిలో 2023లో పార్కు ఏర్పాటు చేశారు. చుట్టూ 225 మీటర్ల పొడవునా ఆరు అడుగుల ఎత్తుతో ప్రహరీ నిర్మించి, లోపల వాకింగ్ ట్రాక్, జిమ్, నీటి కోసం బోరుమోటారు, పైపులైన్లు, సుందరీకరణ కుర్చీవ ... దానికి సీసీ బెంచీలు ఏర్పాటు చేశారు. పార్కు మధ్యలో ఆకట్టుకునేలా ఐరన్ నెమలి బొమ్మ, 12 మీటర్ల ఎత్తులో లైటింగ్ స్టాండ్ ఏర్పాటు చేశారు. అయితే పార్కులో గ్రీనరీని అభివృద్ధి చేసే పనులను చేపట్టలేదు. గడ్డితో లాన్ ఏర్పాటు చేయడం కానీ, కనీసం మొక్కలు, పూల మొక్కలు కూడా నాటకుండా వదలిపెట్టారు.

❖ పార్కు బాధ్యతలను 2024 ఆగస్టులో తిరుమలనగర్ పంచాయతీ అధికారులకు అప్పజెప్పి, అందుకు సంబంధించిన రికార్డులు అందజేశారు. వారు కూడా పార్కులో మొక్కలు నాటి, గ్రీనరీ పెంచే పనులు చేపట్టలేదు. దీంతో స్థానికులు పార్కుపై పెట్టుకున్న ఆశలు నెరవేరలేదు. ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు బీడుగా మారిపోయింది. పార్కును అభివృద్ధి చేయాల్సిన తుడా, పంచాయతీ అధికారులు.. ఆ బాధ్యత మీదంటే మీదే నంటూ ఒకరిపై ఒకరు సాకులు చెబుతున్నారు.

అభివృద్ధికి ముందుకురాని తుడా, పంచాయతీ

ఉద్యాన శాఖను సంప్రదించాం

తుడా క్వార్టర్స్‌లోని పార్కు అభివృద్ధికి ఉద్యానవన శాఖను ఇటీవలే సంప్రదించాం. పార్కులో పచ్చగడ్డి పెంచేందుకు, మొక్కలు, పూలమొక్కలు నాటేందుకు సహకారం కోరాం. పార్కు లోపల గడ్డి పెంచేందుకు అనువుగా భూమిలేదని, రాళ్లు, కంకర తొలగించి సారవంతమైన మట్టిని నింపాలని సూచించారు. ఆ పై ఉద్యానవనశాఖ అధికారులు పార్కును అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే పంచాయతీ ఆధ్వర్యంలో పనులు ప్రారంభిస్తాం. **-మనోజ్‌కుమార్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** పాత తిరుచానూరు రోడ్డులో వీధులు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. దుకాణాల్లోని వ్యర్థాలను రోడ్డుపైన పడేస్తున్నారు. రోజుల తరబడి అలాగే ఉంటున్నాయి. **-స్థానికులు**

సమస్య: తుడా రోడ్డులోని సంకల్ప ఆసుపత్రి ఎదురుగా ఉన్న వివేకానంద వీధిలో బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తున్నారు. రోడ్డు ప్రారంభంలోనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె చుట్టూ ఎక్కువగా చెత్త వేస్తున్నారు. **- ఎస్.దినేష్**

సమాధానం: చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. **- డా.యువ అన్వేష్, ఆరోగ్యాధికారి**

చంద్రగిరి, న్యూస్‌టుడే: **సమస్య:** వెంకటంపేటలోని ఇళ్లలోకి వర్షపునీరు చేరుతోంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చేయలేదు. **-సుబ్రహ్మణ్యం**

సమాధానం: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో మురుగు కాలువ కనుమరుగైంది. ప్రత్యామ్నాయంగా అగరాల నుంచి అగర్తకాల్వ నిర్మాణ పనులు చేపట్టాం. వర్షపు నీరు వెంకటంపేటపై వెళ్లనీయకుండా చర్యలు తీసుకుంటాం. **-అజిత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, ర.భ శాఖ**

కాలువలో పూడికతీత

స్పందనకు వందనం

చంద్రగిరి, న్యూస్‌టుడే: కొత్తపేట భారతీనగర్‌లో మురుగు కాలువలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుగాలో శనివారం వార్త రాగా.. స్పందించిన పంచాయతీ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి పారిశుధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తీయించారు.

భవనాలు త్వరగా పూర్తి చేయాలి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని తితిదే ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. స్థానిక తితిదే పరిపాలన భవనంలోని అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శనివారం వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈవో మాట్లాడుతూ.. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద విస్తరణ, అదనపు కేంద్రాల ఏర్పాటు, స్కానింగ్ యంత్రాలు, భక్తుల పెంపుపై నివేదిక సమర్పించాలన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు నిల్వ ఉంచే వంటసామగ్రి కోసం శీతల నిల్వ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలించాలన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో సమస్యలు పరిష్కరించండి

తిరుపతి(తితిదే): తిరుమలలోని స్థానికుల సమస్యలు పరిష్కరించాలని తితిదే ఈవో శ్యామలరావును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం పద్మావతి అతిథి గృహంలో ఈవోను ఎమ్మెల్యే కలిసి పలు సమస్యలపై చర్చించారు.

ముగిసిన వారాహి నవరాత్రులు

రామచంద్రాపురం: రాయలచెరువు సమీపంలో గల శ్రీశక్తి పీఠంలో జరుగుతున్న శ్రీవారాహి నవరాత్రి ఉత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. పీఠాధిపతి రమ్యానంద భారతి స్వామికి పుష్పాభిషేకాన్ని నిర్వహించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శనివారం తెల్లవారుజామున సుప్రభాత సేవలో సినీనటి సోనియా సింగ్, ఉదయం వీఐపీ బ్రేక్‌లో వ్యాపారవేత్త చాముండేశ్వరనాథ్ దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

సోనియా సింగ్

సకాలంలో తుడా టవర్స్ నిర్మాణం పూర్తి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఆధ్వర్యంలో రూ.300 కోట్లతో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా ఉపాధ్యక్షుడు శుభం భన్సల్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. టవర్స్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు.

తితిదే ఒప్పంద కార్మికులపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: తితిదే తులాభారం వద్ద పనిచేసిన ఇద్దరు సిబ్బందిపై కొటాల గ్రామస్థులు తితిదే విజిలెన్స్ అధికారులకు లేఖ రాశారు. చంద్రగిరి మండలం కొటాల, తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామాలకు చెందిన ఇద్దరు తితిదే తులాభారం వద్ద 2019-2024 వరకు ఒప్పంద కార్మికులుగా పనిచేశారని తెలిపారు. వారు తులాభారంలో నకిలీ బిల్లులు ఇచ్చి భక్తులు ఇచ్చిన డబ్బులను కాజేశారని, వైకాపాలో చురుగ్గా పాల్గొంటూ గ్రామాల్లోని యువతకి మత్తు పదార్థాలు, గంజాయి అలవాటు చేసి నాశనం చేశారని లేఖలో ఆరోపించారు. అక్రమంగా రూ.కోట్లు సంపాదించి స్వగ్రామాల్లో భూములు, ఇళ్లు కొన్నారని తితిదే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి అక్రమ సంపాదనను స్వాధీనం చేసుకోవాలని లేఖలో కోరారు.

పంచాయతీలు లక్ష్యాలు చేరుకోవాలి

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: పంచాయతీలు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం పంచాయతీల పురోగతి సూచిక, వెర్షన్ 2.2, 2023-24పై ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు, అధికారులకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా పంచాయతీల్లో ఇంటింటా చెత్త సేకరణపై అభిప్రాయాలు సేకరిస్తోందని తెలిపారు. దీని ఆధారంగా పంచాయతీలకు ర్యాంకులు కేటాయిస్తారని చెప్పారు. ప్రతి పంచాయతీ 80 శాతం స్కోర్ సాధించాలని చెప్పారు. మంచి ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పురస్కారాలు ప్రదానం చేస్తారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వంతెనపై ఫొటో షూట్స్ ఉపేక్షించం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తుమ్మలగుంట ఫ్లైఓవర్‌పై కొందరు యువకులు ఫొటో షూట్ చేయడాన్ని డ్రోన్ కెమెరాలు గుర్తించాయి. రోడ్డుపై అడ్డంగా నిలబడి ఫొటోలు తీయడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. డ్రోన్ కెమెరా ఈ ఘటనలను చిత్రీకరించి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పంపింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని యువకులను స్టేషన్‌కు తరలించారు. వారందరూ విద్యార్థులుగా గుర్తించి మొదటి తప్పుగా పరిగణించి పంపేశారు.

ఫొటోలు తీసుకుంటున్న యువకులు

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మేయర్ డా.శిరీష అన్నారు. గోవిందరాజుల ఆలయ సన్నిధి వీధిలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో నగరపాలిక కమిషనర్ మౌర్య కలిసి ఆమె విపత్తు నివారణ, అగ్ని మాపకశాఖ అధికారులు, దుకాణాల నిర్వాహకులతో శనివారం సమీక్ష నిర్వహించారు.

విద్యాసామగ్రి వితరణ

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీవకోనలో నిర్వహిస్తున్న అక్షరయజ్ఞం స్టడీ సెంటర్‌లోని పేద విద్యార్థులకు శనివారం విద్యాసామగ్రి వితరణ చేశారు. తిరుపతికి చెందిన రంజిత్ జన్మదినం సందర్భంగా తన స్నేహితుడు పవన్ 30 మంది విద్యార్థులకు వీటిని అందించినట్లు ఫౌండేషన్ సంచాలకులు మరుపూరి శేఖర్ తెలిపారు.

విద్యాశాఖలో ఉద్యోగోన్నతి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా విద్యాశాఖ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న దిగువశ్రేణి సహాయకుల్లో ఇద్దరికి ఎగువశ్రేణి సహాయకులుగా డీఈవో వరలక్ష్మి ఉద్యోగోన్నతి కల్పించారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెడ్డిశేఖర్‌ను అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయానికి, తిరుపతి ఎంఈవో కార్యాలయంలో పనిచేసే వసుమతిని తిరుపతిలోని పాఠ్యపుస్తకాల గోదాంలో నియమిస్తూ డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు.

ఔషధ మొక్కల నిలయం

మహిళా వర్సిటీలో హెర్బల్ మెడిసినల్ గార్డెన్ పెంపకం

మహిళా వర్సిటీ(తిరుపతి), న్యూస్‌టుడే: ఓ చిన్న మొక్క మానవుడికి ఆహారాన్ని అందించడమే కాదు.. ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తుంది. చిన్న జలుబు చేసినా వెంటనే వైద్యుల వద్దకు పరుగులు తీసే మనం ఎన్నో జబ్బులను నయం చేసే మొక్కలను కలుపు మొక్కల కింద లెక్కకట్టేస్తున్నాం. ఈ సమస్యకు కాస్తయినా పరిష్కారం చూపాలని.. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆవరణలో ఉన్న మొక్కల్లో ఔషధ మొక్కలను గుర్తించారు. ఆ మొక్కల పేర్లను, వాటి ఉపయోగాలను తెలియచేస్తూ వర్సిటీ రహదారులపై అక్కడక్కడా బోర్డులను ఏర్పాటు చేశారు వర్సిటీ అధికారులు. హెర్బల్ మెడిసినల్ గార్డెన్ ద్వారా ఔషధ మొక్కలను పెంచుతూ సంరక్షిస్తున్నారు. దీంతో వర్సిటీ ఔషధ మొక్కలకు నిలయంగా మారింది.

ఏమేం ఉన్నాయంటే..

వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన వట్టివేరు, బ్రహ్మి, సరస్వతి, కలబంద, నేల వేము, పిప్పిలి, వావిలి, ఇన్సులిన్, అడవి అల్లం, అశ్వగంధ, సర్పగంధి, సముద్రపాల, బబ్బస, చిత్రమూలము, వజ, నిమ్మ గడ్డి, సుగంధిపాల, కర్పూరవల్లి, బిళ్లగన్నేరు, అడ్డసరము వంటి మొక్కలున్నాయి. వర్సిటీలోని వివిధ సైన్స్ విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినులు తమ పరిశోధనలకు ఈ మొక్కలను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు.

❖ వర్సిటీ ఆవరణలో కొన్ని వైవిధ్య మొక్కలను బయోసైన్సెస్ అధ్యాపకులు గుర్తించారు. మురిపిండి, కొండపిండి, అడవి పున్నాగంటె, పొదబీర, వేప, పునర్నవ, బుడ్డకాకర, కుక్కవావింట, శంకుపుష్పం, దూసరతీగ, గరిక, భేది, రెడ్డివారి నానబాలు, కాలభారత, మహబీర, సుబాబుల్, కానుగ, మానుమల్లెచెట్టు, తొగరు చెట్టు, చేరివేరు, జుమికి పువ్వు, చిరు బెండ, ఉసిరి, నల్ల ఉసిరి, బలుసజి, అతిబల, నేరేడు, చింత, తిప్పతీగ, రేగు వంటివి ఉన్నాయి.

నేషనల్ మెడిసినల్ ప్లాంట్ సంస్థ ద్వారా

వర్సిటీలోని సెరికల్చర్ విభాగం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎకరా స్థలంలో 50 రకాల ఔషధ మొక్కలు పెరుగుతున్నాయి. బయోసైన్సెస్ అండ్ సెరికల్చర్ విభాగానికి ఆయుష్ మంత్రిత్వశాఖ తన ఆధ్వర్యంలో పని చేస్తున్న నేషనల్ మెడిసినల్ ప్లాంట్ సంస్థ ద్వారా ప్రాజెక్టును మంజూరు చేసింది. దీని ద్వారా 'ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ హెర్బల్ మెడిసినల్ గార్డెన్' పేరిట వివిధ ప్రాంతాల నుంచి ఔషధ మొక్కలను సేకరించి పెంచుతున్నారు. ఐదు సంవత్సరాల కాలపరిమితి గల ఈ ప్రాజెక్టుకు సెరికల్చర్ విభాగం ఆచార్యులు సుజాత్మ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

నేడు బీసీల ఆత్మగౌరవ భరోసా సభ

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఇందిరా మైదానం వేదికగా జరగనున్న బీసీల ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి నాగరాజు గౌడ్, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరసారత్నం పిలుపునిచ్చారు. స్థానిక పెద్దకాపు లేఔట్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బాలాజీ కూడలిలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి బైకు ర్యాలీ ఉంటుందని, అనంతరం 4 గంటలకు సభ ప్రారంభవుతుందని వివరించారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, కొల్లు రవీంద్ర, సవిత రానున్నారని తెలిపారు.

❖ **తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే:** బీసీల ఆత్మగౌరవ భరోసా సభకు జానపద వృత్తి కళాకారుల సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు యాదగిరి ప్రెస్‌క్లబ్‌లో పేర్కొన్నారు.

విద్యార్థినుల ప్రతిభ

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఐఐటీ తిరుపతిలో ఈ నెల 4న జరిగిన ఐసీసీఎంఎస్-2025 అంతర్జాతీయ సదస్సులో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు ప్రదర్శించిన గంగజాతర నృత్యం ఆకట్టుకుందని వర్సిటీ సాంస్కృతిక సమన్వయకర్త శైలేశ్వరి పేర్కొన్నారు. తిరుపతి ప్రాంతానికి చెందిన సంప్రదాయ నృత్యరూపం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శిస్తూ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను విద్యార్థినులు అలరించి, ప్రశంసలందుకున్నారని తెలిపారు. ఈ నృత్యానికి వర్సిటీ సంగీతం, నృత్య విభాగం ఆచార్యులు హిమబిందు సమన్వయకర్తగా వ్యవహరించారని చెప్పారు.

శ్రీపెరియాళ్వార్ ఉత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీపెరియాళ్వార్ ఉత్సవాల్లో భాగంగా శ్రీగోవిందరాజ స్వామి గరుడ వాహనంపై, శ్రీపెరియాళ్వార్ గజ వాహనంపై శనివారం ఆలయ మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.

గరుడ వాహనంపై గోవిందరాజస్వామి

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నాని తదితరులు

పేదలను ఆదుకోవడానికే పీ4 విధానం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: పేదలను ఆదుకోవడానికే కూటమి ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలు చేస్తోందని చంద్రగిరి శాసన సభ్యుడు పులివర్తి నాని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళం పరిధిలోని రామచంద్రనగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నంతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానికులు సమస్యలు విన్నవించగా.. పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

'నాన్నారం' పుస్తకావిష్కరణ

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో జరిగే సంఘటనలను ఇతివృత్తాలుగా తీసుకుని పిల్లల కథలు రాయడం కృష్ణస్వామి రాజు ప్రత్యేకతని ఎస్వీయూ ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ బ్రెడ్ సంస్థ వారు ప్రచురించిన రచయిత ఆర్సీ కృష్ణస్వామిరాజు 'నాన్నారం కథలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. రచయితలు హేమంత్ కుమార్, ఆముదాల మురళి, అంకమనాయుడు, మౌని, ఆకుల మల్లేశ్వరరావు, మల్లారపు నాగార్జున, మన్నవ గంగాధర ప్రసాద్, యువశ్రీ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానార్చకులుగా శ్రీనివాస దీక్షితులు కొనసాగింపు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీగోవిందరాజ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులుగా ఏపీ శ్రీనివాస దీక్షితులు కొనసాగుతున్నారు. అయితే ఆయనకు ఈ ఏడాది జూన్ 30వ తేదీకి 65 సంవత్సరాలు పూర్తి అయింది. ఆయనను విధుల నుంచి తప్పుకోవాల్సిందిగా దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తాను వంశపారంపర్య మిరాశీదారునిగా సంభావన అర్చకునిగా ఆలయంలో కొనసాగుతున్నానని, తనను తొలగించే అధికారం దేవస్థానం ఉన్నతాధికారులకు లేదని న్యాయస్థానాన్ని విన్నవించారు. దీంతో కోర్టు శ్రీనివాస దీక్షితులకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. ఆయనను ప్రస్తుతం ఉన్న ప్రధాన అర్చక స్థానంలో సంభావన పద్ధతిలో కొనసాగవచ్చని తీర్పులో పేర్కొంది.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

తిరుపతి (వైద్య విభాగం), న్యూస్‌టుడే: సూర్య స్కిన్, హెయిర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ తేజోవతి తెలిపారు. శనివారం స్థానిక వెంకటేశ్వర హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు చర్మ, హెయిర్ సంబంధిత వ్యాధులపై పరీక్షలు చేశారు. అదే పాఠశాలలో జేపీ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వైష్ణవి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించిన అవగాహన కల్పించారు. పీఆర్వో గోపీనాథ్, నాగరాజు పాల్గొన్నారు.

ఆరోగ్య సూచనలు చేస్తున్న వైద్యురాలు

ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్ నియంత్రణ

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: క్యాన్సర్ నియంత్రణ ముందస్తు గుర్తింపుతోనే సాధ్యమని స్వీకార్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్, స్విమ్స్ పాథాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ తెలిపారు. స్విమ్స్ మెడికల్, సర్జికల్, రేడియోథెరపీ ఆంకాలజీ, పాథాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సీఎంఈ కార్యక్రమం జరిగింది. వైద్యులు శివకుమార్, ప్రశాంత్, యామిని కుమార్, ఆదిత్య పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్యాన్సర్ వ్యాధులు.. నియంత్రణ మార్గాల గురించి వివరించారు. రిజిస్ట్రార్ అపర్ణ బిట్ల, సర్జికల్ ఆంకాలజి విభాగాధిపతి మణిలాల్, మెడికల్ ఆంకాలజి ఇన్‌ఛార్జి విభాగాధిపతి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో జరిమానా

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలిగించిన కేసుల్లో 101 మందికి రూ.50,500 జరిమానా విధిస్తూ తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది.

'రైతులను ఆదుకోవడానికి వస్తున్నారు'

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: మామిడి రైతులను ఆదుకోవడానికి వైకాపా అధ్యక్షుడు జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంకు వస్తున్నారని ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జగన్ పర్యటనపై ఆంక్షలు విధించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

పాకాల, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా ఈ నెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూటీ మండలశాఖ అధ్యక్షుడు ప్రకాష్ పిలుపునిచ్చారు. స్థానిక అమ్మ ఆటో స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శివతో కలిసి సమ్మె డిమాండ్లతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు.

బెంగళూరు టు తిరుమల పాదయాత్ర

ఆరు పదుల వయసున్న ఇద్దరు శ్రీవారి భక్తులు బెంగళూరు రాజాజీనగర్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. గత నెల 29వ తేదీ బయలుదేరిన వీరు శనివారం చంద్రగిరి మార్గంలో కన్పించారు. సుమారు 280 కి.మీ వారం రోజుల్లో నడిచి శ్రీవారి మెట్టుమార్గం చేరుకున్నారు. ఒకరి పేరు కాంతరాజు. కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. మరొకరి పేరు బాశెట్టి. విశ్రాంత ప్రభుత్వ ఆడిటర్‌గా పనిచేశారు. ఇప్పటికి 20 సార్లు ఇలా పాదయాత్రగా వచ్చామని, ఇది 21వ సారి అని తెలిపారు. 2007 నుంచి క్రమం తప్పకుండా వస్తున్నట్లు తెలిపారు. **-ఈనాడు, తిరుపతి**

స్విమ్స్‌కు ఆరుగురు వైకాపా కార్యకర్తలు

పులివెందుల, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో తెదేపా జెండాలు తొలగించిన కేసులో ఆరుగురు వైకాపా కార్యకర్తలకు తిరుపతి స్విమ్స్‌లో వైద్య పరీక్షలు చేయించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పులివెందుల పోలీసులు వైకాపా కార్యకర్తలను శనివారం ఉదయం తిరుపతికి తీసుకెళ్లారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

తిరుచానూరు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తమ పిల్లలను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ అన్నారు. శనివారం తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో గంజాయికి అలవాటు పడిన యువకుల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. సీఐ సునీల్‌కుమార్, ఎస్సై సాయినాథ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు దొంగల అరెస్టు

45 మేకలు, గొర్రెలు స్వాధీనం

తిరుచానూరు, న్యూస్‌టుడే: జిల్లాలో మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి 45 మేకలు, గొర్రెలు స్వాధీనం చేసుకున్నట్లు చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. శనివారం తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ సునీల్‌కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరితో కలిసి ఆయన మాట్లాడారు. 'గత నెల 25న తిరుపతి గ్రామీణ మండలం తనపల్లె పంచాయతీ నల్లమానికాల్వలో చంద్రశేఖర్‌రెడ్డికి చెందిన రెండు మేకలను దొంగలు చోరీ చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దొంగలు కోసం గాలించారు. ఈనెల 3న మంగళం సమీపంలో ఓ కారులో రెండు మేకలు తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించారు. రేణిగుంట పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మణికంఠ, చెల్లాచందు, అవిలాల జయకృష్ణ, వక్కల నవీన్‌కుమార్, నెన్నూలు నితిన్‌లు దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. వీరిపై తిరుచానూరు, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట, ఏర్పేడు, చంద్రగిరి పోలీసు స్టేషన్ల పరిధిలో దొంగతనాల కేసులు నమోదయ్యాయి. దొంగల నుంచి 45 మేకలు, గొర్రెలు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నాం. వీటి ఖరీదు రూ.6.72 లక్షలు ఉంటుంది. మేకలు, గొర్రెలను రైతులకు అప్పగించాం' అని పోలీసు అధికారులు తెలిపారు. కేసు ఛేదనలో కృషి చేసిన స్టేషన్ అధికారులు, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

రైతులకు అప్పగించిన మేకలు, గొర్రెలతో డీఎస్పీ ప్రసాద్, సీఐ సునీల్‌కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరి

(c) eenadu

ఆలయ హుండీ లెక్కింపు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు)), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీలను లెక్కించారు. ఆరు నెలల తర్వాత శనివారం హుండీలు తెరవడంతో రూ.7,92,215 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

డిప్యూటీ ఎండీపీవోగా మధుసూదన్

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండల డిప్యూటీ ఎంపీడీవో(ఈవోపీఆర్డీ)గా మధుసూదన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి గ్రామీణ మండలం రామానుజపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవో(ఈవోపీఆర్డీ)గా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో ప్రసాద్, కార్యదర్శులు జనార్దన్, యూసఫ్‌ఖాన్ ఆయనను అభినందించి సత్కరించారు.

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

శనిభగవానునికి తైలాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానునికి తైలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి ఆలయం వద్ద సంకల్ప పూజలు నిర్వహించి తిలతైలంతో అభిషేకాలు జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'రేపు సుపరిపాలన తొలి అడుగు'

సత్యవేడు: స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో ఏర్పాటు చేయనున్న పరిచయ వేదిక కార్యక్రమానికి మంత్రి అనగాని సత్యప్రసాద్, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డిలు సోమవారం హాజరవుతారని ఆపార్టీ మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు చెప్పారు. సోమవారం రాత్రి సత్యవేడులో బస చేసి మంగళవారం ఉదయం తాడేపల్లికి బయలుదేరనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

శ్రీకాళహస్తి గ్రామీణ (ఏర్పేడు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని శనగలపల్లె, పెనుబాకలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, చేపట్టనున్న ప్రగతిని గురించి ప్రజలకు వివరించారు. స్థానికులు అడిగి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని మొదుగులపాళెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణయాదవ్, నాగరాజానాయుడు, నేతలు వెంకయ్యనాయుడు, కామేష్‌యాదవ్, జగన్నాథనాయుడు, కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారం.. ప్రగతికి సాకారం

నాగలాపురం, న్యూస్‌టుడే: పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతోనే సత్యవేడు ప్రగతి సాకారమవుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. తెదేపా కార్యకర్తల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి, తుడా వైస్‌ఛైర్మన్ దల్లీ దివాకర్‌రెడ్డి, పాలసముద్రం వెంకటేశ్వర, జేసీ శుభం బన్సల్‌ను వారి కార్యాలయాల్లో ఆయన శనివారం కలిశారు.

సమన్వయకర్త శంకర్‌రెడ్డితో ఎమ్మెల్యే ఆదిమూలం

శంకర్‌రెడ్డి తో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు. తుడా నిధులతో అరణియార్ పర్యాటకాభివృద్ధి పనులు, పిచ్చాటూరు, వరదయ్యపాళెం మండలం రాచకండ్రిగలో మురుగునీటి కాలువల నిర్మాణం, సత్యవేడు మండలం వానెల్లూరులో ఎంజి లేఅవుట్ పనులను వేగవంతం చేయాలని వైస్‌ఛైర్మన్ దివాకర్‌రెడ్డి కోరారు. నాగలాపురం-బీరప్పకుప్పం రహదారి, సీజీఎస్ఏకు భూముల పంపిణీ, శ్మశానాల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, జేసీకు వినతిపత్రం అందించారు. ఆయన వెంట నారాయణ జిల్లా జడ్పీటీసీ సభ్యులు సుమన్‌కుమార్, ఎంపీపీ మాజీ ఛైర్మన్ ఇళంగో వన్‌రెడ్డి, వరదయ్యపాళెం పార్టీ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఉన్నారు.

సంక్షోభంలో సంక్షేమాన్ని అందించాం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: గత పాలకుల నిర్లక్ష్యానికి రాష్ట్రం సంక్షోభంలో పరిస్థితి నెలకొన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తోందని తెదేపా మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు తెలిపారు. శనివారం మండలంలోని జ్ఞానాంబకండ్రిగలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామానాయుడు, వెంకటాచలం, కమల్ కుమార్, మురళినాయుడు, జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.

వైకాపా వాసనపోని పోలీసులు

• నిత్యం పంచాయితీలు
• కేసును బట్టి జరిమానా

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రభుత్వం మారినా పోలీసులు తీరు ఏమాత్రం మారలేదు. వైకాపా హయాంలో ఆ పార్టీని భుజాల మీద మోసి స్వామిభక్తి చూపించిన ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో విన్నాం.. చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన కూడా వారి తీరులో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు.

రేణిగుంట డివిజన్‌లోని రేణిగుంట పట్టణం, గ్రామీణం, ఏర్పేడు పోలీసు స్టేషన్లు నిత్యం రద్దీగా ఉంటాయి. ఎప్పుడు ఏదో ఒక ఘర్షణ, ఫిర్యాదులు, భూ సమస్యలతో బాధితులు వస్తుంటారు. ఈ మూడు పోలీసుస్టేషన్ల మీదుగా పలు జాతీయ రహదారులు వెళ్లడంతో సైతం ఇక్కడ ప్రమాదాలు తక్కువేమీ కాదు. ఐదేళ్ల పాలనలో ఇక్కడ పోలీసులు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్నీ తామై నడిపిన పోలీసులు అనేక విమర్శలను మూటకట్టుకున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారులను బదిలీ చేశారే కానీ సిబ్బందిని పట్టించుకోలేదు.

రేణిగుంట పోలీస్‌స్టేషన్

అధికారులు పర్వాలేదు

ఇక్కడ అధికారులు ప్రజలతో బాగానే ఉన్నా సిబ్బంది మాత్రం సరిగ్గా లేరు. ప్రజలతో స్నేహంగా మెలగాలని పలుమార్లు ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా మార్పు రావడంలేదు. పైగా మామూళ్ల మత్తులో ఉండిపోతున్నారు. మరో పక్క పట్టణ పరిధిలో వివిధ ప్రదేశాలు.. జడ్పీ బాలుర పాఠశాల మైదానం, వంతెన కింద, మంచినీళ్ల గుంత, ఎంపీడీవో కార్యాలయ ఆవరణ, తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న మైదాన ప్రాంతం, తదితర ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువగా ఉంటున్నాయి. వీరిని కట్టడి చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు.

మా దృష్టికొస్తే చర్యలు తీసుకుంటాం

పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఇలాంటి విషయాలు మా దృష్టికి వస్తే విచారణ చేస్తాం. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసరావు, డీఎస్పీ

పట్టణ పోలీసుస్టేషన్ ప్రత్యేకం

రేణిగుంట పట్టణ పోలీసుస్టేషన్‌లో వైకాపాకు వీరే విధేయులుగా పనిచేసిన సిబ్బంది నేటికీ కొనసాగుతున్నారు. మరో పక్క కొందరిని రేణిగుంట పట్టణం నుంచి గాజులమండ్యం పోలీసు స్టేషన్‌కు బదిలీ చేసి చేతులు దులుపుకొన్నారు. పట్టణ స్టేషన్‌పై నిత్యం విమర్శలు వస్తూనే ఉంటాయి. వాహన తనిఖీలు ప్రధాన రోడ్లలో చేయాల్సిన వీరు గ్రామ వీధుల్లో సైతం చేసి ఇష్టానుసారంగా జరిమానాలు విధిస్తుంటారు. నోటికి వచ్చినట్లు యువతను తిడుతున్నారు. ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను ప్రవేశపెడితే ఆ విధంగా ఇక్కడ ముందుకు పోవడం లేదు. రోజుకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు చేయడానికి బాధితులు వస్తుంటే పంచాయతీల పేరుతో పంపి వేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రధానంగా స్టేషన్ బెయిల్ విషయంలో ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తుంటారని విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఒక స్టేషన్ బెయిల్ విషయంలో ఎక్కువ డిమాండ్ చేసినట్లు ఇక్కడ పెద్ద చర్చే జరిగింది.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని సీఎల్‌ఎన్‌పల్లి పంచాయతీలో చావలి, మిట్ట ఎస్టీకాలనీ, అరికినెను గ్రామాలకు వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - మదన్, స్థానికుడు

సమాధానం: రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - వేణు, సర్పంచి

సత్వర న్యాయానికి చక్కటి మార్గం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సత్వరంగా న్యాయం పొందేందుకు లోక్‌అదాలత్ ఎంతో చక్కటి మార్గమని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస నాయక్ అన్నారు. శ్రీకాళహస్తిలోని న్యాయస్థాన సముదాయాల్లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఇక్కడి తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని, దీనిపై మళ్లీ అప్పీలుకు అవకాశం లేదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. కక్షిదారులు మరింత అవగాహనతో దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయస్థాన సముదాయంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని న్యాయమూర్తులు ప్రారంభించారు. సమావేశంలో న్యాయమూర్తులు బేబీరాణి, శ్రీనివాస్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్ తదితరులు

ఏపీ సీడ్స్ జిల్లా మేనేజరు నియామకం.. శ్రీకాళహస్తి: రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా మేనేజరుగా జగదీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న సంపత్‌కుమార్‌ను కడపకు బదిలీ చేసింది.

స్మార్ట్ మీటర్లు తొలగించాలి.. శ్రీకాళహస్తి: ప్రజలపై పెనుభారాన్ని మోపే స్మార్ట్ మీటర్లను తొలగించాలంటూ సీపీఐ నేతలు ధ్వజమెత్తారు. పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఏరియా కార్యదర్శి గురవయ్య మాట్లాడారు. ట్రాన్స్‌కో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. నేతలు గోపి, శివకుమార్, చారులత, తమీమ్, మునెమ్మ, గంగమ్మ, సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవాలి.. రేణిగుంట: పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికులకు అమరరాజా సంస్థ ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు కోరారు. శనివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మృతి చెందిన ఉద్యోగిని ఊహాలక్ష్మి కుటుంబానికి రూ.కోటి, గాయపడిన వారికి రూ.50 లక్షలు చొప్పున ఆర్థిక సాయం చేయాలని కోరారు.

నీళ్లు తాగాలంటే అర కి.మీ వెళ్లాల్సిందే!

శ్రీకాళహస్తి మండలంలోని జింగిలిపాళెంలో తాగునీటి సమస్య వేధిస్తోంది. చేతి పంపులు, మంచినీటి ట్యాంకుకు సరఫరాచేసే మోటారు నీరు తాగలేని విధంగా ఉండటంతో గతంలో సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కానీ కొన్ని నెలలుగా ప్లాంట్ పనిచేయకపోవడంతో స్థానికులకు తాగునీరు కరవైంది. దీంతో గ్రామానికి సమీపంలోని పొలాల మోటార్ల నుంచి నిత్యం బిందెలతో నీరు తెచ్చుకొంటూ అవస్థలు పడుతున్నారు. తాగడానికి, వంట చేసుకునేందుకు రోజుకు 5 నుంచి 10 బిందెల వరకు అవసరం ఉంటుందని అర కి.మీ నుంచి నీరు తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి గ్రామీణ(ఏర్పేడు)

నందికొండకు నిప్పు

ఏర్పేడు: ఏర్పేడు తిరుపతి ఐఐటీ ప్రాంగణానికి ఎగువ ప్రాంతంలో ఉన్న నంది కొండకు గుర్తుతెలియని వ్యక్తులు శనివారం నిప్పు పెట్టారు. దీంతో ప్రాంగణానికి ఆనుకుని అటవీ ప్రాంతంలో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. కొండపైకి మంటలు విస్తరించడంతో ఓ వైపు శ్రీ సద్గురు మలయాళ స్వామి వ్యాసాశ్రమం, మరోవైపు ఐఐటీ ప్రాంగణం ఉండటంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

వార్డు సభ్యుల నిరసన

రేణిగుంట: రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు త మ నిరసన వ్యక్తం చేశారు. శనివారం సర్పంచి నాగేశం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు స భ్యులు మాట్లాడుతూ తమ వార్డులో పనులు జరగడం లేదని, కనీసం పారిశుద్ధ్య పనులకు సైతం అధికారులను అడుక్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఒకరు గత నెలలో జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరుకాని వార్డు సభ్యుల నుంచి సంతకాలు చేసుకుని కొన్ని పనులను ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్తామని, లేని పక్షంలో రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

విద్యారంగ పరిరక్షణ కోసం ఆర్ఎస్‌యూ పోరాటం

రేణిగుంట, న్యూస్‌టుడే: కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు పరిరక్షణకు రెవెల్యూషనరీ విద్యార్థి సంఘం(ఆర్ఎస్‌యూ) పోరాటం చేస్తుందని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సాయి తెలిపారు. శనివారం సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఒక ప్రైవేటు ఐటీఐ కళాశాల సమీపంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శివప్రసాద్, ఉదయ్, మోహన్, రమేష్, బాషా పాల్గొన్నారు.

కుంభాగ్ర కత్తి దర్శనం

• విశేషంగా అలుగు ఉత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీద్రౌపది సమేత ధర్మరాజులస్వామి వార్షిక ఉత్సవాల్లో భాగంగా అలుగు ఉత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణముఖి నది ఆవరణలో కుంభానికి (కుండ)తో పాటు కత్తికి విశేష పూజలు చేసి చతుర్మాడ వీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పచ్చి కుండపై కత్తిని (కుంభాగ్రంపై కత్తి)ని నిలిపి ప్రత్యేక పూజలు జరిపారు. ఎలాంటి ఆధారం లేకుండా కుండపై నిలిచిన కత్తిని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆదివారం నిర్వహించే అగ్నిగుండ మహోత్సవం ప్రారంభం వరకు కుండపై కత్తిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా పాండవ మధ్యముడైన అర్జునుడి ఉత్సవమూర్తి బృహన్నల వేషంలో పురవీధుల్లో ఊరేగారు.

కుండను, కత్తిని పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువస్తున్న అర్చకులు

శంకర్‌రెడ్డికి సత్కారం

సత్యవేడు, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శంకర్‌రెడ్డిని శనివారం జనసేన పార్టీ మాజీ మండలాధ్యక్షుడు సాయి కుమార్‌రెడ్డి, ఏఎంపురం మాజీ సర్పంచులు దామోదర్‌రెడ్డి, మునస్వామి యాదవ్ తిరుపతిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

అశ్వంపై.. పార్థుని రాజసం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వార్షిక ఉత్సవాల్లో భాగంగా పాండవ మధ్యముడైన అర్జునుడు అశ్వవాహనాన్ని అధిరోహించారు.

అశ్వంపై ఊరేగిన శ్వేతవాహనుడు

ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఉత్తర గోగ్రహణం ఉత్సవాన్ని జరిపారు. అనంతరం అర్జునుడు, ఉత్తర కుమారుడి వేషధారులైన కళాకారులతో కలిసి అర్జునుడి ఉత్సవమూర్తిని పట్టణ వీధుల్లో ఊరేగించారు.

217 కేసులు పరిష్కారం

సత్యవేడు, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో 217 కేసులు పరిష్కారం అయినట్లు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి వెంకట నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ 5, క్రిమినల్ 183, బ్యాంకులకు సంబంధించి 29, కేసులకు సంబంధించి రూ.56,15,982 రికవరీ అయిందన్నారు. కార్యక్రమంలో కక్షిదారులు, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

క్రీడలతో గుర్తింపు అవసరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, తద్వారా గుర్తింపు పొందాలంటూ డీఎస్పీ నరసింహమూర్తి కోరారు. పట్టణంలోని వందేళ్లకు పైబడిన ఆర్పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం టేబుల్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసుడికి ఊయల సేవ

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ఊయల సేవను వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకాలు చేసి నిత్య కైంకర్య పూజలు చేశారు. సాయంత్రం దేవేరుల సమేత శ్రీనివాసుడిని ప్రత్యేకంగా అలంకరించి సంకీర్తనల నడుమ ఊంజల్ సేవను సుమనోహరంగా చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీధర్ బట్టాచార్య, శ్రీనివాస రాఘవ బట్టాచార్య, ఆలయాధికారులు నాగరాజు, భరత్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

సత్యవేడు: కరాటే సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మే 1వ నుంచి 31 వరకు పలువురు విద్యార్థులకు కోచ్ కన్నయ్య కరాటేలో శిక్షణ ఇచ్చారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో 62మంది విద్యార్థులకు శనివారం స్థానిక ఎంఈవో కార్యాలయం ఆవరణలో ఎంఈవో రవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

తొమ్మిది ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తున్న వారిపై గాజులమండ్యం పోలీసులు దాడులు చేపట్టారు. గాజులమండ్యం పోలీసుల కథనం మేరకు.. గాజులమండ్యం వీఆర్వో విశ్వనాథయ్య ఫిర్యాదుతో సర్వే నంబర్ 316-16-2లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండటంతో దాడులు చేసి తొమ్మిది ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన వారి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రజలు ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గాజులమండ్యం ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బస్సు

ప్రమాదంలో ఉద్యోగిని మృతి

నుజ్జునుజ్జు అయిన బస్సు ముందు భాగం

అత్యవసర గేటు నుంచి బయటకొస్తున్న ఉద్యోగులు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొన్న ఘటనలో ఓ ఉద్యోగిని మృతి చెందగా మరో 15 మంది గాయపడ్డారు. పట్టణ పోలీసుల కథనం మేరకు... శనివారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో మర్రిగుంత కూడలి నుంచి రామకృష్ణాపురం కూడలికొచ్చే మార్గంలోని నారాయణ కళాశాల సమీపంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన (కేఏ34 సీ 5223) లారీ చెన్నై నుంచి మంగంపేటకు బొగ్గు లోడుతో వెళ్తూ మరమ్మతుకు గురికావడంతో చోదకుడు రోడ్డు పక్కన నిలిపాడు. అదే సమయంలో పిచ్చాటూరు నుంచి కరకంబాడికి అమరరాజా పరిశ్రమలకు చెందిన ఉద్యోగుల బస్సు(ఏపీ39 యూకే 9397) ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులోని పిచ్చాటూరుకు చెందిన ఉద్యోగిని ఊహాలక్ష్మి(25) అక్కడికక్కడే మృతి చెందారు. మరో 15 మంది గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం అమర ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహన్ని పరీక్షల నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు.

క్షతగాత్రులకు పరామర్శ

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన తన సిబ్బందితో అమర ఆస్పత్రికి చేరుకుని ప్రమాదం జరిగిన విషయమై ఆరా తీశారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం దళితవాడకు చెందిన శరత్(29) డిగ్రీ వరకు చదువుకున్నాడు. స్థానికంగా కొన్నాళ్లు ఓ ప్రైవేటు ఫార్మసీ దుకాణంలో పనిచేశాడు. కొన్నాళ్లుగా పుత్తూరులో ఉంటున్నాడు. శనివారం ఉదయం పుత్తూరు-వేపగుంట రైల్వే స్టేషన్ల మధ్య తిరుపతి నుంచి చెన్నై వెళ్లే మార్గంలో గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు రేణిగుంట రైల్వే పోలీసులకు సమాచారం వచ్చింది. వారు వచ్చి పరిశీలించి లభించిన ఆధారాల ప్రకారం శరత్‌ను గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా మారడంతో అతడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని, మృతదేహాన్ని పుత్తూరు ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబీకులకు అప్పగించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేణిగుంట రైల్వే ఎస్ఐ రవి తెలిపారు.

దాడి కేసులో నిందితుడికి రిమాండు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుండ్లకండ్రిగ ఎస్టీకాలనీకి చెందిన చెన్నకేశవులుపై మద్యం మత్తులో కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సీతారాంను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. సీఐ శ్రీకాంత్‌రెడ్డి కథనం మేరకు.. రెండురోజుల కిందట వీధిలో కూర్చొని ఉన్న చెన్నకేశవులపై అటు వెళ్తున్న సీతారాం కత్తితో నరకడంతో తల భాగంలో తీవ్ర గాయమైంది. దీనిపై కేసునమోదు చేసి సీతారాంను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు వివరించారు.

అప్రమత్తత అవసరం

• నేడు అగ్నిగుండ మహోత్సవం

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి: శ్రీద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వార్షిక ఉత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టం అగ్నిగుండ మహోత్సవం. ఏటా ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు శ్రీకాళహస్తి ప్రాంతీయులే కాక చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. గోవిందుని దీక్షలు స్వీకరించి అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తుల సంఖ్య గణనీయంగా ఉండటం ఇక్కడి విశేషం.

అగ్నిగుండ మహోత్సవం నిర్వహించే వేదిక

అధికారుల సమన్వయం అవసరం

అగ్నిగుండ మహోత్సవం సందర్భంగా ప్రత్యేకించి ఆలయంతో పాటు పోలీసు, అగ్నిమాపక, ఆరోగ్య శాఖల సమన్వయం అవసరం. ఈ దఫా 6 నుంచి 7 వేల మంది వరకు భక్తులు అగ్నిగుండ ప్రవేశంలో పాల్గొనే అవకాశముంది. నిప్పులపై నడిచే సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంది. గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా ప్రస్తుతం నిఘా కెమెరాలతో ఉత్సవం నిర్వహిస్తున్నారు. అగ్నిగుండ ప్రవేశం ప్రారంభ సమయంలో తొక్కిసలాటకు అవకాశం ఉంటుంది. అలా కాకుండా వేదిక వద్ద వీలైనంత తక్కువగా భక్తులను ఉంచడం... వారిని కూడ ఓ క్రమపద్ధతిగా క్యూలైనల్లో ఉంచగలిగితే ప్రమాదాలకు అవకాశం లేకుండా ఉంటుంది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

వైష్ణవ పుష్కరిణి వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా స్నానఘట్టాలు

ఏటా పెరుగుతున్న భక్తులు

ద్రౌపతమ్మ తిరనాళ్ల సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం చేసేందుకు ఏటా భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గతంలో వెయ్యి నుంచి రెండు వేల మంది భక్తులు పాల్గొనగా ప్రస్తుతం ఐదు నుంచి ఆరు వేలకు పెరిగింది. ఉత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే వారి సంఖ్య దాదాపు 20 నుంచి 25 వేల మందికి పైమాటే. దీంతో ఉత్సవ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు ఎంతో అవసరం.

ట్రాఫిక్ మళ్లింపు

అగ్నిగుండ మహోత్సవం సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించాలని నిర్ణయించారు. బందోబస్తు నిమిత్తం పెద్ద ఎత్తున పోలీసులు, ఇతర బృందాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం శివ కూడలి, ఎస్వీపీ డిగ్రీ కళాశాల, చెన్నై రోడ్డులోని సాయిబాబా ఆలయం తదితర మార్గాల నుంచి వాహనాలు ధర్మరాజుల స్వామి ఆలయానికి రాకుండా చర్యలు చేపట్టారు. భక్తులు నిరీక్షించేందుకు వీలుగా పకడ్బందీగా క్యూలైన్లు, అవసరమైన తాగునీరు అందించనున్నారు. పుణ్యస్నానాలు చేసేందుకు వైష్ణవ పుష్కరిణిలో ప్రత్యేక స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు.

ఐదుగురు దొంగల అరెస్టు

• 45 మేకలు, గొర్రెలు స్వాధీనం

తిరుచానూరు, న్యూస్‌టుడే: జిల్లాలో మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి 45 మేకలు, గొర్రెలు స్వాధీనం చేసుకున్నట్లు చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. శనివారం తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ సునీల్‌కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరితో కలిసి ఆయన మాట్లాడారు. 'గత నెల 25న తిరుపతి గ్రామీణ మండలం తనపల్లె పంచాయతీ నల్లమానికాల్వలో చంద్రశేఖర్‌రెడ్డికి చెందిన రెండు మేకలను దొంగలు చోరీ చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దొంగలు కోసం గాలించారు. ఈనెల 3న మంగళం సమీపంలో ఓ కారులో రెండు మేకలు తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించారు. రేణిగుంట పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మణికంఠ, చెల్లాచందు, అవిలాల జయకృష్ణ, వక్కల నవీన్ కుమార్, నెన్నూలు నితిన్‌లు దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. వీరిపై తిరుచానూరు, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట, ఏర్పేడు, చంద్రగిరి పోలీసు స్టేషన్ల పరిధిలో దొంగతనాల కేసులు నమోదయ్యాయి. దొంగల నుంచి 45 మేకలు, గొర్రెలు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నాం. వీటి ఖరీదు రూ.6.72 లక్షలు ఉంటుంది. మేకలు, గొర్రెలను రైతులకు అప్పగించాం' అని పోలీసు అధికారులు తెలిపారు. కేసు ఛేదనలో కృషి చేసిన స్టేషన్ అధికారులు, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

రైతులకు అప్పగించిన మేకలు, గొర్రెలతో డీఎస్పీ ప్రసాద్, సీఐ సునీల్‌కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరి

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

లోకేశ్‌కు ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి తిరుపతి నుంచి నెల్లూరుకు వెళ్తున్న సందర్భంగా గూడూరు పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెదేపా నాయకులతో శనివారం సమీక్షించారు. నాయకులు కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, చెంచురామయ్య, శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 25 వరకు

రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	123
లేయర్	112
బ్రాయిలర్స్	224
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	246
లేయర్ మాంసం	190

అందరూ కలిసి స్వర్ణాంధ్రకు పాటుపడదాం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: అందరూ కలిసికట్టుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపి, స్వర్ణాంధ్ర సాధిద్దామని ఆర్డీవో కిరణ్మయి పేర్కొన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్-స్వర్ణాంధ్ర-47 సంబంధించి శనివారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్లాన్ కోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, నివేదికలు రూపొందిస్తున్నారన్నారు.

నాయుడుపేట పట్టణం: జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి మీనాక్షి సుందరి, న్యాయవాదులు

కేసుల విషయంలో పంతాలొద్దు

కక్షిదారులు పంతాలకు, పట్టింపులకు పోయి కేసులను శాంతియుతంగా రాజీ చేసుకోకుండా కోర్టులు, పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేసుకోవడంతోపాటు, అనవసర ధన వ్యయం చేసుకుంటున్నారని న్యాయమూర్తులు పేర్కొన్నారు. సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కేసులు పరిష్కరించారు. పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

గూడూరు పట్టణం: మాట్లాడుతున్న 7వ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగపవన్

కాలువలు ఆక్రమించి.. రైతుల్ని ముంచి

✦ పూడిపోతున్నా పట్టించుకోరేం?

✦ సాగు నీరందక అన్నదాతల అవస్థలు

మూడు నియోజకవర్గాల్లో సప్లై ఛానళ్లు 900 పంట కాలువలు 500

కోట, న్యూస్‌టుడే: పంట కాలువలు ద్వారా వచ్చే నీటిపై గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని రైతులు ఆధారపడి సాగు చేస్తున్నారు. కానీ పదేళ్లుగా అవి ఆక్రమణలకు గురవుతున్నాయి. పిచ్చి మొక్కలతో నిండి పూడిపోతున్నాయి. దీంతో వేలాది ఎకరాలకు సాగు నీరు అందించే కాలువలు ఉనికి కోల్పోతున్నాయి. అత్యవసర సమయంలో అన్నదాతలు పొలాలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులకు అధికారులు పదేళ్లుగా ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మాత్రం మంజూరు కాలేదు.

50 శాతం పైగా..

కోట, వాకాడు మండలాల్లో పంట కాలువలు, చెరువులకు సాగునీరు వెళ్లే సప్లై ఛానళ్లు సుమారు 100 ఉన్నాయి. అందులో పంట కాలువలు 25 ఉన్నాయి. సుమారు 10వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తాయి. కానీ 50 శాతం వరకు ఆక్రమణలకు గురై పలు చోట్ల పూడిపోతున్నాయి. దీంతో సాగు నీరు వచ్చినా సక్రమంగా పారక.. రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఉనికి కోల్పోతూ..

పెన్నక్కచెరువు సప్లైఛానల్, వెంకన్నపాళెం, రంగన్నగుంట పరిసరాల్లోని కాలువలు ఉనికి కోల్పోతున్నాయి. చిట్టమూరు మండలంలోని పలు పంచాయతీల్లోని కాలువలు పూడిపోతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

కోటలో పూడిన జరుగుమల్లి కాలువ

ఎక్కడెక్కడంటే

ప్రధానంగా 600 ఎకరాలకు సాగునీరు అందించే కోట మీదుగా వెళ్లే పంటకాలువ పదేళ్లుగా ఆక్రమణకు గురై పూడిపోయింది. జరుగుమల్లి, వంజివాక, కర్లపూడి, సోనా, మరో నాలుగు కాలువల్లో మొక్కలు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పూడిపోతున్నాయి.

అధికారుల కాలయాపన

వెంకన్నపాళెం పంచాయతీలో కొందరు కాలువలను ఆక్రమించుకుంటున్నారు. దీంతో వర్షాలు వచ్చినప్పుడు కాలువల్లోని నీరు కదలక పొలాలు ముంపునకు గురవుతున్నాయి. అధికారులు ఆక్రమణల తొలగింపుపై సర్వేలతోనే కాలయాపన చేస్తున్నారు. **- రమణారెడ్డి, రైతు**

ప్రతిపాదనలు పంపాం

కాలువల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కావాల్సింది. ఆక్రమణకు గురైనట్లుగా సర్వేలో నిర్ధారణ అయితే నోటీసులిచ్చి చర్యలు చేపడతాం.

- మునిరత్నం, ఇరిగేషన్ ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966
సమయం 10 AM TO 1 PM

కోట, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక అడ్డ రోడ్డు సమీపంలోని మూడు రోడ్ల కూడలిలో గ్రామాల పేర్లతో సూచిక బోర్డులు లేవు. **- క్రాంతికుమార్, వాహన చోదకుడు**

సమాధానం: సమస్య పరిష్కరిస్తాం.

- మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు ఎదురుగా మలుపు నుంచి రైల్వే బ్రిడ్జి వరకూ రోడ్డు ఎగుడుదిగుడుగా ఉంది. **- విజయభాస్కర్**

సమాధానం: రోడ్డు బాగు చేయిస్తాం.

- పరమేశ్వరి, ర.భ. డీఈ

సమస్య: నాయుడుపేట గాంధీ పార్కు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. **- స్థానిక మహిళలు**

సమస్య: అగ్రహారపేట వద్ద పిచ్చిరెడ్డితోపునకు వెళ్లే చోట పెద్ద గుంత పడి ప్రమాదకరంగా ఉంది. **- చెంగయ్య**

సమాధానం: దీపాలు వేయిస్తాం. గుంత పూడ్చుతాం.

- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: గూడూరు రెండో పట్టణం స్వర్ణభారత్‌నగర్ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి చెట్లు మొక్కలు ఏపుగా పెరగడం వల్ల దోమలు ఆవాస కేంద్రాలుగా మారాయి. **- చంద్రశేఖర్**

సమాధానం: ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వర్లు, కమిషనర్**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజలు ఇచ్చిన వినతి పత్రాన్ని చదువుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

చిల్లకూరు, న్యూస్‌టుడే: పల్లెల్లో అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఉడతావారిపాలెం పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా శనివారం తెదేపా నేతలతో కలిసి పర్యటించారు. పంచాయతీ పరిధిలో రూ.28లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను, అంకులపాటూరు వద్ద రూ.40 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ గోదామును ప్రారంభించారు. తెదేపా మండలాధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి చిరంజీవి, నేతలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తాగేందుకు గుక్కెడు నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ కాలనీలో ప్రత్యేకంగా తాగునీటి పథకం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి మతకామూడి గిరిజన కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. మండలంలోని మతకామూడి, ఉగ్గుమూడి గిరిజన కాలనీలో శనివారం ఆమె 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికెళ్లి కరపత్రాలను అందించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. వితంతు పింఛను మంజూరైనా నగదు మాత్రం నేటికీ ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. సదరం శిబిరాలు కూడా సక్రమంగా నిర్వహించడం లేదని చెప్పారు. ఉదయం ఆమె పిండిపాళెంలో నాదెండ్లవారికండ్రిగ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. దీనికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.10 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.9 లక్షలు ఖర్చు చేశారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ మండలాధ్యక్షుడు శంకరయ్య, కృష్ణయ్య, సర్పంచి శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ అనిల్‌రెడ్డి, సర్పంచ్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, శంకరయ్య

ఇంటింటికెళ్లి.. పథకాలు వివరించి

వెంకటగిరి, డక్కిలి, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. రాణిపేటలో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటికెళ్లి సంక్షేమ ఫలాలను వివరించారు. ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం అన్న క్యాంటీన్‌ను తనిఖీలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 23 విద్యుత్తు నియంత్రికలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పోలేరమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన రెండు నియంత్రికలను ప్రారంభించారు. నేతలు రాజేశ్వరరావు, ఆనంద్, సత్యనారాయణ, మల్లి, రామకృష్ణ, శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. డక్కిలి మండలంలోని పలుచోట్ల ఎమ్మెల్యే పర్యటించారు. మిట్టి వడ్డిపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

పైపులు పగిలి.. తాగునీటి వృథా

స్థానిక రవినగర్ సమీపంలో పంచాయతీ పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. ఈ పైపులైను 20 ఏళ్ల కిందట వేశారు. దీంతో తరచూ పగిలి పోతున్నాయి. మరమ్మతులు చేసినా ఫలితం లేక పోతోంది. ఫలితంగా ఇబ్బందులు పడక తప్పడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాల్సిన అవసరముంది. ఈ విషయమై ఈవో రాజశేఖర్‌ను వివరణ కోరగా పైపులకు సంబంధించి పరికరాలు అందుబాటులో లేవు. త్వరలోనే శాశ్వత మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కోట**

ఆదమరిస్తే ప్రమాదమే

పట్టణంలో వెంకటగిరి రోడ్డు సమీపంలో వరలక్ష్మి రైస్ మిల్లు ఎదురు వీధిలో గ్యాస్ లైను కోసం తీసిన గుంతను పూడ్చకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. ఆదమరిస్తే వాహనం గుంతలో పడి ఇరుక్కునే అవకాశం ఉంది. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గుంతను పూడ్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

ఎంఈవో కార్యాలయం వెలుపల ధర్నా చేస్తున్న తల్లిదండ్రులు

పాఠశాల విలీనం.. విద్యార్థులు దూరం

మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా చేశారు. చంద్రబాబునగర్‌లోని ప్రాథమిక పాఠశాల్లో 3,4,5వ తరగతుల విద్యార్థుల్ని తుమ్మూరు పాఠశాల్లో విలీనం చేయడంపై కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్నారు. పాఠశాలకు విద్యార్థుల్ని పంపకుండా ఎంఈవో కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేశారు. అధికారులకు వినతిపత్రం అందించారు. సీఐటీయూ నాయకులు ముకుంద, మహిళలు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

పేరుకే సిమెంటు రోడ్డు

అక్కంపేట గ్రామానికెళ్లే ప్రధాన మార్గం ఇది. వర్షపునీరు వెళ్లే మార్గం లేకపోవడంతో రహదారి మడుగును తలపిస్తోంది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిల్వ చేరిన ప్రాంతంలో గోతులు పడ్డాయి. సిమెంటు రహదారి కాస్త గుంతల మయంగా మారిపోయింది. గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, వృద్ధుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రహదారి అంచుల్లో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి, వర్షపునీరు నిల్వ లేకుండా వెళ్లే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తడ**

ఆందోళన చేస్తున్న శ్రీహరికోట పునరావాసం నిర్వాసితులు

పునరావాస నిర్వాసితుల ఆందోళన

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండల పోలీసుస్టేషన్ ఎదుట శనివారం శ్రీహరికోట పునరావాస నిర్వాసితులు పలువురు ఆందోళన చేశారు. అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ఎన్ఎం అగ్రహారం వద్ద తమకు కేటాయించిన నివేసిత స్థలాల్లో ఇల్లు నిర్మిస్తుండగా స్థానిక గ్రామానికి చెందిన కొందరు తమపై దౌర్జన్యం చేసి ఇంటి సామగ్రిని ధ్వంసం చేశారన్నారు. దీంతో రూ.లక్షలు విలువజేసే వస్తు సామగ్రి నష్టపోయామన్నారు. తమపై దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

దివ్యాంగులకు సరకుల పంపిణీ.. గూడూరు పట్టణం: పట్టణంలోని కళ్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో దివ్యాంగులకు ఫల సరకులను ఆంధ్రమహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త సహకారంతో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షురాలు డా.రోహిణి శనివారం పంపిణీ చేశారు. ప్రతినిధులు మాధురి, లక్ష్మీ, స్నేహలత, సుధీర్, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు.. వెంకటగిరి: పట్టణంలోని బొగ్గులమిట్ట విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతులు వల్ల ఆదివారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ అశోక్‌రెడ్డి తెలిపారు. తొలిమిట్ట, శివాలయం వీధి, హనుమాన్‌నగర్, బొగ్గులమిట్ట, ఆనందపురం, చెలికంపాడు ఫీడర్ పరిధిలో 9 నుంచి 11గంటల వరకు ఉండదన్నారు.

గురుకులంలో పోస్టుల భర్తీకి ఆహ్వానం.. వెంకటగిరి: పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న బోధన పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రజని తెలిపారు. ఆంగ్లం, సైన్స్, సోషల్, పీఈటీ పోస్టులు ఖాళీలను అతిథి పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 8లోగా అర్జీలు అందించాలన్నారు. మహిళలకే అవకాశమని, ఆసక్తి కలిగిన యువత దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

వ్యవసాయ సర్వీసులు తక్షణం కేటాయించాలి.. నాయుడుపేట పట్టణం: రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరులో జాప్యం తగదని డిస్కం డైరెక్టరు గురవయ్య పేర్కొన్నారు. నాయుడుపేట విద్యుత్తు డివిజన్ పరిధిలో శనివారం సబ్‌స్టేషన్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండకూడదని, లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎక్కువ లోడు ఉండే ప్రాంతాలు గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈఈ శ్రీనివాసులు, డీఈ వరప్రసాద్‌రెడ్డి, శేఖర్, రవిచంద్ర, ఏఈలు శివశంకర్, హరికృష్ణ, అనీల్, ఏఏవో శ్రీలత పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

తడ, న్యూస్‌టుడే: రామాపురం కుప్పం ప్రాథమిక పాఠశాలకు శనివారం మత్స్యకార పెద్దలు బీరువా వితరణగా అందజేశారు. కొన్నేళ్లగా పాఠశాలకు చెందిన రికార్డులు భద్రపరచుకునేందుకు సరైన సదుపాయం లేకపోవడంతో హెచ్ఎం సరళ గ్రామపెద్దలతో చర్చించగా బీరువా ఇచ్చేందుకు ముందుకొచ్చారు.

చెరువులో ఆక్రమణపై ఫిర్యాదు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక సంఘం జువ్వలపాళెం పంచాయతీలోని చెరువులో కొందరు రెండెకరాలపైగా భూమిని ఆక్రమించడంతో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు చెరువు లోతట్టులోని భూమిని ఆక్రమించి చదును చేయడంతో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే చెరువు మొత్తం ఆక్రమణలకు గురైంది. దీంతో బోర్డుల ఏర్పాటుకు అధికారులు సమాయాత్తం అవుతున్నారు.

హుండీల లెక్కింపు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చెంగాళమ్మ ఆలయంలో భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించిన నగదును శనివారం అధికారులు లెక్కించారు. నగదు రూ.61,71,477, బంగారం 0.35 గ్రాములు, వెండి 130 గ్రాములు, విదేశీ కరెన్సీ యూఎస్ఏ డాలర్లు 10, సింగపూర్ డాలర్లు 5, మలేసియా 10 రింగట్స్, సౌదీ రియాల్ 1, యూరో 5 భక్తులు సమర్పించారు. ఆలయ ఈవో ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ ఈయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. శనివారం డిపో కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ పీటీడీ ఉద్యోగులందరికీ ఆర్టీసీలోనే సీసీఎస్ సొసైటీ కార్యాలయంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విధుల్లో మృతి చెందిన వారి పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లోని మూవింగ్ యావరేజ్‌ను చెల్లించాలని కోరారు.

బాకీ అడిగితే చంపేస్తామంటూ బెదిరింపులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమన్నందుకు ఓ మహిళ బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. తిరుపతికి చెందిన వెట్టి సంపూర్ణమ్మ, సూళ్లూరుపేట మండలంలోని కొమ్మినేనిపల్లెకు చెందిన సూరమ్మ అపాచీ బూట్ల కంపెనీలో 2015 నుంచి 2023 వరకు పనిచేశారు. ఇద్దరూ మంచి స్నేహితులు. ఈ నేపథ్యంలో సంపూర్ణమ్మ వద్ద సూరమ్మ రూ.13వేలు, ఒకటిన్నర సవర్ల బంగారు ఆభరణాలు కూడా తీసుకుంది. తీసుకున్న బంగారు వస్తువులతోపాటు, నగదు ఇవ్వమని పలుమార్లు సంపూర్ణమ్మ అడిగారు. కానీ బాకీదారు నుంచి సమాధానం లేదు. కొద్ది రోజుల కిందట సూరమ్మ మళ్లీ సంపూర్ణమ్మకు ఫోన్ చేసి, తనకు రూ.30 వేలు కావాలని, ఇస్తే వెంటనే బాకీ తీర్చుతానని నమ్మబలికింది. దీనికి సంపూర్ణమ్మ నిరాకరించింది. దాంతో సూరమ్మ దుర్భాషలాడటంతో పాటు, చంపేస్తానని బెదిరింపులకు దిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

హుల్టే సాహెబ్ పీర్ల చావిడి వద్ద పీర్లు ఊరేగింపు

భక్తిశ్రద్ధలతో మొహర్రం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ముస్లింలు మొహర్రం ఘనంగా నిర్వహిస్తున్నారు. బుడ్డేపీర్లు, హుల్టేసాహెబ్, బగ్గిడీ ఖాసీం, కాంపాళెం, రైల్వేస్టేషన్, తూర్పువీధి, ఏకలవ్యనగర్ తదితర ప్రాంతాల్లోని చావిడి వద్ద పీర్లను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాత్రి అగ్నిగుండం తొక్కారు.

కోట, వాకాడు, న్యూస్‌టుడే: కోట, వాకాడు చిట్టమూరు మండలాల్లో శనివారం మొహర్రం పండగను పురస్కరించుకుని మసీదుల్లో పీర్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం సమీపంలో శనివారం ఉదయం ద్విచక్ర వాహనంలో ఉన్నట్లుండి మంటలు చెలరేగి వాహనం కాలిపోయింది. మెకానిక్ వద్ద రిపేరు చేసేందుకు యువకుడు ద్విచక్ర వాహనం ఉంచారు. స్కూటర్ చైనుకు ఆయిల్ రాసి రిపేరు చేసే క్రమంలో రవ్వలు పడి ఉన్నట్లుండి మంటలు రేగాయి. దాంతో స్థానికులు నీళ్లు తీసుకొచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. చాలా సేపటి వరకు మంటలు అదుపులోకి రాలేదు. సమీపంలోని ద్విచక్ర వాహనానికి మంటలు స్వల్పంగా అంటుకోవడంతో సీటు కాలిపోయింది. ఎట్టకేలకు స్థానికులందరూ కలిసి అదుపులోకి తీసుకొచ్చారు. ఈ వాహనం సగానికి పైగా దగ్ధమైంది.

తీగలు వేలాడుతూ.. ప్రాణాల్ని వెంటాడుతూ

✦ ప్రమాదాల బారిన ప్రజలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలు యమపాశాల్లా వేలాడుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్తు అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాజాగా పట్టణంలోని చంద్రబాబునగర్‌లోని ఆలయం వద్ద షామియానా వేస్తూ విద్యుత్తు తీగలకు ఇనుప కడ్డీ తగిలి మునీశ్వర్(37) అనే వ్యక్తి ప్రాణాలు విడిచాడు. ఇలాంటివి ఎన్నో జరుగుతున్నా.. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

చంద్రబాబునగర్‌లో ఇళ్లపై తీగలు

ఆదమరిస్తే అంతే

నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని పలు చోట్ల విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. రాజగోపాలపురం, శ్రీరామ్‌నగర్, చంద్రబాబునగర్, తుమ్మూరు, భూపయ్య కాలనీ, పిచ్చిరెడ్డి తోపు, బీఎంఆర్ నగర్, గిండివారి, బజారు వీధులు, బీడీ కాలనీల్లో విద్యుత్తు తీగలు నేలకు దగ్గర్లో ఉన్నాయి. ఇళ్ల పైకి ఎక్కితే తగిలేలా ఉన్నాయి. గోడలకు ఆనుకుని పోతున్నాయి. చిన్నారులు ఆడుకునే సమయంలో తెలియక మిద్దెలపైకి వెళ్లడం.. ప్రమాదాల బారిన పడటం నిత్యకృత్యమైంది. ✦ ఈవిషయమై ఏఈ శివశంకర్‌ను అడగ్గా చంద్రబాబునగర్‌లో నేలకు దగ్గర్లో విద్యుత్తు తీగలున్న చోట స్తంభాలు వేశాం. తక్కువ ఎత్తులో ఉండే తీగలను, నియంత్రికలను తొలగిస్తాం.

రాజగోపాలపురం వీధిలో తీగలను తాడులో అమర్చారిలా.. (పాత చిత్రం)

ఎక్కడెక్కడంటే

రాజగోపాలపురంలో నివాసాలకు విద్యుత్తు తీగలడంతో తాళ్లతో పక్కకు లాగి కట్టి నిర్మాణాలు చేపడుతున్నారు. భూపయ్య కాలనీలో ప్రధాన రహదారిపై ఉన్న అపార్టుమెంటు వద్ద విద్యుత్తు తీగలు చెట్లలో కలిసి పోయాయి. గిండివారి వీధిలోనూ నేలకు దగ్గర్లో చేతికందేలా బాగా జారి ఉన్నాయి. శ్రీరామ్‌నగర్‌వెళ్లే వీధిలోని తీగలు కిందకు దిగి ఉన్నాయి.

గిరిజనులకు భూములు పంచాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: కలపాడులోని గిరిజనులకు భూములు పంచాలంటూ శనివారం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. సీపీఎం కన్వీనర్ చెంగయ్య మాట్లాడుతూ సర్వే నంబర్‌లో 1లో 1,441 ఎకరాల భూమి ఉందన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రెండెసి ఎకరాలివ్వాలని కోరారు. పెత్తందారులు భూమిని ఆక్రమించుకుంటే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నేతలు చెంచుకృష్ణయ్య, బాలసుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కలపాడు గ్రామస్థులు

ఉప తహసీల్దార్ బదిలీ

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మండల రెవెన్యూ ఉప తహసీల్దార్ సందీప్ డక్కిలి మండలానికి బదిలీ అయ్యారు. శనివారం సాయంత్రం ఉత్తర్వులు వచ్చినట్లు తహసీల్దార్ రామయ్య పేర్కొన్నారు. అయితే ఆయన్ను డక్కిలి నుంచి డిప్యుటేషన్‌పై బాలాయపల్లికి వెళ్లాలని అందులో ఆదేశించినట్లు చెప్పారు. వాకాడు ఉప తహసీల్దార్‌గా చిల్లకూరు మండలం నుంచి రఫీఖాన్‌ను నియమించినట్లు తెలిపారు.

ఏడాది పాలనపై సంబరాలు

వాకాడు, న్యూస్‌టుడే: కూటమి వచ్చి ఏడాది కావడంతో శనివారం రాత్రి తెదేపా నేతలు కొండూరులో వేడుక నిర్వహించారు. కల్లూరు పంచాయతీ తెదేపా నేత దువ్వూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో యువత కల్లూరు కొత్తపాలెం నుంచి కొండూరు వరకు బైక్ ర్యాలీ జరిపి బాణా సంచా పేల్చారు. అనంతరం పార్టీ మండలాధ్యక్ష కార్యదర్శులు మధురెడ్డి, కృష్ణమూర్తిలను సత్కరించారు. కేక్ కోసి అందరికి పంచిపెట్టారు. తెదేపా నేతలు శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి, బుజిగేంద్ర, కార్తీక్, మస్తాన్‌బాషా, పాల్గొన్నారు.

ఏడాది పాలనపై కేక్ కోస్తున్న తెదేపా నేతలు

(c) eenadu

ముడుపులు ఇచ్చుకో.. ఇష్టమొచ్చినట్టు కట్టుకో..!

జోన్-3 పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక అధికారులు

శివాజీపాలెంలో అనుమతుల్లేకుండా అదనపు అంతస్తుల నిర్మాణం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: భవనం ప్లాన్‌లో మూడు అంతస్తులకు అనుమతి తీసుకుని అనధికారికంగా నాలుగో అంతస్తు నిర్మాణం.. 20 అడుగులు కూడా లేని రోడ్డులో నాలుగు, ఐదు అంతస్తుల భవనాల నిర్మాణం.. ఇలా జోన్-3 పరిధిలో జోరుగా అక్రమాల కట్టడాలు కొనసాగుతున్నాయి. అయినా పట్టణ ప్రణాళికా విభాగ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా శివాజీపాలెం, మద్దిలపాలెం, ఇసుకతోట, కేఆర్ఎంకాలనీ, చైతన్యనగర్, జయభేరిషోరూం రహదారి, చినవాల్తేరు, ఎంవీపీకాలనీల్లో ఇష్టారాజ్యంగా అంతస్తులు లేస్తున్నాయి.

జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి..: అనధికార నిర్మాణాలతో జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతుండగా, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ సిబ్బంది జేబులు నిండుతున్నాయి. వాస్తవంగా జీవీఎంసీ నుంచి భవన నిర్మాణం ప్లాన్ (ఒక ఫ్లోర్)కు అనుమతులు తీసుకోవాలంటే రూ.40వేల వరకు ఫీజు చెల్లించాలి. నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించాలంటే కనీసం రూ.30 లక్షల నుంచి రూ 40 లక్షల వరకు టీడీఆర్ కొనుగోలు చేయాలి. ఇంత మొత్తం చెల్లించకుండా తప్పించుకోవడానికి కొందరు భవన యజమానులు అధికారులు, కింది స్థాయి సిబ్బందికి రూ.5లక్షల వరకు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటున్నారు. ఫలితంగా అక్రమ కట్టడాలకు సక్రమ నిర్మాణాలుగా ధ్రువీకరణ వచ్చేస్తోంది.

వార్డుల్లో సచివాలయ కార్యదర్శులదే హవా..

వార్డుల్లో సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శుల హవా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా కార్యదర్శుల్లో కొందరు వైకాపా నేతలకు అనుకూలంగా పనిచేస్తుండటం గమనార్హం. శివాజీపాలెం, ఇసుకతోట, చినవాల్తేరు ప్రాంతాల్లో కార్లు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నారు. వాటిల్లో వైకాపా నాయకులవీ ఉన్నాయి. వాటిపై కార్యదర్శులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

★ దీనిపై జోన్-3 ఏసీపీ మధుసూదనరావు వివరణ కోరగా అక్రమ నిర్మాణాలను తొలగించడానికి వెళితే పలువురు ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎక్కడెక్కడ జరుగుతున్నాయంటే..: శివాజీపాలెంలో శివాజీపార్కు ఎదురుగా ఉన్న రహదారిలో అనుమతులు పొందకుండా, అదనపు ఫీజులు చెల్లించకుండా, టీడీఆర్‌లు కొనుగోలు చేయకుండా నాలుగు, ఐదు అంతస్తులు నిర్మించారు.

★ జయభేరి షోరూం పక్కన 60 అడుగుల రహదారిలో ఇటీవల ఓ భవనంపై నాలుగో అంతస్తు వెలసింది. దీనికీ ఎటువంటి అనుమతులు లేవు. అదే విధంగా మద్దిలపాలెం నుంచి శివాలయానికి వెళ్లే మార్గంలో రహదారి కనీసం 10అడుగులు కూడా ఉండదు. ఇక్కడ ఏకంగా నాలుగు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు.

★ 20వ వార్డు ప్రశాంతినగర్ పార్కు సమీపంలో ఇటీవల అనధికారికంగా ఆరో అంతస్తు నిర్మించగా జీవీఎంసీ సిబ్బంది స్లాబుకు రంధ్రాలు పెట్టి విడిచిపెట్టారు. కొన్ని నెలల తరువాత యజమాని భవన నిర్మాణం పూర్తి చేసి రంగులు కూడా వేశాడు. పట్టణ ప్రణాళిక అధికారులకు తెలిసే ఇదంతా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నాట్య వినోదం.. అభినయ విలాసం

గీతానారాయణ నృత్యాభినయం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : పిఠాపురంకాలనీ కళావాణి ఆడిటోరియంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 'సత్యభామ యువ నృత్యోత్సవాలు' శనివారం ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, మణిపురి తదితర నృత్యాలు ప్రదర్శించారు. అమెరికాకు చెందిన సంజన, కర్ణాటకకు చెందిన డాక్టర్ మనీషామిత్తల్, విశాఖకు చెందిన గీతానారాయణ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పలువురు కళాకారులకు అవార్డులు అందించారు. కేంద్ర జీఎస్టీ అదనపు కమిషనర్ మహ్మద్ అలీ, ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత అధికారి రవిశంకర్‌నారాయణ్, నిర్వాహకులు బి.వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జోన్-2లో నీటి సరఫరాకు అంతరాయం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : టీఎస్సార్ రిజర్వాయర్ నుంచి కొమ్మాది వెళ్లే పైపులైన్ లీకేజీకు మరమ్మతుల నేపథ్యంలో జోన్-2 పరిధిలో సోమవారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజినీర్ సుధాకర్ తెలిపారు. 10వ వార్డు వెంకటేశ్వరకాలనీ, రాజీవ్‌నగర్, ఇందిరాగాంధీనగర్, ఆదర్శనగర్, సుందర్‌నగర్, వివేకానందనగర్, నాగేశ్వరరావుపేట, రామాలయం వీధి, రవీంద్రనగర్, ఎస్‌బీఐనగర్, 11వ వార్డు కైలాసనగర్, డ్రైవర్స్‌కాలనీ, శివాలయం వీధి, టీచర్స్ పాయింట్, శ్రీరామ్‌నగర్, గాంధీనగర్ పరిసరాలు, ఆరిలోవ, తోటగరువు, 12వ వార్డు లీలాసుందరయ్యనగర్, హిందీ కాలేజ్ రోడ్డు, నెహ్రూనగర్, గణబాబునగర్, పెదగదిలి, సంతపాలెం తదితర ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు కమ్మ కులస్థుల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ కులస్థుల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న వారితో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం జులై 6న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు 91549 18858, 80080 01686 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నెంబర్లకు పంపవచ్చు. –న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

శునకం... ఆత్మీయ నేస్తం...!

కాకర్ స్పానియల్ జాతికి చెందిన ఈ శునకం ఖరీదు రూ.40వేలు.

ఈ శునకం బ్రిటీష్ కాకర్ స్పేనియల్ జాతికి చెందినది. ధర రూ.40వేలు.

బీగల్ జాతికి చెందిన దీని ధర రూ.25 వేలు.

ఇది గోల్డెన్ రిట్రీవర్ జాతికి చెందినది. వెల రూ.25వేలు.

శునకం ఇంటింటి ఆత్మీయ నేస్తంగా మారిపోతోంది. పిల్లలతో సమానంగా వాటిని చూసుకుంటున్నారు. కొన్ని జాతుల శునకాలు రూ.40 వేలకుపైగా ధర పలుకుతున్నాయి. వాటి సంరక్షణ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోషణకు నెలకు రూ.వేలల్లో ఖర్చు చేస్తున్నారు. ఇటీవల నగరంలో పెట్ల సంస్కృతి పెరిగింది. వీటికి అవసరమైన ఆహారం, ఇతర వస్తువుల కోసం ప్రత్యేకంగా దుకాణాలు కూడా వెలిశాయి. ఏటా అందాల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తున్నారు. నేడు జూనోసిస్ డే. ఈ సందర్భంగా ఆర్కే బీచ్‌రోడ్డులో వివిధ జాతుల శునకాలు కనిపించగా 'ఈనాడు' వాటి వివరాలు సేకరించింది. – ఈనాడు, విశాఖపట్నం

సమయం లేదు..'గిరి' చుట్టూ సమస్యలే!

★ గుణపాఠం నేర్వని అధికారులు
★ భక్తులకు ఏటా తప్పని అవస్థలు

ఈనాడు, విశాఖపట్నం: సింహాచలం అప్పన్నస్వామి గిరి ప్రదక్షిణకు ఎంతో విశిష్టత ఉంది. భక్తులు స్వామి నామస్మరణ చేస్తూ 32 కిలోమీటర్లు దీక్షతో నడుస్తారు. ఈ మహోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాది మంది తరలివస్తారు. ఈ ఏడాది జులై 9న ఈ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముంది. గతంలో ఎదురైన లోపాలు పునరావృతం కాకుండా పక్కాగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉత్సవానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉంది. ఇప్పటికీ పనులు వేగంగా జరగడం లేదనే విమర్శలొస్తున్నాయి. అధికారులు సమీక్షలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అర్ధరాత్రి దాటిన తర్వాతే అవస్థలు: గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు దారి పొడవునా వందలాది స్వచ్ఛంద సంస్థలు పలు రూపాల్లో సేవలందిస్తాయి. తాగునీరు మొదలు, మజ్జిగ, మందులు, అల్పాహారం, భోజనాలు అందజేస్తుంటారు. దీంతో అధికార యంత్రాంగం కొంత ఉదాసీనతగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి దాటాక సౌకర్యాలు లేక నడిచే భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొన్ని చోట్ల తాగునీరు కూడా దొరకని పరిస్థితి. ఈ ఏడాది అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

వీధి దీపాలు, మరుగుదొడ్లు కీలకం..: గతేడాది 32 కిలోమీటర్ల మార్గంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో భక్తులు చీకట్లో నడవాల్సి వచ్చింది. కైలాసపురం కూడలి నుంచి ఎన్‌జీజీవోఎస్ కాలనీ బస్‌స్టాప్ వరకు ఒక్క వీధి దీపమైనా వెలగలేదు. అలాగే పంజాబ్ హోటల్, అక్కయ్యపాలెం ఏరియాలో కొన్ని చోట్ల ఆ పరిస్థితి తలెత్తింది. ఇప్పటికీ ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయడం లేదు.

★ భక్తులు సీతమ్మధార, మాధవధార ప్రాంతాలకు చేరుకునే సరికి అర్ధరాత్రి 12గంటలవుతుంది. ఆ సమయంలో తాగునీరు, మరుగుదొడ్ల సమస్య ఎదురవుతోంది. గత ఏడాది సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్, కైలాసపురం, బర్మాక్యాంపు వద్ద ఆయా సౌకర్యాల్లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీతమ్మధారలో రోడ్డుపక్కనున్న కార్యాలయాల్లోని మరుగుదొడ్లను వినియోగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఏడాది 500 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ హాజరయ్యే భక్తుల సంఖ్యకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విమ్స్‌లో తలసీమియా వార్డు

వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విమ్స్ ఆసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలకే కాకుండా ఒడిశా రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. దివిస్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.48 కోట్లతో విమ్స్‌లో ఏర్పాటు చేసిన మూడు ఆర్వో ప్లాంట్లు, లిఫ్టు, తలసీమియా, సదరం వార్డులను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి శనివారం ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాంబాబుతో కలిసి ఆసుపత్రిలోని మౌలిక వసతులను పరిశీలించారు. ఏయే వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది వైద్యులు ఉన్నారు, ఇంకా ఎంతమంది అవసరం, ఏ ప్రాతిపదికన ఉద్యోగులను భర్తీ చేస్తున్నారు, ఓపీ, ఐపీ తదితర సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, దివిస్ జీఎం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

10న 'మెగా పేరెంట్- టీచర్' సమావేశాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తేదీన 'మెగా పేరెంట్- టీచర్' సమావేశాలు నిర్వహిస్తామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 1385 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సమావేశాలు జరుగుతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై.. ప్రతీ విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. జిల్లాలోని 212 జూనియర్ కళాశాలల్లోనూ సమావేశాలు జరుగుతాయన్నారు.

రాజీమార్గంలో 10,136 కేసుల పరిష్కారం

రూ.80 లక్షల చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, చిత్రంలో న్యాయమూర్తులు ఎం.వెంకటరమణ, వి.శ్రీనివాసరావు, ఆర్.సన్యాసినాయుడు తదితరులు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : ఇరు పక్షాల సంతృప్తి మేరకు సత్వర న్యాయం అందించడమే లోక్‌అదాలత్ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం ఉదయం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యే కేసులకు ఎలాంటి అప్పీలు అవకాశం ఉండదని, దీంతో సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. అనంతరం వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబీకులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా రూ.80 లక్షలు, రూ.75 లక్షల పరిహార చెక్కుల్ని అందించారు. కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ, ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు, లోక్ అదాలత్ కార్యదర్శి, న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు, న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కె.శ్రీనివాస్, ఎల్.పార్వతీనాయుడు, సీనియర్ న్యాయవాదులు పి.లక్ష్మణరావు, సయ్యద్ మొయినుద్దీన్, ఒమ్మి పార్థసారథి, వివిధ బీమా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

★ శనివారం జిల్లా వ్యాప్తంగా 37 బెంచ్‌ల ద్వారా నిర్వహించిన లోక్‌అదాలత్ కార్యక్రమంలో 10,136 కేసులకు రాజీమార్గం కుదిర్చామని, ఆ కేసుల విలువ సుమారు రూ.25 కోట్లు ఉంటుందని లోక్‌అదాలత్ కార్యదర్శి, న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు తెలిపారు.

PLOT FOR SALE
COMMERCIAL PLOT
EXTENT 2677 SQ.YDS
ADJACENT TO 80 FEET HOUSING BOARD COLONY ROAD, Nr. CARSHED JUNCTION, POTHINAMALLAYYAPALEM, VISAKHAPATNAM, AP.
DIRECT PARTIES ONLY
7993528543

EAPCET / ECET
B.TECH MANAGEMENT SEATS AVAILABLE
BEHARA COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
8919323950

Fond Memories

V. GOURI PRASAD
(14.05.1973 – 06.07.2024)
S/o Annapurna & Balakrishna
B/o V. Gouri & V. Gouri Sankar
Pradhan Sahayak Engineer, Coast Guard.
Former Dist. Convenor,
BJP Ex-Service Cell Ernakulam.
Vacuum remains, absence is felt, pain lingers as life goes on.
Chithra, Supreeth & Supraba

జగదాంబ
DOLBY ATMOS LASER 4K
11.00 AM, 2.30 PM, 10.00 PM - తెలుగు 3D
రమాదేవి
4K DOLBY
6.30 PM
తెలుగు 2D

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

• Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
• 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

PASSIONATE TEACHERS & STAFF REQUIRED (2025-26) AY
Inviting applications from Graduate/Postgraduate teachers with a B.Ed. degree (Mandatory) in the relevant subject and strong English communication skills.
PRIMARY SCHOOL (Classes 1 to 5) : General Science, Social Studies
MIDDLE SCHOOL (Classes 6 to 8) : General Science, Social Science, Sanskrit with Hindi Combination
LADY OFFICE ASSISTANT : B.Com Graduates with experience in any reputed School and good knowledge of MS-Office, Tally and Secretarial Works
Interested candidates may walk in/send the detailed biodata with recent photo affixed with contact number to our E-mail: littleangelschoolsvizag@yahoo.co.in
Walk-in from 7th July 2025 between 9:30 am & 12:30 pm on any working day
LITTLE ANGELS
ENGLISH MEDIUM SCHOOL, VISAKHAPATNAM
(Affiliated to CBSE, New Delhi)
English Medium Schools Visakhapatnam
SECTOR -3, MVP Colony, Visakhapatnam. 0891-2553221 / 2501951
Email: littleangelschoolsvizag@yahoo.co.in, Website: www.littleangels.org.in

జులై JULY 13th ఆదివారం
7 HOUR'S IN GOD'S PRESENCE
MINISTRY ANNIVERSARY
ఉ.7 గం.లకు మరియు సా.6 గం.లకు
PORT INDOOR STADIUM
పోర్ట్ ఇండోర్ స్టేడియం
కళావాణి ఆడిటోరియం దగ్గర అక్కయ్యపాలెం హైవే, విశాఖపట్నం
వివరములకు: 77 999 02 101 77 999 02 102

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
5 నుండి 9 జూలై 2025
సమ్మర్ & వెడ్డింగ్ ప్రత్యేకం
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
• సిల్క్ కాటన్ శారీ • డిజైనర్ వేర్ • ఎత్నిక్ వేర్
• కుర్తి • ఫ్యాషన్ జ్యూయలరీ • హోమ్ లినెన్ • ఇంకా మరెన్నో
హోటల్ గ్రీన్ పార్క్
వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం
UP TO 50% DISCOUNT BY WEAVERS
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

KRISHNAM VANDE JAGAD-GURUM



క్రిష్ణం వందే జగద్గురుం
Krishna is the only Divine worthy of worship and the only Guru since the beginning of time. Be fearless irrespective of who the enemy is. Practice the following the Mantra using Japa online - QR codes below. Become invincible like Prahlada, Destroy Enemies - Devi Pratyangira or Varahi blessings and protection are also automatically granted when you chant this Sri Krishna Narasimha Mantra. Contact online thru Twitter handle for Japa Practice help: https://x.com/SriKrishnNrsimh. can help you if you're sincere Vishnu Bhakta on Dharma-path.
క్రిష్ణ పరమాత్మ మాత్రమే పూజకు అర్హుడు మరియు ఏకైక గురువు. శత్రువు ఎవరైనా సరే నిర్భయంగా ఉండండి. జప ఆన్‌లైన్‌లో - క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించి ఈ క్రింది మంత్రాన్ని ప్రాక్టీస్ చేయండి. ప్రహ్లాదుడిలా అజేయుడిలా మారండి. శత్రు వినాశాయ - దేవి ప్రత్యంగిర లేదా వారాహి ఆశీర్వాదాలు మరియు రక్షణ కూడా మీరు ఈ శ్రీ క్రిష్ణ నరసింహ మంత్రాన్ని జపించినపుడు వెంటనే లభిస్తాయి. జప సాధన సహాయం కోసం https://x.com/SriKrishnNrsimh ఆన్ లైన్‌లో సంప్రదించండి. మీరు ధర్మ లేదా భక్తి మార్గంలో ఉన్నట్లయితే తప్పక మీకు నేను సహాయం చేస్తాను.
7th July - ANURADHA NAKSHATRA - అనురాధ నక్షత్ర
ప్రేమమూర్తులైన గోమాత మరియు స్త్రీల రక్షణ కోసం ప్రేమ గెలుపు కోసం జపించండి
శుచి, అశుచి ఈ రెండు పట్టించుకోకుండా ఎప్పుడైనా మంత్రం జపించవచ్చు
(మాంసాహారం తినేవారు కూడా సందేహించకుండా జపించవచ్చు)
Sri Krishna Narasimha Japa Song 1
Krishn Krishn Krishnaa Krishnaa; Krishn Krishn Krishnaa Krishnaa;
Krishna Om Krishna Namo Krishna Bhagavate
Sree-Krishna-Vasudevaya Namah
క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా, క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణా క్రిష్ణా
క్రిష్ణ-ఓం క్రిష్ణ-నమో క్రిష్ణ-భగవతే శ్రీ-క్రిష్ణ-వాసుదేవాయ నమః
Sri Krishna Narasimha Japa Song 2
Krishna Bhakt Sreenivasa Rao Challa క్రిష్ణ భక్త శ్రీనివాస రావు చల్లా
srikrishnanarasimha@srikrishnanarasimha.org

ANIL NEERUKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
ANITS PRAGNANAM BRAHMA
UGC AUTONOMOUS nirf A+ NAAC NBA
EAPCET CODE: ANIL
Affiliated to Andhra University | Approved by AICTE www.anits.edu.in
UG PROGRAMMES OFFERED
CSE | CSE(AI&ML) | CSE(DATA SCIENCE) | IT
ECE | EEE | CIVIL | MECH | CHEMICAL | BBA
CSE (CYBER SECURITY) | BIOTECHNOLOGY | BMS
100% Placements
Dedicated linkage with Megha Engineering & Infrastructures Ltd for EEE, Mechanical, Civil, Chemical & ECE
meil
PG PROGRAMMES OFFERED
CONTROL SYSTEMS | CSE(DATA SCIENCE) | MACHINE DESIGN
VLSI & EMBEDDED SYSTEMS | FOOD PROCESSING TECHNOLOGY
CSE(AI&ML) | STRUCTURAL ENGINEERING
MBA (HOSPITAL ADMINISTRATION)

P Akileswar-CSE 48 LPA amazon | Sneha Kiran-CSE 44 LPA amazon | Deepshika-ECE 44 LPA amazon | Madhu Mita-CSE 38 LPA EQUINIX | Viswamohan-CSE 31.5 LPA amazon | Manikanta-CSE 31.3 LPA amazon | Priyanka-CSE 27 LPA Walmart
• 100% tuition fee waiver for students who secure EAPCET rank less than 1000
• 50% concession for students who secure EAPCET rank between 1000 – 2000
• AC bus service extended to Srikakulam & Anakapalli
For admissions contact: 871200 5999, 87120 08222
Near Three Temples, Sangivalasa, Bheemili Mandal, Visakhapatnam Dist, AP.

(c) eenadu

భూరి విరాళం.. ఆరోగ్యమే లక్ష్యం

క్యాన్సర్ ఆసుపత్రికి ఐసీఐసీఐ రూ.550 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులు

అగనంపూడి, న్యూస్‌టుడే

ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారి నుంచి ప్రజల కాపాడటానికి ఐసీఐసీఐ బ్యాంకు అగనంపూడిలోని హోమీ భాభా క్యాన్సర్ ఆసుపత్రికి [illegible] అత్యాధునిక క్యాన్సర్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ ఆసుపత్రి, పరిశోధన కేంద్రం (హెచ్‌బీసీహెచ్ఆర్‌సీ) కేంద్ర ప్రభుత్వ అణుశక్తి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు కాగా ముంబయికి చెందిన టాటా స్మారక కేంద్రం (టీఎంసీ) నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది.

టీఎంసీకి ఐసీఐసీఐ భారీ విరాళం: టాటా స్మారక కేంద్రానికి ఐసీఐసీఐ బ్యాంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ. 550 కోట్లతో అగనంపూడి హోమీ భాభా క్యాన్సర్ ఆసుపత్రిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ యూనిట్ నిర్మిస్తున్నారు. ఈ మొత్తంలో శిశు, రక్త క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన విభాగాలను ఏర్పాటు చేయనున్నారు.

8 అంతస్తులు...215 పడకలు: ★ అగనంపూడి హోమీ భాభా క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో తూర్పు వైపున అత్యాధునిక క్యాన్సర్

అగనంపూడి హోమీ భాభా క్యాన్సర్ ఆసుపత్రి

కేర్ యూనిట్ భవన నిర్మాణానికి 3.9 ఎకరాల [illegible] స్థలం కేటాయించారు. ★ ఈ కొత్త భవనాన్ని 8 అంతస్తుల్లో నిర్మించి 215 పడకలు ఏర్పాటు చేయనున్నారు. ★ గత నెల 12న భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా వెనువెంటనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ★ 2027 నాటికి నూతన బ్లాక్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి.

అందుబాటులోకి వచ్చే సేవలివి..

★ హోమీభాభా క్యాన్సర్ ఆసుపత్రిలో గత మూడేళ్లుగా రోజూ 200 వరకు పీడియాట్రిక్ కేసులు, 400 వరకు హెమటోలింఫాయిడ్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. నూతన బ్లాక్ నిర్మాణం పూర్తయితే అదనంగా మరో 3వేల మందికి సేవలు అందించే వెసులుబాటు కలుగుతుంది. ★ పీడియాట్రిక్, హెమటోలింఫాయిడ్ క్యాన్సర్లకు సంబంధించిన [illegible] పరీక్షలు, మదింపు, చికిత్స, రక్త కేంద్రం, పోషకాహారం, పునరావాసం వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి. ★ [illegible] బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్, ఆధునాతన రేడియో థెరపీ, సీఏఆర్ - టీ సెల్ థెరపీ లాంటి ఆధునాతన ఇమ్యునోథెరపీ సేవలు లభిస్తాయి. ★ [illegible] ★ 14 బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ గదులు, 14 ఐసీయూలు, 5 ఆపరేషన్ థియేటర్లు ఉంటాయి. ★ పరిశోధనల కోసం ప్రయోగశాలలు, శిక్షణ కోసం జాయింట్ డిస్కషన్ కేంద్రాలను నెలకొల్పుతారు.

సమన్వయంతో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సింహాచలం నృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 9, 10 తేదీల్లో జరిగే గిరిప్రదక్షిణకు సమన్వయంతో ఏర్పాట్లు చేసి... కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. [illegible]

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, కమిషనర్ రామచంద్రమోహన్ తదితరులు

[illegible]

8 నుంచి సీజీఆర్ఎఫ్ సదస్సులు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) పరిధిలో విశాఖపట్నం, ఏలూరు, తూర్పుగోదావరి సర్కిళ్లలో ఈనెల 8వ తేదీ నుంచి వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) సదస్సులు నిర్వహిస్తున్నట్లు వేదిక ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. [illegible] సదస్సులో ఛైర్మన్ బి.సత్యనారాయణ, సభ్యులు ఎస్.సుబ్బారావు, ఎస్.మురళీకృష్ణ పాల్గొంటారని తెలియజేశారు.

జిల్లా పురోభివృద్ధికి పక్కా ప్రణాళిక

'ఏడాది విధుల'పై కలెక్టర్ హరేంధిరప్రసాద్ సంతృప్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాబోయే కాలంలో జిల్లా పురోభివృద్ధికి సంబంధించి పర్యాటకం, విద్య, ఐటీ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇతర కీలక రంగాల్లో గణనీయమైన మార్పు సాధించేందుకు పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఈనెల 3వ తేదీకి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. [illegible]

వేర్వేరు చోరీల్లో ఇద్దరు మహిళల అరెస్టు

20తులాల బంగారు ఆభరణాల స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ లక్ష్మణరావు, ఇతర అధికారులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో జరిగిన రెండు చోరీలకు సంబంధించి ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి నుంచి సుమారు 20తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నగర నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు [illegible]

వైద్య పరికరాల పునరుద్ధరణకు చర్యలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేజీహెచ్ [illegible]

ఎఫ్ఆర్‌యూలో మెరుగైన సేవలే లక్ష్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: [illegible]

కోరమాండల్, ఏఎంజీ ఫౌండేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం

క్ర.సం	రిజిస్ట్రేషన్ నెంబరు	కంపెనీ	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1.	AP 39 QU 4041	Volkswagen VIRTUS TOPLINE TSI 1.0(AT)	2022	7,93,000/-	79,300/-

తేది: 05.07.2025 సం/- అధీకృత అధికారి

వైభవంగా జగన్నాథుడి తిరుగు రథయాత్ర

మురళీనగర్, న్యూస్‌టుడే: [illegible] ముగిసింది. దారి పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి నృత్యాలు, కీర్తనలు, భజనలు చేశారు. రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగుతున్న జగన్నాథుడు

సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి

ధర్నాలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ, పార్టీ నాయకులు

గురుద్వారా, న్యూస్‌టుడే: [illegible] ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్తు ఛార్జీలు పెంచడం సమంజసం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కష్టార్జితాన్ని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యల పరి[illegible] పార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. కె. రెహ్మాన్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, సహాయ కార్యదర్శులు కె.సత్యనారాయణ, పి. చంద్రశేఖర్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో రూ.10 కోట్లతో కొత్త బ్యారక్

మాట్లాడుతున్న ఐజీ ఇండ్ల శ్రీనివాసరావు

ఆరిలోవ, న్యూస్‌టుడే: విశాఖ కేంద్ర కారాగారంలో కొత్త బ్యారక్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 10కోట్లు మంజూరు చేసిందని, టెండర్ అనంతరం డిసెంబరులో పనులు ప్రారంభమవుతాయని జైళ్లశాఖ ఐ.జీ. ఇండ్ల శ్రీనివాసరావు తెలిపారు. 200 మంది ఖైదీలను ఉంచడానికి వీలుగా బ్యారక్ నిర్మాణం ఉంటుందన్నారు. శనివారం కారాగారం ఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం జైళ్ల శాఖలో ఆడిట్ కమిటీని నియమించిందన్నారు. ఆరుగురు సభ్యులు గల ఈ కమిటీలో తాను ఛైర్మన్‌గా, పోలీసు విభాగం నుంచి ఇద్దరు, ఇతర రాష్ట్రాల కారాగార ఎస్పీలు సభ్యులుగా ఉంటారన్నారు. అన్ని రాష్ట్రాల్లోని జైళ్లను ఈ కమిటీ పరిశీలించి మరింత మెరుగైన రక్షణ చర్యలు, కమ్యూనికేషన్ టెక్నాలజీ వినియోగం తదితర అంశాలపై నివేదిక తయారు చేసి కేంద్ర హోంశాఖకు అందజేస్తామని ఐజీ తెలిపారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.

Chit Groups are available at our MVP COLONY BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT B	50	5,000	2,50,000
TT T	30	10,000	3,00,000
ST V	25	1,00,000	25,00,000
ST X	25	20,000	5,00,000

Please Contact: Branch Manager Mr. M. SUDHAKAR, for further details.
Mobile No. 80085-96280, Landline: 0891-2724848, 2710591.

MARGADARSI CHIT FUND PVT. LTD.

Chit Groups are available at our NAD KOTHA ROAD BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT W	40	2,500	1,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact: Branch Manager Mr. S. SRINIVASA RAO, for further details.
Mobile No. 80083-13115, Landline: 0891-2572015, 2572735

స్టేషన్ రోడ్డు.. ప్రయాణికుల అవస్థలు చూడు..!

సింహాచలం రైల్వేస్టేషన్ రోడ్డులో అడ్డుగా వాహనాలు

సింహాచలం రైల్వేస్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ స్టేషన్‌లో రైలు దిగి సిటీ బస్సుల కోసం బీఆర్టీఎస్ రోడ్డులోకి చేరుకోవాలంటే అడుగడుగునా వాహనాలు అడ్డుగా వచ్చేస్తున్నాయి. వాటిని తప్పించుకుని బస్‌స్టాప్ వద్దకు చేరుకోవాలంటే ఆపసోపాలు పడాల్సి వస్తోంది. స్టేషన్‌లో రైళ్లు నిలవగానే పలువురు ఆటోవాలాలు రోడ్డులోకి వచ్చేస్తున్నారు. మరో పక్క ద్విచక్రవాహనాలతో ప్రయాణికులు కూడా రావడంతో ట్రాఫిక్ గందరగోళంగా మారుతోంది. అధికారులు స్పందించి స్టేషన్ రోడ్డులో ట్రాఫిక్‌ను చక్కదిద్దాలని ప్రయాణికులు కోరుతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

రోడ్డు దాటేందుకు అవస్థలు పడుతున్న ప్రయాణికులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎండాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఉప్పలవలస గ్రామానికి చెందిన నంబాల వెంకటరమణమూర్తి (45) భార్య, ముగ్గురు పిల్లలతో ఎన్‌ఏడీ దరి బుచ్చిరాజుపాలెం వద్ద నివాసముంటున్నారు. ఎలక్ట్రికల్ ఉద్యోగిగా పని చేసిన ఆయన కొన్నేళ్లుగా విధులకు దూరంగా ఉంటున్నారు. భార్య సుధారాణి రైల్వేలో టికెట్ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం ఆర్డీఓ కార్యాలయంలో పని ఉండటంతో శనివారం ఉదయం మద్రిపాలెం ప్రాంతవాసి విశ్రాంత ఆడిటర్ కె.వెంకట్రావు (76)ను తీసుకుని ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యాహ్నం ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ ఎదురుగా శ్రీకాకుళం నుంచి నగరానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎడమ వైపు నుంచి దాటుతుండగా బస్సు ముందు భాగం తగిలి రోడ్డుపై పడ్డారు. డ్రైవింగ్ చేస్తున్న వెంకటరమణమూర్తి బస్సు ముందు చక్రాల కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట్రావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆర్టీసీ బస్సును స్టేషన్‌కు తరలించి డ్రైవర్ బేరి బలరాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్ ఎస్సై విజయకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ.
☎ 7013880043, 8333057117

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ వారికి ఋణగ్రహీత(లు): M/s సాయి వెంకట అమృత మార్కెటింగ్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ కొప్పిరెడ్డి వీర రాఘవ వెంకట గణేశ బ్రహ్మానంద రామ కృష్ణ, తండ్రి : కె. బ్రహ్మాజీ రావు & పార్టనర్: శ్రీ పెదపాటి వెంకట గణేశ బ్రహ్మానంద చంద్ర శేఖర్, తండ్రి : సత్యనారాయణ మూర్తి వారు తేది 17.02.2025 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.1,97,81,387.98/- (అక్షరాల ఒక కోటి తొంభై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 12.08.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 12.08.2025, ఉ॥ 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 11.08.2025, సా॥ 4:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

1) ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం & గ్రామ పంచాయితీ, యల్.పి.నెం. 23/84, సర్వే నెంలు. 71/1, 71/4 మరియు 71/7, ప్లాట్ నెం. 142 లోని 364 చ॥గ॥ విస్తీర్ణంలో రెసిడెన్షియల్ స్థలం. తూర్పు: ప్లాట్ నెం.143 స్థలం, పడమర: ప్లాట్ నెం.141 స్థలం, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.135 స్థలం.

2) తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ పరిధి, డోర్ నెం. 73-18-18, యస్ నెం. 238/1 నందు మొత్తం విస్తీర్ణం 4358 చ॥గ॥ (పైన తెలిపిన ఐటమ్ 1 మరియు ఐటమ్ 2) లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 90.971 చ॥గ॥ లేదా 76.75 చ॥మీ॥ వాటాతో "సాయి టవర్స్", 3వ అంతస్తులో ఉమ్మడి ఏరియాలు, బాల్కనీ మరియు మెట్లు కలుపుకొని 1482 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. సి-12. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, పడమర: సాయి టవర్స్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 11 & 12, దక్షిణం: సాయి టవర్స్ ఖాళీ స్థలం.

3) ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-రిజిస్ట్రార్ పరిధి, భీమునిపట్నం మండలం, చేపలుప్పాడ గ్రామం & పంచాయితీ, సర్వే నంబర్ 24/1, యల్.పి.నెం. 9/2013 ద్వారా ఉడా ఆమోదించిన "సింధునగర్" లేఅవుట్ లో ప్లాట్ నెంబర్ 23 లోని 266.66 చ॥గ॥ లేదా 223.99 చ॥మీ॥ల స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.24, పడమర: ప్లాట్ నెం.22, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.36.

రిజర్వు ధర: రూ. 1,71,74,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 17,17,400/-**

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765), మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7013880043, 8333057117.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 05.07.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

'పీ-4' అమలుకు కలిసి రావాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 విధానం అమలుకు అంతా కలిసి రావాలని, సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని పీ-4 అమలు, 2047 లక్ష్యాల సాధనపై మాట్లాడారు. "సమాజంలో దిగువస్థాయిలో ఉన్న 20 శాతం మంది ప్రజల్ని పైస్థాయికి తీసుకొచ్చేందుకు ఉన్నత స్థాయిలో ఉన్నవారంతా సహకరించాలి. కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ఇంఛార్జి మంత్రి అధ్యక్షతన, నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షతన కమిటీలు పని చేస్తున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు 73వేల బంగారు కుటుంబాలను గుర్తించాం. వారిని మార్గదర్శకులకు అనుసంధానం చేస్తాం. ఈ మేరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎంపీ శ్రీభరత్, నగర ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులు పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిరప్రసాద్ తదితరులు

జూనియర్ ఇంటర్‌లో ఊపందుకున్న ప్రవేశాలు

■ 10 కళాశాలల్లో 2,670 మంది చేరిక
■ ఈనెల 31 వరకు గడువు పెంపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

ఇంటర్ విద్యలో విప్లవాత్మకమైన మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్నేళ్లుగా ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలతో పోలిస్తే ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పడిపోతూ వస్తోంది. ఫలితంగా ఏటా విద్యార్థుల ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎంసెట్, జేఈఈ, నీట్ వంటి పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా నూతన విధానం ప్రవేశ పెట్టింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్టీ) సిలబస్‌ను జూనియర్ ఇంటర్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు పుస్తకాలను రూపొందించి ఉచితంగా పంపిణీ చేసింది. దీనికి మంచి స్పందన వస్తోంది.

కృష్ణా కళాశాలలో తరగతులకు హాజరైన విద్యార్థులు

★ జిల్లాలో పది ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఈ ఏడాది ప్రవేశాలు పుంజుకున్నాయి. ఇప్పటి వరకు ప్రథమ ఏడాదిలో 2,670మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. అత్యధికంగా ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో, అత్యల్పంగా ఆనందపురం కళాశాలలో ప్రవేశాలు పొందారు. విద్యార్థుల సంఖ్యను 3వేలకు పెంచడానికి ఈనెల 31వ తేదీ వరకు ప్రవేశాల గడువు పొడిగించామని జిల్లా ఇంటర్ విద్య అధికారి మజ్జి ఆదినారాయణ తెలిపారు.

కళాశాలల వారీ ప్రవేశాలు

★ ప్రభుత్వ మహిళ: 762, ఆనందపురం: 19, భీమిలి: 314, పెందుర్తి: 326, డాక్టర్ వీఎస్ కృష్ణా: 529, ఇస్లాంపేట: 49, అగనంపూడి: 173, మధురవాడ: 83, మల్కాపురం: 29, ఒకేషనల్ కళాశాల: 386

ప్రథమ ఏడాది పరీక్షల్లో మార్పులు

'ప్రథమ ఏడాది పరీక్షల్లో ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. గణితంలో ఒక మార్కు ప్రశ్నలు 12, రెండు మార్కుల ప్రశ్నలు పది, తరువాత నాలుగు, ఎనిమిది మార్కుల ప్రశ్నలు ఉంటాయి. నాలుగు, ఎనిమిది మార్కుల విభాగంలో విద్యార్థులకు ఛాయిస్ ఉంటుంది. భౌతిక, రసాయన, జీవ శాస్త్రం వంటి సబ్జెక్టులలో కూడా ఒక మార్కు, రెండు మార్కుల ప్రశ్నలు ఉంటాయ'ని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు.

విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు

★ మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, 12 రాత పుస్తకాలు, బ్యాగు, ప్రయోగ రికార్డులు వంటివి ఇస్తున్నారు. వీటితోపాటు తల్లికి వందనం పథకం కింద రూ. 13వేల ఆర్థిక సాయం అందజేస్తున్నారు.

★ **అధ్యాపకులు ఇలా..:** రెగ్యులర్ అధ్యాపకులు 68, ఒప్పంద 20, గెస్టు (అతిథి) 60 మొత్తం 148 మంది ఉన్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉండగా అందులో వ్యాయామ 3, భౌతికశాస్త్రం 1 చొప్పున ఉన్నాయి.

భార్యాభర్తలుగా అద్దెకు దిగి.. వ్యభిచారం నిర్వహణ

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ జంటను శనివారం అరెస్టు చేసినట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పెందుర్తికి చెందిన భీశెట్టి ధనలక్ష్మి(40), వివేక్(24) తాము భార్యాభర్తలమని చెప్పి సుజాతనగర్ సమీప రత్నగిరినగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అక్కడికి పలువురు యువతులను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నారు. దీనిపై సమాచారం అందడంతో పెందుర్తి పోలీసులు, నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి శుక్రవారం రాత్రి దాడి చేసి నిర్వాహకులు ధనలక్ష్మి, వివేక్‌తో పాటు ఒక విటుడిని అరెస్టు చేశారు. ఇద్దరు యువతులను సంరక్షణ గృహానికి తరలించినట్లు సీఐ చెప్పారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	86	78
లైవ్	108	98
డ్రెస్డ్	157	166
స్కిన్‌లెస్	178	176

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే: లక్ష్మీకాంత్ థియేటర్స్-1- జురాసిక్ వరల్డ్ (మార్నింగ్, ఫస్ట్ షో), కన్నప్ప (మ్యాట్నీ, సెకండ్ షో) థియేటర్స్-2 - తమ్ముడు

నేటి మంత్రి పర్యటన రద్దు

పెందుర్తి, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెందుర్తి మండలం గుర్రమ్మపాలెంలో జరగాల్సిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పర్యటన రద్దయినట్లు పెందుర్తి తెదేపా నియోజకవర్గ కార్యాలయం తెలిపింది. అనివార్య కారణాల వల్ల మంత్రి అచ్చెన్నాయుడు కార్యక్రమం వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని సంబంధిత ప్రతినిధులు వెల్లడించారు.

ఐద్వా నూతన కార్యవర్గం

దేశపాత్రునిపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో శనివారం స్థానిక ఐద్వా నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. అధ్యక్షురాలుగా ఎం.జ్యోతి, కార్యదర్శిగా రోషిణి, సభ్యులుగా శారద, భవానీ, దేవి, రాణి, లక్ష్మి, సంతు, రమణమ్మ, వేణు, భారతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అక్టోబరు 13 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న ఐద్వా రాష్ట్ర మహాసభల విజయవంతానికి అందరూ ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఐద్వా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీ అంబేడ్కర్ విగ్రహ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. –వి.సంతోష్, సబ్బవరం

✓: క్లీనర్లతో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. –చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం

?: సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పాత సినిమాహాల్ గెడ్డ వరకు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –వి.వెంకటరావు, సబ్బవరం

✓: వెంటనే పూడిక తీయించి వ్యర్థాలు తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట-పినగాడి రహదారికి 'మార్గం' సుగమం

తొలగిన ఎన్‌వోసీ అడ్డంకి

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రోడ్డు విస్తరణ జరగకపోవడంతో నిత్యం రాకపోకలకు స్థానికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్యకు అప్పట్లో మోక్షం లభించలేదు.

ఈ రహదారి రోడ్డు భవనాల శాఖ ఆధీనంలో ఉండడం, నిధుల సమస్య వెంటాడడంతో సంబంధిత అధికారులు ఐదేళ్లు 'ఈ రోడ్డు విస్తరణ ఇప్పట్లో లేనట్లే'నని పెందుర్తి మండల సమావేశంలో ప్రకటించారు. దాంతో ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వేపగుంట-గోశాల రోడ్డు నాలుగు వరుసలతో ఉండగా..దానికి ఎదురుగా ఉన్న కాపులుప్పాడ-ఆనందపురం జాతీయ రహదారికి కలిపే మార్గం విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు చొరవతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. రోడ్లు భవనాల శాఖ వద్ద నిధులు లేనందున ఆ విభాగం నిరభ్యంతర సర్టిఫికెట్ (ఎన్.ఒ.సి.) ఇస్తే వీఎంఆర్డీఏ నిధులతో దీన్ని విస్తరించేందుకు అవకాశం ఉంది. ఈ మేరకు ఎమ్మెల్యే రాష్ట్ర స్థాయిలో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి అనుమతులు రప్పించారు. దాంతో ఆ అడ్డంకి తొలగిపోయి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) రావడంతో ఈ రోడ్డు సమస్య ఓ కొలిక్కి వచ్చినట్లయింది.



తక్షణమే అభివృద్ధి చేయాలి

నగరంలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లే ఈ రోడ్డును కూడా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. నగరం నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు, ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారికి వెళ్లే వాహనాలన్నీ ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నాయి. దాంతో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోడ్డు అభివృద్ధిపై కూటమి పాలకులు, అధికారులు దృష్టి సారించాలి. –భాస్కరరావు, వేపగుంట

60 అడుగులకు విస్తరిస్తాం..

ఈ రోడ్డును భవిష్యత్తు అవసరాల కోసం తొలి విడతగా 60 అడుగుల మేర విస్తరించేందుకు చర్యలు తీసుకుంటాం. వేపగుంట నుంచి చింతలగ్రహారం రైల్వే బ్రిడ్జి వరకు జీవీఎంసీ నిధులతో, అక్కడి నుంచి పినగాడి వరకు వీఎంఆర్డీఏ నిధులతో విస్తరిస్తాం. కొద్దిరోజుల్లో ఈ పనులు ప్రారంభించి ఈ ప్రాంత ప్రజల కల నెరవేర్చేందుకు కృషి చేస్తా. –పంచకర్ల రమేశ్‌బాబు, ఎమ్మెల్యే

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం 'స్వర్ణాంధ్ర విజన్ -2047, పీ4 జీరో పావర్టీ' ప్రణాళికపై పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్, జీవీఎంసీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక పురోగతిపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, గృహనిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, జోన్-8, జోన్-6 కమిషనర్లు హేమవతి, శేషాద్రి, పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల ఎంపీడీవోలు గుండు అప్పలరాజు, పద్మజ, రమేశ్‌నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● మందుబాబులకు జరిమానా

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు న్యాయస్థానం భారీ జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు తెలిపారు. 40మందిని శనివారం రెండో ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా అందరికీ కలిపి రూ.4లక్షలు జరిమానా విధించినట్లు వివరించారు.

● వాహన తనిఖీలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో పోలీసులు శనివారం రాత్రి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ నేతృత్వంలో ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు, సిబ్బంది పెందుర్తి, వేపగుంట, సుజాతనగర్, తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణలో భాగంగా ఈ తనిఖీలు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

● సేవలకు గుర్తింపు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్‌స్టేషన్ క్రైం ఏఎస్సై బి.వి.నాయుడు ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో శనివారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్థానిక ప్రయివేటు హోటల్లో సత్కార సభ నిర్వహించారు. సీఐలు మల్లికార్జునరావు, బాలసూర్యారావు అతిథులుగా విచ్చేసి విధినిర్వహణలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం నాయుడు దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. పలువురు ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: వెలుగు ఏపీ సీఈవో జీవీఎల్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సత్కార సభ నిర్వహించారు. ఆమె అందించిన సేవలను మండలానికి ఏపీఎం డైజీ తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోతల సత్యనారాయణ, వెంకట్, బంగారు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

● నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సబ్బవరం న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో సబ్బవరం సత్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వంగలి లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ప్రతినిధులు కోరారు.

● ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం ఎన్‌సీసీలో చేరికల ప్రక్రియ జరిగింది. 19ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రక్రియలో 56మంది విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు తెలిపారు.

● వేడుకగా వన మహోత్సవం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో శనివారం వన మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయిని కవిత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో బాల బాలికలు మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు వాటి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

ముగిసిన వారాహి నవరాత్రి వేడుకలు

సత్తివానిపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: సత్తివానిపాలెం సమీప ఎస్‌టీబీఎల్ సీతారామాగార్డెన్స్ ప్రాంగణంలోని సీతారామాలయంలో జరుగుతున్న వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో తిరువీధి, పూర్ణాహుతి హోమం నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కండిపిల్లి నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలశాలతో భక్తుల తిరువీధి

పూజలందుకున్న అమ్మవారు

బుద్ధావతారంలో జగన్నాథుడు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు బుద్ధావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు, అర్చకులు ఆరవెల్లి స్వామి ఆధ్వర్యంలో ఈ పూజల్లో నిర్వహించారు. రాత్రి ఏర్పాటు చేసిన కోలాటాలు, ప్రవచన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ఈ.భోనంగిలో గిరి ప్రదక్షిణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ ఆదివారం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. తొలి ఏకాదశి పురస్కరించుకుని ఈ గుడి నిర్మించాక తొలిసారి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సాయంత్రం 4.05 గంటలకు స్వామివారి పాదాల నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభం అవుతుందన్నారు. గౌతు లచ్చన్న నగర్ కూడలి, పరవాడ సబ్‌స్టేషన్, మండల పరిషత్తు కూడలి, ఈ.భోనంగి ఇండస్ట్రియల్ పార్కు, బీకే స్టీల్ కంపెనీ, ఫార్మాసిటీ కాలనీ మీదుగా తిరిగి స్వామివారి పాదాలకు చేరుకోవడంతో గిరి ప్రదక్షిణ ముగుస్తుందన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన నిర్వహించారు. ధూపదీప సేవలు చేపట్టి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మాండ నాయకుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సామూహిక కుంకుమార్చన

వరలక్ష్మీనగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: వరలక్ష్మీనగర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం మరిడిమాంబ అమ్మవారి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం ప్రత్యేక పూజలు, సాయంత్రం సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈనెల 10వ తేదీన జరగనున్న గురు పౌర్ణమికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాగేశ్వరరావు తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి సాయినాథునికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ కోరారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు మధ్యాహ్న భోజన సమయంలో డిపోల వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి ఆదాయం సమకూర్చడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తక్షణమే బకాయిలు విడుదల చేసి, ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని కోరారు. ఈయూ నాయకులు ఎన్.వి.రామారావు, యు.ఎస్.నారాయణ, ఎం.ఎస్.రావు, చక్రపాణి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం సిటీడిపో వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

అత్యవసరానికీ అవస్థలేనా!

విద్యార్థులకు తప్పని మరుగు వెతలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో 5జడ్పీ హైస్కూళ్లు, 1 ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 1 గురుకులం, 1 కేజీబీవీ ఉన్నాయి. గురుకులం, కేజీబీవీలలో తగినన్ని మరుగుదొడ్లు ఉన్నా.. ఇతర బడుల్లో అవసరమైన మేరకు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 522 మంది విద్య అభ్యసిస్తున్నారు. ఇక్కడ 10 మరుగుదొడ్లు ఉండగా.. వాటిలో 3 పనిచేయడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి 25మందికి 1 మరుగుదొడ్డి అవసరం. ఈ లెక్కన 21 మరుగుదొడ్లు ఉండాల్సిన చోట 7 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మల్లునాయుడుపాలెం జడ్పీ హైస్కూల్లో.. 240మంది ఉన్నారు. ఇక్కడ 10 మరుగుదొడ్లు అవసరమైనా ఒక్కటి కూడా లేదు. గతంలో ఉన్న వాటిని నాడు-నేడు పనుల కోసమంటూ కూల్చేసి.. కొత్తవి పూర్తి చేయక మధ్యలోనే వదిలేశారు. దీంతో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడి మైదానం కూడా చినుకు పడితే బురదమయంగా మారిపోతుంది. అడుగేయలేని పరిస్థితి.

ఇక నంగినారపాడు జడ్పీ హైస్కూల్లో ఉన్న 339 మంది విద్యార్థులకు 14 మరుగుదొడ్లు అవసరమైనా ఇక్కడ 8 మాత్రమే ఉన్నాయి. వీటిలో కొన్నింటికి మరమ్మతులు చేయాల్సి ఉంది. కేజీబీవీ, ఆరిపాక, తవ్వవానిపాలెం జడ్పీ హైస్కూళ్లలో పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. వెంటనే అధికారులు స్పందించి సర్కారు బడుల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటికి నీటి సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

మల్లునాయుడుపాలెం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల వద్ద ఇలా..

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీ గురించి పూర్తిగా వివరిస్తామని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపుదల, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు నమూనా పోలింగ్ నిర్వహించినట్లు చినముషిడివాడ లక్ష్మీనగర్‌లోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని చైతన్య తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంబంధిత అంశాలు తెలుసుకున్నారు.

ఇంటింటికీ సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయని పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో అమలు చేయనున్న పథకాలు, అభివృద్ధి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పినగాడి గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న గండి బాబ్జీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితర నాయకులు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అంగటి నానాజీ, తమరాన బంగారునాయుడు, తమరాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధిలోని ఎండి సాహెబ్‌పేట, మదీనాబాగ్ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలోనూ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల నగేశ్, సింహాచలం, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ఉషాకుమారి కోరారు. శనివారం సబ్బవరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాలతో పాటు అంతకాపల్లి, ఆరిపాక, గుల్లేపల్లి పశు వైద్య కేంద్రాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తారని, పెంపుడు కుక్కల యజమానులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

బొగ్గు, బూడిద రవాణాలో నిబంధనలు పాటించాలి

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి మీదుగా లారీల ద్వారా బొగ్గు, బూడిద రవాణా చేస్తున్న ప్రతినిధులంతా నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు శనివారం ఓ ప్రకటనలో సూచించారు. సంబంధిత లారీలు అధిక లోడుతో టార్పాలిన్లు కట్టకుండా ప్రయాణించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల లంకెలపాలెంలో జరిగిన పెద్ద రోడ్డు ప్రమాదం తనను కలచివేసిందన్నారు. ఈ విషయంలో నిబంధనలు అమలు కాకుంటే ప్రజలతో కలిసి తాను పోరాటం చేయడానికైనా వెనుకాడబోనని ఎమ్మెల్యే హెచ్చరించారు.

టూరిజం స్పీడు బోట్ల పునరుద్ధరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ వద్ద సముద్రంలో విన్యసించే ఆరు పర్యాటక స్పీడు బోట్లను శనివారం ఏపీటీడీసీ అధికారులు పునరుద్ధరించారు. సాగరంలో కెరటాల ఉద్ధృతి, బలమైన ఈదురుగాలులు వీయడం వంటి ప్రతికూల పరిణామాల నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి వీటిని నిలిపివేశారు. ప్రస్తుతం అనుకూల వాతావరణం ఉండటంతో పునరుద్ధరించామని అధికారులు పేర్కొన్నారు.

WANTED
HOME TUTOR
For 6th & 9th Student
should be the best in
MATHS & SCIENCE
Time:6.00AM to 7.00 AM
& 6.30 PM to 8.30 PM
Sal: 10,000 -18,000 P/M
Work Place : VEPAGUNTA
9553125215

CHANGE OF NAME
I, SIRISHA NARAM, D/o. N.SURYA NARAYANA, R/o. D. No.6-144/1, Plot no.117, Sri Sai Nagar,Opp. Gosala, Simhachalam, Visakhapatnam-530028, do hereby confirm that my name was entered in my Aadhar Card No. 5698 0177 4870 as KONDETI SIRISHA instead of SIRISHA NARAM, I may be called as new name SIRISHA NARAM hereafter

అగ్రిమెంట్‌పై ఒప్పంద సహాయ ఆచార్యుల అభ్యంతరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నతాధికారుల తీరుపై ఒప్పంద(కాంట్రాక్టు) సహాయ ఆచార్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అగ్రిమెంట్‌పై ఒప్పందం చేయాలని చెబుతున్నారని, ఇది తమ ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తుందని వాపోతున్నారు. ఏయూలో అన్ని విభాగాలకు సంబంధించి 99మంది ఒప్పంద సహాయ ఆచార్యులు గత 15, 20ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. తమను క్రమబద్ధీకరించాలని వీరు ఎప్పటి నుంచో కోరుతున్నారు. తాము పనిచేస్తున్న కాలానికి అనుభవం ప్రకారం పాయింట్లు కలుస్తాయని, ఏ ప్రభుత్వమైనా ముందుకు వచ్చి తమను క్రమబద్ధీకరిస్తే ఆ పాయింట్లు కలిసివస్తాయని ఆశిస్తున్నారు.

★ ఇటీవల వర్సిటీలో విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లతో వీసీ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఒప్పంద సహాయ ఆచార్యుల నుంచి అగ్రిమెంట్‌లపై సంతకాలు తీసుకోవాలని, లేదంటే విభాగాధిపతులే బాధ్యులవుతారని వీసీ అన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయా విభాగాధిపతులు అగ్రిమెంట్‌లపై సంతకాలు చేయాలని ఒప్పంద సహాయ ఆచార్యులపై ఒత్తిడి తెచ్చారు. ఇందులో ఉన్న నిబంధనలపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

★ **అగ్రిమెంట్‌లో ఏముందంటే...:** ఒప్పంద సహాయ ఆచార్యులను తొలగించేందుకు వర్సిటీ అధికారులకు పూర్తి అధికారాలు కట్టబెట్టినట్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులను కలవ కూడదు, ధర్నాలు, నిరసనలు తెలపరాదు వంటి నిబంధనలు అందులో పొందుపర్చినట్లు చెబుతున్నారు. అగ్రిమెంట్‌పై సంతకాలు చేసేది లేదని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్‌ను కలిసి స్పష్టం చేశామని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్ట్) అధ్యక్షులు డాక్టర్ కె.అర్జునుడు చెప్పారు. దీనిపై వీసీ స్పందిస్తూ విషయాన్ని ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళతానని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిసింది.

అప్పన్న ఆలయంలో చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 10న అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరగనుంది. ఈ మేరకు ఆలయంలో చందనం చెక్కల అరగదీత ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. ఆలయ బేడామండపంలోని సాన(రాళ్ల)లపై సిబ్బంది చందనం చెక్కలను అరగదీసి శ్రీగంధాన్ని సేకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఈ గంధాన్ని తూకం వేసి ఆలయ భాండాగారంలో భద్రపరిచారు. ఆషాఢ పౌర్ణమి నాడు సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన మూడు మణుగుల (సుమారు 125కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పిస్తారు.

రాత పుస్తకాల వితరణ

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: సుజాతనగర్‌కు చెందిన భగవాన్ సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాపయ్యరాజుపాలెం, గొల్లవిల్లివానిపాలెం, పురుషోత్తపురం, గిరిప్రసాద్‌నగర్ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 300మందికి రాత పుస్తకాలు, సామగ్రి అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహగిరిపై వైభవంగా శ్రీనృసింహ హోమం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం సింహగిరిపై శ్రీనృసింహ హోమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు ఆలయ కల్యాణ మండపంలోని హోమగుండం ఎదుట సుదర్శన మూర్తిని అధిష్ఠింపజేశారు. యజ్ఞగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేసి వేదమంత్రాలు, శ్రీనృసింహ మూలమంత్ర సహితంగా హవనం నిర్వహించారు. హోమద్రవ్యాలు యజ్ఞగుండంలో సమర్పించి పూర్ణాహుతి జరిపించారు. పుణ్యాహవాచనం జలాల పూర్ణ కలశాన్ని అర్చక స్వామి శిరస్సున ధరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ బేడామండపం ప్రదక్షిణ పూర్వకంగా అంతరాలయంలో స్వామికి ప్రోక్షణ చేశారు. భక్తులు హోమపూజలో పాల్గొని యజ్ఞగుండం ప్రదక్షిణ చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ స్వామిని దర్శించుకుని యజ్ఞ ప్రసాదం స్వీకరించారు

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పవిత్ర జలాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం గిరి ప్రదక్షిణకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం విచ్చేశారు. స్వామిని దర్శించుకున్న అనంతరం సింహగిరిపై క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. కొండ దిగువన జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈవో వేండ్ర త్రినాథరావు, ఏఈవో రమణమూర్తి, ఈఈలు రమణ, రాంబాబు, రామకృష్ణ, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌కు ఏర్పాట్ల గురించి వివరిస్తున్న అధికారులు

WANTED
Qualified, Dedicated and Experienced
❖ PET's - 2 No's : Ladies Preferred
❖ KG TEACHERS : 2 No's
❖ ENGLISH, MATHS, PHYSICS: 8th to 10th Class
❖ COMPUTERS TEACHERS : 2 No's
Walk in on 7th & 8th JULY Between: 8.00 AM to 6.00 PM
GURUS' SCHOOL
Behind MSR SHOPPING MALL, VEPAGUNTA, VSP.
Ph: 8464996622, 8463996622

వరల్డ్ బిర్యాని డే శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వరల్డ్ బిర్యాని డే శుభాకాంక్షలు
వరల్డ్ బిర్యాని డే సందర్భంగా బంపర్ ఆఫర్
ఫ్రై చికెన్‌తో పలావు బాసుమతి రైస్‌తో 100/-
కర్రీ చికెన్‌తో పలావు 80/-
అలేఖ్య పలావ్ పాయింట్
పెందుర్తి. Cell: 9866033296

(c) eenadu

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

Creta 2022 Run 72000 Diesel * TATA Punch 2022 Run 7000 Petrol Owner Dirven for Sale. ✆ 9849113313, 8333859555.

BMW Xi 2017 Model One Lac KM Running Vehicle for Sale. Contact: 9849776932.

మహీంద్రా EV ఆటో జోర్ గ్రాండ్ DV+, 2024 మోడల్ కవర్ బాడీ వాణిజ్య ఉపయోగం కోసం, ఛార్జింగ్‌కు 90 KM సంప్రదించండి: 9182753156

DRIVING SCHOOLS

Leo Lady Driving School. How to learn 2&4 Wheeler in easy tips. Professional Lady Instructor. Pickup & Drop. ✆ 9866372668

BUSINESS SERVICES

Income Tax, GST, Government Dept TDS 24G, 24Q, 26Q, 27Q Return Filings Free Legal Advise. Cont: 9849767523.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

Vidhuras Softwares స్పెషల్ ఆఫర్: డిజిటల్ మార్కెటింగ్, వెబ్‌సైట్, యాప్ డిజైన్ యూట్యూబ్, సోషల్ మీడియా ప్రమోషన్లు, యాడ్స్ తయారీ ఒకే ప్యాకేజ్ @ ₹9949/- మాత్రమే. కాల్: 8977636483

BUSINESS OFFER

Akkayyapalem Highway Road Beside Padmasri Hospital Lease or Rent for Kitchen with Full Equipment and also Cloud Kitchen. Contact Ph: 9866664446.

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్టనర్స్ కావలెను. ✆ 7093632399.

మంచి రన్నింగ్ కండిషన్‌లో మెయిన్ రోడ్డులో ఉన్న పెద్ద రైస్‌మిల్లు లీజుకి ఇవ్వడును. చమ్మచింత జంక్షన్ నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా. ✆ 9989601873.

షేర్‌మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించేవారు బేసిక్స్, ఫండమెంటల్ & టెక్నికల్ ఎనాలిసిస్ నేర్చుకొని లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్, డైలీ ట్రేడింగ్ ట్రైనింగ్‌కై సంప్ర॥ 9381224061.

ఇంటి నుండి సంపాదన Fully Automatic Saree Rolling Machine అమ్మబడును లేదా లీజుకు ఇవ్వబడును. ✆ 9505790561.

FOR SALE

SALE - FABRIC STORE
Fabric store in SIRIPURAM
Stock clearance in bulk
Avail Big Discount
Contact Nos.
Vijay Kumar: 9848192468
Indira: 9246622544

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

TDR FOR SALE
Contact for Plan Approvals, Constructions.
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

ఇళ్లు, ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

WATER PROOFING

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులకు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర స్పెషల్ కెమికల్ ఫార్ములాతో చేయించుకోగలరు. ✆ 9393900900.

శ్రీ సాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ అతి తక్కువ ధరలో గ్యారంటీతో మీ బాత్‌రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్ క్రాక్స్, స్లాబ్ లీక్స్. వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్. ✆ 9701107676, 9885898882.

BEAUTY & PERSONAL CARE

Sunitha's Aroma therapy Clinics Ladies & Gents with 2500 verities, Narvas, Bones Fitness. Contact: 9618866692.

EDUCATION

Paramedical Direct Admissions Best Job Guranteed Batchlor & Diploma Courses MPHW/ GNM, DMLT / B.Sc., MLT D. Anesthesia / Dialasis D.Cathlab, Phsyiotheraphy 30yrs. Old Campus 100% Placement 100% Theory & Practicals, Practicals in KGH DDR College Vizag Website : ddrgroupinstitutions.com Cont : 8919624744, 9885194049.

TUITIONS

JK Coaching Centre Tuition only Mathematics for class x (SSC, CBSE Syllabus) MVP Colony Sector-7, VSP Contact : 9440444833, 6301089821.

Engineering Tuitions : BE/ B.Tech / MCA/ Polytechnic / Inter / ICSE / CBSE (4th - 12th) Spoken English / Hindi MS Office, C, Java ✆ 9347046459.

JOB TRAINING

SAP Data Migration Real Time 100% Job Oriented Training, Elg: Any Degree & Career Gap Sal: 1L/M. Ph: 7013538233

SAP Data Migration/ Azure Cloud Real Time Training Graduation Career at IT/ Interview Preparation. ✆ 7569675154.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలలోపు ఫైనాన్స్ చేయబడును. అన్ని తరగతుల వారు బ్యాంకులో స్థిరాస్థిపై లోన్ తీసుకున్న వారికి Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్‌లోన్ చేయబడును. ✆ 96665 47338.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పర్సనల్ లోన్స్ చేయబడును. సంప్రదించండి: 78912 13456.

FOOD

Home Food Available for bachlours & Any People, Preferred by Good Oils & Materials, NAD Kotharoad, ✆8074229758.

కళింగ రెస్టారెంట్ వెజ్ మీల్స్ పార్శల్ రెడీ 9 AM రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్ దగ్గర, విశాఖపట్నం. సంప్రదించండి: 9491698286.

CATERING SERVICES

కనకమహాలక్ష్మి కేటరింగ్ (వైజాగ్) వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్రదించండి. కె.ఎస్.ప్రసాద్, మద్దిలపాలెం. ✆ 9346304680, 9247129764.

HEALTH & CARE

fully operated 1200 sq ft diagnostic and scan centre with lab usg x ray ecg echo.. ready for sale or lease in visakhapatnam. contact ph no 9182219698

మత్తు వ్యసనాలు నిద్రలేమి
అతి ఆలోచనలు
డిప్రెషన్ SEX కుటుంబ
సమస్యలకు పరిష్కారం
MIND POWER
జగదాంబ జం॥ లేపాక్షి పక్కన
888 55555 13

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ఫోన్: 92467 17108

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్. జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్ @ శ్రీ నవోదయ Jr. కాలేజ్, గురుద్వార్ మరియు ICAS App.లో క్లాసులు Ct: J. శ్రీనివాస్ 9966666659, 9441389808.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్యా, ఏ.సి., గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బేబీకేర్, ఫిజియోథెరపి, A/C, Non A/C రూమ్స్, నర్సింహ రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్. ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

GENERAL

PLOT FOR SALE
258.75 SQYDS COMMERCIAL PLOT
100 Feet Road Facing for Sale Beside MOURYA HOTEL, GOKUL THEATRE, ALLIPURAM, Vizag.
Per Sqyd 1.5 Lakhs
Total Cost: 3.88 Cr.
9640235660

Buy/ Sell, 2& 3 BHK Flats New/ Re-Sale Available in Greater Visakha Limits, Shine Consultant, Vizag. Cont: 7382140023.

Flats for Sale 2 BHK 1130 Sft North Facing at MVP Colony & Farm House for Sale. 1 Acers at Kothavalasa. ✆ 9849141220.

ఆ దేవునితో తప్ప ఎలాంటి డిస్ప్యూట్ వున్న ప్రోపర్టీస్ అయినా క్లియర్ చేసుకుంటాము, మరియు మధ్యలో ఆగిపోయిన లే అవుట్స్, కన్‌స్ట్రక్షన్ కొనబడును మీకు ఇష్టములేని ప్రోపర్టీని మాకు ఇచ్చేయ్యండి మీకు నచ్చిన ప్రోపర్టీని ఎక్స్ఛేంజ్ ద్వారా మా దగ్గర తీసుకోండి
సైట్స్, ఫ్లాట్స్, ఇల్లు, లేండ్స్
అర్జెంట్‌గా అమ్మాలన్నా, రీజనబుల్‌గా కొనాలన్నా
మా దగ్గర మాయా లేదు మోసం లేదు "ధర్మం" తప్ప
సంఘమిత్ర ఫాస్ట్ డీల్
సెల్ : 9392 300 300

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

70 లక్షలు, 100 చ॥గ॥ ఇండివిద్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2B/R, ఫస్ట్ ఫ్లోర్ 1B/R @ వేపగుంట BRTS కి 400 Mtrs, బ్యాంకు లోన్ కలదు. ✆ 7995145324

విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 9848169429, 9989798372.

FLAT FOR SALE

ANANDAPURAM

Luxury Flats for Sale 2 BHK at Anandapuram 1100 Sft North & South Facing very near to Highway. ✆ 9848798168, 7036775891.

AKKAYYAPALEM

1500 Sft. 3BHK New Flats E&W/F Lift & Car Park, Akkayyapalem, NGGO's Colony & 3BHK 1640 Sft. BS Layout, Seethammadhara. ✆ 9000506052.

NGGOS Colony 1435 Sft, 3 BHK with Wood Work, MVP 3 BHK 2000 Sft, Seetammadhara, 2 BHK 1100 Sft, Yendada, 1100 Sft, 2 BHK. ✆ 7674909589, 9618418049.

1300+ 100 Sft, 56 UDS, 3BHK, North, 4 years, Teakwood Doors, Cupboards, 80 Feet Road, Akkayyapalem. Cont: 9246672227.

Deluxe 2BHK Flat, N/F, Opp. to Daliraju Super Market, Akkayyapalem. 12 Yrs. Old. 4th Flr. 53 Lakhs. 9246638799, 9989297766.

New 3BHK Flats Ready to move @ Akkayyapalem. 1600 Sq.Ft. N/E Face, Each Flr. 1 Flat, Wood Work, No GST. Ph: 8332825878, 9989024538.

ANAKAPALLI

2 BHK 1000 Sft S/F Flat for sale. Opp. FCI Godown at Anakapalli. Cont: 7382689140.

1335 Sft. Commercial Space with Car Parking @ Ring Road, Near Railway Station, Anakapalle. 9885657999.

3BHK Deluxe Road Facing Flat with Car Parking, Lift, Generator @ Ring Road. Near Railway Station, Anakapalle. Work in Progress. 9885657999.

ATCHYUTAPURAM

Brand New Ready to move 3 BHK Flats for Sale in Atchuthapuram. Ph: 6281159714, 8985507567.

FLATS FOR SALE
2&3 BHK Flats, 1065sft and 1150 to 1485 sft
ABHIRAM Iconic Towers, ATCHUTAPURAM
Gated Community
99597 39663

అచ్యుతాపురం BARC కు ఎదురుగా విశాలమైన గేటెడ్ కమ్యూనిటీలో పార్క్స్, జిమ్, కార్ పార్కింగ్ సహిత 1,125 sft, 2 BHK Flat వెంటనే గృహప్రవేశం చేసుకోవచ్చు @ 28 Lak. ✆ 6303916359.

BEACH ROAD

A 5520 sft fully furnished luxurious 4 B/R duplex flat with sea view, 4 & 5 floors, Total A/C (incl. Wash Rooms), Home theater, office, servant room, 3 cars parking at Kirlampudi Layout. Con: 9849688299.

FLATS FOR SALE

2000 Sft 3 BHK at BEACH ROAD, Nr. VUDA PARK
Cont: 8008153335

Pre Booking Flat at Lawsonsbay Colony, East Facing and North Facing 4000 Sft and 2000 Sft 40 Ft Road. ✆ 8367413839.

Luxurious Sea Views Flats 3250 Sft North Facing and 1750 Sft South Facing available for Sale at Dasapalla Hills. ✆ 7207922116.

DWARAKANAGAR

3BHK, 1400 Sft. 4Years Old, West, UDS-45 Sq.Yds & Car Park, 1st Floor, Madhuranagar, near Pollocks School. Ph: 9652236857, 9030036857.

GAJUWAKA

2 BHK Ready to Occupy North/South Facing 1050 Sft. Lift, Generator, CC TV, Car Park at VUDA Phase-II, Gandhi nagar, Gajuwaka ✆ 8333871177.

Urgent Flat for sale. Gajuwaka under construction 1400 Sft, 10th Floor, Cost 65 Lak. Ph: 9000000202.

Gajuwaka LB Nagar Drivers Colony 2BR 970 Sft. East Face with Car Park 11 Years Old ✆ 33 Lks. 9849666274.

FLAT FOR SALE
2B/R, 1090 sft, 1st floor, Uds: 42 sq.yds, VV Krisha Sky lights, TUNGLAM, Near Railway Gate GAJUWAKA
✆9959364548

JAGADAMBA

2BHK Flats for Sale, 830Sft E/F & Lift, 2Wheeler Parking, (2 Flats only) AVN College Road, Vizag. Ph: 6302861736, 7997001188

FLATS FOR SALE
New 2 BHK N/F, S/F, 870 sft. 100% Vasthu, Car Parking, Lift, 24 hrs Water, Near ZILLAPARISHAD, Bharati Hospital, Vizag. Contact:
98494 27319
98480 27042

FLAT FOR SALE
24లక్షలకే కొత్త 1BHK GF, 2వాష్ రూమ్స్ సెల్లార్ బైక్ పార్కింగ్ 400Sft, N/E/Facing, వైజాగ్ రైల్వే స్టేషన్ కి దగ్గర SVC సినిమా హాల్ పక్కనే
9393938358

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 7893036969

KURMANNAPALEM

FLATS FOR SALE
2&3 BHK Flats, 1320sft & 1445sft
ABHIRAM TOUCHSTONE TOWERS, KURMANNAPALEM
Gated Community
CONTACT
99597 39663

2 B/R, 1110 Sft, S/F Car Parking, Lift, Generator. Beside NH Nr. City Bus Stop, Vadlapudi, Kurmanapalem. Vizag. ✆ 8143125791, 9704404628.

1208 SFT, 2BHK Flat. East & North face, Group House, Fully furnished Resale @45L. Road no.7, Tirumala nagar, Vadlapudi. ✆ 9283677782

KAPULUPPADA

Commercial Flat Sale. Boyapalem 2BHK 1035 Sft. N/F 3rd Flr. UDS- 45 Sq.Yds. Present Rent 9,300/- from NRI College. ✆ 8008707374.

MADHURAWADA

Premium Ready to Occupy Flats for Sale 3BHK 1304 E/F & 1405 W/F @ Sai Priya Gardens, Madhurawada. ✆ 9848798168/ 9885609565.

Rera approved 2 BHK 1080 Sft South Facing VUDA Flats near P.M. Palem Last Bus Stop. ✆ 9949174550.

P.M. Palem, Rd No 4, Brand New Deluxe Luxury Flat For Sale. 3BHK 2000 Sft. 1 Flat Per Floor. 1st & 2nd Floor Available. Gen, Lift, Car Parking, CCTV Facilities. Ph: 8977982709

FLATS FOR SALE
3BHK 2000 Sft FLATS Ready to Occupy, Very Nr. to Highway Road @ MPR Residency, Srivalli Nagar MADHURAWADA Behind GVMC Zonal Office (Cost 75 Lakhs)
PH: 8985079692

NEW FLATS FOR SALE
Mithilapuri VUDA Colony ICICI Bank Opp. Road, MADHURAWADA.
2&3 BHK 1100 Sft. to 1515 Sft. East / North / South Facings.
NO GST. READY TO OCCUPY
✆ 9966045522 9493838983

FLAT FOR SALE
2 BHK, 1050 SFT, EAST FACING, READY TO OCCUPY MADHURAWADA,
Adj. Saipriya–Near Highway
High-End Spec: KONE lift LEGRAND, FINOLEX, Teakwood
✆ 96038 71416

2 B/R 975 Sft. 9 yrs. old N/F Flat for Sale with All Amenities Like Wood Work, Car Parking at Midhilapuri Colony, Madhurawada. ✆ 8008222628, 9849512628.

Flats for sale. Opp. Chandu Central Madhurawada 1140 Sft East Facing + 1065 Sft West Facing. ✆ 9948051578, 9290691231.

Ready to Occupy 2, 3BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem, Nr. 1st Bus Stop. No GST. 8106696666.

1585 Sft. 5 Yrs. Old, 4th Flr., S/F, UDS 63 Sq.Yds. Fully Furnished 3BHK Flat for Sale at Midhilapuri, Madhurawada, Nr. IT SEZ ✆ 72 Lakhs. 9246643439.

3BHK 1530 Sft. South Facing in MVV Highway Homes Madhurawada Vizag. Gym, Pool, Community Hall. Nr. to NH-5. Attractive Price. Great Investment Opportunity. Buyers only. ✆ 9121879999, 9848037435.

Ready to Occupy 3BHK premium flats East & West 1375, 1435 & 1690 Sft One Flat per size available SBI Colony, P.M. palem. Madhurawada. ✆ 9866595659.

P.M.Palem Flat For Sale. 3BHK 1500sft E/W Facing, Ready To Occupy. Near Sanketika Engg College. Car Parking, Gen, Lift Facility, CCTV. Ph: 7842189511

3BHK NF 1800 Sft, each floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 Sqyds. ✆ 7989172885, 9949912525.

FLATS FOR SALE
975 sft - Two bedroom flat - West facing
1300 sft - Three bedroom flat - North facing
Near Madhuvan Apartments, Bakkanapalem, Madhurawada, Visakhapatnam
Contact : 9493955455

FLATS FOR SALE
Ready to Occupy 3 BHK, 2 BHK East & West Facing Flats at P.M. PALEM. is FOR SALE
9505079288
9866247391
VAIBHAV BUILDERS & CONTRACTORS

2B/R 950 Sft. ఫ్లాట్ ఫస్ట్ ఫ్లోర్ E/F లిఫ్ట్, జనరేటర్, సెల్లార్, 11 years old కార్ పార్కింగ్‌తో అమ్మబడును. మధురవాడ, దుర్గానగర్, దండుపాలెం. ✆ 7842270111.

MVP COLONY

3 BHK 1480 Sft. & 3 BHK 1295 Sft Flat for sale MVP Colony, Sector-1. Ready to occupy. Contact: 9888859333.

MVP Sector-2 3BHK N/F Flat & Single Floor Commercial Shop Sale. RTC Complex, Opp. Sangavi Jewellers. ✆ 6281349556, 7659831898.

2 BHK 1355 Sft East Facing 1 Year Old Gated Community Gayatri Towers, Pedawaltair, MVP Colony. ✆ 9030309030.

3 BHK N/F 2000 Sft with Interiors 5th Floor, 1 Year Old, Near Satyasai School, MVP Colony. ✆ 9705623456.

1950sft 3BHK Luxury Flat @Sec-12 MVP Colony N/F 100% Vastu, 1Flat Per Floor, Last Flat Available on 3rd Flr, Under Construction, Spl Offer Free Modular Kitchen Hurry!. Ph: 9440115466

New 3 BHK Premium Flats for sale 1750 Sft. East Facing Ready to occupy. Lawsonsbay Colony. Ph: 9848119567, 9037899999.

For Sale North Facing 1150 Sft. Second Floor Double Bed Room Car Parking, MVP Colony. Contact: 9885511469, 8790770081.

3 BHK- 2700 Sft - 2.7 Crore - Full Wood Work - 2 Cats Parking - 100 Yds Undivided. ✆ 9849301758

FLATS for SALE
AT EAST POINT COLONY
East facing- 2226 sft.- 3 BHK
North facing- 2650 sft.- 4 BHK
At Sector-11, MVP
North facing- 1750 sft.- 3 BHK
AT SITAMMADHARA
North facing- 1816 sft- 3BHK
BS LAYOUT, Near to Highway.
AT SITAMMADHARA NE LAYOUT
East facing- 2520 sft.- 3 BHK
SRIKAR SAI BUILDERS
Hanumantharao Vedula
Ph: 9966 279 000

MADDILAPALEM

2 BHK Flat with Generator, Lift & with or without car park for Sale & 2 BHK Flat for To-let Maddilapalem. ✆ 8332993652.

3 BHK, 1580 Sft, 82 Lakhs, Fully Furnished, North Facing at Pithapuram Colony, Near Main Road, 7 Years Old. Cont: 7036209907.

New 3BHK Luxury Living 1300 sft South Facing Flats @ Sft 6800/- for Sale Nr. Krishna College, Maddilapalem. ✆ 7702892529.

1BHK, వెస్ట్ ఫేసింగ్, 2nd ఫ్లోర్, 6 కొలాయి జంక్షన్, శివాజీపాలెం, 7yrs ఓల్డ్ @18 లక్షలు Ph: 8328305699

Flat for sale 3 BHK E/F 1500 + 100 S.Ft. Car Parking Lift 2 nd Floor UDS 60 Sq. & Dwaraka Nagar N/F 1425 S.Ft. 81259 85179/ 99853 61269.

MURALINAGAR

2BHK 975 Sft. for Sale. S/F Car Parking. Sri Varalakshmi Enclave-1, Madhavadhara, Opp. New Ram Sai Hotel. ✆ 6304798296.

3BHK Flat for sale in gated Community at Birla Jn., 1821 Sft E/F 1st Floor with Fully Cupboard & Amenities. Cont: 9849369609.

MARRIPALEM

2 BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community). Ph: 9177787779, 7995530458

NAD

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

2 BH, 927 Sft Flat With Car Park At Main Road Near Gopalapatnam Petrol Bunk, Engineer Owner, No Middleman. Ph: 9000214390, 50 L

Flat for Sale. S/F 1400 Sft. P.No.302, 3rd Flr. Sai Krupa Brundavan, Car Prkg, Susarla Colony, Baji Jn., NAD, Vizag. Ph: 9959451291, 9676241463.

2 BHK Furnished Flat 1030 Sft. (U/D 57 Sq.yds) N/F, Lift, Car Parking, @ NAD Busstop for sale , Contact : 9966588307, 9492343124.

Vinayaka plaza1100 Sft, 2BHK car prkng & lift, south facing. Location: Karasa, near NAD.15yrs old, 45 Lks. Ph: 8985078615

26 లక్షలకే గోపాలపట్నం ఖజానా గోల్డ్‌షాప్ వెనుక పూర్తి రీ మోడల్ చేసిన 2 BHK ఫ్లాట్ 1000 Sft. N/F 2nd ఫ్లోర్‌లో కలదు. లోన్ ట్రాన్స్‌ఫర్ అగును. ✆ 8008994755.

RAMNAGAR

Sale/ Tolet 1700 Sft. 3BHK West Facing Flat in Ramnagar. More details Contact: 9000810055.

1550 Sft East facing 25 years old Kalyan Golden Apartment opp: Coastel battery, Sea facing, Collector office down @ 6500 Cont : 9966195222, 9885085219.

SIRIPURAM

2BHK, 870 Sft, UD-35 Sq.yds, 1st Floor, 20 years old, Strong Built, more spacious, no lift, Carpark, CBI down Chinawaltair. ✆ 9652236857, 9030036857.

SANKARAMATHAM

3BHK - 1865 Sq.Ft. Fully Furnished Flat, 4th Floor, East Facing with Car Parking at Santhipuram, Vizag is for Sale. Ph: 9866373240.

SEETHAMMADHARA

5 yrs old, 1975 sft, 3BHK, S/F, 4th flr, UDS: 70yrd, lux. interiors @ TPT colony, Nr Laddu Gopal, Flat buyers 2Cr. flexi rate. Ct: 7416529693

FLATS FOR SALE
3 BHK Flats, 2720 & 2790 sft
ABHIRAM ANAND SEETHAMADHARA VISAKHAPATNAM
CONTACT
99597 39663

FLATS FOR SALE

1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara,Visakhapatnam
Contact: 70930 52225

FLATS FOR SALE

1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara,Visakhapatnam
Contact: 91007 58261

2 BHK 1050 Sft, S/F Flat in Seethammadhara, KRM Colony, Merridian Shire Appartment 1St Flr # 103 Flat for Sale. ✆ 9963086828.

2BHK 1060 Sft Flat for sale at MVV Palace, 1st Floor, B.S. Layout, Seethammadhara, Cont: 9866423237, 7893641748.

Seethammadhara prime are 1500 Sft, S/F 9 yrs old Uds 60 Sq.yds, Rate: 1.15 Cr & 1620 Sft E/F New Flat for sale. ✆ 9951217927.

Seethammadhara 1550 Sft E/F, 1825 Sft W/F, 2500 Sft, 2000 Sft E/F, Akkayyapalem 2 BHK 1100 Sft E/F, 1090 Sft E/F, 3 BHK 1350 Sft, 1440 Sft E/F, 1450 Sft W/F Buy/Sell. ✆ 8179222063, 8498838383.

FLAT FOR SALE
NORTH FACING
3 BHK, 1180 SFT
BESIDE PORT STADIUM, GREEN PARK COLONY BALAYYASASTRY LAYOUT.
9885044095

FLAT FOR SALE
4B/R, 1660 sft, 5th floor, Uds: 30 sq.yds, Bhavani Apartments-3, BS LAYOUT, 4th Town Police station Up, SEETHAMMADHARA
✆9959364548

SUJATHANAGAR

New 2BHK N/F & E/F Ready to occupy New Flats for Sale at Sujathanagar. No Brokers please. Interested Cash Parties only. Cont.: 9246678015, 9177378015.

2BHK Flat- 1200sft+80sft Car Park East Face, GVMC Water, Sujatanagar. Ph: 9618318563, 9985061823

3 BHK 1400 Sft E/F Flat No: 202, Year of construction 2020 Gokulam Aprt at Sujathanagar with 2 Car Parking. ✆ 9100953604.

3 BHK 1500 Sft + 80 Sft Car Parking, E/W/F Flats VUDA Approved RERA Registered. LIC Colony, Sujathanagar. ✆ 9989077663, 9441935055.

2BHK, 3BHK Flats for Sale with Car Parking Nr. Mahathi School Jn., Purushothapuram. Work in Progress with Bank Loan Avail. ✆ 9052222246.

2BHK 1000 Sft. E/F, W/F, N/E/F 6 Flats in Sri Vishnu & Kamadenu Apartments, Nr. Jogulamba Bus Stop at Prasanthinagar. 9000200008.

New 2BHK Luxury Living 1100 sft West & East Facing Flats @ sft 3,000/- for sale Chinamushidiwada Nr. Jogulamba Bus Stop. ✆ 7702892529.

SIMHACHALAM

Simhachalam-3 B/R (Flat)- 1800 + 100 S.Ft.-Car parking-Shipyard Colony, Visakhapatnam. Cont. 9502099983 / 9441193555

గోశాల పద్మావతినగర్ పార్క్ ప్రక్కన 3BHK 1800 Sft. కామన్‌తో E/F లగ్జరీ ఫ్లాట్స్ కలవు. రేటు 85L. రెడీ టు ఆక్యుపే. ✆ 8331925515.

TAGARAPUVALASA

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

YENDADA

3 BHK Flat N/F, 2080 Sft, Only Third Floor is available. No GST, Each Floor Single Flat, Nr. Yendada Super Market. Ready to occupy. 9866662277.

North Facing 1350 Sft, 3 Bed Room Deluxe Flat with Car Parking @ Vivekananad Nagar, Yendada. 9652103694, 9848156621.

2 BHK SE/F 1075 Sft Flat No.402 Is For Sale At Mayfair Apartment, Yendada. Ph: 9494191958

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

FLATS FOR SALE

1750 Sft. New 3 BHK North Facing Flats For Sale Near Soma Restaurant Behind Petrol Bunk,
Yendada, Visakhapatnam
Contact: 70930 52225

Yendada 2 B/R, N/S, 1100 Sft Ready, 3B/R, 1700 Sft, N/C, U/C MVP, Akkayyapalem, Seetammadhara also Flats Avail. ✆ 8125469243/ 8688926789.

Yendada 3BHK, 3rd Floor, 1535 Sft South Facing Flat for sale, 80 Sft Carparking Vivekananda Nagar, Fully Furnished, 52.89 Sq.yds UDS, 5 years old. ✆ 7207808080.

3 BHK Flat for Sale in Group House (961 Sft.) LIG (C) Sagarnagar 2nd Floor, No Car Parking 50 Ft. Road Bore & M.Water. ✆ 7989678884.

FLAT FOR SALE
Luxury gated community Ready to Move, furnished FLAT 3 BHK, 1540 sft, 10th floor, with Car Parking at YENDADA, Visakhapatnam.
✆ 83320 34383

2 BHK Flat For Sale - Yendada Vizag 1010 Sq.Ft. & Car Parking 9 Years old MVV Builders - Gitam College Road. ✆ 98662 43026.

GENERAL

New Flats for Sale: Seetampeta Rajendranagar 1000 SFT. & Madhurawada-1400 SFt. with all amenities. ✆ 9462555999/ 9246618966.

Flat for sale 2 Bed, 1000 Sft, Cup Boards, 1st Floor, Sujatha Enclv, Srinagar, Nr RTC Complex. Ph: 7337332293

3 BHK 1650 Sft 3 Bath Rooms in Sriram Apts Visalakshinagar, Very Near to NH-16, 24 Hrs Water, Generator, Car Parking. No Brokers. 9441075304.

70 Lakhs 3 BHK Flat 1325 Sft, 5th Floor, West Facing, Car Parking, Lift, Pedda Waltair. Ph: 9849289146.

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

(1) SHC for sale at Rajula tallavalasa 200 Sq.Yds. east facing (2) Madhurawada 1250 Sft E/F only 43 Lakhs only (3) Dondaparthy main rd. 750 Sft 2nd floor flat for sale (4) Sujatha nagar teacher layout N/F 1100 Sft only 36 Lakhs only. Cont : 6304472873, 9014202661.

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆ 9397667799 8464912345

FLATS FOR SALE
2 BHK DELUX FLATS FOR SALE
Fully Furnished, @ 69,76,89 Lakhs
Including GST, TDS and Registration at South Jail Road, Dabagardens, Vizag.
✆ 9885026216 9951545625

FLAT FOR SALE
2 BHK Flat, 980 Sft. 2nd Floor at VUDA Colony, Amaravathi Park, Near Jaggu Junction, GAJUWAKA
✆ 9948453999

2 BHK FLAT @ 30 LAKHS
IN TAGARAPUVALASA
(Near 200 Mtrs from the Highway)

✆ 99 66 22 44 36
93 33 33 33 44

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు. రెడీ టు ఆక్యుపై Cont : 7032505552.

ఉడా కాలనీ, పెదగంట్యాడ, వినాయకనగర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ ఫ్లాట్ (GF-103), 2 BHK అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 87903 11770.

HOUSE FOR SALE

AKKAYYAPALEM

61 Sq.Yds Ground & First Floors at Nandagiri Nagar, Akkayyapalem, Nr. Chekkuduraya Building, Opp. West Road. ✆ 9963778272.

ANAKAPALLI

2 Floors Building (Godown Space 2340 Sft. for Sale) at Anakapalli Nr. Raogopalrao Kalashetram, Opp. Chaitanya College Jn. 8074381681.

ATCHYUTAPURAM

North- East Corner Building for Sale. Ready to Move. 121 Sq.Yds. (Cellar+ G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ✆ 9885824528.

BHEEMILI

భీమిలిలో Prime లొకేషన్‌లో 183చ॥గ॥ స్థలంలో ఇండివిద్యువల్ ఇల్లు Saleకి కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి ✆ 9391717772.

DWARAKANAGAR

COMMERCIAL BUILDING FOR SALE
2400×5 Floors = 12,000 Sft.
COMMERCIAL BUILDING FOR SALE at DWARKANAGAR VISAKHAPATNAM
✆7893979791

GAJUWAKA

గాజువాక L.V. నగర్ ఏరియాలో 188 Sq.Yards లో G+2 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. (6 Portions House) ✆ 9966878687.

గాజువాక జగ్గు జంక్షన్ to Y జంక్షన్ 238 గజాలు 5 అంతస్తుల కమర్షియల్ N&E కార్నర్ బిల్డింగ్ అమ్మకం+ గంగవరం పోర్టు రోడ్ E&W 30 అ॥ రోడ్ 600 గజాలు సైటు అమ్మకము. Ph.: 8520935999, 9393127959.

315 చ॥గ॥ 4 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. E/W రోడ్డు, నెలకు అద్దె 50,000/- వస్తుంది. కన్యశ్రీకన్య థియేటర్ లైన్‌లో మలబార్ జ్యూయలర్ షాపు రోడ్, గాజువాక మెయిన్ రోడ్‌కి కుడివైపున 10 వ బిల్డింగ్, గాంధీనగర్. Cont.: 9704012866, 7760232232.

JAGADAMBA

వెంకటేశ్వర మెట్ట, డాబాగార్డెన్స్‌లో G+1 ఆరు పోర్షన్లతో 110 చదరపుగజాల పాత ఇల్లు అమ్మకానికి ఉంది. Contact: 9290824826.

KURMANNAPALEM

Vuda Plot 267 Sqyd S/F 40 ft rd 3 store building (cellar+G+2) Each 2200 sft with common area rental income: 40k Neg. No Mediators. ✆ 9030173369.

MADHURAWADA

200Sq.Yds. 4 Storied New Duplex House for Sale at Revenue Layout Madhurawada G/F. 1)1BHK & Ample Parking, 2)1st & 2nd Flrs Duplex with 4 Bed Rooms attached Bath Rooms & Dressing Rooms, Modular Kitchen, Dining & Living Rooms, 3)3rd Floor Home Theater & Bar with attached Toilet, 4)Ample Ventilation High Quality Construction with Vastu, 5)Lift, Municipal & Bore Water, Peaceful Residential area, 6)With Complete Wood Work & Furniture Ready to move in. Price 3.45 Crores. 9493273415, 9014673789.

Villa for Sale: 267 Yds Triplex Villa in Iconic Grand Nr. Sriram Properties, 300 Yds Plot N/E Madhurawada. ✆ 7799556337.

Pothinamallayyapalem Nr. 80 Feet Road Individual House 233 Sq.d (Midhilapuri Vuda Colony 300 Sq.d) House for sale. Contact: 8179369758.

217 Sq, E/F, 5500 Sft, Brand New 3 Floors Duplex House, Mithilapuri, 167 E/F Brand New 3 Floors House, P.M.Palem. ✆ 8309028771.

MVP COLONY

We have beautiful House Villa at Pedawaltair, Near Visakha Eye Hospital build 197 S.Y. Land Construction 2,900 Sq. Feet. North Facing with Interiors and Cupboards. Ph.: 8500337456.

NAD

289 Yds, G+2, INDP House, MIG-121, H.No.39-33-71/1, 7500 Sft North Facing Madhavadhara Vuda Colony, VSP-7. Ph: 9885079984.

PENDURTHI

Urgent sale: Ind House For Sale @Chinamusidivada, Pendurthi, 188Sq.yds, North facing, 9years Old Ph: 7075490627

Sale of proposed individual 3 BHK House in 167 Sq.Yds. Near Jogulamba Bus Stand. Chinamushidiwada & 2 BHK Flats sale. ✆ 9246671972.

పెందుర్తి దగ్గరలో మెయిన్ రోడ్‌కి 500 Mts. దూరంలో 150 చ॥గ॥లలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో సెల్లార్ + బిల్డింగ్ (డీలక్స్) అమ్మబడును. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి- పోలీస్‌స్టేషన్ డౌన్ E/F 133 చ॥గ॥ క్రొత్త ఇల్లులు సెల్లార్+ 2BHK & సాయిపురం (JCH) లేఅవుట్‌లో E/F 200, N/F 150 గ॥ స్థలంలు అమ్మకం. 9885357879, 9985449346.

Pendurthi జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిద్యువల్ House) N/F, 140 Sq.Yd + 60 Sq.Yd garden, కార్ పార్కింగ్, 30 ft CC రోడ్, NH-16 road దగ్గరలో. . ✆ 9949347651, 8096589747.

SEETHAMMADHARA

Seethammadhara semi commercial 300 Sq.yds Corner Building use full clinic, Office & Residence purpose for sale pls Contact Direct Buyers only. ✆ 8309950167

320 Sq.Yds (49x60) 3floors 6600Sft W/F Comml/Res Indep House For Sale Behind Gurudwar Seethammadhara. Ph: 9177126294

SUJATHANAGAR

VUDA 3BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact: 9848215235, 0891-2558326.

SIMHACHALAM

New 3BHK Duplex House W/F. Ready to Occupy Rate @ 98,50,000/- at 1KM from Simhachalam towards Koneru. 9550234666; 8019141014.

సింహాచలం శ్రీనివాసనగర్ బంగారు తల్లి వృద్ధాశ్రమం OPP గణేష్ కాలనీ రోడ్డుకి Second Line లెఫ్ట్‌లో W/F 200 గజాలు (33x55) 2BHK ఇండివిద్యువల్ ఇల్లు అమ్మకం. Ph: 8464070403.

వేపగుంట- సింహాచలం మెయిన్ రోడ్ 200 Mts దూరంలో లేఅవుట్‌లో 150 గ॥లో (30x45) E/S కార్నర్ 33F రోడ్‌తో కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. మరియు వేపగుంట పంచాయతీ లేఅవుట్‌లో 147 గ॥లో (24x55) N/F 3BHK (S+G+2) ఫ్లోర్ వైజ్‌గా కట్టి ఇవ్వబడును. 9703859531; 8074528148.

Continued on Page No's 9 & 10

HOUSE FOR SALE

GENERAL

House for sale. 267 Sq.Yds. VUDA South East Corner, Seelanagar, Visakhapatnam. Cont: 9849656636.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

హనుమంతువాక జంక్షన్ విశాలాక్షినగర్ రోడ్డు రామాలయం ఎదురుగా 88 చు॥గ॥ ఇండిపెండెంట్ ఇల్లు (4 Yrs. Old) అమ్మకం. డైరెక్ట్ పార్టీస్ ఓన్లీ. ✆ 9014074404.

New & Excellent Duplex house for sale. East, South 2 roads corner in 267 Sq. Yards at VZM. KVR Estates near Ramanarayanam (VZM-Gotlam) serious buyers only. Cont : 9849798010, 9010190173.

LAND FOR SALE

ANANDAPURAM

LAND for SALE
1km from ANANDAPURAM jn.
300 sq. yards
450 sq. yards
Highway facing
Good for Commercial | Residential on Anandapuram | Pendurthi Highway
Reasonable Price
Ph: 98661 22948

నీలకుండీలు దగ్గర హైవేకి 1KM లో 60 అడుగుల రోడ్డు 7 ACR, 10 ACR శొంఠ్యాం దగ్గర 4 ACR, గోరింట 2 ACR దాకమర్రి ఉడా సైట్స్ అర్జెంట్ సేల్ ✆ 9440070347.

ANAKAPALLI

అర్జెంట్ సేల్ అనకాపల్లి AMAL కాలేజీ నుండి రాజాం వెళ్లే రోడ్డులో కూండ్రం విలేజ్ దగ్గర 6 ఎకరాల స్థలం అమ్మకం. ✆ 9154529398, 6302153169.

ATCHYUTAPURAM

అచ్యుతాపురం దగ్గర యర్రవరంలో 3 ఎకరాలు రోడ్డు సౌకర్యం గల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 9849700523, 8500115858.

BHEEMILI

21 Cents with Fencing Gate E/N Main Road Majjipeta Village; 31 Cents Near Okay Layout Majjipeta, Revidi, Bheemili, VSP. 9603502734; 9701348764.

Bhimili to tagarapuvalsa, 20cents, agri land(square bit) near houses, apartments & airport road good price. Ph: 7013672307

CHODAVARAM

Two and One Acres Agriculture Land For Sale Near At Chodavaram Contact: 9885074852

PENDURTHI

పినగాడి జం॥ (అనకాపల్లి to ఆనందపురం వెళ్ళే రోడ్) NH-16 ఫేసింగ్‌లో 1 ఎకరా భూమి అమ్మకమునకు కలదు. Cont.: ✆ 9490132113.

YELAMANCHILI

7.80 ఎ. వ్యవసాయ భూమి యలమంచిలి నుండి అడ్డురోడ్డు వెళ్ళే NH5 రోడ్ దారి గోకులపాడు దగ్గరలో గెడ్డపాలెంకు వెళ్లే (NH-5 నుండి 1KM) 30 Feet రోడ్డును ఆనుకొని, రెండు బోర్లతో అమ్మకానికి కలదు. మొత్తంగా లేదా విడిగా గానీ ఇవ్వగలము. ✆ 9177310510.

VZM ROAD

NH 516 E. Vizianagram to 5 KM towards Thatipudi * road facing 1000 & 1500 Sq.Yds Lands for sale. Contact : 9494310313. No Mediators.

GENERAL

Land for sale. 8 Acers and 40 Cents Keratam Village, Vizianagaram. Contact: 9849656636.

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

LAND FOR SALE
16 ACRES PLAIN LAND ABUTTING 100 FEET VSP - VIJAYANAGARAM MAIN ROAD FOR MULTI PURPOSES.
✆ 9347997276

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA Plots @ R. Tallavalasa Anandapuram and Tagarapuvalasa Highway Facing Bhogapuram Plots with Bank Loan. 9494794937.

Commercial Site for Sale. Boyapalem to Anandapuram Highway, E/F, (120x300) 3965 Sq.Yd. Direct Parties only. Con.: 8073033857.

Anandapuram CMR VUDA Layout 267 Square Yard South Facing 80 ft. Road Facing 100 Meters national Highway. ✆ 9885996444.

N/E 353 SqYds, East 300 Sq.Yds, West 541 Sq.Yds VUDA LP Bit with Mango Garden well developed area @Bakurapalem, Anandapuram Mandal, Neelakundilu to VZM Road. Ph: 9441522788, 9542824588.

555, 267 Sqyds VUDA Approved @ Kapuluppada IT Co. & IIM university Gambhiram & 2.60 Acer @ Peddipalem (Vi) Sale. Satya ✆ 9912512595.

ఆనందపురం గొట్టిపల్లిలో స్వాతి ప్రమోటర్స్ వారి లక్ష్మీ క్షీరజ టౌన్‌షిప్‌లో 200 చ.గ. E/F, ప్లాటు No.54/A అమ్మకానికి కలదు. ఫోన్: 9182754451

ఆనందపురం పూలమార్కెట్ సమీపంలో గొట్టిపల్లి ఊరుని ఆనుకొని పంచాయతీ లేఅవుట్ B.T. రోడ్డు, కరెంటు, కాంపౌండ్ వాల్ మొ॥ సౌకర్యాలతో 100 గజాలు 11 లక్షలు మాత్రమే. 9652635807.

సింహాచలం, మధురవాడకి దగ్గరలో, రోడ్డు కనెక్టివిటీ, బ్యూటిఫుల్ ఏరియా దబ్బంద VUDA ప్లాట్స్130 నుంచి 1000 గ. రీజనబుల్ ప్రైస్‌లో ప్లాట్ కలవు. ✆ 7013672307

AUTONAGAR

733 Sq.Yds. (15Mx40M) Industrial Site for Sale in APIIC- IALA (Autonagar), Gajuwaka. Contact: 9348661899.

ANAKAPALLI

Buy 200 Sq.Yards Plot and get 2BHK House Free at Anakapalli, Kasimkota. VMRDA & RERA NH Facing. Ph.: 9381023201.

ATCHYUTAPURAM

240 Sq.Yds. East Facing Plot for sale in Veduruvada Nr. Atchutapuram 4 Road Jn. Land Mark Nr. Sai Priya Garden Layout. ✆ 9848014084.

అచ్యుతాపురానికి 6 kmలో BARC ఎదురుగా Neem Avenue గేటెడ్ కమ్యూనిటి కాలనీలో 165 sq.y (45 33) opp to 6 Villas. Rs. 12,500/S.Yd W/F. ✆ 9849172727

BEACH ROAD

భీమిలి బీచ్ రోడ్‌కి Sea Facing 2000 Square Yards Site East Facing అమ్మకానికి కలదు. Ph: 6305861329.

BHEEMILI

267 Sq.yds (40x60) VUDA Approval North East Corner Plot with 40ft Roads in Kalyans Hema Gardens @ Bheemili. Contact : 9848017428.

Excellent VUDA Approved 334 Sqyds N/F Ready to Construct Plot Near Bank Colony Bheemili is for Sale Contact : 9949566909.

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

భీమిలి దొరతోట రోడ్డు ముక్కాములలో 667 చు॥గ॥ E/F, నిడిగట్టువద్ద ఒక ఎకరం & సవరవిల్లి హైవేకి దగ్గర్లో ఒక ఎకరం & 50 సెంట్లు అమ్మకంనకు కలవు. 8688380054.

266 చు॥గ॥ ఉత్తరం ఫేసింగ్, ప్లాట్-11 ఖాళీ స్థలం అమ్మకం, ASR లేఅవుట్ భీమిలి దగ్గర. రేటు 65 లక్షలు. సెల్: 8333085135.

BHOGAPURAM

Commercial Plots at Ranastalam @ 5500/- Per Sq.Yd., 60 Sq.Yds. 99 Thousand. Reg. & Remaining Balance in 6 Months. Cont.: 9100926640.

Approved Plots near Bhogapuram Airport, E/N/F Plots 226, 366, 390, 400, 450 Sq.Yards Adjacent to 60Ft. Highway Approach Road Special Offer Price on Spot Offer Price on Spot Bookings. @ 11,999/- Per. Sq.Yd. ✆ 9848117979.

Highway facing @ polipalli & Savaravalli Jn. All corner plots North/East facing 200,400,533 sq.yds with 90% bank loan. ✆ 8309646918.

Bhogapuram Highway Facing New & Resale Plots 167, 267 500 1100 Sq.Yads Very Near To Airport. Ph: 9866883434.

VMRDA Plots at Bhogapuram - 500 Mtrs. to Highway - Ready to Construct, with all amenities are for Sale. Ph: 9394143777.

1Lakh కట్టి 100 చ॥గ॥ (Red Sandal) మిగిలినవి సులభ వాయిదాల పద్ధతిలో (24నెలలు) భోగాపురం Airport దగ్గరలో ✆ 6302297538

200 Sq.yd (30x60) N/F (Corner Bit) Plot No.323 Side Community Open Space M/s Prakruti Avenues Icon Nest, Nr. Bhogapuram, VMRDA Approved. ✆ 94406 06672, 94915 51119.

Excellent ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ 15 లక్షలకే భోగాపురం జం॥ నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డుని ఆనుకొని ఇంటిస్థలం సొంతం చేసుకోండి. లోన్ సదుపాయం కలదు. ✆ 9866339227.

Rs.13999/- per Sq.Yard భోగాపురం హైవే ఫేసింగ్ లేఔట్ లో 200 చ॥గ॥ అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్. నో బ్రోకర్స్ ఫోన్ : 9603434344

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో నేషనల్ హైవేకు ఆనుకొని 1 ఎకరం 20 సెంట్లు హైవే ఫేసింగ్‌తో ఉన్న స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph.: 9440255187, 9121454874.

భోగాపురం భూమాత ఎమరాల్ సిటీ ఉడా అప్రూవ్ లే అవుట్‌లో 267, 260 734 చు॥గ॥ ప్లాట్స్ అమ్మకానికి కలవు. రోడ్లు ఉ॥ 45, ప॥ 40, ద॥ 45 డైరెక్ట్ ఓనర్. ✆ 9000456865, 9177253007.

GAJUWAKA

100 Sq.Yds, North Facing plot. 52000 per sq.yard. Negotiable. Pavanputra nagar, Sriharipuram. Contact: 9283677782.

గాజువాక అగనంపూడినందు పెట్రోల్‌బంకు వెనకాల ఉన్న 1354 చు॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9848104628, 9951362878.

KOTHAVALASA

Kothavalasa to S.Kota Road Abiding Commercial Site for Sale. Total Extent 1016 Sq.Yds. 46x198 Land Conversion done. 7075386469.

Kothavalasa Gtd. Community 70 Acres VMRDA Plots & Villas. Swimming Pool, Club House 60 & 40 Ft. Rds. Per Sq.Yd. 6800/- 75% Bank Loan. 8499911449.

300 Sq.Yds, North Facing. 4 KM from NH-16. Kothavalasa Village, Bheemunipatnam (MD). PH: - 98499 77159

ఆఫర్.. ఆఫర్.. గజం ధర రూ॥ 6500/- మాత్రమే కొత్తవలస - అరకు రోడ్డు గోల్డ్‌స్టార్, జం॥కు దగ్గర్లో VUDA అప్రూవ్డ్‌తో బ్యాంక్‌లోన్ సౌకర్యంతో Ct: 8142619849.

119 చు॥గ॥లు కేవలం 5 ల॥ మాత్రమే. కొత్తవలస- L.కోట, తలారి వద్ద & 167 చు॥గ॥ 15 ల॥ కొత్తవలస-సంతపేట వద్ద రెండు లేఅవుట్లు స్పాట్ & తక్కువ EMI ద్వారా సం॥ 7075582555.

కొత్తవలస 155 గజాలు VMRDA అప్రూవ్, కార్నర్ బిట్టు 35x40, E/F, Rs.15K, Near 516B హైవే & సబ్బవరం- రాయిపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే. ✆ 9398879250.

కొత్తవలస జం॥ సంతపేట గరికపాటి ఎస్టేట్ Plot No: 58 E/F 250 చ.గ.లు స్పాట్ రిజిస్ట్రేషన్ 10 లక్షలు మాత్రమే Cont: ✆ 9848393328.

KURMANNAPALEM

Plot for Sale 300 Sq.Yards LRS Bit North Facing, Krishnanagar Road No 2 Kurmannapalem. 9290691231, 9948051578.

275 Sq.yd. N/E Corner Bit 30 Ft. Roads behind Cygnet Ramachandra, Kurmannapalem & 200 Sqy. E/F @ Dakamarri, Opp. Raghu Clg. ✆ 9676105783.

144 Sq.yds Duplex Villa 1.30cr., Tirumala Nagar & 96 Sq. yd MIG VUDA 58 Lakhs Rajvngar. ✆ 9848496317, 7801056074.

దువ్వాడ రైల్వేస్టేషన్‌కు 1KM మంగళపాలెం శ్రీవాసవినగర్ లేఅవుట్‌లో 300 గ॥లు N/F 300 గ॥లు S/F 30 Ft. రోడ్స్ అమ్మకంనకు కలవు. 8985436818.

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ నుండి 1 కి॥మీ॥ దూరంలోగల దేశపాత్రునిపాలెంలో మెయిన్‌రోడ్ నుండి రెండవ బిట్ 912 చు॥గ॥ స్థలం సేల్‌కి కలదు. Investment కొరకు సూపర్. ✆ 9573561010, 9963632244.

KAPULUPPADA

Kapuluppada Nr. 6 Lines Beach Close to IT SEZ 700, 1100 Sq.Yds., S.Yd. Rs. 15K. Nidigattu Harbour City Layout, Beside 500 & 534 S.Yds., S.Yd. Rs. 14K. ✆ 8822909999.

231 Sq.Yds S/F Corner Plot for sale at Kapuluppada Vuda Layout. Ph: 9494191958

Kapuluppada VUDA Layout Plots 167 267 444 534 1700 Sq.Yads Sale Details Ph: 9966311167.

LANKELAPALEM

133, 164 Sqyds East West Facing Plots for Sale in Seeramsettivani Palem. 4km to Lankelapalem Junction Rate 6500/- Sqyd. ✆ 8897317446.

MADHURAWADA

800 Sq N/F VUDA RTC Colony Main Road 267 Sq S/F 233 Sq. W/F Hiway Facing Commercial Opp : Vizag Convention : Ph: 9014858245.

270 Sq.Yds. West Facing Plot with clear Title. Ready for Reg. in Ozone Valley at Madhurawada. 9440183183, 8106555399.

P.M. Palem 300 Sq.d Commercial Building 80 Feet Road Facing (Madhurawada 600 Sq.d/ Midhilapuri 200 Sq.d) (Kommadi 311 Sq.d Nr. NH-5) Ph: 7993756689.

Yendada 300 sq. N/E Corner Opp : Sky Park. 534 Sq. Rushikonda Opp: Silver Oaks School. IT.Jn., 360 Sq. Cine Police Back PM Palem 2nd Bus Stop 167 S/E Corner. ✆ 9059488899.

200 SqYds Old House E/F, 590 SqYds, S/F, Open Plot, Madhurawada. 183 Sq.Yds. N/F, Mithilapuri Open Plot Sale. ✆ 9493540209.

Plots & Flats for sale Madhurawada, Anandhapuram, Sontyam, Bheemili, Thagarapuvalasa, Bhogapuram, NGCS Sai ✆ 9618170406.

420 SqY. S/F, 210 S/F, Commercial Private Plot, 217 N/F, VUDA, Mithilapuri, 212 S/F D-Mart Rd., 311 N/F Plot Kommadi. ✆ 8309028771.

PLOT FOR SALE
MADHURAWADA
300 Sq.yds
45x60 (South Face)
40 Feet Road,
L.P.No.24/2003
Plot No.19
83091 39646

మధురవాడ [illegible] 9989599964.

మారికవలస [illegible] ✆ 7569397533.

Vizag: Houses Sale in 78 Sq.Yards, 154 & 233 Sq.Yards Also 267 Sq.Yards Plot Sale at PM Palem. ✆ 80740 05775.

MVP COLONY

289 Sq.Yards 40x65 Feet Site Sector-2, MVP Colony, Opp. Park @ Sq.Yard Cost 1.20 Lakhs. Serious Buyers only. Cont: 7036209007.

MURALINAGAR

267 Sq. Yards 60x40 West Facing Muralinagar, Near Ramalayam. Very Near to 48A Bus Route. Direct Parties only. Cont.: 8978814362.

N A D

New 2 BHK 1080 Sft E/W Facing Classic Meodows (Stilt+G+4) Flats all amenities, Darnagar, Kothapalem, Gopalapatnam. ✆ 9848194252.

PENDURTHI

Pendurthy - Saripalli Road Opp. Water World. 150 Sq.Yards., West Facing. Phone: 9701755977, 9866298354

పెందుర్తి [illegible] ✆ 7386337633.

పెందుర్తి [illegible] 9032038026, 8309303120.

పెందుర్తి [illegible] 9652936908.

పెందుర్తి [illegible] 9063091243; 9553489793.

వైజాగ్- [illegible] ✆ 8074870322.

RUSHIKONDA

289 Sq.Yards North Facing Layout Plot Near Bus stop, Pedarushikonda. Direct Parties only. 75,000/- RR Properties. ✆ 9885744783.

267 Sq.Yds VUDA Plot North Facing 30 Feet Road in Krishna Co-op Society, Rushikonda. Ph: 8328663057

167 yards west facing plot at Tarakarama layout Rishikonda is for sale Con: 9849688299

SUJATHANAGAR

815 Sq.Yds at Sramasakthi Nagar, Chinamushidiwada & 1000 Sft,1150 Sft. Flat at Pendurthy for sale. ✆ 7780571153, 9440337298.

SIMHACHALAM

VUDA Plot 269 (39x62) Sq.Yards W/F, 50 Ft Road, Nr. Vasudeva Function Hall, 50 Mts to BRTS Rd., Nearby Reg. Office & Simhachalam Bus Stand. Ph: 9866536166.

214 గజాలు (38.5x50) [illegible] 9494043456

సింహాచలం 6KM దూరంలో 100 చు॥గ॥ [illegible] 14,500 మాత్రమే. సెల్: 8759199999.

Rs.16999/- Per Sq.Yard [illegible] ✆ 7780354216

SHEELANAGAR

Urgent Sale VUDA Approved Plot @ STBL Township LN Gardens 143 Sq.Yds. East Facing. Nr. Vignan Institutes. ✆ 9182299459.

2 adjacent plots, each 260 Sq.Yd.
North Facing Vuda appd. Gated & Deploped Adjacent Park @ Vyshnavi Gardens, Near SEZ, Proposed 100 feet Road Agnampudi to Sheelanagar
₹ 25,000 PER SQ.YD.
✆ 9949473560

TAGARAPUVALASA

270 Sq.Yds. (45x65) East Facing 33 Ft. Rd., VUDA LP No. at NRI Medical College Backside @ Tallavalasa. Per Sq.Yd. 16K. 9440464579, 9848112187.

YELAMANCHILI

[illegible] Cont: 9000363788

YENDADA

Yendada Vuda Approved site 259 Yard (267+ 267= 534 Yard) (Rushikonda Nr. Beach Road, 289+ 289= 578 yard) Vuda Site for sale. Con: 7993756689.

PLOT FOR SALE
200 Sq.Yards for Sale (30 x 60), North Facing, Vetarnary Colony, Opp: M.R.O Office, Near Highway @ 92 K per Sq.Yds.
Cont: 9110342275, 9885085219

VZM ROAD

167 Sqyds. VUDA approved, backside of Raghu Engg. College, Opp Fortune Hills Layout, Dakamarry ✆ 8522814321.

[illegible] 9059293999.

GENERAL

Yalamanchili 700 Sqyds. Plot with old House & Pendurthi 300 Sqyds, 150 Sqyds Plot in Prime Location for Sale Cont : 8332993652.

Site for sale. 500 Sq.Yds Gowdu Veedhi, Vizianagaram. Contact: 9849656636.

300 Sq.Yds. Site at Sy. No. 222 Lakshmi Narasimhanagar Layout, (Panchayati) Istakameswari Temple Rd., Sarika Vill., VZM. ✆ 9849636969.

Plot for sale. 724 Sq.Yards. Near Sachiwalayam Peddamushidiwada. Contact: 9290691231, 9948051578.

Prime Site 72 & 54 Cents at Dabbanda Near Simhachalam 18km from RTC Complex, Vizag. Contact: 8333859555, 9440320255.

VUDA Approved Layout Entrance Plot - 671, 294 Sqy, Corner Roads N 60/ W 30, SVL Nagar, Yerukunaidu Palem, Lankelapalem to Sabbavaram Road. ✆ 9441517323.

PLOTS FOR SALE
213, 222, 267 Sq.Yds VMRDA / RERA Approved E / W Facing Plots for Sale @ SUN CITY SABBAVARAM
✆ 741 666 0466 741 666 0477

PLOT FOR SALE
1000 sq yards Approximately North Facing Main Road ANAKAPALLI
Ph: 9494986692

[illegible] 9440080017.

LUXURY TOWN SHIP
LP No. 48/2022 VMRDA
పోలిపల్లి హైవే ఫేస్
Nr. తగరపువలస
Golden waves
LP No. 46/2021 VMRDA
12,500/- (Negotiable)
Nr. భోగాపురం
9247457590

[illegible] 8179735533.

[illegible] VZM. Cell 9949039539, 9440316862.

[illegible] 7386414017/ 7093632399.

పెందుర్తి [illegible] 9392994998.

[illegible] 9247892794.

[illegible] 8465960148.

[illegible] 9553864010, 9885779747.

[illegible] ✆ 8522967107.

[illegible] 9398286338.

తగరపువలస [illegible] 9160222299.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

COMMERCIAL SPACE FOR SALE
4690 Sft. 3rd Floor with Car Parking of 100 sft. in Stilt Floor, with 130 sqyrds UD/US Share.
Dwarakanagar Main Road Visakhapatnam
Ph: 9290035755

Few Commercial Floors for Sale. New and Old Rental Properties available at Sripuram, Sampath Vinayaka Temple Road, and VIP Road. Contact: 9505376996.

Old House 300sq.yds, S/F, Commercial Construction Possible, 40ft road @anakapalli, Near. Ramachandra Theatre. Ph: 6300784653

3 Floor Semi Commercial Building with Rs. 45000 Rent / Month for Sale 2nd Bit 100ft Road Sri Ram nagar Gajuwaka Rate 2.5 Cr. ✆ 8897317446.

1102 Sqyds with 4500 Sft Shed 70HP Power Rs. 80000 Rent / Month for sale in D Block Autonagar, Gajuwaka. Rate 45000/- Sqyd. ✆ 8897317446.

COMMERCIAL PROPERTY FOR SALE
439 Sq. yards 3floors Independent building (Total 9400 Sft) for sale East facing at MVP COLONY
✆ 9848614423 7732003366

కేవలం 55 లక్షలకే [illegible] ✆ 7013099505.

Vizag: 615 S.Ft. Comm/ Office Space Car Parking, Bathroom, 100 S.Ft. Car Parking 3rd Floor in Vasavi Plaza Opp: Chitralaya Inox: ✆ 94405 84266/ 94913 99689.

LEASE

GENERAL

Tolet/ Long Lease Commercial Space 4000 Sft. for Office/ Bank/ coaching Center. Entire 2nd Floor, Dabagardens Rd. Prakasaraopeta. 9000581678, 8096244442.

LAND FOR LEASE
1.5 Acres Land for lease at AGANAMPUDI, Rajivnagar Road, Opp: Suguna steels
✆ 9299707735

విజయనగరం జిల్లా [illegible] ✆ 9985914225.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

LEASE / RENT
2000 Sft. Ground Floor Building for Commercial use at MARRIPALEM VUDA LAYOUT, EPFO ROAD, VIZAG
✆ 9849693499

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, super-markets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

Parawada Main Road 1700 Sft. each Floor under Construction for Long Lease. Suitable for Banks/ Showrooms etc. 9849261662.

350 Sft Dr. Chamber, Vizag Doctors, Pravallika residency, Nr. Collector Office Bus Stop Visakhapatnam. Ph: 8885021501, 9502093791.

1800 Sft Ground floor perfect for Play School or Offices Prime location. Nr. S.F.S. School, Midhilapuri VUDA Colony, Madhurawada. Ph : 8886182266.

1200 Sft. Ground Floor & 1350 Sft. Ground Floor & 1500 Sft. 1st & 2nd Floors Office purpose & 7500 Sft. Ground Floor at Autonagar 'B' Block. Suitable for Godown, Manufacturing all Industry purpose for Lease/ Rent. Contact: 9704012866, 7760232232.

For Rent/ Long Lease Industrial Building in Autonagar East Facing on 100 Ft. Road G+1 Industrial Building. Suitable for Workshops, Godowns or Manufacturing Units. Contact: 8328562666.

1Acre Land for rent, any Small/ Large Industries, any Companies, bore available, 3 Sheds, 3 Phase current @ Pinagadi, 5KM from Vepagunta. ✆ 9398080750.

2.5 Acres Land for Lease/ Rent at Pulaparthi Highway Anakapalli Dist. Contact Sundari 9866865498.

LEASE / RENT
(1) Well equipped Multi Speciality Hospital 27,000 Sft. in prime area in CBM Compound (Five Floors), Vizag
(2) 4,500 Sft., 2nd Floor for Hospital established (IVF) Lata Hospital, Old Gajuwaka.
(3) Green City Villa - 106 Fully furnished, 6 Bed Rooms at Autonagar. Suitable for Guest House / Residential.
MARKETING SUPERVISOR REQUIRED
✆ 9440200224

WANTED

GENERAL

Wanted Site for Development with City Limits upto 1000 Sq.Yds. also undertake constructions in your own site as per you plan Raghavendra Builders. ✆ 9848119567, 9037899999.

Wanted Immediately Site/ Building for Corporate College, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or RTC Complex area. Ph: 9395111133.

WANTED SITE
Urgent Requirement for long lease Minimum 500 Sq. Yds to. (70×70 feet) with in GVMC City limits preferred areas :
1. Appugarh MVP to IT Sez 2. Paradesipalm to Gajuwaka.
3. Seethammadhara to Madhavadhara.
✆ 92901 05555

విశాఖపట్నం సిటీ పరిధిలో 100 చు॥గ॥ లేక 60 చు॥గ॥లు స్థలము కావలెను. సంప్రదించండిః 7075093400, 9182069643.

పెందుర్తి- పరిసర ప్రాంతాలలో జనచైతన్య- సాయివిజయ, సాయిప్రియ, GPR మొదలగు లేఅవుట్‌లలో వుడా/ పంచాయతీ స్థలములు అమ్మదలచినవారు సంప్రదించండిః 8247871797.

PROPERTY FOR SALE

GENERAL

5 Cents House Site For Sale with Clear Title in Narsipatnam. ✆ 8328354553

East Facing 2 adjacent 16 x 50ft & 64x50ft with shops Akkayyapalem Main Road 2Rd Corner Single / Combined Immediate Reg. direct buyers only. ✆ 9849801281

LEASE/ SALE

GENERAL

SALE/ LONG LEASE
382 Sq.yds with three floors Building, East facing - 7000 sft, Beach View, Sagara Durga Hospital Back Side.
Contact : 9493955455 8985403479

LAND REQUIRED

GENERAL

LAND REQUIRED
Site Up to 330 Sq.Yds For Out Right Purchase Or For Development Yendada/ Madhurawada/ Sai Priya Layout/ PM Palem Or Mithilapuri Layout.
✆ 9090363659 9803630363

TO LET

BEACH ROAD

Flat for Rent in Kirlampudi Layout 3 BHK 1650 Sft 5th Floor with Beach View @ Sneha Towers. ✆ 9866413333.

A 3BHK Flat in Beach Road, Vizag is available for Rent @Rs 30,000/P.M. for Bank / Company Executive's Residence Call: - 94402 24034 / 96422 10077 / 98484 98096

3BHK Furnished /Unfurnished Flat Available near RK Beach for Rent. Contact: 9848640500.

JAGADAMBA

1600 Sft. Commercial Space for Rent @ Dabagardens, Opp. Pioneer Shoes. Contact ✆ 7710846999.

KOMMADI

3 BHK for Rent North facing, 1450 Sft., Car Parking, Semi Furnished @Vasant Vihar, Kommadi, Gayatri Engg, College Road. ✆ 9701347893.

MADHURAWADA

Indp Building 3 floors 7500 Sft Total (or) Floor wise semifurnished for Hostels, Govt Office/ Multy @ PM Palem Cricket Stadm. ✆ 9989992051.

RUSHIKONDA

3200 Sft 3 BHK Flat for Rent @ Rushikonda Beach Road with 2 Car Parking, 3rd Floor, Sudhir Nivas, Maruthi Nagar. Ph: 8291989919.

4 BHK Independent House for Rent Near VUDA Row Villas @ Pedda Rushikonda. For Families Only. Ph: 9441032890

GENERAL

3BHK Flat with Full Furniture in LB Colony for Company Guest House/Residence. Cont: 8500615905

FOR RENT
2 BHK, 3 BHK, 4 BHK FLATS Fully Furnished with TV, Fridge, Washing Machine, AC and Modular Kitchen with all amenities for RENT for Guest House, Office, Companies etc.,
One km from Railway Station, Vizag.
9885026216 6302043534

Newly Painted Flat Eswar Gudipaty Resi, Ready to Occupy, Vizag Beach Road, Nr. Girijan Corporation Arabica Coffee Shop, Approx 1850 Sft, Sea View 2 Car Parks. ✆ 7702423699.

2BHK Fourth Floor with Car Park Eswar Gudipaty Residency Ready to Occupy Vizag Beach Rd, Nr. Girijan Corporation Arabica Coffee. ✆ 7702423699

For Rental 5B 601 3 BHK Semi Furnished Flat per floor with 1690 sft northeast facing at Madhurawada, Visakhy Sankalp west winds gated community ready for occupancy. ✆ 96529 31313.

COMMERCIAL

AKKAYYAPALEM

To-Let 1st Floor- Office 700 Sft at Akkayyapalem Opp Gowri Kalyan Mandapam, 80 Feet Road. ✆ 8008538129.

2 Floors, 5000 Sft, Suitable for Corporate Off., Banks, Departmental Stores Opp. Sub-Reg. Office, Akkayyapalem. Cont: 9676363999.

AUTONAGAR

Commercial Space 17000 sft East face, Separate Water, Current, with a Separate Transformer, VDF Flooring, 3 Shutters Bays for Loading/Unloading, 7000 sft Parking @ Gajuwaka, Autonagar vizag. ✆ 9100480158

BHEEMILI

10 DBBR flats suitable for group housing / coaching center hostel etc., at Bhimili Anandavanam road point. Cont: 9493026234, 9515725367.

MADHURAWADA

Commercial Space - Rent G/F: 2800 Sft, 2/F 3000 Sft for any commercial usage, Nr. Carshed, Opp. Jaatara, NH-16, Madhurawada Jn. Ct: 9908483664, 9393923672.

1740 Sft commercial space for rent at 3rd floor, MJR Residency, HIG-34, HB Colony, PM Palem Main Road, Vsp. Ph:9177401993.

PENDURTHI

6000 Sft Comm Space Suitable for ware house & all commercial shouwrooms @ Opp. Laxmikanth Theatre, Pendurthy. ✆ 9346599693.

Continued on Page No 10

PRIME LAND FOR SALE @ VISAKHAPATNAM
8 ACRES LAND FOR SALE @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
Contact : 96662 94443
E-mail : csvppl@gmail.com

మార్గదర్శకాల అమలుకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పంచాయతీ అభివృద్ధి సూచిక (పీఏఐ) అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని జడ్పీ సీఈఓ నారాయణమూర్తి కోరారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో 'పీఏఐ'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పీఏఐలో పొందుపరిచిన 22 సూచికలు అమలు చేయాలన్నారు. డీఈఓ ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ... పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది జాతీయ స్థాయి అవార్డులు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, డీపీఓ ఎంవీ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీపతి, డ్వామా పీడీ పూర్ణిమాదేవి, ఉద్యానవన అధికారిణి బి.శ్యామల, ఎంపీడీఓలు, ఆయా మండలాల డిజిటల్ సహాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోట్లు పర్యవేక్షణపై శ్రద్ధ

ట్రాన్స్‌పాండర్ పరికరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సముద్ర జలాల్లో వేట సాగించే బోట్లకు ఉపగ్రహ ట్రాన్స్‌పాండర్ పరికరాలను 'ఆన్'లో ఉంచాలని జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. చేపలరేవులోని 634 బోట్లకు 100 శాతం రాయితీతో ట్రాన్స్‌పాండర్లను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ఇవి ఇస్రో కమ్యూనికేషన్ సిస్టమ్‌ను, నావిమిత్ర యాప్ ద్వారా బోట్ల వివరాలు తెలుసుకునే వీలుంటుందన్నారు. వీటి ద్వారా సముద్ర జలాల్లో ఉండే ఫిషింగ్ బోట్ల స్థితిగతులు తెలుసుకోవచ్చన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బోట్లకు అమర్చిన పరికరాలను ఆన్ చేసే ఉంచాలన్నారు.

మత్తు మందులు విక్రయిస్తున్న దుకాణంపై దాడి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నంలోని ఓ ప్రైవేట్ మెడికల్ షాప్‌లో మత్తు కలిగించే మందులను వైద్యుల సిఫార్సు లేకుండా విక్రయిస్తుండగా... శనివారం నగర టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి దుకాణంపై దాడిచేశారు. డెకాయ్ ఆపరేషన్ ద్వారా ఆ విషయాన్ని నిర్ధారించుకున్న అధికారులు మెడికల్ షాప్‌లో ఉన్న మందులు సీజ్ చేశారు. దుకాణదారుని లైసెన్స్ సస్పెండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుకాణంలో మందులు తనిఖీ చేస్తున్న అధికారులు

మీ ఇంట్లో కుక్క ఉందా..?

టీకా వేయించి, లైసెన్స్ తీసుకోండి..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గత ఏడాది భీమిలిలో పెంపుడు కుక్క కరిచి తండ్రి, కుమారుడు మృతి చెందారు. అదే కుక్క మరో నాలుగు కుక్కల్ని కరవడంతో రేబిస్ వ్యాధితో అవి మరణించాయి. ఈ ఏడాది మల్కాపురంలో పెంపుడు కుక్క కాటుకు ఓ మహిళ ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా... చాలా మంది యజమానులు పెంపుడు కుక్కల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటున్నారు. టీకాలు వేయించడంలో, లైసెన్స్ తీసుకోవడంలో శ్రద్ధ చూపడం లేదు.

రూ.200లకే లైసెన్స్: నగరంలో పెంపుడు కుక్కల సంఖ్య పెరుగుతోంది. మున్సిపల్ చట్టం ప్రకారం వాటికి కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాలి. కుక్క ఫొటో, వ్యాక్సినేషన్ పత్రం, యజమాని ఆధార్‌కార్డు సమర్పించి రూ.200 చెల్లిస్తే జీవీఎంసీ పశువైద్య విభాగాధికారులు లైసెన్స్ మంజూరు చేస్తారు. అయితే జీవీఎంసీ అధికారులు తనిఖీలు లేకపోవడంతో నగరంలో 90 శాతం కుక్కలకు ఎలాంటి లైసెన్సులు ఉండటం లేదు.

రేబిస్ సోకితే కష్టమే..! నగరంలో 90 శాతం పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకా వేయించడం లేదు. అవగాహన ఉన్న పది శాతం మంది మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లి వ్యాక్సిన్ వేయిస్తున్నారు. జూనోసిస్ డే సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏటా ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి టీకాలు వేస్తున్నా... చాలా మంది తమ కుక్కల్ని తీసుకెళ్లడం లేదు.

నేడు ప్రపంచ జూనోసిస్ డే

★ కుక్క పుట్టిన తొలి 45 రోజులకు, ఆ తర్వాత 21 రోజులకు బూస్టర్ డోసు వేయించాలి. అక్కడ నుంచి ఏటా టీకా వేయించాలి. క్రమం తప్పకుండా టీకా వేయిస్తే... ఆయా కుక్కల నుంచి మనుషులకు రేబిస్ వైరస్ వ్యాప్తి చెందదు.

★ రేబిస్ వ్యాధితో బాధపడే కుక్కలు విచిత్రంగా ప్రవర్తిస్తాయి. ఎక్కువగా కాటు వేసేందుకు ప్రయత్నిస్తుంటాయి. అలాంటి కుక్క మనుషుల్ని కరిస్తే వెంటనే టీకా వేసుకోవాలి. లేకపోతే రేబిస్ సోకుతుంది. ఆ తర్వాత ఎన్ని మందులు వాడినా నామమాత్ర ప్రయోజనమే.

★ చాలామంది యజమానులు తమ ఇళ్లలోని కుక్కల్ని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి మల, మూత్ర విసర్జన చేయిస్తుంటారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మల, మూత్ర విసర్జనకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి ఉంటుంది.

★ ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి... పెంపుడు కుక్కలకు టీకాలు, లైసెన్సు మంజూరుతో పాటు, బహిరంగ మల, మూత్ర విసర్జన చేయించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి...

వైద్య రంగంలో ఎనస్తీషియాకు ప్రాధాన్యం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ చిత్రంలో ఐఎస్‌ఏ ప్రతినిధులు

ఏఎంపాలెం, న్యూస్‌టుడే: శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు ఎంతో ఉపశమనం కలిగించడంలో మత్తు వైద్యులు ప్రధాన భూమిక పోషిస్తారని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అన్నారు. ఏఎంపాలెం వైజాగ్ కన్వెన్షన్‌లో రెండు రోజులు జరుగుతున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియా (ఐఎస్‌ఏ) దక్షిణ మండల రాష్ట్ర వార్షిక సదస్సును శనివారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా సదస్సు నిర్వాహక ఛైర్మన్ రాజశేఖర్ ముఖ్య అతిథితో పాటు ఐఎస్‌ఏ జాతీయ, వివిధ రాష్ట్రాలకు చెందిన కమిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. సీపీ మాట్లాడుతూ.. .. వైద్య రంగంలో ఎనస్తీషియా ఎంతో ప్రాముఖ్యత కల్గిన విభాగమన్నారు. ఆధునిక ప్రపంచంలో వైద్య విధానాల్లో వస్తున్న నూతన పోకడలు, సాంకేతిక అంశాలపై వైద్యులతో పాటు పీజీ విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌ఏ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బాలావెంకట్, బాబూవా మాట్లాడుతూ... ఆయా చికిత్సల సందర్భంలో రోగుల నొప్పి తెలియకుండా మత్తు ఇవ్వడంతో పాటు తిరిగి యథాస్థితికి తీసుకురావాలన్నారు. ఇందుకు సంబంధించిన అంశాలపై నిర్వహణ తెలుసుకోవడం వైద్యుల ప్రధాన కర్తవ్యమన్నారు. ఐఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు సూరిశెట్టి సత్యనారాయణ... వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. పలువురు వైద్యులు తాము రూపొందించిన పత్రాలను నిపుణులకు వేదిక ద్వారా సమర్పించారు. యువ వైద్యులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం సీపీని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఏపీ, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారు 1,300 మంది మత్తు సంబంధిత ప్రముఖ వైద్యులు, నిపుణులు, పీజీ విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద వెంటిలేటర్స్, మత్తు యంత్రాల సామగ్రి విక్రయాలు, కొత్త యంత్రాల పనితీరును వైద్యులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐఎస్‌ఏ జాతీయ మాజీ అధ్యక్షులు ఠాగూర్, చక్రరావు, కామేశ్వరరావు, కుచేల్‌బాబు, భీమేశ్వరరావు, ఏపీ మాజీ అధ్యక్షులు మోహన్‌భాస్కర్, వేణుగోపాల్, బి.వి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో ఆర్థిక స్వచ్ఛత

కార్పొరేషన్, న్యూస్‌టుడే: వస్తు సేవల పన్ను(జీఎస్టీ) విధానంతో దేశంలో ఆర్థిక స్వచ్ఛత ప్రారంభమైందని సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ టి.విశ్వేశ్వరరావు అన్నారు. జాతీయ జీఎస్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ద్వారకానగర్ గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో కామర్స్ విభాగం, అకౌంటింగ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. జీఎస్టీ సీనియర్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ డాక్టర్ కేవీ మోహన్‌రావు మాట్లాడుతూ... విదేశీ మార్కెట్లలోనూ జీఎస్టీ ప్రాధాన్యం పెరిగిందన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. అకౌంటింగ్ మైండ్స్ సంస్థ సంచాలకులు సూర్యప్రకాష్, కళాశాల సంచాలకులు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ పూర్ణమార్కెట్, టౌన్‌కొత్త రోడ్డు, డాబాగార్డెన్స్, ఆర్టీసీ కాంప్లెక్స్, గురుద్వారా, మద్దిలపాలెం వరకు కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి జగన్ మాట్లాడుతూ... కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

క్రీడా రంగానికి కోదండరామయ్య సేవలు నిరుపమానం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్రీడా రంగానికి ప్రముఖ వాలీబాల్ కోచ్ శ్రీరామనేని కోదండరామయ్య అందించిన సేవలు నిరుపమానమని పలువురు వక్తలు కొనియాడారు. కోదండరామయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు శ్రీరామనేని శ్రీధర్, కుటుంబ సభ్యులు రూ.2.50 కోట్లతో నిర్మించిన ఆడిటోరియాన్ని శనివారం అధికారికంగా ఏయూకు అప్పగించారు. దీనికి సంబంధించిన పత్రాలను వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావుకు అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను వీసీ సన్మానించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ కోదండరామయ్య ఔదార్యం, సహాయం చేసే గుణం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య ఎ.నరసింహారావు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య షారోన్ రాజు, కోదండరామయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో పత్రాలను చూపుతున్న రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, శ్రీరామనేని శ్రీధర్

నౌకాదళ భద్రతపై వార్షిక సమీక్ష

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన భద్రత అంశాలపై రెండురోజుల పాటు కొనసాగిన వార్షిక సమీక్ష ముగిసిందని నేవీ వర్గాలు శనివారం తెలిపాయి. దక్షిణ నౌకాదళ కమాండ్ కొచ్చిలో జరిగిన సమీక్షలో దేశంలోని అన్ని నేవీ కమాండ్లతోపాటు అండమాన్ అండ్ నికోబార్ కమాండ్‌కు చెందిన ముఖ్యఅధికారులు భాగస్వామ్యం అయినట్టు పేర్కొన్నాయి. వార్షిక సమీక్షలో భద్రత విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించారు. దక్షిణ నేవీ కమాండ్ వైస్ అడ్మిరల్ వి.శ్రీనివాస్, జాతీయ భద్రత సంస్థ కమిటీ ఛైర్మన్ వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో పాల్గొన్న నేవీ కమాండ్ ముఖ్య అధికారులు

EENADU Classifieds

TO LET

COMMERCIAL

SEETHAMMADHARA

Commercial Space 2 Floors Each 2000 Sft. for Rent/ Lease. Seethammadhara NRI Road, Opp. HDFC Bank for Office. Bank MNC. Ready to occupy. 9014171258, 9246622197.

Office Space to Rent 2500 Sft at Gurudwara, Near Highway. Contact: 9502142808, 6300889585.

YENDADA

ప్రీమియం ఆఫీస్/ షాప్ స్పేస్ అద్దెకు కలదు. ఎండాడ మెయిన్‌రోడ్, KP ICON, 2. 125 వదరపు అడుగులు. మొదటి అంతస్తు, కార్నర్ యూనిట్ (రెండు రోడ్లకు ఫేసింగ్), 2 ప్రైవేట్ టాయిలెట్లు, 2 డెడికేటెడ్ కార్ పార్కింగ్‌లు, అత్యద్భుత విజిబిలిటీ & ఫుట్‌పాల్ ఉన్న ప్రదేశం, ఆఫీసులు, షోరూమ్స్, రిటైల్‌కి పర్ఫెక్ట్ స్పేస్. సంప్రదించండి. ✆ 9592512432/ 9849115856.

GENERAL

TO-LET
For Commercial space Office/ Clinics Purpose
New 3BHK Semi Furnished
Flat no. 401, M.V.V. Neeladri Building, Nr. Laya Medical Center, Z.P. Road, Nr. Collector Office Junction.
Ph: 9985293023

FOR RENT

Address: Near: Vizag Collector Office, Official Colony, 3rd Line, 1st Building Stilt + 4 Floors, 2100 Sft EACH FLOOR
Suitable for: Commercial, Medical, Hospitals, Labs Surgical & Hotels
Contact: 97050 75802

WANTED

GENERAL

Require commercial property on lease with 15 to 50 rooms in Vizag for lodge business. call: 7064140007

SECOND SALE

Sell & Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty & Co., Nehru Bazar, Dwk. ✆ 0891-2798616, 2563759.

ICE Cream Frizer 2no's Milk Cooler 1no is one year old good cond Voltas Company is for sale. ✆ 9989992051.

వైజాగ్ సీతమ్మపేట దగ్గర బట్టలు షాప్‌కి సంబంధించిన ఉడ్ కబోర్డ్స్, క్యాష్ కౌంటర్స్, టేబుల్స్, పర్నిచర్ కబోర్డ్ అమ్మకానికి కలవు. ✆ 9441886570, 8919483306

హాస్టల్ బెడ్స్ Iron Cots (Double) 6x3 40 Nos. Wooden Cots 6x4(D) -20 Nos. ✆ 8639087452 /9392477156.

JOBS

Wanted Marketing Manager, 5 Year Experience in MS (ERW), Iron Coil Pipes, Best Pay & High Incentives Cont : 9666341234.

A Fast Growing Org. Reqd M/F (1) Chief Manager. (2) Office Incharge. Qlf: Retd/ Would be Retd /VRS in Any Dept. Package: 80,000 - 1,30,000. Note: Above Position & Package Decides in Interview On: 6, 7 July. ✆ 8790210099 / 9182552584.

Golden Opportunity for Retd. Employees, Teachers, House wifes, Students in Real Estate Marketing. Monthly Income 50K-2 Lakhs ✆ 9346770350

Wanted Sr. Accountant with proven expertise & strong financial acumen for reputed Shipping & real estate company, Vizag. Mail: raamanavv@gmail.com/ 9959535016.

ASTRIUM SOLAR SOLUTIONS
(Solar panel installation company)
Seethammadhara, Vizag
Braches: Ongole, Tirupati,
URGENT REQUIREMENT
SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives
TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives
WhatsApp / Contact on 9381403737, 8019923737

Required 4 to 6 Yrs. Experience Civil Construction Project Manager. Billing Engineers & Site Engineers. Location: Parawada & Atchuthapuram. inarprojects@gmail.com

Teak Farm Supervisor for 100 Acres Land in Narsipatnam. Hindi speaking essential. Best salary & Perks. Contact: 8099999007.

Warden's (M/F) Qual: Any Degree & PET (M/F), Qual: B.P.Ed. (OR) D.P.Ed. Contact: 8008083353, 7799772299, 8331865609, Email: balajee.edu@gmail.com

Wanted Godown Boy and Accountant with Tally, Minimum Experience @ Dabagardens, Vizag. Ph: 9885721646

Ora Motors Pvt. Ltd., Requires for its 2&3 Wheelers Showroom, Sales Executives, Team Leaders in VSP-City, Gajuwaka, Pendurthi, Madhurawada. Contact: 9281043702.

Wanted Lady Teachers Subj: Computers, Social, Maths, Science Contact: M.S.M (E.M) School. Ph: 6305617721, 9391588015

Wanted Telecallers & Marketing Managers for Corporate Ltd. Company. Eligibility 26 Years & above. Priority will given to the people who worked on any respected Govt./ Private/ Central/ Retd. Insurance & I.T. Sector. Con: K.Uma Maheswari. Phone: 7680083117.

Wanted Interior Executives Qlf: Marketing with exp. interior & products services Yendada Vizag. ✆ 9848888810.

Wanted Civil Diploma holder having exposure to CAD and total station survey works. Krishi Engineers. Sarma: 9848139088.

Wanted Field Executives, Managers & Supervisors to Work in a Reputed Pickles Company. No Age limit (M/F), Ushodaya Jn., MVP. ✆ 9032781155.

Wanted Female Sales Executive for a Auto Mobile Show Room at Muralinagar NH5, Nr. D-Mart, Sal : 10K to 15K ✆ 9866234562.

Walk-in- Recruitment in an Estd. Org, (Visakhapatnam) Positions: *Chief Managers. Qlf.: M/F, Retd. in any Dept./ Sector. Yearly Package: 12 Lakhs. *P.R.O.'s: M/F any Degree (Age above 30) Yearly Package: 9 Lakhs. *Front Office Executive: Only Females. (Age above 30) Salary: 50,000/- P.M. One Year Exp. in any Business/ Dept. Interview Date: 6-7-2025. 6281152517, 8074402058.

Wanted Fresh/ Experienced Sales Engineers (B.Sc./ B.Tech./ Diploma) for Marketing Industrial Boilers, Water Treatment Plants & Chemicals of Thermax Make. E-mail Id: am.vizag@gmail.com Ph.: 7093457605.

Wanted Front Office Receptionist. Good Communication & Good Hand Writing. Experienced/ Freshers. Salary upto 10,000/- Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

We're from Arshiya Travels for Telecalling & Data entry. We need a Receptionist who has a Minimum Experience in MS-Office Tools can handle Computer very well. Ph.: 9985065062.

Looking for a Site Engineer with minimum 10 Years of Civil experience for Executing Commercial Project. Contact: 7337036333.

Wanted Lecturer in Computer Science (Full / Part Time) 2)Lecturer in English (Full / Part Time) 3) Computer Operator (Exp.) Sree Kasyap Jr & Degree College, Day & Night Hospital Road Ramatalkies ✆ 7799855111.

Work @ Bech Road. Computer Operator (F) - Part Time ; Building Maintenance Supervisor. Send Bio Data to: afaiss@hotmail.com.

Wanted Sales Executives (3yrs Exp.) for Newly Opened in Vizag Attractive Salary & Growth Opportunities Offered Cont: Mr. Suresh ✆ 8074233155.

Sales Executive for Centrifugal Pumps / Valves industrial products with 2 to 3 yrs experience required for office located in Autonagar, Gajuwaka. Experience of commercial building sales is also ok. Apply to suresh@nuwayengg.com or whatsapp resume to ✆ 9948255665.

M/F with good communication skills, tuition teachers also can apply, work from home available with good package. ✆ 9966000915.

Wanted M/F Technicians & System Operators. Computer Knowledge & Two Wheeler must. Contact : Santhoshi ✆ 8500633373.

Reputed Diagnostics Lab Wanted Medical Marketing Representatives & Video Editors (After Effects Expert) ✆ 9063943550.

Wanted Managers, Telecallers, Accountants, Mechanics, Helpers to work in Royal Enfield, Anakapalli Store. 99897 63606, 90005 33778.

WANTED PA
For Political office with Good letter drafting and Computer knowledge
P JAGADISH
Seethammadhara, Vizag
✆ 8639268687

WANTED IMMEDIATELY
1) CIVIL ENGINEERS - 21
2) MECHANICAL ENGINEERS - 18
3) ELECTRICAL ENGINEERS - 15
Eligibility: Diploma/B.E./B.tech/B.Sc.
Address : SGIT, Dwarakanagar, Visakhapatnam-16
Send your Resumes to ssbihshr@gmail.com

SIP (P) Ltd. లో నూతన ప్రాజెక్టుల నందు పనిచేయుటకు *Sr. మేనేజర్స్ (M/F)-5, *చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్ (M/F)-10, *డిజిటల్ మార్కెటింగ్ స్టాఫ్ (F)-2. అర్హతః 30 సం॥లుపైన, స్టేట్, సెంట్రల్ & ప్రైవేట్ (Retd./ VRS) బ్యాంక్, ఇన్స్యూరెన్స్, ఎడ్యుకేషన్ & IT సెక్టార్స్ నందు వర్క్ చేసినవార్కి ప్రాధాన్యత. జీతభత్యాలు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. సంప్రదించండి. 9293740408.

వైజాగ్‌లో ప్రముఖ సంస్థ కొరకు మేనేజర్స్ (M/F) కావలెను. రిటైర్డ్ /VRS /గృహిణులకు ప్రాధాన్యత. ఆదాయము 1 లక్ష వరకు. సంప్ర: 9441336199.

ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం. శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 7842125628.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

ప్రముఖ పేరు పొందిన కంపెనీలో పనిచేయుటకు Rtd, Housewives, Telecallers. M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్రదించండి : Lakshmi - 7330799416.

ఎలిఫెంట్ రెస్టారెంట్‌లో హకీంపేట హైదరాబాద్ క్యాషియర్లు టిఫిన్ చైనీస్ తందూరి పికిల్ మాస్టార్లు హౌస్‌కీపింగ్ స్త్రీలు పురుషులు ఫ్రీ॥ భోజనం వసతి. 8885906444.

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో సెంట్రల్ & స్టేట్ వివిధ సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు జూనియర్ & రికార్డ్ అసిస్టెంట్స్, DEO's, బుకింగ్ & కమర్షియల్ క్లర్క్స్, గేట్ మెన్, ట్రాక్ మెన్, అటెండర్స్, అనౌన్సర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. Q : 10th, Inter, ITI ఆల్ ట్రేడ్స్, డిప్లొమా, B.Tech ఆల్, ఎనీ డిగ్రీ, PG, MBA, MCA - M/F జీ : 18K to 46K Age : 18 to 42 ✆ 9030022830.

ప్రముఖ కాఫీ షాపులో పనిచేయుటకు Staff (స్త్రీ /పు) కావలెను. సంప్ర : సంపత్ వినాయక టెంపుల్ ఎదురుగా. విశాఖపట్నం. ✆ 80748 77663, 79937 12165.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

WANTED
Urgently Hiring - Quality Controller (BAMS Qualified Doctor Only) for our Ayurvedic manufacturing unit having two years experience in the same field.
And also want
★ Super Stockist
★ Distributors and
★ Marketing Executives
all over Andhra Pradesh and Telangana in fast growing Ayurvedic company and more income.
Contact
Ayuna Health of Science
Head Office: Hyderabad
www.ayunaorganic.com
✉ ayuna@bisampharma.com
✆ 8341559434.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రియల్ ఎస్టేట్‌లో 26 సం॥ అనుభవం గల భూమాత గ్రూపులో డిప్యూటీ డైరెక్టర్స్ -2, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ -2, ప్రాపర్టీ అడ్వైజర్స్ -5, VZM, వైజాగ్ బ్రాంచిల్లో కావలెను. LIC, చిట్స్, రిటైర్డ్ పర్సన్స్ - M/F. సం॥ 9912411477.

ప్రముఖ ఎలక్ట్రికల్/ హోమ్ అప్లయన్స్ షాపులో పనిచేయుటకు టెక్నీషియన్స్, మెకానిక్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9247267699.

ద్విచక్ర వాహన ఫైనాన్స్ సంస్థనందు అనకాపల్లి పరిసర ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. మంచి జీతం. ఇన్సెంటివ్. Cell: 91337 31415, 83090 14336.

OT టెక్నీషియన్, ICU స్టాఫ్, Anaesthesia Technician, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్టులు కావలెను. గురు న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తుని. Cell: 90103 25556.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 20K. ✆ 99120 11499, 99120 11899.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమిషన్ based Agents కావలెను. ✆ 8977731868.

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను (Age: 40 yrs.) & వైజాగ్ సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను & ఆఫీస్ స్టాఫ్ (Male) Age: 35, (కంప్యూటర్ నాలెడ్జి) పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ TA ఇవ్వబడును. రాఘవ ఆటో ఫైనాన్షియర్స్, దొండపర్తి, వైజాగ్. ✆ 7680880513, 9100902198.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ త్వరలో విశాఖ సిటీ సెంటర్ మద్దిలపాలెంలో ప్రారంభించబోతున్న కార్పొరేట్ ఆఫీసులో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ సిబ్బంది కావలెను. టీమ్స్ వున్న సీనియర్స్ & రిటైర్డ్ ఎంప్లాయీస్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 9032002299.

డ్రైవర్ కావలెను. 3-5 సంవత్సరాల అనుభవం. స్థానిక నివాసితులకు ప్రాధాన్యత. ప్రాంతం: చేపలుప్పాడ. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించగలరు. ✆ 8977910199.

బ్యూటీ సెలూన్‌నందు పనిచేయుటకు 30 సం॥లలోపుగల మహిళలు కావలెను. అనుభవం అవసరం లేదు. వసతి సౌకర్యం కలదు. జీతం: 16,500 + PF, ESI. ✆ 9347168811.

TVS షోరూమ్ అనకాపల్లి నందు పనిచేయుటకు ఆటోమొబైల్ రంగంలో అనుభవంగల మేనేజర్స్, అకౌంటెంట్ కావలెను 20000/- + Inct. ఇవ్వబడును. ✆ 8341546429.

MVPలోగల ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెజ్ & నాన్‌వెజ్ మాస్టార్ (Veg & Non Veg) & Waiters (వెయిటర్స్) కావలెను. సెల్: 6301169467, 8247721345.

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

Wanted Fire Fighting Pipe Line Welders & Supervisors, free Food & Accommodation. Cont: Ch.Naresh, 98484 51381, 77023 03875.

AP రియల్ ఎస్టేట్‌లో 26 సం॥లు అనుభవం కల్గిన భూమాత గ్రూపులో పనిచేయుటకు ఫుల్/ పార్ట్ టైమ్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. జీతం+ ఇన్సెంటివ్. ఫోన్. 7032871499.

సిరిపురంలో బెలూన్ షాపులో సేల్స్ చూసుకొనుటకు అమ్మాయి కావలెను. జీతం: 8,000/- నుండి 15,000/- వరకు. వసతి సదుపాయం కలదు. 9490925599, 9154708090.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీలో పనిచేయుటకు B.Tech./ Dip Civil Dip./ ITI ఎలక్ట్రికల్ 6 Months to 2 Yrs. అనుభవం గల Male క్యాండిడేట్స్ కావలెను. ✆ 8143119966.

LIC ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్ & బెనిఫిట్స్ పొందండి. అర్హతః 10th/ ఆపైన, స్త్రీ/ పు. ఫుల్/ పార్ట్‌టైమ్ సంప్ర॥. ✆ 9491478414.

సుజాతనగర్ అగనంపూడిలో రెడీగా ఉన్న అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్‌ను సేల్ చేయుటకు అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలి కాలర్ (F) కావలెను. ఫోన్ : 7780459699

Male Excutives కావలెను ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ వైజాగ్‌లో ఫీల్డ్ వర్క్/ ఆఫీస్ వర్క్ చేయటకు జీతం: 10,000. సంప్ర: 9849189764.

★దత్తసాయిపీఠం పిఠాపురం ★ ★ ఏజ్ 35 టు 50 సం॥లు మధ్య హిందూక్యాంపులో ఉండి, ప్రచారరథంతో పాటు సర్వదేవతా యంత్రములు ఆర్డర్స్ బుకింగ్ చేయగల టాలెంటెడ్ మార్కెటింగ్ మెంబర్స్, ఫిక్సిడ్ సాలరీ 20,000/- ప్రీరూం, భోజనం, వాహనం, డైలీ ఇన్సెంటివ్. ✆ 96185 29687.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ వంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

వాచ్‌మెన్ కావలెను: MVP ఉషోదయ జం. లాసన్స్ బే కాలనీ, విజేత సూపర్ మార్కెట్ వెనుక, గెడ్డ ప్రక్కన గల శ్రీనిలయం అపార్ట్‌మెంట్ కోసం. ✆ 8885516379

డ్రైవర్స్- హెవీ వెహికల్/ బ్యాడ్జ్ కలవారు మారికవలసలో కోళ్ల ఫారం నుండి కోళ్ళ వ్యానులో (407) రాత్రి సమయంలో నడిపే డ్రైవర్స్ కావలెను. ✆ 9440611329, 9951853379.

బ్యాంక్, డాక్‌యార్డ్, ఫార్మా కంపెనీ, APEPDCL, సబ్ స్టేషన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీకి Q : 10th to Degree, ITI, Diploma, B.Tech, MBA ఆల్ బ్రాంచెస్ స్టాఫ్ కావలెను. జీ : 15K to 50K ✆ 8179805919.

వైజాగ్ నేవల్ డాక్‌యార్డ్‌కి హెల్పర్స్, ఫిట్టర్స్, ఫైర్‌మెన్, ట్రాఫిక్ గైడ్స్ (ఔట్ సోర్సింగ్ జాబ్స్) డేటా ఎంట్రీ స్టాఫ్, సూపర్‌వైజర్స్, డిప్లొమా, B.Tech స్టాఫ్ కావలెను. జీ : 10K to 40K ✆ 8179530249.

ప్రముఖ వెహికల్ ఫైనాన్స్ కంపెనీలో పని చేయుటకు అనుభవజ్ఞులైన బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ క్రింది ప్రాంతాల్లో కావలెను. ఏరియాలు : చోడవరం, కొత్తవలస, పెందుర్తి, విజయనగరం. టెలీకాలర్ / కంప్యూటర్ ఆపరేటర్ లోకల్ బ్రాంచ్‌లో పని చేయుటకు కావలెను. & టాటా యోధ క్రూక్యాబిన్ నడుపుటకు డ్రైవర్లు కావలెను. సం॥ 8977631919.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

WANTED
PUBLIC RELATION OFFICER, NURSING FACULTY
Qualification: Any Degree pass/fail With 2 wheelar, Fresher's also eligible
BOLLINENI MEDSKILLS
VSP. ✆ 7995013422

MARKETING/ SALES

Wanted PRO's / marketing staff for a reputed residential school in visakhapatnam. Contact - 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

Wanted Qualified Teachers for (VIII-X English, Physics, Biology, Social, Telugu, Hindi) & (LKG-Grade 5, Hindi, Eng, EVS) Little Garden School, Town kotha Road. ✆ 9848697336, 8341142217.

Wanted Teacher for English and 1st to 5th Teachers, Sri Raghavendra School, Srinagar, Gajuwaka. Ph: 7095646444.

Wanted Part Time & Full Time Social Teachers. Bhavisya English Medium School, Opp. Reading Room, Nr. Town Kotha Road. 9000658421.

Wanted Full Time /Part Time English, GK Faculty for Competitive Exams, 4th Lane, Dwarakanagar, VSP. ✆ 9059131444.

Wanted Lecturers Physics Chemistry Computer Science, Civics, Economics, Commerce, English. ✆ 9849216362, 7386487509.

Required Teacher 4th - 7th, Science (Part / Full Time) Salary upto 16K. Mother EM School, Townkotha Road. ✆ 7396382603, 9063628999.

Wanted Exp. Lady Teachers for LKG, UKG & 6th - 9th English, Social & Computers. Cont : Success 'n' Success School, Rly. New Colony, Ph : 9492641179.

Wanted Teachers High School- Social, Physics. Primary- Maths. Salary: 20,000/- & 1stnd. Mother Teacher. Salary Negotiable. Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

Daffodils School, Madhavadhara (NAD) Wanted Teachers for Kindergarten, primary English, Higher Hindi, Maths. ✆ 9553300078, 8096262345.

Wanted Experienced Hindi and Maths Teachers for Primary and Higher Classes. Arilova, @ 8639293542, 7075190927.

SIP abacus©
success assured
FOR AGES 6 TO 12
REQUIRES
PART TIME TEACHERS
1. Should have passionate for teaching.
2. With good communications skills
3. Ready to work on weekends.
4. Minimum Degree qualification.
MVP Colony, VIZAG
79976 42982
90142 82305

REQUIRED FACULTY
B.Tech./ M.Tech. in Mechanical- EEE, CS, ECE & Civil
Yalamarty
COLLEGE OF POLYTECHNIC
TARLUWADA, Visakha-52
Contact
9849116444
8498053326

WANTED
HINDI TEACHER
FOR 5th AND 6th CLASS
MARVEL SCHOOL
B.C. ROAD, NEW GAJUWAKA
✆ 9666555599

ACCOUNTING

Learn Accountant Job works (GST, TDS, TCS, ESI, EPF, ITR, Tally Prime, Accounts Finalisation, MsExcel) Institute For Accountants. ✆ 9292959527

WANTED
ACCOUNTANT & ACCOUNTS ASSISTANT
For Construction Firm at HB Colony, Visakhapatnam
Whatsapp Resume to
HK CHOUDARY
99496 91239

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to gvsvizag@gmail.com/ gvsactvizag@gmail.com

NAVSYS MARINE
URGENT HIRING
NAVSYS MARINE TECHNOLOGIES PVT LTD (HYD)
QC Manager
QC Inspector
Welding Supervisor
Fitter Supervisor
Welders
Fitters
PH - 8712037455
MAIL - hr@navsysmarine.com

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. జగదాంబ ఏరియాలో పనిచేయుటకు. జీతముః 14,000/- & ఇతర సదుపాయాలు కలవు. ✆ 8179552684, 9966682926.

Male సెక్యూరిటీ గార్డులు కావలెను: గాజువాక & వైజాగ్ సిటీలో పనిచేయుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 6301773955.

TOURS AND TRAVELS

K.S.N. శర్మ టూర్స్. రామేశ్వరం యాత్ర స్పెషల్. శ్రీశైలం, తిరుపతి, అరుణాచలం (గిరి) మొదలగు 23 ప్రదేశములు. ఈ నెల 13 వ తేది రాత్రి బయలుదేరును. Con.: K. సత్యనారాయణః 9440367464. P. సత్యనారాయణః 9948715355.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్: జురాసిక్ వరల్డ్- రీబర్త్
రాములమ్మ: మారాన్
డ్రాగన్, తాతా : కుబేర
సప్తగిరి : తమ్ముడు

కేకేలైన్‌లో ముమ్మర తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, ఇతర సీనియర్ అధికారులు కలిసి శనివారం కేకేలైన్‌లోని జరాతి, మల్లిగూడ, తైడా స్టేషన్ల పరిసరాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టాల నిర్వహణ, విభాగంలో సాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, భద్రతాపరమైన అంశాలపై చర్చించారు. అనంతరం విండో ట్రైలింగ్ తనిఖీలు నిర్వహించి, వంతెనలు, ఎల్‌సీ గేట్లు, మలుపులు, టన్నెల్స్, సిగ్నలింగ్ పాయింట్లను పరిశీలించారు.

సైనిక సేవలకు అభినందనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి, 2024లో కీర్తిచక్ర పురస్కారానికి ఎంపికైన మేజర్ రాంగోపాల్‌నాయుడును కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అభినందించారు. మధురవాడ ప్రాంతంలో నివాసం ఉంటున్న రాంగోపాల్‌నాయుడు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌తో రాంగోపాల్ నాయుడు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: సన్ కళాశాల (ఎండాడ) నుంచి సుభాష్‌నగర్ వెళ్లే దారిలో విద్యుత్తుదీపాలు వెలగడం లేదు. – రవిశంకర్, సుభాష్‌నగర్ ✓: విద్యుత్తుదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – గౌరీ, విద్యుత్ ఏఈ

?: సాగర్‌నగర్ సామాజిక భవనం పరిసరాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – స్థానికులు, సాగర్‌నగర్ ✓: వీధి శునకాల నివారణకు చర్యలు తీసుకుంటాం. – కోర్, ఆరోగ్య అధికారి

?: బాబా కాలనీ (పీఎంపాలెం)కు వెళ్లే దారి గతుకులమయంగా ఉంది. – పీఎంపాలెం వాసులు ✓: త్వరలో రోడ్డుకు మరమ్మతులు చేపడతాం. – కనకమహాలక్ష్మి, జేఈ

?: గొల్లల ఎండాడలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. – గొల్లల ఎండాడ వాసులు ✓: శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – కోర్, ఆరోగ్య అధికారి

?: ఊటీనగర్ (పీఎంపాలెం) పార్కు పరిసరాల్లో దుకాణాలు పెట్టి రోడ్డు ఆక్రమిస్తున్నారు. – పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జేఈ

స్పందనకు వందనం

చెట్ల కొమ్మల తొలగింపు

ఎండాడ, న్యూస్‌టుడే: బీచ్ రోడ్డు నుంచి వైఎస్సార్ లేఅవుట్ (ఎండాడ)కు వెళ్లే దారిలో చెట్ల కొమ్మలు నరికి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ అధికారి ఉమా తమ సిబ్బంది సహాయంతో జేసీబీతో చెట్ల కొమ్మలను తొలగించి శుభ్రత పనులు చేపట్టారు.

జంతువులను ప్రేమిద్దాం... జాగ్రత్తలు పాటిద్దాం

మధురవాడ, న్యూస్‌టుడే

చాలా మందికి పెంపుడు జంతువులంటే అమితమైన ఇష్టం. వాటికి చక్కని పేర్లు పెట్టి ఇంట్లో మనుషుల్లా పోషిస్తూ ఉంటారు. వయసు పెరిగాక ఆరోగ్య సమస్యలకు లోనవుతుంటాయి. క్యాన్సర్, కిడ్నీ, కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, డిమెన్షియా సంబంధిత వ్యాధులు వస్తుంటాయి. ఎంతగా మనసు ఆని ప్రేమించిన శారీరక, మానసిక స్థితి వల్ల కరవడానికి వెనుకాడవు. ఏ కుక్కలు అయినా కరిస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నేడు జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కథనం.

దాంతో ప్రమాదమే: రేబిస్ వ్యాధి ఉన్న కుక్క.. కాటు వేయడం వల్ల మనుషులకు, ఇతర జంతువులకు వ్యాధి సంక్రమిస్తుంది. నోటి ద్వారా వ్యాధి చెందుతుంది. కరిచిన ఏదో రోజు నుంచి కొన్ని నెలలలోపు ఎప్పుడైనా ఈ వ్యాధి లక్షణాలు బయటపడవచ్చు. జ్వరం, తల, గొంతు నొప్పులు, ఆహారం మింగలేకపోవడం, నీటిని చూసి భయపడటం, పిచ్చిగా ప్రవర్తించడం తదితర లక్షణాలు ఉంటాయి. తప్పనిసరిగా యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలి.

డంబ్ రేబిస్: ఇది సోకితే కుక్క శరీరంలోని నరాలు బలహీనమవుతాయి. ఉన్న చోటు నుంచి కదలలేని పరిస్థితి. ఆపై పక్షవాతంతో నాలుగు రోజుల వ్యవధిలో చనిపోతుంది.

ఫ్యూరియస్ రేబిస్: ఫ్యూరియస్ రేబిస్ సోకిన కుక్క మరణించడానికి పది రోజులు పట్టవచ్చు. ఈ సమయంలో అది కోపంతో దూకుడుతత్వం ప్రదర్శిస్తుంది. గొంతులో నరాలు సైతం పక్షవాతానికి గురై లాలాజలం మింగలేని పరిస్థితి ఏర్పడుతుంది.

పెంపుడు శునకాలతో గృహిణి

అప్రమత్తత అవసరం: పశువులు, పెంపుడు జంతువులను తాకిన అనంతరం చేతులను సబ్బుతో కడుక్కోవాలి. అవి సంచరించే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచాలి. వాటితో ఆడుకున్న వెంటనే చిన్నారులకు స్నానం చేయించాలి. తినే ముందు, తర్వాత చేతులను నోట్లో పెట్టుకోవద్దు.

అందుబాటులో టీకాలు: రేబిస్ టీకాలు చంద్రంపాలెం పశువైద్య కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా జూనోటిక్ వ్యాధుల సంబంధిత మందులు ఉంచారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి: ఇటీవల పెంపుడు జంతువులను పెంచుకోవడం బాగా పెరిగింది. వైద్య చికిత్సతో పాటు టీకాల కోసం నెలకు సుమారు 400 వరకు శునకాలను ఆసుపత్రికి తీసుకొస్తున్నారు. యజమానులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. క్రమం తప్పకుండా యాంటీ రేబిస్ టీకాలు వేయించాలి. – డాక్టర్ ఆర్.అనుపమ (చంద్రంపాలెం, పశువైద్యాధికారిణి)

లోక్‌అదాలత్‌లో 843 కేసుల పరిష్కారం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి కోర్టుల ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 843 కేసులు పరిష్కారమయ్యాయి. భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి డి.సౌజన్య, భీమిలి ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి పి.స్వాతి భవాని ఆధ్వర్యంలో వేర్వేరుగా అదాలత్ నిర్వహించారు. భీమునిపట్నం, ఆనందపురం, పోలీసుమల్లయ్యపాలెం, పద్మనాభం స్టేషన్లకు సంబంధించి ఈ కోర్టుల్లో ఉన్న కాంపౌండబుల్ కేసుల్లో ఇరువర్గాలు రాజీకి వచ్చిన 843 కేసులు పరిష్కారం కాగా రూ.1.85 కోట్లు వసూలైందని తెలిపారు. ఈ అదాలత్‌లో న్యాయవాదులు, పోలీసులు సహకరించడంతో విజయవంతమైంది. కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షుడు ఎస్.జగన్నాథరావు, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.వి.పార్వతీశం, పి.వాయునందన, వి.ఎస్.శంకరకుమార్, డి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

భీమిలి ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి పి.స్వాతిభవాని

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

మధురవాడ, న్యూస్‌టుడే: కార్మికులంతా ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు డి.అప్పలరాజు పిలుపునిచ్చారు. జీవీఎంసీ ఏడో వార్డు ద్రోణంరాజు కళ్యాణమండపం వద్ద ప్రజారోగ్య, క్లాప్ డ్రైవర్లు, లోడర్స్, ఇతర కార్మికులతో శనివారం సీఐటీయూ నాయకులు సమావేశమయ్యారు. ఉద్యోగ, కార్మిక, రైతు సంఘాలు సమ్మెకు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జోన్ కార్యదర్శి ఎస్.రామప్పడు, వార్డు అధ్యక్షులు బి.రాంబాబు, క్లాప్ డ్రైవర్ల సంఘం నాయకులు ఎం.రాజు, కె.సన్యాసి, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడలో కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: ఈనెల 9న జరగనున్న అఖిల భారత పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ భీమిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. చిట్టివలసలో ప్రారంభమైన ఈ ర్యాలీ తగరపువలస, జ్యూటుమిల్లు ప్రాంతం, చిప్పాడ దివీస్, మూలకుద్దు గళ్లేరు, భీమిలి ప్రాంతాల్లో కొనసాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రెడ్డి సూర్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవ్వ నర్సింగరావు, సంకురుభుక్త అప్పలనాయుడు, రాము, పల్లా పెంటరాజు, నాయుడు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చిట్టివలస కార్మికవాడలో ద్విచక్రవాహన ర్యాలీ

సమస్యల పరిష్కారానికి చర్యలు

పద్మనాభం, న్యూస్‌టుడే: సచివాలయాల స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల మండల అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కె.రాంబాబు అన్నారు. పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను మరలా సమావేశం నిర్వహించే వరకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వెంకటాపురం సర్పంచి విద్యుత్ సంబంధిత సమస్యను పలుమార్లు విన్నవించినా పరిష్కారం కాలేదన్నారు. ముందుగా వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, విద్యా, వెలుగు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, ఆర్అండ్‌బీ తదితర శాఖలను సమీక్షించారు. గంధవరం ఎస్సీ కాలనీలో రెండు ఇళ్లకు ఎర్త్ అవుతున్న విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని సర్పంచి మురళీరావు కోరారు. అధ్వానంగా ఉన్న రోడ్డును బాగు చేయాలని పలువురు సభ్యులు విన్నవించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చాలా చోట్ల కొబ్బరి మొక్కలు నాటేలా రక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల మండలం నుంచి బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్, ఉప ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో మీనాకుమారి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంబాబు

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: హెచ్చరిక బోర్డులను తొలగించి ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు యత్నిస్తున్నారని ఇద్దరు వ్యక్తులపై పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. బక్కన్నపాలెం సర్వే సంఖ్య 153/2లో ప్రభుత్వ స్థలం ఉంది. ఈ భూమికి చేరువగా ఉన్న ఓ నివాసంలో ఇద్దరు తండ్రీకొడుకులు నివాసముంటున్నారు. కొద్ది రోజులుగా ఇంటి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటి ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇటీవల రెవెన్యూ అధికారులు ఆయా భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును వీరు తొలగించారు. దీనిపై బక్కన్నపాలెం సచివాలయం రెవెన్యూ కార్యదర్శి జి.శ్రీను ఇచ్చిన ఫిర్యాదుతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.భాస్కర్ తెలిపారు.

మందుబాబులకు జరిమానా

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన 38 మందికి భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి పి.స్వాతి భవానీ జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు వెల్లడించారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారన్నారు.

టూరిజం స్పీడు బోట్లు పునరుద్ధరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ వద్ద సముద్రంలో విన్యసించే ఆరు పర్యాటక స్పీడు బోట్లును శనివారం ఏపీటీడీసీ అధికారులు పునరుద్ధరించారు. సాగరంలో కెరటాల ఉద్ధృతి, బలమైన ఈదురుగాలులు వీయడం వంటి ప్రతికూల పరిణామాల నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి వీటిని నిలిపివేశారు. ప్రస్తుతం అనుకూల వాతావరణం ఉండటంతో పునరుద్ధరించామని అధికారులు పేర్కొన్నారు.

డ్రోన్లతో దోమల నివారణకు చర్యలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జమ్మిచెరువు (జేసీ) పార్కులోని చెరువులో దోమల నివారణకు శనివారం డ్రోన్ ద్వారా మందును పిచికారీ చేశారు. వర్షపునీటితో నిండి ఉండే ఈ చెరువులో ఇటీవల దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక్కడికి వచ్చే సందర్శకులతో పాటు ఉదయం, సాయంత్రం నడక కోసం వచ్చే వ్యక్తులు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వచ్చిన విన్నపం మేరకు భీమిలి జోన్ మలేరియా నివారణ అధికారి ఎస్.సూరిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది డ్రోన్ సహాయంతో చెరువుకి నలువైపులా దోమల నివారణ మందును పిచికారీ చేశారు.

లడ్డూ కొనుగోలుకు పోటెత్తిన భక్తులు

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో (తితిదే) శనివారం లడ్డూ విక్రయాలకు భక్తులు పోటెత్తారు. ముందుగా ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీవారి పాదాల వద్ద పూజలు నిర్వహించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని పద్మావతి, గోదాదేవి, ఆంజనేయ స్వాములకు భక్తులు పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో పలుకే బంగారమాయెనే, అదివో అల్లదివో గానాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

లడ్డూ విక్రయ కేంద్రం వద్ద వరుసలో నిల్చొన్న భక్తులు

అప్పన్న ఆలయంలో చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 10న అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరగనుంది. ఈ మేరకు ఆలయంలో చందనం చెక్కల అరగదీత ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. ఆలయ బేడామండపంలోని సాన(రాళ్ల)లపై సిబ్బంది చందనం చెక్కలను అరగదీసి శ్రీగంధాన్ని సేకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఈ గంధాన్ని తూకం వేసి ఆలయ భాండాగారంలో భద్రపరిచారు. ఆషాఢ పౌర్ణమి నాడు సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన మూడు మణుగులు (సుమారు 125కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పిస్తారు.



ఆలయ బేడామండపంలో చందనం చెక్కలు అరగదీస్తున్న సిబ్బంది

యూపీహెచ్‌సీ వైద్యాధికారిణిగా బాధ్యతల స్వీకరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) ప్రధాన వైద్యాధికారిణిగా **డాక్టర్ సీహెచ్ పూజ** బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన డాక్టర్ భరత్ ఉన్నత అవకాశాల దృష్ట్యా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లారు. తగరపువలస యూపీహెచ్‌సీలో పని చేసిన పూజను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడికి నియమించింది.

సింహగిరిపై వైభవంగా శ్రీనృసింహ హోమం

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పవిత్ర జలాలతో బేడామండపం ప్రదక్షిణ చేసిన అర్చకులు, భక్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం సింహగిరిపై శ్రీనృసింహ హోమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు ఆలయ కల్యాణ మండపంలోని హోమగుండం ఎదుట సుదర్శన మూర్తిని అధిష్ఠింపజేశారు. యజ్ఞగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేసి వేదమంత్రాలు, శ్రీనృసింహ మూలమంత్ర సహితంగా హవనం నిర్వహించారు. హోమద్రవ్యాలు యజ్ఞగుండంలో సమర్పించి పూర్ణాహుతి జరిపించారు. పుణ్యాహవాచనం జలాల పూర్ణ కలశాన్ని అర్చక స్వామి శిరస్సున ధరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ బేడామండపం ప్రదక్షిణ పూర్వకంగా అంతరాలయంలో స్వామికి ప్రోక్షణ చేశారు. భక్తులు హోమంలో పాల్గొని యజ్ఞగుండం ప్రదక్షిణ చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ స్వామిని దర్శించుకుని యజ్ఞ ప్రసాదం స్వీకరించారు.

శ్రీకృష్ణుడిగా జగన్నాథుడు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని ఇంద్రద్యుమ్న మందిరంలో జరుగుతున్న జగన్నాథ కల్యాణ రథోత్సవాలను పురస్కరించుకుని జగన్నాథుడు శనివారం శ్రీకృష్ణుడిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ మేరకు ద్వాపరయుగంలో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసిన శ్రీకృష్ణ భగవానుడిగా జగన్నాథుడుని అలంకరించారు. దేవాలయ అర్చకుడు ఆర్.లక్ష్మీనరసింహ ఆచార్యులు భక్తులకు పురాణ ప్రవచనం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీకృష్ణ పరమాత్మగా అలంకరించిన జగన్నాథుడు

దుకాణాల్లో చోరీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్ రోడ్డు సాగర్‌నగర్ ప్రధాన కూడలి సమీప జీవీఎంసీ యూజీడీ ట్యాంక్ ఎదురుగా ఉన్న పాన్‌షాప్‌లో సిగరెట్లు తదితర వస్తు సామగ్రితో పాటు స్థానిక టిఫిన్ సెంటర్‌లో రెండు గ్యాస్ సిలిండర్లు శుక్రవారం అర్ధరాత్రి అపహరణకు గురయ్యాయి. వీటి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధితులు చెబుతున్నారు. ఆరిలోవ పోలీసులు విచ్చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. గతంలో సాగర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన బీచ్ పెట్రోలింగ్ వాహనం ద్వారా పోలీసుల గస్తీ నిలిపివేయడంతో ఈ తరహా దొంగతనాలు ఇటీవల ఎక్కువ అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఆయా సేవల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

తగరపువలస, న్యూస్‌టుడే: వనమహోత్సవ్-2025లో భాగంగా తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ప్రిన్సిపల్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.రుషినాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

డీపీవో క్షేత్రస్థాయి పర్యటన

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: విశాఖ జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ఎం.శ్రీనివాసరావు మూలకుద్దు, రేఖవానిపాలెం గ్రామాల్లో ఆకస్మికంగా శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటి చెత్త సేకరణ అమలును పరిశీలించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా సంబంధిత శాఖల ఉద్యోగులు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, ఉప ఎంపీడీవో కె.రమేశ్‌నాయుడు, సర్పంచి సమ్మిడి శ్రీనివాసరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మూలకుద్దు గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాసరావు

వైకాపా విస్తృత స్థాయి సమావేశం

సాగర్‌నగర్, ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలోని ఓ కన్వెన్షన్ హాలులో వైకాపా జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు ఆధ్వర్యంలో శనివారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడారు. 'చంద్రబాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ' కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు తనుజా రాణి, గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీలు వి.కల్యాణి, రవీంద్రబాబు, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కేజీహెచ్ ఏఓ'గా సత్యనారాయణ

వన్‌టౌన్: కింగ్‌జార్జ్ ఆసుపత్రి పరిపాలన అధికారిగా(ఏఓ) జి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. కేజీహెచ్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనకు ఏఓగా పదోన్నతి లభించింది. ఆయనకు కేజీహెచ్ మినిస్టీరియల్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ.రమణ, ఇతర వైద్యాధికారులను కలిశారు.

PUBLIC NOTICE

All members of the general public are hereby informed that my client, Mr.Pilla Koteshwar Rao, S/o. P.Appa Rao, R/at D.No. 5-8, Chandrampalem, Madhurawada, Visakhapatnam has filed a partition suit bearing O.S. 69/2025 on the file of the XI Addl. District Judge, Visakhapatnam, along with I.A. 308/2025, seeking an injunction to restrain the alienation of the schedule property mentioned below to any third party. The said application has been filed against the following individuals:

1. Pilla Papa Rao
2. Pilla Chinna Rao
3. Smt. Pothina Venkata Lakshmi
4. Smt. Adduri Pavani & others

The matter is currently pending adjudication before the Hon'ble Court. However, it has come to the knowledge of my client that the aforementioned individuals, by concealing material facts, are attempting to alienate the schedule property to third parties. The public is therefore cautioned not to engage in any transactions, agreements, or dealings with the above-named individuals concerning the schedule property. Any transaction or documentation registered or unregistered entered into with them will be considered invalid in law and will not bind my client.

SCHEDULE PROPERTY

Vacant land with ACC sheds, ad-measuring Ac.0.30cents, situated in Survey No. 177/4, Madhurawada Village, within the limits of G.V.M.C. and under the jurisdiction of the Madhurawada Sub-Registrar Office. The property is bounded as follows: **East:** Government Land, **South:** Land belonging to Pilla Paparao & others, **West:** Land belonging to Pilla Maheshwara Rao, **North:** Government Land.

P. JAI SHANKAR, Advocate & Notary
D.No. 59-15-28, Malkapuram
Visakhapatnam. **Cell: 98495 77197**

జనరల్ నోటీసు

మా క్లయింటు **యశశ్రీ విరోహ ఇంపెక్స్ ప్రైవేటు లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ అయిన అంబవరం సత్యరాజ్ గారి కుమారుడు అనిల్ కుమార్ అంబవరం** గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు ఆస్తులను మా క్లయింటు, 1) కిలారు రంజిత్ కుమార్ మరియు కిలారు రాహుల్ బాబు గార్ల తరపున ది.20-05-2021 సం.తేదీన దస్తావేజు నెం. 2159/2021 గా రిజిస్ట్రీ కాబడిన సేల్ అగ్రిమెంట్ మరియు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ గా రిజిస్ట్రీ కాబడి నాటినుండి నేటివరకు అమలులో వున్న జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ అయిన గ్రంధి రాంజీ గారి వద్ద నుండి క్రయం పొందుటకు నిర్ణయించుకొనడం పట్లయున్ను, 2) అనుమాలిశెట్టి రవి కుమార్ మరియు అనుమాలిశెట్టి లక్ష్మి గార్ల నుండి వారు ది.23-04-2015 సం.తేదీన దస్తావేజు నెం.2754/2015 గా రిజిస్ట్రీ కాబడిన సేల్ డీడ్ గా రిజిస్ట్రీ కాబడి నాటినుండి నేటివరకు వారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి వున్న ఆస్తిని సదరు అనుమాలిశెట్టి రవి కుమార్ మరియు అనుమాలిశెట్టి లక్ష్మి గార్ల నుండి క్రయం పొందుటకు నిర్ణయించుకొనడం పట్లయున్ను.

సదరు క్రయములలో ఎవరికైనను ఎట్టి ఆక్షేపణలు వున్నను ఈ నోటీసు తేదీనుండి 7 రోజుల లోగా తెలియపరచగలరు. అట్లు ఎటువంటి ఆక్షేపణలు తెలియజేయని యెడల సదరాస్తి నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింటు 1వ ప్రతి ఆస్తిని గ్రంధి రాంజీ గారి నుండి మరియు 2వ ప్రతి ఆస్తిని అనుమాలిశెట్టి రవి కుమార్ మరియు అనుమాలిశెట్టి లక్ష్మి గార్ల నుండి క్రయం పొందగలరు.

షెడ్యూలు: 1వ ప్రతి: విశాఖపట్నం జిల్లా, మధురవాడ పంచాయతీ, మధురవాడ సబ్ రిజిస్ట్రీ, పాత సర్వే నెం.355/9 పార్ట్, క్రొత్త సర్వే నెం.355/9A, లో తూర్పు వైపు మధ్యలో గల 2424.26 చ.గల స్థలంలో దక్షిణం వైపు గల 1212.13 చ.గల స్థలం ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతలతో **తూర్పు:** 60 అ.ల రోడ్డు. **పడమర:** ఇతరుల ఆస్తి. **ఉత్తరం:** అనుమాలిశెట్టి రవికుమార్ గారి స్థలం. **దక్షిణం:** ఇతరుల ఆస్తి. సదరు హద్దుల మధ్యస్థమైన పాత సర్వే నెం. 355/9 పార్ట్, క్రొత్త సర్వే నెం.355/9A, లో తూర్పు వైపు మధ్యలో గల 2424.26 చ.గల స్థలంలో దక్షిణం వైపు గల 1212.13 చ.గల స్థలం సర్వం సహా ఈజుమెంటు హక్కులతో సహా.

2వ ప్రతి: విశాఖపట్నం జిల్లా, మధురవాడ పంచాయతీ, మధురవాడ సబ్ రిజిస్ట్రీ, పాత సర్వే నెం.355/9 పార్ట్, క్రొత్త సర్వే నెం.355/9A, లో తూర్పు వైపు మధ్యలో గల 2424.26 చ.గల స్థలంలో ఉత్తరం వైపు గల 1212.13 చ.గల స్థలం ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతలతో **తూర్పు:** 60 అ.ల రోడ్డు. **పడమర:** ఇతరుల ఆస్తి. **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. **దక్షిణం:** కిలారు రంజిత్ కుమార్ వగైరాల ఆస్తి.

సదరు హద్దుల మధ్యస్థమైన పాత సర్వే నెం. 355/9 పార్ట్, క్రొత్త సర్వే నెం.355/9A, లో తూర్పు వైపు మధ్యలో గల 2424.26 చ.గల స్థలంలో ఉత్తరం వైపు గల 1212.13 చ.గల స్థలం సర్వం సహా ఈజుమెంటు హక్కులతో సహా.

గిద్దా మోహన్ మురళి,
యెరుబండి శ్రీరంగనాయకులు,
న్యాయవాదులు, #70-17-7/7, శశికాంత్ నగర్,
కాకినాడ. ది.04-07-2025 రమణయ్యపేట,కాకినాడ. సెల్: 9299999744

దారులన్నీ వ్యర్థాలమయం

ఫోకస్

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం.. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అందమైన మాస్టర్‌ప్లాన్ రహదారులతో పాటు అంతర్గత రోడ్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా మారికవలస కూడలి నుంచి ఐటీ హిల్స్‌కు వెళ్లే మార్గం, ఓజోన్ వ్యాలీ ప్రాంతం, గంభీరంకు వెళ్లే దారి, సాయిరాంకాలనీ శ్మశానవాటికకు వెళ్లే దారుల్లో ఇరువైపులా కాంక్రీటు మిశ్రమం, భవన నిర్మాణ సామగ్రి, చెత్తను ఇష్టానుసారంగా పడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాలు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. అటుగా రాకపోకలకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినా, ఎవరైనా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేసినా ఆ ఒక్క రోజు హడావుడి చేసి చర్యలు తీసుకున్నామంటూ చెబుతున్నారే గానీ పూర్తిస్థాయిలో పరిష్కారం చూపడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సచివాలయ పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, మహిళా పోలీసులు వీటిపై దృష్టి సారించి వ్యర్థాలు పడేస్తున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాగే రహదారుల పక్కన శుభ్రత పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

మారికవలస నుంచి ఐటీ హిల్స్‌కు వెళ్లే మాస్టర్‌ప్లాన్ రహదారి పక్కన వ్యర్థాలు

సాయిరాంకాలనీ శ్మశానవాటికకు వెళ్లే దారిలో..

రోడ్డు చెంత.. ప్రమాదకర గుంత

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస కూడలి సేవా రహదారిలో ప్రమాదకర గుంత ఉండటంతో వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. కూతవేటు దూరంలో కల్యాణ మండపం ఉంది. ఇటీవల ఆ ప్రాంగణంలో సెల్‌టవర్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో సేవా రహదారిలోని భూగర్భంలో విద్యుత్తు తీగల ఏర్పాటుకు గుంతను తవ్వి అలానే వదిలేశారు. దీంతో అది ప్రమాదాలకు నిలయంగా మారింది. రాత్రివేళ ఏ మాత్రం ఆదమరిచి వెళ్లినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం కిక్కిరిసి ఉండే ఈ ప్రాంతంలో పెద్ద ప్రమాదం జరగక ముందే గుంతను పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

దర్పణం

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం గిరి ప్రదక్షిణకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం విచ్చేశారు. స్వామిని దర్శించుకున్న అనంతరం సింహగిరిపై క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. కొండ దిగువన జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈవో వేంద్ర త్రినాథరావు, ఏఈవో రమణమూర్తి, ఈఈలు రమణ, రాంబాబు, రామకృష్ణ, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌కు ఏర్పాట్ల గురించి వివరిస్తున్న అధికారులు

(c) eenadu

విశాఖ తూర్పు

సాంకేతిక నైపుణ్యం అవసరం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యం పరిజ్ఞానం అవసరమని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. 'లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ విశాఖపట్నం' ఆధ్వర్యంలో గత నెలలో విద్యార్థులకు ట్యాలీ సర్టిఫికెట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం ప్రిన్సిపల్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వై.లక్ష్మి, ఎం.సురేష్‌కుమార్, వి.సతీష్‌కుమార్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక కారణాలతో పలు రైళ్ల రద్దు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సాంకేతిక కారణాలతో పూరీ నుంచి రాయపూర్‌కు సాగించవల్సిన పలు ప్రత్యేక రైళ్లతో పాటు ఇతర రైళ్లను రద్దు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 6న విశాఖ- పూరీ (08313), జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 7న పూరీ- విశాఖ (08314), పూరీ- జగదల్‌పూర్ (08446) రైళ్లను రద్దు చేశారు. 5, 6, 7 తేదీల్లో విశాఖ- కిరండూల్- విశాఖ (58501-58502), 6న విశాఖ- కిరండూల్ (18515), 6, 7న కిరండూల్- విశాఖ (18516) రైళ్లు కోరాపుట్ నుంచి రాకపోకలు సాగించేలా మార్పు చేసినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎంవీపీ కాలనీ: 8008574768

మద్దిలపాలెం: 9912120229

న్యూస్‌టుడే, మద్దిలపాలెం: ?: జీవీఎంసీ 22వ వార్డు న్యూరేసపువానిపాలెంలోని లక్ష్మీగణపతి ఆలయం ప్రాంతంలో 20 రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. -పి.వి. రెడ్డి, న్యూరేసపువానిపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపి, సమస్య పరిష్కరిస్తాం. – ఈఈ, వీధి దీపాల నిర్వహణ అధికారి.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పాండురంగపురం కూడలి నుంచి ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రధాన గెడ్డకు రక్షణ గోడ లేక ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్నాయి. – రాజారావు, స్థానికుడు ✓: నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాం. అనుమతులు రాగానే నిర్మాణం చేపడతాం. – వెంకటరావు, వర్క్స్ ఏఈ

విశాలాక్షినగర్ న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెంలో భూగర్భ డ్రైనేజీ తరచూ లీకవుతోంది. దుర్వాసన భరించలేకున్నాం. రహదారి చిత్తడిగా మారుతోంది. ఈగలు, దోమలు ముసురుతున్నాయి. – ఉమ్మిడి లీలాప్రసాద్, జోడుగుళ్లపాలెం ✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ, యూజీడీ

స్పందనకు వందనం

ప్రతిరోజూ నీటి సరఫరా

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు ఆదర్శనగర్‌లో రెండు రోజులకోసారి కొళాయిలు ఇస్తున్నారని, తాగడానికి సరిపోవటం లేదన్న స్థానిక మహిళల ఇబ్బందులపై 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో బుధవారం ప్రచురించిన వార్తకు ఏఈ శ్రీనివాస్ స్పందించారు. ఆయన ఆదేశాలతో పర్యవేక్షకుడు చంద్రశేఖర్ చర్యలు తీసుకుని ప్రతిరోజు కొళాయి ఇచ్చేలా చర్యలు చేపట్టారు.

టీకా వేయిద్దాం.. కుక్కల్ని కాపాడుదాం..!

నేడు ప్రపంచ జూనోసిస్ డే

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : పెంపుడు కుక్కలకు ఏటా యాంటీ రేబిస్ టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి సోకకుండా కాపాడుకోవచ్చు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశువైద్యశాలల్లో ఉచితంగా పెంపుడు కుక్కలకు టీకాలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు శనివారం ఇసుకతోట పశువైద్యశాల వైద్యురాలు డాక్టర్ ఎస్.జి. ప్రశాంతి పలు విషయాలు వెల్లడించారు.

● "పెంపుడు కుక్కలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ఏటా ఓ సారి టీకా వేయించాలి. నియోజకవర్గంలోని ఇసుకతోట, చినగదిలి ప్రాంతాల్లోని పశువైద్యశాలల్లో టీకాలు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలి.

కుక్కకు టీకా వేస్తున్న సిబ్బంది

● రేబిస్ సోకిన కుక్క ప్రమాదవశాత్తు మనుషుల్ని కరిస్తే... వాటి లాలాజలం ద్వారా వైరస్ మానవ రక్తంలోకి ప్రవేశించి మెదడు, వెన్నెముక, నాడీ మండలంపై ప్రభావం చూపుతుంది. ఒక్కోసారి అపస్మారక స్థితిలోకి వెళ్లి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

● కుక్కకాటు వేసిన ప్రదేశాన్ని వేడినీటితో కడిగి నిమ్మరసం, సబ్బుతో శుభ్రం చేసి.. సకాలంలో వైద్యుల వద్దకు వెళ్లి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఎ.ఆర్.వి.) ఇంజక్షన్ వేయించుకోవాలి. వైద్యుల సూచనల మేరకు ఆయిదు ఇంజక్షన్లు 28 రోజుల్లో వ్యవధిలో పూర్తి చేయాలి.

● పెంపుడు కుక్కలకు పోషకాహారం పెడుతూ, నిత్యం వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చిన్నపిల్లలు వాటితో ఆటలు ఆడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని డాక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు.

డాక్టర్ ఎస్.జి. ప్రశాంతి

అర్హులకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వెలగపూడి

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శనివారం 15వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి పథకాల కరపత్రాలు పంపిణీ చేసి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రవికుమార్, గోవింద్, గౌరి, ఉమారాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు బదిలీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీల ప్రక్రియ శనివారం సాయంత్రం సంబంధిత జోనల్ కార్యాలయాల వద్ద జరిగాయి. అయిదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు స్థానచలనం కల్పించారు. జోన్-3లో 14 వార్డులు ఉండగా, మొత్తం 73 సచివాలయాలు ఉన్నాయి. ఆయా చోట్ల 380 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 252 మందికి బదిలీలు జరిగాయి. వారి స్థానంలో ఇతర ప్రాంతాలకు చెందిన వారిని నియమించారు.

జోన్-3 కార్యాలయం వద్ద ఉద్యోగుల నిరీక్షణ

సమస్యల పరిష్కారానికి డిమాండ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.వి. రమణ కోరారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు మధ్యాహ్న భోజన సమయంలో డిపోల వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి ఆదాయం సమకూర్చడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తక్షణమే బకాయిలు విడుదల చేసి, ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని కోరారు. ఈయూ నాయకులు ఎస్.వి. రామారావు, యు.ఎస్. నారాయణ, ఎం.ఎస్. రావు, చక్రపాణి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం సిటీడిపో వద్ద కార్మిక నాయకుల నిరసన

పౌష్టికాహారంతో అనారోగ్య సమస్యలు దూరం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: రోజూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని సీడీపీఓ నీలిమ విద్యార్థులకు సూచించారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడో తరగతి చదువుతున్న బాలికలకు కిశోర వికాసం పేరుతో పౌష్టికాహార అవశ్యకత శనివారం వివరించారు. 10 నుంచి 18 ఏళ్ల లోపల వయసు గల పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గుడ్లు, పాలు, కందిపప్పు, పోర్టిఫైడ్ బియ్యం అందిస్తోందన్నారు. అనంతరం పాఠశాల నుంచి తోటగరువు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యవేక్షకురాలు సెల్వియా, ప్రధానోపాధ్యాయిని దుర్గాభవాని, 9, 10, 11, 12, 13 వార్డుల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న సీడీపీఓ నీలిమ

సమస్య పరిష్కారానికి కృషి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న 28 రోజుల ఉద్యోగులను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పరిగణించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 28 రోజుల ఉద్యోగులు శనివారం కలుసుకొని వినతి పత్రం అందించారు. ఈ విషయమై ఎంపీ శ్రీభరత్‌తో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారమయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

'వెంటనే ప్రవేశాలు కల్పించాలి'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : డిగ్రీ మొదటి ఏడాది ప్రవేశాల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పీడీఎస్‌ఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ ఓ ప్రకటనలో కోరారు. ఈ అంశంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.

'అన్న క్యాంటీన్' సేవలకు అంతరాయం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ రైతుబజార్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ సేవల్ని సోమవారం నిలిపేయాలని జోన్-3 కమిషనర్ కె. శివప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం హరేకృష్ణ మూవ్‌మెంట్ సంస్థ జనరల్ మేనేజర్‌కు లేఖ రాశారు. క్యాంటీన్ సమీప కాలువ, యూజీడీ పైపుల మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో సేవలు నిలిపేయాలని కోరారు.

సైనిక సేవలకు అభినందనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి, 2024లో కీర్తిచక్ర పురస్కారానికి ఎంపికైన మేజర్ రాంగోపాల్‌నాయుడుని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అభినందించారు. మధురవాడ ప్రాంతంలో నివాసం ఉంటున్న రాంగోపాల్‌నాయుడు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌తో రాంగోపాల్ నాయుడు కరచాలనం

'శ్రీకృష్ణ' జగన్నాథ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం టర్నర్ చౌల్ట్రీలో జరుగుతున్న జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు శ్రీ కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ఆకొండి వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తి సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవ అధికారి టి.అన్నపూర్ణ, ఈఓ టి.రాజగోపాల్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. ఆదివారంతో స్వామి వారి అవతారాలు ముగియనున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటలకు తిరుగు రథయాత్ర ఉంటుంది.



మొక్కలతో పచ్చదనం పెంపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : 'తల్లికి వందనం' పేరిట ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం అన్నారు. శనివారం ఉషోదయకూడలిలోని పెదవాల్తేరు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటిని ప్రతి మొక్కను సంరక్షిస్తేనే, ప్రజలకు ప్రాణవాయువు అందుతుందన్నారు. హెచ్‌ఎం దుర్గాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు ప్రాథమిక పాఠశాలలో ..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : మొక్కలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంవీపీకాలనీ ఇండియన్ స్ప్రింగ్ స్కూల్ సీఈఓ కె.జ్యోతి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డీన్ కె.రమ, ప్రిన్సిపల్ పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంవీపీకాలనీలో మొక్కలతో చిన్నారులు

రైల్వే డీసీఎంకు విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరంలోని పాతపోస్టాఫీసు సమీపంలో నిరుపయోగంగా ఉన్న కాంకర్ కంటైనర్ లోడింగ్ స్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. నియోజకవర్గం పరిధిలో రైల్వే పరంగా ఉన్న వివిధ అంశాలపై శనివారం ఆయన రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శాటిలైట్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి వస్తే.. . ప్రజలకు రవాణా పరంగా వెసులుబాటు ఉంటుందని వివరించారు. రైల్వే ఖాళీ స్థలాల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించాలని కోరారు. చిలకపేట ప్రాంతంలో రైల్వే ఆస్తుల చుట్టూ ఉన్న ప్రహరీ కూలిపోయిందని, వెంటనే పునరుద్ధరించాలన్నారు. రైల్వే స్థలాల్లో ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి, జ్ఞానాపురంలోని ఎర్నిమాంబ ఆలయానికి కొంత రైల్వే స్థలాన్ని కేటాయించాలని కోరారు. వీటితో పాటు ఇతర సమస్యలపైనా ఎమ్మెల్యే వివరించారు.

అగ్రిమెంట్‌పై ఒప్పంద సహాయ ఆచార్యుల అభ్యంతరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నతాధికారుల తీరుపై ఒప్పంద(కాంట్రాక్టు) సహాయ ఆచార్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అగ్రిమెంట్‌పై ఒప్పందం చేయాలని చెబుతున్నారని, ఇది తమ ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తుందని వాపోతున్నారు. ఏయూలో అన్ని విభాగాలకు సంబంధించి 99 మంది ఒప్పంద సహాయ ఆచార్యులు గత 15, 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. తమను క్రమబద్ధీకరించాలని వీరు ఎప్పటి నుంచో కోరుతున్నారు. తాము పనిచేస్తున్న కాలానికి అనుభవం ప్రకారం పాయింట్లు కలుస్తాయని, ఏ ప్రభుత్వమైనా ముందుకు వచ్చి తమను క్రమబద్ధీకరిస్తే ఆ పాయింట్లు కలిసివస్తాయని ఆశిస్తున్నారు.

✦ ఇటీవల వర్సిటీలో విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లతో వీసీ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఒప్పంద సహాయ ఆచార్యుల నుంచి అగ్రిమెంట్‌లపై సంతకాలు తీసుకోవాలని, లేదంటే విభాగాధిపతులే బాధ్యులవుతారని వీసీ అన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయా విభాగాధిపతులు అగ్రిమెంట్‌లపై సంతకాలు చేయాలని ఒప్పంద సహాయ ఆచార్యులపై ఒత్తిడి తెచ్చారు. ఇందులో ఉన్న నిబంధనలపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

✦ అగ్రిమెంట్‌లో ఏముందంటే...: ఒప్పంద సహాయ ఆచార్యులను తొలగించేందుకు వర్సిటీ అధికారులకు పూర్తి అధికారాలు కట్టబెట్టినట్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులను కలవ కూడదు, ధర్నాలు, నిరసనలు తెలపరాదు వంటి నిబంధనలు అందులో పొందుపర్చినట్లు చెబుతున్నారు. అగ్రిమెంట్‌పై సంతకాలు చేసేది లేదని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్‌ను కలిసి స్పష్టం చేశామని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్ట్) అధ్యక్షులు డాక్టర్ కె.అర్జునుడు చెప్పారు. దీనిపై వీసీ స్పందిస్తూ విషయాన్ని ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళతానని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిసింది.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఐఏఎం బిజినెస్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ ఎస్.పి.రవీంద్ర అన్నారు. శనివారం కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తు లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న యువతులు

అప్పన్న ఆలయంలో చందనం అరగదీత ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 10న అప్పన్న స్వామికి చివరి విడత చందన సమర్పణ జరగనుంది. ఈ మేరకు ఆలయంలో చందనం చెక్కల అరగదీత ప్రక్రియకు శనివారం శ్రీకారం చుట్టారు. ఆలయ బేడామండపంలోని సాన(రాళ్ల)లపై సిబ్బంది చందనం చెక్కలను అరగదీసి శ్రీగంధాన్ని సేకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఈ గంధాన్ని తూకం వేసి ఆలయ భాండాగారంలో భద్రపరిచారు. ఆషాఢ పౌర్ణమి నాడు సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన మూడు మణుగులు (సుమారు 125కిలోలు) శ్రీగంధాన్ని స్వామికి సమర్పిస్తారు.

ఆలయ బేడామండపంలో చందనం చెక్కలు అరగదీస్తున్న సిబ్బంది

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం గిరి ప్రదక్షిణకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం విచ్చేశారు. స్వామిని దర్శించుకున్న అనంతరం సింహగిరిపై క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. కొండ దిగువన జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఈవో వేంద్ర త్రినాథరావు, ఏఈవో రమణమూర్తి, ఈఈలు రమణ, రాంబాబు, రామకృష్ణ, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఏర్పాట్ల గురించి వివరిస్తున్న అధికారులు

సాంకేతిక సమస్యతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, న్యూస్‌టుడే: పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ కొండవాలు ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజామున 3.30 గంటల నుంచి ఉదయం 8.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సుమారు ఐదు గంటలసేపు విద్యుత్తు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆరిలోవ ఎస్ఎస్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో 11 కె.వి. ఫీడర్‌లో ఇన్సులేషన్లు, కండక్టర్లు కాలిపోయాయని, దీంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. నిపుణులైన సిబ్బందిని రప్పించి మరమ్మతులు చేయించామన్నారు. శనివారం ఉదయం నుంచి అన్ని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించినట్లు చెప్పారు.

ఆరిలోవ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

వివేకానంద కాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తూ..

వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 11, 12 వార్డుల పరిధి ఆరిలోవలోని దుర్గానగర్, నెహ్రూనగర్, స్వామి వివేకానంద కాలనీల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పాలన గురించి తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసినట్లు వార్డు తెదేపా అధ్యక్షులు ముగడ రాజారావు, గాడి సత్యం తెలిపారు. ప్రజలు చెప్పిన సమాధానాలను తెదేపా యాప్‌లో నమోదు చేశామన్నారు. నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఎం.కృష్ణంరాజు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి పారిశుద్ధ్య పనుల పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో బీచ్‌రోడ్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఎవర్నీ తీసుకెళ్లకుండా, నేరుగా ఆయన ఒక్కరే బీచ్‌రోడ్డుకు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. కార్మికుల సంఖ్య, విధులకు హాజరైన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు.

బీఆర్టీఎస్ రోడ్డులో చురుగ్గా శుభ్రత పనులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: గిరి ప్రదక్షిణకు సమయం దగ్గర పడటంతో హనుమంతువాక నుంచి సింహాచలం వరకు బీఆర్టీఎస్ రోడ్డులో శుభ్రత పనులు వేగంగా చేస్తున్నారు. బీఆర్టీఎస్ రోడ్డులో రెండు నెలలుగా అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ పనులు జరుగుతున్నాయి. విభాగినుల పక్కన అడుగు మేర తవ్వి కేబుళ్లు అమర్చుతున్నారు. దీంతో ఇసుక, రాళ్లు రోడ్లపై ఉన్నాయి. ప్రస్తుతం వాటిని తొలగించి శుభ్రం చేస్తున్నారు. వెలగని దీపాలను బాగు చేస్తున్నారు. సోమవారం నాటికి పనులు పూర్తి చేస్తామని విద్యుత్తు విభాగ ఏఈ గాయత్రి శరణ్య తెలిపారు.

ఆహార భద్రతపై అవగాహన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆహార భద్రతపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కల్యాణ్‌చక్రవర్తి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం నుంచి విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో అవగాహన శిబిరాలు చేపడతామన్నారు. తొలుత సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తామని, ఆ తరువాత వారి సహకారంతో తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సిరిపురం బాలల ప్రాంగణంలో ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను శనివారం వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ప్రారంభించారు. మహిళలు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను అందరూ ప్రోత్సహించాలని ఆయన కోరారు.

కేకేలైన్‌లో ముమ్మర తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, ఇతర సీనియర్ అధికారులు కలిసి శనివారం కేకేలైన్‌లోని జరాతి, మల్లిగూడ, తైడా స్టేషన్ల పరిసరాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టాల నిర్వహణ, విభాగంలో సాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, భద్రతాపరమైన అంశాలపై చర్చించారు. అనంతరం విండో ట్రైలింగ్ తనిఖీలు నిర్వహించి, వంతెనలు, ఎల్‌సీ గేట్లు, మలుపులు, టన్నెల్స్, సిగ్నలింగ్ పాయింట్లను పరిశీలించారు.

పట్టాలను పరిశీలిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, ఇతర అధికారులు

'కేజీహెచ్ ఏఓ' బాధ్యతల స్వీకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రి(కేజీహెచ్) పరిపాలన అధికారిగా (ఏఓ) జి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. కేజీహెచ్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనకు ఏఓగా పదోన్నతి లభించింది. ఆయనకు కేజీహెచ్ మినిస్టీరియల్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ.రమణ, ఇతర వైద్యాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

సత్యనారాయణను అభినందిస్తున్న ఉద్యోగులు

ఉత్తమ ప్రతిభకు అవార్డు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కు పోలండ్‌లోని డబ్ల్యూఎస్‌జీ విశ్వవిద్యాలయం సక్సెస్ సినర్జీ అవార్డు -2025 పేరుతో 'గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు' ప్రదానం చేసింది. సమ్మిళిత అభివృద్ధికి, సామాజిక అవసరాలకు సాంకేతికతను అనుసంధానించడంలో జేమ్స్ స్టీఫెన్ చేసిన కృషిని వర్సిటీ ప్రతినిధులు అభినందించారు.

మా ఖాతాదారులకు, మిత్రులకు, భోజన ప్రియులకు
ప్రపంచ బిర్యాని దినోత్సవ శుభాకాంక్షలు
బాబులుకే బాబు...
శీనుబాబు కోడిపలావ్
బిర్యానీలు ♦ పకోడీలు ♦ బాదం పాలు
మా ప్రత్యేకతలు: నాటుకోడి పలావ్, మటన్ పలావ్, రొయ్యలు పలావ్
Opp. GVMC Outgate, Ramnagar, Visakhapatnam. Ph: 9701027163

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

మాధవధారలో పండుగల కోలాహలం

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార గ్రామస్థులు ఆరాధ్య దైవంగా భావించే కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్తమహాలక్ష్మి అమ్మవార్ల పండుగలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్సవం చాటింపు నుంచి ముగిసేవరకు మొత్తం 17 రోజులపాటు గ్రామంలో పండుగ వాతావరణం కనిపించనుంది. శనివారం సత్తెమ్మ, ఆదివారం మరిడమ్మ, సోమవారం తొలేళ్ల, 8న మంగళవారం ప్రధాన పండుగ, 15న మారువారం, 17న కనకమహాలక్ష్మి, 20న కొత్తమహాలక్ష్మి అమ్మవార్ల జాతర నిర్వహించనున్నారు.

అలంకరణలో కుంచుమాంబ

వికసించిన బ్రహ్మకమలాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ నగరంలోని సీబీఎం కాంపౌండ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఏయూ విశ్రాంత ఆచార్యులు డి.పుల్లారావు నివాసంలో ఉన్న మొక్కకు శనివారం రాత్రి 21 బ్రహ్మకమలాలు వికసించాయి. ఇంటి ఆవరణలో వివిధ జాతుల మొక్కలు పెంచుతున్నామని, అందులో బ్రహ్మకమలం మొక్క ఉందని పుల్లారావు భార్య రాధారాణి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే: ?: విశాఖ చేపలరేవు ప్రధాన ద్వారం ఎదురుగా భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ శిథిలమై మురుగు రోడ్డుపైకి చేరుతోంది. తీవ్ర దుర్వాసనతో పాటు, రాత్రిపూట దోమలు, ఈగలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. -వి. రాములు, స్థానికుడు ✓: తక్షణమే సిబ్బంది ద్వారా మరమ్మతులు చేయిస్తాం. -నవీన్, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు అయ్యప్పనగర్, బెల్లీబాబు కాలనీ పరిసర ప్రాంతాల్లో రెండు రోజులుగా రహదారిపై వ్యర్థాలు నిల్వ ఉన్నాయి. తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగల వల్ల జ్వరాల బారిన పడుతున్నాం. - పి.లక్ష్మణ, స్థానికుడు ✓: తక్షణమే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - హేమసుందర్, వార్డు శానిటేషన్ కార్యదర్శి

స్పందనకు వందనం

-న్యూస్‌టుడే, జగదాంబకూడలి: జీవీఎంసీ 29వ వార్డు సెయింట్ ఆంథోని చర్చి వెనుక వీధిలో భూగర్భ డ్రైనేజీ నుంచి మురుగు లీక్ వుతుండడం సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి, శుభ్రత పనులు చేశారు.

భక్తుల మొక్కు.. అప్పన్నే దిక్కు..

గిరి ప్రదక్షిణ రహదారిలో సమస్యలు

మాధవధార, న్యూస్‌టుడే: సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి జులై 9న భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేయనున్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఏటా జరిగే ఈ వేడుకకు నగరం నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. తొలి పావంచా నుంచి ప్రారంభమైన యాత్ర ఉత్తరం నియోజకవర్గంలో 12 కిలోమీటర్ల మేర సాగనుంది. సీతమ్మధార, పోర్టు స్టేడియం రోడ్డు, కైలాసపురం, ఎన్‌జీజీఓస్‌కాలనీ, మురళీనగర్, మాధవధార, ఆర్అండ్‌బీ మీదుగా ప్రదక్షిణ చేయనున్నారు. ఈ ప్రాంతాల్లో పలుచోట్ల సమస్యలు రాజ్యమేలుతుండటంతో భక్తులు నానా అవస్థలు ఎదుర్కొవాల్సి వస్తోంది.

కైలాసపురం నుంచి ఎన్‌జీజీఓస్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో కానరాని వీధి దీపాలు..

5 కిలోమీటర్ల మేర అంధకారమే..

భక్తులు రాత్రంతా గిరి ప్రదక్షిణ చేస్తారు. ఈ మార్గంలో పోర్టు స్టేడియం వెనుక నుంచి నరసింహనగర్, కైలాసపురం, సీబీఎస్ఎఫ్ గృహ సముదాయాలు, ఎన్‌జీజీఓస్ కాలనీ బస్టాప్ వరకు ఒక్క వీధి దీపం కూడా లేదు. కొన్ని చోట్ల దీపాలున్నప్పటికీ మరమ్మతులకు గురయ్యాయి. మరికొన్నింటిని పూర్తిగా చెట్ల కొమ్మలు మూసేయడంతో 5 కి.మీ. మేర అంధకారం నెలకొంటోంది. ఒకవైపు కొండ ప్రాంతం, మరోవైపు తుప్పలు ఉంటుండటంతో విషసర్పాలు, పురుగుల సంచారముండటంతో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సీబీఎస్ఎఫ్ గృహ సముదాయాల రోడ్డులో భవన నిర్మాణ వ్యర్థాలు..

మాధవస్వామి ఆలయానికి వెళ్లేలా..

గిరి ప్రదక్షిణ జరిపిన భక్తులు కచ్చితంగా మాధవధార ఆలయానికి వెళ్లి అక్కడ స్వామివారిని దర్శించుకొని, అనంతరం సింహాచలం వెళ్లడం సంప్రదాయం. గత మూడేళ్లుగా ప్రదక్షిణకు వస్తున్న భక్తులను ఆలయానికి పంపించకుండా, నేరుగా ప్రధాన రహదారి గుండా ప్రజలను మళ్లిస్తున్నారు. దీంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ప్రదక్షిణ సంప్రదాయానికి విరుద్ధంగా జరుగుతుండడని అర్చకులు చెబుతున్నారు. ఈ ఏడాది మాధవధార 60 అడుగుల రహదారి నుంచి మాధవ స్వామి ఆలయానికి వెళ్లేలా దేవస్థానం, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అర్చకులు, స్థానికులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని పాతపోస్టాఫీసు సమీపంలో నిరుపయోగంగా ఉన్న కంకర కంటైనర్ లోడింగ్ స్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. నియోజకవర్గ పరిధిలో రైల్వే పరంగా ఉన్న వివిధ అంశాలపై శనివారం ఆయన రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శాటిలైట్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి వస్తే.. ప్రజలకు రవాణా పరంగా వెసులుబాటు ఉంటుందని వివరించారు. రైల్వే ఖాళీ స్థలాల్లో ఆసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించాలని కోరారు. చిలకపేట ప్రాంతంలో రైల్వే ఆస్తుల చుట్టూ ఉన్న ప్రహరీ కూలిపోయిందని, వెంటనే పునరుద్ధరించాలన్నారు. రైల్వే స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకట్ట వేసి, జ్ఞానాపురంలోని ఎర్రిమాంబ ఆలయానికి కొంత రైల్వే స్థలాన్ని కేటాయించాలని కోరారు. వీటితో పాటు ఇతర సమస్యలపైనా ఎమ్మెల్యే వివరించారు.

రైల్వే డీసీఎం సందీప్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మద్యం దుకాణం ఏర్పాటుపై వ్యతిరేకత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జనావాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని స్థానికులు ఆందోళన చేపట్టారు. ఆ వివరాలు.. జీవీఎంసీ 38వ వార్డు పాతనగరంలో శనివారం మద్యం దుకాణం ఏర్పాటుకు నిర్వాహకులు సిద్ధమవుతుండగా, స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఆలయాలు, నివాసాల మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే. . అనేక ఇబ్బందులు వస్తాయని వారు నినాదాలు చేశారు. కూటమి నాయకులు గోడి నరసింహాచారి, అరుణ్, సత్యనారాయణ, హారిఫ్, షరీఫ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పాతనగరంలో నిరసన తెలుపుతున్న స్థానికులు

రాత్రి పారిశుద్ధ్య పనుల పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో బీచ్‌రోడ్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఎవరికీ తెలియకుండా, నేరుగా ఆయన ఒక్కరే బీచ్‌రోడ్డుకు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. కార్మికుల సంఖ్య, విధులకు హాజరైన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు.

బీచ్‌రోడ్డులో కార్మికులతో కమిషనర్ కేతన్‌గార్గ్

సాంకేతిక నైపుణ్యం అవసరం

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యం పరిజ్ఞానం అవసరమని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. 'లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ విశాఖపట్నం' ఆధ్వర్యంలో గత నెలలో విద్యార్థులకు ట్యాలీ సర్టిఫికెట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం ప్రిన్సిపల్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వై.లక్ష్మి, ఎం.సురేష్‌కుమార్, వి.సతీష్‌కుమార్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కేకేలైన్‌లో ముమ్మర తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, ఇతర సీనియర్ అధికారులు కలిసి శనివారం కేకేలైన్‌లోని జరతి, మల్లిగూడ, చైదా స్టేషన్ల పరిసరాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. పర్యాటకం నేపథ్యంలో పట్టాల నిర్వహణ, విభాగంలో సాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, భద్రతాపరమైన అంశాలపై చర్చించారు. అనంతరం విండో ట్రైలింగ్ తనిఖీలు నిర్వహించి, వంతెనలు, ఎల్సీ గేట్లు, మలుపులు, టన్నెల్స్, సిగ్నలింగ్ పాయింట్లను పరిశీలించారు.

పట్టాలను పరిశీలిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, ఇతర అధికారులు

'శ్రీకృష్ణ' జగన్నాథ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: టర్నర్‌చౌల్ట్రీలో జరుగుతున్న జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు శ్రీ కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ఆకొండి వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తి సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవ అధికారి టి.అన్నపూర్ణ, ఈఓ. టి.రాజగోపాల్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. ఆదివారంతో స్వామి వారి అవతారాలు ముగియనున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటలకు తిరుగు రథయాత్ర ఉంటుంది.

తల్లీకుమార్తె అదృశ్యం

గురుద్వారా, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన తల్లి, కుమార్తె అదృశ్యమైన ఘటనపై నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. అక్కయ్యపాలెం నందనగిరినగర్ ప్రాంతానికి చెందిన బి.నందిని(26) ఎనిమిదేళ్ల బాలికతో కలిసి ఈ నెల 3న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి గాలింపు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

సాంకేతిక కారణాలతో పలు రైళ్ల రద్దు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సాంకేతిక కారణాలతో పూరీ నుంచి రాకపోకలు సాగించాల్సిన పలు ప్రత్యేక రైళ్లతో పాటు ఇతర రైళ్లను రద్దు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 6న విశాఖ- పూరీ (08313), జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 7న పూరీ- విశాఖ (08314), పూరీ- జగదల్‌పూర్ (08446) రైళ్లను రద్దు చేశారు. 5, 6, 7 తేదీల్లో విశాఖ- కిరండూల్- విశాఖ (58501- 58502), 6న విశాఖ- కిరండూల్ (18515), 6, 7న కిరండూల్- విశాఖ (18516) రైళ్లు కొరాపుట్ నుంచి రాకపోకలు సాగించేలా మార్పు చేసినట్లు తెలిపారు.

పైపులు పగిలే... నీరంతా పోయే...!

అల్లిపురం, న్యూస్‌టుడే: విశాఖ దక్షిణం పరిధి అల్లిపురం నీలమ్మ వేపచెట్టు కూడలి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడలిలో రహదారుల కింద ఉన్న తాగునీటి పైపులైన్లు పగిలిపోయి నీరంతా వృథా అవుతోంది. దీంతో శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని, అరకొరగా అందుతున్న నీరంతా కలుషితమై ఉంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఇక్కడ ఇదే సమస్య ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా... పట్టించుకోవడం లేదని నివాసితులు చెబుతున్నారు. నీరంతా రహదారిపైకి చేరడంతో.. ఆ ప్రాంతమంతా బురదగా మారుతోందని, రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. మరమ్మతులు చేపట్టాలని జనం కోరుతున్నారు.

నీలమ్మ వేపచెట్టు కూడలిలో...

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ (భాజపా) రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్.మాధవ్‌ను శనివారం స్వామి వివేకానంద సేవా సంస్థ సభ్యులు కలిసి సత్కరించారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి విశాఖ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

మాధవధార, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పి.వి.ఎన్.మాధవ్‌కు మాధవధార ప్రాంతానికి చెందిన రాష్ట్ర భాజపా ఓబీసీ మోర్చా నాయకుడు కె.వి.రమణ, నాయకులు, కార్యకర్తలు శనివారం జిల్లా భాజపా కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కె.వి.రమణ; వివేకానంద సేవా సంస్థ సభ్యులు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో శనివారం వన వేడుక పేరిట మొక్కలు నాటారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్, గ్రీన్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.మంజుల పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నివేదిత, లావణ్య, అనూష, లలితాశరణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కంచరపాలెం, మురళీనగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని నిజమైన ప్రజాపాలనకు ఇది మార్గదర్శకమని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. జీవీఎంసీ 48, 49వ వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీతో కలిసి ఆయన వార్డుల్లో పర్యటించారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి వారితో మాట్లాడారు. 48వ వార్డు ఎన్టీఆర్ కాలనీ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర కార్యదర్శి నజీర్, కార్పొరేటరు ముక్కా శ్రావణి, నేతలు కె.అప్పలనాయుడు, గొర్లి అప్పారావు, తెలుగు మహిళ ప్రతినిధులు నాగమణి, జయశ్రీ, ఎం.కృపావతి తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, వార్డు తెదేపా అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా దక్షిణం నియోజకవర్గం సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. నాయకులు పి.వి.రమణారావు, లక్ష్మీశివప్రసాద్, పోలుమూరి గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

49వ వార్డులో అభిమానులతో సెల్ఫీ తీసుకుంటున్న ఎంపీ శ్రీభరత్

శాంతియుత సమాజాన్ని నిర్మిద్దాం

సీతంపేట, న్యూస్‌టుడే: బాల వికాస ఫౌండేషన్ ఫర్ పీస్ హర్మొనీ(బీవీఎఫ్) సంస్థ ఆధ్వర్యంలో 'హింసాయుత ఘర్షణలకు ముగింపు పలికి శాంతియుత సమాజాన్ని నిర్మిద్దాం' అనే అంశంపై బుల్లయ్య కళాశాలలోని గాంధీ సెంటర్‌లో శనివారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. బీవీఎఫ్ ఛైర్మన్ నరవ ప్రకాశరావు పర్యవేక్షణలో గాంధీ సెంటర్ అధ్యక్షుడు ఆచార్య వి.బాలమోహన్ దాస్ అధ్యక్షత వహించారు. ఆచార్య కె.రవి, డాక్టర్ డి.ఎస్. ఆనంద్ తదితరులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐ ఆధారిత ఆయుధాలు ప్రపంచానికి ముప్పుగా మారుతున్నాయని వాపోయారు. కార్యక్రమంలో అత్తిలి సుధాకర్(విశ్రాంత డీఐజీ), ఆచార్య గౌరీశంకర్, సీవీ జోగారావు, కె.వి.వి.నరసింహారావు, ప్రజ్ఞ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.ఎస్.ఆనంద్, చిత్రంలో నరవ ప్రకాశరావు, బాలమోహన్ దాస్, కె.రవి తదితరులు

శరవేగంగా రోడ్డు విస్తరణ

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు కె.ఎస్.ఆర్ గ్రీన్ వ్యాలీ నుంచి ఆర్అండ్‌బీ సేవా రహదారి వరకు ఉన్న అక్రమ కట్టడాలను జీవీఎంసీ అధికారులు తొలగించి విస్తరణ పనులు చేపట్టారు. శుక్రవారం ఈ పనులను అంబేడ్కర్ కాలనీవాసులు అడ్డుకోవడంతో కొంత మేర పనులకు ఆటంకం కలిగింది. కాలనీవాసులందరూ శనివారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు వద్దకు వెళ్లి సమస్యను వివరించారు. ఆయన వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు విస్తరణ భాగంగా గతంలో ఇళ్లు కోల్పోయిన వారందరికీ నెల రోజుల్లో టీడీఆర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రోడ్డు పనులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని వారికి సూచించారు. దీంతో జీవీఎంసీ అధికారులు శరవేగంగా రోడ్డు విస్తరణను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.

ఆక్రమణలు తొలగించి పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

ఇలాగైతే రాకపోకలెలా..?

గురుద్వారా, న్యూస్‌టుడే: బాలయ్యశాస్త్రి లేఅవుట్ మోర్ దుకాణం ఎదురు రహదారి పూర్తిగా దెబ్బతింది. ఏళ్ల నాటి రహదారి కావడంతో వర్షాలకు రెండు వైపులా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అభివృద్ధికి నోచుకోకపోవడంతో అటుగా ప్రయాణమంటే వాహన చోదకులకు కత్తిమీద సాములా మారింది. ఆ మార్గం గుండా వెళ్లడానికి సాహసించలేక చుట్టూ తిరిగి వేరే మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చోదకులూ.. జాగ్రత్త

గురుద్వారా, న్యూస్‌టుడే: టీపీటీకాలనీ లడ్డూగోపాల్ మిఠాయి దుకాణం పక్క మార్గంలో కాలువపై అమర్చిన సిమెంటు దిమ్మె ప్రమాదకరంగా మారింది. కాలువపై అమర్చిన సిమెంటు దిమ్మెను సరి చేయకుండా అలానే వదిలేయడంతో సగం పైకి తేలి రహదారి కన్నా ఎత్తుగా ఉండటంతో రాత్రుళ్లు వాహన చోదకులు వీటిని ఢీకొని గాయాలపాలవుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఏఎంసీకి పార్థివదేహం అప్పగింత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలోని బాలయ్యశాస్త్రి లేఅవుట్‌కు చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి టి.వెంకట సత్యనారాయణమూర్తి(78) భౌతిక దేహాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం శనివారం ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ) అనాటమీ విభాగానికి అప్పగించారు. అనారోగ్యంతో నెల రోజుల నుంచి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆయన శనివారం మృతి చెందారు. సావిత్రీబాయి పులే ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు, శరీర దాతల సంఘం జిల్లా కార్యదర్శి వై.నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు భౌతికదేహాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

'కేజీహెచ్ ఏఓ' బాధ్యతల స్వీకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కింగ్‌జార్జ్ ఆసుపత్రి(కేజీహెచ్) పరిపాలన అధికారిగా(ఏఓ) జి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. కేజీహెచ్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనకు ఏఓగా పదోన్నతి లభించింది. ఆయనకు కేజీహెచ్ మినిస్టీరియల్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ.రమణ, ఇతర వైద్యాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

సత్యనారాయణను అభినందిస్తున్న ఉద్యోగులు

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

సైనిక సేవలకు అభినందనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి, 2024లో కీర్తిచక్ర పురస్కారానికి ఎంపికైన మేజర్ రాంగోపాల్‌నాయుడుని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అభినందించారు. మధురవాడ ప్రాంతంలో నివాసం ఉంటున్న రాంగోపాల్‌నాయుడు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌తో రాంగోపాల్ నాయుడు కరచాలనం

గ్రామదేవతల జాతరకు ఆహ్వానం

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామపెద్దలు

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధార గ్రామదేవతలు కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్తమహాలక్ష్మి అమ్మవార్ల పండుగలో పాల్గొనాల్సిందిగా జీవీఎంసీ 50వ వార్డు తెదేపా అధ్యక్షులు సనపల వరప్రసాద్ శనివారం ఉత్తర శాసనసభ్యులు పి.విష్ణుకుమార్‌రాజును ఆహ్వానించారు. ఈనెల 8 నుంచి 20 వరకు ఈ పండుగలు జరపనున్నామని దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రాంగోపాల్, ప్రతినిధులు పి.రామచంద్రరావు, బగాది రాము, ఎస్టీవీ రమణమూర్తి, పి.రాంబాబు, భాజపా నాయకులు కూన వెంకట్రావు పాల్గొన్నారు.

వ్యాయామానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న ఆచార్య రాంజీ, క్లబ్ ప్రతినిధులు

మురళీనగర్, న్యూస్‌టుడే: వ్యాయామానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లైతే ఆరోగ్యంగా జీవించవచ్చునని ఏయూ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ రాంజీ పేర్కొన్నారు. సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాకర్స్ జిల్లా 101 గవర్నర్ కె.ద్వారకానాథ్ కొత్తగా సభ్యత్వం స్వీకరించిన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈనెలలో జన్మదినోత్సవం జరుపుకొంటున్న వాకర్స్ అందరికీ కానుకలు అందజేశారు. అనంతరం వాకర్స్ వాయిస్ నెలవారీ సంచికను అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించారు. పూర్వ అధ్యక్షుడు ఎన్.బుచ్చయ్య, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.భానుప్రకాష్, చొల్లంగి ప్రసాదరావు, క్లబ్ ప్రతినిధులు జి.విజయలక్ష్మి, ఎన్.ప్రకాశరావు, ఆర్.నాగేశ్వరరావు, పి.సతీష్‌కుమార్, జి.రామకృష్ణ, పి.గిరిధర్, ఎస్.సర్వరాజు, కె.వి.వర్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 74వ వార్డు వియ్యపువానిపాలెం, ముసిలినాయుడుపాలెం కొండప్రాంత కాలనీ దిగువన యూజీడీ పనులు చేపట్టి సిమెంటు మ్యాన్‌హోల్ పలకను అమర్చారు. ఇటీవల వర్షాలకు రోడ్డు కొంత కోతకు గురవడంతో సిమెంటు పలకను తన్నుకుని పడిపోతున్నారు. ప్రమాదాల దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి బాసట

గాజువాక, న్యూస్‌టుడే: రామచంద్రనగర్ కాలనీలో సాయిబాబా ఆలయ ప్రధానార్చకుడు విశ్వనాథశర్మ మృతిచెందడంతో ఆ కుటుంబానికి బాసటగా నిలవడానికి గ్రామ కమిటీ సభ్యులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా శనివారం 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 53,757లు ఆర్థిక సాయం అందజేశారు.

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: జురాసిక్ వరల్డ్, సుకన్య: కుబేర, సౌజన్య: తమ్ముడు

ఎస్టీబీఎల్‌లో సినిమాలు

స్క్రీన్-1: 3 బీహెచ్‌కే, స్క్రీన్-2: తమ్ముడు, స్క్రీన్-3: జురాసిక్ వరల్డ్, స్క్రీన్-4: కన్నప్ప

నేడు గాజువాక ఎమ్మెల్యేతో 'ఈనాడు-ఫోన్‌ఇన్'

ఈనాడు మీతోడు

గాజువాక నియోజకవర్గంలో వివిధ ప్రజా సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలు, అర్హులకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు... తదితర అంశాలను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఇందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తుంది. మీరు ఫోన్ చేసి వివరిస్తే ఎమ్మెల్యే తగు సమాధానం ఇస్తారు. -న్యూస్‌టుడే, గాజువాక

తేదీ: 06-07-2025 (ఆదివారం)	సమయం: ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు	ఫోన్ నెంబర్: 98494 65088

భౌభౌలతో జరభద్రం..!

నేడు ప్రపంచ జునోసిస్ దినోత్సవం

షిప్‌యార్డుకాలనీ (మల్కాపురం), న్యూస్‌టుడే : రోజురోజుకు జంతు ప్రేమికుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా శునకాలను పెంచుకోవడం సాధారణమైంది. తాము పెంచుకుంటున్న పెంపుడు శునకాలకు ఏ మాత్రం బాగోకపోయిన, చిన్న కష్టం వచ్చిన వాటి యజమానులు విలవిల్లాడిపోతారు. ఎంతో గారాబంగా పెంచుకుంటున్న ఈ శునకాల పట్ల కాస్త నిర్లక్ష్యంగా ఉన్నా అది పలు రకాల ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుంది.

జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులనే 'జునోసిస్'గా పిలుస్తుంటారు. నేడు ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, శునకాల సంబంధిత వ్యాధులు, ఆయా వ్యాధులు మనుషులకు సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రధానంగా వీధి కుక్కలు మనపై దాడి చేయకుండా ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలి అన్న అంశాలపై హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలోని ప్రభుత్వ పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్ మాటల్లో చూద్దాం..!

పెంపుడు జంతువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

షిప్‌యార్డుకాలనీలో ప్రభుత్వ ఆసుపత్రిలో శునకానికి శస్త్రచికిత్స చేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

★ పెంపుడు శునకాలకు ఏడు రకాల ప్రమాదకరమైన వైరస్ వ్యాధులు రాకుండా, ప్రతి ఏడాది సంబంధిత టీకాను పశువుల ఆసుపత్రిలో క్రమం తప్పకుండా వేయించాలి. ★ రేబిస్ వ్యాధులు సోకకుండా ఏడాదికి ఒక్కసారి యాంటీ రేబిస్ టీకాలను వేయించాలి.

★ ప్రతి రెండు నెలలకోసారి పెంపుడు శునకాలకు పొట్టపురుగుల మందును పట్టించాలి.

★ కుక్క కాటుకు గురైన పెంపుడు శునకానికి 0, 3, 7, 14, 28వ రోజుల్లో యాంటీ రేబిస్ టీకాలు వేయించాలి.

★ ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి పశువుల ఆసుపత్రికి పెంపుడు శునకాన్ని తీసుకెళ్లి ఆరోగ్య పరీక్ష చేయించాలి.

★ పెంపుడు శునకాలను ఇంటి ప్రాంగణంలో మాత్రమే ఉండేలా చూడాలి.

★ పెంపుడు శునకాలకు చిన్నారులను దూరంగా ఉంచాలి. పిల్లలు తమ చేతులను శునకం నోట్లో పెట్టకుండా చూడాలి. వాటితో ఆడుకున్న ప్రతిసారి చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ★ కుక్కలను బయట తీసుకెళ్లే సమయాల్లో ఇతర కుక్కలకు దూరంగా ఉంచాలి.

వీధి కుక్కల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు..: ★ వీధి కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్న సమయాల్లో ఒంటరిగా వాటి దగ్గరలో వెళ్లకూడదు. ★ వీధుల్లో కొత్త కుక్కలు వస్తే వాటి దగ్గరకు వెళ్లకూడదు. ★ ఎట్టి పరిస్థితుల్లో వాటిని రాళ్లతో కానీ కర్రతో కానీ కొట్టరాదు. ★ వాటి చేతులు, కాళ్లతో తాకరాదు. ★ చేతి కర్రను వెంట తీసుకెళ్లాలి. ★ కుక్కల కళ్లలోకి అనుమానంగా చూడకూడదు.

వీధి కుక్కలకు జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణ ఇలా...: ★ వీధి కుక్కలకు ప్రతి ఏడాది జీవీఎంసీ సిబ్బంది యాంటీ రేబిస్ టీకాలు క్రమంతప్పకుండా వేసేలా చూడాలి. తద్వారా రేబిస్ వ్యాధి రాకుండా నివారించవచ్చు. ★ అధిక శాతం రేబిస్ వ్యాధి వీధి కుక్కలు మనుషులపై దాడి చేసి కరవడం వలన సంక్రమిస్తున్నాయి. మనుషులకే కాకుండా పెంపుడు శునకాలపై కూడా ఈ వీధి శునకాలు దాడి చేసి, కరవడం వలన వాటికి రేబిస్ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

★ ప్రతి ఏరియాలో వ్యాధుల బారిన పడే వీధి కుక్కలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. తద్వారా చాలా వరకు వ్యాధులను అడ్డుకట్ట వేయవచ్చు. ★ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స పక్కాగా అమలు చేయాలి. తద్వారా వీటి సంతతిని నివారించవచ్చు.

గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

నేడు రేబిస్ టీకాలు..: ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో ఆదివారం ఉదయం నుంచి పెంపుడు శునకాలకు ఉచితంగా రేబిస్ టీకాలను వేయనున్నారు. సంబంధిత శునకాల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చెంతే చెత్త

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక 74వ వార్డు సింహగిరికాలనీ-సీతారామ్‌నగర్ దారి పక్కన మలుపు తిరిగే చోట ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. గతంలో అక్కడ చెత్తకుండీ ఉండేది. డస్ట్ బిన్‌ఫ్రీ పేరిట ఉన్న కుండీని జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ఆనాటి నుంచీ కుండీ లేక ఎక్కడా చోటులేనట్లు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గుట్టలుగా చెత్తను పడేస్తున్నారు. ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పురవ్వలు ఎగసిపడుతుండడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని నివాసితులు ఆందోళన చెందుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య	గాజువాక: 98494 65088 / పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

రైతుబజారు ఏర్పాటు చేయరూ?: కూర్మన్నపాలెం, దువ్వాడలో రైతుబజారు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి. -ప్రభాకరరావు, దువ్వాడ, **సమాధానం:** జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తాం. -శేషాద్రి, జెడీ

పెద్ద గెడ్డను పట్టించుకోండి: గాజువాక 65వ వార్డు వికాస్‌నగర్ ఐటీఐ రోడ్డులో గెడ్డను అభివృద్ధి చేయాలి. అలాగే పెదగంట్యాడ కండేపల్లివీధి-ఆటోనగర్ మార్గంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. -ఆనందరావు, 65వ వార్డు, సత్యనారాయణ, పెదగంట్యాడ ✔: ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

మేటలు తొలగించారు స్పందనకు వందనం

పంతులుగారిమేడ (గాజువాక), న్యూస్‌టుడే: 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా..'లో కాలువల దుస్థితిపై వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. 70వ వార్డు పంతులుగారిమేడ, చట్టివానిపాలెం, గాజువాక శివారు కాలనీల్లో స్పెషల్‌డ్రైవ్ పేరుతో మేటలను తొలగించడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నైపుణ్య శిక్షణతో రాణింపు: ఈడీ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : చదువుతో పాటు వృత్తి నైపుణ్య శిక్షణ అలవర్చుకుంటే ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ అన్నారు. గాజువాక న్యాక్ ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం ఎస్సీ అభ్యర్థులకు ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ అభ్యర్థులకు ఉపాధి భరోసా కల్పించడానికి ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. న్యాక్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. గత అయిదేళ్లగా న్యాక్ కేంద్రంలో ఎందరికో వృత్తి శిక్షణ ఇవ్వగలిగామని గుర్తుచేశారు. శిక్షకుడు భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ, చిత్రంలో న్యాక్ డైరెక్టర్ రవికుమార్ తదితరులు

7న అఖిలపక్ష కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో జరగనున్న జాతీయ కార్మిక సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 7న సోమవారం కార్మిక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు మంత్రి రాజశేఖర్, బోగవల్లి నాగభూషణంలు తెలిపారు. ఈ ర్యాలీలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు సాయంత్రం 4 గంటలకు పైపులైను జంక్షన్ నుంచి పాల్గొంటారని పేర్కొన్నారు.

కార్మిక సమ్మె విజయవంతానికి పిలుపు

సింధియా, న్యూస్‌టుడే: ఈనెల 9న జరపనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ యూనియన్ రిఫైనరీ ప్రాజెక్టు రోప్ గేటు వద్ద కార్మిక సంఘాలు ప్రచారం నిర్వహించాయి. సీటూ జోన్ మల్కాపురం కార్యదర్శి కె. పెంటారావు మాట్లాడుతూ.. జాతీయ సమ్మెలో అన్ని కార్మికవర్గాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో పలు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుకు ప్రభుత్వ రాయితీ

అగనంపూడి, న్యూస్‌టుడే : ఇళ్లపై సౌర విద్యుత్తు రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకునేవారికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్. రామకృష్ణ తెలిపారు. శనివారం అగనంపూడి పరిధి అభిరామ్ బ్లూహెవెన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్తు వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. కాలనీ సంఘ అధ్యక్షుడు ఎన్.ఎస్. రావు, కార్యదర్శి శ్రీనివాసరావు, డి.ఈ డి. శివశంకర వరప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తు యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఈఈ రామకృష్ణ తదితరులు

9న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 9న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని కార్మిక సంఘాలు తెలిపాయి. ముందు కార్మిక సంఘాలు సమ్మె నోటీసు అందజేసినా బ్లాస్టఫర్నెస్-3 ప్రారంభమైన నేపథ్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు తెలిపారు. ఈ అంశంపై జరిగిన సమావేశంలో ఇంటక్, సిటూ, హెచ్ఎంఎస్, వీఎస్ఈయు, టీఎన్‌టీయూసీ, వైఎస్సార్‌టీయూసీ, వీఎస్ఎంఎస్, యూజ్ తదితర సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

పీ-4 అమలుకు సమష్టి కృషి: ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, చిత్రంలో దయానిధి, జెడీ శేషాద్రి తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 అమలుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, అప్పుడే స్వర్ణాంధ్ర లక్ష్యసాధన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జోనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సేవాసంస్థల ప్రతినిధులతో పీ4 అమలు ప్రణాళిక, మార్గదర్శకాల గురించి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. బంగారు కుటుంబాలను గుర్తించాలన్నారు. జెడ్పీ బీఆర్ఎస్ శేషాద్రి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. గాజువాకలో సర్వే నిర్వహించగా 15వేల పేద కుటుంబాలను గుర్తించామని, పీ4లో వీరిని చేర్చే అంశం పరిశీలిస్తున్నామన్నారు. వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి దయానిధి, గాజువాక తహసీల్దార్ శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్, టీఎస్సార్ టీబీకే కళాశాల ప్రతినిధి ఉమామహేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాసాలమ్మకాలనీలో వార్డు అధ్యక్షులు నల్లారు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి హాజరై ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర పరిశీలకులు నజీర్, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, పప్పు రాజారావు, వార్డు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

నాయకులు వి.శ్రీనివాస్, గణపతి, రమేష్, జగదీష్, నాగార్జున, లోవరాజు, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గణబాబు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పథకాల గురించి వివరించారు. వార్డు కార్పొరేటర్ బి.రమణ, వార్డు అధ్యక్షుడు ఎస్.అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

86వ వార్డు రాసాలమ్మకాలనీలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

కరాస: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఉన్న ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం ఆవరణలో డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు సహకార పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు బి.శ్రీనివాసరావు, సహకార యూనియన్ విశ్రాంత ఉద్యోగి సోమేశ్వరరావు, డివిజనల్ కోఆపరేటివ్ అధికారి, డీసీసీబీ, పీఎస్‌సీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

మల్కాపురం: గుడివాడఅప్పన్నకాలనీలో శనివారం ఏపీ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో 'ఉచిత కుట్టు మిషన్ శిక్షణ' కేంద్రాన్ని ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షులు మాలినాయుడు, రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనీస పింఛను స్కీముకు పోరు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పదేళ్లుగా పోరాటం సాగిస్తున్న మినిమం పింఛను రూ. 9వేలు చెల్లించాలన్న డిమాండ్‌కు పాలకులు స్పందించకపోవడం బాధాకరమని, మళ్లీ పోరుబాటన సాగుదామని సిటూ జాతీయ నాయకుడు ఎన్.రామారావు అన్నారు. శనివారం నడుపూరు నూకాంబిక టెంపుల్ ఆవరణలో ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పింఛనుదారుల సమావేశం నిర్వహించారు. ఇంటక్ నేత మంత్రి రాజశేఖర్, సంఘం నాయకులు కణితి అప్పలరాజు, బి.అప్పలస్వామి, దీనబంధు, పంతులు శ్రీను, మంత్రి శంకర నారాయణ, బెల్లాల నాగేశ్వరరావు, గురప్ప తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న రామారావు

రూ.50 లక్షలతో కల్వర్టు పనులు

శీకువానిపాలెం(పెదగంట్యాడ), న్యూస్‌టుడే: తరచూ ముంపునకు గురవుతున్న 75వ వార్డు శీకువానిపాలెంలోని ప్రధాన రహదారిలో రూ. 50లక్షలతో డ్రైనేజీ వ్యవస్థ, కల్వర్టు పనులకు జీవీఎంసీ అధికారులు శనివారం శ్రీకారం చుట్టారు. కొద్దిపాటి వర్షాలకే పల్లపు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజల ఇబ్బందులు గుర్తించి వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులు చేపట్టినట్లు వార్డు తెదేపా నాయకులు తెలిపారు. నగర ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, ఇంజినీరింగ్ సిబ్బంది పనులను పర్యవేక్షించి గుత్తేదారునికి తగిన సూచనలిచ్చారు.

శాకంబరి అలంకరణలో అన్నపూర్ణాదేవి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు మాతృశ్రీనగర్‌లో వేంచేసిన కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శనివారం అమ్మవారు శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు నాగేశ్వరశర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పంచామృతాభిషేకాలు చేపట్టారు. మహిళలు లలితా సహస్ర నామ పారాయణం చేశారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్‌లో తెదేపా వార్డుఅధ్యక్షులు మాలినాయుడు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఎమ్మెలే గణబాబు ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులను, వైద్యాధికారులను ఆయన అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధిలోని పలు కాలనీలకు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. అగనంపూడి, దువ్వాడ సెక్టార్-2, యాతపాలెం, లక్కరాజుపాలెం, శివాజీనగర్, గల్లవానిపాలెం, శనివాడ, జాబిలీహిల్స్, గంగవరం, అజనగిరి కాలనీలకు సరఫరా నిలుపుదల చేస్తామని ఆయన తెలిపారు.

కలెక్టర్ స్థల పరిశీలన

అక్కిరెడ్డిపాలెం(నాతయ్యపాలెం), న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ శనివారం షీలానగర్, వడ్లపూడి ప్రాంతాల్లో పర్యటించారు. పీపీపీ విధానంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణాలకు అనువైన ప్రాంతాలపై గాజువాక మండల రెవెన్యూ అధికారులతో చర్చించారు. అనువైన స్థలాలు పరిశీలనకు కలెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి వచ్చారని స్థానిక రెవెన్యూ సిబ్బంది పేర్కొన్నారు.

అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

అధికారిపై దాడిని నిరసిస్తూ ధర్నా

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే : నేవల్ ఆర్మమెంట్ డిపో(ఎన్ఏడీ)లో పనిచేసిన ఓ అధికారిపై కొందరు చేసిన దాడిని నిరసిస్తూ శనివారం ఎన్ఏడీ ప్రధాన గేటు వద్ద ఇంటక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.మారయ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఈ యూనియన్ నాయకులు సుపారి గ్యాంగ్‌ను వేర్వేరు ప్రాంతాల నుంచి రప్పించి పథకం ప్రకారమే అధికారిపై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్ఏడీ గేటు వద్ద ధర్నా చేస్తున్న ఇంటక్ యూనియన్ నాయకులు

తల్లిదండ్రుల కమిటీ ఆందోళన

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్లో ఉచిత విద్య అందించే విషయంలో తమ పిల్లలపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వివక్ష చూపుతోందని తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని ఒక ప్రైవేట్ స్కూల్ ఎదుట ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరరావు, వెంకటకిశోర్ పాల్గొన్నారు.

పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

హౌసింగ్‌బోర్డు కాలనీలో రథయాత్రలో భక్తులు

వైభవంగా జగన్నాథ రథయాత్ర

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 76వ వార్డు హౌసింగ్‌బోర్డుకాలనీలో శనివారం రాత్రి జగన్నాథస్వామి రథయాత్ర కన్నులపండువగా సాగింది. నీల్‌చక్ర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామిని పురోహితులు ప్రత్యేక పూజల అనంతరం ఊరేగించారు.

తరలివచ్చిన భక్తజనం: అగనంపూడి: అగనంపూడిలో శ్రీ జగన్నాథుని రథోత్సవాల్లో భాగంగా స్వామివారు బుద్ధావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ★ ఉక్కునగరం : సెక్టారు-9లోని పూరీ జగన్నాథ ఆలయంలో శనివారం జగన్నాథుని తిరుగు రథయాత్ర ఉక్కునగరంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉక్కు డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ ఎస్.సి.పాండే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎ.ఐ.తో విప్లవాత్మక మార్పులు

సింధియా, న్యూస్‌టుడే: భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో విప్లవాత్మక మార్పులు రానున్నాయని సౌదీ అరేబియాలోని బజాన్ యూనివర్సిటీ సీనియర్ ఆచార్యులు డాక్టర్ రాజకుమార్ పేర్కొన్నారు. శనివారం సెయింట్ ఆన్స్ కాలేజీలో 'కృత్రిమ మేధా-విప్లవాత్మక సహకారం' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సదస్సులో వైద్యనిపుణులు డాక్టర్ గ్లోరియా, కాలేజీ ప్రతినిధులు సిస్టర్లు గెసిల్లా, ప్రేమకుమారి, క్లాసిన్, అధ్యాపకులు వై.ప్రేమలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో మద్యం గుర్తింపు

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం స్టేషన్ పరిధి జైఆంధ్రాకాలనీలో చేపట్టిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో భాగంగా మద్యం సీసాలను శనివారం మల్కాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన అంతర్యామి ప్రధాన్(48) ఇంట్లో ఏకంగా 41 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసుని సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

జైఆంధ్రాకాలనీలో ఓ ఇంట్లో మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న మల్కాపురం పోలీసులు

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. శనివారం గోపాలపట్నంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గణబాబు చేతుల మీదుగా స్థానిక నియోజకవర్గం అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి, చిన్నారుల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి విరాళం

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే : షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం బాలాజీకి ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం సుప్రభాతసేవ, తోమాలసేవ, అభిషేకం, అర్చన అనంతరం విశిష్ట పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో సుమారు 1500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక వేంకటేశ్వర కాలనీకి చెందిన రఘునాథరావు, లక్ష్మీ దంపతులు స్వామివారి అన్నప్రసాద ట్రస్టుకు రూ. 25116లు విరాళంగా అందజేశారు. సాయంత్రం బాలాజీ ఉత్సవమూర్తులకు సహస్ర నామార్చన పూజ చేపట్టారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులు, న్యాయవాదులతో ప్రాంగణం కిటకిటలాడింది. గాజువాక 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు అదాలత్‌నుద్దేశించి మాట్లాడారు. మొత్తం 1346 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించి రూ. 6.97 కోట్లు పరిహారం ఇప్పించగలిగారు. ఒక్క గాజువాక పోలీస్‌స్టేషన్ నుంచే 62 కేసులను పరిష్కరించారు. న్యాయమూర్తులు ఎస్.కవిత, ఎం.వెంకటశేషమ్మ, వి.పల్లవి, వై.శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేదమణి, చిరంజీవి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు, చిత్రంలో న్యాయమూర్తులు

విమల విద్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, కార్పొరేటర్ బి.గంగారావు

పాఠశాల ప్రారంభించండి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ విమల విద్యాలయాన్ని పునఃప్రారంభించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఉక్కునగరం విమల విద్యాలయం ఉపాధ్యాయులు, కార్పొరేటర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. ఉక్కునగరంలో పాఠశాల ప్రాంగణంలో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిటూ, సీపీయం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఉక్కు అధికారి బినయ్ ప్రసాద్‌ను కలవగా సోమవారం ఎంవోయూ లేఖ ఇస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు.

WANTED
HOME TUTOR
For 6th & 9th Student should be the best in
MATHS & SCIENCE
Time:6.00AM to 7.00 AM & 6.30 PM to 8.30 PM
Sal: 10,000 -18,000 P/M
Work Place : VEPAGUNTA
9553125215

WANTED
Qualified, Dedicated and Experienced
❖ PET's - 2 No's : Ladies Preferred
❖ KG TEACHERS : 2 No's
❖ ENGLISH, MATHS, PHYSICS: 8th to 10th Class
❖ COMPUTERS TEACHERS : 2 No's
Walk in on 7th & 8th JULY Between: 8.00 AM to 6.00 PM
GURUS' SCHOOL
Behind MSR SHOPPING MALL, VEPAGUNTA, VSP.
Ph: 8464996622, 8463996622

WORLD BIRYANI DAY GREETINGS
TODAY BIRYANI DAY OFFER
SM SRI MADHURAM FAMILY RESTAURANT
125/- CASH DISCOUNT ON PURCHASE OF 399/-
Catering Available
శ్రీ మధురమ్ ఫ్యామిలీ రెస్టారెంట్
10-2-50, 80 ఫీట్ రోడ్, పాత గాజువాక, విశాఖ -26
Cell: 9704832429, 9692149149

'WORLD BIRYANI DAY' ENJOY WITH ALPHA BUCKET BIRYANI
FAMOUS HYDERABAD DUM BIRYANI
Experience the flavours of Biryanis...
ONLINE ORDER FOR HOME DELIVERY
HOTEL Grand Alphaa & RESTAURANT
BUCKET BIRYANI @220 ONLY
BIRYANI STARTING FROM 220/-
Old Gajuwaka, VSP-26. Cell: 9866332923

(c) eenadu

7న మడ్డువలస నీటి విడుదల

వంగర, రేగిడి, న్యూస్‌టుడే: మడ్డువలస జలాశయం నుంచి ఈనెల 7న రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సాగునీరు విడుదల చేయనున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 65 మీటర్లు కాగా ప్రస్తుతం 64.60 మీటర్లకు చేరింది. ఖరీఫ్‌నకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని జలాశయం డీఈఈ పి. అర్జున్ తెలిపారు. సువర్ణముఖి, వేగావతి నదుల ద్వారా ప్రస్తుతం 600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని చెప్పారు. మొత్తం 30,077 ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు.

పొలాలకు నేడు తోటపల్లి జలాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 1.80 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే తోటపల్లి జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్‌కు ఆదివారం సాగు నీరు విడుదల చేయనున్నారు.

లోక్ అదాలత్‌లో 1,882 కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత అన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,882 కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. విజయనగరంలో 641, పార్వతీపురంలో 119, బొబ్బిలిలో 69, సాలూరులో 229, శృంగవరపుకోటలో 47, గజపతినగరంలో 348, చీపురుపల్లిలో 73, కొత్తవలసలో 342, కురుపాంలో 14 కేసులు రాజీ అయ్యాయని తెలిపారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు బి. అప్పలస్వామి, ఎన్. పద్మావతి, కె. నాగమణి, న్యాయసేవా సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఫసల్ బీమా

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విపత్తు సమయాల్లో రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నిలుస్తుందని కలెక్టర్ అంబేడ్కర్ చెప్పారు. దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. శనివారం జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటల బీమా, రుణాలు, కౌలు గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు, రుణ సాయం తదితర అంశాలపై చర్చించారు. వీటిపై అవగాహన కల్పించేందుకు లీడ్‌బ్యాంకు, వ్యవసాయశాఖ రూపొందించిన గోడ, కరప్రతులను ఆవిష్కరించారు. లీడ్‌బ్యాంకు ప్రబంధకుడు రమణమూర్తి, డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి, జడ్పీ సీఈవో బి.వి. సత్యనారాయణ, నాబార్డు డీడీఎం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రూ.4.67 కోట్లతో వసతిగృహాల మరమ్మతులు

జిల్లాలో రూ. 4.67 కోట్లతో 23 సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతుల పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నెలాఖరు నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ, రోడ్లు, భవనాల శాఖ అధికారులతో శనివారం సమావేశమయ్యారు. సోమవారం నుంచి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సాంఘిక సంక్షేమశాఖ డీడీ ఎం. అన్నపూర్ణ, ఆర్అండ్‌బీ ఎస్ఈ కాంతిమతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం జాగ్రత్తమ్మ!

ఆదివారం ప్రత్యేకం

● విజయనగరానికి చెందిన 45 ఏళ్ల రాజేశ్వరి ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆమెలో క్యాన్సర్ లక్షణాలు బయటపడ్డాయి. ఎప్పుడు జ్వరం వచ్చినా.. అలసటగా అనిపించినా దగ్గర్లో ఔషధ దుకాణానికి వెళ్లి మందులు తెచ్చుకునేవారు. ఆసుపత్రికి వెళ్దామని కుటుంబ సభ్యులన్నా ఇంట్లో పనులెవరు చేస్తారనేవారు.

● విజయనగరం జిల్లా కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో 40 ఏళ్ల మహిళ జూనియర్ అసిస్టెంటుగా పనిచేసేవారు. కళ్లు తిరిగి పడిపోతే సహోద్యోగులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. రక్తపోటు, మధుమేహం తీవ్రంగా ఉన్నాయని, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వైద్యులు తెలిపారు.



ఇంట్లో ఏ కష్టం వచ్చినా అందరికీ ధైర్యం చెప్పేది అమ్మ. అన్నీ సమకూర్చే ఆమె మంచం పడితే ఆ ఇంట్లో వెలుగులుండవు. ప్రస్తుతం అలాంటి ఘటనలు జిల్లాలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. పలువురు మహిళలు ఇటు ఇంటిని చక్కదిద్దుతూ.. అటు ఉద్యోగ బాధ్యతలు మోస్తూ తెలియకుండానే ఒత్తిడికి గురవుతున్నారు. సమయానికి చికిత్స చేయించుకోక వ్యాధుల బారిన పడుతున్నారు. అతివల ఆరోగ్యం విషయంలో కుటుంబీకులు శ్రద్ధ చూపాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

కుటుంబ బాధ్యతలతో ఒత్తిడికి గురవుతున్న వనితలు

విజయనగరం జిల్లా కేంద్రంలోని మహారాజా సర్వజన ఆసుపత్రికి వచ్చే ఓపీతో పాటు ప్రధాన ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదవుతున్న ఓపీని పరిశీలిస్తే రోజుకు 250 నుంచి 270 వరకు మహిళలు క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం, మానసిక ఒత్తిడి, ఎముకల సంబంధిత వ్యాధులతో వైద్యుల్ని సంప్రదిస్తున్నారు.

ఆందోళన.. మానసిక రుగ్మతతో: బాధ్యతలు, హార్మోన్ల మార్పులతో వనితలు ఎక్కువ ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అది రోగాలకు దారి తీస్తోంది. వీటిని తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్య కేసులు 58 ఉండగా.. అందులో 20 మంది మహిళలే.

ఉమ్మడి జిల్లాలో అనారోగ్యం కారణంగా ఆసుపత్రులను ఆశ్రయించిన మహిళల సంఖ్య (2022 ఏప్రిల్ నుంచి నేటి వరకు) పరిశీలిస్తే..

అంశం	కేసుల సంఖ్య
రక్తపోటు	53,718
మధుమేహం	24,659
రొమ్ము క్యాన్సర్	1,802
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్	1,785
మానసిక ఒత్తిడి-రుగ్మత	2,140
మూత్ర నాళాల ఇన్‌ఫెక్షన్	3,170
గర్భధారణ సమస్యలు	629

వైద్యులు ఏం చెబుతున్నారంటే..

★ తాజా కూరగాయలు, ఆకుకూరలతోపాటు డ్రైఫ్రూట్స్, పండ్లు తీసుకోవాలి. ★ తక్కువ కొవ్వుతో కూడిన ఆహారం తినాలి. ★ ప్రతిరోజూ వ్యాయామం/కనీసం నడక అవసరం ★ అధిక నీరు తాగాలి ★ ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ★ గర్భాశయ క్యాన్సర్ టీకా వేయించుకోవాలి.

– జి.మురళీకృష్ణ, జనరల్ ఫిజీషియన్, టెలీ మెడిసిన్ విభాగం

ఇంటికి మూలం, ఆధారం

మహిళ ఆరోగ్యమే కుటుంబానికి రక్ష. కుటుంబ సభ్యులు ఇంటి, ఇతర పనుల్లో సాయంగా ఉండాలి. అమ్మ ఉదయం నిద్రలేచినప్పట్నుంచి రాత్రి నిద్రపోయే వరకూ ఏం చేస్తుందో ఒక్కసారి పిల్లలు గమనిస్తే తెలుస్తుంది. వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయిలో మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపడుతూ వస్తోంది.

– ఎస్.జీవనరాణి, డీఎంహెచ్‌వో, విజయనగరం

విద్యుత్తు కేంద్రం ఏర్పాటుకు పరిశీలన

విమానాశ్రయంలో స్థలం మ్యాప్ పరిశీలిస్తున్న సూర్యప్రకాష్

భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో విద్యుత్తు కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర విద్యుత్తు శాఖ డైరెక్టర్ సూర్యప్రకాష్ శనివారం స్థలం పరిశీలించారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి విమానాశ్రయ ప్రాంతంలో పర్యటించారు. త్వరితగతిన కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ఈ లక్ష్మణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సురేష్‌బాబు, ఏఈ షేక్ మస్తాన్ వలీ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రేషన్ కార్డులొస్తున్నాయ్..

ఈనాడు, విజయనగరం

కొత్త కార్డు కావాలని..

వచ్చిన దరఖాస్తులు	: 51,939
పరిశీలించాల్సినవి	: 3,123
ఆమోదించినవి	: 41,739
తిరస్కరించినవి	: 7,107

ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని అర్హులకు కొత్తవి త్వరలో రానున్నాయి. కొత్త కార్డులకు దరఖాస్తుతో పాటు పాత కార్డుల్లో చిరునామా సహా పలు వివరాల్లో మార్పులు, చేర్పులకు మే 7 నుంచి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిన విషయం విదితమే. ప్రస్తుతం జిల్లాలో 5,71,228 మందికి రేషన్ కార్డులున్నాయి. కొత్తగా 51,939 మంది దరఖాస్తు చేసుకున్నారు. జేసీ స్థాయిలో ఆమోదంతో కొత్తవి మంజూరు చేస్తారు.

7 నుంచి ముద్రణ..: జిల్లాలో శనివారం ఉదయం నాటికి రేషన్ కార్డుల కోసం కొత్తగా 51,939 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మూడంచెల పరిశీలనలో నలభై వేల మందికిపైగా దరఖాస్తుదారులు అర్హులని యంత్రాంగం గుర్తించింది. వీటి పరిశీలన త్వరలో పూర్తి కానుంది. అర్హుల పేరిట నూతన రేషన్‌కార్డులను ఈ నెల 7 నుంచి ముద్రిస్తారు. హిజ్రాలకు సైతం రేషన్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర చరిత్రలో ఇదో కీలక నిర్ణయం కానుంది. విజయనగరం అర్బన్, భోగాపురం, పూసపాటిరేగ, రేగిడి ఆమదాలవలస మండలాల్లో అత్యధికంగా దరఖాస్తులొచ్చాయి. పరిశీలన ప్రక్రియ పూర్తయిన వాటిలో 78 శాతం వరకు కార్డులు మంజూరు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులుగా గుర్తించిన వారికి కార్డులు అందజేస్తామని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి మధుసూదనరావు చెప్పారు.

సమాచార వ్యవస్థ పక్కాగా ఉండాలి: ఎస్పీ

నేరవార్తా విభాగం: సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే బాధ్యత స్పెషల్ బ్రాంచ్ పోలీసులపై ఉందని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. శనివారం పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. వారు క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ఎస్‌బీ సీఐలు ఏవీ లీలారావు, ఆర్‌వీఆర్‌కే చౌదరి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

అయ్యన్నపేట: సింహాచలంలో ఈ నెల 9న అప్పన్న గిరి ప్రదర్శనకు విజయనగరం నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డీఎం జె. శ్రీనివాసరావు తెలిపారు. పది నిమిషాలకు ఒకటి చొప్పున సుమారు 80 బస్సులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

మినీ గోకులాల బిల్లు రైతుల ఖాతాల్లో జమ

నిర్మించిన గోకులం షెడ్డు

గుర్ల, న్యూస్‌టుడే: మినీ గోకులాలు నిర్మించుకున్నవారికి బిల్లులు జమ అవుతుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వైకాపా గత అయిదేళ్లలో ఈ పథకాన్ని అటకెక్కించింది. కూటమి ప్రభుత్వం దీన్ని పునరుద్ధరించింది. యూనిట్ విలువలో పదిశాతం లబ్ధిదారు చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. జిల్లాలోని 25 మండలాల్లో 1,014 యూనిట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 932 పూర్తయ్యాయి. తొలిదశలో నిర్మాణం పూర్తి చేసినవాటికి సకాలంలో బిల్లుల చెల్లింపులు జరగకపోవడంతో ఆందోళన చెందారు. వీటి నిర్మాణానికి జిల్లాలో రూ.10 కోట్ల నిధులు అవసరమని భావించి అధికారులు ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేశారు. ప్రాధాన్యతా క్రమంలో నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని విజయనగరం క్లస్టరు ఏపీడీ పద్మజ చెప్పారు.

జగన్నాథుడు.. జగదానందుడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణం కంచరవీధి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జగన్నాథ స్వామి ఉత్సవాలు నిర్వహించారు. బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు.

(c) eenadu

అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

విజయనగరం క్రీడా విభాగం, గ్రామీణం, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కజకిస్థాన్‌లో నాలుగు రోజులుగా జరుగుతున్న ఏషియన్ యూత్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో విజయనగరం మండలం కొండకరకం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవాని సత్తా చాటింది. స్నాచ్ 69 కిలోలు, క్లీన్-జర్క్ 90 కిలోల విభాగాల్లో బంగారు పతకాలు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు నీలంశెట్టి లక్ష్మి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెల్లాన లక్ష్మి, చల్లా రాము తదితరులు క్రీడాకారిణిని అభినందించారు. భవాని తండ్రి రెడ్డి ఆదినారాయణ తాపీ మేస్త్రి. ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు కాగా.. ఇళ్లు విక్రయించి మొదటి అమ్మాయికి పెళ్లి చేశారు. అయినా వెనుకడుగు వేయకుండా రెండో కుమార్తె భవానిని పట్టుదలతో వెయిట్ లిఫ్టింగ్‌లో తర్ఫీదు ఇప్పించారు. కష్టానికి ఫలితం దక్కిందని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సాధించిన పతకాలతో భవాని

5 గంటలపాటు అవస్థ

● లారీ బోల్తాపడి నిలిచిన వాహనాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని పారాది వద్ద శనివారం తెల్లవారు జామున రామభద్రపురం వెళ్తున్న లారీ బోల్తాపడింది. ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో పక్కకు ఒరిగి, బోల్తా పడింది. దాన్ని తప్పించబోయి మరో భారీ వాహనం రహదారి పక్కన కూరుకుపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోయాయి. అయిదు గంటల పాటు చోదకులు నరకయాతన పడ్డారు. కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటు విశాఖ వైపు వెళ్తున్న లారీ, బస్సులు, ఇటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వెళ్లే భారీ వాహనాలు నిలిచిపోయాయి. సీఐ సతీష్‌కుమార్ రెండు క్రేన్లు తెప్పించి అతి కష్టం మీద లారీలను బయటకు తీయించారు. శుక్రవారం ఉదయం కూడా బొగ్గు లారీ పారాది సమీపంలో బోల్తాపడింది.

మెట్టవలస వద్ద బారులుతీరిన వాహనాలు

నైపుణ్యం పెంపుతో స్వయం ఉపాధి

గరివిడి, న్యూస్‌టుడే: మహిళా రైతులు నైపుణ్యాలను పెంచుకుని స్వయం ఆధారిత జీవనోపాధులతో ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్)కి చెందిన జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (నార్మ్) డైరెక్టర్ గోపాల్‌లాల్ అన్నారు. జిల్లాలో ఎస్సీ మహిళా రైతుల ఆర్థికాభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకంపై ఐసీఏఆర్, తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పశువైద్య కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించాయి. శనివారం ముగింపు కార్యక్రమంలో గోపాల్‌లాల్ మాట్లాడారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. చిన్నజీవాల పెంపకం యూనిట్లను లాభసాటిగా మలచుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళా రైతు స్వయం ఉపాధిని పొందేందుకు రెండు మగగొర్రె పిల్లలు చొప్పున పంపిణీ చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను, శిక్షణ ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ శిరీష, పశుసంవర్ధక శాఖ ఏడీ సుబ్రమణ్యం, ఎల్ఎఫ్‌సీ విభాగాధిపతి డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నార్మ్ డైరెక్టర్ గోపాల్‌లాల్

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

మెంటాడలోని ఓ దుకాణంలో పకోడి చేస్తున్న మంత్రి సంధ్యారాణి

మెంటాడ, న్యూస్‌టుడే: గడిచిన అయిదేళ్లలో జరగని అభివృద్ధిని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే చేసి చూపిందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. శనివారం మెంటాడలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రగతి వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాలూరు నియోజకవర్గంలో వంద రోజుల్లో వంద రహదారులు నిర్మించినట్లు పేర్కొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు సీహెచ్ వెంకటరావు, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రచార కార్యదర్శులు జి.అన్నవరం, జి.ముసలినాయుడు, రవిశంకర్, గౌరీశంకర్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

ఇంటింట ప్రచారంలో మంత్రి కొండపల్లి

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం పాలకొండ మండలం తుమరాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు జమచేయనున్నట్లు తెలిపారు. కొత్త పింఛన్లు, గత తెదేపా హయాంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం బకాయిల విడుదలకు సీఎం నిర్ణయించారన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, డీసీసీబీ అధ్యక్షుడు సూర్యనారాయణ, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు పాల్గొన్నారు. ● గత ప్రభుత్వ హయాంలో కాలనీ ఇళ్లు ఇచ్చారని, హైటెన్షన్ విద్యుత్తు తీగలు కారణంగా నిర్మాణాలు చేపట్టడం కుదరలేదని, తీగలు మార్చేందుకు డబ్బులు అడుగుతున్నారని లబ్ధిదారులు మంత్రికి విన్నవించారు. స్పందించిన కొండపల్లి ట్రాన్స్‌కో ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	98	166	176

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist-535 270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	B.TECH / DIPLOMA
	CSE (COMPUTERS)	B.TECH / MCA / DIPLOMA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (MALE & FEMALE)	D.P.ED, B.P.ED

● Please send your resumes to E-mail: balajee.edu@gmail.com
● 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 7799772299, 8886663000

జాగ్రత్తగా ఉంటే.. జూలీతో జాలీనే..

న్యూస్‌టుడే- గరివిడి

మనిషి జీవితంలో పెంపుడు జంతువులు భాగమవుతున్నాయి. ఒకప్పుడు ఇంటి కాపలాకు పరిమితమైన కుక్కల పెంపకం ప్రస్తుతం స్టేటస్ సింబల్‌గా మారింది. కుందేళ్లు, పిల్లులు వంటివీ కూడా పలువురు పెంచుతున్నారు. అభిరుచి మంచిదైనా.. అప్రమత్తత అవసరమని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారు. జంతువుల నుంచి మనుషులకు.. మనుషుల నుంచి జంతువులకు సోకే వాటిని జునోటిక్ వ్యాధులంటారు. నేడు **ప్రపంచ జునోసిస్ దినోత్సవం** సందర్భంగా ఆ జాగ్రత్తలపై 'న్యూస్‌టుడే' కథనం.

జంతువులు, పశుపక్ష్యాదుల ద్వారా మనుషులకు సంక్రమించే జునోటిక్ వ్యాధులు సుమారు 280 వరకు గుర్తించారు. వీటిలో ప్రధానంగా రేబిస్, మెదడువాపు, రింగ్ వార్మ్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, ఎబోలా, నిఫా, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, లెప్టోస్పైరోసిస్, సాల్మోనెల్లోసిస్, లిస్టిరియోసిస్, క్షయ, అమీబియాసిస్, గజ్జి, తామర, హైడాటిడోసిస్ వంటివి ఉన్నాయి. వీటిలో అత్యంత ప్రమాదకరమైనది రేబిస్. వీధి కుక్కల నుంచి ఇది వేగంగా వ్యాప్తి చెంది ప్రాణాంతకంగా మారుతుంది.

శునకానికి టీకా వేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వైవీ రమణ

ఉచితంగా రేబిస్ టీకాలు..

జునోసిస్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాల్లో ఆదివారం రేబిస్ టీకాలు ఉచితంగా వేసేందుకు ఏర్పాట్లు చేశాం. పెంపకందారులంతా వినియోగించుకోవాలి. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. జునోటిక్ వ్యాధులపై పోషకులకు అవగాహన కల్పిస్తున్నాం.

– వైవీ రమణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

జిల్లాలో ఇలా.. పెంపుడు శునకాలు: సుమారు 1.90 లక్షలు ● ఆవులు: 3,77,960 ● గేదెలు: 97,845 ● గొర్రెలు: 4,48,154 ● మేకలు: 1,56,511 ● వీటి నుంచి రక్షణకు 20 వేల టీకాలను సిద్ధం చేశారు. దినోత్సవం సందర్భంగా నేడు 119 కేంద్రాల్లో టీకాలు వేయనున్నారు.

శుభ్రతే.. భద్రత

● పెంపుడు జంతువుల నివాస స్థలాలను రోజూ డెటాల్, పినాయిల్ ద్రావణంతో శుభ్రం చేయాలి. ● శుభ్రమైన పాత్రల్లో వాటికి నీరు, ఆహారం అందించాలి. ● జంతువుల శరీరంపై గాయాలైన ప్రదేశాలను నేరుగా తాకకూడదు. ● రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాటికి స్నానం చేయించాలి. వాటికి సపర్యలు చేసిన వ్యక్తులు వెంటనే చేతులు శుభ్రం చేసుకుని స్నానం చేయాలి. ● షెడ్‌లలో ఉంచితే ప్రత్యేక కేజ్‌లను ఏర్పాటు చేయాలి. ● పెంపుడు జంతువులకు ఎలాంటి అనారోగ్య సమస్య తలెత్తినా.. వైద్యులను సంప్రదించాలి.

ఫ్లోరైడ్ నివారణ అందరి బాధ్యత

రాజాం, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ నివారణ కోసం గ్రామీణ నీటి సరఫరా, ఆరోగ్యశాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని ఆ విభాగం జిల్లా అధికారిణి అరుణజ్యోతి అన్నారు. రాజాం ఆదర్శనగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నీటిలోని ఫ్లోరైడ్ శాతాన్ని లెక్కించి, మోతాదుకు మించి ఉంటే తక్షణమే నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అనుమానితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశించారు. బ్లాక్ సాల్ట్ అధికంగా ఉండే జంక్ ఫుడ్స్, చిప్స్, పానీపూరి వంటివి పిల్లలు, యువత ఎక్కువ తీసుకుంటే దీని బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వైద్యాధికారి డా.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మిగుల సీట్ల భర్తీకి 7న కౌన్సెలింగ్

వేపాడ, న్యూస్‌టుడే: విజయనగరం, మన్యం జిల్లాల్లోని 13 అంబేడ్కర్ గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీకి ఈ నెల 7న నెల్లిమర్లలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సమన్వయకర్త ఎస్.రూపావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయిదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం సీట్ల భర్తీకి సంబంధించి విద్యార్థినులకు ఉదయం 9 గంటలకు, విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటి గంటకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందినవారు మాత్రమే హాజరుకావాలని కోరారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు.. నూజివీడు రూరల్: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీల ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామన్నారు. కొత్త విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎవర్నీ నమ్మొద్దు.. సమస్యలో ఇరుక్కున్నా!

● లేఖరాసి యువకుడి ఆత్మహత్య

రాజాం, న్యూస్‌టుడే: 'అమ్మా, నాన్నా, తాతయ్యా బాధపడకండి. ఎవరినీ నమ్మొద్దు. పవన్ (మృతుడి సోదరుడు).. నీవే వీరిని జాగ్రత్తగా చూసుకోవాలి. నేను ఒక సమస్యలో ఇరుక్కున్నా'. ఇదీ ఆత్మహత్యకు పాల్పడే ముందు లేఖలో ఓ యువకుడి వేదన. ఇంజినీరింగ్ చదివాడు. మంచి ఉద్యోగం సాధించడానికి ప్రయత్నిస్తున్నాడు. అంతవరకూ కుటుంబానికి ఆసరాగా నిలవడానికి ఒక ప్రైవేటు ఆర్థిక సంస్థలో చేరాడు. ఏమైందో తెలియదు. శనివారం ప్రాణం తీసుకున్నాడు. రాజాం పట్టణంలో యువకుడి ఆత్మహత్య స్థానికంగా కలకలం రేపింది. ఎస్సై వై.రవికిరణ్ చెప్పిన వివరాల ప్రకారం.. వంగర మండలం కొప్పరకు చెందిన బూరి శ్రీనివాసరావు (29) పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికంగా ఒక ఆర్థిక సంస్థలో పక్షం రోజులుగా సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూ.. తెలగా వీధిలోని అద్దె గదిలో స్నేహితుడితో కలిసి ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం స్నేహితుడు సొంతూరు వెళ్లాడు. మూడు నెలలుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న యువకుడు ఈనెల 4న ఉదయం తండ్రి నారాయణరావుకు ఫోను చేసి మళ్లీ నొప్పి తిరగబెట్టిందని చెప్పాడు. మందులు వాడితే తగ్గిపోతుందని ఆయన ధైర్యం చెప్పారు. ఇంతలోనే అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యువకుడు రాసినట్లు భావిస్తున్న లేఖను స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసరావు మృతితో కన్నవారు కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడు కడుపు నొప్పితో బాధపడుతున్నాడని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు.

శ్రీనివాసరావు (పాత చిత్రం)

ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

అయిదుగురికి తీవ్ర గాయాలు

కురుపాం గ్రామీణం, పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశాలోని పిప్పలగూడ ఘాట్ రహదారిలో శనివారం సాయంత్రం ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అయిదుగురు తీవ్రంగా గాయపడగా.. మిగతా పదిమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. గుమ్మలక్ష్మీపురం మండలం కొందుకుప్ప, మూలిగూడకు చెందిన 15 మంది రాయగడలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రకు బయలుదేరారు. పిప్పలగూడ ఘాట్ రోడ్డుకు చేరుకున్న తర్వాత ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న సుమతి, స్నేహ, జయంతి, స్రవంతి, శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో 10 మంది స్వల్పంగా గాయపడగా 108లో కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు.

తీవ్రంగా గాయపడిన స్నేహ, సుమతి

3 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని అయ్యన్నపేట సమీపంలో వాకింగ్ ట్రాక్ వద్ద శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 3 కిలోల గంజాయి, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం రాత్రి వెల్లడించారు. నగరంలోని ఎల్‌బీజీ నగర్‌కు చెందిన ఎం.కృష్ణవర్ధన్ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించి, జల్సా చేయాలనుకున్నాడు. ఒడిశా రాష్ట్రం రాయగడలో 3 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. అయ్యన్నపేట సమీపంలో వాకింగ్ ట్రాక్ వద్ద తిరుగుతుండగా.. అజ్ఞాత వ్యక్తుల నుంచి సమాచారం అందింది. రెవెన్యూ అధికారులతో పాటు ఆ ప్రాంతానికి చేరుకొని అదుపులోకి తీసుకున్నాం. విచారించగా.. నేరం అంగీకరించాడు. ఇతడిపై గతంలో పలు కేసులు ఉన్నాయని సీఐ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హౌస్‌కీపింగ్ సర్వీస్ మీ ఇంటి వద్దకు వచ్చి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హౌస్, సోఫాసెట్, డస్ట్, గ్లాస్, వాటర్ ట్యాంక్ etc.,) Cell: 8520804641, 9959138591.

BUILDING CONSTRUCTION

మీ స్థలంలో విల్లా / ఇండిపెండెంట్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. Cont : మహదేవ్ కన్‌స్ట్రక్షన్స్, VZM. Ph : 9440191106.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

HEALTH & CARE

మత్తు వ్యసనాలు నిద్రలేమి అతి ఆలోచనలు డిప్రెషన్ SEX కుటుంబ సమస్యలకు పరిష్కారం MIND POWER విజయనగరం గంటస్తంభం పక్కన 888 55555 13

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్ Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM FOR APPOINTMENT : 63054 71147

HOME NEEDS

INTERIOR DECORATORS

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ దరకు చేయబడును. ఫోన్: 92467 17108

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు నేర్పించబడును. అడ్మిషన్లు ప్రారంభం. Ct: సెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ VZM. Ct: 9966666659, 9394789246.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

VZM Town 2 BHK 900 Sft. Flat for sale with Carparking, Srinivasanagar, 100 ft. Ring Road, very closed to SUN School Zone. Cont: 7893100799.

3 BHK Flat N/F, 1580sft అమ్మకమునకు కలదు. @ హనుమంతవాక హైవే ప్రక్కన విశాఖపట్నం క్లియర్ టైటిల్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 9705940444.

3 BHK- 2700 Sft - 2.7 Crore - Full Wood Work - 2 Cars Parking - 100 Yds Undivided. ✆ 9849301758

750 Sft 2 B/R W/F G/F flat with lift and bike parking in Vizianagaram is for sale for Govt rate. ✆ 9848842342

తాళ్ళవలస (తిరుమల స్కూల్) హైవేకి దగ్గరగా 950 Sft. నార్త్, సౌత్ ఫేసింగ్ న్యూ ఫ్లాట్స్ రీజనబుల్ ధరకు అమ్మకమునకు కలవు. ✆ 7569397533.

2, 3 BHK VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్) 950, 1300 sftలు వరుసగా 25, 30 Lakhs N, S/F, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 100% వాస్తు. రెడీటు ఆక్యుపై Cont : 7032505552.

VZM పట్టణంలో Phoolbagh, Ayyappa Nagarలో Group Houseలో Flat అమ్మకమునకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించవలసిన నెం.6281087150.

VZM జిల్లా సింగపూర్ సిటీలో, కామేశ్వరి ప్లాజానందు థర్డ్‌ఫ్లోర్, ఫ్లాట్ నెం.402, 1100 Sq.ft. సౌత్‌ఫేసింగ్‌లో ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Car పార్కింగ్‌తో ✆ 7013473619.

VZM జిల్లా రైల్వే స్టేషన్ ఎదురుగా గల వసంత విహార్‌లో V.V.ఆర్కేడ్ నందు, ఈస్ట్ ఫేసింగ్, 1100 Sq.ft. ఫస్ట్‌ఫ్లోర్, Flat No.201 అమ్మకమునకు కలదు. కార్ పార్కింగ్ కలదు. సం॥ 7013473619, 7993302878.

HOUSE FOR SALE

2BHK Individual House for Sale at KVR Estates, Sarika 200 Sq.yards ready to occupy. Cont: 9346295125.

విజయనగరం రింగ్ రోడ్ ముంతాజ్ హోటల్ వెనుక 2వ లైన్‌లో 260 Sq.Yలో 2 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 8008286565.

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

New & Excellent Duplex house for sale. East, South 2 roads corner in 267 Sq. Yards at VZM. KVR Estates near Ramanarayanam (VZM-Gotlam) serious buyers only. Cont : 9849798010, 9010190173.

LAND FOR SALE

9Acres Land for sale, Parvatipuram Manyam district, Salur Mandal, Dattivalasa Village. Contact: 9849512345.

భూమి అమ్మకం ఆనందపురం జంక్షన్ నుండి 1 కి.మీ॥ దూరంలో సైట్లు 300 చ॥గ॥లు, 450 చ॥గ॥లు హైవే ఫేసింగ్ రెసిడెన్షియల్ / కమర్షియల్ ఆనందపురం నుండి పెందుర్తి హైవే తక్కువ ధరలో... 98661 22948

PLOT FOR SALE

Commercial Plots at Ranastalam @ 5500/- Per Sq.Yd., 60 Sq.Yds. 99 Thousand. Reg. & Remaining Balance in 6 Months. Cont.: 9100926640.

విజయనగరం ఫూల్‌బాగ్ సాయినగర్ కాలనీలో 100 Sqy (15x60) మరియు YSR నగర్ వద్ద సప్తగిరి కాలనీలో 66 Sqy. (18x33) ఇళ్ల స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 8919058186.

VZM, జమ్మునారాయణపురం, విశాఖ బ్యాంకు కాలనీలో ఉదా 300 చ॥గ॥ (45x60) N/F 40 అ॥ రోడ్డు కలిగిన స్థలం అమ్మకం. ✆ 9959975015, 7287873699.

ఆఫర్.. ఆఫర్.. చెల్లూరు హైవేకి అతి దగ్గరలో VMRDA లే అవుట్ నందు Open Plot అమ్మకానికి కలవు. C.C. రోడ్లు మొ॥ సదుపాయాలతో స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోను. ✆ 8142619849.

300 Sq.Yds. Site at Sy. No. 222 Lakshmi Narasimhanagar Layout, (Panchayati) Istakameswari Temple Rd., Sarika Vill., VZM. ✆ 9849636969.

800 Sq.Yds. (400+400) (E/S/W 33 Ft Roads) 300 Mts to Ramnarayan Temple & Bhasyam School, 1 KM to New Green Field Raipur Highway. Ph: 9966633166.

Kothavalasa to S.Kota Road Abiding Commercial Site for Sale. Total Extent 1016 Sq.Yds. 46x198 Land Conversion done. 7075386469.

Well Developed VMRDA, RERA Approved Gated Villa Plots near Bhongapuram Airport, Ayinada Junction, Kothavalasa. Direct Company Sale. 7995199520.

300 Sq.Yds, North Facing, 4 KM from NH-16, Kothavalasa Village, Bheemunipatnam (MD). PH: - 98499 77159

North facing 333 sq.yd (73x41ft) with boundary & gate sale in VUDA colony Babametta VZM. Call: 9490233554.

232 Sq.yds Open plot for sale at Maruthingar phasa II, KL Puram, Vizayanagarm Dist., Contact No: 8978383310

మారికవలస దగ్గర బోరవానిపాలెం హైవేకి దగ్గర్లో BSNL లేఅవుట్‌లో 200 గ॥ సౌత్ ఫేసింగ్ VUDA హౌస్ సైట్ అమ్మకానికి కలదు. ✆ 7569397533.

VZM టౌన్ పాల్‌నగర్ 6th లైన్‌లో 300 చ॥గ॥ నార్త్ ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీ. ✆ 8341628249.

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

అర్జెంట్ సేల్ రాయపూర్ హైవే చెల్లూరి జం॥ 360 గ॥ ఉదా N/F (ఉత్తర రోడ్‌పోటు) స్విమ్మింగ్ పూల్, పార్క్, ఓపెన్ ఆడిటోరియం మొ॥ గ॥ 1300/-. డైరెక్ట్ పార్టీ. 9059293999.

విజయనగరం గంట్యాడ మండలం లక్కీ డాం గ్రామంలో VMRDA లేఔట్ అన్ని డెవలప్‌మెంట్లు పూర్తి చేసి ఉన్నాము రాయపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేకి చెల్లూరు గొట్లాం రింగ్ రోడ్డుకి మధ్యలో గల లక్కీ డాం జంక్షన్ కమర్షియల్‌గా అన్ని సదుపాయాలతో ఉంటుంది. రాయపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే కారణంగా విజయనగరానికి మెయిన్ ఎంట్రీ అవుతుంది. అందువల్ల ఇక్కడ ఇన్వెస్ట్‌మెంట్ త్వరగా రెట్టింపు అవుతుంది. ఏ మార్కెటింగ్ పర్సన్ లేకుండా డైరెక్ట్ సేల్‌తో లేఅవుట్ క్లోజింగ్ ఆఫర్‌తో తక్కువ దరతో అవకాశాన్ని కల్పిస్తున్నాం. ఫోన్ : 9347205511

బొబ్బిలి, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా దాత్రి లే-అవుట్‌లో 30x65=217 గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9948171530, 7093138203.

విజయనగరం అద్దెపల్లి వారి వీధిలో 840 గజాలు (53x142) స్థలం అమ్మకమునకు కలదు & 1250 Sft 1st floor శివాలయం వీధిలో ఆఫీసులకు అద్దెకు కలదు. సం: 9908304888.

LEASE

విజయనగరం జిల్లా దగ్గర, చీపురుపల్లిలో మంచి రన్నింగ్ కండీషన్లో ఉన్న సా మిల్లు, ఒక ఎకరా స్థలంలో అన్ని సౌకర్యాలతో లీజుకు కలదు. ✆ 9985914225.

TO LET

2BHK with Car Parking in between Sun School and Fort City School for rent. Mobile: 9441837846 or 7013056499.

JOBS

Wanted Business Associate Leaders TATA AIA Life Insurance Company Age: 27 Y above Qly: 10th / Inter / Degree Walk in Interview ✆ 9441813850.

విజయనగరం రింగ్ రోడ్‌లో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (Female) కావలెను అర్హత : డిగ్రీ & కంప్యూటర్ అనుభవం కలవారికి ప్రాధాన్యత. సం: 9492933336.

విజయనగరంలో గల ప్రముఖ స్పా నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్లు (Male) కావలెను. Qly: Degree / MBA. (Freshers also apply) Con: 9291221394, 9666363631.

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో సెంట్రల్ & స్టేట్ వివిధ సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు జూనియర్ & సీనియర్ అసిస్టెంట్స్, DEO's, బుకింగ్ & కమర్షియల్ క్లర్క్స్, గేట్ మెన్, ట్రాక్ మెన్, అటెండర్స్, అనౌన్సర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. Q : 10th, Inter, ITI ఆల్ ట్రేడ్స్, డిప్లొమా, B.Tech ఆల్, ఏనీ డిగ్రీ, PG, MBA, MCA - M/F జీ : 18K to 46K Age : 18 to 42 ✆ 9030022830.

ASTRIUM SOLAR SOLUTIONS (Solar panel installation company) Seethammadhara, Vizag Braches: Ongole, Tirupati, URGENT REQUIREMENT ❖ SALES EXECUTIVES- 10 Sal-15,000 to 20,000 + incentives ❖ TELE CALLERS- 5 Computer knowledge must Sal-10,000 to 12,000 + incentives WhatsApp / Contact on 9381403737, 8019923737

Required 4 to 6 Yrs. Experience Civil Construction Project Manager. Billing Engineers & Site Engineers. Location: Parawada & Atchuthapuram. inarprojects@gmail.com

Wanted Fresh/ Experienced Sales Engineers (B.Sc./ B.Tech./ Diploma) for Marketing Industrial Boilers, Water Treatment Plants & Chemicals of Thermax Make. E-mail Id: am.vizag@gmail.com Ph.: 7093457605.

STAFF REQUIRED for New Railway BG line Project (EPC) Civil Engineers B.Tech / Diploma. PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects. STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc. SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment. Contact: 9652966244 Send CVs to mail: epcrailwayprojects@gmail.com Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

రియల్ ఎస్టేట్‌లో 26 సం॥ అనుభవం గల భూమాత గ్రూపులో డిప్యూటీ డైరెక్టర్స్ -2, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ -2, ప్రాపర్టీ అడ్వైజర్స్ -5, VZM, వైజాగ్ బ్రాంచిల్లో కావలెను. LIC, చిట్స్, రిటైర్డ్ పర్సన్స్ - M/F. సం॥ 9912411477.

Ephraim Enterprises పార్వతీపురంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీంలీడర్స్, జిల్లా మేనేజర్స్‌గా కావలెను. జీతం 21వేలు నుండి 45వేలు లోపు. Cell: 9704107303, 9182830888, 9959166316.

ప్రముఖ సెల్ షోరూమ్‌లో సేల్స్ చేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. వయస్సు: 18-35 సం॥, విద్య: 10+, జీతం: 10 వేలు, రూమ్ & భోజన వసతి సదుపాయం కలదు. & కమీషన్. ఆడ పనిమనుషులు కావలెను. వయస్సు: 18+, జీతం: 10,000/- ✆ 9848380275/ 8074447933.

విశాఖలో కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు మేల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, సైట్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ✆ 7665993999.

బ్యాంక్, డాక్‌యార్డ్, ఫార్మా కంపెనీ, APEPDCL, సబ్ స్టేషన్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీకి Q : 10th to Degree, ITI, Diploma, B.Tech, MBA ఆల్ బ్రాంచెస్ స్టాఫ్ కావలెను. జీ : 15K to 50K ✆ 8179806919.

వైజాగ్ నేవల్ డాక్‌యార్డ్‌కి హెల్పర్స్, ఫిట్టర్స్, ఫైర్‌మెన్, ట్రాఫిక్ గైడ్స్ (ఔట్ సోర్సింగ్ జాబ్స్) డేటా ఎంట్రీ స్టాఫ్, సూపర్‌వైజర్స్, డిప్లొమా, B.Tech స్టాఫ్ కావలెను. జీ : 10K to 40K ✆ 8179530249.

ప్రసిద్ధి గాంచిన 60 సం॥ BIC Bangalore అగరబత్తి కంపెనీకి ఏరియా వారిగా మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన బుకింగ్ ఏజెంట్స్ కావలెను. 91825 13352.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

MARKETING/ SALES

Wanted PRO's / marketing staff for a reputed residential school in visakhapatnam. Contact - 9441225296, 7569534430.

FACULTY/ TEACHERS

KNBR Upper Primary School, కొత్త అగ్రహారం 1వ వీధి, విజయనగరం నందు వర్కు చేయుటకు అనుభవంగల క్వాలిఫైడ్ టీచర్స్ కావలెను. జీతం అనుభవం ఆధారంగా ఇవ్వబడును. సెల్: 9331446385.

WANTED Teachers of TELUGU, ENGLISH & SOCIAL Studies with high school Teaching Experience are Required to work at SSS School (Garividi). Salary Negotiable as per the candidate's Experience. Send Resume to ✆ 9063666325

ENGINEERING

We Require Graduate/ Diploma Engineers For the Following Positions in our Visakhapatnam Branch. Electrical Site Engineers - 2 No.s, Civil Site Engineers - 2 No.s Having Min. 2 Years Experience in Civil and Electrical Works. Send Resumes to gvsvizag@gmail.com/ gvsactvizag@gmail.com

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ విజయనగరం టౌన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు - 11 మంది కావలెను. జీతం: 15000/-, PF & ESI. సంప్ర: 99893 70717.

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్ కావలెను. Qlf: 10th, డిగ్రీ, హిందీ మాట్లాడాలి. జీ॥ 14 వేలు+ రూమ్+ PF+ ESI. గరివిడి, విజయనగరం జిల్లా. Ct: RSR, 77029-59468, 0891-3570630.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

సిబ్బందితో మాట్లాడుతున్న డీసీసీబీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున

గంట్యాడ, గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. గంట్యాడ ప్రాథమిక సహకార బ్యాంకును తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. డిపాజిట్లను పెంచాలని సూచించారు. అనంతరం బ్యాంకు పరిసరాలను పరిశీలించి, శుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. బ్యాంకు ప్రబంధకురాలు సబితాకుమారి, పర్యవేక్షకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గుడి రహదారి బాగు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్లలో రాజాలమ్మతల్లి గుడి రహదారిలో గ్రామానికి చెందిన మంత్రి వెంకటరమణ తన సొంత నిధులు రూ.20 వేలతో క్రషర్ బుగ్గి వేయిస్తున్నారు. ఆదివారం గ్రామదేవత వారాల సందర్భంగా గ్రామస్థులు పసుపు, కుంకుమలు సమర్పించనున్నారు. ఇక్కడికి వెళ్లేందుకు స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం పక్క నుంచి ఉన్న రహదారి అధ్వానంగా ఉంది. దీంతో ఆయన స్పందించి బాగు చేయించారు.

ప్రమాదం మాటున ప్రయాణం

జిన్నాం ఉన్నత పాఠశాల నుంచి ముచ్చర్లకు ఆటోలో వేలాడుతూ వెళ్తున్న విద్యార్థులు

గజపతినగరం మండలం జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముచ్చర్ల, వేమలి, రంగుపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆటోల్లో ప్రమాదకరంగా వస్తున్నారు. ఒక్క వాహనంలో 20 నుంచి 25 మందికి తక్కువ లేకుండా ఉదయం పాఠశాలకు చేరుకుని, సాయంత్రం ఇంటికి తీసుకెళ్తున్నారు. ఈ రహదారిలో గోతులు ఎక్కువగా ఉన్నారు. విద్యార్థులు పట్టు తప్పితే ప్రమాదం. గతంలో ఈ మార్గంలో ఎం.కొత్తవలస గ్రామానికి బస్సు సర్వీసు ఉండేది. ఆపై రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బస్సు నడిపేందుకు అధికారులు సర్వే చేసి, మౌనం దాల్చారు. ఇప్పటికైనా బస్సు సౌకర్యం కల్పించాలని, అవస్థలు తప్పుతాయని తల్లిదండ్రులు అంటున్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

నాగావళి పరవళ్లు

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు నాగావళి నదిలో వరద ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. శనివారం నదికి 2,500 క్యూసెక్కులకు పైగా వరద వచ్చినట్లు ఏఈ రామశివ తెలిపారు. నదిలో ప్రవాహం పెరగడంతో నారాయణపురం ఆనకట్ట వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. మత్స్యకారులు చేపల వేటకు బారులు తీరారు.

– న్యూస్‌టుడే, సంతకవిటి

సంకల్పం గెలిచింది.. బడి మెరిసింది

ఆదర్శంగా నిలిచారు

రేపటి తరాన్ని తీర్చిదిద్దే పాఠశాల అభివృద్ధికి తమవంతు సాయం అందించాలని భావించారు ఆ పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు. విద్యార్థుల చదువులు సాఫీగా సాగేలా, సౌకర్యాలు కల్పించాలని సంకల్పించారు. సొంత నిధులు ఖర్చు చేసి ఒక్కో పని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం, తెర్లాం

గ్రామస్థులు నిర్మించిన భవనంలో బోధన

ఆ గ్రామ గిరిజనులే కదిలారు

తెర్లాం మండలం ఉద్దవోలు పంచాయతీ గిరిజన గ్రామం గదబవలస పాఠశాల భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి. గతంలో కేంద్ర గిరిజన సాధికార సమితి అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు పాఠశాల దుస్థితిని వివరించారు. నిధులు మంజూరు చేస్తామని చెప్పినా.. అమలుకు నోచుకోలేదు. దీన్ని గమనించిన గ్రామస్థులు తమ పిల్లల కోసం ఓ తాత్కాలిక షెడ్డు నిర్మించాలని వేసవి సెలవుల్లో భావించారు. అంతే పాఠశాలల పునఃప్రారంభానికి సిద్ధం చేసి.. అందులో పాఠాలు బోధించేలా చొరవ చూపారు. అంతా కలిసి రూ.1.20 లక్షలు సేకరించారు. ఉద్దవోలు గ్రామానికి చెందిన కొంతమంది ఉద్యోగులు రూ.25 వేలు అందించారు. మొత్తం రూ.1.45 లక్షలతో సిమెంటు గోడలు నిర్మించి, పై భాగంలో రేకులు అమర్చారు. ప్రస్తుతం 14 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఈ పాఠశాల దుస్థితిపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఎస్ఎస్ఏ నిధులు రూ.13.5 లక్షలు మంజూరయ్యాయని ఉపాధ్యాయుడు రమేష్ చెప్పారు.

బొబ్బిలి మండలం పిరిడి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో స్థిరపడినా ఊరిని మర్చిపోలేదు. 1986-87 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన వారంతా కలిసి నగదు పోగేసి పిల్లల అవసరాలు తీర్చుతున్నారు. ఎండ, వర్షాకాలంలో భోజనాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని సుమారు రూ.2.50 లక్షలు వెచ్చించి భోజనశాల నిర్మించారు. వంద మంది భోజనం చేయడానికి వీలుగా సౌకర్యాలు కల్పించారు. బెంచీలు కూడా ఏర్పాటు చేశారు. పిరిడి బడికి దూర ప్రాంతాల నుంచి సైకిళ్లపై వచ్చిన వారంతా ఆరు బయట పార్కింగ్ చేస్తున్నారు. అవి ఎండకు ఎండి, వర్షానికి తడిసిపోతున్నాయి. 1985-86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వాటిని భద్రపరచుకోవడానికి రూ.1.35 లక్షలతో షెడ్డు నిర్మించారు. గతనెల 16న ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరావు దాన్ని ప్రారంభించారు. రానున్న రోజుల్లో మరింత సాయం అందిస్తామని వారంటున్నారు.

పూర్వ విద్యార్థులు నిర్మించిన భోజన షెడ్డు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

?: బొబ్బిలిలో జి.అగ్రహారం బ్రాహ్మణవీధి నుంచి ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయాయి. - స్థానికులు ❖ సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. - వేణుగోపాలరావు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ –న్యూస్‌టుడే, చీపురుపల్లి

?: చినమంచిలి గ్రామంలో మురుగు కాలువలు పూడికతో నిండిపోయి, అవస్థలు పడుతున్నాం. - స్థానికులు ❖ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తాం. - వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

?: మెట్టవలస రహదారి మలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ ప్రమాదాల నివారణకు సూచికలు ఏర్పాటు చేయాలి. - స్థానికులు ❖ సూచికలు ఏర్పాటు చేస్తాం. - ప్రసాదరావు, ఎస్ఐ – న్యూస్‌టుడే, రామభద్రపురం

?: మంతెన వీధి పక్కన ఇళ్లు నిర్మించుకుని 10 కుటుంబాలు ఉంటున్నాయి. విద్యుత్తు సౌకర్యం కల్పించాలి. - సూరినాయుడు, వనసలవలస ❖ పంచాయతీ తీర్మానం తీసుకుని శాఖాపరంగా చేపట్టేలా ప్రక్రియ చేపడతాం. -సురేష్, ఏఈ – న్యూస్‌టుడే, రేగిడి

అక్రమ తవ్వకాల పరిశీలన

స్పందనకు వందనం

గుర్ల, న్యూస్‌టుడే: సదానందపురం కొండను శనివారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఇక్కడి అక్రమ తవ్వకాలపై 'ఈనాడు'లో 'కొండలు తవ్వేసి.. మట్టిని అమ్మేసి' శీర్షికన వచ్చిన కథనానికి స్పందించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఆదిలక్ష్మి తెలిపారు. నిఘా ఉంచాలని పోలీసులకు లేఖ రాస్తామన్నారు.

వ్యర్థాల తొలగింపు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: నరవ ప్రధాన రహదారిపై మురుగు, వ్యర్థాలతో ప్రజలు ఇబ్బందులపై గతనెల 17న 'ఈనాడు' 'మేమున్నాం.. మీకుతోడుగా'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, వ్యర్థాలు తొలగించారు.

పొలాల్లో ఏనుగుల బీభత్సం

వంగర, న్యూస్‌టుడే: మండలంలో పది రోజులుగా సంచరిస్తున్న ఏనుగుల గుంపు శనివారం కొండచాకరాపల్లికి చేరింది. గత రాత్రి ఎం.సీతారాంపురంలో పి.వెంకటరమణ, లోచర్ల రమణమూర్తి, కర్రి గురువులకు చెందిన వరి నారుమళ్లు ధ్వంసం చేశాయి. శనివారం సాయంత్రానికి కొండచాకరాపల్లి చేరాయి. వీలైనంత త్వరగా వీటిని తరలించాలని స్థానికులు కోరుతున్నారు. పది రోజులుగా మండలంలో విధ్వంసం సృష్టిస్తున్నా.. అధికారులు, నాయకుల్లో చలనం లేదని పలువురు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

గోతులున్నాయ్.. పట్టించుకోండి

తెర్లాం మండలంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న లోచర్ల రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు ఈ మార్గంలో అధిక సంఖ్యలో మలుపులున్నాయి. వీటి వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పడ్డ గుంతలను పూడ్చకపోవడంతో ఇప్పుడు మరింత పెద్దగా మారాయి. ఆరు నెలల క్రితం పణుకువలస-లోచర్ల రహదారిపై చిన్న గుంతలు పూడ్చారు. పెద్దవి వదిలేశారు. నిధులు మంజూరయ్యాయని, టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు చేయిస్తామని ఏఈ రాజు తెలిపారు. – న్యూస్‌టుడే, తెర్లాం

రెండేళ్లయినా పరిష్కారం దొరకలేదా?

గజపతినగరం మండలం రంగుపురం పంచాయతీలో విద్యుత్తు నియంత్రిక రెండేళ్ల కిందట పాడైంది. కొత్తది వేయాలని గ్రామస్థులు అధికారులు, నేతల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో అధికారులు నియంత్రిక మార్చేందుకు వెళ్లగా పక్కన ఉన్న గృహ యజమాని అభ్యంతరం తెలపడంతో వెనుదిరిగారు. సమీప ఎం.కొత్తవలస నుంచి విద్యుత్తు సరఫరా నేరుగా ఇవ్వగా.. విద్యుత్తు లోవోల్టేజీ సమస్యతో పరికరాలు దెబ్బతింటున్నాయి. వీధి దీపాలు నిత్యం వెలుగుతున్నాయి. ఇబ్బందులు పడుతున్నామని శుక్రవారం గ్రామస్థులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు మొరపెట్టుకున్నారు. వేరే ప్రాంతంలో నియంత్రిక పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంచనాలు సిద్ధం చేస్తామని ఏఈ కృష్ణ అన్నారు.- న్యూస్‌టుడే, గజపతినగరం

శిథిల భవనాలతో భయం భయం

బొబ్బిలి పట్టణంలోని పలు పాఠశాలల్లో శిథిల భవనాలు భయపెడుతున్నాయి. నేతాజీ స్కూల్, వల్లభాయ్ పాఠశాలల వద్ద శిథిలావస్థకు చేరిన భవనాలు ఉన్నాయి. ఇవి పాడైపోవడంతో కొన్నేళ్లుగా వినియోగించడం లేదు. ఇటీవల వర్షాలకు మరింత దెబ్బతిన్నాయి. పక్కనే పిల్లలు చదువులు సాగిస్తున్నారు. ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మేదరబంద వద్ద మద్యం దుకాణం స్లాబు కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శిథిల భవనాలు తొలగించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని ఎంఈవో లక్ష్మణరావు అన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

కూలిన పెంకుటిల్లు

రాజాం, న్యూస్‌టుడే: పట్టణంలోని అమ్మవారి కాలనీలో బత్తిన నూకరాజుకు చెందిన పెంకుటిల్లు శనివారం అర్ధరాత్రి కూలిపోయింది. అందరూ నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘటన జరగడంతో స్థానికులు అప్రమత్తమై వారిని శిథిలాల నుంచి బయటకు తీసుకొచ్చారు. నూకరాజుతోపాటు భార్య సరోజనమ్మ, ఇద్దరు పిల్లలు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు బాగా తడిసిపోవడంతో కూలిపోయినట్లు స్థానికులు చెప్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరింది.

పాడికి దన్నుగా.. ప్రోత్సాహం నిండుగా

దాణా సంచులు తీసుకెళ్లడానికి వచ్చిన రైతులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పాడి రైతులకు కూటమి ప్రభుత్వంలో భరోసా దొరికింది. పాల ఉత్పత్తి పెంచేందుకు పోషకాలతో కూడిన దాణాను 50 శాతం రాయితీపై అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పశుదాణాను అందించిన సందర్భాలు లేవు. ఇప్పుడు తొలి విడతలో పంపిణీ చేశారు. మలి విడతకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 50 కిలోల దాణా ఖరీదు రూ.1,110 కాగా, రైతు రూ.555 చెల్లిస్తే సరిపోతుంది. దీంతో మంచి స్పందన లభిస్తోంది. ఒక్కో డివిజన్‌కు తొలి విడతతో 25 టన్నులు సరఫరా చేశారు. రెండో విడత సరఫరా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

పట్టణ ప్రాంత రైతుల విన్నపం

రాయితీపై దాణా సరఫరా పథకానికి పట్టణ ప్రాంత రైతులు అర్హులు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాల్లో కూడా పాడి సంపద ఉంది. కానీ రైతు సేవా కేంద్రాలు లేకపోవడంతో పట్టణ రైతులు దీనికి నోచుకోవడం లేదు. ఇటీవల ఎమ్మెల్యే బేబీనాయనను రైతులంతా కలిసి సమస్యను విన్నవించగా ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరిస్తానన్నారు.

ఊరట: గత ప్రభుత్వ హయాంలో పెయ్యి దూడల సంతానోత్పత్తికి సంబంధించి ఇంజెక్షన్ ఖరీదు రూ.500 ఉండేది. కూటమి ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.150కే అందజేస్తోంది. ఇది మధ్యతరగతి రైతులకు ఎంతో ఊరటగా నిలిచింది.

ఉచితంగా మందులు

ఆవులు, గొర్రెల్లో గొంతు వాపు జబ్బుల నియంత్రణకు ఉచిత టీకా కార్యక్రమం గత నెల 26 నుంచి ప్రారంభమైంది. బొబ్బిలి పశుసంవర్ధక శాఖ డీడీ కార్యాలయం పరిధిలోని 10.07 లక్షల మేకలు, 1.37 లక్షల గొర్రెలు, 2.28 లక్షల ఆవులు, గేదెలకు టీకా చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌ఛార్జి డీడీ విష్ణు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పాడి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

'అక్రమాల్లో జగన్‌ది అందెవేసిన చెయ్యి'

గుర్ల, గరివిడి, న్యూస్‌టుడే: అక్రమాల్లో వైకాపా నేత జగన్‌ది అందెవేసిన చెయ్యి అని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. మద్యం కేసులో ఇప్పటికే చాలా మంది జైలు చుట్టూ తిరుగుతున్నారన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గుర్ల మండలం కెల్లలో ఇంటింటికీ వెళ్లి కరప్రతులు పంపిణీ చేసి, మాట్లాడారు. చంద్రబాబు పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని తెలిపారు. కె.త్రిమూర్తులరాజు, వెన్నె సన్యాసినాయుడు, టి.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ❖ గరివిడి పట్టణం ఉపాధ్యాయ కాలనీలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పి.బలరాం, ఎస్.సురేష్‌బాబు, టి.శ్రీను, వర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

బొబ్బిలి, గ్రామీణం, గంట్యాడ, గ్రామీణం, దత్తిరాజేరు, రామభద్రపురం: తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. సీతయ్యపేటలో శనివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. నాయకులు ఎ.భాస్కరరావు, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ❖ బొబ్బిలి పట్టణ 29వ వార్డులోనూ ఎమ్మెల్యే పర్యటించారు. ❖ గంట్యాడ మండలం [illegible] బిల్లి, కొండతామరాపల్లి గ్రామాల్లో తెదేపా మండలాధ్యక్షుడు కె.భాస్కరరావు, రామభద్రపురంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, దత్తిరాజేరులో మండల కన్వీనరు చప్ప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

సీతయ్యపేటలో మహిళకు కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

ఎరువు దుకాణాల తనిఖీ

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరంలోని మూడు ఎరువుల దుకాణాలను ఏవో కిరణ్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించి, నిల్వలు చూశారు. రైతులకు అడిగిన ఎరువు మాత్రమే నిర్ణీత ధరకు ఇవ్వాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.

20న పీఆర్ మినిస్టీరియల్ ఎన్నికలు

బాడంగి, న్యూస్‌టుడే: ఈనెల 20న తెర్లాం, బాడంగి తాలుకా ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు యూనిట్ అధ్యక్షుడు యడ్ల శ్యామలరావు తెలిపారు. బాడంగి పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ, ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. తెర్లాం, బాడంగి మండలాలకు చెందిన పంచాయతీ రాజ్ ఉద్యోగులందరూ హాజరుకావాలన్నారు. ఎన్నికల అధికారులుగా పీఎం రవికుమార్, బి.లక్ష్మణకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు.

అదాలత్ తీర్పే అంతిమం

రాజాం, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే అంతిమమని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షురాలు కె.శారదాంబ పేర్కొన్నారు. రాజాం కోర్టులో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష, న్యాయవాదులు పాల్గొన్నారు. ❖ శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో రెండు బెంచ్‌లు ఏర్పాటు చేసి 136 కేసులను పరిష్కరించారు. న్యాయవాద సభ్యులు బి.రమణమూర్తి, బీవీ కల్యాణి, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.తిరుపతినాయుడు, ప్రభుత్వ న్యాయవాది పి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బొబ్బిలి, గజపతినగరం: బొబ్బిలి న్యాయ సముదాయంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. 69 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. అదనపు సీనియర్ సివిల్ జడ్జి టీవీ రాజేష్ కుమార్, న్యాయవాది సీహెచ్ఎల్‌వీ ప్రసన్నకుమార్, జూనియర్ సివిల్ జడ్జి హేమస్రవంతి జానకీరాం, న్యాయవాది ప్రసాద్ పాల్గొన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న 348 కేసులకు గజపతినగరం న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్ పరిష్కారాలు చూపారు. న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

గజపతినగరంలో అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి, పాల్గొన్న న్యాయవాదులు

కండల వీరుడికి సత్కారం

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని అగురు వీధికి చెందిన బొండపల్లి రమేష్ ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయస్థాయి దేహదారుఢ్య పోటీల్లో పతకాలు సాధించారు. జూనియర్ క్లాసిక్ ఫిజిక్ విభాగంలో 4, జూనియర్ మెన్ ఫిజిక్ విభాగంలో అయిదో స్థానంలో నిలిచారు. శనివారం ఎమ్మెల్యే బేబీనాయన విజేతను సత్కరించి, అభినందించారు. బొబ్బిలి పేరును జాతీయస్థాయిలో చాటినందుకు ప్రశంసించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్ హైమావతి, సాయిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీ4తో పేదల జీవితాల్లో వెలుగు

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కూటమి ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. పీ4, విజన్ 2047 కార్యక్రమాలపై నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులతో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు చేకూర్చి, వారిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పేదలను దత్తత తీసుకునేందుకు, సాయం, తోడ్పాటు అందించేందుకు ముందుకొచ్చే దాతలు, వనరులను గుర్తించాలన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం, స్వయం ఉపాధి తదితర అంశాల్లో తోడ్పాటు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. తెదేపా నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, రెడ్డి గోవిందబాబు, అధికారులు పాల్గొన్నారు.

జగన్నాథుడి రథయాత్ర

రథం లాగుతున్న మహిళలు

గజపతినగరం, న్యూస్‌టుడే: జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా శనివారం గజపతినగరం గ్రూపు దేవాలయాల ప్రాంగణంలోని జగన్నాథుడి విగ్రహాలను భక్తులు రథంలో ఊరేగించారు. గజపతినగరం పుర వీధుల్లో ఉదయం రథయాత్ర సాగింది. ఆలయ ఈవో శ్రీరామ్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మద్యం దుకాణంలో చోరీ జరిగిన విషయాన్ని నిర్వాహకులు శనివారం పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్సై ఆర్.గోపాలరావు, పోలీసులు దుకాణాన్ని పరిశీలించారు. నిర్వాహకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి స్థానిక జి.పి.మద్యం దుకాణం వెనుకవైపు గోడకు రంధ్రం చేసి రూ.14 వేల నగదు, రూ.24,260 విలువైన మద్యం సీసాలు తస్కరించినట్లు తెలిపారు. ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపాలరావు చెప్పారు.

పుర ఆదాయం పెంచండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పుర ఆదాయం పెంచేందుకు పురపాలక, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ రామలక్ష్మి కోరారు. శనివారం తన కార్యాలయంలో ఉద్యోగులతో సమీక్షించారు. పన్ను పరిధిలోకి రాని సముదాయాలు, కొత్తగా నిర్మించిన భవంతులను గుర్తించి పన్నులు వేయాలని సూచించారు. ❖ బొబ్బిలి పురపాలక సంఘానికి సంబంధించి బృహత్తర (మాస్టర్) ప్లాన్‌ను రామలక్ష్మి విడుదల చేశారు. రాబోయే 40 ఏళ్లకు సంబంధించిన ప్రణాళిక పొందుపరిచారు. పట్టణంలోని ఏయే రహదారి ఎంత విస్తీర్ణంలో ఉండాలి? పరిశ్రమలు, నివాసం, వాణిజ్య సముదాయాల జోన్లను విభజించి.. నోటీసు బోర్డులో వేలాడదీశారు. దీనిపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే నెల రోజుల్లో తెలియజేయాలని కోరారు.

సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ రామలక్ష్మి

నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి

కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ సతీష్ కుమార్

బొబ్బిలి, న్యూస్‌టుడే: నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని డీఎస్పీ భవ్యారెడ్డి పాత నేరస్థులకు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగు ఇచ్చారు. బొబ్బిలి పట్టణం, మండలం, బాడంగి, రామభద్రపురం, తెర్లాం మండలాలకు చెందిన పాత నేరస్థులు హాజరయ్యారు. మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, నిఘా పెంచుతామని హెచ్చరించారు. సీఐ సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనం అమలుకు డిమాండు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులకు, పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కార్మిక సంఘ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సీహెచ్.రామ్మూర్తినాయుడు డిమాండు చేశారు. రాజాం మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. పార్వతి, సునీత, అనురాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి గ్రామీణం: సమస్యల పరిష్కారం, లేబర్ కోడ్ రద్దు తదితర డిమాండ్లతో ఈనెల 9న కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టనున్న సమ్మెలో పాల్గొంటామంటూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఎంఈవో చల్లా లక్ష్మణరావుకు నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకరరావు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

మండల పరిషత్తు కార్యాలయం వద్ద కార్మికుల నిరసన

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

కూరగాయల ధరలు

విజయనగరం రైతుబజార్లో శనివారం ధరలు (కిలో రూ.లలో) ● వంకాయలు: (తెల్లవి) 50 ● (రవి వంగ) 40 ● (నల్లవి) 32 ● టమాటా: (దేశవాళీ) 35 ● బెండ: 45 ● కాకర: 35 ● బీర: 40 ● క్యాబేజీ: 30 ● పొడవు చిక్కుడు: 45 ● బరబాటీ: 50 ● క్యారెట్: 45 ● దొండ: 50 ● బీట్‌రూట్: 40 ● ఉల్లి: 23 ● బంగాళ దుంపలు: 20 ● గోరు చిక్కుడు: 35 ● క్యాప్సికమ్: 90 ● పొటల్స్: 40 ● బీన్స్: 90 ● ఆగాకర: (హైబ్రీడ్) 90, (దేశవాళీ) 210 ● పందిరి చిక్కుడు: 60 ● పచ్చి బఠాణీ: 75 – న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు

విజయనగరంలో.. ● ఎన్సీఎస్ : కన్నప్ప ● శ్రీకృష్ణ : జురాసిక్ వరల్డ్ (తెలుగు డబ్బింగ్) ● లీలామహల్ : కుబేర ● రంజనీ స్క్రీన్-1 : తమ్ముడు ● శివరంజనీ స్క్రీన్-2 : కుబేర ● హిమగిరి : తమ్ముడు ● సప్తగిరి : మార్గన్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

97 శాతం పింఛన్ల పంపిణీ

కొత్తవలస, న్యూస్‌టుడే: జులై నెలకు సంబంధించి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 97 శాతానికి మించి ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. విజయనగరం జిల్లాలో 2,70,847 మందికి గానూ శనివారం నాటికి 2,64,622 మందికి (97.7 శాతం), మన్యం జిల్లాలో 1,38,769 మందికిగానూ 1,34,696 ((97.62 శాతం) మందికి పంపిణీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: ప్రదీప్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీచైతన్య స్కూలు నుంచి ధర్మపురి వరకు వీధి దీపాలు వెలగడం లేదు. – సతీష్

● అక్కడ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – ప్రవంతి, ఏఈ, నగరపాలక సంస్థ – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

దీపాలు వెలిగాయ్.. స్పందనకు వందనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని 36వ డివిజన్ పరిధిలో సంతోష్‌నగర్, కొత్త మజ్జి పేట ప్రాంతాల్లో కాలువలు అధ్వానంగా ఉన్నాయని, దుర్గానగర్, వీటీ అగ్రహారం, గాజులరేగ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడంలేదని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. కాలువలు శుభ్రం చేశారు. దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం

ఎస్.కోటలో కేసు విచారిస్తున్న న్యాయమూర్తి కనకలక్ష్మి

ఎస్.కోట, కొత్తవలస, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తి, మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ బి.కనకలక్ష్మి రూ.89,65,000 విలువైన కేసులు పరిష్కరించారు. ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ కోర్టులో 292 కేసులను న్యాయమూర్తి జి.అప్పలనాయుడు పరిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు బి.సత్యనారాయణ, ఎం.అప్పారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

● కొత్తవలస: వివాదాలతో కోర్టు చుట్టూ తిరుగేకన్నా రాజీతో కేసుల్ని పరిష్కరించుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి డా.సముద్రాల విజయచందర్ కక్షిదార్లకు హితవు చెప్పారు. శనివారం కోర్టు ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. 342 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయవాదులు డీవీ ఎల్.దేవి, మహేంద్ర, గిరిబాబు, ప్రసాద్, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

పురోగతి సాధించాలి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో

విద్యావిభాగం, న్యూస్‌టుడే: పంచాయతీలు ఆర్థికంగా పురోగతి సాధించాలని జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ అన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో 'పంచాయతీ పురోగతి సూచిక' అనే అంశంపై ఎంపీడీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు కోసం ఆన్‌లైన్‌లో రూపొందించిన ప్రశ్నావళిలో గ్రామానికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. జడ్పీ ఉప సీఈవో వెంకటరామన్, డీపీవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఏ రంగంలోనైనా చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని నగరపాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. నగరపాలక సంస్థ నుంచి బదిలీ అయిన 16 మంది కార్యదర్శులను శనివారం ఘనంగా సత్కరించారు. ● సచివాలయ కార్యదర్శుల బదిలీ పారదర్శకంగా నిర్వహించినందుకు కమిషనరును ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు టి.శ్రీధర్ బాబు, ఇతర కార్యవర్గ సభ్యులు ఆయన ఛాంబర్‌లో కలిసి సత్కరించారు. శుచికి, శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ.. అన్న క్యాంటీన్ల ఔన్నత్యాన్ని పెంపొందిస్తున్నామని కమిషనరు నల్లనయ్య అన్నారు. ఘోషా ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్‌లో టిఫిన్ చేశారు.

వ్యాధుల కాలం.. అప్రమత్తత అవసరం

గ్రామాల్లో పెరుగుతున్న కేసులు

డెంకాడ, న్యూస్‌టుడే: ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో కాలానుగుణ వ్యాధులు విజృంభిస్తున్నాయి. జ్వరాలతో చాలా మంది ఇప్పటికే మంచాల బారిన పడుతున్నారు. అతిసారం, మలేరియా, డెంగీ కేసులు నమోదు అవుతున్నాయి. వ్యాధుల నియంత్రణకు వైద్యులు, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నా.. అవగాహన లోపంతో పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం, అపరిశుభ్రత దీనికి కారణం. ఏటా కేసులు నమోదవుతున్నా అధికార యంత్రాంగం నామమాత్రపు చర్యలతో చేతులు దులిపేసుకుంటోందన్న విమర్శలు వస్తున్నాయి. గత వైకాపా పాలనలో నిధులు కేటాయించక పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

ఇదీ పరిస్థితి..

● డెంకాడ మండలం గొడిపాలెంలో గతంలో అతిసార వ్యాధి సోకి సుమారు 30 మంది అస్వస్థతకు గురయ్యారు. గునుపూరు, పెదతాడివాడ, డెంకాడ, నాతవలస గ్రామాల్లో డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యాయి.

● నెలిమర్ల మండలం ఏటీ అగ్రహారంలో గతంలో అతిసార వ్యాధి బారిన పడి ఒకరు మృతి చెందగా, మరో 10 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొండవెలగాడ, చిన బూరాడపేట, రామతీర్థం, కొండ గుంపాం, గరికపేట, బొప్పడాం, సతివాడ, గుషిణి, సారిపల్లి తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా ఉంది. ● పూసపాటిరేగ మండలం చింతపల్లి, బత్తివలస, తిప్పలవలస, బర్రిపేట, చింతపల్లిల్లో పారిశుద్ధ్య లోపం ఉంది. ● భోగాపురం మండలం పోలిపల్లిలో రెండేళ్ల కిందట డెంగీతో ఏడేళ్ల బాలుడు చనిపోయాడు. ముక్కాం, చేపలకంచేరుల్లో చెత్త నిర్వహణలేక డయేరియా ప్రబలుతోంది.

జాగ్రత్తలు తీసుకోవాలి

వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం కారణంగా డయేరియా కేసులు నమోదయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నాం. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధులపై సర్వే చేస్తున్నారు. కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలి. – శివరామకృష్ణ, వైద్యాధికారి, డెంకాడ పీహెచ్‌సీ.

నియోజకవర్గంలో నాలుగేళ్లలో నమోదైన డెంగీ, మలేరియా కేసులు..

మండలం	2022-23	23-24	24-25	25-26 (ఇప్పటి వరకు)
డెంకాడ	4	12	4	0
భోగాపురం	4	2	2	0
నెల్లిమర్ల	15	14	1	1
పూసపాటిరేగ	7	9	2	1

పేదలను బలోపేతం చేసేందుకు పీ-4

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పేదలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మార్గదర్శి-బంగారు కుటుంబం అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని నగరపాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య పేర్కొన్నారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సీవోలు, అడ్మిన్ వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రాథమిక సర్వే ఆధారంగా సచివాలయాల పరిధిలో ఉన్న పేదవారి వివరాలను ప్రభుత్వం జాబితా రూపంలో విడుదల చేసిందన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు మ్యాప్ చేసే ప్రక్రియను ప్రారంభించనున్నామన్నారు.

నడవడానికీ నరకమే

వేపాడ మండలంలోని బక్కునాయుడుపేట రోడ్డులో గజానికో గొయ్యి ఏర్పడి నడవడానికే నరకాన్ని చూపిస్తున్నాయి. కస్తూర్బా, అంబేడ్కర్ గురుకులం, ఆదర్శ కళాశాలలకు చెందిన సుమారు 1800 మంది విద్యార్థులకు ఇదే ప్రధాన రహదారి. వేపాడ - ఆనందపురం రోడ్డు నుంచి అర కిలోమీటరు మేర అధ్వానంగా ఉన్న ఈ రోడ్డుపై ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై పీఐయూ ఏఈ మానస వద్ద ప్రస్తావించగా రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, వేపాడ

రోడ్డుపై మురుగు పరవళ్లు

నెల్లిమర్లలోని థామస్‌పేట వద్ద రహదారిపై మురుగు ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో రాకపోకలకు చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న ఇళ్లల్లో నుంచి వాడుక నీరు రహదారిపైకి రావడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. ప్రధానంగా సీసీ కాలువ నిర్మాణాలు లేకపోవడంతో రోడ్లు కాలువల్లా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పట్టణ ప్రజారోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ ఉమా భాస్కర్ వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం సీసీ కాలువ లేక ఇలా అవుతోందని, త్వరలో కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

అక్రమ నిర్మాణాలు తొలగించండి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని చెరుకుపల్లిలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారంటూ గ్రామస్థుల ఫిర్యాదు మేరకు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు డి.వెంకటేశ్వరరావు శనివారం వచ్చి పరిశీలించారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి ఫారం-6 నోటీసులివ్వాలని ఆర్ఐ ఇమ్రాన్‌ను ఆదేశించారు. ప్రభుత్వం గతంలో పట్టాలిచ్చిన మేరకు స్థలాలు ఇప్పించాలని ఆయనను లబ్ధిదారులు కోరగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. వీఆర్వో సంతోషి, నాయకులు ఆదినారాయణ, ఉదయ్‌కుమార్, నర్సింగరావు పాల్గొన్నారు.

రెండు నెలల్లో పనుల పూర్తి

ఆసుపత్రిలో వార్డులు పరిశీలిస్తున్న ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ భారతి, డీఈ నరేంద్ర

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రాంతీయ ఆసుపత్రి అప్‌గ్రేడ్‌లో భాగంగా నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణాన్ని శనివారం ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ భారతి పరిశీలించారు. అనంతరం పాత ఆసుపత్రి భవనంలో వార్డులు, ఆక్సిజన్ సిలిండర్లను, సరఫరా యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రెండు నెలల్లో నిర్మాణం పూర్తవుతుందన్నారు. పీఎస్‌యూ ప్లాంటుకు విద్యుత్తు సదుపాయం కల్పిస్తామన్నారు. ఆసుపత్రిలో సమస్యలపై డీఈ మాట్లాడుతూ నిధులు మంజూరైన మేరకు అత్యవసర పనులు పూర్తి చేశామన్నారు.

గ్రామాన్ని పంచాయతీగా మార్చాలని డిమాండు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పంచాయతీ శివారు గ్రామం సీతంపేటను ప్రత్యేక పంచాయతీగా మార్చాలంటూ గ్రామస్థులు శనివారం భారీ ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి తరలివచ్చి నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో జరుగుతున్న గ్రామ సభకు హాజరై సర్పంచి సంతోషికుమారి, ఉప సర్పంచి మోపాడ కుమార్, ఈవో అనురాధకు వినతిపత్రాలు అందజేశారు. సుమారు పదివేల జనాభాతో ఉన్న గ్రామంలో అభివృద్ధి లేదన్నారు. జిల్లా అధికారులకు తెలిపినా స్పందనలేదన్నారు. ఇద్దరు వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యుడు మద్దతు తెలిపారు.

ర్యాలీగా తరలివచ్చిన సీతంపేట గ్రామస్థులు

పరిశ్రమల ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన ఇవ్వండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు విషయమై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లలితకుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ పరస్పర విరుద్ధ ప్రకటనలతో స్థానికులను గందరగోళంలోకి నెడుతున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శనివారం ఆయన బొడ్డవరలో విలేకరులతో మాట్లాడారు. విజన్-2047 ప్రణాళిక పేరుతో ముద్రించిన పత్రంలో కొత్తవలసలో పతంజలి పార్కు ఒక్కటే ఉందన్నారు. జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు గురించి కనీస సమాచారం లేదన్నారు. తాను పరిశ్రమలకు వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదని, కొందరు తనపై ప్రభుత్వ వ్యతిరేకిగా ముద్ర వేస్తున్నారన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు.

కూటమితోనే సంక్షేమానికి బాటలు

నెల్లిమర్ల, భోగాపురం, డెంకాడ, ఎస్.కోట న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమానికి బాటలు వేస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, తెదేపా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ పేర్కొన్నారు. శనివారం కొత్తపేట, సీతారామునిపేట గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ● భోగాపురం మండలంలోని తూడెం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పాల్గొని కరపత్రాలు అందజేశారు. కర్రోతు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు. ● డెంకాడ, గుణుపూరుపేటల్లో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ పర్యటించారు. ● ఎస్.కోట మండలంలోని వేములాపల్లి గ్రామంలో నియోజకవర్గ పరిశీలకుడు దాడి రత్నాకర్ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. సుబ్బలక్ష్మి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు వివరిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు నాగార్జున, రవిశేఖర్

వేములాపల్లి గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్ కృష్ణ

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం మాధవి

భోగాపురం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను ఆయా శాఖ అధికారులు త్వరతిగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనూషారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని శాఖల వారీగా పంచాయతీల అభివృద్ధిపై సమీక్షించారు. మండలంలోని చెరుకుపల్లి, బైరెడ్డి పాలెంలోని ప్రభుత్వ పాఠశాల విమానాశ్రయం నిర్మాణంలో కలిసిపోయిందని, దీనికి స్థలం కేటాయించాలని ఎంఈవో రమణమూర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు సభ దృష్టికి తీసుకెళ్లారు. రావాడ, రెడ్డి కంచేరుల్లో నియంత్రికలు ఏర్పాటు చేశామని జేఈ రమేష్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణమ్మ, ఎంపీడీవో కిశోర్‌కుమార్, తహసీల్దారు రమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

వైభవంగా మారు రథయాత్ర

విజయనగరంలో యాత్రలో భక్తులు

ఎస్.కోటలో...

జగన్నాథుడికి నమస్కరిస్తున్న కల్యాణి

కంటోన్మెంట్, ఎస్.కోట: విజయనగరంలో గత నెల 27న ప్రారంభమైన జగన్నాథ రథోత్సవం నవరాత్రులు శనివారంతో ముగిశాయి. ఇంద్రజమున మందిరాల్లో ఎనిమిది రోజులు పాటు కొలువై ఉన్న జగన్నాథుడు ఏడు అవతారాల్లో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. నగరంలోని సంతపేట, దాసన్నపేటల్లో రథోత్సవాలను ఆయా ఆలయ కమిటీలు, ఈవోలు సంయుక్తంగా నిర్వహించారు. శనివారం మారు రథయాత్ర సంప్రదాయంగా జరిగింది. సినీ నటి పడాల కల్యాణి స్వామివారిని దర్శించుకున్నారు. ఎస్.కోటలో మారు రథయాత్ర నిర్వహించారు.

పంచాయతీల్లో శుభ్రత తప్పనిసరి

విజయనగరం గ్రామీణం, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంచాయతీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలని సహ పంచాయతీ అధికారిణి శిరీషా రాణి ఆదేశించారు. శనివారం ద్వారపూడి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

కార్యవర్గ సభ్యుడిగా నియామకం

క్రీడా విభాగం: దక్షిణ భారత ఖోఖో సంఘానికి కార్యవర్గ సభ్యునిగా జిల్లాకు చెందిన సీనియర్ ఖోఖో క్రీడాకారుడు, శిక్షకుడు చింత సత్యనారాయణ ఎన్నికైనట్లు రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి సీతారామరెడ్డి తెలిపారు.

కార్మికుల సమస్యలపై స్పందించాలి

అయ్యన్నపేట: ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రవికాంత్ డిమాండు చేశారు. శనివారం డిపో ఎదుట నిరసన చేపట్టారు. డిపో అధ్యక్షుడు స్వామి పాల్గొన్నారు.

అలరించిన కచేరి

కంటోన్మెంట్: ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 717వ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో నారాయణ తీర్థుల 330వ జయంతి ఉత్సవం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి తన గాత్ర కచేరితో అలరించారు.

వ్యాను బోల్తా

ఎస్.కోట, న్యూస్‌టుడే: ఎస్.కోట నుంచి అరకు వైపు మేకలను తీసుకెళ్తున్న వ్యాను కాపుసోంపురం-2 సమీపంలో పెట్రోల్ బంకు వద్ద బోల్తా పడింది. ఎవరికీ గాయాలు కాలేదు. మేకలకు స్వల్ప గాయాలయ్యాయి.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎస్.కోట: గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన నియోజకవర్గ కన్వీనరు వబ్బిన సత్యనారాయణ అన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం

జరజాపుపేట(నెల్లిమర్ల): జరజాపుపేటకు చెందిన యువ ఇంజినీరు మద్దిల గణేష్(32) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం గ్రామానికి చెందిన యువకులు 36 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఎస్.కోట: నిర్వహణ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పందిరప్పన్న కూడలి నుంచి దేవీగుడి కూడలి వరకు కుడివైపు ఉన్న ప్రాంతాలు, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, ఆసుపత్రి, బర్మాకాలనీ, పుణ్యగిరి కాలనీ, రేగ పుణ్యగిరి, అయ్యప్ప లేఅవుట్, పుణ్యగిరి రోడ్డు ప్రాంతాలకు సరఫరా ఉండదని ఈఈ సురేష్‌బాబు తెలిపారు.

సేవలపై ఆరా

డెంకాడ: అక్కివరంలో అంగన్‌వాడీ-1, 2 కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి, సీడీపీవో లావణ్య ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల హాజరు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అమలు, బాల సంజీవని యాప్‌లో నమోదు పరిశీలించారు.

నోటు పుస్తకాల పంపిణీ

వేపాడ: వల్లంపూడి పాఠశాల విద్యార్థులు 58 మందికి అనకాపల్లి జిల్లా ఏ.కోడూరుకు చెందిన దొగ్గ మల్లమ్మ సంస్థ సభ్యులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి

విద్యావిభాగం, భోగాపురం: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమని తూర్పుకాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ యశస్వి అన్నారు. నగరంలోని శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి, ర్యాలీ నిర్వహించారు. ● అవంతి కళాశాల ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి రుషినాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు.

సింహాచలానికి పాదయాత్ర

కొత్తవలస, న్యూస్‌టుడే: జగన్నాథ రథయాత్ర వేడుకల సందర్భంగా మంగళపాలెంలోని గురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నుంచి సింహాచలం లక్ష్మీ వరాహ నరసింహస్వామి దేవాలయానికి శనివారం దాదాపు 2 వేల మందితో పాదయాత్రగా తరలివెళ్లినట్లు ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీశ్‌కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన గిరిజనులు, తరిగొండ వెంగమాంబ భజన బృందం భక్తులు దీనిలో పాల్గొన్నారన్నారు. విశాఖ-అరకు జాతీయ రహదారి మీదుగా పెందుర్తి, వేపగుంట నుంచి సింహాచలానికి పాదయాత్ర చేరుకుందని వెల్లడించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేసి అనారోగ్యంతో మృతి చెందిన ఎం.సత్తిబాబు కుటుంబానికి అధికారులు, సిబ్బంది చేయూత అందించారు. వారు సమకూర్చిన రూ.1,47,300 చెక్కును శనివారం సత్తిబాబు భార్య బి.రాజేశ్వరికి ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, కార్యాలయ సూపరింటెండెంటు టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా వన్‌స్టాప్ కేంద్రాలు

కేంద్రం ఆవశ్యకతను వివరిస్తున్న అనిత తదితరులు

అయ్యన్నపేట, అర్బన్, న్యూస్‌టుడే: మహిళల్లో ధైర్యం నింపి, వారికి బాసటగా ఉండేందుకు వన్‌స్టాప్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సెంటర్ కేస్ వర్కర్ అనిత అన్నారు. శనివారం లీగల్ కౌన్సిలర్ కె.బ్యూలారాణితో కలిసి ఏజీఎల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ క్రైం, గృహహింస, పోక్సో చట్టాల గురించి వివరించారు. పని ప్రదేశాల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే 181 హెల్ప్‌లైన్ నంబరును సంప్రదించాలన్నారు. ప్రిన్సిపల్ జి.రామచంద్రరావు, బి.కూర్మారావు, బాలరాజు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చదరంగం పోటీలకు జిగ్నేష్

క్రీడా విభాగం, న్యూస్‌టుడే: ఇటీవల విజయనగరంలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల చదరంగం పోటీల్లో నగరంలోని పుత్సలవీధికి చెందిన అమందు జిగ్నేష్ ప్రతిభ కనబర్చాడు. త్వరలో గోవాలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. జిగ్నేష్ చదువులోనూ, ఆటల్లోనూ సత్తా చాటుతున్నాడని శిక్షకులు సైదా భాను, రాజు తెలిపారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సొంతం చేసుకున్న క్రీడాకారుడిగా పేరు సొంతం చేసుకున్నాడని పేర్కొన్నారు.

విగ్రహావిష్కరణ ఆహ్వానం

కీ॥శే॥ శ్రీ బొంతు అప్పలనాయుడు గారు.
మాజీ ZPTC సభ్యులు, పేరాపురం గ్రామం

పూసపాటిరేగ మండలం పేరాపురం గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్, మాజీ MPTC సభ్యులు, మాజీ ZPTC సభ్యులు, సౌమ్యులు, అజాత శత్రువు, నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రజాభిమాని, పలు దేవాలయాల నిర్మాణ కర్త కీ॥శే॥ శ్రీ బొంతు అప్పలనాయుడు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం

సమయం : తే. 06-07-2025 ఆదివారం ఉదయం 10-00 గం॥లకు
వేదిక : శ్రీ కోదండ రామాలయం ప్రక్కన, పేరాపురం గ్రామం, పూసపాటిరేగ మండలం.
విగ్రహ ఆవిష్కర్తలు : గౌ॥ శ్రీ పతివాడ నారాయణస్వామినాయుడు గారు మాజీ మంత్రివర్యులు, మాజీ ప్రొటెం స్పీకర్ ఆంధ్రప్రదేశ్, మాజీ సీనియర్ శాసన సభ్యులు, నెల్లిమర్ల నియోజకవర్గం.
★ శ్రీ కిమిడి కళా వెంకటరావు గారు మాజీ మంత్రివర్యులు, టి.డి.పి. రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, చీపురుపల్లి నియోజకవర్గం.

భార్య : బొంతు అక్కమ్మ, మాజీ సర్పంచ్

కుమారులు	కోడళ్లు	మనుమలు
బొంతు వెంకట రవికుమార్ (మాజీ సర్పంచ్)	ఉమ (మాజీ సర్పంచ్)	జితేంద్ర, హరికృష్ణ
బొంతు సతీష్, కాంట్రాక్టర్	మానస	జోష్నశ్రీ, జోహితశ్రీ
బొంతు జనార్ధన్నాయుడు Asst. Manager, HR	నీరజ	లోహితరామ్, వైష్ణవి

కుమార్తెలు	అల్లుళ్లు	
వలిరెడ్డి సన్యాసమ్మ	అప్పలస్వామి	సురేష్, సంతోష్
పతివాడ రమణమ్మ	సీతంనాయుడు, టీచర్	నీరజ, సాయియోగిత

(c) eenadu

రాజీయే రాజమార్గం

జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజమార్గమని.. లోక్‌అదాలత్‌ల ద్వారా కేసులు సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి అన్నారు. ఏలూరు జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవన్‌లో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 35 బెంచ్‌లు ఏర్పాటు చేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. వాహన ప్రమాద బీమా కేసుల్లో రూ.85 లక్షలు లబ్ధిదారులకు పరిహారంగా చెల్లించామని ఆమె పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో మొత్తం 6,465 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. అందులో 6,324 వివిధ అపరిష్కృత, 141 ప్రీ లిటికేషన్ కేసులున్నాయని ఆమె పేర్కొన్నారు. రెండు, అయిదు, ఏడు, ఎనిమిదో అదనపు న్యాయమూర్తులు ఇందిరా ప్రియదర్శిని, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, పోక్సో న్యాయమూర్తి వాణిశ్రీ, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి బుల్లి కృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

14 నుంచి ట్రిపుల్ ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. ఖాళీలు ఉన్న ప్రకారం రెండో కౌన్సెలింగ్ కొనసాగిస్తామని తెలిపారు. నూతనంగా చేరిన విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ట్రిపుల్ ఐటీపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

కాసులిస్తే.. రాసిచ్చేయడమే!

జిల్లాలో జోరుగా తప్పుడు రిజిస్ట్రేషన్లు

ఈనాడు డిజిటల్, భీమవరం, తాడేపల్లి గూడెం అర్బన్, న్యూస్‌టుడే: తప్పుడు రిజిస్ట్రేషన్లకు పశ్చిమ గోదావరి జిల్లా అడ్డాగా నిలుస్తోంది. కాసులిస్తే చాలు ప్రాంతాలతో సంబంధం లేకుండా, విచారణ చేయకుండా పని కానిచ్చేస్తున్నారు. ఇతరుల పేర మీద దర్జాగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు కొందరు అధికారులు. అసలైన యజమానులకు విషయం తెలిసి పోలీసులు, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారు. తెలియకపోతే ఆ పత్రాలతోనే బ్యాంకుల్లో రూ.కోట్లలో రుణాలు తీసుకొని అదృశ్యమవుతున్నారు. కొందరు మరో అడుగు ముందుకేసి ఆస్తులను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో కొందరు లేఖర్లు, సబ్‌రిజిస్ట్రార్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం.

తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట లేఖర్లు

తాడేపల్లిగూడెం పట్టణం కడకట్లలో సర్వే నంబరు 208లోని సుమారు 300 చదరపు గజాల ప్రభుత్వ స్థలం గతంలో అన్యాక్రాంతమైంది. ఈ స్థలానికి సంబంధించి తప్పుడు పత్రాలు, వీలునామాలను సృష్టించి స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ మాజీ నేత సేల్ డీడ్‌పై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మున్సిపాలిటీ అనుమతులు పొందకుండా ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయం నిర్మించి అద్దెకు ఇచ్చారు. దీనిపై స్థానికులు కొంతమంది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడంతో అసలు విషయం బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు పురపాలక అధికారులు గతంలో భవనాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారే తప్ప ఇప్పటి వరకు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేకపోయారు. తప్పుడు రిజిస్ట్రేషన్ల మీద విచారణ కొనసాగుతోందని డీఆర్ శ్రీనివాసరావు తెలిపారు.

ఎలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.. కృష్ణా జిల్లా చిన్న గొల్లపాలెంలో మాకు సుమారు 32 ఎకరాల సాగు భూమి ఉంది. కొందరు మాకు తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి మొగల్తూరు, ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వేరొకరి పేరుమీద రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. అడంగల్, పాస్ పుస్తకాలు మా పేరు మీద ఉన్నప్పటికీ ఎలా జరుగుతున్నాయో అర్థంకావడం లేదు. దీనిపై ఫిర్యాదు చేశాం. - **ఏలూరి రంగబాబు**

మా ప్రమేయం లేకుండానే.. కలిదిండి మండలం పడమటిపాలెం పరిధిలో తొమ్మిది సెంట్ల స్థలాన్ని కొందరు మా ప్రమేయం లేకుండానే ఇతరుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసీల్దార్ దస్తావేజులు పరిశీలించి ఎండార్సుమెంటు ఇచ్చారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేయకపోవడంతో ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నా. - **కూరెళ్ల రాజకుమార్**

12 వరకు అర్జీలకు అవకాశం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'అన్నదాత సుఖీభవ' పథకానికి అర్హత సాధించకపోతే సంబంధిత రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 12వ తేదీలోగా అర్జీలు అందజేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలో రెవెన్యూ శాఖ వెబ్‌ల్యాండ్ వివరాలను పరిశీలించి అర్హులు, అనర్హులను గుర్తించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత సాధించారో లేదో రైతులు దగ్గర్లోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఆధార్ నంబరుతో పరిశీలించుకోవచ్చన్నారు. కౌలు గుర్తింపు కార్డులు ఉన్న భూమి లేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు అక్టోబరు, 2026 జనవరిలో ప్రభుత్వం రెండు విడతల్లో అన్నదాత సుఖీభవ సాయం అందజేస్తుందన్నారు.

చేనేత కార్మికులకు ముద్ర రుణాలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సహకార దినోత్సవం శనివారం నిర్వహించారు. జిల్లా సహకార అధికారి సంఠు మురళీకృష్ణ పాల్గొని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై లీడ్‌బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావులతో చర్చించారు. చేనేత కార్మికులకు ముద్ర రుణాల పరిమితి పెంపు, చెల్లింపుల్లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని లీడ్‌బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

డిసెంబరు నాటికి రక్షణ గోడ నిర్మాణం: కలెక్టర్

పెదమైనవానిలంక తీరంలో పనులు పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెదమైనవానిలంకలో సముద్ర తీరం వెంబడి రక్షణ గోడ నిర్మాణం డిసెంబరు నాటికి పూర్తవుతుందని కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. డెలాయిట్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.13.75 కోట్లతో చేపట్టిన రక్షణ గోడ నిర్మాణాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుథ్ పులిపాక, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి శనివారం ఆమె పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. అంతకు ముందు గ్రామంలో డిజిటల్ భవనంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను వారు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎం ఇంటర్న్‌షిప్ పథకం అమలుపై అనిరుథ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ తమ గ్రామాన్ని దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారన్నారు. గృహాలకు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా సౌర విద్యుత్తు ప్యానళ్లు అమర్చారని.. ఇళ్ల నిర్మాణం చేపట్టారని.. ఆమెకు తామంతా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి వ్యక్తిగత సహాయకుడు విష్ణుసింగ్, ఆర్డీవో దాసి రాజు, జలవనరుల శాఖ ఈఈ నాగార్జున, డెలాయిట్ సంస్థ సీనియర్ కన్సల్టెంట్ అభయ్ వర్మ, సర్పంచి కొల్లాటి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

10న ఆత్మీయ సమావేశాలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ- ప్రైవేటు పాఠశాలల్లో 10న నిర్వహించే తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను విజయవంతం చేయాలని కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో సూచించారు. వాటిని పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఇదే అంశంపై జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి శనివారం సాయంత్రం అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులను సమావేశాలకు ఆహ్వానించాలని ఆదేశించారు. కార్యక్రమ వివరాల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 88162-99181కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. సమావేశంలో డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రావణం.. గృహయోగం

సిద్ధమవుతున్న 9,107 ఇళ్లు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కొన్నేళ్లుగా నిలిచిన గృహ నిర్మాణాలను పూర్తి చేసేలా చిన్న లక్ష్యాలను పెట్టుకుని సాధన దిశగా అడుగులేస్తోంది. దీనిలో భాగంగానే వచ్చే శ్రావణ మాసంలో పేదలతో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. జిల్లాలో మొత్తం 9,107 గృహాలను అప్పటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 50 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.

వైకాపా పాపమే.. శాపమై.. వైకాపా సర్కారు ఎందుకూడా పనికిరాని శివారు భూములను పేదల ఇళ్ల నిర్మాణాల కోసం సేకరించింది. దీంతో స్థలాలు కేటాయించిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ఆసక్తి చూపలేదు. అధికారుల ఒత్తిడితో పనులు చేపట్టినవారు కూడా వసతుల లేమితో నిర్మాణాలను మధ్యలోనే నిలిపేశారు. ఏడాది కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదల ఇళ్లను పూర్తిచేసేలా అనేక చర్యలు చేపట్టింది. దశలవారీ లక్ష్యాలను నిర్దేశించి విడతల వారీగా నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేస్తోంది.

పాలకొల్లు: దగ్గులూరులో పేదల నివాసాలు

పూర్తి చేయాల్సిన ఇళ్లు- 9,107
ఇప్పటి వరకు పూర్తయినవి - 4,533
అదనపు సాయం పొందిన వారు- 2,713
వారిలో ఇళ్లు పూర్తిచేసిన వారు- 813

అదనపు సాయం.. గృహ నిర్మాణ లబ్ధిదారుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనపు సాయంగా రూ. 50 వేలు, రూ. 70 వేల చొప్పున కూటమి సర్కారు మంజూరు చేసింది. జిల్లా వ్యాప్తంగా రూ. 6.48 కోట్లు అదనపు సాయంగా అందించి సుమారు వెయ్యి ఇళ్లు పూర్తి చేసేలా తోడ్పాటు నిచ్చింది. మరో వెయ్యి గృహాల నిర్మాణాల్లో కదలిక వచ్చింది. ఇప్పటికే సిద్ధమైన ఇళ్లతో పాటు వివిధ దశల్లో ఉన్న వాటిని వేగంగా పూర్తిచేసి శ్రావణమాసంలో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పేదలతో గృహ ప్రవేశాలు చేయించాలని అధికారులు భావిస్తున్నారు.

ముందంజలో భీమవరం, కాళ్ల.. గృహ నిర్మాణ లక్ష్యాల్లో పోడూరు, పెంటపాడు, తాడేపల్లిగూడెం పట్టణం ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో 33 నుంచి 35 శాతం మాత్రమే లక్ష్యాలు పూర్తయ్యాయి. కాళ్ల, భీమవరం మండలాలు మాత్రం 77, 68 శాతాలతో ముందంజలో ఉన్నాయి. ఆగస్టు నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేస్తామని గృహ నిర్మాణ సంస్థ పీడీ పిచ్చయ్య పేర్కొన్నారు.

గోదారికి జలకళ



పోలవరం, న్యూస్‌టుడే: నదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరద వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం సాయంత్రానికి 28.11 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. 48 గేట్ల నుంచి రెండు లక్షల క్యూసెక్కులు స్పిల్ ఛానల్ ద్వారా గోదావరిలోకి వెళ్తోంది.

పట్టిసీమ నుంచి 2800 క్యూసెక్కులు.. పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని ఎనిమిది పంపుల నుంచి శనివారం 2800 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడి కాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేశ్ చెప్పారు. జల వనరుల శాఖాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పంపులను పెంచినట్లు డీఈ తెలిపారు.

స్థలం అమ్మకం

ఏలూరు, సత్రంపాడు, శ్రీనివాస నగర్, 534007లో అద్భుతమైన ఉత్తర ముఖం గల 400 గజాల స్థలం అమ్మకానికి కలదు.

అరుదైన అవకాశం!

H.No. 2-105 లో ఉన్న ఈ ప్రత్యేకమైన స్థలం దీర్ఘచతురస్రాకారంలో, ఉత్తర ముఖంగా ఉన్న **400 గజాల స్థలంలో 2 పడక గదుల ఇల్లుతో** పాటు ఇప్పుడు అమ్మకానికి ఉంది.

ఈ స్థలం యొక్క అసాధారణ కథ:

- **జ్ఞాన వారసత్వం:** పూర్వ కాలంలో ఈ స్థలంలో ఋషులు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ స్థలానికి ప్రశాంతమైన మరియు పవిత్రమైన aura ఉంది.
- **గొప్పవారికి పుట్టినిల్లు:** ఆశ్చర్యకరంగా, ఈ ఇంట్లోనే ముగ్గురు విశిష్ట ఆల్ ఇండియా సర్వీసెస్ (IAS, IPS, IRS) అధికారులు తమ బాల్యాన్ని, విద్యాభ్యాసాన్ని గడిపారు.

ఇది కేవలం ఒక స్థలం కాదు; ఇది విజయం, శాంతి మరియు శ్రేయస్సులకు పునాది. స్ఫూర్తినిచ్చే చరిత్రతో ఈ స్థలం నిండి ఉంది.

https://maps.app.goo.gl/KMZSLkq2ypjhPRvy9?g_st=aw

సంప్రదించండి: **జె.అనసూయ,** ✆ **6300819748**

బక్కచిక్కుతోన్న భావితరం

బాలిక ఎత్తు పరిశీలిస్తున్న ఆర్బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త సీహెచ్ భావన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భావితరం బక్కచిక్కుతోంది. ఆటలు ఆడేందుకు ఆయాస పడుతోంది. పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతున్న అనారోగ్య సమస్యలను 'రాష్ట్రీయ బాల స్వాస్థ్య'లో వైద్యులు గుర్తిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారు. వారిలో ఎవరైనా రోగాలతో ఇబ్బంది పడితే ఆర్బీఎస్‌కే ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తారు. హృద్రోగం, గ్రహణం మొర్రి వంటి పెద్ద వాటికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయిస్తారు. జిల్లాలో మొత్తం 1375 ప్రభుత్వ పాఠశాలల్లో 1,09,941 మంది విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారు. వంశపారంపర్య వ్యాధులు, వంకర పాదాలు, కంటి చూపు, వినికిడి లోపాలు, విటమిన్ ఎ.డి లోపం, పోషకాహార లోపం, చర్మ వ్యాధులు, శ్వాసకోశ, దంత సంబంధిత రుగ్మతలను గుర్తిస్తారు. మూడు రోజుల్లో పూర్తి చేయనున్నామని ఆర్బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ సీహెచ్ భావన తెలిపారు.

ప్రాథమిక దశలోనే గుర్తిస్తారు.. చిన్నారుల్లో పుట్టకతో వచ్చే లోపాలు, దీర్ఘకాలిక వ్యాధులు, సాధారణ అనారోగ్య సమస్యలు గుర్తించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ చర్యలు చేపట్టింది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే వైద్య పరీక్షలు చేస్తున్నారు. ప్రాథమిక దశలో గుర్తించాలనేది ఆర్బీఎస్‌కే ఉద్దేశం. వైద్యులు, ఏఎన్ఎంలు వెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్నారు. వారిలో ప్రత్యేక వైద్యం అవసరమైన వారిని గుర్తించి ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తారు. మెరుగైన సేవలకు డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్ (డీఈఐసీ)కి తీసుకెళ్తారు.

పంచాయతీల పురోభివృద్ధికి కృషి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమగ్ర సమాచారాన్ని సకాలంలో అందజేసి పంచాయతీల పురోభివృద్ధికి కృషి చేయాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సూచించారు. జడ్పీ సమావేశ మందిరంలో, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి కంప్యూటర్ ఆపరేటర్లకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పంచాయతీ స్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో పురోగతిపై అవగాహన ఉండాలన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Jeep Compass Car 2020/ Diesel, Exotica Red, Full Insurance, Fancy Number, Single Owner Used, Excellent Condition Car for Sale. Cont: 87546 69856.

2002 మోడల్, రాజమండ్రి డాక్టర్ గారి Alto A/c మంచి రన్నింగ్ కండిషన్‌తో ఉన్న కారు అమ్మకం. ✆ 98492 12683, 0883-2426164.

మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న AL 3518, 12 టైర్స్ గల లారీలు రెండు అమ్మబడును. ✆ 81061 43295.

BUSINESS SERVICES

BUSINESS OFFER

టైలరింగ్ వర్క్స్ ఇంటి వద్దనే పనిచేసే స్త్రీలు కావలెను. వారికి క్లాత్ ఇచ్చుటకు స్టాక్ పాయింట్స్ పెట్ పార్ట్‌నర్స్ కావలెను. ✆ 7093632399.

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజినీరింగ్, వాస్తు మరియు ఇంజినీరింగ్ నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. సెల్: 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT. Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి.రామకృష్ణ. ✆ 98482 42880.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

TAX CONSULTANCY

Income Tax filing services, individual, HUF. 9901344969 (Whatsapp).

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం, 5 సం॥ల గ్యారంటీతో ★ వాసనలేని ★మరకలు పడని బేయర్ కెమికల్స్ తో ★చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

రామకృష్ణ గ్రూప్ (AP No. 1) VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

REAL ESTATE

ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ గుడి దగ్గర 40 గజాలలో గెస్ట్‌హౌస్, గుండుగొలను, ఏలూరు, వట్లూరు దగ్గర 170 గజాలలో బిల్డింగ్స్, సైట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 99089 14444.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

RRR కన్‌స్ట్రక్షన్ & బిల్డర్స్ AP రాజధాని అమరావతి పరిధిలో ప్లాట్స్, పొలాలు అమ్మబడును/ కొనబడును. కావలసినవారు సంప్రదించగలరు. 90323 52113.

FLAT FOR SALE

ద్వారకాతిరుమల కొండపైన SSN గోల్డెన్‌సిటీ నందు అతి తక్కువ రేటుకు 100 గజాలలో బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో ఫ్లాట్స్, బిల్డింగ్స్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99089 14444.

ఏలూరు- N.R. పేట, చైతన్య కాలేజ్‌కు ఎదురుగా సాయి వాసుదేవ అపార్ట్‌మెంట్‌లో 3BHK ఫ్లాట్ 1350 sft. కార్ పార్కింగ్ గలది అమ్మకము. సెల్: 94902 89999.

ఏలూరు- పడమర లాకులు దగ్గర సన్ సిటీ అపార్ట్‌మెంట్‌లో 2BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని వసతులు గలవి అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆ 98481 55444.

ఏలూరు- RR పేట ఎలైట్ క్యాసిల్ అపార్ట్‌మెంటులోని 4th ఫ్లోర్‌లో 3BHK ఫ్లాట్ అమ్మబడును. Contact: 94405 96051, 98858 12369.

ఏలూరు పెద్దరైల్వే స్టేషన్‌కు దగ్గరలో కోడేలు నందు శ్రీదుర్గా రెసిడెన్సీలో ఫ్లాట్ నెం: 104 డబుల్ బెడ్‌రూమ్, హాలు, వంటగది అమ్మబడును. ✆ 94417 51778.

2 BHK 1100 Sft W/F పెదఅమీరం సర్రాజు అపార్ట్‌మెంట్స్ భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ రోడ్, కప్‌బోర్డ్స్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. Ct: 9849686770, 9299204202.

ఏలూరు ఆశ్రం హాస్పటల్ దగ్గర పిమ్మకల నాగేశ్వరరావు వెంచర్‌లో మహీ మేన్షన్‌లో 2BHK, 1300SFT నిర్మాణములో ఉన్న అపార్ట్‌మెంట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 94401 88188, 95539 66666.

RJY, హుకుంపేట, రామకృష్ణనగర్‌లో నూతన గ్రూప్ హౌస్ నందు నాలుగు 2BHK ఫ్లాట్స్ అమ్మకము. హౌసింగ్‌లోన్ మరియు 5,00,000 పర్సనల్ లోన్ ఇప్పించబడును. ✆ 90002 54511.

టి.పి.గూడెం H.B. కాలనీ సాయి శ్రీనివాస రెసిడెన్సీ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 1000 SFT 2BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ Rs. 25 లక్షలకే అమ్మబడును. సంప్రదించండి. ✆ 77948 99666.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని ఆనుకుని 60 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ॥గ॥లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

ఏలూరు అశోక్‌నగర్ బ్రిడ్జ్ ఎదురుగా HDFC BANK పక్కన 73 గజాలు 2 అంతస్తుల కమర్షియల్ షాప్, ఇల్లు అమ్మకానికి కలదు. సత్రంపాడు నెహ్రూకాలనీలో 1100 గజాలు మొత్తం కానీ విడిగా కానీ కలదు. వివరాలకు ఓనర్: ✆ 77386 74312.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించుచున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేస్‌వి అమ్మకం. ✆ 95535 11126.

పాలకొల్లు మం. బగ్గేశ్వరం సొసైటీ వద్దగల 5.5 సెంట్లు స్థలంలో రెండు అంతస్తుల భవనం 10+10 గదులతో అమ్మబడును. కాంటాక్ట్: 90102 33749.

వట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో న్యూ MIG 4, 240 గజములు ఉత్తర ఫేసులో ఉన్న ఇల్లు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆98719 90081 - LIG II 17 లో 110 గజముల అన్ని వసతులతో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 94901 74040.

ఏలూరు- పత్తేబాద సౌత్ ఇండియా దగ్గర మరకావారి వీధిలో 278 గ॥లు స్థలంలో ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: 94414 11080.

LAND FOR SALE

కాకినాడ అచ్చంపేట జంక్షన్, 100అ. బైపాసు రోడ్డు, నార్త్ ఫేసింగ్, 310/ 500/ 535 చ॥ గ॥ విడిగా లేక కలిపి, మంచి కమర్షియల్ ల్యాండ్ అమ్మబడును. ✆ 9347073899.

★ ★**రాజధాని అమరావతికి** 90 కి॥మీ॥లోపు వినుకొండలో 1+2 బెనిఫిట్‌లో రిసార్ట్ డెవలప్‌మెంట్‌తో చ॥గ॥ రూ.800/- లోపు & ఎ॥ రూ.38 లక్షల లోపు కొని లబ్ధి పొందండి. ✆ 92462 16550.

ఏలూరు కార్పొరేషన్ పరిధిలో శివనగర్‌లో SMR శ్రీనిలయం పక్కన 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ✆ 90598 41369, 94933 17174.

కొయ్యలగూడెం మం॥ రాజవరం గ్రామం రోడ్‌కు చేర్చి, పరిశ్రమలకు, కోళ్ళ ఫారమ్‌లకు అనువైన ఎ॥ 4.70 సెం॥ భూమి అమ్మకం (మరియు) ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో నిమ్మతోట, మామిడితోట ఎ॥ 11.50 సెం॥ అమ్మకము. Cont: 80743 23063, 82477 90926.

పొలం అమ్మకం

తూ॥గో॥ జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం నందు తారు రోడ్డుకు చేర్చి 5 ఎకరముల ఏకచెక్కగా, 1 ఎకరం 35 సెంట్లు వ్యవసాయ పొలం అమ్మకమునకు కలదు.
Cont: 94901 88815 93902 19275

PLOT FOR SALE

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

ఏలూరు- కొత్త పేట దాసరివారి వీధిలో 158 చ॥గ॥ స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

జంగారెడ్డిగూడెం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర డా॥ వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వున్న లోటస్ లే అవుట్ నందు ప్లాట్లు, ఇల్లు అమ్మకము. ✆ 90304 07666.

ఏలూరు విద్యానగర్ సాయిబాబా గుడి దగ్గరలో తూర్పు, ఉత్తరం కార్నర్ బిట్టు 100 చ॥గ॥ స్థలము అమ్మకము. సెల్: 77027 73330.

జంగారెడ్డిగూడెంలో పామ్‌వుడ్స్ విల్లాస్ దగ్గరలో 4 సెంట్ల భూమి అమ్మకమునకు కలదు. ఈస్ట్ ఫేసింగ్ ల్యాండ్. సెల్: 96523 36669.

తాడేపల్లిగూడెం NIT దగ్గరలో పెట్రోల్ బంక్ ఎదురుగా మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 788 గ॥లు స్థలం అమ్మకం. డైరెక్ట్ పార్టీ Cont: 90000 04093.

ద్వారకాతిరుమల సత్తిగూడెం రోడ్‌లో యాదవ కళ్యాణ మండపం దగ్గరలో 217 గ॥లు (35x56) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98852 02326.

ఏలూరు- వట్లూరు ఎల్లారెడ్డి వెంచర్ LP 6/97లో ఫ్లాట్ నెం. 349 (36x55) 220 గ॥లు, వెంకటాపురం ఏలూరు బ్లాక్ II LP 83/86 ఫ్లాట్ నెం. 17, 257 గ॥లు, తంగెళ్ళమూడి సోవా కాలేజ్ వెనుక తూర్పు 540 గ॥లు, పంపుల చెరువుకి వెనుక ఉత్తరం 167 గ॥లు అమ్మకము. ✆ 94404 02257.

తాడేపల్లిగూడెం యాగర్లపల్లి కరెంట్ ఆఫీసు దగ్గరలో 600 చ॥గ॥ మరియు 200 చ॥గ॥ తూర్పుఫేసింగ్ స్థలం అమ్మకం. సంప్ర: ✆ 99895 15392, 98498 49363.

విశాఖలో/ అనకాపల్లిలో NRI ఫామ్ ల్యాండ్స్ వేయుటకు ఇన్వెస్ట్ పార్టనర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 7386414017/ 7093632399.

భీమవరం బ్యాంక్ కాలనీలో 10 సెంట్లు G.T.P కాలేజ్ దగ్గర 5 సెంట్లు స్థలములు 5 (మున్సిపల్ లే అవుట్ పర్మిషన్ గల) అమ్మకమునకు కలవు. ✆ 98494 57447.

తాడేపల్లిగూడెం దగ్గర పెదతాడేపల్లిలో తూర్పు, పడమర ఫేసింగ్‌లు కలిగిన 320 చ॥గ॥, రామన్నగూడెంలో 411 చ॥గ॥ స్థలములు అమ్మకం. సంప్ర: 79939 16039, 79974 00450.

తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ LIG 1-217 ఫ్లాట్ తూర్పు, దక్షిణ ఫేసింగ్ గలది. అమ్మకమునకు కలదు. Cont: 99667 92111.

అమరావతి రాజధానిలో 1000 గ॥జ ఫ్లాట్ తూర్పు ఫేసింగ్ కొత్త హైవే దగ్గరలో అమ్మకానికి కలదు. రేటు: 38 వేలు గజం. ✆ 93921 00210.

LEASE/ RENT

Commercial facility proposed for development in Tatipaka, Konaseema Dt. Site is Ideal for retail outlets, banks, supermarkets, shops, workshops, offices, Game Zones etc. To be offered on rent. only Genuine parties contact: 9441530866

TO LET

భీమవరం- ఉండి రోడ్‌లో టయోటా కార్ల షోరూమ్ దగ్గరలో ఇండ్లకు, షాపులకు, గోడౌన్లకు అనువైన బిల్డింగ్ అద్దెకు సంప్ర: ✆ 96762 00555.

భీమవరం అతి దగ్గర్లో పాలకోడేరు శ్రీరామ్‌నగర్‌లో 2 బెడ్‌రూమ్ హాలు, కిచెన్ అద్దెకు కలదు. సెల్: 98667 34566.

COMMERCIAL

TO-LET

ఏలూరు శంకర మఠం తోటస్ కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్ 2500 sft, 2nd ఫ్లోర్ 2500 sft, గ్రాండ్ ఫ్లోర్ 1500 sft ఆఫీసులకు/ వ్యాపారములకు అద్దెకు ఇవ్వబడును.
Cont: 94412 15252

ఏలూరు కర్రల వంతెన వద్ద 1000 చ॥అ॥ షాపు, పవర్‌పేట బులుసు వారి వీధిలో తూర్పు, ఉత్తర రోడ్లు గల గోకుల్ భవన్‌లో కమర్షియల్ 1200 చ॥అ॥ 1st ఫ్లోర్ 3BHK రెసిడెన్సీ అద్దెకు కలవు. ✆ 98485 37295.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
THE EENADU WAY CLASSIFIEDS

JOBS

Wanted Electrical Engineers Qualified By B.Tech/ Diploma/ ITI Electrical Engineering. Exp: 0 - 10 Years. Place of Work: East & West Godavari Districts. Attractive Salary. ✆ 79950 50571 or Send Resume to hr@gvsprojectspvtltd.com

WANTED Qualified Teachers to teach 6th to 10th in E.M. for Social, Telugu, Hindi, English. Cont: Sri Vidyaniketan (EM) High School, Chinakapavaram, Cont: 96031 80118, 94410 09848.

Wanted experience & qualified teacher to teach all Subjects for all Classes. GNANA JYOTHI VIDYAMANDIR, Ameenapet, Eluru ✆ 94943 93746.

Wanted teachers of Physical Science, Maths for Classes 6th to 10th. Contact or Send resume through Whatsapp: 98853 47949. Vijaya E.M. School, Penumantra, W.G.Dt.

Cherukuri Group, Walk-in-Interview for Managers Exp. 2-4 Yrs, for Accountants Exp. 0-2 Yrs. Qua-B.Com/M.Com & MBA- for Marketing Exp. 0-2 Yrs. Qua-Inter. ✆ 8008668888

Wanted Area Sales Manager & Sales Executives for SNKS LED Lighting Mfg. Unit. Sal: 20-60 K, Preferred: Electrical Background. Cont: snks@gmail.com ✆ 76720 17009.

అభినయ ఎంటర్‌ప్రైజెస్, రాజమండ్రి, టాటా సోలార్ నందు పనిచేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont: 94924 44555.

ఏలూరులో GSR ఇంటర్‌నెట్ కాల్ సెంటర్‌లో వర్క్ చేయుటకు టెలికాలర్స్ లేడీ స్టాఫ్ కావలెను. సంప్రదించండి. సెల్: 90000 00085.

ఏలూరులో ప్రముఖ కంప్యూటర్ షాప్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం గల లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. Q: ఇంటర్. ✆ 89190 10820.

ఏలూరులో చేయుటకు CCTV టెక్నీషియన్ 1, HP & CANON ప్రింటర్స్ మెకానిక్ 1, ఫ్రెషర్స్ & అనుభవము కలిగిన వారు కావలెను. Global కంప్యూటర్స్ @ Eluru. ✆ 94401 81660.

STAFF REQUIRED
for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

ఎవిఆర్ బజాజ్ త్రీ వీలర్ ఆటో షోరూం, భీమవరం, ఆకివీడు, చేబ్రోలు, నిడమర్రు, గణపవరం, కొవ్వూరు, పాలకొల్లు, మార్టేరు, నల్లజెర్ల, తాడేపల్లి గూడెం, నిడదవోలు, అత్తిలి, నరసాపురం, మొగల్తూరు నందు పనిచేయుటకు ఇంటర్ చదివిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, టూ వీలర్ తప్పనిసరి, త్రీ వీలర్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Cont: 88866 31234, 97014 95202

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp గల లేడి ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ వెంటనే కావలెను. వసతి + భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. 8500603028

పాలిటెక్నిక్/ ఇంజినీరింగ్ నందు మెకానికల్ చదివిన అభ్యర్థులు ఐ.టి.ఐ స్టూడెంట్స్‌నకు క్లాసులు చెప్పుటకు కావలెను. శ్రీ రాఘవేంద్ర ఐ.టి.ఐ, ఉండి రోడ్డు, భీమవరం - 2. కాంటాక్ట్: 95503 66990.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

ప్రముఖ SML ISUZU జయలక్ష్మి మోటర్స్ ఏలూరు నందు సర్వీస్ ఎడ్వైజర్స్, మెకానిక్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. ✆ 94405 80868.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంట పనిచేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 20K. ✆ 99120 11499, 99120 11899.

DTP ఆపరేటర్ కావలెను. ఇంటర్/ డిగ్రీ జీతం: 10,000 to 12000. ఏలూరు, కొత్తపేట 12 పంపుల సెంటర్ వారికి ప్రాధాన్యత. సెల్: 75696 56849.

ప్రముఖ మిని ఇండస్ట్రి నందు మంచి అనుభవం గల మార్కెటింగ్ స్టాఫ్ & ఫొటోషాప్, కోరల్‌డ్రా తెలిసిన సిస్టమ్ ఆపరేటర్ కావలెను. ✆ 62814 11170, 92467 84150.

తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలలో వీడాల్ ఆయిల్స్‌ను మార్కెట్ చేయుటకు ఏదైనా ఇంజిన్ ఆయిల్స్ రంగంలో పనిచేసిన అనుభవం కలిగిన వారు కావలెను. మంచి జీతం, బేటా, పెట్రోల్ అలవెన్స్, ESI, PF, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, గ్రూప్ గ్రాట్యూటీ, ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ: 07-07-2025 ఉ॥ 10.00 నుండి సా॥ 4.00 వరకు. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, భాగ్యలక్ష్మీపేట, తాడేపల్లిగూడెం. సెల్: 80085 77055, 94401 56633.

త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 85209 80099, 85208 74499.

అర్జెంట్ రిక్రూట్‌మెంట్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా నందు Work సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ జీతం: 20,000/- వాట్సాప్: 94944 22260.

హైదరాబాద్ Sweet Shop లో పని చేయుటకు మెయిన్ & అసిస్టెంట్ వంట మాస్టర్, బొబ్బట్లు మాస్టర్ కావలెను. మంచి జీతం. Ph no. 9418567789

మిడిల్ స్కూల్ ఇంగ్లీష్ (3rd to 7th క్లాస్), PET లు, బ్లాక్ ఇంచార్జ్‌లు, టీచర్లు కావలెను. శ్రీశ్రీ స్కూల్, శ్రీరామ్ నగర్ 10 వ రోడ్, ఏలూరు. సెల్: 94412 34626, 08812- 244084.

తణుకులో 3200 Ryoby ఆఫ్‌సెట్ మిషన్ ఆపరేట్ చేయుటకు ఆపరేటర్ కావలెను. సెల్: 94414 80777.

కరీంనగర్ జిల్లా వేములవాడలో ఒక్కరి కోసం బ్రాహ్మణ వంట మనిషి మాత్రమే కావలెను. ఉచిత వసతి, భోజనం & DTP ఆపరేటర్ (తెలుగు & ఇంగ్లీష్) కావలెను. Cell: 81256 23880.

పాలకొల్లులో ప్రముఖ Show-room లో పనిచేయుటకు Managers , Sales Mans. M/F కావలెను. Timings 10AM to 10PM. ✆ 99634 62022.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి 25,000/- వరకు. HYD లో. Ph: 6302532832, 8019117633.

WANTED
Anantha Enterprises Godrej Dealer
ITI or Degree /Technician Salary Rs. 12,000/- + Store Incharge Girls 10th or Inter - Salary Rs.8,000/- + Room Provided.
Places: Eluru, Vijayawada, Vishakapatnam
Cell: 93965 69579

IMMEDIATE HIRING- US-BASED COMPANY
Location: Tadepalligudem, West Godavari Dist., Andhra Pradesh.
Work Timings: US Shifts
Required Qualifications: Good Communication skills
Educational Background: MBA, M.Com, BBA, B.Com, B.Tech, Knowledge on Accounting, Marketing Skills,
Local Candidates Preferred
Interview Dates: 7th & 8th July
Venue: Venkateswara nagar, Sasi College Road, Tadepalligudem- 534 101
Contact: SUMMER SOLUTIONS Pvt. Ltd. 89196 10998, 97049 39899

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

బరిలో దిగితే పిడుగులే!

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

సాధన చేస్తున్న విద్యార్థులు

మార్టేరు, న్యూస్‌టుడే: బాక్సింగ్ అంటే వారికి ఎంతో ఆసక్తి. పరిసర గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే అయినా పరిమిత వనరులను సద్వినియోగం చేసుకొంటూ నిత్య సాధనతో ఈ క్రీడలో మెరికల్లా తయారయ్యారు. పెనుమంట్ర, మార్టేరు పరిసర గ్రామాలకు చెందిన వీరు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటి పతకాలు కైవసం చేసుకున్నారు. త్వరలో హరియాణాలో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత పొందారు. ఈ సందర్భంగా వారు సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను ఇలా వివరించారు.

● పేరు
● తల్లిదండ్రులు
● చదువు

ఐపీఎస్ అవుతా..

● కండిబోయిన మాధవి
● శ్రీనివాసు, జ్యోతి ● డిగ్రీ

మాది పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం పరిధిలోని పంపనవారి పాలెం. నాన్న సర్వీసింగ్ సెంటర్ నిర్వహిస్తారు. అమ్మ గృహిణి. చిన్ననాటి నుంచి బాక్సింగ్ అంటే ఎంతో ఇష్టం. చదువుకుంటూనే పెనుమంట్రలోని బాక్సింగ్ క్లబ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించడం నా జీవితంలో మరవలేను. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో 12 స్వర్ణ, 8 రజత పతకాలు అందుకున్నా. ఐపీఎస్ సాధించడంతో పాటు ఒలింపిక్స్‌లో దేశం తరపున పాల్గొనడమే నా లక్ష్యం.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో..

● కోడి తేజస్విని వెంకట శైలజ
● ఏడుకొండలు, మంగరత్నం ● పీజీ

మాది పంపనవారిపాలెనికి చెందిన వ్యవసాయ కుటుంబం. తొలి నుంచి కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రోత్సహించారు. నేపాల్‌లో పోటీల్లో స్వర్ణ పతకం సాధించా. జాతీయ స్థాయి పోటీల్లో ఏడు సార్లు పాల్గొని రెండు స్వర్ణ, మూడు రజత పతకాలు అందుకున్నా. ఐదు సార్లు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బాక్సర్ అవార్డులు అందుకున్నా. నా వంతుగా మరికొందరికి ఈ క్రీడలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తా. మంచి కోచ్‌గా గుర్తింపు పొందడమే నా ధ్యేయం.

అయిదేళ్ల నుంచి సాధన

● కప్పల శరణ్య
● చిరంజీవి, నాగమణి
● పదో తరగతి

మాది పెనుమంట్ర పంచాయతీ పరిధి బ్రాహ్మణచెర్వు గ్రామం. నాన్న చిరంజీవి బాక్సింగ్ కోచ్, అమ్మ నాగమణి గృహిణి. ఐదేళ్లుగా బాక్సింగ్ సాధన చేస్తున్నా. జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకం, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో 13 స్వర్ణ, మూడు కాంస్య పతకాలు సాధించా. దేశం తరపున ఒలింపిక్స్‌లో పాల్గొని పతకం సాధించడమే నా లక్ష్యం. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా. బాక్సింగ్ సాధనకు సమయం కేటాయిస్తున్నా.

18 నుంచి జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు

తణుకు, న్యూస్‌టుడే: ఈ నెల 18 నుంచి 20 వరకు స్థానిక మహిళా కళాశాలలోని చిట్టూరి సుబ్బారావు, గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వద్ద జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్స్ కమ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు చిట్టూరి ఉషారాణి తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 11, 13, 15, 17, 19 బాల బాలికలకు, పురుషులకు, మహిళలు అలాగే వెటరన్స్ 35+, 40+, 45+, 50+, 55+, 60+, 70+ వయసుల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు ఉంటాయన్నారు. గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మెంటే వంశీకృష్ణ తెలిపారు. మరిన్ని వివరాలకు టోర్నమెంట్ ఆర్గనైజర్, కార్యదర్శి ఎస్.సతీష్‌బాబును 98496 66223, 97014 04675 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కువైట్‌లో ఉద్యోగావకాశాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యాన కువైట్‌లోని నిర్మాణ రంగంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ కార్యనిర్వాహక సంచాలకుడు మనోహర్ తెలిపారు. సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, సీలింగ్ వర్క్స్‌లో ఐటీఐ డిప్లొమో కలిగి, 3 నుంచి 5 ఏళ్ల అనుభవమున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికయ్యే వారికి నెలకు రూ.56-70 వేలు జీతం ఇస్తారన్నారు. వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయం, నివాసం తదితరాలను కంపెనీ ప్రతినిధులు చూసుకుంటారన్నారు. ఔత్సాహికులు https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 99888 53335 నంబరును సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లంకల్ని చుట్టేస్తోన్న నీరు

కోడేరు వద్ద ఇసుక ర్యాంపు మీదుగా ప్రవాహం

ఆచంట, న్యూస్‌టుడే: గోదావరిలో ప్రవాహం క్రమంగా పెరుగుతూ వరద నీరు దిగువకు చేరుతోంది. శనివారం సాయంత్రానికి ఆచంట మండలం కోడేరు ఇసుక ర్యాంపు ప్రాంతం మీదుగా నీరు ప్రవహించింది. ప్రస్తుత వరదతో పెద్దగా ప్రమాదం లేకపోయినా మరింత పెరిగితే లంక భూముల్లో అరటి, మిర్చి, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఆచంట నియోజకవర్గ పరిధిలో సిద్ధాంతం నుంచి భీమలాపురం వరకు లంక భూముల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. నది మధ్యలో లంక గ్రామాల్లో నివాసితులు ఉన్నారు. గోదావరిలో వరద ప్రమాద స్థాయికి చేరితే పెదమల్లం లంక, మర్రిమూల, అయోధ్యలంక, భీమలాపురం ఏటిగట్టు దిగువ నివాసిత ప్రాంతాలు ముంపు బారిన పడతాయి. ఈ ఏడాది యలమంచిలి మండల పరిధిలో ఏటిగట్టును ఎత్తు చేయడంతో ఆ ప్రాంతానికి కాస్త ఊరట లభించనుంది. సిద్ధాంతం నుంచి భీమలాపురం వరకు ఏటిగట్టు పటిష్ఠీకరణకు ప్రతిపాదనలు చేసినా కార్యరూపం దాల్చలేదు.

బడుల్లో ప్రవేశాల పెంపునకు కృషి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'నేను బడికి పోతా'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో మాధ్యమిక విద్యపై శనివారం జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. పాఠశాలల ప్రారంభ వారంలో హాజరు పరిస్థితి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌లు, తదితర విద్యా సామగ్రి పంపిణీ ప్రగతిపై సమీక్షించారు. కొన్ని మండలాల్లో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ ఆలస్యమైందని, ఆ ప్రక్రియను త్వరితం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యమైన, పరిశుభ్ర వాతావరణంపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల వివరాలు సమీక్షించి, తాత్కాలిక భర్తీకి చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, డీఈవో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పండితవిల్లూరు సర్పంచి చెక్ పవర్ రద్దు

డిప్యూటీ ఎంపీడీవోకు అధికారాలు

పోడూరు, న్యూస్‌టుడే: పండితవిల్లూరు సర్పంచి చెక్ పవర్ రద్దయింది. ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు పంచాయతీలో ఆర్థిక పరమైన లావాదేవీలు నిర్వహించవద్దంటూ జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామనాథ్‌రెడ్డి ఉత్తర్వులిచ్చారు. డిప్యూటీ ఎంపీడీవోకు చెక్ పవర్ అధికారం ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పంచాయతీలో నిధుల మళ్లింపు వ్యవహారంపై గతంలో డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ జరిపారు. కార్యదర్శి, సర్పంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.21,81,895 నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. సర్పంచి రూ.9,60,975, కార్యదర్శి రూ.11,19,876 చొప్పున నగదు దుర్వినియోగం చేసినట్లు తేల్చారు. ఈ మొత్తాలను వారు పంచాయతీ ఖాతాకు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ అంశాలను డిప్యూటీ ఎంపీడీవో కేఎం వైభవతి ధ్రువీకరించారు.

ప్రజాతీర్పుతో కనువిప్పు కలగలేదా: కొత్తపల్లి

నరసాపురం, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో కూడా కనువిప్పు కలగలేదా..? నాని అని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు వైకాపా నాయకులకు ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించిన ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు వైకాపాను తీవ్రంగా వ్యతిరేకించి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు ఇచ్చారన్నారు. పవన్‌ను విమర్శించే అర్హత, స్థాయి పేర్ని నానికి లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం తపన పడుతున్న వ్యక్తి పవన్‌కల్యాణ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్య, వ్యవసాయ తదితర రంగాలను ప్రగతి పథంలో నడిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు.

తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అలీ

మందుల దుకాణంలో తనిఖీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని మురళీకృష్ణ మెడికల్స్ దుకాణంలో డ్రగ్ ఇన్‌స్పెక్టరు షేక్ అబిద్ అలీ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేశారు. బుట్టాయగూడెంలో శుక్రవారం జరిగిన తనిఖీలు ఆధారంగా రాజమహేంద్రవరానికి చెందిన కె.గణేశ్ నుంచి అందిన సమాచారంతో తణుకు ఔషధ తనిఖీ అధికారి పి.మల్లికార్జునరావు, మరో ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో జరిపిన తనిఖీల్లో లైంగిక ఉత్తేజకాలు(వయాగ్రా మాత్రలు), గర్భస్రావానికి వినియోగించే మందులతో పాటు మత్తు కలిగించే ఏడు రకాల మందులను గుర్తించినట్లు డ్రగ్‌ఇన్‌స్పెక్టరు వివరించారు. ఆ మందులతో పాటు ఫైర్-100కు సంబంధించిన మూడు ఖాళీ పెట్టెలు సహా మొత్తం ఏడు రకాల మందులను దుకాణం యజమాని జి.శ్రీనివాసరావు నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. అనుమతి లేని మందులను విక్రయించడమే కాక అధిక ధరలను వసూలు చేస్తున్నట్లు దుకాణం యజమాని అంగీకరించాడని చెప్పారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేశామని డ్రగ్ ఇన్‌స్పెక్టరు తెలిపారు.

మద్యం మత్తులో విద్యుత్తు టవర్ ఎక్కి హల్‌చల్

టవర్‌పై శ్యామ్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మెంటేవారి తోటకు చెందిన కె.శ్యామ్ భీమవరం బీవీ రాజు కూడలి నుంచి మెంటేవారితోటకు వెళ్లే బైపాస్‌రోడ్డులో ఉన్న విద్యుత్తు టవర్‌పైకి శనివారం ఎక్కి హల్‌చల్ చేశాడు. సమాచారం తెలుసుకున్న విద్యుత్తు శాఖ ఏఈ కె.రవివర్మ సరఫరా నిలిపివేయడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. టవర్‌పై ఉన్న వ్యక్తిని పోలీసులు అతని కుటుంబ సభ్యుల ద్వారా మాట్లాడించగా కిందకు దిగి వచ్చాడు. తన కుమార్తెకు తల్లికి వందనం నగదు పడలేదని చెప్పగా ఈ నెల 10వ తేదీ వరకు సమయం ఉందని చెప్పిన పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఒకటో పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

ప్రేమ పెళ్లి వివాదం.. గ్రామ పెద్దలపై దాడి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రేమజంట వివాహం చేసుకున్న నేపథ్యంలో ఒక వర్గం మరొక వర్గంపై దాడి చేశారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. కైకలూరు మండలం చటాకాయ గ్రామానికి చెందిన ఘంటసాల రోజాకుమార్ సమీప గ్రామమైన నత్తగుల్లపాడుకు చెందిన నభిగారి లక్ష్మీప్రసన్న కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. రోజా కుమార్ కుటుంబం నెల్లూరులో ఉండటంతో శుక్రవారం అక్కడ ఒక గుడిలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పోలీసులను ఆశ్రయించారు.

సిని ఫక్కీలో.. ప్రేమ జంట శుక్రవారం రాత్రి సమయంలో ఏలూరు గ్రామీణ మండలం శ్రీపర్రు సమీపంలోకి రాగానే.. యువతి తరపు వారు కొందరు బయట వ్యక్తులతో కలిసి సినీ ఫక్కీలో చటాకాయ గ్రామ పెద్దల కారును అడ్డగించారు. యువకుడు, గ్రామ పెద్దలపై దాడికి పాల్పడి యువతిని వారి వెంట తీసుకెళ్లిపోయారు. ఈ దాడిలో గాయాలైన గ్రామ పెద్దలు ఘంటసాల చిన సుబ్బరాజు, ముంగర గంగాధరరావు, జల్లూరి శ్రీనివాసరావు, సైదు హేమ కిరీటిలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న చటాకాయ గ్రామస్థులు శనివారం ఉదయం ఆసుపత్రికి చేరుకుని దాడి చేసినవారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆందోళన నిర్వహించారు.

క్షతగాత్రులకు పరామర్శ.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చటాకాయ గ్రామ పెద్దలను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, వడ్డి సాధికారత రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు పరామర్శించారు. దారి కాచి సంబంధం లేని వ్యక్తులు దాడి చేయడం సరికాదని, దీనిపై ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు చేశానని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు.

బలవంతంతోనే పెళ్లి.. శనివారం ఇరు వర్గాలతో సీఐ రవికుమార్, ఎస్సై రాంబాబు స్థానిక స్టేషన్‌లో మాట్లాడారు. పెళ్లి చేసుకోవాలని రోజాకుమార్ బలవంతం చేసినట్లు యువతి పోలీసులకు చెప్పింది. తాను తల్లిదండ్రులతోనే ఉంటానని చెప్పారు. ఇరువురు ఎటువంటి కేసులు వద్దనడం గమనార్హం. అయితే గ్రామ పెద్దలపై దాడి చేసిన వారిపై ఏలూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు అందిందని, దీనిపై విచారణ చేపడతామని సీఐ తెలిపారు.

92.7 FM Rajamahendravaram (ఈ FM 92.7 Mee FM)

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

భీమవరం
• భీమవరం • ఉండి

మంత్రి కృషితో అరుణాచలానికి రైలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కృషితో నరసాపూర్-అరుణాచలం ప్రత్యేక రైలును రైల్వేశాఖ అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో శనివారం తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ఈ నెల 9 నుంచి మూడు నెలల పాటు ప్రతి వారం నడపనున్నట్లు పేర్కొన్నారు.

నెల రోజులు రహదారి మూసివేత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం 26వ వార్డులోని గంగానమ్మ గుడి దగ్గర సీసీ రోడ్డు వేస్తున్నందున అటువైపు ఆదివారం నుంచి నెల రోజుల పాటు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. వాహన చోదకులు, ప్రయాణికులు సహకరించాలని ప్రకటనలో కోరారు.

ఉచిత దంత వైద్య శిబిరం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్, విష్ణు దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని క్లబ్ గవర్నర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం భవనంలో శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 200 మందికి వివిధ రకాల పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న 70 మందికి భోజనం పెట్టారు. క్లబ్ అధ్యక్షుడు వెంకటత్రివిక్రమరావు, ప్రధాన కార్యదర్శి వెంకటకోటేశ్వరరావు, కోశాధికారి వెంకటకేశవరావు, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

ఉండి, న్యూస్‌టుడే: ? ఉండి ప్రధాన పంట కాలువ వంతెనలు, పైపుల వద్ద తూడు, గుర్రపుడెక్క పేరుకుపోయి నీటి పారుదల కావడం లేదు. - కె.శివరామకృష్ణ, ఉండి

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఫణిశంకర్, ఏఈ జల వనరుల శాఖ

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పెన్నాడపాలెం వెళ్లే రహదారిలో చినపేట వద్ద మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -ఎం. రామారావు, పెన్నాడ

✔ మురుగు నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటాం. - వెంకట్రాజు, కార్యదర్శి, పెన్నాడ

అడుగెట్టలేం.. ఆడలేం

పట్టణంలో అధ్వానంగా క్రీడా మైదానాలు

ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో క్రీడా కోటాను ప్రభుత్వం అమలు చేస్తుంది. జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులకు రిజర్వేషన్లు వర్తింపజేస్తారు. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో శిక్షణ అవసరం.

భీమవరం 39వ వార్డులో డాక్టర్ బీవీ రాజు పురపాలకోన్నత పాఠశాల ప్రాంగణం ఇది. ఇక్కడ అంగన్‌వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆటస్థలం ఉన్నా పల్లంగా ఉండటంతో వర్షపునీరు నిలిచి బురదగా మారింది.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడమే తప్ప క్షేత్రస్థాయిలో పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారు. సమయం దొరికితే చాలు చరవాణులకు అతుక్కుపోయి అనారోగ్యాలను కొరితెచ్చుకుంటున్నారు.

భీమవరం పట్టణంలో 6 ఉన్నత పాఠశాలలు, 34 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఏఆర్‌కే ఆర్, డాక్టర్ బీవీరాజు పురపాలక ఉన్నత పాఠశాలల్లో మాత్రమే క్రీడా మైదానాలున్నాయి. అవి కూడా పల్లంగా ఉండటంతో నీరు నిలిచిపోయింది. మెరకగా ఉన్నచోట ఆడుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 3 శాతం మాత్రమే క్రీడా మైదానాలు ఉన్నాయి. అవి కూడా జారుడు బల్లల్లా మారాయి. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా మైదానం అంటే ఏమిటో తెలియదు. ఇరుకు గదులు, బహుళ అంతస్తుల్లో తరగతులకే వారు పరిమితమవుతున్నారు. ప్రతి తరగతికి వారానికి నాలుగు తరగతులు ఆరోగ్య సంబంధిత విద్య బోధించాలి. డ్రిల్, యోగా తరగతులు నిర్వహించాలి. ఉదయం విద్యార్థుల అసెంబ్లీ, సాయంత్రం క్రీడల్లో శిక్షణను వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి. పీఎంశ్రీలో క్రీడామైదానాలు అభివృద్ధి చేస్తున్నామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. పల్లంగా ఉన్నవాటిని మెరక చేయించి ఆటలకు అనువుగా ఏర్పాట్లు చేయిస్తామన్నారు.

జారుడు బల్లల్లా..

ఇసుక గుట్టలపై ఆడుకుంటున్న విద్యార్థులు

రామయ్యకు సుందర కోవెల

భక్తుల విరాళాలతో నిర్మాణం

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం పంచాయతీ కార్యాలయం సమీపాన ఇటీవల నిర్మించిన రామాలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దేశ, విదేశాల్లో స్థిరపడిన స్థానికులు, భక్తుల ద్వారా రూ. కోటి వరకు విరాళాలు సమకూర్చి పాలరాయితో ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామి, అమ్మవార్లు కొలువైన గర్భగుడిని సుందరంగా తీర్చిదిద్దారు. ఏకశిలతో రూపొందించిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంపై అమర్చిన అశ్వాలతో ఉన్న రథం ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

వివరాలు వెల్లడిస్తున్న న్యాయమూర్తులు

1176 కేసుల రాజీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని న్యాయస్థాన సముదాయాల్లో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 1176 కేసులు రాజీ అయ్యాయని మూడో అదనపు జిల్లా న్యాయమూర్తిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ తెలిపారు. కక్షిదారుల సౌకర్యార్థం అయిదు బెంచ్‌లు ఏర్పాటు చేసి సివిల్-21, మోటారు వాహన ప్రమాద బీమా-14, క్రిమినల్ -303, అడ్మిషన్లు -801, మొండి బకాయిల కేసులు 37 పరిష్కరించినట్లు పేర్కొన్నారు. న్యాయమూర్తులు ఎం.సుధారాణి, జి.సురేష్‌బాబు, పి.హనీషా, ఎన్.జ్యోతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.న్యూటన్, బెంచ్ సభ్యులైన న్యాయవాదులు పాల్గొన్నారు.

హమ్మయ్య గుర్రపుడెక్క తొలగింది

ఈనాడు కథనాలకు స్పందన

ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని మేజర్ కాలువలైన వెంకయ్యవయ్యేరు, పాతవయ్యేరు కాలువల్లో తూడు, గుర్రపుడెక్క నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన నేపథ్యంలో 3న 'ఈనాడు'లో 'ముంపు రాక ముందే మేల్కొండి' అనే శీర్షికనతో ప్రచురితమైన వార్తకు అధికారులు, నీటి సంఘం ప్రతినిధులు స్పందించారు. పెదకాపవరం వద్ద వెంకయ్యవయ్యేరులో భారీగా మేటవేసి ఉన్న గుర్రపుడెక్కను జేసీబీతో పూర్తిగా తొలగించారు. వెంకయ్యవయ్యేరు దిగువన, పాతవయ్యేరు తదితర కాలువల్లోనూ లేకుండా చేస్తామని జల వనరుల శాఖ డీఈ పీఎన్‌వీ సత్యనారాయణమూర్తి తెలిపారు.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రెండో పట్టణంలోని జువ్వలపాలెం రోడ్డు నుంచి ఆనంద బ్లడ్ బ్యాంకు రోడ్డులో పైపులైన్ మరమ్మతులకు గురైంది. దీనిపై 'ఈనాడు'లో జూన్ 27న వార్త ప్రచురితం కాగా అధికారులు స్పందించారు. శనివారం సాయంత్రం పలు వార్డులకు నీటి సరఫరా ఆపేసి శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తున్నామని ఎంఈ పి.త్రినాధరావు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

వీరవాసరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత అన్నారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరవాసరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తొలి అడుగు నియోజకవర్గ పరిశీలకుడు శేషు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, రాష్ట్ర నాయకుడు మెంటే పార్థసారథి, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 18, 19 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి పథకాలపై వివరించారు. తెదేపా అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర నాయకురాలు మెరగాని నారాయణమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, ఎండీ నౌషాద్, మెంటే గోపి, గంటా త్రిమూర్తులు పాల్గొన్నారు.

వీరవాసరంలో మహిళతో మాట్లాడుతున్న సుజాత, సీతారామలక్ష్మి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులు పట్టాలెక్కడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని నాయకులు అన్నారు. మోగల్లులో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు.

బేతపూడి (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: బేతపూడిలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. మండల అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నాగిడి తాతాజీ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక ఇంజినీరింగ్ పొరుగు సేవల కార్మికులకు వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు కోరారు. ఈ మేరకు భీమవరం పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించకపోతే దశల వారీగా ఉద్యమాలు చేసి అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. నీలాపు చిత్తరంజన్, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ రామచంద్రారెడ్డికి వినతి అందిస్తున్న కార్మిక సంఘం నాయకులు

సామూహిక పారాయణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా గరగపర్రు రోడ్డులో సువర్చలా వీరసంజీవ ఆంజనేయస్వామి సన్నిధిలో స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మ సేవ మహిళా బృంద సభ్యులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు మంతెన ఆంజనేయరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇందుకూరి రామలింగరాజు పాల్గొన్నారు.

తొలి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: తొలి ఏకాదశి సందర్భంగా జువ్వపాలెం రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు, అష్టదళ పాదపద్మారాధన, దీపాలంకరణ చేయనున్నట్లు ఈవో ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. శ్రీరామపురం కూడలిలోని కనకదుర్గమ్మ, మెంటేవారితోటలో బాలాత్రిపుర సుందరి ఆలయాల్లో అమ్మవార్లకు శాకంబరి అలంకరణ, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని వేంకటేశ్వరస్వామి తదితర ఆలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మాదివాడ ప్రాంతంలోని మల్లేశ్వర స్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో తెల్లవారుజామున స్వామి వార్లకు క్షీరాభిషేకం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి శివకేశవ భక్త మహిళా మండలి ఆధ్వర్యంలో విష్ణు, లలితా సహస్రనామ పారాయణం చేయనున్నారని కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు.

చెత్తను వేర్వేరుగా సేకరించండి

కలిసిపూడి (ఉండి), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ ఆదేశించారు. గ్రామంలో శనివారం చెత్త సేకరణ ప్రక్రియను గ్రామ కార్యదర్శి అప్పారావుతో కలిసి పరిశీలించారు. చెత్తను విభజించే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. వాండ్రం గ్రామంలో సర్పంచి దాసరి వెంకటకృష్ణ, గ్రామ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో చెత్త సేకరణను పరిశీలించారు.

పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

భీమవరం సినీ మాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	తమ్ముడు
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	కుబేర
కిషోర్ స్క్రీన్ 1	తమ్ముడు
కిషోర్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	తమ్ముడు
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	3 బీహెచ్‌కే, కన్నప్ప
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు)
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	ఎఫ్ 1 ది మూవీ (తెలుగు), కుబేర
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

అక్కడ.. ముక్కు మూసుకోవాల్సిందే

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో గణపవరం రహదారి వైపు వెళ్తే అక్కడ ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ మార్గంలో రొయ్యలు పరిశ్రమలోని వ్యర్థాల మురుగు గణపవరం-చేబ్రోలు రాష్ట్రీయ రహదారి అంచుల్లోకి దిగుతోంది. మరోవైపు కురుస్తున్న వర్షాలకు రొయ్యల జిగురుతో దుర్వాసన వెదజల్లుతోంది. ఇక్కడ ఆర్ అండ్‌బీ రహదారి అంచుల్లో బోదె పూర్తిగా ఆక్రమణలకు గురవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. సంబంధిత అధికారులు స్పందించి రహదారి అంచుల్లోకి మురుగు వ్యర్థాలు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

చెరువు కాదు.. రోడ్డే

ఆకివీడు, న్యూస్‌టుడే: కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు ఆకివీడు పరిధిలో జాతీయ రహదారి వెంబడి పలుచోట్ల రోజుల తరబడి నీరు నిల్వ ఉండిపోతోంది. దీంతో వాహనచోదకులు, ప్రయాణికులు, వ్యాపారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇక గుమ్ములూరు కూడలి ప్రాంతంలో అయితే మే నెలలో తప్ప దాదాపు ఏడాది పొడవునా కాలువను తలపించేలా వర్షం, మురుగు నీరు నిల్వ ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో నీరు బయటకు వెళ్లే మార్గం లేక నెలల తరబడి ఉండిపోతుంది. దీంతో దుర్వాసన వెదజల్లి దోమలకు ఆవాసంగా మారింది. ఆ ప్రాంతంలోనే భీమవరం వెళ్లే వందల మంది ప్రయాణికులు బస్సులు, ఆటోల కోసం వేచి ఉంటారు. ఈ విషయాన్ని ఏఈ సురేష్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పరిశీలించి వర్షం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అమ్మో అంచుల కోత.. ప్రమాదాల వాత

యండగండి (ఉండి), న్యూస్‌టుడే: యండగండి లాకుల వద్ద రహదారి అంచులు ప్రమాదకరంగా మారాయి. భీమవరం- పిప్పర రాష్ట్రీయ రహదారిలో యండగండి లాకులను ఆనుకొని అంచులు కోతకు గురయ్యాయి. ఎగువ నుంచి వస్తున్న నీటి ఉద్ధృతికి గట్టు మరింత బలహీన పడుతోందని స్థానికులు చెబుతున్నారు. లాకు వెంబడి రక్షణ గోడ నిర్మించక గట్టు కోతకు గురవుతోందని స్థానికులు పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రక్షణ గోడ నిర్మాణంపై ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

గొలుసు దుకాణాలతో ఉపాధికి గండం

కల్లు గీత కార్మిక సంఘం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మద్యం గొలుసు దుకాణాలను అరికట్టకుండా కల్లుగీత కార్మిక కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీసిందని ఏపీ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి విమర్శించారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో సంఘ జిల్లా సహ ఉపాధ్యక్షుడు కడలి పాండు అధ్యక్షతన కల్లుగీత కార్మికుల సమావేశం నిర్వహించారు. తొలుత గీత కార్మిక సంఘం కరపత్రాన్ని ఆవిష్కరించారు. నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ, కల్తీ మద్యం వరదలా పారుతుందన్నారు. గంజాయి, కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలమైందని విమర్శించారు. ఈ నెల 14న కల్లుగీత కార్మికుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్మికులంతా తరలిరావాలని కోరారు. నాయకులు చింతపల్లి చిన వీరాస్వామి, తుంగ సాయిబాబు, కొప్పిశెట్టి వెంకట సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, వీరవల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అభినందనలు

చినఅమిరం (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: చినఅమిరంలో 35 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన విశ్వకవి పాఠశాల దినదినాభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. పాఠశాలలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చదువు, నాయకత్వ లక్షణాల్లో ప్రతిభ కలిగిన పలువురు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఛైర్మన్ పొట్లూరి రఘుబాబు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రెండో పట్టణ సీఐ కాళీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పనుల పండగ

కాళ్ల, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకంలో కనీసం కాలువల ప్రక్షాళన చేయలేదు. దాంతో చివరి గ్రామాలకు నీరు అందేది కాదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో పనులు ఊపందుకున్నాయి. కాలువలు శుభ్రం చేయడంతో పాటు రహదారులకు ఇరువైపులా తుప్పలు తొలగించడంతో శుభ్రంగా కనిపిస్తున్నాయి. ఉదయం 6 గంటలకే గుంపులుగా వేతనదారులు పనుల వద్దకు రావడంతో జాతరను తలపిస్తుంది. మండలంలోని గ్రామాల్లో పంట, మురుగు కాలువలు, బోదెలు శుభ్రం చేసే పనులు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సుమారు 245 చేయగా వాటికి సంబంధించి సుమారు రూ. 2.73 కోట్లు వేతనం చెల్లించారు. కాళ్ల, దొడ్డనపూడి, కాళ్లకూరు, బొండాడపేటలో అధికంగా ఇచ్చారు. గతంలో రోజుకు రూ. 272 చెల్లించగా, ప్రస్తుతం రూ. 296 వస్తుండటంతో కూలీలు ఆనందంగా ఉన్నారు.

రూ.8.83 కోట్లు మంజూరు

కాళ్లలో పంట కాలువ శుభ్రం చేస్తున్న వేతనదారులు

అధికారి మాట.. మండలంలో 21 గ్రామాల్లో 420 పనులకు రూ. 8.83 కోట్లకు పరిపాలన ఆమోదం లభించగా వాటిలో 245 పనులకు రూ. 2.73 కోట్ల వేతనం చెల్లించాం. సుమారు 3,675 మంది లబ్ధి పొందారు. ఇంకా సుమారు 175 పనులు చేయాల్సి ఉంది. వాటిని వచ్చే ఏడాది మార్చికి పూర్తి చేస్తాం. - కె.శ్రీనివాసరావు, ఏపీవో

ఉద్యోగ, కార్మికుల చట్టాలకు ముప్పు

ఉండి, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఆంజనేయులు కోరారు. ఉండిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి బురిడి వాసుదేవరావు, నాయకులు ధనికొండ శ్రీనివాస్, మల్లిపూడి రామాంజనేయులు పాల్గొన్నారు.

కాళ్ల, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఏలూరుపాడులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు మాట్లాడారు.

ఉండిలో మాట్లాడుతున్న ఉపాధ్యక్షుడు ఆంజనేయులు

ఆకివీడు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావు కోరారు. ఆకివీడులో గాంధీ విగ్రహం కూడలి వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు అన్నారు. సమ్మె ప్రచార యాత్రను భీమవరంలో ఏపీ ఎమ్మెస్‌ఆర్‌యూ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. వాసుదేవరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల పేరుతో కేంద్రం ఉద్యోగ, కార్మిక చట్టాలకు ముప్పు ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పాలన్నారు. తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు, నాయకులు కె.ఝాన్సీలక్ష్మి, ఇంజేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు పెంపుడు జంతువులకు టీకాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: పులవర్తి లక్ష్మణస్వామి ఉన్నత పాఠశాలలో ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'ప్రపంచ జూనోసిస్ డే' పురస్కరించుకుని శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కుక్కలు, పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశుసంవర్ధక శాఖ ఏడీ మల్లేశ్వరరావు, మండల పశువైద్యాధికారిణి భార్గవిసత్య విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కాళ్ల, న్యూస్‌టుడే: ప్రపంచ జంతు సంక్రమణ వ్యాధి నిరోధక దినం సందర్భంగా ఆదివారం పెంపుడు జంతువులకు కాళ్ల, జువ్వలపాలెం పశు వైద్యశాలలో ఉచితంగా టీకాలు వేయనున్నట్లు కాళ్ల మండల ఇన్‌ఛార్జి పశు సంవర్ధక అధికారిణి కె.భార్గవిసత్య శనివారం తెలిపారు.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పెంపుడు జంతువులకు టీకాలు వేయాలని పురపాలక కమిషనర్ రామచంద్రారెడ్డి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలకు శనివారం లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు, కార్యదర్శి ఎ.తులసీప్రసాద్, కోశాధికారి కె.వి.రామకృష్ణ వినతిపత్రం అందించారు.

ఆకివీడు, పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాల్లోని పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు ఉచితంగా వేస్తారని పశుసంవర్ధక శాఖ ఏడీ మల్లేశ్వరరావు, మండల పశు వైద్యాధికారిణి హేమ తెలిపారు. పాలకోడేరు, మోగల్లు, విస్సాకోడేరు పశువైద్యశాలల వద్ద వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తప్పుడు సమాచారంతో ఒత్తిడి

డీపీవో రామ్‌నాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉదయాన్నే పారిశుద్ధ్య నిర్వహణ విధులకు హాజరు కావడంలో మహిళా పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు వాపోయారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణ పనులపై ఐవీఆర్ఎస్ కాల్స్‌తో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోందని కొందరు స్థానికులు తప్పుగా సమాచారం ఇవ్వడంతో ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడికి గురవుతున్నామని వాపోయారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ డీపీవో ఎన్.రామ్‌నాథ్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్షురాలు పాలా శారదశ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు దొంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, కోశాధికారి సుంకర వెంకటేష్, కె.లక్ష్మి, ఏ.పోలయ్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగ అభివృద్ధికి కృషి

అండలూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నాయని జిల్లా సహకార అధికారి సంకు మురళీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని అండలూరు సహకార కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. తొలుత సహకార వ్యవస్థ జెండాను మురళీకృష్ణ ఆవిష్కరించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో అవగాహన ప్రదర్శన చేశారు. మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 122 సొసైటీల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ పూర్తయిందన్నారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారులు జి.సత్యనారాయణ, శీలబోయిన శ్రీనివాసరావు, రామదాసు, సిబ్బంది ఐ.హుస్సేన్, లింగం సత్యనారాయణ, మమత, ఎల్‌వీ. సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా బీచ్ అభివృద్ధి

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్, కేపీపాలెం సౌత్ బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కలెక్టర్ సీహెచ్ నాగరాణి పేర్కొన్నారు. బీచ్‌ను ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ రిసార్ట్సులో తనిఖీలు చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం ఇక్కడ రూ.25 లక్షలతో మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జల క్రీడల కేంద్రం ఏర్పాటుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు.

అవి ఇవి అన్నీ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత.. భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్‌వీఎన్‌పురం 11 కేవీ ఫీడర్‌పై చెట్లకొమ్మలు తొలగించే పనులు నిమిత్తం ఆదివారం ఉదయం ఏడు నుంచి ఒంటి గంట వరకు ఎల్‌వీఎన్‌పురం, సీఏడీ కంపెనీ, పల్లిపాలెం, ఈలంపూడి, ఆక్వా చెరువులకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

సమావేశాలు జరపాలి.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 10న జరిగే మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి ఎ.కె.వి.రామభద్రం కోరారు.

ఆస్తి కాజేశారని ఫిర్యాదు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నకిలీ దస్తావేజులతో ఆస్తిని కాజేశారని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 2024 డిసెంబరుకు ముందు ఈ సంఘటన జరగ్గా శనివారం అందిన ఫిర్యాదు మేరకు సీఐ ఎం.నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరవాసరం, పాలకోడేరు మండలాల పరిధిలోని గ్రామాల్లో ఉన్న పొలాలను మరొకరు రాయించుకున్నారనే ఫిర్యాదుతో వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

బాలిక ఆచూకీ లేదని.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో ఏడాది చదువుతున్న విద్యార్థిని కనిపించడం లేదని ఆమె తండ్రి ఫిర్యాదు చేశారని ఎస్సై రెహ్మాన్ తెలిపారు. ఓ యువకుడితో సన్నిహితంగా ఉండటంతో అతనిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

వరల్డ్ బిర్యానీడే శుభాకాంక్షలు
బిర్యానీ ప్రియులందరికీ బిర్యానీడే శుభాకాంక్షలు
మోహనకృష్ణ రెస్టారెంట్
గంధం సుబ్రహ్మణ్యం
వీరవాసరం, సెల్ నెం: 95505 74562

బిర్యానీ డే శుభాకాంక్షలు..
బిర్యానీ ప్రియులందరికీ బిర్యానీ డే శుభాకాంక్షలు..
అభిరుచి A/C
వెజ్ & నాన్ వెజ్ రెస్టారెంట్
జె.పి.రోడ్, భీమవరం-2 ✆ 08816-223600

(c) eenadu

నరసాపురం

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2025 బృందం చిట్టవరంలో శనివారం పర్యటించింది. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామంలో కొన్ని నివాసాలను పరిశీలించారు. వాటి ఫొటోలను యాప్‌లో పొందుపరిచారు. బృందం సభ్యులు బి.సునీల్, బి.రాజేశ్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ ఎస్.సంతోష్, రామకృష్ణలతో పాటు ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణ, ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్, డీపీఆర్‌సీ టెక్నికల్ కో-ఆర్డినేటర్ ఎస్.ఎడ్వర్డ్ సర్పంచి తాడి లక్ష్మణరావు, గ్రామ కార్యదర్శి కె.పుల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా బీచ్ అభివృద్ధి

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్, కేపీపాలెం సౌత్ బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కలెక్టర్ సీహెచ్ నాగరాణి పేర్కొన్నారు. బీచ్‌ను ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ రిసార్ట్లో తనిఖీలు చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం ఇప్పటి వరకు రూ.25 లక్షలతో మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జల క్రీడల కేంద్రం ఏర్పాటుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి వెంకటఅప్పారావు, తహసీల్దార్ రాజకిశోర్ పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

వైభవ వేంకన్నకు విశేష పూజలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పడమర పరిధి కాపులకొడపలో కొలువైన శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామిని శనివారం పుష్పాలంకరణగా అలంకరించి విశేష పూజలు చేశారు. వేములదీవి తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమారాధన జరిగింది.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి కాకినాడకు చెందిన పరిమెళ్ల నాగేశ్వరరావు రవిశంకర్, సీత దంపతులు శనివారం రూ.50 వేల విరాళం అందించినట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. దాతలకు అర్చకులు స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం అందించారు.

శాంతిహోమం చేస్తున్న భక్తులు

ముగిసిన వారాహి నవరాత్రులు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్‌లోని కనకదుర్గ బీచ్‌లో ఉన్న అష్టలక్ష్మి సమేత మత్స్య నారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన వారాహి నవరాత్రి మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాంతిహోమం చేశారు. హైదరాబాద్ ఆనందనగర్‌కు చెందిన సనాయిల హనుమంతరావు, చంద్రకళ దంపతులు భక్తులకు అన్న సమారాధన చేశారు.

మల్లిపూడిలో.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడి గ్రామంలో వారాహిమాత మహోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు అమ్మవారు బాల త్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాల మధ్య అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.

ఇరకాటం.. సేవలకు సంకటం!

కొలిక్కిరాని ఆసుపత్రుల నిర్మాణాలు

ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పల్లెల్లెకు ఆసుపత్రులు.. ఇంటి వద్దకే వైద్యులు అంటూ ఊదరగొట్టిన నాటి వైకాపా సర్కారు పీహెచ్‌సీ భవన నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఆచంట, పాలకొల్లు, నరసాపురం మండలాల్లో చేపట్టిన నిర్మాణాలు ఏళ్ల తరబడి కొలిక్కిరాలేదు. కొత్తగా మంజూరైన ఆసుపత్రులకు భవనాలు నిర్మించలేదు. కొన్ని చోట్ల శిథిలమై, తగిన సదుపాయాలు లేని పాత, అద్దె భవనాల్లోనే వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది.

వేమవరంలో అసంపూర్తిగా పీహెచ్‌సీ భవనం

ఇదీ పరిస్థితి.. ఆచంట మండలం వేమవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని రెండున్నరేళ్ల క్రితం మొదలు పెట్టారు. సుమారు రూ.కోటి వ్యయంతో చేపట్టిన ఈ పనులు 75 శాతం జరిగాయి. ఫ్లోరింగ్, ప్రహరీ పనులు పూర్తి చేసి తలుపులు, కిటికీలు అమర్చాల్సి ఉంది. ప్రస్తుత పాత భవనం అసౌకర్యంగా ఉంది. ఆవరణలో పొదలు పెరిగి చిట్టడివి తలపిస్తోంది.

● పాలకొల్లు నియోజకవర్గం మేడపాడులో పీహెచ్‌సీ నిర్మాణం 25 శాతం కూడా పూర్తి కాలేదు.

కొత్త వాటికి భవనాలే లేవు.. ఆచంట నియోజకవర్గ పరిధి గుమ్ములూరుకు కొత్తగా పీహెచ్‌సీ మంజూరైంది. నరసాపురం నియోజకవర్గ పరిధి కోపల్లెలో కొత్తగా పీహెచ్‌సీ ఏర్పాటు చేశారు. వీటికి ఇప్పటికీ భవనాలు నిర్మించలేదు. దీంతో గుమ్ములూరు సబ్బంది పోడూరు నుంచి, కోపల్లె సిబ్బంది మొగల్తూరు నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు.

● నరసాపురం మండలం ఎల్బీచర్లలో రూ.20 లక్షలతో పీహెచ్‌సీ భవనానికి మరమ్మతులు చేపట్టగా ఆ పనులు పూర్తి కాలేదు. కిటికీలు, తలుపుల ఏర్పాటుతో పాటు ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

● వల్లూరు వైద్యశాల ప్రహరీ కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా పునర్నిర్మించలేదు. పలు చోట్ల పాత భవనాల్లో మరుగుదొడ్ల సమస్య ఉంది. శ్లాబులు లీకవుతున్నాయి. ఈ అంశంపై డిప్యూటీ డీఎంహెచ్‌వో వి.ప్రసాద్ స్పందిస్తూ అసంపూర్తి నిర్మాణాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కొత్త పీహెచ్‌సీ భవనాలకు నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణ పరిధి చినమామిడిపల్లిలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయ సమీపాన విద్యుత్తు స్తంభం ఒరిగిపోతోంది. పి.కోటేశ్వరావు, నరసాపురం
✔ పరిశీలించి చర్యలు చేపడతాం. - కె.ప్రభాకర్, విద్యుత్తు ఏఈ
? పట్టణంలోని జెట్టి వారి వీధిలో డ్రెయిన్‌లో పూడిక సక్రమంగా తొలగించడం లేదు. -ఎ.విజయ్, నరసాపురం
✔ పూడిక తీయిస్తాం. ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్
పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ పంచాయతీ పరిధి పలు ప్రాంతాల్లో మురుగు నిలిచిపోతోంది. - పి.నాగశ్రీను, వడలి
✔దోమల మందు పిచికారీ చేయిస్తాం. -ఎ.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి
పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? భగ్గేశ్వరం రామాలయం వద్ద డ్రెయిన్లలో పూడికతో మురుగు నిలిచిపోతోంది.
✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం
వర్షాల తొలగింపు.. పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఇలపర్రులో ఇళ్ల సమీపాన చెత్త పేరుకుపోయిన తీరుపై ఈ నెల 4న 'ఈనాడు-మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి శనివారం ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

పేదరిక నిర్మూలన ప్రభుత్వ ధ్యేయం

మొగల్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 33వ బూత్ ప్రాంతంలో వారు పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. మత్స్యకార సహకార సంఘాల ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్‌ఠాగూర్, షేక్ మౌలా లీఖాన్, షేక్ హుస్సేన్ బేగం, శిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న షరీఫ్, రామరాజు తదితరులు

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని నీటి సంఘం అధ్యక్షుడు దేవరపు దొరబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు పెనుమదంలో శనివారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచి తానేటి బాబూరావు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, జక్కంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో భరోసా

పోడూరు, న్యూస్‌టుడే: వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మట్టపర్రుకు చెందిన మహిళ క్యాన్సర్‌తో బాధపడుతోంది. వైద్యం నిమిత్తం ఆమెకు సీఎం సహాయ నిధి నుంచి రూ.8 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని పాలకొల్లులో మంత్రి నిమ్మల బాధితురాలి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.

ప్రజలు మెచ్చేలా పల్లె పాలన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళా సర్పంచులు పల్లె పాలనలో తమదైన ముద్రవేసి, ప్రజలు గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పలువురు అధికారులు, మాస్టర్ ట్రైనీలు సూచించారు. మహిళా సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో 'మహిళా సాధికారతతో సుపరి పాలన సాధ్యం' అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనీలు మాట్లాడుతూ మహిళా సర్పంచులు గ్రామ పాలనలో స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి అర్హులందరికీ లబ్ధి చేకూర్చేలా కృషి చేయాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. వార్డు సభ్యులను పాలనలో భాగస్వాములను చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. మాస్టర్ ట్రైనీలు కె.కె.విశ్వనాథం, వీవీఎన్ కళ్యాణి, పి.సరళ, కె.సునీతా దేవి తదితరులు పలు అంశాలపై సూచనలిచ్చారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న సర్పంచులకు ఎంపీపీ మైలాబత్తుల సోని ధ్రువపత్రాలు అందజేశారు.

సర్పంచులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంపీపీ సోని

అన్నదాత సుఖీభవ జాబితాల్లో సవరణలకు అవకాశం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలను పరిశీలించి ఏమైనా తప్పులుంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎ.జోషియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులంతా ఆధార్ కార్డులతో రైతు సేవాకేంద్రాలకు తీసుకెళ్లి వివరాలు సరి చూసుకోవాలన్నారు. అర్హులైన సాగుదారులంతా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి కౌలు రైతు కార్డులు పొందాలని సూచించారు.

ఒత్తిడితో విధులపై ప్రభావం

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఉదయాన్నే విధులకు హాజరయ్యే క్రమంలో తరుణంలో మహిళా కార్యదర్శులకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతర సమస్యలపై పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు డీపీవో రామ్‌నాథ్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పాలా శారదా శ్రీనివాస్ మాట్లాడుతూ ఫేషియల్ రికగ్నిషన్ విధానంలో ఐవీఆర్ కాల్స్ మాట్లాడాలా, ప్రజాభిప్రాయ సేకరణ వంటి పనులతో ఒత్తిడి పెరిగి విధులపై ప్రభావం పడుతుందన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, కోశాధికారి సుంకర వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం సగంచెరువు గ్రామంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి కవురు వెంకట సుబ్బయ్య సమకూర్చిన పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో జరిగిన నృత్య పోటీల్లో ప్రతిభ చూపి బహుమతి అందుకున్న ఈ పాఠశాల విద్యార్థిని గుడాల ఏక్షితను ఉపాధ్యాయులు, తెదేపా మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కరరావు, సర్పంచి కె.నాగమణి తదితరులు అభినందించారు.

పోడూరు, న్యూస్‌టుడే: వేడంగిలో జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తెదేపా నాయకుడు బొలిశెట్టి మంగయ్యనాయుడు సమకూర్చిన రూ.50 వేల విలువైన రాత పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు: డీపీవో

మార్టేరు, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి కార్యదర్శులను సూచించారు. నెగ్గిపూడి పంచాయతీ కార్యాలయంలో ఆయన శనివారం ఆకస్మిక తనిఖీలు చేసి దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రికార్డులను పరిశీలించిన ఆయన సచివాలయ ఉద్యోగుల హాజరు, పనితీరు, ఇతర అంశాలపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావును ఆరా తీశారు. కూటమి నాయకులు బాలాజీరెడ్డి, మల్లికార్జునరెడ్డి డీపీవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్యదర్శికి సూచనలిస్తున్న రామ్‌నాథ్‌రెడ్డి

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు.. పోడూరు, న్యూస్‌టుడే: ప్రతిఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరణకు ప్రజలు విధిగా సహకరించాలని డీపీవో ఎన్ రామనాథ్‌రెడ్డి చెప్పారు. పోడూరు మండలం జిన్నూరు పంచాయతీ కార్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుకు తీసుకున్న చర్యలపై కార్యదర్శి రవిని ఆరా తీశారు. చెత్త సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

పాఠశాలను కొనసాగించాలంటూ ఆందోళన

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్రలోని ప్రాథమిక (ఎలీమ) పాఠశాల విలీనాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. స్థానిక కూడలిలో శనివారం శిబిరం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. వారి ఆందోళనకు వైకాపా, సీపీఎం, సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ స్థానిక పాఠశాలను నాడు-నేడు పథకంలో రూ.లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశారని, ఇప్పుడు విలీనం పేరిట తరలిస్తే ప్రజా ధనం వృథా అవుతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సంఘీభావం తెలుపుతున్న వైకాపా, సీపీఎం శ్రేణులు

లోక్ అదాలత్‌తో సమన్యాయం

నరసాపురం, న్యూస్‌టుడే: లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల మధ్య జరిగే ఒప్పందానికి చట్టబద్ధమైన రక్షణతో పాటు సమ న్యాయం అందుతుందని సీనియర్ సివిల్ జడ్జి జి.గంగారావు అన్నారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ 320 కేసులకు సంబంధించి కక్షిదారులు స్వచ్ఛందంగా రాజీ ఒప్పందం చేసుకున్నారని, వారికి రూ.1.21 కోట్ల మేర ప్రయోజనం చేకూరిందని తెలిపారు. జూనియర్ డివిజన్ అదనపు సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి, జూనియర్ డివిజన్ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి ఆర్.వరలక్ష్మి, సభ్యులు ఎస్.కుమారీరత్నం, ఒ.జ్యోతిమాంగ్లు, జి.వినోద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ, సీఐలు యదగిరి, దుర్గాప్రసాద్, కోర్టు లైజనింగ్ అధికారి సూర్యభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. కక్షిదారులకు న్యాయవాది పోలిశెట్టి వీవీ నారాయణస్వామి ఆహారం అందించారు.

నరసాపురం- విచారణ జరుపుతున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

183 కేసుల పరిష్కారం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: రాజీ మార్గంతో సమయం, డబ్బు ఆదా అవుతాయని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) షేక్ జియావుద్దీన్ అన్నారు. స్థానిక కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 183 కేసులు పరిష్కరించారు. కక్షిదారులకు రూ.1,32,32,895 పరిహారాన్ని అందజేసినట్లు ఆయన వెల్లడించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీ సూర్యనారాయణ, న్యాయవాదులు చంటి, పూర్ణ రవిచంద్ర పాల్గొన్నారు.

కార్యక్రమంలో న్యాయమూర్తి జియావుద్దీన్ తదితరులు

సభ్యులకు సమాచారం ఇవ్వరా?

పాలకమండలి సమావేశంలో నిలదీసిన కౌన్సిలర్లు

నరసాపురం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల సమాచారం కౌన్సిలర్లకు తెలియజేయరా అని వైకాపా కౌన్సిలర్లు కొత్తపల్లి నాని, కామన నాగిని, పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నించారు. పురపాలక ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ అధ్యక్షతన శనివారం పాలకమండలి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన ఆశీల వేలం సమాచారం తమకు ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు. సిబ్బంది విధుల బహిష్కరణతో ప్రజలు పడిపోయిన పాటు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారని ధ్వజమెత్తారు. జీసీఎస్‌పై కొంత సమయం వాదోపవాదనలు జరిగాయి. ఆశీల వేలం ఆమోదానికి ఓటింగ్ నిర్వహించారు. 15 మంది చేతులు పైకి ఎత్తి మద్దతు తెలిపారు. ముగ్గురు వ్యతిరేకించారు. వైస్‌ఛైర్ పర్సన్ కొనాల, కొన్నిలు రావి బాబు కావలి రామసీత డీసెంట్ ఇచ్చారు. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఛైర్‌పర్సన్ ఇన్‌ఛార్జి కమిషనర్‌కు సూచించారు.

చేతులు ఎత్తి ఆమోదం తెలుపుతున్న కౌన్సిలర్లు

ఛైర్‌పర్సన్ శ్రీవెంకటరమణ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం 33 కేవీ ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు నరసాపురం ఈఈ కె.మధుసూదన్ తెలిపారు. సగంచెరువు, గొల్లగూడెం, లంకలకోడేరు, తిల్లపూడి గ్రామాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రపంచ పశు సాంక్రమిత వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు ప్రాంతీయ పశు వైద్యశాల, పాలకొల్లు రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు ఆదివారం ఉచితంగా టీకాలు వేయనున్నట్లు ఆ శాఖ సహాయ సంచాలకుడు జి.సత్యనారాయణ తెలిపారు.

అవి ఇవి అన్నీ

కేంద్ర మంత్రి కృషితో ప్రత్యేక రైలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి తిరువన్నామలై (అరుణాచలం) క్షేత్రానికి ప్రతి బుధవారం ప్రత్యేక రైలు అందుబాటులోకి వచ్చిందని విజయవాడ డివిజన్ డీఆర్‌యూసీసీ సభ్యుడు జక్కంపూడి కుమార్ తెలిపారు. ఈ రైలును అందుబాటులోకి తేవడంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, డివిజన్ డీఆర్‌ఎం, జీఎంల కృషి ఉందన్నారు. అరుణాచలానికి వెళ్లే భక్తులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదికేశవుడిని దర్శించుకున్న అధికారులు

నరసాపురం, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యక్తిగత కార్యదర్శి అనిరుద్ ఎస్ పులిపాక, పలువురు అధికారులు పట్టణంలోని ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామిని శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు. ఆర్డీవో దాసి రాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

డీఏ బకాయిలు చెల్లించండి

తణుకు, న్యూస్‌టుడే: ఆర్టీసీలో ఉద్యోగోన్నతులు చేపట్టి ఐదు డీఏ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్సీ అమలుతోపాటు సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏపీపీటీడీ ఎన్‌ఎంయూ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. శనివారం స్థానిక తణుకు డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రక్త నిధిని కొనసాగించాలని వినతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం ప్రభుత్వాసుపత్రిలో రక్తనిధి కేంద్రాన్ని (బ్లడ్‌బ్యాంక్) గత నెల 25వ తేదీ నుంచి నిలిపివేయడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని భాజపా నాయకులు పేర్కొన్నారు. బ్లడ్‌బ్యాంక్‌ను కొనసాగించాలని కోరుతూ శనివారం పెదమైనవానిలంక వచ్చిన కలెక్టర్ నాగరాణికి వినతి పత్రం అందజేశారు. భాజపా నాయకులు ఎంప్ కుమారస్వామి, ఎం.రాము, ఎం.రామాంజనేయులు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి
పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం, మార్టేరు గ్రామం శివరావుపేట, D. No: 1-230 కు సంబంధించిన కోనాల సూర్యకాంతం W/o. శ్రీరామరెడ్డి పేరుమీద ఉన్న పెనుగొండ సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయంలో డి. 25-11-1988 తేదీన రిజిస్టరైన సామాన్య వ్యవసాయ భూమికి సంబంధించిన దస్తావేజులు నెం: 2152/1988 గల ఒరిజినల్ దస్తావేజుతో పాటు డి. 8-6-2025 తేదీన జిరాక్స్ నిమిత్తం శివరావుపేట మండీ మార్టేరు సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. కావున దొరికినచో క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
కోనాల సూర్యకాంతం W/o. శ్రీరామిరెడ్డి D. No: 1-230, శివరావుపేట, మార్టేరు, పెనుమంట్ర మండలం, పశ్చిమగోజిల్లా

ముందుకు సాగని మురుగు!

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జానకీ ఆసుపత్రి వెనుక వీధిలో, చలవపేటలో రహదారులపై గుంతలు ఏర్పడి మురుగు పైపులైను దెబ్బతింది. దీంతో మురుగు నిలిచిపోయి దుర్వాసనతో పాటు దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోయారు. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

ప్రమాదవశాత్తు జారిపడి వడ్రంగి మృతి

యలమంచిలి, న్యూస్‌టుడే: పెంకిటిల్లుపై నుంచి జారి పడి వడ్రంగి కార్మికుడు మృతి చెందిన ఘటన యలమంచిలి మండలం మేడపాడులో చోటు చేసుకుంది. యలమంచిలి పోలీసుల కథనం ప్రకారం.. శిరగాలపల్లికి చెందిన పిల్లి బ్రహ్మం(49) వడ్రంగి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆయన ఈ నెల 1న మేడపాడులో పెంకుటిల్లు మరమ్మతుల పనికి వెళ్లారు. పైకప్పు బాగుచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తలకు గాయమైంది. ఆతడిని భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. దీనిపై ఆతడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

స్వేచ్ఛతోనే సాధికారత

మహిళా సర్పంచుల మనోగతం

పాలకొల్లు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పాలనా పరమైన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కల్పించిన పుడే సాధికారత సాధ్యమవుతుందని పలువురు మహిళా సర్పంచులు పేర్కొన్నారు. నరసాపురం రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణకు 10 మండలాలకు చెందిన మహిళా సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఈనాడు' వారి నుంచి అభిప్రాయాలు సేకరించగా ఇలా వ్యక్తం చేశారు.

స్వతహాగా 66 శాతం..

పదవీ కాలంలో స్వతహాగా గ్రామంలో ఒక్క పనైనా పూర్తిచేశారా లేదా అనే అంశంపై 66 శాతం మంది అవునని సమాధానమిచ్చారు. మిగిలినవారంతా మిన్నకుండిపోయారు. గ్రామ పాలనలో వారి నిర్ణయాలు ఏ మేరకు అమలవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. మరో ఐదు నెల్లల్లో వారి పదవీ కాలం పూర్తికాబోతున్నా ఇంకా పలువురు పూర్తిస్థాయిలో పాలనలో ఇప్పటికీ ఇప్పటికీ విధులు, బాధ్యతలపై అవగాహన కుదరదందని 50 శాతం మంది చెప్పారు.

కాగితాల్లోనే గౌరవం.. గ్రామ ప్రథమ పౌరురాలిగా కాగితాలపై ఇచ్చినంత గౌరవం, ప్రాధాన్యత మిగిలిన విషయాల్లో ఇవ్వడంలేదని 41 శాతం మంది అభిప్రాయపడ్డారు. శిలాఫలకాలపై పేరు వేసినా కీలక నిర్ణయాల్లో తమ నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోలేదని 59 శాతం మంది చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం వస్తే సిద్ధమా.. అనగా 90 శాతం మంది పెదవి విరిచారు.

మార్పు మంచిదే.. గ్రామ పాలనకు సంబంధించిన మార్పులు అవసరమా అంటే.. వస్తే మంచిదేనని 50 శాతం మంది పేర్కొన్నారు. అమలు విషయంలో కచ్చితత్వం ఉండాలని మిగిలిన వారు అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, హోదా మహిళలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.

శిక్షణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేస్తున్న సర్పంచులు

వరల్డ్ బిర్యానీ డే శుభాకాంక్షలు
శ్రీ కన్య ఫుడ్స్ & ఫ్యామిలీ రెస్టారెంట్ A/c
(వెజ్ & నాన్‌వెజ్) చికెన్ కట్లెట్, మీల్స్ & బిర్యానీ, బైపాస్ రోడ్, పాలకొల్లు.
మా వద్ద చికెన్ తందూరి, బటర్ నాన్, రోటీ, పుల్కా, ఆయిల్ లెస్ కబాబ్, టిక్కా మొదలగు తందూరి ఐటమ్స్ లభించును.
మా స్పెషల్ ఐటమ్స్: మటన్ ధమ్ బిర్యానీ, నాటుకోడి బిర్యానీ, నాటుకోడి బిర్యానీ, ...
శ్రీ కన్య వారి తందూరి సెక్షన్
పి. కేశవరాజు, 95530 26761
రెస్టారెంట్ నెం. 99484 22422
వివాహాలకు శుభకార్యాలకు, ఫంక్షన్లకు, పార్టీలకు ఆర్డర్లపై సప్లయ్ చేయబడును.

భూములు కౌలు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, వల్లూరు గ్రామంలో గల శ్రీ మదనగోపాల స్వామి వారి దేవస్థానమునకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ ఆస్తులను దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారం 2025-26 నుండి 2027-28 సంవత్సరం వరకు 3 సంవత్సరాల కాలపరిమితికి కౌలు హక్కునకు ది. 10-07-2025 ఉదయం 11.00 గంటలకు శ్రీ ఆలయం వద్ద టెండర్-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తిగల వారు ధరావతు సొమ్ము చెల్లించి పాల్గొనగలరు.

క్ర. సం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	ధరావతు	లైసెన్స్ కాలం	వేలం పాట జరుగు ప్రదేశం & సమయం
1	వల్లూరు	612/2	7.68 (4 ప్రత్యేక)	ఒక్కొక్క ప్రత్యేకకు 2,000/-	2025-26 నుండి 2027-28 వరకు (3 సంవత్సరాలు)	ది. 10-07-2025 తేదీ గురువారం ఉ 11 గంటలకు శ్రీ స్వామి వారి దేవస్థానం వద్ద

నోట్: పాట పురోహము దేవస్థానం కార్యాలయం పనివేళలలో పరిశీలించవచ్చును.
ది. 1-7-2025 వల్లూరు
సం/- వంతపారావర్తు అర్చక శ్రీ మదనగోపాల స్వామి వారి దేవస్థానం, వల్లూరు

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

విద్యుత్తు ప్రమాదాలకు తావులేకుండా చర్యలు

ఇంజినీరింగ్ సిబ్బందితో సమావేశమైన కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు పరివర్తకాలు, స్తంభాల వద్ద విద్యుత్తు ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ ఏసుబాబు అన్నారు. శనివారం స్థానిక పురపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్ సిబ్బందితో కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10, 11 తేదీల్లో 1 నుంచి 13 వార్డుల్లోని విద్యుత్తు పరివర్తకాల వద్ద పిచ్చిమొక్కలు తొలగించే కార్యక్రమం చేపడతామన్నారు.

ఘనంగా కామాక్షి అమ్మవారి గ్రామోత్సవం

పెంటపాడు, న్యూస్‌టుడే: పెంటపాడులోని కోనేటి చెరువు వద్ద గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని కామాక్షిదేవి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం అమ్మవారిని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మేళతాళాలు, తీన్‌మార్ డప్పులు, కేరళ వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో ఊరేగించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	79950 67078
పెంటపాడు	79939 36123
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402

పెంటపాడు, న్యూస్‌టుడే: ? పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని ఏలూరు కాలువ వెంబడి చెత్త వదిలేయడంతో తాగునీరు కలుషితమవడంతోపాటు, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- సతీష్**
✔ శుభ్రం చేస్తాం. - నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి
? వల్లూరుపల్లి ఎస్సీకాలనీలో డ్రెయిన్లు పూర్తిగా పూడిక పోయి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. **- శ్రీనివాస్**
✔ డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. - బాలాజీ, పంచాయతీ కార్యదర్శి

పుట్టగొడుగుల్లా గొలుసు దుకాణాలు

విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం విక్రయాలు

తణుకు, న్యూస్‌టుడే: పట్టణం, పల్లె అని తేడాలేకుండా మద్యం గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. క్వార్టర్ సీసాపై నిర్ణీత ధరకు మించి రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ రాత్రింబవళ్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. అధికారులు తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారని.. పూర్తి స్థాయిలో మద్యం అక్రమ విక్రయాలను నియంత్రించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పొరుగు రాష్ట్రాల మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తి [illegible]

దాదాపు అన్ని పల్లెల్లోనూ.. తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 38 మద్యం దుకాణాలు ఉన్నాయి. పట్టణంలో 10, తణుకు, ఇగరవరం, పెనుగొండ, పెనుమంట్ర మండలాల్లో వరుసగా 6, 5, 10, 7 చొప్పున ఉన్నాయి. వాటి పరిధిలోని అన్ని గ్రామాల్లో నాలుగు నుంచి ఆరు వరకు గొలుసు దుకాణాలు ఏర్పాటయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు నిబంధనలకు నీళ్లొదిలి 24 గంటలూ విక్రయిస్తున్నారు. ప్రధానంగా తణుకు పట్టణంలోని పాతవూరు, సజ్జాపురం, వీరభద్రపురం, పైడిపర్రు, ఇందిరమ్మ కాలనీ, మండలంలో తేతలి, దువ్వ, ముద్దాపురం, కోనాల, మండపాక, యర్రాయి చెరువు, ఇరగవరం మండలంలో రేలంగి, ఇరగవరం, పేకేరు, కంతేరు, తూర్పువిప్పర్రు, కత్తవపాడు, ఏలేటిపాడు, ఓగిడి, అత్తిలి మండలంలో అత్తిలి, పాలి, ఉరదాళ్లపాలెం, స్కిన్నెరపురం, ఆరవల్లి, ఈడూరు, వరిఘేడు, గుమ్మంపాడు గ్రామాల్లో ఎక్కువగా అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి.

జనవరి నుంచి ఇంత వరకు.. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఎక్సైజ్ అధికారులు మొత్తం 60 కేసులు నమోదు చేశారు. ఇందులో గొలుసు దుకాణాల కేసులు 42 ఉన్నాయి. ఈ కేసుల్లో 42 మందిని అరెస్టు చేసి 290 సీసాలు, పొరుగు రాష్ట్రాల మద్యం రవాణాకు సంబంధించి 5 కేసులు నమోదు చేయగా ఏడుగుర్ని అరెస్టు చేసి 346 సీసాలు, మూడు కార్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన కేసుల్లో 13 మందిని అరెస్టు చేసి 13 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. పలు కేసుల్లో పట్టుబడిన ఇద్దరిపై రూ.1.10 లక్షలు జరిమానా విధించారు.

ఉపేక్షించేది లేదు

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు. సమాచారం తెలిసిన వెంటనే వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నాం. ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు విస్తృత దాడులు చేపడుతున్నాం.
- ఎస్.మణికంఠ రెడ్డి, తణుకు ఎక్సైజ్ సీఐ

ఇరగవరంలో ర్యాబిస్ టీకాలు

తణుకు, న్యూస్‌టుడే: ప్రపంచ జూనోసెస్ డే సందర్భంగా ఇరగవరం పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలు, పిల్లులు ఉచితంగా యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశువైద్యాధికారి డా. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి ఇరగవరం పశు వైద్యశాల వద్ద వ్యాక్సిన్లు వేస్తున్నామన్నారు. కుక్కలు, పిల్లుల పెంపకందారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అభ్యంతరాలుంటే తెలపండి

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘం పరిధిలోని డీలెక్ రోడ్డు విస్తరణకు ప్రతిపాదించినట్లు మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. పట్టణంలో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో సమస్యలు తొలగించేందుకు విస్తరణకు ప్రతిపాదించామన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు, క్లైమ్‌లు ఉంటే ఏడు రోజుల్లోపు పురపాలక సంఘం కార్యాలయానికి తెలియజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

870 కేసులు రాజీ

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న సికిందర్ బాషా

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా పేర్కొన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడుతూ సివిల్, క్రిమినల్, మెయింటెనెన్స్ తదితరాలకు సంబంధించి 870 కేసులు రాజీ చేసినట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు ఆయా కక్షిదారులను సంప్రదించి కేసులను రాజీ చేసేలా కృషి చేయాలన్నారు. న్యాయమూర్తులు కె.మాధవి, ఎస్.[illegible] పాల్గొన్నారు.

తణుకు కోర్టులో 743.. **తణుకు, న్యూస్‌టుడే:** తణుకు కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో మొత్తం 743 కేసులు రాజీ అయ్యాయని తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి పేర్కొన్నారు. ఇందులో సివిల్ కేసులు 25, క్రిమినల్ 115, బెంచ్‌కోర్టు 591, ప్రీలిటిగేషన్ 12 కేసులు రాజీ చేసినట్లు తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని ఆమె తెలిపారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.వ్యస్ సత్యలత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి సాయిరాం పోతర్లంక, బెంచ్ మేజిస్ట్రేట్ తాడి అంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్, న్యాయవాదులు కొర వెంకటేశ్వర్లు, గోపికృష్ణ, పోలీసు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యవతి

రెండు బస్సులపై కేసులు

పిప్పర రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎంవీఐ సుబ్బలక్ష్మి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి జాతీయ రహదారి, గూడెం నుంచి పిప్పర వెళ్లే రోడ్డులో రవాణా శాఖ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా కళాశాలలు, పాఠశాలల బస్సులపై దృష్టిసారించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సురేంద్ర సింగ్ నాయక్, సుబ్బలక్ష్మి మాట్లాడుతూ సరైన రికార్డులు లేకుండా తిరుగుతున్న రెండు బస్సులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారి నుంచి రూ.39 వేల అపరాధ రుసుం వసూలు చేసినట్లు వెల్లడించారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తణుకు, న్యూస్‌టుడే: ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెనరామరాజు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఇరగవరం, తణుకు మండలంలోని కంతేరు, కత్తవపాడు, కోనాల ముద్దాపురం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే రాధాకృష్ణతోపాటు ఆయన పర్యటించి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే రాధాకృష్ణ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై సంతోషం.. తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం కోనాల, ముద్దాపురం గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీతో పాటు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధికి అందలం.. సుపరిపాలనే లక్ష్యం.. తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అభివృద్ధికి అందలం.. సుపరిపాలనే లక్ష్యమని భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. శనివారం ఆయన తాడేపల్లిగూడెం మండలం మాధవరం, జగన్నాథపురం, మారంపల్లి, నవాబుపాలెం గ్రామాల్లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు, సర్పంచి ముప్పిడి సూర్యకుమారి, మాజీ సర్పంచి కవులూరి పరిమళ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న రామరాజు, రాధాకృష్ణ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్తున్న సమయంలో వారి ముఖాల్లో ఆనందం చూస్తున్నామని ఏపీఐఐసీ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం పట్టణంలోని 14వ వార్డులో గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామరాజు, భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ పాల్గొని ఇంటింటా ప్రచారం చేశారు. పట్నాల రాంపండు, దాసరి అప్పన్న, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాధవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బాబ్జీ

డీఏ బకాయిలు చెల్లించండి

తణుకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగోన్నతులు చేపట్టి ఐదు డీఏ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్సీ అమలుతోపాటు సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. శనివారం స్థానిక తణుకు డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని అర్హతలు కలిగిన ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంతీయ కమిటీ సభ్యుడు కె.శేఖర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలుకు అవసరమైన బస్సులు పెంచాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. తణుకు యూనియన్ అధ్యక్షుడు రాకడ రాజు, కార్యదర్శి టీవీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగోన్నతులు అమలు చేయడంతోపాటు డీఏ బకాయిలు తక్షణం చెల్లించాలని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అలీ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. అర్హత కలిగిన ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. గూడెం డిపో కార్యదర్శి కె.శ్రీను, బాషా, బీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు, నాయకుల నినాదాలు

సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీవో వి.చంద్రశేఖర్ సూచించారు. మందలపర్రులో చెత్త సేకరణ ప్రక్రియను శనివారం తనిఖీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. చెత్తతో సంపద సృష్టిస్తే గ్రామాలను సొంతంగా అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం స్థానిక మహిళలకు వివిధాంశాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ బోధనకు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యురాలు పి.నిర్మలాకుమారి తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు, బోధనా అనుభవమున్న వారికి ప్రాధాన్యమిస్తామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్లాటు అమ్మకం
తణుకు బైపాస్ రోడ్డు, చైతన్య స్కూలు ఎదురుగా 100 అడుగుల రోడ్, రాయల్‌టవర్స్‌లోని 2వ ఫ్లోర్ నందు ఉత్తరం ఫేసింగ్ 1205 చ॥ అ॥ల ప్లాటు అమ్మకం.
94913 51086
99481 72550

సమ్మె విజయవంతం చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ ఈ నెల 9న నిర్వహించే జాతీయ సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొనాలని సీఐటీయూ, ఏఐటీయూసీ విజ్ఞప్తి చేశాయి. శనివారం స్థానిక సురాజ్యభవనంలో నిర్వహించిన సమావేశంలో పీవీ ప్రతాప్, బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు రద్దు చేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ 7న బైక్ ర్యాలీ జరుగుతుందని, 9న డిగ్రీ కళాశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు అజయకుమారి, ముత్తయ్య, రాధాకృష్ణ, గోపి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: నిరసనలో కార్మికులు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లిగూడెం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ సీఐటీయూ అనుబంధ సంఘాలు, అన్నివర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టాలన్నారు. సిరపరపు రంగారావు, కండెల్లి సోమరాజు, స్వరూపరాణి, నాగమణి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడం సరైన నిర్ణయం కాదన్నారు. దీని వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నాయకులు కె.రామకృష్ణ, శ్రీను, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల నినాదాలు

సీజనల్ వ్యాధులపై అవగాహన

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ డెంగీ నివారణ మాసోత్సవ కార్యక్రమం శనివారం వేల్పూరు పీహెచ్‌సీలో వైద్యాధికారి కేఎంఆర్ కిశోర్ అధ్యక్షతన జరిగింది. తణుకు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు పునశ్చరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి సీహెచ్ ఉదయలక్ష్మి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో అండగా శక్తి యాప్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ చరవాణుల్లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో అండగా ఉంటుందని పట్టణ సీఐ ఆది ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు కళాశాలలు, పాఠశాలల వద్ద మహిళా పోలీసులతో శక్తి యాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు యాప్‌లోని ఎస్‌ఓఎస్ బటన్ నొక్కితే వెంటనే పోలీసులకు సమాచారం అందుతుందన్నారు. జీపీఎస్ ద్వారా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారన్నారు.

వరల్డ్ బిర్యానీడే శుభాకాంక్షలు
తాడేపల్లిగూడెం పురప్రజలకు, పరిసర ప్రాంత బిర్యానీ ప్రియులకు శుభాకాంక్షలు
MUBARAK
కచ్చి ధమ్ బిర్యానీ
తణుకు రోడ్ బస్టాప్ ఎదురుగా, తాడేపల్లిగూడెం
సింగిల్ కచ్చి ధమ్ బిర్యానీ (ఒకరికి) 160/-
బిగ్ బకెట్ ధమ్ బిర్యానీ (7గురు తినగలరు)- 800/-
మిని బకెట్ ధమ్ బిర్యానీ 4గురు తినగలరు- 400/-
కాంటాక్ట్: 95151 09633 88862 22768

మానవత్వం చాటుకున్న సీఐ విద్యాసాగర్

ఆలమూరు, న్యూస్‌టుడే: రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ మరోమారు మానవత్వం చాటుకున్నారు. జొన్నాడ-రావులపాలెం గౌతమి వారధిపై శనివారం నాలుగు చక్రాల వాహనం ఢీకొన్న ఘటనలో పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం గ్రామానికి చెందిన తేతలి దుర్గాప్రసాద్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో రావులపాలెం వెళ్తున్న విద్యాసాగర్ ప్రమాదాన్ని చూసి క్షతగాత్రుడిని తన జీప్‌లో ఎక్కించుకుని రావులపాలెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. అతడి బంధువులకు సమాచారం అందించారు. గత నెలలోనూ గౌతమి వారధిపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేయబోయిన మహిళను సీఐ విద్యాసాగర్ రక్షించారు. వెంటనే స్పందించి బాధితులకు సాయం అందిస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

నిడమర్రు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ పరిధిలోని వనరులను వినియోగించుకొని, చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు సత్యేంద్రనాథ్ అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన కుమారుడు పవన్ జ్ఞాపకార్థం హైదరాబాద్ బీడీఎల్ ఉద్యోగి నడింపల్లి శ్రీనివాసరాజు శనివారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థులు నిమ్మల పావని, నిమ్మల సత్య సాహితి, పిప్పర పవన్‌కు వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు నగదుతో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్, విష్ణు దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని క్లబ్ గవర్నర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం (త్యాగరాజ భవనం)లో శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 200 మందికి వివిధ రకాల పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సమీపాన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న సుమారు 70 మందికి భోజనం పెట్టారు. క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి వెంకటత్రివిక్రమరావు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటకోటేశ్వరరావు, కోశాధికారి చక్కా వెంకటకేశవరావు, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సహకార రంగ అభివృద్ధికి కృషి

అండలూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నాయని జిల్లా సహకార అధికారి సంకు మురళీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని అండలూరు సహకార కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. తొలుత సహకార వ్యవస్థ జెండాను మురళీకృష్ణ ఆవిష్కరించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజలపై విద్యుత్తు భారం ఉపసంహరించుకోవాలి

తణుకు, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, అదానీతో చేసుకున్న సౌర విద్యుత్తు ఒప్పందం రద్దు చేయాలని, ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్తు భారాలను నిరసిస్తూ శనివారం తణుకు విద్యుత్తు ఉపకేంద్రం వద్ద సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏడీఏకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి మాట్లాడుతూ పెంచిన విద్యుత్తు ఛార్జీలు ఉపసంహరించుకోవాలన్నారు. నాయకులు పెద్దిరాజు, దుర్గాప్రసాద్, రమేష్, కిషోర్, భాస్కర్, త్రివిక్రమ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్మార్టు మీటర్లు బిగించి ప్రజలపై ఆర్థిక భారం మోపొద్దని సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు కోరారు. స్థానిక హౌసింగ్‌బోర్డు విద్యుత్తు ఉప కేంద్రం వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో స్మార్ట్ మీటరు బిగించేందుకు రూ.18 వేలు ఖర్చవుతుందని, ఈ భారం ఎవరి మీద వేస్తారని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్, విద్యుత్తు ఛార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు. నాగరాజు వర్మ, నాగలక్ష్మి, ఎస్.వరలక్ష్మి, ఎస్.భవాని తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో సీపీఐ నాయకులు

FREE STITCHING*
ON SHIRTS & TROUSERS
*Conditions Apply
THE Raymond SHOP

NEAR SASI SCHOOL,
TANUKU. Ph: 08819358433

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న పద్మావతి

ఆటోమోటివ్ ల్యాబ్ ప్రారంభం

తణుకు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకంలో భాగంగా తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు ఆటోమోటివ్ ల్యాబ్ మంజూరైనట్లు ప్రధానోపాధ్యాయిని పద్మావతి తెలిపారు. శనివారం ల్యాబ్‌ను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ల్యాబ్‌లో వృత్తి విద్యా సంబంధించిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వర్క్స్ పరికరాలున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టాఫ్ సెక్రెటరీ సోమేశ్వరరావు, ఒకేషనల్ ట్రైనర్స్ దినేంద్ర నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఇద్దరు ఉద్యోగుల మధ్య ఘర్షణ

ఆలస్యంగా వెలుగులోకి ఘటన

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఒక జూనియర్ లైన్‌మెన్‌పై సహాయ లైన్‌మెన్ దాడి చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు డీ2 సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ లైన్‌మెన్ జగదీష్, అసిస్టెంట్ లైన్‌మెన్ కొప్పిశెట్టి గోపి శుక్రవారం ఉదయం సాయిశ్వేత ఆసుపత్రి సమీపంలోని విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో గోపి ఇటుకతో జగదీష్ తలపై బలంగా మోదడంతో ఆయన గాయపడ్డాడు. బాధితుడు జిల్లా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. దీనిపై పట్టణ ఎస్సై శ్రీనివాస్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఈ ఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

పంపకాలే కారణమా..?.. పంపకాల్లో వచ్చిన తేడా కారణంగానే ఇద్దరి మధ్య ఘర్షణ ఏర్పడిందని పలువురు ఉద్యోగులు అంటున్నారు. తణుకు డీ2 సెక్షన్‌లో ఏఈగా పనిచేసిన వ్యక్తి కొద్ది నెలల కిందట ఉద్యోగ విరమణ పొందడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీన్ని అదనుగా తీసుకొని కింది స్థాయి నుంచి లైన్‌ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సర్వత్రా ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో వసూళ్లకు పాల్పడిన నగదు పంచుకునే క్రమంలో ఇద్దరి మధ్య వివాదం తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్తు శాఖలో వసూళ్ల పర్వం.. పాతవూరులో ఓ కళాశాలకు రెండు వాణిజ్య సర్వీసులు రిలీజ్ చేసేందుకు అదే సెక్షన్‌లో ఉద్యోగి రూ.10 వేలు డిమాండ్ చేశారు. ఈ విధంగా ఆ సెక్షన్‌లో ప్రతిదానికీ ఒక రేటు నిర్ణయించారు. అపార్టుమెంటుకు రూ.10 వేలు, పెంట్‌హౌస్‌కు రూ.25 వేలు, సింగిల్‌ఫేస్ మీటర్‌కు రూ.10 వేలు, అపార్టుమెంటుకు మొత్తానికి సుమారు రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ సెక్షన్‌లో ఉద్యోగులు ఏళ్ల తరబడి పాతుకుపోయి ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని.. తక్షణమే వారిని మార్చాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఏడీఈ దివాకర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో ఆరా తీసి వసూళ్లకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

డీలర్లు కావలెను
(తాడేపల్లిగూడెం - తణుకు)
గత 28 సం॥లుగా మినరల్ వాటర్ రంగంలో వినియోగదారుల అభిరుచులకు అగ్రగామిగా ఉన్న సూర్యా మినరల్ వాటర్ సప్లై చేయుటకు తాడేపల్లిగూడెం - తణుకు ఏరియాలకు డీలర్లు కావలెను. మంచి సామర్థ్యం, డిస్ట్రిబ్యూషన్ రంగంలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. కొత్తవారు కూడా సంప్రదించవచ్చు.
సూర్యా మినరల్ వాటర్
ఏలూరు
SURYA
☎232053, 90009 12588

(c) eenadu

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

వేంపల్లె, న్యూస్‌టుడే: మొహర్రాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా పీర్ల ఊరేగింపును శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు చేపట్టారు. వేంపల్లెలోని బొడ్డుచావిడి వీధి, బిడాలమిట్ట, చింతలమడుగుపల్లెలో నిలిపిన పీర్లను పూలతో అలంకరించి వీధుల్లో ఊరేగించారు. అమ్మవారిశాల వీధి, మెయిన్‌బజార్, ఆర్టీసీ బస్టాండ్, కాపు వీధి తదితర ప్రాంతాలమీదుగా ఈ ఊరేగింపు కొనసాగింది.

మయూర పింఛాల లక్ష్మీనరసింహుడు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: నెమలి పింఛాల ప్రత్యేక అలంకరణతో బద్వేలు పురపాలిక పరిధిలోని వల్లెలవారిపల్లె లక్ష్మీనరసింహ స్వామి శనివారం ప్రత్యేకంగా దర్శనమిచ్చారు. స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ పురోహితులు స్వామి వారిని నెమలి పింఛాలు, తమలపాకులు, తులసీ దళాలు, వివిధ రకాల పుష్పాలతో శనివారం అలంకరించి దర్శనం కల్పించారు. భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకుని పూజలు చేశారు.

దేవుళ్లను చేస్తున్న మనుషులు

కార్మికుల చేతిలో రూపుదిద్దుకున్న దేవతామూర్తుల విగ్రహాలు

- ఇత్తడి ఖిల్లాగా వనిపెంట ఊరు
- మన్ననలు అందుకుంటున్న కార్మికులు

మైదుకూరు, న్యూస్‌టుడే: ఆ ఊరిలోకి అడుగు పెట్టగానే కణకణమనే శబ్దాలు వినిపిస్తాయి. దేవుళ్లను తయారు చేసే పనిలో నిమగ్నమైన కార్మికులు కనిపిస్తారు. తరచి చూస్తే ఆ చేతుల్లో రూపుదిద్దుకున్న శిల్పాలు, వస్తువులు అబ్బురపరుస్తాయి. ఇదీ ఇత్తడి అనగానే గుర్తుకొచ్చే గ్రామం వనిపెంటలో రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు వాసులకు వనిపెంట ఓ ఇత్తడి ఖిల్లాగా ప్రసిద్ధి. ఒకప్పుడు అయిదు వందల కుటుంబాలకు పైగా ఇత్తడి పరిశ్రమను ఆధారంగా చేసుకుని జీవనం సాగించేవి. మారిన పరిస్థితులతో ఇప్పటికీ యాభైకి పైగా కుటుంబాలు ఆ వృత్తిలోనే కొనసాగుతున్నాయి.

● మళ్లీ సంప్రదాయానికి ఊపిరులు: ఒకప్పుడు ఇత్తడి బిందెలు, బకెట్లు, ఇతర సామగ్రి ఏ ఇంట చూసినా కనిపించేది. ప్లాస్టిక్ రాకతో ఆ ప్రాభవం కోల్పోయింది. తక్కువ ఖరీదుతో లభ్యం కావడంతో ప్లాస్టిక్ తయారీ వస్తువులపై మొగ్గు చూపారు. ఇటీవల కాలంలో ఆ పరిస్థితులు మారాయి. సంప్రదాయ వస్తువుల వినియోగంపై పలువురు మక్కువ చూపుతున్నారు. ఈ క్రమంలో ఇత్తడి, రాగి వస్తువుల కొనుగోలుకు ముందుకొస్తున్నారు.

ఇత్తడి వస్తువుల తయారీలో నిమగ్నమైన కార్మికులు

● ఏటా రూ. 50 కోట్లు: వనిపెంటలో 17వ శతాబ్దం నుంచి ఇత్తడి వస్తువుల తయారీ కొనసాగుతూ వస్తోంది. అందమైన ఆకృతులు తయారు చేస్తూ వస్తున్నారు. 2007లో లేపాక్షి ఆధ్వర్యంలో కార్మికులకు శిక్షణ ఇచ్చారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రెండు ఎకరాలు కేటాయించగా లేపాక్షి ఆధ్వర్యంలో ఒక భవనం నిర్మించారు. వస్తువుల తయారీకి వీలుగా డీఆర్డీఏ షెడ్‌ను నిర్మించింది. వివిధ రకాల వస్తువులు సమకూర్చారు. ధ్వజస్తంభాలకు తొడుగులు, దేవతామూర్తుల విగ్రహాలు, పీర్లు, కలశాలు, పళ్లేలు, గుడిగంటలు, నంది, నెమలి, అలంకార తోరణం వంటి విభిన్న రకాల వస్తువులను తయారు చేస్తున్నారు. ఏటా దాదాపు రూ.50 కోట్లకు పైగా వ్యాపారం సాగిస్తున్నట్లు అంచనా.

18,000 కేసుల పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: కడప ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ మొత్తం 18,000 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని తెలిపారు. పరిష్కారమైన కేసులకు సంబంధించి మొత్తం రూ.14,03,00,338 సంబంధిత కక్షిదారులకు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 24 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. లోక్ అదాలత్ ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేందుకు కృషి చేసినందుకు న్యాయవాదులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు సీనియర్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ అభినందించారు.

ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ నియామకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా మేనేజర్‌గా జగదీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న సంపత్‌కుమార్‌ను వైఎస్సార్ కడప జిల్లాకు బదిలీ చేసింది. ఈ మేరకు త్వరలో వారు బాధ్యతలు చేపట్టనున్నారు.

రెక్కలు తొడిగి.. రివ్వున ఎగిరి...

గాంధీనగర్‌లో అతిథి పక్షుల సందడి

ఎర్రటి కాళ్లు.. నల్లటి తోక.. ఊదా రంగులోని పొడవాటి ముక్కుతో ఏషియన్ ఓపెన్ బిల్స్‌గా పిలిచే కొంగ జాతి పక్షులు చాపాడు మండలం గాంధీనగర్‌లో సందడి చేస్తున్నాయి. ఇవి దేశంలోని కొన్ని ప్రాంతాలతో పాటు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్‌లో కనిపిస్తుంటాయి. గాంధీనగర్‌లో చెట్లు ఎక్కువ. ఓ వైపు పెన్నా, మరో వైపు కుందూ నదులు పారుతుండటంతో ఆహార వేటకు లోటుండదు. దీంతో గాంధీనగర్‌ను తమకు సురక్షిత విడిది కేంద్రంగా ఇవి ఎంచుకుని ఉంటాయని పక్షి ప్రేమికులు చెబుతున్నారు. వేలాది కి.మీ ప్రయాణించి వచ్చే పక్షులు గూళ్లను ఏర్పాటు చేసుకుని సంతానాన్ని అభివృద్ధి చేసుకుంటాయి. పిల్లలు ఎగిరే శక్తిని సమకూర్చుకున్న తర్వాత తిరిగి వెళ్తుంటాయి. ఈ పక్షులొస్తే పంటలు సమృద్ధిగా పండుతాయనేది గ్రామస్థుల నమ్మిక. దీంతో వేటగాళ్ల బారినపడకుండా కంటికి రెప్పలా కాపాడుడుతుంటారు.

- న్యూస్‌టుడే, మైదుకూరు, చాపాడు

మరిచి పోయిన బ్యాగు.. తిరిగి పొందడం సులువు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పల్లెల నుంచి పట్టణాల వరకు సగటు పౌరుడి ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఆధారం. నిత్యం వేల సంఖ్యలో ఒకచోటు నుంచి మరోచోటికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో కొన్నిసార్లు కొందరు తమ సామగ్రిని మరిచిపోయి గమ్యస్థానం రాగానే దిగి పోతుంటారు. ఆ తర్వాత గుర్తించి హైరానా పడుతుంటారు. అందులో విలువైన వస్తువులు, పత్రాలు ఉంటే తిరిగి దొరకవేమోనని ఆందోళన చెందుతుంటారు. అయితే బస్సులో లగేజీ మరిచిపోతే తిరిగి పొందే సౌలభ్యం ఉంది. అదేమిటో ఓ సారి తెలుసుకుందాం...

మీకోసం

- ప్రతి టికెట్‌పై డ్రైవరు లేదా కండక్టర్‌కు సంబంధించిన గుర్తింపు సంఖ్య ఉంటుంది. కొన్నింటిపై కేవలం కండక్టర్ ఐడీ మాత్రమే ఉంటుంది.
- సామగ్రిని బస్సులో మరిచిపోయినట్లు గుర్తించిన వెంటనే టికెట్లపై ఉండే డ్రైవర్, కండక్టర్ల నంబర్లను నమోదు చేసుకోవాలి.
- తాను ప్రయాణించిన బస్సు ఏ డిపోనకు చెందిందో గుర్తించి అక్కడి అధికారులకు ఫోన్ చేయాలి. **(ఉదాహరణకు కడప డిపో బస్సు అయితే 08562244160 నంబరుకు ఫోన్ చేయాల్సి ఉంటుంది)**
- తాను బస్సులో సామగ్రిని మరిచి పోయినట్లు తెలిపితే అవతలి సిబ్బంది టికెట్‌పై ఉండే కండక్టర్ లేదా డ్రైవర్ ఐడీ అడుగుతారు.
- సదరు వివరాలు చెప్పగానే కంప్యూటర్‌లో పరిశీలించి ఆ బస్సులోని కండక్టర్, డ్రైవర్‌ల ఫోన్ నంబరు చెబుతారు.
- ప్రయాణికుడు ఆయా నంబర్లకు ఫోన్ చేసి తాను సామగ్రిని బస్సులో మరిచిపోయిన విషయం చెప్పాల్సి ఉంటుంది. దీంతో వారు మనం వచ్చేంత వరకు భద్రంగా ఉంచుతారు. తద్వారా మనం తిరిగి పొందే అవకాశం ఉంది.

ఆరుగాలం శ్రమకు ఓ రక్షణ గొడుగు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తులతో వ్యవసాయం ఓ జూదంగా మారింది. రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసినా.. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్ల వంటి వాటి రూపంలో ఎప్పుడు నష్టం వాటిల్లుతుందో తెలియని పరిస్థితి. ఈ కారణాలతో దిగుబడులు చేతికి అంది రావడం కష్టంగా మారింది. పెట్టుబడులూ దక్కక అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు రక్షణ కవచంలా నిలుస్తోంది పంటల బీమా పథకం.

● జిల్లా యూనిట్‌గా ఆ పంటలు: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) పథకంలో జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ఆరు రకాల పంటలకు అనుమతిచ్చారు. పసుపు, కంది, జొన్న, మినుము, ఉల్లి పంటలకు జిల్లా యూనిట్‌గా పరిగణనలోకి తీసుకొంటున్నారు. ఈ నెల 15వ తేదీలోపు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. వరికి ఈ నెల 31 వరకు గడువు ఇచ్చారు. గ్రామ యూనిట్‌గా పరిగణిస్తారు. వాతావరణ ఆధారిత బీమా పథకం(ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)లో నాలుగు పైర్లను మండల యూనిట్‌గా అమలు చేయనున్నారు. ఈ నాలుగు రకాలకు కూడా జులై 15 వరకే రైతు తమ వాటా చెల్లించాల్సి ఉంటుంది.

● ఈ పత్రాలతో నమోదు: బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుంటే ప్రీమియం కట్టాల్సిన అవసరం ఉండదు. కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ), గ్రామ, వార్డు సచివాలయం, తపాలా కార్యాలయం, పీఏసీఎస్‌లలో పేర్లు నమోదు చేసుకునేలా అనుమతిచ్చారు. నేషనల్ క్రాప్ ఇన్సురెన్స్ పోర్టల్ (ఎన్‌సీఐపీ)లో నమోదు చేసుకోవచ్చు. భూమి పత్రాలు, ఆధార్, కౌలుదారులు సీసీఆర్‌సీ పత్రం, డిక్లరేషన్ చేయని పక్షంలో పంట వేసినట్లు రైతు సేవా కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రం తీసుకొని సమర్పించాల్సి ఉంటుంది. ఈ-పంట నమోదు తప్పనిసరి. రైతు ఫోన్ సంఖ్య, బ్యాంకు ఖాతా సంఖ్య వివరాలు అందజేయాల్సి ఉంటుంది.

మేడమ్ తాలూకానట!

- ఆసుపత్రిలో అనధికారిక క్యాంటీన్
- నిర్వహణపై రిమ్స్ అధికారుల సాకులు

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్) ఇక్కడికి ఉమ్మడి కడపతో పాటు ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పలు గ్రామాల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారు. సుదూరం నుంచి వైద్య చికిత్సకు వచ్చే రోగులు తమవంతు కోసం ఓపికగా ఎదురుచూస్తుంటారు. ఇటువంటి చోటునూ కొందరు తమ వ్యాపారానికి ఓ ఆదాయ వనరుగా మార్చుకున్నారు. నియమ నిబంధనలకు నీళ్లొదిలి అనధికారిక క్యాంటీన్ నిర్వహణకు అనుమతిచ్చేశారు. అదేమంటే ఓ ప్రజాప్రతినిధి పైకి నెపం నెట్టేస్తూ చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

● ఊసే లేని టెండర్లు: రిమ్స్‌లో దుకాణాలు, క్యాంటీన్, స్టేషనరీకి సంబంధించి టెండర్ పిలవాల్సి ఉంటుంది. ఇటువంటిదేమీ లేకుండానే ఓపీలో ఓ క్యాంటీన్ చాలాకాలంగా నడుస్తోంది. వైద్యులు, నర్సులు, ఇతర వైద్య సిబ్బందితో పాటు శిక్షణకు వచ్చే విద్యార్థులు, చికిత్సకు వచ్చే రోగులు, వారి సహాయకులకు ఇదే దిక్కు. దీంతో రోజువారీ ఆదాయమూ పుష్కలం. అధిక ధరలతోనూ ఇతరులను పిండుతూ తాను జేబులు నింపుకొంటున్నారు. అదే సమయంలో రిమ్స్‌కు చిల్లగవ్వ ఆదాయమూ లేకపోతోంది. అనధికారిక క్యాంటీన్ నిర్వహణపై ఎవరైనా అడిగితే ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పి బెదిరింపులకు గురిచేస్తుండటం గమనార్హం. ఈ విషయమై రిమ్స్ అధికారులు మాట్లాడుతూ.. ఓ ప్రజాప్రతినిధి తాలూకా అని చెప్పడంతో క్యాంటీన్ నిర్వహణకు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తాను ఈ మధ్యనే బాధ్యతలు స్వీకరించానని, వివరాలు తెలియదని, కార్యాలయంలో ఉంటాయని వివరించారు.

ప్రతి తల్లి పేరిటా మొక్కలు నాటిద్దాం

కలెక్టర్ శ్రీధర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని.. అందులో భాగంగానే ఈ నెల 10న అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. కడప కలెక్టరేట్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం, దృశ్య మాధ్యమంలో ఎంఈవోలతో ఆయన జేసీ అదితిసింగ్‌తో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని అన్ని విద్యాసంస్థల్లో చేపట్టాలన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, వసతులతో పాటు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. సమావేశం రోజు ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో మొక్క నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఒకే రకమైన భోజనం చేయాలని చెప్పారు. కొన్ని సాంకేతిక అంశాలు అడ్డుగా ఉన్నందున సోమవారం నాటికి అర్హులందరికీ తల్లికి వందనం నగదు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.





అభివృద్ధికి సహకరించకుంటే చెక్ పవర్ రద్దు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: 'పంచాయతీల్లో నిధులు ఉంచుకుని.. గ్రామాభివృద్ధికి సర్పంచులు సహకరించకపోతే నాకు చెప్పండి. వాళ్లకు సరైన ట్రీట్‌మెంట్ ఇస్తాను' అని డీపీవో రాజ్యలక్ష్మి అన్నారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ పురోగతి సూచిక 2.0పై జడ్పీలోని డీపీఆర్సీ భవన్‌లో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. నిధులు లేని చిన్న పంచాయతీల్లోనే కాకుండా.. ఉన్న పెద్ద పంచాయతీల్లోనూ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటం సరికాదన్నారు. నిధులుండీ.. గ్రామాభివృద్ధికి సర్పంచులు సహకరించకపోతే వారి చెక్ పవర్ రద్దు చేయడానికి వెనుకాడనన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి క్లోరినేషన్ పనుల్లో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం, డీపీఆర్సీ సమన్వయకర్త రమణారెడ్డి, డీపీఆర్సీ పరిపాలనాధికారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో రాజ్యలక్ష్మి.. వేదికపై అధికారులు

(c) eenadu

వ్యాను ఢీకొని కాపలాదారు మృతి

బాలాజీ (పాత చిత్రం)

కమలాపురం, న్యూస్‌టుడే : పదిరిపల్లె సమీపంలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారి వద్ద శనివారం సరకుల తరలించే వాహనం ఢీకొట్టడంతో బాలాజీ (29) అనే కాపలాదారు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలోని రాంనగర్‌కు చెందిన బాలాజీ కొంత కాలంగా నల్లలింగాయపల్లెలోని భారతి సిమెంటు పరిశ్రమలో ఒప్పంద ప్రాతిపదికన కాపలాదారుగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం వేకువన విధులు ముగించుకుని స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. పదిరిపల్లె వద్దకు రాగానే కమలాపురం నుంచి ఎర్రగుంట్ల వైపునకు సరకుల తరలించే వ్యాను వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారకుడైన వ్యాను డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విద్యాసాగర్ తెలిపారు.

వివాహేతర సంబంధంతోనే హత్య

కేసు వివరాలను తెలియజేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నరేష్‌బాబు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఈ నెల 1వ తేదీన జరిగిన షేక్ షేక్షావలి హత్యకు వివాహేతర సంబంధమే కారణమని డీఎస్పీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఎర్రగుంట్ల పోలీసు స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబుతో కలిసి ఆయన విలేకర్లకు వివరించారు. ప్రొద్దుటూరులోని గురవయ్యతోటకు చెందిన జాఫర్‌వలి షేక్షావలి చెల్లెలితో సహజీవనం చేస్తూ తరచూ కడపలోని ఆమె తల్లి వద్ద వదిలి వచ్చేవాడు. ఈక్రమంలో గత నెల 27వ తేదీన జాఫర్‌వలి ఆమెను తల్లి వద్ద వదిలి తిరిగి 30వ తేదీన తీసుకొచ్చేందుకు వెళ్లగా అక్కడున్న షేక్షావలి తీవ్రంగా మందలించాడు. దీంతో ఎలాగైనా షేక్షావలి అడ్డు తొలగించుకోవాలని పథకం పన్నాడు. ఈక్రమంలో షేక్షావలి ఉండే వీధిలో ఆటుఖాబు తిరుగుతూ అతను ఎదురుపడగానే మద్యం తాగేందుకు రమ్మని పిలిచాడు. ఇద్దరు కలిసి కడపలో మద్యం తాగారు. తర్వాత ఎర్రగుంట్లలో కూర్చుని పడదామని ఒక్కో ఫుడానికి రూ.300 ఇస్తానని వచ్చిన డబ్బుతో మద్యం తాగొచ్చని చెప్పాడు. దీంతో ఇద్దరూ రైల్లో ఎర్రగుంట్లకు చేరుకుని నాలుగురోడ్ల కూడలిలో మద్యం కొనుక్కుని మార్కెట్‌యార్డుకు వెళ్లారు. తర్వాత షేక్షావలికి ఎక్కువ మద్యం తాగించడంతో అతను మత్తులో ఉన్నాడే మూసి ఉన్న గోడౌన్ షట్టర్ వద్ద పడిపోయాడు. అప్పటికే తెచ్చిన కత్తితో... జన సంచారం లేకపోవడంతో షేక్షావలిని జాఫర్‌వలి బండరాళ్లతో కొట్టి హత్య చేశాడని డీఎస్పీ తెలిపారు. పోలీసులు తన కోసం వెతుకున్నారని తెలిసి ఈ నెల 4వ తేదీన సాయంత్రం వీఆర్వో సమక్షంలో జాఫర్‌వలి లొంగిపోయినట్లు వివరించారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

లాలయ్య (పాత చిత్రం)

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట-మంటపంపల్లె రైల్వే స్టేషన్ మధ్యలో మండలంలో రాచపల్లె బీసీ కాలనీకి చెందిన గగ్గుటూరు లాలయ్య (51) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాలతోపాటు మూడు రోజుల కిందట ఇంట్లో జరిగిన ఒక ఘటనతో ఆయన తీవ్ర మనస్తాపం చెందారని, దీంతో జీవితంపై విరక్తి చెంది శనివారం రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రైల్వే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. తన తండ్రి లాలయ్య మృతిపై ఏలు అనుమానాలున్నాయని ఆయన కుమారుడు రవి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కుటుంబ కలహాలతో మహిళ...

చాపాడు: పల్లవోలుకు చెందిన రామాంజనమ్మ (40) ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ సమస్యలతో సతమతమయ్యేవారన్నారు. శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పెరటి కోళ్ల పెంపకం... ఆదాయం ఘనం

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: పెద్దగా పెట్టుబడి లేకుండా అధిక ఆదాయం ఇస్తున్న పెరటి కోళ్ల పెంపకానికి ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయి. సీకేదిన్నె మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో నాటు కోళ్ల పెంపకంపై గ్రామీణ ప్రాంతాల మహిళలకు, యువతకు ఉచితంగా శిక్షణతో పాటు ఒక్కో సబ్సిడీకి రాయితీపై పెరటి కోళ్ళు, దాణా, ఆరోగ్య కిట్లను అందజేస్తోంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బ్రూడింగ్ దశ : పెరటి కోళ్ల పెంపకంలో భాగంగా పరిశ్రమలు పెట్టేవారు కోడి పిల్లల్లో బ్రూడింగ్ దశ చాలా ముఖ్యమైంది. ఈ దశలో పిల్లలకు కృత్రిమ పరికరాల ద్వారా అవసరమైన ఉష్ణోగ్రతను అందేలా చూడాలి. పిల్లలను బ్రూడర్ నుంచి రెండున్నర అడుగుల దూరంలో దాణా, నీటిని అందేలా చర్యలు తీసుకోవాలి.

నట్టల నివారణ : కోడి పిల్లలు పుట్టిన తర్వాత 49 రోజులకు మొదటి సారి నట్టల నివారణ మందు ఇవ్వాలి. అనంతరం మూడు వారాలకు ఒక సారి నట్టల నివారణ మందు ఇవ్వాలి. నాలుగు వారాలకు ఒకసారి ఇవ్వడం వల్ల కోళ్ల బరువు పెరుగుతుంది. ప్రాక్టికల్గా బ్రెయిన్ జీన్, ప్రాక్టికల్లో మొదలైన రకాల మందు లను రెట్ట పరీక్ష చేయించిన అనంతరం పశువైద్యుని సలహా మేరకు వాడాల్సి ఉంటుంది.

ముక్కు కత్తిరించడంతో : కోడిపిల్లలు ఎదిగే కొద్దీ ఒక పిల్ల నుంచి మరో పిల్లను పొడవకుండా కాపాడుకోవడానికి వాటికి ముక్కును కత్తిరించాల్సి ఉంటుంది. దీని వల్ల దాణా ఖర్చును తగ్గించుకోవచ్చు. ముక్కును కత్తిరించే క్రమంలో పైన ముక్కు, రెండు వంతులు కింది ముక్కు, మూడింటిలో ఒక వంతు కత్తిరించాలి. కత్తిరించిన రెండు రోజుల ముందు తర్వాత నీటిలో ఎలక్ట్రోలైట్ విటమిన్లు ఇవ్వాలి.

పెరటి కోళ్లను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త సురేష్‌కుమార్‌రెడ్డి

మంచి డిమాండు...

కేవీకే ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 2వేల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి 15వేల కోడి పిల్లలను ఉచితంగా పంపిణీ చేశాం. వారికి అవగాహన కల్పించడంతో పాటు కోడి పిల్లలకు టీకాలు, మందులు అందిస్తున్నాం. సరైన జాగ్రత్తలు తీసుకొని ఇంటికి పది కోళ్ళు పెంచుకున్న వాటి ద్వారా సంతాన ఉత్పత్తి పెరిగి నెలకు రూ.10 నుంచి 15వేలు ఆదాయం పొందవచ్చు.

- కేవీకే పశువైద్య శాస్త్రవేత్త సురేష్‌కుమార్‌రెడ్డి

వైకాపా కార్యకర్తలకు మూడోసారి వైద్య పరీక్షలు

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలో తెదేపా జెండాలు తొలగించిన కేసులో అరుగురు వైకాపా కార్యకర్తలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పోలీసులు శనివారం ఉదయం తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్లారు. ఇటీవల కడపలో నిర్వహించిన మహానాడు సందర్భంగా తెదేపా జెండాలు తొలగించిన కేసులో పులివెందుల పోలీసులు తమను హింసించారని వైకాపా కార్యకర్తలు గతంలో జమ్మలమడుగు మెజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. కోర్టు ఆదేశాలతో మొదటగా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో తర్వాత కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల సమయంలో పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ అక్కడి సూపరింటెండెంట్‌ను ప్రభావితం చేసి తప్పుడు రిపోర్టులు వచ్చేలా చేశారని వైకాపా న్యాయవాది హైకోర్టును ఆశ్రయించారు. తిరుపతి స్విమ్స్‌లో మళ్లీ వైద్య పరీక్షలు చేయించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో వారిని తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్లారు.

జీతాలు చెల్లించాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు కేటాయించి సత్వరమే జీతాలు చెల్లించాలని కోరుతూ శనివారం కడప నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షంషుద్దీన్‌ను కలిసి ఎస్టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. రీఅపోర్షన్‌మెంట్ ఖాళీలలో బదిలీ అయిన, ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు కేటాయించలేదన్నారు. బదిలీ అయి ఇంకా పాత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి వారికి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని కోరారు.

వాతావరణానికి అనువైన పంటలు సాగు చేయాలి

మాట్లాడుతున్న ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అనువైన పంటలు సాగు చేయాలని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఎస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఏడీలు అయా డివిజన్లలో కురిసిన వర్షపాతం, సాగులో ఉన్న పంటల స్థితిగతులు వివరించారు. ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదుకాకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో వ్యవసాయాధికారులు రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కోరారు. ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి, కేవీకే సమన్వయకర్త వీరయ్య, శాస్త్రవేత్తలు మాధురి, శ్రీవల్లి, భాగవతప్రియ, మానస ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలు, వాటి యాజమాన్య పద్ధతులను వివరించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో సినీ నటి ఆమని

సినీనటి ఆమనితో మఠం సిబ్బంది

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరీదేవి అమ్మవార్ల మఠానికి శనివారం సినీ నటి ఆమని వచ్చారు. స్వామి, అమ్మవారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆమనిని మఠం సిబ్బంది పూల మాల, శాలువాలతో సత్కరించి స్వామివారి చరిత్రను వివరించారు.

విద్యుత్తు ఛార్జీల పెంపు సరికాదు

కడప గ్రామీణ : ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారం మోపడం అన్యాయమని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.15,485 కోట్ల అదనపు ఛార్జీలను ప్రజలపై మోపిందని ఆరోపించారు. విద్యుత్తు ఛార్జీల ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు పెంచడం సరికాదన్నారు. ఈ నెల 7న డీసీసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు.

26 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగర శివార్లలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 26 నుంచి గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్, ఎంబ్రాయిడరీ-ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు ఉన్న మహిళలు శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు 99856 06866, 94409 05478 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

7న జిల్లాకు రానున్న మాజీ సీఎం జగన్

వేంపల్లె, న్యూస్‌టుడే : మాజీ సీఎం వై.ఎస్.జగన్ ఈ నెల 7 నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు సమాచారం అందింది. 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 5 గంటలకు పులివెందులకు చేరుకుంటారు. ఆ రోజు రాత్రి అక్కడే బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 6.45 గంటలకు రోడ్డుమార్గాన పులివెందుల నుంచి బయలుదేరి 7.30 గంటలకు ఇడుపులపాయకు చేరుకుంటారు. అనంతరం వైఎస్ఆర్‌ఘాట్ వద్దకు చేరుకుంటారు. 7.30 నుంచి 8.15 గంటల వరకు వైఎస్ఆర్‌ఘాట్‌లో నిర్వహించే వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం 8.45 గంటలకు రోడ్డుమార్గం ద్వారా పులివెందులకు చేరుకుంటారు. 3.45 గంటలకు బెంగళూరు బయలుదేరి వెళ్తారని జగన్ వ్యక్తిగత సహాయకుడు కె.నాగేశ్వరరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

వీరారెడ్డి

మహిత్

మహేష్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ అండర్-19 పురుషుల మల్టీ డే అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. వైఎస్ఆర్-ఏసీఏ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో 14 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో శనివారం బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 69.1 ఓవర్లలో 318 పరుగులకు ఆలౌటైంది. సిద్ధ 74, వరుణ్ 64, సాయిచరణ్ 60 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లలో బార్గవ్ మహేష్ ఆయిదు వికెట్లు దక్కాయి. చేదనలో నెల్లూరు జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 14 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. ● కేఓఆర్ఎం మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో 139 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు (శనివారం) బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 82.2 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 486 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. వీరారెడ్డి 251 పరుగులతో సత్తా చాటాడు. కర్నూలు బౌలర్ మహిత్ 5 వికెట్లు తీసుకోగా.. భార్గవ్‌కు రెండు వికెట్లు దక్కాయి. కర్నూలు తన రెండో ఇన్నింగ్స్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 26 ఓవర్లలో 3 వికెట్ల కోల్పోయి 115 పరుగులు చేసింది. విష్ణువర్ధన్ 69 పరుగులు చేశాడు. అనంతపురం బౌలర్ సాయిప్రతాప్‌రెడ్డికి రెండు వికెట్లు దక్కాయి.

ట్రోలింగ్‌పై కేసులు నమోదు చేయాలి

కడప న్యాయవిభాగం : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.వి.రాఘవరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఇలాంటి ట్రోలింగ్‌లను వెంటనే తొలగించాలన్నారు. న్యాయమూర్తులు రాజ్యాంగ విధులను నిర్భయంగా నిర్వహించేందుకు విఘాతం కలిగిస్తున్నారన్నారు.

చదువు మానేసి... జల్సాలకు అలవాటుపడి

● గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు యువకుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : యువత జల్సాలకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో ఒకరు బీటెక్, ఇద్దరు డిగ్రీ, మరొకరు ఇంటర్మీడియట్ మధ్యలోనే ఆపేసి గంజాయి విక్రయాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంటు, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో రెండు వేర్వేరు కేసుల్లో ఏడుగురిని అరెస్టు చేసి 2.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్ వెల్లడించిన వివరాల మేరకు.. ఊటుకూరు వద్ద గంజాయి విక్రయిస్తున్న అన్నమయ్య జిల్లాకు చెందిన కడియాల పవన్‌కుమార్ మోటుపల్లి సతీష్‌చంద్ర, కడపకు చెందిన నందిమండలం గణేష్, వినోద్, యోగేష్‌ను అరెస్టు చేసి వారి నుంచి 1.20 కిలోల గంజాయి, ఓ ద్విచక్రవాహనం, అయిదు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. ● అప్సరా కూడలి వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది వెళ్లి దాడులు చేసి కడపకు చెందిన షేక్ వల్లీ, మునీకుమార్‌రెడ్డిని అరెస్టు చేసి వారి నుంచి 1.10 కిలోల గంజాయి, రెండు వాహనాలు, రెండు చరవాణులను జప్తు చేశామన్నారు. వీరందరికీ బద్వేలుకు చెందిన చిన్నం నాగేంద్ర గంజాయి సరఫరా చేసేవారు. అతడు పరారీలో ఉన్నాడని గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు సీఐ విశ్వనాథ్‌రెడ్డి, ఎన్‌ఫోర్సుమెంటు సీఐ నీలకంఠేశ్వరరెడ్డి, ఎస్సై నరసింహారావు, సిబ్బంది సుబ్రమణ్యం, రమణ, జయాకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సిద్దవటం, న్యూస్‌టుడే : గంజాయి విక్రయిస్తున్న కడపలోని శంకరాపురం ప్రాంతానికి చెందిన రెడ్డిసురేష్‌ను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు గతంలో డెలివరీ బాయ్‌గా పని చేసేవాడు. ఈ పని మానేసి గంజాయి విక్రేతగా మారాడు. నర్సీపట్నంలోని చింతపల్లె ప్రాంతం నుంచి రహస్యంగా గంజాయి తెప్పించుకుని కడపలో విక్రయించేవాడని తెలిపారు. మూడు నెలలుగా గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్నారు. శనివారం సిద్దవటం మండలం భాకరాపేటలోని కడప-చెన్నై జాతీయ రహదారి పక్కన అతను ఉండగా ఒంటిమిట్ట సిఐ బాబు, సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ, తహసీల్దారు తిరుమలబాబు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిద్దవటం ఎస్సై చెప్పారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. శనివారం కడప కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తం ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, కరీముల్లా, జూటూరువిజయ్‌కుమార్, విష్ణువర్ధన్, సుబ్బారావు, ఈశ్వరయ్య, బ్రహ్మయ్య, సురేంద్ర, భాస్కర్, నాగమల్లారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

బిల్టప్, కడప న్యూస్‌టుడే : వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీహెచ్‌సీల్లో వార్డు సెక్రటేరియట్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్త పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలుపారు. మరిన్ని వివరాలకు https://kadapa.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

మా ప్రొద్దుటూరు శాఖ కొరకు బిజినెస్ డెవలప్‌మెంట్ మరియు రికవరీల నిమిత్తం అసిస్టెంట్స్ కావలెను

2/3 సంవత్సరాల అనుభవంతో 30 సంవత్సరాలలోపు వయస్సు గల మరియు ఆకట్టుకునే వ్యక్తిత్వం కలిగిన 10+2 (ఇంటర్మీడియెట్) గల పురుష అభ్యర్థులు మరియు గ్రాడ్యుయేట్లు కావలెను. చెల్లుబాటగు టు(2) వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. పై ఉద్యోగాలు ప్రధానంగా క్షేత్రస్థాయి పని పరిధిలోనివి. చిట్ ఫండ్/ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లలోని అనుభవానికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ట్రైనీ ఉద్యోగాల కొరకు ఫ్రెష్ గ్రాడ్యుయేట్లు కూడా హాజరు కావచ్చును.

ఇటీవలి రెజ్యూమె, సర్టిఫికెట్లు/ యోగ్యతాపత్రాలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ కాపీలు మరియు బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ మరియు ఇటీవలి కలర్ పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌తో ఈ క్రింది చిరునామాలోని **మా ప్రొద్దుటూరు శాఖ వద్ద 7 జులై 2025 (సోమవారం) ఉ.10.00 గం. నుండి సా.4.00 గం. వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కాగలరు:**

బ్రాంచి మేనేజర్,
మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్,
డి.నెం. 3-1295, 3వ అంతస్తు, గండ్లూరు కాంప్లెక్స్, మార్కెట్ యార్డు ఎదురుగా,
టిబి రోడ్, **ప్రొద్దుటూరు, కడప జిల్లా,**
ఫోన్ నెం.08564-256733/243978.

నాందేడ్ ప్రత్యేక రైలుకు ఘన స్వాగతం

నాందేడ్ స్పెషల్ ట్రైన్ జమ్మలమడుగుకు చేరుకున్న సందర్భంగా స్వాగతం పలుకున్న స్థానిక ప్రజలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: నాందేడ్ నుంచి తిరుపతి (07189)వెళ్లే ప్రత్యేక రైలుకు జమ్మలమడుగులో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. జమ్మలమడుగు నుంచి హైదరాబాద్‌కు రైలు నడపాలని దక్షిణమధ్య రైల్వే అధికారులకు కొంత కాలంగా స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. ప్రజల కోరిక మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ట్రయల్ రన్‌లో భాగంగా నాలుగు వారాలపాటు ఈనెల 4వ తేదీ నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం, శనివారం నాందేడ్ - తిరుపతి మధ్య నాందేడ్ స్పెషల్ రైలు నడిపేందుకు నిర్ణయించారు. నాందేడ్, చర్లపల్లి (హైదరాబాద్), మార్కాపురం, నంద్యాల, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, కడప మీదుగా శనివారం తిరుపతి చేరుకుంది. ఉదయం 8 గంటలకు జమ్మలమడుగు రావడంతో విశ్వజ్యోతి హైస్కూలు విద్యార్థులు, స్థానిక ప్రజలు జాతీయ జెండాతో ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం 5.30 గంటలకు తిరుపతి - నాందేడ్ (07190) రైలు జమ్మలమడుగుకు చేరుకుంది. గుంతకల్ డివిజన్ మేనేజరు, సికింద్రాబాద్ డివిజన్ మేనేజరుకు జమ్మలమడుగు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

కడప మీదుగా హరియాణాకు రెండు ప్రత్యేక రైళ్లు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప మీదుగా హరియాణాలోని హిస్సార్‌కు రెండు ప్రత్యేక రైళ్లను ఈ నెల 9 నుంచి నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్దన్ తెలిపారు. తిరుపతి నుంచి హిస్సార్‌కు ఈ నెల 9 నుంచి సెప్టెంబరు 24వ తేదీ వరకు ప్రతి బుధవారం రైలు నడపనున్నామన్నారు. హిస్సార్ నుంచి తిరుపతికి ఈ నెల 13 నుంచి సెప్టెంబరు 28వ తేదీ వరకు ప్రతి ఆదివారం రైలును నడుపుతున్నారన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో రాజంపేట, కడప, ఎర్రగుంట్లలలో స్టాపింగ్ కల్పించినట్లు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted investors for Solar Power Project in 300 acres 100 megawatts location: Sangam, Nellore District. ✆ 7989247568.

FOR SALE

Branded Saloon for Sale Kadapa Fully Equipped Unisex Saloon in a Prime Location Running Business with Trained Staff & Regular Clients Modern Interiors Beauty & Bridal Setup Products included. Cont: A.N. Reddy, 9908259555.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

B.Tech, BBA, MBA, MCA, M.Sc, B.Sc, అడ్మిషన్లు Enquiry, బెంగళూరులో అన్ని Placements కాలేజీల ఫీజులు, ఫ్రీ గైడెన్స్ కొరకు చైతన్య: ✆ 88855 45455

DISTANCE EDUCATION

Distance and Regular Open 10th, Inter, (NIOS) B.Ed, M.Ed, B.Ped, MBA, MCA, PG: MA., TE, Eng, Poli... All Seats Available. Cell : 9000898920, 9949391222.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్ : 7331161999

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత
MBBS, MD(OBG)
స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటి హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS)
CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M. NAGESH, M.D., D.M (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ICAS వైజాగ్ ✶ జ్యోతిష్యం ✶ వాస్తు ✶ హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. ✶ అడ్మిషన్లు ప్రారంభము & ICAS App లో క్లాసులు Ct. J. శ్రీనివాస్ 9966666659.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No-1) VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 91608 91122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచిన వారు, జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

FLAT FOR SALE

2 BHK 1230 Sft 1st Floor Nr. Vinayaka Sagar, Laxmi Ranga Water Front, Flat 105 Karakambadi Road, Flat Sale. ✆ 6281944243.

HOUSE FOR SALE

విజయవాడ గన్నవరం దగ్గర NH-16 హైవేని అనుకుని 60 అ|| రోడ్డు తూర్పు ఫేసింగ్ ఒక్కొక్క ఫ్లోరు 2000 Sq.Ft.తో 466 చ||గ||లలో G+3 Triplex బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 88774 58888.

PLOT FOR SALE

536 Sq.Yds, Corner Plot, Kismatpur, near APPA Jn, Hyderabad. Serious enquiries only. No Brokers. Call: 9500063159

TO LET

COMMERCIAL

కడప పాతబస్టాండు YMB ఎన్‌క్లేవ్, Big C పైన, 1st ఫ్లోర్, 3000 చ॥ అ॥ గల బిల్డింగ్ (స్ట్రాంగ్ రూం) బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు బాడుగకు కలదు. Contact: 9701824212.

JOBS

STAFF REQUIRED for New Railway BG line Project (EPC)
Civil Engineers B.Tech / Diploma.
PROJECT MANAGER: Min.15yrs. experience to lead all works of EW Formation, Bridges & P-Way works of Railway Projects.
STRUCTURAL CIVIL ENGINEER: 3 to 5years Exp. in Major Bridge, Minor Bridges RUB, ROB Etc.
SURVEYOR : 5 years exp. In Railway/Highways projects with skills of Auto CAD, & Total Station equipment.
Contact: 9652966244
Send CVs to mail: epcrailwayprojects@gmail.com
Nagari, Chittoor Dist.

రామకృష్ణ ఓల్డేజ్ హోం, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. + వ. + జీతం: 16- 18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ✆ 95420 47788, 82475 00792.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రాంతాల వారీగా M/F అభ్యర్థులు కావలెను. అనుభవమును బట్టి 25 వేల జీతం+మంత్లీ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 73968 87685.

కడప టౌన్‌లోని హరి ఆర్ట్స్ నందు పని చేయుటకు PS ఫోటోషాపు డిజైనర్స్ కావలెను. తెలుగు & ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం కల్గి ఉండవలెను. Cell : 9959112400.

ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతాలలో డోర్ టు డోర్ సర్వే చేయుటకు పురుషులు/స్త్రీలు కావలెను. ఆసక్తి గల వారు సం|| 9030057777.

FREE JOBS: తిరుపతిలోని మా సంస్థ కొరకు, కంప్యూటర్ ఆపరేటర్లు, HR Recruiters, Counsellors, Tele Callers, BDMలు కావలెను. జీ: 15-35 వేలు. # ✆ 99906 78818.

ENGINEERING

Faculty Requirement Physics, English, Mathematics (CSC, ECE, EEE). Acharya College of Engineering D.Agraharam, B.Matam (M). Cell : 83418 47444, 9052208001.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

సమావేశానికి అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

మైదుకూరు, న్యూస్‌టుడే: సమావేశాలకు శాఖాధికారులు కాకుండా కిందిస్థాయి వారు పాల్గొనడంపై ఎంపీటీసీ సభ్యు ఆగ్రహించారు. శనివారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఎంపీపీ కడప థామస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. తాగునీటి పథకాలు, విద్యుత్తు నియంత్రికల ఏర్పాటుకు డబ్బు చెల్లించినా జాప్యం చేయడంపై సభ్యులు ప్రశ్నించారు. సమాధానం చెప్పేందుకు అధికారి లేక పోవడంతో సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్నా చర్యలు కరవయ్యాయని మరో సభ్యుడు ప్రశ్నించగా తమ వద్ద ఎలాంటి అనుమతులు తీసుకోలేదని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. పశువైద్య శాఖ రాయితీలు వస్తున్నా బ్యాంకులు సహకరించలేదని సభ్యులు స్పష్టం చేయగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుపోయినట్లు అధికారులు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు ప్రసన్నలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రం... విద్యార్థుల భవితకు మంత్రం



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి సిద్ధమవుతున్నారు. 'బడి వైపు ఒక అడుగు.. తల్లిదండ్రులతో ముచ్చట్లు' పేరుతో సమావేశానికి రమ్మని కోరుతూ విద్యార్థులకు ఆహ్వాన పత్రాలు అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో విద్యా వికాసం, విద్యార్థుల అభ్యున్నతి తదితర అంశాలపై చర్చించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. - న్యూస్‌టుడే, కొండాపురం

ఆర్టీసీలో ఖాళీలు భర్తీ చేయాలని ఆందోళన

ఆర్టీసీ డిపో ఆవరణలో నిరసన తెలుపుతున్న సంఘం నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం అనుమతులివ్వాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంఘ నాయకులు గేట్ సమావేశం ఏర్పాటు చేసి రెండో రోజు నిరసన కొనసాగించారు. పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను, డీఏ బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు.

బద్వేలు: దీర్ఘకాలంగా ఉన్న సమస్యలకు తక్షణం పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బోసుబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బద్వేలు ఆర్టీసీ డిపో గేటువద్ద శనివారం జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనేక పర్యాయాలు ఆందోళనలను చేసినా ఆర్టీసీ ఉన్నతాధికారులు పట్టించుకోలేదన్నారు. నాయకులు నరసింహులు, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు: సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగులు మైదుకూరులో చేపట్టిన ఆందోళన శనివారం రెండోరోజుకు చేరుకుంది. ప్రాంతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లికార్జున, డిపో అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి మునెయ్య, గ్యారేజీ కార్యదర్శి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా చేశారు.

వ్యర్థాల తొలగింపు... వీధి దీపాల ఏర్పాటు

● సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ● వాక్‌విత్ 'ఈనాడు'లో పురపాలక సంఘం కమిషనర్ శేషఫణి

ఈనాడు మీతోడు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఏమ్మా.. వీధుల్లో సమస్యలు ఏవైనా ఉన్నాయా.. తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా... కాలువలు శుభ్రం చేస్తున్నారా.. ఏదైనా సమస్య చెబితే మా సిబ్బంది పలుకుతున్నారా.. అని ఎర్రగుంట్ల పురపాలక సంఘం కమిషనర్ శేషఫణి మూడో వార్డు వీధుల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఆయన ఉదయం 7 గంటల నుంచి పుర వీధుల్లో పర్యటించారు. అనేక సమస్యలను గుర్తించి కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరి కొన్ని పనులు జరుగుతున్నాయి.

కాలువలో నిలిచిన మురుగును పరిశీలిస్తున్న కమిషనర్ శేషఫణి

అధ్వానంగా ఉన్న రహదారి

తక్షణ చర్యలు: ★ మురుగుకాలువల్లో పూడికతీతకు అప్పటికప్పుడే చర్యలు ★ చిమ్మచీకటిగా ఉన్న వీధుల్లో బల్బులు ఏర్పాటు ★ ప్రతిరోజు చెత్తసేకరించేలా సిబ్బందికి ఆదేశాలు ★ మైలవరం కాలువ నుంచి ఏర్పాటు చేసిన వంతెన వద్ద రహదారి ఏర్పాటుకు రూ.8 లక్షలతో ప్రతిపాదనలు ★ పలుచోట్ల సీసీ రోడ్ల ఏర్పాటుకు నిర్ణయం

ప్రజల వినతులు: ఇళ్ల వద్ద మురుగు నిలుస్తోందని, మైలవరం కాలువ వెంబడి నూతనంగా వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు విన్నవించారు. ప్రతి రోజు పారిశుద్ధ్య కార్మికులు చెత్తసేకరణకు వచ్చేలా చూడాలని, పనిచేయని వీధి దీపాలకు మరమత్తులు చేయాలని, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలని కోరారు. నూతన కుళాయి కనెక్షన్లు ఇప్పించాలని ప్రజలు విన్నవించారు. ఈ కార్యక్రమం 2వ వార్డు సచివాలయ అడ్మిన్ వీరకుమార్, అమెనిటీస్ సుమంత్, వెల్ఫేర్ వీరభారతి, శానిటేషన్ సెక్రటరీ రవి, పారిశుద్ధ్య కార్మికుడు శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల పల్లెనిద్ర

ఎర్రగుంట్లలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, పక్కన ఎర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: జమ్మలమడుగు డివిజన్ పరిధిలో ప్రతిగ్రామంలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్‌లో శనివారం డీఎస్పీ విలేకర్లతో మాట్లాడారు. దోపీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలను తగ్గించడంలో భాగంగా గ్రామాల్లో పరిశీలనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

వెంకయ్యకాలువలో మాట్లాడుతున్న ఫ్యాక్షన్ జోన్ సీఐ రియాజ్‌అహమ్మద్

కొండాపురం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఫ్యాక్షన్ జోన్ సీఐ రియాజ్‌అహమ్మద్ తెలిపారు. శనివారం మండలంలోని ఫ్యాక్షన్ నేపథ్యం కలిగిన వెంకయ్యకాలువ, తిమ్మాపురం గ్రామాలను ఎస్సై ద్వారా, ప్రతాప్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఫ్యాక్షన్ కక్షల వల్ల కలిగే ఇబ్బందులు, కష్టాలను ప్రజలకు తెలియజేశారు. నేర చరిత్ర కలిగినవారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్యానికి నిధులు అవసరం

మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్ యాదవ్, పక్కన ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం, పరిసరాల శుభ్రతతోపాటు మురుగుపారుదలకు అత్యావశ్యకమైన కాంక్రీటు కాలువల నిర్మాణానికి 40 శాతం వరకు నరేగా నిధులను కేటాయించాలని ఎంపీపీ శేఖర్ యాదవ్ అన్నారు. విస్తరిస్తున్న శివారు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. శనివారం ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 100 శాతం నరేగా నిధులను సీసీ రోడ్ల పనులకు కేటాయించడంపై ఆక్షేపించారు. పల్లెల్లో అధ్వాన పారిశుద్ధ్య సమస్యలను తొలగించడానికి కాలువల ఏర్పాటుకు 40 శాతం నరేగా నిధుల కేటాయించాలని పీఆర్ ఇంజినీర్లు పునఃసమీక్షించాలని ఎంపీపీ ప్రతిపాదించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగభరత్‌రెడ్డి మాట్లాడుతూ మురుగునీటి పారుదలకు అనుసంధానం లేని చోట్ల ఇళ్లలోనే వ్యక్తిగతంగా ఇంకుడు గుంతల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించి వాటి నిర్మాణాలు ప్రోత్సహించాలని పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు తెలిపారు. ఎంఈవో-1 సావిత్రమ్మ మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో సాంకేతిక సమస్యలతో నగదు జమ కాని 2,500 మంది పిల్లలకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. లింగాపురం నుంచి తాళ్లమాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలకు వెళ్తున్న 30 మంది విద్యార్థులకు సాయంత్రం వేళలో ఆర్టీసీ బస్సు వినియోగంలోకి తీసుకొస్తామని సూపర్‌వైజరు వెంకట సుబ్బమ్మ తెలిపారు.

పంట సాగులో అప్రమత్తత తప్పనిసరి

పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న ఏవో కృష్ణారెడ్డి, సిబ్బంది

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండల పరిధి రాజులగురువాయపల్లె, నల్లబల్లె, కె.తిమ్మాపురం, పెనికెలపాడు గ్రామాల్లో సాగుచేసిన పొద్దుతిరుగుడు పంటను పరిశీలించి శనివారం పంటసాగులో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఏవో మారెడ్డి కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. ఏవో మాట్లాడుతూ సకాలంలో వర్షాలు రాక పోవడం వలన భూమిలో తేమ శాతం తగ్గిపోవడంతో పొద్దుతిరుగుడు పంట వడలిపోయి వాడు ముఖం పట్టిందన్నారు. అయితే భూమిలో తేమ శాతం ఉండాలంటే యూరియా 10 గ్రాములు, 19.19.19 ఎరువు 5 గ్రాముల చొప్పున ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎంపీఈవో జ్యోతి, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది రామసుధ, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదకు సీఎం చంద్రబాబు పరామర్శ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుండె శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని సీఎం నారా చంద్రబాబునాయుడు శనివారం చరవాణి ద్వారా పరామర్శించారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపవరంలోని 101 చౌకదుకాణంలో శనివారం తనిఖీ చేయగా 3 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలో తేడా ఉన్నందున బాధ్యుడైన డీలర్ సుబ్బారెడ్డిపై 6-ఎ కేసు నమోదు చేశామని మండల పౌరసరఫరాల విభాగం డీటీ మల్లికార్జున తెలిపారు. ఫిర్యాదుతోపాటు సాధారణ తనిఖీ కోసం అక్కడ వెళ్లగా సరకు తక్కువగా పరిమాణంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. చౌకదుకాణం సీజ్ చేశామని మిగిలిన బియ్యం వీఆర్వో రాజశేఖర్‌రెడ్డికి అప్పగించామని తెలిపారు. రేషన్ కార్డుదారులు సమీపంలోని డీలర్ నుంచి కార్డుదారులకు పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

బద్వేలులో 3,652 కేసుల పరిష్కారం

దంపతులను ఒక్కటి చేస్తున్న న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్ కుమార్

బద్వేలు, మైదుకూరు: బద్వేలు న్యాయస్థానంలో శనివారం జాతీయలోక్ అదాలత్ నిర్వహించారు. న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్ కుమార్‌లు 3,652 కేసులకు పరిష్కారం చూపారు. ఇందులో క్రిమినల్ 450, సివిల్ 21, ఎస్టీసీ కేసులు 3,181 కేసులను పరిష్కరించారు. విడిపోవాలనుకున్న భార్యాభర్తలను ఒక్కటి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1,329 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్ ఆధ్వర్యంలో కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. జరిమానాతోపాటు ఇతర కేసులతో రూ.1,57,41,761 విలువ చేసే పరిష్కారం లభించింది.

ప్రజా సమస్యలు పరిష్కరిద్దాం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: పగలు, ప్రతీకారాలు పక్కన బెట్టి ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాలని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి జీవీ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రొద్దుటూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాసమస్యలపై ప్రశ్నించడం మాని పగలు, ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.

ఆక్రమణలపై చర్యలకు డిమాండ్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: దళిత భూములను ఆక్రమించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన జేఏసీ బద్వేలు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదురావు, ప్రధాన కార్యదర్శి గుడిమె బాలస్వామి అన్నారు. స్థానిక అంబేడ్కర్ భవనంలో జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దళిత భూములను ఆక్రమణ చేస్తున్నారని చెప్పారు. ఎస్సీలకు వచ్చే కార్పొరేషన్ రుణాలు అనర్హులే పొందుతున్నారని చెప్పారు. ఆ సంఘం నాయకులు నారాయణ, బండి ఓబులేష్, జయరాజు, ముత్యాల చెన్నరాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దండోరా జెండాల అందజేత

పోరుమామిళ్ల: ఈ నెల ఏడో తేదీన జరగనున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర నాయకుడు ఓబులాపురం శోభన్‌కుమార్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో శనివారం జెండాలను శనివారం పంపిణీ చేశారు.

శిక్షణలతో బోధనకు ఆటంకం

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యాశాఖలో అమలు చేస్తున్న వింత నిర్ణయాలు మానుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన కలసపాడులో విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో బోధన తప్ప ఎటువంటి కార్యక్రమాలు చేయించబోమని చెప్పి, మెగా పీటీఎం, శిక్షణల పేరుతో బోధన కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ఎంత వరకు సబబు అన్నారు. విద్యాశాఖకు సంబంధంలేని ఒకరిని విట్‌నెస్ అధికారిగా నియమించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు



పోరుమామిళ్ల మహిళలతో మాట్లాడుతున్న రితేష్‌రెడ్డి

పోరుమామిళ్ల, బద్వేలు, న్యూస్‌టుడే: పార్టీలతో పనిలేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెదేపా బద్వేలు నియోజకవర్గం సమన్వయకర్త రితేష్ రెడ్డి అన్నారు. మండలంలోని రంగసముద్రం పంచాయతీలో శనివారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ.... చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా తల్లికి వందనం పథకాన్ని దిగ్విజయంగా అమలు చేశారని చెప్పారు. ఈ పథకం సక్సెస్ సాధించిందన్నారు. ఉచితంగా గ్యాస్ ఇచ్చారని చెప్పారు. ప్రమాదకర స్థితిలో ఉన్న రహదారులను గుర్తించి వాటిని బాగుచేశారని తెలిపారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవా పథకాన్ని, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేత బొజ్జా రోశన్న, తెదేపా నాయకులు చెన్నరాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, కల్వకూరి రమణ, కృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుధాకర్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు. బద్వేలు 23 వార్డు రామాంజనేయనగర్ లో రితేష్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి బ్రోచర్లను అందజేశారు.

ప్రొద్దుటూరు వైద్యం: ప్రొద్దుటూరు పురపాలక 40వ వార్డులో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి తెదేపా అందిస్తున్న, అమలు చేయనున్న సంక్షేమ పథకాలు వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలు పంచిపెట్టారు.

చావిళ్లలో పీర్ల ఊరేగింపు

ప్రార్థనలు నిర్వహిస్తున్న మహిళలు

జమ్మలమడుగు: మొహర్రం తొమ్మిదో రోజు సందర్భంగా నిర్వాహకులకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక పోస్టాఫీసు వద్ద సుమారు 500 మంది భక్తులకు అన్నదానం కల్పించారు. పట్టణంలో ఆరు ప్రాంతాల్లోని చావిళ్లలో పీర్లను నిలబెట్టారు. రాత్రి పీర్లను భక్తులు ఎత్తుకుని గుర్రంపై పట్టణంలో సవారి నిర్వహిస్తారన్నారు.

బ్రహ్మంగారి ఆలయానికి తొలి ఏకాదశి శోభ

మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: తొలి ఏకాదశి సందర్భంగా బ్రహ్మంగారిమఠంలోని పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయం ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఆదివారం స్వామిని దర్శించుకునేందుకు భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరాచారి ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు.

వెల్లాలలో భక్తుల సందడి...

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాలలోని చెన్నకేశవ, సంజీవరాయుని స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం భక్తులతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు సంజీవరాయుని స్వామివారికి ప్రత్యేక పూజలు భక్తులు చేశారు. చెన్నకేశవ, శ్రీదేవి, భూదేవి అమ్మవారికి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక పలగాడి వీధిలోని సోమేశ్వరస్వామి దేవస్థానంలో ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సోమేశ్వరి అమ్మవారు శాకంబరి అలంకారంలో పూజలందుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఆలయంలో సోమేశ్వరస్వామి, సోమేశ్వరి అమ్మవారికి రకరకాల కూరగాయలు, పండ్లు, పూలు, ఆకుకూరలతో అలంకరించారు. భక్తులు స్వామి, అమ్మవారిని ఆసక్తిగా తిలకించారు.

కూరగాయలతో శివలింగానికి అలంకరణ

పశువైద్యాధికారిణిగా స్నిగ్ధ ప్రణీత

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పశువైద్యాధికారిగా స్నిగ్ధ ప్రణీత నియమితులయ్యారు. ఈమె నందలూరు నుంచి ఇక్కడికి వచ్చారు. మండలంలోని పశువులు, గొర్రెలు, మేకలు పోషిస్తున్న పశుపోషకులు, రైతులు అందరూ వర్షకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ పశువైద్యాధికారిగా పనిచేసిన భరద్వాజక్రిష్ణ పోరుమామిళ్లలోని గానుగపెంటకు వెళ్లారు.

ఒప్పంద కార్మికుల క్రమబద్ధీకరణకు వినతి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 9న సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్, ఆసుపత్రి యూనియన్ గౌరవ అధ్యక్షులు రాఘవ తెలిపారు. ఈ మేరకు ఆసుపత్రి ఆర్ఎంవో గోపాల్‌కు శనివారం లేఖ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. . కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, బకాయిలున్న వేతనాలు చెల్లించాలని, ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండు చేస్తున్నామని తెలిపారు. యూనియన్ నాయకులు రత్తమ్మ, కళావతి, నరసింహులు, గంగాధర్, మహేష్, దస్తగిరి, ప్రసాద్, మరియమ్మ, దేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జీవో 36 ప్రకారం వేతనాలివ్వాలని...

ప్రొద్దుటూరు పట్టణం: పురపాలక ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ అనుబంధ కార్మికులు కమిషనర్ సి.రవిచంద్రారెడ్డికి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. జీవో 36 ప్రకారం వేతనాలు పెంచాలని, గ్రేడ్ల వారీగా టెక్నికల్ వేతనాలు అందివ్వాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొనుగోలు చేయలేక ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని సంఘ నాయకులు తెలిపారు. శాశ్వత కార్మికులకు డీఏలు, సరెండర్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంటులు మూడేళ్లవి విడుదల చేయాలని కోరారు. నాయకులు మధు, గురుమూర్తి, వీరమ్మ, జ్యోతి, సురేష్, రాజేష్, ప్రభాకర్, సాగర్, మహేంద్ర, హైదర్ పాల్గొన్నారు.

Excellent Coaching for..
Banks | SSC | RRB | Constables/SI | CAT | CRT | CSAT
Daily Gk., Eng., Ari., & Reaso. Classes
PURNA బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్
PRODDATUR 9052510800 9849987739

ప్రాణం విలువ.. పట్టదెవరికి?

ప్రధాన రహదారిలో ఆసుపత్రి ఎదురుగా డివైడర్‌పై పడిపోయిన వ్యక్తి రహదారుల్లో కొందరు నిర్లక్ష్యం, నిబంధనలు పాటించపోవడం వల్ల ఎక్కడో ఓ చోట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మీరు చూస్తున్న ఈ చిత్రం పట్టపగలు జమ్మలమడుగు - తాడిపత్రి రహదారిలోని డివైడర్‌పై ఓ వ్యక్తి శనివారం ప్రమాదకరంగా పడిపోయి ఉన్నారు. మద్యంతాగి పడిపోయాడో.. స్పృహలేక పడిపోయాడో మరి.. ప్రమాదకరంగా డివైడర్‌పై పడుకున్న ఇతన్ని పట్టించుకునేవారే లేరు. తలకు పాతగాయాలు, కాలికి చిన్న గాయాలున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ఈ వ్యక్తిని అటు సిబ్బంది కానీ, పోలీసులు కానీ అక్కడి నుంచి వ్యక్తిని తరలించే ప్రయత్నం కూడా చేయలేదు. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

తెదేపా వారికి ఒక్క పథకమూ అందకుండా చేస్తాం

మైదుకూరు, న్యూస్‌టుడే : తాము అధికారంలోకి వస్తే తెదేపా వారికి ఒక్క సంక్షేమ పథకం కూడా అందకుండా చూస్తామని మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తు చేస్తూ క్యూ ఆర్ కోడ్‌తో ఉన్న కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా పాలనలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సోషియల్ మీడియా ప్రతినిధులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైకాపా వారికి ఏ పనులు చేయొద్దని చంద్రబాబునాయుడు బహిరంగసభల్లో చెప్పారని అయితే జగన్ మోహన్‌రెడ్డి పాలనలో వర్గాలు, కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందజేశారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జగన్ మోహన్‌రెడ్డి 2.వోలో ఖచ్చితంగా, అంతకుఅంత వడ్డీతోసహా చూపాలన్నారు. తెదేపా వారికి ఒక్క సంక్షేమ పథకం అందకుండా చేస్తామన్నారు.

స్మార్ట్ విద్యుత్తు మీటర్ల ఏర్పాటు తగదు

నిరసన తెలియజేస్తున్న సీపీఐ నాయకులు

జమ్మలమడుగు గ్రామీణ, మైదుకూరు, ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇళ్లకు విద్యుత్తు స్మార్ట్ మీటర్ల అమరికను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సబ్ డివిజనల్ విద్యుత్తు కార్యాలయం వద్ద శనివారం పార్టీ నాయకులతో నిరసన చేపట్టారు. అనంతరం డీఈఈ రాజగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాంప్రసాద్, వెంకటరమణ, మధు, రంగనాయకులు, సుబ్బన్న, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు ఆధ్వర్యంలో మైదుకూరు ఏఈ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ధర్నా చేశారు. నాయకులు పి.భాస్కర్, డి.సుబ్బరాయుడు, కె.జయరాజు, బి.వీరయ్య, పి.శంకర్, ఎస్సీ ఎస్టీ ఫోరం ప్రతినిధులు విలియం, కనకరాజు, హ్యూమన్ రైట్స్, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, సీనియరు నాయకుడు రామయ్య తహసీల్దారు కార్యాలయం వద్ద వారు ధర్నా చేపట్టారు. విద్యుత్తు కంపెనీలను ప్రైవేటీకరించడానికి ముందస్తుగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్లు విమర్శించారు.

ప్రజా శ్రేయస్సే పవన్ కల్యాణ్ ధ్యేయం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పని చేస్తున్నారనే విషయాన్ని గ్రహించి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడితే బాగుంటుందని జన సేన పార్టీ నియోజకవర్గ నాయకుడు మాదాసు మురళి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులను లాక్కొని ప్రగతి చేయక నిర్వీర్యం చేసిందన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత : డిగ్రీ, **వయస్సు :** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి : వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతం :
◆ మైదుకూరు గ్రామీణ

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు 6-7-2025 (ఆదివారం) తేదీ, ఉదయం 10.00 గం॥లకు జరిగే ప్రాథమిక పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరు కాగలరు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం
ఆలంఖాన్‌పల్లె, కడప, Cell: 9154991003.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

స్థానికుల సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల, న్యూస్‌టుడే : విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని తన నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పులివెందుల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి ఎమ్మెల్సీని కలిసి కళాశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. తెదేపా కడప పార్లమెంటరీ కార్యదర్శి మైసూరారెడ్డి, నాయకులు రమణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వరనాయుడు, మల్లేల శ్రీను, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

గండిలో నిత్యాన్నదానానికి విరాళం

చక్రాయపేట, న్యూస్‌టుడే : గండిక్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి వేంపల్లె మండలానికి చెందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి వేమా వెంకటరమణ, కుటుంబసభ్యులు వెంకటన్న, నారాయణమ్మ తదితరులతో కలిసి రూ.50,116 విరాళాన్ని శనివారం అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో గండి ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి సమక్షంలో అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈవో వెంకటసుబ్బయ్యకు చెక్కు అందజేస్తున్న వేమా వెంకటరమణ కుటుంబ సభ్యులు

విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు, విద్యార్థులు

మారుతీనగర్, న్యూస్‌టుడే : వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ (సీవోఏ) అనుమతులిచ్చి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు డిమాండ్ చేశారు. స్థానిక విశ్వవిద్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి శనివారం ఆందోళన చేశారు. పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తికావస్తున్నా ఇప్పటికీ సీవోఏ అనుమతులు లేకపోవడంపై విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఆర్ట్స్ అండ్ డిజైన్ విభాగానికి నోటిఫికేషన్‌ను ఇప్పటికీ ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, నగర కార్యదర్శి తేజ, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

వేంపల్లె, న్యూస్‌టుడే : ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య కుమారస్వామిగుప్తా పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీలో శనివారం అంతరత నాణ్యత హామీ విభాగం నేతృత్వంలో బోధన సిబ్బందికి ఫలిత - ఆధారిత విద్యపై కార్యశాల నిర్వహించారు. కార్యశాలకు పంజాబ్ రాష్ట్రం జలంధర్ ఎన్ఐటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి ఆచార్య తంగెళ్లపల్లి శ్రీనివాస్ హాజరై బోధన సిబ్బందికి ఆధునిక విద్య ప్రాముఖ్యత, పాఠ్యాంశాల రూపకల్పన, మూల్యాంకన పద్ధతులు, అధ్యాపకుల పాత్రపై వివరించారు.

కార్యశాలలో పాల్గొన్న డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, విద్యార్థులు

కర్రలతో మహిళపై దాడి

చెన్నూరు, న్యూస్‌టుడే: ఓ మహిళపై కర్రలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన చెన్నూరులోని లక్ష్మీనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. లక్ష్మీనగర్‌కు చెందిన నాగమణి తన ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా నరసింహులు అనే వ్యక్తి అటుగా ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్లాడు. దీంతో రోడ్డుపై నిలిచిన నీరు ఆమెపై పడింది. దీనిపై ఆమె ప్రశ్నించగా నరసింహులు, ఆమె బంధువులు కర్రలతో దాడికి పాల్పడ్డారు. దాడిలో నాగమణి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

కాంపల్లెలో రీసర్వే గ్రామసభ

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండలంలోని ఇప్పపెంట పంచాయతీ పరిధిలోని కాంపల్లె గ్రామంలో రెవెన్యూ అధికారులు శనివారం రీసర్వేపై గ్రామసభను నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని 110 ఎకరాలు రీసర్వే చేసి భూముల వివరాలను రైతులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగేశ్వరావు, డీటీ ఏకాంత, సర్వేయర్ సుదర్శన్‌లు పాల్గొన్నారు.

పశువుల తరలింపు అడ్డగింత

చింతకొమ్మదిన్నె: మండల పరిధిలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఇతర రాష్ట్రాలకు వాహనాల్లో తరలిస్తున్న పశువులను శనివారం రాత్రి విశ్వహిందు పరిషత్ నాయకులు కృష్ణసింగ్, కిరణ్, మహేష్ అడ్డుకున్నారు. గేదెలు, ఎద్దులు, ఆవులను తరలిస్తున్న రెండు వాహనాలను అడ్డుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లారీలను స్వాధీనం చేసుకున్నారు.

సుంకుల పరమేశ్వరికి ప్రత్యేక పూజలు

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లెలో వెలసిన సుంకుల పరమేశ్వరీదేవి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

దర్గా స్థలం ఆక్రమణలపై ఫిర్యాదు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కడప ఒకటో పట్టణ పాత పోలీసు స్టేషన్ సమీపంలోని హజరత్ మొహర్ అలీషా దర్గా స్థలాన్ని ఆక్రమించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు దస్తగిరి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడుకి శనివారం వినతిపత్రం అందించారు.

రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్‌ను తిరుపతిలో గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ ఆవిష్కరించారు. కడప జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, షేక్ యూనస్ బాషా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కడప వేదికగా ఈ నెల 13వ తేదీ జరగనున్న ఓపెన్ బాడీ బిల్డింగ్ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

పోరాటాలతోనే కార్మిక హక్కుల సాధన

వేంపల్లె, న్యూస్‌టుడే : కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సీ.బాదుల్లా పేర్కొన్నారు. వేంపల్లెలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెల 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనాలు పెంచాలని కార్మికులు, స్కీమ్ వర్కర్లు డిమాండ్ చేస్తుంటే వారికి వేతనాలు పెంచకపోగా, పని గంటలు పెంచడం అన్యాయమన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, చలపతి, బుజ్జి పాల్గొన్నారు.

ఫైబర్ నెట్.. సేవలు కట్

తగ్గిపోతున్న కనెక్షన్లు

లింగాల, కమలాపురం, న్యూస్‌టుడే : జిల్లాలో ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టు సమస్యల సుడిలో కొట్టుమిట్టాడుతోంది. గ్రామీణులకు రూ.149కే అంతర్జాలం, ల్యాండ్ ఫోన్, టీవీ ప్రసారాలు అందించేందుకు 2017లో అప్పటి సీఎం చంద్రబాబు ఫైబర్ నెట్‌ను ప్రవేశపెట్టారు. మొదట్లో నాణ్యమైన సేవలందాయి. తర్వాత 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఫైబర్ నెట్ ధరలు పెంచడంతో పాటు నిర్వహణను గాలికొదిలేసింది. తరచూ సిగ్నల్, సాంకేతిక సమస్యలతో సేవలు నిలిచిపోతున్నాయి. ప్రసారాల్లో అంతరాయం, నాణ్యతలేని సేవలతో వినియోగదారులు విసిగిపోయి ఇతర నెట్‌వర్కులకు మారుతున్నారు. ఫలితంగా కనెక్షన్ల సంఖ్య భారీగా తగ్గుతోంది. 2017లో జిల్లాలో 10 వేల కనెక్షన్లుండగా ప్రస్తుతం 6 వేలకు పడిపోయాయి.

ఆపరేటర్ల నుంచి వసూళ్లు..

ఫైబర్ నెట్ సేవలకు ప్రతి నెలా బాక్సుకు రూ. 50 చొప్పున సంస్థ ఆపరేటర్ల నుంచి వసూలు చేస్తోంది. బాక్సు వినియోగంలో ఉన్నా, లేకపోయినా ఆపరేటర్లు అద్దె రూపంలో డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటికే సెటప్ బాక్సుల కొరత వేధిస్తోంది. మరమ్మతులకు గురైన బాక్సులను సకాలంలో మార్చలేక, మెరుగైన సేవలందించలేక ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే పరిష్కరించే వారు లేరని ఆపరేటర్లు వాపోతున్నారు.

❖ జిల్లా కేంద్రానికి సుదూరంలో కొండల మధ్య ఉన్న గ్రామాలకు చరవాణి సిగ్నల్స్ అందడం లేదు. బీఎస్ఎన్ఎల్ వైర్‌లెస్ ఫోన్లు ఏర్పాటు చేసినా అవి పనిచేయక పోవడంతో వాటిని మూలనపడేశారు. అనుకోని ప్రమాదాలు తలెత్తినా, బంధువులతో మాట్లాడాలన్నా గ్రామాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ పనిచేయవు. 2017లో ఫైబర్ నెట్‌లో అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు కనెక్షన్లు తీసుకున్నారు. 4 నెలలుగా 20 రోజులు మాత్రమే సేవలు అందుతుండగా మరో పది రోజులు నిలిచిపోతున్నాయి. ఫలితంగా ఫోన్లు, అంతర్జాలం పని చేయడంలేదు.

వెలిదండ్ల విద్యుత్తు ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన యంత్రం

తరచూ ఇబ్బందులు

నేను వర్క్‌ఫ్రం హోమ్‌లో భాగంగా ఇంటి నుంచే ఉద్యోగం చేస్తున్నా. అంతర్జాలం కోసం ఫైబర్ నెట్ కనెక్షన్ తీసుకున్నాను. తరచూ సేవలు నిలిచిపోతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డాను. దీంతో ఫైబర్ నెట్ కనెక్షన్ తొలగించి మరో కనెక్షన్ తీసుకున్నాను. **- నందకిషోర్‌రెడ్డి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, తాతిరెడ్డిపల్లె**

చర్యలు తీసుకుంటాం

జిల్లాలో ఫైబర్ నెట్ సేవలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో మెరుగైన సేవలందిస్తాం.

- సుబ్బారెడ్డి, ఫైబర్ నెట్ పర్యవేక్షణాధికారి, కడప

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. కడప నగరంలోని అల్లూరి సీతారామరాజునగర్‌లో మొహర్రంను శనివారం నిర్వాహకుడు మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

కమలాపురం : మండలంలోని పెద్దచెప్పలిలో శనివారం మొహర్రంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైకాపా నాయకుడు సత్యసాయినాథ్‌శర్మ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థుల మానసిక స్థితిగతులను పరిశీలించాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : విద్యార్థుల అభ్యసనం, ఆరోగ్యం, మానసిక స్థితిగతులపై ఉపాధ్యాయులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి పేర్కొన్నారు. శనివారం కడప కలెక్టరేట్‌లో బాల్య విద్యా సంస్థల ప్రధానాచార్యులు, మండల విద్యాశాఖాధికారులతో ఆమె సమీక్ష చేపట్టారు. విద్యాసంస్థల్లో పిల్లల భద్రత, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, లైంగిక వేధింపుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకు సంబంధించిన విద్యార్థుల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, అంబేడ్కర్ గురుకులాల సమన్వయకర్త ఉదయశ్రీ, డీసీహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, డీసీపీవో సుభాష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ, కేంద్రీయ విద్యాలయాన్ని పరిశీలించారు.

రిమ్స్‌లో పరికరాలను పరిశీలిస్తున్న పద్మావతి

పులివెందుల అభివృద్ధి పట్టని మాజీ సీఎం

✧ తులసిరెడ్డి విమర్శ

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె పట్టణంలోని అసంపూర్తి రోడ్ల పనులపై పాలక, ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ధ్రువకుమార్‌రెడ్డితో కలిసి పట్టణంలో ఆగిపోయిన రోడ్ల విస్తరణ, భూగర్భ మురుగు కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పులివెందుల రోడ్డులో అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై మొక్కనాటి నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యే హోదాలో ఈ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జగన్ హెలికాప్టర్లలో తన తండ్రి జయంతి, వర్ధంతులకు మాత్రమే ఈ నియోజకవర్గానికి వస్తారని, మిగిలిన రోజుల్లో తాడేపల్లి - బెంగళూరుకు సెటిల్ సర్వీసులో తిరుగుతుంటారన్నారు. నియోజకవర్గంలో ఆగిపోయిన పనులపై ఎమ్మెల్యే హోదాలో జగన్ ఏనాడు ప్రస్తావించలేదన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లె, చక్రాయపేట మండలశాఖ అధ్యక్షులు రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, వేమా రాజా, తదితరులు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తున్న తులసిరెడ్డి, నాయకులు

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ర్యాలీ

మారుతీనగర్, న్యూస్‌టుడే : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న చేపట్టబోయే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. స్థానిక ఏడు రోడ్ల కూడలి నుంచి నగరంలోని పలు కూడళ్లలో శనివారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించి కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేపట్టిన సమ్మెకు జిల్లాలోని అన్ని కార్మికవర్గాలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి లింగన్న, నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, రామ్మోహన్, నగర అధ్యక్షులు సుబ్బరాయుడు, నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు

విశ్వవిద్యాలయ అనుమతుల సాధనకు వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ శనివారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్‌లో కమలాపురం ఎమ్మెల్యే పుత్తాకృష్ణచైతన్యరెడ్డికి విద్యార్థి, యువజన సంఘాల ఐక్య వేదిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం 2020లో కడపలో వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారన్నారు. దిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే విశ్వవిద్యాలయం కొనసాగుతోందన్నారు. ప్రస్తుత ఉపకులపతి తన పోస్టు రెన్యూవల్ చేసుకోవడంలో ముందున్నారు తప్ప సమస్యలపై ఏ రోజూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లలేదని ఆరోపించారు.

ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

రావూరి భరద్వాజ రచనలు అమోఘం

మారుతీనగర్, న్యూస్‌టుడే : ఏడో తరగతి వరకే చదివినా అనేక రకాల ద్వారా గొప్ప సాహిత్యాన్ని అందించి జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న రావూరి భరద్వాజ సేవలు ఎనలేనివని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. రావూరి భరద్వాజ జయంతిని స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భరద్వాజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కలం నుంచి 200కు పైగా కథలు, నవలలు, నాటకాలు, పద్యాలు, స్మృతి కావ్యాలు వెలువడ్డాయని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, నాగమునిరెడ్డి, ఏవీయస్ రాజు, నారాయణ, వెంకటసుబ్బయ్య, సుభాన్, రామకృష్ణ, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

రావూరి భరద్వాజ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా రచయితల సంఘం నాయకులు

మట్టి కోసం రెండు వర్గాల వాగ్వాదం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట చెరువులో మట్టి తవ్వకాలపై తెదేపాలోని రెండు వర్గాల మధ్య శనివారం వాగ్వాదం జరిగింది. తటాకంలో అన్నమయ్య జిల్లా తెదేపా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి మద్దతుదారులు వేర్వేరుగా నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి అనుమతులు తీసుకున్నారు. యంత్రాలు తెప్పించి ట్రాక్టర్లు, టిప్పర్లలో పంట పొలాలకు మట్టి రవాణా చేస్తున్నారు. ఒక వర్గం నుంచి రైతుల పేరిట దరఖాస్తు చేయించడంతో సాంకేతిక నిపుణులు అనుమతి తెలిపారు. మరో వర్గం నుంచి వేరే తిరకాసు పెట్టారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారని గట్టిగా నిలదీయడంతో ఇది వివాదాస్పదం అవుతుందని ఆలస్యంగా గుర్తించిన ఇంజినీర్లు ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మట్టి నింపుకునేందుకు పోటీపడుతున్న ఓ వర్గం నాయకులు వచ్చి బలవంతంగా తీసుకెళ్లారు. ఎందుకు ఇలా లాక్కెళ్లారంటూ నిలదీశారు. పోలీసులు కలిసి నాయకుడి వైపు నిలిచి మద్దతు పలకడంతో వివాదం మరింత రాజుకుంది. ముఖ్యమైన నాయకులు రంగంలోకి దిగారు. హరిత హోటల్ ప్రాంగణంలో రెండు వర్గాల మధ్య మాటామాట పెరిగి సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకొన్నారు. అరుపులు, కేకలతో కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఆర్టీసీలో ఉద్యోగోన్నతులను కల్పించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ.నర్సయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడప ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్రపట్టీలు ధరించి ధర్నా చేపట్టారు. ఆర్టీసీలోని ఉద్యోగుల్లో అసంతృప్తి, అశాంతి నెలకొందని పేర్కొన్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న 24 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ నాయకులు ఏఆర్.మూర్తి, రఘురామ్‌గౌడ్, బాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కో వస్త్ర విక్రయాలపై రాయితీ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : ఆప్కో కేంద్రాల్లోని చేనేత వస్త్రాలపై మూడు రకాల రాయితీలు ఇస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి కోటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆషాఢ మాసం సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆప్కో కేంద్రాల్లో పలు రకాల చేనేత వస్త్రాలపై 30, 35, 50 శాతం రాయితీతో వస్త్రాలు విక్రయిస్తామన్నారు. అంతర్జాలంలోనూ కొనుగోలు చేసేందుకు ఆప్కో ముందడుగు వేసిందన్నారు.

బీసీ ఆత్మగౌరవ సభ జయప్రదం చేయాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : తిరుపతిలోని ఇందిరా మైదానంలో ఈ నెల 6న మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న రాష్ట్రస్థాయి బీసీ ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్ యాదవ్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. రాష్ట్రస్థాయి బీసీ ఆత్మ గౌరవ సభలో మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటున్నారన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుస్థిర పాలన

వేముల, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే సుస్థిరపాలన సాధ్యమని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గొందిపల్లెలో శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. మాజీ సర్పంచి హనుమంతురెడ్డి, నాయకులు శేషారెడ్డి, ఓబుళరెడ్డి యాదవ్, నాగభూషణ్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

స్థానికులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి

అధికారి నియామక ఉత్తర్వుల రద్దుకు డిమాండ్

కడప విద్య, న్యూస్‌టుడే : మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో విట్నస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెంమహేష్‌బాబు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ఈ నెల 10న జరగనున్న మెగా పీటీఎంలో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారితో వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని సమగ్రశిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు వినియోగిస్తోందని విమర్శించారు.

సింహాద్రిపురం... సమస్యల వలయం

సింహాద్రిపురం, న్యూస్‌టుడే : సింహాద్రిపురంలో కనీస వసతులు కల్పించకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో గత వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మురుగు కాలువ పనులు నాసిరకంగా చేపట్టడంతో ధ్వంసమయ్యాయి. వీటికి తోడు పలు చోట్ల పనులు పూర్తికాకపోవటంతో వాననీరు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక బస్‌షెల్టర్‌ను దుకాణదారులు ఆక్రమించుకొని వ్యాపారులు కొనసాగిస్తుండటంతో బస్సుల కోసం ప్రయాణికులు ఎండలోనే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. బస్‌షెల్టర్ వెనుక ఉన్న మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకురాకపోవడంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

పూర్తికాని మురుగుకాలువ నిర్మాణం

ప్రతి రోజూ సమస్యే

నేను పులివెందులలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నాను. నిత్యం ఇక్కడి నుంచి బస్సులో వెళుతుంటాను. బస్‌షెల్టర్‌ను దుకాణదారులు ఆక్రమించడంతో ఎండ, వానకు రోడ్డుపై బస్సుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలి.

- లక్ష్మీవాసవి, స్థానికురాలు

చర్యలు తీసుకుంటాం

డ్రైనేజీ పనులు గతంలో పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. బస్‌షెల్టర్‌ను ప్రయాణికులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకట్రాముడు, ఈవో, సింహాద్రిపురం**

కొండల్లా ఇసుక అక్రమ నిల్వలు

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని టక్కోలు, డేగనవాండ్లపల్లె, తదితర గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమంగా నిల్వ ఉంచారు. మాచుపల్లె, డేగనవాండ్లపల్లె, టక్కోలు మాచుపల్లె గ్రామాల్లోని పెన్నానదిలో కొన్ని నెలలుగా ఇసుక తవ్వకాలు భారీగా జరుగుతున్నాయి. ఉచిత ఇసుక ముసుగులో మాచుపల్లె, టక్కోలు, ఖాజీపల్లె, డేగనవాండ్లపల్లె, మంగనవాండ్లపల్లె, లింగంపల్లె, కడప, పరిసర ప్రాంతాలకు చెందిన కొందరు ట్రాక్టరు యజమానులు పెన్నానదుల్లో ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా కడపకు రవాణా చేసి విక్రయిస్తున్నారు. ఈ అక్రమ రవాణాపై అధికారులు దాడులు చేయడం లేదు. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగకుండా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు ట్రాక్టరు యజమానులు పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసుకుని డేగనవాండ్లపల్లెలో నివాస గృహాల పక్కన, మామిడి తోటల్లో అక్రమంగా నిల్వలు చేసుకున్నారని గ్రామస్థులు వివరించారు. కొందరు ట్రాక్టరు యజమానులు అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇసుక అక్రమాలను నిర్వహిస్తూ అక్రమార్జన కొనసాగిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై తహసీల్దారు తిరుమలబాబును వివరణ కోరగా త్వరలోనే దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాను అరికడతామని ఆయన తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, కడప

#21/58, BSNL కాంపౌండ్ వద్ద అనెక్స్ బిల్డింగ్, హెడ్ పోస్టాఫీస్ ప్రక్కన, ట్రంక్ రోడ్, కడప-516001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1))

ఇందుమూలముగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యర్రముక్కపల్లి బ్రాంచ్ (15631)**, వైయస్ఆర్ కడప (జిల్లా) యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **16.04.2025** న డిమాండ్ నోటీసు జారీచేయటమైనది.

ఋణగ్రహీతలు: (1) మెస్సర్స్ పునర్వి ఇరిగేషన్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న మోటపోతుల సుధీర్, చిరునామా : ప్లాటు నెం.37, సర్వే నెం.84, కొప్పర్తి గ్రామం, ఏపిఐఐసి, ఐఎఎల్ఎ ఎమ్ఎస్ఇ, సికె దిన్నె, కడప-516003

(2) శ్రీ మోటపోతుల సుధీర్, తండ్రి : శ్రీ ఎమ్.గోవిందు, చిరునామా : డోర్ నెం.1/1665, కందిపాలెం, పై అంతస్థు, యర్రముక్కపల్లి, వైయస్ఆర్ కడప (జిల్లా), ఆం.ప్ర.-516004.

వారిని నోటీసులో తెలియజేయబడిన **రూ.1,01,40,874.91 పై. (అక్షరాల ఒక కోటి ఒక లక్షా నలభై వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు అగ్రిమెంట్ ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఖర్చులు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేదీ.01-07-2025** న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీతలకు హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు అయినా ఋణగ్రహీతల బకాయి **రూ.1,01,40,874.91 పై. (అక్షరాల ఒక కోటి ఒక లక్షా నలభై వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యర్రముక్కపల్లి బ్రాంచ్ (15631)** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని తెలియజేయటమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

వైయస్ఆర్ కడప జిల్లా, సి కె దిన్నె మండలం, కొప్పర్తి గ్రామం, APIIC IALA, MSE CDP లోని ప్లాటు నెం.37, సర్వే నెం.84 (భాగం) వద్ద లీజులోని మొత్తం ఎ.0.50 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి మరియు ప్లాంటు & మిషనరీ (JJ/100/CDL Single Screw Extruder for production of round drip pipe machine) లతో గల భవనము యావదాస్తి.

హద్దులు : తూర్పు : ప్రతిపాదిత 18 మీటర్లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.10, ఉత్తరం : ప్లాటు నెం.36, దక్షిణం: ప్లాటు నెం.38.

తేదీ: 01.07.2025, ప్రదేశం : కడప సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

(c) eenadu